అఖిల భారత తైక్వాండో పోటీలకు ఎంపిక

జయశ్రీ

అనకాపల్లి, న్యూస్‌టుడే: అఖిల భారత తైక్వాండో పోటీలకు అనకాపల్లి విద్యార్థిని ఎంపికైంది. ఏఎన్‌టీయూ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన అంతర్ కళాశాలల తైక్వాండో పోటీల్లో దైట్ కళాశాల బీటెక్ మూడో సంవత్సరం విద్యార్థిని యు.జయశ్రీ ఉత్తమ ప్రతిభ చూపింది. మార్చి 16, 17 తేదీల్లో ఒడిశాలో జరగనున్న అఖిల భారత విశ్వవిద్యాలయాల తైక్వాండో పోటీల్లో పాల్గొననుందని ఫిజికల్ డైరెక్టర్ బీసీహెచ్ శ్రీనివాసరావు చెప్పారు. దాడి విద్యాసంస్థల ఛైర్మన్ రత్నాకర్, ప్రిన్సిపల్ డాక్టర్ వైకుంఠరావు, అధ్యాపక బృందం విద్యార్థిని జయశ్రీని అభినందించారు.

28న మంత్రి లోకేశ్ రాక

రాంబిల్లి, న్యూస్‌టుడే: సీతపాలెం సమీపంలో రూ.2300 కోట్లతో ఏర్పాటు చేయనున్న బ్లూ జెట్ ఫార్మా కంపెనీకి మంత్రి నారా లోకేశ్ ఈ నెల 28న భూమిపూజ చేయనున్నారు. ఈ నేపథ్యంలో భద్రత ఏర్పాట్లను విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టి, ఎస్పీ తుహిన్‌సిన్హా బుధవారం పరిశీలించారు. పూడిమడక - కొత్తపట్నం రహదారి నుంచి బ్లూ జెట్ పరిశ్రమకు ఏర్పాటయ్యే ప్రాంతానికి వెళ్లే మార్గంలో బందోబస్తు నిర్వహణపై సీఐ, ఎస్సైలకు పలు సూచనలు చేశారు. సభా ప్రాంగణం, వీవీఐపీలకు, స్థానికులకు వేర్వేరు మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రూట్ మ్యాప్, సభాప్రాంగణం, హెలిప్యాడ్, కంపెనీ పరిసర ప్రాంతాలను పరిశీలించి ట్రాఫిక్ మళ్లింపు, బందోబస్తు పాయింట్లపై దిశానిర్దేశం చేశారు. అదనపు ఎస్పీ దేవప్రసాద్, డీఎస్పీలు మోహన్, విష్ణుస్వరూప్, శ్రీనివాసరావు, సీఐలు నరసింగరావు, చంద్రశేఖర్, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

పాపాల భైరవులు

★ స్వచ్ఛత నేతిబీర చందం ★ అనధికార డెయిరీల్లో కల్తీ!

ఎలమంచిలి, పాడేరు, న్యూస్‌టుడే

ఉదయం నిద్ర లేవగానే బెడ్ కాఫీ తాగనిదే దినచర్య ప్రారంభించని వారెందరో. ఫ్రిజ్‌లో పాల గిన్నె తీసి చల్లదనం పోకుండానే గ్యాస్ స్టవ్ వెలిగిస్తాం. బాగా మరిగించి కాఫీ కలుపుకొంటాం. రుచిగా లేకున్నా వేడిగా ఉండటంతో తాగేస్తాం. పసి పిల్లలుంటే ఆ పాలే డబ్బాలో పోసి పడతాం. పాఠశాలలకు వెళ్లే చిన్నారులకూ అవే ఇస్తాం. ఉరుకుల పరుగుల జీవితంలో పాల నాణ్యత గురించి పట్టించుకునే తీరిక ఎవరికీ లేదు. దీన్ని ఆసరాగా చేసుకుని పాల వ్యాపారులు కల్తీకి పాల్పడుతున్నారు. ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేసేందుకు ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నా.. వారు దుకాణాలు, హోటళ్లలో తనిఖీలకే పరిమితం అవుతున్నారు. రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి మరణాలు చోటుచేసుకోవడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. అధికార, అనధికార డెయిరీలను తనిఖీ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఒక్క రాజమహేంద్రవరంలోనే కాదు.. అంతటా కల్తీ పాల విక్రయాలు జరుగుతున్నాయి. కొందరు పాలల్లో నీళ్లు కలిపితే.. మరికొందరు మైదా పిండి, గంజి కలుపుతున్నారు. తాజా పాలు అన్నది నేతిబీర చందమే అన్నట్లుగా ఉంది.

దిమిలి పాల కేంద్రంలో తనిఖీ చేస్తున్న అధికారులు

రైతుల నుంచి సేకరించిన పాలను నిల్వ చేసి మరుసటి రోజు విక్రయిస్తున్నారు. ఇలా నిల్వ చేసే క్రమంలో శాస్త్రీయ ప్రమాణాలను పాటించడం లేదు. జిల్లాలో విక్రయించే పాలలో 90 శాతం నిల్వ ఉంచినవే కావడం గమనార్హం.

అల్లూరి జిల్లాలో..
- పశువులు: 4,53,022
- పాలిచ్చే ఆవులు : 61,250
- పాలిచ్చే గేదెలు: 12,456
- రోజుకు ఉత్పత్తి అయ్యే పాలు : 1.84 లక్షల లీటర్లు
- డెయిరీలకు సరఫరా అవుతున్న పాలు: 0.94 లక్షల లీటర్లు
- గ్రామాలు, పట్టణాల్లో విక్రయించే పాలు : 0.90 లక్షల లీటర్లు

★ జిల్లాలో ఎక్కువ మంది వ్యవసాయంతోపాటు పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు. వీరిలో చాలా మంది డెయిరీలకు పాలు పోస్తున్నారు. కొందరు గ్రామాల్లో దుకాణం పెట్టుకుని పాలు విక్రయించే వారికి పోస్తున్నారు. మరికొందరు ప్రతి రోజూ ఇంటింటికి వెళ్లి పాలు విక్రయిస్తూ ఉపాధి పొందుతున్నారు. అనకాపల్లి జిల్లాలో ఉత్పత్తి అయ్యే 8.98 లక్షల లీటర్ల పాలలో 6.73 లక్షల లీటర్లు డెయిరీలకు సరఫరా అవుతుండగా.. 2.25 లక్షల లీటర్లు గ్రామాలు, పట్టణాల్లో ఇంటింటికీ తిరిగి పోస్తున్నారు. పేరున్న డెయిరీలకు సరఫరా చేసే పాలతో ఇబ్బంది లేదు. ఇళ్లకు వచ్చే వ్యాపారులు పాలను నిల్వ చేసేందుకు శాస్త్రీయ, అధునాతన పద్ధతులను అవలంబించడం లేదు. రైతుల నుంచి సేకరించే పాలు రెండు రోజులపాటు నిల్వ ఉండేందుకు వంట సోడా, రసాయనాలు వాడుతున్నారు. పాలల్లో నీళ్లు కలిపినా చిక్కగా ఉండలా, పెరుగు గడ్డగా ఉండేందుకు మైదా పిండి, గంజి, వరి పిండి కలుపుతున్నారు.

జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేస్తాం

జిల్లాలోని అన్ని పాల సేకరణ కేంద్రాల్లో పాల నాణ్యతపై తనిఖీలు చేయాలని పశువైద్యాధికారులను ఆదేశించాం. బుధవారం నుంచి తనిఖీలు ప్రారంభించారు. ఎవరైనా కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం. బాధ్యులపై క్రిమినల్ కేసులు పెడతాం. – రామ్మోహన్‌రావు, జిల్లా పశుసంవర్ధక అధికారి

బామ్మ ఆట.. బంగారు బాట

నడకకు ప్రాధాన్యం

చోడవరం, న్యూస్‌టుడే

తొమ్మిది పదుల వయసు. చల్లని వాతావరణం. ఇబ్బంది పడతారు. ఈ సమయంలో ఎవరో ఒకరు సహాయకులుగా వెంట ఉండాలి. వయసు, ఆరోగ్యరీత్యా ఇంటి పట్టునే ఉండాలని ఎంతమంది చెప్పినా చెవికెక్కించుకుంటే ఒట్టు. జగదల్‌పూర్‌లో ఇటీవల జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో జావెలిన్, డిస్కస్‌త్రో, షాట్‌పుట్‌లో మూడు స్వర్ణ పతకాలు సాధించారు చోడవరానికి చెందిన బామ్మ ముత్యం లక్ష్మి. వీటితో ఇప్పటివరకు సాధించిన పతకాల సంఖ్య 221కి చేరింది. 2010లో మలేషియా, 2012లో చైనాలో జరిగిన అంతర్జాతీయ పోటీల్లోనూ సత్తా చాటి పతకాలను ఖాతాలో వేసుకున్నారు. వేదిక ఏదైనా పట్టుదలతో పతకాలను కొల్లగొట్టడమే ఆమెకు తెలుసు.

అంకుపాలెం శివారు గోవిందమ్మ కాలనీలో నివాసం ఉంటున్న లక్ష్మి ఏ చిన్న పనికైనా నడుచుకుంటూ చోడవరం వస్తుంటారు. ఇప్పటికీ కుట్టుమిషన్‌పై దుస్తులు కుడుతుంటారు. ఆర్థిక ఇబ్బందులున్నా పోటీలకు బయలుదేరుతారు. ఆమె పట్టుదలను చూసి స్థానిక మహిళలు ఆర్థిక సాయం చేస్తుంటారు.

బయటి తిండి తినరు.. పోటీల్లో పాల్గొనేందుకు ఎక్కడకు వెళ్లినా.. వెంట అటుకులు ఉండాల్సిందే. ఆకలేస్తే గుప్పెడు అటుకులు, ఏదో ఒక మిఠాయి, కారంపూస తింటారు. ఒకటికి నాలుగుసార్లు కాఫీ సేవిస్తారు. జగదల్‌పూర్‌లో జరిగిన పోటీల్లో రోజంతా ఏమీ తినకుండానే ఉండిపోయారు.

తుది శ్వాస వరకు ఆడుతూనే ఉంటా: పోటీల్లో పాల్గొనకపోతే ఉత్సాహంగా ఉండలేను. ఈ వయసులోనూ సత్తా చాటాలన్న పట్టుదలతో సాధన చేస్తున్నా. నా చిన్నతనం నుంచి ఇప్పటివరకు క్రీడలు అవసరమా అని నిరుత్సాహపరుస్తూనే ఉన్నారు. విజేతగా నిలిచి సాధించిన పతకాలను చూసి వారే ప్రశంసిస్తున్నారు. తుది శ్వాస వరకు ఆడుతూనే ఉండాలన్నదే లక్ష్యం. – ముత్యాల లక్ష్మి, మాస్టర్ అథ్లెట్

ఊగని ఊయల..

ప్రకృతి ప్రేమికులు కాఫీ తోటల్లో విహరిస్తూ అడవుల మధ్యలో ఎత్తయిన చెట్లకు ఏర్పాటు చేసిన పక్షిగూడు ఆకారంలోని ఊయల ప్రస్తుతం నిరాదరణకు గురై వెలవెలబోతోంది. చింతపల్లి మండలం చిన్నగెడ్డ కాఫీతోటల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ (ఏపీఎఫ్‌డీసీ) గత ఏడాది ప్రయోగాత్మకంగా చిన్నగెడ్డ కాఫీ తోటల్లో ఎకో టూరిజం ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. పర్యాటకులను ఆకట్టుకోవడం కోసం పర్యావరణహితంగా చేపట్టిన ప్రాజెక్టుల్లో భాగంగా ఎత్తయిన చెట్లకు పక్షిగూడు ఆకారంలో ఒక ఊయలను ఏర్పాటు చేశారు. చెట్ల కాండాలతోనే కొన్ని కళాకృతులను తయారు చేయించారు. తొలినాళ్లలో ఈ ఊయల ఎక్కి పర్యాటకులు ముచ్చట తీర్చుకున్నా.. కాలక్రమంలో ఆదరణ కరవైంది. ఏపీఎఫ్‌డీసీ అధికారులు సైతం ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నాలు చేయలేదు. దీంతో పట్టించుకునే వారు లేక ప్రస్తుతం పక్షి ఆకారంలో తయారు చేసిన ఊయల కళావిహీనంగా కనిపిస్తోంది.

– చింతపల్లి, న్యూస్‌టుడే

వసతి గృహాల్లో వైద్యం.. మృగ్యం

ఏఎన్‌ఎంల కొరతతో ఇక్కట్లు

అనంతగిరి, న్యూస్‌టుడే

సంక్షేమ వసతి గృహాల్లో వైద్య సేవలు మేడిపండు చందంగా మారాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో విద్యార్థులకు సక్రమంగా వైద్యం అందడం లేదు. ఆసుపత్రులకు దూరంగా ఉన్న పాఠశాలల విద్యార్థులకు ఇక్కట్లు తప్పడం లేదు. అవస్థలు పడుతూ పీహెచ్‌సీకి వచ్చినా.. సిబ్బంది అందుబాటులో ఉండటం లేదు. అత్యవసర సమయాల్లో వైద్యులు, సిబ్బంది స్పందించేలోగా జరగాల్సిన నష్టం జరుగుతోంది. వసతి గృహాల్లో ఏఎన్‌ఎంలకు విధులు కేటాయించడంలో యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో అస్వస్థతకు గురైన విద్యార్థులను తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి ఇళ్లకు పంపుతున్నారు.

విద్యార్థినులకు పరీక్షలు చేస్తున్న సిబ్బంది

✦ పెదబయలు మండలం తురకలవలస ఆశ్రమ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని గత నెలలో అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. అనంతగిరి మండలం భీంపోలు పాఠశాలలో 6వ తరగతి విద్యార్థిని కొద్ది నెలల కిందట అనారోగ్యానికి గురై మృతి చెందింది.

జిల్లాలో ఆశ్రమ పాఠశాలలు: 118
పోస్ట్ మెట్రిక్‌లు : 33
విద్యార్థులు : 45 వేలు

✦ ప్రభుత్వ గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో ఏఎన్‌ఎంలు లేకపోవడంతో ఏ చిన్న ఆరోగ్య సమస్య తలెత్తినా విద్యార్థులను ఆసుపత్రులకు తీసుకువెళ్లాల్సి వస్తోంది. ప్రాథమికంగా మందుల కిట్‌ను అందుబాటులో ఉంచుతున్నా.. ఎంత మోతాదులో వాడాలో వసతి గృహ సిబ్బందికి తెలియని పరిస్థితి. పలుచోట్ల వసతిగృహాలకు సమీపంలో ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్నా.. చాలాచోట్ల దూరంగా ఉండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దూరమైనా ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యం చేయించి తీసుకువచ్చాక వారి ఆరోగ్య పర్యవేక్షణ చూసే వారు ఉండటం లేదు.

మంత్రి దృష్టికి తీసుకెళ్లాం...

గురుకులం, ఏకలవ్య పాఠశాలల్లో ఏఎన్‌ఎంలు ఉన్నా గిరిజన సంక్షేమ, పోస్ట్‌మెట్రిక్ పాఠశాలల్లో నియమించాల్సి ఉంది. సచివాలయ ఏఎన్‌ఎంలు వారానికి ఒకసారి వసతి గృహాలను సందర్శించి వైద్య పరీక్షలు చేస్తున్నారు. ఏఎన్‌ఎంలకు బాధ్యతలు అప్పగించాలని కోరుతూ గిరిజన సంక్షేమ శాఖ మంత్రికి ఇప్పటికే నివేదించాం.
– వెంకటరమణ, ఏటీడబ్ల్యూవో, అనంతగిరి

పేదరిక నిర్మూలనే లక్ష్యం

పాడేరు, న్యూస్‌టుడే: పేదలు లేని దేశంగా భారతదేశాన్ని తీర్చిదిద్దడమే ప్రధాని మోదీ లక్ష్యమని.. దీనికి జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ కోరారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం నీతి ఆయోగ్ అధికారి శ్రేయ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంపూర్ణ అభియాన్ కార్యక్రమానికి కలెక్టర్, సహాయ కలెక్టర్ సాహిత్, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, జానపద కళలు, సృజనాత్మక అకాడమీ ఛైర్మన్ గంగులయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జిల్లా అభివృద్ధిపై చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని వనరులను వినియోగించుకునేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అభివృద్ధి దిశగా ముందుకు సాగుతామన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి సంపూర్ణ అభియాన్ 2.0 కింద జిల్లాస్థాయి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. సంపూర్ణ అభియాన్ గోడపత్రులను ఆవిష్కరించారు. సీపీఓ ప్రసాద్‌రావు సంపూర్ణ అభియాన్ 2.0 ప్రతిజ్ఞ చేయించారు.

ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, నీతి ఆయోగ్ అధికారిణి శ్రేయ, సహాయ కలెక్టర్ సాహిత్, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, గంగులయ్య

రంజాన్ వేళలు	
ఇఫ్తార్: గురువారం	6:12 గం॥లకు
సహరి: శుక్రవారం	4.58 గం॥లకు

3న అప్పన్న ఆలయం మూసివేత

సింహాచలం, న్యూస్‌టుడే: చంద్రగహణం సందర్భంగా మార్చి 3వ తేదీ సింహాద్రి అప్పన్న స్వామి ఆలయాన్ని మూసివేస్తున్నట్లు ఈవో జె.వెంకటరావు తెలిపారు. గ్రహణం స్పర్శకాలం మధ్యాహ్నం 3.21 గంటలకు ప్రారంభమై మోక్షకాలం సాయంత్రం 6.49 గంటలకు ముగుస్తుందన్నారు. ఈ నేపథ్యంలో 3వ తేదీ పూర్తిగా భక్తులకు స్వామివారి దర్శనాలు లభించవన్నారు. మార్చి 4న ఆలయ సంప్రోక్షణ అనంతరం ఉదయం 6.30గంటల నుంచి దర్శనాలు కల్పిస్తామని వివరించారు.

రేడియాలజీ ప్రొఫెసర్‌గా రాధ

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరు వైద్య కళాశాల రేడియాలజీ ప్రొఫెసర్‌గా డాక్టర్ ఎన్.రాధ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. విశాఖలోని ఆంధ్ర వైద్య కళాశాలలో రేడియాలజీలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఈమె పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ముందుగా జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి నియామకపత్రాలు అందించారు. ఆమె మాట్లాడుతూ.. గిరిజనులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. డిప్యూటీ సూపరింటెండెంట్ ఎర్రయ్య పాల్గొన్నారు.

పర్యవేక్షకులు శ్రీనివాసరావుకు నియామకపత్రం ఇస్తున్న రాధ

గంజాయి రహిత సమాజమే లక్ష్యం: డీఐజీ

భార్యను వేధిస్తున్నాడని కారుతో ఢీ

6లో..

బాల్యం మరింత బలపడేలా!

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

ఆరోగ్యమైన భావి భారతాన్ని నిర్మించే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాయి. ఇందులో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు పోషకాహారం అందిస్తున్నాయి. అయినప్పటికీ కొందరు చిన్నారుల్లో పోషకాహార లోపం వెలుగు చూస్తుండడంతో దీన్ని అధిగమించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నారు.

చిన్నారుల్లో సమస్యలు గుర్తిస్తే.. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల ఎత్తు, బరువును ప్రతి నెలా లెక్కించి ఆ వివరాలను యాప్‌లో నమోదు చేస్తున్నారు. వయసుకు తగ్గ ఎదుగుదల, ఎత్తుకు తగ్గ బరువులేని వారిని గుర్తించి స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యాధికారులతో చికిత్స అందిస్తారు. అయినప్పటికీ పరిస్థితిలో మార్పు లేకుంటే మైదాన ప్రాంతంలో ఉండే ప్రభుత్వ ఆసుపత్రులకు పంపుతారు. అక్కడ తగిన వైద్యంతోపాటు పోషకాహారం అందిస్తారు. చిన్నారికి తోడుగా ఉండే తల్లికి సైతం ఆహారం అందించి.. రోజుకు రూ.150 చొప్పున చెల్లిస్తారు. పిల్లల ఆరోగ్యం పూర్తిగా మెరుగుపడ్డాకే ఇంటికి పంపుతారు. చింతపల్లి ఐసీడీఎస్ పరిధిలో తీవ్ర పోషకాహారలోపం కలిగిన చిన్నారులు లేరని, చిన్నచిన్న సమస్యలున్న వారికి స్థానిక పీహెచ్‌సీ వైద్యులతోనే చికిత్స చేయిస్తున్నామని అధికారులు చెబుతున్నారు.

చిన్నారి ఎత్తు కొలుస్తున్న అధికారులు

జిల్లా పరిధిలో..	
అంగన్‌వాడీ కేంద్రాలు	3,214
చిన్నారులు	78,061

పోషక లోపాలుంటే ప్రత్యేక చికిత్స

తల్లిదండ్రులకు అవగాహన.. రక్తహీనత, పోషకాహార లోపంపై ఇప్పటికే తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నాం. సమస్యలున్న చిన్నారులను సీడీపీవోలు, సూపర్‌వైజర్లు దత్తత తీసుకుని వారి పరిస్థితిలో మార్పు తీసుకురావాలని ఉన్నతాధికారులు సూచనలు చేశారు. ఇందులో భాగంగా ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి ఎత్తు, బరువు కొలిచే పరికరాలను అందజేశారు. ప్రతి నెలా మొదటి వారంలోనే చిన్నారులకు అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తున్నాం. లోపాలున్న పిల్లల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతోపాటు వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సీడీపీవో శ్రీదేవి తెలిపారు.

ఔషధ పర్యాటకంపై మీనమేషాలేలా?

రూ.లక్షలు కుమ్మరించి నిర్లక్ష్యం

అరకులోయ, న్యూస్‌టుడే

సందర్శకుల ఆదరాభిమానాలు పొందేలా ఔషధ పర్యాటకాన్ని మరింతగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచిస్తున్నా.. అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఆంధ్రా ఊటీ అరకులోయ సందర్శనకు వచ్చే పర్యాటకులను ఆకర్షించాలన్న ఉద్దేశంతో కొత్తవలస వ్యవసాయ ప్రదర్శన క్షేత్రంలో ఆరేళ్ల కిందట రూ.20 లక్షల వ్యయంతో ఔషధ మొక్కల ప్రదర్శన క్షేత్రాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఔషధ విభాగం ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన వాటితోపాటు స్థానికంగా కొండలపై దొరికే సుమారు 150 విభిన్న రకాల మొక్కలను పెంచేందుకు చర్యలు చేపట్టారు. ఈ కేంద్రాన్ని పర్యాటకులకు ప్రదర్శనతోపాటు స్థానికంగా ఉన్న గిరిజన రైతులకు ఔషధ మొక్కల పెంపకంపై ఆసక్తి కలిగేలా చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన.

■ కొత్తవలస ఔషధ మొక్కల పెంపకం కేంద్రాన్ని మెడిసినల్ పర్యాటకానికి ఆలంబనగా చేయాలన్న ఆకాంక్షతో ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే సందర్శకులకు అవగాహన కల్పించడంతోపాటు వారు సద్వినియోగం చేసుకునేలా చూడాలి. ఆలోచన బాగున్నా.. ఆచరణే సమస్యగా మారింది. ఈ కేంద్రంలో చూడచక్కని గార్డెనింగ్, అంతర్గత రహదారులు, సమీపంలో 516ఈ రహదారి ఇవన్నీ పర్యాటకులను ఆకట్టుకునేవి. చక్కని వాతావరణం ఉన్నప్పటికీ ఐటీడీఏ అధికారులు దృష్టిసారించకపోవడంతో అడుగులు ముందుకు పడటం లేదు.

కొత్తవలసలో ఔషధ మొక్కల కేంద్రం

■ కేరళ తరహాలో మెడిసినల్ పర్యాటకాన్ని అరకు ప్రాంతంలో అభివృద్ధి చేస్తే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో క్రాఫ్ట్ బజార్, స్ట్రీట్ బజార్ నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయి. వీటిని అందుబాటులోకి తీసుకువస్తే సందర్శనకు వచ్చే పర్యాటకులు పెరుగుతారు. వారు విడిది చేసేందుకు ఐటీడీఏ ఆధ్వర్యంలో ఇక్కడే అతిథి గృహాలను నిర్మించారు. ఇన్ని సౌకర్యాల నడుమ ఔషధ మొక్కల పెంపకం కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరముంది.

Authorised Main Dealers: OLIVE TVS: VISHAKAPATNAM, Cell: 8142299966, **DHARMANA TVS:** GAJUWAKA, Cell: 7989851681, **OLIVE TVS:** N.A.D, Cell: 9182472619, **OLIVE TVS:** MVP COLONY, Cell: 8142299923, **OLIVE TVS:** MURALINAGAR, Cell: 8142299924, **OLIVE TVS:** PENDURTHY, Cell: 8142299970, **OLIVE TVS:** MADHURAWADA, Cell: 8142299972, **DHARMANA TVS:** MALKAPURAM, Cell: 9398656775, **DHARMANA TVS:** ANAKAPALLE, Cell: 8341546429, **Authorised Dealer: JHANVI TVS:** PADERU, Cell: 8341123619.

(c) eenadu

అలంకరణలో ఉత్సవ మూర్తులు

కల్యాణానికి వేళాయే

★ నేటి నుంచి ఉపమాక వెంకన్న వార్షిక వేడుకలు
★ మార్చి 6వరకు నిర్వహణ

నక్కపల్లి, న్యూస్‌టుడే: గరుడాద్రిపై కొలువైన కోనేటిరాయుడు ఉపమాక వెంకన్న వార్షిక కల్యాణ వేడుకలు గురువారం నుంచి మొదలు కానున్నాయి. ఇందుకోసం ఇప్పటికే హోం మంత్రి అనిత ఆధ్వర్యంలో తితిదే అవసరమైన ఏర్పాట్లు చేసింది. వేడుకల తొమ్మిది రోజులపాటు మార్చి ఆరో తేదీ వరకు నిర్వహించనున్నారు. భక్తులు మూడు లక్షల వరకు వస్తారని అంచనా వేస్తున్నారు. కల్యాణం రోజున మంత్రి అనిత పాల్గొననున్నారు. 27వ తేదీన ధ్వజారోహణం, రాత్రికి ఎదురుసన్నాహ మహోత్సవం, రథోత్సవం ఉంటుంది. అర్ధరాత్రి తర్వాత స్వామివారి కల్యాణం మొదలవుతుంది. వేడుకల రోజుల్లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

భారీ బందోబస్తు: వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో డీఎస్పీ శ్రీనివాసరావు భారీ బందోబస్తు కల్పిస్తున్నారు. ఇందుకోసం దాదాపు 370 మందిని నియమిస్తున్నారు. పదుల సంఖ్యలో సీఐ, ఎస్సై, ఏఎస్సైలు అదేవిధంగా ఏఆర్, కానిస్టేబుళ్లు కలిపి వందల సంఖ్యలో పాల్గొంటారు.

భక్తులకు సూచనలివే: ★ స్వామివారి దర్శనానికి వచ్చే ప్రధాన మార్గాల్లో తొలిరోజున ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి. జాతీయ రహదారి మీదుగా ద్విచక్ర వాహనాలు, కార్లు నక్కపల్లిలోని నూకాలమ్మ ఆలయం వరకు మాత్రమే అనుమతిస్తారు. అక్కడినుంచి నడిచి వెళ్లాలి. ఇలాంటి వాటితో పాటు భారీ వాహనాలుంటే మనబాలవానిపాలెం కూడలి నుంచి ఉపమాక ఆలయ సమీపంలో కొబ్బరితోట వరకు పంపించి వెళ్లొచ్చు. ఇక్కడ పార్కింగ్ ఉంటుంది. ★ హెటెరో రోడ్డు, సీహెచ్ఎల్‌పురం, జానకయ్యపేట మీదుగా వచ్చేవారిని మామిడివానిపాలెం వరకు అనుమతిస్తారు. ★ రాజయ్యపేట రోడ్డులో వచ్చేవారిని ఉపమాక సబ్ స్టేషన్ వరకు మాత్రమే అనుమతి ఉంటుంది. ★ చందనాడ, ఎన్.నర్సాపురం మీదుగా వచ్చేవారు కొత్రవానిపాలెం రోడ్డు వరకు మాత్రమే రావల్సి ఉంటుంది.

పొరపాట్లకు తావివ్వొద్దు

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఉపమాక వెంకన్న కల్యాణోత్సవాల నిర్వహణలో ఎక్కడా భద్రతాపరమైన పొరపాట్లకు తావులేకుండా చూసుకోవాలని ఎస్పీ తుహిన్‌సిన్హా సూచించారు. ఏర్పాట్లపై పరిశీలనకు ఉపమాక ఆలయానికి బుధవారం సాయంత్రం వచ్చారు. తొలిరోజున దర్శనాలకు దాదాపు 1.6 లక్షల మంది వస్తారని అంచనా వేశారు. క్యూలైన్ల నిర్మాణం, స్నానఘట్టాల వద్ద ప్రత్యేక భద్రత కల్పించాలన్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. వేడుకల్లో ఆధ్యాత్మిక, సంప్రదాయ కార్యక్రమాలకు తప్పితే ఇతర కార్యక్రమాలను అనుమతివ్వొద్దన్నారు. పౌర్ణమి రోజున భక్తులు భారీగా రానున్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మరోవైపు అదేరోజు రాజయ్యపేటలో పుణ్యస్నానాల నేపథ్యంలో ప్రత్యేక భద్రత, గస్తీ చేపట్టాలన్నారు.

ఏర్పాట్లపై సమీక్షిస్తున్న ఎస్పీ తుహిన్ సిన్హా

మహిళా వసతిగృహం ఏర్పాటుకు డిమాండ్

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళల కోసం ప్రత్యేకంగా మరో వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ రిలే నిరాహార దీక్షలు ప్రారంభిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి ఫణీంద్రకుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం అనకాపల్లిలో జరిగిన సమావేశంలో రిలే నిరాహారదీక్షల గోడ, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి విడతగా మార్చి 9 నుంచి 14 వరకూ రిలే నిరాహార దీక్షలు జరుగుతాయన్నారు. దీక్షల్లో విద్యార్థులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జగదీష్, రూపవతి, లిఖిత, తేజ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ క్లినిక్ అర్జీలు పరిష్కరించాలి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: రెవెన్యూ క్లినిక్ అర్జీలను క్షేత్రస్థాయిలో విచారించి సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సేవలలో సమయపాలన, పారదర్శకత బాధ్యతాయుత పరిపాలన కట్టుదిట్టం చేయాలన్నారు. సంబంధిత అధికారులు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో మోనటరింగ్ చేసి రెవెన్యూ సేవలలో జాప్యం లేకుండా ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలన్నారు. తరచూ క్షేత్ర పర్యటనలు చేయాలన్నారు. నీటి తీరువా పన్నుల వసూళ్లకు ప్రతి మండల, గ్రామ స్థాయిల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జేసీ శౌర్యమాన్ పటేల్, డీఆర్వో సత్యనారాయణ, ప్రత్యేక ఉప కలెక్టర్లు, ఆర్డీవోలు, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్ష కేంద్రం తనిఖీ...

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పరీక్షలు పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాల్ టికెట్లు తనిఖీ విధానం, సీసీ కెమెరాల పనితీరు, ఇన్విజిలేటర్ల నియామకం, హాజరు నమోదు తదితర అంశాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు ఉండాలన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేపట్టాలన్నారు. విద్యార్థులతో మాట్లాడి వారికి కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వినోద్ బాబు, ఆర్డీవో షేక్ ఆయిషా, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్

వడ్డాది ఆలయంలో చురుగ్గా ఏర్పాట్లు

జిల్లా దేవాదాయశాఖ అధికారిణి సుధారాణి

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: జిల్లా దేవాదాయశాఖ అధికారిణి కె.ఎల్ సుధారాణి బుధవారం వడ్డాది వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు. వార్షిక కల్యాణోత్సవాలకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 27 నుంచి ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. అదేరోజు రాత్రికి స్వామివారికి తిరువీధి సేవ అనంతరం కల్యాణం జరుగుతుందన్నారు. మార్చి 3న చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాన్ని మూసివేస్తారని, సంప్రోక్షణ అనంతరం 4వ తేదీ తెల్లవారుజామున భక్తులను దర్శనానికి అనుమతిస్తారని తెలిపారు. భక్తులకు తాగునీరు, వైద్యం, ఇతర సదుపాయాలను అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఎస్సై శ్రీనివాసరావు, ఆలయ ఈవో శర్మ, అర్చకులు శ్రీకాంతాచార్యులు, సాధువులు పాల్గొన్నారు.

వడ్డాది వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న సుధారాణి

గంజాయి రహిత సమాజమే లక్ష్యం: ఐజీ

పరవాడ, న్యూస్‌టుడే: గంజాయి సాగు, రవాణాపై ఉక్కుపాదం మోపి.... గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా పని చేస్తున్నామని విశాఖ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గోపీనాథ్ జెట్టి అన్నారు. అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో 2024 జూన్ నుంచి 2026 జనవరి మధ్య కాలంలో 783 కేసులకు చెందిన 52,336 కిలోల గంజాయి, 142 లీటర్ల హాష్ ఆయిల్‌ను బుధవారం పరవాడ జేఎన్ ఫార్మాసిటీలోని కోస్టల్ వేస్టు మేనేజ్‌మెంట్ ప్రాజెక్టు(సీడబ్ల్యూఎంపీ)లోని ఇన్సినరేషన్ ప్లాంటు వద్ద శాస్త్రీయ పద్ధతిలో దహనం చేసే ప్రక్రియను అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా తదితరులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపీనాథ్ జెట్టి మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు పటిష్ఠ చర్యలు చేపడుతున్నామన్నారు. ఎవరైనా గంజాయి తదితర మత్తు పదార్థాలతో పట్టుబడితే శిక్షలు కఠినంగా ఉన్నాయన్నారు. వాటి జోలికి వెళ్లకుండా బంగారు జీవితాలను కాపాడుకోవాలన్నారు. ఏజెన్సీలో గంజాయి సాగు చేస్తున్న 11మండలాల్లోని రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించి....వారికి కావాల్సిన విత్తనాలు, మొక్కలు అందించి గంజాయి సాగును జీరో శాతానికి తీసుకొచ్చామన్నారు. వీటిని విక్రయించి, రవాణా చేస్తున్న 14మంది నిందితులకు చెందిన సుమారు రూ. 10కోట్ల ఆస్తులను జప్తు చేశామన్నారు. ఎస్పీలు తుహిన్‌సిన్హా, అమిత్‌బర్దార్ మాట్లాడుతూ గంజాయి రహిత సమాజం కోసం ప్రతి పౌరుడు సహకరించాలన్నారు. గంజాయి కట్టడికి చేపట్టిన చర్యలు, అవగాహన కార్యక్రమాలకు చెందిన ఫొటోగ్యాలరీతో పాటు ప్రాజెక్టుల నమూనాలను అతిథులు పరిశీలించారు. అనకాపల్లి జిల్లా అదనపు ఎస్పీలు దేవప్రసాద్, ఎల్.మోహన్‌రావు, డీఎస్పీలు విష్ణుస్వరూప్, ఎం.శ్రావణి, పి.శ్రీనివాసరావు, బి.మోహన్‌రావు, సీఐలు మల్లికార్జునరావు, బాలసూర్యారావు తదితరులు పాల్గొన్నారు. 2024 జనవరి నుంచి 2026 జనవరి వరకు విశాఖ రేంజ్ పరిధిలో కేసుల వివరాలను అధికారులు వెల్లడించారు.

అవేమిటంటే.. నమోదైన గంజాయి కేసులు: 976 ★ **అరెస్టయిన వారు:** 2405 మంది ★ స్వాధీనం చేసుకున్న గంజాయి: 55346 కేజీలు ★ **సీజ్ చేసిన వాహనాలు:** 685 ★ **గుర్తించిన ముఠాలు:** 24 ★ **జప్తు చేసిన ఆస్తులు:** 14 మందికి చెందిన రూ. 9.19 కోట్లు .★ **గంజాయి నుంచి ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించిన ఎకరాలు:** 29840

గంజాయి దహన ప్రక్రియను ప్రారంభిస్తున్న విశాఖ రేంజ్ ఐజీ గోపీనాథ్ జెట్టి

ఆటల్లోనూ తగ్గేదేలే..!

విజయవాడలోని ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో రెండోరోజు బుధవారం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్రీడాపోటీలు ఉత్సాహంగా సాగాయి. ఈ పోటీల్లో పాల్గొన్న మంత్రులు సంధ్యారాణి, అనిత, సవితల మధ్య సరదా సన్నివేశం.

– ఈనాడు, విజయవాడ

రద్దీగా ఆర్టీసీ బస్సులు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: జిల్లాలో బుధవారం వివాహాలు అధికంగా ఉండటంతో ఆర్టీసీ బస్సులన్నీ రద్దీగా మారాయి. ఖాళీ లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. అన్నవరం దేవస్థానంలో అధిక సంఖ్యలో వివాహాలు జరిగాయి. మహిళలు, వృద్ధులు అవస్థలు పడ్డారు.

ఎలమంచిలిలో ప్రయాణికులు

రెక్కలు తెగిన పక్షికి చికిత్స

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: హృదయాకార ముఖంతో బంగారు, బూడిద రంగులో ఉండే వెదురుగూబ (బార్న్ గుడ్లగూబ) రాత్రి వేళల్లోనే సంచరిస్తుంటుంది. పగటిపూట చెట్టు తొర్రలో నిద్రపోతుంటుంది. ఏమైందో గానీ ఓ రెక్క తెగి విలవిలలాడుతున్న ఈ పక్షి బుధవారం ఉదయం మండల విద్యాశాఖ కార్యాలయ ఆవరణలో ఎగరలేని స్థితిలో ఉద్యోగులకు కనిపించింది. ప్రాణాపాయస్థితిలో ఉన్న దీన్ని ఎలాగైనా ఆసుపత్రికి తీసుకువెళ్లాలని పట్టుకునే ప్రయత్నం చేశారు. భయంతో ఎగిరిపోయేందుకు యత్నించినా వీలుకాక అలాగే ఉండిపోవడంతో దాన్ని చేతుల్లోకి తీసుకుని పశువైద్యశాలకు తీసుకువెళ్లి వైద్యం చేయించారు. తర్వాత తీసుకువచ్చి కార్యాలయ ఆవరణలో ఉంచి ఆహారం అందించారు. పూర్తిగా కోలుకుని ఎగిరిపోయే వరకు బాగోగులు చూస్తామని చెప్పారు.

గుడ్లగూబని చూపుతున్న కార్యాలయ సహాయకురాలు పద్మ

మొదటి వారంలోనే ముహూర్తం!

స్టీల్‌ప్లాంటు శంకుస్థాపనకు చురుగ్గా ఏర్పాట్లు

నక్కపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నక్కపల్లి మండలంలో ఏర్పాటు కానున్న ఆర్సెలార్ మిత్తల్ ఉక్కు కర్మాగారం శంకుస్థాపనకు మార్చి మొదటి వారంలోనే ముహూర్తం ఖరారైనట్లు సమాచారం. ఈ క్రమంలో అధికార యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. రాష్ట్ర అభివృద్ధికి దశ, దిశగా భావిస్తున్న ఈ స్టీల్‌ప్లాంటుపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారించింది. ఏడాదిన్నర కాలంగా అనేక ప్రక్రియలు పూర్తి చేస్తూ తుది దశకు తీసుకొచ్చింది. అవసరమైన భూ కేటాయింపులు పూర్తయ్యాయి. ప్లాంట్ ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించగా స్థానికులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. భూముల సరిహద్దుల గుర్తింపు, మట్టి నమూనాల పరిశీలన అనంతరం తాజాగా భూముల్లో నిర్వాసితుల ఇళ్ల తొలగింపు పూర్తి చేశారు.

★ కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చాయి. తొలి విడతలో 2020 ఎకరాలు కేటాయించారు. వాస్తవంగా ఈ నెలలోనే శంకుస్థాపన జరుగుతుందని సీఎం చంద్రబాబునాయుడు ప్రకటించడంతో ఇక్కడి పనులను యంత్రాంగం వేగవంతం చేసింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతుండటం, శంకుస్థాపనకు ప్రధాని మోదీని ఆహ్వానించాల్సి ఉండటంతో మార్చి నెలకు వాయిదా వేసినట్లు తెలిసింది.

★ కొద్దిరోజుల కిందట అదనపు ఎస్పీ దేవప్రసాద్ భద్రత ఏర్పాట్లలో భాగంగా స్టీల్‌ప్లాంట్ ఏర్పాటయ్యే ప్రాంతంలో పర్యటించారు. ఇక్కడి పరిస్థితులను పరిశీలించారు. గతంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టిన ప్రాంతంలోనే శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయనున్నారు.

పాలలో కల్తీని గుర్తించండి ఇలా..

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఇంటి వద్దే సాధారణ పరీక్షల ద్వారా పాలలో కల్తీని సులువుగా గుర్తించవచ్చని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. రామ్మోహనరావు సూచించారు. పట్టణంలోని ఆ శాఖ కార్యాలయంలో మహిళా డెయిరీ సహకార సంఘాల కార్యదర్శులకు బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వాలుగా ఉండే ఉపరితలంపై ఒక చుక్కపాలు వేస్తే నెమ్మదిగా ప్రవహిస్తుంది. తెల్లటి చార ఏర్పడుతుంది. నీరు కలిపిన పాలు వేగంగా కదులుతాయి. అధికంగా నురుగు వస్తే డిటర్జెంట్ కలిపినట్లే. ప్రయోగశాలలో పరీక్షల ద్వారా పాలలో కల్తీని గుర్తించవచ్చన్నారు. పాల ఉత్పత్తులు కల్తీ, కోఆపరేటివ్ చట్టాలు, పరిశుభ్రమైన పాల ఉత్పత్తిపై అవగాహన పెంచుకోవాలన్నారు. సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, అమూల్ మేనేజర్ శ్రీకాంత్ పటేల్, ఏపీడీడీసీ ఎఫ్ మేనేజర్ రాకేష్, కార్యదర్శులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి రామ్మోహన్, అధికారులు

ఎన్జీవో జిల్లా మహిళా కార్యవర్గ ఎన్నిక

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా మహిళా కార్యవర్గం ఎన్నిక బుధవారం జరిగింది. ఛైర్‌పర్సన్‌గా వై. స్వర్ణలత, కో-ఛైర్‌పర్సన్‌గా పద్మ, కోశాధికారిగా ఎస్‌జీ స్వర్ణలత, కన్వీనర్‌గా లక్ష్మి, కోకన్వీనర్‌గా సుజాత, కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్జీవో సంఘ జిల్లా అధ్యక్షుడు పీలా సూర్యనారాయణ (రవికుమార్) వారిని అభినందించారు.

మహిళా కార్యవర్గ సభ్యులు

28లోపు 'జీవన ప్రమాణ పత్రం' అందించాలి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : జిల్లాలో పింఛనుదారులంతా ఈనెల 28వ తేదీలోపు 'లైఫ్ సర్టిఫికేట్లు(జీవన ప్రమాణ పత్రం)' ఖజానా శాఖ కార్యాలయాల్లో అందజేయాలని జిల్లా ఖజానా అధికారి కె.మోహన్ రావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

పెంపుడు జంతువులకు టీకాలు

సీలేరు, న్యూస్‌టుడే: గాలికొండ పంచాయతీ పరిధిలో పెంపుడు జంతువులకు బుధవారం సిబ్బంది టీకాలు వేశారు. వేసవి సమీపిస్తున్న తరుణంలో పెంపుడు జంతువులు వ్యాధులబారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పశువైద్య శాఖ సిబ్బంది తెలిపారు. సర్పంచి బుజ్జిబాబు పాల్గొన్నారు. మందులు పంపిణీ చేశారు.

రక్తదాన శిబిరానికి స్పందన

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: రక్తదానం ఎంతో గొప్పదని, రక్తదానానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని పాడేరు ఎంపీడీవో రమేష్ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఎంపీడీవో ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రెడ్‌క్రాస్ సంస్థ ఉపాధ్యక్షులు గంగరాజు, వైద్యులు, రక్తదాతలు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో బ్యుటీషియన్ కోర్సు

చింతపల్లి, న్యూస్‌టుడే: చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు 15 రోజుల స్వల్పకాలిక బ్యుటీషియన్ సర్టిఫికెట్ కోర్సును ప్రారంభించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. విజయభారతి బుధవారం తెలిపారు. పీఎం ఉషా పథకంలో భాగంగా పాడేరు డిగ్రీకళాశాల సహకారంతో ఈ కోర్సును నిర్వహిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కోఆర్డినేటర్ ఎంవీరమణ, ప్రిన్సిపల్ ఎం. శ్రీనివాసపాత్రుడు సమన్వయకర్తలు ఈశ్వర్, మయూరి పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం, డోరు నెం.8-30-19, సాయినగర్, తోటపాలెం, విజయనగరం జిల్లా-535 002.

LiFE Lifestyle for Environment

ప్రజాభిప్రాయ సేకరణ

భారత ప్రభుత్వ పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వశాఖ పర్యావరణ చట్టం 1986 క్రింద విడుదల చేసిన ఇ.ఐ.ఎ. నోటిఫికేషన్ ఎస్.ఓ. నెం. 1533, తే 14-09-2006ది మరియు తదుపరి సర్కులర్స్ ప్రకారం M/s ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ వారు **రూ. 16.45 కోట్ల** ప్రాజెక్ట్ వ్యయంతో, సర్వే నెంబర్. 05, జలపుట్ (గ్రామం మరియు పంచాయత్), ముంచింగిపుట్ మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లాలో, ప్రతిపాదించిన వాటర్ ఏరోడ్రోమ్ ప్రాజెక్ట్‌కు సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ సదస్సు నిర్వహించుట గురించి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయనగరం జిల్లా వారు జారీచేయు ప్రకటన.

ప్రాజెక్టు వివరములు క్రింది విధంగా ఉన్నవి:

1	సంస్థ పేరు మరియు చిరునామా	M/s ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, జలపుట్ (గ్రామం మరియు పంచాయత్), ముంచింగిపుట్ మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా, ఆంధ్రప్రదేశ్
2	ప్రాజెక్టు స్థలం	జలపుట్ (గ్రామం మరియు పంచాయత్) ముంచింగిపుట్ మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
3	అధీకృత వ్యక్తి పేరు, చిరునామా మరియు చరవాణి సంఖ్య	శ్రీమతి డి. పద్మజ, M/s ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, IHC కార్పొరేట్, 4వ అంతస్తు, మంగళగిరి, గుంటూర్, ఆంధ్రప్రదేశ్ ఫోన్ నెం. 8143241178 E-mail: cgmtechadadcl@gmail.com
4	ప్రాజెక్టు విలువ	రూ. 16.45 కోట్లు
5	ఉత్పత్తి వివరములు	వాటర్ ఏరోడ్రోమ్, జలపుట్ (గ్రామం మరియు పంచాయత్), ముంచింగిపుట్ మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా
6	తేది, సమయం మరియు జరుగు స్థలం	తేది: 01-04-2026 (బుధవారం), సమయం - ఉదయం 11.00 గంటలకు స్థలం: ప్రతిపాదిత ప్రాజెక్ట్ స్థలం దగ్గర

7. ప్రాజెక్టు కార్యనిర్వాహక సమాచారం, ప్రాజెక్టు పర్యావరణ ప్రభావ అంచనా మరియు కార్యాచరణ/ప్రణాళిక నివేదిక మరియు (సాఫ్ట్ కాపీలు) ప్రజలు చూచుటకు అందుబాటులో ఉంచబడిన ప్రదేశములు: 1) కలెక్టరు మరియు జిల్లా మెజిస్ట్రేటు వారి కార్యాలయం, అల్లూరి సీతారామరాజు జిల్లా 2) సబ్ కలెక్టర్ వారి కార్యాలయం, పాడేరు, అల్లూరి సీతారామరాజు జిల్లా 3) ముఖ్య కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం, జిల్లా పరిషత్, విశాఖపట్నం 4) ప్రాజెక్ట్ ఆఫీసర్, ఐ.టి.డి.ఎ., పాడేరు, అల్లూరి సీతారామరాజు జిల్లా. 5) జిల్లా రెవిన్యూ ఆఫీసర్ వారి కార్యాలయం, అల్లూరి సీతారామరాజు జిల్లా, 6) జిల్లా పరిశ్రమల శాఖ ఇండస్ట్రీయల్ ఎస్టేట్ పాడేరు, అల్లూరి సీతారామరాజు జిల్లా. 7) సభ్య కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ భవన్, ఎ.పి.ఐ.ఐ.సి. కోలనీ రోడ్, ఆటోనగర్, విజయవాడ. 8) జోనల్ కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ఉడా లేఅవుట్, మాధవధార, విశాఖపట్నం. 9) ఛైర్మన్ కార్యాలయం, పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, (ప్రభావ అంచనా విభాగం) భారత ప్రభుత్వం, ఇందిరా పర్యావరణ్ భవన్, జోర్‌బాగ్ రోడ్, అలీగంజ్, న్యూఢిల్లీ 10) డిప్యూటీ డైరెక్టర్ (ఎస్), పర్యావరణం, అడవులు & వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం, ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్ (ఐఆర్ఓ), జిజె 5పి + సి 75, బకింగ్‌హామ్ పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ 11) తహశీల్దార్ కార్యాలయం, ముంచింగిపుట్ మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా 12) గ్రామ పంచాయతీ కార్యాలయం, జలపుట్ (గ్రామం మరియు పంచాయత్), ముంచింగిపుట్ మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా 13) ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, డోరు నెంబరు. 8-30-19, సాయినగర్, తోటపాలెం, విజయనగరం జిల్లా.

పై తెలియజేసిన ప్రాజెక్టుకు సంబంధించి ఏమైన సూచనలు, సలహాలు, అభిప్రాయాలు మరియు అభ్యంతరములు ఉన్న యెడల **తే 01-04-2026 దిన** గాని, దానికి ముందుగా గాని ఈ క్రింది సంతకము చేసిన అధికారి వారికి లిఖిత పూర్వకముగా పంపించవచ్చును మరియు పైన సూచించిన తేదీ మరియు ప్రదేశము వద్ద ప్రజాభిప్రాయ సేకరణ సదస్సులో పాల్గొని గానీ తెలియజేయవచ్చు.

సం/–
(పర్యావరణ ఇంజినీర్)
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం, విజయనగరం

స్థలం: విజయనగరం,
తేది: 26/02/2026.

భార్యను వేధిస్తున్నాడని కారుతో ఢీ

అపస్మారక స్థితిలో బాధితుడు.. పరారీలో నిందితుడు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: భార్యను వేధిస్తున్న వ్యక్తిని భర్త కారుతో ఢీకొట్టి దాడి చేసిన ఘటన చింతపల్లి మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై వెంకటరమణ, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తాజంగి పంచాయతీ చెరువూరుకు చెందిన దంపతులు తాజంగిలో నివాసం ఉంటున్నారు. భార్య లంబసింగి పీహెచ్‌సీలో పనిచేస్తున్నారు. చింతపల్లికి చెందిన నీటిపల్లి ఈశ్వరరావు తాజంగిలో మెడికల్ దుకాణం నిర్వహిస్తున్నారు. ఈయన మూడు నెలలుగా వేధిస్తున్నాడని భార్య భర్తతో చెప్పింది. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై వస్తున్న ఈశ్వరరావును భర్త కారుతో ఢీకొట్టాడు. కిందపడిపోయిన ఈశ్వరరావును పలుమార్లు కారుతో ఢీకొట్టాడు. క్షతగాత్రుడిని స్థానికులు, కుటుంబసభ్యులు విశాఖపట్నంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతడు అపస్మారక స్థితిలో ఉన్నాడని కుటుంబసభ్యులు చెప్పారు. బాధితుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. నిందితుడు పరారీలో ఉన్నాడని పేర్కొన్నారు.

మమ్మీ.. డాడీ నన్ను క్షమించండి..

ఫిజియోథెరపీ విద్యార్థిని ఆత్మహత్య

విశాఖపట్నం (గాజువాక), న్యూస్‌టుడే : 'మమ్మీ, డాడీ..! నేను ప్రేమించిన వ్యక్తిని మరిచి పోలేకపోతున్నాను. అలాగే మిమ్మల్ని మోసం చేయడం కూడా కరెక్టు కాదనిపిస్తోంది. ఆ అబ్బాయిని వదిలేశాక నాకు ఏదోలా ఉంది. నేను బతకం ఇష్టంలేక ఈపని చేస్తున్నా.. ఏమీ అనుకోవద్దు. మీరు, చెల్లి, తమ్ముడు జాగ్రత్త..!' అంటూ విశాఖలో ఓ ఫిజియోథెరపీ విద్యార్థిని సూసైడ్‌నోట్ రాసి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటనకు సంబంధించి విశాఖ న్యూపోర్టు పోలీసుస్టేషన్ సీఐ కామేశ్వరరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. హెచ్‌పీసీఎల్‌లో సబ్‌కాంట్రాక్టర్‌గా పని చేస్తున్న పైడిసత్యం దంపతుల పెద్దకుమార్తె పైడి రజిని (21) మధురవాడలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఫిజియోథెరపీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఈనెల 23 నుంచి పరీక్షల సన్నద్ధత సెలవులు కావడంతో ఇంటి వద్దనే ఉంటోంది. బుధవారం కుటుంబ సభ్యులు బయటకు వెళ్లగా.. రజిని మాత్రం ఇంట్లోనే ఉంది. తండ్రి బయటి నుంచి కుమార్తెకు ఫోన్ చేయటానికి ప్రయత్నించగా స్పందించలేదు. ఎదురింటి వ్యక్తికి చెప్పగా.. వారు వచ్చి చూసేసరికి ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడి ఉంది. కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా.. విగత జీవిగా మారిన కుమార్తెను చూసి హతాశులయ్యారు. అయితే పడకగది మంచంపై సూసైడ్ నోట్ రాసి ఉండగా.. పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇటు ప్రేమికుడిని మరిచిపోలేక, అటు తల్లిదండ్రులను ఒప్పించలేక మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. తండ్రి సత్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. న్యూపోర్టు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రజిని (పాత చిత్రం)

విశాఖ జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే : విశాఖ జిల్లా కోర్టు ప్రాంగణంలో బాంబు పెట్టినట్టు బుధవారం ఉదయం 10.30 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తుల నుంచి సమాచారం అందడంతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్.రాజు, నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చీ అప్రమత్తమయ్యారు. వెంటనే కోర్టు పరిసరాల్లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. అనంతరం రెండో పట్టణ పోలీసులు, బాంబు స్క్వాడ్ సిబ్బంది రంగంలోకి దిగారు. కోర్టు ప్రాంగణంతో పాటు, ప్రధాన భవనాల్లో తనిఖీలు నిర్వహించారు. ఎక్కడా బాంబు లభ్యం కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు నిర్వహిస్తున్నారు. సీఐ ఎర్రన్నాయుడు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

పాఠశాల బస్సుకు త్రుటిలో తప్పిన ముప్పు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: ఎం.కోటపాడు సమీపంలో చోడవరానికి చెందిన చలపతి స్కూలు బస్సుకు త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. డ్రైవర్ మద్యం మత్తులో బస్సును నడపడంతో అదుపు తప్పి రోడ్డు పక్కనున్న స్తంభాలపైకి దూసుకెళ్లిందని స్థానికులు తెలిపారు. ప్రమాద సమయంలో బస్సులో 20 మంది విద్యార్థులు ఉన్నారు. వారిలో కొందరికి స్వల్ప గాయాలయ్యాయి. తల్లిదండ్రుల, స్థానికులు ఫిర్యాదు మేరకు ఎస్సై నారాయణరావు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

అదుపు తప్పిన స్కూల్ బస్సు

హైకోర్టు ఆదేశాలతో పరవాడ డీఎస్పీ ఆకస్మిక బదిలీ

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఏపీ హైకోర్టు ఆదేశాలతో పరవాడ డీఎస్పీ విష్ణుస్వరూప్ బుధవారం ఆకస్మికంగా బదిలీ అయ్యారు. గ్రూప్-1 నియామకల్లో భాగంగా నియమితులై ఇప్పుడు ప్రధాన పోస్టుల్లో ఉన్న వారిని వెంటనే వెనక్కి పిలిపించాలని ఏపీ హైకోర్టు ఈ నెల 11న రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. పొలిపల్లి శ్రీకర్ వేసిన వ్యాజ్యం విచారణ సందర్భంగా కోర్టు ఈ ఆదేశాలు ఇచ్చింది. కోర్టు ఆదేశాల ప్రకారం డీజీపీ కార్యాలయంలో సమావేశమైన ఉన్నతస్థాయి పోలీసు ఎంపిక కమిటీ అధికారులు తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ప్రొబేషన్ డీఎస్పీలు వెంటనే డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. దీంతో దాదాపు రెండేళ్లగా పరవాడ డీఎస్పీగా పనిచేస్తున్న విష్ణుస్వరూప్ బదిలీ అయ్యాల్సిన పరిస్థితి ఎదురైంది. వీరిని వెంటనే రిలీవ్‌చేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఈ ఆదేశాల్లో యూనిట్ అధికారులను ప్రభుత్వం ఆదేశించింది.

విష్ణుస్వరూప్, పరవాడ డీఎస్పీ

రేపు వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: యువజన క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అనకాపల్లి దాడి వీరునాయుడు కళాశాలలో ఈ నెల 27న వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2026 నిర్వహించనున్నట్లు కళాశాల ఛైర్మన్ రత్నాకర్ తెలిపారు. 'భారత ప్రజాస్వామ్యానికి యాభై ఏళ్లు.. అత్యవసర పరిస్థితి' అంశంపై విద్యార్థులతో చర్చ కార్యక్రమాన్ని జిల్లాస్థాయిలో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ రమేష్ చెప్పారు. జిల్లా వ్యాప్తంగా డిగ్రీ, ఇంజినీరింగ్, వృత్తి విద్య కళాశాలల్లో చదువుతున్న 18 ఏళ్లు నిండిన యువతీ యువకులకు వాయిస్ ఆఫ్ యూత్ పేరిట పోటీలు నిర్వహిస్తామన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవుతారన్నారు.

బీసీ బాలురకు వడ్డించిన కూరలో పురుగు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి బాలుర కళాశాల బీసీ వసతిగృహంలో విద్యార్థులు బుధవారం రాత్రి భోజనం చేస్తుండగా కంచంలో పురుగును గుర్తించారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం. బాలాజీ తెలిపారు. భోజనం సరిగ్గా వండకుండా వర్కర్లు పురుగులు, బల్లులు పడినా చూడకుండా విద్యార్థులకు అదే భోజనం వడ్డిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలు సంక్షేమ వసతి గృహాల్లో జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థులను చిన్నచూపు చూస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. ఒకవైపు పరీక్షలు జరుగుతున్నప్పుడు ఇటువంటి కలుషిత ఆహారాలు తిని విద్యార్థులు అనారోగ్యం పాలైతే పరీక్షల్లో ఎలా ఉత్తీర్ణులవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

హస్టల్ విద్యార్థులకు వడ్డించే కూరలో పురుగు

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	130	125
లైవ్	157	145
డ్రెస్డ్	228	260
స్కిన్‌లెస్	259	270

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు: 89853 66570 | అరకులోయ: 63034 86346 | చింతపల్లి: 94404 07658

అరకులోయ, న్యూస్‌టుడే: అరకులోయలోని ప్రాంతీయ వైద్యకేంద్రం వెనుక భాగంలో చెత్తాచెదారాలు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. దోమలకు ఆవాసంగా మారుతోంది. అధికారులు ఈ సమస్య పరిష్కరించాలి.- శంకర్‌రావు, అరకులోయ ✓ చెత్తాచెదారాలను వెంటనే తీయిస్తాం. - లవరాజు, ఎంపీడీవో, అరకులోయ

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: కిలగాడ పంచాయతీ కోసిరిమామిడి గ్రామానికి సిమెంటు రోడ్డు లేదు. వర్షపు నీరు మట్టిరోడ్డుపై పారుతోంది. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. - ధనరాజ్, స్థానికుడు ✓ సిమెంటు రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని ప్రతిపాదించాం. నిధులు విడుదలైతే పనులు చేపడతాం. - శివశంకర్, సర్పంచి, కిలగాడ

సమస్యలు పరిష్కరించే వరకూ ఆందోళన

పాడేరు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలకు పనిభారంతో అనారోగ్యంబారిన పడుతున్నామని ఆ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయం ఎదురుగా బుధవారం రిలే దీక్షలు చేపట్టారు. వారు మాట్లాడుతూ.. తమపై యాప్‌ల భారం తగ్గించాలని, కనీస వేతనం అమలు చేయాలన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన్నయ్యపడాల్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అంగన్‌వాడీలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు.

పాడేరు ఐటీడీఏ కార్యాలయం ఎదురుగా అంగన్‌వాడీ కార్యకర్తల దీక్ష

వారపు సంతలు వెలవెల

అనంతగిరి, న్యూస్‌టుడే: మన్యంలోని వారపు సంతలు గిరిజనులకు సూపర్ మార్కెట్లతో సమానం. మారుమూల ప్రాంతాల నుంచి గిరిజనులు ఇక్కడకు వచ్చి వారానికి సరిపడా సామగ్రి కొనుగోలు చేసి వెళ్లేవారు. పూర్వంలో వస్తుమార్పిడి విధానం ఉండేది. గిరిజనులు వారి పండించిన, సేకరించిన ఉత్పత్తులను ఇచ్చి.. వారికి కావాల్సిన ఇతర సామగ్రి తీసుకునేవారు. ఇతర అవసరాలకూ ఆదివాసీలు సంతలపైనే ఆధారపడుతుంటారు. అటువంటి సంతలు ప్రస్తుతం కళ తప్పుతున్నాయి. కొనుగోలుదారుల తాకిడి పెద్దగా కనిపించడం లేదు. మన్యంలోని అతిపెద్ద సంతలు సైతం కళావిహీనంగా కనిపిస్తున్నాయి.

బుధవారం కాశీపట్నం సంత ఇలా..

▼ వారపు సంతల్లో గిరిజన సంప్రదాయాలు ఉట్టిపడుతుంటాయి. మన్యంలో నిత్యం ఏదో చోట సంత జరుగుతుంటుంది. గిరిజనులు తెల్లవారుజామునే సంతలకు చేరుకుంటారు. సాయంత్రం చీకటిపడేవరకూ క్రయవిక్రయాలు జరిగేవి. గిరిజనులకు కావాల్సిన నిత్యావసర సరకులు మొదలుకుని.. అనారోగ్యంతో ఉన్నవారిని ఆసుపత్రికి తీసుకెళ్లడం వరకు ప్రతిదానికీ సంతపైనే ఆధారపడేవారు. మన్యంలో ప్రధానంగా అరకు, కించుమండ, కాశీపట్నం, డముకులో పెద్ద సంతలు జరిగేవి. రూ.లక్షల్లో లావాదేవీలు జరిగే ఈ సంతలు ప్రస్తుతం మధ్యాహ్నానికే ఖాళీ అవుతున్నాయి. కొనుగోలుదారులు లేకపోవడంతో దుకాణాలు సైతం వెలవెలబోతున్నాయి. దసరా, సంక్రాంతి వంటి పండగ సంతల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది.

ఇవీ కారణాలు..

సంతలకు ఆదరణ తగ్గడానికి అనేక కారణాలు ఉన్నాయి. గతంలో గిరిజనులు తాము సేకరించిన అటవీ ఉత్పత్తులు, ఫలసాయాలను నేరుగా ఇక్కడకు తీసుకొచ్చి జీసీసీకి విక్రయించేవారు. జీసీసీ సైతం బయటి వ్యక్తులు కొనుగోలు చేయకుండా కట్టడి చేసేది. కొన్నిరకాల సీజన్‌లో లభించే పండ్లను వ్యాపారులకు విక్రయించేవారు. ప్రస్తుతం పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. జీసీసీ అటవీ ఉత్పత్తులు కొనుగోలు చేయకపోవడంతో బయటి వ్యాపారులను నియంత్రించే వారు కరవయ్యారు. దీంతో వారు నేరుగా రైతుల వద్దకు వెళ్లి అటవీ ఉత్పత్తులు, ఫలసాయాలను కొనుగోలు చేస్తున్నారు. దీంతోపాటు ప్రస్తుతం ప్రతి గ్రామంలోనూ దుకాణాలు ఉండటం, రవాణా వ్యవస్థ మెరుగుపడటంతో గిరిజనులు వారికి కావలసిన వాటిని కొనుగోలు చేసేందుకు సంతలపై ఆధారపడటం తగ్గించారు. రవాణా సౌకర్యం మెరుగుపడని కొన్ని గిరిజన గ్రామాల ప్రజలే సంతలపై ఆధారపడుతుండటంతో ఆదరణ తగ్గుందనేది పలువురి అభిప్రాయం. రాబోయే కొన్నేళ్లలో సంతలు పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన చెందుతున్నారు.

నేడు క్యాన్సర్ నిర్ధారణ శిబిరం

అరకులోయ, న్యూస్‌టుడే: మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్, ఈస్ట్‌కోస్ట్ రైల్వే సంయుక్తంగా అరకు రైల్వే హాస్పిటల్ ఆవరణలో గురువారం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. ఈ శిబిరంలో మహిళలకు పాప్‌స్మియర్ పరీక్షలతోపాటు బీపీ, ఈసీజీ తదితర పరీక్షలు ఉచితంగా చేస్తారన్నారు.

గంజాయి నివారణ చర్యలపై సమీక్ష

సిమిలిగుడ, న్యూస్‌టుడే: ఒడిశా- ఆంధ్ర సరిహద్దు ప్రాంతాల్లో గంజాయి సాగును అరికట్టడానికి మంగళవారం ఒడిశా, ఆంధ్ర పోలీసుల ఉమ్మడి సమావేశం వర్చువల్‌లో నిర్వహించారు. సరిహద్దు జిల్లాల్లో గంజాయి సాగు, నిషేధిత మాదకద్రవ్యం వంటి అంతర్ రాష్ట్ర అక్రమ రవాణాపై చర్యలపై ఒడిశా, ఆంధ్రప్రదేశ్ అధికారులు ఉమ్మడిగా చర్చించుకున్నారు. దక్షిణాంచల్ డీఐజీ కన్వర్ విశాల్‌సింగ్ అధ్యక్షతన కోరాపుట్ ఎస్పీ రోహిత్ వర్మ, మల్కాన్‌గిరి, రాయగడ, విశాఖపట్నం రేంజ్ డీఐజీ విజయనగరం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు ఎస్పీలు పాల్గొన్నారు.

ఎన్నాళ్లకెన్నాళ్లకు..!

చినలబుడు పంచాయతీ కేంద్రంలోని మన, ద్రవ వ్యర్థాల నిర్వహణ కేంద్రానికి అధికారులు రహదారి నిర్మించారు. ఇప్పటివరకు కేంద్రం ఉన్నప్పటికీ.. రహదారి లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తాయి. ఎట్టకేలకు రహదారి నిర్మించడంతో ఇబ్బందులు తొలగాయి. రైతు సేవా కేంద్రానికి సైతం రహదారి సమకూరింది. - న్యూస్‌టుడే, అరకులోయ

కొత్తగా నిర్మించిన రహదారి

నాడు- నేడు.. ఇక్కట్లు చూడు!

డొంకూరు గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు సరిపడా వసతి సదుపాయం లేకపోవడంతో గత ప్రభుత్వ హయాంలో నాడు- నేడు రెండో విడతలో పాఠశాల భవనాన్ని మంజూరు చేశారు. ఆ వెంటనే పనులు ప్రారంభమయ్యాయి. బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో మొదటి, రెండో అంతస్తు స్లాబు వేసి వదిలేశారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో మాత్రమే గదులు నిర్మించారు. భవన నిర్మాణం పూర్తికాకపోవడంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. కూటమి ప్రభుత్వం దృష్టిసారించి పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. - కొయ్యూరు, న్యూస్‌టుడే

అసంపూర్తిగా పాఠశాల భవన నిర్మాణం

పొంచి ఉన్న ప్రమాదం

ముంచంగిపుట్టు నుంచి పాడేరు వెళ్లే ప్రధాన రహదారిలో అరడకోట సమీపంలో గెడ్డపై వంతెన రక్షణగోడ శిథిలమైంది. వాహనదారులు ఇక్కడ అదుపు తప్పితే వంతెన పైనుంచి 50 అడుగుల దిగువన ఉన్న గెడ్డలో పడే ప్రమాదం ఉంది. చుట్టుమెట్ట సమీపంలో మరో వంతెన రక్షణగోడ కూలిపోయి ప్రమాదాలను ఆహ్వానిస్తోంది. కొత్తూరు కూడలి వద్ద ఉన్న మరో కల్వర్టుకు రక్షణ గోడ లేక స్థానికులు రాళ్లు అడ్డుపెట్టారు. గతంలో కొత్తూరులోని కల్వర్టు వద్ద రక్షణగోడ లేక వ్యాను అదుపుతప్పి బోల్తా పడి ఒకరు మృతి చెందారు. రైలు గెడ్డ వంతెన వద్ద ఆటో వంతెన పైనుంచి గెడ్డలో పడింది. పాడేరు- జోలాపుట్టు ప్రధాన రహదారిలో వంతెనలకు రక్షణ గోడలు నిర్మించాలని, శిథిలమైన కల్వర్టులకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. - ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

అరడకోట సమీపంలో కూలిన రక్షణగోడ

పనులు పూర్తి చేయరూ..

వైకాపా ప్రభుత్వ హయాంలో కించుమండలో ప్రారంభించిన రైతు భరోసా కేంద్రం(రైతు సేవా కేంద్రం) భవన నిర్మాణం నేటికీ పూర్తి కాలేదు. ఈ భవనం ప్రస్తుతం నిరుయోగంగా దర్శనమిస్తోంది. రైతు సేవా కేంద్రం సేవలు సచివాలయంలోనే కొనసాగిస్తున్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి భవన నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని గిరిజనులు కోరుతున్నారు - డుంబ్రిగుడ, న్యూస్‌టుడే

కమ్మేసిన పొగమంచు

పెదబయలులో బుధవారం పొగమంచు కమ్ముకుంది. పన్నెడ, బంగారుమెట్ట, గలగండ, గంపరాయి తదితర చోట్ల ఎదురెదురు వాహనాలు కానరాని స్థితిలో మంచు అలుముకోవడంతో.. వాహనదారులు లైట్లు వేసుకుని రాకపోకలు సాగించారు. మార్చి సమీపిస్తున్నా.. నేటికీ మన్యంలో మంచు అధికంగా కురుస్తుండటం గమనార్హం. - పెదబయలు, న్యూస్‌టుడే

వృద్ధులకు ఇంటివద్దే రేషన్

పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే: వృద్ధులకు ఇంటివద్దనే రేషన్ సరకులు సక్రమంగా అందించాలని తహసీల్దారు త్రినాథ్‌నాయుడు పేర్కొన్నారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో బుధవారం సేల్స్‌మెన్లు, డీలర్లు, మహిళా సంఘాల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. విధి నిర్వహణలో అలసత్వం తగదన్నారు.

బాల్య వివాహాలు నేరం

జి.మాడుగుల, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని సీడ్ ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్ నాగమణి పేర్కొన్నారు. వనెల్బ, కె.కోడాపల్లి, నుర్మతి, కులుపాడు, మద్దులబంద, జి.కొత్తూరు, సింగర్బ గ్రామాల్లో బాల్య వివాహాల నిర్మూలనపై బుధవారం ప్రచార రథంతో విస్తృతంగా అవగాహన కల్పించారు. సీడ్ సీఎస్‌డబ్ల్యూలు ఈశ్వరి, రవణకుమారి, ప్రసాద్ పాల్గొన్నారు.

నిత్యావసర సరకుల పంపిణీ

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక మసీదు వద్ద ముస్లింల జిల్లా అధ్యక్షుడు షేక్ సయ్యద్ ఆధ్వర్యంలో 35 మంది నిరుపేద కుటుంబాలకు బియ్యం, గోధుమలు, వంట నూనె, ఖర్జూరం, బాదం, జీడిపప్పు, కిస్మిస్, కందిపప్పు తదితర 13 రకాలు సరకులను అందజేశారు. మహమ్మద్ ప్రవక్త బోధనలను అనుసరించి ప్రతిఒక్కరూ దానధర్మాలు చేయాలన్నారు. మసీదు గురువు షాహిద్, కార్యదర్శి ఇబ్రహీం, మీరా, కోశాధ్యక్షుడు సభ్యుడు నాజర్‌వలీ, దర్గా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల అందజేత

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు గురుకుల పాఠశాల విద్యార్థులకు చేతిరాత అభ్యసన పుస్తకాలను ప్రిన్సిపల్ ఎంఎస్ఎస్ బుచ్చిబాబు బుధవారం పంపిణీ చేశారు. విద్యార్థులకు ప్రతిరోజూ చేతిరాతపై ఉపాధ్యాయుడు సునీల్ శిక్షణ ఇస్తారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

దివ్యాంగ బాలుడికి వితరణ

జి.మాడుగుల, న్యూస్‌టుడే: వంజరి పంచాయతీ గొందిమెలక గ్రామానికి చెందిన దివ్యాంగ బాలుడు శరత్‌నాయుడికి హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు బుధవారం వీల్‌ఛైర్‌ను అందజేశారు. గ్రామానికి చెందిన రాంబాబు, సత్యవతిల కుమారుడు పుట్టుకతోనే దివ్యాంగుడు. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన అప్పారావు ఈ బృందానికి తెలియజేశారు. సరదా స్కూల్ పూర్వ విద్యార్థుల ట్రస్ట్ ఇచ్చిన వీల్‌ఛైర్‌ను బాలుడికి అందజేశారు. దుస్తులు అందించి.. కొంత ఆర్థికసాయం చేశారు. సంఘ అధ్యక్షుడు టి.మల్లేష్, ప్రతినిధులు సత్యనారాయణ, శివ, గాసి, రాంబాబు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

సీలేరు: రింతాడ పంచాయతీలో సీసీ రహదారి పనులకు సర్పంచి బొబ్బిలి లక్ష్మి బుధవారం శంకుస్థాపన చేశారు. రూ.2 లక్షలతో 75 మీటర్ల అంతర్గత రహదారి నిర్మించనున్నట్లు సర్పంచి లక్ష్మి తెలిపారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

పశువైద్యం..దయనీయం!

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

మన్యంలో పశువైద్యం దయనీయంగా మారింది. జిల్లావ్యాప్తంగా ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది కొరత ఉండటంతో మూగజీవాలకు వైద్యం అందని ద్రాక్షగా మారింది. ముంచంగిపుట్టు మండలంలోని కిలగాడ, పెదగుడ, జోలాపుట్టు గ్రామాల్లో పశు వైద్య కేంద్రాలు ఉన్నాయి. ముంచంగిపుట్టులో పశువైద్యశాల ఉంది. నాలుగు కేంద్రాలకు ఒక్కరే వైద్యులు ఉన్నారు. కిలగాడలో సేవలు అందిస్తున్న వైద్యాధికారిణికి మండలంలో ఉన్న మరో మూడు ఆసుపత్రులతోపాటు పెదబయలు మండలంలోని గంపరాయి పశువైద్య కేంద్రం అదనపు బాధ్యతలు అప్పగించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఇదే పరిస్థితి ఉంది. దిగువస్థాయి సిబ్బంది కొరత కూడా ఉండటంతో వైద్యం అందడం లేదు. పశువైద్యాధికారి, వెటర్నరీ అసిస్టెంట్, జూనియర్ వెటర్నరీ అసిస్టెంట్, ఇతర సిబ్బంది లేరు. మందుల కొరత కూడా ఉండటంతో గిరిజన ప్రాంతంలో పాడిపరిశ్రమ కుంటుపడుతోంది.

గత్తుంలో వ్యాధిబారిన పడిన పశువులు

రైతుల దరిచేరని పథకాలు

గిరిజన ప్రాంతంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు రైతులకు తెలియని పరిస్థితి నెలకొంది. పచ్చని అడవులు, చల్లని వాతావరణం ఉన్న గిరిజన ప్రాంతంలో పాలు దొరకడం లేదు. ఇక్కడ పాడిపశువుల సంరక్షణ, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, పాలడెయిరీ వినియోగం, పశుగ్రాసం పెంపకం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్న దాఖలాలు లేవు. గొర్రెలు, మేకల పెంపకంపై అవగాహన లేక మన్యంలో పశుసంపద తగ్గిపోతోంది.

అటకెక్కిన మినీ గోకులాలు

రైతులకు మంజూరైన మినీగోకులాల నిర్మాణాలు అటకెక్కాయి. మూడేళ్ల క్రితం 41 మినీ గోకులాలు మంజూరయ్యాయి. పశుసంవర్ధకశాఖ, గిరిజన సంక్షేమశాఖ సమన్వయంతో ఎంపిక చేసిన రైతుల గ్రామాల్లో పశువుల షెడ్లు నిర్మించాల్సి ఉంది. లబ్ధిదారులను ఎంపిక చేసిన పశుసంవర్ధకశాఖ.. వాటి నిర్మాణాలు చేపట్టలేదు. మినీ గోకులాలు నిర్మించి పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రోత్సాహం అందిస్తే లబ్ధి చేకూరుతుందని రైతులు కోరుతున్నారు.

మన్యం అభివృద్ధే ధ్యేయం

ర్యాలీగా వస్తున్న తెదేపా అరకు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త తేజోవతి, దొన్నుదొర తదితరులు

పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెదేపా అరకు పార్లమెంటరీ సమన్వయకర్త తేజోవతి పేర్కొన్నారు. పెదబయలులో పార్టీ మండల అధ్యక్షులు వెచ్చంగి కొండయ్య ఆధ్వర్యంలో బుధవారం పార్టీ సమావేశం నిర్వహించారు. ముందుగా ర్యాలీ చేపట్టారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో గిరిజనులకు తీరని అన్యాయం జరిగిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు ఉపాధి కల్పనకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఆర్టీసీ రీజియన్ ఛైర్మన్ దొన్నుదొర, మండల తెదేపా కార్యదర్శి రాజారావు, సర్పంచి మాధవరావు, ఎంపీటీసీ సభ్యుడు బొంజుబాబు, సుకుమారి పాల్గొన్నారు.

గ్రామసభలు 2న

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు పంప్ట్ స్టోరేజీ నిర్వాసితులకు ఇంటికో ఉద్యోగం ఇచ్చేందుకు కుటుంబసభ్యుల అంగీకారం కోసం మార్చి 2న నిర్వాసిత గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ అన్నాజీరావు తెలిపారు. పార్వతీనగర్, టీఆర్పీ క్యాంపు, శాండికొరి, బూసుకొండ గ్రామాలలో ఏపీ జెన్‌కో ఆధ్వర్యంలో ఇంటికి ఒక ఉద్యోగం ఇచ్చేందుకు జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ గ్రామసభలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

యువత రాజకీయాల్లోకి రావాలి

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: యువత రాజకీయాల్లోకి రావడం ద్వారా నవ భారత నిర్మాణం సులభతరం అవుతుందని అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భరత్‌కుమార్ నాయక్ అన్నారు. కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ పరిధిలోని మై భారత్ ఆధ్వర్యంలో అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం వికసిత్ భారత్ పార్లమెంట్-2026ను నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. యువతలో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని పేర్కొన్నారు. జిల్లాలో యూత్ పార్లమెంట్ నిర్వహించడం ఇక్కడ యువతకు ఎంతగానో ఉపకరిస్తుందని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చలపతిరావు అన్నారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియాకు చెందిన జర్నలిజం స్కూల్ ఛైర్మన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. యూత్ పార్లమెంట్‌ను యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అరకు, చింతపల్లి, మర్రిపాలెం, పాడేరు ప్రాంతాలకు చెందిన యువతీయువకులు పాల్గొని అభిప్రాయాలను పంచుకున్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు విజయలక్ష్మీ, నాగబాబు, అనితకుమారి తదితరులు పాల్గొన్నారు.

యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో డిగ్రీ విద్యార్థులు

చింతపల్లి, న్యూస్‌టుడే: చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంటు 2026 పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.విజయభారతి బుధవారం తెలిపారు.

మ్యూజియం పనులు వేగవంతం

చింతపల్లిలో కాఫీ గింజలను పరిశీలిస్తున్న జాతీయ మానవహక్కుల కమిషన్ అధికారి హేమంత్‌కుమార్

చింతపల్లి గ్రామీణం, పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: మన్యం ప్రాంతంలో గిరిజనులు పండిస్తున్న వ్యవసాయ ఉత్పత్తులకు కాఫీ తరహాలో ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని జాతీయ మానవహక్కుల కమిషన్ అధికారి, గిరిజన సంక్షేమ ప్రత్యేక పరిశీలకుడు హేమంత్‌కుమార్ పేర్కొన్నారు. తాజంగిలో నిర్మాణంలోనున్న స్వాతంత్ర్య సమర యోధుల మ్యూజియంను బుధవారం ఉదయం పరిశీలించారు. నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. చింతపల్లి ఎకో పల్పింగ్ యూనిట్‌ను సందర్శించారు. ఐటీడీఏ ఏపీవో వెంకటేశ్వర్లు, కాఫీ ప్రాజెక్టు ఏడీ బొంజుబాబు, ఉపాధి హామీ పథకం ఏపీడీ లాలం సీతయ్య, ఏపీవో రాజు, మ్యాక్స్ ఛైర్మన్ సింహాచలం పాల్గొన్నారు. అనంతరం హేమంత్‌కుమార్ పాడేరు చేరుకున్నారు. కలెక్టర్ దినేష్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.

ట్రాలీ బోల్తా

జి.మాడుగుల, న్యూస్‌టుడే: కొక్కిరాపల్లి ఘాటీలో మలుపు వద్ద బుధవారం ఓ ట్రాలీ అదుపుతప్పి బోల్తా పడింది. మలుపు తిరుగుతున్న సమయంలో ఒక్కసారిగా ఓ వైపునకు ఒరిగిపోయింది. ట్రాలీ పైభాగం విడిపోయి పక్కకు వెళ్లిపోయింది. ఏ మాత్రం ముందుకు వెళ్లున్నా లోయలోకి జారి భారీ ప్రమాదం జరిగేది. డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డాడు.

విడిపోయిన ట్రాలీ పైభాగం

కనీస వేతనం చెల్లించరూ..

పాడేరు, న్యూస్‌టుడే: ఏళ్ల తరబడిగా పనిచేస్తున్న ఆదివాసీ మాతృభాషా వాలంటీర్లకు కనీస వేతనం చెల్లించాలని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు చిట్టిబాబు డిమాండ్ చేశారు. పాడేరు ఐటీడీఏ కార్యాలయం ఎదురుగా బుధవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 676 మంది మాతృభాషా వాలంటీర్లుగా పనిచేస్తున్నారన్నారు. ప్రస్తుత నిత్యావసర సరకులు, ఇతరత్రా ధరలు పెరగడంతో కుటుంబపోషణకు చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సంఘ జిల్లా అధ్యక్షులు జగన్, వాలంటీర్లు చిన్ననమీ, మహేష్, కొండబాబు, బంగార్రాజు, జోగబాబు, రాజు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

దీక్ష శిబిరంలో ఆదివాసీ మాతృభాషా వాలంటీర్లు

మెహర్‌బాబా జయంతి వేడుకలు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: అవతార్ మెహర్‌బాబా 132వ జయంతి వేడుకలను బుధవారం భక్తులు ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండు వద్ద బాబా ఆలయంలో భక్తులు పూజలు చేశారు. మెహర్‌బాబా 44 ఏళ్లపాటు మౌనం పాటించి.. ప్రేమ, నిశబ్ద సందేశాన్ని అందించారని భక్తులు తెలిపారు. కమిటీ సభ్యులు తాటిపాకలు రమేష్, శెట్టి రమేష్, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి ఆలయంలో భక్తుల పూజలు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: విశ్వశాంతి, లోక కల్యాణార్థం సనాతన హిందూ ధర్మ పరిరక్షణకు ఈ నెల 26 నుంచి సంవత్సరంపాటు శ్రీరామ నామ జపం నిర్వహిస్తున్నట్లు కృష్ణాపురం ఆశ్రమ గురువు, భక్తులు తెలిపారు. సుమారు రెండు వందల గ్రామాల నుంచి భక్తులు రోజూ హాజరవుతారని పేర్కొన్నారు.

ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణకు వినతి

ముంచంగిపుట్టు, సీలేరు, న్యూస్‌టుడే: గిరిజన సహకార సంస్థలో ఒప్పంద విధానంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ కోరారు. అమరావతిలో బుధవారం గిరిజన సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి ఎంఎం నాయక్‌ను ఒప్పంద ఉద్యోగుల సంఘ నాయకులతో బుధవారం కలిశారు. సంస్థలో 15 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వం రూపొందించిన నిబంధనల ప్రకారం వారిని రెగ్యులర్ చేయాలని విన్నవించారు. త్వరలో అధిక సంఖ్యలో ఉద్యోగులు పదవీ విరమణ పొందనున్నారని, అనుభవం ఉన్న ఒప్పంద ఉద్యోగులను రెగ్యులర్ చేస్తే సంస్థకు మేలు జరుగుతుందన్నారు. సంఘ ప్రతినిధులు గోపాలరావు, బాలరాజు, గౌతమ్‌కుమార్, బుద్ధు, శ్రీదేవి, కళావతి, రవినాయక్, కృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

అమరావతిలో గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శితో మాట్లాడుతున్న శ్రావణ్‌కుమార్

బిల్లులు చెల్లించక ఇబ్బందులు

అరకులోయ, పట్టణం, న్యూస్‌టుడే: పీఎం జన్‌మన్ పథకంలో రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి పెంచిన రూ.లక్షను తక్షణమే విడుదల చేయాలని గిరిజన సంఘం నాయకులు భగత్‌రాం, రామారావు డిమాండ్ చేశారు. ఈనెల 27న నిర్వహించనున్న చలో ఐటీడీఏ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బస్కి పంచాయతీ గ్రామాల్లో ప్రచారం చేశారు. బిల్లులు చెల్లించక లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

మేడూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న గిరిజన సంఘం నాయకులు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పీఎం జన్‌మన్ గృహ బకాయిలు వెంటనే చెల్లించాలని ఆదివాసీ గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి డిమాండ్ చేశారు. చలో ఐటీడీఏను జయప్రదం చేయాలని కోరుతూ మేడూరు, రామారావుపాలెం, చోడిరాయి తదితర గ్రామాల్లో బుధవారం కరపత్రాలు పంపిణీ చేశారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ

అనంతగిరి, న్యూస్‌టుడే: పినకోట పంచాయతీలో రూ.26 లక్షల నిధులు దుర్వినియోగమయ్యాయన్న ఫిర్యాదుపై ఈఓపీఆర్డీ నర్సింగ్‌రావు బుధవారం విచారణ చేపట్టారు. కొన్ని పనులకు సంబంధించి ఎం బుక్ అందుబాటులో లేదని ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి సమాధానం ఇచ్చారు. ముందస్తు సమాచారం అందించినప్పటికీ సర్పంచి గణేష్ విచారణకు హాజరుకాకపోవడమేంటని తెదేపా నాయకుడు, ఫిర్యాదుదారుడు అప్పలకొండ, వైకాపా నాయకుడు నాగేశ్వరరావు, స్థానికులు ప్రశ్నించారు. గతంలో పనిచేసిన ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు సైతం హాజరు కాలేదని ఈఓపీఆర్డీ పేర్కొన్నారు. విచారణ నివేదికను డీఎల్‌పీఓకు అందించనున్నట్లు ఈఓపీఆర్డీ చెప్పారు.

ఫిర్యాదుదారులు, గ్రామస్థులతో మాట్లాడుతున్న ఈఓపీఆర్డీ

అసాంఘిక కార్యక్రమాలకు ఆస్కారం ఇవ్వొద్దు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆస్కారం ఇవ్వొద్దని గూడెంకొత్తవీధి ఎస్సై సురేష్ అన్నారు. ఆర్వీనగర్, ఎర్రవరం, బాడితపాకలు తదితర ప్రాంతాల్లో బుధవారం ఉదయం పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ద్విచక్రవాహనాల చోరీ, అనుమానితుల సంచారం, మత్తుపదార్థాల నిల్వలపై తనిఖీలు చేపట్టారు. అనుమానంగా ఎవరైనా గ్రామాల్లోకి వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.

ఎర్రవరంలో తనిఖీలు చేపడుతున్న గూడెంకొత్తవీధి పోలీసులు

చింతపల్లి క్యాంపులో ముమ్మర తనిఖీలు

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు పంచాయతీ చింతపల్లి క్యాంపులో బుధవారం తెల్లవారుజామున ఎస్సై యాసిన్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సీఆర్పీఎఫ్ బలగాలతో ఇంటింటినీ తనిఖీ చేశారు. ఇంటిలో ఉన్న ప్రతిఒక్కరి వివరాలు సేకరించారు. రికార్డులు లేని నాలుగు ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. ఎవరైనా అనుమానితులు సంచరిస్తే తమకు తెలియజేయాలని ఎస్సై కోరారు.

చింతపల్లి క్యాంపులో వివరాలు సేకరిస్తున్న ఎస్సై యాసిన్

(c) eenadu

రాజాధిరాజ వాహనంపై నృసింహస్వామి, అమ్మవార్లు

నారసింహాయ నమోనమః

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగోరోజైన బుధవారం స్వామిని శ్రీదేవి, భూదేవి సమేతంగా రాజాధిరాజ వాహనంపై కొలువుదీర్చి గ్రామోత్సవాన్ని అత్యంత వేడుకగా నిర్వహించారు. తొలుత స్వామివారికి శ్రీకృష్ణదేవరాయల ముఖమండపం వద్ద ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తజనులకు దర్శనం కల్పించారు.

ఇక మూణ్రోజులే..!
పింఛనుదారుల జీవన్‌ప్రమాణ్ సమర్పణకు ముగుస్తున్న గడువు

జిల్లాలో పింఛనుదారులు	25053
ఇప్పటివరకు పునరుద్ధరించినవి	23000
పునరుద్ధరించుకోవాల్సినవి	2053

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉద్యోగ విరమణ పొంది పింఛను పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల జీవన ప్రమాణపత్రం సమర్పణకు గడువు సమీపిస్తోంది. ఈ నెల 28న గడువు ముగియనున్న క్రమంలో విశ్రాంత ఉద్యోగులు అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది. ఈ పత్రాలను సమర్పించకుంటే పింఛను నిలిచిపోయే ప్రమాదం ఉందని అధికారులు చెబుతున్నారు. ఎక్కడ ఉన్నా ఆన్‌లైన్ విధానంలో జీవన్‌ప్రమాణ్ యాప్ సాయంతో పత్రం నమోదు చేసుకోవచ్చు. ఒకవేళ మంచానికి పరిమితమైన పింఛనుదారులైతే ఇంట్లో వారి సాయంతో యాప్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్‌ను ఆన్‌లైన్‌లోనే సమర్పించవచ్చు.

సంప్రదిస్తే సిబ్బందితో నమోదు చేయిస్తాం.. పింఛను పొందుతున్న వారు త్వరితగతిన జీవన్‌ప్రమాణ్ యాప్‌తో లైఫ్ సర్టిఫికెట్ నమోదు చేసుకోవచ్చు. మంచానికి పరిమితమై ఆన్‌లైన్‌లో చేసుకోలేని పరిస్థితి ఉంటే సమీపంలోని సబ్‌ట్రెజరీ కార్యాలయంలో సంప్రదిస్తే..సిబ్బందిని పంపి పింఛనుదారుల వేలిముద్రలు వేయించి లైఫ్ సర్టిఫికెట్ నమోదు చేయిస్తాం. **- ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా ఖజానా శాఖ ఉప సంచాలకులు**

మచ్చు పేరుతో మస్తు దోపిడీ

- రోజుకు రూ.12 లక్షల పైమాటే
- మోసపోతున్న మిర్చి రైతు

ఈనాడు, అమరావతి

కవర్లలో మిర్చి తరలింపు

మిర్చియార్డులో మచ్చు పేరిట దోపిడీకి అడ్డుకట్ట పడడం లేదు. యంత్రాంగం కళ్లెదుటే రైతన్నలు మోసపోతున్నా.. కళ్లప్పగించి చూడడమే తప్ప కట్టడికి ప్రయత్నించడం లేదు. ఏటా రూ.10 వేల కోట్ల లావాదేవీలు జరుగుతున్న యార్డులో కొన్నేళ్లుగా అనధికారికంగా ఈ దందా నడుస్తోంది.

దందా ఇలా.. మిర్చి టిక్కీలను కమీషన్ ఏజెంటు దుకాణంలో దింపిన తరువాత ఎగుమతి వ్యాపారుల తరఫు వ్యక్తులు బస్తా కోసి అందులోని మిర్చి నాణ్యత పరిశీలిస్తారు. వ్యాపారికి చూపించాలన్న పేరుతో మిరప లాట్ పరిమాణాన్ని బట్టి కిలో నుంచి మూడు కిలోల వరకు తీసుకెళ్తున్నారు. రైతులు అభ్యంతరం చెబితే.. సరకులో నాణ్యత లేదంటూ సదరు వ్యక్తులు వ్యాపారికి చెప్పి ధర తగ్గించేలా చేయడం.. కాయల్లో తేమ శాతం ఎక్కువగా ఉందని ఆరబెట్టాలంటూ తూకాలు వాయిదా వేయించడం చేస్తున్నారు. ఈ బాధలు పడలేక రైతులు సర్దుకుపోతున్నారు.

- మచ్చు తీయడానికి అనుమతి లేకపోయినా దందా ఆగడం లేదు.
- ప్రస్తుతం యార్డుకు రోజుకు సగటున 80 వేలకుపైగా బస్తాలొస్తున్నాయి. రోజుకు సగటున 4 వేల లాట్‌లు ఉంటున్నాయి. లాట్‌కు కిలోన్నర మచ్చు పేరుతో తీస్తే 6 వేల కిలోలు. ప్రస్తుతం కిలో సగటు ధర రూ.200. అంటే రోజుకు రూ.12 లక్షల వరకు రైతు నష్టపోతున్నాడు.
- సీజన్ మొత్తం ఇదే పరిస్థితి కొనసాగితే ఏటా రూ.కోట్లలో నష్టం వాటిల్లుతోంది.

లాట్ పరిమాణాన్ని అనుసరించి..

రైతు మిర్చిని తెచ్చినప్పుడు నాణ్యత ఆధారంగా రెండు నుంచి మూడు లాట్‌లు పెట్టుకుంటారు. 20 బస్తాల లాట్‌కు కిలో వరకు మచ్చు తీస్తారు. లాట్ పరిమాణం పెరిగే కొద్దీ మచ్చు పరిమాణం పెంచుతారు. ఇదంతా బహిరంగంగా జరుగుతున్నా.. యార్డులో సీసీ కెమెరాలున్నా.. యంత్రాంగం నిర్లక్ష్యం.. కొందరి సహకారంతో దోపిడీ నిరాటంకంగా కొనసాగుతోంది. మచ్చుకాయలు కొనుగోలు చేయడానికి బైపాస్‌లో వై జంక్షన్ దాటాక సర్వీసు రోడ్డులో ప్రత్యేకంగా దుకాణాలుండడం గమనార్హం.

ఇలా చేస్తే..

- పాలకవర్గం తక్షణమే స్పందించాల్సిన అంశాల్లో మచ్చు దోపిడీ ఒకటి.
- కమీషన్ ఏజెంట్లు, దిగుమతి వ్యాపారుల సహకారంతో అడ్డుకట్ట వేయాలి.
- ఒకవేళ మచ్చు తీసినా.. బయట విక్రయించకుండా అరికట్టాలి.
- సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తూ మచ్చు తీసినట్లు గుర్తించిన వెంటనే సదరు వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి.
- యార్డు నుంచి వెలుపలికి వెళ్లే అన్ని మార్గాల్లో మచ్చుకాయలు తీసుకెళ్లకుండా కాపలాదారులు కట్టడి చేయాలి.
- అధికారుల ఆకస్మిక తనిఖీల్లో పట్టుబడితే కఠినంగా వ్యవహరించాలి.
- తనిఖీల సమయంలో పట్టుబడిన మిర్చిని బహిరంగవేలం వేయాలి.

పేదల గూడు.. కష్టాలు చూడు..

- నత్తనడకన నిర్మాణం
- ఉగాదికి లక్ష్యం చేరుకోవడం గగనమే

ఈనాడు - అమరావతి

పేదల సొంతింటి కలను నెరవేర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి అదనపు సాయం అందిస్తున్నా.. నిర్మాణ ప్రగతి అంతంతమాత్రమే. ఉగాది నాటికి 22,952 ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వాలన్న లక్ష్యానికి సుదూరంగా నిలిచిపోవాల్సిన పరిస్థితి.

ఆనాడు:
- వైకాపా ప్రభుత్వంలో గుత్తేదారులకు ఇళ్ల నిర్మాణ బాధ్యతలు అప్పగించి... చేసిన పనికంటే అదనంగా సొమ్ము చెల్లించారు. అప్పట్లో వైకాపా నేతలు, ప్రజాప్రతినిధులు గుత్తేదారులుగా మారి ఇష్టారాజ్యంగా నిర్మించి అధికారులపై ఒత్తిడి తెచ్చి సొమ్ములు కాజేశారు.
- అప్పట్లో కమీషన్ల కోసం పెద్దఎత్తున ఇనుము, సిమెంట్ కొనుగోలు చేయడం.. వాటిని వృథాగా పడేయడంతో తుప్పుపట్టాయి. ఇప్పుడు వాటిని నిర్మాణాలకు వాడలేని పరిస్థితి.

పేరేచర్ల లేఅవుట్‌లో పేదల ఇళ్ల నిర్మాణాలు

నేడు:
- కూటమి ప్రభుత్వం వచ్చాక పేదల సొంతింటి కలను నెరవేర్చాలన్న లక్ష్యంతో బీసీ, ఎస్సీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు అదనంగా విడుదల చేస్తోంది.
- గత వైకాపా హయాంలో అవసరాలకు మించి స్టీల్, సిమెంట్ కొనుగోలు చేసి వృథాగా పడేయడంతో అవన్నీ లబ్ధిదారుల ఖాతాల్లోంచి మినహాయించుకున్నారు. దీంతో అదనపు సహాయం అందుతున్నా ఎక్కువ సొమ్ము వెచ్చించాల్సి రావడంతో నిర్మాణం పూర్తి చేయలేకపోతున్నారు.
- మరోవైపు గుత్తేదారులు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి.
- గృహనిర్మాణ సంస్థ ఇంజినీర్లు.. లబ్ధిదారులకు అన్నివిధాలా అండగా ఉండి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని చెబుతున్నా ప్రభుత్వ సాయం సరిపోకపోవడంతో ప్రగతి కనిపించడం లేదు.

పట్టణ ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న ఇళ్లు	23,037
- ఉగాది నాటికి పూర్తికావాల్సినవి	22,755
గ్రామీణ ప్రాంతాల్లో వివిధ దశల్లో ఉన్నవి	295
- ఉగాది నాటికి పూర్తి చేయాల్సినవి	197
డిసెంబరు 8 నుంచి ఫిబ్రవరి 16 వరకు పూర్తి చేయాల్సిన ఇళ్లు	9,906
- ఫిబ్రవరి 16 నాటికి పూర్తయినవి	989

ఒక్కటీ పూర్తి కాలేదాయే..

- కాకుమాను, పెదనందిపాడు మండలాలు, మంగళగిరి పట్టణంలో ఒక్క ఇల్లూ పూర్తికాలేదు.
- తాడికొండ, తెనాలి, ఫిరంగిపురం, గుంటూరు మండలాల్లో లక్ష్యంలో 5 శాతం లోపే పూర్తయ్యాయి.
- గుంటూరు తూర్పు మండలంలో లక్ష్యంలో 18 శాతమే పూర్తయ్యాయి.
- మిగిలిన మండలాల్లో పది శాతంలోపే ప్రగతి ఉంది.
- ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సమీక్షలు చేసి దిశానిర్దేశం చేస్తున్నా ఆశించిన స్థాయిలో ప్రగతి కనిపించడం లేదు.

4..5 తేదీల్లో మహిళా ఉద్యోగుల ఆటా పాటా
7న ఏపీ ఐకాస రాష్ట్ర స్థాయి మహిళా దినోత్సవం

కరపత్రాలతో బొప్పరాజు వెంకటేశ్వర్లు తదితరులు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో ఏపీ ఐకాస అమరావతి మహిళా విభాగం నేతృత్వంలో మార్చి మొదటి వారంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 4, 5 తేదీల్లో ఆట, పాట కార్యక్రమాలు ఉంటాయి. విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణ (మాంటిస్సోరి కళాశాల ప్రాంగణం)లో 7న రాష్ట్ర స్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించనున్నారు. విజయవాడ, గుంటూరు ప్రాంతాల్లోని ప్రధాన శాఖాధిపతి కార్యాలయాల్లోని మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఏపీ ఐకాస అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రెటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు, మహిళా విభాగ ఛైర్‌పర్సన్ పారే లక్ష్మి, సెక్రెటరీ జనరల్ పొన్నూరు విజయలక్ష్మి పిలుపునిచ్చారు. నగరంలోని రెవెన్యూ భవన్‌లో పారే లక్ష్మి, పొన్నూరు విజయలక్ష్మి, మహిళా విభాగ కోశాధికారి వి.ఎస్.లక్ష్మి, మహిళా విభాగ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ నిర్వహణ కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. బొప్పరాజు తదితరులు పాల్గొన్నారు. ఆట, పాటల్లోనూ, మహిళా దినోత్సవ కార్యక్రమంలోనూ పాల్గొనేందుకు ప్రభుత్వం ప్రత్యేక అనుమతి ఇచ్చిందని వారు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యాశిబిరాలు.. విజ్ఞానానికి ఆనవాలు..!

- వేసవి సెలవుల్లో సబ్జెక్ట్ ఫోరమ్స్ ఆధ్వర్యంలో తరగతులు
- 6 నుంచి 10వ తరగతి వరకు విద్యాశాఖ ప్రత్యేక ఏర్పాట్లు

ఈనాడు - అమరావతి

వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా విద్యాశాఖ ప్రత్యేక శిబిరాల నిర్వహణకు కసరత్తు చేస్తోంది. వీటి ద్వారా వచ్చే విద్యా సంవత్సరంలో సబ్జెక్టుల్లో ముందుగానే పట్టు సాధించే అవకాశం ఉందని భావిస్తోంది. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా గతేడాది రాష్ట్రంలో 4వ స్థానంలో నిలిచింది. ఈసారి మొదటి స్థానం సాధించాలన్న లక్ష్యంతో విద్యాశాఖ ప్రణాళిక అమలు చేస్తోంది. ప్రత్యేక యాక్షన్ ప్లాన్‌తో ముందుకెళ్తోంది. చదువుల్లో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక వసతి గృహాల్లో ఏర్పాట్లు చేయిస్తోంది. ఈసారి పదో తరగతి పరీక్షలకు 27 వేల మంది విద్యార్థులు హాజరుకానుండగా.. ఇందులో ప్రభుత్వ పాఠశాలలకు చెందినవారే 10,834 మంది ఉన్నారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా రోజూ ఒక్కో సబ్జెక్టుపై శిక్షణ ఇస్తున్నారు. ఈ తరహాలోనే ప్రస్తుతం 9వ తరగతిలో ఉన్న విద్యార్థులకు పదో తరగతికి సంబంధించి ప్రాథమిక అంశాలపై ముందుగానే పట్టు లభించేలా సాధన చేయించేందుకు సిద్ధమైంది.



ప్రత్యేక తరగతుల్లో విద్యార్థులు

ప్రత్యేక ఫోరమ్స్ ఏర్పాటు

ప్రస్తుతం 9వ తరగతి విద్యార్థులకు మార్చిలో సంవత్సరాంతపు పరీక్షలు పూర్తి కాగానే.. ఆసక్తి, చొరవ ఉన్న ఉపాధ్యాయులతో ప్రత్యేక ఫోరమ్స్ ఏర్పాటు చేశారు. వీటి ద్వారా వేసవి శిబిరాలు నిర్వహిస్తారు. క్రీడలు, వ్యాసరచన, చిత్రలేఖనం తరహాలో ఇవి ఏర్పాటవుతున్నాయి. ఉపాధ్యాయులు, దాతల సహకారంతో అల్పాహారం, భోజనం ఏర్పాట్లు చేయనున్నారు.

- **తొలి విడత తరగతులు:** ఏప్రిల్ 25 నుంచి మే 15 వరకు
- **మలి విడత:** జూన్ 1 నుంచి పాఠశాలలు ప్రారంభమయ్యేవరకు
- **సమయం:** ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు

పునాదులు బలపడేలా..

6 నుంచి 9వ తరగతి విద్యార్థుల కోసమూ ప్రత్యేక తరగతులు ప్రారంభిస్తున్నారు. తెలుగు, ఇంగ్లిష్, గణితంలో బేసిక్ అభ్యసన సబ్జెక్టు ఉపాధ్యాయ ఫోరమ్ ద్వారా నేర్పాలన్నది ఉద్దేశం. పాఠశాలల్లో మిగిలిపోయిన మధ్యాహ్న భోజన పథకం బియ్యంతో పిల్లలకు అల్పాహారం తయారు చేయించి అందివ్వాలని యోచిస్తున్నారు. ఈ అంశంపై ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి అభిప్రాయం తీసుకున్నారు.

పాల కేంద్రాల్లో తనిఖీలు

పట్నంబజారు, న్యూస్‌టుడే: గుంటూరు నగరంలోని పాల విక్రయ కేంద్రాల్లో బుధవారం ఆహార భద్రత నియంత్రణశాఖ అధికారులు తనిఖీలు చేశారు. రాజమహేంద్రవరం ఘటన నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు ముమ్మరం చేసినట్లు అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ నూతలపాటి పూర్ణచంద్రరావు తెలిపారు. అరండల్‌పేటలోని మాల్యాద్రి మిల్క్ సెంటర్‌లో పాల నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపినట్లు చెప్పారు. ల్యాబ్ నుంచి వచ్చే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. వ్యాపారులు లైసెన్సు లేని కవర్లలో పాలను ప్యాకింగ్ చేయరాదని సూచించారు. అలా చేస్తే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామన్నారు. విధిగా ప్యాకింగ్ తేదీ, గడువు తేదీ, బ్యాచ్ నంబరు, గరిష్ఠ చిల్లర ధర వివరాలతో లేబుల్స్ ఉండాలని స్పష్టం చేశారు. ఫుడ్ లైసెన్సు తప్పనిసరని చెప్పారు. నిబంధనలు పాటించని వారిపై కేసులు నమోదు చేసి, అపరాధరుసుం విధిస్తామని ఆయన స్పష్టం చేశారు. కొందరు వ్యాపారులు పాలల్లో వెన్నశాతం వచ్చేందుకు కల్తీలకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు అందాయన్నారు.

వైద్యాన్ని వృత్తిగా కాదు.. సేవగా చూడండి

కాటూరి వైద్యకళాశాల 22వ స్నాతకోత్సవంలో గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్

ఈనాడు, అమరావతి; న్యూస్‌టుడే, ప్రత్తిపాడు: వైద్య వృత్తికి నైతికత, కరుణ, అనుభూతి మూడు ప్రాథమిక స్తంభాలు. నైతికతతో పనిచేయడం, కరుణతో చికిత్స చేయడం ద్వారా రోగులు అనుభూతి చెంది మందుల కంటే వైద్యుడి మాటలు, ప్రవర్తనను ఎక్కువగా గుర్తించుకుంటారని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. రోగుల్లో పేదలు, ధనికులు ఉంటారని, తారతమ్యం లేకుండా వైద్యం అందించి వారందరి మన్నన పొందాలని పిలుపునిచ్చారు. బుధవారం గుంటూరులోని కాటూరి వైద్యకళాశాల 22వ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ వైద్యవిద్య పూర్తి చేసిన వారినుద్దేశించి కీలకోపన్యాసం చేశారు. వైద్యులు ఆధునిక ఆసుపత్రులతోపాటు గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో కూడా పనిచేయాలని, వైద్యాన్ని వృత్తిగా కాకుండా సేవగా భావించాలని పిలుపునిచ్చారు. గౌరవ అతిథిగా హాజరైన సంకురాత్రి ఫౌండేషన్ స్థాపకుడు డాక్టర్ చంద్రశేఖర్ సంకురాత్రి మాట్లాడుతూ రోగులు చెప్పే విషయాన్ని శ్రద్ధగా విన్న తర్వాతే వైద్యం అందించాలని సూచించారు. బంగారు పతకాలు సాధించిన విద్యార్థులకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ డిగ్రీ పట్టాలు పంపిణీ చేశారు. అంతకుముందు కాటూరి ఆసుపత్రిలో కార్డియాలజీ విభాగంలో క్యాథ్‌ల్యాబ్‌ను ప్రారంభించారు. కాటూరి వైద్యకళాశాల ఛైర్మన్ కాటూరి సుబ్బారావు, ఎండీ డాక్టర్ స్వైరారావు, కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్, ప్రిన్సిపల్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి పట్టా ప్రదానం చేస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్. వేదికపై చైతన్య, డాక్టర్ చంద్రశేఖర్, కాటూరి సుబ్బారావు, కిరణ్‌కుమార్

చదువులో 'బంగారాలు'

ఒడిశా రాష్ట్రానికి చెందిన శ్రుతిరేఖ పండా కళాశాల టాపర్‌గా నిలిచి ఐదు బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. దొంత వెంకటలక్ష్మీ సౌమ్యశ్రీ, నన్నపనేని శ్రీవినిత, తణుకు హేమశ్రీ రెండు చొప్పున బంగారు పతకాలను సాధించారు. సిగినం ప్రియదర్శిని, భూరెడ్డి హరిహర మణికంఠ, గుంటుపల్లి గౌతమ్, ముదావత్ కౌసల్య, బిక్కసాని హారిక, షరియా ఉప్పాటి ఒక్కోటి చొప్పున బంగారు పతకాలు అందుకున్నారు.

మానవత్వంతో సేవ చేస్తా
– శ్రుతిరేఖ పండా, ఒడిశా

ఆచార్యుల సహకారంతో ఎంబీబీఎస్‌లో ఐదు బంగారు పతకాలను సాధించా. ప్రతి రోజు అధ్యాపకులతో సందేహాలను నివృత్తి చేసుకుంటూ ప్రణాళిక ప్రకారం పరీక్షలకు సిద్ధమయ్యా. పీజీ పూర్తి చేసి మానవత్వంతో ప్రజలకు వైద్యసేవలందిస్తా.

అమ్మ ప్రోత్సాహంతో..
–ఉమామహేశ్వరి, రాజమహేంద్రవరం

నన్ను వైద్యురాలిగా చూడాలనేది అమ్మ కల. ఇందుకోసం కష్టపడి చదివించారు. ఆమె కలను నిజం చేయడం చాలా ఆనందంగా ఉంది. పీజీ చేసి గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవలందిస్తా.

పట్టుదలతో చదివాను
–షరియా ఉప్పాటి, హైదరాబాద్

చిన్నపిల్లల వైద్యురాలిగా సేవలు అందించాలనేది నా కల. నా తండ్రి 2020లో అనారోగ్య కారణంతో చనిపోయారు. ఏ కుటుంబం అలాంటి పరిస్థితులను ఎదుర్కోకూడదన్న పట్టుదలతో చదివి వైద్య విద్య పూర్తిచేశాను.

27న ఆయేషా శరీర అవశేషాల ఖననం

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే, తెనాలి టౌన్: ఆయేషామీరా శరీర అవశేషాలను ఖననం చేసేందుకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సీబీఐ అధికారులు గుంటూరు ఎస్పీ, తెనాలి తహసీల్దారును కోరారు. ఈ మేరకు విజయవాడలోని సీబీఐ కోర్టు ఆదేశానుసారం అధికారులకు బుధవారం లేఖలు అందజేశారు. ముస్లిం మతపెద్దలతో సంప్రదించి మృతురాలి శరీర అవశేషాలను తెనాలిలోని ఖబర్‌స్తాన్‌లో 27న ఖననం చేసేందుకు తల్లిదండ్రులు షంషాద్ బేగం, ఇక్బాల్ బాషాలు నిర్ణయించి.. కోర్టుకు తెలియజేశారు. రీపోస్టుమార్టం కోసం సీబీఐ స్వాధీనం చేసుకున్న శరీర అవశేషాలను 27న ఉదయం 10 గంటలకు ఆయేషా తల్లిదండ్రులకు అప్పగించనున్నట్లు ఇటీవల సీబీఐ కోర్టు న్యాయాధికారి ఉత్తర్వులిచ్చిన విషయం విదితమే. అదేరోజు మధ్యాహ్నం ఒంటి గంటలోపు ఖననం నిర్వహించనున్నారు. కోర్టు ఆదేశాలతో అంబులెన్స్‌లో అవశేషాలను తెనాలిలోని ఖబర్‌స్తాన్‌కు తరలించనున్నారు.

న్యాయవాదులు, విద్యార్థి, మహిళా సంఘాలు.. 'చలో తెనాలి' ఆయేషామీరా శరీర అవశేషాల ఖననం కార్యక్రమానికి విజయవాడ నుంచి న్యాయవాదులు, మహిళా, ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు భారీగా తెనాలి వెళ్లనున్నాయి. 19 ఏళ్లపాటు న్యాయపోరాటం చేసిన ఆయేషామీరా తల్లిదండ్రులకు మద్దతుగా.. ఈ నెల 27న కార్యక్రమం చేపట్టారు. ఆయేషామీరాకు ఆఖరి వీడ్కోలు కోసం దీనిని నిర్వహించనున్నారు. ఆరోజు కోర్టు నుంచి అంబేడ్కర్ విగ్రహం వద్దకు వెళ్లి.. అక్కడి నుంచి తెనాలి వెళ్లనున్నారు.

ముఖ్యమంత్రి న్యాయం చేస్తారనే ఆశతో ఉన్నాం
– షంషాద్ బేగం, ఇక్బాల్ బాషా (ఆయేషా తల్లిదండ్రులు)

మా కుమార్తె కేసులో సీబీఐతోపాటు.. అన్ని దర్యాప్తు సంస్థలు విఫలమయ్యాయి. ఘటన జరిగిన... వసతి గృహ వార్డెన్, ఇతర గదుల్లో ఉన్న వారు, సాక్ష్యాలు లేకుండా కేసును తారుమారు చేసిన అప్పటి అధికారులు... వీరిలో ఎవరినీ అరెస్టు చేయకుండా దర్యాప్తు ముగించారు. సీబీఐ కేసు తీసుకున్న తర్వాత న్యాయం జరుగుతుందని మాకు నమ్మకం కలిగినా.. అది కూడా నెరవేరలేదు. మా కుమార్తె హత్యకు గురైనప్పుడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు ఆనాడు మాకు ఎంతో మద్దతుగా నిలిచారు. ఆయన మహిళలను గౌరవిస్తారని ఆయనే న్యాయం చేస్తారని భావిస్తున్నాం. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌లను కలుస్తాం. హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించాలని కోరతాం. మా కుమార్తె హత్యకు గురైన డిసెంబరు 27న ఆయేషామీరా సంస్మరణ దినంగా ప్రభుత్వం ప్రకటించాలి. ఆమె పేరిట ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు, ఈ తరహా కేసుల్లో బాధితులను ఆదుకునే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తాం.

అవసరం తీరేలా.. ఆహ్లాదం పంచేలా..

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి, తాడేపల్లి నగరంలో మంత్రి నారా లోకేశ్ చొరవతో ప్రజలకు బహుళ ప్రయోజనాలు సమకూరే విధంగా చర్యలు చేపట్టారు. 'సెల్‌కాన్' సంస్థ సీఎస్‌ఆర్ నిధులతో ఐదు ప్రాంతాల్లో బయో టాయిలెట్లు ఏర్పాటు చేస్తున్నారు. వీటి ముందు భాగంలో కాఫీ కేఫ్, శీతల పానీయాలు, అల్పాహార విక్రయశాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే కాళీమాత ఆలయ ప్రాంతం, బస్‌స్టాండ్ కూడళ్లలో ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఎక్కడికి వెళ్లినా రూ.ఐదు నుంచి రూ.10 లేనిదే కాలకృత్యాల అవసరం తీరదు. కానీ ఈ టాయిలెట్స్‌ను ఉచితంగా వినియోగించుకునే సౌలభ్యం కల్పించారు. జనసంచారం ఎక్కువగా ఉన్న కూడళ్లలో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. దివ్యాంగుల సౌకర్యార్థం ర్యాంపు నిర్మించారు.

వెనక భాగంలో బయో టాయిలెట్లు

ముందు కాఫీ కేఫ్

మిర్చి రైతులకు భోజన పథకం నేటి నుంచి

- రేపటి నుంచి అల్పాహారం
- 'ఈనాడు' కథనానికి స్పందన

మిర్చియార్డు, న్యూస్‌టుడే: మిర్చి యార్డులో అన్నదాతలకు గురువారం నుంచి ఉచిత భోజన పథకం అమల్లోకి రానుంది. టెండర్ల ఖరారులో జాప్యం వల్ల ఈ ఏడాది పథకం ఆలస్యమైంది. 'మిర్చి రైతుకు అన్నం పెట్టేదెప్పుడు' శీర్షికన ఈ నెల 7న 'ఈనాడు' ప్రచురించిన కథనానికి స్పందించిన పాలకవర్గం, అధికారులు టెండరు ఖరారు చేసి గుత్తేదారుతో ఒప్పందం కుదుర్చుకున్నారు. భోజనం, అల్పాహారం రూ.88.25కే పెట్టేలా ఒప్పించారు. ఇందులో అల్పాహారానికి రూ.20, భోజనానికి రూ.68.25. గురువారం ఉదయం 11.30 గంటలకు యార్డు ఛైర్మన్ కుర్రా అప్పారావు, కార్యదర్శి చంద్రిక పథకాన్ని ప్రారంభిస్తారు. డైనింగ్ హాలును శుభ్రం చేయించారు. వంట సామగ్రి, ఫ్రిజ్‌ను సిద్ధం చేశారు. శుక్రవారం నుంచి అల్పాహారం కూడా పెడతారు.

సిద్ధమైన డైనింగ్ హాలు

నాణ్యత ప్రమాణాలు పాటించక పోయినా... మెను ప్రకారం వడ్డించకపోయినా ఒప్పందం రద్దు చేస్తామని అధికారులు చెప్పారు.

భోజనం మెనూ..

- స్వీట్, గుడ్డు, సరిపడినంత అన్నం, పప్పు, వేపుడు కూర, చట్నీ, సాంబారు, కూర, పెరుగు, అప్పడం, గొట్టాలు, చక్రాలు.
- అన్నం వండేందుకు బీపీటీ బియ్యం వినియోగించాలి.

అల్పాహారం...

- రోజూ రెండు ఇడ్లీలు పెద్దవి, చట్నీ, కారంపొడి
- సోమ, బుధ, శుక్రవారాల్లో కట్టె పొంగలి సాంబారుతో..
- మంగళ, గురువారాల్లో టామాటా బాత్
- రోజూ కప్పు టీ

రంజాన్ వేళలు

ఇఫ్తార్: (గురువారం) సాయంత్రం: 6.19
సహరి: (శుక్రవారం) ఉదయం: 5.10

ఇద్దరు డీఎస్పీల బదిలీ

గుంటూరు నేరవార్తలు: నగరంలో ఇద్దరు డీఎస్పీలు బదిలీ అయ్యారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు గ్రూప్-1 ద్వారా ఎంపికైన పలువురు పోలీసు అధికారులను బదిలీ చేస్తూ డీజీపీ హరీష్‌కుమార్‌గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. గుంటూరు పశ్చిమ డీఎస్పీ అరవింద్, సౌత్ డీఎస్పీ భానోదయలను పోలీసు ప్రధాన కార్యాలయంలో రిపోర్టు చేయాలని సూచించారు.

శనగలే కాదు.. పెసలు, మినుములూ కొంటాం

పెసలు క్వింటా రూ.8,767, మినుములు రూ.7,800

దుగ్గిరాల, న్యూస్‌టుడే: రైతులకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం వారిని ఆదుకునేందుకు చర్యలు చేపడుతోందని మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్, మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి చెప్పారు. బుధవారం ఆయన దుగ్గిరాల వచ్చారు. ప్రస్తుతం జిల్లాలో 8 కేంద్రాల్లో శనగలు కొంటున్నందున వాటిని నిల్వ ఉంచేందుకు సెంట్రల్ వేర్‌హౌస్ గోదామును డిప్యూటీ ఎంపీడీవో జవహర్‌లాల్‌నెహ్రూతో కలిసి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. శనగ రైతులెవరూ వ్యాపారుల మాటలకు మోసపోయి తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. ఒక్కొక్క రైతు వద్ద ఇంతే కొనాలనే పరిమితులు ఏమీ లేవని చెప్పారు. శనగలు క్వింటాకు రూ.5875కు కొంటున్నామని, ఇది బయట మార్కెట్‌తో పోలిస్తే రూ.800 నుంచి రూ.1000 అదనం అన్నారు. పెసర, మినుము కొనడానికీ ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని చెప్పారు. గతం కంటే కనీస మద్దతు ధర ఎక్కువగా చేసి ప్రకటించిందన్నారు. పెసర క్వింటా రూ.8767, మినుము క్వింటా రూ.7800 చొప్పున కొనుగోలు చేస్తారని చెప్పారు. ఏడీఏ అజయ్‌బాబు పాల్గొన్నారు.

దుగ్గిరాల సెంట్రల్ వేర్‌హౌస్‌లో గోదాము పరిశీలిస్తున్న నరసింహారెడ్డి, జవహర్‌లాల్‌నెహ్రూ, సీడబ్ల్యూసీ మేనేజర్ తదితరులు

తెనాలి టౌన్: తెనాలి మార్కెట్ యార్డులోని గోదాములను మార్క్‌ఫెడ్ మేనేజర్ నరసింహారెడ్డి, ఏడీఏ విజయబాబు, మండల వ్యవసాయాధికారి సుధీర్‌బాబు పరిశీలించారు.

భూసార పరీక్ష కేంద్రం నిర్మాణానికి అనుమతి

'ఈనాడు' కథనాలతో స్థలం సురక్షితం

ఈనాడు, అమరావతి

వ్యవసాయశాఖ స్థలం

గుంటూరు నగర శివారు నల్లపాడులోని వ్యవసాయశాఖ స్థలంలో భూసారపరీక్ష కేంద్ర నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఇందుకోసం వ్యవసాయశాఖ రూ.కోటి నిధులు విడుదల చేసింది. భవన నిర్మాణ బాధ్యతను కలెక్టర్.. పోలీసు గృహనిర్మాణ సంస్థకు అప్పగించారు. త్వరలోనే పనులు ప్రారంభంకానున్నాయి.

ప్రస్తుతం శిథిలస్థితిలో ఉన్న రేకులషెడ్డులో భూసార పరీక్ష కేంద్రం నిర్వహిస్తున్నారు. కొత్త భవనం అందుబాటులోకొస్తే అధునాతన సౌకర్యాలు సమకూరతాయి.

దాత ఆశయం నెరవేరుతున్న వేళ...

రెడ్డెం వెంకటప్పరెడ్డి విత్తనాల నిల్వ గోదాము నిర్మాణానికి విరాళంగా నల్లపాడు రెవెన్యూ పరిధిలో అంకిరెడ్డిపాలెంలో సర్వే నంబరు 8/'డి'లో పదిసెంట్ల స్థలాన్ని 1959లో కలెక్టర్‌కు రిజిస్ట్రేషన్ చేశారు. గోదాము నిర్మించి కొన్నాళ్లపాటు కొనసాగించాక కార్యకలాపాలు వేరే ప్రాంతానికి తరలించారు. ఎట్టకేలకు భూసారపరీక్ష కేంద్ర నిర్మాణం చేపడుతుండడంతో దాత ఆశయం నెరవేరినట్లయింది.

రూ.కోటితో ప్రతిపాదనలు

స్థలాన్ని ఆక్రమించేందుకు పలువురు ప్రయత్నించడంతో ఎప్పటికప్పుడు 'ఈనాడు' వెలుగులోకి తెచ్చింది. స్పందించిన వ్యవసాయశాఖ రెవెన్యూ, పోలీసు అధికారుల సహకారంతో రక్షణ చర్యలు తీసుకుంది. 2024 సెప్టెంబరు 22న 'రూ.2 కోట్ల స్థలం ఎవరికీ పట్టదా?' శీర్షికన 'ఈనాడు' ప్రచురించిన కథనానికి స్పందించిన జిల్లా వ్యవసాయాధికారి రూ.కోటి అంచనాతో భూసారపరీక్షల నిర్వహణ కేంద్రం ఏర్పాటుకు సవివర ప్రాజెక్టు నివేదికను వ్యవసాయశాఖ కమిషనర్ కార్యాలయానికి పంపించారు. ఇన్నాళ్లకు మోక్షం లభించింది.

(c) eenadu

జీజీహెచ్‌లో ఆరు ఫార్మసీ కౌంటర్ల ప్రారంభం

ఫార్మసీ కౌంటర్‌ను ప్రారంభిస్తున్న డీఎంఈ డాక్టర్ రఘునందన్

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో రోగులకు మందులు సత్వరం అందించేందుకు ఓపీకి అందుబాటులో ఆరు ఫార్మసీ కౌంటర్లను ఏర్పాటు చేశామని డీఎంఈ డాక్టర్ రఘునందన్ చెప్పారు. బుధవారం ఆయన వాటిని ప్రారంభించారు. నర్సింగ్ స్కూల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన స్మార్ట్ బోర్డును కూడా ప్రారంభించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమణ, సివిల్ సర్జన్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ బీవీరావు, ఫార్మసీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గర్భస్థ శిశువు మరణంపై విచారణ

ఇద్దరు మైనర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: ఇద్దరు మైనర్లు ద్విచక్ర వాహనంపై వెళుతూ ఏడు నెలల గర్భిణిని ఢీకొన్న ఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ నెల 24వ తేదీ ఉదయం తాడేపల్లి మండలం మెల్లెంపూడి గ్రామానికి చెందిన రజియా ఆమె కుటుంబ సభ్యులతో కలిసి ఆరోగ్య పరీక్షల కోసం మంగళగిరిలోని ఓ ప్రయివేటు వైద్యశాలకు వెళ్లేందుకు రోడ్డు దాటుతున్న క్రమంలో మంగళగిరి టిడ్కో గృహసముదాయానికి చెందిన ఇద్దరు బాలలు అతివేగంగా బైక్‌పై వస్తూ ఆమెను ఢీకొట్టారు. ఆమె కిందపడిపోవడంతో గర్భస్థ శిశువు మృతి చెందింది. ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఇద్దరు బాలలను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది. ప్రమాదవశాత్తు ఇద్దరు బాలలు మహిళను ఢీకొట్టారా? లేక మరేదైనా కారణం ఉందా అనే అంశంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. మహిళను కొద్ది దూరం ఈడ్చుకుంటూ వెళ్లడానికి గల కారణాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆమె మెడలో బంగారు గొలుసు తెగి కింద పడి ఉందని బాధితులు పోలీసుల దృష్టికి తీసుకొచ్చారు. ప్రమాదం వల్లే ఈ ఘటన జరిగిందా? మరేదైనా కారణం ఉందా అనే కోణంలోనూ ఆరా తీస్తున్నారు. గాయపడిన రజియా ప్రయివేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.

కెర్నల్స్ కొరత... బియ్యం కదలక...

రైస్ మిల్లుల్లో పేరుకుపోతున్న నిల్వలు

న్యూస్‌టుడే, కలెక్టరేట్

ఫోర్టిఫైడ్ కెర్నల్స్ కొరత రైసుమిల్లర్లకు ఇబ్బందికరంగా పరిణమించింది. పౌరసరఫరాల శాఖ సేకరించిన ధాన్యాన్ని మరపట్టి బియ్యంగా మార్చి ప్రభుత్వానికి ఇవ్వాలంటే కెర్నల్స్ కలపడం తప్పనిసరి. వీటి సరఫరా ఆగిపోవడంతో దాదాపు నెల రోజులుగా మిల్లుల్లోనే బియ్యం నిల్వలు పేరుకుపోయాయి. ప్రభుత్వానికి సీఎంఆర్ బియ్యాన్ని అందించడంలో విపరీతమైన జాప్యం చోటుచేసుకుంటోంది.

■ పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వం బియ్యంలో ఫోర్టిఫైడ్ కెర్నల్స్ కలిపి సరఫరా చేస్తుంటుంది.

■ 99 కిలోల బియ్యంలో... ఒక కిలో కెర్నల్స్ కలుపుతారు. మిల్లింగ్ సమయంలో కలపడం వల్ల బియ్యంతో సమానంగా కలిసిపోతాయి. అందువల్ల కెర్నల్స్ కలిపిన తరువాతే ప్రభుత్వం బియ్యాన్ని స్వీకరిస్తోంది.

■ ఇందులో ఐరన్, ఫోలిక్ ఆమ్లం, విటమిన్ బి12 వంటి పోషకాలుంటాయి. రక్తహీనత, పోషకాహార లోపాన్ని నివారించడానికి ప్రభుత్వం రేషన్, మధ్యాహ్న భోజన పథకాలకు ఈ బియ్యం సరఫరా చేస్తోంది.

సరఫరా లేక..

★ గతంలో రాష్ట్రంలోనే అనేక ప్రాంతాల నుంచి కెర్నల్స్‌ను సరఫరా చేసేవారు. ★ ప్రస్తుతం పొరుగు రాష్ట్రంలోని ఓ సంస్థకు ఆ బాధ్యత అప్పగించారు. ★ దాని ప్రతినిధులు నమూనాలను భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ)కు పంపించి ఆమోద ముద్ర తీసుకున్నాకే మిల్లర్లకు సరఫరా చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ పూర్తవడానికి ఎక్కువ సమయం పడుతోంది.

ఎక్కువ కాలం భద్రపరచడం భారమే...

ఫోర్టిఫైడ్ కెర్నల్స్‌ను కలిపిన తరువాతే మిల్లర్ల నుంచి ప్రభుత్వం బియ్యం తీసుకుంటుంది. అప్పుడు మాత్రమే వారికి వర్కింగ్ ఛార్జీలు మంజూరవుతాయి. ప్రస్తుతం మిల్లుల్లో నిల్వలు పేరుకుపోవడం వల్ల ఎక్కువకాలం భద్రపరచడం సాధ్యం కాదంటున్నారు మిల్లర్లు. రోజులు గడిచే కొద్దీ తరుగు సమస్య ఎదురవుతుందంటున్నారు. నాణ్యత దెబ్బతినే అవకాశం ఉందని చెబుతున్నారు.

గంజాయి బ్యాచ్ ఇబ్బంది పెడుతున్నారు..!

మహిళ ఫోన్‌కు తక్షణమే స్పందించి ఆ ప్రాంతానికి వెళ్లిన ఎమ్మెల్యే

స్థానికులతో మాట్లాడుతున్న మాధవి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: గుంటూరు బి.ఆర్. గార్డెన్స్‌లోని నిర్మానుష్య ప్రాంతంలో కొంత మంది యువకులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ స్థానికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అక్కడ నివసిస్తున్న ఒక మహిళ గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవికి ఫోన్ చేసి చెప్పారు. గార్డెన్స్ మూడో లైనులోని ఖాళీ స్థలంలో కొందరు ఆకతాయిలు చేరి గంజాయి తాగి ఇబ్బంది పెడుతున్నారని ఆ మహిళ మంగళవారం రాత్రి ఎమ్మెల్యేకి తెలిపారు. ఫోన్‌లో వివరాలు తీసుకున్న ఎమ్మెల్యే మాధవి వెంటనే ద్విచక్ర వాహనంపై స్వయంగా అక్కడకు చేరుకున్నారు. ఎమ్మెల్యే రాకను గమనించిన గంజాయి మత్తులో ఉన్న యువకులు అక్కడ నుంచి పరారయ్యారు. అనంతరం ఫిర్యాదు చేసిన మహిళ నుంచి ఎమ్మెల్యే మాధవి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా క్రమం తప్పకుండా గస్తీ నిర్వహించాలని ఎమ్మెల్యే పోలీసులకు సూచించారు. ఫోన్‌కాల్‌కు వేగంగా స్పందించి స్వయంగా సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించేందుకు చొరవ తీసుకున్న ఎమ్మెల్యే మాధవికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

పొరపాట్లు సరిదిద్దాం

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలోని పీజీ, బీఈడీ కళాశాలలో జరుగుతున్న పరీక్షల్లో తలెత్తిన పొరపాట్లను వెంటనే సరిదిద్దామని పీజీ పరీక్షల విభాగం సమన్వయకర్త ఆచార్య సుబ్బారావు తెలిపారు. అపార అనుభవం ఉన్న వారితోనే ప్రశ్నపత్రాలు తయారు చేయిస్తున్నామన్నారు. బయాలజీలో వచ్చిన పొరపాటు వెంటనే గుర్తించామని.. వాటికి సమాధానాలు రాయాలని.. మూల్యాంకన సమయంలో వాటికి న్యాయం చేస్తామని విద్యార్థులకు హామీనిచ్చారు. రేపల్లెలో రెగ్యులర్‌కు బదులు సప్లిమెంటరీ ప్రశ్నపత్రం వచ్చినట్లు గుర్తించామని.. కేవలం 20 నిమిషాల్లో ఆ పొరపాటు సరిచేశామని చెప్పారు. పరీక్షలు సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

మానసిక వికాసానికి పోటీలు దోహదం

కల్చరల్ ఫెస్ట్‌ను ప్రారంభిస్తున్న ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ ప్రతినిధులు, విజయ్ తిరుమల, విద్యార్థులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: విద్యార్థుల మానసిక వికాసానికి సాంస్కృతిక పోటీలు దోహదపడతాయని ఏపీ ఎస్ఆర్ఎం ఉపకులపతి ఆచార్య సతీష్ కుమార్ అన్నారు. బుధవారం అమరావతిలోని ఆ వర్సిటీ ప్రాంగణంలో 'ఇన్విటస్ 2026' పేరుతో విద్యార్థుల టెక్నో కల్చరల్ ఫెస్ట్ ప్రారంభమైంది. వర్సిటీ వీసీ సతీష్‌కుమార్, విద్యార్థి వ్యవహారాల విభాగం డైరెక్టర్ గురుప్రీత్ సింగ్ నారంగ్, రిజిస్ట్రార్ ప్రేమ్ కుమార్‌తో పాటు ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్విస్ రే కంపెనీ వైస్ ప్రెసిడెంట్ విజయ్ తిరుమల ఈ ఫెస్ట్‌ను ప్రారంభించారు. నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ కార్యక్రమంలో విద్యార్థులకు టెక్నికల్ పోటీలు, హై ఎనర్జీ షోలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. హ్యాకథాన్ కోడింగ్, ఫొటోగ్రఫీ, ఫ్యాషన్ షో తదితర అంశాల్లోనూ పోటీలు నిర్వహిస్తున్నామని స్టూడెంట్ వెల్ఫేర్ అసోసియేట్ డైరెక్టర్ రేవతి బాలకృష్ణ పేర్కొన్నారు. ఈ నెల 28న సాయంత్రం సినీ సంగీత గాయకుల మ్యూజికల్ షో ఉంటుందని వర్సిటీ ప్రతినిధులు తెలిపారు.

ఇంటర్వ్యూలకు 158 మంది హాజరు

ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న జేసీ అశుతోష్ శ్రీవాస్తవ

పట్టాభిపురం, న్యూస్‌టుడే: జిల్లాలో శారీరక విభిన్న ప్రతిభావంతులకు నిర్వహించిన ఇంటర్వ్యూలకు 158 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తున్న చేసుకున్న అభ్యర్థులకు ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా ఎంపిక కమిటీ బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించింది. జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు జరిగాయి. కార్యక్రమంలో కమిటీ సభ్యులైన డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి, సాంఘిక సంక్షేమశాఖ అధికారి చెన్నయ్య, జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి మురళీధర్, విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచాలకులు వెంకటరవణప్ప తదితరులు పాల్గొన్నారు.

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	72,040
అమ్మకాలు:	75,233
నిల్వలు:	23,140

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ.ల్లో)

334	13,500-21,000
నంబర్ 5	13,500-21,000
341	14,000-21,500

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	13,000-18,000
బాడిగ	14,000-21,000
దేవనూరు డీలక్స్	15,500- 21,500
ఆర్మూర్	13,000-16,500

ఏసీ కామన్ వెరైటీ

334	13,000-19,500
నెంబర్5	13,000-20,000
341	14,000- 20,500
సూపర్10	13,500-22,500

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	13,000-17,000
బాడిగ	14,000-20,500
తాలు	7500-11,000

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

డీపీఆర్‌సీ భవనం పనులు త్వరగా పూర్తి చేయండి

మొక్క నాటి నీరు పోస్తున్న సుశీల్‌కుమార్ లోహాని, చిత్రంలో కృష్ణతేజ, జ్యోతిబసు, హెనీ క్రిస్టినా తదితరులు

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం (డీపీఆర్‌సీ) భవనం పనులను త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని కేంద్ర పంచాయతీరాజ్‌శాఖ అదనపు కార్యదర్శి సుశీల్‌కుమార్ లోహాని అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన డీపీఆర్‌సీ భవనం పనులు పరిశీలించి అధికారులతో మాట్లాడారు. భవనం ఆకృతికి తగినట్లుగా నిర్మిస్తున్నారా? లేనిదీ? పరిశీలించారు. జిల్లా పరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు, పీఆర్ ఇంజినీరింగ్ అధికారులు వివరాలు తెలిపారు. సుశీల్‌కుమార్ లోహానీని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ, జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా సన్మానించారు.

క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ముగ్గురి అరెస్టు

తాడేపల్లి, న్యూస్‌టుడే: ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ముందుగా వచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ ఖాజావలి తమ సిబ్బందితో తాడేపల్లి మండలం పెనుమాక చేరుకున్నారు. అప్పటికే బెట్టింగ్‌కు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా వారిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. పెనుమాక గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు, మంగళగిరికి చెందిన దిలీప్, ఎర్రబాలేనికి చెందిన శ్రీకాంత్‌లను అరెస్టు చేసి..వారి నుంచి నాలుగు చరవాణులు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. దీనిపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి సుశీల్ కుమార్ లోహాని, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఎం. కృష్ణతేజలు అన్నారు. వెంగళాయపాలెం గ్రామ పంచాయతీని బుధవారం కేంద్ర, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సందర్శించారు. స్వచ్ఛ రథం పనితీరును పరిశీలించి గ్రామస్థులతో మాట్లాడారు. గ్రామ సచివాలయంలో 'స్వర్ణ పంచాయతీ' ద్వారా ఇంటి పన్ను, నీటి పన్నుల వసూళ్లను పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సత్వరం సేవలు అందించేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టిసారించాయని దానికి అనుగుణంగా బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలని సిబ్బందికి సూచించారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి జ్యోతీబసు, జిల్లా పంచాయతీ అధికారి నాగసాయికుమార్, ఎంపీడీవో బండి శ్రీనివాసరావు, సర్పంచి నల్లపాటి లలితకుమారి పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా క్రాంతికుమార్

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా విస్సా క్రాంతికుమార్ ఎన్నికయ్యారు. బుధవారం గుంటూరులోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాలకు విడివిడిగా కార్యవర్గాలు ఏర్పాటైనట్లు చెప్పారు. రాష్ట్ర అధ్యక్షుడిగా మాజీ ఎంపీ డాక్టర్ జి. సంజీవరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా తోటకూర బుచ్చిబాబుతోపాటు 20 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారన్నారు.

28న విభిన్న ప్రతిభావంతుల వినతుల స్వీకరణ

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలోని విభిన్న ప్రతిభావంతుల సమస్యలపై వినతుల స్వీకరణ కార్యక్రమం ఈనెల 28న జరుగుతుందని ఆశాఖ ఏడీ ఎన్.వెంకటరవణప్ప బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి నెలా 4వ శనివారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాలులో ఈ కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విభిన్న ప్రతిభావంతులకు సూచించారు.

సెక్యూరిటీ గార్డ్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: బాపట్ల ఓడరేవు లైట్‌హౌస్‌లో సెక్యూరిటీ గార్డ్ పోస్టులకు ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ఎక్స్-సర్వీస్‌మెన్ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా సైనిక సంక్షేమాధికారి ఆర్.గుణశీల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 50 సంవత్సరాల్లోపు వయసున్న మాజీ సైనికులు రెండు సెట్ల దరఖాస్తులను ఈనెల 27వ తేదీ లోపు గుంటూరులోని జిల్లా సైనిక సంక్షేమశాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఆంధ్ర తీర ప్రాంతంలోని 10 లైట్ హౌస్ స్టేషన్లలో విధులు నిర్వహించేందుకు ఆయుధ రహిత ఎక్స్-సర్వీస్‌మెన్ సెక్యూరిటీ గార్డ్స్‌గా ఒప్పంద ప్రాతిపదికన నియమించేందుకు చర్యలు చేపట్టారని వివరించారు.

27న నిధి ఆప్కే నికత్

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ఈనెల 27న నిధి ఆప్కే నికత్ నిర్వహిస్తున్నట్లు భవిష్యనిధి ప్రాంతీయ కమిషనర్-2 తానయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు ప్రతి నెలా 10వ తేదీన నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం 27వ తేదీకి మార్చినట్లు వెల్లడించారు. ఆరోజు సెలవయితే తర్వాత రోజు నిర్వహిస్తామన్నారు. ఉద్యోగులు, యజమానులు, పెన్షనర్లు పీఎమ్‌వీబీఆర్‌వై, ఈఈసి-2025, కెవైసీ, సెల్‌ఫోన్ నంబర్ సీడింగ్, యూఏఎన్ తదితర అంశాలపై తగిన చర్చలు జరుగుతాయన్నారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్టీఆర్, కృష్ణ, ఒంగోలు జిల్లాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. గుంటూరు ఆటోనగర్‌లోని ఏపీఐఐసీ భవనం పక్కన ఉన్న ఎల్ట్రానిక్స్ సిస్టమ్‌లో, కృష్ణా జిల్లా కేసరపల్లిలోని వరుణ్ ఆటో పార్కులో, ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం కేసీపీ లిమిటెడ్‌లో, బాపట్ల జిల్లా కర్లపాలెం పబ్లిక్ స్కూలులో, పల్నాడు జిల్లా సత్తెనపల్లి కాకతీయ కల్యాణ మండపంలో, చీరాల ఐటీసీ లిమిటెడ్‌లో జరుగుతుందని వివరించారు.

91.9FM Vijayawada

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

మరణంలోనూ ఆదర్శం

భాగ్యరాజు (పాత చిత్రం)

మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి ఎయిమ్స్ ప్రయోగశాలకు సీపీఎం నాయకుడు, సీఐటీయూ రాజధాని డివిజన్ కమిటీ కార్యదర్శి మంచికలపూడి భాగ్యరాజు(38) భౌతికకాయాన్ని బుధవారం సాయంత్రం ఆ పార్టీ నాయకులు అప్పగించారు. మంగళగిరి మండలం నిడమర్రు గ్రామానికి చెందిన ఆయన గత కొద్దిరోజులుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ విజయవాడలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, కార్యదర్శి వర్గ సభ్యుడు తులసీదాస్, జిల్లా కార్యదర్శి నేతాజీ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పాశం రామారావు, రాజధాని డివిజన్ కమిటీ కార్యదర్శి ఎం.రవి తదితరులు సందర్శించి నివాళులర్పించారు. భాగ్యరాజు లేని లోటు సీపీఎంకు తీరదని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు. నిడమర్రు నుంచి మంగళగిరి ఎయిమ్స్ వరకు భాగ్యరాజు భౌతికకాయంతో ప్రజాసంఘాలు, పార్టీ నాయకుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం భార్య, కుటుంబ సభ్యుల అనుమతితో భౌతికకాయాన్ని ఎయిమ్స్ ఆస్పత్రికి అందించారు.

ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు

కేకు కోస్తున్న వైద్యులు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: గత రెండేళ్లగా రోగుల సంరక్షణకే ప్రాధాన్యం ఇస్తూ ఆధునిక, అత్యుత్తమ వైద్య సేవలు అందించి ప్రజల నమ్మకాన్ని చూరగొన్నామని శ్రేష్ఠ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నాగార్జున గొట్టిపాటి అన్నారు. గుజ్జనగుండ్ల జేకేసీ కళాశాల రోడ్డులోని శ్రేష్ఠ హాస్పిటల్స్ రెండో వార్షికోత్సవం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ నాగార్జున మాట్లాడుతూ గుండె, నరాలు, అత్యవసర, ప్రసూతి, పిల్లల వైద్యంలో మెరుగైన సేవలు అందించామన్నారు. త్వరలోనే గుండె జబ్బులకు ఉపయోగపడే 128-స్లైస్ సీటీ స్కానర్, న్యూరో శస్త్రచికిత్సలకు ఆధునిక మైక్రోస్కోపులు, అత్యవసర సమయంలో వెంటనే సహాయం అందేలా ఎమర్జెన్సీ ఎస్ఓఎస్ సౌకర్యంతో మొబైల్ యాప్ అందుబాటులోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. 2025లో బెస్ట్ ఎమర్జింగ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ సర్వీస్ ఎక్సలెన్స్, కాలా దర్బార్ అవార్డు-2025 కైవసం చేసుకున్నామన్నారు. వార్షికోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఆరోగ్య అవగాహన పోస్టర్స్ పంపిణీ చేశామన్నారు. ఆసుపత్రి వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ యడ్లపల్లి లక్ష్మణస్వామి మాట్లాడుతూ ఆసుపత్రిలో వివిధ బీమా పథకాల ద్వారా చికిత్స అందిస్తున్నామన్నారు.

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

BUSINESS OFFER

Need Channel Partner in your area. no Investment required. ✆ 91777 21609.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

గుంటూరు మార్కెట్ నుండి 7 కిలోమీటర్ల దూరంలో పొత్తూరులో నేషనల్ హైవే దగ్గరలో 360 గజాలు, 7 1/2 సెంట్లు స్థలం అమ్మబడును. ✆ 95504 98827.

గుంటూరు 16వ డివిజన్లో వెంచర్. నారాకోడూరు వెళ్ళే రోడ్డుకి దగ్గర్లో 30||అ. రోడ్లు ఫెన్సింగ్ ఎంట్రన్స్ గేట్లు చ||గ|| రూ.13,500/- మాత్రమే. స్పాట్ ర. ✆ 83175 28192.

TO LET

COMMERCIAL

3000 చ||అ||ల కమర్షియల్ స్పేస్ బ్యాంకులకు/ హాస్పిటల్స్‌కు అద్దెకు ఇవ్వబడును. రిషీ వాల్యు హోమ్స్, జి.టి. రోడ్, ✆: 9394101244, 9390827957.

JOBS

URGENTLY Required "Computer Operators" (M/F) to work in Advocate Office in Guntur. ✆ 98663 04725, 94942 55324.

Wanted Civil Supervisor 3 to 5Yrs Exp, Chandrakala Infrastructures, Opp: Nagarjuna University. info@chandrakalainfra.com. ✆ 88855 01999.

TATA కంపెనీలో లైఫ్ అండ్ హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ మరియు టీమ్‌లీడర్లు కావలెను. మీ శ్రమకు తగిన ఆదాయం + ఫారిన్ ట్రిప్స్ కలవు. ✆ 9908985109.

గుంటూరు, ఆటోనగర్‌లో H.P. పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మేనేజర్, పంపు బాయ్స్/ గర్ల్స్ కావలెను. పార్ట్ టైమ్/ ఫుల్ టైమ్. 7799689889, 8074546302.

గుంటూరు - నారాకోడూరు ప్రముఖ కంపెనీ SO, సెక్యూరిటీ గార్డ్స్ 8H 14 వేలు - 10 వేలు 4 శెలవులు. ✆ 85209 77729, 85209 77759.

ప్రముఖ లోన్స్ ఏజెన్సీ నందు లోన్స్ చేయుటకు టెలికాలర్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 97014 79569, 80081 00872.

కొటక్ బ్యాంక్ అనుబంధ సంస్థకు రిటైర్డ్, VRS, స్టేట్ మరియు సెంట్రల్ ఎంప్లాయీస్, టీచర్స్, రియల్ ఎస్టేట్ వారు కావలెను. వ: 35-70, Q:10th, జీ: 12-15 వేలు ✆ 63041 81391

కావలెను. స్థానిక లక్ష్మీపురం 4వ లైన్ మాంటిస్సోరి స్కూల్ నందు పనిచేయుటకు వాచ్ మెన్ ఫ్యామిలీ (వసతి కలదు), ఆయమ్మలు కావలెను. ✆ 8121400100.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్లాస్ ఇన్‌ఛార్జ్‌స్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జ్‌స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతం: 14000/- నుండి 21000/- వరకు, వయస్సు: 22 సం||ల నుండి 45 సంవత్సరాల వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి వుండాలి. వివరాలకు: 89784 80429.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. జీతం: 13000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరాల పైన ఉండవలెను. వివరాలకు సంప్రదించవగలరు. ఫోన్: 91546 93478.

మంగళగిరి DGP ఆఫీస్ సమీపంలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. గార్డ్ 16,000/- PF&ESI కటింగ్ పోను. 10th, age 45లోపు ✆ 88019 53666

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జ్‌స్‌గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతం: 10000/- నుండి 13000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజన వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సం||ల పైన ఉండవలెను. వివరాలకు ✆ 9248733329.

DRIVERS

బెంజ్ మరియు ఫార్చ్యూనర్ కార్లు నడుపుటకు అనుభవం గల డ్రైవరు కావలెను. ✆ 93989 91579.

SECURITY GUARDS

గుంటూరు జిల్లా దాచేపల్లి నందు సిమెంట్ ఫ్యాక్టరీకై సెక్యూరిటీ గార్డ్స్,సె|| సూ" వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ కా.జీ: 19-30K. ఉచిత రూం, క్యాంటీన్. 95738 84686, 98492 07174

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. గుంటూరు లక్ష్మీపురం మెయిన్ రోడ్, 50 సం. వయసు, 12hr డ్యూటీ. జీతం 14000/-. ✆ 72880 04466.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

సుస్థిర నగరంగా అమరావతి నిర్మాణానికి ప్రణాళికలు

ఏడీబీ బృందంతో చర్చిస్తున్న సీఆర్డీఏ అధికారులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: అమరావతి భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా రాజధాని నగర అభివృద్ధికి ఏపీ సీఆర్డీఏ, ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ) బృందం మధ్య సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో కీలక చర్చలు జరిగాయి. ఈ నేపథ్యంలో అమరావతిలో బుధవారం ఐదుగురు సభ్యుల ఏడీబీ ఉన్నత స్థాయి ప్రతినిధుల బృందం పర్యటించింది. తొలుత ఉండవల్లి వద్ద కొండవీటి వాగు పంపింగ్ స్టేషన్, కృష్ణా నది కరకట్ట, ఈ-3, 9, 6 కారిడార్లు, జోన్ 3ఏ, ఈ-6, తుళ్లూరు రోడ్డు, ఈ-7, స్ట్రెచ్ జోన్ 2బి, ఎన్-16 వెంట గ్రావిటీ కెనాల్, ఈ-3, వెస్ట్ పార్కు రోడ్ కారిడార్లు అదేవిధంగా ఈ-12, ఎన్-9, ఈ-3 కీలక ఎలైన్‌మెంట్‌లను పరిశీలించి ఏపీ సీఆర్డీఏ కార్యాలయానికి బృందం చేరుకుంది. రాజధాని నగరంలో అమలు చేస్తున్న ప్రణాళికలు, మౌలిక సదుపాయాల అమలుకు పాటిస్తున్న విధానాలు, వరద నివారణ వ్యవస్థలు, దశలవారీగా చేస్తున్న అభివృద్ధి విధానాలను సీఆర్డీఏ అదనపు కమిషనర్ ఏ.భార్గవ తేజ వివరించారు. అమరావతిని సుస్థిరమైన నగరంగా తీర్చిదిద్దడంలో ట్రంక్ రోడ్లు, ల్యాండ్ పూలింగ్ స్కీం లేఔట్‌లు, సంస్థాగత జోన్లు, ప్రధాన రవాణా కారిడార్ల ప్రాముఖ్యతను తెలియజేశారు. ★ అనంతరం సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో ఏపీ సీఆర్డీఏ కమిషనర్ కె.కన్నబాబు, అదనపు కమిషనర్ భార్గవ తేజ నేతృత్వంలో ఏడీబీ బృందం వివరణాత్మక సమావేశం నిర్వహించారు. అమరావతి అభివృద్ధిని వేగవంతం చేయటానికి సంస్థాగత సమన్వయాన్ని బలోపేతం చేయటం, స్థిరమైన మౌలిక సదుపాయాల ప్రణాళిక, ఆర్థిక యంత్రాంగాలపై చర్చలు జరిగాయి. అమరావతిలో స్ట్రాటజీ ప్లానింగ్, రిసోర్స్ మొబిలైజేషన్ డైరెక్టర్ ఉమా అడుసుమల్లి, నోడల్ అధికారిణి లీగల్ పి.జయశ్రీ, సీఆర్డీఏ, ఏడీసీఎల్, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

★ ఈ పర్యటనలో ఏడీబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎల్.సత్య శ్రీనివాస్, సలహాదారు పొన్నురాజ్, ఇండియా రెసిడెంట్ మిషన్ కంట్రీ డైరెక్టర్ మియో ఓకా, ప్రిన్సిపల్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషలిస్ట్ సంజయ్ దివాకర్ జోషి, సీనియర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ అర్బన్ అశ్విన్ హోసూర్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

భవనం పైనుంచి పడి ఎలక్ట్రీషియన్ మృతి

తాడేపల్లి, న్యూస్‌టుడే: కుటుంబానికి చేదోడుగా ఉన్న కొడుకు ఇక లేడనే విషయం ఆ తల్లిదండ్రులను తీవ్రంగా కలిచివేసింది. తాడేపల్లి పోలీసులు తెలిపిన వివరాలు మేరకు తాడేపల్లి బైపాస్ రోడ్డులోని ఓవాణిజ్య భవనం నాలుగో అంతస్తు నుంచి కిందపడి రమేష్(42) తీవ్రంగా గాయపడ్డాడు. ఎయిమ్స్ వైద్యశాలకు తరలించగా అప్పటికే అతడు మృతి చెందినట్లుగా వైద్యులు తెలిపారు. విజయవాడ సమీపంలోని కండ్రికకు చెందిన రమేష్ ఎలక్ట్రికల్ పనుల కోసం గత నాలుగు రోజులుగా తాడేపల్లిలో పనిచేస్తున్నారు. మంగళవారం ఉదయం పనిచేస్తూ కింద పడి మృతిచెందాడు. ఈ విషయాన్ని అక్కడ పనిచేసే దాసు అనే వ్యక్తి ద్వారా తల్లి భ్రమరాంబ తెలుసుకుని ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పని చేసే చోట ముందస్తు భద్రతా చర్యలు లేకపోవడం వల్లే ఈ ఘటన జరిగిందని బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఇద్దరు ఎంపీడీవోల బదిలీ

జిల్లాపరిషత్తు (గుంటూరు): రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ఉమ్మడి గుంటూరు జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు ఎంపీడీవోలను బదిలీ చేస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీపీఎస్సీ గ్రూప్-1లో నియమితులైన డిప్యూటీ కలెక్టర్లు, ఎంపీడీవోలతోపాటు ఇతర కేటగిరీల అధికారులను కోర్టు ఆదేశాలతో ఆయా శాఖల ఉన్నతాధికారులు వెనక్కి పిలిచారు. పల్నాడు జిల్లా వినుకొండ ఎంపీడీవో పల్లెల పుట్టారెడ్డి, బాపట్ల జిల్లా చుండూరు ఎంపీడీవో నెమలికంటి సుదీప బదిలీ అయ్యారు. వారిని ఆయా మండలాల్లో విధుల నుంచి రిలీవ్ చేస్తూ జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు ఉత్తర్వులు జారీ చేశారు. ఫోకల్ పోస్టుల్లో పనిచేస్తున్న ఎంపీడీవోలను నాన్-ఫోకల్ పోస్టుల్లో పోస్టింగ్ ఇవ్వనున్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, రిటైల్ ధర - 157, చికెన్ విత్‌స్కిన్ - 228, చికెన్ స్కిన్‌లెస్ - 259.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -130 రిటైల్ ధర 157 చికెన్ విత్ స్కిన్ - 228 చికెన్ స్కిన్‌లెస్ - 259.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 145, 151, 165 చికెన్ విత్ స్కిన్ - 280 చికెన్ స్కిన్‌లెస్ - 290.

ఇన్నర్ రింగ్‌రోడ్ కేసుపై న్యాయపోరాటం చేస్తా: మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే : ఇన్నర్ రింగ్‌రోడ్ కేసుపై తాను న్యాయపోరాటం చేస్తానని గుంటూరు జిల్లా మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఆయన విజయవాడ ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. 2022, ఏప్రిల్‌లో తాను ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సీఐడీ కేసు నమోదు చేసిందని తెలిపారు. ఈ నెల 27వ తేదీన కోర్టుకు వచ్చి అభ్యంతరాలు చెప్పాలని తనకు సమన్లు జారీ చేసినట్లు వెల్లడించారు. ఇన్నర్‌రింగ్ రోడ్ కేసులో భారీ అవినీతి జరిగిందని.. 2014లో తెదేపా ప్రభుత్వం వచ్చినప్పటికే పారిశ్రామికవేత్త లింగమనేని రమేష్ గుంటూరు జిల్లా కాజ, నంబూరు, మంగళగిరి, కాకాని ప్రాంతాల్లో 350 ఎకరాలు కలిగి ఉన్నారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, లింగమనేని రమేష్‌లు పక్కా ప్లాన్‌తోనే ఈ భూములకు అతి దగ్గరగా వెళ్లేలా ఇన్నర్ రింగ్‌రోడ్ డిజైన్ చేశారని ఆయన ఆరోపించారు. తప్పుడు ఫిర్యాదు అని చెప్పి ఇప్పుడు కేసు మూసివేయడం అన్యాయమన్నారు. ఈ కేసులో తనకు న్యాయం జరగకపోతే హైకోర్టును ఆశ్రయిస్తానని రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

తెనాలి

•తెనాలి •పొన్నూరు

రామలింగేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

చేబ్రోలు, న్యూస్‌టుడే: గుండవరంలో గంగా పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ.. దేవాలయ నిర్మాణానికి క్రెడిట్ గ్యారంటీ ఫండ్(సీజీఎఫ్) నిధుల కింద రూ.44 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఆలయ నిర్మాణ పనులకు రూ.23.5 లక్షలు అందజేసిన దాత గోపిశెట్టి కోటేశ్వరరావు దంపతులను అభినందించారు.

పూజ చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

మోహన రంగనాయకస్వామి కల్యాణ వేడుకలు

చేబ్రోలు, న్యూస్‌టుడే: శ్రీరంగపురంలోని శ్రీదేవి భూదేవి సమేత మోహన రంగనాయకస్వామి కల్యాణ ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఎమ్మెల్యే నరేంద్రకుమార్ బుధవారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో చేబ్రోలు, వడ్లమూడి గ్రూపు దేవాలయాల ఈవోలు వినయ్‌కృష్ణ, నరసింహారావు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)

అత్యధికం: 7000
అత్యల్పం: 5500
సగటు: 6200

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

స్పందన: వాహనాల తొలగింపు.. తెనాలి పట్టణంలోని వహాబ్ రోడ్డు నుంచి పాత సత్యనారాయణ థియేటర్ రోడ్డుకు దారి తీసే వీధి మలుపు వద్ద పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిపి ఉంచుతున్నారు. ఈ సమస్యపై 'ఈనాడు'లో ఈ నెల 12న 'అడ్డదిడ్డంగా వాహనాల నిలిపివేత' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన వన్‌టౌన్ సీఐ మల్లికార్జునరావు వాహనాలను తొలగించారు. ప్రతి రోజూ పెట్రోలింగ్ సమయంలో పర్యవేక్షణ చేయాలని సిబ్బందికి సూచించారు.

కాలువ ఒడ్డు శుభ్రం.. తెనాలి మండలం నందివెలుగు కాలువ ఒడ్డున భారీగా వ్యర్థాలు పేరుకుపోవడం, కొందరు నిప్పు పెట్టడం వల్ల పొగతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై 'ఈనాడు' ఈ నెల 16న 'మసక బారుతున్న నందివెలుగు' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన పంచాయతీ అధికారులు జేసీబీ, లారీలతో వ్యర్థాలు తరలించారు. చెత్త వేస్తే చర్యలు తీసుకుంటామని వివరించారు. ◆ తెనాలి నందులపేటలో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మున్సిపల్ అధికారులు మరమ్మతులు చేశారు. ◆ తెనాలి రామలింగేశ్వరపేటలో ప్రధాన మురుగు కాలువలో పూడికతో నిండిపోయాయన్న ఫిర్యాదుతో పూడికలు, అడ్డంకులు తొలగించారు. – న్యూస్‌టుడే, తెనాలి టౌన్

? తెనాలి మారీసుపేట మఠం బజారులో కాలువలు పూడికతో నిండిపోయి, మురుగు పారుదల లేదు. దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. **- బాషా, స్థానికుడు** ? తెనాలి బుర్రిపాలెం రోడ్డు పాలాద్రి కాలువ వెంట వ్యర్థాలను తెచ్చి పడేస్తున్నారు. **- నారాయణమూర్తి, బుర్రిపాలెం రోడ్డు** ? తెనాలి పట్టణ చినరావూరు డొంకలో వీధి దీపాలు వెలగడం లేదు. **- భాస్కర్, స్థానికుడు**

✔ కాలువల్లో పూడికలు తొలగిస్తాం. వ్యర్థాలు తరలిస్తాం. వీధి దీపాల మరమ్మతులు సత్వరం పూర్తి చేయిస్తాం. **- పై ప్రశ్నలకు మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు సమాధానాలు ఇచ్చారు.** - న్యూస్‌టుడే, తెనాలి టౌన్

ఉపాధి హామీ.. నూతన ఒరవడి..

కొల్లిపర, న్యూస్‌టుడే

ఉపాధి పేరులోనే కాదు, పనుల్లోనూ నూతన ఒరవడి మారింది. కొనసాగుతున్న వందలాది పనులకు ముగింపు పలికారు. జీరామ్‌జీ పనుల ఎంపికలో ప్రాధాన్య క్రమం ఎంచుకుంటున్నారు. గ్రామానికి ఉపాధి పనుల ఎంపిక సంఖ్యను పదికి పరిమితం చేశారు. ఆన్‌లైన్‌లో కొత్త పనులు నమోదు చేయాలంటే చేస్తున్న పనికి ముగింపు పలకాలి. ఏళ్లుగా కొనసాగుతున్న పనులను ఆన్‌లైన్ నుంచి పూర్తిగా తొలగించారు.

గతేడాది కాలంలో చేసిన పనులు...

మండలం	గ్రామాలు	జాబ్ కార్డులు	పని దినాలు	తొలగించిన పనులు	నూతన పనుల ఎంపిక
తెనాలి	18	9338	116529	2137	180
కొల్లిపర	20	8847	119778	1691	200

పని కొందరికే

తెనాలి, కొల్లిపర మండల పరిధిలో రెండేళ్లలో ఉపాధి పనులు గణనీయంగా తగ్గాయి. సిబ్బంది నిర్లక్ష్య వైఖరి, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం ముఖ్య కారణాలు.

● **తెనాలి మండల పరిధిలో** 2024 ఆర్థిక సంవత్సరంలో 122 మందికి.. 2025లో 84 మందికి, 2026లో 63 మందికి మాత్రమే వందరోజుల పని చూపించారు.

● **కొల్లిపర మండలంలో** 2024 ఆర్థిక సంవత్సరంలో 160 మందికి.. 2025లో కేవలం 15 మందికి, 2026లో 13 మందికి మాత్రమే వందరోజుల పని దొరికింది.

● రోజుకు రూ.307 పొందాల్సిన కూలీలు సగటున రూ.243 నుంచి రూ.267 మాత్రమే పొందుతున్నారు. అన్నవరపులంక, అత్తలూరివారిపాలెం, చక్రాయపాలెం, బొమ్మువానిపాలెం గ్రామాల్లో ఉపాధి పనులు చేపట్టలేదు. సంబంధిత గ్రామాల కూలీలు ఉపాధి పనుల కోసం ఎదురు చూస్తున్నారు.

125 రోజుల లక్ష్యం

ఉపాధి పనుల స్వరూపాన్ని ప్రభుత్వం మార్చింది. 125 పనిదినాలు చూపాలన్నది లక్ష్యం. ఈ క్రమంలో గతంలో కొనసాగుతున్న పనులకు ముగింపు పలికారు. గ్రామాభివృద్ధిలో భాగమైన పనులకు ప్రాధాన్యం ఇస్తున్నాం. ఆన్‌లైన్‌లో 20 పనులకు మాత్రమే అవకాశముంది. ఒక పని పూర్తిచేస్తే కొత్త పని నమోదు చేసుకోవచ్చు. పనుల సంఖ్య తగ్గడంతో పర్యవేక్షణ సులభతరం అవుతుంది.

– వెంకయ్య, ఏపీవో, కొల్లిపర

నూతన భవన నిర్మాణ సముదాయాల పరిశీలన

కొల్లిపర, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కుంచవరం గ్రామంలో రూ.32 లక్షల ఉపాధి హామీ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న పంచాయితీ భవన నిర్మాణ పనులను మినిస్ట్రీ ఆఫ్ పంచాయితీరాజ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా (ఎంవోపీఆర్) అడిషనల్ కార్యదర్శి అశోక్‌కుమార్ బుధవారం పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఎం.కృష్ణతేజ, ఎస్ఈ జి.శ్రీనివాసులు, డీపీవో సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న అశోక్‌కుమార్

ఆయిల్‌పామ్ సాగుతో మరింత ఆదాయం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఆయిల్‌పామ్ సాగుతో స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చని, కొత్తగా సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం రాయితీ అందిస్తుందని డీహెచ్‌వో రవీందర్ బాబు తెలిపారు. తెనాలి మండలం అంగలకుదురులో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన రైతులతో మాట్లాడారు. పలు సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. తెనాలి ఉద్యాన వన విభాగ అధికారిణి శ్రీనిత్య, వరదరాజు, మస్తాన్ వలి, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీహెచ్‌వో రవీందర్ బాబు

గుత్తేదారులపై ఆగ్రహం

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: 'వ్యర్థాల బయో మైనింగ్ ప్రారంభం సందర్భంగా వీటి మొత్తం పరిమాణం లక్ష మెట్రిక్ టన్నులని చెప్పారు.. ఇంకా 50 వేల మెట్రిక్ టన్నుల నిల్వ ఉండని చెప్పడం ఏంటని' గుంటూరు మున్సిపల్ ఆర్డీ సూర్యదేవర హరికృష్ణ గుత్తేదార్లను ప్రశ్నించారు. ఆయన బుధవారం తెనాలి మున్సిపాలిటీ కంపోస్టు యార్డులో తనిఖీలు నిర్వహించారు. ఒక పెద్ద అద్దె కాంపాక్టర్, ఏడు మున్సిపల్ కాంపాక్టర్లు ఉండి ఇంకా యార్డులో ఎందుకు నిల్వ ఉంచుతున్నారని ఆయన మున్సిపల్ అధికారులను నిలదీశారు. బయోగ్యాస్ ప్లాంటు, వీధి కుక్కల సంతానోత్పత్తి నియంత్రణ శస్త్రచికిత్స కేంద్రం, కొబ్బరి బొండాలతో పీచు తయారీ యూనిట్, మానవ మల వ్యర్థాల శుద్ధి ప్లాంటును మరమ్మతులు చేయించి వినియోగంలోకి తేవాలని ఆయన సూచించారు. మార్చి 15 నాటికి బయో మైనింగ్ చేసిన వ్యర్థాలను తొలగించాలని పేర్కొన్నారు. మిగిలిన పనులకు టెండర్ పిలిచారని ఆయన వివరించారు.

యంత్రాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ ఆర్డీ హరికృష్ణ

అంతరిక్ష రంగంలోని అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలి

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: అంతరిక్ష రంగంలో అనేక అవకాశాలున్నాయని.. యువత వాటిని అందిపుచ్చుకోవాలని తిరువనంతపురంలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆచార్యులు రామారావు పేర్కొన్నారు. బుధవారం ఏఎన్‌యూ ఇంజినీరింగ్ కళాశాలలోని ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు 'అంతరిక్షంలో అవకాశాలు' అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో రామారావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇంజినీరింగ్ విద్యార్థులు అంతరిక్ష రంగంలోని నైపుణ్యాలపై పట్టు సాధించాలన్నారు. ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్, ఈసీఈ విభాగాధిపతి దావులూరి అఖిల జాన్, డాక్టర్లు ప్రతిభ, ధనలక్ష్మి, ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమంలా సభ్యత్వ నమోదు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉద్యమంలా సాగాలని, పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అన్ని వర్గాల ప్రజలు సభ్యత్వం తీసుకునేలా చూడాలని గుంటూరు జిల్లా సభ్యత్వ నమోదు సమన్వయకర్త, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ పిలుపునిచ్చారు. తెనాలిలోని కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. అత్యధిక నమోదులతో తెనాలి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, తోటకూర వెంకట రమణారావు తదితరులు మాట్లాడారు. పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

ప్రసంగిస్తున్న హరిప్రసాద్

స్త్రీ శక్తి పురస్కారానికి ఎంపిక

తెనాలి (కొత్తపేట): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్త్రీశక్తి పురస్కార ప్రదాన కార్యక్రమం వచ్చే నెల 8న విజయవాడ బాలోత్సవ భవనంలో నిర్వహించనున్నట్లు విశ్వసాహితీ కళావేదిక ఫౌండర్ కేరామాని ప్రకాశరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్త్రీశక్తి పురస్కారానికి తెనాలి మెప్మా ఆర్పీ ఆళ్ల సుజాత ఎంపికయ్యారని చెప్పారు. ఈ మేరకు ఆమెకు ఆహ్వానం అందించిన తెలిపారు.

రోగులకు మెరుగైన సేవలు అందించండి

కొల్లిపర, న్యూస్‌టుడే: ఆరోగ్య సేవలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని డీసీహెచ్‌ఎస్ డాక్టర్ బి.వి.రంగారావు అన్నారు. బుధవారం కొల్లిపర సామాజిక ఆరోగ్య కేంద్రం రికార్డులు, వైద్యుల హాజరు, ఓపీలు పరిశీలించారు. రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఆరోగ్యశ్రీ పథకం గురించి రోగులకు వివరించాలని తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందిన వారి వివరాలను విధిగా రికార్డుల్లో నమోదు చేయాలని చెప్పారు. రోగులతో మాట్లాడి వైద్యసేవలపై ఆరా తీశారు. ఆసుపత్రి కాన్పులపై సిబ్బంది దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. వైద్యాధికారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న వైద్యాధికారి రంగారావు

పీజీ పరీక్ష కేంద్రాల తనిఖీ

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఏఎన్‌యూలోని పీజీ పరీక్ష కేంద్రాలను పరీక్షల విభాగం సమన్వయకర్త ఆచార్య సుబ్బారావు తనిఖీ చేశారు. పరీక్షల విధుల్లో ఒకరి బదులు మరొకరు ఉండటాన్ని గుర్తించిన ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ఇలాంటి తప్పులు జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమస్యలుంటే తన దృష్టికి తీసుకు రావాలని చెప్పారు.

జవాబు పత్రాలు పరిశీలిస్తూ..

ఆధునిక భారతంలో యువత పాత్ర కీలకం

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: అభివృద్ధి చెందుతున్న భారతదేశంలో యువత పాత్ర కీలకమని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ అన్నారు. కేంద్ర యువజనశాఖ ఆధ్వర్యంలో ఏఎన్‌యూలో నిర్వహించిన యువ సమ్మేళనం ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యువత అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం, నైపుణ్యాలు పెంచుకోవడం, నూతన సాంకేతిక అంశాలపై దృష్టి సారించాలని వీసీ సూచించారు. మై భారత్ గుంటూరు జిల్లా ఉప సంచాలకులు డాక్టర్ కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ.. సంస్కృతి, ఉపాధి, సాంకేతిక అంశాలు, జానపద ప్రదర్శనలతో కార్యక్రమం ఉత్సాహంగా ముగిసిందన్నారు. సమ్మేళనంలో పాల్గొన్నవారికి ధ్రువపత్రాలు అందజేశారు. ఏఎన్‌యూ ఓఎస్‌డీ రవికుమార్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య దివ్యతేజోమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్

హిజ్రాలకు కౌన్సెలింగ్

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: నూతనంగా ఏర్పాటు చేసిన కార్యాలయం వద్దకు గుంపుగా వెళ్లి రూ.50 వేలు డిమాండ్ చేసి రూ.5 వేలు వసూలు చేశారని హిజ్రాలపై అందిన ఫిర్యాదుతో సీఐ సాంబశివరావు బుధవారం వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు.

నమో వేంకటేశాయ..

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: పెదవడ్లపూడి గ్రామ వేంకటేశ్వరస్వామి ఆలయ 11వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. 26వ తేదీ వరకు ఉత్సవాలు కొనసాగుతాయని కమిటీ అధ్యక్షుడు జొన్నలగడ్డ రామయ్య తెలిపారు. గురువారం ఉదయం గరుడ గ్రామోత్సవం, వాహన సేవ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి మంత్రి నారా లోకేశ్ 800 కిలోల బియ్యాన్ని వితరణగా ఇచ్చారన్నారు. సాయంత్రం 5 గంటలకు తెప్పోత్సవం ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

అడ్డదిడ్డంగా రాకపోకలు.. ప్రజలకు అవస్థలు

పట్టణ పరిధిలోని ముత్తింశెట్టిపాలెం నుంచి నాలుగు వరుసల విజయవాడ, రేపల్లె రహదారికి వెళ్లే మార్గంలో వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం లేదు. దీంతో ఎదురెదురుగా వాహనాలు వస్తుండడంతో తరచూ ట్రాఫిక్ నిలిచిపోతుందని ప్రయాణికులు వాపోతున్నారు. ట్రాఫిక్ పోలీసులు ఈ రోడ్డులో ఎలాంటి నియంత్రణ బోర్డులు ఏర్పాటు చేయక పోవడంతో వాహనాదారుల ఇష్టారాజ్యంగా మారిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, తెనాలి (కొత్తపేట)**

మురుగు దుర్గంధం

స్థానిక జిల్లా ఆసుపత్రి రహదారిలో గల బృందావనం ఫర్నిచర్ దుకాణం పక్క రోడ్డులోని మురుగు నీటి కాలువలు శుభ్రం చేయక రంగు మారి దుర్గంధం వ్యాపిస్తుందని స్థానికులు వాపోతున్నారు. దీనికి తోడు దోమల బెడద ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి పారిశుధ్య సిబ్బందితో కాలువలు బాగు చేయించాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, తెనాలి (కొత్తపేట)**

జిల్లా ఆసుపత్రిలో రెండో మందుల కౌంటర్

జిల్లా ఆసుపత్రి అధికారులు బుధవారం రెండో మందుల కౌంటర్ ఏర్పాటు చేశారు. ఎక్కువ సమయం రోగులు వేచి ఉండకుండా ఉపశమనం కలిగించారు. ఇంతకు ముందు ఒకే కేంద్రంలో సుమారు 700 మందికి మందులు పంపిణీ చేయడంతో తీసుకోడానికి రోగులు ఎక్కువ సమయం వేచి చూడాల్సి వచ్చేదని ప్రస్తుతం ఆ బాధ తప్పుతుందని అధికారులు తెలిపారు. **- న్యూస్‌టుడే, తెనాలి (కొత్తపేట)**

మందులు తీసుకుంటున్న రోగులు

పలు చోట్ల ఆకస్మిక తనిఖీలు

పట్టణంలోని ఓ పరీక్ష కేంద్రం వద్ద సీఐ సాంబశివరావు

పట్టణంలో ఇంటర్ పరీక్షలు జరుగుతున్న పలు కేంద్రాలను బుధవారం ఆకస్మిక తనిఖీ బృంద సభ్యులు సందర్శించారు. పరీక్షలు సాగుతున్న తీరు పరిశీలించారు. త్రీ టౌన్ సీఐ సాంబశివరావు తన పరిధిలోని కేంద్రాలను పరిశీలించి పర్యవేక్షకులతో మాట్లాడారు. **- తెనాలి టౌన్, న్యూస్‌టుడే:**

వాహనాలు ఢీ.. నిలిచిన ట్రాఫిక్

తెనాలిలో అత్యంత రద్దీగా ఉండే మార్గాల్లో ఒకటైన జిలేబి కోట్ల బజారులో బుధవారం రెండు వాహనాలు ఢీకొన్నాయి. ఈ క్రమంలో వాహనదారులు, తమ వాహనాలను రోడ్డుపై నిలిపి ఘర్షణకు దిగారు. దీంతో ఈ మార్గంలో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. పోలీసులు ఈ రోడ్డును గతంలో వన్‌వేగా నిర్ధారించి పెద్ద వాహనాలు రాకుండా సగం రోడ్డును మూసి వేస్తూ బోర్డు ఏర్పాటు చేశారు. కాని పర్యవేక్షణ లేకపోవడంతో కొందరు ఆ బోర్డును పక్కకు జరిపి రాకపోకలు సాగిస్తున్నారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

ఆంధ్రా హలీమ్ 'ఆష్' మసీదుల వద్ద ఉచితంగా పంపిణీ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పవిత్ర రంజాన్ మాసంలో కఠిన ఉపవాస దీక్ష చేసే ముస్లిం సోదరులు దీక్ష విరమణ సమయంలో అత్యంత ఇష్టంగా సేవించే పానీయం 'ఆష్'. ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లో ఈ వంటకం చాలా ఫేమస్. ఆష్‌ను ప్రతి మసీదు వద్ద ప్రతి రోజూ పెద్ద పెద్ద గంగాళాల్లో వండించి, ఇఫ్తార్ సమయంలో ఉచితంగా పంపిణీ చేస్తారు. ఇందు కోసం అవుతున్న ఖర్చును ఆ మసీదు పరిధిలోని వారు రోజుకు ఒకరు చొప్పున వేసుకుంటారు. ఈ పానీయాన్ని ఆంధ్రా 'హలీమ్' అని పిలుస్తారు.

జీర్ణక్రియ వేగవంతం

ఆష్‌ను సేవించడం వల్ల తక్షణం శక్తి వస్తుందని, జీర్ణక్రియ వేగవంతం అవుతుందని, ఆకలి పెరుగుతుందని పెద్దలు అనుభవంతో చెబుతారు. అందులో భాగంగా ఇఫ్తార్ సమయంలో ఖర్జురాలతో పాటు ఆష్ కూడా చేరుతుంది. రంజాన్ నెలలోనే కాకుండా ఆష్‌ను ఇతర రోజుల్లోనూ ఆస్వాదించవచ్చు.

తెనాలి పట్టణంలోని మసీదు వద్ద ఆష్ వంటకం తయారీ, పంపిణీ

ఈతకు వెళ్లి యువకుడి గల్లంతు

గుంటూరురూరల్, న్యూస్‌టుడే: స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లిన యువకుడు కాలువలో గల్లంతైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. నల్లపాడు పోలీసులు తెలిపిన వివరాల మేరకు పెదకాకానికి చెందిన మెకానిక్ నంద్యాల దయాకర్.. మరో ముగ్గురు స్నేహితులతో కలిసి వెంగళాయపాలెం సమీపంలోని కాలువ వద్దకు వచ్చారు. కైలాసగిరి రోడ్డులో ఉన్న ఈ కాలువలో దయాకర్ ఈతకు దిగగా.. ప్రవాహ ఉద్ధృతికి కొట్టుకుపోయారు. స్నేహితులు కేకలు వేయడంతో సమీపంలో ఉన్న వారు వచ్చి కొద్దిసేపు యువకుడి కోసం గాలించారు. ఫలితం లేకపోవడంతో నల్లపాడు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చేపట్టారు. రాత్రి వరకు జాడ కనిపించకపోవటంతో గురువారం ఉదయం గాలింపు కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.

ఎట్టకేలకు నాడి పట్టే వైద్యుడొచ్చారు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: తెనాలి జిల్లా ఆసుపత్రిలోని ఆర్థోపెడిక్ ఓపీ విభాగంలో రోగుల నాడి పట్టే వైద్యులు లేక రోగులు ఇబ్బందులు పడుతున్న క్రమంలో ఆ విభాగానికి వైద్యుడు వచ్చారు. బదిలీల క్రమంలో ఆసుపత్రిలోని ఎంబీబీఎస్ వైద్యులు ఉద్యోగోన్నతిపై ఇతర ఆసుపత్రులకు వెళ్లిపోయారు. అప్పటి నుంచి మూడు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిల్లో ప్రస్తుతం ఒకరిని కేటాయించారు.

ఆర్థోపెడిక్ విభాగ ఓపీలో సేవలందిస్తున్న వైద్యుడు

లలితా మహాయాగ మహోత్సవం

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: ఈనెల 27 నుంచి వచ్చే నెల ఒకటో తేదీ వరకు పట్టణంలోని పాత శివాలయంలో శ్రీ లలితా మహాయాగ మహోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పదవీ విరమణ వయసు పెంచాలి

ఎమ్మెల్సీలకు వినతిపత్రం ఇస్తున్న ఏఎన్‌యూ టైమ్ స్కేల్ ఉద్యోగులు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: పదవీ విరమణ వయసును 60 నుంచి 62కి పెంచాలని ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డికి టైమ్ స్కేల్ ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు. తమ సమస్యలపై మండలిలో చర్చించాలని ఏఎన్‌యూ టైమ్‌స్కేల్ ఉద్యోగుల సంఘం నాయకులు కడియం జేమ్స్, శ్రీనివాసరావు బుధవారం కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్సీలు తెలిపారు.

కేసుల నమోదు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడిపిన ముగ్గురిపై త్రీ టౌన్ సీఐ సాంబశివరావు కేసులు నమోదు చేశారు. పట్టణంలో మంగళవారం రాత్రి ఆయన తనిఖీలు చేశారు. బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షలు నిర్వహించారు.

ఆక్రమణల తొలగింపు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి నాలుగు వరుసల రోడ్డులో నడక దారులను ఆక్రమించి పుచ్చకాయలు, ఇతర వ్యాపారాలు చేస్తూ రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్న పలువురి దుకాణాలను త్రీ టౌన్ సీఐ సాంబశివరావు తొలగించారు. కొత్త వంతెన, వినాయకుడి గుడి అవతలి ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకోవాలని, గొడవలకు దిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వైభవంగా హోమాలు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: స్థానిక శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక కల్యాణోత్సవాల్లో భాగంగా బుధవారం ప్రత్యేక హోమాలు నిర్వహించారు. ఉదయం 5 గంటలకే పూజలు మొదలయ్యాయి. సాయంత్రం హనుమంత హోమం చేశారు. ఎక్కువ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

తల్లీకుమార్తెలు క్లాస్ మేట్స్

బాపట్ల జిల్లా వేమూరు మండలం చావలి గ్రామానికి చెందిన 'అనూష' ఇంటర్ పూర్తి చేసిన తర్వాత తెనాలికి చెందిన వుడ్ కార్వింగ్ నిపుణుడు (చెక్కల మీద కంప్యూటర్ ఆధారిత డిజైన్లు వేయడం) రామారావుతో 2007లో వివాహమైంది. పెళ్లి తర్వాత చదువు మీద మక్కువ.. భర్త మద్దతు కూడా తోడు కావడంతో అనూష ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రం ద్వారా బీఏ (ఎకనామిక్స్) పూర్తి చేశారు. వారికి జోషిక శ్రీదుర్గ (8వ తరగతి), కార్తికేయ మణికంఠ (5వ తరగతి) ఇద్దరు పిల్లలు. జోషికశ్రీదుర్గ ఐదేళ్ల నుంచి పెదరావూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల చిత్రకళోపాధ్యాయుడు పణిదెపు వెంకట కృష్ణ వద్ద చిత్ర కళ సాధన చేస్తుంది.

చిత్ర కళ సాధనలో అనూష, జోషికశ్రీదుర్గ

కుమార్తెతో కలిసి..

అనూష తాను చదువుకునే సమయంలో చిత్ర కళపై ఆసక్తి ఉన్నా ప్రత్యేకంగా నేర్చుకునే అవకాశం రాని నేపథ్యంలో డ్రాయింగ్ పరీక్షలు రాయాలన్న ఆలోచనతో గత ఏడాది కాలంగా కుమార్తెతో పాటు ప్రతి రోజూ సాయంత్రం డ్రాయింగ్ క్లాసులకు వెళ్తున్నారు.

☛ పెన్సిల్, క్రేయాన్స్, ఆయిల్ పాస్టెల్స్ ఇలా విభిన్న విభాగాల్లో కుమార్తెతో పాటు పోటాపోటీగా వైవిధ్య ఆవిష్కరణలు చేశారు. ఫిబ్రవరి 18వ తేది నుంచి 21వ తేది వరకు రాష్ట్ర ప్రభుత్వం గుంటూరు కేంద్రంగా నిర్వహించిన డ్రాయింగ్ లోయర్ పరీక్షలకు తల్లీ కుమార్తెలు హాజరయ్యారు. లోయర్ తర్వాత హయ్యర్, టీచర్ ట్రైనింగ్ కూడా పూర్తి చేసి డ్రాయింగ్ టీచర్ కావాలనేదే లక్ష్యమని అనూష తెలిపారు.

- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

తుళ్లూరులో ఉద్యోగ మేళా నేడు

తుళ్లూరు, న్యూస్‌టుడే: తుళ్లూరులోని స్కిల్ హబ్ భవనంలో గురువారం సీఆర్డీఏ ఆధ్వర్యంలో జాబ్ మేళా జరగనుంది. సుమారు 500 పైగా ఉద్యోగాలకు ముఖాముఖీ నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమయ్యే జాబ్ మేళాకు.. పదో తరగతి ఆపైన చదువుకున్న వారు అర్హులు.

ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధుడికి గాయాలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి మండలం పెదరావూరులో గేదెలు తోలుకుంటూ వెళ్తున్న వృద్ధుడిని ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొంది. గాయపడిన ఆయన వైద్యశాలలో చికిత్స పొందుతూ బుధవారం తెనాలి గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఊరెళ్లి వచ్చేలోగా చోరీ

పెదకాకాని, న్యూస్‌టుడే: పెదకాకానిలో భారీ చోరీ జరిగిన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. సీఐ నారాయణస్వామి కథనం మేరకు.. పెదకాకానికి చెందిన రత్నకుమారి రెండు వారాల కిందట హైదరాబాద్‌లోని బంధువుల ఇంటికి వెళ్లారు. ఆమె వెళ్లేటప్పుడు ఇంటి తాళం పక్కింటి వారికి ఇచ్చారు. ఈ నేపథ్యంలో వారు ఇంటిని గమనించగా తలుపులు తెరిచి ఉన్నాయి. దీంతో వారు ఆమెకి ఫోన్ చేసి చెప్పారు. 58 గ్రాముల బంగారం, కిలో వెండి, రూ.30 వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించిన ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

ఇంధన దాహం ఆగేదుందా..!

●మరమ్మతుల పేరుతో దోపిడీ

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే

తెనాలి పురపాలిక పరిధిలోని పారిశుద్ధ్య ఇంజినీరింగ్ విభాగాల్లో వినియోగిస్తున్న వాహనాలకు మరమ్మతుల మాటున ఇంజినీరింగ్ అధికారులు ఇంధనాన్ని ఇష్టారాజ్యంగా పంచుతున్నారు. మరమ్మతుల ఖర్చు కన్నా ఎక్కువ ఇంధనాన్ని వాహన చోదకులకు ఇస్తున్నారు. ఈ మొత్తాన్ని వాహనాలకు వినియోగించినట్లు ఇంజినీరింగ్ అధికారులు తయారు చేసిన దొంగ బిల్లులకు అకౌంట్స్, ఆడిట్ అధికారులు ఆమోద ముద్ర వేసి బిల్లులు చెల్లిస్తున్నారు. ఈ తంతు సుమారు ఆరు నెలల నుంచి కొనసాగుతుండడం గమనార్హం.

★ గత వైకాపా ప్రభుత్వ హయాంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఇంజినీర్లు వాహనాల ఇంజిన్లలో తక్కువ ఇంధనం నింపి ఎక్కువ నింపినట్లు బిల్లులు చేసి చెల్లింపులు చేశారు. దీనిపై 'ఈనాడు'లో ప్రచురితమైన కథనంతో పురపాలక సంఘం ఆధ్వర్యంలోని అన్ని వాహనాలకు ఇంధనం నింపే పనిని ఎంహెచ్‌వోకు అప్పగించారు.

చెత్త తరలించే మున్సిపల్ వాహనాలు

రూటు మార్చి ఇలా..: ఈ నేపథ్యంలో మరమ్మతులకు వచ్చిన వాహనాలకు ఇంజినీర్లు వెంటనే బాగు చేయించాలి కానీ వారు సకాలంలో బాగు చేయంచకపోవడంతో అవి మూలన పడుతున్నాయి. దీని వల్ల పారిశుద్ధ్యం, ఇంజినీరింగు పనులు కుంటు పడుతున్నాయి. దీంతో ఇంజినీర్లు ఒక్కో వాహన చోదకుడికి 5 లీటర్ల డీజిల్ ఉచితంగా ఇస్తున్నారు. ఈ మొత్తాన్ని ట్యాంకులో నింపినట్లు లెక్కలు చూపుతున్నారు. ఇలా 14 ట్రాక్టర్లు, ఏడు కాంపాక్టర్లు, మూడు జేసీబీలు, విద్యుత్తు దీపాల వాహనం, గల్ఫర్‌కు వారానికి 5 లీటర్ల వంతున 26 వాహనాలకు కలిపి 130 లీటర్ల ఇంధనాన్ని చోదకులకు ఇస్తున్నారు. వీటి విలువ సుమారు రూ.13 వేలు ఉంటుందని సమాచారం.

★ వాస్తవానికి ఇంజినీర్లు మొరాయించిన వాహనాల మరమ్మతులు సకాలంలో చేయించి అప్పగిస్తే డీజిల్ డ్రైవర్లకు ఇవ్వాల్సిన అవసరం ఉండదు. ★ దీనిపై మున్సిపల్ ఇంజినీర్లను సంప్రదిస్తే వాహనాల చిన్న చిన్న మరమ్మతులను చోదకులతో చేయించుకుంటామని కోరడంతో ఇండెంట్‌కోసారి ఇంధనం నింపుతున్నట్లు తెలిపారు.

(c) eenadu

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

భక్తులకు తీర్థం అందజేస్తున్న చినజీయర్‌స్వామి

శాస్త్రోక్తంగా ప్రతిష్ఠా మహోత్సవాలు

తాడేపల్లి, న్యూస్‌టుడే: సీతానగరం కొండపై విజయకీలాద్రి దివ్యక్షేత్రంలో శ్రీలక్ష్మీనృసింహస్వామి శ్రీభూనీళా సమేత వైకుంఠనాథ పెరుమాళ్లు, శ్రీలక్ష్మీ హయగ్రీవ స్వామి, శ్రీయోగాంజనేయ స్వామివార్ల ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. త్రిదండి చినజీయర్‌స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ నెల 26 వరకు నిర్వహించనున్నారు. బుధవారం శ్రీనారసింహ హవనం, పూర్ణాహుతి, తీర్థగోష్ఠి నిర్వహించారు. స్వామీజీ భక్తులకు ఉత్సవాల విశిష్టత వివరించారు.

స్వచ్ఛతలో మంగళగిరి రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలి

'స్వచ్ఛ మంగళగిరి 2.0' ప్రచార ప్రతులను ఆవిష్కరిస్తున్న మంత్రి నారా లోకేశ్, నగర పాలక అధికారులు

తాడేపల్లి, న్యూస్‌టుడే: స్వచ్ఛతలో రాష్ట్రానికే మంగళగిరి ఆదర్శంగా నిలవాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు. తాడేపల్లి మండలం ఉండవల్లిలోని ఆయన నివాసంలో 'స్వచ్ఛ మంగళగిరి 2.0' ప్రచారప్రతులను బుధవారం నగర పాలక అధికారులతో కలిసి ఆవిష్కరించారు. పరిశుభ్రతలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే విధంగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. తొలిదశలో పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో కీలకపాత్ర పోషించడం జరిగిందన్నారు. మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిని పూర్తిస్థాయిలో స్వచ్ఛంగా మార్చడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. వార్డు, గ్రామస్థాయిలో పరిశుభ్రతపై ప్రత్యేక చర్యలతోపాటు ప్లాస్టిక్ నిర్మూలన చేపట్టాలన్నారు. ప్రజలతోపాటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ మంగళగిరిలో భాగస్వామ్యం కావాలని కోరారు. నగరపాలక కమిషనర్ అలీంబాషాతో పాటు ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

WANTED
HDFC BANK AXIS BANK కొరకు
మంగళగిరి నందు పనిచేయుటకు
కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
DRA సర్టిఫికేట్ కలిగినవారికి తొలి ప్రాధాన్యత. వెంటనే సంప్రదించండి.
లలితా ఫైనాన్స్ లింక్స్
కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, విజయవాడ.
9885570278

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

స్పందన: మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ఆత్మకూరు గ్రామ శివాలయం సమీపంలో డ్రైనేజీ స్తంభించిందని స్థానికులు 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా శానిటైజేషన్ ఇన్‌స్పెక్టర్ కరుణ్ దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆయన కార్మికులతో పూడిక తీయించారు. ✤ చినకాకాని గ్రామ షైన్ ఆనంద శరణాలయం రోడ్డులో వ్యర్థాలు పేరుకున్నాయని స్థానికులు తెలుపగా... శానిటైజేషన్ ఇన్‌స్పెక్టర్ మోహన్ స్పందించి శుభ్రం చేయించారు. ✤ నవులూరు ఉడా కాలనీలో డ్రైనేజీ స్తంభించిందని, దుర్వాసన వ్యాపిస్తుందని 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా స్థానికులు శానిటైజేషన్ ఇన్‌స్పెక్టర్ ఇందు దృష్టికి తీసుకెళ్లగా పూడిక తీయించి, బ్లీచింగ్ చల్లించారు. ✤ చినకాకాని గ్రామ దీన్ దయాల్ నగర్ ప్రాంతంలో వ్యర్థాలు పేర్కొన్నాయని స్థానికులు శానిటైజేషన్ ఇన్‌స్పెక్టర్ మోహన్ దృష్టికి తీసుకెళ్లగా..స్పందించి పారిశుద్ధ్య కార్మికులతో పూడిక తీయించారు. **తుళ్లూరు, న్యూస్‌టుడే:** సైడు కాలువల్లో చెత్త, పిచ్చి మొక్కలను తొలగించాలని స్థానికులు సమస్యను పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఇన్‌ఛార్జి కార్యదర్శి వెంకటేశ్వర నాయక్ కార్మికులతో శుభ్రం చేయించారు.

వారికి సరదా.. ఎదుటివారికి ఆపద

విచ్చలవిడిగా బైక్‌లు నడుపుతున్న మైనర్లు
ప్రాణాల మీదకు తెస్తున్నా చర్యలు శూన్యం

తాడేపల్లి, మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే

☛ మంగళగిరిలో ఈ నెల 24న మైనర్ బాలురు ద్విచక్ర వాహనం నడుపుతూ రోడ్డు దాటుతున్న గర్భిణిని ఢీకొట్టారు. ఈ ఘటనలో గర్భస్థ శిశువు మృతి చెందింది. దీంతో పాటు వాహనం నడుపుతున్న ఇద్దరు బాలలు గాయపడ్డారు.

☛ ఇద్దరు మైనర్లు జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని ఢీకొట్టి మృతి చెందారు. కొద్ది నెలల కిందట కుంచనపల్లి వద్ద రాత్రి 11:30 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

కొంతమంది తల్లిదండ్రులు అతి గారాబంతో మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడం వల్ల ఆ పిల్లలతో పాటు ఇతరులకు ముప్పు ఏర్పడుతోంది. ఇంకొందరు క్షతగాత్రులుగా మిగులుతున్నారు. మంగళగిరి, తాడేపల్లి పోలీస్‌స్టేషన్ల పరిధిలో కొందరు ద్విచక్ర వాహనాలపై మితిమీరిన వేగంతోపాటు స్నేక్ డ్రైవింగ్ చేస్తూ వాహనాలపై వెళ్లే వారిని, పాదచారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ప్రధాన విద్యాసంస్థల వద్ద ఉదయం, సాయంత్రాల్లో మైనర్లు విన్యాసాలు చేస్తూ ఆయా సంస్థల నుంచి వచ్చే విద్యార్థులకు అసౌకర్యం కలిగిస్తున్నారు.

☛ రాజీవ్‌సెంటర్, ఆత్మకూరు వద్ద ఉన్న గణపతి నగర్, రాజీవ్‌గృహకల్ప, టిడ్కో గృహ సముదాయం, పాతమంగళగిరి, తాడేపల్లిలోని రైలుగేటు కూడలి, సీతానగరం వంటి ప్రాంతాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. ఇలాంటి వారిపై పోలీసుల పర్యవేక్షణ కొరవడిందని ఆయా ప్రాంతవాసులు ఆరోపిస్తున్నారు.

మంగళగిరిలో ఒకే బైక్‌పై వెళ్తున్న నలుగురు విద్యార్థులు

అవగాహన లేకపోవడంతో.. మైనర్లకు వాహనాలిస్తే కలిగే అనర్థాలపై పోలీసులు ఎలాంటి అవగాహన కల్పించడం లేదు. వాహన తనిఖీల సమయంలో బాలలను పట్టుకున్నప్పటికీ తల్లిదండ్రులను పిలిచి కౌన్సెలింగ్ ఇవ్వకపోవడంతో ఈ పరిస్థితికి అడ్డుకట్ట పడడం లేదు.

చట్టప్రకారం శిక్షార్హులు..

మోటారు వాహనాల చట్టం 2019 ప్రకారం సెక్షన్ 199 (ఎ) కింద మైనర్లకు వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమైతే ఆ తీవ్రత ఆధారంగా వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకులకు మూడేళ్ల జైలు, రూ.25,000 జరిమానా పడే అవకాశం ఉంది. ఆ మైనర్ లైసెన్సు 25 సంవత్సరాల దాకా రద్దు చేయడం జరుగుతుంది.

- ఏవీ బ్రహ్మం, సీఐ, మంగళగిరి గ్రామీణం

విద్యార్థులు ఆటలకు సమయం కేటాయించాలి

విజేతలతో రామాంజనేయులు, ఉపాధ్యాయులు

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి పట్టణంలోని అరవింద మోడల్ స్కూల్లో స్పోర్ట్స్ డే వేడుకలు ప్రిన్సిపల్ ఇందిరా ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏపీ గర్ల్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ బి.రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి రోజుల్లో చాలామంది ఆధునిక జీవనానికి అలవాటు పడి అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రతి విద్యార్థి ఆటలకు కొంత సమయం కేటాయించాలని కోరారు. విద్యార్థుల మార్చ్ ఫాస్ట్ కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. పలు ఆటల పోటీల్లో నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

పోలీస్ సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించండి : ఎమ్మెల్యే

తాడికొండ, న్యూస్‌టుడే: 'తాడికొండ నియోజకవర్గంలో పోలీసు సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. ఈ విషయంపై పలు మార్లు డీజీపీని కలిశాం. పోలీస్‌స్టేషన్లను అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. ఇప్పటి వరకు ఎలాంటి మార్పు రాలేదు. హోం శాఖ స్పందించి పూర్తిస్థాయిలో ఖాళీలను భర్తీ చేయాలి' అని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ కోరారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో శూన్య గంటలో ఆయన ఈ విషయాన్ని ప్రస్తావించారు. ఇటీవల అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో దొంగతనాల సంఖ్య పెరిగిందని, సిబ్బంది కొరత కారణంగా సీఐ, ఎస్‌ఐలు విధులు సక్రమంగా నిర్వహించలేని పరిస్థితి నెలకొందని వివరించారు.

చిరువ్యాపారులకు మంత్రి లోకేశ్ చేయూత

నవులూరు గ్రామంలో యంత్రాలు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ సహకారంతో మంగళగిరి గ్రామీణ ప్రాంతాల్లోని ఆరుగురు చేతివృత్తిదారులకు వెల్డింగ్ యంత్రాలను తెదేపా నాయకులు బుధవారం పంపిణీ చేశారు. నవులూరు గ్రామానికి చెందిన మహబూబ్ బాషా, నిడమర్రుకు చెందిన షేక్.బాజీ, మెండెపూడి కమలాకర్, చినకాకానికి చెందిన గండికోట ఏసుబాబు, నూతక్కికి చెందిన షేక్.ముజీద్, షేక్.హాస్మేన్‌లకు వీటిని అందించారు. కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, నాయకులు కర్ర బ్రహ్మం, ఉడు కోటేశ్వరరావు, గుమ్మా హరిబాబు, వీఎస్ఎల్ఎన్ ప్రసాద్, కల్లి శివశేషగిరిరెడ్డి పాల్గొన్నారు.

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ సహకారంతో మంగళగిరి మండలం నూతక్కి గ్రామానికి చెందిన పి.వాణి అనే చిరువ్యాపారికి బడ్డీ కొట్టును తెదేపా నాయకులు బుధవారం అందజేశారు. తమ కుటుంబానికి అండగా నిలిచిన మంత్రికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యలపై చిన్నారుల వినతి

తుళ్లూరు, న్యూస్‌టుడే: గుడ్ షెపర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ సంస్థ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బుధవారం అనంతవరం గ్రామంలోని జ్యోతిరావు పులె బాలల పార్లమెంట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో కోతులు, కుక్కలు, దోమలు పెరిగి ఇబ్బంది పడుతున్నామని చిన్నారులు పంచాయతీ సిబ్బంది, ఇంజినీరింగ్ అసిస్టెంట్, మహిళా పోలీసులకు వినతి పత్రం అందించారు. పారిశుద్ధ్య పనులు చేపట్టి గ్రామంలోని సమస్యలు పరిష్కరించాలని అధికారులను కోరారు.

నమో వేంకటేశాయ..

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: పెదవడ్లపూడి గ్రామ వేంకటేశ్వరస్వామి ఆలయ 11వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. 26వ తేదీ వరకు ఉత్సవాలు కొనసాగుతాయని కమిటీ అధ్యక్షుడు కొప్పుల రామయ్య తెలిపారు. గురువారం ఉదయం గరుడ (గ్రామోత్సవం), వాహన సేవ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి మంత్రి నారా లోకేశ్ 800 కిలోల బియ్యాన్ని వితరణ చేశారు. సాయంత్రం 5 గంటలకు తెప్పోత్సవం ఉంటుందని పేర్కొన్నారు.

స్వామి, అమ్మవార్లు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: స్థానిక శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక కల్యాణోత్సవాల్లో భాగంగా బుధవారం ప్రత్యేక హోమాలు నిర్వహించారు. సాయంత్రం హనుమంత హోమం చేశారు.

విజయనపాడు(పట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: విజయనపాడు గ్రామంలోని రాజమార్గ తంగిశ్రీ పీఠంలో జరుగుతున్న ప్రతిష్ఠ ఉత్సవాలు బుధవారం శృంగేరీశ్వరీ విరూపాక్ష శ్రీపీఠం జగద్గురు గంగిరానందభారతీ స్వామి హాజరై పూజలు నిర్వహించారు. సినీ నిర్మాత కాళిపు మధు పాల్గొన్నారు. గురువారం కూడా పూజలు కొనసాగనున్నాయి.

అంతరిక్ష రంగంలో అవకాశాలు విద్యార్థులు అందిపుచ్చుకోవాలి

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: అంతరిక్ష రంగంలో అనేక అవకాశాలున్నాయని.. యువత వాటిని అందిపుచ్చుకోవాలని తిరువనంతపురంలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆచార్యులు రామారావు పేర్కొన్నారు. బుధవారం ఏఎన్‌యూ ఇంజినీరింగ్ కళాశాలలోని ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు 'అంతరిక్షంలో అవకాశాలు' అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో రామారావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇంజినీరింగ్ విద్యార్థులు అంతరిక్ష రంగంలోని నైపుణ్యాలపై పట్టు సాధించాలన్నారు. ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్, ఈసీఈ విభాగాధిపతి దావులూరి అఖిల జాన్, డాక్టర్లు ప్రతిభ, ధనలక్ష్మి, ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన సైనికులకు అండగా ఉంటాం

మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ హరిప్రసాద్, పక్కన గాదె వెంకటేశ్వరరావు తదితరులు

తాడికొండ, న్యూస్‌టుడే: జనసేన సైనికులకు గుర్తింపు ఇచ్చి అండగా ఉంటామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ పేర్కొన్నారు. తాడికొండ అడ్డరోడ్డు వద్ద ఒక సమావేశ మందిరంలో బుధవారం నియోజకవర్గ స్థాయి జనసేన శ్రేణుల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన హరిప్రసాద్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు చేపట్టామన్నారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం 5వ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు(ఉద్యమి) జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ బేతపూడి విజయ్‌శేఖర్, ఫిరంగిపురం వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ తడవర్తి కేశవరావు, జిల్లా కార్యదర్శి బంధనాదం జ్యోతి, మండల అధ్యక్షుడు నాగరాజు, నరేష్, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల నిరసన

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: తమ జీతాలను వెంటనే చెల్లించాలని కోరుతూ ప్రత్తిపాడు గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు బుధవారం నిరసన తెలిపారు. బ్యాంకు ఖాతాలకు జీతాలను జమ చేస్తామని, బ్యాంకు ఖాతాల నంబర్లు ఇవ్వాలని డిప్యూటీ ఎంపీడీవో షేక్.ఆదామ్ షఫీ పారిశుద్ధ్య కార్మికులకు మంగళవారం సూచించారు. అయితే నగదు రూపంలో ఇవ్వాలని కొందరు పట్టుపట్టారు. బుధవారం కాటూరి వైద్యకళాశాలకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వచ్చిన సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను ట్రాక్టరులో తీసుకుని రమ్మని ట్రాక్టరు డ్రైవర్ థామస్‌కు డిప్యూటీ ఎంపీడీవో చెప్పారు. జీతాలు ఇవ్వకుండా పనులు ఎలా చేస్తామంటూ మార్కెట్ సెంటర్‌లో పంచాయతీ ట్రాక్టరు ఎదురుగా కార్మికులు నిరసన తెలిపారు.

తుళ్లూరులో ఉద్యోగ మేళా నేడు

తుళ్లూరు, న్యూస్‌టుడే: తుళ్లూరులోని స్కిల్ హబ్ భవనంలో గురువారం సీఆర్డీఏ ఆధ్వర్యంలో జాబ్ మేళా జరగనుంది. సుమారు 500 పైగా ఉద్యోగాలకు ముఖాముఖీ నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమయ్యే జాబ్ మేళాకు.. పదో తరగతి ఆపైన చదువుకున్న వారు అర్హులు.

సమాజాభివృద్ధికి గంగాధరరావు కృషి

రేవేంద్రపాడు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: జలవనరుల శాఖలో ఉద్యోగిగా ఉన్నప్పుడు, తర్వాత సీపీఎం పార్టీలోనూ సమాజాభివృద్ధి కోసమే రేవేంద్రపాడుకు చెందిన గద్దె గంగాధరరావు పనిచేశారని, ఆయన మృతదేహాన్ని కూడా వైద్య విద్యార్థుల పరిశోధన కోసం ఆస్పత్రికి అప్పగించాలని కోరారని మాజీ ఎంపీ, సీపీఎం నాయకుడు మధు అన్నారు. బుధవారం గంగాధరరావు సంస్మరణ సభ సీపీఎం మండల కార్యదర్శి జెట్టి బాలరాజు అధ్యక్షతన జరిగింది. ఇంజినీర్‌గా పనిచేసినప్పుడు విలువలతో నిజాయితీగా పనిచేశారన్నారు. రేవేంద్రపాడు గ్రామం కమ్యూనిస్టు ఉద్యమానికి ఎంతో పేరుందని ఆ స్ఫూర్తితోనే ఉద్యోగ విరమణ అనంతరం పార్టీలో పనిచేశారని అన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి నేతాజీ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఈమని అప్పారావు, సీపీఐ మండల కార్యదర్శి కరీముల్లా తదితరులున్నారు.

కాలువలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి పోలీసుస్టేషన్ పరిధిలోని కృష్ణా పశ్చిమ డెల్టా ప్రధాన కాలువలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు బుధవారం తెలిపారు. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లభ్యంకాలేదని చెప్పారు. శరీరంపై లుంగీ, చొక్కా మాత్రమే ఉన్నాయన్నారు. కృష్ణానది నుంచి డెల్టా కాలువలోకి మృతదేహం కొట్టుకొచ్చి ఉండవచ్చని భావిస్తున్నట్లు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు తాడేపల్లి పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

కల్లాల్లోని మిర్చి బస్తాల అపహరణ

ఫిరంగిపురం న్యూస్‌టుడే: మండలంలోని బేతపూడి గ్రామంలో కల్లాల్లో ఆరబోసిన సుమారు 12 నుంచి 15 క్వింటాళ్ల మిర్చిని గుర్తుతెలియని దుండగులు దొంగిలించిన ఘటన మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. షేక్ పీరావలి, షేక్ పరస మహబుబ్‌సుభాని అనే రైతులు కౌలుకు భూమిని తీసుకుని మిర్చి పంటను సాగుచేశారు. పంటను రెండు కల్లాల్లో ఆరబోసి బుధవారం విక్రయించాలని భావించారు. ఈ క్రమంలో చోరీ జరిగింది. మిర్చి విలువ సుమారు రూ.2 లక్షలు నుంచి రూ. 2.5 లక్షలు ఉంటుందని బాధితులు తెలిపారు. ఫిరంగిపురం పోలీసులు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

జడ్పీ విద్యార్థుల ప్రతిభ

కోయవారిపాలెం (ప్రత్తిపాడు), న్యూస్‌టుడే: గుంటూరు పరీక్ష భవన్‌లో ఈ నెల 24న నిర్వహించిన ల్యాంగ్వేజీ ఫెస్టివల్‌లో తమ విద్యార్థులు ప్రతిభ చూపారని కోయవారిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం విజయలక్ష్మి బుధవారం తెలిపారు. హిందీ గేయాల పోటీలో రాహుల్, 6వ తరగతి ప్రథమ, హిందీ స్టోరీ రీడింగ్ పోటీలో ముజాహిద్, 8వ తరగతి, ద్వితీయ, రక్షణ్‌వర్మ, 9వ తరగతి తృతీయ, గిరిజన భాష పాటల పోటీలో జయంతి సువార్త ద్వితీయ స్థానాలు సాధించినట్లు ఆమె తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

పాల సేకరణ కేంద్రాలపై ఆరా

మేడికొండూరు, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలో కల్తీ పాల మరణాలు కలకలం రేపాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పశు సంవర్ధక శాఖ అధికారులు గ్రామాల్లో పాల సేకరణ కేంద్రాలపై ఆరా తీస్తున్నారు. ఎక్కడెక్కడ ఎన్ని ఉన్నాయన్న లెక్క తేలుస్తున్నారు. ఒక్కొక్కటీ ఎన్నాళ్లుగా పని చేస్తుంది. దాని నిర్వాహకులు ఎవరు, పాల సరఫరా ఎక్కడికి జరుగుతుంది తదితర అంశాలు గురించి క్షుణ్నంగా తెలుసుకుంటున్నారు. తాడికొండ నియోజకవర్గం పరిధిలో ఈ ప్రక్రియ పూర్తి అయ్యింది. తుళ్లూరు మండలంలో 33, మేడికొండూరు మండలంలో 19, ఫిరంగిపురం మండలంలో 26, తాడికొండ మండలం పరిధిలో 24 కేంద్రాలు ఉన్నట్లు అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి.

రాజధానిలో ప్రమాదాల నివారణకు రక్షణ చర్యలు

తుళ్లూరు, న్యూస్‌టుడే: అమరావతి నిర్మాణ పనుల్లో ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్టు సీఆర్డీఏ పీజీఎంసీ అధికారులు గాజుల అరుణ్ కుమార్, కోట కోమల్ పేర్కొన్నారు. బుధవారం రాయపూడి సమీపంలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో రాజధానిలో రహదారి భద్రతా చర్యల అమలుపై కెపాసిటీ బిల్డింగ్ సమావేశం జరిగింది. రహదారుల మార్గదర్శకాలు, సీఆర్డీఏ ప్రామాణిక కార్యాచరణ విధానాల ప్రకారం ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, ప్రణాళికల అమలుపై విస్తృతంగా చర్చలు జరిగాయి. రాజధాని నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో సరైన బారికేడ్లు ఏర్పాటు చేయటం, హెచ్చరిక బోర్డులు, ట్రాఫిక్ మళ్లింపు వంటి అంశాలపై స్పష్టమైన సూచనలు ఇచ్చారు. సీఆర్డీఏ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అనిత వాణి, లేబర్ అధికారి వెంకటేశ్వర్లు, కమ్యూనికేషన్ డైరెక్టర్ రామరాజు ఇతర అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

సాంకేతికతతో అన్ని రంగాల్లో మార్పులు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: ప్రస్తుతం అన్ని రంగాల్లో ఏఐ ఆధారిత సాంకేతికతకు ప్రాధాన్యత ఏర్పడిందని కేఎల్‌యూ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మాధవరావు అన్నారు. బుధవారం చింతలపూడి ప్రియదర్శిని కళాశాలలో 'ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ పవర్డ్ బై డేటా సైన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్ టెక్నిక్స్' అనే అంశంపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులు ఆచరణాత్మక జ్ఞానం, ప్రాజెక్టులు, పరిశోధనలపై దృష్టి పెట్టాలన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీకాంత్‌బాబు, డిప్లొమా ప్రిన్సిపల్ జీవన్ పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి యువకుడి గల్లంతు

గుంటూరురూరల్, న్యూస్‌టుడే: స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లిన యువకుడు కాలువలో గల్లంతైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. నల్లపాడు పోలీసులు తెలిపిన వివరాల మేరకు పెదకాకానికి చెందిన మెకానిక్ నంద్యాల దయాకర్.. మరో ముగ్గురు స్నేహితులతో కలిసి వెంగళాయపాలెం సమీపంలోని కాలువ వద్దకు వచ్చారు. కైలాసగిరి రోడ్డులో ఉన్న ఈ కాలువలో దయాకర్ ఈతకు దిగగా. ప్రవాహ ఉద్ధృతికి కొట్టుకుపోయారు. స్నేహితులు కేకలు వేయడంతో సమీపంలో ఉన్న వారు వచ్చి కొద్దిసేపు యువకుడి కోసం గాలించారు. ఫలితం లేకపోవడంతో నల్లపాడు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చేపట్టారు. రాత్రి వరకు జాడ కనిపించకపోవటంతో గురువారం ఉదయం గాలింపు కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు. యువకుడి తండ్రి, బంధువులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

జీతాలు.. సౌకర్యాల్లేక ఇబ్బందులు పడుతున్నాం

నిరసన తెలుపుతున్న కార్మికులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని నిర్మాణ పనులు చేస్తున్న కార్మికులు బుధవారం నేలపాడు సమీపంలోని ఎన్‌జీఓ టవర్స్ వద్ద నిరసన తెలిపారు. తాము నివాసం ఉంటున్న క్యాంప్ సైట్‌లో తాగు నీరు అందటం లేదని, సరైన సౌకర్యాలు లేవని, మూడు నెలల నుంచి జీతాలు ఇవ్వటం లేదని కార్మికులు పనులకు వెళ్లకుండా నిరసన తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న 'షాపూర్‌జీ పల్లోంజీ' సంస్థ ప్రతినిధులు అక్కడికి వచ్చి కార్మికులతో చర్చించారు. తుళ్లూరు సీఐ కొంకా శ్రీనివాసరావు నిరసన తెలుపుతున్న ప్రాంతానికి వచ్చి కార్మికులతో చర్చించి నిరసన విరమించాలని సర్దిచెప్పారు. క్యాంపు సైటులో తాగు నీటి మోటారు పాడైపోవడంతో కొత్త మోటారు తీసుకు వచ్చామని దీంతో నీటి సరఫరాలో కొంత ఆలస్యం జరిగిందని, ప్రస్తుతం సమస్యలను పరిష్కరించామని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. కార్మికులు పని చేసిన రోజులకు సంబంధించి సబ్ కాంట్రాక్ట్ సంస్థలకు జీతాలు చెల్లించామని స్పష్టం చేశారు. కానీ ఆ సబ్ కాంట్రాక్టర్లు తమకు జీతాలు సరిగా చెల్లించడం లేదని కార్మికులు చెబుతున్నారు. కుటుంబ సమేతంగా వచ్చిన కార్మికులకు ప్రత్యేక తాత్కాలిక గృహాలు కేటాయించాలని కోరటంతో సంస్థ ప్రతినిధులు వెంటనే వేరే చోట వసతి కల్పించారు. పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక వసతులు కల్పిస్తామని సంస్థ ప్రతినిధులు సర్ది చెప్పటంతో కొంత మంది పనుల్లోకి వెళ్లారు. మరికొంత మంది సైట్‌లోనే ఉన్నారు.

జూదరుల అరెస్టు

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: గోరంట్ల శివారు ఓ ప్రైవేటు స్కూల్ సమీపంలోని పేకాట స్థావరంపై పోలీసులు బుధవారం దాడి చేసి ఆరుగురు జూదరులను అరెస్టు చేశారు. రూ.6,450 నగదు, ఐదు చరవాణులు, ఆటో, బైక్ స్వాధీనం చేసుకున్నారు.

జనరేటివ్ ఏఐ కోర్సులో శిక్షణ

గుంటూరురూరల్, న్యూస్‌టుడే: చౌడవరంలోని కళ్ళం ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన మూడు రోజుల కార్యశాల(వర్క్‌షాప్) గూగుల్ క్లౌడ్ స్పాన్సర్డ్ జెనాయి సర్టిఫికేషన్ ప్రోగ్రాం బుధవారం విజయవంతంగా ముగిసింది. 900 మంది విద్యార్థులు పాల్గొనగా.. వీరికి ఎల్4జీ ఎడ్యుటెక్ సంస్థ నిపుణులు 'జనరేటివ్ ఏఐ' కోర్సులో శిక్షణ ఇచ్చారని ప్రిన్సిపల్ బీఎస్‌బీ రెడ్డి తెలిపారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింటు అయిన గుంటూరు సిటీ, సంగడిగుంట, మసీదు వీధి, డోరు నెం. 19-3-94 రు కాపురస్తులు, షేక్ ఖాసిం సాహెబ్ గారి భార్య షేక్ బషీర్ బీగారి సూచనలుపొంది యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా:ఈ దిగువ షెడ్యులు దాఖలా ఆస్తిని నాగులపాటి శ్రీనివాసులు రెడ్డి గారి కుమారుడు నాగులపాటి రూపేష్ కుమార్ రెడ్డి గారికి వారి పెద తండ్రిగారైన నాగులపాటి సుబ్బారెడ్డి గారి కుమారుడు నాగులపాటి చంద్రశేఖరరెడ్డి గారు ది.24-09-2015న దఖలు పరచి, వారి పేరున శ్రీ గుంటూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో ద.నెం.10037/2015రుగా రిజిష్టరు చేయించుకున్న దఖలు దస్తావేజు రీత్యా వారికి సంక్రమించినట్టి ఈ దిగువ షెడ్యులు ఆస్తిని సదరు నాగులపాటి రూపేష్ కుమార్ రెడ్డి గారు విక్రయించ చూపగా, మా క్లయింటు సరియైన ప్రతిఫలమునకు కొనుగోలు చేయుటకు ది.12-01-2026న విక్రయ ఖరారుపడియున్నరు. కావున దిగువ షెడ్యూలు దాఖలా [illegible] గారి ఆసి హద్దు అ.196 లు.యా హద్దుల మధ్య గల చ.గ.980 లు లేక చ.మీ.819.37 ర్ల స్థలము అందలి ఎ.సి.సి. రేకుల షెడ్డు, సదరు ఆస్థికి సంబంధించిన కలవ, కప్పు, తలుపులు, ద్వార బంధములు యెస్.సి. నెం. 1113100172643 రు కరెంటు కన్సూమర్ కనెక్షన్ హక్కుడిపాజిట్, వగైరా యావద్విశిష్టములతో సహా.

లంకా విజయ కుమార్, లంకా వంశీ క్రిష్ణ, న్యాయవాదులు, 2వ లైను, రవీంద్ర నగర్, గుంటూరు.సెల్: 9030595227

బహిరంగ ప్రకటన

మా క్లయింటు అయిన గుంటూరు సిటీ, సంగడిగుంట, మసీదు వీధి. డోరు నెం.19-3-94 రు కాపురస్తులు, షేక్ మస్తాన్ వలి గారి కుమారుడు షేక్ ఖాసిం సాహెబ్ గారి సూచనలుపొంది యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా:ఈ దిగువ షెడ్యులు దాఖలా ఆస్థి మరికొంత ఆస్థిని నాగులపాటి సుబ్బారెడ్డి గారి కుమారుడు నాగులపాటి చంద్రశేఖరరెడ్డి గారు వారి జీవితకాలములో వారి స్వార్జిత ద్రవ్యముతో ది.31-07-2007 సం॥తేదీన, సోమిశెట్టి ఆంజనేయులు గారి భార్య సోమిశెట్టి పద్మావతి గారి వలన క్రయం పొంది వారి పేరటికి శ్రీ గుంటూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో ద.నెం.11089/2007 రుగా రిజిష్టరు చేయించుకున్న క్రయ దస్తావేజు రీత్యా వారికి సంక్రమించినట్టి ఏటుకూరు గ్రామ డి.నెం. 244/బి రు, మింజుమలె చ.గ.1960-2లు స్థలమును వారు స్వాధీనపర్చుకొని దరిమిలా సదరు స్థలములో ఆర్.సి.సి. డాబా మరియు ఎ.సి.సి. రేకుల షెడ్డును నిర్మించుకొని లక్ష్మీ శ్రీ పద్మావతి మిల్లు ఏర్పాటు చేసి అనుభవించుచున్నటువంటి ఆస్థిలో లోగా వారు నాగులపాటి రూపేష్ కుమార్ రెడ్డి గారికి దఖలు పర్చిన ఉత్తరపు దరి చ.గ.980 లు ఆస్తి పోనూ యింకనూ వారి క్రింద మిగిలి వుండి వున్న ఈ దిగువ షెడ్యులు దాఖలా ఆస్థిని వారు స్వాధీనపర్చుకొని వారి సర్వ సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములతో అనుభవించుచూ ఇంటస్టేటుగా ది.15-10-2018న స్వర్గస్తులైనందున, వారి మరణానంతరము వారసత్వచట్ట రీత్యా వారికి వారసులైన లేటు. నాగులపాటి చంద్రశేఖరరెడ్డి గారి కుమారుడు నాగులపాటి చైతన్య ప్రవీన్ మరియు లేటు. నాగులపాటి చంద్రశేఖరరెడ్డి గారి కుమార్తెయున్నూ, చిత్తమూరి వేణుగోపాలరెడ్డి గారి భార్యయున్నూ అయిన నాగులపాటి స్రవంతి అలియాస్ చిత్తమూరి స్రవంతిలకు జాయింటుగా సంక్రమించినట్టి ఈ దిగువ షెడ్యులు ఆస్థిని సదరు 1) నాగులపాటి చైతన్య ప్రవీన్ మరియు 2)నాగులపాటి స్రవంతి అలియాస్ చిత్తమూరి స్రవంతిగారలు విక్రయించచూపగా, మా క్లయింటు సరియైన ప్రతిఫలమునకు కొనుగోలు చేయుటకు ది.12-01-2026న విక్రయ ఖరారుపడియున్నరు. కావున దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిపై ఎవ్వరికైననూ ఎటువంటి అభ్యంతరములు లేదా క్లయిములు ఉన్నచో ఈ ప్రకటన తేది నుండి 7 రోజుల లోపున మా క్లయింటుకు గాని లేదా మాకు గాని వ్రాతపూర్వకముగా తెలియజేసుకోవలయును. గడువులోపల ఎటువంటి అభ్యంతరములు రానియెడల దిగువషెడ్యూలు దాఖలా ఆస్థిని నిష్పిచి ఆస్థిగా భావించి పై తెలిపినవారివద్ద నుండి మా క్లయింటు క్రమమైన విక్రయదస్తావేజు పొందగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములుగానీ, ఆక్షేపణములుగానీ, మా క్లయింటును గానీ, షెడ్యూలు ఆస్తిని గాని బైండ్ చేయజాలవని యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు:గుంటూరు డి॥ గుంటూరు సబ్ డి॥ గుంటూరు కొత్త మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన ఏటుకూరు గ్రామ డి.నెం.244/బి రు. మింజుమలె య.0.1-01.1/2 సెంట్లు భూమిలో చ.గ.1960-2లు స్థలములో దక్షిణపదరి చ.గ.980-2లు స్థలము అందలి అసిస్మెంట్ నెం. 1021143530రు.డోరు నెం. 8-187-2రు. గల ఆస్థిలో నిర్మించబడినట్టి లక్ష్మీ శ్రీ పద్మావతి మిల్ అను పేరుతో గల ఆర్.సి.సి. డాబా మరియు ఎ.సి.సి. రేకుల షెడ్డు స్థలమునకు **హద్దులు:తూర్పు:**బందారు సాంబశివరావు, బందారు సురేష్ బాబు గారల ద్వారా వదిలిపెట్టబడిన లిం.45 లు వెడల్పు గల దారి హద్దు అ.45 లు (అ.30 లు వెడల్పు గల రోడ్డు హద్దు అ. 45 లు),**దక్షిణం** :నాగులపాటి ప్రతాపరెడ్డి గారి ఆస్థి హద్దు అ.196 లు.,**పడమర:**బందారు బద్రినారాయణ గారి ఆస్థి హద్దు అ.45లు, **ఉత్తరం:**నాగులపాటి రూపేష్ కుమార్ రెడ్డి గారు షేక్ బషీర్ బీ గారికి విక్రయ ఖరారు పడిన ఆస్థి హద్దు అ.196లు, యీ హద్దుల మధ్య గల చ.గ.980-2 లు లేక చ.మీ. 819.54 ర్ల స్థలము అందలి ఆర్.సి.సి. డాబా మరియు ఎ.సి.సి.రేకుల షెడ్డు, సదరు ఆస్థికి సంబంధించిన కలప, కప్పు, తలుపులు, ద్వారబంధములు యస్.సి.నెం.1113100172643రు కరెంటుకన్జూమర్‌కనెక్షన్ హక్కుడిపాజిట్,వగైరాయావద్విశిష్టములతో సహా.

లంకా విజయ కుమార్, లంకా వంశీ క్రిష్ణ, న్యాయవాదులు, 2వ లైను, రవీంద్ర నగర్, గుంటూరు.సెల్: 9030595227

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

లక్ష్మీ నగర్ బ్రాంచ్, లక్ష్మీ వెంకటేశ్వర నివాస్, భగత్ సింగ్ రోడ్డు, విజయవాడ - 520011.

ఇ-వేలము వాయిదా ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా **తేది.25-02-2026న** ఈనాడు - మంగళగిరి క్లస్టర్ & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్- విజయవాడ ఎడిషన్స్ దినపత్రికలలో నోటీసు **తేది.24-02-2026తో** ప్రచురించబడిన ఇ-వేలం నోటీసులోని **తేదీ.27-03-2026న** జరుపవలసిన ఋణగ్రహీత: **శ్రీమతి లేకిరెడ్డి దుర్గా రాణి, భర్త: లేకిరెడ్డి మోహన్ రెడ్డి** గారికి చెందిన ఆస్తుల ఆన్‌లైన్ ఇ-వేలం ప్రభుత్వ సెలవు దినము వలన వాయిదా వేయడమైనది. ఇ-వేలం జరుగు తదుపరి తేదీ & సమయం, వివరములు దిగువ తెలుపబడినవి.

ఇ-వేలం తేదీ మరియు సమయం: తేది.30-03-2026, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు

గమనిక: నోటీసు తేది. 24-02-2026 (దినపత్రికలలో ప్రచురించిన తేది. 25-02-2026) నాటి ఇ-వేలం నోటీసులో పేర్కొన్న నియమ, నిబంధనలలో ఏ విధమైన మార్పు లేదు. **మరిన్ని వివరములకు సంప్రదించండి ఫోన్: 9137913171**

అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

తేది: 25-02-2026, ప్రదేశం: విజయవాడ

(c) eenadu

గుంటూరు తూర్పు

రైతుబజారులో అందుబాటులో ఉచిత కాటా

పట్నంబజారు, న్యూస్‌టుడే: రైతుబజారులో ఏర్పాటు చేసిన ఉచిత కాటాను వినియోగదారులు వినియోగించుకోవాలని ఎస్టేట్ ఆఫీసర్ స్వప్న తెలిపారు. బుధవారం ఆమె 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ రైతుబజారులో కూరగాయలు కొనుగోలు చేసిన వినియోగదారులు.. తూకాల్లో తేడాలున్నట్లు అనుమానం కలిగితే రైతుబజారు ముందు భాగంలో ఏర్పాటు చేసిన ఉచిత కాటాను వినియోగించుకోవాలని సూచించారు.

ధర వరలు



ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు కిలో (రూ.ల్లో) టమాట 14, వంగ 20, బెండ 26, పచ్చిమిర్చి 46, కాకర 42, క్యారెట్ 24, క్యాబేజీ 18, బీర 40, దొండ 24, బంగాళదుంప 20, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుడు 35, దోస 34, పొట్ల 25, చామ 23, గోంగూర 10, తోటకూర 15, చుక్కకూర 15, మెంతికూర 5, కొత్తిమీర 20, బీట్‌రూట్ 25, కీర 42, క్యాప్సికం 65, అల్లం 75, ఫ్రెంచి బీన్స్ 60, సొర 10, అరటి 8. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

రాళ్లు తొలగించి.. చదును చేయించారు.. పెద్ద మహలక్ష్మమ్మ ఆలయం వద్ద నూతన సిమెంట్ రోడ్డు చివర రాళ్లను తొలగించి మార్గాన్ని చదును చేశారు. రాళ్లపై వాహనాలు అదుపు తప్పి పడిపోతున్న వైనంపై 'ఈనాడు'లో బుధవారం 'రాళ్లు తొలగించరూ..' శీర్షికతో ప్రచురితమైన చిత్రవార్తకు అధికారులు స్పందించి చర్యలు తీసుకున్నారు. **- న్యూస్‌టుడే, గుంటూరు నేరవార్తలు**

★ జాకీర్‌హుస్సేన్‌నగర్ ప్రధానరోడ్డులో చెత్తకుప్పలు రెండురోజులుగా తీయడం లేదు. వీధులు అపరిశుభ్రంగా మారుతున్నాయని స్థానికుడు శ్రీనివాసు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ ఆయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లడంతో చెత్త కుప్పలు ఎత్తించి తరలించారు.

★ బాలాజీనగర్ 2వ లైన్‌లో పైపు కాలువల్లో సిల్ట్ పేరుకుపోయి మురుగునీరు కదలక దోమలవృద్ధి అధికంగా ఉంటోందని స్థానికుడు భాను 'మేమున్నాం.. మీకు తోడుగా'కు ఫిర్యాదు చేశారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో సిబ్బందిని పంపి పూడికలు తీయించారు. **- న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ**

? కింగ్స్ హోటల్ సెంటర్లో నిత్యం ట్రాఫిక్ నిలిచిపోతోంది. రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలే దీనికి కారణం. **- రవీంద్రరెడ్డి, మంగళదాస్‌నగర్.**
✔ ఆ ప్రాంతంలో ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్ ఏర్పాటు చేశాం. ఆక్రమణలు తొలగించి సమస్య పరిష్కరిస్తాం. **- అశోక్‌కుమార్, ట్రాఫిక్ సీఐ**

? గుంటూరు నుంచి విజయవాడ వెళ్లే సర్వీసు రోడ్డులో ఆర్టీసీ బస్సులను ఆపడం లేదు. దీంతో నంబూరు, కాజ తదితర ప్రాంతవాసులు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. **- సురేష్, నంబూరు**
✔ సర్వీసు రోడ్డులో వెళ్లే ఆర్టీసీ బస్సులు స్టాపింగ్ వద్ద నిలిపేలా చర్యలు తీసుకుంటాం. **- సామ్రాజ్యం, జిల్లా ప్రజా రవాణా అధికారి**

? నగరంలోని కొందరు బిర్యానీ పాయింట్ల నిర్వాహకులు నాసిరకం పదార్థాలతో ఆహార పదార్థాలు వండుతున్నారు. **- ప్రసాద్, పొన్నూరురోడ్డు**
✔ బిర్యానీ పాయింట్లలో తనిఖీలు చేస్తాం. నమూనాలు సేకరించి నిబంధనలు పాటించని వారిపై కేసులు నమోదు చేస్తాం. **- నూతలపాటి పూర్ణచంద్రరావు, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్**

? సుద్దపల్లిడొంకరోడ్డు సెంటర్ నుంచి బారాయిమాంపంజా సెంటర్‌కు వెళ్లే దారిలో ఆక్రమణల కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. **- గౌరీశంకర్, పాతగుంటూరు**
✔ ఆ ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకుంటాం. **- వెంకట ప్రసాద్, సీఐ - న్యూస్‌టుడే, పట్నంబజారు**

నూనెలు.. పదేపదే మరిగించి...

న్యూస్‌టుడే - పట్నంబజారు

నాలుగైదు సార్లు వాడిన వంట నూనె

కొందరు వ్యాపారుల స్వార్థం.. ప్రజల పాలిట శాపంగా మారింది. నగరంలో కొంతమంది వంట నూనెలను ఇష్టానుసారం వినియోగిస్తున్నారు. ఒకసారి మరగబెట్టిన నూనెను తిరిగి వినియోగించరాదన్న నిబంధన ఉంది. ఇదెక్కడా అమలు కాని పరిస్థితి. కొందరు హోటల్ నిర్వాహకులు, లాగుడు బండ్లపై వ్యాపారాలు చేసే వారు, చిరు వ్యాపారులు అలాంటి నూనెను మళ్లీమళ్లీ వినియోగిస్తూ ఆహార పదార్థాలు తయారు చేస్తున్నారు. ఇలాంటివి తింటే మూత్రపిండాలు దెబ్బతినడం, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మార్కెట్లో నూనె ధరలు పెరగడంతో వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా వెళ్తున్నారు. కొందరైతే నాలుగైదు సార్లు మరగబెట్టిన నూనెల్లో పామాయిల్ కలిపి ఆహార పదార్థాలు వండుతున్నారు. మరికొందరైతే కొన్ని హోటళ్లలో వినియోగించిన నూనెను తక్కువ ధరకు కొనుగోలు చేసి వాడుతున్నారు. కల్తీదే ఇదంతా జరుగుతున్నా.. ఎవరికి ఫిర్యాదు చేయాలి? ఏ విధంగా చేయాలో తెలియక చాలామంది మిన్నకుండిపోతున్నారు. ఈ పద్ధతిని ఆహార భద్రత, తనిఖీ అధికారులు అరికట్టాల్సి ఉంది.

దొంగలున్నారు జాగ్రత్త!

న్యూస్‌టుడే - పట్నంబజారు

ఆర్టీసీ బస్టాండులో దొంగలు రెచ్చిపోతున్నారు. ప్రయాణికుల రద్దీ ఉన్నచోట సీసీ కెమెరాలు లేకపోవడంతో వారి ఆగడాలకు అంతు ఉండడం లేదు. స్త్రీశక్తి పథకం అమల్లోకి వచ్చినప్పటినుంచి బస్సులకు వస్తున్న మహిళల సంఖ్య పెరిగింది. నిత్యం దాదాపు 70 వేల మందికిపైగా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్లాట్‌ఫారాల వద్ద దొంగలు మాటు వేస్తున్నారు. ప్రయాణికులు బస్సు ఎక్కే హడావుడిలో ఉన్నప్పుడు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. మహిళల బ్యాగ్‌లో భద్రపరుచుకున్న విలువైన ఆభరణాలు, నగదు తస్కరిస్తున్నారు. ఇటీవల కాలంలో 4 చోరీలపై పాతగుంటూరు పోలీసుస్టేషన్లో కేసులు నమోదయ్యాయి. ఎస్‌ఎన్ కాలనీకి చెందిన ప్రమీలారాణి అనే మహిళ బస్టాండుకు వెళ్లేందుకు బస్సెక్కారు. కొద్దిసేపటికి ఆమె బ్యాగులో ఉన్న 15 సవర్ల బంగారపు ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించి పాతగుంటూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బస్టాండులో తరచూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నా.. ఔట్ పోస్టులో విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు అందుబాటులో ఉండడం లేదని కొంతమంది ప్రయాణికులు ఆరోపించారు. అధికారులు స్పందించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే చోరీలకు అడ్డుకట్ట పడుతుంది.

రాష్ట్ర మహిళా క్రికెట్ జట్టుకు ఎంపిక

లక్ష్మీ ప్రశర్మ

గుంటూరు(క్రీడలు), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ మహిళా సీనియర్ క్రికెట్ అండర్-23 జట్టుకు గుంటూరు రత్నగిరినగర్‌కు చెందిన లక్ష్మీ ప్రశర్మ ఎంపికయ్యారు. మార్చి 3 నుంచి 11 వరకు డెహ్రాడూన్‌లో జరిగే అంతర్రాష్ట్ర మ్యాచ్‌లలో ఆమె రాష్ట్ర జట్టు తరఫున ఆడనున్నారు. ఫాస్ట్ బౌలింగ్ కేటగిరీలో అంచనాకు తగినట్టుగా ఆమె వికెట్లు తీశారు. బ్యాటింగ్, ఫీల్డింగ్‌లోనూ అత్యుత్తమ ఆట తీరు కనబర్చి ఆల్‌రౌండర్‌గా పేరు తెచ్చుకున్నారు. ఆమె ప్రస్తుతం ఇంజినీరింగ్ రెండవ సంవత్సరం చదువుతున్నారు. గుంటూరు జిల్లా నుంచి అండర్-16, అండర్-19 కేటగిరీలలో టీ-20 వన్డేలో రాష్ట్ర జట్టుకు ఎంపికై వివిధ రాష్ట్రాల్లో జరిగిన బీసీసీఐ మ్యాచ్‌ల్లో ప్రతిభ కనబర్చారు. మంచి ఆట తీరు కనపర్చుతుండడంతో ఆమెను ఏపీ జట్టుకు ఎంపిక చేశారు. ఈ అవకాశం కల్పించినందుకు జిల్లా క్రీడా కమిటీ, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌కు లక్ష్మీ ప్రశర్మ ధన్యవాదాలు తెలిపారు.

వైద్య ప్రదర్శనను సందర్శించిన డీఎంఈ

ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగం క్రైమ్ సీన్ ఎగ్జిబిట్‌ను డీఎంఈ డాక్టర్ రఘునందన్‌కి వివరిస్తున్న వైద్యులు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: గుంటూరు వైద్య కళాశాలలో కొనసాగుతున్న వైద్య ప్రదర్శనను బుధవారం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) డాక్టర్ రఘునందన్ సందర్శించారు. ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రైమ్ సీన్ ఎగ్జిబిట్‌ను పరిశీలించారు. అడ్మిన్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీధర్, అకడమిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మాధవి ఎగ్జిబిట్ గురించి వివరించారు. ఆయన సుమారు రెండు గంటల పాటు ఎగ్జిబిషన్‌లో ఉన్నారు. వైద్య విద్యార్థులు, అధ్యాపకులతో ముచ్చటిస్తూ ప్రదర్శనల వివరాలను తెలుసుకున్నారు. సందర్శనకు వచ్చిన విద్యార్థులతో మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, సిబ్బంది, వైద్య విద్యార్థులు ఎగ్జిబిషన్ నిర్వహణలో చూపిస్తున్న కృషి అభినందనీయమని ప్రశంసించారు.

శ్వాసకోశ వ్యాధులపై అవగాహన అవసరం

డాక్టర్ అనూషను సత్కరిస్తున్న నిర్వాహకులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బృందావన్ గార్డెన్స్ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై కిమ్స్ శిఖర హాస్పిటల్, జిల్లా సీనియర్ సిటిజన్స్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంయుక్త నిర్వహణలో ఊపిరితిత్తులు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులపై బుధవారం రాత్రి అవగాహన కార్యక్రమం జరిగింది. డాక్టర్ అనూష మాట్లాడుతూ ఊపిరితిత్తుల వ్యాధులు శ్వాస సామర్థ్యాన్ని తగ్గించి, రోజువారీ పనులకు ఇబ్బంది కలిగిస్తాయన్నారు. ఆస్తమా, న్యుమోనియా, క్షయ, ఫైబ్రోసిస్ వంటి వాటి విషయంలో నిర్లక్ష్యం వద్దన్నారు. పొగతాగడం, కాలుష్యం, ఇన్ఫెక్షన్లు దీనికి ప్రధాన కారణాలని, ఆయాసం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, దగ్గులో రక్తం పడడం, ఛాతిలో నొప్పి ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలన్నారు. అనంతరం నిర్వాహకులు డాక్టర్ అనూషను సత్కరించారు. కార్యక్రమంలో నూతలపాటి తిరుపతయ్య, కోగంటి బసవనందికేశ్వరరావు, దశరథ రామయ్య, ఆలయ కమిటీ సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ఠ

బాలాత్రిపురసుందరీదేవి

ఉమామహేశ్వరుడు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: దేవాదాయశాఖకు చెందిన 130 సంవత్సరాల చరిత్ర కలిగిన కొత్తపేట శివాలయంలో బుధవారం బాలా త్రిపురసుందరీదేవి, నందీశ్వరుల విగ్రహాల పునఃప్రతిష్ఠా మహోత్సవం వైభవంగా నిర్వహించారు. నడింపల్లివారసుల ఆధ్వర్యంలో అర్చకులు ఫణికుమార్‌శర్మ, వేణుగోపాల్, వాసు, సత్యం, నరసింహాచార్యుల బృందం హోమాలు, పూజాదికార్యక్రమాలు, కల్యాణోత్సవం నిర్వహించింది. ఈవో వీరారెడ్డి, ధర్మకర్తలమండలి ఛైర్మన్ శేషతల్పసాయి, సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. భక్తులకు అన్నదానం చేశారు.

శ్రీవారి ఆలయ పునర్నిర్మాణానికి రూ. 1.11 లక్షల విరాళం

ఈవో సుభద్రకు చెక్కు అందిస్తున్న సాంబశివరావు, వరలక్ష్మి దంపతులు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: దేవాదాయశాఖకు చెందిన లాలాపేటలోని వేంకటేశ్వరస్వామి దేవస్థానం పునఃనిర్మాణానికి భక్తులు సాంబశివరావు, వరలక్ష్మి దంపతులు రూ. 1,11,116 బుధవారం ఆలయ ఈవో, సహాయ కమిషనర్ సుభద్రకు అందించారు.

డ్రగ్ మాఫియాను అడ్డుకోలేరా?

మాట్లాడుతున్న నాగేశ్వరరావు. పక్కన సత్యనారాయణ, మాల్యాద్రి, నాసర్‌జీ

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: డ్రగ్ మాఫియాను అరికట్టేందుకు కేంద్రం, రాష్ట్రంలో చట్టబద్ధమైన కఠిన పద్ధతుల్లేకపోవడం దారుణమని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు ముప్పాళ్ల నాగేశ్వరావు అన్నారు. బుధవారం కొత్తపేటలోని కార్యాలయంలో జిల్లా సమితి సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అనేక కార్పొరేట్ ఆసుపత్రులు రోగులను అడ్డగోలుగా దోపిడీ చేస్తున్నాయన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాసర్‌జీ మాట్లాడుతూ రాష్ట్రంలో కల్తీ ఆహార పదార్థాలు పెరిగిపోతున్నాయని, అనేక హోటళ్లలో కుళ్లిన మాంసంతో వండిన ఆహారాన్ని విక్రయిస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. జిల్లా కార్యదర్శి మాల్యాద్రి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో పుప్పాల సత్యనారాయణ పాల్గొన్నారు.

మద్యం తాగిన వారిపై కేసు నమోదు

వాహనదారుల్ని తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

పట్నంబజారు, న్యూస్‌టుడే: డొంకరోడ్డు సెంటర్లో ట్రాఫిక్ సీఐ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు ఎస్సై శ్రీనివాసరావు బుధవారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కేసు నమోదు చేసి వాటిని స్వాధీనం చేసుకుని ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌కు తరలించారు.

ఆవులను కట్టడి చేయరూ..

పొన్నూరు రోడ్డులో రోడ్లపై గుంపులుగా చేరుతున్న ఆవులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఆవుల సంచారం ఎక్కువ. ఒక్కోసారి అవి పాదచారులపై దాడికి దిగుతున్నాయి. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

ప్రధాన రహదారిలో ఆక్రమించినా పట్టదా?

గుంటూరు నుంచి విజయవాడ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై పలుచోట్ల కాలిబాటల కోసం వదిలిన స్థలాల్లో ఆక్రమణలు పెరిగిపోయాయి. తప్పనిసరి పరిస్థితుల్లో పాదచారులు రోడ్లపై నడిచి వెళ్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. కొంతమంది వ్యాపారులు పండ్లు, వివిధ వస్తువుల విక్రయాలు, జ్యూస్ పాయింట్లు వంటివి నిర్వహిస్తున్నారు. **- న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ**

ప్రమాదకరంగా కేబుల్ వైర్లు

స్థానిక డొంకరోడ్డు నుంచి శారదాకాలనీ వైపు వెళ్లే ప్రధాన రహదారిలో ఓ విద్యుత్ స్తంభంపై భారీగా కేబుల్‌వైర్లు చుట్టలు తగిలించారు. పలుచోట్ల విద్యుత్తు స్తంభాలపై ఉన్న తీగలకు మంటలు వ్యాపించి ప్రమాదాలు జరిగాయి. వాటి కిందనే నివాసాలు ఉన్నందున బండిల్స్‌ను తొలగించేలా అధికారులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ**

ఇదేం పద్ధతి

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా రూ. లక్షల నిధులతో చేపట్టిన పనులు వ్యాపారులు, వాహనదారుల తీరుతో నిరుపయోగంగా మారుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల గోడలు, ఓవర్ బ్రిడ్జిలకు వేసిన రంగులు కనిపించకుండా కార్యాలయాలకు అడ్డుగా వ్యాపారులు పాత సామగ్రి ఉంచుతున్నారు. వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు.. **- న్యూస్‌టుడే, గుంటూరు నగరం**

జేవీవీ ఆధ్వర్యంలో ఏఐ శిక్షణ తరగతులు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న లక్ష్మణరావు, తదితరులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మార్చి 1న ఆదివారం లాంలోని చలపతి ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో కృత్రిమ మేధ, వర్చువల్ బాట్ తయారీపై కార్యశాల నిర్వహిస్తామని జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు తెలిపారు. బుధవారం యూటీఎఫ్ హాల్‌లో పోస్టర్ ఆవిష్కరించారు. రిసోర్స్ పర్సన్‌గా వాల్‌మార్ట్ ఇండియా, సైబర్ సెక్యూరిటీ విభాగాధిపతి దిలీప్ వ్యవహరిస్తారని తెలిపారు. పాల్గొన్నవారికి ధ్రువపత్రం అందజేస్తారని అన్నారు. వివరాలకు 97053 33305, 79950 61289 నంబర్లకు సంప్రదించాలని కోరారు. టి.జాన్‌బాబు, బి.ప్రసాద్, టీఆర్.రమేష్, కె.యశ్వంత్, ఎస్ఎం.సుభాని, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

రూ.51 వేల జరిమానా

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి న్యాయమూర్తి జరిమానాలు విధించినట్లు ట్రాఫిక్ డీఎస్పీ బెల్లం శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. నగరంలో సీఐ సింగయ్య సిబ్బందితో శ్వాస పరీక్షలు (డ్రంక్ అండ్ డ్రైవ్) నిర్వహించారు. పట్టుబడిన వారిలో ఒకరికి మూడు రోజుల జైలుశిక్ష, ముగ్గురికి రూ. 7 వేల చొప్పున, ఆరుగురికి రూ. 5 వేల చొప్పున మొత్తం రూ. 51 వేల జరిమానా విధించారని తెలిపారు.

అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకోండి

నల్లచెరువు పక్కగా ఉన్న మినీ లారీస్టాండ్

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: దశాబ్దాల క్రితం నల్లచెరువు పక్కగా మినీ లారీ స్టాండ్ ఏర్పాటు చేశారు. అప్పట్లో చుట్టుపక్కల నివాసాలు ఉండేవి కావు. అన్నీ ఖాళీ స్థలాలే ఉండేవి. ప్రస్తుతం ఇళ్లు బాగా పెరిగి ఆ ప్రాంతం నగరంలో కలిసిపోయింది. మినీ లారీ స్టాండ్‌కు వచ్చే లారీ డ్రైవర్లు, రవాణా రంగంలో పనిచేసే కార్మికులు ఎక్కువగా ఇక్కడకు చేరి తిష్ట వేస్తున్నారు. వీరితోపాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి యువత వచ్చి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చుకున్నారు. పక్కనే చెరువు ఉండటంతో... లారీ స్టాండ్ నుంచి వాకింగ్ ట్రాక్‌లోకి వెళ్లి పలువురు మాదకద్రవ్యాలు సేవిస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. వెంటనే ఇక్కడ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

మానవ సేవే మాధవ సేవ

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే : మానవ సేవే మాధవ సేవ అనే భావంతో పనిచేయాలని గుంటూరు ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్వీ రమణ సూచించారు. కేంద్ర యువజన వ్యవహారాలు-క్రీడల శాఖ ఆదేశాల మేరకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో బుధవారం గుంటూరు ప్రభుత్వ వైద్యశాల, రైల్వేస్టేషన్, ఏపీఎస్ఆర్టీసీ ప్రాంగణాల్లో స్వచ్ఛతే సేవలో భాగంగా మాసివ్ క్లీనింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్ఎస్వీ రమణ మాట్లాడుతూ మన గృహాలే కాకుండా పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. ఎన్.ఎస్.ఎస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ మద్దినేని సుధాకర్ మాట్లాడుతూ మార్పు మన దగ్గరనుంచే మొదలవ్వాలని సూచించారు. యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వి.దివ్యతేజోమూర్తి మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ యూత్ కో ఆర్డినేటర్ సంజయ్ పర్యవేక్షించారు. టీజేపీఎస్, ఆర్వీఆర్ జేసీ, జేకేసీ, ప్రభుత్వ మహిళా కళాశాలలకు చెందిన 200 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మాసివ్ క్లీనింగ్‌లో పాల్గొన్నారు. కార్యక్రమంలో గుంటూరు-1 డీఎం రామకృష్ణ, మెడికల్ సాహో ప్రోగ్రాం అధికారి కృష్ణకుమారి, ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ జె.వి.సుధీర్‌కుమార్, ప్రోగ్రాం అధికారులు ఉపేంద్ర, ధాత్రికుమారి, సంతోషికుమారి, విజయకుమారి పాల్గొన్నారు.

అవగాహనతోనే నేరాలకు అడ్డుకట్ట

మాట్లాడుతున్న న్యాయ విద్యార్థి పుల్లారావు

ఎస్వీఎన్‌కాలనీ, న్యూస్‌టుడే: నేరాల నియంత్రణకు చట్టాలపై అవగాహన అత్యంత ముఖ్యమని జేసీ న్యాయ కళాశాల విద్యార్థులు పేర్కొన్నారు. విద్యార్థి దశలోనే చట్టాలపై పూర్తి అవగాహన ఉండడం వల్ల భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవచ్చని సూచించారు. న్యాయ విద్యార్థులు పుల్లారావు, మాధురి, శ్రీకాంత్‌లు జేకేసీ కళాశాల విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, పోస్కో చట్టం, ఆన్‌లైన్ మోసాలు, బాల్య వివాహాలు, మహిళ అక్రమరవాణా, డిజిటల్ లోన్‌యాప్‌లతో జరిగే మోసాలు తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.గోపీచంద్, అధ్యాపకులు, విదార్థులు సాయిసింధు, మౌర్య, అప్సర, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్‌కు కలెక్టర్ స్వాగతం

కలెక్టరేట్: రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌కు జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా స్వాగతం పలికారు. ప్రత్తిపాడు మండలం కాటూరి మెడికల్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో రాష్ట్ర గవర్నర్ పాల్గొన్నారు.

దిల్లీ సదస్సుకు జీఎంసీ కమిషనర్

నగరపాలక సంస్థ : కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో బుధవారం నుంచి మూడు రోజులపాటు దిల్లీలో నిర్వహించనున్న సురక్షిత, సుస్థిరాభివృద్ధికి నగరాలు, పట్టణాల్లో అనుసరించాల్సిన విధానాలపై అంతర్జాతీయ సదస్సులో కమిషనర్ కె.మయూర్ అశోక్ పాల్గొన్నారు. రాష్ట్రం నుంచి విశాఖపట్నం, కాకినాడ, రాజమహేంద్రవరం, ఏలూరు, విజయవాడ, మంగళగిరి-తాడేపల్లి, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కర్నూలు కార్పొరేషన్ల కమిషనర్లు కూడా హాజరయ్యారు.

భక్తిప్రపత్తులతో తులసి పూజలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: మారుతీనగర్‌లోని కంచి కామకోటి పీఠ మారుతీ దేవాలయ ప్రాంగణంలో 40వ వార్షిక బ్రహ్మోత్సవాలు, లక్ష్మీ గణపతి స్వామి ప్రతిష్ఠ కార్యక్రమాలు జరుగుతున్నాయి. కార్యక్రమంలో భాగంగా బుధవారం గోపూజ, బాలపూజ, లక్ష మోదక హోమం, సాయంత్రం నాలుగు గంటల నుంచి చండీ హోమం నిర్వహించారు. వీటితో పాటుగా సామూహిక తులసి పూజలు చేశారు. అనంతరం రుక్మిణిసత్యభామ సమేత శ్రీకృష్ణ స్వామి కల్యాణం జరిగింది. ముప్పవరపు వెంకట సింహాచల శాస్త్రి హరికథా గానం చేశారు.

వ్యాపారానికి గృహ వినియోగ గ్యాస్

పట్టించుకోని పౌరసరఫరాల శాఖ యంత్రాంగం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే

హోటల్లో సీజ్ చేసిన గృహ వినియోగ సిలిండర్లు(పాతచిత్రం)

నగరంలోని ఓ వినియోగదారుడి పేరుతో తరచూ ఏజెన్సీ వారు గ్యాస్ బుక్ చేస్తున్నారు. అదే విషయాన్ని వినియోగదారుడు ఏజెన్సీ వారిని అడిగితే మీకు నమోదు చేసుకున్న వెంటనే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. మీకేమిటి ఇబ్బంది అని ప్రశ్నించడంతోపాటు హెచ్చరికలు కూడా వచ్చాయి.

ఇదేదో ఒక వినియోగదారుడి సమస్య కాదు. నగరంలో చాలా మంది ఇదే సమస్యను ఎదుర్కొంటున్నారు. గ్యాస్ ఏజెన్సీల్లోని సిబ్బంది ఈ తరహాలో చిన్న చిన్న హోటల్స్, టిఫిన్‌బండ్లు నిర్వహించే వారికి సిలిండర్లను తరచూ సరఫరా చేస్తూ బిల్లులోని ధరకంటే అదనంగా వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గ్యాస్ బుక్ చేసుకున్న వ్యక్తికి కచ్చితమైన సమయంలో అందుతుందో లేదో తెలియదు కానీ.. హోటల్స్ వారు గ్యాస్ సిలిండర్ కావాలని ఫోన్ చేస్తే చాలు నిమిషాల వ్యవధిలోనే చేరవేస్తారు.

తూతూమంత్రంగా తనిఖీలు

గుంటూరు నగరంలో ఎటు చూసినా.. చిన్న చిన్న హోటల్స్ కనిపిస్తూనే ఉన్నాయి. అక్కడకు వెళ్లి వారు వినియోగిస్తున్న సిలిండర్లు చూస్తే అవి వ్యాపార నిమిత్తం వినియోగించేవి కావు. గృహ వినియోగ సిలిండర్లు. అధికారులు తనిఖీలు చేస్తున్న ఒకట్రెండురోజులు అప్రమత్తంగా ఉంటూ వ్యాపార సిలిండర్లను హోటల్స్‌లో ఉంచుతారు. ఆ తర్వాత యథావిధే. ఎందుకంటే సిలిండర్ ధరలో వ్యత్యాసం ఉండటమే కారణం. నాలుగైదు నెలల కిందట ఎప్పుడో హోటల్స్‌లో గ్యాస్ సిలిండర్ల వినియోగంపై పౌరసరఫరాల శాఖ అధికారులు తనిఖీలు చేశారు. ఒకట్రెండు రోజులు చేసిన తర్వాత సుమారు 20 వరకు సిలిండర్లను సీజ్ చేశారు. ఆతర్వాత మళ్లీ తనిఖీలు లేవు. ఇదేదో మారుమూల ప్రాంతాల్లో జరుగుతుంది.. అక్కడకు వెళ్లలేకపోతున్నారు అనుకుందామంటే నగరం నడిమధ్య అనేక హోటల్స్‌లోనూ ఇదే తీరు. అమరావతిరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్డు ఫేజ్ 1, 2, కొరిటెపాడు, గుజ్జనగుండ్ల, పట్టాభిపురం, అరండల్‌పేట, బ్రాడీపేట ఇలా నగరంలోని ఏ ప్రాంతానికి వెళ్లినా..చిన్న చిన్న హోటల్స్ వారు గృహ వినియోగ సిలిండర్లను వినియోగిస్తూ కనిపిస్తున్నా..యంత్రాంగం పట్టించుకునే పరిస్థితి లేదు.

విజన్ కార్యాచరణ ప్రణాళిక పక్కాగా అమలు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో విజన్ కార్యాచరణ ప్రణాళికను పక్కాగా అమలుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. విజన్ యాక్షన్ ప్లాన్-2047 అమలుపై రాష్ట్ర ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జీరో పావర్టీ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించడానికి కార్యాచరణ రూపొందించామన్నారు. వీసీలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, నియోజకవర్గ ప్రత్యేకాధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

కలెక్టరేట్: ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయంలో విశ్రాంత ఏటీవో పి.నాగరాజు, విశ్రాంత సూపరింటెండెంట్ ఎం.ఎన్.మూర్తి, వి.బి.ప్రసాద్‌లింగం ఆధ్వర్యంలో విద్య ఫౌండేషన్ తరఫున పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను గ్రంథాలయాధికారులకు అందించారు.

PUBLIC NOTICE

Notice is hereby given that pursuant to the provisions of **Section 366 of the Companies Act, 2013** read with the Companies (Authorised to Register) Rules, 2014, an application has been made to the Registrar of Companies, Vijayawada, for registration of the Partnership Firm named: **M/s PAVAN SAI HYBRID SEEDS,** having its principal place of business at D.No.12-110, near Parameswara swamy Temple, Prathipadu, Guntur–522019 as a Company limited by shares under the name: **M/s PAVAN SAI HYBRID SEEDS PRIVATE LIMITED.**

Any person objecting to the registration of the said firm as a Company may communicate their objection in writing to the Registrar of Companies, Vijayawada, within **Twentyone (21) days** from the date of publication of this notice.

For and on behalf of
M/s PAVAN SAI HYBRID SEEDS
(Partnership Firm)
Place: GUNTUR
Date: 25/02/2026

PUBLIC NOTICE

Notice is hereby given that pursuant to the provisions of **Section 366 of the Companies Act, 2013** read with the Companies (Authorised to Register) Rules, 2014, an application has been made to the Registrar of Companies, Vijayawada, for registration of the Partnership Firm named: **M/s KRISHNAVENI SEEDS,** having its principal place of business at D.No 1-244, Prathipadu, Guntur–522019 as a Company limited by shares under the name: **M/s KRISHNAVENI CROP CARE PRIVATE LIMITED.**

Any person objecting to the registration of the said firm as a Company may communicate their objection in writing to the Registrar of Companies, Vijayawada, within **Twentyone (21) days** from the date of publication of this notice.

For and on behalf of
M/s KRISHNAVENI SEEDS (Partnership Firm)
Place: GUNTUR
Date: 25/02/2026

Bank of India — Relationship beyond banking
బ్యాంక్ ఆఫ్ ఇండియా, విజయవాడ జోన్, కార్పొరేట్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్, #31-23-1a, పి.వి.ఆర్. కాంప్లెక్స్, 1వ అంతస్తు, BSNL భవన్ ప్రక్కన, చుట్టుగుంట, విజయవాడ, ఎ.పి.-520004, ఫోన్: 0866-2467762. e-mail: Vijayawada.csd@bankofindia.bank.in

గోరంట్ల కొత్త బ్రాంచ్ ప్రాంగణంలో ఇంటీరియర్ ఫర్నిషింగ్, ఎలక్ట్రికల్, LAN మరియు AC పనుల కోసం టెండర్

బ్యాంక్ ఆఫ్ ఇండియా, గోరంట్ల కొత్త బ్రాంచ్ ప్రాంగణంలో ఇంటీరియర్ ఫర్నిషింగ్, ఎలక్ట్రికల్, LAN మరియు AC పనుల కోసం టెండర్లను ఆహ్వానిస్తోంది. వివరణాత్మక నోటిఫికేషన్ మా వెబ్‌సైట్ www.bankofindia.bank.inలో అందుబాటులో ఉన్నది. అప్లికేషన్స్ సమర్పించడానికి చివరితేదీ 04.03.2026. ఏదైనా సవరణ / అనుబంధం / నోటిఫికేషన్ ఉంటే, అవి వెబ్‌సైట్‌లో మాత్రమే ప్రచురించబడతాయి.

సం/- జోనల్ మేనేజర్, విజయవాడ జోన్

(c) eenadu

గుంటూరు పశ్చిమ

దిల్లీ సదస్సుకు జీఎంసీ కమిషనర్

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో బుధవారం నుంచి మూడు రోజులపాటు దిల్లీలో నిర్వహించనున్న సురక్షిత, సుస్థిరాభివృద్ధికి నగరాలు, పట్టణాల్లో అనుసరించాల్సిన విధానాలపై అంతర్జాతీయ సదస్సులో కమిషనర్ కె.మయూర్ అశోక్ పాల్గొన్నారు. రాష్ట్రం నుంచి విశాఖపట్నం, కాకినాడ, రాజమహేంద్రవరం, ఏలూరు, విజయవాడ, మంగళగిరి-తాడేపల్లి, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కర్నూలు కార్పొరేషన్ల కమిషనర్లు కూడా హాజరయ్యారు.



కృష్ణనగర్ రైతుబజార్‌లో ధరలు(కిలో ఒక్కింటికీ రూ.ల్లో) టమాట 13, వంగ 16 బెండ 17, పచ్చిమిర్చి 35, కాకర 30, బీర 30, క్యాలీఫ్లవర్ 22, క్యాబేజీ 18, క్యారెట్ 26, దొండ 24, బంగాళాదుంప 20, ఉల్లిపాయలు 22, గోరుచిక్కుళ్లు 20, దోస 20, సొర 12, పొట్లకాయ 22, అరటికాయ 10, పెద్ద చిక్కుళ్లు 45, చామదుంప 22, బీట్‌రూట్ 22, మునగ 15, కీరదోసకాయ 40, బీన్స్ 55, క్యాప్సికం 59, కొత్తిమీర 20, ఆకుకూరలు 15, నిమ్మకాయలు 55, అల్లం 70, వెల్లుల్లి 140. - పట్టాభిపురం, న్యూస్‌టుడే

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80086 22566, 97042 53525, 80085 74897

? బ్రాడీపేట 1/4వ లైన్‌లోని కాలువలో వ్యర్థాలు పేరుకుపోవడంతో దుర్వాసన వస్తోంది. ✔ పారిశుద్ధ్య సిబ్బందిని పంపి పూడిక తీయిస్తాం. - ఎన్.ఎస్.వి.ప్రసాద్, జీఎంసీ శానిటరీ సూపర్‌వైజర్
? నగరంపాలెం పోలీస్‌స్టేషన్ ఎదురుగా సైడ్ డ్రెయిన్‌లో మురుగు పారకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. ✔ వ్యర్థాలను తొలగింపజేస్తాం. - అంగడి వెంకటేశ్వరరావు, జీఎంసీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ – న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం

గవర్నర్‌కు కలెక్టర్ స్వాగతం

జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌కు జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా స్వాగతం పలికారు. ప్రత్తిపాడు మండలం కాటూరి మెడికల్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో రాష్ట్ర గవర్నర్ పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, కలెక్టరేట్ (గుంటూరు)

గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయంలో విశ్రాంత ఏటీవో పి.నాగరాజు, విశ్రాంత సూపరింటెండెంట్ ఎం.ఎస్.మూర్తి, వి.బి.ప్రసాద్ లింగం ఆధ్వర్యంలో విద్య ఫౌండేషన్ తరఫున పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను గ్రంథాలయాధికారులకు అందజేశారు. - కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే

జేవీవీ ఆధ్వర్యంలో ఏఐ శిక్షణ తరగతులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మార్చి 1న ఆదివారం లాడ్జిసెంటర్‌లోని చలపతి ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో కృత్రిమ మేధ, వర్చువల్ బాట్ తయారీపై కార్యశాల నిర్వహిస్తామని జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు తెలిపారు. బుధవారం యూటీఎఫ్ హాల్‌లో పోస్టర్ ఆవిష్కరించారు. రిసోర్స్ పర్సన్‌గా వాల్‌మార్ట్ ఇండియా, సైబర్ సెక్యూరిటీ విభాగాధిపతి దిలీప్ వ్యవహరిస్తారని తెలిపారు. పాల్గొనేవారికి ప్రవేశం ఉచితమని అన్నారు. వివరాలకు 97053 33305, 79950 61289 నంబర్లను సంప్రదించాలని కోరారు. టి.జి.జనార్దన్, బి.ప్రసాద్, టీఆర్.రమేష్, కె.యశ్వంత్, ఎస్.ఎం.సుభాని, అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న లక్ష్మణరావు తదితరులు

వ్యాపారానికి గృహ వినియోగ గ్యాస్

పట్టించుకోని పౌరసరఫరాల శాఖ యంత్రాంగం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే

నగరంలోని ఓ వినియోగదారుడి పేరుతో తరచూ ఏజెన్సీ వారు గ్యాస్ బుక్ చేస్తున్నారు. అదే విషయాన్ని వినియోగదారుడు ఏజెన్సీ వారిని అడిగితే మీకు నమోదు చేసుకున్న వెంటనే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. మీకేమిటి ఇబ్బంది అని ప్రశ్నించడంతోపాటు హెచ్చరికలు కూడా వచ్చాయి.

ఇదేదో ఒక వినియోగదారుడి సమస్య కాదు. నగరంలో చాలా మంది ఇదే సమస్యను ఎదుర్కొంటున్నారు. గ్యాస్ ఏజెన్సీల్లోని సిబ్బంది ఈ తరహాలో చిన్న చిన్న హోటల్స్, టిఫిన్‌బండ్లు నిర్వహించే వారికి సిలిండర్లను తరచూ సరఫరా చేస్తూ బిల్లులోని ధరకంటే అదనంగా వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గ్యాస్ బుక్ చేసుకున్న వ్యక్తికి కచ్చితమైన సమయంలో అందుతుందో లేదో తెలియదు కానీ.. హోటల్స్ వారు గ్యాస్ సిలిండర్ కావాలని ఫోన్ చేస్తే చాలు నిమిషాల వ్యవధిలోనే చేరవేస్తారు.

హోటల్లో సీజ్ చేసిన గృహ వినియోగ సిలిండర్లు (పాతచిత్రం)

తూతూమంత్రంగా తనిఖీలు

గుంటూరు నగరంలో ఎటు చూసినా.. చిన్న చిన్న హోటల్స్ కనిపిస్తూనే ఉన్నాయి. అక్కడకు వెళ్లి వారు వినియోగిస్తున్న సిలిండర్లు చూస్తే అవి వ్యాపార నిమిత్తం వినియోగించేవి కావు. గృహ వినియోగ సిలిండర్లు. అధికారులు తనిఖీలు చేస్తున్న ఒకట్రెండురోజులు అప్రమత్తంగా ఉంటూ వ్యాపార సిలిండర్లను హోటల్స్‌లో ఉంచుతారు. ఆ తర్వాత యథావిధే. ఎందుకంటే సిలిండర్ ధరలో వ్యత్యాసం ఉండటమే కారణం. నాలుగైదు నెలల కిందట ఎప్పుడో హోటల్స్‌లో గ్యాస్ సిలిండర్ల వినియోగంపై పౌరసరఫరాల శాఖ అధికారులు తనిఖీలు చేశారు. ఒకట్రెండు రోజులు చేసిన తర్వాత సుమారు 20 వరకు సిలిండర్లను సీజ్ చేశారు. ఆతర్వాత మళ్లీ తనిఖీలు లేవు. ఇదేదో మారుమూల ప్రాంతాల్లో జరుగుతుంది.. అక్కడకు వెళ్లలేకపోతున్నారు అనుకుందామంటే నగరం నడిమధ్య అనేక హోటల్స్‌లోనూ ఇదే తీరు. అమరావతిరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్డు ఫేజ్ 1, 2, కొరిటెపాడు, గుజ్జనగుండ్ల, పట్టాభిపురం, అరండల్‌పేట, బ్రాడీపేట ఇలా నగరంలోని ఏ ప్రాంతానికి వెళ్లినా.. చిన్న చిన్న హోటల్స్ వారు గృహ వినియోగ సిలిండర్లను వినియోగిస్తూ కనిపిస్తున్నా.. యంత్రాంగం పట్టించుకునే పరిస్థితి లేదు.

వైద్య ప్రదర్శనను సందర్శించిన డీఎంఈ

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: గుంటూరు వైద్య కళాశాలలో కొనసాగుతున్న వైద్య ప్రదర్శనను బుధవారం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) డాక్టర్ రఘునందన్ సందర్శించారు. ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగం ఏర్పాటు చేసిన క్రైమ్ సీన్ ఎగ్జిబిట్‌ను పరిశీలించారు. అనంతరం ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీధర్, అకడమిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మాధవి ఎగ్జిబిట్ గురించి వివరించారు. ఆయన సుమారు రెండు గంటల పాటు ఎగ్జిబిషన్‌లో ఉన్నారు. వైద్య విద్యార్థులు, అధ్యాపకులతో ముచ్చటిస్తూ ప్రదర్శన వివరాలను తెలుసుకున్నారు. సందర్శకుల వద్ద నుంచి అభిప్రాయాలను సేకరించారు. కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, సిబ్బంది, వైద్య విద్యార్థులు ఎగ్జిబిషన్ నిర్వహణలో చూపిస్తున్న కృషి అభినందనీయమని ప్రశంసించారు.

ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగం క్రైమ్ సీన్ ఎగ్జిబిట్‌ను డీఎంఈ డాక్టర్ రఘునందన్‌కి వివరిస్తున్న వైద్యులు

మాట్లాడుతున్న నాగేశ్వరరావు, పక్కన సత్యనారాయణ, మాల్యాద్రి, నాసర్‌జీ

డ్రగ్ మాఫియాను అడ్డుకోలేరా?

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: డ్రగ్ మాఫియాను అరికట్టేందుకు కేంద్రం, రాష్ట్రంలో చట్టబద్ధమైన కఠిన చట్టాలు తీసుకురావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం కొత్తపేటలోని కార్యాలయంలో జిల్లా సమితి సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అనేక కార్పొరేట్ ఆసుపత్రులు రోగులను ఆర్థికంగా దోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాసర్‌జీ మాట్లాడుతూ రాష్ట్రంలో కల్తీ ఆహార పదార్థాలు పెరిగిపోతున్నాయని, అనేక హోటళ్లలో కుళ్లిన మాంసంతో వండిన ఆహారాన్ని విక్రయిస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. జిల్లా కార్యదర్శి మాల్యాద్రి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో పుప్పాల సత్యనారాయణ పాల్గొన్నారు.

రైతుబజారులో అందుబాటులో ఉచిత కాటా

పట్నంబజారు, న్యూస్‌టుడే: రైతు బజారులో ఏర్పాటు చేసిన ఉచిత కాటాను వినియోగదారులు వినియోగించుకోవాలని ఎస్టేట్ ఆఫీసర్ స్వప్న తెలిపారు. బుధవారం ఆమె 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ రైతుబజారులో కూరగాయలు కొనుగోలు చేసిన వినియోగదారులు.. తూకాల్లో తేడాలున్నట్లు అనుమానం కలిగితే రైతుబజారు ముందు భాగంలో ఏర్పాటు చేసిన ఉచిత కాటాను వినియోగించుకోవాలని సూచించారు.

ఆలయాల నిర్వహణకు నిధుల కేటాయింపు సంతోషం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: గత ప్రభుత్వంలో దేవాలయాల పవిత్రత దెబ్బతిన్న సందర్భాలు చూశాం. ప్రసాదాల విషయంలో కల్తీలు, అక్రమాలు జరగడం హేయమని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి విమర్శించారు. శాసనసభ సమావేశాల్లో ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ దేవాలయాల పవిత్రత, స్వచ్ఛతకు భంగం కలిగించే చర్యలు తగవు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేవాలయ ప్రక్షాళనకు ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఆలయాల నిర్వహణకు రూ.249 కోట్లు కేటాయించడం సంతోషదాయకమన్నారు. ప్రాచుర్యం పొందిన ప్రతి దేవాలయాన్ని నో ప్లాస్టిక్ జోన్‌గా ప్రకటించాలి. కోనేరుల ప్రక్షాళనపై దృష్టి పెట్టాలన్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలని కోరారు. ఒక కుటుంబంలో బాలుడు మంచానికి పరిమితమయ్యాడు. ప్రభుత్వ ఉద్యోగిగా నమోదు కావడంతో వారికి తల్లికి వందనం వంటి సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి వారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. అమరావతి అభివృద్ధికి పర్యాటక రంగ విస్తరణపై ఆమె మాట్లాడుతూ రాజధాని ప్రాంతాన్ని వినోద, విజ్ఞాన, వైజ్ఞానిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజధాని ప్రాంతంలో నక్షత్ర ప్రదర్శనశాల, జంతు ప్రదర్శనశాల ఏర్పాటు చేయాలన్నారు.

అక్షర ఆంధ్రాలో శత శాతం ఉత్తీర్ణతకు కృషి

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: అక్షర ఆంధ్రా అభ్యర్థులు శత శాతం ఉత్తీర్ణతకు కృషి చేస్తున్నామని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా తెలిపారు. అక్షర ఆంధ్రా కార్యక్రమంపై విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో 90,426 మంది నమోదయ్యారని, 9,043 మంది వాలంటీర్లు బోధిస్తున్నారని వివరించారు. పలు కేంద్రాలను స్వయంగా సందర్శించామని, ఎక్కువ శాతం పరీక్ష ఉత్తీర్ణత అవుతారన్నారు. వీసీలో వయోజన విద్య డీడీ అంజయ్యలు, డీఈవో డాక్టర్ షేక్.సలీంబాషా, జడ్పీ డిప్యూటీ సీఈవో కృష్ణ, డ్వామా పీడీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విజన్ కార్యాచరణ ప్రణాళిక పక్కాగా అమలు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో విజన్ కార్యాచరణ ప్రణాళికను పక్కాగా అమలుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. విజన్ యాక్షన్ ప్లాన్-2047 అమలుపై రాష్ట్ర ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జీరో పావర్టీ కార్యక్రమాన్ని సమగ్రంగా నిర్వహించడానికి కార్యాచరణ రూపొందించామన్నారు. వీసీలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, నియోజకవర్గ ప్రత్యేకాధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర మహిళా క్రికెట్ జట్టుకు ఎంపిక

లక్ష్మీ ప్రశర్ని

గుంటూరు(క్రీడలు), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ మహిళ వన్డే క్రికెట్ అండర్-23 జట్టుకు గుంటూరు రత్నగిరినగర్‌కు చెందిన లక్ష్మీ ప్రశర్ని ఎంపికయ్యారు. మార్చి 3 నుంచి 11 వరకు డెహ్రాడూన్‌లో జరిగే అంతర్రాష్ట్ర మ్యాచ్‌లకు ఆమె రాష్ట్ర జట్టు తరఫున ఆడనున్నారు. ఫాస్ట్ బౌలింగ్ కేటగిరీలో అందరి కంటే ఆమె ఎక్కువగా వికెట్లు తీశారు. బ్యాటింగ్, ఫీల్డింగ్‌లోనూ అత్యుత్తమ ఆట తీరు కనబర్చి ఆల్‌రౌండర్‌గా పేరు తెచ్చుకున్నారు. ఆమె ప్రస్తుతం ఇంజినీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్నారు. గుంటూరు జిల్లా నుంచి అండర్16, అండర్19 జోనల్‌లో టీ-20 వన్డేలో రాష్ట్ర జట్టుకు ఎంపికై వివిధ రాష్ట్రాల్లో జరిగిన బీసీసీఐ మ్యాచ్‌ల్లో ప్రతిభ కనబర్చింది. మంచి ఆట తీరు కనపర్చుతుండడంతో ఆమెను ఏపీ జట్టుకు ఎంపిక చేశారు. ఈ అవకాశం కల్పించినందుకు జిల్లా త్రీమెన్ కమిటీకి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌కు లక్ష్మీ ప్రశర్ని ధన్యవాదాలు తెలిపారు.

మానవ సేవే మాధవ సేవ

చెత్త ఏరుతున్న వాలంటీర్లు

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే : మానవ సేవే మాధవ సేవ అనే భావంతో పనిచేయాలని గుంటూరు ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వీ రమణ సూచించారు. కేంద్ర యువజన వ్యవహారాలు-క్రీడల శాఖ ఆదేశాల మేరకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో బుధవారం గుంటూరు ప్రభుత్వ వైద్యశాల, రైల్వే స్టేషన్, ఏపీఎస్ఆర్టీసీ ప్రాంగణాల్లో స్వచ్ఛతే సేవలో భాగంగా మాసివ్ క్లీనింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్ఎస్‌వీ రమణ మాట్లాడుతూ మన గృహాలే కాకుండా పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. ఎన్.ఎస్.ఎస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ మద్దినేని సుధాకర్ మాట్లాడుతూ మార్పు మన దగ్గరనుంచే మొదలవ్వాలని సూచించారు. యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వి.దివ్యతేజోమూర్తి మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ యూత్ కో ఆర్డినేటర్ సంజయ్ పర్యవేక్షించారు. టీజేపీఎస్, ఆర్వీఆర్ జేసీ, జేకేసీ, ప్రభుత్వ మహిళా కళాశాలలకు చెందిన 200 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మాసివ్ క్లీనింగ్‌లో పాల్గొన్నారు. కార్యక్రమంలో గుంటూరు-1 డీఎం రామకృష్ణ, మెడికల్ సాహో ప్రోగ్రాం అధికారి కృష్ణకుమారి, ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ జె.వి.సుధీర్‌కుమార్, ప్రోగ్రాం అధికారులు ఉపేంద్ర, ధాత్రికుమారి, సంతోషికుమారి, విజయకుమారి పాల్గొన్నారు.

శ్వాసకోశ వ్యాధులపై అవగాహన అవసరం

డాక్టర్ అనూషను సత్కరిస్తున్న నిర్వాహకులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బృందావన్ గార్డెన్స్ వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై కిమ్స్ శిఖర హాస్పిటల్, జిల్లా సీనియర్ సిటిజన్స్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంయుక్త నిర్వహణలో ఊపిరితిత్తులు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులపై బుధవారం రాత్రి అవగాహన కార్యక్రమం జరిగింది. డాక్టర్ అనూష మోదేపల్లి మాట్లాడుతూ ఊపిరితిత్తుల వ్యాధులు శ్వాస సామర్థ్యాన్ని తగ్గించి, రోజువారీ పనులకు ఇబ్బంది కలిగిస్తాయన్నారు. ఆస్తమా, న్యుమోనియా, క్షయ, ఫైబ్రోసిస్ వంటి వాటి విషయంలో నిర్లక్ష్యం వద్దన్నారు. పొగతాగడం, కాలుష్యం, ఇన్ఫెక్షన్లు దీనికి ప్రధాన కారణాలని, ఆయాసం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, దగ్గులో రక్తం పడడం, ఛాతిలో నొప్పి ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలన్నారు. అనంతరం నిర్వాహకులు డాక్టర్ అనూషను సత్కరించారు. కార్యక్రమంలో నూతలపాటి తిరుపతయ్య, కోగంటి బసవనందికేశ్వరరావు, దశరథ రామయ్య, ఆలయ కమిటీ సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అవగాహనతోనే నేరాలకు అడ్డుకట్ట

మాట్లాడుతున్న న్యాయ విద్యార్థి పుల్లారావు

ఎస్వీఎన్‌కాలనీ, న్యూస్‌టుడే: నేరాల నియంత్రణకు చట్టాలపై అవగాహన అత్యంత ముఖ్యమని జేసీ న్యాయ కళాశాల విద్యార్థులు పేర్కొన్నారు. విద్యార్థి దశలోనే చట్టాలపై పూర్తి అవగాహన ఉండడం వల్ల భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవచ్చని సూచించారు. న్యాయ విద్యార్థులు పుల్లారావు, మాధురి, శ్రీకాంత్‌లు జేకేసీ కళాశాల విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, పోక్సో చట్టం, ఆన్‌లైన్ మోసాలు, బాల్య వివాహాలు, మహిళ అక్రమరవాణా, డిజిటల్ లోన్‌యాప్‌లతో జరిగే మోసాలు తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.గోపీచంద్, అధ్యాపకులు, విద్యార్థులు సాయిసింధు, మౌర్య, అప్సర, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

అంబటి రాంబాబుకు పలువురి పరామర్శ

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: మాజీ మంత్రి అంబటి రాంబాబును పలువురు వైకాపా నేతలు బుధవారం సిద్ధార్థనగర్‌లోని కార్యాలయంలో పరామర్శించారు. మాజీ మంత్రి సాకే శైలజానాథ్, వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి వంగవీటి నరేంద్ర, ఎమ్మెల్సీలు అనంతఉదయ్ బాబు, పి.విక్రాంత్, పి.సురేష్‌బాబు, వైకాపా రేపల్లె సమన్వయకర్త ఈ.గణేష్ తదితరులు పరామర్శించారు.

ఈతకు వెళ్లి యువకుడి గల్లంతు

గుంటూరురూరల్: స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లిన యువకుడు కాలువలో గల్లంతైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. నల్లపాడు పోలీసులు తెలిపిన వివరాల మేరకు పెదకాకానికి చెందిన మెకానిక్ నంద్యాల దయాకర్.. మరో ముగ్గురు స్నేహితులతో కలిసి వెంగళాయపాలెం సమీపంలోని కాలువ వద్దకు వచ్చారు. కైలాసగిరి రోడ్డులో ఉన్న ఈ కాలువలో దయాకర్ ఈతకు దిగగా.. ప్రవాహ ఉద్ధృతికి కొట్టుకుపోయారు. స్నేహితులు కేకలు వేయడంతో సమీపంలో ఉన్న వారు వచ్చి కొద్దిసేపు యువకుడి కోసం గాలించారు. ఫలితం లేకపోవడంతో నల్లపాడు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చేపట్టారు. రాత్రి వరకు జాడ కనిపించకపోవటంతో గురువారం ఉదయం గాలింపు కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.

కనులపండువగా శ్రీనివాస కల్యాణం

చినజీయర్‌స్వామి, రామానుజ జీయర్‌స్వాముల పర్యవేక్షణలో శ్రీనివాస కల్యాణం, చిత్రంలో కాంతారావు, లక్ష్మీ హైమావతి దంపతులు

అరండల్‌పేట: పవిత్ర మాంగల్య దర్శనం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: అంకిరెడ్డిపాలెం హైవే పక్కన ఉన్న క్రేన్ రిలిజియన్ ట్రస్ట్ వరసిద్ధి విఘ్నేశ్వర వేద ఆగమ స్మార్త పాఠశాలలో బుధవారం రాత్రి శ్రీనివాస కల్యాణం కనులపండువగా జరిగింది. త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్‌స్వామి, అహోబిలం రామానుజజీయర్ స్వాముల ప్రత్యక్ష పర్యవేక్షణలో కల్యాణం జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణలతో క్రేన్ సంస్థల అధినేత గ్రంధి వెంకట సత్యలక్ష్మీకాంతారావు, లక్ష్మీ హైమావతి దంపతులు, కుటుంబ సభ్యులు లోక శ్రేయస్సు సంకల్పంతో కల్యాణం నిర్వహించారు. భక్తులకు లడ్డూ ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా చినజీయర్ స్వామి భక్తులకు మంగళాశాసనాలతో అనుగ్రహభాషణం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: అరండల్‌పేట అష్టలక్ష్మి సమేత లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం 31వ వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా బుధవారం ఆలయ ప్రధానార్చకుడు మర్రిపాటి ప్రసాద్ బృందం ఆధ్వర్యంలో ధాన్యలక్ష్మిలక్ష్మీనారాయణుల కల్యాణం నిర్వహించారు. పలువురు భక్తులు పాల్గొన్నారు.

భక్తిప్రపత్తులతో తులసి పూజలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: మారుతీనగర్‌లోని కంచి కామకోటి పీఠ మారుతీ దేవాలయ ప్రాంగణంలో 40వ వార్షిక బ్రహ్మోత్సవాలు, లక్ష్మీ గణపతి స్వామి ప్రతిష్ఠ కార్యక్రమాలు జరుగుతున్నాయి. కార్యక్రమంలో భాగంగా బుధవారం గోపూజ, బాలపూజ, లక్ష మోదక హోమం, సాయంత్రం నాలుగు గంటల నుంచి చండీ హోమం నిర్వహించారు. వీటితో పాటుగా సామూహిక తులసి పూజలు చేశారు. అనంతరం రుక్మిణిసత్యభామ సమేత శ్రీకృష్ణ స్వామి కల్యాణం జరిగింది. ముప్పవరపు వెంకట సింహాచల శాస్త్రి హరికథా గానం చేశారు. కార్యక్రమాలను బ్రహ్మానంద సరస్వతి స్వామి ప్రారంభించారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్, పాలకమండలి సభ్యులు కొర్రపాటి రామారావు పర్యవేక్షించారు.

నెలరోజులైనా కాలువలు నిర్మించరే..!

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: ఉద్యోగనగర్ పార్కు ఎదురు వీధిలో మురుగు కాలవలు నిర్మించేందుకు నెల రోజుల కిందట ఉన్నవి పగలగొట్టి గుంతలు తీసి వదిలేశారు. ఇళ్ల ఎదుట ఉన్న మెట్లు, ర్యాంపులు పగలగొట్టడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నివాసగృహాల ఎదుట గుంతలు తవ్వి నెలరోజులైనా గుత్తేదారుడు కాలువలు ఎందుకు కట్టడం లేదో అర్థం కావడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలువల నిర్మాణం కోసం తీసిన గుంతల్లో మురుగు నీరు రోజుల తరబడి నిలిచి పచ్చగా మారి దుర్వాసన వస్తుందని, దోమల బెడద ఎక్కువైందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదంటున్నారు. అధికారులు స్పందించి తక్షణం మురుగు కాలవలు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

తవ్విన గుంతల్లో నిలిచిన మురుగునీరు

తుళ్లూరులో ఉద్యోగ మేళా నేడు

తుళ్లూరు, న్యూస్‌టుడే: తుళ్లూరులోని స్కిల్ హబ్ భవనంలో గురువారం సీఆర్డీఏ ఆధ్వర్యంలో జాబ్ మేళా జరగనుంది. సుమారు 500 పైగా ఉద్యోగాలకు ముఖాముఖీ నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమయ్యే జాబ్ మేళాకు.. పదో తరగతి ఆపైన చదువుకున్న వారు అర్హులు. ఈ ఉద్యోగ మేళాను వినియోగించుకోవాలని అభ్యర్థులకు సూచించారు.

పదవీ విరమణ వయసు పెంచాలి

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: పదవీ విరమణ వయసును 60 నుంచి 62కి పెంచాలని ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డికి టైమ్ స్కేల్ ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు. తమ సమస్యలపై మండలిలో చర్చించాలని ఏఎన్‌యూ టైమ్‌స్కేల్ ఉద్యోగుల సంఘం నాయకులు కడియం జేమ్స్, శ్రీనివాసరావు బుధవారం కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్సీలు తెలిపారు.

జడ్పీ ప్రాంగణంలో కీకారణ్యం

చిట్టడవిలా వదిలేశారిలా..

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ప్రతి నెలలో 3వ శనివారం స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో స్వచ్ఛత కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాల్లో పరిసరాలను శుభ్రంగా ఉండేలా స్వచ్ఛత కార్యక్రమాలు చేయాలని ప్రభుత్వం ఆదేశిస్తుండగా జిల్లాలో కొన్ని శాఖల అధికారులు మొక్కుబడిగా మార్చారనే విమర్శలు ఉన్నాయి. జిల్లాపరిషత్తు కార్యాలయ ప్రాంగణంలో గుంటూరు డివిజన్ ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ కార్యాలయం పక్కన, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎదుట ఉన్న జడ్పీ భవనం పాడుబడి ఉంది. ఈ భవనంలో జనరేటర్‌ను వినియోగించే వారు. జడ్పీ సమావేశ మందిరం పక్కన జనరేటర్‌ను ఏర్పాటు చేసిన తర్వాత దీనిని మూతవేశారు. అప్పటి నుంచి ఇటు వైపు శుభ్రం చేయకపోవడంతో పిచ్చి చెట్లతోపాటు వేప చెట్లు ఏపుగా పెరిగి కీకారణ్యంగా మారింది. నెలలో మూడో శనివారం పరిశుభ్రత కార్యక్రమాలను ప్రధాన ద్వారం, వాహనాల పార్కింగ్ స్టాండ్ వైపు చేస్తున్న ఉద్యోగులు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు ఉన్నాయి. అధికారులు దృష్టి సారించి కీకారణ్యంలో ఉన్న పాత భవనం చుట్టూ పరిసరాలను బాగు చేయాల్సి ఉంది.

శ్రీవారి ఆలయ పునర్నిర్మాణానికి రూ. 1.11 లక్షల విరాళం

ఈవో సుభద్రకు చెక్కు అందిస్తున్న సాంబశివరావు, వరలక్ష్మి దంపతులు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: దేవాదాయశాఖకు చెందిన లాలాపేటలోని వేంకటేశ్వరస్వామి దేవస్థానం పునఃనిర్మాణానికి భక్తులు సాంబశివరావు, వరలక్ష్మి దంపతులు రూ. 1,11,116 బుధవారం ఆలయ ఈవో, సహాయ కమిషనర్ సుభద్రకు అందించారు.

PUBLIC NOTICE

Notice is hereby given that pursuant to the provisions of **Section 366 of the Companies Act, 2013** read with the Companies (Authorised to Register) Rules, 2014, an application has been made to the Registrar of Companies, Vijayawada, for registration of the Partnership Firm named: **M/s PAVAN SAI HYBRID SEEDS,** having its principal place of business at D.No.12-110, near Parameswara swamy Temple, Prathipadu, Guntur–522019 as a Company limited by shares under the name:
M/s PAVAN SAI HYBRID SEEDS PRIVATE LIMITED.
Any person objecting to the registration of the said firm as a Company may communicate their objection in writing to the Registrar of Companies, Vijayawada, within **Twentyone (21) days** from the date of publication of this notice.
For and on behalf of
M/s PAVAN SAI HYBRID SEEDS (Partnership Firm)
Place: GUNTUR
Date: 25/02/2026

PUBLIC NOTICE

Notice is hereby given that pursuant to the provisions of **Section 366 of the Companies Act, 2013** read with the Companies (Authorised to Register) Rules, 2014, an application has been made to the Registrar of Companies, Vijayawada, for registration of the Partnership Firm named: **M/s KRISHNAVENI SEEDS,** having its principal place of business at D.No 1-244, Prathipadu, Guntur–522019 as a Company limited by shares under the name: **M/s KRISHNAVENI CROP CARE PRIVATE LIMITED.**
Any person objecting to the registration of the said firm as a Company may communicate their objection in writing to the Registrar of Companies, Vijayawada, within **Twentyone (21) days** from the date of publication of this notice.
For and on behalf of
M/s KRISHNAVENI SEEDS (Partnership Firm)
Place: GUNTUR
Date: 25/02/2026

Bank of India — Relationship beyond banking
బ్యాంక్ ఆఫ్ ఇండియా, విజయవాడ జోన్, కార్పొరేట్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్, #31-23-1ఎ, పి.వి.ఆర్. కాంప్లెక్స్, 1వ అంతస్తు, BSNL భవన్ ప్రక్కన, చుట్టుగుంట, విజయవాడ, ఎ.పి.-520004, ఫోన్: 0866-2467762. e-mail: Vijayawada.csd@bankofindia.bank.in

గోరంట్ల కొత్త బ్రాంచ్ ప్రాంగణంలో ఇంటీరియర్ ఫర్నిషింగ్, ఎలక్ట్రికల్, LAN మరియు AC పనుల కోసం టెండర్

బ్యాంక్ ఆఫ్ ఇండియా, గోరంట్ల కొత్త బ్రాంచ్ ప్రాంగణంలో ఇంటీరియర్ ఫర్నిషింగ్, ఎలక్ట్రికల్, LAN మరియు AC పనుల కోసం టెండర్లను ఆహ్వానిస్తోంది. వివరణాత్మక నోటిఫికేషన్ మా వెబ్‌సైట్ www.bankofindia.bank.inలో అందుబాటులో ఉన్నది. అప్లికేషన్స్ సమర్పించడానికి చివరితేదీ 04.03.2026. ఏదైనా సవరణ / అనుబంధం / నోటిఫికేషన్ ఉంటే, అవి వెబ్‌సైట్‌లో మాత్రమే ప్రచురించబడతాయి.
సం/- జోనల్ మేనేజర్, విజయవాడ జోన్



రంజాన్ వేళలు
ఇఫ్తార్: (గురువారం) సాయంత్రం: 6.18
సహరి: (శుక్రవారం) ఉదయం: 5.07

బాధ్యత లేదంతే.. బాధలు తప్పవింతే!

ఇంటర్ పరీక్షల నేపథ్యంలో సాధారణ రోజుల కన్నా... గత మూడు రోజుల నుంచి నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. ముఖ్యంగా ఎన్టీఆర్ సర్కిల్ నుంచి బెంజిసర్కిల్ మీదుగా ఫ్రీ లెఫ్ట్‌లో వెళ్లే వాహనాలకు దారివ్వకపోవడంతో ట్రాఫిక్ భారీగా నిలిచిపోతోంది. ఫ్రీలెఫ్ట్ మార్గంలో వాహనాలకు దారిస్తే ట్రాఫిక్ సమస్య అంతగా ఉండదు. ప్రత్యేకంగా ఈ ప్రదేశంలో పోలీసులను ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారం అవుతుందని నగరవాసులు కోరుతున్నారు.
-ఈనాడు, అమరావతి

ముగ్గురు డీఎస్పీల బదిలీ

మచిలీపట్నంక్రైం, న్యూస్‌టుడే: ముగ్గురు డీఎస్పీలకు స్థానచలనం కల్పిస్తూ డీజీపీ హరీష్‌కుమార్‌గుప్తా ఆదేశాలు జారీ చేశారు. న్యాయస్థానం ఆదేశాలను అనుసరించి ప్రభుత్వం, పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ బోర్డు తీసుకున్న నిర్ణయంలో భాగంగా మచిలీపట్నం, గుడివాడ, అవనిగడ్డ డీఎస్పీలు చప్పిడి రాజా, ధీరజ్‌వినీల్, విద్యాశ్రీకి స్థానచలనం కలిగింది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూసుకుని తక్షణం పని చేసిన ప్రాంతాల్లో రిలీవై మంగళగిరి పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో రిపోర్టు చేయాలంటూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

పట్టుదలతో చదువు.. పదింతల సులువు

విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలు ఇస్తున్న ఉపాధ్యాయులు, డీఈవో యూవీ సుబ్బారావు తదితరులు

పది పరీక్షల గడువు సమీపిస్తోంది. ఆయా సబ్జెక్టుల వారీగా ఉన్న సందేహాలు నివృత్తి చేసేందుకు ఈనాడు, ఈటీవీ, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం మచిలీపట్నంలోని డీఈవో కార్యాలయంలో నిర్వహించిన ఫోన్‌ఇన్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. **కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల విద్యార్థులు, తల్లిదండ్రులు 250 మందికి పైగా ఫోన్ చేశారు.** వారడిగిన ప్రశ్నలకు ఉపాధ్యాయులు ఏం చదవాలి, మార్కులెలా పెంచుకోవాలో ఓర్పుగా వివరించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని డీఈవో యూవీ సుబ్బారావు అన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగిన కార్యక్రమంలో డీఈవో, ఎంఈవో-2 మొమిన్, డీసీఈబీ కార్యదర్శి పి.వి.సాయి తదితరులు పాల్గొన్నారు. ఉర్దూకి సంబంధించి లేడీయాంప్టిల్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఎండీ హనీఫ్, సంస్కృతం పాఠ్యాంశంపై కూచిపూడి ఓరియంటల్ పాఠశాల ఉపాధ్యాయిని బి.దుర్గాదీప్తి విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. – న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్, కలెక్టరేట్

తెలుగులో 95.. తేలికేనోయి..

తెలుగు

పద్య, గద్య, రామాయణ, సృజనాత్మక, లేఖ తదితరాలపై ప్రశ్నలు వస్తాయి. భాషాంశాలపై పట్టు సాధిస్తే 32 మార్కులు సాధించవచ్చు. ఇందులో పాఠాల చివర ఉన్న అలంకారాలు, ఛందస్సు, అర్థాలు, పర్యాయ పదాలు, ప్రకృతి, వికృతులు, సంధులు, సమాసాలు, ప్రత్యక్ష, పరోక్ష కథనాలు కేవలం వీటిని చదివితే చాలు ఉత్తీర్ణులు అవుతారు. భాషాంశాలు రోజూ చదివేలా విద్యార్థులు కృషి చేస్తే మంచి మార్కులు రావడానికి అవకాశం ఉంటుంది. ప్రతిస్పందనలోని ఒకటో ప్రశ్న నుంచి మార్కులను సాధించవచ్చు. పద్యంలోని ప్రశ్నలకు 4 మార్కులు, గద్యం నుంచి నాలుగు ప్రశ్నలకు 8మార్కులు సాధించవచ్చు. పేరాలోని ప్రశ్నలకు జవాబులు అక్కడే ఉంటాయని విద్యార్థులు గమనించాలి. రామాయణంలోని వాక్యాలు ఏఏ కాండలకు చెందినవో చెబితే 8మార్కులు వస్తాయి. వ్యక్తీకరణ- సృజనాత్మకతలోని కవి పరిచయం ప్రక్రియ లేదా నేపథ్యం, పాత్ర స్వభావాలు సాధారణ విద్యార్థులు కూడా ఒకసారి వింటే రాయవచ్చు. తెలుగులో 95 నుంచి 100 మార్కులు సులువుగా సాధించవచ్చు. **-కె.బాలకృష్ణ (చిన్నాపురం జడ్పీహెచ్‌ఎస్)**

పటాలు గీసెయ్.. అర్థం చేసుకుని రాసెయ్

జీవశాస్త్రం

జీవశాస్త్రంలో పటాలు చక్కగా గీయడం, పట్టికల కింద ఇచ్చే ప్రశ్నలను అర్థంచేసుకుని రాయగలిగితే మంచి మార్కులు సాధించవచ్చు. ప్రయోగాలు, ప్రశ్నల రూపకల్పన, జాగ్రత్తలు, పటాలను గీసి భాగాలను గుర్తించడం, పర్యావరణం తదితర అంశాల సాధన ద్వారా అధిక మార్కులకు అవకాశం ఉంటుంది. ఈసారి పరీక్ష బ్లూమ్స్ టాక్సానమీ, ఆబ్జెక్టివ్‌ల ఆధారంగా జరుగుతుంది. ఇందులో అవగాహన, వినియోగం, విశ్లేషణ ఉంటాయి. ప్రశ్నలు అర్థం చేసుకుని పాయింట్ల వారీగా, ప్రయోగాల వివరణలు చక్కగా అర్థమయ్యేలా రాయాలి. బొమ్మలు, ప్రయోగాల ఆధారిత ప్రశ్నలపై దృష్టి సారించాలి. అర్థవంతంగా సమర్పించే తీరు విద్యార్థులను విజయ శిఖరాలకు చేర్చుతుంది. **-వీఎన్ మల్లేశ్వరరావు, పెనుమల్లి జడ్పీహెచ్‌ఎస్**

పాయింట్ల రూపంలో ఆవిష్కరించు..

భౌతికశాస్త్రం

మంచి మార్కులకు ఎస్‌సీఈఆర్టీ బ్లూప్రింట్ ప్రకారం చదవాలి. హ్రస్వదృష్టి, దీర్ఘదృష్టి లోపాల నివారణ, శ్రేణిసంధానం, సమాంతర సంధానం, నిర్వచనాలు, విద్యుదయస్కాంత ప్రయోగాలు, రసాయనిక చర్యల రకాలు, సమీకరణాలు తుల్యం చేయడంపై పట్టుసాధించాలి. ఆమ్లాలు-క్షారాలు, లవణాలు, లోహాలు, అలోహాలు, ఆల్కేన్, ఆల్కీన్, ఆల్కైన్ ప్రమేయ సమూహాల ఫార్ములాలు అభ్యాసం చేయాలి. కాంతి పాఠం నుంచి పట్టికరకం ప్రశ్నలపై పట్టుసాధించాలి. కాంతి పరావర్తనం, వక్రీభవనం పాఠ్యాంశం నుంచి కిరణ రేఖాచిత్రాలపై సాధన చేయాలి. పాయింట్ల రూప సమాధానాలతో మంచి మార్కులొస్తాయి. **-కె.అంకాలరావు (తరగటూరు జడ్పీహెచ్‌ఎస్)**

మంచి దస్తూరి..మార్కులకు దారి..

హిందీ

హిందీలో 100 మార్కులూ సాధించాలంటే అక్షర, వ్యాకరణ దోషాలు లేకుండా అందమైన దస్తూరితో రాయాలి. ఒకటి నుంచి ఐదు పేరాలను సంపూర్ణంగా చదివి అవగాహన చేసుకుంటే సులువుగా సమాధానాలు రాయవచ్చు. 6వ ప్రశ్న లేఖక్ పరిచయంలో ఇచ్చిన పేరా చదివి ఖాళీలు పూరించాలి. 7వ ప్రశ్న బిహారీ, రహీమ్‌ల గురించి సాధన చేయాలి. 8వ ప్రశ్న దోహా, 11వ ప్రశ్న ఉపవాచకం పాఠంలోని దోకలాకర్, అనోఖాఉపాయ్ తప్పనిసరి ప్రశ్నలు. అక్షర దోషాలు లేకుండా రాసి 4మార్కులు సాధించొచ్చు. పద్య భాగ సారాంశంలో బరస్తేబాదల్, కన్-కన్ కా అధికారి, గద్యభాగ సారాంశంలో ఈద్గాహ్, లోక్‌గీత్, పత్రలేఖన్‌లో చుట్టీపత్ర, పితాజీకో పత్ర, పుస్తక విక్రతకే నామ్‌పత్ర తదితరాలు ముఖ్యమైనవి. ప్రతిసారాంశం తరవాత నీతి ఉండాలి. వ్యాకరణాంశాల్లో 16 నుంచి 30వరకు బిట్స్ ఉంటాయి. వాటిని సాధన చేయాలి.
-జె.ఝాన్సీ(తాళ్లపాలెం జడ్పీహెచ్‌ఎస్)

నీకంటూ వ్యూహం.. సాధనతో ఫలితం

ఆంగ్లం

సరైన వ్యూహం, సాధన, మాదిరి ప్రశ్నపత్రాల అభ్యాసం ద్వారా ఇంగ్లిషులో మంచి మార్కులు సాధించవచ్చు. అక్షర, వ్యాకరణ దోషాలు లేకుండా చక్కటి దస్తూరితో రాయాలి. ప్రశ్నపత్రం సెక్షన్ ఏలో రీడింగ్ కాంప్రహెన్షన్, నాన్-వెర్బల్ డేటా, మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయి. క్రమపద్ధతి తప్పకుండా రాయాలి. ప్రతి పాఠం, పద్యంపై అవగాహనతో ఉండాలి. వాటిలో పాత్రలు, స్వభావం, ఆ పాఠం సారాంశాన్ని గ్రహించాలి. సెక్షన్ బీలో గ్రామర్, వొకాబులరీ ఉంటాయి. వ్యాకరణ అంశాలపై సాధన ద్వారా 30 మార్కులు సులువుగా వస్తాయి. సెక్షన్ సీలో రైటింగ్ స్కిల్స్ భాగం ఉంటుంది. కన్వర్జేషన్, డైరీ, లెటర్స్, స్పీచ్, డయాగ్రమ్ వివరణలపై నిర్దిష్ట నమూనా నేర్చుకుంటే పూర్తి మార్కులు సాధించవచ్చు. సవరణ ప్రశ్నల్లో వాక్యాల్లో ఇచ్చిన తప్పు పదాలు సరిచేయాలి. పదసంపద ప్రశ్నల్లో సందర్భానికి తగినట్టు రాయాలి.
-పీఆర్ సీతాకుమారి (మల్లవోలు జడ్పీహెచ్‌ఎస్)

నూటికి నూరు.. ఇలా సాధిస్తారు

గణితం

గణితంపై పట్టుసాధిస్తే అది ఎంతో సులువైన పాఠ్యాంశం. సరైన వ్యూహంతో సిద్ధమైతే నూటికి నూరూ సాధ్యమే. డీజీఈ-ఏపీ బ్లూప్రింట్‌ను అధ్యయనం చేయాలి. ఏ అధ్యాయానికి ఎంత వెయిటేజీ ఉందో, 1, 2, 4, 8 మార్కుల ప్రశ్నల పంపిణీ ఎలా ఉందో తెలుసుకోవాలి. సూత్రాల వెనకున్న భావాన్ని అర్థం చేసుకోవాలి. రోజూ 2 నుంచి 3గంటలు సాధన చేయాలి. సాంఖ్యక శాస్త్రం, సంభావ్యత, బహుపదులు, రేఖీయసమీకరణాలు, వాస్తవసంఖ్యలు, నిరూపకజామితి అధ్యాయాలు ఎక్కువ మార్కులు కలిగి ఉంటాయి. వీటిపై పట్టు సాధించాలి. గత ప్రశ్నపత్రాల సాధనతో ఉపయుక్తంగా ఉంటుంది. ముందుగా తెలిసిన ప్రశ్నలు చేయాలి. స్టెప్స్ స్పష్టంగా రాయాలి. వీటిలో ప్రతిదశను స్పష్టంగా రాస్తే పూర్తి మార్కులొస్తాయి. అవసరమైనచోట బొమ్మలు, సూత్రాలు స్పష్టంగా ఉండాలి. చివరి 10 నిమిషాలు రాసిన సమాధానాలు పరిశీలించుకోవాలి. **-కె.వాహిని (మొవ్వ జడ్పీహెచ్‌ఎస్)**

గ్రాఫ్‌లపై అవగాహనతో ఉండాలి..

సాంఘికశాస్త్రం

గ్రాఫ్‌లపై అవగాహనతో ఉండాలి. భూగోళ శాస్త్రం, చరిత్ర, పౌరశాస్త్రం, అర్థశాస్త్రాల ప్రాథమిక అంశాలపై పట్టుతో మంచి మార్కులు వస్తాయి. పట్టికలా ఇచ్చిన ప్రశ్నలను జాగ్రత్తగా అర్థం చేసుకుని సమాధానాలు రాయాలి. మ్యాప్ పాయింటింగ్‌లో ఈస్ట్ టు వెస్ట్, వెస్ట్ టు ఈస్ట్ బాగా సాధన చేయాలి. ప్రపంచ పటంలో ముఖ్యమైన దేశాలు, సముద్రాలు, మహాసముద్రాలు, భారత దేశ పటంలో రాష్ట్రాలు, రాజధానులు, పోర్టులు, జాతీయ రహదారులు, ఎత్తయిన శిఖరాలు, పర్వతాలు, పీఠభూములు, సరిహద్దుదేశాలు, ఖనిజాలు లభించే ప్రాంతాలు, పారిశ్రామిక కేంద్రాలను స్పష్టంగా గుర్తించాలి. జ్ఞాపకశక్తి, అంచనా, సృష్టించడం లాంటి సామర్థ్యాలు పరీక్షించే ప్రశ్నలూ వస్తాయి. సమాధానాలు స్పష్టంగా రాయాలి. **-షాజహాబేగం (బుద్దాలపాలెం జడ్పీహెచ్‌ఎస్)**

భళారే... సపరివార్!

రాజకీయాల్లోనే కాదు.. రసవత్తర క్రీడల్లోనూ తగ్గేదే లేదని ప్రజాప్రతినిధులు సందడి చేశారు. ‘ఏపీ స్టేట్ లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ 2026’లో భాగంగా రెండో రోజైన బుధవారం.. ప్రజాప్రతినిధులు విభిన్న క్రీడల్లో చురుకుగా.. చలాకీగా ఆడి సరిలేరు మాకెవ్వరు అనేలా విజృంభించారు.
-ఈనాడు, అమరావతి

13 ఖాతాలు.. రూ.8.50 కోట్ల లావాదేవీలు

విజయవాడ నుంచి తమిళనాడు ఖాతాలకు నగదు బదిలీ ✪ మ్యూల్ ఎకౌంట్స్ కేసు దర్యాప్తులో కొత్త కోణాలు

ఈనాడు, అమరావతి

‘చట్టవ్యతిరేక లావాదేవీల బదిలీకి నిందితులు ఎక్కువగా కరెంట్ ఖాతాలనే ఎంచుకున్నారు. వీటితో ఎక్కువ మొత్తాల్లో లావాదేవీలను చేసేందుకు వీలుండడమే కారణం. తొమ్మిది నెలల్లో విజయవాడలో తెరిచిన ఖాతాల ద్వారానే రూ.8.50 కోట్ల నగదు బదిలీలు జరిగాయి. ఇవన్నీ తమిళనాడులో వివిధ ఖాతాలకు వెళ్లాయి. అద్దె ఖాతాల విశ్లేషణలో వెలుగు చూస్తున్న దారుణాలివి.’

‘యనమలకుదురు.. మ్యూల్ ఎకౌంట్స్ కేసులో నలుగురు నిందితుల కస్టడీ బుధవారంతో ముగిసింది. లావాదేవీలు, వ్యవహారాలు సాగిన తీరుపై రవికుమార్ (ఏ1), స్టీవెన్ (ఏ2)లను పోలీసులు ప్రశ్నించారు. కస్టడీ ముగిశాక నిందితులకు వైద్యపరీక్షలు చేయించి.. కోర్టులో హాజరుపరిచారు. న్యాయాధికారి వీరికి రిమాండ్ విధించగా విజయవాడ కారాగారానికి తరలించారు.’

ఇండియన్ బ్యాంకువే అధికం...

విజయవాడలో పలువురి ద్వారా తెరిచిన 37 ఖాతాల్లో 13 ఎకౌంట్లనే నిందితులు ఉపయోగించారు. కోటక్ మహీంద్రా, ఇండియన్ బ్యాంక్, ఉత్కర్ష్ బ్యాంక్, విశాఖ కోఆపరేటివ్ బ్యాంకుల్లో ఖాతాలు తెరిచినట్లు గుర్తించారు. అత్యధికంగా ఇండియన్ బ్యాంకులోనే తెరిచారు. దుర్గాప్రసాద్ (ఏ4) ఈ బ్యాంకులో పొరుగుసేవల ఉద్యోగి కావడంతో సహకరించాడు. లావాదేవీలు జరిగిన 13 ఖాతాలకు సంబంధించి బ్యాంకుల నుంచి వచ్చిన వివరాలను పోలీసులు విశ్లేషించగా.. రూ.8.50 కోట్లు లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు.

పరిమితి ఉండదనే...

తొలుత చెన్నై నుంచి ఈ ఖాతాల్లో నగదు జమయ్యేది. ఆ సొమ్మును తిరిగి అక్కడి నుంచి వచ్చిన ఆదేశాల మేరకు 113 ఖాతాలకు ఏ1, ఏ2లు బదిలీ చేశారు. అంతకు మించి చెన్నైలో సుబ్రమణి రాజా వెంకట్, ఆకాశ్‌పైన ఇంకా ఎవరున్నారనేది తమకు తెలియదని నిందితులు వెల్లడించారు. వ్యాపార సంస్థలు వాడే కరెంట్ ఖాతాలను పెద్దమొత్తంలో నగదు బదిలీలకు వాడారు. వీటికి పరిమితి ఉండదని ఈ మార్గాన్ని ఎంచుకున్నారు. కరెంట్ ఖాతాల్లో రూ.8 కోట్లు బదిలీ కాగా.. పొదుపు ఖాతాల ద్వారా రూ.50 లక్షల లావాదేవీలు సాగాయి. ఒక్కో పొదుపు ఖాతా నుంచి గరిష్ఠంగా రూ.4 లక్షలే జరిగాయి.

నెలకు రూ.15 వేలు జీతానికి...

అద్దె ఖాతాల ద్వారా రూ.కోట్లలో లావాదేవీలు చేసిన రవికుమార్, స్టీవెన్‌లు ఒక్కొక్కరికి నెలకు కేవలం రూ.15 వేల జీతమే దక్కేది. వీరి ఆర్థిక పరిస్థితి అంతంతే. కార్యాలయం అద్దె, ఫోన్లు, ఇతర అవసరాలకు సుబ్రమణి వెంకట్ డబ్బులు సర్దేవాడు. అంతకు మించి వీరేమీ మిగుల్చుకోలేదు. అరకొర జీతానికి ఆశపడి చివరకు కటకటాలపాలయ్యారు.

బందరులో పట్టపగలు భారీ చోరీ

రూ.75లక్షల విలువైన బంగారం అపహరణ

బాధితురాలి నుంచి వివరాలు సేకరిస్తున్న పోలీసు అధికారులు

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: బందరు నగరంలో పట్టపగలు ఓ ఇంట్లో భారీ చోరీ జరగడం స్థానికంగా కలకలం రేకెత్తించింది. తాళం వేసి ఉన్న ఓ ఉపాధ్యాయురాలి ఇంట్లో పెద్దఎత్తున బంగారు ఆభరణాలు, నగదు చోరీకి గురయ్యాయి. సర్కారుతోటకు చెందిన ఎన్.మార్గరెట్ గుడ్లవల్లేరు మండలం కౌతవరం ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. రోజూలాగే బుధవారం తన ఇంటికి తాళం వేసి ఉదయం 7గంటల సమయంలో పాఠశాలకు వెళ్లారు. రంజాన్ మాసం సందర్భంగా మధ్యాహ్నం నుంచి పాఠశాల లేకపోవడంతో తిరిగి 2గంటల సమయంలో ఇంటికి చేరుకున్నారు. ఇంటికి వేసిన తాళం తీసి పక్కన పెట్టి ఉండడంతో అనుమానం వచ్చి లోపలికి వెళ్లి చూడగా సామాన్లు చిందరవందరగా ఉండడంతో చోరీ జరిగిందని గుర్తించారు. చిలకలపూడి పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వచ్చి క్లూస్‌టీం, ఫింగర్‌ప్రింట్ నిపుణులు, డాగ్‌స్క్వాడ్ ద్వారా ఆధారాలు సేకరించారు. బ్యాంకు లాకర్‌లో భద్రపర్చేందుకు తెచ్చిన తన కుమార్తెకు చెందిన 35 తులాలు, తనకు సంబంధించి 15 తులాలకు పైగా బంగారు ఆభరణాలతో పాటు రూ.1.40లక్షల నగదు అపహరణకు గురైనట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు బాధితురాలు తెలిపారు. అన్ని కోణాల్లో దర్యాప్తు నిర్వహిస్తున్నామని, త్వరలోనే చోరీకి పాల్పడినవారిని గుర్తించి అదుపులోకి తీసుకుంటామని చిలకలపూడి సీఐ నబీ తెలిపారు.

అడుగుపెట్టలేం.. ఇళ్లు కట్టలేం

గత పాలకులు నివాసయోగ్యంగా లేని ప్రాంతాల్లో లేఔట్లను ఎంపిక చేసి పేదలకు ఇళ్లు ఇచ్చేశామని గొప్పలు చెప్పుకొన్నారు. తీరా చూస్తే కనీసం ఇటుక పెట్టలేని పరిస్థితి. పెనమలూరు నియోజకవర్గంలోని వణుకూరు గ్రామ శివార్లలో సుమారు 15 వేల మంది లబ్ధిదారులకు పంట పొలాల మధ్య ఇళ్ల నిర్మాణాల కోసం స్థలాలు కేటాయించారు. వీటిలో కొన్ని మాత్రమే పూర్తికాగా మిగిలిన ఇళ్లు పూర్తయ్యే పరిస్థితులు కనిపించడం లేదు. పొలాల పక్కన స్థలం కావడంతో వర్షం కురిసినప్పుడు చాలా ఇళ్లు నీట మునిగిపోతాయి. ప్రస్తుతం నీరు లేకున్నా ఈ నిర్మాణాల మధ్య పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగి అడుగుపెట్టే పరిస్థితి లేకుండాపోయింది. దీంతో సగం నిర్మాణంలో ఆపేసిన ఇళ్లను పూర్తి చేయలేక లబ్ధిదారులు అల్లాడుతున్నారు. **-ఈనాడు, కృష్ణా**

ఇప్పుడు తల్లడిల్లి.. ఏం లాభం?

- పెట్టుబడులతో పేరుతో సైబరాసురుల వంచన
- కేంద్ర ప్రభుత్వ అధికారికి రూ.1.26 కోట్ల టోకరా

ఈనాడు, అమరావతి

అతను కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారి. ఆన్‌లైన్‌లో పెట్టుబడి ప్రకటన చూసి.. నమ్మారు. ఇబ్బడిముబ్బడిగా లాభాలు వస్తాయనే ఆశతో పెట్టుబడులు పెట్టారు. బంగారాన్నీ తాకట్టు పెట్టి, తెలిసిన వారి దగ్గర అప్పులు చేసి.. విడతలవారీగా నెల రోజుల్లో రూ.1.26 కోట్లు పెట్టుబడి పెట్టి మోసపోయి పోలీసులను ఆశ్రయించారు.

విజయవాడకు చెందిన ఓ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగికి ట్రేడింగ్ అలవాటుంది. గత నెలలో ఆన్‌లైన్‌లో ఓ ప్రకటన చూశారు. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులకు సంబంధించి మెలకువలు చెబుతామని అందులో ఉంది. ఆ లింక్‌పై క్లిక్ చేసి వివరాలు నమోదు చేసుకున్నారు. అనంతరం అతడిని ఓ వాట్సాప్ గ్రూప్‌లో కలిపారు. ట్రేడింగ్‌కు సంబంధించి నిత్యం పలు టిప్స్ అందులో పోస్టు చేసేవారు. అందులో ఉండే మోసగాళ్ల తాలూకూ సభ్యులతో తమకు ఈ టిప్స్‌తో అధికంగా లాభాలు వచ్చాయని పోస్టు చేయించారు. ఇదే నిజమని నమ్మి తానూ పెట్టుబడులు పెడతానని అధికారి వారిని సంప్రదించారు. తమ కంపెనీ గంపగుత్తగా తక్కువ ధరకే షేర్లను కొనుగోలు చేస్తుందనీ, తమ గ్రూప్‌లో సభ్యుడిగా చేరితే వాటిని కేటాయిస్తామని నమ్మించారు. తమ సభ్యులకు మార్కెట్‌లోకి వచ్చే ఐపీవోలను కూడా కేటాయిస్తామని మోసగాళ్లు అధికారికి చెప్పారు. దీనికి అంగీకరించడంతో యాప్ పంపిలాగిన్ ఐడీ, పాస్‌వర్డ్ ఇచ్చారు... మోసగాళ్లు.

38 ఖాతాలకు బదిలీ...

యాప్‌లోకి లాగిన్ అయ్యాక మొదటగా.. రూ.లక్ష పెట్టుబడి పెట్టి కొన్ని షేర్లు కొనుగోలు చేశారు. బాగా లాభం వచ్చినట్లు యాప్‌లో చూపించడంతో నమ్మకం కుదిరింది. తర్వాత విడతల వారీగా మోసగాళ్లు చెప్పిన బ్యాంకు ఖాతాలకు రూ.80 లక్షలు బదిలీ చేసి స్టాక్స్ కొనుగోలు చేశారు. దీనికి యాప్‌లో లాభం రూ.5 కోట్లు చూపించింది. ఈ మొత్తాన్ని విత్‌డ్రా చేసుకునేందుకు ప్రయత్నించినా కుదరలేదు. అవతల వ్యక్తిని సంప్రదించగా.. కంపెనీ పన్నులు, టీడీఎస్, ఈడీ పేర్లతో మరో రూ.46 లక్షలు జమ చేయించుకున్నారు. నెల రోజుల్లో మొత్తం 38 బ్యాంకు ఖాతాలకు రూ.1.26 కోట్లు బదిలీ చేశారు. ఇంకా పలు కారణాలు చెబుతూ.. నగదు పంపాలని మోసగాళ్లు డిమాండ్ చేయడం ప్రారంభించారు. రూ.5 కోట్లు వస్తాయనే ఆశతో అప్పటికే దాచుకున్న సొమ్ముతోపాటు బంగారం తాకట్టు పెట్టారు. చాలాచోట్ల అప్పులు కూడా చేశారు. ఇంకా అడుగుతుండే సరికి అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ప్రమాదాలకు నిలుపుటద్దం!

- ★ జాతీయ రహదారుల్లో అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్
- ★ వెనుక నుంచి ఢీ.. ఘటనాస్థలిలోనే గాల్లోకి ప్రాణాలు..

ఈనాడు, అమరావతి

‘జాతీయ రహదారులపై అడ్డదిడ్డంగా ఆపేస్తున్న వాహనాలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. మంచు, చీకటి కమ్మేసిన వేళ వాహనాలున్న విషయం గుర్తించలేక ప్రమాదాలు జరుగుతున్నాయి. లారీ డ్రైవర్లు పార్కింగ్ చేసి.. వేచి ఉండేందుకు ఏర్పాటు చేసిన లారీబేల నిర్వహణను అధికారులు గాలికొదిలేయడంతో దారులపై వాహనాలు నిలిపేస్తూ మృత్యువును మోసుకొస్తున్నారు.’

వీరవల్లి సమీపంలో రోడ్డు మధ్య వరకు ఆపేసిన వాహనాలు

హడలిపోవాల్సిందే...

★ ఇటీవల అంబారుపేట సమీపంలో లారీ రోడ్డుపై పార్క్ చేయగా.. కారులో వస్తున్న ఇంజినీరింగ్ విద్యార్థులకు మంచు వల్ల దగ్గరకు వచ్చే వరకు వాహనం కనిపించక ఢీకొట్టారు. ఐదుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ★ జి.కొండూరు - కొండపల్లి మధ్య పదుల సంఖ్యలో ఆయిల్ ట్యాంకర్లు రోడ్డుపైనే ఆపేస్తున్నారు. దీంతో కొద్దిరోజుల కిందట తెల్లవారుజామున ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు యువకులు ఢీకొని తీవ్రగాయాలపాలయ్యారు. ★ కొంతకాలం కిందట గొల్లపూడి-ఇబ్రహీంపట్నం మధ్యలో ఓ దాబా సమీపంలో రోడ్డుపైనే లారీ ఆపారు. వెనుక నుంచి వచ్చిన ఆటోకు చీకట్లో వాహనం కనిపించక.. ఢీ కొట్టడంతో ఆటో డ్రైవర్ ప్రాణాలు వదిలాడు. ఆటోలో ప్రయాణికులు లేకపోవడంతో ప్రాణ నష్టం తగ్గింది.

అడ్డగోలుగా ఆపేదిక్కడే..

★ పొట్టిపాడు, కలపర్రు టోల్‌ప్లాజాల దగ్గర అర కిలోమీటరు మేర వాహనాలు ఆపేస్తున్నారు. ★ పొట్టిపాడు లారీ బేలో 4 లారీలైనా పట్టవు. దీంతో టోల్‌గేటు వద్దనే వాహనాలు ఆపేస్తున్నారు. ★ వీరవల్లి, హనుమాన్ జంక్షన్ దగ్గర సర్వీస్ రోడ్లపై వాహనాలు అడ్డంగా పెడుతున్నారు. ★ హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిలో మూలపాడు తర్వాత మళ్లీ చిల్లకల్లు వరకు 65 కిమీ మేర లారీబే లేదు. దీంతో అంబారుపేట, వైజంక్షన్ ఇలా ప్రతీచోట వాహనాలు ఆపేస్తున్నారు. ★ విజయవాడ బైపాస్‌పై గొల్లపూడి, పి.నైనవరం, నున్న తదితర ప్రాంతాల్లో రోడ్డుపైనే వాహనాలు ఆపేస్తున్నారు.

పేరుకే లారీ బే...

★ ఉమ్మడి జిల్లాలో 16, 30, 65 జాతీయ రహదారుల్లో చిల్లకల్లు, మూలపాడు, పొట్టిపాడు, కొండపల్లిలోనే లారీ బేలు ఉన్నాయి. ★ కొండపల్లి, పొట్టిపాడులో కనీస వసతులు లేవు. మరుగుదొడ్లు ధ్వంసమైనా బాగుచేయలేదు. కొళాయిల్లో నీరు రావు. దీంతో డ్రైవర్లు కాలకృత్యాలు తీర్చుకునేందుకు అల్లాడుతున్నారు. ★ మూలపాడు లారీబేలో దూరం నుంచి వచ్చే వాహనాలేవీ ఉండవు. మూలపాడులో చాలా మందికి సొంత లారీలున్నాయి. పార్కింగ్ సౌకర్యం లేక వారంతా ఇక్కడే నిలుపుతున్నారు. ★ అసలు లారీడ్రైవర్లు లారీబే లో వాహనాలు ఆపడం లేదు. టోల్‌గేటు సమీపంలో, దాబాలు, బార్లు ఉన్నచోట ఆపుతున్నారు. దీంతో రాత్రుళ్లు వచ్చే వారికి కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నారు.

పొట్టిపాడు లారీ బే: విరిగిన మరుగుదొడ్ల తలుపులు

శ్రద్ధాంజలి

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుగా పార్టీకి, గ్రామానికి ఎనలేని సేవలందించి అందరి మనస్సులో చిరస్థాయిగా నిలిచిన శ్రీ తాతినేని శివప్రసాదరావు (గుమ్మడి) గారి మరణం మాకు తీరని లోటు.
98491 21307, 95024 19178

రాజకీయాలకు అతీతమైన వ్యక్తిత్వం వెంకయ్య సొంతం

కరెన్సీనగర్ (విజయవాడ), న్యూస్‌టుడే: రాజకీయాలకు అతీతమైన వ్యక్తిత్వం ఐలాపురం వెంకయ్య సొంతమని, పార్టీ వేరైనా అందరినీ ఆప్యాయంగా పలకరించేవారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య సంస్మరణ సభ బుధవారం విజయవాడ గురునానక్ రోడ్డులోని ఎన్ఏసీ కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో శాలివాహనుల సంక్షేమానికి వెంకయ్య కృషి చేశారని పేర్కొన్నారు. నేటి యువతకు ఆయన ఆదర్శమని అన్నారు. రాజకీయ నాయకులు ఎలా ప్రవర్తించాలి, శత్రుత్వం లేకుండా ఎలా మెలగాలనే దానికి ఆయనే నిదర్శనమని పేర్కొన్నారు. రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ... వెంకయ్య జీవన ప్రస్థానాన్ని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండడం.. ఆయన్ని చూసి నేర్చుకోవాలని అన్నారు. కష్టాన్ని నమ్ముకొని అంచలంచెలుగా ఎదిగారని మాజీ మంత్రి జేడీ శీలం వివరించారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి వెంకయ్య కృషి చేశారని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. శాసనసభ్యుడు గద్దె రామ్మోహన్, మాజీ మంత్రి బసవరాజు సారయ్య, ప్రముఖ హీరో సుమన్, మాజీ ఎమ్మెల్యేలు వంగవీటి రాధాకృష్ణ, యలమంచిలి రవి, తెదేపా సీనియర్ నాయకుడు వర్ల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

వెంకయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, జేడీ శీలం తదితరులు

ప్రత్యేక దృష్టి.. ప్రధాన మార్గం పూర్తి

పేదల కాలనీలకు వసతుల కల్పనపై ప్రజల హర్షం

అర్హత కలిగిన ప్రతీ పేదవాడి సొంతింటి కళ నెరవేర్చడమే లక్ష్యంగా ఏపీ సర్కార్ చేపట్టిన పేదల కాలనీల్లో వేధిస్తున్న మౌలిక వసతుల కొరతపై కూటమి సర్కార్ ప్రత్యేక దృష్టి సారించింది. ఇళ్లు కట్టేదాక లబ్ధిదారులపై గత ప్రభుత్వం అవగాహన పేరుతో ఒత్తిడి చేసిన సంగతి తెలిసిందే. అప్పోసొప్పో చేసి నిర్మించిన నూతన ఇళ్లలో కొందరు గృహప్రవేశాలు పూర్తిచేసి నివసించేందుకు సిద్ధమవ్వగా రహదారులు, ఇతర సౌకర్యాలు లేక లబ్ధిదారులు ఐదేళ్లు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు. కేసరపల్లిలో ఇళ్ల స్థలాలకు సుమారు 78 ఎకరాలను సేకరించిన అధికారులు 3,250 మంది లబ్ధిదారులకు నివేశన స్థలాలను కేటాయించారు. తొలివిడతగా గ్రామస్థుల్లో 1,056 మందికి స్థలాలను పంపిణీ చేశారు. కాలనీలో గతంలో నలభై ఇళ్లు మాత్రమే ఉండగా కూటమి ప్రభుత్వం ఏలూరు కాలువపై నూతన రోడ్డు ఏర్పాటు చేయడంతో ప్రస్తుతం వంద ఇళ్ల వరకు నిర్మించారు. విద్యుత్తు, తాగునీటి సదుపాయం కూడా ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతర్గత రహదారులు, డ్రెయినేజీలు, ఏలూరు కాలువపై వంతెన కూడా నిర్మిస్తే మరింత మంది ఇళ్లు నిర్మించుకుని ఓ గ్రామంగా తయారవుతుందని లబ్ధిదారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, గన్నవరం గ్రామీణం(కేసరపల్లి)

కొత్తగా వేసిన తారురోడ్డు

మార్చి 10న కొనుగోలుదారులు.. అమ్మకందారుల సమ్మేళనం

కానూరు, న్యూస్‌టుడే: కొనుగోలుదారులు - అమ్మకందారుల సమ్మేళనం మార్చి 10న జరగనుందని అందుకు కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కానూరు సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సమ్మేళనం నిర్వహించనున్న ఆడిటోరియాన్ని పరిశీలించారు. జిల్లాలోని 200 మంది వ్యాపారవేత్తలు వారికి సంబంధించిన వివిధ ఆహార ఉత్పత్తులు, వస్త్రాలతో ఈ సమ్మేళనంలో ప్రదర్శనశాలలు ఏర్పాటు చేస్తారన్నారు. 100 మంది కొనుగోలుదారులు వివిధ ప్రాంతాల నుంచి వస్తున్నారని వారంతా మన జిల్లాలోని వివిధ రకాల ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు మార్కెటింగ్ సౌకర్యాన్ని అనుసంధానం చేస్తున్నామన్నారు. జిల్లాలోని వస్తువులకు డిమాండ్ పెరిగి వ్యాపారవేత్తలకు అధిక ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయన్నారు. సమ్మేళనంలో పాల్గొనే వారికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వాణిజ్యపన్నుల సంయుక్త శాఖ కమిషనర్ కల్యాణ్, డీఆర్‌డీఏ పీడీ హరిహరనాథ్, ఆర్టీవో బీఎస్ హేలా షారోన్, జిల్లా జీఎం వెంకటరావు, ఏపీఐఐసీ జెడ్‌ఎం బాబ్జీ, ఉద్యానవన అధికారి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ బాలాజీ, అధికారులు

నృత్య రీతుల్లో రాణిస్తూ..

కూచిపూడి, న్యూస్‌టుడే

కూచిపూడి నడకలోని హొయలు, ఒడిస్సీలోని సింగారం ఆమెను చూసి మురిసాయి. పాశ్చాత్య నృత్యంలో అదరగొడుతూ కూచిపూడి నాట్యంపై ఉన్న గౌరవంతో పూర్తిస్థాయి నృత్యకారిణిగా ముందుకు సాగిపోతోంది నిహారిక చౌదరి. తల్లి కళ్యాణిదేవికి నృత్యమంటే ఇష్టం. అమె నేర్చుకోలేని కళను తన కుమార్తెలో చూడాలని కూచిపూడి నాట్యంలో శిక్షణ ఇప్పించడం ప్రారంభించారు. ఐదేళ్ల వయసులోనే పలు నృత్యపోటీల్లో పాల్గొనేలా ఆమెను మలిచారు. ఈ టీవీ ధూమ్‌లో టైటిల్ విన్నర్‌గా, జీ తెలుగు ఆట సీజన్-5లో విజేతగా ఆమె నిలిచింది. కూచిపూడి నాట్యాన్ని డాక్టర్ వెంపటి చినసత్యం శిష్యుడు వీవీఎస్ జగన్నాథరావు వద్ద, ఒడిస్సీ నృత్యం ప్రణీతామిశ్ర వద్ద, వెస్టర్న్ బెన్నీ శ్రీనివాసుల వద్ద, జిమ్నాస్టిక్స్ మనోహర్ వద్ద శిక్షణ పొందింది. కూచిపూడిలోని శ్రీసిద్ధేంద్రయోగి నాట్యకళాపీఠంలో మాస్టర్ ఆఫ్ పెర్ఫార్మింగ్(ఎంపీఏ) ఉత్తమ శ్రేణిలో పూర్తి చేసింది. నట్యంలో గండపెండేరం కూడా పొందింది. బాలస్వర్ణశ్రీ అవార్డును కటక్ నుంచి పొందింది. ఇండియన్ ఒలింపిక్ ఇంటర్నేషనల్ థియేటర్ ఫెస్టివల్‌లో బంగారు పతకాన్ని, ఆలిండియా ఆర్టిస్ట్ అసోసియేషన్ సిమ్లా అవార్డును అందుకుంది. దేశవ్యాప్తంగా వెయ్యికి పైగా నృత్య ప్రదర్శనలిచ్చింది. కూచిపూడి కళాపీఠం పూర్వపు ప్రధానాచార్యులు డాక్టర్ వేదాంతం రామలింగశాస్త్రి నేతృత్వంలో పలు నృత్యరూపకాల్లో ప్రధాన పాత్రలు పోషించింది. కూచిపూడిలో పీహెచ్‌డీ చేయాలన్న సంకల్పంతో పలు అంశాలకు కొరియోగ్రఫీ చేస్తూ రాణిస్తోంది.

గన్నవరంలో 28న జాబ్ మేళా

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గన్నవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 28న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బాలాజీ ఓ ప్రకటనలో తెలిపారు. పది ఆపై విద్యార్హతలు కలిగిన 18 నుంచి 35 ఏళ్ల లోపు యువత జాబ్ మేళాకు అర్హులన్నారు. కార్యక్రమంలో పాల్గొనదలచిన యువత ఆధార్, పాన్, విద్యార్హత ధ్రువపత్రాలు వెంట తీసుకురావాలన్నారు. మరిన్ని వివరాలకు 96767 08041, 94940 05725 నంబర్లకు సంప్రదించాలని పేర్కొన్నారు.

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్ఠమైన వార్తా వ్యవస్థను కలిగి, తాజా వార్తలను సేకరించి, వాటిని ఈనాడుతోపాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా వార్తలు అందించేందుకు ఔత్సాహికులైన యువకులు కావలెను.

అర్హత: డిగ్రీ, **వయసు:** 30 సంవత్సరాల లోపు

అభిరుచి: వార్తల రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన, స్థానికులై, పరిసర ప్రాంతాలపై అవగాహన, కనీస సామాజిక-రాజకీయ పరిజ్ఞానం, కలివిడిగా ఉండే తత్వం కలిగి ఉండాలి.

న్యూస్ కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు:

నందివాడ, గన్నవరం, విజయవాడ గ్రామీణం

సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ-సామాజిక తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఆసక్తి గలవారు ఫిబ్రవరి 27, శుక్రవారం ఉదయం 10.30 గంటలకు జరిగే అర్హత పరీక్షకు ఈ క్రింది చిరునామాలో హాజరుకాగలరు. గతంలో హాజరైన వారు తిరిగి ఈ పరీక్షకు రానవసరం లేదు.

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్
C/o. ఈనాడు కార్యాలయం
గూడవల్లి గ్రామం, విజయవాడ రూరల్ మండలం, ఎన్టీఆర్ జిల్లా–521 104

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే:

బ్రాయిలర్ ధరలు (కేజీ రూపాయల్లో)

విజయవాడ: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -130 రిటైల్ ధర 157 చికెన్ విత్ స్కిన్ - 228 చికెన్ స్కిన్‌లెస్ - 259.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 148, 157, 168 చికెన్ విత్ స్కిన్ - 280 చికెన్ స్కిన్‌లెస్ - 290.

డిమాండ్లు పరిష్కరించకుంటే ఉద్యమం ఉద్ధృతం

అంగన్‌వాడీ సిబ్బంది న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు హెచ్చరించారు. వేతనాలు పెంచాలని, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలనే ప్రధాన డిమాండ్లతో యూనియన్ ఆధ్వర్యంలో ధర్నాచౌక్‌లో సాగుతున్న రిలే దీక్ష బుధవారం మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రమాదేవి మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వ హయాంలో చేసిన చారిత్రక సమ్మె సందర్భంగా ప్రస్తుత కూటమి ప్రభుత్వ నాయకులు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని, నిర్ణయం తీసుకోవడంతో పాటు అంగన్‌వాడీ మినీలను ప్రధాన కేంద్రాలుగా మార్చాలని నిర్ణయం తీసుకోవాలని కోరారు. హెల్పర్ల పదోన్నతులకు నిర్దిష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలన్నారు. పెండింగులో ఉన్న 164 సూపర్‌వైజర్ పోస్టులను తక్షణం భర్తీ చేయాలన్నారు. మార్చి 2న విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తామని పేర్కొన్నారు. రిలే దీక్షలో సంఘం ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మి, నాంచారమ్మతో పాటు నాయకులు సౌజన్య, విజయశ్రీ, సుజాత, స్వర్ణలత, వివిధ ప్రాంతాల అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి రమాదేవి

పాలకేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలో కల్తీ పాలు సృష్టించిన కలకలం నేపథ్యంలో నగరంలో బుధవారం ఫుడ్‌సేఫ్టీ, కార్పొరేషన్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఫుడ్‌సేఫ్టీ జిల్లా అధికారి గోపాలకృష్ణ నేతృత్వంలో సిబ్బంది చిలకలపూడిలోని ఎస్ఎస్ మిల్క్ కేంద్రాన్ని, జిల్లా పరిషత్ సెంటర్ సమీపంలోని కృష్ణవేణి మిల్క్ డైరీ కేంద్రాలను తనిఖీ చేశారు. రెండు కేంద్రాల్లో పాల నమూనాలు సేకరించి పరీక్షల నిమిత్తం పంపించారు. తనిఖీల సందర్భంలో ఎమ్మార్పీ ధరలు, తయారీ తేదీలు లేని బాదంపాల ప్యాకెట్లు, పన్నీర్లను గుర్తించి నిర్వాహకుల ద్వారా వాటిని ధ్వంసం చేయించారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ కమిషనర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తనిఖీల్లో భాగంగా నగరంలో పాల నమూనాలు సేకరించి నాణ్యత నిర్ధారణ పరీక్షకు పంపామని, నివేదిక వచ్చాక ఏవైనా తేడాలు గుర్తిస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఫుడ్‌సేఫ్టీ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

పాల నమూనాలు సేకరిస్తున్న ఫుడ్‌సేఫ్టీ అధికారి గోపాలకృష్ణ

SRI BHRAMARAMBHA MALLIKARJUNA SWAMY VARLA DEVASTHANAM, SRISAILAM

TENDER NOTICE

RC No.J1/445665/2026 **Date:24.02.2026**

Online Tenders are invited from the well experienced printing presses through e-Platform for the Printing and supply of **"SPECIAL TYPE BOOKS"** (Just like in the model of coffee table books) on Srisailam Temple, for a period of one (1) year i.e., from **01.04.2026 to 31.03.2027.**

The Tender details are as follows.

1. Bid Document Downloading Start Date and Time: 27.02.2026 at 11.00 A.M
2. Last Bid Document Downloading End date and Time: 16.03.2026 at 5.00 P.M.
3. Date and Time for the receipt of Bids: 17.03.2026 at 3.00 P.M.
4. Technical Bids Opening Date and Time: 17.03.2026 at 5.00 P.M. (Qualification and Eligibility stage)
5. Price Bid Opening Date and Time: 21.03.2026 at 5.00 P.M (Financial Bid Stage)

For further details, please visit www.apeprocurement.gov.in

In the Service of
Sri Swamy and Ammavaru
M.SREENIVASA RAO, M.A., M.Ed.
Special Grade Dy.Collector & Executive Officer

యువతకు స్ఫూర్తి ఇవ్వాలి: బోడే ప్రసాద్

పెనమలూరు, న్యూస్‌టుడే: యువతకు స్ఫూర్తి ఇవ్వాలని.. అందుకోసమే రెండు నెలల కిందట ఇన్‌స్టామార్టు డెలివరీ బాయ్‌గా పని చేశానని పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. ఆస్ట్రేలియా, యూఎస్, న్యూజిలాండ్‌లో చాలా రోజులు ఉన్నానని, అక్కడ యువత బాగా స్థిరపడ్డా..ఓలా, ఊబర్ అమెజాన్ వంటి సంస్థలో డెలివరీ బాయ్‌గా పని చేసి ఐటీ ఉద్యోగులతో పాటు సమంగా ఒక్కొక్కరూ రోజుకు రూ.1,000, 1,500 వరకు సంపాదిస్తున్నారని. కానీ ఇక్కడి యువత ఇది చిన్నపనిగా భావిస్తూ నామోషీ అనుకుంటున్నారన్నారు. వారికి స్ఫూర్తి ఇచ్చేందుకే నేనూ పని చేశానన్నారు. యువత ఖాళీగా ఉండకుండా ఈ పనులు చేసుకోవచ్చన్నారు. అయితే ఆయా డిపోల వద్ద పని కేటాయించే లోపు వారు నిరీక్షించే సమయంలో నీడ లేదని, మరుగుదొడ్లు లేవని కొందరు యువత చెప్పారని వివరించారు.

27న నిధి ఆప్కే నికట్

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ఈనెల 27న నిధి ఆప్కే నికట్ నిర్వహిస్తున్నట్లు భవిష్యనిధి ప్రాంతీయ కమిషనర్-2 తానయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు ప్రతి నెలా 10వ తేదీన నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం 27వ తేదీకి మార్చినట్లు వెల్లడించారు. ఆరోజు సెలవయితే తర్వాత రోజు నిర్వహిస్తామన్నారు. ఉద్యోగులు, యజమానులు, పెన్షనర్లు పీఎమ్‌వీబీఆర్‌వై, ఈఈసి-2025, కెవైసీ, సెల్‌ఫోన్ నంబర్ సీడింగ్, యూఏఎన్ తదితర అంశాలపై తగిన చర్చలు జరుగుతాయన్నారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్టీఆర్, కృష్ణ, ఒంగోలు జిల్లాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. గుంటూరు ఆటోనగర్‌లోని ఏపీఐఐసీ భవనం పక్కన ఉన్న ఎఫ్ట్రానిక్స్ సిస్టమ్‌లో, కృష్ణా జిల్లా కేసరపల్లిలోని వరుణ్ ఆటో పార్కులో, ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం కేసీపీ లిమిటెడ్‌లో, బాపట్ల జిల్లా కర్లపాలెం పబ్లిక్ స్కూలులో, పల్నాడు జిల్లా సత్తెనపల్లి కాకతీయ కల్యాణ మండపంలో, చీరాల ఐటీసీ లిమిటెడ్‌లో జరుగుతుందని వివరించారు.

వెంకటేష్ నాయుడు కస్టడీ పిటిషన్‌పై విచారణ వాయిదా

ఈనాడు - అమరావతి: మద్యం కేసులో నిందితుడు వెంకటేష్ నాయుడు (ఏ34) కస్టడీ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. నిందితుడిని ఒక రోజుకు కస్టడీకి కోరుతూ గతంలో సిట్ అధికారులు దాఖలు చేసిన పిటిషన్ బుధవారం.. ఏసీబీ కోర్టులో విచారణకు వచ్చింది. దీనిని ఈనెల 27కు న్యాయాధికారి వాయిదా వేశారు.

జోగి సోదరుల బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ వాయిదా

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో జోగి రమేష్, రాము బెయిళ్ల రద్దు పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. ఈ పిటిషన్ బుధవారం ఎనిమిదో ఏడీజే కోర్టులో విచారణకు వచ్చింది. నిందితులకు నోటీసుల కోసం గురువారానికి న్యాయాధికారి వాయిదా వేశారు. ఇదే కేసుకు సంబంధించి ఎక్సైజ్ కోర్టులో తాండ్ర రమేష్ (ఏ15) బెయిల్ పిటిషన్‌పై వాదనలు వచ్చే నెల 2కు వాయిదా పడ్డాయి. నిందితుడి తరపు న్యాయవాది కోర్టుకు హాజరుకాకపోవడంతో.. తదుపరి వాదనల నిమిత్తం న్యాయాధికారి వాయిదా వేశారు.

HCG The Specialist in Cancer Care — adding life to years

సిటీ క్యాన్సర్ సెంటర్

చలసాని వెంటక కృష్ణయ్య వీధి, సూర్యారావుపేట, విజయవాడ-2
ఫోన్: 0866-2436661, 2432180, 9885260759

ఈవినింగ్ క్లినిక్స్ — ప్రతి రోజు 5 to 7 PM అపాయింట్‌మెంట్స్ కొరకు

డా॥ ఎం. గోపిచంద్ — M.S., M.Ch., DNB., Surgical Oncologist
డా. కె. లక్ష్మీప్రియదర్శిని — MD., DM., Medical Oncologist
డా.. వి.ఎస్.ఎన్. రావు — DCP., DMRT., MD (RT)., Radiation Oncologist

నవ్యాంధ్రప్రదేశ్‌లో అత్యంత అనుభవజ్ఞులైన అతిపెద్ద క్యాన్సర్ వైద్య బృందం గల హాస్పిటల్

ది గాంధి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి., No. H. 948

ప్రధాన కార్యాలయం : మ్యూజియం రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-2.
ఫోన్స్ : 0866-2433379, 2436365

మహాజనసభ మీటింగు నోటీసు
('ఏ' తరగతి సభ్యులకు మాత్రమే)

ది గాంధి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి. No. H. 948 మ్యూజియం రోడ్డు, గవర్నరు పేట, విజయవాడ వారి మహాజనసభ సమావేశము ది.**15-03-2026, ఆదివారము, ఉదయం గం॥ 10-30 ని॥లకు అమ్మ కళ్యాణమండపము, మొగల్‌రాజపురం, విజయవాడ-10** నందు ఈ దిగువ ఉదహరించిన అంశములను చర్చించుటకు ఏర్పాటు చేయడమైనది. కావున ఈ బ్యాంకు 'ఏ' తరగతి సభ్యత్వం గల సభ్యులందరు మహాజన సభలో పాల్గొని సభను జయప్రదం చేయవలసినదిగా కోరడమైనది.

చర్చనీయాంశములు :

1) పాలకవర్గము వారిచే మంజూరు చేయబడిన సభ్యత్వములను, వాపసు చేయబడిన సభ్యత్వములను ఆమోదించుట.
2) పాలకవర్గము వారిచే మంజూరు చేయబడిన ఋణములను ఆమోదించుట.
3) వాయిదా మీరిన బకాయిదారుల జాబితాను సమీక్షించుట.
4) 2026-27 ఆర్థిక సం॥నకు బ్యాంకు ఆడిట్ చేయుటకు ఆడిటర్స్‌ను నియమించుట మరియు వారి ఫీజులను నిర్ణయించుట.
5) RBI నిబంధనల మేరకు డివిడెండ్ సమీకరణ నిధి (Dividend equalization Fund) నుండి రిజర్వు నిధి (Reserve Fund) కి బదిలీ చేసిన మొత్తాన్ని ఆమోదించుట.
6) ఖాతాదారుల నుండి వసూలు చేసే వార్షిక సేవా రుసుమును ఆమోదించుట.
7) ఛైర్మన్ గారి అనుమతితో ప్రవేశపెట్టబడు ఇతర విషయములు.

విజయవాడ, తేది:25-02-2026

ఎమ్.బి. పద్మిని, సి.ఇ.ఓ. వేమూరి వెంకట్రావు (చిన్ని), ఛైర్మన్

గమనిక : 1) ఎజెండాలోని అంశములపై వివరణ మెటీరియల్ ది.08-03-2026 నుండి బ్యాంకు బ్రాంచీల నందు అందుబాటులో ఉంచబడును.
2) సభ్యులు బ్యాంకు జారీచేసిన గుర్తింపు కార్డులతో హాజరు కావలసినదిగా కోరడమైనది.

ముందస్తు జాగ్రత్తలతో క్యాన్సర్ నయం

పమిడిముక్కల: ముందస్తు జాగ్రత్తలతో క్యాన్సర్‌ను జయించవచ్చని క్యాన్సర్ వైద్య నిపుణులు తెలిపారు. బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్ బుధవారం హనుమంతపురంలో ఉచిత క్యాన్సర్ వైద్యశిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే కుమార్‌రాజా ఆధ్వర్యంలో లింగమనేని యూత్ సహకారంతో పరీక్షలు నిర్వహించారు. వైద్యనిపుణులు శ్రావణ్‌కుమార్, జ్యోతి, మన్విత, రవిశంకర్, శరత్‌కుమార్‌లు, కపిలేశ్వరపురం ఆరోగ్యకేంద్రం వైద్య సిబ్బంది, తెదేపా నాయకులు లింగమనేని బాబూరావు, బాబి, రామాంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు.

శిబిరంలో పాల్గొన్న వైద్యనిపుణులు, స్థానికులు

రూ.2.44 కోట్లతో ఐదు రహదారుల నిర్మాణం

అవనిగడ్డ: మోపిదేవి మండలంలో మూడు రహదారులకు రూ.1.46 కోట్లు, చల్లపల్లి మండలంలో రెండు రహదారులకు రూ.98లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పల్లె పండుగ-2.0 కార్యక్రమంలో భాగంగా ఈ నిధులు మంజూరైనట్లు తెలిపారు. మోపిదేవి నుంచి వెంకటాపురం, మోపిదేవి వద్ద జాతీయ రహదారి నుంచి కొక్కిలిగడ్డ వెళ్లే ప్రధాన రహదారి, చల్లపల్లి మండలంలో నడకుదురు పంచాయతీ రాముడుపాలెం, నాదెళ్లవారిపాలెం రహదార్ల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు వివరించారు.

జీపీడీకి ఉయ్యూరు ఆర్డీవో

ఉయ్యూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఉయ్యూరు ఆర్డీవోగా విధులు నిర్వహిస్తున్న బీఎస్ హెలా షారోన్‌ను జనరల్ అడ్మినిస్ట్రేషన్(జీపీడీ)కి రిపోర్టు చేయమని ప్రభుత్వం ఉత్తర్వ్యుల జారీ చేసింది. ఈ స్థానంలో ప్రస్తుతం కోనేరు రంగరావు కమిటీ డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీదేవికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం నియమించింది. 2024 సంవత్సరంలో ఉయ్యూరు ఆర్డీవోగా షారోన్ బాధ్యతలు స్వీకరించారు.

బీఎస్ హెలా షారోన్

భవనంపై నుంచి దూకి యువకుడి ఆత్మహత్య

గుడివాడ, న్యూస్‌టుడే: వృద్ధాప్యంలో తండ్రికి ఆసరాగా ఉండాల్సిన కొడుకు ఒక్కసారిగా వారు నివాసం ఉండే బహుళ అంతస్థుల భవనంపై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మల్లాయపాలెంలోని టిడ్కో కాలనీలో బుధవారం చోటుచేసుకుంది. స్థానిక టిడ్కో కాలనీలో నివాసం ఉండే అందే మల్లేశ్వరరావు చిరు వ్యాపారి. అతనికి కొడుకు, కూతురు ఉన్నారు. కూతురుకు వివాహం చేయగా.. కొడుకు నాగ సతీష్ కుమార్(28) గుడివాడలోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ పూర్తి చేశాడు. కొంత కాలంగా సతీష్ తీవ్రమైన తల నొప్పితో బాధ పడుతున్నాడు. అతడికి ఏలూరులోని ఆశ్రమం ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. ఈ నెల 24న రాత్రి బాగా తలనొప్పితో బాధపడగా బుధవారం ఉదయం ఆసుపత్రికి తీసుకెళతానని చెప్పిన తండ్రి బయటకెళ్లాడు. తండ్రి తిరిగి వచ్చేలోగా అల్పాహారం తినాలని సతీష్ కుమార్‌కు తల్లి సూచించింది. ఏమైందో కానీ వారు ఉంటున్న భవనం పైకి వెళ్లి సతీష్ కుమార్ దూకి ఆత్మహత్యకు యత్నించాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతడిని పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ మృతి చెందగా.. ప్రభుత్వ ఆసుపత్రికి శవ పరీక్షల నిమిత్తం తరలించారు. చేతికి అందివచ్చిన కుమారుడు బలవన్మరణం చెందడంతో ఆ తల్లిదండ్రులు విలపించారు. గుడివాడ రూరల్ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నాగ సతీష్ కుమార్

91.9 FM Vijayawada — ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008003297

కెనరా బ్యాంక్ Canara Bank — భారత ప్రభుత్వ రంగ సంస్థ, A Government of India Undertaking

ప్రాంతీయ కార్యాలయం : భీమవరం, రికవరీ సెక్షన్, 2వ అంతస్తు, జె.పి. రోడ్డు, చిన్నమీరాం, భీమవరం ☎ 83310 19868

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద ఆస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఇ-వేలం తేది: 30-03-2026, ఉ॥ 02:00 గం.ల నుండి సా॥ 04:00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషములు వ్యవధితో అపరిమిత పొడిగింపుతో)

కెనరా బ్యాంక్, చాటపర్రు బ్రాంచ్, ఫోన్: 83310 15651

రిజర్వు ధర: రూ. 50,89,000/- ధరావత్తు సొమ్ము: రూ. 5,08,900/-

www.canarabank.com https://www.baanknet.com support.baanknet@psballiance.com 8291220220

తేది: 21-02-2026, ప్రదేశం: భీమవరం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును స్పాట్‌క్యాష్. 81422 92071

REAL ESTATE

FLAT FOR SALE

ప్రసాదంపాడు హైవేకి 500మీ. దూరములో 2 B/R, సింగిల్ కారు పార్కింగ్ కలదు. ✆ 94949 79777

PLOT FOR SALE

హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీలో క్లబ్‌హౌస్, 20ఎకరాల్లో విల్లాస్, ప్లాట్స్. ✆ 99633 28823

LEASE/ SALE

20వేల SFt x2 పైన 100 HP 24గం॥ కరెంట్ తో నున్నాపైదు IIIT దగ్గర. ✆ 83176 49046.

TO LET

COMMERCIAL

బందరు రోడ్డు రాజారాం సెంటర్ మెయిన్‌రోడ్డు సిరిపిరలో 3x1000Sft కొత్తబిల్డింగ్ ✆ 92474 33232

JOBS

Sweet Mantra, Kanuru, M.G.Road, Vijayawada. ★ Wanted Male/Female Accountant: Experience in Talley and able to deal With Income Tax,GST & Internal Audit, etc. ✆ 92967 58489

WANTED Require System Operator For a Reputed Pharma C&F Exp. in Pharmaceutical C&F Operations at Vijayawada. Send Resume to mrkhyd@gmail.com ✆83094 64984

విజయవాడ ప్రముఖ కన్‌స్ట్రక్షన్స్ సంస్థలో వర్క్‌చేయుటకు అనుభవం గల సూపర్‌వైజర్స్ కావలెను. లోకల్ వార్కి ప్రాధాన్యత సంప్ర: 93933 34469.

WANTED A Reputed Business Organisation Requires: ✆ 92464 76459

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

అబాకస్.. వేద గణితంలో ప్రతిభ

బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

మచిలీపట్నం (గొడుగుపేట): ఏలూరులో మెమరీ మ్యాథ్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన అబాకస్, వేదగణిత పరీక్షల్లో నగరంలోని బాలాజీ విద్యాలయ విద్యార్థులు ప్రతిభచూపున్నారు. 2వ తరగతికి చెందిన ఎ.సిరి, 5వ తరగతి చదువుతున్న ఎం.శ్రీచరణ్, 4వ తరగతికి చెందిన సీహెచ్ చార్విత ఆయా విభాగాల్లో బహుమతులు అందుకున్నారు. వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులు సురేశ్, త్రివేణి, సుధీసలను ప్రిన్సిపల్ కొమరగిరి చంద్రశేఖర్ బుధవారం ప్రత్యేకంగా అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందన: ★ నగరంలోని పరాసుపేట సెంటరు నుంచి దిమ్మలసెంటరుకు వెళ్లే రోడ్డు పక్కన వేసిన చెత్త తొలగించకపోవడంతో అక్కడకు పశువులు చేరుతున్నాయి. దీనివల్ల స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యను ఆ ప్రాంతవాసులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా అధికారులకు వివరించగా సిబ్బందిని పంపి చెత్త తొలగించేలా చర్యలు తీసుకున్నారు. ★ నగరంలోని రేవతి కూడలిలో ప్రధాన డ్రెయిన్ పూడిపోవడంతో మురుగు పారుదలకు ఆటంకంగా మారింది. సమస్యను ఆ ప్రాంతవాసులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి పూడిక తొలగించేలా చర్యలు తీసుకున్నారు. ★ జిల్లా పరిషత్ కూడలి నుంచి నాయర్‌బడ్డీ సెంటరుకు వెళ్లే రహదారి పక్కన ఉన్న చెత్త తొలగించడం లేదని ఆ ప్రాంతవాసులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి చెత్త తొలగించడంతో పాటు ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించారు. – మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

? చెన్నూరు జడ్పీ పాఠశాల ప్రహరీ నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. ఇలాగైతే నిధులు వెనక్కి వెళ్లిపోయే ప్రమాదం ఉంది. - **స్థానికులు**

✔ ఈ గ్రామంలో వేర్వేరుగా 30 పనులు జరుగుతున్నాయి. అవి పూర్తయితేగానీ ప్రహరీ పనికి సంబంధించి సాంకేతికంగా అప్‌లోడ్ చేయడం సాధ్యం కాదు. పనులు పూర్తి చేసి ప్రహరీ నిర్మాణం చేపడతాం. - **ధర్మయ్య, పీఆర్ ఏఈ, పెడన మండలం**

? 216 జాతీయ రహదారి నుంచి బల్లిపర్రు గ్రామంలోకి వెళ్లే రహదారి కింద ఉన్న డ్రెయిన్ పైప్లు ధ్వంసమై ప్రమాదకరంగా మారింది. - **గ్రామస్థులు**

✔ సమస్యను ఇప్పటికే గుర్తించాం. జాతీయ రహదారుల సంస్థ అధికారుల దృష్టికి తీసుకెళ్తాం. **-రాఘవయ్య, పంచాయతీ కార్యదర్శి**–న్యూస్‌టుడే, పెడన, పెడన గ్రామీణం

గురుకుల ప్రవేశ పరీక్ష మార్చి 8వ తేదీకి మార్పు

రుద్రవరం (మచిలీపట్నంరూరల్): డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకులాల్లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మిగిలిన సీట్లకు మార్చి 2న జరగాల్సిన ప్రవేశపరీక్ష అనివార్య కారణాల వల్ల మార్చి 8వ తేదీకి మార్చినట్లు ఉమ్మడి కృష్ణా జిల్లా గురుకుల విద్యాలయాల సమన్వయ అధికారి ఎ.మురళీకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి, ఇంటర్మీడియెట్ ప్రవేశపరీక్ష మార్చి 1న నిర్ణీత సమయానికి జరుగుతుందని వివరించారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులు హాల్‌టికెట్లను https:/// apbragcet.apcfss.in లింక్ ద్వారా పొందవచ్చని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష సమయానికి గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

ధర వరలు

టమాట 14, వంగ 20, బెండ 24, పచ్చిమిర్చి 38, కాకర 32, క్యాబేజీ 16, క్యారెట్ 24, దొండ 30, బంగాళదుంప 23, ఉల్లిపాయలు 22, గోరుచిక్కుడు 24, దోస 26, సొర 10,08, అరటికాయ 7,6, చిక్కుళ్లు 26, బీర 24, చామదుంప 24,ముల్లంగి 08/10, కంద 40, బీట్‌రూట్ 24, కీరదోస 40, బీన్స్ 50, క్యాప్సికం 58, అలసందలు 26, చిలకడదుంప 28, కొత్తిమీర 12/06, పుదీనా 15/05. గురువారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలు వర్తిస్తాయి.

– మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే

సినిమాలు

రేవతి: నవాబ్‌కేఫ్
మినీరేవతి: జాకీ
సిరిలక్ష్మి: మనశంకర వరప్రసాద్
సిరివెంకట్: హే బలవంత్

దగ్గర దారి.. దూరంగా మారి..

రెండు వంతెనలు.. ఇలా ఎన్నేళ్లు?

న్యూస్‌టుడే, గూడూరు

స్లాబ్ దశలో ఆగిపోయిన పనులు

జొన్నలరేవుపై వంతెనల నిర్మాణం మండలంలోని వివిధ గ్రామాల ప్రజల చిరకాల వాంఛ. దశాబ్దాల సమస్య పరిష్కరించేందుకు తెదేపా హయాంలోనే వీటి నిర్మాణం చేపట్టారు. పనులు చురుగ్గా సాగుతున్న తరుణంలో వైకాపా ప్రభుత్వం రావడంతో ఎక్కడి పనులక్కడే ఆగిపోయాయి. అనేకసార్లు అర్జీలు ఇచ్చినా ఒక్క ఇటుకా పేర్చలేదు. కూటమి ప్రభుత్వం వచ్చినా పనుల్లో కదలిక లేకపోవడంతో జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాయవరం, కంచాకోడూరు, మద్దిపట్ల పరిసర ప్రాంతాల ప్రజలు గూడూరు మండల కేంద్రానికి చుట్టూ తిరిగి రావాల్సి వస్తోంది. జొన్నలరేవుపై వంతెనలు నిర్మిస్తే ఆయా గ్రామాలతో పాటు పరిసర మండలాలకు చెందిన ప్రజలకూ గూడూరు దగ్గర అవుతుంది. నాటి తెదేపా హయాంలో రూ.7.4కోట్లకు పైగా నిధులతో రెండుచోట్ల వంతెనల నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. ఒక వంతెన స్లాబుదశకు చేరుకోగా, మరొకటి పునాదుల దశలో ఆగిపోయాయి. గూడూరు నుంచి రోడ్డు నిర్మించినా వంతెన నిర్మాణాలు పూర్తికాకపోవడంతో ఉపయోగం లేకుండా పోయింది.

పెరిగిన వ్యయంతో మళ్లీ ప్రతిపాదనలు

తెదేపా ప్రభుత్వ హయాంలో రూ.75లక్షల విలువైన పనులు జరిగాయి. గతేడాది ఎమ్మెల్యేక కాగిత కృష్ణప్రసాద్ నిలిచిపోయిన ఈ పనులపై సమీక్షించారు. సామగ్రి ధరలు పెరగడంతో మళ్లీ ప్రతిపాదనలు చేయాలని ఆదేశించారు. దీంతో అధికారులు తాజాగా రూ.8.40కోట్లు అవసరం అవుతాయని ప్రభుత్వానికి నివేదించారు. ఇలా పనులు ఆలస్యం అవుతున్న కొద్దీ వ్యయం కూడా పెరిగిపోతోంది. గూడూరు మండలమే కాకుండా మొవ్వ మండల పరిధిలోని కాజ, పద్దారాయుడుతోట తదితర గ్రామాల వారు కూడా గూడూరు రావడానికి ఇదే దగ్గరి దారి. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు అందరూ ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరుతున్నారు. ప్రస్తుతం వేసవి కావడంతో కాల్వల్లో నీరు కూడా ఉండదు. పనులు వేగవంతంగా చేయడానికి అవకాశం ఉంటుంది. నిధులు విడుదల చేయించేలా చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంతాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇంటి వద్దే చెత్త విభజన జరగాలి

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: ఇంటి వద్దే చెత్త విభజన జరిగేలా అందరూ అవగాహన పెంపొందించుకోవాలని నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ ఎం.గోపాలరావు

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సహాయ కమిషనర్ గోపాలరావు

అన్నారు. బుధవారం నగరంలోని నారాయణ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో స్వచ్ఛ ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహనతో ఉండాలన్నారు. ప్రధానంగా భోజనానికి ముందు, మలవిసర్జన తరవాత చేతులు శుభ్రం చేసుకోవడం విధిగా పాటించాలన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పీవీ ఫణికుమార్ తదితరులు ప్రసంగించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేష్, శివప్రసాదు, తదితరులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దివిసీమ అభివృద్ధికి కృష్ణారావు కృషి

అవనిగడ్డ: దివిసీమ అభివృద్ధికి దివంగత మండలి వెంకటకృష్ణారావు నిరంతరం ప్రత్యేక శ్రద్ధ చూపించారని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు పేర్కొన్నారు. స్థానిక వంతెన కూడలిలో కృష్ణారావు శతజయంతి వేడుకలలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రిగా రాష్ట్ర అభివృద్ధి, ఈ ప్రాంత పురోగతి కోసం ఆహర్నిశలు కష్టపడి పనిచేశారన్నారు. కార్యక్రమంలో మండలి వెంకట్రామ్, మత్తి శ్రీనివాసరావు, నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, వేణుగోపాలరావు, బచ్చు రఘునాథ్, కోటయ్య, సీతారామయ్య పాల్గొన్నారు.

చట్టాలు తెలుసుకోవాలి.. బాధ్యతగా మసలుకోవాలి

మాట్లాడుతున్న న్యాయమూర్తి కేవీఆర్ కృష్ణయ్య

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ చట్టాల గురించి తెలుసుకుని బాధ్యతగా మసలుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కేవీఆర్ కృష్ణయ్య అన్నారు. నగర శివారులోని వైజేఆర్‌డీఎంఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో మహిళా, శిశుసంక్షేమశాఖ, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, మహిళా పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థి దశ నుంచి ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహనతో ఉంటే జీవితంలో ఎదురయ్యే సవాళ్లను సులువుగా పరిష్కరించుకోవచ్చన్నారు. అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళా రక్షణ, సైబర్ నేరాలు, యాంటీ ర్యాగింగ్, బాలలు, మహిళల రక్షణ ఉన్న చట్టాలపై అవగాహన కల్పించారు. సమాజంలో యువత పాత్ర కీలకమని, చెడు అలవాట్లతో జీవితాన్ని పాడు చేసుకోవద్దని సూచించారు. ఐసీడీఎస్ పీడీ ఎంఎన్ రాణి, మహిళా పోలీస్‌స్టేషన్ ఎస్సై జి.రమేష్, కళాశాల ప్రిన్సిపల్ టి.రవికుమార్, వైస్ ప్రిన్సిపల్ బి.నాగజ్యోతి, న్యాయవాది చీలి మునయ్య ప్రసంగించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'చరిత్రహీనులుగా మిగిలిపోవద్దు'

మాట్లాడుతున్న తెదేపా కార్పొరేటర్లు, మాజీ మున్సిపల్ ఛైర్మన్

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి అనుమతులు ఇవ్వకుండా చరిత్రహీనులుగా మిగిలిపోవద్దంటూ తెదేపా కార్పొరేటర్లు నగరపాలక సంస్థ పాలకవర్గ సభ్యులను హెచ్చరించారు. తెదేపా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో కార్పొరేటర్లు చిట్టిప్రోలు నాగరాజు, సుధాకర్, ఆనంద్, సమతాశ్రీ, దేవరపల్లి అనిత, మున్సిపల్ మాజీ ఛైర్మన్ బాబాప్రసాద్, పట్టాభి స్మారక భవన సాధన కమిటీ సభ్యులు పీవీ ఫణికుమార్‌లు మాట్లాడుతూ మేయర్, వైకాపా కార్పొరేటర్ల తీరుపై ధ్వజమెత్తారు. మంగళవారం నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో వైకాపా సభ్యులు మాట్లాడుతూ భవన నిర్మాణానికి నిధులిచ్చిన యూనియన్ బ్యాంకు ప్రతినిధులు తమతో చర్చించలేదని, వారు వచ్చి తమకు వివరిస్తే పరిశీలిస్తామనడాన్ని తప్పుబట్టారు. కేవలం వ్యక్తిగత రాజకీయ కక్షతో దాదాపు రూ.40 కోట్ల అంచనా విలువతో నిర్మించే స్మారక భవన అనుమతుల విషయంలో మూడేళ్లుగా అడ్డుకోవడం హేయమన్నారు. చివరకు ప్రస్తుత సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ సమావేశం కూడా నిర్వహించని విషయాన్నీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించాలని చూసినా స్మారక భవన నిర్మాణాన్ని అడ్డుకోలేరని స్పష్టం చేశారు.

పనుల్ని పరిశీలించిన ఎంపీడీవో

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: మండల జింజేరు-అచ్చయ్యవారిపాలెం ప్రధాన రహదారి పనుల్ని ఎంపీడీవో ఎ.అరుణకుమారి బుధవారం పరిశీలించారు. రూ.1.6 కి.మీ మేర రూ.75 లక్షలతో రహదారి నిర్మాణం చేపట్టారు. అచ్చయ్యవారిపాలెంలో నిర్మాణంలో ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్లను, రూ.12లక్షల వ్యయంతో నిర్మాణంలో ఉన్న నందమూరు జడ్పీ పాఠశాల ప్రహరీ నిర్మాణ పనుల్ని పరిశీలించారు. పనులు నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

'వంగవీటి మోహనరంగా విగ్రహం మేమే ఏర్పాటు చేస్తాం'

వినతిపత్రాలు ప్రదర్శిస్తున్న నాయకులు

మచిలీపట్నం కార్పొరేషన్: నగరంలోని మూడు స్తంభాల సెంటరులో రాధారంగా మిత్ర మండలి ఆధ్వర్యంలోనే రంగా విగ్రహం ఏర్పాటు చేస్తామని మిత్ర మండలి మచిలీపట్నం అధ్యక్షుడు రాయగిరి శ్రీరామ్‌మోహన్‌రావు అన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ వైకాపా నాయకులు, కార్పొరేటర్ లంకా సూరిబాబు అక్కడ విగ్రహం ఏర్పాటు చేస్తామన్న విషయాన్ని కౌన్సిల్లో మాట్లాడటం మంచిదే కానీ స్థానిక సంస్థ ఎన్నికల దగ్గర పడుతున్న తరుణంలో రంగా విగ్రహం అంశం గుర్తుకురావడం విడ్డూరంగా ఉందన్నారు. మిత్ర మండలి ఉపాధ్యక్షురాలు లంకిశెట్టి నీరజ మాట్లాడుతూ మూడు స్తంభాల కూడలిలో విగ్రహం ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ఎప్పుడో వినతిపత్రాలు అందించామన్నారు. సురేష్, సాయిదేవ్, శ్రీనివాస్, సంధ్య, సాయికిరణ్, సాయి, శివనాగదుర్గ, సోనీ తదితరులు పాల్గొన్నారు.

చరిత్రకు సాక్ష్యం!



ఇదేదో పెంకుటిల్లు అనుకుంటే పొరబాటే అవుతుంది. కృత్తివెన్ను మండలం లక్ష్మీపురం లాకుల వద్ద ఉన్న జలవనరులశాఖ భవనమిది. సుమారు 140 ఏళ్ల కిందట 1885లో బ్రిటీషు వారు ఈ భవనాన్ని నిర్మించారు. పురాతన కట్టడాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదు. కట్టడాన్ని పరిరక్షిస్తే చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తుంది. **- లక్ష్మీపురం లాకు(కృత్తివెన్ను), న్యూస్‌టుడే**

వృథాగా నీరు.. ఇదేనా తీరు

నగరంలోని రాజుపేట కొత్తమసీదు ప్రాంతంలో రహదారి పక్కన పైపులైన్ వద్ద ఏర్పడిన లీకు వల్ల తాగునీరు వృథాగా డ్రెయిన్‌లోకి చేరుతోంది. ఎప్పటి నుంచో ఈ సమస్య ఉన్నా ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆ ప్రాంతంలో గుంత ఏర్పడింది. అధికారులు స్పందించి నీటి వృథాకి అడ్డుకట్ట వేయాలి. **- మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే**

పూడిక ఇలా.. పారేదెలా..?

బందరు నగరంలోని దేశాయిపేట గోసంఘం పరిధిలోని టిడ్కోకాలనీ నుంచి వచ్చే మురుగుపారే ప్రధాన కాలువ అధ్వానంగా మారింది. డ్రెయిన్ పొడవునా పిచ్చిమొక్కలు పెరిగాయి. ఎగువ నుంచి వచ్చే మురుగు పారుదలకు ఆటంకంగా మారుతోంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే మురుగు అంతా ఈ డ్రెయిన్ ద్వారానే పారుతుంది. పూడిక తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

- మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

కాలువ లేకుంది..కన్నీరే మిగిలింది

నగరంలోని 29వ డివిజన్ చింతగుంటపాలెం రైస్‌మిల్ రోడ్డులో డ్రెయిన్ నిర్మించాలని ఏళ్లతరబడి మొరపెట్టుకుంటున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు. కనీసం కచ్చాడ్రైన్ కూడా లేక ఇళ్ల నుంచి వచ్చే మురుగు పారే దారిలేక గుంతలు తవ్వుకోవాల్సి వస్తోందంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డ్రెయిన్ నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

- మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

చెట్ల వ్యర్థాలు తొలగించరూ!

రోడ్డుపై వేసిన చెట్ల వ్యర్థాలు వారాలు గడిచినా తొలగించకపోవడంతో భాస్కరపురం వాసులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. భాస్కరపురం 3వ వీధిలో 4వ అడ్డరోడ్డులో చెట్ల వ్యర్థాలను కొన్ని వారాల కిందట వేశారు. వాటిని తొలగించకపోవడంతో రాకపోకలకు అడ్డంగా ఉండడం, వాటి కింద విషప్రాణులు చేరతాయనే భయాన్ని వ్యక్తం చేస్తున్నారు. **- భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే**

అదుపుతప్పితే మీరు.. పడిపోతారు

భాస్కరపురం సాయిబాబా గుడి రోడ్డు, ఆశీర్వాదపురాన్ని కలిపే కాలిబాట వంతెన రెయిలింగ్ లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. రాత్రి సమయాల్లో ఈ వంతెన వద్ద వీధి దీపాల వెలుగు సరిగా కనబడదని, పాదచారులు డ్రెయిన్‌లో పడిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెయిలింగ్ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

- భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే

పనితీరు సూచికల వివరాలు తక్షణం తెలపాలి

అధికారులను ప్రశ్నిస్తున్న కలెక్టర్ బాలాజీ

కలెక్టరేట్ (మచిలీపట్నం): జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు వారికి సంబంధించిన కీలక పనితీరు సూచికల వివరాలు తక్షణం తెలియజేయాలని కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం కీలక పనితీరు సూచిక(కేపీఐ)లపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన శాఖల వారీగా సమీక్షించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తక్షణం సూచికల వివరాలు గూగుల్ స్ప్రెడ్‌షీట్‌లో పొందుపరిచి ఇవ్వాలన్నారు. పదేపదే అడిగించుకునే పరిస్థితి తీసుకురావొద్దని అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో సహాయ కలెక్టర్ ఫర్హీన్‌జాహిద్, జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్‌కుమార్, పీఆర్ ఎస్ఈ రమణరావు, డీఈవో సుబ్బారావు, వ్యవసాయాధికారిణి పద్మావతి, తదితర అధికారులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు విజయవంతం చేయండి


మాట్లాడుతున్న రామకృష్ణ, పక్కన నాయకులు

మచిలీపట్నం కార్పొరేషన్: జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియలో జనసైనికులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ అన్నారు. బుధవారం నగరంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 26 నుంచి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. నగరంలోని 50 డివిజన్లతో పాటు బందరు మండలంలోని అన్ని పంచాయతీల్లో సభ్యత్వాలు నమోదు చేయాలని పేర్కొన్నారు. నియోజకవర్గానికి 75 నుంచి 100 మంది వరకు ప్రత్యేకంగా నియమిస్తున్నామన్నారు. సభ్యత్వం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ తొలి సభ్యత్వాన్ని స్వీకరించి రూ.2కోట్లను కార్యకర్తలకు విరాళంగా ఇచ్చారన్నారు. పార్టీ నగర, మండల అధ్యక్షులు గడ్డం రాజు, గళ్లా తిమోతి, నాయకులు మహ్మద్ సమీర్, కూనపరెడ్డి ప్రసాద్, శాయనశివయ్య, పినిశెట్టి వేణు, రమేష్, రాజేష్ పాల్గొన్నారు.

మట్టిలో మాణిక్యం.. మేఘన విజయం

జాతీయ స్థాయి అండర్-19 బాల్‌బ్యాడ్మింటన్‌లో ప్రతిభ

న్యూస్‌టుడే, లక్ష్మీపురం (కృత్తివెన్ను)

కృత్తివెన్ను మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన కేశవులు రెండో కుమార్తె పులగం మేఘన. గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతిలో జాతీయ ఉపకార వేతనాల పరీక్షల్లో ఎంపికై కేంద్ర ప్రభుత్వ స్కాలర్‌షిప్ సంపాదించింది. అనంతరం పదో తరగతిలో 10/10 సాధించింది. 2021లో 73వేల మంది రాసిన ట్రిపుల్‌ఐటీ ప్రవేశ పరీక్షలో మెరిసి 680వ ర్యాంకు సాధించింది. నూజివీడు ట్రిపుల్ ఐటీలో సీటు సంపాదించింది. ప్రస్తుతం ఆమె ఇంజినీరింగ్ మూడో సంవత్సరం చదువుతోంది.

తీర ప్రాంతానికి చెందిన ఆ విద్యార్థిని అంతగా సౌకర్యాలు లేని గ్రామీణ పాఠశాలలో చదివింది. అయితేనేం చదువులో రాణించి అందరి చేత శభాష్ అనిపించుకుంది. అంతటితో ఆమె సంతృప్తి చెందలేదు. బాల్‌బ్యాడ్మింటన్‌లో సత్తా చాటి జాతీయ స్థాయిలో రాణిస్తోంది. ఆమె ప్రతిభను చేసి గ్రామస్థులు పొంగిపోతున్నారు.

ఆటల్లో ప్రావీణ్యంతో..: ❖ మేఘన 7వ తరగతి నుంచే బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో ప్రావీణ్యం సంపాదించి పాఠశాల స్థాయిలో అనేక పతకాలు సాధించింది. 2019-20లో స్కూల్ గేమ్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జాతీయ స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ అండర్-14 విభాగంలో ఫైనల్లో తమిళనాడు జట్టుతో పోరాడి వెండి పతకం సాధించడంలో కీలకభూమిక పోషించింది.

❖ రాష్ట్ర బాల్‌బ్యాట్మింటన్ అసోసియేషన్ తరఫున 2021లో అండర్-16 విభాగంలో జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొంది. ఈ పోటీల్లో బాలికల డబుల్స్ విభాగంలో బంగారు పతకం సాధించింది. జట్టు విభాగంలో ఆంధ్రప్రదేశ్ తరఫున తమిళనాడుపై ఫైనల్లో వెండి పతకం సాధించింది.

❖ రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ గేమ్స్‌లో అండర్-19 విభాగంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఫిబ్రవరి మొదటి వారంలో అండర్-19 జాతీయ బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు తమిళనాడు రాష్ట్రంలోని ఈరోడ్ సిటీలో నిర్వహించగా ఆంధ్రప్రదేశ్ జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. ఇక్కడా మేఘన ప్రత్యేక ప్రదర్శనతో ప్రశంసాపత్రంతో పాటు బెస్ట్ అవార్డు ట్రోఫీని అందుకుని సత్తాచాటింది.

వేణుగోపాలుడి ఆలయానికి రాజసం

సుందరీకరణకు అధికారుల సర్వే

పెడన, న్యూస్‌టుడే: పెడనలో శ్రీరుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయ సుందరీకరణకు రంగం సిద్ధమైంది. దేవాదాయశాఖ ఇంజినీరింగ్ విభాగం అధికారులు బుధవారం ఈ ఆలయాన్ని సందర్శించి చేపట్టాల్సిన పనులపై అభివృద్ధి కమిటీతో సమీక్షించారు. దీర్ఘకాలంగా ఈ ఆలయం అభివృద్ధికి నోచుకోలేదు. దీనిపై ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ఇటీవల దేవాదాయశాఖ మంత్రి దృష్టికి సమస్య తీసుకువెళ్లారు. మంత్రి ఆదేశాలతో అధికారుల బృందం పర్యటించింది. బీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, ఆలయ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ బళ్ల ప్రసాద్, కమిటీ సభ్యులతో అధికారులు చర్చించారు. దేవాదాయశాఖ సహాయ స్తపతి(సిద్ధాంతి) పెద్దిరెడ్డి సురేశ్, ఏఈ రాధిక, ఈవో గోవాడ వెంకటకృష్ణారావు తదితరులు ఈ బృందంలో ఉన్నారు.

ఆలయ అభివృద్ధిపై సమీక్షిస్తున్న అధికారులు, కమిటీ ప్రతినిధులు

చేపట్టనున్న పనులు.. ఆలయానికి ముఖ మంటపాన్ని నిర్మించాలని ప్రతిపాదించారు. అంతరాలయం, గర్భాలయాల్లో గ్రానైట్ ఫ్లోరింగ్, అర్చకుడికి నివాసం, పాకశాల, గోశాల, భక్తులకు టాయిలెట్లు తదితర పనులను చేపట్టాలని నిర్ణయించారు. ఈ పనులకు దాదాపు రూ.కోటికి పైగా ఖర్చవుతుందని ప్రాథమిక అంచనా కాగా సీజీఎఫ్ కింద 33 శాతం కమిటీ చెల్లిస్తే మిగిలిన 67 శాతాన్ని ప్రభుత్వం విడుదల చేస్తుంది.

వృద్ధుడి అదృశ్యంపై కేసు నమోదు

గుడివాడ, న్యూస్‌టుడే: కూతురు ఇంటికి వచ్చి వృద్ధుడు అదృశ్యమైన సంఘటనపై వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. పట్టణంలోని దనియాలపేటకు చెందిన గుంజా దేవి తండ్రి వీరల నరసింహారావు(65) 11వ తేదీన అదృశ్యమయ్యారు. అతడికి మతి స్థిమితం లేదని వెతికినా దొరకలేదని, బుధవారం పోలీసులకు ఆమె ఫిర్యాదు చేశారు.

గుంతలు తవ్వి.. గుట్టలు వదిలేసి..

మండల పరిధిలోని రామరాజుపాలెం ప్రాంతంలో రోడ్డు పక్కన పైపులైన్ ఏర్పాటు నిమిత్తం తవ్విన ప్రాంతాన్ని సక్రమంగా పూడ్చకపోవడంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అభివృద్ధి పనులు నిమిత్తం తవ్వినా అధికారులు పట్టించుకోకపోవడంతో ఎక్కడ మట్టి గుట్టలు అక్కడే అన్నట్లుగా వదిలేశారు. మట్టి రోడ్డుపైకి రావడం, గుంతల కారణంగా వాహనదారులు పడిపోతున్నారు. అధికారులు పర్యవేక్షిస్తున్నారా లేదా అంటూ జనం ప్రశ్నిస్తున్నారు. రామరాజుపాలెం, ఆకుమర్రు, మల్లవోలు, పోలవరం, ఐదుగుళ్లపల్లి, రామన్నపేట తదితర గ్రామాల ప్రజల ఇదే రోడ్డు వెంబడి రాకపోకలు సాగిస్తారు. రోడ్డు పొడవునా మట్టి శుభ్రం చేసి గుంతలు సక్రమంగా పూడ్చాలని లేదంటే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని మల్లవోలుకు చెందిన అల్లు నరసింహస్వామి తెలిపారు. వెంటనే అధికారులు స్పందించాలని కోరారు. **- న్యూస్‌టుడే, గూడూరు**

బృహత్ ప్రణాళిక.. @ 150 అడుగులు

ఆస్తుల క్రయవిక్రయాలపై ప్రభావం

న్యూస్‌టుడే, పెడన

పెడన మున్సిపల్ బృహత్ ప్రణాళిక (మాస్టర్ ప్లాన్) 2025లో కొన్ని ప్రధాన రహదార్ల వెడల్పు 150 అడుగులకు విస్తరించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 2041 వరకు ఈ మాస్టర్ ప్లాన్ అమల్లో ఉంటుంది. దీని ప్రకారం. . గుడివాడ-మచిలీపట్నం, పెడన-బంటుమిల్లి ప్రధాన రహదారులు మున్సిపల్ పరిధిలో 150 అడుగులకు ఆమోదం తెలిపారు. ఇక పెడన-గూడూరు రోడ్డు 80 అడుగులకు విస్తరించేందుకు ఆమోదం లభించింది. 216 జాతీయ రహదారితో పాటు పెడన-విస్సన్నపేట బైపాస్‌లను 200 అడుగుల వరకు ఆమోదం లభించింది. పల్లోటి లేఔట్ పక్కగా వెళ్లే సాగరమాల ప్రాజెక్ట్ రహదారి అత్యధికంగా 230 అడుగుల వరకు అనుమతులు లభించాయి.

ఇరుకు రహదారితో నిలిచిన ట్రాఫిక్

రోడ్డు విస్తరణ భయంతో.. మాస్టర్ ప్లాన్ ఆమోదంతో ప్రధాన రహదారికి ఇరువైపులా ఆస్తుల క్రయ విక్రయాలు దాదాపు నిలిచిపోయాయి. కొత్తగా భవనాల నిర్మాణానికి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ 150 అడుగులకు అనుమతులు జారీ చేస్తుంది. ప్రధాన రహదారి కేంద్ర పాయింట్‌కు ఇరువైపులా 75 అడుగులు వదిలి భవనాలను నిర్మించాల్సి ఉంటుంది. దీంతో కొనుగోలుదారులు ఆసక్తి చూపించక ఆస్తుల క్రయ విక్రయాలు దాదాపు నిలిచిపోయాయి.

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

సమస్యలున్నాయా.. కమిషనర్‌కు తెలపండి

ఈనాడు మీతోడు

27న డయల్ యువర్ మున్సిపల్ కమిషనర్

కానూరు, యనమలకుదురు, పోరంకి, తాడిగడప సర్కిళ్లలోని ప్రజలు పారిశుద్ధ్యం, ఇంటి పన్నులు, వీధిదీపాలు, మౌలిక వసతులు, ఇతర సమస్యలు ఎదుర్కొంటున్నారా.. అయితే పురపాలిక కమిషనర్ షేక్‌నజీర్ దృష్టికి తీసుకెళ్లొచ్చు. ఇందుకు ఈ నెల 27(శుక్రవారం)న ఈనాడు ఆధ్వర్యంలో డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరగనుంది. మీకున్న సమస్యలను చరవాణి ద్వారా నేరుగా ఆయనకు వివరిస్తే వాటిని పరిష్కరించేలా అవసరమైన చర్యలు తీసుకుంటారు.

0866–2580468

62813 78080

తేదీ: శుక్రవారం (27.2.2026)

సమయం: ఉదయం 10.30 నుంచి 11.30 వరకు

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందన: ★ పెనమలూరు శ్రీహరిగార్డెన్స్‌లో భూగర్భ విద్యుత్తు తీగలు కాలిపోవడంతో సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయంటూ స్థానికులు మంగళవారం మేమున్నాం మీకు తోడుగా ద్వారా గ్రామకార్యదర్శి అబ్దుల్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన కార్యదర్శి బుధవారం ఆయా విద్యుత్తు లైన్లకు మరమ్మతులను చేయించి సమస్య పరిష్కరించారు. ★ పెనమలూరు బావిసెనివారి బజారులో వీధి దీపాలు కొన్ని రోజులుగా వెలగడం లేదని స్థానికులు మంగళవారం మేమున్నాం మీకు తోడుగా ద్వారా చేసిన ఫిర్యాదును గ్రామకార్యదర్శి అబ్దుల్ దృష్టికి తీసుకెళ్లగా బుధవారం ఆ ప్రాంతంలో పనిచేయని దీపాలకు మరమ్మతులు చేయించి కొత్త నూతన దీపాలు ఏర్పాటు చేయించారు. ★ గంగూరు పంచాయతీ స్థల శ్మశానం, ఉద్యో పాఠశాల ప్రాంతంలో వీధి దీపాలు సరిగా వెలగడం లేదని స్థానికులు మంగళవారం చేసిన ఫిర్యాదుపై గ్రామ కార్యదర్శి ప్రశాంత్ స్పందించారు. బుధవారం ఆయా ప్రాంతాల్లో ఎనిమిది కొత్త దీపాలను ఏర్పాటు చేయించారు. ★ తులసీనగర్ 8వ రోడ్డులో చెత్త పేరుకుపోయిందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా కమిషనర్ షేక్‌నజీర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన సిబ్బందిని పంపి చెత్త తీయించి సమస్య పరిష్కరించారు. ★ కానూరు తులసీనగర్ సీఐడీ ఆఫీసు రోడ్డులో మురుగుకాల్వలో పూడికతీత పనులు జరగక ఇబ్బంది పడుతున్నామని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని శానిటరీ అధికారి సుధాకర్‌కు వివరించగా సిబ్బందిని పంపి పూడికతీత పనులు చేయించారు. –న్యూస్‌టుడే, పెనమలూరు, కానూరు

రండి..తరించండి

ఉయ్యూరు, న్యూస్‌టుడే: శ్రీ భూసమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం(డోకిపర్రు) ఆధ్వర్యంలో మార్చి ఒకటో తేదీన ఉయ్యూరులో అత్యంత వైభవంగా శ్రీనివాస కల్యాణ మహోత్సవం జరగనుందని దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్తలు పి.వెంకట కృష్ణారెడ్డి, సుధారెడ్డి తెలిపారు. స్థానిక కాటూరు రోడ్డులోని రిలయన్స్ మార్ట్ వెనుక గల ఖాళీ ప్రాంగణంలో సాయంత్రం నాలుగు నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు క్రతువు జరుగుతుందన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరు కావాలని కోరారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

రామవరప్పాడు, న్యూస్‌టుడే: విద్యుత్తు తీగల మరమ్మతుల నేపథ్యంలో నిడమానూరు ఫీడర్ పరిధిలో గురువారం ఉదయం 9 నుంచి 11.30 గంటల మధ్య నిడమానూరు పంచాయతీ కార్యాలయం ఏరియా, రైస్‌మిల్ బజార్, మసీద్ ఏరియా తదితర ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం ఉంటుందని గుణదల ఈఈ హరిబాబు తెలిపారు.

మార్చి 3న ఆలయం మూసివేత

హనుమాన్‌జంక్షన్: చంద్రగ్రహణం సందర్భంగా వచ్చే నెల 3వ తేదీన హనుమాన్‌జంక్షన్ అభయాంజనేయస్వామి ఆలయాన్ని మూసివేయనున్నట్లు ఈవో తారకేశ్వరరావు తెలిపారు. స్వామివారి సేవలు, నివేదన అనంతరం ఆ రోజు ఉదయం 9 గంటలకు ఆలయం మూసివేస్తామని, సంప్రోక్షణ అనంతరం 4వ తేదీ ఉదయం 6 గంటల నుంచి భక్తులకు స్వామివారి దర్శనం కల్పిస్తామన్నారు.

సిగ్నల్ వేయరు.. వెనుక చూడరు

జాతీయ రహదారులపై ఆటోలతో ట్రాఫిక్ ఇబ్బందులు

రామవరప్పాడు, ప్రసాదంపాడు, నిడమానూరు, న్యూస్‌టుడే

రామవరప్పాడు నుంచి నిడమానూరు వరకు జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్యలతో ప్రయాణికులు అనేక అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా సర్వీస్ ఆటోల ప్రభావం ఎక్కువైంది. సిటీ బస్సులు తక్కువగా ఉండడంతో రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి, బెంజ్ సర్కిల్ వైపు వెళ్లేవారు ఎక్కువ శాతం ఆటోలను ఆశ్రయిస్తుంటారు. నిత్యం 5 వేల ఆటోలు ఈ మార్గంలో ప్రయాణిస్తుంటాయి. రామవరప్పాడు రింగ్, రామవరప్పాడు రైల్వేస్టేషన్ వంతెన, ప్రసాదంపాడు సెంటర్, ఎనికేపాడు ఎస్ఆర్‌కే కళాశాల ఎదుట, నిడమానూరు రామానగర్ సెంటర్ వద్ద ఆటోలు సగం రోడ్డుపైకి నిలిపి ఉంచడంతో ప్రమాదాలు జరగడంతో పాటు ట్రాఫిక్ రద్దీ నెలకొంటోంది.

రామవరప్పాడు రైల్వేస్టేషన్ సమీపంలో రోడ్డుపై నిలిపేశారిలా..

రామవరప్పాడు రింగ్ వద్ద రాంగ్ రూట్‌లో వెళ్తూ..

అకస్మాత్తుగా తిప్పేస్తూ..: దీనికితోడు ఆటోల చోదకులు ప్రయాణికులను ఎక్కించుకునేందుకు వెళ్లే సమయంలో కనీసం సైడ్ సిగ్నల్ వేయకుండా ఒక్కసారిగా రోడ్డు మధ్యలో నుంచి ఎడమ పక్క ఉన్న ఫుట్‌పాత్ వైపు తిప్పుతున్నారు. దీంతో వెనుక నుంచి వస్తున్న ద్విచక్ర వాహనదారులు తరుచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ సమస్యను ట్రాఫిక్ సీఐ రమేష్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామని.. నిత్యం పెట్రోలింగ్ చేసి ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటామన్నారు.

బాగు చేశారు.. బాధ తీర్చారు

గంగూరు (పెనమలూరు), న్యూస్‌టుడే: గంగూరులో పూడుకుపోయిన రెండు ప్రధాన డ్రెయిన్లకు మోక్షం లభించింది. విజయవాడ- మచిలీపట్నం జాతీయరహదారి వెంట, అంబేడ్కర్ కాలనీలో ఉన్న డ్రెయిన్లు చెత్త, వ్యర్థాలు, మురుగుతో పూడుకుపోయాయి. దీంతో దుర్వాసన, దోమలతో పాటు విష పురుగులకు నిలయాలుగా మారాయని స్థానికులు మూడు రోజుల కిందట పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన పంచాయతీ అధికారులు మంగళవారం పూడిక తీత పనులు చేపట్టారు. తొలగించిన చెత్త, వ్యర్థాలను సమీపంలోని డంపింగ్ యార్డుకు తరలిస్తున్నట్లు గ్రామకార్యదర్శి ప్రకాష్‌నాథ్ తెలిపారు.

పూడికతీసిన అంబేడ్కర్‌నగర్ లోని కాలువ

ఉచిత వైద్య శిబిరం

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ విభాగం, దుహితా, మాక్స్ విజన్ ఆసుపత్రిల సౌజన్యంతో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు పలు పరీక్షలు చేసి.. మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.ప్రసాద్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.శ్రీహరిబాబు, వైద్యులు అచ్యుత్ బాబు, రమేష్ పాల్గొన్నారు.

Bank of India Relationship beyond banking

బ్యాంక్ ఆఫ్ ఇండియా, విజయవాడ జోన్, కార్పొరేట్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్, #31-23-1ఎ, పి.వి.ఆర్. కాంప్లెక్స్, 1వ అంతస్తు, BSNL భవన్ ప్రక్కన, చుట్టుగుంట, విజయవాడ, ఎ.పి.-520004, ఫోన్: 0866-2467762. e-mail: Vijayawada.csd@bankofindia.bank.in

పోరంకి కొత్త బ్రాంచ్ ప్రాంగణంలో ఇంటీరియర్ ఫర్నిషింగ్, ఎలక్ట్రికల్, LAN మరియు AC పనుల కోసం టెండర్

బ్యాంక్ ఆఫ్ ఇండియా, పోరంకి కొత్త బ్రాంచ్ ప్రాంగణంలో ఇంటీరియర్ ఫర్నిషింగ్, ఎలక్ట్రికల్, LAN మరియు AC పనుల కోసం టెండర్లను ఆహ్వానిస్తోంది. వివరణాత్మక నోటిఫికేషన్ మా వెబ్‌సైట్ www.bankofindia.bank.inలో అందుబాటులో ఉన్నది. అప్లికేషన్స్ సమర్పించడానికి చివరితేదీ 04.03.2026. ఏదైనా సవరణ / అనుబంధం / నోటిఫికేషన్ ఉంటే, అవి వెబ్‌సైట్‌లో మాత్రమే ప్రచురించబడతాయి.

సం/– జోనల్ మేనేజర్, విజయవాడ జోన్

రహదారుల నాణ్యతకే ప్రాధాన్యం

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో ఇటీవల అభివృద్ధి చేస్తున్న రహదారులను కలెక్టర్ బాలాజీ బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కంకిపాడు- కేసరపల్లి, ఈడుపుగల్లు- ఉప్పులూరు రహదారులను పరిశీలించి వాటి నాణ్యతపై ఆరాతీశారు. ప్రయాణికులతో మాట్లాడి వారి అభిప్రాయాలు సేకరించారు. ఈడుపుగల్లు ప్రధాన మార్గంలో గత పదేళ్లుగా పడిన కష్టాలను వివరించారు. ప్రస్తుతం నూతనంగా నిర్మించిన రహదారిపై ప్రయాణం సుఖంగా ఉందని కలెక్టర్‌కు చెప్పారు. ఆర్అండ్‌బీ డీఈఈ బలరాం పాల్గొన్నారు.

ఈడుపుగల్లు- ఉప్పులూరు మార్గాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ బాలాజీ

వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పరిశీలన

కానూరు, న్యూస్‌టుడే: వాహనాల రిజిస్ట్రేషన్‌లో ప్రజలకు అందే సేవలపై కలెక్టర్ బాలాజీ బుధవారం ఓ షోరూమ్‌కు వెళ్లి పరిశీలించారు. గతంలో రవాణాశాఖ కార్యాలయంలో జరిగే రిజిస్ట్రేషన్ సేవలు ప్రస్తుతం వాహన్ సాఫ్ట్‌వేర్ ద్వారా ఆయా వాహనాల షోరూంలలో జరుగుతున్నాయని, ఈ కొత్త సేవల పనితీరు ఏమేర ఉందని, ప్రజలకు ఎలా ఉపయోగపడుతుందని పరిశీలించారు. ప్రతి వాహనాల షోరూంలో రిజిస్ట్రేషన్ బీమా, పన్నులు, ఇతర వివరాలు తెలిపే బోర్డులను తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో షోరూం ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సైన్స్ ప్రదర్శన

గన్నవరం శ్రీమల్లికార్జున హైస్కూల్‌లో బుధవారం వైజ్ఞానిక సైన్స్ ప్రదర్శన నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు సాంకేతికతతో రూపొందించిన సైన్స్ నమూనాలను ప్రదర్శించారు. వ్యవసాయం, పర్యావరణం, ఆరోగ్యం, గణిత నమూనాల ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను విశ్రాంత అధ్యాపకులు గన్నే వెంకట్రావు, పాఠశాల కరస్పాండెంట్ చినవెంకట్రాయుడు, ప్రిన్సిపల్ మాధవీలత, మాణిక్యాలరావు, జగదీశ్వరరావు తదితరులతో కలిసి సీఐ శివప్రసాద్ అభినందించారు. – న్యూస్‌టుడే, గన్నవరం గ్రామీణం

పచ్చదనం పెంపుతో పర్యావరణ సమతుల్యత

పెనమలూరు, న్యూస్‌టుడే: పర్యావరణంలో సమతుల్యత పచ్చదనం పెంపుతోనే సాధ్యమని మిషన్ గ్రీన్‌ప్లానెట్ సంస్థ నిర్వాహకులు జి.మల్లికార్జునరావు అన్నారు. బుధవారం పెనమలూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 500 మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్‌ల స్ఫూర్తితో తమ సంస్థ పనిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింటు విజయవాడ, టీచర్స్‌కాలనీ, శ్రీ వెంకటేశ్వర డెవలపర్స్ తరుపున Proprietor నార్ల శ్రీహరిరావు గారి కుమారుడు ఫణి కుమార్ గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా విశాఖపట్నం, దోడపర్తి, వెంకటరాజు నగర్ కాపురస్తులు గరిమెళ్ళ రవీంద్ర కుమార్ వీరి భార్య శ్రీదేవి గార్లకు చెందిన ఈదిగువ షెడ్యూలు ఆస్తిని అభివృద్ధి చేయుటకు సంసిద్ధులై యున్నారు. ఈ దిగువ షెడ్యూలు ఆస్తి యలమంచిలి పిచ్చమ్మ గారికి క్రయ దస్తావేజు నెం.1166/1971 రుగా సంక్రమించగా తదుపరి వారు వారి జీవిత కాలములో వారు జీవించి యుండగానే ది. 20-10-1990 వతేదీన ఒక ఆన్ రిజిస్టరు వీలునామాను వ్రాసి మరి ఏ ఇతర వీలునామాను వ్రాయకుండానే అదియే ఆఖరి వీలునామాగా ఉంచి ది. 21-10-1990 వతేదీన పరమపదించి నారనియు వారి మరణానంతరము వీలునామాలోని అంశములను అనుసరించి గరిమెళ్ళ రామ్ కుమార్, రమేష్ కుమార్ రవీంద్ర కుమార్, గార్లు జాయింటుగా స్వాధీన పరచుకున్నంతలో గరిమెళ్ళ రమేష్ కుమార్ గారు వారికి గల 1/3 వవంతు జాయింటు హక్కును గురించి ఏ విధములైన లిఖిత పూర్వకములైన ఏర్పాట్లు చేయకుండానే ది.02-11-2020 వతేదీన ఇంట స్టేట్‌గా పరమపదించినారనియు వారి మరణానంతరము పైన తెలిపిన వారలు మరియు పరమపదించిన రమేష్ కుమార్ గారి ముఖ్య సన్నిహిత వారసులు అయిన భార్య సునీత కుమారుడు చంద్రకాంత్ గారలు కలసి పంచుకొని అందుకు గాను పార్టీషన్ దస్తావేజు నెం.5382/2022 రుగా రిజిస్టరు చేయించుకొనినారనియు, సదరు పార్టీషన్ దస్తావేజు ప్రకారం గరిమెళ్ళ రవీంద్ర కుమార్ గారికి సంక్రమించిన సి –షెడ్యూలు దాఖలా ఆస్తియందున్న కొంతభాగమును వారి భార్య గారైన శ్రీదేవి గారికి దఖలు పరచి అందుకుగాను దఖలు దస్తావేజు నెం.28576/2024 రుగా రిజిస్టరు చేయించినారని తెలియచేయుచున్నారు. కనుక ఈ దిగువ షెడ్యూలు ఆస్తిపై ఎవరికైనను ఏవిధములైన చెల్లదగు అభ్యంతరములు.కోర్టు జప్తులు.ఇంజక్షన్లు, భాగలబ్ధ తగాదాలు వగైరాలు ఏదైనా వున్నచో ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజులలోపు ఈ దిగువ తెలిపిన అడ్రస్‌సకు రిజిష్టరు పోస్టు తిరుగుటపా ద్వారా పంపవలసినది, లేనిచో అభ్యంతరములు లేవని ఎంచి నా క్లయింటు పైన తెలిపిన వారికి చెందిన ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని అభివృద్ధి చేయు నిమిత్తము వారితో కలసి సంబంధిత రిజిస్ట్రారు వారి ఆఫీసులో క్రమమైన డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ కం జనరల్ పవర్ అఫ్ అటార్నీ దస్తావేజును రిజిస్టరు చేయించుకొని, డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ కం జనరల్ పవర్ అఫ్ అటార్నీ దస్తావేజు నందలి అంశములు అనుసరించి ఎవరికి చెందిన ఫ్లాట్లను వారు వారి క్రయదారులకు విక్రయించెదరు. తదుపరి వచ్చు క్లయిములు, అభ్యంతరములు నాక్లయింటును ఏ విధముగాను బైండు చేయజాలవు. ఆస్తి షెడ్యూలు: కృష్ణాజిల్లా, విజయవాడ పెనమలూరు మండలము , వై .ఎస్.ఆర్ తాడిగడప కానూరు గ్రామ ఆర్ .ఎస్. నెం . 269/1 బి రు దాఖలా స్థిరాస్తికి హద్దులు . తూర్పు :తోటకూర వీరయ్య గారి ఆస్తి,దక్షిణము:ఆ .33.0 లు వెడల్పు గల రోడ్డు పడమర :గరిమెళ్ళ సునీత మరియు గరిమెళ్ళ చంద్రకాంత్ గార్ల ఆస్తి,ఉత్తరము :గుత్తా ఉమామహేశ్వరరావు గారి ఆస్తి పై నాలుగు హద్దుల మధ్య చ.గ 1331.0 ర్లు లేక చ.మీ 1112.88ర్లు స్థిరాస్తి నివేశన స్థలము అందలి యావత్తు ఈజ్ మెంటు హక్కులతో సహా.

పి. రామమోహనరావు, దామ లక్ష్మణ కుమార్, పి.ఎస్.టి. వెంకటేశ్వర్లు, అడ్వకేట్స్

డోరు నెం.23-2-1, సత్యనారాయణపురం, విజయవాడ-11, సెల్: 9392114922

పాలపొంగళ్ల షెడ్డు నిర్మాణానికి భూమి పూజ

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: సింగన్నగూడెంలో కొలువై ఉన్న గంగానమ్మ తల్లి గుడికి అనుసంధానంగా భక్తులు పాల పొంగళ్లు వండుకునే షెడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గ్రామానికి చెందిన దాతలు పరికల వెంకయ్య, సీతా దంపతులు వీటిని నిర్మించేందుకు ముందుకు వచ్చారు. బుధవారం శాస్త్రోక్తంగా పూజలు చేసి, షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఉప సర్పంచి బెజవాడ కృష్ణారావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రీసర్వే వివరాలపై ఆరా

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉంగుటూరు మండలంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖర్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, రికార్డులు పరిశీలించి రీసర్వే, ఇతర వివరాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో తహసీల్దార్ విమలకుమారి, డిప్యూటీ తహసీల్దార్ చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధిహామీ చట్టంపై అపోహలొద్దు

ఉయ్యూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ చట్టంపై వస్తున్న అపోహలను నమ్మవద్దని ఉయ్యూరు ఎంపీడీవో జీఎస్వీ శేషగిరిరావు సూచించారు. ఉపాధి హామీ చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేరు మాత్రమే మార్పు జరిగిందని, విధి విధానాలన్నీ యథావిధిగా జరుగుతాయని వివరించారు. వ్యవసాయ కూలీలకు 125 రోజులు ఉపాధి కల్పించడమే లక్ష్యం అని తెలిపారు.

అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో శేషగిరిరావు

హమ్మయ్యా.. దుర్గంధం వీడింది..

రాష్ట్రంలో రెండు ప్రధాన జిల్లాలను(కృష్ణా, ఏలూరు) అనుసంధానం చేసే గన్నవరం-ఆగిరిపల్లి ప్రధాన రహదారి ఒకప్పుడు దారుణంగా ఉండేది. నిత్యం లక్షలాది మంది విజయవాడ నగరం, విమానాశ్రయానికి రాకపోకలు సాగిస్తుంటారు. ఇంతటి ప్రాధాన్యం ఉన్న మార్గానికి ఇరువైపులా గత వైకాపా పాలనలో ఐదేళ్ల కిలోమీటర్ల మేర చెత్త పేరుకుపోవడం, దుర్వాసన, పందుల సంచారమే దర్శనమిచ్చేది. రూ.4కోట్ల ఆదాయం వచ్చే గన్నవరం పంచాయతీకి కనీసం డంపింగ్ యార్డు లేకపోవడం.. కనీస పారిశుద్ధ్య చర్యలు చేపట్టకపోయినా ఉన్నతాధికారి కనీసం కన్నెత్తి కూడా చూడలేదు. కూటమి అధికారంలోకి రాగానే గన్నవరం నియోజకవర్గ కేంద్రం పరిసరాల్లోని మేజర్ పంచాయతీల్లో చెత్త సమస్యకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు శాశ్వత పరిష్కారం చూపారు. గన్నవరం, బుద్ధవరం, కేసరపల్లి పంచాయతీలకు రూ.45లక్షలతో చెత్తసేకరణ వాహనం కొనుగోలు చేసి.. స్థానిక వ్యర్థాలను గుంటూరు జిందాల్ పరిశ్రమకు తరలిస్తున్నారు. దీంతో ఆయా పంచాయతీల్లో దీర్ఘకాలిక డంపింగ్ యార్డు సమస్య పరిష్కారం కాగా వాహనదారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, గన్నవరం గ్రామీణం

రేపటి నుంచి తిరుపతమ్మ తిరునాళ్లు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: వీరవల్లిలో కొలువై ఉన్న శ్రీతిరుపతమ్మ, గోపయ్యగార్ల తిరునాళ్లు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. 10 రోజులు పాటు జరిగే ఉత్సవాల నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు చేశారు. తొలిరోజు ఉదయం 10 గంటలకు అమ్మవారి కల్యాణం నిర్వహించనున్నారు. సాయంత్రం మేళతాళాలు, కోలాటాలు, చెక్క భజనలతో సుంకర వారి గ్రామప్రభల మధ్య అమ్మవారి ఊరేగింపు ప్రారంభమవుతుందని, ఆ తర్వాత ఆత్మూరి, కసుకుర్తి, లంక వారి ప్రభల ఊరేగింపులు కొనసాగుతాయని వివరించారు. చివరి రోజు సాయంత్రం భక్తులకు భారీగా అన్నసమారాధన చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ప్రత్యేక అలంకారంలో తిరుపతమ్మ, గోపయ్యస్వామి

భక్తితో బ్రహ్మోత్సవాలు

పెదపులిపాక (పెనమలూరు): పెదపులిపాక శ్రీవిజయరాజరాజేశ్వరీదేవి, శ్రీవిజయ సుందరేశ్వరస్వామి వార్ల ఆలయంలో మూడ్రోజుల నుంచి నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు బుధవారంతో ముగిశాయి. ఉదయం అమ్మవారికి పంచామృత ద్రవ్యాలు, పండ్ల రసాలతో విశేష అభిషేకాలు చేశారు. అనంతరం శ్రీమహాచండీ హోమాన్ని భక్తిప్రపత్తులతో నిర్వహించారు. హోమం విశిష్టతను శ్రీకాళీమాతాజీ, శ్రీవాసుదేవానందగిరి స్వామీజీలు వివరించారు. సాయంత్రం శివపార్వతుల కల్యాణం వైభవంగా జరిగింది. కల్యాణ మూర్తులకు రథోత్సవం నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

శ్రీ మహాచండీయాగంలో భక్తులు

కనులపండువగా గోపాలుడి కల్యాణం

క్రతువు జరిపిస్తున్న వేదపండితులు

పెనమలూరు, న్యూస్‌టుడే: స్థానిక శ్రీగోపాల కృష్ణ స్వామివార్ల ఆలయ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో మంగళవారం రాత్రి వేద మంత్రాలు, మేళతాళాలు మధ్య స్వామివార్ల కల్యాణాన్ని వేదపండితులు కనులపండువగా జరిపించారు. గ్రామంతో పాటు పరిసరగ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని క్రతువును వీక్షించారు.

కుమారుడి అదృశ్యంపై ఫిర్యాదు

పెనమలూరు, న్యూస్‌టుడే: కుమారుడు కనిపించడంలేదని ఓ తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. వారి వివరాల ప్రకారం. . కానూరుకు చెందిన మంద ప్రసన్నకుమార్ ఈనెల 24వ తేదీన గేదెలను మేపడానికి పొలానికి తీసుకెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. ఇతని ఫోన్ కూడా పనిచేయకపోవడం, ఎంతగాలించినా ఆచూకీ తెలియకపోవడంతో తల్లి బుజ్జి బుధవారం పెనమలూరు పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దాడి చేసిన భర్తపై..

పెనమలూరు, న్యూస్‌టుడే: భార్య, అత్తమామలపై దాడి చేసి కొట్టిన భర్తపై కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యనమలకుదురుకి చెందిన మెడ ఐశర్య, మెగావతు వంశీకృష్ణకు కొన్నేళ్ల కిందట వివాహం జరిగింది. వీరిద్దరి మధ్య గొడవలు జరుగుతుండడంతో ఈమె ఐదేళ్లగా పిల్లలతో కలిసి పుట్టింట్లోనే ఉంటోంది. ఈ నెల 24న వంశీకృష్ణ మద్యం తాగివచ్చి భార్య, అత్త మామలపై దాడి చేసి అసభ్యంగా దూషించి భార్య ద్విచక్రవాహనాన్ని తీసుకెళ్లిపోయాడు. దీంతో ఐశ్వర్య బుధవారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అసెంబ్లీ సమావేశాల వీక్షణ

ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌తో విద్యార్థులు, ఉపాధ్యాయులు

కానూరు, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే సమాజం, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. బుధవారం నిర్వహించిన అసెంబ్లీ సమావేశాలను ఆయన సహకారంతో తాడిగడప జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు తిలకించారు. చట్టసభల్లో చట్టాలు, అమలు పరచడం, సమస్యలపై ఎమ్మెల్యేలు చర్చించే తీరును వీక్షించి సంతోషం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలను చూడడానికి అనుమతించిన వారికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

దస్త్రాలు తడుస్తున్నాయ్.. తలలు పగులుతున్నాయ్

శిథిలావస్థలో ఈడుపుగల్లు పశువైద్యశాల

కంకిపాడు(ఈడుపుగల్లు), న్యూస్‌టుడే

వ్యవసాయం తర్వాత అధిక కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న పాడిపరిశ్రమపై గత ప్రభుత్వం శీతకన్ను వేసింది. 'కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారుతుందని ఆశించిన వారికీ నిరాశ తప్పడంలేదు. ప్రధానంగా పశువైద్యశాలల పునరుద్ధరణ, వసతుల కల్పనకు నిధులు కేటాయించామని గతంలో ప్రకటించినా ఇంతవరకు కార్యాచరణకు నోచుకోలేదు. దీంతో అరకొర సౌకర్యాలతోనే ఉద్యోగులు సేవలందిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో స్థానిక రైతులు విరాళాలతో వసతులు సమకూర్చుకున్నారు. ఈడుపుగల్లు పశువైద్యశాల నాలుగు గ్రామీణ కేంద్రాలకు కూడలి. ఇక్కడ పశువైద్యాధికారి సహా సిబ్బంది సేవలు అందుబాటులో ఉన్నాయి. కేంద్రరాష్ట్ర పథకాలు ఇక్కడ నుంచే అమలవుతున్నాయి. 1974లో గ్రామస్థుల విరాళాలతో విశాలమైన స్థలంలో నిర్మించిన భవనం, ఉప విభాగాలు దెబ్బతిన్నాయి. కప్పు పెచ్చులూడి ఎప్పుడు కూలుతుందోనని ఆందోళన నెలకొంది. వర్షపు నీటితో ఔషధాలు, పరికరాలు, దస్త్రాలకూ రక్షణ కరవైంది. పశువులను నిలబెట్టి వైద్య చేసే బోనులు తుప్పుపట్టి పాడయ్యాయి. సిమెంట్ కాంక్రీట్‌తో మరమ్మతులు చేసి నెట్టుకొస్తున్నారు.

పెచ్చులూడి వర్షంనీరు కారుతోందిలా..

ఈ ఆసుపత్రి పరిధిలో..: సుమారు రెండువేల గేదెలు, ఐదువేల గొర్రెలు, మేకలకు వైద్య సేవలు అందాల్సిఉంది. పునర్నిర్మాణానికి పలుమార్లు అంచనాలు, నివేదికను ఉన్నతాధికారులకు పంపినట్లు చెబుతున్నారు. తమ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నిధులు మంజూరు చేయాలని పాడి రైతులు కోరుతున్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

జనసేన పార్టీ

ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం

జనసేన ఉద్యమి

ఫిబ్రవరి 26 నుండి ప్రారంభం

జనసేన ఉద్యమి సభ్యత్వం వలన కలిగే ప్రయోజనాలు

- పార్టీ సభ్యునిగా గుర్తింపు, గౌరవం
- పార్టీ కార్యక్రమాల్లో ప్రాధాన్యత
- పార్టీ కమిటీల్లో బాధ్యతలు అప్పగించేందుకు సభ్యత్వం తప్పనిసరి
- సభ్యత్వం ఉన్నవారికి మాత్రమే నాయకత్వ బాధ్యతలు, నాయకత్వ ట్రైనింగ్, నాయకులుగా ఎదిగే అవకాశాలు
- 5 లక్షల ప్రమాద బీమా ద్వారా మీ కుటుంబానికి భరోసా

ఉద్యమ స్ఫూర్తి నింపుకున్న ప్రతి ఒక్కరికి మార్పుకు పోరాడే ప్రజాస్వామ్య వేదిక

జనసేన ఉద్యమి సభ్యత్వం

ప్రతి సభ్యత్వంతో ఉచిత బహుమతి పొందండి

సభ్యత్వం/ మీ సందేహాల కొరకు సంప్రదించవలసిన నెంబర్

99490 68549

గుత్తా సుమన్ కుమార్

ఛైర్మన్: సుమన్ ఫౌండేషన్

గన్నవరం నియోజకవర్గం

గుడివాడ
•గుడివాడ •పామర్రు • అవనిగడ్డ

ఘనంగా మెహెర్‌బాబా జయంతి

మెహెర్‌బాబా మందిరంలో ప్రముఖులు

చల్లపల్లి: చల్లపల్లిలో మెహెర్‌బాబా జయంతి బుధవారం ఘనంగా జరిగింది. తెల్లవారుజామున నగర సంకీర్తన, హారతి, ఉయ్యాల సేవ, మహిళలచే పేరంటం, గ్రామంలో ఊరేగింపు వైభవంగా జరిగింది. అన్నసమారాధన జరిగింది. నిర్వాహకులు చుండూరు మెహర్‌ప్రసాద్, పత్రి వెంకట రమణారావు, తదితరులు పాల్గొన్నారు.

మామిడి సాగుపై శిక్షణ

రైతులతో కలిసి మామిడి పూతను పరిశీలిస్తున్న అధికారి రమేష్

అవనిగడ్డ (గ్రామీణం): మామిడి సాగులో రైతులు విధిగా యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని ఉద్యాన శాఖ అవనిగడ్డ సబ్‌డివిజన్ అధికారి ఎన్. రమేష్ చెప్పారు. స్థానిక రైతు సేవా కేంద్రం వద్ద రైతులకు బుధవారం శిక్షణ నిర్వహించారు. చీడ పీడల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. సహాయకులు శ్రీజ, రోజినీ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై సమావేశం

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి మండలంలో కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై ఇన్‌ఛార్జి తహసీల్దార్ శ్రీలత రాజకీయ పార్టీల నేతలతో బుధవారం సమావేశం నిర్వహించారు. చల్లపల్లి నారాయణరావు నగర్ పోలింగ్‌కేంద్రాల్లో ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్న కారణంగా హైస్కూల్‌లో మరో పోలింగ్ కేంద్రం, లక్ష్మీపురంలో కొత్త కేంద్రం ఏర్పాటుపై అభిప్రాయాలు తీసుకున్నారు. నేతలు అడ్డాడ ప్రసాద్‌బాబు, యద్దనపూడి మధు, కరీముల్లా, మీర్‌రిజ్వాన్, విమల్‌కృష్ణ, మేరుగు రమేష్, లక్ష్మి పాల్గొన్నారు.

నేతల సంతాపం

గుడివాడ (సత్యనారాయణపురం): దళిత సంఘాల నాయకుడు పొంగులేటి జయరాజు సతీమణి విజయలక్ష్మి మృతి చెందారు. నాగవరప్పాడులోని హోసన్నా మినిస్ట్రీస్ వద్ద ఆమె భౌతిక కాయానికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మార్కెట్‌యార్డు ఛైర్మన్ రవి, మురళి, చంటి, ఇమ్మానుయేలు, దుర్గారావు, తదితరులు నివాళులర్పించారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన

కోడూరు, న్యూస్‌టుడే: కోడూరులోని మండల పరిషత్తు కార్యాలయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల లింకేజీపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో జి.సుధాప్రవీణ్ వివిధ రకాల ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. తహసీల్దార్ జె.సౌజన్య కిరణ్మయి, సీహెచ్.ఉషారాణి, ఏవో సత్యనారాయణ, ఏపీవో రవికుమార్, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మత్తుకు బానిసలు కావద్దు

మొవ్వ (కూచిపూడి), న్యూస్‌టుడే: యువత మత్తుపదార్థాలకు బానిస కావద్దని కూచిపూడి ఎస్ఐ చావా సురేష్ సూచించారు. మొవ్వ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయిని ఉమాశ్రీ, ఉపాధ్యాయుడు శివగోపాలకృష్ణ పాల్గొన్నారు.

పార్టీ విషయాలపై చంద్రబాబుతో చర్చ

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబును పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాసరావు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ విషయాలపై కొద్ది సేపు మాట్లాడారు.

ఇళ్ల నిర్మాణం ముందుకు సాగదే..

గుడివాడ, గుడ్లవల్లేరు - న్యూస్‌టుడే

మురికి నీటి చెరువుగా మారిన జగనన్న కాలనీలోని స్థలం

మండలంలోని 328 మంది లబ్ధిదారుల సొంతింటి కల కలగానే మిగిలిపోయింది. 'నవరత్నాలు పేదలందరికీ సొంత ఇళ్లు' పేరుతో గత ప్రభుత్వం ఊకదంపుడు ప్రకటనలను చేసి పనికి రాని చోట్ల ఇళ్ల స్థలాలను కేటాయించింది. పలు గ్రామాలలో భూసేకరణ చేసి 24 లేఔట్లను వేసి ఇంటి స్థలాలను పంపిణీ చేసింది. ముందు చూపు లేకుండా చేపల చెరువుల మధ్య, ఊరి చివర కాలువల పక్కన, కోర్టు వివాదం ఉన్న ప్రాంతాలలో ఇళ్ల స్థలాలను కేటాయించింది. దీని వల్ల పేదలు ఇళ్ల నిర్మాణం చేసుకునే వీలు లేకుండా పోయింది. మండలంలోని 8 లేఔట్ల ప్రజలు ఇళ్లు కట్టలేని పరిస్థితి. నేటికీ పలు గ్రామాలలోని లబ్ధిదారులు ఇళ్ల స్థలాల వ్యవహారంలో గందరగోళంలోనే ఉన్నారు.

వీలుకాని చోట స్థలాలిచ్చి ....

★ తటివర్రులో నిరుపేదలకు కాలువ అవతల ఇళ్ల స్థలాలు కేటాయించారు. కల్వర్టు లేకపోవడంతో అక్కడ ఎవ్వరూ ఇంటి నిర్మాణాలకు ముందుకు రావడంలేదు. సైదేపూడిలోని చేపల చెరువుల వద్ద స్థలాలు ఇవ్వడం వల్ల భవిష్యత్తులో కట్టలు తెగితే నీరు ఊరుపై వస్తుందేమో అనే భయంతో నిర్మాణాలు చేపట్టలేదు. ★ చౌటపల్లిలో రెండు లేఔట్లు ఏర్పాటు చేసి ఇచ్చిన వాటికి కనీస స్థాయి మెరక లేదని ఎవరూ ఆసక్తి చూపడం లేదు. ★ కల్వపూడి అగ్రహారం గ్రామంలో చెత్త నుంచి సంపద కేంద్రం వద్ద ఓ లేఔట్‌ను వేయగా లబ్ధిదారులు కనీసం వెళ్లడానికి కూడా ఇష్టం పడటంలేదు. ★ గుంటకోడూరులో స్థలాలు పంపిణీ చేసినా లేఔటుకు మెరక చేయలేదు. ★వలివర్తిపాడులో కొందరికి ఇళ్ల పట్టాలు ఇచ్చి స్థలం చూపలేదు. ఇదే గ్రామంలో మరో లేఔటు స్థల వివాదం కోర్టులో ఉంది. అన్నీ సవ్యంగా ఉన్న ప్రాంతాలలో ఇళ్ల స్థలాలు ఇస్తే.. నేడు వారికి ఓ సొంత ఇల్లు ఉండేది. కూటమి ప్రభుత్వం లబ్ధిదారులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించి రుణాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

మార్చి 1, 8 తేదీల్లో గురుకుల ప్రవేశ పరీక్షలు

చల్లపల్లి, గుడివాడ, న్యూస్‌టుడే: డా.బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి, జనరల్ ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి మార్చి 1వ తేదీన పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్.విజయలక్ష్మి తెలిపారు. ★ 6, 7, 8, 9 తరగతుల ప్రవేశ పరీక్ష మార్చి 8వ తేదీకి మార్చారని చెప్పారు. తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

చట్టబద్ధత కల్పించే దిశగా అడుగులు

సమావేశంలో మాట్లాడుతున్న గ్రామీణ వైద్యులు

గుడివాడ (సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులకు చట్టబద్ధత కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని రూరల్ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉమాశంకర్ పేర్కొన్నారు. పట్టణంలోని పుల్లలపాడు వంతెన వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడు దశాబ్దాలుగా చట్టబద్ధత, గుర్తింపు కోసం ఎదురు చూస్తున్న గ్రామీణ వైద్యుల సమస్యలు కూటమి ప్రభుత్వంలో నేరవేరనున్నాయన్నారు. ఉదయ భాస్కరరాజు, ప్రసాదరావు, సింహాచలం, నాగ చంద్రశేఖర్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానం


శ్రీశైలం (పాత చిత్రం)

పామర్రు, న్యూస్‌టుడే: విజయవాడకు చెందిన వాగిచర్ల శ్రీశైలం అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు జాలయ్య కుటుంబంతో జిల్లా వాసవీ క్లబ్ ప్రతినిధి సాయిబాబు మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి నేత్రదానానికి అంగీకరింపజేశారు. తాడిగడపకు చెందిన ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాలకు సమాచారం అందించగా సిబ్బంది వచ్చి కార్నియాలను సేకరించారు.

అన్న సమారాధనకు వితరణ

గుడివాడ (సత్యనారాయణపురం): గుడివాడ మెయిన్‌రోడ్డులో శ్రీవిశ్వేశ్వరస్వామి దేవస్థానంలో జరిగే అన్నసమారాధనకు పట్టణానికి చెందిన వెంకట ఉదయభాస్కర్, వెంకట శివరామ దీక్షితులు ఏడు భోజన బల్లలు, 30 ప్లాస్టిక్ కుర్చీలను విరాళంగా అందించినట్లు అధికారి శ్రీనివాసరావు తెలిపారు.

1200 మందికి ఉద్యోగాల కల్పన

పామర్రు, న్యూస్‌టుడే: నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు ఎనిమిది జాబ్‌మేళాలు నిర్వహించి 1200 మందికి ఉద్యోగాలు కల్పించామని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా బుధవారం అసెంబ్లీలో తెలిపారు. నిరుద్యోగులు ఉద్యోగాల కోసం హైదరాబాద్, విశాఖపట్నం తదితర ప్రాంతాలకు తరలి వెళ్తున్నారని అన్నారు. వీరికి ఉద్యోగాలు కల్పించేందుకు వివిధ నైపుణ్య సంస్థలతో మాట్లాడారన్నారు. ఆయా సంస్థలు తీసుకొచ్చి ఉద్యోగ మేళాలు నిర్వహించి ఉపాధి కల్పన చేశామని తెలిపారు.

కరాటేలో గౌతమ్ విద్యార్థుల ప్రతిభ

విజేతలను సత్కరిస్తున్న ప్రిన్సిపల్

గుడివాడ, న్యూస్‌టుడే: నిడదవోలులో నిర్వహించిన కరాటే పోటీలలో గుడివాడ కేకేఆర్స్ గౌతమ్ పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారని ప్రిన్సిపల్ లక్ష్మీ ప్రసాద్ తెలిపారు. 14 ఏళ్లలోపు బాలుర కటా విభాగంలో 8వ తరగతి విద్యార్థులు జివితేష్, అభిరామ్ సాయి, సాయిచరణ్‌లు ప్రథమ, 10 ఏళ్ల లోపు బాలికల కటా విభాగంలో 5వ తరగతి విద్యార్థి రిధి భువర్ణ ప్రథమ స్థానం సాధించారన్నారు.

జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పని కల్పించాలి

పెదపారుపూడి, న్యూస్‌టుడే: జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని డ్వామా పీడీ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గుర్వింగుంట, వెంట్రప్రగడ గ్రామాల్లో ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభలను బుధవారం నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గుర్వింగుంటలో 35 పనులకు రూ.32 లక్షలు, వెంట్రప్రగడలో 105 పనులకు రూ.1.10 కోట్లు ఖర్చు చేశామన్నారు. డీఆర్పీ కోటయ్య, రంగారావు, సర్పంచి ఆశాజ్యోతి, సెక్రటరీలు పాల్గొన్నారు.

దివిసీమ అభివృద్ధికి కృష్ణారావు కృషి

కృష్ణారావు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్టీసీ ఛైర్మన్ నారాయణరావు తదితరులు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: దివిసీమ అభివృద్ధికి దివంగత మండలి వెంకటకృష్ణారావు నిరంతరం ప్రత్యేక శ్రద్ధ చూపించారని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు చెప్పారు. స్థానిక వంతెన కూడలిలో కృష్ణారావు శతజయంతి వేడుకలలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రిగా రాష్ట్ర అభివృద్ధి, ఈ ప్రాంత పురోగతి కోసం ఆహర్నిశలు కష్టపడి పనిచేశారన్నారు. కార్యక్రమంలో మండలి వెంకట్రామ్, మత్తి శ్రీనివాసరావు, నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, వేణుగోపాలరావు, బచ్చు రఘునాథ్, మానేపల్లి కోటయ్య, గరికిపాటి సీతారామయ్య, బండే కనకదుర్గ, కృష్ణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం మరువలేనిది

శంకుస్థాపన కార్యక్రమంలో శివరామప్రసాద్, దాతలు నగేష్, గీత దంపతులు

రొయ్యూరు(తోట్లవల్లూరు), న్యూస్‌టుడే: దాతల సహకారం మరువలేనిదని మండల తెదేపా అధ్యక్షుడు వీరపనేని శివరామప్రసాద్ అన్నారు. మండలంలోని రొయ్యూరులో ప్రభుత్వం మంజూరు చేసిన రూ.36 లక్షల విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం నిర్మాణానికి దాతలు తోట నగేష్, గీత దంపతులు శివరామ ప్రసాద్‌తో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. శివరామప్రసాద్ మాట్లాడుతూ గ్రామం మీద మమకారంతో ఉప్పులూరి గోపాలకృష్ణ అడగ్గానే ప్రభుత్వ వైద్యశాల నిర్మాణానికి దాతలు నగేష్, గీత దంపతులు 5.5 సెంట్ల స్థలం ఇవ్వడం అభినందనీయమని అన్నారు. దాతలు కూడా వెంటనే స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసి గ్రామ పంచాయతీకి అప్పగించడం గొప్ప విషయమన్నారు. సర్పంచి ప్రభువర్మ, పీఏసీఎస్ ఛైర్మన్ లుక్కా రేణుకారావు, తెదేపా నాయకులు గోపాలకృష్ణ, వీరంకి పరుశురామ్, రమణ, పాముల ప్రకాష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తల జీతాలు పెంచాలి

మాట్లాడుతున్న ఆర్‌సీపీ రెడ్డి

గుడివాడ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీని అధికారంలోనికి రాగానే పట్టించుకోవడం లేదని, అంగన్‌వాడీ కార్యకర్తలకు జీతాలు పెంచాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్‌సీపీ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక సుందరయ్య భవన్‌లో బుధవారం సమావేశం నిర్వహించారు. నాయకులు కొండ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భారీగా తరలివెళ్లిన ఉపాధ్యాయులు

విజయవాడ బయలుదేరిన ఎస్టీయూ నేతలు

గుడివాడ, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు, ఉద్యోగుల 12వ పీఆర్సీని వెంటనే ఖరారు చేసి 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని కోరుతూ విజయవాడలో ఏర్పాటు చేసిన సమర శంఖారావం కార్యక్రమానికి ఎస్టీయూ ఆధ్వర్యంలో గుడివాడ నుంచి అధిక సంఖ్యలో బుధవారం తరలివెళ్లారు. ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పదవీ విరమణ చేసిన రోజు వారికి అన్ని రకాల బెనిఫిట్స్ అందించాలన్నారు. ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి డానియేల్, శ్రీను, నాయకులు అరవింద్, ప్రకాశ్ బాబు, రాజారత్నం, గ్రామీణ తదితరులు పాల్గొన్నారు.

మురుగుపై చర్యలేవీ..

పట్టణంలోని రావి టెక్స్‌టైల్స్ నుంచి చిన్న శివాలయానికి వెళ్లే రహదారి కొన్ని రోజులుగా మురుగుతో నిండుతోంది. పురపాలక అధికారులు కనీసం పట్టించుకోవడం లేదంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొద్ది రోజులుగా రూ. 99 లక్షలతో చిన్న శివాలయం రోడ్డును నిర్మాణం చేస్తుండగా.. దీనిలో భాగంగా డ్రెయినేజీ, కల్వర్టు నిర్మాణం చేస్తున్నారు. అయితే ఆ వైపు డ్రెయిన్ మార్గం మూసుకుని పోవటంతో దాని పక్కన ఉన్న రహదారులపై మురుగు పారుతోంది. దీని వల్ల ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - గుడివాడ, న్యూస్‌టుడే

రహదారులు మెరుగయ్యాయ్..

ఘంటసాల, న్యూస్‌టుడే: ఘంటసాల మండలంలో దేవరకోట వయా ఘంటసాల-కొడాలి ప్రధాన రోడ్డు 4 కిలోమీటర్ల మేర రూ.5 కోట్లతో తారురోడ్డుగా అభివృద్ధి చేస్తున్నారు. గతంలో ఇది గుంతలమయంగా ఉండడంతో ప్రయాణికులు పలు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఘంటసాల, చల్లపల్లి మండలాలను కలిపే ఈ ప్రధాన రోడ్డు గుంతలుగా ఉండడంతో ఇతర ప్రాంతాలకు చుట్టు తిరిగి వెళ్లేవారు. ప్రతిరోజు రెండు మండలాల ప్రజలు, స్కూల్ బస్సులు, ఆటోలు, ద్విచక్రవాహనాలు ద్వారా తమ దైనందిన అవసరాలను వెళుతుంటారు. మల్లాయి చిట్టూరు-పూషడం ఆర్అండ్‌బీ ప్రధాన రహదారిని రూ.1 కోటి నిధులతో తారురోడ్డుగా శరవేగంగా అభివృద్ధి చేశారు. పూషడం నుంచి చల్లపల్లి-మచిలీపట్నం వెళ్లే జాతీయ రహదారి 216 వరకు రూ. 1.40 కోట్లతో బాగు చేశారు.

కోడి పందేల నిర్వాహకుల అరెస్ట్

కోడి పందేలు నిర్వహిస్తున్న వారిని అదుపులోకి తీసుకున్న దృశ్యం

గుడివాడ, న్యూస్‌టుడే: బొమ్మలూరులోని గంగానమ్మ గుడి సమీపంలో కోడి పందేలు నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులను గుడివాడ రూరల్ ఎస్సై చంటి బాబు బుధవారం అరెస్టు చేశారు. ఒక కోడి పుంజు, ఒక కోడి కత్తి, రెండు మోటార్ బైకులు, రూ.1200 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేశారు.

CHANGE OF NAME

I, **MARADANI BHANU** (Old Name), W/o M.Venkateswara Rao, resident of H.No.20/248, Brahmi Study Circle, Bethavolu, Gudivada, Krishna District-521301, A.P. I have changed my name as **VANGAPANDU BHANU (New Name)** W/o M.VENKATESWARA RAO. Here after my name is known as **VANGAPANDU BHANU** (New Name) W/o M.VENKATESWARA RAO.

కోడూరుకు చేరిన పాదయాత్ర

బీఎల్.నరసింహులును సన్మానిస్తున్న దృశ్యం

కోడూరు, న్యూస్‌టుడే: దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వాలంటూ సత్యసాయి జిల్లాకు చెందిన బీఎల్.నరసింహులు చేపట్టిన పాదయాత్ర బుధవారం కోడూరుకు చేరుకుంది. కోడూరు మండల తెదేపా అధ్యక్షులు బండే శ్రీనివాసరావు స్వాగతించి ఘనంగా సత్కరించారు. నాయకులు కొక్కిలిగడ్డ జాన్‌విల్సన్, పిల్లి మల్లికార్జునరావు, బొలిశెట్టి వెంకటేష్, కాగిత శివప్రసాద్, చింతల రమేష్, తుంగల శ్రీహరి, పోతుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విమాన శిఖర ఉత్సవమూర్తుల ప్రతిష్ఠ నేడు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక నేరెళ్లపాలెంలోని సువర్చలా సమేత అభయ ఆంజనేయస్వామి దేవాలయంపై నూతన విమాన శిఖర ఉత్సవమూర్తుల ప్రతిష్ఠా మహోత్సవం గురువారం ఉదయం జరుగుతుందని ఆలయ ధర్మకర్త పర్చూరి దుర్గాప్రసాద్, జాన్సీ వాణి దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

కోడూరు: కోడూరులో కొలువై ఉన్న శ్రీగంగాభవానీ అమ్మవారి ఆలయ వార్షిక పునఃప్రతిష్ఠా మహోత్సవాలు గురువారం ప్రారంభం కానున్నట్లు ధర్మకర్త కోట యుగంధరరావు తెలిపారు.

మత్స్యకారుల ప్రతినిధికి రాజ్యసభ సభ్యత్వం ఇవ్వాలి

అవనిగడ్డ, న్యూస్‌టుడే: మత్స్యకారుల ప్రతినిధికి రాజ్యసభ సభ్యత్వం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భారతదేశంలో మత్స్య పరిశ్రమ ఎదుర్కొంటున్న అనేక సవాళ్లపై వాదనలు బలంగా వినిపించడానికి ఇది అవసరమన్నారు.

జనసేన పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభం

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి నరేష్ తదితరులు

పామర్రు, న్యూస్‌టుడే: జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల 26న ప్రారంభిస్తున్నామని నియోజకవర్గ ఇన్‌ఛార్జి తాడిశెట్టి నరేష్ అన్నారు. కొత్తతరం నాయకులను తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. మార్చి 10 వరకు జరుగుతుందన్నారు. సభ్యత్వ రుసుము రూ. 400 అన్నారు. అనంతరం గోడపత్రికలు ఆవిష్కరించారు. పార్టీ మండల అధ్యక్షుడు గంగాధరరావు, రాపర్ల ఎంపీటీసీ సభ్యుడు సుబ్బారావు, నాయకులు శ్రీనివాసరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

భాజపా నూతన కార్యవర్గం ఎంపిక

పామర్రు, న్యూస్‌టుడే: భాజపా మండలం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భాజపా జిల్లా అధ్యక్షుడు తాతినేని శ్రీరాం పాల్గొన్నారు. మండల ఇన్‌ఛార్జి రాంబాబు నేతృత్వంలో ఈ ప్రక్రియ పూర్తి చేశారు. అధ్యక్షుడిగా ఎం.శివకృష్ణ, ప్రధాన కార్యదర్శులుగా ప్రవీణ్‌రాజ్, కమలకుమారి, ఉపాధ్యక్షులుగా వీరాంజనేయులు, కేశవరావు, శివరామ్, సూరిబాబు ఎంపికయ్యారు. పార్టీ నేతలు అశోక్, ఫణికుమార్, శేషకుమార్, రమేష్, శ్రీనివాస్, శివరామయ్య తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎంఈవోల శిక్షణ

పామర్రు, న్యూస్‌టుడే: స్థానిక ప్రగతి కళాశాలలో రెండు రోజులుగా ఎంఈవోలకు, డైట్ సిబ్బందికి గ్యారంటీడ్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీపై నిర్వహించిన శిక్షణ తరగతులు బుధవారం ముగిశాయి. 42 మంది ఆర్పీలు పాల్గొని వీరికి శిక్షణ అందించారు. ఏఎంవో శ్యాంసుందర్, డీవైఈవో పద్మరాణి తదితరులు పాల్గొన్నారు.

గుంతలో ఇరుక్కుపోయిన ఆర్టీసీ బస్సు

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని భద్రిరాజుపాలెం గ్రామం నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు తోట్లవల్లూరు ఆర్అండ్‌బీ రహదారిపై అదుపుతప్పి గుంతలోకి వెళ్లిపోయింది. దీంతో తోట్లవల్లూరు-ఉయ్యూరు మార్గంలో గంట పాటు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. స్థానికులు, కొంతమంది యువకులు కలిసి బస్సును గుంతలోంచి బయటకు తీశారు. ప్రయాణికులు అవస్థలుపడ్డారు.

నేటి నుంచి స్వామివారి కల్యాణ మహోత్సవాలు

కూచిపూడి, న్యూస్‌టుడే: స్థానిక రామలింగేశ్వర స్వామి వార్ల వార్షిక కల్యాణ మహోత్సవాలు గురువారం నుంచి మార్చి 4వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని దేవాలయ ధర్మకర్తల మండలి తెలిపింది. రాళ్లపల్లి ఆంజనేయశాస్త్రి పర్యవేక్షణలో ఉత్సవాలు జరగనున్నాయి.

భక్తి శ్రద్ధలతో పూజలు

తాడంకి(పమిడిముక్కల), న్యూస్‌టుడే: తాడంకిలో జరుగుతున్న శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ ప్రతిష్ఠా కార్యక్రమాల్లో భాగంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం ఉదయం విగ్రహాలకు ప్రతిష్ఠలు జరుగుతాయని కమిటీ తెలిపారు.

అమ్మవారి ఆలయంలో వేలంపాట

విశ్వనాథపల్లి (కోడూరు), న్యూస్‌టుడే: వచ్చే నెల 2, 3 తేదీల్లో విశ్వనాథపల్లిలో జరిగే శ్రీఅద్దంకి నాంచారమ్మ జాతరలో కొబ్బరికాయలు, పూజా ద్రవ్యాల విక్రయాలకు బుధవారం ఈవో టీవీవీ.మోహనరావు వేలం పాట నిర్వహించారు. కమిటీ అధ్యక్షులు తోట నాగ సూర్యచంద్రరావు, అధికారి బొప్పన కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వృద్ధుడి అదృశ్యంపై కేసు నమోదు

గుడివాడ: కూతురు ఇంటికి వచ్చి వృద్ధుడు అదృశ్యమైన సంఘటనపై వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. పట్టణంలోని దనియాలపేటకు చెందిన గుంజా దేవి తండ్రి వీరల నరసింహారావు(65) 11వ తేదీన అదృశ్యమయ్యారు. అతడికి మతి స్థిమితం లేదని వెతికినా దొరకలేదని, బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ప్ర క ట న

నా క్లయింటు కృష్ణాజిల్లా యనమలకుదురు శ్రీ రాములు టవర్స్ ఫస్ట్ ఫ్లోర్ ఫ్లాట్ నెం. ఎఫ్‌ఎఫ్-3 రు కాపురస్తులు పప్పుల వెంకటేశ్వరరావు గారి కుమారుడు రమేష్ గారు, కృష్ణాజిల్లా అరుగొలను డోర్ నెం.4-123రు కాపురస్తులు యాసర్ల రాము గారి భార్య స్వాతి గారు, తాడేపల్లిగూడెం డోర్ నెం.4-28-9 రు కాపురస్తులు కొల్లి రాంబాబు గారి కుమారుడు వెంకటేశ్వరరావు గార్లకు చెందిన ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని కొనదలచి కొంత పైకము బయనాగా చెల్లించి అగ్రిమెంట్ పొందియున్నారు. ఈ దిగువ షెడ్యూలు ఆస్తి కనమతరెడ్డి జగదీష్ రెడ్డి గారి తాత గారైన సీతారామరెడ్డి గారు నెం.49/1996 రు వీలునామా రీత్యా సంక్రమింప చేసినారనియు తెలియచేయుచు తదుపరి ది.15-11-2014 పతేదీన యాసర్ల స్వాతి గారికి విక్రయించి వారి పేరున విక్రయ దస్తావేజు నెం.2993/2014 రుగా రిజిస్టరు చేయించినారనియు తదుపరి స్వాతి గారు ది. 26-11-2014 పతేదీన కొంత భాగము కొల్లి వెంకటేశ్వరరావు గారికి విక్రయించి వారిపేరున విక్రయ దస్తావేజు నెం.3104/2014 రుగా రిజిస్టరు చేయించినారనియు అప్పటి నుండి ఈ రోజువరకు ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని వారు విడివిడిగా వారి సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములతో అనుభవిస్తున్నారని తెలియచేయుచు నా క్లయింటుకు విక్రయించ దలచి విక్రయ అగ్రిమెంటు ఇచ్చియున్నారని తెలియచేయుచున్నారు. కనుక ఈ దిగువ షెడ్యూలు ఆస్తిపై ఎవరికైనను ఏవిధములైన చెల్లదగు అభ్యంతరములు.కోర్టు జప్తులు,ఇంజక్షన్లు, భాగలబ్ధ తగాదాలు వగైరాలు ఏదైనా వున్నచో ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజులలోపు ఈ దిగువ తెలిపిన అడ్రస్‌నకు రిజిస్టరు పోస్టు తిరుగుటపా ద్వారా పంపవలసినది, లేనిచో అభ్యంతరములు లేవని ఎంచి నాక్లయింటు పైన తెలిపిన ఇరువురికి పూర్తి క్రయ ధనమును చెల్లించుటకొరకు నాక్లయింటు SMFG India Home Finance Co. Ltd., Vijayawada వారిచే ఋణమును పొంది సదరు ఋణమును పైన తెలిపిన ఇరువురికి చెల్లించి వారిచే సంబంధిత రిజిస్ట్రారు వారి ఆఫీసులో క్రమమైన విక్రయ దస్తావేజును నాక్లయింటు రిజిస్టరు చేయించుకొనగలరు. తదుపరి వచ్చు క్లయిములు,అభ్యంతరములు నాక్లయింటును ఏవిధముగాను బైండు చేయజాలవు.
ఆస్తి షెడ్యూలు: కృష్ణాజిల్లా, పామర్రు గ్రామము, బందరురోడ్డులో శ్రీనగర్,గగనమహల్ కు తూర్పు రోడ్డులో ఆర్ సర్వే నెం.716/12 డోర్ నెం.11-60రు అసెస్మెంట్ నెం.903 రు ధాఖలా స్థిరాస్తికి హద్దులు.తూర్పు:మహ్మద్ కమాల్ వగైరాల ఆస్తి దక్షిణము:కన్నెపు రజిని గారి ఇల్లు పడమర :జాయింటు బజారు ఉత్తరము:కిలారు శ్రీనివాసరావు గారి ఇల్లు. పై నాలుగు హద్దుల మధ్య చ.గ 242.0గ్లు లేక చ.మీ 202.33గ్లు స్థిరాస్తి నివేశన స్థలము అందలి గ్రౌండ్, ఫస్ట్‌ఫ్లోర్ ఆర్.సి.సి. బిల్డింగ్ అందలి యావత్తు ఈజ్ మెంటు హక్కులతో సహా.

పి. రామమోహనరావు, దామ లక్ష్మణ కుమార్,
పి.ఎస్.టి. వెంకటేశ్వర్లు, అడ్వకేట్స్,
డోరు నెం.23-2-1, సత్యనారాయణపురం, విజయవాడ-11, సెల్: 9392114922

శ్రద్ధాంజలి

ప్రముఖ రైస్‌మిల్లర్, మా ఆత్మీయులు, దివి తాలూకా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు శ్రీ వురిమి ప్రభాకరరావు గారి అకాల మరణానికి చింతిస్తూ... వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటూ... వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ..

కీ॥శే॥ వురిమి నాగ వెంకట ప్రభాకరరావు గారు
ది దివి తాలూకా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, చల్లపల్లి.
మరణం: 16-02-2026

ది. దివి తాలూకా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, చల్లపల్లి

మెహర్ శ్రీ రైస్ ట్రేడర్స్, పాగోలు, ప్రొ॥ Ch. మెహర్ ప్రభాకరరావు	M.J. తిరుమల ఆక్వా & ఆగ్రో ప్రొడక్ట్స్ ప్రై. లిమిటెడ్, అవనిగడ్డ, ప్రొ॥ Ch. శ్రీనివాసరావు	శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్, కొడాలి, ప్రొ॥ T. దిలీప్‌కుమార్	శ్రీ సీతారామ ఆగ్రో ఇండస్ట్రీస్, K. కొత్తపాలెం, ప్రొ॥ K. సందీప్‌కుమార్	విశ్వ మెహర్ ఏజన్సీస్, చల్లపల్లి, ప్రొ॥ M.V.R.K.S.V. ప్రసాద్
శ్రీ మహాలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్, కొత్తమాజేరు, ప్రొ॥ G. సాంబశివరావు	రవిశంకర్ మోడరన్ రైస్ ఇండస్ట్రీస్, వక్కలగడ్డ, ప్రొ॥ V. కృష్ణమోహన్	వాసవి రైస్ & జనరల్ మర్చంట్స్, యార్లగడ్డ, ప్రొ॥ K. సుధారాణి	పద్మజ మోడరన్ రైస్ మిల్, పాగోలు, ప్రొ॥ K.K.R.V. సుబ్బారావు	శ్రీ లక్ష్మీ శ్రీనివాస రైస్‌మిల్, చిట్టూర్పు, ప్రొ॥ M. చెంచురెడ్డి
శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ట్రేడర్స్, చిట్టూర్పు, ప్రొ॥ M. శ్రీనివాసులు రెడ్డి	శ్రీ లక్ష్మీ ట్రేడర్స్, చిట్టూర్పు, ప్రొ॥ M. శివకోటి రెడ్డి	కన్యక ట్రేడర్, ఘంటశాల, కొడాలి, ప్రొ॥ Ch. రామకోటేశ్వరరావు	లక్ష్మీ ట్రేడర్స్, ఘంటశాల, ప్రొ॥ Ch. ప్రసాద్	శ్రీ మహాలక్ష్మి రైస్ మిల్, ఘంటశాల, ప్రొ॥ K. వరలక్ష్మి
శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్, ఘంటశాల, ప్రొ॥ N. బాల సర్వేష్	హనుమాన్ శ్రీ కార్తికేయ ట్రేడర్స్, ఘంటశాల, ప్రొ॥ Ch. సురేంద్రనాథ్	శ్రీ వెంకటేశ్వర రైస్ & ఫ్లోర్ మిల్, దాలిపర్రు, ప్రొ॥ G. సుబ్బారావు	శ్రీ సురేష్ సిమెంట్ & జనరల్ ట్రేడర్స్, చల్లపల్లి, ప్రొ॥ K. సురేష్	శ్రీ గీతా ట్రేడర్స్, మోపిదేవి, ప్రొ॥ V.B. రవికుమార్
శ్రీ బాలాజీ రైస్‌మిల్, రావివారిపాలెం, ప్రొ॥ K.S.L.N. ప్రసాద్	శ్రీ నాగ వీర వెంకట సత్యనారాయణ రైస్‌మిల్, కప్తానుపాలెం, ప్రొ॥ G. యుగంధర్	శ్రీ మణికంఠ ట్రేడర్స్, చల్లపల్లి, ప్రొ॥ K. చింతామణి	శ్రీ లక్ష్మీ విఘ్నేశ్వర రైస్ & ఫ్లోర్ మిల్, చల్లపల్లి, ప్రొ॥ V.V.ప్రభాకరరావు	శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్, నాగాయలంక, ప్రొ॥ B. వెంకటేశ్వరరావు
శ్రీ లలిత ఆగ్రో ఇండస్ట్రీస్, నాగాయలంక, ప్రొ॥ Ch. పవన్‌కుమార్	కేశవ లక్ష్మీ గణపతి రైస్‌మిల్, పెదసనగల్లు, ప్రొ॥ G.L.N. రాధా	శ్రీ లక్ష్మీ శ్రీనివాస రైస్‌మిల్, చోరగుడి, ప్రొ॥ M. రామబ్రహ్మం	హిమకేశవ హనుమాన్ ఆగ్రో ఇండస్ట్రీస్, చోరగుడి, ప్రొ॥ D. శివసాగర్	శ్రీ విఘ్నేశ్వర రైస్ ఇండస్ట్రీస్, కోడూరు, ప్రొ॥ P. రామకృష్ణారావు
శ్రీ కనక మహాలక్ష్మి మోడరన్ రైస్‌మిల్, కోడూరు, ప్రొ॥ T. శేషగిరిరావు	శివనాగసాయి శక్తి రైస్‌మిల్, కోడూరు, ప్రొ॥ A. జనార్దనరావు	శ్రీ గంగా భవాని రైస్‌మిల్, కోడూరు, ప్రొ॥ P. రమేష్	శ్రీ రాజ్యలక్ష్మి రైస్ ట్రేడర్స్, స్వతంత్రపురం, ప్రొ॥ A. శ్రీధర్	శ్రీ రామ రైస్‌మిల్, కోడూరు, ప్రొ॥ శివశంకర్

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu



రంజాన్ వేళలు
ఇఫ్తార్: (గురువారం) సాయంత్రం: 6.18
సహరి: (శుక్రవారం) ఉదయం:5.09

బాధ్యత లేదంతే.. బాధలు తప్పవింతే!

ఇంటర్ పరీక్షల నేపథ్యంలో సాధారణ రోజుల కన్నా... గత మూడు రోజుల నుంచి నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. ముఖ్యంగా ఎన్టీఆర్ సర్కిల్ నుంచి బెంజిసర్కిల్ మీదుగా ఫ్రీలెఫ్ట్‌లో వెళ్లే వాహనాలకు దారివ్వకపోవడంతో ట్రాఫిక్ జామ్ నిలిచిపోతోంది. ఫ్రీలెఫ్ట్ మార్గంలో వాహనాలకు దారిస్తే ట్రాఫిక్ సమస్య అంతగా ఉండదు. ప్రత్యేకంగా ఈ ప్రదేశంలో పోలీసులను ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారం అవుతుందని నగరవాసులు కోరుతున్నారు. -ఈనాడు, అమరావతి

ఆంగ్ల పరీక్షకు 1,074 మంది గైర్హాజరు

మాచవరం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా బుధవారం మొదటి సంవత్సరం ఆంగ్ల పరీక్ష నిర్వహించారు. దీనికి 1074 మంది గైర్హాజరయ్యారని జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి బి.ప్రభాకర రావు తెలిపారు. మొత్తం 38,247 మంది విద్యార్థులకు గాను 37,173 మంది హాజరయ్యారని పేర్కొన్నారు. జిల్లాలో 98 కేంద్రాల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీసు కేసులు నమోదు కాలేదని ఆయన వెల్లడించారు.

పట్టుదలతో చదువు.. పదింతల సులువు

పది పరీక్షల గడువు సమీపిస్తోంది. ఆయా సబ్జెక్టుల వారీగా ఉన్న సందేహాలు నివృత్తి చేసేందుకు ఈనాడు, ఈటీవీ, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం మచిలీపట్నంలోని డీఈవో కార్యాలయంలో నిర్వహించిన ఫోన్‌ఇన్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. **కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల విద్యార్థులు, తల్లిదండ్రులు 250 మందికి పైగా ఫోన్ చేశారు.** వారడిగిన ప్రశ్నలకు ఉపాధ్యాయులు ఏం చదవాలి, మార్కులెలా పెంచుకోవాలో ఓర్పుగా వివరించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని డీఈవో యూవీ సుబ్బారావు అన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగిన కార్యక్రమంలో డీఈవో, ఎంఈవో-2 మొమిన్, డీసీఈబీ కార్యదర్శి పి.వి.సాయి తదితరులు పాల్గొన్నారు. ఉర్దూకి సంబంధించి లేడీయాంప్తిల్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఎండీ హనీఫ్, సంస్కృతం పాఠ్యాంశంపై కూచిపూడి ఓరియంటల్ పాఠశాల ఉపాధ్యాయిని బి.దుర్గాదీప్తి విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. – న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్, కలెక్టరేట్

విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలు ఇస్తున్న ఉపాధ్యాయులు, డీఈవో యూవీ సుబ్బారావు తదితరులు

తెలుగులో 95.. తేలికేనోయి..

తెలుగు

పద్య, గద్య, రామాయణ, సృజనాత్మక, లేఖ తదితరాలపై ప్రశ్నలు వస్తాయి. భాషాంశాలపై పట్టు సాధిస్తే 32 మార్కులు సాధించవచ్చు. ఇందులో పాఠాల చివర ఉన్న అలంకారాలు, ఛందస్సు, అర్థాలు, పర్యాయ పదాలు, ప్రకృతి, వికృతులు, సంధులు, సమాసాలు, ప్రత్యక్ష, పరోక్ష కథనాలు కేవలం వీటిని చదివితే చాలు ఉత్తీర్ణులు అవుతారు. భాషాంశాలు రోజూ చదివేలా విద్యార్థులు కృషి చేస్తే మంచి మార్కులు రావడానికి అవకాశం ఉంటుంది. ప్రతిస్పందనలోని ఒకటో ప్రశ్న నుంచి మార్కులను సాధించవచ్చు. పద్యంలోని ప్రశ్నలకు 4 మార్కులు, గద్యం నుంచి నాలుగు ప్రశ్నలకు 8మార్కులు సాధించవచ్చు. పేరాలోని ప్రశ్నలకు జవాబులు అక్కడే ఉంటాయని విద్యార్థులు గమనించాలి. రామాయణంలోని వాక్యాలు ఏఏ కాండలకు చెందినవో చెబితే 8మార్కులు వస్తాయి. వ్యక్తీకరణ- సృజనాత్మకతలోని కవి పరిచయం ప్రక్రియ లేదా నేపథ్యం, పాత్ర స్వభావాలు సాధారణ విద్యార్థులు కూడా ఒకసారి వింటే రాయవచ్చు. తెలుగులో 95 నుంచి 100 మార్కులు సులువుగా సాధించవచ్చు. **-కె.బాలకృష్ణ (చిన్నాపురం జడ్పీహెచ్ఎస్)**

పటాలు గీసేయ్.. అర్థం చేసుకుని రాసెయ్

జీవశాస్త్రం

జీవశాస్త్రంలో పటాలు చక్కగా గీయడం, పట్టిక కింద ఇచ్చే ప్రశ్నలను అర్థంచేసుకుని రాయగలిగితే మంచి మార్కులు సాధించవచ్చు. ప్రయోగాలు, ప్రశ్నల రూపకల్పన, జాగ్రత్తలు, పటాలను గీసి భాగాలను గుర్తించడం, పర్యావరణం తదితర అంశాల సాధన ద్వారా అధిక మార్కులకు అవకాశం ఉంటుంది. ఈసారి పరీక్ష బ్లూప్రింట్ టాక్సానమీ, ఆబ్జెక్టివ్ ఆధారంగా జరుగుతుంది. ఇందులో అవగాహన, వినియోగం, విశ్లేషణ ఉంటాయి. ప్రశ్నలు అర్థం చేసుకుని పాయింట్ల వారీగా, ప్రయోగాల వివరణలు వర్ణనాత్మకంగా రాయాలి. బొమ్మలు, ప్రయోగాల ఆధారిత ప్రశ్నలపై దృష్టి సారించాలి. అర్థవంతంగా సమర్పించే తీరు విద్యార్థుల విజయ శిఖరాలకు చేర్చుతుంది. **-మీనా మల్లేశ్వరరావు, పెనుమల్లి జడ్పీహెచ్ఎస్**

పాయింట్ల రూపంలో ఆవిష్కరించు..

భౌతికశాస్త్రం

మంచి మార్కులకు ఎస్‌సీఈఆర్టీ బ్లూప్రింట్ ప్రకారం చదవాలి. హ్రస్వదృష్టి, దీర్ఘదృష్టి లోపాల నివారణ, శ్రేణిసంధానం, సమాంతర సంధానం, నిర్వచనాలు, విద్యుదయస్కాంత ప్రయోగాలు, రసాయనిక చర్యల రకాలు, సమీకరణాలు తుల్యం చేయడంపై పట్టుసాధించాలి. ఆమ్లాలు-క్షారాలు, లవణాలు, లోహాలు, అలోహాలు, ఆల్కేన్, ఆల్కీన్, ఆల్కైన్ ప్రమేయ సమూహాల పార్ములాలు అభ్యాసం చేయాలి. కాంతి పాఠం నుంచి పట్టికరకం ప్రశ్నలపై పట్టుసాధించాలి. కాంతి పరావర్తనం, వక్రీభవనం పాఠ్యాంశం నుంచి కిరణ రేఖాచిత్రాలపై సాధన చేయాలి. పాయింట్ల రూప సమాధానాలతో మంచి మార్కులొస్తాయి. **-కె.అంకాలరావు (తరగటూరు జడ్పీహెచ్ఎస్)**

మంచి దస్తూరి..మార్కులకు దారి..

హిందీ

హిందీలో 100 మార్కులూ సాధించాలంటే అక్షర, వ్యాకరణ దోషాలు లేకుండా అందమైన దస్తూరితో రాయాలి. ఒకటి నుంచి ఐదు పేరాలను సంపూర్ణంగా చదివి అవగాహన చేసుకుంటే సులువుగా సమాధానాలు రాయవచ్చు. 6వ ప్రశ్న లేఖక్ పరిచయంలో ఇచ్చిన పేరా చదివి ఖాళీలు పూరించాలి. 7వ ప్రశ్న బిహారీ, రహీమ్‌ల గురించి సాధన చేయాలి. 8వ ప్రశ్న దోహా, 11వ ప్రశ్న ఉపవాచకం పాఠంలోని దోకలాకర్, అనోఖాఉపాయ్ తప్పనిసరి ప్రశ్నలు. అక్షర దోషాలు లేకుండా రాసి 4మార్కులు సాధించొచ్చు. పద్య భాగ సారాంశంలో బరస్తేబాదల్, కన్-కన్ కా అధికారి, గద్యభాగ సారాంశంలో ఈద్గాహ్, లోక్‌గీత్, పత్రలేఖన్‌లో చుట్టీపత్ర, పితాజీకో పత్ర, పుస్తక విక్రతకే నామ్‌పత్ర తదితరాలు ముఖ్యమైనవి. ప్రతిసారాంశం తరవాత నీతి ఉండాలి. వ్యాకరణాంశాల్లో 16 నుంచి 30వరకు బిట్స్ ఉంటాయి. వాటిని సాధన చేయాలి. **-జె.ఝాన్సీ(తాళ్లపాలెం జడ్పీహెచ్ఎస్)**

నీకంటూ వ్యూహం.. సాధనతో ఫలితం

ఆంగ్లం

సరైన వ్యూహం, సాధన, మాదిరి ప్రశ్నపత్రాల అభ్యాసం ద్వారా ఇంగ్లిషులో మంచి మార్కులు సాధించవచ్చు. అక్షర, వ్యాకరణ దోషాలు లేకుండా చక్కటి దస్తూరితో రాయాలి. ప్రశ్నపత్రం సెక్షన్ ఏలో రీడింగ్ కాంప్రహెన్షన్, నాన్-వెర్బల్ డేటా, మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయి. క్రమపద్ధతి తప్పకుండా రాయాలి. ప్రతి పాఠం, పద్యంపై అవగాహనతో ఉండాలి. వాటిలో పాత్రలు, స్వభావం, ఆ పాఠం సారాంశాన్ని గ్రహించాలి. సెక్షన్ బీలో గ్రామర్, వొకాబులరీ ఉంటాయి. వ్యాకరణ అంశాలపై సాధన ద్వారా 30 మార్కులు సులువుగా వస్తాయి. సెక్షన్ సీలో రైటింగ్ స్కిల్స్ భాగం ఉంటుంది. కన్వర్జేషన్, డైరీ, లెటర్స్, స్పీచ్, డయాగ్రమ్ వివరణలపై నిర్దిష్ట నమూనా నేర్చుకుంటే పూర్తి మార్కులు సాధించవచ్చు. సవరణ ప్రశ్నల్లో వాక్యాల్లో ఇచ్చిన తప్పు పదాలు సరిచేయాలి. పదసంపద ప్రశ్నల్లో సందర్భానికి తగినట్టు రాయాలి. **-పీఆర్ సీతాకుమారి (మల్లవోలు జడ్పీహెచ్ఎస్)**

నూటికి నూరు.. ఇలా సాధిస్తారు

గణితం

గణితంపై పట్టుసాధిస్తే అది ఎంతో సులువైన పాఠ్యాంశం. సరైన వ్యూహంతో సిద్ధమైతే నూటికి నూరూ సాధ్యమే. డీజీఈ-ఏపీ బ్లూప్రింట్‌ను అధ్యయనం చేయాలి. ఏ అధ్యాయానికి ఎంత వెయిటేజీ ఉందో, 1, 2, 4, 8 మార్కుల ప్రశ్నల పంపిణీ ఎలా ఉందో తెలుసుకోవాలి. సూత్రాల వెనకున్న భావాన్ని అర్థం చేసుకోవాలి. రోజూ 2 నుంచి 3గంటలు సాధన చేయాలి. సాంఖ్యక శాస్త్రం, సంభావ్యత, బహుపదులు, రేఖీయసమీకరణాలు, వాస్తవసంఖ్యలు, నిరూపకజామితి అధ్యాయాలు ఎక్కువ మార్కులు కలిగి ఉంటాయి. వీటిపై పట్టు సాధించాలి. గత ప్రశ్నపత్రాల సాధనతో ఉపయుక్తంగా ఉంటుంది. ముందుగా తెలిసిన ప్రశ్నలు చేయాలి. స్టెప్స్ స్పష్టంగా రాయాలి. వీటిలో ప్రతిదశను స్పష్టంగా రాస్తే పూర్తి మార్కులొస్తాయి. అవసరమైనచోట బొమ్మలు, సూత్రాలు స్పష్టంగా ఉండాలి. చివరి 10 నిమిషాలు రాసిన సమాధానాలు పరిశీలించుకోవాలి. **-కె.వాహిని (మొవ్వ జడ్పీహెచ్ఎస్)**

గ్రాఫ్‌లపై అవగాహనతో ఉండాలి..

సాంఘికశాస్త్రం

గ్రాఫ్‌లపై అవగాహనతో ఉండాలి. భూగోళ శాస్త్రం, చరిత్ర, పౌరశాస్త్రం, అర్థశాస్త్రాల ప్రాథమిక అంశాలపై పట్టుతో మంచి మార్కులు వస్తాయి. పట్టికలా ఇచ్చిన ప్రశ్నలను జాగ్రత్తగా అర్థం చేసుకుని సమాధానాలు రాయాలి. మ్యాప్ పాయింటింగ్‌లో ఈస్ట్ టు వెస్ట్, వెస్ట్ టు ఈస్ట్ బాగా సాధన చేయాలి. ప్రపంచ పటంలో ముఖ్యమైన దేశాలు, సముద్రాలు, మహాసముద్రాలు, భారత దేశ పటంలో రాష్ట్రాలు, రాజధానులు, పోర్టులు, జాతీయ రహదారులు, ఎత్తయిన శిఖరాలు, పర్వతాలు, పీఠభూములు, సరిహద్దుదేశాలు, ఖనిజాలు లభించే ప్రాంతాలు, పారిశ్రామిక కేంద్రాలను స్పష్టంగా గుర్తించాలి. జ్ఞాపకశక్తి, అంచనా, సృష్టించడం లాంటి సామర్థ్యాలు పరీక్షించే ప్రశ్నలూ వస్తాయి. సమాధానాలు స్పష్టంగా రాయాలి. **-షాజహాబేగం (బుద్దాలపాలెం జడ్పీహెచ్ఎస్)**



భళారే... సపరివార్!

రాజకీయాల్లోనే కాదు.. రసవత్తర క్రీడల్లోనూ తగ్గేదే లేదని ప్రజాప్రతినిధులు సందడి చేశారు. 'ఏపీ స్టేట్ లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ 2026'లో భాగంగా రెండో రోజైన బుధవారం.. ప్రజాప్రతినిధులు విభిన్న క్రీడల్లో చురుకుగా.. చలాకీగా ఆడి సరిలేరు మాకెవ్వరు అనేలా విజృంభించారు. -ఈనాడు, అమరావతి

13 ఖాతాలు.. రూ.8.50 కోట్ల లావాదేవీలు

విజయవాడ నుంచి తమిళనాడు ఖాతాలకు నగదు బదిలీ ✪ మ్యూల్ ఎకౌంట్స్ కేసు దర్యాప్తులో కొత్త కోణాలు

ఈనాడు, అమరావతి

'చట్టవ్యతిరేక లావాదేవీల బదిలీకి నిందితులు ఎక్కువగా కరెంట్ ఖాతాలనే ఎంచుకున్నారు. వీటితో ఎక్కువ మొత్తాల్లో లావాదేవీలను చేసేందుకు వీలుండడమే కారణం. తొమ్మిది నెలల్లో విజయవాడలో తెరిచిన ఖాతాల ద్వారానే రూ.8.50 కోట్ల నగదు బదిలీలు జరిగాయి. ఇవన్నీ తమిళనాడులో వివిధ ఖాతాలకు వెళ్లాయి. అద్దె ఖాతాల విశ్లేషణలో వెలుగు చూస్తున్న దారుణాలివి.'

'యనమలకుదురు.. మ్యూల్ ఎకౌంట్స్ కేసులో నలుగురు నిందితుల కస్టడీ బుధవారంతో ముగిసింది. లావాదేవీలు, వ్యవహారాలు సాగిన తీరుపై రవికుమార్ (ఏ1), స్టీవెన్ (ఏ2)లను పోలీసులు ప్రశ్నించారు. కస్టడీ ముగిశాక నిందితులకు వైద్యపరీక్షలు చేయించి.. కోర్టులో హాజరుపరిచారు. న్యాయాధికారి వీరికి రిమాండ్ విధించగా విజయవాడ కారాగారానికి తరలించారు.'

ఇండియన్ బ్యాంకువే అధికం...

విజయవాడలో పలువురి ద్వారా తెరిచిన 37 ఖాతాల్లో 13 ఎకౌంట్లనే నిందితులు ఉపయోగించారు. కోటక్ మహీంద్రా, ఇండియన్ బ్యాంక్, ఉత్కర్ష్ బ్యాంక్, విశాఖ కోఆపరేటివ్ బ్యాంకుల్లో ఖాతాలు తెరిచినట్లు గుర్తించారు. అత్యధికంగా ఇండియన్ బ్యాంకులోనే తెరిచారు. దుర్గాప్రసాద్ (ఏ4) ఈ బ్యాంకులో పొరుగుసేవల ఉద్యోగి కావడంతో సహకరించాడు. లావాదేవీలు జరిగిన 13 ఖాతాలకు సంబంధించి బ్యాంకుల నుంచి వచ్చిన వివరాలను పోలీసులు విశ్లేషించగా.. రూ.8.50 కోట్లు లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు.

పరిమితి ఉండదనే...

తొలుత చెన్నై నుంచి ఈ ఖాతాల్లో నగదు జమయ్యేది. ఆ సొమ్మును తిరిగి అక్కడి నుంచి వచ్చిన ఆదేశాల మేరకు 113 ఖాతాలకు ఏ1, ఏ2లు బదిలీ చేశారు. అంతకు మించి చెన్నైలో సుబ్రమణి రాజా వెంకట్, ఆకాశ్‌పైన ఇంకా ఎవరున్నారనేది తమకు తెలియదని నిందితులు వెల్లడించారు. వ్యాపార సంస్థలు వాడే కరెంట్ ఖాతాలను పెద్దమొత్తంలో నగదు బదిలీలకు వాడారు. వీటికి పరిమితి ఉండదని ఈ మార్గాన్ని ఎంచుకున్నారు. కరెంట్ ఖాతాల్లో రూ.8 కోట్లు బదిలీ కాగా.. పొదుపు ఖాతాల ద్వారా రూ.50 లక్షల లావాదేవీలు సాగాయి. ఒక్కో పొదుపు ఖాతా నుంచి గరిష్ఠంగా రూ.4 లక్షలే జరిగాయి.

నెలకు రూ.15 వేలు జీతానికి...

అద్దె ఖాతాల ద్వారా రూ.కోట్లలో లావాదేవీలు చేసిన రవికుమార్, స్టీవెన్‌లు ఒక్కొక్కరికి నెలకు కేవలం రూ.15 వేల జీతమే దక్కేది. వీరి ఆర్థిక పరిస్థితి అంతంతే. కార్యాలయం అద్దె, ఫోన్లు, ఇతర అవసరాలకు సుబ్రమణి వెంకట్ డబ్బులు సర్దేవాడు. అంతకు మించి వీరేమీ మిగుల్చుకోలేదు. అరకొర జీతానికి ఆశపడి చివరకు కటకటాలపాలయ్యారు.

చదువరి చేత.. చెత్త రాత

విద్యార్థులకు చదువుతో పాటు బుద్ధులు నేర్పాల్సిన విద్యాలయాలు మార్కుల కోసమే అనేలా మారిపోయాయి. పిల్లల్లో నైతిక విలువలు కనుమరుగు అవుతున్నాయి. అందుకు ఉదాహరణ... ఇంటర్ పరీక్ష పూర్తయ్యాక వసతి గృహాలు, కళాశాలకు వెళ్లేందుకు బస్ ఎక్కగానే తమ పుస్తకాలు చింపి రహదారిపై విద్యార్థులు విసురుతున్నారు. బుధవారం విజయవాడ బందరు రోడ్డు, కానూరు, తాడిగడప ప్రాంతాల్లో బస్సుల్లోంచి విద్యార్థులు పుస్తకాలు, పేపర్లు విసిరిపడేశారు. రహదారులను శుభ్రం చేయడం పారిశుద్ధ్య కార్మికులకు తలకు మించిన భారం అవుతోంది. ఏటా విద్యార్థులు ఇలాగే ప్రవర్తిస్తున్నా.. నిలువరించాల్సిన విద్యాసంస్థల యాజమాన్యాలు, అధ్యాపకులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. అలా చేయకూడదని చెప్పడం లేదు. అధికారులు స్పందించి ఏ బస్సులో నుంచి కాగితాలు విసురుతున్నారో గమనించి.. సంబంధిత విద్యాసంస్థ యాజమాన్యాన్ని బాధ్యులను చేస్తే మార్పు వచ్చే అవకాశం ఉంటుంది. - ఈనాడు, అమరావతి

వెబ్ డెవలపర్ కోర్సు దరఖాస్తుకు గడువు 28

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: వెబ్ డెవలపర్ కోర్సుకు దరఖాస్తు గడువు ఈ నెల 28వ తేదీతో ముగుస్తోందని జిల్లా నైపుణ్యాధికారి శ్రీనివాసరావు, ఉపాధి కల్పనాధికారి మధుభూషణ్‌రావు, ప్రిన్సిపల్ ఎం.విజయసారథి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని స్కిల్ హబ్‌లో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఇంటర్, డిగ్రీ, డిప్లొమా అర్హతతో దరఖాస్తు చేసుకోవాలని, శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. కోర్సు పూర్తి చేసిన వారికి ధ్రువపత్రాలు అందజేస్తామని చెప్పారు. అభ్యర్థులు ఆధార్ కార్డు, ఫోన్ నంబరుతో కళాశాలలోని స్కిల్ హబ్‌లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల్లోగా సంప్రదించాలని, వివరాలకు 99857-59304, 63050-04318 నంబర్లకు ఫోన్ చేయవచ్చని తెలిపారు.

ఇద్దరు ఏసీపీల బదిలీ

విజయవాడ నేరవార్తలు: హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం డీఎస్పీ స్థాయి అధికారులను బదిలీ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. వీరిని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్టు చేయాలని ఆదేశాల్లో పేర్కొంది. ఎన్టీఆర్ కమిషనరేట్‌లో సౌత్ ఏసీపీ దేవినేని పావన్‌కుమార్‌రెడ్డి, నార్త్ ఇన్‌ఛార్జి ఏసీపీ నర్రెడ్డి భానుప్రకాశ్‌రెడ్డిలను బదిలీ చేశారు. సౌత్ ఏసీపీ గత ఏడాది బాధ్యతలు స్వీకరించగా.. భానుప్రకాశ్‌రెడ్డి రెండు రోజుల క్రితమే నియమితులయ్యారు. సౌత్ ఏసీపీగా టాస్క్‌ఫోర్స్ ఏసీపీ లతాకుమారి, స్పెషల్ బ్రాంచ్‌లో ఏసీపీగా పనిచేస్తున్న సత్యానందంను నార్త్ ఏసీపీగా నియమించారు.

ఇప్పుడు తల్లడిల్లి.. ఏం లాభం?

☛ పెట్టుబడులతో పేరుతో సైబరాసురుల వంచన
☛ కేంద్రప్రభుత్వ అధికారికి రూ.1.26 కోట్ల టోకరా

ఈనాడు, అమరావతి

అతను కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారి. ఆన్‌లైన్‌లో పెట్టుబడి ప్రకటన చూసి.. నమ్మారు. ఇబ్బడిముబ్బడిగా లాభాలు వస్తాయనే ఆశతో పెట్టుబడులు పెట్టారు. బంగారాన్నీ తాకట్టు పెట్టి, తెలిసిన వారి దగ్గర అప్పులు చేసి.. విడతలవారీగా నెల రోజుల్లో రూ.1.26 కోట్లు పెట్టుబడి పెట్టి మోసపోయి పోలీసులను ఆశ్రయించారు. విజయవాడకు చెందిన ఓ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగికి ట్రేడింగ్ అలవాటుంది. గత నెలలో ఆన్‌లైన్‌లో ఓ ప్రకటన చూశారు. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులకు సంబంధించి మెలకువలు చెబుతామని అందులో ఉంది. ఆ లింక్‌పై క్లిక్ చేసి వివరాలు నమోదు చేసుకున్నారు. అనంతరం అతడిని ఓ వాట్సాప్ గ్రూప్‌లో కలిపారు. ట్రేడింగ్‌కు సంబంధించి నిత్యం పలు టిప్స్ అందులో పోస్టు చేసేవారు. అందులో ఉండే మోసగాళ్ల తాలూకూ సభ్యులతో తమకు ఈ టిప్స్‌తో అధికంగా లాభాలు వచ్చాయని పోస్టు చేయించారు. ఇదే నిజమని నమ్మి తానూ పెట్టుబడులు పెడతానని అధికారి వారిని సంప్రదించారు. తమ కంపెనీ గంపగుత్తగా తక్కువ ధరకే షేర్లను కొనుగోలు చేస్తుందనీ, తమ గ్రూప్‌లో సభ్యుడిగా చేరితే వాటిని కేటాయిస్తామని నమ్మించారు. తమ సభ్యులకు మార్కెట్‌లోకి వచ్చే ఐపీవోలను కూడా కేటాయిస్తామని మోసగాళ్లు అధికారికి చెప్పారు. దీనికి అంగీకరించడంతో యాప్ పంపిలాగిన్ ఐడీ, పాస్‌వర్డ్ ఇచ్చారు... మోసగాళ్లు.

38 ఖాతాలకు బదిలీ...

యాప్‌లోకి లాగిన్ అయ్యాక మొదటగా.. రూ.లక్ష పెట్టుబడి పెట్టి కొన్ని షేర్లు కొనుగోలు చేశారు. బాగా లాభం వచ్చినట్లు యాప్‌లో చూపించడంతో నమ్మకం కుదిరింది. తర్వాత విడతల వారీగా మోసగాళ్లు చెప్పిన బ్యాంకు ఖాతాలకు రూ.80 లక్షలు బదిలీ చేసి స్టాక్స్ కొనుగోలు చేశారు. దీనికి యాప్‌లో లాభం రూ.5 కోట్లు చూపించింది. ఈ మొత్తాన్ని విత్‌డ్రా చేసుకునేందుకు ప్రయత్నించినా కుదరలేదు. అవతల వ్యక్తిని సంప్రదించగా.. కంపెనీ పన్నులు, టీడీఎస్, ఈడీ పేర్లతో మరో రూ.46 లక్షలు జమ చేయించుకున్నారు. నెల రోజుల్లో మొత్తం 38 బ్యాంకు ఖాతాలకు రూ.1.26 కోట్లు బదిలీ చేశారు. ఇంకా పలు కారణాలు చెబుతూ.. నగదు పంపాలని మోసగాళ్లు డిమాండ్ చేయడం ప్రారంభించారు. రూ.5 కోట్లు వస్తాయనే ఆశతో అప్పటికే దాచుకున్న సొమ్ముతోపాటు బంగారం తాకట్టు పెట్టారు. చాలాచోట్ల అప్పులు కూడా చేశారు. ఇంకా అడుగుతుండే సరికి అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ప్రమాదాలకు నిలుపుటద్దం!

★ జాతీయ రహదారుల్లో అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్
★ వెనుక నుంచి ఢీ.. ఘటనాస్థలిలోనే గాల్లోకి ప్రాణాలు..

ఈనాడు, అమరావతి

'జాతీయ రహదారులపై అడ్డదిడ్డంగా ఆపేస్తున్న వాహనాలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. మంచు, చీకటి కమ్మేసిన వేళ వాహనాలున్న విషయం గుర్తించలేక ప్రమాదాలు జరుగుతున్నాయి. లారీ డ్రైవర్లు పార్కింగ్ చేసి.. వేచి ఉండేందుకు ఏర్పాటు చేసిన లారీబేల నిర్వహణను అధికారులు గాలికొదిలేయడంతో దారులపై వాహనాలు నిలిపేస్తూ మృత్యువును మోసుకొస్తున్నారు.'

వీరవల్లి సమీపంలో రోడ్డు మధ్య వరకు ఆపేసిన వాహనాలు

హడలిపోవాల్సిందే...

★ ఇటీవల అంబారుపేట సమీపంలో లారీ రోడ్డుపై పార్క్ చేయగా.. కారులో వస్తున్న ఇంజినీరింగ్ విద్యార్థులకు మంచు వల్ల దగ్గరకు వచ్చే వరకు వాహనం కనిపించక ఢీకొట్టారు. ఐదుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ★ జి.కొండూరు - కొండపల్లి మధ్య పదుల సంఖ్యలో ఆయిల్ ట్యాంకర్లు రోడ్డుపైనే ఆపేస్తున్నారు. దీంతో కొద్దిరోజుల కిందట తెల్లవారుజామున ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు యువకులు ఢీకొని తీవ్రగాయాలపాలయ్యారు. ★ కొంతకాలం కిందట గొల్లపూడి-ఇబ్రహీంపట్నం మధ్యలో ఓ దాబా సమీపంలో రోడ్డుపైనే లారీ ఆపారు. వెనుక నుంచి వచ్చిన ఆటోకు చీకట్లో వాహనం కనిపించక.. ఢీ కొట్టడంతో ఆటో డ్రైవర్ ప్రాణాలు వదిలాడు. ఆటోలో ప్రయాణికులు లేకపోవడంతో ప్రాణ నష్టం తగ్గింది.

అడ్డగోలుగా ఆపేదిక్కడే..

★ పొట్టిపాడు, కలపర్రు టోల్‌ప్లాజాల దగ్గర అర కిలోమీటరు మేర వాహనాలు ఆపేస్తున్నారు. ★ పొట్టిపాడు లారీ బేలో 4 లారీలైనా పట్టవు. దీంతో టోల్‌గేటు వద్దనే వాహనాలు ఆపేస్తున్నారు. ★ వీరవల్లి, హనుమాన్ జంక్షన్ దగ్గర సర్వీస్ రోడ్లపై వాహనాలు అడ్డంగా పెడుతున్నారు. ★ హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిలో మూలపాడు తర్వాత మళ్లీ చిల్లకల్లు వరకు 65 కిమీ మేర లారీబే లేదు. దీంతో అంబారుపేట, వైజంక్షన్ ఇలా ప్రతీచోట వాహనాలు ఆపేస్తున్నారు. ★ విజయవాడ బైపాస్‌పై గొల్లపూడి, పి.నైనవరం, నున్న తదితర ప్రాంతాల్లో రోడ్డుపైనే వాహనాలు ఆపేస్తున్నారు.

పేరుకే లారీ బే...

★ ఉమ్మడి జిల్లాలో 16, 30, 65 జాతీయ రహదారుల్లో చిల్లకల్లు, మూలపాడు, పొట్టిపాడు, కొండపల్లిలోనే లారీ బేలు ఉన్నాయి. ★ కొండపల్లి, పొట్టిపాడులో కనీస వసతులు లేవు. మరుగుదొడ్లు ధ్వంసమైనా బాగుచేయలేదు. కొళాయిల్లో నీరు రావు. దీంతో డ్రైవర్లు కాలకృత్యాలు తీర్చుకునేందుకు అల్లాడుతున్నారు. ★ మూలపాడు లారీబేలో దూరం నుంచి వచ్చే వాహనాలేవీ ఉండవు. మూలపాడులో చాలా మందికి సొంత లారీలున్నాయి. పార్కింగ్ సౌకర్యం లేక వారంతా ఇక్కడే నిలుపుతున్నారు. ★ అసలు లారీడ్రైవర్లు లారీబే లో వాహనాలు ఆపడం లేదు. టోల్‌గేటు సమీపంలో, దాబాలు, బార్లు ఉన్నచోట ఆపుతున్నారు. దీంతో రాత్రుళ్లు వచ్చే వారికి కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నారు.

పొట్టిపాడు లారీ బే: విరిగిన మరుగుదొడ్ల తలుపులు

రూ.18 లక్షల విలువైన 122 చరవాణుల అప్పగింత

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : 'ఉదయాన్నే వాకింగ్‌కు వెళ్లి అపార్ట్‌మెంట్‌కు వచ్చాను. బూట్లు విడుద్దామని చరవాణి పక్కన పెట్టి తర్వాత మరిచిపోయి వెళ్లిపోయాను. 10 నిమిషాల తర్వాత చూస్తే అది కనిపించలేదు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే దాన్ని కనుగొని అప్పగించారు'. 'ఆటో దిగుతూ చరవాణి సీట్లో పెట్టి నగదు చెల్లించాను. ఫోన్ మరిచిపోయి దిగిపోయాను. తర్వాత వేరే నంబరుతో ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ చేసి ఉంది. పోలీసులకు ఫిర్యాదు చేస్తే.. పట్టుకుని అప్పగించారు'. అంటూ చరవాణులు పోగొట్టుకున్న వారు హర్షం వ్యక్తం చేశారు. బాధితుల్లో సీనియర్ సిటిజన్లు ఎక్కువ మంది ఉన్నారు. బుధవారం కమాండ్ కంట్రోల్ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సైబర్ క్రైం డీసీపీ కృష్ణప్రసన్న చేతుల మీదుగా రూ.18 లక్షల విలువైన 122 చరవాణులను బాధితులకు అప్పగించారు. ఎన్టీఆర్ కమిషనరేట్‌లో 4,900 చరవాణులు పోయాయని.. వాటిలో 4,200 ఫోన్లను గుర్తించామన్నారు. ఇప్పటి వరకు 6 విడతల్లో 2,467 చరవాణులను స్వాధీనం చేసుకుని, యజమానులకు అప్పగించామని వెల్లడించారు. 7వ విడతలో 122 చరవాణులు అందించామని వివరించారు. మిగిలినవి ఇతర రాష్ట్రాల్లో ఉన్నాయని.. వాటిని కూడా స్వాధీనం చేసుకుంటామని చెప్పారు. చరవాణి పోయిన వెంటనే సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్)లో లేదా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే.. నిఘా ఉంచి స్వాధీనం చేసుకుంటామని డీసీపీ తెలిపారు.

★ డీసీపీ కృష్ణప్రసన్న మాట్లాడుతూ.. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫేస్‌బుక్, ట్విట్టర్, టెలిగ్రామ్ యాప్‌ల్లో పెట్టుబడుల పేరుతో అధిక లాభాలు అంటూ ప్రకటనలు గుప్పించి మోసం చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఏసీపీ బి.రాజశేఖర్, సీఐలు దుర్గాప్రసాద్, శ్రీను, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యజమానికి ఫోన్ అందిస్తున్న డీసీపీ కృష్ణప్రసన్న

(c) eenadu

కనిపించని పల్లె వెలుగులు

మన రాష్ట్ర అధికారుల నిర్లక్ష్యం
తెలంగాణ ఆర్టీసీకి ఆదాయం

నందిగామ గ్రామీణం, వీరులపాడు, వత్సవాయి, జగ్గయ్యపేట, న్యూస్‌టుడే

ఆంధ్ర-తెలంగాణ సరిహద్దు గ్రామాలకు ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులు నడపకపోవడంతో ఏపీఎస్ ఆర్టీసీ ఆదాయం కోల్పోతోంది. మరోవైపు మహిళలు స్త్రీశక్తి పథకంలో ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. కొన్ని గ్రామాలకు దశాబ్దాలుగా ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులు అసలు వెళ్లడమే లేదు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ, వీరులపాడు, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల్లో ఈ సమస్య ఉంది. తెలంగాణ మధిర డిపో నుంచి అర గంటకో ఆర్టీసీ బస్సు వస్తున్నా మన రాష్ట్ర మహిళలు బస్ ఛార్జీ చెల్లించాల్సి వస్తోంది. గతంలో విజయవాడ, మధిర డిపోల నుంచి వీరులపాడు మండలం మీదుగా తెలంగాణలోని మధిర, ఖమ్మం పట్టణాలకు బస్సులు తిరిగేవి. ప్రస్తుతం మధిర డిపో బస్సులు పెద్దాపురం, అల్లూరు, జుజ్జూరు, జగన్నాథపురం గ్రామాల మీదుగా కంచికచర్ల, విజయవాడకు నడుస్తున్నాయి. ఈ బస్సుల్లో ప్రయాణించే మహిళలు స్త్రీశక్తి పథకం పొందలేకపోతున్నారు.

విజయవాడ- మధిర మార్గంలో ప్రయాణిస్తున్న తెలంగాణ ఆర్టీసీ బస్సు

☛ విజయవాడ, ఇబ్రహీంపట్నం, తిరువూరు డిపోల బస్సులు తక్కువగా నడుపుతున్నారు. మధిర డిపో పల్లె వెలుగు బస్సులు తగ్గించి ఎక్స్‌ప్రెస్ బస్సులను ఎక్కువగా నడుపుతుండటం వల్ల ఛార్జీ అధికంగా ఉంటోంది. దీంతో కంచికచర్ల, నందిగామలోని కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు భారంగా మారింది.

☛ జగ్గయ్యపేట డిపో పరిధిలో ఉన్న నందిగామ మండలం ఏటి పట్టు గ్రామాలకు ఆర్టీసీ బస్సులు లేవు. జగ్గయ్యపేట డిపో నుంచి విద్యార్థుల కోసం బడి బస్సు మాత్రం నడుపుతున్నారు. కొణకంచిమాత్యవారు, దాములూరు, సోమవరం, తొర్రగుడిపాడు, రుద్రవరం, గోళ్లమూడి, పల్లగిరి, కమ్మవారిపాలెం, రామవరప్పాడు గ్రామాలకు రెండు దశాబ్దాలుగా ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులు నడపడం లేదు. జొన్నలగడ్డ, రామిరెడ్డిపల్లి, కొండూరు, మాగల్లు, పాతకంచల, లింగాలపాడు, తక్కెళ్లపాడు గ్రామాలకు ఆర్టీసీ బస్సులు తిప్పడం లేదు.

స్త్రీశక్తి పథకం ఉన్నా ఫలితం లేదు

తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో ఛార్జీలు భరించి ప్రయాణించాల్సి వస్తోంది. జుజ్జూరు నుంచి విజయవాడకు ఆర్డినరీ బస్సు ఛార్జీ రూ.50, ఎక్స్‌ప్రెస్ ఛార్జీ రూ.70గా ఉంది. మన డిపో బస్సులు తక్కువగా నడుపుతున్నారు. దీనివల్ల స్త్రీశక్తి పథకం అమలవ్వడం లేదు.

- పి.సాయిరేఖ, జుజ్జూరు

ఏఐతో కచ్చితంగా భూగర్భ జలాల అంచనా

సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ సభ్యుడు వరదరాజ్

విజయవాడ సిటీ - న్యూస్‌టుడే: భూగర్భ జలవనరుల అంచనా, సమర్థ నిర్వహణ, వినియోగానికి ఏఐ ఆధారిత సాంకేతిక పద్ధతులను ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని సీజీడబ్ల్యూబీ (సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్) సభ్యుడు ఎన్.వరదరాజ్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భూగర్భ జల గణనలో అద్భుతంగా పని చేస్తున్నాయని ప్రశంసించారు. సీజీడబ్ల్యూబీ ఆధ్వర్యంలో బుధవారం విజయవాడలోని ఓ హోటల్‌లో రాష్ట్రంలో భూగర్భ జలాల డేటా, ఆక్విఫర్ (జలధార పొరలు) మ్యాపింగ్ ఫలితాలపై రాష్ట్ర స్థాయి కార్యశాల నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వరదరాజ్ మాట్లాడుతూ.. వాతావరణ మార్పులు, వర్షపాతంలో తేడాలు, అధిక నీటి వినియోగం వంటి కారణాలతో భూగర్భ జలాలు తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో శాస్త్రీయ ఆధారిత డేటా సేకరణ, విశ్లేషణ అవసరమని అన్నారు. ఏఐ ఆధారిత నమూనాల ద్వారా భూగర్భ జలాల నిల్వలు, రీఛార్జ్ సామర్థ్యం, వినియోగ ధోరణులను కచ్చితత్వంతో అంచనా వేయవచ్చని తెలిపారు. నీతి ఆయోగ్ సిఫార్సుల ప్రకారం 2012లో ప్రారంభమైన నేషనల్ ఆక్విఫర్ మ్యాపింగ్ ఆంధ్రప్రదేశ్‌లో 1.46 లక్షల చ.కి.మీ. మేర పూర్తయినట్లు వివరించారు. తాజా గణాంకాల ప్రకారం రాష్ట్రంలో 679 అసెస్‌మెంట్ యూనిట్లు (మండలాలు)లో 601 యూనిట్లు సురక్షితంగా ఉన్నాయని, 12 అతి వినియోగం కేటగిరీలో, 3 క్రిటికల్ కేటగిరీలో, 24 సెమీ క్రిటికల్ కేటగిరీలో ఉన్నట్లు వివరించారు.

నివేదిక విడుదల చేస్తున్న వరదరాజ్, పండిత్ మధునూర్, కేవన్ శాస్త్రి, జ్యోతికుమార్, కృష్ణమూర్తి తదితరులు

సంరక్షణతో పాటు నాణ్యత ముఖ్యం

భూగర్భ జలాల పరిమాణంతో పాటు నాణ్యతపైనా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని.. ఫ్లోరైడ్, నైట్రేట్ వంటి కాలుష్య కారకాలపై పర్యవేక్షణ అవసరమని సీజీడబ్ల్యూబీ రీజనల్ డైరెక్టర్ (ఏపీ, తెలంగాణ) కేవన్ జ్యోతికుమార్ అన్నారు. సముద్రతీర నాణ్యమైన భూగర్భ జల వనరులను భవిష్యత్తు తరాలకు అందించాలంటే ప్రజల్లో అవగాహన పెంపొందించాలని కలిసికట్టుగా అడుగు వేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

డేటా సమర్థ వినియోగంతో మేలు

ఆంధ్రప్రదేశ్ గ్రౌండ్ వాటర్, వాటర్ ఆడిట్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ కేవన్ శాస్త్రి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు మార్గనిర్దేశనంతో రాష్ట్రంలో 1,800కు పైగా పీజోమీటర్ల సహాయంతో రియల్ టైమ్ డేటా సేకరిస్తున్నట్లు తెలిపారు. ☛ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శాంతిప్రియా సరెల్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నీటి సంరక్షణ, భూగర్భ జలాల పరిరక్షణ, సుస్థిర వినియోగం, సమర్థ నిర్వహణపై నిపుణులు స్పష్టమైన దిశానిర్దేశం చేశారని చెప్పారు. సమష్టిగా కృషి చేస్తేనే జలసిరులను భావితరాలకు బహుమతిగా అందించగలమనే సందేశాన్ని కార్యశాల అందించిందని తెలిపారు. ఏపీ డైనమిక్ గ్రౌండ్ వాటర్ రిసోర్సెస్-2025, నేషనల్ ఆక్విఫర్ మ్యాపింగ్ అండ్ మేనేజ్‌మెంట్ నివేదికలను విడుదల చేశారు. సీజీడబ్ల్యూబీ (బెంగళూరు) రీజనల్ డైరెక్టర్ జి.కృష్ణమూర్తి, శాస్త్రవేత్తలు డా.పండిత్ మధునూర్, టి.మధు, పి.యాదయ్య, డా.ఎస్ఎస్ విట్టల, రేష్మా పిళ్లై, డా.అనంతరావు, జి.ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్ఠమైన వార్తా వ్యవస్థను కలిగి, తాజా వార్తలను సేకరించి, వాటిని ఈనాడుతోపాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా వార్తలు అందించేందుకు ఔత్సాహికులైన యువకులు కావలెను.

అర్హత: డిగ్రీ, వయసు: 30 సంవత్సరాల లోపు

అభిరుచి: వార్తల రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన, పరిసర ప్రాంతాలపై అవగాహన, కనీస సామాజిక-రాజకీయ పరిజ్ఞానం, కలివిడిగా ఉండే తత్వం కలిగి ఉండాలి.

న్యూస్ కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు:

జగ్గయ్యపేట టౌన్, పెనుగంచిప్రోలు, వత్సవాయి, విజయవాడ న్యాయవిభాగం, ధర్నాచౌక్, సత్యనారాయణపురం, విజయవాడ సబ్ కలెక్టరేట్, గుణదల, విజయవాడ గ్రామీణం

సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ-సామాజిక తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఆసక్తి గలవారు ఫిబ్రవరి 27, శుక్రవారం ఉదయం 10.30 గంటలకు జరిగే అర్హత పరీక్షకు ఈ క్రింది చిరునామాలో హాజరుకాగలరు.

గతంలో దరఖాస్తు చేసిన వారు హాజరు కానవసరం లేదు.

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్
C/o. ఈనాడు కార్యాలయం
గూడవల్లి గ్రామం, విజయవాడ రూరల్ మండలం, ఎన్టీఆర్ జిల్లా-521 104

ఎత్తిపోతల పథకం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

మైలవరం, న్యూస్‌టుడే: మైలవరం నియోజకవర్గంలో మెట్ట ప్రాంత రైతాంగం నీటి అవసరాలకు నిర్మించిన తారకరామ ఎత్తిపోతల పథకం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కోరారు. బుధవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో రూ.75 లక్షలతో తాత్కాలిక మరమ్మతులను చేసినప్పటికీ నిధుల వ్యవధం ఐదేళ్ల పాటు ఇబ్బందులు పెట్టారని, కూటమి ప్రభుత్వం వచ్చాక పనిని విడుదల చేసినట్లు వివరించారు. ప్రస్తుతం పూర్తిస్థాయి అభివృద్ధికి రూ.4.05 కోట్లతో ప్రతిపాదనలు పంపామని, వాటికి తక్షణమే ఆమోదం తెలిపి మరమ్మతులు చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నెస్పీ మూడో జోన్ పరిధిలో ఉన్న నియోజకవర్గంలోని చివరి భూములకు నీరందని నేపథ్యంలో 1988లో అప్పటి తెదేపా ప్రభుత్వం, నీటిపారుదల శాఖ మంత్రి కేఈ కృష్ణమూర్తి, జిల్లా మంత్రి వసంత నాగేశ్వరరావుల చొరవతో పథకం రూపుదిద్దుకుందని చెప్పారు. సుమారు 13,800 ఎకరాలకు కృష్ణా నీరు సాగునీరు అందుతుందని, పథకం సరిగా పనిచేయక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాలువ ద్వారా గన్నవరం నియోజకవర్గానికి నీరు అందించాలని చేసిన ప్రతిపాదనలు మధ్యలోనే నిలిచిపోయాయని, దీనివల్ల భారీ వర్షాల సమయంలో తమ నియోజకవర్గ పరిధిలోని జక్కంపూడి, కె.తాడేపల్లి గ్రామాల్లో భూములు ముంపునకు గురవుతున్నాయని అన్నారు. సమస్యలు పరిష్కారానికి అక్కడ భూసేకరణ పూర్తి చేసి, కాలువను కొనసాగించాలన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

రాజకీయాలకు అతీతమైన వ్యక్తిత్వం వెంకయ్య సొంతం

కరెన్సీనగర్ (విజయవాడ), న్యూస్‌టుడే: రాజకీయాలకు అతీతమైన వ్యక్తిత్వం ఐలాపురం వెంకయ్య సొంతమని, పార్టీ వేరైనా అందరినీ ఆప్యాయంగా పలకరించేవారని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య సంస్మరణ సభ బుధవారం విజయవాడ గురునానక్ రోడ్డులోని ఎన్ఏసీ కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో శాలివాహనుల సంక్షేమానికి వెంకయ్య కృషి చేశారని పేర్కొన్నారు. నేటి యువతకు ఆయన ఆదర్శమని అన్నారు. రాజకీయ నాయకులు ఎలా ప్రవర్తించాలి, శత్రుత్వం లేకుండా ఎలా మెలగాలనే దానికి ఆయనే నిదర్శనమని పేర్కొన్నారు. రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ... వెంకయ్య జీవన ప్రస్థానాన్ని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండటం.. ఆయన్ని చూసి నేర్చుకోవాలని అన్నారు. కక్షల్ని నమ్ముకుని అందలమెక్కాలని ఎదిగారని మాజీ మంత్రి జేడీ శీలం వివరించారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి వెంకయ్య కృషి చేశారని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. శాసనసభ్యుడు గద్దె రామ్మోహన్, మాజీ మంత్రి బుచ్చయ్య చౌదరి, సారయ్య, ప్రముఖ హీరో సుమన్, మాజీ ఎమ్మెల్యేలు యలమంచిలి రవి, తెదేపా సీనియర్ నాయకుడు వర్ల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

వెంకయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, జేడీ శీలం తదితరులు

విజయవాడ ఇన్‌ఛార్జి ఆర్డీవోగా బాలకృష్ణ

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: విజయవాడ రెవెన్యూ డివిజన్ (సబ్ కలెక్టరేట్) ఇన్‌ఛార్జి ఆర్డీవోగా, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణను బుధవారం నియమించారు. ఇప్పటివరకు విజయవాడ ఆర్డీవోగా ఉన్న కావూరి చైతన్యను జీఏడీలో రిపోర్టు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

గొల్లపూడిలో తెదేపా జిల్లా కార్యాలయం

గొల్లపూడి, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ జిల్లా తెదేపా కార్యాలయం నిర్మాణానికి త్వరలో పునాదులు పడనున్నాయి. విజయవాడ గ్రామీణ మండలం గొల్లపూడి-జక్కంపూడి రహదారిలో గ్రామ పంచాయతీ సామాజిక స్థలంలో.. ఎకరంన్నరను నిర్మాణానికి కేటాయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. లీజు పద్ధతిలో భూమిని కేటాయించనున్నారు. ఆ భూమిని పార్టీ కార్యాలయానికి కేటాయిస్తూ ఇటీవల గ్రామ పంచాయతీ అధికారులు తీర్మానం చేశారు. భూమి కేటాయింపునకు సంబంధించి త్వరలో ప్రభుత్వం నుంచి అధికారికంగా ఉత్తర్వులు రానున్నాయి. ఈ నేపథ్యంలో గొల్లపూడిలోని భూమిని ఎంపీ కేశినేని శివనాథ్, తెదేపా జిల్లా అధ్యక్షుడు గద్దె అనూరాధ, నాయకులు బుధవారం పరిశీలించారు. త్వరలోనే నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని గద్దె అనూరాధ పేర్కొన్నారు.

స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీ కేశినేని శివనాథ్, గద్దె అనూరాధ

బీఎస్సీ నర్సింగ్‌కు నీట్ యూజీ అర్హత తప్పనిసరి

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: వచ్చే (2026-27) విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలోని నర్సింగ్ కళాశాలల్లో బీఎస్సీ నర్సింగ్ (నాలుగేళ్లు)లో చేరాలంటే.. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే నీట్ - యూజీ ప్రవేశ పరీక్ష రాయడం తప్పనిసరి చేసినట్లు విజయవాడ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ సాయి సుధీర్ బుధవారం తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి కన్వీనర్, యాజమాన్య కోటా సీట్లకు నీట్ యూజీ ప్రవేశ పరీక్షలో పొందిన అర్హతగా చేసినట్లు రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ జీవో విడుదల చేసిందని తెలిపారు. ఇప్పటికే వచ్చే విద్యా సంవత్సరానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నీట్ యూజీ షెడ్యూల్ విడుదల చేసిందని, ఆన్‌లైన్ దరఖాస్తుకు మార్చి 8 చివరి తేదీ అని పేర్కొన్నారు. బీఎస్సీ నర్సింగ్ కోర్సు చేయాలనుకునే విద్యార్థులు నీట్ యూజీకి దరఖాస్తు చేసుకోవాలని రిజిస్ట్రార్ కోరారు.

టావి చికిత్సతో మెరుగైన ఫలితాలు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: జపాన్‌లో గత వారం జరిగిన 'సీవీఐటీ టోక్యో వాల్వ్స్-2026' అంతర్జాతీయ వైద్య సదస్సులో విజయవాడ ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ చెందిన ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎన్.రాజారమేష్ పాల్గొన్నారు. సదస్సులో సంక్లిష్టమైన టావి (ట్రాన్స్‌కాథెటర్ అయోర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్) కేసుల గురించి వివరించి అంతర్జాతీయ వైద్య నిపుణుల అభినందనలు పొందారు. బుధవారం ఆస్పత్రిలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.రమేష్‌బాబు మాట్లాడుతూ.. తమ ఆస్పత్రిలో టావి చికిత్సల్ని క్రమం తప్పకుండా చేస్తున్నామని, ఇప్పటివరకు 35 మంది రోగులకు చికిత్స చేసి మెరుగైన ఫలితాలను సాధించామని తెలిపారు. రాష్ట్రంలోనే టావి చికిత్సల కేంద్రంగా రమేష్ ఆస్పత్రి మారిందని, ఈ రంగంలో విశేష కృషి చేస్తున్న డాక్టర్ రాజారమేష్‌ను అభినందించారు. రాజా రమేష్ మాట్లాడుతూ.. ఈ పద్ధతిలో రోగులకు మెరుగైన జీవితాన్ని అందించవచ్చని అన్నారు.

4.. 5 తేదీల్లో మహిళా ఉద్యోగుల ఆటా పాటా

7న ఏపీ ఐకాస రాష్ట్ర స్థాయి మహిళా దినోత్సవం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో ఏపీ ఐకాస అమరావతి మహిళా విభాగం నేతృత్వంలో మార్చి మొదటి వారంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మార్చి 4, 5 తేదీల్లో ఆటా, పాటల కార్యక్రమాలు ఉంటాయి. విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణ (మాంటిస్సోరి కళాశాల ప్రాంగణం)లో 7వ తేదీ శనివారం రాష్ట్రస్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించనున్నారు. మహిళా దినోత్సవానికి విజయవాడ, గుంటూరు ప్రాంతాల్లోని ప్రధాన శాఖాధిపతి కార్యాలయాలు (హెడ్ ఆఫీసులు), విజయవాడలోని అన్ని జిల్లా స్థాయి కార్యాలయాల్లో పని చేసే మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఏపీ ఐకాస అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు, మహిళా విభాగ ఛైర్‌పర్సన్ పారే లక్ష్మి, సెక్రటరీ జనరల్ పొన్నూరు విజయలక్ష్మి పిలుపునిచ్చారు. నగరంలోని రెవెన్యూ భవన్‌లో పారే లక్ష్మి, పొన్నూరు విజయలక్ష్మి, మహిళా విభాగ కోశాధికారి వి.ఎస్.సాయిలక్ష్మి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ నిర్వహణ కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. బొప్పరాజు తదితరులు పాల్గొన్నారు. ఆట, పాటల్లోనూ, మహిళా సాంస్కృతిక కార్యక్రమంలోనూ పాల్గొనేందుకు ప్రభుత్వం ప్రత్యేక సెలవు మంజూరు చేసిందని వారు కృతజ్ఞతలు తెలిపారు.

కరపత్రాలతో ఏపీ ఐకాస అమరావతి చైర్మన్ వెంకటేశ్వర్లు తదితరులు

బ్రాయిలర్ ధరలు (కేజీ రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -130 లైవ్ ధర 151 చికెన్ స్కిన్ - 228 చికెన్ స్కిన్‌లెస్ - 259.
ఆనందజిత్ పౌల్ట్రీ ఫార్మ్స్ & బ్రీడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లైవ్ ధర - 148, 157, 168 చికెన్ స్కిన్ - 280 చికెన్ స్కిన్‌లెస్ - 290.

SRI BHRAMARAMBHA MALLIKARJUNA SWAMY VARLA DEVASTHANAM, SRISAILAM

TENDER NOTICE

RC No.J1/445665/2026 Date:24.02.2026

Online Tenders are invited from the well experienced printing presses through e-Platform for the Printing and supply of "SPECIAL TYPE BOOKS" (Just like in the model of coffee table books) on Srisailam Temple, for a period of one (1) year i.e., from 01.04.2026 to 31.03.2027.

The Tender details are as follows.

1. Bid Document Downloading Start Date and Time: 27.02.2026 at 11.00 A.M
2. Last Bid Document Downloading End date and Time: 16.03.2026 at 5.00 P.M.
3. Date and Time for the receipt of Bids: 17.03.2026 at 3.00 P.M.
4. Technical Bids Opening Date and Time: 17.03.2026 at 5.00 P.M (Qualification and Eligibility stage)
5. Price Bid Opening Date and Time: 21.03.2026 at 5.00 P.M (Financial Bid Stage)

For further details, please visit www.apeprocurement.gov.in

In the Service of
Sri Swamy and Ammavaru
M.SREENIVASA RAO, M.A., M.Ed.
Special Grade Dy.Collector & Executive Officer

ది గాంధి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి., No. H. 948

ప్రధాన కార్యాలయం: మ్యూజియం రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-2.
ఫోన్స్: 0866-2433379, 2436365

మహాజనసభ మీటింగు నోటీసు
('ఏ' తరగతి సభ్యులకు మాత్రమే)

ది గాంధి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి. No. H. 948 మ్యూజియం రోడ్డు, గవర్నరు పేట, విజయవాడ వారి మహాజనసభ సమావేశము ది.15-03-2026, ఆదివారము, ఉదయం గం॥ 10-30 ని॥లకు అమ్మ కళ్యాణమండపము, మొగల్రాజపురం, విజయవాడ-10 నందు ఈ దిగువ ఉదహరించిన అంశములను చర్చించుటకు ఏర్పాటు చేయడమైనది. కావున ఈ బ్యాంకు 'ఏ' తరగతి సభ్యత్వం గల సభ్యులందరు మహాజన సభలో పాల్గొని సభను జయప్రదం చేయవలసినదిగా కోరడమైనది.

చర్చనీయాంశములు:

1) పాలకవర్గము వారిచే ఆమోదింపబడిన సభ్యత్వములను, వాటాల పెంపుదలను మహాసభ ఆమోదించుట.
2) పాలకవర్గము వారిచే మంజూరు చేయబడిన ఋణములను ఆమోదించుట.
3) వాయిదా మీరిన బకాయిదారుల జాబితాను సమీక్షించుట.
4) 2026-27 ఆర్థిక సంవత్సరమునకు బ్యాంకు ఆడిట్ చేయుటకు ఆడిటర్స్‌ను నియమించుట మరియు వారి ఫీజులను నిర్ణయించుట.
5) RBI నిబంధనల మేరకు డివిడెండ్ సమీకరణ నిధి (Dividend equalization Fund) నుండి రిజర్వు నిధి (Reserve Fund) కి బదిలీ చేసిన మొత్తాన్ని ఆమోదించుట.
6) భూతాదాయల నుండి వసూలు చేసే వార్షిక సేవా రుసుములను ఆమోదించుట.
7) ఛైర్మన్ గారి అనుమతితో ప్రవేశపెట్టబడు ఇతర విషయములు.

విజయవాడ, తేది: 25-02-2026
ఎమ్.బి. పద్మిని, సి.ఇ.ఓ వేమూరి వెంకట్రావు (చిన్ని), ఛైర్మన్

గమనిక: 1) ఎజెండాలోని అంశములపై వివరణ మెటీరియల్ ది.08-03-2026 నుండి బ్యాంకు బ్రాంచిల నందు అందుబాటులో ఉంచబడును.
2) సభ్యులు బ్యాంకు జారీచేసిన గుర్తింపు కార్డుతో హాజరు కావలసినదిగా కోరడమైనది.

ఉగాది కానుకగా పీఆర్సీ కమిషన్ వేయరూ!

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: తమకు ఉగాది కానుకగా పీఆర్సీ కమిషన్ వేయడంతో పాటు, 30 శాతం మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలని ఏపీ ఐకాస అమరావతి అనుబంధ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రిజిస్ట్రర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విజయవాడ అజిత్‌సింగ్‌నగర్‌లోని కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు పి.ఎస్.ఎస్.ఎస్.పి.శాస్త్రి మాట్లాడుతూ.. మంత్రివర్గ ఉపసంఘం సమావేశం అనంతరం సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. ఉద్యోగుల ఆరోగ్య కార్డుల (ఈహెచ్‌ఎస్)పై నగదు రహిత వైద్య సేవలు, మెడికల్ క్లెయిమ్ సొమ్ము రేటు రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచడం, జిల్లా పరిధిలో మెడికల్ రీఎంబర్స్‌మెంట్ మంజూరు రూ.50 వేల నుంచి రూ.లక్షకు పెంచడం, ప్రాపర్టీ రద్దు జీవోను విడుదల చేయాలని విన్నవించారు. వైద్య ఖర్చుల విషయంలో ప్రభుత్వం చెల్లించకపోవడంతో ఎంతో మంది పింఛనుదారులు అప్పుల బారినపడి బాధ పడుతున్నట్లు వివరించారు. వివిధ రూపాల్లో తమకు రావాల్సిన బకాయిలను లెక్కగట్టి తెలియజేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన వెరిఫికేషన్ యాక్టును ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో అన్ని రాష్ట్రాల ఉద్యోగులు ఢిల్లీలో నిరసన కార్యక్రమాలను చేపడతారని హెచ్చరించారు. అసోసియేషన్ నాయకులు బి.లోకమాధర్, పి.నాగరాజు, ఎన్.నారాయణరావు, షౌకుద్దీన్, డి.సుబ్బారావు, హెచ్.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశ పరీక్ష 8కి వాయిదా

ఎన్టీఆర్ కలెక్టరేట్: బీఆర్ అంబేద్కర్ గురుకులాల్లో 6వ తరగతి నుంచి పది వరకు మార్చి నెల రెండో తేదీన జరగాల్సిన ప్రవేశ పరీక్షను.. 8వ తేదీకి వాయిదా వేసినట్లు గురుకులాల ఉమ్మడి కృష్ణా జిల్లా సమన్వయ అధికారి అంగడి మురళీకృష్ణ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 6వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాలకు అదే రోజు పరీక్ష జరుగుతుందన్నారు. అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా హాల్ టికెట్లు పొందవచ్చని ఆయన సూచించారు.

'ఇన్నర్ రింగ్‌రోడ్ కేసుపై న్యాయపోరాటం'

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే: ఇన్నర్ రింగ్‌రోడ్ కేసుపై తాను న్యాయపోరాటం చేస్తానని గుంటూరు జిల్లా మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఆయన విజయవాడ ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. 2022, ఏప్రిల్‌లో తాను ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సీఐడీ కేసు నమోదు చేసిందని తెలిపారు. ఈ నెల 27వ తేదీన ఏసీబీ కోర్టు అభ్యంతరాలు చెప్పాలని తనకు సమన్లు జారీ చేసినట్లు వెల్లడించారు. ఇన్నర్ రింగ్‌రోడ్ కేసులో భారీ అవినీతి జరిగిందని.. 2014లో తెదేపా ప్రభుత్వం వచ్చినప్పటికే లింగమనేని రమేష్‌కు గుంటూరు జిల్లా కాజా, నంబూరు, మంగళగిరి, కాజా ప్రాంతాల్లో 350 ఎకరాల భూమి ఉన్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, లింగమనేని రమేష్‌లు పక్కా ప్లాన్‌తోనే ఈ భూముల అతి దగ్గరగా వెళ్లేలా ఇన్నర్ రింగ్‌రోడ్ డిజైన్ చేశారని ఆయన ఆరోపించారు. తప్పుడు ఫిర్యాదు అయితే తనపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమగ్ర దర్యాప్తు జరగకపోతే హైకోర్టును ఆశ్రయిస్తానని రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

27న నిధి ఆప్కే నికట్

గుంటూరు (పట్టాభిపురం), న్యూస్‌టుడే: ఈనెల 27న నిధి ఆప్కే నికట్ నిర్వహిస్తున్నట్లు భవిష్యనిధి ప్రాంతీయ కమిషనర్-2 తాతయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు ప్రతి నెలా 10వ తేదీన నిర్వహిస్తుండగా, ఈ కార్యక్రమం 27వ తేదీకి మార్చినట్లు వెల్లడించారు. ఆరోజు సెలవయితే తర్వాతి రోజు నిర్వహిస్తామన్నారు. ఉద్యోగులు, యజమానులు, పెన్షనర్లు, పీఎంవీబీఆర్‌వై, ఈఎల్ఐ-2025, కెవైసీ, సెల్‌ఫోన్ నంబర్ సీడింగ్, యూఏఎన్ తదితర అంశాలపై వచ్చిన ఫిర్యాదులు పరిష్కరిస్తారని, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్టీఆర్, ప్రకాశం, ఏలూరు, కృష్ణా జిల్లాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం కేసీపీ లిమిటెడ్‌లో నిర్వహించనున్నారు.

జోగి సోదరుల బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ వాయిదా

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో జోగి రమేష్, రాము బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. ఈ పిటిషన్ బుధవారం ఎనిమిదో ఏడీజే కోర్టులో విచారణకు వచ్చింది. నిందితులకు నోటీసుల కోసం గడువునివ్వాలని న్యాయాధికారి వాయిదా వేశారు. ఇదే కేసుకు సంబంధించి ఎక్సైజ్ కోర్టులో తంగ్ది రమేష్ (ఏ15) బెయిల్ పిటిషన్‌పై వాదనలు వచ్చే నెల 2కు వాయిదా పడ్డాయి. నిందితుడి తరఫు న్యాయవాది కోర్టుకు హాజరుకాలేకపోవడంతో.. తదుపరి వాదనల నిమిత్తం న్యాయాధికారి వాయిదా వేశారు.

వెంకటేష్ నాయుడు కస్టడీ పిటిషన్‌పై విచారణ వాయిదా

ఈనాడు - అమరావతి: మద్యం కేసులో నిందితుడు వెంకటేష్ నాయుడు (ఏ34) కస్టడీ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. నిందితుడిని ఒక రోజు కస్టడీకి కోరుతూ గతంలో సిట్ అధికారులు దాఖలు చేసిన పిటిషన్ బుధవారం.. ఏసీబీ కోర్టులో విచారణకు వచ్చింది. దీనిని ఈనెల 27కు న్యాయాధికారి వాయిదా వేశారు.

91.9 FM Vijayawada

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉదయరాగం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్	ఉ. 7 - ఉ. 11
మస్త్ మజా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

HCG The Specialist in Cancer Care

సిటీ క్యాన్సర్ సెంటర్

చలసాని వెంకట కృష్ణయ్య వీధి, సూర్యారావుపేట, విజయవాడ-2
ఫోన్: 0866-2436661, 2432180, 9885260759

ఈవినింగ్ క్లినిక్స్

ప్రతి రోజు 5 to 7 PM అపాయింట్‌మెంట్స్ కొరకు

డా॥ ఎం. గోపీచంద్ — M.S., M.Ch., DNB., Surgical Oncologist
డా. కె. లక్ష్మీప్రియదర్శిని — MD., DM., Medical Oncologist
డా.. వి.ఎస్.ఎన్. రావు — DCP., DMRT., MD (RT)., Radiation Oncologist

నవ్యాంధ్రప్రదేశ్‌లో అత్యంత అనుభవజ్ఞులైన అతిపెద్ద క్యాన్సర్ వైద్య బృందం గల హాస్పిటల్

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును బ్యాంకులలో తాకట్టు ఉన్న మరియు ప్రైవేట్ సంస్థలలో తాకట్టు ఉన్న బంగారం కొనబడును. 81422 92071

REAL ESTATE

FLAT FOR SALE

ప్రసాదంపాడు హైవేకి 500మీ॥ దూరములో 2 B/R, సింగిల్ B/R రెడీ ఫ్లాట్లు అమ్మకం, కారు పార్కింగ్ కలదు. ✆ 94949 79777

PLOT FOR SALE

పోరంకి గేటెడ్ కమ్యూనిటీలో విల్లా ప్లాట్లు అమ్మకం. గన్నవరం, మచిలీపట్నం ఏరియాలలో. ✆ 99633 28823

LEASE/ SALE

20వేల SFt x2 ఫ్లోర్లు 100 HP కరెంటుతో IIIT దగ్గర, ఫ్యాక్టరీకి అనుకూలం. లీజుకు/అమ్మకమునకు కలదు. ✆ 83176 49046.

TO LET

COMMERCIAL

బందరు రోడ్డులో మెయిన్‌రోడ్డు ఫేసింగ్ 3x1000 SFt 3ఫ్లోర్స్ కమర్షియల్ కాంప్లెక్స్ లీజుకు కలదు. ✆ 92474 33232

JOBS

Sweet Mantra, Kanuru, M.G.Road, Vijayawada. ★ Wanted Male/Female Accountant: Experience in Talley and able to deal With Income Tax,GST & Internal Audit, etc. ✆ 92957 58489

అమెరికా వీసా కలిగి (అమెరికాలో) ఉంటున్న సంబంధాలు కావలెను. ✆ 99664 04352, 94412 41377

ఆయుర్వేద, విజయవాడ ఏరియాలో పనిచేయుటకు స్టాఫ్ కావలెను. ✆ 99125 12356

WANTED
Require System Operator For a Reputed Pharma C&F Exp. in Pharmaceutical C&F Operations at Vijayawada
Send Resume to mrkhyd@gmail.com
✆ 83094 64984

Male మార్కెటింగ్ స్టాఫ్ మరియు Lady రిసెప్షనిస్ట్ కావలెను. కారు మరియు అకౌంట్స్ అనుభవం గలవారికి ప్రాధాన్యత. ఎమర్జెన్సీ ✆ 96520 19557

ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలో పనిచేయుటకు మెకానిక్ మరియు స్టాఫ్ కావలెను. ✆ 89789 83242, 95151 29818.

విజయవాడ ప్రముఖ కన్‌స్ట్రక్షన్ సంస్థలో వర్క్‌చేయుటకు అనుభవం గల సూపర్‌వైజర్స్ కావలెను. సంప్ర: 93933 34469.

WANTED
A Reputed Business Organisation Requires:
Male: Office Assistant / Accountant (1) Minimum 10 Years Exp. in Tally ERP 9 & Cloud Version
Capable of Handling the Following: (2) GST Working's & Filings (3) TDS Working's & Filings (4) Income Tax Working's & Filings (5) M.S.Office, Communication Through Mails (Letters Drafting and Forwarding) (6) Priority given for 4 Wheeler Handling Person.
✆ 92464 76459

IVY Overseas విజయవాడ బ్రాంచ్ నందు పనిచేయుటకు సీనియర్ కౌన్సెలర్ కావలెను. B.Tech. ✆ 9966605638

విజయవాడ అమ్మకాలు మండపం దగ్గర ఉంటున్న Govt ఆఫీసర్ గారి కారు నడుపుటకు డ్రైవర్ కావలెను. ✆ 98485 27537.

BOOK YOUR COLOUR CLASSIFIED
₹1200/- (5 Lines)
PH: 98496 97616

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు పాఠకులు తగిన విచారణ చేసుకోవాలి. ప్రకటనల్లోని అంశాలకు ఈనాడు యాజమాన్యం బాధ్యత వహించదు.

తిరువూరు

• తిరువూరు • మైలవరం

మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఎ.కొండూరు, న్యూస్‌టుడే: అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు జెట్టి వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో నేలకు ఒరిగిన పంటలను బుధవారం ఆ సంఘం నాయకులు పరిశీలించారు. మండలంలో 600 ఎకరాల్లో మొక్కజొన్న దెబ్బతిందని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారికి తక్షణమే పంట నష్టాన్ని అందించి ఆదుకోవాలని కోరారు. ఎకరాకు రూ.50 నుంచి రూ.70 వేల వరకు ఖర్చు అయిందని తెలిపారు. ఆయన వెంట ఆనందరావు, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

స్పందన: స్థానిక పంచాయతీ 9వ వార్డులోని డ్రైనులో పూడిక పేరుకుని మురుగునీరు పారడం లేదని అందిన ఫిర్యాదు మేరకు ఇన్‌ఛార్జి కార్యదర్శి ఎస్.నాగబాబు స్పందించారు. కార్మికులతో పూడిక తీయించారు. - న్యూస్‌టుడే, రెడ్డిగూడెం

27న ఎస్సీ కమిషన్ సమావేశం

గంపలగూడెం, న్యూస్‌టుడే: ఈ నెల 27 శుక్రవారం విజయవాడలోని కలెక్టరేట్‌లో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ తెలిపారు. దళితుల అభివృద్ధే ప్రథమ లక్ష్యంగా ఉన్నందున జిల్లాలో వారికోసం చేపట్టిన కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై చర్చిస్తామన్నారు. బుధవారం మండలంలోని అమ్మిరెడ్డిగూడెం వచ్చిన సందర్భంగా ఆయన న్యూస్‌టుడేతో మాట్లాడారు. శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కలెక్టరేట్‌లో ఎస్సీల నుంచి స్వయంగా అర్జీలు స్వీకరిస్తామన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం వరకు కలెక్టర్, సీపీతో సమస్యల పరిష్కారంపై సమీక్ష నిర్వహిస్తామన్నారు.

దిగుబడులు ఘనం.. ధరలు పతనం

కూరగాయల ధరలు తగ్గడంతో ఆందోళనలో అన్నదాతలు

గంపలగూడెం, న్యూస్‌టుడే

నియోజకవర్గ రైతులు పండించిన కూరగాయలకు విపణిలో గిట్టుబాటు ధర లభించడం లేదు. స్థానికంగా అన్నదాతలు టమాటా, సొర, బెండ తదితర కూరగాయలు పండిస్తున్నారు. పంట దిగుబడి బాగున్నా మార్కెట్‌లో ఆశించిన ధర లభించక ఇబ్బందులు తప్పడం లేదు. సొర, టమాటా ధరలు పూర్తిగా క్షీణించి పెట్టుబడి కూడా రాదేమోనన్న ఆందోళనలో ఉన్నారు. ఉత్పత్తి దారుడికి - వినియోగదారుడికి మధ్య జరిగే కూరగాయల క్రయ విక్రయాల్లో కిలోకు రూ.10 వరకు ప్రయివేటు వ్యాపారం జేబుల్లోకే చేరుతోంది. పండించిన రైతు వద్ద సొరకాయ రూ.6, కిలో టమాటా రూ.10, బీర రూ.40, బెండ రూ.20 వరకు ఉంది. వ్యాపారులు మార్కెట్‌లో రెట్టింపు ధరకు విక్రయిస్తున్నారు. విపణిలో సొరకాయ రూ.15 నుంచి రూ.20, కిలో టమాటా రూ.20, బీర రూ.60, బెండ రూ.40 వరకు ఉంది.

పెట్టుబడి కూడా రాని దుస్థితి.. తిరువూరు మండలం సూరవరం, గొల్లగూడెం, కొత్తూరు, గంపలగూడెం మండలం చింతలనర్వ, సొబ్బాల, గాదెవారిగూడెం, ఎ.కొండూరు మండలం మారేపల్లి, విస్సన్నపేట మండలంలో ఈ ఏడాది 200 ఎకరాల్లో ఆకు, కాయగూరలు సాగు చేశారు. ఎకరాకు రూ.40 వేల వరకు పెట్టుబడి, కౌలు భూమి అయితే మరో రూ.25 వేలు వెరసి రూ.65 వేలు టమాటా సాగుకు ఖర్చు చేశారు. ప్రస్తుతం 25 కిలోల ట్రే ధర రూ.200కు అమ్మితే గగనమే. ప్రధాన మార్కెట్లకు తరలిస్తే కూలీలు, రవాణా ఖర్చు అదనమై ఆ సొమ్ము కూడా వచ్చే పరిస్థితి లేదు.

సూరవరం: రహదారి పక్కన టమాటాలు విక్రయిస్తున్న రైతు

ఒకేసారి రావడంతో.. ఒకేసారి సొర, టమాటా తదితర కాయగూరలు మార్కెట్‌కు చేరడంతో ధర తగ్గింది. చిత్తూరు, మదనపల్లెలో అధిక విస్తీర్ణంలో సాగయ్యే టమాటా కూడా విపణికి చేరడంతో ధర పడిపోయింది. ఇక్కడి రైతులు ఎకరాకు 15 నుంచి 20 టన్నుల వరకు నాణ్యమైన టమాటా దిగుబడి సాధిస్తున్నారు. రైతు నుంచి వ్యాపారి వద్దకు వస్తేనే విక్రయ ధరలో వ్యత్యాసం ఉంది. - సోహెల్ అహ్మద్, గంపలగూడెం మండల ఉద్యానాధికారి

తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: వేసవిలో పైపులైన్ల ఇబ్బంది లేకుండా గుర్తించిన ప్రాంతాల్లో కొత్తవి ఏర్పాటు చేయనున్నట్లు పురపాలిక సంఘ ఛైర్మన్ చెన్నేని చిట్టిబాబు తెలిపారు. పురపాలికలోని పలు ప్రాంతాలను స్థానిక అధికారులతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. ఆర్టీసీ డిపో, ఆంజనేయ నగర్, ఆర్టీసీ కాలనీల వద్ద రూ.35 లక్షలతో తాగునీటి పైపులైన్లను వేయనున్నామని చెప్పారు. తాగునీటి పైపు లైన్ల పనులన్నీ 15 రోజుల్లో పూర్తి చేస్తామన్నారు.

25 టన్నుల యూరియా పంపిణీ

ఎ.కొండూరు: మండల పరిధిలోని పోలిశెట్టిపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలోని రైతులకు ఒక్కొక్కరికి 2 బస్తాల చొప్పున 25 టన్నుల యూరియా అందించినట్లు పీఏసీఎస్ ఛైర్మన్ తుమ్మూరు శ్రీనివాసరెడ్డి తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో రావడంతో, యూరియా అందని వారి పేర్లు నమోదు చేసుకున్నామని.. రాగానే వారికి ఇస్తామని చెప్పారు.

ఔషధాల వినియోగంపై అవగాహన అవసరం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఔషధాల వినియోగంపై ప్రజలు సరైన అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ జి.లక్ష్మీశ సూచించారు. మందుల గడువు తేదీలను పరిశీలించి తీసుకోవాలన్నారు. వైద్యుల సూచనలు లేకుండా యాంటీబయోటిక్స్ వాడవద్దన్నారు. ఎవరికి వారు సొంతంగా మందులు వాడకూడదని, వైద్యులు సూచించిన విధంగా పూర్తి కోర్సు వాడాలని చెప్పారు. ఆయా అంశాలతోపాటు నాణ్యమైన జనరిక్ ఔషధాల ప్రోత్సాహంపై రూపొందించిన ప్రచార పత్రాలను నగరంలోని కలెక్టరేట్‌లో బుధవారం ఆయన ఆవిష్కరించి, మాట్లాడారు. డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ పి.శ్రీరామమూర్తి, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ కె.వి.భూపేష్, బి.గోపాలకృష్ణ, జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కార్యదర్శి డి.వి.ఆర్.సాయికుమార్, ఉపాధ్యక్షుడు కె.సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

యువత వ్యసనాలకు బానిసలు కావొద్దు

నందిగామ, నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: యువత మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలు నాశనం చేసుకోవద్దని సినీ నటుడు సుమన్ కోరారు. బుధవారం నందిగామ శ్రీకర కల్యాణ మండపంలో డ్రగ్స్‌పై దండయాత్ర కార్యక్రమంలో వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలై సినీ రంగంలో కొందరు తమ భవిష్యత్తును కోల్పోయారన్నారు. తాను ఆరోగ్యంగా ఉండబట్టే ఇప్పటికీ సినిమాల్లో నటించగలుగుతున్నానని అన్నారు. 35 రోజులు 500 కి.మీ సైకిల్ యాత్ర చేసిన మహిళా పోలీసులు రేవతి, హైమావతి, శైలజ, త్రివేణి, ఉషారాణిలను ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య అభినందించారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠోత్సవం

పూజల్లో పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్, నాయకులు

గొల్లపూడి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎంపీ కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని చెరువు వద్ద నిర్మించిన శ్రీసోమేశ్వరస్వామి శివాలయంలో శివలింగం, నందీశ్వరుడు, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో సానుకూల భావాలను పెంపొందిస్తాయని, గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాలు భక్తి, ఐక్యతకు ప్రతీకలు అని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

సత్యాలపాడు (గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని సత్యాలపాడు సమీప చెన్నవరం క్రాస్ రోడ్డులో విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన బుధవారం వైభవంగా నిర్వహించారు. గంగా పార్వతీ సమేత కాశీ విశ్వనాథ శివలింగం, గణపతి, ద్వారా పాలకులు, నందీశ్వరుడు, నవగ్రహాలు, శిఖరం, దక్షిణామూర్తి, ఈశ్వరీదేవి, మత్స్య యంత్రం, కాలభైరవుడు, చండీశ్వరుడు, వీరభద్రస్వామి, సుబ్రహ్మణ్యస్వామి, జంట నాగులు విగ్రహాలు, ధ్వజస్తంభం శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించారు. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.

శివపార్వతుల ఉత్సవమూర్తులతో వేదపండితులు

పోస్టల్ సేవలు ప్రజలకు చేరువ చేయాలి

జి.కొండూరు, న్యూస్‌టుడే: పోస్టల్ సేవలను ప్రజలకు మరింతగా చేరువ చేయాలని ఏపీ సర్కిల్ బీపీ పోస్ట్‌మాస్టర్ జనరల్ బీపీ శ్రీదేవి ఆదేశించారు. వెల్లటూరు బ్రాంచి పోస్టాఫీసులో బుధవారం మండలంలోని పోస్టల్ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మెయిల్ బుకింగ్, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ సేవలను ప్రజలకు వివరించాలని, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరవేయడంలో పోస్టాఫీసులు కీలకపాత్ర పోషించాలని తెలిపారు. వ్యయ-ఆదాయ నిష్పత్తి సక్రమంగా నిర్వహించాలని, బీమా సంకల్పం 3.0లో మంచి ప్రతిభ చూపిన వారిని ఘనంగా సన్మానించారు. పోస్టల్ సిబ్బంది అందించే సేవలు పేదలకు వివరించి వారంతా సద్వినియోగం చేసుకునేలా చూడాలని పేర్కొన్నారు. విజయవాడ డివిజన్ సూపరింటెండెంట్ నరసింహస్వామి, ఏఎస్పీ రవికిషోర్, ప్రసన్నాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వెల్లటూరులో సమావేశంలో పాల్గొన్న శ్రీదేవి, పోస్టల్ సిబ్బంది

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష

నెమలి(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని నెమలి వేణుగోపాల స్వామి ఆలయంలో ఈ నెల 28 నుంచి నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై తహసీల్దార్ వి.రాజకుమారి బుధవారం వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆలయ సహాయ కమిషనర్ ఎన్.సంధ్య, ఎంపీడీవో టి.సరస్వతి, డిస్కం ఏఈ సీహెచ్.శ్రీనివాసరావు, సర్పంచి డి.రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు కె.వెంకటకృష్ణ, తెదేపా నాయకులు బి.మధుసూదనరావు, వి.రాజశేఖర్, వి.చినఅనంతరామయ్య, వివిధ శాఖల సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహసీల్దార్ రాజకుమారి

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి

ఎ.కొండూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలని పోలిశెట్టిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శోభన్ బాబు సూచించారు. మండల పరిధిలోని ఆ పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. శోభన్ బాబు మాట్లాడుతూ.. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని సూచించారు. విద్యార్థి దశ చాలా కీలకమని ఇప్పటి నుంచే తమ లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు వేసుకోవాలన్నారు. పాఠశాల సిబ్బంది, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

200 మందికి మందుల పంపిణీ

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: జూపూడిలో బుధవారం ఎన్టీటీపీఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 240 మంది గ్రామస్థులకు వైద్యపరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. శిబిరాన్ని తెదేపా రాష్ట్ర కార్యదర్శి జంపాల సీతారామయ్య ప్రారంభించి మాట్లాడారు. సామాజిక సేవే లక్ష్యంగా ఎన్టీటీపీఎస్ అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్టీటీపీఎస్ పర్యవేక్షక ఇంజినీరు మారుతి ప్రసాద్, పి.అనురాధ మాట్లాడుతూ.. సామాజిక బాధ్యతతో తమ సంస్థ చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాల గురించి వివరించారు. కూటమి నాయకులు అక్కల గాంధీ, విజయబాబు, పిచ్చేశ్వరరావు, గ్రామ సర్పంచి దేవమాత, కార్యదర్శి భాగ్యలక్ష్మి, అధికారులు శ్రీదేవి, ప్రభాకరశాస్త్రి, హరినారాయణ, సుభాషిణి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సేవల గురించి అడిగి తెలుసుకుంటున్న కూటమి నాయకులు

రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, రహదారుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో గ్రామాల్లో సదస్సులు నిర్వహిస్తున్నట్లు హెచ్ ఫౌండేషన్ సంస్థ కో ఛైర్మన్ ఎలిజిబెత్ రాణి తెలిపారు. కేతనకొండ గ్రామంలోని జానెట్ కళాశాలలో విద్యార్థులకు బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటి నుంచి ఒకరు ముందుకు వచ్చి తమ సంస్థతో కలిసి బాధ్యతతో పనిచేస్తే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ఇబ్రహీంపట్నం సీఐ చంద్రశేఖర్, ట్రాఫిక్ ఆర్ఐ కృష్ణలు మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తి బాధ్యతతో.. సామాజిక దృష్టితో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు సున్నా శాతానికి వస్తాయన్నారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎలిజిబెత్ రాణి

డంపింగ్ యార్డులా రోడ్డు మార్జిన్

నూజివీడు-గంపలగూడెం ఆర్‌అండ్‌బీ రహదారిలో రంగాపురం చెరువు కళంగి దగ్గర రోడ్డు మార్జిన్‌లో చెత్త పడేస్తుండటంతో ఆ ప్రాంతం అధ్వానంగా మారుతోంది. కుళ్లిన ఆ వ్యర్థాలను రహదారిపైకి లాగడంతో తరచూ ద్విచక్రవాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. రహదారి మార్జిన్‌లో చెత్త వేయడం వల్ల మార్జిన్లు డంపింగ్ యార్డులుగా మారుతున్నాయి. అధికారులు స్పందించి వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, రెడ్డిగూడెం

మార్చి 10 వరకు జనసేన సభ్యత్వ నమోదు

గంపలగూడెం, న్యూస్‌టుడే: మండలంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం నుంచి మార్చి 10వ వరకు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు సీహెచ్ వెంకటకృష్ణారావు తెలిపారు. సభ్యత్వం ఉన్న వారికి ప్రమాద మరణం సంభవిస్తే రూ.5 లక్షల వరకు బీమా వస్తుందన్నారు. సభ్యత్వ నమోదు రుసుం రూ.400 చెల్లించాలన్నారు.

1న గురుకులాల్లో ప్రవేశాలకు అర్హత పరీక్ష

గంపలగూడెం, : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు మార్చి 1న అర్హత పరీక్షలు నిర్వహించనున్నట్లు ఉమ్మడి కృష్ణా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యాలయాల సమన్వయ అధికారి అంగడి మురళీకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఎ.కొండూరు, తిరువూరు, జి.కొండూరు, విస్సన్నపేట, రెడ్డిగూడెం మండలాల్లోని గురుకులాల్లో 1వ తేదీన 5వ తరగతి విద్యార్థులకు ఉదయం 9.30 నుంచి 11 వరకు, ప్రథమ ఇంటర్‌కు మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల వరకు, నీట్, ఐఐటీకి మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఖాళీలు భర్తీ చేసేందుకు 8వ తేదీన 6, 7 తరగతులకు ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు, 8, 9, 10 తరగతులకు మధ్యాహ్నం 2 నుంచి 3.30 గంటల వరకు అర్హత పరీక్ష జరుగుతుందన్నారు. హాజరయ్యే విద్యార్థులు ఆధార్ కార్డు, హాల్ టికెట్‌తో రావాలన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

గంపలగూడెం, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు.. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత శిక్షణ తరగతులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన కార్యాలయ వర్గాలు బుధవారం తెలిపాయి. డొమెస్టిక్ బయోమెట్రిక్ డేటా ఆపరేటర్ కోర్సులో మూడు నెలలపాటు తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగే శిక్షణ తరగతుల్లో పాల్గొనేందుకు మార్చి 8వ తేదీలోపు దరఖాస్తులు అందజేయాలన్నారు.

లంక భూముల విక్రయాలపై చర్యలు చేపట్టండి

ఇబ్రహీంపట్నం: నకిలీ పాస్ పుస్తకాలతో దాములూరు లంక భూములు పెద్ద ఎత్తున చేతులు మారుతున్నాయని స్థానికులు తహసీల్దారు వెంకటేశ్వర్లుకు తెలిపారు. ఈ మేరకు సామాజిక కార్యకర్త హఫీజ్ తహసీల్దారుకు బుధవారం వినతిపత్రం అందించారు. ఇబ్రహీంపట్నం మండల శివారు దాములూరుకు చెందిన 129 సర్వే నంబర్‌లో ఈ క్రయ విక్రయాలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. నకిలీ పుస్తకాలను తయారు చేయడం వెనుక ఉన్న రెవెన్యూ సిబ్బందిని సైతం గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే కొన్ని విక్రయాలు జరిగినందున వాటిని సైతం వెలికితీయాలని కోరారు.

ఆలయంలో చోరీ... రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: నాగులూరులోని అంకమ్మతల్లి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి హుండీలోని కానుకలు చోరీ చేశారు. గుడి తలుపులు పగలగొట్టి హుండీని బయటకు తీసుకొచ్చి అందులో ఉన్న నగదును తీసుకెళ్లారు. బుధవారం ఉదయం ఆలయాన్ని శుభ్రపరిచేందుకు వెళ్లిన కోటేశ్వరమ్మ చూసి గ్రామ పెద్దలకు తెలియజేయడంతో విషయం తెలిసింది. రెడ్డిగూడెం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

మూడో రోజు సజావుగా ఇంటర్ పరీక్షలు

విస్సన్నపేట, న్యూస్‌టుడే: మూడో రోజు బుధవారం ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మొత్తం నాలుగు కేంద్రాలలో 1812 మందికి గాను 1737 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని, 75 మంది గైర్హాజరు అయ్యారని కస్టోడియన్ అధికారి మురళీకృష్ణ తెలిపారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, కళాశాలల యాజమాన్యం, అధ్యాపకులు తరలిరావడంతో మండల కేంద్రం విస్సన్నపేటలో సందడినెలకొంది. ఎస్ఐ అర్జున్‌రాజు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

మైలవరం, న్యూస్‌టుడే: ఇంటర్ మొదటి సంవత్సర ఇంగ్లీష్ పరీక్షకు 11 మంది గైర్హాజరు అయినట్లు వీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సీఎస్ రాధాకృష్ణ తెలిపారు. బుధవారం మొత్తం 322 మందికి గానూ 311 మంది హాజరయ్యారని పేర్కొన్నారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

తిరువూరు, న్యూస్‌టుడే: తిరువూరు మండలం చిక్కుళ్లగూడెంలో ఇటీవల జరిగిన బంగారు గొలుసు చోరీ కేసును పోలీసులు ఛేదించారు. నిందితుడిని లక్ష్మీపురం గ్రామ కూడలి వద్ద అదుపులోకి తీసుకుని అతని నుంచి 40 గ్రాముల బంగారు గొలుసు, చోరీకి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శాతకర్ణి బుధవారం తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం... నిందితుడు సుభాష్ బాబు విజయవాడ సీతారాంపురంలో విద్యుత్తు శాఖలో అసిస్టెంట్ లైన్‌మెన్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. వ్యసనాలకు బానిసై చోరీలకు పాల్పడుతున్నట్లు దర్యాప్తులో తేలింది. నిందితుడిపై కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించినట్లు తెలిపారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు గమనిస్తే వెంటనే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

అదృశ్యమైన బాలిక గుర్తింపు

మైలవరం, న్యూస్‌టుడే: ఇంటర్ చదువుతున్న పదిహేనేళ్ల బాలిక అదృశ్యం కాగా.. ఒక రోజు వ్యవధిలోనే పోలీసులు గుర్తించారు. తల్లిదండ్రుల వద్దకు వెళ్లేందుకు నిరాకరించడంతో తిరువూరులోని గ్రామవికాస శక్తిసదన్ హోంకు తరలించారు. ఎస్సై కె.సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎ.కొండూరు మండలానికి చెందిన ఒక కుటుంబం ఉపాధి నిమిత్తం మైలవరంలో నివసిస్తూ పనులు చేసుకుంటున్నారు. ఇంటర్ చదువుతున్న తమ కుమార్తె సోమవారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదంటూ బాలిక తల్లిదండ్రులు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఆమె సెల్‌ఫోన్ సిగ్నల్ మంగళగిరి సమీపంలో ఆగినట్లు గుర్తించిన పోలీసులు ఒక బృందాన్ని అక్కడికి పంపారు. గతంలో ఆ ప్రాంతానికి చెందిన ఓ యువకుడితో ఉన్న పరిచయాన్ని గుర్తించి ఆరా తీయగా.. వారి అనుమానం నిజమై, మంగళగిరిలో ఆమె ఆచూకీ లభించింది. అయితే తానే వచ్చేశానని తల్లిదండ్రుల వద్దకు వెళ్లేందుకు నిరాకరించడంతో పోలీసులు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా వినకపోవడంతో తిరువూరులోని హోంకు పంపినట్లు ఎస్సై తెలిపారు.

‘దేశాన్ని ప్రేమించే ఏ వ్యక్తి డ్రగ్స్ వాడొద్దు’

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: మూలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం ‘సే టూ నో డ్రగ్స్’ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డేవిడ్ రాక్‌ఫెల్లర్ మాట్లాడుతూ.. డ్రగ్స్ సమాజానికి శత్రువు, దేశాన్ని ప్రేమించే ఏ వ్యక్తి డ్రగ్స్‌ను వినియోగించవద్దని పేర్కొన్నారు. గ్రామంలో డ్రగ్స్ ఎక్కడ కనిపించినా.. వాటికి సంబంధిన సమాచారం తెలిసినా 1972 టోల్ ఫ్రీ నంబరుకు ఫోను చేసి సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతారని చెప్పారు. ఎన్‌డీపీఎస్ చట్టం, దాని పరిధిలో విధించే శిక్షల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులు గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఎన్‌సీసీ ఏఎన్‌వో అదిలక్ష్మి, పీడీ ఎస్‌కే రషీద్, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రదర్శనగా బయలుదేరిన విద్యార్థులు, ఉపాధ్యాయులు

నకిలీ బంగారం అంటగట్టిన ముగ్గురి అరెస్టు

నకిరేకల్(శాలిగౌరారం), న్యూస్‌టుడే: నకిలీ బంగారు ఆభరణాలు అంటగట్టి డబ్బులతో ఉడాయించిన ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. శాలిగౌరారం మండలం రామాంజపురం గ్రామానికి చెందిన సీహెచ్.రాజు వద్దకు ఈనెల 6న ముగ్గురు వచ్చారు. తాము బాతులు పెంచుతుంటామని పరిచయం చేసుకున్నారు. రాజమండ్రి ప్రాంతంలో గతంలో వచ్చిన వరదల వల్ల గ్రామాలు నీట మునిగి పలువురు మృతి చెందారని, వారికి సంబంధించిన 35 తులాల బంగారు ఆభరణాలు తమకు దొరికాయని, వాటిని సగం ధరకు విక్రయిస్తామని చెప్పారు. నమూనాగా మూడు గ్రాముల అసలైన బంగారం ఇచ్చి నమ్మించారు. రూ.7 లక్షలకు బేరం కుదుర్చుకుని ఈనెల 9న బాధితుడు రాజు వద్ద నుంచి డబ్బు తీసుకుని నకిలీ బంగారు వడ్డాణం, నల్లపూసల గుండ్లు అంటగట్టి ఉడాయించారు. బాధితుని ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బుధవారం ఊటుకూరు గ్రామం వద్ద వాహనాల తనిఖీ సమయంలో అనుమానాస్పదంగా, పొంతనలేని సమాధానాలు చెబుతున్న విజయవాడ ఇబ్రహీంపట్నంకు చెందిన కె.మాల్యాద్రి అలియాస్ వెంకటేశ్వర్లు, కె.సుబ్బమ్మ అలియాస్ సుభాషిణి, కె.కిశోర్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించడంతో నేరం అంగీకరించారని శాలిగౌరారం సీఐ కొండల్‌రెడ్డి ఎస్సై డి.సైదులు తెలిపారు. వారి నుంచి రూ.50వేలు, ఒక ఆటో, ద్విచక్రవాహనం, నకిలీ బంగారు నల్లపూసల గుండ్లను స్వాధీనం చేసుకున్నామని, నిందితులను కోర్టులో హాజరు పర్చామన్నారు. హెడ్‌కానిస్టేబుల్ నసీరోద్దీన్, పీసీలు పాల్గొన్నారు.

కుక్కలున్నాయ్ జాగ్రత్త..!

విస్సన్నపేట, న్యూస్‌టుడే: వీధి కుక్కలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. వీధుల్లోని రోడ్ల వెంట నడవాలంటే మహిళలు, వృద్ధులు, విద్యార్థులు వణుకుతున్నారు. మండల కేంద్రం విస్సన్నపేటలోని బస్టాండు సెంటర్ నుంచి ఎ.కొండూరు, పుట్రేల, రెడ్డిగూడెం, నూజివీడు రోడ్లు, ప్రధాన దేవాలయాలు, చికెన్ సెంటర్లు, మటన్ దుకాణాల ప్రాంతాల్లో శునకాల సంచారం అధికమవడంతో ఆయా ప్రాంతవాసులు బయటికి వచ్చేందుకు భయపడుతున్నారు. ఇప్పటికే వీటి బారినపడి 20 మంది ఆసుపత్రి పాలయ్యారంటే బెడద ఏ స్థాయిలో ఉందో తెలుస్తోంది.

విస్సన్నపేటలో...

ఒకేరోజు ఐదుగురిని కరిచి..

ఎన్టీఆర్ కాలనీలో కొందరు వేట కుక్కలను పెంచుతున్నారని వాటిని అదుపు చేయకపోవటంతో ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు చెబుతున్నారు. మంగళవారం ఒక్క రోజే ఐదుగురిని కరవడంతో కాలనీలో అలజడి మొదలైంది. పిల్లలు, వృద్ధుల రక్షణ కోసం పనులు మానుకుని ఇంటిపట్టునే ఉండాల్సి వస్తుందని వారు చెబుతున్నారు. సంబంధిత మండల, పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఆవులు, గేదెలు, జీవాలు (మేకలు, గొర్రెలు)పై కూడా దాడి చేసి కరవడం వల్ల ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తోందని సంబంధిత యజమానులు చెబుతున్నారు.

యజమానులకు నోటీసులు ఇచ్చాం - ఎంపీడీవో చేకు చిన్న రాట్నాలు పంచాయతీ అధికారుల సమక్షంలో సంబంధిత వేట కుక్కల యజమానులకు నోటీసులు ఇచ్చాం. అదుపులో పెట్టకపోతే వాటిని స్వాధీనం చేసుకుని బ్లూ క్రాస్ ఆఫ్ ఇండియా జంతు సంరక్షణ కేంద్రానికి తరలిస్తాం.

విధుల్లో చేరిన పీఏసీఎస్ ఉద్యోగులు

గంపలగూడెం, న్యూస్‌టుడే: ప్రభుత్వం సమస్యలు పరిష్కరించిన నేపథ్యంలో నియోజకవర్గంలోని పీఏసీఎస్ ఉద్యోగులు నిరవధిక సమ్మెను విరమించి బుధవారం విధుల్లో చేరారు. సహకార సంఘాల్లో రైతులకు అందించాల్సిన సేవలు ప్రారంభించారు. మంగళవారం రాత్రి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుతో జరిగిన చర్చలు సఫలమయ్యాయని పీఏసీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జేఏసీ నాయకుడు బొల్లినేని రఘురామ్ బుధవారం తెలిపారు. గ్రాట్యూటీ, వేతనం, ఆరోగ్య బీమా పరిష్కరించగా మరికొన్ని సమస్యల పరిష్కారానికి హై లెవల్ కమిటీకి బాధ్యతలు అప్పగించారన్నారు. సానుకూలంగా స్పందించి పరిష్కారానికి చొరవ చూపిన సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్ తదితరులకు అభినందనలు తెలిపారు.

తిరువూరు వైకాపా నేతలు తెదేపాలో చేరిక

పటమట, న్యూస్‌టుడే: తిరువూరు నియోజకవర్గానికి చెందిన వైకాపా నేతలు కొందరు తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. తెదేపా తిరువూరు పట్టణ అధ్యక్షుడు మల్లెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తిరువూరుకు చెందిన వైకాపా రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి రామడుగు రామకోట చారి, గీతం స్కూల్ కరస్పాండెంట్ గీతమ్స్ చారి ఎంపీ శివనాథ్ సమక్షంలో తెదేపాలో చేరారు. బుధవారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో వారికి ఎంపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెదేపా బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. నాయకులు కందిమళ్ల శ్రీనివాసరావు, మాదల హరిచరణ్, మోదుగ వెంకటేశ్వరరావు, యండ్రాతి కిరణ్, తుళ్లూరి అనిల్, తాళ్లూరి వెంకటేశ్వరరావు, చిన్న జమలయ్య, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

మహారాజశ్రీ రెండవ అదనపు జిల్లా కోర్టు, విజయవాడ
A.S.No.9/2026

Between:
Kovvuri Venkata Ravanamma ... **Appellant**
And
1) Kovvuri Karthikeya,
2) Kovvuri Shasank Bhuvan Sai ... **Respondents**

పై నంబరు గల దావాలో నా క్లయింటు కొవ్వూరి వెంకట రవణమ్మ W/o K.శ్రీనివాసరావు, నివాసం చిట్టినగర్, కలరా హాస్పిటల్ వెనుక, విజయవాడ గారి సూచనల మేరకు సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా.. షాబాదు గ్రామం, జక్కంపూడి గ్రామ పంచాయితీ, RS.No. 27/2Aలో గల య. 1-25 ట్లు క్రింది షెడ్యూల్ దాఖలా పొలం నా క్లయింటు స్వాధీనంలో ఉన్నది. ఇట్టి స్థితిలో నా క్లయింటు ప్రతివాదులపై Cancellation of Gift Deed కొరకు 7 వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, విజయవాడలో O.S.No. 147/2023 దాఖలు చేసి అందులో A.S.No. 9/2026 పై నంబరు కోర్టులో ఈ దావా ఇంకా విచారణలో ఉన్నది.

పై దావా విచారణలో ఉండగానే ప్రతివాదులు మరియు వారి తల్లి గారు (K.శిరీష) ఈ దావాలో గల క్రింది షెడ్యూలు దాఖలా పొలమును అక్రమంగా అమ్ముటకు ప్రయత్నం చేయుచున్నట్లు తెలిసినది. పై దావా పూర్తి అయ్యేవరకు క్రింది షెడ్యూల్ పొలము ఏ విధమైన అన్యాక్రాంతములు చేయుటకు వీలు కాదు. అయినను ఎవరైనా పై వారిలో క్రింది షెడ్యూలు దాఖలా పొలం విషయంలో ఎటువంటి ట్రాన్సాక్షన్స్, లావాదేవీలు కుదుర్చుకున్ననూ అవి చెల్లవు. అంతేకాక అట్టి వారిపై నా క్లయింటు తీసుకోబోవు సకల చట్టపరమైన చర్యలకు బాధ్యత వహించగలరని తెలియజేయుచున్నాను.

షెడ్యూలు: కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ వారి పరిధిలో చేరిన నున్న సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాకా, విజయవాడ రూరల్ మండలం, జక్కంపూడి గ్రామ పంచాయితీ ఏరియా, షాబాదు గ్రామము R.S.No. 27/2A దాఖలా య. 1-25 ట్లు స్థిరాస్తి శేరి మెరక భూమికి **హద్దులు. తూర్పు:** పాముల కాలువ. **దక్షిణం:** పాలడుగు వాణి గారి భూమి. **పడమర:** సర్కారు భూమి. **ఉత్తరం:** బత్తుల వసంతరావు గారి భూమి. కావున గమనించగలరు.

ఇట్లు : **పొట్నూరి చంద్రశేఖర్,** B.A., B.L., అడ్వకేట్,
డోర్ నెం. 4-29-9, తన్నీరుపేట, చిట్టినగర్, విజయవాడ-1, సెల్: 88855 61984

విజయవాడ తూర్పు

నిత్యావసర సరకుల అందజేత

పటమట, న్యూస్‌టుడే: నియోజకవర్గ పరిధిలోని అయ్యప్పనగర్, గణేష్ రోడ్‌లో తెదేపా యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్ పర్యటించారు. వృద్ధ దంపతులు మారెడ్డి పిచ్చిరెడ్డి, తులసమ్మకు నెలకు సరిపడా నిత్యావసర సరకులు, బియ్యం ఉచితంగా అందజేశారు. ఖర్చుల కోసం రూ.1000 నగదు సాయం చేశారు. అనంతరం భూగర్భ డ్రైనేజీలో పూడికతీత పనులను కార్పొరేటర్ పొట్లూరి సాయిబాబుతో కలిసి పరిశీలించారు. నాయకులు అబ్దుల్ కరీం, మేదరమెట్ల నారాయణ, సాయన బుజ్జి, ఇబ్రహీం, బొర్రా బాలు, పఠాన్ హయత్ ఖాన్ పాల్గొన్నారు.

సాంకేతిక కోర్సులతో ఉద్యోగావకాశాలు

కరెన్సీనగర్: పదో తరగతి పూర్తి చేసిన తర్వాత సాంకేతిక కోర్సులు చదవడం వల్ల విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు అన్నారు. రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ ఆదేశాల మేరకు, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ విజయసారధి పర్యవేక్షణలో అధ్యాపకులు విజయవాడ, పరిసర గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పాలిసెట్-2026, పాలిటెక్నిక్‌లో ట్రేడ్‌ల గురించి అవగాహన కల్పించారు. పాలిటెక్నిక్ తృతీయ సంవత్సరం చదువుతుండగానే ఇంటర్వ్యూల్లో పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కరెన్సీనగర్ : 80085 74652

స్పందన: నాలుగో డివిజన్ గుణదల కనకదుర్గ గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ ప్రైడ్ మాధవ్ సమీపంలో భూగర్భ డ్రైనేజీ పొంగుతోందని స్థానిక నివాసి మన్నె కృష్ణ మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో పూడిక తీయించారు. ☛ 3వ డివిజన్ గుణదల మైత్రి నగర్ ప్రాంతంలో దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానిక నివాసి రాజు మేమున్నాం... మీకు తోడుగా ద్వారా మలేరియా అధికారి శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో దోమల మందులు చల్లించారు. ☛ 3వ డివిజన్ నాగార్జుననగర్ 3-9/135ఏ విద్యుత్తు స్తంభానికి ఉన్న దీపం వెలగడం లేదని స్థానిక నివాసి సీతారామయ్య మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు. **- న్యూస్‌టుడే, కరెన్సీనగర్**

ప్రజాప్రతినిధుల సహకారంతోనే క్రీడాంధ్ర సాధ్యం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ప్రజాప్రతినిధుల సహకారంతోనే క్రీడాంధ్రప్రదేశ్ సాధ్యమని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్-2026 సందర్భంగా బుధవారం ఆయన శాప్ కార్యాలయంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా క్రీడాభివృద్ధి జరగాలంటే స్థానిక శాసన సభ్యులు, శాసన మండలి సభ్యుల సహకారం అవసరమని అన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులకు గత ఏడాది నుంచి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. క్రీడా పోటీల్లో శాసనసభ్యులు పాల్గొన్న తర్వాత వారి నియోజకవర్గాల్లో క్రీడలను ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తున్నారని తెలిపారు. లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్‌లో గత ఏడాది కంటే ఈ సంవత్సరం పోటీ పెరిగిందని అన్నారు.

చెట్ల కొమ్మల తొలగింపు

కరెన్సీనగర్: 8వ డివిజన్ పాత 5వ నంబరు రూటు బస్ స్టాప్ సమీపంలోని ముసునూరి నారాయణరావు వీధిలో 8-272/14వ విద్యుత్తు స్తంభం చుట్టూ పెరిగిన చెట్ల కొమ్మలు అల్లుకుపోయాయి. 'దీపం ఉన్నా...వెలుతురు లేదు' శీర్షిక 'ఈనాడు'లో ఈ నెల 24న ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. స్తంభం చుట్టూ ఉన్న చెట్ల కొమ్మలు తొలగించారు. వెలుతురు వచ్చేలా చేశారు.

ఫేస్‌బుక్‌లో మహిళపై అసభ్య ప్రచారం

విజయవాడ నేరవార్తలు: నగర శివారు ప్రాంతానికి చెందిన ఒక మహిళపై 'ఫేస్‌బుక్'లో అసభ్య పదజాలంతో దూషిస్తున్న వ్యక్తిపై విజయవాడ సైబర్ క్రైం పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. ఫేస్‌బుక్‌లో ఆ మహిళ ఫొటోలు పెట్టి జుగుప్సాకరమైన రీతిలో దుష్ప్రచారం చేస్తున్నారు. బాధితురాలి కుటుంబం తీవ్రమైన మనోవేదనకు గురైంది. మహిళ వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తున్న సదరు వ్యక్తిపై సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాలకుల చొరవ.. ప్రజలకు తోవ

పటమట లంక - పకీర్‌గూడెం అనుసంధాన రహదారి అభివృద్ధికి అడుగులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

పటమట లంక - పకీర్‌గూడెం అనుసంధాన రహదారి కొద్ది రోజుల్లో అందుబాటులోకి రానుంది. ప్రజలు కొన్నేళ్ల నుంచి ఎదుర్కొంటున్న సమస్య త్వరలో పరిష్కారం కానుంది. రెండు ప్రాంతాలను కలుపుతూ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. పనులు త్వరలో ప్రారంభిస్తారు.

● ఆ రెండు ప్రాంతాల మధ్య నుంచి చెన్నై - కోల్‌కతా జాతీయ రహదారి వెళ్తోంది. రెండు చోట్ల సుమారు 40 వేల మంది నివసిస్తున్నారు. బెంజి సర్కిల్‌లో ట్రాఫిక్ రద్దీ సమస్య పరిష్కారానికి తొలుత ఓ ప్లైవంతెన నిర్మించారు. ఆయా ప్రాంతాల ప్రజలు రాకపోకలు సాగించడానికి అండర్‌పాస్ ఏర్పాటు చేశారు. కొన్నేళ్ల తరువాత రెండో ప్లైవంతెన నిర్మించారు. దానికి అండర్‌పాస్ ఇవ్వలేదు. ప్రజాప్రతినిధులు, జాతీయ రహదారుల అధికారులను స్థానికులు కలిసి విన్నవించినా ఫలితం లేకపోయింది. ఫలితంగా ప్రజలు బెంజి సర్కిల్ సిగ్నల్ దాటి రాకపోకలు కొనసాగిస్తూ.. తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాల బారిన పడిన ఘటనలూ ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు.

స్క్యూబ్రిడ్జి కింద నుంచి వాహనాల రాకపోకలు

త్వరలో పనులు ప్రారంభం

కూటమి ప్రభుత్వం వచ్చాక అనుసంధాన రహదారిపై కదలిక వచ్చింది. తాత్కాలికంగా స్క్యూబ్రిడ్జి కింద నుంచి ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. రహదారి ఇరుకు కావడం.. పక్కనే బందరు కాలువ ఉండడం వల్ల ప్రయాణం ప్రమాదకరంగా మారింది. రెండు వైపులా మట్టి గుట్టలు ఉన్నాయి. కాలువకు నీరు వదిలితే పైకి వస్తున్న నేపథ్యంలో ద్విచక్రవాహనాలు, పాదచారులే ప్రయాణిస్తున్నారు.

● స్క్యూబ్రిడ్జి కింద నుంచి పకీర్‌గూడెం సర్వీస్ రహదారి వరకు రూ.1.50 కోట్లతో 40 అడుగుల మేర రహదారి విస్తరించి అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. కాలువ కట్టపై అడ్డుగా ఉన్న ఇళ్లు ఖాళీ చేయించారు. బందరు కాలువ నుంచి నీరు పైకి రాకుండా రిటైనింగ్ వాల్ నిర్మిస్తారు. టెండర్ కూడా పూర్తయింది. కొద్ది రోజుల్లో పనులు ప్రారంభిస్తారు.

ఇబ్బందులు తొలగిపోతాయి

పటమట లంక - పకీర్‌గూడెం పక్కపక్కనే ఉంటాయి. బెంజ్ సర్కిల్ రెండో ప్లైవంతెనకు అండర్ పాస్ నిర్మించ లేదు. అప్పటి నుంచి ఆ ప్రాంతాల ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. సమస్య పరిష్కారానికి రూ.కోటిన్నరతో స్క్యూబ్రిడ్జి కింద కాలువ పక్కన రక్షణ గోడ ఏర్పాటు, నలభై అడుగుల రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకున్నాం. **- గద్దె రామ్మోహన్, ఎమ్మెల్యే**

నేతాజీ వంతెన వద్ద సబ్‌వే నిర్మించండి

ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు, స్థానికులు

కృష్ణలంక, న్యూస్‌టుడే: రాణిగారితోట ప్రాంత ప్రజలు జాతీయ రహదారి దాటేందుకు నేతాజీ వంతెన వద్ద సబ్‌వే నిర్మించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనేపూడి కాశీనాథ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాణిగారితోట ఎన్‌హెచ్ కార్యాలయం వద్ద సీపీఎం నాయకులు బుధవారం ధర్నా నిర్వహించారు. కాశీనాథ్ మాట్లాడుతూ.. రాణిగారితోటకు చెందిన సుమారు 60 వేల కుటుంబాలు ఎనిమిదేళ్లుగా రహదారి దాటేందుకు ఇబ్బందులు పడుతున్నాయని చెప్పారు. రాణిగారితోటని ఒక వైపు నది, మూడు వైపులా రహదారులతో దిగ్బంధనం చేసినందున స్థానికులు బయటకు వెళ్లాలంటే అష్టకష్టాలు పడుతున్నారని పేర్కొన్నారు. సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే రామ్మోహన్ హామీ ఇచ్చి ఎనిమిదేళ్లు గడుస్తున్నా.. ఫలితం లేదని అన్నారు. రానున్న రెండు మాసాల్లో సబ్‌వే నిర్మాణం ప్రారంభించకుంటే స్థానికులతో వెళ్లి ఎమ్మెల్యే కార్యాలయంలో బైఠాయిస్తానని హెచ్చరించారు. తక్షణమే ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. నాయకులు పుప్పాల కృష్ణ, తమ్మిన చంద్రశేఖర్, బి.చిన్నారావు, కె.రమణ, డి.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయం

అతిథులతో శిక్షణ తీసుకున్న మహిళలు

విజయవాడ సిటీ: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో వివిధ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ప్రోత్సహిస్తున్నామని అలీప్ ప్రతినిధి కె.కనకదుర్గ అన్నారు. అసోసియేషన్ ఆఫ్ లేడీ ఆంత్రప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (అలీప్) ఆధ్వర్యంలో మహిళలకు నగరంలో రెండు వారాల పాటు ఆంత్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్‌పై నిర్వహించిన శిక్షణ బుధవారంతో ముగిసింది. శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ధ్రువపత్రాలు అందజేశారు.

తిరువూరు వైకాపా నేతలు తెదేపాలో చేరిక

పటమట, న్యూస్‌టుడే: తిరువూరు నియోజకవర్గానికి చెందిన వైకాపా నేతలు కొందరు తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. తెదేపా తిరువూరు ఇన్‌ఛార్జి మల్లెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తిరువూరుకు చెందిన వైకాపా బీసీ సెల్ కార్యదర్శి రామదుగు రామకోటి దారి, గీతం స్కూల్ కరస్పాండెంట్ గీతమ్మ దారి ఎంపీ కేశినేని శివనాథ్ సమక్షంలో తెదేపాలో చేరారు. బుధవారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో వారికి ఎంపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెదేపా బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. నాయకులు కందిమళ్ల శ్రీనివాసరావు, మాదల హరీనాథ్, మోదుగు వెంకటేశ్వరరావు, యంద్రాతి కిరణ్, తుమ్మల అనిల్, తాళ్లూరి వెంకటేశ్వరరావు, చిన్న జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

శివనాథ్‌ను కలిసిన ఎంపీ నాగరాజు

కర్నూలు ఎంపీకి జ్ఞాపిక అందజేస్తున్న శివనాథ్, వెంకన్న

పటమట, న్యూస్‌టుడే: కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు బుధవారం నగరంలోని గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఎంపీ కేశినేని శివనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. నాగరాజును మాజీ ఎమ్మెల్యే బుద్దా వెంకన్నతో కలిసి శివనాథ్ సత్కరించి కొండపల్లి బొమ్మ బహూకరించారు. రాష్ట్ర రాజకీయాలపై చర్చించుకున్నారు.

కష్టపడితేనే లక్ష్యానికి చేరువ

బహుమతులు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపల్ తదితరులు

లబ్బీపేట(విజయవాడ సిటీ): ప్రతి విద్యార్థి కష్టపడి చదవడం, నైపుణ్యాలను పెంపొందించుకోవడం, పోటీ పరీక్షలకు అనుగుణంగా సిద్ధమైతేనే లక్ష్యాన్ని చేరుకుంటారని ఆదిత్య సహ వ్యవస్థాపకులు చాంతి చందన అన్నారు. బుధవారం సిద్ధార్థ మహిళా కళాశాల కామర్స్, మేనేజ్‌మెంట్ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన కాంక్లేవ్-2కె26 కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రిన్సిపల్ ఎం.అనూరాధ, కామర్స్ విభాగాధిపతి జె.వసంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. క్విజ్, పోస్టర్‌మేకింగ్, యాడ్ మేకింగ్ తదితర పోటీల్లో వివిధ కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు.

ఔషధాల వినియోగంపై అవగాహన అవసరం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఔషధాల వినియోగంపై ప్రజలు సరైన అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ జి.లక్ష్మీశ సూచించారు. మందుల గడువు తేదీలను పరిశీలించి తీసుకోవాలన్నారు. వైద్యుల సూచనలు లేకుండా యాంటీబయోటిక్స్ వాడవద్దన్నారు. ఎవరికి వారు సొంతంగా మందులు వాడకూడదని, వైద్యులు సూచించిన విధంగా పూర్తి కోర్సు వాడాలని చెప్పారు. ఆయా అంశాలతోపాటు నాణ్యమైన జనరిక్ ఔషధాల ప్రోత్సాహంపై రూపొందించిన ప్రచార పత్రాలను నగరంలోని కలెక్టరేట్‌లో బుధవారం ఆయన ఆవిష్కరించి, మాట్లాడారు. డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ పి.శ్రీరామమూర్తి, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు కె.వి.భూపేష్, బి.గోపాలకృష్ణ, జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కార్యదర్శి డి.వి.ఆర్.సాయికుమార్, ఉపాధ్యక్షుడు కె.సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రచార పత్రాలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ తదితరులు

ధర వరలు

వంకాయలు-20/18, టమాటా-13, బెండ-20, పచ్చిమిర్చి-38, కాకర-30, బీర-26/24, క్యాలీఫ్లవర్-15/20, క్యాబేజీ-14, క్యారెట్-26, దొండ-27, బంగాళదుంప-21, ఉల్లిపాయలు-22, గోరుచిక్కుళ్లు-24, దోస-24, సొర-8/7, పొట్ల-25, అరటికాయ-5/6, చామదుంప-24, అల్లం-72, మునగ-10/8, ఆకు కూరలు (కట్ట)-2.50, కంద-40, బీట్ రూట్-24, కీరదోస-40, బీన్స్-52, క్యాప్సికమ్-58, చింతకాయలు-65, నిమ్మ (డజను)-36/48, కొత్తిమీర-5/10, పుదీనా-5/15, ముల్లంగి-8, పచ్చిమామిడి-20/25/30. **(నిన్నటివి). నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి. - న్యూస్‌టుడే, విజయవాడ రైతుబజారు**

మురుగు ఇలా... రాకపోకలు ఎలా?

జమ్మిచెట్టు రోడ్డు రద్దీగా ఉంటుంది. అలాంటి చోట మ్యాన్‌హోల్ పొంగి రహదారిపై ప్రవహిస్తోంది. రాకపోకలు కొనసాగించే ప్రజలు, వాహనదారులు అవస్థలు పడుతున్నారు. దుర్వాసన వస్తోందని స్థానికులు చెబుతున్నారు. గత కొద్ది రోజుల నుంచి మురుగు వస్తున్నా.. పట్టించుకోవడం లేదని, అధికారులు స్పందించాలని కోరుతున్నారు. **- మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే**

వ్యర్థాల గుట్ట.. తొలగించక అవస్థ

ఆటోనగర్‌లో పారిశుద్ధ్యం అత్యంత అధ్వానంగా ఉంది. అగ్నిమాపక కేంద్రం రోడ్డులో చెత్త గుట్టలు గుట్టలుగా పేరుకుపోయింది. ఎప్పటికప్పుడు తొలగించకపోవడం వల్ల గాలికి ఆ ప్రాంతమంతా చెత్తతో చిందరవందరగా మారుతోందని చెబుతున్నారు. ఐలా అధికారులు వెంటనే స్పందించి వ్యర్థాలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు. **- ఆటోనగర్, న్యూస్‌టుడే**

చెత్తతో నిండిన కాలువ

ఆటోనగర్‌లోని ఇండస్ట్రియల్ ఎస్టేట్ మూడో రోడ్డులోని కాలువలో పూడిక తీయడం లేదు. వ్యర్థాలతో మూసుకుపోయింది. మురుగు పారడం లేదు. దుర్వాసన వెదజల్లుతోంది. దోమల వ్యాప్తి అధికంగా ఉందని, చీకటి పడితే ఉండలేకపోతున్నామని కార్మికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఐలా అధికారులు స్పందించి మురుగు పారేలా చూడాలని కోరుతున్నారు. **- ఆటోనగర్, న్యూస్‌టుడే**

రెండు వైపులా వాహనాలు నిలిపితే ఎలా?

కృష్ణలంక నెహ్రూ నగర్ డొంక రోడ్డు మొదలు రాణిగారి తోట సబ్‌వే వరకు సర్వీసు రోడ్డుపై ఇరువైపులా పెద్ద సంఖ్యలో వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. ఫలితంగా ఇతర వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- కృష్ణలంక, న్యూస్‌టుడే**

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

19వ డివిజన్ బృందావన కాలనీలోని సింధు భవన్ ప్రధాన రహదారిపై మ్యాన్‌హోల్ ప్రమాదకరంగా మారింది. రోడ్డు కంటే దిగువకు ఉంది. ద్విచక్ర వాహనదారులు రాత్రి పూట గమనించక ప్రమాదాల బారిన పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. రాకపోకలకు ఇబ్బందిగా ఉందంటున్నారు. నగర పాలక సంస్థ అధికారులు వెంటనే స్పందించి మ్యాన్ హోల్‌ని రహదారికి సమాంతరంగా ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. **- లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే**

శాస్త్రీయ విలువల మిళితం.. 'బయో మార్గతార'

పుస్తకంతో ప్రిన్సిపల్ మిల్కియోర్ విద్యార్థులు తదితరులు

కరెన్సీనగర్: ఆంధ్రా లయోల కళాశాల బయో టెక్నాలజీ విద్యార్థులు సాయి సుదీప్ కుమార్ దాస్, రుద్రాణి చందా దాస్ రచించిన 'బయో మార్గతార' పుస్తకం ఆధునిక డిమాండ్లతో శాస్త్రీయ విలువలను మిళితం చేస్తుందని ప్రిన్సిపల్ ఫాదర్ మిల్కియోర్ అన్నారు. పుస్తకాన్ని ప్రచురించి అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. పుస్తకం లైఫ్ సైన్స్ విద్యార్థులు, పరిశోధకులకు మార్గనిర్దేశనం చేస్తుందని అన్నారు. ఇది కళాశాలకు గర్వకారణమని కరస్పాండెంట్ ఫాదర్ రెక్స్ ఏంజిలో ప్రశంసించారు.

జేఈఈ మెయిన్‌లో ప్రతిభ



రాణించిన విద్యార్థినులతో ఎండీ శారదదేవి, జీఎం జీవీ రావు

విజయవాడ సిటీ: జేఈఈ మెయిన్ (బీఆర్క్) పరీక్షా ఫలితాల్లో మొగల్రాజపురంలోని శారద విద్యా సంస్థల్లో సీనియర్ ఇంటర్ (ఎంపీసీ) చదువుతున్న వి.శరణ్య అశ్విని 99.95, షేక్ ఫజా 99.43 పర్సంటైల్ సాధించారని మేనేజింగ్ డైరెక్టర్ వై.శారదాదేవి, జీఎం జి.వి.రావు తెలిపారు. రాష్ట్రంలోనే శరణ్య అత్యధిక పర్సంటైల్ సాధించినట్లు ఆమె పేర్కొన్నారు. చక్కని ప్రణాళికతో మారుతున్న పాఠ్యాంశాలకు అనుగుణంగా బోధించడమే విజయానికి కారణమని తెలిపారు.

27న ఎస్సీ కమిషన్ సమీక్షా సమావేశం

గంపలగూడెం, న్యూస్‌టుడే: ఈ నెల 27 శుక్రవారం విజయవాడలోని కలెక్టరేట్‌లో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ తెలిపారు. దళితుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యంగా ఉన్నందున జిల్లాలో వారికోసం చేపట్టిన కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై చర్చిస్తామన్నారు. బుధవారం మండలంలోని అమ్మిరెడ్డిగూడెం వచ్చిన సందర్భంగా ఆయన న్యూస్‌టుడేతో మాట్లాడారు. శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కలెక్టరేట్‌లో ఎస్సీల సమస్యలపై అర్జీలు స్వీకరిస్తామన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం వరకు కలెక్టర్, సీపీతో సమస్యల పరిష్కారంపై సమీక్ష నిర్వహిస్తామన్నారు.

స్ట్రెచర్ల కొరత.. రోగుల కలత

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే

చిట్టినగర్‌కు చెందిన కన్నాకుమారి గుండె సమస్యతో ఆసుపత్రికి వచ్చారు. ఆమెను చక్రాల కుర్చీపై వైద్యుడి వద్దకు తీసుకెళ్లే సిబ్బంది లేరు. ఆమెను వైద్యుడి వద్దకు చేర్చేందుకు కుమారుడు రెండున్నర గంటల పాటు వేచి చూశారు. బీ బ్లాక్‌లోని చక్రాల కుర్చీ తీసుకురావడానికి వెళ్లిన ఆయన అక్కడ ఆధార్ కార్డు తాకట్టు పెట్టారు. చక్రాల కుర్చీపై తల్లిని కూర్చోబెట్టి ఆయనే స్వయంగా తోసుకుంటూ వైద్యుడి వద్దకు తీసుకెళ్లారు. ఇదీ విజయవాడ కొత్త ప్రభుత్వ ఆసుపత్రిలో దుస్థితి. ఎటుచూసినా రోగిని వారి బంధువులు స్ట్రెచర్లు, చక్రాల కుర్చీలపై తీసుకెళ్లే దృశ్యాలే కనిపిస్తాయి.

సిబ్బంది లేక రోగిని వైద్యానికి తీసుకెళ్తున్న బంధువు

☛ 2024-2025 ఏడాదిలో ఆసుపత్రికి 7,29,753 మంది ఓపీగా వచ్చారు. వారిలో ఐపీగా 53,769 మంది చేరారు. వారిలో చాలా మందికి చక్రాల కుర్చీలు, స్ట్రెచర్లు అవసరం. కానీ అక్కడున్నవి 20 నుంచి 30లోపే. సిబ్బందితో పాటు వాటి కొరత కూడా వేధిస్తోంది. ఉన్నతాధికారులు తమకు పట్టనట్టు వ్యవహరిస్తున్నారని రోగుల బంధువులు వాపోతున్నారు.

పట్టించుకొనే వారేరీ? ఆసుపత్రిలో సుమారు 19 వైద్య విభాగాలున్నాయి. ఒక్కో విభాగానికి కనీసం పది మంది సిబ్బందితో పాటు 20 వరకు చక్రాల కుర్చీలు, స్ట్రెచర్లు ఉండాలి. కానీ ఆసుపత్రి వ్యాప్తంగా ఉన్నవే తక్కువే. సిబ్బంది అయితే కేవలం 12 మందే ఉన్నారు. వారు కూడా ఎప్పుడు ఎక్కడుంటారో తెలియని పరిస్థితి. వారి కోసం వార్డుల్లో స్టాఫ్‌నర్సులు, వైద్యులు ఫోన్లు చేసినా స్పందించిన దాఖలాలు తక్కువని చెబుతున్నారు. ఆసుపత్రి మొత్తానికి సుమారు 120 మంది ఎఫ్ఎన్ఓ, ఎంఎన్ఓల అవసరం ఉంది. కానీ వారి నియామకం గురించి ఆలోచించే వారే లేకుండా పోయారు. ☛ చక్రాల కుర్చీలు, స్ట్రెచర్ల కోసం రోగి బంధువులు గంటల తరబడి నిరీక్షించాల్సిందే. సిబ్బంది లేకపోవడంతో బంధువులే రోగిని వార్డులకు, ఎక్స్‌రేలకు తీసుకెళ్తున్నారు. తీసుకున్న స్ట్రెచర్ లేదా చక్రాల కుర్చీ తిరిగి ఇచ్చే వరకు సంబంధిత వ్యక్తి ఆధార్‌కార్డు ఇవ్వడు. అది నిబంధనలకు విరుద్ధమైనా.. ఏదో ఒక ఆధారం ఇచ్చి స్ట్రెచర్ తీసుకెళ్లాలని సిబ్బంది చెబుతున్న నేపథ్యంలో చేసేది లేక ఆధార్ కార్డులు ఇస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని రోగులు కోరుతున్నారు.

పురమిత్ర యాప్‌పై అవగాహన అవసరం

కృష్ణలంక, న్యూస్‌టుడే: 'పుర మిత్ర' యాప్‌తో ప్రజలు ఇంటి నుంచే సమస్యలపై ఫిర్యాదు చేయడంతో పాటు పన్ను చెల్లింపు తదితర సేవలు పొందవచ్చని వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. అధికారులతో బుధవారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ.. యాప్ గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించాలని సూచించారు. యాప్‌ను ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. దీని ద్వారా 122 పురపాలక సేవలు పొందవచ్చని వివరించారు. సమస్యలపై ఫొటోలు కూడా అప్‌లోడ్ చేయవచ్చని తెలిపారు. సమస్యల పరిష్కార స్థితిని కూడా తెలుసుకోవచ్చని అన్నారు. వచ్చే వారం నుంచి స్వర్ణ వార్డు సచివాలయాల వారీగా ప్రజలకు యాప్ డౌన్‌లోడ్, వినియోగంపై అవగాహన కల్పించనున్నట్లు కమిషనర్ వివరించారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

విద్యాధరపురం, న్యూస్‌టుడే: అగ్నిప్రమాదాల నివారణ నిబంధనలను దుకాణదారులు తప్పనిసరిగా పాటించాలని నగరపాలక సంస్థ అధికారులు పేర్కొన్నారు. పంజా సెంటరులో నగరపాలక సంస్థ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి పర్యవేక్షణలో బుధవారం అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి మాట్లాడుతూ.. హలీమ్ స్టాల్స్ నిర్వాహకులు స్టాండ్ బకెట్స్, నీళ్ల డ్రమ్ములు, ప్రతి దుకాణం వద్ద ఉండాలని చెప్పారు. ప్రతి ఒక్కరికి అగ్నిప్రమాదాల నివారణ యంత్రాలపై అవగాహన ఉండాలన్నారు. దుకాణాల మధ్య దూరం తప్పనిసరిగా పాటించాలన్నారు. రాత్రి వేళల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

మంటలు ఆర్పే విధానాన్ని వివరిస్తున్న జిల్లా ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి తదితరులు

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ వద్ద విద్యార్థులు

క్షేత్ర పర్యటనలతో ఆవిష్కరణలపై ఆసక్తి

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : సిద్ధార్థ ఫార్మసీ కళాశాల విద్యార్థులు బుధవారం అమరావతిలోని రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌ను సందర్శించారు. వివిధ ప్రాజెక్టులు, స్టార్టప్‌ల గురించి నిపుణులు విద్యార్థులకు వివరించారు. క్షేత్ర స్థాయి సందర్శనల వల్ల విద్యార్థులకు నూతన ఆవిష్కరణలపై ఆసక్తి పెరుగుతుందని ప్రిన్సిపల్ ఆచంటి సునీత తెలిపారు.

సౌర విద్యుత్తుతో డబ్బు.. ఇంధన వనరుల ఆదా

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : గృహాల్లో సౌర విద్యుత్తు వినియోగం వల్ల డబ్బు, ఇంధన వనరులను ఆదా అవుతుందని కలెక్టర్ జి.లక్ష్మీశ పేర్కొన్నారు. రాయితీతో కూడిన పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. నగరంలోని కలెక్టరేట్ ఇగ్నైట్ సెల్‌లో బుధవారం సూర్య ఘర్ స్టాల్‌ను ఏర్పాటు చేయగా.. ఆయన పరిశీలించారు.

శాసనసభ సమావేశాల వీక్షణ

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: యువత రాజకీయాల పట్ల ఆసక్తి పెంపొందించుకొని ఉత్తమ నాయకులుగా ఎదగాలని శాసనసభ్యుడు గద్దె రామ్మోహన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసన సభ సమావేశాలను ప్రత్యక్షంగా చూసేందుకు వచ్చిన లయోల కళాశాల విద్యార్థులతో శాసన సభ ప్రాంగణంలో ఆయన ముచ్చటించారు. గద్దె మాట్లాడుతూ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం నుంచి 50 మంది డిగ్రీ విద్యార్థులు విలువలతో కూడిన శాసనసభ సమావేశాన్ని చూశారని, అది వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమానికి అంకురార్పణ చేసిన స్పీకర్, విద్యాశాఖ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. అధ్యాపకుడు శామ్యూల్ దయాకర్ మాట్లాడుతూ.. తమ విద్యార్థులకు శాసనసభ కార్యకలాపాలపై ప్రత్యక్ష అవగాహన కలిగించడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమైందని అన్నారు.

విద్యార్థులతో ఎమ్మెల్యే రామ్మోహన్, శామ్యూల్ దయాకర్

ప్రాపర్టీ వేలం ప్రకటన

శ్రీయుత గౌరవనీయ విజయవాడ 6వ సీనియర్ సివిల్ జడ్జి కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము

ఎఫ్.డి.పి. 7/2023 ఇన్ ఓ.యస్.నెం. 371/2011

Between:
Vallabhaneni Kameswara Rao ...Petitioner
And
Vallabhaneni Sabari and 10 others ...Respondents

పౌర ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది...

పైన ఉదహరించిన ఫైనల్ డిక్రీ పిటీషన్ నెంబరు నందు వివరింపబడిన మరియు ఈ దిగువ షెడ్యూల్ నందు గల 210.9 చ.గ.ల స్థలము మరియు సదరు స్థలము నందు నిర్మించబడిన ఆర్.సి.సి. బిల్డింగ్‌తో సహా ది. 10-03-2026వ తేదీన శ్రీయుత గౌరవనీయ కోర్టువారి సమక్షమునందు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల సమయము నందు సదరు ప్రోపర్టీ యొక్క వేలం నిర్వహించబడును.

కావున ఎవరైనను సదరు వేలంపాట నందు పాల్గొనదలచినవారు ఆ రోజున వేలం పాటలో పాల్గొని వేలంపాట నిర్వహణలో స్థలము, బిల్డింగ్‌తో సహా పాడుకొనవచ్చును. కాబట్టి ఈ విషయము ప్రజలకు ఈ పేపర్ ప్రకటన ద్వారా వెలువరించడమైనది. తుది నిర్ణయం కోర్టువారిదే.

వేలంపాట ప్రాపర్టీ షెడ్యూల్: The total extent of the property is 210.9 Sq. yards, including of 3 portions RCC ground floor D.No. 40-20/2-42A, previous D.No.41-1/6-49, situated at Vivekananda Road, Gowthami Nagar, 2nd Line, R.S.No. 361, 361 NTS, Krishna Lanka, Vijayawada, within the limits of Patamata Sub Registrar, Krishna District, Now NTR District, having within in the following **Bounded: East:** Muncipal Road, **South:** Property of others, **West:** Property of others, **North:** Property of others.

Market Value as per valuation Certificate, per 1 Square Yard is of Rs. 43,000/- RCC Construction. per 1 Square Feet. Rs. 1490/-

DHR Value: NIL, Amin Value: NIL

వేలం జరుపబడు తేది : 10-03-2026, ఉ. 10.30 గం.ల నుండి సాయంత్రం 5.00 గం.ల వరకు, **Next Hearing: 24-03-2026**

(By Order at Contact)

M. VASANTHA KUMAR, K. DILIP, M.JAHNAVI

Advocates, #No.28, Veerapaneni Plaza, Patamata, Vijayawada-10, NTR District. Cell No. 99482 83113, 83417 14323.

Vijayawada Dt. 24-02-2026

(c) eenadu

వేణుగోపాలస్వామికి ప్రత్యేక పూజలు

అలంకరణలో స్వామివారు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని వేణుగోపాలస్వామి మందిరంలో కృష్ణభగవాన్‌కు బుధవారం విశేష పూజలు నిర్వహించారు. పాల్గుణ మాసం తిరువోణనక్షత్రం సందర్భంగా స్వామివారికి పాలు, తేనె, పండ్ల రసాలు, వివిధ సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో మహిళలు విష్ణు సహస్రనామ పారాయణం చేశారు.

నందిగామ

• నందిగామ • జగ్గయ్యపేట

నందిగామ ఏసీపీ తిలక్ బాధ్యతల స్వీకరణ

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ ఏసీపీగా బాలగంగాధరతిలక్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల ఆయన్ను సీఐడీ విభాగానికి అటాచ్ చేశారు. తిరిగి ఏసీపీగా ఆయన విధుల్లో చేరారు.

నేడు చిన్న తిరునాళ్లపై సమావేశం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలు తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్లపై 26న ఉదయం 10 గంటలకు వివిధ శాఖల అధికారులతో నందిగామ ఆర్డీవో బాలకృష్ణ అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహిస్తామని ఆలయ ఈవో మహేశ్వర రెడ్డి బుధవారం తెలిపారు. వేడుకల్లో భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై చర్చిస్తామని అన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

? పట్టణంలోని సత్యనారాయణపురంలో పలుచోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి సమయంలో ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి. - స్థానికులు

✔ వెంటనే సిబ్బందితో మరమ్మతులు చేయిస్తాం.

? పట్టణంలోని కొత్త వెంకటేశ్వరస్వామి వీధిలో డ్రైనేజీలు నిండి దుర్గంధం వెదజల్లుతోంది. దోమలతో ఇబ్బంది పడుతున్నాం. - స్థానికులు

✔ వెంటనే కాలువల్లో పూడిక తీయిస్తాం. ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తాం. - మున్సిపల్ కమిషనర్ వెంకటకృష్ణారావు - న్యూస్‌టుడే, జగ్గయ్యపేట గ్రామీణం

దుకాణాల్లో తహసీల్దారు తనిఖీలు

జుజ్జూరు(వీరులపాడు), న్యూస్‌టుడే: వీరులపాడు తహసీల్దారు పి. రవికుమార్ బుధవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో పాల కేంద్రాలు, దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జుజ్జూరులో కిరాణా దుకాణాలు, బెల్ట్ షాపులో తన సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు.

సుందరకాండ కథా గానం చేస్తున్న నారాయణమూర్తి, కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శిస్తున్న చిన్నారులు

వైభవంగా రామకోటి ఉత్సవాలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ రామాలయంలో రామకోటి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం గోదాకృష్ణుల కల్యాణాన్ని వెంకటసత్యనారాయణ గుప్తా, వెంకటనాగలక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామివారికి నూతన వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. నోరి నారాయణమూర్తి(తెనాలి) సుందరకాండ కథా గానం ఆకట్టుకుంది. భగవాన్ సత్యసాయిబాబా భజన సమాజం మహిళలు సంకీర్తనలు ఆలపించారు. గుంటుపల్లి త్రినాధాచారి శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి, భరతనాట్యం, జానపద నృత్యాలు ఆకట్టుకున్నాయి. గరుడ వైభవంపై వెంకటమురళీకృష్ణశర్మ(విజయవాడ) ఆధ్యాత్మిక ఉపన్యాసం ఆకట్టుకుంది. సీతారామ కల్యాణంపై వేదవతి భాగవతారిణి(ఒంగోలు) హరికథాగానం ఆద్యంతం భక్తిరసాన్ని పండించింది. సీతారామ నామ సంకీర్తన సంఘం అధ్యక్షుడు నాగేశ్వరరావు, కోశాధికారి నాగప్రభాకరరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

అడిగేదెవరు.. ఆపేదెవరు?

మునేరు నుంచి తెలంగాణకు ఇసుక అక్రమ రవాణా • చోద్యం చూస్తున్న అధికారులు

జగ్గయ్యపేట గ్రామీణం, వత్సవాయి, న్యూస్‌టుడే: మన రాష్ట్రంలో ఉచిత ఇసుక పథకం అక్రమార్కులకు వరంలా మారింది. ముఖ్యంగా ఈ పథకాన్ని తెలంగాణకు చెందిన వారు భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. ఇందుకు జగ్గయ్యపేట నియోజకవర్గం అడ్డాగా మారింది. కొంత మంది నాయకులు, అధికారుల అండతో కొంతకాలంగా ఇక్కడ నుంచి తెలంగాణకు భారీగా ఇసుక తరలిస్తున్నారు. ప్రధానంగా మునేరులో ఇసుకను ట్రాక్టర్లకు లోడు చేసుకుని తెలంగాణ సరిహద్దు గ్రామాల్లో డంపింగ్ చేసి అక్కడ నుంచి లారీలతో తరలిస్తున్నారు. ఈ తంతు మొత్తం రాత్రి సమయంలో జరుగుతోంది. రాత్రి సమయాల్లో ఇసుక డొంకదారుల గుండా తెలంగాణకు తరలిపోతోంది.

మల్కాపురం వద్ద ట్రాక్టర్‌తో తరలింపు

• కొరవడిన నిఘా: ఇసుక అక్రమ రవాణాపై పోలీసుల నిఘా కొరవడింది. గతంలో బృందాలుగా ఏర్పడి హడావుడి చేసినా ఇటీవల కాలంలో పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గతంలో పోలీసులు బూదవాడ, మల్కాపురం, అన్నవరం గ్రామాల సమీపంలో తెలంగాణకు తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసులు కూడా నమోదు చేశారు. కానీ ఇసుక అక్రమ రవాణా మాత్రం ఆగలేదు. ఇసుకను తెలంగాణలోని ఖమ్మం, కోదాడ, మేళ్లచెరువు తదితర ప్రాంతాలకు తరలిస్తున్నారు. తెలంగాణకు ఇసుకను అక్రమంగా తరలించడం వల్ల జగ్గయ్యపేట నియోజకవర్గంలో పలు నిర్మాణాలు చేసుకునే యజమానులు సమయానికి ఇసుక అందక తీవ్ర అవస్థలు పడుతున్నారు. స్థానిక నాయకుల అండతోనే తెలంగాణకు ఇసుక అక్రమంగా రవాణా జరుగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు.

నియోజకవర్గంలో రోజూ సుమారు 50 నుంచి 100 ట్రాక్టర్లతో ఇసుక రాత్రి తెలంగాణకు తరలిస్తున్నారు. అక్కడ డిమాండ్‌ను బట్టి రూ.7వేల నుంచి రూ.10 వేల వరకు అమ్ముతున్నారు. • వత్సవాయి, పోలంపల్లి ప్రాంతాలకు తెలంగాణకు, తాళ్లూరు మీదుగా మధిరకు ఇసుక అక్రమంగా తరలిస్తూ అక్కడ అధిక ధరలకు విక్రయిస్తున్నారు.

ప్రణాళికాబద్ధంగా చదివితే ఫలితం

గని ఆత్కూరు(కంచికచర్ల), న్యూస్‌టుడే: పరీక్షలు జీవితంలో ఒక భాగమని, అదే జీవితం కాదని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు మిరియాల వేణు కుమార్ అన్నారు. గని ఆత్కూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం వ్యక్తిత్వ వికాసంపై ప్రేరణ తరగతి నిర్వహించారు. ముందు నుంచి ప్రణాళికా బద్ధంగా చదవడం ద్వారా ఒత్తిడిని అధిగమించవచ్చని సూచించారు. ప్రతి నిత్యం చదవడం, రాయడం, చదివిన వాటిని పునశ్చరణ చేసుకోవడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. అనంతరం ఏకే కుమారను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓంకార్ సత్కరించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి తోడ్పడాలి

అందాల పోటీలకు తీసుకొచ్చిన లేగ దూడలతో రైతులు

అల్లూరు (వీరులపాడు), న్యూస్‌టుడే: ఆరోగ్యకర లేగ దూడలే పాడి పరిశ్రమ అభివృద్ధికి దోహదపడతాయని ఎన్టీఆర్ జిల్లా సంయుక్త సంచాలకులు హనుమంతరావు అన్నారు. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లేగ దూడల అందాల పోటీలు అల్లూరు గ్రామంలో బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జేడీ మాట్లాడుతూ 'నేటి లేగ దూడలే రేపటి పాడి పశువులు' అని, వాటిని సరైన యాజమాన్య పద్ధతుల్లో పెంచి పాడి పరిశ్రమ వృద్ధికి పశుపోషకులు తోడ్పడాలని సూచించారు. ఈ పోటీల్లో 51 దూడలు పాల్గొనగా మొదటి, ద్వితీయ, తృతీయ స్థానం పొందిన దూడల యజమానులకు బహుమతులు అందజేశారు. పాడి రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. నందిగామ ఉప సంచాలకులు మోసెస్ వెస్లీ, సహాయ సంచాలకులు కృష్ణమూర్తి, ఎన్టీఆర్ జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు సుగుణ, మండల తెదేపా నాయకులు, విరాసాగరపు మల్లి, సాంబశివరావు, దగ్గుల చిన్ని తదితరులు పాల్గొన్నారు.

35 మందికి విజయవంతంగా కంటి శస్త్రచికిత్సలు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: వత్సవాయి మండలం భీమవరంలో జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. అందులో భాగంగా కంటి శుక్లాలు, పొరలు ఉన్న 35 మందికి గత 2 రోజులుగా విజయవాడ శంకర్ నేత్రాలయం వారిచే ఉచితంగా ఆపరేషను పూర్తి చేశారు. వారిని ప్రత్యేక వాహనంలో విజయవాడ తీసుకెళ్లి ఆపరేషన్లు పూర్తిచేసి తిరిగి గ్రామానికి తీసుకువచ్చారు. • జగ్గయ్యపేట మండలం అనుమంచిపల్లి గ్రామంలో గత వారం జయప్రద ఫౌండేషన్ వారు వైద్య శిబిరం నిర్వహించారు. అందులో కంటి సమస్యలున్న 245 మందికి ఫౌండేషన్ ఛైర్మన్ టీడీ జనార్దన్ చేతుల మీదుగా గురువారం ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు.

'మహిళా కీర్తిరత్న' పురస్కారాలకు ఎంపిక

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మాగల్లు జడ్పీ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయినులు సవ్యసాచి గ్రూప్స్ ఆఫ్ ఇండియా, శ్రీశ్రీ కళావేదిక 'మహిళా కీర్తిరత్న'-26 జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపికయ్యారు. చాగంటి రాణి, చిరుమామిళ్ల గాయత్రిని ఈ అవార్డుకు ఎంపిక చేశారు. మార్చి 3న విజయవాడ సర్వోత్తమ గ్రంథాలయంలో నిర్వహించే వేడుకకు హాజరు కావాలని శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరీభాషిణం వీరికి ఆహ్వానం పంపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వీరిని ఎంపిక చేశారు.

పూలదండలకు గిరాకీ

నందిగామ గ్రామీణం: గత పది రోజుల నుంచి పెళ్లిళ్ల సీజన్ మొదలైంది. ఎక్కడ చూసినా కళ్యాణ మండపాలు వివాహ వేడుకలతో కళకళలాడుతున్నాయి. వధూవరులు మాంగల్య ధారణ తరువాత పూలదండలు మార్చుకోవడం సంప్రదాయం. ప్రస్తుతం ఈ పూల దండలకు గిరాకీ ఏర్పడింది. చామంతి, గులాబీ పూల ధరలు పెరిగాయి. ప్రస్తుతం ఒక్కో పూలదండ రూ.2 వేలు ఉందని పూల వ్యాపారులు పేర్కొన్నారు. ముందుగా చెప్పిన ఆర్డర్ ప్రకారం ప్రతి రోజూ వందలాది పూలదండలు విక్రయిస్తున్నామని శివాలయం సెంటరులోని పూల వ్యాపారులు చెప్పారు.

అలంకారం.. సంపద కేంద్రం

చందాపురంలో సంపద తయారీ కేంద్రానికి చెత్త తరలించడానికి ఇచ్చిన ఈ-ఆటో మరమ్మతుకు గురై మూలన చేరింది. దీంతో తయారీ కేంద్రం నిరుపయోగంగా మారింది. చెత్తను రహదారుల వెంట పారబోస్తున్నారు. పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి హలీమ్ అహ్మద్‌ను వివరణ కోరగా సంపద తయారీ కేంద్రం షెడ్‌ను వాగు పోరంబోకులో నిర్మించడం వల్ల సమస్య ఏర్పడిందన్నారు. మరమ్మతుకు గురైన ఈ-ఆటోను వెనక్కు పంపుతామని చెప్పారు. - న్యూస్‌టుడే, చందాపురం(నందిగామ గ్రామీణం)

కర్రముక్కే కుళాయి మూత

కంచికచర్లలోని పలు కాలనీల్లో తాగు నీటి సమస్య స్థానికులను వేధిస్తోంది. పలు శివారు కాలనీల ప్రజలు ప్రైవేటు కేంద్రాల వద్ద తాగు నీటిని కొనుక్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో తాగు నీరు వృథా కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టింపు లేకుండా వ్యవహరిస్తుండటంతో స్థానిక 17, 18 వార్డుల్లో తాగు నీరు వృథాగా పోతోంది. కుళాయిలకు ట్యాపులు ఏర్పాటు చేయకపోవడంతో నీరు వృథాగా పోకుండా స్థానికులు కర్ర ముక్కలు, నీటి సీసాలను కుళాయిలకు అమర్చడం అధికారులు పని తీరుకు అద్దం పడుతోంది. - న్యూస్‌టుడే, కంచికచర్ల

మునేటి వంతెనపై వర్షపునీరు

నందిగామ-జొన్నలగడ్డ ఆర్‌అండ్‌బీ రహదారిలోని మునేరు పెద్దవంతెనపై ఇసుక, చెత్త పేరుకుని ద్విచక్ర వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. వంతెనపై గతంలో పోసిన తారు తేలిపోయి గుంతలు ఏర్పడ్డాయి. ద్విచక్ర వాహన చోదకులు వీటితో అసౌకర్యానికి గురవుతున్నారు. మంగళవారం వంతెనపై వర్షంనీరు నిలిచి రాకపోకలకు వీలుపడలేదు. ఇదే దారిలో కొత్తూరు మలుపు వద్ద, మాగల్లు తాళ్ల డొంక వద్ద ఆర్‌అండ్‌బీ రహదారిపై గుంతలతో ద్విచక్ర వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. గుంతలను పూడ్చాలని కోరుతున్నారు. - నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

గుంతలమయం.. అవస్థల ప్రయాణం

మండల పరిధిలోని గోకరాజుపల్లి నుంచి తాటిగుమ్మి, నందలూరు గ్రామాల మీదుగా కంచికచర్ల మండలం గండేపల్లికి వెళ్లే ఆర్ & బీ రహదారి అధ్వాన స్థితికి చేరింది. ఈ మార్గంలో ఆటోల్లో ప్రయాణించే వృద్ధులు, గర్భిణులు అవస్థలు పాలవుతున్నారు, త్వరితగతిన రహదారి అభివృద్ధి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, వీరులపాడు

కష్టపడితేనే చక్కని భవిష్యత్తు

మాట్లాడుతున్న డీఈవో చంద్రకళ

మోగులూరు (కంచికచర్ల), న్యూస్‌టుడే : పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదవాలని, పరీక్షలకు పూర్తి స్థాయిలో సన్నద్ధమవ్వాలని జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్.చంద్రకళ సూచించారు. మోగులూరు జడ్పీ ఉన్నత పాఠశాలను బుధవారం ఆమె పరిశీలించారు. విద్యార్థుల హాజరును పరిశీలించిన ఆమె విద్యార్థులు గైర్హాజరు కావడానికి గల కారణాలు ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ఒత్తిడి లేకుండా ప్రణాళికతో చదువుకోవాలని అన్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రధానోపాధ్యాయుడు తంగిరాల రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూరు శాతం ఉత్తీర్ణతపై దృష్టి

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని సీడీపీవో లక్ష్మీభార్గవి కోరారు. బుధవారం మాగల్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. వైకాపా నాయకుడు కొమ్మినేని రవిశంకర్ మాట్లాడుతూ 79 మందికి 15 రోజులపాటు శనగలు, బిస్కట్లు వితరణగా ఇస్తానని చెప్పారు. ప్రధానోపాధ్యాయిని మాధవీలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న కోగంటి బాబు తదితరులు

కంచికచర్ల, న్యూస్‌టుడే: రైతులకు మద్దతు ధర అందించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని వ్యవసాయ మార్కెట్ కమిటీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోగంటి బాబు అన్నారు. కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో శనగల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. శనగకు ప్రభుత్వం రూ.5,875 మద్దతు ధర అందిస్తోందన్నారు. రైతులు తమ పంటను దళారులకు విక్రయించి నష్టపోకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మార్కెట్ యార్డు ఉపాధ్యక్షుడు తోట రవిబాబు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గ్యాస్ స్టౌవ్‌ల పంపిణీ

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మాగల్లులో కేంద్ర ప్రభుత్వం ఉజ్వల పథకం ద్వారా మంజూరు చేసిన ఉచిత గ్యాస్ స్టౌవ్‌లు, సిలిండర్లను వైకాపా నాయకుడు కొమ్మినేని రవిశంకర్, ఎంపీటీసీ సభ్యురాలు శోభారాణి పంపిణీ చేశారు. గ్రామంలో పది మంది మహిళలకు వీటిని అందజేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

వ్యసనాలకు బానిసలు కావొద్దు

సైకిల్ ర్యాలీలో హీరో సుమన్ తదితరులు

ప్లకార్డులు ప్రదర్శిస్తున్న ప్రభుత్వ విప్ సౌమ్య, సీపీ రాజశేఖరబాబు

నందిగామ, నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: యువత మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలు నాశనం చేసుకోవద్దని సినీ నటుడు సుమన్ కోరారు. బుధవారం రాత్రి నందిగామ శ్రీకరం కల్యాణ మండపంలో డ్రగ్స్‌పై దండయాత్ర కార్యక్రమంలో వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలై సినీ రంగంలో కొందరు తమ భవిష్యత్తును కోల్పోయారన్నారు. తాను ఆరోగ్యంగా ఉండబట్టే ఇప్పటికీ సినిమాల్లో నటించగలుగుతున్నానని అన్నారు. 35 రోజులు 500 కి.మీ సైకిల్ యాత్ర చేసిన మహిళా పోలీసులు రేవతి, హైమావతి, శైలజ, త్రివేణి, ఉషారాణిలను ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య అభినందించారు. రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ పొడపాటి తేజస్వి, విజయవాడ సీపీ రాజశేఖరబాబు, డీసీపీ లక్ష్మీనారాయణ, అడ్మిన్ డీసీపీ సరిత, ఈగల్ ఎస్పీ నగేష్, స్థానిక ఏసీపీ తిలక్‌లు ప్రసంగించారు. సీపీ, అతిథులను హీరో సుమన్ సత్కరించారు. ● అంతకుముందు విజయవాడ మహిళా పోలీసులు 'డ్రగ్స్ వద్దు బ్రో' నినాదంతో చేపట్టిన సైకిల్ ర్యాలీ 30వ రోజు నందిగామకు చేరుకుంది. అనాసాగరం ఫ్లైఓవర్ వద్ద ర్యాలీకి పలు పాఠశాలల విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. సినీ హీరో సుమన్, విజయవాడ పోలీసు కమిషనర్ రాజశేఖరబాబు, డీసీపీ లక్ష్మీనారాయణ, నందిగామ ఏసీపీ తిలక్, సీఐ వైవీఎల్ నాయుడు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ కృష్ణకుమారి, కోట వీరబాబు, రమాదేవి, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: 'డ్రగ్స్ వద్దు బ్రో' నినాదంతో విజయవాడ మహిళా పోలీసులు చేపట్టిన సైకిల్‌ర్యాలీ 30వ రోజు బుధవారం మండలంలోని నవాబుపేటకు చేరుకుంది. సైకిల్‌యాత్రకు పలువురు ఘనస్వాగతం పలికారు. విద్యార్థులు అపూర్వ స్వాగతం పలికి ప్లకార్డులు ప్రదర్శించారు. విజయవాడ రూరల్ డీసీపీ లక్ష్మీనారాయణ, నందిగామ ఏసీపీ తిలక్, ఎస్సై అర్జున్, సీతారామయ్య, సుధీర్, రమేష్‌బాబు, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భక్తితో విగ్రహాల పునః ప్రతిష్ఠ

చందర్లపాడు, న్యూస్‌టుడే: ముప్పాళ్లలో శ్రీవీరభోగ వసంతరాయలు, హనుమత్ సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి విగ్రహాల పునః ప్రతిష్ఠ బుధవారం వైభవంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం చేశారు. ఎస్సై ధర్మరాజు పర్యవేక్షణలో పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు.

4న 'చలో విజయవాడ' జయప్రదానికి పిలుపు

నందిగామ గ్రామీణం, జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మార్చి 4న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకట్రావు, ఆంజనేయులు పిలుపునిచ్చారు. బుధవారం నందిగామ యూటీఎఫ్ కార్యాలయంలో యూనియన్ డైరీ ఆవిష్కరించారు. అనంతరం చలో విజయవాడ పోస్టర్లు ఆవిష్కరించారు. డిమాండ్లు పరిష్కరించాలని నిరసన ప్రదర్శన చేశారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ పాత్రికేయులకు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఒక్కో పాత్రికేయునికి మూడు సెంట్ల స్థలం ఇవ్వాలని కోరారు. ఏపీజేఎఫ్ నాయకులు లాల్‌అహ్మద్‌గౌస్, ఎంబీ నాథన్, ఏవీ నారాయణ తదితరులు పాల్గొన్నారు. ● చలో విజయవాడ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొని జయప్రదం చేయాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్. వెంకటరావు, జి.ఆంజనేయులు పిలుపునిచ్చారు. పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.

వీధిలో మురుగు

కంచికచర్ల విజయరాణి పాఠశాల సమీప వీధిలో మురుగు నీరు చేరి స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. డ్రైనేజీల్లో రోజుల తరబడి పూడిక తీయకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల కిందల వర్షం కురవడంతో వీధిలో భారీగా వరద నీరు చేరి రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. అధికారులు స్పందించి మురుగు నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కంచికచర్ల

బహుమతులు సాధించిన విద్యార్థులు

భయం వీడితే జయం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 'ప్రజ్ఞ వికాసం' పేరుతో ఈ నెల 9వ తేదీన 10వ తరగతి విద్యార్థులకు మండల వ్యాప్తంగా మోడల్ పరీక్ష నిర్వహించారు. ఇందులో అత్యధిక మార్కులు సాధించిన వారికి బుధవారం పట్టణంలోని జేఆర్‌సీ కళాశాలలో బహుమతులు అందజేశారు. ఆ విద్యా సంస్థల ఛైర్మన్ రంగాపురం నరసింహారావు విజేతలకు బహుమతులు అందించారు. మండల స్థాయిలో ప్రథమ బహుమతి వి. గోపిక(తపోవన్ విద్యాలయం), ద్వితీయ బహుమతి టి.శశాంక్(చేగు విద్యాలయం), తృతీయ బహుమతి షేక్ బషీరాబీ(నారాయణ పాఠశాల) అలాగే ప్రతి పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్న సందర్భంగా విద్యార్థులు బయపడకుండా బాగా చదివి అత్యధిక మార్కులు సాధించాలని కోరారు.

27న ఎస్సీ కమిషన్ సమావేశం

గంపలగూడెం: ఈ నెల 27 శుక్రవారం విజయవాడలోని కలెక్టరేట్‌లో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ తెలిపారు. దళితుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యంగా ఉన్నందున జిల్లాలో వారికోసం చేపట్టిన కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై చర్చిస్తామన్నారు.

ఇక్కడ జల చౌర్యం.. అక్కడ వృథా పర్వం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: అధికారుల పర్యవేక్షణలేక తాగునీరు చౌర్యం కావడమే కాకుండా కొన్నిచోట్ల లీకులతో వృథాగా పోతోంది. మండలంలోని మాగల్లు గ్రామం వద్ద రాఘవాపురం తాగునీటి పైలట్ ప్రాజెక్టు పైపు లైన్ వాల్వ్‌పిట్ ఉంది. దీని నుంచి నీటిని చౌర్యం చేసి వరి పంటకు తడులిస్తున్నారు. అయినా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పట్టించుకోవడం లేదు. మరోవైపు నందిగామ రామన్నపేటరోడ్డులో నందివిగ్రహం సెంటరులో పైపులైన్ లీకై నీరంతా రోడ్డుపై వృథాగా పోతోంది. ప్రజలు గొంతు తడుపుకొనేందుకు నానా అవస్థలుపడుతుంటే.. ఇలా తాగునీరు వృథా అవుతుండడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

మాగల్లు వద్ద వరి పంటకు వినియోగిస్తున్నారిలా..

రామన్నపేట రోడ్డులో పైపులైన్ లీకై ఇలా..

చదువుతోనే సమాజంలో గుర్తింపు

మాట్లాడుతున్న న్యాయమూర్తి వందన, పక్కన న్యాయవాదులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: చదువుతోనే సమాజంలో గుర్తింపు, ఉన్నత స్థాయికి ఎదగడానికి వీలుందని స్థానిక అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ జి.వందన పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రతిభ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు ఎటువంటి అకృత్యాలకు పాల్పడినా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు చెప్పాలని సూచించారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, పాఠశాల కరస్పాండెంట్ షేర్‌అలీ, న్యాయవాదులు పి.సురేష్‌బాబు, వి.స్వామి, ఎక్కిరాల హనుమంతరావు, కోట రాజు, మౌళేశ్వరరావు, ఎం.శ్రీనివాసరావు, కె.స్వామి, గంగాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీడీపీవో లక్ష్మీభార్గవి

మహిళా చట్టాలపై అవగాహన అవసరం

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ బాబూ జగ్జీవన్‌రామ్ భవనంలో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, టీచర్లకు.. 'బాల్య వివాహాలు, పోక్సో చట్టాలపై' అవగాహన సదస్సు నిర్వహించారు. నందిగామ సీడీపీవో లక్ష్మీభార్గవి మాట్లాడుతూ వివాహ్ ముక్త్ భారత్ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా మార్చి 8 వరకు అన్ని దేవాలయాలు, కళాశాలలు, పాఠశాలలు, చర్చిలు, మసీదుల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. పోషకాహారం, రక్తహీనత, గుడ్ టచ్, బ్యాడ్‌టచ్ గురించి చెప్పారు. డాక్టర్ శ్రీనివాసరావు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎం.రాజేశ్వరరావు, వై. జాన్సన్, కె.కిరణ్‌కుమార్, వాసవ్య మహిళా మండలి ఉద్యోగి హృదయరాజులు వివిధ చట్టాల గురించి వివరించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఇషారత్, శ్రీలత, కరీమా, తారాబీ, పద్మావతి, శ్రీదేవి, శారద, అవుట్‌రీచ్ వర్కర్లు ధనలక్ష్మి, రాణి, రేష్మ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నదిలో యువకుడి గల్లంతు

చామర్రు(అచ్చంపేట) న్యూస్‌టుడే: బంధువుల ఇంటికి శుభకార్యానికి వచ్చి నదిలో స్నానానికి దిగి గల్లంతైన యువకుడి ఉదంతమిది. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాలకు చెందిన తమ్మిశెట్టి శ్రీను (25) మంగళవారం అచ్చంపేటలోని బంధువుల ఇంట్లో శుభకార్యానికి స్నేహితులతో ద్విచక్రవాహనంపై వచ్చాడు. తిరిగి వెళుతూ సాయంత్రం చామర్రులో కృష్ణానది వద్దకు చేరుకున్నాడు. నది దాటేందుకు పడవ ఆలస్యం కావడంతో స్నానానికి దిగి గల్లంతయ్యాడు. బుధవారం బంధువులు అక్కడకు చేరుకుని పోలీసులు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. అచ్చంపేట సీఐ శ్రీనివాసరావు, వీఆర్వో శేషయ్య జాలర్లతో కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను రప్పించి, గాలింపు కొనసాగించనున్నట్లు తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు.

ప్రాయశ్చిత్త దీక్ష విరమణ

నందిగామ గ్రామీణం: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదానికి జరిగిన అపచారంపై జనసేన పార్టీ నాయకులు నాలుగు రోజులు పాటు చేసిన ప్రాయశ్చిత్త దీక్ష బుధవారం విరమించారు. ఆ పార్టీ నాయకులు యరబడి సురేష్, కొమ్మ నరేష్ దీక్ష పూర్తి చేశారు. బుధవారం పల్లగిరిపై కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారికి ఆవు పాలతో శుద్ధిపూజ చేశారు.

ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది
రాటకొండ శేషగిరిరావు S/o రాజమల్లేశ్వరరావు, జగ్గయ్యపేట టౌన్ & మండలం, NTR జిల్లా, A.P. 521 175. జగ్గయ్యపేటలో మా ఇంటి వద్ద నుండి జిరాక్స్ సెంటర్‌కు వెళ్ళే దారి మధ్యలో పాస్‌పోర్టు (No. F4625472) నెంబరు గల నా ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది. ఎవరికైనా దొరికిన యెడల క్రింది నెంబర్‌కు తెలిపి అందించగలరు.
సెల్: 78422 59927

(c) eenadu

విజయవాడ పశ్చిమ

సౌర విద్యుత్తుతో డబ్బు.. ఇంధన వనరుల ఆదా

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: గృహాల్లో సౌర విద్యుత్తు వినియోగం వల్ల డబ్బు, ఇంధన వనరులు ఆదా అవుతుందని కలెక్టర్ జి.లక్ష్మీశ పేర్కొన్నారు. రాయితీతో కూడిన పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. నగరంలోని కలెక్టరేట్ ఇన్నోవేట్ సెల్‌లో బుధవారం సూర్య ఘర్ స్టాల్‌ను ఏర్పాటు చేయగా.. ఆయన పరిశీలించారు.

సౌర పలకలను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందన: ✦ టైలర్‌పేట అడ్డరోడ్డు మార్గంలో చెత్త తీయడం లేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనికి స్పందించిన పారిశుద్ధ్య అధికారులు చెత్త తరలించారు. - **న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

? కేఎల్ రావు నగర్ ఐదో లైన్‌లో కాలువలో పూడిక తీయడం లేదు. - **రమ్య, స్థానికురాలు.** ✔ పరిశీలించి సిబ్బందితో పూడిక తీయిస్తాం. - **ఆనంద్ కృపాల్, స్థానిక శానిటరీ అధికారి.**

? కోతా రోటరీ నగర్‌లో కాలువలో పూడిక పేరుకుంది. - **సావిత్రి** ✔ పూడిక తీయిస్తాం. - **వెంకటేశ్వరరావు, స్థానిక శానిటరీ అధికారి.** - న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

ఇఫ్తార్ విందు సోదర భావానికి ప్రతీక

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంపీ శివనాథ్, ఫతావుల్లా తదితరులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: సోదర భావానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు నిలవాలని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని హౌసింగ్ బోర్డు కాలనీలోని నూర్ జలాల్ మసీదులో 43వ డివిజన్ తెదేపా అధ్యక్షుడు రాజుబాబు, మైనార్టీ సెల్ అధ్యక్షుల ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎంపీ శివనాథ్ ఉపవాస దీక్షలో ఉన్న వారికి స్వయంగా వడ్డించారు. ఈసందర్భంగా నిర్వాహకుల ప్రార్థనల్లో ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎం.ఎస్.బేగ్, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లాతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు షేక్ అహ్మద్, అన్వర్, షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తతతో అగ్నిప్రమాదాల నివారణ

విద్యాధరపురం, న్యూస్‌టుడే: అగ్నిప్రమాదాల నివారణ నిబంధనలను దుకాణదారులు తప్పనిసరిగా పాటించాలని నగరపాలక సంస్థ అధికారులు పేర్కొన్నారు. పంజాసెంటర్‌లో నగరపాలక సంస్థ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి పర్యవేక్షణలో బుధవారం అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి మాట్లాడుతూ.. హలీమ్ స్టాల్స్ నిర్వాహకులు స్టాండ్ బకెట్స్, నీళ్ల డ్రమ్ములు, ప్రతి దుకాణం వద్ద ఉండాలని చెప్పారు. ప్రతి ఒక్కరికి అగ్నిప్రమాదాల నివారణ యంత్రాలపై అవగాహన ఉండాలన్నారు. దుకాణ మధ్య దూరం తప్పనిసరిగా పాటించాలన్నారు. రాత్రి వేళల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంటలు ఆర్పే విధానం వివరిస్తున్న అగ్నిమాపక సిబ్బంది, జిల్లా ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి తదితరులు

రంగా విగ్రహం ఏర్పాటు చేయాలి

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పోలీసు కంట్రోల్ రూమ్ సమీపంలోని పైవంతెన పార్కులో వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని 'మా' మిత్రమండలి సభ్యులు చెన్నుపాటి శ్రీనివాస్, చింతల రామారావు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. రాజకీయాలకు అతీతంగా పేద ప్రజలు అభిమానించే రంగా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కౌన్సిల్ సమావేశంలో తీర్మానాన్ని చేయాలని కోరుతున్నప్పటికీ రాజకీయ కారణాలతో పక్కన పెట్టడంపై ఆవేదన వ్యక్తం చేశారు. మార్చిలో నిర్వహించే చివరి కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లు తీర్మానాన్ని ప్రవేశపెట్టి అనుమతి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కొండంత కష్టాలు..

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే

నియోజకవర్గంలోని కొండ ప్రాంతం సమస్యలకు నిలయంగా మారింది. ప్రజలకు సరైన సౌకర్యాలు లేకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. మెట్ల మార్గం అధ్వానంగా మారింది. తాగునీటి పైపులైన్లకు లీకులు ఏర్పడ్డాయి. కొండపైన ఉన్న మంచినీటి ట్యాంకుల మరమ్మతుల కారణంగా అందులోకి నీరు సరిగ్గా చేరడం లేదని ప్రజలు వాపోతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు తమను పట్టనట్టు వ్యవహరిస్తున్నారని వించిపేట పరిధిలోని 55వ డివిజన్ ప్రజలు అవస్థలు పడుతున్నారు.

గంజాయి బ్యాచ్ హల్‌చల్: కొండ ప్రాంతంలో కొన్ని చోట్ల గంజాయి, మందుబాబులు హల్‌చల్ చేస్తున్నారు. మంచినీటి ట్యాంకుల ఆవరణలో పలువురు గంజాయి తాగుతున్నారు.. మద్యం సీసాలు పగల కొడుతున్నారని పలువురు మహిళలు వాపోతున్నారు.

ఏయే ప్రాంతాలు: వైజాంగేటు, వించిపేట కొండ ప్రాంతం, ఎర్ర కట్ట కొండ ప్రాంతం, పైసందైన ప్రాంతం, కంసాలీపేట.

మెట్ల మార్గం అధ్వానం: ఆయా ప్రాంతాల్లో మెట్ల మార్గం అధ్వానంగా ఉండటం స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజువారీ కూలీ పనులు చేసుకుని జీవించే వారే అధికం. రోజూ మెట్లు ఎక్కి దిగాలి. దీంతో రోజూ ఇబ్బందులు పడుతున్నామని.. సరైన మెట్ల మార్గం నిర్మించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. టీవీఎస్ వీధి, శివాలయం వీధి తదితర ప్రాంతాల్లో మెట్ల మార్గం పూర్తిగా ధ్వంసమైందని వాపోతున్నారు. ☛ డివిజన్‌లో సుమారు 500కుపైగా మెట్లకు మరమ్మతులు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. 400కుపైగా తాగునీటి పైపులైన్లు లీకవుతున్నాయి. వాటిని మార్చి కొత్తవి ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

వీధి దీపాలు లేవు: వించిపేట కొండ ప్రాంతానికి వెళ్లే మార్గంలో వీధి దీపాలు వెలగడం లేదు. రెండున్నరేళ్లుగా ఈ దుస్థితి నెలకొందని స్థానికులు చెబుతున్నారు. ఇదే ప్రాంతంలో మంచినీటి ట్యాంకుకు మరమ్మతులు కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై గతంలో కార్పొరేషన్ అధికారులకు విన్నవించినా ఫలితం లేదు. సానుకూల స్పందన ఇప్పటి వరకు వెలవడలేదు. పలు చోట్ల పైపులైన్లు ధ్వంసం అయ్యాయి. అధికారులు ఉదయం, సాయంత్రం వేళల్లో రెండు గంటల పాటు తాగునీరు సరఫరా చేస్తున్నా చాలడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డివిజన్‌లో వందల సంఖ్యలో మంచినీటి పైపులైన్ల మార్పులని విజ్ఞప్తి చేస్తున్నారు.

వెలుగు.. మెప్మా ఉద్యోగుల సమస్యలు తీర్చండి

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెలుగు వీవోఏ, మెప్మా వంటి స్కీమ్ వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. కనీస వేతనాలు, హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని కోరుతూ బుధవారం ధర్నాచౌక్‌లో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యావసర సరుకు ధరలు ఆకాశానికి అంటుతున్న తరుణంలో నెలకు రూ.8వేల జీతంతో బతకలేక పస్తులు ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలన్నింటిలో వీవోఏ, ఆర్పీలతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్న పాలకులు.. వారి ఆరోగ్యం గురించి పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. కనీస వేతనాలు అమలు చేయకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. గ్రామీణ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థల్లో క్షేత్రస్థాయిలో అవినీతి జరుగుతుందనడం ప్రజలను మోసగించడమేనన్నారు.

ప్రయాణికులకు అదనపు సౌకర్యాలు

రైలు ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించిన అధికారులు విజయవాడ రైల్వేస్టేషన్‌లో అదనపు సౌకర్యాలు కల్పించారు. గతంలో అన్ని ప్లాట్‌ఫారాల్లో ప్రయాణికులు కూర్చునేందుకు సరైన చోటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతూ.. రైలు వచ్చే వరకు ఎదురు చూస్తూ ఉండేవారు. దీంతో మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఒక్కోసారి రైలు రావడం ఆలస్యం కావడంతో ఎక్కువ సేపు వేచి ఉండేవారు. వారి ఇబ్బందులను గుర్తించిన రైల్వే అధికారులు రైల్వేస్టేషన్‌లోని ఒకటి నుంచి 10 ప్లాట్ ఫారాల్లో కూర్చునేందుకు అదనంగా కుర్చీలు ఏర్పాటు చేశారు. దాదాపు 500 వరకు కుర్చీలు ఏర్పాటు చేయడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. - **న్యూస్‌టుడే, రైల్వేస్టేషన్**

ప్లాట్‌ఫాంపై ఏర్పాటు చేసిన కుర్చీలు

కుక్కలను పట్టుకునేందుకు ప్రత్యేక డ్రైవ్

చిట్టినగర్, న్యూస్‌టుడే: ఆంజనేయ వాగు ప్రాంతంలో బాలుడిపై వీధి కుక్కలు దాడి చేసిన ఘటనలో 6 కుక్కలను యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌కు తరలించినట్లు నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ అధికారి అర్జునరావు ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. బాలుడిని కుక్కలు కరిచిన ప్రాంతానికి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, సిబ్బందితో వెళ్లి ఒక కుక్కను పట్టుకున్నామని, దానికి ఇదివరకే యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్, కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేశారని వివరించారు. ఆ ప్రాంతంలో, మిట్టమీద కుక్కలను పట్టుకునేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో 6 కుక్కలను పట్టుకున్నట్లు వివరించారు. ప్రజలకు ఆహారం కోసం, వాటి బెడద దృష్ట్యా రేబిస్ ఫ్రీ కాలర్ బెల్టు అమర్చుతున్నట్లు తెలిపారు. ఈనెల 24న గాయపడిన బాలుడికి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. బాలుడి ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని వివరించారు.

కుక్కల్ని వాహనంలోకి ఎక్కిస్తున్న సిబ్బంది

బాధిత బాలుడికి పరామర్శ

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ఆంజనేయ వాగు సెంటర్‌లో కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రాజకొండ రిషి(9)ని సీపీఎం ఫ్లోర్‌లీడర్ సత్యబాబు బుధవారం పరామర్శించారు. బాలుడికి సర్జరీ చేయాలని వైద్యులు చెప్పినట్లు సత్యబాబు వివరించారు. బాలుడికి నాణ్యమైన వైద్య సాయం అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వీధికుక్కల నియంత్రణతో పాటు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కార్పొరేషన్ అధికారులు కార్యాచరణ రూపొందించాలని విజ్ఞప్తి చేశారు.

ఆసుపత్రిలో రిషిని పరామర్శిస్తున్న సీపీఎం ఫ్లోర్‌లీడర్ సత్యబాబు

ఔషధాల వినియోగంపై అవగాహన అవసరం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఔషధాల వినియోగంపై ప్రజలు సరైన అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ జి.లక్ష్మీశ సూచించారు. మందుల గడువు తేదీలను పరిశీలించి తీసుకోవాలన్నారు. వైద్యుల సూచనలు లేకుండా యాంటీబయాటిక్స్ వాడవద్దన్నారు. ఎవరికి వారు సొంతంగా మందులు వాడకూడదని, వైద్యులు సూచించిన విధంగా పూర్తి కోర్సు వాడాలని చెప్పారు. ఆయా అంశాలతోపాటు నాణ్యమైన జనరిక్ ఔషధాల ప్రోత్సాహంపై రూపొందించిన ప్రచార పత్రాలను నగరంలోని కలెక్టరేట్‌లో బుధవారం ఆయన ఆవిష్కరించారు. డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ పి.శ్రీరామమూర్తి, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు కె.వి.భూషణ్, బి.గోపాలకృష్ణ, జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగిస్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి డి.వి.ఆర్.సాయికుమార్, ఉపాధ్యక్షుడు కె.సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి బ్యాచ్ వీరంగం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: నాలుగు స్తంభాల సెంటర్‌లో గంజాయి బ్యాచ్ దీన్ స్టాల్ ఎదురుగా ఉన్న బడ్డీ కొట్టును బుధవారం ధ్వంసం చేశారు. గంజాయి మత్తులో ఉన్న ముగ్గురు యువకులు జీన్స్ ఎల్ వద్దకు వచ్చి ఎటువంటి కారణం లేకుండా ధ్వంసం చేయడంతో స్థానికులు విస్తుపోయారు. రాత్రి వేళల్లో మత్తు పదార్థాలకు అలవాటు పడిన యువకులు తరచూ ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతుండడంతో మహిళలు, వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. పోలీసుల నిఘా సరిగా లేకపోవడంతో గంజాయి బ్యాచ్ రెచ్చిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు స్తంభాల సెంటరు, కుమ్మరిపాలెం, కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటరు నుంచి యువకులు రాత్రివేళల్లో ఖాళీ ఆటోల్లో కూర్చొని గంజాయి, మద్యం తాగి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు.

వ్యాపారం పేరుతో రూ.1.8 కోట్లు స్వాహా

ఈనాడు- హైదరాబాద్: హైదరాబాద్‌లోని గచ్చిబౌలికి చెందిన అవినాశ్ సకారేని విజయవాడకు చెందిన ఓంకార విజయలక్ష్మి ట్రేడ్స్ ప్రతినిధులు కొందరు సంప్రదించారు. పెట్టుబడి కింద డబ్బు అవసరముందంటూ రూ.1.8 కోట్లు తీసుకున్నారు. ఈ మొత్తాన్ని వాయిదాల్లో తిరిగి చెల్లించడంతోపాటు లాభం ఎక్కువగా ఇస్తామని నమ్మబలికారు. 2024 జులైలో డబ్బు తీసుకున్న ప్రతినిధులు.. 90 రోజుల్లో ఇస్తామన్నా మాట నిలబెట్టుకోకపోగా ఫోన్‌కాల్స్‌కూ స్పందించడం మానేశారు. మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేశారు.

ప్రమాదం అంచున ప్రయాణం

తారాపేట రైల్వేస్టేషన్ సమీపంలోని చర్చి ఆవరణలో నగరపాలక సంస్థ సిబ్బంది డ్రెయినేజీపై ఎటువంటి రక్షణ చర్యలు చేపట్టకుండా వదిలి వేయడంతో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రైలు దిగి బయటకు వచ్చే ప్రయాణికులకు రాత్రి సమయాల్లో డ్రెయినేజీ కనిపించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ఓ ప్రయాణికుడు అందులో పడడంతో గాయాలయ్యాయి. ఈ రహదారి మీదగా నిత్యం వందలాది మంది ప్రయాణిస్తుంటారు. దీనిపై ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, రైల్వేస్టేషన్**

గోడ నిర్మాణం ప్రారంభం

కేఎల్‌రావు పార్కులో బోటు షికారు కోసం నిర్మించి నీటి కొలను గోడ కూలి ప్రమాభరితంగా ఉండడంతో ఈనెల 23న 'ఈనాడు' విజయవాడ పశ్చిమ 7వ పేజీలో 'ప్రమాద భరితంగా ఉన్నా పట్టించుకోరేం..' అనే చిత్ర కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు సుమారు రూ. 12 లక్షల వ్యయంతో పనులు ప్రారంభించారు. 30 మీటర్ల పొడవునా కొలను గోడ, రెయిలింగ్, సీసీ గట్టు పటిష్ఠ పరచడం, రక్షణ చర్యలు చేపడుతున్నట్లు ఏఈ శరత్ తెలిపారు. కొలను చుట్టూ ఉన్న సీసీ గట్టుకు ఉన్న ఖాళీలను కూడా కాంక్రీటుతో వేసి నిర్మిస్తున్నామని వివరించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయనున్నట్లు ఏఈ వివరించారు. - **న్యూస్‌టుడే, చిట్టినగర్**

తాగునీరు కలుషితం

పాతరాజరాజేశ్వరీపేట 56వ డివిజన్ కంసాలిపేట, మహంకాళి ఆలయం వీధి ప్రాంతాల్లో గత రెండు రోజులుగా రంగు మారిన, దుర్వాసన కలిగిన మంచినీరు సరఫరా అవుతుందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. కొన్ని కుళాయిల నుంచి మురుగు నీరు సరఫరా అవుతుందని, ఆ నీటిని తాగడం వల్ల సమస్యలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు మంచినీరు కలుషితమవుతుందని అధికారులకు సమాచారం ఇచ్చినా వారి నుంచి ఎటువంటి స్పందన లేదని ప్రజలు వాపోతున్నారు. - **న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

మెట్లకు మరమ్మతులు చేయండి

కొండప్రాంతంలో మెట్లు బాగా దెబ్బతినడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. మెట్లు పగిలి పోయి అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. 46వ డివిజన్ ఎస్‌డీపీ చర్చి వీధి అడ్డరోడ్డు నుంచి కొండ పైభాగంలో మెట్లు అత్యంత దారుణంగా ఉన్నాయి. పగుళ్ల మధ్య పిచ్చి మొక్కలు పెరిగాయి. దీనికి తోడు విష పురుగులు చేరి రాత్రుళ్లు బయట సంచరిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డివిజన్ కార్పొరేటర్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఎన్నికల సమయంలో మోడల్ డివిజన్ హామీ నీటి మూటలుగానే మిగిలిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. - **న్యూస్‌టుడే, చిట్టినగర్**

దివ్యాంగులకు ప్రత్యేక పార్కింగ్

దివ్యాంగుల సౌకర్యార్థం రైల్వే అధికారులు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యాన్ని కల్పించారు. విజయవాడ రైల్వేస్టేషన్ తూర్పు ముఖద్వారం సమీపంలో ఏర్పాటు చేసిన ఈ పార్కింగ్ వల్ల దివ్యాంగులు తమ వాహనాలను నిలిపేందుకు సౌకర్యవంతంగా ఉంది. రైల్వేస్టేషన్‌కు వచ్చే దివ్యాంగులు గతంలో తమ వాహనాలు పెట్టేందుకు చాలా ఇబ్బందులు పడేవారు. వారి ఇబ్బందులను గుర్తించిన అధికారులు ఇటీవల కొత్తగా పార్కింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. - **న్యూస్‌టుడే, రైల్వేస్టేషన్**

మాట్లాడుతున్న సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యుడు పైడియ్య

'ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీ ఆపండి'

చిట్టినగర్, న్యూస్‌టుడే: పేద, మధ్యతరగతి కుటుంబాలకు సక్రమంగా వైద్యం అందడం లేదని.. మెడికల్ మాఫియాని కూడా అరికట్టాలని సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యుడు తాడి పైడియ్య డిమాండ్ చేశారు. 49వ డివిజన్‌లో కార్మిక విజ్ఞాన సమితి కార్యాలయంలో డివిజన్ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్య సమస్యతో ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్తే రూ.లక్షలు దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని ఆసుపత్రుల్లో జనరిక్ మందులపై స్టాంపులు వేసి పేదల డబ్బు కొల్లగొడుతున్నారని వాపోయారు. ఈనెల 28న లెనిన్ సెంటర్‌లో నిర్వహించే ధర్నా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మార్చి 28న అర్హులైన పేదలందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కలెక్టర్ కార్యాలయం వద్ద తలపెట్టిన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. డివిజన్ కార్యదర్శి బోరా రామకృష్ణ, సహాయ కార్యదర్శి శ్యాంసన్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

ఫేస్‌బుక్‌లో మహిళపై అసభ్య ప్రచారం

విజయవాడ నేరవార్తలు: నగర శివారు ప్రాంతానికి చెందిన ఒక మహిళపై ఫేస్‌బుక్‌లో అసభ్యంగా దూషిస్తున్న వ్యక్తిపై విజయవాడ సైబర్ క్రైం పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. ఫేస్‌బుక్‌లో ఆ మహిళ ఫొటోలు పెట్టి జుగుప్సాకరమైన రీతిలో దుష్ప్రచారం చేస్తున్నారు. బాధితురాలి కుటుంబం తీవ్రమైన మనోవేదనకు గురైంది. మహిళ వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తున్న సదరు వ్యక్తిపై సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 11 వాహనాల సీజ్

శిరస్త్రాణం ధరించని 52 మందికి జరిమానా

చోదకులకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ చిన కొండలరావు

చిట్టినగర్, న్యూస్‌టుడే: విజయవాడ నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పశ్చిమ జోనల్ ఏడీసీపీ, ఏసీపీ పర్యవేక్షణలో కొత్తపేట పోలీస్‌స్టేషన్ సీఐ చిన కొండలరావు, ఎస్సైలు.. తమ సిబ్బందితో చిట్టినగర్ కూడలిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. మద్యం తాగి ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేసి 11 వాహనాలను సీజ్ చేశారు. సాయంత్రం 5 నుంచి 7 గంటల సమయంలో శిరస్త్రాణం ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. 52 ద్విచక్ర వాహనాల చోదకులకు శిరస్త్రాణం ధరించకుండా వాహనాలు నడిపిన వారికి ఈ-చలానా ద్వారా రూ.11,320 జరిమానా విధించారు.

✦ 2026 జనవరి నుంచి ఇప్పటి వరకు 100 వాహనాలను సీజ్ చేసినట్లు సీఐ చిన కొండలరావు తెలిపారు. మద్యం తాగి నడుపుతున్న వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేశామని వివరించారు. 100 వాహనాలలో 70 వాహనాల చోదకులను ఫస్ట్ స్పెషల్ సీనియర్ చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి ఎదుట హాజరు పరచగా వారికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధించారని తెలిపారు.

అత్యవసరమైతే ఉగ్గపట్టుకోవాల్సిందే..!

మరుగుదొడ్లు లేక అవస్థలు

న్యూస్‌టుడే, ఇంద్రకీలాద్రి

ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీదుర్గామల్లేశ్వర దేవస్థానంలో మౌలిక వసతులు అధ్వానంగా తయారయ్యాయి. ఈవోలు మారినప్పుడల్లా దర్శనం టికెట్లు, ఆర్జిత సేవల టికెట్ల ధరలు పెంచడంపై చూపిన భక్తుల ఇబ్బందులపై శ్రద్ధ చూపడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు. దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తుల్లో అధికశాతం మహిళల భక్తులు అధిక శాతం వస్తుంటారు. దీనికి తోడు యాగశాలలో నిత్యం చండీయాగం నిర్వహిస్తారు. పౌర్ణమి, అమావాస్య రోజుల్లో చండీయాగంలో మూడు వందలమంది ఉభయదాతలుగా పాల్గొంటారు. వీరి ద్వారా దేవస్థానానికి నెలకు రూ.6 లక్షలు ఆదాయం వస్తుంది. దసరా, మహాశివరాత్రి వంటి పర్వదినాల్లో ఈసంఖ్య మరింత పెరుగుతుంది. రెండు గంటల పాటు చండీయాగంలో కూర్చున్న భక్తులు కాలకృత్యాలు తీర్చుకునేందుకు రాధాకృష్ణుల విగ్రహాల వద్ద నున్న మూత్రశాలను వినియోగించుకోవాలి. అపరిశుభ్రంగా ఉండడంతో ఆర్జిత సేవలో పాల్గొనడం ఇబ్బందికరంగా ఉందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. మహాశివరాత్రి రోజున వేలాది భక్తులు దుర్గాఘాట్‌లో మురుగునీటిలో స్నానం చేశారు. కొంతమంది మురుగు నీటిలో స్నానం చేయలేక జల్లు స్నానాలకే పరిమితమయ్యారు.

దుర్గాఘాట్‌లో భక్తుల రద్దీ

✦ ఈ ఇబ్బందులపై దుర్గగుడి ఈవో శీనానాయక్‌ను వివరణ కోరగా.. బాధ్యత చేపట్టిన మరుసటి రోజే దుర్గాఘాట్‌లో పరిస్థితి పరిశీలించామన్నారు. శాశ్వత ప్రాతిపదిక మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టామన్నారు. కార్పొరేషన్ అధికారులు పైపులైను వేయడానికి ఇబ్బందులు తలెత్తుతాయని చెప్పడంతో కొంత జాప్యం జరిగినట్లు చెప్పారు. మరుగుదొడ్ల ట్యాంకుపై పైకప్పు వేయడం పూర్తయ్యిందని త్వరలో వాటిని అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. యాగశాల వద్ద ఉన్న మరుగుదొడ్లను మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

పూర్తి చేస్తారా.. వదిలేస్తారా..!

న్యూస్‌టుడే. విద్యాధరపురం

గట్టువెనక ప్రాంతంలోని దళవాయి సుబ్బరామయ్య మున్సిపల్ హైస్కూల్ భవన నిర్మాణ పనులు పునాదులకే పరిమితమయ్యాయి. నాలుగేళ్లుగా పునాదుల పురిటి కష్టాలు వీడడం లేదు. రూ.3 కోట్లు వ్యయంతో నాలుగేళ్ల కిందట డీఎస్ఎం హైస్కూల్ పునర్నిర్మాణ నిమిత్తం సమీపంలోని మైలపల్లి పోలీసు ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఉన్న భవనంలోకి మార్చారు. గత ప్రభుత్వ హయంలో పనులు ప్రారంభించారు. ఐదేళ్లలో పునాదులు దాటలేదు. ప్రస్తుతం పిల్లర్లు మాత్రమే దర్శనమిస్తున్నాయి. దీంతో పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్కూల్ పునర్నిర్మాణ పనులు నిలిచిపోయిన విషయాన్ని పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన అధికారుల సమావేశంలో నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

నిలిచిన డీఎస్ఎం హైస్కూల్ భవన నిర్మాణ పనులు

విద్యార్థులకు తప్పని అవస్థలు.. డీఎస్ఎం స్కూల్ పునర్నిర్మాణ పనులు నిలిచి పోవడంతో ప్రస్తుతం మైలపల్లి పోలీసు పాఠశాల ప్రాంగణంలో తరగతులు నిర్వహించడానికి ఉపాధ్యాయుల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. 500 మంది విద్యార్థులకు సరిపడ తరగతి గదులు లేకపోవడంతో రెండు సెక్షన్లు కలిపి తరగతులు నిర్వహిస్తున్నారు. రెండు స్కూళ్లకు మరుగుదొడ్లు సరిపోవడం లేదని విద్యార్థులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు విద్యార్థుల అవస్థలు దృష్టిలో ఉంచుకొని పునర్నిర్మాణ పనులు వేగవంతం చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

సినిమాలు

హేబలవంత్, యుఫోరియా: ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్ సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు), ఏబీఆర్ సినిమాస్(కానూరు). **బూకి:** జయరామ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్ సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు), ఏబీఆర్ సినిమాస్(కానూరు). **సీతా పయనం, నిలవే:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), రామ్ సినిమాస్(గుణదల), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు), ఏబీఆర్ సినిమాస్(కానూరు). **కపుల్ ఫ్రెండ్లీ:** శైలజ(గాంధీనగర్), సాయిరామ్, స్వాతి(భవానీపురం), **అల్ఫా:** స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), రామ్ సినిమాస్(గుణదల). **ఫంకీ:** జీ-3(రాజ్-యువరాజ్). **నవాబ్ కేఫ్:** ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), ఏబీఆర్ సినిమాస్(కానూరు). **త్రిశంకు:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్). **ఫంకీ:** జీ-3(రాజ్-యువరాజ్), ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), అప్సర, స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సాయిరామ్, సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్ సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు), ఏబీఆర్ సినిమాస్(కానూరు).

– **న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

(c) eenadu

విజయవాడ మధ్య

సౌర విద్యుత్తుతో డబ్బు ఆదా

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : గృహాల్లో సౌర విద్యుత్తు వినియోగం వల్ల డబ్బు, ఇంధన వనరులను ఆదా అవుతుందని కలెక్టర్ జి.లక్ష్మీశ పేర్కొన్నారు. పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను సూచించారు. నగరంలోని కలెక్టరేట్ ఇగ్రివెన్స్ సెల్‌లో బుధవారం సూర్య ఘర్ స్టాల్‌ను ఏర్పాటు చేయగా.. ఆయన పరిశీలించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సీతారాంపురం–63036 11232, పాయకాపురం– 90631 44761

స్పందన: నందమూరినగర్ సీతారామరాజు వీధిలోని సైడు కాల్వలు మట్టి, వ్యర్థాలతో నిండిపోయాయి. మురుగు ముందుకు పారడం లేదు. సమస్యను వీఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో.. వెంటనే స్పందించారు. బుధవారం శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది పూడిక తీశారు. **- అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే**

28న కె.వి.రెడ్డి శతజయంతి మహోత్సవం

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : నగరంలోని ఘంటసాల సంగీత కళాశాల నిర్మాణానికి విశేష కృషి చేసిన ప్రముఖ వయోలిన్ విద్వాంసుడు కె.వి.రెడ్డి శతజయంతి మహోత్సవాన్ని ఈ నెల 28న కళాశాలలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సంగీత రంగంలో విశిష్ట సేవలందించిన కె.వి.రెడ్డి స్మరణార్థం.. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. వయోలిన్ సోలో ప్రదర్శనలతో పాటు గురువర్యులు ద్వారం నరసింగరావు నాయుడు కుటుంబానికి సత్కారం, కళలకు నివాళి, సంగీత కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. సంగీతాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

స్వయం ఉపాధితో దివ్యాంగుడి జీవనం

రుణం మంజూరుకు కలెక్టర్ భరోసా

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : నగరంలోని జోజినగర్ కండ్రికకు చెందిన దివ్యాంగుడు ఎం.మల్లికార్జున నాయుడు స్వామి చిన్న తరహా స్టీల్ దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. గతంలో తీసుకున్న ముద్ర రుణాన్ని పూర్తిగా తిరిగి చెల్లించారు. ఆత్మగౌరవంతో జీవించాలనే తపనతో.. తన వ్యాపారాన్ని మరింత విస్తరించి, స్థిరమైన ఆదాయ వనరు ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. దీనికి రూ.5 లక్షల రుణం ఇప్పించాలని బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ జి.లక్ష్మీశను కోరారు. అతన్ని చూసిన కలెక్టర్.. చలించారు. పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రుణం మంజూరుకు వెంటనే చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. స్వయం ఉపాధి పట్ల స్వామికి ఉన్న నిబద్ధతను అభినందించారు. జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలనే అతని సంకల్పం గొప్పదన్నారు.

స్వామి నుంచి వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ లక్ష్మీశ

చేనేత వస్త్రాలు ధరించండి

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించి, కార్మికులకు చేయూతనందించాలని ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు కోరారు. నగరంలోని సంగీత కళాశాలలో ఈ నెల 25వ తేదీ నుంచి మార్చి 22 వరకు నిర్వహించనున్న చేనేత ప్రదర్శనను బుధవారం ఆయన ప్రారంభించారు. నియోజకవర్గ ప్రజలంతా ప్రదర్శనను సందర్శించాలి. చేనేత, హస్త కళాకారులను ప్రోత్సహించాలని కోరారు. రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల ఉత్పత్తులను అందుబాటులో ఉంచడం విశేషమన్నారు. మంగళగిరి, పోచంపల్లి వంటి ప్రసిద్ధ హ్యాండ్‌లూమ్ చీరలు, వివిధ రాష్ట్రాల కాటన్ వస్త్రాలు, హస్తకళా వస్తువులు, గృహ అలంకరణ ఉత్పత్తులు ఉన్నాయని నిర్వాహకులు బి.సురేష్, అంటే శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్, అంకారావు తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

27న చింతా కృష్ణమూర్తి వర్ధంతి సభ

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : ఈ నెల 27న ప్రముఖ రంగస్థల కళాకారుడు చింతా కృష్ణమూర్తి వర్ధంతి సభ, సమితి 15వ వార్షిక మహోత్సవాలు ఘంటసాల సంగీత కళాశాలలో నిర్వహించనున్నట్లు సమతా సేవా సమితి కార్యదర్శి చింతా వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రముఖ రంగస్థల కళాకారులు, సంఘ సేవకులు, కవులు, రచయితలు, విలేకరులకు విశిష్ట సేవా సత్కారాలు అందజేయనున్నట్లు చెప్పారు. నాట్య ప్రదర్శనలు, ఏకపాత్రాభినయాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

రెప్పపాటులో కుక్క కాటు..!

బెంబేలెత్తిపోతున్న ప్రజలు

న్యూరాజరాజేశ్వరి పేటకు చెందిన ఉమామహేశ్వరి రోడ్డుపై నడుచుకుంటూ ఇంటికి వెళుతుండగా ఒక్కసారిగా వీధి కుక్కలు వచ్చి మీద పడ్డాయి. భయంతో పరుగులు తీశారు. ఒక కుక్క కరవడంతో.. గాయపడ్డారు. చికిత్స కోసం రోజుల తరబడి ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సి వచ్చింది.

వాంబే కాలనీకి చెందిన మల్లేశ్వరరావు రోజూ నగరంలో పనులు చేసుకుని, ఇంటికి వచ్చే సరికి రాత్రి 10 గంటలు దాటుతోంది. ఇటీవల కుక్కలు వెంటబడడంతో ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడిపోయారు. గాయాలపాలైన ఆయన.. కొన్ని రోజులు ఉపాధి కోల్పోయారు.

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : నగరంలో వీధి కుక్కలు ప్రయాణికులు, చిన్నారుల వెంటపడుతుండడంతో బెంబేలెత్తిపోతున్నారు. పిల్లలను బడికి పంపాలన్నా.. తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారు. రాత్రివేళ రోడ్డుపైకి రావాలంటేనే వాహనచోదకులు, పాదచారులు హడలిపోతున్నారు. తాజాగా కొత్తపేటలోని బాలికల సమాజ కల్యాణ మండపం ప్రాంతంలో ఓ బాలుడి వెంట పడి దాడి చేశాయి. ఇలాంటి ఘటనలు న్యూరాజరాజేశ్వరిపేట, అజిత్‌సింగ్‌నగర్, వాంబే కాలనీ తదితర ప్రాంతాల్లో చాలానే ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. పలుమార్లు వీఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండాపోతోందని బాధితులు వాపోతున్నారు. ప్రజలు గాయాలబారిన పడుతున్నా.. అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీఎంసీ వెటర్నరీ అసిస్టెంట్ సోమశేఖర్‌ను వివరణ కోరగా.. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎక్సెల్ ప్లాంట్ సమీపంలో సంచారం ఇలా..

వైద్యం కోసం తప్పని అవస్థలు..

నగరంలోని పలు ప్రాంతాలకు వివిధ పనులపై వెళుతుంటాం. రాత్రి సమయాల్లో వీధి కుక్కలబారిన పడిన వారు గాయాల పాలవుతున్నారు. ప్రైవేటుగా వ్యాక్సిన్ వేయించుకోలేక, ప్రభుత్వ ఆసుపత్రుల చుట్టూ తిరుగలేక బాధితులు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి కుక్కల నివారణపై దృష్టి సారించాలి. **- చెన్నంశెట్టి లక్ష్మీనరసింహ, వాంబేకాలనీ**

తప్పించుకోబోయి పడిపోతున్నారు..

వీధి కుక్కల స్వైరవిహారం వల్ల రహదారిపై ప్రయాణాలు ప్రమాదకరంగా మారుతున్నాయి. ద్విచక్ర వాహనంపై వెళుతుంటాం.. కుక్కలు వెంటపడుతున్నాయి. వాటి బారి నుంచి తప్పించుకునే ప్రయత్నంలో కిందపడి గాయపడుతున్న ఘటనలు నిత్యకృత్యంగా మారాయి. జనావాసాల్లో గ్రామసింహాలు లేకుండా చూడాలి. **- మద్దా ఇమ్మానుయేల్, న్యూరాజరాజేశ్వరిపేట**

బాధిత బాలుడికి పరామర్శ

విద్యాధరపురం: ఆంజనేయ వాగు సెంటరులో కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రాచకొండ రిషి(9)ని సీపీఎం ఫ్లోర్‌లీడర్ సత్యబాబు బుధవారం పరామర్శించారు. బాలుడికి సర్జరీ చేయాలని వైద్యులు చెప్పినట్లు సత్యబాబు వివరించారు. బాలుడికి నాణ్యమైన వైద్యసాయం అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వీధి కుక్కల నియంత్రణతోపాటు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కార్పొరేషన్ అధికారులు కార్యాచరణ రూపొందించాలని విజ్ఞప్తి చేశారు.

రిషితో మాట్లాడుతున్న సీపీఎం ఫ్లోర్‌లీడర్ సత్యబాబు

ఔషధాల వినియోగంపై అవగాహన అవసరం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఔషధాల వినియోగంపై ప్రజల్లో సరైన అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ జి.లక్ష్మీశ సూచించారు. మందుల గడువు తేదీలను పరిశీలించి కొనుగోలు చేయాలన్నారు. వైద్యుల సూచనల మేరకు యాంటీబయోటిక్స్ వాడుకోవాలన్నారు. ఎవరికి వారు సొంతంగా మందులు వాడకూడదని, వైద్యులు సూచించిన విధంగా పూర్తి కోర్సు వాడాలని చెప్పారు. ఆయా అంశాలతోపాటు నాణ్యమైన జనరిక్ ఔషధాల ప్రోత్సాహంపై రూపొందించిన ప్రచార పత్రాలను నగరంలోని కలెక్టరేట్‌లో బుధవారం ఆయన ఆవిష్కరించి, మాట్లాడారు. డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ పి.శ్రీరాములు, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు కె.వి.బాపేష్, బి.గోపాలకృష్ణ, జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.వి.ఆర్.సాయికుమార్, ఉపాధ్యక్షుడు కె.సోమేశ్వరరావు పాల్గొన్నారు.

నల్లకన్ను జీవితం స్ఫూర్తిదాయకం

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు, స్వాతంత్య్ర సమరయోధుడు ఆర్.నల్లకన్ను జీవితం నేటితరానికి స్ఫూర్తిదాయకమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య అన్నారు. బుధవారం దాసరి భవన్‌లో నల్లకన్ను సంతాప సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ.. 1925, డిసెంబరు 26న కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం రోజున ఆయన జన్మించారని తెలిపారు. 80ఏళ్ల పాటు కమ్యూనిస్టు ఉద్యమానికి అంకితమయ్యారని కొనియాడారు. ఆయన మరణం పార్టీకి తీరనిలోటన్నారు. మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మాట్లాడుతూ.. అణగారినవర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అక్కినేని వనజ, కె.వి.వి.ప్రసాద్, పి.దుర్గాభవాని, దోనేపూడి శంకర్, నార్ల వెంకటేశ్వరరావు, సి.హెచ్.కోటేశ్వరరావు, ఎ.విమల, జి.వెలరాజు, చంద్రానాయక్, పి.జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఈశ్వరయ్య, విల్సన్, శంకర్, వనజ తదితరులు

చెట్ల నీడలో.. సేద తీరుతూ..

ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో బుధవారం అజిత్‌సింగ్‌నగర్‌లోని శ్రీవిద్య అర్బన్ సైన్స్ కళాశాలలోని కేంద్రంలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు ఇంగ్లిష పరీక్ష రాశారు. వారిని వెంటపెట్టుకుని వచ్చిన తల్లిదండ్రులు.. ఎండకు తాళలేక ఎదెరుగా ఉన్న చెట్ల కింద ఇలా సేదతీరారు. కేంద్రాల వద్ద వారికి సౌకర్యాలు కల్పించేలా చూడాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. **- న్యూస్‌టుడే, అజిత్‌సింగ్‌నగర్**

సంగీతంతో మానసికోల్లాసం

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : సంగీతంతో మనసు ఉల్లాసంగా ఉంటుందని, సంగీత ప్రియులను అలరించడం చాలా సంతోషంగా ఉందని గాయకుడు దందు చంద్రశేఖర్ అన్నారు. బుధవారం గాంధీనగర్‌లోని అక్షీ స్టూడియోలో సురభి కళా వేదిక వ్యవస్థాపకుడు కామిశెట్టి ఉమాశంకర్ ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి నిర్వహించారు. గాయకులు సాయి బాబు, రామజ్యాని, రూప, నెల్సన్, వెంకట్, సీత, శ్రీనివాస్ తదితరులు సినీ గేయాలు ఆలపించి ప్రేక్షకులను అలరించారు. ఉమాశంకర్ మాట్లాడుతూ.. కళాకారులకు నిత్యం వేదికలు అవసరమని, వారిని ప్రోత్సహించాలని కోరారు.

మాట్లాడుతున్న చంద్రశేఖర్, పక్కన ఉమాశంకర్ తదితరులు

ఆదర్శ నేత.. ఐలాపురం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : ఐలాపురం వెంకయ్య నీతి నిజాయతీలకు మారుపేరుగా నిలిచారని, కాంగ్రెస్ పార్టీ నియమాలు కచ్చితంగా అమలు చేసేవారని ఏపీసీసీ ఉపాధ్యక్షుడు వి.గురునాథం, నగర అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు పేర్కొన్నారు. నగర రాజకీయాల్లో తన కంటూ చెరగని ముద్ర వేశారని కొనియాడారు. బుధవారం ఆంధ్రరత్నభవన్‌లో ఐలాపురం వెంకయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శాసనమండలి సభ్యుడిగా తన నిధులతో ఉమ్మడి కృష్ణాజిల్లాలో అనేక అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. కుల సంఘాలు, పేద ప్రజలకు అండగా ఉండేవారని పేర్కొన్నారు. ఆయన్ని నేటి తరం నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేముల శ్రీనివాస్, ఎం.డి.గౌస్, గోపికృష్ణ, నేలపాటి సుభాష్, కుసుమంచి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వెంకయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గురునాథం, నరసింహారావు తదితరులు

కానరాదని కట్టారు.. కనిపించేలా పెట్టారు..!

వీఎంసీ పారిశుద్ధ్య సిబ్బంది సేకరించిన చెత్తను ఎంపిక చేసిన పాయింట్ల వద్ద చెత్త డబ్బాల్లో వేయాల్సి ఉంది. అయితే రోడ్లపై డంపర్ బిన్లు కనిపించకుండా ఉండేందుకని అధికారులు 'స్వచ్ఛత పర్యవేక్షణ్'లో భాగంగా ఆయా పాయింట్ల వద్ద రేకులు ఏర్పాటు చేశారు. లోపల ఉంచే డంపర్ బిన్లు చెత్తతో నిండిన తర్వాత.. భారీ వాహనంలో తరలించాలి. ప్రకాశం రోడ్డులో.. డోర్నకల్ రోడ్డు క్రాస్ వద్ద బిన్లను లోపల పెట్టకుండా.. బయటే ఉంచేశారు. దుర్వాసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పైగా అధికారుల ఆశయం నెరవేరకుండా పోతోంది. **- న్యూస్‌టుడే, సీతారాంపురం**

సంపు మరమ్మతులు ప్రారంభం

మధురానగర్ రిజర్వాయర్ల వద్ద కొత్తగా నిర్మించిన సంపు మరమ్మతులు పనులు బుధవారం ప్రారంభించారు. ఇందులో భారీగా నీరు చేరింది. దానిపై దిమ్మెలు లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. దీనిపై ఈ నెల 24న 'సంపుపై దిమ్మెలు ఏవీ?' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. అధికారులు స్పందించారు. సంపులో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకున్నారు. మరమ్మతు పనులు చేపట్టారు. రెండు రోజులు చూసి నీరు మళ్లీ రాకపోతే దిమ్మెలు ఏర్పాటు చేస్తామని సిబ్బంది తెలిపారు. **- మధురానగర్, న్యూస్‌టుడే**

ప్రవాహానికి అడ్డుగా వ్యర్థాలు

న్యూరాజరాజేశ్వరిపేటలోని బుడమేరులో పిచ్చి మొక్కలు దట్టంగా పెరిగిపోయాయి. మురుగు నీరు ముందుకు పారడం లేదు. ఫలితంగా నిల్వ నీటి నుంచి దుర్వాసన వెదజల్లుతోంది. చుట్టు పక్కల ఇళ్లలో నివసించలేక పోతున్నామని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి పిచ్చి మొక్కలను తొలగించాలని వారు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, అజిత్‌సింగ్‌నగర్**

ప్రయాణికులకు అదనపు సౌకర్యాలు

రైలు ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించిన అధికారులు విజయవాడ రైల్వేస్టేషన్‌లో అదనపు సౌకర్యాలు కల్పించారు. గతంలో అన్ని ప్లాట్‌ఫారాల్లో ప్రయాణికులు కూర్చునేందుకు సరైన చోటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతూ.. రైలు వచ్చే వరకు ఎదురు చూస్తూ ఉండేవారు. దీంతో మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఒక్కో సారి రైలు రావడం ఆలస్యం కావడంతో ఎక్కువ సేపు వేచి ఉండేవారు. వారి ఇబ్బందులను గుర్తించిన రైల్వే అధికారులు రైల్వేస్టేషన్‌లోని ఒకటి నుంచి 10 ప్లాట్ ఫారాలపై కూర్చునేందుకు అదనంగా కుర్చీలు ఏర్పాటు చేశారు. దాదాపు 500 వరకు కుర్చీలు ఏర్పాటు చేయడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, రైల్వేస్టేషన్**

రంగా విగ్రహం ఏర్పాటు చేయాలి

విద్యాధరపురం: పోలీసు కంట్రోల్ రూమ్ సమీపంలోని ఫైవంతెన పార్కులో వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని 'మా' మిత్రమండలి సభ్యులు చెన్నుపాటి శ్రీనివాస్, చింతల రామారావు ఒక సంయుక్త ప్రకటనలో కోరారు.

ప్రకటన

నా క్లయింట్, కృష్ణాజిల్లా కృత్తివెన్ను గ్రామ కాపురస్తుడు శ్రీ పులి సీతారామయ్యగారి కుమారుడు పులి రాము గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా.

క్రింది దాఖలా ఆస్తి శ్రీ కర్నాటి రామమోహనరావుగారి కుమారుడు కర్నాటి శరత్‌గారికి వారి తల్లిగారైన కర్నాటి రాజ్యలక్ష్మి గారి ద్వారా Regd. దస్తావేజు నెంబర్: 183/2008 ద్వారా 860 చ॥గ॥ స్థలము, అందులో నిర్మించబడిన డాబా ఇంటితో సహా సంక్రమించి వారి స్వాధీన హక్కు భుక్తములు కలిగి ఉంటూ, అందు అనిర్ధిష్టపు జాయింట్ హక్కు చ॥గ॥ 300లు ఆస్తిని వారి కుమారుడు కర్నాటి హర్షగారికి రిజిస్టర్ దస్తావేజు No. 4160/2022 ద్వారా సంక్రమింపజేసి తదాది నేటి వరకు జాయింటుగా సదరు ఆస్తిని అనుభవించుచున్నారని తెలియపరిచినారు. నా క్లయింట్ సదరు కర్నాటి శరత్, కర్నాటి హర్షల జాయింట్ ఆస్తిని క్రయము పొందుటకు విక్రయ ఖరారు చేసుకొనియున్నారు. సదరు కర్నాటి శరత్, కర్నాటి హర్షల ఆస్తి యొక్క లింక్ దస్తావేజు నెంబరు 231/1975 దస్తావేజు గైరవీలు కాబడినది అని తెలియజేసినారు. కావున నా క్లయింట్ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని క్రయము పొంది రిజిస్టర్ చేయించుకొనుటకు ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు కానీ, క్లయిములు కానీ, తనఖాలుగానీ మరియు ఏఇతర అభ్యంతరములు ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్‌కు 7 రోజులలో రిజిస్టర్ Post with acknowledgement due ద్వారా మీ అభ్యంతరములు తెలియపర్చగలరు. లేని యెడల ఆపై వచ్చు అభ్యంతరములు గానీ, క్లయిములు గానీ నాక్లయింట్‌ని బైండు చేయజాలవు అని యావన్మందికీ తెలియజేయడమైనది.

షెడ్యూలు: యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన విజయవాడ, సూర్యారావుపేట గల ఆస్తికి రెవిన్యూ వార్డు నెం.9, బ్లాకు నెం.18, యన్.టియస్. నెం.777, టి.యస్.ఆర్. కాపీననుసరించి రెవిన్యూ వార్డు నెం. 9, బ్లాక్ నెం, 30, సర్వే పీల్డ్ టి.యస్. నెం. 1983, మున్సిపల్ వార్డు నెం.22, పాత అసెస్‌మెంట్ నెం. 22710ఎ, దర్మిలా అసెస్‌మెంట్ నెం. 189269, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం. 1073091894 డోరు నెం. 29-28-1ర్లు దాఖలా చ.గ. 860-0లులో ఉత్తరం వైపు చ.గ. 400-0లు స్థిరాస్తికి **హద్దులు. తూర్పు:** శ్రీరాంగోపాల్ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్స్ వారి ఆస్తి - అ. 47-6లు, **దక్షిణం:** మా తాలూకు మిగతా ఆస్తి - అ. 75-6లు, **పడమర:** దాసరివారి వీధి - అ- 47-6లు, **ఉత్తరం:** డా॥ కామినేని పట్టాభిరామయ్య హాస్పిటల్ వారి ఆస్తి - అ. 75-6లు.

ఇట్లు: **KOLLIPARA MUKUNDINI**

Advocate, Flat No. 104, Spleandar Golden Apartment, Sector-I, Lotus Land Mark, Ayodhyanagar, Vijayawada.

భవనం పైనుంచి పడి ఎలక్ట్రీషియన్ మృతి

తాడేపల్లి, న్యూస్‌టుడే: కుటుంబానికి చేదోడుగా ఉన్న కొడుకు ఇక లేడనే విషయం ఆ తల్లిదండ్రులను తీవ్రంగా కలిచివేసింది. తాడేపల్లి పోలీసులు తెలిపిన వివరాలు మేరకు తాడేపల్లి బైపాస్ రోడ్డులోని ఓ వాణిజ్య భవనం నాలుగో అంతస్తు నుంచి కిందపడి రమేష్(42) తీవ్రంగా గాయపడ్డాడు. ఎయిమ్స్ వైద్యశాలకు తరలించగా అప్పటికే అతడు మృతి చెందినట్లుగా వైద్యులు తెలిపారు. విజయవాడ సమీపంలోని కండ్రికకు చెందిన రమేష్ ఎలక్ట్రికల్ పనుల కోసం గత నాలుగు రోజులుగా తాడేపల్లిలో పని చేస్తున్నారు. మంగళవారం ఉదయం పనిచేస్తూ కిందపడి మృతిచెందాడు. ఈ విషయాన్ని అక్కడ పనిచేసే దాసు అనే వ్యక్తి ద్వారా తల్లి భ్రమరాంబ తెలుసుకుని ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పనిచేసే చోట ముందస్తు భద్రతా చర్యలు లేకపోవడం వల్లే ఈ ఘటన జరిగిందని బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఫేస్‌బుక్‌లో మహిళపై అసభ్య ప్రచారం

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : నగర శివారు ప్రాంతానికి చెందిన ఒక మహిళపై ఫేస్‌బుక్‌లో అసభ్య పదజాలంతో దూషిస్తున్న వ్యక్తిపై విజయవాడ సైబర్ క్రైం పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. ఫేస్‌బుక్‌లో ఆ మహిళ ఫొటోలు పెట్టి జుగుప్సాకరమైన రీతిలో దుష్ప్రచారం చేస్తున్నారు. బాధితురాలి కుటుంబం తీవ్రమైన మనోవేదనకు గురైంది. మహిళ వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తున్న సదరు వ్యక్తిపై సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : నందమూరి నగర్ ఫీడర్‌లో మరమ్మతుల నేపథ్యంలో గురువారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ పి.రవీంద్రబాబు తెలిపారు. తోట వారి వీధులు, వైఎస్సార్ రోడ్డు, సిద్ధార్థ వీధి, సాగి హనుమంత్ రావు వీధి, వినాయక కాలనీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్తు ఉండదని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

సరకు జారితే.. అధోగతే..!

ఉల్లంఘనలు పట్టించుకోరా ?

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే

వాహనాలపై పరిమితికి మించి సరకును లోడ్ చేసుకుని.. ఆకాశాన్నంటేలా వెళుతుండడం తరచూ చూస్తుంటాం. మోటారు వాహనాల చట్టం నిబంధనల ప్రకారం ఇలా లోడ్‌తో వెళ్లే వాహనాలపై రవాణాశాఖ అధికారులు, పోలీసులు జరిమానా విధిస్తారు. అలా కాకుండా మూడు చక్రాల సైకిళ్లకు మోటారు బిగించుకుని.. అపరిమిత లోడ్‌తో వెళ్లే వారికి చట్టం వర్తిస్తుందా..? అంటే ప్చ్ అంటున్నారు అధికారులు. అది మోటారు వాహనమే కాదని చెబుతున్నారు. అపరిమిత వేగంతో వెళుతూ.. ఏదైనా ప్రమాదం జరిగితే బీమా వస్తుందా అంటే.. రాదని స్పష్టం చేస్తున్నారు.

ద్విచక్రవాహనం ఇంజిన్ బిగించిన వాహనంపై ప్రమాదకర రీతిలో వెదురు కర్రలు తరలిస్తూ..

చూసీ చూడనట్లు పోతూ...

మూడు చక్రాల బళ్లకు కోయంబత్తూరు నుంచి వస్తున్న మోటార్లు బిగిస్తున్నారు. 50 సీసీ లోపు మోటార్లు అయితే వేగంగా వెళ్లవు. కొద్దిపాటి సరకును సరఫరా చేసేందుకు ఉపయోగిస్తుండడంతో 50 సీసీ లోపు బళ్లను పోలీసులు, రవాణాశాఖ అధికారులు చూసీచూడనట్లు పోతున్నారు. కొంత మంది కాలం తీరిన ద్విచక్ర వాహనాల ఇంజిన్లు కొని వాటిని బిగించుకుంటున్నారు. అవి 100 సీసీ పైనే ఉండడంతో వేగంగా దూసుకుపోతున్నాయి. ఇలాంటి బళ్లతో ప్రమాదం పొంచి ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు.

ప్రమాదకరంగా ప్రయాణం

అధికారుల నిర్లిప్తతను ఆసరా తీసుకున్న కొందరు.. మోటారు బిగించిన మూడు చక్రాల సైకిళ్లపై అపరిమితమైన లోడ్ వేసుకుపోతున్నారు. వేగంగా వెళుతూ ఏ మాత్రం పక్కకు తిప్పినా.. పడిపోయేంత సరకుతో ప్రధాన రహదారుల్లో రాకపోకలు సాగిస్తున్నారు. వెదురు కర్రలను సైతం అత్యంత ప్రమాదకర రీతిలో తరలిస్తున్నారు. బ్రేక్ వేయడం క్షణం ఆలస్యమైనా.. ముందున్న వాహనాలను ఢీకొట్టేస్తాయి. వెనుక వచ్చే వాహనాలు ప్రమాదానికి గురవుతాయి. అదే ద్విచక్రవాహన చోదకులుంటే.. ఆ ఊహే భయంగా ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదకర రీతిలో సరకు తీసుకెళ్లే మూడు చక్రాల సైకిళ్లపైనా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మోటారు బిగించిన మూడు చక్రాల సైకిల్‌పై తుక్కు మూటలు

అలరించిన సంగీత కచేరీలు

ఆలపిస్తున్న శ్రీవిద్య, గాయత్రి విభావరి, అరవింద్

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : లయ నాద కళా స్రవంతి సంస్థ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో బుధవారం సంగీత ప్రియులు లంకా రమాదేవి సంస్మరణోత్సవాలు నిర్వహించారు. గాత్ర కళాకారిణి లంకా మాధవి నిర్వహణలో సంగీత కచేరీలు నిర్వహించారు. తొలుత గాయక సార్వభౌమ పారుపల్లి రామకృష్ణయ్య పంతులు సంగీత విద్యాలయ విద్యార్థులతో చేసిన మృదంగ లయ విన్యాసాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఘంటసాల సంగీత కళాశాల విద్యార్థుల బృంద గాత్ర కచేరీకి వయోలిన్‌తో బి.వి.ఎస్.ఎస్.కృష్ణ, మృదంగంతో కె.కార్తికేయ ఆది నారాయణ శర్మ, కె.అరవింద్‌లు చక్కటి సహకారం అందించారు. చివరిగా వడ్లమాని శ్రీవిద్య గాత్రంతో ప్రేక్షకులను మయమరిపించారు. వయోలిన్‌తో గాయత్రి విభావరి, మృదంగంతో కె.అరవింద్ సంగీత లయలు పలికించారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

విద్యాధరపురం, న్యూస్‌టుడే: అగ్నిప్రమాదాల నివారణ నిబంధనలను దుకాణదారులు తప్పనిసరిగా పాటించాలని నగరపాలక సంస్థ అధికారులు పేర్కొన్నారు. పంజా సెంటరులో నగరపాలక సంస్థ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి పర్యవేక్షణలో బుధవారం అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి మాట్లాడుతూ.. హలీమ్ స్టాల్స్ నిర్వాహకులు స్టాండ్ బకెట్స్, నీళ్ల డ్రమ్ములు, ప్రతి దుకాణం వద్ద ఉండాలని చెప్పారు. ప్రతి ఒక్కరికి అగ్నిప్రమాదాల నివారణ యంత్రాలపై అవగాహన ఉండాలన్నారు. దుకాణాల మధ్య దూరం తప్పనిసరిగా పాటించాలన్నారు. రాత్రి వేళల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంటలు ఆర్పే విధానం వివరిస్తున్న అగ్నిమాపక సిబ్బంది, జిల్లా ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి తదితరులు

వెలుగు.. మెప్మా ఉద్యోగుల సమస్యలు తీర్చండి

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెలుగు వీఓఏ, మెప్మా వంటి స్కీమ్ వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. కనీస వేతనాలు, హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని కోరుతూ బుధవారం ధర్నాచౌక్‌లో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యావసర సరకుల ధరలు ఆకాశానికి అంటుతున్న తరుణంలో నెలకు రూ.8వేల జీతంతో బతకలేక పస్తులు ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలన్నింటికీ వీఓఏ, ఆర్‌పీలతో వెట్టిచాకిరి చేయించుకుంటున్న పాలకులు.. వారి ఆరోగ్యం గురించి పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. కనీస వేతనాలు అమలు చేయకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. గ్రామీణ, పట్టణ పేదరిక నిర్మూలన పథకంలో క్షేత్రస్థాయిలో అవినీతి జరుగుతుందనడం ప్రజలను మోసగించడమేనన్నారు.

భద్రత, బీమా ఏదీ?

సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి మాట్లాడుతూ.. ఉద్యోగ భద్రత, బీమా సౌకర్యం అమలుకు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితంగా లేకుండా పోతోందన్నారు. రూ.10వేలు చెల్లించాలని జీవో ఉన్నప్పటికీ రూ.8వేలు మాత్రమే చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. పదవీ విరమణ ప్రయోజనాలు చెల్లించకుండానే 60 సంవత్సరాలకు ఉద్యోగ విరమణ చేయిస్తున్నారని మండిపడ్డారు. స్త్రీ నిధి ఇన్‌సెంటివ్స్ ఒక్కొక్కరికి రూ.30వేల నుంచి రూ.లక్ష వరకు చెల్లించాల్సి ఉండగా.. గత రెండేళ్లుగా చెల్లించలేదన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సావిత్రి మాట్లాడుతూ.. పొదుపు మహిళల వద్ద రకరకాల పేర్లతో డబ్బులు వసూలు చేసి, వాటికి లెక్క చెప్పకుండా దోపిడీ చేయడం సరైందని కాదన్నారు. అనంతరం సచివాలయంలో మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. గురువారం మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, నారాయణలకు వినతిపత్రాలు ఇస్తామని నాయకులు తెలిపారు.

ప్రకటన

నా క్లయింటు అయిన విజయవాడ కాపురస్తులైన శ్రీ మురాల శివ అప్పారావు గారి భార్య అయిన శ్రీమతి మురాల శ్రీనివాస కుమారి వగైరాల సంజాయిషీ పొంది, ఇందుమూలముగా యావన్మందికీ తెలియచేయునది ఏమనగా.. నా క్లయింట్లు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని, ది.24-5-2025న పార్టీషన్ దస్తావేజు నంబరు 5516/2025గా పొందియున్నారు. షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని వారి తండ్రిగారైన లేటు తాతా వెంకట నారాయణ గారి నుండి వారసత్వముగా సంక్రమించుట ద్వారా పొందియున్నారు. సదరు లేటు తాతా వెంకటనారాయణగారికి షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని స్పెషల్ ఆఫీసర్ మరియు కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ లాండ్ సీలింగ్, విజయవాడ వారి నుండి ది. 13-4-2005న అలాట్ కాబడి, వారి పేరున దస్తావేజు నెంబరు -207/2007గా రిజిష్టరు కాబడి యున్నది. సదరు దస్తావేజును నా క్లయింట్లు ది. 16-2-2026న వారి తండ్రిగారి ఇంటి నుండి ఆటోలో తీసుకొని వచ్చుచుండగా పోయినది. సదరు తాతా వెంకటనారాయణగారు టీచర్స్ కాలనీ, 3వ లైను, ముత్యాలంపాడులో నివసించెడివారు. సదరు దస్తావేజును ఎంత వెతికిననూ దొరికియుండలేదు. దరిమిలా ఈ విషయమై నా క్లయింట్లు విజయవాడ, సత్యనారాయణపురం పోలీసు వారికి ఒక అర్జీని కూడా దాఖలు చేసుకొని యున్నారు. కనుక ఈ విషయమై ఎవరికైనను ఏవిధమైన అభ్యంతరములు కానీ, అక్షేపణలు కానీ, క్లయిములు కానీ, చెల్లదగు బాకీలు గానీ వున్నయెడల ఈ దిగువ ఉదహరించిన అడ్రసుకు 7 రోజులలోగా లిఖిత పూర్వకముగా తెలియపరచవలెను. గడువు తరువాత వచ్చు అక్షేపణలు నా క్లయింటును ఏవిధముగాను బైండు చేయవని యిందుమూలముగా యావన్మందికీ తెలియచేయడమైనది.

షెడ్యూలు: ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి ఇలాకా, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరినటువంటి శ్రీనగర్ కాలనీ, ముత్యాలంపాడు, విజయవాడ విలేజి పోర్షన్, ఆర్.ఎస్. నెంబర్. 135/2ఎ దాఖలా ప్రస్తుత వార్డు నెంబరు 46, ప్లాటు నెంబరు 5, పాత డోర్ నెంబరు 21-10/5-59/బి, రివైజ్డ్ కొత్త డోర్ నెంబరు 21-10/5-60ఎ, ప్రస్తుత అసెస్మెంట్ నెంబరు 1073053418 దాఖలా చ.గ.236.25లు స్థిరాస్తి నివేశన స్థలము మరియు సదరు స్థలములో నిర్మించబడియున్న గ్రౌండ్ ఫ్లోరుగా గల ఆర్.సి.సి. డాబాతో సహా గల ఆస్తినకు **హద్దులు: తూర్పు:** ఇతరుల ఆస్తి, **దక్షిణం:** రీసర్వే నెంబరు 134లో గల ఆస్తి, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** సి.ఎస్. ప్రసాదు గారి ఆస్తి.

ఉప్పులూరి ప్రకాశం, అడ్వకేట్,

27-20-45, మ్యూజియంరోడ్డు, విజయవాడ-2. సెల్: 94403 23149

విజయవాడ, ది.25-02-2026

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

(c) eenadu

మొదటి వారంలోనే ముహూర్తం!

స్టీల్‌ప్లాంటు శంకుస్థాపనకు చురుగ్గా ఏర్పాట్లు

నక్కపల్లి, న్యూస్‌టుడే

కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నక్కపల్లి మండలంలో ఏర్పాటు కానున్న ఆర్సెలార్ మిత్తల్ ఉక్కు కర్మాగారం శంకుస్థాపనకు మార్చి మొదటి వారంలోనే ముహూర్తం ఖరారైనట్లు సమాచారం. ఈ క్రమంలో అధికార యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. రాష్ట్ర అభివృద్ధికి దశ, దిశగా భావిస్తున్న ఈ స్టీల్‌ప్లాంటుపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారించింది. ఏడాదిన్నర కాలంగా అనేక ప్రక్రియలు పూర్తి చేస్తూ తుది దశకు తీసుకొచ్చింది. అవసరమైన భూ కేటాయింపులు పూర్తయ్యాయి. ప్లాంట్ ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించగా స్థానికులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. భూముల సరిహద్దుల గుర్తింపు, మట్టి నమూనాల పరిశీలన అనంతరం తాజాగా భూముల్లో నిర్వాసితుల ఇళ్ల తొలగింపు పూర్తి చేశారు.

స్టీల్‌ప్లాంటు భూములను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్, అధికారులు

» కేంద్ర ప్రభుత్వం నుంచీ అనుమతులు వచ్చాయి. తొలి విడతలో 2020 ఎకరాలు కేటాయించారు. వాస్తవంగా ఈ నెలలోనే శంకుస్థాపన జరుగుతుందని సీఎం చంద్రబాబునాయుడు ప్రకటించడంతో ఇక్కడి పనులను యంత్రాంగం వేగవంతం చేసింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతుండటం, శంకుస్థాపనకు ప్రధాని మోదీని ఆహ్వానించాల్సి ఉండటంతో మార్చి నెలకు వాయిదా వేసినట్లు తెలిసింది.

» సుమారు రూ.1.35 లక్షల కోట్ల వ్యయంతో రెండు దశల్లో ఏర్పాటు కానున్న స్టీల్ ప్లాంట్ కోసం క్యాప్టివ్ పోర్టు నిర్మాణం, ప్రత్యేకంగా రైల్వేలైను ఏర్పాటు కానుంది. ట్రాక్ నిర్మాణానికి అవసరమైన భూముల గుర్తింపు సర్వే పూర్తి కావచ్చింది. ప్లాంటు నిర్మాణం ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

▶▶ అనకాపల్లిలో మార్చి 8న నూకాలమ్మ ఆలయం ప్రారంభానికి సీఎం చంద్రబాబు రానుండగా, దీనికి ఒకరోజు ముందే స్టీల్ ప్లాంటు శంకుస్థాపన జరగనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నేపథ్యంలో కలెక్టర్ విజయకృష్ణన్, జేసీ శౌర్యమాన్ పటేల్, ఆర్డీఓ వీవీ రమణ బుధవారం కాగిత, పాటిమీద తదితర ప్రాంతాల్లో పర్యటించారు. కాగిత సమీపంలో హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం నక్కపల్లి రెవెన్యూ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. డీఐజీ గోపినాథ్ జెట్టి, ఎస్పీ తుహిన్ సిన్హా, అదనపు ఎస్పీ దేవప్రసాద్ చందనాడ, పాటిమీద, మూలపర్ర ప్రాంతాల్లోని భూములను పరిశీలించారు. సభా స్థలి, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలను ప్రాథమికంగా గుర్తించారు.

రంజాన్ వేళలు
ఇఫ్తార్: గురువారం
సాయంత్రం 6:06 గం॥లకు
సహరి: శుక్రవారం
తెల్లవారుజామున 5:01 గం॥లకు

గంజాయిరహిత సమాజమే లక్ష్యం: డీఐజీ | భార్యను వేధిస్తున్నాడని కారుతో ఢీ — 6లో..

28న మంత్రి లోకేశ్ రాక

రాంబిల్లి, న్యూస్‌టుడే: సీతపాలెం సమీపంలో రూ.2300 కోట్లతో ఏర్పాటు చేయనున్న బ్లూ జెట్ ఫార్మా కంపెనీకి మంత్రి నారా లోకేశ్ ఈ నెల 28న భూమిపూజ చేయనున్నారు. ఈ నేపథ్యంలో భద్రత ఏర్పాట్లను విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టి, ఎస్పీ తుహిన్‌సిన్హా బుధవారం పరిశీలించారు. పూడిమడక - కొత్తపట్నం రహదారి నుంచి బ్లూ జెట్ పరిశ్రమకు ఏర్పాటయ్యే ప్రాంతానికి వెళ్లే మార్గంలో బందోబస్తు నిర్వహణపై సీఐ, ఎస్సైలకు పలు సూచనలు చేశారు. సభా ప్రాంగణం, వీవీఐపీలకు, స్థానికులకు వేర్వేరు మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రూట్ మ్యాప్, సభాప్రాంగణం, హెలిప్యాడ్, కంపెనీ పరిసర ప్రాంతాలను పరిశీలించి ట్రాఫిక్ మళ్లింపు, బందోబస్తు పాయింట్లపై దిశానిర్దేశం చేశారు. అదనపు ఎస్పీ దేవప్రసాద్, డీఎస్పీలు మోహన్, విష్ణుస్వరూప్, శ్రీనివాసరావు, సీఐలు నరసింగరావు, చంద్రశేఖర్, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

పాపాల భైరవులు

★ స్వచ్ఛత నేతిబీర చందం ★ అనధికార డెయిరీల్లో కల్తీ!

ఎలమంచిలి, న్యూస్‌టుడే

ఉదయం నిద్ర లేవగానే బెడ్ కాఫీ తాగనిదే దినచర్య ప్రారంభించని వారెందరో. ఫ్రిజ్‌లో పాల గిన్నె తీసి చల్లదనం పోకుండానే గ్యాస్ స్టవ్ వెలిగిస్తాం. బాగా మరిగించి కాఫీ కలుపుకొంటాం. రుచిగా లేకున్నా వేడిగా ఉండటంతో తాగేస్తాం. పసి పిల్లలుంటే ఆ పాలే డబ్బాలో పోసి పడతాం. పాఠశాలలకు వెళ్లే చిన్నారులకూ అవే ఇస్తాం. ఉరుకుల పరుగుల జీవితంలో పాల నాణ్యత గురించి పట్టించుకునే తీరిక ఎవరికీ లేదు. దీన్ని ఆసరాగా చేసుకుని పాల వ్యాపారులు కల్తీకి పాల్పడుతున్నారు. ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేసేందుకు ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నా.. వారు దుకాణాలు, హోటళ్లలో తనిఖీలకే పరిమితం అవుతున్నారు. రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి మరణాలు చోటుచేసుకోవడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. అధికార, అనధికార డెయిరీలను తనిఖీ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఒక్క రాజమహేంద్రవరంలోనే కాదు.. అంతటా కల్తీ పాల విక్రయాలు జరుగుతున్నాయి. కొందరు పాలల్లో నీళ్లు కలిపితే.. మరికొందరు మైదా, గంజి కలుపుతున్నారు. తాజా పాలు అన్నది నేతిబీర చందమే అన్నట్లుగా ఉంది.

దిమిలి పాల కేంద్రంలో తనిఖీ చేస్తున్న అధికారులు

రైతుల నుంచి సేకరించిన పాలను నిల్వ చేసి మరుసటి రోజు విక్రయిస్తున్నారు. ఇలా నిల్వ చేసే క్రమంలో శాస్త్రీయ ప్రమాణాలను పాటించడం లేదు. జిల్లాలో విక్రయించే పాలలో 90 శాతం నిల్వ ఉంచినవే కావడం గమనార్హం.

జిల్లాలో..

పశువులు:	3,91,103
పాలిచ్చే ఆవులు :	1,87,579
పాలిచ్చే గేదెలు:	2,03,524
రోజుకు ఉత్పత్తి అయ్యే పాలు :	8.98 లక్షల లీటర్లు
డెయిరీలకు సరఫరా అవుతున్న పాలు:	6.73 లక్షల లీటర్లు
గ్రామాలు, పట్టణాల్లో విక్రయించే పాలు :	2.25 లక్షల లీటర్లు

★ జిల్లాలో ఎక్కువ మంది వ్యవసాయంతోపాటు పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు. వీరిలో చాలా మంది డెయిరీలకు పాలు పోస్తున్నారు. కొందరు గ్రామాల్లో దుకాణం పెట్టుకుని పాలు విక్రయించే వారికి పోస్తున్నారు. మరికొందరు ప్రతి రోజూ ఇంటింటికి వెళ్లి పాలు విక్రయిస్తూ ఉపాధి పొందుతున్నారు. జిల్లాలో ఉత్పత్తి అయ్యే 8.98 లక్షల లీటర్ల పాలలో 6.73 లక్షల లీటర్లు డెయిరీలకు సరఫరా అవుతుండగా.. 2.25 లక్షల లీటర్లు గ్రామాలు, పట్టణాల్లో ఇంటింటికీ తిరిగి పోస్తున్నారు. పేరున్న డెయిరీలకు సరఫరా చేసే పాలతో ఇబ్బంది లేదు. ఇళ్లకు వచ్చే వ్యాపారులు పాలను నిల్వ చేసేందుకు శాస్త్రీయ, అధునాతన పద్ధతులను అవలంబించడం లేదు. రైతుల నుంచి సేకరించే పాలు రెండు రోజుల పాటు నిల్వ ఉండేందుకు వంట సోడా, రసాయనాలు వాడుతున్నారు. పాలల్లో నీళ్లు కలిపినా చిక్కగా ఉండలా, పెరుగు గడ్డగా ఉండేందుకు మైదా పిండి, గంజి, వరి పిండి కలుపుతున్నారు.

జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేస్తాం

జిల్లా వ్యాప్తంగా పాల సేకరణ కేంద్రాల్లో పాల నాణ్యతపై తనిఖీలు చేయాలని పశువైద్యాధికారులను ఆదేశించాం. బుధవారం నుంచి తనిఖీలు ప్రారంభించారు. ఎవరైనా కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం. బాధ్యులపై క్రిమినల్ కేసులు పెడతాం.
– రామ్మోహన్‌రావు, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి

బామ్మ ఆట.. బంగారు బాట

పట్టుదలతో పతకాలు కైవసం

చోడవరం, న్యూస్‌టుడే

తొమ్మిది పదుల వయసు. చల్లని వాతావరణం. ఇబ్బంది పడతారు. ఈ సమయంలో ఎవరో ఒకరు సహాయకులుగా వెంట ఉండాలి. వయసు, ఆరోగ్య రీత్యా ఇంటి పట్టునే ఉండాలని ఎంతమంది చెప్పినా చెవికెక్కించుకుంటే ఒట్టు. జగదల్‌పూర్‌లో ఇటీవల జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో జావెలిన్, డిస్కస్‌త్రో, షాట్‌పుట్‌లో మూడు స్వర్ణ పతకాలు సాధించారు చోడవరానికి చెందిన బామ్మ ముత్యం లక్ష్మి. వీటితో ఇప్పటివరకు సాధించిన పతకాల సంఖ్య 221కి చేరింది. 2010లో మలేషియా, 2012లో చైనాలో జరిగిన అంతర్జాతీయ పోటీల్లోనూ సత్తా చాటి పతకాలను ఖాతాలో వేసుకున్నారు. వేదిక ఏదైనా పట్టుదలతో పతకాలను కొల్లగొట్టడమే ఆమెకు తెలుసు.



నడకకు ప్రాధాన్యం

అంకుపాలెం శివారు గోవిందమ్మ కాలనీలో నివాసం ఉంటున్న లక్ష్మి ఏ చిన్న పనికైనా నడుచుకుంటూ చోడవరం వస్తుంటారు. ఇంట్లో పిల్లలు ఉన్నా ఎవరి సాయం తీసుకోరు. ఇప్పటికీ మిషన్‌పై జాకెట్లు, లంగాలు కుడుతుంటారు. వయోభారం, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఎక్కడ పోటీలు ఉన్నా బయలుదేరుతారు. బామ్మలోని పట్టుదలను చూసి స్థానిక మహిళలు ఆర్థిక సాయం చేస్తుంటారు.

బయటి తిండి తినరు

పోటీల్లో పాల్గొనేందుకు ఎక్కడకు వెళ్లినా.. వెంట అటుకులు ఉండాల్సిందే. ఆకలేస్తే గుప్పెడు అటుకులు, ఏదో ఒక మిఠాయి, కారంపూస తింటారు. ఒకటికి నాలుగుసార్లు కాఫీ సేవిస్తారు. జగదల్‌పూర్‌లో జరిగిన పోటీల్లో రోజంతా ఏమీ తినకుండానే ఉండిపోయారు. గతంలోనూ ఇలాగే తినకుండా ఈవెంట్లలో పాల్గొన్నారు. ఇంటి వద్ద అన్ని రకాల ఆహారం తీసుకుంటుంటారు.

తుది శ్వాస వరకు ఆడుతూనే ఉంటా: పోటీల్లో పాల్గొనకపోతే ఉత్సాహంగా ఉండలేను. ఈ వయసులోనూ సత్తా చాటాలన్న పట్టుదలతో సాధన చేస్తున్నా. నా చిన్నతనం నుంచి ఇప్పటివరకు క్రీడలు అవసరమా అని నిరుత్సాహపరుస్తూనే ఉన్నారు. విజేతగా నిలిచి సాధించిన పతకాలను చూసి వారే ప్రశంసిస్తున్నారు. తుది శ్వాస వరకు ఆడుతూనే ఉండాలన్నదే లక్ష్యం. **– ముత్యాల లక్ష్మి, మాస్టర్ అథ్లెట్**

ఈ-పంట నమోదులో ముందంజ

పోటీతత్వంతో 92 శాతం పూర్తి

నర్సీపట్నం, న్యూస్‌టుడే

ఈ-పంట నమోదులో అనకాపల్లి జిల్లా ముందంజలో ఉంది. పొరపాట్లకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా నమోదు చేసేందుకు పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ చేశారు. గత నెల 20వ తేదీకే పూర్తి కావాల్సి ఉండగా.. ఈ నెలాఖరు వరకు గడువు పొడిగించారు. వ్యవసాయ అధికారుల మధ్య పోటీతత్వంతో 92 శాతం నమోదు పూర్తయింది. గడువు ముగిసేలోగా వంద శాతం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

★ ఈ-పంట నమోదు వేగవంతానికి సాంకేతిక మార్పులు దోహదపడ్డాయి. 2025 నుంచి సమాచారాన్ని కేంద్ర ప్రభుత్వానికి అనుసంధానిస్తూ డిజిటల్ క్రాప్ సర్వేగా మార్పు చేశారు. సర్వే నంబర్లను ల్యాండ్ పార్సిళ్లుగా పేర్కొంటూ పంటల వాస్తవ పరిస్థితిని పక్కాగా అంచనా వేసి వివరాలను పొందుపరిచేలా చర్యలు తీసుకున్నారు. జనవరిలో అన్ని రకాల పంటల డిజిటల్ నమోదు ప్రారంభమైంది.

ఈ-పంట నమోదుకు పైరును ఫొటో తీస్తున్న సిబ్బంది

నిబంధనలకు లోబడి క్షేత్ర స్థాయిలో ఫొటోలతో సహ అన్నీ యాప్‌లో అప్‌లోడ్ చేశారు. ఈ కార్యక్రమంపై రైతులకు ముందుగానే సమాచారం ఇవ్వడం, వారు సంతృప్తి చెందిన వెంటనే ఈ-పంట నమోదు పూర్తయ్యేలా సాంకేతికతను నవీకరించారు. సిబ్బంది నమోదు చేసే వివరాలను 'సూపర్‌వైజరీ చెక్' పేరిట అన్ని స్థాయిల్లో అధికారుల నుంచి కలెక్టర్ వరకు నిశితంగా పరిశీలించి నిర్ధారిస్తున్నారు.

★ జిల్లాలో 6,05,796 ల్యాండ్ పార్సిళ్లలో మంగళవారం నాటికి 92 శాతం ఈ-పంట నమోదు పూర్తయింది. మిగతా జిల్లాలతో పోలిస్తే అనకాపల్లి జిల్లా ముందుంది. మండలాల వారీగా ప్రగతిని రోజూ ఆన్‌లైన్లో పొందుపరచడంతో అధికారుల మధ్య పోటీ ఏర్పడింది. నక్కపల్లి, నర్సీపట్నం, రోలుగుంట, మునగపాక, మాకవరపాలెం మండలాల వ్యవసాయాధికారులు ముందు వరసలో ఉన్నారు. ఈ నెల 21న నర్సీపట్నం, రోలుగుంట మండలాలు 95 శాతంతో, 23న నక్కపల్లి, మునగపాక, మాకవరపాలెం మండలాలు 96 శాతంతో మొదటి స్థానంలో నిలిచాయి. అందరి సహకారంతో రెండు రోజుల్లో శత శాతం పూర్తిచేస్తామని జిల్లా వ్యవసాయాధికారిణి **ఆశాదేవి** పేర్కొన్నారు.

స్థానిక పోరుకు సన్నద్ధం!

ఓటరు జాబితాల తయారీలో యంత్రాంగం

పాయకరావుపేట, న్యూస్‌టుడే

పల్లెలకు ఎన్నికల శోభ రానుంది. గ్రామ పంచాయతీల పాలకవర్గాల పదవీకాలం ఈ ఏడాది ఏప్రిల్‌తో ముగియనుంది. ఎన్నికల నగారా మోగేలోగా ఓటర్ల జాబితాలను అధికార యంత్రాంగం సిద్ధం చేస్తోంది. మండల పరిషత్తు కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది జాబితాల తయారీలో నిమగ్నమయ్యారు.

➤ జిల్లాలో ఈ నెల 2వ తేదీ వరకు ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో ఉంచిన ఓటరు జాబితా వివరాలను సిబ్బందికి ఈ నెల 20న అందించారు. జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ తాజా ఓటరు జాబితాలను కలెక్టరేట్ నుంచి మండలాలకు పంపించారు. వీటిలో సవరణలు, తప్పులు, ఒకే కుటుంబంలోని అందరి ఓట్లు ఒకే వార్డులో ఉండేలా చూస్తున్నారు. ఇంటి నంబర్ల ఆధారంగా జత చేస్తున్నారు. ఈ వివరాలను ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో ఉంచుతున్నారు.

➤ జిల్లాలో అనకాపల్లి, నర్సీపట్నం రెవెన్యూ డివిజన్లు ఉండగా కొత్తగా అడ్డురోడ్డు డివిజన్ ఏర్పాటైన విషయం తెలిసిందే. రెవెన్యూ డివిజన్, పంచాయతీ పేరు, మండలం, జిల్లా కోడ్, వార్డులు, అసెంబ్లీ నియోజకవర్గం ఆధారంగా వివరాలు తీసుకుంటున్నారు. పాత పంచాయతీల ముఖచిత్రం మేరకు పోలింగ్ కేంద్రం నంబరు, పంచాయతీలో శివారు గ్రామాల వివరాలు నమోదు చేస్తున్నారు.

నక్కపల్లిలో ఓటర్ల జాబితాలను పరిశీలిస్తున్న అధికారులు, సచివాలయ సిబ్బంది

☛ పంచాయతీ ఎన్నికలకు ఓటరు జాబితాలను సమగ్రంగా పరిశీలన చేయిస్తున్నాం. గ్రామాల వారీగా అన్ని వివరాలు వెబ్‌సైట్‌లో నమోదు చేస్తున్నారు. మార్చి మొదటి వారానికి ఈ ప్రక్రియ పూర్తి చేస్తామని జిల్లా పంచాయతీ అధికారి సందీప్ పేర్కొన్నారు.

➤ పేట నుంచి అంకంపేట, రాజానగరం, రాజయ్యపేట, నక్కపల్లి మండలంలో బోయపాడు, దొండవాక, ఒడ్డిమెట్ట, గొడిచెర్ల, డొంకాడ కొత్తూరు, ఎస్.రాయవరం మండలంలో బంగారమ్మపాలెం, సోముదేవుపల్లి, కోటవురట్ల మండలంలో తంగేడును కొత్త పంచాయతీలుగా ఏర్పాటుకు ప్రతిపాదనలు అధికారుల పరిశీలనలో ఉన్నాయి.

9లోగా జాబితాలు సిద్ధం

నక్కపల్లి, న్యూస్‌టుడే: పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ముందుగానే నికర ఓటర్ల జాబితాల తయారీలో యంత్రాంగం తలమునకలైంది. మార్చి 9లోగా జాబితాలను సిద్ధం చేసి ఎన్నికల సంఘానికి అందజేయనుంది. ఈ నెల మొదటి వారంలో నోటిఫికేషన్ విడుదల కాగా.. కలెక్టర్ ఆధ్వర్యంలో ఈవోఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులు, బీఎల్వోలు జాబితాలపై కసరత్తు చేస్తున్నారు.

» జిల్లాలో 646 పంచాయతీలున్నాయి. వీటిలో 48 మేజర్ పంచాయతీలు. వీటి పరిధిలో ప్రస్తుతానికి అందుబాటులో ఉన్న ఓటర్ల వివరాలతో తుది జాబితా సిద్ధం చేస్తున్నారు. ఈ ఏడాది జనవరి నాటికి 12,98,777 ఓటర్లు ఉన్నారు. ఈ క్రమంలో అధికారులు, ఉద్యోగులు 2024 సాధారణ ఎన్నికలకు సిద్ధం చేసిన తుది జాబితాను, 2026 జనవరికి ఉన్న ఓటర్ల జాబితాతో పోల్చి చూస్తున్నారు.

» జాబితాలను ఎంపీడీఓలు, ఈవోఆర్డీల పర్యవేక్షణలో గడువులోగా పరిశీలన పూర్తి చేయనున్నారు. ఓటర్లలో ఎవరైనా మరణించినట్లు ధ్రువీకరణ అయితే ఓటరు నంబరు వద్ద జాబితాలో రెడ్ మార్కు చేస్తున్నారు. కొత్త ఓటర్లు నమోదైతే జాబితాలో ఎప్పటికప్పుడు అనుసంధానంగా సీరియల్ నంబరుతో నమోదు చేస్తున్నారు. ఈ వివరాలను ఉప ఎంపీడీఓలకు ఇచ్చిన లాగిన్ ద్వారా ఆన్‌లైన్ చేస్తున్నారు. ఇవి నేరుగా డీపీఓ లాగిన్‌కు చేరుతున్నాయి.

అఖిల భారత తైక్వాండో పోటీలకు ఎంపిక

ఎంపికైన జయశ్రీ

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: అఖిల భారత తైక్వాండో పోటీలకు అనకాపల్లి విద్యార్థిని ఎంపికైంది. ఏఎన్‌టీయూ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన అంతర్ కళాశాలల తైక్వాండో పోటీల్లో దైట్ కళాశాల బీటెక్ మూడో సంవత్సరం విద్యార్థిని యు.జయశ్రీ ఉత్తమ ప్రతిభ చూపింది. మార్చి 16, 17 తేదీల్లో ఒడిశాలో జరగనున్న అఖిల భారత విశ్వవిద్యాలయాల తైక్వాండో పోటీల్లో పాల్గొననుందని ఫిజికల్ డైరక్టర్ బీసీహెచ్ శ్రీనివాసరావు చెప్పారు. దాడి విద్యా సంస్థల ఛైర్మన్ రత్నాకర్, ప్రిన్సిపల్ డాక్టర్ వైకుంఠరావు, అధ్యాపక బృందం విద్యార్థిని జయశ్రీని అభినందించారు.

విజ్ఞాన ప్రదర్శనకు సాంకేతిక శోభ

ఆన్‌లైన్‌లో నమూనాలు..

అచ్యుతాపురం, నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఏటా ఫిబ్రవరి 28న నిర్వహించే వైజ్ఞానిక ప్రదర్శన ఈసారి సరికొత్త రూపంలో ముందుకు రానుంది. దాదాపుగా దేశంలోనే తొలిసారిగా సాంకేతిక శోభ సంతరించుకుంది. ఒక్క క్లిక్‌తో వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థుల కళ్లముందు ఉంచుతున్నారు. సైన్స్ సమగ్ర మహోత్సవం-2కె26 పేరిట ఈ కార్యక్రమాన్ని వినూత్నంగా నిర్వహిస్తున్నారు.

★ పాఠశాలల్లో విద్యార్థులు తయారు చేసిన నమూనాలు గతంలోలా ఒకే ప్రదేశంలో ప్రదర్శించాల్సిన అవసరం లేకుండా పూర్తిగా ఆన్‌లైన్‌లోనే వీటిని ఉంచేలా ఈ ఏడాది ప్రభుత్వం చర్యలు తీసుకుంది. సాంకేతికతను సద్వినియోగం చేస్తూ విద్యార్థుల సృజనాత్మకతకు మరింత విస్తృత వేదిక కల్పించాలన్న లక్ష్యంతో ఈ మార్పు చేపట్టారు. గ్రామాల నుంచి గ్లోబల్ వరకు విద్యార్థుల ఆలోచనలు తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకొని అమలు చేస్తోంది. విజ్ఞానం - సాంకేతికత కలయికతో నూతన నమూనాలు ఆవిష్కరించడానికి చర్యలు తీసుకున్నారు. విద్యార్థులు రూపొందించిన నమూనాలు, వీడియోలు, ఫొటోలు, వివరణాత్మక వేదికలతో కలిపి ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలో ఇప్పటికే అప్‌లోడ్ చేశారు. పాఠశాల స్థాయిలో పది నమూనాలను ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో నిపుణులు అధ్యయనం చేసి ఒక నమూనాను యాప్‌లో అప్‌లోడ్ చేశారు. కేవలం ప్రదర్శనకే పరిమితకంకాకుండా విద్యార్థుల్లో ఉన్న పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించే వేదికగా వీటిని ఉంచాలనే ఆలోచనతో ఈ కార్యక్రమానికి విద్యాశాఖ శ్రీకారం చుట్టిందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. డిజిటల్ మార్గంలో జరిగే ఈ ఏడాది ప్రదర్శన వల్ల సమాచారం మార్పిడి, అవగాహన, ఆలోచన విద్యార్థుల్లో వృద్ధి చెందుతుందన్నారు. సృజనాత్మకత ఆలోచనలు, సాంకేతిక ప్రాధాన్యం, పారదర్శకత పెరుగుతుందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య ఉన్న దూరాలు, రవాణా ఇబ్బందులు, సమయాభావం వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతుందని జిల్లా సైన్స్ అధికారి కాళిదాసు చెప్పారు.

★ రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ప్రశంసాపత్రం, జ్ఞాపిక, సన్మానం ఉంటుంది. అత్యున్నత నమూనాలను ఇండియా బుక్, ఆసియా బుక్, గిన్నిస్‌బుక్ వంటి సంస్థలు గుర్తించి సంబంధిత విద్యార్థులకు ధ్రువపత్రాలు అందించే అవకాశముందని డీఈఓ అప్పారావునాయుడు పేర్కొన్నారు.

జిల్లాలో..: ప్రభుత్వ పాఠశాలలు : 515
రిజిస్ట్రేషన్ చేసిన నమూనాలు : 485

Authorised Main Dealers: OLIVE TVS: VISHAKAPATNAM, Cell: 8142299966, **DHARMANA TVS:** GAJUWAKA, Cell: 7989851681, **OLIVE TVS:** N.A.D, Cell: 9182472619, **OLIVE TVS:** MVP COLONY, Cell: 8142299923, **OLIVE TVS:** MURALINAGAR, Cell: 8142299924, **OLIVE TVS:** PENDURTHY, Cell: 8142299970, **OLIVE TVS:** MADHURAWADA, Cell: 8142299972, **DHARMANA TVS:** MALKAPURAM, Cell: 9398656775, **DHARMANA TVS:** ANAKAPALLE, Cell: 8341546429, **Authorised Dealer: JHANVI TVS:** PADERU, Cell: 8341123619.

(c) eenadu

కల్యాణానికి వేళాయే

★ నేటి నుంచి ఉపమాక వెంకన్న వార్షిక వేడుకలు
★ మార్చి 6వరకు నిర్వహణ

అలంకరణలో ఉత్సవ మూర్తులు

నక్కపల్లి, న్యూస్‌టుడే: గరుడాద్రిపై కొలువైన కోనేటిరాయుడు ఉపమాక వెంకన్న వార్షిక కల్యాణ వేడుకలు గురువారం నుంచి మొదలు కానున్నాయి. ఇందుకోసం ఇప్పటికే హోం మంత్రి అనిత ఆధ్వర్యంలో తితిదే అవసరమైన ఏర్పాట్లు చేసింది. వేడుకల తొమ్మిది రోజులపాటు మార్చి ఆరో తేదీ వరకు నిర్వహించనున్నారు. భక్తులు మూడు లక్షల వరకు వస్తారని అంచనా వేస్తున్నారు. కల్యాణం రోజున మంత్రి అనిత పాల్గొననున్నారు. 27వ తేదీన ధ్వజారోహణం, రాత్రికి ఎదురుసన్నాహ మహోత్సవం, రథోత్సవం ఉంటుంది. అర్ధరాత్రి తర్వాత స్వామివారి కల్యాణం మొదలవుతుంది. వేడుకల రోజుల్లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

భారీ బందోబస్తు: వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో డీఎస్పీ శ్రీనివాసరావు భారీ బందోబస్తు కల్పిస్తున్నారు. ఇందుకోసం దాదాపు 370 మందిని నియమిస్తున్నారు. పదుల సంఖ్యలో సీఐ, ఎస్సై, ఏఎస్సైలు అదేవిధంగా ఏఆర్, కానిస్టేబుళ్లు కలిపి వందల సంఖ్యలో పాల్గొంటారు.

భక్తులకు సూచనలివే: ★ స్వామివారి దర్శనానికి వచ్చే ప్రధాన మార్గాల్లో తొలిరోజున ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి. జాతీయ రహదారి మీదుగా ద్విచక్ర వాహనాలు, కార్లు నక్కపల్లిలోని నూకాలమ్మ ఆలయం వరకు మాత్రమే అనుమతిస్తారు. అక్కడినుంచి నడిచి వెళ్లాలి. ఇలాంటి వాటితో పాటు భారీ వాహనాలుంటే మనబాలవానిపాలెం కూడలి నుంచి ఉపమాక ఆలయ సమీపంలో కొబ్బరితోట వరకు పంపించి వెళ్లొచ్చు. ఇక్కడ పార్కింగ్ ఉంటుంది. ★ హెటెరో రోడ్డు, సీహెచ్ఎల్‌పురం, జానకయ్యపేట మీదుగా వచ్చేవారిని మామిడివానిపాలెం వరకు అనుమతిస్తారు. ★ రాజయ్యపేట రోడ్డులో వచ్చేవారిని ఉపమాక సబ్ స్టేషన్ వరకు మాత్రమే అనుమతి ఉంటుంది. ★ చందనాడ, ఎన్.నర్సాపురం మీదుగా వచ్చేవారు కొత్రవానిపాలెం రోడ్డు వరకు మాత్రమే రావల్సి ఉంటుంది.

పొరపాట్లకు తావివ్వొద్దు

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఉపమాక వెంకన్న కల్యాణోత్సవాల నిర్వహణలో ఎక్కడా భద్రతాపరమైన పొరపాట్లకు తావులేకుండా చూసుకోవాలని ఎస్పీ తుహిన్‌సిన్హా సూచించారు. ఏర్పాట్లపై పరిశీలనకు ఉపమాక ఆలయానికి బుధవారం సాయంత్రం వచ్చారు. తొలిరోజున దర్శనాలకు దాదాపు 1.6 లక్షల మంది వస్తారని అంచనా వేశారు. క్యూలైన్ల నిర్మాణం, స్నాన ఘట్టాల వద్ద ప్రత్యేక భద్రత కల్పించాలన్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. వేడుకల్లో ఆధ్యాత్మిక, సంప్రదాయ కార్యక్రమాలకు తప్పితే ఇతర కార్యక్రమాలను అనుమతివ్వొద్దన్నారు. పౌర్ణమి రోజున భక్తులు భారీగా రానున్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మరోవైపు అదేరోజు రాజయ్యపేటలో పుణ్యస్నానాల నేపథ్యంలో ప్రత్యేక భద్రత, గస్తీ చేపట్టాలన్నారు. అదనపు ఎస్పీ దేవప్రసాద్, ప్రత్యేకాధికారి విజయ, డీఎస్పీ శ్రీనివాసరావు, మోహన్, సీఐ మురళి, ఎస్సై సన్నిబాబు, ఎంపీడీఓ చైతన్య, ఏఓ సీతారామరాజు, ఉప ఎంపీడీఓ చలపతిరావు, ఇనస్పెక్టర్ కూర్మేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లపై సమీక్షిస్తున్న ఎస్పీ తుహిన్ సిన్హా

మహిళా వసతిగృహం ఏర్పాటుకు డిమాండ్

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళల కోసం ప్రత్యేకంగా మరో వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ రిలే నిరాహార దీక్షలు ప్రారంభిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి ఫణీంద్రకుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం అనకాపల్లిలో జరిగిన సమావేశంలో రిలే నిరాహారదీక్షల గోడ, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి విడతగా మార్చి 9 నుంచి 14 వరకూ రిలే నిరాహార దీక్షలు జరుగుతాయన్నారు. దీక్షల్లో విద్యార్థులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జగదీష్, రూపవతి, లిఖిత, తేజ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ క్లినిక్ అర్జీలు పరిష్కరించాలి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: రెవెన్యూ క్లినిక్ అర్జీలను క్షేత్రస్థాయిలో విచారించి సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సేవలలో సమయపాలన, పారదర్శకత బాధ్యతాయుత పరిపాలన కట్టుదిట్టం చేయాలన్నారు. సంబంధిత అధికారులు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో మోనటరింగ్ చేసి రెవెన్యూ సేవలలో జాప్యం లేకుండా ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలన్నారు. తరచూ క్షేత్ర పర్యటనలు చేయాలన్నారు. నీటి తీరువా పన్నుల వసూళ్లకు ప్రతి మండల, గ్రామ స్థాయిల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జేసీ శౌర్యమాన్ పటేల్, డీఆర్వో సత్యనారాయణ, ప్రత్యేక ఉప కలెక్టర్లు, ఆర్డీవోలు, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్ష కేంద్రం తనిఖీ...

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పరీక్షలు పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాల్ టికెట్ల తనిఖీ విధానం, సీసీ కెమెరాల పనితీరు. ఇన్విజిలేటర్ల నియామకం, హాజరు నమోదు తదితర అంశాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు ఉండాలన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేపట్టాలన్నారు. విద్యార్థులతో మాట్లాడి వారికి కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వినోద్‌బాబు, ఆర్డీవో షేక్ ఆయిషా, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్

వడ్డాది ఆలయంలో చురుగ్గా ఏర్పాట్లు

జిల్లా దేవాదాయశాఖ అధికారిణి సుధారాణి

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: జిల్లా దేవాదాయశాఖ అధికారిణి కె.ఎల్ సుధారాణి బుధవారం వడ్డాది వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు. వార్షిక కల్యాణోత్సవాలకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 27 నుంచి ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. అదేరోజు రాత్రికి స్వామివారికి తిరువీధి సేవ అనంతరం కల్యాణం జరుగుతుందన్నారు. మార్చి 3న చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాన్ని మూసివేస్తారని, సంప్రోక్షణ అనంతరం 4వ తేదీ తెల్లవారుజామున భక్తులను దర్శనానికి అనుమతిస్తారని తెలిపారు. భక్తులకు తాగునీరు, వైద్యం, ఇతర సదుపాయాలను అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఎస్సై శ్రీనివాసరావు, ఆలయ ఈవో శర్మ, అర్చకులు శ్రీకాంతాచార్యులు, సాధువులు పాల్గొన్నారు.

వడ్డాది వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న సుధారాణి

గంజాయి రహిత సమాజమే లక్ష్యం: ఐజీ

పరవాడ, న్యూస్‌టుడే: గంజాయి సాగు, రవాణాపై ఉక్కుపాదం మోపి.... గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా పని చేస్తున్నామని విశాఖ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గోపీనాథ్ జెట్టి అన్నారు. అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో 2024 జూన్ నుంచి 2026 జనవరి మధ్య కాలంలో 783 కేసులకు చెందిన 52,336 కిలోల గంజాయి, 142 లీటర్ల హాష్ ఆయిల్‌ను బుధవారం పరవాడ జేఎన్ ఫార్మాసిటీలోని కోస్టల్ వేస్టు మేనేజ్‌మెంట్ ప్రాజెక్టు(సీడబ్ల్యూఎంపీ)లోని ఇన్సినరేషన్ ప్లాంటు వద్ద శాస్త్రీయ పద్ధతిలో దహనం చేసే ప్రక్రియను అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా తదితరులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపీనాథ్ జెట్టి మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు పటిష్ఠ చర్యలు చేపడుతున్నామన్నారు. ఎవరైనా గంజాయి తదితర మత్తు పదార్థాలతో పట్టుబడితే శిక్షలు కఠినంగా ఉన్నాయన్నారు. వాటి జోలికి వెళ్లకుండా బంగారు జీవితాలను కాపాడుకోవాలన్నారు. ఏజెన్సీలో గంజాయి సాగు చేస్తున్న 11మండలాల్లోని రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించి....వారికి కావాల్సిన విత్తనాలు, మొక్కలు అందించి గంజాయి సాగును జీరో శాతానికి తీసుకొచ్చామన్నారు. వీటిని విక్రయించి, రవాణా చేస్తున్న 14మంది నిందితులకు చెందిన సుమారు రూ.10కోట్ల ఆస్తులను జప్తు చేశామన్నారు. ఎస్పీలు తుహిన్‌సిన్హా, అమిత్‌బర్దార్ మాట్లాడుతూ గంజాయి రహిత సమాజం కోసం ప్రతి పౌరుడు సహకరించాలన్నారు. గంజాయి కట్టడికి చేపట్టిన చర్యలు, అవగాహన కార్యక్రమాలకు చెందిన ఫొటోగ్యాలరీతో పాటు ప్రాజెక్టుల నమూనాలను అతిథులు పరిశీలించారు. అనకాపల్లి జిల్లా అదనపు ఎస్పీలు దేవప్రసాద్, ఎల్.మోహన్‌రావు, డీఎస్పీలు విష్ణుస్వరూప్, ఎం.శ్రావణి, పి.శ్రీనివాసరావు, బి.మోహన్‌రావు, సీఐలు మల్లికార్జునరావు, బాలసూర్యారావు తదితరులు పాల్గొన్నారు. 2024 జనవరి నుంచి 2026 జనవరి వరకు విశాఖ రేంజ్ పరిధిలో కేసుల వివరాలను అధికారులు వెల్లడించారు.

అవేమిటంటే.. నమోదైన గంజాయి కేసులు: 976 ★ **అరెస్టయిన వారు:** 2405 మంది ★ స్వాధీనం చేసుకున్న గంజాయి: 55346 కేజీలు ★ **సీజ్ చేసిన వాహనాలు:** 685 ★ **గుర్తించిన ముఠాలు:** 24 ★ **జప్తు చేసిన ఆస్తులు:** 14 మందికి చెందిన రూ.9.19 కోట్లు .★ **గంజాయి నుంచి ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించిన ఎకరాలు:** 29840

గంజాయి దహన ప్రక్రియను ప్రారంభిస్తున్న విశాఖ రేంజ్ ఐజీ గోపీనాథ్ జెట్టి

ఆటల్లోనూ తగ్గేదేలే..!

విజయవాడలోని ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో రెండోరోజు బుధవారం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్రీడాపోటీలు ఉత్సాహంగా సాగాయి. ఈ పోటీల్లో పాల్గొన్న మంత్రులు సంధ్యారాణి, అనిత, సవితల మధ్య సరదా సన్నివేశం.
– ఈనాడు, విజయవాడ

రద్దీగా ఆర్టీసీ బస్సులు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: జిల్లాలో బుధవారం వివాహాలు అధికంగా ఉండటంతో ఆర్టీసీ బస్సులన్నీ రద్దీగా మారాయి. ఖాళీ లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. అన్నవరం దేవస్థానంలో అధిక సంఖ్యలో వివాహాలు జరిగాయి. మహిళలు, వృద్ధులు అవస్థలు పడ్డారు.

ఎలమంచిలిలో ప్రయాణికులు

రెక్కలు తెగిన పక్షికి చికిత్స

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: హృదయాకార ముఖంతో బంగారు, బూడిద రంగులో ఉండే వెదురుగూబ (బార్న్ గుడ్లగూబ) రాత్రి వేళల్లోనే సంచరిస్తుంటుంది. పగటిపూట చెట్టు తొర్రలో నిద్రపోతుంటుంది. ఏమైందో గానీ ఓ రెక్క తెగి విలవిలలాడుతున్న ఈ పక్షి బుధవారం ఉదయం మండల విద్యాశాఖ కార్యాలయ ఆవరణలో ఎగరలేని స్థితిలో ఉద్యోగులకు కనిపించింది. ప్రాణాపాయస్థితిలో ఉన్న దీన్ని ఎలాగైనా ఆసుపత్రికి తరలించాలని ఉద్యోగులు ప్రయత్నించారు. భయంతో ఎగిరిపోయేందుకు యత్నించిన పిలుకాక అలాగే ఉండిపోవడంతో దాన్ని చేతుల్లోకి తీసుకుని పశువైద్యశాలకు తీసుకెళ్లి వైద్యం చేయించారు. తర్వాత తీసుకువచ్చి కార్యాలయ ఆవరణలో దానికి ఆహారం అందించారు. పూర్తిగా కోలుకున్న తర్వాత ఎగిరిపోయే వరకు బాగోగులు చూస్తామని చెప్పారు.

గుడ్లగూబను చూపిస్తున్న కార్యాలయ సహాయకురాలు పద్మ

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
నాగులపల్లి బ్రాంచ్, డి నెం.10-86-2, వినాయక గుడి దగ్గర, పూడిమడక రోడ్డు, మునగపాక మండలం, అనకాపల్లి, ఆం.ప్ర-531002

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకున్నారు. రిజిష్టర్డ్ పోస్ట్ ద్వారా ఋణగ్రహీతలకు పంపిన నోటీసు వారి తీసుకోని కారణంగా బ్యాంకు వారికి తిరిగి వచ్చినవి. తేది.05-03-2026 లోపు వారు తమ బకాయిలను తిరిగి చెల్లించి బంగారు నగలను విడిపించుకొనవలెను. లేనిచో తేది.06-03-2026, ఉ॥ 12.00 గం॥ల నుండి 02.00 గం॥ల వరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నాగులపల్లి బ్రాంచ్ ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. [illegible]

క్ర.సం	బ్రాంచ్ పేరు	ఋణగ్రహీత పేరు & చిరునామా	ఖాతా నెం.	లోన్ మంజూరు తేది
1	నాగులపల్లి ఫోన్: 89859 44694	[illegible]	296326540007484	18-06-2025
			296326540007683	31-07-2025

నియమ నిబంధనలు: (1) [illegible] (2) [illegible]

తేది : 25.02.2026 సం/- బ్రాంచ్ మేనేజర్
స్థలం: నాగులపల్లి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పాలలో కల్తీని గుర్తించండి ఇలా..

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఇంటి వద్దే సాధారణ పరీక్షల ద్వారా పాలలో కల్తీని సులువుగా గుర్తించవచ్చని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.రామ్మోహనరావు సూచించారు. పట్టణంలోని ఆ శాఖ కార్యాలయంలో మహిళా డెయిరీ సహకార సంఘాల కార్యదర్శులకు బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వాలుగా ఉండే ఉపరితలంపై ఒక చుక్కపాలు వేస్తే నెమ్మదిగా ప్రవహించి తెల్లటి చార ఏర్పడుతుంది. నీరు కలిపిన పాలు వేగంగా కదులుతాయి. అధికంగా నురుగు వస్తే డిటర్జెంట్ కలిపినట్లే. ప్రయోగశాలలో పరీక్షల ద్వారా పాలలో కల్తీని గుర్తించవచ్చన్నారు. పాల ఉత్పత్తులు కల్తీ, కోఆపరేటివ్ చట్టాలు, పరిశుభ్రమైన పాల ఉత్పత్తిపై అవగాహన పెంచుకోవాలన్నారు. సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, అమూల్ మేనేజర్ శ్రీకాంత్ పటేల్, ఏపీడీడీసీఎఫ్ మేనేజర్ రాకేష్, కార్యదర్శులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి రామ్మోహన్, అధికారులు

ఎన్జీవో జిల్లా మహిళా కార్యవర్గ ఎన్నిక

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా మహిళా కార్యవర్గం ఎన్నిక బుధవారం జరిగింది. చైర్‌పర్సన్‌గా [illegible], కో-చైర్‌పర్సన్‌గా పద్మ, కోశాధికారిగా ఎస్‌జే సర్వలత, కన్వీనర్‌గా లక్ష్మి, కోకన్వీనర్‌గా సుజాత, కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు వీవా సూర్యనారాయణ (లడికమార్) వారిని అభినందించారు.

మహిళా కార్యవర్గ సభ్యులు

28లోపు 'జీవన ప్రమాణ పత్రం' అందించాలి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : జిల్లాలో పింఛనుదారులంతా ఈనెల 28వ తేదీలోపు'లైఫ్ సర్టిఫికేట్లు(జీవన ప్రమాణ పత్రం)' ఖజానా శాఖ కార్యాలయాల్లో అందజేయాలని జిల్లా ఖజానా అధికారి కె.మోహన్ రావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గడువులోపు సర్టిఫికేట్లు అందజేయకపోతే, పింఛను నిలిచిపోతుందన్నారు.

పాఠశాల బస్సుకు త్రుటిలో తప్పిన ముప్పు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: ఎం.కోటపాడు సమీపంలో చోడవరానికి చెందిన చలపతి స్కూలు బస్సుకు త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. డ్రైవర్ మద్యం మత్తులో బస్సును నడపడంతో అదుపు తప్పి రోడ్డు పక్కనున్న స్తంభాల పైకి దూసుకెళ్లిందని స్థానికులు తెలిపారు. ప్రమాద సమయంలో బస్సులో 20 మంది విద్యార్థులు ఉన్నారు. వారిలో కొందరికి స్వల్ప గాయాలయ్యాయి. తల్లిదండ్రుల, స్థానికులు ఫిర్యాదు మేరకు ఎస్సై నారాయణరావు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

అదుపు తప్పిన స్కూల్ బస్సు

EENADU Classifieds

BUSINESS SERVICES
లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అధిక ధరలకు కొనబడును. ✆ 9848188068, 7799223300.

HEALTH & CARE
PROFESSIONAL SERVICES
Weight lose/gain with free checkups with compliment free breakfast timings (8:00AM-9:00AM) Contact for details: 9494038123

REAL ESTATE
LAND FOR SALE
GENERAL
పూసపాటిరేగ 'మం' గోవిందపురం రోడ్డు ఫేసింగ్ 1/2km తారురోడ్డు ఫేసింగ్ 8 & 3.1/2 ఎకరాలు ఇండస్ట్రియల్ అమ్మకం & కొనుగోలుకు ✆ 9440255187.

PLOT FOR SALE
BHOGAPURAM
భోగాపురం ఎయిర్‌పోర్టుకు 15KM భోగాపురం పూసపాటిరేగ వద్ద నేషనల్ హైవేకు & IT పార్క్ సమీపంలో 100 గజ ప్లాట్లు 7L మాత్రమే. 9398216663.

KOTHAVALASA
కొత్తవలస-రాయపూర్ హైవే 1KM లో 516E మెయిన్‌రోడ్ 2KM లో VMRDA PLOTS గజం 12వేలు. 7416862947, 9182857713

PENDURTHI
VMRDA Approved Plots. Gated Community Layout, Just 10 Minutes from Tarluwada (Upcoming Google DataCentre) Facing NH 16, Nr. Pendurthi. 9398694446.

TO LET
GENERAL
TO-LET
Villa at Pedawaltair, Doctors Colony, Near Visakha Eye Hospital, Visakhapatnam, N/F 3500 sft, Near Park, 3 BHK Attached Bathrooms, Living Rooms-2, Poojamandir, 2 Cars parking. Cont: 85005 34442, 97051 65115

WANTED
GENERAL
RK బీచ్‌రోడ్డుకు దగ్గరగా 2BHK (or) 3BHK Full Furnished House required 3Months అద్దెకు కావలెను. 9848299619.

JOBS
Urgently Wanted B.Sc., M.Sc., (Freshers) HR Executives Diploma, B.Tech (Electrical) 3 to 10 Years Experience. Ph: 9885098085.

Required a Female Tele caller and Office Boy in Vechile Finace Company 2-3Years Experience. Ph: 9182016251.

ప్రముఖ కార్పొరేట్ సంస్థకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్, Rtd, VRS చేసినవారు కావలెను. F/P ద్వారా ఉపాధి & ఇన్సెంటివ్ వచ్చును. ✆ 9701719746.

ఉద్యోగ అవకాశం
[illegible]
Con: Y.K. RAO Doctors Colony, VSP Ph: 8121100599

WANTED DRIVERS with Transport Badge
Heavy Vechicle Drivers with Good Experience, For International Couriers
SVES COURIER & CARGO Near Diamond Park, Vizag 9291901303

సీతంపేట పంక్షన్ హాల్లో పని చేయుటకు Watchman (భార్య భర్తలు) & రూమ్‌బాయ్స్ వెంటనే కావలెను. జీతం, వసతి సౌకర్యం కల్పించబడును. సంప్రదించండి: ✆ 9848191882.

FACULTY/ TEACHERS
Tutors for Engineering Tuitions Electrical (EEE) Electronics (ECE) Civil Subjects & Office Boy(1) Receptionist(1) 9399755328.

DRIVERS
కార్ డ్రైవర్ కావలెను జీతం 20 వేలు MVP ఆఫీసు దగ్గర దగ్గరగా ఉన్న వారు మాత్రమే. ఫోన్: 8331838383

SECURITY GUARDS
సెక్యూరిటీ గార్డులు కావలెను. మహిళలు, జీతం: 14,000 నుండి. ✆ 73967 46222, 78421 81184

సెక్యూరిటీగార్డ్స్ - మధురవాడ ఏరియాలో వయసు 45, 10th. ✆ 9440387815, 0891-2721672.

హైవేలో రియల్ ఎస్టేట్‌కు కేరీర్ అనుభవం వారికి సంప్రదించండి. 8919144337, 9398216663.

హౌస్‌కీపింగ్ మహిళలు ఆఫీసులో పనిచేయుటకు కావలెను. జీతం, వసతి సౌకర్యం కల్పించబడును. ఫోన్: 8331838383

ప్రముఖ కార్పొరేట్ సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. రిటైర్డ్/ VRS / హౌస్‌వైఫ్/ గృహిణులు / డిగ్రీ చదువుకున్నవారు. ✆ 9676659020.

అనుభవముగల మెంటర్స్ M/F, క్యాషియర్ M, పార్సిల్ బాయ్స్, సెల్స్-M/F కావలెను. రియల్ ఎస్టేట్ సంబంధిత ఉద్యోగాలు. Opp.NSTL, NAD. 8688215700.

గమనిక
[illegible]

భార్యను వేధిస్తున్నాడని కారుతో ఢీ

అపస్మారక స్థితిలో బాధితుడు.. పరారీలో నిందితుడు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: భార్యను వేధిస్తున్న వ్యక్తిని భర్త కారుతో ఢీకొట్టి దాడి చేసిన ఘటన చింతపల్లి మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై వెంకటరమణ, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తాజంగి పంచాయతీ చెరువూరుకు చెందిన దంపతులు తాజంగిలో నివాసం ఉంటున్నారు. భార్య లంబసింగి పీహెచ్‌సీలో పనిచేస్తున్నారు. చింతపల్లికి చెందిన నీటిపల్లి ఈశ్వరరావు తాజంగిలో మెడికల్ దుకాణం నిర్వహిస్తున్నారు. ఈయన మూడు నెలలుగా వేధిస్తున్నాడని భార్య భర్తతో చెప్పింది. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై వస్తున్న ఈశ్వరరావును భర్త కారుతో ఢీకొట్టాడు. కిందపడిపోయిన ఈశ్వరరావును పలుమార్లు కారుతో ఢీకొట్టాడు. క్షతగాత్రుడిని స్థానికులు, కుటుంబ సభ్యులు విశాఖపట్నంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతడు అపస్మారక స్థితిలో ఉన్నాడని కుటుంబసభ్యులు చెప్పారు. బాధితుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. నిందితుడు పరారీలో ఉన్నాడని పేర్కొన్నారు.

మమ్మీ.. డాడీ నన్ను క్షమించండి..

ఫిజియోథెరపీ విద్యార్థిని ఆత్మహత్య

విశాఖపట్నం (గాజువాక), న్యూస్‌టుడే : 'మమ్మీ, డాడీ..! నేను ప్రేమించిన వ్యక్తిని మరిచి పోలేకపోతున్నాను. అలాగే మిమ్మల్ని మోసం చేయడం కూడా కరెక్టు కాదనిపిస్తోంది. ఆ అబ్బాయిని వదిలేశాక నాకు ఏదోలా ఉంది. నేను బతకం ఇష్టంలేక ఈపని చేస్తున్నా.. ఏమీ అనుకోవద్దు. మీరు, చెల్లి, తమ్ముడు జాగ్రత్త..!' అంటూ విశాఖలో ఓ ఫిజియోథెరపీ విద్యార్థిని సూసైడ్‌నోట్ రాసి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటనకు సంబంధించి విశాఖ న్యూపోర్టు పోలీసుస్టేషన్ సీఐ కామేశ్వరరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. హెచ్‌పీసీఎల్‌లో సబ్‌కాంట్రాక్టర్‌గా పని చేస్తున్న పైడిసత్యం దంపతుల పెద్దకుమార్తె పైడి రజిని (21) మధురవాడలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఫిజియోథెరపీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఈనెల 23 నుంచి పరీక్షల సన్నద్ధత సెలవులు కావడంతో ఇంటి వద్దనే ఉంటోంది. బుధవారం కుటుంబ సభ్యులు బయటకు వెళ్లగా.. రజిని మాత్రం ఇంట్లోనే ఉంది. తండ్రి బయటి నుంచి కుమార్తెకు ఫోన్ చేయటానికి ప్రయత్నించగా స్పందించలేదు. ఎదురింటి వ్యక్తికి చెప్పగా.. వారు వచ్చి చూసేసరికి ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడి ఉంది. కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా.. విగత జీవిగా మారిన కుమార్తెను చూసి హతాశులయ్యారు. అయితే పడకగది మంచంపై సూసైడ్ నోట్ రాసి ఉండగా.. పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇటు ప్రేమికుడిని మరిచిపోలేక, అటు తల్లిదండ్రులను ఒప్పించలేక మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. తండ్రి సత్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. న్యూపోర్టు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రజిని (పాత చిత్రం)

విశాఖ జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే : విశాఖ జిల్లా కోర్టు ప్రాంగణంలో బాంబు పెట్టినట్టు బుధవారం ఉదయం 10.30 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తుల నుంచి సమాచారం అందడంతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్.రాజు, నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చీ అప్రమత్తమయ్యారు. వెంటనే కోర్టు పరిసరాల్లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. అనంతరం రెండో పట్టణ పోలీసులు, బాంబు స్క్వాడ్ సిబ్బంది రంగంలోకి దిగారు. కోర్టు ప్రాంగణంతో పాటు, ప్రధాన భవనాల్లో తనిఖీలు నిర్వహించారు. ఎక్కడా బాంబు లభ్యం కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు నిర్వహిస్తున్నారు. సీఐ ఎర్రన్నాయుడు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

హైకోర్టు ఆదేశాలతో పరవాడ డీఎస్పీ ఆకస్మిక బదిలీ

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఏపీ హైకోర్టు ఆదేశాలతో పరవాడ డీఎస్పీ విష్ణుస్వరూప్ బుధవారం ఆకస్మికంగా బదిలీ అయ్యారు. గ్రూప్-1 నియామకల్లో భాగంగా నియమితులై ఇప్పుడు ప్రధాన పోస్టుల్లో ఉన్న వారిని వెంటనే వెనక్కి పిలిపించాలని ఏపీ హైకోర్టు ఈ నెల 11న రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. పోలిపల్లి శ్రీకర్ వేసిన వ్యాజ్యం విచారణ సందర్భంగా కోర్టు ఈ ఆదేశాలు ఇచ్చింది. కోర్టు ఆదేశాల ప్రకారం డీజీపీ కార్యాలయంలో సమావేశమైన ఉన్నతస్థాయి పోలీసు ఎంపిక కమిటీ అధికారులు తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ప్రొబేషన్ డీఎస్పీలు వెంటనే డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. దీంతో దాదాపు రెండేళ్లగా పరవాడ డీఎస్పీగా పనిచేస్తున్న విష్ణుస్వరూప్ బదిలీ అయ్యాల్సిన పరిస్థితి ఎదురైంది. వీరిని వెంటనే రిలీవ్‌చేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఈ ఆదేశాల్లో యూనిట్ అధికారులను ప్రభుత్వం ఆదేశించింది.

విష్ణుస్వరూప్, పరవాడ డీఎస్పీ

రేపు వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: యువజన క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అనకాపల్లి దాడి వీరునాయుడు కళాశాలలో ఈ నెల 27న వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2026 నిర్వహించనున్నట్లు కళాశాల ఛైర్మన్ రత్నాకర్ తెలిపారు. 'భారత ప్రజాస్వామ్యానికి యాభై ఏళ్లు.. అత్యవసర పరిస్థితి' అంశంపై విద్యార్థులతో చర్చ కార్యక్రమాన్ని జిల్లాస్థాయిలో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ రమేష్ చెప్పారు. జిల్లా వ్యాప్తంగా డిగ్రీ, ఇంజినీరింగ్, వృత్తి విద్య కళాశాలల్లో చదువుతున్న 18 ఏళ్లు నిండిన యువతీ యువకులకు వాయిస్ ఆఫ్ యూత్ పేరిట పోటీలు నిర్వహిస్తామన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవుతారన్నారు.

బీసీ బాలురకు వడ్డించిన కూరలో పురుగు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి బాలుర కళాశాల బీసీ వసతిగృహంలో విద్యార్థులు బుధవారం రాత్రి భోజనం చేస్తుండగా కంచంలో పురుగును గుర్తించారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం.బాలాజీ తెలిపారు. భోజనం సరిగ్గా వండకుండా వర్కర్లు పురుగులు, బల్లులు పడినా చూడకుండా విద్యార్థులకు అదే భోజనం వడ్డిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలు సంక్షేమ వసతి గృహాల్లో జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థులను చిన్నచూపు చూస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం అడుతున్నారన్నారు. ఒకవైపు పరీక్షలు జరుగుతున్నప్పుడు ఇటువంటి కలుషిత ఆహారాలు తిని విద్యార్థులు అనారోగ్యం పాలైతే పరీక్షల్లో ఎలా ఉత్తీర్ణులవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి విద్యార్థులు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

హాస్టల్ విద్యార్థులకు వడ్డించే కూరలో పురుగు

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	130	125
లైవ్	157	145
డ్రెస్డ్	228	260
స్కిన్‌లెస్	259	270

(c) eenadu

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

అనకాపల్లి పట్టణం: రాజా: **హాయ్ బల్వంత్,** రామచంద్ర: **నిలవే,** వెంకటేశ్వర: **స్కయ్, చథా పథ్ర,** సత్యనారాయణ స్క్రీన్1: **అనగనగా ఒక రాజు,** స్క్రీన్2: **ఆల్ఫా,** పర్తిసాయి: **మన శంకర వరప్రసాద్‌గారు,** షిర్డిసాయి: **విత్‌లవ్,** **అచ్యుతాపురం:** శ్రీబాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-1: **కపుల్ ఫ్రెండ్లీ,** స్క్రీన్-2: **ఫంకీ.**

28న సిరై సినిమా ప్రదర్శన

అనకాపల్లి, న్యూస్‌టుడే: ఈనెల 28న 'సిరై' సినిమా ప్రదర్శన ఏర్పాటు చేశామని అనకాపల్లి ఫిల్మ్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.సూర్యకుమారి, పీఎస్ అజయ్‌కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించిన గోడపత్రికను బుధవారం ఇక్కడ విడుదల చేశారు. స్థానిక పాత బెల్లం మార్కెట్ సమీపంలోని రమాకుమారి మినీ హాలులో సాయంత్రం ఆరు గంటలకు చిత్రప్రదర్శన ఉంటుందన్నారు. సంఘ గౌరవాధ్యక్షులు తమ్మన సుబ్బారావు, జీవీఎన్ శాస్త్రి, ఐఆర్ గంగాధర్, డాక్టరు దివ్య తేజ పాల్గొన్నారు.

ఫార్మా వ్యర్థాల డంపింగ్ కేంద్రంగా మార్చొద్దు

అచ్యుతాపురం: ఫార్మా, రసాయన పరిశ్రమల నుంచి విడుదలయ్యే ప్రమాదకరమైన వ్యర్థాలకు పూడిమడకను డంపింగ్ కేంద్రంగా మార్చొద్దని మత్స్యకార నాయకులు కోరారు. పూడిమడక సమీపంలో ఈ నెల 28న భూమిపూజ చేయనున్నా బ్లూజెట్ పరిశ్రమకు వ్యతిరేకంగా బుధవారం మత్స్యకార నాయకులు నిరసన వ్యక్తం చేశారు. గ్రీన్ పరిశ్రమలను తీసుకురావాలని కోరారు. నాయకులు అప్పారావు, శ్రీను, అప్పారావు, జగన్, అప్పలరాజు, ముత్యాలు, పైడియ్య, భాను, ఎర్రయ్య పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న మత్స్యకార నాయకులు

అకాల వర్షం.. జనం అవస్థలు

నక్కపల్లి, ఎలమంచిలి/గ్రామీణం, మునగపాక, ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: జిల్లాలోని పలు ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం అకాల వర్షం కురిసింది. దీంతో జనం అవస్థలు పడ్డారు. జాతీయ రహదారిపై వాహనాలు వర్షంలో లైట్లేసుకుని పరుగులు తీశాయి. ఎలమంచిలిలో ఇళ్లకు చేరేందుకు విద్యార్థులు ఇబ్బందిపడ్డారు. మినుము, పెసర, నువ్వుల పంటలకు మేలు చేకూరుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మునగపాకలో వివాహ కార్యక్రమాలకు ఏర్పాట్లు చేసుకున్న వారంతా ఇబ్బందులు పడ్డారు. ఎస్.రాయవరంలో సాయంత్రం అర గంట పాటు వర్షం కురిసింది.

రబీకి సరిపడా యూరియా నిల్వలు

అచ్యుతాపురం: రబీ సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని మండల వ్యవసాయాధికారి బి.శంకర్‌గోవింద్ తెలిపారు. కొండకర్లలో యూరియా విక్రయాలను బుధవారం ప్రారంభించారు. కొండకర్ల పీఏసీఎస్, ప్రైవేటు డీలర్ వద్ద 58 టన్నుల యూరియా సిద్ధంగా ఉందని చెప్పారు. ఏఈఓ సూర్యనారాయణ, సీఈఓ మహేశ్వరరావు పాల్గొన్నారు.

కానరాని డిజిటల్ లక్ష్మిలు..

తొమ్మిది నెలలుగా నిరీక్షణ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

మహిళలకు ఆర్థికంగా చేయూతనిచ్చేలా వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం డిజిటల్ లక్ష్మిలను ఎంపిక చేసింది. డ్వాక్రా సంఘాల్లో చదువుకున్న మహిళలను శిక్షణ ఇచ్చి వీరితో ఆన్‌లైన్ సేవలు ప్రజలకు అందించేలా చర్యలు తీసుకున్నారు. ఎంపికచేసిన వారికి గత ఏడాది ఏప్రిల్‌లో శిక్షణ ఇచ్చారు. అయితే నేటికి పూర్తిస్థాయిలో వీరి సేవలు అందుబాటులోకి రాలేదు. దీంతో డిజిటల్ లక్ష్మి కార్యక్రమం అమలులో నిర్లక్ష్యం అలముకుంటోంది.

శిక్షణ పొందిన డిజిటల్ లక్ష్మిలు

✦ అనకాపల్లి జీవీఎంసీ జోన్ పరిధిలోని 42 సమాఖ్యల్లో ఒక్కో మహిళను ఎంపిక చేశారు. డ్వాక్రా సంఘాల్లో చదువుకున్న 42 మంది మహిళలకు కంప్యూటర్ పరిజ్ఞానంపై శిక్షణ ఇచ్చి మీ సేవ కేంద్రాల తరహాలో సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇంటి ముందు సొంత స్థలం ఉండి బడ్డీలా ఏర్పాటుచేసుకుని సమాఖ్య పరిధిలోని ప్రజలకు ప్రభుత్వ పథకాలు, ఇతర ఆన్‌లైన్ సేవలను అందించేలా ఏర్పాట్లు చేశారు. దీనివల్ల మహిళలకు ఆదాయం సమకూరేలా ప్రణాళిక తయారుచేశారు.

✦ డిజిటల్ లక్ష్మిలకు బ్యాంకుల నుంచి రూ. రెండు లక్షల రుణం అందాల్సి ఉండగా... దీనిలో జాప్యం నెలకొంది. దీనిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో నెలల తరబడి ఈ కార్యక్రమం పూర్తిస్థాయిలో అమలు కాకుండా పోతోంది. ఏపీడీ సంతోష్‌కుమార్ మాట్లాడుతూ డిజిటల్ లక్ష్మిలకు అందించే రుణాలపై చర్యలకు ఉన్నతాధికారులకు నివేదిక పంపామన్నారు.

శిక్షణ పొందాం

డిజిటల్ లక్ష్మిలుగా మమ్మల్ని ఎంపిక చేశారు. శిక్షణ పొందాం. స్థలాన్ని చూపించి దుకాణం పెట్టుకోవాలని అనుకున్నాం. కాని దీనిపై మాకు రుణం ఇవ్వలేదు. నెలల తరబడి నిరీక్షిస్తున్నాం. సమాఖ్య పరిధిలో ఆన్‌లైన్ సేవలు ప్రజలకు అందించే అవకాశం మాకు కల్పించాలి. – **మౌనిక, అనకాపల్లి.**

మంచి కార్యక్రమాన్ని అమలుచేయాలి

డిజిటల్ లక్ష్మి మంచి కార్యక్రమం. దీనివల్ల మహిళలకు ఆర్థికంగా ప్రయోజనం ఉంటుంది. దీన్ని అమలు చేసేలా చర్యలు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. మమ్మల్ని ఎంపిక చేసి నెలలు గడుస్తోంది. ఇంటి వద్దనే ఉంటూ ఆన్‌లైన్ సేవలు అందించి ప్రభుత్వ పథకాలు అందిరికీ అందేలా చూసేందుకు ఎంపిక చేశారు. కాని అమలు చేయడం లేదు. – **ఉష, అనకాపల్లి**

రూ.20 లక్షలతో రంగబోలు గెడ్డ రక్షణగోడ నిర్మాణం

రక్షణగోడపనులు పరిశీలిస్తున్న నాయకులు

కశింకోట, న్యూస్‌టుడే: పరవాడపాలెం గ్రామంలో రూ.20లక్షలతో రంగబోలు గెడ్డ భూగర్భ రక్షణ గోడ నిర్మాణపనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఉపాధి హామీ పథకం నిధులతో ఈ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణమూర్తి అభ్యర్థన మేరకు ఎమ్మెల్యేరామకృష్ణ నిధులు మంజూరుకు కృషిచేశారు.

ఏఎంఏఎల్ కళాశాలలో ఏయూ సెంటినరీ ఖో ఖో పోటీలు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వ విద్యాలయం వందేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న సెంటినరీ ఉత్సవాల్లో భాగంగా అనకాపల్లి ఏఎంఏఎల్ కళాశాలలో గురువారం నుంచి ఖోఖో పోటీలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ గెల్లా జయబాబు తెలిపారు. ఈ పోటీల్లో ఏయూ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొంటారని చెప్పారు. ఏయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆచార్య విజయ్ కుమార్ తదితరులు పాల్గొంటారని చెప్పారు.

అధికారుల అలసత్వం.. దోమలదే ఆధిపత్యం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అచ్యుతాపురంలో దోమలు పెరుగుతున్నాయి. ఉదయం, సాయంత్రం, రాత్రి తేడా లేకుండా సాధారణ దోమలకు పదిరెట్లు పెద్ద పరిమాణంలో ఉండే దోమలు ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. సరైన మురుగునీటి వ్యవస్థ లేకపోవడం, ఉన్న కాలువలను శుభ్రంచేసే నాధుడు కనిపించకపోవడం, వీధుల్లో ప్రవహించే నీరు, ఫాగింగ్ కార్యక్రమం అటకెక్కడంతో దోమలు ప్రజలపై దండయాత్ర చేస్తున్నాయి. కాలాలకు అతీతంగా మండలకేంద్రంలో డెంగీ, చికెన్‌గున్యా, మలేరియా వ్యాధిగ్రస్థులు నమోదు అవుతున్నారంటే ఇక్కడ పరిస్థితే కారణం. పంచాయతీ కార్యదర్శులు దోమల నివారణపై శ్రద్ధ చూపాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థి దశలో పదోతరగతి కీలకం

విద్యార్థుల నృత్య ప్రదర్శన

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో బుధవారం పది విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని ఉల్లాసంగా.. ఉత్సాహంగా నిర్వహించారు. వేడుకకు ట్రాఫిక్ సీఐ వెంకటరావు, గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, జోనల్ కమిషనర్ చక్రవర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థి దశలో పదో తరగతి ఎంతో కీలకమని వారు విద్యార్థులకు ఉద్బోధించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జె.ఉష, ఎస్ఎంసీ ఛైర్మన్ గొర్లె నాయుడు, కర్రి గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుర్రపుడెక్క.. నీరు పారేదెలా..

గుర్రపుడెక్క ఆనకట్టలకు శాపంలా మారుతోంది. పట్టణంలోని భూమి, ముఠా ఆనకట్టల వద్ద ఇది విపరీతంగా పెరిగింది. తలుపులకు అడ్డుగా చేరుతుండటంతో నీటి ప్రవాహానికి ఆటంకాలు వస్తున్నాయి. ఆనకట్టల వద్ద ఉన్న కొప్పాకెట జలాలు పంట కాలువల్లోకి చేరడం లేదని అన్నదాతలు గగ్గోలు పెడుతున్నారు. ప్రధానంగా ముఠా ఆనకట్ట వద్ద ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. దీనివల్ల వచ్చే కొద్దిపాటి నీటితోనే అపరాల సాగు చేస్తుంటారు. దీంతోపాటు పశువుల దాహార్తి తీరుతుంది. గుర్రపుడెక్కతో ఇబ్బందులు వస్తున్నాయి. అధికారులు స్పందించి దీన్ని తొలగించేందుకు చర్యలు చేపట్టాలి. – **న్యూస్‌టుడే, పాయకరావుపేట**

ముఠా ఆనకట్ట వద్ద గుర్రపు డెక్క

చురుగ్గా రహదారి పనులు

అనకాపల్లి - చోడవరం ప్రధాన మార్గంలో అసంపూర్తిగా నిలిచిపోయి భారీ గోతులతో ప్రమాదకరంగా మారిన రహదారికి ఎట్టకేలకు మోక్షం లభించింది. రహదారులు, భవనాల శాఖ నిలిచిపోయిన ఈ పనులను మళ్లీ ప్రారంభించింది. మామిడిపాలెం సమీపంలో ఏర్పడిన భారీ గోతుల వద్ద నిర్మాణ పనులు జరుగుతుండటంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో పడిన ఇబ్బందులను తొలగింపునకు చర్యలు తీసుకున్న కూటమి ప్రభుత్వానికి, నేతలకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. – **న్యూస్‌టుడే, కొత్తూరు (అనకాపల్లి)**

మామిడిపాలెం వద్ద పూర్తయిన రహదారి నిర్మాణం

అధ్వానంగా పరిసరాలు

ఎస్.రాయవరం మండలం వాకపాడు శివారు బంగారమ్మపాలెంలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. సుమారు ఏడు వేల మంది జనాబా ఉన్న ఈ గ్రామంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. ఇళ్లలో వాడుక నీరు రోడ్లపైనే చేరడంతో రోజుల తరబడి మురుగు నిలిచిపోతోంది. దీంతో దోమలు, దుర్వాసనతో ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. ఇటీవల గ్రామంలో కొన్ని వీధుల్లో సీసీ రోడ్లు నిర్మించినా మురుగు కాలువలు నిర్మించకపోవడంతో సమస్య జటిలమౌతోంది. గ్రామంలో ఒక డ్రైనేజీ ఉండటంతో ప్రతి వీధిలోనూ మురుగు నిల్వ ఉంటోంది. పంచాయతీ అధికారులు డ్రైనేజీ సమస్యపై దృష్టిసారించాలని గ్రామస్థులు కోరుతున్నారు. – **న్యూస్‌టుడే, ఎస్.రాయవరం**

లేగ దూడల ప్రదర్శన

శిబిరాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎంపీ చలపతిరావు

రాంబిల్లి: పాడి సంపదకు ప్రభుత్వం అందించే సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీ పప్పల చలపతిరావు సూచించారు. దిమిలిలో రాష్ట్రీయ గోకుల మిషన్ (ఆర్‌జీఎం), పశుగణాభివృద్ధి (ఏపీఎల్‌డీఏ) ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటైన లేగదూడల ప్రదర్శనను ప్రారంభించారు. పశుసంవర్ధక శాఖలో బాలక పశువుల యాప్ ద్వారా ప్రతి పాడి రైతు పశువులకు 12 అంకెలతో ఆధార్ నంబరు ఇస్తామని విశాఖపట్నం డివిజన్ ఉప సంచాలకుడు డా.ఎం.చంద్రశేఖర్ చెప్పారు. మార్చి ఒకటి నుంచి ప్రతి రైతు ఆధార్, ఫోన్ నంబరు నమోదుచేయించుకోవాలని చెప్పారు. డాక్టర్ ఎస్.శ్రీనివాస్, సీహెచ్.ఎం.ఎం. గంగాధర రైతులకు అవగాహన కల్పించారు. శిబిరంలో 69 లేగదూడలు పాల్గొనగా మూడు పెయ్యలను విజేతలుగా ఎంపిక చేశారు. పశు వైద్యాధికారులు రమణారావు, శిరీష పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ ధర్నా నేడు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ, పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై.శ్రీనివాస్, ఎస్.దుర్గాప్రసాద్ తెలిపారు. అనకాపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా చేస్తున్నట్లు చెప్పారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత..

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: హరిపాలెం, తిమ్మరాజుపేట, పెదపాడు, ఖాజీపాలెం, జగన్నపేట గ్రామాలకు గురువారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఈపీడీసీఎల్ ఈఈ.రాజశేఖర్, ఏఈ భానుప్రకాశ్ తెలిపారు.

రికార్డుస్థాయిలో సభ్యత్వ నమోదుకు కృషి

అచ్యుతాపురం: జనసేన సభ్యత్వం రికార్డు స్థాయిలో నమోదు చేసేందుకు కృషి చేస్తామని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పవన్ విజయ్ చెప్పారు. అచ్యుతాపురంలో గురువారం సభ్యత్వ నమోదును ప్రారంభిస్తామన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తల రిలే దీక్ష

నక్కపల్లి, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారం కోరుతూ నక్కపల్లిలోని సీడీపీఓ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు బుధవారం రిలే దీక్షల్లో పాల్గొన్నారు. సంఘం జిల్లా అధ్యక్షురాలు దుర్గారాణి, చిన్నమ్మలు, సుబ్బలక్ష్మి, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకరుతో తాగునీటి సరఫరా

నక్కపల్లి: వేసవి నేపథ్యంలో డీఎల్‌పురంలో బీసీ, ఎస్సీ కాలనీల్లో ఎంపీటీసీ మాజీ సభ్యుడు గింజాల వెంకటరమణ దాతల సాయంతో మినీ ట్యాంకరు ద్వారా తాగునీటి సరఫరా చేపట్టారు.

లోడింగ్ సిబ్బంది వేతన బకాయిలు చెల్లించాలి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: జీవీఎంసీ అనకాపల్లి జోన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న లోడింగ్ సిబ్బంది (లోడర్స్)కి అయిదు నెలలుగా చెల్లించాల్సిన వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ అనుబంధ మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షులు గంటా శ్రీరామ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు లోడింగ్ సిబ్బందితో కలిసి బుధవారం ఆయన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అయిదు నెలలుగా వేతనాలు చెల్లించకపోతే కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఏ విధంగా జీవిస్తారని ప్రశ్నించారు. లోడర్స్‌కు ఆప్కాస్‌తో కలిసి నెలకు రూ.21 వేల కనీస వేతనంగా ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సింగంపల్లి భారతి, వై ప్రసాద్, భాస్కరరావు, అప్పారావు, భవాని తదితరులు పాల్గొన్నారు.

సంఘ ప్రతినిధుల నిరసన

కూటమి ప్రభుత్వంలో రహదారులకు మోక్షం

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతో గ్రామీణ రోడ్లకు మోక్షం లభించిందని ఎంపీపీ రాజాన శేషు పేర్కొన్నారు. గూండ్రుబిల్లిలో సుమారు రూ. 11 లక్షలతో చేపట్టే సిమెంట్ రోడ్డు పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. దీంతో ఏళ్లుగా ఉన్న మట్టి రోడ్ల స్థానంలో సిమెంట్ రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. జనసేన మండల పార్టీ అధ్యక్షులు అన్నం బాబ్జీ, ఎంపీటీసీ సభ్యురాలు నగిరెడ్డి అమ్మాజీ, అచ్చియ్య నాయుడు పాల్గొన్నారు.

రూ.2.30 కోట్లతో సిమెంట్ రోడ్లు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: మండలంలో రూ.2.30 కోట్లతో సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేస్తున్నామని కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, తెదేపా పట్టణ శాఖ అధ్యక్షుడు యాళ్ల వరహాలబాబు పేర్కొన్నారు. పట్టణంలోని రాజుగారిబీడులో రోడ్డు పనులకు బుధవారం వీరు శంకుస్థాపన చేశారు. నాటక అకాడమి డైరెక్టర్ పల్లా విలియంకేరీ, పెదిరెడ్డి శ్రీను, ఎం.నారాయణరావు, జె.ప్రసాద్, వి.అప్పారావు, డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గూండ్రుబిల్లిలో శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ శేషు

గండిబోయిన కాలనీలో..

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: మండలంలోని మడుతూరు శివారు గండిబోయిన కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణాన్ని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి మోటూరు శ్రీవేణి బుధవారం ప్రారంభించారు. కూటమి నాయకులు నాగేశ్వరరావు, నందారపు నారాయణరావు, శ్రీనివాసరావు, వేలంశెట్టి శశిరావు, కర్రి త్రినాథ్, కొండయ్య, అప్పలరాజు, నాయుడు, సంతోష్, నాగమణి, సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

కొత్త అమావాస్య జాతరకు రాట

తాకాశీవీధి ఆలయం వద్ద రాటమహోత్సవం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి తాకాశీవీధి నూకాలమ్మ కొత్త అమావాస్య జాతర రాట మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. జాతర ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవస్థాన అభివృద్ధి కమిటీ ఛైర్మన్ తాకాశీ రాజేష్, ధర్మకర్త తాకాశి శేఖర్ తెలిపారు.

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: గొర్లెధర్మవరంలో నల్లమారమ్మ పండగను గురువారం వైభవంగా నిర్వహించడానికి ఉత్సవ కమిటీ ప్రతినిధులు భారీ ఏర్పాట్లు చేశారు. అమ్మవారి ఆలయాన్ని విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. జిల్లాస్థాయి ఎడ్ల బండి పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని సర్పంచి గొర్లె ఆశిని తెలిపారు.

నల్లమారమ్మ

నక్కపల్లి: వేంపాడు రామాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠలో భాగంగా బుధవారం ఆలయం వద్ద చేపట్టిన హోమం ఇతర పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో సాగాయి. ధ్వజస్తంభాన్ని గురువారం ప్రతిష్ఠిస్తారు. మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు.

మునగపాక, న్యూస్‌టుడే: అయ్యప్పస్వామి ఆలయ ఆరో వార్షికోత్సవం గురువారం నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ తెలిపింది.

కొత్తూరు (అనకాపల్లి): ఆధ్యాత్మికత, ప్రేమ, సేవలతో లోకశాంతిని పొందవచ్చని భగవాన్ అవతార్ మెహర్‌బాబా సూచించారని అనకాపల్లి కేంద్రం బాధ్యురాలు, మాజీ ఎంపీపీ గంగుపాం జలజ అన్నారు. అనకాపల్లి కొత్తూరు కూడలిలోని భగవాన్ అవతార్ మెహర్‌బాబా భవనంలో బుధవారం ఆయన జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరిలో ప్రేమతత్వం అలవర్చుకోవాలన్నారు. తుమ్మపాల కేంద్రం బాధ్యురాలు దంతులూరి మెహర్ బేబీ, కొత్తూరు, తుమ్మపాల, అనకాపల్లి కేంద్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వేగంగా పునరావాస కాలనీ పనులు

నక్కపల్లి: పెదబోదుగల్లం వద్ద నిర్మిస్తున్న పునరావాస కాలనీ పనుల్లో వేగం మరింత పెంచాలని కలెక్టర్ విజయకృష్ణన్ సూచించారు. ఈ పనులను బుధవారం జేసీ శౌర్యమాన్ పటేల్‌తో కలిసి పరిశీలించారు. ఇక్కడ ఇళ్ల పనులతోపాటు, మౌలిక సదుపాయాలపై ఆమె సమీక్షించారు. లబ్ధిదారులు ఇళ్లను త్వరితంగా పూర్తి చేసేలా వారితో మాట్లాడాలని అధికారులకు ఆదేశించారు. ఆర్డీఓ వీవీ రమణ, ఏపీఐఐసీ జెడ్ఎం నరసింహారావు, పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన బోధన

కోటవురట్ల: ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యను విద్యార్థులకు అందిస్తున్నామని ప్రధానోపాధ్యాయులు కేవీఎల్ నారాయణ అన్నారు. బుధవారం బడిలో చేర్పించాలని గోడ పత్రికలను ఆవిష్కరించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి బడి ఈడు, బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.

రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో 19 స్వర్ణ పతకాలు

ఎలమంచిలి: కాకినాడ జిల్లా రామచంద్రాపురంలో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో ఎలమంచిలి క్రీడాకారులు 19 బంగారు పతకాలు సాధించారు. రత్నం కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. ఎలమంచిలి పీఎన్ఆర్ మార్షల్ ఆర్ట్స్ కరాటే అసోసియేషన్ నుంచి 30 క్రీడాకారులు హాజరయ్యారు. వీరిలో 8 మందికి వెండి, ముగ్గురికి కాంస్య పతకాలు లభించాయని అసోసియేషన్ వ్యవస్థాపకులు నక్కా వెంకటరమణ, మాస్టర్ కె.శ్రీనివాసరావులు చెప్పారు. పతకాలు సాధించిన క్రీడాకారులను ఎలమంచిలిలో బుధవారం సన్మానించారు.

రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులు

కార్మిక చట్టాలు కఠినంగా అమలుచేయాలి

అనకాపల్లి, న్యూస్‌టుడే: కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం భారతీయ మజ్దూర్ సంఘ సభ్యులు ఆర్డీవో కార్యాలయం ఎదుట బుధవారం నిరసన తెలిపారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి వినతపత్రం అందజేశారు. సంఘ రాష్ట్ర కోశాధికారి లాలం ప్రసాద్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పెంటకోట ధనబాబు, ఏఎన్ నాయుడు మాట్లాడుతూ కార్మిక చట్టాలు కఠినంగా అమలు చేయాలన్నారు. అన్ని స్కీంలలో పనిచేస్తున్న కార్మికులకు గౌరవ వేతనం పెంచాలన్నారు. సాధారణ నియామకాలపై నిషేధాన్ని ఎత్తివేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722 | ఎలమంచిలి- 80085 74726 | పాయకరావుపేట- 80085 74750

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ?: దాసరిగెడ్డ రోడ్డులోని దోమలు ఎక్కువగా ఉంటున్నాయి కాలువలను శుభ్రం చేయడం లేదు. సమస్యను పరిష్కరింగలరు. – **రాఘవేంద్ర, అనకాపల్లి,** ✔: ఫాగింగ్ చేసి దోమలను అరికట్టేలా చర్యలు తీపుకుంటాం. – **రవి కుమార్, జీవీఎంసీ శానిటరీ సూపర్‌వైజర్.**

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ?: తిమ్మాపురం పంచాయతీ హెటెరో కాలనీలో మురుగు కాలువలో పూడికతీయకపోవడంతో మురుగు ఎక్కడికక్కడే నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ సిబ్బంది కాలువలు శుభ్రం చేయడంలేదు. – **కృపానందం, స్థానికుడు,** ✔: ఇక్కడి కాలువను పరిశీలించి, మురుగు నీరు తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. – **ఏవీఎస్ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి, తిమ్మాపురం**

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని రాజుగారిబీడులో రెండో వీధి శివారున డ్రైనేజీలో మురుగు పారడం లేదు. నీరంతా నాచు పట్టింది. దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నాం. – **కుమార్, స్థానికుడు,** ✔: మురుగు తీయిస్తాం. పారిశుద్ధ్యం మెరుగు పరుస్తాం. – **వై. సత్యనారాయణ, పంచాయతీ ఈవో**

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్సు వద్ద ఉన్న మార్కెట్ ఆవరణ శుభ్రం చేయించాలి. చేపల మార్కెట్ వెనుక వైపు పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. – **వై.సతీష్, స్థానికుడు,** ✔: పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపడతాం. పిచ్చిమొక్కలు లేకుండా చూస్తాం. – **వై.సత్యనారాయణ, పంచాయతీ ఈవో**

ఎలమంచిలి: ?: కొక్కిరాపల్లి రోడ్డు బాగా దెబ్బతిని గోతులు పడింది. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. దెబ్బతిన్న రోడ్డుకి మరమ్మతులు చేయించాలి. – **పి.నర్సింగరావు కొక్కిరాపల్లి,** ✔: రోడ్డుకి మరమ్మతులు చేయించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తాం. నిధులు రాగానే పనులు ప్రారంభిస్తాం. – **ప్రసాదరాజు, కమిషనర్, ఎలమంచిలి**

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ?: అచ్యుతాపురం మోసయ్యపేట పంచాయతీ పరిధిలో మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తుంది. – **సన్యాసిరావు, మోసయ్యపేట,** ✔: రోడ్డుమీద ప్రవహించకుండా చర్యలు తీసుకుంటాం. – **శ్రీను, పంచాయతీ కార్యదర్శి, మోసయ్యపేట**

అచ్యుతాపురం: ?: పూడిమడకలో పల్లిపేటలో ఉన్న చెత్తను తొలగించలేదు. దీని నుంచి దుర్గంధం వస్తుంది. – **అప్పారావు, పూడిమడక.** ✔: తొలగించడానికి చర్యలు తీసుకుంటాం. – **సరస్వతీ, పంచాయతీ కార్యదర్శి, పూడిమడక**

పన్ను వసూళ్లలో నక్కపల్లి టాప్

నక్కపల్లి, న్యూస్‌టుడే

ఇంటి పన్నుల వసూళ్లలో జిల్లాలోని చాలా మండలాలు వెనుకంజలో ఉండగా 'పేట' నియోజకవర్గంలోనే కాదు, ఏకంగా జిల్లాలోనే నక్కపల్లి మండలం ప్రథమ స్థానంలో నిలిచింది. ఇక్కడ సుమారు 76శాతానికి పైగా వసూళ్లు జరిగాయి. నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో 110 పంచాయతీలుండగా, ప్రజల నుంచి ఇంటి పన్నులు రాబట్టడానికి ఉద్యోగులు కొద్ది నెలలుగా గ్రామాల్లో పరుగులు తీస్తున్నారు. ప్రతి గ్రామం నుంచి శతశాతం లక్ష్యంగా వీరంతా కృషి చేస్తున్నారు. వసూళ్ల విషయంలో పాయకరావుపేట, కోటవురట్ల, ఎస్.రాయవరం కంటే నక్కపల్లి మండలం చాలా ముందంజలో ఉంది. ఇప్పటికే ఇక్కడి నుంచి ఎన్.నర్సాపురం, బుచ్చిరాజుపేట, రేబాక, చీడిక పంచాయతీలు శతశాతం లక్ష్యాన్ని చేరుకోగా, మరి కొన్ని ఇవే బాటలో ఉన్నాయి. మండలంలో దాదాపు రూ. 2కోట్లు లక్ష్యం కాగా ఇప్పటికే మూడొంతుల వరకు వసూలు చేశారు. ఒక్క ఎన్.నర్సాపురం నుంచే రూ. దాదాపు రూ. 42లక్షలు వచ్చింది. అంతేకాకుండా ఇటీవల అనకాపల్లిలో కమిషనర్ తేజ నిర్వహించిన సమీక్షలో నక్కపల్లి మండలం ఈ నాలుగు గ్రామాలకు చెందిన కార్యదర్శులను ఆయన అభినందించి, ప్రశంసాపత్రాలు అందించారు.

పన్ను చెల్లిస్తున్న యజమానులు

గడువులోగా పూర్తికి కృషి: అధికారులు ఇచ్చిన లక్ష్యాలతో కార్యదర్శులంతా గ్రామాల్లో నిరంతరం పన్ను వసూళ్లపై దృష్టి పెట్టారు. ప్రస్తుతానికి జిల్లాలో నక్కపల్లి మండలమే ప్రథమస్థానంలో నిలిచింది. త్వరలోనే కాగిత, గునుపూడి, సీహెచ్‌బీ అగ్రహారం, రమణయ్యపేట, ముకుందరాజుపేట, చందనాడ, సీహెచ్‌ఎల్‌పురం తదితర గ్రామాలు శతశాతం లక్ష్యానికి చేరువలో ఉన్నాయి. – **కె.చలపతిరావు, ఉప ఎంపీడీఓ**



మండలం	పంచాయతీలు	నివాసాలు	పన్నుల లక్ష్యం రూ. కోట్లలో	వసూలు చేసింది రూ. కోట్లలో
పాయకరావుపేట	24	20,969	4.28	1.83
నక్కపల్లి	33	21,780	1.94	1.48
ఎస్.రాయవరం	28	20,411	2.55	1.18
కోటవురట్ల	25	13,904	75.21లక్షలు	44లక్షలు

తాగునీటి పైపునకు మరమ్మతు

స్పందనకు వందనం

మునగపాక, న్యూస్‌టుడే: గవర్ల అనకాపల్లి వంతెన వద్ద దెబ్బతిన్న తాగునీటి పైపునకు ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది బుధవారం మరమ్మతు చేశారు. 'చెత్తకుప్పల మధ్య తాగునీటి పైపు' శీర్షికన 'ఈనాడు'లో వార్త ప్రచురితం కాగా ఏఈ మానస స్పందించి సమస్యను పరిష్కరించారు.

(c) eenadu

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

మంగళాపురంలో పంచాయతీ రోడ్డు స్థలం ఆక్రమణ

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: మంగళాపురంలో పంచాయతీ రోడ్డు స్థలాన్ని ఆక్రమించుకున్నారు. స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని కోరుతూ మాజీ సర్పంచి అల్లంకి వెంకటప్పారావు పీజీఆర్‌ఎస్‌లో జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. 1981-82 సంవత్సరంలో రైతుల నుంచి 3.82 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించి బీసీ కాలనీ కోసం కేటాయించింది. అందులో 76 పక్కా ఇళ్లు మంజూరు చేసి కాలనీ నిర్మించారు. కాలనీ మధ్యలో తాగునీటి ట్యాంకు, గ్రామసచివాలయ భవనాలు ఉన్నాయి. పశ్చిమ భాగంలో కొంతస్థలాన్ని రోడ్డు నిర్మాణం కోసం వదిలేశారు. కొంతమంది ఈ స్థలాన్ని ఆక్రమించి పశువుల పాక, మరుగుదొడ్డి నిర్మించారు. ప్రస్తుతం సిమెంటు రోడ్ల నిర్మాణానికి రూ. 20 లక్షల నిధులు మంజూరయ్యాయి. మార్చినెలాఖరులోగా నిధులు ఖర్చు చేయకపోతే వెనక్కిపోయే అవకాశం ఉంది. బీసీ కాలనీలో రోడ్డు నిర్మాణానికి ప్రయత్నం చేస్తుంటే ఆక్రమణదారులు అడ్డుకుంటున్నారని మాజీ సర్పంచి వెంకటప్పారావు తెలిపారు. పక్కా నిర్మాణాలు కోసం గోతులు తవ్వుతున్నారని, పంచాయతీ కార్యదర్శికి చెప్పినా పట్టించుకోలేదని ఆరోపించారు. వెంటనే ఆక్రమణలను తొలగించి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరును కోరినట్లు ఆయన తెలిపారు.

మంగళాపురంలో ఆక్రమణకు గురైన స్థలం

ఆక్రమణల తొలగింపునకు సహకారం

ఎం.అలమండలో రోడ్డు విస్తరణకు మార్గం సుగమం

దేవరాపల్లి, న్యూస్‌టుడే

వౌరాడ-ఎం.అలమండ రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. వౌరాడ నుంచి యండపల్లిపాలెం గెడ్డ వరకు తారు రోడ్డు నిర్మాణం ఇప్పటికే పూర్తయింది. ఎం.అలమండలో 600 మీటర్ల మేర సిమెంటు నిర్మాణం మిగిలి ఉంది. గ్రామంలో రోడ్డు విస్తరణ చేయాలంటే ప్రజలు స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించి సహకరించాలని ఆర్‌అండ్‌బీ అధికారులు చేసిన విజ్ఞప్తికి చాలా మంది ప్రజలు స్పందిస్తున్నారు. స్వచ్ఛందంగా ఇళ్లను పాక్షికంగా తొలగిస్తున్నారు. పలువురి నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నా వారిని ఏదోలా ఒప్పించి రోడ్డు నిర్మాణానికి మార్గం సుగమం చేసే చర్యల్లో అధికారులు ఉన్నారు.

వౌరాడ వైపు పూర్తయిన తారు రోడ్డు

★ ఈ రోడ్డు నిర్మాణానికి నాబార్డు ఆర్‌ఐడీఎఫ్-20 కింద రూ. 2.60 కోట్ల నిధుల్ని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మంజూరు చేశారు. ఇందులో రూ. 60 లక్షల వ్యయంతో తారు రోడ్డు నిర్మాణం పూర్తిచేశారు. మిగతా నిధులతో సీసీ రోడ్డు నిర్మించాల్సి ఉంది. నిధులు మంజూరు చేసిన వెంటనే గ్రామంలో ఎమ్మెల్యే ప్రజలతో సమావేశం నిర్వహించారు. గ్రామంలో రోడ్డుతో పాటు సీసీ డ్రైన్లు నిర్మించేందుకు కొంత వరకు ఆక్రమణలు తొలగించాల్సి ఉంటుంది, దానికి ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు. ఈ మేరకు చాలా మంది స్వచ్ఛందంగా ఆక్రమణలను తొలగించి, రోడ్డు నిర్మాణానికి అడ్డంకులు లేకుండా సహకరిస్తున్నారని మిగతా వారు సహకరిస్తే రోడ్డు పనులు ప్రారంభించి పది రోజుల్లో పూర్తి చేస్తామని ఆర్‌అండ్‌బీ ఏఈఈ బాలరాజు తెలిపారు.

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య ఆడి1: 100 డేస్ లవ్ స్టోరీ, ఒన్ ప్లస్ ఒన్ ఆఫర్, సైకో, అమరావతికి ఆహ్వానం, ఆడి2: యుఫోరియా, ఆడి3: ఫన్‌కీ, ఆడి4: ఓ రోమియో, క్రైం 101. చోడవరం: సాయిలక్ష్మి: హే భగవాన్, శ్రీసాయిలక్ష్మి: ఫిట్-14, పూర్ణా: మన శంకర వరప్రసాద్ గారు

పాలసేకరణ కేంద్రాల్లో తనిఖీ

నర్సీపట్నం అర్బన్: ఆహార భద్రత కమిషనర్ ఆదేశం మేరకు నర్సీపట్నం, బలిఘట్టాల్లోని నాలుగు పాలసేకరణ కేంద్రాలను అనకాపల్లి జిల్లా ఆహార భద్రత అధికారి రవికుమార్ బుధవారం సాయంత్రం తనిఖీ చేశారు. రెండు చోట్ల నమూనాలను సేకరించారు. వీటిని హైదరాబాద్‌లోని రాష్ట్ర ఆహార ప్రయోగశాలకు పరీక్ష నిమిత్తం పంపిస్తామని పేర్కొన్నారు. నివేదిక అనుసరించి తదుపరి చర్యలు ఉంటాయన్నారు. చెల్లుబాటయ్యే లైసెన్సులు లేకుండా పాల సేకరణ కేంద్రాలు నడుపుతున్న వారికి నోటీసులు జారీ చేసినట్టు చెప్పారు.

చదువుల్లో వెలుగులు.. పీఎంశ్రీ ల్యాబ్‌లు

నర్సీపట్నం, న్యూస్‌టుడే

ప్రభుత్వ బడుల్లో వెనుకబడిన విద్యార్థుల పురోగతికి చర్యలు ముమ్మరమవుతున్నాయి. ఇందుకోసం కోసం పీఎంశ్రీ స్కూళ్లు కొన్నింటిలో ఇప్పటికే పాల్ (పర్సనలైజ్డ్ అడాప్టల్ లెర్నింగ్) ల్యాబ్‌లు నిర్వహిస్తున్నారు. ఇప్పుడు మిగతా పాఠశాలకు సైతం అందుబాటులోకి తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. విద్యార్థుల చదువుల స్థాయి ఆధారంగా ఈ ల్యాబ్‌ల్లో డిజిటల్ పాఠాలతో వారిని అన్నివిధాలా ముందుకు తీసుకువెళ్లేలా చర్యలు తీసుకుంటున్నారు. తద్వారా వీరికి ఎంతో మేలు చేకూరుతున్నా సాంకేతిక ఇబ్బందులతో తరుచూ ట్యాబ్‌లు మొరాయిస్తున్నాయి. ఈ సమస్యను నివారించగలిగితే ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ■ జిల్లాలో సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో మొత్తం 47 పీఎంశ్రీ బడులు కొనసాగుతున్నాయి.

ల్యాబ్‌లో విద్యార్థినులు

వీటిలో ఆదర్శ, కేజీబీవీ, గిరిజన సంక్షేమ, గురుకుల పాఠశాలు ఉన్నాయి. గత ఏడాది నవంబరులో వీటిల్లోని 18 స్కూళ్లలో పాల్ ల్యాబ్‌లు అందుబాటులోకి వచ్చాయి. ఒక్కో బడికి ముప్పై చొప్పున ట్యాబ్‌లు, హెడ్ సెట్స్ అందజేశారు. 6, 7, 8, 9 తరగతుల విద్యార్థులకు వీటిలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో తెలుగు, ఆంగ్లం, గణిత సబ్జెక్టులపై బోధన కొనసాగుతోంది. టీచర్లే తమ మొబైల్ డేటాతో వీటిని నిర్వహిస్తుండడంతో నెట్‌వర్క్ సమస్యతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అధికారులు ఈ విషయాన్ని ప్రభుత్వానికి నివేదించారు.

■ కేంద్రం తాజాగా పీఎంశ్రీ స్కూళ్లు అన్నింటికీ పాల్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. దీంతో జిల్లాలో మిగిలిపోయిన బడుల్లోనూ ఇవి అందుబాటులోకి రానున్నాయి. ఫలితంగా సంబంధిత తరగతుల విద్యార్థుల 35 వేల మందికి ప్రయోజనం చేకూరనుంది. నెట్ వర్క్ సమస్య పరిష్కారమైతే వీరి చదువుల్లో మరింత ప్రగతి సాధ్యమవుతుందని భావిస్తున్నారు. అన్ని పీఎంశ్రీ పాఠశాలల్లోనూ విధిగా ఈ ల్యాబ్‌లు ఏర్పాటు చేసే విషయాన్ని సర్కారు పరిశీలిస్తోందని సమగ్ర శిక్షా అకడమిక్ మానటరింగ్ అధికారి (ఏఎంఓ) కెజియా తెలిపారు. ప్రతీ ల్యాబ్‌లోనూ వైఫై కోసం రోటర్ సమకూర్చి సాంకేతిక ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు తీసుకోనున్నారని పేర్కొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 78.23 లక్షలు మంజూరు

దేవరాపల్లి, న్యూస్‌టుడే : మాడుగుల నియోజకవర్గంలో ఏడు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 78.23 లక్షలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి బుధవారం రాత్రి తెలిపారు. మాడుగుల మండలం కె.జె.పురానికి రూ.1.48 లక్షలు, ఎం.కోడూరులో రూ. 14 లక్షలు మంజూరు చేశారు. కె.కోటపాడు మండలం శృంగవరం పంచాయతీకి రూ.16 లక్షలు, కేజేపురానికి రూ. 23లక్షలు, సూదివలస కు రూ. 11.25 లక్షలు మంజూరు కాగా చీడికాడ మండలం వీరభద్రపేటకు రూ. 2.50 లక్షలు కేటాయించారు. పనులు వెంటనే ప్రారంభించాలని ఇంజినీరింగ్ అధికారుల్ని ఆదేశించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: అగ్ని ప్రమాదాలు జరిగే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను శ్రీవిజ్ఞాన్ పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులకు వివరించారు. పలురకాల ప్రమాదాలపై అగ్నిమాపక సిబ్బంది సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వి.రాజేశ్వరరావు, ఎల్‌ఎఫ్ వెంకట్రావు, ఫైర్‌మెన్ మణికుమార్, తదితరులు పాల్గొన్నారు.

అన్ని ప్రాంతాల్లో మౌలిక వసతులు

మాట్లాడుతున్న రాజేష్

గొలుగొండ, న్యూస్‌టుడే: నియోజక వర్గంలో అన్ని ప్రాంతాలు సమంగా అభివృద్ధి చేయడమే ధ్యేయంగా తెదేపా పని చేస్తుందని నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిలర్ రాజేష్ అన్నారు. మండల కేంద్రంలో కొత్తగా నిర్మించిన పార్టీ కార్యాలయం బుధవారం ప్రారంభించి ఈ మేరకు మాట్లాడారు. ఇరువై నెలల కాలంలో ఈ మండలానికి చెందిన అన్ని గ్రామాలకు అవసరమైన సిమెంటు, తారురోడ్లు, నిర్మాణాలు సాగుతున్నట్లు పేర్కొన్నారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అప్పలనాయుడు, మండల అధ్యక్షులు తారకవేణుగోపాల్ సర్పంచులు సత్యనారాయణ, రాంబాబుతో పాటు సీనియర్ నేతలు పాల్గొన్నారు.

రూ.5.65 కోట్లతో అభివృద్ధి పనులు

చోడవరం, న్యూస్‌టుడే: మండలంలోని ఉపాధి నిధులు రూ.5.65 కోట్లతో రహదారులు, కాలువలు నిర్మాణాలు చేపడుతున్నట్లు ఎంపీడీఓ సీతారామస్వామి చెప్పారు. మండలంలోని కన్నంపాలెంలో బుధవారం రూ.10 లక్షలతో చేపట్టే పనులకు సంబంధించి స్థలాన్ని ఆయన పరిశీలించారు. 32 పంచాయతీలలో 42 పనులు చేపడుతున్నట్లు ఎంపీడీఓ స్వామి తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

రావికమతం, న్యూస్‌టుడే: మండలంలోని వమ్మవరం, కొమిర గ్రామాల్లో పల్లె పండగ 2.0 నిధులు రూ.35 లక్షలతో సిమెంటు రోడ్ల నిర్మాణాలు చేపట్టారు. వీటికి కూటమి నాయకులు బుధవారం భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్.రాజు వమ్మవరంలో సిమెంటు రోడ్డు కోసం రూ.25 లక్షలు మంజూరు చేయించారు. అంగన్‌వాడీ భవనం నుంచి మాకవరపాలెం వెళ్లే ఆర్‌అండ్‌బీ రోడ్డు వరకు 680 మీటర్ల మేర నిర్మించే సిమెంటు రోడ్డుకు మాజీ ఎంపీటీసీ సభ్యుడు బంటు శ్రీనివాసరావు, సోమిరెడ్డి నాగ సత్యారావు, చేబోలు కృష్ణ, నూకరాజు, గల్లా రత్నం పనులు ప్రారంభించారు. ★ కొమిర పంచాయతీకి రూ.10 లక్షలు మంజూరు చేయగా గ్రామ సచివాలయం నుంచి మత్స్యపురం జగనన్న కాలనీ సరిహద్దు వరకు 210 మీటర్ల రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచి గొర్లె రవి, ఉపసర్పంచి గొంతెన సత్యారావు, కరణం ఈశ్వరరావు, గొర్లె గోవింద, కృష్ణ, వీఆర్పీ గొంతెన కృష్ణ పాల్గొన్నారు.

వమ్మవరంలో సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభిస్తున్న తెదేపా నాయకులు

అ వీ ఇ వీ

■ నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని గాదిరాయి సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, కింతలి ఉపవిద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని కింతలి, జాలంపల్లి, అవురువాడ ఫీడర్ల పరిధిలో పరిధిలో ఉన్న గ్రామాలన్నింటికీ ఆర్‌డీఎస్‌ఎస్ పనులు నిమిత్తం 3 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ ఎస్.రామకృష్ణ తెలిపారు.

■ జనసేన పార్టీని పటిష్ఠం చేస్తాం

చోడవరం, న్యూస్‌టుడే: నియోజకవర్గ కేంద్రమైన చోడవరం పట్టణంలో జనసేన పార్టీ పటిష్ఠం చేసేందుకు ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు నియోజకవర్గ సమన్వయకర్త పీవీఎస్ఎన్.రాజు అన్నారు. పట్టణంలోని పలువురు వైకాపాను విడిచి బుధవారం పార్టీలో చేరారు. వైకాపాకు చెందిన చోడవరం పంచాయతీ వార్డు మెంబర్ పొట్నూరి పెద అప్పారావు, బీసీ యువనాయకుడు సింగంపల్ల రమేష్, మంగారంగా, తమటపు సత్యనారాయణ, కొమ్మోజు ప్రశాంతి జనసేనలో చేరారు. రాజు వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గూనూరు సూర్యనారాయణ, పీఏసీఎస్ అధ్యక్షుడు గూనూరు మూలునాయుడు, పట్టణ శాఖ అధ్యక్షుడు కర్రి రమేష్, సియాద్రి జగదీష్, పుట్టిక రామకృష్ణ, నరవ సరోజిని పాల్గొన్నారు.

■ విధుల్లో నిర్లక్ష్యాన్ని సహించం

నాతవరం, న్యూస్‌టుడే: విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని ఎంపీడీవో శ్రీనివాస్ స్పష్టం చేశారు. సచివాలయ సిబ్బందితో బుధవారం సమావేశమయ్యారు. సచివాలయాలకు సమస్యలపై వస్తున్న వినతులను పరిశీలించి వెంటనే పరిశీలించాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని, వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యలను గుర్తించి ముందుగానే పరిష్కరించాలన్నారు.

■ ఆరోగ్య అవగాహన శిబిరం

నర్సీపట్నం అర్బన్: ఎముకల వైద్య నిపుణుడు నూకరాజు పుట్టిన రోజు సందర్భంగా వి.వి.ఎస్ నర్సింగ్ హోంలో రోగులకు ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. శస్త్రచికిత్సల అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలు వైద్యుడు నూకరాజు, త్వరితంగా కోలుకోవడానికి ఉపయుక్తంగా ఉండే ఫిజియోథెరపీ చికిత్సలను వైద్య నిపుణుడు సాంబశివ వివరించారు. పలువురుకి ఉచిత చికిత్స అందించారు.

స్వయం ఉపాధిపై దృష్టిసారించడం ఆదర్శనీయం

కె.కోటపాడు, న్యూస్‌టుడే: నిరుద్యోగులుగా ఉన్న తెదేపా కార్యకర్తలు స్వయం ఉపాధిపై దృష్టిసారించడం ఆదర్శనీయమని తెదేపా రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు, వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ పీవీజీ కుమార్, తెదేపా సీనియర్ నేత పైలా ప్రసాదరావులు తెలిపారు. కె.కోటపాడులో తెదేపా కార్యకర్త ఏర్పాటు చేసిన ఫొటో స్టూడియో, కె.సంతపాలెంలో మరోకరు ఏర్పాటు చేసిన చేసిన టైల్స్ దుకాణాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెలమ కార్పొరేషన్ డైరెక్టరు రొంగలి మహేశ్, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు జూరెడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.

రబీకి సరిపడా యూరియా నిల్వలు

అచ్యుతాపురం: రబీ సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని మండల వ్యవసాయాధికారి బి.శంకర్‌గోవింద్ తెలిపారు. కొండకర్లలో యూరియా విక్రయాలను బుధవారం ప్రారంభించారు. కొండకర్ల పీఏసీఎస్, ప్రైవేటు డీలర్ వద్ద 58 టన్నుల యూరియా సిద్ధంగా ఉందని చెప్పారు. ఏఈఓ సూర్యనారాయణ, సీఈఓ మహేశ్వరరావు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: ఈనెల 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని చెట్టుపల్లి జడ్పీ హైస్కూల్లో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. ఆరు నుంచి తొమ్మిది తరగతులు చదువుతున్న విద్యార్థులు 118 నమూనాలు బుధవారం జరిగిన ప్రదర్శనలో ఉంచారు. తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ ఈశ్వరరావు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ గతంలో ఇక్కడి విద్యార్థులు రూపొందించిన నమూనాలు జిల్లా, రాష్ట్రస్థాయిల్లో గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రధానోపాధ్యాయిని సరోజిని, భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు రాజగోపాల్, జీవశాస్త్ర ఉపాధ్యాయుడు రాఘవనాయుడు పర్యవేక్షించారు.

ప్రదర్శనను వివరిస్తున్న విద్యార్థులు

తైక్వాండో పోటీలకు అవంతి విద్యార్థుల ఎంపిక

మాకవరపాలెం, న్యూస్‌టుడే : ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీస్ కరాటే, తైక్వాండో పోటీలకు అవంతి ఇంజినీరింగ్ విద్యార్థులు ఎంపికైనట్లు అవంతి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సి.మోహనరావు తెలిపారు. ఈనెల 23న తగరపువలస అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన జేఎన్‌టీయూజీవీ ఇంటర్ యూనివర్సిటీ సెలెక్షన్స్ ట్రయల్స్ తైక్వాండో, కరాటే విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమస్థానంలో నిలిచారన్నారు. మహిళల విభాగంలో దువ్వ అనురాధ 53, పోలవరపు దేవి 40, యడ్ల హాసిని 65, కరాటే పురుషుల విభాగంలో కె.ఎన్.లోవరాజు 60 కేజీల విభాగాలలో ఎంపికైనట్లు పేర్కొన్నారు. అవంతి విద్యా సంస్థల ఛైర్మన్ అవంతి శ్రీనివాస్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

ఎంపికైన విద్యార్థులతో అవంతి శ్రీనివాస్

దోమలు ప్రబలుతున్నాయ్.. పట్టించుకోండి

మాకవరపాలెం, న్యూస్‌టుడే : కొత్త తూటిపాల గ్రామంలో మురుగునీరు పారేందుకు కాలువలు లేకపోవడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. తాగునీటి కుళాయిలకు హెడ్‌లు లేకపోవడంతో పైపులలో కర్రలు పెట్టి నీరు వృథా కాకుండా స్థానికులు జాగ్రత్త పడుతున్నారు. రామాలయం వద్ద సరఫరా భూమిలో పైపు పగిలిపోయి చాలా కాలంగా ప్రజలకు అందాల్సిన తాగునీరు వృథాగా పోతుంది. పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన సమస్యలు పరిష్కారం కావడంలేదని గ్రామస్థులు వాపోతున్నారు.

మెలకువలు పాటిస్తే మేలైన దిగుబడి

దేవరాపల్లి, న్యూస్‌టుడే : వ్యవసాయశాఖ సూచనలను పాటిస్తే అపరాల సాగులో మెరుగైన దిగుబడి సాధ్యమవుతుందని కొండెంపూడి వ్యవసాయ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా. రాజకుమార్ పేర్కొన్నారు. ఎం.అలమండలో జాతీయ ఆహార భద్రత మిషన్ కార్యక్రమంలో భాగంగా పప్పుధాన్యాల సాగుపై రైతుసేవాకేంద్రంలో మండల వ్యవసాయాధికారిణి వై.కాంతమ్మ అధ్యక్షతన బుధవారం జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు మాట్లాడారు. 19-19-19 రకం లేదా 13-0-45 రకం ఎరువును ఎకరా పొలంలో ఒక కేజీ చొప్పున 25-35 రోజుల పంటలో ఓసారి వేయాలన్నారు. పంట వయస్సు 60వ రోజు వచ్చిన తరువాత మరో సారి అదే ఎరువును చల్లాలని పేర్కొన్నారు. రైవాడ జలాశయ ఛైర్మన్ పాత్రునాయుడు, మండల వ్యవసాయ విస్తరణాధికారి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

సూచనలిస్తున్న రాజకుమార్, చిత్రంలో వ్యవసాయాధికారిణి కాంతమ్మ, జలాశయ ఛైర్మన్ పాత్రునాయుడు, రైతులు

మంచి మార్కులతో ట్రిపుల్‌ఐటీలో సీట్లు సొంతం

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: పదోతరగతిలో మంచి మార్కులు సాధించి ట్రిపుల్‌ఐటీలో సీటు సాధించాలని హెచ్‌ఎం సుందర్‌సింగ్ తెలిపారు. గవరవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి వీడ్కోలు కార్యక్రమం జరిగింది. హెచ్‌ఎం మాట్లాడుతూ విద్యార్థులు పదిలో శతశాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలతో అలరించారు. ఉపాధ్యాయులు రమణారావు, ప్రకాష్, విశ్వనాథం, సత్యనారాయణ, సంజీవరావు, కృపా, మహలక్ష్మి, రామకృష్ణ, రమేష్ పాల్గొన్నారు.

కె.కోటపాడు, న్యూస్‌టుడే : ఎ.కోడూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం పది విద్యార్థుల వీడ్కోలు సభ ఘనంగా జరిగింది. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. హెచ్‌ఎం శేఖర్, సర్పంచి బోడ్డు అక్కునాయుడు, లెక్కల మల్లేశ్వరరావు, కొటేశ్వరరావు పాల్గొన్నారు.

గవరవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు

శివలింగాల ఊరేగింపులో భక్తుల కోలాహలం

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: కోమళ్లపూడిలో కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవాలు బుధవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. భక్తుల కోలాహలం మధ్య శివలింగాలను ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఆలయం వద్ద మండపాన్ని ఏర్పాటు చేసి విఘ్నేశ్వర పూజ, హోమాలను నిర్వహిస్తున్నారు. మాజీ సర్పంచి ఆది సూర్యప్రకాష్‌రావు, పాలసంఘం అధ్యక్షుడు దొండా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక తామరచెరువు వీధిలో శుక్రవారం ముత్యమాంబ తీర్థం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కబడ్డీ పోటీలతోపాటు వాలీబాల్ పోటీలు, బైక్ స్లో పోటీలను నిర్వహించనున్నారు. రాత్రికి మెగా డ్యాన్స్‌షో ఏర్పాటు చేశారు. అలాగే అదేరోజున స్థానిక వెంకయ్యగారి పేటలో ఉదయం వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఉత్సవకమిటీ తెలిపింది.

రావికమతం, న్యూస్‌టుడే: గర్నికం బాల చెంచమ్మతల్లి పండగ ఘనంగా జరిగింది. చెంచమ్మతల్లిని దర్శించుకోవడానికి పరిసర గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చారు. ఎస్.ఐ రఘువర్మ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. రాత్రికి వినోద, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాది వేంకటేశ్వరస్వామి కొండపై శంఖుచక్రనామాలను ఏర్పాటు చేశారు. సుమారు రూ.6 లక్షల వ్యయంతో ఈ పనులు పూర్తిచేశారు.

★ ఉత్సవాలకు సంబంధించి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈనెల 27, 28, మార్చి 1,2 తేదీల్లో నాలుగు రోజులు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఉపసర్పంచి సూరినాగేశ్వరరావు, దొండా నారాయణమూర్తి, గిరిబాబు, నరేష్, శ్రీరామమ్మూర్తి పాల్గొన్నారు.

దేవరాపల్లి, న్యూస్‌టుడే : మారేపల్లి పాండవుల మెట్టపై వెలసిన వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం శుక్రవారం జరుగుతుందని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. పాల్గొనాలనుకున్న దంపతులు ఆలయ అర్చకులను సంప్రదించాలన్నారు. అదే రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి జరిగే అన్నసమారాధనలో భక్తులంతా పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించాలన్నారు.

రోలుగుంట : కుసర్లపూడిలోని పెద్దింటమ్మ ఉత్సవాలను ఈనెల 27నుంచి నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈమేరకు గ్రామంలోని అమ్మవారి ఆలయాన్ని తీర్చిదిద్దుతున్నారు. వచ్చెనెల 3వ తేదీన ముగింపు సంబరాన్ని జరపడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

చెంచమ్మతల్లి దర్శనానికి క్యూలో భక్తుల నిరీక్షణ

వెన్నలపాలెం మదుము నిర్మాణం

నాతవరం, న్యూస్‌టుడే: తాండవ కూడలి నుంచి నాతవరం మధ్యలో వెన్నలపాలెం వద్ద మదుము శిథిలంపై ఈనాడు కథనానికి అధికారులు స్పందించారు. ఇక్కడ పెద్ద రంధ్రం పడడంతో వాహన దారులు తీవ్ర ఆందోళనకు గురయ్యేవారు. తాజాగా ఆర్‌అండ్‌బీ అధికారులు కొత్తగా పంపులు అమర్చి మదుము నిర్మాణం ప్రారంభించారు. ప్రస్తుతానికి వాహనాలను పక్కగా మళ్లించి పంపిస్తున్నారు.

స్పందనకు వందన

మురుగు తొలగించారు

గొలుగొండ, న్యూస్‌టుడే: లింగంపేట ప్రధాన రహదారి పక్కనున్న తాగునీటి బోరు వద్ద మురుగు పేరుకుపోయింది. దీనిపై స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ నెల 20న 'మేమున్నాం..మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన సచివాలయ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులతో మురుగు తొలగించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

దేవరాపల్లి, న్యూస్‌టుడే : ?: చెత్త సంపద కేంద్రంతో పాటు శ్మశానవాటికకు వెళ్లే దారిలో తాత్కాలిక కల్వర్టు పైపు రంధ్రం పడింది. దీంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. - రమణ, దేవరాపల్లి ✓: రంధ్రం పడిన పైపుని తొలగించి, మరో పైపు వేయడానికి చర్యలు తీసుకుంటాం. - పంచాయతీ అభివృద్ధి అధికారి, దేవరాపల్లి

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ?: నర్సాపురంలో బోరు మరమ్మతులకు గురైంది. బోరును బాగు చేసి వినియోగంలోకి తీసుకురావాలి. - రామారావు, స్థానికుడు ✓: వేసవిని దృష్టిలో పెట్టుకొని పాడైన బోర్లును గుర్తించి మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకొస్తాం. - నరసింహరావు, జేఈ, ఆర్‌డబ్ల్యూఎస్

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ?: దామునాపల్లి గ్రామంలో ప్రధాన రహదారి పక్కన చెత్త పేరుకుపోయింది. దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. పడుతున్నారు. - శ్రీనివాసరావు, స్థానికుడు ✓: పారిశుద్ధ్య కార్మికులతో చెత్తను తొలగిస్తాం. - నాగేశ్వరరావు, సర్పంచి

గొలుగొండ, న్యూస్‌టుడే: ?: ఎర్రవరం-చీడిగుమ్మల మధ్య కాళీమాత ఆలయం సమీపంలోని మలుపులో ఏర్పాటు చేసిన సోలార్ హెచ్చరిక దీపం కనబడకుండా చెట్ల కొమ్మలు కమ్మేశాయి. వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. - సూరిబాబు, ఎర్రవరం ✓: వాహన చోదకులతోపాటు ఆలయ కమిటీ సభ్యులు సమస్యను మా దృష్టికి తీసుకొచ్చారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. - ప్రసాదరావు, జేఈ, ర.భ.శా

వేతనం పెంచాలంటూ ఆందోళన

నర్సీపట్నం అర్బన్: పెరిగిన ధరలకు అనుగుణంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు నెలకు రూ.26వేల చొప్పున ఇవ్వాలని అంగన్‌వాడీ వర్కర్సు అండ్ హెల్పర్ల యూనియన్ (సీఐటీయూ అనుబంధం) జిల్లా అధ్యక్షురాలు ఎం.దుర్గాభవాని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ మినీ స్టేడియంలోని గాంధీ విగ్రహం వద్ద బుధవారం ఏర్పాటైన రిలే నిరాహార దీక్షల శిబిరంలో ప్రసంగించారు.

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మాడుగుల, చీడికాడ మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు బుధవారం ఉదయం సీఐటీయూ ఆధ్వర్యంలో నిరాహార దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ జిల్లా యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.నాగశేషు, ప్రాజెక్టు కార్యదర్శి బుజ్జి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రావికమతంలో రిలే దీక్ష చేస్తున్న వర్కర్లు


మాడుగులలో దీక్ష నిర్వహిస్తున్న కార్యకర్తలు

రావికమతం, న్యూస్‌టుడే: ఐసీడీఎస్ కార్యాలయం వద్ద రిలే దీక్ష చేపట్టారు. అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ప్రతినిధులు కామేశ్వరి, కాంతం, ప్రమీళ, కృష్ణవేణి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండ, న్యూస్‌టుడే: చిన్నారులకు ఆటపాటలతోపాటు క్రమశిక్షణ కలిగిన పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని సంఘం నాయకులు మంగతాయారు, భ్రమరాంబ అన్నారు.

జీడిరైతుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి

రావికమతం, న్యూస్‌టుడే: మండలంలోని చీమలపాడు పంచాయతీలోని గిరిజన రైతులు అసెంబ్లీలో జీడిరైతుల సమస్యలపై చర్చించి గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ ఏపీ ఆదివాసీ గిరిజన సంఘం, ఐదో షెడ్యూల్ సాధన కమిటీ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం కల్యాణపులోవలో ఆందోళన చేపట్టారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గోవిందరావు, గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గెమ్మెల వాసు పాల్గొన్నారు.

కల్యాణపులోవలో గిరిజనుల ఆందోళన

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్క్రీన్-1: **హే బలవంత్**
స్క్రీన్-2: **ఆల్ఫా**

27న లయన్స్ మెగా వైద్య శిబిరం

గాజువాక, న్యూస్‌టుడే: గ్లోబల్ సర్వీస్ వీక్ సందర్భంగా గాజువాక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 27న గాజువాక హైస్కూల్లో ఉచిత మెగా కంటి, డయాబెటిక్ వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ ప్రతినిధులు నున్న శ్రీనివాసరావు, అచ్యుత రావు, చిక్కా సత్యనారాయణ, కోటే శ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు పిల్లలకు కూడా నిపుణులు ఉచిత కంటి పరీక్షలు చేపడతామన్నారు.

బీఆర్టీఎస్ మార్గంలో రాకపోకలకు ఇక్కట్లు

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట-ఎల్‌జీ పాలిమర్స్ రహదారిపై భూగర్భ విద్యుత్ తీగల కోసం తవ్విన గోతుల కారణంగా స్థానికులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. తవ్విన మట్టిని పూర్తిగా తొలగించకపోవడంతో రహదారి పొడవునా దుమ్ము రేగి వాహనదారులను తీవ్ర ఇక్కట్లకు గురిచేస్తోంది. గడచిన నెల రోజులుగా ఇక్కడ విద్యుత్‌శాఖ తవ్వకాలు చేపడుతోంది. భూగర్భంలో వైర్లు వేసి గోతుల పూడ్చివేత పనులు చేపట్టారు. పనులు జరిగాక రహదారిపై మట్టిని పూర్తిస్థాయిలో తొలగించకపోవడంతో రోడ్డుపై కొంత భాగం మట్టి పేరుకుపోయి ఉంది. రాకపోకల సమయంలో దుమ్ము రేగి వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. దీనివల్ల రాత్రి వేళ కొందరు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. తక్షణమే విద్యుత్‌శాఖ, జీవీఎంసీ అధికారులు సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

రహదారిపై పేరుకుపోయిన మట్టి

ఎన్టీపీసీ 1, 2 యూనిట్‌లలో విద్యుదుత్పత్తి నిలిపివేత

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ సింహాద్రి ఎన్టీపీసీ ఒకటి, రెండు యూనిట్‌లలో విద్యుదుత్పత్తి నిలిచిపోయింది. 500 మెగావాట్ల సామర్థ్యం గల ఒకటో యూనిట్‌లో బాయిలర్ ట్యూబులకు లీకులు ఏర్పడడంతో మంగళవారం రాత్రి ఉత్పత్తి నిలుపుదల చేశారు. ఈ యూనిట్‌లో ఏర్పడిన ట్యూబు లీకులకు సంస్థ కార్మికులు, ఉద్యోగులు మరమ్మతులు చేపడుతున్నారు. ఇదిలా ఉంటే 500మెగావాట్ల సామర్థ్యం గల రెండో యూనిట్‌లో బుధవారం సాయంత్రం సాంకేతిక లోపం తలెత్తడంతో ఉత్పత్తిని నిలుపుదల చేసి మరమ్మతులు కొనసాగిస్తున్నారు. కాగా..మూడు, నాలుగు యూనిట్‌లలో విద్యుదుత్పత్తి యథావిధిగా జరుగుతోంది.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం ఎంపీడీవో కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు బుధవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి పోరుబాట పడుతున్న అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. మే నెల పొడవునా వేసవి సెలవులు ఇవ్వాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న 164 పర్యవేక్షకుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

బాధిత కుటుంబానికి చేయూత

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం వాడచీపురుపల్లి గ్రామంలోని సెల్‌ఫోన్ దుకాణంలో ఇటీవల అగ్ని ప్రమాదం జరిగి ఆస్తినష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు ముందుకొచ్చి రూ.20వేలు సమకూర్చారు. సంబంధిత మొత్తాన్ని బాధితుడు ఫణీంద్రకు బుధవారం మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు చేతులమీదుగా అందజేశారు. సర్పంచి శివలంక లక్ష్మి, కొమ్మోజు రాజు, కూండ్రపు శ్రీను, ముత్యాలు, గొరుసు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం కేజీబీవీ సమీపంలో వ్యర్థాలు పేరుకుపోయాయి. -డి.సాయి, సబ్బవరం ✓: వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -పి.ఆనందరావు, గ్రామ కార్యదర్శి

?: సాయినగర్ కాలనీ నుంచి వచ్చే వాడుక నీరు సబ్బవరంలోని వ్యాపార దుకాణాల ముందు తిష్ట వేస్తోంది. -జి.మహేశ్వరరావు, సబ్బవరం ✓: కాలువ తవ్వించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. -డి.ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండలం దళాయిపాలెం తుపాను రక్షిత భవనం శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. -రమణ, స్థానికుడు ✓: ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపడతాం. -రమేశ్‌నాయుడు, ఎంపీడీవో, పరవాడ

వేపగుంట, న్యూస్‌టుడే: ?: కృష్ణరాయపురం వినాయక ఆలయ సమీప గెడ్డలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెంటాడుతోంది. -నాగేశ్వరరావు, వెంకటరావు, స్థానికులు ✓: వెంటనే పరిశీలించి శుభ్రత చర్యలు చేపడతాం.-రమణమూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్









(c) eenadu

కల్యాణానికి వేళాయే

★ నేటి నుంచి ఉపమాక వెంకన్న వార్షిక వేడుకలు
★ మార్చి 6వరకు నిర్వహణ

అలంకరణలో ఉత్సవ మూర్తులు

నక్కపల్లి, న్యూస్‌టుడే: గరుడాద్రిపై కొలువైన కోనేటిరాయుడు ఉపమాక వెంకన్న వార్షిక కల్యాణ వేడుకలు గురువారం నుంచి మొదలు కానున్నాయి. ఇందుకోసం ఇప్పటికే హోం మంత్రి అనిత ఆధ్వర్యంలో తిరిదే అవసరమైన ఏర్పాట్లు చేసింది. వేడుకలు తొమ్మిది రోజుల పాటు మార్చి ఆరో తేదీ వరకు నిర్వహించనున్నారు. భక్తులు మూడు లక్షల వరకు వస్తారని అంచనా వేస్తున్నారు. కల్యాణం రోజున మంత్రి అనిత పాల్గొననున్నారు. 27వ తేదీన ధ్వజారోహణం, రాత్రికి ఎదురుసన్నాహ మహోత్సవం, రథోత్సవం ఉంటుంది. అర్ధరాత్రి తర్వాత స్వామివారి కల్యాణం మొదలవుతుంది. వేడుక రోజుల్లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

భారీ బందోబస్తు: వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో డీఎస్పీ శ్రీనివాసరావు భారీ బందోబస్తు కల్పిస్తున్నారు. ఇందుకోసం దాదాపు 370 మంది నియమిస్తున్నారు. పదుల సంఖ్యలో సీఐలు, ఎస్సైలు, ఏఎస్సైలు అదేవిధంగా ఏఆర్, కానిస్టేబుళ్లు కలిపి వందల సంఖ్యలో పాల్గొంటారు.

భక్తులకు సూచనలివే: ★ స్వామివారి దర్శనానికి వచ్చే ప్రధాన మార్గాల్లో తొలిరోజున ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి. జాతీయ రహదారి మీదుగా ద్విచక్ర వాహనాలు, కార్లు నక్కపల్లిలోని నూకాలమ్మ ఆలయం వరకు మాత్రమే అనుమతిస్తారు. అక్కడినుంచి నడిచి వెళ్లాలి. ఇలాంటి వాటితో పాటు భారీ వాహనాలంటే మనబాలవానిపాలెం కూడలి నుంచి ఉపమాక ఆలయ సమీపంలో కొబ్బరితోట వరకు పంపించి వెళ్తారు. ఇక్కడ పార్కింగ్ ఉంటుంది. ★ హెటిరో రోడ్డు, సీహెచ్‌ఎల్‌పురం, జానకయ్యపేట మీదుగా వచ్చేవారిని మామిడివానిపాలెం వరకు అనుమతిస్తారు. ★ రాయుడుపేట రోడ్డులో వచ్చేవారిని ఉపమాక సబ్ స్టేషన్ వరకు మాత్రమే అనుమతి ఉంటుంది. ★ చందనాడ, ఎన్.నర్సాపురం మీదుగా వచ్చేవారు కొత్తవానిపాలెం రోడ్డు వరకు మాత్రమే రావల్సి ఉంటుంది.

పొరపాట్లకు తావివ్వొద్దు

ఏర్పాట్లపై సమీక్షిస్తున్న ఎస్పీ తుహిన్ సిన్హా

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఉపమాక వెంకన్న కల్యాణోత్సవాల నిర్వహణలో ఎక్కడా భద్రతాపరమైన పొరపాట్లకు తావులేకుండా చూసుకోవాలని ఎస్పీ తుహిన్ సిన్హా సూచించారు. ఏర్పాట్లపై పరిశీలనకు ఉపమాక ఆలయానికి బుధవారం సాయంత్రం వచ్చారు. తొలిరోజున దర్శనాలకు దాదాపు 1.6 లక్షల మంది వస్తారని అంచనా వేశారు. క్యూలైన్ల నిర్మాణం, స్నానఘట్టాల వద్ద ప్రత్యేక భద్రత కల్పించాలన్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. వేడుకల్లో ఆధ్యాత్మిక, సంప్రదాయ కార్యక్రమాలు తప్పితే ఇతర కార్యక్రమాలను అనుమతివ్వొద్దన్నారు. పౌర్ణమి రోజున భక్తులు భారీగా రానున్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మరోవైపు అదేరోజు రాజయ్యపేటలో పుణ్యస్నానాల నేపథ్యంలో ప్రత్యేక భద్రత, గస్తీ చేపట్టాలన్నారు. అదనపు ఎస్పీ దేవప్రసాద్, ప్రత్యేకాధికారి విజయ, డీఎస్పీ శ్రీనివాసరావు, మోహన్, సీఐ మురళి, ఎస్సై సన్నిబాబు, ఎంపీడీఓ చైతన్య, ఏఓ సీతారామరాజు, ఉప ఎంపీడీఓ చలపతిరావు, ఇనస్పెక్టర్ కూర్మేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వడ్డాది ఆలయంలో చురుగ్గా ఏర్పాట్లు

జిల్లా దేవాదాయశాఖ అధికారిణి సుధారాణి

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: జిల్లా దేవాదాయశాఖ అధికారిణి కె.ఎల్ సుధారాణి బుధవారం వడ్డాది వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు. వార్షిక కల్యాణోత్సవాలకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 27 నుంచి ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. అదేరోజు రాత్రికి స్వామివారికి తిరువీధి సేవ అనంతరం కల్యాణం జరుగుతుందన్నారు. మార్చి 3న చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాన్ని మూసివేస్తారని, సంప్రోక్షణ అనంతరం 4వ తేదీ తెల్లవారుజామున భక్తులను దర్శనానికి అనుమతిస్తారని తెలిపారు. భక్తులకు తాగునీరు, వైద్యం, ఇతర సదుపాయాలను అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఎస్సై శ్రీనివాసరావు, ఆలయ ఈవో శర్మ, అర్చకులు శ్రీకాంతాచార్యులు, సాధువుల పాల్గొన్నారు.

వడ్డాది వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న సుధారాణి

గంజాయి రహిత సమాజమే లక్ష్యం: ఐజీ

పరవాడ, న్యూస్‌టుడే: గంజాయి సాగు, రవాణాపై ఉక్కుపాదం మోపి.... గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా పని చేస్తున్నామని విశాఖ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గోపీనాథ్ జెట్టి అన్నారు. అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో 2024 జూన్ నుంచి 2026 జనవరి మధ్య కాలంలో 783 కేసులకు చెందిన 52336 కిలోల గంజాయి, 142 లీటర్ల హష్ ఆయిల్‌ను బుధవారం పరవాడ జేఎన్ ఫార్మాసిటీలోని కోస్టల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్ట్(సీడబ్ల్యూఎంపీ)లోని ఇన్సినరేషన్ ప్లాంట్ వద్ద శాస్త్రీయ పద్ధతిలో దహనం చేసే ప్రక్రియను అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా తదితరులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపీనాథ్ జెట్టి మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు పటిష్ట చర్యలు చేపడుతున్నామన్నారు. ఎవరైనా గంజాయి తదితర మత్తు పదార్థాలతో పట్టుబడితే శిక్షలు కఠినంగా ఉన్నాయన్నారు. వాటి జోలికి వెళ్లకుండా బంగారు జీవితాలను కాపాడుకోవాలన్నారు. ఏజెన్సీలో గంజాయి సాగు చేస్తున్న 11మండలాల్లోని రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించి....వారికి కావాల్సిన విత్తనాలు, మొక్కలు అందించి గంజాయి సాగును జీరో శాతానికి తీసుకొచ్చామన్నారు. వీటిని విక్రయించి, రవాణా చేస్తున్న 14మంది నిందితులకు చెందిన సుమారు రూ.10కోట్ల ఆస్తులను జప్తు చేశామన్నారు. ఎస్పీ తుహిన్‌సిన్హా, అమిత్‌బర్దర్ మాట్లాడుతూ గంజాయి రహిత సమాజం కోసం ప్రతి పౌరుడు సహకరించాలన్నారు. గంజాయి కట్టడికి చేపట్టిన చర్యలు, ఆపరేషన్ పరివర్తన కార్యక్రమాలకు చెందిన ఫొటోగ్యాలరీతో పాటు ప్రాజెక్టుల నమూనాలను అధికారులు పరిశీలించారు. ఎల్.మోహన్‌రావు, డీఎస్పీలు విష్ణుస్వరూప్, ఎం.శ్రావణి, పి.శ్రీనివాసరావు, బి.మోహన్‌రావు, సీఐలు మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు. 2024 జనవరి నుంచి 2026 జనవరి వరకు విశాఖ రేంజ్ పరిధిలో కేసుల వివరాలను అధికారులు వెల్లడించారు.

అధికారికంగా.. నమోదైన గంజాయి కేసులు: 976 ★ **అరెస్టయిన వారు:** 2405 మంది ★ స్వాధీనం చేసుకున్న గంజాయి: 55346 కేజీలు ★ సీజ్ చేసిన వాహనాలు: 685 ★ గుర్తించిన ముఠాలు: 24 ★ జప్తు చేసిన ఆస్తులు: 14 మందికి చెందిన రూ.9.19 కోట్లు .★ గంజాయి నుంచి ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించిన ఎకరాలు: 29840

గంజాయి దహన ప్రక్రియను ప్రారంభిస్తున్న విశాఖ రేంజ్ ఐజీ గోపీనాథ్ జెట్టి

ఆటల్లోనూ తగ్గేదేలే..!

విజయవాడలోని ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో రెండోరోజు బుధవారం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్రీడాపోటీలు ఉత్సాహంగా సాగాయి. ఈ పోటీల్లో పాల్గొన్న మంత్రులు సంధ్యారాణి, అనిత, సవితల మధ్య సరదా సన్నివేశం. – ఈనాడు, విజయవాడ

రద్దీగా ఆర్టీసీ బస్సులు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: జిల్లాలో బుధవారం వివాహాలు అధికంగా ఉండటంతో ఆర్టీసీ బస్సులన్నీ రద్దీగా మారాయి. ఖాళీ లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. అన్నవరం దేవస్థానంలో అధిక సంఖ్యలో వివాహాలు జరిగాయి. మహిళలు, వృద్ధులు అవస్థలు పడ్డారు.

ఎలమంచిలిలో ప్రయాణికులు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
నాగులపల్లి బ్రాంచ్, డి నెం.10-86-2, వినాయక గుడి దగ్గర, పూడిమడక రోడ్డు, మునగపాక మండలం, అనకాపల్లి, ఆం.ప్ర-531002

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకున్నారు. రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా ఋణగ్రహీతలకు పంపిన నోటీసు వారి తీసుకోని కారణంగా బ్యాంకు వారికి తిరిగి వచ్చినవి. **తేదీ.05-03-2026** లోపు వారు తమ బకాయిలను తిరిగి చెల్లించి తాకట్టు పెట్టిన బంగారు అభరణములను విడిపించుకొనవలసినదిగా కోరడమైనది. లేనిచో **తేదీ.06-03-2026, మ॥ 12.00 గం॥ల నుండి 02.00 గం॥ల వరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** నాగులపల్లి బ్రాంచ్ ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేయగా వచ్చిన సొమ్ముతో సదరు అకౌంటు పూర్తిగా చెల్లుబాటు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయి వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారులు ఎవరైనా మరణించి యున్నచో వారి వారసులకు ఈ నోటీసు వర్తిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికి మరియు నోటీసులను తిరస్కరించిన వారికి పత్రికా ముఖమున చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

క్ర.స	బ్రాంచ్ పేరు	ఋణగ్రహీత పేరు & చిరునామా	ఖాతా నెం.	లోన్ యొక్క తేది
1	నాగుపల్లి ఫోన్: 89859 44694	శ్రీ కోరె సంతోష్ కుమార్, తండ్రి : కోరె జగదీష్, హెచ్ నెం.7-40/a7-35 8-103, పోలీస్ క్వార్టర్స్ దగ్గర, అచ్యుతాపురం, అనకాపల్లి జిల్లా-531011.	296326540007484	18-06-2025
			296326540007683	31-07-2025

నియమ నిబంధనలు: **(1)** వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. **(2)** ఏ స్థితిలోనైనా వేలం రద్దు చేయుటకు గాని, నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది : 25.02.2026
స్థలం: నాగులపల్లి

సం/- బ్రాంచ్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పాలలో కల్తీని గుర్తించండి ఇలా..

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఇంటి వద్దే సాధారణ పరీక్షల ద్వారా పాలలో కల్తీని సులువుగా గుర్తించవచ్చని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.రామ్మోహనరావు సూచించారు. పట్టణంలోని ఆ శాఖ కార్యాలయంలో మహిళా డెయిరీ సహకార సంఘాల కార్యదర్శులకు బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వాలుగా ఉండే ఉపరితలంపై ఒక చుక్కపాలు వేస్తే నెమ్మదిగా ప్రవహిస్తుంది. తెల్లటి చార ఏర్పడుతుంది. నీరు కలిపిన పాలు వేగంగా కదులుతాయి. అధికంగా నురుగు వస్తే డిటర్జెంట్ కలిపినట్లే. ప్రయోగశాలలో పరీక్షల ద్వారా పాలలో కల్తీని గుర్తించవచ్చన్నారు. పాల ఉత్పత్తులు కల్తీ, కోఆపరేటివ్ చట్టాలు, పరిశుభ్రమైన పాల ఉత్పత్తిపై అవగాహన పెంచుకోవాలన్నారు. సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, అమూల్ మేనేజర్ శ్రీకాంత్ పటేల్, ఏపీడీడీసీఎఫ్ మేనేజర్ రాకేష్, కార్యదర్శులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి రామ్మోహన్, అధికారులు

ఎన్జీవో జిల్లా మహిళా కార్యవర్గ ఎన్నిక

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా మహిళా కార్యవర్గం ఎన్నిక బుధవారం జరిగింది. ఛైర్‌పర్సన్‌గా వై.స్వర్ణలత, కో-ఛైర్‌పర్సన్‌గా పద్మ, కోశాధికారిగా ఎస్‌జీ స్వర్ణలత, కన్వీనర్‌గా లక్ష్మి, కోకన్వీనర్‌గా సుజాత, కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్జీవో సంఘ జిల్లా అధ్యక్షుడు పీలా సూర్యనారాయణ (రవికుమార్) వారిని అభినందించారు.

మహిళా కార్యవర్గ సభ్యులు

28లోపు 'జీవన ప్రమాణ పత్రం' అందించాలి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : జిల్లాలో పింఛనుదారులంతా ఈనెల 28వ తేదీలోపు'లైఫ్ సర్టిఫికేట్లు(జీవన ప్రమాణ పత్రం)' ఖజానా శాఖ కార్యాలయాల్లో అందజేయాలని జిల్లా ఖజానా అధికారి కె.మోహన్‌రావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గడువులోపు సర్టిఫికేట్లు అందజేయకపోతే, పింఛను నిలిచిపోతుందన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

HEALTH & CARE

PROFESSIONAL SERVICES

Weight lose/gain with free checkups with compliment free breakfast timings (8:00AM-9:00AM) Contact for details: 9494038123

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ 'మం' గోవిందాపురం రోడ్డు హైవేకి 1/2km తారురోడ్డు ఫేసింగ్ 8 & 3.1/2 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకుకలదు. ✆ 9440255187.

PLOT FOR SALE

BHOGAPURAM

భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు 15KM దగ్గరలో పూసపాటిరేగ వద్ద రానున్నహెల్త్‌కేర్ & IT పార్క్ సమీపంలో 100 గ॥ ఇళ్ల స్థలం 7L మాత్రమే. 9398216663.

KOTHAVALASA

కొత్తవలస-రాయపూర్ హైవేకి 1KMలో 516E పెందుర్తి-అరకు రానున్న హైవేకి 2KMలో VMRDA PLOTS గజం: 12వేలు. 7416862947, 9182857713

PENDURTHI

VMRDA Approved Plots. Gated Community Layout, Just 10 Minutes from Tarluwada (Upcoming Google DataCentre) Facing NH-16, Nr. Pendurthi. 9398694446.

TO LET

GENERAL

TO-LET
Villa at Pedawaltair, Doctors Colony, Near Visakha Eye Hospital, Visakhapatnam, N/F 3500 sft, Near Park, 3 BHK Attached Bathrooms, Living Rooms-2, Poojamandir, 2 Cars parking.
Cont: 85005 34442, 97051 65115

WANTED

GENERAL

RK బీచ్‌రోడ్డుకు దగ్గరగా 2BHK (or) 3BHK Full Furnished House required 3Months ఇల్లు అద్దెకు కావలెను. ✆ 9848299619.

JOBS

Urgently Wanted B.Sc., M.Sc., (Freshers) HR Executives Diploma, B.Tech (Electrical) 3 to 10 Years Experience. Ph: 9885986085.

Required a Female Tele caller and Office Boy in Vechile Finace Company 2-3Years Experience. Ph: 9182018251.

ప్రముఖ కార్పొరేట్ సంస్థకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్, Rtd, VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. ✆ 9701719746.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు స్త్రీ/పు కావలెను. రిటైర్డ్ ఉద్యోగులు/ హౌస్‌వైఫ్స్‌కి ప్రాధాన్యత ఫిక్స్‌డ్ శాలరీ+ కమిషన్ Ct.: 8885866999.

ఉద్యోగ అవకాశం
20 సం॥లు పూర్తి చేసుకున్న సందర్భంలో ప్రముఖ అగ్రగామి సంస్థలో ఈ క్రింది అర్హత కలిగిన వారికి విశాఖపట్నం నందు మా బ్రాంచియందు ఉద్యోగ అవకాశం కల్పించబడును.
1. చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ - 6 (M/F)
2. ఆఫీస్ ఇన్‌ఛార్జ్ - 9 (M/F)
3. పార్ట్‌టైమ్ జాబ్స్ - 15 (M/F)
4. వర్క్ ఫ్రం హోమ్ - 20 (M/F)
అర్హత: 1. ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థలలో పని చేయువారు మరియు పదవీ విరమణ చేయువారు.
అర్హత: 2, 3, 4 వయోపరిమితి 30 సం॥ పైబడిన వారు 1 సం॥ అనుభవం కలిగినవారు అర్హులు.
Post1 : ప్యాకేజ్ నెలకు 1,40,000 (శాలరీ+అలవెన్స్)
Post2 : ప్యాకేజ్ నెలకు 90,000 (శాలరీ+అలవెన్స్)
Post3 & 4 : ప్యాకేజ్ నెలకు 60,000 (శాలరీ+అలవెన్స్)
గమనిక: పైన పేర్కొన్న ఉద్యోగములు, మంత్లీ ప్యాకేజ మీ అర్హతను బట్టి ఇంటర్వ్యూ సమయంలో నిర్ణయించబడును.
ఆసక్తి కలిగినవారు పూర్తి బయోడేటాతో మా ఆఫీసు నందు జరుగు ఇంటర్వ్యూకు హాజరు కాగలరు.
ఇంటర్వ్యూ తేదీలు: 26th & 27th-Feb-2026
Con: Y.K. RAO
Doctors Colony, VSP
Ph: 8121100599

WANTED DRIVERS
with Transport Badge
Heavy Vechicle Drivers
with Good Experience,
For International Couriers
SVES COURIER & CARGO
Near Diamond Park, Vizag
9291901303

వైజాగ్‌లో రియల్ ఎస్టేట్‌ను కేరీర్‌గా భావించి మంచిఆదాయం సంపాదించుకోవాలనుకునే ఆలోచనఉన్న వ్యక్తులు ఫుల్/ పార్ట్‌టైమ్ బేసిస్‌లో పనిచేయుటకు కావలెను. 8919144337, 9398216663

హౌస్‌కీపింగ్ మహిళలు ఆఫీస్‌లో పనిచేయుటకు కావలెను జగదాంబ జంక్షన్‌కి దగ్గరగా ఉన్న వారు మాత్రమే. ఫోన్: 8331838383

ప్రముఖ కార్పొరేటు సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ సిబ్బంది తక్షణమే కావలెను. రిటైర్డ్/ VRS / ప్రైవేట్/ గృహిణులు /నిరుద్యోగులకు సదావకాశం. ✆ 9676595920.

అనుభవంగల వెయిటర్స్-M/F, క్యాషియర్స్-M, పార్శిల్ బాయ్స్, హెల్పర్స్-M/F కావలెను. రియల్‌దీపక్ పంజాబీదాబా, Opp.NSTL, NAD కొత్తరోడ్‌జం॥, వైజాగ్. 8688215700.

షీలానగర్ ఫంక్షన్ హాల్లో పని చేయుటకు Watchman (భార్య భర్తలు) & రూమ్‌బాయ్స్ వెంటనే కావలెను. వీరికి వసతి సౌకర్యం కల్పించబడును. సంప్రదించండి. ✆ 9848191882.

FACULTY/ TEACHERS

Tutors for Engineering Tuitions Electrical (EEE) Electronics (ECE) Civil Subjects & Office Boy(1) Receptionist(1) 9397955328.

DRIVERS

కార్ డ్రైవర్ కావలెను జీతం 20 వేలు MVP ఉషోదయ జంక్షన్‌కి దగ్గరగా ఉన్న వారు మాత్రమే. ఫోన్: 8331838383

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డులు కావలెను. మధురవాడ, కొమ్మాది, ఎండాడ, వైజాగ్ సిటీలలో పనిచేయుటకు. జీతం : 14,000 నుండి. ✆ 73967 46222, 78421 81184

సెక్యూరిటీగార్డ్స్:- మధురవాడ ఏరియాలో చేయుటకు గార్డ్స్ కావలెను, 8 గం॥ డ్యూటీ, వ॥ 25-45, 10th, మంచి జీతం. ✆ 9440387815, 0891-2721672.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

భార్యను వేధిస్తున్నాడని కారుతో ఢీ

అపస్మారక స్థితిలో బాధితుడు.. పరారీలో నిందితుడు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: భార్యను వేధిస్తున్న వ్యక్తిని భర్త కారుతో ఢీకొట్టి దాడి చేసిన ఘటన చింతపల్లి మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై వెంకటరమణ, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తాజంగి పంచాయతీ చెరువూరుకు చెందిన దంపతులు తాజంగిలో నివాసం ఉంటున్నారు. భార్య లంబసింగి పీహెచ్‌సీలో పనిచేస్తున్నారు. చింతపల్లికి చెందిన నీటిపల్లి ఈశ్వరరావు తాజంగిలో మెడికల్ దుకాణం నిర్వహిస్తున్నారు. ఈయన మూడు నెలలుగా వేధిస్తున్నాడని భార్య భర్తతో చెప్పింది. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై వస్తున్న ఈశ్వరరావును భర్త కారుతో ఢీకొట్టాడు. కిందపడిపోయిన ఈశ్వరరావును పలుమార్లు కారుతో ఢీకొట్టాడు. క్షతగాత్రుడిని స్థానికులు, కుటుంబసభ్యులు విశాఖపట్నంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతడు అపస్మారక స్థితిలో ఉన్నాడని కుటుంబసభ్యులు చెప్పారు. బాధితుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. నిందితుడు పరారీలో ఉన్నాడని పేర్కొన్నారు.



మమ్మీ.. డాడీ నన్ను క్షమించండి..

ఫిజియోథెరపీ విద్యార్థిని ఆత్మహత్య

రజని (పాత చిత్రం)

విశాఖపట్నం (గాజువాక), న్యూస్‌టుడే : 'మమ్మీ, డాడీ..! నేను ప్రేమించిన వ్యక్తిని మరిచి పోలేకపోతున్నాను. అలాగే మిమ్మల్ని మోసం చేయడం కూడా కరెక్టు కాదనిపిస్తోంది. ఆ అబ్బాయిని వదిలేశాక నాకు ఏదోలా ఉంది. నేను బతకం ఇష్టంలేక ఈపని చేస్తున్నా.. ఏమీ అనుకోవద్దు. మీరు, చెల్లి, తమ్ముడు జాగ్రత్త..!' అంటూ విశాఖలో ఓ ఫిజియోథెరపీ విద్యార్థిని సూసైడ్‌నోట్ రాసి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటనకు సంబంధించి విశాఖ న్యూపోర్టు పోలీసుస్టేషన్ సీఐ కామేశ్వరరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. హెచ్‌పీసీఎల్‌లో సబ్‌కాంట్రాక్టర్‌గా పని చేస్తున్న పైడిసత్యం దంపతుల పెద్దకుమార్తె పైడి రజని (21) మధురవాడలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఫిజియోథెరపీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఈనెల 23 నుంచి పరీక్షల సన్నద్ధత సెలవులు కావడంతో ఇంటి వద్దనే ఉంటోంది. బుధవారం కుటుంబ సభ్యులు బయటకు వెళ్లగా.. రజని మాత్రం ఇంట్లోనే ఉంది. తండ్రి బయటి నుంచి కుమార్తెకు ఫోన్ చేయటానికి ప్రయత్నించగా స్పందించలేదు. ఎదురింటి వ్యక్తికి చెప్పగా.. వారు వచ్చి చూసేసరికి ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడి ఉంది. కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా.. విగత జీవిగా మారిన కుమార్తెను చూసి హతాశులయ్యారు. అయితే పడకగది మంచంపై సూసైడ్ నోట్ రాసి ఉండగా.. పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇటు ప్రేమికుడిని మరిచిపోలేక, అటు తల్లిదండ్రులను ఒప్పించలేక మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. తండ్రి సత్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. న్యూపోర్టు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విశాఖ జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే : విశాఖ జిల్లా కోర్టు ప్రాంగణంలో బాంబు పెట్టినట్టు బుధవారం ఉదయం 10.30 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తుల నుంచి సమాచారం అందడంతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్.రాజు, నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చీ అప్రమత్తమయ్యారు. వెంటనే కోర్టు పరిసరాల్లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. అనంతరం రెండో పట్టణ పోలీసులు, బాంబు స్క్వాడ్ సిబ్బంది రంగంలోకి దిగారు. కోర్టు ప్రాంగణంతో పాటు, ప్రధాన భవనాల్లో తనిఖీలు నిర్వహించారు. ఎక్కడా బాంబు లభ్యం కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు నిర్వహిస్తున్నారు. సీఐ ఎర్రన్నాయుడు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

వసుంధర

vasundhara@eenadu.in

సరదాగా వెనక్కి వెళ్దాం

ఏదో రీల్ చూస్తుంటాం... ఇంతలో ఏదో ఉత్పత్తి ఆకర్షిస్తుంది. చకచకా ఆర్డర్ పెట్టేస్తాం. ఇంట్లో కూరగాయలు అయిపోయాయి... ఫోన్ తెరిస్తే పది నిమిషాల్లో తాజావి హాజరు. రుచులు ఆస్వాదించాలంటే ఫుడ్ యాప్‌లు ఉండనే ఉన్నాయి. ఏవని అడిగితే మెసేజ్‌లు, మెయిల్ రాసిచ్చేస్తుంది. కాస్త దూరాలైనా క్యాబ్ సౌకర్యముంది. టెక్నాలజీ వచ్చాక అబ్బా సౌలభ్యాలన్నీ ఎంత సులువు అయ్యాయో! కోరుకున్నవన్నీ నిమిషాల్లో ప్రత్యక్షమవుతున్నాయి. అంతా బాగానే ఉంది కానీ... సమస్యల మాటేంటి? చకా చకా ఆర్డర్ పెడుతున్నాం... ఖాతా ఎప్పుడు ఖాళీ అయ్యిందో తెలియదు. క్రెడిట్ కార్డు లిమిట్ అయిపోయేదాకా గుర్తించం. కట్టేటప్పుడు బాధ. పనిలో నైనా సొంతంగా ఏదైనా ప్రయత్నిద్దామనుకుంటే బుర్ర ఓ పట్టాన పని చేయదే! పొరపాటున ఫోన్ పనిచేయలేదో... ఏం తోచని స్థితి. అమ్మో... ప్రమాదమే అనిపించట్లేదూ! దీన్ని గుర్తించే ప్రపంచమంతా వెనక్కి వెళదాం అంటోంది. 'ఫ్రిక్షన్ మ్యాక్సింగ్' అంటూ దీన్నో ట్రెండ్‌గానూ మార్చింది.

ఫ్రిక్షన్ మ్యాక్సింగ్... అంటే టెక్నాలజీని పక్కన పెట్టేయమని కాదు. మన రోజువారీ దినచర్యల్లో కొన్నింటినైనా సొంతంగా చేసుకోవడం. అంటే... కాస్త దూరమే అనుకుంటే క్యాబ్ పక్కనపెట్టి నడవడం. కూరగాయలు, సరుకులు మార్కెట్‌కి వెళ్లడం. నచ్చిన రుచులను స్వయంగా ప్రయత్నించడం. మీటింగుల్లో ల్యాప్‌టాప్, రికార్డింగులు పక్కనపెట్టి, పాయింట్లను చేత్తో రాసుకోవడం, ఏదైనా నచ్చితే స్వయంగా వెళ్లి కొనడం... ఇలాగన్న మాట. ఇది మనం కోల్పోతున్న ఓ విలువైన నైపుణ్యం- నలుగురిలో కలవడాన్ని తిరిగి పరిచయం చేస్తుంది. స్పర్శ, వాసన చూడటం, మాట్లాడటం... ఇలాంటి వాటి ద్వారా నేర్చుకోవడమెలాగో అనుభవంలోకి తెస్తుంది. ముఖ్యంగా మెదడునీ, శరీరాన్నీ చురుకుగా ఉంచుతుంది. ఏకాగ్రత, సంతృప్తిలను పరిచయం చేస్తుంది. అలాగని పూర్తిగా టెక్నాలజీని పక్కన పెట్టమని కాదు. ఆరోగ్యం కోసం రెండింటినీ సమన్వయం చేసుకోమంటోందీ ట్రెండ్. ప్రయత్నించదగ్గదే కదూ!

షామిలీ

షామిలీ... ఈ పేరుని దక్షిణాదిన ఎవరు విన్నా... 'బేబి షామిలీ' అనేస్తారు. పసితనం దాటి, పెరిగి పెద్దయినా, హీరోయిన్‌గా మారినా ఇప్పటికీ అదే ఆమె పేరు. అంతలా బాలనటిగా అందరి మనసుల్లో ముద్ర వేసిన ఆమె... ఇప్పుడు వేరే రంగంలోనూ తనకంటూ గుర్తింపు తెచ్చుకుంటున్నారు.

బేబి షామిలీ... మంచి 'ఆర్టిస్ట్'

'అంజలి'... ఈ సినిమానీ, నాలుగేళ్ల వయసులో మానసిక స్థితి సరిగాలేని చిన్నారిగా షామిలీ నటననీ ఎవరూ మర్చిపోలేరు. కాబట్టే, అంతచిన్న వయసులోనే జాతీయ అవార్డునీ అందుకున్నారామె. నిజానికి ఆమె నటనా జీవితం పూర్తిగా రెండేళ్లు కూడా రాకముందే ప్రారంభమైంది. షామిలీ పుట్టి పెరిగింది చెన్నైలో. తల్లిదండ్రులు అలిస్, బాబు. నటన మీద ఆసక్తితో ఆమె తండ్రి మద్రాస్‌కి మారారు. కానీ ఆ కల నెరవేరక పిల్లలను ఆ వైపుగా ప్రోత్సహించారు. అలా అక్క షాలినీతో పాటు సినిమాల్లోకి అడుగు పెట్టారు షామిలీ. బాలనటిగా దక్షిణాదిన అన్ని భాషల్లో, స్టార్ హీరోలతో నటించారు. ఒక రకంగా బాలనటిగా దక్షిణాదిన ఆధిపత్యం ప్రదర్శించారు. అప్పట్లో ఎక్కువ సంపాదన ఉన్న అమ్మాయి. కేరళ, కర్ణాటక రాష్ట్రీయ అవార్డులు సహా ఎన్నో పురస్కారాలూ అందుకున్నారు.

దాదాపు 70 సినిమాల్లో బాలనటిగా నటించిన షామిలీ తరవాత వాటిని పక్కన పెట్టేశారు. 'స్కూలు, కాలేజీల్లో నటించడానికి అనుమతి ఇవ్వలేదు' అంటారామె. కాబట్టే, చదువయ్యాక దాదాపు 12 ఏళ్ల తరవాత తిరిగి సినిమాల్లోకి అడుగుపెట్టారు. తెలుగు, తమిళ, మలయాళ అవకాశాలు వచ్చాయి. 'ఓయ్'కి 'బెస్ట్ ఫీమేల్ డెబ్యూ' అవార్డునీ అందుకున్నారు. అయితే అందరినీ ఆశ్చర్యపరిచిన విషయం ఏమిటంటే... ఆమె ఆర్ట్స్ వైపు వెళ్లడం. 'నటనంటే ఇష్టమే. కానీ దానికే పరిమితం అవ్వాలని నేనెప్పుడూ అనుకోలేదు. డ్యాన్స్ నేర్చుకున్నా, పర్యటనలంటే ఇష్టం. నచ్చిన ప్రాంతాలు చుట్టేదాన్ని. నేను విజువల్ కమ్యూనికేషన్‌లో డిగ్రీ చేశా. ఆపై సింగపూర్‌లో ఫిల్మ్ ప్రొడక్షన్‌లో డిప్లొమా చేస్తున్నప్పుడు ఆర్ట్ వైపునకి మనసు మళ్లింది' అనే షామిలీ... పారిస్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్‌లో శిక్షణ తీసుకున్నారు. చైనీస్ ఇంక్ పెయింటింగ్, ఇటలీలోని అకడమియా రియాచి ఇన్ ఫ్లోరెన్స్ నుంచి గ్లాస్ పెయింటింగ్, డిజిటల్ ఆర్ట్స్ వంటివీ నేర్చుకున్నారు. ప్రముఖ ఆర్టిస్ట్ ఏవీ ఇలాంగో ఆమెకు మెంటార్.

'సినిమాలు చేస్తూనే ఆర్ట్‌నీ కొనసాగించా. ఏమాత్రం ఖాళీ దొరికినా క్యారవ్యాన్‌లో కూర్చుని బొమ్మలు గీసేదాన్ని. చాలామంది 'ఇప్పుడు ఆర్ట్ ఎందుకు? తరవాత ఎప్పుడైనా ప్రయత్నించొచ్చు' అనేవారు. నేను మాత్రం వదల్లేదు. కొన్ని సినిమాలు వదులుకున్నా. మధ్యలో కొన్ని చేసినా... మళ్లీ ఆర్ట్‌వైపే వెళ్లాను. ఒక్కోసారి అది మనల్ని వెతుక్కుంటూ వస్తుంది. అందుకు నేనే ఉదాహరణ. మా ఇంట్లో ఆర్టిస్టులు ఎవరూ లేరు. అయినా ఆర్ట్‌ని చూడగానే ప్రేమలో పడిపోయా. చుట్టూ ఉన్న ప్రతిదీ నాలో స్ఫూర్తిని రగులుస్తుంది' అంటారు షామిలీ. ఫిగరేటివ్ పెయింటింగ్ ఆమె ప్రత్యేకత. మహిళా చిత్రాలు, రోజువారీ కార్యకలాపాలు, భావోద్వేగాలు వంటివాటికి ఆమె చిత్రాల్లో ఎక్కువ ప్రాధాన్యమిస్తారు. తన చిత్రాలతో ఎగ్జిబిషన్లనీ ఏర్పాటుచేశారు. 2023లో 'షీ' పేరుతో చెన్నైలో సోలో ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఆపై వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో నిర్వహించిన వరల్డ్ ఆర్ట్ దుబాయ్ ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్‌లోనూ పాల్గొన్నారు. 'పవర్ బైనరీ' పేరుతో బెంగళూరులో మరో షో చేశారు. ఆర్టిస్ట్‌గా తనదైన ముద్ర వేస్తున్నారు. ఇంకా ఎన్నో దేశాల్లో ఎగ్జిబిషన్లు నిర్వహించడం ఆమె కల అట. భవిష్యత్తులో సినిమాలు నిర్మించే ఆలోచనలోనూ ఉన్నారట. మొత్తానికి ఒకప్పటి బుల్లిస్టార్... నేడు పెద్ద ఆర్టిస్ట్‌గా దూసుకెళ్తున్నారన్నమాట.

కండబలం పెరగాలంటే..

డియర్ వసుంధర

డాక్టర్ లతాశశి, పోషకాహార నిపుణులు

నా వయసు 30 ఏళ్లు. ఎత్తు 155 సెం.మీ. బరువు 60కిలోలు. బాడీ ఫ్యాట్ 34 శాతం. మజిల్‌మాస్ 23శాతం. ఫ్యాట్ తగ్గి, కండరాల సామర్థ్యం పెరగాలంటే ఎలాంటి డైట్ పాటించాలి? - ఓ సోదరి

మీరు తెలిపిన బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) వివరాల ప్రకారం ఉండాల్సిన బరువు కంటే ఎక్కువగా ఉన్నారు. ఒబెసిటీ కేటగిరీలోకి వస్తారు. మీ ఎత్తు, వయసు ప్రకారం బాడీఫ్యాట్ 25-30శాతం, మజిల్‌మాస్ 27-33 శాతంలోపు ఉండాలి. ఎందుకంటే వయసు పెరిగే కొద్దీ కండరాల దృఢత్వం తగ్గుతూ ఉంటుంది. మీకు ఇప్పుడు 30ఏళ్లు కాబట్టి ఇది కూడా ఒక కారణం కావొచ్చు. ముందు మీరు 8-10కిలోల బరువు తగ్గాలి. దానికోసం కొవ్వు శాతాన్ని తగ్గించుకుని కండరాల దృఢత్వాన్ని పెంచుకోవాలి. ఇందుకు పోషకాహారం ఒక్కటే సరిపోదు. బ్రిస్క్ వాకింగ్, స్విమ్మింగ్, సైక్లింగ్ వంటి వ్యాయామాలు వారానికి 4-5రోజులు 30నిమిషాలు చేయాలి. ఇవి చేస్తూనే క్యాలరీలు తక్కువ, ప్రొటీన్ ఎక్కువగా ఉండే... బ్రౌన్ రైస్, మిల్లెట్ చపాతీ, పప్పు దినుసులు, పనీర్, సోయా వంటివి ఆహారంలో భాగం చేసుకోవాలి. అలాగే ఆకుకూరలు, కాయగూరల్లో తక్కువ నూనెతో వండి తినాలి. చికెన్, చేపలు, గుడ్లు ఆహారంలో తప్పక ఉండేలా చూడాలి. మైదా, బేకరీ పదార్థాలు, రిఫైన్డ్ ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. సుమారు 124గ్రా. చొప్పున పండ్లు, సలాడ్లు రోజూ తినాలి. ఇవి మీ జీవక్రియను పెంచుతాయి. నట్స్, సీడ్స్‌ను మితంగా తీసుకోవాలి. రోజూ 7-8 గంటలు నిద్రతోపాటు 3లీటర్ల నీళ్లు తప్పక తాగాలి.

కష్టాల్ని జయించి... అనుకున్నది సాధించి!

భావోద్వేగాలకు బానిసై తీసుకున్న నిర్ణయం జీవితాన్ని తలకిందులు చేస్తుంది. అన్నే శివ జీవితమే ఇందుకు ఉదాహరణ. పరిస్థితులతో పోరాడి గెలిచిన ఈమె ఎవరో తెలియాలంటే...

కేరళలోని శివగంగ జిల్లా, కంజిరామ్‌కుళంలో పుట్టిపెరిగారు అన్నే. స్థానిక కాలేజీలో సోషియాలజీ మొదటి సంవత్సరం చదువుతున్నప్పుడు ఓ వ్యక్తితో పరిచయం ఏర్పడి, అది ప్రేమగా మారింది. ఇంట్లో విషయం తెలిసి, కట్టడి మొదలైంది. ఎలాగో తప్పించుకుని ప్రేమించిన అబ్బాయిని గుళ్లో పెళ్లి చేసుకున్నారు అన్నే. పెళ్లయిన కొన్ని రోజులు బాగానే గడిచాయి. తర్వాతే తెలిసింది భర్త వ్యసనపరుడని. 'బాబు పుట్టాక మా ఇద్దరినీ వదిలి వెళ్లిపోయాడు అతను. దిక్కుతోచని స్థితిలో కన్నవాళ్లని ఆశ్రయిస్తే... వాళ్లూ దగ్గరకు రానీయలేదు. బాబు పోషణకోసం ఐస్‌క్రీమ్ బండి తోసుకుంటూ వీధి వీధి తిరిగేదాన్ని' అని గుర్తుచేసుకుంటారామె. ఈ క్రమంలో ఎన్నో కష్టాల్ని ఎదుర్కొన్నారు అన్నే. ఒంటరి తల్లి కావడం వల్ల ఇల్లు కూడా అద్దెకు ఇచ్చేవారు కాదట. కొందరైతే లొంగదీసుకోవాలనీ చూసేవారట. దీన్నుంచి బయటపడటానికి జుట్టు మొత్తం కత్తిరించుకుని బాయ్ కట్ చేసుకున్నారామె. ఉన్న చోటు వదిలి వర్కాల వెళ్లారు.

20 గంటలు చదువుతూ...

ఇన్ని కష్టాలు వచ్చినా చదువుని విడిచిపెట్టలేదు. డిగ్రీ సంపాదించారీమె. తెలిసిన వాళ్ల సలహాతో పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యారు. పోలీస్ ఆఫీసర్‌గా రాణించాలనే లక్ష్యం ఏర్పరచుకున్నారు. 2017లో కేరళ పోలీస్ విభాగంలో విడుదలైన నోటిఫికేషన్లకి దరఖాస్తు చేసుకుని, రోజుకి 20 గంటలు చదివేవారట. ఫలితంగా మొదటి ప్రయత్నంలోనే... కానిస్టేబుల్‌గా ఉద్యోగాన్ని సాధించారీమె. అయితే సబ్‌ఇన్‌స్పెక్టర్ కావాలన్నది అన్నే కోరిక. దాంతో కాస్త నిరాశ ఆవరించినా... తర్వాతి నోటిఫికేషన్‌లో పరీక్ష రాసి పాసై 2021లో అనుకున్న ఉద్యోగాన్ని సంపాదించుకున్నారీమె. దాంతో ఈమె కథ, కష్టం స్థానికులకు పాఠంగా మారింది.

మీకు తెలుసా!

నవజాత శిశువులు పుట్టిన మొదటి ఆరు వారాలు రోజు మొత్తంలో సుమారు 2-3గంటలు ఏడుస్తారట. వాళ్ల ఆకలి, నిద్ర, చిరాకు, అసౌకర్యం వంటివి తెలియజెప్పడానికే చిన్నారులు ఇలా ఏడుస్తారట.

చేతులు నాజూగ్గా?

బరువు తగ్గాలనేది కొందరి ఆలోచన అయితే... మరికొందరు మహిళలు మాత్రం చేతులు నాజూగ్గా కనిపించాలనుకుంటారు. ఇవి సన్నగానే కాదు... బలంగానూ ఉండాలి. అందుకోసమే ఈ వ్యాయామాలు...

కుర్చీతో... బలమైన కుర్చీ ఆధారంగా చేసుకుని చేతుల మీద భారం వేస్తూ పైకీ కిందకీ లేవండి. ఈ 'చెయిర్ డిప్స్'ని రోజులో ఓ పదైనా చేస్తే చాలు. భుజాలు, చేతుల దగ్గర ఉన్న కొవ్వు తగ్గుతుంది.

చున్నీతో... రెసిస్టెన్స్ బ్యాండ్‌లా చున్నీని వాడి చేతుల్ని టోన్ చేయవచ్చు. దాని కొనలను రెండు చేతులతో పట్టుకుని తల వెనక్కీ ముందుకీ తీసుకురండి. ఇలా కనీసం ఓ పదిహేను సార్లు చేయండి. క్రమంగా ఫలితం మీకే కనిపిస్తుంది.

మదుపూ నేర్చుకోదగ్గ నైపుణ్యమే

పొదుపులో మహిళల్ని మించినవాళ్లు లేరు. ఇల్లాలు దాచిన కొద్దిపాటి డబ్బు ఎన్నోసార్లు కుటుంబ ఆర్థిక అవసరాల్ని తీరుస్తుంది. అయితే డబ్బు ఎప్పుడూ ద్రవ్యోల్బణాన్ని తట్టుకొని నిలవాలి. అందుకని మదుపు దిశగానూ ఆలోచించాలంటున్నారు నిపుణులు.

- ఆర్థిక నైపుణ్యాలు లేవనే ఆలోచనలు వద్దు. ఇంటిని తీర్చిదిద్దడంలో మీకుండే నైపుణ్యాలకంటే ఇదేమీ ఎక్కువ కాదు. నేర్చుకోవడమూ అంత కష్టమేమీ కాదు.
- ఊహించని పరిస్థితుల్లో మహిళలు ఇంటి ఆర్థిక వ్యవహారాలు చూడాల్సి వస్తే, ఒక్కసారిగా అన్నీ భారంగా అనిపిస్తాయి. ముందు నుంచీ ఆర్థిక ప్రణాళికలు వేస్తుంటే, ఆందోళన లేకుండా ధైర్యంగా ముందుకు వెళ్తారు.
- మొదట్లో ఇంట్లోవాళ్ల నుంచి ప్రోత్సాహం రాకపోవచ్చు. కానీ అత్యవసర పరిస్థితుల్లో, ప్రత్యేక సందర్భంలో ఏదైనా కొనాలన్నప్పుడు మీరు డబ్బు సర్దుబాటు చేయగలిగితే అప్పుడు వాళ్లకు అర్థమవుతుంది.
- సంపాదన మొదలుపెట్టిన రోజు నుంచే మదుపు వైపు ఆలోచించండి. కొన్నాళ్లకు అది మీ రెండో సంపాదనగా మారుతుంది.

బంగారం - వెండి

25న ముగింపు

	బంగారం (24క్యా)	ఆర్నమెంట్ (22క్యా)	వెండి (కిలో)
హైదరాబాద్	1,64,310	1,48,800	2,76,941
విజయవాడ	1,59,370	1,48,400	2,78,000
ప్రొద్దుటూరు	1,57,800	1,45,180	2,76,200
రాజమహేంద్రవరం	1,61,890	1,48,400	2,95,000
విశాఖపట్నం	1,61,900	1,48,400	2,78,000
తమిళనాడు	-----	1,49,300	2,95,000

సిరులొలికే శ్రీలక్ష్మీకి మంగళహారతి

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై జరుగుతున్న ఫాల్గుణ పక్షోత్సవాల్లో భాగంగా బుధవారం మహాలక్ష్మీ అమ్మవారికి విశేష అర్చనలు జరిగాయి. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు సిరుల తల్లిని శోభాయమానంగా అలంకరించి ధూపదీప సేవలు చేశారు. శ్రీసూక్త సహితంగా కుంకుమార్చన జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక అష్టలక్ష్మీ స్తోత్ర పారాయణం చేశారు.

నెయ్యి కల్తీ బాధ్యులపై చర్యలు చేపట్టాలి

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

పెందుర్తి, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో తిరుమల వేంకటేశ్వర స్వామివారి ఆలయానికి కల్తీ నెయ్యి సరఫరా చేసిన బాధ్యులపై చర్యలు చేపట్టాలని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అసెంబ్లీ వేదికగా డిమాండ్ చేశారు. కల్తీ నెయ్యిపై అసెంబ్లీలో జరిగిన చర్చలో ఆయన ప్రసంగించారు. అలాంటి వారిపై ఉపేక్షిస్తే సమాజానికి తప్పుడు సంకేతం వెళ్తుందన్నారు. హిందూ ధర్మాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వృద్ధాశ్రమానికి నిరాశ్రయుడి తరలింపు

పెందుర్తి, న్యూస్‌టుడే: ఓ గుర్తు తెలియని నిరాశ్రయుడిని పెందుర్తి పోలీసులు బుధవారం వృద్ధాశ్రమానికి తరలించారు. పెందుర్తి మండలం రాంపురం గ్రామంలో సంచరిస్తున్న ఆ వ్యక్తి గురించి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీనిపై సీఐ సతీశ్‌కుమార్ ఆదేశాల మేరకు సిబ్బంది పెందుర్తిలోని లయోలా వృద్ధాశ్రమంలో ఆశ్రయం కల్పించారు. సుమారు 55 ఏళ్ల వయసున్న ఇతడు కన్నడం మాట్లాడుతున్నట్లు పోలీసులు తెలిపారు. చిరునామా, ఇతర వివరాలు సక్రమంగా చెప్పలేకపోతున్నట్లు వివరించారు. వివరాలు తెలిసిన వారు పెందుర్తి పోలీసులను సంప్రదించాలని కోరారు.

ముత్యమాంబ అమ్మవారి మాలధారణ

వేపగుంట, న్యూస్‌టుడే : వేపగుంట పరిసర 14గ్రామాల ప్రజల ఆరాధ్య దైవం ముత్యమాంబ అమ్మవారి మాలధారణలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. అమ్మవారి వార్షిక పండగ మార్చి 5న జరగనున్న సందర్భంగా భక్తులు 9రోజుల మాలధారణ చేపట్టడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా భక్తులు తెల్లవారుజామునే అమ్మవారి ఆలయానికి చేరుకుని మాలధారణ స్వీకరించారు. 100మంది భక్తులు తొలి రోజు మాలలు వేసుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు శేషాద్రిశర్మ ఆధ్వర్యంలో కమిటీ పెద్దలు ముత్తానాయుడు సారథ్యంలో జరిగిన పూజల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. పండగకు తొమ్మిది రోజుల ముందు భక్తులు వారి అవకాశాన్ని బట్టి తొమ్మిది, ఐదు, మూడు, ఒక్క రోజు చొప్పున దీక్షలు చేపట్టి పండగ రోజు దీక్ష విరమిస్తారని నిర్వాహకులు పేర్కొన్నారు.

జనసేన సభ్యత్వంతో కార్యకర్తలకు భద్రత

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల, తదితరులు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: జనసేన సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు భద్రత(బీమా)తో పాటు గుర్తింపు లభిస్తుందని పెందుర్తి ఎమ్మెల్యే, ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ రూరల్ అధ్యక్షుడు పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. సభ్యత్వ నమోదు నేపథ్యంలో బుధవారం సాయంత్రం పార్టీ క్యాంపు కార్యాలయంలో ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. సభ్యత్వ నమోదు రుసుమును రూ.500 నుంచి రూ.400కు తగ్గించినట్లు తెలిపారు. సభ్యత్వం తీసుకున్న వారిని ఉద్యమి, సభ్యత్వాలు చేయించే వారిని సాధక్, పార్టీకి ఆర్థికంగా, సాంకేతికంగా సహకరించే వారిని ప్రదాత అనే పేర్లు పెట్టినట్లు వివరించారు. గురువారం నుంచి ప్రారంభమయ్యే సభ్యత్వ నమోదులో ప్రజలు ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.వి.ఎస్.ఎన్.రాజు, అయితి సింహాచలంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఏపీఆర్‌సెట్‌లో మాధవధార యువకుడి ప్రతిభ

మాధవధార, న్యూస్‌టుడే : ఏపీ రీసెర్చ్ కామన్ ఎంట్రన్ టెస్ట్(ఏపీఆర్‌సెట్)లో మాధవధారకు చెందిన కిల్లి వెంకట లక్ష్మీనారాయణ దొర ప్రతిభ చూపారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ఫలితాల్లో రాజకీయ శాస్త్రం(పొలిటికల్ సైన్స్) విభాగంలో రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు సాధించారు. ఏయూలో పీహెచ్‌డీ చేసి, యూపీఎస్సీ పరీక్షల్లో రాణించాలనేది లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాధవధార గ్రామస్థులు యువకుడిని అభినందించారు.

జాతీయస్థాయి కరాటేలో ప్రతిభ

పాతకర్ణవానిపాలెం(గాజువాక), న్యూస్‌టుడే: యూనివర్సల్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గాజువాక ఆర్జీఎం స్టేడియంలో గత మూడురోజులుగా నిర్వహిస్తున్న జాతీయ చిన్నారుల కరాటే పోటీలు బుధవారంతో ముగిశాయి. సాయంత్రం విజేతలకు భాజపా కన్వీనర్ కరణం రెడ్డి నర్సింగరావు, కోచ్ శరత్ చేతుల మీదుగా నాలుగు బంగారు పతకాలు, ఏడు సిల్వర్, 15 కాంస్య పతకాలను అందజేశారు.

నేడు దుర్గమాంబ పండగ

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం పి.భోనంగి గ్రామంలో గురువారం శ్రీదుర్గమాంబ అమ్మవారి పండగ నిర్వహించనున్నారు. ఈమేరకు ఆలయం వద్ద, గ్రామపురవీధుల్లో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్తు దీపాలంకరణ చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం 4 గంటల నుంచి అమ్మవారి దర్శనాలతో పాటు ప్రత్యేక పూజలు జరుగుతాయన్నారు. ఆలయం వద్ద భక్తులకు ఉచిత ప్రసాదవితరణ, మజ్జిగ, తాగునీరు పంపిణీ ఉంటుందన్నారు. సాయంత్రం మేళతాళాలు, బాణసంచా కాల్పుల నడుమ అమ్మవార్ల అనుపోత్సవం, సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయన్నారు. పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు తరలివచ్చి అమ్మవారి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

ఈ-కాప్స్ వ్యవస్థపై పోలీసులకు శిక్షణ

కార్యక్రమంలో పాల్గొన్న సీఐ సతీశ్ కుమార్, తదితరులు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సైలు, కార్యాలయ సిబ్బందికి బుధవారం ఈ-కాప్స్ వ్యవస్థపై శిక్షణ కార్యక్రమం జరిగింది. సీఐ కె.వి.సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో నిపుణుడు ఆన్‌లైన్ ద్వారా ప్రొజెక్టర్‌పై అవగాహన కల్పించారు. ఈ అప్లికేషన్ ద్వారా ఎఫ్ఐఆర్ నమోదు, కేసు ముగిసే వరకు చేపట్టాల్సిన ప్రక్రియలపై శిక్షణ ఇచ్చారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి కేసుల దర్యాప్తు వేగవంతం చేయడంపై ఉన్న అనుకూలతలు వివరించారు.

తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన

కార్యక్రమంలో పాల్గొన్న ప్రజారోగ్య విభాగం అధికారులు, స్థానికులు

వేపగుంట, న్యూస్‌టుడే: అప్పలనర్సయ్యకాలనీలో తడి, పొడి చెత్త సేకరణపై బుధవారం అవగాహన కార్యక్రమం జరిగింది. జీవీఎంసీ ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు, సచివాలయ కార్యదర్శి భారతి తదితరులు తడి, పొడి చెత్త వేరుచేసి చెత్త బండికి అందించడం వల్ల కలిగే ప్రయోజనాలను కాలనీవాసులకు వివరించారు. అలా చేయకుంటే కలిగే నష్టాలను ప్రజలకు తెలియజేశారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు శానిటరీ సిబ్బందికి సహకరించాలని కోరారు.

కంటి వైద్య శిబిరానికి స్పందన

పరవాడ, న్యూస్‌టుడే: సింహాద్రి ఎన్టీపీసీ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా పరవాడ మండలం వాడచీపురుపల్లి రామాలయం సమీపంలో బుధవారం నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చింది. తొలుత ఈ శిబిరాన్ని మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు ప్రారంభించారు. అనంతరం శంకర్ ఫౌండేషన్ కంటి వైద్య నిపుణులు చేరుకుని 485 మందికి కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 39మందికి కంటి శస్త్ర పరీక్షలు అవసరమని గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ ప్రతినిధి ప్రకాశరావు, శివమ్‌సింగ్, గ్రామ పెద్దలు, శంకర్ ఫౌండేషన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో కొలువులు

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: ఫ్రాన్స్ దేశానికి చెందిన బహుళజాతి సంస్థలో పలురకాల ఉద్యోగాలకు నిర్వహించిన పరీక్షల్లో నరవ బెహరా విద్యాసంస్థల విద్యార్థులు 17మంది విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ బెహరా విజయచైతన్య, ప్రిన్సిపల్ సుకన్య తదితరులు విజేతలను అభినందించారు.

గంజాయి సాగు అరికట్టేందుకు ఉమ్మడి సమావేశం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: ఒడిశా-ఆంధ్ర సరిహద్దు ప్రాంతాల్లో గంజాయి సాగును అరికట్టడానికి మంగళవారం ఒడిశా, ఆంధ్ర పోలీసుల ఉమ్మడి సమావేశం వర్చువల్‌లో నిర్వహించారు. దక్షిణాంచల్ డీఐజీ కన్వర్ విశాల్‌సింగ్ అధ్యక్షతన కొరాపుట్ ఎస్పీ రోహిత్ వర్మ, మల్కాన్‌గిరి, రాయగడ, విశాఖపట్నం రేంజ్ డీఐజీ, విజయనగరం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు ఎస్పీలు పాల్గొన్నారు. రియల్-టైమ్ ఇంటెలిజెన్స్ షేరింగ్‌ను పెంచడంతోపాటు గంజాయి సాగు, స్మగ్లింగ్ అరికట్టేందుకు ఎలా దృష్టిసారించాలనే అంశంపై చర్చించారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: నెల్లిముక్కు గ్రామదేవత పెంటమాంబ ఆలయ సముదాయంలో బుధవారం ఉపాలయాల విగ్రహ, శిఖర ప్రతిష్ఠాపనోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి భక్తుల తాకిడితో ఆలయం కిటకిటలాడింది. వేదపండితుల పర్యవేక్షణలో సంప్రదాయ పూజలు జరిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

సామూహిక అర్చనలో పాల్గొన్న భక్తులు

దేశాల పరస్పర సహకారానికి మిలన్ దోహదం

సింధియా, న్యూస్‌టుడే : హిందూ మహాసముద్ర ప్రాంతంలోని దేశాల నడుమ పరస్పర సహకారాన్ని బలోపేతం చేసేందుకుగాను నిర్వహించిన 'మిలన్-2026' విన్యాసాలు విజయవంతంగా ముగిశాయని ఫ్లీట్ కమాండర్ రియర్ అడ్మిరల్ అలోక్ ఆనంద అన్నారు. బుధవారం భారత నేవీ మిలన్-26 సముద్ర విన్యాసాల ముగింపు వేడుకలను 'ఐఎన్ఎస్ విక్రాంత్' నౌకపై నిర్వహించి మాట్లాడారు. ఇండియన్ నేవీ ఆధ్వర్యంలో విశాఖ నగరం వేదికగా అంతర్జాతీయ యుద్ధ నౌకల సమీక్ష (ఐఎఫ్ఆర్), మిలన్ విన్యాసాలు ఏకకాలంలో నిర్వహించడం గొప్ప విషయమన్నారు. విశాఖ సాగర తీరానికి 300 నాటికల్ మైళ్ల దూరంలో మారిటైం విన్యాసాలు ముగిశాయన్నారు. మిలన్‌లో 74 దేశాలు పాల్గొన్నాయన్నారు. భవిష్యత్తులో భారత నౌకాదళంలో ప్రతి 50 రోజులకు ఒక యుద్ధనౌక నౌకాదళంలో చేరుతుందన్నారు.

మిలన్ విన్యాసాల్లో పాల్గొన్న యుద్ధనౌకలు

బంగారమ్మ కాలనీలో రూ.16లక్షలతో రోడ్ల నిర్మాణం

కాలనీ వాసులతో కలిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శానాపతి వసంత

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ బంగారమ్మ కాలనీలో రూ.16లక్షల వ్యయంతో చేపట్టిన రహదారి నిర్మాణం పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. వార్డు కార్పొరేటర్, స్థాయీ సంఘం సభ్యురాలు శానాపతి వసంత ముఖ్య అతిథిగా పాల్గొని కాలనీవాసులతో కలిసి పనులు ప్రారంభించారు. స్థానిక నాయకులు, కాలనీ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

పాల విక్రయ దుకాణాల్లో తనిఖీలు

పెదవాల్తేరు, అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: పాలల్లో కల్తీ జరుగుతోందని వచ్చిన సమాచారం మేరకు బుధవారం ఆహార భద్రత అధికారులు జిల్లాలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. నగరంలోని అక్కయ్యపాలెం 80 అడుగుల రహదారిలో లూజ్‌గా గేదె, ఆవు పాలు విక్రయిస్తున్న చిన్న దుకాణాలను ఆకస్మికంగా పరిశీలించారు. అదే విధంగా శివాజీపాలెంలోని ఓ మిల్క్‌ఫుడ్, సీతమ్మధారలోని ఓ డెయిరీ ఫామ్, రామాటాకీస్ వద్ద ఉన్న ఓ మిల్క్‌ఫుడ్స్ నుంచి నమూనాలు సేకరించి ల్యాబ్‌కు తరలించారు. జిల్లా ఆహార భద్రత అధికారి జి.వి.అప్పారావు, ప్రాంతీయ సహాయ ఆహార భద్రత అధికారి కల్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు.

పాల దుకాణాల్లో తనిఖీలు చేస్తున్న ఆహార భద్రత అధికారులు

'మెట్రో' స్తంభాల నిర్మాణాలపై సమీక్ష

మాట్లాడుతున్న వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్ భరత్

సిరిపురం(ఏయూ ప్రాంగణం), న్యూస్‌టుడే: వీఎంఆర్డీఏ కమిషనర్ ఎన్.తేజ్ భరత్ బుధవారం మెట్రో రైలు కార్పొరేషన్ ఇంజినీర్లతో సమావేశమయ్యారు. ఎన్ఏడీ నుంచి విమానాశ్రయానికి వెళ్లే దారిలో కాకానినగర్, నావెల్ ఆర్మ్‌మెంట్ డిపో వద్ద సుమారు రూ.12.50కోట్ల నిధులతో వీఎంఆర్‌డీఏ చేపట్టిన అండర్‌పాస్ అలైన్‌మెంట్ నిర్మాణానికి మెట్రో రైలు ప్రాజెక్టు స్తంభాలను అనుసంధానించే విషయమై చర్చించారు. ఆ ప్రాంతంలో రెవెన్యూశాఖ ఆక్రమణలను తొలగించిన వెంటనే పనులు ప్రారంభించేందుకు అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలని ఇంజినీర్లకు సూచించారు. సమావేశంలో ప్రధాన ఇంజినీర్ వినయ్‌కుమార్, పర్యవేక్షక ఇంజినీర్ మధుసూదనరావు, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ విశ్వనాథం పాల్గొన్నారు.

(c) eenadu

రహదారి ఛిద్రం.. తప్పదు అనారోగ్యం!

ఇది అంతర్‌రాష్ట్ర రహదారి. విడపనకల్లు మండలం పాల్తూరు నుంచి బళ్లారి వెళ్లే మార్గం. నిత్యం వందలాది మంది బళ్లారికి రాకపోకలు సాగిస్తుంటారు. ప్రధానంగా పాల్తూరు-హావళిగి మధ్య రోడ్డు దారుణంగా మారింది. అడుగడుగునా గోతులు దర్శనమిస్తాయి. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులకు నరకప్రాయమే. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ముందుకు సాగాల్సిన దుస్థితి నెలకొంది. వాహనాలు అదుపుతప్పి బోల్తాపడటం ఖాయమని... ఇప్పటికే పలు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కార్లు అయితే ఊయల ఊగుతున్నట్లు అటూ ఇటూ తిప్పుతూ ముందుకు కదలాల్సిందే. వరుసగా ఉన్న గుంతల్లో వాహనం నడపడం వల్ల తీవ్రమైన నడుము నొప్పులు వస్తున్నాయని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారిని బాగు చేయాలని కోరుతున్నారు. - ఈనాడు, అనంతపురం

గొంతు దిగని జలం.. నిలువెల్లా గరళం!

అనంత నగరం పాతూరు, బోయవీధి, ముచ్చలవారివీధి, రమణరమేష్ ప్రాంతం, మున్నానగర్, ఆసార్‌వీధి, గౌసులవారివీధి, రాణినగర్ తదితర చోట్ల తాగునీటి పైపులైన్లు మురుగుకాలువల్లో ఉన్నాయి. ఆరవేటినగర్‌లో గత నాలుగు రోజులుగా నీరు వాసన వస్తోందని అధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో పరిశీలించలేదని స్థానికులు వాపోయారు.

రాయదుర్గం 28వ వార్డు పరిధిలో డ్రైనేజీలో ఏర్పాటు చేసిన తాగునీటి పైపులు తరచూ లీకవుతున్నాయి. గత వైకాపా ప్రభుత్వంలో ప్రత్యేక పైప్‌లైన్ ఏర్పాటును గాలికొదిలేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కొత్త పైప్‌లైన్‌ను ఏర్పాటు చేస్తున్నారు.

కళ్యాణదుర్గం పట్టణంలోని రాయదుర్గం ప్రధాన రహదారిలో పైప్‌లైన్లు ఏర్పాటు చేశారు. భారీ వాహనాల తాకిడికి తరచూ లీకేజీలు ఏర్పడి నీరు కలుషితమవుతోంది. వాల్వుల వద్ద లీకేజీలు అధికంగా ఉంటున్నాయని.. నీరు వాసన వస్తోందని స్థానికులు చెబుతున్నారు.

అనంత నగరంలోని బోయవీధిలో ఇలా..

ఈనాడు, అనంతపురం: మున్సిపాలిటీల్లో తాగునీటి సరఫరా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. చాలాచోట్ల డ్రైనేజీల్లోనే పైపులైన్లు ఏర్పాటు చేయడంతో ఎప్పుడు నీరు కలుషితమవుతుందోనని పట్టణవాసులు ఆందోళన చెందుతున్నారు. దశాబ్దాల నాటి పైపులైన్లు కావడంతో ఎప్పుడికక్కడ లీకవుతున్నాయి. అందులోనూ చాలా వరకు కాలువల్లో ఉండటంతో లీకయిన ప్రతిసారీ నీరు కలుషితమవుతోంది. దీంతో కుళాయి నీళ్లంటేనే బెంబేలెత్తే పరిస్థితి నెలకొంది. కలుషితనీటిని తాగడం వల్లే పట్టణాల్లో అతిసారం కేసులు నమోదవుతున్నాయని వైద్యనిపుణులు చెబుతున్నారు.

ట్యాంకుల నిర్వహణ అంతంతమాత్రమే

నీటిలో బ్యాక్టీరియా, వైరస్ నిర్మూలన కోసం ఓవర్‌హెడ్ ట్యాంకులను క్లోరినేషన్ చేయాలి. ఉదయం, సాయంత్రం ట్యాంకులో బ్లీచింగ్ ద్రావణాన్ని కలిపిన తర్వాత నీటిని సరఫరా చేయాలి. నెల రోజులకు ఒకసారి పూర్తిగా శుభ్రపరచాలి. శుభ్రం చేసిన తేదీ, మళ్లీ చేపట్టాల్సిన తేదీలను ట్యాంకుపై రాయాలి. వర్షపు నీరు చేరకుండా ట్యాంకు, సంప్‌వెల్‌పై మూతలు పెట్టాలి. వాల్వ్‌పిట్స్ వద్ద నీరు, చెత్తాచెదారం లేకుండా చూడాలి. చాలా చోట్ల ఇవేమీ పాటించడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి.

ఎక్కడైనా సమస్య ఉంటే పరిష్కరిస్తాం

- జశ్వంత్‌రావు, అనంత నగరపాలక కమిషనర్

అనంత నగరంలో ఇబ్బంది లేదు. ఒకటి, రెండు సమస్యలు ఎక్కడైనా ఉంటే పరిశీలించి... ఇబ్బంది లేకుండా చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. నగరవాసులు అవస్థలు పడకుండా తగిన చర్యలు తీసుకుంటాం.

సీసం కలిసే ప్రమాదం

ఉమ్మడి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో 1,64,000 లక్షల కుళాయిల ద్వారా నిత్యం 10 కోట్ల లీటర్ల నీరు సరఫరా చేస్తున్నారు. అనంతపురం మినహా మిగతా పట్టణాల్లో పైపులైన్లకు కాలం చెల్లింది. చాలాచోట్ల తుప్పుపట్టాయి. లీకేజీల సమయంలో మురుగు హానికర క్రిములతో పాటు సీసం వంటివి తాగునీటిలో కలిసే అవకాశం ఉంది. సీసం కలిసినవి తాగడం వల్ల తీవ్రమైన అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

కడుపు నింపుతున్న అన్నదాతలు

పెద్దకొట్టాలపల్లి పీహెచ్‌సీలో భోజనం వడ్డిస్తూ..

రాయదుర్గం పట్టణం, ఉరవకొండ, కళ్యాణదుర్గం (గ్రామీణం), న్యూస్‌టుడే: వివిధ గ్రామాల నుంచి వచ్చిన గర్భిణులు ఆకలితో ఇబ్బందులు పడుతున్నారు. దీనిని గమనించిన పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు చలించిపోయారు. వారి ఆకలి తీర్చాలని సంకల్పించి... మానవత్వాన్ని చాటుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ప్రతి నెలా చికిత్స, వివిధ పరీక్షల కోసం గర్భిణులు వస్తుంటారు. పలు రక్తపరీక్షలు, బీపీ, మధుమేహంతోపాటు బిడ్డ ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు తెలుసుకుని.. వైద్యుల సూచనలు, సలహాల కోసం గర్భిణులు పీహెచ్‌సీలకు వెళుతుంటారు. ఉదయాన్నే బయలుదేరి వచ్చి.. తిరిగి తమ సొంత గ్రామాలకు వెళ్లాలంటే సాయంత్రం అవుతోంది. కొన్ని చోట్ల హోటళ్లు కూడా అందుబాటులో ఉండవు. ఈనేపథ్యంలో మూడు ప్రాంతాల్లో అన్నదాతలు స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసుకుని పీహెచ్‌సీల వద్ద అన్నదానం నిర్వహిస్తూ ఉన్నారు.

★ డి.హీరేహాళ్‌లోని పీహెచ్‌సీలో ప్రతి నెలా 9వ తేదీన 70 నుంచి 100 మంది గర్భిణులు వస్తుంటారు. వారందరికీ మహాలక్ష్మి నిత్యాన్నదాన గోసంరక్షణ ఆశ్రమం తరఫున అన్నదానం చేస్తున్నారు. వారితో పాటు ఆస్పత్రికి వచ్చే ఇతర రోగులకు సైతం భోజనం అందిస్తున్నారు.

★ విడపనకల్లు మండలం పెద్దకొట్టాలపల్లి పీహెచ్‌సీలో ప్రతి నెలా వంద మందికి రంగప్ప, లక్ష్మమ్మ మెమోరియల్ ట్రస్టు ద్వారా అన్నదానం చేస్తున్నారు. ఇక్కడ హోటళ్లు కూడా లేవు. ఈనేపథ్యంలో భోజనం అందించడం సంతోషంగా ఉందని గర్భిణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

★ కళ్యాణదుర్గంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెలా గర్భిణులతో పాటు సోమవారం సదరం శిబిరానికి వచ్చే దివ్యాంగులకు దుర్గం ఛారిటబుల్ ట్రస్టు తరఫున కంబాల తిమ్మారెడ్డి, ఉదయ్‌కుమార్ అన్నదానం చేస్తున్నారు. కొవిడ్ వ్యాప్తి సమయంలో అభాగ్యుల కడుపు నింపారు.

ఈ-నామ్‌లో సాంకేతిక సమస్య

చీనీ కొనుగోళ్లలో అంతరాయం

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే : అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులోని చీనీకాయల మార్కెట్‌లో ఈ-నామ్ అమలవుతుంది. ఆన్‌లైన్ బిడ్డింగ్ ద్వారా విక్రయాలు జరిగేవి. తాజాగా కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీని మార్చింది. ఈనేపథ్యంలో మంగళవారం రాత్రి 1.0 వెర్షన్‌ను కొత్తగా 2.0గా మార్చారు. అప్‌డేషన్ చేసుకునేందుకు సాంకేతికంగా ఇబ్బందులు తలెత్తాయి. దీంతో బుధవారం చీనీ కొనుగోళ్లకు అంతరాయం ఏర్పడింది. రైతులు, వ్యాపారులకు నిరీక్షణ తప్పలేదు.

అవగాహన కల్పిస్తున్నాం..

-రాఘవేంద్రకుమార్, యార్డు ఎంపికశ్రేణి కార్యదర్శి

మొత్తం 432 టన్నులు విక్రయాలు జరిగాయి. టన్ను గరిష్ఠం రూ.22 వేలు పలుకగా, మధ్యస్థం రూ.17 వేలు, కనిష్ఠం రూ.8 వేలు చొప్పున ధర పలికాయి. ఈ-నామ్ కొత్త వెర్షన్‌తో సాంకేతిక సమస్య తలెత్తింది వాస్తవమే. రైతులకు ఓటీపీపై అవగాహన కల్పిస్తున్నాం.

రైతు ఫోన్‌కు ఓటీపీ

సరకు తీసుకొచ్చే రైతు వివరాలు నమోదు చేసి లాట్ నంబరు కేటాయించేవారు. ఆన్‌లైన్ బిడ్డింగ్‌లో వ్యాపారులు కొనుగోలు చేసి సొమ్ము చెల్లించేవారు. ప్రస్తుతం కొత్త వెర్షన్ ప్రకారం రైతు సెల్‌ఫోన్ నంబరును కచ్చితంగా నమోదు చేయాలి. తర్వాత రైతు పేరు రిజిస్టర్ అవుతుంది. ఈక్రమంలో రైతు ఫోన్‌కు ఓటీపీ వస్తుంది. కొందరు రైతులు ఓటీపీ చెప్పేందుకు ముందుకు రావడంలేదు. ఈ-నామ్ కార్యాలయ సిబ్బంది అవగాహన కల్పిస్తున్నా స్పందన అంతంత మాత్రంగా ఉంది.

● పాత విధానంలో ఉదయం 9.30 గంటలకు ఆన్‌లైన్ బిడ్డింగ్ పూర్తి అయ్యేది. సాంకేతిక సమస్య తలెత్తడంతో మధ్యాహ్నం 12 గంటల వరకు సమయం పట్టింది. అప్పటికే తక్కువ పరిమాణంలో చీనీకాయలు తెచ్చుకున్న రైతులు వ్యాపారులకు అమ్ముకుని వెళ్లిపోయారు.

కాలువ స్థలం దురాక్రమణ

పామిడి, న్యూస్‌టుడే: పామిడిలోని ప్రధాన జాతీయ రహదారి పక్కన ఉన్న వెంగమనాయుడు కాలనీ వద్ద సుమారు 12 అడుగుల పంట కాలువను గతంలో కొందరు రియల్‌వ్యాపారులు పూడ్చి చదును చేశారు. ఇదే అదునుగా మరికొందరు ఆ కాలువలో అక్రమ కట్టడాలు నిర్మించేందుకు సిద్ధమయ్యారు. కాలువ పోరంబోకులో సైతం పిల్లర్లకు గుంతలు తవ్వినా అధికారులకు పట్టడం లేదు. అక్రమార్కులు స్థలాన్ని ఆక్రమించుకునే క్రమంలో 3 అడుగుల వెడల్పుతో కాలువను తవ్వారు. ఇంత తతంగం జరుగుతున్నా అధికారులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి అక్రమ కట్టడాలను నిలుపుదల చేసి పంట కాలువను తవ్వించాలని ఆయా కాలనీవాసులు కోరుతున్నారు.

కాలువ స్థలాన్ని చదును చేశారిలా..

ఖాద్రీశుని బ్రహ్మోత్సవాలు దిగ్విజయం చేద్దాం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను దిగ్విజయం చేద్దామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. ఆలయంలో బుధవారం ఉత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ధార్మిక, పర్యాటక అభివృద్ధికి నిధులతో సహకరిస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భక్తులు ఎండలో ఇబ్బంది పడకుండా జర్మన్ షెడ్లు వేయిస్తామన్నారు. అన్నదానాలు ఏర్పాటు చేస్తామన్నారు. చోరీలు జరగకుండా పోలీసులు నిఘా పెట్టాలన్నారు. విద్యుత్తు సరఫరా అంతరాయం లేకుండా చూడాలన్నారు. కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ శుభ్రత, వీధి దీపాలు, తాగునీటి సదుపాయాన్ని ఒకట్రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఎస్పీ సతీశ్‌కుమార్ మాట్లాడుతూ ఉత్సవాలకు లక్షల సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని, ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపడతామన్నారు. సీసీ కెమెరాలతో పాటు డ్రోన్ కెమెరాలతో నిఘా పెడతామన్నారు. మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ తిరువీధుల్లో మరమ్మతులు, వీధిదీపాలు, చలివేంద్రాలు, భక్తులకు తగినన్ని మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జేసీ మౌర్యభరద్వాజ్, జిల్లా దేవాదాయశాఖ అధికారి నరసింహరాజు, ఆలయ ప్రధాన అర్చకులు నరసింహచార్యులు, పార్థసారథి చార్యులు, డీఎస్పీ శివనారాయణస్వామి, తహసీల్దార్ రెడ్డిశేఖర్, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, జేసీ మౌర్యభరద్వాజ్, ఎస్పీ సతీశ్‌కుమార్

చేతిరాత.. భవిత గీత

ఆదర్శ పాఠశాలలో సాధన చేస్తున్న విద్యార్థులు

గార్లదిన్నె గ్రామీణం, గుంతకల్లు, న్యూస్‌టుడే: పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు చేతిరాత కీలకం. అందమైన అక్షరాలతో జవాబులు రాస్తే మొదట పేపరు దిద్దే వారికి విద్యార్థిపై సానుకూల దృక్పథం ఏర్పడుతుంది. మంచి మార్కులు వస్తాయి. విద్యార్థులు ఏడాదంతా చదివినా ఫలితం మాత్రం పరీక్ష రాసే రాతపై ఆధారపడి ఉంటుంది.

✦ మార్చి 16 నుంచి పదోతరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో ఒత్తిడికి గురికాకుండా చక్కటి దస్తూరితో పరీక్షలు రాయాలని నిపుణులు చెబుతున్నారు.

✦ రాత బాగుండాలని ఒక్క ప్రశ్నకే ఎక్కువ సమయం కేటాయించడం, గుండ్రంగా రాస్తూ కూర్చోవడం కూడా తగదు.. సమాధానం తెలుసు కదా అని చాలా మంది విద్యార్థులు ఇష్టం వచ్చినట్లు రాస్తూ పోవడం కూడా సరికాదు. చివర్లో సమయం సరిపోక ఒత్తిడికి గురవుతారు. ఫలితంగా మిగతా ప్రశ్నలకు సమాధానాలను గబగబా తోచిన విధంగా రాయాల్సి వస్తుంది. కాబట్టి సమయపాలన పాటిస్తూ ఒత్తిడికి గురికాకుండా రాయాలి.

స్వీయ జాగ్రత్తలు పాటిస్తే...

✦ ప్రతిరోజు కొద్దిసేపు రాత సాధన చేస్తే పరీక్షల్లో ఆందోళన లేకుండా సాఫీగా రాయవచ్చు.

✦ జవాబులు రాసేటప్పుడు అట్టపై వాలిపోకుండా సాధ్యమైనంత వరకు సక్రమంగా కూర్చుని రాయడం మంచిది.

✦ కొట్టివేతలు లేకుండా అక్షరాలు గుండ్రంగా రాయాలి. కొట్టివేయాల్సి వచ్చినప్పుడు చిన్నగీత గీస్తే సరిపోతుంది.

✦ శీర్షికలు, ఉపశీర్షికల ఆవశ్యకతను గుర్తిస్తూ ముఖ్యమైన అంశాల కింద గీతలు ఉపయోగించాలి. సైన్స్ పరీక్షలకైతే చేతి రాతతోపాటు ఆకట్టుకునేలా చిత్రాలు వేయాలి.

దోషాలు లేకుండా చూసుకోండి

- తారా చంద్రానాయక్, ఎంఈవో, గార్లదిన్నె

ప్రశ్నకు తగిన సమాధానం స్పష్టంగా రాయాలి. అక్షర దోషాలు లేకుండా గుండ్రంగా చేతి రాత ఉంటే మంచి మార్కులు సాధించవచ్చు. అందుకోసం విద్యార్థులు ప్రత్యేక సాధన చేయాలి.

పదో తరగతి పరీక్ష కేంద్రాలు 143

నిర్వహణ అధికారుల నియామకం

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: అనంత జిల్లాలో 143 పదో తరగతి పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 31,972 మంది పరీక్షలు రాయనున్నారు. మార్చి 16 నుంచి పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులను నియమించారు. గతంలో సీఎస్, డీవో, ఇన్విజిలేటర్లను జిల్లా విద్యాశాఖాధికారులు నియమించేవారు. ఈఏడాది రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఆన్‌లైన్ ద్వారా సీఎస్, డీవోలను నియమించారు. ఒక్కో కేంద్రానికి ఒక సీఎస్, ఒక డీవో అవసరం. ఈలెక్కన 286 మందికి గాను సుమారు 370 మందిని నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఉపాధ్యాయులు పని చేస్తున్న 10 కి.మీ పరిధిలోని కేంద్రాల్లోనే బాధ్యతలు నిర్వర్తించనున్నారు. త్వరలోనే ఇన్విజిలేటర్లను నియమించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈఏడాది నుంచి ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను ఇన్విజిలేటర్లుగా నియమించనున్నారు.

నేటి నుంచి వృద్ధులు, దివ్యాంగుల ఇళ్ల వద్దకే రేషన్

అనంతపురం (రాంనగర్), న్యూస్‌టుడే: జిల్లాలో 65 ఏళ్లపైబడిన వృద్ధులు, దివ్యాంగులతోపాటు అనారోగ్యంతో బాధపడే కార్డుదారులు 64,172 మంది ఉన్నారు. వారందరికీ గురువారం నుంచే చౌకదుకాణాల డీలర్లు... ఇళ్ల వద్దకే రేషన్ సరకులు పంపిణీ చేస్తారని జేసీ విష్ణుచరణ్ తెలిపారు. పంపిణీలో సమస్యలుంటే కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూంకు ఏర్పాటు చేశాం.. 8500292992 నంబరుకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. మార్చి ఒకటి నుంచి సాధారణ కార్డుదారులకు చౌకదుకాణాల వద్ద సరకుల పంపిణీ ప్రారంభమవుతుందన్నారు. అనంతపురం అర్బన్‌తో పాటు అనంతపురం గ్రామీణం, అన్ని మున్సిపాలిటీల్లోని కార్డుదారులకు కిలో రూ.20 చొప్పున గోధుమపిండిని మార్చి కోటాలో అందజేయడం జరుగుతుందన్నారు. పంపిణీ ప్రక్రియను తహసీల్దార్లు, సీఎస్‌డీటీలు నిరంతరం పర్యవేక్షించాలని జేసీ ఆదేశించారు.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (సా॥)	సహర్ (ఉ॥)
అనంతపురం	6.28	5.21
గుంతకల్లు	6.32	5.17
తాడిపత్రి	6.29	5.14

పెన్షనర్ల సంఘం ఎన్నిక ఏకగ్రీవం

పెద్దన్న గౌడ్, అధ్యక్షుడు

అనంతపురం (రుద్రంపేట), న్యూస్‌టుడే: ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా కమిటీ ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. బుధవారం పెన్షనర్ల భవన్‌లో ఎన్నికల అధికారి మద్దిలేటిరెడ్డి పోటీదారుల నుంచి నామినేషన్ పత్రాలు స్వీకరించారు. జిల్లా అధ్యక్షుడిగా పెద్దన్న గౌడ్, ప్రధాన కార్యదర్శిగా జయరామప్ప, సహాధ్యక్షుడిగా ప్రభాకర్, కోశాధికారిగా క్రిష్టప్ప, కార్యనిర్వాహక కార్యదర్శిగా చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా మహమ్మద్, రఘురామ దయాల్, రమేష్‌కుమార్, పుల్లప్ప, జయరాం, ఎన్‌ఎస్ వరదరాజులు, సహాయ కార్యదర్శులుగా వేణుగోపాల్, మధుసూదన, అనంతయ్య, కేవీ దివాకర్, ఆదిలక్ష్మి, నాగ రాజేశ్వరి, మస్తాన్‌లు ఎన్నికైన వారిలో ఉన్నారు. ఈ నెల 27న కొత్త కమిటీ బాధ్యతలు చేపట్టనుందని ఎన్నికల అధికారి తెలిపారు.

రైతులను మోసం చేయొద్దు: జేడీఏ

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: రసాయన ఎరువులు, పురుగుమందులు, విత్తనాల అమ్మకాల్లో రైతులను మోసం చేయవద్దని వ్యవసాయ జేడీఏ ముదిగల్లు రవి ఆదేశించారు. రైతు శిక్షణ కేంద్రంలో డీలర్లకు నిర్వహిస్తున్న శిక్షణ బుధవారం ముగిసింది. దీనికి హాజరైన ఆయన మాట్లాడుతూ అన్నదాతలకు అవసరం లేకున్నా ఎరువులు, పురుగు మందులు అంటగడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఎరువుల దుకాణాల్లో యూరియా నిల్వ, ఎన్ని బస్తాలు విక్రయించారు, ఇంకా ఎంత నిల్వ ఉందో నోటీసు బోర్డులో తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. కర్షకులకు కచ్చితంగా బిల్లులు ఇవ్వాలని, రిజిష్టర్‌లో వారితో సంతకాలు విధిగా చేయించాలన్నారు. ఎరువుల చట్టాలపై పూర్తిగా అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో డీలర్లకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో శిక్షణ సమన్వయకర్త ఆదినారాయణ, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రామసుబ్బయ్య, విశ్రాంత ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ లక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.

మహిళా డీలరుకు ధ్రువపత్రం ఇస్తున్న జేడీఏ రవి, శాస్త్రవేత్త రామసుబ్బయ్య తదితరులు

Finance Partners: TVS CREDIT, SHRIRAM Finance, HINDUJA LEYLAND FINANCE, IDFC FIRST Bank, L&T Finance

#Ex- showroom price of Andhra Pradesh TVS Radeon All Black variant. Prices are subject to change without any prior notice. **Finance at the sole discretion of the financer. Limited period offer. *T&C apply.

ఎంజి బ్రదర్స్ టివిఎస్-అనంతపురం: 9581225568 | పిఎంకెఆర్ టివిఎస్-అనంతపురం: 8548929555 | ఎంకెఆర్ టివిఎస్-ధర్మవరం: 8333929555 | ఈశ్వర్ టివిఎస్-హిందూపూర్: 9440732710 | ఎస్ఎల్ఎన్ టివిఎస్-తాడిపత్రి 8886611915 | పిఎంకెఆర్ టివిఎస్- రామ్‌నగర్: 9391002523 | పిఎంకెఆర్ టివిఎస్-గుంతకల్: 9963292974 | ఎంకెఆర్ టివిఎస్-కదిరి: 8332929555 | ఎస్ఎల్ఎన్ టివిఎస్-గుత్తి: 8886611912 | శ్రీ రంగనాథస్వామి ఎంటర్‌ప్రైజెస్-రాయదుర్గం: 9533447686 | ఎస్‌బిఆర్ఎస్ మోటార్స్-పామిడి: 9848267272 | శ్రీ సాయి బాలాజీ మోటార్స్-కళ్యాణదుర్గం: 8331929555 | శ్రీ గౌరీ శంకర్ మోటార్స్- ఉరవకొండ: 9705254454 | ఎంఎన్ఆర్ మోటార్స్-కణేకల్: 9550798884 | కర్ల ఆటోమొబైల్స్-ఓబులదేవర చెరువు: 9666564848 | శ్రీ వాసవి ఆటోస్-గోరంట్ల: 9440255553 | పద్మనాభ మోటార్స్-మడకశిర: 8500293449 | సాయిగీతా మోటార్స్-పెనుకొండ: 9493420477 | శ్రీ బాలాజీ ఆటోమోటివ్స్-యాడికి: 7396755194.

(c) eenadu

బసవన్నపై చంద్రమౌళీశ్వరుడి విహారం

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ కరిబసవ స్వామి గవిమఠం బ్రహ్మోత్సవాల్లో భాగంగా చంద్రమౌళీశ్వరుడు బుధవారం రాత్రి బసవేశ్వర వాహనంపై విహరించారు. మఠం పీఠాధిపతి చెన్నబసవ రాజేంద్రస్వామి పర్యవేక్షణలో అధికారులు, అర్చకులు ఉత్సవమూర్తిని అలంకరించి బసవన్నపై కొలువు దీర్చి ఊరేగించారు. ప్రత్యేక పూజలతో పాటు భూత శాంతి చేపట్టారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చి స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో మఠం ఉత్తరాధికారి కరిబసవ రాజేంద్రస్వామి, ఆలేని చౌకిమఠం కల్యాణస్వామి, ఆలయ సహాయ కమిషనర్ మల్లికార్జునప్రసాద్, అర్చకులు విరూపాక్ష, వీరశైవ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

భూతశాంతి ప్రక్రియను నిర్వహిస్తున్న అర్చకులు

ఖాద్రీశుడు.. భక్తజన వరదుడు

కదిరిలో ఈనెల 27 నుంచి మార్చి 13 వరకు బ్రహ్మోత్సవాలు

"విష్ణు భక్తుడైన పుత్రుని ఎక్కడ నీ హరియని ప్రశ్నించిన తండ్రి హిరణ్య కశ్యపునికి ప్రహ్లాదుడు. "ఇందు గలడందులేడను సందేహంబు వలదు. చక్రి సర్వోపగతుండు ఎందెందు వెతికినా అందందే గలడు దానవాగ్రణీ"..! అని వివరిస్తాడు. భక్తుని కోరికపై ప్రత్యక్షమైన విష్ణువు నరసింహ రూపంలో హిరణ్య కశ్యపుని సంహరిస్తాడు. ఉగ్రుడై, కోపం చల్లారక పర్వత ప్రాంతాల్లో కలియ తిరుగుతున్న నరసింహస్వామి శాంతించాలని ముక్కోటి దేవతలు, ప్రహ్లాదుడు స్తుతించారు. ఆ ప్రాంతమే కదిరి కొండగా పిలుస్తున్నట్లు స్తోత్రాలు. ఖ అంటే విష్ణుపాదం. అద్రి అంటే పర్వతం. విష్ణువు పాదం మోపిన ప్రాంతం కాబట్టి ఖాద్రి యని, కాలక్రమంలో కదిరిగా మారినట్టు అభిప్రాయం. ఇదే కొండకు నృసింహస్వామి ఏటా కనుమనాడు పార్వేటకు వస్తారు. ప్రహ్లాదుడి భక్తికి మెచ్చి ఉద్భవించిన మహావిష్ణువు కదిరిలో నరసింహస్వామిగా కొలువై భక్తులకు దర్శనమిస్తున్నారు. దేశంలోని నవ నారసింహ క్షేత్రాల్లో ఒక్క కదిరిలో మాత్రమే స్వామివారు ప్రహ్లాద సమేతుడై కొలువుదీరటం విశేషం." – న్యూస్‌టుడే, కదిరి

ఆలయ తూర్పు రాజగోపురం

● భక్తుల రక్షణ.. దుష్టశిక్షణ చేస్తూ అష్టబాహువులతో దర్శనమిస్తున్న శ్రీఖాద్రీశుడు కొలువై ఉన్నారనటానికి నేటికీ అభిషేకం అనంతరం మూలవిరాట్టుకు వచ్చే స్వేదబిందువులే నిదర్శనం. స్వామివారు తొడలపై పెట్టుకున్న హిరణ్య కశ్యపుని కాళ్లు, తలను రెండు చేతులతో పట్టుకుని, పదునైన గోళ్లతో పొట్టను చీల్చుతున్నట్లు రెండు చేతులు, మిగిలిన నాలుగు చేతుల్లో శంఖు, చక్ర, ఖడ్గం మొదలైనవి ఉన్నాయి. పదునైన కోరపళ్లు కూడా కనిపిస్తాయి. పక్కనే ప్రహ్లాదుడు ముఖుళిత హస్తాలతో కనిపిస్తాడు. గర్భగుడికి పక్కన, సన్నిధికి ఎడమ వైపున శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవ విగ్రహాలు సుందరంగా అలంకరించబడి దర్శనమిస్తాయి. పక్కనే అమృతవల్లి అమ్మవారి ఆలయం. అమ్మవారు గజలక్ష్మి రూపంలో దర్శనమిస్తారు. ఎదురుగా శ్రీచక్రం ప్రతిష్ఠించారు.

● శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో మల్లెలు, దవనం ప్రత్యేకం. మల్లెలతో స్వామికి ప్రత్యేక మల్లెపూల ఉత్సవాన్ని జరుపుతారు. దవనాన్ని భక్తికి, సువాసనకు వినియోగిస్తారు. దవనంతో మిరియాలు కలిపి రథంపై చల్లితే కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం.

10న బ్రహ్మరథోత్సవం

శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 27న అంకురార్పణతో మొదలై మార్చి 13న ముగియనున్నాయి. 28న కల్యాణోత్సవం జరుగుతుంది. మార్చి 1న హంస వాహన సేవ, 2న సింహ వాహనం, 3న హనుమంత వాహనం, 4న బ్రహ్మగరుడ సేవ, 5న శేషవాహనం, 6న పగలు సూర్యప్రభ, రాత్రి చంద్రప్రభ, 7న మోహినీ ఉత్సవం, 8న ప్రజా గరుడసేవ, 9న గజ వాహన సేవ జరుగుతుంది. 10న బ్రహ్మరథోత్సవం (తేరు) నిర్వహిస్తారు. 11న అంకోత్సవం, అశ్వవాహనం, 12న తీర్థవాది, 13న పుష్పయాగోత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. మార్చి 29న వసంతోత్సవం, 16 రోజుల పందిరిసేవ జరుగుతాయి.

కూలీ కుమారుడికి ఆలిండియా 71వ ర్యాంకు

జి.తేజ

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: కూలీ కుమారుడు ఆలిండియా 71వ ర్యాంకు సాధించాడు. వివరాల్లోకి వెళ్తే మడకశిర మండలం ఏఆర్‌ఓపల్లి గ్రామానికి చెందిన గోవిందప్ప, కె.లక్ష్మమ్మ కుమారుడు తేజ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ కోసం నిర్వహించిన సీఎస్‌ఐఆర్ యూజీసీ నెట్ పరీక్షల్లో సత్తా చాటాడు. ఆలిండియా 71వ ర్యాంక్ సాధించి పలువురి అభినందనలు అందుకున్నాడు. తేజ తిరుపతి వెంకటేశ్వర యూనివర్సిటీలో ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ పూర్తి చేశాడు. గతేడాది డిసెంబరు 18న నిర్వహించిన సీఎస్ఐఆర్ యూజీసీ నెట్ పరీక్షల ఫలితాలు బుధవారం వెలువడ్డాయి. పీహెచ్‌డీలో ఆర్గానిక్ కెమిస్ట్రీ స్పెషలైజేషన్ రీసెర్చ్ కోసం త్వరలో దరఖాస్తు చేసుకోనున్నట్లు విద్యార్థి తెలిపాడు. ఈ పరీక్ష కోసం అతను ఇంటి వద్దే సన్నద్ధం అయ్యాడు. రోజుకు ఆరు గంటల పాటు చదివి ఉత్తమ ర్యాంకు సాధించాడు.

నేపథ్యం: తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు. కూలీ పనులు చేసుకుంటూ కుమారుడిని చదివించారు. కుమారుడికి మంచి ర్యాంకు రావడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. తేజ ఇంటర్ మడకశిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ఎస్వైటీఆర్ ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశాడు.

GOOTY MUNICIPALITY, ANANTAPURAMU DISTRICT

Dated: 25.02.2026

E-Procurement Tender Notice

Tenders are invited from Registered Contractors for taking up works under DMF Grants & General Funds through e-Procurement by the under signed.

DMF Funds
- Total No. of Works : 01 No
  Sector : Water Supply
  Bids Downloading Starting Date : 26-02-2026 from 4.00 PM
  Last Date & Time for receipt of Bids : 13-03-2026 at 4.30 PM
  Price Bid Opening Date & Time : 13-03-2026 at 4.30 PM

15th FCG
- Total No. of Works : 05 No
  Sector : Water Supply & Roads
  Bids Downloading Starting Date : 26-02-2026 from 4.00 PM
  Last Date & Time for receipt of Bids : 13-03-2026 at 4.30 PM
  Price Bid Opening Date & Time : 13-03-2026 at 4.30 PM

General Funds
- Total No. of Works : 04 No
  Sector : Water Supply
  Bids Downloading Starting Date : 26-02-2026 from 4.00 PM
  Last Date & Time for receipt of Bids : 13-03-2026 at 4.30 PM
  Price Bid Opening Date & Time : 13-03-2026 at 4.30 PM

Further details and clarifications can be sought from the O/o Municipal Commissioner, Gooty Municipality during the office hours on all working days.

Sd/- Commissioner, Gooty Municipality

చెన్నకేశవుడికి పుష్పక విమాన సేవ

యాడికి, న్యూస్‌టుడే: చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు బుధవారం ధ్వజారోహణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం చెన్నకేశవుడిని పెళ్లికుమారుడిగా అలంకరణ చేశారు. ఈ సందర్భంగా స్వామి వారికి స్థానిక ఆర్యవైశ్య మహిళా సభ్యురాలు దేవిశెట్టి అనురాధ రూ.10లక్షలు విలువ చేసే 60 గ్రాముల బంగారు యజ్ఞోపవేతాన్ని వేదమంత్రాలతో స్వామికి అలంకరించారు. దాతలకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన పుష్పక విమానంలో ఉత్సవమూర్తులను పుర వీధుల్లో మేళతాళాల నడుమ ఊరేగించారు.

పురవీధుల్లో పుష్పక విమానంపై స్వామి ఊరేగింపు

మహిళలకు ఉపాధి స్వావలంబన

రోటరీక్లబ్ ఆధ్వర్యంలో వేలమందికి కుట్టు శిక్షణ

కేంద్రంలో శిక్షణ పొందుతున్న మహిళలు

తాడిపత్రి, న్యూస్‌టుడే: మహిళలు స్వయం ఉపాధి కల్పించుకుని తమ కుటుంబాన్ని పోషించుకునే విధంగా అభివృద్ధి చెందాలని రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. తాడిపత్రిలోనే కాకుండా పలు గ్రామాల్లో స్వయం ఉపాధిపై ఆసక్తి ఉన్న మహిళలకు శిక్షణ ఇస్తున్నారు. సుమారు 25 ఏళ్లుగా కుట్టుశిక్షణ ఇస్తూ వేలమంది మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తున్నారు.

ఆరు నెలలకో బ్యాచ్

ఆరు నెలలకు ఒక బ్యాచ్ చొప్పున 40 మందికి శిక్షణ ఇస్తున్నారు. ఏడాదికి 80 మందికి శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ తరగతులకు ఏడాదికి రూ.3లక్షల వరకు వెచ్చిస్తున్నారు. ప్రస్తుతం మారుతున్న ఆధునిక విపణికి అనుగుణంగా కుట్టుమిషన్, అల్లికల్లో శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటి వరకు క్లబ్ ఆధ్వర్యంలో 2వేల మంది మహిళలకు శిక్షణ ఇచ్చారు. వీరిలో అనేక మంది మహిళలు టైలరింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసుకుని మరి కొంతమందికి ఉపాధి కల్పిస్తున్నారు.

● ఆరు నెలల పాటు సక్రమంగా శిక్షణ తరగతులకు హాజరైన వారికి కుట్టుమిషన్, శిక్షణ తీసుకున్న ప్రతి ఒక్కరికి టైలరింగ్ సామగ్రిని అందజేస్తున్నారు.

చక్కటి అవకాశం

కుట్టు శిక్షణలోని మహిళలు స్వయం ఉపాధి కల్పించుకునేందుకు మంచి అవకాశం. ప్రతి రోజూ ఇంటి నుంచి శిక్షణ తరగతులకు హాజరై నేర్చుకుంటున్నా. శిక్షణ పూర్తి చేసుకున్న తరువాత మరికొందరికి నేర్పిస్తా. ఆదిశగా స్వయం ఉపాధి బాటలో ముందుకెళ్తాం.

-రాధిక, అమ్మలదిన్నె

పాల డెయిరీల్లో ఆకస్మిక తనిఖీలు

అనంతపురం (అరవిందనగర్, ఆజాద్‌నగర్), న్యూస్‌టుడే: నగరంలోని పలు పాల డెయిరీలు, విక్రయ కేంద్రాల్లో ఆహార భద్రత, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బృందాలుగా ఏర్పడి బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. అనుమానం కలిగిన పాలను సేకరించి నాణ్యత పరీక్షలకు పంపించారు. రాజమహేంద్రవరం, కంబాల చెర్వులో జరిగిన పాల కల్తీతో ఆరుగురు చనిపోగా, పలువురు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పాల కేంద్రాలను తనిఖీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈక్రమంలో నగరంలో ఆవు, గేదె పాలు విక్రయిస్తున్న పలు కేంద్రాలను పరిశీలించి, కొన్ని నమూనాలను నాణ్యత పరీక్షల కోసం ప్రయోగశాలకు పంపించామని ఉమ్మడి అనంత జిల్లా ఆహార భద్రత అసిస్టెంట్ కంట్రోలరు దేవరాజ్ తెలిపారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ (ఫుడ్ సేఫ్టీ, స్టాండర్డ్స్ ఆఫ్ ఇండియా) చట్టాలను కచ్చితంగా పాటించాలని నిర్వాహకులకు తాఖీదులు జారీ చేశామన్నారు. నాసిరకం, నాణ్యత లేని పాలు విక్రయించే నిర్వాహకులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీల్లో ఫుడ్ సేఫ్టీ, విజిలెన్స్ అధికారులు తస్లీమ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పాల కేంద్రంలో వివరాలు నమోదు చేస్తున్న అధికారులు దేవరాజ్, తస్లీమ్

పాల సేకరణ వివరాలు..

● చంద్ర మిల్క్ వెండర్, గంపమాల మిల్క్ డెయిరీ, నరేంద్ర మిల్క్ డెయిరీ (రాంనగర్), గాయత్రి మిల్క్ (రాప్తాడు) కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు. గంపమాల కేంద్రంలో పాల సేకరణ. ఫ్రీజర్‌లో నిల్వ ఉంచిన 20 లీటర్ల పాలు పారబోత.

● చంద్ర మిల్క్ డెయిరీలో గేదె పాలు సేకరించి నాణ్యత పరీక్షకు పంపించారు. నిల్వ చేసిన 40 లీటర్ల పాలను పారబోయించారు. ● నరేంద్ర, గాయత్రి పాల కేంద్రాల్లో విడిగా విక్రయిస్తున్న ఆవు పాలను నాణ్యత పరీక్షకు పంపించారు.

తక్కువ వడ్డీకే వ్యవసాయ రుణాలు

పుట్లూరు (యల్లనూరు), న్యూస్‌టుడే : పుట్లూరు మండల పరిధి లోని కడవకల్లు గ్రామంలో బ్యాంక్ ఆఫ్ బరోడా నూతన శాఖను ఏజీఎం పి.అమర్‌నాథ రెడ్డి బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాఖ ద్వారా చుట్టపక్కల 15 గ్రామాలకు బ్యాంకింగ్ సేవలు అందుతాయన్నారు. దాదాపు 35 వేల మందికి నూతన శాఖ ద్వారా ఆర్థిక సేవలు అందనున్నాయన్నారు. బ్యాంక్ మేనేజర్ శివరాజు మాట్లాడుతూ రైతులకు తక్కువ వడ్డీతో వ్యవసాయ రుణాలు మంజూరు చేస్తామన్నారు. డిప్యూటీ రీజినల్ మేనేజర్ కె.కిషోర్, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఏజీఎం పి.అమర్‌నాథ రెడ్డి తదితరులు

సైనికుల సేవల్ని వెలకట్టలేం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: దేశానికి సైనికులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైకాలజీ శాస్త్రవేత్త గురుప్రీత్ కౌర్ తెలిపారు. బుధవారం ఆమె సెంట్రల్ యూనివర్సిటీలో సైనికులు దేశానికి అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. రక్షణ సిబ్బంది మానసిక సమస్యలు, ఒత్తిడితో కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సరిహద్దులో సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు. భారతదేశ పౌరులు సైనికుల పట్ల గౌరవంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ శీలారెడ్డి, రిజిస్ట్రార్ కివాడే, ఆచార్య ఆకృతి, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శాస్త్రవేత్త గురుప్రీత్‌కౌర్

గురుకుల పాఠశాల విద్యార్థి పరారీ

రామగిరి, న్యూస్‌టుడే: మండలంలోని పేరూరు గురుకుల పాఠశాల విద్యార్థి భరత్ పరారీపై హాస్‌మాస్టర్ కోటప్ప రామగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతపురం నగరానికి చెందిన భరత్ పేరూరు గురుకుల పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. 24న మధ్యాహ్నం నుంచి కనిపించకపోవడంతో పాఠశాల పరిసరాల్లో గాలించినా ఆచూకీ లభించకపోవడంతో హాస్‌మాస్టర్ పోలీసులను సంప్రదించారు. ఇంతలో విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాలకు ఫోన్‌చేసి, తమ కుమారుడు అనంతపురం వచ్చాడని, బంధువులకు కనిపించడంతో వారు పట్టుకున్నారన్నారు. వారి చేయి కొరికి మళ్లీ పారిపోయాడన్నారు. పోలీసులు విద్యార్థి కోసం వెతుకుతున్నారు.

చూపురాదన్న బాధతో విషాదాంతం

కనగానపల్లి, న్యూస్‌టుడే: తనకు చూపురాదన్న బాధతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని దాదులూరు కొట్టాలలో బుధవారం చోటుచేసుకుంది. వివరాలు.. దాదులూరుకొట్టాలకు చెందిన నారాయణప్ప(52) రజక వృత్తితో కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. పదేళ్ల క్రితం ఆయన రెండు కళ్లకు వ్యాధి సోకడంతో చూపు తగ్గింది. పలు ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందినా ఫలితం లేకపోయింది. రానురాను పరిస్థితిలో తీవ్రత పెరగడంతో ముందులాగా చూపు ఎప్పటికీ రాదని భావించి మనస్తాపంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. పనిపై బయటకు వెళ్లిన ఆయన భార్య లక్ష్మీదేవి ఇంటికొచ్చి చూడగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించింది.

మనస్తాపంతో వివాహిత బలవన్మరణం

రామగిరి, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బుధవారం కురుగుండ్ల కాలనీలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన మేరకు.. మండలంలోని పేరూరు గ్రామానికి చెందిన బొమ్మశంకర్, గీత(25) రెండేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. గ్రామ సమీపంలోని కురుగుండ్లకాలనీలోని ఓ అద్దె ఇంట్లో ఉంటున్నారు. ఇటీవల అద్దె చెల్లించడానికి ఇబ్బందులు తలెత్తాయి. ఈ నేపథ్యంలో శంకర్ తన కుటుంబ సభ్యులు తమ స్థలంలో షెడ్ వేయిస్తారని, అక్కడికి వెళదామని గీతకు తెలిపారు. ఈ విషయంపై భర్తతో గొడవపడి మనస్తాపంతో అద్దె ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు ఘటనా స్థలిని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

పోక్సో కేసులో దోషికి నాలుగేళ్ల జైలుశిక్ష

అనంతపురం (లీగల్), న్యూస్‌టుడే: పోక్సో కేసులో దోషికి నాలుగేళ్ల జైలుశిక్ష, రూ.4వేల జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు న్యాయమూర్తి చినబాబు బుధవారం తీర్పు వెలువరించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కేసు పూర్వపరాలు... శింగనమల మండలం చిన్నమట్లగొందికి చెందిన ముత్యాల సంపత్(29) బాలికపట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. 2020 జూన్ 1న బాలిక(15) ఇంట్లో ఒంటరిగా ఉండగా, నీళ్ల నెపంతో లోపలికి వెళ్లాడు. ఆమె నీళ్లు తేవడానికి లోపలికి వెళ్లగా సంపత్ తలుపులు వేసి గడియపెట్టాడు. బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఆమె అరవడానికి యత్నించగా నోరుమూసి చంపుతానని బెదిరించాడు. తప్పించుకొని బయటకు వచ్చిన బాధితురాలు తన పిన్నమ్మకు విషయాన్ని తెలిపింది. బాలిక తల్లిదండ్రులు కూలీ పనులు ముగించి ఇంటికి రాగానే శింగనమల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోక్సో కేసు నమోదుచేసి దర్యాప్తు చేసిన పోలీసులు కోర్టుకు నివేదిక అందజేశారు. కోర్టు ఏడుగురు సాక్షులను విచారించింది. నిందితుడిపై నేరారోపణ రుజువు కావడంతో దోషిగా తేల్చింది. బాధితురాలికి రూ.50వేలు పరిహారంగా చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. దోషికి శిక్షపడేలా కృషి చేసిన సీఐ విజయభాస్కర్‌గౌడు, శింగనమల ఎస్సై విజయకుమార్, ఇతర పోలీసు సిబ్బందిని ఎస్పీ జగదీశ్ అభినందించారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. Website:https://www.shriramfinance.in./auction
జోనల్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం. 4/56, ప్లాట్ నెం-59, ఎస్.వి. టవర్, ఎస్‌బిఐ పైన, విద్యుత్ నగర్ సర్కిల్, అనంతపురము జిల్లా - 515001 మరియు
బ్రాంచ్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 15/1896, సూర్య టవర్స్, సి.బి రోడ్డు, తాడిపత్రి, అనంతపూర్-515001.

దూదేకుల ఆదిలక్ష్మి గారికి చెందిన స్థిరాస్తుల వేలం అమ్మకపు నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ లోని రూల్ 9(1) ప్రకారం జారీ చేయబడినది. గతంలో **25.01.2026** తేదీన జారీ చేసిన 30 రోజుల విక్రయ ఉద్దేశిత నోటీసు గడువు ముగిసిన తర్వాత జారీ చేయబడినది. చట్టం 54/2002 ఆర్/డబ్ల్యూ రూల్ 8(6) లోని సెక్షన్ 13(8) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం మీరు మీ రుణ విముక్తి హక్కు వినియోగించుకోవడంలో విఫలమైనందున, ఈ-వేలం విక్రయ నోటీసు జారీ చేయబడింది. దీని ద్వారా ఋణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులు/సహ-దరఖాస్తుదారులు/సహ-ఋణగ్రహీతలకు సమాచారం అందించడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/హామీదారు మరియు తనఖాదారులకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటర్ వద్ద తాకట్టు/ఛార్జ్ చేయబడిన ఈ క్రింద వివరించిన స్థిరాస్తులు, **'ఎక్కడ ఏది ఎలా ఉన్నది అది'**, **"ఎలా ఉన్నది అలానే"** మరియు **"అక్కడ ఏమి ఉన్నదో ఆ ప్రాతిపదికన"** అనే పద్ధతిలో **ది. 31.03.2026** తేదీన **ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 01.00 గంటల** వరకు విక్రయించబడతాయి. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు **ది. 30.08.2024** నాటికి **రూ. 49,76,791/-** మరియు **ది. 31.08.2024** నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర రుసుముల వసూలు కోసం ఈ విక్రయం జరుగుతోంది. దీనికి సంబంధించి **SARFAESI** చట్టంలోని సెక్షన్ 13(2) కింద **ది. 30.08.2024** తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయబడినది. క్రింద పేర్కొన్న ఋణగ్రహీత/హామీదారులు

అగ్రిమెంట్ నెం. **TDPRITF2208300006**

ఋణగ్రహీత/హామీదారు(ల) పేర్లు మరియు చిరునామా: **1. దూదేకుల రాజా**, తండ్రి: దూదేకుల గురప్ప, నివాసం: డి.నెం. 1-619-5, నంద్యాల రోడ్డు, గణేష్ నగర్, తాడిపత్రి, అనంతపురం జిల్లా - 515411. **2. దూదేకుల ఆదిలక్ష్మి**, భర్త: దూదేకుల రాజా, నివాసం: డి.నెం. 1-619-5, నంద్యాల రోడ్డు, గణేష్ నగర్, తాడిపత్రి, అనంతపురం జిల్లా - 515411. **3. దూదేకుల దస్తగిరి**, తండ్రి: దూదేకుల రంగడు, నివాసం: డి.నెం. 2-179, వెంకటరెడ్డి పల్లి, సజ్జలదిన్నె, అనంతపురం జిల్లా-515415.

స్థిరాస్తి వివరణ: (దూదేకుల ఆదిలక్ష్మి గారికి చెందిన ఆస్తి): అనంతపురం జిల్లా, తాడిపత్రి సబ్-జిల్లా, తాడిపత్రి రూరల్ ఏరియా, గన్నెవారిపల్లి గ్రామ పంచాయతీ, తాడిపత్రి గ్రామ ఖాతాలు, సర్వే నెం. 9-ఎ/3: ఎకరా 0.02 సెంట్లు, సర్వే నెం. 9/బి: ఎకరా 1.04 సెంట్లు, సర్వే నెం. 11/ఎ, ఎకరా 0.04 సెంట్లు, పైన పేర్కొన్న మొత్తం ఎకరా 1.10 సెంట్ల విస్తీర్ణంలో ఎకరా 0.49.14 సెంట్ల భూమి. **హద్దులు: తూర్పు:** 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **పడమర:** ఎ. స్రవతి గారి భూమి, **ఉత్తరం:** వి. లక్ష్మీ నారాయణమ్మ గారి భూమి, **దక్షిణం:** ఎస్. చెలమ రెడ్డి గారి భూమి. పై హద్దుల మధ్య ఉన్న స్థలం తూర్పు నుండి పడమరకు: 139 అడుగులు లేదా 42.39 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణానికి: 154 అడుగులు లేదా 46.97 మీటర్లు, మొత్తం విస్తీర్ణం 2378.44 చదరపు గజాలు. **తెలిసిన ఇతర భారములు: ఏమీ లేవు.**

అగ్రిమెంట్ నెం.	ఆస్తి యొక్క రిజర్వు ధర	ఇ.ఎం.డి మొత్తం	ఇ.ఎం.డి చెల్లించు విధానం	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేది	ఇ.ఎం.డి చెల్లించు తేది	ఆస్తి తనఖీ చేయు తేది
TDPRITF2208300006	రూ. 43,24,000/- (అక్షరాలా నలభై మూడు లక్షల ఇరవై నాలుగు వేల రూపాయలు మాత్రమే) అత్యధిక విలువ నిర్ధారణ నివేదిక మొత్తం.	రూ. 4,32,400/- (అక్షరాలా నాలుగు లక్షల ముప్పై రెండు వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే)	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట డిడి రూపంలో చెల్లించగలరు.	రూ. 10,000/-	31.03.2026	30.03.2026	28.03.2026

ఆసక్తిగల బిడ్డర్‌లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఈ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి.మెస్సర్స్ **శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్**, సంప్రదించాల్సిన వ్యక్తి శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్ నెం. **9833922941**, శ్రీ గౌరవ్ నంబూదిరి **<gaurav.n@samil.in>** మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, శ్రీ బి. తిమ్మరాజు, మొబైల్ నెం. **8374612397**, నందు సంప్రదించగలరు.
మరే ఇతర ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **"శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్"** యొక్క వెబ్‌సైట్ **https://eauctions.Samil.in/home** పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ **(https://eauctions.Samil.in/home)** ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింక్ **https://www.shriramfinance.in/auction** ను చూడండి.
గమనిక : "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి, చెన్నై వారి ఉత్తర్వుల ప్రకారం 'శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పుననుసరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.
ప్రదేశం: తాడిపత్రి, తేది: 25.02.2026. (అధీకృత అధికారి)

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. Website:https://www.shriramfinance.in./auction
జోనల్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం. 4/56, ప్లాట్ నెం-59, ఎస్.వి. టవర్, ఎస్‌బిఐ పైన, విద్యుత్ నగర్ సర్కిల్, అనంతపురము జిల్లా - 515001 మరియు
బ్రాంచ్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 15/1896, సూర్య టవర్స్, సి.బి రోడ్డు, తాడిపత్రి, అనంతపూర్ జిల్లా-515001.

కొట్టే విజయ్ కుమార్ గారికి చెందిన స్థిరాస్తుల వేలం అమ్మకపు నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ లోని రూల్ 9(1) ప్రకారం జారీ చేయబడినది. గతంలో **25.01.2026** తేదీన జారీ చేసిన 30 రోజుల విక్రయ ఉద్దేశిత నోటీసు గడువు ముగిసిన తర్వాత జారీ చేయబడినది. చట్టం 54/2002 ఆర్/డబ్ల్యూ రూల్ 8(6) లోని సెక్షన్ 13(8) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం మీరు మీ రుణ విముక్తి హక్కు వినియోగించుకోవడంలో విఫలమైనందున, ఈ-వేలం విక్రయ నోటీసు జారీ చేయబడింది. దీని ద్వారా ఋణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులు/సహ-దరఖాస్తుదారులు/సహ-ఋణగ్రహీతలకు సమాచారం అందించడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/హామీదారు మరియు తనఖాదారులకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటర్ వద్ద తాకట్టు/ఛార్జ్ చేయబడిన ఈ క్రింద వివరించిన స్థిరాస్తులు, **'ఎక్కడ ఏది ఎలా ఉన్నది అది'**, **"ఎలా ఉన్నది అలానే"** మరియు **"అక్కడ ఏమి ఉన్నదో ఆ ప్రాతిపదికన"** అనే పద్ధతిలో **ది. 31.03.2026** తేదీన **ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 01.00 గంటల** వరకు విక్రయించబడతాయి. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు **ది. 28-06-2023** నాటికి **రూ.1,11,97,806/-** మరియు **ది. 29-06-2023** నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర రుసుముల వసూలు కోసం ఈ విక్రయం జరుగుతోంది. దీనికి సంబంధించి **SARFAESI** చట్టంలోని సెక్షన్ 13(2) కింద **ది. 28-06-2023** తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయబడినది. క్రింద పేర్కొన్న ఋణగ్రహీత/హామీదారులు

అగ్రిమెంట్ నెం. **TDPRITF2104290002**

ఋణగ్రహీత/హామీదారు(ల) పేర్లు మరియు చిరునామా: **1. కొట్టే విజయ్ కుమార్**, తండ్రి: లేట్ కొట్టే రామాంజనేయులు, నివాసం: డి.నెం. 4-426, వాసవి స్కూల్ దగ్గర, శ్రీరాములపేట, తాడిపత్రి, అనంతపురము జిల్లా - 515411. **2. సి. సాయి లలిత**, భర్త: కొట్టే విజయ్ కుమార్, నివాసం: డి.నెం. 4-426, వాసవి స్కూల్ దగ్గర, శ్రీరాములపేట, తాడిపత్రి, అనంతపురము జిల్లా - 515411. **3. కొట్టే రామాంజనమ్మ**, భర్త: లేట్ కొట్టే రామాంజనేయులు, నివాసం: డి.నెం. 4-426, వాసవి స్కూల్ దగ్గర, శ్రీరాములపేట, తాడిపత్రి, అనంతపురము జిల్లా - 515411. **4. కొట్టే జనార్దన్**, తండ్రి: లేట్ కొట్టే రామాంజనేయులు, నివాసం: డి.నెం. 4-426, వాసవి స్కూల్ దగ్గర, శ్రీరాములపేట, తాడిపత్రి, అనంతపురము జిల్లా-515411. **5. అడవాల సురేష్**, తండ్రి: అడవాల పెద్ద సుబ్బారాయుడు, నివాసం: డి.నెం. 1-1-268, తిక్క రంగయ్య స్వామి దేవాలయం దగ్గర, రంగస్వామి నగర్, అనంతపురము టౌన్ & జిల్లా-515001.

స్థిరాస్తి వివరణ: (కొట్టే విజయ్ కుమార్ గారికి చెందిన ఆస్తి): ఐటమ్ నెం.1: అనంతపురం జిల్లా, తాడిపత్రి సబ్-జిల్లా, తాడిపత్రి మండలం, తాడిపత్రి రూరల్ ఏరియా, గన్నెవారిపల్లి గ్రామ పంచాయతీ, తాడిపత్రి గ్రామ ఖాతాలోని సర్వే నెం. 71 లో గల ఎకరా 0.37 సెంట్లు లేదా 0.148 హెక్టార్ల భూమి మరియు అందులో నిర్మించబడిన "విజయ గ్రానైట్ ఫ్యాక్టరీ". **హద్దులు: తూర్పు:** సర్వే నెం. 72 లోని ఐటమ్ నెం.2 గా చూపబడిన ఆస్తి, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** పెన్నా నది, **దక్షిణం:** కోనేపల్లి రామచంద్రారెడ్డి గారి భూమి. పై హద్దుల మధ్య గల ఎకరా 0.37 సెంట్లు లేదా 0.148 హెక్టార్లు లేదా 1790.8 చదరపు గజాల స్థలంలో నిర్మించబడిన ఆర్‌సిసి బిల్డింగ్ మరియు జింక్ షీట్ రూఫ్ షెడ్. తూర్పు నుండి పడమరకు: 60 అడుగులు లేదా 18.30 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణానికి: 40 అడుగులు లేదా 12.20 మీటర్లు మరియు మరొక ఆర్‌సిసి రూఫ్ గది మరియు జింక్ షీట్ రేకుల షెడ్ కొలతలు: తూర్పు నుండి పడమరకు: 15 అడుగులు లేదా 4.57 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణానికి: 20 అడుగులు లేదా 6.10 మీటర్లు, పైన పేర్కొన్న "విజయ గ్రానైట్ ఫ్యాక్టరీ" లో ఉన్న ఒక కట్టర్ మెషిన్, రెండు పాలిష్ మెషిన్లు, గదులు, షెడ్లు, మరియు ఆస్తిలో ఉన్న ఇతర చరాస్తులు, స్థిరమైన అమరికలు మరియు అనుబంధ హక్కులతో కలిపి. **ఐటమ్ నెం.2:** అనంతపురం జిల్లా, తాడిపత్రి సబ్-జిల్లా, తాడిపత్రి మండలం, తాడిపత్రి రూరల్ ఏరియా, గన్నెవారిపల్లి గ్రామ పంచాయతీ, తాడిపత్రి గ్రామ ఖాతాలోని సర్వే నెం. 72 లోని మొత్తం ఎకరా 1.73 సెంట్లలలో ఎకరా 0.86 1/2 సెంట్లు లేదా 0.346 హెక్టార్ల విస్తీర్ణం కలిగిన భూమి. **హద్దులు: తూర్పు:** తలారి రంగయ్య గారి భూమి, **పడమర:** సర్వే నెం. 71 లోని ఐటమ్ నెం.1 గా చూపబడిన ఆస్తి, **ఉత్తరం:** పెన్నా నది, **దక్షిణం:** కోనేపల్లి రామచంద్రారెడ్డి గారి భూమి.పైన పేర్కొన్న వాటిలో మొదటి ఐటమ్ ఎకరా 0.37 సెంట్ల భూమిని మరియు రెండవ ఐటమ్ ఎకరా 0.86 1/2 సెంట్ల విస్తీర్ణాన్ని కలిగి ఉన్నాయి. వెరసి మొత్తం ఎకరా 1.23 1/2 (124.50) సెంట్లు లేదా 0.494 హెక్టార్ల భూమి మాత్రమే. **తెలిసిన ఇతర భారములు: ఏమీ లేవు.**

అగ్రిమెంట్ నెం.	ఆస్తి యొక్క రిజర్వు ధర	ఇ.ఎం.డి మొత్తం	ఇ.ఎం.డి చెల్లించు విధానం	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేది	ఇ.ఎం.డి చెల్లించు తేది	ఆస్తి తనఖీ చేయు తేది
TDPRITF2104290002	రూ. 83,16,000/- (అక్షరాలా ఎనభై మూడు లక్షల పదహారు వేల రూపాయలు మాత్రమే) అత్యధిక విలువ నిర్ధారణ నివేదిక మొత్తం.	రూ. 8,31,600/- (అక్షరాలా ఎనిమిది లక్షల ముప్పై ఒక్క వేల ఆరు వందల రూపాయలు మాత్రమే)	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట డిడి రూపంలో చెల్లించగలరు.	రూ. 25,000/-	31.03.2026	30.03.2026	28.03.2026

ఆసక్తిగల బిడ్డర్‌లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఈ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి.మెస్సర్స్ **శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్**, సంప్రదించాల్సిన వ్యక్తి శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్ నెం. **9833922941**, శ్రీ గౌరవ్ నంబూదిరి **<gaurav.n@samil.in>** మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, శ్రీ బి. తిమ్మరాజు, మొబైల్ నెం. **8374612397**, నందు సంప్రదించగలరు.
మరే ఇతర ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **"శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్"** యొక్క వెబ్‌సైట్ **https://eauctions.Samil.in/home** పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ **(https://eauctions.Samil.in/home)** ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింక్ **https://www.shriramfinance.in/auction** ను చూడండి.
గమనిక : "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి, చెన్నై వారి ఉత్తర్వుల ప్రకారం 'శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పుననుసరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.
ప్రదేశం: తాడిపత్రి, తేది: 25.02.2026. (అధీకృత అధికారి)

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెని 7382114647.

REAL ESTATE

హిందూపురం రైల్వేస్టేషన్‌కి 3 km లో అద్భుతంగా డెవలప్ చేసిన ప్రాజెక్ట్‌లో ప్లాట్లు & 38 లక్షలకే డబుల్ బెడ్‌రూమ్ హౌసెస్ కలవు. సం: 6281824204

PLOT FOR SALE

EMI ద్వారా విలువైన అప్రూవల్ ప్లాట్లు బెంగుళూరు హైవే అనంతపూర్ 3 నెలలు, 6 నెలలు, 9 నెలలు EMI ద్వారా వీకెండ్ గార్డన్ మెడోస్‌లో వెంటనే ప్లాటు బుకింగ్ చేయండి. Cont: 9703727786, 7989576111.

JOBS

ప్రముఖ ఎడ్యుకేషన్ ఆఫీసు ATPలో జాబ్ చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. Qua: ఇంటర్ పైన Ph: 9515671633, 9391075143.

Wanted: Lady Telecallers, Receptionist, Computer Operator, Pros in Anantapur. ✆ : 6302037812

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

(c) eenadu

ఎన్సీసీ శిక్షణతో ఉత్తమ భవిష్యత్తు

ఫైరింగ్లో శిక్షణ పొందుతున్న ఎన్సీసీ క్యాడెట్లు

ఉరవకొండ, న్యూస్టుడే: ఎన్సీసీ శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో అనేక ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సొంతం చేసుకోవచ్చని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆదినారాయణ వెల్లడించారు. పట్టణంలోని ఆ కళాశాలలో బుధవారం ఉరవకొండ, రాయదుర్గం, గుంతకల్లు కళాశాలలకు చెందిన ఎన్సీసీ క్యాడెట్లకు 'బీ' ధ్రువపత్రాలకు సంబంధించిన అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణతో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి, సేవాభావం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయన్నారు. అంతేకాకుండా బీ, సీ ధ్రువపత్రాలు సొంతం చేసుకున్న వారికి పైస్థాయిలో పాటు ఇతరత్రా ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ సదుపాయం ఉంటుందన్నారు. క్యాడెట్లు దీనిని గుర్తించి చక్కటి ప్రతిభ చాటాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ఎన్సీసీ అధికారి ప్రశాంత్, ఉప ప్రిన్సిపల్ మస్తానయ్య, అధ్యాపకులు రాజేశ్, మసినేని సుధాకర్, వెంకటరామయ్య, రాజశేఖర్, పరమేశ్, వెంకటేశులు, అంజనేయులు, అనిల్ పాల్గొన్నారు.

తనిఖీ కేంద్రాల మూత.. పట్టని అధికారులు

రాయదుర్గం పట్టణం, ఉరవకొండ, కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్టుడే: అంతర్రాష్ట్ర రహదారుల్లో ఉన్న తనిఖీ కేంద్రాలు మూతపడ్డాయి. దీంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. విడపనకల్లు మండలం హావళిగి వద్ద బళ్లారి, రాయదుర్గం నుంచి మొలకాల్మూరు వెళ్లే దారిలో గాలిమారెమ్మ, గుమ్మఘట్ట మండలం కేపీకుంట, డి.హీరేహాళ్ మండలం కొత్తూరు, మలపనగుడి, సుంకలమ్మగుడి, కుందుర్పి, కంబదూరు మండలాల్లో అంతర్రాష్ట్ర రహదారుల్లో గతంలో తనిఖీ కేంద్రాలను సెబ్, పోలీసు అధికారులు నిర్వహించారు. అయితే వాటిని రెండేళ్ల క్రితం మూసేశారు. దీంతో అక్కడ వాహన తనిఖీలకు అవకాశం లేకుండా పోయింది. గత కొన్ని నెలలుగా ఆయా మండలాల్లోకి కర్ణాటక మద్యం సరఫరా అవుతోంది. దీనికి తోడు మన ప్రాంతం నుంచి కలప, ఇసుక, చౌక బియ్యం ఇతరత్రా సామగ్రి రవాణా అవుతున్న పరిస్థితి. నేర సంబంధ వ్యక్తులు, దొంగలు సులభంగా రాష్ట్రం నుంచి వెళ్లిపోయే అవకాశం ఉంది.

హావళిగి వద్ద బళ్లారి రహదారిలో మూతపడిన తనిఖీ కేంద్రం

నిలువరించే అవకాశం..

తనిఖీ కేంద్రాలు మూత పడటంతో అక్రమార్కులకు కలిసి వస్తోందన్న విషయం అధికారులకు తెలిసినా పట్టించుకున్న దాఖలాలు లేవు. తనిఖీలు చేపడితే చాలా వరకు అక్రమాలను నిలువరించవచ్చు. అనుమానిత వాహనాలు, వ్యక్తులను ప్రాథమిక దశలోనే కట్టడి చేయడానికి అవకాశం ఉంటుంది. కలప, చౌక బియ్యం, ఇసుక లాంటివి రవాణా కాకుండా అరికట్టే వీలుంటుంది. అయినా అధికారులు వాటిని తెరిచే దిశగా చర్యలు చేపట్టలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, తనిఖీ కేంద్రాలను తెరవాలని ప్రజలు కోరుతున్నారు.

ఎక్సైజ్ అధికారులతో చర్చిస్తాం - మహానంది, సీఐ, ఉరవకొండ

గతంలో అలాంటి తనిఖీ కేంద్రాలను ఎక్సైజ్ అధికారులు చేపట్టారు. హావళిగి వద్ద తనిఖీ కేంద్రం గురించి ఎక్సైజ్ అధికారులతో చర్చిస్తాం. తిరిగి అందుబాటులోకి తెచ్చే అవకాశాలను పరిశీలించాలని కోరుతాం. అలాగే ఆ రహదారిలో అక్రమ రవాణాలకు అవకాశం లేకుండా గస్తీని కొనసాగిస్తాం.

బసవన్నపై చంద్రమౌళీశ్వరుడి విహారం

ఉరవకొండ, న్యూస్టుడే: ఉరవకొండ కరిబసవ స్వామి గవిమఠం బ్రహ్మోత్సవాల్లో భాగంగా చంద్రమౌళీశ్వరుడు బుధవారం రాత్రి బసవేశ్వర వాహనంపై విహరించారు. మఠం పీఠాధిపతి చెన్నబసవ రాజేంద్రస్వామి పర్యవేక్షణలో అధికారులు, అర్చకులు ఉత్సవమూర్తిని అలంకరించి బసవన్నపై కొలువుదీర్చి ఊరేగించారు. ప్రత్యేక పూజలతో పాటు భూత శాంతిని చేపట్టారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చి స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో మఠం ఉత్తరాధికారి కరిబసవ రాజేంద్రస్వామి, ఆదోని చౌకిమఠం కల్యాణస్వామి, ఆలయ సహాయ కమిషనర్ మల్లికార్జునప్రసాద్, అర్చకులు విరుపాక్ష, వీరశైవ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

భూతశాంతి ప్రక్రియను నిర్వహిస్తున్న అర్చకులు

GOOTY MUNICIPALITY, ANANTAPURAMU DISTRICT

Dated: 25.02.2026

E-Procurement Tender Notice

Tenders are invited from Registered Contractors for taking up works under DMF Grants & General Funds through e-Procurement by the under signed.

DMF Funds
- Total No. of Works : 01 No
- Sector : Water Supply
- Bids Downloading Starting Date : 26-02-2026 from 4.00 PM
- Last Date & Time for receipt of Bids : 13-03-2026 at 4.30 PM
- Price Bid Opening Date & Time : 13-03-2026 at 4.30 PM

15th FCG
- Total No. of Works : 05 No
- Sector : Water Supply & Roads
- Bids Downloading Starting Date : 26-02-2026 from 4.00 PM
- Last Date & Time for receipt of Bids : 13-03-2026 at 4.30 PM
- Price Bid Opening Date & Time : 13-03-2026 at 4.30 PM

General Funds
- Total No. of Works : 04 No
- Sector : Water Supply
- Bids Downloading Starting Date : 26-02-2026 from 4.00 PM
- Last Date & Time for receipt of Bids : 13-03-2026 at 4.30 PM
- Price Bid Opening Date & Time : 13-03-2026 at 4.30 PM

Further details and clarifications can be sought from the O/o Municipal Commissioner, Gooty Municipality during the office hours on all working days.

Sd/- Commissioner, Gooty Municipality

నేడు మద్దానేశ్వరస్వామికి ముత్యాల పల్లకీ ఉత్సవం

రాయదుర్గం గ్రామీణం, న్యూస్టుడే: మండలంలోని 74ఉడేగోళం సమీపంలో వెలసిన మద్దానేశ్వరస్వామికి గురువారం రాత్రి 6.30 గంటలకు ముత్యాల పల్లకీ ఉత్సవం, లంకా దహనం వంటి విశేష పూజలు నిర్వహించనున్నట్లు ఈవో కె.నరసింహారెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు జి.బసవరాజు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

అలంకరణలో మద్దానేశ్వరస్వామి

నీటి సమస్యలపై మంత్రికి వినతి

ఆజాద్నగర్ (అనంతపురం), న్యూస్టుడే: గుంతకల్లు, ఉరవకొండ నియోజకవర్గాల నీటి సమస్యలపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జగదీశ్ రాష్ట్ర నీటి పారుదల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడిని బుధవారం అమరావతిలోని సచివాలయంలో కలిశారు. మంత్రికి నీటి సమస్యలకు సంబంధించిన వినతిపత్రాన్ని జగదీశ్ అందజేశారు. రైతు సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20వ తేదీ నుంచి రైతులు దీక్షలు చేస్తున్నారన్నారు. తక్షణమే జోక్యం చేసుకుని కాలువకు నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు.

ఉద్యోగిపై క్రిమినల్ కేసు నమోదుకు ఆదేశం

బ్రహ్మసముద్రం, న్యూస్టుడే: బ్రహ్మసముద్రం మండలంలోని భైరవానితిప్ప సచివాలయంలో పని చేస్తున్న సంక్షేమ సహాయకుడు తిప్పేస్వామి పింఛన్ సొమ్ము అక్రమంగా కాజేసినందుకు సస్పెండ్ చేసినట్లు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అదే సంక్షేమ సహాయకుడిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలంటూ కళ్యాణదుర్గం ఎస్డబ్ల్యూవో బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్టుడే: యాజమాన్య పద్ధతులు పాటిస్తే మామిడిలో అధిక దిగుబడులు, లాభాలు పొందవచ్చని విస్తరణ ఉద్యానవన శాస్త్రవేత్త సుబ్రహ్మణ్యం, ఉద్యాన జిల్లా అధికారిణి ఉమాదేవి వెల్లడించారు. బుధవారం దొడగట్ట రోడ్డులోని వ్యవసాయ మార్కెట్యార్డులో ఉద్యానవన అధికారులు కృష్ణతేజ, గౌసియా ఆధ్వర్యంలో మామిడి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం మామిడి పంట పూత, పిందె దశల్లో ఉందని, ఈ సమయంలోనే చీడపీడలు వ్యాపించకుండా నివారణ చర్యలు పాటించాలన్నారు. రక్షణ కవర్లు ఏర్పాటుతో కాయలు నాణ్యతగా ఉంటాయని తెలిపారు. హెక్టారుకు 15వేల కవర్లను రాయితీతో అందజేయనున్నామని వివరించారు. రైతులు ప్రభుత్వం అందించే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కుసుమగిరి రైతు సంఘం వారు రైతులకు ఉచితంగా కత్తెరలను అందజేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

మురుగు ఇలా.. వెళ్లేదెలా

వజ్రకరూరు మండలం చిన్నహోతూరు గ్రామంలోని బీసీ కాలనీలో సిమెంటు దారిపై మురుగు ప్రవహిస్తుండటంతో అపరిశుభ్రంగా మారింది. చిన్న పిల్లలు, వృద్ధులు అటుగా వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారు. మురుగు వల్ల దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు వాపోతున్నారు. విద్యార్థులు నిత్యం పాఠశాలకు ఈ దారి నుంచే వెళ్తారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ని వివరణ కోరగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. - న్యూస్టుడే, వజ్రకరూరు

నీటి వృథా... ఆపై కలుషితం

పట్టణంలో కొన్ని నెలల కిందట గవిమఠంలోని ఓహెచ్ఎస్ఆర్ నుంచి సీపీఐ నగర్ శివారు దిశగా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పైపులైన్ను నిర్మించారు. వీరశైవ కళ్యాణ మండపం సమీపంలో ఆ పైపులైనుకు ఎయిర్వాల్వ్ ఉంది. అక్కడ నీరు లీకవుతోంది. దానిలో పందులు సంచరిస్తుండటంతో తీవ్ర అపరిశుభ్రత నెలకొంది. నీటి సరఫరా ఆగినప్పుడు తిరిగి అపరిశుభ్రమైన నీరు దానిలో చేరే అవకాశం ఉంది. దీని కారణంగా తాగునీరు కలుషితం అయ్యే ప్రమాదం ఉంది. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు లీకేజీని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్టుడే, ఉరవకొండ

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. Website:https://www.shriramfinance.in./auction
జోనల్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం. 4/56, ప్లాట్ నెం-59, ఎస్.వి. టవర్, ఎస్బిఐ పైన, విద్యుత్ నగర్ సర్కిల్, అనంతపురము జిల్లా - 515001 మరియు
బ్రాంచ్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 15/1896, సూర్య టవర్స్, సి.బి రోడ్డు, తాడిపత్రి, అనంతపూర్-515001.

దూదేకుల ఆదిలక్ష్మి గారికి చెందిన స్థిరాస్తుల వేలం అమ్మకపు నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ లోని రూల్ 9(1) ప్రకారం జారీ చేయబడినది. గతంలో **25.01.2026** తేదీన జారీ చేసిన 30 రోజుల విక్రయ ఉద్దేశిత నోటీసు గడువు ముగిసిన తర్వాత జారీ చేయబడినది. చట్టం 54/2002 ఆర్/డబ్ల్యూ రూల్ 8(6) లోని సెక్షన్ 13(8) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002 ప్రకారం మీరు మీ రుణ విముక్తి హక్కు వినియోగించుకోవడంలో విఫలమైనందున, ఈ-వేలం విక్రయ నోటీసు జారీ చేయబడింది. దీని ద్వారా ఋణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులు/సహ-దరఖాస్తుదారులు/సహ-ఋణగ్రహీతలకు సమాచారం అందించడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/హామీదారు మరియు తనఖాదారులకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటర్ వద్ద తాకట్టు/ఛార్జ్ చేయబడిన ఈ క్రింద వివరించిన స్థిరాస్తులు, 'ఎక్కడ ఏది ఎలా ఉన్నది అది", "ఎలా ఉన్నది అలానే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో ఆ ప్రాతిపదికన" అనే పద్ధతిలో **ది. 31.03.2026** తేదీన **ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 01.00 గంటల** వరకు విక్రయించబడతాయి. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు **ది. 30.08.2024** నాటికి **రూ. 49,76,791/-** మరియు **ది. 31.08.2024** నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర రుసుముల వసూలు కోసం ఈ విక్రయం జరుగుతోంది. దీనికి సంబంధించి **SARFAESI** చట్టంలోని సెక్షన్ 13(2) కింద **ది. 30.08.2024** తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయబడినది. క్రింద పేర్కొన్న ఋణగ్రహీత/హామీదారులు

అగ్రిమెంట్ నెం. TDPRITF2208300006

ఋణగ్రహీత/హామీదారు(ల) పేర్లు మరియు చిరునామా: 1. దూదేకుల రాజా, తండ్రి: దూదేకుల గురప్ప, నివాసం: డి.నెం. 1-619-5, సంధ్యాల రోడ్డు, గణేష్ నగర్, తాడిపత్రి, అనంతపురం జిల్లా - 515411. **2. దూదేకుల ఆదిలక్ష్మి,** భర్త: దూదేకుల రాజా, నివాసం: డి.నెం. 1-619-5, సంధ్యాల రోడ్డు, గణేష్ నగర్, తాడిపత్రి, అనంతపురం జిల్లా - 515411. **3. దూదేకుల దస్తగిరి,** తండ్రి: దూదేకుల రంగడు, నివాసం: డి.నెం. 2-179, వెంకటరెడ్డి పల్లి, సజ్జలదిన్నె, అనంతపురం జిల్లా-515415.

స్థిరాస్తి వివరణ: (దూదేకుల ఆదిలక్ష్మి గారికి చెందిన ఆస్తి): అనంతపురం జిల్లా, తాడిపత్రి సబ్-జిల్లా, తాడిపత్రి రూరల్ ఏరియా, గన్నెవారిపల్లి గ్రామ పంచాయతీ, తాడిపత్రి గ్రామ ఖాతాలు, సర్వే నెం. 9-ఏ/3: ఎకరా 0.02 సెంట్లు, సర్వే నెం. 9/బి: ఎకరా 1.04 సెంట్లు, సర్వే నెం. 11/ఏ, ఎకరా 0.04 సెంట్లు, పైన పేర్కొన్న మొత్తం ఎకరా 1.10 సెంట్ల విస్తీర్ణంలో ఎకరా 0.49.14 సెంట్ల భూమి. **హద్దులు: తూర్పు:** 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **పడమర:** ఎ. స్రవతి గారి భూమి, **ఉత్తరం:** వి. లక్ష్మీ నారాయణమ్మ గారి భూమి, **దక్షిణం:** ఎస్. చెలమ రెడ్డి గారి భూమి. పై హద్దుల మధ్య ఉన్న స్థలం తూర్పు నుండి పడమరకు: 139 అడుగులు లేదా 42.39 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణానికి: 154 అడుగులు లేదా 46.97 మీటర్లు, మొత్తం విస్తీర్ణం 2378.44 చదరపు గజాలు. **తెలిసిన ఇతర భారములు: ఏమీ లేవు.**

అగ్రిమెంట్ నెం.	ఆస్తి యొక్క రిజర్వు ధర	ఇ.ఎం.డి మొత్తం	ఇ.ఎం.డి చెల్లించు విధానం	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేది	ఇ.ఎం.డి చెల్లించు తేది	ఆస్తి తనఖీ చేయు తేది
TDPRITF2208300006	రూ. 43,24,000/- (అక్షరాలా నలభై మూడు లక్షల ఇరవై నాలుగు వేల రూపాయలు మాత్రమే) అత్యధిక విలువ నిర్ధారణ నివేదిక మొత్తం.	రూ. 4,32,400/- (అక్షరాలా నాలుగు లక్షల ముప్పై రెండు వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే)	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట డిడి రూపంలో చెల్లించగలరు.	రూ. 10,000/-	31.03.2026	30.03.2026	28.03.2026

ఆసక్తిగల బిడ్డర్లకు లాగిన్ ఐడి & పాస్వర్డ్ను రూపొందించడంలో, డేటాను అప్లోడ్ చేయడంలో, బిడ్ను సమర్పించడంలో, ఈ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి.మెస్సర్స్ **శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్,** సంప్రదించాల్సిన వ్యక్తి **శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్ నెం. 9833922941,** శ్రీ గౌరవ్ నంబూదిరి **<gaurav.n@samil.in>** మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, శ్రీ బి. తిమ్మరాజు, మొబైల్ నెం. 8374612397,** నందు సంప్రదించగలరు.
మరే ఇతర ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **"శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్"** యొక్క వెబ్సైట్ **https://eauctions.Samil.in/home** పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్సైట్ **(https://eauctions.Samil.in/home)** ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్సైట్లో ఇవ్వబడిన లింక్ **https://www.shriramfinance.in/auction** ను చూడండి.
గమనిక : "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్సిఎల్టి, చెన్నై వారి ఉత్తర్వుల ప్రకారం 'శ్రీరామ్ ట్రాన్స్పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పునుసరించి ఇన్కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.
ప్రదేశం: తాడిపత్రి, తేది: 25.02.2026. (అధీకృత అధికారి)

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. Website:https://www.shriramfinance.in./auction
జోనల్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం. 4/56, ప్లాట్ నెం-59, ఎస్.వి. టవర్, ఎస్బిఐ పైన, విద్యుత్ నగర్ సర్కిల్, అనంతపురము జిల్లా - 515001 మరియు
బ్రాంచ్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 15/1896, సూర్య టవర్స్, సి.బి రోడ్డు, తాడిపత్రి, అనంతపూర్ జిల్లా-515001.

కొట్టే విజయ్ కుమార్ గారికి చెందిన స్థిరాస్తుల వేలం అమ్మకపు నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ లోని రూల్ 9(1) ప్రకారం జారీ చేయబడినది. గతంలో **25.01.2026** తేదీన జారీ చేసిన 30 రోజుల విక్రయ ఉద్దేశిత నోటీసు గడువు ముగిసిన తర్వాత జారీ చేయబడినది. చట్టం 54/2002 ఆర్/డబ్ల్యూ రూల్ 8(6) లోని సెక్షన్ 13(8) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002 ప్రకారం మీరు మీ రుణ విముక్తి హక్కు వినియోగించుకోవడంలో విఫలమైనందున, ఈ-వేలం విక్రయ నోటీసు జారీ చేయబడింది. దీని ద్వారా ఋణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులు/సహ-దరఖాస్తుదారులు/సహ-ఋణగ్రహీతలకు సమాచారం అందించడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/హామీదారు మరియు తనఖాదారులకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటర్ వద్ద తాకట్టు/ఛార్జ్ చేయబడిన ఈ క్రింద వివరించిన స్థిరాస్తులు, 'ఎక్కడ ఏది ఎలా ఉన్నది అది", "ఎలా ఉన్నది అలానే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో ఆ ప్రాతిపదికన" అనే పద్ధతిలో **ది. 31.03.2026** తేదీన **ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 01.00 గంటల** వరకు విక్రయించబడతాయి. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు **ది. 28-06-2023** నాటికి **రూ.1,11,97,806/-** మరియు **ది. 29-06-2023** నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర రుసుముల వసూలు కోసం ఈ విక్రయం జరుగుతోంది. దీనికి సంబంధించి **SARFAESI** చట్టంలోని సెక్షన్ 13(2) కింద **ది. 28-06-2023** తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయబడినది. క్రింద పేర్కొన్న ఋణగ్రహీత/హామీదారులు

అగ్రిమెంట్ నెం. TDPRITF2104290002

ఋణగ్రహీత/హామీదారు(ల) పేర్లు మరియు చిరునామా: 1. కొట్టే విజయ్ కుమార్, తండ్రి: లేట్ కొట్టే రామాంజనేయులు, నివాసం: డి.నెం. 4-426, వాసవి స్కూల్ దగ్గర, శ్రీరాములపేట, తాడిపత్రి, అనంతపురము జిల్లా - 515411. **2. సి. సాయి లలిత,** భర్త: కొట్టే విజయ్ కుమార్, నివాసం: డి.నెం. 4-426, వాసవి స్కూల్ దగ్గర, శ్రీరాములపేట, తాడిపత్రి, అనంతపురము జిల్లా - 515411. **3. కొట్టే రామాంజినమ్మ,** భర్త: లేట్ కొట్టే రామాంజనేయులు, నివాసం: డి.నెం. 4-426, వాసవి స్కూల్ దగ్గర, శ్రీరాములపేట, తాడిపత్రి, అనంతపురము జిల్లా - 515411. **4. కొట్టే జనార్ధన్,** తండ్రి: లేట్ కొట్టే రామాంజనేయులు, నివాసం: డి.నెం. 4-426, వాసవి స్కూల్ దగ్గర, శ్రీరాములపేట, తాడిపత్రి, అనంతపురము జిల్లా-515411. **5. అదవాల సురేష్,** తండ్రి: అదవాల పెద్ద సుబ్బారాయుడు, నివాసం: డి.నెం. 1-1-268, తిక్క రంగయ్య స్వామి దేవాలయం దగ్గర, రంగస్వామి నగర్, అనంతపురము టౌన్ & జిల్లా-515001.

స్థిరాస్తి వివరణ: (కొట్టే విజయ్ కుమార్ గారికి చెందిన ఆస్తి): ఐటమ్ నెం.1: అనంతపురం జిల్లా, తాడిపత్రి సబ్-జిల్లా, తాడిపత్రి మండలం, తాడిపత్రి రూరల్ ఏరియా, గన్నెవారిపల్లి గ్రామ పంచాయతీ, తాడిపత్రి గ్రామ ఖాతాలోని సర్వే నెం. 71 లో గల ఎకరా 0.37 సెంట్లు లేదా 0.148 హెక్టార్ల భూమి మరియు అందులో నిర్మించబడిన "విజయ గ్రానైట్ ఫ్యాక్టరీ". **హద్దులు: తూర్పు:** సర్వే నెం. 72 లోని ఐటమ్ నెం.2 గా చూపబడిన ఆస్తి, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** పెన్నా నది, **దక్షిణం:** కోసినేపల్లి రామచంద్రారెడ్డి గారి భూమి. పై హద్దుల మధ్య గల ఎకరా 0.37 సెంట్లు లేదా 0.148 హెక్టార్లు లేదా 1790.8 చదరపు గజాల స్థలంలో నిర్మించబడిన ఆర్సిసి బిల్డింగ్ మరియు జింక్ షీట్ రూఫ్డ్ షెడ్. తూర్పు నుండి పడమరకు: 60 అడుగులు లేదా 18.30 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణానికి: 40 అడుగులు లేదా 12.20 మీటర్లు మరియు మరొక ఆర్సిసి రూఫ్ గది మరియు జింక్ షీట్ రేకుల షెడ్ కొలతలు: తూర్పు నుండి పడమరకు: 15 అడుగులు లేదా 4.57 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణానికి: 20 అడుగులు లేదా 6.10 మీటర్లు. పైన పేర్కొన్న "విజయ గ్రానైట్ ఫ్యాక్టరీ" లో ఉన్న ఒక కట్టర్ మెషిన్, రెండు పాలిష్ మెషిన్లు, గదులు, షెడ్లు, మరియు ఆస్తిలో ఉన్న ఇతర చరాస్తులు, స్థిరమైన అమరికలు మరియు అనుబంధ హక్కులతో కలిపి. **ఐటమ్ నెం.2:** అనంతపురం జిల్లా, తాడిపత్రి సబ్-జిల్లా, తాడిపత్రి మండలం, తాడిపత్రి రూరల్ ఏరియా, గన్నెవారిపల్లి గ్రామ పంచాయతీ, తాడిపత్రి గ్రామ ఖాతాలోని సర్వే నెం. 72 లోని మొత్తం ఎకరా 1.73 సెంట్లలలో ఎకరా 0.86 1/2 సెంట్లు లేదా 0.346 హెక్టార్ల విస్తీర్ణం కలిగిన భూమి. **హద్దులు: తూర్పు:** తలారి రంగయ్య గారి భూమి, **పడమర:** సర్వే నెం. 71 లోని ఐటమ్ నెం.1 గా చూపబడిన ఆస్తి, **ఉత్తరం:** పెన్నా నది, **దక్షిణం:** కోసినేపల్లి రామచంద్రారెడ్డి గారి భూమి. పైన పేర్కొన్న వాటిలో మొదటి ఐటమ్ ఎకరా 0.37 సెంట్ల భూమిని మరియు రెండవ ఐటమ్ ఎకరా 0.86 1/2 సెంట్ల విస్తీర్ణాన్ని కలిగి ఉన్నాయి. వెరసి మొత్తం ఎకరా 1.23 1/2 (124.50) సెంట్లు లేదా 0.494 హెక్టార్ల భూమి మాత్రమే. **తెలిసిన ఇతర భారములు: ఏమీ లేవు.**

అగ్రిమెంట్ నెం.	ఆస్తి యొక్క రిజర్వు ధర	ఇ.ఎం.డి మొత్తం	ఇ.ఎం.డి చెల్లించు విధానం	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేది	ఇ.ఎం.డి చెల్లించు తేది	ఆస్తి తనఖీ చేయు తేది
TDPRITF2104290002	రూ. 83,16,000/- (అక్షరాలా ఎనభై మూడు లక్షల పదహారు వేల రూపాయలు మాత్రమే) అత్యధిక విలువ నిర్ధారణ నివేదిక మొత్తం.	రూ. 8,31,600/- (అక్షరాలా ఎనిమిది లక్షల ముప్పై ఒక్క వేల ఆరు వందల రూపాయలు మాత్రమే)	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట డిడి రూపంలో చెల్లించగలరు.	రూ. 25,000/-	31.03.2026	30.03.2026	28.03.2026

ఆసక్తిగల బిడ్డర్లకు లాగిన్ ఐడి & పాస్వర్డ్ను రూపొందించడంలో, డేటాను అప్లోడ్ చేయడంలో, బిడ్ను సమర్పించడంలో, ఈ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి.మెస్సర్స్ **శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్,** సంప్రదించాల్సిన వ్యక్తి **శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్ నెం. 9833922941,** శ్రీ గౌరవ్ నంబూదిరి **<gaurav.n@samil.in>** మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, శ్రీ బి. తిమ్మరాజు, మొబైల్ నెం. 8374612397,** నందు సంప్రదించగలరు.
మరే ఇతర ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **"శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్"** యొక్క వెబ్సైట్ **https://eauctions.Samil.in/home** పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్సైట్ **(https://eauctions.Samil.in/home)** ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్సైట్లో ఇవ్వబడిన లింక్ **https://www.shriramfinance.in/auction** ను చూడండి.
గమనిక : "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్సిఎల్టి, చెన్నై వారి ఉత్తర్వుల ప్రకారం 'శ్రీరామ్ ట్రాన్స్పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పునుసరించి ఇన్కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.
ప్రదేశం: తాడిపత్రి, తేది: 25.02.2026. (అధీకృత అధికారి)

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

సీఎం సహాయనిధి చెక్కులు అందుకున్న వారితో పయ్యావుల శ్రీనివాసులు

ఉరవకొండ, న్యూస్టుడే: అనారోగ్యానికి గురైన వారికి ప్రభుత్వం అందిస్తున్న సీఎం సహాయనిధి ఎంతో దోహద పడుతుందని తెదేపా జిల్లా సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు పేర్కొన్నారు. నియోజకవర్గంలో 70 మందికి రూ. 44.74లక్షల సీఎం సహాయనిధి చెక్కులను బుధవారం ఆయన నివాసగృహంలో అందజేశారు. కూటమి ప్రభుత్వం ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. దీనిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా మండలాల తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి అక్రమాలపై సామాజిక తనిఖీ ప్రజావేదిక

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్టుడే: 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పనులలో రూ.60 లక్షలు అవినీతి జరిగినట్లు సామాజిక తనిఖీలో తేలడంతో బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. పీడీ సలీంబాషా, అసిస్టెంట్ పీడీ సుధాకర్రెడ్డి, విజిలెన్స్ జిల్లా అధికారి శ్రీనివాసులు, ఎంపీడీవో ధనుంజయనాథ్, ఎస్ఆర్పీ వెంకటేష్నాయక్ హాజరయ్యారు. 17 గ్రామ పంచాయతీల్లో 1,200 పనులకు రూ.11.93 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. తిమ్మసముద్రంలో నాటిన మొక్కలు ఎక్కడా లేవన్నారు. ముద్దినాయనపల్లిలో రూ.7.50 లక్షలకు సంబంధించి మస్టర్లలో సంతకాలు సక్రమంగా లేవని, మానిరేవు, తూర్పుకోడిపల్లి, భట్టువానిపల్లి, పాలవాయి, గోళ్ల గ్రామాల్లో జరిగిన పనుల కొలతల్లో తేడాలు ఉన్నట్లు తెలిపారు. రికవరీ రూ.60వేలు, అపరాధ రుసుం రూ.90వేలు వేశామన్నారు. రూ.60 లక్షలకు సంబంధించి తిరిగి పనులు చేయించాలని నోటీసులు జారీ చేశామన్నారు. వీటిని కళ్యాణదుర్గం ఏపీడీ సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఏపీడీ పుష్పావతి, ఇంజనీరింగ్, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విడపనకల్లు, న్యూస్టుడే: విడపనకల్లు మండలం గడేకల్లులో పయ్యావుల సోదరుల ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. హైదరాబాదుకు చెందిన ఎల్.వి కంటి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. 148 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో కంటి ఆపరేషన్కు 65 మంది, 82 మందికి కంటి అద్దాలను అందజేయనున్నట్లు గడేకల్లు తెదేపా నాయకులు తెలిపారు. తెదేపా నాయకులు భీమలింగ చౌదరి, శ్రీనివాసులు, యేళ్ల హరి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మట్కా నిర్వాహకుడి అరెస్టు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్టుడే: మండలంలోని మంగళకుంట గ్రామంలోని మట్కా రాస్తున్న బీటరును అతని ఇంటి వద్దే పట్టుకొన్నట్లు గ్రామీణ పోలీసు స్టేషన్ సీఐ గణేష్ బుధవారం తెలిపారు. మహేష్ అనే బీటరు నుంచి రూ.22,500, మట్కా పట్టీలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER
బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ 7382114647.

REAL ESTATE
హిందూపురం రైల్వేస్టేషన్కి 3 km లో అద్భుతంగా డెవలప్ చేసిన ప్రాజెక్ట్లో ప్లాట్లు & 38 లక్షలకే డబుల్ బెడ్రూమ్ హౌసెస్ కలవు. సం: 6281824204

PLOT FOR SALE
EMI ద్వారా విలువైన అప్రూవల్ ప్లాట్లు బెంగుళూరు హైవే అనంతపూర్ 3 నెలలు, 6 నెలలు, 9 నెలలు EMI ద్వారా వీకెండ్ గార్డన్ మెడోస్లో వెంటనే ప్లాటు బుకింగ్ చేయండి. Cont: 9703727786, 7989576111.

JOBS
ప్రముఖ ఎడ్యుకేషన్ ఆఫీసు ATPలో జాబ్ చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. Qua: ఇంటర్ పైన Ph: 9515671633, 9391075143.

Wanted: Lady Telecallers, Receptionist, Computer Operator, Pros in Anantapur. ✆ : 6302037812

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS
5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే
తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...
వివరాలకు : 8008709784
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

రాయదుర్గం
• రాయదుర్గం • కళ్యాణదుర్గం • ఉరవకొండ

మార్కెట్‌లో పెరిగిన చింతపండు ధరలు

చింతపండు వేలంలో పాల్గొన్న వ్యాపారులు

రాయదుర్గం గ్రామీణం: స్థానిక ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ యార్డుకు బుధవారం 250.50 క్వింటాళ్ల చింతపండు దిగుబడులు వచ్చినట్లు రాయదుర్గం ఆర్ఎంసీ కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, సూపర్‌వైజర్ రమేష్ తెలిపారు. గత వారంతో పోల్చితే చింతపండు ధరలు పెరగడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

● రాయదుర్గం బహిరంగ మార్కెట్‌లో గతవారం కంటే చింతపండు ధరలు కొంత మేర పెరిగాయి. బుధవారం ఫ్లవర్ రకం చింతపండు క్వింటాలు రూ.7,500 నుంచి రూ.9,900, కరిపులి రకం చింతపండు క్వింటాలు రూ.13,000 నుంచి రూ.19,000 పలికాయి. వ్యాపారులు బహిరంగ వేలం ద్వారా కొనుగోలు చేసిన చింతపండును లారీలలో గుంటూరు, విజయవాడ, చెన్నై నగరాలకు ఎగుమతులు చేశారు. మార్కెట్‌కు స్థానిక రైతులతో పాటు రాయదుర్గం, గుమ్మఘట్ట మండలాలు, కర్ణాటకలోని మొలకాల్మూరు, కొండ్లపల్లి, కోనసాగరం, హానగల్ తదితర ప్రాంతాల నుంచి చింతపండు విక్రయించడానికి ట్రాక్టర్లు, ఆటోలలో తీసుకొచ్చారు.

వృత్తి నైపుణ్యాలు పెంచుకోండి

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు వృత్తి నైపుణ్యాల సాధనపై దృష్టి కేంద్రీకరించాలని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ తెలిపారు. బుధవారం పట్టణంలోని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'పీఎం-ఉష' పథకంలో భాగంగా ఉచిత కుట్టు శిక్షణ ముగింపు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో బాలికలు నైపుణ్య ఆధారిత విద్యను తప్పక నేర్చుకోవాలని ఆయన సూచించారు.

ఘనంగా విగ్రహాల ఆవిష్కరణ

అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న మాంచోఫెర్రర్ తదితరులు

బెళుగుప్ప, న్యూస్‌టుడే: పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఆర్డీటీ సంస్థ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని ఆ సంస్థ డైరెక్టర్ మాంచో ఫెర్రర్ పేర్కొన్నారు. మండలంలోని గంగవరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫాదర్‌ఫెర్రర్, అంబేడ్కర్ విగ్రహాల ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలు తమ జీవితాలను మార్చుకోవాలంటే విద్యతోనే సాధ్యం అవుతుందన్నారు. సుమారు 90 వేల గృహాలు నిర్మించడంతో పాటు బీడు భూములను సాగులోకి తేవడానికి వేలసంఖ్యలో బావులు తవ్వించినట్లు తెలిపారు. రైతులకు కోటికి పైగా మామిడి మొక్కలు, 40 వేల వరకు ఆవులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధే లక్ష్యంగా పని చేయండి

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉపయుక్తమైన కార్యక్రమాలతో రైతుల అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలని తెదేపా జిల్లా సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు పీఏసీఎస్ ఛైర్మన్ ప్యారం కేశవనందకు సూచించారు. బుధవారం కేశవనంద ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. రైతులకు రుణాల మంజూరులో జాప్యానికి తావు లేకుండా పనిచేయాలని శ్రీనివాసులు సూచించారు.

శ్రీ గవిమఠం స్థిత చంద్రమౌళీశ్వర స్వామి వార్ల మహారథోత్సవ ఆహ్వాన శుభాకాంక్షలతో...

Advertisers Feature

నేడే చంద్రమౌళీశ్వరుని మహా రథోత్సవం

విద్యుత్తు వెలుగుల్లో గవిమఠం

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ కరిబసవ స్వామి గవిమఠం బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం చంద్రమౌళీశ్వరుని మహా రథోత్సవాన్ని నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. బుధవారం రథాన్ని పూర్తి స్థాయిలో సిబ్బంది సిద్ధం చేశారు. రథంపై కలశ స్థాపన చేశారు. రథం వెళ్లే దారిలో నేలను రోలర్‌తో చదును చేశారు. భారీ రథం కావడంతో మట్టిలో కూరుకుపోకుండా తగిన చర్యలు చేపట్టారు. మఠాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించారు. ఇప్పటికే మఠం ప్రాంగణంలో చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. తాగునీరు, పారిశుద్ధ్య చర్యలను చేపట్టారు. ఏపీ, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలిరానున్న వేళ వారి సంఖ్యకు అనుగుణంగా వివిధ సదుపాయాలను ఆలయ అధికారులు అందుబాటులోకి తెచ్చామని వెల్లడించారు.

గవిమఠం రథోత్సవ ఆహ్వాన శుభాకాంక్షలు
నేడు ఉరవకొండ పట్టణం నందు శ్రీ గవిమఠం రథోత్సవానికి విచ్చేసే సమస్త భక్త జనకోటికి, మా ప్రియమైన కస్టమర్లందరికి రథోత్సవ ఆహ్వాన శుభాకాంక్షలు.
శ్రీ బసవేశ్వర జువెలర్స్ & వర్క్స్
పొట్టి శ్రీరాములు విగ్రహం ఎదురుగా, బళ్లారి రోడ్డు, ఉరవకొండ. Ph: 9652080967
ప్రొ॥ కె.బసవరాజు

గవిమఠం రథోత్సవ శుభాకాంక్షలు
నేడు ఉరవకొండ పట్టణంలో శ్రీ గవిమఠం రథోత్సవ కార్యక్రమానికి విచ్చేయు సమస్త భక్తజనకోటికి మా హృదయపూర్వక స్వాగతం - సుస్వాగతం
ప్యారం కేశవానంద P.A.C.S. ఛైర్మన్
లత్తవరం హనుమంతప్ప T.D.P. సీనియర్ నాయకులు

గవిమఠం రథోత్సవ శుభాకాంక్షలు
నేడు ఉరవకొండ పట్టణంలో గవిమఠం రథోత్సవ కార్యక్రమానికి విచ్చేయు సమస్త భక్తజనకోటికి మా హృదయపూర్వక స్వాగత సుమాంజలులు
POORNA SREE CLINIC
మేధశ్రీ మెడికల్స్
P.SUNANDA, Proprietor
పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర, స్వర్ణ మహల్ ప్రక్కన, బళ్ళారి రోడ్డు, ఉరవకొండ

గవిమఠం రథోత్సవ శుభాకాంక్షలు
మా ప్రియమైన రైతు కస్టమర్లకు, సమస్త భక్త జనకోటికి రథోత్సవ శుభాకాంక్షలు
సంకల్ప్
రేపటి రైతు జీవితాన్ని ప్రకాశవంతంగా చేస్తుంది.
ఇండియన్ పెట్రోల్ బంక్ (Opp), ఉరవకొండ
ఎం.దాస్ సంకల్ప్ మేనేజర్

రథోత్సవ శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, మా శ్రేయోభిలాషులకు మా బంధుమిత్రులందరికీ ఇవే మా హృదయపూర్వక రథోత్సవ శుభాకాంక్షలు. కీ॥శే॥ ముద్దులాపురం శ్రీనివాసులు
JSW PAINTS
యం.శశిధర్ 8297519609
యం.లోకనాథ్ 9632721408
GST: 37DFXPS9605L1Z8
MR ట్రేడర్స్
రాయల్ సర్కిల్, నియర్ RTC బస్టాండ్, ఉరవకొండ

శ్రీ గవిమఠం రథోత్సవ శుభాకాంక్షలు
ఉరవకొండ పట్టణంలో జరుగు శ్రీ గవిమఠం రథోత్సవానికి విచ్చేయుచున్న మా ప్రియమైన కస్టమర్లకు, మా శ్రేయోభిలాషులకు, భక్తులందరికీ మా శుభాకాంక్షలు.
టానేగొంది రుద్రప్ప & బ్రదర్స్
ల్యాండ్‌లార్డ్, పందికుంట గ్రామం.
చంద్రిక మెడికల్స్ & పాలీ క్లినిక్
ఉరవకొండ. Cell: 9989373104
ONE STOP FOR ALL MEDICINES
టి.నాగరాజు (రాజ్)

గవిమఠం రథోత్సవ శుభాకాంక్షలు
మా ప్రియమైన కస్టమర్లకు, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులందరికీ రథోత్సవ శుభాకాంక్షలు
న్యూ నూర్‌జహాన్ స్వీట్ బేకరి
ప్రొ॥ కె.సత్తార్
ప్రొ॥ రషీద్

గవిమఠం శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి రథోత్సవ శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, బంధుమిత్ర శ్రేయోభిలాషులకు అందరికీ రథోత్సవ శుభాకాంక్షలు.
MPL PIPES
SHREE CEMENT
TATA STEEL
JINDAL STEEL & POWER
శ్రీ దుర్గా స్టీల్స్
ఫైర్ ఆఫీసు ఎదురుగా, అనంతపురం - బళ్లారి బైపాస్ రోడ్డు, ఉరవకొండ
ప్రొ॥ బి.విశ్వనాథ్ Cell: 9441145756

గవిమఠం రథోత్సవ శుభాకాంక్షలు
మా ప్రియమైన కస్టమర్లకు, రైతు సోదరులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులందరికీ రథోత్సవ శుభాకాంక్షలు.
సూర్య బ్రదర్స్ ఫ్రూట్స్ మర్చంట్స్
గుంతకల్లు రోడ్డు, ఉరవకొండ. Cell: 9949562588
S.ఎర్రిస్వామి TDP నాయకులు

గవిమఠం రథోత్సవ శుభాకాంక్షలు
మా ప్రియమైన కస్టమర్లకు, వినియోగదారులకు & TDP నాయకులకు, బంధుమిత్ర శ్రేయోభిలాషులందరికీ రథోత్సవ శుభాకాంక్షలు.
డా॥ కరిబసవ రాజేంద్ర స్వామీజీ ఉత్తరాధికారి
పాటిల్ నిరంజన్ గౌడు వార్డు మెంబరు
ప్రొ: బి.జమీల్ అహమ్మద్ B.A., LLB.
జమీల్ కూలర్స్ & ఫర్నీచర్
శ్రీ కరిబసప్ప స్వామి గుడి దగ్గర, ఉరవకొండ. Cell: 9985301088

గవిమఠం రథోత్సవ శుభాకాంక్షలు
మా ప్రియమైన కస్టమర్లకు, రైతు సోదరులకు, బంధు మిత్రులకు, అందరికీ రథోత్సవ శుభాకాంక్షలు.
మఠం విరుపాక్షయ్య గారి పండితారాధ్య జ్యువెలర్స్
బంగారు వెండి నగల వ్యాపారము
Old ఇండియన్ గ్యాస్ ప్రక్కన, ఉరవకొండ. Cell: 9951273207
K.M.రాచప్పయ్య ప్రొప్రయిటర్

గవిమఠం రథోత్సవ శుభాకాంక్షలు
మా ప్రియమైన కస్టమర్లకు రథోత్సవం సందర్భంగా విచ్చేయుచున్న సమస్త భక్తాదులందరికీ ఇవే మా శుభాకాంక్షలు.
ఎం.సోమశేఖర్ ప్రొప్రైటర్
ఎం.నాగభూషణం ప్రొప్రైటర్
స్వర్ణమహల్ జ్యువెలర్స్
బంగారము, వెండి నగల వ్యాపారము
బళ్లారి రోడ్డు, ఉరవకొండ, Cell: 9440547295
మా ప్రత్యేకత 916 కె.డి.యం. హాల్‌మార్క్ బంగారు, వెండి ఆభరణాలు సరికొత్త డిజైన్లలలో హోల్‌సేల్ ధరలకు తయారు చేసి ఇవ్వబడును.

శ్రీ గవిమఠం రథోత్సవ శుభాకాంక్షలు
నేడు ఉరవకొండ పట్టణంలో గవిమఠం రథోత్సవ కార్యక్రమానికి విచ్చేయు సమస్త భక్తజనకోటికి మా హృదయపూర్వక స్వాగతం సుస్వాగతం.
: ఇట్లు :
N.జానకి రామయ్య హాస్పిటల్ (NJR) ఉరవకొండ
డా॥ N.V.S.చౌదరి MBBS

గవిమఠం రథోత్సవ శుభాకాంక్షలు
నేడు ఉరవకొండ పట్టణం నందు శ్రీ గవిమఠం చంద్రమౌళీశ్వర స్వామి వార్ల రథోత్సవం జరుగును. కావున విచ్చేయుచున్న భక్తులకు, మా వినియోగదారులకు, కస్టమర్లకు, బంధుమిత్రులకు, ఉరవకొండ నియోజకవర్గ యావన్మందికీ ఇవే మా ఆహ్వాన శుభాకాంక్షలు.
ప్రొ॥ జగ్గా రమేష్‌బాబు
JAGGA ANANTHARAMULU
HP పెట్రోల్ బంక్
Near RTC Bus stand, Uravakonda

గవిమఠం రథోత్సవ శుభాకాంక్షలు
మా ప్రియమైన కస్టమర్లకు, వినియోగదారులకు, బంధుమిత్ర శ్రేయోభిలాషులందరికీ రథోత్సవ శుభాకాంక్షలు
FANTASTIC FEBRUARY
SAVE UP TO ₹6,000*
DONT' MAKE YOURSELF WAIT BEFORE IT'S TOOO LATE...
స్పెషల్ ఆఫర్ On Selected మోడల్‌పై రూ. 5,000/- క్యాష్‌బ్యాక్
సాయి ఈశ్వర్ మోటార్స్
Bajaj Showroom, ఆర్టీసీ బస్టాండ్ దగ్గర, ఉరవకొండ. Cell: 9493364679, 9705754111

గవిమఠం శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి రథోత్సవ శుభాకాంక్షలు
నేడు గవిమఠం శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా విచ్చేయుచున్న సమస్త భక్తులకు మరియు గత 35 సంవత్సరాలుగా మా వ్యాపారాభివృద్ధిని కాంక్షిస్తున్న రైతు దేవుళ్ళకు అందరికీ ఆహ్వాన శుభాకాంక్షలు.
ఈ సం॥ సకాలంలో వర్షాలు కురిసి, పాడి పంటలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటూ...
ఎల్లవేళలా మీ అభివృద్ధిని కాంక్షించే మీ...
ప్రొప్రైటర్: ఆర్.భీమన్న
శ్రీ త్రివేణి ఫర్టిలైజర్స్
పాలికి రోడ్డు, ఉరవకొండ
సెల్: 9441734971

గవిమఠం రథోత్సవ శుభాకాంక్షలు
నేడు గవిమఠం రథోత్సవం సందర్భంగా విచ్చేయుచున్న మా ప్రియమైన కస్టమర్లకు మరియు అధికారులకు, సమస్త భక్తాదులందరికీ మా శుభాకాంక్షలు..
గమనిక: వినియోగదారులకు విజ్ఞప్తి! రెగ్యులేటర్‌ను ఆఫ్ చేసుకోగలరు.
బి.నరేంద్ర కుమార్ మేనేజరు
డిస్ట్రిబ్యూటర్: పారా జయవర్ధన్, ప్రొప్రైటర్
శ్రీ సత్యసాయి ఎంటర్‌ప్రైజెస్
Indane LP Gas Distributors & ఆఫీసు సిబ్బంది, ఉరవకొండ, Cell: 9640965859

గవిమఠం రథోత్సవ శుభాకాంక్షలు
మా ప్రియమైన కస్టమర్లకు, రైతు సోదరులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులందరికి గవిమఠం రథోత్సవ శుభాకాంక్షలు.
పి.మీనాక్షి పి.జ్ఞానేశ్వర్ ఆచారి
Personalised Mobile Screens Available
మొబైల్ బ్యాక్‌స్క్రీన్ మీకు నచ్చిన విధంగా వేయబడును. 100/- రూపాయల నుంచి లభించును.
మీనాక్షి మొబైల్స్, సేల్స్ & సర్వీస్
షాపు నెం.14, APSRTC కాంప్లెక్స్, ఉరవకొండ.

గవిమఠం రథోత్సవ శుభాకాంక్షలు
నేడు ఉరవకొండ పట్టణంలో గవిమఠం రథోత్సవ కార్యక్రమానికి విచ్చేయు సమస్త భక్త జనకోటికి మరియు నాయకులకు, అధికారులకు మా హృదయపూర్వక స్వాగత సుమాంజలులు
శ్రీ పయ్యావుల శ్రీనివాసులు గారు
శ్రీ పయ్యావుల కేశవ్ ఆర్థికశాఖ మంత్రివర్యులు గారితో
పెద్దకోట్ల రాజేష్ వైస్ MPP, ఉరవకొండ
పెద్దకోట్ల రమేష్
రమేష్ కూల్‌డ్రింక్స్ & జనరల్ షాపు ఉరవకొండ

(c) eenadu

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

భోగేశ్వరస్వామి ఆలయ హుండీ కానుకల లెక్కింపు

హుండీ లెక్కింపులో పాల్గొన్న ఈవోలు రంగస్వామి నాయుడు, కృష్ణయ్య, కమిటీ సభ్యులు

పామిడి, న్యూస్‌టుడే : పామిడిలోని భోగేశ్వరస్వామి ఆలయంలో హుండీ కానుకల లెక్కింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. నార్పల కార్యనిర్వహణాధికారి రంగస్వామి నాయుడు, ఆలయ కార్యనిర్వహణాధికారి కృష్ణయ్య ఆధ్వర్యంలో హుండీలో భక్తులు సమర్పించిన కానుకలు లెక్కించారు. స్వామికి ఏడాది ఆదాయం రూ.1,58,811 నగదు, 3 గ్రాముల బంగారం, 94 గ్రాముల వెండి వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యసాధనకు శ్రమించాలి

మాట్లాడుతున్న కేసీ హరికుమార్

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : విద్యార్థులు లక్ష్యసాధనకు ప్రణాళికతో శ్రమించాలని కరస్పాండెంట్ కేసీ హరికుమార్ పేర్కొన్నారు. బుధవారం గుంతకల్లులో శంకరానందగిరిస్వామి డిగ్రీ కళాశాలలో డిజైన్ యువర్ డెస్టినీ, దిఆర్ట్ ఆఫ్ ఐడియా జనరేషన్ అండ్ బిజినెస్ బిల్డింగ్ అనే అంశంపై వర్క్ షాపు ప్రారంభించారు. కరస్పాండెంట్, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సాంకేతికత రోజురోజుకు కొత్త పుంతలు తొక్కుతోందని, వాటికి అనుగుణంగా విద్యార్థులు చురుకుదనం, దూసుకుపోయే తత్వమే ఆయుధాలుగా మలుచుకోవలని సూచించారు.

తాగునీటి ప్రాజెక్టులకు నిధులివ్వండి

మంత్రి రామానాయుడికు వినతిపత్రమిస్తున్న ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: శింగనమల నియోజకవర్గంలోని సాగు, తాగునీటి ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయాలని కోరుతూ మంత్రి నిమ్మల రామానాయుడికి ఎమ్మెల్యే శ్రావణిశ్రీ వినతి పత్రమిచ్చారు. అమరావతిలోని మంత్రి కార్యాలయానికి వెళ్లిన ఆమె బుక్కరాయసముద్రం చిక్కవడియార్ చెరువు అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని కోరారు. నార్పల మండలంలో నడిమిదొడ్డి, చామలూరు, కేశేపల్లి, గడ్డంనాగేపల్లి తదితర గ్రామాలకు తాగునీటి కోసం హెచ్చెల్సీ నుంచి నక్కనూతి కుంటకు సాగునీరు అందించాలన్నారు. బొప్పేపల్లి, గరుగుచింతలపల్లి ట్యాంకులకు, గండికోట నుంచి పుట్లూరు చెరువుకు నీరు తరలించడానికి నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి రామానాయుడు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

నీటి సమస్యలపై మంత్రికి వినతి

ఆజాద్‌నగర్ (అనంతపురం),న్యూస్‌టుడే: గుంతకల్లు, ఉరవకొండ నియోజవర్గాల నీటి సమస్యలపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జగదీశ్ రాష్ట్ర నీటి పారుదల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడిని బుధవారం అమరావతిలోని సచివాలయంలో కలిశారు. మంత్రికి నీటి సమస్యలకు సంబంధించిన వినతిపత్రాన్ని జగదీశ్ అందజేశారు. రైతు సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20వ తేదీ నుంచి రైతులు దీక్షలు చేస్తున్నారన్నారు. తక్షణమే జోక్యం చేసుకుని కాలువకు నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు.

పల్లెల్లో స్వచ్ఛ కాంతులు

ధర్మాపురంలో నిర్మాణంలో ఉన్న కాలువ

గుత్తి, గుంతకల్లు, పామిడి, న్యూస్‌టుడే : ప్రభుత్వం పట్టణాలతోపాటు పల్లెల్లోనూ స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యమిస్తోంది. ఉపాధి పథకం కింద ఇప్పటికే జిల్లాలోని 31 మండలాల్లోని పల్లెలకు రూ. 12.95కోట్లతో సీసీ రోడ్లు మంజూరయ్యాయి. గ్రామాల్లో పనులు జోరుగా సాగుతున్నాయి. ఓ వైపు సీసీరోడ్లు, మరోవైపు కాలువల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి.

మండలాల వారీగా మంజూరు నిధులు.. కాలువల సంఖ్య

మండలం	కాలువల సంఖ్య	నిధుల మంజూరు (రూ.లక్షల్లో)
గుత్తి	17	79
గుంతకల్లు	17	75
పామిడి	15	75

ఇంజినీర్లకు పర్యవేక్షణ బాధ్యతలు

రోడ్ల పర్యవేక్షణను పంచాయతీరాజ్ ఇంజినీర్లకు అప్పగించగా కాలువలను గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజినీర్లకు అప్పగించారు. రెండు విభాగాలకు చెందిన ఇంజినీర్ల పర్యవేక్షణలో పనులు వేగంగా సాగుతున్నాయి. గుంతకల్లు నియోజకవర్గంలో పనులను అధికారపార్టీ నాయకులు చేపట్టారు. గుత్తి మండలంలోని ధర్మాపురం, తురకపల్లి, జక్కలచెరువు,లచ్చానిపల్లి, అనగాని దొడ్డి, ఊచిచర్ల, వన్నెదొడ్డి,

సీసీ రోడ్లు, కాలువల నిర్మాణాలకు నిధులు

గుంతకల్లు మండలంలోని కసాపురం, వైటీచెరువు, దోసలుడికి, ఓబుళాపురం, పామిడి మండలంలోని పామిడి, జి.కొట్టాల, పాళ్యం, నీలూరు, రామగిరి ఎగువతండా, దేవరపల్లి, ఓబుళాపురం, నేమళ్లపల్లి తదితర గ్రామాల్లో రోడ్లు, కాలువల నిర్మాణాలు చురుగ్గా సాగుతున్నాయి.

● ప్రభుత్వం పల్లెల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించేందుకు పాటుపడుతోంది. ఇప్పటికే గ్రామాలకు స్వచ్ఛంధ్ర కార్పోరేషన్ చెత్త తరలింపు వాహనాలను ఇచ్చింది. గ్రామాల్లో సంపదసృష్టి కేంద్రాలను వినియోగంలోకి తేవాలని సంకల్పించింది. ఇప్పుడు రోడ్లు, కాలువలను నిర్మిస్తుండటంతో గ్రామీణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే:

సమస్య : గుంతకల్లులో కసాపురం రోడ్డు ఏరియా ఆదర్శనగర్‌లో సాయిబాబా ఆలయం దగ్గర సీసీరోడ్డు లేకపోవడంతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. **- మురళీకృష్ణ**

సమాధానం: పరిశీలించి సీసీరోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.
- హరికృష్ణ, ఏఈ, గుంతకల్లు పురపాలక సంఘం

సమస్య: గుంతకల్లులో కసాపురం రోడ్డు ఏరియాలో సత్యనారాయణపేట పట్టణ ఆరోగ్య కేంద్రం దగ్గర రాళ్ల రోడ్డు ఉంది. దీన్ని సీసీరోడ్డుగా మార్చాలి. **- శంకర్**

సమాధానం: రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తాం.- **హరికృష్ణ, ఏఈ, గుంతకల్లు పురపాలక సంఘం**

ప్రతిభావంతులకు అభినందనలు

పోటీలకు ఎంపికైన విద్యార్థులు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులో ఎస్‌జేపీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన బాలబాలికలు రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైయ్యారు. మంగళవారం అనంతపురంలో ఏపీ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలు జరిగాయి. ఎస్‌జేపీ హైస్కూల్ చెందిన 8వ తరగతి ఖాజాబీ ప్రథమస్థానం, తొమ్మిదో తరగతి విద్యార్థి అపూర్వ ద్వితీయ స్థానం, 9వ తరగతి బాలు మూడో స్థానం, అనిల్ నాలుగు స్థానం సాధించారు. బుధవారం పాఠశాలలో హెచ్‌ఎం గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో పీఈటీలు పాల్గొన్నారు.

1న గురుకుల పాఠశాల ప్రవేశాలకు పరీక్ష

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే : మార్చి 1న డాక్టర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు సంబంధించి ప్రవేశ పరీక్ష ఉంటుందని ప్రిన్సిపల్ నాగజ్యోతి బుధవారం తెలిపారు. ఐదో తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరానికి ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. 5వ తరగతికి ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు, ఇంటర్(జనరల్) ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 12 గంటల నుంచి 1.30 గంటల వరకు, ఇంటర్ (ఐఐటీ-నీట్) మధ్యాహ్నం 3 గంటల నుంచి 4.30 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

టిడ్కో గృహాల కంతుల డబ్బులు చెల్లించాలి

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : 2014-19 కాలంలో తెదేపా ప్రభుత్వంలో టిడ్కో ఇళ్ల కోసం కంతుల రూపంలో చెల్లించిన డబ్బులను ప్రజలకు వెనక్కి ఇవ్వాలని తెదేపా నాయకులు మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవిని కోరారు. బుధవారం రాష్ట్ర యాదవ్ సంఘం డైరెక్టర్ మస్తాన్, మాజీ కౌన్సిలర్లు అంజి, హనుమంతు, రమేశ్, కేశప్ప గుంతకల్లు పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్‌ను కలిశారు. డబ్బు చెల్లించిన రసీదులు, భార్యాభర్తల ఆధార్‌కార్డులు, బ్యాంకు ఖాతా, చరవాణి నంబరు, జిరాక్స్ పత్రాలను మార్చి 10 లోపల మున్సిపాలిటీలో టౌన్‌ప్లానింగ్ కార్యాలయంలో ఇవ్వాలని కమిషనర్ సూచించారని తెదేపా నాయకులు తెలిపారు.

కమిషనర్‌తో మాట్లాడుతున్న తెదేపా నాయకులు

ఉపాధి హామీ అక్రమాలపై విచారణ

కనుంపల్లిలో విచారణ చేపడుతున్న జిల్లా ప్రత్యేకాధికారి పద్మనాభరెడ్డి

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే : కనుంపల్లి గ్రామంలో ఉపాధిహామీ పథకంలో జరిగిన అక్రమాలపై గ్రామానికి చెందిన ప్రసాద్ సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన నేపథ్యంలో విచారణ జరిగింది. ఉపాధి హామీ జిల్లా ప్రత్యేకాధికారి పద్మనాభరెడ్డి బుధవారం గ్రామాన్ని సందర్శించారు. గ్రామ సచివాలయంలో ఫిర్యాదుదారుడు, ప్రజలు, ఉపాధిహామీ సిబ్బందితో విచారణ చేపట్టారు. రైతు తనపొలంలో కాకుండా మరొక పొలంలో ఉద్యానపంట సాగుచేశాడని ప్రశ్నించగా ఆ రైతు వెంకటస్వామి తన పొలంలోనే మొక్కలను నాటానని అధికారులు ఎదుట తెలిపారు. అంగన్‌వాడీ సహాయ కార్యకర్తకు వారం రోజుల బిల్లులు చెల్లించడంతో వాటిని రికవరీ చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఫిర్యాదుదారుడు, ప్రజల మధ్య వాగ్వాదం జరగడంతో విచారణ అధికారి స్పందించి ఫిర్యాదులో పేర్కొన్న మిగిలిన వాటికి సరైన ఆధారాలు లేవని, నోటిమాట చెల్లదని, ఆధారాలతో సమర్పించాలన్నారు. ఆరోపణలకు సంబంధించిన అక్రమాలపై పక్కా ఆధారాలతో సమర్పిస్తే వాటితో ఇంటింటికీ వెళ్లి విచారణ చేపడతామన్నారు. అక్రమాలు జరిగినట్లు తెలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో ఏపీవో ఓబన్న, ఎస్సై గౌస్‌బాషా, పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

హోరాహోరీగా కబడ్డీ పోటీలు

విజేతలకు నగదును అందజేస్తున్న దాతలు

యాడికి, న్యూస్‌టుడే : యాడికిలో చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో విజేతగా బెంగళూరు జట్టు నిలిచింది. రెండు రోజులుగా జరిగిన పోటీల్లో 20 జట్లు ఆడాయి. బుధవారం ఫైనల్ మ్యాచ్‌లో ప్యాపిలి- బెంగళూరు జట్ల మధ్య పోటీ హోరాహోరీగా సాగింది. బెంగళూరు జట్టు మొదటిస్థానాన్ని కైవసం చేసుకోవడంతో వారికి రూ.50వేలను దాతలు అందజేశారు. రెండో స్థానంలో ప్యాపిలి జట్టు నిలవగా రూ.40వేలు, మూడో స్థానం తమిళనాడు జట్టుకు రూ.30వేలు, నాలుగో స్థానంలో నిలిచిన యాడికి జట్టుకు రూ.20వేలను దాతలు వి.ఆదినారాయణ, సుభాహన్, రాముడు, గుండా నారాయణస్వామి, ఊపేంద్ర, రవితేజ తదితరులు నగదును అందజేశారు. క్రీడాకారులు అన్నదాన కార్యక్రమాన్ని విశ్వనాథ్ ఏర్పాటు చేశారు.

తొమ్మిదేళ్లుగా నిరుపయోగం

చెర్లోపల్లి గ్రామ సమీపంలోని సేవాఘడ్‌లో జూనియర్ కళాశాల భవనాలు నిరుపయోగంగా మారాయి. దీంతో గిరిజన గురుకుల విద్యార్థులు తరగతి గదుల కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. తొమ్మిళ్ల కిందట జూనియర్ కళాశాలను నిర్మించారు. ఇప్పటికీ ప్రారంభించలేదు. భవనాలకు ఉన్న కిటికీలు మొత్తం ధ్వంసమయ్యాయి. భవనాన్ని విద్యుత్తు, నీటి సరఫరా లేని కారణాలతో ప్రారంభించలేదని చెబుతున్నారు. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. **-న్యూస్‌టుడే, గుత్తి గ్రామీణం**

దాహం తీరేమార్గం చూపండి

గుత్తి పట్టణ సమీపంలోని పెద్దవడుగూరు రోడ్డులో నిర్మిస్తున్న మెగా వాటర్ ప్లాంటు నిర్మాణం ఎనిమిదేళ్లుగా ఆగిపోయింది. అప్పట్లో వైకాపా ప్రభుత్వం పట్టించుకోకపోవడతో కేవలం 30శాతం పనులే జరిగాయి. కొన్నేళ్ల నుంచి గుత్తి పట్టణంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. కూటమి ప్రభుత్వం స్పందించి మెగా వాటర్ ప్లాంటు నిర్మాణం పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. **-న్యూస్‌టుడే, గుత్తి గ్రామీణం**

అల్లుకుపోతున్న నిర్లక్ష్యం

తాడిపత్రిలోని సంజీవ్‌నగర్ జీరో రోడ్డులో విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా ఉంది. దీని చుట్టూ పిచ్చిమొక్కల తీగలు అల్లుకుపోవడంతో పాటు రహదారి పక్కన నియంత్రికకు సంబంధించిన ఫ్యూజులు ఎలాంటి రక్షణ లేకుండా తక్కువ ఎత్తులో ఉన్నాయి. అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, తాడిపత్రి పట్టణం

రోడ్డుకు అడ్డంగా తవ్వకాలు

తాడిపత్రి మండల పరిధిలోని పెద్దపొడమలలో ప్రధాన రహదారి అస్తవ్యస్తంగా మారింది. రహదారి మధ్యలో మురుగు ప్రవహిస్తోంది. దారి మధ్యలో పలు చోట్ల చిన్నపాటి కాలువ నమూనాను తవ్వి మురుగునీటిని వదులుతున్నారు. ఇళ్ల మధ్య మురుగు నిల్వ ఉండటంతో దోమలు ప్రబలి ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు ఆరోపిస్తున్నారు.
-న్యూస్‌టుడే, తాడిపత్రి పట్టణం

ఆదమరిస్తే.. ప్రమాదమే!

జాతీయ రహదారి నుంచి కనుంపల్లి గ్రామానికి వెళ్లే మలుపు వద్ద రోడ్డు పక్కన గుంత పడింది. వాహనదారులు ఆదమరిచి ప్రయాణం చేస్తే ప్రమాదాలకు గురికావల్సిందే. రాత్రి సమయాల్లో ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని వాహనచోదకులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంతను పూడ్చాలని కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, గార్లదిన్నె గ్రామీణం

రైతులకు న్యాయం చేయండి

ఆందోళన చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: మండలంలోని అప్పేచెర్లలో సర్వే నంబరు 447లో 11.52 ఎకరాల్లో సాగు చేసిన పంటలను వడుపుకోవడానికి వీలు కల్పించేలా చూడాలని ఎమ్మార్పీఎస్ నాయకులు అధికారులను డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు కత్తుల కొండయ్య అధ్వర్యంలో నాయకులు ఆదినారాయణ, ఈరన్న, భూపతి, పెద్దయ్య, కుమార్, మారయ్య, రంగస్వామి తదితరులు పాల్గొని ఆందోళన చేపట్టారు. అప్పేచెర్లలో చిన్ననారాయణస్వామి, రమణయ్య, వేమారెడ్డి అనే రైతులు కుటుంబ జీవనాధారంగా ఉంటున్న భూమిలో సాగుచేసిన జొన్నపంటను వడుపుకొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. డప్పు కళాకారులకు పింఛను సదుపాయం కల్పించాలన్న డిమాండ్లతో కూడిన వినతి పత్రం తహసీల్దారు ఉషారాణికి అందజేశారు.

అడవికి నిప్పు.. మానవాళికి ముప్పు

శింగనమల, న్యూస్‌టుడే : శింగనమలలోని ఎంపీడీఓ కార్యాలయంలో అడవికి నిప్పు పెట్టడం వల్ల మానవాళికి, జంతువులకు ముప్పు ఏర్పడుతుందని, కొన్ని లక్షల జీవరాశుల చనిపోతాయని ఎంపీడీఓ భాస్కర్, అటవీ శాఖ అధికారి రామమోహన్‌తో కలిసి కరపత్రాలు విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా అడవికి నిప్పు పెట్టినట్లు సమాచారమిస్తే అలాంటి వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈవిషయాన్ని సామాజిక అంశంగా గుర్తించి అందరూ అధికారులకు సహాయసహకారాలు అందించాలన్నారు. నిప్పు పెట్టిన వారు ఎంతటివారైనా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో ఆకతాయిలపై ప్రతి ఒక్కరూ ఓ కన్నేసి ఉంచాలన్నారు. అడవులను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. మొక్కలను విరివిగా పెంచి అడవులను విస్తరించాలన్నారు. జీవరాసుల మనుగడ మనమీదనే ఆధారపడి ఉందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాల్సిన బాధ్యత ఉందన్నారు. వర్షాల రాకకు చెట్లే మూలాధారమన్న విషయాన్ని తెలుసుకోవాలని అధికారులు సూచించారు.

కృష్ణా జలాలు తీసుకురావాలి



రిలే దీక్షల్లో వైకాపా మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీశ్,రైతు సంఘాలు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లు నియోజకవర్గం అత్యంత వెనుకబడిన కరవు ప్రాంతమని, రాగులపాడు కాలువ ద్వారా గుంతకల్లు మండలంలో చెరువులు, కుంటలకు నీరు అందించడానికి పిల్లకాలువల నిర్మాణానికి రూ.50కోట్లు కేటాయించాలని రైతు సంఘాలు నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాల్లో చెరువులు, కుంటలకు కృష్ణా జలాలను తీసుకుని రావాలని గుంతకల్లులో చేపట్టిన సామూహిక రిలేదీక్షలు బుధవారం ఆరో రోజుకు చేరింది. దీక్షల్లో తిమ్మాపురం, నల్లదాసరిపల్లి గ్రామాల రైతులు పాల్గొన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీశ్ మాట్లాడుతూ కృష్ణాజలాలు తీసుకొనిరావడానికి అన్ని పార్టీలు నాయకులు రైతుల పక్షాన నిలిచి పోరాటం చేస్తున్నామన్నారు. వైకాపా మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి, భాజపా నాయకులు సూర్యనారాయణ దీక్షలకు మద్దతు ఇచ్చారు. సీపీఐ నాయకులు గోవిందు, వీరభద్రస్వామి, గోపీనాథ్, గౌస్, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

అ వీ.. ఇ వీ.. అ న్నీ.

సర్వసభ్య సమావేశం వాయిదా

శింగనమల : శింగనమలలో బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని సరైన కోరం లేని కారణంగా వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ యోగేశ్వరి, ఎంపీడీఓ భాస్కర్ తెలిపారు. తహసీల్దార్ శేషారెడ్డి, అధికారులు, తెదేపా మండల కన్వీనర్ మారుతీ నాయుడు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాల ఢీ.. ఇద్దరికి గాయాలు

గార్లదిన్నె గ్రామీణం: మండల పరిధిలోని జాతీయ రహదారిపై కనుంపల్లి క్రాస్ వద్ద బుధవారం రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీ కొనడంతో ఇరువురు గాయపడినట్లు 108 సిబ్బంది తెలిపారు. గార్లదిన్నె మండలం యర్రగుంట్ల గ్రామానికి చెందిన శ్రీనివాసులు, శింగనమల మండలం ఆనందరాయునిపేట గ్రామానికి చెందిన చలమారెడ్డి ఇద్దరు గాయపడ్డారు.

యువకుడిపై కేసు నమోదు

గుంతకల్లు పట్టణం : వైటీ చెరువుకుచెందిన నాగరాజుపై బుధవారం కేసు నమోదు చేసినట్లు గ్రామీణం ఎస్సై బాలముని తెలిపారు. నాగరాజు వద్ద మందుగుండు సామగ్రి ఉండటంతో పట్టుకున్నట్లు ఎస్సై వివరించారు. అతని వద్ద ఉన్న పేలుడు పదార్థాలకు అనుమతులు లేకపోవడంతో కేసు నమోదు చేశామన్నారు.

ఉపకారాగారం తనిఖీ

గుత్తి : గుత్తి ఉపకారాగారాన్ని బుధవారం జిల్లా న్యాయసేవాసంస్థ కార్యదర్శి రాజశేఖర్ తనిఖీ చేశారు. ప్రతినెలా ఆయన జైలును తనిఖీ చేయాల్సిఉంది. ఇందులో భాగంగా ఇక్కడికి వచ్చి పరిశీలించారు. జైలర్ మహేశ్వరుడు, న్యాయవాది గంగాధర్‌కుమార్ పాల్గొన్నారు.

ఆలయ సత్రం స్థలాన్ని కాపాడాలి

యాడికి: రాయలచెరువులోని ఆలయానికి సంబంధిచిన సత్రం స్థలాన్ని కాపాడాలంటూ ఆ గ్రామ ప్రజలు రెవెన్యూ కార్యాలయానికి చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. కొందరు తమ స్థలం అంటూ బుకాయిస్తూ నిరాధార పత్రాలు తెచ్చి తమదని చెప్పడం దారుణమన్నారు. నిజాలు నిగ్గు తేల్చి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ రంగయ్య, చరణ్, రుద్రమనాయుడు, సుధాకర్, మాబూపీరా, నాగరాజు, రాజా, శరభారెడ్డి తహసీల్దారు కె.ప్రతాప్‌రెడ్డికివినతిపత్రాన్ని అందజేశారు.

అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు భవనాల పరిశీలన

గుత్తి : గుత్తిలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు బుధవారం జిల్లా సంయుక్త కలెక్టర్ విష్ణుచరణ్ భవనాలను పరిశీలించారు. ప్రభుత్వం గుత్తికి అగ్నిమాపక కేంద్రాన్ని మంజూరు చేయగా రోడ్డుపక్కన స్థలం లభించలేదు. స్థల సేకరణలో జాప్యం జరుగుతోంది. దీంతో జేసీతోపాటు అగ్నిమాపక దళం అధికారులు ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరుపయోగంగా ఉన్న పాఠశాల భవనాలను ఎంపిక చేశారు.

మహిళను కాపాడిన పోలీసులు

మహిళను కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న జీఆర్పీ పోలీసు

తాడిపత్రి, న్యూస్‌టుడే : తాడిపత్రి రైల్వే స్టేషన్‌లో ఓ మహిళ రైలు కిందపడేందుకు వెళ్తుండగా గమనించి జీఆర్పీ పోలీసులు సదరు మహిళను అడ్డుకున్నారు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు స్థానిక నందలపాడులోని కమ్యూనిస్టు కొట్టాలకు చెందిన అమీరన్ అనే మహిళ కుటుంబ కలహాలతో బుధవారం మధ్యాహ్న సమయంలో ఏడ్చుకుంటూ రైలుకింద పడేందుకు వెళ్తుండగా గుర్తించినట్లు తెలిపారు. సదరు మహిళను జీఆర్పీ స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. అనంతరం ఆమె తండ్రి బషీర్‌కు అప్పగించినట్లు తెలిపారు. మహిళను అప్పగించిన వారిలో సిబ్బంది ప్రసాద్, సుబ్బారెడ్డి ఉన్నారు.

వీరజవానుకు స్వగ్రామంలో అంత్యక్రియలు

సైనికుడి మృతదేహానికి ఊరేగింపు

గార్లదిన్నె, న్యూస్‌టుడే: భారత సైన్యంలో విధులు నిర్వహిస్తూ మృతిచెందిన నరేష్ జమ్మూ కశ్మీరులో మృతిచెందారు. ఆయన మృతదేహాన్ని బుధవారం స్వగ్రామం గార్లదిన్నెకు తీసుకురావడంతో ఆర్మీ ఉద్యోగులతోపాటు స్థానిక పోలీసు సిబ్బంది, అధికారులు, కుటుంబ సభ్యుల మధ్య శ్మశాన వాటికలో గాల్లో కాల్పులు జరిపి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. తొలుత పార్థివదేహాన్ని గార్లదిన్నెలోని డ్యామ్‌రోడ్డు కూడలి వరకు ఆర్మీ వాహనంలో ఊరేగించారు. లెఫ్టినెంట్ కల్నల్ రహమత్‌అలీ, ఆర్డీవో కేశవనాయుడు, జిల్లా సైనిక అధికారులు, ఏఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్‌బాషా, మహబూబ్‌బాషా, నీలకంఠేశ్వరరెడ్డి, మలికార్జున, కౌలుట్లయ్య, గౌస్‌బాషా పాల్గొన్నారు.

శిథిలావస్థలో పురపాలక భవనం

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తి పురపాలిక కార్యాలయ భవనం పైకప్పు పెచ్చులూడుతోంది. ముందునుంచి సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహంలో కార్యాలయాన్ని నడుపుతున్నారు. వసతిగృహంలోని గదులు శిథిలావస్థలో ఉన్నాయి. వర్షాకాలంలో గుదల్లోకి నీరు వచ్చి చేరుతోంది. ఇక్కడ ఉన్న సమావేశ మందిరం పైకప్పు పెచ్చులూడుతోంది. రెవెన్యూ, సాధారణ పరిపాలన, ప్రజారోగ్యం, పట్టణ ప్రణాళిక విభాగాలకు చెందిన గదులు అధ్వానంగా ఉన్నాయి. గతంలో పైకప్పు పెచ్చులూడి ఒకరికి గాయాలయ్యాయి. ఇక్కడి గదుల పరిస్థితిని చూస్తున్న జనం ముక్కున వేలేసుకుంటున్నారు. సొంత భవనం నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

శుద్ధజలం అందించరూ!

గుంతకల్లులో మున్సిపల్ ప్రాథమిక పాఠశాలల్లో శుద్ధలం అందించే యంత్రం వినియోగంలో లేవు. రెండో విడత నాడు-నేడులో పట్టణంలోని కొన్ని పాఠశాలలకు ఆయా యంత్రాలను అందజేశారు. పాఠశాలలో ఆర్వోలను బిగించి కనెక్షన్ ఇవ్వలేదు. జవహర్ లాల్ నెహ్రూ పాఠశాలలో మాత్రం ఆర్వోను బిగించి రెండేళ్ల అవుతుంది కనెక్షన్ ఇవ్వలేదు. సింథటిక్ ట్యాంకులను ఏర్పాటు చేసి శుద్ధ జలయంత్రాలను వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం



ట్రాఫిక్‌తో నిత్యం తప్పని పాట్లు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులో ట్రాఫిక్ రద్దీ పెరిగిపోయింది. మెయిన్‌రోడ్డులో ఆర్టీసీ బస్టాండు నుంచి గాంధీచౌక వరకు ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటోంది. దుకాణాల వద్ద ద్విచక్ర వాహనాలు క్రమపద్ధతిలో లేకుండా అడ్డదిడ్డంగా నిలుపుతున్నారు. ఇరుకుగా ఉండే చోట మెయిన్‌రోడ్డులో ట్రాఫిక్ స్తంభించి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మీనాక్షమ్మ ఫౌండేషన్ పెద్ద మనసు

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలో జరిగే పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో ముందుండే మీనాక్షమ్మ ఫౌండేషన్ అధినేత రవికాంత్ రమణ పదహారు మంది కార్మికులకు ఒక్కొక్కరికి రూ.లక్ష బ్యాంకులో డిపాజిట్ చేసి పెద్ద మనసు చూపారు. రవికాంత్ రమణ సతీమణి కొప్పల మీనాక్షమ్మ ఏడో వర్ధంతిని బుధవారం స్థానిక అనంత కన్వెన్షన్ భవనంలో నిర్వహించారు. ఆర్డీటీ విశాల ఫెర్రర్, ఆచార్య సుధాకర్‌బాబు, నగర ప్రముఖులు హాజరై మీనాక్షమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్: అనంతపురము
I.A. No: 36/2025 IN DRA. No. 128/2025
Between :-
M/s Margadarsi Chit Fund Pvt. Ltd., Ananthapuramu. ... Disputant
V/s
M/s Shreepada Enterprises Rep by P.Dhanunjaya & Others ... Opponents
అపోనెంట్ 03 కి నోటీసు
Opp No. 03: G.Vannurappa, S/o G.Veerappa, Prop: Varalakshmi Miltech Rice Mill (paddy), Sy.No.86 Near Kallur R.S. Kallur (V), Garladinne (M), Ananthapuramu (D) - 515735. R/o: 8/95-2, HSC - 5340, Kallur (V), Garladinne (M). డిస్‌ప్యూటెంట్ డిస్‌ప్యూట్ బాకీ మొత్తము Rs. 55,49,360/- లు రాబట్టుకొనుటకు గాను మీపై దాఖలు చేసిన డిస్‌ప్యూట్‌లో "03" అపోనెంట్ అయిన మీరు 04-03-2026వ తేదీన హాజరు అగుటకు గాను వాయిదా ఉన్నది. పై దినం ఉదయం 11.00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, O/o ది జిల్లా రిజిస్ట్రార్, డి.నెం- 6-3-134, 1వ అంతస్తు, రాంనగర్, అనంతపురం వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోనంతట డిస్‌ప్యూట్ మీ పరోక్షమున తీర్మానించబడును.
By Order of Deputy Registrar of Chits
O/o District Registrar,
Registration and Stamps Dept,
D.No. 6-3-134, 1st Floor,
Ram Nagar, Ananthapuramu.

(c) eenadu

అనంతపురం
• అనంతపురం • రాప్తాడు

బంగారు గనులు పునఃప్రారంభించరూ..

హోంమంత్రి అనితకు వినతి పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: రామగిరిలో బంగారు గనులను పునఃప్రారంభించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కోరారు. ఆమె బుధవారం ఉండవల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబు, పలువురు మంత్రులను కలిసి వివిధ సమస్యలను తెలిపారు. జీడిపల్లి-పేరూరు, సోమవాండ్లపల్లి జలాశయాల కోసం భూములిచ్చిన రైతులకు నేటి ధరల ప్రకారం పరిహారం ఇవ్వాలన్నారు. రాక్రీట్ సంస్థ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయకట్టు స్థిరీకరణ, డీపీఆర్‌కు నిధులు, రేమాండ్స్ పరిశ్రమ ఏర్పాటు పనులు వేగవంతం చేయాలన్నారు. ఆత్మకూరు, అనంతపురం గ్రామీణ తహసీల్దారు కార్యాలయాల నిర్మాణాలకు రూ.2.80 కోట్లు నిధులు మంజూరు చేయాలని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కోరారు. రామగిరిలో అసంపూర్తిగా ఉన్న ఎస్ఐ, 12 మంది స్టాఫ్ క్వార్టర్ల మరమ్మతులకు రూ.3కోట్ల నిధులు మంజూరు చేయాలని హోంమంత్రి అనితకు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో 55 కొత్త అంగన్‌వాడీ భవనాల మంజూరు, 32 అసంపూర్తి నిర్మాణాలను పూర్తిచేయాలని, 69 కేంద్రాలకు ప్రహరీలు నిర్మించాలని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని కోరారు. నసనకోట ఎంజేపీ బాలికల పాఠశాలకు డ్రైనేజీ వ్యవస్థ, శిథిలావస్థకు చేరిన పశువైద్యశాలలు తొలగించి కొత్తవి నిర్మించాలని మంత్రులు సవిత, అచ్చెన్నాయుడును కోరారు.

ప్రజా యోధుడు నల్లకన్నుకు నివాళి

నల్లకన్ను చిత్రపటం వద్ద నినాదాలు చేస్తున్న సీపీఐ నాయకులు, కార్మికులు

ఆజాద్‌నగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జాతీయ సీనియర్ నాయకుడు నల్లకన్ను బుధవారం సాయంత్రం చెన్నైలో తుదిశ్వాస విడిచారు. ఆయన మృతికి సంతాపంగా పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి మాట్లాడుతూ తమిళనాడులో నల్లకన్నును గాంధీగా పిలుస్తున్నారని గుర్తుచేశారు. ఆయన గొప్ప నాయకుడు, స్వాతంత్ర్య సమర యోధుడన్నారు. వ్యవసాయ నేపథ్యం నుంచి వచ్చిన ఆయన చిన్న వయసులోనే స్వాతంత్ర్య, కమ్యూనిస్టు ఉద్యమాల్లో పాలుపంచుకున్నట్లు వెల్లడించారు. రైతులు, కార్మికులు, అణగారిన వర్గాల కోసం అనేక పోరాటాలు చేశారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లికార్జున, శ్రీరాములు, నారాయణస్వామి, లింగమయ్య, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

కమలానగర్ కాదు.. గుంతలనగర్

కమలానగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: అనంత నగరంలోని కమలానగర్‌కు ప్రధాన వాణిజ్య కేంద్రంగా గుర్తింపు ఉంది. శుభకార్యాలు, ఇంటి అవసరాలకు వినియోగించే సామగ్రితో పాటు ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్, అలంకరణ వస్తువులు ఇక్కడి దుకాణాల్లో లభిస్తాయి. భారీ వ్యాపార సముదాయాలున్న ఈ నగర్‌లోని పలు వీధుల రోడ్లు గుంతలమయంగా మారాయి. ఫలితంగా నిత్యం వేలల్లో రాకపోకలు సాగించే వినియోగదారులు, స్థానికులు, వ్యాపారులు అవస్థలు పడుతున్నారు. పలుమార్లు ద్విచక్ర వాహనచోదకులు గుంతల్లో పడి తీవ్రంగా గాయపడిన సంఘటనలు అనేకం ఉన్నాయి. మరోవైపు తాగునీటి పైపులైన్లు, డ్రైనేజీలు, గ్యాస్ కనెక్షన్లు, ఫంక్షన్ల కోసం రోడ్లను తవ్వేసి సక్రమంగా పూడ్చకపోవడంతో గుంతలు పెరిగిపోతున్నాయి. భారీ వాహనాల రాకపోకలతోనూ రోడ్లు అధ్వానంగా మారాయి. ఇకనైనా నగరపాలిక అధికారులు స్పందించి ప్రధాన వాణిజ్య కేంద్రమైన కమలానగర్‌లోని రోడ్లకు మరమ్మతులు చేయించాలని స్థానికులు, వ్యాపారులు, వినియోగదారులు కోరుతున్నారు.

ఈ చిత్రంలో కనిపిస్తున్న రోడ్డుపై గుంత డీసీఎంఎస్ నుంచి రాఘవేంద్ర హోటల్‌కు వచ్చే మార్గంలో ఉంది. రోజూ వందల సంఖ్యలో నగరవాసులు ఈ దారిలో రాకపోకలు సాగిస్తుంటారు. కూరగాయల మార్కెట్‌కు వచ్చే వినియోగదారులు గుంతల దారుల్లో పయనిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇక పోలీసు కన్వెన్షన్ హాలు వద్ద రోడ్డు దారుణంగా తయారైంది. ఆర్ట్స్ కళాశాల నుంచి కమలానగర్‌లోకి వచ్చే వాహనాల రాకపోకలు ఈ రోడ్డుపైనే సాగాల్సి ఉంటుంది. సమీపంలోనే హోటళ్లు, ఫర్నిచర్ దుకాణాలు, ఇతర వ్యాపార సముదాయాలు ఉండటం గమనార్హం.

నగరంలో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటుకు వినతి

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: అనంతపురం నగర పరిసరాల్లో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేయాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కోరారు. ఆయన బుధవారం అసెంబ్లీలో మాట్లాడుతూ ఉపాధి కోసం నగరానికి జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో వస్తున్నారని, ఏటా జనాభా పెరుగుతోందన్నారు. వారికి ఉపాధి అవకాశాలు దొరకడం లేదన్నారు. ఎన్నికల ప్రచారంలో ఉపాధి కల్పించాలని మహిళలు, నిరుద్యోగ యువత అడిగారని ఎమ్మెల్యే గుర్తుచేశారు. నగరంలోని షాపింగ్ మాల్స్, బంగారు దుకాణాల్లో చాలా తక్కువ వేతనాలకు పనిచేస్తున్నారన్నారు. టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేస్తే అందరికీ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అనుబంధంగా చిన్న పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. దీనిపై ఇప్పటికే జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి టీజీ భరత్, చేనేత, జౌళి శాఖ మంత్రి సవితను కలిసి విన్నవించినట్లు ఆయన వెల్లడించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఆత్మకూరు: 9701452321,
ఎస్కే, జేఎన్‌టీయూ: 8008573005
శారదానగర్: 8008573049

సమస్య: సోమనాథ్‌నగర్ వంతెనపై దిమ్మెలు సక్రమంగా అమర్చకపోవడంతో ద్విచక్ర వాహనచోదకులు నడిమివంకలో పడే ప్రమాదం ఉంది. **-జీఎస్ఎన్ ప్రసాద్, స్థానికుడు**

సమాధానం: ఇంజినీరింగ్ సిబ్బందిని పంపించి తగు చర్యలు తీసుకుంటాం.

సమస్య: హౌసింగ్‌బోర్డు నుంచి ఆర్టీఓ కార్యాలయానికి వెళ్లే ప్రధాన మార్గంలో మొదటి క్రాస్‌లో చెత్త మొత్తం రోడ్డుపైనే ఉంది.
- శ్రీనాథ్‌రెడ్డి, స్థానికుడు

సమాధానం: పారిశుద్ధ్య కార్మికులను పంపించి శుభ్రం చేయిస్తాం.

(పై ప్రశ్నలకు నగరపాలక ఈఈ షాకీర్, ఎంహెచ్ఓ నరసింహ సమాధానాలు ఇచ్చారు) – న్యూస్‌టుడే, అశోక్‌నగర్

కార్మికులకు ఆర్థిక చేయూత

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలో జరిగే పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో ముందుండే మీనాక్షమ్మ ఫౌండేషన్ అధినేత రవికాంత్ రమణ పదహారు మంది కార్మికులకు ఒక్కొక్కరికి రూ.లక్ష బ్యాంకులో డిపాజిట్ చేసి పెద్ద మనసు చూపారు. రవికాంత్ రమణ సతీమణి కొప్పల మీనాక్షమ్మ ఏడో వర్ధంతిని బుధవారం స్థానిక అనంత కన్వెన్షన్ భవనంలో నిర్వహించారు. ఆర్డీటీ విశాల ఫెర్రర్, ఆచార్య సుధాకర్‌బాబు, నగర ప్రముఖులు హాజరై మీనాక్షమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవికాంత్ తన వద్ద పనిచేసే 16మంది సహాయకుల (క్యాటరింగ్ కార్మికులు)కు డిపాజిట్ బాండ్లు ఇచ్చి అభినందనలు అందుకున్నారు. ప్రొఫెసర్ సుధాకర్‌బాబు మీనాక్షమ్మ సమ్మిళిత వికాస కేంద్రానికి చెందిన అంధ విద్యార్థినులకు బ్రెయిలీ వర్క్ షీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఘంటసాల కళాభారతి అధ్యక్షుడు ఎస్.సురేశ్‌బాబు ఆధ్వర్యంలో పలువురు గాయకులు భక్తి గీతాలు ఆలపించి ఆకట్టుకున్నారు.

బీటీ రోడ్డు వేస్తున్నారు

జేఎన్‌టీయూ: నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో రామ్‌నరేష్ ఫంక్షన్ హాలు పక్కనున్న రోడ్డు పనులు 4 నెలల క్రితం ప్రారంభించారు. కంకర వేసి వదిలేశారు. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై 'రహదారికి రాలే.. కంకరపై నడవలేక' అనే శీర్షికతో ఈనాడులో 19న కథనం ప్రచురితమైంది. స్పందించిన నగరపాలక అధికారులు బీటీ రోడ్డు పనులు మొదలు పెట్టడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సహకార ఉద్యోగుల సమ్మె విరమణ

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఎన్నో ఏళ్లుగా చేస్తున్న డిమాండ్లలో కొన్నింటిని ప్రభుత్వం ఆమోదించడంతో సమ్మె విరమణ చేశారు. గురువారం నుంచి విధుల్లోకి హాజరుకావాలని నిర్ణయించారు. ఉద్యోగుల జీతాలను 20 శాతం, గ్రాట్యుటీ రూ.2లక్షల నుంచి రూ.4లక్షల వరకు, ఆరోగ్య బీమాను రూ.6లక్షలకు పెంచడానికి హామీ ఇచ్చినట్లు సంఘం నాయకులు తెలిపారు.

ఏఐఎస్ఎఫ్ ఎస్కేయూ కార్యవర్గం నియామకం

ఎస్కేయూ: ఏఐఎస్ఎఫ్ ఎస్కేయూ శాఖ కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. విశ్వవిద్యాలయంలో జరిగిన ఆ విద్యార్థి సంఘం సమావేశంలో అధ్యక్షుడిగా కిరణ్, ప్రధాన కార్యదర్శిగా ఉమామహేష్‌తో పాటు ఏడుగురు ఉపాధ్యక్షులు, 13 మంది కార్యవర్గ సభ్యులు, 23మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.

వయోజనుల అక్షరాస్యతే ధ్యేయం

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: అక్షర ఆంధ్ర కార్యక్రమం ద్వారా వయోజనులను అక్షరాస్యులుగా మార్చడమే ధ్యేయంగా పనిచేయాలని, వారి అభ్యసన సామర్థ్యాలను పెంచాలని మెప్మా పీడీ విశ్వజ్యోతి కోరారు. ఆమె బుధవారం సాయంత్రం నగరంలోని పలు కేంద్రాల్లో సాగుతున్న అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని పరిశీలించారు.

తెరపై ఈనాడు

అనంతపురం(కమలానగర్): గౌరి: **బూకీ,** గాయత్రి: **నవాబ్ కేఫ్,** గౌతమి: **విత్ లవ్,** నీలిమ: **ఆల్ఫా,** త్రివేణి: **కపుల్ ఫ్రెండ్లీ,** ఎస్వీ సినిమా: **ఫంకీ,** శాంతి: **హే బల్వంత్,** సుధా: **మన శంకరవరప్రసాద్.**

కాయగూరల ధరలు

అరవిందనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే, (అనంతపురం పాతూరు మార్కెట్లో ధరలు కిలో రూ.లలో) టమాటాలు 20, రెండోరకం 10, ఉల్లిగడ్డలు 35, రెండో రకం 25, బంగాళాదుంపలు 25, మిరపకాయలు 50, రెండో రకం 40, బెండకాయలు 25, వంకాయలు 10, ముల్లంగి 20, బీట్‌రూట్ 40, బీరకాయలు 40, కాకరకాయలు 40, చోళీకాయలు 30, క్యాప్సికమ్ 35, చిక్కుడుకాయలు 20, అనపకాయలు 40, క్యారెట్ 40, బీన్స్ 40, క్యాబేజీ 40, మునగకాయలు 120, నిమ్మకాయలు (వంద)400, అల్లం 80.

స్వామి సన్నిధిలో...

పాతూరు ఆంజనేయస్వామి ఆలయంలో..

ఉదయం 6.30 గంటలకు సుప్రభాత సేవ ● 7కు నిర్మాల్య సేవ ● 7.30కు పంచామృతాభిషేకం ● 8కు అర్చనలు, పూజలు ● 8.30కు మంగళ హారతులు ● సాయంత్రం 5.30కు దీపారాధన ● 7.30 మంగళ హారతులు ● 8కు ఏకాంతసేవ

-న్యూస్‌టుడే, అనంత సాంస్కృతికం

బ్రాహ్మణ వీధి శ్రీలక్ష్మీనరసింహ బృందావన ఆంజనేయ సన్నిధిలో..

ఉదయం 5.30 గంటలకు నిర్మాల్య సేవ ● 6.15కు గంగాభిషేకం ● 6.30కు పంచామృతాభిషేకం ● 7కు అలంకరణ సేవ ● 7.30కు అర్చనలు, పూజలు ● 8.30కు మంగళ హారతులు ● 9కు మహా నైవేద్య నివేదన ● సా.5కు అర్చనలు, పూజలు ● రాత్రి 7.30కు పల్లకీ సేవ ● 7.45కు స్వస్తి వచనం ● 8కు మంగళ హారతులు

చెరువుకట్ట శిర్డీ సాయి మందిరం..



ఉదయం 6 గంటలకు కాగడా హారతి ● 7కు పంచామృతాభిషేకం ● 8కు మహామంగళ హారతులు ● 12కు మధ్యాహ్న హారతి ● 12.15కు నారాయణ సేవ ● సాయంత్రం 6కు ధూప్ హారతి ● 7కు పల్లకి సేవ ● 8కు ఊంజల్ సేవ ● 8.45కు సేజ్ హారతి.

యజ్ఞంలా జనసేన సభ్యత్వ నమోదు

మాట్లాడుతున్న పసుపులేటి హరిప్రసాద్

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సభ్యత్వ నమోదును యజ్ఞంలా చేపట్టాలని రాష్ట్ర హస్తకళా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్, అనంత పార్లమెంటు సమన్వయకర్త, జనసేన నాయకుడు పసుపులేటి హరిప్రసాద్ సూచించారు. ఆయన బుధవారం ఇక్కడి ఓ కల్యాణ మండపంలో జరిగిన పార్టీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని సభ్యత్వ నమోదును జోరుగా చేయాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ భవానీ రవికుమార్ మాటాడుతూ పార్టీ నిర్మాణం సభ్యత్వ నమోదుపైనే ఆధారపడి ఉందన్నారు. అహుడా ఛైర్మన్ వరుణ్ మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కోరారు. సభ్యత్వ నమోదు చేసుకున్న వారు అనుకోకుండా ప్రమాదాల్లో మరణిస్తే రూ.5లక్షల వరకు బీమా చెల్లిస్తారని గుర్తుచేశారు. సమావేశంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ ఛైర్మన్ రియాజ్, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, పార్టీ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. అనంతరం శింగనమల నియోజకవర్గంలోని పలువురు వైకాపా నాయకులకు జనసేన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: నగర శివారు రాచానపల్లిలో చైన్ స్నాచర్లు హల్‌చల్ చేశారు. కాలనీకి చెందిన వృద్ధురాలు సావిత్రమ్మ ప్రధాన రోడ్డు నుంచి ఇంటికి వెళుతుండగా, స్థానిక సచివాలయం వద్ద వెనుకవైపు నుంచి ద్విచక్ర వాహనంపై వచ్చిన గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ఆమె మెడలో బంగారు గొలుసు తెంపుకొని ఉడాయించారు. చోరీకి గురైన గొలుసు మూడు తులాల బరువుందని బాధితురాలు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

పీఎంశ్రీ పాఠశాలల పరిశీలన

ఎస్కేయూ: కేంద్ర ప్రభుత్వ సహాయ కార్యదర్శి (పీఎంశ్రీ పాఠశాలల పరిశీలకుడు) సచ్చిదానందప్రసాద్ నేతృత్వంలో బృందం రెండు రోజులుగా జిల్లాలో పర్యటిస్తోంది. ఇందులో భాగంగా బుధవారం ఎస్కేయూలోని కేంద్రీయ విద్యాలయం, కురుగుంటలోని పీఎంశ్రీ పాఠశాలలను పరిశీలించింది. ఆయా పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీసింది. కేంద్ర బృందం వెంట డీఈవో ప్రసాద్‌బాబు, ఏపీసీ శైలజ, ఎంఈవో వెంకటస్వామి, ప్రిన్సిపల్ మార్కండేయసూరి తదితరులున్నారు.

అంకుర సంస్థలపై అవగాహన

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: అంకుర సంస్థల స్థాపనపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి కృషి చేస్తున్నామని రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈవో హఫీజ్‌బాషా తెలిపారు. జేఎన్‌టీయూ అనుబంధ ఓటీపీఆర్ఐలో బుధవారం గ్రాండ్ టూరిస్మో 2.0 ఇన్నోవేషన్ కార్యక్రమం జరిగింది. హైదరాబాదుకు చెందిన సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ, అటల్ ఇంక్యుబేషన్ సెంటర్, రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హఫీజ్‌బాషా మాట్లాడుతూ ఇన్నోవేషన్ యాత్ర ద్వారా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో విద్యార్థులతో సమావేశమై స్టార్టప్‌ల ఏర్పాటుకు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఓటీపీఆర్ఐ డైరెక్టర్ సుబ్బారెడ్డి, ఇంక్యుబేషన్ కేంద్రం ప్రతినిధులు కస్తూరి మహాసాదిక్, బాల, ప్రశాంత్, జెరూష మనోవా, తేజస్విణి తదితరులు పాల్గొన్నారు.

'ప్రాధాన్య అంశాలపై నిర్లక్ష్యాన్ని ఉపేక్షించం'

మాట్లాడుతున్న కమిషనరు జశ్వంత్‌రావు

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఉద్యోగులతో చేయిస్తున్న ప్రధాన పనుల్లో నిర్లక్ష్యం చూపితే ఎట్టి పరిస్థితిలో సహించమని నగరపాలక కమిషనరు జశ్వంత్‌రావు హెచ్చరించారు. బుధవారం నగరపాలక కౌన్సిల్ హాల్‌లో ఆయన ప్రణాళిక కార్యదర్శులతో సమావేశమై పలు సూచనలు చేశారు. నగరంలో సుమారు 4వేల వరకు బీపీఎస్, ఎల్ఆర్ఎస్ పరిధి భవనాలు, స్థలాలు ఉన్నాయని, ఆ లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఇప్పటివరకు 950 దరఖాస్తులే వచ్చాయని, పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ సర్వేలను సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. అనంతరం పట్టణ ప్రణాళిక సాంకేతిక అధికారుల సంఘం డైరీని కమిషనరు విడుదల చేశారు. పట్టణ ప్రణాళిక టీపీఎస్ దుర్గాంజలి, టీపీఓ ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

వందశాతం పన్నులు వసూలు చేయండి: నగరంలో ఇళ్ల, ఖాళీ జాగాలు, నీటి పన్నులు వందశాతం వసూళ్లు చేయాలని కమిషనరు జశ్వంత్‌రావు సూచించారు. ఆయన తన ఛాంబర్లో రెవెన్యూ, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు.

తాకట్టు బంగారం ఇవ్వకుండా బెదిరింపులు

మోసం చేసిన దంపతులపై కేసు నమోదు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: బ్యాంకులో తాకట్టు పెట్టుకునేందుకు ఇచ్చిన బంగారాన్ని తిరిగి ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడిన దంపతులపై గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. వివరాలు.. కక్కలపల్లి పంచాయతీ లక్ష్మీప్రియానగర్‌కు చెందిన డి.వెంకటనాయుడు, శ్రీసత్యసాయి జిల్లా గాండ్లపెంట మండలం కత్తివారిపల్లి గ్రామస్థుడు పాల్యం రామాంజులరెడ్డి స్నేహితులు. వీరిద్దరూ కలిసి స్థిరాస్తి వ్యాపారం చేస్తుండేవారు. 2022 జూన్‌లో వెంకట నాయుడు వ్యాపారానికి డబ్బులు అవసరమవడంతో తన వద్దనున్న 230 తులాల (2.30 కిలోలు) బంగారు నగలు బ్యాంకులో తాకట్టు పెట్టి రుణం తీసుకోవాలనుకున్నాడు. బ్యాంకు నిబంధనల మేరకు ఒక్కో ఖాతాపై రూ.25 లక్షలే రుణం మంజూరు చేస్తామనడంతో మరో కరి బ్యాంకు ఖాతా అవసరమైంది. ఈక్రమంలో సప్తగిరి సర్కిల్ వద్దనున్న యాక్సిక్ బ్యాంక్‌లో వెంకటనాయుడు తన పేరుపైన 80 తులాలు, భార్య వరలక్ష్మి తరఫున 80తులాలు, వ్యాపార భాగస్వామి రామాంజులరెడ్డి పేరుమీద 70 తులాలు తనఖా పెట్టి రూ.కోటి వరకు రుణం తీసుకున్నారు. ఏడాది తర్వాత రామాంజులరెడ్డి తన అవసర నిమిత్తం అదే బ్యాంకులో రుణం తీసుకోవాలనుకున్నాడు. ప్రస్తుతమున్న అప్పు తీరిస్తే కొత్త రుణం ఇస్తామని బ్యాంకు అధికారులు చెప్పారు. అతడు వెంకటనాయుడు వద్దకు వెళ్లి తన పేరుపైనున్న నగలను విడిపించి మీకిచ్చి, తన బంగారాన్ని తనఖా పెట్టి డబ్బు తీసుకుంటానని కోరాడు. నమ్మిన వెంకటనాయుడు రామాంజులరెడ్డికి ఆర్టీజీఎస్ ద్వారా రూ.24,18,060లు డబ్బులు బదిలీ చేశాడు. బంగారాన్ని విడిపించిన రామాంజులరెడ్డి దాన్ని నాయుడికి ఇవ్వకుండా, తన భార్య పేరుపై ఐసీఐసీఐ బ్యాంకులో తాకట్టు పెట్టి డబ్బులు తీసుకున్నాడు. నెలలు గడుస్తున్నా నగలు వెనక్కి ఇవ్వకపోవడంతో బాధితుడు తన భార్యతో కలిసి రామాంజులరెడ్డిని బంగారం ఇవ్వాలని అడిగితే బెదిరింపులకు పాల్పడ్డారు. మళ్లీ అడిగితే అంతుచూస్తామని హెచ్చరించాడు. దీంతో బాధితులు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా నిందితులు రామాంజులరెడ్డి, రాజేశ్వరి దంపతులపై కేసు నమోదు చేశారు.

'నగర సమస్యలను గాలికొదిలేశారు'

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: నగరంలో నెలకొన్న అనేక సమస్యలను కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులు గాలికొదిలేసి మళ్లింపు రాజకీయాలు చేస్తున్నారని మేయర్ వసీం విమర్శించారు. ఆయన బుధవారం తన ఛాంబర్లో పలువురు కార్పొరేటర్లతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. కూటమి సర్కారు అధికారం చేపట్టిన 20 నెలల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా మారిందన్నారు. పట్టణ ప్రణాళిక విభాగం పీకల్లోతు అవినీతిలో కూరుకుపోయినా ఎలాంటి చర్యలు లేవని ఆరోపించారు. గతేడాదిగా నగరంలోని సమస్యలను కమిషనర్లు, కలెక్టర్ల దృష్టికి తెచ్చినా, అధికార పార్టీ నేతలకు భయపడి పరిష్కరించలేదన్నారు. తమ పాలకవర్గం ఆమోదించిన పనులకు కూటమి సర్కారు ప్రజాప్రతినిధులు ఫొటోలు వేయించుకొని శిలాఫలాకాలు ఆవిష్కరిస్తున్నారే తప్ప, పనులు జరగడం లేదన్నారు. ప్రతి మూడో శనివారం స్వచ్ఛత పేరుతో ఫొటోలు దిగుతున్నారే తప్ప ఎక్కడా శుభ్రత కనిపించడం లేదన్నారు.

'వేతనాలు ఇవ్వకుంటే ఎలా బతకాలి?'


నిరసన తెలుపుతున్న ఆందోళనకారులు

అనంత నగరపాలక: నగరపాలక నిర్లక్ష్యంతో చిరుద్యోగులకు ఐదు నెలలుగా వేతనాలు లేవని, వారి కుటుంబాలు ఎలా బతకాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్‌గౌడ్ ప్రశ్నించారు. బుధవారం నగరపాలక ప్రాంగణంలో ఆయన నిరసన తెలిపి మాట్లాడారు. నగరపాలక పరిధిలో పనిచేస్తున్న పాఠశాలల స్వీపర్లు, వాచ్‌మెన్లకు ఐదు నెలల వేతనాల బకాయి పెట్టడం తగదన్నారు. నెలకు రూ.4వేలు ఇస్తారని, రోజూ రెండు గంటలు పనిచేయాల్సి ఉన్నా ఏదో ఓ కారణం చెప్పి రోజంతా ఊడిగం చేయిస్తున్నారని ఆరోపించారు. ఇదేమిటని ప్రశ్నించిన వారిని ప్రధానోపాధ్యాయులు తొలగిస్తామంటూ బెదిరించడం తగదన్నారు. అనంతరం కమిషనరు జశ్వంత్‌రావుకు వినతిపత్రం సమర్పించారు. ఆయన వెంట ఏఐటీయూసీ నాయకులు వేణుగోపాల్, శివకృష్ణ, రఫీ తదితరులున్నారు.

పాతబోర్లకు జోరుగా మరమ్మతులు

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా బోర్లకు మరమ్మతులు చేయిస్తున్నట్లు అనంతపురం గ్రామీణ మండలం చిన్నంపల్లి సర్పంచి శివశంకర్ తెలిపారు. చిన్నంపల్లిలో బుధవారం ఆయన దగ్గరుండి బోర్లు బాగు చేయించారు. వాటిల్లో నీరు సమృద్ధిగా ఉందని, చాలాకాలంగా వాడకపోవడంతో పాత పైపులన్నీ పాడయ్యాయని, వాటి స్థానంలో కొత్తవి బిగించడంతో పాటు ఇతర పరికరాలు అమర్చుతున్నట్లు సర్పంచి తెలిపారు. పంచాయతీలోని అన్ని బోర్లను బాగు చేయించి గ్రామస్థుల దాహార్తి తీర్చేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు పంచాయతీ కార్యదర్శి చరణ్, ఆర్‌డబ్ల్యూఎస్ వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డి వెల్లడించారు.

CHANGE OF NAME

I am Ramesh Babu Tabzul (old name) S/o T.Gopalaiah, R/o D.No : 2-114, Hampapuram (V), Rapthadu (M), Anantapur (D), changing my name from **RAMESH BABU TABZUL** (old name) to **THABJUL RAMESH** (New Name). Hence forth, I am being called as **Thabjul Ramesh** for all purposes.

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE :: ANANTAPURAMU
O.S. No. 523/2020

Between :
G.Sreenivasulu ... **Plaintiff**
AND
K.Ashok Kumar ... **Defendant**

Notice to the Defendant:
K.Ashok Kumar S/o B.Sreeramulu, R/o D. No. 6-332-C3, Kovur Nagar, Anantapuramu Dist.
Sir,
Whereas the Plaintiff Filed the above Suit for recovery of money against you, you are hereby directed to appear in person or by pleader duly instructed before the Hon'ble Court on 12.3.2026 at 10-30 a.m., to show cause against the case, failing which the said matter will be heard and determined by exparte.
// By Court Order //

N.Jayaram,
Advocate for the Plaintiff

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్: అనంతపురము
I.A. No: 21/2025 in DRA. No. 128/2025

Between :-
M/s Margadarsi Chit Fund Pvt. Ltd., Ananthapuramu. **... Disputant**
V/s
M/s Shreepada Enterprises Rep by P.Dhanunjaya & Others **... Opponents**

అపోనెంట్ 06 కి నోటీసు

Opp No. 06: V.Rama Krishna Reddy, S/o V.Sreenivasa Reddy, Drip Irrigation Pipes & MFG Whole Sale Business, Upparapalli (V), Anantapur, R/o Flat No: 402, 4th Floor, S Bags Vijay Vihar Apartment, Adharsh Nagar, Ananthapuramu..
డిస్ప్యూటెంట్ డిస్ప్యూట్ బాకీ మొత్తము **Rs. 55,49,360/-** లు రాబట్టుకొనుటకు గాను మీపై దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో "06" అపోనెంట్ అయిన మీరు **04-03-2026**వ తేదీన హాజరు అగుటకు గాను వాయిదా ఉన్నది. పై దినం ఉదయం 11.00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, O/o ది జిల్లా రిజిస్ట్రార్, డి.నెం- 6-3-134, 1వ అంతస్తు, రాంనగర్, అనంతపురం వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోనంతట డిస్ప్యూట్ మీ పరోక్షమున తీర్మానించబడును.

By Order of Deputy Registrar of Chits
O/o District Registrar,
Registration and Stamps Dept,
D.No. 6-3-134, 1st Floor,
Ram Nagar, Ananthapuramu.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్: అనంతపురము
I.A. No: 12/2025 IN DRA. No. 126/2025

Between :-
M/s Margadarsi Chit Fund Pvt. Ltd., Ananthapuramu. **... Disputant**
V/s
P.Shiva Chaitanya & Others **... Opponents**

అపోనెంట్ 02 కి నోటీసు

Opp No. 02: G.Rama Mohan, S/o G.Venkata Ramappa, Prop: Suryadeva Enterprises, D.No. 4-1-124-A, Upstairs 6th Road, Ananthapuramu. R/o: D.No. 6-2-423-5 Near Narayana School, Kovur Nagar, Ananthapuramu.
డిస్ప్యూటెంట్ డిస్ప్యూట్ బాకీ మొత్తము **Rs. 3,50,158/-** లు రాబట్టుకొనుటకు గాను మీపై దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో "02" అపోనెంట్ అయిన మీరు **04-03-2026**వ తేదీన హాజరు అగుటకు గాను వాయిదా ఉన్నది. పై దినం ఉదయం 11.00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, O/o ది జిల్లా రిజిస్ట్రార్, డి.నెం- 6-3-134, 1వ అంతస్తు, రాంనగర్, అనంతపురం వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోనంతట డిస్ప్యూట్ మీ పరోక్షమున తీర్మానించబడును.

By Order of Deputy Registrar of Chits
O/o District Registrar,
Registration and Stamps Dept,
D.No. 6-3-134, 1st Floor,
Ram Nagar, Ananthapuramu.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్: అనంతపురము
I.A. No: 10/2025 IN DRA. No. 125/2025

Between :-
M/s Margadarsi Chit Fund Pvt. Ltd., Ananthapuramu. **... Disputan**
V/s
P.Dhanunjaya & Others **... Opponents**

అపోనెంట్ 03 కి నోటీసు

Opp No. 03: V.Rama Krishna Reddy, S/o V.Sreenivasa Reddy, Prop: Drip Irrigation Pipes & MFG Whole Sale Business, Upparapalli (V), Anantapur (D), R/o:202, 5th Floor, VR Enclave, Maruthi Nagar, 2nd Cross, Ananthapuramu - 515001.
డిస్ప్యూటెంట్ డిస్ప్యూట్ బాకీ మొత్తము **Rs. 3,00,834/-** లు రాబట్టుకొనుటకు గాను మీపై దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో "03" అపోనెంట్ అయిన మీరు **04-03-2026**వ తేదీన హాజరు అగుటకు గాను వాయిదా ఉన్నది. పై దినం ఉదయం 11.00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, O/o ది జిల్లా రిజిస్ట్రార్, డి.నెం- 6-3-134, 1వ అంతస్తు, రాంనగర్, అనంతపురం వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోనంతట డిస్ప్యూట్ మీ పరోక్షమున తీర్మానించబడును.

By Order of Deputy Registrar of Chits
O/o District Registrar,
Registration and Stamps Dept,
D.No. 6-3-134, 1st Floor,
Ram Nagar, Ananthapuramu.

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE, ANANTHAPURAMU.
E.P. No: 84/2024 in O.S.No: 220/2017

Between:
Ellindala Subbi Reddy S/o E.Chinna Kullayappa, R/at Narasanayanikunta (V), Anantapuramu Rural (M) & District **... Petitioner/ D.Hr.**
V/S
Makaraju Susanthi Lakshmi @ M.Susantha Lakshmi W/o Late V.Adinarayana Rao, Pensioner, D.No. 1-2-519, 2nd line, Gourav Garden, R.K.Nagar, (Santhi Nagar), Anantapuramu. **...Respondent/ J.Dr.**

వేలం ప్రకటన

అర్జీదారుడు ఇ.పి. మొత్తమును రాబట్టుటకు J.Drకు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని పై తెలిపిన కోర్టులో వేలమునకు తెచ్చియున్నారు. వేలములో పాల్గొనదలచినవారు **17-03-2026**వ తేది ఉదయం 10.30 గం॥లకు పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును.

SCHEDULE

Property is situated within RD and SRD of Anantapuramu within Anantapuramu Municipal Corporation limits situated in Gourav Gardens, 4th Road extension.
Ward No: Old-1, New-1, Present -1, **S.No:** 124/2, **A.C:** 13-34 Paiki **A C:** 4-64 Paiki **A.C:** 0.02.75, **Plot No:** 35, **D.No.**1-2-519
BOUNDARIES :- East: Plot No.46 belongs to N.Rajeswari, **West:** 30 Feet Road, **North:** Plot No.36, **South:** Plot No.34. **Measurements :- East-West:-** 40 Ft. or 12.20 Mtrs, **North-South:** 30 Ft. or 9.15 Mtrs Including RCC Building house. **East-West:-** 40 Ft. **North-South:** 30 Ft. = 1200 Sq. Fts including electrical fittings and meter.
D.Hr Value Rs. 30,00,000/-
అమీన వ్యాల్యు రూ. 50,00,000/-
Marker Value Rs. 41,86,400/-
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

N.P.Srenivasulu, Advocate
Ananthapuramu, Cell: 9440753607

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE, ANANTHAPURAMU.
E.P. No: 85/2019 in O.S.No: 362/2006

Between:
M/s. Chalapathi Chit Fund (P) Ltd., Anantapuramu, Rep. by its Manager/ Foreman. **...Petitioner/ D.Hr**
V/s
1. Sapare Muralidhar Rao, S/o S.Govinda Rajulu, R/at. H.No.12/2-784, Ashok Nagar, Anantapur (P&Dt).
2. Kanta Murali, S/o K.Channamaiah, R/at. H.No. 1/78-A, Narayanapuram (V), Anantapur Rural Mandal,
3. Gowribidanur Kamachanaba Prasad, S/o G.C.N.Subbarayappa, R/at. H.No. 23/358, Galam Street, Anantapur (P&Dt).
4. Noorjahan Manzil Shamshuddin, S/o K.V.Usman Hajee, R/at. Flat No.108, Chandrapriya Towers, Near Railway Station, Anantapur (P&Dt).
5. Dasari Ravindra, S/o. D.C.Kondanna, R/at. H.No. 4/62, Boya Street, B.K. Samudram (P&M), Anantapur (Dt).
6. Vaidya Ashik Kumar, S/o V.Mahadev, W/as. Civil Asst., Surgeon, Govt. General Hospital, Anantapur.
7. G.K.Lakshmi Devi, W/o G.K.Prasad, R/at. H.No. 23/358, Galam Street, Old Town, Anantapur **.... Respondents/J.Drs**

వేలం ప్రకటన

అర్జీదారుడు E.P. మొత్తమును రాబట్టుటకు 1వ J.Drకు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని పై తెలిపిన కోర్టులో వేలమునకు తెచ్చియున్నారు. వేలములో పాల్గొనదలచినవారు **12-03-2026**వ తేది ఉదయం 10.30 గం॥లకు పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును.

SCHEDULE

House situated within the R.D, S.R.D. of Anantapuramu, Ananthapuramu Town, Ashok Nagar, House No. 12/2/17, Ward: 12, Survey No. 288/1. and bounded by **Ward No:** 12, **D.No:** 12/2/17, **Bounded by: East:** Plot belongs to V.Viswanathappa, **West:** Road, **North:** House belongs to E.Bala Narayana D.No. 12/2/16, **South:** House No. 12/2/18 (Sy No. 288/1, in Plot 2). The above said property belongs to J.Dr No.1 of Mr. S.Muralidhara Rao
అమీన వ్యాల్యు రూ. 40,00,000/-
డి.హెచ్.ఆర్. వ్యాల్యు రూ. 40,00.000/-
మార్కెట్ వ్యాల్యు రూ. 27,99,002/-
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

B.Rajasekhar, Advocate,
Ananthapuramu. Cell: 9440289779

తృతీయ వర్ధంతి

మా ఉన్నతి కొరకు అహర్నిశలు శ్రమించి అందరికీ ఆదర్శంగా, మాకు మార్గదర్శకంగా నిలిచిన మీరు మా నుండి దూరమై 3 సం॥ గడిచినను... మీ జ్ఞాపకాలను నేటికీ మరువలేకున్నాం. మీ పవిత్రాత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ గంగరాజు రాజశేఖర్ గౌడ్ గారు
S.A.P.S, Z.P. హైస్కూల్, పాత కడప.
జననం : 15.06.1963 మరణం : 26.02.2023

భార్య : మధురవాణి
రిటైర్డ్ లెక్చరర్, BRAG, చిన్నచౌక్

కుమారుడు : సుధీష్ గౌడ్, కోడలు : అనూష
మనుమడు : లిషాన్ గౌడ్
కుమార్తె : లేఖ్య గౌడ్ అల్లుడు : దినేష్ మరియు కుటుంబసభ్యులు

(c) eenadu

కన్నేశారు.. దున్నేశారు!

పొలంగా మారిన గ్రామనత్తం

ఇది చౌడేపల్లె మండలంలోని సర్వే నంబరు 372/1 నందు 1.02 ఎకరాలున్న చిన్నయల్లకుంట్ల గ్రామ నత్తం. అదేంటి ప్రభుత్వ స్థలంలో సేద్యం చేస్తున్న ఆనవాళ్లున్నాయే అనుకుంటున్నారా..? నిజమేనండి.. రూ.కోట్లు విలువైన ఈ స్థలంపై కబ్జాదారుల కన్ను పడింది. అంతే ఆక్రమించి దర్జాగా మామిడి చెట్లు నాటడానికి డ్రిప్పు పైపులు కూడా సిద్ధం చేశారు. అధికారులు స్పందించేలోపు ఇక్కడ మామిడి తోట కూడా సిద్ధమై ఆక్రమార్కులకు ఫలాలనిస్తుంది.

● ఒక వైపు స్వామిత్వ సర్వే పేరుతో పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు వేగవంతంగా గ్రామ కంఠాలు, ఖాళీ స్థలాలను గుర్తించి కాపాడాలని కూటమి ప్రభుత్వం కచ్చితమైన ఆదేశాలు జారీ చేస్తోంది. క్షేత్రస్థాయిలో ప్రభుత్వాధ్యయానికి తగిన చర్యలు తీసుకోలేదనడానికి ఈ స్థలమే నిదర్శనం.

● తిరుపతి-పుంగనూరు ప్రధాన రహదారికి దక్షిణం వైపు సుమారు వంద మీటర్ల దూరంలో ఉన్న ఈ భూమి ధర కోట్లలో పలుకుతుంది. అధికారులు వాటి రక్షణపై దృష్టి సారించడం లేదు. ఇదే అదనుగా కొందరు ఆక్రమార్కులు కన్నేశారు. సాగుకు అనువుగా మార్చారు. మామిడి చెట్లు నాటడానికి గుంతలు తీసి ఏకంగా డ్రిప్ పరికరాలు అమర్చారు. నిత్యం అధికారులు తిరిగే ప్రధాన రహదారి పక్కనే ఆక్రమణ జరుగుతున్నా రక్షించలేకపోవడం గమనార్హం.

దస్త్రాల్లో ఏముందంటే..

● ప్రభుత్వ దస్త్రాలను పరిశీలిస్తే ఫిబ్రవరి 24, 2026 వరకు ఆన్‌లైన్‌లోని అడంగల్‌లో భూమి వివరణ గయాలని, అనుభవదారుని స్థానంలో పొరంబోకని, స్కెచ్‌లో చిన్నయల్లకుంట్ల గ్రామ నత్తమని నమోదైంది. ఈ విషయాన్ని తహసీల్దారు పార్వతి దృష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వెంటనే పరిశీలించి ఆక్రమణకు అడ్డుకట్ట వేస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, చౌడేపల్లె

ఉద్యాన పంటలతో ఆదాయం : కలెక్టర్

లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో పరికరాలను పరిశీలిస్తున్న కలెక్టర్

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: రైతులు మంచి ఆదాయాన్ని ఇచ్చే ఉద్యాన పంటల వైపు మొగ్గు చూపాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ సూచించారు. బుధవారం లక్కిరెడ్డిపల్లె మండలంలో ఆయన సుడిగాలి పర్యటన చేపట్టారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, సీసీరోడ్డు పనులు, సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అప్పకొండయ్యగారిపల్లెలో ఓ రైతు మామిడి తోటలో జరిగిన ఉపాధి హామీ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. భూగర్భ జలాలు పెంపొందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని నీటి యాజమాన్య సంస్థ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. దిన్నెపాడు కోమటివారిపల్లె, రామాపురం వంక వాటర్‌షెడ్ పనులను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల ఎత్తు, బరువును స్వయంగా పరిశీలించి రిజిస్టర్‌లో నమోదు చేసిన వివరాలను సరిచూశారు. కార్యక్రమంలో డ్వామా పీడీ వెంకటరత్నం, ఐసీడీఎస్ పీడీ హైమావతి, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు మదన్‌మోహన్, ఏపీడీ లక్ష్మీనరసయ్య, ఏఎంసీ ఛైర్మన్ షమీనాయక్, తహసీల్దారు క్రాంతికుమార్, ఎంపీడీవో రెడ్డెయ్య తదితరులు పాల్గొన్నారు.

తాగేది.. కాలవకూట విషం

☛ మురుగులోనే తాగునీటి గొట్టాలు ☛ కలుషితం కాకముందే మేల్కొండి

పురపాలిక	జనాభా (లక్షల్లో)	తాగునీటి పైపులైన్లు(కి.మీ.)
మదనపల్లె	2.00	232
రాయచోటి	1.30	124
పుంగనూరు	0.63	150

'ప్రాణాలను లిప్తపాటులో హరించే కాలకూట విషం గురించి మీరు వినే ఉంటారు.. కానీ కాలవ కూట విషం గురించి ఎప్పుడైనా విన్నారా.. ఇది మనిషిని అనారోగ్యం పాలు చేసి క్రమక్రమంగా మృత్యువాత పడేలా చేస్తోంది. పట్టణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు పురపాలక సంఘాలు తాగునీటి సరఫరా చేస్తున్న తాగునీటి ఉదంతం ఇది. గొట్టపు మార్గాలన్నీ కాలువల్లో ఉండటంతో లీకేజీ అయి ఏ మాత్రం లీకయినా కాలువల్లో పారే విషమంతా పైపుల్లో చేరి నేరుగా జనం గొంతులో గరళంగా మారనుంది. శ్రీకాకుళంలో కలుషిత నీటితో అతిసారం ప్రబలి నలుగురు మృత్యువాత పడిన నేపథ్యంలో జిల్లాలో పరిస్థితిపై ఈ ప్రత్యేక కథనం.
- న్యూస్‌టుడే, మదనపల్లె పట్టణం, పుంగనూరు, రాయచోటి

● పురపాలక సంఘాల్లో తాగునీటి సరఫరాలో అశ్రద్ధ అక్కడ నివసించే ప్రజలకు ప్రాణాంతకంగా మారుతోంది. ఎప్పుడో పాతికేళ్ల క్రితం వేసిన పైపులైన్ల ద్వారా నేటికీ నీటిని సరఫరా చేస్తుండగా లీకేజీలతో తాగునీరు కలుషితం అవుతోంది. ప్రధానంగా మురుగు కాలువల్లో ఉన్న పైపులైనును సురక్షితంగా ఉంచడంపై పాలకులు దృష్టి సారించడం లేదు. జిల్లాలోని మదనపల్లె, రాయచోటి, పుంగనూరులలో పురపాలక సంఘాలున్నాయి. ఇక్కడ తాగునీటి సరఫరాను పరిశీలిస్తే సురక్షిత చర్యలు ఏమాత్రం కన్పించడం లేదు.

పట్టణాల్లో పరిస్థితి ఇది

■ మదనపల్లె పట్టణంలో పైపులైన్ల నాణ్యత లోపం వల్ల రోజూ ఎక్కడో ఒకచోట లీకేజీ సమస్య ఉత్పన్నం అవుతోంది. పైపులు శిథిలమై పగిలిపోవడం పరిపాటైంది. వారం రోజులు క్రితం ఎస్బీఐ కాలనీలో పైపులైను పగిలి నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

■ అప్పారావుతోట అవంతి థియేటర్‌కు వెళ్లే దారి మలుపులో కాలువ పక్కనే ఉన్న పైపులైను లీకవుతోంది. బెంగళూరు రోడ్డు వేంపల్లె వాటర్ వర్క్స్ నుంచి 8 కి.మీ. పైపులైను ద్వారా నీటిని సరఫరా చేస్తుండగా, తరుచూ ఇక్కడ పైపులు లీకవుతున్నాయి.

■ గౌతమినగర్‌లో మురుగు కాలువలోనే పైపులైను ఏర్పాటు చేశారు. పీఅండ్‌టీ కాలనీలో పైపులైన్లు నాణ్యత లేకపోవడంతో పగిలిపోవడం, లీకేజీలు సర్వసాధరణంగా మారాయి.

మదనపల్లె : గౌతమినగర్‌లో ఇలా

■ రాయచోటి పట్టణంలో మాండవ్య నదిలోకి పట్టణంలోని మురుగు చేరుతోంది. నదికి ఇరువైపులా తాగునీటి పైపులైన్లు మురుగులోనే ఉండటంతో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. కొత్తపల్లె, జోసినగర్‌లో పైపులైన్లు లీకవుతున్నాయి.

■ పుంగనూరు పట్టణంలో బోర్ల వద్ద పైపులైన్లు కారుతున్నాయి. రామసముద్రం రోడ్డు పుంగమ్మ చెరువులో పైపులైను ఏర్పాటు చేశారు. దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉంది.

గొట్టపు మార్గాలను మార్చాల్సిందే

మురుగు కాలువల్లో పైపులుండడం ప్రమాదకరమే. తాగునీరు కలుషితం కాకుండా ముందుజాగ్రత్తగా మదనపల్లెలో 16 డ్రైన్ క్రాసింగ్‌లను గుర్తించాం. పైపులైను మార్పు చేశాం. ఇంకా చేయాలి. ప్రజలకు అందించే ముందు తాగునీటి పరీక్షలు చేయిస్తున్నాం. లీకేజీలను ఎప్పటికప్పుడు అరికడుతున్నాం. - శ్రావణి, డీఈఈ, మదనపల్లె పురపాలిక

వైద్య సిబ్బంది నిర్లక్ష్యంపై డయల్ 1100

వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉన్నతాధికారులకు నేరుగా ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నంబరు 1100ను ప్రభుత్వం తీసుకువచ్చింది. ఇది 24 గంటలు పనిచేస్తుంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణ, సిబ్బంది అనుచిత ప్రవర్తన, జనన, మరణాల నమోదు, కుటుంబ ఆరోగ్య సర్వీసులు, వ్యాధి నిరోధక టీకాలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు వంటి వాటిలో నిర్లక్ష్యం గుర్తిస్తూ ఫిర్యాదు చేయవచ్చు. ప్రభుత్వ పథకాల సమాచారం కోసం వినియోగించవచ్చు.
- న్యూస్‌టుడే, గాలివీడు

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు పది గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. మంగళవారం శ్రీవారిని 74,902 మంది భక్తులు దర్శించుకోగా రూ.4.05 కోట్ల హుండీ కానుకలు లభించాయి. శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద బుధవారం భక్తులకు 8 వేల సర్వ దర్శన టోకెన్లు జారీ చేశారు.

193 మందికి తితిదే ప్రాణదానం

తిరుపతి, న్యూస్‌టుడే: స్విమ్స్ - తితిదే ప్రాణదాన పథకం కింద ఉచిత శస్త్రచికిత్సలకు 193 మంది పేద రోగులను ఎంపిక చేశారు. బుధవారం ప్రాణదాన కమిటీ సమావేశం స్విమ్స్ సంచాలకులు డా.ఆర్‌వీ కుమార్ అధ్యక్షతన జరిగింది. కార్డియోథొరాసిక్ 14, కార్డియాలజీ 2, జనరల్ సర్జరీ 5, మెడిసిన్ 16, నెఫ్రాలజీ 63, న్యూరాలజీ 18, న్యూరోసర్జరీ 35, గైనకాలజీ 4, రేడియేషన్ ఆంకాలజీ 3, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ 29, ఈఎన్‌టీ, మెడికల్ ఆంకాలజీ, సర్జికల్ ఆంకాలజీ, యూరాలజీలో ఒకరు చొప్పున ఎంపికయ్యారు. వైద్యులు రామ్, కోటిరెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, రామ్మూర్తి, డా.కుసుమకుమారి, సుబ్బలక్ష్మమ్మ, డా.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నేడు స్విమ్స్ వార్షికోత్సవం

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: స్విమ్స్ 33వ వార్షికోత్సవం గురువారం స్థానిక మహతి ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు ఎంఎస్ డా.రామ్ తెలిపారు. విశిష్ట అతిథులుగా తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు డాక్టర్ శరత్, వీరబ్రహ్మంతోపాటు ధర్మకర్తల మండలి సభ్యులు, స్విమ్స్ సంచాలకులు డా.ఆర్‌వీ కుమార్ హాజరవుతారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన వైద్యులు, సిబ్బందికి ఈ సందర్భంగా అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్లు వెల్లడించారు.

సైకిల్ సవారీ.. పోటీల్లో జయభేరి

☛ సత్తా చాటిన బుడతలు ☛ రాష్ట్రస్థాయికి ఎంపిక

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: ఆట ఏదైనా సరే.. తామే ముందుంటామని నిరూపిస్తున్నారు ఈ విద్యార్థులు... మదనపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి సైక్లింగ్ పోటీల్లో సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు రయ్‌రయ్ మంటూ ఎంపికయ్యారు. శాప్ లీగ్ పోటీల్లో భాగంగా పలువురు అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చి సైక్లింగ్‌లో మొదటి స్థానంలో నిలిచారు. ఇక్కడ విజయం సాధించిన విద్యార్థులు ఈ నెల 28, మార్చి 1వ తేదీల్లో విజయవాడలో జరిగే పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికై అందరి చేత ప్రశంసలు అందుకుంటున్నారు.

జయకేతనమే లక్ష్యం

6వ తరగతి నుంచీ పాఠశాలకు సైకిల్‌పైనే వెళ్తున్నాను. రోజూ మూడు కిలోమీటర్ల దూరం సైకిల్‌పై వెళ్లడం వల్ల పట్టు సాధించాను. సైక్లింగ్ పోటీల్లో పాల్గొనడం సంతోషంగా ఉంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో పోటీలకు వెళ్లాను. అక్కడ ప్రతిభ చూపడం వల్ల జిల్లా జట్టుకు ఎంపికయ్యాను. విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపాలన్నదే లక్ష్యంతో అడుగులు వేస్తున్నా. - పుర్ణేంద్, 8వ తరగతి

ఇష్టంతోనే విజయ తీరం

సైకిల్ తొక్కడమంటే ఉన్న ఇష్టమే విజయం తెచ్చి పెట్టింది. అమ్మా, నాన్న ఇద్దరు విధులకు వెళ్లడం వల్ల రోజూ పాఠశాలకు సైకిల్‌పై వెళ్తాను. రోజూ సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్యంగా ఉండడంతో పాటు పోటీల్లో గెలిచేలా చేసింది. పాఠశాలలో నాలాంటి వారిని గుర్తించి మెలకువలు నేర్పించారు. దీంతో జిల్లా జట్టులో స్థానం సంపాదించాను. రాష్ట్ర స్థాయిలో సత్తా చాటేందుకు రోజూ శిక్షణతో కసరత్తు చేస్తున్నా. రాష్ట్రస్థాయిలో సత్తా చాటుతా. - జ్యోతీష్, 9వ తరగతి, విజయభారతి పాఠశాల, మదనపల్లె

శిక్షణతోనే రాణింపు

పాఠశాలలో డైరెక్టర్లు, ప్రిన్సిపల్ ప్రోత్సాహంతో వ్యాయామోపాధ్యాయుడు సైక్లింగ్‌పై శిక్షణ ఇచ్చారు. ఆ శిక్షణనే జిల్లా స్థాయి పోటీల్లో విజయం సాధించేందుకు సాయమైంది. సాయంత్రం ప్రత్యేకంగా కొంత సమయం కేటాయించుకోవడం వల్ల జిల్లా జట్టుకు ఎంపికై సత్తా చాటాను. త్వరలో విజయవాడలో జరిగే పోటీల్లో సత్తా చాటి పాఠశాలకు, జిల్లాకు పేరు తీసుకొస్తాను.
- శరణ్య, 8వ తరగతి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్

మహిళాభ్యున్నతికే కుటుంబ ఆర్థిక సర్వే

కంభంవారిపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళా సంఘ సభ్యులను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాకుండా, ఆరోగ్య పరంగానూ ప్రత్యేక దృష్టి పెట్టింది. మహిళల ఆర్థికాభివృద్ధి విషయంలో మరో అడుగు ముందుకు వేసి ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త తయారవ్వాలనే లక్ష్యంతో అడుగులు వేస్తోంది. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందుగానే 2026-27 ఆర్థిక సంవత్సరానికి మహిళా సభ్యుల కుటుంబ ఆర్థిక సర్వే చేపట్టింది. ఈ సర్వే ఆధారంగా వచ్చే ఏడాది మహిళాభివృద్ధికి అవసరమైన జీవనోపాధులకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయనుంది.

కంభంవారిపల్లెలో సర్వే చేస్తున్న ఈ నారీ మహిళ

ఏం చేస్తున్నారంటే..

■ మహిళల ఆర్థిక స్థితిగతులను తెలుసుకోవడానికి ప్రభుత్వం ఈ - నారీ మణులతో కుటుంబ ఆర్థిక సర్వే చేపట్టింది. ఈ నెలాఖరులోపు మండలాల్లో ఆర్థిక సర్వేను పూర్తి చేసి, జిల్లా అధికారులకు పూర్తి స్థాయి నివేదికను అందజేస్తారు. ■ జిల్లా స్థాయిలో చర్చించి, నివేదికను ప్రభుత్వానికి అందజేస్తారు. ఉన్నతాధికారులు నివేదికను పరిశీలించి, 2026-27 ఆర్థిక సంవత్సరానికి మహిళా సంఘ సభ్యులకు అవసరమైన నిధులను కేటాయిస్తారు. ■ ఒక్కో మహిళకు వివిధ పథకాల ద్వారా తక్కువ వడ్డీతో రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు రుణం ఇవ్వనున్నారు. జిల్లాలో ఈ-నారీలు 2,897 మంది, గ్రామ సంఘాలు 1,058, మహిళా సంఘాలు 29,673, సభ్యులు 2,93,445 మంది ఉన్నారు.

■ **పక్కాగా ఆర్థిక సర్వే**

కుటుంబ ఆర్థిక సర్వేను పక్కాగా నిర్వహించడానికి అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. రెండు మండలాలకు ఒక వెలుగు ఏపీఎం, 5 మండలాలకు ఒక డీపీఎంను పర్యవేక్షణాధికారిగా నియమించారు. వీరు తరచూ ఈ-నారీలు చేసే సర్వేలను తనిఖీ చేయనున్నారు.

సర్వే అంశాలివి..

సభ్యురాలి పేరు, ఆదాయం, ఖర్చు, ప్రస్తుత ఆదాయ మార్గాలు, భవిష్యత్తు ప్రణాళిక, జీవనోపాధికి అవసరమైన రుణం, భర్త ఆదాయం, కుటుంబంలో సంపాదించే ఇతర వ్యక్తులు తదితర వివరాలను సేకరించి వారికి అండగా నిలుస్తున్నారు.

పీఎం సూర్యఘర్.. స్పందించే వారెవరు!

దరఖాస్తులు 36,650.. ఏర్పాటు 1,290

మదనపల్లె పట్టణం, పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే : 'విద్యుత్ తయారీ కేంద్రంగా ఇంటిని మార్చుకుని తద్వారా వినియోగదారులు డబ్బులు సంపాదించుకోవచ్చు.. ప్రతి ఒక్కరు సౌర విద్యుత్ ఫలకాలు ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు రావాలి' అని సీఎం చంద్రబాబు పలు బహిరంగ సభల్లో పిలుపునిచ్చారు. ఏపీఎస్పీడీసీఎల్ అధికారులు గ్రామీణ ప్రాంతాల్లోనూ అవగాహన సదస్సులు నిర్వహించారు. అయితే క్షేత్రస్థాయిలో తగిన స్పందన కనిపించలేదు. ప్రతి నియోజకవర్గంలో 10 వేల సౌర విద్యుత్ యూనిట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దాని ప్రకారం జిల్లాలో 50 వేల యూనిట్లు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. దరఖాస్తులు భారీ సంఖ్యలో వస్తున్నా, సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకునే వారి సంఖ్య చాలా తక్కువగా ఉంది.

ఇంటిపై సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకునే వారికి ప్రభుత్వం రాయితీలు ప్రకటించింది. కిలో వాట్‌కు రూ.30 వేలు, రెండు కిలోవాట్లకు రూ.60 వేలు, మూడు కిలోవాట్లకు రూ.78 వేలు కేంద్ర ప్రభుత్వం నుంచి రాయితీ లభిస్తుంది. ఇది కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తరపున అదనంగా బీసీలకు రూ.20 వేలు, 200 యూనిట్లు విద్యుత్ వినియోగించే ఎస్సీ, ఎస్టీలకు 2 కిలోవాట్ల వరకు ఉచితంగా సౌర విద్యుత్ యూనిట్లు ఏర్పాటు చేస్తారు.

పీలేరు ఐటీఐలో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ ఫలకలు

నత్తను తలపించేలా పనులు

జిల్లాలో సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవడానికి వినియోగదారుల నుంచి 36,650 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి 12,242 మంది వినియోగదారులకు ఇవ్వడానికి ఆమోదించారు. వీటిని ఏర్పాటు చేయడానికి ఆరు ఏజెన్సీలను ఎంపిక చేశారు. జిల్లాలో ఇప్పటి వరకు 1,290 యూనిట్లను రూఫ్‌టాప్‌పై ఏర్పాటు చేశారు. ఇందులో 1,187 యూనిట్లు వినియోగదారులకు అప్పగించారు.

సమస్యగా ముందస్తు చెల్లింపు

సోలార్ ఫలకాలు ఇంటిపైన ఏర్పాటు చేయించుకోవాలనుకుంటే అంచనా మొత్తం ముందుగా చెల్లించాల్సి ఉంటుంది. యూనిట్ ఏర్పాటు పూర్తయిన తర్వాత లబ్ధిదారుని ఖాతాలో సొమ్ము జమ చేస్తారు. ఇలాంటి పద్ధతి వల్ల ప్రజల నుంచి స్పందన నామమాత్రంగా ఉంది. ఎస్ఈ సోమశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ 19 మెగావాట్ల సోలార్ యూనిట్ ఏర్పాటుకు పనులు అప్పగించామన్నారు.

హాల్ టికెట్లలో తప్పుల సవరణకు అవకాశం

కంభంవారిపల్లి, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థుల హాల్ టికెట్లలో తప్పుల సవరణ విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిపై విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని ఉన్న తప్పులను సవరించారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షలను 21,526 మంది విద్యార్థులు రాయనున్నారు. వీరిలో బాలురు 10,598, బాలికలు 10,928 ఉన్నారు.

■ హాల్ టికెట్లను బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్ వారు అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచుతారు. సంబంధిత పాఠశాలల లాగిన్‌లు, లీప్ యాప్, వాట్సాప్ గవర్నెన్స్ (మన మిత్ర) ద్వారా హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకొనే అవకాశాన్ని విద్యాశాఖ కల్పించింది. ■ హాల్ టికెట్లలో ముద్రించబడిన విద్యార్థుల వివరాలు, పాఠశాల రికార్డుల్లో ఉన్న వివరాలను సరిపోల్చి, జాగ్రత్తగా పరిశీలించాలి. తప్పులుంటే వాటిని సవరించుకోవచ్చు. ■ సవరణ కోసం యూడైస్ పోర్టల్‌లో ప్రత్యేక సవరణ విండోను ప్రారంచనున్నారు. మార్చి 31వ తేదీ వరకు ఉంటుందని డీఈవో సుబ్రహ్మణ్యం తెలిపారు.

పెద్దూరు.. ఆక్రమణలు చూద్దురూ!

గాలివీడు పట్టణం పెద్దూరు రోడ్డులో రెండు వారాలుగా రవాణా స్తంభించింది. రాయచోటి-కదిరి ప్రధాన రహదారిపై గాలివీడు బస్టాండు వద్ద కాలువ పూడికతో నిండింది. దీంతో దిగువనున్న పెద్దూరు దారిపై మురుగు పారుతోంది. ఆ నీటి మళ్లింపుపై పంచాయతీ అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. దీని కోసం తలపెట్టిన ప్రత్యేక కార్యాచరణ సఫలీకృతం కావడం లేదు. మురుగు రోడ్డుపై పారకుండా దిగువన పాత కాలువ 750 మీటర్లు విస్తరించాలంటే ఆక్రమణలను తొలగించాల్సి ఉంది. పంచాయతీ అధికారులు, అడుగు ముందుకేసేలోపు రాజకీయ నాయకుల రంగ ప్రవేశంతో తొలగింపు అర్ధాంతరంగా ఆగింది. దీంతో ప్రధాన రహదారిపై రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. - న్యూస్‌టుడే, గాలివీడు

పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగోన్నతి

చిత్తూరు, న్యూస్‌టుడే: చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు సంబంధించిన గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శుల్లో అర్హులైన వారికి గ్రేడ్-4 కార్యదర్శులుగా ఉద్యోగోన్నతి కల్పించారు. బుధవారం జిల్లా పంచాయతీ కార్యాలయంలో డీపీవో సుధాకర్‌రావు పర్యవేక్షణలో వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. చిత్తూరు జిల్లా నుంచి 23 మంది ఉద్యోగోన్నతి పొందగా, అన్నమయ్య జిల్లా నుంచి ఉద్యోగోన్నతి పొందిన 14 మందిని అదనంగా చిత్తూరు జిల్లాకు తీసుకున్నారు. తిరుపతి జిల్లాలో 10 మందికి ఉద్యోగోన్నతి కల్పించారు. వీరికి పంచాయతీ ఎన్నికల ఓటర్ల జాబితా ప్రచురించిన అనంతరం ఉద్యోగోన్నతి పొందిన స్థానాల్లో పోస్టింగ్స్ ఇవ్వనున్నట్లు డీపీవో తెలిపారు.

రంజాన్ వేళలు	ఇఫ్తార్ గురువారం(సా)	సహర్ శుక్రవారం (ఉ)
మదనపల్లె	6.29	5.14
రాయచోటి	6.27	5.12

కూలిందా.. అతీగతి ఉంటుందా!

కలికిరి-నర్రావారిపల్లెకు వెళ్లే మార్గంలో రామ్‌నగర్ కాలనీకి సమీపంలో ఉన్న ఓ విద్యుత్తు స్తంభం ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. చెరువులో విద్యుత్ స్తంభం చుట్టూ మట్టి మాఫియా గుంతలు తవ్వేసింది. దీంతో ఆధారం లేక స్తంభం తీగలపై వేలాడుతోంది. ఏ మాత్రం తీగ తెగినా స్తంభం కూలిపోతుంది. పక్కనే ప్రధాన రహదారి ఉండటంతో స్తంభం కూలి తీగలు వాహనాలపై పడితే అంతే అతీగతి ఉండదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌కో అధికారులు స్పందించి ఒరిగిన స్తంభాన్ని సరిచేయాలని కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, కలికిరి గ్రామీణ

రహతారుణం

రాయచోటి, న్యూస్‌టుడే: పల్లెల ప్రగతికి అనుసంధాన రహదారులే పట్టుకొమ్మలు.. ఇలాంటి రహదారులకు సకాలంలో మరమ్మతు పనులు చేస్తే గ్రామాల నుంచి పట్టణాలకు రాకపోకలు సాగించేందుకు అనువుగా ఉంటాయి. రహదారుల మరమ్మతులపై గత వైకాపా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ వచ్చింది. దీంతో ఎటు వెళ్లి ఏ గ్రామ రహదారి చూసినా గుంతలమయంగా మారింది. గుంతలు, కంకర తేలియాడిన రహదారులపై నడవలేక జనం అయిదేళ్ల పాటు అవస్థలు పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి నాళ్లలోనే రహదారుల మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారించింది. ప్రధాన రహదారులపై గుంతలు పూడ్చడమే కాకుండా ఉపాధి హామీ, ఎన్‌డీబీ, నాబార్డు వంటి సంస్థల నిధులతో గ్రామీణ రహదారులను బాగు చేస్తున్నారు. కానీ కొన్ని ప్రాంతాలపై అధికారులు దృష్టి సారించకపోవడంతో ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోని రోడ్లు ఉన్నాయి. రాకపోకలు సాగించేందుకు ఇబ్బందిగా మారింది.

మదనపల్లె రోడ్డు నుంచి తుమ్మలగొందికి వెళ్లే దారిలా..

కంకర పరిచి.. తారు మరిచారు

రాయచోటి పురపాలకతో పాటు నియోజకవర్గంలో ఆరు మండలాలు ఉన్నాయి. ఇక్కడి పల్లెలన్నీ మారుమూల ఉన్నవే అత్యధికంగా ఉన్నాయి. రాయచోటి-మదనపల్లి, రాయచోటి-కడప, రాయచోటి-కదిరి, రాయచోటి-రాజంపేట, సుండుపల్లి, చిత్తూరు రోడ్ల నుంచి అనుసంధాన రోడ్లు కలిగి ఉన్నాయి. ఈ రోడ్ల నిర్వహణ 80 శాతం మేర పంచాయతీరాజ్ శాఖ పర్యవేక్షణలోనే ఉంటున్నాయి. దెబ్బతిన్న రహదారులను గుర్తించి వాటి మరమ్మతులకు ప్రతిపాదనలు పంపడంతో ఇప్పటికే రూ.10 కోట్లు పైబడి నిధులు వెచ్చించారు. కానీ కొన్ని ప్రాంతాల్లో రహదారుల మరమ్మతు పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది.

ఎక్కడెక్కడ ఎలా ఉన్నాయంటే..

● చిన్నమండెం మండలం తుమ్మలగొందికి వెళ్లే రోడ్డు మరమ్మతు పనులు ఏడాది కిందట నుంచి చేస్తూ..నే ఉన్నారు. ప్రధాన రహదారి నుంచి కంకర పరిచి వదిలేశారు. ● లక్కిరెడ్డిపల్లె-గాలివీడు మండలాలను అనుసంధానం చేస్తూ వేసిన వాయల్‌రాజుగారిపల్లి నుంచి రాయచోటి-గాలివీడు రోడ్డుకు అనుసంధానంగా ఉన్న రహదారి మరమ్మతులకు నోచుకోలేదు. సుమారు 10 కిలోమీటర్ల వరకు చిన్నపాటి వాహనాలు వెళ్లాలంటే టైర్లు పంక్చర్లు కావడం, ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ● రామాపురం మండలంలోని కడప రోడ్డు నుంచి నీలకంఠరావుపేటకు వెళ్లే రోడ్డు, సంబేపల్లె మండలం దేవపట్ల మిట్ట నుంచి శెట్టిపల్లి కస్పా వరకు గతుకుల రోడ్డుతో జనం అవస్థలు పడుతున్నారు.

ప్రతి పల్లెకు తారు రోడ్డు

గతంలో రోడ్లపై ఏర్పడిన గుంతలు, కంకర లేచిపోయిన రోడ్లను అత్యవసరంగా గుర్తించి తారు రోడ్లుగా మార్చాం. ఇంకా పూర్తికాని పనులపై అధికారులతో సమీక్షించి త్వరితగిన పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకొంటాం. ఇప్పటికే నియోజకవర్గంలో రహదారులకు రూ.50 కోట్లు పైబడి నిధులు వెచ్చించి మట్టి రోడ్లను తారు రోడ్లుగా మార్చాం. - మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి



(c) eenadu

ఎందుకమ్మా మృత్యువయ్యావు?

అమ్మా..! నేనమ్మా..!
నీ పాల బుగ్గల పాపాయిని
ఏ పాపం ఎరుగని చిన్నారిని
నీ ప్రతిరూపాన్ని
ఎందుకమ్మా?
నా ఊపిరాగుతుంటే
కన్నపేగు కదల్లేదు..
కాస్తయినా కరుణ చూపలేదు
ప్రాణం పోసిన నీవే..
పాశమై గొంతు నులిమావే
ఎందుకమ్మా?
నా బోసినవ్వులే
నీ ఆనందానికి అడ్డుపడ్డాయా?
అమ్మా అన్న నా పిలుపే
కర్ణ కఠోరంగా ఉందా?
నన్ను చంపి ఏం సాధించావు?
ఏ ఆనందాన్ని వెతుక్కున్నావు?
రక్తపు మడుగులో అనుబంధమా?
సమాజం అంగీకరించని సంబంధమా?
ప్రియుడి మోజులో మాతృత్వాన్ని మరిచావు
ఎందుకమ్మా!

– రెండో భర్త మోజులో రెండున్నరేళ్ల కుమార్తెను చంపిన ఓ తల్లి ఉదంతంలో చిన్నారి ఆత్మఘోష ఇది.

కర్రతో తలపై కొట్టి.. గొంతు నులిమి చంపేసి..!

❖ రెండో భర్త పదే పదే చెప్పడంతో..

❖ కూతురిని హతమార్చిన కన్న తల్లి

తిరుపతి(నేరవిభాగం), ఏర్పేడు, న్యూస్‌టుడే: రెండో భర్తతో సాఫీగా సంసారం సాగించడానికి మొదటి భర్తకు పుట్టిన కుమార్తెను హత్య చేసిన ఘటన తిరుపతిలో చోటు చేసుకుంది. తిరుపతి తూర్పు సీఐ శ్రీనివాసులు బుధవారం ఎస్‌ఐ హేమాద్రితో కలిసి వివరాల వెల్లడించారు. 'ఆటోనగర్‌కు చెందిన నాగరత్నమ్మ ఈ నెల 19న తన కుమార్తె ఆశాలత (19), మనవరాలు దుర్గా (2.5) అదృశ్యమైనట్లు ఫిర్యాదు చేయగా.. పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆశాలతకు నాలుగేళ్ల కిందట రేణిగుంటకు చెందిన రాజేష్‌తో వివాహమైంది. వారికి రెండున్నరేళ్ల కుమార్తె దుర్గా ఉంది. ఆశాలత నచ్చలేదని రాజేష్ వారిని వదలి మరో పెళ్లి చేసుకుని వెళ్లిపోయారు. కుమార్తెతో ఉన్న ఆశాలతకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఏర్పేడు మండలం చెన్నంపల్లికి చెందిన రెడ్డికుమార్ (21) పరిచయమయ్యాడు. ఏడు నెలల కిందట కట్టపుట్టాలమ్మ ఆలయంలో వారు వివాహం చేసుకున్నారు. ఆ వివాహం చేసుకోవడం రెడ్డికుమార్ తల్లిదండ్రులకు ఇష్టం లేదు. దీంతో ఆశాలతతో స్థానిక పోస్టల్ కాలనీలో కాపురం పెట్టారు. నీ బిడ్డ లేకుంటే ఇద్దరం భార్యాభర్తలుగా మా ఊళ్లో ఉండొచ్చని పదేపదే చెప్పాడు.

ఈ నేపథ్యంలో బిడ్డను అడ్డుతొలగించుకోవాలని.. ఈ నెల 19న పోస్టల్ కాలనీలో ఉంటున్న ఇంట్లో చిన్నారి దుర్గా తలపై కర్రతో కొట్టి గొంతు నులిమి చంపేసింది. రెండో భర్త రెడ్డికుమార్, అతడి స్నేహితుడు రాము సాయంతో బిడ్డ మృతదేహాన్ని బైక్‌పై పాపానాయుడు పేట సమీపంలోని ఏటిగట్టు వద్దకు తీసుకెళ్లి పూడ్చిపెట్టారు. నిందితులు ఇద్దరిని స్థానిక రామతులసి కల్యాణ మండపం వద్ద అరెస్టు చేశారు. పరారీలో ఉన్న రాము కోసం దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నదిలో దుర్గ మృతదేహాన్ని పాతపెట్టిన ప్రాంతాన్ని గుర్తించి వెలికి తీశారు. ఏర్పేడు తహసీల్దార్ భార్గవి, పోలీసులు, వైద్యులు మృతదేహానికి శవపంచనామా చేశారు.

అమ్మమ్మను వచ్చాను చూడమ్మా

మనవరాలి మృతదేహాన్ని చూడగానే ఆశాలత తల్లి నాగరత్నమ్మ, ఆమె భర్త బోరున విలపించారు. 'దుర్గా.. నేను మీ అమ్మమ్మను వచ్చాను చూడమ్మా..' అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. నా దగ్గర ఉన్నా నీ ప్రాణం దక్కేదే.. కషాయి తల్లి కడుపునా ఎందుకు పుట్టావు తల్లి అంటూ రోదించడం స్థానికులను సైతం కంటతడి పెట్టించింది.

అగ్గి.. నిర్లక్ష్యం వహిస్తే బుగ్గి

జాగ్రత్తలు పాటించాలని అగ్నిమాపక అధికారుల సూచన

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లాలో ఎండ తీవ్రత పెరుగుతోంది. రాత్రుల్లో ఉక్కపోత.. పగటిపూట ఎండ వేడి అధికంగా ఉంటోంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వేసవి ప్రారంభం కాగానే అగ్నిప్రమాదాలు జరుగుతుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక అధికారులు చెబుతున్నారు.

అగ్నిమాపక కేంద్రాల ఫోన్ నంబర్లు

కేంద్రం	ల్యాండ్ లైన్	చరవాణి నంబరు
మదనపల్లె	08571 222101	9963735597
రాయచోటి	08561 251099	9963737253
లక్కిరెడ్డిపల్లె	08567 234199	9963727731
వాల్మీకిపురం	08586 271199	9963737042
ములకలచెరువు	08582 294455	9963736976
పీలేరు	08584 244399	9963736587
పుంగనూరు	08581 253101	9963736640

ఈ సూచనలు పాటించాలి..

ప్రతీ ఇంట్లో ఎలక్ట్రికల్ వస్తువులు ఛార్జింగ్ పెట్టే, వినియోగించే సమయాల్లో స్పార్కులు రాకుండా చూసుకోవాలి. ఇంట్లో స్విచ్‌లకు మండే వస్తువులను దూరంగా ఉంచాలి. గ్యాస్ వినియోగించిన తర్వాత తప్పకుండా సిలిండర్‌ను ఆఫ్ చేయాలి. సిలిండర్ లీకవుతుంటే నెమ్మదిగా ఇంట్లోని కిటికీలు, తలుపులు తెరవాలి, ఎలక్ట్రికల్ స్విచ్‌లు వేయకూడదు. గ్యాస్ సిలిండర్‌ను బయటకు తెచ్చి జనసంచారం లేని ప్రాంతంలో ఉంచాలి. ఆపై అగ్నిమాపక అధికారులు, గ్యాస్ ఏజెన్సీలకు సమాచారం ఇవ్వాలి.

వేధిస్తున్న నీటి కొరత..

జిల్లాలోని ఏడు అగ్నిమాపక కేంద్రాల్లో 83 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. కొన్ని కేంద్రాలకు నీటి సమస్య వేధిస్తోంది. మదనపల్లె అగ్నిమాపక కేంద్రంలో బోరు ఉన్నా సక్రమంగా నీరు రాకపోవడంతో మున్సిపల్ ట్యాంకులను ఆశ్రయిస్తున్నారు.

కాలుతున్న మధురమలై అడవి

● సోమల మండలంలో బుధవారం మధురమలై అడవికి నిప్పంటుకుంది. వేసవి ప్రారంభం కాకముందే అడవి అగ్నికి ఆహుతి అవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. బుధవారం జిల్లావ్యాప్తంగా నాలుగు ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు చోటుచేసుకున్నాయి.

అప్రమత్తంగా ఉంటేనే మేలు

అగ్నిప్రమాదాల జరగకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాల నుంచి బయటపడొచ్చు. వేడి కారణంగా ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో దుకాణాల్లో నాణ్యమైన వైర్లు వినియోగించాలి. అటవీ ప్రాంతాల్లోకి వెళ్లే పశువులు, మేకలు, గొర్రెల కాపరులు మంటలు రాజేయడం, బీడీలు, సిగరెట్లు తాగడం మానుకోవాలి. ప్రమాదాలు జరిగిన వెంటనే అగ్నిమాపక అధికారులకు సమాచారమిస్తే తీవ్రతను తగ్గించవచ్చు. వేసవి నేపథ్యంలో నిత్యం వాహనాలు నీటితో అందుబాటులో ఉండేలా సిబ్బందిని అప్రమత్తం చేశాం.

- ఆదినారాయణరెడ్డి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి

'పేదల భూముల జోలికొస్తే ఊరుకోం'

ములకలచెరువు, న్యూస్‌టుడే: ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటు పేరుతో దళితుల భూములను కాజేయడానికి చూస్తే ఊరుకునేది లేదని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం (వ్యకాసం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. బుధవారం తంబళ్లపల్లె మండలం రెడ్డికోట వద్ద ప్రభుత్వం చేపట్టిన భూసేకరణకు వ్యతిరేకంగా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన రైతుల సదస్సులో ఆయన మాట్లాడారు. ఎలాంటి పరిశ్రమలు పెడుతున్నారో చెప్పకుండా, ఎంతమందికి ఉద్యోగాలు వస్తాయో తెలపకుండా కేవలం పరిశ్రమలు వస్తాయని పేదల భూములను సేకరించడం దుర్మార్గమన్నారు. గ్రామ తీర్మానం, రైతుల అనుమతి లేకుండా భూములకు 11(1)నోటీసులు ఇచ్చి అధికారులు నిబంధనలను ఉల్లంఘించారని విమర్శించారు. కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా నాయకులు సుధీర్‌కుమార్, నిర్వాసిత రైతులు భాస్కర్, శ్రీనివాసులు, వెంకటరమణ, శ్రీరాములు, నాగమల్లు, హరి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వ్యకాసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

ఎక్కువ కేసులు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోండి

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: జాతీయ లోక్‌అదాలత్‌లో రాజీ మార్గంలో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా పోలీసులు, న్యాయవాదులు చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తి గురు అరవింద్ అన్నారు. బుధవారం స్థానిక కోర్టు ఆవరణలో మార్చి 14వ తేదీ జరగనున్న జాతీయ లోక్‌అదాలత్ సందర్భంగా పోలీసు అధికారులు, న్యాయవాదులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సును ఉద్దేశించి జడ్జి మాట్లాడుతూ గ్రామాల్లోని కక్షిదారులకు లోక్‌అదాలత్‌పై అవగాహన కల్పించి, రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకుని, జీవితంలో ప్రశాంతత దిశగా వెళ్లేవిధంగా వారిలో అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీఐ లక్ష్మన్న, ఎస్సైలు తిప్పేస్వామి, రామాంజులు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవిప్రకాష్, న్యాయవాదులు ద్వారకనాథరెడ్డి, వెంకటరెడ్డి, విభాకర్‌రెడ్డి, రమణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్జి గురు అరవింద్

కొత్త బస్సులు కేటాయించాలి

అసెంబ్లీలో మదనపల్లె ఎమ్మెల్యే

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్తవి ప్రవేశపెట్టి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం అసెంబ్లీలో ఆయన రవాణా శాఖపై మాట్లాడారు. ఉద్యోగ విరమణ పొందిన కార్మికులకు నెలకు రూ.1000 ఇస్తున్న పింఛన్ మొత్తం కొంతమేరకు పెంచి వారిని గౌరవించాలని సభాపతిని కోరారు. ప్రైవేటు బస్సులతో పాటు ఆర్టీసీ మెరుగైన సేవలందించేలా చూడాలని కోరారు. ఆల్‌ఇండియా నైట్ సర్వీసులను కొందరు ఎస్.ఎస్. రిజిస్ట్రేషన్ కింద చేయించుకున్నారని, దీన్ని రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరించి రూ.2500 స్లాబ్ పెట్టి రాష్ట్రం నుంచి పర్మిట్లు మంజూరు చేస్తే ఆదాయం పెరిగే అవకాశం ఉందన్నారు. జిల్లా కేంద్రంలో ఏటీసీ, ఎఫ్.సి. సెంటర్లు ఉన్నాయని.. ట్రాన్స్‌పోర్టు వాహనాలను జిల్లా కేంద్రానికి తీసుకెళ్లాలంటే యజమానులు ఇబ్బంది పడుతున్నారని.. ప్రతి నియోజకవర్గంలో ఒక ఏటీసీ ఏర్పాటు చేస్తే బాగుంటుందని తెలిపారు. ఆర్టీసీ వాహనాలకు వేగం, సమయాన్ని తగినంత పెంచాలన్నారు. కేఎంపీఎల్ కోసం డ్రైవర్లపై ఒత్తిడి పెంచుతున్నారని తెలిపారు.

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

పారదర్శకంగా ఇంటర్ పరీక్షలు: ఎస్పీ

రాయచోటి, సంబేపల్లె, మదనపల్లె విద్య: పారదర్శకంగా ఇంటర్ పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి అన్నారు. బుధవారం రాయచోటి జూనియర్ కళాశాల, సంబేపల్లె మండలం యర్రగుంట్ల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాయచోటి పట్టణ సీఐ బీవీ చలపతి, ఎస్‌ఐ విష్ణువర్ధన్, సంబేపల్లె ఎస్‌ఐ రవికుమార్ పాల్గొన్నారు.

యర్రగుంట్లలో ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

810 మంది గైర్హాజరు: జిల్లావ్యాప్తంగా బుధవారం జరిగిన ఇంటర్ పరీక్షలకు జనరల్ కేటగిరిలో 14,340 మంది విద్యార్థులకు 13,714 మంది హాజరయ్యారు. 626 మంది గైర్హాజరైనట్లు డీఐఈవో జి.రవి తెలిపారు. మదనపల్లి, బి.కొత్తకోట, ముదివేడుల్లోని పరీక్ష కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు.

విద్యార్థి డిబార్.. పుంగనూరు గ్రామీణం, చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సర ఆంగ్ల పరీక్షలో చూసిరాస్తున్న విద్యార్థిని పరీక్షల నిర్వహణాధికారి గల్లా గంగాధర్‌నాయుడు డిబార్ చేశారు.

నైపుణ్యాలతో రైతు సంఘాలు బలోపేతం

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: కొత్త సాంకేతిక నైపుణ్యాలు మెరుగుపర్చుకుంటేనే రైతు ఉత్పత్తిదారుల సంఘాలు బలోపేతమవుతాయని సెర్ప్ రాష్ట్ర అదనపు డైరెక్టర్ మహిత తెలిపారు. హార్సిలీహిల్స్‌లోని ఓ ప్రైవేటు రిసార్టులో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు సుస్థిరత సాధించడంపై పలు జిల్లాల డీపీఎం, ఏపీఎంలకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. సెర్ప్, డిజిటల్ గ్రీన్ సంస్థలు సంయుక్తంగా మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న కార్యక్రమంలో సెర్ప్ అదనపు డైరెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా రైతుల అభ్యున్నతికి పలు కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. రైతులు సంఘటితమై స్వయంగా సంస్థలు నడుపుకొనే స్థాయికి ఎదగాలన్నారు. డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేయడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్నట్లు వివరించారు. డిజిటల్ గ్రీన్ ప్రతినిధి సురేందర్, సెర్ప్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ శ్రీనివాసులు, ఏడీ కులశేఖర్, డీపీఎం సత్యనారాయణ, గంగార్జున, ఏపీఎంలు గంగాధర్, సుజాత పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సెర్ప్ అదనపు డైరెక్టర్ మహిత

యుద్ధప్రాతిపదికన దేవాదాయ శాఖ భూముల వివరాల సేకరణ

రామసముద్రం: దేవాలయ భూముల వివరాలను యుద్ధప్రాతిపదికన సేకరించి, వాటిని అప్‌డేట్ చేసేందుకు కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు దేవాదాయ శాఖ జిల్లా అధికారి విశ్వనాథ్ తెలిపారు. రామసముద్రం తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం మండల పరిధిలోని దేవాలయ భూముల వివరాలను తహసీల్దార్ అజారుద్దీన్ నుంచి సేకరించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా దేవాదాయశాఖ పరిధిలోని 1,510 ఆలయాలకు 9,095.83 ఎకరాల భూములు ఉన్నాయన్నారు. ఇందులో 6,002.73 ఎకరాల భూమి రెవెన్యూ వెబ్‌ల్యాండ్‌లో నమోదైందన్నారు. మిగిలిన 3,093.10 ఎకరాల భూమి వివరాలకు ఆయా సబ్ కలెక్టరేట్, రెవెన్యూ డివిజినల్ కార్యాలయాల్లో ఆర్‌వోఆర్ అప్పీలు వేసినట్లు తెలిపారు. 389.41 ఎకరాల భూమికి ఆర్‌వోఆర్ అప్పీలుకు పరిష్కారం లభించనున్నట్లు వివరించారు. 2,703.69 ఎకరాల భూమికి తహసీల్దార్ కార్యాలయాల్లో మ్యుటేషన్ జరగాల్సి ఉందన్నారు.

శ్రీకృష్ణ ఆలయంలో పరిశీలన.. మదనపల్లె నేరవార్తలు: మదనపల్లె శ్రీవారినగర్‌లోని గోవర్ధనగిరి శ్రీకృష్ణ ఆలయంలో ఇటీవల బంగారు, వెండి ఆభరణాల చోరీ జరిగిన విషయం విదితమే. జిల్లా దేవాదాయ శాఖ అధికారి విశ్వనాథ్ బుధవారం ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రైవేటు ఆలయాల్లో కూడా తప్పనిసరిగా రికార్డులు నిర్వహించాలని సూచించారు. చోరీ సందర్భంగా ప్రైవేటు, దేవాదాయ శాఖ ఆలయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

గృహ నిర్మాణ లక్ష్యాలు పూర్తి చేయండి

పీలేరు, కలికిరి: గృహ నిర్మాణాలు పూర్తి చేయడంలో లక్ష్యాలు సాధించే విషయంలో కలెక్టర్ సీరియస్‌గా ఉన్నారని గృహనిర్మాణ సంస్థ పీడీ రమేష్‌రెడ్డి అన్నారు. బుధవారం పీలేరు మండల కార్యాలయంలో నిర్వహించిన సచివాలయాల సాంకేతిక సహాయకుల సమావేశంలో మాట్లాడారు. ఉగాదికి జిల్లాలో 16,800 ఇళ్లు పూర్తి చేసి ప్రారంభోత్సవాలు చేయాలని కలెక్టరు నిర్ణయించారని, సచివాలయాల సిబ్బంది క్షేత్రస్థాయిలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాలో తొమ్మిది కాలనీలకు విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు రూ.47 లక్షలతో ప్రతిపాదనలు పంపామని ఇందులో పీలేరు నియోజకవర్గంలో గుర్రంకొండ మండలం చెర్లోపల్లె, పీలేరు నూనెవిత్తుల కర్మాగారం, కంకర ఫ్యాక్టరీ లేఅవుట్లు ఉన్నాయని తెలిపారు. ఎంపీడీవో శివశంకర్, గృహనిర్మాణశాఖ డీఈ రమణయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పీడీ రమేష్‌రెడ్డి

2న తెదేపా కమిటీ ప్రమాణ స్వీకారం

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా కమిటీ సభ్యులు మార్చి 2న మదనపల్లెలో ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పఠాన్‌ఖాదర్ ఖాన్ తెలిపారు. బుధవారం కార్యాలయంలో ప్రమాణ స్వీకార ప్రచార పత్రాలను తెదేపా నాయకులు ఆవిష్కరించారు. బైపాస్‌రోడ్డులోని రామతులసి కల్యాణ మండపంలో 2న ఉదయం 10 గంటలకు కమిటీలోని 41 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. తెదేపా, భాజపా, జనసేన నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. తెదేపా పట్టణ అధ్యక్షుడు నాదెళ్ల అరుణ్‌కుమార్, న్యాయవాదులు రామకృష్ణారెడ్డి, రామసముద్రం సింగిల్ విండో ఛైర్మన్ సీతప్ప, రాధ, మోహన్‌రెడ్డి, ఎస్.ఎం.రఫీ, ప్రభాకర్, సుబ్రహ్మణ్యంరెడ్డి, ఆయూబ్, మద్దుకృష్ణమనాయుడు, పి.శ్రీనివాసులు, ప్రణయ్, ప్రకాష్‌నాయుడు, వెంకటరమణ పాల్గొన్నారు.

ప్రచార పత్రాలను ఆవిష్కరిస్తున్న తెదేపా నాయకులు

పొర్లుదండాలతో అంగన్‌వాడీల నిరసన

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఏపీ అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల సంఘం జిల్లా కార్యదర్శి రాజేశ్వరి పేర్కొన్నారు. సీఐటీయూ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే దీక్షలు బుధవారం మూడో రోజుకు చేరింది. జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు పొర్లుదండాలతో నిరసన తెలిపారు. తమ డిమాండ్లను మార్చి 2వ తేదీలోగా తీర్చకుంటే చలో విజయవాడ నిర్వహించి ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. మదనపల్లె ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు మధురవాణి, గంగాదేవి, ఐద్వా జిల్లా కన్వీనర్ భాగ్యమ్మ పాల్గొన్నారు.

వడ్డెరుల స్థితిగతులపై ప్రభుత్వానికి నివేదిక

మాట్లాడుతున్న వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మల్లె ఈశ్వర్

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని వడ్డెర సామాజికవర్గం స్థితిగతులపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తానని వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ మల్లె ఈశ్వర్ తెలిపారు. వడ్డెరుల సమస్యలు తెలుసుకోవడానికి చేపట్టిన రాష్ట్ర పర్యటనలో భాగంగా బుధవారం ఆయన మదనపల్లె వచ్చారు. స్థానిక తిరుపతి రోడ్డులోని పద్మావతి కల్యాణ మండపంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు జె.రెడ్డెప్ప ఆధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఆర్థిక, విద్య, వాణిజ్య రంగాల్లో వెనుకబడిన వడ్డెరులు కాలానుగుణంగా మార్పు చెందాలని ఆకాంక్షించారు. సమావేశంలో కార్పొరేషన్ డైరెక్టర్ డి.శ్రీనివాసులు, టి.రమాదేవి, మహాలక్ష్మి, దేవరింటి శ్రీనివాసులు, మేకల రెడ్డిశేఖర్ పాల్గొన్నారు.

కారు ఢీకొని వృద్ధుడి మృతి

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: కారు ఢీకొని వృద్ధుడు మృతి చెందినట్లు ఎస్సై లోకేశ్ బుధవారం తెలిపారు. ఆయన కథనం మేరకు... పీలేరు మండలం వేపులబైలు పంచాయతీ మొటుకుపల్లెకు చెందిన వెంకటరమణ నాయుడు(79) యల్లమంద మార్గం శ్రీవారి కల్యాణ మండపంలో మంగళవారం రాత్రి జరిగిన బంధువుల వివాహానికి హాజరై తిరుగు ప్రయాణంలో కడప మార్గం దుర్గా గ్యాస్ ఏజెన్సీ వద్ద రోడ్డు పక్కన నిలబడి ఉన్నాడు. ఆ సమయంలో కడప వైపు వెళుతున్న కారు ఢీకొంది. క్షతగాత్రుడిని తిరుపతికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. పోలీసులు కారును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

ఉద్యమంలా సభ్యత్వ నమోదు

మదనపల్లె పట్టణం: జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని ఆ పార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరి అన్నారు. బుధవారం కమ్మవీధిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడిగా ఏపీ రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కల్యాణం శివశ్రీనివాసరావును పార్టీ నియమించినట్లు తెలిపారు. గురువారం ఉదయం 10 గంటలకు గొల్లపల్లె రింగ్‌రోడ్డులో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వివరించారు.

మాట్లాడుతున్న రాందాస్‌చౌదరి

రాయచోటి, న్యూస్‌టుడే: పార్టీ సభ్యత్వాలు కలిగి ఉండడం జన సైనికులకు కొండంత భరోసాగా ఉంటుందని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ శివశ్రీనివాసరావు తెలిపారు. రాయచోటిలో బుధవారం జరిగిన జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

మదనపల్లెకు ప్రభుత్వ కార్యాలయాల తరలింపు

రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం రాయచోటి నుంచి మదనపల్లెకు మార్చడంతో రాయచోటిలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు ఎట్టకేలకు తరలిపోయాయి. 2022 ఏప్రిల్ 4న వైకాపా ప్రభుత్వం రాయచోటి జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసింది. కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలతో పాటు 68 శాఖలకు చెందిన ప్రభుత్వ కార్యాలయాలు రాయచోటిలో ఏర్పాటు చేశారు. తాజాగా జనవరి 1 నుంచి జిల్లా కేంద్రాన్ని కూటమి ప్రభుత్వం మదనపల్లెకు మార్చడంతో నెల రోజుల్లోనే అన్ని శాఖల కార్యాలయాలు మదనపల్లెకు తరలి పోయాయి. పాలన సౌలభ్యం కోసం కార్యాలయాల తరలింపు తప్ప లేదని ఓ అధికారి తెలియజేశారు.

ఉపాధి పథకాన్ని కొనసాగించాలి

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్' పథకాన్ని రద్దు చేసి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన రాయచోటిలో పర్యటించి నాయకులతో సమావేశమయ్యారు. నాయకులు అల్లాబకష్, మన్సూర్ అలీఖాన్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

తులసిరెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

పసిబిడ్డ మృతిపై వివాదం

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: మదనపల్లెలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పసిబిడ్డ మృతిపై వివాదం నెలకొంది. బాధితుల కథనం మేరకు.. కదిరికి చెందిన అబ్దుల్ సమద్ భార్య హీనా మొదటి కాన్పు నిమిత్తం నాలుగు రోజుల కిందట మదనపల్లెలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరింది. ఆమెకు ఆడబిడ్డ జన్మించింది. నెలలు నిండకనే పుట్టడంతో మరో ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. నాలుగు రోజులుగా ఐసీయూలో ఉంచి చికిత్సలు అందిస్తుండగా బుధవారం చిన్నారి మృతి చెందింది. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం వల్లే బిడ్డ చనిపోయిందని కుటుంబ సభ్యులు గొడవకు దిగారు. రెండో పట్టణ పోలీసులు విచారణ చేశారు. నెలలు నిండకనే పుట్టడం, పుట్టుకతోనే గుండె సంబంధిత జబ్బు ఉందని గుర్తించి.. బిడ్డ పరిస్థితిపై తాము మొదటి రోజే చెప్పామని వైద్యుడు తెలిపారు. కుటుంబ సభ్యులు సంతకాలు చేసిన పత్రాలు చూపడంతో వివాదం సద్దుమణిగింది.

మాట్లాడుతున్న కుటుంబ సభ్యులు

రోడ్డు ప్రమాదంలో జింక ..

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: రోడ్డు దాటుతున్న జింకను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో మృతి చెందింది. ఈ ఘటన బెంగళూరు రోడ్డు జవుకుపల్లె సమీపంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద జరిగింది. మృతి చెందిన జింకను మదనపల్లె పశుసంవర్ధకశాఖ కార్యాలయం ఆవరణలో పంచనామా చేసి ఖననం చేసినట్లు ప్రసాదరావు తెలిపారు. సంఘటనపై విచారణ చేస్తున్నామని తెలిపారు.

అగ్నిప్రమాదంలో టమాట పంట దగ్ధం

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: నిప్పంటుకుని టమాట పంటతో పాటు కూరగాయల పంట కాలిపోయిన ఘటన మదనపల్లె మండలంలో బుధవారం జరిగింది. సీటీఎం పంచాయతీ మిట్టపల్లె గ్రామానికి చెందిన పూల వెంకటప్ప రెండున్నర ఎకరాల పొలంలో టమాట, పలు రకాల కూరగాయలు సాగుచేశారు. వీరి పొలం సమీపంలోని చెత్తకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో పంటకు మంటలు వ్యాపించాయి. పంటతో పాటు డ్రిప్ పైపులు, కర్రలు కాలిపోయినట్లు బాధితుడు వాపోయారు. ప్రమాదంలో రూ.3 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు రైతు తెలిపారు.

కాలిపోయిన పంట చూపుతున్న రైతు వెంకటప్ప

నిషేధిత వస్తువులున్న వాహనం స్వాధీనం

చౌడేపల్లె: 29.ఎ.చింతమాకులపల్లె పంచాయతీ బయ్యప్పల్లెలో నిషేధిత వస్తువులు వాహనంలో తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు బుధవారం సాయంత్రం పట్టుకున్నారు. ఇందులో రూ.19 లక్షలు విలువ చేసే కూల్‌లిప్ ఉందనే అనుమానంతో స్టేషన్‌కు వాహనాన్ని తరలించి పరిశీలిస్తున్నట్లు ఎస్సై చిన్నరెడ్డెప్ప తెలిపారు.

భారీగా గుట్కాలు.. రాయచోటి: బేతల్‌కాలనీలోని ఓ ప్రైవేట్ పాఠశాల వద్ద నిషేధిత గుట్కా విక్రయిస్తున్న అరవింద్‌కుమార్‌ను బుధవారం పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. 25 సంచుల గుట్కా పొట్లాలు, ఇతర మత్తుపదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.

పలు దుకాణాల్లో తనిఖీలు.. మదనపల్లె నేరవార్తలు: మదనపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల, మెట్రోకాంప్లెక్స్, హోప్ మున్సిపల్ ఉన్నత పాఠశాల, శ్రీకృష్ణ మున్సిపల్ పాఠశాలల వద్ద ఉన్న దుకాణాల్లో ఆకస్మికంగా తనిఖీలు చేశారు. కూల్‌లిప్ ప్యాకెట్లు, ఖైనీ, గుట్కా, హాన్స్ ప్యాకెట్లు విక్రయిస్తుండగా.. గుర్తించి సంబంధిత సరకును ఒకటో, రెండో పట్టణ పోలీస్‌స్టేషన్లకు అప్పగించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ
జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి, అన్నమయ్య జిల్లా, మదనపల్లి

టెండర్ నోటీసు

RC.No. 28199/A2/Saksham/2026, తేదీ : 25.02.2026

జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ, అన్నమయ్య జిల్లాలోని 174 సాక్షం అంగన్వాడీ సెంటర్లకు వస్తువులను సరఫరా చేయుటకు 2025-26 సంవత్సరమునకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ నోటీస్ నెం. 28199/A2/2026, తేదీ: 24.02.2026. టెండర్ షెడ్యూల్ తేదీ: 26.02.2026న ఉ॥ 10.00 గం॥ నుండి తేదీ: 05.03.2026 మ॥ 03.00 గంటల వరకు, ఆసక్తి గల సంస్థలు మా కార్యాలయం అనగా జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి కార్యాలయం, నిజాం ట్రేడర్స్ భవనము, అమ్మ చెరువుమిట్ట, మదనపల్లి నందు టెండర్ అప్లికేషన్ పొందగలరు. టెండర్ బాక్స్ తేదీ: 06.03.2026న సా॥ 05.00 గంటలకు సంయుక్త కలెక్టరు వారి కార్యాలయం, అన్నమయ్య జిల్లా నందు కమిటీ సమక్షంలో తెరవబడును. టెండర్ మార్పులు చేయుటకు, వాయిదా వేయుటకు మరియు రద్దు పరచుటకు ఈ క్రింది సంతకం వారికి పూర్తి అధికారము కలదు.

సంయుక్త కలెక్టరు మరియు ఛైర్మన్ వారి తరపున,
జిల్లా కొనుగోలు కమిటీ, అన్నమయ్య జిల్లా, మదనపల్లి.

EENADU Classifieds

HEALTH & CARE

PAEDIATRIC

శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పురిటి బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

తిరుపతి గెస్ట్‌లైన్ హోటల్‌కి ఆనుకొని మాస్టర్ ప్లాన్ 80 feet రోడ్డుకు AB AAVAS Phoenix Tower Smart Homesలో 2 BHK, 3 BHK Flats సేల్స్‌కు కలవు. RERA Project. 9505502346.

JOBS

EXP. FEMALE Tele Caller, Salary: 10K - 15K + Bonus Q: Above Inter, Follow-up calls only. Leelamahal, TPT ✆ 98486 25575.

WANTED CHEMIST: (Male/Female) B.Sc., Chemistry/ B.Pharmacy M/s Coastal Laboratories, Akkampeta Post, Tada M. Ph: 70133 32427 E Mail: info@coastal-labs.com

MYPATTA COMPANY రేణిగుంటలో పనిచేయుటకు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: MBA, శాలరీ + ఇన్సెంటివ్స్. Con: 90000 88636.

స్త్రీలు మీ ఖాళీ సమయాన్ని మా సంస్థకు పనిచేసి అధిక సంపాదన పొందే మహత్తర అవకాశం మీ ఇంటి వద్ద నుండే పని చేయవచ్చును. సంప్ర: 6305919944

తిరుపతి నందు ప్రముఖ హోమ్ స్టే మరియు ట్రావెల్స్ నందు మేనేజర్ కం సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు ఏదైనా డిగ్రీ లేదా MBA చదివి కంప్యూటర్ మీదపూర్తి అవగాహన ఉన్న అభ్యర్థులు కావలెను. ఆడ లేక మగ. జీతం 15000 - 20000 ఇవ్వబడును. ✆ 96763 16441

తిరుపతిలో సొసైటీ నందు పనిచేయుటకు రికవరీ ఆఫీసర్స్ (M) కావలెను. జీతం 20K అయోధ్య సొసైటీ. Con: 78427 30185.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU THE WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

రాయచోటి
• రాయచోటి • పీలేరు

తిరుచ్చిపై పాండురంగడి విహారం

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: పాండురంగ విఠలేశ్వర స్వామి ఆలయంలో రోహిణి నక్షత్రాన్ని పురస్కరించుకుని రుక్మిణి, సత్యభామ సమేత పాండురంగ విఠలేశ్వర స్వామి వారికి విశేష పూజలు జరిగాయి. సాయంత్రం విశేషాలంకరణలో రుక్మిణి, సత్యభామ సమేత విఠలేశ్వర స్వామి తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

తరిగొండకు బ్రహ్మోత్సవ శోభ

గుర్రంకొండ, న్యూస్‌టుడే: తరిగొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభించారు. బుధవారం ఉభయ దేవేరులతో కొలువైన శ్రీలక్ష్మీనరసింహస్వామికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. తితిదే అధికారుల ఆధ్వర్యంలో తిరువీధుల్లో ముత్యపు పందిరి వాహనంపై విహరించారు. రాత్రి హనుమంత వాహనంపై స్వామి పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. భజనలు, గోవింద నామస్మరణతో ఆలయం మారుమోగింది.

తరిగొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి →

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
రాయచోటి : 9703622242
పీలేరు : 8008574958
చిన్నమండెం: 9440170752

న్యూస్‌టుడే, రాయచోటి: సమస్య: స్థానిక వీరభద్రస్వామి ఆలయం వెనుక వైపు ఇళ్ల నుంచి వెలువడిన చెత్తను రెండు మూడు రోజులకు ఒకసారి తొలగిస్తున్నారు. దీంతో దుర్వాసన వస్తోంది?
- రామలింగయ్య, స్థానికుడు

సమాధానం: దేవాలయం వెనుక వైపు చెత్త వేసేందుకు డంపర్ బిన్‌లు ఏర్పాటు చేశాం. వాహనం వెళ్లి చెత్త సేకరించాలని ఆదేశించాం. స్థానికులు చెత్తను రోడ్డుపై వేయకుండా డంపర్ బిన్‌లో వేయాలి. **- జి.రవి, మున్సిపల్ కమిషనర్**

న్యూస్‌టుడే, గాలివీడు: సమస్య: స్థానిక పెద్దూరు రోడ్డులో రాకపోకలు నిలిపి వేశారు. గాలివీడు బస్టాండు వద్ద ప్రధాన కాలువ ఆధునికీకరణ పనులు త్వరగా చేపట్టాలి? **- రహంతుల్లా, స్థానికుడు**

సమాధానం: మురుగునీటి పారుదల కాకుండా కాలువ పనులు చేయిస్తున్నాం. పనులు పూర్తి కాగానే రాకపోకలు పునరుద్ధరిస్తాం.
- అంజనేయులునాయక్, పంచాయతీ కార్యదర్శి

సమస్య: సాయిరాం వీధిలో ఇళ్ల మధ్య చెత్త కుప్పలు పేరుకుపోయాయి. **- రాజశేఖర్, స్థానికుడు**

సమాధానం: చర్యలు తీసుకుంటాం. **- బ్రహారెడ్డి, ఈవో, పీలేరు.**

వాలీబాల్ ఆడుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ←

ఆటలు.. భవితకు బాటలు

జాతీయ స్థాయిలో రాణింపు

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఓ వైపు చదువులో రాణిస్తూ మరోవైపు మరో వైపు క్రీడల్లో సత్తా చాటుతూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించి తమ బంగారు భవితకు బాటలు వేసుకుంటున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పాటు ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ మునియా నాయక్, పీడీ జబీబుల్లా బాషా ప్రోత్సాహంతో జాతీయ స్థాయిలో రాణించి ప్రశంసలు అందుకుంటున్నారు.

కబడ్డీలో సత్తా

రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ మూడో ఏడాది చదువుతున్నా. మాది పేద కుటుంబం. నాన్న నాగేంద్ర ఆటో డ్రైవర్. అధ్యాపకుల ప్రోత్సాహంతో క్రీడల్లో రాణిస్తున్నా. 2025లో హరియాణలో జరిగిన కబడ్డీ లీగ్ పోటీల్లో సత్తా చాటాను. 2024లో తమిళనాడులో జరిగిన విశ్వవిద్యాలయాల స్థాయి అండర్-19 కబడ్డీ పోటీల్లో పతకం సాధించా. క్రీడల కోటాలో ఉద్యోగం సాధించాలన్నదే లక్ష్యం.
- రెడ్డిప్రసాద్, క్రీడాకారుడు

వాలీబాల్‌లో ప్రతిభ

రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ మూడో సంవత్సరం చదువుతున్నా. మాది మండలంలోని గొర్లముదివీడు. సాధారణ వ్యవసాయ కుటుంబం. నాకు క్రీడలంటే మక్కువ. 2024-25లో యోగి వేమన విశ్వవిద్యాలయంలో జరిగిన అండర్-19 వాలీబాల్ పోటీల్లో సత్తాచాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యా. అదే ఏడాది తమిళనాడులో జరిగిన జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో సత్తాచాటాను. పోలీసు ఉద్యోగం సాధించాలన్నదే ధ్యేయం. **- షేక్ గఫార్, విద్యార్థి**

క్రీడలతో మానసికోల్లాసం

రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకామ్ మూడో ఏడాది చదువుతున్నాను. క్రీడలతో ఆరోగ్యం, మానసికోల్లాసం సాధ్యం. ఆ దిశగా రోజూ వివిధ క్రీడల్లో సాధన చేస్తున్నా. వాలీబాల్‌లో ప్రావీణ్యం సాధించా. 2024-25లో వైవీయూలో జరిగిన అండర్-19 వాలీబాల్ పోటీల్లో సత్తాచాటి అదే ఏడాది కాకినాడ జేఎన్టీయూలో జరిగిన అండర్-19 పోటీల్లో ప్రతిభ చూపాను. **- ఖైజర్, విద్యార్థి**

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

లక్కిరెడ్డిపల్లె : యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్సై గోల్కొండ శోభ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో 9, 10, ఇంటర్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వర్ల రమేష్, ఉపాధ్యాయులు నాగయ్య, శివలీల, జాఫర్, ప్రదీప్, హెడ్‌కానిస్టేబుల్ బాలరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన అవసరం

రాయచోటి, న్యూస్‌టుడే: ప్రతి కుటుంబంలో ఆర్థిక అక్షరాస్యతపై అందరికి అవగాహన అవసరమని మెప్మా సీఎంఎం అబ్బాస్ అలీఖాన్ తెలిపారు. పట్టణంలోని కొత్తపల్లిలో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పొదుపు, అత్యవసర ఖర్చులు, అత్యవసర నిధి గురించి మహిళలకు అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. ఎస్సై చెంద్రాయుడు మాట్లాడుతూ సైబర్ క్రైమ్, మోసాలపై మహిళలు అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ సుజాత, కెనరా బ్యాంకు మేనేజరు మస్తాన్, కౌన్సిలర్ కవిత, సీవోలు రమణమ్మ, నాగమునెప్పనాయుడు, విడ్స్ కౌన్సిలర్ ఆంజనేయులు, తిరుమలయ్య పాల్గొన్నారు.

చెరువులకు నీరిచ్చిన ఘనత మంత్రిదే

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ఆగస్టు మూడో తేదీ నుంచి వెలిగల్లు ప్రాజెక్టు నుంచి 1.6 క్యూసెక్కుల నీరు లక్కిరెడ్డిపల్లె, రామాపురం మండలాల్లోని 75 చెరువులకు నీటిని అందించిన ఘనత రాష్ట్ర రవాణా, క్రీడలు, యువజనశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిదే అని తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు యనమల మదన్‌మోహన్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో దిన్నెపాడు పెద్దచెరువు సంఘం ఛైర్మన్ మోహన్‌రెడ్డి, పీరయ్య, ఓబులేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు సమాజ సేవకులు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఆటో డ్రైవర్లు సమాజ సేవకులని పీలేరు ఏఎంసీ ఛైర్మన్ పురం రామ్మూర్తి అన్నారు. బుధవారం పీలేరులో బిస్మిల్లా ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బోదేషా వలి ఆధ్వర్యంలో 150 మంది ఆటో డ్రైవర్లకు యూనియన్ తరపున సమ దుస్తులు, సభ్యత్వ నమోదు పత్రాలు అందజేశారు. మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, కిశోర్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ బలోపేతానికి చర్యలు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: జనసేన పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటామని ఈ పార్టీ పీలేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బెజవాడ దినేష్ అన్నారు. బుధవారం పీలేరులో ఆయన మాట్లాడుతూ.. పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లక్ష్యం మేరకు ముందుకు తీసుకెళ్లాలని ఆయన అన్నారు. ఈ నెల 27న పీలేరు మార్కెట్ కమిటీ ఆవరణలో జరిగే కార్యకర్తల సమావేశాన్ని

పీలేరులో మాట్లాడుతున్న బెజవాడ దినేష్

విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మోహన్ కృష్ణ, గజేంద్ర, కామిశెట్టి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

అన్నమయ్య జిల్లా, కలకడ మండలం, యర్రకోటపల్లి పంచాయతీ, సింగనొడ్డుపల్లె గ్రామము నందు గల శ్రీ పట్టాభి సీతారామ స్వామి దేవస్థానము దేవాదాయ శాఖ నందు రిజిస్టరు చేయుటకు ఏమైనా అభ్యంతరము ఉన్న యెడల ఈ ప్రకటన ప్రచురితమైన 15 దినములలో శ్రీయుత జిల్లా దేవాదాయ శాఖ అధికారి మదనపల్లె, అన్నమయ్య జిల్లా వారికి తెలియపరచవలసినదిగా దేవస్థానము నిర్వాహకులు తెలుపుకొనుచున్నారు.

ఆలయ కమిటీ

రోడ్డుపై గుంత.. ప్రమాదాల చింత

కలికిరి గ్రామీణ, న్యూస్‌టుడే: కలికిరి-కలకడ మార్గంలోని మదనపల్లె-తిరుపతి జాతీయ రహదారి వంతెన పక్కన సర్వీసు రోడ్డుపై గుంత పడింది. ఈ రోడ్డుకు ఆనుకుని వర్షం నీళ్లు వెళ్లేందుకు ఓ కాలువను నిర్మించి దానిపై సిమెంటు పలకలను ఏర్పాటు చేశారు. అయితే భారీ వాహనాలు రాకపోకల కారణంగా అవి కాస్త కాలువలోకి కుంగిపోయి గుంత ఏర్పడింది. అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని వాహన చోదకులు కోరుతున్నారు.

నిర్మించారు.. వినియోగం మరిచారు

కలికిరి మండలం పత్తేగడ పంచాయతీ టి.మాదిగపల్లెలో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం నిరుపయోగంగా మారింది. రూ.7 లక్షలతో మినీ అంగన్‌వాడీ కేంద్రం నిర్మించారు. ఆ గ్రామంలో చిన్నారులు సంఖ్య తక్కువగా ఉందని సమీపంలోని సత్యాపురం అంగన్‌వాడీ కేంద్రంలోకి అధికారులు విలీనం చేశారు. ఈ కారణంగా లక్షలు వెచ్చించి నిర్మించిన నూతన భవనం ఉపయోగంలేక ఆకతాయిలకు నిలయంగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి అంగన్‌వాడీ కేంద్రాన్ని పునః ప్రారంభించని పక్షంలో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. **- న్యూస్‌టుడే, పత్తేగడ (కలికిరి)**

నీటి పథకం.. నిరుపయోగం

కాకులారంపల్లె పంచాయతీ ఇందిరమ్మ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన తాగునీటి పథకం రెండేళ్లుగా నిరుపయోగంగా ఉంది. పాఠశాలలో 150 విద్యార్థులు చదువుతుండగా మధ్యాహ్న పథకం భోజనం తినేందుకు విద్యార్థులు ఇళ్ల నుంచి సీసాల్లో నీరు తెచ్చుకుంటున్నారు. అత్యవసరంగా తాగు నీటి అవసరాలకు కాలనీలో ఏర్పాటు చేసిన ప్రైవేటు శుద్ధ జలం కేంద్రంలో పాఠశాల ఉపాధ్యాయులు కొనుగోలు చేస్తున్నారు. ఎంఈవో పద్మావతిని వివరణ కోరగా పాడైన నీటి పథకం యూనిట్‌ను మరమ్మతు చేయించేందుకు ఉన్నతాధికారులకు తెలియజేశామని చెప్పారు. **- న్యూస్‌టుడే, పీలేరు**

సత్తా చాటిన విద్యార్థులు

రాష్ట్రస్థాయి పరీక్షల్లో గాలివీడు విద్యార్థుల సత్తా

గాలివీడు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ (ఐఎన్‌టీఎస్‌వో) పరీక్షల్లో గాలివీడులోని అద్వైత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. మంగళవారం విడుదల చేసిన ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ, ద్వితీయ, మూడో స్థానంలో 2, నాలుగో స్థానంలో 2, ఐదో స్థానంలో 5 మంది విద్యార్థులు విజయం సాధించారని పాఠశాల వ్యవస్థాపకుడు బి.ఇంద్రసేన ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం పాఠశాలలో జరిగిన సమావేశంలో విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు రామకృష్ణ, ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులు

సంబేపల్లె, న్యూస్‌టుడే: సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులేనని ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకుని శిక్షణ పొందడం గొప్ప గౌరవం అని ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య అన్నారు. బుధవారం సంబేపల్లె లోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో 25 రోజులుగా శిక్షణ పొందుతున్న ఛాత్రోపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయమ్మ, రెడ్డెన్న, రెడ్డెయ్యరాజు, నాగేశ్వర నాయక్, ఎంఆర్‌సీ సిబ్బంది పుష్పలత, ఐఈఆర్టీ సిబ్బంది పాల్గొన్నారు.

పాల డెయిరీల్లో జాగ్రత్తలు తప్పనిసరి

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: పాల డెయిరీల యాజమాన్యాలు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని డెయిరీలను పరిశీలించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

వెనుకబడిన వర్గాల మద్దతు తెదేపాకే

గుర్రంకొండ, న్యూస్‌టుడే: వెనుకబడిన వర్గాల మద్దతు తెదేపాకేనని వాల్మీకిపురం మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు, సదుం మండలం పరిశీలకుడు నౌషాద్‌అలీ పేర్కొన్నారు. అత్యధికంగా ఓట్లు వచ్చిన పోలింగ్ కేంద్రాల్లో పరిస్థితులు అంచనా వేయడానికి రాష్ట్రవ్యాప్తంగా తెదేపా పరిశీలకులను నియమించి నివేదికలు కోరిందన్నారు.

ఆరుతడి పంటలే మేలు

కలకడ, న్యూస్‌టుడే: వేసవి కాలంలో రైతులు వరి పంటను తగ్గించి తక్కువ నీటితో సాగయ్యే పంటలను సాగు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ భూగర్భ జలాలు తగ్గిపోతున్నందున అందుకు అనుగుణంగా పంటల సాగు చేయాలని సూచించారు. వరికి బదులు పప్పు ధాన్యాలు, ఆయిల్ సీడ్స్, మిల్లెట్లు, మొక్కజొన్న పంటలు సాగు చేసుకోవచ్చని చెప్పారు.

హుండీ తాళాలు మాయం

చిన్నమండెం, న్యూస్‌టుడే: మండల పరిధి కొత్తపల్లె గ్రామంలో వెలసిన మల్లూరమ్మ ఆలయ హుండీ తాళాలు మాయమైనట్లు వెలుగులోకి వచ్చింది. వచ్చే నెల 4 నుంచి రెండు రోజుల పాటు జాతర నిర్వహించనున్నారు. ఈ జాతరకు ముందే ఆలయంలోని హుండీని తెరవాలని నిర్ణయించి ఈవో కొండారెడ్డి ఉన్నతాధికారులకు నివేదించారు. ఉన్నతాధికారులు ఇన్‌స్పెక్టరు శివయ్యను ఆలయానికి మంగళవారం పంపారు. ఆయన దేవాదాయశాఖ దగ్గరున్న తాళాలతో ఆలయ హుండీని తెరిచేందుకు ప్రయత్నించగా అవి రాలేదు. దీంతో సమస్యను జిల్లా దేవాదాయ శాఖ అధికారికి తెలిపారు. బుధవారం కూడా ప్రయత్నించడంతో హుండీ తెరుచుకోలేదు. ఈ సమస్యపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. హుండీ తాళాలు మార్చడంతో సమస్య నెలకొందని పలువురు అంటున్నారు. సీసీ కెమెరాలు, నలుగురు పూజారులు, స్వీపర్లు ఉన్న ఆలయంలోనే ఈ సమస్య వచ్చిందంటే ఎలాగని మరి కొందరు ప్రశ్నిస్తున్నారు. సమస్యపై జిల్లా దేవాదాయశాఖ ఉన్నతాధికారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఘటనా స్థలంలో చెల్లాచెదురుగా పడిన కూరగాయలు

టమాట వాహనం బీభత్సం

పీలేరు గ్రామీణ : కలకడ నుంచి చెన్నైకి టమాట లోడుతో వెళుతున్న బొలెరో వాహనం బుధవారం పీలేరు నాలుగు రోడ్ల కూడలి వద్దకు రాగానే అదుపుతప్పి రోడ్డుపై ఆగి ఉన్న వాహనాలపైకి దూసుకొచ్చింది. ఈ క్రమంలో తెల్లగడ్డలు, ఉల్లిగడ్డలు అమ్ముకునే ఆటోను, వాహనం ముందున్న మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొనగా అది వెళ్లి మరో ద్విచక్ర వాహనంపై పడింది. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పీలేరు పోలీసులు తెలిపారు.

రైతుల దగ్గరకు వెళ్లి నమోదు చేస్తున్న వ్యవసాయ శాఖ సిబ్బంది

మిగిలింది మూడు రోజులే

- విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు
- అన్నదాతలూ అప్రమత్తం కండి

చిన్నమండెం, న్యూస్‌టుడే: భవిష్యత్తులో రైతులకు ప్రభుత్వ పథకాలు అందాలంటే కేంద్రం ప్రవేశ పెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ (విశిష్ట గుర్తింపు సంఖ్య) తప్పనిసరని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. జిల్లాలో ఈ సంఖ్య నమోదు చేసుకొనేందుకు ఈ నెల 28 వరకే గడువు ఉండడంతో ఇంకా నమోదు చేసుకోని రైతులుంటే వెంటనే చేయించుకోవాలని కోరుతున్నారు. సాగు భూమి ఉన్న ప్రతి రైతుకు 11 అంకెల గుర్తింపు సంఖ్యను జారీ చేస్తున్నారు. రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే సహాయకుల దగ్గరకు ఆధార్, పట్టాదారు పాసు పుస్తకం, లింక్ అయిన చరవాణితో వెళ్లితే నమోదు చేస్తారని సూచిస్తున్నారు.

నమోదుతో ఉపయోగాలు ఇవే

విశిష్ట గుర్తింపు సంఖ్యతో ప్రయోజనాలున్నాయని అధికారులు చెబుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పెట్టుబడి సాయం, ఎరువుల రాయితీలు, మార్కెట్లో పంట దిగుబడులను విక్రయించుకొనేందుకు ఈ సంఖ్య ప్రామాణికం కానుంది. అతివృష్టి, అనావృష్టి పరిస్థితులతో పంటలు దెబ్బ తిన్న సమయంలో పరిహారానికి కూడా ఉపయోగపడుతుంది. ఇంకా నమోదు చేసుకోని రైతులు వెంటనే రైతు సేవా కేంద్రాలకు వెళ్లి చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి గీత తెలిపారు.

నియోజకవర్గంలో నమోదు వివరాలు ఇలా ఉన్నాయి

మండలం	రైతులు	నమోదైనది
చిన్నమండెం	6755	4899
గాలివీడు	9525	7851
లక్కిరెడ్డిపల్లె	7319	6371
సంబేపల్లె	8646	6787
రాయచోటి	7455	6148
రామాపురం	7749	6259

(c) eenadu

మదనపల్లె

• మదనపల్లె • తంబళ్లపల్లె • పుంగనూరు

హెలిప్యాడ్ నిర్మాణానికి స్థల పరిశీలన

సదుం, న్యూస్‌టుడే: సదుం-నడిగడ్డ మార్గంలోని దేవాదాయశాఖ భూముల ప్రాంగణంలో హెలిప్యాడ్ నిర్మాణానికి స్థల పరిశీలన చేసినట్లు పుంగనూరు ఆర్ అండ్‌బీ డీఈఈ వెంకటయ్య తెలిపారు. నియోజకవర్గంలోని మిగిలిన మండలాల్లో కూడా హెలిప్యాడ్ నిర్మాణానికి స్థల పరిశీలన చేశామన్నారు. తహసీల్దారు ప్రమీల, రాష్ట్ర బీసీ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ అమరనాథ్‌గౌడ, మండల తెదేపా నాయకులు రెడ్డిప్రసాద్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, పవన్‌కుమార్ రెడ్డి, పవన్ పాల్గొన్నారు.

పీటీఎం ఎంపీడీవోగా చంద్రశేఖర్‌రెడ్డి బాధ్యతలు

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: పెద్దతిప్పసముద్రం ఎంపీడీవోగా చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన బైరెడ్డిపల్లె మండలంలో ఎంపీడీవోగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది, కార్యదర్శులు, ప్రజాప్రతినిధుల సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

మళ్లీ ఏనుగుల దాడులు

సోమల, న్యూస్‌టుడే: మండలంలో కొన్ని రోజులు విరామం ఇచ్చిన ఏనుగులు మళ్లీ దాడులు ప్రారంభించాయి. మంగళవారం రాత్రి పెద్దఉప్పరపల్లె చెందిన లక్ష్మణకుమార్ స్వామి తదితర రైతులకు చెందిన వరి పంటను ఏనుగులు తొక్కి నాశనం చేశాయి. పొలాల్లో ఏర్పాటు చేసిన పైపులను నష్టపరిచాయి.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

విద్యార్థులతో డీఈడీవో చంద్రశేఖర్, వ్యాయామోపాధ్యాయులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీలకు మదనపల్లె ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు విద్యాసంస్థ ఛైర్మన్లు అమృత, శ్రీదేవి తెలిపారు. జిల్లా ఉన్నత పాఠశాలలో ఈ నెల 24న నిర్వహించిన సాఫ్ లీగ్ అండర్ 18 విభాగం స్కేటింగ్ జిల్లా స్థాయి పోటీల్లో పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు సంజయ్‌దహార్‌రెడ్డి, లోహిత్, ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు జైనబ్, మేఘన, 8వ తరగతి విద్యార్థి శరణ్య ప్రతిభ చూపించారు. వీరు ఈ నెల 28, మార్చి 1వ తేదీ ఎన్టీఆర్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను ఛైర్మన్లతో పాటు ప్రిన్సిపల్ షహనాజ్‌ఖాన్, వ్యాయామ ఉపాధ్యాయులు మహమ్మద్ అలీ, భానుప్రకాష్, రవి, షబ్బు, డీఈడీ చంద్రశేఖర్ అభినందించారు.

పంపకాలుంటేనే పనులు?

మురిగిపోనున్న ఆర్థిక సంఘం నిధులు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: బి.కొత్తకోట మండలానికి 15వ ఆర్థిక సంఘం ద్వారా మంజూరైన రూ.70 లక్షలు మురిగిపోయే సూచనలు కన్పిస్తున్నాయి. వచ్చే నెలాఖరుకు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులు చెబుతుండగా ఇప్పటివరకు ఒక్క పని కూడా ప్రారంభం కాలేదు. ఈ ఆర్థిక సంవత్సరంలోగా నిధి వ్యయం చేయని నిధులు వెనక్కి వెళ్లిపోయే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాల సమాచారం.

కేటాయింపులు దేనికంటే..

బి.కొత్తకోట మండలానికి నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం తాగునీరు, రహదారులు, మురుగు కాలువ పనులకు వినియోగించాలని మార్గదర్శకాలను జారీ చేసింది.

తీర్మానాలతో సరి..

ఈ నిధులతో గ్రామాల్లో పనులను చేపట్టడానికి మండల సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేశారు. ఈ పనులు కేటాయించే విషయంలో మండల వైకాపాలో విభేదాలు తలెత్తాయి. వైకాపాకు చెందిన ఎంపీపీపై అదే పార్టీకి చెందిన ఎంపీటీసీ సభ్యులు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా అది నెగ్గింది. ఈ క్రమంలో పనులు చేపట్టకుండా ఎప్పటికప్పుడు వాయిదా వేశారు.

రాజీ కొచ్చినా..

అనంతరం ఈ పనులు చేపట్టడంపై వైకాపా పాలక వర్గం కొందరు తెదేపా నాయకులతో రాజీ కుదుర్చుకుంది. అభివృద్ధి పనులు పంచుకుని చేసేలా ఆమోదించటానికి వచ్చి నట్లు సమాచారం. ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే జి. శంకర్ వర్గీయులు పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో మండలంలో 22 చోట్ల పనులు ప్రారంభం కాకుండా ఆగిపోయాయి.

గడువులోపు సందేహమే

ఈ పనులపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేని స్థితిలో అధికారులు ఉండటంతో వైకాపా, తెదేపాలు ఏకాభిప్రాయానికి వచ్చి మార్చి నెలాఖరులోగా అభివృద్ధి పనులు చేపట్టడం సందేహంగా కన్పిస్తోంది.

అత్యవసర పనులు వాయిదా

నిధులు లేకపోవడంతో మండలంలో అత్యవసరంగా చేయాల్సిన పనులను అధికారులు వాయిదా వేస్తున్నారు. ఇదే సమయంలో అందుబాటులో ఉన్న ఆర్థిక సంఘం నిధులను వర్గ రాజకీయాల కారణంగా ఖర్చు చేయలేని పరిస్థితి ఏర్పడింది.

జడ్పీ సీఈవో దృష్టికి..

ఈ విషయమై స్థానిక ఎంపీడీవో అబ్దుల్ షుకూర్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ జడ్పీ సీఈవో ఆదేశాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టడంపై తదుపరి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

మదనపల్లె పట్టణం: 80085 74611
తంబళ్లపల్లె: 94416 29636
పుంగనూరు: 80085 74622
(10 AM TO 1 PM)

పుంగనూరు, న్యూస్‌టుడే: ? భగత్‌సింగ్ కాలనీ, మేలుపట్ల లో పలువీధుల్లో వీధిదీపాలు వెలగడం లేదు. రాత్రివేళల్లో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - రామాంజులు, మేలుపట్ల ✱ మరమ్మతులు చేయిస్తాం. - మహేష్, డీఈఈ

నాలుగు సమస్యల పరిష్కారం

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రజలు వెల్లడించిన సమస్యలను ఈ నెల 16న 'ఈనాడు' 'మేమున్నాం మీకు తోడుగా'లో ప్రచురించాం. అధికారులు స్పందించి.. సిబ్బందితో ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు. ✤ చిన్నతిప్పసముద్రంలో కార్యదర్శి పవన్‌కుమార్ పారిశుద్ధ్య సిబ్బందితో పనులు చేయించారు. ✤ ఎంపీడీవో తాజ్‌మస్రూర్ ఆదేశాలతో బెంగళూరు రహదారి నక్కలదిన్నె వద్ద చెత్తదిబ్బలు, వ్యర్థాలను పంచాయతీ కార్మికులు శుభ్రం చేశారు. ✤ కమిషనర్ ప్రమీల సూచనతో రాజీవ్‌నగర్‌లో వీధిదీపాలను పురపాలిక అధికారులు బాగు చేయించారు. ✤ డిప్యూటీ ఎంపీడీవో తిరుపాల్‌నాయక్ ఆదేశాలతో దుబ్బిగానిపల్లె తిరుపతి మార్గంలో వీధి దీపాలకు పంచాయతీ అధికారులు మరమ్మతులు చేపట్టారు.

పాల కల్తీ జరిగితే క్రిమినల్ కేసులు

పాల నాణ్యత పరిశీలిస్తున్న పశువైద్యాధికారిణి పావని

రామసముద్రం, న్యూస్‌టుడే: పాలలో కల్తీ జరిగితే సేకరణ కేంద్రం నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని పశువైద్యాధికారిణి పావని హెచ్చరించారు. రామసముద్రం మండలంలోని పలు గ్రామాల్లో పాల సేకరణ కేంద్రాలను ఆమె బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాల నాణ్యత, కొలతలు పరిశీలించారు.

వైభవంగా ప్రసన్న వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

కల్యాణోత్సవం నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు

కల్లూరు (మంగళంపేట): మంగళంపేటలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. పుంగనూరు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు.

పాండురంగస్వామిగా కల్యాణ వెంకన్న

పురవీధుల్లో ఊరేగుతున్న కల్యాణ వెంకటరమణస్వామి

పుంగనూరు, న్యూస్‌టుడే: వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్థానిక కల్యాణ వెంకటరమణ స్వామి బుధవారం పాండురంగస్వామి అలంకారంలో చిన్న శేష వాహనంపై పురవీధుల్లో ఊరేగారు. సాయంత్రం హంస వాహనంపై భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

రేపట్నుంచి శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

కల్లూరు, న్యూస్‌టుడే: దేవళంపేటలో కోరకపల్లి కాలంలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు శుక్రవారం విశ్వక్సేనారాధన, అభిషేకం, శనివారం ధ్వజారోహణం, రాత్రి చంద్రప్రభ వాహనం, ఆదివారం హనుమంత వాహనం, సోమవారం సింహవాహనం, మంగళవారం శేషవాహనం, బుధవారం గరుడవాహనం, గురువారం సూర్యప్రభ వాహనసేవ, సాయంత్రం స్వామివారి కల్యాణోత్సవం, రాత్రి గజవాహనసేవ, శుక్రవారం రథోత్సవం, శనివారం పార్వేట, రాత్రి అశ్వ వాహనసేవ ఆదివారం వసంతోత్సవం, చక్రస్నానం, రాత్రి ధ్వజారోహణం, సోమవారం ఊంజల్‌సేవ ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

విద్యార్థులకు కిట్ల పంపిణీ

పెద్దమండ్యం: హెల్పింగ్ మైండ్స్ సంస్థ సభ్యుడు పవన్ పుట్టినరోజున సందర్భంగా మండలంలోని కస్తూరిబా పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లను బుధవారం పంపిణీ చేశారు. మైండ్స్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అబూబకర్‌సిద్ధిఖ్, ప్రిన్సిపల్ రాణికుమారి పాల్గొన్నారు.

భూ ఆక్రమణకు పాల్పడితే కఠినచర్యలు

రామసముద్రం: భూ ఆక్రమణకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని తహసీల్దార్ అజారుద్దీన్ హెచ్చరించారు. మినికి గ్రామ రెవెన్యూ పరిధిలోని గుంతవారిపల్లెలో ఆక్రమణకు గురైన గుట్ట స్థలాన్ని బుధవారం అధికారులు పరిశీలించారు. ఆక్రమణకు గురైన గ్రామనత్తం స్థలాన్ని ఖాళీ చేయాలని ఆక్రమణదారును ఆదేశించారు.

అధిక పాల ఉత్పత్తితో ప్రగతిబాట

కల్లూరు, న్యూస్‌టుడే: అధిక పాల ఉత్పత్తితో పాడిరైతులు అగ్రగాములుగా నిలిచి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పీటీపీ ప్రాజెక్టు సమన్వయకర్త డాక్టర్ వాసు సూచించారు. బుధవారం మతుకువారిపల్లెలో పశుసంవర్థక పరిశీలన కార్యక్రమంలో భాగంగా పేయదూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక పాల ఉత్పత్తి సాధించిన వారికి బహుమతులు అందజేశారు. సర్పంచి ప్రతాప్‌రెడ్డి, ప్రసాద్, ఆదిత్యనాథ్, యోగానందరెడ్డి, పీటీపీ సూపర్‌వైజర్ నాగరాజ్ పాల్గొన్నారు.

ఆరుతడి పంటలపై దృష్టిపెట్టండి

పుంగనూరు గ్రామీణం: వేసవి ఉష్ణోగ్రతలు అధికంగా పెరుగుతున్న దృష్ట్యా సాగు నీటి ఎద్దడి ఎదుర్కొనే ప్రమాదం ఉండటంతో బోర్లు, బావుల కింద వరిసాగును తగ్గించాలని ఏడీఏ శివకుమార్ తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం ఉందని ముందు జాగ్రత్తగా బోర్ల కింద ఆరుతడి పంటలు సాగు చేయాలన్నారు.

ఉప కేంద్రం ప్రారంభానికి చర్యలు

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: విద్యుత్ సంస్థ డివిజన్ కేంద్రంలో ఆధునికీకరణకు నోచుకున్న 33కేవీ ఉప కేంద్రాన్ని మంగళవారం సాయంత్రం ఎస్పీడీసీఎల్ ప్రాజెక్టుల విభాగం డైరెక్టర్ అయూబ్‌ఖాన్ పరిశీలించారు. దీనిపై ఈ నెల 22న 'ఈనాడు'లో 'మంత్రి వస్తారని ఎదురుచూపులు' పేరిట కథనం ప్రచురితం కావడంతో స్పందించిన డైరెక్టర్ ఉప కేంద్రాన్ని పరిశీలించి, జరిగిన పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు.

రైతులను చైతన్యపరచండి

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: వేసవి ఆరంభం నేపథ్యంలో వరికి బదులు తక్కువ నీరు అవసరమయ్యే పంటలు సాగు చేపట్టేలా రైతులను చైతన్యపరచాలని వ్యవసాయాధికారి మంజుల సిబ్బందికి సూచించారు. బుధవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో సిబ్బందితో సమీక్షించారు. ఎకరా వరి సాగుకు 25-30 లక్షల లీటర్ల నీరు అవసరమని, దీనికి బదులు పెసర్లు, కందులు, మినుములు, సెనగ, నువ్వులు, సోయాబీన్, జొన్న, సజ్జ, రాగి, మొక్కజొన్న పంటలు సాగు చేస్తే నీటి వాడకం తగ్గుతుందన్నారు. బిందు, తుంపర్ల సాగుతో నీటి వినియోగం 40- 60 శాతం తగ్గి సాగువిస్తీర్ణం పెరుగుతుందని వివరించారు.

అధికారుల గైర్హాజరుపై కలెక్టర్‌కు నివేదిక

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: బి.కొత్తకోట మండల కార్యాలయంలో బుధవారం జరిగిన ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశానికి వివిధ శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. సమావేశానికి రావాలని 30 మందికి సమాచారం పంపగా.. నలుగురు మాత్రమే వచ్చారు. కొన్ని శాఖల నుంచి ఉద్యోగులు హాజరయ్యారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సమావేశానికి డుమ్మా కొట్టిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీల రాష్ట్ర అధ్యక్షుడు పి.శ్రీనివాసులు మాట్లాడారు. తహసీల్దారు ఎ. బావాజాన్ మాట్లాడుతూ గైర్హాజరైన అధికారులపై కలెక్టర్‌కు నివేదిక పంపనున్నట్లు ప్రకటించారు. నగర పంచాయతీ కమిషనరు రమాదేవి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల కాలనీల్లో వసతుల కల్పనతో పాటు సమస్యలు పరిష్కరించడానికి సత్వర చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర గిరిజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు కావడి రవీంద్ర, బాస్ జిల్లా ఉపాధ్యక్షుడు సింగన్నలు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి భవానీ వెంకటేశ్ మాట్లాడుతూ పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడంలో తమ కాలనీలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయడం ఏమనగా ! నా కక్షిదారు మెస్సర్స్ శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, తిరుపతి-2, మేనేజర్ గారు ఇచ్చిన భోగట్టా ప్రకారం ఈ క్రింది కనిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తి చిత్తూరు జిల్లా, పులిచెర్ల మండలం, ఎల్లంకివారిపల్లి గ్రామము, మసీద్ వీధి, డోర్ నెం. 3-4/ఏలో కాపురం యుండు షేక్ బారేషా వలి గారి భార్య ఎస్.ఫరీదాభాను గారికి చెందినదనియు, సదరు ఆస్తిని రిజిస్టరు తనఖా చేయించుకొని సదరు షేక్ బారేషా వలి గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి ఈ క్రింద కనిన షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎటువంటి అప్పులు, చార్జీలు, క్లైయిములు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 3 దినములలోగా ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా కక్షిదారు బాధ్యులు కారు.

షెడ్యూలు

తిరుపతి రిజి॥, తిరుపతి పాకాల సబ్ డి॥, పులిచెర్ల మండలం, ఎల్లంకివారిపల్లి గ్రామ పంచాయతీ 112, ఎల్లంకివారిపల్లి గ్రామం లెక్క దాఖలలో గ్రామ కంఠం సర్వే నెం. 41-2లో **ఉత్తరం :** ఇస్మాయిలు గారి ఇల్లు మరియు జాగా, **దక్షిణం :** నీ ఇల్లు (ఎం.సరస్వతి గారి ఇల్లు), **తూర్పు :** దారి వీధి, **పడమర :** ఇ.ప్రసాద్ నాయుడు గారి నేల. **తూర్పు - పడమర :** 60 అడుగులు (మీటర్లు : 18.29), **ఉత్తర - దక్షిణం :** 13 1/2 అడుగులు (మీటర్లు : 4.2) కొలతలు గల 810 చదరపు అడుగులు లేక 90 చదరపు గజములు గల జాగా పూరాయున్న సదరు జాగాలో గల రాళ్లున్న చేర్చి నీకు నేను విక్రయించినాను.

జి.వి.సుబ్బయ్య, బి.ఎ., బి.ఎల్., అడ్వకేట్
డి.నెం. 8/114/2, రాయల్ నగర్, ఆర్.సి.రోడ్డు,
తిరుపతి, సెల్: 9440202564

సేవాసదనం.. నిరుపయోగం

నిమ్మనపల్లె దిగువ వీధిలో గ్రామచావిడి భవనం నిరుపయోగంగా ఉంది. గతంలో ఇక్కడ వీఆర్వోలు సేవలందించేవారు. సచివాలయ వ్యవస్థ రావడంతో వీఆర్వోలు ఇక్కడకు రావడం లేదు. ప్రస్తుతం భవనం శిథిలావస్థకు చేరుతోంది. గ్రామ చావిడిలో పశువులు కట్టేయడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. అధికారులు స్పందించి భవనాన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు వినియోగించాలని ప్రజలు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, నిమ్మనపల్లె

మురుగుతో అవస్థలు

భీమగానిపల్లె పంచాయతీ శాంతినగర్‌లో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. కాలువలు లేక రోడ్లపై మురుగు నిలుస్తోంది. దోమలు, దుర్వాసనతో జ్వరాలు వ్యాపిస్తున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వెంటనే పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణం

కుళాయి లేని మూత్రశాల

ఆర్టీసీ బస్టాండు ఆవరణలో పదేళ్ల కిందట ఏర్పాటు చేసిన మూత్రశాలలో కుళాయి లేక మహిళలు ఇబ్బంది పడుతున్నారు. మూత్రశాలలో నీటి సౌకర్యం లేని అంశాన్ని పర్యవేక్షకులకు మహిళలు పలుమార్లు విన్నవించినా, ఫలితం లేదు. ఆరు నెలల కిందట ఇక్కడ పర్యటనకు వచ్చిన సివిల్ డీఈ పోతురాజు సమస్యను పరిశీలించి మూత్రశాలలో కుళాయి ఏర్పాటు చేయాలని ఆదేశించినా చర్యలు కరవయ్యాయి. ఆర్టీసీ అధికారులు మూత్రశాలలో కుళాయి ఏర్పాటు చేయాలని మహిళలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే,మదనపల్లె అర్బన్

పశువును కాపాడిన అధికారులు

ప్రమాదవశాత్తు నీటి తొట్టెలో పడిపోయిన పశువును అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి పైకి తీసుకొచ్చారు. బుధవారం సాయంత్రం స్థానిక కోనేటిపాళ్యం సమీపంలో మేతకు వెళ్లిన పశువు 15 అడుగుల లోతు గల నీటితొట్టెలో పడిపోయింది. వెంటనే యజమాని మనోజ్‌కుమార్ అగ్నిమాపక అధికారులను సంప్రదించారు. అగ్నిమాపక శాఖ అధికారి సుబ్బరాజు, సిబ్బంది తాళ్లతో పశువును పైకి లాగారు.
- న్యూస్‌టుడే, పుంగనూరు

పెద్దమండ్యంలో కుక్కల బెడద

మండల కేంద్రంలో కుక్కల బెడదతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. స్థానిక చికెన్ దుకాణాల వద్ద గుంపులుగా మకాం వేసి, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఒక్కోసారి రోడ్డుకు అడ్డంగా పరుగెత్తడంతో వాహనాల రాకపోకలకు ఆటంకం కలుగుతోందని, వీటిని నియంత్రించాల్సిన అవసరం ఉందని మండల వాసులు పేర్కొంటున్నారు
. - న్యూస్‌టుడే, పెద్దమండ్యం

THE COURT OF THE CIVIL JUDGE SENIOR DIVISION, PUNGANUR 517 247
O.E.P.No. 41/2016 in O.S.No.166 / 1983

1. Mogarala Pedda Venkatamma (Died) By L.R.
2. Sri Mogarala Doraswamy Naidu ..D.Hr & 2nd D.H.R/ Plaintiff & D-4

-Versus-

1. Mogarala Ramalingappa Naidu (Died) By L.Rs & 8 Others ..J. Drs /Defendants 1 to 3, 5 to 12

AUCTION NOTICE

It is hereby notified that the under mentioned immovable properties of the J. Drs will be sold in PUBLIC AUCTION in execution of the above decree on 17-03-2026 Tuesday in between 10.30 to 5.00 P.M. in the premises of the above Court, The intending bidders can participate after verifying the conditions of sale.

PLAINT "B" SCHEDULE:

Chittoor District - Punganur sub-district - Punganur Taluk - Chittoor Zilla Parishad, Punganur Samithi, Diguvapalle Grama Panchayal, Lands siluated al 27-Diguvapalle Village

Item No.13. 304/1 Dry Sircar 1/2 Share joint 2nd D.Hr Value: Rs.4,50,000/- Field Assistant /Amin Value: Rs.9,00,000/- Item No. 33. House Property situate at Appinayanipalle h/o Diguvapalle, Punganur taluk bearing door No. 6/7, bounded on, **East:** the House of Mogarala Gangulappa Naidu; **South:** Dry Lands of Naddi Chinna Muneppa; **West:** Bazaar and **North:** Rama Mandiram. Within these boundaries stone terraced house etc., full East to West measuring 50 feet North to South measuring 50 feet, including one round hut on eastern side.

2nd D.Hr Value: Rs 1,50,000/- Field Assistant /Amin Value: Rs 3,00,000/- J.Dr's Value for Items 13 & 33: Nil As per E.C.No. No: 62926358 Vide App. No:1021577330 Dt: 21-10-2021 for 29 years i.e., from 01-01-1992 till 20-10-2021, for **Item No. 13** & E.C. No. 62926410 Dt: 21- 10-2021 for 29 years i.e., from 01-01-1992 till 20-10-2021, for **Item No. 33** there are no encumbrances at all. Hence the afore said properties will be sold free of encumbrances.

Punganur,
Date:
25-02-2026.

/By Order of the Court/
Sd/-D.Venkatramaiah Chetty.
Advocate for
Decree holder

నాడు ప్రేమన్నాడు.. నేడు వదిలించుకోవాలని పన్నాగం

భర్త మోసంపై భార్య ఫిర్యాదు

బాధితురాలు గాయత్రి

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: 'ప్రేమిస్తున్నానని వెంటపడి, పెళ్లి చేసుకుని, బిడ్డకు తల్లిని చేశాడు. చివరికి ఆ బిడ్డ చనిపోయాక. . భర్తతో పాటు మెట్టినింటివారు రానివ్వడం లేదని ఓ వివాహిత పీటీఎం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి కథనం మేరకు.. కందుకూరు పంచాయతీ నిలువురాతిపల్లెకు చెందిన గంగులప్ప కుమార్తె గాయత్రి మదనపల్లెలో ఓ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న సమయంలో బి.కొత్తకోట మండలం గట్టు పంచాయతీ దిన్నెమీదపల్లెకు చెందిన రాజశేఖర్ పరిచయమయ్యాడు. 2024లో తనను రాజశేఖర్ ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని తెలిపింది. గతేడాది డిసెంబరులో కాన్పు జరిగి బిడ్డ చనిపోవడంతో భర్త సూచన మేరకు తాను పుట్టింటికి వెళ్లినట్లు గాయత్రి తెలిపారు. ఇరవై రోజుల కిందట మెట్టినింటికి వెళితే అత్తింటివారు ఇంట్లోకి రానివ్వలేదని ఆరోపించారు. భర్త సైతం పట్టించుకోకపోవడంతో విధిలేని పరిస్థితుల్లో పోలీసులకు ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని వాపోయారు.

గ్రామాల ప్రగతే కూటమి లక్ష్యం

ములకలచెరువు, న్యూస్‌టుడే: గ్రామాల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని సింగిల్‌విండో ఛైర్మన్ గుత్తికొండ త్యాగరాజు, మాజీ సర్పంచి సురేష్ అన్నారు. బుధవారం దేవళచెరువు పంచాయతీలోని చెన్నుగారిపల్లి, కాలవాండ్లపల్లి గ్రామాలకు ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్డు పనులను ఎంపీడీవో హరినారాయణ, నాయకులు జి.త్యాగరాజు, సురేష్‌లు ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు కేవీ రమణ, నరసింహారెడ్డి, చాంద్‌బాషా, రవిచంద్ర, రమణారెడ్డి, కేశవరెడ్డి, యర్రంరెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో ఆస్తి నష్టం

పుంగనూరు, న్యూస్‌టుడే: పత్రపల్లె వద్ద బుధవారం మధ్యాహ్నం ఆకస్మిక అగ్నిప్రమాదంలో రూ.1.50 లక్షల ఆస్తి నష్టం సంభవించిందని అగ్నిమాపకశాఖ అధికారి సుబ్బరాజు తెలిపారు. సతీష్‌బాబుకు చెందిన 13 ఎకరాల నెల్లి, అల్లనేరేడు తోటలోని బిందుసేద్యం పరికరాలతో పాటు చెట్లు కాలిపోయాయన్నారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే మంటలను అదుపు చేశామని పేర్కొన్నారు.

మూడో రోజుకు రిలే దీక్షలు

మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

పుంగనూరు, కల్లూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం హామీలు అమలు చేయాలని అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన రిలేదీక్షలు బుధవారంతో మూడో రోజుకు చేరాయి. స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చామన్నారు. ● పులిచెర్ల ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. జిల్లా ఏఐటీయూసీ నాయకులు కోదండయ్య, మండల అంగన్‌వాడీ సంఘం నాయకురాళ్లు సరస్వతీ, ప్రేమలత, మొబీనా, సుజాత పాల్గొన్నారు.

మంత్రులను కలసిన ఏఎంసీ ఛైర్మన్

సోమల, న్యూస్‌టుడే: స్థానిక ఏఎంసీ ఛైర్మన్ శ్రీనివాసులునాయుడు హోంమంత్రి అనితా, ర.భ.శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను బుధవారం విజయవాడలో కలిశారు. నిషేధిత భూముల జాబితా సమస్యలు, సోమల- పెద్దఉప్పరపల్లె ర.భ రోడ్డు, వంతెన, జీడిరేవుల వంకపై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతులు అందజేయగా మంత్రులు సానుకూలంగా స్పందించినట్లు ఏఎంసీ ఛైర్మన్ తెలిపారు.

విష ప్రయోగంతో 25 కోళ్ల మృతి

చౌడేపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని చారాలకు చెందిన కుళ్లయి వెంకట్రమణ పెంచుతున్న నాటుకోళ్లపై బుధవారం గుర్తుతెలియని వ్యక్తులు విష ప్రయోగం చేశారు. అందులో 25 కోళ్లు మృతి చెందాయి. వ్యక్తిగత కక్షలతో ఈ దారుణానికి పాల్పడ్డారని బాధితుడు వాపోయారు. సుమారు రూ.25 వేలు ఆస్తినష్టం వాటిల్లిందన్నారు.

నలుగురు జూదరుల అరెస్టు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: మదనపల్లె మండలం సీటీఎం - కాశీరావుపేట సమీపంలోని కొండ ప్రాంతంలో కోడి పందేలాడుతున్న నలుగురిని అరెస్టు చేసి. . వారి నుంచి రూ.4,500 స్వాధీనం చేసుకున్నామని రూరల్ సీఐ కళా వెంకటరమణ తెలిపారు. పరారీలో ఉన్న మరో ఐదుగురిని త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు.

మద్యం మత్తులో యువకుల వీరంగం

ముగ్గురిపై ఏడుగురు దాడి: ఒకరి పరిస్థితి విషమం



తీవ్రంగా గాయపడిన ప్రదీప్

మదనపల్లె నేరవార్తలు: మదనపల్లెలో మద్యం మత్తులో యువకులు వీరంగం చేసి ముగ్గురిపై విచక్షణా రహితంగా దాడి చేసి గాయపర్చారు. ఈ ఘటన బుధవారం రాత్రి జరిగింది. చంద్రాకాలనీకి చెందిన ప్రదీప్ (32), బాలాజీనగర్‌కు చెందిన బాలకృష్ణ అలియాస్ బాలు (30), రాజానగర్‌కు చెందిన నరేష్ (30)లు స్నేహితులు. వీరు స్థానిక సీటీఎం రోడ్డులోని దాము వైన్‌షాపులో మద్యం తాగే సమయంలో కురబలకోట మండలం అంగళ్లుకు చెందిన బ్రహ్మ, తేజ అనేవారితో గొడవపడి అనుచరులను మదనపల్లెకు పిలిపించుకున్నారు. ప్రదీప్, నరేష్‌లు ద్విచక్రవాహనంపై బాలకృష్ణను బాలాజీనగర్‌లో వదిలేందుకు వెళ్తుండగా బ్రహ్మ, తేజ మరో ఐదుగురు కలసి వారిపై కర్రలతో దాడి చేశారు. ప్రదీప్ తలపై బలంగా కొట్టడంతో అతను స్పృహ కోల్పోయాడు. బాలకృష్ణకు తీవ్ర రక్తగాయాలయ్యాయి. నరేష్ స్వల్పంగా గాయపడ్డాడు. స్థానికులు మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రదీప్ పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతికి సిఫార్సు చేశారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్రగాయాలు

మదనపల్లె నేరవార్తలు, పుంగనూరు గ్రామీణం: వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న పుంగనూరు మండలం అలసాపురానికి చెందిన హేమంత్‌ను మంగళవారం మొరంపల్లె వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఆయన్ను మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతి తరలించారు. ● మదనపల్లె మండలం సీటీఎం సమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి అనంతపురానికి చెందిన శివయ్య తీవ్రంగా గాయపడ్డారు. 108 వాహనంలో మదనపల్లెకు, ఆపై తిరుపతికి రెఫర్ చేశారు.

న్యాయం చేయాలని దీక్ష



మహేష్‌కు మద్దతు ఇస్తున్న దళిత సంఘాల నాయకులు

పుంగనూరు: స్థానిక మంగళం కాలనీలో ప్రభుత్వం పట్టా ఇచ్చిన మహేష్‌కు రెవెన్యూ అధికారులు న్యాయం చేయాలని మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట పట్టాదారుడు మహేష్‌తో కలసి దళిత సంఘాల నాయకులు నిరాహార దీక్ష చేపట్టారు. అశోక్, రాజ, కృష్ణప్ప పాల్గొన్నారు.

పదిలో సంపూర్ణ ఉత్తీర్ణతే లక్ష్యం



విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఉపాధ్యాయుడు

పుంగనూరు గ్రామీణం: వంద శాతం మార్కులు సాధించేందుకు పిల్లలను ప్రోత్సహించాలని తెలుగు ఉపాధ్యాయుడు జి.వి.రమణ తెలిపారు. రాంనగర్ కాలనీలో నివాసం ఉంటున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలిచ్చారు. పదిలో మంచి మార్కులు సాధించేందుకు తమ పిల్లలకు సెల్‌ఫోన్లు, టీవీలను దూరం చేసి చదువుకునేందుకు ప్రోత్సహించాలన్నారు.

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి పర్యటన



బూరగమందలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి

సదుం, న్యూస్‌టుడే: బూరగమంద పంచాయతీ మొరవమీద పల్లెలో బుధవారం పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటించారు. పలువురు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్ర వైకాపా కార్యదర్శి పెద్దిరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి

మంచికి మారు పేరుగా నిలిచి, అందరి మన్ననలు పొంది దైవసాన్నిధ్యాన్ని చేరుకున్న మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని శోకతప్త హృదయాలతో... ఆ భగవంతుని ప్రార్థిస్తూ...

26.02.2026 గురువారం కరకమంద గ్రామంలో, సోమల మండలం నందు అంత్యక్రియలు నిర్వహించబడును.

Cell: 9701188030

కీ॥శే॥ పంతగాని లలితమ్మ గారు
Jr. Assistant, ICDS Project, Badvel.
మరణం : 25-02-2026, బుధవారం

కుటుంబ సభ్యులు & బంధుమిత్రులు

పేదల గూడు.. పొదలు చూడు

ముళ్లపొదల్లో పేదల ఇళ్లు

గత ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో చేసిన అస్తవ్యస్త పనుల కారణంగా పేదల ఇళ్ల వద్ద ముళ్ల పొదలు పెరిగాయి. యద్దనపూడి మండలం యనమదల గ్రామానికి 2 కిలోమీటర్ల దూరంలో దొంగల భయం అసాంఘిక కార్యకలాపాలకు నెలవైన ప్రాంతంలో 35 మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేశారు. దీంతో జనం అక్కడకు వెళ్లి నివాసాలు ఉండటానికి ఆసక్తి చూపడం లేదు. నిర్మించిన కొద్దిపాటి గృహాలు నిర్మాణంలోనే వదిలేయడంతో ముళ్లపొదలు పెరిగి నాటి పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయి. - ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, యద్దనపూడి

సూర్యఘర్ యూనిట్ల స్థాపనలో ప్రథమ స్థానమే లక్ష్యం

బాపట్ల: సూర్యఘర్ యూనిట్ల స్థాపనలో రాష్ట్రంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపడమే లక్ష్యంగా పని చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టరేట్లో బుధవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 24,620 సూర్యఘర్ యూనిట్లు స్థాపించాలన్నారు. సౌర విద్యుత్తుతో ప్రతి ఇంట్లో వెలుగులు నింపాలన్నారు. అసంపూర్తిగా ఉన్న 15 గోదాముల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. మరో పది గోదాములకు సమీప గ్రామాల్లో భూములు కేటాయించి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని చెప్పారు. జిల్లా ఖనిజ నిధి ద్వారా చేపట్టిన పనులు మార్చి ఆఖరులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. బాపట్లలో సబ్‌వే స్టాప్ కేంద్రం నిర్మాణానికి నిధులు మంజూరై ఆరు నెలలవుతున్నా ఇంకా పనులు ప్రారంభించకపోవడంపై పంచాయతీరాజ్ డీఈని మందలించారు. సీపీఓ షాలేంరాజు, విద్యుత్తు శాఖ ఎస్ఈ ఆంజనేయులు, గనుల శాఖ అధికారి రాజకుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, ఐసీడీఎస్ పీడీ రాధా మాధవి, ఆర్అండ్‌బీ డీఈ అరుణకుమారి పాల్గొన్నారు.

మహమ్మారిని నియంత్రించేలా..
ప్రాణాలు నిలిపేలా..

న్యూస్‌టుడే, బాపట్ల, చెరుకుపల్లి గ్రామీణ, కొల్లూరు

బాలికల్లో క్యాన్సర్ నిరోధానికి ఉచితంగా టీకా

జిల్లాలో 62 వేల మందికి లబ్ధి

ఆధునిక జీవనశైలి, ఆరోగ్య అలవాట్లతో క్యాన్సర్ బాధితుల సంఖ్య పెరిగిపోతోంది. వైద్య ఆరోగ్య శాఖ నిర్వహించిన సర్వేలో రెండు వేల మందికి పైగా ప్రజలు వివిధ రకాల క్యాన్సర్లతో బాధపడుతున్నారు. మరో నాలుగు వేల మందిలో క్యాన్సర్ అనుమానిత లక్షణాలు గుర్తించారు. బాధితుల్లో 60 శాతం మంది మహిళలు ఉన్నారు. మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తో పాటు నివారించదగిన ఇతర రకాలను అరికట్టడానికి కేంద్రం ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని రూపొందిస్తోంది. 14 ఏళ్ల బాలికలకు హ్యూమన్ పాపిలోమా వైరస్(హెచ్‌పీవీ) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించనుంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా గార్డాసిల్ అనే టీకాను ఉచితంగా ఇవ్వనున్నారు.

● క్యాన్సర్‌ను సకాలంలో గుర్తించకపోవటం వల్ల చివరి దశలో బయటపడి బాధితులు మృత్యువాతపడుతున్నారు. పేదలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు అందుబాటులో లేవు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ ద్వారా గత సెప్టెంబరులో ప్రజలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించింది. మహిళల్లో ఎక్కువగా రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్ కేసులు గుర్తించారు. చిన్న వయసు వారిలోనూ వ్యాధి లక్షణాలు గుర్తించారు. క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు మరింత విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు.

నగదు చెల్లించి ప్రైవేటుగా వేయిస్తున్నారు

జిల్లాలో క్యాన్సర్ నిరోధానికి ఆర్థిక స్తోమత ఉన్నవారు ప్రస్తుతం మార్కెట్లో అందుబాటులో ఉన్న గార్డాసిల్-4 అనే టీకాను బాలికలకు తల్లిదండ్రులు రూ.10 వేల నగదు చెల్లించి ప్రైవేటు ఆసుపత్రుల్లో వేయిస్తున్నారు. ఇలా టీకాలు వేయించుకుని వైరస్‌ల నుంచి దీర్ఘకాలిక రక్షణ పొందుతున్న బాలికలు ఐదు శాతం లోపే ఉంటున్నారు. మిగిలిన 95 శాతం మందికి అవగాహన లేక, పేదరికంగా కారణంగా వ్యాక్సినేషన్ జరగటం లేదు. బాలికల్లో నాలుగు రకాల గర్భాశయ క్యాన్సర్లను నిరోధించే హెచ్‌పీవీ టీకాను రానున్న మే నుంచి ఉచితంగా ఇవ్వటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సన్నాహాలు చేస్తున్నాయి. టీకా వేయాల్సిన తీరుపై వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి నిపుణుల ద్వారా ఇప్పటికే ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. నర్సులు, ఏఎన్ఎంలు శిక్షణ పూర్తి చేసుకున్నారు. టీకా వేయాల్సిన బాలికలను గుర్తించటానికి సర్వే చేపట్టారు. జిల్లాలో 14, 15 ఏళ్ల మధ్య బాలికలు 62 వేల మందికి పైగా ఉన్నారు. 14 ఏళ్ల బాలికలకు రెండు డోసులు, 15 ఏళ్లు దాటిన బాలికలకు మూడు డోసులు వేసుకోవాలి. పీహెచ్‌సీ, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో త్వరలో ఈ టీకాలను ఉచితంగా ఇవ్వనున్నారు. ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు, ఆదేశాలు రాగానే త్వరలో ప్రత్యేక వ్యాక్సినేషన్ ప్రక్రియ చేపడతామని డీఎంహెచ్‌వో విజయమ్మ తెలిపారు.

పర్యాటక ప్రాజెక్టులకు భూముల కొరత!

అటవీశాఖ స్థలాలు తీసుకుంటేనే సూర్యలంక అభివృద్ధి

న్యూస్‌టుడే, బాపట్ల

అటవీ భూమి

కూటమి ప్రభుత్వం సూర్యలంకను పర్యాటక క్లస్టర్‌గా అభివృద్ధి చేస్తోంది. ఇప్పటికే కేంద్రం మంజూరు చేసిన రూ.97.52 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన పనులు వేగంగా జరుగుతున్నాయి. మరో మూడు ప్రముఖ ఆతిథ్య సంస్థలు ఐదు, మూడు నక్షత్రాల రిసార్టులు, హోటళ్ల నిర్మాణానికి ఏపీటీడీసీతో ఒప్పందం చేసుకుని రూ. వందల కోట్లు పెట్టుబడులు పెడుతున్నాయి. ప్రభుత్వం తక్కువ ధరకు 17 ఎకరాలు లీజుకిచ్చింది. పర్యాటక ప్రాజెక్టులు చేపట్టడానికి పెట్టుబడిదారులు ఉంటున్నా.. కేటాయించటానికి భూములు అందుబాటులో లేవు. వాటి కొరత పర్యాటక ప్రగతికి అడ్డంకిగా మారింది.

సూర్యలంక బీచ్ పర్యాటకులను ఆకర్షిస్తోంది. అయితే ఇక్కడ ప్రభుత్వ భూమి కేవలం 25 ఎకరాలు మాత్రమే ఉంది. ప్రైవేటు పట్టా భూములు సైతం 20 ఎకరాల్లోపే ఉన్నాయి. మిగిలిన వందల ఎకరాలు అటవీ భూములే. సూర్యలంక నుంచి నాలుగు కి.మీ. దూరంలో పొగురు ప్రాంతం ఉంది. ఇక్కడ నల్లమడ వాగు, పేరలి కాలువ, ఉప్పుటేరు సముద్రంలో కలుస్తున్నాయి. బీచ్ వెంబడి రోడ్డు నిర్మించాలన్న ప్రతిపాదనలు ఉన్నాయి. రిజర్వు అటవీ భూములు కావటంతో నిర్మాణాలు సాధ్యపడ లేదు. సూర్యలంకలో పర్యాటకం అభివృద్ధికి సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో రిసార్టులు, ఐదు నక్షత్రాల హోటళ్లు నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న భూమిని మూడు సంస్థల ప్రాజెక్టులకు కేటాయించారు. వాహనాల పార్కింగ్‌కు కేవలం రెండెకరాలు మాత్రమే ఇచ్చారు. మిగిలిన ఐదెకరాలను మౌలిక వసతుల కల్పనకు అప్పగించారు. కొత్త ప్రాజెక్టుకు కేటాయించడానికి ఎకరా కూడా అందుబాటులో లేదు.

● పర్యాటక ప్రాజెక్టులు వస్తేనే..

సూర్యలంకలో వినోద పార్కులు, గేమింగ్ జోన్లు, రిసార్టుల నిర్మాణానికి పెట్టుబడిదారులు రూ.వందల కోట్లు పెట్టడానికి ముందుకు వస్తున్నారు. భూముల కొరతతో అవి కార్యరూపం దాల్చే పరిస్థితి లేదు. పొగురు వరకు బీచ్ రోడ్డు నిర్మాణం జరిగి కొత్త పర్యాటక ప్రాజెక్టులు వస్తేనే లక్షల సంఖ్యలో పర్యాటకులు వస్తారు. సూర్యలంక పర్యాటక హబ్ అవుతుంది. సూర్యలంక-పొగురు మధ్య ఉన్న రిజర్వు అటవీ భూముల్లో కనీసం వందెకరాలను కేంద్రం అనుమతితో పర్యాటక అవసరాలకు మళ్లించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. రిజర్వు అటవీ భూముల్లో పెద్దగా వృక్ష సంపద గానీ, జంతువులు కానీ లేవు. పర్యావరణ ప్రభావం మదింపు చేసి కేంద్రానికి నివేదిక పంపించి అనుమతులు సాధించాల్సి ఉంది. ఇలా చేస్తేనే భూముల కొరత సమస్య తీరుతుంది. సూర్యలంక నుంచి పాండురంగాపురం వరకు బీచ్ రోడ్డును వాయుసేన కేంద్రం వెనుకగా అటవీ భూముల్లో నుంచి నిర్మించాలన్న ప్రతిపాదన ఉంది. రహదారి నిర్మాణానికి కేంద్రం నుంచి అనుమతి తప్పనిసరి. ఈ రోడ్డు నిర్మిస్తే రామాపురం-వాడరేవు- సూర్యలంక తీరాలు అనుసంధానమవుతాయి. దీనిపైనా ప్రభుత్వం దృష్టి సారించాల్సి ఉంది.

వసతి లేదు.. ఆటల్లేవు

న్యూస్‌టుడే, బాపట్ల

క్రీడా మైదానం నిర్మాణంలో తీవ్ర జాప్యం

క్రీడా మైదానం నిర్మాణానికి కేటాయించిన భూమి

జిల్లా కేంద్రం బాపట్లలో క్రీడా మైదానం నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక అవుట్‌డోర్ స్టేడియం నిర్మాణంపై దృష్టిపెట్టింది. తూర్పు బాపట్ల రెవెన్యూ పరిధిలోని తూర్పు పిన్నిబోయినవారిపాలెంలో ఏడున్నర ఎకరాలను క్రీడా శాఖకు రెవెన్యూ అధికారులు కేటాయించారు.. కేంద్ర నిధులతో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించాలని ప్రతిపాదించారు. ఆరు నెలలు గడుస్తున్నా డీపీఆర్ సిద్ధం కాలేదు. నిర్మాణం పూర్తయితే క్రీడాకారులు సాధనకు వీలుంటుంది. రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణకు అవకాశం ఉంటుంది.

జిల్లాలో 12.72 లక్షల మంది జనాభా ఉన్నారు. అవుట్‌డోర్‌లో పెద్ద క్రీడామైదానం ఒక్కటీ లేదు. బాపట్లలో ఆర్ట్స్, సైన్స్.. ఇంజినీరింగ్.. వ్యవసాయ కళాశాలల్లో క్రీడా మైదానాలున్నాయి. పురపాలక ఉన్నత పాఠశాల క్రీడా మైదానం చిన్నది. చీరాలలో ఎన్ఆర్‌పీఎం ఉన్నత పాఠశాల, మహిళా డిగ్రీ కళాశాలలో మైదానాలున్నాయి. బాపట్ల, చీరాల, పర్చూరు, రేపల్లెలో మినీ ఇండోర్ స్టేడియాలున్నాయి. రాష్ట్రస్థాయి క్రీడా పోటీల నిర్వహణకు సరైన మైదానాలు లేవు. పాఠశాలలు, కళాశాలల స్థాయిలో కొన్ని క్రీడలు నిర్వహిస్తున్నారు. జాతీయ స్థాయి క్రీడాకారులు సాధన చేయడానికి సరైన వసతులు లేవు.

రన్నింగ్ ట్రాక్‌లు లేవు..

బాపట్ల మినీ ఇండోర్ స్టేడియంలో మౌలిక వసతుల కల్పన విషయమై వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. ఇండోర్ స్టేడియాలను ప్రైవేటు సంస్థలకు లీజుకివ్వాలని చూసింది. పురపాలక ఉన్నత పాఠశాలలో రూ.2 కోట్లతో నిర్మించనున్న ఈతకొలను పనులు రద్దు చేసింది. పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెంలో నిర్మాణంలో ఉన్న ఈతకొలను పనులు అర్ధంతరంగా నిలిపేసింది. బాపట్ల, చీరాలలో రాష్ట్రస్థాయి క్రీడాకారులు ఉన్నారు. అథ్లెటిక్స్ సాధన చేయడానికి 100, 200, 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్‌లు లేవు. ఈతకొలను ఉంటే తీర ప్రాంతం నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వస్తారు. స్టూవర్టుపురంలో వెయిట్‌లిఫ్టింగ్ శిక్షణ అకాడమీ ఏర్పాటు ప్రతిపాదనలు కార్యరూపం దాల్చలేదు.

డీపీఆర్ ఇవ్వడంలో జాప్యం

జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం నిర్మాణానికి 20 నెలల కిందట తొలిసారి కదలిక వచ్చింది. రన్నింగ్ ట్రాక్, వాలీబాల్, బాస్కెట్‌బాల్ కోర్టులు, ఫుట్‌బాల్, క్రికెట్ స్టేడియం నిర్మించాలని నిర్ణయించారు. ఏడున్నర ఎకరాల భూమిని ఇందుకు కేటాయించారు. శాప్ ఆధ్వర్యంలో గత అక్టోబరులో పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు క్రీడల శాఖ మంత్రి ప్రకటించారు. అయితే శాప్ అధికారులు ఇంతవరకు డీపీఆర్ తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించలేదు. దీనివల్ల నిధుల కేటాయింపు జరగలేదు.

☛ ఈ విషయమై జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ అవుట్‌డోర్ స్టేడియం నిర్మాణానికి త్వరగా డీపీఆర్ సిద్ధం చేయాలని శాప్ ఉన్నతాధికారులను కోరినట్లు తెలిపారు.

ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

బాపట్ల, న్యూస్‌టుడే: ఇంటర్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. బాపట్ల జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష తీరుతెన్నులు, గదుల వెలుపల భద్రత పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో 295 మంది విద్యార్థులకు గాను ఐదుగురు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ తిలక్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓపెన్ స్కూల్ విద్యార్థులు పరీక్షలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. ఆయన వెంట తహసీల్దారు సలీమా, పురపాలక కమిషనర్ రఘునాథరెడ్డి ఉన్నారు.

మిర్చి రైతులకు రేపటి నుంచి అల్పాహారం
భోజన పథకం నేటి నుంచి

సిద్ధమైన డైనింగ్ హాలు

మిర్చియార్డు, న్యూస్‌టుడే: మిర్చియార్డులో అన్నదాతలకు గురువారం నుంచి ఉచిత భోజన పథకం అమల్లోకి రానుంది. టెండర్ల ఖరారులో జాప్యం వల్ల ఈ ఏడాది పథకం ఆలస్యమైంది. 'మిర్చి రైతుకు అన్నం పెట్టేదెప్పుడు' శీర్షికన ఈ నెల 7న 'ఈనాడు' ప్రచురించిన కథనానికి స్పందించిన పాలకవర్గం, అధికారులు టెండరు ఖరారు చేసి గుత్తేదారుతో ఒప్పందం కుదుర్చుకున్నారు. భోజనం, అల్పాహారం రూ.88.25కే పెట్టేలా ఒప్పించారు. ఇందులో అల్పాహారానికి రూ.20, భోజనానికి రూ.68.25. గురువారం ఉదయం 11.30 గంటలకు యార్డు ఛైర్మన్ కుర్రా అప్పారావు, కార్యదర్శి చంద్రిక ఈ పథకాన్ని ప్రారంభిస్తారు. అపరిశుభ్రంగా ఉన్న డైనింగ్ హాలును శుభ్రం చేయించారు. వంట సామగ్రి, మంచినీటి ఫ్రిజ్‌ను సిద్ధం చేశారు. గురువారం నుంచి భోజనాలు, శుక్రవారం నుంచి అల్పాహారం కూడా పెడతారు.

నాణ్యత ప్రమాణాలు పాటించకపోయినా... మెను ప్రకారం వడ్డించకపోయినా ఒప్పందం రద్దు చేస్తామని అధికారులు చెప్పారు.

భోజనం మెనూ.. స్వీట్, గుడ్డు, సరిపడినంత అన్నం, పప్పు, వేపుడు కూర, చట్నీ, సాంబారు, కూర, పెరుగు, పాపడ్, గొట్టాలు, చక్రాలు. ☛ అన్నం వండేందుకు బీపీటీ బియ్యం వినియోగించాలి.

అల్పాహారం.. రోజూ రెండు ఇడ్లీలు పెద్దవి, చట్నీ, కారం పొడి ☛ సోమ, బుధ, శుక్ర వారాల్లో కట్టె పొంగలి సాంబారుతో.. ☛ మంగళ, గురువారాల్లో టామాటా బాత్ ☛ రోజూ కప్పు టీ.

మచ్చు పేరుతో దోపిడీ

● రోజుకు రూ.12 లక్షల పైమాటే
● మోసపోతున్న మిర్చి రైతు

ఈనాడు - అమరావతి

మిర్చియార్డులో మచ్చు పేరిట దోపిడీకి అడ్డుకట్ట పడడం లేదు. యంత్రాంగం కళ్లెదుటే రైతన్నలు మోసపోతున్నా.. కళ్లప్పగించి చూడడమే తప్ప కట్టడికి ప్రయత్నించడం లేదు. ఏటా రూ.10 వేల కోట్ల లావాదేవీలు జరుగుతున్న యార్డులో కొన్నేళ్లుగా అనధికారికంగా ఈ దందా నడుస్తోంది.

దందా ఇలా.. మిర్చి టిక్కీలను కమీషన్ ఏజెంటు దుకాణంలో దింపిన తరువాత ఎగుమతి వ్యాపారుల తరపు వ్యక్తులు బస్తా కోసి అందులోని మిర్చి నాణ్యత పరిశీలిస్తారు. వ్యాపారికి చూపించాలన్న పేరుతో మిరప లాట్ పరిమాణాన్ని బట్టి కిలో నుంచి మూడు కిలోల వరకు తీసుకెళ్తున్నారు. రైతులు అభ్యంతరం చెబితే.. సరకులో నాణ్యత లేదంటూ సదరు వ్యక్తులు వ్యాపారికి చెప్పి ధర తగ్గించేలా చేయడం.. కాయల్లో తేమశాతం ఎక్కువగా ఉందని ఆరబెట్టాలంటూ తూకాలు వాయిదా వేయించడం చేస్తున్నారు. ఈ బాధలు పడలేక రైతులు సర్దుకుపోతున్నారు. ☛ మచ్చు తీయడానికి అనుమతి లేకపోయినా దందా ఆగడం లేదు. ☛ ప్రస్తుతం యార్డుకు రోజుకు సగటున 80 వేలకుపైగా బస్తాలొస్తున్నాయి. రోజుకు సగటున 4 వేల లాట్‌లు ఉంటున్నాయి. లాట్‌కు కిలోన్నర మచ్చు పేరుతో తీస్తే 6 వేల కిలోలు. ప్రస్తుతం కిలో సగటు ధర రూ.200. అంటే రోజుకు రూ.12 లక్షల వరకు రైతు నష్టపోతున్నాడు. ☛ సీజన్ మొత్తం ఇదే పరిస్థితి కొనసాగితే ఏటా రూ.కోట్లలో నష్టం వాటిల్లుతోంది.

లాట్ పరిమాణాన్ని అనుసరించి.. రైతు మిర్చిని తెచ్చినప్పుడు నాణ్యత ఆధారంగా రెండు నుంచి మూడు లాట్‌లు పెట్టుకుంటారు. 20 బస్తాల లాట్‌కు కిలో వరకు మచ్చు తీస్తారు. లాట్ పరిమాణం పెరిగే కొద్దీ మచ్చు పరిమాణం పెంచుతారు. బహిరంగంగా జరుగుతున్నా.. యార్డులో సీసీ కెమెరాలున్నా.. యంత్రాంగం నిర్లక్ష్యం.. కొందరి సహకారంతో దోపిడీ నిరాటంకంగా కొనసాగుతోంది. మచ్చుకాయలు కొనుగోలు చేయడానికి బైపాస్‌లో వై జంక్షన్ దాటాక సర్వీసు రోడ్డులో ప్రత్యేకంగా దుకాణాలుండడం గమనార్హం.

ఇలా చేస్తే.. పాలకవర్గం తక్షణమే స్పందించాల్సిన అంశాల్లో మచ్చు దోపిడీ ఒకటి. ☛ కమీషన్ ఏజెంట్లు, దిగుమతి వ్యాపారుల సహకారంతో అడ్డుకట్ట వేయాలి. ☛ ఒకవేళ మచ్చు తీసినా.. బయట విక్రయించకుండా అరికట్టాలి. ☛ సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తూ మచ్చు తీసినట్లు గుర్తించిన వెంటనే సదరు వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి. ☛ యార్డు నుంచి వెలుపలికి వెళ్లే అన్ని మార్గాల్లో మచ్చుకాయలు తీసుకెళ్లకుండా కాపలాదారులు కట్టడి చేయాలి. ☛ అధికారుల ఆకస్మిక తనిఖీల్లో పట్టుబడితే కఠినంగా వ్యవహరించాలి. ☛ తనిఖీల సమయంలో పట్టుబడిన మిర్చిని బహిరంగ వేలం వేయాలి.

రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి బదిలీ

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె ఆర్డీవో రామలక్ష్మిని బదిలీ చేస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2018 గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలపై హైకోర్టు విచారణ నేపథ్యంలో అప్పట్లో ఉద్యోగాలు సాధించిన పలువురు ఆర్డీవోలను ప్రాధాన్యం లేని శాఖలకు బదిలీ చేయాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన దృష్ట్యా ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. తదుపరి పోస్టింగ్‌కు ప్రభుత్వ కార్యదర్శికి నివేదించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఉమ్మడి జిల్లాలో ఇద్దరు ఎంపీడీవోలు..

గుంటూరు : రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ఉమ్మడి గుంటూరు జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు ఎంపీడీవోలను బదిలీ చేస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీపీఎస్సీ గ్రూప్-1లో నియమితులైన డిప్యూటీ కలెక్టర్లు, ఎంపీడీవోలతోపాటు ఇతర కేటగిరీల అధికారులను కోర్టు ఆదేశాలతో ఆయా శాఖల ఉన్నతాధికారులు వెనక్కి పిలిచారు. పల్నాడు జిల్లా వినుకొండ ఎంపీడీవో పల్లెల పుట్టారెడ్డి, బాపట్ల జిల్లా చుండూరు ఎంపీడీవో నెమలికంటి సుదీప బదిలీ అయ్యారు. వారిని ఆయా మండలాల్లో విధుల నుంచి రిలీవ్ చేస్తూ జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు ఉత్తర్వులు జారీ చేశారు. ఫోకల్ పోస్టుల్లో పనిచేస్తున్న ఎంపీడీవోలను నాన్-ఫోకల్ పోస్టుల్లో పోస్టింగ్ ఇవ్వనున్నారు. బదిలీ అయిన ఎంపీడీవోలు రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ కమిషనర్‌కు గురువారం రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత వారికి పోస్టింగ్ ఇవ్వనున్నారు.

మండల ప్రత్యేకాధికారులకు ర్యాంకింగ్

బాపట్ల, న్యూస్‌టుడే: మార్టూరు మండల పరిధిలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు నైపుణ్యాలు పెంచుకుని ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. మార్టూరు మండల అధికారులతో కలెక్టరేట్లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన బుధవారం మాట్లాడారు. అన్ని విభాగాల్లో మండలాన్ని అగ్రస్థానంలో నిలపాలన్నారు. అధికారులు క్రమశిక్షణ, చురుకుదనంతో పని చేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు మండల అధికారులతో కార్యశాల నిర్వహించి వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రత్యేకాధికారులకు పనితీరు ఆధారంగా త్వరలో ర్యాంకింగ్ ఇస్తామని తెలిపారు. డీఎస్‌వో జమీర్ బాషా, గ్రామ వార్డు సచివాలయాల సమన్వయకర్త యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు నగరంలో ఉద్యోగ మేళా

బాపట్ల, న్యూస్‌టుడే: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ సహకారంతో నగరం మండలం వెలగపూడి రామకృష్ణ స్మారక డిగ్రీ కళాశాలలో ఉద్యోగ మేళా గురువారం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. పది, ఇంటర్, డిగ్రీ, డిప్లొమో, బీటెక్, ఎంబీఏ, పీజీ చదివిన నిరుద్యోగ యువత 18 నుంచి 30 ఏళ్ల వయసు ఉన్నవారు ఉద్యోగ మేళాకు ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని పేర్కొన్నారు. వివిధ కంపెనీల్లో 1480కి పైగా ఖాళీలు ఉన్నాయని, విద్యార్హత ఆధారంగా నెలకు వేతనం రూ.పది వేల నుంచి 20 వేల వరకు చెల్లిస్తారని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

Finance Partners: TVS CREDIT SHRIRAM Finance IDFC FIRST Bank ALWAYS YOU FIRST L&T Finance
#Ex- showroom price of Andhra Pradesh TVS Radeon All Black variant. Prices are subject to change without any prior notice. **Finance at the sole discretion of the financer. Limited period offer. *T&C apply.
ప్రకాశం జిల్లా: విష్ణుప్రియ టీవీఎస్, ఒంగోలు: 7799121619 | ఎలైట్ టీవీఎస్, ఒంగోలు: 7095559009 | పవిత్ర సాయి టీవీఎస్, మార్కపూర్: 9440355913 | శ్రీ సాయి శ్రీనివాస టీవీఎస్, గిద్దలూరు: 9394893246 | సుస్మిత టీవీఎస్, మేదరమెట్ల: 9632301264 | రాణి టీవీఎస్, సింగరాయకొండ: 8341785467 | జెఆర్ఆర్ టీవీఎస్, కంభం: 7330996544 | తిరుమల సాయి టీవీఎస్, దోర్నాల: 9010800500 | శ్రీ బాలాజీ టీవీఎస్. పామూరు 9966643264 | వాసవి టీవీఎస్, కనిగిరి: 9059723608 | సుగుణ టి.ఎస్, దర్శి 95336225588 | శ్రీ వారాహి టీవీఎస్, కందుకూరు: 9010402532 | బాపట్ల జిల్లా: విష్ణు ప్రియ టీవీఎస్, చీరాల: 6281023626 | శివ ప్రియ ఆటోమోటివ్స్, అద్దంకి: 9985130799 | గాయత్రి మోటార్స్, ఇంకొల్లు 9573272099 | ఎ & ఎ ఆటోమోటివ్స్, మార్టూరు: 9704663217 | సయ్యద్ మోటార్స్ బాపట్ల: 9701309789 | పవన్ ఆటోమోటివ్స్, రేపల్లె: 9885709107 | విజయ లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్, చెరుకుపల్లి: 9346128595 | పవన్ మోటార్స్, కొల్లూరు: 9866709107.

(c) eenadu

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకుంటున్న విచారణ కమిటీ సభ్యులు

దగ్గుబాడు(కారంచేడు), న్యూస్‌టుడే: ఆరోపణలు ఎదుర్కొంటున్న వైద్యాధికారిణిపై అందిన లిఖిత పూర్వక ఫిర్యాదులు, విచారణ నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు అందజేస్తామని త్రిసభ్య కమిటీ సభ్యులు తెలిపారు. మండల పరిధిలోని దగ్గుబాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓ వైద్యురాలు తమను వేధింపులకు గురి చేస్తున్నారంటూ గతేడాది ఆగస్టులో సిబ్బంది జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టేలా జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ సీహెచ్ రత్నమన్మోహన్, ఏవో డాక్టర్ టి.భాస్కరరావు, జిల్లా వైద్యశాఖ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావుతో కూడిన త్రిసభ్య కమిటీని జిల్లా ఉన్నతాధికారులు నియమించారు. బుధవారం మధ్యాహ్నం కమిటీ సభ్యులు వైద్యశాలలో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైద్యాధికారిణి, ఫిర్యాదులు చేసిన వైద్య సిబ్బందితో వేర్వేరుగా సమావేశమయ్యారు. వైద్యసిబ్బంది లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు అందజేశారు. అలానే త్రిసభ్య కమిటీ సభ్యులు వైద్యశాలకు వచ్చారని తెలుసుకున్న కొందరు గ్రామస్థులు అక్కడికి వచ్చారు. నాలుగేళ్లుగా వైద్యశాలలో ఒక్క ప్రసవం జరగలేదని, సరైన వైద్యప్రమాణాలు తెలియని ఓ వైద్యురాలి తీరుతో ప్రజలకు సరైన వైద్యం అంద లేదని గ్రామానికి చెందిన చెల్లి ఇజ్రాయేలు తెలిపారు. ఇకనైనా నిపుణులైన వైద్యులను నియమించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

పనితీరు మెరుగుపడకపోతే చర్యలు

ప్రజలకు అందుతున్న వైద్యసేవలపై ఐవీఆర్ సర్వేలో దగ్గుబాడు పీహెచ్‌సీ పూర్తిగా వెనుకబడి ఉందని, పనితీరు మెరుగుపరుచుకోకపోతే చర్యలు తప్పవని జిల్లా అధికారి డాక్టర్ సీహెచ్ రత్నమన్మోహన్ హెచ్చరించారు. పీహెచ్‌సీలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు. 9నుంచి 14ఏళ్లలోపు చిన్నారులను గుర్తించి త్వరలో జరగనున్న క్యాన్సర్ వ్యాక్సినేషన్ ప్రక్రియ విజయవంతం చేయాలన్నారు. గర్భిణుల వివరాలు ఆబా యాప్‌లో ఎప్పటికప్పుడూ పొందుపరిచి అవగాహన కల్పించాలన్నారు.

పట్టణ వాసులకు తీపి కబురు!

ఖాళీ స్థలాలకు ఇక సగం పన్ను

విధివిధానాల రూపకల్పనలో అధికారులు

చీరాల అర్బన్, బాపట్ల, రేపల్లె, న్యూస్‌టుడే

చీరాల పట్టణంలో ఖాళీ స్థలం

కూటమి ప్రభుత్వం పట్టణ వాసులకు తీపికబురు చెప్పింది. ఇప్పటి వరకు ఖాళీ స్థలాలకు వసూలు చేసే పన్ను ఇక సగం మాత్రమే వసూలు చేయాలనే నిర్ణయానికి వచ్చింది. దీనికి సంబంధించిన విధి విధానాలను రూపొందించే పనిలో ఆశాఖ ఉన్నతాధికారులు నిమగ్నమయ్యారు. ఇది అమలైతే ఆమేరకు పట్టణ ప్రజలపై భారం తగ్గనుంది.

4,339 ఖాళీ స్థలాలు .. జిల్లాలోని చీరాల, బాపట్ల, రేపల్లె పురపాలక సంఘాల పరిధిలో 4,339 ఖాళీ స్థలాలు ఉన్నాయి. వీటి ద్వారా రూ.3.32 కోట్లు పన్ను వసూలు కావాల్సి ఉంది. ఇప్పటి వరకు రూ.90.85 లక్షలు మాత్రమే వసూలైంది. మిగిలిన మొత్తం వచ్చే నెలాఖరులోపు వసూలు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. అయితే నిర్మాణ రంగాన్ని మరింత ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా వీఎల్‌టీని సగానికి తగ్గించనుంది. ఖాళీ స్థలంలో నిర్మాణానికి సంబంధించి అనుమతులు తీసుకున్న నాటి నుంచి దాన్ని పూర్తి చేసేలోపు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఉన్న ఎస్ఆర్ విలువ ఆధారంగా స్థలం విలువపై మున్సిపాలిటీల్లో 0.1 శాతం వంతున వసూలు చేస్తున్నారు. దీన్ని ఇప్పుడు సగానికి అంటే 0.50 శాతం తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీని కోసం పురపాలక సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేస్తున్నారు. ఇది అమల్లోకి వస్తే ఖాళీ స్థలాలకు సంబంధించిన పన్నుల వసూళ్లు వేగవంతమయ్యే అవకాశం ఉందని మున్సిపల్ ఉద్యోగులు చెబుతున్నారు.

పన్ను వసూల వివరాలు..(రూ.లక్షల్లో)

పురపాలక సంఘం	ఖాళీ స్థలాలు	డిమాండ్	వసూలు
చీరాల	1478	130	24.37
బాపట్ల	1945	140	37.00
రేపల్లె	916	062	29.48

భూ ఆక్రమణదారులకు నోటీసులు

మ్యాప్ పరిశీలిస్తున్న ఆర్డీవో గ్లోరియా, తహసీల్దార్ బ్రహ్మయ్య

పర్చూరు, న్యూస్‌టుడే: ఉప్పుటూరు-పోతుకట్ల వాగు ఆక్రమించుకున్న వారికి నోటీసులు జారీ చేస్తామని ఆర్డీవో గ్లోరియా తెలిపారు. కొద్దిరోజులుగా వాగు ఆక్రమణలను గుర్తిస్తూ చేపట్టిన సర్వే, హద్దుల వివరాలను బుధవారం ఆమె పరిశీలించారు. వాగు ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు చేపడుతామన్నారు. డ్రైనేజీశాఖ అధికారులకు సర్వే వివరాలు అందిస్తామని, నివేదికలు జిల్లా ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు. ఆమె వెంట తహసీల్దార్ పి.బ్రహ్మయ్య, పలువురు సర్వే, రెవెన్యూశాఖ సిబ్బంది ఉన్నారు.

వ్యర్థాల శుద్ధితో సంపద సృష్టి

వంద శాతం నిర్వహణకు ప్రణాళిక

వినుకొండ, న్యూస్‌టుడే

ఇటీవల వినుకొండలో స్వచ్ఛరథాన్ని ప్రారంభిస్తున్న సీఎం చంద్రబాబు

గ్రామ పంచాయతీల్లో ఇంటింటికీ చెత్త సేకరణతో పాటు వ్యర్థాలను శుద్ధి చేసి సంపద సృష్టించేందుకు జిల్లా యంత్రాంగం ప్రణాళిక సిద్ధం చేసింది. జిల్లాలో 4.46 లక్షల ఇళ్ల నుంచి 15.61 మెట్రిక్ టన్నులు పొడి చెత్త ఉత్పత్తి అవుతుందని అంచనా వేశారు. వచ్చే మార్చి నాటికి నూరుశాతం పొడి చెత్తను సేకరించడంతో పాటు ప్రాసెసింగ్ పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇటీవల వినుకొండలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా పంచాయతీరాజ్‌శాఖ అధికారులు తమ లక్ష్యాన్ని గణాంకాలతో బోర్డుపైన ప్రదర్శించారు.

స్వచ్ఛరథం సేకరించే వస్తువులు

పాత ఇనుము, కాగితాలు, పుస్తకాలు, అట్టపెట్టెలు, ప్లాస్టిక్, గాజు సీసాలు, స్టీల్, అల్యూమినియం వస్తువులను కిలోల వంతున ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేస్తారు. ఆ నగదుకు సరిపడా 17 రకాల నిత్యావసర వస్తువులను తిరిగి ఇస్తారు. ఇందులో కొబ్బరినూనె, సబ్బులు, డిటర్జెంట్లు, దుస్తులు, టీ, కాఫీ పొడి, కంఫర్ట్ ప్యాకెట్లు, షాంపూలు, ఉల్లిపాయలు, టూత్ పేస్టు, బ్రష్‌లు, పెన్నులు, పెన్సిళ్లు, గోధుమ పిండి, వేరుసెనగ పప్పు, మినప పప్పు, కందిపప్పు అందుబాటులో ఉంటాయి.

జూన్ నాటికి..

జిల్లాలో వ్యర్థాల నిర్వహణ కేంద్రాలు (ఎస్‌డబ్ల్యూపీసీ) 425 ఉన్నాయి. ఇప్పటి వరకు గ్రీన్ అంబాసిడర్లు (సిబ్బంది) సేకరించిన 8.44 మెట్రిక్ టన్నుల పొడి చెత్తను వీటిల్లో ప్రాసెసింగ్ చేశారు. దీంతో పాటు 10 స్వచ్ఛరథాల ద్వారా సేకరించిన మరో రెండు టన్నులు మొత్తం కలిపి ఇప్పటి వరకు 10.44 మెట్రిక్ టన్నులు ప్రజల నుంచి సేకరించారు. మిగిలిన భాగం ఎస్‌డబ్ల్యూపీసీలను మెరుగుపరిచి జూన్ నాటికి మరో 1.57 మెట్రిక్ టన్నులు, కొత్తగా మండలానికి ఒకటి వంతున 18 స్వచ్ఛరథాలు కేటాయించినందున వాటితో మరో 3.60 మెట్రిక్ టన్నులు పొడి చెత్తను సేకరించి నూరు శాతం లక్ష్యాన్ని సాధించాలని నిర్ణయించారు. ఇందు కోసం ప్రభుత్వం స్వచ్ఛ సంకల్పం పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తుంది.

లక్ష్యం పూర్తికి కృషి

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు లక్ష్యాలను పూర్తి చేసేందుకు కార్యాచరణ అమలు చేస్తున్నామని నరసరావుపేట డివిజనల్ పంచాయతీ అధికారి లక్ష్మణరావు తెలిపారు. అందుకు అనుగుణంగా స్వచ్ఛరథాలు, వ్యర్థ నిర్వహణ కేంద్రాలను సిద్ధం చేస్తున్నామన్నారు.

తల్లీకుమార్తెలు క్లాస్ మేట్స్

చిత్ర కళ సాధనలో తల్లీకుమార్తెలు అనూష, జోషికశ్రీదుర్గ

వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా ఇది నిజమే. బాపట్ల జిల్లా వేమూరు మండలం చావలి గ్రామానికి చెందిన 'అనూష' ఇంటర్ పూర్తి చేసిన తర్వాత తెనాలికి చెందిన వుడ్ కార్వింగ్ నిపుణుడు (చెక్కల మీద కంప్యూటర్ ఆధారిత డిజైన్లు వేయడం) రామారావుతో 2007లో వివాహమైంది. పెళ్లి తర్వాత చదువు మీద మక్కువ.. భర్త మద్దతు కూడా తోడు కావడంతో అనూష ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రం ద్వారా బీఏ (ఎకనామిక్స్) పూర్తి చేశారు. వారికి జోషికశ్రీదుర్గ (8వ తరగతి), కార్తికేయ మణికంఠ (5వ తరగతి) ఇద్దరు పిల్లలు. జోషికశ్రీదుర్గ ఐదేళ్ల నుంచి పెదరావూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల చిత్రకళోపాధ్యాయుడు పణిదెపు వెంకటకృష్ణ వద్ద చిత్ర కళ సాధన చేస్తుంది.

కుమార్తెతో కలిసి..

అనూష తాను చదువుకునే సమయంలో చిత్ర కళపై ఆసక్తి ఉన్నా ప్రత్యేకంగా నేర్చుకునే అవకాశం రాని నేపథ్యంలో, తన కుమార్తె డ్రాయింగ్ పుస్తకాల్లోని బొమ్మలను ఇంటి వద్ద సాధన చేస్తున్నారు. ఈ క్రమంలో డ్రాయింగ్ పరీక్షలు రాయాలన్న ఆలోచనతో గత ఏడాది కాలంగా కుమార్తెతో పాటు ప్రతి రోజూ సాయంత్రం డ్రాయింగ్ క్లాసులకు వెళ్లిన అనూష చిత్రకళపై పట్టు సాధించారు.

☛ పెన్సిల్, క్రేయాన్స్, ఆయిల్ పాస్టెల్స్ ఇలా విభిన్న విభాగాల్లో కుమార్తెతో పాటు పోటాపోటీగా వైవిధ్య ఆవిష్కరణలు చేశారు. ఫిబ్రవరి 18వ తేది నుంచి 21వ తేది వరకు రాష్ట్ర ప్రభుత్వం గుంటూరు కేంద్రంగా నిర్వహించిన డ్రాయింగ్ లోయర్ పరీక్షలకు తల్లీ కుమార్తెలు హాజరయ్యారు. 8 పేపర్లు ఉండే ఈ పరీక్షలను ఉత్సాహంగా పూర్తి చేశారు. కుమార్తెతో పాటు తల్లి కూడా ఎంతో ఓపికతో సాధన చేశారని, చిత్ర కళా నైపుణ్యాలు సొంతం చేసుకున్నారని, ఇద్దరూ మొదటి శ్రేణిలో ఉత్తీర్ణులయ్యే అవకాశం ఉందని గురువు వెంకటకృష్ణ వివరించారు. లోయర్ తర్వాత హయ్యర్, టీచర్ ట్రైనింగ్ కూడా పూర్తి చేసి డ్రాయింగ్ టీచర్ కావాలనేదే లక్ష్యమని అనూష తెలిపారు. చిత్ర కళా సాధన కొనసాగిస్తూ.. ఐఏఎస్ కావాలన్నది తన లక్ష్యమని జోషికశ్రీదుర్గ వివరించింది.

- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

కలెక్టర్ కారు డ్రైవర్ బలవన్మరణం

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని శాంతినగర్‌లో రుద్రపాటి సతీష్‌బాబు(38) అనే వ్యక్తి బలవన్మరణానికి పాల్పడిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. చీరాల జయంతిపేటకు చెందిన సతీష్‌బాబు మూడున్నరేళ్లుగా కలెక్టర్ కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. భార్య విజేత పౌరసరఫరాల శాఖలో ఉద్యోగం చేస్తున్నారు. రైలుపేట శాంతినగర్‌లోని అత్తవారింట్లో నివాసం ఉంటున్నారు. దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. బుధవారం ఉదయం ఇంటికి వచ్చిన అతడు తలుపులకు గడియపెట్టుకుని ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మధ్యాహ్నం భోజన విరామానికి ఇంటికి వచ్చిన భార్య తలుపు తీయమని పిలిచినా స్పందించలేదు. కుటుంబసభ్యుల సాయంతో తలుపుల బోల్టులు పగులగొట్టి ఇంటి లోపలికి వెళ్లి చూడగా ఫ్యాన్‌కు ఉరేసుకుని వేలాడుతూ కనిపించాడు. అప్పటికే సతీష్‌బాబు మృతి చెందాడు. ఘటనా స్థలాన్ని బాపట్ల పట్టణ సీఐ రాంబాబు సందర్శించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రాంతీయ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేశారు. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందుల వల్ల డ్రైవర్ బలవన్మరణానికి పాల్పడినట్లు తెలిసింది. పోలీసుల దర్యాప్తులో అసలు కారణం తెలియాల్సి ఉంది.

సేవాసేతు అమలు అభినందనీయం

బాపట్ల: పీ-4 స్ఫూర్తితో జిల్లాలో సేవా సేతు అమలు చేయడం అభినందనీయమని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. కేపీఐ, పీ-4 కార్యక్రమాలపై అమరావతి నుంచి ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్ హైబ్రీడ్ విధానంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ బుధవారం పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ బాపట్ల సేవా సేతు ద్వారా దాతల సహకారంతో జిల్లాలో అమలు చేస్తున్న సేవా కార్యక్రమాలు వివరించారు. బంగారు కుటుంబాల గుర్తింపు, దత్తత, ధ్రువీకరణ విధానాలను పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు. నియోజకవర్గాల వారీగా సీవీఏపీ, డీవీఏపీ బృందాల సమన్వయం, మౌలిక వసతుల వినియోగంపై సమగ్ర వివరాలు అందించారు. జిల్లా కేపీఐలో 83 మార్కులతో 'ఏ' గ్రేడ్ పొందగా, ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలు 85-87 మధ్య మార్కులు సాధించినట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గాన్ని 'ఏ వన్ ప్లస్' గ్రేడ్ దిశగా తీసుకెళ్లాలని సూచించారు. సీపీవో సాల్మన్‌రాజు పాల్గొన్నారు.

నూరుశాతం అక్షరాస్యత లక్ష్యం: అక్షరాంధ్ర ద్వారా జిల్లాలో నూరు శాతం అక్షరాస్యత సాధించాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి కోన శశిధర్, కమిషనర్ రంజిత్ బాషా అమరావతి నుంచి నిర్వహించిన వీసీలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. గత నవంబరు నుంచి నిరక్షరాస్యులైన వయోజనులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి చదవటం, రాయటాన్ని వాలంటీర్లు నేర్పిస్తున్నారన్నారు. మార్చి 15న వీరికి పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షల్లో ఉత్తీర్ణులైవారిని అక్షరాస్యులుగా గుర్తిస్తూ ధ్రువీకరణ పత్రం అందజేస్తామన్నారు. వయోజన విద్య నేర్చుకునే మహిళలకు ఈ నెల 28న ప్రీ ఫైనల్ పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. వయోజన విద్య జిల్లా నోడల్ అధికారి మధుసూదనరావు, డీఆర్డీఏ పీడీ సింగయ్య, ఐసీడీఎస్ పీడీ రాధామాధవి, డీఎల్డీవో విజయలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు

కేకు కోస్తున్న వైద్యులు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: గత రెండేళ్లుగా రోగుల సంరక్షణకే ప్రాధాన్యం ఇస్తూ ఆధునిక, అత్యుత్తమ వైద్య సేవలు అందించి ప్రజల నమ్మకాన్ని చూరగొన్నామని శ్రేష్ఠ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నాగార్జున గొట్టిపాటి అన్నారు. గుజ్జనగుండ్ల జేకేసీ కళాశాల రోడ్డులోని శ్రేష్ఠ హాస్పిటల్స్ రెండో వార్షికోత్సవం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ నాగార్జున మాట్లాడుతూ గుండె, నరాలు, అత్యవసర, ప్రసూతి, పిల్లల వైద్యంలో మెరుగైన సేవలు అందించామన్నారు. త్వరలోనే గుండె జబ్బులకు ఉపయోగపడే 128-స్లైస్ సీటీ స్కానర్, న్యూరో శస్త్రచికిత్సలకు ఆధునిక మైక్రోస్కోపులు, అత్యవసర సమయంలో వెంటనే సహాయం అందేలా ఎమర్జెన్సీ ఎస్ఓఎస్ సౌకర్యంతో మొబైల్ యాప్ అందుబాటులోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. 2025లో బెస్ట్ ఎమర్జింగ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ సర్వీస్ ఎక్సలెన్స్, కాలా దర్బార్ అవార్డు-2025 కైవసం చేసుకున్నామన్నారు. వార్షికోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఆరోగ్య అవగాహన పోస్టర్స్ పంపిణీ చేశామన్నారు. ఆసుపత్రి వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ యడ్లపల్లి లక్ష్మణస్వామి మాట్లాడుతూ ఆసుపత్రిలో వివిధ బీమా పథకాల ద్వారా చికిత్స అందిస్తున్నామన్నారు.

27న నిధి ఆప్కే నికత్

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ఈనెల 27న నిధి ఆప్కే నికత్ నిర్వహిస్తున్నట్లు భవిష్య నిధి ప్రాంతీయ కమిషనర్-2 తానయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు ప్రతి నెలా 10వ తేదీన నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం 27వ తేదీకి మార్చినట్లు వెల్లడించారు. ఆరోజు సెలవయితే తర్వాత రోజు నిర్వహిస్తామన్నారు. ఉద్యోగులు, యజమానులు, పెన్షనర్లు పీఎమ్‌వీబీఆర్‌వై, ఈఈసి-2025, కెవైసీ, సెల్‌ఫోన్ నంబర్ సీడింగ్, యూఏఎన్ తదితర అంశాలపై తగిన చర్చలు జరుగుతాయన్నారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్టీఆర్, కృష్ణ, ఒంగోలు జిల్లాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. గుంటూరు ఆటోనగర్‌లోని ఏపీఐఐసీ భవనం పక్కన ఉన్న ఎఫ్టానిక్స్ సిస్టమ్‌లో, కృష్ణా జిల్లా కేసరపల్లిలోని వరుణ్ ఆటో పార్కులో, ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం కేసీపీ లిమిటెడ్‌లో, బాపట్ల జిల్లా కర్లపాలెం పబ్లిక్ స్కూలులో, పల్నాడు జిల్లా సత్తెనపల్లి కాకతీయ కల్యాణ మండపంలో, చీరాల ఐటీసీ లిమిటెడ్‌లో జరుగుతుందని వివరించారు.

ఎల్లలు దాటి.. మనసులు కలిసి

రేపల్లె అబ్బాయికి పోలాండ్ అమ్మాయికి పెళ్లి


నూతన వధూవరులు కాట్రగడ్డ జగదీశ్, లినా

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ప్రేమకు.. పెళ్లికి దేశాలు.. సంప్రదాయాలతో సంబంధం లేదని మరోసారి రుజువైంది. బాపట్ల జిల్లా రేపల్లె పట్టణంలోని వీరవల్లి కోటయ్య కల్యాణ మండపంలో బుధవారం ఇసుకపల్లికి చెందిన కాట్రగడ్డ జగదీశ్‌కు పోలాండ్ దేశస్థురాలు లినాతో వివాహం జరిగింది. దంపతులు కాట్రగడ్డ శ్రీపతి, పద్మజ కుమారుడు జగదీశ్ ఉన్నత విద్యాభ్యాసం నిమిత్తం పోలాండ్ వెళ్లాడు. అక్కడ ఎంబీఏ చదువుతున్న లినాతో పరిచయమై ప్రేమగా మారింది. తమ ప్రేమ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పడంతో ఒప్పుకున్నారు. దీంతో హిందూ సంప్రదాయం ప్రకారం వైభవంగా వివాహం జరిపించారు. వివాహానికి తెదేపా నేత అనగాని శివప్రసాద్ తదితర ప్రముఖులు, బంధుమిత్రులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ప్రేమతో ఒక్కటయ్యారు

పెళ్లిపీటలపై సాయి సూర్య, రోయని

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: బాపట్ల జిల్లా కంకటపాలేనికి చెందిన యార్లగడ్డ సాయి సూర్య, సింగపూర్‌కు చెందిన రోయని ఎన్‌జీలువోయాన్ చీరాల పట్టణంలోని ఓ కల్యాణ మండపంలో బుధవారం ఏడు అడుగులు నడిచి ఒక్కటయ్యారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా సూర్య సింగ్‌పూర్ వెళ్లిన సమయంలో అదే కంపెనీలో పనిచేస్తున్న రోయనిల మధ్య చిగురించిన స్నేహం ప్రేమగా మారింది. వివాహం చేసుకోవాలని నిర్ణయించుకోవడంతో పెద్దలు అంగీకరించడంతో వివాహం చేసుకున్నారు.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

BUSINESS OFFER

Need Channel Partner in your area. no Investment required. ✆ 91777 21609.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

గుంటూరు మార్కెట్ నుండి 7 కిలో మీటర్ల దూరంలో పొత్తూరులో నేషనల్ హైవే దగ్గరలో 360 గజాలు, 7 1/2 సెంట్లు స్థలం అమ్మబడును. ✆ 95504 98827.

గుంటూరు 16వ డివిజన్లో వెంచర్. నారాకోడూరు వెళ్లే రోడ్డుకి దగ్గర్లో 30||అ. రోడ్లు ఫెన్సింగ్ ఎంట్రన్స్ గేట్లు చ||గ|| రూ.13,500/- మాత్రమే. స్పాట్ రి. ✆ 83175 28192.

TO LET

COMMERCIAL

3000 చ||అ||ల కమర్షియల్ స్పేస్ బ్యాంకులకు/ హాస్పిటల్స్‌కు అద్దెకు ఇవ్వబడును. రిషీ వాల్యూ హోమ్స్, జి.టి. రోడ్, ✆: 9394101244, 9390827957.

EENADU Classifieds

JOBS

URGENTLY Required "Computer Operators" (M/F) to work in Advocate Office in Guntur. ✆ 98663 04725, 94942 55324.

Wanted Civil Supervisor 3 to 5Yrs Exp. Chandrakala Infrastructures, Opp: Nagarjuna University. info@chandrakalainfra.com. ✆ 88855 01999.

TATA కంపెనీలో లైఫ్ అండ్ హెల్త్ ఇన్స్యూరెన్స్ ఏజెంట్స్ మరియు టీమ్‌లీడర్లు కావలెను. మీ శ్రమకు తగిన ఆదాయం + ఫారిన్ ట్రిప్స్ కలవు. ✆ 9908985109.

గుంటూరు, ఆటోనగర్‌లో H.P. పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మేనేజర్, పంపు బాయ్స్/ గర్ల్స్ కావలెను. పార్ట్ టైమ్/ ఫుల్ టైమ్. 7799689889, 8074546302.

గుంటూరు - నారాకోడూరు ప్రముఖ కంపెనీ SO, సెక్యూరిటీ గార్డ్స్ 8H 14 వేలు - 10 వేలు 4 శెలవులు. ✆ 85209 77729, 85209 77759.

ప్రముఖ లోన్స్ ఏజెన్సీ నందు లోన్స్ చేయుటకు టెలికాలర్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 97014 79569, 80081 00872.

కొటక్ బ్యాంక్ అనుబంధ సంస్థకు రిటైర్డ్, VRS, స్టేట్ మరియు సెంట్రల్ ఎంప్లాయీస్, టీచర్స్, రియల్ ఎస్టేట్ వారు కావలెను. వ: 35-70, Q:10th, జీ: 12-15 వేలు ✆ 63041 81391

కావలెను. స్థానిక లక్ష్మీపురం 4వ లైన్ మాంటిస్సోరి స్కూల్ నందు పనిచేయుటకు వాచ్ మెన్ ఫ్యామిలి (వసతి కలదు), ఆయమ్మలు కావలెను. ✆ 8121400100.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్లాస్ ఇన్‌ఛార్జీస్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జీస్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతం: 14000/- నుండి 21000/- వరకు, వయస్సు: 22 సం||ల నుండి 45 సంవత్సరాల వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి వుండాలి. వివరాలకు: 89784 80429.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. జీతం: 13000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరాల పైన ఉండవలెను. వివరాలకు సంప్రదించగలరు. ఫోన్: 91546 93478.

మంగళగిరి DGP ఆఫీస్ సమీపంలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. గార్డ్ 16,000/- PF&ESI కటింగ్ పోను. 10th, age 45లోపు ✆ 88019 53666

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జీస్‌గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతం: 10000/- నుండి 13000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజన వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సం||ల పైన ఉండవలెను. వివరాలకు ✆ 9248733329.

DRIVERS

బెంజ్ మరియు ఫార్చ్యూనర్ కార్లు నడుపుటకు అనుభవం గల డ్రైవరు కావలెను. ✆ 93989 91579.

SECURITY GUARDS

గుంటూరు జిల్లా దాచేపల్లి నందు సిమెంట్ ఫ్యాక్టరీకై సెక్యూరిటీ గార్డ్స్,సె|| సూ" వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ కా.జీ: 19-30K. ఉచిత రూం, క్యాంటీన్. 95738 84686, 98492 07174

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. గుంటూరు లక్ష్మీపురం మెయిన్ రోడ్, 50 సం. వయసు, 12hr డ్యూటీ. జీతం 14000/-. ✆ 72880 04466.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ధాన్యం వ్యాపారి అనుమానాస్పద మృతి

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ధాన్యం వ్యాపారి అనుమానాస్పదంగా బుధవారం మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. అమృతలూరు మండలం ఇంటూరుకు చెందిన షేక్ జహీరుద్దీన్ (57) పెనుమూడి నుంచి భట్టిప్రోలు వెళ్లే జాతీయ రహదారి పక్కనున్న పేటేరు బస్సు షెల్టరులో మృతిచెంది పడి ఉన్నారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృత దేహాన్ని రేపల్లె ప్రభుత్వ వైద్యశాల శవాగారానికి తరలించారు. పోలీసుల వివరాల మేరకు రేపల్లె మండలం పోటుమెరకు చెందిన కృష్ణారావు కొందరు రైతుల నుంచి జహీరుద్దీన్ ధాన్యం కొనుగోలు చేసి రూ.30 లక్షలు బాకీ ఉన్నాడు. ఈ నేపథ్యంలో రైతులు జహీరుద్దీన్‌ను రేపల్లె రమ్మన్నారు. ఆయన ఈనెల 23న సాయంత్రం రేపల్లె వెళ్లాడు. ధాన్యం అమ్మిన వారు డబ్బులు ఇవ్వమని బలవంతం చేస్తున్నారని కుమారుడు జాఫర్ వలీకి చరవాణి ద్వారా సమాచారం అందించి 24న రేపల్లె రమ్మన్నారు. జాఫర్ వలీ తండ్రి వద్దకు వచ్చాడు. ఈ నేపథ్యంలో కృష్ణారావుతో పాటు మరికొందరు రైతులు నన్ను, మా తండ్రిని పోటుమెరక తీసుకెళ్లి బంధించి కొట్టారని జాఫర్ వలీ ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో నన్ను, మాతండ్రిని డబ్బు విషయం మాట్లాడాలని పిలిచి ఇద్దరినీ బంధించి కొట్టారని కుమారుడు జాఫర్‌వలీ బుధవారం ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేశారు ఈ నేపథ్యంలో మనస్తాపానికి గురై క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు చెబుతున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ మల్లికార్జునరావు తెలిపారు. పూర్తి విషయాలు దర్యాప్తులో తెలుస్తాయన్నారు.

నంది నాటక పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: ఏపీ 2025 నంది నాటక పురస్కారాల కోసం తెలుగులో రచించిన పద్య నాటకాలు, సాంఘిక, బాలల నాటకాలు, నాటక రంగంపై రచించిన పుస్తకాల విభాగాల్లో దరఖాస్తులను కోరుతున్నట్లు ఏపీ రాష్ట్ర చలనచిత్ర, నాటకరంగ అభివృద్ధి సంస్థ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. కందుకూరి వీరేశలింగం జయంతిని పురస్కరించుకుని ఏప్రిల్ 16న బహుమతులు అందజేస్తామని పేర్కొంది. నాటక రంగంలో కళాకారులు, సాంకేతిక నిపుణులు, రచయితలు, దర్శకులు దరఖాస్తు చేసుకోవాలని సంస్థ సూచించింది. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో పొందుపరిచేందుకు ఆఖరి తేదీ మార్చి 20తో ముగియనుంది. ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులను సంబంధిత పత్రాలతో మార్చి 26లోపు సంస్థకు అందజేయాలన్నారు.

91.9FM Vijayawada

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

క్రీడా పోటీల్లో ఎమ్మెల్యేల ఉత్సాహం


షటిల్ ఆడుతున్న ఎమ్మెల్యేలు నరేంద్రవర్మ, ఏలూరి సాంబశివరావు

బాపట్ల, న్యూస్‌టుడే: శాప్ ఆధ్వర్యంలో విజయవాడ ఇందిరాగాంధీ పురపాలక మైదానంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు బుధవారం ఉత్సాహంగా పాల్గొన్నారు. షటిల్ బ్యాడ్మింటన్ సింగిల్స్ పోటీల్లో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ రెండు మ్యాచ్‌లు ఆడి ప్రతిభ చూపి విజయం సాధించారు. సహచర ఎమ్మెల్యేలతో కలిసి క్రీడా పోటీల్లో పాల్గొనడం మంచి అనుభూతి నిచ్చిందని వేగేశన అన్నారు.

ఇక మూడ్రోజులే..!

పింఛనుదారుల జీవన్‌ప్రమాణ్ సమర్పణకు ముగుస్తున్న గడువు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ఉద్యోగ విరమణ పొంది పింఛను పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు జీవన ప్రమాణపత్రం సమర్పణకు గడువు సమీపిస్తోంది. మరో మూడ్రోజుల్లో గడువు ముగియనుంది. ఈనెల 28న గడువు ముగియనున్న క్రమంలో విశ్రాంత ఉద్యోగులు అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది. ఈ పత్రాలను సమర్పించకుంటే పింఛను నిలిచిపోయే ప్రమాదం ఉందని అధికారులు చెబుతున్నారు. ఎక్కడ ఉన్నా ఆన్‌లైన్ విధానంలో జీవన్ ప్రమాణ్ యాప్ సాయంతో పత్రం నమోదు చేసుకోవచ్చు. ఒకవేళ మంచానికి పరిమితైన పింఛనుదారులైతే ఇంట్లో వారి సాయంతో యాప్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్‌ను ఆన్‌లైన్‌లోనే సమర్పించవచ్చు.

జిల్లాలో పింఛనుదారులు	: 25053
ఇప్పటివరకు పునరుద్ధరించినవి	: 23000
పునరుద్ధరించుకోవాల్సినవి	: 2053

సంప్రదిస్తే సిబ్బందితో నమోదు చేయిస్తాం

పింఛను పొందుతున్న వారు త్వరితగతిన జీవన్‌ప్రమాణ్ యాప్‌తో లైఫ్ సర్టిఫికెట్ నమోదు చేసుకోవచ్చు. మంచానికి పరిమితమై ఆన్‌లైన్‌లో చేసుకోలేని పరిస్థితి ఉంటే సమీపంలోని సబ్‌ట్రెజరీ కార్యాలయంలో సంప్రదిస్తే.. సిబ్బందిని పంపి పింఛనుదారుల వేలిముద్రలు వేయించి లైఫ్ సర్టిఫికెట్ నమోదు చేయిస్తాం.

- ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా ఖజానా శాఖ ఉప సంచాలకులు

బ్రాయిలర్ ధరలు (కిలో।కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, రిటైల్ ధర - 157, చికెన్ విత్‌స్కిన్ - 228, చికెన్ స్కిన్‌లెస్ - 259.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -130 రిటైల్ ధర 157 చికెన్ విత్ స్కిన్ - 228 చికెన్ స్కిన్‌లెస్ - 259.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 145, 151, 165 చికెన్ విత్ స్కిన్ - 280 చికెన్ స్కిన్‌లెస్ - 290.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

ఏకాగ్రతతో చదివితే మెరుగైన ఫలితాలు

పరీక్ష సామగ్రి అందజేస్తున్న తహసీల్దారు శ్రీనివాసరావు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ఏకాగ్రతతో చదివితే మెరుగైన ఫలితాలు సాధిస్తారని తహసీల్దారు మోర్ల శ్రీనివాసరావు అన్నారు. పాత రేపల్లె పురపాలక సంఘం ఉన్నత పాఠశాలలో 75 మంది పదోతరగతి విద్యార్థులకు పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. ఉత్తమ మార్కులు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు తేవాలని కోరారు. ఆదర్శ వేదిక ప్రతినిధులు కిశోర్‌బాబు, మోహనరావు, వెంకటేశ్వరరావు, నటరాజు విశ్రాంత ఉపాధ్యాయుడు నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలపై 'ఫోన్‌ఇన్' నేడు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె నియోజకవర్గం పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ డీఈ పంతాని రామ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లే అవకాశాన్ని ఫోన్‌ఇన్ కార్యక్రమం ద్వారా 'ఈనాడు' కల్పిస్తోంది. రేపల్లె, నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాల్లో తాగునీరు సరఫరా కాకున్నా, పైపులైన్లు పాడైనా, కలుషిత నీరు తదితర సమస్యలకు డీఈ సమాధానాలిచ్చి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు. మీరు చేయాల్సిందల్లా కింది నంబర్లకు ఫోను చేయడమే.

91001 21420, 80085 73136 | 26-02-2026 (గురువారం) | సమయం: ఉదయం 10 నుంచి 11 గంటల వరకు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

? రేపల్లె 6, 7, 26 వార్డుల్లో పలుచోట్ల వీధి దీపాలు వెలగడంలేదు. రాత్రివేళ రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. **-సాగర్, మోహనరావు, కుమార్‌బాబు స్థానికులు**

✔ వెంటనే వెలగని దీపాలు గుర్తించి ఏర్పాటు చేసేలా కృషి చేస్తాం. **-శామ్యూల్, మున్సిపల్ ఏఈ రేపల్లె** -న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్

స్పందన: చేతిపంపులకు మరమ్మతులు... పాత రేపల్లె మున్సిపల్ ఉన్నత పాఠశాల సమీపంలో ఒకటి, 26వ వార్డులో రెండు చేతిపంపులు పనిచేయడం లేదు. సమస్యను ఈనెల 25న మేమున్నాం..మీకు తోడుగా శీర్షికన ఈనాడు అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన మున్సిపల్ ఏఈ శామ్యూల్ బుధవారం కార్మికులను పంపి ఆయా ప్రాంతాల్లోని మూడు చేతిపంపులకు మరమ్మతులు చేయించారు. - **రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే**

ఒకరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: మార్చి 1 ఆదివారం కావడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 28న పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభానీ తెలిపారు. మండలంలో పింఛన్ల పంపిణీకి నియమితులైన సిబ్బంది వారికి నిర్దేశించిన ఏకీకృత సర్వే నివేదికను ఈనెల 27లోపే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. పింఛన్ పంపిణీ చేసేందుకు 165 మంది సిబ్బందిని నియమించినట్లు తెలిపారు.

తాగునీటి వెతలు తీరేదెలా?

న్యూస్‌టుడే, బాపట్ల టౌన్, బాపట్ల

బాపట్ల మండల పరిధిలోని కప్పలవారిపాలెం, తూర్పు పిన్నిబోయినవారిపాలెం గ్రామాల్లో ప్రజలు తాగునీరు అందక అవస్థలు పడుతున్నారు. కప్పలవారిపాలెంలో బోర్ వేస్తే ఉప్పు నీరు వచ్చాయి. అయినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో చేసేది లేక గ్రామస్థులే తూర్పు పిన్నిబోయినవారిపాలెం సమీపంలో సొంతగా బోర్ ఏర్పాటు చేసుకున్నారు. అంతేకాకుండా నీరు వదిలే వ్యక్తికి నెలకు జీతం రూ. 11 వేలు సొంత నగదు చెల్లిస్తున్నారు. గ్రామంలో 300 పైగా జనాభా ఉన్నారు. గ్రామానికి ఇప్పటికీ ట్యాంకు, చెరువు లేదు. పది ఇళ్లకు ఒకటి చొప్పున గ్రామస్థులే 10 బావులను నిర్మించుకుని వాటిలోకి వాడుకునే నీరు బోర్ ద్వారా నింపుకొంటున్నారు. తాగునీరు మాత్రం బయట నుంచి కొనుగోలు చేసి తాగుతారు.

కప్పలవారిపాలెంలో బావి నుంచి నీరు తోడుతున్న మహిళ

చెరువు లేక ఇబ్బంది

తూర్పు పిన్నిబోయినవారిపాలెంలో తాగునీటి చెరువు లేదు. గ్రామంలో తాగునీటి ట్యాంకు ఉంది. గ్రామానికి ఒక్కటే బోర్ దాని ద్వారా నీరు ట్యాంకులో నింపి అరకొరగా అందిస్తారు. కానీ వేసవిలో కష్టాలు మొదలవుతాయి. బోరు నుంచి వచ్చే నీరు సవ్వగా వస్తాయి. పరిష్కారంగా గ్రామంలో చెరువు ఏర్పాటు చేసుకునేందుకు గ్రామస్థులు దశాబ్దాల నుంచి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. గ్రామంలో మొత్తం యాదవ సామాజిక వర్గానికి చెందినవారే కావడంతో పశుసంపద ఎక్కువగా ఉంది. గ్రామం చుట్టు పక్కల పశువులు దాహం తీర్చుకోవడానికి చెరువు ఒక్కటి కూడా లేదు. వేసవిలో పశువులు నీళ్ల తాగేందుకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటాయి.

అధికారుల చర్యలు తీసుకోవాలి

– మంగమ్మ, కప్పలవారిపాలెం

తాగునీటికి ఇబ్బంది ఉంది. బయటనుంచి ఆటోల్లో తీసుకొచ్చిన నీటిని కొనుగోలు చేసి తాగుతాం. లేదా పేరలి, పిన్నిపోయినవారిపాలెం గ్రామాలకు వెళ్లి తెచ్చుకోవాలి. అధికారులు పట్టించుకుని గ్రామానికి శాశ్వతంగా తాగునీటి సౌకర్యం కల్పించాలి .

★ ఈ విషయమై ఎంపీడీవో బాబురావు మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు స్థలం చూపిస్తే ఉపాధి హామీ పథకం ద్వారా పిన్నిబోయినవారిపాలెంలోతాగునీటి చెరువును ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఏసయ్య మాట్లాడుతూ తూర్పు పిన్నిబోయినవారిపాలెం నుంచి కప్పలవారిపాలెం గ్రామానికి భూగర్భ పైపు లైను ఏర్పాటు చేసి తాగునీళ్ల అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

డీజేల హోరు.. విద్యార్థుల బేజారు

నగరం, న్యూస్‌టుడే: పరీక్షల సమయంలో శబ్ద కాలుష్యం విద్యార్థుల ఏకాగ్రతను దెబ్బతీస్తోంది. ప్రశాంతమైన వాతావరణంలో చదువుకునేందుకు వేకువజామున లేచిన విద్యార్థులకు అదే సమయంలో దేవాలయాల్లో మైక్‌ల ధ్వనులు విఘాతం కలిగిస్తున్నాయి. దేవాలయాల నిర్వాహకులు తెల్లవారుజామున నాలుగు గంటల నుంచే మైక్‌లు ఆన్‌చేసి హోరెత్తిస్తున్నారు. ప్రభుత్వ అనుమతులతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క ఆలయంలో పెద్ద పెద్ద డీజే బాక్స్‌లు ఏర్పాటు చేయడంతో విద్యార్థులు అసహనానికి గురై చదివింది మర్చిపోతున్నామని వాపోతున్నారు. నగరం, ధూళిపూడి, ఉల్లిపాలెం, పూడివాడ, మంత్రిపాలెం, పెదపల్లి, సజ్జావారిపాలెం తదితర గ్రామాల్లోని దేవాలయాల్లో నిర్వాహకులు పోటీలు పడి తెల్లవారు జాము నుంచే చెవులు చిల్లులు పడేలా సౌండ్ పెడుతున్నారు. ప్రజా వేదికల్లో ఫిర్యాదులు చేసినా సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని విద్యార్థి సంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు విద్యార్థుల పరీక్షలను దృష్టిలో పెట్టుకుని మైకుల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

దేశ ప్రతిష్ఠ దెబ్బతీసేందుకు కాంగ్రెస్ కుట్ర

నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న భాజపా మహిళా మోర్చా నాయకులు

బాపట్ల, న్యూస్‌టుడే: ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం సాంకేతిక, అభివృద్ధి రంగాల్లో వేగంగా ఎదుగుతూ సత్తా చాటుతోందని భాజపా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పరిమి మనోహరిణి అన్నారు. పట్టణంలో భాజపా మహిళా మోర్చా ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ప్రదర్శనలో ఆమె మాట్లాడుతూ దేశ ప్రతిష్ఠ దెబ్బతీయాలని కాంగ్రెస్ కుట్రపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. కొత్త దిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ రాజకీయ లాభాల కోసం వాడుకోవాలని చూడటం దుర్మార్గమన్నారు. యువజన కాంగ్రెస్ కార్యకర్తలు అర్ధనగ్న ప్రదర్శన చేసి దేశ గౌరవాన్ని దెబ్బతీయాలని చూశారన్నారు. దేశ అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే సహించేది లేదన్నారు. పార్టీ నేతలు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

మోకాళ్లపై కూర్చొని కోర్కెలు తీర్చాలని అడుగుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

రేపల్లె అర్బన్, అమృతలూరు, బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: సార్వత్రిక ఎన్నికల సమయంలో హామీ మేరకు అంగన్‌వాడీ వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ రేపల్లె మాతా శిశు సంక్షేమశాఖ కార్యాలయం ఎదుట, అమృతలూరు ప్రసన్నాంజనేయస్వామి ఆలయం, బాపట్ల పట్టణంలోని సీడీపీవో కార్యాలయం సమీపంలో అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం రెండో రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎం.ఏ లాల్, అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు యూస్సిస్, రాష్ట్ర అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖా మాట్లాడుతూ కార్యకర్తలకు, ఆయాలకు జీతాలు పెంచకపోగా పనిభారం పెరిగిందన్నారు. తక్షణం సమస్యలు పరిష్కరించాలని లేకుంటే మరో పోరాటం తప్పదని హెచ్చరించారు. మార్చి 2న విజయవాడలో నిర్వహించే మహా ధర్నాకు పెద్ద సంఖ్యలో అంగన్‌వాడీలు హాజరుకావాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ, ఏఐటీయూసీ అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

స్వచ్ఛ రథం సేవలతో ప్రజలకు మేలు

ఉల్లిపాయలు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో రమణ

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: గ్రామాల్లో నిల్వ ఉన్న ప్లాస్టిక్, పాత ఇనుము వ్యర్థాలను స్వచ్ఛ రథం ద్వారా విక్రయం చేయవచ్చని ఎంపీడీవో ఎస్.వి.రమణ అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ రథాన్ని బుధవారం స్థానిక కార్యాలయం వద్ద ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేకంగా ఒక వ్యక్తిని నియమించి వ్యర్థాలు కొనుగోలు చేస్తారని తెలిపారు. ప్రజలు ఎక్కడపడితే అక్కడ వేయకుండా స్వచ్ఛ రథం వచ్చినప్పుడు విక్రయించి నగదుకు బదులు ఉల్లిపాయలు, ఇతర నిత్యావసర సరకులు పొందవచ్చని సూచించారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, ఏవో సీహెచ్. జలజ, డిప్యూటీ ఎంపీడీవో మల్లికార్జునరావు పాల్గొన్నారు.

28లోపు విశిష్ట సంఖ్య నమోదు చేయించుకోండి

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: ఈనెల 28 లోపు రైతులు విశిష్ట సంఖ్య నమోదు చేయించుకొని గుర్తింపుకార్డు పొందాలని మండల వ్యవసాయాధికారి ఎండీ ఫారుక్ తెలిపారు. ప్రతి రైతుకు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరని ఆయన అన్నారు. మండలంలో 950 మంది రైతులు పీఎం సమ్మాన్‌నిధి ద్వారా లబ్ధి పొందుతూ ఇప్పటి వరకు విశిష్ట సంఖ్య నమోదు చేయించుకోలేదని.. గ్రామ వ్యవసాయాధికారులను కలిసి నమోదు చేయించుకోవాలని కోరారు.

పిల్లలను బడిలో చేర్పించాలి

నిజాంపట్నం, న్యూస్‌టుడే: నిజాంపట్నం నక్షత్ర నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం బుధవారం బడి ఈడు పిల్లల్ని తమ పాఠశాలలో చేర్పించాలని కోరుతూ ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను తల్లిదండ్రులకు వివరించి ప్రస్తుతం ప్రభుత్వ బడుల్లో అందుతున్న నాణ్యమైన విద్యా ప్రమాణాలను వారికి తెలియజేశారు. అనంతరం బడి బయట ఉన్న పిల్లల పేర్లు నమోదు చేసుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు సమ్మెట గణేష్‌రావు, సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

వేమూరు, న్యూస్‌టుడే: పంచాయతీల్లో పని చేస్తున్న అవుట్‌సోర్సింగ్, ఎన్ఎంఆర్, కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికులకు మున్సిపల్ కార్మికుల మాదిరిగా వేతనాలు అందజేయాలని పారిశుద్ధ్య కార్మిక సంఘం జిల్లా నాయకుడు జి.పుల్లారావు డిమాండ్ చేశారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఈనెల 27న కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు. అందుకు సంబంధించి ఆయా పంచాయతీల్లోని అధికారులకు నోటీసులు అందజేసినట్లు వివరించారు.

పాఠశాల వార్షికోత్సవం

నృత్యం చేస్తున్న విద్యార్థులు

భట్టిప్రోలు, న్యూస్‌టుడే : టీఎంరావు ఉన్నత పాఠశాల వార్షికోత్సవం బుధవారం జరిగింది. 82వ వార్షికోత్సవం పురస్కరించుకొని వ్యవస్థాపక అధ్యక్షుడు తమ్మన మల్లికార్జునరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జునరావు మాట్లాడుతూ ఏళ్లుగా పేద విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్న ఘనత పాఠశాలకు ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ఏర్పాటు చేసిన పాఠశాలలో మెరుగైన విద్యాబోధన అందుతోందని పేర్కొన్నారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

26న జరిగే ధర్నా విజయవంతం చేయండి

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: 12వ పీఆర్సీ కమిషన్ ఛైర్మన్‌ను నియమించి 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోషలిజం డిమాండ్ చేశారు. రేపల్లె ఏపీటీఎఫ్ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. విద్యారంగ ఆర్థిక సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 26న రేపల్లె, బాపట్ల, చీరాల పాత తాలూకా కేంద్రాల్లో నిర్వహించే ధర్నాల్లో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కుటుంబ సర్వే వేగవంతం చేయాలి

వేమూరు, న్యూస్‌టుడే: వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు కుటుంబ సర్వేను వేగవంతం చేయాలని తహసీల్దారు సుశీల ఆదేశించారు. జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు బుధవారం వేమూరు ఎంపీడీవో సమావేశ మందిరంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో సమావేశం నిర్వహించారు. రెవెన్యూ, పీఆర్, విద్యా, వైద్యం తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పక్కా రోడ్డు లేక అవస్థలు

పక్కా రోడ్డు లేక అల్లపర్రు శివారు అగ్రహారం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సజ్జావారిపాలెం- నగరం ఆర్ అండ్‌బీ రహదారి నుంచి అగ్రహారాన్ని కలుపుకొని నిజాంపట్నం ఆర్‌అండ్‌బీ రోడ్డును అనుసంధానించే రహదారి అధ్వానంగా మారింది. నగరం రహదారి నుంచి గ్రామంలోకి రాకపోకలు నిర్వహించే మట్టి రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలు పెరిగి ప్రమాదకరంగా ఉంది. రాత్రివేళల్లో విష కీటకాలు రోడ్డుపైకి వస్తుండటంతో ప్రజలు రాకపోకలు నిర్వహించేందుకు భయపడుతున్నారు. అధికారులు స్పందించి రహదారికి ఇరువైపులా పెరిగిన ముళ్లపొదలను తొలగించి రహదారిని అభివృద్ధి చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, ఉల్లిపాలెం(నగరం)**

అసంపూర్తిగా షాదీఖానా

పదేళ్ల క్రితం గ్రామంలో ముస్లింలు సోదరులు శుభ కార్యక్రమాలు చేసుకునేందుకు షాదీఖానా నిర్మించారు. ఒక అంతస్తు ఉండటంతో ఇబ్బంది పడుతున్నారు. దీంతో గతంలో తెదేపా ప్రభుత్వం రెండో అంతస్తు నిర్మించేందుకు రూ.8 లక్షలు మంజూరు చేసింది. 2019లో ప్రభుత్వం మారడంతో నిర్మాణం ఆగిపోయింది. ఇప్పటికీ షాదీఖానా పూర్తి కాలేదు. వైకాపా కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, చందోలు (పిట్టలవానిపాలెం)**

మరమ్మతులు చేయించక నిరుపయోగం

చుండూరు ప్రాథమిక వైద్యశాలలో విద్యుత్తు అంతరాయం సమయంలో వినియోగించుకునే జనరేటర్ దెబ్బతిని చాలా కాలమైంది. సంబంధిత శాఖ అధికారులు దీనికి మరమ్మతులు చేయించకుండా పక్కన పడేశారు. ఈ విషయంపై స్థానిక వైద్యాధికారిణి ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ ఉన్నతాధికారులతో మాట్లాడి మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. **-న్యూస్‌టుడే, చుండూరు**

తాటి బొత్తలు తొలగించరూ..

పూండ్ల పంచాయతీ పంట కాలువ కట్ట మీద ఉన్న ఎస్టీ కాలనీకి వెళ్లేందుకు స్థానికులు కాలువ దాటేందుకు తాటి బొత్తలు ఏర్పాటు చేసుకున్నారు. రెండు నెలల క్రితం ఈ బొత్తలు మీద నుంచి వెళ్తూ పాలపర్తి బుజ్జి అనే వ్యక్తి ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతిచెందారు. కాలనీకి వెళ్లేందుకు 100 మీటర్ల దూరంలో వంతెన ఉంది. అటుగా వెళ్లకుండా ఇళ్లకు దగ్గరలో ఉన్న తాటి బొత్తలపై ప్రమాదకరంగా వెళ్తున్నారు. బొత్తలు అలా ఉండటం వల్ల చిన్న పిల్లలకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది. వాటిని పంచాయతీ సిబ్బంది తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామ పెద్దలతో మాట్లాడి వాటిని తొలగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. **- న్యూస్‌టుడే, బాపట్ల టౌన్**

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

నిజాంపట్నం, న్యూస్‌టుడే: చెరుకుపల్లి, నిజాంపట్నం మండలాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీవో అనసూయ తెలిపారు. చెరుకుపల్లి మండలం బసుసులపాలెంలో అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు, నిజాంపట్నం మండలంలో 3, చెరుకుపల్లి మండలంలో ఒక ఆయా పోస్టు ఖాళీగా ఉన్నాయని అర్హతగలవారు మార్చి 5లోపు ఐసీడీఎస్ పల్లపట్ల కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. వివరాలకు చెరుకుపల్లి, నిజాంపట్నం మండలాల్లోని తహసీల్దార్ కార్యాలయాలు, మండల పరిషత్తు కార్యాలయాలను సంప్రదించాలని సూచించారు.

బాపట్ల టౌన్ : బాపట్ల ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్‌వాడీ ఆయాల నియామకానికి కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం ప్రకటన విడుదల చేశారు. బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాల్లో వరుసగా 3, 2, 3 పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీవో లక్ష్మీపార్వతి తెలిపారు. పూర్తి వివరాలకు ఐసీడీఎస్‌ను సంప్రదించాలని ఆమె తెలిపారు.

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: స్త్రీశిశు సంక్షేమశాఖ రేపల్లె ప్రాజెక్టు పరిధిలో 10 ఆయా పోస్టులకు మార్చి 5లోగా దరఖాస్తు చేసుకోవాలని సీడీపీవో సుచిత్ర కోరారు. రేపల్లె ఒకటోవార్డు, బొందలగరువు, నల్లూరు, తుమ్మల, నెల్లూరువారిపాలెం, రాజులచెరువు, పెదమట్లపూడి, ఉప్పూడిలో మూడు చొప్పున ఆయా పోస్టులున్నాయని తెలిపారు. ఆసక్తి కలగిన మహిళలు గడువులోగా రేపల్లె సీడీపీవో కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని కోరారు.

ప్రజలకు సేవలు అందించండి

అమృతలూరు, న్యూస్‌టుడే: వైద్యసిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ సకాలంలో వారికి అవసరమైన సేవలను అందించాలని ఎంపీపీ నరేంద్రకుమార్ అన్నారు. ఆయన బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. సిబ్బంది హాజరు పుస్తకం, వైద్యశాలలోని గదులు పరిశీలించారు. ఉత్తర దళితవాడలోని ఉప కేంద్రంలో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని ఫిర్యాదు వచ్చిందని, సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని వైద్యాధికారిణి వెంకటలక్ష్మిని కోరారు.

పాల నమూనాల సేకరణ

నమూనాలు సేకరిస్తున్న అధికారి ప్రణీత్‌కుమార్

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: కల్తీ పాల వల్ల రాజమండ్రిలో ఆరుగురు మృత్యువాత పడిన నేపథ్యంలో బుధవారం చీరాల ఆహార తనిఖీ అధికారి ప్రణీత్ కుమార్ ఆధ్వర్యంలో పోలిమేర రోడ్డులో ఉన్న ఐదు పాల విక్రయ కేంద్రాల నుంచి నమూనాలు సేకరించారు. వీటిని హైదరాబాద్ నాచారంలో ఉన్న రాష్ట్ర ఆహార తనిఖీ పరీక్షల ల్యాబ్‌కు పంపుతామన్నారు. తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, కల్తీ చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

శనగ రైతుల ప్రయోజనాలే ధ్యేయం

మార్టూరు, పర్చూరు, న్యూస్‌టుడే: శనగ రైతుల ప్రయోజనాలే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఓ ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా 19 శనగ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈనెల 28న ప్రారంభిస్తామన్నారు.

నీటి విలువ తెలిసి.. పొదుపుగా వాడి

భూగర్భ జలాలను సంరక్షిస్తున్న అన్నదాతలు

న్యూస్‌టుడే, తుమ్మలపాలెం (చెరుకుపల్లి గ్రామీణ), పెదపులివర్రు, (భట్టిప్రోలు)

నీటి విలువ రైతులకు బాగా తెలుసు. వారు నీటిని ఎప్పుడూ పొదుపుగా వినియోగించేందుకు ప్రాధాన్యం ఇస్తారు. రబీ సాగులో నీటి లభ్యత ఆశించిన స్థాయిలో ఉండదు. రైతులు మెరక, ఇసుక నేలల్లో వివిధ రకాల పంటలు సాగు చేస్తారు. వీటిలో వేరుసెనగ, మిర్చి, మొక్కజొన్న వంటి వాణిజ్య పంటలు ఉంటాయి. వరి సాగుతో రైతులకు పెద్దగా ఆదాయం దక్కదు. కానీ రబీలో రెండో పంట పైనే రైతు ఆశతో ఉంటాడు. ఈ సీజన్‌లోనే నీరు అందక పంటలు ఎండిపోతుంటాయి. ఉచిత విద్యుత్తుతో నీటిని భూమి నుంచి తోడి అందిస్తున్నారు. కానీ ఈ నీరు పెద్ద మొత్తంలో నిరుపయోగం అవుతోంది. దీంతో రైతులు దశాబ్దాలుగా తక్కువ నీటితో పైర్లకు నీటి తడులు అందించేందుకు స్ప్రింక్లర్లు, వాటర్ గన్‌లు వినియోగిస్తున్నారు. వీటి వల్ల నీటి తుపర, చిన్న బిందువులుగా పంట పొలంలో మొక్కలపై పడి నేలలో ఇంకుతుంది. తద్వారా ప్రతి నీటి చుక్క మొక్కకు అందుతుంది. ఇలా చేయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటే అవకాశం ఉండదు. రబీలో పంట సాగు తరువాత రైతులు మూడో పంటగా వేసవిలోనూ కూరగాయలు, ఆకుకూరలు, వేరుసెనగ పంటలను సాగు చేస్తుంటారు. ఆ సమయంలో పొదుపు చేసిన నీరు ఉపయోగపడుతుందని రైతులు చెబుతున్నారు.

తుమ్మలపాలెం వద్ద స్ప్రింక్లర్లతో వేరుసెనగ పంటకు నీటి తడులు

తీరంలో ఇది పరిస్థితి
సాగు ఉన్న వేరుసెనగ : దాదాపు 16 వేల ఎకరాలు
అపరాల సాగు : 25 వేల ఎకరాలు
మొక్కజొన్న, జొన్న : 10 వేల ఎకరాలు
రైతుల వాడుకలో ఉన్న రెయిన్ గన్‌లు : 250
స్ప్రింక్లర్లు : దాదాపు 5500

ప్రభుత్వం రాయితీపై అందించాలి

ప్రభుత్వం నీటిని పొదుపుగా వాడేలా స్ప్రింక్లర్లు, రెయిన్ గన్‌లు రాయితీపై అందించాలి. దీని వల్ల భూగర్భ జలాలు తగ్గకుండా ఉంటాయి. తద్వారా నీటికి ఇబ్బంది ఉండదు. భూగర్భ జలాలు తగ్గితే నీటి లభ్యత కష్టంగా ఉంటుంది. నీటి ఎద్దడిని ప్రజలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ప్రభుత్వం అండగా నిలవాలి.

-కె.శ్రీనివాసరావు, రైతు, తుమ్మలపాలెం

కత్తి తిప్పేస్తూ.. పతకాలు సాధిస్తూ..

బాపట్ల టౌన్, రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే

ఆత్మ రక్షణ క్రీడలో విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. బాపట్ల చుట్టు పక్కల ప్రాంతాల బాలికలు పట్టణంలో ఏర్పాటు చేసిన మినీ ఇండోర్ స్టేడియంను వినియోగించుకుంటూ కత్తిసాము (ఫెన్సింగ్) క్రీడలో రాణిస్తున్నారు. శిక్షకుడు వెంకటచిరంజీవి ఆధ్వర్యంలో తర్ఫీదు పొందుతూ జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచాలని శ్రమిస్తున్నారు.

విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా విద్యార్థులు ఇండోర్ స్టేడియంలో ఫెన్సింగ్, కబడ్డీ, వాలీబాల్, హాకీ క్రీడలకు శిక్షకులు ఉన్నారు. విద్యార్థులు వచ్చి సద్వినియోగం చేసుకోవాలి. రెండేళ్ల నుంచి ఫెన్సింగ్ క్రీడలో సుమారు 25 మంది క్రీడాకారులు జాతీయస్థాయిలో పాల్గొన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపేలా క్రీడాకారులను తయారు చేయటమే లక్ష్యం.

- శ్రీనివాసరావు, డీఎస్‌డీవో

ఒలింపిక్స్‌లో మెడల్ సాధించడమే లక్ష్యం.. నందిరాజుతోట ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న **మేఘశ్రీ** కత్తిసాములోని ఫాయిల్ విభాగంలో ప్రతిభ చూపుతోంది. నెల్లూరులో జిల్లాలో జరిగిన పాఠశాల గేమ్స్‌లో కాంస్య పతకం సాధించింది. పాఠశాల గేమ్స్‌లో ప్రతిభ చూపటంతో మహారాష్ట్రలోని షంబాజీ నగర్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంది. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి దేశం తరపున ఒలింపిక్స్‌లో మెడల్ సాధించాలనే తన లక్ష్యం అని చెబుతోంది.



ఈపీ విభాగంలో రాణిస్తూ .. పట్టణానికి చెందిన **రషిత** స్థానికంగా డిగ్రీ చదువుతున్నారు. గత ఏడాది ఏఎన్‌యూలో జరిగిన ఇంటర్ కళాశాల పోటీల్లో బంగారు పతకం సాధించింది. అనంతరం అమృతసర్‌లో జరిగిన ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొంది. ఫెన్సింగ్‌లోని ఈపీ విభాగంలో ప్రతిభ కనబరిచి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సాధించడమే తన లక్ష్యమని చెబుతోంది.



కాంస్య పతకం సాధించి .. బాపట్ల పట్టణానికి చెందిన **హర్షిత** చైతన్య స్కూల్‌లో 7వ తరగతి చదువుతోంది. కాకినాడలో జరిగిన అండర్ 14 సబ్ జూనియర్ విభాగంలో కాంస్య పతకం సాధించింది. మణిపూర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. కానీ ఆర్థిక ఇబ్బందుల వల్ల అక్కడకు వెళ్లలేక ఆగిపోయింది. జాతీయ స్థాయిలో కత్తిసాము క్రీడలో రాణించి గుర్తింపు తెచ్చుకోవడం ధ్యేయమని తెలిపింది.

అంతర్గత రోడ్లకు మోక్షం ఎప్పుడో

మండలంలోని నడింపల్లి ఎస్సీ కాలనీలో మట్టి రోడ్లను సీసీ రహదారులుగా అభివృద్ధి చేయాలని కాలనీ వాసులు ఎప్పట్నుంచో కోరుతున్నారు. ఎంపీపీ (ఎల్ఈ) పాఠశాల బజారులో వాన పడితే నీరు నిలిచి మట్టి రోడ్డు బురదగా మారుతోంది. దీంతో స్థానికులు పాత భవనం శిథిలాలతో మెరక చేసుకున్నారు. రాళ్లు పైకి లేచి ఈ రోడ్డుపైన నడిచే వీలు లేకపోతోందని వాపోతున్నారు. అధికారులు తమ బజారును కూడా సీసీ రహదారిగా అభివృద్ధి పరచాలని వారు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, నడింపల్లి, (చెరుకుపల్లి గ్రామీణ)

గంజాయి రహిత జిల్లాగా నిలపాలి

మాట్లాడుతున్న డీఎస్పీ జగదీష్‌నాయక్

బాపట్ల, న్యూస్‌టుడే: గంజాయి రహిత జిల్లాగా బాపట్లను నిలపడమే లక్ష్యంగా పోలీసు శాఖ పని చేస్తోందని డీఎస్పీ జగదీష్ నాయక్ అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనపై ఆటో డ్రైవర్లకు బుధవారం సాయంత్రం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆటో డ్రైవర్లు ప్రచార సారథులుగా పని చేసి మాదక ద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు చేస్తున్న కృషికి సహకరించాలన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలు వివరిస్తూ సమాజంలో చైతన్యం నింపేలా ప్రచురించిన కరపత్రాలను ఆటోల్లో అతికించారు. ఎక్కడైనా గంజాయి వినియోగిస్తున్నా, విక్రయిస్తున్నా వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1972, 112లకు ఫోన్ చేసి పోలీసులకు డ్రైవర్లు సమాచారం ఇవ్వాలన్నారు. పట్టణ సీఐ రాంబాబు, ఎస్సై విజయ్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు.. ఈగల్, ఎస్బీ పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలో వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్లు, లారీల్లో గంజాయి రవాణా చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

బాపట్ల: మత్తు పదార్థాల రహిత జిల్లా సాధనలో భాగంగా వెదుళ్లపల్లి కూడలి వద్ద దుకాణాల్లో ఎస్సై భాగ్యరాజు, పోలీసు సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు విక్రయించే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సర్పంచి ఇంట్లో చోరీకి యత్నం

బాపట్ల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని భర్తిపూడిలో సర్పంచి ఆచంట అమరేష్ ఇంట్లో 12 ఏళ్ల బాలుడు ప్రవేశించి చోరీకి ప్రయత్నించాడు. సర్పంచి కుటుంబసభ్యులు, స్థానికులు నిందితుడిని పట్టుకుని బాపట్ల గ్రామీణ పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసి నిందితుడిని గుంటూరులోని జువైనల్ హోమ్‌కు పోలీసులు తరలించారు.

విగ్రహ ఏర్పాటుకు అనుమతివ్వాలని వినతి

బాపట్ల, న్యూస్‌టుడే: ఏఎంసీ సమీపంలో ఎన్‌హెచ్ 216ఏ బైపాస్ కూడలిలో మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహ ఏర్పాటు కోసం అనుమతి ఇవ్వాలని కోరుతూ కలెక్టర్ వినోద్‌కుమార్‌కు ఎంపీపీ హరిబాబు, వైకాపా నేతలు బుధవారం వినతిపత్రం అందజేశారు. పురపాలక కార్యాలయం సమీపంలో తవ్వ కాలువ సర్కిల్‌లో వైఎస్ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు.

(c) eenadu

చీరాల
•చీరాల •పర్చూరు

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

అలంకరణలో స్వామివారు

వేటపాలెం, న్యూస్‌టుడే: రైల్వే స్టేషన్ రోడ్డులోని స్వయం భూ గణపతి ఆలయ 11వ వార్షికోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి వివిధ ద్రవ్యాలతో అభిషేకాలు, దంపతులతో గణపతి హోమాన్ని గావించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు అలపాటి సుబ్బారావు, కర్ల పెద్దోడు, సజ్జా శ్రీనివాసరావు, ఏసుగు మస్తాన్, కోయి సేరి నాగార్జున తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

కల్తీ నిర్ధారణ కేంద్రాల ఏర్పాటుతో మేలు

చీరాల, న్యూస్‌టుడే: ప్రస్తుతం అన్ని రకాల ఆహారపదార్థాల్లో కల్తీ జరుగుతున్న నేపథ్యంలో అన్ని జిల్లాల్లో నిర్ధారణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ఛైర్మన్ డి.ఇమ్మానియేల్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి సరిపడినంతగా పాలు దిగుబడి లేకపోవటం అక్రమార్కులకు వరంగా మారిందన్నారు. అన్ని ఆహారపదార్థాల్లో కల్తీ జరుగుతోందన్నారు. ప్రభుత్వం స్పందించి తగినంత మంది సిబ్బందిని, పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయటంతోపాటు తరచూ తనిఖీలు నిర్వహించాలన్నారు. ప్రజల ప్రాణాలు పోయినప్పుడు మొక్కుబడిగా తనిఖీలు చేస్తే ఎటువంటి ప్రయోజనం ఉండదన్నారు.

వైద్య ఖర్చులకు సీఎం సహాయనిధి మంజూరు

ఎల్వోసీ పత్రం అందజేస్తున్న కామేపల్లి

ఇనుకదర్తి (మార్టూరు): మెరుగైన వైద్య సేవల కోసం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫార్సు మేరకు ఓ రోగికి మంజూరైన రూ.91,234 ఎల్వోసీ పత్రాన్ని తెదేపా నేత కామేపల్లి హరిబాబు అందజేశారు. మండలంలోని తాటిపాలెం చెందిన డి.దేశయ్య అత్యవసర వైద్యం కోసం సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేయగా మంజూరైన పత్రాన్ని ఇనుకదర్తి ఏలూరి క్యాంపు కార్యాలయంలో బుధవారం పంపిణీ చేశారు.

పన్నులు త్వరితగతిన చెల్లించాలి

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

మార్టూరు: మార్టూరు పట్టణ పరిధిలో ఇంటి పన్ను త్వరితగతిన యజమానులు చెల్లించాలని డిప్యూటీ ఎంపీడీవో రామాంజనేయులు కోరారు. బుధవారం గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి పన్నులు క్రమం తప్పకుండా చెల్లించాలని అవగాహన కల్పించారు. నగదు వసూలుచేసే బిల్ కలెక్టర్ల వద్దనుంచి రశీదు ఖచ్చితంగా పొందాలని సూచించారు.

అంగన్‌వాడీ కార్యకర్త పోస్టుకు దరఖాస్తు

జాగర్లమూడి (యద్దనపూడి), న్యూస్‌టుడే: మండలంలోని జాగర్లమూడి గ్రామం ఒకటో కేంద్రంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్త పోస్టుకు అర్హులు దరఖాస్తు చేసుకోవచ్చని సీడీపీవో సుభద్ర బుధవారం తెలిపారు.

ఇసుక నేల.. సాగు భళా..

నిత్య ఆదాయంతో ఉపాధి పొందుతున్న ఆకుకూరల రైతులు

చీరాల, పేరాల, న్యూస్‌టుడే: చీరాల మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు ఆకుకూరల సాగుతో జీవనోపాధి పొందుతున్నారు. లాభసాటిగా ఉండటంతో ఇతర పంటలను పక్కన పెట్టి ఏడాది పొడవునా సాగుచేస్తున్నారు. మండలంలోని వీరాంనగర్, కొత్తపాలెం, కావూరివారిపాలెం, బోయినవారిపాలెం, బుర్లవారిపాలెం గ్రామాల్లో రైతులు ఆకుకూరల సాగు ప్రధాన వృత్తిగా మారింది. ఇక్కడి రైతులు పండించిన ఆకుకూరలు స్థానికంగానే కాకుండా ఇతర ప్రాంతాలకు పంపుతున్నారు. గోంగూర, తోటకూర, పాలకూర, చుక్కకూర, మెంతికూర లు విజయవాడ, చిలకలూరిపేట, మార్టూరు, గుంటూరు, మాచర్ల మార్కెట్లతో పాటు హైదరాబాద్‌కు సరఫరా చేస్తున్నారు.

ఆకుకూరలు కోస్తున్న రైతులు

ఇసుక నేలలో పండిన ఆకుకూరలు ఇతర ప్రాంతాలతో పోల్చుకుంటే రుచిగా ఉండటంతో డిమాండ్ ఉంటోంది. కొందరు రైతులు ఆకుకూరలతోపాటు ఇతర పంటలు సైతం సాగు చేస్తూ ఉపాధి పొందుతున్నారు. కొన్నిసార్లు నష్టాలు వస్తున్నప్పటికీ ఆకుకూరల సాగుతో రోజువారీ జీవనానికి ఇబ్బంది లేకుండా చూసుకుంటున్నారు.

జీవనానికి ఇబ్బంది లేదు

మాది చీరాల నగర పంచాయతీ. 60 సెంట్ల సొంత పొలంలో ఆకుకూరలు సాగు చేశా. తక్కువ ఖర్చుతో నెల రోజుల్లో పంట చేతికొస్తోంది. మూడు సార్లు ఆకుకూరలు కోసి విక్రయాలు చేసుకుంటాం. చేతినిండా పనుండటంతో కూలి పనులకు వెళ్లే అవసరం ఉండదు. రోజువారి జీవనానికి ఇబ్బంది లేదు. **- ప్రభావతి, చీరాల**

కౌలుకు తీసుకుని..

మాది కొత్తపాలెం పంచాయతీ. ఎకరం పొలం కౌలుకు తీసుకుని ఆకుకూరలు సాగు చేశా. పచ్చిమిర్చి సాగు కూడా చేశా. మార్కెట్‌లో ధరలు ఎలా ఉన్నప్పటికీ లాభాలు వస్తున్నాయి. బయట పనులకు వెళ్లే అవసరం తప్పింది. జీవనం గడిచిపోతోంది. **- టి.సురేష్**

రాయితీ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

చినగంజాం, న్యూస్‌టుడే: డీఆర్‌డీఏ, ఏపీఎంఐపీ సంయుక్త ఆధ్వర్యంలో రాయితీ కింద స్ప్రింక్లర్లు రైతులకు బుధవారం అధికారులు అందజేశారు. 1.50 ఎకరాలున్న రైతు వాటాగా రూ.13వేలు చెల్లించగా వారికి రూ.60వేల విలువైన స్ప్రింక్లర్లు అందజేసినట్లు ఏపీఎం జి.పెదసుబ్బారావు తెలిపారు. రైతులు రాయితీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీసీ వెంకటస్వామి, ఏపీఎంఐపీ ప్రతినిధి షేక్ షరీఫ్ పాల్గొన్నారు.

లబ్ధిదారుడికి పరికరాలు అందజేస్తున్న ఏపీఎం పెదసుబ్బారావు

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న గుంజి వెంకట్రావు, మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ, ఏపీఎం జీబీవీ ప్రవీణ

పర్చూరు, న్యూస్‌టుడే: రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ అండగా నిలవటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏఎంసీ ఛైర్మన్ గుంజి వెంకట్రావు తెలిపారు. పర్చూరు వ్యవసాయ శాఖ మార్కెట్‌యార్డులో బుధవారం శనగ కొనుగోలు కేంద్రాన్ని మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ, ఏపీఎం జీబీవీ ప్రవీణ పలువురు నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా రబీలో రైతులు 75వేల ఎకరాలకు పైగా శనగ పంట పండించారని, గిట్టుబాటు ధర రూ.5,875గా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రైతులు ఈ పంటతోపాటు సీఎం యాప్‌లో శనగ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు షేక్ హుస్సేన్, కారుమంచి కృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు కొల్లా చంద్రం, అడ్డగడ సుబ్బారావు, టి.శ్రీనివాసరావు, తెదేపా నాయకులు ఆకురు శ్రీనివాసరావు, షేక్ హుస్సేన్, ఏవోలు కె.బాస్కర్, కుమారి తదితరులు పాల్గొన్నారు.

నేడు శిక్షణ తరగతులు

పర్చూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం శనగ కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు ఈనెల 26న గురువారం స్థానిక రోటరీ భవనంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ బుధవారం రాత్రి తెలిపారు. రైతులు కేంద్రాలకు తీసుకువచ్చే శనగల్లో తేమ శాతం పరిశీలన, ప్రమాణాలు పరిశీలించే విధానాలపై శిక్షణ ఇస్తామన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా సంయుక్త కలెక్టర్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తప్పక హాజరు కావాలన్నారు.

విశ్రాంత శాస్త్రవేత్తలకు సత్కారం

వేటపాలెం, న్యూస్‌టుడే: బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కళాశాలలో సైన్స్ క్లబ్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో శ్రీహరికోట ఇస్రోలో పనిచేసి పదవీ విరమణ పొందిన శాస్త్రవేత్తలు డాక్టర్ పీజేవీ రెడ్డి, డాక్టర్ రామలింగేశ్వరరావులు బుధవారం కళాశాల ప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా వారిని ఈపురుపాలెంకి చెందిన కలాం మురళి సైన్స్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఛైర్మన్ అండె మురళి వరప్రసాద్, కళాశాల యాజమాన్యం సత్కరించారు. కళాశాల అధ్యక్షుడు బండ్ల అంకయ్యశెట్టి, ఉపాధ్యక్షుడు ఏకాంబరేశ్వర బాబు, కరస్పాండెంట్ చల్లా వాసుదేవరావు, ట్రస్ట్ వైస్ ఛైర్మన్ బట్ల మోహనరావు, గొల్లపూడి సీతారాం, డాక్టర్ సత్యం మల్లేశ్వరరావు, గుత్తి హేరంబరావు ఉన్నారు.

శాస్త్రవేత్తలతో ప్రతినిధులు

రహదారి నిర్మించి.. అంచులు మరిచి..

నిజాంపట్నం పంచాయతీ మిట్టపాలెం పక్కన ఉన్న మహ్మదీయపాలెంలో రెండేళ్ల క్రితమే సిమెంటు రహదారి నిర్మించారు. ఇప్పటి వరకు అంచుల్లో మెరకవేయ పోవటంతో ఎదురెదురుగా వాహనాలు వస్తే తప్పుకోలేని దుస్థితి. ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. దీనిపై పంచాయతీరాజ్ ఏఈ చక్రవర్తి మాట్లాడుతూ రహదారి పూర్తయ్యేసరికి ఎన్నికల నియమావళి అమలులోకి రావటంతో పనులు అసంపూర్తిగా నిలిచాయని, సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకొంటామని తెలిపారు. **– న్యూస్‌టుడే, నిజాంపట్నం**

అడ్డదిడ్డంగా పార్కింగ్

స్థానిక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట రహదారిపై వాహనాలు అడ్డదిడ్డంగా నిలపటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కార్యాలయంలో పనుల కోసం రోజు పెద్దసంఖ్యలో ప్రజలు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వస్తుంటారు. ఇక్కడ పార్కింగ్ సదుపాయం లేకపోవటంతో రహదారిపైనే వాహనాలు నిలుపుతున్నారు. ఇక్కడే తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో, ఆర్అండ్‌బీ కార్యాలయాలు ఉండటంతో జన, వాహన రద్దీ ఎక్కువగా ఉంటోంది. ఈ మార్గంలో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. పోలీసులు స్పందించి రహదారిపై అడ్డంగా వాహనాలు నిలపకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, చీరాల**

ఇటు ఉప్పు... అటు వరి..!

బాపట్ల జిల్లా, చినగంజాం మండలం, పెదగంజాంలో బకింగ్‌హాం కాలువ పక్కన విరుద్ధ పంటలు ఆకట్టుకుంటున్నాయి. కేవలం 5 గజాల దూరంలో రైతులు ఒకవైపు ఉప్పు, మరో వైపు వరి సాగు చేశారు. సాధారణంగా ఉప్పు నీటి ప్రభావం ఉంటే ఇతర పంటలు పండవని రైతులు చెబుతుంటారు. పెదగంజాంలో పక్కపక్కనే భిన్న పంటలు పండిస్తూ రైతులది అపోహేనని చాటుతున్నారు. ఉప్పు కొఠారులకు బోరునీరు, వరి సాగుకు కొమ్మమూరు కాలువ నీటిని ఉపయోగిస్తున్నామని రైతులు తెలిపారు. పెదగంజాం-ఉప్పుగుండూరు రైల్వేస్టేషన్‌కు మధ్య పండిస్తున్న భిన్నపంటలను చూడటానికి ఇతర ప్రాంతాల వాసులు తరచూ ఇక్కడికి వస్తుంటారన్నారు. **– న్యూస్‌టుడే , చినగంజాం**

చురుగ్గా సిమెంటు రహదారుల నిర్మాణం

మండలంలోని గన్నవరంలో అంతర్గత రహదారుల నిర్మాణాలు వేగవంతంగా సాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఎన్ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.58 లక్షలతో శివారు కాలనీల్లోని 11 అంతర్గత రహదారులను అభివృద్ధి చేస్తున్నారు. అలాగే జలజీవన్ పథకం కింద ఎస్సీ, బీసీ, మైనార్టీ కాలనీల్లో రూ.94 లక్షలతో 357 ఇళ్లకు రక్షిత నీటి కనెక్షన్ ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరవ చూపడంతో మౌలిక వసతుల కల్పన వేగంగా జరుగుతోందని తెదేపా మండల అధ్యక్షుడు నల్లపనేని రంగయ్య చౌదరి తెలిపారు. **– న్యూస్‌టుడే, గన్నవరం (యద్దనపూడి)**

సగం రోడ్డు వేసి.. అవస్థలు మిగిల్చి!

చీరాల మండలం దేవాంగపురి పంచాయతీలోని పాత సినిమా థియేటర్ రోడ్డు నుంచి సీతానగరం రైల్వే గేటుకు వెళ్లే ప్రధాన రహదారిని ఇటీవల నిర్మించారు. నూతన రోడ్డుతో సమస్య పరిష్కారమవుతుందని వాహనదారులు ఆనందపడ్డారు. సగం రోడ్డు వేసిన గుత్తేదారు మిగిలిన సగం పనులు చేయకపోవడంతో వాహనచోదకుల అవస్థలు రెట్టింపయ్యాయి. అలానే 12అడుగుల రోడ్డును తొమ్మిది అడుగులకే పరిమితం చేసిన ఫలితంగా ఈ ప్రధాన రోడ్డుపై రెండు వాహనాలు ఎదురుగా వెళ్లే పరిస్థితి లేకుండా పోయిందని వాహనచోదకులు వాపోతున్నారు. **– న్యూస్‌టుడే, పేరాల**

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల: 9154846713 వేటపాలెం: 8008574099
చీరాల గ్రామీణ: 6309994673 పర్చూరు: 9063144743
మార్టూరు: 8008574106 ఇంకొల్లు: 8008574102
చినగంజాం: 8008574103

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ? ఇంకొల్లు సాగర్ కాలువ నుంచి ఆలేరు వాగు వరకు పాతచెన్నై రహదారి పక్కన ముళ్లచెట్లు రోడ్డుపైకి చొచ్చుకువచ్చి ప్రయాణికులను గాయపరుస్తున్నాయి. ముళ్ల చెట్లు తొలగించి సమస్య పరిష్కరించాలి : **ఎం.తిరుమలరావు, ఇంకొల్లు** ✔ ఇంకొల్లు-పర్చూరు మధ్య పాతచెన్నై రహదారి విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. త్వరలో రోడ్డుకు రెండు వైపులా ముళ్ల చెట్లు తొలగిస్తాం.
- శ్రీకాంత్ ఏఈ, ఆర్అండ్‌బీ, ఇంకొల్లు

స్పందన: విద్యుత్తు స్తంభం నిలబెట్టారు.. **పర్చూరు:** మండల పరిధి భూషాయపాలెం గ్రామ శివారులోని విద్యుత్తు స్తంభం ఒక పక్కకు ఒరిగి ఉండటంపై ఈనాడులో ప్రచురితమైన వార్తకు ఆశాఖాధికారులు స్పందించారు. బుధవారం ఒరిగి ఉన్న స్తంభాన్ని సరి చేసి విద్యుత్తు తీగలు జారకుండా పనులు చేపట్టారు. ప్రయాణికులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

మాతాశిశు మరణాలు తగ్గించడమే లక్ష్యం

పర్చూరు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం మాతా, శిశు మరణాలను తగ్గించేందుకు కిల్కారి సేవలను ప్రవేశపెట్టిందని జిల్లా ప్రజారోగ్య నర్సింగ్ అధికారిణి(డీపీహెచ్ఎన్‌వో) సుగుణ, రీజనల్ కిల్కారి ప్రోగ్రామ్ అధికారి రాజు చెప్పారు. బుధవారం పర్చూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సేవల వినియోగంపై వైద్యసిబ్బంది, గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. నెలకు ఒకసారి వాయిస్‌కాల్ ద్వారా మాతాశిశు సంరక్షణకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం అందుతుందన్నారు. ఈ సేవలను వినేందుకు 14423 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయవచ్చని చెప్పారు. గర్భధారణ లక్షణాలు, టీకాలు, కుటుంబ నియంత్రణ, రక్తహీనత నివారణ తదితర జాగ్రత్తలను తెలుసుకోవచ్చన్నారు. డాక్టర్ పృథ్వీరాజ్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న డీపీహెచ్ఎన్‌వో సుగుణ, రీజనల్ ప్రోగ్రామ్ అధికారి రాజు

అంకినీడు సేవలు ఎనలేనివి

కుంకలమర్రు(కారంచేడు), న్యూస్‌టుడే: గ్రామాభివృద్ధికి రావి అంకినీడు ప్రసాద్ అందించిన సేవలు ఎనలేనివని పలువురు వక్తలు పేర్కొన్నారు. బుధవారం కుంకలమర్రు జడ్పీ ఉన్నతపాఠశాలలో ఆయన సంస్మరణ సభను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల, సీసీ రోడ్ల నిర్మాణాలకు, మంచినీటి ఎద్దడి తీర్చేందుకు 18 ఎకరాల చెరువు, మహాప్రస్థానానికి రూ.50 లక్షలు విరాళం అందించారన్నారు. గ్రామాభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చుచేశారన్నారు. నివాళులర్పించినవారిలో గ్రామ పెద్ద రావి శేషయ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు ఇండ్లమూడి బంగారుబాబు, ఎస్ఎంసీ ఛైర్మన్ బషీర్, హెచ్ఎం బాల ప్రసాద్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

అంకినీడు ప్రసాద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు

చురుగ్గా కుటుంబ సర్వే

పేరాల న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందించేలా సమగ్ర కుటుంబ సర్వే వేగంగా సాగుతోంది. చీరాల మండలం చీరాల నగర్ గ్రామ పంచాయతీలో సమగ్రంగా నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి కె.శివ కుమార్ చక్రవర్తి తెలిపారు. గత నెల 2న ప్రారంభించిన సర్వేలో చీరాల నగర్‌లో 1716 ఇళ్లకు 1225 ఇళ్లను సర్వే చేశామన్నారు. మిగిలిన గృహాలను వీలైనంత త్వరగా పారదర్శకంగా చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

కుటుంబ వివరాలు నమోదు చేస్తున్న సర్వే సిబ్బంది

శనగ రైతుల ప్రయోజనాలే ధ్యేయం

మార్టూరు, పర్చూరు, న్యూస్‌టుడే: శనగ రైతుల ప్రయోజనాలే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఓ ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా 19 శనగ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈనెల 28న ప్రారంభిస్తామన్నారు. యాప్‌లో రిజిస్ట్రేషన్లు చేసుకున్న రైతుల నుంచి కొనుగోళ్లు చేపడతామన్నారు. తేమశాతం, నాణ్యతా ప్రమాణాల ప్రకారం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెంటనే కొనుగోళ్లు ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలిచ్చినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

పీహెచ్‌సీకి ఆర్థిక సాయం

వేటపాలెం, న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో రోగులు కూర్చోవడానికి బల్లలు, మందులు ఉంచడానికి అవసరమైన బీరువా కొనుగోలు నిమిత్తం రూ.23,100 చెక్కు అందజేశారు. డాక్టర్ స్వాతికిరణ్‌కు పట్టభద్రుల సంఘం అధ్యక్షుడు ప్రత్తి వెంకటసుబ్బారావు బుధవారం అందజేశారు. ఆరోగ్య విస్తరణాధికారి సుధాకర్, అబ్రహం, సంఘ సభ్యులు రామకృష్ణ, రంగనాథం, సుబ్రహ్మణ్యం ఉన్నారు.

కొనసాగిన అంగన్‌వాడీల దీక్షలు

వేటపాలెం, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రిలేదీక్షలు కొనసాగుతున్నాయి. రెండో రోజు బుధవారం అంగన్‌వాడీ సహాయకులు నాగప్రమీల, లక్ష్మి, సీతమ్మ, సుభాషిణి, శ్రీదేవి, నిర్మల, పార్వతి, దేవి, ప్రియాంక, భూలక్ష్మి, జ్యోతి, గాయత్రి దీక్షలో కూర్చున్నారు. వీరికి ప్రాజెక్టు కార్యదర్శి బ్యూలాకుమారి, సుజీవన, జ్యోతి, అనిత, పద్మావతి దండలు వేసి దీక్ష ప్రారంభించారు. సీఐటీయూ జిల్లా నాయకులు బాబురావు మాట్లాడుతూ అంగన్‌వాడీల చేత వెట్టిచాకిరి చేయించుకుని నామమాత్రపు వేతనాలు ఇవ్వడం సరికాదన్నారు. దీక్షకు మండల, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు మద్దతు తెలియజేశారు.

పాల కేంద్రాల తనిఖీ

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: కల్తీపాల వల్ల రాజమండ్రిలో ఆరుగురు మృత్యువాత పడిన నేపథ్యంలో బుధవారం చీరాల ఆహార తనిఖీ అధికారి ప్రణీత్ కుమార్ ఆధ్వర్యంలో పోలిమేర రోడ్డులో ఉన్న ఐదు పాల విక్రయ కేంద్రాల నుంచి నమూనాలు సేకరించారు. వీటిని హైదరాబాద్ నాచారంలో ఉన్న రాష్ట్ర ఆహార తనిఖీ పరీక్షల ల్యాబ్‌కు పంపుతామన్నారు. తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, కల్తీ చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

నమూనాలు సేకరిస్తున్న అధికారి ప్రణీత్‌కుమార్

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

కారంచేడు, న్యూస్‌టుడే: స్వయం సహాయ సంఘాల్లోని మహిళలు ప్రభుత్వం అందజేస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని ఏపీఎం టి.మోహనరావు సూచించారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో మండల మహిళా సమైక్య సమావేశాన్ని నిర్వహించారు. బ్యాంక్ లింకేజ్, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్, ఉల్లాస్, స్త్రీ నిధి పథకాల గురించి వివరించారు. అర్హులైన సంఘాల్లోని సభ్యులందరికీ ఈ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పలువురు సీసీలు, సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మోహనరావు

నేడు రైతులకు అవగాహన సదస్సు

ఇంకొల్లు, న్యూస్‌టుడే: స్పైస్‌బోర్డు సహకారంతో నాబార్డు ఆధ్వర్యంలో ఇంకొల్లు రోటరి గంగ కార్యాలయంలో రైతులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారు. బాపట్ల సెర్ప్ సంస్థ ప్రతినిధులు, పర్చూరు ఉద్యాన శాఖ, ఇంకొల్లు వ్యవసాయశాఖ అధికారులు పాల్గొని రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తారు. రైతులకు రాయితీపై పట్టలు అందజేస్తారు. సదస్సుకు హాజరయ్యే రైతులు పొలం పాసుపుస్తకం, ఆధార్ నకలు వెంట తెచ్చుకోవాలని నిర్వాహకులు ఎం.శ్రీనివాస బాబు తెలిపారు.

వేధింపుల కేసు నమోదు

మార్టూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని సంపత్‌నగర్‌కు చెందిన ఓ మహిళ తనను అధిక కట్నం కోసం అత్త, మామ, ఆడపడుచు ప్రోద్బలంతో భర్త శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారని బుధవారం ఫిర్యాదు చేసినట్లు ఏఎస్సై బాషా తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై వివరించారు.

వేగంగా పాత చెన్నై రహదారి పనులు

ఇంకొల్లు-పర్చూరు మధ్య పాతచెన్నై రహదారి విస్తరణ పనులు వేగమందుకున్నాయి. శాసనసభ్యులు సాంబశివరావు జోక్యంతో గుత్తేదారు పనులు ప్రారంభించారు. ముందుగా రహదారికి ఇరువైపులా పొక్లెయిన్‌తో పేరుకున్నమట్టి తొలగిస్తున్నారు. ప్రస్తుతమున్న 5మీటర్ల రహదారిని 7మీటర్లుగా విస్తరించనున్నారు. రెండు వైపులా అంచులు వెట్‌మిక్స్‌తో బలోపేతం చేసి అనంతరం బీటీ రహదారి నిర్మించనున్నారు. ఇంకొల్లు పర్చూరు మధ్య 19కిలోమీటర్ల రహదారి విస్తరణ కోసం 2018లోనే రూ.22కోట్లు నిధులు మంజూరయ్యాయి. వైకాపా పాలనలో 10శాతం పనులు మాత్రమే జరిగాయి. వంకాయలపాడు దగ్గర కప్పలవాగుపై పురాతన వంతెన శిథిలం కావడంతో నూతనంగా 30మీటర్ల వంతెన నిర్మాణం చేపట్టాల్సివుంది. దగ్గబాడు, నూతలపాడు, నాయుడువారిపాలెం దగ్గర మలుపుల్లో ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఈ విషయమై ఆర్అండ్‌బీ డీఈ నళిని మాట్లాడుతూ రూ.23.88 కోట్లతో రహదారి నిర్మాణం జరుగుతోందని, జూన్ నెలాఖరుకు పనులు పూర్తిచేస్తామన్నారు. **– న్యూస్‌టుడే, ఇంకొల్లు**

మట్టి రోడ్డుతో ఇంకెన్నాళ్లు!

చిత్రంలో చూస్తున్న రహదారి చీరాల మండలం రామకృష్ణాపురం తొమ్మిదో వార్డులోనిది. చుట్టుపక్కల అన్ని ప్రాంతాల్లో రోడ్లు వేస్తున్నా ఈ ప్రాంతంలో వేయలేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరిగాయని, విషసర్పాలు సంచరిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు నిర్మించాలని ఆప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు
– న్యూస్‌టుడే, రామకృష్ణాపురం (చీరాల అర్బన్)

మంచినీటి పథకం.. పదేళ్లుగా నిరుపయోగం

ఇబ్బందులు పడుతున్న ప్రజలు ★ క్యాను నీరు కొనుగోలు

దేశాయిపేట (వేటపాలెం), న్యూస్‌టుడే

దేశాయిపేట పంచాయతీలో ఏళ్లుగా ప్రజలు నీటికోసం అవస్థలు పడుతున్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని నిర్మించిన నీటి పథకం పదేళ్లుగా నిరుపయోగంగా ఉండటంతో ప్రజలకు నీటి ఇబ్బందులు తీరడంలేదు. నిధులున్నాయని తాగునీటి సరఫరా అధికారులు చెబుతున్నా.. ప్రజలకు నీళ్లు ఇవ్వడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు ముందస్తు సన్నద్ధం కాకపోతే వేసవిలో దాహం కేకలు తప్పవని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


విఘ్నేశ్వరకాలనీలో నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకు

దేశాయిపేట పంచాయతీ విఘ్నేశ్వరకాలనీతో పాటు శారదా కాలనీలో నివసిస్తున్న సుమారు 500 కుటుంబాలకు రక్షిత నీరు అందించేందుకు అధికారులు పదేళ్ల క్రితం మంచినీ పథకానికి శ్రీకారం చుట్టారు. రూ.45 లక్షలతో కాలనీలో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మించారు. ఆనుమల్లిపేట ప్రాంత ప్రజలకు తాగునీరు అందిస్తున్న బావుల నుంచి నీరు అక్కడకు మళ్లించేందుకు రైల్వే ట్రాక్ వెంట పైపులైన్లు వేశారు. నీటిని పంపింగ్ చేయడానికి సంతరావూరు రైల్వేగేటు పక్కన పంప్ హౌస్ కూడా ఏర్పాటు చేశారు. ఇసుక తరలింపుతో అప్పుడు ఏర్పాటు చేసిన పైపులైన్లు దెబ్బతిన్నాయి. వాటిని బాగు చేసి నీరు సరఫరా చేయడానికి గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులు ఆరేళ్ల క్రితం ప్రణాళికలు సిద్ధం చేశారు. బావుల్లో నీరు తక్కువగా ఉండడంతో పంపింగ్ చేసే ప్రక్రియను నిలుపుదల చేసి చీరాల మండలం కొత్తపాలెం ప్రాంతంలో నీటి లభ్యతను గుర్తించి బావులు ఏర్పాటు చేసి పైపులైన్లు ద్వారా ఓవర్ హెడ్ ట్యాంకుకు మళ్లించేందుకు రూ.90 లక్షలతో ప్రతిపాదనలు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపారు. ఆ ప్రక్రియ ముందుకి కదల్లేదు.

దీంతో ఆయా కాలనీ వాసులకు తాగునీటి ఇబ్బందులు తప్పడంలేదు. చేతి పంపులున్నా తాగేందుకు ఉపయోగపడట్లేదు. క్యాను నీళ్లు కొని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు వాపోతున్నారు. త్వరగా పథకం వినియోగంలోకి తీసుకురావాలని, లేకుంటే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

(c) eenadu

ఈనాడు
చిత్తూరు

ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపనకు అనుమతి

మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలు స్థాపించే యువతకు ప్రాధాన్యనివ్వాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం జరిగిన జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనుమతులిచ్చిన పరిశ్రమల్ని మార్చి 31లోగా గ్రౌండింగ్ చేయాలన్నారు. అనుమతులు పొందిన పారిశ్రామికవేత్తలపై ప్రజాభిప్రాయ సేకరణను నిర్వహించాలని ఆదేశించారు. గంగ్రాజుపల్లె, జీడీనెల్లూరులోని ఏపీఐఐసీ పార్కుల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం సూరిబాబు, ఎల్‌డీఎం హరీష్ పాల్గొన్నారు. ● అక్షరాంధ్ర కార్యక్రమంపై రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ వీసీ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 65 వేల మంది నిరక్షరాస్యుల్ని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగోన్నతి

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు సంబంధించిన గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శుల్లో అర్హులైన వారికి గ్రేడ్-4 కార్యదర్శులుగా ఉద్యోగోన్నతి కల్పించారు. బుధవారం స్థానిక జిల్లా పంచాయతీ కార్యాలయంలో డీపీవో సుధాకర్‌రావు పర్యవేక్షణలో వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. చిత్తూరు జిల్లా నుంచి 23 మంది ఉద్యోగోన్నతి పొందగా, అన్నమయ్య జిల్లా నుంచి ఉద్యోగోన్నతి పొందిన 14 మందిని అదనంగా చిత్తూరు జిల్లాకు తీసుకున్నారు. తిరుపతి జిల్లాలో 10 మందికి ఉద్యోగోన్నతి కల్పించారు. వీరితో పాటు వివిధ గ్రేడ్‌ల నుంచి 10 మందిని చిత్తూరు జిల్లాకు తీసుకున్నారు. వీరికి పంచాయతీ ఎన్నికల ఓటర్ల జాబితా ప్రచురించిన అనంతరం ఉద్యోగోన్నతి పొందిన స్థానాల్లో పోస్టింగ్స్ ఇవ్వనున్నట్లు డీపీవో తెలిపారు.

> ● పుత్తూరు మున్సిపాలిటీలోని నందిమంగళంలో 2024 జూన్‌లో తాగునీరు కలుషితమై ముగ్గురు మృతి చెందారు. దీంతో అప్పట్లో ఆగమేఘాలపై గ్రామంలో తాగునీటి పైపులైన్లు ఏర్పాటు చేయడంతో పాటు అతిసారం తగ్గే వరకు మెడికల్ క్యాంపును పెట్టారు. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో తాగునీటి పైపులైన్లు మురుగునీటి కాలువల్లోనే ఉన్నాయి.

మేల్కొందాం.. మెరుగుపరుద్దాం

- జిల్లాలోనూ తాగునీటి పైపుల లీకులు
- కొన్నిచోట్ల మురుగు కాలువల్లో ఏర్పాటు

పుత్తూరు, న్యూస్‌టుడే: నగరాలు, పట్టణాల్లో దశాబ్దాల కిందట ఏర్పాటు చేసిన తాగునీటి పైపులైన్లే ఇప్పటికీ వినియోగంలో ఉన్నాయి. ఇవి తరచూ లీకవుతున్నా మరమ్మతులతోనే సరిపెడుతున్నారు. శ్రీకాకుళం జిల్లాలో తాగునీరు కలుషితమై పెద్దసంఖ్యలో జనం అతిసారం బారినపడ్డారు. ఈ ఘటన జిల్లా యంత్రాంగం మేల్కొని అప్రమత్తం కావాల్సిన అవసరాన్ని సూచిస్తోంది.

వ్యాధులు ప్రబలే ప్రమాదం..

మురుగు కాలువల్లో తాగునీటి పైపులైన్లు ఉండటంతో వర్షాకాలంలో అందులోకి నీరు చేరుతోంది. రంగుమారిన నీరు సరఫరా అవుతోంది. గతంలో అతిసారం ప్రబలిన ఘటనలూ ఉన్నాయి. కొన్నిచోట్ల కుళాయిల పక్కనే చెత్తాచెదారం వేస్తున్నారు.

ప్రాజెక్టులే ఆధారం..

ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని నగరాలు, పట్టణాలకు సుదూర ప్రాంతాల నుంచే తాగునీటిని అందిస్తున్నారు. శ్రీకాళహస్తి పురపాలికకు కండలేరు జలాలను అందిస్తున్నారు. చిత్తూరు ప్రజలకు పెనుమూరు సమీపంలో ఎన్టీఆర్ జలాశయం నుంచి నీటి అందిస్తున్నారు. పలమనేరుకు కౌండిన్య ప్రాజెక్టు నుంచి తాగునీటి సరఫరా జరుగుతోంది. మిగిలిన మున్సిపాలిటీల్లో స్థానికంగా ఉన్న తాగునీటి బోర్ల నుంచి పైపులైన్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మురుగు నీటి కాలువల్లో తాగునీటి పైపులైన్లు ఉన్నాయి. తరచూ లీకేజీల కారణంగా ప్రజలు అతిసారం బారినపడిన సందర్భాలూ ఉన్నాయి.

పుత్తూరు బెస్తవీధిలో మురుగునీటి కాలువలో పైపులైను

అప్రమత్తంగా ఉండాలి..

నగరాలు, పట్టణాల్లో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి. ముందస్తుగా తాగునీటి లీకేజీలు, పైపులైన్లు మరమ్మతులు, మురుగు కాలువల్లో ఉన్న పైపులైన్ల వ్యవస్థను పర్యవేక్షించాలి. అవసరమైన చోట 15వ ఆర్థిక సంఘం నిధులతో మార్చుకునేలా చర్యలు తీసుకుంటాం. – నాగరాజు, మున్సిపల్ ఆర్డీ, అనంతపురం

తిరుచ్చిపై శ్రీకృష్ణస్వామి విహారం

తిరుచానూరు, న్యూస్‌టుడే: తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో కొలువుదీరిన శ్రీకృష్ణస్వామి బుధవారం సాయంత్రం తిరుచ్చిపై మాడవీధుల్లో ఊరేగారు. స్వామివారి జన్మనక్షత్రం రోహిణి పురస్కరించుకుని ఆలయంలో ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అలంకార శోభితుడైన స్వామి రుక్మిణీ, సత్యభామ సమేతంగా మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు అభయం ప్రదానం చేశారు.

సాలకట్ల తెప్పోత్సవాలకు సిద్ధం



తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు గురువారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఇందుకోసం పుష్కరిణిని సిద్ధం చేశారు. విద్యుద్దీపాలతో ముస్తాబు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో రానుండటంతో అధికారులు అందుకు తగిన ఏర్పాట్లు చేశారు. – న్యూస్‌టుడే, తిరుమల

ఆరోగ్యదాయిని.. సంజీవని

- వ్యాధి నిర్ధారణతో త్వరగా ప్రజలకు చికిత్స
- కుప్పంలో 3.01 లక్షల మంది వివరాల నమోదు

ఈనాడు– చిత్తూరు, న్యూస్‌టుడే, శాంతిపురం: కుప్పంలో ప్రయోగాత్మకంగా చేపట్టిన 'సంజీవని' ప్రాజెక్టు సత్ఫలితాలను ఇస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గంలో దీన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టారు. మారుమూల గ్రామంలో ఉన్న ప్రజలు సైతం నిపుణులైన వైద్యుల సూచనలు, సలహాలు పొందుతున్నారు. కుప్పంలో మంచి ఫలితాలను ఇవ్వడంతో ప్రస్తుతం చిత్తూరు జిల్లావ్యాప్తంగా ప్రజలకు ప్రత్యేక ఐడీలు ఇచ్చేందుకు కసరత్తు జరుగుతోంది. తిరుపతి జిల్లాలో ఇప్పటికే నారావారిపల్లెలో చేపట్టారు.

88.8 శాతం మందికి సూచనలు

కుప్పంలోని ప్రాంతీయ ఆసుపత్రిలో 'సంజీవని' ప్రాజెక్టు కార్యకలాపాలు జరుగుతున్నాయి. 41 వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్నారు. ప్రతి ఒక్కరికీ వారికి ఏయే వ్యాధులున్నాయి? ఏ వైద్యుడి దగ్గర చికిత్స తీసుకున్నారు? వాడిన మందులు ఏంటి? అన్న సమస్త సమాచారాన్ని తీసుకుంటున్నారు. ప్రత్యేకంగా ఐడీ, పాస్‌వర్డ్‌లు ఇచ్చి అందులో వివరాలు నిక్షిప్తం చేస్తున్నారు. ఇప్పటివరకు నియోజకవర్గవ్యాప్తంగా వివిధ వ్యాధులకు చికిత్స చేయించుకోవడానికి వచ్చిన వారిలో 88.8 శాతం మందికి తరచూ వైద్య సిబ్బంది ఫోన్ల ద్వారా సూచనలు చేస్తున్నారు.

సంజీవని ప్రాజెక్టులో భాగంగా వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

కుప్పం నియోజకవర్గంలోని
పీహెచ్‌సీలు 12
యూపీహెచ్‌సీలు 2
గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు 92
సంజీవని ప్రాజెక్టులో నమోదు చేసుకున్న వారు 3.01 లక్షల మంది

ప్రమాదకర వ్యాధుల గుర్తింపు

ఇప్పటివరకు చేసిన వైద్య పరీక్షల్లో క్యాన్సర్, మూత్రపిండాలు, కాలేయం వంటి జబ్బులతో బాధపడుతున్న వారి వివరాలు తెలిశాయి. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు దీనిపై అవగాహన లేకపోవడంతో పెద్దగా పట్టించుకోవడం లేదు. ప్రస్తుత పరీక్షల్లో ఇవి బయటపడ్డాయి. వెంటనే వారిని వైద్య సిబ్బంది ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్నారు. వ్యాధి ఏ దశలో ఉందో నిపుణులు గుర్తించి చికిత్స అందిస్తున్నారు. కుప్పం నియోజకవర్గంలోని బోధనాసుపత్రిగా ఉన్న పీఈఎస్ సేవలను కూడా సంజీవని ప్రాజెక్టులో వినియోగించుకుంటున్నారు. వివిధ ప్రాంతాల్లోని వైద్య నిపుణుల సలహాలు కూడా ఇక్కడి ప్రజలు తీసుకుంటున్నారు.

> సంజీవని ప్రాజెక్టు మాలాంటి పేదలకు కొండంత అండగా నిలుస్తోంది. వైద్య పరీక్షల్లో నాకు మధుమేహం ఉన్నట్టు తెలిసింది. ఎప్పటికప్పుడు వైద్య సిబ్బంది నాతో సంప్రదింపులు జరుపుతున్నారు. డాక్టర్ల అపాయింట్మెంట్ వివరాలను ఫోన్‌కు పంపుతున్నారు. – రమేష్‌బాబు, తుమ్మిసి గ్రామం

దోమలు కుడుతున్నా మొద్దునిద్ర

నివారణను పట్టించుకోని యంత్రాంగం

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: పట్టణాల్లో దోమల బెడద ఎక్కువైంది. పగలు, రాత్రి అనే తేడా లేకుండా దోమలతో నగర ప్రజలకు కంటి నిండా నిద్ర కరవైంది. గండు చీమ పరిమాణంలోని దోమలు విజృంభిస్తున్నాయి. దోమకాటుతో పిల్లల నుంచి పెద్దల వరకు వివిధ జ్వరాల బారినపడుతున్నారు. మురుగునీటి గుంతల్లో నీటి నిల్వలు ఎక్కువై దోమలు, కీటకాల బెడద ఎక్కువైంది. విషజ్వరాలకు కారణభూతమైన దోమలకు ఆవాసంగా పట్టణ ప్రాంతాల్లోని భారీ మురుగునీటి గుంతలు స్థానికులకు ఆందోళనను కలిగిస్తున్నాయి. ఈ గుంతలను పూడ్చి ప్రజారోగ్యానికి చర్యలు చేపట్టాల్సిన పురపాలక, నగరపాలక, ప్రజారోగ్య విభాగాలు చోద్యం చూస్తున్నాయి.

ఉత్తుత్తి ఫాగింగ్ ..

పట్టణాల్లో దోమల నివారణకు ఫాగింగ్ ప్రక్రియ నామమాత్రంగా సాగుతోంది. వీధుల్లో నెలల తరబడి ఫాగింగ్ చేయడం లేదంటూ ఆయా కాలనీవాసులే బహిరంగంగా చెబుతున్నారు. దోమల ఉత్పత్తి ఎక్కువగా ఉండే మురుగునీటి గుంతల్లో నూనె బంతులు విసరడం, డ్రైనేజీ కాలువల్లో మలాథియాన్ పిచికారీ తదితర పనులు నగరంలో సక్రమంగా చేయడం లేదు. ప్రజారోగ్య విభాగాల ద్వారా ఫాగింగ్ కోసం ప్రత్యేకంగా షెడ్యూలును రూపొందించుకున్నా.. అవి కాగితాలకే పరిమితం. కొన్ని పురపాలక సంఘాల్లో ఫాగింగ్ చేయడానికి అవసరమైన యంత్రాలు సైతం కొన్ని మరమ్మతుకు గురైనట్లు సమాచారం. పలమనేరులో ఒకటి, చిత్తూరులో 3 యంత్రాలు పనిచేయడం లేదు.

చిత్తూరులోని రాజీవ్ నగర్‌లో మురుగునీటిలో దోమల లార్వా

పట్టణం	ఫా.యం.	మ.వ్య. (రూ.లల్లో)	పా.కా.
చిత్తూరు	10	10	500
పుత్తూరు	2	4	78
నగరి	2	2	93
పలమనేరు	2	5	118
కుప్పం	5	2	120

ఫా.యం.: ఫాగింగ్ యంత్రాలు, మ.వ్య.(రూ.లల్లో): మరమ్మతు వ్యయం (రూ.లక్షల్లో), పా.కా.: పారిశుద్ధ్య కార్మికులు

డిగ్రీ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

తిరుపతి (ఎస్వీయూ): ఎస్వీ యూనివర్సిటీ పరిధిలో జరిగిన డిగ్రీ విద్యార్థుల ఐదో సెమిస్టర్ సప్లిమెంటరీ ఫలితాలను బుధవారం విడుదల చేశారు. వర్సిటీ వెబ్‌సైట్‌లో ఫలితాలు ఉన్నాయి.

తొట్టె నిండదు.. దాహం తీరదు

కుప్పం మండలం ఉర్లఓబనపల్లెలో నిరుపయోగంగా తొట్టె

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: వేసవిలో మూగజీవాల దాహం తీర్చాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఉపాధిహామీ పథకం కింద నీటి తొట్టెలను నిర్మించింది. రామకుప్పం మండలంలో అత్యధికంగా 76 తొట్టెలను గత ఏడాది నిర్మించారు. జిల్లాలోని 31 మండలాల్లో మొత్తం 776 తొట్టెలు కట్టారు. వాటి నిర్వహణ లేకపోవడం, వాటిలో చెత్తాచెదారం చేరి లక్ష్యం నీరుగారుతోంది.

మండలాల వారీగా నిర్మించినవి..

బైరెడ్డిపల్లి 26, బంగారుపాళ్యం 58, చిత్తూరు 10, చౌడేపల్లి 32, జీడీనెల్లూరు 37, గంగవరం 18, గుడుపల్లె 13, గుడిపాల 8, ఐరాల 4, కార్వేటినగరం 15, కుప్పం 18, నగరి 18, నింద్ర 10, పలమనేరు 24, పాలసముద్రం 19, పెద్దపంజాణి 21, పెనుమూరు 14, పులిచర్ల 35, పుంగనూరు 28, పూతలపట్టు 12, రామకుప్పం 76, రొంపిచర్ల 74, శాంతిపురం 19, సదుం 4, సోమల 28, ఎస్.ఆర్.పురం 23, తవణంపల్లి 19, వెదురుకుప్పం 26, వీకోట 57, విజయపురం 13, యాదమరి 20.

రూ.2.71 కోట్ల ఖర్చు

ప్రభుత్వం ఒక్కో నీటి తొట్టె నిర్మాణానికి రూ.32 వేలు వెచ్చించింది. ఏడు నియోజకవర్గాల పరిధిలోని 31 గ్రామీణ మండలాల్లో రూ.2.72 కోట్లు ఖర్చు చేసినప్పటికీ క్షేత్రస్థాయిలో అధికారులు, పంచాయతీ సిబ్బంది మధ్య సమన్వయం లేకపోవడంతో చాలా వరకు నీటి తొట్టెలు నిరుపయోగంగామారాయి.

నిర్మాణం వరకే మా బాధ్యత: రవికుమార్, పీడీ, డ్వామా

నిర్మాణం వరకే మా శాఖ బాధ్యత. నీటి తొట్టెల నిర్వహణ, నీటిని నింపడం పంచాయతీ, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో చేపట్టాలి.

ఆమెకు ఆర్థిక భరోసా

మార్చి 8 నుంచి ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, కల్యాణలక్ష్మి పథకాల అమలు

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల్లోని మహిళల కుటుంబాలకు చెందిన పిల్లల విద్య, వివాహాలకు కూటమి ప్రభుత్వం చేయూతనివ్వనుంది. పావలా వడ్డీకి రుణ సదుపాయం కల్పించడం ద్వారా వారి పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలని సంకల్పించింది. ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, కల్యాణ లక్ష్మి పథకాలకు శ్రీకారం చుట్టింది. పథకాలను మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అమల్లోకి తీసుకురానున్నారు. ఇప్పటికే సూక్ష్మ రుణ ప్రణాళిక ద్వారా పారదర్శకంగా బ్యాంకు రుణాలిస్తున్నారు. తద్వారా ఎక్కువ మంది మహిళలు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. ప్రస్తుత పథకాల ద్వారా గరిష్ఠంగా రూ.లక్ష వరకు రుణం ఇవ్వనున్నారు. ఈ రుణాన్ని తిరిగి తీర్చేందుకు నాలుగేళ్ల పాటు గడువు ఉంటుంది.

48 గంటల్లో రుణం

చిత్తూరు జిల్లాలో 35,643 స్వయం సహాయక సంఘాలుండగా, 3,70,419 మంది సభ్యులున్నారు. తిరుపతి జిల్లాలో 33,050 సంఘాలుండగా, 3,17,066 మంది సభ్యులున్నారు. తాజాగా అమలు చేయనున్న రెండు కొత్త పథకాలకు స్త్రీనిధి బ్యాంకు నుంచి పావలా వడ్డీకే రుణాలిచ్చే విధి, విధానాలను ఖరారు చేశారు. దరఖాస్తు చేసుకున్న 48 గంటల్లో రుణాన్ని బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారు.

మంజూరు ఇలా

- సభ్యురాలి కుటుంబంలో ఇద్దరు పిల్లలు పాఠశాల లేదా కళాశాలల్లో చదువుతున్న వారికి ఫీజు అవసరాల నిమిత్తం నగదు అవసరమైతే రూ.10 వేల నుంచి రూ.లక్ష వరకు ఇవ్వనున్నారు. ఇందుకు సంబంధిత విద్యా సంస్థల్లో చేర్పించిన ప్రవేశ పత్రం, ఫీజు వివరాల రసీదు చూపించాలి.
- కుటుంబంలో వివాహం చేయాల్సిన కుమార్తె ఉంటే పెళ్లి ఖర్చుల నిమిత్తం ఇదే తరహాలో గరిష్ఠంగా రూ.లక్ష వరకు రుణం ఇస్తారు. ఇందుకు పెళ్లి శుభలేఖ, వివాహ ఖర్చు అంచనా వివరాలు సమర్పించాలి. దీన్ని పరిశీలించి సంబంధిత అధికారులు రెండు రోజుల్లోనే రుణ మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారు.
- సభ్యురాలు సంఘంలో చేరి కనీసం ఆరు నెలలై ఉండాలి. ఇప్పటికే రుణం తీసుకుని ఉన్నా వాటిని సక్రమంగా చెల్లిస్తూ ఉంటేనే అర్హులవుతారు.

అడవి జంతువుల కట్టడికి కందకాలు

తమిళనాడు నుంచి జిల్లాలోకి ప్రవేశించే అడవి జంతువులను కట్టడి చేసేందుకు అటవీ శాఖ అధికారులు కందకాలు తవ్విస్తున్నారు. రైతులు సాగు చేస్తున్న పంటలను అడవి పందులు, జింకలు, ఏనుగులు ధ్వంసం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాటిని అరికట్టేందుకు అటవీశాఖ అధికారులు రాష్ట్ర సరిహద్దులో గల మందిక్రిష్ణాపురం, కనకనేరి, గొల్లమడుగు తదితర గ్రామాల సమీపాల వరకు కందకాలు తీయిస్తున్నారు. – న్యూస్‌టుడే, గుడిపాల

ఆర్డీవోల బదిలీ

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో ఆర్డీవోలను బదిలీచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. కుప్పం ఆర్డీవో శ్రీనివాసులురాజు, సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి, నగరి ఆర్డీవో భవాని శంకరి బదిలీ అయినవారిలో ఉన్నారు. వీరు జీఏడీలో రిపోర్టు చేసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మెము రైళ్లకు టర్మినల్ మార్పు

తిరుపతి(రైల్వే): తిరుపతి- అరక్కోణం, చెన్నై సెంట్రల్ మధ్య రాకపోకలు సాగించే మెము రైళ్లను తిరుచానూరు టర్మినల్‌కు మార్చినట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. అరక్కోణం- తిరుచానూరు (66043), తిరుచానూరు- చెన్నై సెంట్రల్ (66070), చెన్నై సెంట్రల్- తిరుచానూరు (66069), తిరుచానూరు- అరక్కోణం (66044) రైళ్లు మార్చి 1 నుంచి మే 30 వరకు తిరుచానూరు నుంచి రాకపోకలు సాగిస్తాయని తెలిపారు.

104FM Tirupati
ఈ FM 104 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

పది విద్యార్థుల వివరాలు దిద్దుబాటుకు అవకాశం

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: పదోతరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులు తమ వివరాలను దిద్దుబాటు చేసుకోవడానికి ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు అవకాశం కల్పించిందని డీఈవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. యూడైస్ పోర్టల్‌లో విద్యార్థి పేరు, పుట్టినతేదీ, లింగం, ఆధార్ సంఖ్య సవరణలు ఆధార్ రికార్డుల ప్రకారం ఉండాలి. గతంలో పూరించిన వివరాల్లో మార్పులు చేసుకోవడానికి మూడు రోజులు గడువు ఉందన్నారు. ఆధార్ ధ్రువీకరణ లేకుండా పాఠశాలల రికార్డుల ఆధారంగా చేసే దిద్దుబాట్లు అంగీకరించమని స్పష్టం చేశారు.

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు పది గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. మంగళవారం శ్రీవారిని 74,902 మంది భక్తులు దర్శించుకోగా రూ.4.05 కోట్ల హుండీ కానుకలు లభించాయి. తిరుపతిలోని శ్రీవారి దర్శనానికి సంబంధించి శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద బుధవారం భక్తులకు 8 వేల సర్వదర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి గురువారం మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం కానుంది. శ్రీవారి మెట్టు నడకదారి భక్తులకు మరో 2 వేల టోకెన్లు జారీ చేశారు.

ఎందుకమ్మా మృత్యువయ్యావు?

కూతురిని హతమార్చిన కన్న తల్లి

అమ్మా..! నేనమ్మా..!
నీ పాల బుగ్గల పాపాయిని
ఏ పాపం ఎరుగని చిన్నారిని
నీ ప్రతిరూపాన్ని
ఎందుకమ్మా?
నా ఊపిరాగుతుంటే
కన్నపేగు కదల్లేదు..
కాస్తయినా కరుణ చూపలేదు
ప్రాణం పోసిన నీవే..
పాశమై గొంతు నులిమావే
ఎందుకమ్మా?
నా బోసినవ్వులే
నీ ఆనందానికి అడ్డుపడ్డాయా?
అమ్మా అన్న నా పిలుపే
కర్ణ కఠోరంగా ఉందా?
నన్ను చంపి ఏం సాధించావు?
ఏ ఆనందాన్ని వెతుక్కున్నావు?
రక్తపు మడుగులో అనుబంధమా?
సమాజం అంగీకరించని సంబంధమా?
ప్రియుడి మోజులో మాతృత్వాన్ని మరిచావు
ఎందుకమ్మా!

హత్యకు గురైన దుర్గ

– రెండో భర్త మోజులో రెండున్నరేళ్ల కుమార్తెను చంపిన ఓ తల్లి ఘటనలో చిన్నారి ఆత్మఘోష ఇది.

తిరుపతి (నేరవిభాగం), ఏర్పేడు, న్యూస్‌టుడే: రెండో భర్తతో సాఫీగా సంసారం సాగించడానికి కుమార్తెను హత్య చేసిన ఘటన తిరుపతిలో చోటు చేసుకుంది. తిరుపతి తూర్పు సీఐ శ్రీనివాసులు బుధవారం ఎస్‌ఐ హేమాద్రితో కలిసి వివరాలు వెల్లడించారు. 'ఆటోనగర్‌కు చెందిన నాగరత్నమ్మ ఈ నెల 19న తన కుమార్తె ఆశాలత (19), మనవరాలు దుర్గ (2.5) కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేయగా.. దర్యాప్తు చేపట్టారు. ఆశాలతకు నాలుగేళ్ల కిందట రేణిగుంటకు చెందిన రాజేష్‌తో వివాహమైంది. వారికి రెండున్నరేళ్ల కుమార్తె దుర్గ ఉంది. ఆశాలత నచ్చలేదని రాజేష్ ఆమెను వదిలి మరోపెళ్లి చేసుకుని వెళ్లిపోయారు.

ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం..

కుమార్తెతో ఉన్న ఆశాలతకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఏర్పేడు మండలం చెన్నంపల్లికి చెందిన రెడ్డికుమార్ (21)తో పరిచయం ఏర్పడింది. ఏడు నెలల కిందట కట్ట పుట్టాలమ్మ ఆలయంలో వివాహం చేసుకొని పోస్టల్ కాలనీలో కాపురం పెట్టారు. నీ బిడ్డ లేకుంటే ఇద్దరం మా ఊళ్లో ఉండొచ్చని పదేపదే చెప్పాడు. దీంతో బిడ్డను అడ్డుతొలగించుకోవాలని.. ఈ నెల 19న దుర్గా తలపై కర్రతో కొట్టి గొంతు నులిమి తల్లి చంపేసింది. రెండో భర్త రెడ్డికుమార్, అతడి స్నేహితుడు రాము సాయంతో మృతదేహాన్ని బైక్‌పై పాపానాయుడుపేట సమీపంలోని ఏటిగట్టు వద్ద పూడ్చిపెట్టారు. నిందితులిద్దరిని రామతులసి కల్యాణ మండపం వద్ద అరెస్టు చేశారు. రాము పరారీలో ఉన్నాడు. పోలీసులు మృతదేహాన్ని పాతిపెట్టిన ప్రాంతాన్ని గుర్తించి వెలికి తీశారు.

అమ్మమ్మను వచ్చాను చూడమ్మా

మనవరాలి మృతదేహాన్ని చూడగానే ఆశాలత తల్లి నాగరత్నమ్మ, ఆమె భర్త బోరున విలపించారు. 'దుర్గా.. నేను మీ అమ్మమ్మను వచ్చాను చూడమ్మా..' అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. నా దగ్గర ఉన్నా నీ ప్రాణం దక్కేదని.. అంటూ రోదించడం స్థానికులను కంటతడి పెట్టించింది.



(c) eenadu

3న ముక్కంటికి గ్రహణకాల అభిషేకాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: కేతుగ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా మార్చి 3వ తేదీన శ్రీజ్ఞానప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామికి గ్రహణకాల శాంతి అభిషేకాలు జరుగుతాయని ఆలయ అధికారులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రహణం సమయంలో అన్ని ఆలయాలు మూతవేయడం సర్వసాధారణం కాగా గ్రహణ గండాలకు అతీతమైన శ్రీకాళహస్తి మాత్రం అందుకు భిన్నమైందని, ఇక్కడ గ్రహణ సమయంలో స్వామి, అమ్మవార్లకు శాంతి అభిషేకాలు నిర్వహించడం సంప్రదాయంగా వస్తోందని అందులో వివరించారు. మంగళవారం గ్రహణం మధ్యాహ్నం 3.02 గంటలకు ప్రారంభమై, మోక్షకాలం సాయంత్రం 6.47 గంటల వరకు ఉంటుందని తెలిపారు. సాయంత్రం 5.03 గంటలకు ముక్కంటీశునికి గ్రహణకాల శాంతి అభిషేకాలు ప్రారంభమవుతాయన్నారు.

గణనాథుడి సేవలో
జాతీయ మానవ హక్కుల కమిషన్ డీఐజీ

గౌరవ్ గార్గ్‌కు జ్ఞాపిక అందిస్తున్న సూపరింటెండెంట్ వాసు

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయక స్వామిని జాతీయ మానవ హక్కుల కమిషన్ డీఐజీ గౌరవ్ గార్గ్ బృందం బుధవారం రాత్రి దర్శించుకున్నారు. ఆలయ సూపరింటెండెంట్ వాసు, అర్చకులు రాజగోపురం వద్ద వారికి స్వాగతం పలికారు. మూలమూర్తి దర్శన అనంతరం వారికి స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. చిత్తూరు ఏఎస్పీ రాజశేఖర్‌రాజు, సీఐలు నెట్టికంటయ్య, మహేశ్వర్, కాణిపాకం ఎస్సై నరసింహులు, ఆలయ ఇన్‌స్పెక్టర్ రవి పాల్గొన్నారు.

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం
కాణిపాకం - గ్రామం- ఐరాల మండలం - చిత్తూరు జిల్లా

ఆర్.సి.నెం. ఎ1/E-513018/SSVVSD/13/2026 తేది:25-02-2026

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానము, కాణిపాకంనకు ఒక సంవత్సర కాలమునకు అవసరమైన క్రింది వస్తువులను సరఫరా చేయుటకు ఆసక్తి గల వారి నుండి ఇ-procurement టెండర్లు (ఆన్‌లైన్) సీల్డు టెండర్లు (ఆఫ్‌లైన్) మరియు బహిరంగ వేలముల ద్వారా విడివిడిగా ఆహ్వానించడమైనది.

ఇ- టెండరు, సీల్డు టెండరు మరియు బహిరంగ వేలముల ప్రకటన

క్రమ సంఖ్య	ఐటమ్ వివరములు	కాలపరిమితి	చెల్లించవలసిన ధరావత్తు రూ.
1	2	3	4
1	ప్రింటింగ్ మెటీరియల్ సప్లయి చేయుట	01-04-2026 నుండి 31-03-2027 వరకు (1 సంవత్సరము)	రూ.1,00,000/-
2	స్టేషనరీ ఐటమ్స్ సప్లై చేయుట	01-04-2026 నుండి 31-03-2027 వరకు (1 సంవత్సరము)	రూ.1,00,000/-
3.	లామినేషన్ ఫోటోలు వివిధ సైజులలో సప్లై చేయుట	01-04-2026 నుండి 31-03-2027 వరకు (1 సంవత్సరము)	రూ.2,00,000/-
4.	దేవస్థానమునకు అవసరమగు అరటి గెలతో కూడిన చెట్లు (వివిధ సైజులలో) మామిడి ఆకులు, హోమమునకు అవసరమైన తొమ్మిది రకాల చెక్క కర్రలు సప్లైచేయుట	01-04-2026 నుండి 31-03-2027 వరకు (1 సంవత్సరము)	రూ.2,00,000/-
5.	అన్న ప్రసాదమునకు అవసరమైన అరటి ఆకులు సప్లై చేయుట	01-04-2026 నుండి 31-03-2027వరకు (1 సంవత్సరము)	రూ.1,00,000/-
6.	శ్రీస్వామి వారి నిత్యాన్న ప్రసాదమునకు ఆవుపాలు, పెరుగు సప్లైచేయుట	01-04-2026 నుండి 31-03-2027 వరకు (1 సంవత్సరము)	రూ.1,00,000/-
7.	దేవస్థానము నందు లడ్డు, వడ, పులిహోర, కట్టుపొంగలి, పెరుగన్నము ప్రసాదములను 40 మంది సిబ్బందితో తయారు చేయుట, కవర్లలలో ప్యాకింగ్ చేయుట, కౌంటర్లకు ఆలయములోనికి చేర్చుటకు.	01-04-2026 నుండి 31-03-2027 వరకు (1 సంవత్సరము)	రూ.5,00,000/-
8.	దేవస్థానము గోశాలకు పశువుల దాణ సరఫరా చేయుట	01-04-2026 నుండి 31-03-2027 వరకు (1 సంవత్సరము)	రూ.1,00,000/-
9.	దేవస్థానం గోశాలకు ఎండు(వరి)గడ్డిని సరఫరా చేయుట	01-04-2026 నుండి 31-03-2027 వరకు (1 సంవత్సరము)	రూ.1,00,000/-
10.	భక్తుల సెల్‌ఫోన్స్ మరియు కెమెరాలు భద్రపరచుకొను లైసెన్సు హక్కు	01-04-2026 నుండి 31-03-2027 వరకు (1 సంవత్సరము)	రూ.5,00,000/-
11.	బస్టాండ్ వద్ద దుకాణము ఏర్పాటు చేసుకుని టీ కాఫీ కూల్ డ్రింక్స్ అమ్ముకొను లైసెన్సు హక్కు	03-05-2026 నుండి 02-05-2027 వరకు (1 సంవత్సరము)	రూ.1,00,000/-
12.	చిత్తూర్ జిల్లా తవణంపల్లి మండలం ముత్తరపల్లి గ్రామము నందలి దేవస్థానము భూమి Sy.No.716/5A, AC 0-34 Cents ను కౌలు చేసుకొను లైసెన్సు హక్కు	01-04-2026 నుండి 31-03-2027 వరకు (1 సంవత్సరము)	రూ.2,000/-
13.	చిత్తూరు జిల్లా ఐరాల మండలం తిమ్మోజిపల్లి గ్రామము నందలి దేవస్థానము భూమి Sy.No.665/1, AC 0-23 Cents ను కౌలు చేసుకొను లైసెన్సు హక్కు	01-04-2026 నుండి 31-03-2027 వరకు (1 సంవత్సరము)	రూ.2,000/-
14.	గోశాల నందు నిలువ గల సేంద్రీయ ఎరువు(గోమయం) టన్ను 1కి చొప్పున సేకరించుకొను హక్కు	01-04-2026 నుండి 31-03-2027 వరకు (1 సంవత్సరము)	రూ.20,000/-
15.	దేవస్థానం నందు నిలువ గల పాత ఇనుము, స్టీలు అల్యూమినియం, చెక్క, ప్లాస్టిక్ గోతములు సేకరించుకొను లైసెన్సు హక్కు	01-04-2026 నుండి 31-03-2027 వరకు (1 సంవత్సరము)	రూ.25,000/-

1. ఆసక్తి గలవారు 2వ కాలము నందు తెలిపిన ఐటమ్లకు 4వ కాలములో సూచించిన ధరావత్తు మొత్తమునకు ఆన్‌లైన్ ద్వారా ధరావత్తులు చెల్లించి ఇ-టెండరు నందు పాల్గొనవలెను. మరియు డి.డి.ల ద్వారా ధరావత్తులు చెల్లించి సీల్డు టెండరు మరియు బహిరంగ వేలములో పాల్గొనవలెను. 2) వ.నెం.1 నుండి 7 వరకు గల ఐటములకు ఇ - టెండరు, మాత్రమే నిర్వహించబడును. వ.నెం. 8 నుండి 11 వరకు ఇ-టెండరు, సీల్డు టెండరులు, మరియు వ.నెం.10 నుండి 15 వరకు సీల్డు టెండరు, బహిరంగ వేలములు నిర్వహించబడును. 3) ఎ) సీల్డు టెండరు షెడ్యూలు ఖరీదు రూ.2000/-లు అదనముగా జి.యస్.టి. 18%= రూ.360/- వెరసి మొత్తము రూ. 2000+రూ.360=2360/- బి) సీల్డు టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తు స్వీకరణ తేది: 26-02-2026 నుండి 10-03-2026 వరకు ఉ॥ 10 గంటల నుండి సా॥ 5.00 గంటల వరకు సి) సీల్డు టెండరు షెడ్యూలు పొందు తేది మరియు సమయము: 11-03-2026 ఉ॥ 10 గంటల నుండి సా॥ 5.00 గంటల వరకు. డి) సీల్డు టెండరు షెడ్యూలు బాక్సు నందు దాఖలు చేయు చివరి తేది మరియు సమయము ది 12-03-2026 ఉ॥ 10.30నుండి 11.00 గంటల వరకు. దరఖాస్తు వెంట టెండరు ధరావత్తుకు సంబంధించిన ఒరిజినల్ డిమాండు డ్రాఫ్టు, ఆధార్ కార్డ్, జి.యస్.టి. రిజిస్ట్రేషన్ మరియు పాన్‌కార్డ్ గెజిటెడ్ అధికారితో ధృవీకరించబడిన నకలు పత్రములు సమర్పించవలెను. అట్లు సమర్పించని యెడల సదరు దరఖాస్తు తిరస్కరించబడును. 4) బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ చేసుకొను ప్రారంభ తేది. 26-02-2026 నుండి 11-03-2026 మధ్యాహ్నం 2.00గం॥ వరకు. బిడ్ డాక్యుమెంట్ సమర్పించుటకు చివరితేది : 11-03-2026 మధ్యాహ్నం 3.00గం. వరకు మాత్రమే. టెక్నికల్ బిడ్ తెరచు తేది 11-03-2026 సాయంత్రం 4.00గం॥లకు. ప్రైస్ బిడ్ తెరచుతేది: 12-03-2026 ఉదయం 12.00గంటలకు. బహిరంగ వేలము తదుపరి సీల్డు టెండర్లు, ఇ- టెండర్లు తెరువబడును. అనగా బహిరంగ వేలము తేది: 12-03-2026 ఉ॥11.00 గంటలకు, సీల్డు టెండర్లు తేది: 12-03-2026 ఉ॥ 12.00 గంటలకు తెరువబడును. ఇ- టెండరు సీల్డు టెండరు మరియు బహిరంగ వేలము ద్వారా వచ్చిన టెండర్లను పరిశీలించి హెచ్చు బిడ్/ పాట మొత్తమును మాత్రమే పరిగణనలోకి తీసుకొనబడును. హెచ్చుపాట/ టెండర్‌దారుడు హెచ్చుపాట బిడ్ మొత్తమును జి.యస్.టి 18%తో కలిపి టెండరు జరిగిన రోజు సాయంత్రం 5.00 గంటలలోపు దేవస్థానమునకు చెల్లించవలెను. ఇతర వివరములకు www.tender.apeprocurement.gov.in లో apendowments marketing నందు చూడవలెను. మరియు కార్యాలయ ఫోన్ నెం. 9963663518, 7382446489, 6305092566 నందు సంప్రదించి వివరములు తెలుసుకొనవచ్చును.

శ్రీ స్వామి వారి సేవలో...

సం/- కె.పెంచలకిషోర్, కార్యనిర్వహణాధికారి మరియు ప్రత్యేక శ్రేణి ఉపకలెక్టర్

నెలాఖరుతో ముగియనున్న గడువు

అన్నదాతలూ.. ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోండి

జిల్లా వివరాలిలా..
మొత్తం రైతులు : 3.59లక్షలు
ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకున్నవారు : 3.08లక్షలు
పెండింగ్ : 51వేలు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: కర్షకులకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 'ఫార్మర్ రిజిస్ట్రీ' నమోదు ప్రక్రియ చేపట్టింది. దీంతో సాగు భూమి ఉన్న ప్రతి రైతుకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ చేస్తారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్‌తో పాటు భవిష్యత్తులో వివిధ సాగు పథకాలకు ఇది తప్పనిసరి కానుంది. ఈ నెలాఖరుతో నమోదు గడువు ముగియనుంది.

■ **రైతు సేవా కేంద్రాల్లో నమోదు**

రైతుకు 11 అంకెల విశిష్ట గుర్తింపు(యూనిక్ ఐడీ) సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) ప్రక్రియను గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో ఏడాది నుంచి వీఏఏలు నిర్వహిస్తున్నారు. చిత్తూరు జిల్లాలో 3.59 లక్షల మంది రైతులకు గాను 3.08లక్షల మంది రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. ఆధార్ కార్డు నంబరు, భూమి పట్టాదారు పాసుపుస్తకం వివరాలు, ఆధార్‌తో అనుసంధానించిన చరవాణి నంబరు వివరాలు ఇస్తే సిబ్బంది నమోదు చేస్తారు. అనంతరం రైతు ఇచ్చిన చరవాణికి 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తుంది.

■ **నిమగ్నమైన వ్యవసాయ శాఖ**

ఫార్మర్ రిజిస్ట్రీకి మూడు రోజుల గడువు ఉండడంతో వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిగా నిమగ్నమయ్యారు. వలస వెళ్లడం, మృతి చెందడం, ఆసక్తి చూపకపోవడంతో, భూమి ఖాతా నంబరులు తప్పుగా, కోర్టుల్లో కేసులు తదితర కారణాలతో రిజిస్ట్రీ చేయలేకపోతున్నామని వ్యవసాయాధికారులు, ఆర్ఎస్‌కే సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుసేవా కేంద్రాల వారీగా నమోదు గాని వారెందరు, ఎందుకు నమోదు కాలేదో కారణాలను సవివరంగా సేకరిస్తున్నారు.

■ **భవిష్యత్తులో ఇదే ప్రామాణికం**

ప్రభుత్వ పథకాలకు 'ఫార్మర్ రిజిస్ట్రీ' తప్పనిసరి. భవిష్యత్తులో ఇదే ప్రామాణికం కానుంది. దీంతో రైతులు సకాలంలో రైతుసేవా కేంద్రాల సహాయకులను సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి. **-మురళి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి**

పీఎంశ్రీ పాఠశాలల తనిఖీ

సంజీవరాయనిపల్లె పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న కేంద్ర ప్రభుత్వ బృందం

చిత్తూరు విద్య, పూతలపట్టు, బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: జిల్లాలో పీఎంశ్రీ పథకం కింద ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలను కేంద్ర ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి మనీష్ బుధవారం తనిఖీ చేశారు. జిల్లాలో 42 పాఠశాలల్లో పీఎంశ్రీ పనులు జరుగుతున్నాయి. వాటిలో కత్తిరపల్లె(కార్వేటినగరం), బంగారుపాళ్యం జడ్పీ ఉన్నత పాఠశాలలు, సంజీవరాయనిపల్లెలో ఏపీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల(పూతలపట్టు), పలమనేరులో ఏపీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలను ఆయన, బృందం పరిశీలించారు. ఆయా పాఠశాలల్లోని సైన్స్ ప్రయోగశాల్లో విద్యార్థులతో ప్రయోగాలపై మాట్లాడారు. క్రీడా మైదానాల్లో ఏర్పాటు చేసిన వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, త్రోబాల్ కోర్టులను పరిశీలించారు. సంజీవరాయనిపల్లెలో విద్యార్థులతో కలిసి ఆయన, అధికారులు మధ్యాహ్న భోజనం చేశారు. ఆయనతో పాటు డీఈవో రాజేంద్రప్రసాద్, సమగ్రశిక్షా రాష్ట్ర పరిశీలకులు గీత, ఏపీసీ వెంకటరమణ, సెక్టోరియల్ అధికారులు, ఏపీ రెసిడెన్షియల్ జిల్లా కో ఆర్డినేటర్ పద్మజ పాల్గొన్నారు.

తమిళనాడు డైయింగ్ యూనిట్ మూత

నగరి, న్యూస్‌టుడే: తమిళనాడు తిరుపూర్ నుంచి నగరికి వచ్చి వస్త్రాలకు రంగులు అద్ది, రసాయనాల రంగునీటి వ్యర్థాలను ఇక్కడ వదిలే డైయింగ్ యూనిట్‌ని అధికారులు బుధవారం మూతపడేలా చర్యలు తీసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ బాలాజీ నాయక్ రంగునీటి కాలుష్యం సమస్యని నివారించే ప్రక్రియలో భాగంగా అనధికారంగా రంగులు వేసే స్థానికేతరులపై ప్రత్యేక నిఘా పెట్టారు. అందులో భాగంగా పట్టణ సమీపంలోని కీళ్లపట్టు శివారులోని డైయింగ్ యూనిట్‌ని తనిఖీ చేసి వారికి హెచ్చరికలు జారీ చేశారు. వారం రోజుల్లో మొత్తం ఖాళీ చేసుకొని వెళ్తామని డైయింగ్ యూనిట్ నిర్వాహకులు తెలిపారు. అంచెలంచెలుగా తమిళనాడు నుంచి వచ్చి నగరిలో కాలుష్య కారకాలను నిర్లక్ష్యంగా వదిలే వారిపై చర్యలు వేగవంతం చేయనున్నట్లు అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న భూగర్భజలాల కాలుష్య సమస్యకు త్వరలో పరిష్కారం దిశగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

శేషాచల రక్షణలో ఎన్డీఆర్ఎఫ్

అగ్ని ప్రమాదాల నివారణలో కీలకం

మంటలు అదుపుచేయడంలో నిమగ్నమైన ఎన్డీఆర్ఎఫ్ సభ్యులు

తిరుపతి (మంగళం), న్యూస్‌టుడే: తుపానులు, వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు, మానవ తప్పిదాల కారణంగా ఏటా పెద్దఎత్తున నష్టం జరుగుతోంది. ఆ సమయంలో తక్షణం స్పందించి రక్షణ, సహాయ చర్యలు చేపట్టే జాతీయ విపత్తుల ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్) శేషాచల అడవుల రక్షణలోనూ భాగస్వామ్యమవుతోంది. రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళాలు (ఎస్డీఆర్ఎఫ్), రాష్ట్ర విపత్తుల నిర్వహణ అథారిటీ (ఎస్డీఎంఏ)తో కలిసి అటవీశాఖ పనిచేయనుంది.

● తూర్పు కనుమల్లో అంతర్భాగంగా తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల పరిధిలోని శేషాచలం అడవులు సుమారు ఐదు లక్షల హెక్టార్ల పరిధిలో విస్తరించాయి. ఈ అడవులు అరుదైన వృక్ష, జంతు సంపదకు నిలయం. ఈ నేపథ్యంలోనే 2010లో యునెస్కో శేషాచలం అడవులను బయోస్ఫియర్‌గా ప్రకటించింది.

సంపత్తి కొరవడిన అటవీశాఖ

వేసవిలో సంభవించే అగ్ని ప్రమాదాలు నివారించి, అడవులను రక్షించేందుకు మాత్రం ప్రత్యేక దళాలు ఏవీలేవు. అటవీశాఖ ఒక్కటే అగ్నికీలల నుంచి అడవులను సమర్థంగా నిర్వహించలేకపోతోంది. దాదాపు 1,200 అడుగుల నుంచి 4,500 అడుగుల ఎత్తు ఉండే కొండలు, లోయల్లో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే నివారించే నేర్పున్న సిబ్బందికానీ, వ్యవస్థలుకానీ అటవీశాఖ వద్ద లేవు.

అప్పట్లో భాగస్వామ్యం

2014లో శేషాచలం అడవుల్లో సంభవించిన అతి పెద్ద అగ్నిప్రమాదం నేపథ్యంలో ఎన్డీఆర్ఎఫ్ దళాల సాయాన్ని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కోరింది. తొలిసారి ఎన్డీఆర్ఎఫ్‌తోపాటు ఎయిర్‌ఫోర్స్, ఆర్మ్‌డ్ ఫోర్స్ సాయంతో అటవీశాఖ సిబ్బంది అప్పట్లో మంటలను అదుపులోకి తీసుకువచ్చింది. తాజాగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయంతో ఎన్డీఆర్ఎఫ్ దళాలు శేషాచలం అడవుల రక్షణలో క్రియాశీలక భాగస్వామ్యం అందించనున్నాయి.

ప్రత్యేక శిక్షణ ఇలా..

తిరుపతి, అనంతపురం సర్కిళ్ల పరిధిలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఎస్డీఎంఏ దళాలకు అటవీశాఖ అధ్వర్యంలో ఇటీవల సంయుక్త శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగురోజులపాటు 60 మంది సిబ్బందికి మంటలు అదుపుచేయడం, ప్రమాదాల్లో గాయపడే సిబ్బందికి చికిత్స అందించడం, అటవీ పరిసర గ్రామాల్లోని ప్రజలను అప్రమత్తం చేయడం, వారినీ భాగస్వామ్యం చేయడం వంటి అంశాలపై శిక్షణ, మాక్‌డ్రిల్ చేపట్టారు.

స్థానిక సమరానికి సన్నద్ధత

☛ ఓటర్ల జాబితా తయారీపై కసరత్తు
☛ ఈఆర్ఎంఎస్ సాఫ్ట్‌వేర్‌తో విభజన

23.94 లక్షల మంది ఓటర్లు

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే

స్థానిక సంస్థల ఎన్నికలకు ఓటర్ల జాబితాను మార్చి 9వ తేదీ నాటికి సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. అందుకనుగుణంగా పంచాయతీరాజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి జిల్లా, మున్సిపాలిటీ, మండల స్థాయిలో ఓటర్ల జాబితాలను సులువుగా తయారు చేసేందుకు వీలుగా ఎలక్టోరల్ రోల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్(ఈఆర్ఎంఎస్)ను వినియోగించనున్నారు. కలెక్టర్ల ఆధ్వర్యంలోనే అధికారులు జాబితాలు సిద్ధం చేయనున్నారు.

2021లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 23,94,612 మంది ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 11,88,049, మహిళలు 12,06,378 మంది ఓటర్లుండగా, ఎస్టీలు 95,737, ఎస్సీలు 4,91,536 మంది, బీసీలు 10,79,518 మంది, ఇతరులు 7,27,821 మంది ఓటర్లున్నారు. రానున్న ఎన్నికలకు 2026 జనవరి 1వ తేదీ వరకు అర్హత కలిగిన ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఈసీ అధికారులను ఆదేశించింది. దీంతో ఈ సారి ఓటర్ల సంఖ్య పెరగనుంది.

వార్డులు, డివిజన్ల వారీగా

కేంద్ర ఎన్నికల సంఘం సహకారంతో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితాలు సేకరించి ఈఆర్ఎంఎస్ సర్వర్ల నుంచి జిల్లా, మండల, మున్సిపల్ అధికారుల లాగిన్‌కి డేటా వెళ్లనుంది. వాటి నుంచి పంచాయతీ, పుర, నగరపాలక సంస్థల్లో వార్డులు, డివిజన్ల వారీగా ఓటర్ల జాబితాలు సిద్ధం చేయనున్నారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక మార్చి 9న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఆ తర్వాత తుది ఓటరు జాబితా ప్రచురించనున్నారు. అనంతరం పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు.

పోలీసులను విచారిస్తున్న ఎన్‌హెచ్‌ఆర్‌సీ

నేడు, రేపూ కొనసాగనున్న విచారణ

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి జిల్లాకు చెందిన నిందితురాలి ఫిర్యాదు మేరకు బుధవారం ఎన్‌హెచ్‌ఆర్‌సీ(జాతీయ మానవ హక్కుల కమిషన్) బృందం అధికారులు చిత్తూరు నగరంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో పోలీసు అధికారులను విచారించారు. 2023 జనవరి నెలలో పూతలపట్టులో జరిగిన చోరీ కేసులో పోలీసులు జూన్ నెలలో నిందితులను అరెస్టు చేశారు. వారిని విచారించి.. 41నోటీసు జారీ చేసి పంపగా, కేసులోని ప్రధాన నిందితురాలు తమిళనాడుకు వెళ్లి.. అక్కడి ఆస్పత్రిలో చేరి, పూతలపట్టు పోలీసులు తనపై లైంగిక దాడికి పాల్పడ్డారని ఫిర్యాదు చేసింది. ఆ వ్యవహారంపై పూతలపట్టు ఎస్సై, ముగ్గురు కానిస్టేబుళ్లపై చిత్తూరు ఒకటో పట్టణ పోలీసులు కేసు కూడా నమోదు చేశారు. ఈ వ్యవహారం అప్పట్లో పెద్ద దుమారం కాగా.. నిందితురాలు ఎన్‌హెచ్‌ఆర్‌సీకి కూడా ఫిర్యాదు చేయడంతో సదరు బృందం అధికారులు చిత్తూరుకు చేరుకుని విచారణ మొదలెట్టారు. 2023వ సంవత్సరంలో పూతలపట్టు, చిత్తూరు ఒకటో పట్టణం, రెండో పట్టణం పోలీసు స్టేషన్‌లు, జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో విధులు నిర్వహించిన అధికారులు, సిబ్బందికి విచారణ నిమిత్తం నోటీసులు జారీ చేశారు. ఇలా సుమారు 122 మందికిపైగా నోటీసులు అందగా.. బుధవారం వరకు బృందం అధికారులు 84 మంది పోలీసు అధికారులు, సిబ్బందిని విచారించారు. అందరి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. అప్పటి ఎస్పీ మణికంఠచందోలు బుధవారం విచారణకు హాజరు కాగా, గురువారం ఉదయం అప్పటి ఎస్పీ రిషాంత్‌రెడ్డి హాజరుకానున్నారు. స్థానికంగా విచారించిన వివరాలు, నమోదు చేసిన స్టేట్‌మెంట్‌లను తమిళనాడుకు వెళ్లిన మరో ఎన్‌హెచ్‌ఆర్‌సీ బృందంకు పంపారు. ఇక్కడ సేకరించిన వివరాల ఆధారంగా తమిళనాడులో ఉన్న బృందం అధికారులు అక్కడ ఉన్న వారిని విచారణ చేయనున్నారు. చిత్తూరు నగరంలో గురు, శుక్రవారం కూడా విచారణ కొనసాగనుంది.

శ్రీ అర్ధగిరి వీరాంజనేయస్వామి దేవస్థానము
అరగొండ గ్రామం, తవణంపల్లి మండలం, చిత్తూరు జిల్లా

ఇ-టెండరు/సీల్డు టెండరు/బహిరంగవేలం ప్రకటన

శ్రీ అర్ధగిరి వీరాంజనేయస్వామి దేవస్థానానికి సంబంధించి ఈ క్రింది కనబరిచిన వ.నెం.1 నుండి 18 వరకు గల ఐటములకు, లైసెన్సు/లీజు హక్కులు తేది 01.04.2026 To 31.03.2027 వరకు కాలమునకు దేవస్థానము నందు తేది 05.03.2026న ఇ-టెండరు/సీల్డు టెండరు మరియు బహిరంగ వేలము ఉదయము 10.00 గంటలకు నిర్వహించబడును.

వ.నెం	టెండరు/లైసెన్సు/లీజు వివరములు	షెడ్యూలు ధర(రూ.)		ధరావత్తు (రూ.)
1	దేవస్థానమునకు అవసరమైన కిరణా మరియు పూజా సామగ్రి సరఫరా చేయుటకు	(e-టెండరు/ సీల్డు టెండరు)	1000.00	30,000.00
2	దేవస్థానము నందు ముఖ్యమైన రోజులలో విద్యుత్ అలంకరణ చేయుట	(సీల్డు టెండరు)	600.00	--
3	హనుమాన్ జయంతికి పుష్పాలంకారము చేయుట (12-05-2026 ఒక రోజుకు)	--do--	600.00	--
4	దేవస్థానమునకు అవసరమైన విద్యుత్ సామగ్రి సరఫరా చేయుట	--do--	600.00	--
5	దేవస్థానమునకు అవసరమైన శానిటేషన్ వస్తువులు సరఫరా చేయుట	--do--	600.00	--
6	సేవా టికెట్లు, రశీదు పుస్తకములు మొదలైనవి ముద్రించుట	--do--	600.00	--
7	నిత్యం పూలు & పూలమాలలు సరఫరా చేయుటకు	--do--	600.00	--
8	ఆకు పూజకు తమలపాకులు సరఫరా చేయుటకు	--do--	600.00	--
9	కండువాలు, జాకెట్లు, ఎర్ర టవల్స్, శాలువలు సరఫరా చేయుటకు	--do--	600.00	--
10	ప్రతినెల పౌర్ణమి రోజు పూలు మరియు పూల మాలలు సరఫరా చేయుటకు	--do--	600.00	--
11	అభిషేకమునకు పాలు, పెరుగు, ఆపిల్, ద్రాక్ష మొదలగు సరఫరా చేయుటకు	--do--	600.00	--
12	హనుమాన్ యంత్రాలు సరఫరా చేయుటకు	--do--	600.00	--
13	వరి కసువు సరఫరా చేయుటకు	--do--	600.00	--
14	భక్తులు సమర్పించిన తలనీలాలు సేకరించుకొను లైసెన్సు హక్కుకు (సీల్డు టెండరు/బహిరంగ వేలము)		1000.00	1,00,000.00
15	కొబ్బరి చిప్పలు సేకరించుకొనే లైసెన్సు హక్కుకు (సగ భాగము)	బహిరంగ వేలము	--	50,000.00
16	భక్తుల పాదరక్షలు భద్రపరచుకొను లైసెన్సు హక్కుకు	--do--	--	10,000.00

E- టెండరు పాల్గొనువారు www.eprocurement.gov.in నందు చూడగలరు. e-టెండరు డౌన్‌లోడ్ చేసుకొనుట 27.02.2026 నుండి 04.03.2026 మధ్యాహ్నం 1.00 గం॥ల వరకు మరియు సీల్డు టెండరు కొరకు అర్జీలు ఇచ్చుటకు 27.02.2026 నుండి 01.03.2026 వరకు వారికి మాత్రమే షెడ్యూలు జారీ చేయబడును. మిగిలిన వివరములకు దేవస్థానము కార్యాలయము పనివేళల యందు సంప్రదించగలరు.

శ్రీ స్వామివారి సేవలో..

ఎ.రఘుపతి, ఛైర్మన్ మరియు ధర్మకర్తల సభ్యులు
తేది: 22.02.2026, అర్ధగిరి, అరగొండ

ఇ.మునిశేఖర్ కార్యనిర్వహణాధికారి
Ph.No: 9010074919, 7780340743

సాంఘిక సంక్షేమశాఖాధికారి విక్రమ్‌కుమార్‌రెడ్డి బదిలీ

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: సాంఘిక సంక్షేమ, సాధికారత అధికారి విక్రమ్‌కుమార్‌రెడ్డి బదిలీ అయ్యారు. జిల్లాలో వివిధ శాఖల్లో పలువురు అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా విక్రమ్‌కుమార్‌రెడ్డిని ఆ శాఖ కమిషనరేట్‌లో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఆయన స్థానంలో బీసీ సంక్షేమశాఖాధికారి రబ్బానీబాషాకు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు అప్పగించారు. విక్రమ్‌కుమార్‌రెడ్డి తిరుపతి జిల్లా సాంఘిక సంక్షేమాధికారిగానూ ఇది వరకు విధులు నిర్వర్తిస్తున్నారు.

రూ.3.5 లక్షలతో స్వామీజీ పరారీ?



బాలాజీ పవన్

ఐరాల, న్యూస్‌టుడే: మండలంలోని గుండ్లపల్లె సమీపంలో ఉన్న రామతీర్థ సేవాశ్రమం, సిద్ధగిరి క్షేత్రానికి చెందిన స్వామిజీ మంగళవారం నుంచి కనిపించడం లేదు. స్థానికుల కథనం మేరకు.. హైదరాబాద్‌కు చెందిన బాలాజీ పవన్ అలియాస్ సాయిరామ్ స్వామిజీ రెండు సంవత్సరాలుగా రామతీర్థ సేవాశ్రమానికి చేరుకున్నాడు. అప్పటి నుంచి ఆశ్రమంలో ఉంటూ పూజలు చేస్తున్నాడు. ఈ క్రమంలో ఆశ్రమానికి చెందిన నగదు రూ.3.5 లక్షలతో పరారయ్యాడు. బ్యాంకు ఖాతాలో ఉన్న నగదు డ్రా చేసుకొని వెళ్లినట్లు స్థానికులు గుర్తించారు. ఇటీవల ఆశ్రమంలో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం పాలు తీసుకొస్తానని వెళ్లిన వ్యక్తి తిరిగి రాకపోవడంతో అనుమానం పెరిగింది. స్వామిజీ కనిపించడం లేదని ఆశ్రమ నిర్వాహకుడు రాజేంద్రనాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జయశ్రీ బుధవారం తెలిపారు.

ఏపీ ఆర్‌సెట్ ర్యాంకుల వెల్లడి

తిరుపతి (గాంధీరోడ్డు): ఏపీఆర్‌సెట్ 2024-25 ర్యాంక్ కార్డులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి, శ్రీపద్మావతి మహిళా వర్సిటీ ఉపకులపతి ఆచార్య వి.ఉమ విడుదల చేశారు. పూర్తి వివరాలు ఉన్నత విద్యామండలి అధికారిక వెబ్‌సైట్ https:// cets.apsche. ap.gov.in/ RCET లో పొందుపరిచినట్లు సెట్ కన్వీనర్ ఆచార్య ఆర్.ఉష, కో-కన్వీనర్ ఆచార్య జాన్‌సుష్మ శనివారం తెలిపారు.

ఇంటర్ విద్యార్థి డిబార్

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షల్లో భాగంగా బుధవారం జరిగిన ఇంగ్లిషు పేపరు-1లో పుంగనూరు ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో ఓ విద్యార్థి కాపీయింగ్ పాల్పడుతూ పట్టుబడడంతో డిబార్ చేసినట్లు డీఐఈవో రఘుపతి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 50 పరీక్ష కేంద్రాల్లో 15,863 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా.. 15,035 మంది హాజరయ్యారన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందని చెప్పారు.

నేడు స్విమ్స్ వార్షికోత్సవం

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: స్విమ్స్ 33వ వార్షికోత్సవం గురువారం స్థానిక మహతి ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు ఎంఎస్ డా.రామ్ తెలిపారు. విశిష్ట అతిథులుగా తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు డాక్టర్ శరత్, వీరబ్రహ్మంతోపాటు ధర్మకర్తల మండలి సభ్యులు, స్విమ్స్ సంచాలకులు డా.ఆర్వీ కుమార్ హాజరవుతారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన వైద్యులు, సిబ్బందికి ఈ సందర్భంగా అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్లు వెల్లడించారు.

3 నుంచి స్విమ్స్‌లో ఉద్యోగాలకు ముఖాముఖి

తిరుపతి(వైద్యవిభాగం): స్విమ్స్ కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో ఎమ్మార్సీ ప్రాజెక్టులో తాత్కాలిక ప్రాతిపదికన పలు ఉద్యోగ నియామకాల నిమిత్తం మార్చి 3 నుంచి 6వ తేదీ వరకు ముఖాముఖి నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ డా.అపర్ణ బుధవారం ప్రకటనలో తెలిపారు. మెడికల్ ఆఫీసర్లు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎం పోస్టులు నాలుగు చొప్పున, మమోగ్రఫీ టెక్నీషియన్లు, కార్డియో వాస్క్యులర్ టెక్నీషియన్ గ్రేడ్-2, డేటాఎంట్రీ ఆపరేటర్లు, పీఆర్‌వోలు, మెడికో సోషల్ వర్కర్స్, ఎలక్ట్రీషియన్స్, డ్రైవర్ల పోస్టులు రెండు చొప్పున భర్తీ చేయనున్నామని, అర్హులైన అభ్యర్థులు స్విమ్స్ వెబ్‌సైట్‌ను పరిశీలించాలని సూచించారు.

మొగిలీశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.8.81 లక్షలు

బంగారుపాళ్యం: మొగిలిలోని మొగిలీశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.8,81,285 వచ్చినట్లు ఆలయ ఈవో మునిరాజ తెలిపారు. మహా శివరాత్రి అనంతరం 86 రోజులకు గాను ఆలయ హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించగా ఆలయ హుండీ ఆదాయం రూ.7,96,688, అన్నదాన హుండీ ద్వారా రూ.84,597, బంగారం 18 గ్రా.20 మిల్లిగ్రాము, వెండి 92 గ్రా.400 మిల్లిగ్రాము వచ్చినట్లు ఈవో పేర్కొన్నారు.. జిల్లా దేవాదాయశాఖ అధికారిణి శ్వేత, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త విజయకుమార్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

'జగన్ హిందూ ద్రోహి'

సురేంద్రకుమార్, మోహన్‌రాజ్

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: వైకాపా అధ్యక్షుడు జగన్ హిందూ ద్రోహి అని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్ ఆరోపించారు. బుధవారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. వైకాపా పాలనలో తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై సీఎం చంద్రబాబు శాసనసభలో ఆధారాలతో వాస్తవాలను మాట్లాడినట్లు పేర్కొన్నారు. అసత్య ప్రచారాలు చేయడం జగన్‌మోహన్‌రెడ్డి విధానమని, వైకాపా పాలనలో హిందూ దేవాలయాలపై దాడులు, తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడకంపై అసెంబ్లీలో ప్రజెంటేషన్ ద్వారా ప్రజలకు వాస్తవాలను స్పష్టం చేశారన్నారు. తెదేపా జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ పాల్గొన్నారు.

డీలర్లకు కమీషన్ పెంచాలి

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: చౌక దుకాణాల డీలర్లకు కమీషన్ నగదు పెంచి ఆర్థిక భద్రత కల్పించాలని డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ కోరారు. బుధవారం డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శంకరన్‌కు వినతిపత్రం సమర్పించారు. చౌక దుకాణాల డీలర్ల సంఘం నాయకులు రవి, కేశవ, జ్యోతేశ్వరరెడ్డి, యుగంధర్, డీలర్లు పాల్గొన్నారు.

EENADU Classifieds

HEALTH & CARE
PAEDIATRIC
శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పురిటి బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

REAL ESTATE
FLAT FOR SALE
GENERAL
తిరుపతి గెస్ట్‌లైన్ హోటల్‌కి ఆనుకొని మాస్టర్ ప్లాన్ 80 feet రోడ్డుకు AB AAVAS Phoenix Tower Smart Homesలో 2 BHK, 3 BHK Flats సేల్స్‌కు కలవు. RERA Project. 9505502346.

JOBS
EXP. FEMALE Tele Caller, Salary: 10K - 15K + Bonus Q: Above Inter, Follow-up calls only. Leelamahal, TPT ✆ 98486 25575.

WANTED CHEMIST: (Male/ Female) B.Sc., Chemistry/ B.Pharmacy M/s Coastal Laboratories, Akkampeta Post, Tada M. Ph: 70133 32427 E Mail: info@coastal-labs.com

MYPATTA COMPANY రేణిగుంటలో పనిచేయుటకు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: MBA, శాలరీ + ఇన్సెంటివ్స్. Con: 90000 88636.

స్త్రీలు మీ ఖాళీ సమయాన్ని మా సంస్థకు పనిచేసి అధిక సంపాదన పొందే మహత్తర అవకాశం మీ ఇంటి వద్ద నుండే పని చేయవచ్చును. సంప్ర: 6305919944

తిరుపతి నందు ప్రముఖ హోమ్ స్టే మరియు ట్రావెల్స్ నందు మేనేజర్ కం సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు ఏదైనా డిగ్రీ లేదా MBA చదివి కంప్యూటర్ మీదపూర్తి అవగాహన ఉన్న అభ్యర్థులు కావలెను. ఆడ లేక మగ. జీతం 15000 - 20000 ఇవ్వబడును. ✆ 96763 16441

తిరుపతిలో సొసైటీ నందు పనిచేయుటకు రికవరీ ఆఫీసర్స్ (M) కావలెను. జీతం 20K అయోధ్య సొసైటీ. Con: 78427 30185.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

(c) eenadu

చిత్తూరు

● చిత్తూరు ● పూతలపట్టు ● గంగాధరనెల్లూరు ● నగరి

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

చెక్కు అందజేస్తున్న ఎంపీ ప్రసాదరావు

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న బాధితులకు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. బుధవారం స్థానిక లక్ష్మీనగర్ కాలనీలోని ఎంపీ కార్యాలయంలో పది మంది బాధిత కుటుంబాలకు రూ.6 లక్షలు విలువ చేసే చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

నగరి డీఎస్పీ బదిలీ

నగరి, న్యూస్‌టుడే: నగరి డీఎస్పీ సయ్యద్ మహ్మద్ అజీజ్ బదిలీ ఉత్తర్వులు బుధవారం వెలువడ్డాయి. ఆయన్ని హెడ్‌క్వార్టర్‌లో రిపోర్టు చేయాలని అందులో పేర్కొన్నారు.

గో సంరక్షణ పథకానికి విరాళం

విరాళం అందిస్తున్న దాత బాలాజీరెడ్డి కుటుంబ సభ్యులు

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలోని గో సంరక్షణ పథకానికి నంద్యాలకు చెందిన బాలాజీరెడ్డి రూ.లక్ష చెక్కును ఆలయ సూపరింటెండెంట్ వాసు, ఇన్‌స్పెక్టర్ రవికి బుధవారం అందజేశారు. దాత, కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలను అందించారు.

వంతెనలు నిర్మించాలి

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

పూతలపట్టు, ఐరాల, తవణంపల్లె, న్యూస్‌టుడే: వర్షాలకు రహదారిపై ఉన్న వంతెనలు కొట్టుకుపోవడంతో పాటు పలువురు ఈ నీటి ఉద్ధృతిలో కొట్టుకుపోయి మృతి చెందారని, ఆ ప్రాంతాల్లో శాశ్వత వంతెనలు నిర్మించాలని ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు. అసెంబ్లీలో బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన నియోజకవర్గంలో ర.భ.శాఖ పరిధిలో పలుచోట్ల వంతెనల దుస్థితిపై మాట్లాడారు. తవణంపల్లె మండలంలో గాజులపల్లె-అరగొండ, సరకల్లు-మాధవరం, అరగొండ-జొన్నగురుకుల, ఐరాల మండలంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద, బంగారుపాళ్యం మండలంలో జయంతి-టేకుమంద, యాదమరి మండలంలో వరదరాజులపల్లె వంతెనలు నిర్మించాలని కోరారు.

క్రికెట్ ఆడిన నగరి ఎమ్మెల్యే

నగరి, న్యూస్‌టుడే: విజయవాడలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏపీ శాసన వ్యవస్థ ఆటవిడుపు ఎమ్మెలే, ఎమ్మెల్సీ క్రీడోత్సవాలలో భాగంగా, బుధవారం జరిగిన క్రికెట్ పోటీలలో నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ క్రికెట్ ఆడారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ జట్టులో ఆడి విజయం సాధించారు.

విజయం సాధించిన జట్టు సభ్యులతో ఎమ్మెల్యే భానుప్రకాష్

అర్ధగిరి.. సమస్యలతో సరి

✦ అభివృద్ధికి నోచుకోని వైనం
✦ నూతన ధర్మకర్తల మండలిపైనే ఆశలు

వసతులు కరవు

తాళం వేసిన మరుగుదొడ్లు

మరుగుదొడ్లు లేక మహిళలు అవస్థలు పడుతుంటారు. ప్రసాదాలు తీసుకునే ప్రాంతంలో క్యూలైన్లలో కలుపు మొక్కలు పెరిగి అపరిశుభ్రంగా మారింది. గతంలో వాహనాలు ఆపడానికి వినియోగించే స్థలం నేడు కలుపు మొక్కలతో నిండిపోయి నిర్మానుష్యంగా మారింది.

✶ అర్ధగిరి ఆలయంలో ప్రస్తుతం నూతన ధర్మకర్తల మండలి ఏర్పాటైంది. ఈ నెల 6వ తేదీ బాధ్యతలు స్వీకరించారు. ఆలయ మహిమను ప్రచారం చేసి వసతులు కల్పించి అభివృద్ధి చేస్తారనే ఆశాభావం వ్యక్తపరుస్తున్నారు.

తవణంపల్లె, న్యూస్‌టుడే: అరగొండ సమీపంలోని అర్ధగిరి శ్రీవీరాంజనేయస్వామి ఆలయ అభివృద్ధి కుంటుపడుతోంది. ప్రభుత్వాలు, ధర్మకర్తల మండలిలు మారుతున్నా అభివృద్ధి మాత్రం నత్తనడకన నడుస్తోంది. నెలకోసారి జరిగే పౌర్ణమి వేడుకలకు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చేవారు. ప్రస్తుతం రోజురోజుకీ భక్తుల రద్దీ తగ్గుతోంది.

పది దుకాణాలు

ఆలయ ప్రాంగణంలో పది దుకాణాలు ఉన్నాయి. 5 మంది పేర్లతో దుకాణాలను వేలం పాటలో సొంతం చేసుకున్నారు. కానీ అన్ని దుకాణాలను ఒకరే నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అన్ని దుకాణాలను మూసేసి కేవలం రెండు దుకాణాల్లో మాత్రమే వస్తువులు, పూజా సామగ్రి, ఆటబొమ్మలను విక్రయిస్తుంటారు.

ఉత్సవాల్లో తగ్గుతున్న రద్దీ

ప్రతి నెలా నిర్వహించే పౌర్ణమికి భక్తుల రద్దీ తగ్గుతుంది. ఏడాదికోసారి నిర్వహించే హనుమాన్ జయంతి ఉత్సవాలు నామమాత్రంగా నిర్వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఆలయ అలంకరణ, ప్రచారంలో చాలా వెనుకపడుతున్నారనే ప్రచారం సాగుతోంది.

ఇవీ సమస్యలు

ఆలయ ప్రాంగణంలోని దుకాణాల్లో వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తున్నారని భక్తులు వాపోతున్నారు. తాగునీరు, జ్యూస్ సీసాలపై రూ.5 అధికంగా వసూలు చేస్తున్నారు. సంజీవరాయ పుష్కరిణి తీర్థం పట్టుకోవడానికి వినియోగించే ఖాళీ క్యాన్‌లపై వాటి సామర్థ్యం బట్టి రూ.20 నుంచి 30 వరకు తీసుకుంటున్నారు. ఒక టెంకాయ, రెండు అగర్‌బత్తీలు, ఒక బంతి పువ్వు, కర్పూరం ఉంచి రూ.60 నుంచి రూ.70వరకు తీసుకుంటున్నారు. పూజా సామగ్రి, పిల్లలు ఆడుకునే బొమ్మలు, వాహనాలకు ఉపయోగించే వస్తువులపై ఇలా ప్రతి వస్తువుపైనే అధికంగా వసూలు చేస్తున్నారని భక్తులు వాపోతున్నారు. ధరలను తగ్గించాలని, ధరల బోర్డు ఏర్పాటు చేయాలని గతంలో ఈవో చెప్పినా దుకాణదారుల్లో మార్పు రాలేదు.

ప్రసాద విక్రయ క్యూలైన్లలో పెరిగిన కలుపు మొక్కలు

అందరి సహకారంతో

ఆలయాన్ని అందరి సహకారంతో అభివృద్ధి చేస్తాం. ధరల నియంత్రణ, వసతుల కల్పన, ప్రచారానికి ప్రణాళికలు తదితర విషయాలను ధర్మకర్తల మండలి సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.
- రఘుపతి, ఆలయ ఛైర్మన్, అర్ధగిరి

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

పాలసముద్రం, న్యూస్‌టుడే:
సమస్య: వెంగళరాజుకుప్పం పంచాయతీ దళితవాడ గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఉన్న కాలువలో పేరుకుపోయిన మురుగు తొలగించాలి. -గ్రామస్థుడు
సమాధానం: కాలువలో పేరుకుపోయిన మురుగునీటిని తొలగించి దుర్వాసన లేకుండా చేయిస్తాం. -సతీష్, ఎంపీడీవో

వీధి దీపాల ఏర్పాటు

పాలసముద్రం, న్యూస్‌టుడే: ఎస్‌ఆర్‌కండ్రిగ పంచాయతీ గ్రామంలో వీధిలైట్లు లేకపోవడంపై ఈనాడులో మేమున్నాం.. మీకు తోడుగాలో సమస్య ప్రచురితమైంది. స్పందించిన ఎంపీడీవో శ్రీనివాసరాజు ఆదేశాల మేరకు కార్యదర్శి సుధాకర్ లైట్లు ఏర్పాటు చేశారు.

చెత్తకుప్పల తొలగింపు

కొండరామాపురం పంచాయతీ గ్రామ పరిసరాల్లో డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ ఆదేశాల మేరకు చెత్తకుప్పలను తొలగించారు.

✦ **గంగాధర నెల్లూరు, న్యూస్‌టుడే:** చిత్తూరు-పుత్తూరు ప్రధాన మార్గంలో వేల్కూరు బస్టాప్ సమీపంలో చెత్త మార్గం పక్కనే వ్యర్థాలు, పిచ్చిమొక్కలను డిప్యూటీ ఎంపీడీవో శివయ్య తొలగింపజేశారు.

లీకేజీ అరికట్టారు

విజయపురం, న్యూస్‌టుడే: ఆలపాకం పంచాయతీ చిన్న ఆలపాకంలో రోడ్డు పక్కన తాగునీటి పంచాయతీ పైప్‌లైన్ లీకేజీ కారణంగా రోడ్డుపైనే నీరు పారుతోంది. స్పందించిన అధికారులు సమస్య పరిష్కరించారు.

లక్ష్యసాధనకు ప్రణాళికతో ప్రయత్నించాలి

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: యువత తమ లక్ష్య సాధన కోసం ప్రణాళికతో ప్రయత్నించాలని పీవీకేఎన్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ జీవనజ్యోతి అన్నారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వ్యక్తిత్వ వికాసంపై సదస్సు నిర్వహించారు. సత్యసాయి సేవా సంస్థ జిల్లా ఇన్‌ఛార్జి నలంద, కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ భానుప్రకాశ్‌తోపాటు సాయిలక్ష్మి, మధుసూదనరావు, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ జీవనజ్యోతి

కల్వర్టు దారి.. జారితే ఆసుపత్రే మరి

నరసింహాపురం పంచాయతీ అయ్యవారికండ్రిగ గ్రామంలోని ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలో 40 కుటుంబాల వారు ఇళ్లు చేరుకోవడానికి కట్టిన కల్వర్టు ప్రమాదకరంగా ఉంది. ప్రయాణించేటప్పుడు ఎక్కడ పడిపోతామో అన్న భయంతో కల్వర్టుపై వెళుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కల్వర్టుపై ఇరుపక్కలు కంచెలు ఏర్పాటు చేయాలని, నడిచి వెళ్లేందుకు వీలుగా కల్వర్టును మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, పాలసముద్రం

అసంపూర్తిగా నాడు-నేడు పనులు

గత ప్రభుత్వంలో నాడు-నేడు అభివృద్ధి పనులలో నిధులు దుర్వినియోగం చేశారని సమగ్ర విచారణ చేపట్టాలని శ్రీహరిపురం గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. శ్రీహరిపురంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో అభివృద్ధి పనులకు రూ.1.33 కోట్లు మంజూరు కాగా.. పూర్తి స్థాయిలో నిధులు ఖర్చు చేయకుండా పనులను అప్పటి అధికారులు, ప్రధానోపాధ్యాయులు అసంపూర్తిగా వదిలేశారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. -న్యూస్‌టుడే, విజయపురం

చురుగ్గా అన్న క్యాంటీన్ నిర్మాణం

జీడీనెల్లూరులో అన్న క్యాంటీన్ భవన నిర్మాణం చురుగ్గా సాగుతోంది. భవన నిర్మాణానికి రూ.40లక్షల నిధులను ప్రభుత్వం కేటాయించింది. దీంతో ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా నియోజకవర్గ కేంద్రమైన జీడీనెల్లూరులో అన్న క్యాంటీన్ భవనాన్ని నిర్మించాలని ఎమ్మెల్యే థామస్ నిర్ణయించారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ భవనం పక్కనే భవన నిర్మాణానికి మండల అధికారులు కేటాయించగా, జనవరిలో ఎమ్మెల్యే థామస్ శంకుస్థాపన చేశారు. రెండు నెలల్లో పూర్తికానుంది. -న్యూస్‌టుడే, గంగాధరనెల్లూరు

పెనుమూరులో మోస్తరు వర్షం

పెనుమూరు, న్యూస్‌టుడే: పెనుమూరు పరిసర ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం ఉన్నట్టుండి ఓ మోస్తరు వర్షం కురిసింది. వేసవి సమీపిస్తున్న సమయంలో ఇలా వర్షం రావడం సంతోషంగా ఉందని ప్రజలు అభిప్రాయపడ్డారు. కాగా అకాల వర్షం కారణంగా మామిడి పూత దెబ్బతినే ప్రమాదం ఉందని మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఉపాధిహామీ పథకం బిల్లు చెల్లించండి

ఐరాల: ఉపాధి హామీ పథకం పనులకు మార్చి 15వ తేదీ లోపు మెటీరియల్ బిల్లులు పెట్టి చెల్లించాలని అదనపు పీడీ మల్లికార్జున తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో సమీక్షించారు. ఏపీడీ శ్రీనివాసులు, ఎంపీడీవో చంద్రశేఖర్‌రెడ్డి, ఇన్‌ఛార్జి ఏపీవో జ్యోతి పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

[illegible]

షెడ్యూల్

[illegible]

ఆగిలి ఆనంద్‌కుమార్, ఎం.యస్.సి., ఎం.ఏ., బి.యల్., అడ్వకేట్, ఇంటి నెం: II-120/4, పూలవానిగుంట, రేణిగుంట రోడ్డు, తిరుపతి-517507, సెల్ నెం: 9866509592.

వేడుకగా విగ్రహ ప్రతిష్ఠాపన

శ్రీవేంకటేశ్వరస్వామి విగ్రహం

పెనుమూరు, న్యూస్‌టుడే: కె.ఎల్లంపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి విగ్రహ ప్రతిష్ఠాపన బుధవారం వేడుకగా జరిగింది. స్వామివారికి ఎదురుగా ఆయన వాహనమైన గరుత్మంతుని విగ్రహ ప్రతిష్ఠ, ఆలయ ముందుభాగంలో వినాయకుని విగ్రహం ప్రతిష్ఠించారు.

ప్రజా వినతులు సత్వరం పరిష్కరించాలి

పెనుమూరు, న్యూస్‌టుడే: ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్‌లో వచ్చే వినతులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. బుధవారం ఆయన స్థానిక తహసీల్దారు కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. తహసీల్దారు శ్రావణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడి ఎన్నిక

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: మండల నూతన పంచాయతీ కార్యదర్శుల సంఘ అధ్యక్షుడిగా శివయ్య, ప్రధానకార్యదర్శిగా కిరణ్‌కుమార్‌ని బుధవారం ఏకగ్రీవంగా గ్రేడ్-1 నుంచి గ్రేడ్-5 కార్యదర్శులు ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించిన ఎంపీడీవో మనోహర్‌గౌడ్ తెలిపారు. బుధవారం మండలపరిషత్ సమావేశమందిరంలో జరిగిన కార్యదర్శుల సమావేశంలో సంఘ ఉపాధ్యక్షులుగా కుమారాచారి, నిర్మల, కోశాధికారిగా రజని, ఈసీ సభ్యులుగా సింధు, సురేంద్రరెడ్డి, నాగప్రసాద్, చైతన్యకుమార్, అమల, శ్రీనాథ్, సుందరరాజనాయక్‌ని ఎన్నుకున్నట్లు వివరించారు.

డైయింగ్ యూనిట్లపై చర్యలు తీసుకోవాలి

నగరి, న్యూస్‌టుడే: నగరిలో రసాయనాల రంగునీటి వ్యర్థాలతో కలుషితం చేస్తున్న డైయింగ్ యూనిట్లపై చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. నగరి మున్సిపల్ కమిషనర్‌కు బుధవారం సీపీఐ నాయకులు వినతిపత్రం అందించారు. త్వరలో అన్నింటిపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ బాలాజీ నాయక్ అన్నారు. సీపీఐ పట్టణ కార్యదర్శి వేలన్, బాషా, శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి విజయ్‌కుమార్ తదితరులున్నారు.

మయూర వాహనంపై శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి

పుత్తూరు, న్యూస్‌టుడే: శ్రీవల్లీదేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వస్వామి బుధవారం రాత్రి మయూర వాహనంపై పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు అభయప్రదానం చేశారు. ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయంలో ఉదయం స్వామికి అభిషేకం, అర్చన నిర్వహించారు.

రైతులకు ప్రభుత్వం భరోసా

పుత్తూరు, న్యూస్‌టుడే: ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు కూటమి ప్రభుత్వం భరోసా కల్పిస్తున్నట్లు పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య పేర్కొన్నారు. పుత్తూరు మండలం పరమేశ్వరమంగళంలోని రైతు సేవా కేంద్రంలో మామిడి రైతులకు రాయితీపై మామిడి కవర్లు అందజేశారు. ఉద్యానశాఖ అధికారిణి వెంకటసౌజన్య, మండల తెదేపా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బాలాజీ, హేమంత్, మాజీ సర్పంచి జయకర్, తెదేపా నాయకులు సుధాకర్‌నాయుడు, గజపతి, మునేంద్ర, రైతులు పాల్గొన్నారు.

అవధానం తెలుగుకు మాత్రమే ప్రత్యేకం

వెదురుకుప్పం: భాషా సాహిత్యంలో ఎంతో ప్రశస్తి పొందిన అవధాన ప్రక్రియ తెలుగు భాషకు మాత్రమే ప్రత్యేకమని ప్రముఖ అవధానకర్త మల్లెల నాగరాజు పేర్కొన్నారు. బుధవారం వెదురుకుప్పం ఉన్నత పాఠశాల వేదికగా చిత్తూరుకు చెందిన హరివిల్లు లలిత కళా వేదిక సౌజన్యంతో సాహితీ ప్రియుల కోరిక మేరకు భాషా పండితులు అష్టావధానం నిర్వహించారు. అవధానుల మధ్య చోటు చేసుకున్న సాహిత్య పరమైన ప్రశ్నోత్తరాల ప్రక్రియ ఆద్యంతం అలరించింది. ప్రధానోపాధ్యాయుడు శివశంకరయ్య, హరివిల్లు వ్యవస్థాపకుడు, సంధానకర్త బురుజు మునస్వామి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అన్నపూర్ణశారద, పృచ్ఛకులు, భాషాభిమానులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవధానిని సత్కరిస్తున్న పండితులు, భాషాభిమానులు

విద్యార్థులకు ప్రోత్సాహకం అభినందనీయం

విద్యార్థులకు బహుమతులు అందజేసిన పురపాలక ఛైర్మన్, లయన్స్ క్లబ్ సభ్యులు

నగరి, న్యూస్‌టుడే: నగరి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రోత్సాహకం అందించడం అభినందనీయమని మున్సిపల్ ఛైర్మన్ నీలమేఘం పేర్కొన్నారు. చింతలపట్టడ ఎంఎస్‌ఎంఎన్ జడ్పీ ఉన్నతపాఠశాల వార్షికోత్సవంకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి జ్ఞాపికలు, బహుమతులు అందించారు. విశ్రాంత డీవైఈవో హెచ్.ప్రభాకరరాజు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు గజేంద్ర, ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి, కొత్త ఆరూరు ప్రధానోపాధ్యాయుడు జాన్, లయన్స్‌క్లబ్ డైరక్టర్ దాత ఆర్.ఎన్.దేవన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ఎస్పీ పర్యటన

పాలసముద్రం: క్రిష్ణజిమ్మాపురం పంచాయతీ ఎస్ఆర్ కండ్రిగ జడ్పీఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించనున్న ధైర్య-స్పర్శ కార్యక్రమానికి ఎస్పీ తుషార్‌డూడి హాజరుకానున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

తారు రోడ్డు నిర్మించండి

పుత్తూరు, న్యూస్‌టుడే: గూళూరు దళితవాడకు తారురోడ్డు నిర్మించాలని దళిత, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నందయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం గ్రామస్థులతో కలిసి నిరసన తెలియజేశారు.

ఆగని ఏనుగుల దాడులు

గుడిపాల, న్యూస్‌టుడే: పానాటూరు, అనుపు పరిసరాల్లో బుధవారం రాత్రి మామిడి తోటలకు వేసి ముళ్లకంచెలను ఏనుగులు విరిచేశాయి. కొబ్బరి, మామిడి చెట్లను ధ్వంసం చేశాయి. అనుపు వద్ద ఓ పాడి ఆవును చంపివేసినట్లు గ్రామస్థులు చెబుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: చిత్తూరు-పుత్తూరు ప్రధాన మార్గంలో మోతరంగనపల్లె సమీపంలో బుధవారం రాత్రి అదుపుతప్పి ద్విచక్రవాహనం సూచికబోర్డును ఢీకొనడంతో ముగ్గురు యువకులకు గాయాలయ్యాయి. తవణంపల్లె మండలం తొడతర గ్రామానికి చెందిన త్రిలోక్, భానుప్రకాష్, మనోజ్‌లు గాయపడ్డారు. జీడీనెల్లూరు సీఐ ప్రసాద్ కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నారు.

ఇద్దరు మహిళలపై దాడికి యత్నం

కార్వేటినగరం, న్యూస్‌టుడే: పొన్నగల్లు గ్రామానికి చెందిన జయసుధ, చందన తమిళనాడులోని ఓ ప్రైవేటు దుకాణంలో పనిచేసి ద్విచక్రవాహనంపై ఇంటికి వస్తుండగా.. ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు దాడికి పాల్పడి, బంగారు గొలుసు చోరీకి యత్నం చేశారు. బాధితులు కార్వేటినగరం పోలీసు స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తేజస్విని తెలిపారు.

In the Court of the junior Civil Judge (Junior Division), Puttur
E.P.NO.78/2022 / O.S.No.32/2021
Between: **P.Nagoor Naidu** ... DHR
And: **1) V.A.Masthani (Died),**
2) V.A.Vahabuddin,3) V.A.Taasieem ..JDRS

SALE PROCLAMATION BY PUBLICATION

ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు తెలియజేయడం ఏమనగా పై డిక్రీ బాపత్తుకు గాను వసూలు నిమిత్తం ఈ క్రింద కనిన షెడ్యూలు దాఖలా ఆస్తిని పుత్తూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో 24.03.2026 ఉదయం 10.30 గం.లకు వేలం జరుగును.ఆసక్తికలవారు వేలంలో పాల్గొనవచ్చును. ఇది కోర్టువారి ఉత్తర్వులు.

SCHEDULE

Chittor District Now Tirupati District - Sri Balaji Registration District, Puttur sub Distict Puttur Mandal and Municipality No.30, Puttur Town, Puttur Grama Kantam survey No. 191-2A, Karvetinagaram Road on the Southern Side Old 26th Ward, New D.No.15-71, and 15-72 A.C.C. roofed shop bounded on the **EAST:** House of K.S. Surendra Babu, **West:** house of Podili Gangula Setty and others, **North:** Karvetinagaram Road. **South:** House of Prabhavathi.In between this East-West : 18 feet or 5.49 mtrs, North-South: 17feet or 5.815 mtrs. Admeasuring 306 Sq. feet or 34 Sq. yards of vacant site fully and In that totally to an extent of 306 Sq.feet constructed Acc roofed shop rooms 2 (Two) with Shutter, wiring, Flooring, Electric meter, current Service No:5031, 1745 etc..**DHR Value :- 5,00,000/- Amin Value : 20,00,000/- SRO Value :- 7,78,000/-**

Sri. N. MANOHAR, M.A.BL.
Sri. N. NADHAMUNI, L.L.M.
ADVOCATES, PUTTUR.

తల్లీదండ్రి అన్నీ తామై

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: అందరిలా ఆనందంగా జీవించాలని కోరుకుంటూ అత్తగారింట్లో అడుగుపెట్టారు. భర్తతోపాటు కుటుంబ, ఇంటిపనులు చేస్తూ పిల్లలతో సంతోషంగా ఉన్నారు. అయితే వారిని విధి వెక్కిరించింది. భర్త ఆకస్మికంగా మృతిచెందారు. భర్తకు ప్రభుత్వ ఉద్యోగం లేకపోవడంతోపాటు మధ్య తరగతి కన్నా దిగువనే ఉండటంతో జీవనం,

పిల్లల భవిష్యత్తు కోసం కృషి

పిల్లల పోషణ కష్టంగా మారింది. అయినా వెన్నుచూపక ధైర్యంగా స్వయం ఉపాధి మార్గాలు చేపట్టారు. పిల్లలను చక్కగా పెంచుతూ వారిని ఉన్నత చదువులు చదివిస్తూ.. తండ్రి లేని లోటు తీరుస్తూ..ఆదర్శవంతమైన తల్లులుగా నిలుస్తున్నారు.

టైలరింగ్‌తో మాధవి



మండలంలోని నందనూరుకు చెందిన మధుసూదన్‌రెడ్డి భార్య **మాధవి**కి ఇద్దరు ఆడపిల్లలు. భర్త అకాల మరణంతో వెరవక టైలరింగ్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకొంది. సాయినాథ్ డ్వాక్రా సంఘంలో చేరి పొదుపు పథకంలో భాగస్వామ్యులై.. బ్యాంకు ద్వారా రుణం పొందింది. టైలరింగ్ కేంద్రాన్ని జీడీనెల్లూరులో నెలకొల్పింది. రోజువారీ సంపాదనతో తన ఇద్దరు ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించి..వివాహాలు చేసింది.

శీతల పానీయాల దుకాణంతో

వేల్కూరుకు చెందిన సుబ్రహ్మణ్యంరెడ్డి, భార్య కుమారికి కుమార్తె సంతానం. భర్త అకాల మృతితో ఒక్కతే ఇదివరకే కుటుంబం చేస్తున్న పశుపోషణ కష్టంగా మారింది. డ్వాక్రా సంఘం ద్వారా రుణం పొందింది కుమారి. జీడీనెల్లూరులో చల్లని పానీయాల దుకాణం నెలకొల్పి రోజువారీ సంపాదనతో కుమార్తెను చక్కగా చదివించి.. వివాహం చేసింది.

పిల్లలను బాగా చదివించి

ఎగవూరుకు చెందిన శంకర్ భార్య **భాగ్య**కు ఇద్దరు కుమారులు. టీదుకాణం నిర్వహిస్తున్న భర్త శంకర్ గుండెపోటుతో ఆకస్మిక మృతితో అనుభవం లేకపోయినా ధైర్యంగా భర్త దుకాణం నిర్వహిస్తున్న గదిలో హోటల్ నిర్వహిస్తూ..తన ఇద్దరు కుమారులను ఉన్నత చదువులు చదివించింది. భర్తలేని లోటు పిల్లలకు తెలియకుండా పెంచి పెద్దచేసింది.

హోటల్ నిర్వహిస్తూ బుజ్జి



దిగవూరుకు చెందిన సుధాకర్ రెడ్డి భార్య **బుజ్జి**కి కుమారుడు, కుమార్తె. రోడ్డు ప్రమాదంలో భర్త ఆకస్మిక మృతితో జీవితం అంధకారమైంది. డ్వాక్రా సంఘం ద్వారా రుణం పొంది..జీడీనెల్లూరులో హోటల్ నెలకొల్పింది. రోజూ వేకువజాము నుంచి కష్టపడుతూ హోటల్‌ని అంచెలంచెలుగా అభివృద్ధి చేసుకుంటూ..మరో నలుగురికి ఉపాధిని ఇస్తోంది. ఇద్దరు పిల్లలను ఉన్నత చదువులు చదివించి..కుమార్తెకు వివాహం చేసి.. కుమారుడిని ప్రైవేటు ఉద్యోగంలో చేర్పించింది.

రహదారి నిబంధనలు పాటించకుంటే జరిమానా

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: రహదారి నిబంధనలు పాటించని వాహనదారులకు జరిమానా విధించినట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు. బంగారుపాళ్యంలో బుధవారం సాయంత్రం వాహనాల తనిఖీ చేయగా మద్యం సేవించి వాహనం నడుపుతున్న ముగ్గురికి రూ.30వేలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న 12 మందికి రూ.12 వేలు జరిమానా విధించినట్లు సీఐ వివరించారు.

పల్లెలను పరిశుభ్రంగా ఉంచాలి

తవణంపల్లె, న్యూస్‌టుడే: పల్లెలను పరిశుభ్రంగా ఉంచాలని డీఎల్‌పీవో, డీఎల్‌డీవో రవికుమార్ కోరారు. పల్లెల్లో చెత్త సేకరణ విధానాన్ని బుధవారం ఉదయం దిగువమాఘం, పల్లెచెరువు గ్రామాల్లో ఆయన పరిశీలించారు. చెత్త సేకరించే విధానం, హరితరాయబారుల వేతనాల గురించి ఆరా తీశారు. డిప్యూటీ ఎంపీడీవో రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చెత్త సేకరణ విధానాన్ని పరిశీలిస్తున్న డీఎల్‌పీవో రవికుమార్

ఎన్నికల ప్రకటన

చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగుల సహకార పరపతి సంఘము లి., చిత్తూరు యొక్క పాలక వర్గ సభ్యుల ఎన్నికలను 08-03-2026వ తేదీన నిర్వహించుటకుగాను శ్రీ జి.ప్రసాద్, సహాయ రిజిస్ట్రారు, ఉప విభాగ సహకార అధికారి వారి కార్యాలయము, చిత్తూరు వారిని ఎన్నికల అధికారిగా నియమిస్తూ మరియు ఎన్నికల షెడ్యూల్‌ను చిత్తూరు జిల్లా కలెక్టరు / ఎన్నికల అధారిటీ వారు దొంతి సంఖ్య 821/2025.పి2, తేది. 13-02-2026 నందు ఉత్తర్వులు జారీచేసియున్నారు.

కావున చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగుల సహకార పరపతి సంఘము లి., చిత్తూరు యొక్క పాలక వర్గ సభ్యుల ఎన్నికలు రహస్య ఓటింగ్ పద్ధతిన మొత్తం 9 మంది పాలక వర్గ సభ్యుల ఎన్నికల ప్రక్రియ వివరములను ఈ క్రింది పట్టిక నందు తెలియజేయడమైనది. మరియు సదరు సంఘము నందు అర్హత కలిగిన ఓటర్లు 177 మంది కలరు.

	నామినేషన్ల స్వీకరణ
02-03-2026	ఉదయము 10-00 గంటల నుండి సాయంత్రం 4-00 వరకు
	నామినేషన్ల పరిశీలన
03-03-2026	ఉదయము 10-00 గంటల నుండి పరిశీలన పూర్తి అగు వరకు
03-03-2026	పరిశీలన అనంతరం సక్రమముగా ఉన్న నామినేషన్ల జాబితా ప్రచురణ
	నామినేషన్ల ఉపసంహరణ
04-03-2026	ఉదయము 10-00 గంటల నుండి సాయంత్రం 5-00 వరకు
	పోటీలో నిలిచిన అభ్యర్థుల జాబితా ప్రచురణ
04-03-2026	సాయంత్రం 5-00 గంటల తరువాత
	పోలింగ్
08-03-2026	ఉదయము 7-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 వరకు పోలింగ్ కేంద్రం (చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి., చిత్తూరు ప్రధాన కార్యాలయము)
	ఓట్ల లెక్కింపు మరియు గెలిచిన అభ్యర్థుల జాబితా ప్రచురణ
08-03-2026	మధ్యాహ్నం 3-00 గంటల నుండి ఓట్ల లెక్కింపు ముగియు వరకు (చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి., చిత్తూరు ప్రధాన కార్యాలయము)
	పాలక వర్గ సభ్యుల (Office bearers) ఎన్నిక
	ఎన్నికల ఫలితాలు ప్రకటించిన మరుసటి రోజు (చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి., చిత్తూరు ప్రధాన కార్యాలయము)

Election Officer, The Chittoor Dist.
Co-op. Central Bank Employees Co-op. Society. No: U472. Chittoor.

నలగుండ్రాయస్వామి బ్రహ్మోత్సవాలు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: కదసనత్తం నలగుండ్రాయస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో బుధవారం సింహ వాహనంపై స్వామివారు విహరించారు. ఉదయం అర్చకులు స్వామివారికి సుప్రభాతసేవ, కలశారాధన, పంచామృతాభిషేకం, పుష్పాలంకరణతో పూజలు జరిపారు. రాత్రి ఉత్సవమూర్తులను సుందరంగా అలంకరించి సింహ వాహనంపై వాయిద్యాలతో గ్రామ వీధుల్లో ఊరేగించారు. నిర్వాహకులు భక్తులకు ప్రసాదాలు వితరణ చేశారు.

ప్రత్యేక అలంకరణలో నలగుండ్రాయస్వామి

పలమనేరు

•పలమనేరు • కుప్పం

ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: గుడుపల్లె మండలం అగరం క్రాస్ వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో ఐదో తరగతితో పాటు, 6, 7, 8 తరగతుల బ్యాక్ లాగ్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సరోజ ఓ ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ నాలుగో తేదీ నుంచి ఆన్‌లైన్‌లో, నేరుగా పాఠశాలలో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

డీడీవోగా విజయలక్ష్మి

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: కుప్పం డివిజన్ అభివృద్ధి అధికారి (డీడీవో)గా కె.విజయలక్ష్మిని నియమిస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశి భూషణ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. కర్నూలు డీబ్ల్యూపీఎంలో ఏవోగా పని చేస్తున్న ఈమెను కుప్పం డీడీవోగా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఉపాధి పనుల్లో అక్రమాలు

చనిపోయిన మొక్కలకూ బిల్లులు చెల్లింపు

సమావేశంలో మాట్లాడుతున్న డ్వామా పీడీ రవికుమార్

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనుల్లో ఎన్నో అక్రమాలు వెలుగు చూశాయి. సామాజిక తనిఖీ బహిరంగ సమావేశంలో బృందం నివేదించిన విషయాలను చూసి డ్వామా పీడీ రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మస్టర్లలో సంతకాలు లేకుండా బిల్లులు చేయడం.. అడగంగా బినామీ పేర్లు నమోదు చేయడం.. చేసిన పనికి మించి బిల్లులు చెల్లింపు.. పని ప్రదేశాల్లో సమాచార పలకాలు ఏర్పాటు చేయకపోవడం.. రైతుల పొలాల్లో చనిపోయిన మొక్కలకు బిల్లులు ఇవ్వడం.. సరిహద్దు కందకాలు, నీటికుంటలను పూడ్చేయడం వంటి అక్రమాలు వెలుగు చూశాయి. ఉపాధి పనుల్లో పారదర్శకత కోసం జియోట్యాగ్ ఫొటోలు ఐత చేయాలని అధికారుల ఆదేశాలను సిబ్బంది విస్మరించారు. సిబ్బంది పనితీరులో మార్పు రాకుంటే క్రమశిక్షణ చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉపేంద్ర, వీపీఎస్ ఛైర్మన్ నాగరాజునాయుడు, ఏపీవో హరినాథ్, ఏత రఘునాథ్ పాల్గొన్నారు.

పనుల్లో రూ.1.78 లక్షల అవినీతి

2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు మండల పరిధిలో ఉపాధిహామీ, పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా శాఖ ద్వారా 1400 పనులకు రూ.12.81 కోట్లు ఖర్చు చేశారు. కూలీలకు రూ.8.04 కోట్లు, నిర్మాణ సామగ్రికి రూ.4.76 కోట్ల నిధులు వెచ్చించారు. ఈ నిధుల వినియోగంపై నిర్వహించిన తనిఖీలో ఎన్నో అక్రమాలు జరిగినట్లు బృందం తేల్చింది. పలుచోట్ల క్షేత్ర సహాయకులు పారదర్శకంగా ఉపాధి పనులు కల్పించలేదని, అక్రమాలకు పాల్పడ్డారని స్పష్టమైంది. అక్రమాలకు పాల్పడిన సిబ్బంది నుంచి రూ.1,30,231 రికవరీ, రూ.47,891 జరిమానా విధించారు.

పాఠశాల ప్రవేశ గోడప్రతుల ఆవిష్కరణ

గోడ ప్రతులు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్, ప్రిన్సిపల్ సత్యసుప్రజ

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: కమ్మనపల్లె గురుకుల బాలికల పాఠశాలలో బుధవారం ప్రవేశ గోడ పత్రికలను కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఐదో తరగతిలో ప్రవేశానికి మార్చి 31లోపు విద్యార్థినులు దరఖాస్తు చేసుకునేలా ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలో రూ.7.5 లక్షలతో ఆధునికీకరించిన భోజనశాలను ప్రారంభించారు. విద్యాబోధన, సదుపాయాల కల్పన గురించి విద్యార్థినులతో చర్చించారు. దాతల సహకారంతో నిర్మిస్తున్న డార్మెటరీ భవన నిర్మాణాన్ని పరిశీలించారు. ప్రిన్సిపల్ సత్యసుప్రజ, పాఠశాల కమిటీ ఛైర్మన్ మధుసూదన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వసతులలేమితో సంతలో చింత

పలమనేరు వారపు సంతలో ఆగిన నిర్మాణాలు

పలమనేరు, న్యూస్‌టుడే: ఆదాయం మీద మాత్రమే అధికారులు దృష్టి సారిస్తున్నారు. ప్రజలకు కల్పించాల్సిన కనీస వసతుల విషయంలో మాత్రం స్పందించడం లేదు. పలమనేరు పురపాలికలో వారపు సంత పరిస్థితి ఇది. అధికారులు ఏటా వారపు సంత కోసం వేలం నిర్వహిస్తున్నారు. పురపాలికకు వేలం ద్వారా పెద్దయెత్తున ఆదాయం సమకూరుతున్నా.. అయితే ఇక్కడ మౌలిక వసతులు కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

ఆదాయం వచ్చినా

సంతకు వచ్చే ప్రజలు, పశువు విక్రయించుకోడానికి వచ్చే రైతులు, వ్యాపారులు ఇక్కడ వసతులు లేక ఇబ్బంది పడుతున్నారు. ఏటా రూ.30 లక్షల వరకు వారపు, దినసరి మార్కెట్ల ద్వారా ఆదాయం అందుతోంది. ఈ ఆదాయంలో కొంత అభివృద్ధికి ఖర్చు చేయాలని స్థానికులు అంటున్నారు.

వర్షమొస్తే తప్పని ఇబ్బందులు

సమస్యలు ఏమిటంటే

గ్రామీణ ప్రాంతాల ప్రజలు ప్రతి శుక్రవారం సంతకు వచ్చి తమకు అవసరమైన సరకులు కొనుగోలు చేస్తుంటారు. అయితే ఇక్కడ నిల్చోవడానికి కనీసం నీడ కూడా లేదు. సంతకు వచ్చే రైతులు ఎండకు ఎండి, వానకు తడవాల్సిందే. వర్షాకాలం వస్తే నేలమొత్తం చిత్తడిగా ఉంటుంది. ప్రజలు రావడానికి కూడా భయపడుతుంటారు.

నిర్మిస్తున్నామని చెప్పినా

ప్రస్తుతం ఉన్న ప్లాట్‌ఫాంల మీద షెడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు గతంలో అధికారులు ప్రకటించారు. అయితే గత ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో పనులు ఆపేశారు. నేడు అధికారులు ఆ ఊసే ఎత్తట్లేదు.

ఎక్కడపడితే అక్కడ..

దినసరి మార్కెట్ విషయంలో ప్రత్యేకంగా ఒక ప్రదేశం లేదు. రోడ్డుమీద ఎక్కడ పడితే అక్కడ దుకాణాలను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. రోడ్డుమీద దుకాణాలు ఉండటంతో పాదచారులు కూడా ఇబ్బంది పడుతున్నారు. దినసరి మార్కెట్ ద్వారా ఆదాయం వస్తున్నా.. వ్యాపారులకు ప్రత్యేక ప్రదేశాన్ని కేటాయించడంలేదు. దీంతో వారు రోడ్డుమీదే దుకాణాలను ఏర్పాటు చేసుకుంటున్నారు.

అధికారి ఏమన్నారంటే

మార్కెట్లో వసతులు కల్పించడానికి చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఎర్రిస్వామిరెడ్డి తెలిపారు. వ్యాపారులు కూడా సహకరించి సమస్యను తొందరగా పరిష్కరించవచ్చని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: కుప్పం పట్టణంలోని గుడుపల్లె కూడలి ప్రమాదకరంగా ఉంది. లింక్ రోడ్డు నుంచి వచ్చే వాహనాలను గుర్తించలేక ప్రమాదాలు జరుగుతున్నాయి. **- కిషోర్, స్థానికుడు**

సమాధానం: కూడలిలో బారికేడ్లను ఏర్పాటు చేయించి, ప్రమాద నివారణ చర్యలు తీసుకుంటాం. **- శంకరయ్య, అర్బన్ సీఐ, కుప్పం**

సంపద కేంద్రం వద్ద చెత్త శుభ్రం

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తూరు పంచాయతీ కేంద్రంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం ఎదుట పారిశుద్ధ్య కార్మికులు శుభ్రం చేశారు. ఈనెల 24న 'చెత్త సంపద తయారీ ఎక్కడ?' అన్న శీర్షికన 'ఈనాడు'లో ఫొటో కథనం ప్రచురితమైంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకున్నారు.

స్పందనకు వందనం

వంతెన నిర్మాణ పనులు ప్రారంభం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: చెన్నై-బెంగళూరు ఎక్స్‌ప్రెస్ హైవే రహదారిలో గోపాలపురం వద్ద ఆగిన వంతెన నిర్మాణ పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. 'ఈనాడు'లో ఈ నెల 25న 'పూర్తికాని వంతెనతో ప్రజల అగచాట్లు' శీర్షికన వార్త ప్రచురించడంతో అధికారులు స్పందించారు. నిర్మాణ పనులు వేగవంతం చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని గుత్తేదారుని ఆదేశించారు. దీంతో వంతెనకు ఇరువైపులా మట్టి పరిచి జేసీబీతో చదును చేయించారు.

హంద్రీ-నీవా జలాలు చెరువుల్లో నింపాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

పలమనేరు, న్యూస్‌టుడే: నియోజకవర్గ పరిధిలోని చెరువులను హంద్రీ-నీవా కాలువ ద్వారా కృష్ణా జలాలను అనుసంధానం చేయాలని అసెంబ్లీలో బుధవారం ఎమ్మెల్యే అమరనాథరెడ్డి ప్రస్తావించారు. కరవు ప్రాంతమైన పలమనేరు, కుప్పానికి కృష్ణా జలాలను తీసుకురావడం ఎంతో సంతోషకరమని చెప్పారు. వచ్చే పంటకాలానికైనా కాలువలో గేట్లు అమర్చి చెరువులకు నీరు నింపడానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

పనులు ప్రారంభిస్తున్న పీకేఎం ఉడా ఛైర్మన్ సురేశ్‌బాబు, నాయకులు

రామకుప్పం, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని పీకేఎం ఉడా ఛైర్మన్ డా.సురేశ్‌బాబు, గ్రంథాలయ శాఖ రాష్ట్ర డైరెక్టర్ మునస్వామి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని పల్లిఅనుపల్లె నుంచి పంద్యాలమడుగు గ్రామానికి నూతన బీటీ రహదారి పనులను ప్రారంభించారు. సీసీరోడ్లు, తాగునీటి సౌకర్యాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని వారు పేర్కొన్నారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద స్వచ్ఛరథం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు వెంకటరమణ, మాజీ అధ్యక్షుడు ఆనందరెడ్డి, ప్రధానకార్యదర్శి కామరాజనాయక్, రెస్కో డైరెక్టర్ మనోహర్, మాజీ సర్పంచులు గంట్లప్పగౌడు, రామమూర్తి నాయకులు ఆదిల్‌బాషా, భాస్కర్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో కేఈసీ విద్యార్థి ప్రతిభ..

అవార్డు అందుకుంటున్న కుప్పం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి భువనేశ్వరన్..

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: చెన్నైలోని ఐఐటీఎం రీసెర్చ్ పార్కులో నిర్వహించిన డి కాటలిస్ట్-26-ఇన్నోవేటివ్ ప్రాజెక్టు పోటీల్లో కుప్పం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి భువనేశ్వరన్ ప్రతిభ కనబరిచినట్లు బీసీఎన్ విద్యా సంస్థల అధినేత డా.బీసీ నాగరాజ్ తెలిపారు. విద్యార్థిని కేఈసీ వైస్ ఛైర్మన్ సునీల్ రాజ్, ప్రిన్సిపల్ డా.సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపల్ భాస్కరన్, విభాగాధిపతి డా.లోగేష్, అధ్యాపకులు, అభినందించారు.

పోలవరం ప్రాజెక్టును సందర్శించిన తెదేపా నేతలు

శాంతిపురం: గోదావరి నదిపై నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టును శాంతిపురం మండల తెదేపా నేతలు బుధవారం సందర్శించారు. ప్రాజెక్టు వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఈ ప్రాజెక్టు సాకారం అయితే రాయలసీమ జిల్లాలు సస్యశ్యామలం అవుతాయన్నారు. మండల తెదేపా అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, నాయకులు మణి, రాజేంద్ర, నాగరాజు, గిరిధర్, లోకేశ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ముందు చూపులేక.. నీట మునిగింది

పెద్దపంజాణి మండలం శంకర్రాయలపేట చెరువులో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం నీటిలో మునిగిపోయింది. దీన్ని ముందుచూపుతో నిర్మించకపోవడంతో ఇలా నీట మునిగిందని స్థానికులు అంటున్నారు. దీంతో ప్రభుత్వ నిధులు వృథా అయ్యాయి. అధికారులు దీన్ని పరిశీలించి మరోచోట కేంద్రం నిర్మించాల్సిన అవసరం ఉంది.

- న్యూస్‌టుడే, పెద్దపంజాణి

దారి చూపే అక్షరమేది?

కర్ణాటక సరిహద్దు నుంచి గుడుపల్లె మండలం పొగురుపల్లె సమీపంలోని ఇండస్ట్రియల్ పార్కు మీదుగా గుడుపల్లె, కుప్పం వచ్చేందుకు ఏర్పాటు చేసిన కిలో మీటరు బోర్డులో అక్షరాలు కనిపించడం లేదు. దీంతో కర్ణాటక నుంచి కుప్పం ప్రాంతానికి వచ్చే కొత్తవారు దారి తెలియక ఇబ్బందులు పడాల్సి వస్తోంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం (గుడుపల్లె)

ప్రహరీ నిర్మాణం ఎప్పుడో మరి!

కుప్పం పురపాలిక పరిధి తంబిగానిపల్లె ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహిస్తున్నారు. రోడ్డు పక్కనే ఉన్న పాఠశాలకు ప్రహరీ నిర్మించేందుకు చర్యలు చేపట్టారు. అయితే పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. నిర్మాణ ప్రాంతంలో కమ్మీలు ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. అధికారులు స్పందించి నిర్మాణం పూర్తయ్యేలా చూడాల్సి ఉంది.

- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

అలంకారప్రాయంగా పశువుల నీటితొట్టె

బైరెడ్డిపల్లె మండలంలోని ఎర్రకదిరేపల్లెలో పల్లెపండగ కార్యక్రమం ద్వారా ఉపాధి నిధులతో నిర్మించిన పశువుల నీటితొట్టె అలంకారప్రాయంగా దర్శనమిస్తోంది. అధికారులు తొట్టెకు నీటి సరఫరా చేయకుండా వదిలేశారు. వేసవికి ముందే ఎండల తీవ్రత ఎక్కువైంది. నీరు లేకపోవడంతో గోడలకు పగుళ్లు ఏర్పడే అవకాశం ఉంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, బైరెడ్డిపల్లె**

పిరమిడ్ లీగ్ పోటీల్లో పలమనేరు క్రీడాకారుడి ప్రతిభ

ఇండియన్ క్రికెటర్ నితీష్‌కుమార్‌రెడ్డితో క్రీడాకారుడు అవినాష్

పలమనేరు, న్యూస్‌టుడే: వైజాగ్‌లో బుధవారం జరిగిన వైజాగ్ పిరమిడ్ లీగ్ పోటీల్లో పలమనేరు బాయ్స్ ఆఫ్ అకాడమీ క్రీడాకారుడు అవినాష్ ప్రతిభ కనబరిచాడు. రంజీ ట్రోఫీ క్రీడాకారులతో కలసి ఈ పోటీల్లో అతడు పాల్గొన్నారు. వీరిని ఇండియన్ ప్లేయర్ నితీష్‌కుమార్‌రెడ్డి అభినందించారు.

సంజీవని సేవలు సద్వినియోగం చేసుకోవాలి

శాంతిపురం, న్యూస్‌టుడే: ప్రజల ఆరోగ్యం కోసం నూతనంగా సంజీవని కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు శాంతిపురం ఎంపీడీవో ప్రేమ్‌రాజ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని సొన్నెగానిపల్లె గ్రామంలో గ్రామసభ నిర్వహించి అవగాహన కల్పించారు. ప్రజల ఆరోగ్య రికార్డులను భద్రపరచడం, అవసరమైన సందర్భంలో చికిత్స అందిస్తామని తెలిపారు. ఈ సేవలు నియోజకవర్గంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కుప్పం ఏరియా ఆస్పత్రి, పీఈఎస్ వైద్యకళాశాలలో అందుబాటులో ఉంటాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఈశ్వరన్న, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, సర్పంచి పుష్ప, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీడీవో ప్రేమ్‌రాజ్‌కుమార్

బహుమతులు అందజేస్తున్న అధికారులు

అధిక పాల ఉత్పత్తితో ప్రగతిబాట

కల్లూరు, న్యూస్‌టుడే: అధిక పాల ఉత్పత్తిలో పాడిరైతులు అగ్రగామిగా నిలిచి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పీటీపీ ప్రాజెక్టు సమన్వయకర్త డాక్టర్ వాసు సూచించారు. బుధవారం మతుకువారిపల్లెలో పశుసంతతి పరిశీలన పథకంలో భాగంగా పేయదూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక పాల ఉత్పత్తి సాధించిన వారికి బహుమతులు అందజేశారు. సర్పంచి ప్రతాప్‌రెడ్డి, పశువైద్యాధికారులు ప్రదీప్, ఆదిత్యనాథ్, యోగానందరెడ్డి, పీటీపీ సూపర్‌వైజర్ నాగరాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ అన్నారు. బుధవారం ఉదయం రాయలపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులను తనిఖీ చేసి సూచనలు ఇచ్చారు. పరీక్షలంటే భయం వద్దని, ప్రశాంతంగా పేపరు చదివిన తర్వాత జవాబులు రాయాలని చెప్పారు. ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆరుతడి పంటలపై దృష్టిపెట్టండి

పుంగనూరు గ్రామీణం: వేసవి ఉష్ణోగ్రతలు అధికంగా పెరుగుతున్న దృష్ట్యా సాగు నీటి ఎద్దడి ఎదురయ్యే ప్రమాదం ఉండడంతో బోర్లు, బావుల కింద వరిసాగును తగ్గించాలని ఏడీఏ శివకుమార్ తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం ఉందని ముందు జాగ్రత్తగా బోర్ల కింద ఆరుతడి పంటలు సాగు చేయాలన్నారు, ఎలినో ప్రభావం వల్ల వర్షపాతం తక్కువగా ఉన్నందున రైతులు గుర్తించి నీటి వినియోగం తగ్గించాలన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

పలమనేరు, న్యూస్‌టుడే: తిరుపతి విశ్వం హైస్కూల్‌లో జరిగిన 2వ సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో పలమనేరు వీకేమార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు ప్రతిభ చూపారు. పలమనేరు నుంచి 71 మంది విద్యార్థులు పాల్గొని అందరూ పతకాలు సాధించినట్లు చెప్పారు. కాటా విభాగంలో 18 బంగారు, 23 రజత, 30 కాంస్య పతకాలు, కుమితే విభాగంలో 7 బంగారు, 7 రజత, 11 కాంస్య పతకాలు సాధించినట్లు అకాడమీ నిర్వాహకులు వివరించారు.

పతకాలు సాధించిన వీకేమార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు

తహసీల్దారు ప్రసన్నకుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్సీ కాలనీవాసులు

దారి సమస్య పరిష్కరించండి

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: స్థానిక ఎస్సీ కాలనీలో ఎంపీ నిధులతో నిర్మిస్తున్న కమ్యూనిటీ భవనానికి దారి సమస్య పరిష్కరించాలని కాలనీవాసులు బుధవారం తహసీల్దారుకు విన్నవించారు. కమ్యూనిటీ భవన స్థలానికి ఉత్తరం, దక్షిణం, తూర్పున దారి ఉందని తెలిపారు. కాలనీకి చెందిన ఓ వ్యక్తి దారిని ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. సమస్య పరిష్కరించి తమకు న్యాయం చేయాలని కోరారు. రెవిన్యూ రికార్డులను పరిశీలించి సమస్యకు పరిష్కారం చూపుతామని తహసీల్దారు ప్రసన్నకుమార్ పేర్కొన్నారు.

అంగన్‌వాడీల నిరసన

కార్యాలయం ఎదుట నిరసన చేస్తున్న అంగన్‌వాడీలు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట బుధవారం అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన దీక్ష చేపట్టారు. తమ న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. మూడు రోజులుగా దీక్ష చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు వెంకటరత్న, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

నాడు ఆదర్శం.. నేడు నిరుపయోగం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: స్వచ్ఛ భారత్ సాధించే దిశగా ప్రభుత్వాలు నిరంతరం కృషి చేస్తున్నాయి. అందులో భాగంగా కుప్పం ప్రాంతంలో ట్రై సైకిళ్లు, ఈ-ఆటోలు.. క్లాప్ ఆంధ్రలో మరో ఎనిమిది ఈ-ఆటోలను పంపిణీ చేశారు. అయితే ఆ వాహనాలు నేడు ఒకటొకటిగా మూలన చేరాయి.

డీకే పల్లి పార్కు వద్ద తుప్పుపడుతున్న చెత్త సేకరణ వాహనాలు

పాలన మార్పుతో

2019లో రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చింది. ఆ పాలకులు స్వచ్ఛ వాహనాల నిర్వహణ పట్టించుకోవడమే మానేశారు. గ్రామ పంచాయతీగా ఉన్న కుప్పంతో పాటు మరో ఏడు గ్రామ పంచాయతీలను కలిపి కుప్పంను పురపాలికగా మార్చారు. అప్పటికే స్వచ్ఛ వాహనాలు మూలన చేరి, ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ.. తుప్పు పట్టాయి.

అమ్మకానికి పంపి

అప్పట్లో కొందరు వైకాపా నాయకులు పురపాలిక కార్యాలయ ఆవరణలో మూలన పడిన వాహనాలను తూకం వేసి అమ్మేందుకు తరలించారు. విషయమై వార్తలు రావడం, సర్వత్రా విమర్శలు వెల్లువెత్తడంతో వాహనాలను తిరిగి కార్యాలయానికి చేర్చారు. అక్కడి నుంచి దళవాయి కొత్తపల్లె పార్కులోని చెట్టు కింద మూలన పడేశారు. అప్పటి నుంచి నేటి వరకు అవి ఎండలో తుప్పు పట్టి పాడైపోయాయి.

మూలన చేరిన వాహనాలు

గత వైకాపా పాలనలో చెత్తసేకరణకు ఎనిమిది ఈ-ఆటోలను ఇచ్చారు. ఇందులో ఒకటి పని చేయక పోవడంతో ఉన్న ఏడు వాహనాలతో చెత్తసేకరణ చేపట్టారు. నిర్వహణ లోపం కారణంగా మిగిలిన ఏడు వాహనాల్లో ఒకటి, రెండు మినహా అన్ని వాహనాలు ఎన్నికల సమయానికి మూలనచేరాయి.

బాగు చేయిస్తాం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ వాహనాలకు మరమ్మతులు చేయించి, ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరణ చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. అయితే మళ్లీ కొత్త వాహనాలను కుప్పం పురపాలికకు రావడంతో క్లాప్ వాహనాలు మూలన చేరాయి. ఇలా వాహనాలు మూలకు చేరుతూ.. ప్రజాధనం వృథా అవుతోందని పలువురు వాపోతున్నారు. విషయమై పురపాలిక కమిషనర్ శ్రీనివాసరావును వివరణ కోరగా, వాహనాలను బాగు చేయించి, వినియోగించనున్నట్లు చెప్పారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

రామకుప్పం: ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని ధార్మిక్ సేవా సమితి అధ్యక్షుడు మహేశ్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని విజిలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పీఈయస్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 52 మందికి పరీక్షలు నిర్వహించగా 18మంది శస్త్రచికిత్సకు ఎంపికైనట్లు తెలిపారు. పరీక్షలకు వచ్చిన రోగులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యురాలు శ్రుతి, విజిలాపురం వైద్యాధికారిణి పూజిత తదితరులు పాల్గొన్నారు.

సర్వే వేగవంతం చేయండి

పెద్దపంజాణి: యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పూర్తి వివరాలతో వేగవంతం చేయాలని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ అన్నారు. బుధవారం మండలంలోని నాగిరెడ్డిపల్లె, వీరప్పల్లె, రాయలపేట, కోగిలేరు పంచాయతీల్లో జరుగుతున్న సర్వేను పరిశీలించారు. 17,619 కుటుంబాలు ఉండగా 13,187కుటుంబాల సర్వే పూర్తయిందని, మిగిలినవి త్వరగా పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు.

కుక్కలు బాబోయ్..

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలిక పరిధిలో కుక్కలు అధికమయ్యాయి. ఏ వీధిలో చూసినా గుంపులుగా సంచరిస్తూ, ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి. తరచూ పిల్లలను కరుస్తున్నాయి. సెరికల్చర్ కార్యాలయ సమీపంలో ఓ పిల్లవాడిపై మూడు నెలల క్రితం దాడి చేసి ఒ కుక్క గాయపరిచింది. టీబీ రోడ్డులో ఆడుకుంటున్న పిల్లలపై దాడి చేసేందుకు ప్రయత్నించగా, గమనించిన స్థానికులు కుక్కలను తరిమికొట్టడంతో ప్రమాదం తప్పింది. ఈ సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ఇళ్ల నుంచి వీధుల్లోకి రావాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది.

గుండెపోటుతో బ్యాంకు ఉద్యోగి మృతి

విశ్వనాథ్

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలో బుధవారం బ్యాంకు ఉద్యోగి విశ్వనాథ్ (26) గుండెపోటుతో మృతి చెందారు. డీసీసీ బ్యాంకులో అసిస్టెంట్ మేనేజరుగా పనిచేస్తున్న ఇతను బుధవారం ఉదయం జిమ్‌కు వెళ్లి వెలుపలికు రాగానే వాంతులు చేసుకున్నారు. పక్కన దుకాణంలో కొబ్బరి బొండాం తాగి గుండెపోటుతో కుప్పకూలిపోయారు. స్థానికులు ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. జిమ్ వలనే అతడు మరణించాడని కుటుంబీకులు ఆందోళనకు దిగారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

ఐదుగురి జూదరుల అరెస్టు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: బైరెడ్డిపల్లె నుంచి నాగిరెడ్డిపల్లె గ్రామానికి వెళ్లే మార్గంలో జూదం ఆడుతున్న అయిదుగురిని బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై చందనప్రియ తెలిపారు.

కోడిపందెం ఆడుతున్న ఏడుగురి ..

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: మండలంలోని చలమంగళం పంచాయతీ ఎగువముద్దేపల్లె అటవీ సమీపంలో కోడిపందెం ఆడుతున్న ఏడుగురిని బుధవారం అరెస్టు చేశారు. వారి నుంచి 3కోళ్లు, కొంత నగదు స్వాధీనం చేసుకున్నట్లు పెద్దపంజాణి ఎస్సై మారెప్ప తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు పేర్కొన్నారు.

(c) eenadu

'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నేడు

'పోలీస్ కన్వెన్షన్ హాలు, జాంపేట, ఉమా రామలింగేశ్వర స్వామి కల్యాణ మండపం' వద్ద నిర్వహణ

ఈనాడు, రాజమహేంద్రవరం: విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీసేందుకు 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నిర్వహిస్తోంది. 'పోలీస్ కన్వెన్షన్ హాలు, ఉమా రామలింగేశ్వర స్వామి కల్యాణ మండపం దగ్గర, జాంపేట, రిజర్వ్ పోలీస్ లైన్, రాజమహేంద్రవరంలో గురువారం ఉదయం 9.30 గంటలకు మెగా సైన్స్ ఫెయిర్ ప్రారంభం కానుంది. తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లోని వివిధ పాఠశాలలకు చెందిన ఆరు నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులు తమ ప్రాజెక్టులతో పాల్గొననున్నారు. వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా విద్యార్థులను ప్రోత్సహించడం 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' ముఖ్య ఉద్దేశం. సుమారు 100 ప్రాజెక్టులు ప్రదర్శించనున్నారు.

SRI GOWTHAMI K-10 SCHOOL
Learning for Life
GANDHIPURAM | SRIRAMNAGAR
RAJAMAHENDRAVARAM
93486 55501 | 93486 55503

ప్రకృతి సాగుతో ఆరోగ్యకర ఉత్పత్తులు

వి.ఎల్.పురం: ప్రకృతి వ్యవసాయంతో రసాయన రహిత, నాణ్యమైన ఆహార ఉత్పత్తులను వినియోగదారులకు అందించవచ్చని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. రాజమహేంద్రవరం జేఎన్‌రోడ్డులోని సూర్య గార్డెన్స్‌లో బుధవారం నిర్వహించిన కొనుగోలుదారులు-విక్రేతల అనుసంధాన సమావేశంలో ఆమె మాట్లాడారు. రైతు నుంచి వినియోగదారుడికి నేరుగా అనుసంధానం ఏర్పడితే అన్నదాతల ఆదాయం గణనీయంగా పెరుగుతుందన్నారు. రైతు సాధికార సమితి కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు టి.విజయ్‌కుమార్ (విశ్రాంత ఐఏఎస్) జూమ్ ద్వారా సమావేశంలో పాల్గొని రైతులు, వ్యాపారవేత్తలు, కొనుగోలుదారులతో మాట్లాడారు. రసాయనాల అధిక వినియోగంతో భూసారం తగ్గిపోతున్న నేపథ్యంలో ప్రకృతి సాగు భూమికి మళ్లీ జీవం పోసే సాధనంగా నిలుస్తుందన్నారు. వ్యవసాయ అధికారి కె.రాబర్ట్‌పాల్, ఉద్యాన అధికారి మల్లికార్జునరావు, నాబార్డ్ డీడీఎం చక్రధర్, మార్కెటింగ్ శాఖ ఏడీ సునీల్‌వినయ్ పాల్గొన్నారు.

పక్షిరాజంపై పరంధాముడు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఆత్రేయపురంలోని లక్ష్మీ వేంకటేశ్వరుని ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు బుధవారం రాత్రి గరుడోత్సవం కనుల పండువగా సాగింది. తొలుత మహా సుదర్శన హోమం, స్నపనం, శంఖ, చక్ర నామార్చన, సహస్ర దీపాలంకరణ, ఊంజల్ సేవ తదితర కార్యక్రమాలను పండితులు ఖండవల్లి సూర్యనారాయణాచార్యులు, సుదర్శనం సూర్య పురుషోత్తమ సత్యసాయి నేతృత్వంలో రమణీయంగా జరిపించారు. శ్రీవారికి పారిశ్రామికవేత్త పాతపాటి వెంకట సత్యనారాయణరాజు దంపతులు, ఆలయ మేనేజర్ గోరింట వినయ్‌కుమార్‌రాజు దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. ప్రధాన అర్చకులు వాడపల్లి పవన్ దీక్షితులు తదితరులు పాల్గొన్నారు.



గరుడ వాహనంపై శ్రీవారు

ఉనికిలేని తనిఖీ

● ఆహార భద్రత గాలికి ● బాధ్యులపై చర్యలు శూన్యం

● అమలాపురానికి చెందిన ఓ వ్యక్తి పెళ్లి రోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో హోటల్‌లో భోజనం చేశారు. ఇంటికి వెళ్లే సరికి వారిలో ఇద్దరు కడుపునొప్పి, వాంతులతో అస్వస్థతకు గురయ్యారు. ఆసుపత్రికి వెళ్లగా వైద్యులు ఫుడ్ పాయిజన్ అయినట్లు నిర్ధారించారు. వారం రోజుల పాటు చికిత్స పొందాల్సిన పరిస్థితి ఏర్పడింది.

● అమలాపురం గడియార స్తంభం కూడలి సమీపంలోని ఓ హోటల్‌లో తమకు పాచిపోయిన చికెన్ బిర్యానీ పెట్టారని యువకులు బుధవారం పెట్టిన వీడియో సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేసింది.

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

రాజమహేంద్రవరంలో పాలకల్తీ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాల విక్రయ కేంద్రాలపై తనిఖీలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇతర జిల్లాల్లో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నా.. అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో మాత్రం తూతూమంత్రంగానే జరుగుతున్నాయి. పట్టణ పరిధిలో పదుల సంఖ్యలో విక్రయ కేంద్రాలు ఉన్నా.. బుధవారం ఆహార భద్రతాధికారులు ఒక దుకాణంలో మాత్రమే పరిశీలన చేయడం గమనార్హం. దీనిపై ఆహార భద్రతాధికారి రామయ్య మాట్లాడుతూ మార్గదర్శకాలు వచ్చే సరికి ఆలస్యం కావడంతో పూర్తి స్థాయిలో తనిఖీలు సాధ్యం కాలేదన్నారు. వారం రోజుల్లో జిల్లాలోని అన్ని విక్రయ కేంద్రాలను పరిశీలించి నమూనాల సేకరణ పూర్తి చేస్తామన్నారు.

అమలాపురంలోని హోటల్‌లో బుధవారం గుర్తించిన మడ్డికట్టిన నూనె

జరిమానాతో సరి..

ఏడాదికి రూ.12 లక్షలు మించి టర్నోవర్ చేస్తున్న పాల వ్యాపారులు గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ, పట్టణాల్లో పురపాలిక అధికారుల నుంచి అనుమతులు పొందాల్సి ఉంది. ఆహార భద్రత అధికారుల నుంచి ఎన్‌వోసీ తీసుకోవాలి. ఇవేమీ లేకుండానే చాలా మంది నిర్భయంగా వ్యాపారం చేస్తున్నారు. ఏదైనా హోటల్‌లో ఆహార నాణ్యతపై ఆరోపణలు వస్తే తనిఖీలు చేస్తున్నారు. నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపుతున్నారు. వంటశాల, ఇతర పరిసరాల్లో పారిశుద్ధ్యం సరిగా లేదని నామమాత్రపు జరిమానా విధించి వదిలేస్తున్నారు. నాణ్యత సక్రమంగా పాటించని వారికి అనుమతులు రద్దు చేసి, వారిపై కఠిన చర్యలు తీసుకుంటే తప్ప ఈ ఆగడాలు అదుపులోకి వచ్చే పరిస్థితి లేదు.

జిల్లా కమిటీ ఎక్కడ..?

హోటళ్లు, ఆహార పదార్థాలు విక్రయించే కేంద్రాలపై తనిఖీలు చేపట్టేందుకు జేసీ ఆధ్వర్యంలో రెండు నెలల క్రితం జిల్లాస్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. ప్రతి వారం తనిఖీలు చేపట్టి, నాణ్యత పాటించని వారిపై చర్యలు తీసుకునే విధంగా ప్రణాళిక సిద్ధం చేసినా.. చర్యలు మాత్రం కానరావడం లేదు. ఈ కమిటీ ఏర్పాటు అలంకారప్రాయంగా మారిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఫిర్యాదు వస్తే చర్యలు

హోటళ్లు, ఆహార పదార్థాలు విక్రయించే కేంద్రాల్లో నాణ్యత లేనివి, పాడైనవి, కాలం చెల్లిన వాటిని విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా పాల విక్రయ కేంద్రాలను తనిఖీ చేస్తున్నాం. అమలాపురంలో హోటల్ విషయం మా దృష్టికి వచ్చింది. పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

-రామయ్య, ఆహార భద్రతాధికారి

అనుమతులు ఒకచోట.. తవ్వేది మరోచోట

న్యూస్‌టుడే, పి.గన్నవరం

పరిశీలన

అనుమతుల పేరుతో అక్రమంగా లంకమట్టి తవ్వకాలు జరుగుతుంటే యంత్రాంగం పట్టనట్టు వ్యవహరిస్తోంది. ఈ వ్యవహారంలో పాలకులే పాత్రధారులు కావడం గమనార్హం. అన్నింటికీ మించి అక్కడి తవ్వకాలతో గోదావరి వరదల సీజన్‌లో ప్రమాదం పొంచి ఉంది. పి.గన్నవరం మండలం ఊడుమూడి శివారు ఊడుమూడిలంకలో మట్టి తవ్వకాల కోసం గనులశాఖ అధికారులు ఇటీవల అనుమతులు ఇచ్చారు. దీన్ని జొన్నాడ వద్ద జాతీయ రహదారి పనుల కోసం వినియోగించేందుకు అనుమతులు పొందిన వ్యక్తి ఇష్టానుసారం తవ్వకాలు చేస్తుండటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

నిబంధనలకు విరుద్ధంగా..

వశిష్ఠ గోదావరి నదికి పడమర వైపున ప్రధాన, తూర్పువైపున అనుబంధ పాయల మధ్యలో ఉన్న సారవంతమైన లంకభూముల్లో కొబ్బరి తోటలు ఉన్నాయి. గత పది రోజులుగా ఈ కొబ్బరి చెట్లు తొలగించి నిబంధనలకు విరుద్ధంగా లోతుగా మట్టిని తవ్వేసి తరలిస్తున్నారు. ఇప్పటికే అనుబంధపాయ వెంబడి విపరీతంగా నదీకోత ఏర్పడింది.

ఊడుమూడిలంకలో అక్రమంగా లంకమట్టి తవ్వకాలు

ప్రస్తుత తవ్వకాలతో వరదల సమయంలో మరింత ఎక్కువయ్యే ప్రమాదం ఉంది. మరో వైపు వరదల సమయంలో ముంపునీరు నేరుగా అనుబంధ పాయలోకి చేరి అక్కడి నుంచి వశిష్ఠ ఎడమ ఏటిగట్టు మీద ప్రభావం పడే పరిస్థితులు ఉన్నాయి. అనుమతులు ఇచ్చిన ప్రదేశంలో కాకుండా వేరేచోట తవ్వకాలు చేస్తున్నారని, ఇక్కడి మధ్యలంక తవ్వేస్తే వరదల సమయంలో మొత్తం గోదావరిలా మారిపోతుందని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక నాయకుడి అండదండలతోనే ఈ తవ్వకాలు జరుగుతున్నాయని బహిరంగంగా విమర్శలు వినిపిస్తున్నాయి.

కానరాని తనిఖీలు

అనుమతులిచ్చిన ప్రదేశంలోనే తవ్వకాలు చేస్తున్నారా.. ఎంత లోతు తవ్వుతున్నారు. ఈ మట్టి జొన్నాడ వద్ద జాతీయ రహదారి పనులకే వెళ్తోందా.. లంక భూములకు నదీకోతతో ఎలాంటి నష్టం ఉంటుంది తదితర విషయాలను అధికారులు పట్టించుకోవాల్సిన అవసరం ఉందని సర్వత్రా కోరుతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ పి.శ్రీపల్లవి స్పష్టం చేశారు.

పనులు గాలిలో.. బిల్లులు జేబులో

జనం గొంతు తడపని జల్‌జీవన్ మిషన్

● ఈ సమాచార బోర్డులో ద్రాక్షారామ పంచాయతీ పరిధి ఆదివారపుపేటలో రూ.42.63 లక్షలతో జల్‌జీవన్ మిషన్ పనులు చేసినట్లు చూపించారు. 2024 మే 15 నాటికి పని పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. రక్షిత పథకం నుంచి పైపులైన్ విస్తరణ, 273 ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఇచ్చినట్లు చూపారు.



ద్రాక్షారామ-Iలోని ఆదివారపుపేటలో జల్‌జీవన్ మిషన్ పనుల ప్రగతిని తెలిపే బోర్డు

● బోర్డులో పేర్కొన్న పనులకు, క్షేత్రస్థాయిలో పరిస్థితికి చాలా వ్యత్యాసం ఉంది. ఇంటి ముంగిట చిన్న కుళాయి దిమ్మ నిర్మించి కనెక్షన్ ఇవ్వాలి. ప్లాస్టిక్ పైపులు వేలాడదీసి వదిలేశారు. వాటి నుంచీ నీళ్లు ఇవ్వలేదు.

ఆదివారపుపేట కాలనీలో ఇంటింటా ఇలా పైపులు వేలాడదీసి వదిలేశారు

ఈనాడు, అమలాపురం

ద్రాక్షారామలోనే కాదు కాకినాడ జిల్లాలోనూ ఇదే పరిస్థితి. ఇటీవల జడ్పీ సర్వసభ్య సమావేశంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో పాటు మరి కొందరు సభ్యులు జల్ జీవన్ మిషన్ పనుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. గత వైకాపా ప్రభుత్వం ఈ పథకాన్ని సక్రమంగా అమలు చేయలేకపోయింది. కాకినాడ, బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లో రూ.328 కోట్లు ఖర్చుచేసినా తాగునీటి సమస్య తీర్చలేకపోయారు. అస్తవ్యస్తంగా చేసి కొంతమంది గుత్తేదారుల జేబులు నిండాయే తప్ప జనం గొంతు తడపలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ పనులపై దృష్టిపెట్టింది. వాటర్ గ్రిడ్‌తో అనుసంధానం చేసి ఇబ్బందులు తొలగించేందుకు అడుగులు వేస్తున్నారు.

కొన్ని పనులు ఇలా..

● గత ప్రభుత్వ హయాంలో కాకినాడ గ్రామీణం గంగనాపల్లిలో జల్‌జీవన్ పనులు అసంపూర్తిగా వదిలేశారు. పైపులు తెచ్చి సచివాలయం ఎదుట పడేశారు. ● పెదపూడి మండలంలో 38 పనులు మంజూరు చేస్తే 16 పూర్తిచేసినట్లు చూపినా వాటిలో సగం కూడా నీటిని అందించడంలేదు. ● పిఠాపురం మండలం భోగాపురం, చిత్రాడ, పి.తిమ్మాపురం, నవఖండ్రవాడ, రాపర్తిలో పనులు అసంపూర్తిగా నిలిచాయి. ● గొల్లప్రోలు మండలం దుర్గాడ, వన్నెపూడి, తాటిపర్తి గ్రామాలకు మంజూరు చేసిన పనుల్లో చాలా మొదలుకాలేదు. చినజగ్గంపేట, ఏపీ మల్లవరంలో నిలిచాయి. ● పెద్దాపురం మండలంలో 47 పనులకు 30 పూర్తిచేసినట్లు చూపిస్తున్నారు. కొన్ని రక్షిత నీటి పథకాలకు వనరులు లేక ఉత్సవ విగ్రహాల్లా కనిపిస్తున్నాయి.

త్వరలో పూర్తిచేయిస్తాం..

అసంపూర్తిగా ఉన్న జల్‌జీవన్ మిషన్ పనులు పూర్తిచేయిస్తాం. రూ.56 కోట్ల బిల్లులు రావాల్సి ఉంది. ప్రభుత్వం త్వరలో విడుదల చేయడానికి సిద్ధంగా ఉంది. గతంలో చేపట్టిన పనులపై ఫిర్యాదులేవీ రాలేదు. వస్తే పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

-అబ్దుల్ మతిన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌ఛార్జి ఎస్ఈ, కాకినాడ

బస్సు నడుపుతూ సొమ్మసిల్లిన డ్రైవర్

రోడ్డు పక్కన నిలిపివేయడంతో తప్పిన ప్రమాదం

తాళ్లరేవు, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సు డ్రైవర్ అప్రమత్తతతో ప్రయాణికులకు పెనుముప్పు తప్పింది. ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాకినాడ నుంచి యానాం వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. బుధవారం ఉదయం 8.30 గంటలకు మట్లపాలెం సమీపానానికి వచ్చే సరికి డ్రైవర్ గాడా నవీన్(25)కు కళ్లు తిరుగుతున్నట్లు అనిపించింది. పరిస్థితి అదుపుతప్పుతుందని గమనించిన అతను బస్సును రోడ్డు పక్కన నిలిపి సొమ్మసిల్లి స్టీరింగ్ వద్దనే పడిపోయాడు. ఆ సమయంలో బస్సులో సుమారు వందమంది సాధారణ ప్రయాణికులు, విద్యార్థులు ఉన్నారు. కండక్టర్ కరుణ, విద్యార్థులు ఆయనను తాళ్లరేవు సీహెచ్‌సీకి తరలించారు. కొంత సేపటికి ఆరోగ్యం కుదుటపడింది. విశ్రాంతి లేకపోవడంతో అస్వస్థతకు గురైనట్లు వైద్యులు తెలిపారు. ప్రమాదాన్ని ముందే పసిగట్టి బస్సును రోడ్డు పక్కన సురక్షితంగా నిలివేయడంపై డ్రైవర్‌ను ప్రయాణికులు అభినందించారు.

తాళ్లరేవు సీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ నవీన్

దాతల భాగస్వామ్యంతో లక్ష్యాలు సాధించాలి

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రభుత్వం, దాతల భాగస్వామ్యంతో లక్ష్యాలను చేరుకోవాలని కలెక్టర్ మహేష్‌కుమార్ అధికారులకు సూచించారు. గురువారం ఆయన పీ-4, నైపుణ్య శిక్షణ తదితర అంశాలపై సమీక్ష చేశారు. జిల్లాలో ఇప్పటి వరకు 2,666 మంది దాతలు 32,284 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నారన్నారు. జిల్లాలో పేదల అభివృద్ధికి చేపడుతున్న సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తామన్నారు. జిల్లా ఆర్థిక గణాంక అధికారి మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కార్యాలయాలే గుదిబండలు

పన్ను బకాయిల చెల్లింపునకు నిరాసక్తత

న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

ఆస్తి పన్నుల బకాయిల్లో ప్రభుత్వ కార్యాలయాల జాబితాయే ముందు వరుసలో ఉంటోంది. విద్యుత్తు బిల్లులు చెల్లించడం ఆలస్యమైతే ఛార్జీల పేరుతో జరిమానాలు విధించి కనెక్షన్ సైతం నిలిపివేస్తారు. ఆ శాఖ తమ కార్యాలయాల పన్నులు మాత్రం సక్రమంగా చెల్లించకపోవడం గమనార్హం. రూ.3.40 లక్షల వరకు చెల్లించాల్సి ఉంది. పంచాయతీ సిబ్బంది కాళ్లు అరిగేలా తిరుగుతున్నా.. ఆ శాఖ అధికారులు మాత్రం అదిగో ఇదిగో అంటూ నాన్చివేత ధోరణిలో వ్యవహరిస్తున్నారు. ఇదీ అమలాపురం మండలం ఈదరపల్లిలో పరిస్థితి. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పంచాయతీలో పన్నుల వసూళ్లు వేగవంతం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల నుంచి మాత్రం వసూళ్ల ప్రక్రియ మందకొడిగా సాగుతోంది. జిల్లా నుంచి మండల స్థాయి వరకు ఆరు ప్రభుత్వ శాఖలకు చెందిన కార్యాలయాల ద్వారా రూ.10 లక్షల వరకు పన్ను బకాయిలు ఉన్నాయి.

జిల్లాలో ఇలా..

ఈ నెలాఖరు లోపు వంద శాతం పన్నులు వసూలు చేయాలని అధికారులు నిర్ణయించారు. జిల్లాలో 342 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. జిల్లాలో ఇళ్లు, ఇతర పన్నుల వసూళ్లు వేగవంతంగా జరుగుతున్నా.. ప్రభుత్వ కార్యాలయాల పన్నుల వసూలులో మాత్రం జాప్యం జరుగుతోంది. పంచాయతీ సిబ్బంది ఒకటికి రెండుసార్లు అడిగినా ఫలితం ఉండటం లేదు. ఒక్కో నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యాలయాల పన్నులు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఉన్నట్లు అంచనా. కొన్నిశాఖల అధికారులు పన్నులు చెల్లించేందుకు సుముఖత చూపిస్తున్నప్పటికీ మరికొంతమంది తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

61 శాతం వసూలు

జిల్లాలోని 342 పంచాయతీల పరిధిలో 3,08,940 అసెస్‌మెంట్లు ఉన్నాయి. రూ.40.69 కోట్లు డిమాండ్ ఉండగా.. ఇప్పటి వరకు రూ.25.3 కోట్లు వసూలైంది. ఈ నెలాఖరులోపు పన్నుల వసూళ్ల ప్రక్రియను ముగించాలని అధికారులు చెప్పడంతో ఆ పనుల్లో సిబ్బంది నిమగ్నమయ్యారు. జిల్లా వ్యాప్తంగా 61.5 శాతం వసూళ్లు జరిగాయి. మరో మూడు రోజుల్లో 80 శాతానికి చేరే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

పీఏసీఎస్‌లలో కార్యకలాపాలు ప్రారంభం

సమ్మె విరమించిన సహకార ఉద్యోగులు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ సహకార ఉద్యోగులు చేపట్టిన సమ్మెను ప్రభుత్వ హామీతో విరమించారు. 9 రోజుల పాటు చేపట్టిన ఈ సమ్మె కారణంగా సంఘాల్లో కార్యకలాపాలు నిలిచిపోయాయి. జిల్లాలో 25 జిల్లా సహకార కేంద్ర బ్యాంకు శాఖల పరిధిలోని 166 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లోని ఉద్యోగులు ఈ నెల 16 నుంచి సమ్మెలోకి వెళ్లారు. దీంతో సంఘాల్లో లావాదేవీలు నిలిచిపోయాయి. రబీసాగు నేపథ్యంలో పెట్టుబడి కోసం రైతులకు పంట రుణాలు, ఎరువుల విక్రయాలు తదితర సేవలపై కొంత ప్రభావం పడింది. డిమాండ్లు పరిష్కరిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇవ్వడంతో సమ్మె విరమించారు. బుధవారం నుంచి సంఘాల్లో కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి.

జిల్లాలో ముగ్గురు ఆర్డీవోల బదిలీ

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో అమలాపురం, కొత్తపేట, రామచంద్రపురం ఆర్డీవోలు కొత్త మాధవి, పి.శ్రీకర్, డి.అఖిలను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. హైకోర్టులో దాఖలైన రిట్ అప్పీల్ తీర్పును అనుసరించి వీరి బదిలీ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం వీరికి ఎక్కడా పోస్టింగ్ కేటాయించలేదు. జీఏడీలో రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఇన్‌ఛార్జుల నియామకం

జిల్లాలో ముగ్గురు ఆర్డీవోలను బదిలీ చేసిన నేపథ్యంలో కలెక్టర్ మహేష్‌కుమార్ మూడు రెవెన్యూ డివిజన్లకు ఇన్‌ఛార్జి ఆర్డీవోలను నియమించారు. కొత్తపేట, రామచంద్రపురం డివిజన్లకు సమగ్రశిక్షలో ఏపీసీ హోదాలో విధులు నిర్వహిస్తున్న జి.మమ్మిని ఇన్‌ఛార్జి ఆర్డీవోగా నియమించారు. అమలాపురం ఆర్డీవో, జిల్లా డీఆర్వోగా జేసీ నిశాంతి అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారు.

కె.మాధవి

పి.శ్రీకర్

డి.అఖిల

ఫ్రెంచ్ అబ్బాయి.. తెలుగు అమ్మాయి

యానాంలో వివాహంతో ఒక్కటైన జంట

యానాం, న్యూస్‌టుడే: వేదమంత్రాలు, బాజా భజంత్రీలు, పెద్దల దీవెనల నడుమ ఆధ్యాత్మికత, సంప్రదాయం ఉట్టిపడేలా జరిగే హిందూ వివాహ పద్ధతి పట్ల ఆసక్తితో ఓ ఫ్రెంచ్ అబ్బాయి, అదే దేశంలో స్థిరపడిన యానాం అమ్మాయి బుధవారం రాత్రి వివాహ బంధంతో ఒక్కటయ్యారు. యానాం పైడికొండలవారి వీధిలో నివసిస్తున్న మల్లిపూడి వెంకటేశ్వరరావు, అనంతలక్ష్మి దంపతులు భారతీయ ఫ్రెంచి పౌరులు. వీరి కుమార్తె అనిత అనూష ప్యారిస్‌లో ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. అనిత అనూషకు రొమెన్ షలెర్‌తో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. ఫ్రాన్స్‌లోని ప్రభుత్వశాఖలో పనిచేస్తున్న రొమెన్ సినిమాలు, డ్రామాలలో నటిస్తుంటారు. అనూషతో కలిసి గతంలో యానాం వచ్చిన రొమెన్ ఇక్కడ పెళ్లి వేడుకలో ఆనందాన్ని ఆస్వాదించారు. వివాహ వ్యవస్థ పట్ల గౌరవంతో తానూ ఇదే పద్ధతిలో పెళ్లి చేసుకోవాలని తన తల్లిదండ్రులు ఫిలిప్, మరి షలెర్ మరో 45 మంది ఫ్రెంచ్ దేశీయులతో కలిసి యానాం వచ్చారు. కనకాలపేట శివారులోని యానాం రిసార్ట్‌లో బుధవారం రాత్రి 11 గంటలకు మూడు ముళ్ల బంధంతో దంపతులయ్యారు. భారతీయ సంస్కృతి అంటే తనకు ఎంతో ఇష్టమని.. అందుకే ఇలా పెళ్లి చేసుకుంటున్నానని వరుడు చెప్పారు.

గుర్రపు బగ్గీలో ఊరేగుతున్న జంట

కోరుకొండ తీర్థం చూసొద్దాం రండి

కోరుకొండ: ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన కోరుకొండ లక్ష్మీ నరసింహస్వామివారి దివ్య కల్యాణ మహోత్సవాలు అయిదు రోజుల పాటు కనువిందు చేయనున్నాయి. కొండపైన స్వయంభువు స్వామివారి దర్శనానికి 615 మెట్లు ఎక్కడం ఆధ్యాత్మిక అనుభూతి పంచుతుంది.

లక్ష్మీనరసింహస్వామి

కల్యాణోత్సవాలకు నేడు శ్రీకారం

ఉత్సవాలకు గురువారం సాయంత్రం శ్రీకారం చుట్టనున్నారు. ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజలు, అంకురార్పణ, ధ్వజారోహణంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. ✤ ప్రధాన ఘట్టాలైన రథోత్సవం, కల్యాణం శుక్రవారం జరుగుతాయి. ✤ మధ్యాహ్నం 2 గంటలకు స్వామివారిని విశేషంగా అలంకరించి ఊరేగిస్తారు. రాత్రి 9 గంటలకు స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహిస్తారు.

ఏరోజు ఏయే వేడుకలు..

ఉత్సవాల్లో భాగంగా 28న గరుడ, మార్చి 1న ఆంజనేయ, 2న గజ, 3న శేష వాహనాలపై రాత్రిపూట స్వామివారి గ్రామోత్సవం నిర్వహిస్తారు. ✦ మార్చి 1న రాత్రి 7 గంటలకు వేద, ఉభయ వేదాంత పండితుల సమక్షంలో సదస్యం జరుగుతుంది. ✦ 2న కల్యాణం నిర్వహిస్తారు. ✦ 3న చక్ర తీర్థం, ధ్వజారోహణం, ఊంజల్ సేవ జరుగుతాయి. ✦ ఉత్సవాల ముగింపు సందర్భంగా 4న రాత్రి పర్యంక శయనోత్సవం, పవళింపు సేవ జరుగుతాయి.

(c) eenadu

ADIKAVI NANNAYA UNIVERSITY
Rajamahendravaram, East Godavari District, Andhra Pradesh, India

Tender Ref No.AKNU/Engg/2026/3 Date: 25-02-2026

e-Tender Notice

Online Tenders are invited for "Supply & Fixing of 30 Nos. of Stainless Steel Dining Benches for Dining Hall in Women's Hostel, Adikavi Nannaya University" from 26-02-2026 through http://tender.apeprocurement.gov.in Last Date for submission is 12-03-2026 @ 05.00 PM.

Tender ID: 905963 Registrar

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. జోనల్ ఆఫీస్: డి.నెం. 22బి-13-8, 2వ అంతస్తు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, వెంకటరామ పవర్ ప్రెస్ రోడ్, పవర్ పేట, ఏలూరు, ఏలూరు జిల్లా-534002.

స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II, చెన్నై, తేది: 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ ద్వారా) శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు అమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు జోనల్ ఆఫీస్: డి.నెం. 22బి-13-8, 2వ అంతస్తు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, వెంకటరామ పవర్ ప్రెస్ రోడ్, పవర్ పేట, ఏలూరు, ఏలూరు జిల్లా-534002 మరియు **బ్రాంచి ఆఫీస్: నర్సాపూర్.** (ఇకపై కంపెనీ/లెండర్‌గా సూచిస్తారు).

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **23 ఫిబ్రవరి 2026న** లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా:

1. రమేష్. ఎన్, తండ్రి: బంగారయ్య, డోర్ నెం: 2-196, అంబోతు గుడి, వృత్తి: ఆక్వా కల్చర్ వ్యాపారం, మలికిపురం, సఖినేటిపల్లి, తూర్పు గోదావరి జిల్లా-533251.

2. ఎన్. వెంకట రమణి, భర్త: రమేష్, డోర్ నెం: 2-196, అంబోతు గుడి, వృత్తి: ఆక్వా కల్చర్ వ్యాపారం, మలికిపురం, సఖినేటిపల్లి, తూర్పు గోదావరి జిల్లా-533251.

3. ఎస్. పెద్ది రాజు, తండ్రి: ఆదినారాయణ రెడ్డి, డోర్ నెం: 5-222, సైపు వారి మెరక, తూర్పుతాళ్ళు, నర్సాపురం, పశ్చిమ గోదావరి జిల్లా-534280.

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం: ఋణ ఖాతా నెం. NRSPRTF1805290001 ద్వారా **రూ. 41,50,231/-** (అక్షరాలా నలభై ఒక్క లక్షల యాభై వేల రెండు వందల ముప్పై ఒక్క రూపాయలు మాత్రమే) చెల్లించాలి. **డిమాండ్ నోటీసు తేది: 22-11-2025**

ఆస్తి వివరములు:

శ్రీ రమేష్. ఎన్ కు చెందిన ఆస్తి: తూర్పు గోదావరి జిల్లా, సఖినేటిపల్లి మండలం, మలికిపురం సబ్-జిల్లా, సఖినేటిపల్లి గ్రామ పంచాయతీ మరియు గ్రామ ఖాతాలోని జిరాయితీ మెట్ట భూమి, ఆర్.ఎస్.నెం. 384/3ఎ లో గల మొత్తం ఎకరా 0.65 సెంట్ల విస్తీర్ణంలో ఎకరా 0.11 1/4 సెంట్లు లేదా 556.6 చదరపు గజాలు లేదా 465.388 చదరపు మీటర్ల ఖాళీ స్థలం. **ఈ ఆస్తికి హద్దులు: తూర్పు:** సి.సి. రోడ్డు, **దక్షిణం:** 10 అడుగుల వెడల్పు గల ఉమ్మడి బాట, **పడమర:** దాత యొక్క మిగిలిన భూమి, **ఉత్తరం:** రుద్రరాజు రంగరాజు భూమి.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ లాంఛనాత్మకంగా స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే విధంగానైనా లావాదేవీ జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

తేది: 23.02.2026 అధీకృత అధికారి
ప్రదేశం: ఏలూరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. జోనల్ ఆఫీస్: డి.నెం. 22బి-13-8, 2వ అంతస్తు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, వెంకటరామ పవర్ ప్రెస్ రోడ్, పవర్ పేట, ఏలూరు, ఏలూరు జిల్లా-534002.

స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II, చెన్నై, తేది: 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ ద్వారా) శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు అమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు జోనల్ ఆఫీస్: డి.నెం. 22బి-13-8, 2వ అంతస్తు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, వెంకటరామ పవర్ ప్రెస్ రోడ్, పవర్ పేట, ఏలూరు, ఏలూరు జిల్లా-534002 మరియు **బ్రాంచి ఆఫీస్: నర్సాపూర్.** (ఇకపై కంపెనీ/లెండర్‌గా సూచిస్తారు).

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **23 ఫిబ్రవరి 2026న** లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా:

1. భాస్కర శంకర రావు, తండ్రి: భాస్కర వెంకట రావు, డోర్ నెం: 3-24, అంతర్వేది పాలెం, సఖినేటిపల్లి, తూర్పు గోదావరి జిల్లా-533252, ఆంధ్రప్రదేశ్.

2. భాస్కర వెంకట లక్ష్మి, భర్త: శంకర రావు, డోర్ నెం: 3-24, అంతర్వేది పాలెం, సఖినేటిపల్లి, తూర్పు గోదావరి జిల్లా-533252, ఆంధ్రప్రదేశ్.

3. భాస్కర యేసు బాబు, తండ్రి: సత్యనారాయణ, డోర్ నెం: 2-81, అంతర్వేది, సఖినేటిపల్లి, పలికిపురం, తూర్పు గోదావరి జిల్లా-533252, ఆంధ్రప్రదేశ్.

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం: ఋణ ఖాతా నెం. NRSPRTF2402220005 ద్వారా **రూ. 42,78,128/-** ([illegible] రూపాయలు మాత్రమే) చెల్లించాలి. **డిమాండ్ నోటీసు తేది: 22-09-2025**

ఆస్తి వివరములు:

శ్రీ భాస్కర శంకర రావుకు చెందిన ఆస్తి: డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం, మలికిపురం సబ్-జిల్లా, అంతర్వేది దేవస్థానం గ్రామ పంచాయతీ మరియు గ్రామ ఖాతాలోని జిరాయితీ మెట్ట భూమి, ఆర్.ఎస్.నెం. 1001/5 లో గల మొత్తం ఎకరా 1.16 సెంట్ల విస్తీర్ణంలో ఎకరా 0.09 సెంట్లు లేదా 435.6 చదరపు గజాలు లేదా 363.90 చదరపు మీటర్ల ఖాళీ స్థలం. [illegible]

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ లాంఛనాత్మకంగా స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే విధంగానైనా లావాదేవీ జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

తేది: 23.02.2026 అధీకృత అధికారి
ప్రదేశం: ఏలూరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. జోనల్ ఆఫీస్: డి.నెం. 22బి-13-8, 2వ అంతస్తు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, వెంకటరామ పవర్ ప్రెస్ రోడ్, పవర్ పేట, ఏలూరు, ఏలూరు జిల్లా-534002.

స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II, చెన్నై, తేది: 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ ద్వారా) శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు అమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు జోనల్ ఆఫీస్: డి.నెం. 22బి-13-8, 2వ అంతస్తు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, వెంకటరామ పవర్ ప్రెస్ రోడ్, పవర్ పేట, ఏలూరు, ఏలూరు జిల్లా-534002 మరియు **బ్రాంచి ఆఫీస్: పాలకొల్లు.** (ఇకపై కంపెనీ/లెండర్‌గా సూచిస్తారు).

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **23 ఫిబ్రవరి 2026న** లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా:

1. కొత్త వీర వెంకట శ్రీనివాస్, [illegible], డోర్ నెం: 3-25, ఉసిరి తోట, సఖినేటిపల్లి మండలం, అంతర్వేది దేవస్థానం, తూర్పు గోదావరి జిల్లా-533252.

2. [illegible], డోర్ నెం: 3-25, ఉసిరి తోట, సఖినేటిపల్లి మండలం, అంతర్వేది దేవస్థానం, తూర్పు గోదావరి జిల్లా-533252.

3. [illegible], డోర్ నెం: 3-40, [illegible], సఖినేటిపల్లి మండలం, అంతర్వేది దేవస్థానం, తూర్పు గోదావరి జిల్లా-533252.

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం: ఋణ ఖాతా నెం. PALKLTF1912290001, ద్వారా **రూ. 54,16,100/-** ([illegible] రూపాయలు మాత్రమే) చెల్లించాలి. **డిమాండ్ నోటీసు తేది: 17-01-2026**

ఆస్తి వివరములు:

[illegible]

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ లాంఛనాత్మకంగా స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే విధంగానైనా లావాదేవీ జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

తేది: 23.02.2026 అధీకృత అధికారి
ప్రదేశం: ఏలూరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

పర్యాటక భవనం.. నిరుపయోగం

ప్రముఖ శైవక్షేత్రం కోటిపల్లి రేవు ప్రాంతంలో నిర్మించిన పర్యాటక శాఖ హోటళ్ల భవనాలు దాదాపు అయిదేళ్లుగా నిరుపయోగంగా మిగిలాయి. నిర్మాణాలు పూర్తయినా యాత్రికులకు అందుబాటులోకి రాకపోవడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు రాత్రి సమయాల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి. కోటిపల్లికి నిత్యం భక్తులు, యాత్రికులు అధిక సంఖ్యలో వస్తుంటారు. వీరికి స్థానికంగా హోటళ్ల సదుపాయం లేదు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో వీటిని నడపాలని భావించారు. అయితే ఇప్పటివరకు వీటిని ప్రారంభించక పోవడంతో వృథా నిర్మాణాలుగా మారాయి. ఈ విషయమై ఎంపీడీవో ఎన్.శ్రీనివాసును వివరణ కోరగా భవనాలు పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఉన్నాయని చెప్పారు. ఆ శాఖ అధికారులతో సంప్రదించి త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.

- న్యూస్‌టుడే, పామర్రు

వీరేశ్వరస్వామి సన్నిధిలో ఐజీ

ఐ.పోలవరం: మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయంలో ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ సహాయ కమిషనర్ వి.సత్యనారాయణ స్వాగతం పలికి ఆలయ విశిష్టతను వివరించి స్వామివారి చిత్రపటం బహూకరించారు. ఆయన వెంట ఎస్పీ రాహుల్‌మీనా, డీఎస్పీ ఎస్ఆర్‌కే ప్రసాద్ తదితరులు ఉన్నారు.

భీమేశ్వరుడిని దర్శించుకున్న ఎస్పీ బిందుమాధవ్

ద్రాక్షారామ: కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ దంపతులు బుధవారం రాత్రి ద్రాక్షారామ భీమేశ్వరాలయాన్ని సందర్శించారు. స్వామివారి పల్లకీ సేవలో పాల్గొన్నారు. ఆలయ మర్యాదలతో వారికి అధికారులు స్వాగతం పలికారు. స్వామివారిని, మాణిక్యాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం వేదాశీర్వచనం పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు. ద్రాక్షారామ ఎస్సై లక్ష్మణ్, గొల్లపాలెం ఎస్సై మోహన్‌కుమార్ ఉన్నారు.

రామచంద్రపురం డీఎస్పీ బదిలీ

రామచంద్రపురం: రామచంద్రపురం డీఎస్పీ బి.రఘువీర్ బదిలీ అయ్యారు. రాష్ట్రంలో గత ఏడాదిలో పోస్టింగ్ పొందిన 25 మంది డీఎస్పీలను మంగళగిరిలో రిపోర్టు చేయాలని ఆదేశిస్తూ డీజీపీ బదిలీ ఉత్తర్వులు జారీచేశారు. ఆయన స్థానంలో ఇంకా ఎవరినీ నియమించలేదు. బదిలీపై వెళుతున్న రఘువీర్ తొలిసారిగా ఇక్కడే పోస్టింగ్ పొందారు. కార్తిక మాసంలో ద్రాక్షారామ క్షేత్రం, మహాశివరాత్రి సందర్భంగా కోటిపల్లి క్షేత్రంలో సేవలందించి స్థానికుల, ప్రముఖుల మన్ననలు పొందారు.

మార్చి 3న ఆలయాల మూసివేత

మామిడికుదురు: చంద్ర గ్రహణం సందర్భంగా మార్చి 3న నిత్య కైంకర్యాల అనంతరం ఉదయం 9 గంటలకు అప్పనపల్లి బాలబాలాజీస్వామి ఆలయాన్ని మూసివేస్తామని ఏసీ ఎం.రాంబాబురెడ్డి, వంశపారంపర్య ధర్మకర్త మొల్లేటి లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 4న సంప్రోక్షణ, అర్చనల అనంతరం ఉదయం 10 గంటల నుంచి భక్తులకు దర్శనాలను పునరుద్ధరిస్తామన్నారు.

అంతర్వేది: చంద్ర గ్రహణం సందర్భంగా మార్చి 3న అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయం మూసివేయనున్నట్లు ఏసీ నాగవరప్రసాద్ వెల్లడించారు. ఆ రోజు స్వామివారికి పంచామృతాల అభిషేకం అనంతరం 9 గంటల నుంచి ఆలయాన్ని మూసివేస్తారు. సుదర్శన నరసింహ హోమం రద్దు చేశారు. మార్చి 4 తెల్లవారు జామున సంప్రోక్షణ అనంతరం ఆర్జిత సేవలు, దర్శనాలు యథావిధిగా జరుగుతాయి.

వాడపల్లి క్షేత్రంలో నేటి పూజలు

● కోనసీమ తిరుమల వాడపల్లిలో గురువారం ఉదయం 5 గంటలకు ప్రభాత సేవ, మేలుకొలుపు, వేంకటేశ్వర సహిత లక్ష్మీఐశ్వర్య హోమం, ద్రవిడ వేదపారాయణం, నివేదన. ● 6 గంటలకు గోపూజ, అష్టోత్తర నామార్చన, దర్శనాలు ప్రారంభం. ● 11 గంటలకు నిత్య కల్యాణం ● 12 గంటలకు అర్చన ● మధ్యాహ్నం ఒంటి గంట నుంచి విరామం ● సాయంత్రం 4 నుంచి దర్శనాలు ప్రారంభం ● సాయంత్రం 6 గంటలకు అర్చన, 7.30 గంటలకు నైవేద్యం, 8 గంటలకు పవళింపు సేవ. **– న్యూస్‌టుడే, ఆత్రేయపురం**

భవిష్యత్తులో మట్టి లేకుండా మొక్కలు

కడియం, న్యూస్‌టుడే: పచ్చని మొక్కలకు మట్టే కీలకం. అందులోని పోషకాలతో సూర్యరశ్మి నుంచి కిరణజన్యసంయోగ క్రియ ద్వారా ఆహారాన్ని తయారుచేసుకుంటాయి. కడియం నర్సరీలు జాతీయస్థాయిలో గుర్తింపు పొందాయి. ఇక్కడ కొన్ని లక్షల మొక్కలను పెంచుతారు. వీటికి తగిన మట్టి లేక సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే మట్టికి ప్రత్యామ్నాయంగా కోకోపిట్ వంటివాటిపై పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ విషయాలను వేమగిరిలోని పూలపరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త ఎం.లక్ష్మీపతి 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారిలా..

ప్రత్యామ్నాయంగా ఉపయోగిస్తున్నాం..

వరిపొట్టు, పేపరుమిల్లు స్లడ్జ్, ఆయిల్‌పామ్ వ్యర్థాలు, కోకోపిట్‌తో సమాంతరంగా వరిపొట్టు, వర్మీకంపోస్ట్ వినియోగంతో కొన్ని రకాల మొక్కలు పెంచుతున్నాం. వాటి ఎదుగుదల బాగుంది. చాలా దేశాలు కోకోపిట్ వినియోగంతో మంచి ఫలితాలు సాధిస్తున్నాయి. బరువు తక్కువ కారణంగా వీటి రవాణా కూడా చాలా తేలిక. తెగుళ్లు వ్యాపించే అవకాశం తక్కువగా ఉంటుంది.

వేమగిరిలో మట్టిరహిత ప్రయోగశాలలో పెరుగుతున్న మొక్కలు

ఉత్తరాది నుంచి దిగుమతి..

నర్సరీల్లో మొక్కల తయారీకి మట్టి కీలకంగా మారింది. పూర్తిస్థాయిలో దొరక్క ఉత్తరాది ప్రాంతాల నుంచి రూ.లక్షల విలువైన మట్టిని దిగుమతి చేసుకుంటున్నారు. అందులో చీడపీడలు ఉంటే మొక్కలపై తీవ్రప్రభావం చూపుతుంది. ఆకుముడత, పసుపుమచ్చల తెగుళ్లు వ్యాపించి నష్టాలు తప్పవు. కడియం, ఆలమూరు, రాజమహేంద్రవరం గ్రామీణం, ప్రత్తిపాడు, అమలాపురం, అంబాజీపేట, ఆత్రేయపురం తదితర మండలాల్లో పూలతోటల సాగు ఎక్కువగా ఉంది. మట్టికి ప్రత్యామ్నాయ పదార్థాలపై రెండేళ్లుగా పరిశోధనలు చేస్తున్నాం.

అక్కడి ప్రభుత్వాల ప్రోత్సాహంతో..

కర్ణాటకలో మొక్కల ఉత్పత్తికి బయో కేంద్రాల స్థాపనకు అక్కడి ప్రభుత్వం ఊతమివ్వడంతో చీడపీడలు లేని మొక్కల తయారీలో అక్కడి రైతులు నిమగ్నమయ్యారు. బెంగళూరు, హోసూరులో సుమారు 1,500 టిష్యూ కల్చర్ కేంద్రాలున్నాయి. తర్వాత స్థానాల్లో గుజరాత్, మహారాష్ట్ర ఉన్నాయి. అక్కడి ప్రభుత్వాలు రైతులకు రాయితీలపై పాలీహౌస్ నిర్మాణాలు, విత్తనాలు, పనిముట్లు వంటివి అందిస్తూ ప్రోత్సహిస్తున్నాయి. మన రాష్ట్రంలో టిష్యూ కల్చర్ విధానాన్ని అవలంబించేందుకు రైతులు ముందుకు రావట్లేదు. ఈ విధానంలో తెగుళ్ల రహిత, మేలు జాతి మొక్కలు ఉత్పత్తి బాగుంటుంది.

- 'న్యూస్‌టుడే'తో ఐకార్ పూలపరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త, ఎం.లక్ష్మీపతి

ముఖాముఖి

సూక్ష్మ పోషకాలు అందించడం ద్వారా..

కొత్తపేట, కడియం, వెలిచేరు, ప్రత్తిపాడు వంటి ప్రాంతాల్లోని నేలలో నెమటోడ్స్ సమస్య అధికంగా ఉంది. దీంతో చామంతి, స్తోత్రపిల్లం వంటి మొక్కలను మన్ను లేకుండా పెంచుతున్నాం. ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయి. జీవ నియంత్రణ పద్ధతులతో కావాల్సిన నీరు, సూక్ష్మ పోషకాలు అందించడంతో పెరుగుదల బాగుంటుంది.

నిబంధనలు పాటించకుంటే చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న ఏఎస్పీ ప్రసాద్

అమలాపురం కలెక్టరేట్: జిల్లాలో పాఠశాలలు, కళాశాలల విద్యార్థులను తరలించేందుకు వినియోగిస్తున్న బస్సుల్లో నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని జిల్లా రవాణాశాఖ అధికారి డి.శ్రీనివాస్ హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్‌లో కళాశాలలు, పాఠశాలల యాజమాన్యాలు, విద్యార్థుల తల్లిదండ్రులు, పోలీసు అధికారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను తరలించే బస్సులు పూర్తి స్థాయి సామర్థ్యంగా ఉండాలన్నారు. నైపుణ్యం, లైసెన్స్ ఉన్న డ్రైవర్లను మాత్రమే విధుల్లోకి తీసుకోవాలన్నారు. చరవాణి మాట్లాడుతూ వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఏఎస్పీ ప్రసాద్, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

సింహ వాహనంపై స్వామివారు

రావులపాలెం పట్టణం: రావులపాలెం పోతంశెట్టి రామిరెడ్డి పార్కు సమీపంలో వేంచేసిన అలివేలుమంగా పద్మావతి ఆండాళ్ సహిత వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారిని సింహ వాహనంపై ఊరేగించారు. అర్చకులు కమల్‌నాథ్ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో లక్ష్మీవెంకటేశ్వరస్వామి హోమం నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ పడాల పెదవెంకటరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి స్వామి, అమ్మవార్లను ముత్యాల పందిరి వాహనంపై ఊరేగించారు.

జేఈఈ మెయిన్ బి.ఆర్క్, బి.ప్లాన్ ఫలితాల్లో తిరుమల విద్యార్థుల ప్రతిభ

ఏపీ టాపర్‌గా హర్షాదిత్య

గొల్ల వైభవ్‌తేజ

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ బి.ఆర్క్ అండ్ బి.ప్లానింగ్ జనవరి సెషన్ ఫలితాల్లో తమ తిరుమల ఐఐటీ, మెడికల్ అకడమి విద్యార్థి ఆంధ్రప్రదేశ్‌లో మొదటి స్థానం సాధించారని తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. బి.ప్లానింగ్ విభాగంలో పైలా హర్షాదిత్య 99.95 పర్సంటైల్ సాధించి ఏపీ టాపర్‌గా నిలిచాడన్నారు. గొల్లా ప్రభవ్‌తేజ 99.92, గన్నమనీడి వాత్సల్య 99.57, గెడ్డం రాజనవీన్‌తేజ 99.42, లాగుడు నిఖిల్ 99.16 పర్సంటైల్ చొప్పున సాధించారన్నారు. 95 పర్సంటైల్ పైన 51, 90 పర్సంటైల్ పైన 123 విద్యార్థులు ఉన్నారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్‌బాబు, ప్రిన్సిపల్ వి.శ్రీహరితో కలిసి తిరుమలరావు అభినందించారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో ఏఐ

కాకినాడ కలెక్టరేట్: ప్రభుత్వ కార్యకలాపాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) టెక్నాలజీని వినియోగించనున్నారు. దస్త్రాల నిర్వహణ, ఉత్తర, ప్రత్యుత్తరాల్లో దీని సమర్థ వినియోగానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. బుధవారం కలెక్టరేట్ కోర్టు మందిరంలో కలెక్టరేట్ సిబ్బందికి కార్యశాల నిర్వహించారు. కలెక్టర్ షాన్‌మోహన్, జేసీ హాజరై ఏఐ సాంకేతికతపై సూచనలు చేశారు. రోజువారీ కార్యకలాపాల్లో ఏఐని భాగం చేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు.

సమగ్ర సమాచారం.. యాప్‌లో నిక్షిప్తం

న్యూస్‌టుడే, మామిడికుదురు

సంక్షేమ పథకాలు అర్హులైన అన్ని కుటుంబాలకు సక్రమంగా అందేలా, పూర్తి పారదర్శకంగా జరిగేలా కూటమి ప్రభుత్వం ఏకీకృత కుటుంబ సర్వే(యూఎఫ్ఎస్)పై ప్రత్యేక దృష్టిసారించింది. ఇప్పటికే గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. సమగ్ర సమాచారాన్ని అందులో నిక్షిప్తం చేస్తున్నారు. వీరికి త్వరలో 'స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు' జారీ చేయనున్నారు.

ఉమ్మడి జిల్లాలో శరవేగంగా ఏకీకృత కుటుంబ సర్వే

నగరంలో సర్వే చేస్తున్న సిబ్బంది

ఇప్పటివరకు 72.21 శాతం మేర..

స్వర్ణాంధ్ర సాధనే ప్రధాన లక్ష్యంగా జరుగుతున్న సర్వేలో భాగంగా ప్రతి కుటుంబానికి సంబంధించిన విద్య, ఉపాధి, సామాజిక, ఆర్థిక పరిస్థితుల వివరాలను నమోదు చేస్తున్నారు. వీటిని ఎప్పటికప్పుడు యూఎఫ్ఎస్ యాప్‌లో నిక్షిప్తం చేస్తున్నారు.

జిల్లా	కుటుంబాలు	సర్వే చేసినవి
కోనసీమ	4,90,075	3,72,740
తూర్పుగోదావరి	7,29,658	5,54,299
కాకినాడ	7,23,855	4,76,451

ఉమ్మడి జిల్లాలోని 19,43,588 కుటుంబాలకుగాను 14,03,490 సర్వే చేయగా ఈ నెల 23 నాటికి 72.21 శాతం మేరకు జరిగింది.

ప్రతిఒక్కరి వివరాల సేకరణ

కుటుంబంలో ప్రతి సభ్యుడి వివరాలను నేరుగా వారి ద్వారానే తీసుకోవడం, వాటికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను పరిశీలించడం ద్వారా నమోదులు జరుగుతున్నాయి. ఇంటి నంబరుతో పాటు ఆదాయం, ఆస్తులు, వాహనాలు, పశుసంపద, ఉపాధి, ఉద్యోగ వివరాలను సేకరిస్తున్నారు. ఐరిస్, ఓటీపీ ద్వారా వీటిని ధ్రువీకరిస్తున్నారు. ఇలా సేకరించిన సమగ్ర సర్వే వివరాలతో అన్ని సంక్షేమ పథకాల ప్రయోజనాల పంపిణీ విధానాన్ని పూర్తిస్థాయిలో క్రమబద్ధీకరించనున్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ సేవలన్నీ కాగిత రహితంగానూ, పూర్తి పారదర్శకంగానూ చేసి పథకాలను వేగవంతంగా ఆయా కుటుంబాలకు స్మార్ట్ ఫ్యామిలీ కార్డుల రూపేణా అందించనున్నారు.

ప్రజలంతా సహకరించాలి

ఏకీకృత కుటుంబ సర్వేను పది రోజుల వ్యవధిలో పూర్తి చేసేందుకు కార్యాచరణ జరుగుతోంది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి సమగ్ర వివరాలు సేకరిస్తున్నారు. దీనికి ప్రజలంతా సహకరించాలి.

- రాజేశ్వరరావు, నోడల్ అధికారి, స్వర్ణగ్రామ, స్వర్ణవార్డు

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	18,000
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	18,000-21,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	130-00
రిటైల్ లైవ్	157-00
డ్రెస్డ్	228-00
స్కిన్‌లెస్	259-00

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

పుష్కర ఘాట్ల పరిశీలన

తాళ్లరేవు, న్యూస్‌టుడే: గోదావరి పరివాహక ప్రాంతాల్లో పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు పుష్కర ఘాట్లు ఎంతో కీలకమని జేసీ అపూర్వ భరత్ అన్నారు. గోవలంక, పిల్లంక గోదావరి పరివాహక ప్రాంతాల్లో జేసీ బుధవారం పర్యటించారు. పుష్కర ఘాట్ల పరిస్థితిపై ఆరా తీశారు. పోలేకుర్రులో శ్రీలక్ష్మీ గ్యాస్ ఏజెన్సీని పరిశీలించారు. గ్యాస్ వినియోగదారుడి పేరుతో వచ్చిన స్లిప్ ఆధారంగా పి.మల్లవరంలోని ఆ ఇంటికి వెళ్లి గ్యాస్ పంపిణీ, అదనపు వసూళ్లపై అడిగి తెలుసుకున్నారు. సుంకటరేవులో రైతు సేవా కేంద్రాన్ని సందర్శించారు. రైతులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. సర్పంచి కోరుకొండ సింహాద్రమ్మ, ఎంపీటీసీ మాజీ సభ్యుడు బోయిడి వేణుగోపాల్, డిప్యూటీ తహసీల్దారు సూరిబాబు, డిప్యూటీ ఎంపీడీవో ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

గోవలంకలో ఘాట్ల వివరాలపై ఆరా తీస్తున్న జేసీ అపూర్వ భరత్

స్తంభం విరిగిపడి వృద్ధుడి మృతి

మామిడికుదురు, న్యూస్‌టుడే: మండలంలోని పెదపట్నంలంక పరిధి గిడుగువారిపాలెంలో బుధవారం ఉదయం 16 కేవీ విద్యుత్తు పరివర్తకం ఉన్న స్తంభం విరిగిపడి స్థానిక మానేపల్లి శ్రీమన్నారాయణ(68) అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామంలోని రెండు చోట్ల పెళ్లిళ్లకు సంబంధించి తాను తయారు చేసిన అవిరేడు కుండలు ఇచ్చి తిరిగి సైకిల్‌పై ఇంటికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అక్కడున్న ఓ పెద్ద కొబ్బరి చెట్టు అమాంతం విరిగి ఎదురుగా ఉన్న విద్యుత్తు తీగలపై పడటంతో స్తంభం విరిగిపడిపోయింది. అదే సమయంలో అటుగా వెళ్తున్న శ్రీమన్నారాయణపై పడి మృత్యువాత పడగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మరో వ్యక్తి ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. మృతుని కుమారుడు దుర్గాప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నగరం పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ శంకర్ కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని రాజోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు.

శిశుగృహం బాలిక.. కేరళ దంపతులకు దత్తత

ధ్రువపత్రాలను బాద్‌షా, సమీనా దంపతులకు అందజేస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: కోనసీమ శిశు గృహంలో ఆశ్రయం పొందుతున్న 15 నెలల చిన్నారి సంజనను దత్తత కార్యక్రమంలో భాగంగా కేరళ రాష్ట్రానికి చెందిన బాద్‌షా, సమీనా దంపతులకు గురువారం కలెక్టర్ మహేష్ కుమార్ అప్పగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో శిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేసిన తర్వాత మొదటిసారి చిన్నారిని దత్తత ఇస్తున్నట్లు చెప్పారు. దేశ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే వారికి ఇక్కడ ఆశ్రయం పొందుతున్న చిన్నారులను దత్తత ఇస్తారన్నారు. దత్తత తీసుకునేవారి ఆర్థిక స్థితి, వయసు, ఇతర అర్హతలను తనిఖీ చేసి సీనియారిటీ ఆధారంగా దత్తత ఇస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ నాగమణి, ఛైల్డ్ ప్రొటెక్షన్ అధికారి ఉమాలక్ష్మి ఇతర అధికారులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో కొబ్బరిదింపు కార్మికుడు..

అంబాజీపేట: విద్యుదాఘాతంతో ఓ కొబ్బరిదింపు కార్మికుడు మృతిచెందిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నందంపూడి ఉన్నత పాఠశాల కాలనీకి చెందిన నేదునూరి జనార్దనరావు(55) స్థానికంగా ఓ తోటలో చెట్టు ఎక్కి కొబ్బరి కాయలు దింపు తీస్తున్న సమయంలో పక్కనే ఉన్న విద్యుత్తు తీగలు తగలడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఇతడికి భార్య సత్యవతి, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. జనార్దనరావు మృతితో గ్రామస్థులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

నేను, వీర్రాఘవ రెడ్డి మేడపాటి, S/o సత్తి రెడ్డి, R/o 15-75, శివాలయం వీధి, జి. మామిడాడ-533344. నా పేరు పాస్‌పోర్టులో "వీరమవరెడ్డి మేడపాటి"గా తప్పుగా నమోదైంది. సరైన పేరు "వీర్రాఘవరెడ్డి మేడపాటి" మరియు భవిష్యత్తులో అన్ని అవసరాల కోసం అదే పేరును పరిగణించాలి.

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

కాకినాడకి దగ్గర కరకుదురులో రోడ్‌కు ఆనుకొని 1.50 ఎ॥ పొలం అమ్మకం. ఇండ్లస్థలాలు, కమర్షియల్‌కు అనువుగా ఉంటుంది. ✆ 94918 00990, 94938 04766.

EENADU for Advertisement Contact: 8008597607

PLOT FOR SALE

KAKINADA CITY

308 Sq.yards West facing Commercial site for Sale/Lease at Karanamgari Junction, Kakinada. Cont: 94458 00581, 73933 40994.

JOBS

ELECTRICAL Or Instrumentation Engineers: (B.Tech & Diploma) 1+ Yrs Exp. in any Industry. Accountants: 8+ Yrs Exp. Financial Manager: 2+ Yrs Exp. ✆ 9550177629, 8143682132, 08834073924.

Wanted Receptionist to Work in GIDE Hospital, Kakinada. Contact Cell: 95337 81122.

Wanted Collection Boys, Lady Receptionist, Driver for a Chit Fund Company, Vidyuth Nagar, Kakinada. Cont. Cell: 79898 79447.

ప్రముఖ కంపెనీలలో కాంట్రాక్ట్ పద్ధతిలో గ్రౌండ్ లెవెల్ స్టాఫ్. ఏదైనా అర్హత, B.టెక్, డిప్లొమా, ITI, సిస్టమ్ ఆపరేటర్స్, సూపర్‌వైజర్. ✆ 8341177761

SECURITY GUARDS

తుని ప్రాంతంలో ప్రముఖ జ్యూయలరీ షాపులో పని చేయుటకు గన్‌మెన్ కావలెను (గన్+గన్ లైసెన్స్ తప్పనిసరి) డ్యూ॥ 12 గం॥ 30/31 రో॥ జీతం॥ 40000+ PF: 2000. Ph: 7893197794, 8978480164.

నెక్ సూచించిన కోడిగుడ్డ ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **4-80** పై॥

అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

అంధకారంలో ఆసుపత్రి రహదారి

పి.గన్నవరం, న్యూస్‌టుడే: అంబాజీపేట-గన్నవరం ర.భ.శాఖ రహదారి నుంచి పి.గన్నవరం సామాజిక ఆసుపత్రికి వెళ్లే మార్గంలో వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రి సమయంలో రోగులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఆసుపత్రికి నిత్యం సుమారు 150 మంది వరకు రోగులు వస్తుంటారు. ప్రధానంగా ఇది 50 పడకల ఆసుపత్రి. బాలింతలకు సంబంధించిన బంధువులు, ఇతర రోగులు రాత్రి సమయంలోనూ వస్తుంటారు. ఇదే ప్రదేశంలో 104, 108 వాహనాలు ఉన్నాయి. ఎంతో ప్రాధాన్యం గల ఈ రహదారిలో వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని అంతా కోరుతున్నారు. దీనిపై చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి నిమ్మకాయల సత్యనారాయణమూర్తి తెలిపారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం

కొత్తపేట: మోడెకుర్రు పరిధిలోని 11 కేవీ లైను మరమ్మతుల నిమిత్తం గురు, శుక్ర, శని వారాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు రాంబాబు తెలిపారు. ఆయా రోజుల్లో ఐదరికలపాలెం, యలమంచిలి వారిపేటలో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

1న గురుకులంలో ప్రవేశ పరీక్ష

రాజోలు,న్యూస్‌టుడే: రాజోలు మండలం శివకోటిలోని ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో 2026-27 విద్యాసంవత్సరానికి గాను ఐదో తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరం(ఆంగ్ల మీడియం)లో చేరేందుకు మార్చి 1న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ టి.లలితకుమారి తెలిపారు. 6 నుంచి 10వ తరగతి వరకు చేరేందుకు మార్చి 2న నిర్వహించనున్న పరీక్షను మార్చి 8కి మార్పు చేశామని చెప్పారు.

ఏటిగట్టు ప్రాంతంలో నరికేసిన చెట్లు

అక్రమంగా లంకమట్టి రవాణా

అయినవిల్లి, న్యూస్‌టుడే: మడుపల్లి పంచాయతీ పరిధిలో గోదావరి నదిపాయకు ఆనుకుని ఉన్న లంక భూముల్లో అర్ధరాత్రి సమయంలో మట్టి అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. అక్రమార్కులు ఎవరికీ అనుమానం రాకుండా వాహనాలతో వచ్చి మట్టి తవ్వి కొత్తపేట, రావులపాలెం వైపు ఇటుక బట్టీలకు తరలించుకుపోతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో బత్తాయి, కొబ్బరి చెట్లు సైతం నరికేశారు. ఏటిగట్టు సమీపంలో ఈ తవ్వకాలు జరగడం గమనార్హం. పరిశీలించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ విద్యాపతి తెలిపారు.

రేషన్ దందా.. ఆగేదెప్పుడో..

– న్యూస్‌టుడే, రావులపాలెం పట్టణం

పేదల బియ్యం అక్రమ రవాణా ఆగడం లేదు. రేషన్ మాఫియాదే పైచేయిగా ఉంటోంది. అధికారులు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరించడమే దీనికి ప్రధాన కారణంగా పలువురు భావిస్తున్నారు. నిత్యం ఏదో ఒక ప్రాంతంలో పట్టుబడుతున్నా కఠిన చర్యలు లేకపోవడంతో అక్రమార్కులు మరింత బరితెగిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ రేషన్ బియ్యం రవాణాపై ఉక్కుపాదం మోపాలని పలువురు కోరుతున్నారు.

అడ్డుకట్ట లేకుండాపోతోంది..

రావులపాలెం, ఆలమూరు, కొత్తపేట, రాజోలు, మామిడికుదురు, తదితర మండలాల్లో ఈ దందా ఎక్కువగా కొనసాగుతుంది. దళారులు గ్రామాల్లో ద్విచక్ర వాహనాలపై వీధి వీధికి తిరుగుతూ లబ్ధిదారుల నుంచి బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. మూటలుగా కట్టి మరో పెద్ద దళారీకి విక్రయిస్తున్నారు. వారు ఏకమొత్తంగా వ్యాన్లలో స్థానికంగా మిల్లులకు, కాకినాడ ప్రాంతాలకు తరలిస్తున్నారు. అక్కడ బియ్యాన్ని పాలిష్ చేసి మళ్లీ బయట మార్కెట్లో అధిక ధరకు విక్రయిస్తున్నారు. విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించి 6ఏ కేసులతో సరిపెడుతున్నారు.

జొన్నాడలో ఇటీవల రేషన్ బియ్యంతో పట్టుబడిన లారీ

ఇటీవల పట్టుబడిన కేసులు

ఇటీవల ఆలమూరు మండలం జొన్నాడ వద్ద రూ.10 లక్షల విలువ గల 30 టన్నుల బియ్యం, పాలెక్కు నుంచి జొన్నాడకు వ్యాన్‌లో 94 బస్తాల్లో తరలిస్తున్న 4,600 కేజీలు, రావులపాడు పెట్రోల్‌బంకు వెనక 50 బస్తాల్లో 1250 కేజీలు, పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర నుంచి వస్తున్న 2,500 కేజీలు, రాజోలు మండలంలో 3,500 కేజీల బియ్యాన్ని విజిలెన్స్, పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు.

కఠిన చర్యలు తీసుకుంటాం

ఎవరైనా రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. అక్రమంగా రవాణా చేసినా, నిల్వ చేసినా కేసులు నమోదు చేస్తాం. రవాణా జరిగినట్లు తెలిస్తే ప్రజలు సమాచారం ఇవ్వాలి. – పి.వెంకటేశ్వరరావు, ఎంఎస్‌ఓ

నగదు అందిస్తున్న పూర్వ విద్యార్థులు

ఆపదలో స్నేహితుడికి అండగా..

కొత్తపేట, న్యూస్‌టుడే: వానపల్లి ఉన్నత పాఠశాల 1999-2000 బ్యాచ్ విద్యార్థులు ఆపదలో ఉన్న స్నేహితుడికి అండగా నిలిచి మానవత్వం చాటుకున్నారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుకుమాని దుర్గాప్రసాద్‌కు బుధవారం రూ.70 వేలు అందజేశారు. కొంత నగదు బ్యాంకులో డిపాజిట్ చేయగా మరికొంత నగదు రూపంలో అందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీ సమస్యలను ఫొటో తీసి పంపండి రాజోలు: 80085 74174
ఉ.10 - మ.1 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884

స్పందనకు సంతోషం

పూడిక తొలగింపు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: బొబ్బర్లంక గ్రామంలోని డ్రెయిన్లలో పూడికలు ఏర్పడి మురుగునీరు పారక స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని గ్రామ సర్పంచి సరెళ్లెద్ది సుబ్బలక్ష్మి వద్ద ప్రస్తావించగా సిబ్బందితో శుభ్రం చేయించారు.

పైపులైను ఏర్పాటు

మామిడికుదురు: నగరం పరిధి పల్లి రమణావారి కాలనీలో తాగునీటి సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు చెప్పిన సమస్యను సర్పంచి జాలెం రమణకుమారి, కార్యదర్శి కూసుకుర్తి సురేష్ వద్ద ప్రస్తావించగా స్పందించారు. కొత్తగా పైపులైను వేసి తాగునీరు సరఫరా అయ్యేలా కార్యాచరణ చేశారు.

చెత్తాచెదారం శుభ్రం

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: ఊబలంకలో రోడ్డు చెంతన చెత్తాచెదారం పేరుకుపోవడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి రాజు దృష్టికి తీసుకుని వెళ్లడంతో సిబ్బంది పంపి శుభ్రం చేయించారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రాజోలు ఎస్సై బి.రాజేష్‌కుమార్ కోరారు. కడలిలోని నలంద పాఠశాల వద్ద కరస్పాండెంట్ బి.రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలు పాటించాలని సూచించారు. అనంతరం పాఠశాల నుంచి కడలి వరకు ప్లకార్డులు చేతపట్టి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. సర్పంచి గుబ్బల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, రాజోలు

‘చలో విజయవాడ’ విజయవంతానికి పిలుపు

అంబాజీపేట, సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ మార్చి 6న నిర్వహించే చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమగ్రశిక్ష జేఏసీ జిల్లా నాయకులు ఎన్.గంగాధరం, పీఎన్‌వీ రాజేష్‌కుమార్ కోరారు. స్థానిక విద్యాశాఖ కార్యాలయం వద్ద బుధవారం ఫ్లకార్డులతో ఆందోళన చేశారు. ● సఖినేటిపల్లి ఎంఈవో కార్యాలయం వద్ద జిల్లా నాయకులు శ్రీను, మహేష్, మణి తదితరులు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు. కరపత్రాలను ఆవిష్కరించారు.

అంబాజీపేటలో ఆందోళన చేస్తున్న సమగ్రశిక్షా ఉద్యోగులు

నేటి నుంచి జనసేన సభ్యత్వ నమోదు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: గురువారం నుంచి తలపెట్టిన జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పి.గన్నవరం నియోజకవర్గంలో విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సభ్యత్వం పొందిన వారికి పార్టీ సభ్యుడిగా గుర్తింపు, గౌరవం ఉంటుందన్నారు. పార్టీ కార్యక్రమాల్లో ప్రాధాన్యం, రూ.5 లక్షల ప్రమాద బీమా వర్తింపు, నాయకత్వ శిక్షణ, నాయకులుగా ఎదిగేందుకు అవకాశాలు వంటివి దక్కుతాయన్నారు.

వంతెన నిర్మించినా.. అప్రోచ్‌లు కరవేనా

పాశర్లపూడి లంక- లూటుకుర్రు మధ్య మీడియం డ్రెయిన్‌పై రెండున్నరేళ్ల క్రితం నిర్మితమైన వంతెనకు ఇప్పటివరకు అప్రోచ్‌లు ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాహనాల రాకపోకల సమయంలో చోదకులు నిత్యం యాతన పడుతున్నారు. ఈ విషయాన్ని పంచాయతీరాజ్ డీఈఈ అన్యం రాంబాబు దృష్టికి తీసుకువెళ్లగా ఆమోదం రాగానే అప్రోచ్ పనులను చేపట్టి పూర్తి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

పగలూ.. వెలుగులే..

ర.భ.శాఖ రహదారిపై ఉచ్చిలి రేవు నుంచి ఆత్రేయపురం వరకు ప్రతిరోజూ రాత్రి, పగలు తేడాలేకుండా వీధి దీపాలు వెలుగుతున్నాయి. పంచాయతీ, సచివాలయాల నుంచి క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది ఇదే మార్గంలో రాకపోకలు సాగిస్తున్నా వీటిని నియంత్రించే చర్యలు చేపట్టడం లేదు. పగలు కూడా వెలగడం వల్ల పంచాయతీకి అధిక మొత్తంలో బిల్లులు వస్తున్నాయి. ఈ విషయమై ఎంపీడీవో బీకేఎస్ఎస్ వెంకటరామన్ స్పందిస్తూ నివారణ చర్యలు చేపట్టేలా చూస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఆత్రేయపురం

అయిదేళ్లుగా మొండిగోడలతోనే..

గంగలకుర్రు చెరువుగట్టు వద్ద గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన రైతు సేవా కేంద్రం అయిదేళ్ల నుంచి మొండిగోడలతోనే దర్శనమిస్తోంది. అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని అన్నదాతలు కోరుతున్నారు. దీనిపై వ్యవసాయాధికారి కడలి ధర్మప్రసాద్‌ను వివరణ కోరగా నిధుల కొరతతో నిలిచిపోయిందని, ఉన్నతాధికారులకు తెలియజేసి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, అంబాజీపేట

అధ్వానంగా ఆర్టీసీ బస్టాండ్

అంబాజీపేట ఆర్టీసీ బస్టాండ్ అధ్వానంగా మారింది. నిర్మించి రెండు దశాబ్దాలకు పైబడి కావడంతో శిథిల స్థితికి చేరింది. ఓ వైపున పిల్లర్లు ధ్వంసమయ్యాయి. కిటికీల అద్దాలు పగిలిపోయాయి. ప్రయాణికులు కూర్చునేందుకు బల్లలు సక్రమంగా లేవు. అమలాపురం నుంచి అంబాజీపేట మీదుగా రావులపాలెం, రావులపాలెం నుంచి అంబాజీపేట మీదుగా అమలాపురంతో పాటు వివిధ ప్రాంతాలకు ఇక్కడి నుంచి బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. – న్యూస్‌టుడే, అంబాజీపేట

ప్రమాదకరంగా కల్వర్టు

ముక్తేశ్వరం జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలోని ప్రధాన రహదారిలో మురుగు కాలువపై కల్వర్టు రక్షణగోడలు కూలిపోయి ప్రమాదభరితంగా మారింది. ఒకవైపు అంచు దిగబడి గుంత ఏర్పడటంతో రాకపోకల సమయంలో ప్రయాణికులు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతులు చేపడతామని ర.భ.శాఖ జేఈ రమేష్ తెలిపారు. – న్యూస్‌టుడే, అయినవిల్లి

రూ.లక్షలు వెచ్చించి.. నిరుపయోగంగా వదిలేసి

బి.సావరంలో ఉపాధి హామీ పథకం నిధులు రూ.36.71 లక్షలతో నిర్మాణం చేపట్టిన సచివాలయ భవనం గత మూడేళ్ల నుంచి నిరుపయోగంగా మారింది. ఇంకా ఫ్లోరింగ్, ఎలక్ట్రికల్ పనులు చేయాల్సి ఉంది. దీనిపై పంచాయతీరాజ్ ఏఈ రవికుమార్‌ను వివరణ కోరగా గుత్తేదారుకు బిల్లులు చెల్లించని కారణంగా పనులు నిలిపివేశారన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, రాజోలు

వృథాగా తాగునీరు

ఆత్రేయపురం ప్రధాన రహదారి చెంత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కొళాయి వద్ద తాగునీరు వృథా అవుతోంది. దీనికి సంబంధించిన హెడ్ విరిగిపోవడంతో ఎంతో విలువైన నీరు నేలపాలవుతోంది. సంబంధిత అధికారులు కొత్త ట్యాప్ వేసేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీధర్ వద్ద ప్రస్తావించగా వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పారు. – న్యూస్‌టుడే, ఆత్రేయపురం

కాలువను బాగు చేయాలి

రామరాజులంకలో చాకలి చెరువు నుంచి విస్తరించి ఉన్న రెవెన్యూ డ్రెయిన్ అధ్వానంగా తయారైంది. మురుగునీరు నిలిచిపోయి అందులో వ్యర్థాలు కుళ్లి దుర్వాసన వ్యాపిస్తోంది. ఫలితంగా దోమలు, ఈగలు పెరిగి సమీప గృహాల వారు సతమతం అవుతున్నారు. పక్కనే కొళాయి ఉండటంతో తాగునీరు పట్టుకోవడానికి ఇబ్బందిగా ఉందని మహిళలు వాపోతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి టి.ఏసుబాబును వివరణ కోరగా పూడిక తీసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, మలికిపురం

కుమార్తె ఇంటికొచ్చి.. కానరాని లోకాలకు..

* గ్యాస్ ప్రమాద ఘటనలో వృద్ధురాలు మృతి

ఉండి, మలికిపురం, న్యూస్‌టుడే: పశ్చిమగోదావరి జిల్లా ఉండి చిక్కాలవీరన్న నగర్‌లో జరిగిన వంటగ్యాస్ ప్రమాద ఘటనలో వృద్ధురాలు మృతిచెందగా. మరో మహిళ ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇదే ఘటనలో మరో ఇద్దరు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాలు ఇలా.. మలికిపురం మండలం కేశనపల్లికి చెందిన సుబ్బాయమ్మ(70) ఉండిలో పెద్ద కుమార్తె మాసాబత్తుల లక్ష్మి ఇంటికి మూడు వారాల కిందట వెళ్లారు. అప్పుడే లక్ష్మి కంటికి శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆమెను పరామర్శించేందుకు ఏలూరు నుంచి వియ్యపురాలు ఇమ్మంచి జయ సైతం వచ్చారు. మంగళవారం డెలివరీ బాయ్ గ్యాస్ సిలెండర్ ఇంటికి తీసుకొచ్చారు. లీకేజీని పరీక్షించడానికి వెలిగించగా ఒక్కసారిగా పేలింది. ఈ ఘటనలో సుబ్బాయమ్మ, లక్ష్మి, జయతో పాటు డెలివరీ బాయ్‌కు తీవ్ర గాయాలవ్వడంతో చికిత్స నిమిత్తం విజయవాడ తరలించారు. వీరిలో ఒగ్గు సుబ్బాయమ్మ(70) అదేరోజు రాత్రి మృతిచెందారు. మరో ముగ్గురు చికిత్స పొందుతున్నారు.

సుబ్బాయమ్మ (పాత చిత్రం)

గతంలో సర్పంచిగా పనిచేసి..

సుబ్బాయమ్మ గతంలో కేశనపల్లి సర్పంచిగా పనిచేశారు. ఈమె కుమారుడు ఏసు సైతం గతంలో సర్పంచి గాను, భర్త ఉప సర్పంచి గాను పనిచేశారు. ఈమె మృతికి తెదేపా మండల శాఖ అధ్యక్షుడు అడబాల సాయిబాబా, మాజీ ఎంపీటీసీ సభ్యుడు అడబాల హరనాథ్ సంతాపం తెలిపారు.

డిమాండ్లు పరిష్కరించాలి

పి.గన్నవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్టీయూ చేపట్టిన దశల వారీ పోరాటంలో భాగంగా బుధవారం విజయవాడలో నిర్వహించే సమరశంఖం కార్యక్రమంలో పాల్గొనేందుకు పి.గన్నవరం మండల నాయకులు బయలుదేరి వెళ్లారు. మండల శాఖ అధ్యక్షురాలు కొప్పుల సత్యవేణి, ప్రధాన కార్యదర్శి కాపవరపు గోపాలకృష్ణ, కొమ్మర జానప్రసాద్, నల్లా బాలాజీ, పోల్నాటి నాగప్రసాద్, చొల్లంగి కేశవకుమార్ తదితరులు తరలివెళ్లారు.

విజయవాడ బయలుదేరిన ఎస్టీయూ నాయకులు

విజయదుర్గమ్మకు విశేషార్చన

మామిడికుదురు, న్యూస్‌టుడే: స్థానిక 216 జాతీయ రహదారి కూడలి సమీపంలో ఉన్న విజయదుర్గమ్మ ఆలయ 17 వార్షికోత్సవం సందర్భంగా బుధవారం విశేషార్చనలు జరిగాయి. గణపతి పూజ, పుణ్యాహవచనం, త్రిశూలార్చన, పంచామృతాభిషేకాలను నిర్వహించారు. అర్చకులు, పండితులు అమ్మవారికి వేదోక్తంగా కుంకుమార్చన చేశారు. వివిధ రకాల పూలతో అలంకరించారు. అనేకమంది భక్తులు దర్శనాలు చేసుకున్నారు.

విజయదుర్గమ్మ

అకాల వర్షంతో అవస్థలు

ఆలమూరు, న్యూస్‌టుడే: బుధవారం సాయంత్రం ఆలమూరు మండల వ్యాప్తంగా ఒక్కసారిగా మబ్బులు కమ్ముకుని, ఈదురుగాలులతో వర్షం కురిసింది. విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అధిక సంఖ్యలో ఇటుక బట్టీలకు నష్టం వాటిల్లింది. పచ్చి ఇటుక తడిసిపోవడంతో యజమానులు ఇబ్బందులు పడ్డారు. కొందరు టార్పాలిన్లు కప్పి తాత్కాలిక రక్షణ ఏర్పాట్లు చేశారు.

ఇటుకలపై టార్పాలిన్లు కప్పిన యజమానులు

ఎత్తిపోతల పథకం ఛైర్మన్ మృతి

అంకంపాలెం(ఆత్రేయపురం): వసంతవాడ ఎత్తిపోతల పథకం ఛైర్మన్ కరుటూరి భాస్కరరావు(86) బుధవారం మృతిచెందారు. అంకంపాలెం గ్రామానికి చెందిన ఈయన రైతుల పంట పొలాలకు సాగునీరు సక్రమంగా అందించేందుకు విశేష కృషి చేశారు. గతంలో వాడపల్లి దేవస్థానం, పాలకొల్లు చక్కెర ఫ్యాక్టరీ బోర్డు, ర్యాలి సహకార సంఘ సభ్యుడిగా పనిచేశారు. వైకాపా జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి సంతాపం తెలిపారు.

భాస్కరరావు

ప్రకటన

మా క్లయింటు అయిన Dr B.R. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉబలంక, అరుంధతి పేట, ఉబలంక, డోర్. నెం.4-165 రు కాపురస్తులు యార్లగడ్డ శివ రాజు గారి కుమారుడు యార్లగడ్డ నరేంద్ర కుమార్ గారు మాకు ఇచ్చిన సంజాయిషీ పై యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

మా క్లయింటు అయిన యార్లగడ్డ నరేంద్ర కుమార్ గారు ది.19-07-2021 Doc No.1768/2021 ద్వారా శ్రీమతి నాగ సంతోషి వల్లరి గారి వద్ద నుండి క్రయం పొందిన ఆస్తి అనగా తూర్పు గోదావరి జిల్లా, రావులపాలెం మండలం, ఊబలంక గ్రామం తాలూకు 143.93 చ.గ. స్థలము తాలూకు ఒరిజనల్ లింక్ దస్తావేజులు అనగా Doc No.1407/2003, Doc No.164/2005, Doc No.2006/2011, Doc No.538/1985 మా క్లయింటు ఇంటి వద్ద నుండి రావులపాలెం సెంటర్ కి వెళ్తూ ఉండగా దారి మార్గంలో పడిపోయినవి ఎంత వెతికిన కనపడలేదు అందు పై రావులపాలెం SHO వారికి కంప్లయింట్ చేయగా వారు దొరకలేదు అని Certificate జారీచేసినారు.

కావున పైన ఉదహరించిన విషయములను గమనించి మా క్లయింట్ తాలూకు ఒరిజనల్ లింక్ దస్తావేజులు అనగా Doc No.1407/2003, Doc No.164/2005, Doc No.2006/2011, Doc No.538/1985 ఎవరికైననూ దొరికిన యెడల ఈరోజు నుండి 7 పని దినములలోగా పైన ఉదహరించిన మా క్లయింట్లు అడ్రస్ కు కాని లేక మాకు కానీ తెచ్చి ఇచ్చినచో తగు రీతిని బహుమతిని పొందగలరు.

వక్కలంక సత్యనారాయణమూర్తి
M(T). రాజశ్రీ, T. శ్రీరామ్ రత్నాకర్ అడ్వకేట్స్,
డో.నెం.7-9-29,సాంబమూర్తి వీధి,
రామారావుపేట, కాకినాడ. సెల్:98490 12112

చుట్టూ గోదారి.. సాగునీటికి దారేది?

న్యూస్‌టుడే, అంబాజీపేట

వైనతేయ గోదావరి నది చెంతన ఉన్న అంబాజీపేట మండలం తొండవరం, వాకలగరువు, నందంపూడి గ్రామాల రైతులు సాగునీటికి ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఉప్పునీటితో పంటలు పండించేందుకు కష్టమవుతుందని ఆవేదన చెందుతున్నారు. ఆయా గ్రామాల్లోని సుమారు వెయ్యి ఎకరాలకు పైగా కొబ్బరి తోటల్లో అంతర పంటలుగా వివిధ రకాలు సాగు చేస్తున్నారు. వీటికి సాగునీరు అందని పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో మోటార్లతో మళ్లించుకుంటున్నారు.

ఆటు, పోట్ల కారణంగా..

వైనతేయ గోదావరి నదీపాయలో పి.గన్నవరం మండలం ముంజవరం నుంచి గోరింకల కౌశిక డ్రెయిన్ ద్వారా వచ్చేనీరు పంటపొలాలకు అందించేందుకు ఉపయోగపడం లేదు. ఆ డ్రెయిన్‌లో ఆటు, పోటు ఉండటంతో గోదావరి పోటు సమయంలో ఉప్పునీరుగా మారుతుంది. దీంతో పంటలు సాగు చేస్తున్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పి.గన్నవరం మండలం ముంజవరం లాకు వద్ద ఉప్పునీరు రాకుండా మూడు నెలల పాటు అడ్డుకట్ట వేస్తే చప్పనీరు వస్తుంది. దీంతో పంటలను సాగు చేసేందుకు అవకాశం ఉంటుంది. దీనిపై అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కౌశికనది నుంచి మోటారుతో సాగునీరు పొలాలకు మళ్లింపు

50 ఏళ్ల క్రితం వరకు..

సుమారు 50 ఏళ్ల క్రితం వరకు ఆయా గ్రామాల్లో మంచినీరు ఉండేది. బోర్లు వేసుకుని కొబ్బరి తోటల్లో అంతర పంటలుగా కోకో, పోక, అరటితో పాటు కూరగాయాలు పండించేవారు. ఆరుతడి పంటలు సైతం వేసేవారు. చమురు సంస్థల బాంబ్ బ్లాస్టింగ్ కార్యకలాపాల కారణంగా నదీ జలాలు కలుషితమై ఉప్పునీరుగా మారిపోయిందని రైతులు అంటున్నారు.

అప్పట్లో ప్రతిపాదనలు వెళ్లినా..

తొండవరంలో ఎత్తిపోతల పథకం నిర్మించేందుకు గతంలో అధికారులు ప్రతిపాదనలు తయారు చేశారు. 2003లో గ్రామస్థులు ఈ సమస్యపై ఆందోళనకు దిగడంతో అప్పటి పాలకులు ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అది ఆచరణ సాధ్యం కాలేదు.

-పేరాబత్తుల పెద్దసుబ్బరాజు, రైతు, తొండవరం

నిత్యాన్నదాన పథకానికి విరాళం

వాడపల్లి(ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి నిత్యాన్నదాన పథకానికి వెలిచేరుకు చెందిన నల్లం ఫౌండేషన్ ఛైర్మన్ నల్లం వెంకటరామారావు, భారతి దంపతుల కుటుంబ సభ్యులు రూ.1,00,116 విరాళాన్ని బుధవారం సమర్పించారు. వీరికి స్వామివారి చిత్రపటం అందజేసి దేవస్థానం ఈవో ఎన్ఎస్ సూర్యచక్రధరరావు అభినందించారు.

దాత కుటుంబ సభ్యులకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న ఈవో

పాఠశాలకు కుర్చీలు అందజేత

మామిడికుదురు: ఈదరాడ జడ్పీ ఉన్నత పాఠశాలకు కేశవదాసుపాలేనికి చెందిన యెనుముల లక్ష్మీనారాయణమ్మ తన తల్లి యెరుబండి వరలక్ష్మి స్మారకంగా రూ.20 వేల విలువైన 8 ఇనుప కుర్చీలను బుధవారం అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు జి.సాయిబాబా, ఎస్ఎంసీ ఛైర్మన్ సీహెచ్ బుజ్జిబాబు, ఉపాధ్యాయులు దాతను అభినందించారు.

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం • రామచంద్రపురం

పూజలు చేస్తున్న దంపతులు

స్వామివారి గ్రామోత్సవం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: భూపయ్యఅగ్రహారంలోని శ్రీసీతారామచంద్రమూర్తి స్వామి నూతన ఆలయ ప్రాంగణంలో బుధవారం విష్వక్సేనారాధన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఈవో మాచిరాజు లక్ష్మీనారాయణ, సుబ్బలక్ష్మి దంపతులు విగ్రహాలకు, యంత్రాలకు క్షీరాధివాసం చేసి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు

విజయవాడలోని ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్రీడాపోటీలు రెండో రోజు కొనసాగాయి. అందులో మంత్రులు అచ్చెన్నాయుడు, సుభాష్, సత్యకుమార్ తదితర నేతలు సందడి చేశారు.
– న్యూస్‌టుడే, విజయవాడ క్రీడలు

కరపత్రాలను చూపిస్తున్న దృశ్యం

బ్రహ్మోత్సవ కరపత్రాల ఆవిష్కరణ

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయంలో ఏప్రిల్ 20 నుంచి 24 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు ప్రారంభించారు. దీనికి సంబంధించిన కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. ఆలయ ఛైర్మన్ రామకృష్ణంరాజు, సహాయ కమిషనర్ సత్యనారాయణ ఏర్పాట్లు సమీక్షించారు. బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు సహాయ కమిషనర్ తెలిపారు.

ఆక్రమణలో మురుగు కాలువలు

వెంటాడుతున్న ముంపు సమస్యలు

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

పంట కాలువల ద్వారా సాగునీరు అందించడం ఎంత కీలకమో.. భారీ వర్షాల సమయంలో ముంపు బారినపడిన పంటలను కాపాడుకునేందుకు మురుగు కాలువల వ్యవస్థ అంతే ముఖ్యం. ఖరీఫ్‌లో భారీ వర్షాలకు ఏటా వరిచేలు ముంపు బారిన పడుతున్నాయి. చేలల్లోంచి ముంపు సకాలంలో దిగకపోవడంతో రైతులు భారీగా నష్టపోవాల్సి వస్తోంది. డ్రెయిన్ల ఆధునికీకరణ అంతంతమాత్రంగానే చేపట్టడం.. మురుగుకాలువల వ్యవస్థ ఆక్రమణల కారణంగా ఈ పరిస్థితి ఏర్పడుతోంది.

ఎందుకింత నిర్లక్ష్యం..?

మురుగుకాలువలకు సంబంధించి పొడవు, వెడల్పు వంటి కొలతలు రికార్డుల్లో పక్కాగా ఉన్నా.. ఆక్రమణల తొలగింపులో చిత్తశుద్ధి కొరవడుతోంది. కాలువలకు నీటి నిలుపుదల సమయంలో వీటి ఆధునికీకరణ, ఆక్రమణల తొలగింపునకు చర్యలు చేపట్టాల్సి ఉన్నా.. ఎక్కడా ముందుకు సాగని పరిస్థితి కనిపిస్తోంది.

ముమ్మిడివరం నియోజకవర్గంలో 45 ప్రధాన, మధ్య, చిన్న తరహా, రెవెన్యూ డ్రెయిన్లు 110 కిలోమీటర్ల పొడవున విస్తరించి ఉన్నాయి. పూడిక పేరుకుపోవడం, ఆక్రమణల కారణంగా ఇరుకుగా మారడంతో భారీ వర్షాల సమయంలో పంట పొలాల్లో ముంపు నీరు చేరుతోంది. ఆక్వా చెరువుల్లోని వ్యర్థాలు, పూడిక మట్టిని మురుగుకాలువల్లోకి వదలడం, గట్లు ఎత్తు పెంచడం వంటి పరిస్థితుల్లో వాటి స్వరూపం మారిపోతోంది. గతంలో అధికారులు సర్వే చేపట్టి 260 చోట్ల ఆక్రమణలు ఉన్నట్లు గుర్తించారు. కొన్నిచోట్ల నోటీసులు ఇచ్చారు. తర్వాత వాటి సంగతి మరిచారు.

ఆరేళ్లుగా తట్టమట్టి తీయలేదు..

డ్రెయిన్ల ఆధునికీకరణకు ఏటా నిధులు కేటాయిస్తున్నా.. పనులు ముందుకు సాగడం లేదు. ఇప్పటి వరకు ఒక్క మురుగు కాలువలోనూ తట్టమట్టి తీయని పరిస్థితి కనిపిస్తోంది. ప్రధాన కారణం ఆక్రమణలు. చాలాచోట్ల వీటిని ఆక్రమించుకుని కలిపేసుకోవడంతో బక్కచిక్కిపోతున్నాయి. డ్రెయిన్లకు సంబంధించి పొడవు, వెడల్పు వంటి కొలతలు దస్త్రాల్లో పక్కాగా ఉన్నాయి. వీటి ఆధారంగా తవ్వకాలు చేపడితే ఎంతమేరకు ఆక్రమణలకు గురయ్యాయో తెలుస్తుంది. వీటి జోలికి ఎవరూ వెళ్లడం లేదు. కొన్ని చోట్ల డ్రెయిన్ గట్లపై పక్కా నిర్మాణాలు చేపట్టిన పరిస్థితులు ఉన్నాయి.

కేశనకుర్రులోని పెరుమాళ్లరాజు డ్రెయిన్ గట్టు ఆక్రమణ

ఆక్వా పూడిక డ్రెయిన్లకు మళ్లింపు..

ఆక్వా సాగులో చెరువుల నుంచి నీరు బయటకు మళ్లించడం కీలకం. అవసరమైన సమయంలో నీరు డ్రెయిన్లలోకి వెళ్లేందుకు ఆక్వా రైతులు ఏర్పాట్లు చేసుకుంటారు. డ్రెయిన్ సౌకర్యం ఉన్న చెరువుల్లో ఆరగట్టకుండా అడుగుభాగాన ఉండిపోయిన పూడికను ఇంజన్ల సాయంతో డ్రెయిన్లలోకి (డ్రెడ్జింగ్) మళ్లిస్తున్నారు. దీని వల్ల చెరువుల్లోని పూడిక డ్రెయిన్లలోకి చేరి పూడిపోతోంది. దీంతో ఎగువ ఆయకట్టున ఉన్న వరిచేల నుంచి నీరు దిగే అవకాశం ఉండటం లేదు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పామర్రు, న్యూస్‌టుడే: కె.గంగవరం విద్యుత్తు కేంద్రం పరిధిలో వార్షిక మరమ్మతుల నిర్వహణ, రంగులు వేయడం తదితర పనుల నిమిత్తం గురువారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కె.రత్నాలరావు వెల్లడించారు. కె.గంగవరం, సత్యవాడ, తామరపల్లి, కుందూరు గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఇంటర్ పరీక్షలకు 66 మంది గైర్హాజరు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర ఇంగ్లీష్ పరీక్ష బుధవారం ప్రశాంతంగా ముగిసింది. డా.ఎంజీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో జనరల్ విద్యార్థులు 153 మందికి 138 మంది, ఒకేషనల్ విద్యార్థులు 116 మందికి 106 మంది పరీక్ష రాశారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 266 మందికి 249 మంది, తారా జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రంలో 262 మందికి 238 మంది హాజరయ్యారు. మూడు కేంద్రాల్లో 66 మంది గైర్హాజరైనట్లు ఆయా పరీక్షా కేంద్రాల డీవోలు తెలిపారు.

ఉద్యోగులకు ఉచిత నేత్ర పరీక్షలు

కంటి పరీక్షలు చేయించుకుంటున్న పరిపాలనాధికారి

యానాం, న్యూస్‌టుడే: కాకినాడకు చెందిన మేక్సీ విజన్ సూపర్ స్పెషాలిటీ నేత్ర పరీక్ష బృందం స్థానిక పరిపాలనాధికారి కార్యాలయంలో బుధవారం ఉచిత నేత్ర పరీక్ష శిబిరం నిర్వహించారు. 100 మందికి పైగా వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. పరిపాలనాధికారి అంకిత్‌కుమార్, సూపరింటెండెంట్ అనిల్ శ్రీనివాస్, సమాచారశాఖాధికారి కొల్లు ప్రసాద్ బృందం వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

నూతన అధ్యాయానికి శ్రీకారం

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఎమ్మెల్యేలకు కుటుంబ సమేతంగా ఆత్మీయ ఆతిథ్యమిచ్చి రాష్ట్ర రాజకీయాల్లో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారని తెదేపా జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు పొట్టేల బాలు అన్నారు. మురమళ్లలోని బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇతర నాయకులు లోకేశ్‌ను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సంబంధాలను మెరుగుపర్చుకోవాలన్నారు.

పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: గొల్లవిల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ బుధవారం నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

విద్యార్థులతో ఉపాధ్యాయులు

హోటల్‌లో తనిఖీలు

● రూ.11వేలు అపరాధ రుసుం విధింపు

అమలాపురం హోటల్‌లో ఆహార పదార్థాలను తనిఖీ చేస్తున్న అధికారులు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురం గడియారస్తంభం కూడలిలోని ఏవీఎస్ హోటల్‌లో తనిఖీలు నిర్వహించి రూ.11వేలు అపరాధ రుసుం విధించినట్లు మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్‌కుమార్ తెలిపారు. హోటళ్లలో దుర్వాసన వచ్చిన మాంసం వడ్డించారని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరగడంతో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఎక్కువసార్లు మరిగించిన నూనెతో పాటు నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు గుర్తించారు. వండిన ఆహార పదార్థాలను ఫ్రిజ్‌లో ఎందుకు ఉంచారని ప్రశ్నించారు. ప్లాస్టిక్ కవర్లలో కూరలు, ఉల్లి చట్నీ, ఆహారపదార్థాలు ఫ్రిజ్‌లో నిల్వ ఉంచడాన్ని గుర్తించారు. పొయ్యి మీదున్న నూనె నాణ్యతను పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో పాలు కల్తీ ఘటన నేపథ్యంలో ఈ దాడి చేశామన్నారు. పట్టణంలో ప్రతి హోటల్‌ను పరిశీలిస్తున్నామని.. మరిగించిన నూనెను జిల్లా ఆహార భద్రత ప్రమాణాల విభాగానికి పంపిస్తామని, దీనిస్థాయి 25 శాతానికి మించితే చర్యలు తీసుకుంటామన్నారు. వంటగదిలో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేకపోవడంతో రూ.వెయ్యి, నిల్వ ఉంచిన చికెన్, ఇతర ఆహార పదార్థాలు సరిగా లేవని, మరిగించిన నూనె తదితర వాటిపై రూ.10వేలు అపరాధ రుసుం చెల్లించేలా ఆదేశాలు జారీచేశారు. చికెన్, వంట నూనె, మసాలా సరకుల్ని డంపింగ్‌యార్డులో పారబోశారు. తనిఖీల్లో మున్సిపల్ ఏఈ కె.వెంకటేష్, బండి వీరన్న, నాగబాబు, కుమార్, వార్డు కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను పరిష్కరించాలి

ఐజీ అశోక్‌కుమార్

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించి నిందితులకు శిక్ష పడేలా దర్యాప్తు వేగవంతం చేయాలని ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ ఆదేశించారు. ఐ.పోలవరం పోలీస్‌స్టేషన్‌ను బుధవారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్, ఎస్‌బీ సీఐ పుల్లా సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. భద్రత, భరోసా కల్పించేందుకు నిరంతరం గస్తీ నిర్వహించి బాధితులతో మర్యాదగా మెలగాలని సిబ్బందికి సూచించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్పీ రాహుల్‌మీనా, డీఎస్పీ వి.ప్రమోద్, సీఐ మోహన్‌కుమార్, ఎస్సై రవీంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

సందడిగా పాఠశాల వార్షికోత్సవం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: కొమానపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ఉన్నత పాఠశాల అప్‌గ్రేడ్ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి వార్షికోత్సవ వేడుకలు ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు చేసిన ఏకపాత్రాభినయం, జానపద సాహిత్య నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

పథకాలను వినియోగించుకోవాలి

కాట్రేనికోన: రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు, డ్వాక్రా సభ్యులకు ప్రవేశపెట్టిన వివిధ రకాల సంక్షేమ పథకాలను వినియోగించుకుని ఆర్థిక వృద్ధి సాధించాలని విజయవాడ సెర్ప్ నుంచి వచ్చిన అధికారి డా.వి.వెంకటేశ్వరరావు, మత్స్యశాఖ డీపీఎం వి.పవన్‌కుమార్ పేర్కొన్నారు. పల్లం, చిర్రయానం గ్రామాల్లో వీవోలు, రంగపేపలు, సముద్ర నాచు పెంపకాన్ని బుధవారం వారు పరిశీలించారు. ఏపీఎం వి.శ్రీనివాసరావు, బి.భాగ్యమ్మ, సంఘ, వెంకటలక్ష్మి, డ్వాక్రా సభ్యులు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో 98 మందికి ఉద్యోగాలు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం వీఎస్ఎం కళాశాలలో బుధవారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో ఇంజినీరింగ్, డిగ్రీ పాలిటెక్నిక్ విద్యార్థులు 98 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల వైస్ ప్రెసిడెంట్ ఎం.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. సర్వోర్ట్ టెక్నాలజీస్ నిర్వహించిన ఎంపికలకు 140 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో ఇంజినీరింగ్ విద్యార్థులు 40 మంది, పాలిటెక్నిక్ విద్యార్థులు 30 మంది, డిగ్రీ విద్యార్థులు 28 మంది టెక్నికల్ ట్రైనీస్ పోస్టులకు అర్హత సాధించారు.

అసంపూర్తిగా భవన నిర్మాణం

అమలాపురం మండలం చిందాడగరువులోని రైతు సేవా కేంద్ర భవనమిది. గత వైకాపా పాలనలో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అవుతున్నా పూర్తికాలేదు. ఈ కార్యాలయ సిబ్బంది పరాయిపంచన విధులు నిర్వహిస్తున్నారు. భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు.–న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

తాగునీటి ట్యాంకు పూర్తయ్యేదెన్నడో..?

అమలాపురం మండలం ఇందుపల్లిలోని తాగునీటి ట్యాంకు నిర్మాణ పనులు మందకొడిగా సాగుతున్నాయి. ఏడాదిగా తాగునీటి ట్యాంకు పనులు జరుగుతున్నా పూర్తికాని పరిస్థితి నెలకొంది. వేసవి ప్రారంభమవుతున్న తరుణంలో ఈ ట్యాంకును అందుబాటులోకి తీసుకురావాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో గ్రామంలో తాగునీటి వెతలు తీరక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని ఈ తాగునీటి ట్యాంకును త్వరితగతిన ప్రారంభించాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

మురుగుపారే మార్గమేదీ..?

ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని గొల్లలవీధి ప్రాంతంలో డ్రెయిన్ పరిస్థితి ఇది. పూడిక తొలగించక, మురుగు ముందుకుసాగే మార్గం లేక నిల్వ చేరుతోంది. దుర్వాసనతో దోమలు వ్యాప్తి చెంతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.
–న్యూస్‌టుడే, ముమ్మిడివరం

చెరువులా కొత్తూరు రోడ్డు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం పరిసర ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం జోరుగా కురిసిన వర్షంతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. వేసవి ఎండలు పెరుగుతున్న సమయంలో వర్షం కురవడంతో కాస్తంత చల్లదనం తోడయింది. వర్షంతో మురుగుకాలువలు పొంగి రోడ్లను ముంచెత్తాయి. కొత్తూరు రోడ్డు స్టీల్‌విల్‌పేట ప్రాంతం చెరువులా మారింది. కాలువల్లో సకాలంలో పూడిక తొలగించని కారణంగా ఈ పరిస్థితి తలెత్తిందని స్థానికులు చెబుతున్నారు.

పదో తరగతి విద్యార్థులకు చిట్కాలు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి అర్థం చేసుకుని చదవాలని, ముఖ్యమైన పాయింట్లను నోట్సు రాసుకోవాలని రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఆర్డీఎస్ ప్రసాద్ తెలిపారు. అమలాపురం వెత్సావారి అగ్రహారం మహాత్మాగాంధీ మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు అకొండి సింహాచలం సర్వీస్ ట్రస్టు ఆధ్వర్యంలో పరీక్ష చిట్కాలు, మెమరీ పద్ధతులు.. పుస్తకాలను బుధవారం అందజేశారు. అకొండి పవన్, హెచ్ఎం ఘన సత్యనారాయణ, జనసేన నాయకులు పిండి రాజ, వరద మల్లేశ్వరరావు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

పురస్కారం ప్రదానం చేస్తున్న ప్రముఖులు

కేవీవీకి పురస్కారం అందజేత

రామచంద్రపురం, న్యూస్‌టుడే: విద్యాదాత డాక్టర్ గరిగిపాటి రుద్రయ్య చౌదరి విద్యారంగంలో ధ్రువతారని మోడరన్ విద్యా సంస్థల అధినేత లయన్ జి.వి.రావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. రుద్రయ్య చౌదరి వర్ధంతి సందర్భంగా ఆ విద్యా సంస్థల ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన సభలో వారు మాట్లాడారు. అనంతరం గణిత రంగంలో విశిష్ట సేవలందించిన డాక్టర్ కె.వి.వి.సత్యనారాయణకు గణిత మహర్షి పురస్కారాన్ని అందించారు. ముఖ్యఅతిథి కొప్పిర్తి వెంకటరమణమూర్తి వర్తమాన చరిత్ర అధ్యయనం-ప్రాముఖ్యం అంశంపై ప్రసంగించారు. రుద్రయ్య చౌదరి ఎండోమెంట్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు ప్రతిభ, ఉపకారవేతనాలు అందించారు. కార్యక్రమంలో డాక్టర్ స్టాలిన్, గరిగిపాటి సూర్యనారాయణమూర్తి, ప్రిన్సిపల్ సీహెచ్.రాజేష్, అకడమిక్ డైరెక్టర్ కె.సాయిరాం చౌదరి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రాజీనామా చేయాలి

మాజీ సీఎం, ఎంపీ డిమాండ్

మాట్లాడుతున్న మాజీ సీఎం నారాయణసామి, ఎంపీ వైద్యలింగం

యానాం, న్యూస్‌టుడే: దరియాలతిప్ప గ్యాస్ లీకేజీ ఘటనలో పరిహారం కోరుతూ 134 రోజులుగా ఆందోళన చేస్తున్నా సీఎం ఎన్.రంగసామి, దిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు పరిష్కరించకపోవడం సరికాదని, వారు తక్షణమే పదవులకు రాజీనామా చేయాలని మాజీ సీఎం వి.నారాయణసామి డిమాండ్ చేశారు. వాక్ ఫర్ యానాం కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎంపీ వైథిలింగంను దరియాలతిప్ప వద్ద ఆందోళనకారులు గో బ్యాక్ అంటూ నిరసన తెలియజేయడం పట్ల నారాయణసామి బృందం అసంతృప్తి వ్యక్తం చేసింది. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. జరిగిన ఘటన గురించి కేంద్ర పెట్రోలియం శాఖమంత్రి, హోంమంత్రులకు ఎంపీ వైథిలింగం ఫిబ్రవరి 3న లేఖ రాశారని, పార్లమెంటులో జీరో అవర్లో ఈ అంశంపై ప్రస్తావించారన్నారు. అవగాహన లేకుండా నిరసన తెలిపారన్నారు. సమావేశంలో ఎంపీ వైథిలింగంతో పాటు ఎమ్మెల్యే వైద్యనాథన్, కార్తికేయన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరదాని దినేష్; ఇన్‌ఛార్జి కాటంశెట్టి రామమూర్తి, పైడికొండల రాజబాబు, చెక్కల అరుణ్‌కుమార్, తిరుకోటి ఆదిమూర్తి, గణేష్ పాల్గొన్నారు.

పాఠశాలకు వితరణ

అల్లవరం, న్యూస్‌టుడే: తూర్పులంక జడ్పీ ఉన్నత పాఠశాలకు మోసుగంటి గంగయ్య మెమోరియల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సౌండ్ సిస్టం అందించినట్లు ప్రధానోపాధ్యాయుడు మల్లపరాజు తెలిపారు. కార్యక్రమంలో నకుల రాజు, భాగ్య లక్ష్మి, రుద్రరాజు రమేష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

అధికారులపై క్రమశిక్షణ చర్యలు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: రామచంద్రాపురం మున్సిపాలిటీ అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసినట్లు ఉప లోకాయుక్త రజని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్తి పన్ను వసూళ్లు, ఇంజినీరింగ్ పనుల అమలుకు సంబంధించి ప్రభుత్వ నిధులు దుర్వినియోగమైనట్లు 2024లో ఫిర్యాదు వచ్చిందన్నారు. దీనిపై సమగ్ర విచారణ అనంతరం బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకున్నట్లు ప్రభుత్వం లోకాయుక్తకు నివేదిక ఇచ్చిందని ఉప లోకాయుక్త చెప్పారు.

క్యాన్సర్ చికిత్సా కేంద్రం సాధనకు కృషి



రోగులకు స్వీట్లు పంపిణీ చేస్తున్న మల్లాడి

యానాం, న్యూస్‌టుడే: యానాం పరిసర ప్రాంతాల ప్రజలకు మంచి వైద్య సేవలు అందేలా జిప్‌మెర్ మల్టీ స్పెషాలిటీ కన్సల్టింగ్ యూనిట్‌ను అభివృద్ధి చేయడంతో పాటు క్యాన్సర్ చికిత్సకేంద్రం, వైద్య కళాశాలల సాధన లక్ష్యంగా పనిచేస్తానని ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు అన్నారు. బుధవారం స్థానిక జిప్‌మెర్ ఆసుపత్రి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలో పాల్గొని ప్రసంగించారు. వచ్చే నెల రూ.5 కోట్ల వ్యయంతో సీటీ స్కాన్ రానుందన్నారు. సభకు అధ్యక్షత వహించిన జిప్‌మెర్ ముఖ్యవైద్యాధికారి ఆనందరాజు మాట్లాడుతూ ఇప్పటి వరకు 95వేల మందికి ఓపీడీ సేవలు అందించామన్నారు. వార్షికోత్సవం సందర్భంగా రోగులు, వారి బంధువులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. డయాలిసిస్ రోగులకు అదనపు మందుల్ని తన సొంత ఖర్చుతో సమకూర్చి పంపిణీ చేశారు.

మరిన్ని విజయాలు సాధించాలి

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: న్యూదిల్లీలో నిర్వహించిన కిక్ బాక్సింగ్ పోటీల్లో రామచంద్రపురం పట్టణానికి చెందిన కారమూరి లేఖా నిహారిక రెండు బంగారు, ఒక రజిత పతకాలు సాధించింది. ఈ సందర్భంగా ఆమె మర్యాదపూర్వకంగా కలెక్టర్ మహేష్‌కుమార్‌ను గురువారం కలిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు.

ఉపాధి మేళాలో 19 మంది ఎంపిక

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉపాధి భవనంలో ప్రతీ వారం నిర్వహించే ఉపాధి మేళాలో బుధవారం 19 మంది ఎంపికయ్యారని ఫౌండేషన్ ఛైర్మన్ సత్యం తెలిపారు. అరవింద ఫార్మాకు ఏడుగురు, న్యూలాండ్ ఫార్మాకు నలుగురు, అపోలో ఫార్మసీకి ఎనిమిది మంది ఎంపికయ్యారని వివరించారు.

చదరంగం పోటీల ప్రచార పత్రిక ఆవిష్కరణ

అల్లవరం, న్యూస్‌టుడే: అమలాపురంలోని దిల్లీపబ్లిక్ స్కూల్‌లో మార్చి 8న జరిగే రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలకు సంబంధించిన ప్రచార పత్రికను డీఈవో నాగేశ్వరరావు గురువారం కలెక్టరేట్ వద్ద ఆవిష్కరించారు. ఈ పోటీల్లో విజయం సాధించిన వారికి రూ.లక్ష నగదు బహుమతి అందజేస్తారన్నారు. ఆసక్తి ఉన్న వారు ఆంధ్ర చెస్ వెబ్‌సైట్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.

పాఠశాలల్లో తాగునీటికి తిప్పలు

న్యూస్‌టుడే, కాట్రేనికోన

కాట్రేనికోన మండలంలోని కొన్ని పాఠశాలలను తాగునీటి సమస్యలు వెంటాడుతున్నాయి. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో దాహం తీరే పరిస్థితి కనిపించడం లేదు. నాణ్యమైన నీరు అందుబాటులో లేకుంటే ఏదొక నీరు తాగి రోగాలబారిన పడే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి పాఠశాలల్లో మూలకు చేరిన ఆర్వో ప్లాంట్లను బాగుచేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఇదీ పరిస్థితి..

గచ్చకాయలపోరలోని ప్రాథమిక పాఠశాలలో 70 మంది పిల్లలు చదువుతున్నారు. ఇక్కడ నాడు-నేడు రెండో విడతలో కొన్ని పనులు చేపట్టారు. ఆర్వోప్లాంటు ఏర్పాటు చేయలేదు. సిబ్బంది కొళాయి నీటిని డబ్బాలో ఏర్పాటు చేస్తున్నారు. కొంతమంది ఇళ్ల నుంచి సీసాలలో తెచ్చుకుంటున్నారు. ● నాగాపట్టణం పాఠశాలలో 48 మంది పిల్లలు ఉన్నారు. ఇక్కడ నాడు-నేడు రెండో విడతలో ఆర్వో ప్లాంట్ ఇచ్చారు. ట్యాంకు సౌకర్యం లేకపోవడంతో నాలుగేళ్లుగా ఆర్వోప్లాంట్ నిరుపయోగంగా ఉంది. కొళాయినీటిని బిందెలో పట్టి పిల్లలకు అందుబాటులో ఉంచుతున్నారు. కొంతమంది ఇళ్ల నుంచి తెచ్చుకుంటున్నారు. ● రాజానగరంలో సుమారు 30 మందిపైనే పిల్లలు ఉన్నారు. ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయలేదు. ● గచ్చకాయలపోర ఉన్నత పాఠశాలలో 145 మంది చదువుతున్నారు. ఇక్కడా తాగునీరు లేదు. ● చిర్రయానం హైస్కూల్‌లో నాడు-నేడు మొదటి విడతలో ఏర్పాటుచేసిన ఆర్వోప్లాంట్ పనిచేయడం లేదు. మిగిలిన తీరగ్రామాల పాఠశాలల్లోనూ ఈ సమస్య ఉంది.

నాగాపట్టణంలో బిందెతో తాగునీరు ఏర్పాటు

బహిరంగ ప్రకటన

మా క్లయింట్లు అనగా 1) పసుపులేటి వీరబాబు S/o భాస్కరరావు 2) చల్లా సుధీర్‌కుమార్ S/o ప్రభాకరరావు అనువార్లు అనగా జనరల్ పవరాఫ్ అటార్నీ రి.ద.నెం: 127/2021, తేది: 11-1-2021 ద్వారా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తికి యజమానులు తద్వారా మా క్లయింట్లుకు గల హక్కులు నిర్వివాదమైనవి. ఎలాంటి పేచీలు, లిటిగేషను లావాదేవీలు లాజుమాలు లేవు. ఇందుపైన మా క్లయింట్లు 3rd Party మరియు లోకులతో ఇప్పటికి జరిపిన మరియు జరుపబోవు భవిష్యత్ ఆస్తి బదిలీ తదితర వ్యవహారములు క్రయవిక్రయములకు ఇబ్బి హక్కు, అనుభవములకును నష్టము కలిగించు కుట్రలు జరుగుచున్నందున ఈ ప్రకటన అవసరమైనది. పూర్వపు వాజ్యములు అనగా WP 13464/2021 మరియు PIL 163/2023 వాజ్యములు మాకు మరియు మేము చేసిన అమ్మకములకు వర్తించవు అనిన్ని ఈ ప్రకటన ద్వారా తెలియజేయుచున్నాము. మరియు ఈ నేపథ్యముగా గొరప పంచాయతీ వారు తీర్మానము తేది: 4-7-2023 అంశము 33 ద్వారా ఇట్టి సందేహములను, వాజ్యములను పరిష్కరించియున్నారు. మరియు ఈ దిగువ షెడ్యూలు ఆస్తిపైన మాకు గల క్రమమైన హక్కు అనుభవ తదితర సమస్త మాయొక్క యాజమాన్యపు హక్కులు ధృవీకరించియున్నారు.

ఈవిధంగా మాయొక్క క్రయ విక్రయములు, వ్యవహారములు పరిష్కరించబడినవి. ఇందుపైన ఎవరికైనను, ఏ విధమైన ఆక్షేపణలు గాని క్లయిములు గానీ వగైరా చట్టబద్ధమైన అభ్యంతరము ఉండినచో ఈ నోటీసు ప్రకటన తేది లగాయితు పదిహేను పనిదినములు లోపున న్యాయ ప్రక్రియకు లోబడి మా ఆఫీసు చిరునామాకు నివేదించవలసినది. ఇందుకు భిన్నముగా ఎవరైన మా క్లయింట్లకు వారి హక్కును, ఆస్తిని నష్టపర్చు పుకార్లు చర్యలు కుట్రలు చేసినచో మా క్లయింట్లు న్యాయప్రక్రియలో జరుపబోవు సివిల్, క్రిమినల్ చర్యలకు జవాబుదారి కాగలరని ఈ ప్రకటన ద్వారా హెచ్చరిక జారీ చేయుచున్నాము.

షెడ్యూలు : తూర్పుగోదావరి జిల్లా ద్రాక్షారామ సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు పరిధిలో చేరిన, రామచంద్రపురం మండలం, జగన్నాయకుల పాలెం గ్రామ పంచాయతీ ఏరియాకు చెందిన జగన్నాయకులపాలెం గ్రామం తాలూకు పైన ఉదహరించిన ప్రకారం మాకు సంక్రమించి తదాది మాకు సంపూర్ణస్వాధీన హక్కుభుక్తములు గల రి.స.నెం.201-3రు పూరా య.0-30ట్లులోని య.0-18ట్లుయున్ను, రి.స.నెం.201-4రు పూరా య.0-34ట్లుయున్ను, రి.స.నెం.201 - 7రు పూరా య.0-62ట్లులోని య0-08.864ట్లు లేక 429 చ.గలుయున్ను, రి.స. నెం. 201 - 8రు పూరా య.9-48ట్లులోని య.0-52 1/4 ట్లుయున్ను, మొత్తం నాలుగు నెంబర్లు కలసి య.1-13.114ట్లు లేక 5474.72 చ.గ.లు స్థలము ఏకప్రతిగా వున్నందున హద్దులు : **తూర్పు** : సిమ్మెంటు రోడ్డు, **దక్షిణం** : అనిశెట్టి రామకృష్ణ, కటారి లోవరాజు, కటారి సూర్యారావు, గొల్లపల్లి చంద్రరావు గార్ల స్థలం, **పడమర** : అనిశెట్టి రామకృష్ణ, అన్నపూర్ణ గార్ల స్థలం, **ఉత్తరం** : పోలాబత్తుల గంగరాజు గారి స్థలం, మరియు మెయిన్ రోడ్డు, ఈ హద్దుల మధ్య య.1-13.114ట్లు లేక 5474.72 చ.గ.లు స్థలమున్ను ఇందలి సర్వం సహాయున్ను.

శ్రీమతి & శ్రీ యర్రా లత్సన్న, సీతాకళ్యాణి, న్యాయవాదులు
304, సితార టవర్స్, సర్వధర్మ నిలయం, బెంజ్ సర్కిల్, నారా చంద్రబాబునాయుడు స్ట్రీట్, విజయవాడ.
సెల్: 9299998091, Email: ylawchanna@gmail.com

(c) eenadu

'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నేడు

'పోలీస్ కన్వెన్షన్ హాలు, జాంపేట, ఉమా రామలింగేశ్వర స్వామి కల్యాణ మండపం' వద్ద నిర్వహణ

K-10 SCHOOL
SRI GOWTHAMI
Learning for Life
GANDHIPURAM | SRIRAMNAGAR
RAJAMAHENDRAVARAM
93486 55501 | 93486 55503

ఈనాడు, రాజమహేంద్రవరం: విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీసేందుకు 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నిర్వహిస్తోంది. 'పోలీస్ కన్వెన్షన్ హాలు, ఉమా రామలింగేశ్వర స్వామి కల్యాణ మండపం దగ్గర, జాంపేట, రిజర్వ్ పోలీస్ లైన్, రాజమహేంద్రవరంలో గురువారం ఉదయం 9.30 గంటలకు మెగా సైన్స్ ఫెయిర్ ప్రారంభం కానుంది. తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లోని వివిధ పాఠశాలలకు చెందిన ఆరు నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులు తమ ప్రాజెక్టులతో పాల్గొననున్నారు. వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా విద్యార్థులను ప్రోత్సహించడం 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' ముఖ్య ఉద్దేశం. సుమారు 100 ప్రాజెక్టులు ప్రదర్శించనున్నారు.

కొత్త కేసులు లేవు : కలెక్టర్

కంబాలచెరువు : కల్తీ పాల ఘటనకు సంబంధించి ఎలాంటి కొత్త కేసులు నమోదు కాలేదని కలెక్టర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. తొమ్మిది బృందాలు 110 కుటుంబాలను విచారించాయన్నారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వస్తే 94940 60060 నంబరును సంప్రదించాలని సూచించారు. కిడ్నీ బాధితులకు అవసరమైన యాంటీడోస్ ఇంజక్షన్లు అందించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు.

అచేతనంగా వారు.. నిర్వేదంగా వీరు..

ఆసుపత్రుల వద్ద ఆప్తుల ఆందోళన

ఈనాడు, రాజమహేంద్రవరం, న్యూస్‌టుడే, కంబాల చెరువు : కల్తీ పాల ఘటన నగరవాసులను కంటిపై కునుకు లేకుండా చేస్తోంది. ఇప్పటికే ఆరుగురు మృతి చెందగా 15 మంది వివిధ ఆసుపత్రుల్లోని అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్నారు. మహా శివరాత్రి పర్వదినం వరకు కుటుంబసభ్యులతో సందడిగా గడిపిన తల్లిదండ్రుల కోసం పిల్లలు.. అల్లారుముద్దుగా పెంచుకుంటున్న చిన్నారుల కోసం తల్లిదండ్రులు ఆసుపత్రుల వద్ద తడారిన కళ్లతో దీనంగా పడిగాపులు కాస్తున్నారు. వెంటిలేటర్లపై డయాలసిస్ చేయించుకుంటూ అచేతనంగా పడి ఉండడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. మెరుగైన వైద్యానికి ప్రభుత్వం భరోసానిస్తూ.. ఆ దిశగా చర్యలు చేపడుతున్నా.. బాధిత బంధువుల్లో ఆందోళన వీడటం లేదు. ఆసుపత్రి వద్ద ఎవరినీ పలకరించినా.. కన్నీరుమున్నీరవుతున్నారు.

పాలు తాగిన మూడు గంటలకే..

మా బావ కృష్ణారావు ఎంతో హుషారుగా ఉండేవారు. 15న సాయంత్రం నెల్లూరులో ఉన్న నాతో ఫోన్‌లో మాట్లాడారు. 16న ఉదయం పాలు తాగిన మూడు గంటల తరువాత కడుపులో నొప్పంటూ ఆసుపత్రిలో చేరారు. రెండు కిడ్నీలు దెబ్బతిన్నాయని వైద్యులు తెలిపారు. నాలుగు రోజుల నుంచి వెంటిలేటర్‌పై ఉంచి డయాలసిస్ చేస్తున్నారు. ప్రభుత్వం మెరుగైన వైద్యం అందిస్తున్నా ఆందోళన వీడటం లేదు. ఆయన్ను బతికించాలి.

- కృష్ణారావు బంధువు

ఆ మజ్జిగ తాగి ఉంటే..

మా అమ్మ, నాన్న, పెదనాన్న, పిన్ని అంతా ఆ రోజు పాలు తాగడం వల్లే కిడ్నీలు దెబ్బతిని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆసుపత్రంటే తెలియని మనుషులు వీరు. సెలైన్ కూడా పెట్టించుకునే పరిస్థితి రాలేదు. ఇప్పుడు అచేతనంగా ఐసీయూలో ఉన్నారు. నాన్న పరిస్థితి కొంచెం మెరుగ్గా ఉన్నా మిగతా వారికి వారం నుంచి యూరిన్ అవ్వడం లేదు. ప్రభుత్వం, అధికారులు నిత్యం పర్యవేక్షిస్తున్నారు. ఆ రోజు ఊరి నుంచి వచ్చిన తరువాత మజ్జిగ తాగమని అమ్మ చెప్పినా అలసటగా ఉండటం వల్ల సబ్జా నీరు తాగాను. లేకుంటే నా పరిస్థితి ఎలా ఉండేదో..

- మధు, బాధిత కుటుంబ సభ్యుడు

కోలుకునేందుకు సమయం పడుతుందట..

మా నాన్న సత్యనారాయణ చౌడేశ్వరినగర్‌లో ఉంటారు. 16న పాలు తాగడంతో ఇబ్బంది ఏర్పడింది. యూరిన్ అవ్వడం లేదని చెప్పడంతో 18న ఆసుపత్రిలో చేర్చాం. ఇప్పటికి మూడుసార్లు డయాలసిస్ చేశారు. ప్రభుత్వం స్పందించి మెరుగైన చికిత్స అందిస్తున్నా ఆయన స్పందించకపోవడం కలవరపెడుతోంది. కోలుకోవడానికి సమయం పడుతుందని వైద్యులు అంటున్నారు.

- సత్యనారాయణ కుమారుడు

వెంటిలేటర్‌పైనే శిశువు..

మా సోదరి కుమార్తె అయిదు నెలల రుహన్యకు వెంటిలేటర్ పైనే చికిత్స అందిస్తున్నారు. ఈ నెల 21న ఆసుపత్రిలో చేర్చాం. రోజూ డయాలసిస్ చేస్తున్నారు. ఆరోగ్యం కొంత నిలకడగా ఉందని వైద్యులు చెబుతున్నా పుట్టిన కొన్ని నెలలకే ఈ పరిస్థితుల్లో ఉన్న పాపను చూసి తట్టుకోలేకపోతున్నాం.

- ఓంకార్‌సాయి, రుహన్య మేనమామ

చికిత్స కొనసాగుతోంది..

మా మనవడు జైకృత్‌రాజ్‌కు (2.9 ఏళ్లు) ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది. ఆరోగ్యం మాత్రం మెరుగుపడటం లేదు. ఈ నెల 19న రాజమహేంద్రవరం జీజీహెచ్ సిబ్బంది కాకినాడ జీజీహెచ్‌లో అన్ని వసతులు ఉన్నాయని, అక్కడికి వెళ్లండనే తప్పుడు సమాచారం ఇచ్చారు. అక్కడ దీనికి చికిత్స లేదు. అప్పుడు మాకు సమయం వృథా అయింది.

- ప్రకాశరావు, జైకృత్‌రాజ్ తాత

నురగ కోసం రసాయనాలు.. చిక్కదనానికి యూరియా..!

'కల్తీ పాల' ఘటనపై విస్తృత తనిఖీలు

కోరుకొండ : తనిఖీల్లో డాక్టర్ సుప్రియ, ఆర్డీవో కృష్ణ నాయక్ తదితరులు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: 'కల్తీ పాల' ఘటనపై యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లాలోని పలు పాల కేంద్రాలపై అధికార బృందాలు దాడులు చేసింది. ఈ తనిఖీల్లో విస్తుబోయే అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. పాలలో నురుగు రావడానికి వివిధ రకాల రసాయనాలు, చిక్కదనానికి యూరియా ఇతర పదార్థాలు విస్తృతంగా వినియోగిస్తున్నట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే వీటిపై సమగ్ర పరీక్షల నివేదికలు రావాల్సి ఉందని చెబుతున్నారు.

విక్రయాలపై నిఘా

ఆహార భద్రత విభాగం, రెవెన్యూ, పోలీసులు, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో పాల విక్రయాలపై నిఘా ఏర్పాటు చేశారు. గ్రామాల నుంచి పట్టణ ప్రాంతాలకు వివిధ వాహనాల్లో పాలు సరఫరా చేసే వ్యాపారుల వివరాలు సేకరిస్తున్నారు. వారి నుంచి పాల నమూనాలు తీసుకుంటున్నారు. ఆయా గ్రామాల్లో డెయిరీలు, పాల కేంద్రాలపై దృష్టి సారించారు. జిల్లా ఆహార భద్రత అధికారిణి సుప్రియ, ఆర్డీవో కృష్ణ చైతన్యతోపాటు, ఆయా శాఖల అధికారులు దాడుల్లో పాల్గొన్నారు.

వంద నమూనాల సేకరణ

కోరుకొండ, రాజానగరం, గ్రామీణం, అనపర్తి తదితర మండలాల్లోని పాల కేంద్రాల నుంచి ఎక్కువగా పాలు సరఫరా చేస్తున్నారు. రెండు రోజులుగా సుమారు 200 కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించి, వంద వరకూ నమూనాలు సేకరించారు. వీటిని ల్యాబ్‌కు పంపారు.

సిక్స్ కొట్టాల్సిందే..

విజయవాడలోని ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్రీడాపోటీలు రెండోరోజు కొనసాగాయి. రాజమహేంద్రవరం గ్రామీణం ఎమ్మెల్యే గోరంట్ల ఉరకలెత్తే ఉత్సాహంతో ఆడారు. క్రికెట్‌లో యువ నేతలతో పోటీపడి మరీ ఆడటం ఆకట్టుకుంది.

- న్యూస్‌టుడే, విజయవాడ క్రీడలు

ఆర్డీవోల బదిలీ

టి.నగర్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కృష్ణ నాయక్‌ను ప్రభుత్వం బదిలీ చేసింది. కేఆర్ఆర్‌సీ డిప్యూటీ కలెక్టర్‌గా ఉన్న భాస్కర్ రెడ్డిని నియమించినట్లు సమాచారం.

కొవ్వూరు పట్టణం: కొవ్వూరు ఆర్డీవోగా గెయిల్ (రాజమహేంద్రవరం) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజారమేష్ ప్రేమ్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందాయని సమాచారం. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన రాణి సుస్మితను బుధవారం సాయంత్రం బదిలీ చేశారు.

అయ్యో పాపం.. రైతు నేస్తం..

ఏవీఏరోడ్డు, వి.ఎల్.పురం, న్యూస్‌టుడే : పంట పొలాల్లో ఎలుకల బెడద తగ్గించి రైతులకు మేలు చేసే గుడ్లగూబ ఇది.. బర్న్‌ఓల్ జాతికి చెందిన ఈ పక్షి బుధవారం రాత్రి 9.30 గంటల సమయంలో రాజమహేంద్రవరం సరస్వతీఘాట్ సమీపంలో కింద పడి కొట్టుకుంటుండగా స్థానికులు గమనించి, అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. రాజమహేంద్రవరం అటవీ సెక్షన్ అధికారి ఆనందరావు, వన్యప్రాణుల సంరక్షణ విభాగం రెస్క్యూ బృంద సభ్యులు రమేష్, విధాత సంఘటనా స్థలానికి చేరుకుని ఆ గుడ్లగూబను పరిశీలించారు. ఎగరలేని స్థితిలో ఉన్న దానిని చికిత్స నిమిత్తం యానిమల్ రెస్క్యూ డిస్పెన్సరీకి తరలించారు.

ఆ ఎలుకలను తినడం వల్లే..

ఈ పక్షులు రాత్రి వేళలో సంచరిస్తూ పంట పొలాల్లో ఎలుకలను తింటాయని అటవీ రేంజ్ అధికారి దావీదు రాజు తెలిపారు. రైతులు పొలాల్లో ఎలుకల బెడద నివారణకు గుళికల మందు పెడుతున్నారన్నారు. ఈ మందు తిని చనిపోయిన ఎలుకలను ఈ గుడ్లగూబలు తినడంతో ఇవి కూడా చాలా వరకు చనిపోతున్నాయని పేర్కొన్నారు. దీంతో వీటి సంఖ్య క్రమేణా తగ్గిపోతున్నట్లు చెబుతున్నారు. చనిపోయిన ఎలుకలను తినడం వల్లే ఈ పక్షి పడిపోయిందని వివరించారు.

పక్షిరాజంపై పరంధాముడు

గరుడ వాహనంపై శ్రీవారు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఆత్రేయపురంలోని లక్ష్మీ వేంకటేశ్వరుని ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు బుధవారం రాత్రి గరుడోత్సవం కనుల పండువగా సాగింది. తొలుత మహా సుదర్శన హోమం, స్నపనం, శంకు, చక్ర నామార్చన, సహస్ర దీపాలంకరణ, ఊంజల్ సేవ తదితర కార్యక్రమాలను పండితులు ఖండవిల్లి సూర్యనారాయణాచార్యులు, సుదర్శనం సూర్య పురుషోత్తమ సత్యసాయి నేతృత్వంలో రమణీయంగా జరిపించారు.

కోరుకొండ తీర్థానికి వేళాయె..

లక్ష్మీనరసింహ స్వామి

కోరుకొండ, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన కోరుకొండ లక్ష్మీనరసింహ స్వామివారి దివ్య కల్యాణ మహోత్సవాలు అయిదు రోజుల పాటు కనువిందు చేయనున్నాయి. వైదిక, సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. ఆలయాన్ని దత్తత తీసుకున్న అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. తీర్థంలో భక్తులు కొండపైన స్వయంభువు స్వామివారి దర్శనానికి 615 మెట్లు ఎక్కడం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతినిస్తుంది.

కల్యాణోత్సవాలకు నేడు శ్రీకారం

ఉత్సవాలకు గురువారం సాయంత్రం శ్రీకారం చుట్టనున్నారు. వైఖానస ఆగమ పండితులు పాణింగపల్లి పవన్‌కుమారాచార్యులు ఆధ్వర్యంలో అర్చకస్వాములు స్వామివారి కోనేరు వద్ద నుంచి పుట్టమన్ను తీసుకొస్తారు. ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజలు, అంకురార్పాణ, ధ్వజారోహణంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. ✤ ప్రధాన ఘట్టాలైన రథోత్సవం, కల్యాణం శుక్రవారం జరుగుతాయి. ✤ మధ్యాహ్నం 2 గంటలకు స్వామివారిని విశేషంగా అలంకరించి, రథంపై ఉంచి ఊరేగిస్తారు. దీనిని తిలకించేందుకు వేల సంఖ్యలో భక్తులు తరలివస్తారు. రాత్రి 9 గంటలకు స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహిస్తారు.

ఏరోజు ఏయే వేడుకలు..

ఉత్సవాల్లో భాగంగా 28న గరుడ, మార్చి 1న ఆంజనేయ, 2న గజ, 3న శేష వాహనాలపై రాత్రిపూట స్వామివారి గ్రామోత్సవం నిర్వహిస్తారు. ✦ మార్చి 1న రాత్రి 7 గంటలకు స్వామివారికి ఆలయ ముఖ మండపంలో వేద, ఉభయ వేదాంత పండితుల సమక్షంలో సదస్యం జరుగుతుంది. ✦ 2న రాత్రి 7.30 గంటలకు రంగనాథస్వామివారి ఆలయంలో కల్యాణం నిర్వహిస్తారు. ✦ 3న ఉదయం 7.30 గంటలకు చక్ర తీర్థం, సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి ఊంజల్ సేవ జరుగుతాయి. ✦ ఉత్సవాల ముగింపు సందర్భంగా 4న రాత్రి ద్వాదశ ప్రదక్షిణలు, నివేదనలతో పర్యంక శయనోత్సవం, పవళింపు సేవ జరుగుతాయి.

పారిశ్రామికవాడకు సమస్యల తివాచీ

రాజానగరం-కలవచర్ల రహదారిలో రేగుతున్న దుమ్ము

రాజానగరం, న్యూస్‌టుడే: రాజానగరం నియోజకవర్గంలోని కలవచర్లలో 104 ఎకరాల్లో పారిశ్రామికవాడను నిర్మించారు. ఇక్కడికి రావాల్సిన భారీ వాహనాలు, తరలించాల్సిన యంత్ర సామగ్రి జాతీయ రహదారి మీదుగా రాజానగరం నుంచి కలవచర్ల వెళ్లాలి. కానీ ఈ రోడ్డు అధ్వానంగా ఉండటంతో ప్రారంభానికి నోచుకోవట్లేదు.

బిల్లులు ఇవ్వకపోవడంతో..

రాజానగరం నుంచి కలవచర్ల, సీతారాంపురం, గాదరాడ మీదుగా కోరుకొండ మండలంలోని పశ్చిమగోనగూడెం వరకు 10 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణానికి 2023లో శ్రీకారం చుట్టారు. దీనికి ఏడీబీ నుంచి రూ.19 కోట్లు నిధులు మంజూరయ్యాయి. సుమారు 8.5 కి.మీ.లు రోడ్డు వెడల్పు చేసి, రెండు లేయర్లు వేసి, వెట్‌మిక్స్ కూడా వేశారు. ఇంకా తారు వేయాల్సి ఉంది. వీటికి సంబంధించి గుత్తేదారుకు పూర్తి బిల్లులు ఇవ్వకపోవడంతో ఆపేశారు. మరో 1.5 కి.మీ.లు అసలు పనులు ప్రారంభం కాలేదు. దీంతో ఆ మార్గం దుమ్ము రేగుతూ, గుంతలతో అత్యంత అధ్వానంగా ఉంది.

4 కిలోమీటర్లు తిరిగి..

ఆ రోడ్డులో వెళ్లాలంటే వాహనచోదకులు నానా అవస్థలు పడుతున్నారు. గుంతల్లో పడి క్షతగాత్రులు అవుతున్నామని ద్విచక్రవాహనదారులు వాపోతున్నారు. ఈ ఇబ్బందులు పడలేక ఆయా గ్రామాల ప్రజలు నాలుగు కిలోమీటర్లు చుట్టూ తిరిగి గండేపల్లి మండలం మురారి మీదుగా ప్రయాణిస్తున్నట్లు చెబుతున్నారు. సమయం, డబ్బులు వృథా అవుతున్నాయని వాపోతున్నారు.

నిధుల మంజూరుకు నిర్ణయం..

రాజానగరం-గాదరాడ రహదారి పనులపై అసెంబ్లీలో మాట్లాడాం. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ర.భ. శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాను. వెంటనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కోరాను. మంజూరుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అతి త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తాం.

- బత్తుల బలరామకృష్ణ, ఎమ్మెల్యే, రాజానగరం

పుణ్యక్షేత్రాలు చూసొద్దాం రండి..!

జూన్ 14న జిల్లా మీదుగా 'భారత్ గౌరవ్' రైలు

ప్రత్యేక యాత్ర రైళ్ల బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న స్టేషన్ మేనేజర్ శ్రీరంగనాథ్, ఐఆర్‌సీటీసీ మేనేజర్ రాజా ఇతర అధికారులు

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం: భారత రైల్వే క్యాటరింగ్, టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ) ఆధ్వర్యంలో 'అయోధ్య-కాశీ పుణ్యక్షేత్ర యాత్ర యమునా పుష్కరాల స్పెషల్' పేరిట భారత్ గౌరవ్ పర్యాటక రైలును ఏర్పాటు చేస్తున్నారు. జూన్ 3న సికింద్రాబాద్ నుంచి బయలు దేరుతుంది. నిడదవోలు, రాజమహేంద్రవరం, సామర్లకోట, తుని రైల్వేస్టేషన్లలో ఆగుతుందని ఐఆర్‌సీటీసీ ఏరియా మేనేజర్ ఎం.రాజా తెలిపారు. బుధవారం రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ వద్ద స్టేషన్ మేనేజర్ శ్రీరంగనాథ్, ఐఆర్‌సీటీసీ పీఆర్వో బాలాజీ తదితరులతో నిర్వహించిన సమావేశంలో వివరాలను వెల్లడించారు. స్పెషల్ రైలు యాత్ర 10 రోజులు సాగుతుందన్నారు. జూన్ 12న తిరిగి సికింద్రాబాద్‌కు చేరుతుందన్నారు.

సందర్శించే క్షేత్రాలు

పూరి జగన్నాథ ఆలయం, కోణార్క్ సూర్యదేవాలయం, బైద్యనాథ్ జ్యోతిర్లింగ ఆలయం, వారణాసి కాశీవిశ్వనాథ ఆలయం, కాశీవిశాలాక్షి, అన్నపూర్ణాదేవి ఆలయాలు. అయోధ్యలో రామజన్మభూమి, హనుమాన్ గర్హి, త్రివేణి సంగమం (యమునా పుష్కరాలు) చూడొచ్చు.

టికెట్ ధరలు

స్లీపర్‌కోచ్: పెద్దలకు రూ.16,700, పిల్లలు (5-11 ఏళ్ల లోపు వారికి) రూ.15,600. థర్డ్ ఏసీ : పెద్దలకు రూ.26,100, పిల్లలకు రూ.24,800, సెకండ్ ఏసీ : పెద్దలకు రూ.34,100, పిల్లలకు రూ.32,500

● టికెట్ల బుకింగ్, ఇతర వివరాలకు : 98666 93224, 76709 00482, 92814 95848, 92810 30714 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని ఐఆర్‌సీటీసీ అధికారులు తెలిపారు. ఆన్‌లైన్ బుకింగ్ కోసం ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ http://www.irctctourism.com ను సందర్శించవచ్చని తెలిపారు.

కల్పించే సౌకర్యాలు

700 మంది ప్రయాణించేందుకు స్లీపర్, థర్డ్ ఏసీ, సెకండ్ ఏసీ కోచ్‌లు ఉంటాయి. పర్యాటకులకు రైలులో పూర్తిభద్రత, ఎస్కార్ట్ సేవలు, ప్రయాణ బీమా సౌకర్యాలు, ఉదయం టీ, అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి శాఖాహార భోజన ఏర్పాట్లతోపాటు అవసరమైన సహాయం అందించేందుకు ఐఆర్‌సీటీసీ టూర్ మేనేజర్లు అందుబాటులో ఉంటారు.

స్టాల్ పరిశీలిస్తున్న కలెక్టర్ కీర్తి చేకూరి తదితరులు

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకర ఉత్పత్తులు

వి.ఎల్.పురం: ప్రకృతి వ్యవసాయంతో రసాయన రహిత, నాణ్యమైన ఆహార ఉత్పత్తులను వినియోగదారులకు అందించవచ్చని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. రాజమహేంద్రవరం జేఎన్‌రోడ్డులోని సూర్య గార్డెన్స్‌లో నిర్వహించిన కొనుగోలుదారులు-విక్రేతల అనుసంధాన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రైతు నుంచి వినియోగదారుడికి నేరుగా అనుసంధానం ఏర్పడితే అన్నదాతల ఆదాయం గణనీయంగా పెరుగుతుందన్నారు. రైతు సాధికార సమితి కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు టి.విజయ్‌కుమార్ జూమ్ ద్వారా సమావేశంలో పాల్గొని రైతులు, వ్యాపారవేత్తలు, కొనుగోలుదారులతో మాట్లాడారు. రసాయనాల అధిక వినియోగంతో భూసారం తగ్గిపోతున్న నేపథ్యంలో ప్రకృతి సాగు భూమికి మళ్లీ జీవం పోసే సాధనంగా నిలుస్తుందన్నారు. వ్యవసాయ అధికారి కె.రాబర్ట్‌పాల్ మాట్లాడుతూ ప్రతి రైతు ఉత్పత్తి దశతోపాటు మార్కెటింగ్ దశలోనూ చురుగ్గా పాల్గొనాలని సూచించారు.

నీటి పరీక్ష కిట్టు.. ఉపయోగిస్తే ఒట్టు

పల్లంట్లలో మూలకు చేరి..

న్యూస్‌టుడే, దేవరపల్లి, నిడదవోలు : నీటి కాలుష్యం కారణంగా ప్రబలుతున్న వ్యాధులను అరికట్టేందుకు, గ్రామీణులకు సురక్షిత నీటిని అందించడానికి ప్రభుత్వం పంచాయతీలకు అందించిన ఫీల్డ్ టెస్టింగ్ కిట్లు(ఎఫ్‌టీకే) వినియోగానికి దూరమై సచివాలయాల్లో మూలన దర్శనమిస్తున్నాయి. జిల్లాలోని 18 మండలాల పరిధిలోని 299 పంచాయతీలకు ఒక్కొక్కటి చొప్పున 2024 జనవరిలో ప్రభుత్వం వీటిని అందించింది. పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల పర్యవేక్షణలో రోజు ట్యాంకుల్లో నీటిని క్లోరినేషన్ చేసి ప్రజలకు సరఫరా చేయాలన్నది లక్ష్యం. మరో 15 రోజుల్లో ఈ కిట్ల వినియోగ కాలపరిమితి ముగియనుండగా.. చాలా పంచాయతీల్లో నేటికీ ఒక్కసారి కూడా వినియోగించలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

అక్కడక్కడ మాత్రమే..

ఈ కిట్లతో పీహెచ్, అల్కలినిటీ(క్షార గుణసాంద్రత), సంపూర్ణ కఠినత్వం, క్లోరైడ్, నైట్రేట్, ఫ్లోరైడ్, ఇనుము, రెసిడ్యూల్, ఫ్రీక్లోరిన్ పరీక్షలు చేయాల్సి ఉండగా మండలంలో ఒకటి రెండు పంచాయతీల్లో మినహా ఎక్కడా ఆ దిశగా జరగడం లేదు.

ఇలా చేయాలి

● వారంలో ఒక రోజు ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీలు, వసతి గృహాల్లో నీటి పరీక్షలు నిర్వహించాలి. ● లోపాలుంటే ఆర్‌డబ్ల్యూఎస్ పల్స్ సర్వేయాప్‌లో నమోదు చేయాలి. ● క్లోరినేషన్ చేసిన తర్వాత పరీక్ష ఫలితాలను పీఆర్-1 యాప్‌లో పొందుపరచాలి. ● తాగునీటి నాణ్యత విషయంలో లోపాలు అధికంగా ఉంటే ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు వచ్చి నీటి నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది.

ఇదీ పరిస్థితి

✦ దేవరపల్లి మండలం దుద్దుకూరు పంచాయతీకి అందించిన ఫీల్డ్ టెస్టింగ్ కిట్(ఎఫ్‌టికే) సచివాలయంలో ఓ మూలన దర్శనమిస్తోంది. ✦ కృష్ణంపాలెం, ధుమంతునిగూడెం, రామన్నపాలెం పంచాయతీల్లో ఒకటి మాత్రమే ఉపయోగిస్తున్నారు. ✦ పల్లంట్ల పంచాయతీకి అందించిన కిట్‌లోని పరికరాలను కనీసం పది శాతం కూడా ఉపయోగించలేదు. ✦ కురుకూరు సచివాలయంలో కాలం చెల్లిన కిట్ కనిపిస్తోంది. కొత్తగా అందించిన కిట్‌లో నైట్రేట్-బి 100 మాత్రలు ఇవ్వగా రెండేళ్లలో కేవలం ఆరు మాత్రమే ఉపయోగించారు. మరో 10 రోజుల్లో ఈ కిట్ కాలపరిమితి ముగియనున్నది.

'గ్రామీణస్థాయిలో నీటి పరీక్షలు నిర్వహించాల్సిన బాధ్యత పంచాయతీ రాజ్‌శాఖదే. సరఫరా చేస్తున్న నీటిలో లోపాలుంటే ఆర్‌డబ్ల్యూఎస్ ల్యాబ్‌లో పరీక్షలు నిర్వహిస్తాం.' అని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ బి.వి.గిరి అన్నారు.

కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఆంగ్లం 'పేపర్-1' పరీక్ష నిర్వహించారు. 21,249మందికి గాను 20712 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 2226కు 2006 మంది హాజరైనట్లు ఆర్ఐవో శారద ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 52 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించారు.

(c) eenadu

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

[illegible]

(రూల్ 8(1) (ప్రకారం) భౌతిక స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(SARFAESI చట్టం యొక్క 13(4) సెక్షన్ క్రింద స్థిరాస్తి భౌతిక స్వాధీనం కొరకు)

రుణ ఖాతా నెం. RAJA4TF1205250001

[illegible]

ఐటమ్ నెం.3 : సర్వే నెం.169 లో గల 0.17 ఎకరాలు లేదా 0.068 హెక్టార్లు లేదా 822.8 చ.గ.ల విస్తీర్ణం, ఈ క్రింది సరిహద్దుల మధ్య: తూర్పు: ద్రోణవిల్లి కృష్ణారావుకు చెందిన భూమి, దక్షిణం: కలిగి దేముడుకు చెందిన భూమి, పడమర: పుగ్గిన రాముడుకు చెందిన భూమి, ఉత్తరం: ఐటమ్ నెం.2 కింద ఉన్న ఆస్తి.

ప్రదేశం: రాజమండ్రి | సం/- అధీకృత అధికారి
తేది: 21.02.2026 | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

భవిష్యత్తులో మట్టి లేకుండా మొక్కలు

కడియం, న్యూస్‌టుడే: పచ్చని మొక్కలకు మట్టే కీలకం. అందులోని పోషకాలతో సూర్యరశ్మి నుంచి కిరణజన్యసంయోగ క్రియ ద్వారా ఆహారాన్ని తయారుచేసుకుంటాయి. కడియం నర్సరీలు జాతీయస్థాయిలో గుర్తింపు పొందాయి. ఇక్కడ కొన్ని లక్షల మొక్కలను పెంచుతారు. వీటికి తగిన మట్టి లేక సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే మట్టికి ప్రత్యామ్నాయంగా కోకోపిట్ వంటివాటిపై పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ విషయాలను వేమగిరిలోని పూలపరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త ఎం.లక్ష్మీపతి 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారిలా..

వేమగిరిలో మట్టిరహిత ప్రయోగశాలలో పెరుగుతున్న మొక్కలు

ప్రత్యామ్నాయంగా ఉపయోగిస్తున్నాం..

వరిపొట్టు, పేపరుమిల్లు స్లడ్జ్, ఆయిల్‌పామ్ వ్యర్థాలు, కోకోపిట్‌తో సమాంతరంగా వరిపొట్టు, వర్మీకంపోస్ట్ వినియోగంతో కొన్ని రకాల మొక్కలు పెంచుతున్నాం. వాటి ఎదుగుదల బాగుంది. చాలా దేశాలు కోకోపిట్ వినియోగంతో మంచి ఫలితాలు సాధిస్తున్నాయి. బరువు తక్కువ కారణంగా వీటి రవాణా కూడా చాలా తేలిక. తెగుళ్ల వ్యాపించే అవకాశం కూడా తక్కువగా ఉంటుంది.

ఉత్తరాది నుంచి దిగుమతి..

నర్సరీల్లో మొక్కల తయారీకి మట్టి కీలకంగా మారింది. పూర్తిస్థాయిలో దొరక్క ఉత్తరాది ప్రాంతాల నుంచి రూ.లక్షల విలువైన మట్టిని దిగుమతి చేసుకుంటున్నారు. అందులో చీడపీడలు ఉంటే మొక్కలపై తీవ్రప్రభావం చూపుతుంది. ఆకుముడత, పసుపుమచ్చల తెగుళ్లు వ్యాపించి నష్టాలు తప్పవు. కడియం, ఆలమూరు, రాజమహేంద్రవరం గ్రామీణం, ప్రత్తిపాడు, అమలాపురం, అంబాజీపేట, ఆత్రేయపురం తదితర మండలాల్లో పూలతోటల సాగు ఎక్కువగా ఉంది. మట్టికి ప్రత్యామ్నాయ పదార్థాలపై రెండేళ్లుగా పరిశోధనలు చేస్తున్నాం.

ముఖాముఖి

- 'న్యూస్‌టుడే'తో ఐకార్ పూలపరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త, ఎం.లక్ష్మీపతి

అక్కడి ప్రభుత్వాల ప్రోత్సాహంతో..

కర్ణాటకలో మొక్కల ఉత్పత్తికి బయో కేంద్రాల స్థాపనకు అక్కడి ప్రభుత్వం ఊతమివ్వడంతో చీడపీడలు లేని మొక్కల తయారీలో అక్కడి రైతులు నిమగ్నమయ్యారు. బెంగళూరు, హోసూరులో సుమారు 1,500 టిష్యూ కల్చర్ కేంద్రాలున్నాయి. తర్వాత స్థానాల్లో గుజరాత్, మహారాష్ట్ర ఉన్నాయి. అక్కడి ప్రభుత్వాలు రైతులకు రాయితీలపై పాలీహౌస్ నిర్మాణాలు, విత్తనాలు, పనిముట్లు వంటివి అందిస్తూ ప్రోత్సహిస్తున్నాయి. మన రాష్ట్రంలో టిష్యూ కల్చర్ విధానాన్ని అవలంబించేందుకు రైతులు ముందుకు రావట్లేదు. ఈ విధానంలో తెగుళ్ల రహిత, మేలు జాతి మొక్కలు ఉత్పత్తి బాగుంటుంది.

సూక్ష్మ పోషకాలు అందించడం ద్వారా..

కొత్తపేట, కడియం, వెలిచేరు, ప్రత్తిపాడు వంటి ప్రాంతాల్లోని నేలలో నెమటోడ్స్ సమస్య అధికంగా ఉంది. దీంతో చామంతి, స్పాతోఫిల్లం వంటి మొక్కలను మన్ను లేకుండా పెంచుతున్నాం. ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయి. జీవ నియంత్రణ పద్ధతులతో కావాల్సిన నీరు, సూక్ష్మ పోషకాలు అందించడంతో పెరుగుదల బాగుంటుంది.

పంపా గేట్ల వద్ద కొండచిలువ పట్టివేత

అడవిలో విడిచిపెట్టిన అటవీశాఖ సిబ్బంది

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం గ్రామంలోని పంపా గేట్ల వద్ద (మిస్సమ్మ కొండ సమీపంలో) ఆందోళనకు గురిచేసిన కొండ చిలువను అటవీశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో నిపుణుల బృందం పట్టుకుని అడవిలో విడిచిపెట్టింది. గేట్ల వద్ద భారీ కొండ చిలువ తిరుగుతుందని స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. కాకినాడకు చెందిన పాములు పట్టే రాజేష్ బృందం వచ్చి బుధవారం కొండ చిలువను పట్టుకుంది. పాండవుల మెట్ట అటవీ ప్రాంతంలో విడిచిపెట్టినట్లు మండల అటవీ శాఖ అధికారి నాగేశ్వరరావు తెలిపారు. 8.2 పొడవు, 12 కేజీల బరువు ఉంది.

ఒడిశా యాత్ర.. ఎన్నో నేర్పింది..

5 ఉమ్మడి జిల్లాల నుంచి అధ్యయనానికి వెళ్లిన ఎంపీడీవోలు

ఓర్మాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అప్పడాల తయారీ కేంద్రంలో ఎంపీడీవోలు

బిక్కవోలు, న్యూస్‌టుడే: ఒడిశా రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల పనితీరు, స్వయం ఉపాధి పథకాల అమలు, కార్యక్రమాల తీరును పరిశీలించడానికి ఏపీకి చెందిన 30 మంది ఎంపీడీవోలు వెళ్లారు. ఒడిశా రాష్ట్రంలోని పంచాయతీ రాజ్ శాఖ ద్వారా చేపట్టిన కార్యక్రమాలను పరిశీలించారు. మొత్తం అయిదు రోజుల పాటు ఆ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను సందర్శించి వీరు ఇటీవలే వచ్చారు. ఏపీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటుచేశారు. శ్రీకాకుళం నుంచి పశ్చిమగోదావరి జిల్లా వరకు ఉమ్మడి అయిదు జిల్లాల నుంచి 30 మంది ఎంపీడీవోలను సామర్లకోటలోని (ఈటీసీ) విస్తరణ కేంద్రం ఆధ్వర్యంలో ఎంపికచేసి పర్యటనకు తీసుకువెళ్లారు. ఈటీసీ ప్రిన్సిపల్ కేఎన్‌వీ ప్రసాద్‌రావు పర్యవేక్షణలో వెళ్లిన ఎంపీడీవోల్లో బిక్కవోలు ఎంపీడీవో శ్రీనివాస్ ఉన్నారు. పర్యటన విశేషాలను ఆయన వివరించారు.

నాలుగు జిల్లాల్లో పర్యటన..

ఆ రాష్ట్రంలోని నాలుగు జిల్లాల్లో పర్యటించాం. జాజ్‌పూర్, ఖుర్దా, నయాగడ్, కేంద్రపడా జిల్లాల్లో గ్రామీణాభివృద్ధి, స్వయంశక్తి సంఘాల పనితీరు, పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు ఎలా చేస్తున్నారు, తాగునీటి సరఫరా తీరుతెన్నులు వంటి అంశాలు పరిశీలించాం. నయాగడ్ జిల్లా పరిషత్ ఛైర్మన్‌ను కలిసి వివిధ అంశాలపై చర్చించాం. జడ్పీ పరిపాలన ఎలా ఉంటుందనే విషయాలు తెలుసుకున్నాం. అక్కడ మూడంచెల పాలన సాగుతోంది. జిల్లా, బ్లాకు (సమితి), గ్రామం ఇలా మూడంచెలు ఉన్నాయి. సర్పంచులు సమితుల్లో సభ్యులుగా ఉంటారు. జడ్పీలో సమితి అధ్యక్షులు సభ్యులుగా ఉంటారు. జడ్పీ ద్వారా సమితులు, గ్రామాలకు నిధులు చేరతాయని ఆ జడ్పీ (ప్రెసిడెంట్) ఛైర్మన్ వివరించారు. ప్రతి గ్రామంలోనూ లక్ష లీటర్ల సామర్థ్యపు తాగునీటిని సరఫరా చేయడానికి యూనిట్లు ఏర్పాటుచేశారు. ఒడిశా రూరల్ మార్కెట్ డెవలప్‌మెంట్ సొసైటీ (ఓర్మాస్) ద్వారా గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పిస్తున్నారు. పుట్టగొడుగుల పెంపకం, స్ట్రాబెర్రీ పండ్ల పెంపకం, అప్పడాల తయారీ వంటి స్వయం ఉపాధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. పంచాయతీల సమావేశాలు ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నారు. పలు పంచాయతీల సిబ్బందితో సమావేశమై అక్కడి మహిళల ఆర్థికాభివృద్ధి, పరిపాలనా వ్యవహారాలు అడిగి తెలుసుకున్నాం. మొత్తంగా అధ్యయన యాత్రలో ఎన్నో విషయాలు తెలుసుకున్నాం. వీటిని స్థానికంగా అమలు చేయడం ద్వారా సత్ఫలితాలు సాధించవచ్చని నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపుతున్నామని శ్రీనివాస్ చెప్పారు.

28న ఏపీ జేఏసీ జిల్లా సమావేశం

వి.ఎల్.పురం: ఏపీ జేఏసీ జిల్లా సమావేశం 28న స్థానిక ఏపీ ఎన్జీజీవో హోమ్‌లో నిర్వహించనున్నట్లు ఎన్జీజీవో సంఘ జిల్లా అధ్యక్షుడు మీసాల మాధవరావు తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక ఎన్జీజీవో హోమ్‌లో జరిగిన జిల్లా జేఏసీ సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర జేఏసీ ఛైర్మన్ విద్యాసాగర్ ఆదేశాల మేరకు జిల్లాలో నూతనంగా జేఏసీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ఏపీ జేఏసీ నిరంతరం పోరాడుతుందన్నారు. రాష్ట్ర జేఏసీ కార్యదర్శి వేణుమాధవరావు, జిల్లా కార్యదర్శి విజయకృష్ణ పాల్గొన్నారు.

సింహ వాహనంపై స్వామివారు

రావులపాలెం పట్టణం: రావులపాలెం పోతంశెట్టి రామిరెడ్డి పార్కు సమీపంలో వేంచేసిన అలివేలు మంగా పద్మావతి ఆండాళ్ సహిత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామి వారిని సింహ వాహనంపై ఊరేగించారు. అర్చకులు కమల్‌నాథ్ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో లక్ష్మీ వెంకటేశ్వరస్వామి హోమం నిర్వహించారు.

శిశుగృహం బాలిక..
కేరళ దంపతులకు దత్తత

ధ్రువపత్రాలను బాద్‌షా, సమీనా దంపతులకు అందజేస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: కోనసీమ శిశు గృహంలో ఆశ్రయం పొందుతున్న 15 నెలల చిన్నారి సంజనను దత్తత కార్యక్రమంలో భాగంగా కేరళ రాష్ట్రానికి చెందిన బాద్‌షా, సమీనా దంపతులకు గురువారం కలెక్టర్ మహేష్ కుమార్ అప్పగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో శిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేసిన తర్వాత మొదటిసారి చిన్నారిని దత్తత ఇస్తున్నట్లు చెప్పారు. దేశ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే వారికి ఇక్కడ ఆశ్రయం పొందుతున్న చిన్నారులను దత్తత ఇస్తారన్నారు. దత్తత తీసుకునే వారి ఆర్థిక స్థితి, వయసు, ఇతర అర్హతలను తనిఖీ చేసి సీనియారిటీ ఆధారంగా దత్తత ఇస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ నాగమణి, ఛైల్డ్ ప్రొటెక్షన్ అధికారి ఉమాలక్ష్మి ఇతర అధికారులు పాల్గొన్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
NIDADAVOLE MUNICIPALITY
Request For Proposal (RFP) – Offline Tenders

E.O.No.1055780/2026/E1, Dt.25-02-2026.

For Establishment of Integrated Sports Infrastructure Facility at Nidadavole Town on PPP (DBFOT) Basis – Aligned with Sports Authority of India (SAI) Guidelines

1. **Background:** Nidadavole Municipality invites offline tenders from eligible and experienced entities for the establishment, operation and maintenance of an Integrated Sports Infrastructure Facility in Nidadavole Town on Public Private Partnership (PPP) mode under Design, Build, Finance, Operate and Transfer (DBFOT) basis. The project aims to promote sports culture, physical fitness, talent development and community well-being while ensuring financial sustainability.
2. **Project Objective:** The primary objective of this project is to develop a modern, inclusive and sustainable sports infrastructure facility strictly in accordance with the latest guidelines, norms and standards prescribed by the Sports Authority of India (SAI), National Sports Development Code of India, and relevant international sports federations. The facility shall be capable of hosting training, coaching programs, district and state-level competitions, and recreational activities for the public.
3. **Scope of Facilities:** ● Shuttle Badminton Courts – 2 Nos. ● Swimming Pool (competition / semi-competition standard) ● Football Turf Ground ● Basketball Courts – 2 Nos. ● Walking / Jogging Track ● Indoor Games Arena ● Allied infrastructure including parking, lighting, landscaping, utilities and support facilities
4. **Location & Extent:** Survey Number 841 part & 822 part, Ward Nos.26 & 27 of Nidadavole Municipality in an extent of Ac 2.00 (approx.)
5. **Mandatory Compliance with Sports Authority of India (SAI) Guidelines:** All components of the project including master planning, architectural design, structural design, sports surfaces, lighting systems, drainage, safety provisions, spectator facilities and universal accessibility shall mandatorily comply with the latest Sports Authority of India (SAI) guidelines. Minimum playfield dimensions, surface specifications, lighting lux levels, athlete amenities, barrier-free access and safety standards shall be strictly adhered to. Any deviation from SAI norms may lead to rejection of the proposal at any stage.
6. **DPR and Design Requirements:** The bidder shall submit a comprehensive Detailed Project Report (DPR) as part of the technical bid. The DPR shall include a detailed master plan, sports-specific layout plans with dimensions, architectural drawings, structural and MEP designs, fire safety systems, lighting design with lux calculations, cost estimates, implementation schedule, operation and maintenance strategy, and financial viability analysis. A specific SAI compliance statement shall be included clearly demonstrating adherence to applicable norms for each sports facility.
7. **Technical Evaluation Criteria:** Technical bids shall be evaluated based on experience in sports infrastructure development, demonstrated understanding of SAI norms, quality and completeness of DPR, technical soundness of designs, financial sustainability, and operation and maintenance capability. Preference may be accorded to bidders with prior experience in SAI or State Sports Authority projects.
8. **Approval and Review Mechanism:** The DPR and design submissions shall be reviewed by Nidadavole Municipality and may be referred to Sports Authority of India, State Sports Authority or a competent technical committee for validation. The selected concessionaire shall incorporate all observations and suggestions without any additional financial implication.
9. **Construction, Quality Control and Commissioning:** All construction works shall follow approved drawings and specifications. Sports surfaces and equipment shall be SAI-approved or equivalent international standards. Necessary testing, inspection and certification shall be carried out prior to commissioning to ensure safety, performance and durability of facilities.
10. **Operation and Maintenance:** The concessionaire shall be responsible for operation and maintenance of the sports complex during the concession period. Regular maintenance of playfields and surfaces, safety audits, periodic inspections and up keep of athlete amenities shall be ensured to maintain continuous compliance with SAI standards.
11. **Revenue Model:** Revenue may be generated through user charges, memberships, coaching fees, tournaments, events, sponsorships and advertisements, in accordance with applicable municipal and PPP guidelines. The bidder shall quote revenue share or annual concession fee in the financial bid.
12. **General Conditions:** The project shall comply with AP Infrastructure Development Enabling Act, 2001, MA&UD; Municipal PPP Guidelines and other applicable laws. Nidadavole Municipality reserves the right to modify, cancel or annul the RFP process without assigning any reason.

Bid Process: Two-stage evaluation - Technical & Financial

Cost of Bid Documents (Non-Refundable)	Rs.5,000/- (Rupees Five Thousand only) in the form of Demand Draft of any nationalized bank or any scheduled commercial bank in favor of the Commissioner, Nidadavole Municipality payable at Nidadavole.
EMD (Refundable)	Rs.50,000/- (Rupees Fifty Thousand only) in the form of Demand Draft of any nationalized bank or any scheduled Commercial bank in favor of the Commissioner, Nidadavole Municipality payable at Nidadavole.
Bid issue start Date and Time :	25-02-2026 From 11:00 AM
Pre-bid meeting Date and Time :	27-02-2026 at Municipal Office
Bid issue end Date and Time :	28-02-2026 upto 05:00 PM
Bid document receiving Date and Time :	28-02-2026 upto 05:00 PM
Opening of Technical Bids Date and Time:	02-03-2026 at 10:00 AM
Opening of Financial Bids Date and Time:	Will be intimated later.

For any Queries Contact: O/o. The Municipal Commissioner, Nidadavole Municipality in working hours.
Mobile No.9849906559, 9849908739, Mail: nidvol_05027@yahoo.co.in

Sd/- **Commissioner**, Nidadavole Municipality.

న్యూస్‌టుడే, మామిడికుదురు

సమగ్ర సమాచారం.. యాప్‌లో నిక్షిప్తం

సంక్షేమ పథకాలు అర్హులైన అన్ని కుటుంబాలకు సక్రమంగా అందేలా, పూర్తి పారదర్శకంగా జరిగేలా కూటమి ప్రభుత్వం ఏకీకృత కుటుంబ సర్వే(యూఎఫ్ఎస్)పై ప్రత్యేక దృష్టిసారించింది. ఇప్పటికే గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. సమగ్ర సమాచారాన్ని అందులో నిక్షిప్తం చేస్తున్నారు. వీరికి త్వరలో 'స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు' జారీ చేయనున్నారు.

ఉమ్మడి జిల్లాలో శరవేగంగా ఏకీకృత కుటుంబ సర్వే

కుటుంబంలో ప్రతి సభ్యుడి వివరాలను నేరుగా వారి ద్వారానే తీసుకోవడం, వాటికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను పరిశీలించడం ద్వారా నమోదులు జరుగుతున్నాయి.

నగరంలో సర్వే చేస్తున్న సచివాలయ సిబ్బంది

ఇంటి నంబరుతో పాటు ఆదాయం, ఆస్తులు, వాహనాలు, పశుసంపద, ఉపాధి, ఉద్యోగ వివరాలను సేకరిస్తున్నారు. ఐరిస్, ఓటీపీ ద్వారా వీటిని ధ్రువీకరిస్తున్నారు.

ప్రతిఒక్కరి వివరాల సేకరణ

ఇలా సేకరించిన సమగ్ర సర్వే వివరాలతో అన్ని సంక్షేమ పథకాల ప్రయోజనాల పంపిణీ విధానాన్ని పూర్తిస్థాయిలో క్రమబద్ధీకరించనున్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ సేవలన్నీ కాగిత రహితంగానూ, పూర్తి పారదర్శకంగానూ చేసి పథకాలను వేగవంతంగా ఆయా కుటుంబాలకు స్మార్ట్ ఫ్యామిలీ కార్డుల రూపేణా అందించనున్నారు.

ఇప్పటివరకు 72.21 శాతం మేర..

స్వర్ణాంధ్ర సాధనే ప్రధాన లక్ష్యంగా జరుగుతున్న సర్వేలో భాగంగా ప్రతి కుటుంబానికి సంబంధించిన విద్య, ఉపాధి, సామాజిక, ఆర్థిక పరిస్థితుల వివరాలను నమోదు చేస్తున్నారు. వీటిని ఎప్పటికప్పుడు యూఎఫ్ఎస్ యాప్‌లో నిక్షిప్తం చేస్తున్నారు.

జిల్లా	కుటుంబాలు	సర్వే చేసినవి
కోనసీమ	4,90,075	3,72,740
తూర్పుగోదావరి	7,29,658	5,54,299
కాకినాడ	7,23,855	4,76,451

ఉమ్మడి జిల్లాలోని 19,43,588 కుటుంబాలకు గాను 14,03,490 సర్వే చేయగా ఈ నెల 23 నాటికి 72.21 శాతం మేరకు జరిగింది.

ప్రజలంతా సహకరించాలి

ఏకీకృత కుటుంబ సర్వేను పది రోజుల వ్యవధిలో పూర్తి చేసేందుకు కార్యాచరణ జరుగుతోంది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి సమగ్ర వివరాలు సేకరిస్తున్నారు. దీనికి ప్రజలంతా సహకరించాలి.

- రాజేశ్వరరావు, నోడల్ అధికారి, స్వర్ణగ్రామ, స్వర్ణవార్డు

జేఈఈ మెయిన్ బి.ఆర్క్, బి.ప్లాన్ ఫలితాల్లో..

తిరుమల విద్యాసంస్థల ఘనత

హర్షాదిత్య

గొల్ల వైభవ్‌తేజ

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ బి.ఆర్క్ అండ్ బి.ప్లానింగ్ జనవరి సెషన్ ఫలితాల్లో తిరుమల ఐఐటీ, మెడికల్ అకాడమీ విద్యార్థి ఆంధ్రప్రదేశ్‌లో మొదటి స్థానం సాధించారని తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. బి.ప్లానింగ్ విభాగంలో పైలా హర్షాదిత్య 99.95 పర్సంటైల్ సాధించి ఏపీ టాపర్‌గా నిలిచాడన్నారు. గొల్లా వైభవ్‌తేజ 99.92, గన్నమనీడి వాత్సల్య 99.57, గెడ్డం రాజనవీన్‌తేజ 99.42, లాగుడు నిఖిల్ 99.16 పర్సంటైల్ చొప్పున సాధించారన్నారు. 95 పర్సంటైల్ పైన 51, 90 పర్సంటైల్ పైన 123 విద్యార్థులు ఉన్నారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్‌బాబు, ప్రిన్సిపల్ వి.శ్రీహరితో కలిసి తిరుమలరావు అభినందించారు.

ADIKAVI NANNAYA UNIVERSITY
Rajamahendravaram, East Godavari District, Andhra Pradesh, India

Tender Ref No.AKNU/Engg/2026/3 | Date: 25-02-2026

e-Tender Notice

Online Tenders are invited for "Supply & Fixing of 30 Nos. of Stainless Steel Dining Benches for Dining Hall in Women's Hostel, Adikavi Nannaya University" from 26-02-2026 through http://tender.apeprocurement.gov.in Last Date for submission is 12-03-2026 @ 05.00 PM.

Tender ID: 905963 | **Registrar**

మార్చి 3న ఆలయాల మూసివేత

మామిడికుదురు: చంద్ర గ్రహణం సందర్భంగా మార్చి 3న నిత్య కైంకర్యాల అనంతరం ఉదయం 9 గంటలకు అప్పనపల్లి బాలబాలాజీస్వామి ఆలయాన్ని మూసివేస్తామని ఏసీ ఎం.రాంబాబురెడ్డి, వంశపారంపర్య ధర్మకర్త మొల్లేటి లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 4న సంప్రోక్షణ, అర్చనల అనంతరం ఉదయం 10 గంటల నుంచి భక్తులకు దర్శనాలను పునరుద్ధరిస్తామన్నారు.

అంతర్వేది: చంద్ర గ్రహణం సందర్భంగా మార్చి 3న అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయం మూసివేయనున్నట్లు ఏసీ నాగవరప్రసాద్ వెల్లడించారు. ఆ రోజు స్వామివారికి పంచామృతాల అభిషేకం అనంతరం 9 గంటల నుంచి ఆలయాన్ని మూసివేస్తారు. సుదర్శన నరసింహ హోమం రద్దు చేశారు. మార్చి 4 తెల్లవారు జామున సంప్రోక్షణ అనంతరం ఆర్జిత సేవలు, దర్శనాలు యథావిధిగా జరుగుతాయి.

రాయి తలపైపడి కార్మికుడు మృతి

దేవరపల్లి, న్యూస్‌టుడే: క్వారీలో పని చేస్తుండగా ప్రమాదవశాత్తూ రాయి తలపై పడడంతో కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన కొండగూడెంలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు, కార్మికుల వివరాల ప్రకారం.. దేవరపల్లి మండలం గౌరీపట్నం పంచాయతీ పరిధిలోని కొండగూడేనికి చెందిన అవిటి యేసు(38) క్వారీలో పని చేస్తూ భార్య, పిల్లలను పోషించుకుంటున్నారు. కొండగూడెంలోని దాపర్తి చిట్టియ్య క్వారీలో బుధవారం సాయంత్రం 6 గంటల సమయంలో డ్రిల్లింగ్ పనులు చేస్తుండగా ఆయన తలపై రాయి పడడంతో అధిక రక్తస్రావమైంది. కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వి.సుబ్రహ్మణ్యం తెలిపారు.

ప్రభుత్వ కార్యకలాపాల్లో 'ఏఐ'

కాకినాడ కలెక్టరేట్: ప్రభుత్వ కార్యకలాపాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) టెక్నాలజీని వినియోగించనున్నారు. దస్త్రాల నిర్వహణ, ఉత్తర, ప్రత్యుత్తరాల్లో దీని సమర్థ వినియోగానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. బుధవారం కలెక్టరేట్ కోర్టు మందిరంలో కలెక్టరేట్ సిబ్బందికి ఒకరోజు కార్యశాలను నిర్వహించారు. కలెక్టర్ షాన్‌మోహన్, జేసీ అపూర్వభరత్ హాజరై ఏఐ సాంకేతికతపై సూచనలు చేశారు. రోజువారీ కార్యకలాపాల్లో ఏఐని భాగం చేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ఏఐ టూల్స్ వినియోగం ద్వారా మానవ తప్పిదాలను తగ్గించుకోవాలో తెలియజేశారు. అనుసరించాల్సిన విధానాలను వివరించారు. సీపీవో పి.త్రినాథ, కలెక్టరేట్ పరిపాలనాధికారి సాధనాల రామ్మోహన్, విభాగాధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	18,000
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	18,000-21,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	130-00
రిటైల్ లైవ్	157-00
డ్రెస్డ్	228-00
స్కిన్‌లెస్	259-00

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

నేను, వీర్రామవ రెడ్డి మేడపాటి, S/o సత్తి రెడ్డి, R/o 15-75, శివాలయం వీధి, జి. మామిడాడ-533344. నా పేరు పాస్‌పోర్టులో "వీరమవరెడ్డి మేడపాటి"గా తప్పుగా నమోదైంది. సరైన పేరు "వీర్రామవరెడ్డి మేడపాటి" మరియు భవిష్యత్తులో అన్ని అవసరాల కోసం అదే పేరును పరిగణించాలి.

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

కాకినాడకి దగ్గర కరకుదురులో రోడ్‌కు ఆనుకొని 1.50 ఎ॥ పొలం అమ్మకం. ఇండ్లస్థలాలు, కమర్షియల్‌కు అనువుగా ఉంటుంది. ✆ 94918 00990, 94938 04766.

EENADU for Advertisement Contact: 8008597607

PLOT FOR SALE

KAKINADA CITY

308 Sq.yards West facing Commercial site for Sale/Lease at Karanamgari Junction, Kakinada. Cont: 94458 00581, 73933 40994.

JOBS

ELECTRICAL Or Instrumentation Engineers: (B.Tech & Diploma) 1+ Yrs Exp. in any Industry. Accountants: 8+ Yrs Exp. Financial Manager: 2+ Yrs Exp. ✆ 9550177629, 8143682132, 08834073924.

Wanted Receptionist to Work in GIDE Hospital, Kakinada. Contact Cell: 95337 81122.

Wanted Collection Boys, Lady Receptionist, Driver for a Chit Fund Company, Vidyuth Nagar, Kakinada. Cont. Cell: 79898 79447.

ప్రముఖ కంపెనీలలో కాంట్రాక్ట్ పద్ధతిలో గ్రౌండ్ లెవెల్ స్టాఫ్, ఏదైనా అర్హత, B.టెక్, డిప్లొమా, ITI, సిస్టమ్ ఆపరేటర్స్, సూపర్‌వైజర్. ✆ 8341177761

SECURITY GUARDS

తుని ప్రాంతంలో ప్రముఖ జ్యూయలరీ షాపులో పని చేయుటకు గన్‌మెన్ కావలెను (గన్+గన్ లైసెన్స్ తప్పనిసరి) డ్యూ॥ 12 గం॥ 30/31 రో॥ జీతం: 40000+ PF: 2000. Ph: 7893197794, 8978480164.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-80 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాజమహేంద్రవరం

కూటమి హయాంలోనే ముస్లిం మైనార్టీల సంక్షేమం

టి.నగర్, న్యూస్‌టుడే: ముస్లిం మైనార్టీల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం రాయల్ మసీదులో జరిగిన ఇఫ్తార్‌లో పాల్గొన్నారు. తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, అల్ సమి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత మహమ్మద్ అబ్దుల్లా, మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర మాసంలో ఉపవాసం, ప్రార్థనలు ఆత్మవిశ్వాసం, కరుణ, సోదరత్వం వైపు నడిపిస్తాయన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

దేవీచౌక్: అత్యవసర మరమ్మతులకు గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కాతేరులోని సుబ్బారావుపేట, సంజీవ్‌నగర్ కాలనీ, మిలటరీ కాలనీ, వేణుగోపాలపురం, పంచాయతీ ప్రాంతం, శాంతినగర్, భరత్‌నగర్, కాతేరు-కొంతమూరు రోడ్డు, దాసరినగర్, దేవాంగుల వీధి, సీటీఆర్ఐ రోడ్డు, జీఎస్ఆర్ ఆన్‌లైన్ ప్రాంతం, గణపతినగర్ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1
మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
83282 39927, 80089 02897

సమస్య: స్థానిక సుబ్రహ్మణ్యనగర్‌లో మురుగు కాలువలను చాలారోజుల నుంచి శుభ్రం చేయడం లేదు. డ్రెయిన్లు పూడికతో నిండిపోయి మురుగు నీరు నిలిచిపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది.

సమస్య: స్థానిక 50వ డివిజన్‌లోని సుబ్రహ్మణ్యనగర్ పార్కుకు నిత్యం ఉదయం, సాయంత్రం వేళలో అనేకమంది నడక వ్యాయామానికి వస్తుంటారు. పార్కులో పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. వాకింగ్ ట్రాక్ వెంబడి చెత్త పేరుకుపోయి ఉంది. కనీస నిర్వహణ లేకపోవడం వల్ల సందర్శకులు ఇబ్బందులు పడుతున్నారు. **- నరసింహారావు, స్థానికుడు**

సమస్య: రైల్వేస్టేషన్ రోడ్డులో గూడ్స్ గేట్ నుంచి రోడ్డు వెంబడి ఉన్న మేజర్ డ్రెయిన్ నిర్వహణలేక అధ్వానంగా ఉంది. కనీసం పూడిక కూడా తీయకపోవడంతో డ్రెయిన్ చాలాచోట్ల మూసుకుపోయింది. దీనిపై స్లాబ్‌రాళ్లు కూడా కొన్ని చోట్ల దెబ్బతిని ప్రమాదకరంగా ఉన్నాయి. **- గోపాలకృష్ణ, స్థానికుడు**

సమాధానం: పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **- వినూత్న, ఎంహెచ్‌వో - న్యూస్‌టుడే, వి.ఎల్.పురం**

చినుకుపడితే.. నగరం..గోదారి..!

లాలాచెరువు: గ్లోగార్డెన్ సమీపంలోని వీధిలో నీట మునిగిన మార్గం

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం నగరం కాస్త వర్షానికే ముంపు సమస్యతో సతమతమవుతోంది. దశాబ్దాలుగా సమస్య పరిష్కారానికి నగర పాలక సంస్థ ఎటువంటి చర్యలు తీసుకుంటున్న దాఖలాలు లేవు. బుధవారం సాయంత్రం నగరంలో కురిసిన వర్షానికి పలు పల్లపు ప్రాంతాల్లో నీరు చేరింది. ఆయా ప్రాంతాల్లో మోకాళ్ల లోతు నీరు చేరింది. ఒక వైపు గోదావరి మహా పుష్కరాల హడావిడి మొదలైంది. వచ్చే ఏడాది జులైలో పుష్కరాలు ఉండనున్నాయి. ఈ లోపు నగరంలో శాశ్వత ప్రాతిపదికన సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఉంది. వర్షాకాలంలోనే పుష్కరాలు రావడంతో ముంపు సమస్య తీవ్రమయ్యే ప్రమాదం ఉంది.

ఈ ప్రాంతాలే కీలకం

కంబాలచెరువు, పుష్కరఘాట్, గోకవరం బస్టాండు, ఆర్యాపురం, ఆదెమ్మదిబ్బ, వీఎల్ పురం, హైటెక్ బస్టాండ్, కోటిపల్లి బస్టాండు, ఆల్కట్‌గార్డెన్స్, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల్లోని రహదారులు గోదావరి ఘాట్లకు అనుసంధానంగా ఉన్నాయి.

ఆర్భాటానికి ప్రాధాన్యం ఇచ్చిన గత సర్కారు

గత ప్రభుత్వం అభివృద్ధి కంటే ఆర్భాటాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చింది. పుష్కరఘాట్ వద్ద రోడ్డు మధ్యలో విభాజకాలు ఏర్పాటు చేయడం వల్ల నీరు బయటకు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. వర్షం వస్తే అక్కడే నీరు నిలిచిపోతోంది.

అధ్వానంగా మురుగు కాలువలు

కాలువలు విస్తరించకుండా అడ్డదిడ్డంగా రహదారులు నిర్మించారు. కాలువల్లో నీరంతా రోడ్లపైకి చేరుతోంది.

ఏం చేయాలంటే..

✦ శాశ్వత ప్రాతిపదికన చేపట్టే పనుల్లో భాగంగా ముంపు సమస్యకు నిధులు కేటాయించాల్సి ఉంది. గతంలో రూ 120 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. పేపరుమిల్లు నుంచి సీతంపేట మీదుగా మెయిన్ రోడ్డు, కోటిపల్లి బస్టాండ్ వరకూ ప్రధాన కాలువ నిర్మించాలి. ✦ ఆజాద్ చౌక్ నుంచి గోరక్షణ పేట మీదుగా కాలువ అనుసంధానం చేయాలి. ✦ లాలాచెరువు ఎగువ నుంచి దిగువ ప్రభుత్వ ఆసుపత్రి, ఆర్ట్స్ కళాశాల మీదుగా వై-జంక్షన్ వరకూ భారీ కాలువ నిర్మించాలి. ✦ నందం గనిరాజు, బైపాస్ రోడ్డు మీదుగా ప్రధాన కాలువ విస్తరించాలి. ✦ గోదావరి గట్టు వైపు కాలువను కోటిపల్లి బస్టాండ్ వరకూ నిర్మించాలన్న ప్రతిపాదనలు ఉన్నాయి.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి: కలెక్టర్

కలెక్టర్ కీర్తి చేకూరికి సమస్యలు వివరిస్తున్న ఏపీజీఈఏ జిల్లా అధ్యక్షుడు గిరిప్రసాద్‌వర్మ తదితరులు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(ఏపీజీఈఏ) జిల్లా అధ్యక్షుడు పి.గిరిప్రసాద్ వర్మ ఆధ్వర్యంలో పలువురు సంఘ ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు వివరించారు. వైద్య,ఆరోగ్య శాఖలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యదర్శులు(హెల్త్ సెక్రటరీలు), ఏఎన్ఎంలు అధిక పనిభారం తో మానసిక ఒత్తిడి, ఆందోళనకు గురవుతున్నారనే విషయాన్ని ఏపీజీఈఏ నాయకులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల పరిస్థితి ఇదే విధంగా ఉందన్నారు. సెలవులు సైతం వినియోగించుకోలేని పరిస్థితుల్లో ఉద్యోగులు పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ మానసిక ఒత్తిడి తగ్గించడానికి ప్రభుత్వ నిబంధనల మేరకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు, నగర అధ్యక్షుడు విజయ్‌కుమార్, సచివాలయ ఉద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జాతరకు రాట ముహూర్తం

రాట ముహూర్తం చేస్తున్న ఆలయ ఛైర్మన్ తదితరులు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం గీతాఅప్సరా థియేటర్ సమీపంలోని శ్యామలాంబ అమ్మవారి ఉగాది జాతరకు రాట ముహూర్తం బుధవారం ఘనంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణాధికారి జోగి వెంకటేశ్వరరావు, ధర్మకర్తల మండలి ఛైర్మన్ కడియాల వీరభద్రరావు, సభ్యుల సమక్షంలో అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ముహూర్తం చేశారు. ఆలయ ఛైర్మన్ వీరభద్రరావు మాట్లాడుతూ అత్యంత వైభవంగా జాతర నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వివిధ ప్రాంతాల నుంచి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హాజరయ్యారు. ఆలయ అర్చకుడు ఐ.వి.వి.సత్యనారాయణ, ధర్మకర్తల మండలి సభ్యులు అల్లాడ వెంకట సత్య అప్పారావు, బోను ఈశ్వరి, మల్లపరెడ్డి వరలక్ష్మి, తాడివలస వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మిరప సాగులో సస్యరక్షణ విధానాలపై సమీక్ష

చర్చిస్తున్న శాస్త్రవేత్తలు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని జాతీయ వాణిజ్య వ్యవసాయ పరిశోధన సంస్థ(నిర్కా)లో మిరప పంట సాగులో సస్యరక్షణ అనే అంశంపై పంట రక్షణ విభాగాధిపతి డాక్టర్ కె.చంద్రశేఖర్ రావు అధ్యక్షతన సమావేశం జరిగింది. భారత వ్యవసాయ పరిశోధన మండలి(ఐసీఏఆర్) జాతీయ వ్యవసాయ సంస్థ (నేషనల్ బ్యూరో ఆఫ్ అగ్రికల్చర్) డైరెక్టర్ డాక్టర్ ఎస్.ఎన్.సుశీల్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో మిరప పంటలో చీడపీడల నివారణపై చర్చించారు. నిర్కా డైరెక్టర్ డాక్టర్ ఎం.శేషుమాధవ్ మాట్లాడుతూ మిరపలో థ్రిప్స్ అనే కొత్తరకం చీడ పురుగు ఆశించి మిరప ఉత్పత్తిలో 30-50 శాతం నష్టపరుస్తున్నాయన్నారు. దీనిని నియంత్రించే పద్ధతులపై శాస్త్రవేత్తలు ఎ.కండన్, ఆర్.రచన చర్చించారు. కీటక శాస్త్రవేత్తలు టి.వి.కె.సింగ్, వి.శ్రీధర్, యు.శ్రీధర్, శైలజ జయశేఖరన్ తదితరులు మిరపలో థ్రిప్స్ తెగులు నివారణకు పలు సూచనలు చేశారు.

వివో ఫోన్లు ఆవిష్కరిస్తున్న శ్రీదేవి

వివో నూతన సిరీస్ ఫోన్ల ఆవిష్కరణ

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ: కోర్టు మూవీ ఫేమ్ శ్రీదేవి నగరంలో సందడి చేశారు. రాజమహేంద్రవరం జెండా పంజా రోడ్డులో బి న్యూ మొబైల్స్ షోరూమ్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. వివో వి70, వి70 ఎలైట్ సిరీస్ ఫోన్లను ఆవిష్కరించారు. వివో కంపెనీ కేఏఎం రిజ్వాన్, బి న్యూ మొబైల్స్ అధినేత వైడి బాలాజీ చౌదరి, సీఈవో సాయి నిఖిలేష్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయి నితీష్, సేల్స్ హెడ్ రవికుమార్, వివో మార్కెటింగ్ మేనేజరు మీర్ వాజిద్ అలీ పాల్గొన్నారు.

ప్రజారోగ్య భద్రతకే ప్రాధాన్యం: ఆదిరెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ చిత్రంలో సూపరింటెండెంట్ డాక్టర్ కెనడీ

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ప్రజల ఆరోగ్యం, ప్రాణాల విషయంలో ఎవరైనా తప్పులు చేస్తే ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం జీజీహెచ్‌ను బుధవారం ఆయన సందర్శించారు. సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ కెనడీతో కలిసి రోగులకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కల్తీ పాల ఘటనకు సంబంధించి బాధితులకు మెరుగైన వైద్యసేవలందిస్తున్నామన్నారు. దీనికి సంబంధించి హైదరాబాద్ నుంచి పరికరాలు తీసుకొచ్చారన్నారు. వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రోజూ ప్రత్యేక శిబిరాలను నిర్వహించి నమూనాలు సేకరిస్తున్నారన్నారు. ఈ ఘటనలో నిందితుడిని ఇప్పటికే రిమాండ్‌కు పంపించారన్నారు. బాధితులకు అండగా నిలవాలనే శాసనసభ సమావేశాలకు వెళ్లకుండా పరిస్థితిని సమీక్షిస్తున్నామన్నారు.

ఉత్తర మండల డీఎస్పీ బదిలీ

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: జిల్లాలోని రాజమహేంద్రవరం ఉత్తర మండల(నార్త్ జోన్) డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న వై.శ్రీకాంత్‌ను బదిలీ చేస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్త బదిలీల్లో భాగంగా రాష్ట్ర పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్టు చేయాలన్నారు.

జిల్లాస్థాయిలో మెరిసిన చైతన్యనగర్ విద్యార్థులు

కడియం: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన భాషోత్సవాల పోటీల్లో కడియం మండలం మాధవరాయుడుపాలెం చైతన్యనగర్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో ప్రతిభ చూపారు. రాజమహేంద్రవరం ఎస్‌కేవీటీ కళాశాల వేదికగా జరిగిన పోటీల్లో 5వ తరగతి విద్యార్థిని తాండ్ర రేణుశ్రీ పద్య పఠనంలో ప్రథమస్థానం, 9వ తరగతి విద్యార్థిని కె.జాహ్నవి తెలుగు వక్తృత్వంలో ద్వితీయ స్థానాల్లో నిలిచారు. డీఎస్ఈవో వాసుదేవరావు చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నట్లు ప్రధానోపాధ్యాయిని కామేశ్వరి వివరించారు.

మానసిక రోగుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా

మాట్లాడుతున్న డీఎల్ఎస్ కార్యదర్శి శ్రీలక్ష్మి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశానుసారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి బుధవారం రాజమహేంద్రవరంలోని మానస ఆసుపత్రిని సందర్శించారు. మానసిక చికిత్స విభాగంలో రోగుల వివరాలు, అందుతున్న సేవలు, వైద్యసదుపాయాలపై ఆరా తీశారు. మానసిక రుగ్మతల నుంచి పూర్తిగా ఉపశమనం పొందిన వారిని తిరిగి వారి కుటుంబ సభ్యులతో కలిపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రోగులు, వారి కుటుంబ సభ్యులతో ఆమె మాట్లాడి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు.

మార్చి 24న ప్రవీణ్ పగడాల సంస్మరణ సభ

టి.నగర్, న్యూస్‌టుడే: పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి నేపథ్యంలో మార్చి 24న ఆయన సంస్మరణ సభను లూథర్‌గిరి చర్చి ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ తెలిపారు. సంస్మరణ సభకు సన్నాహకంగా విజయవాడ, విశాఖపట్నం, గుంటూరులో సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ప్రవీణ్‌ది ముమ్మాటికీ హత్యేనని ఆరోపించారు.

ఆదమరిస్తే అంతే

ఆనంద్‌నగర్ డౌన్ ఏరియా ప్రాంతంలో పాఠశాల మార్గంలో నడక మార్గంపై ఉన్న మ్యాన్‌హోళ్లు ప్రమాదకరంగా మారాయి. వీటిపై ఇనుప చట్రాలు దెబ్బతినడంతో వాహనదారులు, పాదచారులు ఏ మాత్రం ఆదమరిచి ఉన్నా..ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. అధికారులు స్పందించి వీటికి మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉంది. **-న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు**

ఈ ప్రయాణం.. ప్రమాదకరం

నగరంలోని పలు వాహనాలు ప్రమాదకరంగా పయనిస్తున్నాయి. ముఖ్యంగా కొన్ని ఆటోల్లో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారు. మరోవైపు ఇనుప చువ్వలు వంటి సామగ్రి తరలింపులో సరైన జాగ్రత్తలు తీసుకోవడం లేదు. కొన్ని మినీ వ్యానుల్లో ఎక్కువ లోడు వేసి వాటిపై జట్ల కార్మికులు ప్రయాణిస్తుండటం పరిపాటిగా మారింది. **-న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు**

రోడ్డు పక్కన వ్యర్థాలు

రాజమహేంద్రవరం నగరంలో ఎక్కడ చూసినా రోడ్ల పక్కన చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. కొంతమంది చెత్తను రోడ్లపై వేస్తున్నారు. రాజా థియేటర్ సమీపంలో కోరుకొండరోడ్డు నుంచి ఆర్అండ్‌బీ వాంబే గృహాలకు వెళ్లే మార్గం చెత్తతో నిండిపోయింది. దీంతో దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు వాపోతున్నారు. **-న్యూస్‌టుడే, దేవీచౌక్**

భయపెడుతున్న శునకాలు

నగరంలోని పలు ప్రాంతాల్లో శునకాలు గుంపులుగా సంచరిస్తూ వాహనదారులను, పాదచారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఆర్టీసీ కాంప్లెక్స్, జాంపేట, కోటగుమ్మ తదితర ప్రధాన రహదారుల్లో స్వైరవిహారం చేస్తున్నాయి. ప్రతివీధిలో 10కుపైగా తిరుగుతున్నాయి. వాహనాల వెంబడి ప్రయాణికులపై దాడులు చేస్తున్నాయి. **- న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు**

ఒరుగుతున్న మొక్కలు..

రాజమహేంద్రవరం కుమారి టాకీస్ రోడ్డు నుంచి గౌతమి ఘాట్ మార్గంలో సరైన పర్యవేక్షణ లేక మొక్కలు ఒరిగిపోతున్నాయి. సుందరీకరణలో భాగంగా విభాగిని మధ్యలో మొక్కలు ఎండిపోవడంతో పాటు కుండీలతో సహా ఒరిగిపోతున్నాయి. వేసవి సమీపిస్తోంది. మొక్కల ఎండిపోకుండా పచ్చదనాన్ని కాపాడాలని నగరవాసులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, దేవీచౌక్**

నేరాల నియంత్రణకు ‘పల్లెనిద్ర’

మాధవరాయుడుపాలెంలో అవగాహన కల్పిస్తున్న సీఐ వెంకటేశ్వరరావు

కడియం, న్యూస్‌టుడే: ప్రజాభద్రతకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోంది. నేర నియంత్రణ, ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాల కట్టడికి ప్రత్యేక చర్యలు చేపడుతోంది. అందులో భాగంగానే ఇటీవల పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టింది. రాజమహేంద్రవరం దక్షిణ మండల పరిధిలో ఏయే చర్యలు తీసుకుంటున్నారో డీఎస్పీ భవ్యకిశోర్ ‘న్యూస్‌టుడే’తో తెలిపారు.

స్నేహపూర్వక వాతావరణంలో..

నిత్యం ప్రతి పోలీసుస్టేషన్ పరిధిలో ఓ పోలీసు ఉన్నతాధికారి ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహిస్తాం. వారు ఆయా గ్రామాల ప్రజలతో మైత్రీ సదస్సులు నిర్వహిస్తారు. స్థానిక సమస్యలు తెలుసుకుంటారు. చట్టాలపై అవగాహన కల్పిస్తారు. గ్రామపెద్దలతో కలిసి కమిటీల ఏర్పాటుతో పోలీసులు-ప్రజల మధ్య స్నేహపూర్వక వాతావరణానికి నాంది పలుకుతున్నారు.

గంజాయి కట్టడికి చర్యలు..

పట్టణాలతోపాటు పల్లెల్లోనూ మైనర్ డ్రైవింగ్, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, రుణయాప్ వేధింపులు వంటివి పెరిగాయి. వీటికి సంబంధించి జనాల్లో ఉండే అపోహలను తొలగిస్తాం. భరోసా కల్పిస్తాం. రాజమహేంద్రవరం గ్రామీణం పరిధిలో ఆకతాయిల ఆగడాలపై ఫిర్యాదులు వస్తున్నాయి. వీటిపై దృష్టి పెడతాం. కడియం, వేమగిరి, ధవళేశ్వరం, గ్రామీణంలోని ఇతర ప్రాంతాల్లో గంజాయి నియంత్రణకు పక్కా చర్యలు తీసుకుంటాం.

అవగాహన కల్పించేలా..

గ్రామీణ ప్రాంతాల్లో మంచి, చెడు స్పర్శపై అవగాహన లేక చాలా మంది బాలికలు ఇబ్బందులు పడుతున్నారు. వారిలో చైతన్యం తీసుకొస్తాం. ఏదైనా ఘటన జరిగితే ఎలా స్పందించాలి, ఎవరిని సంప్రదించాలి వంటి విషయాలు తెలియజేస్తాం. పోక్సో చట్టాలు, శిక్షలు, ఎస్సీ, ఎస్టీ కేసుల గురించి సమాచారం ఇస్తాం.

రాత్రిపూట గస్తీ..

పల్లెనిద్ర నిర్వహించడంతో పాటు రాత్రిపూట ఆయా గ్రామాల్లో పోలీసింగ్ నిర్వహిస్తాం. ఇటీవల కడియంలో చోరీలు ఎక్కువ జరుగుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. అనుమానిత వ్యక్తుల సమాచారం సేకరించేందుకు, నేరాల అదుపునకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుంది. నర్సరీల వారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ప్రోత్సహిస్తాం.

నన్నయలో నైపుణ్య శిక్షణ

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న వీసీ ప్రసన్నశ్రీ తదితరులు

రాజానగరం, న్యూస్‌టుడే: విద్యార్థులందరూ కంప్యూటర్, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఎస్.ప్రసన్నశ్రీ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలకు సంబంధించి గోడపత్రికను వీసీ ఎస్.ప్రసన్నశ్రీ బుధవారం నన్నయలో ఆవిష్కరించారు. కంప్యూటర్ ఫండమెంటల్స్‌పై ప్రారంభమైన శిక్షణ మార్చి 9 వరకు జరుగుతుందన్నారు. ఎంఏలో అన్ని బ్రాంచుల వారు ఈ కోర్సును సద్వినియోగం చేసుకోవాలన్నారు. రిజిస్ట్రార్ కేవీ స్వామి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ జ్యోతిర్మయి. బి.జగన్‌మోహన్ రెడ్డి, ఏపీఎస్‌డీసీ అధికారి ఏ.శ్రీరామచంద్రమూర్తి, శిక్షకురాలు వై.ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే చర్యలు: కమిషనర్

చెత్తను పరిశీలిస్తున్న కమిషనర్ రాహుల్ మీనా

టి.నగర్, న్యూస్‌టుడే: బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా తప్పదని కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. బుధవారం ప్రకాశంనగర్ ప్రాంతంలో పర్యటించారు. పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త సేకరణను పరిశీలన చేశారు. రోడ్డుపై చెత్త వేయడాన్ని గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం జీజీహెచ్ సమీపంలో అన్నక్యాంటీన్‌ను తనిఖీ చేశారు. ఆహార పదార్థాల నాణ్యత పరిశీలన చేశారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఏలూరు సీఆర్‌రెడ్డి కళాశాలలో ఇటీవల నిర్వహించిన హ్యాండ్ బాల్ టోర్నమెంట్‌లో ఎస్‌కేవీటీ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారని ప్రిన్సిపల్ బి.వి.తిరుపణ్యం తెలిపారు. మార్చి నెలలో చెన్నైలో నిర్వహించే దక్షిణ భారత అంతర విశ్వవిద్యాలయాల పోటీలకు శ్రీనివాస్, ఆర్.సుధీర్ ఎంపికయ్యారన్నారు. బుధవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో టోర్నమెంట్‌కు ఎంపికైన విద్యార్థులను పీడీ కిశోర్‌బాబు, వై.స్వర్ణశ్రీ, పి.వి.బి.సంజీవరావు, కె.నీలకంఠేశ్వరరావు, డి.వి.రమణమూర్తి తదితరులు అభినందించారు.

పథకాలు అందిపుచ్చుకుని.. ఆర్థికబాటలు వేసుకుని..

రాజానగరం, సీతానగరం, న్యూస్‌టుడే: వారంతా గ్రామీణ మహిళలు. సాధారణ చదువులు.. అంతలోనే పెళ్లి, కుటుంబ బాధ్యతలు. ఒకరి సంపాదనే ఆధారం. పిల్లలు పెరుగుతుంటే ఆర్థిక అవసరాలూ పెరుగుతున్నాయి. అలాగని వారు చూస్తూ కూర్చోలేదు. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకున్నారు. సొంతంగా వ్యాపారాలు ప్రారంభించారు. ఆర్థిక స్థిరత్వం సాధించి, కుటుంబానికి అండగా నిలుస్తున్నారు.

వ్యాపారాన్ని మరింత విస్తరిస్తా..

గతంలో ప్రతినెలా అప్పులు చేసేవాళ్లం. ఇంట్లో ఖాళీగా ఉండేదాన్ని. అప్పుడే ప్రభుత్వ పథకాల గురించి తెలుసుకున్నా. సూర్యభగవాన్ మహిళా శక్తి సంఘంలో సభ్యురాలిగా చేరాను. రూ.లక్ష వరకు బ్యాంకు రుణం పొందాను. ఆ మొత్తంతో బాదం మిల్క్ తయారీ దుకాణాన్ని ప్రారంభించాను. ప్రస్తుతం నెలకు అన్ని ఖర్చులూ పోనూ సుమారు రూ.8వేలు మిగులుతున్నాయి. అప్పులన్నీ తీర్చేశాం. కుటుంబ అవసరాలకు సరిపోతున్నాయి. వ్యాపారాన్ని మరింత విస్తరించేలా దృష్టి పెడతాను. **- పిల్లా ఉమామహేశ్వరి**

తర్వాత తరం కోసం..

గతంలో ఆర్థికంగా ఇబ్బందులు ఉండేవి. ఎవరో ఒకరి దగ్గర రుణాలు తీసుకోవడం ఇబ్బందిగా ఉండేది. దానికితోడు వడ్డీలు భారంగా మారాయి. అలాంటి సమయంలోనే సొంతంగా ఏదైనా చేయాలని దృష్టి పెట్టాను. చక్రద్వారబంధంలో పీఎం విశ్వకర్మ రుణం రూ.లక్ష తీసుకున్నా. కుండల వ్యాపారం చేస్తున్నా. వీటితో సుమారు రూ.10 వేలు ఆదాయం లభిస్తోంది. ఆర్థిక ఇబ్బందులు తొలగడంతో భవిష్యత్తు తరాలకు మంచి జీవితంపై దృష్టి పెట్టాం. **- వి.తలుపులమ్మ, చక్రద్వారబంధం**

ఇంటి ఖర్చులకు ఉపయోగం

కొంతకాలం క్రితం ఇంటి ఖర్చులకు సైతం ఇతరులపై ఆధారపడేవాళ్లం. అప్పుడే మహిళా రుణాల గురించి తెలుసుకున్నా. బ్యాంకు నుంచి రూ.లక్ష రుణం తీసుకుని ఫ్యాన్సీ దుకాణం ప్రారంభించాను. అన్ని ఖర్చులూ పోనూ ప్రతినెలా సుమారు రూ.11వేల వరకు ఆదాయం వస్తోంది. ఇంటి దగ్గరే కష్టానికి తగిన ప్రతిఫలం దొరుకుతోంది. ఆర్థిక స్థిరత్వం సాధించే దిశగా ప్రయత్నిస్తున్నాం. **- అనకాపల్లి నాగమణి**

వీధుల్లో అంధకారం

సంజీవయ్యనగర్‌లో వెలగని వీధి దీపాలు

టి.నగర్: నగర శివారు ప్రాంతాల్లో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. దీంతో ఆకతాయిల ఆగడాలు పెరిగిపోతున్నాయి. గతంలో గంజాయి బ్యాచ్‌ల ఆగడాలను అరికట్టేందుకు బ్లాక్ స్పాట్లు గుర్తించి కొత్తగా వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఇటీవల కాలంలో కొంత మేర అవి పాడైపోయాయి. దీపాలు వెలగకపోవడం వల్ల గంజాయి బ్యాచ్ రెచ్చిపోతోంది.

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం

నేరాల నియంత్రణకు 'పల్లెనిద్ర'

మాధవరాయుడుపాలెంలో అవగాహన కల్పిస్తున్న సీఐ వెంకటేశ్వరరావు

కడియం, న్యూస్‌టుడే: ప్రజాభద్రతకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోంది. నేర నియంత్రణ, ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాల కట్టడికి ప్రత్యేక చర్యలు చేపడుతోంది. అందులో భాగంగానే ఇటీవల పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టింది. రాజమహేంద్రవరం దక్షిణ మండల పరిధిలో ఏయే చర్యలు తీసుకుంటున్నారో డీఎస్పీ భవ్యకిశోర్ 'న్యూస్‌టుడే'తో తెలిపారు.

స్నేహపూర్వక వాతావరణంలో..

నిత్యం ప్రతి పోలీసుస్టేషన్ పరిధిలో ఓ పోలీసు ఉన్నతాధికారి ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహిస్తాం. వారు ఆయా గ్రామాల ప్రజలతో మైత్రీ సదస్సులు నిర్వహిస్తారు. స్థానిక సమస్యలు తెలుసుకుంటారు. చట్టాలపై అవగాహన కల్పిస్తారు. గ్రామపెద్దలతో కలిసి కమిటీల ఏర్పాటుతో పోలీసులు- ప్రజల మధ్య స్నేహపూర్వక వాతావరణానికి నాంది పలుకుతున్నారు.

గంజాయి కట్టడికి చర్యలు..

పట్టణాలతోపాటు పల్లెల్లోనూ మైనర్ డ్రైవింగ్, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, రుణయాప్ వేధింపులు వంటివి పెరిగాయి. వీటికి సంబంధించి జనాల్లో ఉండే అపోహలను తొలగిస్తాం. భరోసా కల్పిస్తాం. రాజమహేంద్రవరం గ్రామీణం పరిధిలో ఆకతాయిల ఆగడాలపై ఫిర్యాదులు వస్తున్నాయి. వీటిపై దృష్టి పెడతాం. కడియం, వేమగిరి, ధవళేశ్వరం, గ్రామీణంలోని ఇతర ప్రాంతాల్లో గంజాయి నియంత్రణకు పక్కా చర్యలు తీసుకుంటాం.

అవగాహన కల్పించేలా..

గ్రామీణ ప్రాంతాల్లో మంచి, చెడు స్పర్శపై అవగాహన లేక చాలామంది బాలికలు ఇబ్బందులు పడుతున్నారు. వారిలో చైతన్యం తీసుకొస్తాం. ఏదైనా ఘటన జరిగితే ఎలా స్పందించాలి, ఎవరిని సంప్రదించాలి వంటి విషయాలు తెలియజేస్తాం. పోక్సో చట్టాలు, శిక్షలు, ఎస్సీ, ఎస్టీ కేసుల గురించి సమాచారం ఇస్తాం.

రాత్రిపూట గస్తీ..

పల్లెనిద్ర నిర్వహించడంతో పాటు రాత్రిపూట ఆయా గ్రామాల్లో పోలీసింగ్ నిర్వహిస్తాం. ఇటీవల కడియంలో చోరీలు ఎక్కువ జరుగుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. అనుమానిత వ్యక్తుల సమాచారం సేకరించేందుకు, నేరాల అదుపునకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుంది. నర్సరీల వారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ప్రోత్సహిస్తాం.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

ధవళేశ్వరం:	91212 29057	కడియం:	91212 29062
బొమ్మూరు:	91549 78039	మోరంపూడి:	94935 92696
రాజానగరం:	98492 36167	కోరుకొండ:	80085 74213

తాగునీరు రావట్లేదు..

సమస్య: బొమ్మూరు రామేంద్రనగర్ మూడోవీధిలో పైపులైన్ పగిలి నీరు రావట్లేదు. నీరంతా కాలువలో కలుస్తోంది. వీధి కొళాయి ఏర్పాటు చేయాలి. – గిరిజ, స్థానికురాలు

సమాధానం: సమస్య మా దృష్టికి వచ్చింది. పైపులైను మరమ్మతులు చేయడంతో పాటు వీధి కొళాయి ఏర్పాటు చేస్తాం. సమస్య పరిష్కరిస్తాం. – రాశి, గ్రామకార్యదర్శి, బొమ్మూరు

– న్యూస్‌టుడే, బొమ్మూరు

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

రాజానగరం, న్యూస్‌టుడే: పల్ల కడియం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని రాజమహేంద్రవరం గ్రామీణం ఈఈ జేవీబీ నటరాజన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉండదన్నారు. వ్యవసాయ పనులకు తెల్లవారుజామున 4 గంటల నుంచి సరఫరా చేస్తామన్నారు.

కలవచర్ల పరిధిలో రేపు..

రాజానగరం: కలవచర్ల విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో ఫీడర్ల మరమ్మతులు చేయనున్నట్లు నటరాజన్ తెలిపారు. కలవచర్ల, సీతారాంపురం గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదన్నారు. వ్యవసాయానికి తెల్లవారుజామున 4 గంటల నుంచి సరఫరా చేస్తామన్నారు.

తెలుగు విశ్వవిద్యాలయానికి సిబ్బందిని కేటాయించాలి: గోరంట్ల

బొమ్మూరు, న్యూస్‌టుడే: బొమ్మూరులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి సిబ్బందిని ఇవ్వాలని రాజమహేంద్రవరం గ్రామీణం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పేర్కొన్నారు. అసెంబ్లీలో సమావేశాల్లో బుధవారం ఆయన మాట్లాడారు. 1986లో 190 ఎకరాల భూమిని ఎన్టీఆర్ సేకరించి అనేక సంస్థలు ఏర్పాటు చేశారన్నారు. అప్పుడే పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, పాలిటెక్నిక్ తదితర కళాశాల భవనాలు నిర్మించారన్నారు. నేడు ఆ భవనాలన్నీ కూలిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. న్యాక్ భవనంలో కలెక్టరేట్ పెట్టారన్నారు. వీటికి పూర్తిసదుపాయాలు కల్పించాలని, అనుకున్న లక్ష్యం నెరవేర్చాలన్నారు.

పథకాలు అందిపుచ్చుకుని.. ఆర్థికబాటలు వేసుకుని..

రాజానగరం, సీతానగరం, న్యూస్‌టుడే: వారంతా గ్రామీణ మహిళలు. సాధారణ చదువులు.. అంతలోనే పెళ్లి, కుటుంబ బాధ్యతలు. ఒకరి సంపాదనే ఆధారం. పిల్లలు పెరుగుతుంటే ఆర్థిక అవసరాలూ పెరుగుతున్నాయి. అలాగని వారు చూస్తూ కూర్చోలేదు. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకున్నారు. సొంతంగా వ్యాపారాలు ప్రారంభించారు. ఆర్థిక స్థిరత్వం సాధించి, కుటుంబానికి అండగా నిలుస్తున్నారు.

ఆర్థిక స్థిరత్వం సాధించే దిశగా..

కొంతకాలం క్రితం ఇంటి ఖర్చులకు సైతం ఇతరులపై ఆధారపడేవాళ్లం. అప్పుడే మహిళా రుణాల గురించి తెలుసుకున్నా. బ్యాంకు నుంచి రూ.లక్ష రుణం తీసుకుని ఫ్యాన్సీ దుకాణం ప్రారంభించాను. అన్ని ఖర్చులూ పోనూ ప్రతినెలా సుమారు రూ.11వేల వరకు ఆదాయం వస్తోంది. ఇంటి దగ్గరే కష్టానికి తగిన ప్రతిఫలం దొరుకుతోంది. ఆర్థిక స్థిరత్వం సాధించే దిశగా ప్రయత్నిస్తున్నాం.

– అనకాపల్లి నాగమణి

వ్యాపారాన్ని విస్తరించేందుకు ప్రయత్నిస్తా..

గతంలో ప్రతినెలా అప్పులు చేసేవాళ్లం. ఇంట్లో ఖాళీగా ఉండేదాన్ని. అప్పుడే ప్రభుత్వ పథకాల గురించి తెలుసుకున్నా. సూర్యభగవాన్ మహిళా శక్తి సంఘంలో సభ్యురాలిగా చేరాను. రూ.లక్ష వరకు బ్యాంకు రుణం పొందాను. ఆ మొత్తంతో బాదం మిల్క్ తయారీ దుకాణాన్ని ప్రారంభించాను. ప్రస్తుతం నెలకు అన్ని ఖర్చులూ పోనూ సుమారు రూ.8వేలు మిగులుతున్నాయి. అప్పులన్నీ తీర్చేశాం. కుటుంబ అవసరాలకు సరిపోతున్నాయి. వ్యాపారాన్ని మరింత విస్తరిస్తామన్నారు.

– పిల్లా ఉమామహేశ్వరి, రాజానగరం

తర్వాత తరం కోసం..

గతంలో ఆర్థికంగా ఇబ్బందులు ఉండేవి. ఎవరో ఒకరి దగ్గర రుణాలు తీసుకోవడం ఇబ్బందిగా ఉండేది. దానికితోడు వడ్డీలు భారంగా మారాయి. అలాంటి సమయంలోనే సొంతంగా ఏదైనా చేయాలని దృష్టి పెట్టాను. చక్రద్వారబంధంలో పీఎం విశ్వకర్మ రుణం రూ.లక్ష తీసుకున్నా. కుండల వ్యాపారం చేస్తున్నా. వీటితో సుమారు రూ.10 వేలు ఆదాయం లభిస్తోంది. ఆర్థిక ఇబ్బందులు తొలగడంతో తర్వాత తరాలకు మంచి జీవితం అందించడంపై దృష్టి పెట్టాం.

– వి.తలుపులమ్మ, చక్రద్వారబంధం

నన్నయ విశ్వవిద్యాలయంలో నైపుణ్య శిక్షణ

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న వీసీ ప్రసన్నశ్రీ తదితరులు

రాజానగరం, న్యూస్‌టుడే: విద్యార్థులందరూ కంప్యూటర్, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఎస్.ప్రసన్నశ్రీ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలకు సంబంధించి గోడపత్రికను వీసీ ఎస్.ప్రసన్నశ్రీ బుధవారం నన్నయలో ఆవిష్కరించారు. కంప్యూటర్ ఫండమెంటల్స్‌పై ప్రారంభమైన శిక్షణ మార్చి 9 వరకు జరుగుతుందన్నారు. ఎంఏలో అన్ని బ్రాంచుల వారు ఈ కోర్సును సద్వినియోగం చేసుకోవాలన్నారు. రిజిస్ట్రార్ కేవీ స్వామి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ జ్యోతిర్మయి. బి.జగన్‌మోహన్‌రెడ్డి, ఏపీఎస్‌డీసీ అధికారి ఏ.శ్రీరామచంద్రమూర్తి, శిక్షకురాలు వై.ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయిలో మెరిసిన చైతన్యనగర్ విద్యార్థులు

బాలికను అభినందిస్తున్న అధికారులు

కడియం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన భాషోత్సవాల పోటీల్లో కడియం మండలం మాధవరాయుడుపాలెం చైతన్యనగర్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో ప్రతిభ చూపారు. రాజమహేంద్రవరం ఎస్‌కేవీటీ కళాశాల వేదికగా జరిగిన పోటీల్లో 5వ తరగతి విద్యార్థిని తాండ్ర రేణుశ్రీ పద్య పఠనంలో ప్రథమస్థానం, 9వ తరగతి విద్యార్థిని కె.జాహ్నవి తెలుగు వక్తృత్వంలో ద్వితీయ స్థానాల్లో నిలిచారు. డీఈఓ వాసుదేవరావు చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నట్లు ప్రధానోపాధ్యాయిని కామేశ్వరి వివరించారు. విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చిన పాధ్యాయులు ఏసుబాబు, చాందిని, మీనాలను సర్పంచి అన్నందేవుల చంటి, గ్రామస్థులు అభినందించారు.

పాల కల్తీ.. పసిగట్టేదాం ఇలా..

మీ కోసం

కడియం, న్యూస్‌టుడే: లాలాచెరువు పరిధిలో కల్తీ పాల ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనమైంది. ఈ ప్రభావం పాల వినియోగంపై తీవ్రంగా పడింది. చాలామంది ఖాతాలు రద్దు చేసుకుని, వినియోగమే ఆపేయడం గమనార్హం. ఈ ఆందోళనల నేపథ్యంలో కల్తీకి ఎలాంటి అవకాశాలు ఉన్నాయి, వాటిని ఎలా గుర్తించాలో ఆహార భద్రత, పశు సంవర్ధకశాఖ అధికారులు కొన్ని సూచనలు చేస్తున్నారు.

- పాలను ఎక్కువ చేయడానికి నీళ్లు కలుపుతారు. వినియోగించిన నీళ్లు మంచివి కాకపోతే వాటిని తాగేవారిలో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. దీనిని గుర్తించాలంటే నున్నటి గచ్చు, టైల్స్ మీద రెండు చుక్కలు పాలు వేస్తే వెంటనే జారిపోతాయి. అదే స్వచ్ఛమైన పాలు నెమ్మదిగా జారుతాయి. అక్కడ తెల్లటి మచ్చకూడా ఏర్పడుతుంది.
- మరికొంతమంది చిక్కదనం కోసం స్టార్చ్ అనే పిండి పదార్థాన్ని కలుపుతారు. వాటిని చూడగానే చిక్కనైన నాణ్యమైన పాలు అనుకుని పొరబడతారు. ఆ నమూనాలో చుక్క అయోడిన్ వేస్తే రంగుమారి నీలంలోకి వచ్చాయంటే పిండి కలిపినట్లే లెక్క.
- పాలలో ప్రొటీన్ ఎక్కువగా ఉందని చూపేందుకు మరికొంతమంది యూరియా సైతం కలిపేందుకు వెనుకాడరు. దీంతో పాలల్లో ఎస్ఎన్ఎఫ్ రేటు ఎక్కువగా చూపి మంచి రేటు వస్తుంది. కానీ వీటిని వినియోగిస్తే ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుంది. దీర్ఘకాలంలో కిడ్నీ సమస్యలు వస్తాయి. ఈ పాల నమూనాలో లిట్మస్ పేపర్ ముంచినప్పుడు నీలంగా మారితే యూరియా కలిపినట్లు గుర్తించొచ్చు.

వివో నూతన సిరీస్ ఫోన్ల ఆవిష్కరణ

ఫోన్లు ఆవిష్కరిస్తున్న కోర్టు మూవీ ఫేమ్ శ్రీదేవి

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ: కోర్టు మూవీ ఫేమ్ శ్రీదేవి నగరంలో సందడి చేశారు. జెండా పంజా రోడ్డులోని బి న్యూ మొబైల్స్ షోరూమ్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. వివో వి70, వి70 ఎలైటు సిరీస్ ఫోన్లను ఆవిష్కరించారు. వివో కంపెనీ కేఏఎం రిజ్వాన్, బి న్యూ మొబైల్స్ అధినేత వైడి బాలాజీ చౌదరి, సీఈవో సాయి నిఖిలేష్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయి నితీష్, సేల్స్ హెడ్ రవికుమార్, వివో మార్కెటింగ్ మేనేజరు మీర్ వాజిద్ అలీ, మార్కెటింగ్ టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జాతరకు రాట ముహూర్తం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: రాజమహేంద్రవరం గీతాఅప్సరా థియేటర్ సమీపంలోని శ్యామలాంబ అమ్మవారి ఉగాది జాతరకు రాట ముహూర్తం బుధవారం ఘనంగా జరిగింది. అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ముహూర్తం చేశారు. ఆలయ ఛైర్మన్ వీరభద్రరావు మాట్లాడుతూ అత్యంత వైభవంగా జాతర నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వివిధ ప్రాంతాల నుంచి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలు

బాలాజీపేట ప్రధాన కూడలి వద్ద మురుగు కాలువ నిత్యం దుర్వాసన వస్తోంది. దుకాణాల్లో మిగిలిపోయిన వస్తువులు, ప్లాస్టిక్ సీసాలు, అట్టపెట్టెలు, కవర్లు ఇందులో పడేస్తున్నారు. అందులో నీరు పారట్లేదు. గుర్రపుడెక్క కారణంగా పరిస్థితి దారుణంగా ఉంది. పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై బొమ్మూరు, హుకుంపేట పంచాయతీల అధికారులను సంప్రదించగా ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు. కాలువ శుభ్రం చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, బొమ్మూరు

ఈ ప్రయాణం.. ప్రమాదకరం

నగరంలోని పలు వాహనాలు ప్రమాదకరంగా పయనిస్తున్నాయి. ముఖ్యంగా కొన్ని ఆటోల్లో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారు. మరోవైపు ఇనుప చువ్వలు వంటి సామగ్రి తరలింపులో సరైన జాగ్రత్తలు తీసుకోవడం లేదు. కొన్ని మినీ వ్యానుల్లో ఎక్కువ లోడు వేసి వాటిపై జట్ల కార్మికులు ప్రయాణిస్తుండటం పరిపాటిగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి ఇలాంటి ప్రయాణాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

వరాహాల స్వైరవిహారం

కొంతమూరులో పందులు విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి. సరైన మురుగు కాలువ వ్యవస్థ లేకపోవడం, రహదారిపై నిలిచిపోవడంతో అక్కడే తిరుగుతున్నాయి. అపరిశుభ్ర వాతావరణంతో దోమల బెడద విపరీతంగా పెరిగింది. వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని, వీటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, కొంతమూరు

వైద్య విద్యార్థినికి పట్టా అందజేస్తున్న డా.గుణ, తదితరులు

వైద్యరంగంలో సాంకేతిక పరిజ్ఞానం అవసరం

రాజానగరం, న్యూస్‌టుడే: వైద్యరంగంలో సాంకేతికతను అందిపుచ్చుకోవడం ఎంతో అవసరమని జమైకా బయోప్రిస్ట్ ఇన్‌స్టిట్యూట్ వ్యవస్థాపకురాలు డా.గుణ ఎస్.ముప్పిరి పేర్కొన్నారు. జీఎస్ఎల్ వైద్య కళాశాలలో బుధవారం నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏఐ ప్రాధాన్యాన్ని వివరించారు. వైద్యులు సంపాదన కోసం కాకుండా వృత్తిపై ఆసక్తితో పనిచేయాలన్నారు. డా.వి.కె.రాజు సేవలను కొనియాడారు. విద్యావేత్త భాష్యం రామకృష్ణ, పూర్వ విద్యార్థి డా.హర్జోత్ సింగ్ మాట్లాడారు. కళాశాల వ్యవస్థాపక ఛైర్మన్ డా.గన్ని భాస్కరరావు మాట్లాడుతూ జీఎస్ఎల్ కళాశాల ఆధునికతకు పెద్దపీట వేస్తుందన్నారు. ప్రిన్సిపల్ డా.వి.గురనాథ్ నివేదిక చదివి వినిపించారు. 200 మంది వైద్యవిద్యార్థులకు పట్టాలు అందజేశారు.

పాల కల్తీతో బాలుడి మృతి.. నేడు శవపరీక్ష

విశాఖపట్నం(వన్‌టౌన్), న్యూస్‌టుడే: పాల కల్తీ ఘటనలో లాలాచెరువు పరిధిలోని స్వరూప్‌నగర్‌కు చెందిన ఆరేళ్ల బాలుడు బత్తిన మనోహర్ విశాఖపట్నం కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతిచెందిన సంగతి తెలిసిందే. అతని మృతదేహానికి గురువారం శవపరీక్ష నిర్వహించనున్నారు. బుధవారం రాజమహేంద్రవరం నుంచి పోలీసు అధికారులు రాకపోవడంతో ఎలాంటి ప్రక్రియ చేపట్టలేదు. పోలీసులు వచ్చి నివేదిక ఇచ్చిన తర్వాత మిగిలిన ప్రక్రియ జరుగుతుందని వైద్యాధికారులు తెలిపారు.

హుండీలో సొమ్ము దొంగిలించిన వ్యక్తి అరెస్టు

గోకవరం, న్యూస్‌టుడే: హుండీ పగులగొట్టి నగదు అపహరించిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సై పవన్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు.. ఈ నెల 3వ తేదీ రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు కొత్తపల్లి గ్రామంలోని సాయిబాబా ఆలయంలోని హుండీ పగలగొట్టి సొమ్మును అపహరించారు. ఆలయ కమిటీ సభ్యుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. అదే గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్ అనే వ్యక్తి దొంగిలించినట్లు గుర్తించి బుధవారం అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి రూ.9వేలు నగదును స్వాధీనం చేసుకున్నారు. కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి : కలెక్టర్

కలెక్టర్ కీర్తి చేకూరికి వినతులు విన్నవిస్తున్న సభ్యులు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(ఏపీజీఈఏ) జిల్లా అధ్యక్షుడు పి.గిరిప్రసాద్‌వర్మ ఆధ్వర్యంలో పలువురు సంఘ ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు వివరించారు. వైద్య,ఆరోగ్య శాఖలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యదర్శులు(హెల్త్ సెక్రటరీలు), ఏఎన్ఎంలు అధిక పనిభారం తో మానసిక ఒత్తిడి, ఆందోళనకు గురవుతున్నారనే విషయాన్ని ఏపీజీఈఏ నాయకులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల పరిస్థితి ఇదే విధంగా ఉందన్నారు. సెలవులు సైతం వినియోగించుకోలేని పరిస్థితుల్లో ఉద్యోగులు పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ మానసిక ఒత్తిడి తగ్గించడానికి ప్రభుత్వ నిబంధనల మేరకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు, నగర అధ్యక్షుడు విజయ్‌కుమార్, సచివాలయ ఉద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మిరప సాగులో సస్యరక్షణ విధానాలపై సమీక్ష

సూచనలు చేస్తున్న శాస్త్రవేత్తలు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని జాతీయ వాణిజ్య వ్యవసాయ పరిశోధన సంస్థ(నిర్కా)లో మిరప పంట సాగులో సస్యరక్షణ అనే అంశంపై పంటరక్షణ విభాగాధిపతి డాక్టర్ కె.చంద్రశేఖరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. భారత వ్యవసాయ పరిశోధన మండలి(ఐసీఏఆర్) జాతీయ వ్యవసాయ సంస్థ (నేషనల్ బ్యూరో ఆఫ్ అగ్రికల్చర్) డైరెక్టర్ డాక్టర్ ఎస్.ఎన్.సుశీల్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో మిరప పంటలో చీడపీడల నివారణపై చర్చించారు. నిర్కా డైరెక్టర్ డాక్టర్ ఎం.శేషుమాధవ్ మాట్లాడుతూ మిరపలో త్రిప్స్ అనే కొత్తరకం చీడపురుగు ఆశించి మిరప ఉత్పత్తిలో 30-50 శాతం నష్టపరుస్తుందన్నారు. దీనిని నియంత్రించే పద్ధతులపై శాస్త్రవేత్తలు ఎ.కందన్, ఆర్.ఆర్.రచన చర్చించారు. కీటక శాస్త్రవేత్తలు టి.వి.కె.సింగ్, వి.శ్రీధర్, యు.శ్రీధర్, శైలజ జయశేఖరన్ తదితరులు పాల్గొన్నారు.

హలీం.. రుచికి గులాం..

కడియం, న్యూస్‌టుడే: రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో ప్రత్యేకం. ఈనెలంతా ఉపవాస దీక్షలు చేస్తూ ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేస్తారు. ఈ సమయంలో చేసే హలీం ఎంతో ప్రత్యేకం. ఉపవాసంతో ఉన్న వారికి పోషక విలువలతో కూడిన ఈ ఆహారం తక్షణ శక్తిని ఇస్తుంది. ముస్లిం సోదరులతో పాటు అన్ని వర్గాల వారు ఇష్టపడతారు. వీటికోసం నగరం, గ్రామీణ ప్రాంతాల్లో హలీం దుకాణాలు వెలుస్తాయి. గతేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం దుకాణాల సంఖ్య పెరిగిందని వ్యాపారులు చెబుతున్నారు.

ఒక్కో దుకాణంలో 30 కిలోలు..

హలీం అంటే హైదరాబాద్‌కు పెట్టింది పేరు.. అందుకే స్థానికంగా తయారు చేసేందుకు హైదరాబాద్, విజయవాడ నుంచి నిపుణులను తీసుకొచ్చి ఇక్కడ దుకాణాల్లో వండిస్తారు. మరికొంత మంది వీరికి అడ్వాన్స్ ఇచ్చి మరీ దుకాణాలు నిర్వహిస్తున్నారు. ఒక్కో దుకాణంలో సుమారు 20 నుంచి 30కేజీల హలీం తయారు చేస్తున్నారు. వీటి ధర రూ.150 నుంచి రూ.200వరకు ఉంటుంది. ✦ ఒక్క రంజాన్ మాసంలోనే విక్రయాల విలువ రూ.కోటి దాటుతుంది. నగరం, గ్రామీణంలోని దుకాణాలకు స్థానికులతో పాటు కడియం, రావులపాలెం, రాజానగరం, కొంతమూరు, వడిశలేరు, రంగంపేట తదితర ప్రాంతాల నుంచి నిత్యం వస్తుంటారు. ముఖ్యంగా ఆదివారాలు ఆహార ప్రియులతో కిటకిటలాడతాయని దుకాణదారులు చెబుతున్నారు.

శివారులో ప్రత్యేక కేంద్రాల వద్ద సందడి

8 నుంచి 9 గంటలు..

రుచికరంగా ఉండే హలీం తయారీకి కనీసం 8 నుంచి 9 గంటల సమయం పడుతుంది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బట్టీలపై గంటల తరబడి ఉడికిస్తారు. కట్టెలపై వండిన దానికి ఎక్కువ డిమాండ్ ఉంటుంది. కోడి, మేక మాంసంతో పాటు జీడిపప్పు, కిస్మిస్, బాదం, గోధుమలు, డ్రైఫ్రూట్స్, మసాలాలు, రవ్వ, స్వచ్ఛమైన నెయ్యి వినియోగిస్తారు. అదనపు ఆకర్షణగా సుగంధ ద్రవ్యాలను మేళవించడంతో మంచి రుచి వస్తుందని తయారీదారులు అంటున్నారు.

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

ఆన్‌లైన్‌లో హాల్‌టికెట్లు

గోపాలపురం : డా.బి.ఆర్.అంబేడ్కర్ గురుకులం(బాలురు, బాలికలు)లో ఐదు, ఇంటర్ ప్రవేశ పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నట్లు గోపాలపురం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎన్.సృజని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు ఐదో తరగతి విద్యార్థులకు, మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల వరకు ఇంటర్ విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి గంట ముందు చేరుకోవాలన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

దేవరపల్లి, న్యూస్‌టుడే : యాదవోలు విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని 11కేవీ పట్టణ ఫీడర్ ఆర్డీఎస్ఎస్ పనులు చేపడుతున్నందున గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ నారాయణ అప్పారావు తెలిపారు.

పాల విక్రయాల్లో మార్గదర్శకాలు పాటించాలి

కొవ్వూరు పట్టణం: ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పాల అమ్మకాలను చేపట్టి ఆదర్శంగా నిలవాలని పురపాలక ఛైర్‌పర్సన్ బావన రత్నకుమారి సూచించారు. పట్టణ పరిధిలో పాల సేకరణ, అమ్మక కేంద్రాలు, వ్యాపారులకు అవగాహన సమావేశం బుధవారం నిర్వహించారు. ఆయా కేంద్రాల నిర్వహణ, అమ్మకాలపై ఆరా తీశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించి విక్రయాలు చేపట్టాలని సూచించారు. రహదారి పక్కన వ్యాపారాలు చేసే వారు ట్రేడ్ లైసెన్సులు తీసుకుని నిబంధనల ప్రకారం అమ్మకాలు చేపట్టాలని కోరారు.

రేపు కౌన్సిల్ సమావేశం

నిడదవోలు : నిడదవోలు పురపాలక సంఘ సాధారణ సమావేశం ఈనెల 27న ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఛైర్మన్ భూపతి ఆదినారాయణ తెలిపారు. కౌన్సిలర్లు, అధికారులు హాజరు కావాలని కోరారు.

గురుకుల పాఠశాలల్లో సిబ్బందిని ఆదుకోవాలి

అసెంబ్లీలో మన వాణి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : రాష్ట్రవ్యాప్తంగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో పనిచేసే బోధన, బోధనేతర సిబ్బందిని ఆదుకునేలా కూటమి ప్రభుత్వం కృషి చేయాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శాసనసభ సమావేశాల్లో ఆయన బుధవారం మాట్లాడారు. కొవ్వూరు నియోజకవర్గ పరిధిలో బాలికల గురుకుల పాఠశాల, ఇంటర్ కళాశాలలు నడుస్తున్నాయని, విద్యాబోధన బాగుండటంతో ఏటా మంచి ఉత్తీర్ణత శాతం నమోదవుతోందన్నారు. అయితే ఏళ్ల తరబడి పని చేస్తున్న తమ సర్వీసు క్రమబద్ధీకరించాలని ఉపాధ్యాయులు, సిబ్బంది కోరుతున్నారన్నారు. వీరి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం శ్రద్ధ చూపాలని కోరారు.

నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

గోపాలపురం : నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు ఉపయోగపడే విధంగా నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కోరారు. శాసనసభ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ ఇటీవల నియోజకవర్గంలో ఉద్యోగ మేళా నిర్వహించగా చదువుకు తగిన ఉద్యోగాలు లేక చాలామంది యువతీ యువకులు వెనుదిరిగారన్నారు. పరిశ్రమల్లో ఉద్యోగాలకు అవసరమైన శిక్ష ఇచ్చి ఉపాధి కల్పించాలన్నారు.

మురుగు కదలదు.. దోమ వదలదు

- అస్తవ్యస్తంగా పారిశుద్ధ్య నిర్వహణ
- ఐవీఆర్ఎస్ సర్వేలో తేటతెల్లం

న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

సంపూర్ణ పారిశుద్ధ్య నిర్వహణ, పరిశుభ్రతకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది. ప్రతి నెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర..స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపడుతోంది. నగరాలు, పురపాలికల్లో పారిశుద్ధ్య నిర్వహణ ఎలా ఉంది అనే అంశంపై ఐవీఆర్ఎస్ (ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం) ద్వారా ప్రజాభిప్రాయాన్ని సేకరించి సంతృప్తి స్థాయిని అంచనా వేస్తోంది. కొవ్వూరు పట్టణంలో ప్రజారోగ్య విభాగం ద్వారా ఏటా రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా ఆశించిన ప్రగతి కనిపించడం లేదు. ఈనెలలో వెలువడిన సర్వే ఫలితాలను పరిశీలిస్తే పారిశుద్ధ్య పర్యవేక్షణ అధ్వానంగా ఉందని తెలుస్తోంది. యంత్రాంగం, పాలకవర్గం పర్యవేక్షణ కొరవడిందనడానికి ఈ సర్వే ఫలితాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

పట్టణ స్వరూపం..

విస్తీర్ణం	16.947 చ.కి.మీ.
వార్డులు	23
ఇళ్లు	12 వేలు
జనాభా	43 వేలు
ఉండాల్సిన మురుగు కాలువల విస్తీర్ణం	126 కి.మీ.
ఇప్పుడు ఉన్నవి	83.97 కి.మీ.
రోజు వారీ చెత్త సేకరణ : 25 టన్నులు (అందులో 3 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు)	
ప్రజారోగ్య విభాగంలో శాశ్వత, ఒప్పంద ప్రాతిపదికన పనిచేస్తున్న కార్మికులు	120 మంది

పట్టణంలోని పది సచివాలయాల పరిధిలో ఆయా ప్రాంతాలను ఎంపిక చేసుకుని సుమారు 1200 మందికి ఐవీఆర్ఎస్ కాల్స్ వెళ్లగా 922 మంది సమాధానాలిచ్చారు. మురుగు కాలువలు శుభ్రం చేస్తున్నారా అన్న ప్రశ్నకు 52 శాతం మంది చేయడం లేదని సమాధానమిచ్చారు. అయితే చెత్త సేకరణ, తొలగింపు, ప్రజా మరుగుదొడ్ల అంశంలో కాస్త ఉపశమనం కలిగించేలా చెప్పారు.

డ్రెయిన్ల శుభ్రత అధ్వానం..

విజృంభిస్తున్న దోమలు..

డ్రెయిన్లలో సకాలంలో పూడిక తీయకపోవడానికి తోడు పారిశుద్ధ్య పనులు తూతూ మంత్రంగా సాగుతున్నాయి. ఖాళీ స్థలాలు, శుభ్రపడని, సకాలంలో తీయని చెత్తతో దోమలు విజృంభిస్తున్నాయి. చెత్త కుప్పలు పేరుకుపోతున్నాయి. సాయంత్రమైతే పట్టణంలో ఎక్కడా నిలబడే పరిస్థితి కనిపించడం లేదు.

క్షేత్రస్థాయిలో వెతలిలా..

- ప్రధాన డ్రెయిన్ల నిర్మాణం పూర్తికాక మురుగు బయటకు పోయే దారి కనిపించడం లేదు. ఎన్ని సీసీ రోడ్లు, డ్రెయిన్లు నిర్మించినా కీలకమైన డ్రెయిన్ల స్వరూపంలో మార్పు లేదు.
- పారిశుద్ధ్య విభాగంలో సుమారు 10 మంది వరకు ఇతర విభాగాల్లో పని చేస్తున్నారు.
- చనిపోయిన వారు, ఉద్యోగ విరమణ చేసిన వారి స్థానం భర్తీ కావడం లేదు.

ప్రధాన డ్రెయిన్ దుస్థితి

ప్రత్యేక పర్యవేక్షణతో..

సమగ్ర పారిశుద్ధ్య నిర్వహణకు సచివాలయాల వారీగా ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నాం. అవసరమైన చోట పారిశుద్ధ్య పనులను మెరుగుపరిచి క్షేత్ర స్థాయి సమస్యలను అధిగమించే చర్యలు తీసుకుంటాం.
- సీహెచ్ వెంకటేశ్వర్లు, పురపాలక కమిషనర్, కొవ్వూరు

ఐవీఆర్ఎస్ సర్వే సాగింది ఇలా..

ప్రశ్న	అవును	లేదు
✦ పట్టణంలో మురుగు కాలువలు శుభ్రం చేస్తున్నారా?	47.03	52.09
✦ పారిశుద్ధ్య కార్మికులు రోజూ ఇంటి నుంచి చెత్త సేకరిస్తున్నారా? లేదా?	78.02	21.98
✦ మీ ఇంటి పరిసరాల్లో చెత్తను 24 గంటల లోపు తొలగిస్తున్నారా? లేదా?	72.12	27.88
✦ మీ ప్రాంతంలోని ప్రజా మరుగు దొడ్లు శుభ్రంగా ఉంచుతున్నారా?	62.28	27.72

ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి

నల్లజర్ల, న్యూస్‌టుడే : గ్రామాల్లో ఉపాధి కూలీల సంఖ్య పెంచాలని డ్వామా పీడీ ఉమామహేశ్వరరావు తెలిపారు. పంచాయతీల సొంత ఆదాయ వనరుల పెంపునకు సాంకేతిక వ్యూహాలపై స్థానిక మండల పరిషత్తు కార్యాలయం సమావేశ మందిరంలో నల్లజర్ల, దేవరపల్లి, గోపాలపురం మండలాల క్షేత్రస్థాయి సిబ్బంది, డిజిటల్ అసిస్టెంట్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఏప్రిల్, మే నెలల్లో ఉపాధి పనులు ముమ్మరంగా సాగుతాయన్నారు. పనులు జరిగే చోట తాగునీరు, ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకం క్షేత్ర స్థాయి సిబ్బంది రానున్న నెల రోజుల్లో పనిదినాలు ఎక్కువ కల్పించాలన్నారు. పంచాయతీరాజ్‌కు సంబంధించిన పనులను మార్చి 15వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, ఏపీవో త్రిమూర్తులు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డ్వామా పీడీ ఉమామహేశ్వరరావు

సానుకూలంగా స్పందించకుంటే ఆందోళన

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : భవన నిర్మాణ కార్మికులను మభ్య పెట్టేందుకు కూటమి ప్రభుత్వం ఉత్తుత్తి ప్రకటనలు చేస్తోందని ఆ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుందరబాబు విమర్శించారు. కొవ్వూరు యూనియన్ కార్యాలయంలో సంఘ నాయకుడు వల్లేపల్లి నరసింహమూర్తి అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 50 ఏళ్లు దాటిన భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు నిధుల నుంచి పింఛను మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ప్రచార ఆందోళనలు చేపడతామని, చలో కలెక్టరేట్లు నిర్వహించనున్నామన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దుకూరి దొరయ్య, గౌరవాధ్యక్షుడు మైగాపుల నాగేశ్వరరావు, నాయకులు బి.భద్రం, ఎ.శ్రీనివాస్, యు.కేదార్, కళ్లేపల్లి తాతారావు, మానికిరెడ్డి హరిబాబు పాల్గొన్నారు.

'ఉపాధి పథకానికి కేంద్రం తూట్లు'

నిడదవోలు : ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని కాంగ్రెస్ నియోజకవర్గ సమన్వయకర్త మేడవరపు భద్రం దొర అన్నారు. కలవచర్లలో బుధవారం ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులకు బదులు 60 శాతం మాత్రమే చెల్లిస్తామని చెప్పడం ఉపాధి పథకానికి తూట్లు పొడవడమేనని అన్నారు. మహాత్మాగాంధీ పేరిట ఉన్న పథకానికి రాంజీ అని పెట్టడం ఆయనను అవమానించడమేనన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిన్నం మురళీకృష్ణ, షేక్ బషీర్, బండి అభిశక్తుడు పాల్గొన్నారు.

'ఆర్టీసీ ప్రైవేటీకరణ నిర్ణయం తగదు'

నిడదవోలు : ఏపీఎస్ ఆర్టీసీ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని సీపీఎం నాయకుడు జువ్వల రాంబాబు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు స్థానిక ఆర్టీసీ డిపో వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. రాష్ట్రంలో 11 నగరాల్లోని 12 డిపోల్లో 750 ప్రైవేట్ విద్యుత్తు బస్సులు ప్రవేశపెట్టే ఆలోచనతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న నిర్ణయాల వెనుక బస్సు రూట్లు, డిపోలు, విలువైన స్థలాలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే కుట్ర దాగి ఉందని ఆయన ఆరోపించారు.

ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

పెరవలి : మండలంలోని అన్నవరప్పాడు వెంకటేశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. 48 రోజులకు రూ.5,32,141 సమకూరినట్లు కార్యనిర్వహణాధికారి మీసాల రాధాకృష్ణ తెలిపారు. ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు, శ్రీవారి సేవలకులు, భక్తులు, ఆలయ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు.

లక్ష్మీనారాయణస్వామికి ప్రత్యేక పూజలు

నిడదవోలు : మండలంలోని మునిపల్లిలో వేంచేసిఉన్న లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. 11 ప్రదక్షిణలు, 7 వారాల కార్యక్రమంలో భాగంగా దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు గోవిందనామాలు స్మరించారు. విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు.

ప్రత్యేకాలంకరణలో..

అమ్మవార్లకు..

ఉండ్రాజవరం : మండలంలోని కాల్దరిలో కొలువైన ముత్యాలమ్మ, మారెమ్మ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ, పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

ముత్యాలమ్మ, మారెమ్మ..

ఒరిగిన స్తంభాలను సరిచేశారు

ఈనాడు కథనానికి స్పందన

తాళ్లపూడి : మండలంలోని వేగేశ్వరపురం నుంచి చిడిపి వెళ్లే ఏటిగట్టు మార్గంలోని మేరిమాత ఆలయం సమీపంలో రెండు చోట్ల ఒరిగిన విద్యుత్తు స్తంభాలను ఆ శాఖ సిబ్బంది సరిచేశారు. 'కూలితే ప్రమాదమే' శీర్షికన ఈనెల 20న 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తా కథనానికి స్పందించి ఈ పనులు చేపట్టారు.

సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి

దేవరపల్లి : దేవరపల్లిలో జరిగే జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గం ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు కోరారు. కార్యక్రమం నిర్వహణపై దేవరపల్లిలో పార్టీ నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు, 5 మాన్ కమిటీ సభ్యులు, ఉద్యమి వాలంటీర్లతో బుధవారం సమావేశం నిర్వహించారు.

చాగల్లు : జనసేన సభ్యత్వ నమోదుపై కొవ్వూరులోని పార్టీ కార్యాలయంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నియోజక వర్గ ఇన్‌ఛార్జి టి.వి.రామారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అడ్డుకట్ట ఏర్పాటు..

నిడదవోలు : పశ్చిమ డెల్టా ప్రధాన కాలువపై సమిశ్రగూడెం వద్దగల వంతెనపై నిడదవోలు వైపు ఆర్వోబీ వద్ద గడ్డర్‌పై అడ్డుకట్ట ఏర్పాటు చేశారు. గడ్డర్లపై అడ్డుకట్టలు లేక భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో పురాతన వంతెనకు ప్రమాదం పొంచి ఉన్న వైనంపై ఈనెల 9న 'ఈనాడు'లో 'ప్రమాదం అంచున.. ఏళ్లనాటి వంతెన' శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించి అధికారులు ఈ పనులు చేపట్టారు.

క్రషర్‌లో యంత్ర సామగ్రి చోరీ

చాగల్లు : కొవ్వూరు మండలం దేచర్లలోని సాయికృష్ణ క్రషర్‌లో మంగళవారం రాత్రి రూ. 2.40 లక్షల విలువైన రెండు క్రషర్ మోటార్లు, ఎనిమిది ఐరన్‌రాడ్లు, బేరింగ్‌లు తదితర సామగ్రి చోరీకి గురైనట్లు గ్రామీణ ఎస్సై కె.శ్రీహరి తెలిపారు. క్రషర్ నిర్వాహకుడు ఆర్.గోపి ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

స్పందనకు వందనం

పూడిక తీయించారు..

దేవరపల్లి : మండల పరిధిలోని దుద్దుకూరు ప్రధాన రహదారిని ఆనుకుని బరోడా బ్యాంక్ సమీపంలో మురుగు నిలిచిపోవడంతో దుర్వాసన, దోమలతో అవస్థలు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి బి.రామచంద్రరావు దృష్టికి తీసుకెళ్లగా మురుగుకాలువలో పూడిక తీయించి సమస్య పరిష్కరించారు.

పుల్లలతో రాకపోకలకు ఇక్కట్లు..

సమస్య: కోమటికుంట నుంచి వాదాలకుంట వెళ్లే ప్రధాన రహదారిపై పొగాకు బ్యారన్లకు వినియోగించే పుల్లలు వేయడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.
- శ్రీనివాసరావు, వాదాలకుంట

సమాధానం: రైతులతో మాట్లాడి పుల్లలు రోడ్డుపై వేయకుండా చర్యలు తీసుకుంటాం.

-అప్పారావు, పంచాయతీ కార్యదర్శి

– న్యూస్‌టుడే, గోపాలపురం

వీధి దీపాలు వెలగక..

సమస్య : శివానంద పురపాలక ఉద్యానం చుట్టూ, పరిసర ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళలో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రమాదాలు జరుగుతున్నాయి.
- పి.నాగరాజు, కొవ్వూరు

సమాధానం : వీధి దీపాలను పరిశీలించి మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం.- సీహెచ్ వెంకటేశ్వర్లు, పురపాలక కమిషనర్

– న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కొవ్వూరు: 80085 74497 నిడదవోలు: 80085 74501, గోపాలపురం: 91212 29084

పశువుల సంచారంతో పాట్లు

కొవ్వూరు పట్టణంలో గేదెలు, ఆవుల సంచారంతో వాహన చోదకులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. అవి ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రధాన రహదారిపైకి, ముఖ్య కూడళ్లలో చేరుతున్నాయి. రుడా ఏర్పాటు చేసిన తొట్టెలలో పచ్చదనం, కొన్నిచోట్ల ఉన్న మొక్కలను తింటూ తిరుగుతున్నాయి. రాత్రి సమయాలు, దీపాలు వెలగని వీధుల్లో రోడ్డు పక్కన పడుకున్నాయి. దగ్గరకు వచ్చేవరకు గుర్తించలేక ప్రమాదాల బారిన పడుతున్నామని పలువురు వాహనచోదకులు వాపోతున్నారు. ఈ అంశాన్ని ఆర్డీవో రాణి సుస్మిత దృష్టికి తీసుకెళ్లగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

నిరుపయోగంగా గోదాము

తాళ్లపూడి మండలంలోని అన్నదేవరపేటలో రూ.40 లక్షలు వెచ్చించి నిర్మించిన గోదాము నిరుపయోగంగా మారింది. ఏడాదిన్నర కిందటే పనులు పూర్తయినా ఇప్పటికీ రైతులకు అందుబాటులోకి తీసుకురాలేదు. నాబార్డు నుంచి తీసుకున్న రుణానికి ఏడాదికి రూ.4 లక్షలు చొప్పున చెల్లించాలి. ఇప్పటికే ఒక వాయిదా పూర్తయింది. మార్చి నెల చివరి నాటికి రెండో వాయిదా చెల్లించాలి. సొసైటీకి గోదాము వల్ల ఎటువంటి ఆదాయం లేకపోగా భారంగా మారింది. గోదాము విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, అద్దెకు ఇచ్చే ఆలోచనలో ఉన్నారని సొసైటీ కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. – న్యూస్‌టుడే, తాళ్లపూడి

గచ్చు దెబ్బతిని.. టైల్స్ పగిలి

ఉండ్రాజవరం శాఖా గ్రంథాలయ భవనం గచ్చు దెబ్బతింది. గతంలో ఏర్పాటు చేసిన టైల్స్ పగిలిపోయాయి. పాఠకుల కాళ్లకు పెంకులు తగిలి గాయాలు అవుతున్నాయి. ఫ్లోరింగ్‌కు మరమ్మతు పనులు చేయించాలని వారు కోరుతున్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు గ్రంథపాలకుడు కృష్ణారావు తెలిపారు. – న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

ఆర్టీసీ డిపో తనిఖీ

నిడదవోలు : స్థానిక ఆర్టీసీ డిపోను విజయవాడ జోన్-2 ఈడీ డి.విజయరత్నం బుధవారం తనిఖీ చేశారు. మేనేజరు కార్యాలయం, ట్రాఫిక్ సెక్షన్‌లో గదులు, గ్యారేజి పరిశీలించి సూచనలిచ్చారు. రాజమహేంద్రవరం డీపీటీవో వై.ఎస్.ఎన్.మూర్తి, డీఎం ధనుంజయ పాల్గొన్నారు.

నన్నయలో నైపుణ్య శిక్షణ

రాజానగరం : విద్యార్థులందరూ కంప్యూటర్, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఎస్.ప్రసన్నశ్రీ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలకు సంబంధించి గోడపత్రికను వీసీ ఎస్.ప్రసన్నశ్రీ బుధవారం నన్నయలో ఆవిష్కరించారు. కంప్యూటర్ ఫండమెంటల్స్‌పై ప్రారంభమైన శిక్షణ మార్చి 9 వరకు జరుగుతుందన్నారు.

పల్లంట్ల మార్గం.. ఎప్పుడో మోక్షం

న్యూస్‌టుడే, దేవరపల్లి

దేవరపల్లి - పల్లంట్ల రహదారి ఏళ్లు గడుస్తున్నా అభివృద్ధికి నోచుకోవడం లేదు. సుమారు 5 కిలోమీటర్ల ఈ రోడ్డు గుంతలు పడి, రాళ్లు తేలి అధ్వానంగా దర్శనమిస్తోంది. కూటమి ప్రభుత్వంలోనైనా మోక్షం కలుగుతుందని ప్రజలు ఎదురుచూస్తున్నారు. పల్లంట్ల గ్రామం మిరపసాగుకు పెట్టింది పేరు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుంచి ఇక్కడకు వచ్చి మిర్చి కొనుగోలు చేస్తుంటారు. దేవరపల్లి నుంచి పల్లంట్ల మీదుగా నిడదవోలు వెళ్లడానికి అనుకూలంగా ఉండడంతో రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. అభివృద్ధికి నోచుకోక అధ్వానంగా తయారవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో ప్రమాదాల బారినపడుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పల్లంట్లతోపాటు ఈ రహదారిలో పోలవరం కుడి కాలువ వంతెనను రెండు వరుసలుగా అభివృద్ధి చేస్తామని 2019 ఎన్నికలకు ముందుకు వైకాపా నాయకులు హామీలు గుప్పించారని, తీరా అధికారంలోకి వచ్చాక కన్నెత్తి చూడలేదని స్థానికులు విమర్శిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలకు తూతూ మంత్రంగా గుంతలు పూడ్చి చేతులు దులిపేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ర.భ.శాఖ ఏఈ కె.శ్రీనివాస్ విజయ్‌ను వివరణ కోరగా దేవరపల్లి-పల్లంట్ల రహదారిలో గుంతలు పూడ్చేందుకు రూ.15 లక్షలు అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపామన్నారు. నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

గుంతలమయంగా దేవరపల్లి-పల్లంట్ల రహదారి

దృష్టిపెడితే.. తీరేను తాగునీటి అవస్థలు

న్యూస్‌టుడే, గోపాలపురం, చాగల్లు

వేసవి సమీపిస్తోంది. ఎండల తీవ్రత పెరుగుతోంది. తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో రక్షిత నీటి పథకాల ద్వారా తాగునీరు అందిస్తున్నా, అవి మరమ్మతులకు గురైన సమయంలో ప్రత్యామ్నాయంగా ఉపయోగపడే చేతి పంపులను పట్టించుకోవడం లేదు. దీంతో ఏటా అక్కడక్కడ ప్రజలకు తాగునీటి అవస్థలు తప్పడం లేదు. దూర ప్రాంతాల నుంచి తాగునీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. చిన్నచిన్న సమస్యలతో మూలకు చేరిన చేతిపంపులకు మరమ్మతులకు చేయిస్తే వేసవిలో తాగునీటికి ఇబ్బందిలేకుండా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

గతంలో ఎంతో కీలకం..

కొవ్వూరు డివిజన్ పరిధిలోని కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాల పరిధిలో సుమారు 350 వరకు చేతి పంపులున్నాయి. వీటిలో చాలా వరకు పూర్తిగా పాడైపోగా, మరి కొన్ని చిన్నచిన్న మరమ్మతులు చేస్తే వేసవిలో ప్రజల తాగునీటికి ఇబ్బంది లేకుండా ఉపయోగపడతాయి. గతంలో మెట్టప్రాంతంలోని చాలా గ్రామాల్లో ప్రజల దాహార్తి తీర్చడంలో చేతి పంపులు ఎంతో కీలకంగా ఉండేవి. సత్యసాయి మంచి నీటి పథకం అందుబాటులోకి రావడంతో చేతిపంపుల నిర్వహణ విస్మరించారు. దీంతో చాలా వరకు మూలకు చేరాయి.

సిబ్బంది కొరతే ఇబ్బంది..

గోపాలపురం మండల పరిధిలో సుమారు 220 చేతి పంపులున్నాయి. వాటిలో పూర్తిగా మూత పడినవి 25 వరకు ఉండగా, మిగిలిన వాటిలో 50 వరకు మరమ్మతులకు గురయ్యాయి. వేసవికి ముందే వాటికి మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకొస్తే తాగునీటికి ఇబ్బందిలేకుండా ఉంటుంది. అయితే ఇందుకు సిబ్బంది కొరత సమస్యగా మారుతోంది. గతంలో మరమ్మతులు చేసే సిబ్బంది ప్రస్తుతం అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అయినా మూలకు చేరిన చేతిపంపులను వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని అంటున్నారు.

గోపవరంలో మరమ్మతులకు గురై..

మరమ్మతులు చేయిస్తున్నాం..

వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే మండలాల అధికారులకు సూచనలు ఇచ్చాం. మండల పరిషత్తు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల ద్వారా సంబంధిత సిబ్బందితో మొరాయిస్తున్న చేతిపంపులకు మరమ్మతులు చేయిస్తున్నాం.

–స్లీవారెడ్డి డివిజన్ అభివృద్ధి అధికారి. కొవ్వూరు

అశ్రునివాళి

జననం: 26.10.1969

శ్రీ ఆలపాటి నాగేశ్వరరావు గారు

మరణం: 14.02.2026

మానవత కేంద్ర నియంత్రణ కమిటీ ఛైర్మన్

రెడ్‌క్రాస్ ఏలూరు డిస్ట్రిక్ట్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు

మానవసేవే మాధవ సేవ అని నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు శ్రమించి మానవత స్వచ్ఛంద సంస్థ ద్వారా అనేక సేవలు అందించి అందరికి ప్రేమను పంచి ఒడిదుడుకుల్లో వెన్నుతట్టి మానవతా వాదిగా పేరుగాంచిన మీరు కుటుంబ సభ్యులు, స్నేహితులను వీడి హఠాత్తుగా మరణించడం నమ్మలేనిది... జీర్ణించుకోలేనిది. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ...

కుటుంబ సభ్యులు

పెద్దకర్మ మరియు సంతాప సభ: ది. 26.02.2026, గురువారం, ఉ. గం॥ 10.00 నుండి హేలాపురి లయన్స్ క్లబ్, శాతవాహన నగర్, (న్యూ అశోక్ నగర్), ఏలూరు నందు జరుగును

(c) eenadu

మండపేట

• మండపేట • అనపర్తి

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

రంగంపేట, న్యూస్‌టుడే: రంగంపేట మండలం వడిశలేరు, ఈలకొలను విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలోని గ్రామాలకు గురువారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ తోట శిరీష తెలిపారు. పల్లకడియంలో 132 కేవీ విద్యుత్తు తీగల మరమ్మతుల కారణంగా ఆయా ఉపకేంద్రాలకు సరఫరా నిలిపివేయనుండటంతో పేర్కొన్నారు. వాటి పరిధిలోని గ్రామాలు, వ్యవసాయ బోర్లకు విద్యుత్తు అంతరాయం కలుగుతుందని చెప్పారు.

రైల్వే వంతెన నిర్మాణానికి అంచనాలు

బిక్కవోలు, న్యూస్‌టుడే: బిక్కవోలు మండలం కాపవరం గ్రామానికి వెళ్లడానికి లక్ష్మీనరసాపురం నుంచి రైల్వే పైవంతెన నిర్మాణానికి అంచనాలు రూపొందిస్తున్నామని తహసీల్దారు సత్యకృష్ణ తెలిపారు. బుధవారం ఏవో సామ్యూల్‌జాన్, అనపర్తి డిప్యూటీ తహసీల్దారుతో కలిసి ఆయన లక్ష్మీనరసాపురంలో పర్యటించారు. పంట నష్టానికి పరిహారం, ఆర్వోబీ నిర్మాణానికి భూసార పరీక్షలకు సబంధించి రైతులతో సమావేశం నిర్వహించారు. స్థానిక రైతుల నుంచి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ 10 - మ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

మండపేట: 80085 74183 ద్వారపూడి: 98490 93850
అనపర్తి: 95333 66637 అంగర: 97044 16418
రాయవరం: 80085 74185

మోరాయించిన తాగునీటి మోటారుకు

సమస్య: మండపేట మండలం ద్వారపూడి చంద్రన్న, ఇందిరమ్మకాలనీలకు తాగునీరు సరఫరా కావడం లేదు.
– కృపారావు, ద్వారపూడి

పరిష్కారం: సమస్యను పంచాయతీ కార్యదర్శి అకుల రమణకు తెలియజేయగా వెంటనే స్పందించారు. సిబ్బందిని పంపించి మోటారుకు మరమ్మతులు చేయించి సరఫరా పునరుద్ధరించారు.
– న్యూస్‌టుడే, ద్వారపూడి

విద్యార్థుల గొంతెండుతోంది..

పాఠశాలల్లో పనిచేయని ఆర్వో ప్లాంట్లు

మండపేట, న్యూస్‌టుడే

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో గత వైకాపా ప్రభుత్వ హయాంలో 'నాడు-నేడు' పథకంలో భవనాలు, వాటి ఆధునికీకరణ పనులు చేపట్టారు. అయితే సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో పనులు చాలాచోట్ల అర్ధాంతరంగా నిలిచిపోయాయి. విద్యార్థులకు మధ్యాహ్న భోజన సమయంలో స్వచ్ఛమైన తాగునీరు అందించాలని ఆర్వో ప్లాంట్లు ఏర్పాటుచేశారు. ప్రస్తుతం వాటి నిర్వహణ కొరవడి వసతులు కనుమరుగవుతున్నాయి. ఆర్వో ప్లాంట్లు తరచుగా మరమ్మతులకు గురవడంతో అలంకార ప్రాయంగా మారుతున్నాయి. మండపేట మండలం పరిధిలో 54 ప్రాథమిక పాఠశాలలు 2 ప్రాథమికోన్నత పాఠశాలలు 12 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 5,893 మంది విద్యార్థులు చదువుతున్నారు.

మండపేట ఉన్నత పాఠశాలలో మూలకుచేరిన నీటి శుద్ధి యంత్రం

దాతల సహకారంతో ఏర్పాటు

తాపేశ్వరం, అర్తమూరు, ఏడిద, మండపేట వంటి ప్రాంతాల్లో దాతల సహకారంలో ఆర్వో ప్లాంటు ఏర్పాటుచేసినా నిర్వహణ పట్టించుకునేవారు లేక పనిచేయడం లేదు.

తరచూ మరమ్మతులు

విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న 35 పాఠశాలలకు 'నాడు నేడు' పథకంలో ఆర్వో ప్లాంట్లు అందించారు. ప్రస్తుతం వీటిలో 16 మాత్రమే సక్రమంగా పనిచేస్తున్నాయి. మిగిలినవి మరమ్మతులతో అలంకార ప్రాయంగా మారాయని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఎప్పుడు పనిచేస్తుందో.. ఎప్పుడు పనిచేయదో తెలియని పరిస్థితిలో విద్యార్థులు ఇళ్ల నుంచి సీసాలు తెచ్చుకోవడం అలవాటుగా మారింది. ఇంటి నుంచి సీసాలు తెచ్చుకునే సౌకర్యం లేని విద్యార్థులకు శుద్ధ జలాలు అందడం సమస్యగా మారింది. ప్లాంట్ల నిర్వహణ బాధ్యత ప్రయివేటు ఏజెన్సీకి అప్పగించారు. పనులు చేసినందుకు ప్రభుత్వమే వారికి చెల్లింపులు చేసేలా ఒప్పందం చేసుకున్నారు. దీంతో మరమ్మతులకు గురైన వెంటనే సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు యాప్ ద్వారా వారికి ఫిర్యాదు చేస్తారు. ఆ వెంటనే సంబంధిత ఏజెన్సీ సిబ్బంది మరమ్మతులు చేయాలి. అయితే ఎన్నిసార్లు ఫిర్యాదుచేసినా పనులు చేయడానికి ఎవరూ రావడం లేదని హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు వాపోతున్నారు. ప్రభుత్వం నుంచి తమకు బకాయిలు రావాల్సి ఉందని అందువల్లే సకాలంలో రావడం లేదని ఏజెన్సీ నిర్వాహకులు చెబుతున్నారు. అయితే పనులకు సొంతంగా నిధులు వెచ్చించే పాఠశాలలో మరమ్మతులు చేసేందుకు వెళ్తున్నామని వివరించారు.

వాటిని సరి చేయిస్తాం..

ఆర్వో ప్లాంట్లు మరమ్మతులకు గురైనపుడు సంబంధిత ఏజెన్సీకి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఫిర్యాదు చేస్తున్నారు. బిల్లులు పెండింగ్‌లో ఉంచిన కారణంగా సాంకేతిక నిపుణులు రావడం లేదని మాకు సమాచారం ఉంది. ప్రసుతం పరీక్షల సమయం, అలాగే ఒంటిపూట బడుల కారణంగా వీలైనంత త్వరలో మరమ్మతులు చేయించేలా చర్యలు తసుకుంటాం.

– ఎన్.రామచంద్రరావు, ఎంఈవో, మండపేట

శ్రీపాదకు నివాళి

పులగుర్తలో శ్రీపాద విశేషాలు వివరిస్తున్న సత్యనారాయణ

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి వర్ధంతి సందర్భంగా అనపర్తి మండలం పులగుర్తలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళి అర్పించారు. ప్రధానోపాధ్యాయులు సీతామహాలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. తెలుగు ఉపాధ్యాయుడు గొల్లపల్లి సత్యనారాయణ ఆయన జీవిత చరిత్ర వివరించారు. తెలుగు భాషాభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు.

తెలుగు విశ్వవిద్యాలయానికి సిబ్బందిని కేటాయించాలి: గోరంట్ల

బొమ్మూరు, న్యూస్‌టుడే: బొమ్మూరులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి సిబ్బందిని ఇవ్వాలని రాజమహేంద్రవరం గ్రామీణం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పేర్కొన్నారు. అసెంబ్లీలో సమావేశాల్లో బుధవారం ఆయన మాట్లాడారు. 1986లో 190 ఎకరాల భూమిని ఎన్టీఆర్ సేకరించి అనేక సంస్థలు ఏర్పాటు చేశారన్నారు. అప్పుడే పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, పాలిటెక్నిక్ తదితర కళాశాల భవనాలు నిర్మించారన్నారు. నేడు ఆ భవనాలు కూలిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. న్యాక్ భవనంలో కలెక్టరేట్ పెట్టారన్నారు. వీటికి పూర్తిస్థాయి సదుపాయాలు కల్పించాలని, అనుకున్న లక్ష్యం నెరవేర్చాలన్నారు.

మిరప సాగులో సస్యరక్షణ విధానాలపై సమీక్ష

వి.ఎల్.పురం: రాజమహేంద్రవరంలోని జాతీయ వాణిజ్య వ్యవసాయ పరిశోధన సంస్థ(నిర్కా)లో మిరప పంట సాగులో సస్యరక్షణ అనే అంశంపై పంటరక్షణ విభాగాధిపతి డాక్టర్ కె.చంద్రశేఖరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. భారత వ్యవసాయ పరిశోధన మండలి(ఐసీఏఆర్) జాతీయ వ్యవసాయ సంస్థ (నేషనల్ బ్యూరో ఆఫ్ అగ్రికల్చర్) డైరెక్టర్ డాక్టర్ ఎ.ఎస్.సుశీల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మిరప పంటలో చీడపీడల నివారణపై చర్చించారు.

పాల కల్తీతో బాలుడి మృతి.. నేడు శవపరీక్ష

విశాఖపట్నం(వన్‌టౌన్), న్యూస్‌టుడే: పాల కల్తీ ఘటనలో లాలాచెరువు పరిధిలోని స్వరూప్‌నగర్‌కు చెందిన ఆరేళ్ల బాలుడు బత్తిన మనోహర్ విశాఖపట్నం కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతిచెందిన సంగతి తెలిసిందే. అతని మృతదేహానికి గురువారం శవపరీక్ష నిర్వహించనున్నారు. బుధవారం రాజమహేంద్రవరం నుంచి పోలీసు అధికారులు రాకపోవడంతో ఎలాంటి ప్రక్రియ చేపట్టలేదు. పోలీసులు వచ్చి నివేదిక ఇచ్చిన తర్వాత మిగిలిన ప్రక్రియ జరుగుతుందని వైద్యాధికారులు తెలిపారు.

నన్నయ వర్సిటీలో నైపుణ్య శిక్షణ

రాజానగరం, న్యూస్‌టుడే: విద్యార్థులందరూ కంప్యూటర్, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఎస్.ప్రసన్నశ్రీ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలకు సంబంధించి గోడపత్రికను వీసీ ఎస్.ప్రసన్నశ్రీ బుధవారం నన్నయలో ఆవిష్కరించారు. కంప్యూటర్ ఫండమెంటల్స్‌పై ప్రారంభమైన శిక్షణ మార్చి 9 వరకు జరుగుతుందన్నారు. ఎంఏలో అన్ని బ్రాంచుల వారు ఈ కోర్సును సద్వినియోగం చేసుకోవాలన్నారు. రిజిస్ట్రార్ కేవీ స్వామి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ జ్యోతిర్మయి, బి.జగన్మోహన్‌రెడ్డి, ఏపీఎస్‌ఎస్‌డీసీ అధికారి ఏ.శ్రీరామచంద్రమూర్తి, శిక్షకులు వై.ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న వీసీ ప్రసన్నశ్రీ తదితరులు

లోపాలు ఎన్నో..!

గుర్తించేందుకు అధికారుల సమాయత్తం

మండపేట, న్యూస్‌టుడే: కల్తీపాలు తాగి రాజమహేంద్రవరం శివారులో ఆరుగురు మృతిచెందిన ఘటనతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు అప్రమత్తమయ్యారు. ఆహార భద్రత విభాగం అధికారులతో పాటు మున్సిపల్ అధికారులు పాల విక్రయాలపై దృష్టి సారించారు. మండపేటలో కంపెనీల పాల కంటే లూజు విక్రేతలు ఎక్కువ సంఖ్యలో ఉన్నట్లు గుర్తించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో మొత్తం 17 విక్రయ కేంద్రాలు ఉండగా వారంతా ఏడాదికి రూ.300 చెల్లించి (ట్రేడ్ లైసెన్సు) ఫీజు చెల్లిస్తున్నట్లు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.సత్తిరాజు తెలిపారు. కంపెనీ పాల డీలర్లు ఉండగా చిన్న దుకాణాల నిర్వాహకులు వారి నుంచి ప్యాకెట్లు కొనుగోలు చేసుకుని ఫ్రిజ్‌లో భద్రపరిచి విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. కొంత మంది రైతులు పశువుల కొట్టం వద్ద పాలు పితికి గ్రామాల్లో తిరిగి ఇళ్లకు రోజూ సరఫరా చేస్తున్నారు. అధికారికంగా వీరి సంఖ్య 20 మందిగా గుర్తించారు. అనధికారికంగా ఇంకా ఎక్కువగానే ఉంటుందని సమాచారం. వీరిలో కొందరు పాలల్లో నీళ్లు కలుపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. చిక్కదనం కోసం, పెరుగు గట్టిగా మారేందుకు పాలపొడి కలుపుతున్నట్లు తెలిసింది.

మండపేటలో విక్రయానికి సిద్ధం చేస్తున్న పాలు

తనిఖీలు చేస్తాం..

పురపాలక సంఘం పరిధిలో పాలు విడిగా విక్రయించేవారు ఉదయం పూట 5 గంటల నుంచి, సాయంత్రం వేళ 6 గంటల నుంచి వ్యాపారం చేస్తున్నారు. ఆయా సమయాల్లోనే కేంద్రాలకు వెళ్లి తనిఖీలు చేయాల్సి ఉంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు తనిఖీ చేసే సిబ్బందికి పలు సూచనలు చేశాం. బుధవారం సాయంత్రం తనిఖీలకు వెళ్లాలని ఏర్పాట్లు చేసుకోగా గాలివాన కారణంగా విద్యుత్తు సరఫరా తీవ్ర అంతరాయం ఏర్పడింది. గురువారం ఉదయం నుంచి అన్ని కేంద్రాలను తనిఖీ చేస్తాం. ఆయా చోట్ల గుర్తించిన లోపాలపై కేసులు నమోదు చేస్తాం.

– టి.వి.రంగారావు, కమిషనర్, మండపేట

పాలకేంద్రాల్లో ఏడీ తనిఖీ

రాయవరం, న్యూస్‌టుడే: రాజహేంద్రవరం శివారులో కల్తీ పాలతో ఆరుగురు మృతిచెందిన ఘటనతో పాల కేంద్రాలను తనిఖీ చేయాలన్న ప్రభుత్వ ఆదేశాలతో యంత్రాంగం కదిలింది. బుధవారం పలు గ్రామాల్లో అధికారులు తనిఖీలు చేపట్టారు. పశు సంవర్ధక శాఖ ఏడీ బి.అనితకుమారి ఆధ్వర్యంలో గ్రామంలో రెండు పాల సేకరణ కేంద్రాలను పరిశీలించారు. పాలలో వెన్న శాతం తెలుసుకునేందుకు ఎలాంటి చర్యలు అమలు చేస్తున్నారు, సేకరించిన పాలను తిరిగి విక్రయించే క్రమంలో తీసుకుంటున్న జాగ్రత్తలు, ఏ తరహా రసాయనాలు వినియోగిస్తున్నారనే అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశంపైనా పాల కేంద్రం నిర్వాహకులకు అవగాహన కల్పించారు. అన్ని గ్రామాల్లోని పాల సేకరణ కేంద్రాల్లో తనిఖీలు ముమ్మరం చేయనున్నట్లు ఏడీ వెల్లడించారు.

పాల కేంద్రంలో తనిఖీ చేస్తున్న ఏడీ అనితకుమారి

ఈ-పంట నమోదు నూరు శాతం పూర్తిచేయాలి

పెదపూడి: రబీ పంటకు సంబంధించి ఈపంట నమోదును సైతం నూరుశాతం పూర్తిచేయాలని వ్యవసాయ శాఖ జేడీ ఎన్.విజయకుమార్ అన్నారు. బుధవారం పెదపూడి మండలం కాండ్రేగుల, సంపర గ్రామాల్లో నమోదును ఆయన పరిశీలించారు. వాతావరణ మార్పులతో వచ్చిన పంటనష్టాన్ని పూర్తిగా అంచనా వేయాలని సూచించారు. పరిహారంతో పాటు ప్రభుత్వం ఇచ్చే పూర్తి మద్దతు ధర రైతులకు అందించడానికి అవకాశం ఉంటుందన్నారు. రైతు గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకోవడం ద్వారా ప్రభుత్వ రాయితీలు, పథకాలు పొందొచ్చని చెప్పారు. రైతులు మందు పిచికారీ చేసుకునేందుకు ర్యాపిడో తరహాలో డ్రోన్లను బుక్ చేసుకునే అవకాశం కల్పించారు. కాకినాడ ఏడీ దుర్గాలక్ష్మి, వ్యవసాయాధికారి ఎన్.సత్యనారాయణ, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు ఉన్నారు.

నమోదును పరిశీలిస్తున్న జేడీ విజయ్‌కుమార్

ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

అంగర: నాణ్యమైన ఉచిత విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని వల్లూరు మండల పరిషత్తు ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిట్టూరి వెంకటశ్రీధర్ అన్నారు. కపిలేశ్వరపురం మండలం వల్లూరు ఆదర్శ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు బుధవారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ బడి పిలుస్తోంది పేరిట ఇంటింటా ప్రచారం నిర్వహించి పాఠశాలల్లో వసతులు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 18 మంది చిన్నారులను పాఠశాలలో చేర్పడానికి తల్లిదండ్రులు అంగీకరించినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామతులసి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్లకార్డులతో ర్యాలీలో విద్యార్థులు

అవయవ దానంపై అవగాహన

మండపేట, న్యూస్‌టుడే: కాలానుగుణంగా వ్యాపించే వ్యాధులపై అవగాహనతో మెలగాలని రేడియాలజిస్ట్ శశిధర్ తెలిపారు. పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులు, అవయవ దానంపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు కోన సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంబాబు, గౌరవ అధ్యక్షుడు బళ్ల వెంకటరమణ, మండల ప్రధాన కార్యదర్శి ఇరవాడ రవికుమార్, వానపల్లి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ శశిధర్

పాల కల్తీ.. పసిగట్టేదాం ఇలా..

మీ కోసం

కడియం, న్యూస్‌టుడే: లాలాచెరువు పరిధిలో కల్తీ పాల ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనమైంది. ఈ ప్రభావం పాల వినియోగంపై తీవ్రంగా పడింది. చాలామంది ఖాతాలు రద్దు చేసుకుని, వినియోగమే ఆపేయడం గమనార్హం. ఈ ఆందోళనల నేపథ్యంలో కల్తీకి ఎలాంటి అవకాశాలు ఉన్నాయి, వాటిని ఎలా గుర్తించాలో ఆహార భద్రత, పశు సంవర్ధకశాఖ అధికారులు కొన్ని సూచనలు చేస్తున్నారు.

- పాలను ఎక్కువ చేయడానికి నీళ్లు కలుపుతారు. వినియోగించిన నీళ్లు మంచివి కాకపోతే వాటిని తాగేవారిలో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. దీనిని గుర్తించాలంటే నున్నటి గచ్చు, టైల్స్ మీద రెండు చుక్కలు పాలు వేస్తే వెంటనే జారిపోతాయి. అదే స్వచ్ఛమైన పాలు నెమ్మదిగా జారుతాయి. అక్కడ తెల్లటి మచ్చకూడా ఏర్పడుతుంది.
- మరికొంతమంది చిక్కదనం కోసం స్టార్చ్ అనే పిండి పదార్థాన్ని కలుపుతారు. వాటిని చూడగానే చిక్కనైన నాణ్యమైన పాలు అనుకుని పొరబడతారు. ఆ నమూనాలో చుక్క అయోడిన్ వేస్తే రంగుమారి నీలంలోకి వచ్చాయంటే పిండి కలిపినట్లే లెక్క.
- పాలలో ప్రొటీన్ ఎక్కువగా ఉందని చూపేందుకు మరికొంతమంది యూరియా సైతం కలిపేందుకు వెనుకాడరు. దీంతో పాలల్లో ఎస్ఎన్ఎఫ్ రేటు ఎక్కువగా చూపి మంచి రేటు వస్తుంది. కానీ వీటిని వినియోగిస్తే ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుంది. దీర్ఘకాలంలో కిడ్నీ సమస్యలు వస్తాయి. ఈ పాల నమూనాలో లిట్మస్ పేపర్ ముంచినప్పుడు నీలంగా మారితే యూరియా కలిపినట్లు గుర్తించొచ్చు.

ముంచుకొస్తున్న గడువు..

వివరాల నమోదుతో ఎన్నో ప్రయోజనాలు

రాయవరం: అన్నదాతకు చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఫార్మర్ రిజిస్ట్రీ' ప్రక్రియ ఈ నెలాఖరుతో ముగియనుంది. రైతులకు ప్రభుత్వపరంగా సేవలు, పథకాలు, సాయం కోసం అర్హులైన రైతులంతా రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అసైన్డ్ భూములు మినహా సాగు భూమి ఉన్న ప్రతి రైతుకూ పదకొండు అంకెలతో కూడిన ప్రత్యేక గుర్తింపు సంఖ్యను జారీచేస్తున్నారు. ఈ ప్రక్రియ చాలాకాలం నుంచి కొనసాగుతున్నా ఇప్పటికీ పలువురు రైతులు వివరాలను నమోదు చేయించుకోలేదు. మండపేట, అనపర్తి నియోజకవర్గాల్లో ఇప్పటివరకు 36,922 మంది రైతులు వివరాలను నమోదు చేయించుకున్నారు. ఇంకా 6,074 మంది నమోదు చేయించుకోవాలి. దీనికి ఈనెలాఖరు వరకు గడువుంది.

ఏడిద రైతు సేవా కేంద్రంలో వివరాలు నమోదు చేయించుకుంటున్న రైతులు

ఈనెల 25 నాటికి వివరాలు..

మండలం	అర్హత పొందినవారు	నమోదైనవారు	కానివారు
మండపేట	5,295	4,246	1,049
రాయవరం	4,621	3,775	846
కపిలేశ్వరపురం	7,028	5,964	1,064
అనపర్తి	5,342	4,746	596
రంగంపేట	11,947	10,454	1,493
బిక్కవోలు	8,763	7,737	1,026

గడువులోగా చేసుకోవాలి..

ప్రతి రైతూ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిచేయాలి. వారికి మాత్రమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ ఫలాలు అందుతాయి. రైతు సేవా కేంద్రాల్లో అన్నదాతలకు సాయం అందించేందుకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారు.

– కొప్పిశెట్టి ప్రభాకర్, వ్యవసాయాధికారి, మండపేట

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి : కలెక్టర్

కలెక్టరేట్, న్యూస్‌టుడే: వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(ఏపీజీఈఏ) జిల్లా అధ్యక్షుడు పి.గిరిప్రసాద్ వర్మ ఆధ్వర్యంలో పలువురు సంఘ ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు వివరించారు. వైద్య,ఆరోగ్య శాఖలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యదర్శులు(హెల్త్ సెక్రటరీలు), ఏఎన్ఎంలు అధిక పనిభారం తో మానసిక ఒత్తిడి, ఆందోళనకు గురవుతున్నారనే విషయాన్ని ఏపీజీఈఏ నాయకులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల పరిస్థితి ఇదే విధంగా ఉందన్నారు. సెలవులు సైతం వినియోగించుకోలేని పరిస్థితుల్లో ఉద్యోగులు పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ మానసిక ఒత్తిడి తగ్గించడానికి ప్రభుత్వ నిబంధనల మేరకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు, నగర అధ్యక్షుడు విజయ్‌కుమార్, సచివాలయ ఉద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ కీర్తి చేకూరికి వినతులు విన్నవిస్తున్న సభ్యులు

హుండీలో సొమ్ము దొంగిలించిన వ్యక్తి అరెస్టు

గోకవరం: హుండీ పగులగొట్టి నగదు అపహరించిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సై పవన్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు.. ఈ నెల 3వ తేదీ రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు కొత్తపల్లి గ్రామంలోని సాయిబాబా ఆలయంలోని హుండీ పగలగొట్టి సొమ్మును అపహరించారు. ఆలయ కమిటీ సభ్యుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. అదే గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్ అనే వ్యక్తి దొంగిలించినట్లు గుర్తించి బుధవారం అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి రూ.9వేలు నగదును స్వాధీనం చేసుకున్నారు. కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

పబ్లిక్ నోటీసు

మా క్లయింట్ Punjab National Bank, Mandapeta Branch Manager గారు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

మండపేటకు చెందిన M/s MM FIBER FOAM Industry, Mg. Partner Shaik Moulana, S/o Bude Saheb గారు తన యొక్క ఒరిజినల్ దస్తావేజు No. 5564/2023 dt. 4-12-2023 మండపేట. S.R.O. లో రిజిస్టర్ కాబడిన మండపేట దాఖలా R.S. No. 30-1Bలో గల Sq. 781 yards స్థలము మరియు Link Doc. No. 2438/1971 dt. 13-12-1971 of S.R.O, Mandapeta, తమ Bankలో డిపాజిట్ చేసి ఋణము పొందుటకు దరఖాస్తు చేసుకొనియున్నారు. పై దరఖాస్తుదారు పైన పేర్కొన్న link Documentలో Ac. 2-41 cents land వున్నదని సదరు Document No. 2438/1971 యొక్క ఒరిజినల్ దస్తావేజు తన యొక్క విక్రయదారుని వద్ద పోయినదని, సదరు విషయము తన యొక్క దస్తావేజులో కూడా ఉదహరించటమైనదని చెప్పుచున్నారు.

కావున యావన్మందికి తెలియచేయునదిఏమనగా, సదరు విషయమై ఎవరికైనను హామీలు గాని, క్లయిములు గాని వున్న యెడల ఈ నోటీసు లగాయితు 7 రోజులలో మా క్లయింట్‌కి గాని, ఈ క్రింది అడ్రస్ గల వారికి గాని లిఖితపూర్వకముగా అభ్యంతరములు తెలియపరచవలెను. లేనిచో సదరు ఆస్తి హామీగా తీసుకుని మా క్లయింట్ బ్యాంకు ఋణము పైన పేర్కొన్న సంస్థకు మంజూరు చేయునని, దరిమిలా వచ్చు క్లయిములు మా క్లయింట్ మంజూరు చేయు అప్పుకు ఏ విధము గాను భంగము కలిగించవని ఇందుమూలముగా తెలియచేయటమైనది.

ఆలమూరు,
25-2-2026.

S.V.V.S.N. MURTY
ADVOCATE, ALAMURU.

వేలం ప్రకటన

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No.179/2017 O.S.No. 224/2014

Between:
మిరియాల సత్యనారాయణ ...DHR
And
1. మెండి వీరభద్రం (Died), 2. యాళ్ళ దేవి
3. మెండి వెంకటలక్ష్మి ...JDRs

పై DHR తనకు రావలసిన పై నెంబరు దావాలో Pass కాబడిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తమై సదరు JDRs తాలూకు ఈ దిగువ షెడ్యూలులో చూపిన ఆస్తిని వేలం వేయించి, డిక్రీ బాకీ వసూలు ఇప్పించవలసినది అని కోరుచూ దాఖలు చేసిన పై నెంబరు అమలు గ్రందములో పై కోర్టువారు ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని వేలం వేయు నిమిత్తమై ది.వి. 10-03-2026 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున షెడ్యూలు ఆస్తిని పాడుకొనదలచినవారు ది.వి. 10-03-2026 ఉదయం గం॥10-30 ని॥లకు పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి సదరు వేలంలో పాల్గొనవచ్చును. షెడ్యూలు ఆస్తి గురించి మరిన్ని వివరములు తెలుసుకొనగోరువారు DHR గారి యొక్క న్యాయవాదులు ఈ దిగువ తెలిపిన చిరునామా నందు గాని, పై కోర్టువారి కార్యాలయమునందు గాని తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు: తూర్పుగోదావరి జిల్లా, పూర్వం Dr. B.R.అంబేడ్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రపురం సబ్ రిజిస్ట్రరులో చేరిన రాయవరం మండలం, చెల్లూరు గ్రామం తాలూకు 57-42 చ॥గ॥ స్థలం, అందలి డోరు నెంబరు 10-245, అసెస్‌మెంట్ నెం.1825, సర్వే నెం.505/4,5 నెంబర్లలో 10వ ఖాతా, చెల్లూరు గ్రామ పంచాయతీ ఏరియాలోని R.C.C. డాబా మేడ ఇంటికి హద్దులు, కొల్తలు: **తూర్పు:** 13 - 1 1/2 అడుగులు డ్రెయిన్, మెయిన్‌రోడ్డు, **పడమర:** 13-1 1/2 అడుగులు పుళ్ళంగి రాంజీ గారి తాలూకు భూమి, **ఉత్తరం:** 39-4 1/2 అడుగులు పల్లికొండ రాంబాబు గారి ఇల్లు, **దక్షిణం:** 39-4 1/2 అడుగులు పోలిశెట్టి సూరిబాబు, కుమారి గార్ల యిల్లు.

సదరు హద్దుల మధ్య 57-42 చ॥గ॥ స్థలం, అందలి RCC డాబాయిల్లు, తలుపులు, ద్వారబంధములు, పై స్లాబు, కరెంటు మీటరు నెం.001482, ఎలక్ట్రికల్ వైరింగ్, రివాజు నీటి మార్గములు, రివాజు దారిమార్గములు, యాజిమెంటు హక్కులతో సహా.

DHR విలువ: రూ.2,00,000/-, Ameen విలువ: రూ.3,00,000/-,
JDR విలువ: ఇవ్వలేదు.

సత్తి సూర్యనారాయణరెడ్డి
సత్తి శ్రీకర్ రెడ్డి, అడ్వకేట్స్
D.No. 24-9-4, KSR నగర్,
రామచంద్రపురం, సెల్: 98494 83239

రామచంద్రపురం,
Dt: 21-02-2026.

గుర్తుతెలియని మహిళ మృతి

రంగంపేట, న్యూస్‌టుడే: రంగంపేట మండలం రామేశ్వరంపేట ఏడీబీ రోడ్డుపై బుధవారం జరిగిన ప్రమాదంలో గుర్తుతెలియని మహిళ (45) మృతిచెందారు. వాహనం ఢీకొని వెళ్లిపోవడంతో తీవ్రగాయాలైన ఆమెను 108 వాహనంలో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతిచెందడంతో వీఆర్వో రుద్రమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్సై శివప్రసాద్ తెలిపారు.

కొట్లాట కేసులో నిందితురాలికి జైలు

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: కొట్లాట కేసులో నేరం రుజువుకావడంతో నిందితురాలికి ఏడాది జైలు, రూ.10 వేల జరిమానా విధిస్తూ ఆలమూరు కోర్టు న్యాయమూర్తి ప్రవీణ్‌కుమార్ తీర్పు ఇచ్చారని మండపేట రూరల్ ఎస్సై వి.కిషోర్ తెలిపారు. ఆయన అందించిన వివరాల ప్రకారం.. మండపేట మండలం కేశవరం గ్రామానికి చెందిన కండవల్లి శిరీష మూడో కుమారుడు జాయ్ వినయ్ 2022 సంవత్సరం మార్చి 19వ తేదీన స్నేహితులతో కలిసి ఆడుకుంటుండగా ఆదే గ్రామానికి చెందిన పైడిమల్ల శ్యామ్ ఎస్తేరు పాత గొడవల నేపథ్యంలో అతన్ని చర్చిలోకి తీసుకువెళ్లి కాళ్లతో తన్ని, కర్రతో కొట్టి గాయపరిచినట్టు బాధితుడి తల్లి ఫిర్యాదుచేశారు. ఈ మేరకు అప్పటి రూరల్ ఎస్సై బి.శివకృష్ణ కేసు నమోదు చేశారు. విచారణలో కేసు పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి బుధవారం పైవిధంగా శిక్ష విధించారు.

ఈదురుగాలుల బీభత్సం

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండపేట మండలంలో ఈదురుగాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. పలు గ్రామాలతో పాటు పట్టణవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బుధవారం సాయంత్రం ఈదురుగాలుల ధాటికి విద్యుత్తు తీగలు, చెట్ల కొమ్మలు తెగిపడ్డాయి. పలు కాలనీలు చెరువులను తలపించాయి. పాఠశాల విద్యార్థులు, వాహనచోదకులు అవస్థలకు గురయ్యారు. ద్వారపూడి ప్రధాన మార్గంలో చెట్టు విరిగి రహదారికి అడ్డుగా పడడంతో గంటపాటు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. పంచాయతీ సిబ్బంది చెట్టు కొమ్మలను తొలగించారు. రూరల్ ఎస్సై వి.కిషోర్ ఆధ్వర్యంలో పోలీసులు ట్రాఫిక్‌ను సరిదిద్దారు.

ద్వారపూడిలో నేలకూలిన చెట్టు వద్ద నిలిచిన ట్రాఫిక్

మండపేటలో...

మండపేట: మండపేటలో బుధవారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. అప్పటివరకు వేడిగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా చల్లగా మారడంతో పట్టణవాసులు సేదదీరారు. వర్షంతో కొద్దిసేపు జనజీవనానికి ఆటంకం ఏర్పడింది. విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. ప్రస్తుత వర్షంతో పంటలకు ఎలాంటి నష్టం వాటిల్లదని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

ద్వారపూడి సొసైటీ కాలనీలో చేరిన నీరు

ప్రగతి కూత.. నాణ్యత కోత

☛ ఏలూరు ప్రధాన రైల్వే స్టేషన్‌లో ఇదీ పరిస్థితి

పరిశీలన

ఈనాడు-ఏలూరు

రూ.కోట్లు వెచ్చించి ఆధునికీకరించిన ఏలూరు ప్రధాన రైల్వేస్టేషన్ రూపురేఖలు మారిపోవాలి. కానీ ఆ పరిస్థితే కనిపించడం లేదు. పనుల్లో చోటుచేసుకున్న నాణ్యత లోపాలతో ఎలివేషన్‌కు నోచుకోలేదు. నాణ్యత, ప్రమాణాలకు తిలోదకాలు ఇవ్వడంతో ప్రారంభోత్సవం కాకుండానే ప్లాస్టింగ్ పెచ్చులూడి పడటం, ఫ్లోరింగ్ గచ్చు విరగటంతో పాటు తాగునీటి కుళాయిలకు వినియోగించిన స్టీల్ తుప్పు పట్టిపోయింది. నాసిరకం పనులకు ఇవే సాక్ష్యం. నిత్యం వేలాది మంది రాకపోకలు సాగించే ప్రధాన స్టేషన్ అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపాలపై 'ఈనాడు-ఈటీవీ' పరిశీలన కథనం.

పని పేరు:	ఏలూరు ప్రధాన రైల్వే స్టేషన్ ఆధునికీకరణ
శంకుస్థాపన:	2023 డిసెంబరు
పూర్తికి నిర్దేశించుకున్న లక్ష్యం:	ఏడాది
అంచనా వ్యయం:	రూ.21.30 కోట్లు
నిత్యం ప్రయాణించేవారి సంఖ్య:	9 వేల మంది
రాకపోకలు సాగించే రైళ్లు:	61
చివరిగా పనుల పూర్తికి నిర్దేశించుకున్న గడువు:	ఫిబ్రవరి

అమృత్ భారత్‌లో స్టేషన్ ఆధునికీకరణకు ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ రూ.21.30 కోట్లు తీసుకొచ్చారు. వాటితో చేపట్టిన పనుల్లో నాణ్యత లోపించింది. స్టీల్ సామగ్రి తుప్పుపట్టడం, గోడల పెచ్చులూడటం, తలుపులు, కిటికీలు, ఫ్లోరింగ్‌కు పగుళ్లు ఏర్పడటం నాణ్యత లోపాలను తెలియజేస్తున్నాయి. నిర్దేశిత ప్రమాణాలతో కూడిన సామగ్రి వినియోగించకపోయినా, ఇసుక, సిమెంటు, స్టీల్ తదితర సామగ్రి తగు పాళ్లలో వాడకపోయినా పనుల్లో నాణ్యత లోపాలు వెంటనే బయటపడతాయని విశ్రాంత ఇంజినీర్లు అంటున్నారు. దీనిని బట్టి ఏం పర్యవేక్షణ చేశారో అధికారులకే ఎరుక. ఏడాదిలో పనులు పూర్తి చేసే లక్ష్యంతో శ్రీకారం చుట్టారు. రెండేళ్లయినా ఇంకా అసంపూర్తే. చివరిగా ఫిబ్రవరికి పూర్తి చేస్తామన్నా ఇంకా కాలేదు.

ఊడిపోయిన ఫ్లోరింగ్

తుప్పుపట్టిన తాగునీటి కుళాయి ప్రాంతం

ఆధునికీకరణలో పనులివే

ప్లాట్‌ఫాంల నవీకరణ, ప్రవేశ ద్వారాన్ని సుందరంగా నిర్మించడం, టికెట్ల కౌంటర్లు, క్యూలైన్ల నిర్మాణం, వాహనాల పార్కింగ్‌కు షెడ్లు, మూత్రశాలలు, విశ్రాంతి గదులు, ప్లాట్‌ఫాంలపై షెడ్ల నిర్మాణం వంటివి ఆధునికీకరణ పనుల్లో ముఖ్యమైనవి. ఇవి దాదాపు పూర్తయ్యాయి. ప్రవేశ ద్వారం పనులు పురోగతిలో ఉన్నాయి. అసంపూర్తి పనులతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

నాసిరకంపై లేఖ రాసిన ఎంపీ

ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ ఈనెల మొదటి వారంలో క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించారు. అవి నాణ్యంగా లేవని గుర్తించి విచారణ జరపాలని కోరుతూ రైల్వేమంత్రి, రైల్వే బోర్డు ఛైర్మన్, దక్షిణ మధ్య రైల్వే జీఎం, విజయవాడ డీఎంకు లేఖ రాసినట్లు ఆయన 'ఈనాడు'కు వెల్లడించారు. పనుల్లో ప్రమాణాలతో కూడిన సామగ్రి వాడలేదు. యంత్రాంగం పర్యవేక్షణ లోపించింది. పనుల నిర్వహణలో జాప్యం చోటుచేసుకుంది. దీనికి బాధ్యులైన గుత్తేదారు, అధికారులపై చర్యలు తీసుకోవాలని లేఖలో కోరినట్లు తెలిపారు.



ఏలూరు జిల్లా ప్రజాప్రతినిధులతో మంత్రి లోకేశ్

ఏం చేస్తున్నారు.. ఎలా ఉన్నారు

ఈనాడు-ఏలూరు: ఏమండీ.. అంతా కులాసేనా? ఏమ్మా బాగున్నారా అంటూ మంత్రి నారా లోకేశ్ బుధవారం రాత్రి ఏలూరు జిల్లా కూటమి ప్రజాప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బుధవారం రాత్రి ఉండవల్లిలోని ఆయన నివాసంలో ఏలూరు జిల్లా కూటమి ప్రజాప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమావేశమయ్యారు. పసందైన విందు ఏర్పాటు చేసి స్వయంగా వడ్డించారు. నూజివీడు ఎమ్మెల్యే, మంత్రి పార్థసారథి, ఏలూరు, దెందులూరు ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్ కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ తన తండ్రి, ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్, సోదరుడు రవికుమార్‌తో వచ్చారు. ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, సొంగా రోషన్‌కుమార్, పత్సమట్ల ధర్మరాజు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ పాల్గొన్నారు. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హాజరు కాలేదు.

14 మంది ఎంపీడీవోలకు నోటీసులు

48 గంటల్లోపు వివరణ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలో చేపట్టిన ఏకీకృత కుటుంబ సర్వే(యూఎఫ్‌ఎస్) లక్ష్యాలు సాధించడంలో 14 మంది ఎంపీడీవోలు విఫలమయ్యారు. వారి వివరణ కోరుతూ కలెక్టర్ కె.వెట్రిసెల్వి బుధవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ నెల 23 నాటికి మండవల్లి, కలిదిండి, ముదినేపల్లి, లింగపాలెం, పెదపాడు, పెదవేగి, నిడమర్రు, పోలవరం, కామవరపుకోట, కొయ్యలగూడెం, చాట్రాయి, చింతలపూడి, ముసునూరు, ఏలూరు గ్రామీణ మండలాలు సర్వేలో పురోగతి సాధించలేదు. నిర్లక్ష్యం, పర్యవేక్షణలేమి, పేలవ పనితీరు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని నోటీసులిచ్చారు. 48 గంటల్లోపు లోపాలపై వివరణ ఇవ్వాలని కలెక్టర్ నోటీసుల్లో ఆదేశించారు.

ఆర్డీవోల బదిలీ

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏలూరు, తాడేపల్లిగూడెం ఆర్డీవోలను బదిలీ చేస్తూ బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు 2018 బ్యాచ్‌కు చెందిన ఆర్డీవోలను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీశ్, తాడేపల్లిగూడెం ఆర్డీవో కతీబ్ కౌసర్ బానోలకు స్థానం కల్పించలేదు. వీరిని సాధారణ పరిపాలనా విభాగంలో రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు ఇద్దరు ఆర్డీవోలు విధుల నుంచి రిలీవ్ అయ్యారు. జిల్లా పౌరసరఫరాల సంస్థ విజిలెన్స్ ఎస్‌డీసీ ఎల్.దేవకీదేవిని ఏలూరు ఇన్‌ఛార్జి ఆర్డీవోగా నియమిస్తూ కలెక్టర్ వెట్రిసెల్వి ఉత్తర్వులు జారీ చేశారు.

ఎండిన మడి.. అందని తడి..

ఆయకట్టు చివరి భూములకు కటకట

ఈనాడు-ఏలూరు: జిల్లాలో రబీ సాగుకు నీటి ఎద్దడి వస్తుందేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి పశ్చిమలో కాలువలకు ధవళేశ్వరం నుంచి 6 వేల క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. గోదావరి, కృష్ణా డెల్టాకు శివారు ఉన్న ఏలూరు, దెందులూరు నియోజకవర్గాల పరిధిలోని పొలాలకు నీళ్లు అందించటానికి యంత్రాంగం భగీరథ ప్రయత్నం చేస్తోంది. మల్కాపురం, కొవ్వలి ప్రాంతాల్లోని పొలాల్లో చుక్క నీళ్లు లేవని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎగువ ప్రాంతాల్లో కాల్వల్లో మోటార్లు పెట్టి లాగేస్తున్నారు. దీన్ని నివారించటానికి వారబందీ పెట్టాలనే యోచనలో జలవనరుల శాఖ అధికారులు ఉన్నారు.

మార్చి 15 వరకు సమస్యే.. ఈ నీటి ఎద్దడి మార్చి 15 వరకు ఉంటుంది. ఆ తర్వాత నుంచి ఎగువ ప్రాంతాల్లో కోతలు ప్రారంభమై అక్కడ నీటి అవసరాలు తగ్గుతాయి. వచ్చే ప్రతి చుక్కనీరు శివారు ప్రాంతాలకు వస్తుంది. అప్పటి వరకు రైతులు సంయమనం పాటించాలని అధికారులు చెబుతున్నారు. ప్రతి ఎకరాకు నీళ్లు అందేలా చర్యలు తీసుకుంటామని అంటున్నారు.

మల్కాపురంలో నెర్రెలిచ్చిన వరి పొలం

6 వేల క్యూసెక్కుల్లో..

ప్రస్తుతం ధవళేశ్వరం నుంచి విడుదలవుతున్న 6 వేల క్యూసెక్కుల నీటిలో నరసాపురం కెనాల్‌కు అత్యధికంగా 2-3 వేల క్యూసెక్కులు, ఉణుదుకు వెయ్యి, పెంటపాడు వెయ్యి, ఏలూరుకు 400, పంపింగ్ స్కీములకు 600, ఏలూరుకు వెయ్యి క్యూసెక్కులు వస్తున్నాయి. ఏలూరుకు వెయ్యి క్యూసెక్కులు ఇస్తున్నామని చెబుతున్నా అవి శివారుకు వచ్చేసరికి కాల్వల్లో నీటి మట్టం 2-3 అడుగులకే ఉంటోంది. కనీసం 3 అడుగుల మట్టం ఉంటే త్వరగా పంట కాల్వల ద్వారా నీరు చేరే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

ఏలూరు తాగునీటి అవసరాలకు

ఏలూరు కార్పొరేషన్ అధికారుల నిర్వాకంతో నగర ప్రజల తాగునీటి అవసరాలకు ప్రస్తుతం కాలువ నీటిపైనే ఆధారపడాల్సి వస్తోంది. ఆశ్రమ సమీపంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు రెండు నెలల నుంచి మరమ్మతులు జరుగుతున్నాయి. దీంతో చెరువులో చుక్కనీరు లేదు. ప్రస్తుతం కాలువలో 19 పంపులు పెట్టి ఇంజిన్లతో తోడి చెరువు నింపుతున్నారు.

పెట్టుబడి కూడా రాదు

మాది ఏలూరు మండలం మల్కాపురం. పది ఎకరాల్లో వరి సాగు చేస్తున్నా. ఇప్పటికే ఎకరాకు రూ.25 వేల వరకు పెట్టుబడి పెట్టా. దుబ్బు కట్టే దశలో నీటి ఎద్దడి ఏర్పడింది. నాలుగైదు రోజులు ఇలాగే ఉంటే పంట ఎండిపోతుంది. పెట్టుబడి కూడా దక్కదు. కాలువకు పూర్తిస్థాయిలో నీరు అందిస్తే పంట దక్కుతుంది.

- నిరంజన్, రైతు

గళమెత్తి ఉద్యమిస్తాం..

తమ దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. ఏలూరు కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు బుధవారం రిలే దీక్షలు కొనసాగించారు. బుధవారం మోకాళ్లపై నిలబడి.. ఇప్పటికైనా తమ డిమాండ్లు నెరవేర్చాలని నినాదాలు చేశారు. ఖాళీ అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల పోస్టులు భర్తీ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని కోరారు. యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పి.భారతి నేతృత్వం వహించారు. యూటీఎఫ్ నాయకులు మద్దతు ప్రకటించారు.- న్యూస్‌టుడే, ఏలూరు కలెక్టరేట్

కరెంటు పోతే.. ఉక్కపోతే!

● వేసవిలో రోగులకు తప్పని ఇబ్బందులు

మండవల్లి, కైకలూరు, చాట్రాయి, ముసునూరు, ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వాసుపత్రికి వెళ్తే పేదలకు మెరుగైన వైద్యం అందుతుందన్న మాటలకు.. క్షేత్రస్థాయి పనులకు ఎక్కడా పొంతన ఉండటం లేదు. ప్రస్తుతం వేసవి తీవ్రతరమవుతున్న వేళ విద్యుత్తు కోతలు తట్టుకునేందుకు అవసరమైన చర్యలు శూన్యంగా కనిపిస్తున్నాయి. చాలా ఆరోగ్య కేంద్రాల్లో జనరేటర్లు మూలన చేరాయి. ఇన్వెర్టర్లను పట్టించుకోకపోవడంతో సరిగ్గా పని చేయడం లేదు. చాలా ఆసుపత్రుల్లో విద్యుత్తు కష్టాలు వెంటాడుతున్నాయి. అనేక చోట్ల జనరేటర్లు లేక.. ఉన్నా వినియోగంలోకి తీసుకురాలేని దుస్థితి నెలకొంది. పగలు ఉన్నా అవి తిరిగే పరిస్థితి లేకపోవడంతో రోగులకు ఉక్కపోత తప్పడం లేదు. గర్భిణులు, బాలింతలతో పాటు నవజాత శిశువులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు వస్తున్నాయి.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు:	63
జనరేటర్లు ఉన్నవి:	27
పనిచేస్తున్నవి:	10 లోపే
నిత్యం ఓపీ:	15 వేల వరకు

ఆగిరిపల్లి: సగ్గూరు, ఈదర ఆగిరిపల్లి ఆరోగ్య కేంద్రాలు ఉండగా ఆగిరిపల్లిలో మాత్రమే జనరేటర్ ఉంది. అది కూడా మూలకు చేరింది. అన్ని ఆసుపత్రులు ఇన్వర్టర్లపై నడుస్తున్నాయి. కాస్త ఎక్కువ సమయం కరెంట్ పోతే రోగులు ఉక్కలో మగ్గిపోవాల్సిందే.

మండవల్లి: లోక్కొల్లపాడు, మండవల్లిలో కోతల సమయంలో ఇన్వెర్టర్లే దిక్కవుతున్నాయి. రెండు గంటలకంటే ఎక్కువ సమయం విద్యుత్తు నిలిచిపోతే ఇక ఉక్కపోత తప్పని పరిస్థితి. మండవల్లి ఆరోగ్య కేంద్రంలో జనరేటర్ మూలకు చేరింది.

కైకలూరు: కొల్లేటికోట ఆసుపత్రిలో జనరేటర్ లేదు. దీంతో నర్సులు రాత్రి సమయంలో విధులు నిర్వహించేందుకు భయపడుతున్నారు.

చాట్రాయి, ముసునూరు: రమణక్కపేటలో జనరేటరు లేదు. ఇన్వెర్టర్లు ఉన్నా అవి వైద్యుల గదికి మాత్రమే పరిమితమయ్యాయి.

● వేసవి దృష్ట్యా నెలకొనే పరిస్థితులపై సమీక్ష నిర్వహించి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యాధికారిణి పి.అమృతం తెలిపారు.

వంటింట్లో గ్యాస్ బాంబు

లీకేజీలతో పెరుగుతున్న ప్రమాదాలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే

ఎంత జాగ్రత్తగా ఉన్నా.. ఇటీవల గ్యాస్ లీకేజీ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఈ ఘటనలతో ప్రాణాలు కోల్పోతున్న వారు కొందరైతే, గాయాలతో బాధపడుతున్న వారు మరికొందరు. గ్యాస్ వినియోగంపై ప్రతి గ్రామంలో ఏజెన్సీలు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలి. ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు బీమా, టోల్‌ఫ్రీ నంబరు గురించి వివరించాలి.

సంఘటనలు అనేకం

● భీమవరం మండలం రాయలంలో గ్యాస్ సిలిండర్ బిగించే సమయంలో మంటలు వ్యాపించాయి. ఆ సమయంలో డెలివరీ బాయ్‌తో పాటు ఆ కుటుంబంలోని పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

● వీరవాసరంలో ఇటీవల రెండు ఇళ్లలో గ్యాస్ బండల నుంచి మంటలు వ్యాపించాయి. ప్రాణనష్టం జరగలేదు. ఇళ్లు పాక్షికంగా కాలిపోయాయి.

● ఉండిలో మంగళవారం జరిగిన గ్యాస్ లీకేజీ ఘటనలో నలుగురు గాయపడగా వారిలో ఒకరు చనిపోయారు.

ఇవి చేయాలి

సిలిండర్ ఇచ్చేటప్పుడు డెలివరీ బాయ్ వినియోగదారుడి ఎదుటే బండ సీల్, లీకేజీ, బరువు తనిఖీ చేయాలి. గ్యాస్ ప్రమాద బీమాపై అవగాహన కల్పించాలి.

నష్టపరిహారం పొందొచ్చు

ప్రమాదానికి గ్యాస్ సిలిండర్, ట్యూబ్ ఇతర పరికరాలు కారణమైతే సంబంధిత ఆయిల్ కంపెనీలు బీమా పరిహారం చెల్లించాలి. అలా కాకుండా.. వినియోగదారుడి తప్పిదమైతే ఏజెన్సీలకు ఎలాంటి బాధ్యత ఉండదు.

ఉమ్మడి జిల్లాలో గ్యాస్ కనెక్షన్లు 11.36 లక్షలు

ప్రమాదం జరిగితే- 101 నంబరుకు సమాచారం ఇవ్వాలి.

ఇవి పాటించాలి

● గ్యాస్ సిలిండర్‌ను మార్చినప్పుడల్లా రబ్బరు ట్యూబ్ పరీక్షించాలి. పగుళ్లు కనిపించినా, ట్యూబ్ పాడైనా ఐఎస్ఐ మార్కు గల కొత్తది వేసుకోవాలి. ● గ్యాస్ స్టౌను ఎత్తైన ప్రాంతంలో ఉంచాలి. వంట అయిపోయిన వెంటనే రెగ్యులేటర్ వాల్వ్ ఆపేయాలి. ● స్టౌ మీద వంటకు పెట్టి బయటకు వెళ్లకండి. వండే పదార్థాలు పొంగి గ్యాస్ లీకై అగ్నిప్రమాదం సంభవించవచ్చు. ● గ్యాస్ లీకవుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే రెగ్యులేటర్ ఆపేయండి. అలాంటి సమయాల్లో ఎలక్ట్రిక్ స్విచ్ ఆన్ ఆఫ్ చేయొద్దు. ● రెగ్యులేటర్‌లో ఏదైనా ఇబ్బంది కలిగితే సొంతంగా రిపేరు చేయొద్దు. గ్యాస్ డీలర్‌ను సంప్రదించాలి. ● గ్యాస్‌కు దగ్గరలో పూజా దీపాలు, ఫ్రిజ్‌లు ఉంచరాదు.

ఇలా చేయండి

భయంతో పరుగు పెట్టొద్దు. నేలపై దొర్లండి. లేదా దుప్పటి, టవల్ చుట్టుకోండి. అగ్నిప్రమాదం గమనించగానే ఆరుబయటకు వెళ్లండి.

అవగాహన కల్పిస్తున్నాం

జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రమాదం జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరిస్తున్నామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిణి సరోజని తెలిపారు. డీఎఫ్‌వో కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రమాదం నుంచి ఎలా బయటపడాలో ప్రజలకు సూచిస్తున్నట్లు చెప్పారు.

సాధనతో పట్టు.. గెలుపుతో జట్టు | 6 లో | రూ.వేలల్లో బిల్లులు.. నివ్వెరపోతున్న నిర్వాసితులు!

లిక్సిల్ ఇండియా శానిటరీవేర్ ప్రైవేట్ లిమిటెడ్ LIXIL

అప్రెంటిసిషిప్ రిక్రూట్‌మెంట్ (ఆపరేటర్లు), పురుషులు మరియు స్త్రీలకు

అర్హత: 10వ తరగతి పాస్ లేదా 10వ తరగతి ఫెయిల్ | వయస్సు: 18 నుండి 21 సంవత్సరాలు

ప్రయోజనాలు: • భీమడోలు జంక్షన్ నుండి ఉచిత రవాణా (రాను మరియు పోను) • సబ్సిడీ క్యాంటీన్

Stipend- రూ.13000/- (పదమూడు వేల రూపాయలు మాత్రమే)

దయచేసి మీ రెజ్యూమ్‌ను 6 మార్చి 2026 లోపు పోస్ట్ ద్వారా పంపండి.

చిరునామా: ద అప్రెంటిస్ కో-ఆర్డినేటర్, లిక్సిల్ ఇండియా శానిటరీవేర్ ప్రైవేట్ లిమిటెడ్., సర్వే నెం.406/1, పుంత రోడ్, అంబర్‌పేట్ గ్రామం, భీమడోలు (మండలం), ఏలూరు (జిల్లా), ఆంధ్రప్రదేశ్, పిన్-534425, ఇండియా

నిబంధనలు & షరతులు: 1 తెలుగు మాట్లాడేవారికి ప్రాధాన్యత 2. ప్రొడక్షన్‌లో శారీరక శ్రమ ఉంటుంది 3. అప్రెంటీస్ కాలం ఒక సంవత్సరం, పనితీరు ఆధారంగా ఉద్యోగానికి ప్రాధాన్యత 4. నియామకం NAPs పరిధిలో ఉంటుంది.

లిక్సిల్ ఇండియా శానిటరీవేర్ ప్రైవేట్ లిమిటెడ్

ఏలూరు డిప్యూటీ మేయర్ అభ్యర్థిగా శ్రీనివాసరావు

పవరుపేట, (ఏలూరు అర్బన్), న్యూస్‌టుడే: ఏలూరు నగరపాలక సంస్థలో ఖాళీ అయిన డిప్యూటీ మేయర్ పదవికి కూటమి అభ్యర్థిగా 12వ డివిజన్ కార్పొరేటర్ కర్రి శ్రీనివాసరావును ఎంపిక చేశామని తెదేపా జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. పవరుపేటలోని విడిది కార్యాలయంలో కూటమి పార్టీల కార్పొరేటర్లతో సమావేశమయ్యారు. తెదేపా నగరాధ్యక్షుడు చోడే వెంకటరత్నం అధ్యక్షత వహించారు. చంటి మాట్లాడుతూ ఎన్నికల హామీ ప్రకారం పప్పు ఉమామహేశ్వరరావు, కర్రి శ్రీనివాసరావులను చెరి సగం రోజులు డిప్యూటీ మేయర్లుగా చేయాలనేది ఒప్పందమన్నారు. ఉమామహేశ్వరరావు పదవీ కాలం పూర్తయిన నేపథ్యంలో ఆయన తన పదవికి రాజీనామా చేశారన్నారు. ఈ నెల 26న నిర్వహించనున్న నగరపాలక సంస్థ కార్యవర్గ సమావేశంలో డిప్యూటీ మేయర్‌గా కర్రి శ్రీనివాసరావును ఎన్నుకోనున్నట్లు పేర్కొన్నారు. మేయర్ నూర్జహాన్, కూటమి పార్టీల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు శుభాకాంక్షలు తెలపండి

మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీస్‌లో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు. ఆకాంక్షించండి... వారి భావి జీవిత, సుఖమయ ఆనందాలు... తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు.

80080 12494

ఎవరినీ అడగం.. ఎక్కడా ఆపం

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: చెరువుల్లో మట్టి తవ్వకాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. కొయ్యలగూడెం మండలంలో అక్రమార్కులు యథేచ్ఛగా భారీ వాహనాల్లో తరలించుకుపోతున్నారు. ప్రధానంగా రాత్రి వేళలో ఎక్కువగా అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. రాజవరంలో పెద్ద చెరువు, కన్నాపురంలో వడిశలవారి, యర్రంపేటలో అన్నప్ప, దిప్పకాయలపాడులో రాజు చెరువుల్లో దందా కొనసాగుతోంది. పొలాల్లోకి మట్టిని తరలిస్తున్నామని చెబుతూ.. స్థలాల మెరక కోసం, ఇటుకల బట్టీలకు రవాణా చేస్తున్నారు. తద్వారా పెద్దఎత్తున సొమ్ము చేసుకుంటున్నారు.

రాజవరం పెద్ద చెరువులో తవ్వకాలు

అరకొర దాడులు

ఇటీవల మట్టిని తరలిస్తున్న కొన్ని ట్రాక్టర్లతోపాటు భారీ వాహనాలు, జేసీబీలను పట్టుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. వాటిలో కొన్నింటికి స్వల్ప జరిమానా చెల్లించి తీసుకెళ్లిపోయారు.

తరలిస్తే చట్టపరంగా చర్యలు..

అనుమతి లేకుండా మట్టి తవ్వకాలు చేస్తే నేరం. దిప్పకాయలపాడు చెరువులో రెండు వేల క్యూబిక్ మీటర్ల మేర మట్టి తవ్వుకునేందుకు అనుమతి ఇచ్చినా.. ప్రస్తుతం నిలిపివేశాం. ఎక్కడా అనుమతి లేదు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటాం.

- మనోజ్‌కుమార్, డీఈ జలవనరుల శాఖ, కొయ్యలగూడెం సబ్ డివిజన్

మిగిలింది 33 రోజులు.. వసూలైంది రూ.35 కోట్లు!

పన్నుల వసూలులో వెనుకబాటు

జిల్లా వివరాలిలా..	
మండలాలు:	27
పంచాయతీలు:	544
గృహాలు:	సుమారు 4 లక్షలు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలో పన్నుల వసూలు పంచాయతీలకు భారంగా మారింది. మార్చి నెలాఖరుకు వంద శాతం వసూలు చేయాలని కలెక్టర్, పీఆర్ కమిషనర్ అధికారులకు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్నా.. వసూళ్ల ప్రక్రియ ఊపందుకోవడం లేదు. చాలా పంచాయతీల్లో 20 శాతం కూడా వసూలు చేయలేదు. మార్చి నెలాఖరుకు ఆర్థిక సంవత్సరం ముగియనుంది. ఇప్పటి వరకు 42 శాతం మాత్రమే పన్నులు వసూలు చేశారు.

అభివృద్ధికి ఆటంకం..

పన్నులపై వచ్చే ఆదాయ వనరులతో.. గ్రామాభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. కానీ, రూ.కోట్ల మేర పన్ను బకాయిలు పేరుకుపోతుండటంతో.. పల్లెల్లో విద్యుత్తు బకాయిలు, తాగునీటి పథకాలు, పారిశుద్ధ్యం నిర్వహణ, సిబ్బంది జీతభత్యాల చెల్లింపు భారంగా మారుతోంది. ఏటా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఆర్థిక సంఘం, పల్లె పండగ నిధులకు తోడు పన్నుల ద్వారా వచ్చే ఆదాయం తోడైతే గ్రామాలు మరింత ప్రగతి పథాన పయనించేందుకు వీలుంటుంది. 'మొండి బకాయిలను పూర్తి స్థాయిలో వసూలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మిగులు పన్నులను సైతం మార్చి నెలాఖరులోపు పూర్తి చేస్తాం' అని డీపీవో కె.అనురాధ తెలిపారు.

పన్నులు, పన్నేతరాలిలా (రూ.కోట్లలో)..	
డిమాండ్:	83
వసూలు:	35
బకాయిలు:	48

అశ్రునివాళి

శ్రీ ఆలపాటి నాగేశ్వరరావు గారు

జననం 26.10.1969 | మరణం: 14.02.2026

మానవత కేంద్ర నియంత్రణ కమిటీ ఛైర్మన్
రెడ్‌క్రాస్ ఏలూరు డిస్ట్రిక్ట్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు

మానవసేవే మాధవ సేవ అని నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు శ్రమించి మానవత స్వచ్ఛంధ సంస్థ ద్వారా అనేక సేవలు అందించి అందరికి ప్రేమను పంచి ఒడిదుడుకుల్లో వెన్నుతట్టి మానవతా వాదిగా పేరుగాంచిన మీరు కుటుంబ సభ్యులు, స్నేహితులను వీడి హఠాత్తుగా మరణించడం నమ్మలేనిది... విషాదమైనది. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ...

కుటుంబ సభ్యులు

పెద్దకర్మ మరియు సంతాప సభ : ది. 26.02.2026, గురువారం, ఉ. గం॥ 10.00 నుండి హేలాపురి లయన్స్ క్లబ్, శాతవాహన నగర్, (న్యూ అశోక్ నగర్), ఏలూరు నందు జరుగును

జనసేనాని ఆశయాలు సాధిద్దాం

మాట్లాడుతున్న పి.గన్నవరం ఎమ్మెల్యే సత్యనారాయణ

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: జనసేనాని, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆశయ సాధనకు క్రియాశీలక సభ్యులు కృషి చేయాలని జనసేన జిల్లా క్రియాశీలక సభ్యత్వ పరిశీలకుడు, పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో క్రియాశీలక సభ్యత్వ నమోదుపై సాధక సభ్యులతో బుధవారం సమావేశమయ్యారు. అర్బన్ నియోజకవర్గ ప్రాంతీయ ఛైర్మన్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి రెడ్డి అప్పలనాయుడు అధ్యక్షత వహించారు. సత్యనారాయణ మాట్లాడుతూ.. పార్టీ సభ్యత్వ నమోదును పవన్ కల్యాణ్ ఈ 2 కోట్ల విరాళాలు అందజేసి తొలి సభ్యత్వం తీసుకున్నారన్నారు. జనసేన భావజాలాన్ని అర్థం చేసుకొని.. పార్టీ సిద్ధాంతాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పని చేసేందుకు ముందుకొచ్చే వారికి సభ్యత్వం ఇవ్వాలన్నారు. గతంతో పోలిస్తే రెట్టింపు సభ్యత్వాలు నమోదయ్యేలా చొరవ చూపాలని కోరారు. రాష్ట్ర వడ్డీల సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, నూజివీడు ఇన్‌ఛార్జి బర్మా ఫణిబాబు, కార్మిక శాఖ బోర్డు డైరెక్టర్ నల్లగోపుల వెంకట చలపతిరావు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కావూరి వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

సమీకృత దాణా కోసం ఎదురు చూపులు

రైతు సేవా కేంద్రాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే

● ద్వారకాతిరుమల మండలం అంజుబాబుకు 8 గేదెలు ఉన్నాయి. వీటికి సమీకృత దాణా కోసం ఐఎస్‌జగన్నాథపురం రైతు సేవా కేంద్రానికి వెళ్లారు. అక్కడ సిబ్బంది దాణా ఇంకా రాలేదని చెప్పడంతో తిరిగి వెళ్లిపోయారు. మళ్లీ పశువుల ఆసుపత్రికి వెళ్లి పశువైద్యాధికారిని సంప్రదించారు. ఆయన కూడా అదే సమాధానం చెప్పారు.

● తిమ్మాపురం గ్రామానికి చెందిన సత్యనారాయణ తన గేదెలకు సమీకృత దాణా కోసం పశు వైద్య సిబ్బందిని సంప్రదించారు. ప్రస్తుతం దాణా అందుబాటులో లేదని చెప్పారు. రెండు మూడు సార్లు సంప్రదించినా అదే సమాధానం ఎదురైంది.

పశుపోషకులకు రాయితీపై సమీకృత దాణాను అందించాలని తలపెట్టిన కార్యక్రమం నీరుగారుతోంది. మూడు నెలలు నుంచి సమీకృత దాణా అందుబాటులో లేకపోవడంతో పాడి రైతులు నిరాశ చెందుతున్నారు. వ్యవసాయానికి పశుపోషకులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా 50శాతం రాయితీపై సమీకృత దాణా అందించేందుకు నిర్ణయించింది. ఇందులో భాగంగా భారత్ పశుధన్ యాప్‌లో రైతు పేరు నమోదు చేసుకున్న రైతులకు ఈ దాణా అందిస్తున్నారు. రూ. 1110 విలువ గల 50 కిలోల దాణా సంచిని 50 శాతం రాయితీపై ఒక్క రైతుకు ఒక్క సంచి మాత్రమే అందిస్తుంది. ప్రభుత్వ రాయితీ రూ.555 పోను రైతు రూ.555 చెల్లిస్తే సరిపోతుంది. రైతు సేవా కేంద్రాల్లో ఈ దాణాను రైతులకు అందిస్తున్నారు. ఇందులో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 8654 మంది రైతులకు 951 టన్నులు అందించారు. దీని కొనుగోలుకు పాడి రైతులు ఆసక్తి చూపుతున్నారు. దాణా కోసం రైతు సేవా కేంద్రాలు, పశువుల ఆసుపత్రుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు.

వచ్చే నెలలో సరఫరా చేస్తాం...

సమీకృత దాణాను రైతుకు మూడు నెలలకు కట్టన్నర ఇవ్వాలన్నది ప్రణాళిక. వచ్చే నెలలో అవసరమైన రైతులకు తప్పకుండా సరఫరా చేస్తాం. - టి.గోవిందరాజు, జేడీ, పశుసంవర్ధకశాఖ

జిల్లాలో 21వ జాతీయ పశుగణన ప్రకారం	పాడి రైతులు	ఆవులు	గేదెలు	గొర్రెలు	మేకలు	పందులు	పెరటి కోళ్లు
	1,36,527	121574	480015	571231	234793	5256	11298251

ఎందరో తలదాచుకున్నారు... ఇప్పుడు నన్నే దాచేశారు

మండల కేంద్రం పెదపాడు నుంచి పెనికేరు వెళ్లే ప్రధాన రహదారి మార్గంలో దపాడు వద్ద దాతలు సాయంతో బస్‌షెల్టరు నిర్మించారు. ఏళ్లపాటు ప్రయాణికులు ఇక్కడ ఎండ, వాన నుంచి తలదాచుకున్నారు. ప్రస్తుతం బస్‌షెల్టర్ చుట్టూ ముళ్ల కంపలు పెరిగిపోయి, పైకప్పు శిథిలమైంది. అధికారులు స్పందించి బస్‌షెల్టరు పునర్నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పెదపాడు

మధ్యంతర భృతి విడుదలకు వినతి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు మధ్యంతర భృతి విడుదల చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పింఛనర్ల ఐకాస జిల్లా ఉపాధ్యక్షుడు పి.ఆంజనేయులు కోరారు. 12వ పీఆర్సీని వెంటనే నియమించాలని, నాలుగు విడతల కరవు భత్యాన్ని(డీఏలు) విడుదల చేయాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గురుకులాల్లో ప్రవేశానికి 8న పరీక్ష

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని అంబేడ్కర్ గురుకుల పాఠశాలల్లో మిగులు సీట్ల భర్తీకి మార్చి 8న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా సమన్వయ కర్త బి.ఉమాకుమారి తెలిపారు. విద్యార్థులు https:// apbragcet. apcfss.in వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని చెప్పారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 11 గురుకుల పాఠశాలలుండగా. . 6, 7 తరగతుల్లో ప్రవేశానికి 8న ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు; 8, 9, 10 తరగతుల్లో ప్రవేశానికి అదేరోజు మధ్యాహ్నం 2 నుంచి 3.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆమె బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అయిదు, ఇంటర్ ప్రవేశ పరీక్ష 1న.. గురుకుల పాఠశాలల్లో అయిదో తరగతి, జూనియర్ కళాశాలల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి మార్చి 1న పరీక్షలు నిర్వహిస్తామని ఉమాకుమారి తెలిపారు. అయిదో తరగతిలో ప్రవేశానికి ఆ రోజు ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు, ఇంటర్‌లో ప్రవేశానికి అదేరోజు మధ్యాహ్నం 3 నుంచి 4.30 గంటల వరకు పరీక్షలుంటాయని ఆమె వివరించారు.

కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న డీలర్లు

ఐవీఆర్ఎస్ ఆధారంగా నోటీసులివ్వడం తగదు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. స్థానిక కలెక్టరేట్ ఎదుట రేషన్ డీలర్లు నిరసన చేపట్టారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్.గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ.. డీలర్ల కుటుంబాలకు మెరుగైన జీవన భృతి కల్పించాలన్నారు. కిలో సరకుల పంపిణీకి రూ.3 కమిషన్ ఇవ్వాలన్నారు. ఐవీఆర్ఎస్ నివేదికల ఆధారంగా షోకాజ్ నోటీసులివ్వడం సరికాదన్నారు. అనంతరం డీఆర్వో విశ్వేశ్వరరావు, డీఎస్వో విలియమ్స్‌కు వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఏలూరు, నూజివీడు డివిజన్ల అధ్యక్షులు ఎస్.రాజశేఖర్, ప్రసాదరాజు, ఉంగుటూరు, నిడమర్రు మండలాల అధ్యక్షులు డి.దుర్గారావు, సుబ్బారావు, నాయకులు రామకృష్ణ, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్లంపై మోజుతో తెలుగుకు దూరం కావద్దు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఆంగ్లంపై మోజుతో తెలుగుకు దూరం కావద్దని, ఇందులో దాగి ఉన్న జీవ సంపదను నేటి యువతకు తెలియజెప్పాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ తెలుగు శాఖ ఆచార్యులు డా.డి.విజయలక్ష్మి తెలిపారు. బుధవారం నూజివీడు ట్రిపుల్ ఐటీలో లింగ్విస్టిక్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్ కార్యశాలను గ్నోరెక్స్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ రహమునుద్దీన్, స్థానిక అధికారులు యూన్సీ, చిరంజీవి, నాగార్జున దేవి, ఉదయ్, శ్రీనాథ్, దుర్గా భవానీతో కలిసి జ్యోతి వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు. విజయలక్ష్మి మాట్లాడుతూ మనదైన జీవన వ్యవస్థల నుంచి బయటకు వచ్చేశామన్నారు. పశువులకు అందించే గడ్డి రకాలు 200కు పైగా ఉన్నాయని, ఇందులో పది పేర్లు కూడా మనకు తెలియవన్నారు. జీవ వైవిధ్యంలో చేతి వృత్తి పనివారల పని తనం, ఉత్పత్తి వారికి తెలిసినంతగా మనకు తెలియదన్నారు. సంపదను ప్రతి అడుగులోను కాపాడాలన్నారు.

ప్రతి కంటెంట్ తెలుగులోనూ చేయవచ్చు

రహమనుద్దీన్ మాట్లాడుతూ 2009లో కంప్యూటర్ పెద్దగా ఉండేదని, నేడు అరచేతిలో ఇమిడి పోతుందన్నారు. డేటా ప్రాసెసింగ్ కంప్యూటింగ్ మెరుగుపడిందని తెలిపారు. మిషన్ లెర్నింగ్ కోసం ఆంగ్లంలో వచ్చే కంటెంట్‌ను పరిశీలిస్తే తెలుగులో అప్‌లోడ్ చేయడం అధికమైందన్నారు. ఆంగ్లంలో చేసే ప్రతి కంటెంట్‌ను తెలుగులో చేయవచ్చని తెలిపారు. లార్జ్ లాంగ్వేజ్ మోడళ్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి తెలుసుకోవాలన్నారు. హిడెల్బెర్గ్ విశ్వవిద్యాలయం(జర్మనీ) ఆచార్యుడు తొట్టెంపూడి గణేశ్ మాట్లాడుతూ లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ అంటే.. పెద్ద పరిమాణంలో పాఠ్య డేటాతో శిక్షణ పొందిన ఆధునిక కృత్రిమ మోడళ్లు అని అన్నారు. ఇవి మనుషుల భాషను అర్థం చేసుకుని ప్రశ్నలకు సమాధానాలు ఇస్తాయని తెలిపారు. కథలు రాయడం, అనువాదం కూడా చేయవచ్చని వివరించారు. డైరెక్టర్ అమరేంద్ర కుమార్, ఏవో లక్ష్మణరావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

జ్యోతి వెలిగిస్తున్న విజయలక్ష్మి తదితరులు

సమన్వయంతో పని చేద్దాం: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి ముఫ్తీ బిజిలీ యోజనలో పురోగతి సాధించేందుకు అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ వెట్రిసెల్వి అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో పథకం అమలుపై బుధవారం అధికారులతో సమావేశమై మాట్లాడారు. పథకం ద్వారా ఇళ్ల పైకప్పులపై సౌర విద్యుత్తు పలకలు అమర్చుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీ కల్పిస్తున్నాయన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 37 వేల మంది దరఖాస్తు చేసుకోగా.. 23,905 కిలోవాట్ల సామర్థ్యమున్న 7320 గృహాలకు పలకలు అమర్చినట్లు ఆమె పేర్కొన్నారు. విద్యుత్తు శాఖ ఎస్ఈ పి.సాల్మన్‌రాజు, నెడ్‌క్యాప్ అధికారి యు.హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

★ అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఆర్థిక గణాంకాధికారులు, సంక్షేమ శాఖలు, విజన్ యాక్షన్ ప్లాన్ అధికారులతో రాష్ట్ర ఉన్నతాధికారి పీయూశ్ కుమార్ బుధవారం దూర దృశ్య సమావేశం నిర్వహించారు. పీ-4 అమలు, పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారం తదితరాలపై సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ వెట్రిసెల్వి, ఐటీడీఏ పీవో రాములు నాయక్, ఇన్‌ఛార్జి సీపీవో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. వెట్రిసెల్వి మాట్లాడుతూ.. జిల్లాలో పీ-4 ద్వారా బంగారు కుటుంబాల పరిశీలన ప్రక్రియను వేగంగా చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 71,910 బంగారు కుటుంబాలను గుర్తించామన్నారు. 43,814 కుటుంబాలను 5,557 మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారని తెలిపారు.

పిల్లలకు మెనూ ప్రకారం వడ్డించండి

వంటలను పరిశీలిస్తున్న రత్నప్రసాద్

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: వసతి గృహాల విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాద్ సూచించారు. శనివారపుపేట ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని బుధవారం ఆయన సందర్శించారు. పరిసరాలు పరిశీలించి.. సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉచిత న్యాయ సేవలపై అవగాహన కల్పించారు. వసతి గృహ ప్రాంగణంలో కూరగాయలు, ఆకుకూరలు పండిస్తున్న పర్యవేక్షకులు, సిబ్బందిని అభినందించారు. ప్యానల్ న్యాయవాదులు కోనే సునీత, పుచ్చల వెంకటేశ్వరరావు, వసతిగృహ పర్యవేక్షకురాలు శ్రీవల్లీ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో ఇంటర్ పరీక్షలు కొనసాగుతున్నాయి. బుధవారం 56 కేంద్రాల్లో నిర్వహించిన మొదటి సంవత్సరం ఆంగ్ల పరీక్షకు 18,207కు 17,171 మంది హాజరయ్యారు. 1,036 మంది పరీక్ష రాయలేదు. 94 శాతం హాజరు నమోదైంది. ఎక్కడా చూచిరాత కేసు నమోదు కాలేదని ఆర్ఐవో కె.యోహాన్ తెలిపారు.

ఆలస్యంగా రావడంతో వెనక్కి పంపారు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పట్టణంలోని మడుపల్లి తాతయ్య జూనియర్ కళాశాల కేంద్రంలో పరీక్షకు ఆలస్యంగా వచ్చిన విద్యార్థినిని వెనక్కి పంపిన సంఘటన బుధవారం జరిగింది. ఎన్టీఆర్ జిల్లా నందిగామకు చెందిన రమణమ్మ పరీక్ష కేంద్రానికి పది నిమిషాలు ఆలస్యంగా రావడంతో లోనికి పంపేందుకు నిర్వాహకులు నిరాకరించారు.

రూ.వేలల్లో బిల్లులు.. నివ్వెరపోతున్న నిర్వాసితులు!

న్యాయం చేయాలని గిరిజన దర్బార్‌లో వినతి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: వారంతా పోలవరం ప్రాజెక్టు కోసం అన్నీ వదులుకున్న త్యాగధనులు. పోలవరం మండలం చీడూరుకు చెందిన కొండరెడ్డి తెగ గిరిజన నిర్వాసితులు. జీలుగుమిల్లి మండలంలో నిర్మించిన పునరావాస కాలనీలో నివసిస్తున్నారు. వీరి గృహాలకు అమర్చిన విద్యుత్తు మీటర్ల బిల్లులు అధికారుల నిర్వాకంతో అధికంగా రూ.వేలల్లో వస్తుండటంతో నివ్వెరపోతున్నారు. ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ప్రభుత్వం ఉచిత సదుపాయం కల్పించినా అధికంగా బిల్లులు వస్తున్నాయని వాపోతున్నారు. బాధితులు అందరూ బుధవారం కేఆర్‌పురం ఐటీడీఏకు చేరుకుని గిరిజన దర్బార్‌లో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు జగన్నాథరావుకు సర్పంచి కచ్చెల రామలక్ష్మి నేతృత్వంలో వినతిపత్రం అందజేశారు. అధికంగా వచ్చిన బిల్లులను రద్దు చేసి న్యాయం చేయాలని కోరారు.

ఐటీడీఏ వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితులు

వృద్ధురాలికి రూ.48,610 బిల్లు.. 'చీడూరు పునరావాస కాలనీలో 180 కుటుంబాలు జీవిస్తున్నాం. మేము వచ్చి ఐదేళ్లు అవుతుంది. అప్పట్లో మాకు బిగించిన విద్యుత్తు మీటర్లకు ఎక్కువగా బిల్లులు వస్తున్నాయి. వీటిని చెల్లించకపోతే అధికారులు ఇబ్బందులు పెడుతున్నారు. ప్రభుత్వ రాయితీలో చేర్చి రద్దు చేయాలని కోరినా అధికారులు తాత్సారం చేస్తున్నారు' అని సర్పంచి కచ్చెల రామలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. మా అమ్మమ్మ మామిడి అక్కమ్మ అనే వృద్ధురాలికి రూ. 48,610 బిల్లు వచ్చిందని చింతలాడ శ్రీనివాసరెడ్డి, సాంబశివరెడ్డి వాపోయారు. సంకురు జ్యోతికి రూ.5,458, రామచంద్రారెడ్డికి రూ.7,670, సత్తిబాబుకు రూ.2,384 బిల్లులు వచ్చాయన్నారు. తనకు రూ.23,384 బిల్లు వచ్చిందని వేట్ల చెల్లాయమ్మ పేర్కొన్నారు. శ్రీనివాసరెడ్డికి రూ.32,981 బిల్లు వచ్చిందన్నారు. విద్యుత్తు శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని డీడీ జగన్నాథరావు హామీ ఇచ్చారు.

గోవులకు విశ్రాంతి షెడ్డు నిర్మాణం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి గోశాల సమీపంలో గోవుల విశ్రాంతి కోసం సకల సౌకర్యాలతో షెడ్డు నిర్మిస్తున్నారు. ద్వారకాతిరుమల శ్రీవారి గోశాలలో సుమారు 300లకు పైగా గోవులు ఉన్నాయి. అవి ఆరోగ్యంగా ఉండేందుకు రోజుకు 25కు పైగా సమీపంలో ఉన్న వాకింగ్ ట్రాక్‌లో విడిచిపెడతారు. అయితే ప్రస్తుతం అందులో ఎక్కడా నీడలేక గోవులు అసౌకర్యానికి గురవుతున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని వాకింగ్ ట్రాక్‌కు అనుసంధానంగా భారత్ డైనమిక్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో రూ.27లక్షలతో షెడ్డు నిర్మిస్తున్నారు. ఒకేసారి 25 గోవులు విశ్రాంతి తీసుకొనేలా, ఇందులోనే గోవులకు దాణా, తాగునీరు పెట్టేందుకు తొట్టెలను నిర్మిస్తున్నారు. విద్యుద్దీపాలు, ఫ్యాన్లు సైతం ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ షెడ్డును మార్చి 31లోపు పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

సాధనతో పట్టు.. గెలుపుతో జట్టు

చినఅమిరం (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: భీమవరం కుర్రోళ్లు క్రికెట్‌లో సత్తాచాటుతున్నారు. ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతున్న వీరు అంతర విశ్వవిద్యాలయాల క్రికెట్ పోటీల్లో ఆడుతూ జట్టు విజయంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఆటలో మెలకువలతో జాతీయ జట్టులో చోటు దక్కించుకుంటామంటున్నారు.

జేఎన్‌టీయూ తరఫున



అంతర్ కళాశాలల క్రికెట్ పోటీల్లో విజయవాడ, ఏలూరు, తణుకు తదితరచోట్ల ఆడాను. ఆల్ రౌండర్‌గా రాణిస్తున్నాను. బ్యాట్స్‌మెన్‌గా కూడా రాణిస్తూ పలుచోట్ల జరిగిన మ్యాచ్‌ల్లో 50కు పైగా పరుగులు చేశా. స్పిన్ బౌలింగ్‌తో ప్రత్యర్థి జట్టు తక్కువ పరుగులకు ఔటవ్వడంలో కీలకంగా వ్యవహరించి రెండుసార్లు ప్రత్యేక బహుమతులు అందుకున్నా. జనవరి 27 నుంచి ఈ నెల 5 వరకు జేఎస్ఎస్ డీమ్డ్ యూనివర్శిటీలో జరిగిన సౌత్‌జోన్ క్రికెట్ టోర్నమెంట్‌లో జేఎన్‌టీయూ కాకినాడ తరఫున ఆడా. - విష్ణు సూర్య

విశ్వవిద్యాలయాల క్రికెట్ పోటీల్లో..

వరుసగా రెండేళ్లు నుంచి అంతర విశ్వవిద్యాలయాల క్రికెట్ పోటీల్లో ఆడుతున్నాను. ఫాస్ట్ బౌలర్‌గా ఒక్కో మ్యాచ్‌లో 4కు పైగా వికెట్లు పడగొట్టాను. బ్యాటింగ్‌లో కూడా మెరుపుతో ఫోర్లు, సిక్సర్లతో జట్టు విజయావకాశాలు మెరుగు పరుస్తా. బెంగళూరులో ఈ ఏడాది జరిగిన అంతర విశ్వవిద్యాలయాల క్రికెట్‌లో మెరుగైన ఆటతీరుతో ప్రత్యేక బహుమతి అందుకున్నా. అంతర్ విశ్వవిద్యాలయాలతో పాటు కళాశాలస్థాయిలో 8 పతకాలు సొంతం చేసుకున్నాను. - ఎన్.జోయల్ జాన్

రేపటి నుంచి లక్ష్మీనృసింహ స్వామి కల్యాణోత్సవాలు

స్వామి, అమ్మవారు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: సింగరాయపాలెంలో స్వయంభూగా వెలసిన లక్ష్మీ నృసింహస్వామి ఆలయం వార్షిక కల్యాణోత్సవాలకు ముస్తాబైంది. ఫిబ్రవరి 27 నుంచి మార్చి 5 వరకు కల్యాణోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఛైర్మన్ బూరబోయిన బాలాజీ, ఈవో ఆకుల కొండలరావు తెలిపారు. 27న స్వామిని పెండ్లి కుమారుడిని చేయడం, పల్లకీ సేవ, 28న లక్ష్మీ నృసింహస్వామి సుదర్శన హోమం, అశ్వవాహనంపై గ్రామోత్సవం, 1న పంచామృత స్నపన తిరుమంజనం, సింహ వాహనంపై గ్రామోత్సవం, 2న కల్యాణం, 3న రథోత్సవం, 5న అన్న సమారాధనతో పాటు రోజూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

పట్టిసీమ ఆలయ కార్యనిర్వహణాధికారి బదిలీ

పోలవరం, న్యూస్‌టుడే: పట్టిసీమ వద్ద అఖండ గోదావరి మధ్యలోని భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారులు తరచూ మారుతున్నారు. గత ఆరు నెలల కాలంలో ఇద్దరు మారి మూడో వ్యక్తిని నియమిస్తూ దేవాదాయశాఖాధికారులు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. కోనసీమ జిల్లా వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న సత్యనారాయణరాజును పదోన్నతిపై పట్టిసీమ కార్యనిర్వహణాధికారిగా గతేడాది నియమించారు. అప్పటికే ఇన్‌ఛార్జి బాధ్యతలు తీసుకున్న సీహెచ్.వెంకటలక్ష్మికి ఛార్జి అప్పగించకపోవడంతో ఆమెనే కొనసాగించారు. మహాశివరాత్రి ఉత్సవాలు ముగియడంతో తిరిగి ఆమెను బదిలీ చేసి రాజమహేంద్రవరంలో పనిచేస్తున్న..నాగరాజును కార్యనిర్వహణాధికారిగా నియమించారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం
కాళ్ళకూరు గ్రామము, కాళ్ళ మండలము, ప.గో.జిల్లా.
సెల్ : 89852 44445, ఫోన్ : 08816-245341
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

ఆర్.సి.సంఖ్య : 21/2026 తేది. : 25-02-2026

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం, కాళ్ళకూరు నకు ఈ క్రింది తెల్పిన ఐటమ్ నకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్లు కోరబడుచున్నవి.

వ. నెం.	వివరములు	టెండర్ స్వభావం	కాల పరిమితి	ధరావత్తు సొమ్ము	టెండర్ షెడ్యూలు జారీ చేయుతేది.
1	ప్రొవిజన్స్ (కిరాణా సరుకులు) సప్లయి చేయుట	ఇ- ప్రొక్యూర్ మెంట్	ది.01-04-2026 నుండి ది.31-03-2027 వరకు	రూ. 2,50,000	ది.24-02-2026 ఉదయం గం.10-00 ల నుండి
టెండర్ దాఖలు చేయుటకు ఆఖరి తేది సమయం : ది.11-03-2026 మధ్యాహ్నం గం.01.00 వరకు					
ఇ-టెండర్ తెరుచు తేది : ది.11-03-2026 మధ్యాహ్నం గం.02.00 లకు					

పై ఐటమ్‌నకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఇ బిడ్స్ కోరబడుచున్నవి. టెండరు దాఖలు చేయువారు https://tender.apeprocurement.gov.in ద్వారా లాగిన్ అయి టెండర్ దాఖలు చేయవచ్చును. ఇతర వివరములకు కార్యాలయం పనివేళయందు సంప్రదించగలరు.

ది.25.02.2026, కాళ్ళకూరు ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి కార్యనిర్వాహణాధికారి

HCG The Specialist in Cancer Care adding life to years
సిటీ క్యాన్సర్ సెంటర్
చలసాని వెంకట కృష్ణయ్య వీధి, సూర్యారావుపేట, విజయవాడ-2
ఫోన్: 0866-2436661, 2432180, 9885260759
ఈవినింగ్ క్లినిక్స్
ప్రతి రోజు 5 to 7 PM అపాయింట్‌మెంట్స్ కొరకు
డా॥ ఎం. గోపిచంద్ M.S., M.Ch., DNB., Surgical Oncologist
డా. కె. లక్ష్మీప్రియదర్శిని MD., DM., Medical Oncologist
డా.. వి.ఎస్.ఎన్. రావు DCP., DMRT., MD (RT)., Radiation Oncologist
నవ్యాంధ్రప్రదేశ్‌లో అత్యంత అనుభవజ్ఞులైన అతిపెద్ద క్యాన్సర్ వైద్య బృందం గల హాస్పిటల్

గ్యాస్ ప్రమాదఘటనలో... చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

మరో మహిళ పరిస్థితి ఆందోళనకరం

ఉండి, న్యూస్‌టుడే: గ్యాస్ ప్రమాద ఘటనలో వృద్ధురాలు మృతిచెందగా.. మరో మహిళ ప్రాణాపాయస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన మిగిలిన ఇద్దరు చికిత్స పొందుతున్నారు. ఉండి చిక్కాలవీరన్న నగర్‌లోని ఓ ఇంట్లో మంగళవారం గ్యాస్ వెలిగిస్తుండగా ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మహిళలు, గ్యాస్ డెలివరీబాయ్ తీవ్ర గాయపడ్డారు. వీరిని విజయవాడలో ఆసుపత్రికి తరలించగా వృద్ధురాలు ఒగ్గు సుబ్బాయమ్మ(70) మంగళవారం రాత్రి మృతి చెందారు. మిగిలిన ముగ్గురు బాధితుల్లో మాసాబత్తుల లక్ష్మి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెబుతున్నారు.

కుమార్తె ఇంటికొచ్చి.. కానరాని లోకాలకు!.. అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం కేశనపల్లికి చెందిన సుబ్బాయమ్మ ఉండిలో తన పెద్ద కుమార్తె మాసాబత్తుల లక్ష్మి ఇంటికి మూడు వారాల కిందటొచ్చారు. అప్పుడే లక్ష్మి కంటికి శస్త్ర చికిత్స చేయించుకొన్నారు. లక్ష్మిని పరామర్శించేందుకు ఏలూరు నుంచి వచ్చిన వియ్యపురాలు ఇమ్మంచి జయ ఒకేచోట కూర్చొన్నారు. డెలివరీ బాయ్ గ్యాస్ లీకేజీని పరీక్షించి వెలిగించగా..సిలిండర్ గ్యాస్ లీకై అది ఇంట్లో రౌండ్లు తిరిగిన దశలో నలుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. సుబ్బాయమ్మ కాలిన గాయాలతో హాహాకారాలు చేశారు. మెరుగైన వైద్య సేవలు అందించినా శరీరం సహకరించక ప్రమాదం జరిగిన కొన్ని గంటల వ్యవధిలోనే ఆమె విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో ప్రాణాలు వదలారు.

చెరువులో పడి బాలుడి మృతి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: గురజలో ఆడుకుంటూ ఇంటి పక్కన ఉన్న చెరువులో పడి రెండున్నరేళ్ల బాలుడు మృతి చెందిన సంఘటన ఇది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురజకు చెందిన కృష్ణవేణికి తమిళనాడులోని గుడియత్తానికి చెందిన దినేశ్ బాలన్‌తో 2022లో వివాహమైంది. వీరికి 2023లో బాలుడు నితీశ్ జన్మించాడు. కృష్ణవేణికి అనారోగ్య సమస్య ఉండటంతో గురజలోని అమ్మమ్మ వీరమ్మ ఇంటి వద్దే పెంచుతున్నారు. బుధవారం మధ్యాహ్నం ఆడుకుంటూ ప్రమాదవశాత్తు చెరువులో పడిపోయాడు. స్థానికులు గుర్తించి గుడివాడ ప్రాంతీయ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తల్లి కృష్ణవేణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ ప్రదీప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. ఒక్కగానొక్క కొడుకు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడంతో వారు కన్నీరు మున్నీరుగా విలపించడం చూపరులను కంటతడి పెట్టించింది.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు..

భీమడోలు, న్యూస్‌టుడే: రోడ్డు దాటుతున్న వృద్ధుడిని వ్యాన్ ఢీకొనడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు.. భీమడోలుకు చెందిన యర్రంశెట్టి నాగేశ్వరరావు అలియాస్ నాగు(65) బుధవారం రైల్వే గేటు వద్ద బస్సు దిగి రోడ్డు దాటుతున్నారు. ఆయన్ను తాడేపల్లిగూడెం వైపు వెళ్తున్న వ్యాన్ ఢీకొంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన నాగేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని వివరాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోక్సో కేసులో మూడేళ్ల జైలు

ముసునూరు, న్యూస్‌టుడే: బాలికపై లైంగిక దాడికి పాల్పడిన ముసునూరు మండలం రమణక్కపేటకు చెందిన దోమతోటి సుధాకర్‌ను దోషిగా నిర్ధారిస్తూ మూడేళ్ల జైలు, రూ.1000 జరిమానా విధిస్తూ మచిలీపట్నం పోక్సో ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి గాజుల వెంకటేశ్వర్లు బుధవారం తీర్పు ఇచ్చినట్లు నూజివీడు డీఎస్పీ కేవీవీఎన్‌వీ ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. రమణక్కపేటకు చెందిన సుధాకర్ 2018 ఆగస్టు 15వ తేదీన అదే గ్రామానికి చెందిన మానసిక వికలాంగురాలైన బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. స్థానికులు నిందితుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించగా అప్పట్లో ముసునూరు పోలీసు స్టేషన్‌లో ఎస్సై కేవీజీవీ సత్యనారాయణ పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించారు. బాధితురాలికి రూ.50 వేలు నష్టపరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసులో బాలిక తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా మాదివాడ వెంకట నరసింహారావు వాదనలు వినిపించారు. బాధితురాలికి న్యాయం జరిగేలా డీఎస్పీ, రూరల్ సీఐ రామకృష్ణ, ఎస్సై చిరంజీవి, సిబ్బంది సమర్థంగా పనిచేశారని ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్ అభినందించారు.

సాగర ఘోషకు మద్దతు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: భాగస్వామ్య పింఛను విధానాన్ని(సీపీఎస్) రద్దు చేసి.. పాత పింఛను విధానాన్ని(ఓపీఎస్) అమలు చేయాలని కోరుతూ.. మార్చి 1న విశాఖపట్నంలో ఏపీసీపీఎస్ఈఏ ఆధ్వర్యాన నిర్వహించే 'సాగర ఘోష'కు మద్దతు ఇస్తున్నట్లు ఏపీ వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఏపీ అమరావతి రెవెన్యూ ఉద్యోగుల ఐకాస ఛైర్మన్ బీహెచ్ రవీంద్రరరాజు ప్రకటించారు. సీపీఎస్ రద్దుపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శాసనసభలో చర్చించాలని కోరారు. సాగర ఘోష కార్యక్రమానికి వీఆర్వోలు, వీఆర్ఏలు, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది తరలి వచ్చి విజయవంతం చేయాలని బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -130 రిటైల్ ధర 157 చికెన్ విత్ స్కిన్ - 228 చికెన్ స్కిన్‌లెస్ - 259. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 148, 157, 168 చికెన్ విత్ స్కిన్ - 280 చికెన్ స్కిన్‌లెస్ - 290.

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

2 నుంచి ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ పరీక్షలు

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ (అపోస్) పరిధిలో ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 2 నుంచి ప్రారంభం కానున్నాయి. హాల్ టిక్కెట్లను విద్యాశాఖ అధికారక వెబ్‌సైట్ లేదా 'మన మిత్ర' వాట్సాప్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చు. https:///apopen-school.ap.gov.in/ వెబ్‌సైట్‌లో జిల్లా, పాఠశాల, విద్యార్థి పేరు నమోదు చేసి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. లేదా వాట్సాప్ నంబరు 95523 00009కు hi అని మెసేజ్ పంపి ఎడ్యుకేషనల్ సర్వీసెస్‌ను ఎంపిక చేయాలి. తరువాత ipe2026 hall ticket పైక్లిక్ చేసి విద్యార్థి పేరు, ఇతర వివరాలు నమోదు చేసి హాల్‌టికెట్ కాపీ పొందవచ్చు.

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

REAL ESTATE
LAND FOR SALE
ఏలూరు చాటపర్రు మెయిన్ రోడ్డుకు ఆనుకొని ఉన్న సుమారు 7 ఎకరముల పొలం అమ్మకమునకు కలదు. సంప్ర॥ శ్రీమతి ఆచంట రజని, ✆ +16303867373.

JOBS
SECURITY GUARDS
భీమవరంలోని AVR బజాజ్ ఆటో షోరూం నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Contact: 9701495202, 8886631234

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 4.80 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
CLASSIFIEDS

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

రైతుల సమస్యలు పరిష్కరించండి

పెదపాడు, న్యూస్‌టుడే: అమరావతిలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడిని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ బుధవారం కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని రైతుల సమస్యలపై చర్చించారు. కోకో గింజలకు గిట్టుబాటు ధర కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వీటిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

యాజమాన్య పద్ధతులతో మేలు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: యర్రమిల్లిపాడులో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఉద్యాన శాఖాధికారి అమరనాథ్ కోకో పంటను పరిశీలించారు. సాగును ఆశించే తెగుళ్లు, పురుగుల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. సర్పంచి శ్రీనివాసరావు తదితరులున్నారు.

ప్రమాదాల నివారణకు సహకరించండి

కలపర్రు(పెదపాడు), న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల నివారణకు వాహనదారులు సహకరించాలని ఎస్సై ఆర్.శ్రీను సూచించారు. కలపర్రు టోల్‌ప్లాజా వద్ద బుధవారం వాహన తనిఖీలు చేశారు. శిరస్త్రాణం ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న 25 మందికి కౌన్సెలింగ్ ఇచ్చారు. వారికి అప్పటికప్పుడే శిరస్త్రాణాలు కొనుగోలు చేయించి ధరింపజేశారు. ఇటీవల చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాల్లో శిరస్త్రాణం ధరించకపోవడం వల్లే ఎక్కువ మంది ద్విచక్ర వాహనదారులు మృతి చెందుతున్నారని వివరించారు.

ద్విచక్ర వాహనదారులకు శిరస్త్రాణం అందజేస్తున్న శ్రీను

వాణిజ్య ఒప్పందంతో అవకాశాలు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఇండో-యూఎస్ వాణిజ్య ఒప్పందంతో పెట్టుబడులకు అవకాశాలు ఏర్పడతాయని (ట్రేడ్, ఫైనాన్స్ నిపుణుడు డాక్టర్ యార్లగడ్డ రామకృష్ణ ప్రసాద్ అన్నారు. స్థానిక సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో 'భారత- అమెరికా ద్వైపాక్షిక వాణిజ్యం, అవకాశాలు, సవాళ్లు'పై బుధవారం సదస్సు నిర్వహించారు. రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. తాజా ఒప్పందంతో దేశీయ ఎగుమతులు పెరిగి, విదేశీ పెట్టుబడుల వృద్ధి చెందుతాయన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు మెండుగా ఉంటాయన్నారు. ఔషధాలు, ఐటీ సేవలు, ఇంజినీరింగ్ ఉత్పత్తులు, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ట్రేడ్ రంగాల్లో విస్తృత అవకాశాలుంటాయని పేర్కొన్నారు. సీఆర్ఆర్ విద్యాసంస్థల పాలకవర్గ కమిటీ సభ్యుడు కె.హరిరామకృష్ణరాజు, ప్రధానాచార్యుడు కె.వెంకటేశ్వర్లరావు, ఎంబీఏ విభాగాధిపతి కేవీ శ్రీధర్, సమన్వయకర్త ఎం.సుష్మ తదితరులు పాల్గొన్నారు.

సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోండి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థులు సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని.. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సీఏస్‌బీ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ బాల లత సూచించారు. స్థానిక పోలీసు కల్యాణ మండపం ఆడిటోరియంలో బుధవారం విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. యువత నైతిక విలువలు పాటిస్తూ ముందుకెళ్లాలన్నారు. పిల్లలు ఫోన్లకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి పెట్టాలన్నారు. లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలని ఆమె కోరారు.

ప్రైవేట్ యాజమాన్యాలపై చర్యలకు డిమాండ్

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: నూతన విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ప్రవేశాలు చేపడుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయికుమార్ డిమాండ్ చేశారు. స్థానిక సంఘ కార్యాలయంలో బుధవారం సంఘ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మూడ్నెళ్ల ముందుగా తమ పాఠశాలలో చేరే వారికి రుసుముల్లో రాయితీ ఇస్తామంటూ ప్రచారం చేయడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. సంఘ జిల్లా అధ్యక్షుడు డి.శివకుమార్, నాయకులు సిద్ధు, కృష్ణ, చంటి తదితరులు పాల్గొన్నారు.

☛ ఉంగుటూరు మండలం కైకరం ఎస్సీ బాలుర వసతి గృహ భవనం శిథిలావస్థకు చేరింది. ఎక్కడికక్కడ పైకప్పు పెచ్చులూడి పడుతోంది. మరమ్మతులకు రూ.15 లక్షలు మంజూరయ్యాయి. రైల్వే ప్రైవేటైన నిర్మాణంలో వసతి గృహం భవనాన్ని కొంత మేర తొలగించనున్నారు. దాంతో నిధులు వెచ్చించి బాగు చేయలేదు. చేబ్రోలు ఎస్సీ బాలికల వసతి గృహ భవనం శిథిలావస్థకు చేరడంతో.. బాలికోన్నత పాఠశాలలో వసతి ఏర్పాటు చేశారు.

☛ గణపవరం ఎస్సీ బాలికల వసతి గృహం భవనం, భోజనశాల పైకప్పు పెచ్చు లూడుతోంది. వర్షాలొస్తే భవనమంతా ఉరుస్తోంది. గదుల్లోకి నీర్చేస్తోంది.

☛ భీమడోలు మండలం గుండుగొలను ఎస్సీ వసతి గృహ భవనం ఆరేళ్ల కిందట కూలిపోయింది. అక్కడి పిల్లలకు ఉన్నత పాఠశాలలోని రెండు గదులు కేటాయించారు. కనీస వసతులేకపోవడంతో.. సుమారు 65 మంది బాలికలు ఇబ్బంది పడుతున్నారు. పాత భవనం ఆవరణలోని మరుగుదొడ్లను వినియోగిస్తున్నారు. రాత్రివేళ అక్కడికెళ్లేందుకు విద్యార్థినులు భయపడుతున్నారు.

నిధులిచ్చాం.. నిర్మిస్తాం..!

+ వసతి గృహాలకు మంచి రోజులు
+ రూ.89 లక్షలు కేటాయింపు

'కూటమి ప్రభుత్వం అధికారం వచ్చాక.. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, మంచి వసతులు అందుబాటులోకి తెచ్చింది. పిల్లలు ఎక్కడా ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో.. కొత్త భవనాల నిర్మాణం, పాత వాటికి మరమ్మతులు చేసేందుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించింది' అని ఇటీవల శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే ధర్మరాజు అడిగిన ప్రశ్నకు మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి చెప్పిన మాటలివి..

నారాయణపురం(ఉంగుటూరు)- న్యూస్‌టుడే: ఉంగుటూరు నియోజకవర్గంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు మంచి రోజులు రానున్నాయి. మొత్తం 12(మూడు బాలుర, తొమ్మిది బాలికల) వసతి గృహాలున్నాయి. వాటి మరమ్మతులు, నూతన భవన నిర్మాణాలకు ప్రభుత్వం రూ.89 లక్షలు వెచ్చించింది. కైకరంలోని బాలుర, చేబ్రోలు, గుండుగొలను, గణపవరంలోని బాలికల వసతి గృహాలకు కొత్త భవనాలు నిర్మించనున్నారు.

కొంగొత్త ఆశలు.. తాజాగా శాసనసభలో మంత్రి ఇచ్చిన హామీ మేరకు.. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో కొంగొత్త ఆశలు రేకెత్తాయి. శిథిల భవనాల నుంచి విముక్తి కలగనుంది. అపరిశుభ్ర పరిస్థితుల మధ్య నరకం నుంచి బయటపడనున్నారు. త్వరితగతిన భవన నిర్మాణాలు ప్రారంభించి.. పూర్తి చేయించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు (గ్రామీణం):	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ? జాలిపూడి నుంచి బాబుబాగ్ నగర్ వెనక్కెళ్లే రహదారిలో శ్మశానం సమీపంలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రివేళ విష పురుగులు, సర్పాలు తిరుగుతున్నాయి. చీకట్లో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు, పాదచారులు భయపడుతున్నారు. - రామకృష్ణ, స్థానికుడు

✔ సిబ్బందిని పంపి వెంటనే మరమ్మతులు చేయిస్తాం. అవసరమైతే కొత్త దీపాలు వేస్తాం. - వర్మ, పంచాయతీ కార్యదర్శి

దెందులూరు, న్యూస్‌టుడే: ? సోమవరప్పాడు శివారు ఆర్టీసీ కాలనీలో దోమల బెడద ఎక్కువగా ఉంటోంది. రాత్రుళ్లు కంటి మీద కునుకు వేయలేక పోతున్నాం. - సత్యనారాయణ

✔ కాలనీలో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకుంటాం. దోమల నివారణకు మందులు పిచికారీ చేయిస్తాం. గ్రామస్థులకు ఇబ్బందుల్లేకుండా చూస్తాం. - ఆదిలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక చింతనతో మానసికంగా ప్రశాంతంగా జీవించవచ్చని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. స్థానిక మరదని రంగారావు కాలనీలోని సీతారామాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న శివాలయం, నవగ్రహ ఆలయానికి బుధవారం శాస్త్రోక్తంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మరదని రంగారావుతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

హారతి తీసుకుంటున్న ఎమ్మెల్యే చంటి, చిత్రంలో మాజీ మంత్రి రంగారావు

నాగేశ్వరరావు మరణం బాధాకరం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మానవత ప్రతినిధి ఆలపాటి నాగేశ్వరరావు మరణం సమాజానికి తీరని లోటని బాపూజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. నగరంలోని ఆలపాటి ఇంటికెళ్లిన ఆయన.. బాధిత కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించారు. నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గారపాటి మాట్లాడుతూ.. మానవత సంస్థ ద్వారా పెద్దఎత్తున సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారని గుర్తుచేశారు. నాయకులు జడియాల కృష్ణారావు, వేమూరి శ్రీధర్ తదితరులున్నారు.

ఉంగుటూరుకు గుర్తింపు తీసుకొద్దాం

ఉంగుటూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో అత్యధిక జనసేన ఉద్యమ సభ్యత్వాలు నమోదు చేయించి.. రాష్ట్రంలోనే ఉంగుటూరుకు ప్రత్యేక గుర్తింపు తీసుకొద్దామని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పిలుపునిచ్చారు. స్థానిక వివిధ కార్యాలయంలో సభ్యత్వ నమోదు ప్రక్రియపై నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలతో బుధవారం సమావేశమై మాట్లాడారు. ఈ నెల 26 నుంచి ఉద్యమ సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జన సైనికులు, వీర మహిళలు కృషి చేయాలన్నారు. సభ్యత్వ నమోదు విధానం, ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అనంతరం కరపత్రాలు ఆవిష్కరించి ప్రదర్శించారు.

కరపత్రాలు ప్రదర్శిస్తున్న ధర్మరాజు, నాయకులు

సమాజ హితానికే ఉద్యమాలు: సీపీఐ

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: సమాజం హితం, ప్రజల అభ్యున్నతికే సీపీఐ ఉద్యమాలు చేస్తోందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.హరినాథరెడ్డి అన్నారు. స్థానిక స్ఫూర్తి భవన్‌లో సామాజిక మాధ్యమాలపై బుధవారం కార్యశాల నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.కృష్ణచైతన్య అధ్యక్షత వహించారు. హరినాథరెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో సామాజిక మాధ్యమాల పాత్ర కీలకంగా మారిందన్నారు. సామాజిక మాధ్యమాలు కేవలం వినోద సాధనమే కాదని, ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే అస్త్రమన్నారు. సీపీఐ శ్రేణులు ప్రజా సమస్యలు గుర్తించి, వాటి పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. నాయకులు బండి వెంకటేశ్వరరావు, హేమశంకర్, జేవీ రమణరాజు, బాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హరినాథరెడ్డి

ఆశా కార్యకర్తలకు జీతాలు పెంచాలి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఆశా కార్యకర్తలకు పెరిగిన ధరలకనుగుణంగా జీతాలు పెంచాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కె.పోచమ్మ డిమాండ్ చేశారు. స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో సంఘం శిక్షణ శిబిరాలను బుధవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఆశాల సేవలను రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా వినియోగించుకుంటూ.. వారి కష్టాన్ని తగిన ఫలితం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 24 గంటలపాటు ప్రజా ఆరోగ్య సంరక్షణలో తలమునకలై ఉంటారని, వారికి ఒక్క సెలవూ అధికారంగా ఇవ్వడం లేదని వాపోయారు. ఆశాల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.లింగరాజు, ఆశా కార్యకర్తల సంఘం జిల్లా అధ్యక్షురాలు కె.కమల, నాయకురాళ్లు నవ్య, కామేశ్వరి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి పోచమ్మ

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

పవరుపేట(ఏలూరు అర్బన్), న్యూస్‌టుడే: పవరుపేటలోని బడేటి విడిచి కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. ఎమ్మెల్యే బడేటి చంటి ఆధ్వర్యంలో శిబిరం జరిగింది. పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి వైద్యం చేయించుకున్నారు. వారికి వైద్యులు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

డెయిరీలో అధికారుల తనిఖీ

జానంపేట(పెదవేగి), న్యూస్‌టుడే: జానంపేటలోని సంగం డెయిరీపై ఆహార భద్రత అధికారులు బుధవారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా డెయిరీలోని పాల నమూనాలు సేకరించారు. వాటి నాణ్యత పరిశీలనకు ప్రయోగశాలకు పంపారు.

ఆత్మీయత పంచి.. అనురాగం పెంచి!

ఉండవల్లిలోని నివాసంలో మంత్రి నారా లోకేశ్ దెందులూరు, ఏలూరు, ఉంగుటూరు ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, బడేటి చంటి, పత్సమట్ల ధర్మరాజులతో పాటు వారి కుటుంబ సభ్యులకు బుధవారం ఆత్మీయ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఆయా నియోజకవర్గాల్లో నెలకొన్న సమస్యలపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యేలు, వారి కుటుంబీకులకు బహుమతులు అందజేశారు. - ఈనాడు, అమరావతి

కాలువ నిర్మించేనా

ఏలూరు కొత్తబస్టాండ్ సమీపంలో మురుగు కాలువ దెబ్బతింది. ఓవైపు కొంత భాగం నేలమట్టం కావడంతో.. అందులున్న మట్టి, ఇతర వ్యర్థాలు కాలువలో పడిపోతోంది. ఫలితంగా మురుగు ముందుకెళ్లడం లేదు. ఎక్కడికక్కడ పేరుకుపోతుండడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. - న్యూస్‌టుడే, ఏలూరు

స్తంభం నిలిచేనా

పెదపాడు మండలం పాతముప్పర్రు సమీప రహదారి అంచున విద్యుత్తు స్తంభాలు ఒరిగిపోయి కనిపిస్తున్నాయి. ఇక్కడ ఎక్కువగా ఆక్వా చెరువులున్నాయి. చేపలు, రొయ్యల పట్టుబడి నిమిత్తం లారీల్లో కూలీలు ప్రయాణిస్తుంటారు. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని వారు ఆందోళన చెందుతున్నారు. - న్యూస్‌టుడే, పెదపాడు

మురుగు కదిలేనా

పెదవేగి మండలం కొప్పాక రజకుల కాలనీలో డ్రెయిన్లు నిర్మించలేదు. ఫలితంగా ఇళ్లలోని వాడుక నీరంతా సీసీ రోడ్డు అంచుల్లో నిలిచిపోతున్నాయి. ఒక్కోసారి రహదారులపైకి వచ్చేస్తున్నాయి. రోజుల తరబడి తొలగించకపోవడంతో దుర్వాసన వస్తోంది. దోమల బెడద ఎక్కువగా ఉంటోంది. - న్యూస్‌టుడే, కొప్పాక(పెదవేగి)

దారిద్ర్యం తీరేనా

గణపవరం మండలం వెలగపల్లిలో సుమారు పదిహేనేళ్ల కిందట ఏర్పాటైన కాలనీకి సరైన రహదారి వ్యవస్థ లేదు. ఇప్పటికీ అక్కడ మౌలిక వసతులు సమకూర్చలేదు. ఫలితంగా కాలనీకెళ్లే ప్రజలు తీవ్ర ఆసౌకర్యానికి గురవుతున్నారు. సీసీ రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గణపవరం

ప్రమాదం తొలగేనా

నిడమర్రు సచివాలయానికెళ్లే మార్గంలో.. డ్రెయినేజీపై నిర్మించిన కల్వర్టు సిమెంటు దిమ్మెలు దెబ్బతిన్నాయి. రెండు దిమ్మెలు పూర్తిగా విరిగిపోయి ఇనుప చువ్వలు కనిపిస్తున్నాయి. ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. పలువురు గాయపడిన సందర్భాలున్నాయి. - న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం

అపరాల రైతుల్లో ఆందోళన

దెందులూరు, ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: అకాల వర్షంతో మినుము సాగు చేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట చేతికొచ్చే సమయానికి ఏటా ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలతో పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోతున్నారు. ఖరీఫ్‌లో దిగుబడులు తగ్గి నష్టాలు మిగిలాయి. దాన్నుంచి కోలుకుని.. రబీలో పంటలు వేస్తుండగా.. బుధవారం రాత్రి కురిసిన అకాల వర్షం కంటిమీద కునుకులేకుండా చేసింది.

మొత్తం 40,746 ఎకరాలు.. జిల్లా వ్యాప్తంగా రబీలో 40,746 ఎకరాల్లో పెసర, మినుము సాగు చేశారు. పెదపాడు, దెందులూరు, పెదవేగి మండలాల్లో యంత్రాలు, కూలీలతో పంటతీత, నూర్పిళ్లు చేపడుతున్నారు. సుమారు 15 శాతం పంట నేలపై ఉంది. కూలీలతో తీసిన మొక్కలు కుప్పలుగా పొలాల్లో ఉన్నాయి. యంత్రాలతో కోసిన పంట కల్లాల్లో, రహదారులపై ఆరబెట్టారు. అకాల వర్షంతో పంట తడిసిపోవడంతో కలవరం మొదలైంది. ప్రధానంగా మినుము తడిస్తే త్వరగా మొలకలు వచ్చి మొత్తం వస్తుందని ఆందోళన చెందుతున్నారు.

ఒప్పిదికీ విక్రేకుండా.. బుధవారం రాత్రి ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై అకాల వర్షం కురియడంతో.. పంట ఒప్పిడి చేసేందుకు అవకాశం లేకుండా పోయింది. ఎకరాకు రూ.10-15 వేలు వరకు పెట్టుబడి పెట్టామని, ఈ సమయంలో వర్షానికి పంట దెబ్బతింటే కోలుకోలేమని రైతులు వాపోతున్నారు. 'వర్షాలు తగ్గే వరకు పెసర, మినుము పంటతీత, నూర్పిళ్లు చేయొద్దు. పొలాల్లోని పంటను గుట్టగా వేసి పరదాలు కప్పి భద్రంగా ఉంచుకోవాలి' అని జిల్లా వ్యవసాయాధికారి హబీబ్‌బాషా సూచించారు.

ఉన్నా.. లేనట్లే..!

అధ్వాన స్థితిలో బస్‌షెల్టర్లు

☛ పెదపాడు మండలం వసంతవాడలో 2006లో దాత ఆర్థిక సాయంతో నిర్మించిన బస్ షెల్టర్ ఇది. దీని ఆలనాపాలనా చూసేవారు లేకపోవడంతో.. నిరుపయోగంగా మారింది. ప్రస్తుతం అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా తయారైంది.

పెదపాడు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని బస్ షెల్టర్లు నిరుపయోగంగా మారాయి. ప్రయాణికులు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ.. బస్సుల కోసం నిరీక్షించాల్సి వస్తోంది. అప్పట్లో ప్రభుత్వం, దాతలు నిర్మించిన బస్ షెల్టర్లు నిర్వహణ లేక శిథిలావస్థకు చేరి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. కొన్నిచోట్ల పిచ్చిమొక్కలు పెరిగిపోయి.. పరిసరాలు అధ్వానంగా తయారయ్యాయి. ఫలితంగా గ్రామాల్లోని ప్రజలు బస్సులొచ్చే వరకూ బస్ షెల్టర్ల వద్ద నిలబడలేకపోతున్నారు. ఎక్కడ కూర్చోవాలో తెలియక.. ఎటు నుంచి పాములొస్తాయోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి.. దెందులూరు నియోజకవర్గంలో నాలుగు మండలాలున్నాయి. పెదపాడు, పెదవేగి, దెందులూరు, ఏలూరు గ్రామీణ మండలాల్లో కలిపి సుమారు 35కు పైగా బస్ షెల్టర్లు ఉన్నాయి. వాటిలో 20కి పైగా బస్ షెల్టర్లు దెబ్బతిన్నాయి. ఇప్పటికే కొన్ని కూలిపోగా.. మరికొన్ని నేడోరేపో అన్నట్లు తయారయ్యాయి. కొన్నిచోట్ల నిరుపయోగంగా మారిన బస్ షెల్టర్లు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా తయారయ్యాయి. కొందరు అందులో తాగి సీసాలు వదిలేస్తున్నారు. రాత్రివేళ అటు వైపు వెళ్లేందుకు మహిళలు, యువతులు భయపడుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి వినియోగంలోకి తేవాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు. 'మండలంలో బస్ షెల్టర్లు ఎన్ని ఉన్నాయో పంచాయతీ కార్యదర్శుల నుంచి వివరాలు సేకరిస్తా. పంచాయతీ నిధులు సేకరించి వాటిని బాగు చేయించేందుకు చర్యలు తీసుకుంటాం' అని ఎంపీడీవో అమీఉజమా తెలిపారు.

దుర్వినియోగమైన నిధుల జమకు ఆదేశం

ఉంగుటూరు, న్యూస్‌టుడే: కాగుపాడు పంచాయతీలో దుర్వినియోగమైన నిధులు 15 రోజుల్లోపు జమ చేయాలని సర్పంచి కడియాల సుధీష్, ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను డీపీవో అనురాధ ఆదేశించారు. లేని పక్షంలో రెవెన్యూ రికవరీ చట్టం కింద తహసీల్దారు ద్వారా మొత్తాన్ని వసూలు చేయాల్సి వస్తుందని బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పంచాయతీ నిధులు దుర్వినియోగంపై వార్డు సభ్యుడు పంకిని మాధవరావు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై నుజువీడు డీఎల్‌పీవో విచారణ చేపట్టారు. ఆమె నివేదిక మేరకు సర్పంచి రూ.7,77,122, కార్యదర్శులు వి.శ్రీదేవి, రూ.6,95,108, జి.బాలకృష్ణ రూ.1,42,014 పంచాయతీ నిధులకు లెక్క చూపాలని గతంలో డీపీవో తాఖీదులిచ్చారు. దీనిపై సుధీష్ వివరణ ఇచ్చారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి తనకు నివేదిక ఇవ్వాలని జంగారెడ్డిగూడెం డీఎల్‌పీవోని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. నిధులు దుర్వినియోగానికి పాల్పడటం వాస్తవమేనని తేలడంతో.. సర్పంచి గతేడాది మార్చిలో సస్పెన్షన్‌కు గురయ్యారు. చెక్ పవర్ రద్దు చేశారు. ఇద్దరు పంచాయతీ కార్యదర్శుల్లో శ్రీదేవి మరణించగా జి.బాలకృష్ణ పెంటపాడు పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్నారు.

అదుపు తప్పిన ద్విచక్ర వాహనం

పినుమంట్ర, న్యూస్‌టుడే: మార్టేరు- అత్తిలి రహదారిలో నత్తారామేశ్వరం వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గణపవరం మండలం ముగ్గళ్ల గ్రామానికి చెందిన పి.ఈశ్వరి భర్తతో కలిసి ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా రహదారి ఉన్న గుంత కారణంగా అదుపుతప్పి కింద పడిపోయారు. ఈ ఘటనలో ఈశ్వరి తలకు తీవ్ర గాయమైంది. 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ఆమె ప్రథమ చికిత్స చేశారు. అనంతరం ఆమెను కుటుంబ సభ్యులు తణుకులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రాంతంలో ఉన్న గుంత కారణంగా ఇటీవల మూడు ప్రమాదాలు జరిగినట్లు పలువురు గాయాలపాలయ్యారని స్థానికులు చెబుతున్నారు.

నల్లకన్ను మృతి తీరనిలోటు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: సీపీఐ సీనియర్ నేత, తమిళనాడు కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత ఆర్.నల్లకన్ను మృతి వామపక్షాలకు తీరని లోటని పలువురు వక్తలు పేర్కొన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం నల్లకన్ను చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నల్లకన్ను మూడు దశాబ్దాలకు పైగా పార్టీ కార్యదర్శిగా, ఆ తర్వాత సాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేశారన్నారు. సీపీఐ తమిళనాడు రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ సమితి సభ్యుడిగా, జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్‌గా సేవలందించారని కొనియాడారు. నాయకులు కృష్ణచైతన్య, హరినాథరెడ్డి, బండి వెంకటేశ్వరరావు, బాలుసు, కిశోర్, శివకుమార్, నాగరాజు పాల్గొన్నారు.

చిత్రపటం వద్ద నివాళులు చేస్తున్న నాయకులు

పల్లాలమ్మ ఆలయ వార్షికోత్సవం

రాచూరు(ఉంగుటూరు), న్యూస్‌టుడే: రాచూరు పల్లాలమ్మ ఆలయ వార్షికోత్సవం బుధవారం రెండో రోజుకు చేరింది. ఆలయంలో మహాలింగార్చన, సూర్యనమస్కారాలు, రుద్ర హోమం, సామూహిక కుంకుమార్చన తదితర పూజలు చేశారు. అమ్మవారిని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏర్పాట్లను ఆలయ నిర్వాహకుడు మంద శ్రీనివాసరెడ్డి పర్యవేక్షించారు.

గంగానమ్మ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన.. భీమడోలు: ఎం.ఎం.పురంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో రుక్మిణీ, రాధ, సత్యభామ సమేత పాండురంగస్వామి విగ్రహ ప్రతిష్ఠ బుధవారం నేత్రపర్వంగా సాగింది. ఆలయ కమిటీ అధ్యక్షుడు గనిశెట్టి పాండురంగారావు, విజయలక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో.. స్వామి, అమ్మవార్ల తలోపాలు క్షేత్ర పాలక, ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించారు. అనంతరం కల్యాణోత్సవం, పూర్ణాహుతి చేపట్టారు. సర్పంచులు దాయం సుజాత, నాగ గౌతమి, పవన్‌కుమార్, శ్రీనివాస్, హరీశ్ పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభం పునఃప్రతిష్ఠ

గణపవరం, న్యూస్‌టుడే: సరిపల్లెలో పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం నూతన ధ్వజస్తంభం పునఃప్రతిష్ఠ చేపట్టారు. శివనామ స్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు స్వామివారిని దర్శించుకున్నారు.

కన్నెర్లంగా ఏకాంత సేవ.. ఏలూరు ఆధ్యాత్మికం: తూర్పు వీధిలోని రుక్మిణీ సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో.. బుధవారం ఉదయం స్వామివారికి క్షీరాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

గంగానమ్మ అమ్మవారికి విశేష అలంకరణ.. ఏలూరు ఆధ్యాత్మికం: సత్రంపాడు లక్ష్మీగణపతి ఆలయంలో బుధవారం గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పుష్పాలు, వలలతో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న మహిళలు

మద్యం బార్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఆందోళన

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: తమ ప్రాంతంలో మద్యం బార్‌ను ఏర్పాటు చేయొద్దని 11, 12, 13, 15 డివిజన్లకు చెందిన మహిళలు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు బుధవారం పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. కైకలూరు బైపాస్‌పై సుమారు గంటకు పైగా బైఠాయించడంతో.. భారీగా వాహనాలు నిలిచిపోయాయి. వారు మాట్లాడుతూ.. తమ ప్రాంతంలో ఇప్పటికే మద్యం దుకాణాల కారణంగా ఇప్పటికే గొడవలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా మద్యం బార్ ఏర్పాటు చేస్తే మద్యపానం మరింత పెరిగి ప్రమాదముందన్నారు. మద్యం బార్‌ను ఏర్పాటును విరమించుకునే వరకూ ఆందోళన చేపడతామని వారు స్పష్టం చేశారు.

అమృతమూర్తికి అశ్రునివాళి

చెరగని చిరునవ్వుతో అందరినీ ఆప్యాయంగా పలకరించే మహోన్నత వ్యక్తి మానవ సేవే మాధవసేవగా నిరంతరం తపించిన

శ్రీ ఆలపాటి నాగేశ్వరరావు గారు

ఆకాల మరణానికి చింతిస్తూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం.

ఆలపాటి నాగేశ్వరరావు గారు

J & J కరుణోదయ మానసిక వికలాంగుల విద్యాలయము & సిబ్బంది, వంగూరు, ఏలూరు

ప్రత్యేక అలంకరణలో గద్దె రాజులు

అమ్మవార్ల జాతర ప్రారంభం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: కామవరం సమీపాన ఉన్న దుర్గమ్మ, గుబ్బలమంగమ్మ, నాగదుర్గాదేవి, గద్దె రాజుల ఆలయం వద్ద జాతర బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ పీఠాధిపతి వర్స పుల్లారావు ఆధ్వర్యంలో అమ్మవార్లు, గద్దె రాజులను విశేషంగా అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద గిరిజనుల సంప్రదాయ ప్రదర్శనలు అలరించాయి.

పూజలు చేస్తున్న వెంకటేశ్వరరావు దంపతులు

రామాలయంలో ప్రత్యేక పూజలు

టి.నరసాపురం: న్యూస్‌టుడే: వీరభద్రవరంలో పునర్నిర్మించిన రామాలయం వద్ద బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం ప్రతిష్ఠించబోయే సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి విగ్రహాలను తెదేపా రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు దంపతులు అందజేశారు.

దుర్వినియోగ నిధుల జమకు ఆదేశం

ఉంగుటూరు, న్యూస్‌టుడే: కాగుపాడు పంచాయతీలో దుర్వినియోగమైన నిధులను 15 రోజుల్లోపు జమ చేయాలని సర్పంచి కడియాల సుదేష్ణ, ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను డీపీవో అనురాధ ఆదేశించారు. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పంచాయతీ నిధులు దుర్వినియోగంపై వార్డు సభ్యుడు మదమంచి వరప్రసాద్ ఇటీవల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై నూజివీడు డీఎల్‌పీవో విచారణ చేపట్టారు. ఆమె నివేదిక మేరకు సర్పంచి రూ.7,77,122, కార్యదర్శులు వి.శ్రీదేవి, రూ.6,35,108, జి.బాలకృష్ణ రూ.1,42,014 పంచాయతీ నిధులకు లెక్క చూపాలని గతంలో డీపీవో తాఖీదులిచ్చారు. దీనిపై సుదేష్ణ వివరణ ఇచ్చారు. త్రిసభ్య కమిటీ పరిశీలించి తనకు నివేదిక ఇవ్వాలని జంగారెడ్డిగూడెం డీఎల్‌పీవోను కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. నిధులు దుర్వినియోగానికి పాల్పడటం వాస్తవమేనని తేలడంతో.. సర్పంచి గతేడాది మూణ్నెల్లు సస్పెన్షన్‌కు గురయ్యారు. చెక్ పవర్ సైతం రద్దయింది. ఇద్దరు పంచాయతీ కార్యదర్శుల్లో శ్రీదేవి మరణించగా జి.బాలకృష్ణ పెంటపాడు పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్నారు.

గోడపత్రాల ఆవిష్కరణ

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈ.భూషణం అన్నారు. విజయవాడలో జరిగే ధర్నా కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రాలను జంగారెడ్డిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

చింతలపూడి

•చింతలపూడి • పోలవరం

జడ్పీ ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న బాబ్జి

స్కౌట్స్ అండ్ గైడ్స్‌తో సేవాగుణం పెరుగుతుంది

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో సేవాగుణం, సమాజంపై బాధ్యత పెరుగుతుందని జడ్పీటీసీ సభ్యులు పోల్నాటి బాబ్జి అన్నారు. జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ తృతీయ సోపాన్ పరీక్షా శిబిరం రెండో రోజులో భాగంగా బుధవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని తిన్నారు.

విధి వంచితులు.. నిస్సహాయులు!

టి.నరసాపురం మండలం కొరివిగూడెం వాసి జోనబోయిన వెంకటేశ్వరరావుకు కూలి పనులే జీవనాధారం. నాలుగేళ్ల కిందట ఒక రైతు పొలంలో టేకు చెట్టెక్కి కొమ్మలు కొడుతుండగా ఆ పక్కనే ఉన్న విద్యుత్తు తీగలు తగిలి విద్యుదాఘాతానికి గురై కిందపడిపోయాడు. కాళ్లు, చేతులు పనిచేయక మంచానికే పరిమితం అయ్యాడు. వైద్యులు అంగవైకల్యం 59 శాతమేనని పేర్కొనడంతో పింఛను రూ.6వేలు మాత్రమే అందుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. అతడి కుటుంబం నూరు శాతం వైకల్యం ఉన్న దివ్యాంగులకు ఇచ్చే రూ.15 వేలు ఇప్పించాలని కోరుతున్నారు.

మంచానికే పరిమితం..కుటుంబపోషణ భారం!

కొయ్యలగూడెం గ్రామీణ, జంగారెడ్డిగూడెం గ్రామీణ, టి.నరసాపురం, న్యూస్‌టుడే: కూలీ పనులే జీవనాధారంగా.. ఉన్నంతలో హాయిగా సాగే కుటుంబాలు విధి చిన్నచూపు చూడటంతో తల్లక్రిందులవుతున్నాయి. పనులకు వెళ్లే అవకాశం లేక ఆదాయం రాక కుటుంబపోషణ భారంగా మారడంతోపాటు వైద్య ఖర్చులకు సైతం దిక్కులు చూస్తున్నది కొందరైతే.. పుట్టుకతోనే వైకల్యంతో బాధపడుతున్న విధి వంచితులు మరి కొందరు.. ఇలా జిల్లాలో అధిక సంఖ్యలో బాధితులు ప్రభుత్వం ఇచ్చే పింఛను కోసం కలెక్టరు కార్యాలయాన్ని, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాలకు వెల్లువెత్తుతున్నారు. దరఖాస్తు చేసి నెలలు గడిచిపోతుంటే నేడో రేపో ప్రభుత్వం ఆదుకుంటుందని ఆశతో ఉన్నారు.

☛ కూలీ పనులు చేస్తూ కుటుంబపోషణ చేసే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుడు కంచుమర్తి శ్రీనివాస్ మూడేళ్ల కిందట రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయి మంచానికే పరిమితమై దుర్భరజీవనం గడుపుతున్నాడు. దివ్యాంగుల పింఛను మంజూరు కోసం ఎదురు చూస్తున్నాడు.

☛ జంగారెడ్డిగూడెం డాంగేనగర్‌లో కూలి పనులు చేస్తూ జీవించే సిద్ధాని సుబ్బారావు మూడు నెలల కిందట ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కొయ్యలగూడెం సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. అతడి కుడి కాలు తొలగించాల్సి వచ్చింది. దీంతో మంచానికే పరిమితం కావడంతో కుటుంబపోషణ భారంగా మారింది. పింఛను సొమ్ము కోసం ఎదురుచూస్తున్నాడు.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..

జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

టి.నరసాపురం: న్యూస్‌టుడే: ? గ్రామంలోని బంధంచర్ల వైపు వెళ్లే రహదారిపై మురుగునీరు ప్రవహిస్తోంది. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. **- మేము సైతం మిత్ర బృందం, టి.నరసాపురం**

✔ ఆర్అండ్‌బీ రహదారి కావడంతో అక్కడ చప్టా కట్టాలని వారికి నివేదించాం. అక్కడ మురుగు నీరు రహదారిపైకి రాకుండా చర్యలు చేపడతాం. **- సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శి, టి.నరసాపురం**

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ? చింతలపూడిలో ప్రధాన రహదారుల వెంబడి ఉన్న చిరు దుకాణాలతో ఇబ్బంది పడుతున్నాం. **- కృష్ణ, సీపీఐ నాయకులు**

✔ రహదారులకు ఆనుకుని ఉన్న చిరు వ్యాపారులకు అవగాహన కల్పిస్తాం. ఇబ్బంది లేకుండా చేస్తాం. **- సతీశ్‌కుమార్, ఎస్సై**

తహసీల్దారుపై చర్యలు తీసుకోవాలంటూ నిరసన

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం తహసీల్దారు చలపతిరావు తమను తీవ్ర వేధింపులకు గురి చేస్తున్నారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండలంలో పని చేస్తున్న వీఆర్వోలు స్థానిక తహసీల్దారు కార్యాలయం ముందు బుధవారం నిరసన తెలిపారు. ఆయన్ను విధుల నుంచి తప్పించాలని కోరుతూ పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళా వీఆర్వోలు మాట్లాడారు. ఆయన తీరుపై కలెక్టర్, ఉన్నతాధికారులు, పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

సినీనటుడు గోకరాజు రమణ సందడి

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ప్రముఖ సినీనటుడు గోకరాజు రమణ జంగారెడ్డిగూడెంలో బుధవారం సందడి చేశారు. పట్టణంలోని తన స్నేహితుడు కాళహస్తి నిరంజన్‌కుమార్ ఇంట వివాహ వేడుకకు హాజరైనట్లు ఆయన తెలిపారు. చాలా సంవత్సరాల తరువాత తన స్నేహితుని కలవడం ఆనందంగా ఉందని రమణ తెలిపారు. 2021 నుంచి దాదాపు 75 చిత్రాలలో వివిధ పాత్రలు చేశానని ఆయన వివరించారు. పట్టణ ప్రముఖులు పలువురు రమణను సన్మానించారు.

స్నేహితుడి కుటుంబసభ్యులతో...

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు

చట్టాలపై అవగాహన అవసరం: ఏఎస్పీ

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఏఎస్పీ సుస్మిత అన్నారు. జంగారెడ్డిగూడెంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు శక్తి బృందం ఆధ్వర్యంలో 'బాలికల ఆత్మరక్షణ'పై ప్రత్యేక అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడారు. పట్టణానికి చెందిన కుంగ్‌ఫూ శిక్షకుడు సురేష్‌తో ఆత్మరక్షణ విద్యలో మెళకువలపై బాలికలకు ప్రదర్శన ఇచ్చారు.

108 మహిళలతో సువాసిని పూజ

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణంలోని ఆర్యవైశ్య ప్రముఖులు మహంకాళి రామ్మోహనరావు, భానుమతి దంపతుల ఆధ్వర్యంలో బుధవారం 108 మహిళలతో సువాసిని పూజ నిర్వహించారు. స్థానిక వాసవీ ఏజెన్సీస్ నూతన భవనం వద్ద నిర్వహించిన ఈ పూజలో నవదుర్గలు, అష్టలక్ష్ములు, బాలకృష్ణుల విశిష్టతను పలువురు వివరించారు. అనంతరం అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ఆయిల్‌పామ్ రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని పెదవేగి ఆయిల్‌పామ్ రీసెర్చ్ సెంటర్ శాస్త్రవేత్త సుబ్బన్న తెలిపారు. చింతలపూడి మండలం యర్రగుంటపల్లిలో ఆయిల్‌పామ్ రైతులకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్‌పామ్‌లో తగిన సమయంలో ఎరువులు వాడాలన్నారు. అంతరపంటగా కోకోను సాగు చేస్తే లాభాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఉద్యానశాఖ ఏడీ సంతోష్, హెచ్‌వో షాఫియా, గోద్రెజ్ ఆయిల్‌పామ్ కర్మాగార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి తహసీల్దార్‌గా వెంకటేశ్వరరావు

వేలేరుపాడు(జీలుగుమిల్లి), న్యూస్‌టుడే: జీలుగుమిల్లి తహసీల్దార్‌గా వి.వెంకటేశ్వరరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఇన్‌ఛార్జ్ తహసీల్దార్‌గా పనిచేసిన జి.ఉమాభాస్కర్‌ను జంగారెడ్డిగూడెం తహసీల్దార్ కార్యాలయంలో రిపోర్టు చేయాలని కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు.. జంగారెడ్డిగూడెం పౌరసరఫరాల డీటీగా విధులు నిర్వర్తిస్తున్న వెంకటేశ్వరరావుకు ఇక్కడ తహసీల్దార్ బాధ్యతలు అప్పగించారు.

జంగారెడ్డిగూడెంలో పోలీసు కవాతు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: రహదారి నియమ నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణం సాగించాలని ఏఎస్పీ సుస్మిత అన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని రద్దీ ప్రాంతాలు, పట్టణ రహదారులపై పోలీసు సిబ్బందితో ఆమె బుధవారం కవాతు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...పోలీసులు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని చెప్పారు. రోడ్లపై అస్తవ్యస్తంగా నిలుపుదల చేసిన వాహనాలను తీయించి, దుకాణదారులు, ప్రజలకు పలు సూచనలు చేశారు. అనంతరం డ్రోన్ కెమెరాతో పట్టణంలోని పలు ప్రాంతాలను పరిశీలించారు. కార్యక్రమంలో సీఐ ఎంవీ సుభాష్, ఎస్సై వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

గంగానమ్మ గుడి వద్ద సిబ్బందికి సూచనలు చేస్తున్న సుస్మిత

పీజీ సెంటర్‌లో క్యాంపస్ రిక్రూట్‌మెంట్

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడులోని కృష్ణా యూనివర్సిటీ పీజీ సెంటర్‌లో భాష్యం ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్(గుంటూరు) ఆధ్వర్యంలో బుధవారం క్యాంపస్ రిక్రూట్‌మెంట్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో ఎమ్మెస్సీ అప్లైడ్ మ్యాథమెటిక్స్, ఎమ్మెస్సీ ఫిజిక్స్, ఎమ్మెస్సీ అనలిటికల్ కెమిస్ట్రీ, ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఎమ్మెస్సీ బయో కెమిస్ట్రీ విద్యార్థులు హాజరయ్యారు. వీరికి రాతపరీక్ష, ఇంటర్వ్యూలు నిర్వహించారు.

అయిదేళ్లుగా.. ఎక్కడి పనులు అక్కడే..!

అసంపూర్తిగా మహిళా సమాఖ్య భవనాలు

టి.నరసాపురం, న్యూస్‌టుడే: గ్రామాల్లో మహిళా స్వయం సహాయక సంఘాల కార్యకలాపాల కోసం తెదేపా ప్రభుత్వ హయాంలో నిర్మాణం ప్రారంభించిన మహిళా సమాఖ్య భవనాలు పునాదులకే పరిమితం అయ్యాయి. ఒకటి రెండు చోట్ల నిర్మాణం పూర్తయినా, వాటిని నేటికీ వారికి అప్పగించలేదు. దీంతో వారి కార్యకలాపాలను ప్రైవేటు స్థలాల్లో ఇబ్బందికర పరిస్థితుల్లో నిర్వహిస్తున్నారు.

టి.నరసాపురం మండలంలో 15 పంచాయతీలకు 2018లో మహిళా సమాఖ్య భవనాలు మంజూరయ్యాయి. ఒక్కో నిర్మాణాన్ని సుమారు రూ.12లక్షలతో ప్రారంభించారు. రాజుపోతేపల్లి, అప్పలరాజుగూడెం మినహా మిగిలిన అన్ని గ్రామాల్లో పునాది, మధ్యస్థ దశలో నిలిచిపోయాయి. 2019 తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం వాటిని పట్టించుకోకపోవడంతో ఆ పనులు అంతటితోనే నిలిచిపోయాయి.

మక్కినవారిగూడెంలో శ్లాబ్ స్థాయిలో నిలిచిన నిర్మాణం

1,436 గ్రూపులు.. మండలంలో మొత్తం 1,436 మహిళా సంఘాల్లో 14,436 మంది సభ్యులుగా ఉన్నారు. ఒక్కో గ్రామంలో 10 నుంచి 150 మంది వరకు సంఘాల ద్వారా తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. అయితే వారి కార్యకలాపాలకు సొంత భవనాలు లేక గత 25ఏళ్లుగా ఇబ్బంది పడుతూనే ఉన్నారు.

అందుబాటులోకి రాక.. రాజుపోతేపల్లి, అప్పలరాజుగూడెంలో నిర్మించిన మహిళా సమాఖ్య భవనాలు కూడా మహిళా సంఘాలకు అందుబాటులోకి రాలేదు. రాజుపోతేపల్లిలో భవనాన్ని రైతు సేవా కేంద్రానికి, అప్పలరాజుగూడెంలో భవనాన్ని సచివాలయానికి వినియోగిస్తుండటంతో వెలుగు మహిళల ఆశలపై నీరు చల్లినట్లైంది.

☛ గతంలోనే ఈ భవన నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. అనంతరం వాటికి నిధులు లేక, పనులు నిలిచిపోయాయి. నిధులు మంజూరైతే పనులు పూర్తి చేస్తాం. **- సంపత్‌కుమారి, పంచాయతీరాజ్ ఏఈ, టి.నరసాపురం**

బుధవారం.. చక్రబంధం!

కొయ్యలగూడెం: కన్నాపురం కూడలిలో ఇలా..

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: బుధవారం వచ్చిందంటే కొయ్యలగూడెం వినాయకుడి గుడి కూడలి నుంచి కన్నాపురం రహదారిలో సురక్ష ఆసుపత్రి వరకు వాహనాల రద్దీతో రహదారి కిటకిటలాడుతుంది. అదే దారిలో వారపు సంత నిర్వహించడంతో పరిసర గ్రామాల ప్రజలతోపాటు సరకుల రవాణా వాహనాలు, భారీ వాహనాల రాకపోకలు కూడా ఎక్కువగానే ఉంటాయి. ముఖ్యంగా కూడలి నుంచి గ్రంథాలయం వరకు రహదారి కనీసం తప్పుకొనే వీలు లేక పాదచారులు, ద్విచక్ర వాహనచోదకులు సతమతం అవుతున్నారు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి వచ్చే సమయాల్లో విద్యార్థుల ఇబ్బందులు ఇన్నీఅన్నీ కావు. దీనికితోడు దుకాణాల ముందు ఆక్రమణలు, వాహనాలను నిలిపి ఉంచడం, రోడ్డుపైనే తోపుడు బండ్ల వ్యాపారం రద్దీకి మరో కారణం. రహదారి ఆక్రమణలను తొలగించి పరిస్థితిని చక్రబంధం నుంచి తప్పించాలని స్థానికులు కోరుతున్నారు.

ఆయనొస్తేనే.. పనులు చేస్తారా?

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ఆరిపాటిదిబ్బలు, యర్రంపేట రహదారిలో పెద్ద చెరువు కల్వర్టు దగ్గర అప్రోచ్ రహదారి రాళ్లు తేలి అధ్వానంగా తయారైంది. నవంబరు ముందు వరకు గుంతలతో మరింత దారుణంగా ఉన్న అప్రోచ్‌ను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యటన అదే మార్గంలో ఉండటంతో హడావుడిగా మరమ్మతులు చేసి మమ అనిపించారు. అప్రోచ్‌తోపాటు చెరువు గట్టు రహదారి పొడవునా గుంతలను మట్టితో పూడ్చారు. ఆ తర్వాత రెండు నెలలకే ఆ పనులు తేలిపోయాయి. తమ అవస్థలు పునరావృతం కావడంతో ఉప ముఖ్యమంత్రి మళ్లీ వస్తేనే పనులు చక్కబడతాయని వాహనచోదకులు వ్యంగ్యాస్త్రాలను విసురుతున్నారు. దీనిపై పంచాయతీరాజ్ ఏఈ సురేశ్ మాట్లాడుతూ అభివృద్ధి పనులకు రూ.20లక్షల అంచనాతో ప్రతిపాదనలు పంపించామని చెప్పారు.

రాళ్లు తేలిన అప్రోచ్ రహదారి

'మద్యం తాగి వాహనం నడిపితే ఊరుకోం'

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై నవీన్ కుమార్ అన్నారు. ఇటీవల డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ఓ వ్యక్తికి కోర్టులో రూ.10 వేల జరిమానా విధించారని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

బాలిక వైద్యానికి ఆర్థిక సహాయం

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: దిప్పకాయలపాడుకు చెందిన బాలిక బండి జ్ఞాన ఐశ్వర్య నాగదేవి గుండె వైద్యానికి రేపల్లెవాడ మేధా పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు సిబ్బంది రూ.30వేలు ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు.

చిన్నారికి.. **కుక్కునూరు, న్యూస్‌టుడే:** అరుదైన వ్యాధితో పోరాడుతున్న చిన్నారి పునర్విక ప్రాణాలు కాపాడేందుకు స్థానిక శ్లోక్ పాఠశాల విద్యార్థులు ఆర్థిక సాయాన్ని అందించారు. చేయిచేయి కలిపి రూ.12 వేలు కూడబెట్టి చిన్నారి తండ్రి బ్యాంకు ఖాతాకు పంపారు.

అయిదంచెల సాగుతో ఏటీఎం

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: 20 సెంట్ల స్థలంలో అయిదంచెల విధానాన్ని అనుసరించి ప్రకృతి సాగు చేయడం ద్వారా నిరంతరం ఆదాయం (ఏటీయం- ఎనీటైంమనీ) పొందడాన్ని రైతుసాధికార సంస్థ రాష్ట్ర ప్రాజెక్టు మేనేజరు మన్మోహన్ అభినందించారు. ప్రకృతి వనరుల ఉత్పత్తుల కేంద్రాల(బీఆర్‌సీ) నిర్వాహకులకు బయ్యనగూడెం గోశాలలో జరుగుతున్న శిక్షణలో రామానుజపురంలో ఏటీఎం సాగు విధానాన్ని శిక్షకులకు బుధవారం ప్రత్యక్షంగా వివరించారు. గోశాల నిర్వాహకుడు సుంకర సత్తిరాజు, ఆరు జిల్లాల నుంచి పలువురు శిక్షకులు పాల్గొన్నారు.

చేప పిల్లల పెంపకంతో జీవనోపాధి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: జలాశయాల్లో చేప పిల్లల పెంపకం ద్వారా మన్యం గ్రామాల్లోని గిరిజనులు జీవనోపాధిని పొందేందుకు కూటమి ప్రభుత్వం మరింత తోడ్పాటును అందిస్తుందని ఏఎంసీ వైస్ ఛైర్మన్ కొండేపాటి రామకృష్ణ తెలిపారు. అలివేరు వద్ద గుబ్బలమంగమ్మ జల్లేరు, చింతలగూడెం సమీపాన పోగొండ జలాశయాల్లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఎంపీపీ తెల్లం రమణ, సర్పంచులు కారం లక్ష్మి, మాల్చి వెంకన్నబాబు, భాజపా గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి వంకా కాంచనమాల, జిల్లా మత్స్యశాఖ అధికారి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జలాశయంలో చేపపిల్లలను విడుదల చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

అధ్వానంగా రహదారి

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలంలోని తూర్పు యడవల్లి నుంచి సీహెచ్ పోతేపల్లి వెళ్లే దారి అధ్వానంగా మారింది. ఈ మార్గంలో ఉన్న ఆయిల్ ఫామ్ కర్మాగారానికి భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. దీంతో పెద్ద పెద్ద గోతులు పడి ప్రమాదాలకు స్వాగతం పలుకుతుంది. ఈ రోడ్డులో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితిపై పంచాయతీరాజ్ శాఖ ఏఈ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రోడ్డు అభివృద్ధికి అంచనాలు తయారు చేసి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. నిధులు మంజూరు కాగానే రోడ్డును అభివృద్ధి చేస్తామన్నారు.

రోడ్డు ప్రమాదంపై కేసు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంపై జంగారెడ్డిగూడెం పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. వారి కథనం మేరకు... జంగారెడ్డిగూడెం పట్టణం లోకేశ్‌నగర్‌కు చెందిన కురెళ్ల రవికుమార్ ఈ నెల 22న ద్విచక్రవాహనంపై స్థానిక హైవేపై గల కిరాణా దుకాణానికి వెళ్లాడు. అదే సమయంలో రాజీవ్ నగర్‌కు చెందిన బలపర్తి మంగరాజు ద్విచక్రవాహనంపై కొయ్యలగూడెం వైపు వెళ్తూ రవికుమార్‌ను బలంగా ఢీకొట్టాడు. దీంతో రవికుమార్‌కు తీవ్రగాయాలు కావడంతో స్థానికులు పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

జూద శిబిరంపై దాడి

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: బర్కెట్‌నగర్ శివారులో నిర్వహిస్తున్న జూద శిబిరంపై దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై వి.చంద్రశేఖర్ బుధవారం తెలిపారు. వారి వద్ద నుంచి రూ.తొమ్మిది వేలు స్వాధీనం చేసుకున్నామన్నారు.

చీకటి మాటున మట్టి రవాణా

రాత్రి వేళల్లో చెరువులు, కొండలను కొల్లగొడుతున్న వైనం

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి మండలంలో అక్రమ మట్టి తవ్వకాలపై అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో మట్టి మాఫియా ఇష్టారాజ్యంగా రెచ్చిపోతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భూములనే తేడా లేకుండా.. ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వి విక్రయిస్తూ.. కాసులు దండుకుంటున్నారు. మైనింగ్, రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా ఉండటంతో మండలంలోని కాలువ గట్లు, కొండలు, గుట్టలు, చెరువుల్లో పెద్ద పెద్ద యంత్రాల సాయంతో మట్టి తవ్వి తరలిస్తున్నారు. ఫాతిమాపురం, యర్రగుంటపల్లి సమీపంలోని ఎత్తిపోతల పథకం కాలువ గట్టును రాత్రి వేళల్లో యంత్రాలతో తవ్వి టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. నిర్మాణంలో ఉన్న నివాసాలు, ప్రైవేటు లేఅవుట్లకు వందలకొద్దీ టిప్పర్లు తరలిస్తున్నా.. అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. మట్టి తరలించే వాహనాలు పగలు, రాత్రి తేడా లేకుండా ప్రధాన రహదారులపై వేగంగా పరుగులు తీస్తుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

చింతలపూడిలో మట్టి తరలిస్తున్న ట్రాక్టర్

చర్యలు తీసుకుంటాం.. చింతలపూడి ఎత్తిపోతల పథకం కాలువ గట్టు మట్టిని అనుమతులు లేకుండా తవ్వకాలు జరిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.
- ఫణీంద్ర, ఏఈఈ, చింతలపూడి ఎత్తిపోతల పథకం కాలువ

ప్రజారోగ్యాన్ని నమిలేస్తూ..

చాపకింద నీరులా విస్తరిస్తున్న గుట్కా వ్యాపారం

జంగారెడ్డిగూడెం పట్టణం, వేలేరుపాడు గ్రామీణ, కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: మారుమూల పల్లెలు, గిరిజన గ్రామాల్లోనూ గుట్కా, ఖైనీ తదితర నిషేధిత పొగాకు ఉత్పత్తులు చాపకింద నీరులా వ్యాపిస్తున్నాయి. చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల్లో గుట్కా వ్యాపారం జోరందుకుంది. కిళ్లీ దుకాణాలు, కిరాణ షాపులు ఇలా ఎక్కడ పడితే అక్కడ గుట్కా, ఖైనీ ప్యాకెట్లు యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. జంగారెడ్డిగూడెంలోని కొందరు వ్యాపారులు హోల్‌సేల్ ధరలకు వీటిని సరఫరా చేస్తున్నట్లు సమాచారం. అధికారులకు నెలవారీ మామూళ్లు వెళ్తుండటంతో వారు ఆ వైపు చూడటం లేదని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. వేలేరుపాడు మండలంలో గుట్కా, ఖైనీలు దొరకని దుకాణాలు ఉండటం లేదు. పలు కిరాణ దుకాణాల్లోనూ వీటిని విక్రయిస్తున్నారు. కొయ్యలగూడెం, బయ్యనగూడెం, కన్నాపురం గ్రామాల్లో 20కి పైగా దుకాణాల్లో అమ్మకాలు సాగుతున్నాయి.

దేనికైనా రెడీ.. నిషేధిత పొగాకు ఉత్పత్తుల దిగుమతి.. తయారీకి పలువురు వెనుకాడటం లేదు. ఇతర రాష్ట్రాల నుంచి దళారుల ద్వారా వస్తున్న గుట్కా, ఇతర నిషేధిత ప్యాకెట్లను పలువురు వ్యాపారులు భారీ మొత్తంలో దిగుమతి చేసుకుని జంగారెడ్డిగూడెం, ఇతర చిన్న గ్రామాల్లో నివాస సముదాయాలు, గోదాముల్లో నిల్వ చేస్తున్నారని సమాచారం. ఒక్కో ప్యాకెట్‌పై రూ.10 వరకు లాభం ఉండటంతో వీటి అమ్మకాలపై ఆసక్తి చూపుతున్నారు.

చర్యలు తీసుకుంటాం.. 'గుట్కా, ఇతర నిషేధిక పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. తయారీ కేంద్రాలు, నిల్వ ఉంచిన గోదాములు తదితర వాటిపై పోలీసులకు సమాచారం అందించండి. ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నాం' అని పోలవరం డీఎస్పీ తెలిపారు.

వాణిజ్య ఒప్పందంతో అవకాశాలు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఇండో-యూఎస్ వాణిజ్య ఒప్పందంతో పెట్టుబడులకు అవకాశాలు ఏర్పడతాయని ట్రేడ్, ఫైనాన్స్ నిపుణుడు డాక్టర్ యార్లగడ్డ రామకృష్ణ ప్రసాద్ అన్నారు. స్థానిక సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో 'భారత- అమెరికా ద్వైపాక్షిక వాణిజ్యం, అవకాశాలు, సవాళ్లు'పై బుధవారం సదస్సు నిర్వహించారు. రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. తాజా ఒప్పందంతో దేశీయ ఎగుమతులు పెరిగి, విదేశీ పెట్టుబడులు వృద్ధి చెందుతాయన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు మెండుగా ఉంటాయన్నారు. ఔషధాలు, ఐటీ సేవలు, ఇంజినీరింగ్ ఉత్పత్తులు, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ట్రేడ్ రంగాల్లో విస్తృత అవకాశాలుంటాయని పేర్కొన్నారు. సీఆర్ఆర్ విద్యాసంస్థల యాజమాన్య కమిటీ సభ్యుడు కె.హరిరామకృష్ణరాజు, ప్రధానాచార్యుడు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సొసైటీలో ఎరువుల విక్రయాలు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: బయ్యనగూడెం వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో రైతులకు తక్కువ ధరలకే ఎరువుల విక్రయాలు చేపట్టినట్లు సొసైటీ అధ్యక్షుడు మద్దు బాలనాగేశ్వరరావు అన్నారు. సొసైటీ వద్ద ఎరువుల దుకాణాన్ని తెదేపా నాయకుడు పారేపల్లి నరేశ్‌తో కలిసి బుధవారం ఆయన ప్రారంభించారు.

లింకు దస్తావేజులు పోయినవి

నార్ని ప్రసాద్ S/o సుబ్బారావు, యం.నాగులపల్లి, ద్వారకాతిరుమల మండలం అను నాకు గల NTR జిల్లా తిరువూరు డివిజన్, అన్నేరావుపేటలో రి.సర్వే నెం. 8767/2022కు సంబంధించిన లింకు దస్తావేజు నెం. 230/1996ను మా గ్రామం యం.నాగులపల్లి నుండి ద్వారకాతిరుమల వెళ్లుచుండగా మార్గమధ్యలో పడిపోయినవి. కావునా దొరికిన వారు దయచేసి తెలియజేయగలరని మనవి చేస్తూ...

నార్ని ప్రసాద్ S/o సుబ్బారావు
✆ 94411 51399

(c) eenadu

నూజివీడు
• నూజివీడు • కైకలూరు

మూలలంకలో జాతర ప్రారంభం

మూలలంక(కలిదిండి), న్యూస్‌టుడే: మూలలంకలో పెద్దింట్లమ్మ అమ్మవారి ఆలయంలో 57వ వార్షిక మహోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. రాత్రి 7 గంటల నుంచి అమ్మవారి జాతర నిర్వహించారు. ఉప్పుటేరు తీర గ్రామాలతో పాటు బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయం వద్ద నిర్వహించిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. మార్చి 9వ తేదీ వరకు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఛైర్మన్ మామిడిశెట్టి సత్యనారాయణ తెలిపారు.

వరదాయని పెద్దింట్లమ్మ

కైకలూరు, న్యూస్‌టుడే: కొల్లేటికోట పెద్దింట్లమ్మ జాతర మహోత్సవాలు వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. బుధవారం వేకువజాము నుంచి అమ్మవారికి కుంకుమాభిషేకం, ద్రవ్యాభిషేకాలు నిర్వహించి దర్శనం కల్పించారు. ఐ.భీమవరం, భుజబలపట్నం గ్రామాలకు చెందిన గొట్టుముక్కల సత్యనారాయణరాజు, పొత్తూరి వాసురాజు దంపతులు అమ్మవారికి వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ, ఉచిత ప్రసాద వితరణ చేశారు. అర్చకుల ఆధ్వర్యంలో సాయంత్రం పంచహారతుల సేవ కనుల పండువగా నిర్వహించారు. దేవస్థాన ప్రాంగణంలో నిర్వహించిన మురళీ కోలాటం, పూలరంగడు హాస్య నాటిక ఆకట్టుకుంది. దేవస్థాన ఛైర్మన్ జల్లూరి వెంకన్నబాబు, ఈవో కె.శ్రీనివాస్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై రామకృష్ణ

శిరస్త్రాణం భారం కాదు.. ప్రాణానికి రక్ష

చాట్రాయి, న్యూస్‌టుడే: హెల్మెట్‌ను విధిగా ధరించాలని, ఇది భారమని భావిస్తే ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని ఎస్సై రామకృష్ణ వాహనదారులకు సూచించారు. మంకొల్లులో బుధవారం ఆయన వాహనాల తనిఖీలో హెల్మెట్ లేని వాహనదారులతో మాట్లాడారు. ఇకపై హెల్మెట్ ధరిస్తామని చెప్పి వాడని వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

చావలిపాడులో తాగునీటి కష్టాలు

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండలం చావలిపాడులో పైపు మరమ్మతుల పేరుతో నాలుగు రోజులుగా రక్షిత మంచినీటి విడుదలను నిలిపివేశారు. పంచాయతీ అధికారులు కనీసం ముందస్తు సమాచారం ఇవ్వకపోవడంతో గ్రామస్థులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించకపోవడంతో తీవ్ర తాగు నీటితో పాటు వాడుక నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. కనీసం స్నానాలు చేసేందుకు నీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పశువులకు సైతం తాగునీరు లేకపోవడంతో ఆర్వో ప్లాంట్ నుంచి నీటిని కొనుగోలు చేసి అందిస్తున్నట్లు వాపోతున్నారు. పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని, పైపు మరమ్మతులు ఎన్ని రోజులు పడుతుందనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుళాయిల ద్వారా నీటిని విడుదల చేయకపోతే ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని కోరుతున్నారు. ఈ సమస్యను ఎంపీడీవో రమణబాబు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే సమస్య పరిష్కారం చేసి చూస్తామన్నారు.

వృద్ధాలకు నిత్యావసర సరకులిస్తాం..!

గ్రామాల్లో స్వచ్ఛ రథం సేవలు

కైకలూరు, న్యూస్‌టుడే: స్వచ్ఛ గ్రామాల సాధనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తూ ప్రతి నెల మూడో శనివారం పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, ఇతర ప్రదేశాల్లో పరిసరాలను ప్రజలు, ప్రభుత్వ అధికారులు, విద్యార్థులు ఐక్యతతో శుభ్రపరిచేలా కార్యక్రమాలు చేస్తున్నారు. కొందరు గ్రామస్థులు పనికిరాని వస్తువులను ఖాళీ స్థలాల్లో పడేసి పరిసరాలను అపరిశుభ్రం చేస్తున్నారు. దీనిని నివారించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి ప్రతి మండలానికి ఒక స్వచ్ఛ రథాన్ని కేటాయించింది. ఇప్పటికే కైకలూరు నియోజకవర్గంలో ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయి.

ఏ వస్తువు ధర ఎంతంటే

పాత వస్తువులు	కిలో ధర (రూపాయల్లో)
అల్యూమినియం	120
స్టీలు	40
ఇనుము	20
ప్లాస్టిక్ సీసాలు	20
పేపర్లు	15
పుస్తకాలు	10
అట్టపెట్టెలు	10
గాజు సీసాలు	2

వాహనం ప్రారంభించిన ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్

17 రకాల సరకులు..

ప్రజల వద్ద సేకరించిన పాత వస్తువులకు మార్కెట్లో చెల్లుబాటులో ఉన్న ప్రముఖ కంపెనీలకు చెందిన 17 రకాల నిత్యావసర సరకులు అందిస్తున్నారు. ఇందులో 250 గ్రాముల చొప్పున కందిపప్పు, మినపపప్పు, వేరుశనగ పప్పు, గోధుమపిండి, ఉల్లిపాయలు, కొబ్బరి నూనె, సర్ఫ్, ఒంటి, దుస్తుల సబ్బులు, టీ, కాఫీ పొడి, పేస్టు, అగ్గి పెట్టెలు, షాంపూలు, పెన్నులు, పెన్సిళ్లు, టూత్ బ్రష్ తదితర నిత్యావసర సామగ్రి ఇస్తున్నారు.

ఇంటికొచ్చి సేవలు..

స్వచ్ఛరథం సేవలతో ప్రజలకు పనికిరాని వస్తువులను కొనుగోలు చేసి వాటి విలువకు సరిపడా నిత్యావసర సరకులను అందిస్తారు. ఇందుకోసం ఈ రథాలు ప్రతి గ్రామానికి నెలలో రెండు రోజులు ప్రజల ఇంటి వద్దకే వెళ్లి సేవలు అందిస్తున్నాయి. పాత ఇనుము, కాగితాలు, పుస్తకాలు, అట్టపెట్టెలు, ప్లాస్టిక్, గాజు సీసాలు, స్టీలు అల్యూమినియం వస్తువులను కిలోల లెక్కన కొనుగోలు చేస్తున్నారు. ఎక్కడా ధరల్లో వ్యత్యాసం రాకుండా ప్రభుత్వమే వస్తువులకు నిర్ణీత ధరను నిర్ణయించడం విశేషం.

శుభ్రతతోనే ఆరోగ్యం

గ్రామాలను స్వచ్ఛంగా మార్చేందుకు అందరి సహకారం అవసరం. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం బాగుంటుంది. స్వచ్ఛ రథం సేవలను గ్రామీణులు సద్వినియోగం చేసుకోవాలి. ప్లాస్టిక్ వస్తువులను ఇష్టానుసారంగా పడేయకుండా స్వచ్ఛ రథాలకు అందించి నిత్యావసర సరకులు పొందొచ్చు - **రాజాబాబు, ఎంపీడీవో, కైకలూరు**

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు	:80085 74698	ఆగిరిపల్లి:	9121229090
ముసునూరు	:93983 81268	చాట్రాయి:	8008574700
కైకలూరు	:73060 88555	మండవల్లి:	8106099008
కలిదిండి	:90594 84862	ముదినేపల్లి:	8008574693

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు వెలమపేట కాలనీలో డ్రెయినేజీ మురుగు నీరు ముందుకు సాగక తీవ్ర దుర్గంధం వస్తుండటంతో స్థానికులు అవస్థ పడుతున్నారు. దీనిపై స్థానికుడు రత్నరాజు 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీరంగం దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన డ్రెయినేజీ పూడిక తీయించి సమస్యను పరిష్కరించారు.

ఆలయాభివృద్ధికి రూ.4 లక్షల విరాళం

ఆలయ కమిటీ సభ్యులకు చెక్కు అందిస్తున్న ట్రస్టు సభ్యులు

కలిదిండి, న్యూస్‌టుడే: కొరుకొల్లులోని నాగేశ్వరీ దేవి ఆలయాభివృద్ధికి ప్రవాసాంధ్రులు వర్రే వెంకట సత్యనారాయణ, నీరజ దంపతులు రూ.4,05,135 విరాళం ప్రకటించారు. వర్రే జగన్నాథం ఛారిటబుల్ ట్రస్టు ద్వారా అధ్యక్షుడు చీకటి లక్ష్మణరావు - సరళ దంపతులు, కార్యదర్శి చన్నంశెట్టి కృష్ణ చేతుల మీదుగా తొలి విడతగా రూ.లక్ష చెక్కును ఆలయ ఛైర్మన్ మామిడిశెట్టి నాగమునికి బుధవారం అందించారు. ఆలయంలో 50 దేవతా విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు ఈ విరాళం అందిస్తున్నట్లు కృష్ణ తెలిపారు. ప్రముఖ శిల్పి సూరి శివకుమార్ విగ్రహాలు తయారు చేస్తున్నట్లు ఆలయ ఛైర్మన్ నాగముని తెలిపారు. దాతలకు కృతజ్ఞతలు చెప్పారు. గ్రామ పెద్దలు చన్నంశెట్టి సత్యనారాయణ, వట్టూరి రాజారావు పాల్గొన్నారు.

మూడు గ్రామాల ప్రజల కల.. నెరవేరిన వేళ!

శోభనాపురంలో రహదారి పనులు పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఐదు దశాబ్దాలుగా.. మూడు గ్రామాల ప్రజల కల నెరవేరింది. ఆగిరిపల్లి మండలం శోభనాపురం, బొద్దనపల్లి, ఈదర గ్రామాల ప్రజలు సరైన రహదారి లేక ఇబ్బందులు పడ్డారు. దానిని మంత్రి దృష్టికి తీసుకువెళ్లడంతో మంత్రి కొలుసు పార్థసారథి స్పందించి సీసీ రహదారి కోసం రూ.2.5 కోట్ల నిధులు మంజూరు చేయించారు. ఆ పనులను మండల తెదేపా అధ్యక్షుడు నక్షనబోయిన వేణు బుధవారం ప్రారంభించారు. దాంతో మూడు గ్రామాల ప్రజలు మంత్రి పార్థసారథికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దొండపాటి ఏసుపాదం, నంబూరి హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

తోటపల్లిలో రూ.35లక్షలతో అభివృద్ధి పనులు.. ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి మండలం తోటపల్లిలో బుధవారం రూ.35 లక్షలతో సీసీ రహదారులు, డ్రెయినేజీల నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి శ్రీవిద్య, నాయకులు ఆరేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య, ఉపాధి కల్పనే ప్రభుత్వ ధ్యేయం

విద్యార్థులతో మంత్రి పార్థసారథి

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఉపాధి కల్పనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఆగిరిపల్లి మండలం ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ విద్యార్థులు బుధవారం ఏపీ శాసనసభ సందర్శించి, సమావేశాలను నేరుగా వీక్షించారు. అనంతరం మంత్రి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నారా లోకేశ్ విద్యామంత్రి, ఐటీలో ర్యాంకులు సాధించిన వారికి విమానంలో ప్రయాణం, విద్యార్థుల ప్రతిభను బట్టి నగదు పురస్కారాలు అందజేస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారన్నారు. త్వరలో విద్యార్థులు పోలవరం సందర్శన కార్యక్రమం నిర్వహిస్తామని, దానికి అవసరమయ్యే ఖర్చు తానే భరిస్తానని మంత్రి తెలిపారు.

సంఘ సేవకు దాతల సహకారమే స్ఫూర్తి

కృత్రిమ కాలు అందిస్తున్న విజయవర్ధన్

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: సమాజంలోని అట్టడుగు వర్గాలకు, నిస్సహాయులకు వివిధ సేవలందించడానికి దాతల సహకారమే స్ఫూర్తిదాయకమని అమెరికాకు చెందిన విశ్రాంత ఇంజినీర్ ఆదిపూడి విజయ్ వర్ధన్ తెలిపారు. ఆగిరిపల్లి మండలం తోటపల్లి హీల్ కృత్రిమ అవయవ కేంద్రంలో నూజివీడుకు చెందిన ప్రముఖ సంఘ సేవకులు అడుసుమిల్లి ప్రతాప్ కుమార్ ఆర్థిక సహకారంతో పల్నాడు జిల్లాకు చెందిన యాసారపు శాంతికి కృత్రిమ కాలును బుధవారం అమర్చారు. కార్యక్రమంలో హీల్ సీఈవో కె.అజయ్ కుమార్ పాల్గొన్నారు.

సినిమా

నూజివీడు పట్టణం

సత్యనారాయణ	
సత్యనారాయణ మినీ	హే బల్‌వంత్
ద్వారక సినిమాస్ స్క్రీన్ 1	సీతా పయనం
ద్వారక సినిమాస్ స్క్రీన్ 2	మన శివశంకరవరప్రసాద్ గారు
ద్వారక సినిమాస్ స్క్రీన్ 3	
ఆగిరిపల్లి: శ్రీఅను డీలక్స్	మన శివశంకరవరప్రసాద్ గారు
కైకలూరు: శ్రీవిజయలక్ష్మి జీవీ	హే బల్‌వంత్
మాగంటి సినిమాస్	సీతా పయనం
శ్రీవెంకటరమణ సినిమాస్	ఆల్ఫా
ముదినేపల్లి: పూర్ణిమ	సీతా పయనం

నేడు కైకలూరులో ఆక్వా అవగాహన సదస్సు

కైకలూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలు, అప్సడా రిజిస్ట్రేషన్, ఆక్వా సాగులో అవలంబించాల్సిన విధానాలపై కైకలూరు తాలూకా కూడలిలోని సీతారామ కల్యాణ మండపంలో గురువారం ఉదయం 10 గంటల నుంచి ఆక్వా రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మత్స్యశాఖ అభివృద్ధి అధికారి గణపతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో పలువురు మత్స్య శాస్త్రవేత్తలు పాల్గొంటున్నందున ఆక్వా రైతులు తమ చెరువుల్లో నీటిని తీసుకు వస్తే ఉచితంగా నాణ్యత పరీక్షలు నిర్వహించి సలహాలు అందిస్తారన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన చేపలు, రొయ్యలు సాగు చేస్తున్న రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఇంటర్ పరీక్షలకు నలుగురు గైర్హాజరు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన ఇంటర్ మొదటి సంవత్సరం ఇంగ్లిష్ పరీక్షకు 126 మందికి గాను 122 మంది హాజరయ్యారని, నలుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ జి.సుజాత ఫ్లారెన్స్ తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు.



రాష్ట్ర విద్య, ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ బుధవారం ఉండవల్లిలోని ఆయన నివాసంలో నిర్వహించిన ఏలూరు జిల్లా ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్‌లను పలకరించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. - **ఈనాడు, అమరావతి**

ప్రభుత్వ బడిని కాపాడుకుందాం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి, ఊరి బడిని కాపాడుకోవాలని పెయ్యేరు పాఠశాల ఎస్ఎంసీ ఛైర్‌పర్సన్ మున్నీసా కోరారు. బుధవారం పెయ్యేరులో అయిదేళ్లు నిండిన బాలల వివరాల సేకరణ, పాఠశాలలో చేర్పించే కార్యక్రమం నిర్వహించారు. పది మందిని పాఠశాలలో చేర్పించారు. హెచ్ఎం బేతాళ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు చక్రధర్ పాల్గొన్నారు.

ఒట్టు.. ఇది శుద్ధిచేసిన నీరే

కుళాయి ద్వారా వచ్చిన జలం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ఈ నీటిని చూసి ఏదో మురుగు కాలువలోవి అనుకుంటే మీరు తప్పులో కాలువేసినట్లే. గురజలో మైక్రో వాటర్ ఫిల్టరు ద్వారా కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్న నీరు. ఇవి కనీసం తాగడానికే కాదు, వాడుకోవడానికి సైతం పనికిరావడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మైక్రో ఫిల్టరు ప్రారంభించిన మూడు నెలలు కూడా అవకుండానే ఇలా రావడం గమనార్హం. దీనిపై పంచాయతీ కార్యదర్శి సుంకర హారికను సంప్రదించగా చెరువులోని నీరు అడుగుకు చేరడంతో నీరు చిక్కబడిందని, ఫిల్టరు చేస్తున్నా అలానే వస్తున్నాయని తెలిపారు. కాలువలో నీరు నల్లగా ఉండటంతో చెరువును నింపలేకపోతున్నామని, సమస్య పరిష్కారానికి బోర్లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

దారులు మురుగై.. బాధలు చేరువై..

సింగరాయపాలెం కాలనీలో రహదారిపై ఇలా..

ముదినేపల్లి, న్యూస్‌టుడే: సింగరాయపాలెం జగనన్న కాలనీలోని ప్రధాన రహదారుల దుస్థితి ఇది. వైకాపా ప్రభుత్వం జగనన్న కాలనీ పేరిట ఇళ్లు మంజూరు చేసింది. వాటిలో కనీస వసతులు ఏర్పాటుపై మాత్రం దృష్టి సారించలేదు. సుమారు 150 ఇళ్ల వరకు ఉండగా రహదారిగానీ, డ్రెయినేజీగానీ నిర్మించలేదు. దీంతో మురుగంతా రహదారిపైకి వస్తోంది. దీంతో దోమల బెడద విపరీతంగా ఉంటోందని కాలనీవాసులు వాపోతున్నారు. నాయకులు స్పందించి రహదారులు, డ్రెయినేజీలు నిర్మించాలని కోరుతున్నారు.

వాతావరణంలో మార్పులు.. అన్నదాతల్లో ఆందోళన

పొగాకు పందిరిపై బరకం కప్పిన రైతులు

ముసునూరు, న్యూస్‌టుడే: ఆరుగాలం కష్టపడి పంటలు పండించే అన్నదాతకు దిగుబడులు చేతికొచ్చే వరకు కంటి మీద కునుకు లేకుండా పోతోంది. మారుతున్న వాతావరణ పరిస్థితులతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మంగళవారం ముసునూరు మండలంలో అక్కడక్కడ చిరు జల్లులు కురిశాయి. బుధవారం కూడా మేఘాలు కమ్మాయి. దీంతో పొగాకు, మొక్కజొన్న, మిర్చి రైతుల్లో ఆందోళన మొదలైంది. పంటలను కాపాడుకునేందుకు బరకాలు చెంత పట్టుకుని పొలాలకు ఉరుకులు పరుగులు తీశారు. రూ.లక్షలు పెట్టుబడి పెట్టి పంటలు చేతికొచ్చే సమయంలో వర్షాలు కురిస్తే తీవ్రంగా నష్టపోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పరదా కడితేనే నిలిచేను పంట..!

ముసునూరు, న్యూస్‌టుడే: పంట పెట్టడం ఒక ఎత్తయితే.. దానిని కాపాడుకోవడానికి రైతులు పడే పాట్లు మరో ఎత్తు. నూజివీడు నుంచి పోతురెడ్డిపల్లి, సింహాద్రిపురం, ముసునూరు, గోపవరం, వేల్పుచర్ల మీదుగా ఏలూరు వైపు వెళ్లే ఆర్అండ్‌బీ రహదారి అధ్వానంగా తయారైంది. నిత్యం ఈ రహదారి గుండా వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రూ.లక్షలు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలపై దుమ్ము ఎగిసి పడి పక్కనున్న పొగాకు, మొక్కజొన్న, అరటి తోటలపై పడుతోంది. దుమ్ముతో రైతులు సాగు చేసిన పంటలు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ దుమ్ము వల్ల పంటల ఎదుగుదల లేకుండా దిగుబడి తగ్గుతుందన్న ఉద్దేశంతో రైతులు రహదారి పక్కనున్న పొగాకు పంట చుట్టూ ఇలా పరదా కట్టి పంటను కాపాడుకుంటున్నారు.

కోడి పందేల శిబిరంపై దాడి

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం సూరేపల్లిలో బుధవారం కోడి పందేల స్థావరంపై దాడి చేసినట్లు ఎస్సై ఎం.చిరంజీవి తెలిపారు. నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.8,700, ఒక కోడి పుంజు, 5 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సారా స్వాధీనం

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం చెక్కపల్లిలో నాటుసారా స్థావరంపై బుధవారం దాడులు చేసినట్లు నూజివీడు ఎక్సైజ్ సీఐ మస్తానయ్య తెలిపారు. ఈ దాడిలో గ్రామానికి చెందిన నక్కా దుర్గను అదుపులోకి తీసుకొని ఆమె వద్ద నుంచి రెండు లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆమెకు సారా సరఫరా చేస్తున్న చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడేనికి చెందిన భూక్యా రంజీపై కూడా కేసు నమోదు చేశామన్నారు.

ఇద్దరి బైండోవర్

ముసునూరు, న్యూస్‌టుడే: నాటుసారా అమ్ముతున్న ఇద్దరు పాత నేరస్థులను బుధవారం ముసునూరు తహసీల్దార్ ప్రశాంతి ఎదుట హాజరు పరిచినట్లు నూజివీడు ఎక్సైజ్ మస్తానయ్య తెలిపారు. ముసునూరు మండలం లోపూడికి చెందిన గండిగుంట కేశవులు, చెక్కపల్లికి చెందిన చిలుకబత్తుల సత్యనారాయణను బైండోవర్ చేశామన్నారు. వీరు ఏడాది కాలంలో మరలా ఎక్సైజ్ నేరాలకు పాల్పడితే రూ.లక్ష జరిమానాతో పాటు సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని తహసీల్దార్ హెచ్చరించారు.

జూదరుల అరెస్టు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని నర్సుపేటలో జూదం ఆడుతున్న అయిదుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.16 వేలు స్వాధీనం చేసుకున్నారు. రూరల్ ఎస్ఐ జ్యోతిబాసు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వీరందరిని న్యాయస్థానంలో హాజరు పరుస్తామని తెలిపారు.

తామరకొల్లులో గడ్డి వామి దగ్ధం

కైకలూరు, న్యూస్‌టుడే: అగ్నిప్రమాదంతో మూడు ఎకరాల గడ్డి వామి దగ్ధమైన సంఘటన మండలంలోని తామరకొల్లులో బుధవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మాడపాటి నాగరాజు పశువుల కోసం తన ఇంటి సమీపంలో నిల్వ చేసిన వరిగడ్డికి అకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. గుర్తించిన ఆయన కైకలూరు అగ్నిమాపక శకటానికి సమాచారం అందించారు. వెంటనే ప్రమాదస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేయడంతో ప్రమాదం తప్పింది. ఈ ఘటనతో బాధితుడికి సుమారు రూ.40 వేల వరకు నష్టం వాటిల్లినట్లు అధికారులు తెలిపారు.

మాదకద్రవ్యాలతో జీవితం చిత్తు

విద్యార్థులతో అవగాహన ర్యాలీ

ఆటపాక(కైకలూరు), న్యూస్‌టుడే: క్షణం పాటు సంతోషం కోసం మాదకద్రవ్యాలకు బానిసలైతే నూరేళ్ల జీవితం చిత్తు అవుతుందని కైకలూరు పట్టణ సీఐ ఏవీఎస్ రామకృష్ణ, ఎస్సై వెంకటకుమార్ అన్నారు. పట్టణ పోలీసులు, ఏలూరు ఈగల్ టీం ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ఆటపాక నిమ్మగడ్డ నాగభూషణం ప్రభుత్వ పాఠశాలలో మత్తు పదార్థాల వినియోగంతో వచ్చే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గంజాయి, డ్రగ్స్ వినియోగించినా.. తెలియక సరఫరా చేసినా నేరంగానే పరిగణిస్తారని తెలిపారు. ఇటువంటి కేసుల్లో నిందితులైతే కొలువుల్లో చేరే అవకాశం కోల్పోతారన్నారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఇందులో ఈగల్ ఆర్ఎస్సై ఉదయభాస్కర్, హెచ్ఎం వినోద, పాఠశాల ఛైర్మన్ బషీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సిబ్బంది సమయపాలన పాటించాలి



కాట్రేనిపాడులో దస్త్రాలు పరిశీలిస్తున్న విజయకుమారి

ముసునూరు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలకు క్రమం తప్పకుండా పోషకాహారం అందించాలని సీడీపీవో విజయ కుమారి ఆదేశించారు. బుధవారం ముసునూరు మండలం కాట్రేనిపాడు పంచాయతీ రాజీవ్‌నగర్, గోపవరం-2 గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. గర్భిణులకు, చిన్నారులకు అందిస్తున్న పాలు, గుడ్లు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ సిబ్బంది సమయపాలన పాటించి లబ్ధిదారులకు అందుబాటులో ఉండాలన్నారు. గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించే బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

బరకం కప్పక.. కంట్లోకే ఇసుక

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి, కైకలూరు మండలాల్లో ట్రాక్టర్ ట్రక్కు నిండా ఇసుక వేసుకుని కనీస భద్రత నియమాలు పాటించకుండా వాహనాలను నడుపుతున్న పలువురు ట్రాక్టర్ డ్రైవర్లు. ఏటవాలుగా ఇసుకను వేసుకుంటూ బరకాలు కప్పకుండా నిర్లక్ష్యంగా అతివేగంతో రోడ్లపై వెళ్తున్నారు. దీనివల్ల వెనుక వచ్చే వాహనదారుల కళ్లల్లో ఇసుక పడటంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా భారీ లౌడ్ స్పీకర్లు పెట్టుకుంటూ ధ్వని కాలుష్యం చేస్తున్నారు. ఇసుక రవాణా చేస్తున్న వాళ్లు బరకాలు కప్పేలా అధికారులు చర్యలు తీసుకోవాలంటూ వాహనదారులు కోరుతున్నారు.

నూతన వంతెన నిర్మించరూ!

ముదినేపల్లి, న్యూస్‌టుడే: పేరూరులో అయిదేళ్ల క్రితం కూలిన పోల్‌రాజ్ మురుగు కాలువపై ఉన్న వంతెనను నిర్మించి తమ బాధలను తీర్చాలని గ్రామస్థులు భాజపా నాయకులను కోరారు. పేరూరులో బుధవారం భాజపా నిర్వహించిన గ్రామ పర్యటన, బూత్, శక్తి కేంద్రాల పునరుద్ధరణ సమీక్ష కార్యక్రమంలో గ్రామస్థులు అనేక సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ వంతెన లేక సుమారు పది గ్రామాల ప్రజలు ఇబ్బందిపడుతున్నారని, మంచి నీటి చెరువులో పూడిక తీత, శ్మశాన వాటిక బాగుచేయడం, రహదారి నిర్మాణం, పింఛన్లు మంజూరు వంటి సమస్యలు తెలిపారు. దీనిపై భాజపా జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ మాట్లాడుతూ ఈ సమస్యలను సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. ఆ పార్టీ మండల అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మువ్వా ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

కాలువ వద్ద పరిస్థితిని పరిశీలిస్తున్న భాజపా నాయకులు

చర్చి నిర్మాణానికి మంత్రి విరాళం

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం గుళ్లపూడి ఎస్సీ కాలనీలో ఉన్న కల్వరీ మినిస్ట్రీ చర్చి నిర్మాణానికి ఆర్థిక సాయం నిమిత్తం కాలనీ వాసులు ఇటీవల మంత్రి కొలుసు పార్థసారథి దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం చర్చి నిర్మాణానికి రూ.32 వేలు విరాళం అందించారు. వాటిని మంగళవారం రాత్రి తెదేపా మండల అధ్యక్షుడు గద్దె రఘుబాబు, గ్రామ అధ్యక్షుడు మందలపు ధర్మరాజు చేతుల మీదుగా నిర్వాహకులు అందించారు. ఈ సందర్భంగా వారు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

పీజీ సెంటర్‌లో క్యాంపస్ రిక్రూట్‌మెంట్

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడులోని కృష్ణా యూనివర్సిటీ పీజీ సెంటర్‌లో భాష్యం ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్(గుంటూరు) ఆధ్వర్యంలో బుధవారం క్యాంపస్ రిక్రూట్‌మెంట్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో ఎమ్మెస్సీ అప్లైడ్ మ్యాథమెటిక్స్, ఎమ్మెస్సీ ఫిజిక్స్, ఎమ్మెస్సీ అనలిటికల్ కెమిస్ట్రీ, ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఎమ్మెస్సీ బయో కెమిస్ట్రీ విద్యార్థులు హాజరయ్యారు. 28 మందికి రాతపరీక్ష, ఇంటర్వ్యూలు నిర్వహించారు. 21 మందిని ఎంపిక చేసుకున్నారు. ఈ కార్యక్రమం చాంద్‌బాషా ఆధ్వర్యంలో ప్లేస్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డి.రవికుమార్ పర్యవేక్షణలో జరిగింది. పలువురు ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

విద్యుత్తు బిల్లులు కట్టాలంటే అవస్థలే

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: డివిజన్ కేంద్రమైన నూజివీడులోనూ విద్యుత్తు వినియోగదారులు విద్యుత్తు బిల్లులు చెల్లించాలంటే ఈఆర్వో కార్యాలయంలో అవస్థలు తప్పడం లేదు. ఒకే కౌంటర్ ఉండటంతో ప్రజలు అధిక సమయం వెచ్చించాల్సిన పరిస్థితి. నాలుగు రోజులుగా బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ పని చేయకపోవడంతో బిల్లు కట్టేందుకు వచ్చిన వినియోగదారులు ఉసూరుమంటూ వెనుదిరుగుతున్నారు. బీఎస్ఎన్ఎల్ అధికారులకు ఫిర్యాదు చేసినా సరైన సమయంలో స్పందించడం లేదని విద్యుత్తు శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు చేతుల్లో విద్యుత్తు బిల్లులకు సరిపడా నగదు లేకపోవడంతో వాటిని సమకూర్చుకుని ఆఖరి తేదీన బిల్లు చెల్లిస్తారు. నగదుతో ఈఆర్వో కార్యాలయానికి వస్తే అక్కడ ఆన్‌లైన్ పని చేయడం లేదని చల్లగా చెబుతున్నారు. రెండు మూడు రోజులుగా బిల్లు చెల్లించేందుకు తిరుగుతున్న వినియోగదారులు సమస్య విద్యుత్తుశాఖది అయినప్పుడు తామెందుకు అపరాధ రుసుము చెల్లించాలని విద్యుత్తు సిబ్బందిని, అధికారులను ప్రశ్నిస్తున్నారు. నూజివీడు ఈఆర్వో కార్యాలయంలో గత నాలుగు రోజులుగా ఇదే పరిస్థితి నెలకొంది. సర్వర్‌లో నెలకొన్న సాంకేతిక సమస్యలపైన ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని స్థానిక అధికారులు చేతులు దులుపుకొంటున్నారు. వినియోగదారులు మాత్రం స్థానిక అధికారులు నాలుగు రోజుల నుంచి సమస్య పరిష్కరించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బిల్లుల చెల్లింపుల కౌంటర్ వద్ద ఒక్క కంప్యూటర్ ప్రింటర్‌ను ఏర్పాటు చేయడంతో బిల్లు కట్టేందుకు వచ్చే వినియోగదారులు లైన్‌లోనే అధిక సమయం వేచి ఉండాల్సిన పరిస్థితి. మరో కౌంటర్ ఏర్పాటు చేయాలని కోరుతున్నా విద్యుత్తు అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.

- ఈ విషయాన్ని ఏడీఈ దుర్గారావు వద్ద ప్రస్తావించగా బీఎస్ఎన్ఎల్ అధికారులను సమస్య పరిష్కరించాలని కోరామన్నారు. ఈఆర్వో కార్యాలయ అధికారులతో మాట్లాడి సాంకేతిక సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

వేలం ప్రకటన

IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE (JUNIOR DIVISION):: AT KAIKALUR
E.P.No.18/2025 in O.S.No.191/2019
Between:
Peteti Srinivasa Rao .. **D.Hr/Plaintiff**
AND
Vulisi Chiranjeevi .. **J.Dr/Defendant**

పై నెంబరు ఇ.పి.లో ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీ కైకలూరు సివిల్ జడ్జ్ (జూనియర్ డివిజన్) కోర్టులో ది.18-03-2026వ తేదీన ఉదయం 10.30 ని॥ల లగాయితూ శ్రీకోర్టు వేళలలో వేలం వేయుదురు. ఆసక్తి గలవారు పాడుకొనవచ్చును. షెడ్యూలు ఆస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రన్స్ లేని నిష్కళి ఆస్తి అయివున్నది. వేలం షరతులు శ్రీ కోర్టు వారి నుండి తెలుసుకొనవలెను.

షెడ్యూలు: ఏలూరు జిల్లా, కైకలూరు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, కలిదిండి మండలం, కాళ్ళపాలెం గ్రామ పంచాయితీ ఏరియాలోని కాళ్ళపాలెం గ్రామములోని రీ.స.నెం. 244/2 రులో య 1.57 ట్లు భూమి మరియు రీ.స.నెం. 244/3 రులో య 0.47 ట్లు వెరశి య 2.04 ట్లు భూమికి **హద్దులు. తూర్పు :** నల్లజర్ల శంకరరావు గారి భూమి, **దక్షిణం:** పోరంబోకు భూమి, **పడమర:** జె.డి.ఆర్ తాలుకూ భూమి. (ఉలిసి చిరంజీవి గారి భూమి), **ఉత్తరం:** దమ్మిడి మురుగు కాలువ.

డి.హెచ్.ఆర్ విలువ: రూ. 9,00,000/-
అమీనా విలువ: రూ. 25,00,000/-

ఇట్లు: **శ్రీ జి.పి. దీక్షితులు, శ్రీమతి జి.పద్మావతి**
అడ్వకేట్స్, కైకలూరు, (డి.హెచ్.ఆర్ తరఫు న్యాయవాదులు)
Phone No: 98498 75003
కైకలూరు, తేది. 24-02-2026

(c) eenadu

‘ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన’ నేడు

‘పోలీస్ కన్వెన్షన్ హాలు, జాంపేట, ఉమా రామలింగేశ్వర స్వామి కల్యాణ మండపం’ వద్ద నిర్వహణ

K-10 SCHOOL
SRI GOWTHAMI
Learning for Life
GANDHIPURAM | SRIRAMNAGAR
RAJAMAHENDRAVARAM
93486 55501 | 93486 55503

ఈనాడు, రాజమహేంద్రవరం: విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీసేందుకు ‘ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన’ నిర్వహిస్తోంది. ‘పోలీస్ కన్వెన్షన్ హాలు, ఉమా రామలింగేశ్వర స్వామి కల్యాణ మండపం దగ్గర, జాంపేట, రిజర్వ్ పోలీస్ లైన్, రాజమహేంద్రవరంలో గురువారం ఉదయం 9.30 గంటలకు మెగా సైన్స్ ఫెయిర్ ప్రారంభం కానుంది. తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లోని వివిధ పాఠశాలలకు చెందిన ఆరు నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులు తమ ప్రాజెక్టులతో పాల్గొననున్నారు. వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా విద్యార్థులను ప్రోత్సహించడం ‘ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన’ ముఖ్య ఉద్దేశం. సుమారు 100 ప్రాజెక్టులు ప్రదర్శించనున్నారు.

పక్షిరాజంపై పరంధాముడు

గరుడ వాహనంపై శ్రీవారు

ఆత్రేయపురం: ఆత్రేయపురంలోని లక్ష్మీ వేంకటేశ్వరుని ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు బుధవారం రాత్రి గరుడోత్సవం కనుల పండువగా సాగింది. తొలుత మహా సుదర్శన హోమం, స్నపనం, శంకు, చక్ర నామార్చన, సహస్ర దీపాలంకరణ, ఊంజల్ సేవ తదితర కార్యక్రమాలను పండితులు ఖండవిల్లి సూర్యనారాయణాచార్యులు, సుదర్శనం సూర్య పురుషోత్తమ సత్యసాయి నేతృత్వంలో రమణీయంగా జరిపించారు. శ్రీవారికి పారిశ్రామికవేత్త పాతపాటి వెంకట సత్యనారాయణరాజు దంపతులు, ఆలయ మేనేజర్ గోరింట వినయ్‌కుమార్‌రాజు దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. ప్రధాన అర్చకులు వాడపల్లి పవన్ దీక్షితులు పాల్గొన్నారు.

కాకినాడలో 5 నక్షత్రాల హోటల్

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న కాకినాడలో అయిదు నక్షత్రాల హోటల్ ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయి. ఈ నగరంలో మూడో పోర్టు నిర్మాణం జరుగుతోంది. నాలుగు వరుసల సాగరమాల రహదారి పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. అన్నవరం-తుని మధ్య విమానాశ్రయం మళ్లీ తెరపైకి వచ్చింది. గ్రీన్ అమోనియా ప్రాజెక్టులకు అడుగులు పడ్డాయి. ఇలా ముందుకు వెళుతున్న కాకినాడలో అయిదు నక్షత్రాల హోటల్‌తో పాటు భారీ కన్వెన్షన్ కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసింది. రాష్ట్ర మంత్రి మండలిలో వీటి ఏర్పాటుకు స్థలం కేటాయింపునకు ఆమోదం తెలిపింది. నగరంలోని ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాల వెనుక ఉన్న 3.50 ఎకరాలు దీనికి కేటాయించనున్నట్లు తెలిసింది. ఒక గ్రూప్ ఇక్కడ వీటి ఏర్పాటుకు ముందుకు వచ్చినట్లు సమాచారం. స్థల కేటాయింపునకు ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేసింది. ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ వెనక భాగంలో ఇప్పటికే ఆయుష్ ఆసుపత్రిని నిర్మించారు. దీనికి దారి లేక వినియోగంలోకి రాలేదు. రోడ్డుకు ప్రైవేటు వ్యక్తి స్థలాన్ని సేకరించి, ప్రత్యామ్నాయంగా అక్కడే ప్రభుత్వ స్థలం ఇచ్చేలా ఒప్పందం జరిగినట్లు తెలిసింది.

పనులు గాలిలో.. బిల్లులు జేబులో

జనం గొంతు తడపని జల్‌జీవన్ మిషన్

పరిశీలన

ఈనాడు, కాకినాడ


ద్రాక్షారామ-1లోని జల్‌జీవన్ మిషన్ పనుల ప్రగతిని తెలిపే బోర్డు

ఈ సమాచార బోర్డులో ద్రాక్షారామ పంచాయతీ పరిధిలోని ఆదివారపుపేటలో రూ.42.63 లక్షలతో జల్‌జీవన్ మిషన్ పనులు చేసినట్లు చూపించారు. 2023 డిసెంబర్‌లో గుత్తేదారుతో ఒప్పందం చేసుకుని 2024 మే 15 నాటికి పని పూర్తిచేసినట్లు పేర్కొన్నారు. రక్షిత పథకం నుంచి పైపులైన్ విస్తరణ, 273 ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఇచ్చినట్లు చూపారు.

బోర్డులో పేర్కొన్న పనులకు, క్షేత్రస్థాయిలో పరిస్థితికి చాలా వ్యత్యాసం ఉంది. ఇంటి ముంగిట మూడు అడుగుల ఎత్తులో చిన్న కుళాయి దిమ్మ నిర్మించి కనెక్షన్ ఇవ్వాలి. ప్లాస్టిక్ పైపులు వేలాడదీసి వదిలేశారు. వాటి నుంచీ నీళ్లు ఇవ్వలేదు. నిధులు మాత్రం ఖర్చయ్యాయి.

ఆదివారపుపేట కాలనీలో ఇంటింటా ఇలా పైపులు వేలాడదీసి వదిలేశారు

ద్రాక్షారామలోనే కాదు కాకినాడ జిల్లాలోనూ అదే పరిస్థితి. ఇటీవల జడ్పీ సమావేశంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో పాటు మరికొందరు సభ్యులు జేజేఎం పనుల తీరుపై అసంతృప్తి వ్యక్తంచేశారు. గత వైకాపా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయలేదు. కాకినాడ, బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లో రూ.328 కోట్లు ఖర్చుచేసినా తాగునీటి సమస్య పరిష్కారం కాలేదు. కొందరు గుత్తేదారుల జేబులు నిండాయే తప్ప జనం గొంతు తడపలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ పనులపై దృష్టిపెట్టింది. వాటర్ గ్రిడ్‌తో అనుసంధానం చేసి ఇబ్బందులు తొలగించేందుకు అడుగులు వేస్తున్నారు.

❖ కాకినాడ గ్రామీణం గంగనాపల్లిలో జల్‌జీవన్ పనులు అసంపూర్తిగా వదిలేశారు. పైపులు తెచ్చి సచివాలయం ఎదుట పడేశారు. ❖ పెదపూడి మండలంలో 38 పనులు మంజూరు చేస్తే 16 పూర్తిచేసినట్లు చూపినా వాటిలో సగం కూడా నీటిని అందించడంలేదు. ❖ పిఠాపురం మండలం బోగాపురం, చిత్రాడ, పి.తిమ్మాపురం, నవఖండ్రవాడ, రాపర్తిలో పనులు అసంపూర్తిగా నిలిచాయి. ❖ గొల్లప్రోలు మండలం దుర్గాడ, వన్నెపూడి, తాటిపర్తి గ్రామాలకు మంజూరు చేసిన పనుల్లో చాలా మొదలుకాలేదు. చినజగ్గంపేట, ఏపీ మల్లవరంలో నిలిచాయి. ❖ పెద్దాపురం మండలంలో 47 పనులకు 30 పూర్తిచేసినట్లు చూపిస్తున్నారు. కొన్ని రక్షిత నీటి పథకాలకు వనరులు లేక ఉత్సవ విగ్రహాల్లా కనిపిస్తున్నాయి.

కొన్ని పనులు ఇలా..

గంగనాపల్లిలో జల్‌జీవన్ పైపులు ఇలా పడేశారు

త్వరలో పూర్తిచేయిస్తాం..

అసంపూర్తిగా ఉన్న జల్ జీవన్ మిషన్ పనులు పూర్తిచేయిస్తాం. రూ.56 కోట్ల బిల్లులు రావాల్సి ఉంది. ప్రభుత్వం త్వరలో విడుదల చేయడానికి సిద్ధంగా ఉంది. గతంలో చేపట్టిన పనులపై ఫిర్యాదులేవీ రాలేదు. వస్తే పరిశీలించి చర్యలు తీసుకుంటాం.
-అబ్దుల్ మతిన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌ఛార్జి ఎస్ఈ, కాకినాడ

అపర్ణాదేవికి కుంకుమార్చన

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు మండలం తాటిపర్తిలోని అపర్ణాదేవి కల్యాణోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం కుంకుమార్చన పూజకు పెద్దఎత్తున మహిళలు హాజరయ్యారు. ఆలయ వేద పండితులు ఆకొండి వెంకటేశ్వర్లు, ప్రభాకర శాస్త్రి ఆధ్వర్యంలో పసుపు, కుంకుమ పూజ నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ కుంపట్ల సత్యనారాయణ, కార్యదర్శి చెరుకు శ్రీను బాబు, ఉపాధ్యక్షుడు అడపా నూకరాజు, కోశాధికారి గారపాటి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

నియోజకవర్గాల్లో కార్యాచరణ ప్రణాళిక

కాకినాడ కలెక్టరేట్: జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లను నెలకొల్పినట్లు కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీ పీయూష్‌కుమార్ అమరావతి నుంచి జిల్లా కలెక్టర్లు, అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. విజన్ యాక్షన్ ప్లాన్ లక్ష్యాలు, పీ4, పీజీఆర్ఎస్, వివిధ ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షించారు. దీనికి కలెక్టర్ షాన్‌మోహన్ తన విడిది కార్యాలయం నుంచి హాజరుకాగా, అధికారులు కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. జిల్లాలో విజన్‌యాక్షన్ ప్లాన్ పక్కాగా అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పీ4లో 60 శాతం బంగారు కుటుంబాల పరిశీలన పూర్తయ్యిందన్నారు. పీజీఆర్ఎస్‌లో ప్రజల సంతృప్తి స్థాయిని పెంచాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో అయిదేళ్ల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలన్నారు. సమావేశంలో కాకినాడ మున్సిపల్ కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ, సీపీవో పి.త్రినాథ, ఆర్డీవోలు ఎస్.మల్లిబాబు, కె.శ్రీరమణి, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ నుంచి హాజరైన ఆర్డీవోలు, అధికారులు

అంతటా లోపాలే!

- లైసెన్స్‌లు, పరిశుభ్రత మాటే లేదు
- పాడైన ఫ్రిజ్‌లు.. మురుగుపట్టిన థర్మాకోల్ డబ్బాల్లో పాలు

ఈనాడు, కాకినాడ, న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్: లైసెన్సులు కానరావు.. పాల నిల్వలో ఓ ప్రామాణికత లేదు.. పరిసరాలు చూస్తే అధ్వానం.. యథేచ్ఛగా పాల పొడి సైతం తయారుచేసేస్తున్న పరిస్థితి.. కాకినాడ జిల్లాలో బుధవారం ఆహారభద్రత ప్రమాణాలశాఖ అధికారుల తనిఖీల్లో కనిపించిన పరిస్థితులివి. రాజమహేంద్రవరంలో కల్తీ పాల ఘటన నేపథ్యంలో కాకినాడ జిల్లాలో అధికారులు అప్రమత్తమయ్యారు. గత రెండు రోజుల్లో కాకినాడ నగరం, గ్రామీణ మండలాల పరిధిలో ఆరు చోట్ల, తునిలో ఒకచోట పాల ఉత్పత్తి, విక్రయ కేంద్రాలను పరిశీలించారు. పలు లోపాలను గుర్తించి నోటీసులు జారీచేశారు. అన్ని చోట్ల నమూనాలు సేకరించి నాణ్యత నిర్ధారణకు జేఎన్‌టీయూకే ల్యాబ్‌కు పంపించారు.

తనిఖీలు ఎక్కడంటే..

రావుగారు రైతు పాలు కేంద్రం(గాంధీనగర్), కేశవ మిల్క్ (సంత చెరువు), అన్నపూర్ణ మిల్క్ సప్లయర్స్, సాయి శ్రీనివాస్ మిల్క్స్ (ప్రతాప్ నగర్), సూర్యశ్రీ మిల్క్స్ (గైకోలుపాడు), మహాలక్ష్మి సన్ మిల్క్ (వాకలపాడు), రైతు పాల విక్రయ కేంద్రం (తుని)

గాంధీనగర్ కేంద్రంలో తనిఖీలు చేస్తున్న ఆహార భద్రత అధికారులు

ఫ్రీజర్‌లో నేరుగా పోసి..

పాలను క్యాన్లలో పోసి వాటిని ఫ్రిజ్‌లో పెట్టాలి. కొందరు నేరుగా ఫ్రీజర్‌లోనే పాలు పోసి నిల్వచేస్తున్నారు. దీనికోసం ప్రత్యేకంగా ఆర్డర్ ఇచ్చి తయారు చేయించుకుంటున్నారు. వాటిని ఉపయోగించొద్దని అధికారులు సూచించారు. కొన్ని చోట్ల రైతుల నుంచి సేకరించిన పాలను ప్యాకెట్లుగా చేసి మురుగుపట్టి ఉన్న థర్మాకోల్ బాక్సుల్లో నిల్వ చేస్తున్నారు.

వివరాలను ముందుగా చెప్పాలి..

పాల విక్రయ కేంద్రాల వద్ద ఆవు/గేదె పాలు, వెన్నశాతం, తెలిపే బోర్డులుండాలి. మిల్క్ పౌడర్ వాడి పాలు చేస్తే చెప్పి విక్రయించాలి. ఉత్పత్తులు అమ్ముతున్నందున ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ తప్పనిసరి. ఏడుచోట్ల తనిఖీలు చేస్తే ఎక్కడా ఈ లైసెన్స్ లేదు. నాణ్యతలేని 5 కిలోల పాలపౌడర్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిబంధనల ఉల్లంఘనతో నోటీసులు జారీచేశారు. సహాయ నియంత్రకులు నందాజీ, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు సుబ్బారావు, ఎఫ్ఎస్‌వో కేశవప్రసాద్ తనిఖీల్లో పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకర ఉత్పత్తులు

వి.ఎల్.పురం: ప్రకృతి వ్యవసాయంతో రసాయన రహిత, నాణ్యమైన ఆహార ఉత్పత్తులను వినియోగదారులకు అందించవచ్చని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. రాజమహేంద్రవరం జేఎన్‌రోడ్డులోని సూర్య గార్డెన్స్‌లో నిర్వహించిన కొనుగోలుదారులు-విక్రేతల అనుసంధాన సమావేశంలో మాట్లాడారు. రైతు నుంచి వినియోగదారుడికి నేరుగా అనుసంధానం ఏర్పడితే అన్నదాతల ఆదాయం గణనీయంగా పెరుగుతుందన్నారు. రైతు సాధికార సమితి కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు టి.విజయ్‌కుమార్ జూమ్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు..

తీరనున్న ప్రయాణ కష్టాలు

న్యూస్‌టుడే, ఏలేశ్వరం

రెండు జిల్లాల ప్రజలకు ఊరట

జోరుగా సాగుతున్న పనులు

దశాబ్దకాలంగా ప్రజలను కాకినాడ-పోలవరం జిల్లాలను కలిపే ర.భ. రహదారి ఇబ్బంది పెట్టింది. 60 వేల మంది ప్రయాణికులకు ఈ రోడ్డే శరణ్యం. వైకాపా హయాంలో నిధులున్నా వినియోగించలేదు. 2021లో రూ.17 కోట్లు మంజూరయ్యాయి. పనులు ప్రారంభించిన రెండేళ్ల తర్వాత బిల్లులు రావడం లేదనే భయంతో గుత్తేదారు మధ్యలో పనులు వదిలి వెళ్లారు.

కూటమి ప్రభుత్వంలో రోడ్డు కొత్తరూపు సంతరించుకుంటోంది. ప్రస్తుతం మళ్లీ పనులు ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే సత్యప్రభ ప్రత్యేక దృష్టి సారించడంతో పనులు సాగుతున్నాయి.

అడుగుకో గుంత..

ఏలేశ్వరం మండలం రమణయ్యపేట-పోలవరం జిల్లా జె.అన్నవరం వరకు 11 కి.మీ ఉన్న ఈ రోడ్డులో అడుగుకో గుంతతో ప్రమాదకరంగా మారింది. వైకాపా హయాంలో ప్రస్తుత ఎమ్మెల్యే సత్యప్రభ ఈ రోడ్డుకి అడ్డుగా గోడ కట్టి నిరసన తెలిపారు. రోడ్డు దుస్థితిపై ఈనాడులో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి.

రూ.12 కోట్లతో..

రోడ్డు నిర్మాణ పనులకు ఎన్‌డీబీ నిధులు రూ.12 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి కూటమి ప్రభుత్వం నుంచి ఆమోదం లభించింది. ప్రస్తుతం రోడ్డు పనులు వేగంగా జరుగుతున్నాయి.

ఏళ్ల తరబడి ఆందోళనలతో సాధన

రోడ్డు దుస్థితిపై పలు పార్టీలు ఆందోళన బాట పట్టాయి. రేయింబవళ్లు రోడ్డుపైనే బైఠాయింపులు జరిగాయి. రోడ్డుపై నిలిచిన నీటిలో వరి నాట్లు వేసి నిరసనలు తెలిపారు. రహదారి నిర్మాణం కోరుతూ 2023లో వరుపుల సత్యప్రభ, తెదేపా నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై గోడను నిర్మించడం సంచలనమైంది.

నిర్మాణ పనులు రోజూ పర్యవేక్షిస్తున్నాం

రమణయ్యపేట రోడ్డు పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ పనులను నిత్యం పర్యవేక్షిస్తున్నాం. ఈ నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం ఉంది. ప్రస్తుతం రమణయ్యపేట నుంచి బాగా దెబ్బతిన్న మూడు కి.మీ. పరిధిలో పనులు జరుగుతున్నాయి. ఈ పరిధిలో ఎక్కడా వంతెనలు, కల్వర్టులు లేవు. ప్రయాణికులు, వాహనదారులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశాం. **- సాయికిరణ్, జేఈ, ర.భ.శాఖ, ఏలేశ్వరం**

పాత పనులకు రామ్ రామ్

పెద్దాపురం, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తన రూపాన్ని మార్చుకుంటోంది. కేంద్ర ప్రభుత్వం ఈ పథకం పేరు మార్పు(వీబీ జీ రామ్ జీ), విధి విధానాలు మార్చుతున్న నేపథ్యంలో పాత పనులకు ముగింపు పలకాలని ఆదేశించింది. దాంతో 2018 నుంచి పనుల అరల్లో(సెల్ఫ్ ఆఫ్ వర్క్స్) ఉన్నవాటిని తొలగించే ప్రక్రియ ప్రారంభమైంది. రాష్ట్ర వ్యాప్తంగా లక్షల సంఖ్యలో పనుల తొలగింపునకు రంగం సిద్ధమైంది. ఇందులో భాగంగా కాకినాడ జిల్లాలో సుమారు 22,959 పనులు మాయం కానున్నాయి. డ్వామా యంత్రాంగం ఈ ప్రక్రియలో నిమగ్నమైంది.

తొలగిస్తేనే మంజూరు..

జిల్లాలోని ప్రతి మండలంలో వేలాది పనులను గుర్తించి యంత్రాంగం సిద్ధంగా ఉంచుకునేది. వాటికి అనుమతి తీసుకునేవారు. అవసరాన్నిబట్టి చేపట్టేవారు. గతంలో అటవీశాఖ, ఐటీడీఏ, జలవనరులు, ఉద్యానశాఖ, డీఆర్‌డీఏ వంటి విభాగాలకు కూడా పనుల మంజూరు ఇచ్చేవారు. వాటిలో ప్రారంభించి మధ్యలో నిలుపుదల చేసినవి, ఇంకా కొనసాగింపు పనుల జాబితాలో ఉన్నాయి. ఇవన్నీ తొలగిస్తే తప్ప.. కొత్తగా మంజూరయ్యే పరిస్థితి లేదు.

● రానున్న ఆర్థిక సంవత్సరం నుంచి ఉపాధి హామీ పథకం కింద వేతనదారులకు అందించే పనులు కానీ, వస్తు వినియోగ నిధులతో చేపట్టే పనులుకానీ గరిష్ఠంగా 10 మాత్రమే ప్రగతిలో ఉండాలనే నిబంధన విధించారు. దీంతో జిల్లావ్యాప్తంగా 12 వేల పనులు మాత్రమే ఉంటాయి. వాటిని మాత్రమే వేతనదారులు నిర్వహించాలి. ఏదైనా పంచాయతీలో అత్యవసరంగా భావించి మరో పని చేపట్టాల్సిన పరిస్థితి తలెత్తితే, అప్పటికే ఉన్న పనుల్లో ఒకటి తొలగించి, కొత్తది చేర్చాలి. ఇంతకు ముందులా పనుల సంఖ్యకు పరిమితి లేకుండా చేపట్టడం ఇక కుదరదు.

యంత్రాంగానికి పరీక్ష

మండలాల్లో ఈ పని చేసుకునే వీలున్నప్పటికీ నిర్దిష్ట సమయం ఇచ్చి ప్రక్రియను పూర్తిచేయాలని ఉన్నతాధికారులు ఆదేశించినట్లు అధికారులు చెబుతున్నారు. దీంతో ఎలాంటి మినహాయింపులు లేకుండా అందరినీ ఒకే చోటకు చేర్చి పని పూర్తిచేసేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు డ్వామా ఏపీడీ భానుప్రకాష్ తెలిపారు. దీనివల్ల సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విమర్శలున్నాయి. దూరాభారం నుంచి వచ్చిన సిబ్బందిని కార్యాలయంలోనే రోజుల తరబడి ఉంచి పని ముగించాలని ఒత్తిడి చేయడం సరికాదని పలువురు పేర్కొంటున్నారు.

తప్పులు రాకుండా..

తప్పులు రాకుండా అన్ని మండలాల్లో ఒకేలా పరిస్థితి ఉండాలంటే అందరినీ ఒకేచోట చేర్చి, పనిచేయించడం తప్పనిసరైంది. పథకం స్వరూపం మారుతున్నప్పుడు ఈ ప్రక్రియ తప్పదు. పనుల తొలగింపులో ఒక మండలం ముందుండి, మరొకటి వెనకబడితే జిల్లా ప్రగతిపై ప్రభావం చూపుతుంది.
– భానుప్రకాష్, ఏపీడీ

ఆక్రమణలను అడ్డుకోకుంటే ముప్పే..!

వేంకటేశ్వరకాలనీలో ఉప్పుటేరును ఆక్రమించారిలా..

పంట కాలువలు, ప్రధాన డ్రైనేజీలను యథేచ్ఛగా ఆక్రమిస్తూ శాశ్వత నిర్మాణాలను చేపడుతున్నారు. దీంతో చిన్నపాటి వర్షం కురిసిన నగరాలు మునిగిపోతున్నాయి. కాకినాడ నగరం, గ్రామీణ ప్రాంతాల్లో ఈ పరిస్థితి తీవ్రంగా ఉంది. రమణయ్యపేట కాలువగట్టు ప్రాంతంలో పెద్ద పంట కాలువను ఆక్రమించి ఇళ్లు నిర్మించారు. కాకినాడ గ్రామీణ ఎమ్మెల్యే పంతం నానాజీ స్వయంగా అసెంబ్లీలోనే ఈ అంశాన్ని ప్రస్తావించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి ముంపు నుంచి నగరాన్ని రక్షించాల్సిన అవసరం ఉంది. **- ఈనాడు, కాకినాడ.**

గ్రామీణంలోని అవంతినగర్ కాలువలో నివాసాలు..

పచ్చదనం.. కనుమరుగు

గొడారిగుంట బైపాస్ రోడ్డులో డివైడర్‌పై కానరాని పచ్చదనం

ఆకర్షణీయ నగరం కాకినాడలోని పలు రహదారుల మధ్యలో విభాగినిలపై పచ్చదనం కానరావడం లేదు. మొక్కలు నాటడంతోనే సరిపోదు కదా అవి పెరగడానికి తగిన ఏర్పాట్లు చేయడంలో యంత్రాంగం విఫలమవుతోంది. కాకినాడలోని సురేష్‌నగర్, దుమ్ములపేట బైపాస్ రోడ్డు, శశికాంత్‌నగర్ బైపాస్ రోడ్డు తదితర ప్రాంతాల్లోని విభాగినిలపై నాటిన పలు రకాల మొక్కలు కొద్ది రోజులకే పశువులకు ఆహారంగా మారాయి. మరికొన్నిచోట్ల నీరు లేక మోడులు కనిపిస్తున్నాయి. అధికారులు స్పందించి పచ్చదనం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, మసీదుసెంటర్

పుణ్యక్షేత్రాలు దర్శిద్దాం రండి..!

జూన్ 14న జిల్లా మీదుగా ‘భారత్ గౌరవ్’ రైలు

వి.ఎల్.పురం: భారత రైల్వే క్యాటరింగ్, టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ) ఆధ్వర్యంలో ‘అయోధ్య-కాశీ పుణ్యక్షేత్ర యాత్ర యమునా పుష్కరాల స్పెషల్’ పేరిట భారత్ గౌరవ్ పర్యాటక రైలును ఏర్పాటు చేస్తున్నారు. జూన్ 3న సికింద్రాబాద్ నుంచి బయల్దేరుతుంది. నిడదవోలు, రాజమహేంద్రవరం, సామర్లకోట, తుని స్టేషన్లల్లో ఆగుతుందని ఐఆర్‌సీటీసీ ఏరియా మేనేజర్ ఎం.రాజా తెలిపారు. బుధవారం రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్ వద్ద స్టేషన్ మేనేజర్ శ్రీరంగనాథ్, పీఆర్వో బాలాజీ తదితరులతో నిర్వహించిన సమావేశంలో వివరాలను వెల్లడించారు. స్పెషల్ రైలు యాత్ర 10 రోజులు సాగుతుందన్నారు. జూన్ 12న తిరిగి సికింద్రాబాద్‌కు చేరుతుందన్నారు.
సందర్శించే క్షేత్రాలు: పూరి జగన్నాథ ఆలయం, కోణార్క్ సూర్యదేవాలయం, బైద్యనాథ్ జ్యోతిర్లింగ, వారణాసి కాశీవిశ్వనాథ ఆలయం, కాశీవిశాలాక్షి, అన్నపూర్ణాదేవి ఆలయాలు. అయోధ్యలో రామజన్మభూమి, హనుమాన్ గర్హి, త్రివేణి సంగమం (యమునా పుష్కరాలు స్పెషల్) చూడొచ్చు.

యాత్ర బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న స్టేషన్ మేనేజర్ శ్రీరంగనాథ్, రాజా ఇతర అధికారులు

టికెట్ ధరలు

స్లీపర్‌కోచ్: పెద్దలకు రూ.16,700, పిల్లలు (5-11 ఏళ్ల లోపు వారికి) రూ.15,600. థర్డ్ ఏసీ: పెద్దలకు రూ.26,100, పిల్లలకు రూ.24,800, సెకండ్ ఏసీ: పెద్దలకు రూ.34,100, పిల్లలకు రూ.32,500
● టికెట్ల బుకింగ్, ఇతర వివరాలకు: 98666 93224, 76709 00482, 92814 95848, 92810 30714 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని ఐఆర్‌సీటీసీ అధికారులు తెలిపారు. ఆన్‌లైన్ బుకింగ్ కోసం ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ http://www.irctctourism.com ను సందర్శించవచ్చన్నారు.

కల్పించే సౌకర్యాలు

700 మంది ప్రయాణించేందుకు స్లీపర్, థర్డ్ ఏసీ, సెకండ్ ఏసీ కోచ్‌లు ఉంటాయి. పర్యాటకులకు రైలులో భద్రత, ఎస్కార్ట్ సేవలు, ప్రయాణ బీమా సౌకర్యాలు, ఉదయం టీ, అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి శాకాహార భోజనం, అవసరమైన సహాయం అందించేందుకు ఐఆర్‌సీటీసీ టూర్ మేనేజర్లు అందుబాటులో ఉంటారు.

కోరుకొండ తీర్థానికి వేళాయె..

కోరుకొండ, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన కోరుకొండ లక్ష్మీనరసింహస్వామివారి దివ్య కల్యాణ మహోత్సవాలు అయిదు రోజుల పాటు కనువిందు చేయనున్నాయి. వైదిక, సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. ఆలయాన్ని దత్తత తీసుకున్న అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. కల్యాణోత్సవాలకు గురువారం సాయంత్రం శ్రీకారం చుట్టనున్నారు.

(c) eenadu

మహిళలకు పదార్థాల తయారీపై శిక్షణ ఇస్తున్న ప్రిన్సిపల్ అంజలి

మత్స్య ఆహార ఉత్పత్తులతో ఉపాధి మెరుగు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: మత్స్య ఆహార ఉత్పత్తుల ద్వారా మహిళా సంఘాలు మెరుగైన ఆదాయాన్ని పొందవచ్చునని రాష్ట్ర మత్స్య సాంకేతిక పరిజ్ఞాన సంస్థ (ఎస్‌ఐఎఫ్‌టీ) ప్రిన్సిపల్ డా.ఎస్.అంజలి పేర్కొన్నారు. స్థానిక ఎస్‌ఐఎఫ్‌టీ కార్యాలయంలో మత్స్యకార మహిళా సొసైటీ సభ్యులకు మత్స్య సంపదతో వివిధ ఆహార పదార్థాల తయారీపై శిక్షణ ఇచ్చారు. ఈనెల 23 నుంచి మూడు రోజుల పాటు జరిగిన శిక్షణ బుధవారంతో ముగిసింది. అంజలి పాల్గొని చేప ఉత్పత్తులైన వివిధ రకాల కూరలు, వడలు, గారెలు, ఫిష్ ఎగ్స్ వంటి పదార్థాల తయారీపై శిక్షణ ఇచ్చారు. వీటిని అవుట్‌లెట్స్, ఇతర ప్రాంతాలకు ఎగుమతుల ద్వారా మెరుగైన ఆదాయాన్ని పొందవచ్చునన్నారు. అలాగే ఆన్‌లైన్ మార్కెటింగ్ ద్వారా కూడా ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చునని ఆమె వివరించారు. మత్స్య ఉత్పత్తుల్లో మంచి పోషక విలువలు ఉన్నాయన్నారు. వీటి ద్వారా ఆదాయంతో పాటు ప్రజలకు ఆరోగ్యాన్ని అందించవచ్చునని అంజలి వివరించారు. కరీంనగర్ జిల్లాలోని సందరిగిరి గ్రామానికి చెందిన 24 మంది మత్స్యకార సొసైటీ సభ్యులు ఈ శిక్షణ పొందారు. కార్యక్రమంలో మత్స్య శాఖ ఏడీ కె.కరుణాకరరావు, రీనా తదితరులు పాల్గొన్నారు.

ADIKAVI NANNAYA UNIVERSITY
Rajamahendravaram, East Godavari District, Andhra Pradesh, India

Tender Ref No.AKNU/Engg/2026/3 Date: 25-02-2026

e-Tender Notice

Online Tenders are invited for "Supply & Fixing of 30 Nos. of Stainless Steel Dining Benches for Dining Hall in Women's Hostel, Adikavi Nannaya University" from 26-02-2026 through http://tender.apeprocurement.gov.in Last Date for submission is 12-03-2026 @ 05.00 PM.

Tender ID: 905963 Registrar

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
తుని మార్కెట్ బ్రాంచ్ (20768), సూర్య జగపతి కాంప్లెక్స్, మెయిన్‌రోడ్, తుని, కాకినాడ జిల్లా.

డిమాండ్ నోటీసు (సంక్షిప్తం)

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

ఋణ గ్రహీత పేరు : 1) శ్రీమతి సూరవరపు సింధూ కృష్ణ, భర్త : శ్రీ ఎస్. వెంకట శరత్ కుమార్ రెడ్డి, ఫ్లాట్ నెం. 504, పంచవటి అపార్ట్‌మెంట్, సిరంగు వీధి, వెంకట్‌నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా 533 003, (2) శ్రీమతి కొక్కు శశికళ పుణ్యవతి, భర్త : శ్రీ కె. పార్థసారథి, ఫ్లాట్ నెం. 504, పంచవటి అపార్ట్‌మెంట్, సిరంగు వీధి, వెంకట్‌నగర్, కాకినాడ కాకినాడ జిల్లా 533 003, మరియొక చిరునామా : శ్రీమతి సూరవరపు సింధూకృష్ణ, భర్త : శ్రీ ఎస్. వెంకట శరత్ కుమార్ రెడ్డి, ఫ్లాట్ నెం. 206, చిట్టూరీస్ మెట్రో బ్లాక్ నెం.ఎ, అపార్ట్‌మెంట్, వీరవరం గ్రామం, తుని మున్సిపల్ ఏరియా, తుని, కాకినాడ జిల్లా (2) శ్రీమతి కొక్కు శశికళ పుణ్యవతి, భర్త : శ్రీ కె. పార్థసారథి, ఫ్లాట్ నెం. 206, చిట్టూరీస్ మెట్రో బ్లాక్ నెం.ఎ, అపార్ట్‌మెంట్, వీరవరం గ్రామం, తుని మున్సిపల్ ఏరియా, తుని, కాకినాడ జిల్లా, 533 401.

హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 38684126503 బ్రాంచ్: తుని మార్కెట్ బ్రాంచ్

చెల్లించవలసిన మొత్తం : రూ. 31,41,856/- (అక్షరాల రూ. ముప్పైఒక్క లక్షల నలభైఒక్క వేల ఎనిమిది వందల యాభైఆరు రూపాయలు మాత్రమే) ది. 02-02-2026 వరకు మరియు తదుపరి వడ్డీ, చార్జీలు మరియు ఇతర ఖర్చులు

ఎన్.పి.ఎ. తేది : 30-01-2026 డిమాండ్ నోటీసు తేది : 03-02-2026

తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరములు :

1) శ్రీమతి సూరవరపు సింధూ కృష్ణ, భర్త : శ్రీ ఎస్. వెంకట శరత్ కుమార్ రెడ్డి, (2) శ్రీమతి కొక్కు శశికళ పుణ్యవతి, భర్త : శ్రీ కె. పార్థసారథి, సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 7072/2019 మరియు రిజిస్టర్ భవన నిర్మాణ ఒప్పంద పత్రం డాక్యుమెంట్ నెం. 7073/2019, తేది 9-8-2019 తుని ఎస్.ఆర్.వో, మార్టిగేజ్ ప్రకారం

షెడ్యూల్ ఎ : కాకినాడ జిల్లా, తుని సబ్ రిజిస్టర్, తుని మున్సిపల్ ఏరియా, వీరవరం గ్రామం, సమీప డోర్‌నెం. 1-80-1/1, ఎస్.నెం. 185/3, 186/1లో మొత్తం ఎ.7.50 సెంట్ల విస్తీర్ణాన్ని ఉడా ఆర్.సి. నెం. 7751/2015/టిఎల్.జి/ఎల్1తో ఇండ్ల స్థలముల కొరకు మార్చబడి ది.2-1-2016 ఎల్.పి.నెం. 131/2015, ఎస్.నెం. 185/3లో 1254.62 చ॥గ॥లు మరియు ఎస్.నెం. 186/1లో 1287.44 చ॥గ॥లు. మొత్తం విస్తీర్ణం 2542.06 చ॥గ॥లు (2125.56 చ॥మీ॥లు)లో ప్లాట్ నెం. 74,75,76,77,78 మరియు 79లకు సరిహద్దులు. తూర్పు: 190.00 అడుగులు 57.95 మీ॥లు 40 అడుగుల లైఅవుట్ రోడ్. దక్షిణం : 121.05 అడుగులు 37.05 మీటర్లు మున్సిపల్ లేఅవుట్ స్థలం. పడమర : 189.00 అడుగులు 57.64 మీటర్లు 40 అడుగుల లేఅవుట్ రోడ్, ఉత్తరం : 121.00 అడుగులు 36.60 మీటర్లు 40 అడుగుల లేఅవుట్ రోడ్.. అన్ని సౌలభ్యాలు మరియు వ్యవహారిక హక్కులతో.

షెడ్యూల్ బి : పైన పేర్కొన్న "ఎ" షెడ్యూల్ ఆస్తిలో చిట్టూరి మెట్రో బ్లాక్ ఎలో 1815 చ॥గ॥ విస్తీర్ణంలో ప్లాట్ నెం.206తో విభజించబడని మరియు పేర్కొనబడని 75.50 చదరపు గజాల విస్తీర్ణంలో వాటాకు సరిహద్దులు : తూర్పు : ఓపెన్ స్కై, దక్షిణం : లిఫ్ట్ మరియు ఓపెన్ స్కై, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : లిఫ్ట్ మరియు ఓపెన్ స్కై అన్ని సౌకర్యాలు మరియు ఆచార హక్కులతో కార్ పార్కింగ్ మరియు సాధారణ ప్రాంతాలతో.

పైన ఉదహరించిన పేరు గల ఋణగ్రహీత భారతీయ స్టేట్ బ్యాంక్, తుని మార్కెట్ బ్రాంచ్, తుని, కాకినాడ జిల్లా నుండి టెర్మ్ లోన్ / క్యాష్ క్రెడిట్ పొందియున్నారు. హామీలు / స్థిరాస్తుల తనఖాపై హామీదారుల పూచీకత్తుననుసరించి పైన పేర్కొన్న ఋణగ్రహీతకు బ్యాంకు ఋణం ఇవ్వడం జరిగింది. పైన పేర్కొన్న ఋణగ్రహీత బ్యాంకు షరతులు, నిబంధనలను అనుసరించి ఋణము పొందియున్నారు. మరియు సదరు ఋణగ్రహీత సక్రమంగా ఋణము చెల్లించనందున, వారి ఖాతాను NPAగా రిజర్వు బ్యాంకు ఆదేశాలననుసరించి పరిగణించడమైనది. SARFAESI ACT క్రింద జారీ చేయబడిన ఈ నోటీసు ఋణగ్రహీత చిరునామా సక్రమంగా లేనందువల్లను లేక వారు ప్రస్తుత చిరునామాలో లేనందువల్లను లేక ఎటువంటి సమాధానం మీ నుండి అందలేని కారణంగా లేక మీకు పంపబడిన డిమాండు నోటీసును వెనక్కి త్రిప్పి పంపుట వలన ఈ నోటీసు ప్రచురితమైన తేది మొదలుకొని 60 రోజుల వ్యవధిలోగా ఋణగ్రహీత పైన పేర్కొన్న చెల్లించవలసిన అసలు + వడ్డీ (అంగీకరించిన వడ్డీ రేటు) మరియు ఇతరత్రా ఖర్చులు, మీ కారణంగా బ్యాంకుకు సంబంధించిన ఖర్చులు అన్నిటినీ అణా పైసలతో సహా బ్యాంకుకు చెల్లించవలెను. లేని పక్షంలో వసూళ్ళ నిమిత్తం ఋణగ్రహీతపై SARFAESI ACT క్రింద తగు చర్యలు తీసుకొనబడతాయి.

తేది : 03-02-2026 సం/- అధీకృత అధికారి
స్థలము : తుని భారతీయ స్టేట్ బ్యాంక్

భీమేశ్వరుడి సేవలో ఎస్పీ బిందుమాధవ్

ద్రాక్షారామ: కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ దంపతులు బుధవారం ద్రాక్షారామ భీమేశ్వరస్వామిని సందర్శించారు. స్వామి వారి పల్లకీ సేవలో పాల్గొన్నారు. ఆలయ మర్యాదలతో వారికి అధికారులు స్వాగతం పలికారు. స్వామివారిని, మాణిక్యాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం వేదాశీర్వచనం పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు. ద్రాక్షారామ ఎస్సై లక్ష్మణ్, గొల్లపాలెం ఎస్సై మోహన్‌కుమార్ ఉన్నారు.

ప్రభుత్వ కార్యకలాపాల్లో 'ఏఐ'

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్యకలాపాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) టెక్నాలజీని వినియోగించనున్నారు. దస్త్రాల నిర్వహణ, ఉత్తర, ప్రత్యుత్తరాల్లో దీని సమర్థ వినియోగానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. బుధవారం కలెక్టరేట్ కోర్టు మందిరంలో కలెక్టరేట్ సిబ్బందికి ఒకరోజు కార్యశాల నిర్వహించారు. కలెక్టర్ షాన్‌మోహన్, జేసీ అపూర్వభరత్ హాజరై ఏఐ సాంకేతికతపై సూచనలు చేశారు. రోజువారీ కార్యకలాపాల్లో ఏఐని భాగం చేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ఏఐ టూల్స్ వినియోగించడం ద్వారా మానవ తప్పిదాలను తగ్గించుకోవాలే తెలియజేశారు. అనుసరించాల్సిన విధానాలను వివరించారు. సీపీవో పి.త్రినాథ్, కలెక్టరేట్ పరిపాలనాధికారి సాధనాల రామ్మోహన్, విభాగాధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

సూచనలిస్తున్న కలెక్టర్, చిత్రంలో జేసీ

పర్యాటక భవనం.. నిరుపయోగం

ప్రముఖ శైవక్షేత్రం కోటిపల్లి రేవు ప్రాంతంలో నిర్మించిన పర్యాటక శాఖ హోటల్ భవనాలు దాదాపు ఆయిదేళ్లుగా నిరుపయోగంగా మిగిలాయి. నిర్మాణాలు పూర్తయినా యాత్రికులకు అందుబాటులోకి రాకపోవడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు రాత్రి సమయాల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి. కోటిపల్లికి నిత్యం భక్తులు, యాత్రికులు అధిక సంఖ్యలో వస్తుంటారు. వీరికి సరైన వసతి సౌకర్యం లేదు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో వీటిని నడిపేలా భావించారు. అయితే ఇప్పటివరకు వీటిని ప్రారంభించక పోవడంతో వృథా నిర్మాణాలుగా మారాయి. ఈ విషయమై ఎంపీటీసీ ఎస్.శ్రీనివాసును వివరణ కోరగా భవనాలు పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఉన్నాయని చెప్పారు. ఆ శాఖ అధికారులతో సంప్రదించి త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. - న్యూస్‌టుడే, పామర్రు

భవిష్యత్తులో మట్టి లేకుండా మొక్కలు

కడియం, న్యూస్‌టుడే: పచ్చని మొక్కలకు మట్టే కీలకం. అందులోని పోషకాలతో సూర్యరశ్మి నుంచి కిరణజన్యసంయోగ క్రియ ద్వారా ఆహారాన్ని తయారుచేసుకుంటాయి. కడియం నర్సరీలు జాతీయస్థాయిలో గుర్తింపు పొందాయి. ఇక్కడ కొన్ని లక్షల మొక్కలను పెంచుతారు. వీటికి తగిన మట్టి లేక సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో మట్టికి ప్రత్యామ్నాయంగా కోకోపిట్ వంటివాటిపై పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ విషయాలను వేమగిరిలోని పూలపరిశోధన కేంద్రం శాస్త్రవేత్త ఎం.లక్ష్మీపతి 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారిలా..

ప్రత్యామ్నాయంగా ఉపయోగిస్తున్నాం..

వరిపొట్టు, మేరుపుల్ల వ్యర్థ, ఆయిల్‌పామ్ వ్యర్థాలు, కోకోపిట్‌తో సమానంతరంగా వరిపొట్టు, వర్మీకంపోస్టు వినియోగించి కొన్ని రకాల మొక్కలను పెంచుతున్నాం. వాటి ఎదుగుదల బాగుంది. చాలా దేశాలు కోకోపిట్ వినియోగంతో మంచి ఫలితాలు సాధిస్తున్నాయి. బరువు తక్కువ కారణంగా వీటి రవాణా కూడా చాలా తేలిక. తెగుళ్ల వ్యాపించే అవకాశం తక్కువగా ఉంటుంది.

వేమగిరిలో మట్టిరహిత ప్రయోగాలతో పెరుగుతున్న మొక్కలు

ఉత్తరాది నుంచి దిగుమతి..

నర్సరీల్లో మొక్కల తయారీకి మట్టి కీలకంగా మారింది. పుదుచ్చేరి, కర్ణాటక, ఉత్తరాది ప్రాంతాల నుంచి ఏటా లక్షల విలువైన మట్టిని దిగుమతి చేసుకుంటున్నారు. అందులో చీడపీడలు ఉంటే మొక్కలపై తీవ్రప్రభావం చూపుతుంది. ఆకుమచ్చ, పసుపుపచ్చ తెగుళ్లు వ్యాపించే ప్రమాదం ఉంది. కడియం, ఆలమూరు, రాజమహేంద్రవరం గ్రామీణం, ప్రత్తిపాడు, అమలాపురం, అంబాజీపేట, ఆత్రేయపురం తదితర మండలాల్లో పూలతోటల సాగు ఎక్కువగా ఉంది. మట్టికి ప్రత్యామ్నాయ పదార్థాలపై రెండేళ్లుగా పరిశోధనలు చేస్తున్నాం.

అక్కడి ప్రభుత్వాల ప్రోత్సాహంతో..

కర్ణాటకలో మొక్కల ఉత్పత్తికి బయో కేంద్రాల స్థాపన అక్కడి ప్రభుత్వం ఊతమిస్తుండటంతో చీడపీడలు లేని మొక్కల తయారీలో అక్కడి రైతులు నిమగ్నమయ్యారు. బెంగళూరు, హోసూరులో సుమారు 1,500 టిష్యూ కల్చర్ కేంద్రాలున్నాయి. తర్వాత స్థానాల్లో గుజరాత్, మహారాష్ట్ర ఉన్నాయి. అక్కడి ప్రభుత్వాలు రైతులకు రాయితీలపై పాలీహౌస్ నిర్మాణాలు, విత్తనాలు, పనిముట్లు వంటివి అందిస్తూ ప్రోత్సహిస్తున్నాయి. మన రాష్ట్రంలో టిష్యూ కల్చర్ విధానాన్ని అవలంబించేందుకు రైతులు ముందుకు రావట్లేదు. ఈ విధానంలో తెగుళ్ల రహిత, మేలు జాతి మొక్కలు ఉత్పత్తి బాగుంటుంది.

'న్యూస్‌టుడే'తో ఐకార్ పూలపరిశోధన కేంద్రం శాస్త్రవేత్త, ఎం.లక్ష్మీపతి

ముఖాముఖి

సూక్ష్మ పోషకాలు అందించడం ద్వారా..

కొత్తపేట, కడియం, వెలివెల, ద్రత్తిపాడు వంటి ప్రాంతాల్లోని నేలలో నెమటోడ్స్ సమస్య అధికంగా ఉంది. దీంతో చామంతి, స్పాతీఫిల్లం వంటి మొక్కలను మన్ను లేకుండా పెంచుతున్నాం. ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయి. జీవ నియంత్రణ పద్ధతులతో కావాల్సిన నీరు, సూక్ష్మ పోషకాలు అందించడంతో పెరుగుదల బాగుంటుంది.

పంపాగేట్ల వద్ద కొండచిలువ పట్టివేత

అడవిలో విడిచిపెట్టిన సిబ్బంది

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం గ్రామంలోని పంపా గేట్ల వద్ద (మిస్సమ్మ కొండ సమీపంలో) ఆందోళనకు గురిచేసిన కొండ చిలువను అటవీశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో నిపుణుల బృందం పట్టుకుని అడవిలో విడిచిపెట్టింది. గేట్ల వద్ద భారీ కొండ చిలువ తిరుగుతుందని స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. కాకినాడకు చెందిన పాముల పట్టే రాజేష్ బృందం వచ్చి బుధవారం కొండ చిలువను పట్టుకుంది. పాండవుల మెట్ట అటవీ ప్రాంతంలో విడిచిపెట్టినట్లు మండల అటవీ శాఖ అధికారి నాగేశ్వరరావు తెలిపారు. 8.2 పొడవు, 12 కేజీల బరువు ఉంది.

అక్రమంగా ఎద్దుల తరలింపు

వాహనం నుంచి ఒకటి జారిపడడంతో వెలుగులోకి

గండేపల్లి, న్యూస్‌టుడే: ఎద్దులను అక్రమంగా తరలిస్తుండగా.. వాహనం నుంచి ఒకటి జారిపడిపోవడంతో విషయం వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖపట్నం నుంచి విజయవాడ వైపు జాతీయ రహదారి మీదుగా 8 ఎద్దులతో వెళ్తున్న బొలేరో వాహనం నుంచి గండేపల్లి మండలం జడ్.రాగంపేట సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్ వద్ద ఒకటి జారిపడిపోయింది. నడుము విరిగిపోవడంతో స్థానికులు అందించిన సమాచారం మేరకు పశు వైద్యులు సంఘటనాస్థలికి చేరుకొని గాయాలైన ఎద్దుకు వైద్యం అందించారు. మిగిలిన ఎద్దులతో ఉన్న వాహనాన్ని గండేపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీనిపై ఎస్సై శివనాగబాబు కేసు నమోదు చేశారు.

గండేపల్లి పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న ఎద్దులు

పుష్కర ఘాట్ల పరిశీలన

తాళ్లరేవు, న్యూస్‌టుడే: గోదావరి పరివాహక ప్రాంతాల్లో పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు పుష్కర ఘాట్లు ఎంతో కీలకమని జేసీ అపూర్వ భరత్ అన్నారు. గోవలంక, పిల్లంక గోదావరి పరివాహక ప్రాంతాల్లో జేసీ బుధవారం పర్యటించారు. పుష్కర ఘాట్ల పరిస్థితిపై ఆరా తీశారు. పోలేకుర్రులో శ్రీలక్ష్మీ గ్యాస్ ఏజెన్సీని పరిశీలించారు. గ్యాస్ వినియోగదారుడి పేరుతో వచ్చిన స్లిప్ ఆధారంగా పి.మల్లవరంలోని ఆ ఇంటికి వెళ్లి గ్యాస్ పంపిణీ, అదనపు వసూళ్లపై అడిగి తెలుసుకున్నారు. సుంకటరేవులో రైతు సేవా కేంద్రాన్ని సందర్శించారు. రైతులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. సర్పంచి కోరుకొండ సింహాద్రమ్మ, ఎంపీటీసీ మాజీ సభ్యుడు బోయిడి వేణుగోపాల్, డిప్యూటీ తహసీల్దార్ సూరిబాబు, డిప్యూటీ ఎంపీడీవో ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

గోవలంకలో ఘాట్ల వివరాలపై ఆరా తీస్తున్న జేసీ అపూర్వ భరత్

రహదారుల అంచులు ప్రయాణికులకు యమపాశాలు

సామర్లకోట, న్యూస్‌టుడే: సామర్లకోట - కాకినాడ రోడ్డుకు మరమ్మతులు చేసి నూతనంగా రహదారిని నిర్మించారు. గుత్తేదారులు బెర్ములు పూడ్చకుండా వదిలేశారు. గతంలో ఈరహదారిలో గుంతలు ఎక్కువగా ఉండటంతో ప్రయాణికులు రోడ్డు పక్క నుంచి వెళ్లడంతో పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. నూతనంగా ఈమార్గంలో రహదారిని నిర్మించడంతో అది ఎత్తుగా మారి పక్కన ఉన్న స్థలం ప్రమాదకరంగా మారింది. ఇటీవల సామర్లకోట మండలం మాధవపట్నం వద్ద సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తి అదే మార్గంలో కోతకు గురైన అంచున పడిపోయారు. అదేసమయంలో హైడ్రా వాహనం రావడంతో దానికింద పడి మృతి చెందాడు.

● వీకే రాయపురం వద్ద ద్విచక్రవాహనంపై వెళ్తున్న దంపతులు అంచున పడి క్షతగాత్రులయ్యారు. రోడ్డు నిర్మించిన గుత్తేదారుడు బెర్ములు పూడ్చకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు ఆవేదన చెందుతున్నారు.

వీకే రాయపురం వద్ద బెర్మ్ లేకుండా ప్రమాదభరితంగా రహదారి

గుత్తేదారుడ్ని ఆదేశించాం..

సామర్లకోట - కాకినాడ రోడ్డులో బెర్ములు పూడ్చాలని గుత్తేదారుడ్ని ఆదేశించాం. గ్రావెల్‌ను ఆప్రాంతంలో వేయిస్తున్నాం. రెండుమూడు రోజుల్లో సమస్య పరిష్కారం అవుతోంది. వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూస్తాం.

- లోవరాజు, ర.భ శాఖ జేఈ, సామర్లకోట

మార్చి 3న ఆలయాల మూసివేత

మామిడికుదురు: చంద్ర గ్రహణం సందర్భంగా మార్చి 3న నిత్య కైంకర్యాల అనంతరం ఉదయం 9 గంటలకు అప్పనపల్లి బాలబాలాజీస్వామి ఆలయాన్ని మూసివేస్తామని ఏసీ ఎం.రాంబాబురెడ్డి, వంశపారంపర్య ధర్మకర్త మొల్లేటి లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 4న సంప్రోక్షణ, అర్చనల అనంతరం ఉదయం 10 గంటల నుంచి భక్తులకు దర్శనాలను పునరుద్ధరిస్తామన్నారు.

అంతర్వేది: మార్చి 3న అంతర్వేది లక్ష్మీనరసింహ స్వామి ఆలయం మూసివేయనున్నట్లు ఏసీ నాగవరప్రసాద్ వెల్లడించారు. ఆ రోజు స్వామివారికి పంచామృతాల అభిషేకం అనంతరం 9 గంటల నుంచి మూసివేస్తారు. సుదర్శన నరసింహ హోమం రద్దు చేశారు. మార్చి 4 తెల్లవారు జామున సంప్రోక్షణ అనంతరం అర్జిత సేవలు, దర్శనాలు యథావిధిగా జరుగుతాయి.

వాడపల్లి క్షేత్రంలో నేటి పూజలు

● కోనసీమ తిరుమల వాడపల్లిలో గురువారం ఉదయం 5 గంటలకు ప్రభాత సేవ, మేలుకొలుపు, వేంకటేశ్వర సహిత లక్ష్మీఐశ్వర్య హోమం, ద్రవిడ వేదపారాయణం, నివేదన. ● 6 గంటలకు గోపూజ, అష్టోత్తర నామార్చన, దర్శనాలు ప్రారంభం. ● 11 గంటలకు నిత్య కల్యాణం ● 12 గంటలకు అర్చన ● మధ్యాహ్నం ఒంటి గంట నుంచి విరామం ● సాయంత్రం 4 నుంచి దర్శనాలు ప్రారంభం ● సాయంత్రం 6 గంటలకు అర్చన, 7.30 గంటలకు నైవేద్యం, 8 గంటలకు పవళింపు సేవ.

- న్యూస్‌టుడే, ఆత్రేయపురం

జేఈఈ మెయిన్ బి.ఆర్క్, బి.ప్లాన్ ఫలితాల్లో..

తిరుమల విద్యార్థుల ప్రతిభ

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ బి.ఆర్క్ అండ్ బి.ప్లానింగ్ జనవరి సెషన్ ఫలితాల్లో తిరుమల ఐఐటీ, మెడికల్ అకాడమీ విద్యార్థి ఆంధ్రప్రదేశ్‌లో మొదటి స్థానం సాధించారని తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. బి.ప్లానింగ్ విభాగంలో పైలా హర్షాదిత్య 99.95 పర్సంటైల్ సాధించి ఏపీ టాపర్‌గా నిలిచాడన్నారు. గొల్లా ప్రభవ్‌తేజ 99.92, గన్నమనీడి వాత్సల్య 99.57, గెడ్డం రాజనవీన్‌తేజ 99.42, లాగుడు నిఖిల్ 99.16 పర్సంటైల్ చొప్పున సాధించారన్నారు. 95 పర్సంటైల్ పైన 51, 90 పర్సంటైల్ పైన 123 విద్యార్థులు ఉన్నారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్‌బాబు, ప్రిన్సిపల్ వి.శ్రీహరితో కలిసి తిరుమలరావు అభినందించారు.

హర్షాదిత్య గొల్ల వైభవ్‌తేజ

శిశుగృహం బాలిక.. కేరళ దంపతులకు దత్తత

అమలాపురం కలెక్టరేట్: కోనసీమ శిశు గృహంలో ఆశ్రయం పొందుతున్న 15 నెలల చిన్నారి సంజనను దత్తత కార్యక్రమంలో భాగంగా కేరళ రాష్ట్రానికి చెందిన బాద్‌షా, సమీనా దంపతులకు గురువారం కలెక్టర్ మహేష్ కుమార్ అప్పగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో శిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేసిన తర్వాత మొదటిసారి చిన్నారిని దత్తత ఇస్తున్నట్లు చెప్పారు. దేశ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే వారికి ఇక్కడ ఆశ్రయం పొందుతున్న చిన్నారులను దత్తత ఇస్తారన్నారు.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

నేను, వీర్రాఘవ రెడ్డి మేడపాటి, S/o సత్తి రెడ్డి, R/o 15-75, శివాలయం వీధి, జి. మామిడాడ-533344. నా పేరు పాస్‌పోర్టులో "వీరఘవరెడ్డి మేడపాటి"గా తప్పుగా నమోదైంది. సరైన పేరు "వీర్రాఘవరెడ్డి మేడపాటి" మరియు భవిష్యత్తులో అన్ని అవసరాల కోసం అదే పేరును పరిగణించాలి.

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

కాకినాడకి దగ్గర కరకుదురులో రోడ్‌కు అనుకొని 1.50 ఎ॥ పొలం అమ్మకం. ఇండ్లస్థలాలు, కమర్షియల్‌కు అనువుగా ఉంటుంది. ✆ 94918 00990, 94938 04766.

EENADU for Advertisement Contact: 8008597607

EENADU eClassifieds

PLOT FOR SALE

KAKINADA CITY

308 Sq.yards West facing Commercial site for Sale/Lease at Karanamgari Junction, Kakinada. Cont: 94458 00581, 73933 40994.

JOBS

ELECTRICAL Or Instrumentation Engineers: (B.Tech & Diploma) 1+ Yrs Exp. in any Industry. Accountants: 8+ Yrs Exp. Financial Manager: 2+ Yrs Exp. ✆ 9550177629, 8143682132, 08834073924.

Wanted Receptionist to Work in GIDE Hospital, Kakinada. Contact Cell: 95337 81122.

Wanted Collection Boys, Lady Receptionist, Driver for a Chit Fund Company, Vidyuth Nagar, Kakinada. Cont. Cell: 79898 79447.

ప్రముఖ కంపెనీలలో కాంట్రాక్ట్ పద్ధతిలో గ్రౌండ్ లెవెల్ స్టాఫ్, ఏదైనా అర్హత, B.టెక్, డిప్లొమా, ITI, సిస్టమ్ ఆపరేటర్స్, సూపర్‌వైజర్. ✆ 8341177761

SECURITY GUARDS

తుని ప్రాంతంలో ప్రముఖ జ్యూయలరీ షాపులో పని చేయుటకు గన్‌మెన్ కావలెను (గన్+గన్ లైసెన్స్ తప్పనిసరి) డ్యూ: 12 గం॥ 30/31 రో॥ జీతం: 40000+ PF: 2000. Ph: 7893197794, 8978480164.

నెక్ సూచించిన కోడిగుడ్డ ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-80 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కోర్టులో గట్టిగా కేకలు వేసిన ఇద్దరికి జరిమానా

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: సివిల్ కేసు విషయంలో న్యాయమూర్తిపై గట్టిగా కేకలు వేసిన ఇద్దరికి రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ కాకినాడ మూడో అదనపు జేఎఫ్‌సీఎం న్యాయమూర్తి తీర్పు చెప్పినట్లు వన్‌టౌన్ సీఐ ఎం.నాగదుర్గారావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వివరాలివీ.. పెదపూడి మండలం, జి.మామిడాడకి చెందిన భీమన ఛత్రపతి, అతని భార్య ఝాన్సీ రాణి ఇరువురు 2024 జనవరి 4న సివిల్ కేసు విషయంలో కాకినాడ మూడో అదనపు సీనియర్ సివిల్ కోర్టులో కేకలు వేశారు. దీనిపై ఆ కోర్టు ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ వీర లక్ష్మణరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి ఛార్జిషీట్‌ను కోర్టులో ఉంచారు. వాదనలు అనంతరం ఇద్దరిపై నేరం రుజువుకావడంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు. జరిమానా కట్టలేని పక్షంలో మూడు నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	18,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	18,000-21,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	130-00
రిటైల్ లైవ్	157-00
డ్రెస్డ్	228-00
స్కిన్‌లెస్	259-00

డెలివరీ బాయ్‌పై సైబర్ కేసు నమోదు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఓ విశ్రాంతి ఉద్యోగి బ్యాంక్ ఖాతా నుంచి సుమారు రూ.5 లక్షలు మాయమైన ఘటనపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓ డెలివరీ బాయ్‌పై సైబర్ మోసం కింద కాకినాడ రెండో పట్టణ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాలివీ.. కాకినాడ, రామారావుపేటలోని ఓ అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న తోక హనుమంతరావు(77) గతనెల 29న ఒక మూంగ్‌దాల్ ప్యాకెట్‌ను ఓ యాప్ ద్వారా ఆర్డర్ పెట్టారు. దీనిని డెలివరీ బాయ్ కె.రాజు ఇంటికి తీసుకెళ్లి ఇవ్వగా, దాని ధర రూ.53 కాగా బిల్లులో రూ.111 ఉంది. ఈ విషయాన్ని విశ్రాంత ఉద్యోగి, డెలివరీ బాయ్‌ని ప్రశ్నించగా తనకు తెలియదని చెప్పాడు. కస్టమర్ కేర్‌తో మాట్లాడాలని ఓ నంబర్ ఇచ్చి డెలివరీ బాయ్ వెళ్లిపోయాడు. ఆ నంబర్‌కు కాల్ చేయగా అవతలి వ్యక్తి హిందీలో మాట్లాడటంతో హనుమంతరావుకు ఆభాష రాక ఫోన్ ఆపేశారు. అనంతరం ఈనెల 5, 6 తేదీల్లో అతని రెండు బ్యాంక్ ఖాతాల నుంచి విడతలవారీగా సుమారు రూ.5,00,930 నగదును గుర్తుతెలియని సైబర్ నేరగాళ్లు కాజేశారు. దీనిపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లండన్‌లో యువకుడి మృతి.. పెద్దాపురంలో విషాదం

పెద్దాపురం, న్యూస్‌టుడే: ఆ యువకుడు స్థానికంగా బిజినెస్ మేనేజ్‌మెంట్ కోర్సు చేశాడు. ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లాడు. అక్కడే ఉద్యోగంలో స్థిరపడ్డాడు. భవిష్యత్తులో ఇంకా మెరుగైన అవకాశాలను అందిపుచ్చుకుని.. తండ్రిని తనతో పాటు తీసుకువెళ్లి ఆనందంగా చూసుకోవాలని కలలు కన్నాడు. ఇంతలోనే అగ్ని ప్రమాదం సంభవించి మృత్యువాతకు గురయ్యాడు. దీంతో కాకినాడ జిల్లా పెద్దాపురం పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

పెద్దాపురం పట్టణంలోని కొండయ్యాపేటకు చెందిన గొంతి అభిషేక్ (28) ఎంబీఏ చేయడానికి మూడేళ్ల క్రితం లండన్ వెళ్లాడు. యూనివర్సిటీ ఆఫ్ ఈస్ట్ లండన్ (డాక్‌ల్యాండ్ క్యాంపస్)లో ఎంబీఏ పూర్తి చేసి ఆరు నెలల క్రితం అక్కడే ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేరాడు. మంగళవారం అర్ధరాత్రి తను ఉంటున్న నివాసంలో గ్యాస్ పైపులైన్ లీకై ప్రమాదం సంభవించింది. ఆసమయంలో మొదటి అంతస్తులో ఉన్న అభిషేక్ దట్టమైన పొగకి స్పృహ కోల్పోయాడు. మంటలు ఎగసిపడటంతో చనిపోయాడు. తండ్రి ఆస్కారరావు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా, పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఐఎన్‌టీయూసీ కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. కుమారుడి మృతితో ఆస్కారరావుని పలువురి కలిసి ఓదార్చారు.

క్రికెట్ స్టేడియం నిర్మాణంపై నీలినీడలు

స్వామి వారి భూముల కేటాయింపుపై హైకోర్టు స్టే

సర్పవరం(కరప): సర్పవరంలోని శ్రీరాజ్యలక్ష్మి సమేత భావనారాయణస్వామి ఆలయానికి చెందిన భూమిని క్రికెట్ స్టేడియానికి కేటాయించడం పట్ల హైకోర్టు బుధవారం స్టే ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో కాకినాడలో క్రికెట్ స్టేడియం నిర్మాణం కోసం భావనారాయణస్వామివారికి చెందిన సర్వే భూమిని ప్రభుత్వం కేటాయించింది. ఇందుకుగాను ఏడాదికి రూ.50వేలు చొప్పున మూడేళ్లకోసారి 33 శాతం పెంపుదలతో 33 ఏళ్ల లీజు చెల్లించేలా ఆంధ్ర క్రికెట్ సంఘానికి ఇటీవలే ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసి భూములను అప్పగించారు. దీనికిగాను రూ.8.27లక్షలు అడ్వాన్సుగా, ఏడాది లీజు సొమ్ముగా మరో రూ.8.27లక్షలు ఏసీఏ దేవాదాయశాఖకు చెల్లించగా ఈ సొమ్మును స్వామి వారి పేరుతో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. అయితే ఏపీ ధార్మిక, హిందూ మత సంస్థల ఎండోమెంట్స్ భూములను ఏసీఏకు లీజుకు ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ విజయవాడకు చెందిన వి.దుర్గాప్రసాద్, ఎ.దుర్గాభరత్‌లు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈమేరకు తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు నిలుపుదల చేస్తున్నట్లు హైకోర్టు స్టే ఉత్తర్వులు జారీచేసింది. ఎండోమెంట్ ఆస్తిని లీజుకు ఇవ్వరాదని పేర్కొని, మార్చి 12న రిట్ పిటిషన్‌తో పాటు జాబితా దాఖలు చేయాలని పేర్కొంది. దీంతో క్రికెట్ స్టేడియం నిర్మాణంపై నీలినీడలు కమ్ముకోవడంతో క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తుండగా.. స్వామి వారి భూములపై స్టే విధించడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

(c) eenadu

కాకినాడ

ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలకు పరీక్ష

కాకినాడ నగరం: జిల్లాలోని హంసవరం, శంఖవరం ప్రాంతాల్లో ఉన్న ఆదర్శ పాఠశాలల్లో (ఏపీ మోడల్ స్కూల్స్) ఆరో తరగతిలో ప్రవేశానికి ఏప్రిల్ 12న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని డీఈవో పిల్లి రమేష్ తెలిపారు. ఆ రోజు ఆయా పాఠశాలల్లో ఉదయం 10 నుంచి 12 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. పరీక్షలకు ఆన్‌లైన్‌లో www.dse.ap.gov.in, www.apms.apcfss.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పరీక్ష రుసుము ఓసీ, బీసీలకు రూ.200, ఎస్సీ, ఎస్టీలకు రూ.125 చెల్లించాలన్నారు. వివరాలకు సంబంధిత పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఎంఈవోలు, డీఈవో కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

భారతీయ విజ్ఞాన వ్యవస్థపై సదస్సు నేడు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: స్థానిక పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారతీయ విజ్ఞాన వ్యవస్థపై రెండు రోజుల పాటు 'అంతర్జాతీయ సదస్సు జరగనుంది. ఈ సదస్సు గురువారం ప్రారంభం కానుంది. ముఖ్య అతిథులుగా రాష్ట్ర కళాశాల విద్య కమిషనర్ డా.నారాయణభరత్ గుప్తా, కళాశాల విద్య సంయుక్త సంచాలకులు డా.సి.కృష్ణ తదితరులు హాజరు కానున్నారు. ముఖ్య వక్తలుగా నేపాల్, శ్రీలంక, దక్షిణ కొరియా, జర్మనీ, తదితర దేశాలకు చెందిన ప్రొఫెసర్లు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్లలో పాల్గొననున్నారని కళాశాల ప్రిన్సిపల్ డా.కె.ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు.

తేడా ఉంటే ఉపేక్షించం..!

కాకినాడ నగరంలో బుధవారం గాంధీనగర్‌లో పాల కేంద్రం, సినిమా రోడ్డులో మరో రెండు కేంద్రాల్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. శాంపిల్స్ సేకరించి నిబంధనలు ఉల్లంఘించిన వారికి నోటీసులు జారీచేశారు. పాలను ఎక్కడా కూడా ఐస్ బాక్సుల్లో ఉంచొద్దంటూ హెచ్చరికలు జారీ చేశారు.

– ఈనాడు, కాకినాడ

సమస్యల పరిష్కారం కోసమే పర్యటనలు

డీమార్ట్ ప్రాంతంలో పర్యటిస్తున్న కమిషనర్ సత్యనారాయణ

కాకినాడ నగరం: సమస్యల పరిష్కారం కోసమే రోజూ క్షేత్ర స్థాయి పర్యటనలు చేస్తున్నట్లు నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ అన్నారు. బుధవారం ఆయన డీమార్టు ప్రాంతంలో పర్యటించారు. పలుచోట్ల రోడ్ల చెంత ఆక్రమణలు చేసి బడ్డీలు పెట్టడాన్ని ఆయన గుర్తించారు. కాలువలపై ఉన్న బడ్డీలను తొలగించాలని ఆదేశించారు. అనంతరం శ్రీవిద్యా కాలనీ పార్కును ఆయన సందర్శించారు. పార్కులో సమస్యలపై ఆరా తీశారు. ఎంహెచ్‌వో పృధ్వీచరణ్, ఎఈ రత్నమాల, శానిటరీ ఇనస్పెక్టర్ నాయుడు, కాలనీ సంఘ అధ్యక్షుడు జి.సత్యమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదుపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు

ప్రతిఒక్కరూ పార్టీ సభ్యత్వం తీసుకోవాలి

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: 'సేనా సిద్ధం కండి..' అంటూ ఉద్యమ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం నుంచి ప్రారంభం కానుంది. బుధవారం కాకినాడ రామ్‌కోస హాల్ నందు వైద్యుడు, జనసేన నాయకుడు డా.బిట్ల కిరణ్, రజని దీపా ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఉద్యమ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై అవగాహన సదస్సును నిర్వహించారు. బిట్ల కిరణ్ మాట్లాడుతూ.. జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్‌కల్యాణ్ పిలుపు మేరకు సభ్యత్వం తీసుకోవడం వల్ల పార్టీ సభ్యుడిగా గుర్తింపు, గౌరవం, కార్యక్రమాల్లో ప్రాధాన్యత, కమిటీల్లో బాధ్యతలు అప్పగించేందుకు సభ్యత్వం తప్పనిసరన్నారు. రూ.5లక్షల ప్రమాద బీమా ద్వారా మీ కుటుంబానికి భరోసా అన్నారు. ఈ సభ్యత్వం నమోదు కోసం మీ సాధక్ (క్రియా వాలంటీర్)ను సంప్రదించాలని కోరారు. జనసేన నాయకుడు దుగ్గిన బాబ్జి మాట్లాడుతూ..

ప్రసవమంటే.. కోతే

ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆపరేషన్లే ఎక్కువ

న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ): ప్రతి మహిళకు అమ్మతనమంటే ఓ తీయని అనుభూతి. నవమాసాలు మోసి.. బిడ్డను కనడమంటే జీవితంలో మరపురాని ఘట్టం. అయితే కొన్ని ఆస్పత్రుల తీరు వారికి తీవ్ర ఇబ్బందులు తెచ్చిపెడుతోంది. ప్రసవానికెళ్తే 'కోత' కోయడమే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఆపరేషన్ చేయాల్సిందే అంటూ వేలకు వేలు వసూలు చేస్తున్నారు. మరోవైపు ఈ ఆపరేషన్లతో భవిష్యత్తులో ఆ మహిళ ఆరోగ్యంపై పెనుప్రభావం పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గర్భిణులకు సిజేరియన్లు నిర్వహించే వాటిలో ప్రైవేటు ఆసుపత్రులే ఎక్కువ. గత 4 ఏళ్లలో కాకినాడ జిల్లాలో గణాంకాలు చూస్తే ఈ విషయం అర్థమవుతోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు సాధారణ ప్రసవాలపై దృష్టి పెడుతుంటే, ప్రైవేటులో మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి. 2024-25లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో దాదాపు 15 వేల ప్రసవాలకు 5600 వరకు ఆపరేషన్లు జరగ్గా, అదే ప్రైవేటులో 10 వేలకు గాను 5600 మంది వరకు 'కోత' కోశారు. ఇక 2025-26లో ఇప్పటివరకు ప్రైవేటు ఆస్పత్రుల్లో 6812 ప్రసవాల్లో 5280 వరకు శస్త్రచికిత్సలు జరగడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

ప్రైవేటు ఆసుపత్రుల్లో సాధారణ కాన్పు అయ్యే అవకాశం ఉన్నా సిజేరియన్లు నిర్వహిస్తున్నారని, జేబులు గుల్ల చేస్తున్నారని పలువురు వాపోతున్నారు. జిల్లా వ్యాప్తంగా రిజిస్టర్ అయిన గైనిక్ ఆసుపత్రులు 25 కాగా, నమోదు కానివి వందల్లో ఉన్నాయి. ఆయా చోట్ల ఒక్కో కాన్పునకు దాదాపు రూ.50వేల నుంచి రూ.లక్ష తీసుకుంటున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు పేషంట్‌కి రూమ్ ఖర్చులు, మందులు, ఇతర ఖర్చులు అదనంగా వసూలు చేస్తున్నారు. అధికారులు పర్యవేక్షణా లోపంతోనే ఆసుపత్రులు తమ ఇష్టం వచ్చినట్లు దోచుకుంటున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.

జేబుకు వాత..

ఎన్నో ఇబ్బందులు

సాధారణ ప్రసవాలతోనే ఆరోగ్యపరంగా అనేక సత్ఫలితాలున్నాయని నిపుణులు చెబుతున్నారు. భవిష్యత్తులోనూ ఎలాంటి రుగ్మతలకు గురికాకుండా ఉండవచ్చునని అంటున్నారు. శస్త్రచికిత్సలు చేస్తే ఆయా మహిళలు భవిష్యత్తులోనూ ఎన్నో అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉందని చెబుతున్నారు. సిజేరియన్ వల్ల రెండో కాన్పు సమయంలో సంక్లిష్టమవుతుందని తెలిపారు. దీంతో ఇతర సమస్యలు ఎక్కువ అవుతాయని పేర్కొన్నారు.

● 2025-26 ఏడాదికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిజేరియన్ శాతం 41 ఉండగా, ప్రైవేటు ఆసుపత్రుల్లో 77 శాతం ఉండడం గమనార్హం.

వివరాలు	2022-23		2023-24		2024-25		2025-26 (జనవరి)	
	ప్రభుత్వ	ప్రైవేటు	ప్రభుత్వ	ప్రైవేటు	ప్రభుత్వ	ప్రైవేటు	ప్రభుత్వ	ప్రైవేటు
మొత్తం డెలివరీలు	18053	13794	16359	14053	14835	10701	11028	6812
సిజేరియన్లు	6102	9878	5507	7963	5643	5653	4591	5280
సాధారణ ప్రసవాలు	11951	3916	10852	6090	9192	5048	6437	1532

27న కార్యశాల

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: మానవ అక్రమ రవాణా నిరోధక చట్టం, పోక్సో చట్టంపై ఈనెల 27న ఉదయం 10 గంటలకు కాకినాడ భానుగుడి కూడలి సమీపంలో పోలీస్ కన్వెన్షన్ హాలులో ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిణి సిహెచ్.లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యశాలలో ఎస్పీ, ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారు.

ఇంటర్ పరీక్షలకు 883 మంది డుమ్మా

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఇంటర్ పరీక్షలలో భాగంగా బుధవారం మూడో రోజు ఆంగ్లం-1 పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 23,112 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉంది. 22,228 మంది పరీక్ష రాశారు. 883 మంది గైర్హాజరయ్యారు. పలు పరీక్షా కేంద్రాలను డీఐఈవో వి.కేశవరావుతో పాటు పరీక్షల జిల్లా కమిటీ సభ్యులు డా.జె.రాంబాబు, వి.శ్రీనివాస్, డీవీకే వర్మ పరిశీలించారు. జిల్లాలోని 58 కేంద్రాల్లోను పరీక్షలు ప్రశాంతంగానే జరిగినట్లు డీఐఈవో కేశవరావు తెలిపారు.

నగరంలో వర్షం..

రహదారులు జలమయం

భాస్కర్‌నగర్ ప్రధాన రహదారిపై నిలిచిన వర్షపునీరు

సాంబమూర్తినగర్(కాకినాడ), మసీదుసెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ నగరంలో బుధవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో ప్రధాన రహదారులు, కాలనీ వీధులు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రధానంగా కొత్త కాకినాడ, శాంతినగర్, గొడారిగుంట, కొత్తపేట మార్కెట్ తదితర ప్రాంతాల్లో రహదారులపై వర్షం నిలిచిపోవడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. కాలువలు నిండి మురుగంతా రోడ్లపైకి చేరింది. శాంతినగర్‌లోని ఓ వీధి మొత్తం జలమయం అవడంతో పాఠశాలల చిన్నారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. అకాల వర్షం కారణంతో నగరమంతా చల్లబడటంతో ప్రజలు కాస్త సేదతీరారు. ★ నగరంలో బుధవారం సాయంత్రం ఈదురుగాలులు, ఉరుములు మబ్బు వాతావరణం అనంతరం భారీ వర్షం కురిసింది. అకస్మాత్తుగా కురిసిన వర్షానికి కాకినాడలోని పలు లోతట్టు ప్రాంతాలు, ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. భాస్కరనగర్, శాంతినగర్, టుటౌన్, సినిమారోడ్డు, మెయిన్‌రోడ్డు, గాంధీబొమ్మ సెంటర్ తదితర ప్రాంతాల్లోని రహదారులు నీటమునిగాయి. దాంతో అకస్మాత్తుగా కురిసిన వర్షానికి వాహనదారులు వర్షంలో తడుస్తూ ముందుకు సాగారు. రహదారులపై నిలిచిన నీరు కారణంగా వాహనదారులు, పాదచారులు ఇబ్బందులకు గురయ్యారు.

మదర్‌థెరిసా కూడలి వద్ద వర్షం నీరు

చోదకులు శిరస్త్రాణం ధరించాలి

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్-1 సీఐ రమేష్

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనాలు నడిపే ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించాలని కాకినాడ ట్రాఫిక్-1 సీఐ ఎన్.రమేష్ అన్నారు. బుధవారం స్థానిక టౌన్‌హాల్ కూడలి వద్ద వాహనదారులకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. ట్రిపుల్‌రైడింగ్, బైక్ స్టంట్స్, అధిక వేగం వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకూడదని కట్టడి చేసేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు.

డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడదాం..

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరూ పాటుపడాలని ఈగల్ టీం సీఐ జి.వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం కాకినాడ ఎంఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ వద్దు బ్రో పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ.. గంజాయి సంబంధిత కదలికలపై ఎటువంటి సమాచారం ఉన్నా 1972 టోల్ ఫ్రీ నంబరుకు తెలియజేయాలన్నారు. వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఎన్డీపీఎస్ చట్టాలను వివరించి, వాటిలో చిక్కుకుంటే జీవితం ఎలా నాశనమవుతుందో తెలిపారు. విద్యార్థులకు సైబర్ నేరాల గురించి కూడా అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో డ్రగ్స్‌పై ప్రతిజ్ఞ చేయించి, డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదం చేయించారు. ఈగల్ బృంద సభ్యులు కె.ఆంజనేయులు, కె.ధర్మతేజ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ వద్దు బ్రోపై అవగాహన కార్యక్రమంలో బ్రోచర్లను ప్రదర్శిస్తున్న ఈగల్ బృందం, విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు

రోడ్డు విస్తరణ సరే.. స్తంభం మాటో!

స్థానిక నాగమల్లితోట కూడలి నుంచి ఆర్టీవో కార్యాలయం కూడలి వరకు రహదారిని విస్తరించి, విద్యుత్తు స్తంభాలను మార్పు చేయపోవడంతో ఇవి ప్రమాద సంకేతాలు మోగిస్తున్నాయి. హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్, సాంఘిక సంక్షేమ, వ్యవసాయశాఖ కార్యాలయాలకు వెళ్లే ఈ దారిలో విద్యుత్తు స్తంభాన్ని పక్కకు జరిపకుండా రహదారి పనులు పూర్తి చేసి చేతులు దులుపుకున్నారు. దీంతో వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా రహదారి మధ్యలో ఉన్న స్తంభాన్ని మార్పు చేయాలని స్థానికులు, వాహనచోదకులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

ఇలాఉంటే.. కాలువ శుభ్రత ఎలా..?

కాకినాడ సినిమా రోడ్డులోని నాగేంద్రుడి గుడి ఎదురుగా వీధిలో కాలువ ఆక్రమణకు గురవడంతో మురుగు పారడం లేదు. కాలువపై దుకాణాలకు సంబంధించిన సామగ్రి ఉంచడంతో పారిశుద్ధ్య సిబ్బంది కాలువను సరిగా శుభ్రం చేయడం లేదని, దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోయారు. నగరపాలక అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

రోగాలు దరిచేరవా..?

చుట్టూ మురుగు.. మరో వైపు కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు.. అక్కడే పబ్లిక్ కొళాయి వద్ద తాగునీరు పట్టుకుంటున్న ఓ మహిళ. వెరసి నీరు ఏ మాత్రం కలుషితమైనా రోగాలు రావడం ఖాయం. కొత్తకాకినాడ ప్రధాన రహదారిలో గుడి వద్ద దృశ్యమిది. బుధవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి ఈ పరిస్థితి నెలకొంది. అధికారులు దీనిపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

కంకర వదిలేశారు..

కాకినాడ నగరంలో అత్యంత రద్దీగా ఉండే ఎస్.అచ్యుతాపురం రైల్వేగేటు వద్ద ఇటీవల మరమ్మతులు పూర్తి చేశారు. పట్టాలు, రహదారికి మధ్య ఎత్తుపల్లాలు ఉండటంతో సరిచేశారు. ఈ పనులకు తెచ్చిన కంకరను గుట్టలుగా రైల్వేగేటుకు ఇరువైపులా వదిలేయడంతో వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ కృష్ణుడు గుడికి ఎదురుగా ఉన్న రోడ్డుపై కంకర వదిలేయడంతో అది చెల్లాచెదురై వాహనచోదకులు పడిపోతున్నారు. కంకరను తొలగించి, ఇక్కట్లు తప్పించాలని స్థానికులు, వాహనచోదకులు రైల్వే అధికారులను కోరుతున్నారు.– న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

ప్రమాదకరంగా గుంత..

శాంతినగర్ ప్రధాన రహదారిపై గుంత ప్రమాదకరంగా ఉంది. కళాశాలలు, పాఠశాలల కాంప్లెక్స్, ఇతర ప్రాంతాలకు ఎక్కువగా వెళ్లే రహదారి కావడంతో నిత్యం రహదారి గుండా వేల సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. గుంత కారణంగా ఎప్పుడు ఏ ప్రమాదం బారిన పడతామోనని వాహనదారులు, స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గుంతను పూడ్చాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మసీదుసెంటర్

పూర్వ విద్యార్థికి సన్మానం

రమ్యశ్రీని సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం, విద్యార్థినులు

సాంబమూర్తినగర్, గాంధీనగర్, న్యూస్‌టుడే: అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్సెస్ గ్రూప్-1 అధికారిగా ఎంపికైన జీపీటీ పూర్వ విద్యార్థిని జాలాది రమ్యశ్రీని ప్రభుత్వ మహిళా సాంకేతిక కళాశాలలో బుధవారం కళాశాల యాజమాన్యంతోపాటు విద్యార్థినులు ఘనంగా సత్కరించారు. ప్రిన్సిపల్ డా.కె.సుజాత మాట్లాడుతూ.. సామాన్య కుటుంబంలో జన్మించిన రమ్యశ్రీ పట్టుదలతో చదివి ఇంతటి విజయాన్ని సాధించారని కొనియాడారు. రమ్యశ్రీని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు అందరూ అనేక విజయాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కళాశాల అభివృద్ధికి తోడ్పడతానని ఆమె హామీ ఇచ్చారు.

కొండంత ఆశా..!

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ పరిధిలో ఖాళీగా ఉన్న ఆశ కార్యకర్తల కొలువులకు బుధవారం కలెక్టరేట్‌లో ముఖాముఖీ నిర్వహించారు. 40 పోస్టులకు 300 మంది అభ్యర్థినులు హాజరయ్యారు. గ్రామ,వార్డు సచివాలయాల పరిధిలో క్షేత్రస్థాయిలో పని చేసే ఆశ కార్యకర్తల పోస్టులకు పెద్ద ఎత్తున దరఖాస్తులు రావడంతో వీరిని కలెక్టరేట్ పీజీఆర్ఎస్ మందిరానికి పిలిచి వైద్య,ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ నిర్వహించారు. డీఆర్వో టి.తిప్పేనాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసి జిల్లాస్థాయి కమిటీ సభ్యులు డీఎంహెచ్‌వో నరసింహనాయక్, ఐసీడీఎస్ పీడీ సీహెచ్.లక్ష్మి, డీసీహెచ్ఎస్ మహేశ్వరరావు సమక్షంలో అభ్యర్థినులకు ముఖాముఖీ నిర్వహించారు. కొండంత ఆశతో వీరంతా ఈ పోస్టులకు దరఖాస్తు చేశారు. ఫలితాలను గురువారం కలెక్టరేట్‌తో పాటు జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రదర్శిస్తామని డీఆర్వో తిప్పేనాయక్ తెలిపారు.

ఆశా కార్యకర్తల పోస్టుల ఎంపికకు హాజరైన అభ్యర్థినులు

సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపునకు కృషి

కాకినాడ నగరం,: సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ (టీచరు ఎలిజిబులిటీ టెస్ట్)నుంచి మినహాయింపునకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తోందని టెట్‌పై ప్రభుత్వ సలహాదారు డా.కృష్ణవినాయక్ తెలిపారు. టెట్‌పై ప్రభుత్వం నియమించిన సలహాదారు కృష్ణవినాయక్‌ను బుధవారం అమరావతిలో తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం (టీఎన్ఎస్‌యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.జయరాజు నేతృత్వంలో ఆ సంఘ నాయకులు కలిశారు. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ అర్హతపై అనేక మంది ఇబ్బంది పడుతున్నారని వారు వివరించారు. దీనిపై కృష్ణవినాయక్ స్పందిస్తూ.. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్‌ను నిర్వహించాల్సి వచ్చిందన్నారు. కృష్ణవినాయక్‌ను కలిసిన వారిలో ఉమ్మడి జిల్లా టీఎన్ఎస్‌యూ గౌరవాధ్యక్షుడు వి.లజపతిరాయ్, జిల్లా అధ్యక్షుడు కోరుకొండ సత్యనారాయణ, బాలస్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కృష్ణవినాయక్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న జయరాజు, తదితరులు

ఏడేళ్లుగా వదిలేశారు..!

తూరలతో సాగునీటి ప్రవాహానికి అడ్డంకులు

న్యూస్‌టుడే, తాళ్లరేవు

సుమారు ఏడేళ్ల నుంచి వంతెన కోసం ఆయకట్టు రైతులు ఎదురు చూస్తున్నారు. మసకపల్లి లాకుల నుంచి వచ్చే సాగునీరంతా తూరలతో నిర్మించిన వంతెన వద్దనే నిలిచిపోయి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఏటా శివారు ఆయకట్టుకు నీరందక పంట దిగుబడి పడిపోతోంది. కొత్త వంతెన నిర్మించాలని ప్రజా ప్రతినిధులు, అధికారులను రైతులు వేడుకుంటున్నారు.

ఇదీ సమస్య: ఇంజరం ప్రధాన పంట కాలువపై ఏడేళ్ల క్రితం పురాతన వంతెన కుంగిపోయింది. సుంకరపాలెం నుంచి రాజమహేంద్రవరం వెళ్లే ఆర్టీసీ బస్సు, లారీలు, ఇతర వాహనాలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటాయి. దాని పక్కనే తూరలతో తాత్కాలిక వంతెన నిర్మించారు. తూరలపై వేసిన రహదారి గుంతలుగా మారి అధ్వానంగా తయారైంది. ఎగువ నుంచి వచ్చే నీరంతా ఈ తూరల నుంచే దిగువకు వెళ్లాల్సి ఉంది. తూరల వద్దనే చెత్తతో పాటుగా మట్టితో తూరలు మూసుకు పోతున్నాయి. వారానికోసారి టన్నుల కొద్దీ చెత్తను యంత్రాల సాయంతో తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. శివారు ఆయకట్టు ప్రాంతాల్లో వరి పొలం పొట్ట దశకు వచ్చే సమయంలో నీరందక పంట ఎండిపోతోందని రైతులు వాపోతున్నారు. పి.మల్లవరం, పత్తిగొంది, గ్రాంటు, మూలపొలంలో శివారు ఆయకట్టు భూములకు నీరందక వరి చేలు బీటలు తీయడంతో ఆరేళ్ల నుంచి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఏడాదైనా వంతెన పనులు ప్రారంభించాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

రూ.3 కోట్లు మంజూరు.. ఈ సమస్యను ఆర్ అండ్‌బీ జేఈ లక్ష్మీప్రసన్న వద్ద ప్రస్తావించగా 2024లో ఎస్‌డీఎంఎఫ్ నిధులు రూ.3 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. వంతెన నిర్మాణానికి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించామన్నారు. అనుమతి రాగానే వంతెన నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

ఔషధ నియంత్రణాధికారుల తనిఖీలు

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: నిబంధనలు పాటించని పలు మెడికల్ దుకాణాలు, ఏజెన్సీలపై ఔషధ నియంత్రణాధికారులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. కాకినాడ అర్బన్‌లోని జీజీహెచ్, కొమ్మిరెడ్డి వారివీధి లోని రెండు ఔషధ దుకాణాలు, రెండు ఏజెన్సీల్లో తనిఖీలు నిర్వహించామని కాకినాడ అర్బన్ డ్రగ్ ఇన్స్‌పెక్టర్ పర్వీన్ సుల్తానా తెలిపారు. ఫార్మసిస్ట్ లేని దుకాణాలు, బిల్లులు సరిగా రాయకపోవడం, సేల్స్ బిల్లులు సక్రమంగా లేని వాటిని గుర్తించి చర్యలు తీసుకున్నామన్నారు. వీటిని మూసివేసి సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశామని ఆమె తెలిపారు. నిబంధనలు పాటించని మరిన్ని మెడికల్ ఏజెన్సీలపై తనిఖీలు నిర్వహిస్తున్నామని, అవకతవకలను గుర్తిస్తే వాటిపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఓ మెడికల్ దుకాణాన్ని మూసివేసిన దృశ్యం

ఆదాయాన్ని లెక్కిస్తున్న అర్చకులు, సేవాదళ కార్యకర్తలు

హుండీ ఆదాయం రూ.10.50 లక్షలు

సర్పవరం(కరప): ప్రముఖ పుణ్యక్షేత్రం సర్పవరంలోని రాజ్యలక్ష్మి సమేత శ్రీభావనారాయణస్వామి ఆలయ హుండీని బుధవారం లెక్కించారు. కాకినాడ గ్రామీణ మండలం సర్పవరంలోని స్థానిక ఆలయంలో ఈవో రాపాక శ్రీనివాసరావు, సీఎఫ్‌వో గ్రేడ్-1 ఈవో ఎం.ఎం.వీరభద్రరావు పర్యవేక్షణలో అర్చకులు, సేవాదళ కార్యకర్తలు, గ్రామస్థుల సమక్షంలో పది హుండీలను లెక్కించగా రూ.10.50లక్షలు ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు.

ఉపాధి పథకం కొనసాగించాలి

నిరసన తెలుపుతున్న పేదలు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బుధవారం కలెక్టరేట్ వద్ద పేదలు ఆందోళన చేపట్టారు. సీపీఐ(ఎంఎల్) లిబరేషన్, అనుబంధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. పేదలు స్థానిక ఇంద్రపాలెం వంతెన వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. లిబరేషన్ పొలిట్ బ్యూరో సభ్యుడు వి.శంకర్, రాష్ట్ర కార్యదర్శి బుగతా బంగార్రావు మాట్లాడుతూ.. వీబీ రామ్‌జీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి పథకం ద్వారా ఏడాదికి 200 రోజులు పనిదినాలు కల్పించి, కనీస వేతనం రూ.600 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతినిధులు ఏగుపాటి అర్జునరావు, ఎ.ఉదయ్‌కిరణ్, కె.జనార్ధన్, గొడుగు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీజే సేవాపథం

కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీజే సభ్యులు

సాంబమూర్తినగర్: ఆర్టీసీ బస్టాండు సమీపంలోని విముక్తి లెప్రసీ కాలనీలో మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ఎండీ హలీమ్ ఆధ్వర్యంలో సభ్యుల బృందం కాలనీలోని దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల గాయాలను శుభ్రం చేసి, కట్లు కట్టారు. అనంతరం విశ్రాంత హెచ్ఎం, ఎంపీజే సభ్యుడు షేక్ నూరుద్దీన్, ఖైరున్నీసా ఆర్థిక సహకారంతో అరటిపండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యదర్శి ఉస్మాన్ షబ్బీర్, దౌలానా బాషా, షాకీర్, పావని, అల్లాహ్ బాషా, సలీమ్ పాల్గొన్నారు.

మత్స్యకారుడి మృతిపై కేసు

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: మత్స్యకారుడు అనుమానాస్పద మృతిపై కాకినాడ పోర్టు పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాలివీ.. కాకినాడ, హార్బర్‌పేటకి చెందిన టి.ఏసు(54) చేపలవేట జీవనాధారం. మద్యం తాగుతుంటారు. ఈనెల 24న ఉదయం ఇంటి వద్ద నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. భార్య, కుమారుడు కలిసి ఏసు ఆచూకీ కోసం గాలించారు. స్థానిక హార్బర్‌పేటలోని నూకాలమ్మ గుడి వద్ద అపస్మారకస్థితిలో పడి ఉన్నాడు. దాంతో చికిత్సనిమిత్తం జీజీహెచ్‌కు తరలించారు. వైద్యులు పరీక్షించి మృతిచెందినట్లు ధ్రువీకరించారు. దీనిపై ఏసు భార్య మణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

నాటక ప్రదర్శనలో కళాకారులు

ఆకట్టుకున్న నాటక ప్రదర్శన

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో పరిషత్ నాటకాల పోటీలు ఆకట్టుకుంటున్నాయి. బుధవారం కాకినాడకు చెందిన శ్రీసాయి కార్తిక్ క్రియేషన్స్ వారి ఆధ్వర్యంలో మధురస్వరం నాటిక ప్రదర్శన జరిగింది. ఈ నేపథ్యంలో వారి మధ్య జరిగే సన్నివేశాలు ఆకట్టుకున్నాయి.

ఈ-పంట నమోదు నూరు శాతం పూర్తిచేయాలి

పెదపూడి, న్యూస్‌టుడే: రబీ పంటకు సంబంధించి ఈ-పంట నమోదును నూరు శాతం పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ జేడీ ఎన్.విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం పెదపూడి మండలం కాండ్రేగుల, సంపర గ్రామాల్లో నమోదును ఆయన పరిశీలించారు. వాతావరణ మార్పులతో వచ్చిన పంటనష్టాన్ని పూర్తిగా అంచనా వేయాలని సూచించారు. పరిహారంతో పాటు ప్రభుత్వం ఇచ్చే పూర్తి మద్దతు ధర రైతులకు అందించడానికి అవకాశం ఉంటుందన్నారు. రైతు గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకోవడం ద్వారా ప్రభుత్వ రాయితీలు, పథకాలు పొందొచ్చని చెప్పారు. కాకినాడ ఏడీ దుర్గాలక్ష్మి, వ్యవసాయాధికారి ఎన్.సత్యప్రసాద్, వ్యవసాయ శాఖ సిబ్బంది ఉన్నారు.

నాణ్యమైన ఆహారం అందించేలా చర్యలు

నాణ్యతను అడిగి తెలుసుకుంటున్న కమిషనర్ సత్యనారాయణ

సర్పవరం(కరప): పేద ప్రజలకు అన్న క్యాంటీన్ల ద్వారా నాణ్యమైన ఆహారం అందించేలా చర్యలు చేపడుతున్నామని కాకినాడ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ అన్నారు. కాకినాడ గ్రామీణమండలం సర్పవరంజంక్షన్‌లోని అన్న క్యాంటీన్‌ను బుధవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేసి పరిసరాలను, ఆహార పదార్థాల నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. హెల్త్ ఆఫీసర్ డా.పృథ్వీచరణ్, ఏఈ రత్నమాల తదితరులు పాల్గొన్నారు.

జీతాలు పెంచాలని వినతి

వినతి పత్రం ఇస్తున్న నాయకులు

పిఠాపురం, న్యూస్‌టుడే: విద్యాశాఖలో వివిధ హోదాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు సేవలు క్రమబద్ధీకరించి, జీతాలు పెంచాలని ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు బాల గణేష్, పిఠాపురం కోఆర్డినేటర్ కొండ్రాజులు కోరారు. బుధవారం పిఠాపురం వచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఓఎస్‌డీ వెంకటకృష్ణకు వినతి పత్రాన్ని అందజేశారు. మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్తానని ఆయన భరోసా ఇచ్చినట్లు తెలిపారు.

47 మందికి ఉపాధి అవకాశాలు

జాబ్‌మేళాకు హాజరైన యువతీయువకులు

సామర్లకోట, న్యూస్‌టుడే: సామర్లకోట టీటీడీసీలో బుధవారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 47 మంది నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలకు ఎంపికయ్యారు. డీఆర్డీఏ పీడీ జి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సీడాప్ ఆధ్వర్యంలో డీ మార్ట్ ప్రతినిధులు జాబ్‌మేళా నిర్వహించారు. డీమార్ట్‌లో అసోసియేట్స్, క్యాషియర్, పర్చేజ్ ఆఫీసర్ ఉద్యోగాలకు 168 మంది అభ్యర్థులు హాజరు కాగా వారిలో 47 మంది ఎంపికైనట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. జేడీఎం పీవీఎన్ కిరణ్, ప్లేస్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ సురేష్, చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

రీసర్వేలో భూమి మాయం



పసల మాధవి పాత పాస్ పుస్తకంలో గతంలో 9.17 ఎకరాలుగా..



రీసర్వే తర్వాత 8.94 ఎకరాలుగా ఇలా..

● పెద్దాపురం పట్టణానికి చెందిన పసల మాధవికి పెద్దాపురం మండలం వాలుతిమ్మాపురం గ్రామంలో పూర్వం నుంచి 9.17 ఎకరాలు ఉండగా రీసర్వేలో 8.94 ఎకరాలుగా వచ్చింది. సుమారు 23 సెంట్లు భూమి మాయమైంది.

● సామర్లకోట మండలం జి.మేడపాడు గ్రామానికి చెందిన చంద్రు విశ్వనాథానికి 2.03 ఎకరాలకుగాను సుమారు 39 సెంట్లు తక్కువ పడింది. ఇదే గ్రామానికి చెందిన చిగురుపాటి జ్యోతిలక్ష్మికి 3.02 ఎకరాలకుగాను సుమారు 50 సెంట్లు తక్కువ వేశారు.

● కరప మండలం అరట్లకట్టకు చెందిన గుణ్ణం మాధవికి రీసర్వేలో 13సెంట్లు భూమి తక్కువగా చూపిస్తోంది. ● కరపకు చెందిన ఎం.రామచంద్రరావుకు కొంగోడులో ఉన్న 3.53ఎకరాలకు గాను 3.28ఎకరాలు మాత్రమే పాసుబుక్‌లో నమోదైంది.

● కరపలో పినపోతు సీతకు ఎకరం భూమి ఉంది. కొత్తగా ఇచ్చిన పాసుబుక్‌లో కులం ధ్రువీకరణ మారిపోవడంతో ఇక్కట్లు పడుతున్నారు.

ఆందోళన చెందుతున్న రైతులు

పెద్దాపురం, కరప, న్యూస్‌టుడే: రైతులకు అనేక సంవత్సరాలుగా భూ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఇప్పటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాత పాస్‌పుస్తకంలో ఉన్న భూమి కంటే రీసర్వే చేసిన తరువాత తమకున్న భూమి తగ్గిపోయిందని లబోదిబోమంటూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. గత వైకాపా ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా భూ రీసర్వే చేసింది. అప్పట్లోనే రైతుల పాస్ పుస్తకాల్లో భూమి కొలతల్లో తప్పులు దొర్లాయి. దీంతో కూటమి ప్రభుత్వం రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో తప్పులు సవరించి రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఇప్పుడు కూడా రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ లోపంతో కొత్త పాస్ పుస్తకాల్లోనూ అక్కడక్కడా తప్పులు దొర్లాయి. వాటిని సరిచేయాలని రైతులు ఆధారాలతో వినతిపత్రాలు సమర్పించుకుంటున్నారు. ● పెద్దాపురం నియోజకవర్గంలో 41 గ్రామ పంచాయతీలకుగాను గత వైకాపా ప్రభుత్వంలో 32 గ్రామాల్లో రీ సర్వే చేయగా.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దాపురం మండలం కట్టమూరు, జె.తిమ్మాపురం గ్రామాల్లో పూర్తయింది. ప్రస్తుతం ఆనూరు గ్రామంలో సర్వే జరుగుతోంది. ఇటీవల గ్రామసభలు నిర్వహించి నియోజకవర్గంలో 16,389 పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు.

దరఖాస్తు చేస్తే సర్వే చేయిస్తాం..

ఎక్కడైనా రైతుల భూమికి సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకాల్లో వ్యత్యాసం ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చు.. తిరిగి సర్వే చేయించి వారికి తప్పకుండా న్యాయం చేస్తాం. - కె.శ్రీరమణి, ఆర్డీవో, పెద్దాపురం

బాల్య వివాహాలను నియంత్రించాలి

కొత్తపల్లి, న్యూస్‌టుడే: యు.కొత్తపల్లి మండలం మూలపేట జడ్పీ పాఠశాలలో బాల్య వివాహ ముక్త్ భారత్ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం బాల్య వివాహాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ దుర్గారాణి మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. వీటిని అరికట్టే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో దుర్గాదేవి తదితరులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్త వేర్వేరుగా అందించాలి

కరప, న్యూస్‌టుడే: తడి-పొడి చెత్తను విడివిడిగా పారిశుద్ధ్య సిబ్బందికి అందజేసేలా ప్రజలు సహకరించాలని డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు సూచించారు. కరపమండలం గొడ్డటిపాలెంలో బుధవారం ఆయన పరిసరాల పరిశుభ్రత పట్ల, తడి, పొడి చెత్త సేకరణపై ప్రజలను చైతన్యం చేశారు. ప్రతిఒక్కరూ పరిశుభ్రత పాటించాలన్నారు.

పిఠాపురంలో అభివృద్ధి పనులకు ప్రణాళిక

అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న సంపత్

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలతో ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసి, ఆదిశగా పనులు చేపడతామని మున్సిపల్, అర్బన్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ డా.సంపత్ తెలిపారు. బుధవారం పిఠాపురంలో ఆయన పర్యటించారు. ఆ తరువాత కౌన్సిల్ హాలులో పిఠాపురం, గొల్లప్రోలు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డా.సంపత్ మాట్లాడుతూ పారిశుద్ధ్య వ్యవస్థ మెరుగునకు 55 మంది కార్మికులను నియమిస్తున్నట్లు చెప్పారు. పట్టణాల్లో అభివృద్ధిలో భాగంగా ఏపీ అర్బన్ బృందం సభ్యులు రెండు రోజుల్లో పర్యటిస్తారన్నారు. మున్సిపల్ ఆర్డీ నాగ నరసింహారావు, కమిషనర్లు కనకరావు, శ్రీనివాసులు, ప్రిన్సిపల్ అర్బన్ ప్లానర్ ఆర్కిటెక్ కమల్, మౌలిక సదుపాయాల రూపకల్పన అధికారి రాజేష్‌బాబు, అర్బన్ డిజైనర్ ప్రవీణ్, ఆర్కిటెక్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు రక్షణ చట్టం కల్పించాలి

నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

పిఠాపురం, న్యూస్‌టుడే: న్యాయవాదుల కోసం ప్రభుత్వం తక్షణమే రక్షణ చట్టం తీసుకురావాలని పిఠాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.రాజారావు డిమాండ్ చేశారు. బుధవారం వారంతా విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ కర్నూల్‌లో స్టేషన్లో ఓ కేసుకోసం మాట్లాడేందుకు వెళ్లిన పవన్ కుమార్ అనే న్యాయవాదిపై దాడి చేయడం దారుణమన్నారు. విచక్షణారహితంగా కొట్టిన సీఐను తక్షణమే విధుల నుంచి తొలగించాలన్నారు. లేకుంటే ఆందోళన ఉద్ధృతం చేస్తామన్నారు. కార్యదర్శి పిల్ల రాజేంద్రప్రసాద్, జీవీఎస్ భాస్కరాచార్యులు, గౌతు రాజా, ఎస్ఎం అలీ, పిల్లా రాజు, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325
పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544
ఉ 10 - మ 1

సమస్య: స్థానిక నాగంపేటలో పాఠశాల వద్ద చెత్త కుప్పలున్నాయి. వాటిని తొలగించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలి. - శర్మ

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు తెలపగా కార్మికులను పంపి శుభ్రం చేయించారు. - న్యూస్‌టుడే, పెద్దాపురం

సమస్య: పిఠాపురంలోని కుక్కుటేశ్వర గుడి సమీపంలో ఏలేరు కాలువ వెంబడి వ్యర్థాలు ఉన్నాయి. -కుమార్

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్‌కు చెప్పగా ఆ ప్రాంతంలో శుభ్రం చేయించారు. -న్యూస్‌టుడే, పిఠాపురం

సమస్య: ఉప్పాడ పంచాయతీ సూరాడపేటలో చెత్త పేరుకుపోయి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. - స్థానికులు

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి నాగ స్వరూప సిబ్బందిని పంపి చెత్త తొలగించారు. - న్యూస్‌టుడే, కొత్తపల్లి

సమస్య: కరపమండలం కొరిపల్లిలో రహదారి పక్కన వ్యర్థాలు పేరుకుపోయాయి. - గోపాలకృష్ణ

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ దృష్టికి తీసుకెళ్లగా సిబ్బంది రహదారి పక్కన వ్యర్థాలను తొలగించారు. - న్యూస్‌టుడే, కరప

హుండీ ఆదాయం రూ.10.50 లక్షలు

ఆదాయాన్ని లెక్కిస్తున్న అర్చకులు, సేవాదళ కార్యకర్తలు

సర్పవరం(కరప): ప్రముఖ పుణ్యక్షేత్రం సర్పవరంలోని రాజ్యలక్ష్మీ సమేత శ్రీభావనారాయణస్వామి ఆలయ హుండీని బుధవారం లెక్కించారు. కాకినాడ గ్రామీణ మండలం సర్పవరంలోని స్థానిక ఆలయంలో ఈవో రాపాక శ్రీనివాసరావు, సీవోవో గ్రేడ్-1 ఈవో ఎం.ఎం.వీరభద్రరావు పర్యవేక్షణలో అర్చకులు, సేవాదళ కార్యకర్తలు, గ్రామస్థుల సమక్షంలో పది హుండీలను లెక్కించగా రూ.10.50లక్షల ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు.

భారతీయ విజ్ఞాన వ్యవస్థపై సదస్సు నేడు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: స్థానిక పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారతీయ విజ్ఞాన వ్యవస్థపై రెండు రోజుల పాటు 'అంతర్జాతీయ సదస్సు' జరుగనుంది. ఈ సదస్సు గురువారం ప్రారంభం కానుంది. ముఖ్య అతిథులుగా రాష్ట్ర కళాశాల విద్య కమిషనర్ డా.నారాయణభరత్ గుప్తా, కళాశాల విద్య సంయుక్త సంచాలకులు డా.సి.కృష్ణ తదితరులు హాజరు కానున్నారు.

వృథాగా గోదావరి జలాలు..

పెద్దాపురం పట్టణ పరిధి ప్రసన్నాంజనేయస్వామి గుడి వద్ద గోదావరి జలాల పైపులైన్ లీకులతో వృథాగా నీరు పోతోంది. సామర్లకోట నుంచి పెద్దాపురం పట్టణానికి వచ్చే ఈ పైపులైన్ లీకవుతోంది. గతంలో లీకులు రాగా తాత్కాలికంగా మరమ్మతులు చేశారు. దీంతో మళ్లీ రోడ్డు అడుగు భాగం నుంచి లీకు ఏర్పడి నీళ్లు పోతున్నాయని ప్రజలు వాపోతున్నారు. కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డిని వివరణ కోరగా ఇంజినీరింగ్ అధికారులను పంపి మరమ్మతులు చేయిస్తామన్నారు. - న్యూస్‌టుడే, పెద్దాపురం

మురుగుతో అవస్థలు

పిఠాపురంలోని కోటసత్తెమ్మతల్లి ఆలయం వద్ద ఓ వీధిలో నిల్వఉన్న చెత్తాచెదారంతో దుర్వాసన వస్తోంది. ఇళ్లల్లో వ్యర్థాలు స్థానికులు ఆ ప్రాంతంలో పడేస్తున్నారు. దీంతో అక్కడే మురుగు కాలువ నిండి రోడ్డుపై నీరు చేరుతోంది. రాకపోకలు సాగించే ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. కమిషనర్ కనకారావుకు చెప్పగా ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయిస్తామన్నారు. -న్యూస్‌టుడే, పిఠాపురం

చెరువు.. శుభ్రత కరవు

సామర్లకోట మండలంలోని నవర ప్రధాన రహదారి పక్కనే ఉన్న చెరువు, గొంచాల పంచాయతీ కార్యాలయం పక్కనే ఉన్న చెరువు వ్యర్థాలతో నిండి తీవ్ర దుర్వాసన వస్తున్నాయి. చుట్టు నివాసాలు ఉన్నా కనీస చర్యలు తీసుకోవటం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. చంద్రంపాలెం శివారు ఉప్పరగూడెం, పంచాయతీ కార్యాలయం వెనుక ఉన్న చెరువులు పూర్తిగా పూడికతో నిండిపోయి అధ్వానంగా ఉన్నాయి. చర్యలు తీసుకుంటామని డిప్యూటీ ఎంపీడీవో భైరవమూర్తి తెలిపారు. - న్యూస్‌టుడే, సామర్లకోట గ్రామీణం

అధ్వానంగా నడకదారి

కరపలోని మంచినీటి చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ చుట్టూ వ్యర్థ మొక్కలు పెరిగిపోయి అధ్వానంగా ఉంది. పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో నిత్యం విషసర్పాలు తిరుగుతున్నాయి. దీనిపై ఎంపీడీవో శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా వాకింగ్ ట్రాక్ చుట్టూ వ్యర్థ మొక్కలను తొలగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. - న్యూస్‌టుడే, కరప

చెత్త ఇలా ఉంటే ఎలా?

పెద్దాపురం పట్టణం మహారాణి సత్రంవీధిలో ప్రధాన రహదారిపై కోళ్ల వ్యర్థాలు, చెత్త వేయడంతో దుర్వాసన వస్తోంది. కొత్తపేట, నాగంపేట, వీర్రాజుపేట వెళ్లేందుకు ప్రధాన రహదారి మార్గం కావడంతో వాహనాల రాకపోకలతో రద్దీమయంగా ఉంటుంది. చెత్త తొలగింపు చర్యలు తీసుకోవాలని ప్రాంతవాసులు కోరుతున్నారు. కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డిని వివరణ కోరగా కార్మికులను పంపి శుభ్రం చేయిస్తామన్నారు. - న్యూస్‌టుడే, పెద్దాపురం

చికిత్సపొందుతూ మహిళ మృతి

సర్పవరం(కరప): కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ గుర్తుతెలియని మహిళ మృతి చెందిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఇంద్రపాలెం పోలీసులు తెలిపారు. వివరాలివి.. కాకినాడ గ్రామీణ పరిధిలోని సామర్లకోట-కాకినాడ రోడ్డులో కోటిపల్లి రైల్వేబ్రిడ్జి సమీపంలో ఈ నెల 16న రోడ్డుపై గుర్తుతెలియని మహిళ స్పృహ లేకుండా పడిపోవడంతో స్థానికులు చికిత్స కాకినాడ జీజీహెచ్‌లో చేర్పించారు. అప్పటినుంచి చికిత్స పొందుతున్న ఆమె మంగళవారం రాత్రి మృతి చెందారు. వివరాలు తెలిసినవారు ఇంద్రపాలెం పోలీసుస్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

14న జాతీయ లోక్ అదాలత్

మసీదుసెంటర్: మార్చి 14న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగ్గ కేసులను పరిష్కరించుకోవాలని కాకినాడ మూడో అదనపు జిల్లా న్యాయమూర్తి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ జి.ఆనంది బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

లక్ష్మీ శ్రీనివాస్ (పాత చిత్రం)

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు మండలం వన్నెపూడి జాతీయ రహదారి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..తాటిపర్తికి చెందిన మడికి లక్ష్మీ శ్రీనివాస్(22) ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వెనుక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దాంతో శ్రీనివాసులు అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు సంఘటన ప్రాంతానికి చేరుకున్నారు. మృతికి కారణమైన డ్రైవర్‌ను తక్షణమే అరెస్టు చేయాలని జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దాంతో ఆ మార్గంలో ట్రాఫిక్ స్తంభించి, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. పోలీసులు వారితో చర్చలు జరిపి, ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ఎంపికకు హాజరైన అభ్యర్థినులు

కొండంత ఆశతో దరఖాస్తులు

కాకినాడ కలెక్టరేట్: జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ పరిధిలో ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్తల కొలువులకు బుధవారం కలెక్టరేట్‌లో ముఖాముఖీ నిర్వహించారు. 40 పోస్టులకు 300 మంది అభ్యర్థినులు హాజరయ్యారు. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో క్షేత్రస్థాయిలో పనిచేసే ఆశ కార్యకర్తల పోస్టులకు పెద్ద ఎత్తున దరఖాస్తులు రావడంతో వీరిని కలెక్టరేట్ పీజీఆర్ఎస్ మందిరానికి పిలిచి వైద్య,ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ నిర్వహించారు. డీఆర్వో టి.తిప్పేనాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసి జిల్లాస్థాయి కమిటీ సభ్యులు డీఎంహెచ్‌వో నరసింహనాయక్, ఐసీడీఎస్ పీడీ సీహెచ్.లక్ష్మి, డీసీహెచ్ఎస్ మహేశ్వరరావు సమక్షంలో అభ్యర్థినులకు ముఖాముఖీ నిర్వహించారు.

వన్నెపూడిలో ఓ రహదారిపై ప్రవాహం

అకాల వర్షం.. రహదారులు జలమయం

గొల్లప్రోలు, తాళ్లరేవు, పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురంలో నియోజకవర్గంలో అకాల వర్షానికి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. బుధవారం సాయంత్రం ఒక్కసారిగా కుండపోత వర్షం కురిసింది. తాటిపర్తి, వన్నెపూడి, గొల్లప్రోలు పట్టణంలో రహదారులు జలమయమయ్యాయి. ముంపు ప్రాంతాల్లో నుంచి నడుచుకుని ఇళ్లకు వెళ్లేందుకు విద్యార్థులు అవస్థలు పడ్డారు. ● తాళ్లరేవు మండలంలో బుధవారం సాయంత్రం కుండ పోత వర్షం కురిసింది.

ఏడేళ్లుగా వదిలేశారు..!

తూరలతో సాగునీటి ప్రవాహానికి అడ్డంకులు

న్యూస్‌టుడే, తాళ్లరేవు

సుమారు ఏడేళ్ల నుంచి వంతెన కోసం ఆయకట్టు రైతులు ఎదురు చూస్తున్నారు. మసకపల్లి లాకుల నుంచి వచ్చే సాగునీరంతా తూరలతో నిర్మించిన వంతెన వద్దనే నిలిచిపోయి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఏటా శివారు ఆయకట్టుకు నీరందక పంట దిగుబడి పడిపోతోంది. కొత్త వంతెన నిర్మించాలని ప్రజా ప్రతినిధులు, అధికారులను రైతులు వేడుకుంటున్నారు.

ఇంజరం ప్రధాన పంట కాలువపై ఏడేళ్ల క్రితం పురాతన వంతెన కుంగిపోయింది.

ఇదీ సమస్య: సుంకరపాలెం నుంచి రాజమహేంద్రవరం వెళ్లే ఆర్టీసీ బస్సు, లారీలు, ఇతర వాహనాలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటాయి. దాని పక్కనే తూరలతో తాత్కాలిక వంతెన నిర్మించారు. తూరలపై వేసిన రహదారి గుంతలుగా మారి అధ్వానంగా తయారైంది. ఎగువ నుంచి వచ్చే నీరంతా ఈ తూరల నుంచే దిగువకు వెళ్లాల్సి ఉంది. తూరల వద్దనే చెత్తతో పాటుగా మట్టితో తూరలు మూసుకు పోతున్నాయి. వారానికోసారి టన్నుల కొద్దీ చెత్తను యంత్రాల సాయంతో తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. శివారు ఆయకట్టు ప్రాంతాల్లో వరి పొలం పొట్ట దశకు వచ్చే సమయంలో నీరందక పంట ఎండిపోతోందని రైతులు వాపోతున్నారు. పి.మల్లవరం, పత్తిగొంది, గ్రాంటు, మూలపొలంలో శివారు ఆయకట్టు భూములకు నీరందక వరి చేలు బీటలు తీయడంతో ఆరేళ్ల నుంచి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఏడాదైనా వంతెన పనులు ప్రారంభించాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

రూ.3 కోట్లు మంజూరు.. ఈ సమస్యను ఆర్అండ్‌బీ జేఈ లక్ష్మీప్రసన్న వద్ద ప్రస్తావించగా 2024లో ఎస్‌డీఎంఎఫ్ నిధులు రూ.3 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. వంతెన నిర్మాణానికి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించామన్నారు. అనుమతి రాగానే వంతెన నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

ఇంజరం ప్రధాన పంట కాలువపై కుంగిన వంతెన

కలుషితమవుతున్నా పట్టదా.. ?

సామర్లకోట - పెద్దాపురం రోడ్డులో రాజీవ్ గృహకల్ప సముదాయం వీబీఆర్ఐ వద్ద తాగునీటి పైపులైను వాల్వు కుండీలోని నీటితో మొబైల్ సెప్టిక్ ట్యాంక్‌లను క్లీనింగ్ ట్యాంకర్‌ను శుభ్రం చేస్తున్నారు. దీంతో తాగునీరు కలుషితమవుతోంది. పెద్దాపురం పట్టణ ప్రజలకు కాకినాడ రోడ్డులో ఉన్న సాంబమూర్తి రిజర్వాయర్ వద్ద ఫిల్టర్ ప్లాంటు నుంచి గోదావరి జలాలను శుద్ధి చేసి పెద్దాపురానికి పంపింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో వాల్వు వద్ద కుండీలో నీరు చేరుతుండటంతో ఆ నీటితో సెప్టిక్‌ట్యాంకర్ వాహనాలను కడుగుతున్నారు. పరిసర ప్రాంతాల్లో సెప్టిక్ ట్యాంక్‌లు ఇక్కడే క్లీనింగ్ శుభ్రం చేయడంతో ఆ నీరు వాల్వు వద్ద కలుషితమవుతోంది. పైపుల ద్వారా ఇదే నీటిని ప్రజలకు సరఫరా చేస్తున్నారు. చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సామర్లకోట

సమావేశంలో మాట్లాడుతున్న ఓఎస్‌డీ

సకాలంలో పనులు పూర్తి చేయాలి

పిఠాపురం: నియోజకవర్గ అభివృద్ధి కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రూ.కోట్లలో నిధులు తీసుకొస్తున్నారని.. సకాలంలో ఆ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు పవన్ కార్యాలయ పేషీ అధికారులు (ఓఎస్‌డీలు) మధుసూదన్, వెంకటకృష్ణ సూచించారు. బుధవారం పిఠాపురం మండల పరిషత్ కార్యాలయంలో పాడా పీడీ శ్రీనివాసరావు, ఏపీడీ వసంత మాధవితో కలిపి జిల్లా, నియోజకవర్గస్థాయి అధికారులతో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధితోపాటు ఇతర శాఖలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం సూచన మేరకు పాఠశాలల ఆధునిక హంగులు, విద్యకు భరోసా కల్పించేలా చేపట్టే పనుల గురించి చర్చించారు. టీటీడీ ఆలయాల నిర్మాణం, స్థలాల గుర్తింపు ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో నూతన ఆలయాల నిర్మాణంపై వంటి అంశాలపై తహసీల్దార్లకు సూచనలిచ్చారు.

డీఎస్పీ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న దళితులు

దాడిచేసిన వ్యక్తులను అరెస్టు చేయాలి

పెద్దాపురం, న్యూస్‌టుడే: సామర్లకోట మండలం బోయినపూడి గ్రామంలో జనవరి 14న దళితులపై దాడిచేసి అవమానపర్చిన అగ్రకులస్తులను తక్షణమే అరెస్టుచేయాలని కోరుతూ బుధవారం పెద్దాపురం డీఎస్పీ కార్యాలయం బయట ఎస్టీ సామాజికవర్గం నాయకులు నిరసన తెలిపారు. ఎవరైతే ఈ చర్యలకు పాల్పడ్డారో వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదుచేసి చర్యలు తీసుకోవాలన్నారు. దళిత సంఘం నాయకులు గొడత విజయకుమార్, కొత్తపల్లి ప్రసాద్, కొండెపూడి ఉదయకుమార్ పాల్గొన్నారు.

(c) eenadu

తుని

•తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలో 2024-25 ఏడాదిలో చేసిన సుమారు రూ.15.30 కోట్ల ఉపాధి హామీ పనులకు సంబంధించిన సామాజిక తనిఖీలను మార్చి 23వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఏపీవో నారాయణరావు తెలిపారు. గురువారం అగ్రహారం తనిఖీలు చేయనున్నట్లు పేర్కొన్నారు. డీఆర్‌పీలు పనులను పరిశీలించి, మండలంలోని 23 పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహిస్తారన్నారు. చివరిగా మండల స్థాయిలో సామాజిక తనిఖీ సమావేశం ఉంటుందని వివరించారు.

ఉచిత వైద్య శిబిరం

రౌతులపూడి, న్యూస్‌టుడే: వైద్యాధికారిణి సౌందర్య ఆధ్వర్యంలో రౌతులపూడిలో బుధవారం ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించారు. సిబ్బంది పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పారిశుద్ధ్య నిర్వహణపై స్థానికులకు అవగాహన కల్పించారు.

27న కౌన్సిల్ సమావేశం

తుని: అభివృద్ధి పనులు, సమస్యలపై చర్చించేందుకు ఈ నెల 27న కౌన్సిల్ సాధారణ సమావేశం ఛైర్‌పర్సన్ నార్ల భువన సుందరి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని పురపాలక కమిషనర్ ఎ.వెంకటరావు బుధవారం తెలిపారు. కౌన్సిల్ సభ్యులు, వివిధ శాఖలు, విభాగాల అధికారులు ఆ రోజు ఉదయం 11 గంటలకు హాజరుకావాలని కోరారు.

ప్రశాంతంగా ఆంగ్ల పరీక్ష

తుని, కోటనందూరు, రౌతులపూడి: తుని పట్టణంలోని ఏడు కేంద్రాల్లో నిర్వహించిన ఇంటర్ మొదటి ఏడాది ఆంగ్ల పరీక్షకు 3,048 మంది హాజరు కావాల్సి ఉండగా.. 140 మంది, కోటనందూరు మండలంలో 294 మందికి 24 మంది, రౌతులపూడి మండలంలో 209 మందికి 14 మంది గైర్హాజరయ్యారు. సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు పరీక్ష నిర్వహణను పరిశీలించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

ఉ. 10 - మ. 1

సమస్య: గండేపల్లి సంతమార్కెట్ సమీపంలోని కాలనీల్లోని మురుగు కాలువలు అధ్వానంగా ఉన్నాయి. - **వీరబాబు**

సమాధానం: పూడిక తీయించి సమస్య పరిష్కరిస్తాం. - **ఫణీంద్ర, పంచాయతీ కార్యదర్శి గండేపల్లి**

– న్యూస్‌టుడే, గండేపల్లి

సమస్య: కొంతంగి కొత్తూరు గ్రామంలో మట్టి రహదారులతో ఇబ్బంది పడుతున్నాం. - **వరహాలు**

సమాధానం: సీసీ రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నాయి. - **సుధాకర్, కార్యదర్శి, కొంతంగి కొత్తూరు**

– న్యూస్‌టుడే, శంఖవరం

సమస్య: తొండంగిలో దోమల తీవ్రత ఎక్కువగా ఉంది. - **నాని**

సమాధానం: దోమల మందు పిచికారీ చేయిస్తాం. - **శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి**

– న్యూస్‌టుడే, తొండంగి

రాష్ట్రస్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

నాగ లోవకృష్ణ


తోట ప్రవీణ్

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి పారా అథ్లెటిక్స్ స్పోర్ట్స్ మీట్‌కి ప్రత్యేక అవసరాలు కలిగిన వనరుల కేంద్రం(భవిత)లో చదువుతున్న విద్యార్థులు ఎంపికైనట్లు ఉపాధ్యాయుడు అప్పారావు పెదకాపు తెలిపారు. సమగ్ర శిక్ష కాకినాడ ఆధ్వర్యంలో కాకినాడ పీఆర్ కళాశాలలో గతేడాది డిసెంబరు 2న నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో నకిరెడ్డి నాగలోవకృష్ణ 200 మీటర్ల పరుగు పందెం, తోట ప్రవీణ్ షాట్‌పుట్‌లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. మార్చి 2,3,4 తేదీల్లో ఏలూరు జిల్లా అరిగపల్లిలో జరిగే శిక్షణ కార్యక్రమానికి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులను ఎంఈవోలు ఆర్.స్వామి, సుబ్రహ్మణ్యం, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు టి.వి.ఎస్.రంగారావు, కె.సుబ్బారావు అభినందించారు.

క్రీడోత్సాహం.. విజయవాడలోని ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్రీడాపోటీలు రెండోరోజు కొనసాగాయి. ఆయా పోటీల్లో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సందడి చేశారు. – న్యూస్‌టుడే, విజయవాడ క్రీడలు

రక్తనిధి.. విభజన ఏది..?

ప్రత్యేక విభాగానికి అయిదేళ్లుగా ఎదురుచూపులు

న్యూస్‌టుడే
తుని, తుని పట్టణం

తుని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి నిత్యం అత్యవసర సేవలు పొందే రోగులు, క్షతగాత్రుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. వీరికి వివిధ గ్రూపులకు చెందిన రక్తం, ప్రత్యేకంగా విభజించే ప్లాస్మా, ప్లేట్‌లెట్స్, ఎర్ర, తెల్ల రక్తకణాలు, ఘనీభవించిన ప్లాస్మా అవసరం అవుతోంది. అయితే ఈ ప్రక్రియ నిర్వహించేందుకు ప్రత్యేకంగా కాంపోనెంట్ అభివృద్ధి చేసి అత్యాధునిక యంత్ర సామగ్రి ఏర్పాటు చేయాల్సి ఉంది. అయిదేళ్లుగా ఉన్నతాధికారులు, ప్రభుత్వానికి ప్రతిపాదనలు వెళ్తున్నా.. కార్యరూపం మాత్రం దాల్చడం లేదు.

స్థాయి పెంచితే అందుబాటులోకి...

ప్రస్తుతం వంద పడకల సామర్థ్యానికి తగినట్లుగా రక్త నిల్వలు ఉండడంతో పూర్తిస్థాయిలో రోగులకు ఉపయోగపడటం లేదు. ఏ, బీ, ఏబీ, ఓ నెగెటివ్ గ్రూపుల రక్తం సకాలంలో దొరకడం లేదు. సేకరించిన రక్తాన్ని 35 రోజుల్లోగా వినియోగించాల్సి ఉంటుంది. ఆయా కాంపోనెంట్ల విభజన కూడా జరగడం లేదు. ఆసుపత్రిని రెండొందల పడకల స్థాయికి పెంచి.. జిల్లా స్థాయి ఆసుపత్రిగా తీర్చిదిద్దితే ప్రత్యేకంగా కొన్ని విభాగాలు, అత్యాధునిక పరికరాలు మంజూరవుతాయి. రక్తం నుంచి కణాలు, ప్లాస్మా వంటివి వేరు చేసి మైనస్ 40-80 శీతలంలో భద్రపరిచేందుకు ఫ్రిజ్‌లు, రక్త సేకరణకు ప్రత్యేక బీసీటీవీ వాహనం అందుబాటులోకి వస్తాయి.

స్వచ్ఛంద సేవా సంస్థలతో..

పట్టణ పరిసరాల్లో అనేక మంది యువత, స్వచ్ఛంద సేవా సంస్థలు, నాయకులు, సినీ నటుల అభిమానులు ఎప్పటికప్పుడు ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా సామాజిక మాధ్యమ గ్రూపుల ద్వారా రక్తం అవసరమైన వారికి సహాయం అందించేందుకు కృషి చేస్తున్నారు. అయితే కొంతమంది దళారులు ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్‌లతో కుమ్మక్కై శిబిరాల్లో దాతల నుంచి రక్తం సేకరించి ఎక్కువ ధరకు బయట విక్రయిస్తున్నారు. దీంతో సేవా భావంతో ముందుకు వచ్చి రక్తదానం చేస్తున్న దాతలు అవసరమైనప్పుడు స్పందించడం లేదు.

చర్యలు తీసుకుంటాం

రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు రక్తనిధి కేంద్రం అభివృద్ధి చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. ప్రస్తుతం 80కి పైగా యూనిట్లు ఆయా గ్రూపుల రక్తం అందుబాటులో ఉంది. రానున్న కాలంలో మరిన్ని శిబిరాలు ఏర్పాటు చేసి దాతల నుంచి సేకరిస్తాం.

- ఎస్.అన్నపూర్ణ, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, తుని

అంతటా అప్రమత్తత

పాల సేకరణ కేంద్రంలో తనిఖీ చేస్తున్న సిబ్బంది

కోటనందూరు, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలో కల్తీ పాల ఘటనకు సంబంధించి యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం పశువైద్యాధికారి రత్నతేజ ఆధ్వర్యంలో బొద్దవరం, ఇందుగపల్లి, జగన్నాధపురం గ్రామాల్లో పశువైద్య సహాయకులు పాల సేకరణ కేంద్రాలను, అమ్మకాలు జరిపే ప్రాంతాలను తనిఖీలు చేశారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేశారు.

సహకార సంఘ ఉద్యోగుల సంబరాలు

మిఠాయిలు తినిపించుకుంటున్న సహకార సంఘం ఉద్యోగులు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: సహకార సంఘ ఉద్యోగుల డిమాండ్లను కూటమి ప్రభుత్వం ఆమోదించడంతో తొమ్మిది రోజులుగా ఏలేశ్వరంలో ఆ సంఘ నాయకులు చేస్తున్న సమ్మెను బుధవారంతో విరమించారు. ఊరంతా మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. సమ్మె విజయవంతానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు ఆదినారాయణను సత్కరించారు. కార్యక్రమంలో సంఘ నాయకుడు శ్రీనివాస్, సీఈవో జ్యోతుల నాగసత్యశ్రీనివాస్, విజయకుమార్, గోపాలకృష్ణ, రాజు, రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదిపై దాడిని ఖండిస్తూ నిరసన

ప్రత్తిపాడులో ర్యాలీ చేస్తున్న న్యాయవాదులు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: కర్నూలులో న్యాయవాది పవన్‌కుమార్‌పై అక్కడి సీఐ దాడి చేయడాన్ని ఖండిస్తూ.. ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజాల చిట్టిబాబు ఆధ్వర్యంలో న్యాయవాదులు ప్రత్తిపాడులో బుధవారం నిరసన తెలిపారు. స్థానిక కోర్టు నుంచి అంబేడ్కర్ కూడలి మీదుగా ప్రధాన రహదారిపై ర్యాలీ చేశారు. సీఐను వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. జడ్జి గోపీనాథ్‌కు వినతిపత్రం అందజేశారు. న్యాయవాదులు నాగేంద్రరావు, సుజన, రామస్వామి, త్రిమూర్తులు, తదితరులు పాల్గొన్నారు.

రామకోటి పుస్తకాల పంపిణీ

రౌతులపూడి, న్యూస్‌టుడే: మండలంలోని గుమ్మరేగుల గ్రామంలోని భజన మండలి సభ్యుల కోరిక మేరకు శ్రీరామకోటి రాసే సంకల్పాన్ని భక్తులు పూర్తి చేసేందుకు అవసరమైన పుస్తకాలను భాజపా జిల్లా మాజీ అధ్యక్షుడు చిలుకూరి రామ్‌కుమార్ బుధవారం సాయంత్రం అందజేశారు. అనంతరం ధారగున్నాధపురం గ్రామంలోని శ్రీరామ, వినాయక ఆలయాలను సందర్శించి స్థానికులతో ఆధ్యాత్మిక విషయాలను చర్చించారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు

రౌతులపూడి, న్యూస్‌టుడే: వాహనదారులు నిబంధనలు పాటించాలని రౌతులపూడి ఎస్సై వెంకటేశ్వరరావు సూచించారు. మండలంలోని ఎస్.అగ్రహారం జంక్షన్‌లో బుధవారం ఆయన ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. నిబంధనలు పాటించని పలు వాహనాలకు చలానాలు విధించారు.

హామీలను నెరవేర్చాలని డిమాండ్

తుని, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని అంగన్‌వాడీలు బుధవారం డిమాండ్ చేశారు. పట్టణంలోని బ్యాంకు కాలనీ బాలభవన్ వద్ద రెండోరోజు నిరాహార దీక్షలు చేపట్టారు. సంఘ నాయకురాలు ఎస్‌కే పద్మ, దడాలి మాట్లాడుతూ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, అదనపు బాధ్యతలతో పనిభారం పెంచవద్దని నినాదాలు చేశారు.

నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

సభ్యత్వాల నమోదులో వివాదం

తుని, న్యూస్‌టుడే: తునిలో బుధవారం చేపట్టిన జనసేన సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పార్టీ నియమించిన అధికారిక ప్రతినిధులు ఇక్కడ ఉండగా, బయట నుంచి మరో వర్గం వచ్చి ఇక్కడ కార్యక్రమాలు నిర్వహించడం ఏమిటని వాదులాడుకున్నారు. ఈ క్రమంలో ఒకరినొకరు నెట్టుకున్నారు. ఈ అంశం జిల్లా పార్టీ ముఖ్యనేతల దృష్టికి వెళ్లడంతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఇరువర్గాలతో మాట్లాడేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

భవిత కేంద్రంలో ప్రత్యేక వ్యాయామాలు

కోటనందూరు, న్యూస్‌టుడే: కోటనందూరు భవిత కేంద్రం ఐఈఆర్‌పీ నాగగోవింద్ ఆధ్వర్యంలో స్థానిక పీహెచ్‌సీ ఫిజియోథెరపీ నిపుణుడు సోమేశ్వరరావు బుధవారం వ్యాయామాల శిబిరం నిర్వహించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు వ్యాయామాలు చేశారు., తల్లిదండ్రులకు చిన్నారుల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. సమగ్ర శిక్ష ద్వారా అమలవుతున్న ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: పోలవరం కాలువ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాలువ క్వాలిటీ కంట్రోల్ ఎస్ఈ తిరుమలరావు సూచించారు. మండలంలోని కుమ్మరిలోవ సమీపంలో తాండవ నదిపై నిర్మించిన అక్విడక్టును అనుసంధానిస్తూ సుమారు 10.5 మీటర్ల ఎత్తులో ఏర్పాటు చేసిన సపోర్టువాల్‌ను బుధవారం ఆయన పరిశీలించారు. ప్రస్తుత నిర్మాణాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కంట్రోల్ బ్లాస్టింగ్‌తో కొండను తొలచే పనులు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. సిబ్బంది బాధ్యత వహించాలని తెలిపారు. కార్యక్రమంలో ఈఈ గోవింద్, డీఈ మురళీ, ఏఈలు పాల్గొన్నారు.

కుమ్మరిలోవలో గోడను పరిశీలిస్తున్న తిరుమలరావు

మురుగుతో తప్పని అవస్థ

గండేపల్లి మండలం కె.గోపాలపురం గ్రామంలో మురుగు కాలువలు అధ్వానంగా ఉన్నాయి. పారిశుద్ధ్య నిర్వహణ లేక పలు వీధుల్లో కాలువలు నిండిపోయి మురుగు రహదారిపై ప్రవహిస్తోంది. దీంతో రాకపోకల సమయంలో మురుగు మీదకు తుల్లుతోందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. దుర్వాసన, దోమలు కారణంగా రోగాల బారిన పడుతున్నామని వాపోతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, గండేపల్లి

నిప్పు పెట్టారు.. ఆపద తెచ్చారు

ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని జాతీయ రహదారి పాదచారుల మార్గంలో పేరుకుపోయిన చెత్తకు కొందరు నిప్పు పెట్టడంతో సమీపంలోని కేబుల్, విద్యుత్తు దీపాల తీగలు కొంతమేర కాలిపోయాయి. దట్టమైన పొగ అలముకోవడంతో అటుగా ప్రయాణించే వాహనదారులు ఊపిరాడక ఇబ్బంది పడ్డారు. చెత్తలో తినిపారేసే వ్యర్థాలు ఉండడంతో దుర్వాసన వెదజల్లిందని స్థానికులు వాపోయారు. నిత్యం ఇదే తంతుకొనసాగుతోందని.. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

– న్యూస్‌టుడే, తుని పట్టణం

ఛిద్రమవుతున్నా పట్టించుకోరా..?

మండల కేంద్రం జగ్గంపేట శెట్టి బలిజపేటలో నిర్మించిన సీసీ రహదారి ఛిద్రమవుతోంది. పంట కాలువను ఆనుకుని ఉండి.. బెర్ములు లేకపోడంతో కోతకు గురవుతోంది. పగుళ్లు ఏర్పడి ధ్వంసమవుతుంది. రోడ్ల నిర్మాణ విషయంలో అధికారులు నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇలానే వదిలేస్తే రహదారి పూర్తిగా పాడైపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

ప్రమాదకరంగా కాలువ

మండల కేంద్రం జగ్గంపేటలో సర్వీసు రోడ్డును ఆనుకుని నిర్మించిన డ్రెయిన్ ప్రమాదకరంగా మారింది. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల సమీపంలోని కాలువలో పూడిక తొలగించేందుకు పైన ఏర్పాటు సిమెంటు పలకలు తొలగించి తిరిగి అమర్చలేదు. కొన్ని రోజులుగా ఇలానే నిర్లక్ష్యంగా వదిలేయడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

విద్యుదాఘాతంతో కార్మికుడి మృతి

జగ్గంపేట, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో ఇటుక బట్టీలో పని చేసే కార్మికుడు మృతి చెందిన ఘటన తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా కంది మండలం రూరల్ ఠాణాలో బుధవారం చోటుచేసుకుంది. వివరాలివీ.. కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం మంచాల గ్రామానికి చెందిన జుత్తుక శివ(30) కొన్నేళ్లుగా కంది మండలం చిమ్నాపూర్ శివారులో ఉన్న ఇటుక బట్టీలో పని చేస్తున్నాడు. ఇటుక పేరుస్తుండగా పక్కనే ఉన్న విద్యుత్తు తీగలు తగలడంతో విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై ఎస్సై మధుసూదన్‌రెడ్డిని వివరణ కోరగా.. ఎటువంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

అబ్కారి స్టేషన్‌లో వాహనాల వేలం

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: తుని అబ్కారీస్టేషన్‌లో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను వేలం వేయడంతో ప్రభుత్వానికి రూ.77,500 ఆదాయం సమకూరిందని సీఐ పట్టాభిచౌదరి బుధవారం తెలిపారు. ఒక కారు, ఆటో, రెండు ద్విచక్రవాహనాలను పలువురు వేలంపాట ద్వారా దక్కించుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మొత్తాన్ని బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు సీఐ వివరించారు.

జాతీయ రహదారిపై కూలిన చెట్టు

తొండంగి: మండంలోని తమ్మయ్యపేటలో బుధవారం కురిసిన అకాల వర్షానికి ఓ చెట్టు నేల కూలింది. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. హైవే అధికారులు, పోలీసులు చెట్టును తొలగించడంతో యథావిధిగా రాకపోకలు సాగాయి.

లారీ వర్కర్ల సంఘం కార్యవర్గం ఎన్నిక

ఏలేశ్వరం: ఏలేశ్వరంలోని మరిడమ్మ లారీ యజమానుల వర్కర్ల సంఘ నూతన కార్యవర్గం బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. గౌరవ అధ్యక్షుడిగా జ్యోతుల రమణ, అధ్యక్షుడిగా కనకరాజు, ఉపాధ్యక్షుడిగా వీరబాబు, కార్యదర్శిగా గొర్ల శివ, సహ కార్యదర్శిగా గొర్ల శివ, కృష్ణ తదితరులు ఎన్నికయ్యారు.

సచ్చిదానంద సరస్వతి ఆరాధనోత్సవాలు

తుని గ్రామీణం: కుమ్మరిలోవ తపోవనం సచ్చిదానంద సరస్వతి ఆరాధనోత్సవాన్ని ఆశ్రమంలో బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శృంగేరి, కాశీ, ధర్మపురి, తిరుపతి తదితర ప్రాంతాలకు వేదపండితులు స్వామీజీ సమాధి వద్ద ప్రత్యేక పూజలు, వేద పారాయణం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానాన్ని భక్తులు స్వీకరించారు. ఆశ్రమం తదుపరి పీఠాధిపతిని శృంగేరి మహాసంస్థానం పీఠాధిపతులు నిర్ణయిస్తారని నిర్వాహకులు తెలిపారు.

వంతెన నిర్మాణానికి మట్టి సేకరణ

కిర్లంపూడి: ఎస్.తిమ్మాపురం -కృష్ణవరం గ్రామాల మధ్య ఏలేరు ప్రధాన కాలువపై వంతెన నిర్మాణానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మట్టి సేకరణ పనులు బుధవారం చేపట్టారు. గ్రామ సర్పంచి చంటిబాబు, ఎంపీటీసీ సభ్యుడు గోవిందు, ఉపసర్పంచి శ్రీనివాస్ భూమిపూజ చేశారు.

హుండీలో సొమ్ము దొంగిలించిన వ్యక్తి అరెస్ట్

గోకవరం: హుండీ పగులగొట్టి నగదు అపహరించిన వ్యక్తిని గోకవరం పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సై పవన్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు.. ఈ నెల 3వ తేదీ రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు కొత్తపల్లి గ్రామంలోని సాయిబాబా ఆలయంలోని హుండీ పగలగొట్టి సొమ్మును అపహరించారు. ఆలయ కమిటీ సభ్యుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. అదే గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్ అనే వ్యక్తి దొంగిలించినట్లు గుర్తించి బుధవారం అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి రూ.9వేలు నగదును స్వాధీనం చేసుకున్నారు. కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

సైబర్ మోసాలతో జాగ్రత్త

తొండంగి, న్యూస్‌టుడే: సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్‌సీ పాండు అన్నారు. తొండంగిలోని రవితేజ పాఠశాలలో బుధవారం ఎస్సై జగన్‌మోహనరావు ఆధ్వర్యంలో పోలీసులు అవగాహన కల్పించారు. అనవసర లింక్‌లు క్లిక్ చేయవద్దని తెలిపారు. ఇన్‌స్టా, ఫేస్‌బుక్, ట్విట్టర్ తదితర ఖాతాల ద్వారా అపరిచిత వ్యక్తులు పంపే సమాచారానికి స్పందించ వద్దని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ రామకోటి, ఉపాధ్యాయులు, పోలీసులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న పోలీసులు

పరిశీలిస్తున్న సీఐ శ్రీనివాస్, ఎస్సై, నిర్వాహకులు

తీర్థమహోత్సవానికి భద్రతా ఏర్పాట్లు

గండేపల్లి, న్యూస్‌టుడే: గండేపల్లి మండలం తాళ్లూరు మఠంలోని వేంకటేశ్వరస్వామి తీర్థ మహోత్సవం ఈ నెల 27వ తేదీ నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ వైఆర్‌కే. శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఆయన ఆలయాన్ని సందర్శించి భక్తులు స్నానమాచరించే గజేంద్ర పుష్కరిణి పరిశీలించారు. ఎస్సై శివనాగబాబు, ఆలయ నిర్వాహకులు ఉన్నారు.

గోపాలపట్నంలో పల్లె నిద్ర

తొండంగి, న్యూస్‌టుడే: గోపాలపట్నం గ్రామంలో బుధవారం రాత్రి ఎస్సై జగన్‌మోహనరావు పల్లెనిద్ర చేశారు. గ్రామస్థులతో మాట్లాడి.. ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న ఎస్సై జగన్‌మోహనరావు

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

తొండంగి, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై బెండపూడి వద్ద ఓ వ్యాన్ అదుపుతప్పి రహదారి పక్కనే ఉన్న ఇనుపగ్రిల్స్‌పైకి ఒరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. బుధవారం సాయంత్రం అన్నవరం నుంచి కత్తిపూడి వైపు వెళ్తున్న ఓ వ్యాన్‌ను.. పక్కనే వస్తున్న కారు అధిగమించే క్రమంలో వ్యాన్‌ను ఢీకొట్టింది. దీంతో వ్యాన్ ఒక్కసారిగా అదుపుతప్పి.. ఇనుప గ్రిల్స్‌పైకి దూసుకువెళ్లి ఓ పక్కకు ఒరిగిపోయింది. ఆ సమయంలో వెనుక నుంచి ఎటువంటి వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సుమారు అరగంట సమయం ట్రాఫిక్ నిలిచిపోయింది.

మహిళలు ‘స్వయం’గా ఉపాధి

డ్వాక్రా, శ్రీనిధి, సీడ్ కాపిటల్ ద్వారా పొందిన రుణాలే పెట్టుబడి

న్యూస్‌టుడే, కిర్లంపూడి, జగ్గంపేట గ్రామీణం

గ్రామీణ ప్రాంతాల్లోని డ్వాక్రా సంఘాల మహిళలు నైపుణ్యం ఉన్న రంగాల్లో బ్యాంకు అందించిన రుణాలను పెట్టుబడి పెట్టి ఆర్థికంగా స్వావలంభన సాధిస్తున్నారు. చేతివృత్తులతో స్వయం ఉపాధి పొందుతున్నారు. బేకరీ ఉత్పత్తులు, తినుబండారాలను వినూత్న పద్ధతుల్లో తయారు చేస్తూ ఆన్‌లైన్‌లో విక్రయిస్తున్నారు. మహిళా సమాఖ్య, శ్రీనిధి, బ్యాంకులు ఆర్థిక తోడ్పాటుతో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారు.

వెంగాయమ్మపురంలో వేరుశనగ అచ్చులు తయారు చేస్తూ..

● కిర్లంపూడి మండలం తామరాడ గ్రామంలోని విజయలక్ష్మి డ్వాక్రా గ్రూప్ సభ్యురాలు వి.శారద పాలు, డార్క్ చాక్లెట్లు, బేకరి ఉత్పత్తులు, నువ్వులతో తయారు చేసిన అరిసెలు తయారు చేసి ఆన్‌లైన్ విక్రయిస్తున్నారు. బ్యాంకు అందించిన రుణాన్ని పెట్టుబడిగా పెట్టి వెలుగు అధికారుల తోడ్పాటుతో ఉత్పత్తుల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి పలువురి మహిళలకు ఉపాధి కల్పిస్తున్నారు.

● జగ్గంపేట మండలం వెంగాయమ్మపురంలోని స్వర్ణప్రియ డ్వాక్రా గ్రూపు సభ్యురాలు ప్రగడ భవాని వేరుశనగ, నువ్వులతో అచ్చులు తయారు చేసి దుకాణాలకు విక్రయిస్తున్నారు. డ్వాక్రా గ్రూపు, శ్రీనిధి, సీడ్ కాపిటల్ ద్వారా పొందిన రుణంతో తయారీ యూనిట్ ఏర్పాటు చేసి.. గ్రూపు సభ్యులకు, స్థానిక మహిళలకు ఉపాధి కల్పిస్తున్నారు. రెండేళ్లుగా జగ్గంపేట, గోకవరం మండలాల్లోని పలు దుకాణాలకు సరఫరా చేస్తున్నారు.

వ్యాపార రంగాల వైపు ప్రోత్సాహం

ఆర్థికంగా వృద్ధి చెందేందుకు మహిళలు స్వయం ఉపాధి వైపు ప్రోత్సహిస్తున్నాం. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, వెలుగు, శ్రీనిధి బ్యాంకు వ్యవస్థలు ఆర్థిక చేయూతనిస్తున్నాయి. ఎంచుకున్న రంగంలో తోడ్పాటు అందించడంతో పాటు ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కూడా కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం.

- వేదకుమారి, వెలుగు ఏపీఎం, కిర్లంపూడి

(c) eenadu

అయ్యో.. పాపం పసివాడు

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : చిట్టిబాబు జీవితం దారుణంగా మారింది. ఆరునెలల పసివాడి చేతివేలు కత్తిరించారనే ఆరోపణపై ఇందిరానగర పోలీసులు చిన్మయ్ మిషన్ ఆసుపత్రికి వ్యతిరేకంగా బుధవారం కేసు నమోదు చేశారు. కేసు వివరాల్లోకి తొంగిచూస్తే.. అనారోగ్యంతో బాధపడుతున్న పసిబిడ్డను ఈనెల 19న ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యుల నిర్లక్ష్యంతో చేతి వేలు కత్తిరించి బ్యాండేజి చుట్టారని బిడ్డ తల్లిదండ్రులు ఆరోపించారు. ఆసుపత్రి నుంచి మంగళవారం ఇంటికి వెళ్లి వేలుకు కట్టిన బ్యాండేజి విప్పి చూస్తే.. వేలు కత్తిరించినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశామని తల్లిదండ్రులు తెలిపారు. నర్సుల నిర్లక్ష్యంతోనే ఇలా జరిగిందని ఫిర్యాదులో ఆరోపించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు పసిబిడ్డ వైద్యపరమైన రికార్డులు, విధుల్లో ఉన్న సిబ్బంది వివరాలు సేకరిస్తున్నారు.

మారికాంబ.. జాతర

ఉత్తర కన్నడ జిల్లాలో చారిత్రక సిరసి పట్టణ దేవత. మారికాంబ బ్రహ్మ రథోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కర్ణాటకతో పాటు గోవా, మహారాష్ట్ర నుంచి కదలివచ్చిన లక్షలాది మంది భక్తులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. **(న్యూస్‌టుడే, కార్వార)**

హస్తవాసి లేక నిరుద్యోగ తాండవం

● ఉద్యోగ భాగ్యానికి ఎదురుచూపు ● ఆరో గ్యారంటీ సాధ్యమయ్యేనా?

తాజా నిరసన : హుబ్బళ్లి- ధార్వాడ జంటనగరాల్లో మంగళవారం నాటి ఆందోళనతో కదలిన సర్కారు

ఈనాడు, బెంగళూరు : ప్రభుత్వ ఉద్యోగం రాకున్నా ఏదో ప్రైవేటు సంస్థలో ఉపాధి దొరుకుతుందన్న ఆశ యువతలో సన్నగిల్లుతోంది. కేవలం టెక్ కోర్సులు అందులోనూ ఏఐ, ఎంఎల్, సైబర్ సెక్యూరిటీ వంటి ఆధునిక నైపుణ్యాలను ఒడిసిపట్టుకుంటేనే ఐటీ కంపెనీల్లో కొలువు సాధ్యం. తీరా ఐటీ కంపెనీల్లో చేరినా నైపుణ్యం అడ్డుపెట్టుకుని లేఆఫ్‌ల పేరిట ఉద్యోగులను తొలగించటంతో నిరుద్యోగుల భవిష్యత్తు అంధకారంలో పడుతోంది. ఈ భయం నుంచి మొదలైందే ధార్వాడలో నిరుద్యోగుల ఆందోళన పర్వం. కర్ణాటక ఎడ్యుకేషన్ హబ్‌గా పేరున్న ధార్వాడలో వేలాది నిరుద్యోగులు సర్కారును నిలదీస్తూ చేసిన ఆందోళన వెనుక ఏళ్ల తరబడి వాళ్ల ఎదురుచూపులున్నాయి. కోర్టుల స్టేలు, ఏలికల నిర్లక్ష్యం వెరసి చాలా రోజుల తర్వాత రాష్ట్రంలో నిరుద్యోగుల గళం గట్టిగా వినిపించింది. గతేడాది డిసెంబరులోనూ ఇదే ధార్వాడ, విజయపురతో పాటు బెళగావిలోనూ నిరుద్యోగులు సర్కారుపై కన్నెర్ర చేసిన విషయం తెలిసిందే.

ఎవరి వాదనలు వారివే

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా వెల్లడించిన ప్రకారం 2022 నాటికి శాఖల వారీగా 2.84 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉండగా వీటిల్లో కాంగ్రెస్ సర్కారు ఏర్పాటైన నాటి నుంచి 40 వేలు భర్తీ చేసినట్లు చెబుతోంది. ఈ భర్తీ వివరాలు వెల్లడించాలని విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తుండటం చర్చించాల్సిన విషయమే. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా నియామక ప్రక్రియను ప్రారంభిస్తేనే మాలో విశ్వాసం పెరుగుతుందన్నది వీరి వాదన. రానున్న మంత్రివర్గ సమావేశంలో ప్రత్యేకంగా నియామకాల కోసమే ఓ తీర్మానం చేయాలని సర్కారు యత్నిస్తోంది. ఈలోగా ఆందోళన చేపడితే ఆ ప్రకటన తాలూకా రాజకీయ లబ్ధిని పొందాలన్నది విపక్షాల ఎత్తుగడగా సర్కారు ఆరోపిస్తోంది కూడా. మరోవైపు నిరుద్యోగులు కనీసం నాలుగేళ్లుగా నిలిచిపోయిన నియామక ప్రక్రియను చూస్తూ ఆందోళనకు గురవుతున్నారు. వారికి రాజకీయాల కంటే భవిష్యత్తే ముఖ్యమని విద్యార్థి సంఘ అధ్యక్షుడు కాంతరాజ్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘటన అధ్యక్షుడు సీఎస్ షడాక్షరి కూడా అభిప్రాయపడుతున్నారు.

సమస్య ఎక్కడంటే..

నియామక ప్రక్రియను ప్రారంభించేందుకు సర్కారుకు రాజకీయ వ్యూహాల కంటే చట్టపరమైన అడ్డంకులే ఎక్కువ. ఇందులో కీలకమైనది గత డిసెంబరులో కర్ణాటక హైకోర్టు ఆదేశించిన స్టే ఒకటి. రాష్ట్రంలో ఏ నియామక ప్రక్రియ మొదలైనా 2022నాటి ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ విధానానికి లోబడి ఉండాల్సిందే. ఆ విధానంతో నియామకాలు చేపట్టినా అవి తాజా రాష్ట్ర రిజర్వేషన్ విధానంపై నమోదైన ఫిర్యాదులు, వాటి తాలూకా తీర్పుల ఆధారంగా రద్దు చేయనున్నట్లు హెచ్చరించింది. ఇందుకు కారణం 2022 వరకు రాష్ట్రంలో రిజర్వేషన్ 50 శాతానికి మించకపోగా తాజా సర్కారు ఈ ప్రమాణాన్ని 56 శాతానికి పెంచిన విషయం తెలిసిందే. అందులోనూ వర్గీకరణ కారణంగా ఎస్సీలకు 17 శాతం, ఎస్టీలకు 7 శాతం, బీసీలకు 32 శాతం కేటాయించటంతో రిజర్వేషన్ పరిమితి పెరిగిపోయింది. పైగా కర్ణాటక ప్రభుత్వం ఈ రిజర్వేషన్లను పెంచే ముందు జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్లను కనీస మాత్రంగానైనా సంప్రదించలేదన్న ఆరోపణ వినిపిస్తోంది. వీటి ఆధారంగా సుప్రీం కోర్టుల్లోనూ ప్రజావ్యాజ్యాలు దాఖలయ్యాయి.

ఎటుచూసినా ఖాళీలే..

- మొత్తం ఉద్యోగాలు : 2,84,881
- సిద్ధు సర్కారు ప్రారంభం నాటికి.. : 2,64,404
- బోర్డులు, కార్పొరేషన్లలో : 1,01,420
- విశ్వవిద్యాలయాల్లో : 14,677
- విద్యాశాఖ : 79,694
- ఆరోగ్య, వైద్యవిద్య : 37,572
- విద్యుత్తు శాఖ : 34,474
- అంతర్గత పాలనా విభాగం : 28,188
- ఉన్నత విద్య : 13,599
- గ్రామీణాభివృద్ధి : 10,604
- బ్యాక్‌లాగ్ : 2,500

(పశు సంవర్ధకం, రెవెన్యూల్లో పదివేలు చొప్పున, ఇతర శాఖల్లో కనీసం ఐదు వేల ఖాళీల గుర్తింపు)

ఉద్యోగం అడిగే వారికి పోలీసు దెబ్బల రుచి

విద్యార్థులు ఏమన్నారంటే..

ప్రస్తుత రిజర్వేషన్‌కు సంబంధించి కోర్టుల్లో దాఖలైన ఫిర్యాదులన్నీ కేవలం పెంచిన ఆరు శాతం రిజర్వేషన్ పైనే. అంటే మిగిలిన 94 శాతం రిజర్వేషన్‌కు సంబంధించి ఎలాంటి అడ్డంకులూ లేవు. జనరల్, బీసీలకు సంబంధించిన నియామకాలన్నీ భర్తీ చేసే వీలున్నా అందుకు సర్కారు సిద్ధంగా లేదని విద్యార్థి సంఘం నేత కాంతరాజు ఆరోపించారు.

బడ్జెట్‌లో తీపి కబురు!

ఈనాడు, ఉడుపి : రానున్న బడ్జెట్లో ఉద్యోగులకు తీపి కబురు అందించే ప్రయత్నం చేస్తామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హామీనిచ్చారు. ఆయన బుధవారం ఉడుపి జిల్లా కార్యక్రమంలో మాట్లాడుతూ శాఖల వారీగా దశల వారీగా ఖాళీలు భర్తీ చేస్తామన్నారు. ఈ మేరకు బడ్జెట్లో ప్రకటన చేస్తాం. ఎస్సీ వర్గీకరణ ద్వారానే నియామక ప్రక్రియ ఆలస్యమవుతోందని ముఖ్యమంత్రి అన్నారు. త్వరలో ఈ ప్రక్రియ మొదలు పెడతామన్నారు. మా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నడుస్తుందని ప్రకటించారు. తాము అధికారంలో ఉండి ఉద్యోగాలు ఇవ్వలేని భాజపా ప్రస్తుతం విపక్ష స్థానంలో ఉండి నిరుద్యోగులతో రాజకీయ ఆందోళన చేయిస్తున్నట్లు ఆరోపించారు.

చిక్కపేట పరిధిలోని కుంబారపేట వాణిజ్య భవనంలో పొగలు

చిక్కపేట ఉక్కిరిబిక్కిరి

వాణిజ్య భవంతిలో మంటలతో కలకలం

మంటలు చుట్టుముట్టిన వేళ.. సాహసంతో విధి నిర్వహణ

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాజధాని ఒక్కసారిగా ఉలికిపాటుకు గురైంది. అత్యంత రద్దీ, ఇరుకు సందులతో కనిపించే చిక్కపేట అనుబంధ కుంబారపేటలో మంటలు చెలరేగడమే దానికి కారణం. రాజధాని వాణిజ్య కేంద్రంగా నిలిచే చిక్కపేటలో ఈ తరహా ప్రమాదం ఇటీవల కాలంలో సంభవించలేదు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన మంటలు.. మధ్యాహ్నం వరకు అదుపులోకి రాకపోవడంతో అగ్నిమాపకదళమంతా అక్కడే దృష్టి సారించింది. సుమారు 175 దుకాణాలున్న ఈ సముదాయంలో 25 దుకాణాలు మంటల్లో పూర్తిగా కాలిపోయాయి. ఆ దుకాణాల్లో పని చేస్తున్న ఐదుగురు ఊపిరాడక స్పృహతప్పి పడిపోయారు. వారందరినీ విక్టోరియా ఆసుపత్రికి తరలించారు. మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. చిన్న వీధుల్లో దుకాణాలు ఉండటంతో అక్కడికి వెళ్లేందుకు కష్టాలు తప్పలేదు. అగ్నిమాపక సిబ్బందికీ ఊపిరాడక పోవడంతో సిబ్బంది ప్రాణవాయువు సిలిండర్లు, మాస్కులు అమర్చుకుని విధుల్లోకి దూకారు. ఆ భవంతిలో ఓ హార్డ్‌వేర్, మరో ఫ్యాన్సీ స్టోర్‌లో మంటలు తొలుత కనిపించినట్లు సమాచారం. దట్టమైన పొగ రావడంతో చుట్టు పక్కల దుకాణదారులు పరుగులు తీశారు. ఓ హార్డ్‌వేర్ గోదాములో మొదట మంటలు లేచి పరిసరాల్లోని దుకాణాలకు వ్యాపించినట్లు గుర్తించారు. ఆ ప్రదేశం మొత్తం దట్టమైన పొగతో నిండిపోయింది. నాలుగు అగ్నిమాపక వాహనాలతో నిరంతరాయంగా శ్రమించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. మూడంతస్తుల ఈ భవనంలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ సంభవించినట్లు తెలిసింది. వివిధ దుకాణాల్లోని ప్లాస్టిక్ గొట్టాలు, ఇతర మండే వస్తువులతోనే సమస్య తీవ్రమైంది. చుట్టు పక్కల దుకాణాలను పోలీసులు ఖాళీ చేయించి, నష్టనివారణకు శ్రమించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగక పోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. హలసూరు గేట్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

అకాల వర్షాలతో ఇక్కట్లు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : విపరీత ఈదురుగాలులతో మంగళవారం కురిసిన వర్షాలతో తోటలు, మిరప, ఇతర పంటలను రైతులు నష్టపోయారు. బీదర్, కలబురగి, విజయపుర, రాయచూరు, యాదగిరి, చిక్కమగళూరు, హాసన, కొడగు, మైసూరు, మండ్య, చామరాజనగర జిల్లాల్లో ఎల్లో అలర్ట్ వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. మార్చి 2 నుంచి వేడి గాలుల తీవ్రత పెరుగుతుందని తెలిపారు. ఇతర జిల్లాల్లో ఇప్పటికే ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి.

బెదిరింపులు తాళలేక ఆత్మహత్య

బెంగళూరు (గ్రామీణం), తుమకూరు, న్యూస్‌టుడే : తుమకూరు తాలూకా రామేనహళ్లికి చెందిన చేతన్ (24) అనే యువకుడు తనకు వచ్చిన బెదిరింపులకు భయపడి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుడైన నాగరాజ్ అనే వ్యక్తి మరో మహిళతో వివాహేతర సంబంధాన్ని పెట్టుకున్నట్లు చేతన్ గుర్తించారు. ఈ విషయాన్ని నాగరాజ్ భార్యకు చెప్పాడు. తన గుట్టు రట్టు చేస్తావా అంటూ నాగరాజ్ అతడ్ని దూషించడంతో పాటు హత్య చేస్తానని బెదిరించాడు. తన చరవాణిలో సెల్ఫీ వీడియో తీసుకుని, జరిగిన ఘటన వివరించి, చేతన్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. చేతన్ తండ్రి ఫిర్యాదుతో హెబ్బూరు ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

యువకుడి దారుణహత్య

హుబ్బళ్లి, న్యూస్‌టుడే : హుబ్బళ్లి తాలూకా బండివాడ గ్రామానికి చెందిన మంజునాథ గాణిగేర (29) అనే యువకుని మృతదేహం గదగ రహదారిలోని ఒక గోదాము వెలుపల కనిపించింది. నిందితులు అతన్ని హత్య చేసి వెళ్లి ఉంటారని అనుమానిస్తున్నారు. స్థానికుల ఫిర్యాదుతో హుబ్బళ్లి గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

తమ్ముడి ఆస్తికోసమే ఆ దారుణకాండ

బెళగావి, న్యూస్‌టుడే : ఆస్తి కోసం తన తమ్ముడి కొడుకు సిద్ధార్థ (6) అనే బాలుడిని హత్య చేసిన ఈరప్ప సంకణ్ణనవర్ అనే వ్యక్తికి జీవిత ఖైదు, రూ.75 వేల జరిమానా విధిస్తూ బెళగావిలోని ప్రధాన ఫాస్ట్‌ట్రాక్ న్యాయస్థానం తీర్పు ప్రకటించింది. తన తమ్ముడు వీరేశ్‌తో ఆస్తి పంపకాలకు సంబంధించి ఈరప్పకు గొడవలు ఉన్నాయి. తమ్ముడి కుమారుడు చనిపోతే మిగిలిన ఆస్తి మొత్తం తనకు వస్తుందన్న దురాలోచనతో సవదత్తి తాలూకా హారుగొప్ప గ్రామంలో 2021 జనవరిలో సిద్ధార్థను అపహరించి, కొడవలితో దాడి చేసి హత్య చేశాడు. తమ్ముడి కుమార్తె అంకితపైనా దాడికి విఫలయత్నం చేశాడు. సవదత్తి ఠాణా పోలీసులు అభియోగపత్రాన్ని దాఖలు చేశారు. న్యాయమూర్తి మంజునాథ నాయక్ 35 మంది సాక్షులను విచారించి నిందితునికి శిక్ష, జరిమానా విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

ఇచ్చిన మాటతో ప్రగతి బాట

● తేల్చిచెప్పిన సిద్ధరామయ్య ● దక్షిణ కన్నడలో పర్యటన



ముఖ్యమంత్రికి నమస్కరిస్తున్న భాజపా నేత సునీల్‌కుమార్

వీరప్ప మొయిలీ మాటల్ని ఆలకిస్తున్న సిద్ధరామయ్య

ఉడుపి, న్యూస్‌టుడే : ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం తమదని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పునరుద్ఘాటించారు. ఇచ్చిన హామీలు, వినతులను దశల వారీగా పరిష్కరించుకుంటూ వస్తున్నామని చెప్పారు. ఉడుపి సమీప కార్కళలో బాహుబలి మస్తకాభిషేకానికి సాయం చేయాలని మాజీ ముఖ్యమంత్రి వీరప్ప మొయిలీ కోరగా.. బడ్జెట్‌లో నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. కార్కళలో అంబేడ్కర్ సముదాయ భవనాన్ని, కిసాన్ సభ సముదాయ భవనాన్ని, మహాత్మాగాంధీ ప్రాథమికోన్నత పాఠశాల 35వ వార్షికోత్సవాలను ఆయన బుధవారం ప్రారంభించి మాట్లాడారు. పేదల కోసం మాజీ ముఖ్యమంత్రి మొయిలీ ఈ పాఠశాలను ప్రారంభించి పేదలు, కార్మికుల పిల్లలను చేర్చుకుని విద్యను అందిస్తున్నారని, ప్రభుత్వం తరఫున తాను ధన్యవాదాలు చెబుతున్నానని ప్రకటించారు. మొయిలీతో పోల్చుకుంటే, తాను ఉత్తమ విద్యార్థి జీవితాన్ని గడిపానని తెలిపారు. తమ కుటుంబంలో తానే మొదటి గ్రాడ్యుయేట్ అని గుర్తు చేసుకున్నారు. మధ్యలో బడికి వెళ్లకుండా ఆగిపోయానని, ఏడాది పాటు గొర్రెలు కాసుకుంటూ వచ్చానన్నారు. రాజప్ప అనే ఉపాధ్యాయుడు మళ్లీ బడికి తీసుకువెళ్లి చేర్చారని గతాన్ని నెమరువేసుకున్నారు. ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి కాకుండానే ప్రాథమికోన్నత పాఠశాలలో చేరానని తెలిపారు. ఈ సమయంలో ముఖ్యమంత్రికి మద్దతుగా 'హౌదు హులియా' అంటూ ప్రజలు నినాదాలు చేశారు. వారిని పోలీసులు వారించేందుకు ప్రయత్నించారు. ముఖ్యమంత్రి నవ్వుకుంటూనే వారిని వారించే అవసరం లేదని పోలీసులకు సూచించారు. మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు, ఇప్పుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఎక్కువ శాతం నెరవేర్చామని గుర్తు చేశారు. ఐదు గ్యారంటీలను ప్రతి ఏటా రూ. 52 వేల కోట్లను కేటాయించి, అమలు చేస్తున్నామని వివరించారు. సామాజిక న్యాయాన్ని కల్పించేందుకు తీసుకుంటున్న చర్యలతో ఎక్కువ మందికి ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. పథకాలను అమలు చేసేందుకు ఖజానా ఖాళీ అయ్యిందని విపక్ష నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ఖండించారు. నగదు లేకపోతే పథకాలను ఎలా కొనసాగిస్తామని, అభివృద్ధి పనులు ఎలా చేస్తామని ప్రశ్నించారు. ఏ పథకానికి కేటాయించిన నిధులను ఆ పనులకే వినియోగించామని వివరించారు. నేటి యువత ఆత్మవిశ్వాసంతో పనులు చేసుకోవాలని, కౌశల్యాన్ని పెంచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంత్రులు మధు బంగారప్ప, మహదేవప్ప, లక్ష్మీ హెబ్బాళ్కర్, ఎమ్మెల్యే సునీల్‌కుమార్, ఎమ్మెల్సీ ఐవాన్ డిసౌజా, మాజీ మంత్రులు వినయ్‌కుమార్ సొరకె, రమానాథ రై, మాజీ ఎమ్మెల్యే జయప్రకాశ్ హెగ్డే తదితరులు పాల్గొన్నారు.

షేర్ల పేరిట మోసాలు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : షేర్‌మార్కెట్‌లో పెట్టుబడి పెడితే ఎక్కువ లాభాలు ఇస్తానని కాల్‌సెంటర్ ప్రారంభించి ప్రజల నుంచి నగదు వసూలు చేసి మోసగిస్తున్న గుజరాత్‌కు చెందిన కుమావత్ యోగేశ్, అమర రామ్, దిల్లీ నివాసి ఇమ్రాన్ అనే వ్యక్తులను సైబర్ క్రైమ్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. నిందితుల నుంచి 31 ల్యాప్‌టాప్‌లు, 13 మొబైల్ ఫోన్లు, 16 సిమ్‌లు, మల్టీవేవ్ బిజినెస్ ప్రైవేట్ లిమిటెడ్ లెటర్‌హెడ్స్ స్వాధీనం చేసుకున్నారు. జయనగర తొమ్మిదో బ్లాక్‌లోని ఓ భవనంలో వారొక కార్యాలయాన్ని ప్రారంభించారు. ప్రజల నుంచి డిపాజిట్లు సేకరించేందుకు 15 రాష్ట్రాల్లో 'కస్టమర్ కేర్' కార్యనిర్వాహకులను నియమించారు. షేర్ మార్కెట్ పేరుతో ప్రజల నుంచి నగదు వసూలు చేసి, వచ్చిన లాభాలు తిరిగి వెనక్కి చెల్లించకుండా మోసగిస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో నగర సైబర్ క్రైమ్ పోలీసులు దాడి చేసి ముగ్గురిని అరెస్టు చేశారు.

వైద్యసేవల్లో మరో ముందడుగు

బాలలతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డీకే శివకుమార్, దినేశ్ గుండూరావు తదితరులు

సర్కారు కొత్తగా ప్రారంభించిన వైద్య సంజీవని వాహనాలివీ

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : అరుదైన హిమోఫీలియా రోగులకు వైద్య సేవలందించే 'కుసుమ సంజీవని' పథకంతో పాటు 108 అంబులెన్స్ సేవలను ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రారంభించారు. బెంగళూరులోని జవహర్‌లాల్ నెహ్రూ తారాలయం ప్రాంగణంలో ఆరోగ్య శాఖ బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా డీకే మాట్లాడుతూ అరుదైన హిమోఫీలియా వ్యాధికి గురైన వ్యక్తి ఒక్కో సూది మందుకు రూ.5 లక్షలు ఖర్చు చేయాలన్నారు. అలాంటి వ్యాధికి గురైన వ్యక్తులకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. దేశంలో మరే రాష్ట్ర ప్రభుత్వాలూ చేపట్టని పథకాన్ని అమలులోకి తెచ్చామని సంతోషం వ్యక్తం చేశారు. ఈ అరుదైన వ్యాధితో బాధపడే పిల్లలు, పెద్దలు ఆత్మవిశ్వాసం కోల్పోకూడదన్నారు. వారి వైద్య అవసరాలకు ఎంత ఖర్చైనా ప్రభుత్వం భరించేందుకు సిద్ధమని ప్రకటించారు. కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండూరావు, ఆ శాఖ డైరెక్టర్ డాక్టర్ వసంతకుమార్, జాతీయ ఆరోగ్య అభియాన్ డైరెక్టర్ డాక్టర్ అవినాశ్ మెనన్ రాజేంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

అభిమానుల మధ్య పరమేశ్వర్ ఉక్కిరిబిక్కిరి

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : తదుపరి ముఖ్యమంత్రి మీరేనంటూ హోం మంత్రి పరమేశ్వర్ ముందు కార్యకర్తలు, అభిమానులు నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి పీఠం కోసం శివకుమార్ పట్టుబడుతుండగా, కేపీసీసీ అధ్యక్షుడి స్థానం కోసం సతీశ్ జార్ఖిహొళి తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. దళిత నేతలకు ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వాలని మంత్రులు మహదేవప్ప, పరమేశ్వర్ తదితరులు తమ గళాన్ని ఇప్పటికే వినిపించారు. తుమకూరులోని దిబ్బూరులో వైభవ కర్ణాటక రాజ్యోత్సవం, హెత్తేనహళ్లి జాతర మహోత్సవాల్లో పరమేశ్వర్ మంగళవారం రాత్రి పాల్గొన్నారు. కార్యక్రమం ముగించుకుని వెళుతున్న ఆయనను చుట్టుముట్టిన అభిమానులు తదుపరి దళిత ముఖ్యమంత్రి పరమేశ్వర్‌కు జై.. అంటూ నినాదాలు చేశారు. వారిని సముదాయించడం సాధ్యం కాకపోవడంతో పోలీసులు ఆయనను వారి మధ్య నుంచి బయటకు తీసుకువచ్చి కారెక్కించి పంపించారు.

పెళ్లికాకనే తల్లిని చేసి పూటకో మాటతో మోసం

మంగళూరు, న్యూస్‌టుడే : తాను ప్రేమించిన యువతిని ఆ యువకుడు గర్భవతిని చేశాడు. ఆపై.. బిడ్డను కనరాదంటూ ఒత్తిడి పెంచడంతో ఆమె ఆత్మహత్యకు యత్నించిన ఘటన పుత్తూరులో చోటు చేసుకోవడం తెలిసిందే. ఆ ఘటన కొనసాగింపు ప్రక్రియ మరింత విషాదకరంగా మారింది. అప్పట్లో.. బిడ్డ తనది కాదని ఆ యువకుడు చెప్పడంతో న్యాయస్థానం ఆదేశాలతో డీఎన్ఏ పరీక్షలు చేశారు. ఆ బిడ్డ స్థానికంగా పేరున్న ఓ భాజపా నాయకుడికి కుమారుడే. అతని పేరు జె.కృష్ణారావు అని తేలడంతో నిందితుడిని కారాగారానికి పంపించారు. ఆ యువతిని వివాహం చేసుకుంటానని కృష్ణారావు చెప్పడంతో వెంటనే విడుదల చేశారు. బయటకు వచ్చాక.. యువకుడు మరోసారి ప్లేటు ఫిరాయించడంతో బాధిత యువతి ఆత్మహత్యకు ప్రయత్నించింది. సకాలంలో ఆసుపత్రిలో చేర్పించడంతో ప్రాణాపాయం తప్పింది. ఆమె ఫిర్యాదుతో కృష్ణారావుపై పోలీసులు మరో కేసు నమోదు చేసుకున్నారు.

పెళ్లి పేరిట నయవంచన

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : బెంగళూరు గ్రామీణ జిల్లాలోని మొరార్జీ దేశాయి పాఠశాలలో ఒక విద్యార్థిని (15) గర్భిణి కావడంతో పోక్సో చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఆమెను వివాహం చేసుకుంటానని నమ్మించి, గర్భిణిని చేసిన నిందితుడు ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే చంపుతానని బెదిరింపులకు పాల్పడ్డాడు. ఆమెకు రక్తస్రావం తీవ్రం కావడంతో ఈ నెల 19న చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించినప్పుడు అత్యాచారం విషయం వెలుగులోకి వచ్చింది. చివరి వరకు ఈ విషయాన్ని దాచి పెట్టిన ప్రిన్సిపల్, వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని ఆమె కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. హాస్టల్ వద్ద భారతీయ విద్యార్థి సమాఖ్య కార్యకర్తలు బుధవారం ధర్నాకు దిగారు.

చారిత్రక వ్యాజ్యానికి సుప్రీం తెర

దిల్లీ : కర్ణాటకలోని ఒక ఆలయానికి సంబంధించిన పూజారిత్వ హక్కుల కోసం 1944 నుంచీ సాగుతున్న వ్యాజ్యానికి సుప్రీంకోర్టు బుధవారం తెరదించింది. అమోఘసిద్ధ ఆలయంలో పూజలు నిర్వహించడానికి, భక్తుల నుంచి కానుకలు అందుకోవడానికి హక్కులు కల్పించాలని కోరుతూ ఈ వ్యాజ్యం శతాబ్దం కిందట దాఖలైంది. ఈ విషయంపై 2012 అక్టోబరులో కర్ణాటక హైకోర్టు వెలువరించిన తీర్పును జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం సమర్థించింది. అప్పీలుదారులు తమ వాదనకు 1901 నాటి డిక్రీని మాత్రమే ఆధారంగా ఎంచుకున్నారని న్యాయమూర్తులు పేర్కొన్నారు. 1944లో స్వాధీనం కోరుతూ వ్యాజ్యం వేయడం ద్వారా ఆ డిక్రీకి ఉన్న విలువను అప్పీలుదారుల పూర్వీకులే రద్దు చేశారని న్యాయమూర్తులు పేర్కొన్నారు. అమోఘసిద్ధ ఆలయంలో పూజలతోపాటు ఆలయ జాతర నిర్వహించే హక్కును తమకే కల్పించాలని కక్షిదారులు ఇన్నాళ్లూ న్యాయపోరాటం చేశారు. అమోఘసిద్ధుడు 600 సంవత్సరాల కిందట పరమపదించిన మహాత్ముడు. ఆయన సమాధి కర్ణాటకలోని మామట్టిగుడలో ఉందని ధర్మాసనం తెలిపింది. ప్రస్తుత అప్పీలుదారుల పూర్వీకులు 1944లో ఆలయాన్ని, అందుకు సంబంధించిన ఆస్తులను తమ స్వాధీనం చేయాలని కోరుతూ కేసు వేశారు. 1901నాటి డిక్రీ ఆలయ పూజారిత్వం తమకే అందించిందని అప్పీలుదారులు పేర్కొన్నారు. ఒకవేళ 1901 నాటికే ఆలయం మీ ఆధీనంలో ఉంటే దాన్ని అప్పగించాలని 1944లో మీరెందుకు అడుగుతారు? దీనర్థం ఆలయం మీ ఆధీనంలో లేనట్టేగా అని న్యాయమూర్తులు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి హైకోర్టు వెలువరించిన తీర్పుతో వారు ఏకీభవించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

RS
(c) eenadu

భారీగా చోరీ సొత్తు స్వాధీనం

మైసూరు, న్యూస్‌టుడే : రాచనగరిలోని వివిధ ఠాణాల పరిధిలో గత ఏడు నెలల్లో 105 దొంగతనాలు జరిగాయని కొత్వాలు సీమా లాట్కర్ తెలిపారు. ఈ కేసులకు సంబంధించి 2.054 కిలోల బంగారు ఆభరణాలు, 5.013 కిలోల వెండి వస్తువులు, 57 వాహనాలు, రూ.10.03 లక్షల నగదును నిందితుల నుంచి జప్తు చేసుకున్నామని వెల్లడించారు. ఈసొత్తు విలువను రూ.2.96 కోట్లుగా అంచనా వేశామని తెలిపారు. జప్తు చేసుకున్న సొత్తును ఆమె బుధవారం పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. వీటితో పాటు గత జనవరి ఒకటి నుంచి ఇప్పటి వరకు 30.225 కిలోల గంజాయి, 311.579 గ్రాముల సింథటిక్ డ్రగ్స్‌ను సీసీబీ పోలీసులు జప్తు చేసుకున్నారని వివరించారు. ఈ కేసులకు సంబంధించి 82 మంది నిందితులను అరెస్టు చేశామన్నారు. కేసులను పరిష్కరించిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఆమె అభినందించారు.

జప్తు చేసుకున్న వెండి కంచం వివరాలు తెలుసుకుంటున్న సీమా లాట్కర్

కరావళిలో నేతల సందడి!

కార్కళలో సిద్ధుకు ఘనస్వాగతం పలుకుతున్న కార్యకర్తలు

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, మాజీ ముఖ్యమంత్రి వీరప్ప మొయిలీ, పలువురు మంత్రులు, శాసనసభ్యులు, సీనియర్ నేతలు బుధవారం కరావళిలో సందడి చేశారు. ఈ నేతలంతా ఉదయమే బెంగళూరు నుంచి విమానంలో మంగళూరుకు చేరుకుని అక్కడి నుంచి సమీప కార్కళకు తరలివెళ్లారు. ఈ చారిత్రక పట్టణంలో కొత్తగా నిర్మించిన డాక్టర్ అంబేడ్కర్ భవనాన్ని సిద్ధు ప్రారంభోత్సవం చేశారు. స్థానిక శాసనసభ్యుడు సునీల్ కుమార్ (భాజపా) తదితరులు హాజరయ్యారు. మంత్రులు మహదేవప్ప, లక్ష్మీ హెబ్బాళ్కర్ తదితరులు సీఎం వెంట సాగారు.

-న్యూస్‌టుడే, మంగళూరు

అంబేడ్కర్ భవనానికి రిబ్బను కత్తిరిస్తున్న సిద్ధరామయ్య

కార్యక్రమానికి హాజరైన స్థానికులు

రసాయనాల సాయంతో మాదక ద్రవ్యాల తయారీ

మైసూరు, న్యూస్‌టుడే : రాచనగరి పరిధి యాదవగిరిలోని ఒక ఇంట్లో మాదక ద్రవ్యాలు తయారు చేస్తున్న ఆరోపణలపై ఐదేళ్ల ఎస్పీ మల్లికార్జున్ బాలదండి నేతృత్వంలోని సిబ్బంది, అధికారులు దాడి చేశారు. అక్కడ పది డ్రమ్ముల్లో ఉన్న రసాయనిక ద్రావణాను జప్తు చేసుకున్నారు. వాటితో ఫినాయిల్, డిటర్జెంట్లు తయారు చేస్తున్నామని పట్టుబడిన నిందితులు తెలిపారు. ఆ రసాయన ద్రవ్యాలను మాదక ద్రవ్యాల తయారీకి వినియోగిస్తున్నారని ఫోరెన్సిక్ ప్రయోగశాల అధికారులు నివేదిక ఇచ్చారు. నివేదిక ఆధారంగా శివకుమార్, మధు, ఇక్బాల్, రఫీక్, హంజా పీర్జాదాలాలను మరోసారి అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టామని ఎస్పీ తెలిపారు. కేసు దర్యాప్తు బాధ్యతను నజరాబాద్ ఠాణా పోలీసులకు అప్పగించారు.

సొరంగ మార్గాలతో లాభాలెన్నో

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాజధాని నగర సంచార రద్దీ నివారణకు సొరంగ మార్గాలు ప్రత్యామ్నాయమని బెంగళూరు నాగరిక వసతుల ప్రాధికార (బి ప్లైప్) సంచాలకుడు డాక్టర్ బి.ఎస్.ప్రహ్లాద్ స్పష్టం చేశారు. ఆయన బుధవారం ఇక్కడి హోసూరు ప్రధాన రహదారిలోని నిమ్హాన్స్ కన్వెన్షన్ కేంద్రంలో 'కాంక్రీట్ ఇన్‌స్టిట్యూట్ బెంగళూరు సెంటర్- ఐసీఐ-బీసీ' ఏర్పాటు చేసిన 'కాంక్రీట్ సెమినార్-2026' కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. బెంగళూరు నగరంలో రెండు సొరంగ మార్గాలను నిర్మిస్తామని అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సిల్క్‌బోర్డు కూడలి నుంచి హెబ్బాళ ఎస్టీమ్ మాల్ వరకు, హెబ్బాళ కూడలి నుంచి ఎలక్ట్రానిక్ సిటీ వరకు సొరంగ మార్గాలను నిర్మిస్తామన్నారు. హెబ్బాళ నుంచి సిల్క్ బోర్డు కూడలి వరకు 16.5 కిలోమీటర్ల మధ్యలో 19 కూడళ్లు ఉన్నాయని, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. సంచార రద్దీ నియంత్రణ కోసం సొరంగ మార్గాలను నిర్మించి తీరుతామన్నారు. కె.రైడ్ సంస్థ ఎండీ లక్ష్మణ్‌సింగ్ మాట్లాడుతూ రైలు పథకాలకు భూమి అవసరమన్నారు. ఫీడర్ బస్సుల సంఖ్య పెంచడం ద్వారా నగరంలో కర్బనవాయువు (కార్బన్- డై-ఆక్సైడ్)ను నియంత్రించ వచ్చని తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థ పెరిగితే సంచార రద్దీతో పాటు వాయు మాలిన్యం నియంత్రణలోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో ఐసీఐ అధ్యక్షుడు ఏఆర్‌హెచ్‌ఆర్ గిరీశ్, డాక్టర్ నాగేంద్ర, పలువురు ఇంజినీరింగ్ నిపుణులు పాల్గొన్నారు.

దీపం వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ బి.ఎస్.ప్రహ్లాద్, లక్ష్మణసింగ్, గిరీశ్ తదితరులు

రామనగరలోనే పోటీ చేస్తా

రామనగర, న్యూస్‌టుడే : ఈసారి ఎన్నికల్లో తాను రామనగర నుంచే పోటీ చేస్తానని యువ జనతాదళ్ అధ్యక్షుడు నిఖిల్ కుమారస్వామి స్పష్టం చేశారు. మండ్య లోక్‌సభ, రామనగర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోవడంతో రెండున్నరేళ్ల పాటు నిర్వేదంలోనే ఆయన ఉండిపోయారు. రామనగర తాలూకా తంగినకల్లు, కడ్లెసుబ్బయ్యన దొడ్డి గ్రామాల్లో కోటెమారమ్మ దేవి ఆలయంలో మూలవి గ్రహం ప్రతిష్ఠాపన, విమాన గోపురం కుంభాభిషేకంలో ఆయన పాల్గొన్నారు. 'వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తా. ఎక్కడి నుంచి పోటీ చేయాలి ఇదే విషయాన్ని పదేపదే అడగవద్దు. నేను పలాయనవాదిని కాదు. రామనగర నుంచే పోటీ చేస్తాను. ప్రజలు, కార్యకర్తలు కోరుకుంటున్నట్లు, నియోజకవర్గంలో ఉత్తమ పాలన తీసుకువస్తాను' అని పేర్కొన్నారు.

నిఖిల్ కుమారస్వామి

ప్రజలు వీధులపాలు

విపక్ష నేత అశోక్ ధ్వజం

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : అరాచకత, ప్రజలను వీధుల్లోకి తీసుకువచ్చి నిలపడమే కాంగ్రెస్ పార్టీ ఆరో గ్యారంటీ అని విపక్ష నేత ఆర్.అశోక్ ఎద్దేవా చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం వేలాది మంది నిరుద్యోగులు ధార్వాడలో ధర్నాకు దిగారని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని మార్చి 11 నుంచి వైద్యులు, ఆరోగ్య శాఖ సిబ్బంది ధర్నాకు దిగుతున్నారని గుర్తు చేశారు. ఆయన బుధవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ తమకు రావలసిన రూ.37 వేల బకాయిలను విడుదల చేయాలని మార్చి 6 నుంచి గుత్తేదారులు తమ పనులు నిలిపి ఆందోళనకు దిగనున్నట్లు వివరించారు. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలకు అనుగుణంగా రిజర్వేషన్ల వర్గీకరణను కోరుతూ దళితులు, రిజర్వేషన్ వర్గీకరణతో తమకు అన్యాయం జరుగుతుందని సంచార జాతుల సముదాయాల ఆందోళనలు, బిడది టౌన్‌షిప్ పథకం వద్దని, చెరకు బకాయిలు ఇవ్వాలని, రాయితీలు నిలిచిపోయాయని రైతులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ధ్వజమెత్తారు.

మదిని దోచే మనోహర చిత్రావళి!

ఉమ్మడి కుటుంబంలో మహిళల రూపవిలాసం

శ్రీకృష్ణ- సత్య సరస విహారం

కుంచె అంచుల కమనీయ రవళి

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : అక్కడి చిత్తరువులు మనోల్లాస మాలికలు! ఒక్కో రూపం వేనవేల భావాల దీపికలా కానవస్తుంది. ప్రకృతి అందాలు, నారీజగతికే ప్రత్యేకమైన జీవనశైలి, మనసు దోచే సౌందర్యాలు, ఆధ్యాత్మిక కేంద్రాలు, ప్రాచీన సంప్రదాయాలు, గ్రామీణ వాతావరణం, ఉమ్మడి కుటుంబం.. ఇలా ఎన్నెన్నో అంశాలను ఎంచుకుని రంగుల చిత్తరువులుగా మార్చేశారు ఆ కళాకారులు! అపురూప నవ్య భావనల వర్ణ చిత్రాల ప్రదర్శన రాజధాని నగరంలోని కస్తూరిబా రహదారిలోని ప్రభుత్వ వెంకటప్ప ఆర్ట్ గ్యాలరీలో బుధవారం ప్రారంభమైంది. వసంతాఆర్ట్స్ సంచాలకుడు మాల్యాద్రి.కె. అధ్వర్యంలో 'ఇమాజినేషన్ ఆన్ లీజ్' పేరుతో కుంచె కళాకారుల సహకారంతో ఏర్పాటు చేసిన ప్రదర్శన చిత్ర ప్రేమికులను ఆకట్టుకుంది. వివిధ రంగాల ప్రముఖులు అమృత్‌గౌడ, వి.చండేశ్వర్, సంజీవ కొలిశెట్టి, నపియా హయాత్ తదితరులు ఈ వేదిక ప్రారంభించారు. బెంగళూరు, హైదరాబాద్, దిల్లీ, ముంబయి తదితర ప్రాంతాలకు చెందిన 28 మంది కళాకారుల బొమ్మలు ప్రదర్శనలో ఉంచారు. హైదరాబాద్ కళాకారులు మధు కురువ, రమేష్ సంకోజు, పులి విజయకిశోర్ తదితరుల ప్రత్యేకతలూ తెలుసుకునే అవకాశం కల్పించారు. ఈ రంగంలో పేరొందిన కళాకారిణులు శిల్పా లిమిజి, గీతా గంగాచ ఆశా రావు, సవితా రవీశ్‌గౌడ, శ్రేయ చెంగప్ప, చాదుర్య, కాజల్ అంకుశ్, పూర్ణిమా అరవింద్ తదితరులు అందమైన చిత్రాలను సమకూర్చారు. ప్రదర్శన ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఆరుగంటల దాకా ఈనెల 27 వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

ప్రదర్శనాంశాలను వీక్షిస్తున్న సందర్శకులు

సర్కారు తీరుపై పాటిల్ మండిపాటు

హావేరి, న్యూస్‌టుడే : ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు పూర్తయిన నేపథ్యంలో హావేరిలో ఈ నెల 14న నిర్వహించిన 'సమర్పణ' సమావేశంలో హక్కు పత్రాలు ఉన్న రైతులకే మరోసారి దస్త్రాలు ఇచ్చి మోసం చేశారని మాజీ మంత్రి బీసీ పాటిల్ ఆరోపించారు. హావేరితో పాటు తొమ్మిది జిల్లాలకు చెందిన తొమ్మిది లక్షల మంది రైతులకు హక్కు పత్రాలను ఇస్తామని ప్రకటించి, సాంకేతికంగా కొందరికి మాత్రమే అర్హత పత్రాలు ఇచ్చారని తెలిపారు. కొత్తవారికి ఎవరికీ ఇప్పటికీ హక్కు పత్రాలు ఇవ్వని జిల్లాధికారి డాక్టర్ విజయ మహంతేశ్‌కు వ్యతిరేకంగా తాము ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

‘భారతరత్న దక్కకుండా కుట్ర’

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : తనకు భారతరత్న పురస్కారం ఇవ్వాలని ఆరేళ్ల కిందట అప్పటి గవర్నర్ చేసిన సిఫార్సును ప్రధానమంత్రి కార్యాలయం అధికారి ఆశిశ్ కుమార్ మిశ్రా బుట్టదాఖలు చేశారని నగరవాసి టీడీఆర్ హరిశ్చంద్రగౌడ ఆరోపించారు. అప్పటి గవర్నర్ పంపించిన సిఫార్సు పత్రాన్ని 2019 అక్టోబరు 28న ప్రధాని కార్యాలయం స్వీకరించిందని చెప్పారు. లేఖ అందిందని 2020 జనవరి 9న తనకు బదులిచ్చారని వివరించారు. అందులో.. ఆశిక్‌కుమార్‌ను సంప్రదించాలని ఉండడంతో ఆయనతో మాట్లాడేందుకు ప్రయత్నించానని చెప్పారు. ఆయన నుంచి స్పందన రాకపోవడంతో ఉప్పారపేట ఠాణాలో ఫిర్యాదు చేశానన్నారు. పలువురు దేశ ద్రోహులకు విరుద్ధంగా తాను పలు దశాబ్దాల నుంచి పోరాటం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఠాణా నుంచి కూడా స్పందన రాలేదంటూ నగర న్యాయస్థానంలో ఫిర్యాదు చేశారు. ఆశిశ్ కుమార్ మిశ్రా, ఉప్పారపేట ఠాణా సీఐలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తన అర్జీలో డిమాండు చేశారు. గతంలోనూ వేర్వేరు కారణాలను చూపిస్తూ హరిశ్చంద్రగౌడ పలు కోర్టుల్లో వేసుకున్న అర్జీలను మొదటి విచారణ సమయంలోనే న్యాయమూర్తులు వాటిని కొట్టివేయడం ప్రస్తావనార్హం.

అన్నదాత దండయాత్ర: నీలగిరి పర్వత ప్రాంతాల్లో కీలకమైన బండీపుర వన్యజీవుల ఉద్యానవనంలో పర్యాటక సఫారీకి సర్కారు తెరలేపడంతో పరిసర గ్రామాల ప్రజలు నిరసన బాట పట్టారు. రైతులు, పర్యావరణవేత్తలు వద్దంటున్నా సర్కారు ఈ నిర్ణయం తీసుకోవడం తగదని మైసూరు, చామరాజనగర జిల్లాల వాసులు బుధవారం మైసూరులో నిర్వహించిన వినూత్న నిరసన ఇదీ (న్యూస్‌టుడే, మైసూరు)

త్రుటిలో తప్పిన ప్రాణాపాయం

మడికేరి, న్యూస్‌టుడే : మడికేరి తాలూకా బెట్టగేరి గ్రామ సమీపాన బుధవారం సంభవించిన రోడ్డుప్రమాదంలో సాగర్, అతని తల్లి త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. వేగంగా వస్తున్న సమయంలో మలుపులో వారి కారు అదుపు తప్పి 20 అడుగుల లోతులో ఉన్న పొలంలోకి బోల్తా కొట్టింది. అక్కడే ఉన్న స్థానికులు వారిద్దరినీ కారు నుంచి బయటకు తీసి, చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు. మడికేరి గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

పొలంలోకి దొర్లిపడిన కారు

అశోక్ తీరుపై నిప్పులు

బెంగళూరు (కృష్ణరాజపురం) : విపక్ష నేత ఆర్.అశోక్‌కు దళితులంటే ఒళ్లుమంటని కర్ణాటక కాంగ్రెస్ ఐటీ సెల్ ఆరోపించింది. ధార్వాడలో నిరుద్యోగుల ధర్నాను తమ రాజకీయ ప్రయోజనానికి వాడుకునే క్రమంలో తన పక్కన నిలబడిన విధానపరిషత్తులో విపక్ష నేత చలువాది నారాయణస్వామిని అశోక్ తోసేశారంటూ ఐటీ సెల్ ప్రతినిధులు ఒక వీడియోను తమ ఎక్స్ కార్పోలో పోస్టు చేశారు. పాదయాత్ర కొనసాగినంత దూరం నారాయణస్వామిని తోస్తూ, పక్కకు జరగాలని సూచిస్తూ వెళ్లిన వీడియోకు అశోక్ ఏమని బదులిస్తారని ఐటీ సెల్ ప్రతినిధులు ప్రశ్నించారు.

భక్తిశ్రద్ధలతో నిప్పుల గుండం ఉత్సవాలు

చెళ్లకెర(చిత్రదుర్గ): బసవాపురంలో నిర్వహించిన బసవేశ్వరస్వామి నిప్పుల గుండం ఉత్సవాల్లో భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. బుధవారం అందంగా అలంకరించిన పూల పల్లకీలో స్వామివారి ఉత్సవ మూర్తులను పెట్టుకొని వందలాది మంది భక్తులు వెంట రాగా గ్రామంలో ఊరేగించారు. దేవాలయం ముందు ఏర్పాటు చేసిన నిప్పుల గుండంలో స్వామివారి పల్లకీని ఎత్తుకొన్న భక్తులు నడుచుకొంటూ వెళ్లి భక్తిని చాటుకొన్నారు.

బసవేశ్వరస్వామి పల్లకీని ఎత్తుకొని నిప్పుల గుండం దాటుతున్న భక్తులు

బస్సులు ఆపాలంటూ విద్యార్థుల ప్రదర్శన

కంప్లి, న్యూస్‌టుడే: హొసపేటె బైపాస్ మార్గంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఆర్టీసీ బస్సులు ఆపాలని డిమాండు చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం ప్రదర్శన నిర్వహించారు. కళాశాల నుంచి వాల్మీకి, అంబేడ్కర్ కూడళ్ల మీదుగా కొత్త బస్టాండు వరకు ప్రదర్శన జరిపారు. కళాశాల వద్ద బస్సులు ఆపాలంటూ గత నెల 9న ధర్నా జరిపినా ఫలితం లేకుండా పోయింది. ఇప్పటికైనా బస్సులు ఆపకపోతే పోరాటం తీవ్రం చేస్తామన్నారు. బస్టాండు వద్ద అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ఎం.సప్తగిరి, జిల్లా సంఘటనా కార్యదర్శి భరత్, విద్యార్థులు పాల్గొన్నారు.

కళాశాల నుంచి ప్రదర్శనగా బస్టాండుకు వెళుతున్న విద్యార్థులు

దుర్గమ్మను దర్శించుకున్న ప్రజాప్రతినిధులు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి కనక దుర్గమ్మను పలువురు ప్రజాప్రతినిధులు దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. సిడిబండి రథోత్సవం సందర్భంగా కనక దుర్గమ్మను బంగారు ఆభరణాలతో అలంకరించారు. ఈ సందర్భంగా లోక్‌సభ సభ్యుడు ఇ.తుకారామ్, రాజ్యసభ సభ్యుడు డా.సయ్యద్ నాసీర్ హుసేన్, ఎమ్మెల్యే నారా భారత్‌రెడ్డి, ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాలి సోమశేఖర్‌రెడ్డి, సురేష్‌బాబు, మేయర్ పూజారి గాదెప్ప, భాజపా రాష్ట్ర కార్యదర్శి కె.ఎస్.దివాకర్ తదితరులు అమ్మను దర్శనం చేసుకున్నారు.

కనక దుర్గమ్మ సేవలో లోక్‌సభ సభ్యుడు ఇ.తుకారామ్, ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి

దుర్గమ్మ సేవలో ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాలి సోమశేఖర్‌రెడ్డి, సురేష్‌బాబులు

రాజ్యసభ సభ్యుడు డా.సయ్యద్ నాసీర్ హుసేన్ పూజలు

సరకు వాహనం బోల్తా-15మందికి గాయాలు

హొసపేటె, న్యూస్‌టుడే: ప్రయాణికులను తరలిస్తున్న సరకు వాహనం బోల్తాపడి, అందులో ప్రయాణిస్తున్న సుమారు 15మందికి గాయాలైన ఘటన బుధవారం కూడ్లిగి తాలూకా మొరబ వద్ద జరిగింది. మొరబక్రాస్‌నుంచి మొరబకు వెళుతున్న వాహనంలో సుమారు 20 మంది ప్రయాణికులు ఎక్కారు. ఓ మలుపులో చోదకుడి నియంత్రణ తప్పిన వాహనం బోల్తాపడింది. విషయం తెలుసుకున్న పోలీసులు, స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను కూడ్లిగి ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలైన ఐదుగురిని బళ్లారి ఆసుపత్రికి తరలించారు. దీనిపై కూడ్లిగి పోలీస్ ఠాణాలో కేసు నమోదైంది.

ఆటో బోల్తాపడిన స్థలంలో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్న స్థానికులు

సర్కారు తీరుపై పాటిల్ మండిపాటు

హావేరి, న్యూస్‌టుడే : హావేరిలో ఈ నెల 14న నిర్వహించిన 'సమర్పణ' సమావేశంలో హక్కు పత్రాలు ఉన్న రైతులకే మరోసారి దస్త్రాలు ఇచ్చి మోసం చేశారని మాజీ మంత్రి బీసీ పాటిల్ ఆరోపించారు. హావేరితో పాటు తొమ్మిది జిల్లాలకు చెందిన తొమ్మిది లక్షల మంది రైతులకు హక్కు పత్రాలను ఇస్తామని ప్రకటించి, సాంకేతికంగా కొందరికి మాత్రమే అర్హత పత్రాలు ఇచ్చారని తెలిపారు. జిల్లాధికారి డాక్టర్ విజయ మహంతేశ్‌కు వ్యతిరేకంగా తాము ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

కొండ పరుగు పోటీకు పార్వతి ఎంపిక

సింధనూరు, న్యూస్‌టుడే: మంగళూరులో గురువారం నుంచి ప్రారంభంకానున్న అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల కొండ పరుగు (క్రాస్ కంట్రీ) పోటీలో సింధనూరు విద్యార్థిని పార్వతి ప్రాతినిధ్యం వహిస్తోంది. రాయచూరులోని ఆదికవి శ్రీమహర్షి వాల్మీకి విశ్వవిద్యాలయం బృందంలో విద్యార్థిని పార్వతి ఒకరు. ఈమె సింధనూరు ప్రభుత్వ ఫస్ట్‌గ్రేడ్ కళాశాలలో బీఏ ఆరో సెమ్ చదువుతోంది. రాయచూరు విశ్వవిద్యాలయం అయిదుగురు అమ్మాయిల బృందాన్ని మంగళూరులో జరిగే కొండ పరుగు పోటీలకు ఎంపిక చేశారు. ఈమెను బుధవారం కళాశాల ప్రాచార్యులు పాండు అధ్యాపక బృందం అభినందించి పోటీలకు సాగనంపింది.

పార్వతి, డిగ్రీ విద్యార్థిని

విద్యార్థి జుట్టు కత్తిరించిన ఉపాధ్యాయిని

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు హోలీఫ్యామిలీ విద్యాసంస్థలో అయిదో తరగతి విద్యార్థికి ఓ ఉపాధ్యాయిని తానే క్షవరం చేసిన ఘటన చోటు చేసుకుంది. అయిదో తరగతి చదువుతున్న తాహిర్ అనే విద్యార్థి కటింగ్ సరిగా చేయించుకోకుండా స్కూలుకు వస్తున్నాడు. రెండు రోజుల కిందట హెచ్చరించినా ఆ స్కూలు డ్రిల్ టీచర్ విద్యార్థి మాట వినకపోవడంతో బుధవారం కత్తెర తీసుకుని తానే జుట్టు కత్తిరించేసింది. దీంతో ఆగ్రహం చెందిన విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు స్కూలు పాలనాధికారి (ఫాదర్)కు ఫిర్యాదు చేశారు. ఏదైనా విషయం ఉంటే తల్లిదండ్రులకు కబురు పెట్టాలి, లేదా విద్యాశాఖ అధికారులకు విషయం తెలపాలని నిలదీశారు. పాలనాధికారి ఉపాధ్యాయిని చర్యనే సమర్థించి మాట్లాడటంతో విద్యార్థి తల్లిదండ్రులు టౌన్ పోలీసులను ఆశ్రయించారు.

ఉపాధ్యాయిని చేసిన క్షవరంతో వికృతంగా మారిన విద్యార్థి తల

తిగళరపాళ్య అర్చకుడి అరెస్టు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ఓ దళిత మహిళ ఆలయంలోకి రాకుండా అడ్డుకున్న ఆరోపణలపై అర్చకుడు హనుమయ్యను అమృతూరు ఠాణా పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. కుణిగల్ తాలూకా తిగళరపాళ్యలోని మూడలగిరి వేంకటేశ్వరుని ఆలయానికి బెంగళూరు నుంచి రోజా అని మహిళ వచ్చింది. కులం పేరిట దూషిస్తూ ఆమెను హనుమయ్య అడ్డుకుని, ఆలయం నుంచి బయటకు వెళ్లాలని హెచ్చరించాడు. బాధిత మహిళ ఫిర్యాదుతో పోలీసులు అర్చకుడిని అరెస్టు చేశారు. తనను అర్చకుడు దూషిస్తున్న సమయంలో ఆమె తన చరవాణితో రికార్డు చేసుకున్న వీడియోను అమృతూరు ఠాణా పోలీసులు విచారణ కోసం తీసుకున్నారు.

విజ్ఞప్తుల పరిష్కారానికి కృషి

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి లోక్‌సభ సభ్యుడు ఇ.తుకారామ్ వివిధ సమస్యలపై స్థానిక ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. దిశా సమావేశానికి ముందు జడ్పీ నజీర్ పాత భవనంలో ఏర్పాటు చేసిన విజ్ఞప్తుల కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి ప్రజలతో విడివిడిగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం బ్యాటరీలతో నడిచే వీల్ ఛైర్లను దివ్యాంగులకు వితరణ చేశారు. జాతీయ ఉద్యానవన శాఖ పీఎంకేఎస్‌వై పథకం కింద లబ్ధిదారులకు ట్రాక్టర్లు, ట్రాలీలు, తుంపర సేద్యం గొట్టాలు, బిందు సేద్యం గొట్టాలు, సౌర పంపు సెట్లను పంపిణీ చేశారు. అనంతరం సుకన్య సమృద్ధి పథకం కింద లబ్ధిదారులకు భాగ్యలక్ష్మి బాండ్‌లను అందజేశారు. సండూరు తాలూకాలోని అంగన్‌వాడీ కార్యకర్తలుగా ఎంపికైన మహిళలకు ఉద్యోగ ప్రమాణ పత్రాలను అందజేశారు. ఆయుష్ శాఖ ద్వారా కిట్లను అందజేసి మాట్లాడారు. వివిధ పథకాల కింద అందజేసిన పరికరాలు, కిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలి అధ్యక్షుడు చిదానందప్ప, డీసీ నాగేంద్రప్రసాద్, ఎస్పీ డా.డి.సుమన్ పెన్నేకర్, జడ్పీ సీఈవో మహమ్మద్ హ్యారీస్ సుమైర్ వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జాతీయ ఉద్యానవన పీఎంకేఎస్‌వై పథకం కింద కిట్లకు సంబంధించి అనుమతి పత్రాల వితరణ

దివ్యాంగులకు వీల్‌ఛైర్లు అందిస్తున్న లోక్‌సభ సభ్యుడు, తదితరులు

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

పోలీసుస్టేషన్‌లో ఏఐ కెమెరాల వ్యవస్థను ప్రారంభిస్తున్న శాసనసభ్యుడు గాలి జనార్దన్‌రెడ్డి

గంగావతి సర్వతోముఖాభివృద్ధే ధ్యేయం

గంగావతి, న్యూస్‌టుడే: గంగావతి సర్వతోముఖాభివృద్ధే తన ధ్యేయమని శాసనసభ్యుడు గాలి జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన బుధవారం పట్టణ సురక్షత కోసం కృత్రిమ మేధతో పనిచేసే సీసీ కెమెరాల వ్యవస్థ, భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభించి మాట్లాడారు. రూ.30 కోట్లతో భూగర్భ డ్రైనేజీ పనులు చేపట్టినట్లు చెప్పారు. 60:40 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు సమకూరుస్తాయని చెప్పారు. రూ.2 కోట్ల కల్యాణ కర్నాటక అభివృద్ధి మండలి నిధులతో ఏఐ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు.

వాత్సల్య పథకం కింద ఇంటి నిర్మాణం

కారటగి, న్యూస్‌టుడే: ధర్మస్థల గ్రామాభివృద్ధి యోజన జ్ఞాన వికాస వాత్సల్య పథకం కింద కారటగి తాలూకా హుళ్కిహాళ గ్రామ నివాసి ఛత్రప్పకు ఇల్లు నిర్మించి ఇచ్చారు. యోజన ప్రతినిధులు ఇంటి పత్రాలను బుధవారం ఛత్రప్పకు అందించారు. యోజన జిల్లా నిర్దేశకుడు ప్రకాశ రావు మాట్లాడుతూ అనాథలు, ఇళ్లు లేని నిరుపేదలకు గ్రామాభివృద్ధి యోజన వాత్సల్య పథకం కింద రాష్ట్రంలో దాదాపు 2 వేల ఇళ్లు నిర్మించి ఇచ్చినట్టు చెప్పారు. అనాథ వృద్ధులు నిస్సహాయులకు ప్రతి నెలా రూ.వెయ్యి పింఛను ఇస్తున్నామన్నారు. యోజన తాలూకా నిర్దేశకుడు నింగప్ప అగసర, సమాజ్య అధ్యక్షుడు మల్లికార్జున యత్నట్టి, మంజుళ, నివేదిత, సేవా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఆ సర్వే నంబరులో స్థలాలు కొనొద్దు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర పాలికె వ్యాప్తిలోని అంధ్రాళ్ గ్రామం సర్వే నంబరు 101/2లో ఇంటి స్థలాలను కొనుగోలు చేయవద్దని నగర పాలికె ఉప కమిషనర్ నందిష్ ఒక ప్రకటనలో తెలిపారు. సర్వే నంబరు 101/2లో ఆస్తి రాష్ట్ర ప్రభుత్వానికి చెందినది. సన్న దురుగణ్ణ కుమారుడు దురుగణ్ణ వార్డు నంబరు 9లోని రామనగర్ శ్రీ పెద్దమ్మ దేవస్థానం సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలానికి బి-ఖాతా, ఫారం-2ఏ పొంది విక్రయిస్తున్నారు. అందువల్ల సర్వే నంబరు ప్రభుత్వ భూమికి అందజేసిన ఫారం-2ఏను రద్దు చేసి నగర పాలికెకు వెనక్కి తీసుకుంది. ఇందులో ఇంటి స్థలాలు కొనుగోలు చేస్తే నగర పాలికెకు సంబంధం లేదని స్పష్టం చేశారు.

అతిథి ఉపాధ్యాయుడిపై చర్యలకు డిమాండ్

తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న సమాజ సేవా కార్యకర్తల వేదిక నాయకులు

కంప్లి, న్యూస్‌టుడే: పాఠశాల విద్యార్థినిపై అతిథి ఉపాధ్యాయుడు జరిపిన లైంగిక దౌర్జన్య ఘటనలను పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సమాజ సేవా కార్యకర్తల వేదిక నాయకులు డిమాండు చేశారు. ఈ విషయమై స్థానిక తహసీల్దార్ మంజునాయక్‌కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. వేదిక రాష్ట్ర కార్యాధ్యక్షుడు టి.హెచ్.ఎం.రాజకుమార్, తాలూకా అధ్యక్షుడు సన్యాసి మారెప్ప మాట్లాడుతూ అతిథి ఉపాధ్యాయుడ్ని కఠినంగా శిక్షించాలి. లైంగిక దౌర్జన్యాల వల్ల జరిగే పరిణామాల గురించి ప్రజల్లో జాగృతి కలిగించాలన్నారు. నాయకులు గోపాల్, రియాజ్ అహ్మద్, తిమ్మప్ప, శివు, రామచంద్ర, హులుగప్ప పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు పాఠశాలకు పురస్కారం

మంత్రి మధు బంగారప్ప నుంచి పురస్కారం అందుకుంటున్న విద్యార్థులు

కంప్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యా శాఖ 'మిషన్ ప్రకృతి' అభియాన ద్వారా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొనటానికి తీసుకొని కంప్లి తాలూకా ఎమ్మిగనూరు ప్రభుత్వ శతమానోత్సవ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు పురస్కారం లభించింది. బెంగళూరు వికాస సౌధలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో విద్యా శాఖ మంత్రి మధు బంగారప్ప పురస్కారాన్ని ప్రదానం చేశారు. ప్రధానోపాధ్యాయుడు బి.ఎస్.సద్యోజాతప్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలకు కేవైసీ తప్పనిసరి

హొసపేటె, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందటానికి రైతులు ఈ-కేవైసీ చేయించుకోవడం తప్పనిసరని జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకుడు మంజునాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. పీఎం కిసాన్, బీమా, ఇతర రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందాలంటే ఫ్రూట్స్ సాఫ్ట్‌వేర్‌లో లాగిన్ అయ్యి తమ ఆధార్, చరవాణి సంఖ్యలను నమోదు చేసుకోవాలని సూచించారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

మృతి చెందిన గుర్తుతెలియని వ్యక్తి

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర శివారు ప్రాంతమైన గుత్తి - హొసపేటె బైపాస్‌లో గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వృద్ధ (70) మృతి చెందిన ఘటన మంగళవారం జరిగింది. మృతదేహాన్ని పరిశీలించి బళ్లారి వైద్య కళాశాల, పరిశోధన కేంద్రంలో ఉంచినట్లు తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తి మానసికంగా బాధపడుతూ గత 10 రోజులుగా భిక్షాటన చేసుకుంటూ రాత్రి హొన్నాళ్లి ఆంజనేయ దేవస్థానంలో నిద్రపోయే వారు. మంగళవారం దేవస్థానం సమీపంలోని బైపాస్‌పై వెళ్తుండగా వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన మృతి చెందినట్లు హొన్నాళ్లి గ్రామానికి చెందిన కుమారెప్ప అనే వ్యక్తి బళ్లారి గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బళ్లారి వైద్య కళాశాల, పరిశోధన కేంద్రానికి తరలించారు. మృతుడి సంబంధీకులు ఉంటే గ్రామీణ పోలీసులను సంప్రదించాలని కోరారు.



సత్కారం స్వీకరించిన ఛైర్మన్, డైరెక్టర్లు

కమ్మ కార్పొరేషన్ నెలకొల్పాలి

మాన్వి(రాయచూరు), న్యూస్‌టుడే: రాష్ట్రంలో కమ్మ సామాజిక వర్గ అభ్యున్నతికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరముందని ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ నాదెళ్ల బ్రహ్మం చౌదరి పేర్కొన్నారు. అవసరమైతే ఏపీ కార్పొరేషన్ నుంచి సహాయ, సహకారాలు అందించేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఆయన డైరెక్టర్లు విజయ్ అభయకుమార్, సూర్యనారాయణలతో కలిసి మాన్విలో బుధవారం జరిగిన వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. సామాజిక ఆమె సమాచారాల భవనాన్ని, కాకతీయ విద్యా సంస్థలను సందర్శించారు. వీరిని అఖిల కర్నాటక కమ్మ వారి సంఘం అధ్యక్షుడు గారపాటి రామకృష్ణ, మాన్వి కమ్మ సంఘం కార్యదర్శి జి.శ్రీనివాస్, కోశాధికారి మల్లికార్జున, సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షుడు జి.సుబ్బారావు చౌదరి, సి.హెచ్.సుబ్బారావు, బదరి నారాయణ, పుట్ట ప్రసాద్, ఈడర వెంకటేశ్, తూము దొరబాబు సన్మానించారు. కర్నాటకలో కమ్మవారు సాధించిన విజయాల్ని వివరించారు.

1న జగద్గురు రేణుకాచార్య జయంతి

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లా యంత్రాంగం, పంచాయతీ, కన్నడ సాంస్కృతిక శాఖ, బళ్లారి నగర పాలికె సంయుక్తంగా మార్చి 1న సాయంత్రం 6.30 గంటలకు డా.జోళదరాశి దొడ్డనగౌడ రంగమందిరంలో జగద్గురు రేణుకాచార్య జయంతిని నిర్వహిస్తున్నట్లు కన్నడ సాంస్కృతిక శాఖాధికారి నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో మంత్రి జమీర్‌తో పాటు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మేయర్, బుడా అధ్యక్షుడు, డీసీ తదితరులు పాల్గొంటారని ఆయన చెప్పారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

25-02-2026 (ఉ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1601.75	1608.69
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	000
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	404	8,104
నీటి నిల్వ (టీ.ఎం.సీ)	23.868	35.068

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) ప్రస్తుతసామర్థ్యం 105.788 టీఎంసీలు

సంపూర్ణ అక్షరాస్యత సాధనకు అడుగులు

● చురుగ్గా ఎండు మిరప మార్కెట్ ఏర్పాటు పనులు ● దిశా సమావేశంలో సుదీర్ఘ చర్చ

మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు డా.సయ్యద్ నాసీర్ హుసేన్. చిత్రంలో లోక్‌సభ సభ్యుడు ఇ.తుకారామ్, ఎమ్మెల్యే ఇ.అన్నపూర్ణ, ఎమ్మెల్సీ ఏచరెడ్డి సతీశ్, మండలి అధ్యక్షుడు చిదానందప్ప, డీసీ కె.నాగేంద్రప్రసాద్, జడ్పీ సీఈవో మహమ్మద్ హ్యారీస్ సుమైర్, కమిషనర్ మంజునాథ

సమాధానమిస్తున్న విద్యాశాఖాధికారి ఉమాదేవి, మహిళా శిశు సంక్షేమశాఖాధికారి రామకృష్ణనాయక్

బళ్లారి, న్యూస్‌టుడే: విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యం..నిధుల కొరత లేదు. జిల్లాలో వందశాతం అక్షరాస్యత సాధించాలని రాజ్యసభ సభ్యుడు డా.సయ్యద్ నాసీర్ హుసేన్ అధికారులను గట్టిగా సూచించారు. లోక్‌సభ సభ్యుడు ఇ.తుకారామ్ అధ్యక్షతన బుధవారం జిల్లా పంచాయతీ నజీర్ సభాభవనంలో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ సమితి (దిశ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బళ్లారి జిల్లాలో ఎన్ని ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వాటిలో ఎన్నింటికి మౌలిక సౌకర్యాలు కల్పించారు. తాగునీటి వ్యవస్థ ఉందా? సామూహిక మరుగుదొడ్లు నిర్మించినా..ఎందుకు తాళం వేస్తున్నారనేదానిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని విద్యాశాఖ అధికారి ఉమాదేవిని కోరారు. దీనిపై సరైన సమాధానం రాకపోవడంతో ఏప్రిల్ మొదటి వారంలో విద్యాశాఖపైనే ప్రత్యేక సమావేశం నిర్వహిస్తాం..పూర్తి వివరాలు సిద్ధం చేసుకోవాలన్నారు. పాఠశాలలో క్రీడా సామగ్రి, పాఠశాల అవరణం పచ్చదనం, మొక్కల పెంపకం, బాలికలకు కెరీర్‌పై మార్గదర్శనం, ఐసీటీ, సాంకేతిక శిక్షణ, కలిక దీప, విజ్ఞాన లాబ్‌లు అతిథి ఉపాధ్యాయులకు ఏడాదికి మొత్తం రూ.71.96 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇందులో అతిథి ఉపాధ్యాయులకు మినహా మిగిలిన వాటిలో పూర్తిగా అవినీతి జరిగింది. దీనిపై సమగ్ర విచారణ చేయించాలని లోక్‌సభ సభ్యుడు ఇ.తుకారామ్ డీసీని కోరారు. నిధులు విడుదల చేస్తున్నట్లు ఉన్నతాధికారులు ప్రకటిస్తున్నా అవి ఖర్చు చేస్తున్నారా? లేదా అని కూడా పరిశీలించడం లేదని తెలిసిందన్నారు.

రైతులను ఆదుకోవాలి

ఎండు మిరప మార్కెట్ నిర్మాణం ఎంత వరకు వచ్చిందని లోక్‌సభ సభ్యుడు తుకారామ్ ఏపీఎంసీ అధికారులను వివరణ కోరారు. దీనిపై ఏపీఎంసీ డీడీ ఓంకారప్ప కార్యదర్శి జయకృష్ణ సమాధానం ఇచ్చారు. బళ్లారి నగర శివారు ప్రాంతమైన అలదహళ్లి వద్ద ఎండు మిరప మార్కెట్‌కు 23.55 ఎకరాల స్థలం కేటాయించారు. శీతలీకరణ గిడ్డంగి నిర్మాణానికి రూ.11.50 కోట్లు కేటాయించడంతో టెండర్ పూర్తి చేసి పనులు ప్రారంభించారు. ఎండు మిరప మార్కెట్‌ను పీపీపీ పద్ధతిలో నిర్మించడానికి రెండు సార్లు ఆహ్వానించినా ఎవరూ రాలేదు. కేఎంఈఆర్‌సీ, డీఎంఎఫ్ నుంచి రూ.120 కోట్లు కేటాయించాలని నివేదిక అందజేసినట్లు కార్యదర్శి జయకృష్ణ వివరించారు. మిరప మార్కెట్ నిర్మాణం జిల్లాకి చాలా అవసరం. తక్షణమే డీపీఆర్‌ను సిద్ధం చేసి, ఎమ్మెల్యేలు, ఎంపీ నిధులు, డీఎంఎఫ్, కేఎంఈఆర్‌సీ నిధులను మళ్లించి పనులు ప్రారంభించాలని డీసీకి గట్టిగా సూచించారు. అనంతరం వ్యవసాయ, ఉద్యానవన, పట్టుపరిశ్రమ, సమాజ కల్యాణ, ఆరోగ్యశాఖల పై రాజ్యసభ సభ్యుడు, లోక్‌సభ సభ్యుడు సమగ్రంగా చర్చించారు.

కాగితరహిత పాలన అందించండి

పాలన పేపర్ రహితంగా మార్చడానికి జిల్లా స్థాయి, తాలూకా ఈవో, తహసీల్దార్లకు ట్యాబ్లు ఇవ్వాలని లోక్‌సభ సభ్యుడు ఇ.తుకారామ్ డీసీకి సూచించారు. ఎన్ఎండీసీ సీఎస్ఆర్ నిధుల నుంచి ప్రయోగాత్మకంగా 100 ట్యాబ్లు కొనుగోలు చేయాలని సూచించారు. మేము పార్లమెంట్‌లో కాగితం లేకుండా ట్యాబ్ ద్వారానే వివరాలు తెలుసుకుని మాట్లాడుతున్నాం. జిల్లా స్థాయి అధికారులు కూడా భవిష్యత్తులో దిశ, కేడీపీ సమావేశంలో పాల్గొనే అధికారులు ట్యాబ్ చూసి సమాచారం ఇవ్వడానికి అనుకూలంగా ఉంటుందని కోరారు.

దౌర్జన్యాలు పెరుగుతున్నాయి

జిల్లాలో పోక్సో కేసులు పెరుగుతున్నాయి. వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని లోక్‌సభ సభ్యుడు ఇ.తుకారామ్ అధికారులకు సూచించారు. దీనిపై బాలల సంరక్షణాధికారి సుబ్రత మాట్లాడుతూ ప్రధానంగా పాఠశాల 10వ తరగతి తర్వాత డ్రాపౌట్ ఎక్కువగా ఉండటం వల్ల బాల్యవివాహాలు చేస్తున్నారు. ఇలాంటి కేసులను పోక్సో చట్టం కింద నమోదు చేస్తున్నారు. జిల్లాలో 2025లో మొత్తం 169 పోక్సో కేసులు నమోదు కాగా, 2026 జనవరిలో 6 కేసులను కలిపి మొత్తం 175 కేసులుగాను 70 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు వివరించారు. బాలికల డ్రాపౌట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.

సమావేశానికి హాజరైన జిల్లా స్థాయి అధికారులు

అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం

బంగారు ధర పెరిగి పోవడంతో ఒంటరిగా వెళ్తున్న మహిళలను లక్ష్యంగా చేసుకుని గొలుసులు లాక్కొని వెళ్లడం, ఇంటి దొంగతనాలు పెరిగాయి. రాత్రిపూట గస్తీ పెంచాలి. మట్కా, జూదం, మాదక ద్రవ్యాల సరఫరా నియంత్రణలోకి వచ్చాయి. రేషన్ బియ్యం తరలిస్తున్న వారిపై, నిల్వ చేసిన గోదాములపై ఏసీ దాడి చేస్తున్నారు. పోలీసులు మరింత ఉత్సాహంగా పనిచేయాలి. పాఠశాల కళాశాలల వద్ద బాలికలపై వేధింపులు పెరిగాయి. కొంత మంది యువకులు బైక్‌లతో శబ్దకాలుష్యం చేస్తున్నారు. ఇలాంటి వాటిపై దృష్టి పెట్టడానికి పాఠశాలలు, కళాశాలల ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పోలీసులు పర్యవేక్షణ కూడా ఉండాలని ఎస్పీ డా.డి.సుమన్ పెన్నేకర్‌కు లోక్‌సభ సభ్యుడు ఇ.తుకారామ్ సూచించారు. సమావేశంలో గ్యారంటీ పథకాల అథారిటీ ఛైర్మన్ చిదానందప్ప, డీసీ కె.నాగేంద్ర ప్రసాద్, ఎస్పీ డా.డి.సుమన్ పెన్నేకర్, జడ్పీ సీఈవో మహమ్మద్ హ్యారీస్ సుమైర్, నగర పాలికె కమిషనర్ మంజునాథ జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అటవీ హక్కుల చట్టంపై విస్తృత ప్రచారం

కార్యక్రమంలో మాట్లాడుతున్న సహాయక కమిషనర్ వివేకానంద

హొసపేటె, న్యూస్‌టుడే: అటవీ హక్కుల చట్టంపై విస్తృతమైన ప్రచారం అవసరమని హొసపేటె ఉపవిభాగం సహాయక కమిషనర్ పి.వివేకానంద పేర్కొన్నారు. అటవీ హక్కుల చట్టం-2006 గురించి ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చాలా ఏళ్ల నుంచి అటవీ ప్రాంతంలో నివసించే గిరిజనులు, ఆదివాసులకు వారు నివసించే భూమిపై హక్కు కల్పించడమే ఈ చట్టం ముఖ్యోద్దేశం. అర్హులకు భూమి అందించలేదన్న విమర్శలు వస్తున్నాయి. జాగ్రత్తగా పనిచేయాలి. అటవీ హక్కుల చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయటానికి గ్రామీణ, ఉపవిభాగ, జిల్లాస్థాయిలో కూడా జారీ సమితులను ఏర్పాటు చేశామని తెలిపారు. సుమారు 75 ఏళ్ల అటవీ ప్రాంతంలో నివసిస్తున్నట్లు దాఖలాలు సమర్పించినవారికి తప్పకుండా భూమిహక్కు లభిస్తుందని భరోసా ఇచ్చారు. ఇదే సందర్భంగా సిద్ధులు గిరిరావ్, ప్రియాంక చట్టంపై ఉపన్యాసం చేశారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమాధికారి కె.రవికుమార్, శాపు, సహాయక అటవీ సంరక్షణాధికారి టి.భాస్కర్ పాల్గొన్నారు.

చెరకు రైతుల బకాయిలు చెల్లించాలని వినతి

జిల్లా పాలనాధికారి కవితా ఎస్.మన్నికేరికి వినతిపత్రం సమర్పిస్తున్న రైతు సంఘం ప్రముఖులు

హొసపేటె, న్యూస్‌టుడే: చెరకు సరఫరా చేసిన బకాయిలను చెల్లించడంలో హడగలి తాలూకా మైలారా చక్కెర మిల్లువారు తీవ్ర జాప్యం చేస్తున్నారని, స్థానికంగా మట్టి పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించాలన్న పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కర్నాటక రాష్ట్ర రైతు సంఘం, హరిత సేన నాయకులు బుధవారం జిల్లా పాలనాధికారి కవితా ఎస్.మన్నికేరికి సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లాధ్యక్షుడు తళవార్ నాగరాజ్ మాట్లాడుతూ చెరకు సరఫరా చేసిన నాలుగు నెలలైనా బకాయిలు చెల్లించడంలో మైలారా చక్కెర మిల్లువారు మీనమేషాలు లెక్కిస్తున్నారని దుయ్యబట్టారు. చాలా మంది రైతులు బ్యాంకుల్లో రుణాలు తీసుకుని చెరకు పండించారని తెలిపారు. ప్రభుత్వానికి ఇథనాల్ విక్రయించాం, ఆ మొత్తం రాగానే మీ బకాయిలు చెల్లిస్తామని సాకులు చెబుతున్నారని వాపోయారు. వెంటనే బకాయిలు చెల్లించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. జిల్లాలో మట్టి పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రెండేళ్ల నుంచి వ్యవసాయ శాఖను కోరుతున్నా ప్రయోజనం లేకపోయిందన్నారు. మట్టి పరీక్షలకు రైతులు ధార్వాడ జిల్లాకు వెళ్లాల్సి వస్తుందన్నారు. సంఘం ప్రముఖులు జడియప్ప, సురేష్, హుల్లెశ్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల్లేని అతిథి గృహాలకు తాళం

బసాపురలో తాళం వేస్తున్న ప్రభుత్వ సిబ్బంది

గంగావతి, న్యూస్‌టుడే: కొప్పళ జిల్లాలో అనుమతి లేని అతిథి గృహాలు, హోంస్టేలకు జిల్లా అధికారులు తాళం వేసి సీజ్ చేశారు. కొప్పళ తాలూకా బసాపుర, గంగావతి తాలూకా సణాపుర, హనుమనహళ్ళి, ఆనెగుంది గ్రామాల్లో బుధవారం ఈ కార్యాచరణ చేపట్టారు. జిల్లాలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న అతిథి గృహాలు, హోంస్టేలపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప లోకాయుక్త ఇటీవల జిల్లా కేంద్రంలో పరిశీలనకు వచ్చిన సమయంలో అధికారులను కఠినంగా సూచించారు. దీనికి సంబంధించి ఈ నెల 27లోగా నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పాలనాధికారి సంబంధిత అధికారులతో సమావేశమై వెంటనే కార్యాచరణ చేపట్టాలని సూచించారు. పర్యాటక శాఖ, సంబంధిత శాఖల అధికారులతో కూడిన బృందాలు తహసీల్దార్, రెవెన్యూ, విద్యుత్తు, అటవీశాఖ అధికారులు రంగంలో దిగారు. అతిథి గృహాలు, హోంస్టేలకు విద్యుత్తు సరఫరా నిలిపివేశారు. నీటి కనెక్షన్లు తొలగించారు. గదులకు తాళం వేసి సీజ్ చేయడంతో అక్కడ బసచేసిన దేశ, విదేశీ పర్యాటకులు అతిథి గృహాలను ఖాళీ చేసి వెళ్లిపోవాల్సి వచ్చింది.

పూర్వ సిద్ధతా పరీక్ష రాస్తున్న విద్యార్థులు

పదో తరగతి పూర్వ సిద్ధతా పరీక్ష

కంప్లి, న్యూస్‌టుడే: పదో తరగతి మాజీ పూర్వ సిద్ధతా పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. సోమవారం ప్రారంభమైన ఈ సిద్ధతా పరీక్షలు ఆరు రోజుల పాటు జరుగనున్నాయి. పరీక్షల నోడల్ అధికారి సి.జి.విశ్వనాథ మాట్లాడుతూ తాలూకాలోని 31 ఉన్నత పాఠశాలల 1,785 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామన్నారు.

నేడు ట్రాఫిక్ సమస్యలపై సమావేశం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, ఫలితంగా ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారాలను చర్చించడానికి గురువారం సాయంత్రం 4 గంటలకు డా.రాజ్‌కుమార్ రహదారిలోని బి.డి.ఎ.ఎ. సభాభవనంలో ట్రాఫిక్ సమస్యలపై సమావేశం నిర్వహిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి జిల్లా పోలీస్ అధికారి డా.డి.సుమన్ పెన్నేకర్, జెస్కాం, కె.ఎస్.ఆర్.టి.సి అధికారులతో బళ్లారి వాణిజ్య, పరిశ్రమ మండలి అధ్యక్షులు, వ్యాపారులు, ప్రైవేట్ బస్సు యజమానులు, కిరాణా దుకాణాలు, లారీ సంఘం, ఆటో అసోసియేషన్ నాయకులు హాజరవుతారని పేర్కొన్నారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ఉత్తరాల ఉద్యమం

డిగ్రీ కళాశాల కోసం ఉత్తరాల ఉద్యమం చేపట్టిన తంబ్రహళ్లి విద్యార్థులు, స్థానికులు

హొసపేటె, న్యూస్‌టుడే: పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ విజయనగర జిల్లా హగరిబొమ్మనహళ్లి తాలూకా తంబ్రహళ్లి విద్యార్థులు బుధవారం ఉత్తరాల ఉద్యమం చేపట్టారు. సుమారు వెయ్యిమంది విద్యార్థులు, స్థానికులు ముఖ్యమంత్రి, ఉన్నత విద్యాశాఖ మంత్రి, జిల్లా బాధ్యమంత్రి, బళ్లారి లోక్‌సభ సభ్యుడికి మూకుమ్మడిగా ఉత్తరాలు రాసి పోస్టు చేశారు. ఈ సందర్భంగా ఉద్యమానికి నేతృత్వం వహించిన జిల్లా పంచాయతీ మాజీ అధ్యక్షుడు అక్కి తోటేశ్, వెంకోబప్ప, పలువురు విద్యార్థులు మాట్లాడుతూ..తంబ్రహళ్లిలో డిగ్రీ కళాశాల ప్రారంభించాలని మూడేళ్ల నుంచి కోరుతున్నా, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వాపోయారు. కళాశాల ఏర్పాటుకు స్థానికంగా స్థలం కూడా కేటాయించాం. కళాశాల ఏర్పాటు కోసం బెంగళూరు, కలబురగి వెళ్లి మంత్రులు, అధికారులను కలిసొచ్చినా ఫలితం లేదని విచారం వ్యక్తంచేశారు. తంబ్రహళ్లి పిర్యా నుంచి సుమారు 500 మంది విద్యార్థులు డిగ్రీ చదువు కోసం హగరిబొమ్మనహళ్లి, హొసపేటెకు వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. వెంటనే ఇక్కడ డిగ్రీ కళాశాల ప్రారంభించాలని కోరారు.

అతిథి ఉపన్యాసకుల నియామకానికి చర్యలు

బళ్లారి, న్యూస్‌టుడే: నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత, జీవనోపాధి శాఖ కింద చెందిన ప్రభుత్వ సాధన, శిక్షణ సంస్థ బహుళ నైపుణ్య అభివృద్ధి కేంద్రం విద్యుత్తు విభాగానికి అతిథి ఉపన్యాసకుల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్థ ప్రధాన ముత్తణ్ణ ధర్మంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంజినీరింగ్ ఈఅండ్ఈ డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. 3 నుంచి 5 ఏళ్ల అనుభవం ఉండాలి. అభ్యర్థులు మరిన్ని వివరాలకు కేంద్రంలో సంప్రదించాలన్నారు.

శనగల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

హొసపేటె, న్యూస్‌టుడే: ఖరీఫ్‌లో జిల్లా రైతులు పండించిన శనగలు కొనుగోలు చేసేందుకు కేంద్రాలను ఏర్పాటు చేశామని జిల్లా పాలనాధికారి కవితా ఎస్.మన్నికేరి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నాలుగు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాం. ఓ రైతు నుంచి గరిష్ఠంగా 40 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామన్నారు. క్వింటాల్ రూ.5,875 ధర ఖరారు చేశామన్నారు. శనగ పండించిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT GADWAL
E.P. No.17 of 2025 In O.S.No. 19 of 2022

Between:
1. Venkataswamy S/o Swenkanna, aged 50 years,
2. Venkanna S/o A.Laxmanna, aged 72 years, Both occupation Agriculture R/o Parla Village of Kallur Mandal, Kurnool District, A.P. .. D.Hrs

AND

1) Smt. Sakeena bee died L.Rs, 4 to 12
2) M.A. Qayyam s/o Basheer Shaik, Age: 60 yrs, Occ: Retd. Employee,
3) M.A. Basheer Shaik@ Basheer Miya S/o Shaik Madar Sab, Age: 86 yrs, Occ: advocate,
4) Imtiyaz Begum W/o Khaja Hussain, 61 yrs, Occ: Retd. Servant, R/o 12-1-80, Mukarram Gunj Road, Raichur, Karnataka.
7) Anees Begum W/o Late. M.D. Shabber, Age: 49 yrs, Occ: House Hold, R/o 2-1-145, Near Telephone Exchange, Andaroon Qila, Raichur of Karnataka.
8) Atiya Begum W/o Khadar Pasha, 49 yrs, House Hold, R/o 11/305, Sultan Street, Yemmiganoor V. & Ml., Kurnool Dist.
9) Mohammad Shakeel Shaik S/o M.A. Basheer Shaik, Age: 47 yrs
10) Mahammadi Begum W/o Mohd. Haji, age: 46 yrs, Occ: Teacher, R/o 2-1-145, Near Telephone Exchange, Andaroon Qila, Raichur of Karnataka
11) Mohd. Abdul Razak Shaik, S/o M.A. Basheer Shaik, Age: 41 yrs, Occ: Govt Employee, Mahaboob Nagar.
12) Ahmadi Begum W/o Ajmeer Ali, Age: 40 yrs, Occ: Govt Employee R/o Mahaboob Nagar. .. J.Drs

In the above E.P., the D.Hrs were filed for delivery of possession of suit schedule property bearing Sy.No.61 an extent of Ac.14.23 guntas, Sy.No.61 an extent of Ac.3.26 guntas, Sy.No.63/Ka an extent of Ac.1.03 guntas and Sy.No.64 an extent of Ac.1.18 guntas, total extent of Ac.3-21 guntas, which are situated at Ananthapur Village, Gadwal Mandal, Jogulamba Gadwal District. The above J.D.Rs not received the notices sent by D.Hrs and return through the Hon'ble Court. Hence paper publication is ordered, the J.D.R No.2,3,6 to 12 has to appear before the Hon'ble Prl. Senior Civil Judge's Court, Gadwal on 17-03-2026 at 10.30 AM

Failing to appear, the above J.Drs the order will be passed on its provisions of law and the basis of Execution Petition filed by D.Hrs.

// BY ORDER OF THE COURT //
Date: 24-2-2026

SRI.M.GANGADHAR & SRI.S.NAGARAJU,
Advocates for D.Hrs., Gadwal. Cell: 6360387402 & 9440981544.

మహిళల సమస్యలు పరిష్కరించండి

కొప్పళలో శాసనసభ్యుడు రాఘవేంద్ర హిట్నాళ్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న ఏఐఎంఎస్ఎస్ ప్రతినిధులు

గంగావతి, న్యూస్‌టుడే: మహిళలు, చిన్నపిల్లల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏఐఎంఎస్ఎస్ ప్రతినిధులు కోరారు. వారు బుధవారం కొప్పళలో శాసనసభ్యుడు రాఘవేంద్ర హిట్నాళ్‌కు వినతిపత్రం సమర్పించారు. మహిళలకు ఉద్యోగాలు చేసే చోట్ల, విద్యాసంస్థల్లో అంతర్గత ఫిర్యాదుల సమితిని ఏర్పాటు చేయాలని కోరారు. పరువు హత్యలను నియంత్రించే చట్టం అవసరం ఉందన్నారు. బాలికల అక్రమ రవాణా, స్త్రీభ్రూణ హత్యలను నియంత్రించాలన్నారు. మహిళలపై దౌర్జన్యాలకు కారణమైన అశ్లీల చలనచిత్రాలు, సాహిత్యం, మద్యం, మాదక ద్రవ్యాలను నిషేధించాలన్నారు. కార్యక్రమంలో జిల్లాధ్యక్షురాలు మంజుళా మజ్జిగి, కార్యదర్శి శారద గడ్డి, పవిత్రా, హులిగమ్మ పాల్గొన్నారు.

మహిళల స్వయం ఉపాధికి బ్యాంకుల చేయూత

మహిళల సమావేశాన్ని ప్రారంభిస్తున్న లీడ్ బ్యాంక్ మేనేజర్ ముఖయ్య

చెళ్లకెర(చిత్రదుర్గ), న్యూస్‌టుడే: మహిళలు స్వయం ఉపాధి పనులను చేపట్టడానికి వివిధ పథకాల కింద బ్యాంకులు ఆర్థిక సహాయం అందిస్తున్నాయని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ముఖయ్య పేర్కొన్నారు. బుధవారం వాల్మీకి భవనంలో ఏర్పాటు చేసిన బజ్ ఇండియా మహిళా సమావేశం కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. స్వసహాయ సంఘాల్లో సభ్యత్వం పొందడం లేక స్వతంత్రంగా పరిశ్రమలను స్థాపించి ఆర్థికంగా స్థిరత్వం పొందవచ్చన్నారు. బజ్ ఇండియా సంస్థ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఆర్థిక శిక్షణ ఇవ్వడంలో తోడ్పాటు అందిస్తోంది. సంస్థలో మొత్తం 18 వేల మంది మహిళా స్వయం సేవకులు సేవలు అందించడం అభినందనీయ విషయం అన్నారు. బజ్ ఇండియా సంస్థ మేనేజర్ వెంకటేశ్, క్షేత్ర ఆరోగ్య శిక్షణ అధికారి జానకి, 500 మంది మహిళలు పాల్గొన్నారు.

భారీగా చోరీ సొత్తు స్వాధీనం

జప్తు చేసుకున్న వెండి కంచం వివరాలు తెలుసుకుంటున్న సీమా లాట్కర్

మైసూరు, న్యూస్‌టుడే : రాచనగరిలోని వివిధ ఠాణాల పరిధిలో గత ఆరు నెలల్లో 105 దొంగతనాలు జరిగాయని కొత్వాలు సీమా లాట్కర్ తెలిపారు. ఈ కేసులకు సంబంధించి 2.054 కిలోల బంగారు ఆభరణాలు, 5.013 కిలోల వెండి వస్తువులు, 57 వాహనాలు, రూ.10.03 లక్షల నగదును నిందితుల నుంచి జప్తు చేసుకున్నామని వెల్లడించారు. ఈసొత్తు విలువను రూ.2.96 కోట్లుగా అంచనా వేశామని తెలిపారు. జప్తు చేసుకున్న సొత్తును ఆమె బుధవారం పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. వీటితో పాటు గత జనవరి ఒకటి నుంచి ఇప్పటి వరకు 30.225 కిలోల గంజాయి, 311.579 గ్రాముల సింథటిక్ డ్రగ్స్‌ను సీసీబీ పోలీసులు జప్తు చేసుకున్నారని వివరించారు. ఈ కేసులకు సంబంధించి 82 మంది నిందితులను అరెస్టు చేశామన్నారు. కేసులను పరిష్కరించిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఆమె అభినందించారు.

కరావళిలో నేతల సందడి!

కార్కళలో సిద్ధుకు ఘనస్వాగతం పలుకుతున్న కార్యకర్తలు

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, మాజీ ముఖ్యమంత్రి వీరప్ప మొయిలీ, పలువురు మంత్రులు, శాసనసభ్యులు, సీనియర్ నేతలు బుధవారం కరావళిలో సందడి చేశారు. ఈ నేతలంతా ఉదయమే బెంగళూరు నుంచి విమానంలో మంగళూరుకు చేరుకుని అక్కడి నుంచి సమీప కార్కళకు తరలివెళ్లారు. ఈ చారిత్రక పట్టణంలో కొత్తగా నిర్మించిన డాక్టర్ అంబేడ్కర్ భవన్‌కు సిద్దు ప్రారంభోత్సవం చేశారు. స్థానిక శాసనసభ్యుడు సునీల్‌కుమార్ (భాజపా) తదితరులూ హాజరయ్యారు. మంత్రులు మహదేవప్ప, లక్ష్మీ హెబ్బాళ్కర్ తదితరులు సీఎం వెంట సాగారు.

–న్యూస్‌టుడే, మంగళూరు

అంబేడ్కర్ భవనానికి రిబ్బను కత్తిరిస్తున్న సిద్ధరామయ్య

కార్యక్రమానికి హాజరైన స్థానికులు

రసాయనాల సాయంతో మాదక ద్రవ్యాల తయారీ

మైసూరు, న్యూస్‌టుడే : రాచనగరి పరిధి యాండళ్లిలోని ఒక ఇంట్లో మాదక ద్రవ్యాలు తయారు చేస్తున్న ఆరోపణలపై ఇటీవల ఎస్పీ మల్లికార్జున బాలదండి నేతృత్వంలోని సిబ్బంది, అధికారులు దాడి చేశారు. అక్కడ పది డ్రమ్ముల్లో ఉన్న రసాయనిక ద్రవాలను జప్తు చేసుకున్నారు. వాటితో ఫినాయిల్, డిటర్జెంట్లు తయారు చేస్తున్నామని పట్టుబడిన నిందితులు తెలిపారు. ఆ రసాయన ద్రవ్యాలను మాదక ద్రవ్యాలు చేసేందుకు వినియోగిస్తున్నారని ఫోరెన్సిక్ ప్రయోగశాల అధికారులు నివేదిక ఇచ్చారు. నివేదిక ఆధారంగా శివకుమార్, మధు, ఇక్బాల్, రఫీక్, హంజా పీల్యాలాల్‌లను మరోసారి అదుపులోనికి తీసుకుని విచారణ చేపట్టామని ఎస్పీ తెలిపారు. కేసు దర్యాప్తు బాధ్యతలను నజరాబాద్ ఠాణా పోలీసులకు అప్పగించారు.

సొరంగ మార్గాలతో లాభాలెన్నో

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాజధాని నగర సంచార రద్దీ నివారణకు సొరంగ మార్గాలు ప్రత్యామ్నాయమని బెంగళూరు నాజూకు వసతుల ప్రాధికార (బి.స్మైల్స్) సంచాలకుడు డాక్టర్ బి.ఎస్.ప్రహ్లాద్ స్పష్టం చేశారు. ఆయన బుధవారం ఇక్కడ హోసూరు ప్రధాన రహదారిలోని నిమ్హాన్స్ కన్వెన్షన్ కేంద్రంలో 'కాంక్రీట్ ఇన్‌స్టిట్యూట్ బెంగళూరు సెంటర్- ఐసీబీ-బీఈవ' ఏర్పాటు చేసిన 'కాంక్రీట్ సెమినార్-2026' కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. బెంగళూరు నగరంలో రెండు సొరంగ మార్గాలను నిర్మిస్తామంటే అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేశారన్నారు. సిల్క్‌బోర్డు కూడలి నుంచి హెబ్బాళ ఎస్టీమ్ మాల్ వరకు, హెబ్బాళ కూడలి నుంచి ఎలక్ట్రానిక్ సిటీ వరకు సొరంగ మార్గాలను నిర్మిస్తామన్నారు. హెబ్బాళ నుంచి సిల్క్ బోర్డు కూడలి వరకు 16.5 కిలోమీటర్ల మధ్యలో 19 కూడళ్ల ఉన్నాయని, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. సంచార రద్దీ నియంత్రణ కోసం సొరంగ మార్గాలను నిర్మించి తీరుతామన్నారు. కె.రైడ్ సంస్థ ఎండీ లక్ష్మణ్‌సింగ్ మాట్లాడుతూ రైలు పథకాలకు భూమి అవసరమన్నారు. ఫీడర్ బస్సుల సంఖ్య పెంచడం ద్వారా నగరంలో కర్బనవాయువు (కార్బన్- డై-ఆక్సైడ్)ను నియంత్రించవచ్చని తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థ పెరిగితే సంచార రద్దీతో పాటు వాయు మాలిన్యం నియంత్రణలోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో ఐసీఐ అధ్యక్షుడు ఏఆర్ హెచ్ఆర్ గిరీశ్, డాక్టర్ నాగేంద్ర, పలువురు ఇంజినీరింగ్ నిపుణులు పాల్గొన్నారు.

దీపం వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ బి.ఎస్.ప్రహ్లాద్, లక్ష్మణసింగ్, గిరీశ్ తదితరులు

రామనగరలోనే పోటీ చేస్తా

నిఖిల్ కుమారస్వామి

రామనగర, న్యూస్‌టుడే : ఈసారి ఎన్నికల్లో తాను రామనగర నుంచే పోటీ చేస్తానని యువ జనతాదళ్ అధ్యక్షుడు నిఖిల్ కుమారస్వామి స్పష్టం చేశారు. మండ్య లోక్‌సభ, రామనగర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోవడంతో రెండున్నరేళ్ల పాటు నిర్వేదంలోనే ఆయన ఉండిపోయారు. రామనగర తాలూకా తంగినకల్లు, కడ్లసుబ్బయ్యన దొడ్డి గ్రామాల్లో కోటెమారమ్మ దేవి ఆలయంలో మూలవిగ్రహం ప్రతిష్ఠాపన, విమాన గోపురం కుంభాభిషేకాల్లో ఆయన పాల్గొన్నారు. 'వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారా. ఎక్కడి నుంచి పోటీ చేస్తారు. ఇదే విషయాన్ని పదేపదే అడగవద్దు. నేను పలాయనవాదిని కాదు. రామనగర నుంచే పోటీ చేస్తాను. ప్రజలు, కార్యకర్తలు కోరుకుంటున్నట్లు, నియోజకవర్గంలో ఉత్తమ పాలన తీసుకువస్తాను' అని పేర్కొన్నారు.

మదిని దోచే మనోహర చిత్రావళి!

కుంచె అంచుల కమనీయ రవళి

ఉమ్మడి కుటుంబంలో మహిళల రూపవిలాసం

శ్రీకృష్ణ- సత్య సరస విహారం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : అక్కడి చిత్తరువులు మనోల్లాస మాలికలు! ఒక్కో రూపం వేనవేల భావాల దీపికలా కానవస్తుంది. ప్రకృతి అందాలు, నారీజగతికే ప్రత్యేకమైన జీవనశైలి, మనసు దోచే సౌందర్యాలు, ఆధ్యాత్మిక కేంద్రాలు, ప్రాచీన సంప్రదాయాలు, గ్రామీణ వాతావరణం, ఉమ్మడి కుటుంబం.. ఇలా ఎన్నెన్నో అంశాలను ఎంచుకుని రంగుల చిత్తరువులుగా మార్చేశారు ఆ కళాకారులు! అపురూప నవ్య భావనల వర్ణచిత్రాల ప్రదర్శన రాజధాని నగరంలోని కస్తూరిబా రహదారిలోని ప్రభుత్వ వెంకటప్ప ఆర్ట్ గ్యాలరీలో బుధవారం ప్రారంభమైంది. వసంతాఆర్ట్స్ సంచాలకుడు మాల్యాద్రి.కె. అధ్వర్యంలో 'ఇమాజినేషన్ ఆన్ లీజ్' పేరుతో కుంచె కళాకారుల సహకారంతో ఏర్పాటు చేసిన ప్రదర్శన చిత్ర ప్రేమికులను ఆకట్టుకుంది. వివిధ రంగాల ప్రముఖులు అమృత్‌గౌడ, వి.చండేశ్వర్, సంజీవ కొలిశెట్టి, నపియా హయాత్ తదితరులు ఈ వేదిక ప్రారంభించారు. బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ, మంబయి తదితర ప్రాంతాలకు చెందిన 28 మంది కళాకారుల బొమ్మలు ప్రదర్శనలో ఉంచారు. హైదరాబాద్ కళాకారులు మధు కురువ, రమేష్ సంకోజు, పులి విజయకిశోర్ తదితరుల ప్రత్యేకతలూ తెలుసుకునే అవకాశం కల్పించారు. ఈ రంగంలో పేరొందిన కళాకారిణులు శిల్పా లిమిజి, గీతా గంగాచ ఆశా రావు, సవితా రవీశ్‌గౌడ, శ్రేయ చెంగప్ప, చాదుర్య, కాజల్ అంకుశ్, పూర్ణిమా అరవింద్ తదితరులు అందమైన చిత్రాలను సమకూర్చారు. ప్రదర్శన ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఆరుగంటల దాకా ఈనెల 27 వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

ప్రదర్శనాంశాలను వీక్షిస్తున్న సందర్శకులు

ప్రజలు వీధులపాలు

విపక్ష నేత అశోక్ ధ్వజం

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : అరాచకత, ప్రజలను వీధుల్లోకి తీసుకువచ్చి నిలపడమే కాంగ్రెస్ పార్టీ ఆరో గ్యారంటీ అని విపక్ష నేత ఆర్.అశోక్ ఎద్దేవా చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం వేలాది మంది నిరుద్యోగులు ధార్వాడలో ధర్నాకు దిగారని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని మార్చి 11 నుంచి వైద్యులు, ఆరోగ్య శాఖ సిబ్బంది ధర్నాకు దిగుతున్నారని గుర్తు చేశారు. ఆయన బుధవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ తమకు రావలసిన రూ.37 వేల బకాయిలను విడుదల చేయాలని మార్చి 6 నుంచి గుత్తేదారులు తమ పనులు నిలిపి ఆందోళనకు దిగనున్నట్లు వివరించారు. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలకు అనుగుణంగా రిజర్వేషన్ల వర్గీకరణను కోరుతూ దళితులు, రిజర్వేషన్ వర్గీకరణతో తమకు అన్యాయం జరుగుతుందని సంచార జాతుల సముదాయాల ఆందోళనలు, బిడది టౌన్‌షిప్ పథకం వద్దని, చెరకు బకాయిలు ఇవ్వాలని, రాయితీలు నిలిచి పోయాయని రైతులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ధ్వజమెత్తారు.

సర్కారు తీరుపై పాటిల్ మండిపాటు

హావేరి, న్యూస్‌టుడే : ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు పూర్తయిన నేపథ్యంలో హావేరిలో ఈ నెల 14న నిర్వహించిన 'సమర్పణ' సమావేశంలో హక్కు పత్రాలు ఉన్న రైతులకే మరోసారి దస్త్రాలు ఇచ్చి మోసం చేశారని మాజీ మంత్రి బీసీ పాటిల్ ఆరోపించారు. హావేరితో పాటు తొమ్మిది జిల్లాలకు చెందిన తొమ్మిది లక్షల మంది రైతులకు హక్కు పత్రాలను ఇస్తామని ప్రకటించి, సాంకేతికంగా కొందరికి మాత్రమే అర్హత పత్రాలు ఇచ్చారని తెలిపారు. కొత్తవారికి ఎవరికీ ఇప్పటికీ హక్కు పత్రాలు ఇవ్వని జిల్లాధికారి డాక్టర్ విజయ మహంతేశ్‌కు వ్యతిరేకంగా తాము ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

'భారతరత్న దక్కకుండా కుట్ర'

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : తనకు భారతరత్న పురస్కారం ఇవ్వాలని ఆరేళ్ల కిందట అప్పటి గవర్నర్ చేసిన సిఫార్సును ప్రధానమంత్రి కార్యాలయం అధికారి ఆశిశ్ కుమార్ మిశ్రా బుట్టదాఖలు చేశారని నగరవాసి టీడీఆర్ హరిశ్చంద్రగౌడ ఆరోపించారు. అప్పటి గవర్నర్ పంపించిన సిఫార్సు పత్రాన్ని 2019 అక్టోబరు 28న ప్రధాని కార్యాలయం స్వీకరించిందని చెప్పారు. లేఖ అందిందని 2020 జనవరి 9న తనకు బదులిచ్చారని వివరించారు. అందులో.. ఆశిక్‌కుమార్‌ను సంప్రదించాలని ఉండడంతో ఆయనతో మాట్లాడేందుకు ప్రయత్నించానని చెప్పారు. ఆయన నుంచి స్పందన రాకపోవడంతో ఉప్పారపేట ఠాణాలో ఫిర్యాదు చేశానన్నారు. పలువురు దేశ ద్రోహులకు విరుద్ధంగా తాను పలు దశాబ్దాల నుంచి పోరాటం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఠాణా నుంచి కూడా స్పందన రాలేదంటూ నగర న్యాయస్థానంలో ఫిర్యాదు చేశారు. ఆశిశ్ కుమార్ మిశ్రా, ఉప్పారపేట ఠాణా సీఐలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తన అర్జీలో డిమాండు చేశారు. గతంలోనూ వేర్వేరు కారణాలను చూపిస్తూ హరిశ్చంద్ర గౌడ పలు కోర్టుల్లో వేసుకున్న అర్జీలను మొదటి విచారణ సమయంలోనే న్యాయమూర్తులు వాటిని కొట్టివేయడం ప్రస్తావనార్హం.

త్రుటిలో తప్పిన ప్రాణాపాయం

మడికేరి, న్యూస్‌టుడే : మడికేరి తాలూకా బెట్టగేరి గ్రామ సమీపాన బుధవారం సంభవించిన రోడ్డుప్రమాదంలో సాగర్, అతని తల్లి త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. వేగంగా వస్తున్న సమయంలో మలుపులో వారి కారు అదుపు తప్పి 20 అడుగుల లోతులో ఉన్న పొలంలోకి బోల్తా కొట్టింది. అక్కడే ఉన్న స్థానికులు వారిద్దరినీ కారు నుంచి బయటకు తీసి, చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు. మడికేరి గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

పొలంలోకి దొర్లిపడిన కారు

నకిలీ జీఎస్‌టీ అధికారుల అరెస్టు

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : వస్తు సేవల పన్ను (జీఎస్‌టీ) అధికారులమంటూ నకిలీ గుర్తింపు కార్డులతో హల్‌చల్ సృష్టిస్తున్న వారి ఆటలు ఆగిపోయాయి. నగరంలోని వివిధ ప్రాంతాల్లో గుట్కా వ్యాపారులను బెదిరించి డబ్బు గుంజుతున్న వారిని పోలీసులు కటకటాల వెనక్కి నెట్టారు. బెంగళూరులోని కేంద్ర ప్రభుత్వ జీఎస్‌టీ కార్యాలయంలో హౌస్ కీపింగ్ పనులు చేస్తున్న దాదాపీర్ (35), నాగరాజు (28) అనే వ్యక్తులను బనశంకరి పోలీసులు అరెస్టు చేశారు. బనశంకరి బీఎంటీసీ బస్టాండులోని పై అంతస్తులో పడమటి విభాగం జీఎస్‌టీ కార్యాలయంలో బళ్లారికి చెందిన ఈ ఇద్దరూ ఒప్పంద పద్ధతిన స్వచ్ఛత పనులు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వారి ద్దరి నుంచి మూడు నకిలీ గుర్తింపు కార్డులు, రూ.5లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. పీణ్యాలోని గుట్కా వ్యాపారికి నిందితులిద్దరూ తమ గుర్తింపు కార్డులు చూపించి బెదిరించి నగదు వసూలు చేశారని వివరించారు. చివరికి ఆ వ్యాపారి ఇచ్చిన ఫిర్యాదుతో అరెస్టు చేశారు.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	60
క్యారెట్-	55
బీరకాయలు-	55
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	55
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	115
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	35
టమాటా(సాధారణ)-	25
గుమ్మడి-	30
ఆలుగడ్డ-	35
ఉల్లి(మేలురకం)-	35
ఉల్లి(సాధారణ)-	25
వెల్లుల్లి-	160
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	55
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	280

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	395
సిమ్లా ఆపిల్-	285
గ్రీన్ ఆపిల్-	345
అరటి కాయలు-	35
సపోటా-	45
పైనాపిల్-	65
బొప్పాయి-	40
ఆరంజి-	110
బత్తాయి-	55

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

నేపాల్‌లో నక్కిన నగల దొంగలు

మైసూరు, న్యూస్‌టుడే : హుణసూరులోని స్కై గోల్డ్ అండ్ డైమండ్ దుకాణంలో దోపిడీ ఘటనలో నిందితులు ఆభరణాలను నేపాల్‌కు తరలించారని పోలీసులు అనుమానిస్తున్నారు. బిహారులోని బాగల్పూర్ జిల్లాకు చెందిన పంకజ్ కుమార్, దర్భాంగ్ జిల్లాకు చెందిన హృషికేస్‌సింగ్‌లను ఇప్పటికే పోలీసులు అరెస్టు చేశారు. గత ఏడాది డిసెంబరు 28న రూ.10 కోట్ల విలువైన ఆభరణాలను దోచుకోగా, అరెస్టు చేసిన వారిద్దరి నుంచి 12.5 గ్రాముల ఆభరణాలు మాత్రమే జప్తు చేసుకున్నారు. మిగిలిన నిందితులు ఆభరణాలతో నేపాల్‌లో తలదాచుకున్నట్లు గుర్తించారు.

నమ్మ మెట్రో.. ఇంత నిర్లక్ష్యమా?

బెంగళూరు (మారతహళ్లి): నమ్మ మెట్రో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పారిశ్రామిక దిగ్గజం మోహన్‌దాస్ పాయ్ విమర్శలు గుప్పించారు. గులాబీ నడవా (పింక్ లైన్) మార్గంలో స్తంభాల నిర్మాణం పూర్తయినా, బ్యారికేడ్లను ఇంకా తొలగించలేదని తప్పుబట్టారు. ఈ మార్గంలో పది కి.మీ. పొడవునా స్తంభాలు నిర్మించినా, బ్యారికేడ్లను తొలగించకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా కళ్లు తెరచి, ఆ బ్యారికేడ్లను తొలగిస్తే ఆ మార్గంలో వాహన రద్దీకి అడ్డుకట్టవేయవచ్చని ట్వీట్ చేసి విమర్శలు గుప్పించారు.

యత్నాళ్‌పై కేసు నమోదు

యాదగిరి, న్యూస్‌టుడే : గురుమఠకల్ పట్టణంలో ఛత్రపతి శివాజీ మహారాజు జయంతి వేడుకల్లో పాల్గొన్న వేళ మహాత్ముడు, మొదటి ప్రధాని నెహ్రూను లక్ష్యంగా చేసుకుని అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే బసనగౌడ పాటిల్ యత్నాళ్ (భాజపా బహిష్కృత)పై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో గురుమఠకల్ ఠాణా పోలీసులు స్వయం ప్రేరితంగా కేసు నమోదు చేసుకుని యత్నాళ్‌కు నోటీసులు జారీ చేశారు.

బాలింత మృతితో ఆందోళన

హాసన, న్యూస్‌టుడే : హాసనలోని హిమ్స్‌లో ఒక ఆడబిడ్డకు జన్మనిచ్చిన కొంత సేపటికే శ్రుతి (30) అనే బాలింత కన్నుమూసింది. చికిత్సలో నిర్లక్ష్యంతోనే ఆమె మరణించిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. బిడ్డకు జన్మనిచ్చిన అనంతరం కోమాలోకి ఆమె వెళ్లి, గుండెపోటుతో కన్నుమూసిందని వైద్యులు ధ్రువీకరించారు. శ్రుతికి ఇప్పటికే ఐదేళ్ల కుమారుడు ఉన్నాడు. తమ నిర్లక్ష్యం ఏమీ లేదని వైద్యులు తెలిపారు. ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగిన ఆమె బంధువులు, కుటుంబ సభ్యులను పోలీసులు సముదాయించి, అక్కడి నుంచి పంపించారు.

జీవితం.. క్షణభంగురమే

చామరాజనగర, న్యూస్‌టుడే : గుండ్లుపేట తాలూకా బొమ్మనహళ్లి గ్రామంలో ఒక వివాహానికి ఫొటోలు తీసేందుకు వెళ్లిన మూర్తి (43) అనే ఫొటోగ్రాఫర్ గుండెపోటుతో కన్నుమూశారు. మంగళవారం రాత్రి వివాహ రిసెప్షన్‌లో ఫొటోలు తీస్తూ ఉన్నట్లుండి పక్కకు పడిపోయారు. చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకువెళ్లేలోగా ఆయన కన్నుమూశారు.

లోకాయుక్త వలలో చిరుద్యోగి

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : కడూరు తాలూకా తంగలి గ్రామ పంచాయతీలో తన నివేశనానికి ఎన్‌ఓసీ కోసం వచ్చిన తిమ్మశెట్టి అనే వ్యక్తిని పీడీఓ నంజుండమ్మ నగదు ఇవ్వాలని డిమాండ్ చేసింది. లంచం ఇవ్వడం ఇష్టం లేని బాధితుని ఫిర్యాదుతో లోకాయుక్త డీవైఎస్పీ తిరుమలేశ్ నేతృత్వంలోని సిబ్బంది కార్యాచరణ చేపట్టారు. తిమ్మశెట్టి నుంచి రూ.3 వేలు లంచం తీసుకుంటున్న నంజుండమ్మను అధికారులు బంధించి, విచారణ చేపట్టారు.

బంగారం దొంగలపాలు

రామనగర, న్యూస్‌టుడే : రామనగర శివార్లలోని ద్యావరసేగౌడనదొడ్డి గ్రామంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీరు లిఖిత్ నివాసంలో దొంగలుపడ్డారు. లిఖిత్ విధులు ముగించుకుని మంగళవారం రాత్రి ఇంటికి చేరుకునే సరికి దొంగతనమైందని గుర్తించారు. కుటుంబ సభ్యులు ఇంట్లోలేని విషయాన్ని గుర్తించిన చోరులు తాళాన్ని పగలగొట్టి బీరువాలో ఉన్న 500 గ్రాముల ఆభరణాలు దొంగిలించుకుని పరారయ్యారని రామనగర ఠాణా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంట్లో సీసీ కెమెరా ఉన్నప్పటికీ డీవీఆర్‌ను కూడా దొంగలు తమతో తీసుకువెళ్లారని పోలీసులు గుర్తించారు.

జాతరలో విపరీత దాడి

దావణగెరె : దావణగెరె దుర్గాంబిక దేవి జాతరలో కొందరు భక్తులు నిబంధనలు ఉల్లంఘించి మూగజీవాలను బలిచ్చారు. ఆ జీవాల కాళ్లను నరికిన కొందరు యువకులు వాటితో జాతరకు వచ్చిన భక్తులపై మంగళవారం రాత్రి దాడికి పాల్పడ్డారు. దాడి నుంచి తప్పించుకునేందుకు భక్తులు తలోదిక్కుకు పరారయ్యారు. సమాచారం అందుకుని పోలీసులు అక్కడకు వెళ్లేలోగా నిందితులు పరారయ్యారు. వీడియోల ఆధారంగా నిందితులను గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

కొత్తవారికి చోటొద్దనే నిర్ణయం: సిద్ధు

ఈనాడు, బెంగళూరు : తొలిసారి ఎమ్మెల్యేలను మంత్రివర్గంలో తీసుకోకూడదని మొదట్లో తీర్మానించామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పష్టం చేశారు. తొలిసారి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మంత్రివర్గంలో చేర్చుకోవాలని అధిష్ఠానానికి లేఖలు రాస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇలా వ్యాఖ్యానించారు. బుధవారం ఉడుపి, మైసూరుల్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తొలిసారి మంత్రివర్గ విస్తరణలో నిర్ణయం మేరకే సీనియర్లకు అవకాశం ఇచ్చామన్నారు. ప్రస్తుతం వీరంతా మంత్రివర్గంలో చేరేందుకు ఆసక్తి చూపటంలో తప్పేమీ లేదని బదులిచ్చారు. నాయకత్వ మార్పునకు సంబంధించి అధిష్ఠానం ఏం చెబితే అది అనుసరిస్తామని మరోసారి స్పష్టం చేశారు.

* పార్టీకి పాతతరమే కాదు కొత్తతరం అవసరం కూడా ఉండాలని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ అభిప్రాయపడ్డారు. తొలిసారి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల లేఖాస్త్రాలపై ఆయనిలా స్పందించారు. కేపీసీసీ అధ్యక్షుడిగా కొత్తవారికి మంత్రివర్గంలో చోటివ్వాలనే కోరుకుంటానన్నారు. బహుశా బడ్జెట్ అయిన తర్వాత మంత్రివర్గాన్ని విస్తరిస్తే కొత్తవారి అవకాశాలపై తప్పకుండా పరిగణిస్తామన్నారు. పార్టీకి కొత్తరక్తం, కొత్త ఆలోచనలు ఎంతో అవసరమన్నారు. అప్పుడే పార్టీ ఉనికి మెరుగుపడుతుందని చెప్పారు. మరోవైపు.. కాంగ్రెస్‌కు చెందిన 25 మంది ఎమ్మెల్సీలు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు రాసిన లేఖలో రానున్న విస్తరణలో మాకు అవకాశం కల్పించాలని మనవి చేశారు. కేవలం ఎమ్మెల్యేలకే రాజకీయ భవిష్యత్తు ఉంటుందన్న భయం ఎమ్మెల్సీలకు ఉండరాదని అభిప్రాయపడ్డారు. ప్రతి మంత్రివర్గంలో కనీసం ఐదుగురు ఎగువసభ సభ్యులకు అవకాశం ఇవ్వాలని మనవి చేశారు. ప్రస్తుతం ఎన్.ఎస్.బోసురాజు మినహా ఏ ఎమ్మెల్సీకి మంత్రి పదవి దక్కలేదు. నాగరాజు యాదవ్, పుట్టణ్ణ, రామోజీ గౌడ, హంపనగౌడ బాదర్లి, జక్కప్పనవర్, శివకుమార్ తదితరులతో కూడిన బృందం ఇటీవల దిల్లీకి వెళ్లి ఈమేరకు మనవి చేసింది.

తిగళరపాళ్య అర్చకుడి అరెస్టు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ఓ దళిత మహిళ ఆలయంలోకి రాకుండా అడ్డుకున్న ఆరోపణలపై అర్చకుడు హనుమయ్యను అమృతూరు ఠాణా పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. కుణిగల్ తాలూకా తిగళరపాళ్యలోని మూడలగిరి వేంకటేశ్వరుని ఆలయానికి బెంగళూరు నుంచి రోజా అని మహిళ వచ్చింది. కులం పేరిట దూషిస్తూ ఆమెను హనుమయ్య అడ్డుకుని, ఆలయం నుంచి బయటకు వెళ్లాలని హెచ్చరించాడు. బాధిత మహిళ ఫిర్యాదుతో పోలీసులు అర్చకుడిని అరెస్టు చేశారు. తనను అర్చకుడు దూషిస్తున్న సమయంలో ఆమె తన చరవాణితో రికార్డు చేసుకున్న వీడియోను అమృతూరు ఠాణా పోలీసులు విచారణ కోసం తీసుకున్నారు.

అన్నదాత దండయాత్ర: నీలగిరి పర్వత ప్రాంతాల్లో కీలకమైన బండీపుర వన్యజీవుల ఉద్యానవనంలో పర్యాటక సఫారీకి సర్కారు తెరలేపడంతో పరిసర గ్రామాల ప్రజలు నిరసన బాట పట్టారు. రైతులు, పర్యావరణవేత్తలు వద్దంటున్నా సర్కారు ఈ నిర్ణయం తీసుకోవడం తగదని మైసూరు, చామరాజనగర జిల్లాల వాసులు బుధవారం మైసూరులో నిర్వహించిన వినూత్న నిరసన ఇదీ (న్యూస్‌టుడే, మైసూరు)

ప్రియుడి సతాయింపులే.. చివరికి ప్రాణం తీశాయి

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : ప్రియుడి వేధింపులు తాళలేక స్థానిక అరిశినకుంటె ప్రాంతంలో ఉంటున్న గీత (30) అనే మహిళ ఆత్మహత్య చేసుకుందని పోలీసులు వెల్లడించారు. ఆమె మంగళవారం రాత్రి నెలమంగల పోలీసుఠాణా పరిధిలో కన్నుమూసిందని వివరించారు. ఆమెకు ఇప్పటికే వివాహమై ఇద్దరు పిల్లలూ ఉన్నారు. భర్తకు దూరంగా ఉంటూ ప్రియుడితో ఇన్నాళ్లూ జీవనం సాగించిందని గుర్తించారు. ఇక్కడ మరో పురుషుడితో ఆమె సన్నిహితంగా ఉందంటూ ప్రియుడు నిత్యం సతాయించడంతో ఆమె భరించలేకపోయింది. మంగళవారం రాత్రి ఇద్దరు పిల్లలను పుట్టింట్లో విడిచి పెట్టి.. ఇంటికి తిరిగి వచ్చింది. ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని బుధవారం ఉదయం గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

అశోక్ తీరుపై నిప్పులు

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : విపక్ష నేత ఆర్.అశోక్‌కు దళితులంటే ఒళ్లు మంటని కర్ణాటక కాంగ్రెస్ ఐటీ సెల్ ఆరోపించింది. ధార్వాడలో నిరుద్యోగుల ధర్నాను తమ రాజకీయ ప్రయోజనానికి వాడుకునే క్రమంలో తన పక్కన నిలబడిన విధానపరిషత్తులో విపక్ష నేత చలువాది నారాయణస్వామిని అశోక్ తోసేశారంటూ ఐటీ సెల్ ప్రతినిధులు ఒక వీడియోను తమ ఎక్స్ కార్ప్‌లో పోస్టు చేశారు. పాదయాత్ర కొనసాగినంత దూరం నారాయణస్వామిని తోస్తూ, పక్కకు జరగాలని సూచిస్తూ వెళ్లిన వీడియోకు అశోక్ ఏమని బదులిస్తారని ఐటీ సెల్ ప్రతినిధులు ప్రశ్నించారు.

(c) eenadu

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

నిధులివ్వాలని డీకేకు ఎమ్మెల్యే వినతి

బెంగళూరు(జాలహళ్లి), న్యూస్‌టుడే: అత్యధికంగా కార్మికులు, దినసరి కూలీలు ఉండే దాసరహళ్లి నియోజకవర్గానికి రాబోయే బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని స్థానిక భాజపా ఎమ్మెల్యే ఎస్‌.మునిరాజు ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్‌కు విజ్ఞప్తి చేశారు. డీకేను ఆయన నివాసానికి వెళ్లి కలిసి ఈమేరకు విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత రెండేళ్లుగా తమ నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని, నిధులు కేటాయించి వేరే ప్రాంతాలకు మళ్లించారన్నారు. ఈసారి కచ్చితంగా తమ నియోజకవర్గ అభివృద్ధికి నిధులను మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశామన్నారు. పరిశీలించి న్యాయం చేస్తామని డీకే హామీ ఇచ్చారన్నారు. ఆయన వెంట భాజపా యువనాయకుడు నిర్మల్ ఉన్నారు.

అలరించిన సంగీత ఝరి

కార్యక్రమంలో పాల్గొన్న కళాకారిణులు

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే: నగరానికి చెందిన సుధన్వా సంగీత ధారా సంస్థ నిర్వహించిన హరిదాస సాహిత్య గోష్ఠిలో విదుషి సంధ్యా శ్రీనాథ్ ఆధ్వర్యంలో హరిదాసు కీర్తనల కచేరీ ఆహూతుల్ని అలరించింది. అనేకమంది భక్తి సంగీత కళాకారిణులు ఇందులో పాల్గొన్నారు. స్థానిక మానస నంజుండ సెట్టి ఆడిటోరియంలో జరిగిన ఈ సంగీత సభకు అసంఖ్యాక ప్రేక్షకులు హాజరయ్యారు. బి.ఆర్‌.ప్రకాశ్‌, అమిత్‌ శర్మ(కీబోర్డు), అశ్విన్‌ లక్ష్మీనారాయణ (వేణువు), శ్రీనివాస శానుబాగ, శ్రీపాద శానుబాగ (తబలా) వాద్య సహకారం అందించారు. కచేరీ ఆసాంతం ఆహ్లాదంగా సాగింది.

హోసూరు కబుర్లు

శరవేగంగా బ్రహ్మరథోత్సవ ఏర్పాట్లు

నిర్మాణంలో ఉన్న 75 అడుగుల రథం

హోసూరు,న్యూస్‌టుడే: హోసూరు కొండ మీద వెలసిన శ్రీమరకతాంబ సమేత శ్రీచంద్రచూడేశ్వరస్వామి ఆలయ బ్రహ్మ రథోత్సవం మార్చి 3న ఉదయం 5.30 గంటలకు ప్రారంభమవుతుంది. ఆరోజున చంద్రగ్రహణం ఉండడంతో రథోత్సవం మధ్యాహ్నం ఒంటి గంటకు ముందుగా పూర్తవుతుంది. సేలం, ధర్మపురి, కృష్ణగిరి జిల్లాల్లో ఈ రథోత్సవం భారీ ఎత్తున జరుగుతుంది. హోసూరులో కొండ కింద ఉన్న తేరుపేటలో వరుసగా మూడు రథాలు కదలడం కనుల పండువగా ఉంటుంది. ఈ రథోత్సవం గత 500 ఏళ్లుగా కొనసాగుతుందని ప్రతీతి. ఈ సందర్భంగా రథోత్సవం ఏర్పాట్ల గురించి దేవాదాయశాఖ అధికారి చిన్నస్వామి విలేకరులతో మాట్లాడారు. రథోత్సవంలో ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారన్నారు. ఏర్పాట్లపై శ్రీఆశ్యామలేశ్వరస్వామి రథోత్సవ కమిటీ ఛైర్మన్ మాజీ ఎమ్మెల్యే కె.మనోహరన్‌తో చర్చించినట్లు తెలిపారు. కావాల్సిన నీటిని ఎ.ఎన్‌.టి.యు.సి. కార్యాలయంలో ఉన్న మనోహరన్‌కు సంప్రదాయక ఆహ్వాన పత్రికను అందించారు. రథోత్సవం రోజున రాయకోట రహదారి నుంచి తేరుపేటలో ప్రవేశించడానికి, తేరుపేట నుంచి అవతలకు వెళ్లడానికి ట్రాఫిక్ పోలీసులతో, ఏఎస్పీ అక్షయ్‌తో మాట్లాడినట్లు తెలిపారు.

భవిష్యత్తులో అసాధ్యమన్నదే లేదు

ఇస్రో మాజీ ఛైర్మన్ కిరణ్‌కుమార్

సదస్సు ప్రారంభిస్తున్న రమేష్, కిరణ్‌కుమార్ తదితరులు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: రాబోయే కాలంలో అసాధ్యమన్నదే ఉండదని ఇస్రో మాజీ ఛైర్మన్, పద్మశ్రీ పురస్కార గ్రహీత ఎ.ఎస్‌.కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం బసవనగుడిలోని బీ.ఎం.ఎస్ మహిళా మహా విద్యాలయం, డాక్టర్ మన్మోహన్‌సింగ్ బెంగళూరు నగర విశ్వవిద్యాలయం సహకారంతో ఏర్పాటు చేసిన 'జీవావరణం-2026, సుస్థిర గ్రహం కోసం విజ్ఞానం' పేరిట ఏర్పాటు చేసిన జాతీయ విజ్ఞాన సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో జరిగే అన్ని పరిణామాలను పరిష్కరించే సామర్థ్యానికి బాటలు పరుచుకున్నాయన్నారు. మనకంటికి కనిపించేది, కనిపించనిది కూడా సాధించే శక్తిని పొందామన్నారు. ఒకే అంశానికి ప్రాధాన్యమివ్వకుండా భవిష్యత్తులో వేర్వేరు సవాళ్లను ఎదుర్కొనే శక్తియుక్తుల్ని పొందాలన్నారు. బి.ఎం.ఎస్ శిక్షణ దత్తి సభ్యుడు కార్యదర్శి బి.ఎం.ఎస్ మహిళా కళాశాల అధ్యక్షురాలు డాక్టర్ బి.ఎస్.రాగిణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ.బి.రమేష్ మాట్లాడుతూ ఈ సంస్థ నిరంతరాయంగా 60 ఏళ్ల నుంచి మహిళా సాధికారత ధ్యేయంతో సమాజ కార్యక్రమాలను నిర్వహిస్తుండటం హర్షణీయమన్నారు. బి.ఎం.ఎస్ మహిళా మహావిద్యాలయం సీఈఓ డాక్టర్ ఎస్.సుమంగళ మాట్లాడుతూ రెండ్రోజులపాటు నిర్వహించే ఈ జాతీయ సదస్సులో 24 కళాశాలల నుంచి సుమారు 93 విజ్ఞాన పరిశోధన ప్రబంధాల్ని విద్యార్థులు, అధ్యాపకులు సమర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యుల అబ్‌స్ట్రాక్ట్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. రమకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పునీత్‌రాజ్‌కుమార్ జయంతి నాడు నమ్మపవర్ రన్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీప్తివాసన్, బాబు, గురు తదితరులు

బెంగళూరు(క్రీడలు), న్యూస్‌టుడే: సూత్ర ఫిట్‌నెస్ క్లబ్, న్యూట్రిషన్ సంస్థ తరపున పవర్‌స్టార్ కర్ణాటక రత్న పునీత్‌రాజ్‌కుమార్ జయంతి సందర్భంగా మార్చి 15న ఆరోగ్య సురక్షత కోసం నమ్మ పవర్‌రన్ పేరిట వాక్‌థాన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వ్యవస్థాపక డైరెక్టర్ డీప్తివాసన్ బాబు, గురు తెలిపారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీప్తివాసన్ మాట్లాడుతూ సూత్ర ఫిట్‌నెస్ సంస్థ మానవతామూర్తుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పునీత్‌రాజ్‌కుమార్ సేవల్ని స్మరించుకొంటూ ఆరోగ్య అవగాహన కల్పించేందుకు నమ్మపవర్‌రన్ కార్యక్రమాన్ని నాలుగోసారి నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి నేత్రదాన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సహకారం అందిస్తోంది. గ్లకోమా గురించి అందరికీ అవగాహన కల్పించనున్నారు. పవర్‌రన్‌లో 21.1 కిలోమీటర్ల దూరంలో హాఫ్‌మారథాన్, ఐదు కిలోమీటర్ల వాక్‌థాన్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సినీనటులు, మార్, మురళి, విజయరామదేవ్, ధన్వరామ్ తదితర ప్రముఖులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలనుకునేవారు ఆసక్తి గలవారు **డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు.నమ్మపవర్‌రన్.కామ్** లో వివరాలు పొందవచ్చని నిర్వాహకులు తెలిపారు.

నగరంలో 70 చోట్ల వీధికుక్కలకు ఆహారం

వీధికుక్కలకు ఆహారం అందించే ప్రత్యేక స్థలాల గుర్తింపు

బెంగళూరు(యలహంక),న్యూస్‌టుడే: వీధి కుక్కలకు ఎక్కడపడితే అక్కడ ఆహారం అందించకుండా అందుకోసం 70 ప్రత్యేక స్థలాలను బెంగళూరు ఉత్తర నగర పాలిక అధికారులు గుర్తించారు. ఆప్రదేశాల్లో బోర్డులు పెట్టినట్లు కమిషనర్ సునీల్ కుమార్ తెలిపారు. ప్రజలు ఆప్రదేశాల్లో మాత్రమే వీధి కుక్కలకు ఆహారం అందించాలి. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు వీధి కుక్కలకు ఆహారం అందించే ప్రత్యేక స్థలాలను గుర్తించినట్లు తెలిపారు. ప్రధాన రహదారులు, ఆసుపత్రులు, పాఠశాలలు, ప్రజలు ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో వీధి కుక్కలకు ఆహారం అందించకూడదని నిబంధనలు విధించినట్లు తెలిపారు. స్వచ్ఛత కాపాడేందుకు వీధి కుక్కలకు ప్రత్యేక స్థలంలో ఆహారం అందించే స్థలాలను గుర్తించి సూచన బోర్డులు ఉంచినట్లు వివరించారు.

బండె మహంకాళమ్మ దేవస్థానంలో భారీ హోమం

హోమం నిర్వహిస్తున్న పండితులు

బెంగళూరు(సాంస్కృతికం), న్యూస్‌టుడే: గవిపురం గుట్టహళ్లిలో కొలువైన సనాతన బండె మహంకాళి దేవస్థానంలో మంగళవారం సాయంత్రం భారీఎత్తున చండికా హోమాన్ని నిర్వహించారు. ఈ హోమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ప్రతి అమావాస్య తర్వాత వచ్చే అష్టమిరోజు అమ్మవారికి హోమాలు నిర్వహించటం అనేక సంవత్సరాలుగా వస్తున్న ఆచారమని దేవస్థానం నిర్వాహకుడు శశికుమార్ తెలిపారు. ప్రతి పౌర్ణమి నాడు ఇక్కడ సుమారు 25వేల మంది భక్తులకు అన్న సంతర్పణ చేయడం కూడా ఆచారంగా వస్తోందన్నారు.

పీయూసీ పరీక్షలకు 26 కేంద్రాలు

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు జిల్లా పాలనాధికారి కుమారస్వామి

చిత్రదుర్గ, న్యూస్‌టుడే: ఈ నెల 28 నుంచి ప్రారంభమయ్యే ద్వితీయ పీయూసీ పరీక్షలకు జిల్లాలో మొత్తం 26 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అదనపు జిల్లా పాలనాధికారి కుమారస్వామి పేర్కొన్నారు. బుధవారం జిల్లా అధికారుల కార్యాలయంలో నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. జిల్లాలో పరీక్షలకు మొత్తం 14,261 మంది విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకొన్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి సమీక్షిస్తామన్నారు. చిత్రదుర్గంలో 10, చెళ్లకెర, హిరియూరు, హొసదుర్గంల్లో తలా 4 , హొళల్కెర, మొలకాల్మూరులలో తలా రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సభలో పీయూసీ డి.డి. తిమ్మయ్య, డి.డి.పి.ఐ మంజునాథ్, సహాయక కమిషనర్ డాక్టర్ కాంతరాజ్, జిల్లాలోని అన్ని తాలూకాల తహసీల్దార్లు, పరీక్షల కేంద్రాల ముఖ్యులు పాల్గొన్నారు.

'మోదీ పల్లకీ మోస్తున్న పళనిస్వామి'

మాట్లాడుతున్న మంత్రి చెళియన్

డెంకణీకోట న్యూస్‌టుడే: ఢిల్లీలోని అధికార భాజపా, పీఎం మోదీ పల్లకీని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి, మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి మోస్తున్నాడని, పార్టీని కుదువ పెట్టాడని రాష్ట్ర మంత్రి చెళియన్ తీవ్రంగా విమర్శించారు. బుధవారం డెంకణీకోటలో నిర్వహించిన 'తమిళనాడు తల వంచదు' సమావేశంలో ఆయన ప్రసంగించారు. మహిళలకు ఇచ్చే కలైంజర్ హక్కు రుణం రూ. 1000ని ఆపేందుకు పళనిస్వామి ప్రయత్నిస్తే సీఎం స్టాలిన్ వచ్చే జూన్ నుంచి ఈ రుణం రూ.2000 పెంచుతున్నారన్నారు. హోసూరు ఎమ్మెల్యే ప్రకాశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పట్టణ పంచాయతీ అధ్యక్షుడు శ్రీనివాస్, యూనియన్ కార్యదర్శులు శ్రీధర్, శ్రీనివాసరెడ్డి, దివాకర్, రాజ తదితరులు అనేకులు పాల్గొన్నారు.

స్వాతంత్య్ర పోరాట వీరునికి నివాళులు

ఊరేగింపులో పాల్గొన్న అభిమానులు, కార్యకర్తలు

కెలమంగలం (డెంకణీకోట) న్యూస్‌టుడే: స్వాతంత్య్ర సమరయోధుడు, సీ.పి.ఐ నాయకుడు నల్లకణ్ణు(101) బుధవారం చెన్నై రాజీవ్‌గాంధీ ఆసుపత్రిలో వృద్ధాప్య అనారోగ్య సమస్యలతో కన్నుమూశారు. పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, మంత్రులు నేరుగా ఆయన భౌతికకాయం వద్దకు వెళ్లి నివాళులర్పించారు. ఆయన అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని ముఖ్యమంత్రి స్టాలిన్ ఆదేశించారు. సి.పి.ఐ యూనియన్ కార్యదర్శి కృష్ణప్ప నేతృత్వంలో పార్టీ శ్రేణులు అంజలి ఘటించి ఊరేగింపు నిర్వహించాయి. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జయరాం, మాజీ పంచాయతి అధ్యక్షుడు ముత్తన్, నగర కార్యదర్శి మధు, గంగేశ్, శ్రీనివాస్, బాబు, మంజుల, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

డీఎంకే మాజీ నేతను గౌరవించిన మంత్రి

కెలమంగలం (డెంకణీకోట) న్యూస్‌టుడే: రాష్ట్రంలో డీఎంకే మంత్రులు పార్టీకి చాలా ఏళ్లుగా సేవలందించిన వృద్ధుల్ని కలుసుకొని గౌరవిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం కెలమంగలం శెందిల్ నగర్‌లోని పెరియనాయగం డీఎంకే తరఫున తన సేవలను సుమారు 45 ఏళ్లు అందించారు. ఆయనను మంత్రి చెళియన్ శాలువతో గౌరవించారు. బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హోసూరు ఎమ్మెల్యే ప్రకాశ్, పట్టణ నగర కార్యదర్శి దస్తగిరి, కౌన్సిలర్ విజయశ్రీ, కరుణానిధి, హరి తదితరులు ఉన్నారు.

కారు కింద పడి చోదకుడి మృతి

పావగడ,న్యూస్‌టుడే: తాలూకాలోని అరసికెరె పోలీసు స్టేషన్ పరిధిలో తూమకుంట మలుపు వద్ద కారు, ద్విచక్ర వాహనం ఢీ కొన్న ఘటనలో తిప్పేస్వామి(64)అనే వ్యక్తి మృతి చెందినట్లు అరసికెరె ఎస్‌ఐ రాజేంద్ర తెలిపారు. అరసికెరెలో గ్రామదేవత ఉత్సవానికని బుధవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై జంగమరహళ్లి గ్రామవాసి తిప్పేస్వామి బయలుదేరాడు. అరసికెరె గ్రామం నుంచి మంగళవాడ వైపు వస్తున్న కారు.. అతడి ద్విచక్రవాహనాన్ని ఢీ కొంది. ఈ ఘటనలో కారు చోదకుడు ద్విచక్ర వాహనాన్ని తప్పించే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో రహదారికి పక్కనున్న గుంతలో దిగిపోయిన ద్విచక్ర వాహనంపై కారు పడడంతో తిప్పేరుద్రస్వామి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్.ఐ తెలిపారు. ఘటనా స్థలానికి ఏఎస్‌ఐ గోకర్ణ సిబ్బందితో చేరుకొని స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి కారణమైన కారును, ద్విచక్ర వాహనాన్ని పోలీసు స్టేషన్‌కు తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పావగడ ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు. మృతుడు తిప్పేస్వామి జంగమరహళ్లి ముఖ్య కార్యనిర్వాహకురాలు లక్ష్మీదేవి భర్త అని తెలిసింది.

నిపుణులైన బోధకులతో విద్యార్థులకు ఉత్తమ మార్గదర్శనం

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ముఖ్య అతిథులు, రుక్మాంగదనాయుడు

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే: నగరంలోని శ్రీకృష్ణా ఇంటర్నేషనల్ డిగ్రీ కళాశాల్లో బుధవారం వాణిజ్య విభాగానికి చెందిన నాల్గో సెమిస్టర్ ప్రారంభ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ మన్మోహన్ సింగ్ బెంగుళూరు నగర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బి.రమేశ్ ప్రసంగిస్తూ వాణిజ్య విభాగం నుంచి నైపుణ్యం గలవారిని బోధకులుగా నియమించటం ద్వారా విద్యార్థులకు సరైన విషయ మార్గదర్శనం లభిస్తుందన్నారు. విద్యార్థులు కేవలం విద్యాపరంగానే కాక ఎంఎస్‌ఎంఈ, నవ్యోద్యమాల పైన దృష్టి సారించాలన్నారు. మరో ముఖ్య అతిథి విశ్వవిద్యాలయం వాణిజ్య విభాగం అధ్యక్షురాలు డీన్ ఆచార్య జలజ సాంకేతిక యుక్తమైన పాఠాల బోధన విద్యార్థుల్ని నిపుణులుగా మలుస్తుందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సంస్థ ఛైర్మన్ డాక్టర్ రుక్మాంగదనాయుడు ప్రసంగిస్తూ తమ సంస్థలో నిపుణులైన బోధకుల శిక్షణలో విద్యార్థులు సానపట్టిన వజ్రాల్లా రూపొందుతున్నారని పేర్కొన్నారు.

కుటుంబ సభ్యులతో భేటీకి దర్శన్ అర్జీ

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే: తనను కుటుంబ సభ్యులు కారాగారంలో భేటీ అయ్యేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ నటుడు దర్శన్ వేసుకున్న అర్జీని మార్చి 2కు న్యాయస్థానం వాయిదా వేసింది. కామాక్షిపాళ్య ఠాణాలో కేసుకు సంబంధించిన వివరాలను సేకరించేందుకు అనుమతి ఇవ్వాలని దర్శన్ తరఫు న్యాయవాదులు కోరారు. కాగా, సెషన్స్ న్యాయస్థానం ముందు ఏ1 పవిత్రాగౌడ, ఏ2 దర్శన్‌లను వీడియో కాన్ఫరెన్సు ద్వారా హాజరుపరిచారు.

భార్య పుట్టింటికి వెళ్లిందని భర్త ఆత్మహత్య

చింతామణి, న్యూస్‌టుడే: పుట్టింటికి వెళ్లి భార్య తిరిగి రావడం లేదని మనస్తాపంతో భర్త ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఇది. తాలూకాలోని కత్తిరిగుప్పెకు చెందిన.రవి (27) సోమవారం మద్యం సేవించి ఆ నిషాలో కత్తెరతో పొట్టలో పొడుచుకున్నాడు. తీవ్ర రక్తస్రావంతో పడి ఉన్న అతణ్ని కుటుంబ సభ్యులు గమనించి ప్రభుత్వఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు.

విద్యుత్తు టవర్ ఎక్కి ఆత్మహత్యా యత్నం..

● రక్షించిన రక్షణ సిబ్బంది

గోపాలతో అగ్నిమాపక సిబ్బంది, గ్రామస్థులు

పావగడ,న్యూస్‌టుడే: తాలూకాలోని బి.కె.హళ్లి గ్రామానికి చెందిన గోపాల (53) అనే వ్యక్తి మద్యం తాగి గ్రామ శివారులోని హై టెన్షన్ విద్యుత్తు టవర్ ఎక్కి ఆత్మహత్యకు ప్రయత్నించగా అగ్నిమాపక దళాలు రక్షించాయి. తిరుమణి పోలీసులు అందించిన వివరాల ప్రకారం గోపాల అనే వ్యక్తి గ్రామంలో కొంతమంది వద్ద అప్పులు చేసి తీర్చడానికి చేతకాక బుధవారం సాయంత్రం గ్రామ సమీపంలోని 120 అడుగుల ఎత్తున్న 400 కె.వి. హై టెన్షన్ టవర్ ఎక్కి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. తిరుమణి పోలీసులకు గ్రామస్థులు ఈ విషయాన్ని చేరవేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు, పావగడ అగ్నిమాపక సిబ్బంది గ్రామానికి చేరుకొని టవర్ దగ్గరకు చేరుకొని గోపాలకు మంచి మాటలతో సర్ది చెప్పారు. పగ్గం, హార్నెస్ బెల్ట్, నిచ్చెన తదితర రక్షణ పరికరాలను ఉపయోగించి టవర్ నుంచి గోపాలను సురక్షితంగా కిందకు దించడంతో అందరూ ఊపిరి పీల్చుకొన్నారు. ఈ ఆపరేషన్‌లో పావగడ అగ్నిమాపక శాఖ కార్యాలయ అధికారి ప్రవీణ్‌కుమార్, వెంకటేశ,నాడగౌడ, ఎం.ఎస్.నాగేశ, షేక్ మన్సూర్ అహ్మద్,నందన్,హరీశ్, తిరుమణి పోలీసులు పాల్గొన్నారు.

పంకజకు పయస్విని అవార్డు ప్రదానం

గోరూరును సత్కరిస్తున్న నిర్వాహకులు ముఖ్యఅతిథులు, పీఠాధిపతులు

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే: కాసరగూడు కన్నడ భవన రజతోత్సవ సందర్భంగా ప్రముఖ పాత్రికేయురాలు రచయిత్రి సమాజసేవకురాలు గోరూరు పంకజ సేవలకు గుర్తింపుగా ఆమెకు పయస్విని ప్రశస్తిని ప్రదానం చేశారు. భవన సంస్థాపక అధ్యక్షుడు వామనరావ్ బేకల్ ఈ సందర్భంగా ప్రసంగించారు. సభకు సాహిత్యకారుడు కె.రాధాకృష్ణ ఉళియ తడ్క అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎడనీరు మఠం రమేశ్ గోవినాళ మహాస్వామిజీ, వెంకటరమణ హొళ్లా, పుస్తక ప్రచురణకర్త సంధ్యారాణి, శాంతా పుత్తూరు, కొలచప్పె గోవింద భట్, కరవే రాష్ట్ర సంచాలకుడు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

శుక్రవారం తీర్పు ప్రకటిస్తాం

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే: హుబ్బళ్లిలో ఐదేళ్ల బాలికపై హత్యాచారానికి పాల్పడిన నిందితుడ్ని ఎన్‌కౌంటర్ చేసిన ఘటనకు సంబంధించి శుక్రవారం తీర్పు ఇస్తామని జస్టిస్ విభు బఖ్రు, జస్టిస్ పుణచ్చల పీఠం ప్రకటించింది. ఎన్‌కౌంటర్‌కు కారణమైన పోలీసు సిబ్బంది అందరినీ అరెస్టు చేసి, విచారణ చేయించాలని పీపుల్స్ యూనియన్ ఫర్ లిబర్టీస్ కర్ణాటక దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యాన్ని ధర్మాసనం విచారణ చేసింది. ఎన్‌కౌంటర్‌కు సంబంధించి ఇప్పటికే ఒక ఎఫ్‌ఐఆర్ నమోదైందని అడ్వకేట్ జనరల్ శశికిరణ్ శెట్టి వాదించారు. మరోసారి కొత్తగా కేసు నమోదు చేయవలసిన అవసరం లేదన్నారు. మహజరు సమయంలో ఆధార్ కార్డును తీసుకు వచ్చేందుకు ఇంట్లోకి వెళ్లి బయటకు వచ్చినప్పుడు పోలీసులపై రాళ్లు రువ్వి నిందితుడు గాయపరిచాడని, ఆత్మరక్షణ కోసం పోలీసులు కాల్పులు జరిపారని వివరించారు. దర్యాప్తును సీఐడీ కొనసాగించిందని చెప్పారు. వాదనలు ఆలకించిన ధర్మాసనం తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది.

ఆభరణాలు ఇచ్చేందుకు అనుమతి

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే: నటుడు దర్శన్, ఇతర నిందితుల దాడిలో మరణించిన చిత్రదుర్గ నివాసి రేణుకాస్వామి ఒంటిపై ఉన్న ఆభరణాలను అతని తండ్రి కాశీనాథయ్య శివనగౌడర్‌కు ఇచ్చేందుకు న్యాయస్థానం అనుమతించింది. హత్య జరిగినప్పుడు గొలుసు, ఉంగరాలను తీసుకునేందుకు రూ.2 లక్షల బాండును న్యాయస్థానానికి ఇచ్చిన అనంతరం వాటిని రేణుకాస్వామి కుటుంబ సభ్యులకు అప్పగించాలని న్యాయమూర్తి ఆదేశించారు.

మ్యూజిక్ మైలారికి బెయిలు మంజూరు

బాగలకోటె, న్యూస్‌టుడే: పోక్సో కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ కారాగారంలో విచారణ ఖైదీగా ఉన్న గాయకుడు 'మ్యూజిక్' మైలారికి బాగలకోటె న్యాయస్థానం షరతులతో కూడిన బెయిలు మంజూరు చేసింది. రూ.ఒక లక్ష వ్యక్తిగత పూచీకత్తు, సాక్ష్యులు, విచారణపై ప్రభావం చూపించకుండా ఉండడం తదితర షరతులు విధించి, ఆయనకు బెయిలు మంజూరు చేశారు. బెళగావి జిల్లాలోని ఒక గ్రామంలో హనుమంత దేవర ఓకుళి కార్యక్రమంలో డ్యాన్స్ చేసేందుకు వచ్చిన బాలికను లాడ్జ్‌కు తీసుకువెళ్లి లైంగిక దౌర్జన్యానికి పాల్పడిన ఆరోపణలపై మైలారితో కలిపి ఏడుగురిపై పోక్సో కేసు నమోదైంది. గత డిసెంబరు నుంచి మైలారి కారాగారంలోనే ఉన్నాడు.

గంజాయి విక్రేతకు 6 ఏళ్ల జైలు

చింతామణి, న్యూస్‌టుడే: గంజాయి విక్రేత నేరం రుజువు కావడంతో అతనికి న్యాయస్థానం 6 ఏళ్ల జైలు శిక్షతోపాటు రూ.66 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చింది. జిల్లాలోని గౌరిబిదనూరు నెహ్రూజీ కాలనీలో నివసించే ఫిరోజ్‌ఖాన్ 2020లో ఇంట్లో సరకు నిల్వ ఉంచి, బహిరంగంగా గంజాయి పాకెట్లను విక్రయిస్తూ దొరికిపోయాడు. సమాచారం అందుకొని దాడి చేసిన పోలీసులు రూ.6.72 లక్షలు విలువ చేసే 16.8 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొన్నారు. జిల్లా సెషన్స్ కోర్టులో కేసు విచారణకు వచ్చింది. విచారణ జరిపిన న్యాయమూర్తి టి.పి రామలింగేగౌడ తాజాగా పైతీర్పు ఇచ్చారు. ప్రభుత్వ న్యాయవాది బి.అరుణాక్షి వాదన వినిపించారు.

ఇద్దరు యువకుల దుర్మరణం

బెంగళూరు(యలహంక),న్యూస్‌టుడే: వేగంగా సంచరిస్తున్న ద్విచక్రవాహనం అదుపు తప్పి చెట్టుకు ఢీకొన్న ఘటనలో కిరణ్(25), యశ్వంత్(25) మృతి చెందిన ఘటన బుధవారం తెల్లవారుజామున యలహంక ఉపనగర పోలీసుఠాణా పరిధిలో చోటుచేసుకొంది. ఆ ఘటనలో గాయపడిన గౌతమ్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తెల్లవారు జామున ఒంటిగంటకు ముగ్గురూ శిరస్త్రాణం ధరించకుండా వాహనంలో ప్రయాణిస్తూ అదుపు తప్పి రహదారి పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టారు. కిరణ్ అక్కడికక్కడే మృతి చెందగా తీవ్రంగా గాయపడిన యశ్వంత్‌ను ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది.

27న జానపద అకాడమీ ప్రశస్తుల ప్రదానం

చంద్రలింగప్ప నింగప్ప

మీరాసాబిహళ్లి

ఇమామ్ సాహెబ్ హడగలి

అమ్మణ్ణి

ప్రకాశ్ మల్లిగవాడ

భిక్షాపతి సుంకప్ప

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే: కర్ణాటక జానపద అకాడమీ జానపద రంగానికి చెందిన వివిధ కళాకారులకు శుక్రవారం 2024-25 ఏడాదికి గాను పుస్తక బహుమానం, ప్రశస్తుల ప్రదానం చేయనుంది. రవీంద్ర కళాక్షేత్రంలో ఉదయం 11 గంటలకు జరిగే ఈ సమారంభాన్ని కన్నడ సాంస్కృతిక శాఖ మంత్రి శివరాజ్ ఎస్.తంగడిగి ప్రారంభిస్తారు. కార్యక్రమానికి శాసనసభ్యుడు ఉదయ్ బి.గరుడాచార్ అధ్యక్షత వహిస్తారు. జానపద అకాడమీ అధ్యక్షుడైన డాక్టర్ గొల్లహళ్లి శివప్రసాద్ ప్రారంభ ఉపన్యాసం చేస్తారు. ముఖ్య అతిథులుగా కర్ణాటక రచయిత్రుల సంఘం అధ్యక్షురాలు ఆర్.సునందమ్మ, జానపద సమాలోచకుడు ఎం.శివరాజు, సీనియర్ నృత్య కళాకారుడు కదలగెరె శివణ్ణగౌడ, కన్నడ సాంస్కృతిక శాఖ కార్యదర్శి జె.మంజునాథ, ఇదే శాఖ డైరెక్టర్ బి.ఎస్.మంజునాథస్వామి పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. డాక్టర్ మీరా సాబిహళ్లి రచించిన 'కాడుగొల్లర సంస్కృతి మత్తు కావ్యగళు' అనే పుస్తకానికి, డాక్టర్ ఇమామ్ సాహెబ్ హడగలి రాసిన 'కనకగిరి సీమెయ స్థల నామగళు' అనే పుస్తకానికి బహుమానాలు ప్రకటించారు. చంద్రనింగప్ప లింగప్ప, అమ్మణ్ణి ప్రకాశ్ మల్లిగవాడ, భిక్షాపతి సుంకప్ప, తదితర వివిధ ప్రక్రియల జానపద కళాకారులు 30 మంది ప్రశస్తులను అందుకోనున్నారు.

పలు ప్రాంతాల్లో లోకాయుక్త దాడులు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే: శ్రీరంగపట్టణ సమీపంలోని బెళగోళ పరిధిలో ప్రభుత్వ భూమికి నకిలీ పట్టాలు ఇతరులకు ఇచ్చిన ఆరోపణలు ఎదుర్కొంటున్న రెవెన్యూ శాఖ అధికారులు బసవయ్య, ఉమేశ్‌ల నివాసాలు, కార్యాలయాలపై లోకాయుక్త అధికారులు దాడి చేశారు. బెంగళూరులో ప్రజా సనుల శాఖ ప్రధాన ఇంజినీరు పురుషోత్తం దాస్, దావణగెరె బెస్కాంలో సివిల్ విభాగంలో ఇంజినీరు ఆర్‌హెచ్ అర్జున్‌లకు బెంగళూరు, మైసూరు, దావణగెర, శివమొగ్గల్లోని నివాసాలు, కార్యాలయాలపైనా లోకాయుక్త అధికారులు దాడి చేసి, మంగళవారం రాత్రి పొద్దుపోయేంత వరకు సోదాలు చేపట్టారు. వారి నివాసాల నుంచి పలు దస్త్రాలను జప్తు చేసుకున్నారు. లెక్కలోకి రాని వారి ఆస్తుల వివరాలను లోకాయుక్త వెల్లడించవలసి ఉంది.

ఘనంగా లఘుమప్పస్వామి మండలపూజలు

స్వాముల వారికి పూజలు చేస్తున్న సాధుమాత వెంకటమ్మ, కుమార స్వాములు, గోవింద స్వాములు, సాధువులు

యళచేపల్లి, (బేరికె), న్యూస్‌టుడే: శూలగిరి యూనియన్ యళచేపల్లిలో ప్రసిద్ధ పార్వతీశ్రీపుట్టలింగేశ్వరస్వామి దేవాలయ సంస్థాపకులు సాధుగురు లఘుమప్ప స్వాముల 48వ రోజు మండల పూజలు, ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త బ్రహ్మశ్రీ సాధుమాత వెంకటమ్మ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలు ఆచరించారు. ఓ దాత ముందుకొచ్చి రూ.1,10,000 ఖర్చుతో తయారు చేయించిన లఘుమప్పస్వాముల నూతన విగ్రహాన్ని దేవాలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించారు. ఆనేకల్ గోవిందస్వాముల చేతుల మీదుగా ఉదయం శ్రీసద్గురు వందనం, గోపూజ, గణపతి హోమ మంత్ర జపం, విష్ణుసహస్రనామ పారాయణం, జ్ఞానబోధన, స్వామివారి స్తోత్రాలు, వివిధ హోమాలతోపాటు మహామంగళ హారతి, భక్తులకు తీర్థప్రసాదం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం పార్వతీశ్రీపుట్టలింగేశ్వరస్వామికి అభిషేకం, ప్రత్యేక పుష్పాలంకరణ, అర్చనలు, వివిధ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు లఘుమప్ప స్వాముల విగ్రహానికి పుష్పార్పణ చేసి మొక్కుకున్నారు. మండలపూజలో కాశి (వారణాసి)కి చెందిన కైలాసగిరి స్వామీజీ పాల్గొన్నారు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్: అనంతపురము

I.A. No: 15/2025 in DRA. No. 127/2025

Between :-
M/s Margadarsi Chit Fund Pvt. Ltd., Ananthapuramu. **... Disputant**
V/s
M.Suresh Kumar & Others ... **Opponents**

అపోనెంట్ 01 కి నోటీసు

Opp No: 01: M.Suresh Kumar, S/o M.Venkata Ramudu, Senior Tech Consultant, Kyndrul Solutions (P) Ltd., Bharatiya City, Block-1, Chokkanahalli (V), Bangalore. R/o. # 213, Shivaprakruthi Apartments, Tala Canvart Layout, Amruthahalli, Bangalore-560080. డిస్‌ప్యూటెంట్ డిస్‌ప్యూట్ బాకీ మొత్తము **Rs. 15,40,787/-** లు రాబట్టుకొనుటకు గాను మీపై దాఖలు చేసిన డిస్‌ప్యూట్‌లో "01" అపోనెంట్ అయిన మీరు **04-03-2026**వ తేదీన హాజరు అగుటకు గాను వాయిదా ఉన్నది. పై దినం ఉదయం 11.00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, O/o ది జిల్లా రిజిస్ట్రార్, డి.నెం- 6-3-134, 1వ అంతస్తు, రాంనగర్, అనంతపురం వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోనంతట డిస్‌ప్యూట్ మీ పరోక్షమున తీర్మానించబడును.

By Order of Deputy Registrar of Chits
O/o District Registrar,
Registration and Stamps Dept,
D.No. 6-3-134, 1st Floor,
Ram Nagar, Ananthapuramu.

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

మహిళా విభాగానికి అధ్యక్షురాలి నియామకం

నిర్మలాబెణ్ణి

రాయచూరు, న్యూస్‌టుడే: అఖిల భారత వీరశైవ లింగాయత్ మహాసభ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలుగా నిర్మలా బెణ్ణిను నియమించారు. ఈమె బుధవారం పత్రికా భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ తనకు బాధ్యత అప్పగించేందుకు కారణమైన జిల్లా, రాష్ట్ర మహాసభ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. సమాజం పెద్దల సలహాలు, సూచనలు స్వీకరించి మహాసభను బలోపేతం చేస్తానని ప్రకటించారు. మహిళలను సంఘటితం చేసేందుకు శ్రమిస్తామని, సమస్యలపై పోరాటం చేస్తానని వెల్లడించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మార్చి 15న నిర్వహిస్తామని తెలిపారు.

మారికాంబ.. జాతర

ఉత్తర కన్నడ జిల్లాలో చారిత్రక సిరసి పట్టణ దేవత.. మారికాంబ బ్రహ్మ రథోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కర్ణాటకతో పాటు గోవా, మహారాష్ట్ర నుంచి తరలివచ్చిన లక్షలాది భక్తులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కార్వార)

కొండ పరుగు పోటీకు పార్వతి ఎంపిక

పార్వతి, డిగ్రీ విద్యార్థిని

సింధనూరు, న్యూస్‌టుడే: మంగళూరులో గురువారం నుంచి ప్రారంభంకానున్న అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల కొండ పరుగు (క్రాస్ కంట్రీ) పోటీలో సింధనూరు విద్యార్థిని పార్వతి ప్రాతినిధ్యం వహిస్తోంది. రాయచూరులోని ఆదికవి శ్రీమహర్షి వాల్మీకి విశ్వవిద్యాలయం బృందంలో విద్యార్థిని పార్వతి ఒకరు. ఈమె సింధనూరు ప్రభుత్వ ఫస్ట్‌గ్రేడ్ కళాశాలలో బీఏ ఆరో సెమ్ చదువుతోంది. రాయచూరు విశ్వవిద్యాలయం అయిదుగురు అమ్మాయిల బృందాన్ని మంగళూరులో జరిగే కొండ పరుగు పోటీలకు ఎంపిక చేశారు. ఈమెను బుధవారం కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ పాండు అధ్యాపక బృందం అభినందించి పోటీలకు సాగనంపింది.

విజయీభవ!

ద్వితీయ పీయూసీ పరీక్షలకు సర్వం సిద్ధం

రాయచూరులోని ప్రభుత్వ కళాశాల

రాయచూరు, న్యూస్‌టుడే: ఈ నెల 28 నుంచి మార్చి 17 వరకు నిర్వహిస్తున్న ద్వితీయ పీయూసీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లాలో 45 ప్రభుత్వ, 130 అన్ ఎయిడెడ్, ఏడు ఎయిడెడ్ కళాశాలలు ఉన్నాయి. మొత్తం 22,442 మంది పరీక్ష రాసేందుకు పేర్లను నమోదు చేసుకున్నారు. వీరిలో 18,419 మంది రెగ్యులర్ విద్యార్థులు. మిగిలిన 4,023 మందిలో రెండోసారి, ప్రైవేటుగా రాస్తున్నారు. మొత్తం 43 పరీక్షా కేంద్రాలను నెలకొల్పారు. రాయచూరు తాలూకాలో 13, సింధనూరు- 9, లింగసూగూరు-7, మాన్వి, దేవదుర్గలో 5 చొప్పున, మస్కి, సిరివారలో 2 చొప్పున స్థాపించారు. అన్ని కేంద్రాల గదుల్లో సీసీ కెమెరాలను అమర్చారు. వెబ్ కాస్టింగ్ వ్యవస్థ ద్వారా ప్రతి కేంద్రాన్ని పర్యవేక్షిస్తారు. వీటి వల్ల చూసిరాతకు ఆస్కారం ఉండదు. బయటి నుంచి చీటీలు పంపకుండా ఉండేందుకు సమీపంలోని జిరాక్స్, కంప్యూటర్ దుకాణాలను పరీక్షల సమయంలో మూసి వేయాలని జిల్లా యంత్రాంగం ఆదేశించింది. అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా 200 మీటర్ల పరిధిలో నిషేధాజ్ఞలు విధించారు.

ఈసారైనా మెరుగుపడేనా?

గత మూడేళ్లుగా దారుణమైన ఫలితాలు వస్తున్నాయి. రాష్ట్ర ఉత్తీర్ణత శాతంలో జిల్లా దాదాపు అట్టడుగు స్థానంలో నిలిచి నిరుత్సాహపరుస్తోంది. 2023లో 29వ స్థానం, 2024, 2025ల్లో 30వ స్థానంలో నిలిచింది. మొత్తం 33 పీయూసీ విద్యా విభాగాలు ఉంటే జిల్లా చివరన నిలవడం ఆందోళన కల్గిస్తోంది. టాప్-10లో రావాలన్న లక్ష్యం సాధ్యపడటం లేదు. ఈసారి 22 స్థానం వస్తే చాలన్న భావనతో అధికారులు ఉన్నారు. ఫలితాలు మెరుగుపడేందుకు పాత, మాదిరి ప్రశ్నపత్రాలతో రెండుసార్లు ముందస్తు పరీక్షలు రాయించారు.

ప్రైవేటు విద్యాలయాల్లో ఫలితాలు బాగు

సర్కారీ కళాశాలలతో పోలిస్తే ప్రైవేటు విద్యాలయాల్లో ఉత్తీర్ణత శాతం అధికంగా ఉంటోంది. ర్యాంకులు వస్తున్నాయి. ప్రభుత్వ కళాశాలల్లో ఫలితాలు దిగజారటానికి అధ్యాపకుల కొరత ముఖ్య కారణంగా విశ్లేషిస్తున్నారు. జిల్లాలో పదో తరగతి వరకు చదివిన ప్రతిభావంత విద్యార్థులు బెంగళూరు, మంగళూరు, దావణగెరె, ధారవాడ, బళ్లారి ప్రైవేటు కళాశాలల్లో చేరుతున్నారు. ఆర్థిక స్థోమత లేని కుటుంబాలు, నిరక్షరాస్యులైన తల్లిదండ్రులు తమ పిల్లలను జిల్లాలోని సర్కారీ కళాశాలల్లో చదివిస్తున్నారు.

రేణుకాచార్య జయంతిని వైభవంగా ఆచరిద్దాం

సమాలోచన చేస్తున్న తహసీల్దార్

రాయచూరు, న్యూస్‌టుడే: మార్చి 1న రేణుకాచార్య జయంతిని వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా పాలనాధికారి కార్యాలయం తహసీల్దార్ జగదీశ్ అధికారులకు సూచించారు. జయంతి నిర్వహణపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి తహసీల్దార్ అధ్యక్షత వహించి పలు సూచనలు చేశారు. జిల్లాలోని తాలూకా కార్యాలయాల్లో, గ్రామ పంచాయతీల్లో, విద్యాలయాలు, వసతి నిలయాల్లో జయంతిని జరుపుకొనేలా నిర్దేశించాలని సంబంధిత శాఖల ముఖ్యులను కోరారు. జిల్లా కేంద్రంలో ఉదయం 9 గంటలకు రేణుకాచార్య కూడలి నుంచి చిత్రపటంతో ఊరేగింపు ప్రారంభించి.. 11 గంటలకు వీరశైవ కల్యాణ మంటపానికి చేరుకోవాలని సూచించారు. రేణుకాచార్య జీవిత చరిత్రను వివరించేందుకు నిపుణుడైన వక్తను ఎంపిక చేయాలన్నారు. స్వామీజీలు రాచోటి వీర శివాచార్యులు, సంగమేశ్వర శివాచార్యులు, సామాజిక వర్గం ప్రముఖులు సంతోష రాజగురు, ప్రభు శాస్త్రి, శరణబసవ, మంజునాథ్ స్వామి సలహాలు ఇచ్చారు.

యరగేరా పరిధిలో విద్యుత్తుకు అంతరాయం

రాయచూరు, న్యూస్‌టుడే: రాయచూరు తాలూకా యరగేరా విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలోని గ్రామాల్లో గురువారం ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరాను నిలివేస్తారు. కేంద్రం వద్ద అత్యవసర పనులు చేయాల్సినందున విద్యుత్తు కోత విధిస్తున్నారు. ఈ అంతరాయానికి యరగేరా, ఎల్.కె.దొడ్డి, గుంజళ్లి, వై.మల్లాపూరు వీటి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు సహకరించాలని జెస్కాం గ్రామీణ విభాగం ఇంజినీర్లు కోరుతున్నారు.

11న రాజధానిలో ఆందోళన

విలేకరులతో మాట్లాడుతున్న హనుమంతప్ప

రాయచూరు, న్యూస్‌టుడే: ‘బడ్జెట్‌లో ఎస్సీఎస్పీ(షెడ్యూల్ క్యాస్ట్ సబ్ ప్లాన్), టీఎస్పీ(ట్రైబల్ సబ్ ప్లాన్) పథకాలకు 24.1 శాతం నిధులను కేటాయించాలి. ఈ నిధులు దుర్వినియోగం కాకుండా ఉండేందుకు సెక్షన్ 7(సి)ని రద్దు చేయాలి. గత రెండేళ్లుగా గ్యారంటీ పథకాలకు మళ్లించిన దళిత, గిరిజన యోజనల సొమ్మును వెనక్కి తీసుకోవాలని’ డీఎస్ఎస్ రాష్ట్ర సంఘటనా సంచాలకుడు హనుమంతప్ప ఒత్తిడి తెచ్చారు. మార్చి 11న బెంగళూరులోని స్వతంత్ర ఉద్యానవనంలో ఆందోళన నిర్వహిస్తామని వెల్లడించారు. ఆయన బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డీఎస్ఎస్ సంస్థాపకుడు దివంగత ఆచార్య కృష్ణప్పకు కర్ణాటక రత్న పురస్కారాన్ని ప్రకటించాలని మరోసారి కోరతామన్నారు. ఈ నెలలో అనేకసార్లు ధర్నాలు చేపట్టామన్నారు. రాష్ట్ర ప్రతినిధులు బెంగళూరులో సీఎంను కలిసి ఈ డిమాండ్లను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. వసతి పథకం కింద పేదలకు గృహాలు మంజూరు చేస్తున్నా.. స్థలాలు లేనందున నిర్మాణాలు కుంటుపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్థలం లభ్యం కాకపోతే ప్రైవేటు భూమి కొనుగోలు చేసి లేఅవుట్‌లు నిర్మించాలని కోరారు. సమావేశంలో ప్రతినిధులు మహదేవప్ప, ఆదెప్ప నాయక్, రంగరాజ నాయక్, రమేశ్ ఉన్నారు.

తరగతి గదులు అవసరం

జిల్లాధికారికి వినతిపత్రం ఇస్తున్న సభ్యులు

రాయచూరు, న్యూస్‌టుడే: నగర పరిధి ప్రభుత్వ మడ్డిపేట మాధ్యమిక సరస్వతీ నిలయంలో తరగతి గదులను నిర్మించాలని పాఠశాల అభివృద్ధి సమితి సభ్యులు జిల్లా పాలనాధికారి నీతీశ్‌కు విజ్ఞప్తి చేశారు. 23వ వార్డు ముఖ్యుడు యు.నరసింహారెడ్డి నాయకత్వంలో బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. 1951లో నిర్మించిన ఈ విద్యాలయంలో అన్ని గదులు శిథిలావస్థకు చేరుకున్నాయని వివరించారు. ఒకటి నుంచి ఏడో తరగతి వరకు అభ్యసిస్తున్న 300 మంది విద్యార్థులకు ఏడు తరగతి గదులు, కార్యాలయం, గ్రంథాలయం, ప్రయోగాలయానికి ఒక్కొక్కటి చొప్పున మూడు గదులు, మొత్తం 10 నూతన గదులు నిర్మించాల్సిన అవసరముందని తెలిపారు. ఇది వరకే ప్రజాపనులు, పంచాయతీరాజ్ శాఖల ఇంజినీర్లు పాఠశాలను వీక్షించి శిథిలమైనందున కొత్తవి నిర్మించాలని సిఫార్సు చేసినట్లు నీతీశ్ దృష్టికి తెచ్చారు. గదుల నిర్మాణానికి నిధుల్ని వెంటనే మంజూరు చేసి, 2026-27 విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే లోపు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

రహదారి నాణ్యంగా నిర్మించాలి

అధికారికి వినతిపత్రం సమర్పిస్తున్న రైతు సమితి సభ్యులు

రాయచూరు, న్యూస్‌టుడే: వ్యవసాయ కార్యకలాపాలకు ఇబ్బందులు తలెత్తకుండా, వాహనాలు సజావుగా సంచరించేలా జాతీయ రహదారిని నిర్మించాలని రైతు పోరాట సమితి ఒత్తిడి తీసుకొచ్చింది. ఈ మేరకు బుధవారం నగర శివార్లలోని జాతీయ ప్రాధికార కార్యాలయం వద్ద మస్కి తాలూకా పరిధిలోని అన్నదాతలు ప్రదర్శనకు దిగారు. అనంతరం సంబంధిత అధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. 748-ఎ రహదారిని నిర్మిస్తుండటాన్ని స్వాగతిస్తున్నామని, కర్షకులకు ప్రయోజనం కల్గేలా పనులు చేయాలని కోరారు. రాష్ట్ర రహదారి 129 వద్ద అశాస్త్రీయంగా నిర్మిస్తున్న అండర్‌పాస్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. భారీ వాహనాలు పొలాల్లోకి రాకపోకలు సాగించేలా అండర్‌పాస్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. సర్జాపూరు, కుప్పిగడ్డకు వెళ్లే రహదారిలో 5.5 మీటర్ల వంతెన నిర్మించాలని, గోనవార శివారు సరిహద్దుల వరకు రెండు వైపులా సర్వీస్ రహదారిని వేయాలని కోరారు. ఆందోళన కార్యక్రమానికి సభ్యులు శరణప్ప ఉద్బాళ్, శరణప్ప హోసమని, బహదూర్ సాబ్, మల్లనగౌడ, తిరుపతి, అమరేశ్ గౌండి, భీమణ్ణ ఖండ్రే నాయకత్వం వహించారు.

రామనగరలోనే పోటీ చేస్తా

నిఖిల్ కుమారస్వామి

రామనగర, న్యూస్‌టుడే : ఈసారి ఎన్నికల్లో తాను రామనగర నుంచే పోటీ చేస్తానని యువ జనతాదళ్ అధ్యక్షుడు నిఖిల్ కుమారస్వామి స్పష్టం చేశారు. మండ్య లోక్‌సభ, రామనగర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోవడంతో రెండున్నరేళ్ల పాటు నిర్వేదంలోనే ఆయన ఉండిపోయారు. రామనగర తాలూకా తంగినకల్లు, కడ్లెసుబ్బయ్యన దొడ్డి గ్రామాల్లో కోటెమారమ్మ దేవి ఆలయంలో మూలవిగ్రహం ప్రతిష్ఠాపన, విమాన గోపురం కుంభాభిషేకాల్లో ఆయన పాల్గొన్నారు. ‘వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారా. ఎక్కడి నుంచి పోటీ చేస్తారు. ఇదే విషయాన్ని పదేపదే అడగవద్దు. నేను పలాయనవాదిని కాదు. రామనగర నుంచే పోటీ చేస్తాను. ప్రజలు, కార్యకర్తలు కోరుకుంటున్నట్లు, నియోజకవర్గంలో ఉత్తమ పాలన తీసుకువస్తాను’ అని పేర్కొన్నారు.

కరావళిలో నేతల సందడి!

కార్కళలో సిద్ధుకు ఘనస్వాగతం పలుకుతున్న కార్యకర్తలు

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, మాజీ ముఖ్యమంత్రి వీరప్ప మొయిలీ, పలువురు మంత్రులు, శాసనసభ్యులు, సీనియర్ నేతలు బుధవారం కరావళిలో సందడి చేశారు. ఈ నేతలంతా ఉదయమే బెంగళూరు నుంచి విమానంలో మంగళూరుకు చేరుకుని అక్కడి నుంచి సమీప కార్కళకు తరలివెళ్లారు. ఈ చారిత్రక పట్టణంలో కొత్తగా నిర్మించిన డాక్టర్ అంబేడ్కర్ భవన్‌కు సిద్ధు ప్రారంభోత్సవం చేశారు. స్థానిక శాసనసభ్యుడు సునీల్‌కుమార్ (భాజపా) తదితరులూ హాజరయ్యారు. మంత్రులు మహదేవప్ప, లక్ష్మీ హెబ్బాళ్కర్ తదితరులు సీఎం వెంట సాగారు.

–న్యూస్‌టుడే, మంగళూరు

అంబేడ్కర్ భవనానికి రిబ్బను కత్తిరిస్తున్న సిద్ధరామయ్య

కార్యక్రమానికి హాజరైన స్థానికులు

అన్నదాత దండయాత్ర: నీలగిరి పర్వత ప్రాంతాల్లో కీలకమైన బండీపుర వన్యజీవుల ఉద్యానవనంలో పర్యాటక సఫారీకి సర్కారు తెరలేపడంతో పరిసర గ్రామాల ప్రజలు నిరసన బాట పట్టారు. రైతులు, పర్యావరణవేత్తలు వద్దంటున్నా సర్కారు ఈ నిర్ణయం తీసుకోవడం తగదని మైసూరు, చామరాజనగర జిల్లాల వాసులు బుధవారం మైసూరులో నిర్వహించిన వినూత్న నిరసన ఇదీ (న్యూస్‌టుడే, మైసూరు)

సేవాభావానికి ప్రతీక ఎన్ఎస్ఎస్

శిబిరాన్ని ప్రారంభిస్తున్న వీసీ, రిజిస్ట్రార్

రాయచూరు, న్యూస్‌టుడే: నాయకత్వ లక్షణాలు పెంపొందించడంతోపాటు, సేవాభావాన్ని పెంచే ఎన్ఎస్ఎస్ కార్యకలాపాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని ఆదికవి మహర్షి వాల్మీకి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య శివానంద కెళగనమని కోరారు. ఆయన బుధవారం విశ్వవిద్యాలయంలో వారం రోజులపాటు జరిగే బావైక్యత శిబిరాన్ని ప్రారంభించారు. ఉపకులపతి ప్రసంగిస్తూ వివిధ భాషలు, విభిన్న సంస్కృతులు, పలు ధర్మాలకు నిలయమైన మనదేశంలో అందరూ ఒక్కటే అని చాటి చెప్పే విశిష్టమైన సేవా సంస్థగా పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఎ.చెన్నప్ప ఉపన్యసిస్తూ క్రమశిక్షణను నేర్పిస్తూ, సహనం, ఆత్మస్థైర్యాన్ని నింపి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే ఎన్ఎస్ఎస్ ఉద్దేశమన్నారు. సంయోజనాధికారి జి.ఎస్.బిరాదార్ మాట్లాడుతూ కర్ణాటకలోని పది, ఇతర రాష్ట్రాల్లోని ఐదు వర్సిటీలకు చెందిన 150 మంది స్వచ్ఛంద సేవకులు శిబిరంలో పాల్గొంటున్నారని వివరించారు. రిజిస్ట్రార్ ఆచార్య జ్యోతి దమ్మ ప్రకాశ్, కళాశాల అభివృద్ధి మండలి నిర్దేశకుడు సుయమీంద్ర కులకర్ణి హాజరయ్యారు.

కమ్మ కార్పొరేషన్ నెలకొల్పాలి

సత్కారం స్వీకరించిన ఛైర్మన్, డైరెక్టర్లు

మాన్వి(రాయచూరు, న్యూస్‌టుడే): రాష్ట్రంలో కమ్మ సామాజిక వర్గ అభ్యున్నతికి కార్పొరేషన్ లేక సమాఖ్యను ఏర్పాటు చేయాల్సిన అవసరముందని ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ నాదెళ్ల బ్రహ్మం చౌదరి పేర్కొన్నారు. అవసరమైతే ఏపీ కార్పొరేషన్ నుంచి సహాయ, సహకారాలు అందించేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఆయన డైరెక్టర్లు సజ్జా అజయ్‌కుమార్, సూర్యనారాయణతో కలిసి మాన్విలో బుధవారం జరిగిన వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమ్మ సముదాయ భవనాన్ని, కాకతీయ విద్యా సంస్థలను సందర్శించారు. వీరిని అఖిల కర్ణాటక కమ్మ వారి సంఘం అధ్యక్షుడు గారపాటి రామకృష్ణ, మాన్వి కమ్మ సంఘం కార్యదర్శి జి.శ్రీనివాస్, కోశాధికారి మల్లికార్జున, పెద్దలు జి.సుబ్బారావు చౌదరి, సి.హెచ్.సుబ్బారావు, బదరి నారాయణ, పుట్ట ప్రసాద్, ఈదల వెంకట్రావ్, తూము దొరబాబు సన్మానించారు. కర్ణాటకలో కమ్మవారు సాధించిన విజయాల్ని వివరించారు.

ప్రజలు వీధులపాలు

విపక్ష నేత అశోక్ ధ్వజం

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : అరాచకత, ప్రజలను వీధుల్లోకి తీసుకువచ్చి నిలపడమే కాంగ్రెస్ పార్టీ ఆరో గ్యారంటీ అని విపక్ష నేత ఆర్.అశోక్ ఎద్దేవా చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం వేలాది మంది నిరుద్యోగులు ధార్వాడలో ధర్నాకు దిగారని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని మార్చి 11 నుంచి వైద్యులు, ఆరోగ్య శాఖ సిబ్బంది ధర్నాకు దిగుతున్నారని గుర్తు చేశారు. ఆయన బుధవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ తమకు రావలసిన రూ.37 వేల బకాయిలను విడుదల చేయాలని మార్చి 6 నుంచి గుత్తేదారులు తమ పనులు నిలిపి ఆందోళనకు దిగనున్నట్లు వివరించారు. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలకు అనుగుణంగా రిజర్వేషన్ల వర్గీకరణను కోరుతూ దళితులు, రిజర్వేషన్ వర్గీకరణతో తమకు అన్యాయం జరుగుతుందని సంచార జాతుల సముదాయాల ఆందోళనలు, బిడది టౌన్‌షిప్ పథకం వద్దని, చెరకు బకాయిలు ఇవ్వాలని, రాయితీలు నిలిచి పోయాయని రైతులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ధ్వజమెత్తారు.

నకిలీ జీఎస్టీ అధికారుల అరెస్టు

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : వస్తు సేవల పన్ను (జీఎస్టీ) అధికారులమంటూ నకిలీ గుర్తింపు కార్డులతో హల్‌చల్ సృష్టిస్తున్న వారి ఆటలు ఆగిపోయాయి. నగరంలోని వివిధ ప్రాంతాల్లో గుట్కా వ్యాపారులను బెదిరించి డబ్బు గుంజుతున్న వారిని పోలీసులు కటకటాల వెనక్కి నెట్టారు. బెంగళూరులోని కేంద్ర ప్రభుత్వ జీఎస్టీ కార్యాలయంలో హౌస్ కీపింగ్ పనులు చేస్తున్న దాదాపీర్ (35), నాగరాజు (28) అనే వ్యక్తులను బనశంకరి పోలీసులు అరెస్టు చేశారు. బనశంకరి బీఎంటీసీ బస్టాండులోని పై అంతస్తులో పడమటి విభాగం జీఎస్టీ కార్యాలయంలో బళ్లారికి చెందిన ఈ ఇద్దరూ ఒప్పంద పద్ధతిన స్వచ్ఛత పనులు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వారిద్దరి నుంచి మూడు నకిలీ గుర్తింపు కార్డులు, రూ.5లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. పీణ్యాలోని గుట్కా వ్యాపారికి నిందితులిద్దరూ తమ గుర్తింపు కార్డులు చూపించి బెదిరించి నగదు వసూలు చేశారని వివరించారు. చివరికి ఆ వ్యాపారి ఇచ్చిన ఫిర్యాదుతో అరెస్టు చేశారు.

లోకాయుక్త వలలో చిరుద్యోగి

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : కడూరు తాలూకా తంగలి గ్రామ పంచాయతీలో తన నివేశనానికి ఎన్‌ఓసీ కోసం వచ్చిన తిమ్మశెట్టి అనే వ్యక్తిని పీడీఓ నంజుండమ్మ నగదు ఇవ్వాలని డిమాండ్ చేసింది. లంచం ఇవ్వడం ఇష్టం లేని బాధితుని ఫిర్యాదుతో లోకాయుక్త డీవైఎస్పీ తిరుమలేశ్ నేతృత్వంలోని సిబ్బంది కార్యాచరణ చేపట్టారు. తిమ్మశెట్టి నుంచి రూ.3 వేలు లంచం తీసుకుంటున్న నంజుండమ్మను అధికారులు బంధించి, విచారణ చేపట్టారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

25-02-2026 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1601.75	1608.69
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	000
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	404	8,104
నీటి నిల్వ (టి.ఎం.సి)	23.868	35.068

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

మదిని దోచే మనోహర చిత్రావళి!

కుంచె అంచుల కమనీయ రవళి

ఉమ్మడి కుటుంబంలో మహిళల రూపవిలాసం

శ్రీకృష్ణ- సత్య సరస విహారం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : అక్కడి చిత్తరువులు మనోల్లాస మాలికలు! ఒక్కో రూపం వేనవేల భావాల దీపికలా కానవస్తుంది. ప్రకృతి అందాలు, నారీజగతికే ప్రత్యేకమైన జీవనశైలి, మనసు దోచే సౌందర్యాలు, ఆధ్యాత్మిక కేంద్రాలు, ప్రాచీన సంప్రదాయాలు, గ్రామీణ వాతావరణం, ఉమ్మడి కుటుంబం.. ఇలా ఎన్నెన్నో అంశాలను ఎంచుకుని రంగుల చిత్తరువులుగా మార్చేశారు ఆ కళాకారులు! అపురూప నవ్య భావనల వర్ణచిత్రాల ప్రదర్శన రాజధాని నగరంలోని కస్తూరిబా రహదారిలోని ప్రభుత్వ వెంకటప్ప ఆర్ట్ గ్యాలరీలో బుధవారం ప్రారంభమైంది. వసంతాఆర్ట్స్ సంచాలకుడు మాల్యాద్రి.కె. అధ్వర్యంలో ‘ఇమాజినేషన్ ఆన్ లీజ్’ పేరుతో కుంచె కళాకారుల సహకారంతో ఏర్పాటు చేసిన ప్రదర్శన చిత్ర ప్రేమికులను ఆకట్టుకుంది. వివిధ రంగాల ప్రముఖులు అమృత్‌గౌడ, వి.చండేశ్వర్, సంజీవ కొలిశెట్టి, నపియా హయాత్ తదితరులు ఈ వేదిక ప్రారంభించారు. బెంగళూరు, హైదరాబాద్, దిల్లీ, ముంబయి తదితర ప్రాంతాలకు చెందిన 28 మంది కళాకారుల బొమ్మలు ప్రదర్శనలో ఉంచారు. హైదరాబాద్ కళాకారులు మధు కురువ, రమేశ్ సంకోజు, పులి విజయకిశోర్ తదితరుల ప్రత్యేకతలూ తెలుసుకునే అవకాశం కల్పించారు. ఈ రంగంలో పేరొందిన కళాకారిణిలు శిల్పా లిమిజి, గీతా గంగాచ ఆశా రావు, సవితా రవీశ్ గౌడ, శ్రేయ చెంగప్ప, చాదుర్య, కాజల్ అంకుశ్, పూర్ణిమా అరవింద్ తదితరులు అందమైన చిత్రాలను సమకూర్చారు. ప్రదర్శన ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఆరుగంటల దాకా ఈనెల 27 వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

ప్రదర్శనాంశాలను వీక్షిస్తున్న సందర్శకులు

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT GADWAL
E.P. No.17 of 2025 In O.S.No. 19 of 2022
Between:
1. Venkataswamy S/o Venkanna, aged 50 years,
2. Venkanna S/o A.Laxmanna, aged 72 years,
Both occupation Agriculture R/o Parla Village of Kallur Mandal, Kurnool District, A.P.
Vs
1) Smt. Sakeena bee died L.Rs. 4 to 12
2) M.A. Qayyam s/o Basheeer Shaik, Age: 60 yrs, Occ: Retd. Employee,
3) M.A. Basheer Shaik@ Basheer Miya S/o Shaik Madar Sab, Age: 86 yrs, Occ: advocate,
6) Imtiyaz Begum W/o Khaja Hussain, 61 yrs, Occ: Retd. Servant, R/o 12-1-80, Mukarram Gunj Road, Raichur, Karnataka.
7) Anees Begum W/o Late. M.D. Shabber, Age: 49 yrs, Occ: House Hold, R/o 2-1-145, Near Telephone Exchange, Andaroon Qila, Raichur of Karnataka.
8) Atiya Begum W/o Khadar Pasha, 49 yrs, House Hold, R/o 11/305, Sultan Street, Yemmiganoor Vg. & Ml., Kurnool Dist.
9) Mohammad Shakeel Shaik S/o M.A. Basheer Shaik, Age: 47 yrs
10) Mahammadi Begum W/o Mohd. Haji, age: 46 yrs, Occ: Teacher, R/o 2-1-145, Near Telephone Exchange, Andaroon Qila, Raichur of Karnataka
11) Mohd. Abdul Razak Shaik, S/o M.A. Basheer Shaik, Age: 41 yrs, Occ: Govt Employee, Mahaboob Nagar,
12) Ahmadi Begum W/o Ajmeer Ali, Age: 40 yrs, Occ: Govt Employee R/o Mahaboob Nagar.
In the above E.P., the D.Hrs were filed for delivery of possession of suit schedule property bearing Sy.No.61 an extent of 14.23 guntas, Sy.No.61 an extent of Ac.3.26 guntas, Sy.No.63/Ka an extent of Ac.1.03 guntas and Sy.No.64 an extent of Ac.1.18 guntas, total extent of Ac.3-21 guntas, which are situated at Ananthapur Village, Gadwal Mandal, Jogulamba Gadwal District. The above J.D.Rs not received the notices sent by D.Hrs and return back to the Hon'ble Court. Hence paper publication is ordered, the J.D.R No.2,3,6 to 12 has to appear before the Hon'ble Prl. Senior Civil Judge's Court, Gadwal on 17-03-2026 at 10:30 AM
Failing to appear, the above J.Drs the order will be passed as per provisions of law and the basis of Execution Petition filed by D.Hrs.
// BY ORDER OF THE COURT //
Date: 24-2-2026
SRI.M.GANGADHAR & SRI.S.NAGARAJU,
Advocates for D.Hrs., Gadwal. Cell: 6360387402 & 9440981544.

(c) eenadu

ఈనాడు కర్నూలు

గురువారం ఫిబ్రవరి 26, 2026

11 మంది వీఆర్వోల పదోన్నతులు రద్దు

కర్నూలు కలెక్టరేట్ న్యూస్‌టుడే : ఉమ్మడి కర్నూలు జిల్లాలో పనిచేస్తున్న 11 మంది గ్రేడ్-1 వీఆర్వోలకు సీనియర్ సహాయకులుగా (ఎస్‌ఏ) కల్పించిన పదోన్నతులను రద్దు చేశారు. వారిని తిరిగి వీఆర్వో (ఫీడర్ కేడర్) స్థానానికి పంపుతూ కలెక్టర్ డా.సిరి ఉత్తర్వులు జారీ చేశారు.

● ఉమ్మడి జిల్లా పరిధిలో 39 మంది గ్రేడ్-1 వీఆర్వోలకు సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పిస్తూ 2022 మార్చి 11న ఉత్తర్వు జారీ చేశారు. ప్రభుత్వ జీవో ప్రకారం కొన్ని షరతులు, నిబంధనలకు లోబడి ఈ తాత్కాలిక పదోన్నతి కల్పించారు. పదోన్నతి పొందిన రెండేళ్ల కాల వ్యవధిలో రెవెన్యూ పరీక్షలు 1, 2, 3, సర్వే శిక్షణలో 42 రోజులు, పంట నమూనాల సేకరణ, అకౌంటెంట్ పరీక్షతో పాటు ఏపీపీఎస్సీ నిర్వహించే కంప్యూటర్ పరీక్షలోనూ ఉత్తీర్ణత సాధించాల్సి ఉంది. నిర్దేశిత రెండేళ్ల గడువులోపు 26 మందిలో ఉత్తీర్ణులు కాలేకపోయారు. ఒకరు ఉద్యోగ విరమణ చేయగా, మరొకరు పదోన్నతి కోరుకోలేదు. అనుత్తీర్ణులైన 26 మందిలో 15 మందికి పదోన్నతులు పొందిన రోజుకు 45 ఏళ్ల వయసు ఉండటంతో మినహాయింపు ఇచ్చారు.

శేష వాహనంపై శాంతమూర్తి

అహోబిలం లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఎగువ, దిగువ ఆలయాల్లో స్వామి విశేష అలంకృతుడై వాహనాలపై విహరిస్తూ భక్తులకు దర్శనమిస్తున్నారు. బుధవారం ఎగువ అహోబిలంలో జ్వాలా నృసింహస్వామి శేషవాహనంపై దర్శనమిచ్చారు. స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి శేషవాహనంపై కొలువుదీర్చి ఆలయ పుర వీధుల్లో ఊరేగించారు. మధ్యాహ్నం స్వామి, అమ్మవార్లకు వేద మంత్రోచ్ఛరణలతో పంచామృతాలతో అభిషేకం చేశారు. రాత్రి జ్వాలా నృసింహస్వామి, అమ్మవార్లు విశేష అలంకరణలో చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు.

– న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

గృహ నిర్మాణ సమస్యల పరిష్కారానికి ఫోన్‌ఇన్ నేడు

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలో పక్కా గృహాల లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 26న ఫోన్ ఇన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా హౌసింగ్ పీడీ టి.చిరంజీవి బుధవారం తెలిపారు. ఇనుము, సిమెంటు, ఇతర నిర్మాణ సామగ్రి రాకపోయినా, ఇల్లు నిర్మించుకుని బిల్లులు పెండింగ్ ఉన్నా, పీఎంఏవై 2.0 అర్బన్ గృహాలకు సంబంధించి ఎలాంటి సందేహాలున్నా లబ్ధిదారులు గురువారం ఉదయం 10 నుంచి 11 గంటల మధ్య 08518- 257481 నంబరు ఫోన్ చేసి సమస్యలు చెప్పాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కర్నూలు గాయత్రీఎస్టేట్, న్యూస్‌టుడే : ఉమ్మడి జిల్లాకు సంబంధించిన డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రిమినల్ లాలో ఏడేళ్ల ప్రాక్టీస్, సెషన్స్ కేసులు చేయడంలో అనుభవం కలిగిన న్యాయవాదులు మార్చి 10లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. కర్నూలు కోర్టు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తులు పొందాలన్నారు.

మధ్యాహ్నానికే మంచినీరు ఖాళీ

● సర్వజన వైద్యశాలలో దాహార్తి కష్టాలు

పరిశీలన

వైద్యం కోసం వచ్చిన సర్వజనుల గొంతులు తడారిపోతున్నాయి.. నిత్యం 3 వేల వరకు ఓపీ నమోదవుతోంది. ఐపీ వెయ్యి నుంచి 1500 మంది వరకు ఉంటుంది. బాలాజీ టిఫిన్ సెంటర్, గైనిక్, జనరల్ సర్జరీ, సూపర్ స్పెషాలిటీ విభాగాల వద్ద నాలుగు శుద్ధజల ట్యాంకులు ఏర్పాటు చేశారు. వీటికి ఓ స్వచ్ఛంద సంస్థ వారు ఉచితంగా నీళ్లు సరఫరా చేస్తున్నారు. ఆయా విభాగాల్లోని రోగుల సహాయకులు వీటి వద్దకు వచ్చి నీరు పట్టుకెళ్తుంటారు. ఆసుపత్రి అధికారులు వీటి నిర్వహణ తమకు సంబంధం లేదన్నట్లు వదిలేశారు.

– న్యూస్‌టుడే, కర్నూలు వైద్యాలయం

జీజీహెచ్‌లోని సూపర్ స్పెషాలిటీ విభాగం పక్కన శుద్ధజలం ట్యాంకు ఏర్పాటు చేశారు. సూపర్ స్పెషాలిటీ, శుశ్రుత భవన్‌లోని వివిధ విభాగాల్లోని సుమారు 550 మంది రోగుల సహాయకులు రోజూ ఇక్కడ నీళ్లు పట్టుకెళ్తారు. ఉదయం 11 తర్వాత ఇక్కడి ట్యాంకు ఖాళీ అవుతుంది. ఆ తర్వాత సూపర్ స్పెషాలిటీ విభాగం, శుశ్రుత భవన్‌లో చికిత్సలు పొందేవారు తాగునీరు కావాలంటే బయట కొనాల్సిందే.

బయట నుంచి మంచినీటి డబ్బాను తెచ్చుకొంటున్న రోగుల సహాయకులు

నిత్యం రూ.50 వేల వ్యాపారం

- ఉదయం 8 నుంచి 11 వరకు ఇక్కడ తాగునీరు అందుబాటులో ఉంటుంది. 12 గంటలకల్లా ఖాళీ అవుతాయి. ఆ తర్వాత ఆసుపత్రి అధికారులు వీటిని నింపడం లేదు. నీళ్లు అవసరమైతే బయటికెళ్లి కొనుగోలు చేయాల్సిందే.
- బయట నీటి వ్యాపారులు లీటరుపై రూ.5 వసూలు చేస్తున్నారు. సగటున ఒక్కో రోగి సహాయకులు రోజుకు రూ. 30 వరకు నీటికి వెచ్చిస్తున్నారు.
- ఆసుపత్రిలో కనీసం వెయ్యిమంది రోగులు చికిత్స పొందుతుంటారు. వారంతా నిత్యం రూ.30 వేలు ఖర్చు చేస్తున్నారు. మరోవైపు ఓపీకి వచ్చిన వారిలో కూడా చాలామంది నీరు కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఆసుపత్రి వద్ద రోజుకు రూ.50 వేల వరకు నీటి వ్యాపారం జరుగుతున్నట్లు అంచనా.

మరుగున పడేశారు

శుశ్రుత భవన్‌లోని ఆర్థోపెడిక్ విభాగంలో నాలుగు యూనిట్లు ఉన్నాయి. వాటిలో సుమారు 120 మంది రోగులు చికిత్స పొందుతున్నారు. రెండు రోజులుగా మరుగుదొడ్లు, స్నానపు గదుల్లో నీరు రావడం లేదు. దీంతో రోగులు, వారి సహాయకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా మహిళలు నరకయాతన అనుభవిస్తున్నారు. నీటి వసతిలేక మరుగుదొడ్లు దుర్గంధం వెదజల్లుతున్నాయి. అటువైపు వెళ్లాలన్నా ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి. గైనిక్, పీడియాట్రిక్ విభాగాల్లోనూ మరుగుదొడ్లలో నీటి కొరత వేధిస్తోంది.

మరమ్మతుల మాటే మరిచారు

ఆసుపత్రిలోని పలు వార్డుల్లో పెద్ద సంఖ్యలో ఫ్యాన్లు పనిచేయడం లేదు. గైనిక్ విభాగంలో ఏడు యూనిట్లు ఉన్నాయి. వీటిలో ఐదు యూనిట్లలో పదుల సంఖ్యలో పంకాలు పాడయ్యాయి. కుటుంబ నియంత్రణ విభాగంలో కూడా చాలా ఫ్యాన్లు తిరగడం లేదు. ఎండల తీవ్రత పెరుగుతున్నా వీటి మరమ్మతులపై అధికారులు దృష్టిపెట్టడం లేదు. దీంతో బాలింతలు, చంటి బిడ్డలు, రోగులు ఉక్కపోతతో అవస్థలు పడాల్సి వస్తోంది.

కళాశాలలో ఆటంకం

ఆళ్లగడ్డ పట్టణంలోని వైపీపీఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 290 మంది విద్యార్థులు చదువుకొంటున్నారు. ఇక్కడ పీడీ లేక దశాబ్దకాలమైంది. విశాలమైన మైదానం ఉన్నా ఆడించేందుకు అవసరమైన పీడీ లేకపోవడంతో యువత క్రీడలకు దూరమైంది. ఇక్కడున్న పీడీ పోస్టును రద్దు చేసి గోనెగండ్ల కళాశాలలో ఒక సబ్జెక్టు పోస్టుగా మార్చారు.

ఉత్సాహాన్ని.. ఉత్తేజాన్ని నింపే ఆటలకు విద్యార్థులు దూరమవుతున్నారు. ఆసక్తి ఉన్నా ఆడించేవారు లేక.. సాధన చేయలేక ఉదాసీనంగా ఉండిపోతున్నారు. ఈ పరిస్థితి ఉమ్మడి కర్నూలు జిల్లాలోని జూనియర్ కళాశాలల్లో నెలకొంది.

– న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

నాలుగు చోట్ల మాత్రమే..

- కళాశాలల్లో క్రీడలపై ఆసక్తి ఉన్న అధ్యాపకులే ముందుకు వచ్చి విద్యార్థులకు తమ వంతు సహకారం అందిస్తూ క్రీడల్లో పాల్గొనేలా చూస్తున్నారు. పాఠశాల స్థాయిలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన విద్యార్థులు కళాశాల దశకు వచ్చేసరికి ఆ స్థాయిలో రాణించలేకపోతున్నారు.
- ఉమ్మడి కర్నూలు జిల్లాలో 43 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉండగా కేవలం నాలుగు చోట్ల మాత్రమే వ్యాయామ అధ్యాపకులు ఉన్నారు.

నియామకాలు.. పదోన్నతులు లేవు

- ఏళ్లుగా వ్యాయామ అధ్యాపకుల(ఫిజికల్ డైరెక్టర్) పోస్టుల భర్తీకాక విద్యార్థులు నష్టపోతున్నారు. భారత్‌లో ఒలింపిక్స్ నిర్వహణకు దేశం సిద్ధమవుతుంటే మరోవైపు కళాశాలల్లో పీడీల కొరత వేధిస్తోంది. పాఠశాల విద్య వరకు విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇచ్చేందుకు వ్యాయామ ఉపాధ్యాయులు పర్వాలేదనే స్థాయిలో ఉన్నారు. పాఠశాల విద్య పూర్తైన తర్వాతే విద్యార్థులు క్రీడల పరంగా సమస్యలను ఎదుర్కొంటున్నారు.
- జూనియర్ కళాశాలల్లో పీడీ పోస్టుల భర్తీ ప్రక్రియ మూడు దశాబ్దాల కిందటే ఆగిపోయింది. పాఠశాలల్లోని వ్యాయామ ఉపాధ్యాయులకు (పీఈటీ) పదోన్నతులు కల్పించి వారిని పీడీలుగా కళాశాలల్లో నియమించాల్సి ఉంది.

ఎమ్మిగనూరులో మరో 2 కోర్టుల ఏర్పాటు

● న్యాయశాఖ మంత్రి ఫరూక్ వెల్లడి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే : ఎమ్మిగనూరులో మరో రెండు కోర్టుల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయని న్యాయశాఖ మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్ తెలిపారు. రాష్ట్రంలో 96 కోర్టుల ఏర్పాటుకు 'హైకోర్టు రిజిస్ట్రార్ అనుమతించారు. ఎమ్మిగనూరులో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, అదనపు సివిల్ జూనియర్ కోర్టులు ఏర్పాటుచేసే అంశం పరిశీలనలో ఉందన్నారు. ఎమ్మెల్యే జయనాగేశ్వర్‌రెడ్డి బుధవారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో అడిగిన ప్రశ్నకు మంత్రి ఈ మేరకు బదులిచ్చారు.

రంజాన్ వేళలు

పట్టణం	ఇఫ్తార్ (గురు)	సహెరీ (శుక్ర)
కర్నూలు	6:30	5:15
నంద్యాల	6:26	5:15
ఆదోని	6:27	5:14
ఆళ్లగడ్డ	6:26	5:19
బనగానపల్లి	6:28	5:12

–న్యూస్‌టుడే (కర్నూలు పాతబస్తీ)

పద్మవ్యూహం దాటడమే పరీక్ష

కేంద్రం నుంచి వస్తున్న విద్యార్థులు.. రోడ్లపై అడ్డుగా ఆటోలు

ప్రస్తుతం పదో తరగతి సీబీఎస్‌ఈ, ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్నాయి.. మరికొద్ది రోజుల్లో 'పది' పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఒక్క ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసమే నగరంలో 34 కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్షలు రాసేందుకు పలు ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ట్రాఫిక్ పద్మవ్యూహాన్ని తప్పించుకోవడమే పెద్ద పరీక్షగా మారింది. పరీక్షా కేంద్రాలు ప్రధాన రహదారుల పక్కనే ఎక్కువగా ఉన్నాయి.. కేంద్రాలకు విద్యార్థుల తీసుకొచ్చే వాహనాలు, ఇతర వాహనాలు ఒకేసారి వందల సంఖ్యలో రావడంతో భావితరం 'పరీక్ష' ఎదుర్కొంటోంది.

– ఈనాడు, కర్నూలు

జట్టు సారథి.. గెలుపు వారధి

సాధించిన పతకాలతో మధు

పశ్చిమ ప్రాంత కుర్రోడు భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి.. బృందాన్ని గెలుపు వైపు నడిపించారు.. ప్రతిభ ఉంటే పేదరికం అడ్డురాదని నిరూపించారు ఆలూరుకు చెందిన యువకుడు మధు. ఇటీవల శ్రీలంకలో జరిగిన సౌత్ ఏషియన్ సెపక్‌తక్రా పోటీల్లో భారత జట్టు తరపున అద్భుత ప్రతిభ చూపారు. గతంలో చైనాలో జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీల్లోనూ సత్తా చాటి జట్టును విజయ తీరానికి చేర్చారు.

– న్యూస్‌టుడే, ఆలూరు

➡ ఆలూరు పట్టణానికి చెందిన బసవరాజు, సరస్వతి దంపతులు చిన్నపాటి ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నిర్వహిస్తూ.. జీవనం సాగిస్తున్నారు. వీరి రెండో కుమారుడు మధు చదువుతో పాటు క్రీడల్లోనూ తన ప్రత్యేకత చాటుతున్నారు. పాఠశాల స్థాయి నుంచే సెపక్‌తక్రాలో వ్యాయామ ఉపాధ్యాయులు చెప్పిన మెలకువలు పాటిస్తూ పట్టు సాధించారు. డిగ్రీ పూర్తి చేసి తల్లిదండ్రులకు సాయంగా ఉంటూ నిత్యం సాధన చేస్తున్నారు.

➡ ఇప్పటి వరకు 20 సార్లు రాష్ట్ర, 15 సార్లు ఆంధ్ర జట్టు తరపున జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. జాతీయ స్థాయిలో 15 సార్లు జరిగిన పోటీల్లో ఆంధ్ర జట్టుకు సారథ్యం వహించారు.

➡ ఏడాది కిందట చైనా దేశంలో జరిగిన ఏషియన్ బీచ్ సెపక్‌తక్రా ఛాంపియన్‌షిప్ పోటీల్లో పలు రాష్ట్రాలకు చెందిన ఐదుగురు క్రీడాకారులతో పాటు మధు భారత జట్టు తరపున పాల్గొన్నారు. తాజాగా ఈ నెల 8, 9వ తేదీల్లో శ్రీలంకలో జరిగిన సౌత్ ఏషియన్ సెపక్‌తక్రా పోటీల్లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి విజయం వైపు నడిపించారు. పాకిస్థాన్, నేపాల్, అఫ్గానిస్థాన్ జట్లను ఓడించి సత్తా చాటారు. బంగారు పతకం, కప్పు, ప్రశంసా పత్రం అందుకున్నారు. "ప్రభుత్వం ప్రోత్సహిస్తే.. మరింత ముందుకు సాగుతానని, మరిన్ని అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని, క్రీడా కోటా కింద ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే తన లక్ష్యం" అని చెబుతున్నారు మధు.

బ్యాడిగ వెళ్తే.. బాడుగ మోతే

● ఎండు మిరప విక్రయానికి రైతుల అవస్థలు

● జిల్లాలోనే కొనుగోలు చేయాలని విన్నపాలు

ఉమ్మడి జిల్లాలో మిరప సాగు చేసిన రైతులు పంట అమ్ముకోవడానికి అష్టకష్టాలు పడుతున్నారు. స్థానికంగా మార్కెటింగ్ వసతి సరిగా లేకపోవడంతో దిగుబడులను ఇతర ప్రాంతాల్లోని మార్కెట్లకు తరలించి విక్రయించాల్సి వస్తోంది. కర్ణాటకలోని బ్యాడిగ మార్కెట్‌కు వెళ్లే దిగుబడుల్లో 70- 80 శాతం కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం, సరిహద్దు గ్రామాల నుంచే వెళ్తోంది. అక్కడి వ్యాపారులనే కర్నూలు జిల్లాకు రప్పించి.. ఇక్కడే పంట కొనుగోలు చేసేలా చూస్తే వ్యయ ప్రయాసలు తప్పడంతో పాటు సెస్ రూపంలో ప్రభుత్వానికి భారీగా ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

– న్యూస్‌టుడే, కర్నూలు మార్కెట్, మంత్రాలయం గ్రామీణ, నంద్యాల వ్యవసాయం

26వేల హెక్టార్లలో సాగు

- కర్నూలు జిల్లాలో మిరప సాధారణ సాగు 46,125 హెక్టార్లు ఉండగా.. 2022- 23లో 51,831 హెక్టార్లలో సాగైంది. 2023- 24లో 59,758 హెక్టార్ల సాగుతో గుంటూరు, పల్నాడు జిల్లాలను దాటేసి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది.
- హాలహర్వి, హొళగుంద, కౌతాళం, కోసిగి, పెద్దకడుబూరు, ఆదోని, ఆలూరు, మంత్రాలయం మండలాల్లో ఎక్కువమంది బ్యాడిగ రకాలు సాగుచేస్తున్నారు. మార్కెటింగ్ వసతి లేకపోవడం, నష్టాల కారణంగా 2024- 25లో 39,120, 2025- 26లో 19 వేల హెక్టార్లకు సాగు పడిపోయింది. నంద్యాల జిల్లాలో 5,657 హెక్టార్లలో మిరప సాగైంది.

తప్పని దూరాభారం

- ఉమ్మడి జిల్లా మిరప రైతులు దిగుబడులను గుంటూరు మార్కెట్‌కు తరలించాల్సిందే. బ్యాడిగ రకాలు సాగు చేసిన వారు కర్ణాటక రాష్ట్రంలో బ్యాడిగ మార్కెట్‌కు తీసుకెళ్లాల్సి వస్తోంది. ఒక వారంలో కేవలం ఒక్క పశ్చిమ ప్రాంతం నుంచే 500 బొలెరో వాహనాల్లో ఈ రెండు మార్కెట్లకు మిరప సరుకు తీసుకెళ్తున్నారు.
- గుంటూరు మార్కెట్‌కు 50 కిలో ఎండు మిర్చి సంచి తీసుకెళ్లేందుకు రవాణా ఖర్చు రూ.300 అవుతోంది. ఈ లెక్కన ఎకరం సాగుచేసిన రైతు 50 సంచులను అక్కడికి తీసుకెళ్లి విక్రయించాలంటే రూ. 15 వేలు ఖర్చు చేయాల్సిందే.

- ఉమ్మడి కర్నూలు జిల్లాలో కర్నూలు, ఆదోని, నంద్యాల వ్యవసాయ మార్కెట్లలో మొక్కుబడిగా ఎండుమిర్చి క్రయ విక్రయాలు జరుగుతున్నాయి. మొత్తం దిగుబడుల్లో 5- 10 శాతం మేర కర్నూలు మార్కెట్‌కు వస్తున్నాయి. ఆదోనికి అరకొరగా వస్తున్నాయి.

పశ్చిమ ప్రాంతం నుంచి కర్ణాటకలోని బ్యాడిగ మార్కెట్‌కు మిరప సంచులు తీసుకెళ్తున్న వాహనాలు ఇవి. "ఒక సంచి (35 కిలోలు) తరలించేందుకు రవాణా ఛార్జీ రూ.250 అవుతోంది. ఎకరంలో పండించిన దిగుబడిని అమ్ముకోవాలంటే రవాణా ఖర్చులకే రూ.8- 10 వేలు పోతోందని" రైతులు వాపోతున్నారు.

పట్టించుకోని పాలకవర్గాలు

- నంద్యాల మార్కెట్‌లో డిసెంబరు, జనవరి నెలల్లో 10- 15 రోజుల పాటు మాత్రమే వేలం ద్వారా మిరప కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఈ రెండు నెలల్లో వంద క్వింటాళ్లు కూడా కొనుగోలు చేయడం లేదు.
- ఈ మూడు మార్కెట్లలో మిర్చిని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయడానికి అవకాశం ఉంది.. పాలకవర్గాలు ఆ దిశగా ఆలోచన చేయాలని అన్నదాతలు విన్నవిస్తున్నారు.

ప్రాణాలు కోల్పోతున్న అన్నదాతలు

★ పశ్చిమ ప్రాంతం నుంచి బ్యాడిగ మార్కెట్‌కు 300, గుంటూరు మార్కెట్‌కు 250 కిలోమీటర్లకు పైగా దూరం ఉంది. అంతదూరం వెళ్లి వచ్చే క్రమంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికే పలువురు రైతులు ప్రాణాలను కోల్పోయారు. ఇటీవల కౌతాళం మండలం బంటకుంట గ్రామానికి చెందిన ఓ రైతు బ్యాడిగ మార్కెట్‌కు మిరప తీసుకెళ్తుండగా.. మార్గ మధ్యలో వాహనం టైర్ పగిలి మృత్యువాతపడ్డారు. మూడేళ్లలో పదిమందికి పైగా రైతులు మృతి చెందగా.. పలువురు దివ్యాంగులుగా మారారు.

వదిలేసిన వైకాపా

కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో 5 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యంతో 2016- 17లో శీతల గిడ్డంగి నిర్మాణానికి పునాది వేశారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో కేంద్రం రూ.5 కోట్లు ఇవ్వగా.. రాష్ట్రం రూ.2.50 కోట్లు మంజూరు చేసింది. కొంత వరకు నిర్మాణం చేశారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం దీని నిర్మాణాన్ని పట్టించుకోకపోవడంతో అసంపూర్తిగా మిగిలిపోయింది. ఇప్పుడు దీన్ని పూర్తి చేయాలంటే రూ.5 కోట్లు ఖర్చు అవుతాయి.. ఆ మేరకు నిధులు ఇవ్వాలంటూ మార్కెటింగ్ శాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదించారు.

48 గంటల్లోనే ఉపాధి కార్డు

కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో పలు మార్పులు చేసింది. వీబీ జీ రామ్ జీ(వికసిత్ భారత్ గ్రామీణ రోజ్‌గార్ మిషన్)గా పేరు మార్పు చేసింది. గతంలో వంద రోజులున్న పని దినాలను 125 రోజులకు పెంచింది. గతంలో జాబ్ కార్డు పొందాలంటే రోజుల తరబడి వేచి చూడాల్సి వచ్చేది. కనీసం 15 నుంచి 20 రోజులు పట్టేది. ఇప్పుడు కార్డు ఆలస్యం కాకుండా దరఖాస్తు చేసుకున్న 48 గంటల్లో ఉచితంగా అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. మరోవైపు అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈకేవైసీ అమల్లోకి తెచ్చింది. రెండు, మూడు చోట్ల పేర్లు నమోదు చేయించుకోవడం, పనులకు రాని వారి పేర్లపై మస్తర్ల వేసి నగదు తీసుకోవడం వంటి అక్రమాలకు సాంకేతిక పరిజ్ఞానంతో అడ్డుకట్ట వేసింది. కొత్త జాబ్ కార్డు కావాలనుకునే వారు నేరుగా ఉపాధి హామీ క్షేత్ర సహాయకులను లేదా గ్రామంలోని ఏపీఓలను సంప్రదిస్తే ఈకేవైసీ పూర్తి చేసి దరఖాస్తు చేస్తారు. పరిశీలించి ఆమోదిస్తే కొత్త కార్డు వస్తుంది.

– న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

కొండను తొలిచి.. దారిగా మలిచి

● మొత్తం నిర్మాణ వ్యయం రూ. 450 కోట్లు

● తొలి విడతలో మంజూరైన నిధులు రూ. 380 కోట్లు

జాతీయ రహదారి నిర్మాణ(340బి) పనులు వేగంగా జరుగుతున్నాయి. ఓర్వకల్లు మండలం సోమయాజులపల్లె నుంచి డోన్ సమీపంలోని గుత్తి జాతీయ రహదారి అడ్డరోడ్డు వరకు పనులు చేపడుతున్నారు. దారిలో మధ్యలో బేతంచెర్ల మండలం గొరుమానుకొండ వద్ద పెద్ద కొండలున్నాయి. వీటిని తొలిచి పనులు చేస్తున్నారు. 53 కి.మీ. మేర రహదారి నిర్మించాల్సి ఉండగా ప్రస్తుతం 50 కి.మీ. మేర పూర్తయ్యాయి. – న్యూస్‌టుడే, బేతంచెర్ల

ఎస్ఎల్ఎన్ టివిఎస్, కర్నూలు: 8886611412 | అపర్ణ టివిఎస్, కర్నూలు: 9100005936 | పిఆర్ బైక్ జోన్-ఆదోని: 7386221166 | శ్రీ సాయి టివిఎస్, నంద్యాల: 7989726383 | ఎస్ఎల్ఎన్ టివిఎస్, డోన్ : 8886611917 | ఎస్ఎల్ఎన్ టివిఎస్, బనగానపల్లి: 8886611415 | అపర్ణ టివిఎస్, బంగారుపేట : 9573345144 | శ్రీ సాయి టివిఎస్, ఆళ్లగడ్డ: 8247548321 | ముబారక్ మోటార్స్, నందికొట్కూరు: 9885414357 | శ్రీ స్వాతి మోటార్స్, బేతంచెర్ల : 8331904855 | లక్ష్మి మోటార్స్, వెల్దుర్తి : 9581933235 | కమలా నాయని మోటార్స్, కోడుమూరు : 9908699726 | శ్రీ శ్రీ శ్రీ మోటార్స్-ఎమ్మిగనూర్ : 8074937898 | సంతోష్ మోటార్స్, పత్తికొండ: 9848926601 | నిమ్రా మోటార్స్, కోసిగి : 6302255243 | న్యూ ముబారక్ మోటార్స్, ఆత్మకూర్: 9440331414 | వైష్ణో దేవి మోటార్స్, కోయిలకుంట్ల: 9494494776 | మొహ్మదియా ఆటోస్టోర్స్, చాగలమర్రి: 98857 20310.

(c) eenadu

నోరు తెరుచుకున్న ప్రమాదం

మండలంలోని కంబళదిన్నె గ్రామం వద్ద వంతెనపై పెద్ద రంధ్రం ఏర్పడింది. అక్కడ ఎలాంటి ప్రమాద సూచిక లేదు. రాత్రి పూట వేగంగా వచ్చే వాహనాలు ఇక్కడ ప్రమాదాలకు గురికాక తప్పదు. ఈ వంతెనపై నిత్యం ఎమ్మిగనూరు పట్టణానికి పెద్దకడబూరు, కోసిగి మండలాల నుంచి వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అధికారులు సత్వరం స్పందించి మరమ్మతులు చేపట్టాలని జనం కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పెద్దకడబూరు

శిథిల ట్యాంకుతో చిన్నారులకు చిక్కులు

హొళగుంద మండలం వందవాగిలి గ్రామంలో సుమారు మూడు వేల జనాభా ఉంది. గ్రామస్థులకు తాగునీరు అందించేందుకు 35 ఏళ్ల కిందట ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు నిర్మించారు. కష్టమాగి మంచి నీటి పథకం నుంచి నీరు సరఫరా చేపడుతున్నారు. ట్యాంకు చుట్టూ, అడుగు భాగం సిమెంట్ పెచ్చులూడిపోయి, కడ్డీలు తేలాయి. ట్యాంకు ముందే ప్రాథమిక పాఠశాల ఉంది. పిల్లలు ట్యాంకు వద్ద ఆటలాడే సమయంలో పెచ్చులూడితే.. ప్రమాదం తప్పేలా లేదని తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ట్యాంకుకు మరమ్మతులు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, హొళగుంద

సిబ్బంది నిర్వాకం.. రోగులకు ప్రాణ సంకటం

కర్నూలు సర్వజన ఆసుపత్రిలో రోగులను తరలించేందుకు ఉపయోగించాల్సిన స్ట్రెచర్లు, వీల్‌ఛైర్లను సామగ్రిని తీసుకెళ్లేందుకు వాడుతున్నారు. ఆక్సిజన్ సిలిండర్లను స్ట్రెచర్లపై, మందులు, నీటిక్యాన్లు, ఇతర సామగ్రిని చక్రాలకుర్చీలపై ఆయా వార్డులకు తరలిస్తున్నారు. దీంతో రోగులను తీసుకెళ్లేందుకు వారి సహాయకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎంతసేపు చూసినా చక్రాలకుర్చీలు దొరక్కపోవడంతో మోసుకెళ్తున్నారు. జీజీహెచ్‌లోని శుశ్రుత విభాగంలో సిబ్బంది కోసం తెప్పించిన శుద్ధజల క్యాన్లను బుధవారం ఇలా వీల్‌ఛైర్లపై తరలించారు. దీంతో రోగులను వారి బంధువులు మోసుకెళ్లాల్సి వచ్చింది. అసలే అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వారు సిబ్బంది తీరుతో మరింత బాధ అనుభవించాల్సి వస్తోందని సహాయకులు వాపోతున్నారు. – ఈనాడు, కర్నూలు

మంత్రి లోకేశ్‌తో మంత్రులు, ఎమ్మెల్యేల విందు

ఈనాడు, కర్నూలు: మంత్రి నారా లోకేశ్ నంద్యాల జిల్లా మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, ఫరూక్, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, జిల్లాకు చెందిన తెదేపా ఎమ్మెల్యేలకు, వారి కుటుంబ సభ్యులకు బుధవారం రాత్రి విందు ఇచ్చారు. కొద్దిరోజులుగా లోకేశ్ అందరు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఆత్మీయ విందు ఇస్తున్న విషయం తెలిసిందే. ఆ విందుకు హాజరైన నంద్యాల జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు ముందు లోకేశ్‌కు జ్ఞాపికలు, పుష్పగుచ్ఛాలు బహూకరించారు. శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా లోకేశ్ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబాలతో ఫొటోలు దిగారు. జిల్లాలోని ప్రతి ఎమ్మెల్యే సతీమణికి, మహిళా ఎమ్మెల్యేలకు మంగళగిరి పట్టుచీరను బహూకరించారు. కొందరు సీనియర్ నేతలు మాట్లాడుతూ ఎన్టీఆర్ కృష్ణా జిల్లా వాసి అయినప్పటికీ రాయలసీమకు ముందుగా నీరివ్వాలని పట్టుబట్టి మరీ ప్రాజెక్టులు పూర్తిచేశారని గుర్తుచేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు

స్పందించండి.. ప్రాణదాతలు కండి

◆ క్షతగాత్రుల రక్షకులకు నగదు ప్రోత్సాహకం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదంలో క్షతగాత్రులను సాధ్యమైనంత త్వరగా చికిత్స అందించాలి. ప్రమాదం జరిగిన పుటి నుంచి చికిత్స అందేవరకు 60 నిమిషాల సమయాన్ని 'గోల్డెన్ అవర్' అంటారు. ఎంత ఆలస్యమైతే అంతగా క్షతగాత్రుల ప్రాణాలు కాపాడటం కష్టమవుతుంది. ప్రమాదం జరిగిన వెంటనే చేయదంలో ఉన్న ప్రాధాన్యాన్ని ప్రభుత్వం గుర్తించింది. బాధితులను ఆసుపత్రులకు తరలించే వారిని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఐదేళ్ల క్రితం 'గుడ్ సమారిటన్' (క్షతగాత్రులకు ఇతరులు సకాలంలో సాయం చేయగలిగే వ్యక్తి) పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా ఎవరైతే క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలిస్తారో వారిని గుర్తించి రూ.25 వేల నగదు ప్రోత్సాహకం ప్రభుత్వం అందజేస్తుంది.

ఉమ్మడి జిల్లాలో జాతీయ రహదారులు: 4
రాష్ట్ర రహదారులు: 26
మొత్తం రహదారుల పొడవు: 1845 కి.మీ.

సంవత్సరం	ప్రమాదాలు	మరణాలు	క్షతగాత్రులు
2024	528	271	1357
2025	542	279	1432

గత జనవరి 22న శిరివెళ్లమెట్ట వద్ద కంటెయినర్- ప్రైవేట్ (ట్రావెల్స్) బస్సు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. డీజిల్ ట్యాంక్ పగిలి ఏ క్షణంలోనైనా మంటలు వ్యాపించే పరిస్థితి నెలకొంది. ఇలాంటి క్లిష్ట సమయంలో శిరివెళ్లకు చెందిన షేక్ మెహరాజ్, షేక్ సమీర్ అటు వెళ్తూ ప్రమాదాన్ని గుర్తించారు. తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి, బస్సు అద్దాలు పగులగొట్టి 36 మంది ప్రయాణికులు బయటకు తీసుకొచ్చారు. వీరి సాహసాన్ని, తక్షణ స్పందనను గుర్తించి కలెక్టర్ ప్రశంసాపత్రం అందించారు. పలు ప్రజా సంఘాలు వీరిని సన్మానించాయి.

కలెక్టర్, ఎస్పీ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న మెహరాజ్, సమీర్

నా స్థితి ఎవరికీ రాకూడదనే
- పాణ్యం నరసింహారెడ్డి, ఆటో డ్రైవర్, నల్లగట్ల

నేను 20 ఏళ్లుగా ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నా. 13 ఏళ్లుగా ఎంతో మంది క్షతగాత్రులను ఆసుపత్రికి చేర్చా. 2012లో ఓ ప్రమాదంలో నేను ద్విచక్రవాహనంపై వస్తుండగా లారీ ఢీకొట్టింది. కాలికి తీవ్ర గాయం కాగా గొర్రెల కాపరులు నన్ను ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి రోడ్డుపై ఎవరు ప్రమాదానికి గురైనా వెంటనే వారిని ఆసుపత్రికి తీసుకెళ్తున్నా. ఇప్పటి వరకు 18 మందికి సత్వరం చికిత్స అందించడంలో సహకరించా.

23 ఏళ్లుగా సేవ చేస్తున్నా - మనోహర్‌రెడ్డి, దాబా నిర్వాహకుడు, చాగలమర్రి.

ఆళ్లగడ్డ పట్టణంలో హైవేపై డాబా నిర్వహిస్తున్నా. 15 ఏళ్ల క్రితం నా స్నేహితుడికి జరిగిన ప్రమాదం నేను జీవితంలో మరిచిపోలేదు. కాలు తెగి పడి ఉన్నా సాయం చేసేందుకు ఎవరూ ముందుకు రాలేదు. ఇలాంటి స్థితి వేరొకరికి రాకూడదనే నేను ఎక్కడ రహదారి ప్రమాదం జరిగినా స్పందిస్తున్నా. ఇప్పటి వరకు 50 మంది క్షతగాత్రులకు తక్షణ చికిత్స అందించేందుకు సాయం చేశా.

అమ్మకు అంతులేని వేదన

◆ 50 ఏళ్లుగా కుమార్తెకు సపర్యలు చేస్తున్న తల్లి

కుమార్తె లక్ష్మీబాయికి అన్నం తినిపిస్తున్న తల్లి పద్మావతిబాయి

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ఇంట్లో ఆడపిల్లలు ఆడుతూ పాడుతూ తిరుగుతూ ఎదుగుతుంటే తల్లిదండ్రులకు ఎంతో ఆనందం కలుగుతుంది. కానీ ఆ కుటుంబంలో ఆ తల్లికి ఆ ఆనందం దక్కలేదు. పదమూడేళ్ల కిందట పెద్ద కుమార్తె మృతి చెందారు. మరికొంత కాలానికి భర్త చనిపోయారు. అచేతనంగా ఉన్న చిన్న కుమార్తెకు 50 ఏళ్లుగా సేవలు అందిస్తూనే ఉంది ఆ తల్లి. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూనే కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. కోవెలకుంట్ల పట్టణంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన నర్సింగరావు, పద్మావతిబాయి దంపతులకు ముగ్గురు సంతానం. వీరిలో మొదటి సంతానం రమణారావు, రెండో సంతానం పుల్లమ్మబాయి, మూడో సంతానం లక్ష్మీబాయి. వీరిలో ఇద్దరు ఆడపిల్లలు పుట్టుకతోనే కాళ్లు చచ్చుబడి నడవలేక, మాటలు రాక, శారీరక, మానసిక వైకల్యంతో బాధపడుతున్నారు. అయినప్పటికీ ఆ తల్లిదండ్రులు కంటికి రెప్పలా కాపాడుకుంటూ ప్రేమగా పెంచుకున్నారు.

ఆర్థిక ఇబ్బందులతో సతమతం

పెద్దకూతురు పుల్లమ్మబాయి (38) 2013లో అనారోగ్యంతో మృతి చెందారు. మరికొంత కాలానికే భర్త నర్సింగరావు 2020లో అనారోగ్యంతో మృతి చెందారు. మిగిలిన ఒక్క కుమార్తె లక్ష్మీబాయి ఆలనా పాలన తల్లి మీదే పడింది. కుమారుడు రమణారావు కూలి పనులు చేయలేక అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం లక్ష్మీబాయికి 50 ఏళ్ల వయస్సు రాగా తల్లికి 73 ఏళ్ల వయస్సులో ఉన్నారు. మోకాళ్ల నొప్పులు తోడవటంతో ఆ తల్లి బిడ్డకు సపర్యలు చేసేందుకు అవస్థలు పడుతున్నారు. లక్ష్మీబాయికి చిన్నప్పటి నుంచి పింఛను వస్తుండగా వైకాపా హయాంలో తొలగించారు. వేలిముద్రలు సరిగా పడకపోవడంతో రేషన్ బియ్యం రద్దయింది. ఆర్థిక ఇబ్బందులతో కుటుంబం గడవడం కష్టంగా ఉందని, పింఛను, రేషన్‌కార్డు అందేలా చర్యలు తీసుకోవాలని పద్మావతిబాయి అధికారులను కోరుతున్నారు.

28 నుంచి మాజీ సైనికుల సమస్యల పరిష్కార వేదిక

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: సాయుధ దళాల వెటరన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 28, మార్చి 1వ తేదీల్లో వరకు కర్నూలు నగరంలోని ఏపీఎస్పీ రెండో బెటాలియన్‌లోని టీజీవీ కల్యాణ మండపంలో మాజీ సైనికుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు సికింద్రాబాద్ ఐఏఎస్ డిఫెన్స్ పీఆర్వో శివహరినాయక్ తెలిపారు. కర్నూలు, ప్రకాశం, అనంతపురం, వైఎస్సార్ కడప జిల్లాల్లోని మాజీ సైనికులంతా పాల్గొనాలని సూచించారు. మొదటి రోజు స్టాల్స్ ఏర్పాటు, అర్జీల స్వీకరణ ఉంటాయన్నారు. రెండోరోజు సమస్యల పరిష్కారం ఉంటుందన్నారు.

మార్చి 7న యోగా పోటీలు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్చి 7వ తేదీన కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో జిల్లాస్థాయి బాలికల పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యోగా సంఘం వర్కింగ్ ప్రెసిడెంటు డా.ఎస్.ముంతాజ్‌బేగం తెలిపారు. 7- 9 ఏళ్లు, 10- 13 ఏళ్లు, 14- 18 ఏళ్ల విభాగాల్లో పోటీలు జరుగుతాయని వెల్లడించారు. వివరాలకు 7981515467 నంబరుకు సంప్రదించాలని సూచించారు.

ఉపాధ్యాయుడిపై మోసం కేసు నమోదు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలులోని ఇందిరాగాంధీనగర్‌కు చెందిన పి.మహేశ్‌పైన బీఎన్ఎస్ 318(4) చట్టం కింద కర్నూలు నాలుగో పట్టణ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. డోన్ మండలం రేకులకుంట ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న మహేశ్ కర్నూలులోని ఇల్లూరుకాలనీకి చెందిన కాశపోగు శ్రీహరికి గురుకుల పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ.6 లక్షలు తీసుకున్నారు. ఉద్యోగం ఇప్పించకపోగా డబ్బు తిరిగి ఇవ్వకపోవడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సభ్యులతో కలిసి ప్రమాణస్వీకారం చేస్తున్న టి.జి. పాండురంగాశెట్టి

నాటకీయ పరిణామాల మధ్య ప్రమాణ స్వీకారం

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రసిద్ధి గాంచిన ఉరుకుంద నరసింహ ఈరన్న స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. పాలకమండలి అధ్యక్షుడిగా టి.జి.పాండురంగా శెట్టి సభ్యులతో కలిసి బుధవారం సాయంత్రం ఆలయంలో స్వామివారిని దర్శించుకుని అక్కడే గర్భాలయంలోనే ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఆయన్ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకాన్ని తెదేపా శ్రేణులు వ్యతిరేకించాయి. ఈ నేపథ్యంలో బుధవారం ప్రమాణ స్వీకారం సందర్భంగా ఉరుకుందలో తెదేపా నాయకులు కొట్రేష్ గౌడు, కురుగోడు, సర్పంచి కుటుంబీకుడు రవి తదితరులను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. కౌతాళంలో ఉంటున్న ఉరుకుంద ఈరన్నస్వామి ట్రస్టుబోర్డు మాజీ ఛైర్మన్ చెన్నబస్సప్పను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. టి.జి.పాండురంగాశెట్టి ప్రమాణస్వీకారాన్ని అడ్డుకుంటారేమోనన్న అనుమానంతో పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు.

☛ తాము పార్టీని నమ్ముకుని కార్యక్రమాలు చేస్తుంటే పార్టీలో సభ్యత్వం లేని వ్యక్తికి పాలకమండలి అధ్యక్షుడి పదవిని కట్టబెట్టడం ఏంటని తెదేపా నాయకులు ప్రశ్నించారు. తమను హౌస్ అరెస్టు చేయడం ఏంటని నిలదీశారు.

☛ స్థానికంగా ఉన్న పరిస్థితుల దృష్ట్యా ప్రమాణస్వీకారోత్సవాన్ని నిరాడంబరంగా ఆలయ గర్భగుడిలో చేపట్టారు. ఆలయ ప్రధానార్చకుడిగా ఈరప్ప, దొడ్డయ్యగారి అయ్యప్ప, చిన్న రంగస్వామి, మేకల కృష్ణవేణి, ఉప్పర వరలక్ష్మి, చిలుకూరు పూజ, ఈడిగ పల్లవి, జి.సావిత్రి, వెంకటేష్ పాలకమండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. నలుగురు సభ్యులు హాజరు కాలేదు.

ముగిసిన గూళ్యం జాతర

గూళ్యం (హాలహర్వి), న్యూస్‌టుడే: గూళ్యం గ్రామంలో వెలసిన గాదిలింగేశ్వర స్వామి జోడు రథోత్సవం బుధవారం ముగిసింది. ముగింపు సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామికి గురువైన సిద్ధేశ్వరస్వామికి ముందుగా ప్రత్యేక పూజలు చేసి, గాదిలింగేశ్వరస్వామికి జలాభిషేకం, ఆకుపూజ, మహా మంగళహారతి వంటి విశేష పూజలు జరిపించారు. జోడు రథాలకు ఉన్న రథ చక్రాలకు ప్రత్యేక పూజలు చేపట్టారు. స్వామిని దర్శించుకొనేందుకు భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆలయ అభివృద్ధి సేవ సమితి సభ్యులు తెలిపారు. స్వామికి పూర్ణాహారతి సమర్పించి జాతర ముగించినట్లు ఈవో రాధకృష్ణ తెలిపారు.

రథాల వద్ద భక్తుల సందడి

హుండీ ఆదాయం రూ.2.68 లక్షలు

రథోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక హుండీ లెక్కింపు బుధవారం చేపట్టినట్లు ఆలయ నిర్వహణాధికారి రాధకృష్ణ తెలిపారు. జాతర ఐదు రోజుల పాటు జరిగిందని, హుండీ ద్వారా రూ.2.68 లక్షల ఆదాయం లభించినట్లు ఈవో వివరించారు. ఈ ఏడాది భక్తుల సంఖ్య తగ్గిందని వివరించారు.

ఉన్నతాధికారుల బదిలీ

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : గత వైకాపా ప్రభుత్వంలో గ్రూప్-1 పరీక్షల్లో అవకతవకలు జరిగాయంటూ అప్పట్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉప కలెక్టర్లుగా ఎంపికైన 26 మంది ఆర్డీవోలను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో పత్తికొండ ఆర్డీవో భరత్‌నాయక్, నంద్యాల జిల్లా ఆత్మకూరు ఆర్డీవో డి.నాగజ్యోతిలను బదిలీ చేశారు. సాధారణ పరిపాలన విభాగం (జీఏడీ)లో రిపోర్ట్ చేసుకోవాలని వారికి సూచించారు. వీరిద్దరినీ తక్షణమే రిలీవ్ చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. వారి స్థానాల్లో ఇన్‌ఛార్జులను నియమించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లా ఆదోని, ఆళ్లగడ్డ డీఎస్పీలు మద్రిపాటి హేమలత, కొల్కిపుడి ప్రమోద్‌ను రిలీవ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైకాపా హయాంలో నిర్వహించిన గ్రూపు-1 పరీక్ష ద్వారా ఎంపికై ఉద్యోగాలు చేస్తున్న వారిని ప్రాధాన్యత పోస్టుల నుంచి తొలగించి ఇతర స్థానాలకు వెంటనే బదిలీ చేయాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు కర్నూలు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న వీరిద్దరిని రిలీవ్ చేస్తూ.. పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో రిపోర్టు చేసుకోవాలని ఆదేశాలు అందాయి. దీంతో ఇద్దరు డీఎస్పీలు బుధవారం రిలీవ్ అయ్యారు.

తేనెటీగల పెంపకంతో స్వయం ఉపాధి

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: తేనెటీగల పెంపకంతో స్వయం ఉపాధితో పాటు పంట దిగుబడులు పెరుగుతాయని కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ రాఘవేంద్రచౌదరి తెలిపారు. బుధవారం బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో నూనె గింజల మిషన్, జాతీయ తేనెటీగల మండలి అధ్వర్యంలో శాస్త్రీయ తేనెటీగల పెంపకంపై శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. తేనెటీగల పెంపకంతో ఏడాది పొడవునా మంచి ఆదాయం ఉంటుందని తెలిపారు. ఉప ఉత్పత్తులైన రాయల్‌జెల్, పోలాన్ వంటి వాటికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందన్నారు. ఏడీఏ ఎస్.మహమ్మద్ ఖాద్రీ మాట్లాడుతూ.. తేనెటీగల పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని.. చిన్న, సన్నకారు రైతులు, గ్రామీణ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నూనెగింజల పంటల దిగుబడి పెంపులో తేనెటీగలది కీలకపాత్ర పోషిస్తాయన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త డా.శ్రీచందన, ఏఈవో నరసింహులు, ఏవో శివశంకర్, తేనెటీగల శిక్షణ నిపుణుడు రమేశ్, రైతులు, యువకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కేవీకే సమన్వయకర్త డాక్టర్ రాఘవేంద్రచౌదరి

ఉద్యోగ ప్రకటన

Sree Raghavendra Aided Elementary School
Mutyalapadu Road, Chagalamarri (V) & (M), Nandyal Dt., Pin-518558.
R.C.No.295/2025-S.A (B4)-DEO KNL. Dt: 12.2.2026

ద్వారా జిల్లా విద్యాశాఖాధికారి నంద్యాల వారు మా పాఠశాలకు క్రింద పేర్కొనబడిన ఎయిడెడ్ పోస్టులు భర్తీ చేయుటకు అనుమతి ఇచ్చియున్నారు. కావున G.O.M.S No.1 Education (P.S.2) Dt: 01.01.1994 మరియు G.O.M.S No.58, 22.06.2023 ప్రకారం అర్హులు అయిన అభ్యర్థులు తమ విద్యా అర్హత సంబంధించిన నకలతో పాటు ఉపాధి నమోదు పత్రము జతచేసి 25.03.2026 లోపు ఆఫీసు కార్యాలయమునకు పోస్టు ద్వారా కాని లేదా స్వయంగా అందచేయవలెను. పోస్టుల వివరాలు S.G.T-2 1) OC General, 2) S.C General పైన తెలిపిన పోస్టులకు గవర్నమెంట్ వారు నిర్వహించిన TET పాస్ అయి ఉండవలెను.

ఇట్లు, కరస్పాండెంట్, చాగలమర్రి, 99120 33252

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు శుభాకాంక్షలు తెలపండి



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు. ఆకాంక్షించండి వారి భావి జీవిత, సుఖమయ ఆనందాలు తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు.

పూర్తి వివరాలకు: కర్నూలు: 99899 97628, 80080 12489
నంద్యాల: 90007 66039 ఆదోని: 80087 09793.

భక్తిశ్రద్ధలతో నృసింహ దీక్ష విరమణ

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: అహోబిలం నల్లమల అటవీ ప్రాంతంలోని మాలోల నృసింహస్వామి సన్నిధిలో బుధవారం నృసింహ దీక్ష విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. అహోబిలం అటవీ ప్రాంతం గోవింద నామస్మరణతో మార్మోగింది. నృసింహస్వామి మాలధారులతో ఎగువ అహోబిలం కిక్కిరిసింది. మండలం పాటు అంటే 41 రోజుల పాటు నృసింహస్వామి దీక్ష స్వీకరించి స్వామిని ఆరాధించిన మాలధారులు ఇరుముడులతో అహోబిలం చేరుకున్నారు. అర్చకులు ఆలయ ఆవరణలో హోమగుండం ఏర్పాటు చేసి శాస్త్రోక్తంగా సుదర్శన హోమం నిర్వహించారు. మాలోల నృసింహస్వామిని ఆరాధించి మహామంగళహారతి అందించారు. హోమంలో పెద్ద ఎత్తున మాలధారులు, భక్తులు పాల్గొన్నారు. పూజలు ముగిసిన తర్వాత వేలాదిగా తరలివచ్చిన మాలధారులు దీక్షను విరమించారు.

వైఎస్సార్ కడప జిల్లా సీఐ, ఎస్సైలకు రిమాండు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : లంచం తీసుకుంటూ పట్టుపడిన వైఎస్సార్ కడప జిల్లా పులివెందుల రూరల్ సీఐ ఎన్.వెంకటరమణ, సింహాద్రిపురం ఎస్సై దాసరి అనిల్‌కుమార్‌లు బుధవారం జైలు పాలయ్యారు. ఈనెల 23న వారు రూ.3 లక్షల లంచం తీసుకుంటూ అనిశా అధికారులకు దొరికిపోయిన విషయం తెలిసిందే. సీఐ, ఎస్సైలను బుధవారం కర్నూలు నగరంలోని అనిశా కోర్టు న్యాయమూర్తి శ్రీవిద్య ఎదుట హాజరుపరచారు. న్యాయమూర్తి వారికి 14 రోజుల రిమాండ్ ఆదేశించారు. దీంతో అధికారులు కర్నూలు మండలం పంచలింగాల పరిధిలోని జిల్లా కారాగారానికి తరలించారు.

40 ఏళ్ల నాటి భూ సమస్యకు పరిష్కారం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం బొర్రపాలెం గ్రామంలో గత 40 ఏళ్లుగా నెలకొన్న భూ సమస్యను పరిష్కరించినట్లు ఉప లోకాయుక్త రజని బుధవారం తెలిపారు. టి.నర్సాపురం మండలంలో ఉన్న బొర్రపాలెం గ్రామస్థుడైన కేవీఎస్ సూర్యనారాయణమూర్తికి చెందిన 0.76 ఎకరాల భూమిని ప్రభుత్వం ఎస్‌కేవైఆర్ ప్రాజెక్టు కోసం స్వాధీనం చేసుకుందన్నారు. పూర్తిస్థాయిలో నష్ట పరిహారం అందలేదని బాధితుడు 2020లో లోకాయుక్తలో ఫిర్యాదు చేశారని వెల్లడించారు. దీనిపై విచారణ పూర్తి చేశామన్నారు. కేవీఎస్ సత్యనారాయణ మూర్తికి రూ.1,47,078 మొత్తాన్ని చెల్లించినట్లు ప్రభుత్వం తమకు నివేదిక అందజేసినట్లు వివరించారు.

ప్రశ్నపత్రాలు ఆలస్యంగా ఇచ్చి.. త్వరగా తీసుకుంటున్నారు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని అక్షరశ్రీ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్ష కేంద్రం జరుగుతున్న ఇంటర్ పరీక్షా కేంద్రం వద్ద బుధవారం పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ.. ఈ నెల 23న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లాంగ్వేజ్-1 పరీక్షల సందర్భంగా ఉదయం 9గంటలకు ప్రశ్నపత్రాలు ఇవ్వాల్సి ఉండగా.. 15 నిమిషాలు ఆలస్యంగా ఇచ్చారని, 15 నిమిషాల ముందే విద్యార్థుల నుంచి జవాబు పత్రాలు లాగేసుకున్నారని ఆరోపించారు. విషయం తెలుసుకున్న రెండో పట్టణ ఎస్సై రాంనాథ్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని విద్యార్థుల తల్లిదండ్రులకు నచ్చజెప్పారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడం సరికాదని, దీనిపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఈ విషయాన్ని 'న్యూస్‌టుడే' కర్నూలు ఆర్ఐవో లాలెప్ప దృష్టికి తీసుకెళ్లగా.. తమకు ఫిర్యాదులు అందిన వెంటనే ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులను పరీక్ష కేంద్రానికి పంపామన్నారు. పరీక్ష కేంద్రంలోని సీసీ కెమెరాలు పరిశీలించగా.. 9.04 గంటలకు విద్యార్థులకు ప్రశ్నపత్రాలు ఇచ్చి.. 12.04గంటలకు జవాబు పత్రాలు తీసుకున్నట్లు నమోదైందన్నారు. విద్యార్థులకు ఎక్కడా సమయానికి సంబంధించిన ఇబ్బందులు కలగలేదన్నారు.

మహిళల ఫిర్యాదులపై తక్షణం స్పందించండి

మాట్లాడుతున్న ఎస్పీ విక్రాంత్‌పాటిల్

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : మహిళల ఫిర్యాదులపై తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని ఎస్పీ విక్రాంత్‌పాటిల్ పోలీసు అధికారులను ఆదేశించారు. నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఆయన జిల్లాస్థాయి నేర సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. డీజీపీ చేపట్టిన వజ్ర ప్రహార్ కార్యక్రమాన్ని విధిగా అమలు చేయాలన్నారు. ఆకస్మిక తనిఖీలు చేపట్టడంతో పాటు రౌడీషీటర్లు, నేర చరిత్ర ఉన్నవారిపై నిఘా ఉంచాలన్నారు. పాత నేరస్థులపై ముందస్తుగా బైండోవర్ కేసులు, పీడీ యాక్ట్, జిల్లా బహిష్కరణ చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి అక్రమ రవాణాపై నిఘా పెంచాలని చెప్పారు. పోక్సో కేసుల్లో దర్యాప్తు త్వరగా పూర్తిచేసి గడువులోగా కోర్టులో అభియోగపత్రం దాఖలు చేయాలన్నారు. జిల్లా అదనపు ఎస్పీ హుస్సేన్‌పీరా మాట్లాడుతూ.. గస్తీ పోలీసులు రేడియం జాకెట్స్, ఎల్ఇడీ బ్యాటన్స్ ధరించాలన్నారు. గత నెలలో విధుల్లో ప్రతిభ చూపిన పోలీసు అధికారులు, పరిపాలనా విభాగం ఉద్యోగులకు ఎస్పీ ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.

అధికారులపై క్రమశిక్షణ చర్యలు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : తూర్పు గోదావరి జిల్లా రామచంద్రాపురం మున్సిపాలిటీ అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసినట్లు ఉప లోకాయుక్త రజని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్తి పన్ను వసూళ్లు, ఇంజినీరింగ్ పనుల అమలుకు సంబంధించి ప్రభుత్వ నిధులు దుర్వినియోగమైనట్లు 2024లో ఫిర్యాదు వచ్చిందన్నారు. దీనిపై సమగ్ర విచారణ అనంతరం బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకున్నట్లు ప్రభుత్వం లోకాయుక్తకు నివేదిక ఇచ్చిందని ఉప లోకాయుక్త చెప్పారు.

పది నెలల బాలుడికి అరుదైన చికిత్స

సోమాజిగూడ, న్యూస్‌టుడే: యశోద ఆస్పత్రిలో పది నెలల బాలుడికి అరుదైన చికిత్స చేసినట్లు సీనియర్ అంకాలజిస్ట్, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ నిపుణుడు డా.అశోక్ కుమార్ పిళ్లై తెలిపారు. బుధవారం హైదరాబాద్ సోమాజిగూడలోని యశోద ఆస్పత్రిలో డా.అశోక్ కుమార్ పిళ్లై మాట్లాడుతూ మంత్రాలయం సమీపంలోని నందవరం గ్రామానికి చెందిన ఖాజా, రేష్మ దంపతుల పది నెలల కొడుకు పుట్టుకతో 'అమెగాకార్యోసైటిక్ థ్రోంబోసైటోపెనియా' అనే అరుదైన రక్త క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. పరీక్షలు నిర్వహించాక పది లక్షల మందిలో ఒకరికి వచ్చే ఎముక మజ్జ వైఫల్యం(ప్లేట్‌లెట్స్ తక్కువగా ఉండటం)గా గుర్తించామన్నారు. స్టెమ్‌సెల్ మార్పిడే ఏకైక పరిష్కారమని, తండ్రి పితృ మూలకణాలను ఉపయోగించి జనవరి 8న హాప్లోయిడెంటికల్ స్టెమ్‌సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేశామని తెలిపారు. బాలుడు రెండు వారాల్లో కోలుకున్నాడన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted Network Leaders for New Network plan in EV-Bike rentals for details what'sapp: 90001 86267.

బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్‌డి పార్ట్మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెని 73821 14647.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

వ్యవసాయ అధికారులు బాహాబాహీ

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని ఆత్మ కార్యాలయంలో వ్యవసాయ అధికారులు బాహాబాహీకి దిగిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ఆదోని ఉప డివిజన్ స్థాయి సమావేశం ఏడీఏ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ-పంట నమోదు, కార్యాచరణ ప్రణాళిక తదితర వాటిపై సమావేశంలో చర్చించారు. ఏడీఏ, ఓ ఏవోకు మాటా మాటా పెరిగి ఇద్దరి మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం చోటు చేసుకుంది. కార్యాలయ ఆవరణలో ఉన్న జనం అధికారుల తీరుపై విస్తుపోయారు.

ఆలయ అభివృద్ధిలో భాగస్వామి కావాలి

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: నూతన పాలక మండలిలో సభ్యురాలిగా ఎంపికైన వరలక్ష్మి ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయ అభివృద్ధిలో తన వంతు సహకారం అందించాలని తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు కె.సాంబశివారెడ్డి అన్నారు. పత్తికొండ పట్టణానికి చెందిన ఉప్పర వరలక్ష్మిని పత్తికొండ తెదేపా కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. నాయకులు ప్రమోద్‌కుమార్‌రెడ్డి, సురేంద్ర, వెంకటేశ్వర్లు, నరసింహమూర్తి పాల్గొన్నారు.

మంగమాంబ దేవి రథోత్సవం నేడు

ఆలూరు, న్యూస్‌టుడే: కరడిగుడ్డం అవధూత మంగమాంబ దేవి రథోత్సవం గురువారం నిర్వహించనున్నారు. నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఆలయాన్ని వివిధ రంగులతో ముస్తాబు చేశారు. ఉదయం ఆలయంలో విశేష పూజలు, సాయంత్రం రథోత్సవం నిర్వహించనున్నారు. భక్తులకు అన్నదానం చేస్తామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆదోని: 77996 66004 ఆలూరు: 80085 62277 పత్తికొండ: 80085 73822

హొళగుంద, న్యూస్‌టుడే: ?: హొళగుంద శ్రీరామ్ నగర్ క్యాంపు, నాగప్ప కట్టకు వెళ్లే మార్గంలో నీటి సరఫరా పైపు లీకేజీ ఏర్పడి, నీరు వృథా అవుతోంది. సమస్య పరిష్కరించండి. - **ప్రసాద్, హొళగుంద** ✔: పరిశీలించి, సమస్య పరిష్కరిస్తాం. - **రంగమ్మ, సర్పంచి, హొళగుంద**

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణంలో మరాఠీవీధి నుంచి పోర్టెస్టైన్ ప్రాంతం వరకు వెళ్లే దారిలో ఇష్టారీతిగా వేగ నియంత్రికలు వేశారు. ప్రమాదాలు జరుగుతున్నాయి. - **ఫణి, ఆదోని** ✔: సమస్య పరిశీలించి, పరిష్కరిస్తాం. - **నయీమ్ అహ్మద్, కమిషనర్, ఆదోని పురపాలక సంఘం**

చిప్పగిరి, న్యూస్‌టుడే: ?: బంటనహాల్‌లో శ్మశానవాటిక వెళ్లే మార్గంలోని కుంటను శుభ్రం చేయాలి. - **రాఘవేంద్ర, బంటనహాల్** ✔: కుంటను పరిశీలించి మరమ్మతు చేయిస్తాం. - **కె.సుశీలమ్మ, సర్పంచి, బంటనహాల్**

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ?: కుప్పగల్ తాగునీటి పథకం కింద పనిచేస్తున్న కార్మికులకు ఆరు నెలలుగా వేతనాలు అందడం లేదు. ఇబ్బందులు పడుతున్నాం. - **రంగస్వామి, బంగారయ్య, నాగరాజు, కార్మికులు** ✔: వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటాం. - **మధుకృష్ణ ఆచారి, ఏఈ, ఆదోని గ్రామీణ నీటి సరఫరా విభాగం**

సంగాల (కృష్ణగిరి), న్యూస్‌టుడే: ?: ఎరుకలచెరువు వెళ్లే రహదారిలో కాల్వలు సక్రమంగా లేక మురుగు మొత్తం నిలుస్తోంది. కాల్వలు నిర్మించాలి. - **శంకర్, సంగాల** ✔: అధికారుల దృష్టికి తీసుకెళ్లి, కాల్వలు నిర్మించేలా చర్యలు తీసుకుంటాం. - **మహాదేవమ్మ, సర్పంచి, సంగాల**

అంగన్‌వాడీ కార్యకర్తల ఎంపికకు మౌఖిక పరీక్ష

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండ నియోజకవర్గంలోని పత్తికొండ, ఆలూరు, ఆస్పరి వెల్దుర్తి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఆయా గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల నియామకానికి పత్తికొండ ఆర్డీవో కార్యాలయంలో బుధవారం మౌఖిక పరీక్షలు నిర్వహించారు. ఆర్డీవో భరత్ నాయక్ నేతృత్వంలో చేపట్టారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ విజయ, ఉప వైద్యాధికారి రఘురామి రెడ్డి, ఆయా ప్రాజెక్టుల అధికారులు లలిత, నరసమ్మ, మద్దమ్మ, లుక్ తదితరులు పాల్గొన్నారు.

గత నాయకుల్లా కార్యకర్తలను మరవను

హొళగుంద, న్యూస్‌టుడే: గత నాయకుల్లా కార్యకర్తలను మర్చిపోనని, అన్ని వేళలా అండగా ఉంటానని ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అన్నారు. హొళగుంద మండల కన్వీనర్ షఫీయుల్లా ఆధ్వర్యంలో బుధవారం జరిగిన విస్తృత స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్సై గిరి, నాయకులు శేషప్ప, శ్రీనివాస రెడ్డి, రవి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

తిరగని పంకాలు.. నీరు రాని కుళాయిలు

◆ ప్రభుత్వ ఆస్పత్రుల్లో దుస్థితి ◆ వేసవి గట్టెక్కేదెలా..?

పరిశీలన

ఆదోని వైద్యం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో తిరగని పంకాలు, తాగునీరు రాని కుళాయిలతో రోగులు, సహాయకులు సతమతమవుతున్నారు. ఎండల తీవ్రత పెరుగుతోంది. ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. ఆస్పత్రిలో నీరు అందుబాటులో లేక కొనుగోలు చేస్తుండటంతో అదనపు ఆర్థిక భారం తప్పడం లేదు. అభివృద్ధి నిధులున్నా.. కనీస వసతులు కల్పించలేని పరిస్థితి నెలకొంది. ఆదోని, ఆలూరు, పత్తికొండ నియోజకవర్గంలోని పలు ఆసుపత్రులను 'న్యూస్‌టుడే' పరిశీలించింది.

ఆసుపత్రి: ప్రభుత్వ మాతా, శిశు ఆస్పత్రి, ఆదోని

పడకలు: 50

రోజు వారీ: ఓపీ 200, ఐపీ 10-15 మంది

సమస్యలు: ఆస్పత్రిలో పలు వార్డుల్లో పంకాలు తిరగడం లేదు. పీవోడబ్ల్యూ-1 వార్డులో 30 పడకలున్న చోట 14 పంకాలున్నాయి. జీడబ్ల్యూ వార్డులో 12 పడకలకు గాను ఆరు వార్డుల్లో 12 పడకలకు గాను ఏడు పంకాలు ఉన్నాయి. ప్రతి చోట రెండు చొప్పున పనిచేయడం లేదు. బాలింతలకు సరైన గాలి అందక ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఆస్పత్రిలో తాగునీరు సైతం లేక ఆరుబయట లీటరు నీరు రూ.20 వెచ్చించి కొనుగోలు చేస్తున్నారు.

ఐదు మండలాలకు ఒక్కటే

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆస్పత్రికి వచ్చే రోగులకు తాగు నీరు అందించేందుకు శుద్ధజల యంత్రం ఏర్పాటు చేశారు. ఇటీవల మోటారు చెడిపోవడంతో తాగునీటి సమస్య తలెత్తింది. ఆస్పత్రిలో విద్యుత్తు సమస్య అధిగమించేందుకు కొత్తగా జనరేటరు ఏర్పాటు చేశారు. రెండు రోజుల్లో మోటారుకు మరమ్మతు చేయించి, సమస్య పరిష్కరిస్తామని ఆస్పత్రి వైద్యుడు డాక్టర్ వాహిద్ తెలిపారు.

ఆస్పత్రి: కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం, ఆలూరు

రోజు వారీ ఓపీ: 200 మంది

దాహం తీరే దారేది

వెల్దుర్తి, న్యూస్‌టుడే: ఓపీ తీసుకునేందుకు వెళ్లే రోగులు గంటల తరబడి లైన్లో నిలబడాల్సిన పరిస్థితి. సీహెచ్‌సీలో శుద్ధజల కేంద్రం లేదు. కొనుగోలు చేయక తప్పడం లేదు. సీసీ కెమెరాలు లేకపోవడంతో ఆసుపత్రిలో భద్రత కొరవడింది. ఆవరణలో మట్టి దారితో అంబులెన్సులు, ఇతర వాహనాల రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నాయి.

ఆస్పత్రి: సామాజిక ఆరోగ్య కేంద్రం, వెల్దుర్తి

రోజు వారీ ఓపీ: 200 మంది

బ్రహ్మోత్సవాలు విజయవంతం చేద్దాం

పెరవలి (మద్దికెర), న్యూస్‌టుడే: పెరవలి రంగనాథ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తహసీల్దారు భరత్ నాయక్, ఎంపీడీవో కొండయ్య, ఆలయ కార్యనిర్వహణాధికారి వీరయ్య, పాలకమండలి అధ్యక్షుడు పారా రవి తదితరులు పేర్కొన్నారు. ఆలయ ఆవరణలో పాలకమండలి సభ్యులు, ప్రజలతో బుధవారం వారు సమావేశం నిర్వహించారు. మార్చి 1 నుంచి 10 వరకు జరిగే ఉత్సవాలకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దారు, ఎంపీడీవో తదితరులు

కాల్వ నిర్మాణం.. స్తంభం ఆటంకం

ఆదోని పట్టణ శివారులోని 35వ వార్డులోని అమరావతినగర్‌లో మురుగు కాల్వ నిర్మాణానికి విద్యుత్తు స్తంభం అడ్డంకిగా మారింది. ఈ ప్రాంతంలో చాలా ఏళ్ల తర్వాత రూ.8 లక్షలతో సీసీ మురుగు కాల్వల నిర్మాణ పనులు చేపట్టారు. విద్యుత్తు స్తంభం అడ్డుగా ఉండటంతో పనులకు ఆటంకం ఏర్పడింది. తొలగించి, నిర్మాణాన్నికి సహకరించాలని వార్డు కౌన్సిలర్ లలితా మధుసూదన్‌శర్మ విద్యుత్తు శాఖాధికారులను కోరారు.

– న్యూస్‌టుడే, అమరావతినగర్(ఆదోని పురపాలకం)

కష్టాల తిరుగు ప్రయాణం

హాలహర్వి మండలం గూళ్యం గ్రామంలో వెలసిన గాదిలింగేశ్వరస్వామి జాతర ముగియడంతో గ్రామానికి వచ్చిన బంధువులు, భక్తులకు బుధవారం తిరుగు ప్రయాణంలో ఇబ్బందులు తప్పలేదు. గ్రామానికి ఒకే ఒక్క బస్సు రావడంతో నిండుగా కిక్కిరిసింది. మిగిలిన వారు ఆటోల్లో స్వగ్రామాలకు వెళ్లేందుకు తీవ్ర అవస్థలు పడ్డారు. అదనపు బస్సు లేకపోవడంతో ఆటోల్లో ప్రమాదకరంగా ప్రయాణాలు చేయాల్సిన పరిస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. – న్యూస్‌టుడే, హాలహర్వి

బలదురులో సర్కారు స్థలం కబ్జా

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: బలదూరు గ్రామంలో ప్రభుత్వ స్థలాన్ని కొందరు వైకాపా నాయకులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. స్థలం విలువ పెరగడంతో నాయకుల దృష్టి పడింది. గ్రామ కంఠం 40సెంట్ల స్థలాన్ని పొక్లెయిన్‌తో చదును చేసి, బండలు పాతడానికి సిద్ధం అయ్యారు. నకిలీ పట్టాలు తయారు చేయించుకొని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. తహసీల్దారు, అధికారులకు గ్రామస్థులు ఫిర్యాదు చేయడంతో స్థల ఆక్రమణ సంగతి వెలుగులోకి వచ్చింది. పంచాయతీ అవసరాలు, గ్రంథాలయం ఏర్పాటుకు ఆ స్థలం ఉపయోగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పౌర పాత్రికేయం

మేజర్ పంచాయతీ అయిన ఆస్పరిలో తాగునీటి పైపులైన్ మురుగు కాల్వలోనే ఏర్పాటు చేశారు. కొన్నేళ్ల కిందట ఏర్పాటు చేసిన కావడంతో రంధ్రాలు ఏర్పడి లీకేజీ అవుతున్నాయి. దీంతో తాగునీరు కలుషితమవుతోంది. ఈ విషయాన్ని పలుమార్లు అధికారులకు విన్నవించాం. గొట్టాలు కలుషితమైన నీటిలో ఉండటం వల్ల కుళాయిల్లో కలుషిత నీరు వస్తోంది. రంధ్రాలు ఏర్పడిన గొట్టాలు తొలగించి, కొత్తవాటిని ఏర్పాటు చేయాలి. - **రవిఆచారి, ఆస్పరి**

– న్యూస్‌టుడే: ఆస్పరి

చిత్రాలు పంపాల్సిన చరవాణి: 80085 73811

డీఐజీని కలసిన తెదేపా నాయకులు

ఆలూరు, న్యూస్‌టుడే: కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్‌ను ఆలూరులో తెదేపా నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆలూరు రోడ్డు భవనాల అతిథి గృహంలో కొద్ది సేపు సేద తీరారు. తెదేపా రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బిల్లేకల్లు వెంకటేష్ తదితరులు ఆయనకు స్వాగతం పలికి సత్కరించారు.

దేవర ఉత్సవం.. బోనాల సంబరం

పెద్దహుల్తి (పత్తికొండ గ్రామీణం), న్యూస్‌టుడే: పెద్దహుల్తి గ్రామంలో వెలసిన గ్రామ దేవతలు సుంకులమ్మదేవి, మారెమ్మదేవి దేవర ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి నుంచే అమ్మవార్లకు నేవైద్యాలు సమర్పించేందుకు బోనాలతో తరలివెళ్లారు. గ్రామంలో ఉత్సవ సందడి నెలకొంది. దేవర ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పత్తికొండ పోలీసులు బందోబస్త్ ఏర్పాటు చేశారు.

అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు వెళ్తున్న భక్తులు

ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలి

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుతున్న వైద్య సేవలపై ప్రజలు ఎంతో నమ్మకంతో ఇక్కడికి వస్తారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మెరుగైన సేవలందించేందుకు వైద్యులు, ఇతర సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జప్రుల్లా అన్నారు. పత్తికొండ ప్రభుత్వ ఆస్పత్రిని బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల రూ.5.70 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై ఆరా తీశారు. ఆయన వెంట ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారిణి కల్పన, ఇతర వైద్యులు హారిక, ఇతర సిబ్బంది ఉన్నారు.

సేవలపై ఆరా తీస్తున్న జిల్లా వైద్యాధికారి జప్రుల్లా

శనగ కొనుగోలు కేంద్రం పరిశీలన

ఆలూరు, న్యూస్‌టుడే: ఆలూరులోని రైతు సేవా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన శనగ కొనుగోలు కేంద్రాన్ని జేసీ నూరుల్ కమర్ బుధవారం పరిశీలించారు. అర్హులైన ప్రతి రైతు నుంచి శనగలు కొనుగోలు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. నాణ్యత పరిశీలించి తీసుకోవాలని చెప్పారు. మార్క్‌ఫెడ్ మరియూ నాఫెడ్ ఆధ్వర్యంలో చేపడుతున్న శనగ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పత్తికొండ డివిజన్ ఆర్డీవో భరత్ నాయక్, తహసీల్దారు శోభా సువర్ణమ్మ, ఏడీఏ చెంగల్ రాయుడు, ఏవో వెంకటేశ్వర్లు, కేడీసీఎంఎస్ గోదాం మేనేజరు కరుణాకర్, రైతులు పాల్గొన్నారు.

శనగ నాణ్యత పరిశీలిస్తున్న జేసీ నూరుల్ ఖమర్

రైతులకు న్యాయం చేస్తాం

చిప్పగిరి, న్యూస్‌టుడే: రైల్వే శాఖ గుంతకల్లు రైల్వే జంక్షన్ పరిధిలో చేపట్టే కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి భూములిస్తున్న రైతులకు మంచి ధర చెల్లిస్తామని జేసీ నూరుల్ ఖమర్ అన్నారు. తహసీల్దారు కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో బుధవారం చర్చించారు. చిప్పగిరి మండలంలోని మల్లప్పగేట్ వరకు రూ.350 కోట్ల వ్యయంతో 11.50 కి.మీ. రైల్వే లైన్ నిర్మిస్తున్నారు. మండలంలోని చిప్పగిరి, దౌల్తాపురం, నంచెర్ల గ్రామాల పరిధిలో 48 ఎకరాల భూములను రైతులు కోల్పోతున్నారు. కార్యక్రమంలో ఆర్డీవో భరత్ నాయక్, తహసీల్దారు ఇజాజ్ అహమ్మద్, సిబ్బంది పాల్గొన్నారు.

తూముల ఏర్పాటుతో రైతులకు మేలు

కేఈ శ్యాంబాబు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: హంద్రీనీవా పరిధిలోని ప్రధాన కాల్వకు నియోజకవర్గ పరిధిలోని పలు చోట్ల తూముల ఏర్పాటుకు సహకరించాలని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు కోరారు. ఆయన బుధవారం శాసన సభ సమావేశాల్లో మాట్లాడుతూ.. 'హంద్రీనీవా కాల్వకు తూములు ఏర్పాటు చేయటం వల్ల అదనంగా 18వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. ఇప్పటికే హంద్రీనీవా ప్రధాన కాల్వ నుంచి నియోజకవర్గంలోని పలు చెరువులు నింపి రైతులు ఖరీఫ్, రబీ సీజన్లో నీరు వినియోగించుకుంటున్నారు. ఎక్కువ ఖర్చు లేకుండా ఈ తూములు ఏర్పాటు చేసేలా సంబంధిత అధికారులు ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపారు. ఎనిమిది చోట్ల తూములు ఏర్పాటు చేస్తే.. ప్రస్తుతం ప్రయోజనమున్న గ్రామాల రైతులకే కాకుండా ఇతర గ్రామాల వారికీ ప్రయోజనకరంగా ఉంటుంది' అని అన్నారు.

భూములను ఆలయాల అభివృద్ధికి వినియోగించాలి

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ఆలయాల భూములను వాటి నిర్వహణకే వినియోగించేలా కూటమి ప్రభుత్వం చొరవ చూపాలని ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. ఆయన బుధవారం అసెంబ్లీలో మాట్లాడారు. 'గత వైకాపా ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆలయాల నిర్వహణను భ్రష్టు పట్టించడంతో పాటు పాలక మండళ్లలో అన్యమత స్థులకు చోటు కల్పించి ధార్మికతను దెబ్బతీశారు. సామాజిక వేదికగా అన్న ప్రసాదాల దగ్గర నుంచి గోశాలల వరకు అన్నింటా దుష్ప్రచారం చేశారు. ఈ తీరును తాను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆలయ భూములను ఇతరుల చేతుల్లోకి పోకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే' అన్నారు.

పార్థసారథి

బోయబొంతిరాళ్లలో విగ్రహ ప్రతిష్ఠ

బోయబొంతిరాళ్ల (కృష్ణగిరి), న్యూస్‌టుడే: బోయబొంతిరాళ్ల గ్రామంలో సుంకులా పరమేశ్వరిదేవి నూతన దేవాలయ ప్రారంభం, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు బుధవారం ప్రారంభమైనట్లు గ్రామ సర్పంచి రవిమోహన్, గ్రామ ప్రజలు తెలిపారు. గురువారం ప్రత్యేక పూజలు, శుక్రవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ ఉంటుందన్నారు. గురువారం ఎద్దుల బండ లాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. పొట్టేళ్ల పందెం కూడా ఉంటుందన్నారు.

వసంతోత్సవంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు

పులికొండ(పత్తికొండ గ్రామీణం), న్యూస్‌టుడే: పులికొండలో వెలసిన రంగనాథస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా వివిధ పూజల అనంతరం గ్రామంలో స్వామి వారిని ఊరేగించి భక్తులు పరస్పరం రంగులు చల్లుకున్నారు. నాలుగు రోజుల పాటు ఎంతో వైభవంగా నిర్వహించిన స్వామి వారి బ్రహ్మోత్సవాలు వసంతోత్సవంతో ప్రశాంతంగా ముగిశాయని ఆలయ ఈవో వీరయ్య తెలిపారు.

రిలే నిరాహారదీక్షా శిబిరానికి విరామం

☛ ఆదోని జిల్లా సాధనకు ఆందోళనలు కొనసాగిస్తాం: ఐకాస

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధన కోసం ఆదోని పట్టణంలో చేపడుతున్న రిలే నిరాహారదీక్షా శిబిరానికి విరామం ఇస్తున్నట్లు ఐకాస నాయకులు రఘురామయ్య, కృష్ణమూర్తిగౌడు, దస్తగిరినాయుడు, అశోకానందరెడ్డి, లలిత, దస్తగిరినాయుడు, కోదండ, టి.వీరేశ్, నూర్‌అహ్మద్, ప్రకాశ్‌జైన్, దేవిశెట్టి ప్రకాశ్, వెంకటేశు అన్నారు. పట్టణంలో చేపట్టిన రిలే దీక్షలకు బుధవారం ముగింపు పలికారు. వారు మాట్లాడుతూ.. జిల్లా సాధనకు మంత్రివర్గ ఉప సంఘంలోని మంత్రులు నిమ్మల రామానాయుడు, సత్యకుమార్, సత్యప్రసాద్‌ను కలిసి విన్నవించామన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని మంత్రులు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. 102 రోజులు పాటు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు, ఉద్యమాలకు మద్దతు తెలిపిన సీపీఐ, భాజపా, వైకాపా, జనసేన, తెదేపా నాయకులకు, ప్రజా, విద్యార్థి, కుల సంఘాలు, కళాశాల, పాఠశాలల యాజమాన్యం, విద్యార్థులకు, మహిళలు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతానికి రిలే నిరాహారదీక్షలకు విరామం ప్రకటిస్తున్నామని.. ఐకాస ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. ఏప్రిల్ 6వ తేదీన ఆదోనిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి సోమవారం నియోజకవర్గాల్లోని సబ్ కలెక్టర్, తహసీల్దారు కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేస్తామన్నారు.

ఆదోనిలో రిలే నిరాహారదీక్షలు చేస్తున్న ఐకాస నాయకులు

సీఐపై చర్యలు తీసుకునే వరకు పోరాటం

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: కర్నూలులో న్యాయవాది పవన్‌కుమార్‌పై దాడి చేసిన సీఐ విక్రమసింహాపై చర్యలు తీసుకోవాలని పత్తికొండ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మధుబాబు డిమాండ్ చేశారు. సీఐ చర్యలను నిరసిస్తూ.. పత్తికొండలో న్యాయవాదులు బుధవారం కోర్టు విధులను బహిష్కరించి, నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు కారప్ప, సత్యనారాయణ, లక్ష్మన్న, మల్లికార్జున, నాగభూషణ్ రెడ్డి, రంగస్వామి, నరసింహయ్య ఆచారి, బాలబాషా, ప్రసాద్, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

పల్లెల్లో జనసేన జెండా ఎగరాలి

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: పల్లెల్లో సైతం జనసేన పార్టీ బలోపేతం చేయడంతో పాటు జెండా ఎగరేయాలని ఆ పార్టీ ఆదోని నియోజకవర్గ బాధ్యుడు మల్లప్ప అన్నారు. ఆదోని నియోజకవర్గంలో గురువారం నుంచి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సభ్యత్వ నమోదు ప్రక్రియ నిర్వహణకు 88 మంది పార్టీ సాధకులను నియమించామన్నారు. ఆదోని నియోజకవర్గంలో కూటమిలోని తెదేపా, భాజపా, జనసేన పార్టీలు కలిసికట్టుగా పని చేసేలా చూస్తామన్నారు. సమావేశంలో జనసేన నాయకులు రేణువర్మ, తాహెర్‌వలి, రాజశేఖర్, పులికొండ తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి, న్యూస్‌టుడే: ప్రతి గ్రామంలో జనసేన సభ్యత్వ నమోదు చేపట్టాలని జిల్లా జనసేన పార్టీ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ సభ్యుడు బాబ్జి అన్నారు. స్థానిక జనసేన కార్యాలయంలో బుధవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు సుధీర్, జాకీర్, బాషా, షఫి, అసర్, కళ్యాణ్, బాబు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండ, న్యూస్‌టుడే: జనసేన పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేద్దామని ఆలూరు ఇన్‌ఛార్జి తెర్నేకల్ వెంకప్ప తెలిపారు. సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.

☛ మండల కేంద్రంలో సంత మార్కెట్‌లో ఓ గుడిసెలో ఒంటరిగా జీవిస్తున్న దివ్యాంగురాలు లక్ష్మి(55) అనారోగ్యంతో మృతిచెందారు. జనసేన నాయకులు ఉచ్చీరప్ప, సరోజ, రామంజనేయులు రూ.5 వేలు అంత్యక్రియల నిమిత్తం అందించారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆలూరు ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం వచ్చిన ఓ సాధువు ఆస్పత్రిలో చెట్టు కింద పడుకొని, అక్కడే మృతిచెందిన ఘటన బుధవారం జరిగింది. వైద్యులు తెలిపిన వివరాల మేరకు.. హాలహర్వి మండలం గూళ్యం గ్రామం నుంచి ముగ్గురు సాధువులు ఉదయం చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వెళ్లారు. మందులు తీసుకున్న తరువాత ముగ్గురూ చెట్టుకింద కూర్చొని మాట్లాడుకుంటున్నారు. తరువాత కొద్ది సేపటికి సాధువు మృతి చెందగా వారు వెళ్లిపోయారని చెప్పారు. ఆస్పత్రి వైద్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చే వరకు మృతదేహం అక్కడే చెట్టు కింద అలాగే ఉంది. పోలీసులు వచ్చిన తరువాత పంచాయతీ వారి సాయంతో మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

పశ్చిమాన ప్రగతి దారులు

◆ రూపురేఖలు మారుతున్న వీధులు

◆ వాహనాల రాకపోకలు సుగమం

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోని డివిజన్ పరిధిలోని పశ్చిమ ప్రాంతంలో రహదారుల పనులు ఊపందుకున్నాయి. దారంతా గోతులతో వాహనదారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడేవారు. ఆ సమస్యలు తొలగనున్నాయి.

ఆదోని-హొళగుంద రహదారి నిర్మాణ పనులు

ఎక్కడెక్కడ ఎలా..?

● ఆదోని-హొళగుంద రహదారి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. కూటమి ప్రభుత్వం రావడంతో ఇక్కడి రహదారి పనులు పట్టాలెక్కించింది. రెండు ప్యాకేజీల్లో మొత్తం రూ.13.7 కోట్లతో పనులు చేపట్టనున్నారు. మండలంలోని ఢణాపురం ప్రాంతంలోని 167 జాతీయ రహదారి నుంచి హెబ్బటం గ్రామం వరకు 12 కి.మీ. రూ.7 కోట్లు, ఆపై హెబ్బటం నుంచి హొళగుంద వరకు 13 కి.మీ. రూ.6.7 కోట్లు మంజూరయ్యాయి. ఇప్పటికే ఢణాపురం-హెబ్బటం రహదారి పనులు ప్రారంభమయ్యాయి. ఇక్కడి దారిని బాగు చేయాలని అనేక సార్లు ప్రైవేటు వాహన డ్రైవర్లు ఆందోళనలు చేశారు. ఆర్టీసీ బస్సులు టైర్లు పాడవడంతో పాటు లారీలు, బస్సుల సామగ్రి విరిగిన ఘటనలూ లేకపోలేదు. ప్రమాదాల బారిన పడి క్షతగాత్రులుగా మారారు. గత వైకాపా ప్రభుత్వంలో ఇక్కడి దారిని బాగు చేసేందుకు రూ. 110 కోట్ల ప్రతిపాదనలతో ముందుకొస్తే.. రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లించకపోవడంతో పనులు పట్టాలెక్కలేదు.

● డివిజన్ పరిధిలో పెండేకల్లు, దొడ్డనగేరి, జాలిమంచి, హనవాల్, పట్టణం నుంచి శివారులోని శిరుగుప్ప రహదారి వరకు మోకాలి లోతు గుంతల్లో వాహనదారులు నిత్యం ఫీట్లు చేస్తూ.. ప్రయాణం చేయాల్సి వచ్చేది. దీంతో పై ప్రాంతాల్లో రూ.15 లక్షలతో ప్యాచ్ పనులు పనులు చేపట్టి, గుంతలు పూడ్చారు. ● రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన ఆదోని మండలం పెద్దహరివాణం శివారులో రాష్ట్ర పరిధిలో ఆరు కి.మీ. రహదారి నిర్మాణ పనులకు రూ.3 కోట్లు మంజూరయ్యాయి.

● ఆదోని పట్టణంలో పాత నల్లరైల్వే వంతెన నుంచి బసాపురం వరకు రూ.రెండున్నర కోట్లతో 600 మీటర్ల సీసీ రహదారి, మిగిలిన ప్రాంతంలో బీటీ రహదారి పనులు ప్రారంభమయ్యాయి. దీని వల్ల ఈ ప్రాంతంలోని వ్యవసాయ మార్కెట్ యార్డుతో పాటు పరిశ్రమలకు వచ్చే భారీ వాహనాల రాకపోకల సమస్యలు దూరమయ్యాయి.

ఆదోని-మాధవరం రహదారికి రూ.80 లక్షలు

● ఆదోని పట్టణ శివారులోని మాధవరం వరకు గుంతలు పడ్డాయి. ప్రధానంగా ఇస్వీ వంతెనపై రహదారి పూర్తిగా పాడైపోయింది. కడితోట గ్రామ సమీపంలో దారి పూర్తిగా దెబ్బతింది. ఈ రహదారి మీదుగా కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ ప్రాంతాలకు వెళ్లేందుకు అనువైన రహదారి. దీంతో నిర్మాణ పనులకు రూ.80 లక్షలతో ప్రతిపాదనలు పంపారు. వీటికి ఆమోద ముద్ర పడి, పనులు అనుమతుల కోసం యంత్రాంగం నిరీక్షిస్తున్నారు. త్వరలో పట్టాలెక్కనున్నాయి.

ప్రతిపాదనలు సిద్ధం

ఆదోని పట్టణ శివారులోని పాత బైపాస్ రహదారి పునర్‌నిర్మాణ పనులకు రూ.3 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. శివారులోని మహాయోగి లక్ష్మమ్మ ముఖ ద్వారం నుంచి శిరుగుప్ప కూడలి వరకు ఐదు కి.మీ. ఉంది. దశాబ్దిన్నర కిందట వేసిన రహదారి పూర్తిగా దెబ్బతింది. ఈ రహదారికి అనుసంధానంగా పై ప్రాంతంలో 167వ జాతీయ రహదారి అనుసంధానంగా ఉండటం, పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు దూరమయ్యేందుకు ఉపకరిస్తుంది. దీంతో బైపాస్ రహదారిని పునర్‌నిర్మాణ పనులకు ప్రతిపాదనలు పంపారు. త్వరలో అనుమతులు రానున్నాయి. ట్రాఫిక్ సమస్యలు తీరనున్నాయి.

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

పశుపోషణపై అవగాహన

పాడి రైతులకు మందులు పంపిణీ చేస్తున్న అధికారులు

గోనెగండ్ల: పాడి రైతులు దూడల పోషణపై ప్రత్యేక దృష్టి సారిస్తే పశుసంపద పెంపకంలో లాభాలు పొందవచ్చని పశుసంవర్ధక శాఖ ఆదోని అసిస్టెంట్ డైరెక్టర్ మల్లన్న, గోనెగండ్ల ఏడీహెచ్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. వీరాపల్లిలో బుధవారం పాడిరైతులకు దూడల పోషణపై పశుసంవర్ధక శాఖ అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. దూడల ప్రదర్శన నిర్వహించారు. దూడల పోషణలో ప్రావీణ్యం చూపిన రైతులకు అధికారులు బహుమతులు అందజేశారు. అనంతరం నట్టల నివారణ మందులు, టానిక్‌లు, క్యారియర్లు పంపిణీ చేశారు.

వేసవిలో పత్తి సాగు చేయొద్దు

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: వేసవిలో పత్తి సాగు చేయవద్దని మండల వ్యవసాయాధికారి రవిప్రకాశ్ బుధవారం రైతులకు సూచించారు. రైతు సేవా కేంద్రం సిబ్బంది గ్రామాల్లో రైతులకు పత్తి సాగుపై సూచనలు చేయాలన్నారు. వేసవిలో వేస్తే ఎండు తెగులు సోకి రైతులు నష్టపోతారన్నారు. గులాబీ పురుగు ఉద్ధృతి ఎక్కువగా ఉంటుందని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఎమ్మిగనూరు 8008573824 కోడుమూరు 9885988357 కౌతాళం 8008574913

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ?: చిన్నబోయ గేరి, పుండుకూర వీధులకు ఇంటింటి చెత్త సేకరణకు ఆటో రావడం లేదు. దాంతో ఇళ్లలోని చెత్తను స్థానికులు దారులపై, కాలువల్లో వేస్తున్నారు. **- మద్దిలేటి, కోడుమూరు**

✔: సిబ్బందికి సూచించి చెత్త సేకరణ ఆటో ద్వారా వచ్చేలా చర్యలు తీసుకుంటాం. ప్రతి రోజూ చెత్త సేకరణ జరిగేలా చూస్తాం. **- వెంకటేశ్వర్లు, పారిశుద్ధ్య అధికారి**

పెద్దకడుబూరు, న్యూస్‌టుడే: ?: మండలంలోని కల్లుకుంట గ్రామ శివారులో వీధి దీపాలు వెలగడం లేదు. మరమ్మతులు చేయించాలి **- ఈరప్ప, కల్లుకుంట**

✔: సమస్యపై గ్రామ కార్యదర్శి, సర్పంచితో చర్చించి వీధి దీపాలు బాగు చేయిస్తాం. అవసరమైతే నూతన దీపాలు ఏర్పాటు చేస్తాం. **- ప్రభావతిదేవి, ఎంపీడీవో**

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: సంజీవయ్య నగర్ ప్రాంతంలో తాగునీటి పైపులైన్ అమర్చి నీటి సమస్య తీర్చండి. తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. **- రంగన్న, కాలనీవాసి**

✔: కొత్త పైప్ లైన్ వేయడానికి ప్రతిపాదనలు తయారు చేస్తాం. **- రాజునాయక్, డీఈ** ?: లక్ష్మీపేటలో మురుగు కాల్వలు చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. రాత్రిళ్లు దోమల కారణంగా నిద్ర పోలేకున్నాం. **- శ్రీనివాస్, స్థానికుడు**

✔: సిబ్బందిని పంపించి కాలువలు శుభ్రం చేయిస్తాం. బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తాం. **- శ్రీనివాసులు శానిటరీ ఇన్‌స్పెక్టర్**

?: మాత్రాల తిమ్మప్ప కాలనీలో దారి గుంతలమయంగా మారింది. గుంతల కారణంగా ద్విచక్ర వాహనదారులు కిందపడి గాయాలపాలవుతున్నారు. **- గోపి, కాలనీ వాసి** ✔: గుంతల దారులకు మరమ్మతులు చేపడతాం. **- నీరజా, డీఈ**

రోగులతో స్నేహపూర్వకంగా మెలగాలి

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: వైద్యులు రోగుల పట్ల స్నేహపూర్వక భావంతో మెలగుతూ వైద్యసేవలను అందించాలని డీసీహెచ్‌ఎస్ డాక్టర్ జబ్బుల్లా సీహెచ్‌సీ వైద్యులకు సూచించారు. బుధవారం కోడుమూరు పట్టణ పరిధిలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఆసుపత్రి అభివృద్ధికి పలు సూచనలు చేయడంతో పాటు ప్రజలకు అందు

వైద్యాధికారి నాగరాజుతో మాట్లాడుతున్న డీసీహెచ్‌ఎస్ డాక్టర్ జబ్బుల్లా

తున్న ఎన్‌టీఆర్ వైద్య సేవలపై ఆరా తీశారు. అలాగే వైద్యులతో సమీక్ష నిర్వహించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలందించి ప్రజలకు నమ్మకాన్ని కలిగించాలన్నారు. విధుల్లో సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో కోడుమూరు సీహెచ్‌సీ వైద్యాధికారి బి.నాగరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దవాఖానాలకు దాహం

● తాగునీటి వసతి లేక రోగులకు తప్పని అవస్థలు

పరిశీలన

మరమ్మతులకు నోచుకోని పంకాలు

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: వేసవి ప్రారంభమైంది. ఎండలు పెరిగాయి. జిల్లాలోనే ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉక్కపోత, దోమలు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో వేసవిలో రోగులు పడుతున్న ఇబ్బందులపై 'న్యూస్‌టుడే' బుధవారం పలు ప్రభుత్వాసుపత్రులను పరిశీలించింది. కోడుమూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో బాలింతల వార్డులో, రోగులకు పంకాలు అలంకారప్రాయంగా మారాయి. కొన్ని మరమ్మతులకు నోచుకోక అలంకారప్రాయంగా మారాయి. బాలింతల వార్డులో నాలుగు పంకాలు పనిచేయడం లేదు. ఉక్కపోతతో చంటి బిడ్డలు ఇబ్బందులు పడుతున్నారు. మరో పక్క ఆసుపత్రిలో తాగు నీటికి ఆర్వో ప్లాంటు లేకపోవడంతో వైద్యాధికారి నీటిని బయటి నుంచి కొనుగోలు చేసి అందిస్తున్నారు.

దోమలతో ఇబ్బందులు: ప్రమీల, బాలింత

ఆసుపత్రిలోని బాలింత వార్డులో పంకా ఉన్నా తిరగటం లేదు. నా బెడ్ పక్కన కేవలం పంకాకు సంబంధించిన కడ్డీ మాత్రమే ఉంది. దీంతో వేడికి ఇబ్బందులు పడుతున్నాం. దోమల కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. పంకా ఏర్పాటు చేయాలి.

బయట కొనాల్సిందే..

గోనెగండ్ల, న్యూస్‌టుడే: ఈ చిత్రంలో నిరుపయోగంగా ఉన్న తాగునీటి యంత్రం గోనెగండ్లలోని ప్రభుత్వ వైద్యశాలలోనిది. రోగులకు దాహార్తి తీర్చడం కోసం నిధులు ఖర్చు చేసి ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేశారు. రోజుకు 150- 200 మంది దాకా రోగులు వైద్యశాలకు వస్తున్నారు. ప్రతి శుక్రవారం పరీక్షల నిమిత్తం గర్భిణులు హాజరవుతున్నారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటు పనిచేయకపోవడంతో నిరుపయోగంగా మారింది. రోగులు, వారి బంధువులు తాగునీటిని కొనుగోలు చేసి తాగుతున్నారు. అధికారులు స్పందించి ఆర్వో ప్లాంటును వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

ఖర్చు చేస్తున్నట్లు చూపి..

పోలకల్లు (సి.బెళగల్ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు తాగునీటి అవస్థలు తప్పడం లేదు. రోజూ పోలకల్లు పీహెచ్‌సీకి 60, సి.బెళగల్‌కు 30 నుంచి 40 వరకు రోగులు వస్తుంటారు. ఇందులో ఎక్కువ మంది వృద్ధులే. వారి దాహార్తి తీర్చుకునేందుకు నీళ్లు అందుబాటులో ఉండటం లేదు. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన క్యాన్లలో నీళ్లు ఉండటం లేదు. రోజూ తాగునీటిని కొనుగోలు చేస్తున్నట్లు వైద్య సిబ్బంది ఖర్చు చూపుతున్నారు. ఇవి వైద్య సిబ్బంది కోసమేనని రోగులు చెబుతున్నారు. అత్యవసరమైతే వారిని అడిగి దాహార్తి తీర్చుకుంటున్నామంటున్నారు. గూడూరులోని అర్బన్, దూదేకొండ ఆరోగ్య కేంద్రాల్లోనూ పరిస్థితి ఇలాగే ఉంది.

దాతలు సాయం చేసినా..

కోసిగి, న్యూస్‌టుడే: కోసిగి ప్రభుత్వ ఆసుపత్రికి నిత్యం వందల సంఖ్యలో రోగులు, గర్భిణులు, బాలింతలు వస్తుంటారు. ఆసుపత్రిలో కనీసం తాగునీటి వసతి లేక బయట కొనుగోలు చేస్తున్నారు. నెలకు 150 నుంచి 180 ప్రసవాలు జరిగే ఆసుపత్రిలో తాగునీటి వసతి లేకపోవడం సిగ్గుచేటని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో లారీల యజమానులు ఆసుపత్రికి తాగునీటి శుద్ధ జల యంత్రాన్ని వితరణ చేశారు. దానికి నీటి కనెక్షన్ లేక దాదాపు 8 ఏళ్లుగా నిరుపయోగంగా ఉంది. అలాగే మరుగుదొడ్లు, మూత్రశాలల్లో కూడా నీటి వసతి లేక బాలింతలు, గర్భిణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ.9,810

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ. 9,810, మధ్యస్థ ధర రూ. 7,879, కనిష్ఠ ధర రూ. 5,900కు వ్యాపారులు కొన్నారు. మార్కెట్‌కు 38 మంది రైతులు 1,134 వేరుసెనగ బస్తాలు అమ్మకానికి తెచ్చారు. ఆముదాలు క్వింటా గరిష్ఠ ధర రూ. 5,917, మధ్యస్థ ధర రూ. 5,869, కనిష్ఠ ధర రూ. 5,669 పలికింది. కందులు గరిష్ఠ ధర రూ. 7,409, మధ్యస్థ ధర రూ. 7,109, కనిష్ఠ ధర రూ. 6,807కు కొన్నారు.

దళిత సంఘాల ఐక్యత అత్యవసరం

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: దళితులపై జరుగుతున్న దురాగతాలపై ఐక్యంగా పోరాడాల్సిన అవసరముందని బహుజన సమైక్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు రామతీర్థం అమరేష్ అన్నారు. మండలంలోని బూదూరు గ్రామంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. జిల్లాలో దళితులపై దాడులు, హత్యలు జరుగుతుండటం ఆందోళనకరమన్నారు. ఇటీవల ఆలూరు నియోజకవర్గంలో దళిత నేత హత్య తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. ఇలాంటి దురాగతాలకు అడ్డుకట్ట వేసేందుకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో వరుస ఘటనలు శాంతిభద్రతలను ప్రశ్నిస్తున్నాయన్నారు. రాయలసీమ దళిత సంఘాల ఐక్యతతో పోరాడదామన్నారు.

నాణ్యతకు తిలోదకాలు

మండలంలోని సోమప్ప నగర్‌లో గుత్తేదారులు ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపట్టారు. రూ.10 లక్షలతో నిర్మించిన సీసీరోడ్డు అడుగు భాగాన కంకర బెడ్డు సక్రమంగా వేయలేదు. దీంతో రోడ్డు అంతా పగుళ్లు ఇచ్చే అవకాశం ఉంది. పక్కన డ్రైనేజీ లేకపోవడంతో మురుగు నీరు నిలిచిపోయింది. అధికారులు ఇప్పటికైనా స్పందించి మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

తీగలు అల్లుకుని.. సరఫరా నిలిచి

తరచూ విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో పట్టణంలో పలు కాలనీలవాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఎమ్మిగనూరు పట్టణ శివారున కోసిగి రోడ్డులో విద్యుత్తు స్తంభాలకు తీగలు అల్లుకున్నాయి. వీటితో తరచూ విద్యుత్తు తీగలు రాజుకుని నిప్పురవ్వలు రాలుతున్నాయి. సాయినగర్ కాలనీలో నిత్యం లో ఓల్టేజీ సమస్య తలెత్తుతోంది. అధికారులు సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

ఆర్థిక సాయం అందజేత

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థి భరత్‌కు కుర్ని ఉద్యోగుల సంఘం నాయకులు ఆర్థిక సాయం అందజేశారు. శివన్ననగర్ కాలనీకి చెందిన బాలుడు భరత్ కొన్ని రోజుల కిందట ద్విచక్రవాహనం ఢీకొని తీవ్రగాయాల పాలయ్యాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా బుధవారం కుర్ని ఉద్యోగుల సేవా సంఘం అధ్యక్షుడు భీమేష్ ఆధ్వర్యంలో రూ.5 వేలు సాయాన్ని బాలుడి కుటుంబ సభ్యులకు అందించారు. విద్యార్థికి అవసరమైన వైద్య ఖర్చులను భరిస్తామన్నారు. అలాగే చేనేత రంగానికి చెందిన మౌనిక అనంతపురంలో ఎంబీబీఎస్ మెడికల్ సీటు సాధించినందుకు రూ.20 వేలు ప్రోత్సాహక నగదు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కర్రె కృష్ణ, శివశంకర్, మల్లికార్జున, బసవరాజు, బాబయ్య, ఎల్లప్ప, లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వందశాతం పన్నులు వసూలు చేయాలి

సమావేశంలో డీఎల్‌డీవో బాలకృష్ణారెడ్డి

గోనెగండ్ల, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీలకు ఆదాయ వనరులు పెంచుకునేందుకు వంద శాతం పన్నులు వసూలు చేయాలని డీఎల్‌డీవో బాలకృష్ణారెడ్డి సూచించారు. మేజరు పంచాయతీ కార్యాలయాన్ని బుధవారం ఆయన సందర్శించి దస్త్రాలను పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 28వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి హైమావతి, కార్యదర్శి సతీష్, సిబ్బంది మలాంగ్, అనీల్, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

ఏ అర్హత చూసి ఛైర్మన్ పదవి కట్టబెట్టారు?

◆ నిలదీసిన తెదేపా నాయకులు

మాట్లాడుతున్న ఉరుకుంద ఈరన్న స్వామి ట్రస్ట్ బోర్డు మాజీ ఛైర్మన్ చెన్నబసప్ప

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉరుకుంద నరసింహ ఈరన్న స్వామి దేవస్థానం పాలక మండలి అధ్యక్షుడిగా టి.జి.పాండురంగా శెట్టిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కౌతాళం మండలంలో తెలుగుతమ్ముళ్లు ఒక్కసారిగా భగ్గుమన్నారు. సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తెదేపా సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఉరుకుందలో ఉదయం నియోజకవర్గంలోని నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నబసప్ప, కొట్రేష్ గౌడు, శివమోహన రెడ్డి, పన్నాగ వెంకటేశప్ప, ఎల్లారెడ్డి తదితరులు మాట్లాడుతూ.. పార్టీ సభ్యత్వం లేని, పార్టీలో పనిచేయని వ్యక్తికి పదవి కట్టబెట్టడమేంటన్నారు. కనీసం ఆలయానికి విరాళాలు కూడా చెల్లించిన దాఖలాలు లేవన్నారు. నియోజకవర్గానికి సంబంధం లేని వ్యక్తిని నియమించారని.. ఇక్కడ అభ్యర్థులే లేరా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ దీనిపై పునరాలోచించాలని కోరారు. ముఖ్యమంత్రిని త్వరలోనే కలుస్తామని తెలిపారు.

చెత్తశుద్ధి కరవై.. అపరిశుభ్రతకు నెలవై

◆ కొత్త కుండీల కొనుగోలులో జాప్యం

హెచ్‌బీఎస్ కాలనీలో చెత్త కుండీల దుస్థితి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: చెత్తకుండీలు నిల్వ చేసే కుండీలు తప్పుపట్టాయి. ఏటా చెత్త నిర్వహణ కోసం రూ.కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నా ఫలితం కనిపించడం లేదు. నిధులు కరిగినా పట్టణ పరిసరాల్లో పరిశుభ్రత లోపిస్తోంది. చెత్త నిర్వహణపై చిత్త శుద్ధి కరవైంది. వీటితో రూ.కోట్ల నిధులు జమ చేసినా చెత్త నిర్వహణలో పూర్తిగా నిర్లక్ష్యం వహించారు. ఈ నేపథ్యంలో పురపాలక సంఘంలోని చెత్త నిర్వహణపై ప్రత్యేక పరిశీలన కథనం

రోడ్లపైనే పడేసి

చెత్త కుండీలు తుప్పు పట్టడంతో చెత్తను రోడ్లపై పారబోస్తున్నారు. చేనేతపురిలో రోజూ 44 మెట్రిక్ టన్నుల చెత్త పోగవుతోంది. ఇంటింటా చెత్త సేకరణకు సిబ్బందిని నియమించినా రెండు రోజుల కోసారి చెత్త సేకరణ చేస్తున్నారు. శివారు ప్రాంతాల్లో పరిస్థితి మరింత అధ్వానంగా ఉంది. చెత్త కుండీలకు తూట్లు పడటంతో చెత్తను రోడ్లపై పారబోస్తున్నారు. కొన్ని చోట్ల రోడ్ల పక్కనే చెత్త నిల్వలు ఉంచుతున్నారు.

◆ వైఎస్‌నగర్ కాలనీలో రెండు చెత్తకుండీలు విరిగిపోయాయి. లక్ష్మీపేట, తేరుబజార్, రాఘవేంద్ర, ఎస్ఎంటీ, గాంధీనగర్ మెయిన్ రోడ్డు, శివన్నగర్, చౌడేశ్వరివీధి, వడ్డెవీధి, మెయిన్ రోడ్డు, సాయినగర్, లక్ష్మీపేట, సంజీవ్‌నగర్ కాలనీల్లో చెత్తకుండీలు ఏర్పాటు చేయక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

మైక్రో ప్యాకెట్లు: 69 క్లస్టర్లు: 4
కార్మికులు: 179 రోజు చెత్త సేకరణ: 44 మెట్రిక్ టన్నులు
కుండీలు: డంపర్ బిన్స్ 30కి పైగానే ఉన్నాయి.
విరిగిన బిన్స్: 22 ట్రాక్టర్లు: 5 ఆటోలు: 2
ఏటా ఖర్చు: 2 కోట్లు

ప్రత్యేక నిధులు కేటాయించాం - గంగిరెడ్డి, పురపాలక కమిషనర్, ఎమ్మిగనూరు

చెత్తకుండీల కొనుగోలు, ఇతర సామగ్రి కోసం నిధులు కేటాయించాం. త్వరలో అన్ని చోట్లా కుండీలను కొనుగోలు చేసి ఏర్పాటు చేస్తాం. పారిశుద్ధ్యం పై దృష్టి సారిస్తాం.

విధుల్లో నిబద్ధతకు ప్రశంసలు

ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న సీఐ మంజునాథ్

కోసిగి, న్యూస్‌టుడే: హత్య కేసును ఛేదించి నిందితుడికి జీవితఖైదు పడేలా చేసిన కోసిగి సీఐ మంజునాథ్‌ను బుధవారం కర్నూలులో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందించారు. ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మంజునాథ్ మాట్లాడుతూ.. ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల మండలం బైలుప్పల గ్రామానికి చెందిన హరిజన లక్ష్మి హత్య కేసు విచారణలో చూపిన చొరవకు ఎస్పీ ప్రశంసా పత్రం అందజేశారని తెలిపారు. నిందితుడైన బి.అగ్రహారానికి చెందిన హరిజన హంద్రీ దేవదాసుపై నేరం రుజువైనందున న్యాయమూర్తి జీవిత ఖైదు విధించారన్నారు.

నేడు కోసిగిలో సద్గురు సుబ్బారూడ స్వామి రథోత్సవం

ఉత్సవానికి సిద్ధం చేసిన రథాలు

కోసిగి, న్యూస్‌టుడే: మండల కేంద్రం స్థానిక రంగప్ప గట్టు సమీపంలో వెలసిన సద్గురు సుబ్బారూడ స్వామి రథోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరగనున్నట్లు బుధవారం ఆలయ కమిటీ కార్యదర్శులు మఠం చంద్రయ్య, బొంబాయి దయ తెలిపారు. రథోత్సవానికి వచ్చే భక్తులకు స్థానికంగా అన్నదానం, తాగునీటి వసతులు కల్పించినట్లు తెలిపారు. గురువారం ఉదయం నుంచి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం 6 గంటలకు స్వామి వారి రథోత్సవం చేపడతామని తెలిపారు. రాత్రి 8 గంటలకు గురుపూజ, 9 గంటలకు అన్నదానం, 10 గంటలకు భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ వేడుకలకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వస్తారన్నారు. బుధవారం లక్ష్మమ్మ అవ్వకు కుంకుమార్చన, మంగళహారతి నిర్వహించారు.

కాలువలో పూడిక తొలగింపు

స్పందనకు వందనం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. సంజీవ్‌నగర్ కాలనీలో కాలువల్లో మురుగు పేరుకుపోయింది. దీనిపై 'ఈనాడు' ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన 'వాక్ విత్ కమిషనర్' కార్యక్రమంలో కమిషనర్ గంగిరెడ్డి ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. వాటి పరిష్కారంలో భాగంగా బుధవారం ప్రత్యేకంగా డోజర్, పది మంది పారిశుద్ధ్య సిబ్బందిని ఏర్పాటు చేసి కాలనీలో పెద్ద డ్రైనేజీని శుభ్రం చేయించారు. తాగునీటి కుళాయిలకు మరమ్మతులు చేశారు. దీంతో కాలనీవాసులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

హద్దుల ఏర్పాటు

మాట్లాడుతున్న తహసీల్దారు వెంకటేష్ నాయక్

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజలకు ఇంటి అవసరాల నిమిత్తం 1999లో ప్రభుత్వం మండలంలో భూమి కొనుగోలు చేసి 348 మందికి పేద ప్రజలకు ఇంటి పట్టాలు మంజూరు చేసింది. అందుకు గాను 13.11 ఎకరాలు సేకరించారు. అందులో 88 సెంట్ల భూమిని ప్రజల అవసరాల నిమిత్తం ఖాళీగా ఉంచినట్లు తహసీల్దారు వెంకటేష్ నాయక్ తెలిపారు. బుధవారం తహసీల్దారు, సర్వేయర్, మున్సిపల్ ఏఈ, ఎస్సై ఆధ్వర్యంలో కొలతలు నిర్వహించి హద్దులు ఏర్పాటు చేశారు. ఈ భూమిని ఎవరూ ఆక్రమించినా, ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో తెదేపా నాయకులు మాట్లాడుతూ.. పేదలకు ఇచ్చిన స్థలాలను కొందరు కబ్జా చేసిన విషయాన్ని కేడీసీసీబీ ఛైర్మన్ డి.విష్ణువర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. దీంతో సమస్యను పరిష్కరించేందుకు ఆయన కృషి చేసినట్లు తెలిపారు.

మంత్రాలయంలో కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం రాఘవేంద్ర స్వామిని బుధవారం కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, డైరెక్టర్ పోలినేని సూర్యనారాయణ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక దర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెదేపా యువనేత సతీష్‌నాయుడు, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి వారికి శాలువాతో సత్కరించారు.

ఇండోర్ స్టేడియానికి గ్రహణం

● మరమ్మతులకు గురైన పరికరాలు

స్టేడియంలో దెబ్బతిన్న వుడ్

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: జిల్లా పశ్చిమ ప్రాంతం క్రీడలకు పెట్టింది పేరు. ఎమ్మిగనూరులో క్రీడాకారులకు కొదవ లేదు. వారి కోసం అత్యంత వ్యయంతో నిర్మించిన ఇండోర్ స్టేడియంపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. నిర్మాణం చేపట్టినా నిర్వహణ లేక రూ.కోట్ల నిధులకు తూట్లు పడుతున్నాయి. గత ప్రభుత్వంలోనూ క్రీడాకారులకు సరైన వసతులు కల్పించకపోవడంతో అలాగే ఉండిపోయింది.

రూ.2.29 కోట్లతో నిర్మాణం

పట్టణ క్రీడాకారుల ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో చాటే ఆశయంతో ఎమ్మిగనూరులో ఇండోర్ స్టేడియం చేపట్టారు. అప్పటి పురపాలక శాఖ మంత్రి బీవీ మోహన్‌రెడ్డి 1999లో రూ. 2.29 కోట్ల నిధులు విడుదల చేసి నిర్మించారు. స్టేడియం పనులు ఆలస్యమయ్యాయి. 2004లో స్టేడియం పేరు విషయంలో కొన్ని నెలలు పాటు మూసివేశారు. స్టేడియం నిర్వహణ లేకపోవడంతో రూ.లక్షలు విలువజేసే పరికరాలు, ఉడ్, ఇతర సామగ్రి చెదలుపట్టి దెబ్బతిన్నాయి.

నిర్వహణ అధ్వానం

స్టేడియంలో షటిల్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, ఇతర ఆటలు ఆడిచేందుకు అవకాశం ఉంది. కానీ నిర్వహణ సరిగా లేక క్రీడాకారులు సాధన చేయలేకపోతున్నారు. వుడ్ విరిగిపోయింది. విద్యుద్దీపాలు సరిగా లేవు. టైల్స్, పైన కిటికీలు పగిలిపోయి లోపలికి గాలి వస్తోంది. క్రీడాకారుల గదులు సక్రమంగా లేవు. లోపల ఉన్న గ్లాసు తలుపులు పగిలిపోయాయి.

రూ.40 లక్షలతో వుడ్

కోర్టులో రూ. 40 లక్షలతో వుడ్ వేశారు. నాలుగు కోర్టులు ఉన్నాయి. కింద భాగంలో వేసిన కర్రల(వుడ్)ను హైదరాబాదు నుంచి తెప్పించారు. వుడ్‌కు ప్రతిసారీ చెదలు పట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కింద భాగంలో ఆయిల్ రాయాల్సి ఉండగా.. అది జరగడం లేదు. మూలల్లో రంధ్రాలు ఏర్పడ్డాయి. ఇటీవలే మ్యాట్, ఇతర తాత్కాలిక మరమ్మతులు చేపట్టినా ఇంకా పలు మరమ్మతులు చేయాల్సి ఉంది.

వసతులు కల్పిస్తాం - గంగిరెడ్డి, పురపాలక కమిషనర్, ఎమ్మిగనూరు

స్టేడియం నిర్వహణ కోసం గతంలో రూ.2 లక్షల దాకా నిధులు ఖర్చు చేసి మరమ్మతులు చేపట్టాం. నిధులు కేటాయించి ప్రత్యేకంగా తీర్చిదిద్దుతాం. క్రీడాకారులకు అవసరమైన అన్నీ వసతులు కల్పిస్తాం. త్వరలో కమిటీ ఏర్పాటు చేసి క్రీడాకారులకు అవకాశాలు కల్పిస్తాం.

అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

దీక్షలో కూర్చున్న అంగన్‌వాడీ సిబ్బంది

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఎన్నికల హామీలో భాగంగా కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి.. ఇప్పుడు విస్మరించిందని అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్ల సంఘం అధ్యక్షురాలు గోవర్ధనమ్మ మండిపడ్డారు. బుధవారం పట్టణంలో రిలే నిరాహార దీక్షను నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ సిబ్బందికి జీతభత్యాలు తక్కువగా చెల్లిస్తూ వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని ధ్వజమెత్తారు. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండు చేశారు. బడ్జెట్‌లో అంగన్‌వాడీలకు నిధులు కేటాయించలేదని.. ప్రభుత్వం స్పందించి అధిక నిధులు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో సుమిత్రమ్మ, నీరజ, నాగశిరోమణి, నాగేశ్వరమ్మ, చిట్టెమ్మ, పూర్ణ, ప్రమీల, రామేశ్వరి, మహేశ్వరి, వరలక్ష్మి, నాగలక్ష్మి, లత, లతారాణి, నిర్మల, సుజాత, విజయలక్ష్మి పాల్గొన్నారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: తక్కువ వేతనాలతో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఆర్థిక కష్టాలు ఎదుర్కొంటున్నారని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నవీన్ పాటి తెలిపారు. ఐసీడీఎస్ ఆవరణలో అంగన్‌వాడీలు చేపట్టిన రిలే దీక్షలు బుధవారం మూడో రోజుకు చేరాయి. వారికి యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. చిన్నారులు పాఠశాలలకు వెళ్లేందుకు తొలి మెట్టు అంగన్‌వాడీ కేంద్రాలన్నారు. బాలింతలు, గర్భిణులకు, చిన్నారులకు అంగన్‌వాడీ సిబ్బంది ఎంతో కష్టపడి సేవలందిస్తున్నారని.. వారి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. మద్దతు తెలిపిన వారిలో సీఐటీయూ నాయకులు గఫూర్, జీపీ వీరన్న, ఆవాజ్ కమిటీ నాయకుడు ముస్తాఫాలు ఉన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT GADWAL

E.P. No.17 of 2025 In O.S.No. 19 of 2022

Between:
1. Venkataswamy S/o Venkanna, aged 50 years,
2. Venkanna S/o A.Laxmanna, aged 72 years,
Both occupation Agriculture R/o Parla Village of Kallur Mandal, Kurnool District, A.P.

Vs

1) Smt. Sakeena bee died L.Rs, 4 to 12
2) M.A. Qayyam s/o Basheeer Shaik, Age: 60 yrs, Occ: Retd. Employee,
3) M.A. Basheer Shaik@ Basheer Miya S/o Shaik Madar Sab, Age: 86 yrs, Occ: advocate,
6) Imtiyaz Begum W/o Khaja Hussain, 61 yrs, Occ: Retd. Servant, R/o 12-1-80, Mukarram Gunj Road, Raichur, Karnataka.
7) Anees Begum W/o Late. M.D. Shabber, Age: 49 yrs, Occ: House Hold, R/o 2-1-145, Near Telephone Exchange, Andaroon Qila, Raichur of Karnataka.
8) Atiya Begum W/o Khadar Pasha, 49 yrs, House Hold, R/o 11/305, Sultan Street, Yemmiganoor Vg. & Ml., Kurnool Dist.
9) Mohammad Shakeel Shaik S/o M.A. Basheer Shaik, Age: 47 yrs
10) Mahammadi Begum W/o Mohd. Haji, age: 46 yrs, Occ: Teacher, R/o 2-1-145, Near Telephone Exchange, Andaroon Qila, Raichur of Karnataka
11) Mohd. Abdul Razak Shaik, S/o M.A. Basheer Shaik, Age: 41 yrs, Occ: Govt Employee, Mahaboob Nagar,
12) Ahmadi Begum W/o Ajmeer Ali, Age: 40 yrs, Occ: Govt Employee R/o Mahaboob Nagar.

In the above E.P., the D.Hrs were filed for delivery of possession of suit schedule property bearing Sy.No.61 an extent of 14.23 guntas, Sy.No.61 an extent of Ac.3.26 guntas, Sy.No.63/Ka an extent of Ac.1.03 guntas and Sy.No.64 an extent of Ac.1.18 guntas, total extent of Ac.3-21 guntas, which are situated at Ananthapur Village, Gadwal Mandal, Jogulamba Gadwal District. The above J.D.Rs not received the notices sent by D.Hrs and return back to the Hon'ble Court. Hence paper publication is ordered, the J.D.R No.2,3,6 to 12 has to appear before the Hon'ble Prl. Senior Civil Judge's Court, Gadwal on 17-03-2026 at 10:30 AM

Failing to appear, the above J.Drs the order will be passed as per provisions of law and the basis of Execution Petition filed by D.Hrs.

// BY ORDER OF THE COURT //
Date: 24-2-2026

SRI.M.GANGADHAR & SRI.S.NAGARAJU,
Advocates for D.Hrs., Gadwal. Cell: 6360387402 & 9440981544.

(c) eenadu

కర్నూలు

•కర్నూలు •పాణ్యం

జల వనరుల్లో ఆక్రమణలు తొలగించండి

మాట్లాడుతున్న జేసీ నూరుల్ ఖమర్

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : జల వనరుల్లో ఆక్రమణల తొలగింపునకు చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్సు హాల్‌లో చెరువుల ఆక్రమణలకు సంబంధించి బుధవారం జిల్లా స్థాయి వాచ్ డాగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండి ఆక్రమణలను అడ్డుకోవాలని చెప్పారు. ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో డీఆర్వో వెంకటనారాయణమ్మ, డీపీవో భాస్కర్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, కర్నూలు అర్బన్ తహసీల్దార్లు డి.రవికుమార్, కర్నూలు, కల్లూరు తహసీల్దార్లు వెంకటరమేష్‌బాబు, ఆంజనేయులు పాల్గొన్నారు.

వ్యవసాయ విపణిలో ఈ-నామ్ 2.0 అమలు

కర్నూలు మార్కెట్ : స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో ఈ-నామ్ 2.0 వర్షన్ అమలు చేస్తున్నట్లు సెక్రెటరీ ఆర్.జయలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ-నామ్ 2.0లో వన్‌టైమ్ రిజిస్ట్రేషన్ కోసం రైతులు తప్పనిసరిగా ఆధార్‌కార్డు, బ్యాంకు పాసుపుస్తకాల నకలు పత్రాలతో పాటు చరవాణి నంబరు తెలియజేయాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణం : 85010 05408, ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ?: సంతోష్‌నగర్ వీధుల్లో ఖాళీ స్థలాల్లో కంపచెట్లు, పిచ్చిమొక్కలు పెరిగాయి. - **రవితేజ** ?: బి.క్యాంపు నుంచి మిలటరీ క్యాంటీన్‌కు వెళ్లే రస్తాలో స్పీడ్‌బ్రేకర్లపై రంగులు వేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. - **వరుణ్**
సమాధానం : పిచ్చిమొక్కలు తొలగిస్తాం. స్పీడ్‌బ్రేకర్లకు రంగులేయిస్తాం. - **నగరపాలక అధికారులు**

ఉపాధిహామీ పనులు తక్షణం పూర్తి చేయాలి

వీడియో కాన్ఫరెన్సులో సమీక్షిస్తున్న కలెక్టర్ డా.సిరి

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఉపాధిహామీ పథకం కింద జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ డా.ఎ.సిరి అధికారులను ఆదేశించారు. ఉపాధిహామీ పథకం కింద జరుగుతున్న పనులతో పురోగతి, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, అక్షరాంధ్ర తదితర అంశాలపై జిల్లా, మండలస్థాయి అధికారులతో బుధవారం ఆమె కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. జిల్లాలో ఉపాధిహామీ పథకం కింద రూ.72.69 కోట్ల అంచనా వ్యయంతో మొత్తం 704 పనులు మంజూరయ్యాయని తెలిపారు. వీటిలో 634 పనులు ఇప్పటికే ప్రారంభమైనట్లు వెల్లడించారు. మిగిలిన 70 పనులను శనివారంలోపు ప్రారంభించాలని పంచాయతీరాజ్ ఎస్‌ఈని ఆదేశించారు. అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా మార్చి 15న నిర్వహించనున్న పరీక్షకు 1,61,000 మంది అభ్యాసకులు తప్పకుండా హాజరయ్యేలా చూడాలని చెప్పారు. ఏకీకృత కుటుంబ సర్వేను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్సులో వయోజన విద్య డీడీ చంద్రశేఖర్‌రెడ్డి, డ్వామా ఇన్‌ఛార్జి పీడీ మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

నీరు ఉండదు.. పంకా తిరగదు

★ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇబ్బందులు పడుతున్న రోగులు

వేసవి ఎండలు క్రమంగా పెరుగుతున్నాయి. పగలు ఉక్కపోస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్న రోగులు, వారి సహాయకులకు తగు వసతులు మెరుగుపరచాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. ఓర్వకల్లు సీహెచ్‌సీ, కల్లూరు, ఈ.తాండ్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో తాగునీటి సమస్య వేధిస్తోంది. ఫ్యాన్లు పూర్తిస్థాయిలో పనిచేయడం లేదు. దీంతో చికిత్స కోసం ఈ ఆసుపత్రులకు వస్తున్న రోగులు, వారి సహాయకులకు కష్టాలు తప్పడం లేదు. రోజురోజుకు ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో.. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని రోగులు విన్నవిస్తున్నారు.

పరిశీలన

ఈ-తాండ్రపాడులో ఒక్కడబ్బానే దిక్కు

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే : కర్నూలు మండలం ఈ.తాండ్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టుపక్కల 13 గ్రామాల నుంచి రోజుకు 60-70 మంది రోగులు వస్తుంటారు. ఇక్కడ రోగులకు నీటి వసతి లేదు. అధికారులు శుద్ధజల క్యాను కొనుగోలు చేస్తున్నారు. ఒక డబ్బాలో మాత్రమే పెడుతున్నారు. అది కూడా రోజు మార్చడం లేదు. దీంతో అరకొర నీటితోనూ సరిపెట్టుకోవాల్సి వస్తోందని రోగులు వాపోతున్నారు.

బుధవారం క్యానులో సగం కూడా లేని నీరు

ఓర్వకల్లు సీహెచ్‌సీలో ఉక్కపోత

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : ఓర్వకల్లు సీహెచ్‌సీలో సమస్యలు తిష్ట వేశాయి. ఇక్కడికి గుట్టపాడు, ఓర్వకల్లు, కన్నమడకల, తిప్పాయిపల్లె, ఎన్.కొంతలపాడు తదితర గ్రామాల నుంచి రోజుకు 70- 80 మంది రోగులు వస్తుంటారు. సరిపడా గదులు, పడకలు ఉన్నప్పటికీ కొన్ని గదుల్లో ఫ్యాన్లు పనిచేయడం లేదు. ఎండలు పెరగడంతో ఉక్కపోత అధికంగా ఉందని రోగులు చెబుతున్నారు. ఫ్యాన్లు పనిచేయక ఇబ్బంది పడుతున్నామని వాపోతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

ఓర్వకల్లు సీహెచ్‌సీలో పనిచేయని ఫ్యాను

వందలాది మందికి 20 లీటర్లే..

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 24 గంటల పాటు రోగులకు సేవలందిస్తుంది. ఈ ఆసుపత్రిలో అరకొర సౌకర్యాలు ఉండటంతో రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడికి నిత్యం 150- 200 మంది వైద్యం కోసం వస్తుంటారు. ప్రసవాలు కూడా జరుగుతున్నాయి. కల్లూరు మండల పరిధిలోని ఆయా గ్రామాలతో పాటు కల్లూరు పట్టణానికి చెందిన ప్రజలు సైతం కేంద్రానికి వచ్చిన వైద్య సేవలు పొందుతున్నారు. వేసవి దృష్ట్యా పంకాలు, తాగునీటి సౌకర్యం కల్పించాల్సి ఉన్నా ఆ దిశగా చర్యలు కరవయ్యాయి. సిబ్బందితో పాటు వందలాది మంది రోగులకు 20 లీటర్ల నీటి క్యాను మాత్రమే పెట్టారు. నీళ్లు తాగేందుకు గ్లాసులు కూడా కనిపించవు. ఇక్కడ నీటి వసతి ఉన్నట్లు కూడా తెలియని పరిస్థితి. దీంతో బయట కొనుగోలు చేయాల్సి వస్తోందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తాగునీటి కోసం ఏర్పాటు చేసిన నీటి క్యాను

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : రాష్ట్రంలోని వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర అసెంబ్లీలో బుధవారం ఆమె మాట్లాడారు. ప్రభుత్వం ఈ అంశాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు చర్యలు చేపట్టాలని విన్నవించారు.

డైట్ టెండర్లు పారదర్శకంగా నిర్వహించండి

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగులు, వైద్యులకు భోజనాలు అందించేందుకు సంబంధించిన డైట్ టెండర్లను పారదర్శకంగా నిర్వహించాలని కర్నూలు సర్వజన వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పీటీ సాయిప్రదీప్ డిమాండ్ చేశారు. అర్హత కలిగిన వారికే టెండరును కేటాయించాలని కోరుతూ బుధవారం ఆయన జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. వైద్యశాలలో కీలకమైన అధికారి ప్రమేయం లేకుండా గుత్తేదారులను ఎంపిక చేస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు వివరించారు.

రహదారికి మరమ్మతులు

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : నగరంలోని జిల్లా పరిషత్ ఎదురుగా జ్యోతిమాల్ సమీపంలో ప్రధాన రహదారిపై ఆరు నెలల కిందట పైపులైన్ మరమ్మతుల కోసం గుంతలు తీశారు. పనులు పూర్తిచేసిన తర్వాత రోడ్డుకు తారుతో మరమ్మతులు చేయకుండా గుంతలను మట్టితో కప్పేశారు. దీనివల్ల వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై 'గోతులు తీస్తారు. గండాల్లో తోస్తారు' శీర్షికతో 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. ఎట్టకేలకు నగరపాలక యంత్రాంగం స్పందించింది. ఈ గుంతలను పూడ్చివేసి తారు మిశ్రమంతో మరమ్మతులు చేయించారు.

ప్రమాదాలు తప్పించారు

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : నగరంలోని వడ్డెగేరిలో ఓ మార్గబిలంపై ఏర్పాటు చేసిన ఇనుపచక్రం విరిగిపోయి ప్రమాదకరంగా ఉండేది. దీనివల్ల వాహనదారులు పడుతున్న ఇబ్బందులపై 'ప్రమాదకరంగా మార్గబిలం' శీర్షికతో 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. నగరపాలక యంత్రాంగం స్పందించి మార్గబిలంపై నూతన ఇనుపచక్రాన్ని ఏర్పాటు చేశారు.

స్పందనకు వందనం

విద్యుత్తు తీగల తొలగింపు

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : నంద్యాల చెక్‌పోస్టు సమీపంలోని నాగిరెడ్డి రెవెన్యూ కాలనీలో విద్యుత్తు నియంత్రిక తీగలు రహదారిపైకి చేరడం వల్ల వాహనదారులు ఆందోళన చెందేవారు. ఈ పరిస్థితిపై 'రహదారిపై యమపాశాలు' శీర్షికన ఈనెల 23న 'ఈనాడు'లో చిత్రవార్త ప్రచురితమైంది. కర్నూలు డివిజన్ ఈఈ శేషాద్రి, ఏఈ రాఘవేంద్ర స్పందించి సిబ్బంది ద్వారా రోడ్డుపై ఉన్న తీగలను తొలగింపజేసి ప్రమాదాలు నివారించారు.

నీటి సమస్య పరిష్కరించాలి

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే : కోడుమూరు నియోజకవర్గ పరిధిలోకి వచ్చే కర్నూలు నగరంలోని ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర అసెంబ్లీలో బుధవారం ఆయన మాట్లాడారు. నగరపాలక సంస్థలోని మూడు వార్డుల్లో తీవ్ర నీటి కొరత వేధిస్తోందని చెప్పారు. వారంలో మూడు రోజులకు ఒకసారి నీరు సరఫరా చేస్తున్నారని వివరించారు. అదనపు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు ఏర్పాటు చేసి గాని, గోరుకల్లు జలాశయం నుంచి పైపులైన్ నిర్మించి గాని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

గురి తప్పని బాణం గుణీత్

★ సంప్రదాయ విలువిద్యలో రాణిస్తున్న విద్యార్థి

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : నగరంలోని బృందావన్‌నగర్‌కు చెందిన గుణీత్‌రెడ్డి సంప్రదాయ విలువిద్యలో సత్తా చాటుతున్నాడు. నాలుగో తరగతి చదువుతున్న ఈ విద్యార్థి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఏడాదిగా ఆర్చరీలో శిక్షణ తీసుకుంటున్నాడు. నిత్యం సాధనతో నైపుణ్యం సాధించి పోటీల్లో రాణిస్తున్నాడు. 2025- 26 క్రీడా సంవత్సరంలో జరిగిన జిల్లా, రాష్ట్రస్థాయి, దక్షిణాసియా సంప్రదాయ విలువిద్య పోటీల్లో పతకాలు సాధించి ప్రశంసలు అందుకుంటున్నారు.

● 2025లో కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి ట్రెడిషనల్ ఆర్చరీలో అండర్-10 విభాగంలో రికర్వ్ బోలో బంగారు పతకం సాధించాడు. ● 2025 డిసెంబరులో హైదరాబాద్‌లో జరిగిన 5వ జాతీయ సంప్రదాయ ఆర్చరీ ఛాంపియన్ షిప్‌లో అండర్-10 విభాగంలో పోటీపడి స్వర్ణం గెలుచుకున్నాడు. ● ఈనెల 15వ తేదీ నుంచి మూడు రోజుల పాటు గోవాలో జరిగిన సౌత్ ఏషియన్ ట్రెడిషనల్ ఆర్చరీ పోటీల్లో బంగారు పతకం అందుకున్నాడు. ● ఈనెల 20న నగరంలోని ఆదర్శ విద్యా మందిరంలో జరిగిన జిల్లాస్థాయి ఆర్చరీ పోటీల్లో అండర్-10 రికర్వ్ విభాగంలో స్వర్ణం సాధించాడు. జాతీయస్థాయి పోటీల్లో పతకాలు సాధించడమే లక్ష్యంగా సాధన చేస్తున్నట్లు గుణీత్‌రెడ్డి చెబుతున్నాడు.

పాల విక్రయ కేంద్రాల్లో విస్తృత తనిఖీలు

ల్యాక్టోమీటరుతో పాలను పరీక్షిస్తున్న ఆహార కల్తీ నిరోధక అధికారి రాజగోపాల్

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : రాజమహేంద్రవరంలో కల్తీ పాల కారణంగా మరణాలు చోటుచేసుకున్న నేపథ్యంలో కర్నూలు నగరంలోని పాల విక్రయ కేంద్రాల్లో ఆహార కల్తీ నిరోధక అధికారి రాజగోపాల్ ఆధ్వర్యంలో బుధవారం విస్తృత తనిఖీలు చేపట్టారు. సి.క్యాంపు, అమ్మ ఆసుపత్రి ప్రాంతం, గాయత్రీనగర్‌లోని పలు పాల కేంద్రాల్లో నమూనాలను సేకరించి హైదరాబాద్ ల్యాబ్‌కు పంపించారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ.. నాలుగు కేంద్రాల్లోని పాలలో 33 నుంచి 36 వరకు ఉండాల్సిన వెన్న శాతం 29-30 శాతం లోపే ఉందని వెల్లడించారు. ల్యాబ్ నుంచి వచ్చే నివేదికల ఆధారంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

డ్వామా ఏవో బదిలీ

కల్లూరు గ్రామీణం, న్యూస్‌టుడే : కర్నూలు డ్వామాలో ఏవోగా పనిచేస్తున్న కె.విజయలక్ష్మిని చిత్తూరు జిల్లా కుప్పం డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారిణిగా బదిలీ చేస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు.

రోడ్లపై చెత్త వేస్తే.. 'వైరల్' అవుతారు జాగ్రత్త

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ప్రజలు రహదారులపై చెత్త వేయకుండా చూసేందుకు నగరపాలక సంస్థ నగరంలోని పలు ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర నిఘా ఉంచింది. చెత్త వేస్తున్న వారి దృశ్యాలు కెమెరాల్లో నమోదైన వెంటనే వాటిని సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేయనున్నారు. బాధ్యులపై జరిమానాలు సైతం విధించనున్నారు. ప్రజలు గుర్తించి స్వచ్ఛనగరం నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ పిలుపునిచ్చారు.

పన్నులు చెల్లించేందుకు ప్రత్యేక కౌంటర్లు

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే : పన్నుల చెల్లింపులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్తిపన్ను, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్సు రుసుములు చెల్లించేందుకు నగరంలో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. దండిగేరి, పెద్దపడఖాన 20, 21వ వార్డుల సచివాలయం, బీక్యాంపు, అరోరానగర్ 56, 57 వార్డుల సచివాలయం, గురురాఘవేంద్రనగర్, రాజీవ్‌గృహకల్ప 92, 93 వార్డుల సచివాలయం, కల్లూరు వార్డు కార్యాలయం, 84, 85 వార్డుల సచివాలయం, లక్ష్మీనగర్, జేఎన్ఆర్ నగర్ 61, 62 వార్డుల సచివాలయాల్లో ప్రతిరోజు ప్రత్యేక కౌంటర్లు పనిచేస్తాయని వెల్లడించారు. నగర పజలు ఈ విషయాన్ని గుర్తించి సకాలంలో పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన కోరారు.

సీఐపై చర్యలు తీసుకోవాలని ఎస్పీకి వినతి

ఎస్పీకి వినతిపత్రం ఇస్తున్న న్యాయవాదులు

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : న్యాయవాది పవన్‌కుమార్‌పై దాడి చేసిన కర్నూలు నాలుగో పట్టణ సీఐ విక్రమ్ సింహపై చర్యలు తీసుకోవాలంటూ కర్నూలు న్యాయవాదులు చేపట్టిన విధుల బహిష్కరణ బుధవారంతో మూడోరోజుకు చేరింది. జిల్లా బార్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్వర్లు సీనియర్, జూనియర్ న్యాయవాదులు కలిసి నగరంలోని జిల్లా బార్ అసోసియేషన్ కార్యాలయం నుంచి జిల్లా పోలీసు కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. ఘటనపై విచారణ చేపట్టి దాడి చేసిన సీఐపై చర్యలు తీసుకోవాలంటూ ఎస్పీ విక్రాంత్‌పాటిల్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈనెల 27వ తేదీ వరకు విధులు బహిష్కరించి ఆందోళన కొనసాగిస్తామని న్యాయవాదులు తెలిపారు. న్యాయవాది పవన్‌కుమార్ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు.

పెండింగ్ కేసులను పరిష్కరించాలి

మాట్లాడుతున్న నగరపాలక కమిషనర్ విశ్వనాథ్

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే : నగరపాలక సంస్థకు సంబంధించి వివిధ న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ సూచించారు. స్థానిక తన క్యాంపు కార్యాలయంలో కోర్టు కేసుల స్థితిగతులపై బుధవారం ఆయన అధికారులతో సమీక్షించారు. కమిషనర్ మాట్లాడుతూ.. పిటిషన్‌దారులు, న్యాయవాదులతో సమన్వయం చేసుకొని వేగవంతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్యాధికారి డా.నాగప్రసాద్‌బాబు, ఇన్‌ఛార్జి సిటీ ప్లానర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

చోరీ ఘటనపై కేసు నమోదు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : నగరంలోని గుత్తి పెట్రోలు బంకు వద్ద ఉన్న న్యూలక్కీ ఫామ్‌హౌస్‌లోని గుడిసెలో జరిగిన చోరీ ఘటనపై కర్నూలు నాలుగో పట్టణ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. సదరు ఫామ్‌హౌస్‌లో పనిచేస్తున్న పెద్దయ్య దంపతులు అక్కడే గుడిసెలో నివసిస్తున్నారు. ఈనెల 11వ తేదీన మహిళా దొంగల ముఠా నీళ్లు కావాలని వచ్చి వారి దృష్టి మళ్లించి గుడిసెలోని ట్రంకుపెట్టను ఎత్తుకెళ్లిన విషయం తెలిసిందే. పెట్టెలోని రూ.1.20 లక్షల విలువ చేసే బంగారు, వెండి నగలు చోరీకి గురైనట్లు పెద్దయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యాగంటీశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : మండలంలోని ఎన్.కొంతలపాడులోని యాగంటీశ్వరస్వామి ఆలయ ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా పలు గ్రామాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. తహసీల్దారు విద్యాసాగర్, ఈవో చంద్రశేఖరరెడ్డి, ఆలయ కమిటీ సభ్యుడు శ్రీనివాసులు, ధర్మకర్తలు, భక్తులు పూజల్లో పాల్గొన్నారు. మహోత్సవాల సందర్భంగా చెక్కభజనతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

క్రీడలతో వెలుగులోకి ప్రతిభ

ఓర్వకల్లు, న్యూస్‌టుడే: క్రీడలతో ప్రతిభ వెలుగులోకి వస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఎన్.కొంతలపాడులో యాగంటీశ్వరస్వామి మహోత్సవాల సందర్భంగా బుధవారం జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. నిర్వాహకులు శ్రీనివాసులు, తెదేపా మండల అధ్యక్షుడు నాగిరెడ్డి పోటీలను ప్రారంభించారు. 20 జట్లు పోటీపడ్డాయని నిర్వాహకులు తెలిపారు. విజేతలైన జట్లకు వరుసగా రూ.25 వేలు, రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.10 వేలు అందజేయనున్నట్లు వెల్లడించారు.

నేటి నుంచి టీజీవీ కళాక్షేత్రంలో పోటీలు

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో ఈనెల 26 నుంచి 28వ తేదీ వరకు సౌత్ ఏషియా ఫెటెర్నటీ సంస్థ, టీజీ వెంకటేష్ ఫైన్‌ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో శాస్త్రీయ నృత్యం, శాస్త్రీయ సంగీతం, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు నృత్యజ్యోతి కళా సంస్థ ఛైర్మన్ డా.భార్గవకుమార్ తెలిపారు. మూడు రోజుల పాటు నిర్వహించే పోటీల్లో కర్నూలులోని వివిధ కళాశాలల నుంచి 800 మంది విద్యార్థులు హాజరవుతారని వెల్లడించారు. విజేతలకు ముగింపు రోజు బహుమతులు అందజేయనున్నట్లు వివరించారు.

రక్తదానానికి ముందుకురావడం అభినందనీయం

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : వైద్య విద్యార్థులు రక్తదానం చేసేందుకు ముందుకురావడం అభినందనీయమని కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ పేర్కొన్నారు. స్థానిక వైద్య కళాశాలలోని ఓల్డ్ లెక్చరర్స్ గ్యాలరీలో ఎంబీబీఎస్ 2020 బ్యాచ్ వైద్య విద్యార్థుల ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. పలువురు ఎంబీబీఎస్ విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షెహనాజ్, పెథాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శైల, 2020 బ్యాచ్ వైద్య విద్యార్థులు అభిషేక్, అఖిల్, శిరీషా, స్వర్ణలత, ప్రవల్లిక, హరినాథ్, జైషన్ బాలు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శిబిరాన్ని ప్రారంభిస్తున్న వైద్య కళాశాల ప్రిన్సిపల్

నటీ నటుల ఎంపిక

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో బుధవారం కళామతల్లి 24 క్రాఫ్ట్స్ అసోసియేషన్, అరుణ్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో 'శ్రీ శ్రీమతి కుమారి' చిత్రం నటీనటుల ఎంపిక నిర్వహించారు. చిత్రసీమకు, టీవీ, సీరియల్, నాటక రంగానికి చెందిన 120 మంది నటీనటులు పాల్గొన్నారు. చిత్ర బృందం వారి కళాభినయాన్ని పరీక్షించారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

కర్నూలు సంక్షేమం, న్యూస్‌టుడే : నగరంలోని పాత బస్తీలో ఇటీవల మనోహర్ అనే వ్యక్తి హత్యకు గురైన నేపథ్యంలో సాంఘిక సంక్షేమశాఖ డీడీ రాధిక బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి నిత్యావసర సరకులతో పాటు ఆర్థిక సాయం అందజేశారు.

చెక్‌బౌన్స్ కేసులో నిందితుడికి జైలు

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : చెక్‌బౌన్స్ కేసులో నిందితుడైన స్థానిక బళ్లారి చౌరస్తా ప్రాంతానికి చెందిన జె.కల్యాణ్‌కు ఆరు నెలల జైలుశిక్ష, రూ.5 వేల జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి సరోజనమ్మ తీర్పు ఇచ్చారు. కర్నూలులోని కొత్తపేటకు చెందిన వ్యాపారి ఎస్‌జేవీ రంగయ్య వద్ద కల్యాణ్ రూ.6 లక్షలు అప్పు తీసుకున్నారు. తిరిగి చెల్లించేందుకు బ్యాంకు చెక్కులు ఇచ్చారు. సదరు చెక్కులు బ్యాంకులో చెల్లకపోవడంతో రంగయ్య కోర్టును ఆశ్రయించారు. నేరం రుజువు కావటంతో న్యాయమూర్తి శిక్ష విధించారు.

మామిడిలో సస్యరక్షణ చర్యలు చేపట్టండి

ఉయ్యాలవాడలో మామిడి చెట్లను పరిశీలిస్తున్న రాజాకృష్ణారెడ్డి

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : మామిడి తోటల్లో ఈ ఏడాది పూత అధికంగా వచ్చిందని జిల్లా ఉద్యానశాఖ అధికారి రాజాకృష్ణారెడ్డి తెలిపారు. ప్రస్తుత వాతావరణం కారణంగా తేనెమంచు పురుగుతో పాటు తామర పురుగు ఆశించే ప్రమాదం ఉందని, వాటి నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. మండలంలోని ఉయ్యాలవాడ గ్రామంలో బుధవారం ఆయన మామిడి తోటలను పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు. తేనెమంచు, తామర పురుగు ఆశించడంతో పూత రాలుతోందన్నారు. వాటి నివారణకు ఇమిడాక్లోప్రిడ్ లీటరు నీటిలో 3 మి.లీ కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. ఉద్యానశాఖ ద్వారా 50 శాతం రాయితీతో మామిడి ఫ్రూట్ కవర్లు అందిస్తున్నామన్నారు. ఐదెకరాల రైతులకు 6 వేల కవర్లు అందిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఉద్యాన అధికారిణి అనూష, రైతులు ఉన్నారు.

తుంగభద్రలో ఇసుకతోడేళ్లు

★ నదీగర్భంలో యథేచ్ఛగా అక్రమ తవ్వకాలు

★ పగలే తరలిస్తున్నా పట్టించుకోని అధికారులు

మునగాలపాడు వద్ద జాతీయ రహదారి వంతెన పక్కనే బుధవారం మధ్యాహ్నం ఇసుక తవ్వకాలు

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే : కర్నూలు రూరల్ మండల పరిధిలో తుంగభద్ర నదిలో ఇసుక అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఉచిత ఇసుక పేరుతో అక్రమార్కులు బరితెగిస్తున్నారు. ఎలాంటి అనుమతుల్లేకున్నా.. నదిలో ఎక్కడపడితే అక్కడ తవ్వకాలు సాగిస్తున్నారు. రేయింబవళ్లు ట్రాక్టర్లలో తరలిస్తున్నారు. నిత్యం వందల ట్రాక్టర్ల ఇసుకను తీసుకెళ్లి ఖాళీ స్థలాల్లో డంప్ చేసుకుని.. నగరంలో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇసుక వాహనాలను వేగంగా నడుపుతుండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అక్రమార్కులకు రాజకీయ అండ ఉండటం.. అధికారులకు మామూళ్లు అందుతుండటంతో ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేసే వారు కరవయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

రోజూ వందల ట్రిప్పులు

మండలంలోని మునగాలపాడు, పంచలింగాల, నిడ్జూరు, ఆర్.కొంతలపాడు, పూడూరు, పడిదెంపాడు తదితర గ్రామాల పరిధిలోని నది గర్భంలో, తీరంలో ఇసుక తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. రోజూ ట్రాక్టర్లలో వందల ట్రిప్పులు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు నగరంలో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దూరాన్ని బట్టి ట్రాక్టరు ఇసుక రూ.3 వేల నుంచి రూ.5 వేలతో విక్రయిస్తున్నారు. ఈ లెక్కన రోజూ రూ.లక్షల విలువైన ఇసుకను దోచేస్తున్నారు.

వంతెనలకు ముప్పు

వంతెనల సమీపంలో ఇసుక తవ్వరాదని నిబంధనలున్నా అక్రమార్కులు లెక్క చేయడం లేదు. తుంగభద్ర నదిపై మునగాలపాడు పరిధిలోని జాతీయ రహదారి వంతెన వద్ద, రైల్వే వంతెన సమీపంలో యథేచ్ఛగా తవ్వకాలు సాగిస్తున్నారు. పిల్లర్ల చుట్టూ లోతుగా తోడేస్తున్నారు. దీనివల్ల వంతెనలకు ముప్పు పొంచి ఉన్నా పట్టించుకునే వారు కరవయ్యారు. దీనిపై గనులు, రెవెన్యూ శాఖ, పోలీసు శాఖల ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. అక్రమార్కుల నుంచి అధికారులకు భారీ మొత్తంలో మామూళ్లు అందుతుండటంతోనే పట్టపగలే ఇసుక దోచేస్తున్నా ఇటువైపు చూడటం లేదని ఆరోపిస్తున్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన ఉద్ధృతం

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన ఉద్ధృతం చేస్తామని శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పి.నిర్మల, అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలితమ్మ, సీఐటీయూ జిల్లా కోశాధికారి రేణుకమ్మ హెచ్చరించారు. అంగన్‌వాడీల డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ స్థానిక ధర్నాచౌక్‌లో చేపట్టిన రిలే దీక్షలు బుధవారం మూడోరోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకురాలు బాలదర్గమ్మ మాట్లాడుతూ.. అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు లెనిన్‌బాబు, మల్లికార్జున, చంద్రశేఖర్, చంద్రశేఖర్, వెంకటేష్, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.


మూడో రోజు దీక్షలో పాల్గొన్న అంగన్‌వాడీ సిబ్బంది

మొరాయించిన ఈ-నామ్

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : దేశవ్యాప్తంగా మార్పులో భాగంగా కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం నుంచి ఈ-నామ్ 2.0 అమలుకు శ్రీకారం చుట్టారు. ఈ విధానంలో రైతులు ముందుగా తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. వారి చరవాణికి వచ్చే ఓటీపీ ద్వారా వన్ టైమ్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంది. బుధవారం మార్కెట్‌కు పంట ఉత్పత్తులు తీసుకొచ్చిన రైతులు ముందస్తు సమాచారం ఇవ్వకుండా కొత్త విధానం ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. తమ వద్ద ఆధార్ పత్రాలు, కొందరి దగ్గర చరవాణులు లేవని తెలిపారు. మార్కెట్ కమిటీ కార్యాలయానికి చేరుకుని పాత ఈ-నామ్ విధానంలోనే కొనుగోళ్లు జరపాలని కోరారు. అధికారులు పాత పద్ధతినే కొనుగోళ్లు చేపట్టారు. ఈ-నామ్ విధానం పనిచేయకపోవడంతో వ్యాపారులు మ్యానువల్ విధానంలోనే ధరలను కోట్ చేశారు.

నేడు కమీషన్ ఏజెంట్ల బంద్

ఈ-నామ్ 2.0 వర్షన్ అమలు వల్ల రైతులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్లలో గురువారం బంద్ పాటించనున్నట్లు కమీషన్ ఏజెంట్ల సంఘం ప్రతినిధులు తెలిపారు.

ఎండుమిర్చి గరిష్ఠ ధర రూ.22,131

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం క్వింటా ఎండుమిర్చి గరిష్ఠ ధర రూ.22,131 పలికింది. వేరుసెనగకాయలు రూ.9.820, పొద్దుతిరుగుడు విత్తనాలు రూ.5,309, ఆముదాలు రూ.6,091, మొక్కజొన్నలు రూ.1,589, కందులు రూ.7,660, కందుల వడకలు రూ.3,569, శనగలు రూ.5,169, ఉల్లి రూ.1,049, కొర్రలను రూ.2,219తో వ్యాపారులు కొనుగోలు చేశారు.

(c) eenadu

వెలిగొండ ప్రాజెక్టు నమూనా పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

సొరంగం లైనింగ్ పనులు
జూన్ 15లోగా పూర్తి కావాలి

పెద్దదోర్నాల, యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు రెండో సొరంగం లైనింగ్ పనులు జూన్ 15 నాటికి పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పెద్దదోర్నాల మండలం గంటవానిపల్లె సమీపంలో ఫీడరు కాలువ లైనింగ్ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును అధికారులు వివరించారు. ఇప్పటి వరకు 700 మీటర్ల లైనింగ్ పనులు పూర్తయ్యాయని, రిటైనింగ్ వాల్‌కు సంబంధించి 1,80,000 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనిలో 60 వేల క్యూబిక్ మీటర్ల మేర పనైందని, మిగతా పనులు మే చివరి నాటికి పూర్తి చేస్తామన్నారు. ఫీడరు కాలువ ద్వారా రోజుకు ఒక టీఎంసీ నీరు నల్లమల సాగర్‌కు అందుతుందని అధికారులు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెండో సొరంగంలో జరుగుతున్న పనులను సీఎం పరిశీలించారు. అటవీ, కొండ ప్రాంతం కావడంతో సీఎం పర్యటన ఆద్యంతం పటిష్ఠ భద్రత నడుమ సాగింది.

వెలిగొండతో వెలుగులు తెస్తా!

- మార్కాపురం బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి మార్కాపురం జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతామని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మార్కాపురం జిల్లా ఏర్పాటు చేశామని, జిల్లాపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. మార్కాపురం-తర్లుపాడు రహదారిలో బుధవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. ఈ ఏడాది జులై నాటికి ప్రాజెక్టును పూర్తి చేస్తామని తెలిపారు. వెలిగొండ జలాలను ఇంటింటికి కుళాయిల ద్వారా సరఫరా చేసేందుకు రూ.1,300 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.

ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, మార్కాపురం, మార్కాపురం గ్రామీణ, మార్కాపురం అర్బన్, పెద్దదోర్నాల, వైపాలెం

జిల్లాలో భూవివాదాలు పరిష్కరిస్తామని, రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు ఆదేశాలు జారీచేశానన్నారు. ఎవరైనా భూముల జోలికి వస్తే తాట తీస్తానని హెచ్చరించారు. కలెక్టరేట్ భవన నిర్మాణానికి రూ.50 కోట్లు మంజూరు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. తక్షణమే కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేస్తున్నామని, వెంటనే పనులు ప్రారంభించుకోవచ్చునన్నారు. అనంతరం మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ మోసాలను ఎండగడుతూనే కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇన్‌ఛార్జి కలెక్టర్ పి.రాజాబాబు, జేసీ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, దామచర్ల జనార్దన్, బీఎన్. విజయ్‌కుమార్, తెదేపా వైపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, మారిటైం రాష్ట్ర ఛైర్మన్ దామచర్ల సత్య, తదితరులు పాల్గొన్నారు.

జనంతో మమేకమవుతూ.. సీఎం చంద్రబాబునాయుడు బహిరంగ సభ వినూత్నంగా నిర్వహించారు. కాలర్ మైక్ పెట్టుకొని తన ప్రసంగాన్ని ప్రారంభించిన వెంటనే ర్యాంపుపైకి నడుచుకుంటూ వచ్చి మాట్లాడారు. మధ్యలో మధ్యలో జనాన్ని పలకరించారు. జగన్ వెలిగొండ ప్రాజెక్టుకు కట్టకుండానే జాతికి అంకితం చేశారా. . లేదా.. అని జనాన్ని ప్రశ్నించారు. మహిళల వద్దకు వచ్చినప్పుడు మగవారితో సమానంగా అవకాశాలు కల్పిస్తున్నానని, మీకు స్త్రీశక్తి, ఉచిత గ్యాస్ సిలెండర్లు, తల్లికి వందనం అందిస్తున్నానా.. లేదా.. అని అడిగారు. మార్కాపురం జిల్లా, వెలిగొండ ప్రాజెక్టు, సీఎం చంద్రబాబు బొమ్మలతో ఓ బాలిక తీసుకొచ్చిన ప్లకార్డును తీసుకొని చక్కగా ఉందని బాలికను అభినందించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు: సీఎం పర్యటన సందర్భంగా మార్కాపురం యువతులతో పాటు మహిళలు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గొడుగుల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తక్కువ సమయంలోనే ఏర్పాట్లు చేసి పర్యటనను విజయవంతం చేయడంపై జిల్లా అధికార యంత్రాంగాన్ని సీఎం చంద్రబాబు అభినందించారు.

పర్యటన విజయవంతం: జిల్లాలో సీఎం పర్యటన విజయవంతమైంది. జిల్లా నలుమూలల నుంచి పార్టీ శ్రేణులతో పాటు నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, యువతులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. సభా వేదిక నిండిపోవడంతో చాలామంది బయటే ఉండిపోయారు. సీఎం ప్రసంగం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. సీఎం చంద్రబాబు ప్రసంగం పూర్తయ్యేవరకు చప్పట్లు కొడుతూనే ఉన్నారు. వీరందరికీ ప్రజాప్రతినిధులు, అధికారులు భోజనాలు ఏర్పాటు చేశారు. వీటితోపాటు పండ్లు, చిరుతిండ్లు, సభా వేదికలోని వారికి ప్రత్యేకంగా తయారు చేసిన అల్పాహారాలు అందజేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది.

మరికొన్ని నెలల్లో ప్రాజెక్టు పూర్తి : దగా, మోసానికి బ్రాండ్ అంబాసిడర్ మాజీ సీఎం జగన్. పూర్తి కాని వెలిగొండ ప్రాజెక్టును ఎన్నికల ముందు వచ్చి జాతికి అంకితం చేసిన ఘనత ఆయనదే. ప్రాజెక్టు నీళ్లు ఇస్తానని ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాల ప్రజలను మోసగించారు. రానున్న మరికొన్ని నెలల్లో ప్రాజెక్టు పూర్తవుతుంది.
- నిమ్మల రామానాయుడు, మంత్రి

చంద్రబాబుతోనే అభివృద్ధి: అభివృద్ధి అంటే వెంటనే గుర్తుకొచ్చేది సీఎం చంద్రబాబు. మార్కాపురం జిల్లా అభివృద్ధికి రూ.40 వేల కోట్లతో హార్టికల్చర్ రాబోతోంది. జిల్లాలో వసతుల కల్పనకు రూ.50 కోట్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్నాం.
-మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎంపీ, ఒంగోలు

గతంలో గ్రామాలు మునిగాయి: వెలిగొండ ప్రాజెక్టును సీఎం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. గతంలో ఫీడరు కాలువ గట్లకు గండ్లు పడి గ్రామాలను వర్షపునీరు ముంచెత్తేది. ప్రస్తుతం వాటి మరమ్మతులు శరవేగంగా జరుగుతున్నాయి.
-గూడూరి ఎరిక్షన్‌బాబు, తెదేపా వైపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి

చంద్రన్న దైవంతో సమానం: మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు దైవంతో సమానం. 2022లో ఇదే స్థలంలో ఇచ్చిన మాట ప్రకారం జిల్లా ఇచ్చిన ఘనత ఆయనది. జిల్లాలో రానున్న రోజుల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఈ ప్రాంత యువతను ఆదుకోవాలి.
-కందుల నారాయణరెడ్డి, ఎమ్మెల్యే, మార్కాపురం

సీఎం ఆయుష్షు పెరగాలి : ప్రజలు ఆలోచన చేసి అభివృద్ధి చేసే నాయకులను ఆదరించాలి. వచ్చే ఏడాది ప్రతి ఇంటికి తాగునీరందిస్తాం. కనిగిరి నియోజకవర్గంలో ట్రిపుల్‌ఐటీ, రైలుమార్గం, ఇంటింటికి కుళాయిలు వచ్చాయి. ఇంతటి అభివృద్ధి చేస్తున్న సీఎం చంద్రబాబు ఆయుష్షు పెరగాలి.
-ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఎమ్మెల్యే, కనిగిరి

కంకణం కట్టుకున్నారు: అభివృద్ధికి నిదర్శనం సీఎం చంద్రబాబునాయుడు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి మార్కాపురం జిల్లా ఇచ్చిన ఘనత ఆయనది. వెలిగొండ ప్రాజెక్టు పూర్తికి కంకణం కట్టుకున్నారు. సుంకేసుల, గొట్టిపడియ, కాకర్ల రిజర్వాయర్లకు నీరొస్తే ప్రజలు సంతోషంగా ఉంటారు. **- ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎమ్మెల్యే, గిద్దలూరు**

మహిళల కోలాట ప్రదర్శన

బహిరంగ సభకు హాజరైన ప్రజలు

సభకు వాహనాల్లో తరలి వస్తున్న పసుపు దండు

విజయ సంకేతం చూపుతున్న తెలుగు తమ్ముళ్లు

రేపు ఉద్యోగ మేళా

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక పాత రిమ్స్‌లోని కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎస్.పద్మ తెలిపారు. 18 నుంచి 40 ఏళ్లలోపు వయసు కలిగి ఉండి పదోతరగతి నుంచి పీజీ వరకు విద్యార్హత గల వారు అర్హులన్నారు. ఆసక్తి గల వారు తమ ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని ఆమె బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

వైభవంగా లక్ష్మీనారాయణుడి చక్రస్నానం

మార్కాపురంలో నిర్వహిస్తున్న శ్రీదేవీ భూదేవి సమేత ఆమలక లక్ష్మీనారాయణస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారి చక్రస్నానం నిర్వహించారు. భక్తులు చక్రస్నాన జలాన్ని పవిత్రంగా శిరస్సుపై జల్లుకుని భక్తి ప్రపత్తులు చాటుకున్నారు.
–న్యూస్‌టుడే, మార్కాపురం గ్రామీణం

పంజాబీపై పట్టు పెంచుకుంటూ!

- పీఎంశ్రీ బడుల్లో బహుభాషలపై శిక్షణ

ఏక్ భారత్... శ్రేష్ఠ భారత్‌లో భాగంగా పీఎంశ్రీ పాఠశాలల్లోని పిల్లలకు దేశంలోని ఇతర ప్రధాన భాషలపై అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా కొమరోలు మండలం ఇడమకల్లు ప్రాథమికోన్నత పాఠశాలలో పంజాబీలో శిక్షణ ఇస్తున్నారు. చిన్నారుల్లో దేశభక్తి, పరస్పర గౌరవం, జాతీయ సమైక్యతా భావన బలపడేలా ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.
- న్యూస్‌టుడే, కొమరోలు గ్రామీణం

పంజాబీ అక్షరాలను ప్రదర్శిస్తున్న ఇడమకల్లు పాఠశాల విద్యార్థులు

సంస్కృతిపైనా అవగాహన

ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా మొత్తం మూడు విడతల్లో యాభై పాఠశాలలను పీఎంశ్రీ పథకం కింద ఎంపిక చేశారు. వీటిలో జడ్పీ, ఆదర్శ, కస్తూర్బా విద్యాలయాలు ఉన్నాయి. వీటిలో ఒకటైన ఇడమకల్లు ప్రాథమికోన్నత పాఠశాలతో పాటు మరికొన్ని విద్యాలయాల్లోని ఆరు, ఏడు, ఎనిమిది తరగతుల విద్యార్థులకు పంజాబీ భాషపై ప్రాథమిక శిక్షణ ఇస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఇన్‌స్ట్రక్టర్లను నియమించారు. అవసరమైన వీడియోలనూ బడులకు పంపారు. వీటిని తెరలపై ప్రదర్శిస్తున్నారు. అక్కడి సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచేందుకు... అక్కడి వంటకాలతో ఫుడ్ ఫెస్టివల్, వస్త్రధారణ పోటీలు, పాటలు, నృత్య ప్రదర్శనలు వంటివి నిర్వహిస్తున్నారు. ఆయా అంశాల్లో పోటీలు నిర్వహించి ప్రతిభ చాటిన వారికి బహుమతులు ఇస్తున్నారు. ఇందుకోసం ఒక్కో పాఠశాలకు కేంద్రం రూ.25 వేలు చొప్పున నిధులు ఇస్తోంది. పిల్లలు పంజాబీ బాషను ఉత్సాహంగా నేర్చుకుంటున్నారని... కొత్త అంశాలు తెలుసుకునేందుకు ఉత్సుకత చూపుతున్నారని ఇడమకల్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాశిం వలీ తెలిపారు.

ఏకేయూ బీఎడ్ పరీక్షలు ప్రారంభం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం పరిధిలో బుధవారం బీఎడ్ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మొత్తం 43 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్షల పర్యవేక్షణకు 45 మంది అబ్జర్వర్లు, మూడు స్క్వాడ్ బృందాలను నియమించినట్లు పరీక్షల విభాగం అధికారి జి.సోమశేఖర తెలిపారు. తొలిరోజు పరీక్షలో చూసిరాతలకు పాల్పడిన 9 మంది విద్యార్థులను స్క్వాడ్ బృందాలు డిబారు చేశాయి.

ఆశాజనకంగా పసుపు ధరలు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : జిల్లాలో పసుపు ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. రబీలో సుమారు 1,500 ఎకరాల్లో రైతులు పంటను సాగు చేశారు. ఎకరాకు రూ.1.50 లక్షల పెట్టుబడి పెట్టిన రైతులకు 70 నుంచి 90 పుట్ల (పుట్టు 240 కిలోలు) వరకు దిగుబడి వస్తోంది. ఇప్పటికే రైతుల చేతికి పంట రావడంతో వ్యాపారులు పచ్చి పసుపు కొమ్ములు పుట్టు రూ.4,500 వంతున కొనుగోలు చేస్తున్నారు. మంచి ఆదాయం కళ్లచూస్తుండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

జన గణనకు సన్నద్ధం!

- రేపటి నుంచి మండల అధికారులకు శిక్షణ

న్యూస్‌టుడే, కలెక్టరేట్

ప్రజల జీవన ప్రమాణాలను మార్చేందుకు ఉద్దేశించిన పథకాల రూపకల్పనకు జనాభా లెక్కలే కీలకం. పాలనా సౌలభ్యం, పేదరిక నిర్మూలనకు జనగణన దోహద పడనుంది. సాధారణంగా ప్రతి పదేళ్లకొకసారి జనాభా గణన జరగనుంది. చివరిసారిగా 2011లో నిర్వహించిన జనాభా లెక్కల అనంతరం 2021లో చేపట్టాల్సి ఉండగా; కరోనా తదితర కారణాలతో నిలిచిపోయింది. జిల్లాల విభజన అనంతరం తొలిసారిగా ఈ ఏడాది ఏప్రిల్ నుంచి చేపట్టనున్న జన గణనకు ఏర్పాట్లు చురుగ్గా జరుగు తున్నాయి. తొలుత గృహాలు, ఆయా కుటుంబాల్లోని సభ్యుల నమోదుకు కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది. మొదటి దశలో ప్రతి నివాసానికెళ్లి ఇల్లు ఏ తరహా నిర్మాణం, వంటగది, మరుగుదొడ్డి, ఏయే పరికరాలు ఉన్నాయి తదితర వివరాలతో మొత్తం 32 ప్రశ్నలు నమోదు చేస్తారు. ఒక్కో ఎన్యుమరేటర్‌కు 200 గృహాలు కేటాయించారు.

ఇందులో భాగంగా ఏప్రిల్ 15 నుంచి నెలాఖరు వరకు కేంద్రం ప్రకటించిన ప్రత్యేక యాప్‌లో కుటుంబ వివరాలన్నీ వ్యక్తిగతంగా ఎవరైనా నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. మే 1వ తేదీ నుంచి నెలాఖరులోగా ఎన్యుమరేటర్లు వారి పరిధిలో ఇంటింటా తిరిగి పూర్తి వివరాలు సేకరించనున్నారు. అదే సమయంలో వ్యక్తిగతంగా యాప్‌లో నమోదు చేసుకున్న వారి వివరాలను కూడా మరోసారి పున:పరిశీలించనున్నారు. అదే సమయంలో ప్రతి ఇంట్లోనూ ఎంత మంది కుటుంబ సభ్యులు నివాసం ఉంటున్నారో నమోదు చేస్తారు. రెండో దశ కింద 2027, ఫిబ్రవరిలో 21 రోజులపాటు ఇంటింటికెళ్లి జనాభా గణన చేపట్టనున్నారు. తొలి దశలో నమోదు చేసిన కుటుంబ సభ్యుల సంఖ్య స్థానంలో వారి పేర్లు నమోదు చేస్తారు.

జిల్లాల వారీగా వివరాలు

జిల్లా	ఎన్యుమరేటర్లు	పర్యవేక్షకులు
ప్రకాశం	3,357	590
మార్కాపురం	2,130	375

కొత్త జిల్లా ప్రకారమే...

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉండగా; 2022లో జిల్లాల విభజనతో 8 నియోజకవర్గాలతో ప్రకాశం జిల్లా పరిమితమైంది. 2025, డిసెంబరు 31వ తేదీన మరోసారి జిల్లాల ,పునర్విభజనతో మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం నియోజకవర్గాలతో కొత్తగా మార్కాపురం జిల్లా ఏర్పాటైంది. అదే సమయంలో కందుకూరు, అద్దంకి నియోజకవర్గాలు ప్రకాశంలో విలీనమయ్యాయి. కొత్త జిల్లాల ప్రకారం గ్రామాలు, పట్టణాల్లో జనాభా లెక్కలు చేపట్టనున్నారు. ఈ సారి గణన ప్రక్రియ మొబైల్ యాప్, ఆన్‌లైన్ ద్వారా డిజిటల్ విధానంలో జరగనుంది. ఈ మేరకు ఇప్పటికే ఎన్యుమరేషన్ బ్లాకుల ఏర్పాటుతోపాటు సిబ్బంది నియామకం చేపట్టారు. జనగణన ప్రక్రియకు సంబంధించి స్థానిక కలెక్టరేట్‌లో ఈ నెల 27వ తేదీ నుంచి మార్చి 1వ తేదీ వరకు మూడు రోజులపాటు ప్రకాశం జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీవోలు, కమిషనర్లు, ఏఎస్వోలకు శిక్షణ ఇవ్వనున్నారు. మార్చి 5, 6,7వ తేదీల్లో మార్కాపురం జిల్లాలోని మండల అధికారులకు మార్కాపురం కేంద్రంలో శిక్షణ ఇచ్చే విధంగా ప్రణాళిక చేశారు.

ప్రకాశం జిల్లా: విష్ణుప్రియ టివిఎస్, ఒంగోలు: 7799121619 | ఎలైట్ టివిఎస్, ఒంగోలు: 7095559009 | పవిత్ర సాయి టివిఎస్, మార్కపూర్: 9440355913 | శ్రీ సాయి శ్రీనివాస టివిఎస్, గిద్దలూరు: 9394893246 | సుస్మిత టివిఎస్, మేదరమెట్ల: 9632301264 | రాణి టివిఎస్, సింగరాయకొండ: 8341785467 | జెఆర్ఆర్ టివిఎస్, కంభం: 7330996544 | తిరుమల సాయి టివిఎస్, దోర్నాల: 9010800500 | శ్రీ బాలాజీ టివిఎస్. పామూరు 9966643264 | వాసవి టివిఎస్, కనిగిరి: 9059723608 | సుగుణ టి.ఎస్, దర్శి 95336225588 | శ్రీ వారాహి టివిఎస్, కందుకూరు: 9010402532 | బాపట్ల జిల్లా: విష్ణు ప్రియ టివిఎస్, చీరాల: 6281023626 | శివ ప్రియ ఆటోమోటివ్స్, అద్దంకి: 9985130799 | గాయత్రి మోటార్స్, ఇంకొల్లు 9573272099 | ఎ & ఎ ఆటోమోటివ్స్, మార్టూరు: 9704663217 | సయ్యద్ మోటార్స్ బాపట్ల: 9701309789 | పవన్ ఆటోమోటివ్స్, రేపల్లె: 9885709107 | విజయ లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్, చెరుకుపల్లి: 9346128595 | పవన్ మోటార్స్, కొల్లూరు: 9866709107.

(c) eenadu

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు

28న గుంటూరులో రాష్ట్రస్థాయి వక్త పోటీలు

ఒంగోలు నగరం: జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా ఈ నెల 28న గుంటూరు కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో జన విజ్ఞాన వేదిక వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నట్లు జేవీవీ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు డాక్టర్ కె.నాగేశ్వరరావు తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను బుధవారం స్థానిక సంస్థ కార్యాలయంలో ఆవిష్కరించారు. 'రాష్ట్రస్థాయి వక్తృత్వ సంబరాలు ది వాయిస్ ఆఫ్ యంగ్ లీడర్స్ వక్త- 2026' జేవీవీ రాష్ట్ర కమిటీ అన్ని జిల్లాల్లో నిర్వహించినట్లు చెప్పారు. ప్రకాశం, మార్కాపురం జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజేతలైన మొదటి ముగ్గురు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. 15 జిల్లాల నుంచి విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. గుంటూరు వచ్చే విద్యార్థులకు భోజన వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వేదిక రాష్ట్ర కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్లు వెల్లడించారు. రాష్ట్రస్థాయిలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా రూ.25 వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు, తృతీయ బహుమతి రూ.10 వేలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వేదిక నాయకులు కొల్లా మధు, చిన్నాజీ తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పద స్థలం పరిశీలన

మద్దిపాడు, న్యూస్‌టుడే: మండల పరిధిలో వివాదంలో ఉన్న స్థలాన్ని బుధవారం ఒంగోలు డీఎల్పీవో సువార్తమ్మ పరిశీలించారు. మండలంలోని కొలచనకోట గ్రామ పరిధిలో రహదారి స్థలం వివాదాస్పదంగా మారింది. ఈ అంశంపై కోర్టులోనూ విచారణ కొనసాగుతోంది. సదరు స్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని మీకోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజాబాబుకి బాజపా మండల అధ్యక్షుడు చెన్నుపల్లి వెంకటరమణ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణాధికారిగా సువార్తమ్మ సదరు స్థలాన్ని పరిశీలించారు. ఈ సమయంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరగడంతో వారి వద్ద ఉన్న పత్రాలను పరిశీలించారు. తుది నివేదికను డీపీవోకు అందజేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రఘుబాబు, హరిప్రసాద్, పంచాయతీ కార్యదర్శి మీరా పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బోధనోపకరణాల ప్రదర్శన

చీమకుర్తి, న్యూస్‌టుడే: మండలంలోని పల్లామల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో సముదాయం స్థాయిలో నిర్వహించిన బోధనోపకరణాల ప్రదర్శన ఆకట్టుకుంది. పాఠశాల సముదాయ ఛైర్మన్ ఎస్.సాయి బుధవారం ఈ ప్రదర్శనను ప్రారంభించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు బోధనోపకరణాలు, నమూనాలు తయారు చేసి వాటి గురించి వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో పల్లామల్లి ఉన్నత పాఠశాల ప్రథమ స్థానాన్ని, చండ్రపాడు ఉన్నత పాఠశాల జట్టు ద్వితీయ స్థానాన్ని పొందాయి. కార్యక్రమంలో ఎం.రామ్మోహన్‌రావు, ఉపాధ్యాయులు పి.శ్రీనివాసులు, జె.ఎలిషా రాణి తదితరులు పాల్గొన్నారు.

తాము తయారు చేసిన బోధనోపకరణాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

రేషన్ డీలర్లను ఆదుకోవాలి

ముండ్లమూరు, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దివిలీల మాధవరావు అన్నారు. ముండ్లమూరులో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీలర్ల డిమాండ్లు పరిష్కరించాలని ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేస్తామన్నారు. రాష్ట్రంలో 29,500 మంది రేషన్ డీలర్లు ఉన్నారని, తక్కువ కమిషన్‌తో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆహార భద్రత చట్టం ప్రకారం కమిషన్ ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. పొరుగు రాష్ట్రం తెలంగాణలో కేజీకి రూపాయి నలభై పైసలిస్తున్నారని చెప్పారు. గౌరవ వేతనం రూ.5వేలు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తదితరులను కలిసి విన్నవిస్తామన్నారు. కార్యక్రమంలో డీలర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాధవరావు

28 నుంచి మాజీ సైనికుల సమస్యల పరిష్కార వేదిక

కర్నూలు వి.క్యాంపు, న్యూస్‌టుడే: సాయుధ దళాల వెటరన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 28, మార్చి 1న తేదీల్లో కర్నూలు నగరంలోని ఏపీఎస్పీ రెండో బెటాలియన్‌లోని టీజీవీ కల్యాణ మండపంలో మాజీ సైనికుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు సికింద్రాబాద్ ఏఓసీ డిప్యూటీ డైరెక్టర్ శివరాజ్‌నాయక్ తెలిపారు. కర్నూలు, ప్రకాశం, అనంతపురం, వైఎస్సార్ కడప జిల్లాల్లోని మాజీ సైనికులంతా పాల్గొనాలని సూచించారు. మొదటి రోజు స్పర్శ్ ఏర్పాట్లు, ఆర్జీల స్వీకరణ ఉంటుందన్నారు. రెండోరోజు సమస్యల పరిష్కారం ఉంటుందన్నారు. మధ్యాహ్నం భోజన వసతి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 75 ఏళ్లు దాటిన వారు సహాయకుడిని వెంట తీసుకురావచ్చన్నారు.

శాంతిభద్రతల సమస్య తలెత్తకూడదు

చీమకుర్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని దిన్నెపురం కూడలిలో నిర్మాణాల తొలగింపు, విగ్రహాల ఏర్పాటు విషయమై నెలకొన్న వివాదాన్ని సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని ఒంగోలు డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు సూచించారు. బుధవారం రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, కమిషనర్ రామకృష్ణ, సీఐ ప్రసాద్‌తో కలిసి సమావేశమయ్యారు. వివాదానికి సంబంధించిన పెద్దలు, స్థానికులను పిలిపించి ఈ విషయమై చర్చించి భవిష్యత్తులో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచించారు. సంఘటనా స్థలం వద్ద పోలీసు పికెట్ కొనసాగుతోంది.

ఆక్రమణను ప్రశ్నించిన మహిళపై వైకాపా నేత దాడి!

బేస్తవారపేట, న్యూస్‌టుడే: తమ పొలం, ఇంటి స్థలాన్ని ఆక్రమించడాన్ని ప్రశ్నించిన మహిళపై వైకాపాకు చెందిన నాగయ్య అనే వ్యక్తి తీవ్రంగా దాడి చేసి గాయపరిచాడు. బేస్తవారపేట మండలం పెంచికలపాడు గ్రామ పంచాయతీ కాలనీలో బుధవారం ఈ ఘటన చోటుచేసుకుంది. బాధిత మహిళ కత్తి మేరీ హేమలత, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామంలో వారికి కొంత పొలం, ఇంటి స్థలం ఉంది. కొన్నాళ్ల క్రితం ఈ స్థలం ... వారి బంధువు, వైకాపా వార్డు సభ్యుడు కత్తి నాగయ్య ఆక్రమించుకుని తన పేరిట మార్చుకున్నారు. ఈ విషయమై బుధవారం ఆయన ఇంటికి వెళ్లి మేరీ హేమలత ప్రశ్నించారు. దీంతో నాగయ్య ఆగ్రహం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులతో కలిసి రాళ్లు, ఇటుకలతో దాడి చేసినట్లు బాధితులు ఆరోపించారు. తలకు తీవ్రగాయాలు కావడంతో కుటుంబ సభ్యులు ఆమెను 108 వాహనంలో కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రక్తగాయాలతో మేరీ హేమలత

ప్రతిభ జోడింపు..కళల మేళవింపు

❖ అన్నింటా రాణించేలా విద్యార్థులకు శిక్షణ

న్యూస్‌టుడే, రావినూతల (మేదరమెట్ల):

విద్యార్థుల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా రావినూతల జడ్పీ ఉన్నత పాఠశాలలో వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. సంప్రదాయ బోధనకే పరిమితం కాకుండా కళలు, క్రీడలు, మానసిక వికాసానికి ప్రాధాన్యమివ్వడంతో వారు ఆల్‌రౌండర్లుగా రాణిస్తున్నారు.

ఒంగోలులో నాటిక ప్రదర్శిస్తున్న విద్యార్థులు

కేవలం చదువులకే పరిమితమైతే భావి పౌరులకు మంచి భవిత ఉండదని రావినూతల ఉపాధ్యాయ బృందం గుర్తించింది. దీంతో గ్రామానికి చెందిన బొంతు దశరథతో కలిపి పాఠశాలలో సాంస్కృతిక విభాగాన్ని ఏర్పాటు చేసి వారిని కళాకారులుగా తీర్చిదిద్దారు. వారితో సామాజిక స్పృహవున్న నాటికా ప్రదర్శనలిప్పించారు. ఇటీవల ఒంగోలులో ఎన్టీఆర్ కళాపరిషత్ నాటకోత్సవాల్లో విద్యార్థులు ప్రదర్శించిన 'మానవుడే భస్మాసురుడు' నాటిక విమర్శకుల ప్రశంసలందుకుంది.

జిల్లా, రాష్ట్రస్థాయిలో సత్తా..

ప్రస్తుత సమాజంలో పోటీతత్వం పెంచేందుకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, యోగాలో ప్రత్యేక శిక్షణ అందించారు. స్కూలుకు చెందిన విద్యార్థులు యాభైమంది జిల్లా, రాష్ట్రస్థాయిలో రాణించారు. అయిదుగురు విద్యార్థులు యోగాలో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వక్తృత్వంలో ముగ్గురు రాష్ట్రస్థాయిలో రాణించగా, జిల్లాస్థాయిలో పది మంది సత్తాచాటారు. చిత్రలేఖనంలో రాష్ట్రస్థాయికి ఇద్దరు, జిల్లాస్థాయికి అయిదుగురు ఎంపికయ్యారు. క్రికెట్‌లో రాష్ట్రస్థాయికి ఒకరు, జిల్లాస్థాయికి ముగ్గురు ప్రాతినిధ్యం వహించారు. చిత్రలేఖనంలో ఇద్దరు జిల్లాస్థాయి, ఇరవైమంది జిల్లాస్థాయిలో సత్తా చాటారు. పాఠశాలలో ఉన్న గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరూ నిత్యం సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహిస్తున్నారు. నీతి కథలు, ప్రముఖుల జీవిత చరిత్రలు చదివేలా వారికి తర్ఫీదునిస్తున్నారు.

భాగస్వామ్యం పెంచుతున్నాం

పాఠశాలలో 150 మంది విద్యార్థులున్నారు. గతంలో ప్రవేశాలు తక్కువగా ఉండేవి. గ్రామస్థుల భాగస్వామ్యంతో పలు సంస్కరణలు తీసుకొచ్చాం. వివిధ రంగాల్లో పిల్లలు రాణిస్తున్నారు. -రాఘవరెడ్డి, హెచ్‌ఎం, రావినూతల జడ్పీ ఉన్నత పాఠశాల

క్రీడాకాంతులీనుతున్న చందలూరు

దర్శి: దర్శి మండలం చందలూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో జాతీయ, రాష్ట్రస్థాయిలో రాణిస్తున్నారు. ఈ నెల 17న రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి చదరంగం పోటీలో పాఠశాలకు చెందిన కె.రాజవైష్ణవి ప్రథమ, జి.నవజయంతి తృతీయ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. దయాసాగర్ హ్యాండ్‌బాల్ పోటీల్లో జాతీయస్థాయికి ఎదిగారు. గతంలో ఇదే పాఠశాల నుంచి హ్యాండ్‌బాల్, త్రోబాల్, అథ్లెటిక్స్‌లో ప్రేమ్‌కుమార్, ఆనంద్ విజయకుమార్, బ్రెట్‌లీ, తదితరులు జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటారు. పాఠశాల అంతా పూలు, పండ్ల మొక్కలతో నందనవనాన్ని తలపిస్తోంది. మధ్యాహ్న భోజనంలో పాఠశాల ఆవరణలో సేంద్రియ విధానంలో పండించిన కూరగాయలనే వినియోగిస్తున్నారు. 2025 సంవత్సరానికి జిల్లా స్థాయి స్వచ్ఛ పాఠశాల అవార్డుకు ఎంపికవ్వగా హెచ్‌ఎం గురుప్రసాద్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జ్ఞాపిక అందుకున్నారు.

చందలూరు పాఠశాలలో పెంచిన పూలు, ఆకుకూరలు, పండ్ల చెట్ల మధ్య ఉపాధ్యాయ బృందం

పాడికి కూటమి చేయూత

❖ వివిధ రూపాల్లో పోషకులకు సాయం

న్యూస్‌టుడే - కంభం

పాడి పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ప్రత్యేక పశు వైద్య, గర్భకోశ చికిత్సా శిబిరాలు నిర్వహిస్తోంది. పోషకులకు మేలు కలిగేలా పెయ్యి దూడలు పుట్టేలా లింగ నిర్ధారణ వీర్యం సరఫరా చేస్తోంది. రాయితీ పథకాలు సైతం అమలు చేస్తోంది.

లేగ దూడల అందాల ప్రదర్శనలో భాగంగా రైతుకు బహుమతి అందజేస్తున్న అధికారులు

దూడలకు అందాల పోటీలు

పోషకులను ప్రోత్సహించేందుకు లేగ దూడలకు అందాల పోటీలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గతేడాది 35 నిర్వహించగా... ఈ ఏడాదీ అదేస్థాయిలో నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఒక్కో శిబిరానికి రూ.20 వేలు ఖర్చు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 2.18 లక్షల లేగ దూడలు ఉన్నాయి. ఏడాదిన్నరలోపు వాటికి ప్రదర్శనల్లో బహుమతులు అందజేస్తున్నారు. గేదెలు, దూడలు ఆరోగ్యంగా ఉండేందుకు బలం, నట్టల నివారణ మందులు అందజేస్తున్నారు. మార్చి నెలాఖరు వరకు వీటిని నిర్వహించనున్నారు.

గ్రాసం పెంపకానికి ఆసరా

పాడి రైతులకు పచ్చి మేత కొరత తీర్చేలా ఉపాధి హామీ పథకం ద్వారా చేయూతనందిస్తున్నారు. హరిత గోపాలం పథకంలో భాగంగా ఒక్కో రైతు ఎకరా వరకూ గడ్డి పెంచుకోవచ్చు. తద్వారా రూ.20 వేల వరకు లబ్ధి చేకూరనుంది. ఉమ్మడి జిల్లాలో 24 వేల ఎకరాల్లో సాగు చేసేందుకు అవకాశం కల్పించారు. పశువుల వసతి గృహాల నిర్మాణానికీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఉపాధి నిధులతో నియోజకవర్గానికి ఒకటి చొప్పున యానిమల్ హాస్టల్‌ను రూ.10 లక్షలతో నిర్మించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పథకాలను పోషకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయా కార్యక్రమాల అమలు కార్యనిర్వాహణాధికారి డాక్టర్ పి.మురళీకృష్ణ తెలిపారు.

మార్చి 6 నుంచి ఉగ్ర నర్సింహస్వామి ఉత్సవాలు

శ్రీదేవి, భూదేవి సమేత ఉగ్ర నర్సింహ స్వామి మూలవిరాట్

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని జి.ఉమ్మడివరం గ్రామ శివారులోని కొండపై వెలసిన ఉగ్రనర్సింహ స్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 6 నుంచి 8 వరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఆలయ సేవా సమితి, ధర్మకర్తల మండలి సభ్యులు తెలిపారు. 6న ధ్వజా రోహణంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. 7న విష్వక్సేన ఆరాధన, గణపతి పూజ, నవగ్రహ పూజ, అఖండ దీపారాధన, కలశ స్థాపన, సుదర్శన, లక్ష్మీగణపతి, వాస్తు, రుద్రహోమాలు, 8న శ్రీదేవి, భూదేవి సమేత ఉగ్రనర్సింహ స్వామికి లక్ష కుంకుమార్చన, విష్ణు సహస్ర నామార్చన, సామూహిక కల్యాణం నిర్వహించి మహామంగళ హారతి, ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేస్తారు. ఈ సందర్భంగా హాజరయ్యే భక్తులకు దాతల ఆధ్వర్యంలో అన్నసంతర్పణ, త్రినేత్ర యూత్ ఆధ్వర్యంలో శీతల పానీయాలు పంపిణీ చేస్తారు.

28 నుంచి రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ టోర్నీ

ఒంగోలు క్రీడావిభాగం, న్యూస్‌టుడే: ఈ నెల 28, మార్చి ఒకటో తేదీల్లో ఒంగోలులోని హైదరీ ఆఫీసర్స్ క్లబ్‌లో గుమ్మడి పవన్‌కుమార్ స్మారక రాష్ట్రస్థాయి ఇన్విటేషన్ బ్యాడ్మింటన్ డబుల్స్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి పావులూరి విజయ్‌కృష్ణ, టోర్నీ కార్యనిర్వాహక కార్యదర్శి కొమ్మినేని లక్ష్మణ్‌చౌదరి బుధవారం తెలిపారు. ఈ టోర్నీలో విజేతలకు రూ.40 వేలు, రన్నరప్ జోడీకి రూ.30 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన వారికి రూ.20 వేలు, నాలుగో స్థానంలో నిలిచిన జోడీకి రూ. పదివేలు అందజేస్తామని తెలిపారు. ఆసక్తి కలిగిన జట్లు 90329 72973, 92900 00040 ఫోన్‌నంబర్లలో సంప్రదించాలని సూచించారు. తొలుత ఎంట్రీలు నమోదు చేసుకున్న 32 జట్లను మాత్రమే టోర్నీలో ఆడటానికి అనుమతిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు.

కనిగిరి ఆర్డీవో, డీఎస్పీ... ప్రధాన కార్యాలయాలకు అటాచ్

కనిగిరి, న్యూస్‌టుడే: 2018 గ్రూప్-1 నియామకాల్లో అవకతవకలు చోటు చేసుకున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో... హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పలువురిని ఆయా శాఖల ప్రధాన కార్యాలయాలకు అటాచ్ చేశారు. ఆ క్రమంలో కనిగిరి ఆర్డీవో జి.కేశవర్ధన్‌రెడ్డిని జీఏడీకి, డీఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్‌ను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ప్రభుత్వం నుంచి బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి.

వేతనాలు పెంచాలని అంగన్‌వాడీ సిబ్బంది ధర్నా

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల వేతనాల పెంపుతోపాటు, దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ మాట్లాడుతూ.. అంగన్‌వాడీల వేతనాలు పెంచనున్నట్లు సార్వత్రిక ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా వేతనాలు పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పని భారం తగ్గించడంతోపాటు, ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మె ఒప్పందాలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలన్నారు. శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పి.కల్పన, సీఐటీయూ నాయకులు ఎం.రమేష్, రాజేశ్వరి, లతారెడ్డి, గీత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమానికి సమష్టి కృషి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏపీ జేఏసీ అమరావతిని మరింత బలోపేతం చేయడంతోపాటు, ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం సమష్టిగా కృషి చేయాలని ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. స్థానిక రెవెన్యూ భవన్‌లో బుధవారం ఏపీ జేఏసీ అమరావతి జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ. క్షేత్రస్థాయిలో ఉద్యోగ సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించనున్నట్లు తెలిపారు. మార్చి 8న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా ఉద్యోగులందరూ భాగస్వాములు అయ్యేలా ప్రత్యేక వేడుకలు నిర్వహించాలని సూచించారు. నూతన జిల్లా ఆవిర్భావం నేపథ్యంలో మార్కాపురానికి కొత్త కార్యవర్గాన్ని నియమించడంతోపాటు, సంఘాన్ని బలోపేతం చేయాలన్నారు. అనంతరం ఉద్యోగ సంఘాల ఐక్యత, సంస్థాగత నిర్వహణపై చర్చించారు. సమావేశంలో జిల్లా ఛైర్మన్ పి.మధుసూదనరావు, ఛైర్‌పర్సన్ జయలక్ష్మి, నాయకులు ఆంజనేయులు, సాయి శ్రీనివాసరావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 121, రిటైల్ లైవ్ - 148, చికెన్ విత్ స్కిన్ - 215, చికెన్ స్కిన్‌లెస్- 244

రోడ్డు ప్రమాదంలో వ్యాపారి మృతి



పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి-ఒంగోలు రహదారిపై అగ్రహారం వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో పొదిలికి చెందిన గ్రానైట్ క్రషింగ్ యూనిట్ యజమాని **సింగంశెట్టి సత్యనారాయణ** (55) మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యుల సమాచారం మేరకు సత్యనారాయణ బుధవారం ఉదయం అగ్రహారం సమీపంలోని తన గ్రానైట్ క్రషింగ్ యూనిట్‌కు ఆర్టీసి బస్సులో వెళ్లాడు. అగ్రహారం గ్రామం వద్ద బస్సు దిగి యూనిట్ దగ్గరకు నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొంది. స్థానికులు గమనించి పొదిలిలోని ఓ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చనిపోయారు. ఆయనకు భార్య సుజాత, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మర్రిపూడి ఎస్సై రమేష్‌బాబు తెలిపారు.

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

చీమకుర్తి, న్యూస్‌టుడే: మండలంలోని మర్రిచెట్లపాలెంలో బత్తుల వెంకట్రావు(39) అనే వ్యక్తి ఉరివేసుకొని మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... అదే గ్రామానికి చెందిన అతడు ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. మద్యానికి బానిసగా మారిన నేపథ్యంలో తలెత్తిన కుటుంబ కలహాలతో ఇంట్లో ఫ్యాను కొక్కేనికి ఉరి వేసుకొని బలవన్మరణం చెందాడు. అతడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ డి.ప్రసాద్ తెలిపారు.

భార్యాభర్తలపై కేసు నమోదు

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: మండలంలోని ఉప్పుగుండూరులో భర్తకు దూరంగా ఉంటున్న ఓ మహిళ పలువురి సహకారంతో బయటి ప్రాంతాల నుంచి యువతులను తీసుకొచ్చి వ్యభిచార గృహం నిర్వహిస్తుందనే విషయాన్ని గుర్తించిన భర్త తన చరవాణిలో చిత్రీకరించేందుకు మంగళవారం రాత్రి ప్రయత్నించారు. దీంతో అక్కడున్న నలుగురు యువకులు అతడిపై దాడి చేశారు. ఈ ఘటనపై అతను వెంటనే నాగులుప్పలపాడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఇదే సమయంలో సదరు మహిళ తనపై భర్త కూడా దాడి చేశారని ఒంగోలు జీజీహెచ్ అవుట్‌పోస్ట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్సై మహేంద్రనాయక్ బుధవారం విచారణ చేపట్టారు. ఇరువురి ఫిర్యాదుల మేరకు భార్యాభర్తలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ప్రమాద స్థలంలో చేపల కోసం ఎగబడుతున్న ప్రజలు

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ దుర్మరణం

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: చేపల లోడుతో వెళ్తున్న మినీలారీ.. బొలెరో వాహనం ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా.. మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన త్రిపురాంతకం మండలం దీవేపల్లి సమీపంలోని అనంతపురం-అమరావతి జాతీయ రహదారిపై బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కడప జిల్లా వేంపల్లి మండలం సాజిద్‌నగర్‌కు చెందిన దూదేకుల షౌకత్ (40) చెన్నూరు నుంచి మినీ లారీలో చేపలు తీసుకుని కోల్‌కతాకు బయలుదేరారు. త్రిపురాంతకం మండలంలోని దీవేపల్లి సమీపంలోకి రాగానే కర్నూలు వైపు వెళుతున్న బొలెరో వాహనం లారీ ఎదురెదురుగా ఢీకొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో వాహన చోదకులు షౌకత్, ఉరుకుందుకు తీవ్ర గాయాలు కావడంతో పాటు వాహనాలు బోల్తాపడ్డాయి. దీంతో విషయం తెలుసుకున్న 108, హైవే అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రులను యర్రగొండపాలెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ మినీ లారీ చోదకుడు షౌకత్ మృతిచెందారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

చేపలు బయటపడ్డాయని తెలియడంతో..

ప్రమాదంలో మినీ లారీ బోల్తాపడిన సమయంలో అందులో ఉన్న చేపలు బయటపడడంతో పాటు చోదకుడుకి తీవ్ర గాయాలు అయ్యాయి. అయితే చేపల లోడుతో వెళుతున్న లారీ కిందపడిందని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాద స్థలంలో చెల్లాచెదురుగా పడి ఉన్న చేపలను గుట్టలుగా వేసుకుని పెద్ద పెద్ద గోతాల్లో నింపి తీసుకుని వెళ్లారు.

తాకితే..బుక్కైపోతామంతే..

❖ వాట్సప్‌లో నకిలీ ఏపీకే ఫైల్స్

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే:

ఆంధ్రప్రదేశ్‌లో ఆర్టీవో (రవాణా శాఖ) పేరుతో వాట్సప్‌లో వచ్చే ఫేక్ apk ఫైల్స్ సైబర్ మోసాలకు కారణమవుతున్నాయని పోలీస్ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇవి ఫోన్ హ్యాక్ చేసి బ్యాంకు ఖాతాల నష్టాలకు దారితీస్తున్నాయి.

ఆర్టీవో చలాన్ లేదా ఏపీకే పేరుతో మెసేజ్‌లు

సైబర్ నేరగాళ్లు 'ఆర్టీవో చలాన్' లేదా 'ఏపీకే' పేరుతో వాట్సాప్ మెసేజ్ పంపుతున్నారు. ఫైల్ ఓపెన్ చేస్తే మాల్వేర్ ఇన్‌స్టాల్ అవుతూ ఫోన్‌లోని otpలు, బ్యాంకు డేటా దొంగిలిస్తుంది. ఖాతాలు ఖాళీ అవుతాయి. ప్రజల అజ్ఞానం, త్వరగా చలాన్ చెక్ చేయాలనే భయాన్ని సాధనంగా ఉపయోగించుకుంటుంది. వాట్సాప్ ఉపయోగంతో ఆన్‌లైన్ మోసాలు గ్రామాల స్థాయివరకూ వ్యాపించాయి.

డిజిటల్ అవగాహన పెంచాలి

రవాణా శాఖ డిజిటల్ అవేర్‌నెస్ మరింత పెంచాలి. ప్రతి గ్రామంలో హెచ్చరిక బోర్డులు, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం అవసరం. ఈ విషయంపై వ్యక్తిగత జాగ్రత్తతో పాటు ప్రభుత్వ అధికారులు కూడా దృష్టి సారించాల్సిన అత్యవసర స్థితి ఏర్పడింది. అధికారిక సైట్ 'www.aptransport.org' ద్వారా మాత్రమే చలాన్లు చెక్ చేసుకోవాలి.

మీ కోసం

మార్కాపురంలోని ఓ వ్యక్తి చరవాణికి వచ్చిన ఆర్టీవో చలాన్ ఏపీకే ఫైల్

ఇటువంటి ఫైల్స్ ఓపెన్ చేయవద్దు

రవాణా శాఖ ఎటువంటి ఏపీకే ఫైల్స్ వినియోగదారులకు పంపదు. ఏదైనా మోసం జరిగినట్లు తెలిస్తే సైబర్ క్రైం పోలీసులను సంప్రదించాలి - భాస్కర్‌రావు, ఇన్‌ఛార్జి మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టరు, మార్కాపురం.

దొంగల చేతివాటం

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురంలో బుధవారం జరిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన నేపథ్యంలో మార్కాపురం జిల్లా నుంచి తెదేపా పార్టీ శ్రేణులు, మహిళలు, యువత, పిల్లలు, ప్రజలు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. గతంలో కంటే పెద్ద సంఖ్యలో ప్రజానీకం తరలివచ్చారు. సభా ప్రాంగంణం మొత్తం పండగ వాతావరణంతో పాటు సభ బయట కోలాహలంగా మారింది. దీంతో సందట్లో సడేమియా అన్నట్లుగా దొంగలు తమ చేతి వాటం ప్రదర్శించారు. ప్రాంగణం లోపల, సభ బయటా విలువైన చరవాణులను చోరీ చేసుకుని వెళ్లడంతో బాధితులు లబోదిబోమన్నారు. గుర్తుతెలియని దొంగలు 15 నుంచి 17 చరవాణులను చోరీ చేసుకుని వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు.

పరీక్ష కేంద్రాల తనిఖీ

చీమకుర్తి: చీమకుర్తిలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న రెండు కేంద్రాలను బోర్డు ప్రాంతీయ తనిఖీ అధికారి కె.ఆంజనేయులు బుధవారం తనిఖీ చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల కేంద్రాల్లో పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో గైర్హాజరైన విద్యార్థుల వివరాలను ముఖ్య పర్యవేక్షణాధికారులు ఆర్ఐవోకు తెలియజేశారు. బుధవారం జరిగిన ఆంగ్లం-1 పరీక్షకు ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో 9 మంది, గురుకుల కళాశాల కేంద్రంలో 20 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

EDUCATION

DISTANCE EDUCATION

ఆచార్యనాగార్జున యూనివర్సిటీ దూరవిద్యాకేంద్రం నిర్వహిస్తున్న M.Sc (అన్నికోర్సులు), M.A (అన్నికోర్సులు) MBA, MCA, M.Com, MLiSc కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. గీతం డిగ్రీకాలేజి, ఒంగోలు. సెల్: 9849124970, 9030568558.

REAL ESTATE

FLAT FOR SALE

B.K ఎన్‌చాటింగ్‌ఎన్‌క్లేవ్ (గేటెడ్‌కమ్యూనిటీ), రాంనగర్, ఒంగోలులో 3-BHK ఫ్లాట్, 1705Sft, NE కార్నర్ అమ్మకమునకు కలదు. సంప్ర: 99499 11577.

PLOT FOR SALE

ఒంగోలు, మంగమూరురోడ్డు SKY బాక్స్ క్రికెట్ గ్రౌండ్ దగ్గర 20 గదుల ప్లాట్స్ అమ్మకమునకు కలవు. Cell: 99891 89598.

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపు లు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే
వివరాలకు..
97011 12824
ఒంగోలు 80087 09902
మార్కాపురం 80081 11050
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 500 Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

JOBS

ఒంగోలు LUCKY షాపింగ్ మాల్ ఎదురు గల JOCKEY షోరూమ్ నందు పనిచేయుటకు అనుభవంగల సేల్స్ బాయ్స్ కావలెను. సంప్ర: 99898 48485.

ప్రముఖ లోన్స్ ఏజెన్సీ నందు లోన్స్ చేయుటకు టెలికాలర్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 97014 79569, 80081 00872.

హౌస్‌కీపింగ్ స్టాఫ్ కావలెను. ఒంగోలు ప్రముఖ జ్యువెలర్ మాల్‌లో పనిచేయుటకు. జీతం: 9500/-. డ్యూటీ 8 గం., 4 వీక్ ఆఫ్స్. ✆ 7285963951, 9392272725.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జ్‌లుగా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతం: 10000/- నుండి 13000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజన వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సం||ల పైన ఉండవలెను. వివరాలకు ✆ 9248733329.

ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాలలో పనిచేయుటకు లేడీ స్వీపర్లు, టిఫిన్ మాస్టర్స్, హాస్టల్ వార్డెన్లు (ఆడ/మగ) కావలెను. వల్లూరు, సూరారెడ్డిపాలెం, టంగుటూరు, నాయుడుపాలెం, పెళ్లూరు మరియు ఒంగోలు పట్టణ నివాసితులకి మాత్రమే సంప్రదించండి. సెల్: 88865 66626, 95814 56389.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను: ఒంగోలు అద్దంకి బస్టాండ్ ఏరియాలో పనిచేయుటకు. జీతం: 14000/-, ఇతర సదుపాయాలు కలవు. ✆ 7285963951, 9392272725

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కనిగిరి
• కనిగిరి • గిద్దలూరు

ఇంటర్ ఆంగ్లం పరీక్షకు 75 మంది గైర్హాజరు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గిద్దలూరు పట్టణంలోని మూడు కేంద్రాల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఆంగ్లం పరీక్ష నిర్వహించారు. 75 మంది గైర్హాజరైనట్లు స్క్వాడ్ అధికారి వి. పూర్ణచంద్రుడు తెలిపారు. ఎక్కడా అవకతవకలకు తావులేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

27న ఏపీటీఎఫ్ ధర్నా

కంభం, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఈ నెల 27న మార్కాపురంలో నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని ఏపీటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ భాస్కర్‌నాయుడు, రంగస్వామి, కె.మల్లికార్జున కోరారు. 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, 12వ పీఆర్సీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులంతా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

ఇష్టంగా చదివితే ఉత్తమ ఫలితాలు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని సి.ఎస్.పురం, అరివేముల, డీజీపేట జడ్పీ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు షేక్ ఖాదర్ బస్సా, బేగం, ఒంగోలు వెంకటేశ్వర్లు, పీఎం.ఖాన్ పేర్కొన్నారు. అరివేముల పాఠశాల పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. జాగ్రత్తలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సర్పంచి ఎస్.రాధాకృష్ణమ్మ, ఆయుర్వేద వైద్యాధికారి పుండరీకాక్షయ్య, ఎస్ఎంసీ ఛైర్మన్ నాగార్జునరెడ్డి, ఏపీటీఎఫ్, టీటీఏ నాయకులు షేక్ నాయబ్‌రసూల్, ఎల్.ఆంథోని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిద్దలూరు నుంచి సీఎం సభకు వెళ్తు తెలుగు తమ్ముళ్ల ఉత్సాహం

కనిగిరిలో తెలుగు మహిళలు, పార్టీ నాయకుల సందడి

దారులన్నీ మార్కాపురం వైపే...!
• ముఖ్యమంత్రి సభకు తరలిన పసుపు దండు

మార్కాపురంలో బుధవారం నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు బహిరంగ సభకు కనిగిరి, గిద్దలూరు నుంచి వేలాదిగా తెదేపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు తరలివెళ్లారు. గ్రామాల వారీగా ఏర్పాటు చేసిన బస్సులు, ప్రత్యేక వాహనాల్లో సభా ప్రాంగణానికి ఉత్సాహంగా చేరుకున్నారు. గిద్దలూరు నియోజకవర్గం నుంచి వెళ్లిన వారికి బేస్తవారపేట మండలం చింతలపల్లె వద్ద ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఏఎంసీ ఛైర్మన్ బైలడుగు బాలయ్య, మున్సిపల్ ఛైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, కౌన్సిలర్లు, నాయకులు తరలివెళ్లారు. • కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి వందలాది వాహనాల్లో ర్యాలీగా తరలి వెళ్లారు. అమరావతి మైదానంలో ఎమ్మెల్యే, తెదేపా పార్లమెంటరీ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ర్యాలీని ప్రారంభించారు. డీసీఎంఎస్ ఛైర్మన్ శ్యామల కాశిరెడ్డి, తెదేపా మండల, పట్టణ అధ్యక్షులు కృష్ణారెడ్డి, ఫిరోజ్, ఇంద్రభూపాల్ రెడ్డి; నాయకులు తిరుపతిరెడ్డి, ఓబులరెడ్డి పాల్గొన్నారు. • కంభం, రాచర్ల, కొమరోలు, బేస్తవారపేట, అర్ధవీడు, వెలిగండ్ల, పామూరు, సి.ఎస్.పురం, హెచ్.ఎం.పాడు, పి.సి.పల్లి నుంచి ఆయా మండలాల తెదేపా అధ్యక్షులు, ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో శ్రేణులు తరలివెళ్లాయి. ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. - న్యూస్‌టుడే బృందం

తెదేపాలో చేరిన పామూరు ఉప సర్పంచి

ఎమ్మెల్యే ఉగ్ర ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ఉప సర్పంచి సాయి కిరణ్

పామూరు, న్యూస్‌టుడే: పామూరు మేజర్ పంచాయతీలో రాజకీయంగా మంచి ప్రాబల్యం కలిగిన ఉప సర్పంచి యాదాల సాయికిరణ్ అనుచరులతో కలిసి తెదేపాలో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో వెలిగొండ ఫీడర్ కాలువ పనుల ప్రారంభానికి బుధవారం వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజలకు మెరుగైన సేవలందించడంతో పాటు పామూరులో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించారని సాయికిరణ్ తెలిపారు. సీఎం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చూసి వైకాపాను వీడినట్లు చెప్పారు. సింగిల్ విండో మాజీ ఛైర్మన్ చల్లా సుబ్బారావు, వార్డు సభ్యుడు షేక్ జిలానీ, పోశూరి బాల, రాగిపాటి సుధాకర్, జాజం రమణయ్య, రసూల్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
(10 AM TO 1 PM)
కనిగిరి : 8008574114
గిద్దలూరు పట్టణం : 8008574135

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?:కంభం: హజరత్‌గూడెం పంచాయతీ శిర్డీ సాయి నగర్‌లో కొత్తగా నిర్మించిన రహదారి అంచులను మట్టితో క్యూరింగ్ చేయక... ఎదురెదురు వాహనాలు తప్పుకోవడం కష్టమవుతోంది. – రమణ

✓: గుత్తేదారుతో మాట్లాడి అంచులను మట్టితో చదును చేయిస్తాం. – డేవిడ్, పీఆర్ జేఈ

?: హనుమంతునిపాడు: హెచ్‌ఎంపాడులోని పలు వీధుల్లో చెత్త పేరుకుపోయింది. కాలువలు సైతం పూడిపోయి సమస్య నెలకొంది. – మురహరి నరసయ్య

✓: సర్పంచి, పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటాం. – ఎం.రంగసుబ్బారాయుడు, ఎంపీడీవో

సమావేశంలో మాట్లాడుతున్న కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి రూపశ్రీ

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

కనిగిరి, న్యూస్‌టుడే: మార్చి 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి బి.రూపశ్రీ పేర్కొన్నారు. ఈ మేరకు న్యాయవాదులు, మున్సిపల్, బ్యాంకు ఉద్యోగులతో కోర్టు ఆవరణలో బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కక్షిదారులతో మాట్లాడి కేసులు రాజీ చేసుకునేలా చూడాలన్నారు. తద్వారా సమయం, డబ్బు ఆదా అవుతుందని అవగాహన కల్పించాలని సూచించారు. రాజీపడదగిన సివిల్, క్రిమినల్, భరణం, బ్యాంకులకు సంబంధించిన కేసుల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు.

ఉపాధి శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

కంభం, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజనలో భాగంగా కంభం, యర్రగొండపాలెం, కనిగిరిలోని స్కిల్ హబ్ కేంద్రాల్లో... వివిధ అంశాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కంచిబాబు తెలిపారు. పది ఆపై తరగతుల్లో ఉత్తీర్ణులై, 18 నుంచి 40 ఏళ్లలోపు వారు అర్హులని... ఆసక్తిగల వారు ఈ నెల 28లోగా పేర్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

విద్యాలయమే వ్యవసాయ క్షేత్రం
• పిల్లలే కర్షకులు... సేంద్రియ విధానంలో సాగు
• దిరిశవంచ ఉన్నత పాఠశాల ఆదర్శ పయనం

న్యూస్‌టుడే – కనిగిరి

పూలతోటలో కలుపు తీస్తున్న బాలికలు

తోటలో కోసిన టమాటా, కూరగాయలను చూపుతున్న విద్యార్థులు, చిత్రంలో ప్రధానోపాధ్యాయుడు మాధవశర్మ

ఆ విద్యాలయంలోకి అడుగు పెట్టగానే పూల తోటలు సాదరంగా స్వాగతం పలుకుతాయి. మరో అడుగు ముందుకేస్తే ఆకు కూరలు, కూరగాయల తోటలు కనువిందు చేస్తాయి. కాస్త పరిశీలనగా చూస్తే... వాటిలో సస్యరక్షణ చేస్తున్న విద్యార్థులూ కనిపిస్తారు. ఇంకా చెప్పాలంటే మధ్యాహ్న భోజనంలోకి అక్కడ పండిన వాటినే వినియోగిస్తారు. కనిగిరి మండలంలోని దిరిశవంచ పీఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రత్యేకత ఇది.

ప్రధానోపాధ్యాయుడి చొరవ...

పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిగా వచ్చిన కొండూరు మాధవశర్మకు స్వతహాగా పచ్చదనమంటే ఆసక్తి. విద్యార్థులకు రసాయన రహితంగా పండించే కూరగాయలతో భోజనం అందించాలన్న ఆలోచన చేశారు. ఆ క్రమంలోనే బడి ఆవరణలో అర ఎకరా ఖాళీ స్థలాన్ని వ్యవసాయ క్షేత్రంగా మార్చారు. దానిని చిన్న చిన్న భాగాలుగా చేసి బచ్చలి, గోంగూర, పాల, చుక్క, తోటకూర, దోస, టమాట, వివిధ రకాల చిక్కుళ్లు, బెండ, దొండ, కాకర, బీర, సొరతో పాటు... బంతి, చామంతి, గులాబీ, కనకాంబరం వంటి పూల మొక్కలూ వేశారు. యాపిల్ రేగు, సపోటా, మామిడి మొక్కలూ నాటించారు. చురుకుదనం, ఆసక్తి కలిగిన 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులకు వీటి సంరక్షణ బాధ్యతలు అప్పగించారు. వీరే నీళ్లు పెట్టడం, ఎరువు అందించడం చేస్తున్నారు. ఉపాధ్యాయులు సైతం ఈ క్రతువులో పాలుపంచుకుంటున్నారు.

మహనీయులను స్మరించుకునేలా...

ఝాన్సీలక్ష్మీబాయి, సర్ సి.వి.రామన్, సావిత్రీబాయి పులె, డొక్కా సీతమ్మ, సరస్వతీ దేవి, సర్వేపల్లి రాధకృష్ణన్ వంటి మహనీయులను నిత్యం తలచుకునేలా వ్యవసాయ క్షేత్రంలోని ఒక్కో భాగానికి ఒక్కొక్కరి పేరు పెట్టారు. పూర్తిగా సేంద్రియ విధానాలనే అవలంబిస్తున్నారు. ఇక్కడ పండే కూరగాయాలు, ఆకు కూరలనే మధ్యాహ్న భోజనంలో వినియోగిస్తున్నారు. విద్యార్థులు సైతం వ్యవసాయ క్షేత్రం పనుల్లో ఉత్సాహంగా పాల్గొని చదువుల ఒత్తిడి నుంచి ఉపశమనం పొందుతున్నారు. 'పిల్లలకు పచ్చదనం పరిరక్షణ, తినే ఆహారం, శ్రమ విలువ తెలియజెప్పేందుకే ఈ తోటలు పెంచుతున్నాం. వాటికి మహనీయుల పేర్లు పెట్టడం వల్ల... వారిని నిత్యం స్మరించుకోవడంతో పాటు జీవిత విశేషాలపైనా విద్యార్థులకు ఆసక్తి ఏర్పడుతుంద'ని ప్రధానోపాధ్యాయుడు మాధవశర్మ తెలిపారు.

పరివర్తకం... ప్రమాదకరం

కనిగిరి కాస్మోపాలిటిన్ క్లబ్ రోడ్డులోని విద్యుత్తు పరివర్తకం ఇది. దారిని అనుకుని దిగువగా ఉండడంతో ప్రమాదకరంగా మారింది. క్లబ్‌తో పాటు ఎంపీడీవో, వ్యవసాయ, ఐసీడీఎస్ కార్యాలయాలకు ఈ మార్గంలోనే ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రమాదాలకు తావులేకుండా అధికారులు మరో చోటకు మార్చాలని పట్టణవాసులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కనిగిరి

పైపులు తెచ్చారు.... వృథాగా పడేశారు

గత వైకాపా ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ పనుల్లో భాగంగా గిద్దలూరు మండలం కొత్తకోట పంచాయతీ తాళ్లపల్లె బ్రహ్మంగారి కాలనీకి తెచ్చిన పైపులివి. ఆలయ సమీపంలోని డీప్‌బోరు సామర్థ్యం చాలక... ప్రధాన లైనుకు నీరందకపోవడంతో వాటిని ఇలా వదిలేశారు. దీంతో ఇక్కడి వారికి ఇంటింటి కుళాయి కలగానే మిగిలింది. ప్రస్తుతం ట్యాంకు వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకునేందుకు స్థానికులు నానా అవస్థలు పడుతున్నారు. ఉన్నతాధికారులు చొరవ చూపి ఇంటింటి కుళాయిల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

వ్యర్థాలు... ఆపై పందులు

కంభం బస్టాండ్ నుంచి జాతీయ రహదారికి వెళ్లే మార్గంలో నీటి పారుదల శాఖ కాలువ పక్కన చెత్త పేరుకుపోయింది. పందులు ఇక్కడ సంచరిస్తుండడంతో పరిస్థితి మరింత దిగజారుతోంది. పరిసర నివాసితులు, ఇటుగా రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు చెప్పినా ఫలితం లేదని వాపోతున్నారు. పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరి స్పందిస్తూ సిబ్బందిని పంపి వ్యర్థాల తొలగింపునకు చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, కంభం

కీలక మార్గం... మురుగుతో కష్టం

రాచర్ల మండలం ఆకవీడు ప్రధాన రహదారిలో పరిస్థితి ఇది. కాలువ నిర్మించక రోడ్డు పక్కనే మురుగు నిలిచిపోతోంది. ఇరుకు దారి కావడం, నిత్యం పదుల సంఖ్యలో బస్సులు, ప్రైవేటు వాహనాలు తిరుగుతుండడంతో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదాలకు ఆస్కారమేర్పడుతోంది. మరోవైపు దుర్వాసనతో పాటు దోమల సమస్య పెరిగిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు తరలింపునకు చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నారు. - న్యూస్‌టుడే, రాచర్ల

చెత్తలా మిగిలిన సంపద పరికరాలు

ముండ్లపాడు పంచాయతీలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రానికి... అప్పట్లో కేటాయించిన ఘన వ్యర్థాల నిర్వహణ యంత్ర పరికరాలివి. సచివాలయ సిబ్బంది వీటిని వినియోగించకుండా పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఇలా పడేశారు. చెత్త సేకరణ రిక్షాలకు సైతం మరమ్మతులు చేయకుండా ఇక్కడికే చేర్చారు. ప్రస్తుతం గ్రామంలో ఇంటింటి చెత్త సేకరణ నామమాత్రంగానే జరుగుతోంది. ఉన్నతాధికారులైనా చొరవ చూపి వీటిని వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

పెచ్చులూడుతోంది... పట్టించుకోండి!

బేస్తవారపేట మండలం నారువానిపల్లి ప్రాథమిక పాఠశాల స్లాబు పరిస్థితి ఇది. పెచ్చులూడి ఇనుప చువ్వలు కనిపిస్తున్నాయి. ఇరవై ఏళ్ల క్రితం నిర్మించిన భవనం శిథిలావస్థకు చేరడంతో సమస్య నెలకొంది. ప్రస్తుతం ఇక్కడ ఇరవై మంది పిల్లలున్నారు. చిన్నపాటి వర్షం పడినా నీరు కారి గదుల్లోకి చేరుతోంది. కనీస మరమ్మతులైనా చేపట్టాలని ఏళ్లుగా కోరుతున్నా పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు వాపోతున్నారు. - న్యూస్‌టుడే, బేస్తవారపేట

విద్యుత్తు ఉపకేంద్రంలో వివరాలు తెలుసుకుంటున్న విద్యార్థులు

విజ్ఞాన యాత్రలతో మానసిక వికాసం

పీసీపల్లి, న్యూస్‌టుడే: క్షేత్ర సందర్శనలు, విజ్ఞాన యాత్రలు విద్యార్థుల మానసిక వికాసానికి దోహదం చేస్తాయని ప్రధానోపాధ్యాయుడు ఎస్.సుబ్బరామయ్య పేర్కొన్నారు. పి.సి.పల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్థానిక విద్యుత్తు ఉప కేంద్రాన్ని బుధవారం సందర్శించారు. విద్యుత్తు సరఫరా, డిమాండ్, నియంత్రణ, పరికరాల వినియోగం తదితరాలపై లైన్‌మెన్ సుభాష్ అవగాహన కల్పించారు. ప్రమాదాల నివారణకు ఉన్న వ్యవస్థల పనితీరును వివరించారు. వృత్తి విద్య శిక్షకురాలు ముషీరా, సిబ్బంది పాల్గొన్నారు.

జవానుకు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గిద్దలూరు మండలం అక్కలరెడ్డిపల్లెకు చెందిన బండారి నాగరాజు (57) బీఎస్ఎఫ్ జవానుగా పని చేస్తున్నారు. మంగళవారం... చెన్నైలో విధి నిర్వహణలో ఉండగా గుండెపోటుకు గురై ప్రాణాలు విడిచారు. ఆయన మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. బుధవారం ఉదయం... బీఎస్ఎఫ్ అధికారుల సమక్షంలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. అంతిమయాత్రలో పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. ఆయనకు భార్య, ఓ కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న బీఎస్ఎఫ్ సిబ్బంది

పీహెచ్‌సీకి వైద్య పరికరాల వితరణ

వైద్య సిబ్బందికి పరికరాలు అందజేస్తున్న ఎస్‌బీఐ మేనేజర్ కృష్ణ

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: హెచ్‌ఎంపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎస్‌బీఐ ఆధ్వర్యంలో రూ.లక్షకు పైగా విలువైన వైద్య పరికరాలు, ఇతర సామగ్రిని బుధవారం అందజేశారు. సంస్థ సామాజిక కార్యక్రమాల్లో భాగంగా ఈ వితరణ చేపట్టినట్లు బ్యాంకు కనిగిరి శాఖ మేనేజరు కృష్ణ తెలియజేశారు. ఈసీజీ, ఇన్వెంటర్, ప్రింటర్, ఫెటల్ డాప్లర్, ఎగ్జామినేషన్ ల్యాంప్ తదితర పరికరాలను వైద్యాధికారులు సందీప్, భార్గవిలకు అందజేశారు. రోగులకు మరింత మెరుగైన సేవలందించేందుక ఇవి ఉపకరిస్తాయని వైద్యులు తెలిపారు. బ్యాంకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

పది విద్యార్థులకు అల్పాహార సేవ

బాలికలకు అల్పాహారం అందజేస్తున్న సత్య సాయి సేవా సమితి సభ్యులు

కనిగిరి, న్యూస్‌టుడే: సత్యసాయి సేవాసమితి సభ్యుల సహకారంతో కనిగిరి పట్టణంలోని పీఎంశ్రీ జడ్పీ బాలికోన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు బుధవారం నుంచి అల్పాహారం సేవ ప్రారంభించారు. సభ్యులు వి.కోటేశ్వరరావు, సత్యనారాయణ, భిక్షమయ్య, సంజీవయ్య, వెంకటేశ్వర్లు, వాణి, కౌసల్య మాట్లాడుతూ... మొత్తం 142 మంది బాలికలకు పరీక్షలు పూర్తయ్యే వరకు ఉదయం, సాయంత్రం స్టడీ అవర్‌లో అల్పాహారం అందజేయనున్నట్లు తెలిపారు. ఆకలితో ఇబ్బంది పడకుండా చదువుపై దృష్టి సారించేలా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. అందరూ బాగా చదువుకుని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయిని కె.విజయలక్ష్మి, సభ్యులు ధనమ్మ, బాల వెంకటేశ్వర్లు, సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ..: బేస్తవారపేట, న్యూస్‌టుడే: గలిజేరుగుళ్ల జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు... 1973-74 బ్యాచ్ పూర్వ విద్యార్థులు బుధవారం అల్పాహారం సమకూర్చారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న నేపథ్యంలో పండ్లు అందజేశారు. పూర్వ విద్యార్థులు కె.బిక్షం, వెంకటరెడ్డి, కృష్ణుడు, అన్నపూర్ణాచారి, వెంకటస్వామి, నారాయణ, మహబూబ్ సుభాని, మహబూబ్ బాషా, కృష్ణారెడ్డి, దేవదానం తదితరులకు ప్రధానోపాధ్యాయుడు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

పావలా వడ్డీకే విద్య, వివాహ రుణాలు
• మహిళా దినోత్సవం నుంచి కొత్త పథకాలకు శ్రీకారం

న్యూస్‌టుడే – కనిగిరి

పురపాలక సంఘాల పరిధిలోని పొదుపు సంఘాలకు కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వచ్చే నెల 8 నుంచి మెప్మా ద్వారా ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, ఎన్టీఆర్ కల్యాణలక్ష్మి పథకాల అమలుకు శ్రీకారం చుడుతోంది. వీటి ద్వారా సభ్యుల పిల్లల చదువు, కుమార్తె వివాహానికి రూ.10 వేల నుంచి రూ.లక్ష వరకు పావలా వడ్డీకే రుణాలు ఇవ్వనున్నారు. సభ్యుల బ్యాంకు ఖాతాలకే నేరుగా ఈ మొత్తం జమ అవుతుంది. 48 వాయిదాల్లో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. బ్యాంకు లింకేజి ద్వారా తీసుకున్న రుణాలను సక్రమంగా తిరిగి చెల్లిస్తున్న వారికి ఏ విధమైన ఆంక్షలు, పరిమితులు లేకుండా ఆర్థిక తోడ్పాటు అందజేస్తారు.

> కనిగిరి పట్టణ పరిధిలో 947 పొదుపు బృందాలు ఉండగా... వీటిలో 9,470 మంది సభ్యులున్నారు. వీరంతా రుణం పొందేందుకు అర్హులేనని మెప్మా అధికారులు తెలిపారు.

పిల్లల చదువుకు ఉపయుక్తం...

నేను కనిగిరి పట్టణంలోని సాయిబాబా గ్రూపు సభ్యురాలిని. విద్య, వివాహాలకు పావలా వడ్డీకే రుణాలు ఇవ్వనుండడం ఆనందంగా ఉంది. ఇప్పటికే మెప్మా ద్వారా వ్యాపారానికి సంబంధించి రుణం తీసుకున్నాం. ప్రతి నెలా సక్రమంగా తిరిగి చెల్లిస్తున్నాం. విద్యా లక్ష్మి పథకం సభ్యుల పిల్లల చదువుకు చాలా ఉపయుక్తంగా ఉంటుంది. – సూరపురాజు తులసి

సభ్యులందరికీ మేలు...

ఎన్టీఆర్ కల్యాణ లక్ష్మి పథకం ద్వారా నా కుమార్తె వివాహానికి అవసరమైన రుణం తీసుకుంటా. పావలా వడ్డీ కావడంతో భారం ఉండదు. నాలాంటి చాలా మంది సభ్యులకు ఈ పథకంతో మేలు కలుగుతుంది. ప్రస్తుతం నేను కనిగిరి బీసీ కాలనీలోని భాగ్యలక్ష్మి గ్రూపు సభ్యురాలిగా ఉన్నాను. – గుజ్జుల నారాయణమ్మ

కంభం వ్యవసాయాధికారిగా దేవేంద్రగౌడ్

కంభం, న్యూస్‌టుడే: మండల ఇన్‌ఛార్జి వ్యవసాయాధికారిగా దేవేంద్రగౌడ్‌ను నియమించారు. ప్రస్తుతం తర్లుపాడు ఏఈవోగా పని చేస్తున్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఏవో మహమ్మద్ ఏసీబీకి చిక్కడంతో ఖాళీ ఏర్పడింది. నూతన నియామకానికి సంబంధించి కమిషనర్ నుంచి త్వరలో ఉత్తర్వులు వస్తాయని ఏడీఏ బాలాజీనాయక్ తెలిపారు.

కనీస వేతనం అమలుకు అంగన్‌వాడీల నిరసన

వెలిగండ్ల, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు బుధవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. సంఘం కార్యదర్శి ముక్కు మహాలక్ష్మి మాట్లాడుతూ... కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, వేసవి సెలవులు మంజూరు చేయాలని కోరారు. డిమాండ్ల సాధనకు 27, 28 తేదీల్లో కలెక్టరేట్ వద్ద; మార్చి 2న విజయవాడలో నిర్వహించనున్న ఆందోళనల్లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సీఐటీయూ నాయకులు రాయళ్ల మాలకొండయ్య, సంఘం ప్రతినిధులు సుబ్బమ్మ, నారాయణమ్మ, తిరుపతమ్మ, అరుణ, పార్వతి, వెంకట శ్రీలక్ష్మి, మాధవి, జయప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ప్లకార్డులతో రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న కార్యకర్తలు

(c) eenadu

కందులకు రూ.8 వేల మద్దతు ధర

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: కందులను క్వింటా రూ.8వేల మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని మండల వ్యవసాయాధికారి బి.సంగమేశ్వరరెడ్డి తెలిపారు. మండలంలోని రామసముద్రం, మిట్టపాలెంలో బుధవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. త్రిపురాంతకం పీఏసీఎస్ ద్వారా కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిందన్నారు. ఏపీఎఫ్ఆర్ పోర్టల్‌లో రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నందువల్ల రైతులకు యూనిక్ ఐడీ వస్తుందన్నారు. దీని ద్వారా పీఎం కిసాన్ నగదు జమ అవుతుందన్నారు. రబీలో సాగు చేసిన అన్ని పంటల ఈ-క్రాప్ నమోదు ఈ రోజుతో ముగిసిందన్నారు. కార్యక్రమంలో వీఏఏ మస్తాన్, రైతులు పాల్గొన్నారు.

మార్కాపురం

•మార్కాపురం •యర్రగొండపాలెం

27న ఏపీటీఎఫ్ ధర్నా

కంభం, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఈ నెల 27న మార్కాపురంలో నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని ఏపీటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ భాస్కర్‌నాయుడు, రంగస్వామి, కె.మల్లికార్జున కోరారు. 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, 12వ పీఆర్సీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులంతా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

తరలి వచ్చారు.. అభిమానం చాటారు

- సీఎం సభకు దూర ప్రాంతాల నుంచీ వేలాదిగా హాజరు

జ్యోతి వెలిగిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు, పక్కన ఎంపీ శ్రీనివాసులు రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు

బోడపాడు గ్రామం నుంచి బయలుదేరిన మహిళలు, నాయకులు

సభకు హాజరైన యువత, అభిమానులు

న్యూస్‌టుడే, మార్కాపురం గ్రామీణం, మార్కాపురం అర్బన్, పెద్దదోర్నాల, వై.పాలెం:

మార్కాపురం ప్రత్యేక జిల్లా ఏర్పాటైన జిల్లా కేంద్రంలో నిర్వహించిన ముఖ్యమంత్రి తొలి సభ కావడంతో జిల్లా నలుమూలల నుంచి జనం బుధవారం సభా ప్రాంగణానికి తరలివచ్చేందుకు ఉదయం నుంచే ఉత్సాహం చూపారు. ఈ నేపథ్యంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రతి గ్రామానికి ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులను నడిపింది. మార్కాపురం డిపో నుంచి 28 బస్సులు సహా జిల్లా పరిధిలోని అన్ని డిపోలనుంచి 158 బస్సులను జనం కోసం వినియోగించినట్లు మార్కాపురం డిపో మేనేజరు లాఖ్య తెలిపారు. వీటితో పాటు 101 స్కూలు బస్సులు, ప్రతి గ్రామంనుంచి స్వచ్ఛందంగా లారీలు, ఆటోల్లో మహిళలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు వేల సంఖ్యలో జిల్లా ప్రదాత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని దగ్గర చూసేందుకు తరలివచ్చారు. అభిమానం చాటుకున్నారు. ❐ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దోర్నాలలో వెలుగొండ ప్రాజెక్టు ఫీడరు కెనాల్ లైనింగ్ పనులకు శంకు స్థాపన చేసిన అనంతరం మార్కాపురంలోని సభా ప్రాంగణానికి ప్రత్యేక హెలికాప్టర్లో మధ్యాహ్నం 2.50 నిమిషాలకు చేరుకున్నారు. ❐ త్రిపురాంతకం: మండలంలో తెదేపా మండల అధ్యక్షుడు వలరాజు, డీసీ కమిటీ ఛైర్మన్ చలమయ్య, సీనియర్ నాయకులు నాసర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సునీల్, అల్లూరిరెడ్డి, కొండలు, వెంకటనారాయణ, చంటి, తదితర నాయకులు తరలి వెళ్లారు. ❐ కొనకనమిట్ల, న్యూస్‌టుడే: కొనకనమిట్ల నుంచి తెదేపా నాయకులు సుబ్బయ్య, సర్పంచి సుజీవీ, బాషాపతి నాయుడు, బీమానజేయులు తరలి వెళ్లారు. పొదిలి, న్యూస్‌టుడే: సీఎం సభకు పొదిలి మండలం కాటూరివారి పాలెం నుంచి తెదేపా నాయకులు హనుమంతరావు, నరేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాల్లో వెళ్లారు. మహిళలు మేముసైతం అంటూ కదిలారు. పట్టణంలో జనసేన పార్టీ కార్యకర్తలు ర్యాలీ చేసి అనంతరం మార్కాపురం వెళ్లారు. తర్లుపాడు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని కూటమి నాయకులు ముఖ్యమంత్రి సమావేశానికి వచ్చే కార్యకర్తలకు, అభిమానులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాహన సౌకర్యాన్ని కల్పించారు. మండలంలోని ప్రతి ఊరి నుంచి మహిళలు, యువకులు ఉత్సాహంగా వచ్చారు.

ప్రాంగణంలో యువతుల సందడి

పొదిలిలో తెదేపా నాయకులు, తెలుగు మహిళలు

త్రిపురాంతకం: సభకు వెళ్తున్న తెదేపా నాయకులు, అభిమానులు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
యర్రగొండపాలెం : 8008552658

పెద్దారవీడు, న్యూస్‌టుడే:

?: గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన నీటి తొట్టి నిరుపయోగంగా ఉంది. అవసరమైన మరమ్మతులు చేపట్టాలి. వేసవి నేపథ్యంలో పశువుల దాహం తీర్చేలా నీటి తొట్టిని వినియోగంలోకి తేవాలి. - కొలిరాములు, కలనూతల.

✓: వినియోగంలో లేని వాటిని పరిశీలించి నీటిని నింపేలా చర్యలు తీసుకుంటాం. వేసవి నేపథ్యంలో నీటి తొట్టె బాగుచేయించి అందుబాటులోకి తెస్తాం. - జాన్ సుందరం, ఎంపీడీవో, పెద్దారవీడు.

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే:

?: పట్టణంలోని వినుకొండ రోడ్డు ఎస్సీ కాలనీకి మంచి నీటి కోసం పైపు లైన్ వేయాలి. వేసవి వస్తున్నందున నీటికి ఇబ్బందులు పడతాం. రహదారి అవతల బోరు నుంచి పైపులైన్ వేసి తాగు నీటి ఇబ్బందులు తొలగించాలి. - సుందరరావు, స్థానికుడు

✓: సమస్యను పరిశీలించి త్వరలో పైపులైన్ వేస్తాం. నీటి ఇబ్బందులు తొలగిస్తాం. - రామసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి

కొనకనమిట్ల, న్యూస్‌టుడే:

?: కొనకనమిట్ల మండలంలోని నాగిరెడ్డిపల్లె మండల ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న బోరు మోటారు మరమ్మతులకు గురికావడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. తాగు నీటికి, ఇతర అవసరాలకు ఉపయోగపడే విధంగా నీటిని వాడుకోవడానికి ఇబ్బందులు అందుబాటులోకి తేవాలి. - శ్రీనివాసులు, స్థానికులు

✓: బోరు మోటారును బాగు చేసేందుకు మెకానిక్‌కు అప్పగించాం. తొందరలోనే సమస్య పరిష్కరిస్తాం. - డానిలి, ఎంఈవో

తర్లుపాడు, న్యూస్‌టుడే:

?: కలుజువ్వలపాడు పంచాయతీలోని కొండారెడ్డిపల్లి, గంఘ్వపల్లి గ్రామాల మధ్య అంతర్గత రహదారి వెంబడి ముళ్లచెట్లు పొదలు పెరిగిపోయాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. మలుపుల గుర్తించలేక వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలి. - వెంకటేశ్వర్లు, గంఘ్వపల్లి.

✓: త్వరలోనే గ్రామాల మధ్య అంతర్గత రోడ్లకు ఇరువైపులా ఉండే ముళ్ల పొదలను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తాం. రాకపోకలు సజావుగా సాగేలా చూస్తాం. - రమేష్, పంచాయతీ కార్యదర్శి

నగర వనం... సందర్శకుల ఆనందం

- అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు

న్యూస్‌టుడే, కొనకనమిట్ల:

కొనకనమిట్ల మండలంలోని చిన్నారికట్ల పొదిలి నగరవనం పర్యాటకులను విశేషంగా అలరిస్తోంది. 120 ఎకరాల అటవీ ప్రాంతంలో నిర్మించిన ఈ పార్కు సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంది. ఒంగోలు- గిద్దలూరు రహదారి పక్కనే కావడంతో పర్యాటక ఆకర్షణగా నిలుస్తోంది. అటవీ శాఖ ఆధ్వర్యంలో రూ.1.40కోట్లతో నిర్మించి పార్కు ఎందరికో ఆహ్లాదాన్ని అందిస్తోంది.

వ్యూ పాయింట్, యోగా కేంద్రం

చిన్నారికట్ల పార్కు అటవీ అందాలు సందర్శకులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. అక్కడ విశ్రాంతి నిలయాలు, యోగా కేంద్రం, వ్యూ పాయింట్ టవర్ జనంతో కళకలాడుతున్నాయి. వీటితో పాటు విలాసవంతమైన చెక్క కాటేజీలు, పిల్లల పార్కు, వాటర్‌షెడ్, బోర్డు వాక్ నిర్మించారు. జపాన్, చైనా, థాయిలాండ్, సింగపూర్, అరకు తదితర ప్రాంతాలను తలపించేలా స్కై టవర్లు ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసుకునేందుకు చెక్కలతో తయారు చేసిన సభావేదికలు తెలుగు సంప్రదాయ చిహ్నాలు అనేక కళాకృతులు ఆకట్టుకుంటున్నాయి.

ఒత్తిడి జీవులకు ఆట విడుపు

పని ఒత్తిడితో సతమతమవుతున్న వారికి ఇదో ఆట విడుపుగా మారింది. నిత్యం పిల్లలు, మహిళలతో కళకళలాడుతోంది. పొదిలికి ఆరు కిలో మీటర్ల దూరం కావడంతో సాయంత్రం సమయంలో ఇక్కడి తల్లిదండ్రులతో పిల్లలతో వచ్చి ఆటలాడుకుని వెళ్తున్నారు. పార్కులో ఏర్పాటు చేసి ఆర్వో ప్లాంట్ త్వరలోనే ప్రారంభించి నీటి సౌకర్యం, దూరప్రాంతాల నుంచి వచ్చే వారి కోసం మరిన్ని వసతులు కల్పిస్తామని అటవీశాఖ అధికారి కేవి నాయక్ తెలిపారు.



పార్కులో పిల్లల సందడి

కిచెన్ గార్డెన్.. మొక్కలు మాయం

యర్రగొండపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో ఈ విద్యా సంవత్సరం ప్రారంభించడానికి ముందు ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్‌లో ఆకుకూరలు, కూరగాయలు మొక్కలు కనిపించడంలేదు. దీన్ని పాఠశాల గదుల వెనకాల రూ.1.20 లక్షలతో ఏర్పాటు చేశారు. దీనిలో ఆకుకూరలు, కూరగాయల మొక్కలు వేసి నిత్యం పచ్చదనంతో ఉండేలా చూడాలి. అక్కడ పండించే ఆకుకూరలు, కూరగాయలతో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వండించాలనే ఉద్దేశంతో కిచెన్ గార్డును అప్పట్లో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నిర్వాహకులు పట్టించుకోక పోవడంతో అక్కడ పిచ్చిమొక్కలు మొలిచాయి. దీంతో విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆకుకూరలు, ఇతరాలు తినే అవకాశం లేకుండా పోతోంది. ఇప్పటికైనా అక్కడ కూరగాయలు, ఆకుకూరల మొక్కలు పెంచాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయంపై ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్కే.ఖాసీం ను సంప్రదించగా కిచెన్ గార్డులో త్వరలో కూరగాయాలు, ఆకు కూర మొక్కలు పెంచుతామన్నారు. పచ్చదనం పెంపొందిస్తామన్నారు.

-న్యూస్‌టుడే, యర్రగొండపాలెం పట్టణం

ఉన్నదే ఒక్కటి.. అదికూడా అధ్వానం

పెద్దారవీడు మండలం, ముంపు గ్రామం గుండంచర్లలో ఒకటి నుంచి ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు 53 మంది ఉన్నారు. వీరందరికీ ఇక్కడ కనిపిస్తున్న శౌచాలయం ఒక్కటే ఉంది. అది కూడా తలుపు ఊడిపోయి మరమ్మతులకు గురై అధ్వాన దుస్థితికి చేరింది. చిన్నారులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముంపు గ్రామం కారణంతో పాలకులు కనీసం విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం దారుణమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పరిశీలించి శౌచాలయానికి మరమ్మతులైనా చేయించాలని విద్యార్థులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, పెద్దారవీడు

కంకర పరిచారు.. కష్టాలు తెచ్చారు

మునగపాడు కూడలి- బసాపురం రోడ్డు అధ్వానంగా మారి రాకపోకలకు ఇబ్బంది ఉంటోంది. కంకర పరిచి తారు వేయక పోవడంతో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనిగిరి - దొనకొండ రహదారి నుంచి పలు గ్రామాలను కలిపే అనుసంధానం రోడ్డు ఇది. నాలుగు కిలో మీ. రోడ్డును రూ.3.2 కోట్లతో పనులు ప్రారంభించారు. ఐదు సంవత్సరాల క్రితం పనులు ప్రారంభించి తారు వేయకపోవడంతో అవస్థలు పడుతున్నారు. వాహనదారులు తరచూ జారి పడుతున్నారు. త్వరలోనే పనులు పూర్తి చేస్తామని పీఆర్ ఏఈ శ్రీనువాస రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

న్యూస్‌టుడే, కొనకనమిట్ల,

నివాసానికి దూరం.. ప్రజా ధనం నిరుపయోగం

- పశువుల కొష్టాలుగా జగనన్న కాలనీ

న్యూస్‌టుడే, తర్లుపాడు:

ప్రజా ధనం రూ.కోట్లు వృథా చేసి నాటి వైకాపా ప్రభుత్వం పేదలను అడ్డుపెట్టుకుని 'జగనన్న కాలనీ'ల పేరుతో అవినీతికి తెరలేపింది. ప్రతి పేదవాడికి స్థలంతో పాటు ఇళ్లు కట్టించి ఇస్తామంటూ ప్రగల్బాలు పలికి నివాసయోగ్యత కానీ ప్రదేశాల్లో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించారు.

అటవీ ప్రాంతంలో ఏర్పాటు

మండలంలోని పలు గ్రామాల్లో వాగులు, వంకలతోపాటు అటవిలో కాలనీలను ఏర్పాటు చేసిన వైకాపా మూగజీవాల మేతబీడులను కూడా వదలకుండా జగన్ కాలనీలుగా మార్చారు. పేదలకు ఇళ్లపట్టాల పేరుతో వైకాపా కార్యకర్తలకు ప్రజాధనాన్ని దోచిపెట్టిన వైకాపా ఐదేళ్లలో ఒక్క ఇల్లు కూడా నిర్మించలేని దుస్థితికి చేరింది. ● మండలంలోని చెన్నారెడ్డిపల్లెలో ప్రజలకు అనుకూలమైన ప్రాంతంలో కాకుండా పశువుల మేత భూములు, కర్షకులు జీవాలకు రాత్రుల్లో ఏర్పాటు చేసుకునే నివాస స్థలాలను జగనన్న కాలనీలుగా కేటాయించారు. అందులో సుమారు 80 మంది పేదలకు ఇళ్లు కట్టిస్తామంటూ ఆర్భాటం చేశారేగానీ ఒక్క గృహాన్ని కూడా ఇక్కడ నిర్మించలేదు.

భారీగా పెరిగిన చిల్ల చెట్లు

జగనన్న కాలనీ పేరుతో రూ.30 లక్షలు ఖర్చు చేసి ఇళ్ల స్థలాలను కేటాయించారు. అయినా అక్కడికి ఏ ఒక్క లబ్ధిదారులు కూడా వచ్చి ఇళ్లు నిర్మించలేదు. తిరిగి గతంలో తమ పశువుల నివాస స్థలమే కావడంతో గ్రామస్థులు గొర్రెలు, మేకలకు దొడ్లు ఏర్పాటు చేసుకున్నారు. లబ్ధిదారులు ఇళ్లు నిర్మించక పోవడంతో ఆ ప్లాట్లలో భారీగా చిల్ల చెట్లు పెరిగిపోయి. అడవి పందులు నివాసాలు ఏర్పాటు చేసుకున్నాయని పక్కన పొలాలు ఉండే రైతులు వాపోతున్నారు. జగన్ కాలనీలకు కేటాయించిన స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపడంలేదు. కాబట్టి ఆ స్థలాన్ని తిరిగి తమకే కేటాయించాలని, జీవాలకు గోకులం షెడ్లు నిర్మించి ఇవ్వాలని యాదవులు, పశు పోషకులు కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

చెన్నారెడ్డిపల్లెలో పెరిగిన పిచ్చి మొక్కలు

మిల్లంపల్లి వేణుగోపాలస్వామి ఆలయం

పేరుంది.. ఊరే లేదు

❐ నేటికీ రెవెన్యూ రికార్డుల్లో కనిపించే మిల్లంపలి

న్యూస్‌టుడే, యర్రగొండపాలెం పట్టణం:

చరిత్రలో చాలా చోట్ల చాలా ఊర్లు కనుమరుగయ్యాయి. అయితే పాతతరం వారు ఆ గ్రామాలను ఇప్పటికీ సందర్భం వస్తే గుర్తు చేస్తుంటారు. అలాంటి ఊరే.. వై.పాలెం మండలంలోని మిల్లంపల్లి. ఇది గతంలో ఉండేది. చరిత్రలో కాలగర్భంలో కలిసిపోయింది.

ఇప్పటికీ వాడుకలో పంచాయతీ..

ఊరు లేకున్నా ఆ పేరు మాత్రం రెవెన్యూ రికార్డుల్లో మిల్లంపల్లి రెవెన్యూగా ఉంది. అంతేకాదు మిల్లంపల్లి పేరుతో పంచాయతీ ఇప్పటికీ వాడుకలో ఉంది. ప్రస్తుతం మురారిపల్లె అనే ఊరు మిల్లంపల్లి పంచాయతీలో ఉంది. ఊరు లేకపోయినా ఈ పేరుతో పంచాయతీ చెలామణిలో ఉంది.

గుర్తుగా మిగిలిన ఆలయం

కనుమరుగైన ఊరుకు తీపి గుర్తుగా శ్రీమిల్లంపల్లి వేణుగోపాలస్వామి ఆలయం ఇప్పటికీ ఉంది. శ్రీకృష్ణదేవరాలయ కాలంలో అప్పాలమ్మ అనే జమిందారీ మహిళ ఉండేది. ఆమెకు పిల్లలు లేరు. వయస్సు పై బడిపోతుండడంతో తన ఆస్తి మొత్తం ఖర్చు చేసి మిల్లంపల్లి వేణుగోపాల స్వామి ఆలయం నిర్మించినట్లు పెద్దలు చెబుతుంటారు. ఆలయం గోపురం నిర్మించే సమయంలో ఆమె వద్ద డబ్బులు లేవు. దీంతో గోపురాన్ని నిర్మించలేక పోయినట్లు పేర్కొంటారు. ఈ ఆలయంలో వేణుగోపాలుని మూల విరాట్‌ను ముచికుంద మహర్షి ఏర్పాటు చేసినట్లు చరిత్రకారులను బట్టి తెలుస్తోంది. వేణుగోపాలస్వామి ఉత్సవాలు ప్రతి ఏడాది వైశాఖ శుద్ధ పౌర్ణమి సందర్భంగా 9 రోజులు నిర్వహిస్తారు. గరుడోత్సవం, రథోత్సవం వైభవంగా జరుగుతాయి. ఈ ఆలయానికి 80 ఎకరాల వరకు పొలం ఉంది. దేవదాయ శాఖ వేలం పాటలు నిర్వహించి వచ్చే ఆదాయంతో దేవాలయం నిర్వహణ కొనసాగిస్తోంది. ఆలయంలోని శిల్పకళ సంపద భక్తులను ఆకట్టుకుంటోంది.

పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని వాసవి విద్యానికేతన్ పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభను ఉల్లాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థి, ఇటీవల గ్రూప్-1లో విజేతగా నిలిచిన సుజీత్‌రెడ్డి పాల్గొని విద్యార్థులకు స్ఫూర్తినింపారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యగీతాల మధ్య ఫేర్‌వెల్ ఆహ్లాదకరంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కె.రంగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయానికి నిధులు పెంచాలి

పేర్నమిట్ట (సంతనూతలపాడు), న్యూస్‌టుడే: పేర్నమిట్టలోని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం భవన నిర్మాణాలకు నిధులు ఎక్కువగా మంజూరు చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం వారు యూనివర్సిటీ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 110 ఎకరాల విస్తీర్ణంలో యూనివర్సిటీని ఏర్పాటు చేసినా, భవన నిర్మాణాలు చేయలేదన్నారు. ఈ బడ్జెట్‌లో కేవలం రూ.104 కోట్లే కేటాయించారని, ఇవి ఉద్యోగుల జీతాలకే సరిపోతుందన్నారు. ఇప్పటికైనా రూ.300 కోట్లు కేటాయించి భవనాలను నిర్మించి తరగతులను ఇక్కడే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

కంభం వ్యవసాయాధికారిగా దేవేంద్రగౌడ్!

కంభం, న్యూస్‌టుడే: మండల ఇన్‌ఛార్జి వ్యవసాయాధికారిగా దేవేంద్రగౌడ్‌ను నియమించారు. ప్రస్తుతం తర్లుపాడు ఏఈవోగా పని చేస్తున్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఏవో మహమ్మద్ ఏసీబీకి చిక్కడంతో ఖాళీ ఏర్పడింది. నూతన నియామకానికి సంబంధించి కమిషనర్ నుంచి త్వరలో ఉత్తర్వులు వస్తాయని ఏడీఏ బాలాజీనాయక్ తెలిపారు.

ఎన్నెన్నో సమస్యలు.. చూపాలి పరిష్కారాలు

❖ అధికారులకు అర్జీల ద్వారా బాధితుల విన్నపాలు

న్యూస్‌టుడే, మార్కాపురం

మార్కాపురం జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీనికి జిల్లాలోని 21 మండలాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి దరఖాస్తులు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా సుదీర్ఘకాలంగా సమస్యలను ఎదుర్కొంటున్న వారు సత్వరం పరిష్కారాలు చూపాలని వేడుకుంటున్నారు.

మా భూమిని మరొకరికి ఆన్‌లైన్ చేశారు



పెద్దారవీడు మండలంలోని కంభంపాడు గ్రామంలో నాకు 3.43 ఎకరాల పట్టా భూమి ఉంది. ఈ భూమిలో తనకు ఎటువంటి సమాచారం, కనీసం నోటీసులు ఇవ్వకుండా రికార్డులు సైతం లేకుండా నా భూమిలో 0.90 సెంట్ల భూమిని గ్రామానికి చెందిన మరొకరికి ఆన్‌లైన్ చేశారు. ఈ అక్రమాన్ని అరికట్టాలి. మాకు న్యాయం చేయాలి.

– వెన్నా అల్లూరిరెడ్డి, కంభంపాడు, పెద్దారవీడు

వస్తున్న పింఛను తొలగించారు

నాకు గత ప్రభుత్వం నుంచి వృద్ధాప్య పింఛను వస్తోంది. వయస్సు 70 ఏళ్లు. పింఛన్‌కు అర్హత ఉంది. అయినా అధికారులు నా పింఛన్‌ను మూడు ఏళ్ల నుంచి తొలగించారు. సమస్యను పరిష్కరించాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నా. చర్యలు కరవయ్యాయి. కనీసం ఇప్పుడైనా న్యాయం చేయాలి.

– గాజుల చిన్న వీరయ్య, నడిపాలెం, పాత అన్నసముద్రం

దేవాలయం ఉద్యోగంలో కొనసాగించాలి

త్రిపురాంతకంలోని ప్రముఖ శివుని దేవాలయంలో సుమారు 70 ఏళ్ల నుంచి మా పూర్వీకులు పనులు చేస్తున్నారు. ఇదే సంప్రదాయంగా నేనూ పనిచేస్తుంటే ఇటీవలే ఉద్యోగం నుంచి తొలగించారు. ఎప్పటి నుంచో చేస్తున్న ఉద్యోగం తొలగించడం అన్యాయం. మాకు వెంటనే ఉద్యోగం పునరుద్ధరించి కొనసాగించాలి. – కొల్లి మంగమ్మ, త్రిపురాంతకం

ఇంటర్ పరీక్షలకు 9,456 మంది హాజరు

పెద్దదోర్నాల: పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో భాగంగా బుధవారం ఆంగ్ల పరీక్ష జరిగింది. మార్కాపురం జిల్లా పరిధిలోని 31 సెంటర్లలో 10,242 మందికి గాను 9,456 మంది హాజరైనట్లు ఆర్ఐవో ఆంజనేయులు తెలిపారు. 786 మంది పరీక్షకు గైర్హాజరైనట్లు ఆయన అన్నారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయటానికి అధికారులు చర్యలు చేపడుతున్నారు. మార్కాపురం నియోజకవర్గంలో 2845 మందికి గాను 2656 మంది, వైపాలెం నియోజకవర్గంలో 1983 మందికి గాను 1794 మంది హాజరైనట్లు ఆర్ఐవో పేర్కొన్నారు. పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు ఆంగ్లం సబ్జెక్టు పరీక్ష రాశారు. పరీక్షా కేంద్రంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఏఎస్సై పోలురాజు పర్యవేక్షించారు. ప్రిన్సిపల్ వి.మహాలక్ష్మమ్మ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించారు.

రైతుల వివరాలు నమోదు తప్పనిసరి

పొదిలి, న్యూస్‌టుడే: కంది పంట సాగుచేసిన రైతులు ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకునేందుకు తప్పనిసరిగా సీఎం యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఏవో డి.శ్రీనివాసులు చెప్పారు. బుధవారం మండలంలోని జువ్వలేరు గ్రామంలో జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడారు. ప్రతి రైతు తమ సమీపంలోని రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి పొలం పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్‌కార్డు వివరాలు ఆధారంగా ఈకేవైసీ పూర్తి చేసి నమోదు చేయించుకోవాలన్నారు. త్వరలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు, రైతులు పాల్గొన్నారు.

కనీస వేతనం అమలుకు అంగన్‌వాడీల నిరసన

వెలిగండ్ల, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు బుధవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. సంఘం కార్యదర్శి ముక్కు మహాలక్ష్మి మాట్లాడుతూ... కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, వేసవి సెలవులు మంజూరు చేయాలని కోరారు. డిమాండ్ల సాధనకు 27, 28 తేదీల్లో కలెక్టరేట్ వద్ద; మార్చి 2న విజయవాడలో నిర్వహించనున్న ఆందోళనల్లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సీఐటీయూ నాయకులు రాయళ్ల మాలకొండయ్య, సంఘం ప్రతినిధులు సుబ్బమ్మ, పాల్గొన్నారు.

(c) eenadu

కొండను తొలిచి.. దారిగా మలిచి

బేతంచెర్ల, న్యూస్‌టుడే: జాతీయ రహదారి నిర్మాణ(340బి) పనులు వేగంగా జరుగుతున్నాయి. ఓర్వకల్లు మండలం సోమయాజులపల్లె నుంచి డోన్ సమీపంలోని గుత్తి జాతీయ రహదారి అడ్డ రోడ్డు వరకు పనులు చేపడుతున్నారు. దారిలో మధ్యలో బేతంచెర్ల మండలం గొరుమాను కొండ వద్ద పెద్ద కొండలున్నాయి. వీటిని తొలిచి పనులు చేస్తున్నారు. 53 కి.మీ.మేర రహదారి నిర్మించాల్సి ఉండగా ప్రస్తుతం 50 కి.మీ. మేర పూర్తయ్యాయి. ఈ మార్గం పూర్తయితే డోన్, అనంతపురం, బెంగళూరు వెళ్లే వారికి మార్గం సుగమం కానుంది.

● మొత్తం నిర్మాణ వ్యయం: రూ.450 కోట్లు ● తొలి విడతలో మంజూరైన నిధులు: రూ.380 కోట్లు

శేష వాహనంపై శాంతమూర్తి

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: అహోబిలం లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఎగువ, దిగువ ఆలయాల్లో స్వామి విశేష అలంకృతుడై వాహనాలపై విహరిస్తూ భక్తులకు దర్శనమిస్తున్నారు. బుధవారం ఎగువ అహోబిలంలో జ్వాలా నృసింహస్వామి శేషవాహనంపై దర్శనమిచ్చారు. స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి శేషవాహనంపై కొలువుదీర్చి ఆలయ పుర వీధుల్లో ఊరేగించారు. మధ్యాహ్నం స్వామి, అమ్మవార్లకు వేద మంత్రోచ్ఛరణలతో పంచామృతాలతో అభిషేకం చేశారు. రాత్రి జ్వాలా నృసింహస్వామి, అమ్మవార్లు విశేష అలంకరణలో చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. దిగువ అహోబిలంలో ప్రహ్లాదవరద స్వామి యోగనృసింహ అలంకరణలో గరుడ వాహనంపై కొలువుదీరి విహరించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను అభిషేకించారు.

ఎండుతున్న సర్వజనుల గొంతులు

పరిశీలన

■ పెద్దాసుపత్రిలో దాహం కేకలు ■ వేసవి ప్రారంభంలోనే అవస్థలు

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: వైద్యం కోసం వచ్చిన సర్వజనుల గొంతులు తడారిపోతున్నాయి.. జిల్లా కేంద్రంలోని సర్వజన ఆసుపత్రిలో మంచినీటి అవస్థ ఒక ఎత్తయితే మరికొన్ని చోట్ల ఏసీలు, ఫ్యాన్లూ పని చేయడం లేదు. ఉక్కపోత భరించలేక కొందరు రోగులు ఇంటి నుంచే ఫ్యాన్లు తెచ్చుకొంటున్నారు.. ఆసుపత్రిలో ప్రతి వార్డులోకి నీళ్లు వెళ్లేందుకు పైపులైన్ వ్యవస్థను ఏర్పాటు చేశారు.. అయితే ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడంతో అపరిశుభ్రత నెలకొంది.. ఎవరూ ఆ నీటిని తాగడానికి ఇష్టపడటం లేదు. నీటి ట్యాంకు శిథిలావస్థకు చేరింది. . ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి నెలకొంది.

2 లక్షల లీటర్ల కొరత

● నంద్యాల సర్వజన ఆసుపత్రికి నిత్యం ఓపీ 1,200 నుంచి 1,400 వరకు ఉంటోంది. చికిత్స కోసం 300 మంది వరకు చేరుతుంటారు. వారితో పాటు రోగుల సహాయకులు 400 మంది వరకు ఉంటారు.

● ఆసుపత్రికి నిత్యం 4 లక్షల లీటర్ల తాగు నీరు అవసరం ఉంటుంది. ప్రస్తుతం 2 లక్షల లీటర్ల నీరే అందుబాటులో ఉంది. 2 లక్షల లీటర్ల నీటి కొరత ఉంది.

● పురపాలక సంఘం నుంచి లక్ష లీటర్లు, ఎన్జీవో, ఏకలవ్య నగర్ నుంచి మోటార్ల నుంచి లక్ష లీటర్ల నీరు సరఫరా అవుతోంది.

ఎండిపోతే బోరు మనాల్సిందే

ప్రస్తుతం ఆసుపత్రికి ఎన్జీవో, ఏకలవ్య నగర్ కాలనీలో ఉన్న రెండు బోరు బావుల నుంచి నీటిని సరఫరా చేస్తున్నారు. ఈ రెండూ 24 గంటలు నడిస్తే లక్ష లీటర్లు వస్తాయి. ఎండలు పెరిగే కొద్దీ వాటిలో నీటి మట్టం తగ్గిపోతోంది.. గతేడాది ఏప్రిల్‌లో పూర్తిగా ఎండిపోయాయి. చేసేది లేక పురపాలక సంఘం నుంచి ట్యాంకర్ల ద్వారా కొనుగోలు చేశారు.

దాతలు ఇచ్చినా దయలేదు

ఆసుపత్రిలో మంచినీటి అవస్థలు గమనించి ఓ దాత రెండు వేల లీటర్ల సామర్థ్యం ఉన్న శుద్ధజల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.. ఇందుకు రూ.2.50 లక్షలు వెచ్చించారు. బోరు నుంచి వచ్చిన నీటిని శుద్ధి చేస్తుంది.. రోగులు సీసాల్లో వార్డుల్లోకి తీసుకెళ్లేవారు. మరమ్మతులకు గురికావడంతో పక్కనపెట్టేశారు. ఆసుపత్రి అధికారులు పట్టించుకోవడం లేదు. చేసేది లేక చాలా మంది రోగులు బయట తెచ్చుకొంటున్నారు.

ఎప్పుడు కూలుతుందో

ఆసుపత్రి ఆవరణలో 30 ఏళ్ల కిందట నీటి ట్యాంకును ఏర్పాటు నిర్మించారు. ఇందులో లక్ష లీటర్ల నీటిని నిల్వ చేయొచ్చు. ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది.. పెచ్చులూడి పడిపోతోంది. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. రూ.కోట్లు వెచ్చించి సర్వజన ఆసుపత్రిగా మార్చారు. . తప్పితే కొత్తగా నీటి ట్యాంకులు నిర్మించలేదు. తాజాగా ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు చెబుతున్నారు.

ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి

ఆసుపత్రిలోని ఐసీయూ, ఓటీలలో మొత్తం 85 ఏసీలు ఉన్నాయి. వాటిల్లో సుమారు 60 నుంచి 65 ఏసీలు మాత్రమే పనిచేస్తున్నాయి. దీంతో ఇప్పటికే ఉక్కపోతతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. వేసవిలో మరింత ఉక్కపోత ఉండటంతో రోగులు ఇబ్బందులుపడే అవకాశం ఉంది.

మరుగుదొడ్లు మూసివేత

ఆసుపత్రిలోని జనరల్ ఫిజీషియన్, శస్త్రచికిత్సలకు సంబంధించిన వార్డుల్లో 50 మంది రోగులు చికిత్స పొందుతున్నారు. కానీ నీటి సమస్య వల్ల వార్డులో ఒక మరుగుదొడ్డిని మూసివేసి ఒక్కదాన్ని మాత్రమే వినియోగిస్తున్నారు. 50 మంది ఉన్న గైనిక్ వార్డులో ఒక మరుగుదొడ్డికి తాళం వేసి ఒకదాన్ని మాత్రమే వినియోగిస్తున్నారు. మాతాశిశు సంరక్షణ వైద్యశాలలో ఒక మరుగుదొడ్డికి తాళం వేశారు.

కళాశాలలో ఆటంకం

ఆళ్లగడ్డ పట్టణంలోని వైపీపీఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 290 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇక్కడ పీడీ లేక దశాబ్దకాలమైంది. విశాలమైన మైదానం ఉన్నా ఆడించేందుకు అవసరమైన పీడీ లేకపోవడంతో విద్యార్థులు క్రీడలకు దూరమయ్యారు. ఇక్కడున్న పీడీ పోస్టును రద్దు చేసి గోనెగండ్ల కళాశాలలో ఒక సబ్జెక్టు పోస్టుగా మార్చారు.

ఉత్సాహాన్ని.. ఉత్తేజాన్ని నింపే ఆటలకు విద్యార్థులు దూరమవుతున్నారు. ఆసక్తి ఉన్నా ఆడించేవారు లేక.. సాధన చేయలేక ఉదాసీనంగా ఉండిపోతున్నారు. ఈ పరిస్థితి ఉమ్మడి కర్నూలు జిల్లాలోని జూనియర్ కళాశాలల్లో నెలకొంది.

– న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

నాలుగు చోట్ల మాత్రమే..

- కళాశాలల్లో క్రీడలపై ఆసక్తి ఉన్న అధ్యాపకులే ముందుకు వచ్చి విద్యార్థులకు తమ వంతు సహకారం అందిస్తూ క్రీడల్లో పాల్గొనేలా చూస్తున్నారు. పాఠశాల స్థాయిలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన విద్యార్థులు కళాశాల దశకు వచ్చేసరికి ఆ స్థాయిలో రాణించలేకపోతుండటం గమనార్హం.
- ఉమ్మడి కర్నూలు జిల్లాలో 43 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉండగా కేవలం నాలుగు చోట్ల మాత్రమే వ్యాయామ అధ్యాపకులు ఉన్నారు.

నియామకాలు.. పదోన్నతులు లేవు

- ఏళ్లుగా వ్యాయామ అధ్యాపకుల(ఫిజికల్ డైరెక్టర్) పోస్టుల భర్తీకాక విద్యార్థులు నష్టపోతున్నారు. భారత్‌లో 2036లో ఒలింపిక్స్ నిర్వహణకు దేశం సిద్ధమవుతుంటే మరోవైపు కళాశాలల్లో పీడీల కొరత వేధిస్తోంది. పాఠశాల విద్య వరకు విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇచ్చేందుకు వ్యాయామ ఉపాధ్యాయులు పర్వాలేదనే స్థాయిలో ఉన్నారు. పాఠశాల విద్య పూర్తైన తర్వాతే విద్యార్థులు క్రీడల పరంగా సమస్యలను ఎదుర్కొంటున్నారు.
- జూనియర్ కళాశాలల్లో పీడీ పోస్టుల భర్తీ ప్రక్రియ మూడు దశాబ్దాల కిందటే ఆగిపోయింది. పాఠశాలల్లోని వ్యాయామ ఉపాధ్యాయులకు(పీఈటీ) పదోన్నతులు కల్పించి వారిని పీడీలుగా కళాశాలల్లో నియమించాల్సి ఉంది.

నగర పంచాయతీలుగా బనగానపల్లి, కోవెలకుంట్ల

■ ప్రతిపాదనలు పంపించిన అధికారులు

బనగానపల్లి, న్యూస్‌టుడే: మేజర్ పంచాయతీలైన బనగానపల్లి, కోవెలకుంట్ల పట్టణాలను నగర పంచాయతీలుగా మార్చాలని అధికారులు ప్రతిపాదనలు పంపించారు. బనగానపల్లి, కోవెలకుంట్ల, శిరివెళ్ల, అవుకు, చాగలమర్రి, రుద్రవరం మేజర్ పంచాయతీలను స్పెషల్ గ్రేడ్ కింద నగర పంచాయతీలుగా మార్చాలని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. వీటిలో బనగానపల్లి, కోవెలకుంట్ల మేజర్ పంచాయతీలు నగర పంచాయతీలుగా మారే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. బనగానపల్లిలో 40 వేలకు పైగా, కోవెలకుంట్లలో 30 వేలకు పైగా జనాభా ఉంది.

● గతంలో 2011 నుంచి 2013 వరకు బనగానపల్లి నగర పంచాయతీగా కొనసాగింది. అప్పట్లో పట్టణంతో పాటు రాళ్లకొత్తూరు, బత్తులూరుపాడు, మిట్టపల్లె, యాగంటిపల్లె గ్రామాలను కలిపి నగర పంచాయతీగా ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల గ్రామాలను నగర పంచాయతీలో కలిపేయడంతో ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది. హైకోర్టు ఆదేశాలతో తిరిగి బనగానపల్లిని మేజర్ పంచాయతీగా మార్చారు. అప్పటి పరిస్థితుల ప్రకారం చూస్తే ఇప్పుడు పట్టణ జనాభా పెరిగి పోయింది. నగర పంచాయతీగా మారేందుకు అన్ని రకాలుగా అర్హత ఉంది. ఇతర మేజర్ పంచాయతీలతో పోలిస్తే జనాభా పరంగా బనగానపల్లి తర్వాత కోవెలకుంట్లనే రెండో స్థానంలో ఉంది. ఈ రెండు మేజర్ పంచాయతీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలంటే నగర పంచాయతీగా మార్చడం మేలని అధికారులు చెబుతున్నారు. బనగానపల్లిలో ఇప్పటికే రూ.30 కోట్లు వెచ్చించి భూగర్భ డ్రైనేజీ పనులు చేపట్టారు. కోవెలకుంట్లలోనూ పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. "ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు నగర పంచాయతీగా మార్చాలని ప్రతిపాదనలు పంపినట్లు" ఈవో సతీశ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

పద్మవ్యూహం దాటడమే పరీక్ష

ప్రస్తుతం ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్నాయి.. మరికొద్ది రోజుల్లో 'పది' పరీక్షలు ప్రారంభంకాబోతున్నాయి. . జిల్లా కేంద్రంలో పరీక్షా కేంద్రాలు ఎక్కువగా ఉన్నాయి.. చుట్టు పక్కలకు చెందిన పలు గ్రామాల విద్యార్థులు ఇక్కడికొస్తుంటారు. ఆయా కేంద్రాలకు వెళ్లడం వెళ్లే విద్యార్థులు జిల్లా కేందంరలో ట్రాఫిక్ పద్మవ్యూహాన్ని తప్పించుకోవడమే పెద్ద పరీక్షగా మారింది. శ్రీనివాస సెంటర్, పద్మావతి నగర్ మార్గాల్లో పరీక్షా కేంద్రాలు ఉన్నాయి. చుట్టు పక్కల ప్రాంతాల నుంచి పరీక్షలు రాసేందుకు వచ్చిన విద్యార్థులు ట్రాఫిక్‌లో చిక్కుకొని సమయానికి కేంద్రాలకు చేరుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాల రాకపోకలు నిలిచిపోయి గందరగోళ పరిస్థితి నెలకుంటోంది. విద్యార్థులు పరీక్షలు రాసి బయటకు వచ్చాక ఎటూ కదల్లేని పరిస్థితి. పట్టణంలోని ప్రధాన రహదారులన్నీ రద్దీగా మారుతున్నాయి. ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేకంగా ఉండి క్రమబద్ధీకరించాలని విద్యార్థులు విన్నవిస్తున్నారు.

పద్మావతి నగర్‌లో రోడ్డుపై అడ్డంగా నిలిపిన ఆటోలను దాటి వెళ్తున్న విద్యార్థులు

–న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని నెరవాడ మెట్ట వద్ద ఉన్న మహాత్మా జ్యోతిబాపులె వెనుకబడిన తరగతుల సంక్షేమ పాఠశాల, కళాశాలలో 5వ తరగతి, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ వెంకటపాండు రంగారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలో 80 సీట్లు, ఇంటర్ ఎంపీసీలో 60, బైపీసీలో 40, సీఈసీలో 40 సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. 6 నుంచి 8వ తరగతి వరకు ఉన్న బ్యాక్‌లాగ్ సీట్లకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మార్చి 4వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 5వ తరగతిలో చేరేందుకు ఏప్రిల్ 4వ తేదీ, ఇంటర్‌కు మార్చి 19వ తేదీన, బ్యాక్‌లాగ్ సీట్లకు 19వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

48 గంటల్లోనే ఉపాధి కార్డు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో పలు మార్పులు చేసింది. పథకం పేరును వీబీ జీ రామ్ జీ(వికసిత్ భారత్ గ్రామీణ రోజ్‌గార్ మిషన్)గా పేరు మార్పు చేసింది. గతంలో వంద రోజులున్న పని దినాలను 125 రోజులకు పెంచింది. గతంలో జాబ్ కార్డు పొందాలంటే రోజుల తరబడి వేచి చూడాల్సి వచ్చేది. కనీసం 15 నుంచి 20 రోజులు పట్టేది. ఇప్పుడు కార్డు ఆలస్యం కాకుండా దరఖాస్తు చేసుకున్న 48 గంటల్లో ఉచితంగా అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. మరోవైపు అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈకేవైసీ అమల్లోకి తెచ్చింది. రెండు, మూడు చోట్ల పేర్లు నమోదు చేయించుకోవడం, పనులకు రాని వారి పేర్లపై మస్టర్ల వేసి నగదు తీసుకోవడం వంటి అక్రమాలకు సాంకేతిక పరిజ్ఞానంతో అడ్డుకట్ట వేసింది. కొత్త జాబ్ కార్డు కావాలనుకునే వారు నేరుగా ఉపాధి హామీ క్షేత్ర సహాయకులను లేదా గ్రామంలోని ఏపీఓలను సంప్రదిస్తే ఈకేవైసీ పూర్తి చేసి దరఖాస్తు చేస్తారు. జిల్లా అధికారులు దరఖాస్తును పరిశీలించి ఆమోదిస్తే కొత్త కార్డు వస్తుంది. 18 ఏళ్ల కంటే ఎక్కువ వయసున్న వారు కొత్త కార్డుకు దరఖాస్తు చేసుకోవచ్చని, వేతనాలు నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని డ్వామా పీడీ సూర్య నారాయణ తెలిపారు. ఏడాదిలో 25 రోజులు పనులకు హాజరు కావాలని, లేకపోతే కార్డు డియాక్టివేట్ అవుతుందని అన్నారు. అధికారులను సంప్రదిస్తే కార్డును యాక్టివేట్ చేయడానికి ఈకేవైసీ చేస్తారని తెలిపారు.

బ్లాకులు.. 28
జీపీలు.. 490
జాబ్ కార్డులు... 2.59 లక్షలు
శ్రామికులు.. 4.76 లక్షలు
యాక్టివ్ జాబ్ కార్డులు.. 2.13లక్షలు
రెగ్యులర్‌గా పనికి వచ్చేవారు. 3.73 లక్షలు

'పీఎం రాహత్'పై అవగాహన పెంచాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు తక్షణ నగదు రహిత వైద్య చికిత్స అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పీఎం రాహత్' పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. బాధితులకు ప్రమాదం జరిగిన ఏడు రోజుల్లో ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ.1.50 లక్షల వరకు నగదు రహిత వైద్య చికిత్స అందించడం జరుగుతుందన్నారు.

బ్యాడిగ వెళ్తే.. బాడుగ మోతే

■ ఎండు మిరప విక్రయానికి రైతుల అవస్థలు
■ జిల్లాలోనే కొనుగోలు చేయాలని విన్నపాలు

ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి గుంటూరు మార్కెట్‌కు నిత్యం 5 నుంచి 6 మినీ లారీల్లో ఎండు మిరప వెళ్తోంది.. నల్లమల ఘాట్ రోడ్డులో వెళ్లాల్సి ఉంటుంది. గతేడాది ప్రమాదం జరిగి ఐదుగురు మృత్యుఒడికి చేరారు.

కర్నూలు మార్కెట్, మంత్రాలయం గ్రామీణ, నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే : ఉమ్మడి జిల్లాలో మిరప సాగు చేసిన రైతులు పంట అమ్ముకోవడానికి అష్టకష్టాలు పడుతున్నారు. స్థానికంగా మార్కెటింగ్ వసతి సరిగా లేకపోవడంతో దిగుబడులను గుంటూరు, బ్యాడిగ మార్కెట్లకు తరలించి విక్రయించాల్సి వస్తోంది. .ఇక్కడే కొనుగోలు చేస్తే వ్యయ ప్రయాసలు తప్పడంతో పాటు సెస్ రూపంలో ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

ప్రాణాలు కోల్పోతున్న అన్నదాతలు

పశ్చిమ ప్రాంతం నుంచి బ్యాడిగ మార్కెట్‌కు 300, గుంటూరు మార్కెట్‌కు 250 కిలోమీటర్లకు పైగా దూరం ఉంది. అంతదూరం వెళ్లి వచ్చే క్రమంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికే పలువురు రైతులు ప్రాణాలను కోల్పోయారు. ఇటీవల కౌతాళం మండలం బంటకుంట గ్రామానికి చెందిన ఓ రైతు బ్యాడిగ మార్కెట్‌కు మిరప తీసుకెళ్తుండగా.. మార్గ మధ్యలో వాహనం టైర్ పగిలి మృత్యువాతపడ్డారు. మూడేళ్లలో పదిమందికి పైగా రైతులు మృతి చెందగా.. పలువురు దివ్యాంగులుగా మారారు.

26వేల హెక్టార్లలో సాగు

- కర్నూలు జిల్లాలో మిరప సాధారణ సాగు 46,125 హెక్టార్లు ఉండగా.. 2022- 23లో 51,831 హెక్టార్లలో సాగైంది. 2023- 24లో 59,758 హెక్టార్ల సాగుతో గుంటూరు, పల్నాడు జిల్లాలను దాటేసి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది.
- హాలహర్వి, హొళగుంద, కౌతాళం, కోసిగి, పెద్దకడుబూరు, ఆదోని, ఆలూరు, మంత్రాలయం మండలాల్లో ఎక్కువమంది బ్యాడిగ రకాలు సాగుచేస్తున్నారు. మార్కెటింగ్ వసతి లేకపోవడం, నష్టాల కారణంగా 2024- 25లో 39,120, 2025- 26లో 19 వేల హెక్టార్లకు సాగు పడిపోయింది. నంద్యాల జిల్లాలో 5,657 హెక్టార్లలో మిరప సాగైంది.

పట్టించుకోని పాలకవర్గాలు

- ఉమ్మడి కర్నూలు జిల్లాలో కర్నూలు, ఆదోని, నంద్యాల వ్యవసాయ మార్కెట్లలో మొక్కుబడిగా ఎండుమిర్చి క్రయ విక్రయాలు జరుగుతున్నాయి. మొత్తం దిగుబడుల్లో 5- 10 శాతం మేర కర్నూలు మార్కెట్‌కు వస్తున్నాయి. ఆదోనికి అరకొరగా వస్తున్నాయి.
- నంద్యాల మార్కెట్‌లో డిసెంబరు, జనవరి నెలల్లో 10- 15 రోజుల పాటు మాత్రమే వేలం ద్వారా మిరప కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఈ రెండు నెలల్లో వంద క్వింటాళ్లు కూడా కొనుగోలు చేయడం లేదు.
- ఈ మూడు మార్కెట్లలో మిర్చిని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయడానికి అవకాశం ఉంది.. పాలకవర్గాలు ఆ దిశగా ఆలోచన చేయాలని అన్నదాతలు విన్నవిస్తున్నారు.

తప్పని దూరాభారం

- ఉమ్మడి జిల్లా మిరప రైతులు దిగుబడులను గుంటూరు మార్కెట్‌కు తరలించాల్సిందే. బ్యాడిగ రకాలను పండించిన వారు కర్ణాటక రాష్ట్రంలో బ్యాడిగ మార్కెట్‌కు తీసుకెళ్లాల్సి వస్తోంది. ఒక వారంలో కేవలం ఒక్క పశ్చిమ ప్రాంతం నుంచే 500 బొలెరో వాహనాల్లో ఈ రెండు మార్కెట్లకు మిరప సరుకు తీసుకెళ్తున్నారు.
- గుంటూరు మార్కెట్‌కు 50 కిలో ఎండుమిర్చి బస్తా తీసుకెళ్లేందుకు రవాణా ఖర్చు రూ.300 అవుతోంది. ఈ లెక్కన ఎకరం సాగుచేసిన రైతు 50 బస్తాలను అక్కడికి తీసుకెళ్లి విక్రయించాలంటే రూ. 15 వేలు ఖర్చు చేయాల్సిందే.
- కర్ణాటకలోని బ్యాడిగ మార్కెట్‌కు ఒక బస్తాకు (35 కిలోలు) తరలించేందుకు రవాణా ఛార్జీ రూ.250 అవుతోంది. ఈ లెక్కన ఎకరంలో పండించిన దిగుబడిని అమ్ముకోవాలంటే రవాణా ఖర్చులకే రూ.8- 10 వేలు పోతోందని రైతులు వాపోతున్నారు.

రంజాన్ వేళలు

పట్టణం :	ఇఫ్తార్ (గురు)	సహెరీ (శుక్ర)
కర్నూలు :	6:30	5:15
నంద్యాల :	6:26	5:15
ఆదోని :	6:27	5:14
ఆళ్లగడ్డ :	6:26	5:19
బనగానపల్లి:	6:28	5:12

- న్యూస్‌టుడే (కర్నూలు పాతబస్తీ)

జట్టు సారథి.. గెలుపు వారధి

ఆలూరు, న్యూస్‌టుడే: పశ్చిమ ప్రాంత కుర్రోడు భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి.. బృందాన్ని గెలుపు వైపు నడిపించారు.. ప్రతిభ ఉంటే పేదరికం అడ్డురాదని నిరూపించారు ఆలూరుకు చెందిన యువకుడు మధు. ఇటీవల శ్రీలంకలో జరిగిన సౌత్ ఏషియన్ సెపక్‌తక్రా పోటీల్లో భారత జట్టు తరపున అద్భుత ప్రతిభ చూపారు. గతంలో చైనాలో జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీల్లోనూ సత్తా చాటి జట్టుకు విజయ తీరానికి చేర్చారు.

● ఆలూరు పట్టణానికి చెందిన బసవరాజు, సరస్వతి దంపతులు చిన్నపాటి ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నిర్వహిస్తూ.. జీవనం సాగిస్తున్నారు. వీరి రెండో కుమారుడు మధు చదువుతో పాటు క్రీడల్లోనూ తన ప్రత్యేకత చాటుతున్నారు. పాఠశాల స్థాయి నుంచే సెపక్‌తక్రాలో వ్యాయామ ఉపాధ్యాయులు చెప్పిన మెలకువలు పాటిస్తూ పట్టు సాధించారు. డిగ్రీ పూర్తి చేసి తల్లిదండ్రులకు సాయంగా ఉంటూ నిత్యం సాధన చేస్తున్నారు.

● ఇప్పటి వరకు 20 సార్లు రాష్ట్ర, 15 సార్లు ఆంధ్ర జట్టు తరపున జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. జాతీయ స్థాయిలో 15 సార్లు జరిగిన పోటీల్లో ఆంధ్ర జట్టుకు సారథ్యం వహించారు.

● ఏడాది కిందట చైనా దేశంలో జరిగిన ఏషియన్ బీచ్ సెపక్‌తక్రా ఛాంపియన్‌షిప్ పోటీల్లో పలు రాష్ట్రాలకు చెందిన ఐదుగురు క్రీడాకారులతో పాటు మధు భారత జట్టు తరపున పాల్గొన్నారు. తాజాగా ఈ నెల 8, 9వ తేదీల్లో శ్రీలంకలో జరిగిన సౌత్ ఏషియన్ సెపక్‌తక్రా పోటీల్లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి విజయం వైపు నడిపించారు. పాకిస్థాన్, నేపాల్, అఫ్గానిస్థాన్ జట్లను ఓడించి, సత్తా చాటారు. బంగారు పతకం, కప్పు, ప్రశంసా పత్రం అందుకున్నారు.

Finance Partners: TVS CREDIT | SHRIRAM Finance | IDFC FIRST Bank | L&T Finance

#Ex- showroom price of Andhra Pradesh TVS Radeon All Black variant. Prices are subject to change without any prior notice. **Finance at the sole discretion of the financer. Limited period offer. *T&C apply.

ఎస్ఎల్ఎన్ టివిఎస్, కర్నూలు: 8886611412 | అపర్ణ టివిఎస్, కర్నూలు: 9100005936 | పిఆర్ బైక్ జోన్-ఆదోని: 7386221166 | శ్రీ సాయి టివిఎస్, నంద్యాల: 7989726383 | ఎస్ఎల్ఎన్ టివిఎస్, డోన్ : 8886611917 | ఎస్ఎల్ఎన్ టివిఎస్, బనగానపల్లి: 8886611415 | అపర్ణ టివిఎస్, బంగారుపేట : 9573345144 | శ్రీ సాయి టివిఎస్, ఆళ్లగడ్డ: 8247548321 | ముబారక్ మోటార్స్, నందికొట్కూరు: 9885414357 | శ్రీ స్వాతి మోటార్స్, బేతంచెర్ల : 8331904855 | లక్ష్మి మోటార్స్, వెల్దుర్తి : 9581933235 | కమలా నాయని మోటార్స్, కోడుమూరు : 9908699726 | శ్రీ శ్రీ శ్రీ మోటార్స్-ఎమ్మిగనూర్ : 8074937898 | సంతోష్ మోటార్స్, పత్తికొండ: 9848926601 | నిమ్రా మోటార్స్, కోసిగి : 6302255243 | న్యూ ముబారక్ మోటార్స్, ఆత్మకూర్: 9440331414 | వైష్ణో దేవి మోటార్స్, కోయిలకుంట్ల: 9494494776 | మొహ్మదియా ఆటోస్టోర్స్, చాగలమర్రి: 98857 20310.

(c) eenadu

మలుపులో ముప్పు.. ఏదీ కనువిప్పు

ఉయ్యాలవాడ- రూపనగుడి గ్రామాల మధ్య కుందూ నది సమీపంలో ఆర్‌అండ్‌బీ రహదారి మలుపు వద్ద కంకర లేచి గుంతలు పడ్డాయి. ఉయ్యాలవాడ నుంచి వేగంగా వచ్చే వాహనాలు గోతులు దాటే సమయంలో అదుపు తప్పితే కుందూ నదిలోకి దూసుకెళ్లే ప్రమాదముంది. ముఖ్యంగా ఈ మార్గం ద్వారా అహోబిలం పుణ్యక్షేత్రానికి భక్తులు అధిక సంఖ్యలో వాహనాల్లో వెళ్తుంటారు. ఈ నేపథ్యంలో కొలిమిగుండ్ల, తాడిపత్రి, అనంతపురం పట్టణాల వరకు వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. మలుపు వద్ద వేగ నియంత్రికలు ఏర్పాటు చేసి, రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, రూపనగుడి(ఉయ్యాలవాడ)

కాల్వకు తొలగని చిక్కుముళ్లు

బనగానపల్లి నియోజకవర్గానికి ఎస్సార్బీసీ కాల్వ వరప్రదాయిని. ప్రాధాన్యమున్న ప్రధాన, పంట కాల్వలు నేడు శిథిలావస్థకు చేరుకుని దర్శనమిస్తున్నాయి. కాల్వలు బాగు చేయకపోవడంతో పెద్ద పెద్ద ముళ్లపొదలు పెరిగిపోయాయి. బనగానపల్లి శివారులోని ప్రధాన కాల్వ 9వ బ్లాకులో నిర్వహణ సరిగా లేక చివరి ఆయకట్టుకు నీరు పారడం కష్టంగా మారింది. పలుమార్లు రైతులు అధికారులకు విన్నవించినా చర్యలు చేపట్టడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ముళ్లపొదలు తొలగించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, బనగానపల్లి గ్రామీణం

ఆరోగ్యానికి పొగ పెట్టారు

నంద్యాల పట్టణంలోని ఎస్‌బీఐ కాలనీ చామ కాలువలో చెత్త వేసి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. పొగతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. దట్టమైన పొగతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించగా.. వంతెనపై ప్రయాణం ప్రమాదకరంగా మారింది. వంతెనకు రక్షణగా నిర్మించిన దిమ్మెలు విరిగిపోయాయి. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ఈ వంతెన పైన రాకపోకలు సాగించే సమయంలో ఇబ్బందులు పడుతున్నారు. -న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

కల్వర్టుకు రంధ్రం.. ప్రయాణం కష్టం

ఆళ్లగడ్డ మండలంలోని నల్లగట్ల గ్రామంలో బీసీ కాలనీలో కల్వర్టు ప్రమాదకరంగా మారింది. సర్వీస్ రోడ్డు నుంచి కాలనీలోకి వెళ్లే మార్గంలో పంట కాల్వ ఉండటంతో కల్వర్టు ఏర్పాటు చేశారు. ఈ కల్వర్టు మధ్య రంధ్రం పడి గుంతను తలపిస్తోంది. పొలాలకు ట్రాక్టర్లు, ద్విచక్రవాహనాలతో రైతులు కల్వర్టుపై నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. ఏ కొంచెం అజాగ్రత్తగా వెళ్లినా గుంతలో పడి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. అధికారులు దృష్టి సారించి గుంతను పూడ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నల్లగట్ల(ఆళ్లగడ్డ గ్రామీణం)

భక్తిశ్రద్ధలతో నృసింహ దీక్ష విరమణ

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: అహోబిలం నల్లమల అటవీ ప్రాంతంలోని మాలోల నృసింహస్వామి సన్నిధిలో బుధవారం నృసింహ దీక్ష విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. అహోబిలం అటవీ ప్రాంతం గోవింద నామస్మరణతో మార్మోగింది. నృసింహస్వామి మాలధారులతో ఎగువ అహోబిలం కిక్కిరిసింది. మండలం పాటు అంటే 41 రోజుల పాటు నృసింహస్వామి దీక్ష స్వీకరించి స్వామిని ఆరాధించిన మాలధారులు ఇరుముడులతో అహోబిలం చేరుకున్నారు. అటవీ ప్రాంతంలో కాలినడకన గోవింద నామస్మరణ చేస్తూ మాలోల ఆలయానికి చేరుకున్నారు. అర్చకులు ఆలయ ఆవరణలో హోమ గుండం ఏర్పాటు చేసి శాస్త్రోక్తంగా సుదర్శన హోమం నిర్వహించారు. మాలోల నృసింహస్వామిని ఆరాధించి మహామంగళహారతి అందించారు. హోమంలో పెద్ద ఎత్తున మాలధారులు, భక్తులు పాల్గొన్నారు. పూజలు ముగిసిన తర్వాత వేలాదిగా తరలివచ్చిన మాలధారులు దీక్షను విరమించారు. ఆలయ అర్చకుడు కల్యాణరంగన్ హోమం నిర్వహించారు.

హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

స్పందించండి.. ప్రాణదాతలు కండి

◆ క్షతగాత్రుల రక్షకులకు నగదు ప్రోత్సాహకం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదంలో క్షతగాత్రులను సాధ్యమైనంత త్వరగా చికిత్స అందించాలి. ప్రమాదం జరిగిన పుటి నుంచి చికిత్స అందేలోపున్న 60 నిమిషాల సమయాన్ని ‘గోల్డెన్ అవర్’ అంటారు. ఎంత ఆలస్యమైతే అంతగా క్షతగాత్రుడి ప్రాణాలు కాపాడటం కష్టమవుతుంది. ప్రమాదం జరిగిన వెంటనే చికిత్స అందేలా చేయడంలో ఉన్న ప్రాధాన్యాన్ని ప్రభుత్వం గుర్తించింది. బాధితులను ఆసుపత్రులకు తరలించే వారిని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఐదేళ్ల క్రితం ‘గుడ్ సమారిటన్’ (క్లిష్టకాలంలో ఇతరులకు స్వచ్ఛందంగా సాయం చేయగలిగే వ్యక్తి) పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా ఎవరైతే క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలిస్తారో వారిని గుర్తించి రూ.25 వేల నగదు ప్రోత్సాహకం ప్రభుత్వం అందజేస్తుంది.

ఉమ్మడి జిల్లాలో జాతీయ రహదారులు: 4
రాష్ట్ర రహదారులు: 26
మొత్తం రహదారుల పొడవు: 1845 కి.మీ.

సంవత్సరం	ప్రమాదాలు	మరణాలు	క్షతగాత్రులు
2024	528	271	1357
2025	542	279	1432

గత జనవరి 22న శిరివెళ్లమెట్ట వద్ద కంటెయినర్-ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. డీజిల్ ట్యాంకు పగిలి ఏ క్షణంలోనైనా మంటలు వ్యాపించే పరిస్థితి నెలకొంది. ఇలాంటి క్లిష్ట సమయంలో శిరివెళ్లకు చెందిన షేక్ మెహరాజ్, షేక్ సమీర్ అటు వెళ్తూ ప్రమాదాన్ని గుర్తించారు. తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి, బస్సు అద్దాలు పగులగొట్టి 36 మంది ప్రయాణికులను బయటకు తీసుకొచ్చారు. వీరి సాహసాన్ని, తక్షణ స్పందనను గుర్తించి కలెక్టర్ ప్రశంసాపత్రం అందించారు. పలు ప్రజా సంఘాలు వీరిని సన్మానించాయి.

కలెక్టర్, ఎస్పీ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న యువకులు మెహరాజ్, సమీర్

నా స్థితి ఎవరికీ రాకూడదనే..

- పాణ్యం నరసింహారెడ్డి, ఆటో డ్రైవర్, నల్లగట్ల

నేను 20 ఏళ్లుగా ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నా. 13 ఏళ్లుగా ఎంతో మంది క్షతగాత్రులను ఆసుపత్రికి చేర్చా. 2012లో ఓ ప్రమాదంలో నేను ద్విచక్రవాహనంపై వస్తుండగా లారీ ఢీకొట్టింది. కాలికి తీవ్ర గాయం కాగా గొర్రెల కాపరులు నన్ను ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి రోడ్డుపై ఎవరు ప్రమాదానికి గురైనా వెంటనే వారిని ఆసుపత్రికి తీసుకెళ్తున్నా. ఇప్పటి వరకు 18 మందికి సత్వరం చికిత్స అందించడంలో సహకరించా.

23 ఏళ్లుగా సేవ చేస్తున్నా - మనోహర్‌రెడ్డి, దాబా నిర్వాహకుడు, చాగలమర్రి.

ఆళ్లగడ్డ పట్టణంలో హైవేపై దాబా నిర్వహిస్తున్నా. 15 ఏళ్ల క్రితం నా స్నేహితుడికి జరిగిన ప్రమాదం నేను జీవితంలో మరిచిపోలేదు. కాలు తెగి పడి ఉన్నా సాయం చేసేందుకు ఎవరూ ముందుకు రాలేదు. ఇలాంటి స్థితి వేరొకరికి రాకూడదనే నేను ఎక్కడ రహదారి ప్రమాదం జరిగినా స్పందిస్తున్నా. ఇప్పటి వరకు 50 మంది క్షతగాత్రులకు తక్షణ చికిత్స అందించేందుకు సాయం చేశా.

అమ్మకు అంతులేని వేదన

◆ 50 ఏళ్లుగా కుమార్తెకు సపర్యలు చేస్తున్న తల్లి

కుమార్తె లక్ష్మీబాయికి అన్నం తినిపిస్తున్న తల్లి పద్మావతిబాయి

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ఇంట్లో ఆడపిల్లలు ఆడుతూ పాడుతూ తిరుగుతూ ఎదుగుతుంటే తల్లిదండ్రులకు ఎంతో ఆనందం కలుగుతుంది. కానీ ఆ కుటుంబంలో ఆ తల్లికి ఆ ఆనందం దక్కలేదు. పదమూడేళ్ల కిందట పెద్ద కుమార్తె మృతి చెందారు. మరికొంత కాలానికి భర్త చనిపోయారు. అచేతనంగా ఉన్న చిన్న కుమార్తెకు 50 ఏళ్లుగా సేవలు అందిస్తూనే ఉంది ఆ తల్లి. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూనే కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. కోవెలకుంట్ల పట్టణంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన నర్సింగరావు, పద్మావతిబాయి దంపతులకు ముగ్గురు సంతానం. వీరిలో మొదటి సంతానం రమణారావు, రెండో సంతానం పుల్లమ్మబాయి, మూడో సంతానం లక్ష్మీబాయి. వీరిలో ఇద్దరు ఆడపిల్లలు పుట్టుకతోనే కాళ్లు చచ్చుబడి నడవలేక, మాటలు రాక, శారీరక, మానసిక వైకల్యంతో బాధపడుతున్నారు. అయినప్పటికీ ఆ తల్లిదండ్రులు కంటికి రెప్పలా కాపాడుకుంటూ ప్రేమగా పెంచుకున్నారు.

ఆర్థిక ఇబ్బందులతో సతమతం

పెద్దకూతురు పుల్లమ్మబాయి (38) 2013లో అనారోగ్యంతో మృతి చెందారు. మరికొంత కాలానికే భర్త నర్సింగరావు 2020లో అనారోగ్యంతో మృతి చెందారు. మిగిలిన ఒక్క కుమార్తె లక్ష్మీబాయి ఆలనాపాలన తల్లి మీదే పడింది. కుమారుడు రమణారావు కూలి పనులు చేయలేక అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం లక్ష్మీబాయికి 50 ఏళ్ల వయస్సు రాగా తల్లికి 73 ఏళ్ల వయస్సులో ఉన్నారు. మోకాళ్ల నొప్పులు తోడవటంతో ఆ తల్లి బిడ్డకు సపర్యలు చేసేందుకు అవస్థలు పడుతున్నారు. లక్ష్మీబాయికి చిన్నప్పటి నుంచి పింఛను వస్తుండగా వైకాపా హయాంలో తొలగించారు. వేలిముద్రలు సరిగా పడకపోవడంతో రేషన్ బియ్యం రద్దయింది. ఆర్థిక ఇబ్బందులతో కుటుంబం గడవడం కష్టంగా ఉందని, పింఛను, రేషన్‌కార్డు అందేలా చర్యలు తీసుకోవాలని పద్మావతిబాయి అధికారులను కోరుతున్నారు.

పెండింగ్ మ్యుటేషన్లను పరిష్కరించండి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: భూమి సమస్యలకు సంబంధించి పెండింగ్ మ్యుటేషన్లను గడువులోగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో తహసీల్దార్లతో సమీక్షించారు. భూమి రికార్డుల నమోదు ప్రక్రియను గడువులోగా ముగించాలని అన్నారు. కోటపాడు గ్రామంలో రికార్డుల నమోదు చేసుకున్న పొరపాట్లను గమనించిన కలెక్టర్ బాధితులకు తక్షణమే న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వ సేవలపై ప్రజల సానుకూల భావన 80శాతం పైగా పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కొత్త ఇళ్ల స్థలాల సేకరణపై సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. క్షేత్రస్థాయి సమస్యలను జాయింట్ కలెక్టర్, కలెక్టర్ల దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజా సేవల్లో పారదర్శకత, వేగం, నాణ్యత ఉండేలా ప్రతి అధికారి పని చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డీఆర్వో రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి

సోలార్ ప్రాజెక్టుల అమలు వేగవంతం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో సోలార్ విద్యుత్ పథకాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఆమె సోలార్ ప్రాజెక్టులపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం-కుసుమ్-సీ పథకం కింద జిల్లాలో చేపట్టిన తొమ్మిది పనుల్లో నాలుగు పనులకు ఇప్పటికే స్థలాలు ఖరారు చేశామని మిగిలిన పనులకు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. పథకం ద్వారా రైతులకు పగటి పూట నాణ్యమైన ఉచిత విద్యుత్తు అందించవచ్చని చెప్పారు. జిల్లాలో 117 ఎకరాల విస్తీర్ణంలో 29 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి వృద్ధి ఇన్‌ప్రాటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు అనుమతించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా 13,595 వ్యవసాయ పంపుసెట్లకు నిరంతర సౌర విద్యుత్తు సరఫరా కల్పించనున్నట్లు పేర్కొన్నారు. పీఎం సూర్యఘర్, రూఫ్ టాఫ్ సోలార్ ప్లాంట్ల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇంటింటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ రాయితీలు, ప్రయోజనాలు, బ్యాంకు రుణాల గురించి వినియోగదారులకు స్పష్టంగా తెలపాలన్నారు. విద్యుత్ ఎస్ఈ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల ప్రవేశ పరీక్ష వాయిదా

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: డా.బీఆర్ అంబేడ్కర్ గురుకులాల ప్రవేశ పరీక్ష వాయిదా వేసినట్లు ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ జిల్లా సమన్వయ కర్త గీత తెలిపారు. ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి పరీక్షను మార్చి 2వ తేదీన నిర్వహించాల్సి ఉండగా.. తొమ్మిదో తరగతి విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్‌మెంట్-2 పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో మార్చి 8వ తేదీకి వాయిదా వేసినట్లు ఆమె బుధవారం పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు కొత్త తేదీ ప్రకారం పరీక్షకు హాజరు కావాల్సిందిగా కోరారు. కేంద్రాలు, సమయాల్లో ఎటువంటి మార్పు లేదన్నారు. ఐదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశ పరీక్షలు యథావిధిగా మార్చి 1వ తేదీన నిర్వహిస్తామన్నారు.

ముగిసిన గూళ్యం జాతర

గూళ్యం (హాలహర్వి), న్యూస్‌టుడే: గూళ్యం గ్రామంలో వెలసిన గాదిలింగేశ్వరస్వామి జోడు రథోత్సవం బుధవారం ముగిసింది. ముగింపు సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. స్వామికి గురువైన సిద్ధేశ్వర స్వామికి ముందుగా ప్రత్యేక పూజలు చేసి, గాదిలింగేశ్వరస్వామికి జలాభిషేకం, ఆకుపూజ, మహా మంగళహారతి వంటి విశేష పూజలు జరిపించారు.

పునర్విక వైద్యానికి రూ.50 లక్షల మంజూరు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: చిన్నారి పునర్విక వైద్యం కోసం పీఎం సహాయ నిధి నుంచి రూ.50 లక్షలు మంజూరు అయినట్లు ఎంపీ డా.బైరెడ్డి శబరి తెలిపారు. ఇటీవల నంద్యాలలో చిన్నారి పునర్విక తల్లిదండ్రులు తమ కుమార్తె అరుదైన వ్యాధితో బాధపడుతుందని వైద్య కోసం సహాయం చేయాలని ఎంపీని కోరారు. ఎంపీ ప్రయత్నాల ఫలితంగా పునర్విక చికిత్స కోసం పీఎం సహాయ నిధి నుంచి రూ.50 లక్షలు మంజూరు అయింది. సాయం సాధ్యమయ్యేలా సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర వైద్య శాఖ మంత్రి జేపీ.నడ్డాకు బుధవారం ఎంపీ శబరి ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అక్రిడిటేషన్ కార్డులను జిల్లా కలెక్టర్, మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఛైర్మన్ జి.రాజకుమారి అందజేశారు. బుధవారం కలెక్టరేట్‌లో మాట్లాడుతూ అక్రిడిటేషన్ కమిటీ తొలి సమావేశంలో ఆమోదం పొందిన 508 మంది పాత్రికేయులకు ఈ కార్డులు జారీ చేసినట్లు వెల్లడించారు. అక్రిడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న మిగిలిన వారికి అర్హతలను పరిశీలించి తదుపరి కమిటీ సమావేశంలో మంజూరు చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డీఐపీఆర్వో, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రి లోకేశ్‌తో మంత్రులు, ఎమ్మెల్యేల విందు

ఈనాడు, కర్నూలు: మంత్రి నారా లోకేశ్ నంద్యాల జిల్లా మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, ఫరూక్, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, జిల్లాకు చెందిన తెదేపా ఎమ్మెల్యేలకు, వారి కుటుంబ సభ్యులకు బుధవారం రాత్రి విందు ఇచ్చారు. కొద్దిరోజులుగా లోకేశ్ అందరూ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఆత్మీయ విందు ఇస్తున్న విషయం తెలిసిందే. ఆ విందుకు హాజ

కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు

రైన నంద్యాల జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు మంత్రి లోకేశ్‌కు జ్ఞాపికలు, పుష్పగుచ్ఛాలు బహూకరించి, శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా లోకేశ్ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబాలతో ఫొటోలు దిగారు. జిల్లాలోని ప్రతి ఎమ్మెల్యే సతీమణికి, మహిళా ఎమ్మెల్యేలకు మంగళగిరి పట్టుచీరను బహూకరించారు. కొందరు సీనియర్ నేతలు మాట్లాడుతూ ఎన్టీఆర్ కృష్ణా జిల్లా వాసి అయినప్పటికీ రాయలసీమకు ముందుగా నీరివ్వాలని పట్టుబట్టి మరీ ప్రాజెక్టులు పూర్తిచేశారని గుర్తుచేశారు. మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తన సతీమణి ఇందిరారెడ్డితో కలిసి ఆత్మీయ విందుకు హాజరయ్యారు. వారితో లోకేశ్ కొద్దిసేపు ఆత్మీయంగా మాట్లాడారు. మంత్రి ఫరూక్ తన కుమారుడు ఫిరోజ్‌తో కలిసి లోకేశ్‌ను కలిశారు.

ఆదోని, ఆళ్లగడ్డ డీఎస్పీల రిలీవ్

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లా ఆదోని, ఆళ్లగడ్డ డీఎస్పీలు మర్రిపాటి హేమలత, కొల్కిపుడి ప్రమోద్‌ను రిలీవ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైకాపా హయాంలో నిర్వహించిన గ్రూపు-1 పరీక్ష ద్వారా ఎంపికై ఉద్యోగాలు చేస్తున్న వారిని ప్రాధాన్యమున్న పోస్టుల నుంచి తొలగించి ఇతర స్థానాలకు వెంటనే బదిలీ చేయాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు కర్నూలు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న వీరిద్దరిని రిలీవ్ చేస్తూ.. పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో రిపోర్టు చేసుకోవాలని ఆదేశాలు అందాయి. దీంతో ఇద్దరు డీఎస్పీలు బుధవారం రిలీవ్ అయ్యారు.

ఉద్యోగ ప్రకటన

Sree Raghavendra Aided Elementary School
Mutyalapadu Road, Chagalamarri (V) & (M), Nandyal Dt., Pin-518558.
R.C.No.295/2025-S.A (B4)-DEO KNL. Dt: 12.2.2026

ద్వారా జిల్లా విద్యాశాఖాధికారి నంద్యాల వారు మా పాఠశాలకు క్రింద పేర్కొనబడిన ఎయిడెడ్ పోస్టులు భర్తీ చేయుటకు అనుమతి ఇచ్చియున్నారు. కావున G.O.M.S No.1 Education (P.S.2) Dt: 01.01.1994 మరియు G.O.M.S No.58, 22.06.2023 ప్రకారం అర్హులు అయిన అభ్యర్థులు తమ విద్యా అర్హత సంబంధించిన నకలతో పాటు ఉపాధి నమోదు పత్రము జతచేసి 25.03.2026 లోపు ఆఫీసు కార్యాలయమునకు పోస్టు ద్వారా కాని లేదా స్వయంగా అందచేయవలెను. పోస్టుల వివరాలు S.G.T-2 1) OC General, 2) S.C General పైన తెలిపిన పోస్టులకు గవర్నమెంట్ వారు నిర్వహించిన TET పాస్ అయి ఉండవలెను.

ఇట్లు, కరస్పాండెంట్, చాగలమర్రి, 99120 33252

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు శుభాకాంక్షలు తెలపండి

మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు. ఆకాంక్షించండి వారి భావి జీవిత, సుఖమయ ఆనందాలు తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు.

పూర్తి వివరాలకు: కర్నూలు: 99899 97628, 80080 12489
నంద్యాల: 90007 66039 ఆదోని: 80087 09793.

పది నెలల బాలుడికి అరుదైన చికిత్స

సోమాజిగూడ, న్యూస్‌టుడే: యశోద ఆస్పత్రిలో పది నెలల బాలుడికి అరుదైన చికిత్స చేసినట్లు సీనియర్ అంకాలజిస్ట్, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ నిపుణుడు డా.అశోక్ కుమార్ పిళ్లై తెలిపారు. బుధవారం హైదరాబాద్ సోమాజిగూడలోని యశోద ఆస్పత్రిలో బాలుడు, అతడి తల్లిదండ్రులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. డా.అశోక్ కుమార్ పిళ్లై మాట్లాడుతూ మంత్రాలయం సమీపంలోని నందవరం గ్రామానికి చెందిన ఖాజా, రేష్మే దంపతుల పది నెలల కొడుకు పుట్టుకతో ‘అమెగాకార్యోసైటిక్ థ్రోంబోసైటోపెనియా’ అనే అరుదైన రక్త క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. ముక్కు, నోరు, మల విసర్జనలో రక్తం రావటం, శరీరంపై ఎర్రని దద్దుర్లు రావటంతో తమ ఆసుపత్రికి వచ్చినట్లు చెప్పారు. పరీక్షలు నిర్వహించాక పది లక్షల మందిలో ఒకరికి వచ్చే ఎముక మజ్జ వైఫల్యం(ప్లేట్‌లెట్స్ తక్కువగా ఉండటం)గా గుర్తించామన్నారు. స్టెమ్‌సెల్ మార్పిడే ఏకైక పరిష్కారమని, తండ్రి పితృ మూలకణాలను ఉపయోగించి జనవరి 8న హాప్లోయిడెంటికల్ స్టెమ్‌సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేశామని తెలిపారు. బాలుడు రెండు వారాల్లో పూర్తిగా కోలుకున్నాడని వివరించారు. సమావేశంలో యూనిట్ హెడ్ డా.ఎస్.ప్రశాంత్‌రెడ్డి, రక్త క్యాన్సర్ నిపుణుడు డా.విక్రమ్, నర్సింగ్ మేనేజర్ బి.కల్పన తదితరులు ఉన్నారు.

తేనెటీగల పెంపకంతో స్వయం ఉపాధి

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: తేనెటీగల పెంపకంతో స్వయం ఉపాధితో పాటు పంట దిగుబడులు పెరుగుతాయని కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ రాఘవేంద్రచౌదరి తెలిపారు. బుధవారం బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో నూనె గింజల మిషన్, జాతీయ తేనెటీగల మండలి ఆధ్వర్యంలో శాస్త్రీయ తేనెటీగల పెంపకంపై శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. తేనెటీగల పెంపకంతో ఏడాది పొడవునా మంచి ఆదాయం ఉంటుందని తెలిపారు. ఉప ఉత్పత్తులైన రాయల్‌జెల్, పోలాన్ వంటి వాటికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందన్నారు. ఏడీఏ ఎస్.మహమ్మద్‌ఖాద్రీ మాట్లాడుతూ.. తేనెటీగల పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని.. చిన్న, సన్నకారు రైతులు, గ్రామీణ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పోయిన చరవాణి నుంచి రూ. 3.18 లక్షల మాయం

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఎస్.కొత్తూరు గ్రామానికి చెందిన శేఖర్‌రెడ్డి ఫోన్ పోగా.. అందులో నుంచి దుండగులు రూ.3.18 లక్షలు కాజేసినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా ఓర్వకల్లు మండలంలోని కాల్వబుగ్గ రామేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 17వ నిర్వహించిన రథోత్సవంలో శేఖర్‌రెడ్డి పాల్గొన్నాడు. రథోత్సవం ముగిసిన తరువాత ద్విచక్రవాహనంపై పాణ్యానికి బయలుదేరాడు. కొద్దిదూరం వచ్చాక చూస్తే సెల్‌ఫోన్ కనిపించలేదు. శేఖర్‌రెడ్డికి చెందిన మూడు బ్యాంక్ ఖాతాల నుంచి ఫోన్ పే ద్వారా రూ.3.18లక్షలు ఇతరులకు ట్రాన్స్‌ఫర్ చేశారు. శేఖర్‌రెడ్డి డబ్బులు తీసుకోవడానికి బ్యాంక్‌కు వెళ్లగా.. నగదు పోయినట్లు గుర్తించాడు. దీంతో పాణ్యం పోలీసులను ఆశ్రయించాడు. ఫోన్‌పే ద్వారా డబ్బులు పోయినట్లు తెలియడంతో సైబర్‌క్రైం పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు పాణ్యం ఎస్సై నరేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు.

జల్సాలకు అలవాటుపడి బైకుల చోరీ

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాలు చోరీ చేస్తూ.. వచ్చిన సొమ్ముతో జల్సాలు చేస్తున్న యువకుడిని మూడో పట్టణ పోలీసులు అరెస్టు చేసి ఐదు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వేణుగోపాల్ పేర్కొన్నారు. బుధవారం నిందితుడి వివరాలు వెల్లడించారు. పలుకూరు గ్రామానికి చెందిన మదర్‌వలి జల్సాలకు డబ్బులు సరిపోక ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్నాడు. ఈ క్రమంలో బొమ్మలసత్రం వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న అతన్ని అదుపులోకి తీసుకుని విచారణ చేసి.. అతని వద్ద ఉన్న ఐదు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వాటి విలువ సుమారు రూ.1.80లక్షలు ఉంటుందని చెప్పారు. ఈ మేరకు నిందితుడిని రిమాండుకు పంపినట్లు తెలిపారు.

పోలీసుల అదుపులో నిందితుడు

అవుకు, న్యూస్‌టుడే: హత్యకేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ పరారీలో ఉన్న వ్యక్తిని అవుకు పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకొని నంద్యాల కోర్టులో హాజరు పరిచారు. మండలంలోని ఉప్పలపాడులో 2022లో ఎం.శివరాముడు హత్యకు గురయ్యాడు. శివరాముడును అతని కుమారుడు నాగశేఖర్ హత్య చేశాడని అప్పట్లో కేసు నమోదైంది. సీఐ మంజునాథరెడ్డి ఆదేశాల మేరకు నిందితుడిని సంగపట్నం గ్రామంలో ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు. నాలుగేళ్లుగా పోలీసుల కళ్లు కప్పి తిరుగుతున్న వ్యక్తిని కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై వివరించారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: జల్సాలకు అలవాటుపడి గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద ఉన్న 2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు నంద్యాల ఏఎస్పీ మంద జావళి ఆల్ఫోన్స్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. నంద్యాల పట్టణం బైటిపేటకు చెందిన దాసరి కల్యాణ్, మాందాపురం మనోహర్‌లు గత కొన్నేళ్ల నుంచి మద్యం, గంజాయికి బానిసలయ్యారు. జల్సాలకు అలవాటుపడి అరకు ప్రాంతానికి వెళ్లి గుర్తు తెలియని వ్యక్తుల దగ్గర గంజాయి కొనుగోలు చేసి నంద్యాలకు తెచ్చేవారు. కళాశాల విద్యార్థులకు, పలువురికి విక్రయించి సొమ్ము చేసుకునే వారు. గంజాయి విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు బుధవారం జగజ్జనని నగర్ మల్లెలమ్మ గుడి వెనుక ప్రాంతంలో ఒకటో పట్టణ సీఐ సుధాకర్‌రెడ్డి, సిబ్బంది దాడులు చేసి వారిని అదుపులోకి తీసుకుని తీసుకున్నారు. వారి వద్ద ఉన్న గంజాయి, రెండు చరవాణులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

నిందితులను చూపుతున్న ఏఎస్పీ మంద జావళి ఆల్ఫోన్స్, సీఐ సుధాకర్‌రెడ్డి

ప్రమాదంలో యువకుడి మృతి

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ఆగి ఉన్న టిప్పర్‌ను ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి చెందినట్లు ఎస్సై మల్లికార్జునరెడ్డి తెలిపారు. బనగానపల్లికి చెందిన శివప్ప(32) ద్విచక్ర వాహనంపై బుధవారం కోవెలకుంట్ల పట్టణానికి వస్తున్నారు. ఈ క్రమంలో గులాంనబీపేట, అమడాల మెట్ట గ్రామాల మధ్య ఆగి ఉన్న టిప్పర్‌ను ఢీకొట్టారు. ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడికి భార్య, ఆరేళ్ల కుమారుడు ఉన్నారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted Network Leaders for New Network plan in EV-Bike rentals for details what'sapp: 90001 86267.

బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్‌డి పార్ట్మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెని 73821 14647.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నంద్యాల
•నంద్యాల • నందికొట్కూరు • శ్రీశైలం • పాణ్యం

నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు

ఉద్యోగ మేళాలో 69 మంది ఎంపిక

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాలో 69 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శశికళ పేర్కొన్నారు. బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన ఉద్యోగ మేళాకు మొత్తం 132 మంది అభ్యర్థులు హాజరయ్యారన్నారు. స్క్రీనింగ్, ఇంటర్వ్యూ ప్రక్రియ అనంతరం 69 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికైనట్లు వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ రమేష్‌కుమార్, గురువయ్య, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్లలో సోదాలు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని మినరల్ వాటర్ ప్లాంట్లపై మున్సిపల్ వాటర్ వర్క్స్ ఇంజినీర్ అబ్దుల్ రవూఫ్, ల్యాబ్ టెక్నీషియన్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది సోదాలు నిర్వహించారు. బుధవారం పట్టణంలోని 117 ప్లాంట్లలో నిబంధనలు పాటించని వాటికి నోటీసులు జారీ చేశారు. మహానంది వాటర్ ప్లాంట్, కేకేఆర్ ఆక్వా ప్లాంట్లను సీజ్ చేశారు. కొన్ని ప్లాంట్లలో పోలిఫామ్ బ్యాక్టీరియా ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో సీజ్ చేసినట్లు తెలిపారు.

పాల కేంద్రాల్లో తనిఖీలు

నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణ పరిధిలో పలుచోట్ల పాల కేంద్రాల్లో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంకటరాముడు, షేక్ ఖాసిం వలి తనిఖీలు చేపట్టారు. బుధవారం నంద్యాల నునెపల్లె సమీపంలోని విజయ పాల డెయిరీలో, సంజీవనగర్ సమీపంలో, రైతు బజారులో ఉన్న పాల సేకరణ కేంద్రాల్లో తనిఖీ చేపట్టి ప్రత్యేక కిట్ల ద్వారా పాలను పరీక్షించారు. కొన్ని నమూనాలను సేకరించి పరీక్షల కోసం హైదరాబాద్‌కు పంపుతున్నట్లు తెలిపారు.

పాల కేంద్రాల్లో తనిఖీలు చేస్తున్న అధికారులు

సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలి

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రస్తుత సమాజంలో వస్తున్న సాంకేతికత అభివృద్ధిపై అవగాహన పెంచుకోవాలని ఆర్జీఎం ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ అశోక్‌కుమార్ అన్నారు. ఆర్జీఎం కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించే జాతీయ సాంకేతిక సదస్సులు కాంకరెన్స్, సమ్యక్ 2కే26 బుధవారం ప్రారంభించారు. ఈ సదస్సులో రాష్ట్రంలోని వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుంచి 1806 మంది విద్యార్థులు పాల్గొని పేపర్ ప్రజెంటేషన్, హ్యాకథాన్, ఈవెంట్స్ ప్రాజెక్ట్స్, పీసీబీప్రో, తదితర వాటిని ప్రదర్శించారు.

656 మంది విద్యార్థుల గైర్హాజరు

నంద్యాల విద్య, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా 55 కేంద్రాల్లో ఇంటర్మీడియట్ పరీక్ష నిర్వహించగా బుధవారం 15,497 మంది విద్యార్థులు హాజరైనట్లు డీఐఈవో శంకర్‌నాయక్ తెలిపారు. 656 మంది గైర్హాజరైనట్లు వెల్లడించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలోని ప్రథమ నంది ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఆలయ ఛైర్మన్ చలంబాబు, పురోహితులు ప్రవీణ్ పేర్కొన్నారు. ఆలయంలో కమిటీ సభ్యులతో బుధవారం సమావేశం నిర్వహించారు. మార్చి 2వ తేదీన కేదారేశ్వరి సమేత ప్రథమ నందీశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

ఆత్మకూరు పట్టణం: ?: నంద్యాల టర్నింగ్ మార్గంలో హోటల్ వద్ద వాల్వ్ మరమ్మతుల కోసం గుంత తవ్వారు. నెల రోజులైనా పూడ్చక పోవడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉంది. **-రఫీక్, కొత్తపేట.**

✔: కార్మికులకు సూచించి గుంత పూడ్చివేయిస్తాం. **-షాహీర్‌బాషా, పురపాలక ఏఈ**

?: పాత బస్టాండు నుంచి గరీబ్‌నగర్‌కు వెళ్లే మార్గంలోని కాల్వల్లో పూడిక, వ్యర్థాలు పేరుకుపోయాయి. దుర్వాసన వస్తోంది. **-రమేష్, స్థానికుడు.** ✔: కాల్వల్లో పూడిక తొలగిస్తాం. **-జీవన్, శానిటరీ ఇన్‌స్పెక్టరు.**

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఎంహెచ్ పాఠశాల రోడ్డు కాల్వలు శుభ్రం చేయడంలేదు. **-సాయి, స్థానికుడు** ?: పట్టణంలోని సలీం నగర్‌లో కాల్వలు శుభ్రం చేయడంలేదు. మురుగు నీరు చేరి దోమలు, దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. **- బాషా, స్థానికుడు**

?: ఎస్బీఐ కాలనీలో కాల్వలు శుభ్రం చేయడంలేదు. **-రామయ్య, స్థానికుడు** ?: నంద్యాల పట్టణం ఎస్బీఐ కాలనీలో వీధి కుక్కలతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. **- సలీం, స్థానికుడు** ✔సిబ్బందిని పంపి కాల్వలు శుభ్రం చేయిస్తాం. త్వరలోనే కుక్కల సమస్యలను పరిష్కరిస్తాం. **- లక్ష్మీనారాయణ శర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్.**

ఆసుపత్రుల్లో తాగునీటి కష్టాలు

★ శుద్ధజలం అందక ఇబ్బంది పడుతున్న రోగులు

పరిశీలన

మరమ్మతులకు గురై..

మిడుతూరు సీహెచ్‌ఎన్‌సీలో రోజు సుమారు 100 ఓపీ ఉంటుంది. 30 పడకల ఆసుపత్రిలో తాగునీటి సమస్య ఉంది. నీళ్ల ట్యాంకు మరమ్మతులకు గురికావడంతో రోజు బయట నుంచి డబ్బాలను తెప్పించి అందజేస్తున్నారు. ఒక బోరు, ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేస్తే శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ఇందుకు ప్రతిపాదనలు పంపినట్లు వైద్యాధికారి తిరుపతి వెల్లడించారు. ఒక ఏసీ సైతం మరమ్మతులకు గురైంది.

మరమ్మతులకు గురైన నీళ్ల ట్యాంకు

ఆత్మకూరు పట్టణం, మిడుతూరు, సున్నిపెంట సర్కిల్, వెలుగోడు, న్యూస్‌టుడే: వేసవి కాలం ప్రారంభంలోనే తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. ఆసుపత్రుల్లో సరైన తాగునీటి సదుపాయాలు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఎండలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులకు గుక్కెడు నీరు దొరకడం లేదు. ఇన్ పేషెంట్లుగా చేరిన వారికీ తాగునీటి కష్టాలు తప్పడం లేదు. ఆర్వో ప్లాంట్లు లేకపోవడంతో బయట డబ్బులు పెట్టి కొనుక్కోవాల్సి వస్తోందని రోగులు, వారి సహాయకులు వాపోతున్నారు. బుధవారం 'న్యూస్‌టుడే' పరిశీలనలో పలు అంశాలు వెలుగుచూశాయి.

సరిపడా లేక..

ఆత్మకూరు సీహెచ్‌సీలో రోజు 380 ఓపీ ఉంటుంది. 30 పడకల ఆసుపత్రిలో ఆర్వో ప్లాంటు లేదు. ఆసుపత్రికి వచ్చే రోగులు, బాలింతలు, బంధువులకు సరిపడా నీళ్లు లభించటం లేదు. ఆసుపత్రిలో మూడు చిన్న ట్యాంకులు ఏర్పాటు చేశారు. ప్రైవేటు ట్యాంకరు వద్ద శుద్ధజలం కొనుగోలు చేసి ట్యాంకులు నింపుతున్నారు. ఎక్కువగా వినియోగిస్తే ట్యాంకులు ఖాళీ అవుతున్నాయి. ఆసుపత్రి పట్టణ శివారులో ఉండటంతో నీళ్ల సరఫరా చేసే ఆటో రెండోసారి రావటం కష్టమవుతోంది. మినీ ట్యాంకుల్లో నీళ్లు ఖాళీ అయితే బయట దుకాణాల్లో బాటిళ్లు కొనుగోలు చేసుకోవడం.. లేదంటే ఆసుపత్రి ఎదురుగా ఉన్న దుకాణాల్లో తాగాల్సిన పరిస్థితి నెలకొంది. ఆసుపత్రిలో ప్రత్యేకంగా ఆర్వో ప్లాంటు లేదు.

ఐదు నెలలుగా పని చేయక..

సున్నిపెంటలోని ప్రభుత్వ వైద్యశాలలో (సీహెచ్‌సీ) ఓపీ రోగులు తాగు నీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజు ఓపీకి దాదాపు 100 నుంచి 120 వరకు రోగులు వస్తుంటారు. ఇన్ పేషెంట్లు దాదాపు 15 నుంచి 20 మంది వరకు ఉంటారు. నీటిశుద్ధి యంత్రం దాదాపు 5 నెలల క్రితం మరమ్మతులకు గురైంది. ఆ ప్రాంతంలో వాటర్ మిషన్ లేకపోవడంతో రోగులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. మహిళల వార్డు సమీపంలో ఆర్వో ప్లాంటును ఏర్పాటు చేశారు. ఇక్కడ ఉన్నట్లు రోగులకు తెలియకపోవడంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు.


వైద్యశాలలో ఉన్న మినీ ఆర్వో ప్లాంట్

చాలీచాలని నీరు

వెలుగోడు కమ్యూనిటీ హెల్త్ సెంటరులో ప్రతి రోజూ సుమారు 200 ఓపీ వస్తుంటారు. ఈ ఆసుపత్రిలో తాగునీటి ప్లాంట్ ఏర్పాటు చేయకపోవడంతో ఆసుపత్రికి వచ్చే రోగులకు ప్రతి రోజు ఆరు క్యాన్ల తాగునీటిని బయటి నుంచి తెప్పిస్తున్నట్లు ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. ఈ నీరు ఏమాత్రం సరిపోక రోగులు బయటనుంచి వాటర్ బాటిళ్లను కొనుగోలు చేసి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ట్రాఫిక్ సీఐ చాన్‌బాషా అన్నారు. పట్టణంలోని ట్రాఫిక్ కూడళ్ల వద్ద ఆయన ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు బుధవారం అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మానవ తప్పిదం వల్లనే జరుగుతాయన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డికి ప్రసాదం అందజేస్తున్న అధికారి

కనకదుర్గ సన్నిధిలో ఎమ్మెల్యే బుడ్డా

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: విజయవాడలో ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గ అమ్మవారిని, మంగళగిరిలోని పానకాల లక్ష్మీ నరసింహస్వామిని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి బుధవారం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, ఆయన సతీమణి శైలజలకు ఆలయ పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

అహోబిలం బ్రహ్మోత్సవాలకు పాదయాత్ర

మూలసాగరంలో అహోబిలం బండి

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం పరిధిలోని మూలసాగరం నుంచి 150 మంది భక్తులు, 65 కి.మీ.ల దూరం కాలి నడకన అహోబిలం బ్రహ్మోత్సవాలకు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. పూర్వ సంప్రదాయం ప్రకారం అహోబిల లక్ష్మీనరసింహ స్వామి వారి చిత్రపటాన్ని ఎడ్లబండిపై ఉంచుకొని భజనలతో అక్కడికి వెళ్లి వారం రోజులపాటు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోంది. ఈ క్రమంలోనే బుధవారం మూలసాగరంలో ప్రతి ఇంటివారు బంధుమిత్రులను ఆహ్వానించుకొని బ్రహ్మోత్సవ పండుగను ఆనందంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కళాకారులు తమ ప్రదర్శనలతో భక్తులను ఆకట్టుకున్నారు.

బండి వద్ద కోలాటం ఆడుతున్న చిన్నారులు

అమ్మవారికి సహస్ర కుంకుమార్చన

కుంకుమార్చన చేస్తున్న మహిళలు

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: పట్టణంలోని జగజ్జనని ఆలయంలో ఉన్న అమ్మవారి ఆలయ ప్రతిష్ఠ వార్షికోత్సవాల్లో భాగంగా బుధవారం సహస్రనామ కుంకుమార్చన పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రభాత పూజ, అభిషేకాలు, అర్చనలు చేపట్టారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

నియంత్రిక.. కనిపించకుండా..

నంద్యాల పట్టణం బర్మశాలలో రహదారి పక్కన ఇళ్ల మధ్యలో ఏర్పాటు చేసిన విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా మారింది. నియంత్రిక తక్కువ ఎత్తులో ఉంది. పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో అక్కడ ఉన్న నియంత్రిక కన్పించడంలేదు. దీంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయపడుతున్నారు. అధికారులు చర్యలు చేపట్టి పిచ్చి మొక్కలు తొలగింపజేయాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

పశువుల తొట్లు నిరుపయోగం

వేసవిలో పశువుల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన తొట్లు నిరుపయోగంగా మారుతున్నాయి. గత వైకాపా పాలనలో వాటిని పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరుకున్నాయి. మిడుతూరు మండలం పైపాలెం గ్రామ సమీపంలో నిర్మించిన తొట్టె వద్ద కుళాయి కనెక్షన్ విరిగిపోయింది. అధికారులు, పాలకులు స్పందించి మరమ్మతులు చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని స్థానిక పశుపోషకులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నందికొట్కూరు

ఘాట్‌లో భక్తులకు పాట్లు

లింగాలగట్టులోని లోలెవల్ ఘాటులో పడేసిన దుస్తులు తొలగించాలని స్థానికులు, భక్తులు కోరుతున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని లింగాలగట్టులోని లోలెవల్‌లో పుణ్యస్నానాలు ఆచరించిన శివస్వాములు ఘాటులో దుస్తులను వదిలివేశారు. వాటిని తొలగించాల్సిన సిబ్బంది అలాగే వదిలి వేయడంతో వాటిపై కాలు పడకుండా నడిచేందుకు స్థానికులు, భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి దుస్తులను తొలగించాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, సున్నిపెంట సర్కిల్

గుంతల రోడ్డు.. రాకపోకలకు ఇబ్బందులు

నంద్యాల పొన్నాపురం రైల్వే గేటు నుంచి విజయపాల డెయిరీకి వెళ్లే రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి గుంతమయంగా మారడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు చర్యలు చేపట్టి గుంతలకు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

వైభవంగా సుంకుల పరమేశ్వరి ఆలయ వార్షికోత్సవం

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం నూనెపల్లెలో ఉన్న సుంకుల పరమేశ్వరిదేవి ప్రతిష్ఠ మహోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం గోపూజ, గంగాపూజ, మహాగణపతి పూజ, కంకణధారణ, మూలమంత్ర జపాలు, అభిషేకాలు, మహామంగళ హారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహణ కమిటీ అధ్యక్షుడు జయశంకర్‌రెడ్డి, కార్యదర్శి వెంకటేశ్వర్లు యాదవ్, ఉపాధ్యక్షులు శివశంకరయాదవ్, పురోహితులు శ్రీనివాసశర్మ, కార్తికేయశర్మ తదితరులు పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న భక్తులు

ఒత్తిడి లేకుండా చదివితే ఉత్తమ ఫలితాలు

తిమ్మాపురం, (మహానంది), న్యూస్‌టుడే: ఒత్తిడి లేకుండా చదివితే ఉత్తమ ఫలితాలు సాధ్యమేనని నంద్యాల ఉపవిద్యాశాఖాధికారి శంకరప్రసాద్ పేర్కొన్నారు. మహానంది మండల కేంద్రం ఎం.తిమ్మాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సీహెచ్ చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం 10వ తరగతి విద్యార్థుల అధ్యయన సామర్థ్యాలు, పబ్లిక్ పరీక్షల నిర్వహణను పరిశీలించారు. అనంతరం ఆయన ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఇంకా వెనుకబడిన విద్యార్థులను గ్రేడింగ్ చేసి వారిలోనూ ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి కృషి చేయాలన్నారు. పరీక్షల సమయంలో ఆందోళన చెందకుండా, సమయానికి భోజనం, సరిపడ విశ్రాంతి తీసుకుంటే ఒత్తిడి దూరమవుతుందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ప్రగతి కోసం మినరల్ వాటర్ అందించాలన్నారు. విద్యార్థుల ప్రగతి కోసం తీసుకుంటున్న చర్యలను సీనియర్ ఉపాధ్యాయులు హనుమంత్ వివరించారు.


తిమ్మాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సూచనలు ఇస్తున్న ఉపవిద్యాశాఖాధికారి శంకరప్రసాద్

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు పట్టణంలోని స్కాలర్స్ పాఠశాల విద్యార్థులు వైన్ బీ ఎవ్వర్ట్ నిర్వహించిన స్పెల్ బీ ప్రతిభా పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ శివప్రసాద్ తెలిపారు. ఈ పాఠశాలకు చెందిన ఆక్సాసాయి, ఆయేషా, బి.ఆయేషా, సుజాతలు ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించారు.

శిక్షణకు హాజరు కావాలి

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లా భాజపా తరపున నియమితులైన 50 మంది నాయకులు ఈనెల 27వ తేదీన అనంతపురం జిల్లాలో నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి హాజరు కావాలని భాజపా జిల్లా అధ్యక్షుడు డా.అభిరుచి మధు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక కార్యాలయంలో నాయకులతో సమావేశమై మాట్లాడారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం కార్యదర్శి మంజుల డిమాండు చేశారు. బుధవారం ఆత్మకూరులో ర్యాలీ నిర్వహించి తహసీల్దారు కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ పట్టణ కార్యదర్శి రాంనాయక్ మాట్లాడుతూ ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలని, సంక్షేమ పథకాలను అర్హులుగా ప్రకటించాలని, వేతనంతో కూడిన వైద్య సెలవులు ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది లక్ష్మిదేవి, ప్రమీలమ్మ, అరుణ, భాగ్యలక్ష్మి, రమణమ్మ పాల్గొన్నారు.

దీక్షా శిబిరంలో బైఠాయించిన అంగన్‌వాడీ సిబ్బంది

కుటుంబానికి ఆర్థిక సాయం

తిమ్మాపురం, (మహానంది), న్యూస్‌టుడే: మండల కేంద్రం ఎం.తిమ్మాపురం గ్రామ వ్యవసాయ పరపతి సంఘం ఛైర్మన్ నూలు వెంకటరమణయ్య, సీఈవో వెంకటస్వామిల ఆధ్వర్యంలో సంఘం గుమస్తా షేక్ బాషామియ సన్ భార్య షేక్షావలీ రూ.1,11,700 నగదు అందజేశారు. సంగిలి విందులో పనిచేసే షేక్ బాషామియాస్సేన్ ఈనెల 14వ తేదీన గుండెపోటుతో మరణించారు. సమాచారం తెలుసుకున్న నంద్యాల బ్యాంక్ చీఫ్ మేనేజర్ హుస్సేన్‌బాషా, మేనేజర్ నాగమణి, యూనియన్ నాయకులు శ్రీనివాసరెడ్డితో పాటు పలువురు మృతుని కుటుంబాన్ని పరామర్శించి నగదు అందజేశారు. ఉద్యోగులంతా కలిసి ఈ మొత్తాన్ని జమచేసి అందజేశామన్నారు. కార్యక్రమంలో గోపవరం సీఈవో భార్గవశివకృష్ణ, బండిఆత్మకూరు మండలం కోడూరు సీఈవో శ్రీనివాసులు, మాజీ ఏజీఎం భాస్కరరెడ్డి సంఘం సహాయ కార్యదర్శి అబ్దుల్‌కలామ్, సిబ్బంది పాల్గొన్నారు.

నివాస స్థలాలు కేటాయించండి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాలలో బొమ్మల సత్రం నుంచి నూనెపల్లె వరకు రహదారి వెడల్పు పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ రహదారి మధ్యలో బొగ్గులైన్ ప్రాంతం ఉంది. ఇక్కడ సుమారు 500 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. వీరు 1 సెంటు చొప్పున 424

బొగ్గులైన్‌లో ప్రజల నుంచి సంతకాలు తీసుకుంటున్న వీఆర్వో

పట్టాలు ఇచ్చారు. గతంలో ఇచ్చిన 1 సెంటు పట్టాలను రద్దు చేస్తున్నట్లు బుధవారం వీఆర్వో వీరితో సంతకాలు, వేలిముద్రలు తీసుకున్నారు. గత 60 ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నామని, అధికారులు వచ్చి ఖాళీ చేయిస్తే ఎక్కడి వెళ్లాలో అర్థం కావడంలేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అధికారులు, పాలకులు త్వరగా నివాసం ఉండటానికి స్థలాలు కేటాయించాలని కోరుతున్నారు.

బంగారం, వెండి చోరీ

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: అల్లూరులో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. బ్రాహ్మణకొట్కూరు ఎస్సై మణికంఠ తెలిపిన వివరాల ప్రకారం అల్లూరు గ్రామానికి చెందిన మద్దిలేటి సోమవారం ఇంటికి తాళం వేసి తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతికి వెళ్లారు. మంగళవారం రాత్రి తిరిగి ఇంటికి వచ్చారు. ఇంటికి వచ్చే సరికి తలుపు తాళం పగలగొట్టి, బీరువా తెరచి ఉంది. 10 తులాల వెండి, అర తులం బంగారం, రూ.15 వేల నగదు అపహరించారు. విషయం తెలుసుకున్న ఎస్సై మణికంఠ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.

దొంగలు తెరచిన బీరువా

ప్రమాదంలో గాయపడిన డ్రైవర్ మృతి

గడివేముల, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వైద్యశాలలో చికిత్స పొందుతున్న డ్రైవర్ వెంకటేశ్వర్లు(43) మృతి చెందినట్లు ఎస్సై నాగార్జున రెడ్డి తెలిపారు. పాములపాడుకు చెందిన వెంకటేశ్వర్లు లారీ డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నారు. మంగళవారం మండలంలోని బిలకలగూడూరు రహదారిలో ఎదురెదురుగా లారీలు ఢీకొన్న ప్రమాదంలో డ్రైవర్ వెంకటేశ్వర్లుకు తీవ్ర గాయాలు కావడంతో నంద్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వివరించారు. ఆయనకు భార్య కల్యాణి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అక్రమ కనెక్షన్లతో అవస్థలు

★ పలు ప్రాంతాలకు అందని తాగునీరు

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: సున్నిపెంటలోని పలు కాలనీల్లో తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వెస్ట్రన్ కాలనీలోని మసీదు, పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో వాల్మీకి కాలనీ తదితర ప్రాంతాల్లో అనుమతి లేని కుళాయి కనెక్షన్లు ఇచ్చారు. వీటిని తొలగించి ఆ ప్రాంతాల్లో తాగునీరు సరఫరా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంతంలోని మహిళలు కోరుతున్నారు. మసీదు, పాలిటెక్నికల్ కళాశాల, వాల్మీకి కాలనీ తదితర ప్రాంతాల్లో దాదాపు 250 కుటుంబాలు, 1,200 జనాభా నివాసం ఉంటోంది. ఆ ప్రాంతంలో గత ప్రభుత్వ హయాంలో పైపులైన్లు వేశారు. కానీ ఇప్పటి వరకు కుళాయిలు ఏర్పాటు చేయకపోవడంతో తాగునీరు సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నామని ఆ ప్రాంతంలోని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పైపులైన్లకు అమర్చిన అనుమతి లేని కనెక్షన్లు

అనుమతి లేకుండా ఇచ్చి..

వెస్ట్రన్ కాలనీ సమీపంలో ఫిల్టర్ హౌస్ నుంచి పాలిటెక్నిక్ కళాశాల వరకు మెయిన్ పైపులైన్‌కు అనుమతి లేకున్నా స్థానిక నేతలు రూ.6 వేల నుంచి రూ.10 వేల తీసుకొని ఇష్టానుసారంగా కనెక్షన్లు ఇప్పిస్తున్నారు. దీంతో చివరి ప్రాంతాలకు నీటి సరఫరా ఇబ్బందికరంగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. మెయిన్ పైపునకు కనెక్షన్లు ఇవ్వకూడదని అధికారులు హెచ్చరిస్తున్నప్పటికీ స్థానిక నేతలు వినిపించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.

తీవ్ర ఇబ్బందులు పడుతూ..

సున్నిపెంటలోని పాలిటెక్నిక్ కళాశాల, వాల్మీకి కాలనీ, మసీదు సమీప ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానిక మహిళలు ఆరోపిస్తున్నారు. పైపులైన్లు పరిచి.. కుళాయిలు ఏర్పాటు చేయకపోవడం, పైపులైన్‌కు కనెక్షన్ ఇవ్వకపోవడంతో ఆ ప్రాంతాల్లోని మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆ ప్రాంతాల్లోని మహిళలు ధర్నా నిర్వహించారు. అనుమతి లేని కనెక్షన్లు తొలగించి పైపులైన్లకు కుళాయిలు కనెక్షన్లు ఇప్పించాలని తహసీల్దార్ శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు.

సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని సీఐటీయూ సీనియర్ నాయకులు మద్దులు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అర్బన్ ప్రాజెక్టు కార్యదర్శి సునీత డిమాండు చేశారు. నంద్యాల బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ సహాయకులు బుధవారం రిలే నిరాహార దీక్షలు కొనసాగించారు. ఈ సందర్భంగా నాయకులు మహమ్మద్ గౌస్, వెంకట లింగం మాట్లాడుతూ అంగన్‌వాడీల వేతనాలు పెంచి, మినీ వర్కర్లకు విద్యా సడలింపు ఇచ్చి మెయిన్ వర్కర్లుగా పదోన్నతులు కల్పించాలన్నారు. గ్రాట్యుటీ అమలుకు గైడ్‌లైన్స్ రూపొందించాలన్నారు. ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈనెల 26, 27 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం వద్ద రిలే దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల, రమణమ్మ, నాగరాణి, నీలిమ, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ సహాయకులు

(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

ఇష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో జనార్దన్‌రెడ్డి

శిరివెళ్ల, న్యూస్‌టుడే: విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకుని వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించాలని డీఈవో జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను బుధవారం డీఈవో ఆకస్మిక తనిఖీలు చేసి తరగతులను పరిశీలించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఉత్తమ ఫలితాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. విద్యలో వెనుకబడ్డ వారిని గుర్తించి గ్రేడులుగా విభజించి వారి ఉత్తీర్ణత శాతం పెరిగేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శంకర్‌ప్రసాదు, ఎంఈవో నాగార్జున రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు గోవిందరాజు, ఎస్‌వో జ్యోతి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ఒత్తిడి లేకుండా పరీక్ష రాయండి

డోన్, న్యూస్‌టుడే: విద్యార్థులు ఆందోళన చెందకుండా ధైర్యంగా పరీక్షలు రాస్తే మంచి మార్కులతో ఉత్తీర్ణులవుతారని వివేకానంద సేవాసమితి సభ్యులు జగన్‌మోహన్, కుళ్లాయప్ప పేర్కొన్నారు. పట్టణంలోని కొత్తపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో గంగిరెడ్డి, కుళ్లాయప్పల ఆర్థిక సహకారంతో విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలన్నారు. విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో అవకాశాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రంగయ్య, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులతో వివేకానంద సేవా సమితి సభ్యులు

క్షయపై జాగ్రత్తలు తప్పనిసరి

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ప్రజలందరూ క్షయ వ్యాధి పట్ల తగు జాగ్రత్తలు వహిస్తూ క్రమం తప్పకుండా మందులు వాడితే వ్యాధి నయం అవుతుందని డాక్టర్ అబ్దుల్ అలీమ్ అన్నారు. బుగ్గానిపల్లె గ్రామంలో చంద్రన్న సంచార చికిత్స కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం శ్వాసకోశ వ్యాధులకు చికిత్సలు నిర్వహించారు. అనంతరం 21 మందికి ఎక్స్ రే తదితర పరీక్షలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు గాయత్రి, తస్లీమా, ఎక్స్‌రే టెక్నీషియన్ రాజు, ఆసుపత్రి సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధరతో శనగల కొనుగోలు

దొర్నిపాడు, న్యూస్‌టుడే: ప్రభుత్వం మద్దతు ధరతో శనగలను కొనుగోలు చేస్తుందని వ్యవసాయ అధికారిణి ప్రమీల పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో బుధవారం ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం శనగ పంట దిగుబడులను రూ.5875 ధరతో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తోందన్నారు. రైతు సేవా కేంద్రంలో పంట నమోదు చేసుకొన్న రైతులు ఆళ్లగడ్డ మార్కెట్ యార్డులో విక్రయించుకోవచ్చన్నారు. పూర్తి వివరాలు రైతు సేవా కేంద్రాల్లో తెలుసుకోవచ్చన్నారు.

ఎరువుల కొరత సృష్టిస్తే చర్యలు

అవుకు, న్యూస్‌టుడే: రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల విక్రయాలకు సంబంధించి కృత్రిమ కొరత సృష్టిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని ఏవో కలీమున్నీసా హెచ్చరించారు. అవుకులోని పలు దుకాణాలను ఆమె బుధవారం తనిఖీ చేసి దస్త్రాలు, ఎరువు నిల్వలను పరిశీలించారు. కొనుగోలుకు సంబంధించి ప్రతి రైతు విధిగా రసీదులు పొందాలని సూచించారు.

ఆసుపత్రుల్లో తాగునీటి తిప్పలు

○ ఇబ్బంది పడుతున్న రోగులు

పట్టణాలు, గ్రామాల్లో ప్రజలకు వైద్య సేవలందించే ప్రభుత్వ ఆసుపత్రుల్లో తాగునీటి సమస్య నెలకొంది. వివిధ రకాల వ్యాధులను నయం చేసుకోవడానికి వచ్చే రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు చోట్ల ఫ్యాన్లు ఏర్పాటు చేయలేదు. ఏర్పాటు చేసినా మరమ్మతులకు గురయ్యాయి. దీంతో రోగులు మధ్యాహ్నం వేళ ఉక్కిరిబిక్కిరికి గురవుతున్నారు. సంబంధిత వైద్యారోగ్యశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

నిర్వహణ కరవైన శుద్ధజల కేంద్రం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ సామాజిక ఆరోగ్యం కేంద్రంలో రోగుల చికిత్స గదిలో ఫ్యాన్లు సరిగా పనిచేయట్లేదు. ఇక్కడ 10 బెడ్లు ఉండగా కేవలం 4 ఫ్యాన్లే ఉన్నాయి. ఒకటి పనిచేయట్లేదు. నాలుగు బెడ్ల రోగులు ఫ్యాన్లు లేక ఎండ తీవ్రతకు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు శుద్ధజల కేంద్రం ఉన్నా నిర్వహణ సరిగా లేదు. ఆసుపత్రి సిబ్బందే ఈ నీటిని వినియోగించడం లేదు. సహాయకులతో బయటి నుంచి నీళ్లను సీసాల్లో తెప్పించుకుంటున్నారు. ఆసుపత్రికి కొత్త భవనం నిర్మించినా రోగుల చికిత్స విభాగం మాత్రం పాత భవనంలోనే కొనసాగిస్తున్నారు. ఆళ్లగడ్డ సీహెచ్‌సీ నిత్యం ఓపీ 350 నుంచి 400 వరకు ఉంటుంది.

వృథాగా పోతున్నా పట్టించుకోరు

డోన్, న్యూస్‌టుడే: డోన్ ప్రభుత్వాసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చి పేదలకు మంచి వైద్య సేవలు అందించాలన్నది లక్ష్యం. ఆసుపత్రి చూసేందుకు పెద్దగానే ఉన్నా నిర్మించి రెండేళ్లు అవుతున్నా కొన్ని గదులు ఇంకా అసంపూర్తిగా ఉన్నాయి. కొన్ని గదులకు తాళాలు వేసి ఉంచిన పరిస్థితి. నెలకు 100 వరకు కాన్పులు జరిగే అవకాశం ఉండే ఈ ఆసుపత్రిలో రోగాలకు చికిత్సల కోసం ప్రతి రోజు 300 నుంచి 400కు పైగా రోగులు వస్తుంటారు. గర్భిణులు, బాలింతలు పరీక్షలకు వచ్చే సమయంలో కనీసం కూర్చునేందుకు సరైన కుర్చీలు లేకుండా పోయాయి.

రోగుల బంధువులు వరండాల్లోనే కింద కూర్చోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక్కడ తాగునీటి కోసం తాగునీటి శుద్ధ జల కేంద్రం ఏర్పాటు చేసినా అందరికీ సరిపోని పరిస్థితి నెలకొందని రోగుల బంధువులు చెబుతున్నారు. తాగు నీటి ట్యాంకు నిండి పారిపోతున్నా పట్టించుకోని పరిస్థితి దాపురించింది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆళ్లగడ్డ: 8008 574916, డోన్ పట్టణం: 94408 57790, బనగానపల్లి: 80085 73763

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: మండలంలోని యర్రగుంట్లలో సీసీ రోడ్లు, కాలువలు నిర్మించాలి. - నాగలింగం, స్థానికుడు. ✔: సమస్యను పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - శ్రీనివాసశర్మ, డిప్యూటీ ఎంపీడీవో, శిరివెళ్ల.

రుద్రవరం, న్యూస్‌టుడే: ?: రుద్రవరంలోని దొంక ప్రాంతంలో మురుగు కాల్వ నిర్మాణం నిలిచిపోయింది. - శివ, రుద్రవరం. ✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - రామకృష్ణ, ఇన్‌ఛార్జి ఈవో.

సంజామల, న్యూస్‌టుడే: ?: ముదిగేడు గ్రామంలో మురుగు కాల్వలు లేక పోవడంతో ప్రధాన వీధులు అపరిశుభ్రంగా మారుతున్నాయి. - వెంకటేశ్వర్లు. ✔: త్వరలో మురుగు కాల్వలు నిర్మిస్తాం. - సాల్మన్, ఎంపీడీవో, సంజామల.

యాదవాడ(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ?: ఆళ్లగడ్డ మండలంలోని యాదవాడ గ్రామంలో సక్రమంగా నీటి తొట్టెలు నింపడం లేదు. - ప్రసాద్, యాదవాడ. ✔: తొట్లలో నీరు ఉండేలా చర్యలు తీసుకుంటాం. - నూరుహుసేన్, ఎంపీడీవో

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ?: స్వామినగర్ కాలనీలో పందులు ఎక్కువై పరిసరాలను అపరిశుభ్రంగా మారుస్తున్నాయి. - రాముడు, స్థానికుడు. ✔: నివారణ చర్యలు తీసుకుంటాం. - ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో.

డోన్ (గ్రామీణం), న్యూస్‌టుడే: ?: మండలంలోని ఎద్దుపెంట గ్రామంలోని సచివాలయం ఎదురుగా ఉన్న ట్యాంక్ నిండి నిత్యం నీరు నిరంతరం వృథాగా పోతోంది. - నాగరాజు, గ్రామస్థుడు. ✔: నీరు వృథా కాకుండా కట్టడి చేస్తాం. - వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో.

?: మండలంలోని దొరపల్లె గ్రామంలో వీధి దీపాలు రాత్రి వేళ వెలగడం లేదు. - వెంకటేశ్వర్లు, గ్రామస్థుడు. ✔: గ్రామంలో పరిశీలించి వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. - రామకృష్ణ, పంచాయతీ సెక్రటరీ.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ?: బస్టాండ్ ప్రాంతంలో కుక్కల దాడులు ఎక్కువయ్యాయి. - శివ, స్థానికుడు. ✔: దాడుల నియంత్రణకు చర్యలు తీసుకుంటాం. - ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో.

విలీన గ్రామం.. పారిశుద్ధ్య లోపం

ఆళ్లగడ్డ పురపాలిక పరిధిలోని పి.చింతకుంట గ్రామంలో పారిశుద్ధ్యం లోపించింది. పురపాలికలో పి.చింతకుంట గ్రామ విలీనమై 16 ఏళ్లు గడుస్తున్నా పరిస్థితి మారలేదు. ప్రజలపై పన్నుల భారం పెరగడం మినహా అభివృద్ధి లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. స్థానిక బీసీ కాలనీలో మురుగు కాల్వలు లేకపోవడంతో వృథా నీరు రహదారిపై వస్తోంది. గత్యంతరం లేక ప్రజలే మురుగును తొలగించాల్సి వస్తోంది. - న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

ఆర్భాటంగా కట్టారు.. విస్మరించారు

మూగజీవాల దప్పిక తీర్చేందుకు కూటమి ప్రభుత్వం పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా జాతీయ ఉపాధి హామీ నిధులతో గ్రామాల్లో అవసరమైన చోట పశువుల నీటి తొట్టెలు నిర్మించారు. తొట్టెలకు నీటి సరఫరా కోసం పైపులైన్లు కూడా వేశారు. వాటి నిర్వహణను అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదు. తవిశికొండ గ్రామానికి వెళ్లే మార్గం పక్కనే నిర్మించిన పశువుల నీటి తొట్టె నిరుపయోగంగా మారింది. చాలా గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. - న్యూస్‌టుడే, బేతంచెర్ల

వేగ నియంత్రికలు లేక ఇక్కట్లు

బనగానపల్లి పట్టణంలోని ప్రధాన రహదారిలో వేగ నియంత్రికలు లేకపోవడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. పెట్రోలు బంకు సమీపంలోని పోలీసు స్టేషన్ వద్ద నుంచి పంచాయతీ కార్యాలయం మీదుగా పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు రూ.2 కోట్లకు పైగా వెచ్చించి రోడ్డు నిర్మాణం చేపట్టారు. పాత రోడ్డు, స్టేట్ బ్యాంకు, శివరాం టాకీసు తదితర ప్రాంతాల్లో సమస్య నెలకొంది. అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని పుర ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, బనగానపల్లి

సౌకర్యాలు సరే.. నివాసాలేవీ?

ఉయ్యాలవాడలో ఇళ్లు లేని నిరుపేదలకు గృహ వసతి కల్పించేందుకు గత వైకాపా ప్రభుత్వ హయాంలో 3.25 ఎకరాల స్థలాన్ని అధికారులు కొనుగోలు చేశారు. రెవెన్యూ అధికారులు 131 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేశారు. 2021లో రెండో విడతలో 60 గృహాలు మంజూరు చేశారు. రూ.44 లక్షలు ఖర్చు చేసి విద్యుత్తు, తాగునీరు వసతి కల్పించినా ఒక్కరు మాత్రమే ఇంటిని నిర్మించుకోగా, ఇద్దరు బేస్‌మట్టం పనులు పూర్తి చేశారు. కూటమి ప్రభుత్వంలోనైనా లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకొనేలా చొరవ చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఉయ్యాలవాడ

దారి అధ్వానం.. అవస్థలే నిత్యం

డోన్ పట్టణంలో ప్రధాన ప్రాంతమైన అన్న క్యాంటీన్‌కు వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బతింది. ఈ రహదారిలో నిత్యం వందలాది వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. దారి దుస్థితి కారణంగా ద్విచక్ర వాహనదారులు వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా చర్యలు తీసుకోవటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, డోన్

సంక్షిప్త సమాచారం

దొర్నిపాడు, న్యూస్‌టుడే: వెంకటేశ్వరనగర్ గ్రామంలో బుధవారం రూ.7 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. తెదేపా నాయకులు వెంకటనాయుడు, కోనయ్య, శ్రీనివాసులు, చిన్న పాములేటి, కాకర్ల జగదీష్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలపాడు(చాగలమర్రి), న్యూస్‌టుడే: ముత్యాలపాడు విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు లారెన్స్(91) అనారోగ్యంతో మృతి చెందారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు మృతికి నివాళి అర్పించారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: మండలంలో జరిగే ఇంటర్ పరీక్షా కేంద్రాలను సీఐ వెంకటేశ్వరరావు బుధవారం తనిఖీ చేశారు. పాణ్యం సిమెంట్ జూనియర్ కళాశాల, ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసి అక్కడ శాంతిభద్రతల గురించి తెలుసుకున్నారు. పరీక్షలు పూర్తయ్యే వరకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: పంటలు సాగు చేసుకున్న రైతులు తప్పనిసరిగా ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో తమ వివరాలను నమోదు చేయించుకోవాలని ఏవో సుధాకర్ తెలిపారు. రైతులు పంట నమోదుతో పాటు ఈకేవైసీ కూడా చేయించుకుంటేనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాలు పొందే వీలుంటుందని సూచించారు.

బేతంచెర్ల, చాగలమర్రి, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఎస్టీయూ నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శి చంద్రశేఖర్, ఆజాంబేగ్ పేర్కొన్నారు. చలో విజయవాడ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎస్టీయూ నాయకులు జిల్లా వ్యాప్తంగా భారీగా తరలి వెళ్లారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: స్థానిక వాసవి జూనియర్ కళాశాలపై అసత్య ఆరోపణలు చేస్తున్న ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు ఇజాజుద్దీన్‌పై చర్యలు తీసుకోవాలని వాసవి విద్యాసమాజం సభ్యులు రఘురామ్, లోకేశ్‌లు డీఈవో జనార్దన్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు నంద్యాలలో వినతి పత్రం అందజేశారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, నిర్ణీత వయస్సు వచ్చిన తర్వాతే పెళ్లి చేయాలని సీఐ రాము పేర్కొన్నారు. శిరివెళ్ల, యర్రగుంట్ల గ్రామాల్లో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రజలకు బుధవారం సీఐ అవగాహన కల్పించారు. బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే తల్లిదండ్రులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

బనగానపల్లి, న్యూస్‌టుడే: పట్టణంలో బుధవారం రాత్రి బీసీ కాలనీ, జమ్మిరెడ్డి కాలనీల్లో ఓ పిచ్చి కుక్క దాడి చేసి 20 మందిని గాయపరిచింది. బాధితులు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కుక్క కనపడితే తమకు సమాచారం ఇవ్వాలని ఈవో సతీష్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: యర్రగుంట్ల ఎంపీపీ ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉర్దూ, జడ్పీ పాఠశాలల ప్రాంగణాలు రాత్రి సమయాల్లో మందుబాబులకు అడ్డాగా మారాయని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. పోలీసులు రాత్రి సమయాల్లో గస్తీ నిర్వహించాలని కోరుతున్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



వేద పండితుల ఆశీర్వచనాలు పొందుతున్న మంత్రి బీసీ దంపతులు

బనగానపల్లి, న్యూస్‌టుడే: విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో బుధవారం ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, ఇందిరమ్మ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. బీసీ దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ సిబ్బంది దంపతులకు సన్మానించి, అమ్మవారి చిత్రపటాలు, తీర్థ ప్రసాదాలు అందించారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: స్థానిక అష్టలక్ష్మి కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సుదర్శన, అష్టలక్ష్మి హోమాలు నిర్వహించిన అనంతరం శ్రీనివాస కల్యాణం వైభవంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

డోన్, న్యూస్‌టుడే: మండలంలోని చనుగొండ్ల గ్రామంలో ఎల్లమ్మ దేవర ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం నుంచి అమ్మవారికి మహిళలు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు, బంధువులతో గ్రామంలో సందడి నెలకొంది. తెదేపా నాయకులు ధర్మవరం గౌతమ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

యాగంటి(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయ సమీపంలో ఉన్న మార్నీళ్ల చెలిమె పార్వతీదేవి ఆలయంలో బుధవారం ధ్వజ స్తంభం వార్షికోత్సవ పూజలు ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నందవరం చౌడేశ్వరిదేవి ఆలయం, యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయాలు బుధవారం భక్తుల సందడితో కనిపించాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి, అమ్మవార్లకు పూజలు చేశారు.

బనగానపల్లి గ్రామీణం: హోమంలో పాల్గొన్న భక్తులు

రామతీర్థంలో 28 నుంచి బ్రహ్మోత్సవాలు

ఆర్.కృష్ణాపురం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలంలోని ఆర్.కృష్ణాపురం గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన రామతీర్థంలో లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 28వ తేదీ నుంచి జరగనున్నాయి. ఈనెల 28న కలశస్థాపన, ఉత్సవ ధ్వజారోహణం, చక్రపెరుమాళ్ల ఉత్సవం, మార్చి 1న సూర్యప్రభ, చంద్రప్రభ వాహనసేవలు, 2న హోమాలు, లక్ష్మీనృసింహస్వామి కల్యాణోత్సవం, 3వ తేదీ హనుమంత వాహనసేవ, 4న రాత్రి గరుడోత్సవం, 5వ తేదీ వసంతోత్సవం, శ్రీవారి పాన్పు సేవతో ఉత్సవాలు ముగుస్తాయని ఈవో సాయిజయచంద్రారెడ్డి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ మేరకు భక్తులకు అసౌకర్యాలు లేకుండా అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలం లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా దిగువ అహోబిలం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కళారాధన కార్యక్రమం భక్తులను అలరిస్తోంది. బుధవారం రాజమహేంద్రవరానికి చెందిన యశశ్రీ గురు చేసిన కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది. తితిదే వారు నిర్వహించిన సంగీత కచేరి భక్తులను అలరించింది.

వేదికపై నృత్యం చేస్తున్న కళాకారులు

ఘనంగా దైవసేవకుల సదస్సు

డోన్, న్యూస్‌టుడే: పట్టణంలోని కంబాలపాడు రహదారిలో ఉన్న బైబిల్ మిషన్ చర్చిలో రాయలసీమ వర్డ్ అండ్ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో దైవ సేవకుల సదస్సును ఘనంగా నిర్వహించారు. రాయలసీమ జిల్లాల నుంచి పెద్దఎత్తున సేవకులు హాజరయ్యారు. బ్రదర్ ధర్మవీర్‌పాల్ దైవ సందేశాన్ని వినిపించారు. ప్రజలు సన్మార్గంలో నడవాలన్నారు. ప్రతి ఒక్కరూ దయ, కరుణ కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో చర్చిల పాస్టర్లు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

పైప్‌లైన్‌కు మరమ్మతులు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: పట్టణంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పక్కన పార్కు రహదారిలో తాగునీటి పైప్‌లైన్ మరమ్మతుల కోసం గుంత తవ్వారు. వారం రోజులు అవుతున్నా పట్టించుకోలేదు. దీంతో ద్విచక్ర వాహన చోదకులు ఇబ్బందులు పడ్డారు. సమస్య తెలియజేస్తూ 24వ తేదీన 'ఈనాడు'లో 'పనులు మరిచారు.. అవస్థలు తెచ్చారు' శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన ఏఈ మధుతేజారెడ్డి మున్సిపల్ సిబ్బందితో లీకేజీ పైప్‌లైన్‌కు మరమ్మతులు చేసి గుంతను పూడ్చి సమస్యను పరిష్కరించారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల ఆందోళన

ఆళ్లగడ్డ, డోన్, బనగానపల్లి, న్యూస్‌టుడే: డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీ సిబ్బంది చేపట్టిన రిలే నిరాహార దీక్ష మూడో రోజు కొనసాగింది. ఏఐటీయూసీ, సీఐటీయూ సంఘాల ఆధ్వర్యంలో పట్టణాల్లో జరిగిన నిరసన దీక్షలో పెద్దఎత్తున అంగన్‌వాడీలు పాల్గొన్నారు. పలువురు సంఘాల నాయకులు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ సిబ్బంది కనీస వేతనం రూ.26 వేలు చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. కలెక్టర్ కార్యాలయం వద్ద గురు, శుక్రవారాల్లో నిర్వహించే దీక్షలను విజయవంతం చేయాలన్నారు.

ఆళ్లగడ్డ: మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏసు

న్యాయవాదిపై దాడికి నిరసన

కోర్టు ఆవరణలో నిరసన చేస్తున్న లాయర్లు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: కర్నూలులో ప్రవీణ్‌కుమార్ అనే న్యాయవాదిపై జరిగిన దాడిని ఖండిస్తూ ఆళ్లగడ్డ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సి.శివరామిరెడ్డి ఆధ్వర్యంలో లాయర్లు కోర్టు ముందు నిరసన చేశారు. ఈ సందర్భంగా శివరామిరెడ్డి మాట్లాడుతూ.. లాయర్‌పై సీఐ విక్రమసింహ అన్యాయంగా దాడి చేశారన్నారు. ఇలాంటి దాడిని తాము ఖండిస్తున్నామన్నారు. సీఐని వెంటనే ప్రభుత్వం సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులు సూర్యనారాయణరెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

వెదుర్లు తరలిస్తున్న ఆటో స్వాధీనం

రుద్రవరం, న్యూస్‌టుడే: రుద్రవరం అటవీ రేంజ్‌లో అక్రమంగా వెదుర్లు తరలిస్తున్న ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు రేంజర్ ముర్తుజావలి తెలిపారు. ఆయన మాట్లాడుతూ యాదవాడ సమీపంలో అక్రమంగా వెదురు కర్రలు ఆటోలో తరలిస్తున్నారని సమాచారం అందడంతో దాడులు చేశామన్నారు. ఆళ్లగడ్డకు చెందిన సిద్ధయ్యపై కేసు నమోదు చేశామన్నారు. అటవీ సంపదను తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

కలుగొట్లలో విద్యుత్తు తీగల చోరీ

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: విద్యుత్తు నియంత్రికలోని రాగి తీగలు ఎత్తుకెళ్లిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు రేవనూరు ఎస్సై ధనుంజయులు బుధవారం తెలిపారు. కలుగొట్ల గ్రామంలోని కుందూనది వద్ద ఎత్తిపోతల పథకానికి సంబంధించిన విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌లో ఉన్న 50 కిలోల రాగి తీగలను గుర్తు తెలియని దుండగులు మంగళవారం రాత్రి ఎత్తుకెళ్లారు. గ్రామస్థుడు భూపాలుడు ఫిర్యాదు చేశారని ఎస్సై తెలిపారు.

రాళ్ల వ్యర్థాలు.. రాకపోకలకు కష్టాలు

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కాస్తంత జాగా కనిపిస్తే చాలు గ్రానైట్, నాపరాయి పరిశ్రమల వ్యర్థాలు తెచ్చిపోస్తున్నారు. నాపరాయి గనుల వ్యర్థాలను వేస్తుండటంతో రహదారులు కుచించుకుని పోతున్నాయి. దీంతో వాహన దారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. పలువురు ప్రమాదానికి గురవుతున్నారు. వ్యర్థాలు వేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పలుకూరు ప్రధాన రహదారికి ఇరువైపులా వ్యర్థాల గుట్టలు

పట్టించుకోని యంత్రాంగం

◆ బనగానపల్లి నియోజకవర్గం పరిశ్రమలకు ఖిల్లాగా పేరుంది. కొలిమిగుండ్ల, అవుకు, బనగానపల్లి మండలాల్లో నాపరాయి గనులు, పరిశ్రమలు పెద్దసంఖ్యలో ఉన్నాయి. అలాగే బేతంచెర్ల, బనగానపల్లి, డోన్ మండలాల్లోనూ గ్రానైట్ పరిశ్రమలున్నాయి. పరిశ్రమల్లోనూ వ్యర్థాలు దారుల వెంట, పొలాల్లో కుప్పలుగా పోస్తున్నారు. దీంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

◆ బనగానపల్లి మండలంలోని పలుకూరు గ్రామ ప్రధాన రహదారి వెంట నాపరాయి వ్యర్థాలు పడేస్తుండటంతో దారులు కుచించుకుపోయాయి. రామకృష్ణాపురం, బీరవోలు గ్రామ శివారులోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. యాగంటి క్షేత్రానికి వెళ్లే దారిలోనూ రాళ్ల వ్యర్థాలు ఉన్నాయి. అవుకు మండలంలోని రామాపురం, మిట్టపల్లి మార్గాల్లోనూ నాపరాయి వ్యర్థాలు వేస్తుండటంతో దారి విస్తీర్ణం ఏటా తగ్గిపోతోంది.

చర్యలు తీసుకోవాలని వినతి

◆ కొలిమిగుండ్ల మండలంలోని తాడిపత్రి, తిమ్మనాయినిపేట రహదారుల వెంట వ్యర్థాలు వేస్తుండటంతో వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారు. వ్యర్థాలతో దారులు కుచించుకుని పోయాయి. పంటల సాగుకు సైతం సమస్యలు ఎదురవుతున్నాయి.

◆ బేతంచెర్ల, ధర్మవరం, ఆర్‌ఎస్ రంగాపురం, పాణ్యం సిమెంట్ పరిశ్రమ వెళ్లే మార్గాల్లోనూ వ్యర్థాల నిల్వలు పేరుకుని పోవడంతో వాహనదారులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ వేయకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

నోటీసులు జారీ చేశాం - రాజగోపాల్, మైనింగ్ శాఖ ఏడీ

నాపరాయి వృథా రాళ్లు చాలా చోట్ల దారికి ఇరువైపులా వేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. నిబంధనల ప్రకారం క్వారీ లీజుకు తీసుకున్న ప్రదేశంలోనే కొంత భాగంలో వాటిని వేసుకోవాల్సి ఉంది. అయితే కొందరు దారి వెంట వేస్తున్నారు. వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే కొందరికి నోటీసులు జారీ చేశాం.

మహారాజశ్రీ డోను ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

E.P.No: 56/2021 in O.S. No. 297/2015

కప్పెట శేషిరెడ్డి -డిక్రీ హోల్డరు/D.Hr.

V/s

హరిజన చింత పెద్ద బాలతిమ్ముడు -జడ్జిమెంట్ డెటార్/J.Dr.

స్థిరాస్తి వేలం ప్రకటన

పైన తెలిపిన E.P. అర్జీలోని D.Hr. కప్పెట శేషిరెడ్డి తనకు రావలసిన అమలు అర్జీ (EP) మొత్తము రాబట్టుకొనుటకై J.Dr. అయిన పెద్ద బాలతిమ్ముడు గారి యొక్క క్రింది షెడ్యూలు స్థిరాస్తిని వేలమునకు తెచ్చియున్నాడు. వేలంలో పాల్గొనదలచిన వారు పైన తెలిపిన కోర్టులో ఉదయం 10-30 గం॥లకు 13-3-2026వ తేదీన హాజరై వేలం పాటలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు

నంద్యాల జిల్లా రిజిస్ట్రేషను, బేతంచెర్ల సబ్ రిజిస్ట్రారు, ఆర్.కొత్తపల్లి గ్రామంలోని భూమి నెంబరు వారి వివరము సర్వే నెంబరు: 193/బి, ఎ॥ 0-79 సెంట్లు మెట్ట భూమి.

హద్దులు: తూ॥ చిన్న బాలతిమ్ముడు భూమి, ప॥ ఎం.తిరుపాలు భూమి, ఉ॥ ఎం.నరసింహుడు భూమి, ద॥ వాగు

డిక్రీ హోల్డరు విలువ - రూ. 1,00,000-00

కోర్టు అమీనా వారి విలువ - రూ. 3,00,000-00

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

ఇట్లు: ఇ.శ్రీనివాస రెడ్డి, D.Hr. వకీలు, డోను. సెల్ నెం: 94415 79372.

(c) eenadu

మీరు దేశానికి గర్వకారణం: సీఎం

ప్రమోద్‌కు జ్ఞాపికతో సత్కరిస్తున్న సీఎం మోహన్, పక్కన మంత్రి సూర్యవంశీ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పారా ఒలింపిక్స్ క్రీడాకారుడు ప్రమోద్‌భగత్ ఇటీవల బెహ్రయిన్‌లో జరిగిన క్రీడల్లో ఆరోసారి పసిడి పతకం సాధించాడు. మంగళవారం రాత్రి భువనేశ్వర్ వచ్చిన ప్రమోద్ లోక్ సేవా భవన్‌లో ముఖ్యమంత్రి మోహన్‌చరణ్‌మాఝి, క్రీడలశాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్‌లను కలిశారు. ఈ సందర్భంగా సీఎం ప్రమోద్‌ను అభినందిస్తూ దేశానికి ఆయన గర్వకారణమని, భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

భారీ వర్షానికి నేలకొరిగిన వృక్షం

రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లాలో మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. నందపూర్ సమితిలో మంగళవారం రాత్రి వడగళ్ల వాన కురిసింది. దీంతో గొల్లూరు గ్రామపంచాయతీకి చెందిన మకపుట్ గ్రామ సమీపంలో పెనుగాలులకు భారీ వృక్షం నేలకొరిగింది. రోడ్డుకు అడ్డంగా పడటంతో రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామస్థుల సమాచారం మేరకు నందపూర్ అగ్నిమాపక సిబ్బంది చేరుకొని పడిన వృక్షాన్ని తొలగించారు. విద్యుత్తు తీగలు తెగి సరఫరాకు అంతరాయం కలగడంతో పలు ప్రాంతాల్లో అంధకారం నెలకొంది.

గవర్నర్‌కు ఘన సత్కారం

గవర్నర్‌ను సన్మానిస్తున్న సంఘ ప్రతినిధులు

బరగఢ్, న్యూస్‌టుడే: ఒడిశా రాష్ట్ర చేనేతకారుల మహా సంఘం సభ్యులు గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహాసంఘం ప్రతినిధులు తమ సంప్రదాయ కళారూపాలను ప్రతిబింబించే ప్రత్యేక కళాఖండాన్ని ఆయనకు బహూకరించారు. చేనేతకారులు తరతరాలుగా కొనసాగిస్తున్న కళా-సంస్కృతి పరిరక్షణలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించామని మహాసంఘం నాయకులు తెలిపారు. రాష్ట్రంలో చేనేత కళాకారులకు మరింత ప్రోత్సాహం కల్పించాలని గవర్నర్‌ను కోరారు. గవర్నర్ స్పందిస్తూ, చేనేత కళలు రాష్ట్ర వారసత్వానికి గర్వకారణమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మహాసంఘం అధ్యక్షుడు సంజయ్ మెహర్ సహా పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

సుందర్‌గఢ్‌లో ప్రాచీన శిలాయుగపు ఆనవాళ్లు గుర్తింపు

గుర్తించిన ఆనవాళ్లు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: సుందర్‌గఢ్‌లో ప్రాచీన శిలాయుగపు ఆనవాళ్లు బయటపడ్డాయి. సుమారు 40 వేల సంవత్సరాల కిందట ఇక్కడ మానవ ఆవాసాలు ఉండేవని పరిశోధకులు అనుమానిస్తున్నారు. స్వయం ప్రతిపత్తి కళాశాల చరిత్ర విభాగానికి చెందిన బృందం ఐబీ నదీ తీరాన పరిశోధనలు నిర్వహించారు. సహాయక ప్రొఫెసర్ షకీర్‌హుస్సేన్ నేతృత్వంలో పరిశోధక బృందం సర్వేలు నిర్వహించి పలు ఆనవాళ్లను సేకరించారు. బాల్‌దామల్ సమీపాన బాలిజోరి ప్రాంతంలో నదీతీరాన జరిపిన పరిశోధనల్లో వీటిని గుర్తించినట్లు పరిశోధకులు పేర్కొన్నారు. వేటకు, దైనందిన జీవితంలో వినియోగించేవిగా భావిస్తున్న వీటిని 10 వేల నుంచి 40 వేల సంవత్సరాల కిందటివని చెందినవిగా చెబుతున్నారు. మరింత పరిశోధన జరిపాక పూర్తి విషయాలు వెలుగుచూసే అవకాశముందని హుస్సేన్ వెల్లడించారు. 2024లో హేమగిర్ సమితి బ్రాహ్మణిగావ్‌లోని కనికా ప్రాంతం సమీపంలో భారత పురావస్తు సర్వే నిర్వహించిన పరిశోధనలో బయటపడిన పలు ఆనవాళ్లు సుందర్‌గఢ్ చారిత్రక ప్రాముఖ్యతను తెలియజేస్తుందని గుర్తు చేశారు.

13 జిల్లాల్లో 90 శాతం ధాన్యం సేకరణ పూర్తి

ధాన్యం తూకం వేస్తున్న దృశ్యం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం సేకరణ 80 శాతం పూర్తికాగా, 13 జిల్లాల్లో 90 శాతం మేర పూర్తయ్యాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారం సోన్‌పూర్ జిల్లాలో అత్యధికంగా 3,76,556 క్వింటాళ్లతో 98 శాతం పూర్తిచేయగా, మరో ఆరు జిల్లాల్లో 95 శాతం, అంతకంటే ఎక్కువ సేకరణ పూర్తయింది. ఇంకో ఆరు జిల్లాలు 90 శాతం మార్కును అందుకున్నాయి. గతేడాదితో పోలిస్తే ఈసారి ఫిబ్రవరి 24 నాటికి దాదాపు 65 వేల మంది ఎక్కువ అన్నదాతలు ధాన్యం విక్రయించారు. ఇప్పటి వరకు మొత్తం 13,04,938 మంది రైతుల ఖాతాలకు రూ.17,329.2 కోట్లను జమ చేశారు.

జిల్లాలివే.. 90 శాతం, అంతకుమించి సేకరణ పూర్తిచేసుకున్న జిల్లాల జాబితాలో సోన్‌పూర్, బరగఢ్, రాయగడ, కలహండి, బొలంగీర్, కొరాపుట్, నువాపడ, సంబల్‌పూర్, గంజాం, గజపతి, ఝార్సుగుడ, బౌద్ధ్, దేవగఢ్ ఉన్నాయి.

గంజాయి సాగు అరికట్టడానికి ఒడిశా, ఏపీ పోలీసుల ఉమ్మడి సమావేశం

సమావేశంలో పాల్గొన్న అధికారులు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: ఒడిశా-ఆంధ్ర సరిహద్దు ప్రాంతాల్లో గంజాయి సాగును అరికట్టడానికి మంగళవారం ఒడిశా, ఆంధ్ర పోలీసుల ఉమ్మడి సమావేశం వర్చువల్‌లో నిర్వహించారు. సరిహద్దు జిల్లాల్లో గంజాయి సాగు, నిషేధిత మాదకద్రవ్యం వంటి అంతర్ రాష్ట్ర అక్రమ రవాణాపై చర్యలను బలోపేతం చేయడానికి ఒడిశా, ఆంధ్రప్రదేశ్ అధికారులు ఉమ్మడిగా చర్చించుకున్నారు. దక్షిణాంచల్ డీఐజీ కన్వర్ విశాల్‌సింగ్ అధ్యక్షతన కొరాపుట్ ఎస్పీ రోహిత్ వర్మ, మల్కాన్‌గిరి, రాయగడ, విశాఖపట్నం రేంజ్ డీఐజీ విజయనగరం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు ఎస్పీలు పాల్గొన్నారు. అంతర్ రాష్ట్ర స్మగ్లింగ్ నెట్‌వర్క్‌ను విచ్ఛిన్నం చేయడానికి రెండు రాష్ట్రాల మధ్య సమన్వయం, రియల్-టైమ్ ఇంటెలిజెన్స్ షేరింగ్‌ను పెంచడంతోపాటు గంజాయి సాగు, స్మగ్లింగ్ అరికట్టడం అంశాలపై రెండు రాష్ట్రాల పోలీసులు ఏవిధంగా దృష్టి సారించాలనే అంశంపై చర్చించారు.

బరగఢ్‌లో సైబర్ కవచ్ ఆపరేషన్

రూ. 7 కోట్ల సైబర్ మోసం కేసులో నలుగురి అరెస్టు

ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతున్న ఎస్పీ ప్రహ్లాద్ సహాని

బరగఢ్, న్యూస్‌టుడే: బరగఢ్ జిల్లాలో పోలీసులు చేపట్టిన సైబర్ కవచ్ అభియాన్‌లో భాగంగా భారీ సైబర్ మోసం బయటపడింది. బ్యాంకు ఖాతాలను మనీ లాండరింగ్‌కు ఉపయోగించి సుమారు రూ.7 కోట్ల సైబర్ మోసం చేసిన కేసులో ఒక మహిళతో పాటు మరో ముగ్గురు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన మహిళ బరగఢ్ బద్రిప్రసాద్ అపార్ట్‌మెంట్ డీ బ్లాక్ 213 నంబర్ ఫ్లాట్‌కు చెందిన వికీ అగర్వాల్ భార్య చాందిని అగర్వాల్‌గా గుర్తించారు. మిగతా నిందితులు బిహార్ రాష్ట్ర మురాదాపూర్ ప్రాంతానికి చెందిన రాకేశ్ మండల్, పద్మపూర్ పట్టణానికి చెందిన మహమ్మద్ రిజువాన్, సిద్ధేశ్వర్ పట్నాయక్‌గా పోలీసులు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఝారబంధ్, పైకమాల్, పద్మపూర్, జగదలపూర్ పోలీస్‌స్టేషన్లలో వేర్వేరు కేసులు నమోదు చేశారు. నిందితుల వద్ద నుంచి 4 చరవాణులు, రూ.7 లక్షల నగదు, 6 సిమ్ కార్డులు, డెబిట్ కార్డులు, పాన్ కార్డులు, 20 బ్యాంకు చెక్‌బుక్స్, 19 బ్యాంకు పాస్‌బుక్స్, 38 ఏటీఎం కార్డులు తదితర వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

మట్టి పాత్రలు చేసి.. రికార్డ్ సృష్టించి..

వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు

టెర్రకోట, కుమ్మరి కార్మికులతో మంత్రి, అధికారులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: టెర్రకోట (మట్టి) సామగ్రి ఉత్పత్తుల్లో బరగఢ్‌కు చెందిన సేబక్‌రొణా ప్రపంచరికార్డు సాధించి రాష్ట్ర ప్రతిష్ఠ ఇనుమడింపజేశాడు. వెయ్యిమంది మట్టి సామగ్రి పనుల్లో పాల్గొని మరో అరుదైన రికార్డు రాష్ట్ర ఖాతాలో నమోదు చేశారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఈ రెండింటికి స్థానం లభించింది. భువనేశ్వర్‌లోని కళాభూమి ప్రాంగణంలో రాష్ట్ర చేనేత, జౌళిశాఖ 'తోషాలి స్వదేశీ మేళా-2026' ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం చేనేత శాఖ మంత్రి ప్రదీప్ బలసామంత, ప్రిన్సిపల్ కార్యదర్శి గుహపూనం తాపస్‌కుమార్ తదితర అధికారుల పర్యవేక్షణలో మట్టితో కళాఖండాలు తీర్చిదిద్దే కుమ్మరి కళాకారులకు పోటీలు జరగ్గా వెయ్యి మంది పాల్గొన్నారు.

గంట వ్యవధిలో 310 పాత్రలు

గంట వ్యవధిలో సేబక్‌రొణా 310 చిన్న పాత్రలు తయారుచేసి సరికొత్త రికార్డు సాధించాడు. ఇదివరకు అమెరికాకు చెందిన మైకేల్ వేబర్ ఒక గంట వ్యవధిలో 212 మట్టిపాత్రలు తయారుచేసి వరల్డ్ రికార్డులో నమోదు కాగా, దీన్ని రొణా అధిగమించాడు. మరోవైపు నయాగఢ్‌కు చెందిన మాధవ ముదులి 248, బొలంగీర్ వాసి సుందర్‌రొణా 232, బాలేశ్వర్ కుమ్మరి రమేష్‌చంద్ర ముదులి 230, అనుగుల్‌కి చెందిన బిజయ్‌బెహర 227, బొలంగీర్‌కు చెందిన మరో కుమ్మరి బసంతరొణా 219, కేంద్రపడ వాసి 218 మట్టిపాత్రలు ఒక గంట వ్యవధిలో తయారుచేశారు. వీరంతా రికార్డ్ బుక్‌లో నమోదయ్యారు.

రాష్ట్రానికి గర్వకారణం

ఈ సందర్భంగా మంత్రి ప్రదీప్ మాట్లాడుతూ గుర్తింపు పొందిన 64 కుటీర వృత్తుల్లో టెర్రాకోట, కుమ్మర్లు తయారు చేసే సామగ్రి పురాతనమైనవి కాగా 36 వేల మంది దీన్ని జీవనోపాధిగా నమ్ముకున్నారని వారి వికాసానికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తున్నట్లు చెప్పారు. నేత, కుమ్మరి, టెర్రాకోట సామగ్రి తయారీలో ఖ్యాతిగాంచిన వారిని సన్మానించారు. తోషాలిమేళా గురువారం రాత్రి ముగియనుంది.

రోడ్డు పనులపై రెండు వర్గాల వాగ్వాదం

ధర్నా చేస్తున్న వ్యతిరేకులు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: పొట్టంగి సమితిలో సేరు బందు పర్వతంపై బాక్సైట్ తవ్వకాలకు నాల్కో జోరుగా ప్రయత్నాలు సాగిస్తుండగా వ్యతిరేకులు, మద్దతుదారులతో ఆ ప్రాంతం ఉద్రిక్తంగా మారింది. ఈ రెండు వర్గాల మధ్య వివాదం తీవ్ర రూపం దాల్చింది. మాలిపుట్ నుంచి మర్కర్‌బంద్ వరకు రోడ్డు అభివృద్ధి పనులకు నాల్కో శంకుస్థాపన చేసేందుకు సిద్ధమైంది. ఈమేరకు రెండు రోజులుగా పనులు సాగుతున్నాయి. బుధవారం కొందరు అక్కడికి చేరుకొని పనులను అడ్డుకున్నారు. పనులకు మద్దతు తెలిపేవారు కూడా అక్కడికి చేరుకోవడంతో రెండు వర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. ఒక వర్గం పనులు చేయాలని, మరో వర్గం పనులు నిలిపివేయాలని డిమాండ్ చేయడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. బాక్సైట్ తవ్వకాలతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని మద్దతుదారులు అంటుండగా, తవ్వకాలతో అనేక ఇబ్బందులు ఎదురవుతాయని వ్యతిరేక వర్గం వాదిస్తోంది. ఈ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో రోడ్డు నిర్మాణం పనులు నిలిపివేశారు. ఈ విషయమై పోలీసులకు సమాచారం లేకపోవడం ప్రస్తావనార్హం.

రాష్ట్రంలో అడ్వంచర్ టూరిజానికి బాటలు

ప్రభాతి పరిఢ

ఒప్పంద కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి ప్రభాతి, సీఎస్ అనూగార్గ్ తదితరులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అడ్వంచర్ పర్యాటక రంగానికి బాటలు పడ్డాయని, తూర్పు రాష్ట్రాల్లో ఒడిశాను అగ్రగామిగా చేయాలన్నది ప్రభుత్వ ధ్యేయమని పర్యాటక శాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిఢ చెప్పారు. మంగళవారం సాయంత్రం భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో అడ్వంచర్ టూరిజం రంగానికి సంబంధించి ఆమె సమక్షంలో ఇండియన్ మౌంటెనీరింగ్ ఫౌండేషన్ (ఐఎంఎఫ్), ఏరోక్లబ్ ఆఫ్ ఇండియా(ఏసీఐ) సంస్థలతో ఒప్పందాలు జరిగాయి. ఈ సందర్భంగా 'గో అడ్వంచర్' పోర్టల్‌ను ఉపముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాసుల పంట పండిస్తున్న పర్యాటక రంగం యువత ఉపాధికీ బాటలు వేస్తున్న నేపథ్యంలో తమ ప్రభుత్వం ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటుందన్నారు. పర్యాటక ప్రాంతాల్లో సాహస కృత్యాలకు ప్రాధాన్యతిస్తూ, సమీప భవిష్యత్‌లో ఈ దిశగా కార్యక్రమాలు అమలుపరుస్తామన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) అనూగార్గ్, ఏసీఐ అధ్యక్షుడు, కేంద్ర మాజీ మంత్రి రాజీవ్‌ప్రతాప్ రూడి, పర్యాటక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి బల్వంత్‌సింగ్, క్రీడలశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి భూపేంద్రసింగ్‌పుణియా, ఏసీఐ కార్యదర్శి అరవింద బెదాని, ఐఎంఎఫ్ గౌరవ కార్యదర్శి కీర్తిపెన్‌్సా తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

తల్లి, సోదరుడు హత్య కేసులో ప్రేమజంట అరెస్టు

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రోహిత్ వర్మ

జయపురం, న్యూస్‌టుడే: తన ప్రేమ వివాహానికి అంగీకరించలేదని తల్లి, సోదరుడ్ని ఓ బాలిక తన ప్రియుడుతో కలిసి హత్య చేసిన ఘటన కొరాపుట్ జిల్లా బొరిగుమ్మలో చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఇద్దరి మృతదేహాలను పోలీసులు కొట్పాడ్ ఠాణా పరిధిలో ఉన్న అండర్‌ముండా కాలువ వద్ద స్వాధీనం చేసుకున్నారు. బాలికను ఆమె ప్రియుడు ఆదిత్య నారాయణరావు(24), వాళ్లకి సహాయం చేసిన ప్రీతి నాయక్, ఆదినారాయణ పాణిగ్రహి, జగన్నాథ్ జానీ అనే నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఐఐసీ రామనంద్‌సాహు తెలిపిన వివరాల ప్రకారం సదరు సమితికి చెందిన అనుష్కపరిడా(45), కుమార్తె(16) స్థానిక ప్రాంతానికి చెందిన ఆదిత్య నారాయణరావు మధ్య ప్రేమ వ్యవహారం కొనసాగుతుంది. ఆ యువకుడుతో సంబంధం అనుష్కకు ఇష్టం లేక పదే పదే కుమార్తెను మందలించింది. దాంతో కుమార్తె పథకం ప్రకారం ప్రియుడితో కలసి తల్లి, సోదరుడు కాళ్లు, చేతులు కట్టేసి కడుపులో కత్తితో పొడిచి హత్యచేసి స్థానిక జయంతిగిరి కాలువలో పడేశారు. అనుష్క సోదరుడు అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా గాలింపులు ప్రారంభించి మృతదేహాలను గుర్తించారు. ఈ వివరాలను మీడియా సమావేశంలో ఎస్పీ రోహిత్ వర్మ వెల్లడించారు.

అద్భుతం...అర్ధ శతాబ్ది ఉత్సవం

సీతారామ కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

రాయగడ, న్యూస్‌టుడే: ఎటు చూసినా పసుపు రంగు దుస్తులు ధరించి, నుదుట నామంతో గోవిందా ..గోవిందా అంటూ భక్తుల నామస్మరణతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. జేకే పూర్ శ్రీ భూ సమేత వేంకటేశ్వర ఆలయ అర్ధ శతాబ్ది బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు బుధవారం విశేష కైంకర్యాలు నిర్వహించారు. ఉదయం గోపూజలు, సామూహిక లక్ష కుంకుమార్చనలు వైభవంగా జరిగాయి. ఆలయంలో మూలలా తీర్చిదిద్దిన బృందావనం కృష్ణుడు, కాళీయ మర్దనుడు, అన్నమయ్య, రామదాసు, సరస్వతి, వరాహస్వామి విగ్రహాలను చూసేందుకు భక్తులు తరలివచ్చారు. నిత్య హోమం, విశేష పూజలు, తీర్థగోష్ఠి నిర్వహించారు.

- **కల్యాణం..కమనీయం:** ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విశాలమైన గరుడ వేదికపై సీతారామ కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు.
- **అబ్బుర పరచిన కీర్తనలు:** తితిదే నుంచి వచ్చిన చైతన్య సోదరులు ఆలపించిన కీర్తనామృతం అలరించింది.

అంత్యక్రియలకు అడ్డం వచ్చిన కులం

మృతదేహాన్ని మోసుకెళ్తున్న కుమార్తెలు, చిన్న కొడుకు

నవరంగపూర్, న్యూస్‌టుడే: తన కుమార్తెను వేరే కులానికి చెందిన వ్యక్తితో పెళ్లి జరిపించాడన్న అక్కసుతో ఆయన మరణానంతరం అంత్యక్రియలు నిర్వహించడానికి గ్రామస్థులు నిరాకరించారు. ఈ అమానవీయ ఘటన నవరంగపూర్ జిల్లాలో చోటుచేసుకుంది. టెంటులిఖుంటి సమితి కంగ్రా గ్రామానికి చెందిన దుర్జన్ మాఝి తన చిన్న కుమార్తెను ఆమె ఇష్టపడిన వేరే కులానికి చెందిన వ్యక్తితో వివాహం చేయించాడు. దీంతో గ్రామస్థులు కుటుంబాన్ని వెలివేశారు. దీంతో పెద్ద కొడుకు దుర్జన్‌కు దూరంగా గ్రామంలో మరో ఇంటిలో ఉంటున్నాడు. ఈ క్రమంలో దుర్జన్ ఆరోగ్యం క్షీణించి మంగళవారం సాయంత్రం కన్నుమూశాడు. అంత్యక్రియలకు గ్రామస్థులు సహకరించలేదు. దీంతో కుమార్తెలు, చిన్నకుమారుడు తమ చిన్నమ్మ సాయంతో మృతదేహాన్ని మోసుకెళ్లి ప్రభుత్వ స్థలంలో పూడ్చిపెట్టారు. దహనం చేయడానికి అవసరమైన కట్టెలు కొనడానికి కూడా డబ్బులు లేక పూడ్చాల్సి వచ్చిందని వాపోయారు.

మజ్జిగౌరి ఆలయంలో పూజల వివరాలు

రాయగడ, న్యూస్‌టుడే:
★ ఉదయం 5 గంటలకు తొలిపూజ, దీప, ధూప నివేదన, హారతి ★ 6.00 గంటల 12 గంటల వరకు అమ్మవారి సర్వదర్శనం ★ 12.30 నుంచి 2.00 వరకు మహానైవేద్యం, ఆలయం మూత ★ 2.00 నుంచి రాత్రి 8.30 వరకు సర్వదర్శనం.

మట్టి కింద మావోయిస్టు మృతదేహం

బ్రహ్మపురనగరం, న్యూస్‌టుడే: కొంధమాల్ జిల్లా డారింగిబాడి పోలీసుస్టేషన్ పరిధిలోని మట్టికింద మావోయిస్టు మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుడు కె.కె.బి.ఎన్.డివిజన్‌కు చెందిన కరడకట్టిన మావోయిస్టు అన్వేష్‌దిగా తెలిసిందని కొంధమాల్ ఎస్పీ హరీష్ బి.సి. బుధవారం విలేకర్లకు చెప్పారు. అతడ్ని మావోయిస్టు నాయకుడు శుక్రు హత్యచేసి అటవీ ప్రాంతంలో ఖననం చేసి ఉంటాడని ఆయన పేర్కొన్నారు. 12 మంది సభ్యులతో కలిసి పోలీసుల ఎదుట అన్వేష్ లొంగిపోయేందుకు ప్రయత్నిస్తుండగా దీనిని వ్యతిరేకించిన శుక్రు అతన్ని హతమార్చి మావోయిస్టుల్లో భయాందోళనలు సృష్టించేందుకు ఈ హత్య జరిగి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. దీనిపై దర్యాప్తు కొనసాగుతోందని ఎస్పీ తెలిపారు.

18 ఏళ్ల తర్వాత సొంత గూటికి

రైల్వేస్టేషన్ వద్ద పురుషోత్తంతో కుటుంబ సభ్యులు, అధికారులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: సుందర్‌గఢ్‌కు చెందిన ఓ యువకుడు 18 ఏళ్ల కిందట తప్పిపోయి మంగళవారం సొంతూరుకు తిరిగి రావడంతో ఆ కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. వివరాల్లోకి వెళితే... లతికత సమితి సునాపర్బత్ గ్రామానికి చెందిన పురుషోత్తం గౌడ 13 ఏళ్ల ప్రాయంలో 2008 నుంచి అదృశ్యమయ్యారు. పురుషోత్తంను మోసం చేసిన ఓ వ్యక్తి జమ్ముకశ్మీర్‌లోని కుల్దీప్ గుప్తా అనే వ్యక్తికి అప్పగించాడు. చిన్నతనంలో తల్లిని కోల్పోయిన గౌడను పినతల్లి ఉల్లసిగౌడ పెంచింది. తప్పిపోయిన పురుషోత్తంను ఎలాగైనా ఇంటికి తీసుకురావాలని చాలా సేవా సంస్థలు, అధికారులు, వ్యక్తులను ఆమె వేడుకునేది. ఈ ఏడాది జనవరిలో పురుషోత్తం ఆచూకీని ఓ వ్యక్తి చరవాణి ద్వారా ఆమెకు చేరవేశారు. దాంతో స్థానిక ఎమ్మెల్యే సాయంతో డీఐజీ(పశ్చిమ రేంజ్) బృజేష్‌కుమార్‌రాయ్‌కు సమాచారాన్ని చేరవేయడంతో గౌడను తీసుకొచ్చే ఏర్పాట్లు చేశారు.

మరమ్మతులకు ఎదురు చూస్తున్న ఖ్రికుటి సాగునీటి ప్రాజెక్టు


మరమ్మతుల లేని ఖ్రికుటి సాగునీటి ప్రాజెక్టు

గుణుపురం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా గుడారి సమితిలో సాగునీటి వసతి అంతంత మాత్రమే. దీనికి తోడు సాగునీటి ప్రాజెక్టులు దీర్ఘకాలంగా మరమ్మతులు జరగకపోవడంతో భూములకు నీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాటి పనులు పూర్తి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నా వినేవారు లేక ఎలాంటి మార్పులు జరగడం లేదు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని రైతులు వాపోతున్నారు.

ఏళ్లుగా పూర్తికాని పనులు

గుడారి సమితి సిరిగూడ పంచాయతీలో 20 సంవత్సరాల క్రితం ఖ్రికుటి జీవ గెడ్డపై మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం చేశారు. ఈ ప్రాజెక్టుకు అనుసంధానంగా 17.05 కిలోమీటర్ల కాలువలు ఉన్నాయి. మొదట్లో దీనిద్వారా వేలాది హెక్టార్లలో భూములకు సాగునీరు అందేది. ప్రస్తుతం వీటి నిండా మట్టి నిండిపోవడం, పలుచోట్ల కాలువలు విరిగిపోవడం, ప్రాజెక్టు ఇరువైపులా ఇనుప గేట్లు తుప్పు పట్టడం వల్ల సాగునీరు అందడం లేదని రైతులు అంటున్నారు. ఏటా రైతులు సొంతంగా మరమ్మతులు చేయడం వల్ల కేవలం రెండు కిలోమీటర్ల వరకు నీరు వెళతుంది. ప్రాజెక్టు ఎత్తును పెంచి కాలువలు నిర్మిస్తే రెండు వేల ఎకరాల భూములకు సాగునీరు అందుతుందని రైతులు చెబుతున్నారు. యంత్రాంగం దృష్టిపెట్టాలని కోరుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లా

ఖ్రికుటి సాగు నీటి ప్రాజెక్టు మరమ్మతుల కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లడం జరుగుతుందని గుణుపురం ఎమ్మెల్యే సత్యజిత్ గమాంగ్ అన్నారు. గతంలో విధాన సభలో ప్రశ్న వేయడం జరిగింది. భువనేశ్వర్‌లో విభాగం మంత్రి, ఉన్నతాధికారులతో మాట్లాడి పనులు జరిగేలా చూడటం జరుగుతుందని అన్నారు. – గుణుపురం ఎమ్మెల్యే సత్యజిత్ గమాంగ్

50 గ్రామాలకు సాగునీరు

ఖ్రికుటి ప్రాజెక్టుకు మరమ్మతులు చేస్తే 50 గ్రామాలలో రెండు వేల ఎకరాల్లో నీరు అందుతుందని గుడారి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గంగాధర్ తెలిపారు. దీన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని అన్నారు. – గుడారి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గంగాధర్

నీటి పన్ను చెల్లిస్తున్నా నీరు అందడం లేదు

ఖ్రికుటి ప్రాజెక్టు దిగువన ఉన్న భూములకు నీరు అందకపోయినా తాము నీటి పన్ను చెల్లింపు చేస్తున్నామని పాణి పంచాయతీ అధ్యక్షుడు పద్మనాభ కదంబాలు అన్నారు. తాము వ్యవసాయం మీదే ఆధారపడి ఉన్నామని, ప్రభుత్వం ప్రాజెక్టు మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు.

(c) eenadu

కేంద్ర మంత్రులపై చర్యలు తీసుకోవాలి

ఎస్పీ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నేతలు

జయపురం, న్యూస్‌టుడే: లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీపై భాజపా నేతలు చేసిన అవమానకరమైన వ్యాఖ్యలను జిల్లా కాంగ్రెస్ కమిటీ నిరసిస్తూ, పార్టీ నాయకులు బుధవారం కొరాపుట్ ఎస్పీ కార్యాలయం వద్ద నినాదాలు చేస్తూ ఆందోళన చేశారు. ముగ్గురు కేంద్ర మంత్రులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఎస్పీ అంబిత్ మహంతికి వినతిపత్రాన్ని అందజేశారు. కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, హర్దీప్ సింగ్, ఎంపీ నిషికాంత్ దుబేలపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నిమాయి సర్కార్, మాజీ పురాధ్యక్షుడు భగవాన్ వాహినిపతి, కౌన్సిలర్ చంద్రప్రభ హియాల్, కాంగ్రెస్ నేతలు జయంత్ కచిమ్, మిహిర్ కుల్దీప్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సంస్కరణలు కీలకం

ఆచార్య మైకేల్

ఆచార్య మైకేల్ క్రేమర్ ఆయన సహాయకునితో సీఎస్ అనూగార్గ్ చర్చలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: వికసిత్ ఒడిశా ధ్యేయంగా చేసుకున్న ప్రభుత్వం ఆర్థిక సంస్కరణలపై దృష్టి సారించాలని, వృథా అరికట్టాలని నోబెల్ పురస్కార గ్రహీత, చికాగో విశ్వవిద్యాలయం ఆర్థికశాస్త్రవేత్త ఆచార్య మైకేల్ క్రేమర్ చెప్పారు. భువనేశ్వర్ వచ్చిన ఆయన మంగళవారం రాత్రి లోక్‌భవన్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) అనూగార్గ్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి విపులంగా వివరించారు. మైకేల్ మాట్లాడుతూ పారిశ్రామికాభివృద్ధికి చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమన్నారు. నిర్మాణ రంగానికి అవసరమవుతున్న మానవ వనరులు పెంచుకోవాలన్నారు. ఉపాధికల్పన రంగంతో ముడిపడిన కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు.

పొగతో ఉక్కిరిబిక్కిరి

శాస్త్రినగర్ సమీపాన రహదారి పక్కన చెత్తకుప్పలకు పెట్టిన నిప్పు నుంచి దట్టంగా వెలువడుతున్న పొగ

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) పరిధిలో వివిధ ప్రాంతాల్లోని జనావాసాలకు సమీపాన మేటలు వేసిన చెత్తకుప్పల్ని తొలగించడానికి బదులు పారిశుద్ధ్య కార్మికులు వాటికి పెడుతున్నారు. దీంతో దట్టమైన పొగతో పరిసరాల్లోని ప్రజలు ఉక్కిరి బిక్కిరవుతున్నారు. దీనిపై నగరంలోని పలు సంస్థలు, వ్యక్తులు ఎన్నోసార్లు బీఈఎంసీ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నా ఫలితం ఉండటం లేదు. బుధవారం మధ్యాహ్నం స్థానిక శాస్త్రినగర్-ప్రేమనగర్ ఏడో లైనుకు అనుసంధానించే మార్గంలో రహదారి పక్కన మేటలు వేసిన చెత్తకుప్పలకు నిప్పుపెట్టడంతో ఆ ప్రాంత ప్రజల ఇళ్లల్లోకి దట్టమైన పొగ చొరబడటంతో వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

అవగాహన వజ్రాయుధం

మహిళకు చెక్కు అందిస్తున్న అవినాష్, వేదికపై శ్రీకాంత్ తదితరులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: సైబర్ మోసాలకు గురికాకుండా అవగాహన వజ్రాయుధంలా పనిచేస్తుందని అధికారులు అన్నారు. సమితి సద్భావన హాలులో బుధవారం సామాజిక భద్రత, సాధికారత విభాగం సైబర్ నేరాలపై వర్క్‌షాప్ నిర్వహించింది. అపరిచిత వ్యక్తులు, నకిలీ వెబ్‌సైట్‌ల పేరుతో సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రకటనలు, లింక్‌లకు స్పందించొద్దని సైబర్ సెల్ ఇన్‌స్పెక్టర్ అవినాష్ రెడ్డి సూచించారు. వేదికపై కొత్తగా 30 మంది వృద్ధులు, వితంతు పింఛను లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సమితి సామాజిక సురక్ష ఇన్‌ఛార్జి అధికారి శ్రీకాంత్ పాత్ర, బినోదానంద తదితరులు పాల్గొన్నారు.

చైతన్య పాదయాత్ర

పాదయాత్రకు జెండాలు ఊపుతున్న అతిథులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: 'ఒక్కడు మనిషి' సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల పురస్కరించుకుని గంజాం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో బుధవారం చైతన్య పాదయాత్ర జరిగింది. పట్టణంలోని క్రీడా మైదానంలో ప్రారంభమైన దానికి అదనపు జిల్లా పాలనాధికారులు ప్రమోద్ కుమార్ పృష్టి, సునీల్ కుమార్ కెర్కెట్టా, జిల్లా క్రీడాధికారి తాపస్‌కుమార్ సామల్, ఛత్రపురం విజ్ఞాన కళాశాల ప్రధానాచార్యుడు అశోక్ కుమార్ త్రిపాఠి తదితరులు హాజరై జెండా ఊపారు. రికాబజార్, ప్రధాన బజారు, అమ్మవారి మందిరం రోడ్డు మీదుగా సాగిన ఈ పాదయాత్ర తిరిగి క్రీడా మైదానంలో ముగిసింది.

సకాలంలో పింఛన్లు ఇవ్వకుంటే చర్యలు

సమావేశంలో మేయరు దొళాయి, కమిషనర్ రాజేష్ తదితరులు

బ్రహ్మపుర బజారు, న్యూస్‌టుడే: బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) పరిధిలోని వివిధ వార్డుల్లో లబ్ధిదారులకు అందాల్సిన పింఛను సకాలంలో అందడం లేదని, నెలల తరబడి వారికి ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని మేయరు సంఘమిత్ర దొళాయి అన్నారు. బీఈఎంసీ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం మండలి సమావేశం జరిగింది. ఇందులో మేయరు మాట్లాడుతూ కొన్ని వార్డుల్లో దివ్యాంగులు, వితంతువులు నెలనెలా ఇవ్వాల్సిన పింఛను సంబంధిత బ్యాంకుల ఇవ్వకుండా అధికారులు ఏవో సాకులు చెబుతున్నారని దీనిని కమిషనర్ పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. గత ఏడాదిలో వార్డుల్లో గుర్తించిన లబ్ధిదారులకు కొత్తగా పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకోగా ఇప్పటివరకు అవి మంజూరు కాలేదని కార్పొరేటర్లు పేర్కొన్నారు. అభివృద్ధి పనులు నత్తనడక సాగుతున్నాయని, గడువులోగా వాటిని పూర్తి చేసి కొత్త పనులు చేపట్టాలని వారు అధికారులను కోరారు. స్పందించిన కమిషనర్ ప్రతీమ్ అరవింద్ రాజేష్ మాట్లాడుతూ వార్డుల్లో చేపడుతున్న అభివృద్ధి పనులపై సంబంధిత కాంట్రాక్టర్లతో చర్చించి అవి సకాలంలో జరిగేలా చర్యలు తీసుకుంటామని, గుత్తేదారులను చూడాలన్నారు. సకాలంలో పనులు పూర్తి చేయకుంటే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో ఎంపీ ప్రతినిధి బాలకృష్ణ సాయిత్యార్ తదితరులు పాల్గొన్నారు.

సంతోష్, మోహన్‌ల చర్చలు

సంతోష్‌కు జ్ఞాపిక అందజేస్తున్న సీఎం మోహన్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భాజపా కేంద్ర శాఖ కార్యదర్శి బి.ఎల్.సంతోష్ మంగళవారం రాత్రి భువనేశ్వర్ వచ్చారు. లోక్‌సేవా భవన్‌లో ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝీతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై చర్చించారు.

పురాధ్యక్షుడిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పురాధ్యక్షుడు నరేంద్ర మహంతి అవినీతికి పాల్పడుతున్నారని, దర్యాప్తు చేసి ఆయనను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ బుధవారం జయపురానికి చెందిన బిజద నేతలు సూర్యనారాయణరాజ్, అరుకుల శ్రీను, శివప్రసాద్ పట్నాయక్, దుర్గమిత్ర పాలనాధికారి మనోజ్ సత్యవాన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

కొరాపుట్‌లో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పర్యటన

కొట్పాడ్‌లో ఎస్‌హెచ్‌జీ బృందానికి చెక్కును అందజేస్తున్న మంత్రి

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా కొట్పాడ్, బొరిగుమ్మ సమితుల్లో నవరంగపూర్ జిల్లాలో గ్రామీణ వృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి రబినారాయణ నాయక్ బుధవారం పర్యటించారు. జయపురం విమానాశ్రయంలో విద్యాశాఖ మంత్రి నిత్యానంద గొండ్‌తో సహా భాజపా నేతలు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతించారు.

బిజద పార్టీ అధ్యక్షుడితో కార్యకర్తలు, నాయకులు

పార్టీ పూర్వ వైభవానికి కృషిచేద్దాం

కొరాపుట్, న్యూస్‌టుడే: రాష్ట్ర రాజధానిలో కొరాపుట్ జిల్లా బిజద కార్యకర్తలు, పలు నియోజక వర్గ ప్రతినిధులు, జిల్లా అధ్యక్షుడు శీను హికాక, పురపాలిక అధ్యక్షుడు లలాట రంజన్ శెఠి తదితరులు పార్టీ అధ్యక్షుడు నవీన్ పట్నాయక్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బిజద పార్టీ పూర్వ వైభవానికి అందరూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఘనంగా ఆలయ ప్రతిష్ఠ

గణేశునికి పూజలు చేస్తున్న కోడూరు నారాయణరావు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గుసాని సమితి బుస్కిడి గ్రామంలో కొత్తగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ అభయ గణపతి ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడూరు నారాయణరావు పాల్గొని గణపతికి ప్రత్యేక పూజలు చేశారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా దిగపాహండి సమితిలోని భ్రమరపూర్ గ్రామంలో ఓ బాలిక పెళ్లికి కుటుంబ సభ్యులు బంధుమిత్రులకు ఆహ్వాన పత్రికలు పంచిపెట్టారు. బాలిక ఇల్లంతా తరలివచ్చిన బంధుమిత్రులతో పెళ్లి సందడి నెలకొంది. గ్రామంలో బుధవారం బాల్య వివాహం జరుగుతున్నట్లు అధికారులకు సమాచారం అందింది. దీంతో దిగపాహండి సీడీపీవో పుష్పాంజలి బెహెర తక్షణం స్పందించారు. ఆమె దీనిపై నువాపడ పోలీసు ఔట్‌పోస్టు అధికారులకు తెలియజేశారు. వారంతా గ్రామానికి చేరుకుని బాలిక ఇంటికి చేరుకున్నారు. వధువు వయసు 17 ఏళ్ల 3 నెలలుగా గుర్తించి, పెళ్లి ఆపించారు.

శీతల అమ్మవారి ఘట జాతర

పూజలందుకున్న అమ్మవారు

కొరాపుట్, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా కొట్పాడ్ సమితి కేంద్రంలోని శీతల అమ్మవారి ఘట జాతర సందర్భంగా అమ్మవారికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర మార్చి 23 నుంచి ఏప్రిల్ 1 వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు కమిటీ అధ్యక్షుడు ఎం.పట్నాయక్ తెలిపారు.

బాధిత కుటుంబాలకు నష్టపరిహారం అందజేత

బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందజేస్తున్న ఐజీ, పాలనాధికారి, ఎస్పీ తదితరులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: ఝార్సుగుడ జిల్లా సదర్ ఠాణా పరిధిలో ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు పోలీసులు, ఓ హోంగార్డు దుర్మరణం పాలైన సంగతి తెలిసిందే. బుధవారం ఝార్సుగుడ జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో మృతులకు నివాళులర్పిస్తూ, బాధిత కుటుంబాలకు ఆర్థిక సహకారం అందజేశారు. ఝార్సుగుడలోని రిజర్వు పోలీసు కార్యాలయం ఆవరణలో ఇది ఏర్పాటైంది. ఇందులో పోలీసు ఐజీ హిమాంశు లాల్, జిల్లా పాలనాధికారి కునాల్ మోతిరామ్ చౌహాన్, ఎస్పీ రెడ్డి రాఘవేంద్ర గుండాల, స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) జనరల్ మేనేజరు కౌశల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. వారు మృతులకు నివాళులర్పిస్తూ మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ పోలీసు శాలరీ ప్యాకేజీ కింద నలుగురు పోలీసుల కుటుంబ సభ్యులకు వారు రూ.1.10 కోట్ల చొప్పున నష్టపరిహారం అందజేశారు. ప్రాణాలు కోల్పోయిన హోంగార్డు కుటుంబానికి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు శాలరీ ప్యాకేజీ కింద రూ.30 లక్షలు అందజేశారు. ఘటన జరిగిన 48 గంటల్లోగా మృతుల కుటుంబాలకు ఆర్థిక సహకారం అందించడం రాష్ట్రంలోనే ప్రథమం కావడం గమనార్హం. సదర్ ఠాణా సమీపంలో ఆదివారం వేకువన గస్తీ జరుపుతున్న పోలీసుల బొలెరో వాహనాన్ని ఎదురుగా వస్తున్న ఓ భారీ వాహనం బలంగా ఢీకొన్న సంగతి తెలిసిందే.

70 యూనిట్ల రక్తం సేకరణ

ధ్రువీకరణ పత్రాలు చూపిస్తున్న విద్యార్థులు, నిర్వాహకులు

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ డీఏవీ కళాశాలలో జిల్లా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. 70 యూనిట్ల రక్తం చేశారు. రక్తదానం చేసిన విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు అందించారు.

కార్మికుల కష్టాలు ప్రభుత్వాలకు పట్టవా

ర్యాలీలో పాల్గొన్న బీఎంఎస్ సభ్యులు, అంగన్‌వాడీ ఆశాలు

పర్లాఖెముండి, రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పారిశ్రామిక సంబంధాల కోడ్ 2020 కార్మిక వ్యతిరేక నిబంధనను వెంటనే సవరించాలని భారతీయ మజ్దూర్ సంఘ్ సభ్యులు డిమాండ్ చేశారు.

★ రాయగడ పట్టణంలో బుధవారం ఈమేరకు బీఎంఎస్ సభ్యులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు సంగం సభ్యులతో ర్యాలీ నిర్వహించారు.

ఉచిత వైద్యశిబిరం

వైద్యపరీక్షలు చేస్తున్న సిబ్బంది

బరగఢ్, న్యూస్‌టుడే: బరగఢ్ రోటరీ సెంట్రల్ ఆధ్వర్యంలో డాక్టర్ నిశాంత్‌దేవత పర్యవేక్షణలో బుధవారం ఉచిత ఆరోగ్య పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో హిమోగ్లోబిన్, బోన్‌డెన్సిటీ తదితర పరీక్షలను నిర్వహించగా, మొత్తం 110 మంది రోగులు లబ్ధిపొందారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన ఆరోగ్యసేవలు అందించాలన్న లక్ష్యంతో నిర్వాహకులు ముందుకు వచ్చారు. విరివిగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని డాక్టర్ నిశాంత్ తెలిపారు.

జీరానదిపై ఆనకట్ట నిర్మించండి

ఏడీఎంకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

బరగఢ్, న్యూస్‌టుడే: సోహైలా సమితి పరిధిలోని సిరిగడ్డ గ్రామ సమీపంలో జీరా నదిపై ఆనకట్ట నిర్మించాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం రైతు సంఘం సభ్యుల(ఏడీఎం) ద్వారా ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రవిశంకర్ ప్రధాన్, దొలమణి మెహర్, కమల్‌సా, లోకేశ్వర్ సాహూ తదితర రైతు సంఘ నాయకులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికడదాం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: బాల్య వివాహాలను నిర్మూలించడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ అక్షయ్ సునీల్ అగర్వాల్ అన్నారు. ఉన్నాయన్ కమిటీ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనపై ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని కలెక్టర్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ రథం జిల్లా అంతటా 100 రోజులపాటు తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తుందన్నారు.

రథాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ అక్షయ్ సునీల్ అగర్వాల్

మహిళా రైతుల సమావేశం

సమావేశంలో పాల్గొన్న అధికారులు, మహిళా రైతులు

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా బొయిపరిగుడ వ్యవసాయ కార్యాలయంలో ఎం.ఎస్ స్వామినాధన్ పరిశోధన సంస్థ తరపున అంతర్జాతీయ మహిళా రైతుల సంవత్సరం సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. మహిళా రైతులు పెద్ద మొత్తంలో సమావేశమయ్యారు. పలు సమస్యల గురించి చర్చించారు.

కోలాహలంగా మందిర ప్రతిష్ఠోత్సవాలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా దిగపాహండి సమితిలోని పద్మనాభపూర్ గ్రామంలో కొత్తగా నిర్మాణమైన 'శ్రీ లక్ష్మీనృసింహ మందిరం' ప్రతిష్ఠోత్సవాలు కోలాహలంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో బుధవారం విశేష హోమాలు, జీవన్యాస, నామ సంకీర్తనలు జరిగాయి. వేద పండితులు ప్రసన్న దాస్ శర్మ, జ్యోతిరాజ్ దాస్, రబికుమార్ శర్మ, సుధాంశు శేఖర్ శర్మ, హృషికేష్ కర్, హిమాంశు కుమార్ దాస్ తదితరుల ఆధ్వర్యంలో ఆయా కార్యక్రమాలు జరుగుతున్నాయి. గురువారం ఇవి ముగుస్తాయి.

పూజలు జరిపిస్తున్న వేద పండితులు

భక్తిశ్రద్ధలతో జామి జాతర

బంకమరం వద్ద ప్రతిష్ఠించిన అమ్మవారు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణంలో బంకమరం ప్రాంతంలో భక్తిశ్రద్ధలతో జామి జాతర జరిగింది. పట్టణవాసులు అమ్మవారిని దర్శించుకొని చీపుర్లు, పప్పు, బియ్యం సమర్పించుకున్నారు. అమ్మవారి జాతర చేస్తే శరీర రోగాల నుంచి బయటపడి ఆరోగ్యంగా ఉంటామని భక్తుల విశ్వాసం.

రైల్వే పోలీసుల చురుకైన పాత్ర

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ డివిజన్ రైల్వే పోలీసులు చురుకైన పాత్ర పోషిస్తున్నారు. బాలేశ్వర్ స్టేషన్లో ప్రయాణికుడు పోగొట్టుకున్న చరవాణి, షాలిమార్ స్టేషన్లో ప్రయాణికుడు పోగొట్టుకున్న లగేజ్, ఖరగ్‌పూర్ రైల్వే స్టేషన్లో తప్పిపోయిన బాలుడ్ని కనుక్కొని సొంతవారికి అప్పగించారు. దొంగతనానికి ప్రయత్నిస్తున్న ఓ దొంగను పట్టుకున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

భవనం పైనుంచి దూకిన వ్యక్తి సురక్షితం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: కాంతి సబ్‌డివిజన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ రోగి ఆసుపత్రి భవనం పైనుంచి జై శ్రీరాం అంటూ కిందకి దూకేశాడు. అదృష్టవశాత్తు విద్యుత్తు తీగలపై పడి, అనంతరం కింద పడటంతో ప్రమాదం తప్పి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఆసుపత్రి వర్గాలు ఆయన గురించి కచ్చితమైన సమాచారం అందించలేదు. పోలీసుల దర్యాప్తులో ప్రారంభించారు.

సమీక్షా సమావేశం

సమావేశంలో పాల్గొన్న అధికారులు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఝార్‌గ్రామ్ జిల్లాలో షెడ్యూల్ తెగల పరిస్థితిపై మంగళవారం సమీక్షా సమావేశం జరిగింది. భారత ప్రభుత్వ జాతీయ కమిషన్ గౌరవ సభ్యురాలు డాక్టర్ ఆశాలక్రా, నిరుపమ్ చెక్మా దీనికి అధ్యక్షత వహించారు. ఇందులో గిరిజనుల సంక్షేమ పథకాలను, వాటి అమలు పరిస్థితిలపై చర్చించారు.

కాలవైశాఖి వర్షాలు మొదలు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమబెంగాల్ కాలవైశాఖి వర్షాలు మొదలవుతాయని రాష్ట్ర వాతావరణ కేంద్రం ప్రకటించింది. పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని, రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించింది.

హోలీకి భారీ ఏర్పాట్లు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: బెంగాల్‌లో హోలీ సందర్భంగా ప్రజలంతా డోల్ ఉత్సవ్ జరుపుకుంటారు. దీనిలో భాగంగా ఈ ఏడాది దిఘా పర్యాటక ప్రాంత జగన్నాథ మందిరానికి వచ్చే భక్తుల సంఖ్య అధికంగా ఉంటుందని జగన్నాథ మందిర నిర్వాహకులు భావిస్తున్నారు. ఇందుకు భారీ ఏర్పాటు చేస్తున్నారు. బెంగాలీలు ఈ ఉత్సవానికి రంగులు రాసుకొని నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ వాయిద్యాలు వాయిస్తూ రోజంతా గడుపుతారు.

సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించండి

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: బెంగాల్‌లో కొద్ది నెలల్లో సాధారణ ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఉన్న సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించాలని పోలీసులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ఎన్నికల నిర్వహణలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా జాగ్రత్త వహించాలని సూచించింది.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

హత్య కేసులో ఐదుగురి అరెస్టు

పోలీసుల అదుపులో నిందితులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా పపదహండి సమితి మైదల్‌పూర పంచాయతీ అవులి గ్రామంలో జరిగిన త్రినాథ్ నాయక్ హత్య కేసుకు సంబంధించి పోలీసులు మంగళవారం ఐదుగుర్ని అరెస్టు చేశారు. నిందితులు సుకుంద్ కుర్మి(40), రాహుల్ కుర్మి(21), మానస్(18), చంద్రకేతు(21), ఒక మహిళగా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వ్యాన్ కొనుగోలుకు సంబంధించి త్రినాధ్‌కుర్మి(కును), నీలకంఠ అగ్రియా, పవిత్ర జానిలు త్రినాధ్ నాయక్(34)ల మధ్య మంగళవారం కొట్లాట జరిగింది. త్రినాథ్ నాయక్ తీవ్రంగా గాయపడి మృతిచెందాడు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఐదుగురిని అరెస్టు చేశారు.

గాయపడిన విద్యార్థి మృతి

రాయగడ గ్రామీణం, మునిగుడ, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా మునిగుడ పోలీసుస్టేషన్ పాయి డకులగూడ మాధ్యమిక పాఠశాలకు చెందిన 7వతరగతి విద్యార్థి బీరెన్ టకిరి కాలిన గాయాలతో చికిత్స పొందుతూ 48రోజుల అనంతరం మంగళవారం కటక్‌లో ఎస్‌సీబీ ఆసుపత్రిలో మృతి చెందాడు. ఈ ఏడాది జనవరి 5న పాఠశాల ఆవరణలో జరిగిన అగ్నిప్రమాదంలో టకిరితో పాటు నలుగురు విద్యార్థులు గాయపడిన విషయం తెలిసిందే.

ప్రధానోపాధ్యాయుడి ఆత్మహత్య?


అలేఖ్ చరణ్ (పాతచిత్రం)

నవరంగపూర్, న్యూస్‌టుడే: గత నాలుగు రోజుల క్రితం అదృశ్యమైన ప్రధానోపాధ్యాయుడు పొరుగు రాష్ట్రంలో చెట్టుకు ఉరికి వేలాడుతూ కనిపించాడు. నవరంగపూర్ జిల్లా ఉమర్‌కోట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సదరు సమితి బడబరండి గ్రామానికి చెందిన అలేఖ్‌చరణ్ భక్త(32) జోరిగావ్ ఠాణా రతాఖండిగూడ పంచాయతీ ఆశ్రమ విద్యాలయంలో ప్రధానోపాధ్యాయుడుగా విధులు నిర్వర్తిస్తున్నారు. నాలుగు రోజులు నుంచి ఆయన కనిపించకపోవడంతో సోదరుడి ఫిర్యాదు మేరకు దర్యాప్తు ప్రారంభించగా, బుధవారం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం మైన్‌పూర్ వద్ద కలా గ్రామం సమీపంలో ఉన్న అడవిలో చెట్టుకు ఉరిలా వేలాడుతూ కనిపించారు. పరీక్షల అనంతరం పోలీసులు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

విదేశీ కరెన్సీ స్వాధీనం

స్వాధీనం చేసుకున్న కరెన్సీతో ఆర్పీఎఫ్ సిబ్బంది

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: సోన్‌పూర్ జిల్లా డుంగురిపాలి రైల్వేస్టేషన్‌లో ఓ బ్యాగులో ఉన్న విదేశీ కరెన్సీ నోట్లు, రూ. 2 లక్షలకు పైగా నగదును ఆర్పీఎఫ్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. ఆర్పీఎఫ్ వర్గాల సమాచారం మేరకు స్టేషన్‌లో ఇద్దరు యువకులు ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీకి వెళ్లేందుకు పూరీ-దుర్గ్ రైలు కోసం వేచి చూస్తున్న యువకుడు వదిలేసిన బ్యాగును తెరిచి ఆర్పీఎఫ్ సిబ్బంది చూశారు. అందులో రూ. 2.69 లక్షల నగదుతో పాటు యూఏఈ, మలేషియా, చైనా, థాయ్‌లాండ్ దేశాలకు చెందిన కరెన్సీ నోట్లను గుర్తించారు.

అనుమానాస్పద స్థితిలో చోదకుడి మృత్యువాత

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సునాబెడ ఠాణా పరిధిలో బేజాపుట్‌లో బుధవారం ఉదయం ఓ చోదకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఠాణా అధికారిని సుష్మాకుహర్ అందించిన వివరాల ప్రకారం... పొట్టంగి సమితి జంకర్‌గుడ గ్రామానికి చెందిన మాధవ్ కిలో (35) డ్రైవరుగా పనిచేస్తూ బేజాపుట్‌లోని సత్సంగ్‌లో నివాసం ఉంటున్నాడు. మంగళవారం రాత్రి విధులు ముగించుకొని ఇంటికొచ్చి నిద్రపోయాడు. బుధవారం ఉదయం తీవ్ర గాయాలతో గదిలో పడి ఉన్న ఆయనను స్నేహితుడు చూసి మతల్‌పుట్ ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. పోలీసులు విచారణ ప్రారంభించారు.

విద్యుదాఘాతంతో ఆవుల దుర్మరణం

జయపురం, న్యూస్‌టుడే: విద్యుత్ తీగలు తెగిపోవడంతో విద్యుదాఘాతానికి గురై మూడు గోవులు మృతిచెందిన ఘటన జయపురం సమితి బర్నిపుట్ ప్రాంతంలో జరిగింది. టి.జనార్దన్ రాజు తన ఇంటి ప్రాంగణంలో ఉన్న గోవుల శాలలో ఆవులను కట్టి ఉంచాడు. మంగళవారం విద్యుత్ తీగ తెగి వాటిమీద పడిపోవడంతో షాక్‌తో మృతిచెందాయి.

వ్యాపారుడి ఇంట్లో దోపిడీ

నవరంగపూర్, న్యూస్‌టుడే: కత్తులు చూపించి బెదిరించి వ్యాపారుడి ఇంట్లో దోపిడీ చేశారు. ఈ ఘటన నవరంగపూర్ జిల్లా పపదహండి సమితి మైదల్‌పూర్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కాశీనాథ్ గుప్తా, ఆయన కుమారుడు వికాశ్ ఇంట్లో నిద్రపోతుండగా మంగళవారం రాత్రి దుండగులు ఇంట్లో చొరబడి వారిని చంపేస్తామని బెదిరించారు. వారిని ఒక గదిలో ఉంచి ఇంట్లో రూ.2.5 లక్షల నగదు, 5 తులాల బంగారు ఆభరణాలు దోచుకొని పారిపోయారు. పోలీసులు ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న టిప్పర్

రహదారిపై సుధీర్ మృతదేహం, ప్రమాదానికి గురైన వాహనం

జయపురం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ ఢీకొనడంతో భర్త మృతిచెందగా, భార్య తీవ్రంగా గాయపడిన ఘటన కొరాపుట్ జిల్లా జయపురం ఘాట్ రోడ్డుపై జరిగింది. ఐఐసీ సచ్చీంద్ర ప్రధాన్ తెలిపిన వివరాల ప్రకారం బొలంగీర్ జిల్లాకు చెందిన సుధీర్‌కహర్(25), అతని భార్య మాధురిబాగ్ వృత్తిరీత్యా నవరంగపూర్ జిల్లాలో స్థిరపడ్డారు. బుధవారం సుధీర్ భార్యతో కలిసి ద్విచక్ర వాహనంపై కొరాపుట్ నుంచి నవరంగపూర్‌కు వెళుతుండగా ప్రమాదం జరిగింది. ఘటనా స్థలంలో సుధీర్ మృతిచెందగా, గాయపడిన మాధురిని జిల్లా ప్రధానాసుపత్రికి తరలించారు. పరీక్షల అనంతరం పోలీసులు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఎలుగు దాడిలో వృద్ధుడికి గాయాలు

నవరంగపూర్, న్యూస్‌టుడే: ఎలుగుబంటి దాడిలో నవరంగపూర్ జిల్లా పపదహండి సమితి నువాకోట పంచాయతీ పూజారిగుడ గ్రామానికి చెందిన పదలామ్ పూజారి (62) తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల్లోకి వెళితే... పదలామ్ బుధవారం గ్రామ సమీపంలో ఉన్న అడవికి కట్టెల కోసం వెళ్లి తిరిగి వస్తుండగా ఎలుగుబంటి దాడిచేసింది. దాని నుంచి అతి కష్టమ్మీద తప్పించుకున్న ఆయన గాయాలతో గ్రామానికి చేరుకున్నాడు. గ్రామస్థులు ఆసుపత్రిలో చేర్చగా, ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు నవరంగపూర్‌లో జిల్లా ప్రధానాసుపత్రికి తరలించారు.

నకిలీ మద్యం రాకెట్ గుట్టురట్టు

స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలతో ఆబ్కారీ సిబ్బంది

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: కలహండిలో నకిలీ మద్యం విక్రయిస్తున్న ముఠా సభ్యులను ఆబ్కారీ సిబ్బంది అరెస్టు చేశారు. ఆబ్కారీశాఖ వర్గాలు అందించిన సమాచారం మేరకు జునాగఢ్‌లో నకిలీ మద్యం విక్రయిస్తున్నట్లు తెలిసింది. దీంతో జునాగఢ్, ధర్మగఢ్ ఆబ్కారీ సిబ్బంది సంయుక్త దాడులు నిర్వహించి 33 లీటర్ల నకిలీ విదేశీ మద్యం, 988 మద్యం సీసాల కప్పులు, 924 నకిలీ స్టిక్కర్లు, 73 ఖాళీ విదేశీ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి సంతోష్‌పట్నాయక్ అనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ధర్మగఢ్‌లో జరిపిన దాడిలో 1333 కప్పులు, వెయ్యికి పైగా నకిలీ లేబుళ్ల తదితరాలను స్వాధీనం చేసుకుని రింకు మహారాజ్‌ను అరెస్టు చేశారు.

కూలితే ప్రమాదమే

ఇచ్ఛాపురం బస్టాండ్ కూడలి నుంచి ఆసుపత్రి రోడ్డుకు వెళ్లే మార్గంలో సీసీ రహదారి ప్రమాదకరంగా మారింది. గతేడాది కురిసిన వర్షాలకు వచ్చిన వరదకు రహదారి కిందనున్న మట్టి కొట్టుకుపోయింది. ఈ మార్గంలో భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పరిశీలించి, ప్రతిపాదనలు చేస్తామని పుర కమిషనర్ రమేష్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

బోరు వేశారు.. ట్యాంకు మరిచారు

కొన్నాయిపుట్టుగ గ్రామంలో స్థానికుల దాహార్తి తీర్చేందుకు బోరు, మోటారు ఏర్పాటు చేసి ట్యాంకు నిర్మించడం మరిచారు. దీంతో ప్రజలు తాగునీటికి అవస్థలు పడుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి ఉషాజ్యోతిని వివరణ కోరగా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, ట్యాంకు నిర్మాణంతోపాటు ఇంటింటికీ కుళాయిల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, కంచిలి

భారతీయ విద్యాకేంద్రం స్థాపనకు స్థల వితరణ



ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: భారతీయ సంస్కృతి, సంప్రదాయాలతో మెరుగైన విద్యను అందించే భారతీయ విద్యాకేంద్రాన్ని ఇచ్ఛాపురంలో నెలకొల్పాలని వ్యాపారవేత్త, భాజపా నాయకుడు **వల్లంపాటి కృష్ణప్రసాద్** ఆశించారు. ఈ మేరకు జగతిలోని భారతీయ విద్యాకేంద్ర నిర్వాహకులను సంప్రదించారు. పాత జాతీయ రహదారి పక్కనే ఏఎస్‌పేట వద్ద ఉన్న 4 ఎకరాల సరుగుడు తోటను విద్యాలయం ఏర్పాటుకు వితరణ చేశారు. ఈ విషయాన్ని విశ్వహిందూ పరిషత్తు, ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధి రావి జయకృష్ణ మంగళవారం తెలిపారు. ఈ మేరకు ప్రసాద్ కుటుంబ సభ్యులతో కలిసి దానపత్రాన్ని విద్యాకేంద్ర ప్రతినిధులకు అందించారు. వీహెచ్‌పీ ప్రధాన్ ఆర్‌వీకేఎస్ రామప్రసాద్ పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామి ఉత్సవాలు ప్రారంభం

ఎత్తురాళ్లపాడు(కోటబొమ్మాళి), న్యూస్‌టుడే: పట్టుపురం పంచాయతీ మణినాగేశ్వరపురం (కొండపేట)లో మంగళవారం అభయాంజనేయుని ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు తిరువీధి, వినాయక పూజతో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మహిళలు అమ్మవారికి ముర్రాటలు సమర్పించారు. అన్న సమారాధన జరిగింది.

ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

సారవకోట, న్యూస్‌టుడే: ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని స్పిరిట్యువల్ టాబ్లెట్స్ సీఈవో (విశాఖపట్నం) శ్రీదేవి పేర్కొన్నారు. అలుదు గ్రామంలోని రామాలయం ప్రాంగణంలో మంగళవారం స్థానికుల కోసం ఏర్పాటు చేసిన ధ్యాన శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. విజయానందిని యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

పరిశ్రమలో కార్మికుడి మృతి

నందిగాం, న్యూస్‌టుడే: పరిశ్రమలో కార్మికుడు మృతి చెందిన సంఘటన నందిగాం మండల కేంద్రంలోని బీఅండ్‌బీ (బ్రిటల్ వాల్ కంటైనర్) పరిశ్రమలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. ఒడిశాకు చెందిన ధనుంజయ్(49) మూడేళ్ల క్రితం నందిగాంకు వలస వచ్చి బీఅండ్‌బీ పరిశ్రమలో కార్మికుడిగా చేరాడు. బుధవారం పేపర్ బండిల్ లోడింగ్ చేస్తుండగా కార్మికుడిపై పడింది. గాయాలైన ధనుంజయ్‌ను వెంటనే షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

స్వయం సమృద్ధి.. అతివల ఆర్థికాభివృద్ధి

స్త్రీశక్తి పథకం ద్వారా అందుకున్న రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారు. స్వయం ఉపాధితో ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తున్నారు. కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు. పాతపట్నం నియోజకవర్గంలో ఆదివాసీలపై కథనం.
– న్యూస్‌టుడే, పాతపట్నం

ఇంటి వద్దనే ఉపాధి

శ్రీవాణి స్వయం శక్తి సంఘంలో చేరి, గ్రామైక్య సంఘం ద్వారా రూ.లక్ష రుణం తీసుకుని, టైలరింగ్ యూనిట్ నిర్వహిస్తున్నారు. ఇంటి వద్దనే ఉంటూ పని చేస్తున్నాను.
- బి.మాధురి, తెంబూరు, పాతపట్నం

వ్యాపారాన్ని మరింత విస్తరిస్తా

మణికంఠ స్వయం శక్తి సంఘంలో సభ్యురాలిగా ఉన్నాను. స్త్రీనిధి రుణం రూ.1.5 లక్షలు తీసుకుని గ్రామంలోనే బట్టల దుకాణం ఏర్పాటు చేశాను. వ్యాపారాన్ని మరింత విస్తరిస్తాను.
- గుణలక్ష్మి, పెద్దకోట, ఎల్‌ఎన్‌పేట

ఇబ్బందులు తీరాయి

మంజునాథ స్వయం శక్తి సంఘంలో చేరాను. గ్రామైక్య సంఘం ద్వారా రూ.లక్ష రుణం తీసుకున్నాను. ఇంటి వద్దనే కిరాణా దుకాణం నిర్వహిస్తున్నాను. ఆర్థిక ఇబ్బందులు తీరాయి.
- ఎ.సునీత, తెంబూరు, పాతపట్నం

కుటుంబానికి ఆసరా

శ్రీదుర్గ స్వయం శక్తి సంఘంలో సభ్యురాలిగా ఉన్నాను. స్త్రీనిధి ద్వారా రూ.లక్ష రుణం తీసుకుని పేపర్ ప్లేట్ల తయారీ యూనిట్ ప్రారంభించాను. వాయిదాలు సకాలంలో చెల్లిస్తున్నాను. నెలకు రూ.15 వేల వరకు ఆదాయం వస్తోంది. కుటుంబానికి ఆసరాగా ఉంటున్నాను.
- సీహెచ్.మనోజ, అడవి కొత్తూరు, కొత్తూరు

ప్రోత్సాహం అందిస్తున్నాం: స్వయంశక్తి సంఘాల సభ్యులు ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు ప్రోత్సాహం అందిస్తున్నాం. బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుని చిరు వ్యాపారాలు చేస్తున్నారు. ఆసక్తి ఉన్నవారు స్వయం ఉపాధితో అభివృద్ధి బాటలో పయనిస్తున్నారు.
- ఎస్.రవిరాజ్, ఏపీఎం, పాతపట్నం

ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం

- ట్రక్ లే బైల్లో సదుపాయాల కరవు
- చేసేది లేక రోడ్డుపైనే వాహనాల నిలిపివేత

అక్కడ నిర్లక్ష్యమే విశ్రాంతి తీసుకుంటోంది..!

జాతీయ రహదారిపై సుదీర్ఘ ప్రయాణంలో వాహన చోదకులు విశ్రాంతి తీసుకునేందుకు ఉపయోగించుకునే ట్రక్ లే బైలు నిరుపయోగంగా మారాయి. రూ.కోట్లు వెచ్చించి కట్టిన భవన నిర్మాణాల్లో ఎలాంటి సదుపాయాలు కల్పించలేదు. కొన్నిచోట్ల అసలు అందుబాటులోకి తీసుకురాలేదు. ఫలితంగా ఆయా స్థలాల వద్ద వాహనాలు నిలిపేందుకు చోదకులు ఆసక్తి చూపడం లేదు. నచ్చినచోట నిర్లక్ష్యంగా రోడ్డుపై నిలిపివేయడం, విశ్రాంతి లేకుండా నడపడంతో ప్రమాదాలకు గురవుతున్నారు.

- జిల్లాలో 16వ నంబరు జాతీయ రహదారి 175 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. ప్రతి 30 కి.మీ ఒక ట్రక్ లే బైలు ఉండాలి. ఇందుకనుగుణంగా 13 చోట్ల ఏర్పాటు చేశారు.

లావేరు: బెజ్జిపురం వద్ద తాళాలు వేసి నిరుపయోగంగా ఉన్న విశ్రాంతి భవనం. లారీలు నిలిపేందుకు స్థలమున్నా సేద తీరే అవకాశం లేదు

చెన్నై- కోల్‌కతా రహదారి కావడంతో జిల్లా మీదుగా హైదరాబాద్, విజయవాడ, తిరుపతి, విశాఖ, భువనేశ్వర్, కోల్‌కతా నగరాలకు నిత్యం వేలసంఖ్యలో సరకు, ఇతర వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. ఆయా గమ్యస్థానాలకు చేరేందుకు రోజుల సమయం పడుతుంది. సుదీర్ఘ ప్రయాణంలో చోదకులు తీవ్ర అలసటకు గురవుతుంటారు. ఇలాంటి వారు కాస్త విశ్రాంతి తీసుకునేందుకు ట్రక్ లే బైలు ఏర్పాటు చేశారు. ఎంతో ప్రాధాన్యం కలిగిన విశ్రాంతి స్థలాల్లో సదుపాయాలను గాలికి వదిలేశారు.

కనీస సౌకర్యాలు దూరంగా..

విశ్రాంతి తీసుకునేందుకు భవనంలో మంచాలు, దిండు, విద్యుదీకరణ, భోజనశాల, దాబా, మరుగుదొడ్లు, సీసీ కెమెరాలు, భద్రతపరంగా సెక్యూరిటీ, తాగునీరు, వాహనదారులకు వంటి సదుపాయాలు నిత్యం ఉండాలి. కానీ టెక్కలి, మందస, లావేరు, రణస్థలం, కాశీబుగ్గ ట్రక్ లే బైలులో ఇవేమీ అందుబాటులోకి రాలేదు. గమనార్హం. శ్యామసుందరపురం, నెమలి నారాయణపురంలో మరుగుదొడ్లు లేవు. రణస్థలం, జిల్లేడిమాకివలస, శ్యామసుందరపురంలో విద్యుత్తు వెలుగులు లేవు.

ఎక్కడా భద్రత.?

13 ట్రక్ లే బైలులో ఎక్కడా భద్రతపరమైన చర్యల్లేవు. ఎక్కువగా డీజిల్ చోరీ చేస్తున్నారని వాహన చోదకులు వాపోతున్నారు. కనీసం సెక్యూరిటీ గార్డులు లేరు. ఈ కారణంతోనే చెట్ల కింద, రహదారి పక్కనే నిలిపేస్తున్నారు. దీనివల్ల వెనుక నుంచి వేగంగా వచ్చిన వాహనాలు ఢీకొని ప్రాణ, ఆస్తి నష్టం జరుగుతోంది. జిల్లాలో జాతీయ రహదారిపై జరిగే ప్రమాదాల్లో ఇవే అధికంగా చోటుచేసుకుంటున్నాయి.

ఎక్కడెక్కడ ఉన్నాయంటే..

- జేఆర్‌పురం (రణస్థలం)
- బెజ్జిపురం (లావేరు)
- అల్లినగరం (ఎచ్చెర్ల)
- జడూరు (పోలాకి)
- జిల్లేడిమాకివలస (కోటబొమ్మాళి)
- శ్యామసుందరపురం (టెక్కలి)
- ఆదిఆంధ్ర వీధి (కాశీబుగ్గ)
- నెమలి నారాయణపురం (ఎల్‌హెచ్‌ఎస్, ఆర్‌హెచ్‌ఎస్)
- మందస మదనాపురం (ఎల్‌హెచ్‌ఎస్, ఆర్‌హెచ్‌ఎస్)
- బారువ లక్ష్మీపురం (ఎల్‌హెచ్‌ఎస్, ఆర్‌హెచ్‌ఎస్)

రోజుకు 14 వేల వాహనాల రాకపోకలు..

జిల్లా పరిధిలో జాతీయ రహదారిపై మూడు టోల్‌గేట్లు ఉన్నాయి. వీటి ద్వారా దాదాపు రోజుకు సగటున 14 వేల వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. వీటి ద్వారా రూ.25 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు ఆదాయం వస్తోంది. అయినా వీటి నిర్వహణపై ఎన్‌హెచ్ఏఐ అధికారులు చర్యలు తీసుకోలేదు.

రాగులు.. డబ్బులు మిగులు..!

– న్యూస్‌టుడే, జలుమూరు

రబీ సాగులో 15 ఏళ్లుగా రాగులు పండిస్తూ.. ఆదర్శంగా నిలుస్తున్నారు రామచంద్రాపురం గ్రామానికి చెందిన రైతు చోళ అప్పన్న. ఈ ఏడాది జనవరి మొదటి వారంలో 60 సెంట్ల విస్తీర్ణంలో సాగు ప్రారంభించారు.

- విత్తనాలు, దమ్ముచేయడం, నాట్లు వేయడం, ఎరువులు, చీడ పీడల నివారణకు మందులు, పంట నూర్పిడి చేసే వరకు రూ.7 వేలు పెట్టుబడి అవుతుందన్నారు.
- 10 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుండగా మార్కెట్లో కిలో రాగులు రూ.35 పలుకుతుంది. బహిరంగ మార్కెట్‌లో క్వింటా ధర రూ.3,500 ఉంది. ఈ లెక్కన పంట రూ.35 వేలకు వస్తుంది. పెట్టుబడి మినహా రూ.28 వేలు ఆదాయం వస్తుందని అప్పన్న తెలిపారు.
- జిల్లాలో 7600 ఎకరాల వరకు ఈ-పంట నమోదు చేయడం జరిగిందని వ్యవసాయశాఖ జేడీ త్రినాథస్వామి తెలిపారు. ప్రస్తుతం మద్దతు ధర రూ.3578 ఉందన్నారు.



రామచంద్రాపురంలో పెరిగిన చోడి పంట

సస్య రక్షణ చర్యలు ఇలా

రాగుల పంటకు చీడ పీడలు అంతగా ఆశించవు. ఎకరా విస్తీర్ణానికి మూడు కిలోల విత్తనాలు అవసరం, కిలో విత్తనాలకు 2 గ్రాముల కార్బండైజమ్ పౌడరుతో విత్తన శుద్ధి చేసుకోవాలి. అవసరం మేరకు నీటి తడులు అందించాలి. అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లోజోల్ 120 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. అలాగే కాండం తొలుచు పురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ - 2 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని వ్యవసాయ శాఖ జేడీ త్రినాథస్వామి తెలిపారు.

‘సేంద్రియ ఎరువులు వినియోగిస్తాను. పాడి పశువులు, గొర్రెల మేకల వ్యర్థాలనే పొలంలో ఎక్కువగా వేస్తాను. నీటి వసతి ఉన్నచోట పండించడం సులభం. నాలుగు సార్లు తడి అందించేంత నీరు ఉంటే చాలు పంట చేతికి అందుతుంది.’ అని చోళ అప్పన్న తెలిపారు.

రైతేరాజు

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: ఆరుతడి పంటలకు ఎరువుల వినియోగం, సస్యరక్షణ చర్యల్లో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించొచ్చని ఆమదాలవలస వ్యవసాయ పరిశోధనా స్థానం సేద్య విభాగం శాస్త్రవేత్త డాక్టర్ **బి.జ్యోతిబసు** అన్నారు. రైతులు చరవాణిలో అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

పొద్దు తిరుగుడు పంటలో కలుపు ఎక్కువగా ఉంది

? : ప్రశ్న: మొక్కజొన్న విత్తి 55రోజులు(పూత దశ) అవుతోంది. ఎకరానికి మూడో దఫా ఎరువులు ఎంత మోతాదులో వేసుకోవాలి.
-సింహాచలం, బూర్జ

☛ : సమాధానం: పూతదశ అత్యంత కీలకమైన సమయం. ఎకరానికి 72 కిలోల యూరియా, 29 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసుకోవాలి. అనంతరం తప్పనిసరిగా తేలికపాటి తడిని పొలానికి అందించాలి.

? : నువ్వుల సాగు 25-30 రోజులు దశలో ఉంది. మొక్కల ఎదుగుదల లేదు. **- డి.రమణ, పొందూరు**

☛ : నువ్వుల పంట 30 రోజుల దశలో ఎకరాకు 15- 20 కిలోల యూరియా వేసి స్వల్పంగా తడి అందించాలి. ఆఖరి దుక్కిలో గంధకం వేయకపోతే ఎకరాకు 10 కిలోల బెంటోనైట్ సల్ఫర్ వేయడం మంచిది. మొక్కలు దృఢంగా ఉండాలంటే లీటరు నీటికి 5 గ్రాముల ఫార్ములా-4 (సూక్ష్మపోషకాల మిశ్రమం) అలాగే 10 గ్రాముల యూరియాను కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేస్తే అధిక దిగుబడి సాధించొచ్చు.

? : పొద్దుతిరుగుడు పంటలో గడ్డి జాతి మొక్కలు, కలుపు ఎక్కువగా ఉంది. నివారణ చర్యలు తెలపండి
-కె.అప్పలనాయుడు, ఎచ్చెర్ల

☛ : కలుపు నివారణకు ఎకరాకు 400 మి.లీ క్విజలోఫాప్-పి-ఇథైల్ లేదా 250 మి.లీ ఫైనాక్సాప్రాప్-పి-ఇథైల్ మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి.

మందుల పిచికారీ.. జాగ్రత్త హలధారి..!

రబీ సీజన్ వరి సాగు పిలక దశలో ఉంది. ఈ సమయంలో ఆశించే తెగుళ్ల నుంచి పంటను రక్షించుకునేందుకు నెలలో రెండు, మూడు సార్లు పురుగు మందులు పిచికారీ చేస్తున్నారు. పిచికారీ చేసే వేళ రైతులు, కూలీలు ఎలాంటి రక్షణ లేకుండా పని చేస్తున్నారు. గాలికి ఎదురుగా మందులు పిచికారీ సమయాల్లో వాసన పీల్చడం, శరీరంపై పడటంతో వారి ఆరోగ్యం దెబ్బతింటోంది.

★ పిచికారీ సమయంలో ముఖానికి మాస్క్ వేయాలి. ★ చేతులు పూర్తిగా కప్పేలా వస్త్రాలు ధరించాలి. ★ కళ్లకు రక్షణగా కళ్లద్దాలు వేస్తే మేలు ★ గాలికి ఎదురుగా పిచికారీ చేయకూడదు. ★ గుళికలు చల్లే సమయంలో ఎగిరే సన్నటి దుమ్ము పీల్చితే ఊపిరితిత్తులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ★ పిచికారీ చేసిన తరువాత సంబంధిత రసాయనాల డబ్బాలను పొలంలో, కాలువల్లో పడేయకుండా పశువులకు, పిల్లలకు అందుబాటులో ఉండకుండా గోతుల్లో పూడ్చాలి.

గొనపపేటలో వరి సాగుకు పిచికారీ చేస్తున్న రైతు

‘ప్రస్తుతం మార్కెట్లో లభించే మందులు అత్యంత శక్తివంతమైనవి. జాగ్రత్తలు పాటించకపోతే ఊపిరితిత్తులు, క్యాన్సర్ బారిన పడతారు. ముక్కు, నోరు, శరీరానికి తగిన రక్షణ ఏర్పాట్లు చేసుకుని పిచికారీ చేయాలి’ అని వ్యవసాయశాఖ సహాయ సంచాలకుడు ఎల్వీ మధు సూచించారు.
–న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

తామర పురుగు.. మిరపకు చేటు

సారవకోట, న్యూస్‌టుడే: మిరప మొక్కలకు తామర పురుగు వల్ల తీవ్ర నష్టం వాటిల్లుతుంది. దిగుబడి తగ్గిపోతుంది. దీన్ని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే నివారించొచ్చని ఉద్యానవన శాఖాధికారిణి మంగమ్మ తెలిపారు. ఫిప్రోనిల్ 2 మి.లీ. ఒక లీటరు నీటిలో కలిపి మొక్క తడిసే విధంగా పది రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారీ చేయాలన్నారు.

తెగులు ప్రభావంతో ఎదుగుదల లోపించిన మిరప మొక్క

దత్తాత్రేయ స్వామికి పూజలు

సారవకోట, న్యూస్‌టుడే: సత్రాం గ్రామంలో కొలువైన దత్తాత్రేయ స్వామి ఆలయ వార్షికోత్సవం మంగళవారంతో ముగిసింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో వేలాడదీసిన అరటి గెలలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఉత్తమ సేవలతోనే గుర్తింపు

విధి నిర్వహణలో అందించిన ఉత్తమ సేవలతోనే గుర్తింపు లభిస్తుందని టెక్కలి డివిజనల్ డిప్యూటీ డైరెక్టర్ నరసింహులు అన్నారు. ఉద్యోగోన్నతి పొందిన పలాస పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న రవికృష్ణను మంగళవారం సత్కరించారు. ఇన్‌ఛార్జి సహాయ సంచాలకుడు పి.చంద్రశేఖర్, వైద్యులు పాపారావు, శ్రీకాంత్, ఉమాభారతి, మధుబాబు, చైతన్య, శిరీష, ఊహ, పలాస, నందిగాం సబ్ డివిజనల్ సిబ్బంది పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పలాస

సూక్ష్మ పోషకాల లోపాన్ని గుర్తించాలి

జలుమూరు, న్యూస్‌టుడే: భూమిలో సూక్ష్మ పోషకాల లోపాన్ని గుర్తించి అందుకు అనుగుణంగా యాజమాన్య పద్ధతులు పాటించాలని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఏరియా మేనేజరు పి.తవిటినాయుడు తెలిపారు. బొడ్డపాడులో నక్క అప్పలనాయుడు వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం మట్టి నమూనాలను సేకరించారు.

గూడు చూడండి.. గోడు వినండి..!

జిల్లాలో హుద్‌హుద్ తుపాను ప్రభావానికి నిలువనీడ కోల్పోయిన బాధితుల కోసం అప్పట్లో తెదేపా ప్రభుత్వం కవిటి, సోంపేట మండలాల పరిధిలో దాదాపు 200 గృహాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అనంతరం వచ్చిన వైకాపా ప్రభుత్వం వీటిని పట్టించుకోలేదు. సౌకర్యాలు కల్పించలేదు. లబ్ధిదారులకు అందజేయకపోవడంతో వినియోగంలోకి రాలేదు. ఆయా పరిసరాలు పనికిరాని మొక్కలతో అధ్వానంగా తయారయ్యాయి. ఆ భవనాలు పాములు, అసాంఘిక కార్యక్రమాలకు నిలయాలుగా మారాయి. దీనిపై గృహనిర్మాణ ఏఈ రఘును వివరణ కోరగా ఉన్నతాధికారులకు తెలియజేసి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

స్కాన్ చేయండి.. సమాచారం తెలుసుకోండి

- 16వ నంబరు జాతీయ రహదారిపై క్యూఆర్ కోడ్ బోర్డులు

న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ప్రభుత్వం చేపడుతున్న రహదారి నిర్మాణాల్లో పారదర్శకత పెంచడంతోపాటు వీటిలో ప్రజలను భాగస్వాములను చేసేందుకు జాతీయ రహదారి వెంబడి పట్టణ ప్రాంతాల వద్ద క్యూఆర్ కోడ్ పలకలు ఏర్పాటు చేస్తున్నారు. జాతీయ రహదారి పనులు, ఇతర విషయాలు తెలుసుకునేందుకు ఇది ఉపయోగపడుతాయి. ఆంగ్లం, తెలుగు, హిందీ, ఒడియాతో పాటు 23 ప్రాంతీయ, జాతీయ భాషల్లో సమాచారం అందుబాటులో ఉంటుంది. దీని గురించి తెలుసుకుందాం రండి..

ఇచ్ఛాపురం వద్ద ఏర్పాటు చేసిన బోర్డు

- జాతీయ రహదారి వెంబడి ప్రయాణించే వారికి రోడ్డు పక్కన అక్కడక్కడ క్యూఆర్ కోడ్‌తో ఉన్న నీలం బోర్డులు కనిపిస్తుంటాయి. వాటిని చరవాణితో స్కాన్ చేస్తే ప్రాజెక్టుల వివరాల పూర్తి సమాచారం తెరపై కనిపిస్తుంది.
- రహదారి నిర్మాణం, దానికైన ఖర్చు, గుత్తేదారు వివరాలు, సమీపంలో ఉండే పట్టణం, రోడ్డు నిర్వహణాధికారి పేరు, ఫోన్ నంబరు తెలుస్తాయి. సమీపంలో ఉన్న టోల్‌ప్లాజా, వాటి మేనేజర్ల పేర్లు, వివరాలు, వాటి సమీపంలో ఉండే సదుపాయాలు, వైద్య సేవలు, ఛార్జింగ్ పాయింట్లు, మరుగుదొడ్లు, పోలీసు స్టేషన్, దాని అధికారి పేరు, వాహనాలు నిలిపే స్థలం, వాహన మరమ్మతు కేంద్రాలు, టైర్లలో గాలి తనిఖీ కేంద్రాలు, అత్యవసర విభాగాధికారులు, వారి పేర్లు, ఆసుపత్రులు, వైద్యులు, ఫోన్ నంబర్లు, దేవాలయాలు, హోటళ్లు, విశ్రాంతి కేంద్రాలు.. ఇలాంటి వివరాలు క్యూఆర్ కోడ్‌లో నిక్షిప్తం చేశారు.
- ప్రాజెక్టుల్లో తేడాలున్నా, సేవా లోపాలు కనిపించినా నేరుగా సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసే అవకాశం కల్పించారు.

ఆటో డ్రైవర్ నిజాయతీ

కంచిలి, న్యూస్‌టుడే: ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి, కంచిలి కంచమ్మతల్లి ఆటో యూనియన్ సభ్యుడు దుదిష్టి సాహు ఓ ప్రయాణికురాలు తన ఆటోలో మరిచిపోయిన సంచిని అందజేసి నిజాయతీ చాటుకున్నారు. కంచిలి మండలం మధ్యపుట్టుగకు చెందిన మజ్జి శకుంతల ఉపాధి పనుల నిమిత్తం భువనేశ్వర్‌లో ఉంటున్నారు. ప్రస్తుతం గ్రామంలో జరుగుతున్న ఎల్లమ్మ జాతర, ఇతర శుభకార్యాల కోసం సోంపేట వచ్చారు. రైలు నిలయం వద్ద కంచిలి గుడియా దుదిష్టి సాహు ఆటోలో ఇంటికి చేరుకున్నారు. డ్రైవర్ తిరిగి సోంపేట వెళ్తున్న సమయంలో వాహనంలో సంచిని గమనించారు. అందులో రూ.8 వేల నగదు, రెండు తులాల బంగారం ఉన్నాయి. వెంటనే శకుంతల ఇంటికి చేరుకుని ఆమెకు అందజేశారు.

బంగారం, నగదు అందజేస్తున్న డ్రైవర్ దుదిష్టి సాహు

నిరుపయోగం.. భవనం శిథిలం

పాత శాసనంలో నిర్మించిన మహిళా మండలి భవనం నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరింది. దీంతో గచ్చులు పెచ్చులూడటంతోపాటు లోపల భాగాలు చెదలు పడుతున్నాయి. ఎవరూ పట్టించుకోకపోవడంతో స్థానికులు సొంత అవసరాలకు వినియోగిస్తున్నారు. ఈ విషయమై ఎంపీడీవో కె.రామారావును వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

నడవాలన్నా.. నరకయాతనే

మందస మండలం పాత జాతీయ రహదారి నుంచి సువర్ణపురం వెళ్లే రోడ్డు ఇది. గతేడాది అభివృద్ధి పనులు ప్రారంభించి తారు తొలగించారు. అనంతరం వెట్ మిక్స్ పొర వేసి పనులు నిలిపేశారు. దీంతో రాళ్లు తేలి అధ్వానంగా తయారై కాలినడకకూ కష్టంగా మారింది. బిల్లులు అందక పనులు ఆగాయని, బకాయిలు విడుదల కాగానే తదుపరి పనులు ప్రారంభిస్తామని పంచాయతీరాజ్ శాఖ డీఈ జి.రవిబాబు తెలిపారు. – న్యూస్‌టుడే, మందస

తీరానికి కొట్టుకొచ్చిన తిమింగళం కళేబరం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: జగత్సింగ్‌పూర్ జిల్లా సంధ్‌కుడ సముద్ర తీరానికి మంగళవారం భారీ తిమింగళం కళేబరం కొట్టుకొచ్చింది. కుజంగ్ అటవీ రేంజ్ అధికారి సంజయ్ ప్రధాన్ తెలిపిన వివరాల మేరకు.. సముద్రంలో వేటకు వెళ్లి తిరిగొస్తుండగా కొందరు మత్స్యకారులు దీన్ని గుర్తించారు. స్థానికులు సమాచారంతో అటవీ సిబ్బంది చేరుకొని పరిశీలించగా, కళేబరం కుళ్లిన స్థితిలో ఉంది. పశువైద్య బృందం నమూనాలు సేకరించి పరీక్షల కోసం భువనేశ్వర్‌లోని ఓయూఏటీకి తరలించారు. ఓడలు లేదా చేపల వేటకు వినియోగించే మరబోటు చక్రాలు తగిలి తిమింగళం చనిపోయి ఉంటుందని సందేహిస్తున్నారు.

కళాశాల రజతోత్సవానికి సహకారం

టెక్కలి, న్యూస్‌టుడే: ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల రజతోత్సవ కార్యక్రమానికి 2006-10 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సహకారం అందించారు. రూ.1,80,673 చెక్కును కళాశాల డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ ఏఎస్ శ్రీనివాసరావుకు అందించారు. పూర్వ విద్యార్థులు పంచిరెడ్డి రమణ, సనపల ఉమామహేశ్వరరావు, నారాయణరావు, అధ్యాపకులు ఉన్నారు.

(c) eenadu

గుండ్లపల్లి చెరువు.. గుట్టుగా స్వాహా

మట్టితో నింపి ఆక్రమణ.. ఆపై నిర్మాణాలు

ఈనాడు, నరసరావుపేట, న్యూస్‌టుడే, నకరికల్లు

చెరువులను పరిరక్షించడం మన బాధ్యతని.. ఎక్కడైనా ఆక్రమణకు గురవుతుంటే చర్యలు తీసుకోవాలని ఇటీవల సీఎం చంద్రబాబు కలెక్టర్లను ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో పలుచోట్ల చెరువులు కబ్జాకు గురవుతున్నాయి. అందులో నకరికల్లు మండలం గుండ్లపల్లి చెరువు ఒకటి. ఇది ఎక్కడో మారుమూలన లేదు. ఊరు మధ్యలోనే ఉన్నా కొన్నేళ్లుగా కబ్జారాయుళ్ల కోరల్లో చిక్కుకుని కుంచించుకుపోతోంది. ప్రస్తుతం చెరువు చుట్టూ అక్రమ నిర్మాణాలు భారీగా వెలిశాయి. ఇప్పటికే చాలాభాగం ఆక్రమణలోకి వెళ్లిపోయింది. ఇప్పటికైనా అధికారులు మేల్కోకపోతే క్రమంగా చెరువు కాస్త కుంటగా మారిపోయే పరిస్థితి దాపురిస్తుంది. పేట-మాచర్ల మార్గంలో రహదారి పక్కనే సర్వే నంబరు 467లో 32 ఎకరాల్లో గుండ్లపల్లి చెరువు ఉంది. సంవత్సరం పొడవునా నీరు ఉంటుంది. ఎండాకాలంలో కూడా ఈ చెరువు ఎండిపోదు. దీనిలో నీరు ఉండడం వల్లే వ్యవసాయ పొలాల్లో భూగర్భజలాల కొరత ఉండదు. ఈ గ్రామంలో రైతులంతా బోర్లకిందే వ్యవసాయం చేస్తున్నారు. ఈ చెరువు నీరు భూగర్భజలాల నిల్వకు ఉపయోగపడుతోంది.

చెరువు భూభాగంలో నిర్మాణం

✶ ఒకప్పుడు రోడ్డుపక్కనే చెరువు ఉందని ప్రమాదాలు జరగకుండా ఇనుప కంచె నిర్మించారు. చాలాచోట్ల ఆనవాళ్లు లేకుండా వాటిని తొలగించి లోపల వరకు ప్రస్తుతం అక్రమ నిర్మాణాలు వెలిశాయి. కొన్నేళ్లుగా కొందరు స్థానిక నాయకులు కబ్జా చేసుకుని దుకాణాలు నిర్మిస్తూ అద్దెలకిచ్చి సొమ్ము చేసుకుంటున్నారు. కుప్పలుగా మట్టిని పోస్తూ చదును చేసి ఆపై రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపడుతున్నారు. రోడ్డుకు పక్కన నిర్మాణాలన్నీ చెరువును ఆక్రమించి కట్టినవే. ప్రస్తుతం కూడా కొందరు చెరువును ఆక్రమించి కొత్తగా నిర్మాణాలు చేపడుతున్నారు. అయినా అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదు. 32 ఎకరాల చెరువు విస్తీర్ణంలో పదెకరాలు మాయమైపోయుంటుందని గ్రామస్థులు చెబుతున్నారు. చెరువు ఆక్రమణలపై నకరికల్లు తహసీల్దారు పుల్లారావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరిశీలించి కొలతలు వేసి చెరువు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

డెయిరీల్లో విజిలెన్స్ తనిఖీలు

ఈనాడు, నరసరావుపేట: గుంటూరు విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్సై అమీర్, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి శ్రీకాంత్ కలిసి పలు డెయిరీల్లో బుధవారం తనిఖీలు చేపట్టారు. 'తెల్లనివన్నీ పాలు కావు' శీర్షికతో వచ్చిన 'ఈనాడు' కథనానికి అధికారులు స్పందించారు. శావల్యాపురం, వినుకొండ, రొంపిచర్ల మండలాల్లో నడుస్తున్న డెయిరీల్లో 5 రకాల శాంపిల్స్ సేకరించి పరీక్షలకు హైదరాబాద్ పంపారు.

పాల నమూనా తీసుకుంటున్న అధికారులు

బయో వ్యర్థం.. నిర్వహణ లోపం

నిబంధనలు పాటించని ఆసుపత్రులు

ఈనాడు, నరసరావుపేట, న్యూస్‌టుడే (గాంధీపేట) చిలకలూరిపేట, మాచర్ల పట్టణం, సత్తెనపల్లి

ఆసుపత్రుల్లో రక్తం, గాజు, శస్త్ర చికిత్స అవశేషాలు, వినియోగించిన సూదులు, సిరంజీలు, ల్యాబ్ నమూనాలు, గడువు ముగిసిన మందులు వంటివి ప్రతీచోటా కనిపిస్తుంటాయి. వీటిని బయో వ్యర్థాలుగా పరిగణిస్తుంటారు. వీటి నిర్వహణ కీలకం. వీటి నిర్వహణలో జిల్లాలో పలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, నరసరావుపేట ఏరియా ఆసుపత్రిని పరిశీలించగా లోపాలు కనిపించాయి.

☛ జిల్లా కేంద్రంలోని నరసరావుపేట ఏరియా ఆసుపత్రిలో బయోమెడికల్ వ్యర్థాల నిల్వ కేంద్రం లేదు. ఇక్కడ సంచుల్లో వ్యర్థాలను నిల్వ చేస్తున్నారు. పైగా మురుగు వ్యర్థాల నిర్వహణ కూడా సరిగా లేదు. పైఅంతస్తుల నుంచి పైపులైన్లలో లీకేజీలున్నాయి. కింద కూడా డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉంది. ఓపెన్‌గా మురుగు పారుతోంది. ఆసుపత్రి పరిసరాలు కంపు కొడుతున్నాయి. మురుగుపోయే మార్గం లేక పచ్చగా మారి దుర్వాసన వెదజల్లుతోంది.

☛ చీరాల రోడ్డులోని చిలకలూరిపేట వంద పడకల ఏరియా ఆసుపత్రిలో బయోమెడికల్ వ్యర్థాలకు ప్రత్యేక గదులు లేవు. ఇనుప అరల స్టాండ్ మాత్రం ఏర్పాటు చేశారు. కానీ వీటిలో నిల్వ చేయకుండా.. ఎక్కడపడితే అక్కడ పడేస్తున్నారు. ఆసుపత్రి కొత్త భవనం చుట్టుపక్కల మురుగు పోయే మార్గం లేక పచ్చగా మారింది. మాచర్ల ఆసుపత్రిలో కూడా బయోమెడికల్ స్టోర్ నిర్మించారు. కానీ ఆరుబయటే వ్యర్థాలు పారబోస్తున్నారు. సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రిలో డ్రైనేజీ నిర్మాణ సమస్య ఉంది. వ్యర్థాల గది నిర్మించినా వినియోగించడం లేదు.

మాచర్లలో ఆరుబయటే బయో వ్యర్థాల పారబోత

ఎలా ఉండాలంటే..

ఆసుపత్రుల్లోని బయోమెడికల్ వ్యర్థాల నిల్వకు నాలుగు గదులు ఏర్పాటు చేయాలి. ప్లాస్టిక్ వ్యర్థాలను ఎరుపు గదిలో నిల్వ చేయాలి. శస్త్ర చికిత్స, రక్త పరీక్ష, రసాయన ద్రవ వ్యర్థాలు పసుపు గదిలో, పగిలిన అద్దాలు, స్లైడ్స్, యాంపుల్స్, శరీరంలో అమర్చిన మెటల్ ఇంప్లాంట్స్ వ్యర్థాలను బ్లూ గదిలో, సూదులు, బ్లేడులు, శస్త్రచికిత్సకు వాడే బ్లేడ్లు వంటివి తెలుపు రంగు గదిలో నిల్వ చేయాలి. కానీ ఇలా ఎక్కడా జరగడం లేదు. దీనిపై డీసీహెచ్ఎస్ డాక్టర్ ప్రసూన మాట్లాడుతూ నరసరావుపేటలోని ఏరియా ఆసుపత్రిలో త్వరలో బయోమెడికల్ వ్యర్థాల కేంద్రం నిర్మిస్తామని, మిగతాచోట్ల ఉన్నాయి వాటిని వినియోగించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఇక రెండ్రోజులే గడువు

రైతు విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరి

రొంపిచర్ల, న్యూస్‌టుడే: వ్యవసాయ భూములున్న ప్రతి రైతు విశిష్ట సంఖ్య తప్పనిసరిగా పొందాల్సి ఉంది. జిల్లాలో 2,91,130 మంది రైతులు విశిష్ట సంఖ్య పొందేందుకు చరవాణిలో రిజిస్ట్రేషన్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటి వరకు 2,40,975 మందికి పూర్తి చేశారు. ఇంకా మిగిలిన 50,155 వేల మందికి చేయనున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు చెప్పారు. సాగు భూమి ఉన్న ప్రతి రైతు వివరాలు నమోదు చేసి 11 అంకెల విశిష్ట సంఖ్యను కేటాయిస్తున్నారు. పీఎం కిసాన్‌తో పాటు భవిష్యత్తులో పథకాలన్నీ ఈ సంఖ్య ఆధారంగానే అందనున్నాయి. బ్యాంకు రుణాలు పొందేందుకు విశిష్ట సంఖ్య తప్పనిసరి చేయనున్నారు. పంట ఉత్పత్తుల క్రయ విక్రయాలు, రాయితీలు, బీమా వర్తింపునకు ఈ సంఖ్యే ప్రామాణికంగా తీసుకుంటారు. అన్ని ఆర్‌ఎస్‌కేల్లో వ్యవసాయ సహాయకులు రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. పాసు పుస్తకం లేదా హక్కుపత్రం, ఆధార్ కార్డు నంబరు, ఆధార్‌తో అనుసంధానమైన సెల్‌ఫోన్ తీసుకెళ్తే సరిపోతుంది. నమోదైన వెంటనే సెల్‌ఫోన్‌కు 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తుంది.

ఇలా పొందొచ్చు.. ఏపీఆర్.అగ్రిస్టాక్.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో ఫార్మర్ ఐచ్ఛికం (ఆప్షన్) ఎంపిక చేసుకోవాలి. తొలుత పేరు, ఆధార్ నంబరు, ఆధార్ అనుసంధానిత సెల్‌ఫోన్ నంబరు నమోదు చేయాలి. సెల్‌ఫోన్‌కు వచ్చిన ఓటీపీ నమోదు చేసి రైతు వివరాలు రిజిస్టర్ చేసుకుని పాస్‌వర్డ్ నమోదు చేసుకోవాలి. యూజర్ ఐడీగా సెల్‌ఫోన్ నంబరు రిజిస్టర్ చేసి అంతకు ముందు నమోదు చేసిన పాస్‌వర్డ్ ఎంటర్ చేయాలి. అనంతరం ఓటీపీ వచ్చాక ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలి. తర్వాత రైతులకు వారి భూమికి సంబంధించిన వివరాలు కనిపిస్తాయి. అవి సరిగా ఉన్నాయా లేదా చూసుకుని సెల్‌ఫోన్‌కు వచ్చే ఓటీపీ ద్వారా ధ్రువీకరించాలి. ఆధార్‌లో ఉన్న పేరుతో, అడంగల్‌లో ఉన్న పేరు సరిపోతే సంబంధిత రైతుకు విశిష్ట సంఖ్య వస్తుంది. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ఎల్‌పీఎం నంబర్లను సరిచూసుకోవాల్సి ఉంటుంది.

నమోదును పరిశీలిస్తున్న జగ్గారావు

ప్రమాదం.. ప్రాణాలే పణం

భారీ వాహనాలతోనే అధిక ఘటనలు

ఈనాడు, నరసరావుపేట

రోడ్డు ప్రమాదాలు భారీ వాహనాలతోనే ఎక్కువగా జరుగుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. ప్రమాదాలు జరిగిన వారిలో మొదటిస్థానంలో ద్విచక్ర వాహనదారులే ఉంటున్నారు. ఆటోలో ప్రయాణించే వారు, పాదచారులది తర్వాత స్థానం. భారీ వాహనాలైన లారీలు, ట్రక్కులు, టిప్పర్లు, బస్సులు తదితరాల ద్వారా జరిగే రోడ్డు ప్రమాదాలతో ప్రాణ, ఆస్తి నష్టం తీవ్రంగా ఉంటోంది. ఒకలారీ ఎదురుగా ఉండే కారును లేదా ద్విచక్ర వాహనాన్ని ఢీకొంటే వాహనంలో ఉండే వారందరి ప్రాణాలు దక్కడం కష్టంగా ఉంటోంది. అతివేగంతో రావడం.. భారీ నిర్మాణంతో ఉండటం వల్ల ఎక్కువ నష్టం జరుగుతుందని ఆయా ఘటనలు చెబుతున్నాయి.

✶ లారీలు, టిప్పర్లు నడిపేవారికి రోడ్డు నియమాలపై అవగాహన ఉండటం లేదు. హెవీ డ్రైవింగ్ లైసెన్సును అడ్డదారిలో పొందుతుంటారు. నిబంధనల ప్రకారం ఆర్టీఏ అధికారులు కూడా వీరి డ్రైవింగ్ విధానాన్ని పరిశీలించరు. మధ్యవర్తుల ద్వారా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకుంటున్నారు. కర్నూలులో గడిచిన ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అగ్నిప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. ఆ వాహనాన్ని నడిపిన డ్రైవర్ పల్నాడు జిల్లా కారంపూడి మండలవాసి. అతని డ్రైవింగ్ లైసెన్స్ నకిలీదని తేల్చారు. ✶ లారీలు అతివేగంతో రోడ్లపై రాకపోకలు సాగిస్తుంటాయి. గ్రామాలు, వీధులు, కాలనీల్లో ఇష్టం వచ్చినట్లు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ప్రస్తుతం గ్రానైట్ లారీలు మాచర్ల మండలంలోని పలు గ్రామాల మీదుగా రాత్రిపూట రాకపోకలు సాగిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా వెళ్తున్నాయి. వీటితో ప్రమాదాలకు ఆస్కారం ఉంది. నకరికల్లు మండలం త్రిపురాపురం కొండ మట్టిని మోసుకెళ్లే భారీ టిప్పర్ల వల్ల మూడు ప్రమాదాలు జరిగాయి. ద్విచక్ర వాహనదారులు క్షతగాత్రులయ్యారు.

అందుగుల కొత్తపాలెం వద్ద ప్రమాద స్థలం

2025లో జిల్లాలో ఇలా..

వాహనం	ప్రమాదాలు	మృతులు
టిప్పర్	79	31
ట్రాక్టర్లు	67	23
బస్సులు	43	27
మినీవ్యాన్లు	47	19
ఆటోలు	35	21

తండాల్లో తాగునీటి పైపులైన్లకు అనుమతులివ్వండి

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో జల్ జీవన్ మిషన్ వంటి పథకాల కింద మంజూరైన పైపులైన్లు, రహదారులు నిర్మించేందుకు అనుమతులు ఇవ్వాలని కలెక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు అటవీశాఖ అనుమతులపై స్థానిక క్యాంపు కార్యాలయంలో బుధవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 6 మండలాలకు చెందిన 22 తండాల్లో నీటి పైపులైన్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలన్నారు. నాగార్జునసాగర్ జలాశయం నుంచి దాదాపు 65 కి.మీ. పొడవున పైపులైన్ నిర్మిస్తే 22 తండాలకు తాగునీటి కొరత ఉండదన్నారు. పీఎం జన్‌మన్ వంటి పథకాల ద్వారా గిరిజన ప్రాంతాల్లో మంజూరైన రహదారి నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంయుక్త కలెక్టర్ సంజనాసింహ, జిల్లా అటవీశాఖ అధికారిణి కృష్ణప్రియ, పంచాయతీరాజ్ ఇంజినీర్ కె.ముత్యంరాజు, ఎం.సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికాశుక్లా

సెక్యూరిటీ గార్డ్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు: బాపట్ల ఓడరేవు లైట్‌హౌస్‌లో సెక్యూరిటీ గార్డ్ పోస్టులకు ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ఎక్స్-సర్వీస్‌మెన్ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా సైనిక సంక్షేమాధికారి ఆర్.గుణశీల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 50 సంవత్సరాల్లోపు వయసున్న మాజీ సైనికులు రెండు సెట్ల దరఖాస్తులను ఈనెల 27వ తేదీ లోపు గుంటూరులోని జిల్లా సైనిక సంక్షేమశాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఆంధ్ర తీర ప్రాంతంలోని 10 లైట్ హౌస్ స్టేషన్లలో విధులు నిర్వహించేందుకు ఆయుధ రహిత ఎక్స్-సర్వీస్‌మెన్ సెక్యూరిటీ గార్డ్స్‌గా ఒప్పంద ప్రాతిపదికన నియమించేందుకు చర్యలు చేపట్టారని వివరించారు.

ఆపద తొలగేలా.. చిరుమోము మురిసేలా..

బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకాలు

జిల్లాలో 20 వేల మందికి వేయడం లక్ష్యం

న్యూస్‌టుడే, సత్తెనపల్లి, క్రోసూరు

రాచపుండు మహిళల మరణాలకు కారణమవుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. దేశంలో మహిళలకు వచ్చే క్యాన్సర్లలో రొమ్ము క్యాన్సర్ ప్రథమస్థానంలో ఉండగా గర్భాశయ క్యాన్సర్(సర్వైకల్) రెండోస్థానంలో ఉంది. దీని బాధితులు గణనీయంగా పెరుగుతున్నారు. ఈ పరిస్థితిని నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. అందులో భాగంగా 9 నుంచి 14 ఏళ్ల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ చేపడతామని తాజాగా కేంద్రం ప్రకటించింది. సర్వైకల్ క్యాన్సర్ నివారణకు ఇది దోహదం చేయనుంది. 14 ఏళ్లు పూర్తయి, 15 ఏళ్లు నిండని బాలికల వివరాల్ని వైద్యఆరోగ్యశాఖ క్షేత్రస్థాయి సిబ్బంది సేకరిస్తున్నారు. వారికి సర్వైకల్ క్యాన్సర్ సోకకుండా హ్యూమన్ పాపిల్లోమా వైరస్(హెచ్‌పీవీ) టీకా వేయనున్నారు. బహిరంగ మార్కెట్‌లో ఈ టీకా ఖరీదుకాగా ప్రభుత్వం ఉచితంగా వేయనుంది.

☛ జిల్లాలో 20 వేల మంది బాలికలకు హెచ్‌పీవీ టీకాలు వేయడం లక్ష్యంగా ఉన్నతస్థాయి నుంచి నిర్దేశించారని డీఎంహెచ్‌వో డాక్టర్ రవి చెప్పారు. అర్హుల వివరాల్ని ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు సేకరిస్తున్నారని, టీకాలు రాగానే వ్యాక్సినేషన్ ప్రారంభిస్తామని తెలిపారు.

సర్వేల్లో క్యాన్సర్ బాధితుల నిర్ధారణ.. ఎన్‌సీడీసీడీ 2.0, 3.0 సర్వేల్లో క్యాన్సర్ బాధితులు ఎక్కువగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. క్షేత్రస్థాయిలో క్యాన్సర్ నిర్ధారణ సక్రమంగా జరుగుతుందా లేదా అనేది పరిశీలించి కచ్చితమైన వివరాల సేకరణ క్యాన్సర్ సోకిన వారిని గుర్తించేందుకే ప్రత్యేకంగా ఎన్‌సీడీసీడీ 4.0ను ప్రస్తుతం చేపడుతోంది. ఈ సర్వేలోనూ రాచపుండు బాధితులు ఉంటున్నారు. తీవ్ర అనారోగ్యం బారినపడే వరకు చాలా మంది మహిళలకు తమకు క్యాన్సర్ ఉందనే విషయం తెలియట్లేదు. కుటుంబ సభ్యులు కూడా గుర్తించలేని పరిస్థితి ఉంటుంది. 18 ఏళ్లు పైబడిన వారిలో దీర్ఘకాల వ్యాధుల గుర్తింపునకు ఎన్‌సీడీసీడీ సర్వేను కూటమి ప్రభుత్వం చేపడుతోంది.

❖ జిల్లాలో ఎన్‌సీడీసీడీ 3.0. సర్వేలో పరీక్షలు చేసిన వారు: 15,37,652 మంది
❖ రొమ్ము క్యాన్సర్ బారిన పడినవారు : 377
❖ సర్వైకల్ క్యాన్సర్ సోకిన వారు : 381 మంది

❖ ఎన్‌సీడీసీడీ 4.0 సర్వేలో పరీక్షలు చేయాల్సిన వారు: 17,13,534 మంది
❖ రొమ్ము క్యాన్సర్ బాధితులు: 197
❖ సర్వైకల్ క్యాన్సర్ బాధితులు: 207 మంది

క్లికర్‌తో అభ్యసన స్థాయి మదింపు

జిల్లాలో రెండు పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా అమలు

శావల్యాపురం, గణపవరం, నాదెండ్ల (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : ఉపాధ్యాయులు తరగతి గదిలో తాము బోధించిన పాఠాలు విద్యార్థులకు అర్థమవుతున్నాయా, లేదా అని తెలుసుకోవడానికి మధ్యలో ప్రశ్నలు అడిగేవారు. విద్యార్థుల సమాధానాలు ఆధారంగా మరింత సమర్థంగా బోధించేవారు. ఇకపై విద్యార్థులు పాఠం ఎంతవరకు అర్థం చేసుకున్నారో తెలుసుకోవడానికి ప్రభుత్వం వినూత్న విధానానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా 9వ తరగతి విద్యార్థులకు 'క్లికర్' అనే పరికరాలు అందజేస్తున్నారు. తరగతిలో విద్యార్థులు ఎంత మంది పాఠాలు అర్థం చేసుకుంటున్నారు. ఎవరికి పునశ్చరణ తరగతులు అవసరం. చదువులో ఎంత మంది ఏస్థాయిలో ఉన్నారో ఈ పరికరం ద్వారా తెలుసుకోవచ్చు. విదేశాల్లో హార్వర్డ్, ఎంఐటీ విశ్వవిద్యాలయాలు, సింగపూర్, ఫిన్లాండ్ తదితర దేశాల్లో ఈ క్లికర్ పరికరాలు ఉపయోగిస్తున్నారు. అదే తరహాలో జిల్లాలో ప్రస్తుతం రెండు పాఠశాలల్లో పైలట్ ప్రాజెక్టుగా ఈ పరికరాలతో విద్యార్థుల అభ్యసన స్థాయిని మదింపు చేస్తున్నారు.

నెల రోజులుగా.. జిల్లాలో చిలకలూరిపేట నియోజకవర్గంలోని శారదా జడ్పీ ఉన్నత పాఠశాల, సత్తెనపల్లి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలల్లో 9వ తరగతి విద్యార్థులకు క్లికర్ పరికరాలు అందించారు. నెల రోజులుగా క్లికర్ పరికరాలతో విద్యార్థుల్లో అభ్యసన మదింపు నిర్వహిస్తున్నారు. ❖ పాఠం పూర్తయ్యాక తరగతి గదిలోని ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్, స్మార్ట్ టీవీల్లో పాఠం కాన్సెప్ట్ వీడియోలు ప్రదర్శిస్తారు. అందులోనే ప్రశ్నలు ఉంటాయి. ❖ ఉపాధ్యాయులు ప్రశ్నలు అడుగుతారు. సమాధానాలు కూడా అందులోనే ఉంటాయి.

శారదా జడ్పీ పాఠశాలలో సాధన చేస్తున్న విద్యార్థులు

ఉపయోగించే విధానం... ❖ విద్యార్థులు క్లికర్ ద్వారా సమాధానం గుర్తించాల్సి ఉంటుంది. ❖ ఎంతమంది సరైన సమాధానం చెబుతున్నారు, ఎంత మంది తప్పు ఇచ్చారో వారి పేర్లు తెరపై కనిపిస్తాయి.

ప్రతి వారం విశ్లేషణ.. సోమవారం నుంచి శనివారం వరకు క్లికర్ ద్వారా సేకరించిన సమాచారం ప్రకారం విశ్లేషిస్తారు. విద్యార్థులకు అర్థం కాని అంశాలను మరోసారి బోధించాలి. అభ్యసనపరంగా వెనుకబడిన విద్యార్థులకు తర్ఫీదు ఇస్తున్నారు. ఇంటి వద్ద అదనంగా సాధన చేయాల్సి ఉంటుంది.

ఎంతో ఉపయోగం... క్లికర్ పరికరాలతో విద్యార్థుల్లో పాఠాలపై ఆసక్తి ఏర్పడుతుందని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి పూర్ణచంద్రరావు తెలిపారు. వారు ఏ స్థాయిలో ఉన్నారో తెలుసుకోవడానికి ఉపాధ్యాయులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రస్తుతం జిల్లాలో రెండు జడ్పీ పాఠశాలల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నామని, రెండో విడతలో ఐఎఫ్‌సీ బోర్డులు ఉన్న అన్ని పాఠశాలల్లో అమల్లోకి వస్తుందన్నారు.

అప్రాధాన్య పోస్టులోకి ఆర్డీవో మధులత

ఈనాడు, నరసరావుపేట, సత్తెనపల్లి, గురజాల: హైకోర్టు తీర్పుననుసరించి నరసరావుపేట ఆర్డీవో మధులత రిలీవ్ అయ్యారు. 2018 గ్రూప్-1 బ్యాచ్ మూల్యాంకనంలో చోటుచేసుకున్న అక్రమాల నేపథ్యంలో హైకోర్టు ఇటీవల వారందరినీ అప్రాధాన్య పోస్టుల్లోకి పంపాలని తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎస్ విజయానంద్ బుధవారం బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వుల్లో పోస్టింగ్ వివరాలు వెల్లడించనున్నారు. నరసరావుపేట ఆర్డీవోగా ఉన్న మధులత 2018 గ్రూప్-1 బ్యాచ్ అధికారిణి. ఆమె బుధవారం సాయంత్రం రిలీవ్ అయ్యారు. గురజాల ఆర్డీవోగా పనిచేస్తున్న వి.మురళీకృష్ణకు నరసరరావుపేట ఆర్డీవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. గురజాల డీఎస్పీ జగదీశ్ కూడా ఇదే గ్రూప్-1 అధికారి కావడంతో ఆయనను బదిలీ చేస్తున్నట్లు డీజీపీ కార్యాలయం నుంచి ఆదేశాలొచ్చాయి. వీఆర్‌కు పంపే అవకాశమున్నట్లు సమాచారం. సత్తెనపల్లి ఆర్డీవో జీవీ రమణకాంత్‌రెడ్డిని జీఏడీలో రిపోర్టు చేయాలని ఆదేశాలు వచ్చాయి. ఆయన స్థానంలో పులిచింతల ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.శ్రీరాములను నియమించారు.

ఇద్దరు ఎంపీడీవోలు బదిలీ

గుంటూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ఉమ్మడి గుంటూరు జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు ఎంపీడీవోలను బదిలీ చేస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీపీఎస్సీ గ్రూప్-1లో నియమితులైన డిప్యూటీ కలెక్టర్లు, ఎంపీడీవోలతోపాటు ఇతర కేటగిరీల అధికారులను కోర్టు ఆదేశాలతో ఆయా శాఖల ఉన్నతాధికారులు వెనక్కి పిలిచారు. పల్నాడు జిల్లా వినుకొండ ఎంపీడీవో పల్లెల పుట్టారెడ్డి, బాపట్ల జిల్లా చుండూరు ఎంపీడీవో నెమలికంటి సుదీప బదిలీ అయ్యారు. వారిని ఆయా మండలాల్లో విధుల నుంచి రిలీవ్ చేస్తూ జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు ఉత్తర్వులు జారీ చేశారు. ఫోకల్ పోస్టుల్లో పనిచేస్తున్న ఎంపీడీవోలను నాన్-ఫోకల్ పోస్టుల్లో పోస్టింగ్ ఇవ్వనున్నారు. బదిలీ అయిన ఎంపీడీవోలు రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ కమిషనర్‌కు గురువారం రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత వారికి పోస్టింగ్ ఇవ్వనున్నారు.

వైకాపా మూకల దాష్టీకం

తెదేపా నాయకుడిపై దాడి

గురజాల, గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: వైకాపా నాయకుల దాష్టీకాలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా గురజాల మండలం తెదేపా మాజీ ఉపాధ్యక్షుడు బత్తుల ఏడుకొండలుపై బుధవారం సాయంత్రం విచక్షణా రహితంగా దాడి చేశారు. పోలీసులు, బాధితుల వివరాల ప్రకారం.. తేలుకుట్లకు చెందిన ఏడుకొండలు సొంతపనిపై గురజాల వచ్చారు. తిరిగి ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి బయలుదేరారు. ఆ సమయంలో పులిపాడు వద్ద వైకాపా వర్గీయులు మాటువేసి అతడిని అడ్డుకున్నారు. ఒక్కసారిగా కర్రలు, రాడ్లు, గొడ్డళ్లతో దాడి చేశారు. ఆయన రెండు కాళ్లను గొడ్డళ్లు, రాడ్లతో విరగ్గొట్టారు. అనంతరం ఆ రోడ్డుపై కొందరు వాహనదారులు రావడంతో పరారయ్యారు. ప్రయాణికులు 108కు సమాచారం ఇవ్వడంతో బాధితుడిని గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరులోని ప్రైవేటు వైద్యశాలకు బంధువులు తీసుకెళ్లారు. ఈ విషయం తెలియడంతో పెద్దఎత్తున తెదేపా వర్గీయులు, నాయకులు ఆసుపత్రికి చేరుకున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కాంతారావు తదితరులు ఏడుకొండలను పరామర్శించారు. దాడిని ఖండించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. సీఐ భాస్కర్ బాధితుడి నుంచి ఫిర్యాదు తీసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఏడుకొండలు

ధర లేక.. శనగ రైతు దిగాలు

జిల్లాలో 29,125 ఎకరాల్లో సాగు

న్యూస్‌టుడే, పసుమర్రు, వేలూరు, మురికిపూడి, కావూరు (చిలకలూరిపేట గ్రామీణ)

ఒక వైపు ప్రతికూల వాతావరణ పరిస్థితులు.. మరోవైపు దిగజారిన శనగ ధరలు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో ఈ ఏడాది రబీలో 29,125 ఎకరాలలో శనగ పంట సాగు చేశారు. అందులో ఒక్క చిలకలూరిపేట నియోజకవర్గంలోనే 17,737 ఎకరాల్లో సాగైంది. ప్రస్తుతం దిగుబడులు వస్తున్న నేపథ్యంలో క్వింటాలు ధర రూ.5 వేల నుంచి రూ.5,200 వరకు పలుకుతోంది. ఎకరాకు రైతులకు కౌలుతో పాటు విత్తనాలు, వ్యవసాయం, బలం మందులు, నూర్పిడి.. ఇలా అన్నీ కలుపుకొని ఎకరాకు రూ.45వేల వరకు ఖర్చయింది. దిగుబడులు ఎకరాకు సరాసరి 9 క్వింటాళ్లు వస్తున్నాయి. దీంతో పెట్టుబడి మించి ఒక్క రూపాయి కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.

నిల్వ చేద్దామంటే అద్దె భారం .. 2023లో ఇలాగే ధరలు పడిపోతే రైతులు చేసేది లేక శీతల గిడ్డంగుల్లో నిల్వ చేశారు. అప్పటి నుంచి ధరలు పతనమవుతూనే వచ్చాయి. ప్రస్తుతం ధర పడిపోవడమే కాక, కొనుగోలు చేసేవారు కనిపించడం లేదు. ఒక వైపు పెట్టుబడులకు చేసిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతున్నాయి. శీతల గోదాముల్లో శనగలు నిల్వ చేయడానికి సంవత్సరానికి క్వింటాకు రూ.140 చెల్లించాల్సి వస్తుంది. రెండు మూడు సంవత్సరాలు గిడ్డంగుల్లో శనగలు నిల్వ చేయడంతో రైతులకు అద్దెలు భారంగా మారాయి.

మిట్టపాలెం వద్ద శనగ నూర్పిడి

దిగుమతి సుంకం ఎత్తేయడమూ.. ఈ ఏడాది బర్లీ పొగాకు సాగు లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రైతులు శనగ సాగు చేయాల్సి వచ్చింది. గతంలో కేంద్ర ప్రభుత్వం విధించే 30 శాతం దిగుమతి సుంకం ఎత్తివేయడంతో ఇతర దేశాల నుంచి శనగలు తక్కువ ధరకే వస్తున్నాయని రైతు సంఘాల నాయకులు చెబుతున్నారు. శనగలను దిగుమతి చేసుకోవడమే ధర పతనానికి కారణమంటున్నారు. ఇదిలా ఉంటే అధికారులు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించి క్వింటాలుకు కనీస మద్దతు ధర రూ.5,875గా ప్రకటించారు. అయినా ఇంతవరకు అవి ఆచరణలోకి రాలేదు. దీంతో రైతులు శనగ దిగుబడులను పొలం నుంచి ట్రాక్టర్ల ద్వారా శీతల గిడ్డంగులకు తరలిస్తున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

మొత్తం 80 ఎకరాల్లో శనగ సాగు చేశాను. అందులో 20 ఎకరాలు సొంత పొలం కాగా, మిగిలిన 60 ఎకరాలు ఎకరా రూ.20వేలు చొప్పున కౌలు చెల్లించాలి. దిగుబడి ఎకరాకు 9 క్వింటాళ్లు వచ్చింది. పెట్టుబడి కూడా వస్తుందో.. రాదో అర్థం కాని పరిస్థితి. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి క్వింటాకు ప్రకటించిన మద్దతు ధర చెల్లించి రైతులను ఆదుకోవాలి.

- చిలుకూరి రాజా, మిట్టపాలెం, శనగ రైతు

కోస్టల్ బ్యాంక్
(కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్)
26 YEARS OF TRUSTED SERVICE COMMITTED TO EXCELLENCE
(రిజర్వ్ బ్యాంక్ నియంత్రణలో నడుపబడుతున్న కమర్షియల్ బ్యాంక్)
కార్పొరేట్ ఆఫీస్ - విజయవాడ.
ప్రారంభోత్సవ ఆహ్వానం
కోస్టల్ బ్యాంక్ 53 వ శాఖ లింగాపురం నందు
(డోర్ నెం.1-287, సత్తెనపల్లి - అమరావతి రోడ్)
తేది. 26-02-2026 గురువారం ఉ॥ గం॥10.30 ని॥లకు
ప్రారంభకులు
శ్రీ లావు శ్రీకృష్ణ దేవరాయలు గారు
పార్లమెంట్ సభ్యులు, నరసరావుపేట
శ్రీ భాష్యం ప్రవీణ్ గారు
పెదకూరపాడు శాసనసభ్యులు
శ్రీ భాష్యం రామకృష్ణ గారు
ఛైర్మన్ : భాష్యం గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్
విశిష్ట అతిథి
శ్రీ బి. వేణుగోపాల రెడ్డి గారు
మేనేజింగ్ డైరెక్టర్ & సి.ఇ.ఓ, కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్
ఈ శుభసందర్భమున మీ అందరికి మా హృదయపూర్వక ఆహ్వానము
పి. సుబ్బారావు బ్రాంచ్ మేనేజర్ ✆ 9247558629
జె. హరిప్రసాద్ రీజనల్ మేనేజర్, గుంటూరు రీజియన్
మనకోసం.... మన ప్రాంతీయ అభివృద్ధి కోసం.... మన ప్రాంతీయ బ్యాంక్.
visit us at www.coastal.bank.in

(c) eenadu

వ్యర్థాల శుద్ధితో సంపద సృష్టి

వంద శాతం నిర్వహణకు ప్రణాళిక

ఇటీవల వినుకొండలో స్వచ్ఛరథాన్ని ప్రారంభిస్తున్న సీఎం చంద్రబాబు

స్తూపం సెంటర్ (వినుకొండ), న్యూస్‌టుడే

గ్రామ పంచాయతీల్లో ఇంటింటికీ చెత్త సేకరణతో పాటు వ్యర్థాలను శుద్ధి చేసి సంపద సృష్టించేందుకు జిల్లా యంత్రాంగం ప్రణాళిక సిద్ధం చేసింది. జిల్లాలో 4.46 లక్షల ఇళ్ల నుంచి 15.61 మెట్రిక్ టన్నులు పొడి చెత్త ఉత్పత్తి అవుతుందని అంచనా వేశారు. వచ్చే మార్చి నాటికి నూరుశాతం పొడి చెత్తను సేకరించడంతోపాటు ప్రాసెసింగ్ పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇటీవల వినుకొండలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా పంచాయతీరాజ్‌శాఖ అధికారులు తమ లక్ష్యాన్ని గణాంకాలతో బోర్డుపైన ప్రదర్శించారు.

జూన్ నాటికి..

జిల్లాలో వ్యర్థాల నిర్వహణ కేంద్రాలు (ఎస్‌డబ్ల్యూపీసీ) 425 ఉన్నాయి. ఇప్పటి వరకు గ్రీన్ అంబాసిడర్లు (సిబ్బంది) సేకరించిన 8.44 మెట్రిక్ టన్నుల పొడి చెత్తను వీటిల్లో ప్రాసెసింగ్ చేశారు. దీంతో పాటు 10 స్వచ్ఛరథాల ద్వారా సేకరించిన మరో రెండు టన్నులు మొత్తం కలిపి ఇప్పటి వరకు 10.44 మెట్రిక్ టన్నులు ప్రజల నుంచి సేకరించారు. మిగిలిన భాగం ఎస్‌డబ్ల్యూపీసీలను మెరుగుపరిచి జూన్ నాటికి మరో 1.57 మెట్రిక్ టన్నులు, కొత్తగా మండలానికి ఒకటి వంతున 18 స్వచ్ఛరథాలు కేటాయించినందున వాటితో మరో 3.60 మెట్రిక్ టన్నులు పొడి చెత్తను సేకరించి నూరు శాతం లక్ష్యాన్ని సాధించాలని నిర్ణయించారు. ఇందుకోసం ప్రభుత్వం స్వచ్ఛ సంకల్పం పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తుంది.

స్వచ్ఛరథం సేకరించే వస్తువులు

పాత ఇనుము, కాగితాలు, పుస్తకాలు, అట్ట పెట్టెలు, ప్లాస్టిక్, గాజు సీసాలు, స్టీల్, అల్యూమినియం వస్తువులను కిలోల వంతున ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేస్తారు. ఆ నగదుకు సరిపడా 17 రకాల నిత్యావసర వస్తువులను తిరిగి ఇస్తారు. ఇందులో కొబ్బరినూనె, సబ్బులు, డిటర్జెంట్లు, దుస్తులు, టీ, కాఫీ పొడి, కంఫర్ట్ ప్యాకెట్లు, షాంపూలు, ఉల్లిపాయలు, టూత్ పేస్టు, బ్రష్‌లు, పెన్నులు, పెన్సిళ్లు, గోధుమ పిండి, వేరుసెనగ పప్పు, మినప పప్పు, కందిపప్పు అందుబాటులో ఉంటాయి.

లక్ష్యం పూర్తికి కృషి

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు లక్ష్యాలను పూర్తి చేసేందుకు కార్యాచరణ అమలు చేస్తున్నామని నరసరావుపేట డివిజనల్ పంచాయతీ అధికారి లక్ష్మణరావు తెలిపారు. అందుకు అనుగుణంగా స్వచ్ఛరథాలు, వ్యర్థ నిర్వహణ కేంద్రాలను సిద్ధం చేస్తున్నామన్నారు.

మట్టికి జీవం.. మనిషికి ఆరోగ్యం

ప్రకృతి వ్యవసాయం ఎంతో మేలు

అమరావతి, నారాయణపురం(దావేపల్లి), మాచవరం, వినుకొండ, న్యూస్‌టుడే

రసాయనాల వాడకంతో భూసారం తగ్గిపోతోంది. పోషకాలు అందక పంటల దిగుబడి తగ్గి రైతులు నష్టాలపాలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో పుడమిని కాపాడేందుకు ప్రకృతి వ్యవసాయంపై ప్రభుత్వం దృష్టి పెడుతోంది. మట్టికి జీవం పోస్తూ.. ఆరోగ్యకర పంటలు పండించాలన్న ఉద్దేశంతో పలు పథకాలు చేపట్టింది. ప్రకృతి వ్యవసాయంతో ఖర్చులు తగ్గి, లాభాలు మెరుగుపడతాయి. భూసారం మెరుగుపడుతుంది. ఇప్పటివరకు జిల్లాలో 67 వేల ఎకరాల్లో సాగు చేస్తుండగా వచ్చే ఏడాదికి లక్ష ఎకరాలకు పైగా సాగు పెంచేలా అధికారులు కృషి చేస్తున్నారు.

నవధాన్యాల కిట్లతో రైతులు, అధికారులు

నవధాన్యాలతో భూమికి పోషకాలు..

పంటలకు విచ్చలవిడిగా మోతాదుకు మించి రసాయనాల వాడకంతో నేల నిర్వీర్యమవుతోంది. దీంతో రైతులకు సాగు వ్యయం పెరిగి, దిగుబడులు తగ్గిపోతున్నాయి. జిల్లాలో నల్లరేగడి, ఎర్రనేలలు, చౌడు భూములు ఎక్కువగా ఉన్నాయి. పంట భూములకు పునర్జీవం కల్పించేలా, సహజంగా పెంపొందించేలా ప్రకృతి వ్యవసాయ అధికారులు నవధాన్యాల సాగు చేయిస్తున్నారు. పుడమికి సరైన పోషకాలు అందేలా సాగును ప్రోత్సహిస్తున్నారు. వర్షాలు రాకముందే పొలం నేలల్లో విత్తనాలు వేసేలా చర్యలు తీసుకుంటున్నారు. నవధాన్యాల పంట పచ్చి రొట్టగా మారి భూమి సారవంతమవుతుంది. నత్రజని, పొటాషియం, భాస్వరం భూమికి లభిస్తాయి.

30 రకాల విత్తనాలు సిద్ధం

జిల్లాలోని ఆరు డివిజన్లలో 306 గ్రామాల్లో 396 గ్రామ సమాఖ్యల ద్వారా 1,04,586 ఎకరాల్లో నవధాన్యాల సాగుకు రంగం సిద్ధం చేస్తున్నారు. అందుకు సాగుకు 40 రోజుల ముందుగానే రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. మరోవైపు నవధాన్యాల కిట్లను సిద్ధం చేస్తున్నారు. ఈ కిట్లలో జొన్న, మొక్కజొన్న, కందులు, పెసలు, వేరుసెనగ, పొద్దు తిరుగుడు, ధనియాలు, మెంతులు, ఆవాలు, జీలుగ, జనుము, పిల్లిపెసర, ఉలవలు, అలసంద, మినుములు, రాగులు, వరి, కొర్రలు, సామలు, గడ్డిజాతి, ఆకుకూరలతో కలిపి 30 రకాలు విత్తనాలు ఉంటాయి.

❖ నవ ధాన్యాల సాగు ద్వారా భూసారాన్ని కాపాడటమే కాకుండా ఆరోగ్యకర ఆహారం సమాజానికి అందుతుందన్న విషయం అన్నదాతలు గుర్తించాలి. సేంద్రియ పద్ధతిలో పేడ, గోమూత్రం వంటి వాటితో పంటలను రక్షించడం ద్వారా ఖర్చు తగ్గి, ఆదాయం పెరుగుతుందని ప్రకృతి వ్యవసాయం జిల్లా మేనేజరు అమలకుమారి తెలిపారు.

వాగుతో నష్టపోతున్నాం.. న్యాయం చేయండి

జేసీకి రైతుల వినతి

పెదమద్దూరు రెవెన్యూ సమస్యలను జేసీకి వివరిస్తున్న వీఆర్వో కోటేశ్వరరావు

అమరావతి, న్యూస్‌టుడే: రైతులకు చెందిన పట్టా భూమిలో వాగు వెళుతోందని, ఆ భూములను సీఆర్డీఏ అధికారులు తీసుకోవడం లేదని, ఫలితంగా నష్టపోతున్నామని పెదమద్దూరు రైతులు జేసీ సంజనా సింహ దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం పెదమద్దూరు, యండ్రాయి గ్రామాల్లో రెవెన్యూ మేళాలు నిర్వహించారు. జేసీతోపాటు ఆర్డీవో రమణకాంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెదమద్దూరు సమీపంలోని వాగు వరదల సమయంలో ఉద్ధృతంగా ప్రవహించి, తన దిశను మార్చుకుని పట్టా భూముల మీదుగా వెళుతోందని రైతులు తెలిపారు. భూములు కోతకు గురయ్యాయని, వాటిని భూ సమీకరణకు ఇవ్వడానికి అంగీకారం తెలిపినా సీఆర్డీఏ అధికారులు వద్దంటున్నారని జేసీకి వివరించారు. దీనిపై సీఆర్డీఏ అధికారులతో మాట్లాడతానని జేసీ తెలిపారు. కౌలు, ప్లాట్ల కేటాయింపుపై స్పష్టత ఇవ్వాలని యండ్రాయి రైతులు కోరారు. చిన్నపాటి సమస్యలతో రైతులు తమ భూములను రాజధానికి ఇవ్వలేకపోతున్నారని, వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. యండ్రాయిలో క్వారీ నిర్వహణపై అనేక అపోహలు ఉన్నాయన్నారు. అనంతరం జేసీ మాట్లాడుతూ భూ సమీకరణకు సమస్యలు లేకుండా చూస్తామన్నారు. సీఆర్డీఏ డిప్యూటీ కలెక్టర్ లలిత, తహసీల్దార్ డానియేలు, డీటీ ఫిరోజ్ పాల్గొన్నారు.

ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు

కేకు కోస్తున్న వైద్యులు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: గత రెండేళ్లుగా రోగుల సంరక్షణకే ప్రాధాన్యం ఇస్తూ ఆధునిక, అత్యుత్తమ వైద్య సేవలు అందించి ప్రజల నమ్మకాన్ని చూరగొన్నామని శ్రేష్ఠ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నాగార్జున గొట్టిపాటి అన్నారు. గుజ్జనగుండ్ల జేకేసీ కళాశాల రోడ్డులోని శ్రేష్ఠ హాస్పిటల్స్ రెండో వార్షికోత్సవం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ నాగార్జున మాట్లాడుతూ గుండె, నరాలు, అత్యవసర, ప్రసూతి, పిల్లల వైద్యంలో మెరుగైన సేవలు అందించామన్నారు. త్వరలోనే గుండె జబ్బులకు ఉపయోగపడే 128-స్లైస్ సీటీ స్కానర్, న్యూరో శస్త్రచికిత్సలకు ఆధునిక మైక్రోస్కోపులు, అత్యవసర సమయంలో వెంటనే సహాయం అందేలా ఎమర్జెన్సీ ఎస్‌ఓఎస్ సౌకర్యంతో మొబైల్ యాప్ అందుబాటులోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. 2025లో బెస్ట్ ఎమర్జింగ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ సర్వీస్ ఎక్సలెన్స్, కాలా దర్బార్ అవార్డు-2025 కైవసం చేసుకున్నామన్నారు. వార్షికోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఆరోగ్య అవగాహన పోస్టర్స్ పంపిణీ చేశామన్నారు. ఆసుపత్రి వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ యడ్లపల్లి లక్ష్మణస్వామి మాట్లాడుతూ ఆసుపత్రిలో వివిధ బీమా పథకాల ద్వారా చికిత్స అందిస్తున్నామన్నారు.

వసతిగృహ విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించాలి

వసతిగృహ ఆవరణలో మొక్క నాటుతున్న సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ లావణ్య వేణి, ఇతర అధికారులు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : వసతిగృహాల్లో ఉంటూ పదోతరగతి చదువుకుంటున్న విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బి.లావణ్య వేణి హితవు పలికారు. చిలకలూరిపేట ఎస్సీ బాలుర వసతిగృహాన్ని ఆమె బుధవారం సందర్శించి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు సమయం వృథా చేయకుండా క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. మంచి మార్కులతో ఉత్తీర్ణులైన పది విద్యార్థులను మంచి కళాశాలల్లో చేర్పిస్తానని చెప్పారు. వసతిగృహ అదనపు గదుల ఏర్పాటు, ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. అనంతరం వసతిగృహ ఆవరణలో మొక్కలు నాటారు. నీటి నాణ్యత పరీక్ష కిట్లను వసతిగృహ సంక్షేమాధికారులకు అందజేశారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మీసుధ, జిల్లా ఎస్సీ సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి ఇ.రాజేశ్వరమ్మ, ఏఎస్‌డబ్ల్యూవోలు సంతోష్‌కుమార్, అమ్మాజీ, సుజాతకుమారి, వసతిగృహ సంక్షేమాధికారులు కె.రాజబాబు, తిరుపతయ్య, అంకమ్మరాజు, సుబ్బారావు, గోపాల్‌నాయక్, వెంకటేశ్వర్లు నాయక్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తప్పంతా విద్యార్థినిదే!

కలెక్టర్‌కు డీఈవో నివేదిక

ఈనాడు, నరసరావుపేట: నరసరావుపేటలో ఓ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థినిపై పాఠశాల డైరెక్టర్ దాడికి పాల్పడిన ఘటనకు సంబంధించి డీఈవో రామారావు విచారణ నివేదికను కలెక్టర్ కృతికాశుక్లాకు సమర్పించారు. తప్పంతా విద్యార్థినిదేనని, డైరెక్టర్ కొట్టినట్టు ఆధారాలు లేవని కలెక్టర్‌కు నివేదిక ఇచ్చారు. ప్రకాశ్‌నగర్ రిక్షాసెంటర్‌లో ఓ ప్రైవేటు పాఠశాల డైరెక్టర్ పదో తరగతి విద్యార్థినిపై దాడి చేయడంతో ఆమె తల్లిదండ్రులు, విద్యార్థి సంఘ నాయకులు గత సోమవారం స్కూలు ఎదుట ధర్నా చేసిన సంగతి తెలిసిందే. దీనిపై విచారణకు కలెక్టర్ ఆదేశించగా డీఈవో రామారావు మంగళవారం స్కూలుకు వెళ్లి విచారించారు. విద్యార్థిని తల్లిదండ్రులను ఫోన్‌లో సంప్రదించేందుకు ప్రయత్నిస్తే స్విచాఫ్ వచ్చిందని నివేదికలో పొందుపరిచారు. అంతే కాక విద్యార్థిని పాఠశాలలో బాగా అల్లరి చేస్తుందని, మిగతా విద్యార్థులను చెడగొడుతోందని, క్రమశిక్షణ లేకుండా ఉంటున్నట్లు గుర్తించామని, యాజమాన్యం తప్పేమీ లేదని నివేదిక ఇవ్వడం గమనార్హం.

ఆలిండియా వర్సిటీ తైక్వాండో పోటీలకు ముప్పాళ్ల విద్యార్థి

అనిల్

ఈపూరు, న్యూస్‌టుడే: మండలంలోని ముప్పాళ్ల వ్యాయామ కళాశాల విద్యార్థి ఇ.అనిల్ ఆలిండియా విశ్వవిద్యాలయాల పురుషుల తైక్వాండో పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ చుండు వెంకటరావు తెలిపారు. ఈనెల 24న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అంతర కళాశాలల పురుషుల తైక్వాండో పోటీల్లో ప్రతిభ కనబరిచి ఏఎన్‌యూ జట్టులో స్థానం సంపాదించినట్లు ఆయన తెలిపారు. మార్చిలో జలంధర్‌లో జరిగే ఆలిండియా విశ్వవిద్యాలయాల పోటీల్లో అతను పాల్గొంటాడని ప్రిన్సిపల్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని కళాశాల ఛైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు, డైరెక్టరు దరువూరి శ్రావ్య అభినందించారు.

డ్రైవింగ్ పాఠశాలలో శిక్షణ ప్రారంభం

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం నరసరావుపేట ఆర్టీసీ డిపోలోని హెవీ మోటార్ డ్రైవింగ్ పాఠశాలలో బుధవారం 23వ బ్యాచ్ శిక్షణ తరగతులను జిల్లా ప్రజా రవాణాధికారి అజితకుమారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉత్తమ డ్రైవర్లుగా ఎదగాలనే ఆకాంక్ష కలిగిన వారికి ఈ శిక్షణ ఎంతో ఉపయుక్తం ఉంటుందన్నారు. అనుభవజ్ఞులైన డ్రైవర్లు, మెకానిక్‌ల పర్యవేక్షణలో అన్ని అంశాలపై పట్టు సాధించవచ్చన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ బి.శ్రీనివాసరావు, శిక్షకులు సుభాని, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

వైకాపా నిర్లక్ష్యం 43వేల ప్రాణాలు బలిగొంది

రోడ్ల దుస్థితిపై అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ పాలనలో అయిదేళ్లలో 1,15,000 రోడ్డు ప్రమాదాలు సంభవించి 43వేల మంది ప్రాణాలు కోల్పోయారని.. ఇంత ప్రాణ నష్టం జరిగినా నాటి పాలకులు రహదారుల నిర్మాణానికి కేవలం రూ.10 కోట్లు కేటాయించి చేతులు దులుపుకొన్నారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. అసెంబ్లీలో బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఆర్‌అండ్‌బీ రోడ్ల దుస్థితి - ప్రజల కష్టాలు అనే అంశంపై ఆయన మాట్లాడారు. 2014-19లో తెదేపా ప్రభుత్వం రాష్ట్రంలో 6534 కి.మీ. మేర కొత్త రహదారుల నిర్మాణానికి ఏఐఐబీతో చేసుకున్న ఒప్పందాన్ని కూడా జగన్ రద్దు చేశారని, అనంతపురం - అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే, అమరావతి రింగు రోడ్డు నిర్మాణంతో సహా రాష్ట్రంలో దెబ్బతిన్న 30వేల కి.మీ. రహదారుల దుస్థితికి గత వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కూటమి ప్రభుత్వంలో మహర్దశ

కూటమి ప్రభుత్వం వచ్చాకే రాష్ట్రంలో రోడ్లకు మహర్దశ వచ్చిందని, చంద్రబాబు నాయకత్వంలో రహదారుల అభివృద్ధి బాగుంటుందని ప్రజల్లో సదభిప్రాయం ఉందని ఈ పరిస్థితుల్లో నిధుల కొరత ఉన్నా రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల నిర్మాణం, అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇచ్చామన్నారు. గత పాలకులు గుంతలమయంగా మార్చిన రోడ్లను కూటమి ప్రభుత్వం కేవలం 9 నెలల్లోనే గుంతల రహితంగా తీర్చిదిద్దిందన్నారు. తాజా బడ్జెట్‌లో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం రూ.9,900 కోట్లు కేటాయించిందన్నారు. చంద్రబాబు కృషితో రాష్ట్రంలో రూ.70 వేల కోట్లకు పైగా హైవే పనులు జరుగుతున్నాయన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో 167ఎ జాతీయ రహదారికి సంబంధించి నకరికల్లు అడ్డరోడ్డు నుంచి చిలకలూరిపేట వరకు నాలుగు వరసల రహదారి నిర్మాణానికి టెండర్లు పిలిచినా ఇంతవరకు పనులు ప్రారంభం కాలేదన్నారు. చిలకలూరిపేట - కోటప్పకొండ - నరసరావుపేట మార్గాన్ని విస్తరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

'ఉపాధి'లో రూ.9.75 లక్షల నిధులు దుర్వినియోగం

అక్రమాల వివరాలు అందిస్తున్న తిమ్మాపురం గ్రామస్థులు

నూజండ్ల, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో రూ.9.75 లక్షల నిధులు దుర్వినియోగం అయినట్లు ప్రజా వేదికలో తనిఖీ బృందం లెక్కతేల్చింది. మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం అర్ధరాత్రి వరకు జరిగిన ప్రజా వేదికలో పంచాయతీల వారీగా తనిఖీ బృందం నివేదిక వెల్లడించింది. తిమ్మాపురం గ్రామానికి సంబంధించిన అవినీతి వివరాలను గ్రామస్థులు ఆధారాలతో అధికారులకు అందజేశారు. 27 పంచాయతీల్లో రూ. 2.71 లక్షల నిధులు దుర్వినియోగం అయినట్లు తేల్చి వాటిని క్షేత్ర సహాయకులు, ఉపాధి సిబ్బంది నుంచి రికవరీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రూ.5.30 లక్షల నిధులపై థర్డ్ పార్టీ విచారణకు ఆదేశించారు. రూ.1.73 లక్షలకు సంబంధించిన పనులకు ఆధారాలు చూపకపోతే రికవరీ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ✦ తిమ్మాపురంలో చేపట్టిన పనుల్లో అక్రమాలపై గ్రామస్థులు అధికారులకు వివరాలు అందజేశారు. ప్రజా వేదికకు క్షేత్ర సహాయకుడు రాకపోవడం గమనార్హం. సుమారు 50 జాబ్‌కార్డులు నకిలీవని తేల్చారు. క్షేత్ర సహాయకుడు, అతని భార్య, తల్లి, తండ్రి, కుమార్తెకు జాబ్‌కార్డులు ఉండటం వారి పేర్లతో వేతనాలు తీసుకున్నట్లు గుర్తించారు. దీంతో రూ. 54 వేలు రికవరీతో పాటు రూ. 3.67 లక్షల వినియోగంపై విచారణకు ఆదేశించారు. ✦ అప్పాపురంలో నిమ్మకు బదులు జామాయిల్ తోట ఉన్నట్లు తనిఖీ బృందం గుర్తించింది. బత్తాయి తోట ఉండాల్సిన చోట మొక్కజొన్న పంట ఉంటం గమనార్హం. కంభంపాడులో నేరేడు తోట స్థానంలో జామాయిల్ చెట్లు ఉన్నట్లు తేల్చారు. అమృత సరోవర్ పథకం కింద చెరువు కట్టపై నాటిన మొక్క ఒక్కటీ లేదని తేలింది. పువ్వాడ, ములకలూరు, త్రిపురాపురం, జంగాలపల్లె తదితర గ్రామాల్లో మస్టర్లలో సంతకాలు, వేలి ముద్రలు లేకుండా వేతనాలు తీసుకున్నట్లు రుజువు చేశారు. నిర్లక్ష్యంగా విధులు నిర్వహించిన వారికి రూ. 10 వేలు అపరాధ రుసుం విధించారు. డ్వామా పీడీ సిద్దలింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

27న నిధి ఆప్కే నికత్

గుంటూరు: ఈనెల 27న నిధి ఆప్కే నికత్ నిర్వహిస్తున్నట్లు భవిష్యనిధి ప్రాంతీయ కమిషనర్-2 తానయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు ప్రతి నెలా 10వ తేదీన నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం 27వ తేదీకి మార్చినట్లు వెల్లడించారు. ఉద్యోగులు, యజమానులు, పెన్షనర్లు పీఎమ్‌వీబీఆర్‌వై, ఈఈసి-2025, కైవైసీ, సెల్‌ఫోన్ నంబర్ సీడింగ్, యూఏఎన్ తదితర అంశాలపై తగిన చర్చలు జరుగుతాయన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. గుంటూరు ఆటోనగర్‌లోని ఏపీఐఐసీ భవనం పక్కన ఉన్న ఎవ్ట్రానిక్స్ సిస్టమ్‌లో, సత్తెనపల్లిలో, బాపట్ల జిల్లా కర్లపాలెం పబ్లిక్ స్కూలులో జరుగుతుందని వివరించారు.

ఉప్పలపాడు గురుకుల ప్రవేశ పరీక్ష తేదీల్లో మార్పు

నూజండ్ల: ఉప్పలపాడు అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశ పరీక్ష తేదీలు మార్పు చేసినట్లు ప్రిన్సిపల్ రమణమ్మ తెలిపారు. మార్చి 1న 5వ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు, ఇంటర్ మొదటి సంవత్సరం మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల వరకు జరుగుతుందన్నారు. 6, 7 తరగతుల్లో ఖాళీల భర్తీకి మార్చి 8న ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు, 8, 9, 10 తరగతుల విద్యార్థులకు మధ్యాహ్నం 2 నుంచి 3.30 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. మార్పును తల్లిదండ్రులు, విద్యార్థులు గమనించాలని కోరారు.

నదిలో యువకుడు గల్లంతు

అచ్చంపేట: బంధువుల ఇంటికి శుభకార్యానికి వచ్చి నదిలో దిగి గల్లంతైన యువకుడి ఉదంతమిది. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాలకు చెందిన తమ్మిశెట్టి శ్రీను (25) మంగళవారం అచ్చంపేటలోని బంధువుల ఇంట్లో శుభకార్యానికి స్నేహితులతో ద్విచక్రవాహనంపై వచ్చాడు. తిరిగి వెళుతూ సాయంత్రం నదిలో స్నానానికి దిగి గల్లంతయ్యాడు. బుధవారం బంధువులు పోలీసులు, రెవెన్యూ, అధికారులకు సమాచారం అందించడంతో గాలింపు చేపట్టారు.

పీ4 అమలుపై సమీక్ష

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళిక విభాగం ప్రిన్సిపల్ సెక్రటరీ జిల్లా కలెక్టర్ కృతికాశుక్లాతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జీరో పావర్టీ-పీ4 ఫ్రేమ్‌వర్క్ అమలు, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్‌పై విస్తృత చర్చ జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ గత ఏడాది నుంచి బడ్జెట్ నిలిపివేసిన సూచికలు, జిల్లాకు వర్తించని కొన్ని సూచికలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. కొన్ని సూచికల లక్ష్యాలు ప్రస్తుత పరిస్థితుల్లో ఆశించిన పురోగతి సాధించడం కష్టమని తెలిపారు. అటువంటి లక్ష్యాలను తగిన సవరణలు చేసుకునే విధంగా పునర్ వ్యవస్థీకరించేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. అందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. సమావేశంలో చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్, డీపీఏపీ యూనిట్ సభ్యులు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు

పోలీసులు స్వాధీనం చేసుకున్న ద్విచక్రవాహనాలు, ఆటో

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దని శిక్షణ డీఎస్పీ జయకృష్ణ అన్నారు. జిల్లా పోలీసు అధికారి ఆదేశాల మేరకు మండలంలోని కాకాని గ్రామంలో బుధవారం 80 మంది పోలీసులతో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటిలో తనిఖీలు నిర్వహించి ఎలాంటి పత్రాలు లేని 16 ద్విచక్రవాహనాలు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు. శిక్షణ డీఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రశాంతమైన వాతావరణం కల్పించాలన్నది పోలీసు శాఖ లక్ష్యమన్నారు. వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ శిరస్త్రాణం ధరించాలన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం నేరమని తెలిపారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామీణ సీఐ సుబ్బారావు, ఎస్సై కిషోర్, ఆయా పోలీస్‌స్టేషన్ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పలపాడులో వివాహిత హత్య

ఉప్పలపాడు(రాజుపాలెం), న్యూస్‌టుడే: కలివిడిగా తిరిగిన మహిళ తెల్లవారే సరికి హత్యకు గురవటంతో ఉప్పలపాడు ఉలిక్కిపడింది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వేల్పుల మల్లేశ్వరి(45) భర్త ఈశ్వరయ్య, కుమారుడు గోపి, కోడలు ఆదిలక్ష్మితో కలిసి నివాసముంటోంది. వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తున్న ఆమె ఆరోగ్యం బాగాలేదని, నకరికల్లులోని ఆసుపత్రికి వెళ్తున్నానని చెప్పి మంగళవారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లింది. బుధవారం ఉదయం కాలు, చెవి, కణత వద్ద గాయాలతో తన ఇంటికి సమీపంలో శవమై కనిపించింది. కుటుంబ సభ్యులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. గ్రామీణ సీఐ కిరణ్, ఎస్సై జయకృష్ణ అక్కడకు చేరుకుని పరిశీలించారు. క్లూస్‌టీం ఆధారాలు సేకరించింది. డాగ్‌స్క్వాడ్ మృతదేహం ఉన్న ప్రదేశం నుంచి ఆమె ఇంటి వద్దకు వెళ్లి ఆగిపోయింది. ఇంటి నుంచి వెళ్లిన మల్లేశ్వరి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు తెలియజేయగా, మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో కనిపించిందని స్థానికులు చెబుతున్నారు. కాగా మూడు రోజుల కిందట కుటుంబ సభ్యుల మధ్య జరిగిన తగాదాలో కుమారుడు ఆమె చరవాణిని పగులగొట్టినట్లు సమాచారం. వివాహేతర సంబంధం నేపథ్యంలో హత్య జరిగిందా.. లేక కుటుంబ సభ్యుల మధ్య జరిగిన ఘర్షణ కారణంగా మృతి చెందిందా అన్న కోణంలో గ్రామస్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు హత్య కేసుగా నమోదు చేసి, విచారిస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, రిటైల్ ధర - 157, చికెన్ విత్‌స్కిన్ - 228, చికెన్ స్కిన్‌లెస్ - 259.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -130 రిటైల్ ధర 157 చికెన్ విత్ స్కిన్ - 228 చికెన్ స్కిన్‌లెస్ - 259.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 145, 151, 165 చికెన్ విత్ స్కిన్ - 280 చికెన్ స్కిన్‌లెస్ - 290.

ఆర్టీసీ బస్సు ఢీకొని లైన్‌మ్యాన్ మృతి

రాజారత్నం (పాత చిత్రం)

నకరికల్లు, న్యూస్‌టుడే: నకరికల్లు మండలం దేచవరం అడ్డరోడ్డు వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యుత్తుశాఖ లైన్‌మ్యాన్ జూపల్లి రాజారత్నం (40) మృతి చెందారు. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం నకరికల్లుకు చెందిన రాజారత్నం గుండ్లపల్లిలో లైన్‌మ్యాన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తన పనుల నిమిత్తం నరసరావుపేట వెళ్లారు. తిరిగి స్వగ్రామం వస్తుండగా ఆర్టీసీ బస్సు ఆయన ప్రయాణిస్తున్న బైకును ఢీకొంది. దీంతో రాజారత్నం అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఎస్సై సతీష్ కేసు నమోదు చేశారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

BUSINESS OFFER

Need Channel Partner in your area. no Investment required. ✆ 91777 21609.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

గుంటూరు మార్కెట్ నుండి 7 కిలో మీటర్ల దూరంలో పొత్తూరులో నేషనల్ హైవే దగ్గరలో 360 గజాలు, 7 1/2 సెంట్లు స్థలం అమ్మబడును. ✆ 95504 98827.

గుంటూరు 16వ డివిజన్లో వెంచర్. నారాకోడూరు వెళ్ళే రోడ్డుకి దగ్గర్లో 30||అ. రోడ్లు ఫెన్సింగ్ ఎంట్రన్స్ గేట్లు చ||గ|| రూ.13,500/- మాత్రమే. స్పాట్ రి. ✆ 83175 28192.

TO LET

COMMERCIAL

3000 చ||అ||ల కమర్షియల్ స్పేస్ బ్యాంకులకు/ హాస్పిటల్స్‌కు అద్దెకు ఇవ్వబడును. రిషీ వాల్యూ హోమ్స్, జి.టి. రోడ్, ✆: 9394101244, 9390827957.

JOBS

URGENTLY Required "Computer Operators" (M/F) to work in Advocate Office in Guntur. ✆ 98663 04725, 94942 55324.

Wanted Civil Supervisor 3 to 5Yrs Exp, Chandrakala Infrastructures, Opp: Nagarjuna University. info@chandrakalainfra.com. ✆ 88855 01999.

TATA కంపెనీలో లైఫ్ అండ్ హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ మరియు టీమ్‌లీడర్లు కావలెను. మీ శ్రమకు తగిన ఆదాయం + ఫారిన్ ట్రిప్స్ కలవు. ✆ 9908985109.

గుంటూరు, ఆటోనగర్‌లో H.P. పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మేనేజర్, పంప్ బాయ్స్/ గర్ల్స్ కావలెను. పార్ట్ టైమ్/ ఫుల్ టైమ్. 7799689889, 8074546302.

గుంటూరు - నారాకోడూరు ప్రముఖ కంపెనీ SO, సెక్యూరిటీ గార్డ్స్ 8H 14 వేలు - 10 వేలు 4 శెలవులు. ✆ 85209 77729, 85209 77759.

ప్రముఖ లోన్స్ ఏజెన్సీ నందు లోన్స్ చేయుటకు టెలికాలర్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 97014 79569, 80081 00872.

కొటక్ బ్యాంక్ అనుబంధ సంస్థకు రిటైర్డ్, VRS, స్టేట్ మరియు సెంట్రల్ ఎంప్లాయీస్, టీచర్స్, రియల్ ఎస్టేట్ వారు కావలెను. వ: 35-70, Q:10th, జీ: 12-15 వేలు ✆ 63041 81391

కావలెను. స్థానిక లక్ష్మీపురం 4వ లైన్ మాంటిస్సోరి స్కూల్ నందు పనిచేయుటకు వాచ్ మెన్ ఫ్యామిలీ (వసతి కలదు), ఆయమ్మలు కావలెను. ✆ 8121400100.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్లాస్ ఇన్‌ఛార్జ్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జ్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతం: 14000/- నుండి 21000/- వరకు, వయస్సు: 22 సం||ల నుండి 45 సంవత్సరాల వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి వుండాలి. వివరాలకు: 89784 80429.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. జీతం: 13000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరాల పైన ఉండవలెను. వివరాలకు సంప్రదించగలరు. ఫోన్: 91546 93478.

మంగళగిరి DGP ఆఫీస్ సమీపంలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. గార్డ్ 16,000/- PF&ESI కటింగ్ పోను. 10th, age 45లోపు ✆ 88019 53666

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతం: 10000/- నుండి 13000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజన వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సం||ల పైన ఉండవలెను. వివరాలకు ✆ 9248733329.

DRIVERS

బెంజ్ మరియు ఫార్చ్యూనర్ కార్లు నడుపుటకు అనుభవం గల డ్రైవరు కావలెను. ✆ 93989 91579.

SECURITY GUARDS

గుంటూరు జిల్లా దాచేపల్లి నందు సిమెంట్ ఫ్యాక్టరీకై సెక్యూరిటీ గార్డ్స్,సె|| సూ" వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ కా.జీ: 19-30K. ఉచిత రూం, క్యాంటీన్. 95738 84686, 98492 07174

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. గుంటూరు లక్ష్మీపురం మెయిన్ రోడ్, 50 సం. వయసు, 12hr డ్యూటీ. జీతం 14000/-. ✆ 72880 04466.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

91.9FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

(c) eenadu

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

పరీక్షలపై ఆందోళన వద్దు

రొంపిచర్ల: పరీక్షల గురించి ఆందోళన చెందవద్దని, ఒత్తిడిని అధిగమించడానికి కనీసం ఆరు గంటలు నిద్ర అవసరమని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ పవిత్ర అన్నారు. పది విద్యార్థులు పరీక్షల ఒత్తిడిని అధిగమించడం ఎలా అనే అంశంపై మండలంలో వి.రెడ్డిపాలెంలోని మేంఫ్రీ ఏపీ ఆదర్శ పాఠశాలలో మానసిక వైద్య నిపుణుల బృందంతో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తగినంత నీటిని తీసుకోవాలన్నారు. ఎక్కువ ఆందోళనకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నంబరు 14416కు ఫోన్ చేయాలని నిపుణులు తగిన సలహాలు ఇస్తారన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఓ.రవికుమార్ మాట్లాడుతూ మంచి పోషక విలువలు ఉన్న సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. పండ్లు ఎక్కువగా తినడం, యోగా, ధ్యానం ద్వారా ఒత్తిడిని అధిగమించవచ్చని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? చిలకలూరిపేట పట్టణంలో శారదా పాఠశాలకు వెళ్లే దారిలో సిమెంటు రోడ్డు పగలగొట్టి పైప్‌లైన్లు వేశారు. రోడ్డుకు మరమ్మతులు చేయకుండా వదిలేశారు. దీంతో ఆ మార్గంలో రాకపోకలకు వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. **- హరిబాబు**

✓ రోడ్డుకు మరమ్మతులు చేయించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూస్తాం. **- మహేశ్‌కుమార్, పురపాలక సంఘ ఏఈ** - న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

? మండల కేంద్రం శావల్యాపురంలోని కొత్త ఎస్సీ కాలనీలో సరైన మురుగు నీటి పారుదల వ్యవస్థ లేక ఏళ్ల తరబడి ఇబ్బందులకు గురవుతున్నాం. **- వెంకటేశ్వర్లు శావల్యాపురం**

✓ ఇళ్ల నుంచి వచ్చే మురుగు నీరు కాలనీ నుంచి బయటకు వెళ్లడానికి సరైన మార్గం లేదు. స్థల సమస్య పరిష్కారం కాగానే మురుగు కాలువల నిర్మాణం చేపడతాం. **- ఏకసిరి చెన్నయ్య, సర్పంచి శావల్యాపురం** - న్యూస్‌టుడే, శావల్యాపురం

? నరసరావుపేట పట్టణంలో సాయినగర్ శివారు ప్రాంతంలో వీధి దీపాలు పట్టపగలే వెలుగుతున్నాయి. విద్యుత్తు అధికారులు పట్టించుకోవడం లేదు. **- సత్యనారాయణ, కాలనీ వాసి**

✓ మున్సిపల్ సిబ్బందికి చెప్పి వీధి దీపాల నిర్వహణ సక్రమంగా పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటాం. **- రఫీ, డీ-1 సెక్షన్ ఏఈ** - న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట)

పది విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

రొంపిచర్ల, న్యూస్‌టుడే: మండలంలో కొత్తపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి 'పది' పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు గత 17ఏళ్లుగా పూర్వ విద్యార్థి వినుకుల మల్లికార్జునరావు పరీక్ష సామగ్రి పంపిణీ చేయడం అభినందనీయమని హెచ్‌.ఎం శ్రీలక్ష్మి అన్నారు. ఆయన సమకూర్చిన సామగ్రిని ఆమె బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అబ్దుల్, రామచంద్రారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాయం.. ఉపాధి చూపింది

ఆర్థికంగా కుటుంబాలకు బాసట

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే

వారు పది, డిగ్రీ వరకు చదివారు. అనంతరం వివాహాలై గృహిణులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇరుగు పొరుగు మహిళలు ఏ వస్తువు కొనాలన్నా వారితో కలిసి సరదాగా మార్కెట్‌కు వెళ్లేవారు. ఆ సమయంలో వారికి వచ్చిన ఆలోచన ఉపాధికి దారి చూపింది. జీవితాలను మలుపు తిప్పింది. ఎక్కడికో వెళ్లి ఉద్యోగమో, వ్యాపారమో చేసే ఇబ్బందులు పడే కంటే నివాసం ఉంటున్న ప్రాంతంలోనే ఉపాధి పొందాలనే ఆలోచన చేశారు. అంతే సొంతగా యంత్రాలను పెట్టుకుని రాణించడంతో పాటు పది మందికి ఉపాధి కల్పిస్తున్నారు చిలకలూరిపేటకు చెందిన అవ్వారు ప్రవంతి, కోమటినేని లావణ్య. వారి విజయసూత్రం ఏంటో తెలుసుకుందాం..

నమ్మకమైన సేవలతో..

తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా కొత్తగూడెంకు చెందిన **ప్రవంతి** చిలకలూరిపేటకు చెందిన అవ్వారు నాగరాజుతో వివాహమైంది. నాగరాజు గ్రానైట్స్‌కు సంబంధించిన వ్యాపారం నిర్వహించే వారు. పోటీ ఎక్కువైన నేపథ్యంలో జీవిత కొంత వ్యాపారం తగ్గింది. ఇది గమనించిన భార్య ప్రవంతి తాను బీసీఏ కంప్యూటర్ సైన్స్ చదువుకున్నానని, సొంతంగా ఏదైనా వ్యాపారం చేస్తూ కుటుంబానికి చేదోడువాదోడుగా ఉండాలని భర్తకు వివరించారు. వెంటనే ఆయన ఆమె ఆలోచనను ప్రోత్సహించారు. అంతే వచ్చే క్రమం రెండు మగ్గం, వర్కింగ్ మెషిన్లతో ఉపాధి కల్పిస్తూ ప్రవంతి వ్యాపారాన్ని అంచెలంచెలుగా పెంచుకుంటూ వచ్చారు. కంప్యూటర్ ఎంబ్రాయిడ్, మ్యాగ్గింగ్ సెంటర్, చీరలు గంజి పెట్టే ఇస్త్రీ చేయడం ఇలా అన్ని పనులు ఆధునిక యంత్రాల సాయంతో నాణ్యంగా చేసిపెడుతుండటంతో వినియోగదారుల నుంచి ఆదరణ పెరిగింది. వీరి ఇద్దరు పిల్లల్లో ఒకరు ఇంటర్, మరొకరు 8వ తరగతి చదువుతున్నారు. రూ.50వేల పెట్టుబడితో ప్రారంభించిన ప్రవంతి వ్యాపారం ప్రస్తుతం రూ.25లక్షలకు చేరింది. తనతో పాటు నలుగురికి ఉపాధి కల్పిస్తున్నారు. మహిళగా వ్యాపారంలో బాగా రాణిస్తున్నప్పటికీ భర్త నాగరాజు అందించిన ప్రోత్సాహంతోనే ఇదంతా సాధ్యమైందని ఆమె ఆనందంగా చెబుతున్నారు.

కష్టే ఫలి..

చిలకలూరిపేట మండలం కోమటినేని వారిపాలెం గ్రామానికి చెందిన **లావణ్య** ఎంబీఏ పూర్తి చేశారు. భర్త మురళీ ట్రావెల్స్ వ్యాపారం. మొదట్లో రెండేళ్లు ఈమె ఐసీఐసీఐ బ్యాంకులో ఉద్యోగం చేశారు. సొంతకాళ్లపై నిలబడాలనే ఆలోచనతో భర్త అందించిన రూ.30వేల పెట్టుబడితో చిలకలూరిపేటలో చిన్న ఇల్లు అద్దెకు తీసుకుని 2015లో టైలరింగ్ ప్రారంభించారు. ప్రస్తుతం మగ్గంవర్క్స్‌తో పాటు బోటిక్, డ్రస్ మెటీరియల్, చీరలపై మ్యాచింగ్ గాజులు విక్రయిస్తూ పదేళ్లలో వ్యాపారాన్ని రూ.30 లక్షలకు విస్తరించారు లావణ్య. తనతో పాటు 15 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. కొత్త డిజైన్లతో కోల్‌కతా నుంచి తెప్పించిన కట్టు నైపుణ్యం గలవారితో దగ్గరుండి స్టిచ్చింగ్ చేయడం, నాణ్యతగా అందించడంతో ఇతర ప్రాంతాల నుంచి కూడా వినియోగదారులు ఆమె వద్దకు వస్తున్నారు. కష్టపడి పనిచేసే తత్వం ఉండాలని, నాణ్యమైన పనితనం ఉంటే ఫలితం ఉంటుందని అందుకు తానే నిదర్శనమని ఆమె అంటున్నారు.

అసెంబ్లీ సందర్శించిన లింగారావుపాలెం విద్యార్థులు

అసెంబ్లీ ప్రాంగణంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటితో విద్యార్థులు, ఉపాధ్యాయులు

యడ్లపాడు, న్యూస్‌టుడే: మండలంలో లింగారావుపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో 8, 9 తరగతులకు చెందిన 40 మంది విద్యార్థులు బుధవారం అమరావతిలో రాష్ట్ర శాసనసభను సందర్శించారు. అసెంబ్లీ గ్యాలరీలో కూర్చుని సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించారు. చట్టసభ నియమ నిబంధనలు, బిల్లుల ఆమోదించే విధానం, ఎమ్మెల్యేల ప్రసంగాల తీరు తెలుసుకున్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో కలియతిరిగారు. చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును మర్యాదపూర్వకంగా కలిసి ఆయనతో ఫొటోలు దిగారు. ప్రభుత్వం కల్పించిన అవకాశం సద్వినియోగం చేసుకుని ఉపాధ్యాయులు వల్లభరాజు, సుందర్రాణి, రమాదేవి పర్యవేక్షణలో అసెంబ్లీ సమావేశాలు వీక్షించిన విద్యార్థులు ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పొందినట్లు హెచ్‌ఎం కేవీ రామిరెడ్డి తెలిపారు.

ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: చిలకలూరిపేట నియోజకవర్గ అభివృద్ధి, తన రాజకీయ ప్రస్థానంలోనూ ముస్లిం మైనార్టీలు కీలక పాత్ర పోషిస్తున్నారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శాసనసభలో మైనార్టీ సంక్షేమంపై జరిగిన చర్చలో బుధవారం ఆయన మాట్లాడారు. పీఎం వికాస్ కింద 2018లో రూ.18 కోట్లు అంచనా వ్యయంతో ముస్లిం బాలికల కోసం రెసిడెన్షియల్ పాఠశాల భవనానికి శ్రీకారం చుట్టామని గుర్తు చేశారు. ఆరేళ్లు గడుస్తున్నా నేటికీ ఆ భవన నిర్మాణం పూర్తికాకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద ముస్లిం విద్యార్థినుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న నిధులను తక్షణమే విడుదల చేసి, హాస్టల్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో గుంటూరు నగరం తర్వాత సుమారు 50వేల మంది ముస్లిం జనాభాతో చిలకలూరిపేట అతి పెద్ద కేంద్రంగా ఉందని వివరించారు. మైనార్టీలకు రావాల్సిన సంక్షేమ పథకాలు, పెండింగ్‌లో ఉన్న నిధులను త్వరితగతిన మంజూరు చేయాలన్నారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధి కేవలం కేటాయింపులకే పరిమితం కాకూడదన్నారు. చిలకలూరిపేటలో నిలిచిపోయిన రెసిడెన్షియల్ హాస్టల్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడంతో పాటు వినుకొండలో కూడా రెసిడెన్షియల్ హైస్కూలు, కళాశాల ఇవ్వాలని కోరారు.

ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంచుకోండి

నరసరావుపేట విద్యార్థులతో మంత్రి సవిత, ఎమ్మెల్యే చదలవాడ

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: రాష్ట్ర శాసనసభలో బుధవారం నరసరావుపేటకు చెందిన విద్యార్థులు సందడి చేశారు. పట్టణానికి చెందిన ఓ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించారు. సభ నిర్వహణ తీరు, ప్రజా ప్రతినిధుల చర్చలు, నిర్ణయాల ప్రక్రియను ఎంతో ఆసక్తిగా గమనించినట్లు విద్యార్థులు పేర్కొన్నారు. విద్యార్థులతో మంత్రి సవిత, ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందించుకోవాలని, భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే నాయకులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

రాజీవ్ గృహకల్ప ఇళ్లకు మరమ్మతులు చేపట్టాలి

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: నరసరావుపేట పట్టణంలో రాజీవ్ గృహకల్ప కింద నిర్మించిన భవన సముదాయాలు శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటికి తక్షణమే మరమ్మతులు చేపట్టి అక్కడ నివసిస్తున్న పేదలకు అండగా నిలవాలని ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు కోరారు. శాసనసభలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన బుధవారం మాట్లాడుతూ ఈ గృహ సముదాయంలో దాదాపు 600 కుటుంబాలు నివసిస్తున్నాయని, వారంతా పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారన్నారు. 2004లో నిర్మించిన ఈ ఇళ్లు ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో నివాసితులు ఎప్పుడు ఏం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నీటి సరఫరా, విద్యుత్తు వంటి కనీస వసతులు కల్పించామన్నారు. దీనిపై గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సమాధానం ఇస్తూ బ్యాంకు ఫైనాన్స్, లబ్ధిదారుల వాటాతో నిర్మించిన ఇళ్లకు మరమ్మతులు చేసే అంశంపై ప్రస్తుతం ప్రభుత్వ పరంగా నిర్దిష్టమైన విధానం లేదని, పేదల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యను ప్రత్యేకంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

విలీన గ్రామాలకు న్యాయం చేయాలి

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: చిలకలూరిపేట మున్సిపాలిటీలో విలీన గ్రామాలపై శాసనమండలిలో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ బుధవారం మాట్లాడారు. చిలకలూరిపేట మండలంలోని పసుమర్రు, గణపవరం, మానుకొండవారిపాలెం గ్రామాలను గతంలో మున్సిపాలిటీలో విలీనం చేశారన్నారు. ఆ తర్వాత నిర్వహించిన ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్లు ఎన్నికయ్యారు. విలీన ప్రక్రియను సవాలు చేస్తూ కొందరు కోర్టును ఆశ్రయించారన్నారు. ఈ అంశం కోర్టులో ఉండటంతో ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనుల విషయాన్ని మున్సిపాలిటీ, పంచాయతీలు పట్టించుకోవడం లేదన్నారు. దీంతో అయిదేళ్లుగా ఆయా గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి జరగక చాలా నష్టం జరిగిందన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని విలీన ప్రక్రియ అంశాన్ని కోర్టులో త్వరగా పరిష్కారం అయ్యేలా చేసి ఆయా గ్రామాలకు న్యాయం చేయాలని కోరారు.

గోగులపాడు తిరునాళ్ల నేడు

రొంపిచర్ల, న్యూస్‌టుడే: మండలంలోని గోగులపాడులో వేంచేసి ఉన్న శ్రీ సువర్చల సమేత అభయ ఆంజనేయస్వామి ఆలయ 32వ వార్షిక తిరునాళ్ల మహోత్సవాన్ని గురువారం నిర్వహించనున్నట్లు పూజారి నారాయణం కృష్ణమాచార్యులు తెలిపారు. స్వామికి తెల్లవారుజాము నుంచే పంచామృత అభిషేకం, విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, ఆకు పూజ, విశేష తమలార్చన తదితర పూజలు ఉంటాయని ఆలయ పూజారి తెలిపారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

ఆయుర్వేద, హోమియో వైద్య శిబిరం

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: ఆయుష్ శాఖ ప్రాంతీయ సంచాలకుడు డాక్టర్ రాజశేఖరరాజు ఆదేశాల మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోని పెన్షనర్ల బంగ్లాలో గురువారం ఉచిత ఆయుర్వేద, హోమియో వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు యల్లమంద ఆయుష్ వైద్యశాల డాక్టర్ రామకృష్ణయ్య తెలిపారు. దీర్ఘకాలిక, తరచూ వ్యాధులకు గురయ్యే వారిని పరీక్షించి ఉచితంగా మందులు అందిస్తామన్నారు. శిబిరంలో డాక్టర్లు పి.సరళ, పి.పద్మావతి పాల్గొని వైద్య పరీక్షలు చేస్తారన్నారు.

దళితవాడల్లో కల్యాణ మండపాలు నిర్మిస్తే ఉపయోగం

వినుకొండ రూరల్: ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించిన టిడ్కో ఇళ్ల వద్ద, దళితవాడల్లో దేవాలయాలు నిర్మించాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు హర్షం వెలిబుచ్చారు. శాసనసభలో శూన్య గంటలో బుధవారం ఆయన మాట్లాడుతూ దళితవాడల్లో ఆలయాలతో పాటు మినీ కల్యాణ మండపాలు నిర్మిస్తే ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. శుభకార్యాలు జరుపుకొనే సమయాల్లో వర్షాలు కురిస్తే ఆయా ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మినీ కల్యాణ మండపాలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ మంత్రిని కోరారు.

నీటి తొట్టెలు నిరుపయోగం

మూగజీవాల దాహార్తి తీర్చేందుకు ఉపాధి హామీ పథకం కింద వినుకొండ మండలంలో పలు గ్రామాల్లో 18 నీటి తొట్టెలు నిర్మించారు. అవన్నీ నీరు లేక పశువులకు ఉపయోగపడక నేడు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. ఒక్కో నీటి తొట్టె నిర్మాణానికి రూ.24 వేలు నుండి రూ.30 వేలు వరకు ఖర్చు చేశారు. మండలం వ్యాప్తంగా ఎక్కడా వీటిని ఉపయోగిస్తున్న దాఖలాలు లేవు. నరగాయపాలెం పంచాయతీ పరిధి రామకృష్ణాపురంలో నిర్మించిన నీటితొట్టె చెత్తతో నిండిపోయి ఉంది. ఈ విషయమై ఏపీడీ బూసిరెడ్డిని సంప్రదించగా నీటి తొట్టెలు నిర్మించిన తరువాత పంచాయతీకి అప్పగిస్తామని వారి పరిధిలో వినియోగించుకోవాల్సి ఉంటుందన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి వేసవిలో అయినా వాటిని ఉపయోగించేలా చూస్తామని తెలిపారు.

- న్యూస్‌టుడే, వినుకొండ రూరల్

క్షేత్రస్థాయి పరిశీలన అవసరం

శావల్యాపురం, న్యూస్‌టుడే : తరగతి గదిలో ఉపాధ్యాయుడు చెప్పిన పాఠ్యాంశం కంటే క్షేత్రస్థాయిలో చూసిన విషయం విద్యార్థులకు దీర్ఘకాలం గుర్తుంటుందని వినుకొండ పాల శీతలీకరణ కేంద్రం మేనేజరు ఎం.జానకిరామయ్య అన్నారు. శావల్యాపురం జడ్పీ పాఠశాలకు చెందిన 6 నుంచి 9 తరగతి విద్యార్థులకు వృత్తి విద్యా శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయిలో పాల సేకరణ, ఇందుకు ఉపయోగించే యంత్ర పరికరాలు పనిచేసే విధానం, వెన్నశాతం తీసే విధానం, పాల తూకం, తదితర వాటి గురించి వివరించారు. ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాసరావు, బి.వి.నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

బేస్‌బాల్ కిట్ అందజేత

యడ్లపాడు: మండలంలోని తిమ్మాపురం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సువర్ణకుమారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం బేస్‌బాల్ కిట్ అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు సువర్ణకుమారి, ఉపాధ్యక్షుడు వై.ప్రసాదరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాలు.. దోమలకు ఆవాసాలు

జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణం సాయినగర్ నాలుగో లైనులో ఖాళీస్థలాలు అధ్వానంగా మారాయి. ఇక్కడ కొంత మేర కాలువలు లేకపోవడంతో మురుగంతా సమీప ఖాళీస్థలాల్లోకి చేరుతోంది. కొందరు అక్కడ వ్యర్థాలు పారబోయడంతో డంపింగ్‌యార్డులను తలపిస్తున్నాయి. దీంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. కాలువల్లో సరిగా పూడిక తీయడంలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుర్గంధం వెదజల్లడంతో పాటు దోమల దెబ్బకు విషజ్వరాలు ప్రబలుతున్నాయని వాపోతున్నారు. దీనిపై పారిశుద్ధ్య అధికారి రామకోటయ్యను అడగ్గా సిబ్బందిని పంపి పూడిక తీయిస్తామన్నారు. ఖాళీ స్థలాలు బాగు చేయిస్తామన్నారు.

- న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట)

అర్థరహిత విమర్శలు తగదు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: వినుకొండ వైకాపా నాయకులు చేస్తున్న నిరాధారమైన ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలు, కవ్వింపు చర్యలు చూస్తుంటే ఆవేదన కలుగుతోందని తెలుగు యువత నాయకులు ఓ ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వినుకొండ పర్యటనకు వచ్చిన దగ్గర నుండి రోజూ ఏదోరకంగా విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. స్థాయి మరిచి కొందరు నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులును విమర్శిస్తున్నారని దుయ్యబట్టారు. సీఎం మాట్లాడిన కొన్ని మాటలను ఎడిట్ చేసి వక్రీకరిస్తూ పోస్టులు పెట్టడాన్ని తప్పుబట్టారు. పట్టణ తాగునీటి పథకానికి నాడు జీవీ రూ.159 కోట్లు నిధులు తెచ్చారని ఐదేళ్లు ఆ పథకాన్ని ప్రారంభించకుండా అటకెక్కించింది మీరు కాదా? అని ప్రశ్నించారు. పెరిగిన అంచనాల ప్రకారం ఇప్పుడు రూ.210 కోట్లు నిధులకు అనుమతి తెచ్చి టెండర్ ప్రక్రియ పూర్తి చేశారన్నారు. ఇప్పటికైనా అర్థరహిత విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు నర్రా కిషోర్, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ జానీ, తెలుగు యువత నాయకులు తూమాటి కాశీ, బొల్లా సుబ్బారావు, ప్రశాంత్, సురేష్‌బాబు తదితరులు ఉన్నారు.

అడుగు తడబడితే అంతే!

జిల్లా కేంద్రం నరసరావుపేటలో ప్రకాష్‌నగర్ ఉప తపాలా కార్యాలయం సమీపంలో భూగర్భ డ్రెయినేజీ మ్యాన్‌హోల్ అంచులు దెబ్బతిన్నాయి. దీంతో దానిపై మూత అడ్డదిడ్డంగా నిలబడింది. మూలమలుపు కావడంతో పాదచారులు, ద్విచక్రవాహన చోదకులు దీని మీదుగా వెళితే కింద పడి గాయాలు కాక తప్పదు. నిత్యం వందలాది వాహనాలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రిళ్లు చీకట్లో దీన్ని గుర్తించలేకపోతే మరిన్ని ప్రమాదాలు తథ్యమని ఆప్రాంత వాసులు భయాందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ ఏఈ జ్యోతి దృష్టికి తీసుకెళ్లగా మ్యాన్‌హోల్ చుట్టూ బాగు చేయించి మూత సక్రమంగా ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

- న్యూస్‌టుడే, నరసరావుపేట సెంట్రల్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పంతం నానాజీ తదితరులు

సభ్యత్వ నమోదులో పల్నాడును ముందంజలో నిలపాలి

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: సభ్యత్వ నమోదులో పల్నాడు జిల్లాను ముందంజలో నిలపాలని కాకినాడ గ్రామీణ ఎమ్మెల్యే, జనసేన పార్టీ సభ్యత్వ నమోదు నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు పంతం నానాజీ అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో జనసేనకు 12 లక్షల సభ్యత్వాలు ఉన్నాయని వాటిని రెట్టింపు చేసే లక్ష్యంతో నమోదు ప్రక్రియ చేపట్టాలన్నారు. గతంలో జనసేన పార్టీ సభ్యత్వం తీసుకునే వారిని బెదిరించేవారని, ఇప్పుడు రాష్ట్రంలో ఆ పరిస్థితి లేనందున లక్ష్యం మేరకు సభ్యత్వాలు నమోదు చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో మరోసారి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి గాడిన పడుతుందన్నారు. పార్టీని ప్రజల్లోకి తీసుకెళితేనే మనం అనుకున్నది సాధించవచ్చన్నారు. ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు సాంబశివరావు, ఏడుకొండలు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

కట్నం వేధింపుల కేసులో ఒకరి అరెస్టు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: నాదెండ్ల మండలం ఇర్లపాడుకు చెందిన వివాహితపై కట్నం వేధింపులకు పాల్పడిన కేసులో బుధవారం ఒకరిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. భర్త, అతని కుటుంబ సభ్యులు అయిదుగురు తనను వేధిస్తున్నారని ఇటీవల బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేసులో నాలుగో ముద్దాయి అయిన కృష్ణాజిల్లాలో ఏపీఎస్ ఆర్టీసీలో పనిచేస్తున్న మేకల నరేంద్రను అరెస్టు చేసి బుధవారం న్యాయస్థానంలో హాజరుపరిచారు. న్యాయమూర్తి అతనికి 14 రోజుల రిమాండ్ విధించారు.

పెరుమాళ్లపల్లిలో రేణుకా మాత విగ్రహ ప్రతిష్ఠ

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: మండలంలో పెరుమాళ్లపల్లి గ్రామ దేవత రేణుకా మాత విగ్రహ ప్రతిష్ఠ బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామస్థులు రూ.60 లక్షలతో నూతనంగా నిర్మించిన ఆలయంలో మూడ్రోజులుగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి ఆలయ ఉప ప్రధాన అర్చకుడు కొండకావూరి నాగభోగేశ్వరశర్మ ఆధ్వర్యంలో చందలూరి రాజేశ్వరశాస్త్రి, సాయి రాజీవ్‌శర్మ పర్యవేక్షణలో బుధవారం తెల్లవారుజామునే ప్రత్యేక అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. ఉదయం 10.14 నిమిషాలకు రేణుకా మాత, పోతురాజు, వినాయక స్వామి విగ్రహాలను ప్రతిష్ఠించారు. తెదేపా నాయకులు బోడేపూడి గోవిందరాజులు, వీరగంధం ఆనంద్, మేడా అశోక్ తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. చుట్టు పక్కల గ్రామాల ప్రజల రాకతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.

పెదకంచర్లలో పోలేరమ్మ..

మండలంలోని పెదకంచర్లలో గ్రామస్థులంతా కలిసి రూ.60 లక్షలతో నూతనంగా నిర్మించిన ఆలయంలో పోలేరమ్మ అమ్మవారు, పోతురాజు విగ్రహాల ప్రతిష్ఠ బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున విగ్రహాలకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి ప్రతిష్ఠించారు. జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు దంపతులు, న్యాయవాది ముత్తినేని కోటేశ్వరరావు, గిరిబాబు, మాదాల కృష్ణ, రామినేని కోటేశ్వరరావు తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చారు.

వినుకొండకు రెండు నీటి ట్యాంకులు మంజూరు

స్థల పరిశీలన చేస్తున్న కమిషనర్, ఇంజినీరింగ్ అధికారులు, నాయకులు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: వినుకొండ పట్టణానికి కొత్తగా రెండు నీటి ట్యాంకులు మంజూరయ్యాయని పురపాలక కమిషనర్ శివరాంప్రసాద్ అన్నారు. తిమ్మాయిపాలెం రోడ్డులోని మసీదు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. మసీదు వద్ద 9 లక్షల లీటర్లు, వ్యవసాయ మార్కెటింగ్ గోదాముల వద్ద 8 లక్షల లీటర్ల నీటి నిల్వ సామర్థ్యంతో అమృత్ పథకం 2.0 ద్వారా రెండుచోట్ల నిర్మాణాలకు నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఉన్న నీటి ట్యాంకుల ద్వారా 34లక్షల లీటర్ల నీటి సరఫరా జరుగుతుందని, కొత్త ట్యాంకులు అందుబాటులోకి వస్తే రోజూ 51 లక్షల లీటర్ల నీటి సరఫరా జరుగుతుందన్నారు. దీంతో ప్రతి ఒక్కరికీ రోజుకు 100 లీటర్ల నీరు ఇవ్వొచ్చన్నారు. ట్యాంకు నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించామన్నారు. మట్టి పరీక్షలు పూర్తి కాగానే పనులు ప్రారంభిస్తామని వివరించారు. మసీదు స్థలం చుట్టూ నిర్మిస్తున్న ప్రహరీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఈ రమేష్, ఏఈ ఆదినారాయణ, తెదేపా రాష్ట్ర కార్యదర్శి షమీంఖాన్, నేతలు అక్బర్‌బాషా, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితో బాల్య వివాహాలకు అడ్డుకట్ట

నరసరావుపేట లీగల్, న్యూస్‌టుడే: బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్యానల్ న్యాయవాది శరత్ అన్నారు. మండలంలో యల్లమంద గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌లో బుధవారం మండల న్యాయసేవా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు బాల్య వివాహాల నిర్మూలన-చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. చిన్న వయస్సులో వివాహం చేయడం వల్ల ఆరోగ్యం దెబ్బతినటమే కాకుండా భవిష్యత్తు అంధకారం అవుతుందన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే 1098కి సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో హెచ్.ఎం సావిత్రి, మహిళా పోలీస్ విజయకుమారి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం చిన్నతురకపాలెంలో అసంఘటిత రంగ కార్మికులకు హక్కులపై అవగాహన కల్పించారు.

రక్త నిల్వపై నిర్లక్ష్యమేల?



చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రిలో పాత భవనంలో ఓ గదిలో రక్త నిల్వ కేంద్రం నిర్వహిస్తున్నారు. రక్తం నిల్వ చేసే గది నిత్యం పరిశుభ్రంగా ఉండాలి. ఎన్నో జాగ్రత్తలు అవసరం. కానీ ఈ గది ఉన్న భవనం పైకప్పుపై నీరు నిలబడుతుండటంతో గదిలో గోడలు ఎప్పుడూ చెమ్మగా ఉంటున్నాయి. దీంతో రంగు పోయి పెచ్చులూడిపడుతోంది. ఈ గదిలో రక్త నిల్వకు సంబంధించి రెండు ఫ్రీజర్లు ఉన్నాయి. వీటిలో 50 యూనిట్ల రక్తం నిల్వ చేసుకునే సామర్థ్యం ఉంది. ఈ భవనం పక్కనే 100 పడకల నూతన ఆసుపత్రి భవనాన్ని నిర్మించారు. అయినా పాత భవనంలోనే రక్త నిల్వ కేంద్రం నిర్వహించడంపై ఆసుపత్రికి వచ్చిన రోగులు విమర్శిస్తున్నారు. సమస్యను ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా రక్త నిల్వ కేంద్రాన్ని నూతన భవనంలోకి మార్చే విషయమై డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పరిశీలన చేశారని, త్వరలోనే ఆ భవనంలో ఓ గదిలో అన్ని సౌకర్యాలు కల్పించి కేంద్రం ఏర్పాటు చేస్తామని చెప్పారు.

- న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

ఆరోగ్య కేంద్రం.. స్వచ్ఛతకు దూరం

స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా అందరూ సమష్టిగా ప్రతి శనివారం స్వచ్ఛత పనులు నిర్వహించాలని ప్రభుత్వం సూచిస్తున్న విషయం తెలిసిందే. ఆ దిశగా అధికారులు ర్యాలీలు, సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రుల పరిసరాలు శుభ్రం చేస్తున్నారు. మండలంలోని రావిపాడులో రెండు విలేజ్ హెల్త్ క్లినిక్‌లున్నాయి. వీటి ప్రాంగణాల్లో స్వచ్ఛత కానరావడం లేదు. క్లినిక్ ఎదుట పిచ్చి మొక్కలు పెరిగి రోగులకు స్వాగతం పలుకుతున్నాయి. ఆరోగ్య కేంద్రాల చుట్టూ పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగి కిటికీలకు అల్లుకున్నాయి. క్లినిక్ ఎదురుగా ఉంచిన కుండీల్లో మొక్కలకు నీరు పోసిన దాఖలాల్లేవు. దీంతో అవి ఎండిపోయి నిర్జీవంగా మారాయి. కొన్ని కుండీలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఈ విషయాన్ని ఎంపీడీవో టి.వి.కృష్ణకుమారి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే క్లినిక్‌ల వద్ద పిచ్చిమొక్కలు తొలగిస్తామన్నారు. ఇక్కడకు చికిత్స కోసం వచ్చే వారికి ఆహ్లాదకర వాతావరణం ఉండేలా చూస్తామన్నారు.

- న్యూస్‌టుడే, రావిపాడు(నరసరావుపేట సెంట్రల్)

(c) eenadu

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠ

మల్లికార్జునస్వామి ఆలయంలో ధ్వజస్తంభం వద్ద భక్తుల పూజలు

కొత్తపల్లి (అచ్చంపేట), న్యూస్‌టుడే: మండలంలోని కొత్తపల్లిలో బుధవారం మల్లికార్జున, వీరాంజనేయస్వామి ఆలయాల్లో విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం మహాగణపతి, సుబ్రహ్మణ్య, జంటనాగులు, ద్వారపాలక, నందీశ్వర, నవగ్రహ, విమానకలశ, జీవధ్వజస్తంభ ప్రతిష్ఠ వేదపండితుల మంత్రోచ్ఛరణ నడుమ కనుల పండువగా సాగింది. రూ.40 లక్షల సీజీఎఫ్ నిధులతో ఆలయాలు నిర్మించినట్లు ఈవో కోటేశ్వరరావు తెలిపారు. తెదేపా నాయకుడు కంచేటి సాయిబాబు హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

130 ఎకరాల్లో ఆక్వా సాగు

గురజాల, న్యూస్‌టుడే: జిల్లాలో ఆక్వా సాగు క్రమబద్ధీకరణలో భాగంగా మండలంలో ప్రత్యేక డ్రైవ్ బుధవారం నిర్వహించారు. మండలంలో 130 ఎకరాల్లో ఆక్వా సాగును చట్టం పరిధిలోకి తీసుకొస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ప్రసాద్, అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

అమరావతి: మండలంలోని లింగాపురంలో గురువారం ఆర్థిక అక్షరాస్యతపై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు క్రాస్టల్ వ్యాపార రీజనల్ మేనేజర్ హరిప్రసాద్ తెలిపారు. లింగాపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రాస్టల్ బ్యాంక్ శాఖ కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, భాష్యం విద్యాసంస్థల అధినేత రామకృష్ణ తదితరులు పాల్గొంటారన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? చల్లగరిగ ఎస్సీ కాలనీలో విద్యుత్తు వీధి దీపాలు వెలగడం లేదు. వెంటనే ఏర్పాటు చేయాలి. - **లక్ష్మయ్య, చల్లగరిగ**

✔ వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తాం. - **రమీజ్, పంచాయతీ కార్యదర్శి** - న్యూస్‌టుడే, అచ్చంపేట

? పాత అంబాపురం ఊరి చివర చెత్తా, చెదారం వేసి నిప్పు పెడుతున్నారు. పొగతో ఇబ్బందులు పడుతున్నాం. - **ఈశ్వరమ్మ, స్థానికురాలు**

✔ చెత్తకు నిప్పు పెట్టకుండా చర్యలు తీసుకుంటాం. - **రామ్‌నాయుడు, పంచాయతీ కార్యదర్శి** - న్యూస్‌టుడే, గురజాల గ్రామీణ

? రెంటచింతల రైలుపేట కాలనీ కాలువలో మురుగు తొలగించక నెలలు గడిచింది. దోమలు స్వైర విహారంతో కాలనీవాసులు అల్లాడుతున్నారు. - **చిన్నా, రైలుపేట వాసి**

✔ పారిశుద్ధ్య సిబ్బంది ఐదేళ్లుగా శివరాత్రికి సత్రశాల, కోటప్పకొండ పుణ్యక్షేత్రాలకు వెళ్లారు. త్వరలో కాలనీలో మురుగు తొలగిస్తాం. - **బాబులాల్, పంచాయతీ కార్యదర్శి** - న్యూస్‌టుడే, రెంటచింతల

స్వచ్ఛ రథాలు వచ్చాయ్.. పల్లెలు శుభ్రంగా మారాలోయ్

సత్తెనపల్లి, విజయపురిసౌత్, కారంపూడి, న్యూస్‌టుడే

గ్రామాలను పరిశుభ్రంగా మార్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్లాస్టిక్, పాలిథిన్ వ్యర్థాలతో ఇళ్లు, వీధులు నిండిపోయి పర్యావరణానికి, ప్రజారోగ్యానికి తీవ్ర హాని కలుగుతున్న తరుణంలో స్వచ్ఛ రథాలతో పల్లెలను శుభ్రంగా మార్చడంపై దృష్టి సారించింది. ప్లాస్టిక్‌తో అనర్థాలపై అవగాహన కల్పించి, వాటిని ఇళ్లల్లో లేకుండా చేయాలనే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆలోచనతో గతేడాది జులై 10న గుంటూరు గ్రామీణ మండలంలో స్వచ్ఛ రథాన్ని ప్రవేశపెట్టారు. అక్కడ విజయవంతమవ్వడంతో సత్తెనపల్లి, చిలకలూరిపేట, మాచర్ల మండలాల్లో పైలట్‌గా తర్వాత తొమ్మిది మండలాలకు విస్తరించారు. తాజాగా వినుకొండలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనలో మండలాలకు ఒకటి చొప్పున స్వచ్ఛ రథాలను అందజేశారు. దీంతో అన్ని మండలాలకు స్వచ్ఛ రథాలు వచ్చేశాయి.

స్వచ్ఛ రథంలో సరకులు

నెలలో గ్రామానికి రెండుసార్లు.. నెలలో ఒక్కో గ్రామానికి రెండుసార్లు స్వచ్ఛ రథం వెళ్లేలా ప్రణాళిక రూపకల్పన చేశారు. ఏ గ్రామానికి ఏరోజు వాహనం వెళ్తుందనే షెడ్యూలును ఎంపీడీవో రూపకల్పన చేయడమే కాకుండా ముందుగానే పల్లెల్లో ప్రచారం చేయనున్నారు. ప్రతి ఇంటి నుంచి ప్లాస్టిక్, పాత వస్తువులు, పొడి చెత్తను సేకరించనున్నారు. ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, న్యూస్‌పేపర్లు, పుస్తకాలు, పాల ప్యాకెట్ల కవర్లు, ప్యాకింగ్ కవర్లు, నూనె డబ్బాలు, గాజు సీసాలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు (కంప్యూటర్ మౌస్‌లు, కీబోర్డులు, సీడీలు వంటివి) తీసుకుని వాటికి సమానమైన నిత్యావసర సరకులు అందించనున్నారు.

❖ స్వచ్ఛ రథం వాహనాల్లో కొబ్బరి నూనె సీసా, సర్ఫ్ ప్యాకెట్, దుస్తుల సబ్బులు, ఒంటి సబ్బులు, టీ, కాఫీ ప్యాకెట్లు, కంఫర్ట్ ప్యాకెట్లు, లేస్, షాంపు ప్యాకెట్లు, పేస్టులు, ఉల్లిపాయలు, పెన్నులు, పెన్సిళ్లు, గోధుమ పిండి కిలో ప్యాకెట్, వేరుసెనగ, మినపపప్పు, కందిపప్పు ఉంటాయి. స్వచ్ఛ రథాలతో గ్రామాల్ని పర్యావరణహితంగా మారుస్తామని ఎంపీడీవోలు 'న్యూస్‌టుడే' బృందంతో చెప్పారు.

ఏ వస్తువుకు ఎంత ఇస్తారంటే.. (రూ.లలో)

పాత వస్తువు	కిలో ధర
అట్టపెట్టెలు	10
ప్లాస్టిక్ సీసాలు	20
ఇనుము	20
పేపర్లు	15
పుస్తకాలు	10
గాజు సీసాలు	2
స్టీలు వస్తువులు	40
అల్యూమినియం	120

రైతు ఫొటో తీసి.. ఈ-పంట వివరాలు పరిశీలించి

రైతు లక్ష్మారెడ్డి ఫొటో తీస్తున్న జేసీ కలెక్టర్ సంజనా సింహ

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: రైతు ఫొటో స్వయంగా తీసి.. ఈ-పంట వివరాలు సక్రమంగా నమోదయ్యాయా లేదా అని జిల్లా సంయుక్త కలెక్టర్ సంజనా సింహ పరిశీలించారు. మండలంలోని చాగంటివారిపాలెం గ్రామానికి చెందిన రైతు లక్ష్మారెడ్డి సాగు చేస్తున్న మొక్కజొన్న పంట వివరాలు ఈ-పంటలో నమోదు ఎలా జరిగిందని బుధవారం జేసీ పరిశీలించారు. రైతు పేరు, ఆధార్ నంబరు, భూమి సర్వే నంబరు, పంట సాగు వివరాలు తప్పుల్లేకుండా నమోదు చేయాలన్నారు. ఈ-పంటలో వివరాలు నమోదు చేస్తేనే ప్రభుత్వ మద్దతు ధరకు ఉత్పత్తుల్ని అమ్ముకోవడంతోపాటు అనేక ప్రోత్సాహకాలు అందుతాయన్నారు. జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు, ఏడీఏ రవిబాబు, తహసీల్దార్ నగేష్, ఏవో శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం ఇంటి పన్ను వసూళ్లే లక్ష్యం

సమీక్షిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వరనాయక్

అచ్చంపేట, న్యూస్‌టుడే: జిల్లాలో ఇంటి పన్ను మార్చి 15వ తేదీకి నూరు శాతం వసూలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించామని జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వర నాయక్ తెలిపారు. బుధవారం సాయంత్రం ఆయన అచ్చంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శులతో సమీక్షించారు. ఉద్యోగులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ఇంటి పన్ను వసూలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో రూ.13.46 కోట్లు పాతబకాయి ఉండగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.27.55 కోట్లు వసూలు కావాల్సి ఉందన్నారు. రూ.18.15 కోట్లు వసూలు చేశామన్నారు. అచ్చంపేట మండలంలో రూ.1.12 కోట్లు వసూలు కావాల్సి ఉందన్నారు.

ఓటర్ల జాబితా సిద్ధం.. మార్చి 6 నాటికి జిల్లాలో గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వరనాయక్ తెలిపారు. ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో ఓటర్ల జాబితా తయారు చేయాల్సి ఉందన్నారు. సమీక్షలో డిప్యూటీ ఎంపీడీవో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికశాఖ మంత్రితో యరపతినేని భేటీ

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను వెలగపూడిలోని సచివాలయంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, పల్వరైజర్స్ అసోసియేషన్ సభ్యులు బుధవారం కలిశారు. గత వైకాపా ప్రభుత్వంలో సున్నం మిల్లులకు జరిమానా విధించారు. దాంతోపాటు వాణిజ్య పన్నులశాఖకు చెందిన అధికారులు వ్యాపారులకు నోటీసులు ఇచ్చారు. సున్నం మిల్లులు, పల్వరైజింగ్ మిల్లుల వ్యాపారుల సమస్యలను పరిష్కరించాలని మంత్రి కేశవ్‌ను కోరారు.

వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు

మాట్లాడుతున్న ఏడీఏ శ్రీకృష్ణదేవరాయలు

మాచవరం, న్యూస్‌టుడే: వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టినట్లు మండల ప్రత్యేకాధికారి, పిడుగురాళ్ల ఏడీఏ శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. మండల పరిషత్తు అధ్యక్షురాలు కొక్కెర అంజమ్మ అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సాధారణ సమావేశం నిర్వహించారు. అన్ని శాఖల ఉద్యోగులు కాలానుగుణంగా మార్పు చెంది, కృత్రిమ మేధ నైపుణ్యాలు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. త్వరలో ప్రభుత్వం మొక్కజొన్న, కంది, అపరాల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రతి రైతు 11 అంకెల సంఖ్య తప్పనిసరిగా పొందాలన్నారు. తొలుత పలువురు అధికారులు తమ శాఖల పనితీరు వివరించారు. ఎక్కడా సమస్యలు ప్రస్తావించలేదు. సమావేశంలో ఎంపీడీవో విష్ణు చిరంజీవి, డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ధరల బోర్డు ఏర్పాటు చేయాలి.. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే ఎరువులు విక్రయించాలని, దుకాణాల వద్ద బోర్డులపై అందరికీ కనిపించేలా ప్రదర్శించాలని పిడుగురాళ్ల ఏడీఏ శ్రీకృష్ణదేవరాయలు వ్యాపారులకు స్పష్టం చేశారు. బుధవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఎరువుల డీలర్లకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. నాణ్యతలేని కల్తీ ఎరువులు అమ్మకూడదని, నిబంధనలు పాటించాలని చెప్పారు.

ప్రజలకు చేరువగా పాలన

మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

బలుసుపాడు(పెదకూరపాడు): సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు. బుధవారం రాత్రి బలుసుపాడు గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. తొలుత వంగవీటి మోహనరంగా విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు పాలనను చేరువ చేసిందన్నారు. అనంతరం లింగాపురం ఓంకారేశ్వరపీఠం స్వామీజీ సీతారామయ్య సమకూర్చిన బ్యాగులను విద్యార్థులకు పంపిణీ చేశారు. నాయకులు ఏటుకూరి బ్రహ్మయ్య, ఏటుకూరి రత్నకుమార్, పాటిబండ్ల బాలయ్య, ముంతాజ్, లీలావతి, కృష్ణకుమారి, పద్మలత పాల్గొన్నారు.

'చలో విజయవాడ' విజయవంతం చేయాలి

పెదకూరపాడు: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం చేపట్టిన 'చలో విజయవాడ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్టీయూ మండల అధ్యక్షుడు ప్రసాద్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేయాలని, 30 శాతం మధ్యంతర భృతి ఇవ్వాలని, పెండింగ్ డీఏలు ప్రకటించాలని కోరారు.

అసెంబ్లీ సందర్శన గొప్ప అనుభూతి

విద్యార్థులతో మంత్రి లోకేశ్ మాటామంతి

సత్తెనపల్లి జడ్పీ సుగాలి ఉన్నత పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి నారా లోకేశ్

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర అసెంబ్లీని గతంలో ఎప్పుడైనా చూశారా? అసెంబ్లీ కార్యకలాపాల్ని వీక్షించడం ఎలా అనిపించింది? అని సత్తెనపల్లిలోని సుగాలి జడ్పీ ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థుల్ని రాష్ట్ర విద్య, ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ ఆరా తీశారు. అసెంబ్లీని చూడటం ఇదే తొలిసారి అని.. శాసనసభలోకి అడుగుపెట్టడం మరిచిపోలేని అనుభూతి అని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. అసెంబ్లీని వీక్షించే అవకాశాన్ని ప్రభుత్వం విద్యార్థులకు బుధవారం కల్పించింది. అనంతరం విద్యార్థులతో లోకేశ్ మాట్లాడారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉందా? సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు నాణ్యంగా ఉన్నాయా, తల్లికి వందనం లబ్ధి అందిందా? అంటూ విద్యార్థులను అడిగారు. ఆంగ్లం చదువుతూనే మాతృభాష తెలుగును మరచిపోవద్దని ఆయన కోరారు.

క్రోసూరు(అచ్చంపేట): శాసనసభ సమావేశాల నిర్వహణ తీరును ప్రత్యక్షంగా తెలుసుకున్నాం. వివిధ ప్రాంతాల ఎమ్మెల్యేలను కలిశాం. ఇది మాకు కొత్త అనుభూతికి ఇచ్చిందని క్రోసూరు ఆదర్శ పాఠశాల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. బుధవారం పాఠశాలకు చెందిన 40 మంది విద్యార్థులు అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించారు. అనంతరం ఎమ్మెల్యేలు భాష్యం ప్రవీణ్, అరవిందబాబు, మంత్రి సవితను కలిశారు. అనంతరం పిడుగురాళ్లలోని సిమెంట్ కర్మాగారాన్ని సందర్శించారని ప్రిన్సిపల్ మేరిసుజన్ పేర్కొన్నారు.

అచ్చంపేట: స్థానిక జడ్పీ పాఠశాల 8వ తరగతి విద్యార్థులు బుధవారం రాష్ట్ర అసెంబ్లీని సందర్శించారు. అక్కడి శాసనసభ వ్యవహారాల గురించి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, మంత్రి సవిత విద్యార్థులతో ముచ్చటించారు. ప్రధానోపాధ్యాయిని కల్యాణి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలు భాష్యం ప్రవీణ్, అరవిందబాబులతో క్రోసూరు ఆదర్శ పాఠశాల విద్యార్థులు

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

కారంపూడి, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు చేరేలా కష్టపడి చదవాలని అక్షర ఇంగ్లీషు మీడియం స్కూల్ డైరెక్టర్ జయకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పదో తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా సన్నద్ధం కావాలన్నారు.

ఆలయాల నిర్మాణానికి నిధులివ్వరూ..

రాజుపాలెం, న్యూస్‌టుడే: కొండమోడు-పేరేచర్ల రహదారి విస్తరణలో భాగంగా రూపు కోల్పోనున్న ఆలయాల పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని పలు గ్రామాల వాసుల కోరుతున్నారు. అనుపాలెంలో నీలంపాటి అమ్మవారు, చౌటపాపాయపాలెంలో వరాల గంగమ్మతల్లి, రాజుపాలెంలో అంకమ్మతల్లి, అభయాంజనేయస్వామి, ధూళిపాళ్లలో లక్ష్మీతిరుపతమ్మ ఆలయాలను దశాబ్దాల కిందట నిర్మించారు. దాతల సహకారంతో నిత్య ధూప, దీప, నైవేద్యాలు జరుగుతున్నాయి. అయితే రోడ్డు నిర్మాణంలో తొలగించాల్సి వస్తుందని, వాటిని వేరే స్థలంలో నిర్మించాలంటే ఆర్థిక వనరులు లేవన్నారు. అధికారులు స్పందించి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మేరకు ఆలయాల కమిటీ సభ్యులు బుధవారం జిల్లా సంయుక్త కార్యదర్శిని కలిసి సమస్యను వివరించారు.

విరాళాల అందజేత

రెంటచింతల, న్యూస్‌టుడే: రెంటాల లక్ష్మీ చెన్నకేశవ, భీమేశ్వర ఆలయాల పునర్నిర్మాణానికి దాతల విరాళాలు కొనసాగుతున్నాయి. పేరం ఇంటి పేరున్న వారంతా రూ.5.16 లక్షలు, చేర్రెడ్డి చెంచిరెడ్డి, జడ్డా ఈశ్వరరెడ్డి రూ.5.16 లక్షలు ఆలయ ఖాతాకు జమ చేసినట్లు ఈవో రామిరెడ్డి తెలిపారు. మంగళవారం రూ.15.48 లక్షలు, బుధవారం రూ.10.32 లక్షలు గ్రామస్థులు విరాళంగా ఇచ్చారని వెల్లడించారు.

రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు

దుర్గి: రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన బుధవారం దుర్గిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం దుర్గికి చెందిన మణికంఠ ద్విచక్ర వాహనంపై మాచర్ల రోడ్డు వైపు వెళుతూ ఆగి ఉన్న లారీని ఢీకొట్టాడు. ఈ ఘటనలో మణికంఠ తలకు తీవ్రగాయాలయ్యాయి. అతడిని చికిత్స కోసం మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఎస్సై సుధీర్‌కుమార్ తెలిపారు.

సీఎం సహాయనిధితో భరోసా

సత్తెనపల్లి: ముఖ్యమంత్రి సహాయనిధితో పేద, మధ్యతరగతి కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఆరోగ్య భరోసా ఇస్తోందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని రఘురామ్‌నగర్ ప్రజావేదికలో బుధవారం నియోజకవర్గానికి చెందిన 34 మందికి రూ.30.43 లక్షలు విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్‌వోసీలను ఆయన పంపిణీ చేశారు. రాష్ట్ర భట్రాజ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ వెంకటేశ్వరరాజు, ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ వందనాదేవి, మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ శోభారాణి, ఎంపీపీ వీరభాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆయుర్వేద, హోమియో వైద్య శిబిరం

నరసరావుపేట సెంట్రల్: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోని పెన్షనర్స్ బంగ్లాలో గురువారం ఉచిత ఆయుర్వేద, హోమియో వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ రామకృష్ణయ్య తెలిపారు. దీర్ఘకాలిక, తరచూ వ్యాధులకు గురయ్యే వారిని పరీక్షించి ఉచితంగా మందులు అందిస్తామన్నారు.

రంజాన్‌తో సేవా మార్గం

ఉపవాస దీక్షాపరులకు భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, తెదేపా జిల్లా అధ్యక్షుడు జానీసైదా

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: శాంతి, సామాజిక సేవ, సమానత్వానికి రంజాన్ మాసం మార్గం చూపిస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, తెదేపా అధ్యక్షుడు షేక్ జానీసైదా అన్నారు. తెదేపా పట్టణ అధ్యక్షుడు షేక్ మస్తాన్‌వలి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మర్కస్ మసీదు వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వారు పాల్గొన్నారు. లోక కల్యాణార్థం ఉపవాస దీక్షాపరులతో కలిసి దువా చేశారు. నాయకులు శివనాగమల్లేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు దరువూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చెత్త సేకరణపై అవగాహన

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ఇంటింటా చెత్త సేకరణ ప్రక్రియ గ్రామాల్లో పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీపీ వీరభాస్కరరెడ్డి, ఎంపీడీవో రత్నం అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద తొండపి, బొల్లవరం, నార్నెపాడు గ్రామాలకు నాలుగు చెత్త సేకరణ రిక్షాలను బుధవారం పంపిణీ చేశారు. తడి, పొడి చెత్త సేకరణపై ప్రజల్లో అవగాహన పెంపొందించి ఘనవ్యర్థాల నిర్వహణ శాస్త్రీయంగా జరిగేలా చూడాలన్నారు. కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ మజీద్ పాల్గొన్నారు.

ఎన్జీవోస్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ సత్తెనపల్లి తాలుకా యూనిట్ మహిళా విభాగం ఛైర్‌పర్సన్‌గా సుశీల ఎన్నికయ్యారు. స్థానిక ఎన్జీవోస్ అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం మహిళా విభాగం కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. కోఛైర్‌పర్సన్‌గా పి.భాను, వైస్ ఛైర్‌పర్సన్లుగా జేఎన్ఎల్ సౌజన్య, ఎం.వీరమ్మ, ఎం.రమణి, కన్వీనర్‌గా సీహెచ్ భాగ్యలక్ష్మి, సంయుక్త కార్యదర్శులుగా జె.సాయిమాధురి, ఎం.పూజిత, డి.సౌభాగ్యలక్ష్మి, ఎస్కే మోబినా, కోశాధికారిగా జి.ప్రియదర్శిని ఎన్నికయ్యారు.

వైజ్ఞానిక ప్రదర్శన

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని నారాయణ పాఠశాలలో బుధవారం వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టులను తయారు చేశారు. ఏజీఎం జానకిరామిరెడ్డి, ప్రిన్సిపల్ అనంత కోటేశ్వరరావు పాల్గొన్నారు.

72 మందికి ఉద్యోగావకాశాలు

ఎంపికైన విద్యార్థులతో కంపెనీ ప్రతినిధులు

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం, నైపుణ్యాభివృద్ధి సంస్థ పని చేస్తున్నాయని స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి రవీంద్ర నాయక్ తెలిపారు. బుధవారం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మాచర్లలోని ఎస్‌కేబీఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జాబ్‌మేళా నిర్వహించారు. ఇందులో 12 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. 183 మంది విద్యార్థులు హాజరుకాగా.. 72 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఆయన వివరించారు. ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ కిరణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు శీతల గిడ్డంగులే దిక్కు

కల్లంలో బస్తాలకు నింపుతున్న మిర్చి

అచ్చంపేట, 75 త్యాళ్లూరు, క్రోసూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో వాణిజ్య పంట మిరప సాగు అధికంగా ఉంది. ఆరుగాలం శ్రమించి రైతులు పంట పండించినా గిట్టుబాటు ధర లభించక నష్టాలను చవిచూడాల్సి వస్తోంది. గిట్టుబాటు ధర లభించే వరకు వాటిని నిల్వ చేసుకోవడానికి ప్రభుత్వ శీతల గిడ్డంగులు అందుబాటులో లేవు. ఎంతో వ్యయప్రయాసలకోర్చి దూరప్రాంతంలోని గుంటూరు, సత్తెనపల్లి, పీసపాడులలోని ప్రైవేటు శీతల గిడ్డంగులకు ఉత్పత్తులను తరలించాల్సి వస్తోంది. ఎక్కువ ధర చెల్లించి నిల్వ చేసుకోవాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు.

✦ క్రోసూరు వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలోని అచ్చంపేట మండలంలో 3,182 హెక్టార్లు, క్రోసూరు 1940, అమరావతి 1818, బెల్లంకొండ 914, రాజుపాలెం మండలంలో 1187 హెక్టార్లు చొప్పున సాధారణ విస్తీర్ణంగా ఉంది. అందులో అచ్చంపేట, పెదకూరపాడు, క్రోసూరు, అమరావతి మండలాల్లో మిరప సాగు ఎక్కువగా చేశారు.

✦ క్రోసూరు వ్యవసాయ మార్కెట్‌యార్డులో శీతల గిడ్డంగి నిర్మాణం చేయాలనే ప్రతిపాదన ఉంది. అది కొన్నేళ్లుగా కార్యరూపం దాల్చలేదు. నూతన పాలకవర్గం ఆ దిశగా చర్యలు చేపడితే అన్నదాతలకు అనుకూలంగా ఉంటుంది.

మృత్యు కూడళ్లు

ప్రమాదాలకు నిలయమైన మాచర్ల రోడ్డులోని ఖలీల్ జంక్షన్

పిడుగురాళ్ల, కొండమోడు, న్యూస్‌టుడే: అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై కూడళ్లు తరచూ రక్తమోడుతున్నాయి. నిత్యం ఏదో ఒక చోట ప్రమాదాలు జరుగుతున్నాయి. అద్దంకి-నార్కట్‌పల్లి రహదారి రెండు తెలుగు రాష్ట్రాలకు కీలకమైనది. దీనిపై ఉన్న జంక్షన్లలో బ్లాక్‌స్పాట్లను గుర్తించారు. కానీ అక్కడ ఎలాంటి జాగ్రత్త చర్యలు చేపట్టలేదు. రోడ్లు భవనాల శాఖ అధికారులు, పోలీసులు, రవాణాశాఖ అధికారులు కమిటీగా ఏర్పడి తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి ఉన్నతాధికారులకు నివేదించినా ఫలితం లేకుండా పోయింది.

బ్లాక్ స్పాట్లు ఇవే.. పిడుగురాళ్లలోని కొండమోడు, పిల్లుట్లరోడ్డు, మాచర్ల రోడ్డులో ఖలీల్ జంక్షన్, బ్రాహ్మణపల్లి బైపాస్‌రోడ్డు, కామేపల్లి నుంచి మాచవరం వెళ్లే రోడ్డు, బ్రాహ్మణపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద జంక్షన్లలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఏడాదిలో 15 మంది పైనే మృత్యువాత పడుతున్నారు. గత నెల కొండమోడు జంక్షన్ వద్ద ఇద్దరు మృతి చెందారు. గతేడాది ఇద్దరు చనిపోయారు. పిల్లుట్ల జంక్షన్‌లో గతేడాది కారు తిరగబడి ఒకరు మృతి చెందారు. ఖలీల్ జంక్షన్‌లో గత నెల ఇద్దరు ఉద్యోగులు స్కూటీపై వెళుతుండగా లారీ ఢీకొంది. ఇద్దరూ గాయాలతో బయటపడ్డారు. అద్దంకి-నార్కట్‌పల్లి రాష్ట్ర రహదారిలోని కూడళ్ల వద్ద భద్రతా చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు. రోడ్డు సేఫ్టీ పరికరాలు అమర్చాలని విన్నవిస్తున్నారు.

పరాయి పంచన.. అంగన్‌వాడీలు


సమాదానంపేటలోని కేంద్రం ఇలా..

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: గురజాల డివిజన్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు కరవయ్యాయి. చాలావరకు అద్దె గదుల్లో నడుస్తున్నాయి. నిర్వహణ నానాటికీ ఇబ్బందిగా మారుతోంది. కొన్ని రేకుల షెడ్లు, ఇరుకు గదులు, గాలి, వెలుతురు లేక భవనాల్లో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. గురజాల క్లస్టర్ పరిధిలో 132 కేంద్రాలు ఉండగా అందులో 96 అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. గురజాల, దాచేపల్లి, పిడుగురాళ్ల, మాచవరం మండలాల్లో కొన్ని రేకుల షెడ్లలో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఎండలు పెరుగుతున్నాయి. ఉక్కపోతతో పిల్లలు అల్లాడుతున్నారు. వర్షాకాలంలోనూ ఆటంకాలు ఎదురవుతున్నాయని గర్భిణులు, బాలింతలు ఆవేదన చెందుతున్నారు. సొంత భవనాలు నిర్మించాలని కోరుతున్నారు.

బ్యాంకు నూతన శాఖ ప్రారంభం

అమరావతి, న్యూస్‌టుడే: అమరావతిలోని క్రోసూరు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసి సిటీ యూనియన్ బ్యాంకు శాఖను బుధవారం ప్రారంభించారు. ఆర్‌వీవీఎన్ కళాశాల మాజీ కరస్పాండెంట్ సూరెడ్డి గాంధీ, వడ్లమూడి ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ శ్రీనివాసరావు, తెదేపా నేత సాంబశివరావు హాజరయ్యారు. గ్రామీణులకు కార్పొరేట్ స్థాయిలో బ్యాంకింగ్ సేవలు అందించాలని గాంధీ సూచించారు. మేనేజర్ వేణు, ఆర్ఎం సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో రైతులకు మేలు

మాచవరం, న్యూస్‌టుడే: రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమలకుమారి పిలుపునిచ్చారు. రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కల్పించాలన్నారు. బుధవారం మోర్జంపాడు రైతు సేవా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. 2025-26 సంవత్సరానికి జిల్లాలో 1.04 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలనే లక్ష్యాన్ని నిర్ణయించామన్నారు. ఆవు మూత్రం, పేడతో తయారు చేసే కషాయాలు వినియోగించడంతో భూసారం పెరిగి, పంటల దిగుబడి పెరుగుతుందన్నారు.

మాట్లాడుతున్న ప్రాజెక్టు మేనేజర్ అమలకుమారి

నేడు జనసేన సభ్యత్వ నమోదు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ప్రారంభమవుతుందని మండల అధ్యక్షుడు కె.రమేష్ చెప్పారు. కార్యకర్తలు సభ్యత్వం పొందాలని సూచించారు. సభ్యత్వం ఉన్నవారికే నాయకత్వ బాధ్యతలు, రూ.5 లక్షలు ప్రమాద బీమా సౌకర్యం కలుగుతుందన్నారు.

పాసుపోర్టు పోయినది

పల్నాడు జిల్లా రెంటచింతల మండలం రెంటచింతల గ్రామానికి చెందిన సంకూరు మేరి సురేఖ D/o ప్రసాదరావు అను నాకు సంబంధించిన W8883001 నెంబర్ గల పాసుపోర్టు 22-02-2026న ద్విచక్ర వాహనంపై మాఇంటి నుంచి Xerox సెంటర్‌కి వెళ్లుచున్న మార్గంలో పోయినవి. దొరికినవారు తెలియచేయగలరు.

✆ :96769 79224

(c) eenadu

ఈనాడు
పార్వతీపురం మన్యం

గురువారం ఫిబ్రవరి 26, 2026

వైకల్యాన్ని ఎదిరించి.. విజయం సాధించి

బ్యాడ్మింటన్ ఆడుతున్న క్రీడాకారుడు

వైకల్యం శరీరానికే తప్ప సంకల్పానికి కాదని నిరూపిస్తున్నారు పలువురు దివ్యాంగ క్రీడాకారులు. విజయనగరంలోని రాజీవ్ క్రీడా ఇండోర్ మైదానంలో 7వ రాష్ట్రస్థాయి పారా బ్యాడ్మింటన్ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. రోటరీ క్లబ్ మాజీ గవర్నర్ ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆటల్లో గెలుపోటములతో సంబంధం లేకుండా రాణించాలన్నారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఆర్థో, వీల్‌ఛైర్ విభాగాల్లో 150 మంది పాల్గొని సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో ప్రతిభ చూపారు. సత్తా చాటినవారు మార్చి 6 నుంచి 10 వరకు రంగారెడ్డి జిల్లాలో జరిగే జాతీయస్థాయి మీట్‌కు హాజరవుతారని నిర్వాహకులు చెప్పారు. పారా అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రామస్వామి, జిల్లా అధ్యక్షుడు దయానంద్ తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, విజయనగరం బాబామెట్ట

2న యూత్ పార్లమెంట్

విజయనగరం విద్యావిభాగం: విజయనగరంలోని జేఎన్‌టీయూ, గురజాడ విశ్వవిద్యాలయంలో మార్చి 2న యూత్ పార్లమెంట్ నిర్వహించనున్నట్లు ఉపకులపతి ఆచార్య వి.వి. సుబ్బారావు తెలిపారు. ఎన్‌ఎస్ఎస్ విభాగం, మైభారత్ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. బుధవారం విద్యాలయంలో సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. 'భారత అత్యవసర పరిస్థితి, ప్రజాస్వామ్యం నేర్చుకున్న పాఠాలు' అన్న అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహిస్తామని, జిల్లాకు చెందిన 18-25 ఏళ్లలోపు వారు పాల్గొనవచ్చన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 28లోగా మైభారత్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

దళారి చెబితేనే దస్త్రం కదిలేది..

- ప్రతి పనికీ రేటు..!
- సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల తీరిది

● వీరఘట్టం ప్రాంతానికి చెందిన ఓ ఆసామి పట్టణంలో స్థలం కొన్నారు. దస్తావేజులో సర్వే నంబరు తప్పుగా నమోదయ్యింది. తర్వాత భూ సర్వే చేయించి సర్వేయరు ఇచ్చిన ధ్రువపత్రంలో దస్తావేజు సవరణ కోరగా.. రూ.10 వేలు ముట్టచెబితే కానీ తంతు పూర్తికాలేదు.

● పార్వతీపురం మండలానికి చెందిన కుటుంబ సభ్యులు ఆస్తి పంపకం దస్తావేజు పెట్టుకున్నారు. వారి 1బిలలో వారసత్వంగా వచ్చినట్లు ఉంది. ఆస్తి కొనుగోలు ద్వారా కొంత రాగా.. మరికొంత వారసత్వంగా వచ్చింది. రిజిస్ట్రేషన్ చేయడానికి ఒక్కొక్కరు రూ.5 వేలు ఇవ్వాల్సి వచ్చింది.

న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, గ్రామీణం, బెలగాం

స్థిరాస్తి, మార్ట్‌గేజ్, వీలునామాలు, ఆస్తుల తాకట్టు, పేర్ల మార్పు.. పని ఏదైనా సరే చేయి తడిపితేనే అక్కడ దస్త్రం కదిలేది. జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి, అక్రమాలు ఆగడం లేదు. ఇటు దళారులు, అటు కార్యాలయ సిబ్బంది అందిన మేరకు దోచుకుంటూ జనాన్ని పీక్కుతింటున్నారు.

అడిగినంత ఇవ్వకపోతే తిరగాల్సిందే..

వ్యవసాయ భూములు అయితే 1బి, అడంగల్‌లో చిన్న తప్పు దొర్లినా.. వారసత్వం, కొనుగోలు అని లేకపోయినా, ఇనాం అని ఉన్నా.. ఇలా ఏ పొరపాటు ఉన్నా ప్రభుత్వ ఫీజు 0.5 శాతం కాకుండా అదనంగా రూ.3 వేలు నుంచి రూ.10 వేలు వరకు చెల్లించాల్సిందే. కొందరు డాక్యుమెంటు రైటర్లే వసూలు చేసి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అందిస్తున్నారు. అడిగినంత ఇవ్వకపోతే పలు మార్లు తిప్పుతున్నారు. చివరకు విసుగొచ్చి నగదు ఇచ్చేలా కొంతమంది పావులు కదుపుతూ దండిగా దోచేస్తున్నారు.

● జిల్లాలో పార్వతీపురం, కురుపాం, పాలకొండ, సాలూరు ప్రాంతాల్లో కార్యాలయాలున్నాయి. ప్రతి రోజు 30-40 వరకు వివిధ రకాల రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. ఇక్కడ ప్రతి దానికీ ఒక రేటు పెట్టేశారు. ఆ నగదు అప్పగించందే దస్త్రం కదలదు. రిజిస్ట్రేషన్ పూర్తికాని పరిస్థితి. కార్యాలయ సిబ్బంది చెప్పిన ప్రకారం.. నగదు వసూలు చేస్తున్నారు. ప్రతి దస్తావేజుకు ప్రభుత్వానికి ఫీజు రూపంలో ఎంత చలానా కడతామో అంతే మొత్తం అనధికారికంగా సమర్పించుకోవాల్సి వస్తోంది.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు..

జిల్లాలో రిజిస్ట్రేషన్లపై ఇటీవల ఎటువంటి ఫిర్యాదులు రాలేదు. ప్రభుత్వ నిబంధనల మేరకే రిజిస్ట్రేషన్లు చేయాలని ఆదేశించాం. ఎక్కడైనా అతిక్రమిస్తే తగు చర్యలు తీసుకుంటాం. – గణేష్, పరిపాలనాధికారి, జిల్లా రిజిస్ట్రేషన్ల శాఖ

సర్వీసు	రేటు రూ.లలో (చలానా కాకుండా అదనంగా వసూలు)
మార్కెట్ విలువ పత్రం ఇవ్వడానికి	50
ఈసీ	100
నకలు	200
ఎనీవేర్	1,000
మార్టుగేజ్	లక్షకు 100
పొజిషన్ సర్టిఫికెట్	
గ్రామాల్లో	అయిదు వేలు
పట్టణాల్లో	పది వేలు
సర్వే సర్టిఫికెట్లు	5 నుంచి పది వేలు
సవరణ దస్తావేజు	అమ్మకందారులు వస్తే 5 వేలు, రాకపోతే 10 వేలు
వ్యవసాయ భూములు అయితే	
1బి, అడంగల్‌లో పొరపాట్లు ఉంటే	5 వేలు
అక్షర దోషాలుంటే	3 వేలు నుంచి 5 వేలు

పదకొండేళ్ల గాయం.. పది గ్రామాలకు శాపం!

పార్వతీపురం మండలంలోని వీఆర్ పేట మార్గంలో హుద్‌హుద్ తుపాను చేసిన గాయమిది. అప్పట్లో వరదలకు ఈ ఖానా దెబ్బతింది. పలుమార్లు అధికారులు పరిశీలించారు.. ప్రభుత్వాలు మారాయి. శిథిలమై పదకొండేళ్లు దాటినా దీని రూపురేఖలు మారలేదు.. పది గ్రామాల ప్రజల అవస్థలు తీరలేదు. పార్వతీపురం నుంచి నర్సిపురం మీదుగా వీఆర్ పేట, బాలగుడబ, గరుగుబిల్లి ప్రాంతాలకు చెందిన ప్రజలు, రైతులకు ఈ మార్గమే ఆధారం. విషయాన్ని పీఆర్ ప్రాజెక్టు విభాగం డీఈఈ నాగేశ్వరరావు వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి, నిర్మాణానికి ప్రతిపాదిస్తామన్నారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు	విద్యార్థులు	పదో తరగతివారు	రోజువారీ పరీక్షల్లో వెనుకంజ	ప్రత్యేక తరగతులకు హాజరు
1,447	92 వేల మంది	10,644 మంది	350 మంది	200 మంది

మాస్టారూ మళ్లీ చెప్పండని అడగక్కర్లే

- సర్కారు బడుల్లో కృత్రిమ మేధ
- వెనుకబడిన విద్యార్థులపై దృష్టి

న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

కూటమి ప్రభుత్వం సాంకేతికతకు పెద్దపీట వేస్తోంది. పేద పిల్లలు చదువులో రాణించాలని అనేక సంస్కరణలు అమలు చేస్తోంది. కృత్రిమ మేధ(ఏఐ)ను ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లల దరిచేర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఐఐటీ మద్రాసు రూపొందించిన డిజిటల్ లెర్నింగ్ విధానాన్ని ప్రయోగాత్మకంగా రాష్ట్రంలో అమలు చేయనున్నారు. ఇది పేద పిల్లలకు వరం లాంటిది.

జిల్లాలోని ప్రభుత్వ బడుల్లోని 92 వేల మంది పిల్లల్లో 30 శాతం మంది మాత్రమే చదువుతున్న తరగతికి అనుగుణంగా అన్ని సబ్జెక్టుల్లో పట్టు సాధిస్తున్నారు. 40 శాతం మంది కొన్ని సబ్జెక్టుల్లో వెనుకబాటుకు గురయ్యారు. 20 శాతం మంది పాఠాలు సరిగా వినకపోవడం, అర్థం కాకపోవడం వంటి కారణాలతో వెనుకబడుతున్నారు. మిగతా 10 శాతం మంది పూర్తిగా చివర ఉన్న వారే. ఉపాధ్యాయులు ఒక్కో విద్యార్థిపై దృష్టి పెట్టలేని పరిస్థితి. ఇక నుంచి అటువంటి ఇబ్బంది ఎదురుకాదు. ఆసక్తి ఉంటే కృత్రిమ మేధ సహాయంతో తాము నేర్చుకోవాలనుకున్న అంశాలను ఎప్పుడైనా తెలుసుకొనే వీలు కలుగుతుంది.

బిడియంతో అడగక...

పాఠ్యాంశాలు అర్థం కానివారు, ఇతర కారణాలతో వెనుకబడిన విద్యార్థులు చాలా మంది తరగతి గదిలో లేచి సార్ మరోసారి చెప్పండి.. అని అడగడం లేదు. వారి సందేహం అలాగే ఉండిపోతోంది. దీంతో చదువులో రాణించకలేకపోతున్నారని నిపుణులు చెబుతున్నారు. ఇక ఆ పరిస్థితి ఉండదు. ఏ విషయం తెలుసుకోవాలన్నా కృత్రిమ మేధ శిక్షకుడు(ఏఐ ట్యూటర్) అందుబాటులో ఉంటాడు. స్వయంగా నేర్చుకునేందుకు వీలుకలుగుతుంది.

ఉపయోగం ఏమిటంటే..

- కృత్రిమ మేధతో విద్యార్థులు ఎవరి సహాయం లేకుండా లాగిన్ అయ్యి.. స్వయంగా నేర్చుకునే సంస్కృతి పెరుగుతుంది.
- పిల్లల్లో ఆసక్తి పెరుగుతుంది.
- ఎప్పుడు అవసరం అనుకుంటే అప్పుడు పునశ్చరణ చేసుకోవచ్చు.
- ఇంటి వద్ద కూడా సెల్‌ఫోన్, ట్యాబుల్లో అంశాలు తెలుసుకోవచ్చు.
- అవసరమైన విజ్ఞానాన్ని మాత్రమే పొందేలా సాంకేతికతను తయారు చేయనున్నారు.

భవిష్యత్తుకు దోహదం.. ప్రభుత్వం విద్యా ప్రమాణాల మెరుగు కోసం అనేక సంస్కరణలు చేపడుతోంది. అందులో భాగంగా ఏఐను తీసుకువచ్చేందుకు చేస్తున్న కృషి అభినందనీయం. పేద విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు ఈ ఆలోచనలు బాటలు వేస్తాయి. – బ్రహ్మాజీరావు, డీఈవో

గర్భిణిలకు నిల్ వసతి గృహం

గర్భిణులు లేక ఖాళీగా వసతిగృహం

న్యూస్‌టుడే, సాలూరు

గర్భిణులకు వసతి గృహమా..! అంటూ నాడు నీతి ఆయోగ్ కమిటీ సభ్యులు, గవర్నర్, కలెక్టర్లు, మంత్రులు, ఉన్నతాధికారులు.. ఎంతో మందిని ఆశ్చర్యానికి గురిచేసింది.. అందించిన సేవలకు గాను ప్రధాని ప్రశంసాలు, పురస్కారం పొందింది. దేశంలో మారుమూల ప్రాంతాలు, గిరిజన గ్రామాల్లో ఇటువంటి వసతి గృహాలు ఏర్పాటు చేయాలని గవర్నర్‌తోపాటు నీతి ఆయోగ్ సభ్యులు సూచించారు. దేశానికే ఆదర్శంగా నిలిచిన ఈ హాస్టల్ నేడు మూతపడే స్థితికి వచ్చింది.

● గిరిశిఖర, రోడ్డు సౌకర్యం లేని గ్రామాల్లో గర్భిణులను ఆసుపత్రికి తరలించే సమయంలో మార్గమధ్యలో ప్రసవాలు జరగడం.. వైద్యం అందక తల్లీబిడ్డ మృతిచెందడం వంటి ఘటనలు గతంలో జరిగేవి. వాటిని నివారించేందుకు గత తెదేపా ప్రభుత్వ హయాంలో 2018లో దేశంలోనే మొదటిసారిగా సాలూరులో గర్భిణులకు ప్రత్యేక వసతి గృహం ఏర్పాటు చేశారు. గిరిశిఖర గ్రామాల్లో రక్తహీనత, పోషకాహార లోపంతో బాధపడుతున్న గర్భిణులున్నారు. ప్రసవ వేదనతో డోలీ మోతలు సాగుతున్నాయి. అలాంటి గ్రామాల్లో ఏడు నెలలు నిండిన గర్భిణులను వసతి గృహంలో చేర్చి పోషకాహారంతోపాటు వైద్య సేవలు అందించాలి.

ఇదీ ప్రస్తుత పరిస్థితి

ప్రశంసలు.. పురస్కారం పొందినచోట ఇదీ దుస్థితి

ఇది మా బాధ్యత కాదన్నట్లు వైద్యారోగ్య, గిరిజన సంక్షేమశాఖ సిబ్బంది వ్యవహరిస్తున్నారు. దీంతో గతంలో 40 నుంచి 50 మంది గర్భిణులు ఉండే హాస్టల్‌లో నేడు ఆ సంఖ్య సున్నాకు చేరింది. రోజురోజుకూ తగ్గుతున్న సేవలతోపాటు అవగాహన కల్పించడంలో అధికారులు, సిబ్బందికి చిత్తశుద్ధి లోపించింది. గతనెల అయిదుగురు ఉండగా.. ఈ నెల మొదటి వారానికి ఆ సంఖ్య నాలుగుకు చేరింది. వీరుకూడా 15వ తేదీకి ఇంటిబాట పట్టారు. దీంతో వసతిగృహం ఖాళీ అయ్యింది.

ఇళ్లకు వెళ్లినవారు రాలేదు..

వసతి గృహంలో ఆరుగురు వరకు గర్భిణులుండేవారు. పదిరోజుల కిందట ఇళ్లకు వెళ్లారు. ఇప్పటి వరకు రాలేదు. అందుకే ఖాళీగా ఉంది. పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. కొత్తగా వచ్చేవారిని చేర్చుకుని సేవలు కొనసాగిస్తాం. – విద్యాసాగర్, వైటీసీ ప్రబంధకుడు

నాడు:
- గృహంలో చేరిన గర్భిణులకు పోషకాహారంగా కర్జూరం, గుడ్లు, పాలు, శనగ, నువ్వుల చెక్కీ అందించేవారు.
- వైద్యాధికారి వారంలో ఒకరోజు వచ్చి గర్భిణులకు పరీక్షలు చేసి, మందులిచ్చేవారు.
- పోషకాహారానికి గతంలో బ్యాంకులో డిపాజిట్ చేసిన మొత్తంపై వచ్చే వడ్డీ వినియోగించేవారు.
- వేడి, చల్ల నీళ్లు అందుబాటులో ఉండేవి.

నేడు:
- అంగన్‌వాడీ కేంద్రాల నుంచి గుడ్లు, పాలు మాత్రమే ఇస్తున్నారు. ఒక్కోసారి అవికూడా అందవు.
- ఏఎన్‌ఎంలు పరీక్షలు చేసి, అవసరమైతే ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకెళ్తున్నారు.
- డిపాజిట్ మొత్తాన్ని వేరేవాటికి ఖర్చు చేస్తున్నారు. నిధులు కాక ఆహార బిల్లులు చెల్లించలేని పరిస్థితి.
- ప్రస్తుతం రెండూ అంతంత మాత్రంగానే ఉన్నాయి.

జనగణనపై శిక్షణ

పార్వతీపురం, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది జాతీయ జనగణన కార్యక్రమం జరుగనున్న నేపథ్యంలో జిల్లాలో చేపట్టాల్సిన సర్వేపై ఈనెల 27 నుంచి మార్చి 1 వరకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని జనగణన సంచాలకులు బుధవారం పేర్కొన్నారు. హౌస్ లిస్టింగ్, హౌస్‌సెన్సెస్ జరపాల్సి ఉంది. దీనికోసం జిల్లా, మండల స్థాయిల్లో పర్యవేక్షణ అధికారులకు శిక్షణ ఉంటుందన్నారు. పర్యవేక్షకులుగా సబ్‌కలెక్టర్లు, సీపీవో, డీఈవో, డీపీవో, డీఎఫ్ఓ, జిల్లా సర్వే అధికారి, జిల్లా పరిషత్తు సీఈవో హాజరవుతారు. పుర కమిషనర్లు, తహసీల్దార్లు ఛార్జ్ సెన్సెస్ హోదాలోను, ఎంపీడీవోలు అదనపు ఛార్జ్ సెన్సెస్ అధికారుల హోదాలో పాల్గొనాలని ఆదేశాలు జారీ చేశారు.

ఒక్క మెట్టు ఉంటే ఒట్టు!



సాలూరు పట్టణంలోని రక్షిత నీటి పథకం దుస్థితి ఇది. మెట్లు శిథిలం కావడంతో మద్దూరుపేట, గాంధీనగర్, నెయ్యిలవీధి, సొర్లిపేట తదితర ప్రాంతాల్లో కలుషిత నీరు సరఫరా అవుతోందని అధికారులకు ప్రజలు ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు. ఈ ట్యాంకు పైకి వెళ్లి క్లోరినేషన్ చేద్దామన్నా వీలుపడని పరిస్థితి. శ్రీకాకుళం పట్టణంలో అతిసారం వ్యాప్తిచెంది పలువురు ఆసుపత్రుల పాలయ్యారు. అలాంటి పరిస్థితులు మన దగ్గర తలెత్తకుండా చర్యలు చేపట్టాల్సి ఉంది. విషయాన్ని కమిషనర్ రత్నకుమార్ వద్ద ప్రస్తావించగా రక్షిత పథకాల మెట్ల నిర్మాణానికి టెండర్లు ఖరారు చేశామని, త్వరలో పనులు చేపడతామని చెప్పారు. – న్యూస్‌టుడే, సాలూరు

నీతిఆయోగ్ సహకారంతో జిల్లా అభివృద్ధి

నీతి ఆయోగ్ ప్రతినిధి ఆయుషితో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రభాకరరెడ్డి

పార్వతీపురం, న్యూస్‌టుడే: నీతిఆయోగ్ పూర్తిస్థాయిలో సహకారాన్ని అందిస్తే మన్యం జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుందని కలెక్టర్ ప్రభాకరరెడ్డి పేర్కొన్నారు. బుధవారం సంస్థ ప్రతినిధి ఆయుషి అగర్వాల్ జిల్లాలో చేపట్టిన పలు కార్యక్రమాలను పరిశీలించారు. అధికారులతో సమావేశం నిర్వహించారు. 2047 నాటికి గ్రామాలు స్వయం సమృద్ధి సాధించేలా తీర్చిదిద్దేందుకు రూపొందించిన 'విలేజ్ ప్లాన్-2047' సక్రమంగా అమలు చేయాలన్నారు. వ్యవసాయం, ఉద్యానం, ఇతర రంగాల ద్వారా రైతులకు అధిక ఆదాయం కల్పించే దిశగా అడుగులు వేస్తున్నామని కలెక్టర్ చెప్పారు. సేవారంగంలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలను అందుకునేందుకు నీతి ఆయోగ్ విజ్ఞాన భాగస్వామిగా నిలవాలని కోరారు.

ఆర్డీవో కీర్తి బదిలీ

విజయనగరం అర్బన్: విజయనగరం రెవెన్యూ డివిజినల్ అధికారిణి దాట్ల కీర్తికి బదిలీ అయ్యింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు విడుదల చేశారు. తదుపరి పోస్టింగ్ కోసం జేఏడీలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.

అగ్రికల్చరల్ ల్యాండ్ లీజు కొరకు కావలెను

రైతులకు ఫిక్స్‌డ్ ఆదాయ అవకాశం

వ్యవసాయ భూమి 15 సంవత్సరాల లీజు కొరకు కావలెను.

విస్తీర్ణం : 1000 ఎకరాలు

ఏరియా : విజయనగరం జిల్లా & పరిసర ప్రాంతాలు

మండలాలు : గజపతినగరం, బొండపల్లి, గంట్యాడ, దత్తి రాజేరు, మెరకముడిదాం, పాచిపెంట, మక్కువ, సీతానగరం, బలిజిపేట, రామభద్రపురం, మానాపురం, బాడంగి, తెర్లాం, సాలూరు, పార్వతీపురం.

1. గజపతినగరానికి 30 కి.మీ సమీపంలో
2. లోడ్ మోసే ట్రక్కులకు రోడ్డు యాక్సెస్ అవసరం
3. ఆసక్తిగల రైతులు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు మరిన్ని వివరాల కొరకు సంప్రదించగలరు.

63091 25656
72079 04289

ముగిసిన ప్రత్యేక అవసరాల పిల్లల పోటీలు

పార్వతీపురం పట్టణం, గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో ప్రత్యేక అవసరాల పిల్లలకు రెండు రోజులుగా నిర్వహించిన పోటీలు బుధవారం ముగిశాయి. పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో రెండో రోజు భవిత కేంద్రంలో కాగితం పువ్వులు, బొమ్మలు, పుష్పగుచ్ఛాల తయారీ పోటీలు జరిగాయి. వివిధ మండలాల నుంచి పిల్లలు పోటీల్లో పాల్గొన్నారు. సహిత విద్య జిల్లా కోఆర్డినేటర్ భానుమూర్తి, డీవీఎంఎం పాఠశాల హెచ్‌ఎం శ్రీధర్ పర్యవేక్షించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

● క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు ఎంపికలు కొనసాగుతున్నాయి. నర్సిపురం ఉన్నత పాఠశాల మైదానంలో జరుగుతున్న ఈ పోటీల్లో బుధవారం వీరఘట్టం, గరుగుబిల్లి, కొమరాడ మండలాల నుంచి 150 మంది హాజరయ్యారు.



విజయనగరం జిల్లా: ధర్మాన టీవీఎస్, విజయనగరం: 9014143226 | పవన్ శేఖర్ టీవీఎస్, విజయనగరం: 7780241677 | శ్రీనివాస ఆటోమొబైల్స్, పార్వతీపురం : 9848433017 | అమృతవర్షిణి ఆటోమొబైల్స్, ఎస్ కోట: 9246671219 | గాయత్రి మోటర్స్, బొబ్బిలి: 9440193098 | పద్మశ్రీ ఆటోమొబైల్స్, సాలూరు: 9010614619 | వినాయక ఆటోమొబైల్స్, గజపతినగరం: 9949278793 | వెంకట సాయి ఏజెన్సీస్, పూసపాటి రేగ: 9392542348 | ధర్మాన టీవీఎస్, రాజం 9010074740 | లీలా సాయి మోటార్స్, చీపురుపల్లి : 8639015726 | ధర్మశాస్తా ఆటోమొబైల్స్, రామభద్రపురం: 8008335311.

(c) eenadu

ట్రైథ్లాన్ మీట్‌లో అభివందన ప్రతిభ

విజయనగరం బాబామెట్ట, పార్వతీపురం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ వేదికపై మన్యం మహిళ సత్తా చాటింది. కొమరాడకు చెందిన బొబ్బిలి అభివందనయ్యలు ఇటీవల కొలంబోలో జరిగిన ట్రైథ్లాన్ మీట్‌లో మెరిశారు. 35-39 ఏళ్ల విభాగంలో 1.9 కి.మీ.ల ఈత, 90 కి.మీ.ల సైక్లింగ్, 21.8 కి.మీ.ల(హాఫ్ మారథాన్) పరుగులో ప్రథమ స్థానం సాధించారు. భర్త వెంకటేశ్‌తో కలిసి చెన్నైలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు.

పరిశోధనలకు ప్రాధాన్యం

అధ్యాపకులు, వైద్య నిపుణులు, విద్యార్థులతో చంద్రశేఖర్

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: ప్రస్తుత కాలంలో వైద్య రంగం కీలకమని, ఈ దశలోనే పరిశోధనలకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్ సూచించారు. బుధవారం విజయనగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాలను ఆయన సందర్శించారు. యూజీ, పీజీ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందితో సమావేశమయ్యారు. పరిశోధన కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు రూ.50 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. విద్యార్థుల క్రీడా సాధనకు రూ.10 లక్షలు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఇ-జర్నల్స్ సభ్యత్వాన్ని తీసుకోవాలని, తద్వారా అత్యాధునిక వైద్య పరిజ్ఞానం అందుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ బి.దేవి మాధవి, మహారాజా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ అల్లు పద్మజ, విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యుడు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు జేసీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాముల తనిఖీ

నెల్లిమర్ల: నెల్లిమర్లలోని ఈవీఎం గోదామును కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. భద్రతకున్న సీళ్లు, తాళాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసు బందోబస్తు నిర్వహణపై సమీక్షించి అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. తహసీల్దార్ శ్రీకాంత్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ప్రసాదరావు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

గోదాము సీళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి

కనకమహాలక్ష్మి జాతర ఆదాయం రూ.28 లక్షలు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లిలో జరిగిన కనక మహాలక్ష్మి అమ్మవారి జాతరలో హుండీ, దర్శన టికెట్లు, విరాళాల ద్వారా మొత్తం రూ.28,09,996 ఆదాయం వచ్చినట్లు ఈవో ఎస్.నాగజ్యోతి తెలిపారు. జాతర సందర్భంగా దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన హుండీలను దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్యాంప్రసాద్ పర్యవేక్షణలో బుధవారం లెక్కించారు. గతేడాది కన్నా రూ.3,43,718 పెరిగిందని పేర్కొన్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ గవిడి నాగరాజు, వైస్ ఛైర్మన్ పి.త్రినాథరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో నష్టం

కొత్తవలస, గజపతినగరం, దత్తిరాజేరు, న్యూస్‌టుడే: కొత్తవలసలో బుధవారం మధ్యాహ్నం తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసింది. ఈదురు గాలులు బలంగా వీచాయి. దీంతో కూడలిలో రహదారి పక్కన ఫ్లెక్సీలు నేలకొరిగాయి. ఆ సమయంలో ఎవరూ లేకపోవడం ప్రమాదం తప్పింది. పలుచోట్ల చెట్ల కొమ్మలు విద్యుత్తు తీగలపై పడటంతో సరఫరా నిలిచిపోయింది. సంతపాలెం, దేశపాత్రునిపాలెంలో రెండేసి స్తంభాలు నేలకొరిగాయి. ట్రాన్స్‌కో ఏఈ సూరిబాబు ఆధ్వర్యంలో సిబ్బంది పునరుద్ధరిస్తున్నారు. ● గజపతినగరం, దత్తిరాజేరు మండలాల పరిధిలో పెదకాడ, సీతారాంపురం, కోమటి రాజుపేట, దేవుపేట, తుమ్మికాపల్లి, లోగిస, కెంగువ, పోరలి, దాసుపేట, గడసాం గ్రామాల్లో సుమారు 150 ఎకరాల్లో మొక్కజొన్న పంట పాడయిందని రైతులు తెలిపారు. చేతికంది దశలో ఇలా జరిగిందని కంటతడి పెట్టారు.

గజపతినగరంలో విద్యుత్తు తీగలపై పడ్డ చెట్టుకొమ్మలను తొలగిస్తున్న సిబ్బంది

కొత్తవలస కూడలిలో కూరగాయల దుకాణంపై విరిగిపడిన ఫ్లెక్సీ

దత్తిరాజేరు మండలం పోరలిలో నేలకొరిగిన మొక్కజొన్న పంట

నగర వనం చూసేద్దాం రండి!

రూ.2 కోట్లతో సుందరీకరణ పనులు

న్యూస్‌టుడే, డెంకాడ

విజయనగరం పూల్‌బాగ్ రిజర్వు ఫారెస్ట్ పరిధిలోని డెంకాడ మండలం చేతనపల్లి వద్ద ఏర్పాటు చేసిన 'నగర వనం' సందర్శకులకు ఆహ్వానం పలుకుతోంది. విజయనగరం నుంచి కుమిలి, మంగినాపల్లి వెళ్లే దారిలో దయానంద్‌గర్ - బెనాపల్లి మధ్యలో ఆర్అండ్‌బీ రహదారి పక్కన దీన్ని ఇప్పటికే నిర్మించారు. ప్రస్తుతం మరో రూ.2 కోట్లతో సుందరీకరణ పనులు చేపడుతున్నారు. 90 శాతం మేర పనులు పూర్తయ్యాయి. మరికొన్ని రోజుల్లో పర్యాటకులకు పూర్తి ఆహ్లాదం పంచనుంది.

ఓపెన్ జిమ్‌లో ఆడుకుంటున్న పిల్లలు

ఏమేం ఏర్పాటు చేశారంటే..

పర్యాటకులను ఆకట్టుకునేందుకు వనాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. ● ప్రధాన ముఖ ద్వారం ● జంతువులు, పక్షుల చిత్రాల ప్రదర్శనశాల ● సందర్శకుల విశ్రాంతి కోసం నాలుగు పర్ణశాలలు (పగోడాలు) ● ఓపెన్ జిమ్, యోగా కేంద్రం ● కూర్చొనేందుకు 20 బల్లలు, పిల్లలు ఆడుకునేందుకు ఆట సామగ్రి ● 14 చోట్ల సౌర విద్యుద్దీపాలు ● వీటితోపాటు నక్షత్ర వనం, పంచవటి పేర్లతో గార్డెన్లు, ప్రకృతి అందాలను తిలకించేందుకు 'వాచ్ టవర్' ఫుడ్‌కోర్టు, వాటర్ ట్యాంక్ నిర్మాణ దశలో ఉన్నాయి. ● యువత సైక్లింగ్ కోసం సైకిళ్లు అద్దెకిస్తారు.

ఆకట్టుకుంటున్న పెయింటింగ్

ప్రవేశ రుసుము ఇలా..

సందర్శకుల విశ్రాంతి కోసం నిర్మించిన పగోడా

విహారయాత్రలో భాగంగా సందర్శకులు, విద్యార్థులు ప్రకృతి అందాలను, అటవీ ప్రాంతాన్ని తిలకించేందుకు ప్రవేశ రుసుము కింద పెద్దల నుంచి రూ.20, చిన్నారులకు రూ.10 తీసుకుంటున్నామని, విద్యార్థుల వన భోజనాలకు ఇది దోహదపడుతుందని అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు.

90 శాతం పూర్తి..

నగరవనంలో సుందరీకరణ పనులు 90 శాతం మేర పూర్తయ్యాయి. సందర్శకుల సౌకర్యార్థం ఫుడ్‌కోర్టు, ప్రకృతి అందాలను తిలకించేందుకు 'వాచ్ టవర్' నిర్మాణాలు జరుగుతున్నాయి. మిగిలినవి మార్చి నెలాఖరు నాటికి పూర్తిచేస్తాం. ప్రస్తుతం సందర్శకులను అనుమతిస్తున్నాం.

- రామ్‌నరేశ్, అటవీ రేంజ్ అధికారి.

నెట్టుకుంటూ వెళ్తాడు.. నచ్చినచోట తాకట్టు పెడతాడు!

నగరంలో బైక్‌ల దొంగ అరెస్టు

న్యూస్‌టుడే, అయ్యన్నపేట

అతడో దొంగ. ఆ వృత్తిలో ఏళ్ల అనుభవం ఉంది. ద్విచక్ర వాహనాలను మాత్రం నెట్టుకుంటూనే వెళ్తాడు. ఎందుకంటారా.. దొంగతనం నిజమే. ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు అలా నడిపించుకుంటూ వెళ్లి తాకట్టు పెట్టేస్తాడు. అందిన సొమ్ముతో జల్సాలు చేస్తాడు. కొన్నేళ్లుగా తప్పించుకుని తిరుగుతున్న నిందితుడిని విజయనగరం పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. ఎస్పీ దామోదర్ వివరాల ప్రకారం.. ఇటీవల నగరంలో వరుసగా బైక్‌లు చోరీకి గురవుతున్నాయి. బాధితుల ఫిర్యాదుతో పోలీసులు పలుచోట్ల సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అందులోని రికార్డింగ్‌ల మేరకు చోరీలకు పాల్పడుతున్నది శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం చిల్లపేటకు చెందిన జి.ఆదినారాయణగా గుర్తించారు. బాబామెట్ట వద్ద అరెస్టు చేశారు. నిందితుడు ఆరేళ్ల నుంచి నగరంలోని సుంకి రవీధిలో నివాసం ఉంటున్నాడు. వైజాగ్ వాహనాలను చోరీకి వెళ్తుంటాడు. ఈ క్రమంలో తాళం వేయని బైక్‌లను చోరీ చేసి మెకానిక్, బంధువుల వద్ద తాకట్టు పెడుతూ సొమ్ము చేసుకుంటున్నాడు. స్వాధీనం చేసుకున్న బళ్లను కోర్టు ఆదేశాలతో బాధితులకు అందిస్తామని ఎస్పీ తెలిపారు.

మోటారు సైకిళ్ల దొంగతో పోలీసులు

గర్భిణుల్లో ప్రమాదకర లక్షణాలు గుర్తించాలి

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో భాస్కరరావు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: గర్భిణుల్లో ప్రమాదకర లక్షణాలను ముందస్తుగా గుర్తించి సకాలంలో చికిత్స అందించాలని డీఎంహెచ్‌వో భాస్కరరావు సిబ్బందికి సూచించారు. బుధవారం ఎన్జీవో హోంలో హైరిస్క్ గర్భిణుల ఆరోగ్య నిర్వహణ, నియమాలపై శిక్షణ కార్యక్రమం జరిగింది. అర్మాన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు డాక్టర్ కె.విద్యాసాగర్, స్త్రీ వైద్య నిపుణులు పవర్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. రక్తహీనత, అధిక రక్తపోటు, అక్లాంపియా, దీర్ఘకాలంగా ఉండే జ్వరాలు, తక్కువ వయసులో గర్భం దాల్చడం తదితరులను హైరిస్క్ గర్భిణులుగా నమోదు చేయాలన్నారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి వై.విజయ మోహన్, ఎన్‌సీడీ అధికారి జగన్మోహనరావు, ప్రోగ్రాం అధికారి సూర్య కౌశిక్, స్త్రీ వైద్య నిపుణులు సౌమ్యశ్రీ, నిహారిక, పర్యవేక్షకులు విజయలక్ష్మి పాల్గొన్నారు.

'వసతులు కల్పించకుండా ఎలా వెళ్తాం'

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: టిడ్కో ఇళ్ల సముదాయాల్లో సౌకర్యాలు కల్పించాలని, నివాసయోగ్యానికి అనుగుణంగా మార్చాలని లబ్ధిదారులు కోరారు. విజయనగరంలోని బాలాజీ కూడలిలో ఉన్న ప్రజా గ్రంథాలయంలో బుధవారం మాట్లాడారు. తాగునీరు, రోడ్లు, కాలువలు తదితర సౌకర్యాలు లేకుండా వెళ్లమంటున్నారని, పిల్లలతో ఇబ్బంది పడతామని చెప్పారు. గతంలో తీసుకున్న రుణాలను చెల్లించకపోవడంతో వేలం వేసేందుకు బ్యాంకులు నోటీసులు ఇస్తున్నాయని, ఏం చేయాలో అర్థం కావడం లేదన్నారు. అధికారులు స్పందించి, న్యాయం చేయాలని విన్నవించారు.

నోటీసులు చూపిస్తున్న టిడ్కో గృహాల లబ్ధిదారులు

వ్యసనాలకు బానిసై చోరీలు

● గొలుసు దొంగతనాలకు పాల్పడిన వ్యక్తి అరెస్టు
● 192 గ్రాముల బంగారు ఆభరణాల స్వాధీనం

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ మాధవరెడ్డి

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించాడు. ప్లంబింగ్ నైపుణ్యంతో మరింత కష్టపడి నాలుగు కాసులు సంపాదించాడు. అంతా సాఫీగా సాగుతున్న తరుణంలో బెట్టింగ్‌లు, చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. ఆదాయం చాలక ఒంటరి మహిళలే లక్ష్యంగా చేసుకుని వారి మెడలోని బంగారు గొలుసులను అపహరించాడు. రెండేళ్లలో రూ.లక్షల సొత్తు దోచేసిన దొంగ ఎట్టకేలకు పోలీసులకు చిక్కి జైలు పాలయ్యాడు. బుధవారం ఎస్పీ మాధవ రెడ్డి కేసు వివరాలు వెల్లడించారు. కొత్తబెలగాం ప్రాంతానికి చెందిన కె.గిరి రాజశేఖర్ ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, ఇతర చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. దీంతో 2024 నుంచి ద్విచక్ర వాహనంపై వెళ్తూ గొలుసు దొంగతనాలు మొదలుపెట్టాడు. సీతానగరం పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా రాజశేఖర్ చిక్కాడు.

14 కేసులు.. రూ.29 లక్షలు

ఇతనిపై 2024 నుంచి ఇప్పటి వరకు వివిధ పోలీసు స్టేషన్లలో 14 కేసులు నమోదయ్యాయి. సీతానగరంలో మూడు, బలిజిపేటలో ఒకటి, వీరఘట్టంలో 4, చినమేరంగిలో రెండు, గరుగుబిల్లిలో రెండు, పాలకొండలో రెండు ఉన్నాయి. నిందితుడి నుంచి 192 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.29 లక్షలు ఉంటుందని ఆయన వెల్లడించారు. కేసులో కీలకపాత్ర వహించిన పార్వతీపురం రూరల్ సర్కిల్ పోలీసులు, ఎస్పీ, క్రైమ్ బృందాలను ఎస్పీ అభినందించారు.

పని ఇవ్వకుంటే భృతి గ్యారెంటీ

● వీబీజీ-రామ్‌జీతో వేతనదారులకు ఊరట

న్యూస్‌టుడే, కొత్తవలస

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో ఏప్రిల్ నుంచి వీబీజీ రామ్‌జీ చట్టాన్ని కేంద్రం అమల్లోకి తేనుంది. కూలీలకు సాంత్వన చేకూరేలా మార్పులు చేసింది. పని కోరుతూ వేతనదారులు శ్రామికులు దరఖాస్తు చేసిన తర్వాత తప్పనిసరిగా మంజూరు చేయాలి. లేదంటే నిరుద్యోగ భృతి పొందే విధంగా వీలు కల్పించింది. దీంతో వేతనదారులకు ఊరట కలగనుంది. ప్రజల ప్రయోజనాలు, సుస్థిరమైన జీవనోపాధి లక్ష్యంగా పథకాన్ని సవరించారు. దీనికి సంబంధించిన మార్గదర్శకాలను రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ తరఫున సంచాలకుడు వై.వి.కె.షణ్ముఖ్ కుమార్ ఇప్పటికే జారీ చేశారు. మండలస్థాయిలో కార్యక్రమం అమలుకు పథక సంచాలకురాలు ఎస్.శారదాదేవి ఆదేశాలిచ్చారు.

మార్పులు చేశారిలా..

● పనిదినాలను 100 నుంచి 125 రోజులకు పెంపు ● వేతనాల చెల్లింపులో జాప్యానికి గానూ పరిహారం ● పనుల ప్రణాళికను గ్రామ సభలో నిర్ణయించడం ● నీటి భద్రత, సంరక్షణ, గ్రామీణ మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

● గ్రామస్థాయిలో చేపట్టే పనులను వికసిత్ భారత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలో నమోదు చేయడం ద్వారా అవినీతికి అడ్డుకట్ట ● వ్యవసాయ పనులకు గానూ రాష్ట్ర ప్రభుత్వం తరఫున 60 పనిదినాలు కేటాయింపు

● పనుల వివరాలను నేరుగా గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి పొందే వీలుంది.

వివరాలిలా.. మండలాలు: 27, పంచాయతీలు: 776, జాబ్ కార్డుల సంఖ్య: 3.66 లక్షలు, యాక్టివ్‌గా ఉన్నవి: 3.37 లక్షలు, మొత్తం కూలీలు: 6.26 లక్షలు, ప్రస్తుతం పనులు చేస్తున్నవారు: 5.43 లక్షలు

భర్త వేధింపులతోనే మాధవీదేవి ఆత్మహత్య

వివరాలు వెల్లడిస్తున్న సీఐ నారాయణరావు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: భర్త ప్రేరేపించడంతోనే బొబ్బిలిలోని కుమ్మరి వీధికి చెందిన సుంకరి మాధవీదేవి ఆత్మహత్య చేసుకున్నారని, నిందితుడిని అరెస్టు చేశామని సీఐ నారాయణ రావు తెలిపారు. బొబ్బిలి పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఆ వివరాలు వెల్లడించారు. మాధవీదేవి 16 ఏళ్ల క్రితం పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో గణిత ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న సమయంలో అక్కడ బస్సు క్లీనర్‌గా పనిచేసిన మర్రి నరేష్‌ను ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి కుమారుడు, కుమార్తె. కొన్నాళ్లకు మద్యానికి అలవాటుపడిన నరేష్.. భార్యను వేధించడం మొదలుపెట్టాడు. పాఠశాల విషయాలు మాట్లాడేందుకు ఉపాధ్యాయులు ఫోన్ చేసేవారు. నిందితుడు.. వారితో అక్రమ సంబంధాలు అంటగట్టడం, మాటలతో వేధించడం చేసేవాడు. ఈనెల 21న రాత్రి మద్యంతాగి వచ్చిన నరేష్ మాధవీదేవితో గొడవకు దిగాడు. ఇక భరించలేనని, ఉరివేసుకుంటానని బెదిరించినా పట్టించుకోలేదు. దీంతో రాత్రి 12.40 గంటల సమయంలో ఆమె ఉరివేసుకుంది. స్టూల్ కింద పడడంతో నిద్రలో ఉన్న భర్త లేచి బంధువుల సాయంతో ప్రభుత్వాసుపత్రికి తరలించాడు. అప్పటికే ఆమె మృతిచెందినట్లు వైద్యులు చెప్పారు.

సీఎం పర్యటన విజయవంతం చేద్దాం

వీసీలో మంత్రి అనిత

వీసీలో పాల్గొన్న కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి, ఇతర అధికారులు

చీపురుపల్లి, చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, ముఖ్యమంతి చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయాలని విజయనగరం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. ఈ నెల 28న చీపురుపల్లి మండలం పైలపేట గ్రామానికి సీఎం రానున్న నేపథ్యంలో బుధవారం అమరావతి నుంచి మంత్రి వీసీ నిర్వహించారు. మండల పరిషత్తు కార్యాలయంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు. పర్యటన ఏర్పాట్లను కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి ఆమెకు వివరించారు. బందోబస్తు విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఏఎస్పీ పి.సౌమ్యలతకు సూచించారు. విధుల్లో అలసత్వం వద్దన్నారు. జేసీ సేధుమాధవన్, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు పాల్గొన్నారు.

★ కలెక్టరు రాంసుందర్‌రెడ్డి, సీఎంవో అధికారి ధనుష్, జేసీ సేధుమాధవన్ పైలపేట గ్రామాన్ని సందర్శించారు. ఏర్పాట్లపై చర్చించారు. పార్కింగ్‌కు గుర్తించిన స్థలంలో జరుగుతున్న పనుల గురించి ఆరా తీశారు.

ప్రాంతీయాసుపత్రిని సందర్శించే అవకాశం

ముఖ్యమంత్రి ఆ రోజు చీపురుపల్లి ప్రాంతీయాసుపత్రికి వచ్చే అవకాశం ఉన్నందున కలెక్టర్, జేసీ ఆ ప్రాంగణాన్ని పరిశీలించారు. అదేరోజు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని వీడియో సమావేశం నిర్వహించనున్నందున చంద్రబాబు ఇక్కడి నుంచే పాల్గొనేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. డీసీహెచ్ఎస్ పద్మశ్రీరాణి వీటిని పర్యవేక్షించారు.

సాంకేతిక విద్యను అందిపుచ్చుకోవాలి

ఉపాధ్యాయులతో నోడల్ అధికారి నీరజ్‌కుమార్, డీఈవో మాణిక్యంనాయుడు, ఏపీసీ రామారావు

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులంతా సాంకేతిక విద్యను అందిపుచ్చుకోవాలని పీఎంశ్రీ పాఠశాల నోడల్ అధికారి నీరజ్‌కుమార్ గయాగి సూచించారు. బుధవారం విజయనగరం మండలం మలిచర్లలోని జిల్లా పరిషత్తు పాఠశాలను(పీఎంశ్రీ) పరిశీలించారు. సదుపాయాలు, బోధన తీరు, క్రీడల నిర్వహణ తదితర అంశాలపై ఆరా తీశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నాయని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉత్తమ విద్యావంతులుగా మారాలన్నారు. డీఈవో యు.మాణిక్యంనాయుడు, సమగ్ర శిక్షా ఏపీసీ రామారావు, ప్రధానోపాధ్యాయురాలు సుజాత తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రాకూడదు

పార్వతీపురం, న్యూస్‌టుడే: వేసవిలో ఎక్కడా దాహం కేకలు వినిపించకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ప్రభాకరరెడ్డి సిబ్బందిని ఆదేశించారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం, పంచాయతీ పాలన యంత్రాంగంతో బుధవారం వీసీ నిర్వహించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నీటి పంపిణీ వ్యవస్థలు తనిఖీ చేయాలని సూచించారు. క్రాష్ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామాన్ని సందర్శించి, బోరుబావుల ద్వారా నీరందించేలా చూడాలన్నారు. మోటార్లు మరమ్మతులకు గురైతే వెంటనే బాగు చేయాలని, లేకుంటే కొత్తవి అమర్చేందుకు సిద్ధం చేసుకోవాలన్నారు. నీరు కలుషితం కాకుండా చూడాలని సూచించారు. బహిరంగ మలవిసర్జన జరగకుండా ప్రజలను చైతన్యం చేయాలన్నారు. సబ్‌కలెక్టర్లు పవార్‌స్వప్నిల్ జగన్నాథ్, వైశాలి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో రెవెన్యూ క్లినిక్‌లు

రెవెన్యూ అధికారులు తమ పరిధిలోని గ్రామాల్లో ప్రతి గురువారం రెవెన్యూ క్లినిక్‌లు నిర్వహించాలని కలెక్టర్ ప్రభాకరరెడ్డి ఆదేశించారు. జిల్లా రెవెన్యూ క్లినిక్‌ను బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించి మాట్లాడారు. ఆర్వోలకు సూచనలు చేశారు.

ఎత్తిపోయండి నిధులు.. తడపండి పంటలు

సాగునీరందక అన్నదాతల అవస్థలు

న్యూస్‌టుడే, సీతంపేట, పాచిపెంట, కురుపాం గ్రామీణం, సీతానగరం, పాలకొండ, భామిని, వీరఘట్టం

నదులు, వాగులు, జలాశయాల నీటిని శివారు పొలాలకు అందించేందుకు గతంలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాలు నిర్మించారు. తర్వాత వచ్చిన వైకాపా పాలనలో వీటిని కనీసం పట్టించుకోకపోవడంతో ఆశయం అటకెక్కింది. నిర్వహణ లేక పాడై మూలకు చేరుతున్నాయి. కొన్నిచోట్ల పథకాల పనులు ప్రారంభించి మధ్యలో వదిలేశారు. చెంతనే నీరున్నా నేల తడవలేకుంది. రైతులకు అవస్థలే మిగులుతున్నాయి. కొందరు.. వాగులు, చెరువులు, నదుల్లో మోటార్లను ఏర్పాటు చేసుకొని, పొలాలకు నీటిని మళ్లించుకుని సాగు చేస్తున్నారు.

మూలకు చేరుతున్నాయి..

ఆయా చోట్ల ఏర్పాటు చేసిన పథకాలకు చెందిన మోటార్లు, పైపులు, ప్యానెళ్లు పాడయ్యాయి. పాచిపెంట మండలం కేసలి, కొటికిపెంట గ్రామాలకు చెందిన 300 ఎకరాలకు సాగునీరు అందించేందుకు కేసలి వద్ద రూ.1.60 కోట్లతో ఏడేళ్ల కిందట నిర్మించ తలపెట్టిన ఎత్తిపోతల పథకం పనులు పడకేశాయి. నాలుగేళ్లుగా ముందుకు సాగలేదు. పెద్దగెడ్డ జలాశయం వద్ద ఊట బావి, పొలాల్లో భూగర్భ పైపులు, విద్యుత్తు నియంత్రిక ఏర్పాటు చేశారు. పాలకొండలోని చినమంగళాపురంలో నిర్వహణ లేక కొన్నేళ్లకే మూలకు చేరింది. గత తెదేపా హయాంలో రూ.45 లక్షలతో మరమ్మతులు చేయించినా ఫలితం లేకపోయింది. కురుపాం మండలం సప్పగొత్తిలి వద్ద పొదలతో నిండి చుక్కనీరు అందించని పరిస్థితి. ఉన్నతాధికారులకు విన్నవించినా పనుల్లో కదలిక లేదు. భామినిలోని పథకాలు హుద్‌హుద్ తుపానుకు పాడవగా ఇంతవరకు బాగు చేయలేదు. సీతానగరం మండలంలో పైపులైన్ లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

పనిచేయని ఎత్తి పోతల పథకం

జిల్లాలో ప్రాజెక్టుల వివరాలిలా..

పథకం	మండలం	ఆయకట్టు (ఎకరాల్లో)	అంచనా విలువ (రూ.లక్షల్లో)
ముకుందాపురం	సీతంపేట	190	62
పసుకుడి	భామిని	450	24
లివిరి	భామిని	350	24
నేరడి–బి	భామిని	550	45
చిన్నమంగళాపురం	పాలకొండ	205	18
గాదెలవలస	సీతానగరం	450	100
కొత్తవలస	సీతానగరం	385	54
సప్పగొత్తిలి	కురుపాం	150	50

కూటమిపైనే ఆశలు..

రాష్ట్రంలో 611 ఎత్తిపోతల పథకాలను పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించినట్లు, అందుకు అనుగుణంగా రూ.595 కోట్ల ప్రతిపాదనలను పంపినట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శాసనసభలో వెల్లడించారు. వీటి నిర్వహణ భారం రైతులపై పడకుండా అయిదేళ్లకు రూ.756 కోట్లు వెచ్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు, అధికారులు ఈ పథకాలపై ప్రత్యేక దృష్టిసారిస్తే((((అన్నదాతలకు మేలు చేకూరుతుంది.

తుప్పు పడుతున్న పైపులు

పద్మం సిల్వర్ జ్యువెలరీ ప్రారంభం

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పట్టణం పరిధి పాలకొండ రహదారిలోని సీఎంఆర్ షాపింగ్ మాల్‌లో పద్మం సిల్వర్ జ్యువెలరీని తెదేపా సీనియర్ నాయకుడు కోండ్రు జగదీష్ బుధవారం ప్రారంభించారు. సీఎంఆర్ గ్రూప్ సంస్థల అధినేత మావూరి వెంకటరమణ మాట్లాడుతూ.. ఆభరణాలతో పాటు అద్భుతమైన ఆఫర్లున్నట్లు చెప్పారు. ప్రథమ కొనుగోలుదారు గ్రంధి ప్రకాశరావు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న తెదేపా నాయకుడు కోండ్రు జగదీష్

EENADU Classifieds

JOBS

Haier Exclusive Service Centerలో M.S.ఆఫీస్ సాఫ్ట్ స్కిల్స్ అనుభవజ్ఞులైన Female కావలెను. VZM ✆ 9381973800.

శ్రీశ్రీ ఇనిస్టిట్యూట్‌లో పనిచేయుటకు తెలుగు & ఇంగ్లీష్ DTP / Photoshop / Online work వచ్చిన కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. Phone No. 8919954196, 6304043376.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

సుద్దులతో సరిపెడతారా..
శుద్ధ జలమందిస్తారా?

– న్యూస్‌టుడే, పాలకొండ, గ్రామీణం, సాలూరు, మక్కువ

సాలూరు: కాలువలో పైపులైన్లు

పురాతన పైపులు.. శుభ్రతకు నోచుకోని రక్షిత పథకాలు.. మురుగు కాలువల్లో లైన్లు.. తరచూ కలుషిత నీరు సరఫరా... ఇదీ జిల్లాలోని పలు ప్రాంతాల్లో పరిస్థితి. ప్రధానంగా పట్టణాల్లో ఈ సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అధికారులు చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా ఉంటోంది. శ్రీకాకుళంలో కలుషిత నీటితో అతిసారం ప్రబలుతున్న నేపథ్యంలో మన్యంలో ఆందోళన నెలకొంటోంది.

ఇదీ పరిస్థితి..

పాలకొండ నగరపంచాయతీ పరిధిలో నాలుగు రక్షిత పథకాలు ఉన్నాయి. వీటిని తరచూ శుభ్రం చేయడం లేదు. ట్యాంకులను క్లోరినేషన్ మాత్రం చేస్తున్నారు. పురాతన పైపులు కావడంతో ఎక్కడికక్కడ లీకులు ఏర్పడ్డాయి. పలుమార్లు ప్రధాన కుళాయిల ద్వారా తుప్పుతో కూడిన మట్టి సరఫరా అవుతోంది. ఇటీవల కోమటిపేట, ఆంజనేయనగర్, నీలమ్మ కాలనీ, భాసూరువారివీధి, వడ్డాదివారివీధి, గెద్ద వీధి, వడమలో ఈ సమస్య తలెత్తింది. కాలువల పక్క నుంచి పైపులు ఉండడం, లీకులు కారణంగా ఇబ్బంది వస్తోందని స్థానికులు తెలిపారు. ప్రైవేటు కుళాయిలు సైతం మురుగు కాలువల్లోనే ఉన్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో రంగు మారిన నీరు సరఫరా అవుతోంది. లీకులు సరిచేసిన సమయాల్లో, పాడైన పైపుల మరమ్మతులు, మోటార్లు పాడైన తర్వాత సరఫరా లేక అవస్థలు తప్పడం లేదు. ★ సాలూరులోనూ ఇదే పరిస్థితి. ఆయా రక్షిత పథకాల మెట్లు పాడవ్వడంతో సక్రమంగా శుభ్రం చేయడంలేదు. కొన్నిచోట్ల కాలువల్లో పైపులు ఉన్నాయి. ★ మక్కువ మేజర్ పంచాయతీలో మంచి నీటి వ్యవస్థ దశాబ్దాల కాలం నాటిది. అందువల్ల ఎప్పటికప్పుడు మరమ్మతులకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతోంది. ఆయా ప్రాంతాల్లో కుళాయిలు అమర్చక భూగర్భ లైన్‌కు ప్లాస్టిక్ పైపులు అమర్చి నీరు పట్టుకుంటున్నారు. రక్షిత పథకాలు శుభ్రం చేస్తున్నామని, నీటి నిర్వహణ పర్యవేక్షిస్తున్నామని పాలకొండ కమిషనర్ రత్నరాజ్ తెలిపారు.

ఇంకెన్నాళ్లు.. భయం నీడన చదువులు

సాలూరు పట్టణంలోని పీఎన్ బొడ్డవలస ప్రాథమిక పాఠశాల దుస్థితి ఇది.. ఇక్కడ పాత భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. చిన్నారులు విశ్రాంతి సమయాల్లో ఆడుకుంటూ అటు వెళ్తుంటారు. ఏమాత్రం ఆదమరిచినా అంతే సంగతులు. కూలిపోయి ఏం ప్రమాదం ముంచుకొస్తుందోనని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. వీటిని తొలగించాలని పలుమార్లు కోరుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ప్రమాదం జరగకముందే స్పందించాలని విన్నవించారు. పాడైన భవనాలు తొలగించేందుకు ప్రతిపాదనలు చేస్తామని పుర డీఈ ప్రసాద్ తెలిపారు.

– న్యూస్‌టుడే, సాలూరు

విద్యార్థులూ ఆరోగ్యం జాగ్రత్త సుమా..

భామిని, న్యూస్‌టుడే: పరీక్షల సమయం కావడంతో విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని, ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే చదువుపై ప్రతికూల ప్రభావం పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తగిన నిద్ర, పోషకాహారం, క్రమబద్ధమైన చదువు లేకుంటే ఒత్తిడికి గురై ఏకాగ్రత కోల్పోతారని, జ్ఞాపక శక్తి తగ్గుతుందని చెబుతున్నారు. ఈ నెల 23 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. మార్చి 16 నుంచి పదో తరగతికి జరగనున్నాయి. పరీక్షల భయంతో కొందరు విద్యార్థులు రాత్రంతా మేల్కొని చదవడం, భోజనం మానేయడం, ఎక్కువగా టీ, కాఫీ తీసుకోవడం చేస్తుంటారు. ఇవి శరీరాన్ని బలహీనపరుస్తాయి. అలసట, తలనొప్పి, ఆందోళనకు కారణమవుతాయి. రోజుకు కనీసం 7 నుంచి 8 గంటల నిద్ర, సమయానికి భోజనం తప్పనిసరి అని వైద్యులు పేర్కొంటున్నారు. ★ తల్లిదండ్రులు పిల్లలను ఖాళీ కడుపుతో పాఠశాలలకు పంపవద్దు. తినకుండా వెళ్తే నీరసం వచ్చి, చదువుపై దృష్టిసారించలేరు. జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండి, పండ్లు తీసుకోవాలి. సరైన ఆరోగ్య సూత్రాలు పాటిస్తే ఏకాగ్రత పెరుగుతుందని డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయపార్వతి తెలిపారు. సిలబస్ ఎక్కువ ఉందని విద్యార్థులు ఆందోళన చెందకూడదని, కొత్త పాఠాలు కాకుండా చదివినవి పునశ్చరణ చేస్తే ఉపయోగం ఉంటుందని ఎంఈవోలు శ్రీనివాసరావు, భాస్కరరావు వివరించారు.

మేల్కొంటే.. మేలు

పాలకొండలో భగీరథ, కిష్టప్ప, రాయుడు చెరువులు పూడికలతో నిండిపోయాయి. పెదకోటిపల్లిలో గంగమ్మ చెరువు, లుంబూరులోని గుడివాడ చెరువు, పద్మాపురంలో పద్మసాగరం, అట్టలి, పీఆర్‌రాజుపేటలో చెరువుల్లో తూటుకాడలు పెరిగిపోయి నీటి నిల్వ సామర్థ్యం కోల్పోతున్నాయి. పూర్తిస్థాయిలో పూడికలు తొలగించి బాగు చేయిస్తే రానున్న ఖరీఫ్‌లో వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుంది. సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లానని, పూడిక తొలగించి, నీరు పారేలా చూస్తామని సాగునీటి సంఘాల రెగ్యులేటరీ కమిటీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

దారంతా రాళ్లు.. తప్పవు ఇక్కట్లు

కురుపాం మండలం ఏగులవాడ పంచాయతీ జోడుమానుగూడ గ్రామానికి వెళ్లే రహదారి దుస్థితి ఇది. దారి పొడవునా రాళ్లు తేలి అధ్వానంగా తయారైంది. దీంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వాహనదారులు, గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందన్నారు. పరిశీలించి, రహదారి బాగు చేసేందుకు ప్రతిపాదనలు పంపుతామని పంచాయతీరాజ్ శాఖ డీఈ శ్రీనివాసరావు తెలిపారు. – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

సగంలో నిలిచి.. తుప్పలు మొలిచి

జియ్యమ్మవలస మండలంలోని శిఖబడి గ్రామంలో అంగన్‌వాడీ భవనం అసంపూర్తిగా దర్శనమిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో నాడు-నేడులో భాగంగా రూ.లక్షతో దీని నిర్మాణం చేపట్టారు. స్లాబ్ వరకు జరిగిన తర్వాత పలు కారణాలతో ఆగిపోయింది. తర్వాత ఒక్క అడుగూ ముందుకు పడలేదు. దీంతో ప్రాంగణంలో పనికిరాని మొక్కలు పెరిగి పరిసరాలు అధ్వానంగా తయారయ్యాయి. ప్రస్తుతం అద్దె భవనంలో కేంద్రం నడుస్తోంది. దీనిపై ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు శ్రావణి మాట్లాడుతూ అనుమతులొస్తే మిగతా పనులు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, జియ్యమ్మవలస

మురుగు కదలదు.. దుర్వాసన వీడదు

సాలూరు పట్టణ ప్రధాన రహదారిలో యామిజాలవారి వీధి సమీపంలో కాలువ వ్యర్థాలతో నిండిపోయిం మురుగు నీరు పారడం లేదు. రోడ్డుపైకి చేరుతుండడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దుర్వాసన వల్ల ఈ మార్గంలో రాకపోకలు చేయలేకపోతున్నామని పలువురు వాపోతున్నారు. దోమల బెడద వేధిస్తోందని స్థానికులు చెబుతున్నారు. సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. కాలువ శుభ్రం చేయిస్తామని, మళ్లీ చెత్త వేయకుండా చర్యలు చేపడతామని పారిశుద్ధ్య అధికారి బాలకృష్ణ తెలిపారు. – న్యూస్‌టుడే, సాలూరు

సంపూర్ణ అభియాన్ బృందం పరిశీలన

పార్వతీపురం గ్రామీణం: సంపూర్ణ అభియాన్(2.0) కార్యక్రమంలో భాగంగా కేంద్ర బృందం మండలంలోని బందలుప్పి పీహెచ్‌సీ, ఆశ్రమశాల అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించింది. పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, చిన్నారుల ఆరోగ్య పరిస్థితి పరిశీలించారు. నీతి ఆయోగ్ కన్సల్టెంట్ ఆయుషి అగర్వాల్, సభ్యులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ పార్వతీపురం సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
E.P. 01/2022 in O.S. 12/2018
Between
శ్రీ ఉప్పలేటి కాళిదాసు ....DHR
And
1) శ్రీ చింతాడ శ్రీను
2) శ్రీమతి చింతాడ లక్ష్మి .....JDRS
వేలం ప్రకటన
DHR Bid Rs. 5,000,000-00,
Rs. 6,00,000-00
Further Hearing Date: 01-05-2026
By Order of the Court
గొట్టా శేషభూషణరావు, M.A., B.L.,
Cell Nos: 9441037247, 9182591044

ఆహారశుద్ధి పరిశ్రమలు ఏర్పాటు చేయండి

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రజల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడేలా ఆహార శుద్ధి, తయారీ పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే విజయచంద్ర కోరారు. బుధవారం ఆయన శాసన సభలో మాట్లాడుతూ.. జిల్లాను విశాఖ ఆర్థిక నడవాలో కలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆయిల్‌పామ్, జీడి, అనాస, మామిడి, పసుపు వంటి పంటలు పండుతున్నాయన్నారు. ప్రాసెసింగ్ యూనిట్లు పెడితే, ఉపయోగం ఉంటుందన్నారు.

మలేరియా నివారణకు చర్యలు

బాలికలకు వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యుడు రవిచంద్ర

పాచిపెంట, న్యూస్‌టుడే: పాచిపెంట గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని మలేరియాకు గురవడంతో స్పందించిన యంత్రాంగం చర్యలు చేపట్టింది. వివరాల్లోకి వెళితే.. మోసూరు పంచాయతీ సీతాపేటకు చెందిన విద్యార్థిని పోలమ్మకు ఈనెల 21న తలనొప్పి వచ్చింది. మాత్ర వేశారు. మరుసటి రోజు జ్వరం రావడంతో పాచిపెంట పీహెచ్‌సీకి తీసుకెళ్లారు. పరీక్షల్లో మలేరియా ఉన్నట్లు తెలియడంతో సాలూరు ప్రాంతీయాసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం కుదుట పడినట్లు వైద్యులు తెలిపారు. పీహెచ్‌సీ వైద్యుడు రవిచంద్ర, డిప్యూటీ ఎంపీడీవో మల్లేశ్వరరావు బుధవారం ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. విద్యార్థినులందరికీ ఆర్‌డీపీ పరీక్షలు చేశారు. నెగిటివ్ వచ్చినట్లు చెప్పారు. సమీప చెరువులో లార్వాల నిర్మూలనకు పంచాయతీ కార్యదర్శి దీపక్ సిబ్బందితో ఆయిల్ బాల్స్ వేయించారు.

విద్యార్థులకు అవగాహన

వీరఘట్టం, న్యూస్‌టుడే: మండలంలోని వండువ జడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు శక్తి బృందం ఎస్సై దుష్ప్రభావాలు, సైబర్ నేరాలపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు, శక్తియాప్‌పై వివరించారు.

సీనియర్లను విస్మరించడం తగదు

పార్వతీపురం పట్టణం: పదో తరగతి పరీక్షల విధుల్లో సీనియర్లను విస్మరించడం తగదని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.మురళీమోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంటు అధికారులుగా జూనియర్ స్కూల్ అసిస్టెంట్లను నియమించడం ఏంటని ప్రశ్నించారు. గతంలో జిల్లా విద్యాశాఖాధికారులకు పరీక్షల విధులు వేసే అధికారం ఉండేదని, వారు అనుభవం ఉన్న వారిని, సీనియర్లను నియమించేవారని చెప్పారు.

అవీ.. ఇవీ.. అన్నీ

సేంద్రియ సాగుతో ఆదాయం

సీతంపేట: సేంద్రియ విధానంలో పసుపు సాగు చేస్తే మెరుగైన ఆదాయం పొందవచ్చని ఏపీవో జి.చిన్నబాబు అన్నారు. ఇప్పగూడలో వీడీవీకే ప్రతినిధులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. ఐటీడీఏ ద్వారా విత్తనాలు, ఎరువులు, కషాయాలు, యంత్ర పరికరాలను రాయితీపై అందిస్తుందన్నారు.

కొట్లాటలో ఒకరికి గాయాలు

కొమరాడ, న్యూస్‌టుడే: కొమరాడకు చెందిన ఓ రైతుపై కొందరు వ్యక్తులు దాడి చేశారు. గుమడ గ్రామానికి చెందిన మేకల యజమానులు ఆకలి పొలానికి వెళ్లగా.. వారి మధ్య తగాదా జరిగింది. ఈ క్రమంలో మేకల యజమానులు దాడి చేశారు. ఆయన గాయపడ్డారు. కేసు నమోదు చేశామని ఎస్సై జగదీష్‌నాయుడు తెలిపారు.

చెక్కు అందజేత

జియ్యమ్మవలస: ఇటీవల మృతి చెందిన ఎన్.పార్వతికి మంజూరైన రూ.2 లక్షల బీమా చెక్కును ఆమె భర్త శ్రీనుకు ఏపీజీవీబీ బ్యాంకు ప్రబంధకుడు కె.ప్రశాంత్ అందించారు. రూ. 436 అతి తక్కువ వార్షిక ప్రీమియంతో లభించే సామాజిక భద్రతను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

యువతి ఆత్మహత్యాయత్నం

పార్వతీపురం పట్టణం: ప్రేమించిన వాడిని బెదిరించాలని యువతి చీమల మందు తాగిన ఘటన పార్వతీపురంలో బుధవారం జరిగింది. పోలీసుల వివరాల మేరకు.. సుజాతనగర్‌కు చెందిన యువతికి తన ప్రియుడు వేరే అమ్మాయితో చాట్ చేస్తున్నట్లు తెలిసింది. తనని దూరం పెడుతున్నాడని భావించిన ఆమె ఆయనను బెదిరించాలని చీమల మందు తాగింది. కుటుంబీకులు బాధితురాలిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

శ్రీశ్రీశ్రీ సింహాచలం 40వ వార్షికోత్సవ ఆహ్వానము
తే. 26-02-2026 ది గురువారం నుండి
తే. 02-03-2026 ది సోమవారం వరకు
కమిటీ సభ్యులు మరియు పురోహితులు
భానుప్రసాద్ సాహు
ఛైర్మన్ - ఆలయ కమిటీ

సమస్యలు పరిష్కరించండి!

కలెక్టర్‌తో మాట్లాడుతున్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి వీరేశ్‌చంద్రదేవ్

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: కురుపాం నియోజకవర్గ పరిధిలో ఉన్న దీర్ఘకాలిక సమస్యలపై దృష్టిసారించి వాటిని పరిష్కరించాలని తెదేపా రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేశ్‌చంద్రదేవ్ కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డిని కలిసి సమస్యలను వివరించారు. ప్రధానంగా గుమ్మిడిగెడ్డ జలాశయం, పూర్ణపాడు-లాబేసు వంతెన నిర్మాణాన్ని వేగవంతం చేయాలన్నారు. అనంతరం ఎస్పీ మాధవరెడ్డిని కలిసి శాంతిభద్రతలు, గంజాయి రవాణా అరికట్టడం తదితరాలపై చర్చించారు.

బాల్య వివాహాల నిర్మూలనే ధ్యేయం

భామిని, న్యూస్‌టుడే: బాల్య వివాహాల నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ టి.కనకదుర్గ అన్నారు. బుధవారం మండలంలోని కేజీబీవీ, జిల్లా పరిషత్తు, ఉన్నత పాఠశాలల్లో ఎంపీడీవో ఎస్.వసంతకుమారి ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలన, పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోక్సో చట్టంలోని నిబంధనలు, ఫిర్యాదు విధానం, రక్షణ చర్యలను వివరించారు. సీడీపీవో శాంతిభవాని, జిల్లా బాలల సంరక్షణ విభాగం లీగల్ అధికారి పి.శ్రీధర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కనకదుర్గ

పూర్ణ కలశ ప్రతిష్ఠోత్సవాలు

అమ్మవారి విగ్రహాలు, కలశాలు ఊరేగిస్తున్న గ్రామస్థులు

బలిజిపేట, న్యూస్‌టుడే: మండలంలోని తుమరాడ గ్రామంలో చెంచు దుర్గ ఆలయ పూర్ణ కలశ ప్రతిష్ఠోత్సవాలు సర్పంచి కిల్లాడ కనకమహాలక్ష్మి బుధవారం వైభవంగా జరిగాయి. వేదమంత్రాలు, మేళతాళాల నడుమ ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. గురువారం చండీహోమం, శ్రీరామాంజనేయ, సత్యహరిశ్చంద్ర నాటక ప్రదర్శన, శుక్రవారం శిఖర ప్రతిష్ఠ, కుంకుమ పూజలు ఉంటాయన్నారు. భక్తులు పెద్ద ఎత్తు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలని నిరసన

పార్వతీపురం, న్యూస్‌టుడే: ఐటీడీఏ పరిధిలో గత ఇరవై ఏళ్లుగా పనిచేస్తున్న భాషా వాలంటీర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సవర భాషా వాలంటీర్లు బుధవారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి మురళీమోహన్ మాట్లాడుతూ ఉపాధ్యాయులతో సమానంగా పని చేస్తున్నా అందుకు తగ్గ వేతనం ఇవ్వడం లేదన్నారు. ఒడిశాలో నెలకు రూ.10వేలు చెల్లిస్తున్నారని, ఇక్కడ రూ.5వేలే ఇస్తున్నారన్నారు. కువీ భాషకు ప్రాధాన్యమిస్తూ వాలంటీర్లను నియమించాలన్నారు. లేకుంటే మార్చి 2న చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహిస్తామని నాయకుడు వెంకటేష్ వెల్లడించారు.

నిరసన తెలుపుతున్న ఆదివాసీ భాషా వాలంటీర్లు

అంగన్‌వాడీల రిలే నిరాహార దీక్ష

కొమరాడ, న్యూస్‌టుడే: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కనీస వేతనం రూ. 26 వేలు అందించాలన్నారు. అయిదు రోజులపాటు ప్రాజెక్టు కార్యాలయాలు, కలెక్టరేట్ వద్ద నిరసనలు చేపడతామని వెల్లడించారు. మార్చి 2న నిర్వహించే మహాధర్నాకు మద్దతు ఇవ్వాలని కోరారు. సిటు నాయకులు డి. రమణారావు, మన్మథరావు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

పంచాయతీలకు నిధులు సమకూర్చాలి

మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటరమణ నాయుడు

వీరఘట్టం, న్యూస్‌టుడే: పంచాయతీల పరిధిలోని ఆదాయ వనరులను సమీకరించుకోవాలని ఎంపీపీ డి.వెంకటరమణ నాయుడు అన్నారు. బుధవారం కార్యదర్శులు, డిజిటల్ సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఆర్థిక ఎదుగుదలతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఎంపీడీవో బి.వెంకటరమణ, ఉప ఎంపీడీవో శాంతారావు ఉన్నారు. * జియ్యమ్మవలస: ఎంపీడీవో కె.ధర్మారావు మాట్లాడుతూ గ్రామంలో వివిధ వనరుల ద్వారా నిధులు సమకూర్చి గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు. రిసోర్సు పర్సన్లు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

రక్షణ కనుమరుగు..
భద్రత దేవుడెరుగు

పలు ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీలు లేక విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు. ఆవరణల్లోకి కుక్కలు, పశువులు వచ్చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి.

– న్యూస్‌టుడే, భామిని, వీరఘట్టం, సీతంపేట, పాలకొండ

పాలకొండ నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో సుమారు 326 పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 58 బడులకు ప్రహరీలు లేవు. ఆయా ప్రాంతాల్లో కర్రలతో తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్నారు. బయట వ్యక్తులు లోపలకు ప్రవేశిస్తూ.. మరుగుదొడ్లను వినియోగిస్తూ అపరిశుభ్రంగా మారుస్తున్నారు. కొందరు పాడి రైతులు పశువులను కడుతుండడం, మేతకు విడిచిపెడుతుండడం వంటివి చేస్తున్నారు. రాత్రి వేళల్లో ఆకతాయిలు తలుపులు, కిటికీలను ధ్వంసం చేస్తున్నారు. విలువైన వస్తువులకు రక్షణ లేకుండా పోతోంది. పిల్లలను పాఠశాలలకు పంపేందుకు తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు.

రెండేళ్లవుతున్నా..

భామిని మండలంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రహరీ రెండేళ్ల క్రితం తుపానుకు ధ్వంసమైంది. నేటికీ కొత్తది నిర్మించలేదు. ఆదర్శ పాఠశాలకు వెనక భాగంలో, ఏకలవ్యకు ముందువైపు రక్షణ గోడలు లేవు. సీతంపేట మండలం కె.గుమ్మడ, పెద్దరామ తదితర గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి. పాలకొండ మండలంలో ఎం.సింగుపురం, వీరఘట్టం మండలం కొత్తకిమ్మి, బురుగ, చలివేంద్రి, ఎస్ నర్సిపురం, చిన్నగొర, పెద్దూరు, కొంచ, సందిమానుగూడ, బొడ్లపాడు పాఠశాలలకు ప్రహరీలు లేవు.

ప్రహరీ లేని భామిని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల

పాలకొండ నియోజకవర్గంలో..

మండలం	పాఠశాలలు	ప్రహరీలు లేనివి
భామిని	66	12
సీతంపేట	150	32
పాలకొండ	45	05
వీరఘట్టం	65	09

నివేదికలు అందజేశాం..

ప్రహరీలు లేని పాఠశాలల జాబితాను జిల్లా ఉన్నతాధికారులకు అందజేశాం. నిధులు వస్తే నిర్మాణాలకు చర్యలు చేపడతాం. –శ్రీనివాసరావు, కృష్ణమూర్తి ఎంఈవోలు భామిని, పాలకొండ

పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలి!

కురుపాం గ్రామీణం, వీరఘట్టం, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాల పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని ఎంఈవో సత్యనారాయణ అన్నారు. పార్వతీపురంలో జరిగిన ఆర్ట్స్ అండ్ కల్చరల్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బుధవారం కురుపాంలో బహుమతులు అందజేశారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేలా రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో భవిత కేంద్రాల ద్వారా పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కురుపాం ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థిని టి.హమీర డ్యాన్స్‌లో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ★ వీరఘట్టం మండల పరిషత్తు పాఠశాల విద్యార్థులు ఈ పోటీల్లో బృంద నాట్యంలో ప్రథమ స్థానం సాధించినట్లు సహిత విద్య సమన్వయకర్త రాము తెలిపారు. విజేతలను ఎంఈవోలు గౌరినాయుడు, ఆనందరావు అభినందించినట్లు చెప్పారు.

బహుమతి పొందిన విద్యార్థులతో అధికారులు

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
చౌదరి హాస్పిటల్
Ph: 08963 - 796935
స్త్రీ మరియు ప్రసూతి వైద్య సేవలు
డా|| కుసుమ నల్లా MBBS, MS (O&G) +91 9848903862 +91 9491572908
CHOUDARY HOSPITAL, Maruthi Nagar, Bypass Colony, Parvathipuram-535501
డా|| దుర్గాప్రసాద్ నల్లా MBBS, MD, FID, MRCT
7989981748, 9492122077, 9848903862
గీతాంజలి దంత వైద్యశాల
డా|| జ్యోతి లాల్ నల్లా BDS, Dental Surgeon

SRI GOWTHAMI
K-10 SCHOOL
Learning for Life
GANDHIPURAM | SRIRAMNAGAR
RAJAMAHENDRAVARAM
93486 55501 | 93486 55503

'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నేడు

'పోలీస్ కన్వెన్షన్ హాలు, జాంపేట, ఉమా రామలింగేశ్వర స్వామి కల్యాణ మండపం' వద్ద నిర్వహణ

ఈనాడు, రాజమహేంద్రవరం: విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీసేందుకు 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నిర్వహిస్తోంది. 'పోలీస్ కన్వెన్షన్ హాలు, ఉమా రామలింగేశ్వర స్వామి కల్యాణ మండపం దగ్గర, జాంపేట, రిజర్వ్ పోలీస్ లైన్, రాజమహేంద్రవరంలో గురువారం ఉదయం 9.30 గంటలకు మెగా సైన్స్ ఫెయిర్ ప్రారంభం కానుంది. తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లోని వివిధ పాఠశాలలకు చెందిన ఆరు నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులు తమ ప్రాజెక్టులతో పాల్గొననున్నారు. వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా విద్యార్థులను ప్రోత్సహించడం 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' ముఖ్య ఉద్దేశం. సుమారు 100 ప్రాజెక్టులు ప్రదర్శించనున్నారు.

28న మంత్రి లోకేశ్ రాక

రాంబిల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం సీతపాలెం సమీపంలో రూ. 2300 కోట్లతో బ్లూ జెట్ ఫార్మా కంపెనీ ఏర్పాటుకు మంత్రి నారా లోకేశ్ 28న భూమి పూజ చేయనున్నారు. ఈ నేపథ్యంలో భద్రత ఏర్పాట్లను విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టి, ఎస్పీ తుహిన్‌సిన్హా బుధవారం పరిశీలించారు. పూడిమడక-కొత్తపట్నం రహదారి నుంచి బ్లూ జెట్ పరిశ్రమకు ఏర్పాటయ్యే ప్రాంతానికి వెళ్లే మార్గంలో బందోబస్తు నిర్వహణపై సీఐ, ఎస్సైలకు పలు సూచనలు చేశారు. సభా ప్రాంగణం, వీవీఐపీలకు, స్థానికులకు వేర్వేరు మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రూట్ మ్యాప్, సభాప్రాంగణం, హెలిప్యాడ్, కంపెనీ పరిసర ప్రాంతాలను పరిశీలించి ట్రాఫిక్ మళ్లింపు, బందోబస్తు పాయింట్లపై దిశానిర్దేశం చేశారు.

పుణ్యక్షేత్రాలు దర్శిద్దాం

జూన్ 14న 'భారత్ గౌరవ్' రైలు

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం: భారత రైల్వే క్యాటరింగ్, టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ) ఆధ్వర్యంలో 'అయోధ్య-కాశీ పుణ్యక్షేత్ర యాత్ర యమునా పుష్కరాల స్పెషల్' పేరిట భారత్ గౌరవ్ పర్యాటక రైలును ఏర్పాటు చేస్తున్నారు. జూన్ 3న సికింద్రాబాద్ నుంచి బయలుదేరుతుంది. నిడదవోలు, రాజమహేంద్రవరం, సామర్లకోట, తుని రైల్వేస్టేషన్లల్లో ఆగుతుందని ఐఆర్‌సీటీసీ ఏరియా మేనేజర్ ఎం.రాజా తెలిపారు. బుధవారం రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ వద్ద స్టేషన్ మేనేజర్ శ్రీరంగనాథ్, ఐఆర్‌సీటీసీ పీఆర్వో బాలాజీ తదితరులతో నిర్వహించిన సమావేశంలో వివరాలను వెల్లడించారు. స్పెషల్ రైలు యాత్ర 10 రోజులు సాగుతుందన్నారు. జూన్ 12న తిరిగి సికింద్రాబాద్‌కు చేరుతుందన్నారు.

సందర్శించే క్షేత్రాలు

పూరి జగన్నాథ ఆలయం, కోణార్క్ సూర్యదేవాలయం, బైద్యనాథ్ జ్యోతిర్లింగ ఆలయం, వారణాసి కాశీవిశ్వనాథ ఆలయం, కాశీవిశాలాక్షి, అన్నపూర్ణాదేవి ఆలయాలు. అయోధ్యలో రామజన్మభూమి, హనుమాన్ గర్హి, త్రివేణి సంగమం (యమునా పుష్కరాలు స్పెషల్) చూడొచ్చు.

టికెట్ ధరలు

స్లీపర్‌కోచ్: పెద్దలకు రూ. 16,700, పిల్లలు (5-11 ఏళ్ల లోపు వారికి) రూ. 15,600. థర్డ్ ఏసీ : పెద్దలకు రూ. 26,100, పిల్లలకు రూ. 24,800, సెకండ్ ఏసీ : పెద్దలకు రూ. 34,100, పిల్లలకు రూ. 32,500

● టికెట్ల బుకింగ్, ఇతర వివరాలకు : 98666 93224, 76709 00482, 92814 95848, 92810 30714 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని ఐఆర్‌సీటీసీ అధికారులు తెలిపారు. ఆన్‌లైన్ బుకింగ్ కోసం ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ http:///www.irctctourism.com ను సందర్శించవచ్చని తెలిపారు.

కల్పించే సౌకర్యాలు

700 మంది ప్రయాణించేందుకు స్లీపర్, థర్డ్ ఏసీ, సెకండ్ ఏసీ కోచ్‌లు ఉంటాయి. పర్యాటకులకు రైలులో పూర్తిభద్రత, ఎస్కార్ట్ సేవలు, ప్రయాణ బీమా సౌకర్యాలు, ఉదయం టీ, అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి శాఖాహార భోజన ఏర్పాట్లతోపాటు అవసరమైన సహాయం అందించేందుకు ఐఆర్‌సీటీసీ టూర్ మేనేజర్లు అందుబాటులో ఉంటారు.

తడిచిన పంటలు.. అన్నదాతల పాట్లు

అకాల వర్షం అన్నదాతను ఆందోళనకు గురిచేస్తోంది. మిరప, పొగాకు, మినప పంటలు తడిసిపోవడంతో ఆరబెట్టడానికి ఇబ్బందులు పడుతున్నారు. మిరపకాయలు రంగు మారితే కనీస ధర రాకపోగా మద్దతు ధర కోల్పోతామని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆరబెట్టిన పొగాకు పనలు వర్షానికి తడిసిపోయాయని రైతు సురేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. చేతికొచ్చిన పంటలను విక్రయించే సమయంలో వర్షంతో తడిసిపోవటం దురదృష్టకరమని వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసి ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఎటపాక

గన్నవరంలో టార్పాలిన్ కప్పిన పొగాకును చూపుతున్న రైతు

పెద్దరమణయ్యపేటలో నేలవాలిన మొక్కజొన్న

మొక్కజొన్న రైతులకు తీవ్ర నష్టం

దేవీపట్నం: అకాల వర్షం మొక్కజొన్న రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. దేవీపట్నం మండలంలో బుధవారం సాయంత్రం ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షానికి ఇందుకూరు, ఇందుకూరుపేట, లోతుపాలెం పరిసర ప్రాంతాల్లో మొక్కజొన్న చేలు నేలకూలాయి. పెద్దరమణయ్యపేట వద్ద పొత్తు వేసిన మొక్కజొన్న చేలు నేలకూలడంతో రైతులు లబోదిబోమంటున్నారు. మండల వ్యవసాయశాఖాధికారి వెంకటేశ్వర్లు లోతుపాలెంలో పడిపోయిన మొక్కజొన్న చేలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. మండలంలో 1200 ఎకరాల్లో మొక్కజొన్న, సీడ్ మొక్కజొన్నను రైతులు సాగుచేస్తున్నారన్నారు. ఈదురు గాలులకు 200 ఎకరాల్లో మొక్కజొన్న పాక్షికంగా దెబ్బతిన్నట్లు తెలిపారు. గురువారం నుంచి దెబ్బతిన్న పంట చేల సర్వే నిర్వహిస్తామన్నారు.

పొత్తుదశలో నష్టపోయాం

మూడు ఎకరాల్లో మొక్కజొన్న పంట పొత్తుదశలో ఉంది. ఈదురు గాలులకు ఎకరంపైగా చేను నేలకూలింది. పంట చేతికి వస్తుందనుకునే సమయంలో అకాల వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. ప్రభుత్వం ఆదుకోవాలి. – కొమరం నాగన్నదొర, రైతు, పెద్దరమణయ్యపేట

గంగవరంలో తడిసిన దుంపముక్కలను సరిచేస్తున్న రైతులు

సాగో దుంప రైతుల గగ్గోలు

గంగవరం: గాలులకు మామిడి, జీడిమామిడి తోటల్లో పూత, పిందెలు రాలిపోయాయని రైతులు గగ్గోలు పెడుతున్నారు. వర్షం కారణంగా కల్లాల్లో ఆరబెట్టిన దుంపలను ఒబ్బిడి చేయడానికి, నీరు చేరకుండా బరకాలు కప్పడానికి ఇబ్బందులు పడ్డారు. గిట్టుబాటు ధరలేక కొట్టుమిట్టాడుతున్న తరుణంలో దుంప ముక్కలు తడిసిపోవడంతో ధర పడిపోతుందన్న భయంతో ఉన్నారు. వర్షానికి ముక్కలు నల్లగా మారిపోతాయని కొనుగోలుకు ఎవరూ ముందుకు రాక ధర పడిపోతుందని గంగవరానికి చెందిన రైతు జి.శ్రీను ఆందోళన వ్యక్తం చేశారు.

సందర్శకుల తప్పిదం.. పర్యావరణ కాలుష్యం

న్యూస్‌టుడే – మారేడుమిల్లి

మన్యంలో పర్యాటకులు విచక్షణ రహితంగా వాడి పారేస్తున్న ప్లాస్టిక్, పాలిథిన్, గాజు సీసాల వ్యర్థాలతో అటవీ ప్రాంతాలు అపరిశుభ్రంగా మారడమేకాక పర్యావరణానికి పెనుముప్పుగా పరిణమిస్తున్నాయి. ఈ పరిస్థితిని గమనించిన అటవీశాఖ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. వ్యర్థాల ఏరివేతకు ప్రత్యేక సిబ్బందిని నియమించింది. ఇందుకు మారేడుమిల్లి శివారులో చెక్‌పోస్టు ఏర్పాటు చేసి ఏడాది కాలంగా సందర్శకుల వాహనాల నుంచి రుసుము వసూలు చేస్తోంది. ద్విచక్ర వాహనానికి రూ.20, కారు, జీపుకు రూ. 50, బస్సులు, వ్యాన్లు తదితర పెద్ద వాహనాలకు రూ.100 చొప్పున టికెట్ వసూలు చేస్తున్నారు. ఈ విధంగా సమకూరిన సొమ్ముతో సిబ్బందిని నియమించి ప్రధాన రహదారులతోపాటు అటవీ ప్రాంతం, పర్యాటక ప్రదేశాల్లో వ్యర్థాలను సేకరించి దూరప్రాంతాలకు తరలిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ దిశగా కృషి చేస్తున్నారు.

అటవీ ప్రాంతంలో వ్యర్థాలను సేకరిస్తున్న సిబ్బంది

ఇతరులకు ప్రాణసంకటం..

మారేడుమిల్లి ప్రాంతంలో అమృతధార, జలతరంగిణి, వలస, దుంపవలస, దుమ్ముదారవాద, రాకోట, ధారకొండ జలపాతాలు పర్యటకులను ఆకట్టుకుంటున్నాయి. సహజసిద్ధ వాతావరణానికి నెలవైన 'గుడిస', 'చావడికోట' కొండలకు సందర్శకులు 'క్యూ' కడుతున్నారు. పర్యాటకులు ఆహార పదార్థాలు, డ్రింకులు, ఇతర సామగ్రిని ప్లాస్టిక్ వస్తువుల్లో తీసుకొచ్చి వాడిన తర్వాత ఎక్కడపడితే అక్కడ విచక్షణ రహితంగా పారేస్తున్నారు. కొందరు మద్యం సీసాలను రహదారులపై, అటవీ ప్రాంతాల్లో, జలపాతాల వద్ద పగులగొడుతుండటంతో మిగిలిన సందర్శకులకు ప్రాణసంకటంగా మారుతోంది.

బాధ్యతగా వ్యవహరించాలి

మన్యంలో పర్యాటక ప్రదేశాలకు వచ్చేవారు బాధ్యతగా వ్యవహరించాలి. అమూల్యమైన ప్రకృతి, అటవీ ప్రాంతాలను నాశనం చేసే పనులను మానుకోవాలి. ప్లాస్టిక్ వ్యర్థాలు కారణంగా పర్యావరణానికి ముప్పు పొంచి ఉన్న తరుణంలో వాటి వినియోగాన్ని విడనాడాలి. – ఎస్‌కే ఆజాద్, అటవీశాఖ రేంజ్ అధికారి, మారేడుమిల్లి

ఔషధ పర్యాటకంపై మీనమేషాలేల?

అరకులోయ, న్యూస్‌టుడే

సందర్శకుల ఆదరాభిమానాలు పొందేలా ఔషధ పర్యాటకాన్ని మరింతగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచిస్తున్నా.. అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఆంధ్రా ఊటీ అరకులోయ సందర్శనకు వచ్చే పర్యాటకులను ఆకర్షించాలన్న ఉద్దేశంతో కొత్తవలస వ్యవసాయ పరిశోధన క్షేత్రంలో ఆరేళ్ల కిందట రూ. 20 లక్షల వ్యయంతో ఔషధ మొక్కల ప్రదర్శన క్షేత్రాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఔషధ విభాగం ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన వాటితోపాటు స్థానికంగా కొండల్లో దొరికే సుమారు 150 విభిన్న రకాల మొక్కలను పెంచేందుకు చర్యలు చేపట్టారు. ఈ కేంద్రాన్ని పర్యాటకులకు ప్రదర్శనతోపాటు స్థానికంగా ఉన్న గిరిజన రైతులకు ఔషధ మొక్కల పెంపకం పట్ల ఆసక్తి కలిగేలా చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన.

■ కొత్తవలస ఔషధ మొక్కల పెంపకం కేంద్రాన్ని పర్యాటకానికి అనుబంధంగా చేయాలన్న ఆశయంతో ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే సందర్శకులకు ఆహ్లాదం కల్పించడంతోపాటు వారు సద్వినియోగం చేసుకునేలా చూడాలని అధికారులు భావించారు.. ఆరంభ సమస్యగా మారింది. ఈ కేంద్రంలో చూడచక్కని గార్డెనింగ్, అంతర్గత రహదారులు, సమీపంలో 516వ రహదారి ఉన్నా పర్యాటకులను ఆకట్టుకునేవి. చక్కని వాతావరణం ఉన్నప్పటికీ ఐటీడీఏ అధికారులు దృష్టి సారించకపోవడంతో అడుగులు ముందుకు పడటం లేదు.

కొత్తవలసలోని ఔషధ మొక్కలు

■ కేరళ తరహాలో ఔషధ పర్యాటకాన్ని అరకు ప్రాంతంలో అభివృద్ధి చేస్తే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో క్రాఫ్ట్ బజార్, స్ట్రీట్ బజార్ నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయి. వీటిని అందుబాటులోకి తీసుకువస్తే సందర్శకులు వచ్చే పర్యాటకులు పెరుగుతారు. వారు విడిది చేసేందుకు ఐటీడీఏ ఆధ్వర్యంలో ఇప్పటికే అతిథి గృహాలను నిర్మించారు. ఇన్ని సౌకర్యాల నడుమ ఔషధ మొక్కల పెంపకం కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరముంది.

పది పరీక్షలకు సమాయత్తం

28 కేంద్రాల ఏర్పాటు
4,184 మంది విద్యార్థులు

న్యూస్‌టుడే – రాజవొమ్మంగి

పదో తరగతి పరీక్షల నిర్వహణకు అధికారులు వడివడిగా ఏర్పాట్లు చేస్తున్నారు. నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పాఠశాలల్లో ఇప్పటికే వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తూ ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. పాఠశాలకు ప్రత్యేకాధికారులను నియమించి వెనుకబడిన విద్యార్థులపై కూడా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. మార్చి 16 నుంచి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేస్తోంది. జిల్లాలో 105 పాఠశాలలకు చెందిన 4,158 మంది రెగ్యులర్, 26 మంది ప్రైవేటు విద్యార్థులు చొప్పున మొత్తం 4,184 మంది వార్షిక పరీక్షలకు హాజరుకానున్నారు. 28 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. మారేడుమిల్లి మండలం బోదులూరు, వీఆర్ పురం మండలం సున్నంవారిగూడెం ఆశ్రమ పాఠశాలలు, ఎటపాక మండలం గౌరీదేవిపేట జడ్పీ ఉన్నత పాఠశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు.

జిల్లాలో పదో తరగతి విద్యార్థుల వివరాలు..

పాఠశాల	సంఖ్య	రెగ్యులర్	ప్రైవేటు
ప్రభుత్వ, జడ్పీ	26	933	8
గిరిజన సంక్షేమ	54	2,185	4
గురుకులం	7	552	6
కేజీబీవీ	8	304	6
ప్రైవేటు	10	184	2
మొత్తం	105	4,158	26

పరీక్ష కేంద్రాలు..

డివిజన్	కేంద్రాలు
రంపచోడవరం	17
చింతూరు	11
మొత్తం	28

దివ్యాంగ విద్యార్థులకు వెసులుబాటు..

జిల్లాలో 35 మంది దివ్యాంగ విద్యార్థులు ఉన్నారు. పరీక్ష రాసేందుకు సహాయకులను నియమించుకునేందుకు బోర్డు అనుమతిస్తోంది. వైకల్యం ఉన్న విద్యార్థులకు ఉత్తీర్ణత మార్కుల్లో మినహాయింపు ఉంది. వినికిడి లోపం ఉన్న వారు తెలుగు, హిందీ, ఆంగ్లంలో ఏదైనా ఒక సబ్జెక్టుకు పరిమితమయ్యేలా వెసులుబాటు కల్పించారు. పరీక్షల్లో ఒకటి రాస్తే చాలు.
– శశికుమార్, అసిస్టెంట్ కమిషనర్, ప్రభుత్వ పరీక్షల విభాగం

ఏర్పాట్లు చేస్తున్నాం

మాస్ కాపీయింగ్ జరగకుండా పరీక్షలు సజావుగా సాగేందుకు జిల్లా వ్యాప్తంగా తగిన ఏర్పాట్లు చేస్తున్నాం. పరీక్షల నిర్వహణకు ఇన్విజిలేటర్ల కేటాయింపులో ప్రభుత్వం మార్పులు చేసింది. పారదర్శకతకు ఆన్‌లైన్ విధానం ద్వారా 28 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 28 మంది డిపార్ట్‌మెంట్ అధికారుల నియామకం జరిగింది. నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, ప్రతి కేంద్రం పర్యవేక్షణకు ఒక గెజిటెడ్ అధికారి, సహాయ అధికారిని నియమించాం.
– డాక్టర్ రామకృష్ణారావు, జిల్లా విద్యాశాఖాధికారి

నిధులొచ్చాయ్.. పనులు మొదలయ్యాయ్

న్యూస్‌టుడే – దేవీపట్నం

కూటమి ప్రభుత్వం రాకతో పోలవరం ప్రాజెక్టు పునరావాస కాలనీల నిర్మాణాలు ఊపందుకున్నాయి. రూ. 28.72 కోట్లతో కాలనీల్లో మౌలిక వసతులు కల్పించనున్నారు. నాలుగుచోట్ల గుత్తేదారులు పనులు ప్రారంభించారు. పోలవరం ప్రాజెక్టుతో దేవీపట్నం మండలంలోని 44 గ్రామాలు ముంపునకు గురవుతున్నట్లు సంగతి తెలిసిందే. ఇప్పటికే ప్రభుత్వం వల్లూరుగామ వద్ద పునరావాస కాలనీ నిర్మాణం పూర్తిచేసింది. దామనపల్లి నిర్వాసితులకు గత వైకాపా ప్రభుత్వ హయాంలో పునరావాస కాలనీ నిర్మించాల్సి ఉండగా అడుగు ముందుకు పడలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రూ. 15.25 కోట్లతో 102 మంది గిరిజన కుటుంబాలకు కాలనీల నిర్మాణం ప్రారంభించారు. ఏడాదిలోగా పూర్తిచేసి తరలించేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు.

రూ.6.52 కోట్లతో కృష్ణునిపాలెంలో వసతులు

ప్రాజెక్టు ముంపు ప్రాంతంలో 18 గ్రామాల్లోని 1,067 గిరిజనేతర నిర్వాసిత కుటుంబాలకు తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కృష్ణునిపాలెం వద్ద పునరావాస కాలనీ నిర్మించారు. అప్పట్లో మిగిలిపోయిన 100 మందికి ఇళ్లస్థలాలు పంపిణీ చేయగా, వారు సొంతంగా ఇళ్లు నిర్మించుకునేందుకు ఒక్కొక్కరికీ రూ. 2.85 లక్షల చొప్పున ప్రభుత్వం వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. రూ. 6.52 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి పైపులైన్ అనుసంధానం, మరుగుదొడ్లు తదితర సదుపాయాలు కల్పించనున్నారు.

పెదకలపాడు పునరావాస కాలనీకి రూ.6.70 కోట్లు

పోతవరం-చిన్నరమణయ్యపేట మధ్యలో ఉన్న పెదకలపాడు పునరావాస కాలనీకి రూ. 6.70 కోట్లు మంజూరుకావడంతో గుత్తేదారు పనులు ప్రారంభించారు. ఈ కాలనీలో 39 గృహాలతో పాటు సామాజిక భవనం, షాపింగ్ కాంప్లెక్స్, ఎంపీపీఎల్ సెంటర్, పశువుల ఆసుపత్రి భవనం, జీసీసీ స్టోర్, అంగన్‌వాడీ తదితర సదుపాయాలు కల్పిస్తారు. ఇందుకూరు-1లో నిర్వాసితుల శ్మశానవాటికలో సుమారు రూ. 25 లక్షలతో అభివృద్ధి పనులు చేయాల్సి ఉంది. నిర్వాసితులు అంతర్గత రహదారులను కూడా నిర్మించాలనే ప్రదేశంలో ఒక బోరు, భవనం తదితర నిర్మాణాలు చేపడతారు.

వెలగపల్లి వద్ద దామనపల్లి పునరావాస కాలనీ పనులు

వసతులు కల్పిస్తే ఇళ్లు నిర్మించుకుంటాం..



కృష్ణునిపాలెం పునరావాస కాలనీలో మౌలిక వసతులను పూర్తిచేస్తే ఇళ్ల నిర్మాణం మొదలుపెడతాం. ఇప్పటికే అద్దె ఇంట్లో ఉంటూ ఇబ్బందులు పడుతున్నాం. త్వరితగతిన పనులు పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. – సిద్ధా వెంకటనాగేశ్వరరావు

ముంపు భయం తప్పుతుంది

పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ భయంతో ఉంటున్నాం. గోదావరిలో వరద ఉద్ధృతి పెరుగుతున్న సమయంలో సీతపల్లి వాగులో నీటి ప్రవాహం పెరుగుతోంది. త్వరితగతిన పునరావాస కాలనీ పూర్తిచేస్తే వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాం. – పండా ఈశ్వర్‌దొర, దామనపల్లి

అవసరమైన ఇంజక్షన్లకు ప్రత్యేక ఏర్పాట్లు

రాజమహేంద్రవరం, న్యూస్‌టుడే: కల్తీ పాల ఘటనలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు యాంటీడోస్ ఇంజక్షన్లు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. సీనియర్ నెఫ్రాలజిస్టు డాక్టర్ రవిరాజు సూచనల మేరకు అత్యవసర పరిస్థితినిబట్టి వినియోగించవచ్చన్నారు.

నురుగు కోసం రసాయనాలు.. చిక్కదనానికి యూరియా..!

'కల్తీ పాల' ఘటనపై విస్తృత తనిఖీలు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: 'కల్తీ పాల' ఘటనపై యంత్రాంగం అప్రమత్తమైంది. తూర్పుగోదావరి జిల్లాలోని పలు పాల కేంద్రాలపై అధికారుల బృందాలు దాడులు చేసింది. ఈ తనిఖీల్లో విస్తుపోయే అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. పాలలో నురుగు రావడానికి వివిధ రకాల రసాయనాలు, చిక్కదనానికి యూరియా ఇతర పదార్థాలు విస్తృతంగా వినియోగిస్తున్నట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే వీటిపై సమగ్ర పరీక్షల నివేదికలు రావాల్సి ఉందని చెబుతున్నారు.

కోరుకొండలో తనిఖీల్లో పాల్గొన్న డాక్టర్ సుప్రియ, ఆర్డీఓ కృష్ణ నాయక్ తదితరులు

విక్రయాలపై నిఘా

ఆహార భద్రత నిఘా విభాగం, రెవెన్యూ, పోలీసులు, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో పాల విక్రయాలపై తనిఖీలు చేశారు. గ్రామాల నుంచి పట్టణ ప్రాంతాలకు వివిధ వాహనాల్లో పాలు సరఫరా చేసే వ్యాపారులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. వారి నుంచి నమూనాలు సేకరిస్తున్నారు. ఆయా గ్రామాల్లో డెయిరీలు, పాల కేంద్రాలపై దృష్టి సారించారు. జిల్లా ఆహార భద్రత అధికారిణి సుప్రియ, ఆర్డీవో కృష్ణ చైతన్యతోపాటు, ఆయా శాఖల అధికారులు దాడుల్లో పాల్గొన్నారు.

వంద నమూనాలు సేకరణ

కోరుకొండ, రాజానగరం, గ్రామీణం, అనపర్తి తదితర మండలాల్లోని పాల కేంద్రాల నుంచి ఎక్కువగా పాలు సరఫరా చేస్తున్నారు. రెండు రోజులుగా సుమారు 200 కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించి, వంద వరకు నమూనాలు సేకరించారు. వీటిని ల్యాబ్‌కు పంపారు.

క్రీడాకారులను మెరికల్లా తీర్చిదిద్దాలి

చింతూరు, న్యూస్‌టుడే: క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులను ప్రోత్సహించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకునేలా మెరికల్లా తీర్చిదిద్దేందుకు వ్యాయామ ఉపాధ్యాయులు కృషి చేయాలని ఏఎస్పీ బొడ్డు హేమంత్ అన్నారు. మండలంలోని నర్సింహపురం బాలుర ఆశ్రమ పాఠశాలలో అల్లూరి వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో మూడురోజులుగా వ్యాయామోపాధ్యాయులకు నిర్వహిస్తున్న సెమినార్, క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. క్రీడల్లో గెలుపొందిన జట్లకు ఏఎస్పీ బహుమతులు అందజేశారు. గిరిజన సంక్షేమ ఉప సంచాలకుడు రుక్మాంగదయ్య, ఏపీవో రామతులసి, సంఘం అధ్యక్షుడు కృష్ణారావు, నిర్వాహకులు ఇంద్రారెడ్డి, నాగిరెడ్డి, కారం దుర్గారావు పాల్గొన్నారు.

బహుమతి అందజేస్తున్న ఏఎస్పీ హేమంత్

పేదరిక నిర్మూలనే లక్ష్యం

పాడేరు, న్యూస్‌టుడే: పేదలు లేని దేశంగా భారతదేశాన్ని తీర్చిదిద్దడమే ప్రధాని మోదీ లక్ష్యమని.. దీనికి జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ కోరారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం నీతి ఆయోగ్ అధికారి శ్రేయ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంపూర్ణ అభియాన్ కార్యక్రమానికి కలెక్టర్, సహాయ కలెక్టర్ సాహిత్, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, జానపద కళలు, సృజనాత్మక అకాడమీ ఛైర్మన్ గంగులయ్య పాల్గొన్నారు. జిల్లా అభివృద్ధిపై చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని వనరులను వినియోగించుకునేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అభివృద్ధి దిశగా ముందుకు సాగుతామన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి సంపూర్ణ అభియాన్ 2.0 కింద జిల్లాస్థాయి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.

(c) eenadu

మహిళలకు పదార్థాల తయారీపై శిక్షణ ఇస్తున్న ప్రిన్సిపల్ అంజలి

మత్స్య ఆహార ఉత్పత్తులతో ఉపాధి మెరుగు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: మత్స్య ఆహార ఉత్పత్తుల ద్వారా మహిళా సంఘాలు మెరుగైన ఆదాయాన్ని పొందవచ్చునని రాష్ట్ర మత్స్య సాంకేతిక పరిజ్ఞాన సంస్థ (ఎస్ఐఎఫ్‌టీ) ప్రిన్సిపల్ డా.ఎస్.అంజలి పేర్కొన్నారు. స్థానిక ఎస్ఐఎఫ్‌టీ కార్యాలయంలో మత్స్యకార మహిళా సొసైటీ సభ్యులకు మత్స్య సంపదతో వివిధ ఆహార పదార్థాల తయారీపై శిక్షణ ఇచ్చారు. ఈనెల 23 నుంచి మూడు రోజుల పాటు జరిగిన శిక్షణ బుధవారంతో ముగిసింది. అంజలి పాల్గొని చేప ఉత్పత్తులతో వివిధ రకాల కూరలు, వడలు, గారెలు, ఫిష్ ఫింగర్స్ వంటి పదార్థాల తయారీపై శిక్షణ ఇచ్చారు. వీటిని అవుట్‌లెట్స్, ఇతర ప్రాంతాలకు ఎగుమతుల ద్వారా మెరుగైన ఆదాయాన్ని పొందవచ్చునన్నారు. అలాగే ఆన్‌లైన్ మార్కెటింగ్ ద్వారా కూడా ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చునని ఆమె వివరించారు. మత్స్య ఉత్పత్తుల్లో మంచి పోషక విలువలు ఉన్నాయన్నారు. వీటి ద్వారా ఆదాయంతో పాటు ప్రజలకు ఆరోగ్యాన్ని అందించవచ్చునని అంజలి వివరించారు. కరీంనగర్ జిల్లాలోని సందరిగిరి గ్రామానికి చెందిన 24 మంది మత్స్యకార సొసైటీ సభ్యులు ఈ శిక్షణ పొందారు. కార్యక్రమంలో మత్స్య శాఖ ఏడీ కె.కరుణాకరరావు, రీనా తదితరులు పాల్గొన్నారు.

ఓర్మాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అప్పడాల తయారీ కేంద్రంలో ఎంపీడీవోలు

ఒడిశా యాత్ర.. ఎన్నో నేర్పింది

5 ఉమ్మడి జిల్లాల నుంచి అధ్యయనానికి వెళ్లిన ఎంపీడీవోలు

బిక్కవోలు, న్యూస్‌టుడే: ఒడిశా రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల పనితీరు, స్వయం ఉపాధి పథకాల అమలు, కార్యక్రమాల తీరును పరిశీలించడానికి ఏపీకి చెందిన 30 మంది ఎంపీడీవోలు అధ్యయన యాత్రకు వెళ్లారు. ఒడిశా రాష్ట్రంలోని పంచాయతీ రాజ్ శాఖ ద్వారా చేపట్టిన కార్యక్రమాలను పరిశీలించారు. మొత్తం అయిదు రోజుల పాటు ఆ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను సందర్శించి వీరు ఇటీవలే వచ్చారు. ఏపీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటుచేశారు. శ్రీకాకుళం నుంచి పశ్చిమగోదావరి జిల్లా వరకు ఉమ్మడి అయిదు జిల్లాల నుంచి 30 మంది ఎంపీడీవోలను సామర్లకోటలోని (ఈటీసీ) విస్తరణ కేంద్రం ఆధ్వర్యంలో ఎంపికచేసి పర్యటనకు తీసుకువెళ్లారు. ఈటీసీ ప్రిన్సిపల్ కేఎన్‌వీ ప్రసాద్‌రావు పర్యవేక్షణలో వెళ్లిన ఎంపీడీవోల్లో బిక్కవోలు ఎంపీడీవో శ్రీనివాస్ ఉన్నారు. పర్యటన విశేషాలను ఆయన వివరించారు.

నాలుగు జిల్లాల్లో పర్యటన..

ఆ రాష్ట్రంలోని నాలుగు జిల్లాల్లో పర్యటించాం. జాజ్‌పూర్, ఖుర్దా, నయాగడ్, కేంద్రపడా జిల్లాల్లో గ్రామీణాభివృద్ధి, స్వయంశక్తి సంఘాల పనితీరు, పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు ఎలా చేస్తున్నారు, తాగునీటి సరఫరా తీరుతెన్నులు వంటి అంశాలు పరిశీలించాం. నయాగడ్ జిల్లా పరిషత్ ఛైర్మన్‌ను కలిసి వివిధ అంశాలపై చర్చించాం. జడ్పీ పరిపాలన ఎలా ఉంటుందనే విషయాలు తెలుసుకున్నాం. అక్కడ మూడంచెల పాలన సాగుతోంది. జిల్లా, బ్లాకు (సమితి), గ్రామం ఇలా మూడంచెలు ఉన్నాయి. సర్పంచులు సమితుల్లో సభ్యులుగా ఉంటారు. జడ్పీలో సమితి అధ్యక్షులు సభ్యులుగా ఉంటారు. జడ్పీ ద్వారా సమితులు, గ్రామాలకు నిధులు చేరతాయని ఆ జడ్పీ (ప్రెసిడెంట్) ఛైర్మన్ వివరించారు. ప్రతి గ్రామంలోనూ లక్ష లీటర్ల సామర్థ్యపు తాగునీటిని సరఫరా చేయడానికి యూనిట్లు ఏర్పాటుచేశారు. ఒడిశా రూరల్ మార్కెట్ డెవలప్‌మెంట్ సొసైటీ (ఓర్మాస్) ద్వారా గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పిస్తున్నారు. పుట్టగొడుగుల పెంపకం, స్ట్రాబెర్రీ పండ్ల పెంపకం, అప్పడాల తయారీ వంటి స్వయం ఉపాధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. పంచాయతీల సమావేశాలు ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నారు. పలు పంచాయతీల సిబ్బందితో సమావేశమై అక్కడి మహిళల ఆర్థికాభివృద్ధి, పరిపాలనా వ్యవహారాలు అడిగి తెలుసుకున్నాం. మొత్తంగా అధ్యయన యాత్రలో ఎన్నో విషయాలు తెలుసుకున్నాం. వీటిని స్థానికంగా అమలు చేయడం ద్వారా సత్ఫలితాలు సాధించవచ్చని నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపుతున్నామని శ్రీనివాస్ చెప్పారు.

28న ఏపీ జేఏసీ జిల్లా సమావేశం

వి.ఎల్.పురం: ఏపీ జేఏసీ జిల్లా సమావేశం 28న స్థానిక ఏపీ ఎన్జీజీవో హోమ్‌లో నిర్వహించనున్నట్లు ఎన్జీజీవో సంఘ జిల్లా అధ్యక్షుడు మీసాల మాధవరావు తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక ఎన్జీజీవో హోమ్‌లో జరిగిన జిల్లా జేఏసీ సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర జేఏసీ ఛైర్మన్ విద్యాసాగర్ ఆదేశాల మేరకు జిల్లాలో నూతనంగా జేఏసీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ఏపీ జేఏసీ నిరంతరం పోరాడుతుందన్నారు. రాష్ట్ర జేఏసీ కార్యదర్శి వేణుమాధవరావు, జిల్లా కార్యదర్శి విజయకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

భీమేశ్వరుడి సేవలో ఎస్పీ బిందుమాధవ్

ద్రాక్షారామ: కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ దంపతులు బుధవారం రాత్రి ద్రాక్షారామ భీమేశ్వరస్వామిని సందర్శించారు. స్వామి వారి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఆలయ మర్యాదలతో వారికి అధికారులు స్వాగతం పలికారు. స్వామివారిని, మాణిక్యాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం వేదాశీర్వచనం పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు. ద్రాక్షారామ ఎస్సై లక్ష్మణ్, గొల్లపాలెం ఎస్సై మోహన్‌కుమార్ ఉన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో 'ఏఐ'

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) టెక్నాలజీని వినియోగించనున్నారు. దస్త్రాల నిర్వహణ, ఉత్తర ప్రత్యుత్తరాల్లో దీని సమర్థ వినియోగానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. బుధవారం కలెక్టర్ కోర్టు మందిరంలో కలెక్టరేట్ సిబ్బందికి ఒకరోజు కార్యశాల నిర్వహించారు. కలెక్టర్ షాన్‌మోహన్, జేసీ అపూర్వభరత్ హాజరై ఏఐ సాంకేతికతపై సూచనలు చేశారు. రోజువారీ కార్యకలాపాల్లో ఏఐని భాగం చేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ఏఐ టూల్స్ వినియోగం ద్వారా మానవ తప్పిదాలను తగ్గించుకోవచ్చని తెలియజేశారు. అనుసరించాల్సిన విధానాలను వివరించారు. సీపీవో పి.త్రినాథ్, కలెక్టరేట్ పరిపాలనాధికారి సాధనాల రామ్మోహన్, విభాగాధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

సూచనలిస్తున్న కలెక్టర్, చిత్రంలో జేసీ

పర్యాటక భవనం.. నిరుపయోగం

ప్రముఖ శైవక్షేత్రం కోటిపల్లి రేవు ప్రాంతంలో నిర్మించిన పర్యాటక శాఖ హోటళ్ల భవనాలు దాదాపు ఐదేళ్లుగా నిరుపయోగంగా మిగిలాయి. నిర్మాణాలు పూర్తయినా యాత్రికులకు అందుబాటులోకి రాకపోవడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు రాత్రి సమయాల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి. కోటిపల్లికి నిత్యం భక్తులు, పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తుంటారు. వీరికి స్థానికంగా హోటళ్ల సదుపాయం లేదు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో వీటిని నడపాలని భావించారు. అయితే ఇప్పటివరకు వీటిని ప్రారంభించకపోవడంతో వృథా నిర్మాణాలుగా మారాయి. ఈ విషయమై ఎంపీడీవో ఎన్.శ్రీనివాసును వివరణ కోరగా భవనాలు పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఉన్నాయని చెప్పారు. ఆ శాఖ అధికారులతో సంప్రదించి త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. - న్యూస్‌టుడే, పామర్రు

భవిష్యత్తులో మట్టి లేకుండా మొక్కలు

కడియం, న్యూస్‌టుడే: పచ్చని మొక్కలకు మట్టే కీలకం. అందులోని పోషకాలతో సూర్యరశ్మి నుంచి కిరణజన్యసంయోగ క్రియ ద్వారా ఆహారాన్ని తయారుచేసుకుంటాయి. కడియం నర్సరీలు జాతీయస్థాయిలో గుర్తింపు పొందాయి. ఇక్కడ కొన్ని లక్షల మొక్కలను పెంచుతారు. వీటికి తగిన మట్టి లేక సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో మట్టికి ప్రత్యామ్నాయంగా కోకోపీట్ వంటివాటిపై పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ విషయాలను వేమగిరిలోని పూలపరిశోధన కేంద్రం శాస్త్రవేత్త ఎం.లక్ష్మీపతి 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు..

ప్రత్యామ్నాయంగా ఉపయోగిస్తున్నాం..

వరిపొట్టు, మేడుమిల్లు వ్యర్థాలు, ఆయిల్‌పామ్ వ్యర్థాలు, కోకోపీట్‌తో సమానంగా వరిపొట్టు, వర్మీకంపోస్ట్ వినియోగించి కొన్ని రకాల మొక్కలను పెంచుతున్నాం. వాటి ఎదుగుదల బాగుంది. చాలా దేశాలు కోకోపీట్ వినియోగంతో మంచి ఫలితాలు సాధిస్తున్నాయి. బరువు తక్కువ కావడంతో వీటి రవాణా కూడా చాలా తేలిక. తెగుళ్ల వ్యాపించే అవకాశం తక్కువగా ఉంటుంది.

వేమగిరిలో మట్టిరహిత ప్రయోగశాలలో పెరుగుతున్న మొక్కలు

ఉత్తరాది నుంచి దిగుమతి..

నర్సరీల్లో మొక్కల తయారీకి మట్టే కీలకంగా మారింది. పూర్తిస్థాయిలో దొరక్క ఉత్తరాది ప్రాంతాల నుంచి రూ.లక్షల విలువైన మట్టిని దిగుమతి చేసుకుంటున్నారు. అయితే చీడపీడలు ఇంటి మొక్కలపై తీవ్రప్రభావం చూపుతుంది. ఆకుమచ్చ, పసుపుపచ్చ తెగుళ్ల వ్యాపించి నష్టాలు తప్పవు. కడియం, ఆలమూరు, రాజమహేంద్రవరం (గ్రామీణం, ప్రత్తిపాడు, అమలాపురం, అంబాజీపేట, ఆత్రేయపురం తదితర మండలాల్లో పూలతోటల సాగు ఎక్కువగా ఉంది. మట్టికి ప్రత్యామ్నాయ పదార్థాలపై రెండేళ్లుగా పరిశోధనలు చేస్తున్నాం.

ముఖాముఖి

'న్యూస్‌టుడే'తో వికార్ పూలపరిశోధన కేంద్రం శాస్త్రవేత్త, ఎం.లక్ష్మీపతి

అక్కడి ప్రభుత్వాల ప్రోత్సాహంతో..

కర్ణాటకలో మొక్కల ఉత్పత్తికి బయో కేంద్రాల స్థాపనకు అక్కడి ప్రభుత్వం ఊతమివ్వడంతో చీడపీడలు లేని మొక్కల తయారీలో అక్కడి రైతులు నిమగ్నమయ్యారు. బెంగళూరు, హోసూరుల్లో సుమారు 1,500 టిష్యూ కల్చర్ కేంద్రాలున్నాయి. తర్వాత స్థానాల్లో గుజరాత్, మహారాష్ట్ర ఉన్నాయి. అక్కడి ప్రభుత్వాలు రైతులకు రాయితీలపై పాలీహౌస్ నిర్మాణాలు, విత్తనాలు, పనిముట్లు వంటివి అందిస్తూ ప్రోత్సహిస్తున్నాయి. మన రాష్ట్రంలో టిష్యూ కల్చర్ విధానాన్ని అవలంబించేందుకు రైతులు ముందుకు రావట్లేదు. ఈ విధానంలో తెగుళ్ల రహిత, మేలు జాతి మొక్కలు ఉత్పత్తి బాగుంటుంది.

సూక్ష్మ పోషకాలు అందించడం ద్వారా..

కొత్తపేట, కడియం, వెలివేరు, ప్రత్తిపాడు వంటి ప్రాంతాల్లోని నేలలో నెమటోడ్స్ సమస్య అధికంగా ఉంది. దీంతో చామంతి, స్పాతోపిల్లం వంటి మొక్కలను మన్ను లేకుండా పెంచుతున్నాం. ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయి. జీవ నియంత్రణ పద్ధతులతో కావాల్సిన నీరు, సూక్ష్మ పోషకాలు అందించడంతో పెరుగుదల బాగుంటుంది.

పంపాగేట్ల వద్ద కొండచిలువ పట్టివేత

అడవిలో విడిచిపెట్టిన సిబ్బంది

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం గ్రామంలోని పంపా గేట్ల వద్ద (మిస్సమ్మ కొండ సమీపంలో) ఆందోళనకు గురిచేసిన కొండ చిలువను అటవీశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో నిపుణుల బృందం పట్టుకుని అడవిలో విడిచిపెట్టింది. గేట్ల వద్ద భారీ కొండ చిలువ తిరుగుతుందని స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. కాకినాడకు చెందిన పాములు పట్టే రాజేష్ బృందం వచ్చి బుధవారం కొండ చిలువను పట్టుకుంది. పాండవుల మెట్ట అటవీ ప్రాంతంలో విడిచిపెట్టినట్లు మండల అటవీ శాఖ అధికారి నాగేశ్వరరావు తెలిపారు. 8.2 పొడవు, 12 కేజీల బరువు ఉంది.

అక్రమంగా ఎద్దుల తరలింపు

వాహనం నుంచి ఒకటి జారిపడడంతో వెలుగులోకి

గండేపల్లి, న్యూస్‌టుడే: ఎద్దులను అక్రమంగా తరలిస్తుండగా.. వాహనం నుంచి ఒకటి జారిపడిపోవడంతో విషయం వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖపట్నం నుంచి విజయవాడ వైపు జాతీయ రహదారి మీదుగా 8 ఎద్దులతో వెళ్తున్న బొలేరో వాహనం నుంచి గండేపల్లి మండలం జడ్.రాగంపేట సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్ వద్ద ఒకటి జారిపడిపోయింది. నడుము విరిగిపోవడంతో స్థానికులు అందించిన సమాచారం మేరకు పశు వైద్యులు సంఘటనాస్థలికి చేరుకొని గాయాలైన ఎద్దుకు వైద్యం అందించారు. మిగిలిన ఎద్దులతో ఉన్న వాహనాన్ని గండేపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీనిపై ఎస్సై శివనాగబాబు కేసు నమోదు చేశారు.

గండేపల్లి పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న ఎద్దులు

పుష్కర ఘాట్ల పరిశీలన

తాళ్లరేవు, న్యూస్‌టుడే: గోదావరి పరివాహక ప్రాంతాల్లో పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు పుష్కర ఘాట్లు ఎంతో కీలకమని జేసీ అపూర్వ భరత్ అన్నారు. గోవలంక, పిల్లంక గోదావరి పరివాహక ప్రాంతాల్లో జేసీ బుధవారం పర్యటించారు. పుష్కర ఘాట్ల పరిస్థితిపై ఆరా తీశారు. పోలేకుర్రులో శ్రీలక్ష్మీ గ్యాస్ ఏజెన్సీని పరిశీలించారు. గ్యాస్ వినియోగదారుడి పేరుతో వచ్చిన స్లిప్ ఆధారంగా పి.మల్లవరంలోని ఆ ఇంటికి వెళ్లి గ్యాస్ పంపిణీ, అదనపు వసూళ్లపై అడిగి తెలుసుకున్నారు. సుంకటరేవులో రైతు సేవా కేంద్రాన్ని సందర్శించారు. రైతులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. సర్పంచి కోరుకొండ సింహాద్రమ్మ, ఎంపీటీసీ మాజీ సభ్యుడు బోయిడి వేణుగోపాల్, డిప్యూటీ తహసీల్దార్ సూరిబాబు, డిప్యూటీ ఎంపీడీవో ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

గోవలంకలో ఘాట్ల వివరాలపై ఆరా తీస్తున్న జేసీ అపూర్వ భరత్

రహదారుల అంచులు ప్రయాణికులకు యమపాశాలు

సామర్లకోట, న్యూస్‌టుడే: సామర్లకోట - కాకినాడ రోడ్డుకు మరమ్మతులు చేసి నూతనంగా రహదారిని నిర్మించారు. గుత్తేదారులు బెర్మ్‌లు పూడ్చకుండా వదిలేశారు. గతంతో ఈరహదారిలో గుంతలు ఎక్కువగా ఉండటంతో ప్రయాణికులు రోడ్డు పక్క నుంచి వెళ్లడంతో పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. నూతనంగా ఈమార్గంలో రహదారిని నిర్మించడంతో అది ఎత్తుగా మారి పక్కన ఉన్న స్థలం ప్రమాదకరంగా మారింది. ఇటీవల సామర్లకోట మండలం మాధవపట్నం వద్ద సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తి అదే మార్గంలో కోతకు గురైన అంచున పడిపోయారు. అదేసమయంలో హైడ్రా వాహనం రావడంతో దానికింద పడి మృతి చెందాడు.

● వీకే రాయపురం వద్ద ద్విచక్రవాహనంపై వెళ్తున్న దంపతులు అంచున పడి క్షతగాత్రులయ్యారు. రోడ్డు నిర్మించిన గుత్తేదారుడు బెర్మ్‌లు పూడ్చకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు ఆవేదన చెందుతున్నారు.

వీకే రాయపురం వద్ద బెర్మ్ లేకుండా ప్రమాదభరితంగా రహదారి

గుత్తేదారుడ్ని ఆదేశించాం..

సామర్లకోట - కాకినాడ రోడ్డులో బెర్మ్‌లు పూడ్చాలని గుత్తేదారుడ్ని ఆదేశించాం. గ్రావెల్‌ను ఆప్రాంతంలో వేయిస్తున్నాం. రెండుమూడు రోజుల్లో సమస్య పరిష్కారం అవుతోంది. వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూస్తాం. - లోవరాజు, ర.భ శాఖ జేఈ, సామర్లకోట

మార్చి 3న ఆలయాల మూసివేత

మామిడికుదురు: చంద్ర గ్రహణం సందర్భంగా మార్చి 3న నిత్య కైంకర్యాల అనంతరం ఉదయం 9 గంటలకు అప్పనపల్లి బాలబాలాజీస్వామి ఆలయాన్ని మూసివేస్తామని ఏసీ ఎం.రాంబాబురెడ్డి, వంశపారంపర్య ధర్మకర్త మొల్లేటి లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 4న సంప్రోక్షణ, అర్చనల అనంతరం ఉదయం 10 గంటల నుంచి భక్తులకు దర్శనాలను పునరుద్ధరిస్తామన్నారు.

అంతర్వేది: మార్చి 3న అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయం మూసివేయనున్నట్లు ఏసీ నాగవరప్రసాద్ వెల్లడించారు. ఆ రోజు స్వామివారికి పంచామృతాల అభిషేకం అనంతరం 9 గంటల నుంచి మూసివేస్తారు. సుదర్శన నరసింహ హోమం రద్దు చేశారు. మార్చి 4 తెల్లవారు జామున సంప్రోక్షణ అనంతరం ఆర్జిత సేవలు, దర్శనాలు యథావిధిగా జరుగుతాయి.

వాడపల్లి క్షేత్రంలో నేటి పూజలు

● కోనసీమ తిరుమల వాడపల్లిలో గురువారం ఉదయం 5 గంటలకు ప్రభాత సేవ, మేలుకొలుపు, వేంకటేశ్వర సహిత లక్ష్మీఐశ్వర్య హోమం, ద్రవిడ వేదపారాయణం, నివేదన. ● 6 గంటలకు గోపూజ, అష్టోత్తర నామార్చన, దర్శనాలు ప్రారంభం. ● 11 గంటలకు నిత్య కల్యాణం ● 12 గంటలకు అర్చన ● మధ్యాహ్నం ఒంటి గంట నుంచి విరామం ● సాయంత్రం 4 నుంచి దర్శనాలు ప్రారంభం ● సాయంత్రం 6 గంటలకు అర్చన, 7.30 గంటలకు నైవేద్యం, 8 గంటలకు పవళింపు సేవ.

- న్యూస్‌టుడే, ఆత్రేయపురం

జేఈఈ మెయిన్ బి.ఆర్క్, బి.ప్లాన్ ఫలితాల్లో..

తిరుమల విద్యార్థుల ప్రతిభ

హర్షాదిత్య గొల్ల వైభవ్‌తేజ

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ బి.ఆర్క్ అండ్ బి.ప్లానింగ్ జనవరి సెషన్ ఫలితాల్లో తిరుమల ఐఐటీ, మెడికల్ అకాడమీ విద్యార్థి ఆంధ్రప్రదేశ్‌లో మొదటి స్థానం సాధించారని తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. బి.ప్లానింగ్ విభాగంలో పైలా హర్షాదిత్య 99.95 పర్సంటైల్ సాధించి ఏపీ టాపర్‌గా నిలిచాడన్నారు. గొల్లా ప్రభవ్‌తేజ 99.92, గన్నమనీడి వాత్సల్య 99.57, గెడ్డం రాజనవీన్‌తేజ 99.42, లాగుడు నిఖిల్ 99.16 పర్సంటైల్ చొప్పున సాధించారన్నారు. 95 పర్సంటైల్ పైన 51, 90 పర్సంటైల్ పైన 123 విద్యార్థులు ఉన్నారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్‌బాబు, ప్రిన్సిపల్ వి.శ్రీహరితో కలిసి తిరుమలరావు అభినందించారు.

శిశుగృహం బాలిక.. కేరళ దంపతులకు దత్తత

అమలాపురం కలెక్టరేట్: కోనసీమ శిశు గృహంలో ఆశ్రయం పొందుతున్న 15 నెలల చిన్నారి సంజనను దత్తత కార్యక్రమంలో భాగంగా కేరళ రాష్ట్రానికి చెందిన బాద్‌షా, సమీనా దంపతులకు గురువారం కలెక్టర్ మహేష్ కుమార్ అప్పగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో శిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేసిన తర్వాత మొదటిసారి చిన్నారిని దత్తత ఇస్తున్నట్లు చెప్పారు. దేశ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే వారికి ఇక్కడ ఆశ్రయం పొందుతున్న చిన్నారులను దత్తత ఇస్తారన్నారు.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

నేను, వీర్రాఘవ రెడ్డి మేడపాటి, S/o సత్తి రెడ్డి, R/o 15-75, శివాలయం వీధి, జి. మామిడాడ-533344. నా పేరు పాస్‌పోర్టులో "వీరమవరెడ్డి మేడపాటి"గా తప్పుగా నమోదైంది. సరైన పేరు "వీర్రాఘవరెడ్డి మేడపాటి" మరియు భవిష్యత్తులో అన్ని అవసరాల కోసం అదే పేరును పరిగణించాలి.

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

కాకినాడకి దగ్గర కరకుదురులో రోడ్‌కు ఆనుకొని 1.50 ఎ|| పొలం అమ్మకం. ఇండ్లస్థలాలు, కమర్షియల్‌కు అనువుగా ఉంటుంది. ✆ 94918 00990, 94938 04766.

EENADU for Advertisement Contact: 8008597607

EENADU eClassifieds

PLOT FOR SALE

KAKINADA CITY

308 Sq.yards West facing Commercial site for Sale/Lease at Karanamgari Junction, Kakinada. Cont: 94458 00581, 73933 40994.

JOBS

ELECTRICAL Or Instrumentation Engineers: (B.Tech & Diploma) 1+ Yrs Exp. in any Industry. Accountants: 8+ Yrs Exp. Financial Manager: 2+ Yrs Exp. ✆ 9550177629, 8143682132, 08834073924.

Wanted Receptionist to Work in GIDE Hospital, Kakinada. Contact Cell: 95337 81122.

Wanted Collection Boys, Lady Receptionist, Driver for a Chit Fund Company, Vidyuth Nagar, Kakinada. Cont. Cell: 79898 79447.

ప్రముఖ కంపెనీలలో కాంట్రాక్ట్ పద్ధతిలో గ్రౌండ్ లెవెల్ స్టాఫ్, ఏదైనా అర్హత, B.టెక్, డిప్లొమా, ITI, సిస్టమ్ ఆపరేటర్స్, సూపర్‌వైజర్. ✆ 8341177761

SECURITY GUARDS

తుని ప్రాంతంలో ప్రముఖ జ్యూయలరీ షాపులో పని చేయుటకు గన్‌మెన్ కావలెను (గన్+గన్ లైసెన్స్ తప్పనిసరి) డ్యూ: 12 గం|| 30/31 రో|| జీతం: 40000+ PF: 2000. Ph: 7893197794, 8978480164.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-80 పైసలు
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కోర్టులో గట్టిగా కేకలు వేసిన ఇద్దరికి జరిమానా

మసీదు సెంటర్, న్యూస్‌టుడే: సివిల్ కేసు విషయంలో న్యాయమూర్తిపై గట్టిగా కేకలు వేసిన ఇద్దరికి రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ కాకినాడ మూడో అదనపు జేఎఫ్‌సీఎం న్యాయమూర్తి తీర్పు చెప్పినట్లు వన్‌టౌన్ సీఐ ఎం.నాగదుర్గారావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వివరాలివీ.. పెదపూడి మండలం, జి.మామిడాడకి చెందిన భీమన ఛత్రపతి, అతని భార్య ఝాన్సీ రాణి ఇరువురు 2024 జనవరి 4న సివిల్ కేసు విషయంలో కాకినాడ మూడో అదనపు సీనియర్ సివిల్ కోర్టులో కేకలు వేశారు. దీనిపై ఆ కోర్టు ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ వీర లక్ష్మణరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి ఛార్జిషీట్‌ను కోర్టులో ఉంచారు. వాదనలు అనంతరం ఇద్దరిపై నేరం రుజువుకావడంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు. జరిమానా కట్టలేని పక్షంలో మూడు నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ|| 5 - ఉ|| 7
ఈ-మార్నింగ్స్	ఉ|| 7 - ఉ|| 11
నువ్వా నేనా	ఉ|| 11 - మ|| 2
సత్యభామ	మ|| 2 - సా|| 5
లైట్ తీస్కో	సా|| 5 - రా|| 9
సరదాగా కాసేపు	రా|| 9 - రా|| 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా|| 12 - తె|| 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ||లలో)
కొత్తకొబ్బరి	18,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	18,000-21,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ||లో

ఫారంరేటు	130-00
రిటైల్ లైవ్	157-00
డ్రెస్డ్	228-00
స్కిన్‌లెస్	259-00

డెలివరీ బాయ్‌పై సైబర్ కేసు నమోదు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఓ విశ్రాంతి ఉద్యోగి బ్యాంక్ ఖాతా నుంచి సుమారు రూ.5 లక్షలు మాయమైన ఘటనపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓ డెలివరీ బాయ్‌పై సైబర్ మోసం కింద కాకినాడ రెండో పట్టణ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాలివీ.. కాకినాడ, రామారావుపేటలోని ఓ అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న తోక హనుమంతరావు(77) గతనెల 29న ఒక మూంగ్‌దాల్ ప్యాకెట్‌ను ఓ యాప్ ద్వారా ఆర్డర్ పెట్టారు. దీనిని డెలివరీ బాయ్ కె.రాజు ఇంటికి తీసుకెళ్లి ఇవ్వగా, దాని ధర రూ.53 కాగా బిల్లులో రూ.111 ఉంది. ఈ విషయాన్ని విశ్రాంత ఉద్యోగి, డెలివరీ బాయ్‌ని ప్రశ్నించగా తనకు తెలియదని చెప్పాడు. కస్టమర్ కేర్‌తో మాట్లాడాలని ఓ నంబర్ ఇచ్చి డెలివరీ బాయ్ వెళ్లిపోయాడు. ఆ నంబర్‌కు కాల్ చేయగా అవతలి వ్యక్తి హిందీలో మాట్లాడటంతో హనుమంతరావుకు ఆభాష రాక ఫోన్ ఆపేశారు. అనంతరం ఈనెల 5, 6 తేదీల్లో అతని రెండు బ్యాంక్ ఖాతాల నుంచి విడతలవారీగా సుమారు రూ.5,00,930 నగదును గుర్తుతెలియని సైబర్ నేరగాళ్లు కాజేశారు. దీనిపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లండన్‌లో యువకుడి మృతి.. పెద్దాపురంలో విషాదం

పెద్దాపురం, న్యూస్‌టుడే: ఆ యువకుడు స్థానికంగా బిజినెస్ మేనేజ్‌మెంట్ కోర్సు చేశాడు. ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లాడు. అక్కడే ఉద్యోగంలో స్థిరపడ్డాడు. భవిష్యత్తులో ఇంకా మెరుగైన అవకాశాలను అందిపుచ్చుకుని.. తండ్రిని తనతో పాటు తీసుకువెళ్లి ఆనందంగా చూసుకోవాలని కలలు కన్నాడు. ఇంతలోనే అగ్ని ప్రమాదం సంభవించి మృత్యువాతకు గురయ్యాడు. దీంతో కాకినాడ జిల్లా పెద్దాపురం పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

పెద్దాపురం పట్టణంలోని కొండయ్యపేటకు చెందిన గొంతి అభిషేక్ (28) ఎంబీఏ చేయడానికి మూడేళ్ల క్రితం లండన్ వెళ్లాడు. యూనివర్సిటీ ఆఫ్ ఈస్ట్ లండన్ (డాక్‌ల్యాండ్ క్యాంపస్)లో ఎంబీఏ పూర్తి చేసి ఆరు నెలల క్రితం అక్కడే ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేరాడు. మంగళవారం అర్ధరాత్రి తను ఉంటున్న నివాసంలో గ్యాస్ పైపులైన్ లీకై ప్రమాదం సంభవించింది. ఆసమయంలో మొదటి అంతస్తులో ఉన్న అభిషేక్ దట్టమైన పొగకి స్పృహ కోల్పోయాడు. మంటలు ఎగసిపడటంతో చనిపోయాడు. తండ్రి ఆస్కారరావు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా, పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఐఎన్‌టీయూసీ కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. కుమారుడి మృతితో ఆస్కారరావుని పలువురి కలిసి ఓదార్చారు.

క్రికెట్ స్టేడియం నిర్మాణంపై నీలినీడలు

స్వామి వారి భూముల కేటాయింపుపై హైకోర్టు స్టే

సర్పవరం(కరప): సర్పవరంలోని శ్రీరాజ్యలక్ష్మి సమేత భావనారాయణస్వామి ఆలయానికి చెందిన భూమిని క్రికెట్ స్టేడియానికి కేటాయించడం పట్ల హైకోర్టు బుధవారం స్టే ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో కాకినాడలో క్రికెట్ స్టేడియం నిర్మాణం కోసం భావనారాయణస్వామివారికి చెందిన సర్వే భూమిని ప్రభుత్వం కేటాయించింది. ఇందుకుగాను ఏడాదికి రూ.50వేలు చొప్పున మూడేళ్లకోసారి 33 శాతం పెంపుదలతో 33 ఏళ్ల లీజు చెల్లించేలా ఆంధ్ర క్రికెట్ సంఘానికి ఇటీవలే ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసి భూములను అప్పగించారు. దీనికిగాను రూ.8.27లక్షలు అడ్వాన్సుగా, ఏడాది లీజు సొమ్ముగా మరో రూ.8.27లక్షలు ఏసీఏ దేవాదాయశాఖకు చెల్లించగా ఈ సొమ్మును స్వామి వారి పేరుతో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. అయితే ఏపీ ధార్మిక, హిందూ మత సంస్థల ఎండోమెంట్స్ భూములను ఏసీఏకు లీజుకు ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ విజయవాడకు చెందిన వి.దుర్గాప్రసాద్, ఎ.దుర్గాభరత్‌లు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈమేరకు తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు నిలుపుదల చేస్తున్నట్లు హైకోర్టు స్టే ఉత్తర్వులు జారీచేసింది. ఎండోమెంట్ ఆస్తిని లీజుకు ఇవ్వరాదని పేర్కొని, మార్చి 12న రిట్ పిటిషన్‌తో పాటు జాబితా దాఖలు చేయాలని పేర్కొంది. దీంతో క్రికెట్ స్టేడియం నిర్మాణంపై నీలినీడలు కమ్ముకోవడంతో క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తుండగా.. స్వామి వారి భూములపై స్టే విధించడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

(c) eenadu

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మొల్లేరులో గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై వెంకయ్య

గంగవరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో యువత, గ్రామస్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంగవరం ఎస్సై ఎస్.వెంకయ్య అన్నారు. బుధవారం సాయంత్రం మొల్లేరులో ఆయన సిబ్బందితో కలిసి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరు విధిగా శిరస్త్రాణం ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదు, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటివి చేయకూడదని పిలుపునిచ్చారు. ఆయనతో గంగవరం పోలీస్, ఏఆర్ సిబ్బంది ఉన్నారు.

నన్నయలో నైపుణ్య శిక్షణ

రాజానగరం, న్యూస్‌టుడే: విద్యార్థులందరూ కంప్యూటర్, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఎస్.ప్రసన్నశ్రీ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలకు సంబంధించిన గోడపత్రికను వీసీ ఎస్.ప్రసన్నశ్రీ బుధవారం నన్నయలో ఆవిష్కరించారు. కంప్యూటర్ ఫండమెంటల్స్‌పై ప్రారంభమైన శిక్షణ మార్చి 9 వరకు జరుగుతుందన్నారు. ఎంపికైన ఐదు బ్రాంచుల వారు ఈ కోర్సును సద్వినియోగం చేసుకోవాలన్నారు. రిజిస్ట్రార్ కేవీ స్వామి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి రెడ్డి, ఏపీఎస్ఎస్‌డీసీ అధికారి బి.జగన్మోహన్, ఎ.శ్రీరామచంద్రమూర్తి, శిక్షకురాలు వై.ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న వీసీ ప్రసన్నశ్రీ తదితరులు

చింతూరు లయన్స్ గెలుపు

కూనవరం, న్యూస్‌టుడే: కూనవరం పోలీస్ మైదానంలో నిర్వహిస్తున్న కేపీఎల్ టీ20 క్రికెట్ పోటీల్లో బుధవారం వీఆర్ పురం లయన్స్, చింతూరు లయన్స్ జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన వీఆర్‌పురం 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 167 పరుగులు చేసింది. చింతూరు 16.5ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి 170 పరుగులు చేసి విజయం సాధించింది. 9 సిక్సర్లు, 3 ఫోర్లతో 76 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన రామ్‌రెడ్డికి తెదేపా నాయకుడు శివ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందించారు.

మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందుకుంటున్న రామ్‌రెడ్డి

మేమున్నాం.. మీకు తోడుగా

రంపచోడవరం 9490877172 అడ్డతీగల 9491575045
ఉ 10 - మ 1 దేవీపట్నం 7673936638 గంగవరం 9493541083

సమస్య: మండలంలో వేములకొండ గ్రామం నుంచి కొయ్యలగూడెం వెళ్లే రోడ్డు గతుకులతో అధ్వానంగా ఉంది. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం.
-ఉగ్గిరాల భాస్కరరావు, యర్రమామిడి

సమాధానం: ఆ మార్గంలో బీటీ రోడ్డు వేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతాం.
-వెంకటరమణ, డీఈ, పంచాయతీరాజ్
- రంపచోడవరం, న్యూస్‌టుడే

సమస్య: మారేడుమిల్లి శివారులోని వంతెన వద్ద గ్రామంలో సేకరించిన చెత్తను వేసి, తగలబెడుతున్నారు. దీంతో తీవ్రమైన పొగ వస్తోంది.
- రత్నాజీ, మారేడుమిల్లి

సమాధానం: చెత్తను కాల్చకుండా, వేరే ప్రదేశంలో వేసే విధంగా చర్యలు చేపడతాం.
- రవి కిశోర్, ఎంపీడీవో, మారేడుమిల్లి
- మారేడుమిల్లి, న్యూస్‌టుడే

స్పందించారు... బోర్డులో జిల్లా పేరు మార్చారు

ఈనాడు కథనానికి స్పందన

మారేడుమిల్లి : రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాను ఏర్పాటు చేసిన తర్వాత అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల బోర్డుల్లో జిల్లా పేరు మార్చాలంటూ ఉత్తర్వులు జారీ చేశారు. మారేడుమిల్లిలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం బోర్డులో మాత్రం పాత జిల్లా పేరు ఉండడంతో ఈనెల 21న 'ఈనాడు'లో 'కొత్త జిల్లా ఏర్పడినా.. బోర్డు మారలే' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనిపై పాఠశాల ప్రత్యేకాధికారిణి మయూరి లక్ష్మి స్పందించి బోర్డులో పోలవరం జిల్లాగా మార్చారు.

శిథిలావస్థలో అంగన్‌వాడీ కేంద్రాలు..

రంపచోడవరం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిల్లలకు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారాన్ని అందించాలనే లక్ష్యంతో అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ఆటపాటలతో పిల్లలు విద్యకు చేరువయ్యేందుకు ఇవి ఎంతో ఉపయోగపడుతున్నాయి. పోలవరం జిల్లాలోని 12మండలాల్లో 8 ఐసీడీఎస్ ప్రాజెక్టులు ఉన్నాయి. వీటి పరిధిలో ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలు-669, మినీ కేంద్రాలు-277 ఉన్నాయి. అయితే కొన్ని శిథిల స్థితికి చేరడంతో వారు భయాందోళన చెందుతున్నారు. దీంతో అద్దె భవనాల్లో కేంద్రాలను నిర్వహించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

పదేళ్లుగా నిలిచిపోయిన భవనం వద్ద గ్రామస్థులు

పదేళ్లైనా పూర్తికాని భవనాలు

శిథిలావస్థలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అయితే పనులు మొదలుపెట్టి పదేళ్లు గడుస్తున్నా నేటికి పూర్తికాలేదు. కొన్ని పనులు మధ్యలో నిలిచిపోయాయి. రంపచోడవరం మండలంలోని ఎం.భూరుగుబంద గ్రామంలో నిర్మాణ పనులు చేపట్టి పదేళ్లు గడుస్తున్నా నేటికి పూర్తికాలేదు. అలాగే కన్నారంలో అద్దె భవనంలోనే కేంద్రం నిర్వహిస్తున్నారు.

కొత్తగా 39 మంజూరు

జిల్లాలో భవనాలు లేని అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రధానమంత్రి జన్ మన్ పథకం కింద 39 కేంద్రాలు మంజూరయ్యాయి. త్వరలో వీటి పనులు ప్రారంభించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. త్వరితగతిన నిర్మాణ పనులు ప్రారంభమైతే ఇబ్బందులు తొలగనున్నాయి.

ప్రతిపాదనలు పంపించాం

గ్రామాల్లో గతంలో పక్కా భవన నిర్మాణాలను చేపట్టేందుకు నిధులు మంజూరయ్యాయి. అయితే ఆ పనులు మధ్యలో నిలిచిపోయాయి. ఏళ్లు గడుస్తున్నా నిధుల కొరతతో ముందుకు సాగడం లేదు. వీటిని పూర్తి చేసేందుకు ఇటీవల ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదించడం జరిగింది. -ఉమ,
ఐసీడీఎస్ జిల్లా ఇన్‌ఛార్జి పీడీ, రంపచోడవరం

పెద్దపులిని జూపార్క్‌లో ఉంచాలి

రంపచోడవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వం చేపట్టిన నేషనల్ పార్క్‌ను తామంతా తీవ్రంగా వ్యతిరేకించామని, అటవీ అధికారులు పొమ్మనకుండా పొగ పెడుతున్నారని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు పల్లాల లచ్చిరెడ్డి, కుంజా దూలన్న అన్నారు. బుధవారం స్థానిక మార్క్స్ ఏంగిల్స్ భవనంలో జరిగిన న్యూడెమోక్రసీ పార్టీ, ఏఐకేఎంఎస్ సమావేశంలో వారు మాట్లాడుతూ తమ ప్రాంతాన్ని నేషనల్ పార్క్‌గా చేయొద్దని పెసా కమిటీలు ఏకగ్రీవంగా తీర్మానించాయన్నారు. ఇందుకు విరుద్ధంగా అటవీ అధికారులు మైదాన ప్రాంతంలో పట్టుకొన్న పెద్దపులిని జూలో పెట్టకుండా నేషనల్ పార్క్‌లో విడిచిపెట్టడంతో గిరిజనులు భయం గుప్పిట్లో జీవనం సాగిస్తున్నారన్నారు. కల్లుగీత, జీడిమామిడి, మామిడి వంటి ఫలసాయాలతోపాటు అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవించే గిరిజనులు పెద్దపులి భయంతో ఉపాధి కోల్పోయే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. పశువులు, మనుషుల ప్రాణాలకు నష్టం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. వెంటనే పులిని జూలో పెట్టాలన్నారు. ● రంపచోడవరం మన్యంలో సంచరిస్తున్న పెద్దపులి వల్ల ప్రజలకు హాని జరగకుండా జూపార్క్‌లో ఉంచాలని మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు బుధవారం ఒకప్రకటనలో పేర్కొన్నారు. కూర్మాపురంలో పట్టుకొన్న పెద్దపులిని పాపికొండల అభయారణ్యంలో వదిలిపెట్టారని, ఇది రంపచోడవరం మండలంలో పలుచోట్ల సంచరిస్తున్నట్లు డీఎఫ్‌వో చెప్పారన్నారు. పెద్దపులి వల్ల ఏజెన్సీ ప్రాంతంలో ఎవరి ప్రాణాలు పోయినా అటవీ అధికారులే బాధ్యత వహించాలన్నారు.

రంపలో ఇంటింటికీ తనిఖీలు

రంపచోడవరం, న్యూస్‌టుడే: పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం రంప గ్రామంలో 'కార్డన్ సెర్చ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసులు ఇంటింటికీ వెళ్లి తనిఖీలు చేశారు. రికార్డులు లేని ఐదు వాహనాలను గుర్తించి సీజ్ చేశారు. కార్యక్రమంలో రంపచోడవరం, దేవీపట్నం ఎస్సైలు వెంకటరావు, షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

'కార్డన్ సెర్చ్'లో ఎస్సైలు వెంకటరావు, షరీఫ్, సిబ్బంది

కనీస వేతనంగా రూ.26వేలు చెల్లించాలి

రంపచోడవరం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు ప్రభుత్వం కనీస వేతనంగా నెలకు రూ.26వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు మట్ల వాణిశ్రీ, ఉపాధ్యక్షుడు కంభం శాంతి రాజు డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఐటీడీఏ ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. వారు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలన్నారు. మినీ అంగన్‌వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయాలన్నారు. మార్చి 2న విజయవాడలో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిన నిర్మల, కోశాధికారి కారం రామలక్ష్మి, యూనియన్ ప్రతినిధులు రాణి, బేబీ రాణి, వెంకటలక్ష్మి, చిన్ని కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్ల పరీక్షకు 280మంది గైర్హాజరు

రంపచోడవరం : జిల్లాలో పది పరీక్ష కేంద్రాల్లో బుధవారం జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సర ఆంగ్ల పరీక్షకు 280 మంది గైర్హాజరైనట్లు జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు తెలిపారు. 2876 మందికి 2596 మంది విద్యార్థులు హాజరయ్యారని అన్నారు.

పంచాయతీలకు సైకిళ్ల పంపిణీ

వై.రామవరం ; వై.రామవరం, గుర్తేడు మండలాల్లో గల 15 పంచాయతీలకు బుధవారం తొట్టె సైకిళ్లు పంపిణీ చేశారు. డిప్యూటీ ఎంపీడీవో రాజు మాట్లాడుతూ చెత్తను తరలించేందుకు అవసరమైన తొట్టె సైకిళ్లను, చెత్తను వేరు చేసేందుకు బకెట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. వాటి విలువ సుమారు రూ.7లక్షల ఉంటాయని అన్నారు. ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాలకు చెత్తను తరలించి సంపదను తయారు చేస్తారని చెప్పారు.

పెరటి కోళ్ల పెంపకంపై అవగాహన

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: గిరిజన గ్రామాల్లో పెరటి కోళ్ల పెంపకం ద్వారా గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి సాధించడానికి ఆస్కారం ఉంటుందని మారేడుమిల్లి పశు వైద్యాధికారి వీరేంద్ర అభిప్రాయ పడ్డారు. మండలంలోని దొరచింతలపాలెం, పెద్దూరు గ్రామాల్లో బుధవారం హీ ఫర్ ఇంటర్నేషనల్, ట్రైకార్, ఐటీడీఏ, పశు సంవర్ధక శాఖలు సంయుక్తంగా 'సమగ్ర పెరటి కోళ్ల యూనిట్' నిర్మాణంపై గిరిజనులకు అవగాహన, శిక్షణ తరగతులు నిర్వహించారు. కోడి పిల్లల మధ్య ఉండాల్సిన దూరం, గూళ్ల నిర్మాణం, వేయించాల్సిన టీకాలు, మేత తయారీ తదితర అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది సింగన వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ఎటపాక : మండలంలోని విస్సాపురం పంచాయతీ పూసుగూడెం గ్రామంలో మండల పరిషత్ నిధులు రూ.8 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి బుధవారం ఎటపాక వైస్ ఎంపీపీ పెనుబల్లి కుమారి శంకుస్థాపన చేశారు. ఆమె మాట్లాడుతూ పూసుగూడెంలో అంతర్గతంగా ఉన్న 185 మీటర్ల మట్టి రోడ్డు వల్ల వర్షాకాలంలో దారంతా బురదమయంగా మారి స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సీసీ రోడ్డు నిర్మాణంతో ఆ సమస్య పూర్తిగా తీరనుందని అన్నారు. పంచాయతీ సెక్రటరీ శంకర్, తెదేపా నాయకులు పెనుబల్లి వెంకన్నబాబు, గ్రామస్థులు పొడియం నాగేష్, భద్రయ్య, కనితి పాపారావు, కాంట్రాక్టర్ సురేష్ పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న వైస్‌ఎంపీపీ కుమారి

అర్హులకు సౌర విద్యుత్తు ఏర్పాటు

చింతూరు, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ వినియోగదారుల్లో అర్హులకు సౌర విద్యుత్తు ఏర్పాటు చేస్తున్నట్లుఅ ఈఈ వెంకటరమణ తెలిపారు. బుధవారం చింతూరులో విద్యుత్తు రాయితీ పొందుతున్న, స్లాబ్ భవనాలున్న వినియోగదారుల గృహాలను పరిశీలించారు. భవనాలపై సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల బిల్లు తగ్గుతుందని, విద్యుత్తు శాఖ అదనంగా నెలకు రూ.200 చెల్లిస్తుందని చెప్పారు. రాయితీ పొందే వినియోగదారులు భవనాలుంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏడీఈ సుధీర్‌కుమార్, లైన్ ఇన్‌స్పెక్టర్ గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

సౌర ఫలకాల ఏర్పాటుకు స్థల పరిశీలన చేస్తున్న విద్యుత్తు శాఖాధికారులు

కోరుకొండ తీర్థం చూసొద్దాం రండి

కోరుకొండ, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన కోరుకొండ లక్ష్మీనరసింహస్వామివారి దివ్య కల్యాణ మహోత్సవాలు అయిదు రోజుల పాటు కనువిందు చేయనున్నాయి. వైదిక, సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. ఆలయాన్ని దత్తత తీసుకున్న అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. తీర్థంలో భక్తులు కొండపైన స్వయంభువు స్వామివారి దర్శనానికి 615 మెట్లు ఎక్కడం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతి సంతరించుకుంటుంది.

లక్ష్మీనరసింహ స్వామివారు

కల్యాణోత్సవాలకు నేడు శ్రీకారం

ఉత్సవాలకు గురువారం సాయంత్రం శ్రీకారం చుట్టనున్నారు. వైఖానస ఆగమ పండితులు పాణింగపల్లి పవన్‌కుమారాచార్యులు ఆధ్వర్యంలో అర్చక స్వాములు స్వామివారి కోనేరు వద్ద నుంచి పుట్టమన్ను తీసుకొస్తారు. ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజలు, అంకురార్పాణ, ధ్వజారోహణంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. ❖ ప్రధాన ఘట్టాలైన రథోత్సవం, కల్యాణం శుక్రవారం జరుగుతాయి. ❖ మధ్యాహ్నం 2 గంటలకు స్వామివారిని విశేషంగా అలంకరించి, రథంపై ఉంచి ఊరేగిస్తారు. దీనిని తిలకించేందుకు వేల సంఖ్యలో భక్తులు తరలివస్తారు. రాత్రి 9 గంటలకు స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహిస్తారు.

ఏరోజు ఏయే వేడుకలు..

ఉత్సవాల్లో భాగంగా 28న గరుడ, మార్చి 1న ఆంజనేయ, 2న గజ, 3న శేష వాహనాలపై రాత్రిపూట స్వామివారి గ్రామోత్సవం నిర్వహిస్తారు. ✦ మార్చి 1న రాత్రి 7 గంటలకు స్వామివారికి ఆలయ ముఖ మండపంలో వేద, ఉభయ వేదాంత పండితుల సమక్షంలో సదస్యం జరుగుతుంది. ✦ 2న రాత్రి 7.30 గంటలకు రంగనాథస్వామివారి ఆలయంలో కల్యాణం నిర్వహిస్తారు. ✦ 3న ఉదయం 7.30 గంటలకు చక్ర తీర్థం, సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి ఊంజల్ సేవ జరుగుతాయి. ✦ ఉత్సవాల ముగింపు సందర్భంగా 4న రాత్రి ద్వాదశ ప్రదక్షిణలు, నివేదనలతో పర్యంక శయనోత్సవం, పవళింపు సేవ జరుగుతాయి.

రేడియాలజీ ప్రొఫెసర్‌గా రాధ

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరు వైద్య కళాశాల రేడియాలజీ ప్రొఫెసర్‌గా డాక్టర్ ఎన్.రాధ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. విశాఖలోని ఆంధ్ర వైద్య కళాశాలలో రేడియాలజీలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఈమె పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ముందుగా జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి నియామకపత్రాలు అందించారు. ఆమె మాట్లాడుతూ.. గిరిజనులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. డిప్యూటీ సూపరింటెండెంట్ ఎర్రయ్య పాల్గొన్నారు.

నేటి నుంచి జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వాల నమోదు

ఎటపాక, గంగవరం న్యూస్‌టుడే: మండలంలో గురువారం నుంచి జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ బుధవారం తెలిపారు. అధినేత పవన్ కల్యాణ్ సూచనల మేరకు పార్టీ కోసం పాటుపడే ప్రతి కార్యకర్తకు సభ్యత్వ నమోదుతో పాటు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా ఉంటుందన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షలు, పాక్షికంగా గాయపడితే తీవ్రతను బట్టి రూ.10-50 వేల వరకు పార్టీ సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి అందిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు కార్యక్రమంలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ● గంగవరం మండలంలో నేటినుంచి జనసేన క్రియాశీల సభ్యత్వ నమోదు ప్రారంభం కానున్నట్లు గంగవరం జనసేన మండల అధ్యక్షుడు కుంజం సిద్ధు శివదుర్గ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పార్టీ అధినేత పవన్ కల్యాణ్, జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్ ఆదేశాలతో మండలంలో వాలంటీర్లను ఏర్పాటుచేసి నమోదు చేయడం జరుగుతుందన్నారు.

ఉర్లాకులపాడులో వైద్య శిబిరం

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: మారేడుబాక పంచాయతీ ఉర్లాకులపాడులో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. జడ్డంగి పీహెచ్‌సీ వైద్యాధికారిణి పావని 28 మందిని పరీక్షించి మందులు అందజేశారు. ముగ్గురి నుంచి రక్త పూతలు సేకరించారు. ఉర్లాకులపాడు గ్రామంలో గిరిజనులు కిడ్నీ, తదితర వ్యాధులతో అల్లాడుతున్న నేపథ్యంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గత ఆరు రోజులుగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మారేడుబాక పంచాయతీ ఉర్లాకులపాడులో కిడ్నీ వ్యాధి బాధితులను, మరణించిన వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి బుధవారం పరామర్శించారు. సంవత్సర కాలంలో పలువురు చనిపోయారన్నారు. ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో కొంత మందికి కిడ్నీ వ్యాధి ఉందని గుర్తించినా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. స్థానికంగా నివాసం ఉంటున్నానని చెబుతున్న ఎమ్మెల్యే ఇప్పటి వరకు బాధితులను పలకరించి, ప్రభుత్వ సాయం అందిస్తామని హామీ ఇవ్వలేదన్నారు. వ్యాధికి కారణాలను తెలుసుకుని మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వారికి రూ.10 వేలు పింఛను మంజూరు చేయాలన్నారు. మరణించిన వారి కుటుంబాలకు 50 కిలోల బియ్యం, ఆర్థిక సాయం అందజేశారు. సర్పంచులు ఆదిరాజు, మురళీకృష్ణ, వెంకటలక్ష్మి, కోఆప్షన్ సభ్యుడు కామేష్, ఎంపీటీసీ సభ్యురాలు నిర్మలాదేవి, నాయకులు రమేష్, అర్జున్, లక్ష్మీ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై ఆరోపణలు తగవు

ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవిపై మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి చేసిన ఆరోపణలు అర్థరహితమని జడ్పీటీసీ మాజీ సభ్యురాలు కోసూరి బుజ్జి చిన్నాలమ్మ అన్నారు. శాసనసభ సమావేశాల సందర్భంగా అమరావతిలో ఉన్నారని, ఇక్కడి విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా ఉన్నతాధికారులు, వైద్య ఆరోగ్య శాఖాధికారులతో మాట్లాడి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయించారన్నారు. అందరికీ వైద్య పరీక్షలు చేసి వ్యాధికి గల కారణాలు గుర్తించాలని ఆదేశించారన్నారు. డీఎంహెచ్‌వో పర్యటించి సిబ్బందికి సూచనలు చేశారన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు నీటి పరీక్షలు నిర్వహించారన్నారు. కూటమి నాయకులు ఎప్పటికప్పుడు అధికారులు, ఎమ్మెల్యేతో మాట్లాడి సమీక్షిస్తున్నారని పేర్కొన్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడూ కిడ్నీ వ్యాధితో పలువురు చనిపోయారని, బాధితులు ఉన్నారన్న విషయం గ్రహించాలన్నారు. కిడ్నీ బాధితుల విషయాన్ని రాజకీయం చేయడం తగదని హితవు పలికారు. తెదేపా మండల ప్రధాన కార్యదర్శి వి.గంగాధర్, జడ్డంగి పార్టీ గ్రామ అధ్యక్షుడు కె.వీరబాబు, నాయకులు తాతారావు, మల్లిరెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

మౌలిక వసతుల ఏర్పాటుకు వినతి

ఎటపాక : మండల కేంద్రం సమీపంలోని లక్ష్మీదేవిపేట ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, విద్యుత్తు వీధి స్తంభాల ఏర్పాటుకు స్థానిక వార్డు సభ్యుడు వెంకట్రావు మరి కొంతమంది గ్రామస్థులతో కలిసి ఇన్‌ఛార్జి ఎంపీడీవో నాగమణికి బుధవారం వినతి పత్రం అందజేశారు. సుమారు 150 కుటుంబాలు నివాసం ఉంటున్న ఎస్సీ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో వర్షాకాలంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యలపై పలుమార్లు స్థానిక సర్పంచి, సెక్రటరీలతో పాటు మండల స్థాయి అధికారులకు వినతి పత్రాలు అందించినా స్పందించడం లేదని వాపోయారు. సంబంధిత అధికారులు స్పందించి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కోరారు.

ఎస్సీ కాలనీలో బురదమయంగా రోడ్డు

బాధ్యతగా విధులు నిర్వర్తించండి

అడ్డతీగల, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత వైద్య సిబ్బందికి సూచించారు. అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని భాజపా రాష్ట్ర కార్యదర్శి ఇ.స్వప్నకుమారితో కలిసి బుధవారం పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలు, వైద్యుల పనితీరుపై ఆరా తీశారు. వైద్యులతో మాట్లాడుతూ రోగులకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది కొరత, అవసరమైన వసతులపై వైద్య సిబ్బంది ఆమె దృష్టికి తీసుకువెళ్లారు.

వైద్య సిబ్బందితో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు సునీత

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి

ఎటపాక : విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని, క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని ప్రధానోపాధ్యాయుడు కొప్పుల వెంకటశ్రీనివాసరావు అన్నారు. బుధవారం గౌరిదేవిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఉపాధ్యాయులను సత్కరించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. స్వరాజ్యలక్ష్మి, లక్ష్మి, శ్రీనివాసుదొర, సత్యనారాయణ, ప్రవీణ్, అర్జున్, అనిత పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న చిన్నారులు

'పోచవరం గ్రామాన్ని పోలవరంలో చేర్చాలి'

చింతూరు : కూనవరం మండలంలోని పోచవరం గ్రామాన్ని పోలవరం జాబితాలో చేర్చి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు బుధవారం చింతూరు ఐటీడీఏ ఎదుట ధర్నా నిర్వహించారు. ఏటా వరదలు గ్రామాన్ని చుట్టుముడుతున్నాయని వారు అన్నారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ వరదలు ఏర్పడినప్పుడు గ్రామంలో అన్ని సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సామాజిక కార్యకర్త కొక్కెరపాటు రవీంద్ర, గ్రామస్థులు శ్రీనివాసరావు, వెంకటమ్మ పాల్గొన్నారు.

పీవోకు వినతి పత్రం అందిస్తున్న గ్రామస్థులు

జాతీయ క్రీడలకు ఎంపికైన విద్యార్థినులకు సన్మానం

చింతూరు : జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన గిరిజన విద్యార్థినులను బుధవారం తెదేపా మండల అధ్యక్షుడు జమాల్ ఖాన్ సన్మానించారు. ఇటీవల రాష్ట్ర స్థాయి క్రీడల్లో ప్రతిభ చూపిన సోములగూడెం ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు మడకం సురేఖ, బంధం సరిత, బీరబోయిన శ్రావణిలు ఈనెల 27, 28 తేదీలలో తమిళనాడులో జరిగే జాతీయ క్రీడలకు ఎంపికయ్యారు. ఆయన వారిని శాలువాలతో సన్మానించి, సొంత ఖర్చుల కోసం ముగ్గురికి ట్రస్టు ద్వారా రూ.15 వేలు అందజేశారు. వరరామచంద్రపురం తెదేపా మండల అధ్యక్షుడు బొర్రా నరేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడాకారులను సన్మానించిన తెదేపా మండల అధ్యక్షుడు

ఊపందుకున్న రోడ్డు పనులు

న్యూస్‌టుడే, ఏలేశ్వరం

దశాబ్దకాలంగా వాహనదారులను కాకినాడ- పోలవరం జిల్లాలను కలిపే ర.భ. రహదారి ఇబ్బంది పెట్టింది. 60 వేల మంది ప్రయాణికులకు ఈ రోడ్డే శరణ్యం. వైకాపా హయాంలో నిధులున్నా వినియోగించలేదు.

రెండు జిల్లాల ప్రజలు రయ్‌రయ్

2021 లో రూ.17 కోట్లు మంజూరయ్యాయి. పనులు ప్రారంభించిన రెండేళ్ల తర్వాత బిల్లులు రావడం లేదనే భయంతో గుత్తేదారు మధ్యలో పనులు వదిలి వెళ్లారు. కూటమి ప్రభుత్వంలో రోడ్డు కొత్తరూపు సంతరించుకుంటోంది. ప్రస్తుతం మళ్లీ పనులు ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే సత్యప్రభ ప్రత్యేక దృష్టి సారించడంతో పనులు సాగుతున్నాయి.

అడుగుకో గుంత..

ఏలేశ్వరం మండలం రమణయ్యపేట-పోలవరం జిల్లా జె.అన్నవరం వరకు 11 కి.మీ ఉన్న ఈ రోడ్డులో అడుగుకో గుంతతో ప్రమాదకరంగా మారింది. వైకాపా హయాంలో ప్రస్తుత ఎమ్మెల్యే సత్యప్రభ ఈ రోడ్డుకి అడ్డుగా గోడకట్టి నిరసన తెలిపారు. రోడ్డు దుస్థితిపై ఈనాడులో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి.

రూ.12 కోట్లతో..

రోడ్డు నిర్మాణ పనులకు ఎన్‌డీబీ నిధులు రూ.12 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేయగా కూటమి ప్రభుత్వం నుంచి ఆమోదం లభించింది. ప్రస్తుతం రోడ్డు పనులు వేగంగా జరుగుతున్నాయి.

ఏళ్ల తరబడి ఆందోళనలతో సాధన

రోడ్డు దుస్థితిపై పలు పార్టీలు ఆందోళన బాట పట్టాయి. రేయింబవళ్లు రోడ్డుపైనే బైటాయింపులు జరిగాయి. రోడ్డుపై నిలిచిన నీటిలో వరినాట్లు వేసి నిరసనలు తెలిపారు. రహదారి నిర్మాణం కోరుతూ 2023లో ప్రస్తుత ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, తెదేపా నాయకులు రోడ్డుపై గోడను నిర్మించడం సంచలనమైంది.

నిర్మాణ పనులు రోజూ పర్యవేక్షిస్తున్నాం

రమణయ్యపేట రోడ్డు పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ పనులను నిత్యం పర్యవేక్షిస్తున్నాం. ఈ నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం ఉంది. ప్రస్తుతం రమణయ్యపేట నుంచి బాగా దెబ్బతిన్న మూడు కి.మీ. పరిధిలో పనులు జరుగుతున్నాయి. ఈ పరిధిలో ఎక్కడా వంతెనలు, కల్వర్టులు లేవు. ప్రయాణికులు, వాహనదారులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశాం. - సాయికిరణ్, జేఈ, ర.భ.శాఖ, ఏలేశ్వరం

రిజర్వాయర్‌లో పడి వృద్ధురాలి మృతి

గంగవరం : మతిస్థిమితం లేని ఓ వృద్ధురాలు రిజర్వాయర్‌లో పడి మృతి చెందిన ఘటన బుధవారం గంగవరం మండలంలోని సూరంపాలెంలో చోటు చేసుకుంది. ఎస్సై ఎస్.వెంకయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మొల్లేరుకు చెందిన చొప్ప కృష్ణవేణి(70) గత కొంత కాలంగా తరుచూ ఇంటి నుంచి వెళ్లిపోవడం జరుగుతోందని కుటుంబ సభ్యులు చెప్పారన్నారు. ఇదే తరహాలో బయటకు వచ్చిన ఆమె రిజర్వాయర్‌లో పడి మృతిచెంది ఉంటారని ప్రాథమికంగా భావిస్తున్నామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అన్నారు.

(c) eenadu

సొరంగం లైనింగ్ పనులు

జూన్ 15లోగా పూర్తి కావాలి

పెద్దదోర్నాల, యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు రెండో సొరంగం లైనింగ్ పనులు జూన్ 15 నాటికి పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పెద్దదోర్నాల మండలం గంటవానిపల్లె సమీపంలో ఫీడరు కాలువ లైనింగ్ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును అధికారులు వివరించారు. ఇప్పటి వరకు 700 మీటర్ల లైనింగ్ పనులు పూర్తయ్యాయని, రిటైనింగ్ వాల్‌కు సంబంధించి 1,80,000 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనిలో 60 వేల క్యూబిక్ మీటర్ల మేర పనైందని, మిగతా పనులు మే చివరి నాటికి పూర్తి చేస్తామన్నారు. ఫీడరు కాలువ ద్వారా రోజుకు ఒక టీఎంసీ నీరు నల్లమల సాగర్‌కు అందుతుందని అధికారులు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెండో సొరంగంలో జరుగుతున్న పనులను సీఎం పరిశీలించారు. అటవీ, కొండ ప్రాంతం కావడంతో సీఎం పర్యటన ఆద్యంతం పటిష్ఠ భద్రత నడుమ సాగింది.

వెలిగొండ ప్రాజెక్టు నమూనా పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

వెలిగొండతో వెలుగులు తెస్తా!

- మార్కాపురం బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి మార్కాపురం జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతామని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మార్కాపురం జిల్లా ఏర్పాటు చేశామని, జిల్లాపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. మార్కాపురం-తర్లుపాడు రహదారిలో బుధవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. ఈ ఏడాది జులై నాటికి ప్రాజెక్టును పూర్తి చేస్తామని తెలిపారు. వెలిగొండ జలాలను ఇంటింటికి కుళాయిల ద్వారా సరఫరా చేసేందుకు రూ.1,300 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.

ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, మార్కాపురం, మార్కాపురం గ్రామీణ, మార్కాపురం అర్బన్, పెద్దదోర్నాల, వైపాలెం

జిల్లాలో భూవివాదాలు పరిష్కరిస్తామని, రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు ఆదేశాలు జారీచేశానన్నారు. ఎవరైనా భూముల జోలికి వస్తే తాట తీస్తానని హెచ్చరించారు. కలెక్టరేట్ భవన నిర్మాణానికి రూ.50 కోట్లు మంజూరు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. తక్షణమే కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేస్తున్నామని, వెంటనే పనులు ప్రారంభించుకోవచ్చునన్నారు. అనంతరం మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ మోసాలను ఎండగడుతూనే కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇన్‌ఛార్జి కలెక్టర్ పి.రాజాబాబు, జేసీ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, దామచర్ల జనార్ధన్, బీఎన్.విజయ్‌కుమార్, తెదేపా వైపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, మారిటైం రాష్ట్ర ఛైర్మన్ దామచర్ల సత్య, తదితరులు పాల్గొన్నారు.

జనంతో మమేకమవుతూ.. సీఎం చంద్రబాబునాయుడు బహిరంగ సభ వినూత్నంగా నిర్వహించారు. కాలర్ మైక్ పెట్టుకొని తన ప్రసంగాన్ని ప్రారంభించిన వెంటనే ర్యాంపుపైకి నడుచుకుంటూ వచ్చి మాట్లాడారు. మధ్యలో మధ్యలో జనాన్ని పలకరించారు. జగన్ వెలిగొండ ప్రాజెక్టుకు కట్టకుండానే జాతికి అంకితం చేశారా.. లేదా.. అని జనాన్ని ప్రశ్నించారు. మహిళల వద్దకు వచ్చినప్పుడు మగవారితో సమానంగా అవకాశాలు కల్పిస్తున్నానని, మీకు స్త్రీశక్తి, ఉచిత గ్యాస్ సిలెండర్లు, తల్లికి వందనం అందిస్తున్నానా.. లేదా.. అని అడిగారు. మార్కాపురం జిల్లా, వెలిగొండ ప్రాజెక్టు, సీఎం చంద్రబాబు బొమ్మలతో ఓ బాలిక తీసుకొచ్చిన ప్లకార్డును తీసుకొని చక్కగా ఉందని బాలికను అభినందించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు: సీఎం పర్యటన సందర్భంగా మార్కాపురం యువతులతో పాటు మహిళలు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గొడుగుల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తక్కువ సమయంలోనే ఏర్పాట్లు చేసి పర్యటనను విజయవంతం చేయడంపై జిల్లా అధికార యంత్రాంగాన్ని సీఎం చంద్రబాబు అభినందించారు.

పర్యటన విజయవంతం: జిల్లాలో సీఎం పర్యటన విజయవంతమైంది. జిల్లా నలుమూలల నుంచి పార్టీ శ్రేణులతో పాటు నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, యువతులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. సభా వేదిక నిండిపోవడంతో చాలామంది బయటే ఉండిపోయారు. సీఎం ప్రసంగం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. సీఎం చంద్రబాబు ప్రసంగం పూర్తయ్యేవరకు చప్పట్లు కొడుతూనే ఉన్నారు. వీరందరికీ ప్రజాప్రతినిధులు, అధికారులు భోజనాలు ఏర్పాటు చేశారు. వీటితోపాటు పండ్లు, చిరుతిండ్లు, సభా వేదికలోని వారికి ప్రత్యేకంగా తయారు చేసిన అల్పాహారాలు అందజేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది.

మరికొన్ని నెలల్లో ప్రాజెక్టు పూర్తి : దగా, మోసానికి బ్రాండ్ అంబాసిడర్ మాజీ సీఎం జగన్. పూర్తి కాని వెలిగొండ ప్రాజెక్టును ఎన్నికల ముందు వచ్చి జాతికి అంకితం చేసిన ఘనత ఆయనదే. ప్రాజెక్టు నీళ్లు ఇస్తానని ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాల ప్రజలను మోసగించారు. రానున్న మరికొన్ని నెలల్లో ప్రాజెక్టు పూర్తవుతుంది.
- నిమ్మల రామానాయుడు, మంత్రి

చంద్రబాబుతోనే అభివృద్ధి: అభివృద్ధి అంటే వెంటనే గుర్తుకొచ్చేది సీఎం చంద్రబాబు. మార్కాపురం జిల్లా అభివృద్ధికి రూ.40 వేల కోట్లతో హార్టికల్చర్ రాబోతోంది. జిల్లాలో వసతుల కల్పనకు రూ.50 కోట్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్నాం.
-మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎంపీ, ఒంగోలు

గతంలో గ్రామాలు మునిగాయి: వెలిగొండ ప్రాజెక్టును సీఎం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. గతంలో ఫీడరు కాలువ గట్లకు గండ్లు పడి గ్రామాలను వర్షపునీరు ముంచెత్తేది. ప్రస్తుతం వాటి మరమ్మతులు శరవేగంగా జరుగుతున్నాయి.
-గూడూరి ఎరిక్షన్‌బాబు, తెదేపా వైపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి

చంద్రన్న దైవంతో సమానం: మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు దైవంతో సమానం. 2022లో ఇదే స్థలంలో ఇచ్చిన మాట ప్రకారం జిల్లా ఇచ్చిన ఘనత ఆయనది. జిల్లాలో రానున్న రోజుల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఈ ప్రాంత యువతను ఆదుకోవాలి.
-కందుల నారాయణరెడ్డి, ఎమ్మెల్యే, మార్కాపురం

సీఎం ఆయుష్షు పెరగాలి : ప్రజలు ఆలోచన చేసి అభివృద్ధి చేసే నాయకులను ఆదరించాలి. వచ్చే ఏడాది ప్రతి ఇంటికి తాగునీరందిస్తాం. కనిగిరి నియోజకవర్గంలో ట్రిపుల్‌ఐటీ, రైలుమార్గం, ఇంటింటికి కుళాయిలు వచ్చాయి. ఇంతటి అభివృద్ధి చేస్తున్న సీఎం చంద్రబాబు ఆయుష్షు పెరగాలి.
-ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఎమ్మెల్యే, కనిగిరి

కంకణం కట్టుకున్నారు: అభివృద్ధికి నిదర్శనం సీఎం చంద్రబాబునాయుడు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి మార్కాపురం జిల్లా ఇచ్చిన ఘనత ఆయనది. వెలిగొండ ప్రాజెక్టు పూర్తికి కంకణం కట్టుకున్నారు. సుంకేసుల, గొట్టిపడియ, కాకర్ల రిజర్వాయర్లకు నీరొస్తే ప్రజలు సంతోషంగా ఉంటారు. **- ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎమ్మెల్యే, గిద్దలూరు**

మహిళల కోలాట ప్రదర్శన

బహిరంగ సభకు హాజరైన ప్రజలు

సభకు వాహనాల్లో తరలి వస్తున్న పసుపు దండు

విజయ సంకేతం చూపుతున్న తెలుగు తమ్ముళ్లు

జన గణనకు సన్నద్ధం!

- రేపటి నుంచి మండల అధికారులకు శిక్షణ

న్యూస్‌టుడే, కలెక్టరేట్

ప్రజల జీవన ప్రమాణాలను మార్చేందుకు ఉద్దేశించిన పథకాల రూపకల్పనకు జనాభా లెక్కలే కీలకం. పాలనా సౌలభ్యం, పేదరిక నిర్మూలనకు జనగణన దోహద పడనుంది. సాధారణంగా ప్రతి పదేళ్లకొకసారి జనాభా గణన జరగనుంది. చివరిసారిగా 2011లో నిర్వహించిన జనాభా లెక్కల అనంతరం 2021లో చేపట్టాల్సి ఉండగా; కరోనా తదితర కారణాలతో నిలిచిపోయింది. జిల్లాల విభజన అనంతరం తొలిసారిగా ఈ ఏడాది ఏప్రిల్ నుంచి చేపట్టనున్న జన గణనకు ఏర్పాట్లు చురుగ్గా జరుగు తున్నాయి. తొలుత గృహాలు, ఆయా కుటుంబాల్లోని సభ్యుల నమోదుకు కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది. మొదటి దశలో ప్రతి నివాసానికెళ్లి ఇల్లు ఏ తరహా నిర్మాణం, వంటగది, మరుగుదొడ్డి, ఏయే పరికరాలు ఉన్నాయి తదితర వివరాలతో మొత్తం 32 ప్రశ్నలు నమోదు చేస్తారు. ఒక్కో ఎన్యుమరేటర్‌కు 200 గృహాలు కేటాయించారు.

ఇందులో భాగంగా ఏప్రిల్ 15 నుంచి నెలాఖరు వరకు కేంద్రం ప్రకటించిన ప్రత్యేక యాప్‌లో కుటుంబ వివరాలన్నీ వ్యక్తిగతంగా ఎవరైనా నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. మే 1వ తేదీ నుంచి నెలాఖరులోగా ఎన్యుమరేటర్లు వారి పరిధిలో ఇంటింటా తిరిగి పూర్తి వివరాలు సేకరించనున్నారు. అదే సమయంలో వ్యక్తిగతంగా యాప్‌లో నమోదు చేసుకున్న వారి వివరాలను కూడా మరోసారి పున:పరిశీలించనున్నారు. అదే సమయంలో ప్రతి ఇంట్లోనూ ఎంత మంది కుటుంబ సభ్యులు నివాసం ఉంటున్నారో నమోదు చేస్తారు. రెండో దశ కింద 2027, ఫిబ్రవరిలో 21 రోజులపాటు ఇంటింటికెళ్లి జనాభా గణన చేపట్టనున్నారు. తొలి దశలో నమోదు చేసిన కుటుంబ సభ్యుల సంఖ్య స్థానంలో వారి పేర్లు నమోదు చేస్తారు.

జిల్లాల వారీగా వివరాలు

జిల్లా	ఎన్యుమరేటర్లు	పర్యవేక్షకులు
ప్రకాశం	3,357	590
మార్కాపురం	2,130	375

కొత్త జిల్లా ప్రకారమే... ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉండగా; 2022లో జిల్లాల విభజనతో 8 నియోజకవర్గాలతో ప్రకాశం జిల్లా పరిమితమైంది. 2025, డిసెంబరు 31వ తేదీన మరోసారి జిల్లాల పునర్విభజనతో మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం నియోజకవర్గాలతో కొత్తగా మార్కాపురం జిల్లా ఏర్పాటైంది. అదే సమయంలో కందుకూరు, అద్దంకి నియోజకవర్గాలు ప్రకాశంలో విలీనమయ్యాయి. కొత్త జిల్లాల ప్రకారం గ్రామాలు, పట్టణాల్లో జనాభా లెక్కలు చేపట్టనున్నారు. ఈ సారి గణన ప్రక్రియ మొబైల్ యాప్, ఆన్‌లైన్ ద్వారా డిజిటల్ విధానంలో జరగనుంది. ఈ మేరకు ఇప్పటికే ఎన్యుమరేషన్ బ్లాకుల ఏర్పాటుతోపాటు సిబ్బంది నియామకం చేపట్టారు. జనగణన ప్రక్రియకు సంబంధించి స్థానిక కలెక్టరేట్‌లో ఈ నెల 27వ తేదీ నుంచి మార్చి 1వ తేదీ వరకు మూడు రోజులపాటు ప్రకాశం జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీవోలు, కమిషనర్లు, ఏఎస్వోలకు శిక్షణ ఇవ్వనున్నారు. మార్చి 5, 6,7వ తేదీల్లో మార్కాపురం జిల్లాలోని మండల అధికారులకు మార్కాపురం కేంద్రంలో శిక్షణ ఇచ్చే విధంగా ప్రణాళిక చేశారు.

రేపు ఉద్యోగ మేళా

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక పాత రిమ్స్‌లోని కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎస్.పద్మ తెలిపారు. 18 నుంచి 40 ఏళ్లలోపు వయసు కలిగి ఉండి పదోతరగతి నుంచి పీజీ వరకు విద్యార్హత గల వారు అర్హులన్నారు. ఆసక్తి గల వారు తమ ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని ఆమె బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

రంజాన్ వేళలు
ఇఫ్తార్ : గురు సా.6-23
సహరీ : శుక్ర ఉ.5-09

ఉద్యోగుల సంక్షేమానికి సమష్టి కృషి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏపీ జేఏసీ అమరావతిని మరింత బలోపేతం చేయడంతోపాటు, ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం సమష్టిగా కృషి చేయాలని ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. స్థానిక రెవెన్యూ భవన్‌లో బుధవారం ఏపీ జేఏసీ అమరావతి జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ఉద్యోగ సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించనున్నట్లు తెలిపారు. మార్చి 8న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా ఉద్యోగులందరూ భాగస్వాములు అయ్యేలా ప్రత్యేక వేడుకలు నిర్వహించాలని సూచించారు. నూతన జిల్లా ఆవిర్భావం నేపథ్యంలో మార్కాపురానికి కొత్త కార్యవర్గాన్ని నియమించడంతోపాటు, సంఘాన్ని బలోపేతం చేయాలన్నారు. అనంతరం ఉద్యోగ సంఘాల ఐక్యత, సంస్థాగత నిర్వహణపై చర్చించారు. సమావేశంలో జిల్లా ఛైర్మన్ పి.మధుసూదనరావు, ఛైర్‌పర్సన్ జయలక్ష్మి, నాయకులు ఆంజనేయులు, సాయి శ్రీనివాసరావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు

పల్లెలకేవీ రవాణా వెలుగులు?

జాతీయ రహదారి నుంచి పలు గ్రామాలకు ఆర్టీసీ బస్సుల ద్వారా వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఉదయం, సాయంత్రం వేళల్లో పాఠశాల విద్యార్థులు, కూలీలతో బస్సులన్నీ రద్దీగా ఉంటున్నాయి. దీంతో ఫుట్‌బోర్డుపైనే నిల్చుని, వేలాడుతూ ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. ఒంగోలు నుంచి అద్దంకి, తాళ్లూరుకు వెళ్లే పల్లె వెలుగు బస్సుల్లో ఈ పరిస్థితి నెలకొంది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ అధికారులు బస్సులు నడపాలని వివిధ గ్రామాల ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, మద్దిపాడు**

వ్యర్థాలతో అనర్థం... నిర్లక్ష్యానికి అద్దం!

చిత్రంలో కనిపిస్తోంది జిల్లా కేంద్రం ఒంగోలు నగరంలోని గుంటూరు రోడ్డులోని పోతురాజు వరదనీటి కాలువ. భారీ ఎత్తున వ్యర్థాలు పేరుకుపోవడంతో నీటి ప్రవాహం ముందుకు సాగడం లేదు. ప్లాస్టిక్, తదితర వ్యర్థాలతో అధ్వానంగా తయారైన కాలువను అధికారులు పట్టించుకోవడంలేదని, నిర్వహణను పూర్తిగా గాలికొదిలేశారని నగర వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణం వ్యర్థాలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని వారంతా కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, అంజయ్యరోడ్డు (ఒంగోలు)

ఏకేయూ బీఎడ్ పరీక్షలు ప్రారంభం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం పరిధిలో బుధవారం బీఎడ్ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మొత్తం 43 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్షల పర్యవేక్షణకు 45 మంది అబ్జర్వర్లు, మూడు స్క్వాడ్ బృందాలను నియమించినట్లు పరీక్షల విభాగం అధికారి జి.సోమశేఖర తెలిపారు. తొలిరోజు పరీక్షలో చూసిరాతలకు పాల్పడిన 9 మంది విద్యార్థులను స్క్వాడ్ బృందాలు డిబారు చేశాయి.

మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారిణిగా నాగమణి

ఒంగోలు గ్రామీణం: జిల్లా మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారిణిగా ఎం.నాగమణి స్థానిక రామనగర్‌లోని జిల్లా ఐసీడీఎస్ కార్యాలయంలో బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె అనంతపురంలో పనిచేస్తున్న సమయంలో సస్పెన్షన్‌కు గురయ్యారు. తాజాగా ప్రకాశం జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నాగమణికి జిల్లాలోని సీడీపీవోలు, పర్యవేక్షకులు, ఉద్యోగులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

Finance Partners: TVS CREDIT, SHRIRAM Finance, Hinduja Leyland Finance, IDFC FIRST Bank, L&T Finance | #Ex- showroom price of Andhra Pradesh TVS Radeon All Black variant. Prices are subject to change without any prior notice. **Finance at the sole discretion of the financer. Limited period offer. *T&C apply.

ప్రకాశం జిల్లా: విష్ణుప్రియ టీవీఎస్, ఒంగోలు: 7799121619 | ఎలైట్ టీవీఎస్, ఒంగోలు: 7095559009 | పవిత్ర సాయి టీవీఎస్, మార్కపూర్: 9440355913 | శ్రీ సాయి శ్రీనివాస టీవీఎస్, గిద్దలూరు: 9394893246 | సుస్మిత టీవీఎస్, మేదరమెట్ల: 9632301264 | రాణి టీవీఎస్, సింగరాయకొండ: 8341785467 | జెఆర్ఆర్ టీవీఎస్, కంభం: 7330996544 | తిరుమల సాయి టీవీఎస్, దోర్నాల: 9010800500 | శ్రీ బాలాజీ టీవీఎస్. పామూరు 9966643264 | వాసవి టీవీఎస్, కనిగిరి: 9059723608 | సుగుణ టి.ఎస్, దర్శి 95336225588 | శ్రీ వారాహి టీవీఎస్, కందుకూరు: 9010402532 | బాపట్ల జిల్లా: విష్ణు ప్రియ టీవీఎస్, చీరాల: 6281023626 | శివ ప్రియ ఆటోమోటివ్స్, అద్దంకి: 9985130799 | గాయత్రి మోటార్స్, ఇంకొల్లు 9573272099 | ఎ & ఎ ఆటోమోటివ్స్, మార్టూరు: 9704663217 | సయ్యద్ మోటార్స్ బాపట్ల: 9701309789 | పవన్ ఆటోమోటివ్స్, రేపల్లె: 9885709107 | విజయ లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్, చెరుకుపల్లి: 9346128595 | పవన్ మోటార్స్, కొల్లూరు: 9866709107.

(c) eenadu

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు

28న గుంటూరులో రాష్ట్రస్థాయి వక్త పోటీలు

ఒంగోలు నగరం: జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా ఈ నెల 28న గుంటూరు కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో జన విజ్ఞాన వేదిక వక్త రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు జేవీవీ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు డాక్టర్ కె.నాగేశ్వరరావు తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను బుధవారం స్థానిక సంస్థ కార్యాలయంలో ఆవిష్కరించారు. 'రాష్ట్రస్థాయి వక్తృత్వ సంబరాలు ది వాయిస్ ఆఫ్ యంగ్ లీడర్స్ వక్త- 2026' జేవీవీ రాష్ట్ర కమిటీ అన్ని జిల్లాల్లో నిర్వహించినట్లు చెప్పారు. ప్రకాశం, మార్కాపురం జిల్లాల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజేతలైన మొదటి ముగ్గురు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. 15 జిల్లాల నుంచి విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. గుంటూరు వచ్చే విద్యార్థులకు భోజన వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వేదిక రాష్ట్ర కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్లు వెల్లడించారు. రాష్ట్రస్థాయిలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా రూ.25 వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు, తృతీయ బహుమతి రూ.10 వేలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వేదిక నాయకులు కొల్లా మధు, చిన్నాజీ తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పద స్థలం పరిశీలన

మద్దిపాడు, న్యూస్‌టుడే: మండల పరిధిలో వివాదంలో ఉన్న స్థలాన్ని బుధవారం ఒంగోలు డీఎల్డీవో సువార్తమ్మ పరిశీలించారు. మండలంలోని కొలచనకోట గ్రామ పరిధిలో రహదారి స్థలం వివాదాస్పదంగా మారింది. ఈ అంశంపై కోర్టులోనూ విచారణ కొనసాగుతోంది. సదరు స్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని మీకోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజాబాబుకి భాజపా మండల అధ్యక్షుడు చెన్నుపల్లి వెంకటరమణ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణాధికారిణిగా సువార్తమ్మ సదరు స్థలాన్ని పరిశీలించారు. ఈ సమయంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరగడంతో వారి వద్ద ఉన్న పత్రాలను పరిశీలించారు. తుది నివేదికను డీపీవోకు అందజేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు రఘుబాబు, హరిప్రసాద్, పంచాయతీ కార్యదర్శి మీరా పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బోధనోపకరణాల ప్రదర్శన

చీమకుర్తి, న్యూస్‌టుడే: మండలంలోని పల్లామల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో సముదాయం స్థాయిలో నిర్వహించిన బోధనోపకరణాల ప్రదర్శన ఆకట్టుకుంది. పాఠశాల సముదాయ ఛైర్మన్ జీఎస్ఆర్.సాయి బుధవారం ఈ ప్రదర్శనను ప్రారంభించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు బోధనోపకరణాలు, నమూనాలు తయారు చేసి వాటి గురించి వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో పల్లామల్లి ఉన్నత పాఠశాల ప్రథమ స్థానాన్ని, చంద్రపాడు ఉన్నత పాఠశాల జట్టు ద్వితీయ స్థానాన్ని పొందాయి. కార్యదర్శి ఎం.రామ్మోహన్‌రావు, ఉపాధ్యాయులు పి.శ్రీనివాసులు, జె.ఎలీషా రాణి తదితరులు పాల్గొన్నారు.

తాము తయారు చేసిన బోధనోపకరణాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

శాంతిభద్రతల సమస్య తలెత్తకూడదు

చీమకుర్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని దిన్నెపురం కూడలిలో నిర్మాణాల తొలగింపు, విగ్రహాల ఏర్పాటు విషయమై నెలకొన్న వివాదాన్ని సామరస్య పూర్వకంగా పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. బుధవారం రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు బ్రహ్మయ్య, కమిషనర్ రామకృష్ణయ్య, సీఐ ప్రసాద్‌లు సమావేశమయ్యారు. ఇరువర్గాలకు చెందిన పెద్దలు, స్థానికులను పిలిపించి ఈ విషయమై చర్చించి భవిష్యత్తులో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచించారు. సంఘటనా స్థలం వద్ద పోలీసు పికెట్ కొనసాగుతోంది.

రేషన్ డీలర్లను ఆదుకోవాలి

ముండ్లమూరు, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దివిలీల మాధవరావు అన్నారు. ముండ్లమూరులో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీలర్ల డిమాండ్లు పరిష్కరించాలని త్వరలో ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేస్తామన్నారు. రాష్ట్రంలో 29,500 మంది రేషన్ డీలర్లు ఉన్నారని, తక్కువ కమీషన్‌తో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆహార భద్రత చట్టం ప్రకారం కమీషన్ ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. పొరుగు రాష్ట్రం తెలంగాణలో కేజీకి రూపాయి నలభై పైసలిస్తున్నారని చెప్పారు. గౌరవ వేతనం రూ.5వేలు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తదితరులను కలిసి విన్నవిస్తామన్నారు. కార్యక్రమంలో డీలర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాధవరావు

ప్రతిభ జోడింపు..కళల మేళవింపు

❖ అన్నింటా రాణించేలా విద్యార్థులకు శిక్షణ

న్యూస్‌టుడే, రవినూతల (మేదరమెట్ల):

విద్యార్థుల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా రవినూతల జడ్పీ ఉన్నత పాఠశాలలో వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. సంప్రదాయ బోధనకే పరిమితం కాకుండా కళలు, క్రీడలు, మానసిక వికాసానికి ప్రాధాన్యమివ్వడంతో వారు ఆల్‌రౌండర్లుగా రాణిస్తున్నారు.

ఒంగోలులో నాటిక ప్రదర్శిస్తున్న విద్యార్థులు

కేవలం చదువులకే పరిమితమైతే భావి పౌరులకు మంచి భవిత ఉండదని రవినూతల ఉపాధ్యాయ బృందం గుర్తించింది. దీంతో గ్రామానికి చెందిన జొంత దశరథ్ కళాకారుడి సహకారంతో సాంస్కృతిక విభాగాన్ని ఏర్పాటు చేసి వారిని కళాకారులుగా తీర్చిదిద్దారు. వారితో సామాజిక స్పృహ కలిగిన నాటికా ప్రదర్శనలిప్పించారు. ఇటీవల ఒంగోలులో ఎన్టీఆర్ కళాపరిషత్ నాటకోత్సవాల్లో విద్యార్థులు ప్రదర్శించిన 'మానవత్వం జన్మ సుకృతం' నాటిక విమర్శకుల ప్రశంసలందుకుంది.

జిల్లా, రాష్ట్రస్థాయిలో సత్తా..

ప్రస్తుత సమాజంలో పోటీతత్వం పెంచే దిశగా వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, యోగాలో ప్రత్యేక శిక్షణ అందించారు. స్కూలుకు చెందిన విద్యార్థులు యోగాలో ఏడుగురు జిల్లా, రాష్ట్రస్థాయిలో రాణించారు. అయిదుగురు విద్యార్థులు యోగాలో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వక్తృత్వంలో ముగ్గురు రాష్ట్రస్థాయిలో రాణించగా, జిల్లాస్థాయిలో పది మంది సత్తా చాటారు. చిత్రలేఖనంలో రాష్ట్రస్థాయికి ఇద్దరు, జిల్లాస్థాయికి అయిదుగురు ఎంపికయ్యారు. క్రికెట్‌లో రాష్ట్రస్థాయికి ఒకరు, జిల్లాస్థాయికి ముగ్గురు ప్రాతినిధ్యం వహించారు. చిత్రలేఖనంలో ఇద్దరు రాష్ట్రస్థాయి, ఐదుగురు జిల్లాస్థాయిలో సత్తా చాటారు. పాఠశాలలో ఉన్న గ్రంథాలయంలో ప్రతి ఒక్కరూ నిత్యం సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహిస్తున్నారు. నీతి కథలు, ప్రముఖుల జీవిత చరిత్రలు చదివేలా వారిని తీర్చిదిద్దుతున్నారు.

భాగస్వామ్యం పెంచుతున్నాం

పాఠశాలలో 150 మంది విద్యార్థులున్నారు. గతంలో ప్రవేశాలు తక్కువగా ఉండేవి. గ్రామస్థుల భాగస్వామ్యంతో పలు సంస్కరణలు తీసుకొచ్చాం. వివిధ రంగాల్లో పిల్లలు రాణిస్తున్నారు. -రాఘవరెడ్డి, హెచ్‌ఎం, రవినూతల జడ్పీ ఉన్నత పాఠశాల

క్రీడాకాంతులీనుతున్న చందలూరు

దర్శి: దర్శి మండలం చందలూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో జాతీయ, రాష్ట్రస్థాయిలో రాణిస్తున్నారు. ఈ నెల 17న రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీలో పాఠశాలకు చెందిన కె.రాజవైష్ణవి ప్రథమ, జి.నవజ్యోతి తృతీయ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. దయాసాగర్ హ్యాండ్‌బాల్ పోటీల్లో జాతీయస్థాయికి ఎదిగారు. గతంలో ఇదే పాఠశాల నుంచి హ్యాండ్‌బాల్, త్రోబాల్, అథ్లెటిక్స్‌లో ప్రేమ్‌కుమార్, ఆనంద్ విజయకుమార్, జైబీల్ తదితరులు జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటారు. పాఠశాల అంతా పూలు, పండ్ల మొక్కలతో నందనవనాన్ని తలపిస్తోంది. మధ్యాహ్న భోజనంలో పాఠశాల ఆవరణలో సేంద్రియ విధానంలో పండించిన కూరగాయలనే వినియోగిస్తున్నారు. 2025 సంవత్సరానికి జిల్లా స్థాయి స్వచ్ఛ పాఠశాల అవార్డుకు ఎంపికవ్వగా హెచ్‌ఎం గురుప్రసాద్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జ్ఞాపిక అందుకున్నారు.

చందలూరు పాఠశాలలో పెంచిన పూలు, ఆకుకూరలు, పండ్ల మొక్కల మధ్య ఉపాధ్యాయ బృందం

పాడికి కూటమి చేయూత

❖ వివిధ రూపాల్లో పోషకులకు సాయం

న్యూస్‌టుడే - కంభం

పాడి పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ప్రత్యేక పశు వైద్య, గర్భకోశ చికిత్సా శిబిరాలు నిర్వహిస్తోంది. పోషకులకు మేలు కలిగేలా పెయ్యి దూడలు పుట్టేలా లింగ నిర్ధారణ వీర్యం సరఫరా చేస్తోంది. రాయితీ పథకాలు సైతం అమలు చేస్తోంది.

దూడలకు అందాల పోటీలు

పోషకులను ప్రోత్సహించేందుకు లేగ దూడలకు అందాల పోటీలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గతేడాది 35 నిర్వహించగా... ఈ ఏడాదీ అదేస్థాయిలో నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఒక్కో శిబిరానికి రూ.20 వేలు ఖర్చు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 2.18 లక్షల లేగ దూడలు ఉన్నాయి. ఏడాదిన్నరలోపు వాటికి ప్రదర్శనల్లో బహుమతులు అందజేస్తున్నారు. గేదెలు, దూడలు ఆరోగ్యంగా ఉండేందుకు బలం, నట్టల నివారణ మందులు అందజేస్తున్నారు. మార్చి నెలాఖరు వరకు వీటిని నిర్వహించనున్నారు.

లేగ దూడల అందాల ప్రదర్శనలో భాగంగా రైతుకు బహుమతి అందజేస్తున్న అధికారులు

గ్రాసం పెంపకానికి ఆసరా

పాడి రైతులకు పచ్చి మేత కొరత తీర్చేలా ఉపాధి హామీ పథకం ద్వారా చేయూతనందిస్తున్నారు. హరిత గోపాలం పథకంలో భాగంగా ఒక్కో రైతు ఎకరా వరకూ గడ్డి పెంచుకోవచ్చు. తద్వారా రూ.20 వేల వరకు లబ్ధి చేకూరనుంది. ఉమ్మడి జిల్లాలో 24 వేల ఎకరాల్లో సాగు చేసేందుకు అవకాశం కల్పించారు. పశువుల వసతి గృహాల నిర్మాణానికీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఉపాధి నిధులతో నియోజకవర్గానికి ఒకటి చొప్పున యానిమల్ హాస్టల్‌ను రూ.10 లక్షలతో నిర్మించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పథకాలను పోషకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయా కార్యక్రమాల అమలు కార్యనిర్వాహణాధికారి డాక్టర్ పి.మురళీకృష్ణ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యాపారి మృతి

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి-ఒంగోలు రహదారిపై అగ్రహారం వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో పొదిలికి చెందిన గ్రానైట్ క్రషింగ్ యూనిట్ యజమాని **సింగంశెట్టి సత్యనారాయణ** (55) మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యుల సమాచారం మేరకు సత్యనారాయణ బుధవారం ఉదయం అగ్రహారం సమీపంలోని తన గ్రానైట్ క్రషింగ్ యూనిట్‌కు ఆర్టీసీ బస్సులో వెళ్లాడు. అగ్రహారం గ్రామం వద్ద బస్సు దిగి యూనిట్ దగ్గరకు నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొంది. స్థానికులు గమనించి పొదిలిలోని ఓ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చనిపోయారు. ఆయనకు భార్య సుజాత, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మర్రిపూడి ఎస్సై రమేష్‌బాబు తెలిపారు.

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

చీమకుర్తి, న్యూస్‌టుడే: మండలంలోని మర్రిచెట్లపాలెంలో బత్తుల వెంకట్రావు(39) అనే వ్యక్తి ఉరివేసుకొని మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... అదే గ్రామానికి చెందిన అతడు ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. మద్యానికి బానిసగా మారిన నేపథ్యంలో తలెత్తిన కుటుంబ కలహాలతో ఇంట్లో ఫ్యాను కొక్కేనికి ఉరి వేసుకొని బలవన్మరణం చెందాడు. అతడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ డి.ప్రసాద్ తెలిపారు.

భార్యాభర్తలపై కేసు నమోదు

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: మండలంలోని ఉప్పుగుండూరులో భర్తకు దూరంగా ఉంటున్న ఓ మహిళ పలువురి సహకారంతో బయటి ప్రాంతాల నుంచి యువతులను తీసుకొచ్చి వ్యభిచార గృహం నిర్వహిస్తుందనే విషయాన్ని గుర్తించిన భర్త తన చరవాణిలో చిత్రీకరించేందుకు మంగళవారం రాత్రి ప్రయత్నించారు. దీంతో అక్కడున్న నలుగురు యువకులు అతడిపై దాడి చేశారు. ఈ ఘటనపై అతను వెంటనే నాగులుప్పలపాడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఇదే సమయంలో సదరు మహిళ తనపై భర్త కూడా దాడి చేశారని ఒంగోలు జీజీహెచ్ అవుట్‌పోస్ట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్సై మహేంద్రనాయక్ బుధవారం విచారణ చేపట్టారు. ఇరువురి ఫిర్యాదుల మేరకు భార్యాభర్తలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ప్రమాద స్థలంలో చేపల కోసం ఎగబడుతున్న ప్రజలు

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ దుర్మరణం

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: చేపల లోడుతో వెళ్తున్న మినీలారీ.. బొలెరో వాహనం ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా.. మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన త్రిపురాంతకం మండలం దీవేపల్లి సమీపంలోని అనంతపురం-అమరావతి జాతీయ రహదారిపై బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కడప జిల్లా వేంపల్లి మండలం సాజిద్‌నగర్‌కు చెందిన దూదేకుల షౌకత్ (40) చెన్నూరు నుంచి మినీ లారీలో చేపలు తీసుకుని కోల్‌కతాకు బయలుదేరారు. త్రిపురాంతకం మండలంలోని దీవేపల్లి సమీపంలోకి రాగానే కర్నూలు వైపు వెళుతున్న బొలెరో వాహనం లారీ ఎదురెదురుగా ఢీకొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో వాహన చోదకులు షౌకత్, ఉరుకుందుకు తీవ్ర గాయాలు కావడంతో పాటు వాహనాలు బోల్తాపడ్డాయి. దీంతో విషయం తెలుసుకున్న 108, హైవే అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రులను యర్రగొండపాలెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ మినీ లారీ చోదకుడు షౌకత్ మృతిచెందారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

చేపలు బయటపడ్డాయని తెలియడంతో..

ప్రమాదంలో మినీ లారీ బోల్తాపడిన సమయంలో అందులో ఉన్న చేపలు బయటపడడంతో పాటు చోదకుడుకి తీవ్ర గాయాలు అయ్యాయి. అయితే చేపల లోడుతో వెళ్తున్న లారీ కిందపడిందని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాద స్థలంలో చెల్లాచెదురుగా పడి ఉన్న చేపలను గుట్టలుగా వేసుకుని పెద్ద పెద్ద గోతాల్లో నింపి తీసుకుని వెళ్లారు.

కనిగిరి ఆర్డీవో, డీఎస్పీ... ప్రధాన కార్యాలయాలకు అటాచ్

కనిగిరి, న్యూస్‌టుడే: 2018 గ్రూప్-1 నియామకాల్లో అవకతవకలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో... హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పలువురిని ఆయా శాఖల ప్రధాన కార్యాలయాలకు అటాచ్ చేశారు. ఆ క్రమంలో కనిగిరి ఆర్డీవో జి.కేశవర్ధన్‌రెడ్డిని జీఏడీకి, డీఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్‌ను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ప్రభుత్వం నుంచి బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి.

మార్చి 6 నుంచి ఉగ్ర నర్సింహస్వామి ఉత్సవాలు

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని జి.ఉమ్మడివరం గ్రామ శివారులోని కొండపై వెలసిన ఉగ్రనర్సింహ స్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 6 నుంచి 8 వరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఆలయ సేవా సమితి, ధర్మకర్తల మండలి సభ్యులు తెలిపారు. 6న ధ్వజా రోహణంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. 7న విష్వక్షేన ఆరాధన, గణపతి పూజ, నవగ్రహ పూజ, అఖండ దీపారాధన, కలశ స్థాపన, సుదర్శన, లక్ష్మీగణపతి, వాస్తు, రుద్రహోమాలు, 8న శ్రీదేవి, భూదేవి సమేత ఉగ్రనర్సింహ స్వామికి లక్ష కుంకుమార్చన, విష్ణు సహస్ర నామార్చన, సామూహిక కల్యాణం నిర్వహించి మహామంగళ హారతి, ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేస్తారు. ఈ సందర్భంగా హాజరయ్యే భక్తులకు దాతల ఆధ్వర్యంలో అన్నసంతర్పణ, త్రినేత్ర యూత్ ఆధ్వర్యంలో శీతల పానీయాలు పంపిణీ చేస్తారు.

శ్రీదేవి, భూదేవి సమేత ఉగ్ర నర్సింహ స్వామి మూలవిరాట్

ఒంగోలులో రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ టోర్నీ

ఒంగోలు క్రీడావిభాగం, న్యూస్‌టుడే: ఈ నెల 28, మార్చి ఒకటో తేదీల్లో ఒంగోలులోని హైదరీ ఆఫీసర్స్ క్లబ్‌లో గుమ్మడి పవన్‌కుమార్ స్మారక రాష్ట్రస్థాయి ఇన్విటేషన్ బ్యాడ్మింటన్ డబుల్స్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి పావులూరి విజయ్‌కృష్ణ, టోర్నీ కార్యనిర్వాహక కార్యదర్శి కొమ్మినేని లక్ష్మణ్‌చౌదరి బుధవారం తెలిపారు. ఈ టోర్నీలో విజేతలకు రూ.40 వేలు, రన్నరప్ జోడీకి రూ.30 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన వారికి రూ.20 వేలు, నాలుగో స్థానంలో నిలిచిన జోడీకి రూ. పదివేలు అందజేస్తామని తెలిపారు. ఆసక్తి కలిగిన జట్లు 90329 72973, 92900 00040 ఫోన్‌నంబర్లలో సంప్రదించాలని సూచించారు. తొలుత ఎంట్రీలు నమోదు చేసుకున్న 32 జట్లను మాత్రమే టోర్నీలో ఆడటానికి అనుమతిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు.

వేతనాలు పెంచాలని అంగన్‌వాడీ సిబ్బంది ధర్నా

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల వేతనాల పెంపుతోపాటు, దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ మాట్లాడుతూ.. అంగన్‌వాడీల వేతనాలు పెంచనున్నట్లు సార్వత్రిక ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా వేతనాలు పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పని భారం తగ్గించడంతోపాటు, ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మె ఒప్పందాలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలన్నారు. శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పి.కల్పన, సీఐటీయూ నాయకులు ఎం.రమేష్, రాజేశ్వరి, లతారెడ్డి, గీత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

28 నుంచి మాజీ సైనికుల సమస్యల పరిష్కార వేదిక

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : సాయుధ దళాల వెటరన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 28, మార్చి 1వ తేదీల్లో వరకు కర్నూలు నగరంలోని ఏపీఎస్పీ రెండో బెటాలియన్‌లోని టీజీవీ కల్యాణ మండపంలో మాజీ సైనికుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు సికింద్రాబాద్ ఐఐఎస్ డిఫెన్స్ పీఆర్వో శివహరినాయక్ తెలిపారు. కర్నూలు, ప్రకాశం, అనంతపురం, వైఎస్సార్ కడప జిల్లాల్లోని మాజీ సైనికులంతా పాల్గొనాలని సూచించారు. మొదటి రోజు స్టాల్స్ ఏర్పాటు, అర్జీల స్వీకరణ ఉంటాయన్నారు. రెండోరోజు సమస్యల పరిష్కారం ఉంటుందన్నారు. మధ్యాహ్నం భోజన వసతి ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. 75 ఏళ్లు దాటిన వారు సహాయకుడిని వెంట తీసుకురావచ్చన్నారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 121, రిటైల్ లైవ్ - 148, చికెన్ విత్ స్కిన్ - 215, చికెన్ స్కిన్‌లెస్- 244

తాకితే..బుక్కై పోతామంతే..

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే:

ఆంధ్రప్రదేశ్‌లో ఆర్టీవో (రవాణా శాఖ) పేరుతో వాట్సప్‌లో వచ్చే ఫేక్ apk ఫైల్స్ సైబర్ మోసాలకు కారణమవుతున్నాయని పోలీస్ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇవి ఫోన్ హ్యాక్ చేసి బ్యాంకు ఖాతాల నష్టాలకు దారితీస్తున్నాయి.

ఆర్టీవో చలాన్ పేరుతో మెసేజ్‌లు

సైబర్ నేరగాళ్లు 'ఆర్టీవో చలాన్' లేదా 'ఏపీకే' పేరుతో వాట్సాప్ మెసేజ్ పంపుతున్నారు. ఫైల్ ఓపెన్ చేస్తే మాల్వేర్ ఇన్‌స్టాల్ అవుతూ ఫోన్‌లోని otpలు, బ్యాంకు డేటా దొంగిలిస్తుంది. ఖాతాలు ఖాళీ అవుతాయి. ప్రజల అజ్ఞానం, త్వరగా చలాన్ చెక్ చేయాలనే భయాన్ని సాధనంగా ఉపయోగించుకుంటుంది. వాట్సాప్ ఉపయోగంతో ఆన్‌లైన్ మోసాలు గ్రామాల స్థాయివరకూ వ్యాపించాయి.

డిజిటల్ అవగాహన పెంచాలి

రవాణా శాఖ డిజిటల్ అవేర్‌నెస్ మరింత పెంచాలి. ప్రతి గ్రామంలో హెచ్చరిక బోర్డులు, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం అవసరం. ఈ విషయంపై వ్యక్తిగత జాగ్రత్తతో పాటు ప్రభుత్వ అధికారులు కూడా దృష్టి సారించాల్సిన అత్యవసర స్థితి ఏర్పడింది. అధికారిక సైట్ 'www.aptransport.org' ద్వారా మాత్రమే చలాన్లు చెక్ చేసుకోవాలి.

ఇటువంటి ఫైల్స్ ఓపెన్ చేయవద్దు

రవాణా శాఖ ఎటువంటి ఏపీకే ఫైల్స్ వినియోగదారులకు పంపదు. ఏదైనా మోసం జరిగినట్లు తెలిస్తే సైబర్ క్రైం పోలీసులను సంప్రదించాలి

– భాస్కర్‌రావు, ఇన్‌ఛార్జి మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టరు, మార్కాపురం.

ఆక్రమణను ప్రశ్నించిన మహిళపై వైకాపా నేత దాడి!

బేస్తవారపేట, న్యూస్‌టుడే: తమ పొలం, ఇంటి స్థలాన్ని ఆక్రమించడాన్ని ప్రశ్నించిన మహిళపై వైకాపాకు చెందిన వార్డు సభ్యుడు తీవ్రంగా దాడి చేసి గాయపరిచాడు. బేస్తవారపేట మండలం వంగపాడు ఎస్సీ కాలనీలో బుధవారం ఈ ఘటన చోటుచేసుకుంది. బాధిత మహిళ కత్తి మేరీ హేమలత, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామంలో వారికి కొంత పొలం, ఇంటి స్థలం ఉంది. కొన్నాళ్ల క్రితం ఈ స్థలాలను.. వారి బంధువైన వైకాపా వార్డు సభ్యుడు కత్తి నాగయ్య ఆక్రమించుకుని తన పేరిట మార్చుకున్నారు. ఈ విషయమై బుధవారం ఆయన ఇంటికి వెళ్లి మేరీ హేమలత ప్రశ్నించారు. దీంతో నాగయ్య ఆగ్రహం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులతో కలిసి రాళ్లు, ఇటుకలతో దాడి చేసినట్లు బాధితురాలు ఆరోపించారు. తలకు తీవ్రగాయాలు కావడంతో కుటుంబ సభ్యులు ఆమెను 108 వాహనంలో కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రక్తగాయాలతో మేరీ హేమలత

దొంగల చేతివాటం

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురంలో బుధవారం జరిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన నేపథ్యంలో భారీ సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు. దీంతో సందట్లో సడేమియా అన్నట్లుగా దొంగలు తమ చేతి వాటం ప్రదర్శించారు. ప్రాంగణం లోపల, సభ బయటా విలువైన చరవాణులను చోరీ చేశారు. గుర్తుతెలియని దొంగలు 15 నుంచి 17 చరవాణులను చోరీ చేసుకుని వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
గాంధీ రోడ్డు బ్రాంచ్, పోస్ట్ బాక్స్ 12, ఒంగోలు-523001. ఫోన్ : 70040 70260

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లో రూలు 8 & 9 ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం ప్రకారం 30 రోజుల అమ్మకం నోటీసు

ఇ-వేలం తేది & సమయం: 27.03.2026, ఉ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు

డిమాండ్ నోటీసు తేది : 02.09.2024 స్వాధీన నోటీసు తేది : 10.12.2024

రిజర్వు ధర: రూ. 47,40,000/- ధరావత్తు: రూ. 4,74,000/- బిడ్ పెంపుదల: రూ.47,400/-

https://baanknet.com ... www.unionbankofindia.co.in

తేది : 24.02.2026, స్థలం : ఒంగోలు

EENADU Classifieds

BUSINESS SERVICES | JOBS | EDUCATION | DISTANCE EDUCATION | REAL ESTATE | FLAT FOR SALE | PLOT FOR SALE | SECURITY GUARDS

ఒంగోలు LUCKY ... Ph: 99696 46485.

ప్రముఖ లోన్స్ ... 97014 79569, 80081 00872.

ఆంధ్రనారాయణ యూనివర్సిటీ ... 9849124970, 9030568558.

... 7285963951, 9392272725.

... 9248733329.

97011 12824 ఒంగోలు 80087 09902 మార్కాపురం 80081 11050

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 500 Colour : రూ. 700

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

కందుకూరు

•కందుకూరు • కొండపి

పృథులగిరి లక్ష్మీనరసింహస్వామికి పూజలు

మర్రిపూడి, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పృథులగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. అర్చకులు ఉదయాన్నే లక్ష్మీనరసింహస్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను సుందరంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకిలో గ్రామ పురవీధుల్లో బాజాభజంత్రీలతో గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని కాయ, కర్పూరహారతి ఇచ్చారు. దేవస్థాన ఈవో నారాయణరెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బీఎల్ఎన్ శాస్త్రి, మాణిక్యశాస్త్రి, పుల్లారెడ్డి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

స్వామివారి గ్రామోత్సవంలో పాల్గొన్న ఈవో, అర్చకులు

నిలిచిపోయిన ఆధార్ సేవలు

మర్రిపూడి, న్యూస్‌టుడే: మర్రిపూడిలో మూడు నెలలుగా ఆధార్ సేవలు నిలిచిపోవటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. మండలంలో 21 పంచాయతీలకు గాను మర్రిపూడి, జువ్విగుంట రెండు సచివాలయాల్లో ఆధార్‌సేవలను ఏర్పాటుచేశారు. మర్రిపూడి సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ బదిలీపై వెళ్లినప్పటి నుంచి ఈ ఆధార్ సేవలు నిలిచిపోయాయి. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి నాయుడిని వివరణ కోరగా డిజిటల్ అసిస్టెంట్ మారి, కొత్త వారు రావటంతో యూజర్ ఐడీ, పాస్‌వర్డు రాకపోవటంతో నిలిచిపోయిందని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని త్వరలోనే ఆధార్ సేవలు ప్రారంభిస్తామని తెలిపారు.

శిథిల భవనం కాదండి.. తహసీల్దారు కార్యాలయమేనండి

పొన్నలూరు, న్యూస్‌టుడే: పొన్నలూరు తహసీల్దార్ కార్యాలయం భవనం శిథిలావస్థకు చేరింది. 1990వ సంవత్సరంలో నిర్మించబడిన ఈ భవనం దాదాపు 36 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందించింది. భవనం గోడలకు పగుళ్లు ఏర్పడి, పైకప్పు నుంచి పెచ్చులు ఊడిపడటం కొన్నిచోట్ల సిమెంట్ పొరలు ఊడి ఇనుప చువ్వలు బయటపడ్డాయి. పాములు కూడా కార్యాలయంలోకి వస్తున్నాయి. మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీల సంబంధించిన భూముల రికార్డులు, జనన-మరణ నమోదు పత్రాలు, ఆదాయ-కుల ధ్రువీకరణ తదితర ముఖ్యమైన పత్రాలన్నీ ఈ కార్యాలయంలోనే భద్రపరచబడి ఉన్నాయి. భవనం దుస్థితి కారణంగా ఈ విలువైన రికార్డులు నష్టపోయే ప్రమాదం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఎప్పుడెప్పుడు భవనం కూలిపోతుందోనన్న భయంతో ఉద్యోగులు, కార్యాలయానికి వచ్చే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ప్రమాదం జరగకముందే సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి భవనాన్ని పునర్నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

రైతులకు ఈ-కేవైసీ తప్పనిసరి

జరుగుమల్లి, న్యూస్‌టుడే: చతుకుపాడులో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాల్గొని వ్యవసాయ అధికారి కాశీవిశ్వనాథ్ మాట్లాడుతూ రైతులందరూ విధిగా పీఎంఏఏ ఎస్ యాప్ ద్వారా ఈ-కేవైసీ చేయించుకోవాలని, గుర్తింపు కార్డులు పొందాలని సూచించారు. వేసవిలో నీటి సౌకర్యం ఉన్న రైతులు స్వల్పకాలిక వరి రకాలను సాగుచేస్తూ, సేంద్రియ పద్ధతులు, నీటి యాజమాన్య పద్ధతులు పాటించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు హరితేజ, స్థానిక రైతులు పాల్గొన్నారు.

వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి కాశీవిశ్వనాథ్

ఖాళీ జాగా.. వేసేయ్ పాగా

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: సింగరాయకొండలో ఇటీవల కాలంలో ప్రభుత్వ భూ ఆక్రమణలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఇటీవల కాలంలో సింగరాయకొండ నుంచి కందుకూరు వైపు నూతన రహదారి నిర్మించారు. దీంతో ఈ మార్గంలో ప్రభుత్వ కార్యాలయాల సముదాయ ప్రవేశ మార్గాలు రహదారి పక్కన కొందరు చిరు వ్యాపారులు శాశ్వత దుకాణాలు ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా ఈ అక్రమ దుకాణాలను తొలగించి ప్రభుత్వ కార్యాలయాల ప్రవేశ మార్గాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో జయమణిని వివరణ కోరగా మండల విద్యావనరుల కేంద్రం సిబ్బంది ఫిర్యాదు చేశామని, త్వరలో ఆక్రమణదారులకు నోటీసులు అందజేసి తొలగిస్తామని తెలిపారు.

తహసీల్దార్ కార్యాలయము ఎదురుగా నిర్మించిన శాశ్వత దుకాణం

ఆలయ నిర్మాణానికి విరాళం

గుడ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని చెమిడిదిపాడు గ్రామ బస్టాండ్ కూడలిలో పంచముఖ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం నిర్మిస్తున్నారు. గుడ్లూరుకు చెందిన మాలగిరి నరసింహారావు ధర్మపత్నీ లక్ష్మి కుటుంబసభ్యులు రూ. 25వేలను బుధవారం విరాళంగా అందించారు. ఆలయ ట్రస్ట్ అధ్యక్షుడు ఆలూరి వెంకట హనుమంతరావుకు ఈ నగదును అందజేశారు.

టంగుటూరు-పొదిలి రహదారికి మోక్షం!

☛ అభివృద్ధికి రూ.5 కోట్ల నిధుల మంజూరు

న్యూస్‌టుడే, మర్రిపూడి

కొండపి నియోజకవర్గంలో అత్యంత ప్రాధాన్యం కలిగిన టంగుటూరు-పొదిలి ఆర్అండ్‌బీ ప్రధాన రహదారి అభివృద్ధికి ఎట్టకేలకు మోక్షం కలగనుంది. మార్కాపురం, దొనకొండ తదితర ప్రాంతాల నుంచి పొదిలి మీదుగా కొండపి, టంగుటూరు జాతీయ రహదారికి చేరుకునేందుకు 65 కిలోమీటర్లు అనువైన మార్గం ఇది. టోల్ ఫీజు లేకపోవటంతో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు ఇలాగే వెళ్తుంటాయి. ఈ రహదారిని రెండు వరుసలుగా విస్తరణకు 15 ఏళ్ల క్రితమే శ్రీకారం చుట్టారు. తీరా ఇన్నాళ్లకు గాని మోక్షం కలగలేదు.

టెండర్లు రద్దు చేసిన వైకాపా ప్రభుత్వం

మర్రిపూడి మండలం కూచిపూడి నుంచి పొదిలి అడ్డరోడ్డు వరకు 19 కిలోమీటర్ల మేర పనులు నిలిచిపోయాయి. గత తెదేపా ప్రభుత్వ హయంలో నాటి ఎమ్మెల్యే, ప్రస్తుత మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి చొరవతో సుమారు రూ.36 కోట్లు నిధులు మంజూరయ్యాయి. వాటితో పనులు చేపట్టాల్సి ఉంది. 2019లో వైకాపా ప్రభుత్వంలో టెండర్ రద్దు చేశారు. తిరిగి టెండరు దక్కించుకున్న గుత్తేదారులు పనులు చేయకుండా సర్వేలతో సరిపెట్టారు. దీంతో కనీస మరమ్మతులు చేయించిన దాఖలాలు లేవు. దీని వల్ల పలుచోట్ల రహదారి గోతులమయంగా మారింది. ఈ రోడ్డును అభివృద్ధి చేయాలని గత ప్రభుత్వంలో పలుమార్లు విన్నవించుకున్నా ఫలితం లేదని వాహనచోదకులు వాపోయారు.

గుంతలతో ప్రమాదకరంగా మారి..

ఏళ్ల కాలంగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోకపోవటంతో రహదారి అధ్వానంగా తయారైంది. మర్రిపూడి నుంచి రేగలగడ్డ వరకు గుంతలమయంగా మారింది. సిమెంట్, ఇసుక లారీలు ఎక్కువగా తిరుగుతుండటంతో పలుచోట్ల దెబ్బతిని గోతులమయమైంది. మర్రిపూడి, గుండ్లసముద్రం చెరువుకట్ట వద్ద రహదారి ప్రమాదకరంగా మారింది. స్థానిక బస్టాండుకు సమీపంలో ఓ వైపు చెరువుకట్ట, మరో వైపు కోనేరు, దిగుడు బావులు మధ్యలో గోతులుపడి అధ్వానంగా మారింది. కోనేరుల వద్ద రక్షణగా ఏర్పాటుచేసిన గోడలు శిథిలావస్థకు చేరి పడిపోవటంతో ప్రమాదాలు చోటుచేసుకోకుండా తాత్కాలికంగా ఇనుప కడ్డీలను అడ్డంగా పెట్టారు. వాహనచోదకులు ఏ మాత్రం ఆదమరిచినా 20 అడుగుల లోతులో పడిపోయే ప్రమాదం పొంచి ఉంది. మర్రిపూడి గీతాంజలి పాఠశాల నుంచి రేగలగడ్డ వరకు రహదారి పలుచోట్ల అధ్వానంగా మారింది. రెండు కిలోమీటర్ల ప్రయాణానికి సుమారు 15 నిమిషాలకు పైగా పడుతుంది. పెట్లూరు, టంగుటూరు మార్గంలో అక్కడక్కడ రహదారి అంచులు దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుంది.

దెబ్బతిన్న టంగుటూరు-పొదిలి రోడ్డు

త్వరలోనే పనులు ప్రారంభం...

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రహదారి అభివృద్ధికి రూ.5 కోట్లు నిధులు మంజూరు చేసింది. వీటితో టంగుటూరులో 800 మీటర్లు సీసీ రోడ్డు, పెట్లూరులో రెండు కిలోమీటర్లు, మర్రిపూడి నుంచి రేగలగడ్డ బస్టాండు వరకు ఒక వరుస రహదారి నిర్మించనున్నారు. మర్రిపూడి ఎమ్మార్వో కార్యాలయం నుంచి ఉన్నత పాఠశాల వరకు 200 మీటర్ల మేర 7 మీటర్ల వెడల్పుతో సీసీరోడ్డు ఏర్పాటు చేయనున్నారు. దీనిపై ఆర్అండ్‌బీ ఏఈ దీప్తిని వివరణ కోరగా.. టీపీ రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని, టెండర్లు సైతం పిలిచారని, త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించాలని ఎంపీడీవో వై శంకరరావు సూచించారు. బుధవారం మండలంలోని జమీన్ ఉప్పలపాడు గ్రామంలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని ఆయన తెలిపారు. అనంతరం మధ్యాహ్నభోజన పథకాన్ని పరిశీలించారు. అంతకు ముందుగా నూకవరం స్వర్ణగ్రామ కార్యాలయాన్ని సందర్శించారు. ప్రజలకు ఐవీఆర్ఎస్ కాల్స్, ఆన్‌లైన్‌లో ఇంటి పన్నుల చెల్లింపులపై ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు.

విద్యార్థి మృతిపై విశ్రాంత జడ్జితో విచారణ జరిపించాలి

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఓ ప్రైవేటు పాఠశాలలోని కోచింగ్ సెంటర్‌లో ఈ నెల 14 వ తేదీన విద్యార్థి తౌషిక్ అనుమానాస్పద మృతిపై విశ్రాంత జడ్జితో విచారణ జరిపించాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మోజెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరాయకొండ ప్రజాసంఘాల కార్యాలయములో బుధవారం వివిధ సంఘాల నాయకులు విద్యార్థి మృతిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కలెక్టర్ రాజాబాబు నియమించిన త్రిసభ్య కమిటీ విచారణ నివేదికను వెంటనే బహిర్గతం చేయాలని కోరారు. అధికారులు నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి కారకులపై కఠిన చర్యలు చేపట్టి బాలుడి తల్లిదండ్రులకు న్యాయం జరిగేలా చూడాలని పేర్కొన్నారు. ప్రజాసంఘాలు ఐక్యంగా పోరాడి తౌషిక్ కుటుంబానికి చేయూతనందిద్దాం అని తీర్మానించారు. కార్యక్రమంలో నాయకులు సుల్తాన్, నాంచార్లు, క్రాంతి, బేగ్, ప్రభాకర్, కోటి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న మోజెష్

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కందుకూరు: 70939 81624

కొండపి: 96424 56296

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: మర్రిపూడి: మండలంలోని జువ్విగుంట పంచాయతీ కృష్ణబలిజ కాలనీలో కాలువలు లేక మురుగునీరు నిలిచి దోమలకు నిలయంగా మారింది. – దత్తు, స్థానికుడు
✓:వెంటనే పారిశుద్ధ్యపనులు చేయించి, బ్లీచింగ్ చల్లిస్తాం. హరిబాబు, పంచాయతీ కార్యదర్శి

?:లింగసముద్రం: లింగసముద్రంలోని మసీదు సమీపంలో ఉన్న తాగునీటి బోరు అపరిశుభ్రత నెలకొంది. సమస్యను పరిష్కరించగలరు. – మహేష్, స్థానికుడు.
✓: పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.
– మాధవరావు, పంచాయతీ కార్యదర్శి

?:గుడ్లూరు: గుడ్లూరు ఎస్సీ కాలనీ కట్ట మార్గంలో వీధి దీపాలు వెలగడం లేదు.
– జాన్‌బాబు, స్థానికుడు
✓: పరిశీలించి మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. – నరేశ్, పంచాయతీ కార్యదర్శి

?:జరుగుమల్లి: చింతలపాలెం గ్రామంలో పగటిపూట వీధి దీపాలు వెలుగుతున్నాయి. సమస్యను పరిష్కరించగలరు. సురేంద్ర, స్థానికుడు
✓: త్వరలోనే పగలు వీధి దీపాలు వెలగకుండా ఆన్‌ఆఫ్ స్విచ్ ఏర్పాటుచేస్తాం.
–మౌనిక, పంచాయతీ కార్యదర్శి

?: కందుకూరు గ్రామీణం: పలుకూరు గ్రామ శివారులో కుక్కల బెడద అధికంగా ఉంది. సమస్యను పరిష్కరించగలరు.
– ప్రసాద్‌రావు, పలుకూరు
✓: ఉన్నతాధికారుల సూచనల మేరకు తగిన చర్యలు తీసుకుంటాం.– ఓబులేసు,ఈవోఆర్డీ

?: పొన్నలూరు: పొన్నలూరు ఎర్రవాగు సమీపంలో వ్యర్థాలు వేస్తున్నారు. సమస్యను పరిష్కరించగలరు. – రత్తయ్య, స్థానికుడు
✓: వ్యర్థాలు, కళేబరాలను అక్కడ వేయకుండా చర్యలు తీసుకుంటాం.
– ఎమ్.నారాయణ, పంచాయతీ కార్యదర్శి

?: వలేటివారిపాలెం: జాతీయ రహదారి నుంచి పోకూరు గ్రామానికి వెళ్లే రహదారి వెంబడి పలు వీధి దీపాలు వెలగడం లేదు.
- కోటయ్య, స్థానికుడు
✓: వెంటనే మరమ్మతులు చేయిస్తాం.
– ఎంపీడీవో, వై శంకరరావు

?: సింగరాయకొండ గ్రామీణం: బాలయోగినగర్‌లో నెల రోజులుగా వీధుల వెంబడి వ్యర్థాలు నిల్వ ఉండి దుర్వాసన వస్తోంది. సమస్యను పరిష్కరించగలరు. – వెంకటేశ్వర్లు, స్థానికుడు.
✓: త్వరలో పారిశుద్ధ్య కార్మికులతో కాలువలు శుభ్రం చేయిస్తాం. రమేష్‌బాబు, ఈవోపీఆర్డీ

మురుగు కష్టాలకు చెల్లు

గుడ్లూరు బస్టాండు కూడలిలో మురుగునీటి కష్టాలకు చెల్లు పడనుంది. గ్రామ పంచాయతీ నుంచి రూ.9లక్షల వ్యయంతో బస్టాండులోని కాలువలను వెడల్పు చేస్తున్నారు. ఆరు అడుగుల వెడల్పుతో నూతనంగా నిర్మిస్తుండటంతో వర్షాకాలంలో కూడలిలో మురుగునీరు నిల్వ ఉండదు. దీంతో పాదచారులు, వాహనదారులకు అవస్థలు తప్పనున్నాయి. పనులు వేగవంతంగా చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తామని కార్యదర్శి నరేశ్ తెలిపారు -గుడ్లూరు, న్యూస్‌టుడే

నిరుపయోగంగా ఆరోగ్య కేంద్రం

మండలంలోని మొగిలిచర్ల, తిమ్మారెడ్డిపాలెం, అన్నేబోయినపల్లి, పెంట్రాల గ్రామాల్లో నిర్మించిన హెల్త్ క్లినిక్ భవనాలు నిరుపయోగంగా మారాయి. భవనాలు నిర్మించారు కానీ అక్కడ మౌలికవసతులు, సిబ్బంది లేక వెలవెలబోతున్నాయి. అన్నేబోయినపల్లెలో భవన నిర్మాణ పనులు కూడా అసంపూర్తిగా నిలిచాయి. - లింగసముద్రం, న్యూస్‌టుడే

పగలే వెలుగులు

మండలంలోని చిన్నకండ్లగుంట, తాటాకులపాలెం గ్రామాల్లో వీధి దీపాలు పగలు, రాత్రి తేడా లేకుండా వెలుగుతూనే ఉన్నాయి. సంబంధిత అధికారులు స్పందించకపోవటంతో స్థానికుల అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి మల్లికార్జునను వివరణ కోరగా వారం రోజుల్లో మరమ్మతులు చేయిస్తామన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.
-కొండపి గ్రామీణం, పొన్నలూరు, న్యూస్‌టుడే

చప్టా ఇలా.. వెళ్లేదెలా?

పట్టణం నుంచి చుట్టుగుంట వెళ్లే దారిలో నేల చప్టా అధ్వానంగా తయారైంది. ఈ చప్టా పై ఏడాది క్రితం తారు పూత వేసినా అది మూడ్నాళ్ల ముచ్చటగానే మిగిలింది. ప్రస్తుతం అడుగడుగునా గతుకులమయంగా మారటంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. - కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే

ఇరుకు దారి.. అడ్డంకిగా మారి

టంగుటూరు సమీపంలోని టోల్‌ప్లాజా వద్ద ఒంగోలు నుంచి టంగుటూరు వెళ్లే మార్గంలోని సర్వీసు రోడ్డుకు సగంపైగా దిమ్మెలను అడ్డుపెట్టి పన్ను మినహాయింపు వాహనాలను పంపిస్తుంటారు. ఈ క్రమంలో వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో సగం రోడ్డంతా గుంతలమాయమైంది. వాహనాలు పక్కనే ఉన్న ప్లాస్టిక్ దిమ్మెలను ఢీకొంటున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేసి దిమ్మెలను లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు. - టంగుటూరు, న్యూస్‌టుడే

నేటి నుంచి సాగర్ జలాల విడుదల

చీమకుర్తి: సాగర్ త్రోవగుంట మేజర్ కాలువకు గురువారం ఉదయం నుంచి నీటిని విడుదల చేయనున్నట్లు జలవనరుల శాఖ ఎస్ఈ వరలక్ష్మి, నీటి పంపిణీ సంఘం అధ్యక్షుడు ఎన్.కృష్ణారావులు తెలిపారు. ఈ కాలువ పరిధిలోని ఎర్రగుడిపాడు తదితర గ్రామాల్లో సాగు చేసిన వరి పంట పొట్ట దశలో ఉన్నందున ఓ తడి నీరిచ్చి పంటను కాపాడాలని ఆయా గ్రామాల రైతులు కోరారు. దీంతో నీటిని వదులుతున్నారు. విలువైన జలాలను వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

గుప్త నిధుల కోసం తవ్వకాలు

వలేటివారిపాలెం: వలేటివారిపాలెంలోని జనార్దన స్వామి ఆలయం మండపంలో గుప్త నిధుల కోసం కొందరు వ్యక్తులు తవ్వకాలు జరిపారు అని స్థానికులు చెబుతున్నారు. మంగళవారం అర్ధరాత్రి సమయంలో మండపం మధ్యలో సుమారు ఐదు అడుగుల గుంతను తీశారు. తరచుగా ఈ ఆలయంలో తవ్వకాలు జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు. అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు పురాతన ఆలయాన్ని సంరక్షించడానికి చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

ద్విచక్రవాహనాల చోరీ

కందుకూరు పట్టణం: పట్టణంలో రెండు చోట్ల ఒకే రోజు రెండు ద్విచక్రవాహనాలు చోరీకి గురైన సంఘటన కందుకూరు పట్టణంలో బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. జరుగుమల్లి మండలం ఎడ్లూరుపాడు గ్రామానికి చెందిన కుమారస్వామి అనే వ్యక్తి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ముందు వాహనం పార్క్ చేసి కార్యాలయానికి వెళ్లి తిరిగి వచ్చేసరికి ద్విచక్రవాహనం కనిపించలేదు. అదేవిధంగా ఓవీరోడ్డు మక్కామసీదు సమీపంలో షేక్ ఇస్రానీ అనే యువకుడు ద్విచక్రవాహనాన్ని మంగళవారం రాత్రి తన ఇంటి ముందు పార్క్ ఉదయం చూడగా వాహనం కనిపించలేదు. దీంతో ఇద్దరు బాధితులు పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చోరీకి గురైన వాహనాలు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివనాగరాజు తెలిపారు.

మండలస్థాయి ప్రతిభా పోటీలు

ఉలవపాడు, న్యూస్‌టుడే: మండలంలోని కరేడు జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన ఐదో తరగతి విద్యార్థులకు మండల స్థాయి ప్రతిభా పరీక్షలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు తెలిపారు. బుధవారం పలు పాఠశాలల నుంచి ముగ్గురు చొప్పున ఈ పరీక్షకు హాజరయ్యారు. ఈ ప్రతిభా పరీక్షలో మొదటి పది స్థానాలలో నిలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షలకు హాజరుకావడంతో విద్యార్థుల్లో మేధోసంపత్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బహుమతులను అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

గార్లపేట మాజీ సర్పంచి మృతి

మర్రిపూడి, న్యూస్‌టుడే: మండలంలోని గార్లపేట మాజీ సర్పంచి, తెదేపా సీనియర్ నాయకుడు గుండపనేని వెంకటేశ్వర్లు బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య గ్రామానికి చేరుకుని ఆయన భౌతికగాయానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

టోల్‌గేట్ అప్రోచ్ రోడ్డులో తేలిన కంకర

మరమ్మతులకు నోచుకోని రహదారి

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: జాతీయ రహదారి 167బికి సంబంధించిన టోల్‌గేట్ వద్ద అప్రోచ్‌రోడ్డు అధ్వానంగా తయారైంది. మండలంలోని శామీరపాలెం సమీపంలోని ఈ టోల్‌గేట్ వద్ద ఒక వైపు సిమెంటు రహదారిని నిర్మించగా మరో వైపు రహదారిని అభివృద్ధి పర్చలేదు. దీంతో కంకర రాళ్లు బయట పడటంతో ద్విచక్రవాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి రహదారిని అభివృద్ధి చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం

లింగసముద్రం, న్యూస్‌టుడే: పెదపవని బస్టాండ్ సమీపంలో ఆటోలు, ద్విచక్రవాహనాలు అక్కడ నిలపటంతో ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో ఎంపీడీవో కె.శ్రీనివాసులు ట్రాఫిక్ సమస్యకు చర్యలు తీసుకున్నారు. అనంతరం ముత్యాలపాడు సచివాలయాన్ని తనిఖీ చేశారు. అక్కడ జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను పరిశీలించారు. కార్యక్రమంలో జీఎస్‌డబ్ల్యూ అధికారి పూర్ణచంద్రరావు, తెదేపా నాయకులు సాంబయ్య, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

మర్రిపూడి: ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం రైతుల నుంచి కందులు కొనుగోలు చేస్తున్నట్లు మార్క్‌ఫెడ్ డీఎం.హరికృష్ణ అన్నారు. మండలంలోని చిమటలో ప్రాథమిక సహకార పరపతి సంఘం కార్యాలయం వద్ద బుధవారం కంది, శనగ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కందులు ప్రభుత్వ మద్దతు ధర రూ. 8000, శనగలు రూ.5875లకు కొనుగోలు చేస్తారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన తరువాత నేరుగా రైతుల ఖాతాల్లోనే నగదు జమ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఏవో వెంకటేష్, సహకర సంఘం ఛైర్మన్ మలసాని కోటేశ్వరరావు, శ్రీను, అశోక్ పాల్గొన్నారు.

కందులను పరిశీలిస్తున్న అధికారులు

పల్లెల్లో మద్యం పరవళ్లు!

● కందుకూరు నియోజకవర్గంలో ఊరూరా గొలుసు దుకాణాలు

న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం

గ్రామాల్లో ఎక్కడైనా అనుమతులు లేకుండా మద్యం అమ్మకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వం పదేపదే చెబుతున్నా కందుకూరు నియోజకవర్గంలోని అధికారులకు ఏమాత్రం వినిపించటం లేదని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం అయిదు మండలాల్లోని ఏ గ్రామంలో చూసినా గొలుసు దుకాణాలు కనిపిస్తూనే ఉన్నాయి. వీటిపై చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం ఎక్కడా అమ్మకాలు జరగటం లేదని, అమ్మకాలు జరుగుతున్నట్లు సమాచారం వస్తే దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నామని చెబుతున్నారు.

160కు పైగానే బెల్టు షాపులు..

కందుకూరు నియోజకవర్గంలోని మొత్తం 92 పంచాయతీల్లోని గ్రామాల్లో అనుమతులు లేని సుమారు 160కు పైగా బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నారు. గ్రామాలకు వెళ్లిన ఎక్సైజ్ సిబ్బంది మాత్రం తనిఖీలు అరకొరగా చేస్తూ వారితో మంతనాలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. గ్రామానికి ఒక్కరే అమ్మకాలు చేసుకుంటే సమస్యలు ఉండవని, ఈ విధానంపై పాటపెట్టి చేయాలని కొందరు మద్యం షాపులవారు సలహాలు ఇస్తున్నారంటూ గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇటీవల కందుకూరు మండలంలోని ప్రధాన పంచాయతీల్లో మద్యం అమ్మకాలు చేస్తున్నవారిని అదుపులోకి తీసుకుని సాయంత్రానికి కేసులు లేకుండా పంపించిన సంఘటనలపై మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

వారి వద్ద కొనుగోలు చేయకుంటే అంతే..

అనుమతులు ఉన్న ప్రధాన దుకాణం నుంచి బెల్టుషాపులకు మద్యం సరఫరా చేసేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని, ద్విచక్ర వాహనాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ సిబ్బందికి గ్రామాలకు మద్యం పంపిణీ చేసే బాధ్యతలు ఇచ్చి బెల్టుషాపుల్లో అమ్మకాలు చేయిస్తున్నారు. గ్రామాల్లో ఎవరైనా ద్విచక్రవాహనాల దగ్గర కొనుగోలు చేయకుండా సొంతంగా తీసుకెళ్తుంటే వారిపై అధికారులకు ఫిర్యాదు చేసి దాడులు చేయించి బెదిరిస్తున్నారు. నెలరోజుల క్రితం వరకు పగలే వాహనాలపై సరఫరా చేస్తున్న వారు ప్రస్తుతం రాత్రి సమయంలో గుట్టుచప్పుడు కాకుండా వెళ్లి బెల్టుషాపు నిర్వాహకులకు సరఫరా చేస్తున్నారు.

ఎస్పీకి ఫిర్యాదు చేసినా..

కందుకూరు నియోజకవర్గంలో అనుమతులు ఉన్న మద్యం దుకాణాలు సమయపాలన పాటించడం లేదని ఇటీవల పట్టణానికి వచ్చిన జిల్లా ఎస్పీకి కొందరు ఫిర్యాదు చేశారు. బెల్ట్‌షాపులు విచ్చలవిడిగా ఉన్నాయని తెలియచేశారు. దీంతో ఆయన స్పందిస్తూ.. ఇప్పటి వరకు తన దృష్టికి రాలేదని, విచారణ చేయించి తగిన చర్యలు తీసుకుంటానని చెప్పినా అదే తీరుగా అమ్మకాలు జరుగుతున్నాయి.

పందలపాడులో పారిశుద్ధ్యమేదీ?

మండలంలోని పందలపాడు గ్రామంలో మురుగునీరు పారుదల జరిగేందుకు కాలువలు సక్రమంగా లేకపోవటంతో ఎక్కడ నీరు అక్కడే రహదారుల పక్కన నిలిచిపోయాయి. దీంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. అధికారులు పట్టించుకోకపోవటంతో గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు పరిశీలించి కాలువలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. - కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే:

మురుగుకాలువలో వరి పండింది?

పట్టణంలోని తూర్పు యాదవపాలెం నుంచి శ్రీనగర్‌కాలనీకి వెళ్లే ప్రధాన రోడ్డు పక్కన ఉన్న కాలువను నెలల తరబడి శుభ్రం చేయకపోవడంతో వ్యర్థాలతో పేరుకుపోయింది. దాంట్లో వరి కంకులు మొలిచి కోతకు వచ్చాయి. కాలనీలో పారిశుద్ధ్యం పట్ల స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.
- కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే

దారి అధ్వానంగా మారి!

కొండపి మండలం గుర్రపడియ గ్రామం నుంచి పెట్లూరు వెళ్లే మార్గంలో రోడ్డుపై ఉన్న తారులేచి భారీ గుంతలు ఏర్పడ్డాయి. దీంతో రోడ్డు ప్రమాదకరంగా మారింది. నిత్యం ఈ మార్గంలో వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ విషయంపై పంచాయితీ రాజ్ పీఐయూడీఈ రమణయ్యను వివరణ కోరగా నివేదికను ఉన్నత అధికారులకు అందజేశాం. నిధులు కేటాయించిన వెంటనే పనులు ప్రారంభిస్తాం.
- కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే



(c) eenadu

అద్దంకి

●అద్దంకి ● దర్శి

సీఎంను కలిసిన గొట్టిపాటి లక్ష్మి దంపతులు

దర్శి, న్యూస్‌టుడే: వెలిగొండ ప్రాజెక్టులో ఫీడర్ కాలువ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబును దర్శి నియోజకవర్గ తెదేపా బాధ్యులు గొట్టిపాటి లక్ష్మి, డా.లలిత్‌సాగర్ దంపతులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులతో పాటు వారు సీఎంను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

నేటి నుంచి జనసేన సభ్యత్వ నమోదు

దర్శి, న్యూస్‌టుడే: జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం నుంచి ప్రారంభమవుతుందని పార్టీ జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు పసుపులేటి చిరంజీవి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

అద్దంకి: 94409 15704,
దర్శి: 9848 671678
మేదరమెట్ల: 79933 00506

దొనకొండ, న్యూస్‌టుడే:

?: దొనకొండలోని వీవీపురం కాలనీలో సిమెంట్‌రోడ్లు వేసి 20 సంవత్సరాలు కావడంతో పూర్తిగా దెబ్బతిన్నాయి. వాటిపై నడిచేవారు గాయాల పాలవుతున్నారు.

– బాబు, వీవీపురంకాలనీ

✓: నిధులు వచ్చిన వెంటనే ఈ రోడ్లపైన సిమెంట్ లేయర్ వేయించి సమస్య పరిష్కరిస్తా.

– వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఏఈ

వైభవంగా వేంకన్న విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

ముండ్లమూరు, న్యూస్‌టుడే: కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం మారెళ్లలో అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ సమీపంలో బిహారీలాల్ అరోరా కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో వేంకటేశ్వరస్వామి విగ్రహ, ధ్వజస్తంభం, కలశ ప్రతిష్ఠా కార్యక్రమాలను వేద పండితులు శివరామబ్రహ్మర్షి, రుత్వికుల మంత్రోచ్ఛరణ నడుమ వైభవంగా నిర్వహించారు. వేలాదిమంది భక్తులు విచ్చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. స్వామివారికి పూలు, పండ్లు, కొబ్బరికాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మారెళ్ల, మక్కెనవారిపాలెం, పూరిమెట్ల, జమ్మలమడక, సుంకరవారిపాలెం, గంగన్నపాలెం గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఆ ప్రాంతం గోవిందనామ స్మరణతో మార్మోగింది. పల్నాడు జిల్లా బొప్పూడి మహిళల కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పూజలు చేస్తున్న అరోరా కుటుంబసభ్యులు

నేడు తిరునాళ్ల

కురిచేడు, న్యూస్‌టుడే: కురిచేడు, దేకనకొండ గ్రామాల్లో కొండలపై కొలువైన లక్ష్మీనరసింహ స్వామి తిరునాళ్లను గురువారం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోవాలన్నారు. దర్శనార్థం వచ్చిన భక్తులకు అన్నదానంతో పాటు గ్రామస్థుల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

పొట్లపాడులో సరస్వతీదేవి విగ్రహ ఏర్పాటు

ప్రతిష్ఠించిన సరస్వతీదేవి విగ్రహం

కురిచేడు, న్యూస్‌టుడే: పొట్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.1.50 లక్షలతో తయారు చేయించిన సరస్వతీదేవి విగ్రహాన్ని స్థానికుడు చమిడిశెట్టి సుబ్బారావు బుధవారం ప్రతిష్ఠింపజేశారు. ప్రస్తుతం సుబ్బారావు మండల ఎంఈవో-2గా విధులు నిర్వహిస్తున్నారు. తాను చదువుకున్న పాఠశాలకు ఏదైనా చేయాలని తలచి విగ్రహాన్ని ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం.బుల్లెమ్మ, ఫ్యాప్టో నాయకులు ఖాజా రహంతుల్లా, ఖాదర్‌వలి, శ్రీనివాసరెడ్డి, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి టౌన్‌హాల్ నిర్మాణానికి నేడు భూమిపూజ

అద్దంకి, న్యూస్‌టుడే : భవానీ కూడలి వద్ద 'అద్దంకి టౌన్‌హాల్' నిర్మాణానికి గురువారం భూమిపూజ జరుగుతుందని కమిషనర్ బి.రవీంద్ర తెలిపారు. రాష్ట్ర విద్యుత్తు మంత్రి గొట్టిపాటి రవికుమార్ కృషితో అదానీ కంపెనీ యాజమాన్యం రూ.3.30 కోట్ల నిధులను సీఎస్‌ఆర్ గ్రాంటు కింద మంజూరు చేసింది. ఈ నిధులతో కింది భాగంలో డైనింగ్ హాల్, మొదటి అంతస్తులో భారీ హాల్‌ను నిర్మిస్తామన్నారు. నాటక ప్రదర్శనల సమయంలో సాధారణ రుసుముతో, ఇతరత్రా కార్యక్రమాలకు అద్దెకు ఇచ్చేందుకు నిర్ణయించినట్లు వెల్లడించారు

టౌన్‌హాల్ నిర్మించనుంది ఇక్కడే

నిర్వహణ తీసికట్టు.. నీరొస్తే బిక్కుబిక్కు

❑ బలహీనంగా సాగర్ కాలువలు

న్యూస్‌టుడే, అద్దంకి, బల్లికురవ

సాగర్ కాలువల పరిస్థితి నానాటికీ తీసికట్టుగా మారడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గట్లు బలహీనం కావడం.. గండ్లు పడటంతో ఎప్పుడు ఎలాంటి ముప్పు ముంచుకొస్తుందోనని వారు బిక్కుబిక్కుమంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో కనీస నిర్వహణ చేపట్టకపోవడంతో ఈ దుస్థితి దాపురించిందని వాపోతున్నారు.

జిల్లాలో సాగర్ కాలువలు అధ్వానంగా తయారయ్యాయి. ఈ నెల మూడో తేదీన అద్దంకి బ్రాంచి కాలువలో నీళ్లు పోటెత్తడంతో అటు ఆయకట్టు రైతులు, ఇటు అధికారులు ఆందోళన చెందారు. అదే ప్రవాహం కొనసాగితే గట్లు తెగిపోయే ప్రమాదముండటంతో యుద్ధప్రాతిపదికన అన్ని మైనర్ కాలువల గేట్లు ఎత్తారు. కొన్నిచోట్ల కొండమట్టిని తెచ్చి కాలువ గట్లపై పరిచారు. సంతమాగులూరు మండలం అడవిపాలెం వద్ద 18/0 మైలురాయి వద్ద నీటి పరిమాణం తగ్గించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

గట్టుపై పరిచిన కొండమట్టి

33/2 మైలురాయి వద్ద ప్రమాదకరంగా ప్రవాహం

ఇలాంటి ఘటనలు ఫిబ్రవరి నెలలోనే రెండుసార్లు చోటు చేసుకోవటంతో రైతులు కంగారు పడుతున్నారు.

నవీకరణ పూర్తిస్థాయిలో చేయకుండా..

గత తెదేపా ప్రభుత్వ హయాంలో ప్రపంచ బ్యాంక్ నిధులతో సాగర్ కాలువలు ఆధునికీకరించారు. అయితే సుమారు మూడు కిమీ పొడవులో పనులు జరగలేదు. గతంలో రెండు పర్యాయాలు కాలువకు గండ్లు పడిన సమయంలో నీరు పూర్తిగా కొమ్మినేనివారిపాలెం పొలాల్లోకి మళ్లింది. ప్రపంచ బ్యాంక్ నిధులను కూడా సద్వినియోగం చేసుకోకపోవడంతో ఈ దుస్థితి దాపురించిందని రైతులు వాపోతున్నారు. నవీకరణ చేయనిచోట కాలువలో కి.మీ. మేర నీరు ప్రవహించాలంటే ఏకంగా 90 నిముషాలు పడుతోంది. ఆధునికీకరణ జరిగిన చోట 40 నిముషాల్లోనే పరవళ్లు తొక్కుతోంది. ప్రకాశం జిల్లాలోని సంతమాగులూరు మండలం అడవిపాలెం వద్ద 18/0 నుంచి ప్రారంభమైన ఏబీసీ కాలువ 37 మైళ్ల దూరం ప్రవహిస్తుంది.

బలోపేతం చేయకుంటే..

18/0 మైలురాయి నుంచి 32వ మైలురాయి వరకు ఆధునికీకరణ జరిగింది. అక్కడి నుంచి దిగువకు నవీకరణ చేపట్టలేదు. 2019లో వైకాపా ప్రభుత్వం ఏర్పడిన తరువాత కాలువల మరమ్మతు, ఆధునికీకరణ అంశాన్ని విస్మరించారు. ఈ విషయమై అద్దంకి ఎన్నెస్పీ ఈఈ సతీష్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ఈ నెల మొదటి వారంలో సామర్థ్యానికి మించి నీటి సరఫరా జరిగిన మాట వాస్తవమేనన్నారు. అలాంటి ప్రవాహాన్ని నియంత్రించడం కష్టమేనన్నారు. ఈ ఏడాది వేసవిలో కాలువల బలోపేతానికి ప్రతిపాదనలు పంపిస్తామని వివరించారు.

సిమెంటు బల్లలు అందించిన వారితో రోటరీ సభ్యులు

రూ.40 వేల విలువైన సిమెంటు బల్లల అందజేత

జె.పంగులూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రం పంగులూరులోని హిందూ శ్మశాన వాటికకు రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు ఆధ్వర్యంలో దాతలు రాయిని రామారావు, చిలుకూరి వీరరాఘవయ్య, గుర్రం అంజనేయులు, పోతిన ప్రసాద్, చిలుకూరి సాంబశివరావు రూ.40 వేలు విలువైన సిమెంటు బల్లలను అందించారు. ఈ మేరకు బుధవారం వాటిని ఏర్పాటుచేసినట్లు రోటరీ క్లబ్ పంగులూరు అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ బత్తుల వీరనారాయణ, రాయిని రామారావు తెలిపారు.

క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

జె.పంగులూరు, న్యూస్‌టుడే: ఈ నెల 28న సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని కోటపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి క్విజ్, వైజ్ఞానిక పోటీలు జరిగాయి. అజిత్‌కుమార్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఛైర్మన్ వీరనారాయణ నిర్వహించిన వైజ్ఞానిక పోటీల్లో సీహెచ్. అక్షయ (బూదవాడ), వి.లక్ష్మిసాయి (కొండమంజులూరు), జి.హర్షిత్ కుమార్ (కోటపాడు); ఎం.సంజనా (రేణింగవరం), సహస్ర (చందలూరు), సుగంధిని (బూదవాడ జడ్పీ పాఠశాల) బహుమతులు గెలుచుకున్నారు. అనంతరం పేర్ని సుబ్బయ్య మెమోరియల్ ఆధ్వర్యంలో పేర్ని వీరనారాయణ నిర్వహించిన క్విజ్ పోటీల్లో బూదవాడ జడ్పీ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం పొందారు. ద్వితీయ, తృతీయ స్థానాల్లో రేణింగవరం, కొండమంజులూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుబాబు తెలిపారు.

ధర్నా జయప్రదానికి వినతి

జె.పంగులూరు : ఈ నెల ఎపీటీఎఫ్ ఆధ్వర్యంలో అద్దంకిలో ఈ నెల 26, 27 తేదీలలో ఉపాధ్యాయుల హక్కుల సాధనే లక్ష్యంగా తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని జిల్లా కౌన్సిలర్ కంకణాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ ధర్నాలో మండలంలోని ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున్న పాల్గొనాలని కోరారు.

మార్చి 1 గురుకుల ప్రవేశ పరీక్షలు

దర్శి: దర్శి గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రవేశానికి మార్చి 1న పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ మీరాసాహెబ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు, జూనియర్ ఇంటర్ జనరల్ పరీక్ష మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల మధ్య, ఐఐటీ, నీట్ శిక్షణ నిమిత్తం ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 3 గంటల నుంచి 4.30 వరకు జరుగుతాయి. 6,7 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కొరకు నిర్వహించే ప్రవేశ పరీక్ష మార్చి 8న జరుగుతుందన్నారు.

శింగరకొండ అంబేడ్కర్ గురుకులంలో..

శింగరకొండ(అద్దంకి), న్యూస్‌టుడే: శింగరకొండలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయంలో 5వ తరగతి, ఇంటర్ ప్రథమ, ఐఐటీ/నీట్ ప్రవేశ పరీక్షలు మార్చి 1న నిర్వహిస్తున్నట్లు ప్రధానాచార్యులు చాముండేశ్వరి తెలిపారు. 5వ తరగతి ప్రవేశ పరీక్ష మార్చి 1వ తేదీ ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు ఉంటుందన్నారు. అనంతరం ఇంటర్ మొదటి సంవత్సరం, ఐఐటీ/నీట్ పరీక్షలు జరుగుతాయన్నారు. 6,7,8,9,10 తరగతుల్లోని ఖాళీలను భర్తీ చేసేందుకు మార్చి 2న నిర్వహించ తలపెట్టిన ప్రవేశ పరీక్ష మార్చి 8న జరుగుతుందన్నారు.

పాఠశాల పక్క నుంచి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

అద్దంకి, న్యూస్‌టుడే: ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆర్చి గేటు పక్కనుంచి ఆర్టీసీ బస్సు దూసుకెళ్లింది. అయితే ఎలాంటి ప్రమాదం సంభవించకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో పరీక్షలు రాసేందుకు శింగరకొండ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం నుంచి విద్యార్థినులు ఆర్టీసీ బస్సులో వచ్చారు. ప్రాంగణంలోకి ప్రవేశించే క్రమంలో బస్సు లగేజీ క్యారియర్ ఆర్చిగేటుకు తగిలింది. దీంతో ఆర్చి దిగువభాగం కొంత దెబ్బతింది. మొదటి సంవత్సరం ఆంగ్ల పరీక్షకు అద్దంకి పట్టణంలోని మూడు కేంద్రాల్లో 1068 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 88 మంది గైర్హాజరు కావడంతో 980 మంది రాశారు.

అద్దంకి : ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆర్చిగేటు నుంచి వెళుతున్న ఆర్టీసీ బస్సు

ఇష్టారాజ్యంగా రాళ్ల తరలింపు

నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న బండరాళ్ల వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గ్రోత్ సెంటర్ నుంచి ట్రాక్టర్‌లో ఎక్కువ సంఖ్యలో రాళ్లను మేదరమెట్ల, అద్దంకి, క్రషర్ యూనిట్లకు తరలిస్తున్నారు. ట్రాక్టర్ తొట్టెలో పరిమితికి మించి వేయడంతో అవి జారి రోడ్డుపైనా..వెనుక వస్తున్న చోదకులపై పడుతున్నాయి. దీంతో వారు ప్రమాదాలకు గురవుతున్నారు. నిబంధనలు పాటించని ట్రాక్టర్ చోదకులపై చర్యలు తీసుకోవాలి. –న్యూస్‌టుడే మేదరమెట్ల

నీటికుంటలోకి దూసుకెళ్లిన లారీ

బల్లికురవ, న్యూస్‌టుడే: ఓ లారీ అదుపుతప్పి నీటికుంటలోకి దూసుకెళ్లిన ఘటనలో చోదకుడికి గాయాలయ్యాయి. ఈ సంఘటన నార్కట్‌పల్లి - అద్దంకి రహదారిలో చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. పిడుగురాళ్ల నుంచి ఒంగోలుకు సున్నపు బస్తాలు తరలిస్తున్న లారీ బుధవారం కొప్పెరపాడు వద్ద అదుపు తప్పి రోడ్డుపక్కనున్న నీటికుంటలోకి దూసుకెళ్లి ఒరిగిపోయింది. ఈ ప్రమాదంలో చోదకుడికి గాయాలయ్యాయి.

ప్రమాదానికి గురైన లారీ

దశరథ గ్రాసంతో ఏడాదంతా మేత

తాళ్లూరు : అన్ని సీజన్‌లలో ముఖ్యంగా వేసవిలో కూడా పశువులకు మంచి మేతగా ఉండే దశరథ గ్రాసం సాగు చేసుకోవాలని తాళ్లూరు మండల వ్యవసాయాధికారి బి.ప్రసాదరావు అన్నారు. విఠలాపురం, మాధవరం, తాళ్లూరు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ ప్రొటీన్, పోషక విలువ ఉన్న దశరథ గడ్డిని పశువులు ఇష్టంగా తింటాయన్నారు. పాల దిగుబడి, వెన్న శాతం అధికంగా వస్తుందని తెలిపారు. ఈ గడ్డి 365 రోజులూ పెరుగుతుందన్నారు. వీఏఏ సాయిరామ్, రైతులు పాల్గొన్నారు.

విత్తనాలు పరిశీలిస్తున్న ఏవో

దేవస్థానానికి గ్రైండర్ అందజేత

శింగరకొండ(అద్దంకి), న్యూస్‌టుడే : అద్దంకి పట్టణానికి చెందిన దాత కడియాల శ్రీలేఖ శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయానికి గ్రైండర్‌ను అందించారు. భక్తులకు అన్నదానం చేసే సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని రూ.18,500 విలువైన ఈ పిండి యంత్రం ఎంతో ఉపకరిస్తుందని ఆలయ ప్రతినిధులు చెప్పారు. పాలకమండలి సభ్యురాలు గొర్రెపాటి పద్మజ, వంటశాల సహాయకురాలు భూలక్ష్మి, కొల్లిపర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుడు దాసరి మృతి

జె.పంగులూరు, న్యూస్‌టుడే: ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు దాసరి నాగేశ్వరరావు బుధవారం తెల్లావారుజామున మరణించారు. ఆయన భౌతిక కాయానికి లిడ్‌క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు, అద్దంకి ఎస్సీ సెల్ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. నివాళులర్పించిన వారిలో బాపట్ల పార్లమెంటు ఎస్సీ సెల్ అధ్యక్షులు బేతపూడి సురేష్, అరిగాల నాగరాజు తదితరులున్నారు.

నివాళులర్పిస్తున్న లిడ్‌క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు

అనాథ శవానికి అంత్యక్రియలు

బల్లికురవ, న్యూస్‌టుడే: ఓ అనాథ శవానికి సర్పంచి అంజిబాబు, పంచాయతీ కార్యదర్శి నేతృత్వంలో అంత్యక్రియలు నిర్వహించారు. బల్లికురవ బస్టాండ్‌లో వలపర్లకు చెందిన ఓ వృద్ధురాలు ఉంటోంది. ఆమె మంగళవారం రాత్రి మృతి చెందగా, తోటివారు పట్టించుకోకపోవడంతో బుధవారం వరకూ మృతదేహం అలాగే పడి ఉంది. విషయం తెలుసుకున్న బల్లికురవ సర్పంచి పందిరి అంజిబాబు, పంచాయితీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఆమె అంత్యక్రియలు నిర్వహించారు.

మృతదేహం వద్ద సర్పంచి, తదితరులు

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

అద్దంకి, న్యూస్‌టుడే : నామ్ ఎక్స్‌ప్రెస్ రహదారిపై కాకానిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద జరిగిన ప్రమాదంలో దంపతులకు గాయాలయ్యాయి. ఈ సంఘటన బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. 108 సిబ్బంది అందించిన సమాచారం మేరకు.. బల్లికురవ మండలం సూరేపల్లికి చెందిన రామాంజనేయులు, భార్యతో కలిసి టీవీఎస్ మోపెడ్‌పై అద్దంకి వస్తున్నారు. కాకానిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల వద్దకు రాగానే లారీ ఢీకొట్టడంతో దంపతులు కిందపడ్డారు. రామాంజనేయులుకు ఓ మాదిరి గాయాలు కాగా, భార్యకు స్వల్ప గాయాలయ్యాయి. 108 వాహనంలో ఇద్దరిని అద్దంకి ఆసుపత్రికి తరలించారు.

వంద రోజుల పనిదినాలే లక్ష్యం

కొరిశపాడు (మేదరమెట్ల), న్యూస్‌టుడే: కూలీలందరికీ వందరోజులు పనిదినాలు కల్పించడమే వికసిత్ భారత్ రోజ్‌గార్, అజీవిక మిషన్ లక్ష్యమని ఏపీవో గాయత్రీలక్ష్మి అన్నారు. కొరిశపాడులోని ఉపాధిహామీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో నిర్వహించాల్సిన పనుల ప్రణాళికలపై చర్చించామని తెలిపారు. అర్హులందరికీ జాబ్ కార్డు అందిస్తున్నట్లు తెలిపారు. కార్డువున్న ప్రతిఒక్కరు పనులకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఈసీ కొండయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపీవో గాయత్రీలక్ష్మి

అక్షర ఆంధ్ర బోధన సామగ్రి పంపిణీ

బల్లికురవ, న్యూస్‌టుడే: అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం అభ్యాసకులకు బోధన సామగ్రి పంపిణీ చేశారు. ఈ నెల 28న మాదిరి పరీక్ష నిర్వహిస్తామని ఉల్లాస్ కన్వీనర్ టి. శ్రీనివాసరావు తెలిపారు. ఫైనల్ పరీక్ష 29న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో పాండురంగరావు, కార్యాలయ సిబ్బంది, అభాసకులు పాల్గొన్నారు.

అభ్యాసకులకు బోధన సామగ్రి అందజేస్తున్న ఏవో పాండురంగరావు

రహదారుల పనుల పరుగు

▸ రూ.కోట్లతో చురుగ్గా నిర్మాణం

న్యూస్‌టుడే, తాళ్లూరు:

గత వైకాపా పాలనలో రహదారుల నిర్వహణ విస్మరించడంతో అవి ఎక్కడికక్కడే ఛిద్రమయ్యాయి. దర్శి నియోజకవర్గ పరిధిలోని ప్రధాన రోడ్లు గుంతలమయంగా మారి ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రహదారుల దశ మారుతోంది.

ప్రధానమైన తాళ్లూరు-తూర్పుగంగవరం రహదారిని కొత్త ప్రభుత్వం పక్కాగా అభివృద్ధి పర్చింది. సుమారు రూ.నాలుగుకోట్లతో తారు రోడ్డుతో పాటు తాళ్లూరు నుంచి ముండ్లమూరు మార్గంలో మిగిలిపోయిన మరో కిలోమీటరు రహదారిని రెండు వరుసలుగా విస్తరించారు. దీంతో ప్రయాణికుల సమస్యలు తీరాయి. ఇటీవల విఠలాపురం నుంచి రమణాలవారిపాలెం వరకూ పక్కాగా తారు రోడ్డు నిర్మాణం పూర్తయింది.

కోట్ల రూపాయలు మంజూరు

దర్శి నియోజకవర్గంలోని అయిదు మండలాల్లో పలు ప్రధాన రహదారుల అభివృద్ధికి రూ.కోట్లాది నిధులు మంజూరయ్యాయి. వీటిని త్వరలో ప్రారంభించేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ముండ్లమూరు మండలం మారెళ్ల నుంచి నూజెళ్లపల్లి మీదుగా భట్లపల్లి వరకూ తారు రోడ్డు నిర్మాణానికి రూ. నాలుగు కోట్లు, పెదఉల్లగల్లు నుంచి శింగన్నపాలెం వరకూ తారు రహదారికి మరో రూ.నాలుగుకోట్లు మంజూరయ్యాయి. దొనకొండ నుంచి ఇండ్లచెరువు మీదుగా గజ్జలకొండ వరకూ తారు రోడ్డు నిమిత్తం రూ. 1.98 కోట్లు, సంగాపురం - వీరేపల్లి రహదారికి రూ.కోటి కేటాయించారు. కురిచేడు మండలంలో పడమర వీరాయపాలెంలో రూ. 90 లక్షలతో సీసీ రహదారులు, బోధనంపాడు నుంచి అబ్బాయిపాలెం రోడ్డుకు రూ.1.30 కోట్లు, తాళ్లూరు మండలం దోసకాయలపాడు నుంచి అయ్యలవారిపాలెం రోడ్డుకు రూ.కోటి, దర్శి - చింతలపాలెం రహదారికి రూ.యాభై లక్షలు మంజూరయ్యాయి. వీటి పనులు త్వరలో పట్టాలెక్కనున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని దర్శి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి చెప్పారు.

ఇటీవల నిర్మాణం పూర్తయిన విఠలాపురం-రమణాలవారిపాలెం రహదారి

నేడు లక్ష్మీనరసింహుని ఆదాయం లెక్కింపు

శింగరకొండ(అద్దంకి), న్యూస్‌టుడే : శింగరకొండ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం హుండీ ఆదాయం గురువారం లెక్కించనున్నట్లు పాలకమండలి ఛైర్మన్ గుంజి శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి మద్దినేని శ్రీనివాసరావు సంయుక్త ప్రకటనలో తెలిపారు. తిరునాళ్ల ఆదాయం లెక్కించేందుకు వీలుగా ఈ ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

అవీ... ఇవీ... అన్నీ...

మూడు నెలలపాటు శనగల కొనుగోలు

అద్దంకి, న్యూస్‌టుడే : శనగల కొనుగోలు నిమిత్తం బాపట్ల జిల్లాకు 20 వేల బస్తాలు కేటాయించినట్లు మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ వెల్లడించారు. మూడు నెలల పాటు శనగల కొనుగోలు జరుగుతుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. నాగులపాడు సహకార సంఘం నుంచి మణికేశ్వరం సహకార సంఘానికి గోతాలు, క్యూఆర్ కోడ్‌లను అందిస్తామని చెప్పారు.

ఉపాధి సంస్కరణలపై ప్రచారం

అద్దంకి, న్యూస్‌టుడే : కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన వీబీజీ రామ్‌జీ పథకంతో పాటు అందులో తీసుకొచ్చిన సంస్కరణల గురించి ప్రచారం చేయాలని ఎంపీడీవో బీ వరూధిని అన్నారు. బుధవారం సాయంత్రం ఎంపీడీవో ఛాంబర్ వద్ద ఉపాధిహామీ క్షేత్రసహాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఏపీవో ఐఎస్ఎన్ కోటేశ్వరి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో మాట్లాడుతూ నూతన పథకం వల్ల కూలీలకు కలిగే ప్రయోజనాల గురించి తెలియజేయాల్సిన బాధ్యత క్షేత్రసహాయకులదే అన్నారు. కార్యక్రమంలో ఉపాధిహామీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు ఈకేవైసీ తప్పనిసరి..

మేదరమెట్ల, న్యూస్‌టుడే: శనగ సాగు చేసిన రైతులు పంట నమోదు చేయించుకోవడంతో పాటు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి రామ్మోహనరెడ్డి అన్నారు. కొరిశపాడు మండలంలో శనగ నూర్పిళ్లను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ..శనగ పంటను ప్రభుత్వం క్వింటాకు రూ.5875 చెల్లించి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తుందన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా శనగ విక్రయించాల్సిన రైతులు సీఎం యాప్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.

అందుబాటులోకి కొత్త పీహెచ్‌సీ

సంతమాగులూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో రూ.1.65 కోట్లతో నిర్మించిన ఆరు పడకల నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర (పీహెచ్‌సీ) భవనం వినియోగంలోకి రానుంది. ఈ భవనాన్ని గత ఏడాది డిసెంబరు 5న రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, సత్యకుమార్ ప్రారంభించారు. శిథిలావస్థలో ఉన్న పాత భవనంలోని సామగ్రి, వైద్య పరికరాలను గురువారం నూతన భవనంలోకి మార్చి వినియోగంలోకి తేనున్నట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి నిర్మల్‌కుమార్ తెలిపారు.

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ఒంగోలు గ్రామీణం: మరమ్మతుల దృష్ట్యా ఒంగోలు నగర పరిధిలోని జీబీ, శివప్రసాద్, జర్నలిస్టు కాలనీ, మంగమూరు రోడ్డు, కొత్త డొంక, మరికొట్ల కాలనీ, ప్రగతి నగర్ తదితర ప్రాంతాల్లో గురువారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్తుశాఖ డీఈ పాండురంగారావు తెలిపారు.

❖ చీమకుర్తి: మండలంలోని ఆర్‌ఎల్‌పురం ఉపకేంద్రం పరిధిలో నూతనంగా 11 కేవీ విద్యుత్తు లైను ఏర్పాటు పనులు జరుగుతున్నందున ఈ ఉపకేంద్రం పరిధిలోని గ్రామాలకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కరెంటు సరఫరా నిలిపి పోనుందని డీఈఈ మోహన్‌రావు, సహాయక ఇంజినీరు శ్రీనివాసరావులు తెలిపారు. పరిశ్రమలు, గృహాలకు సరఫరా నిలిచి పోతుందని, వినియోగ దారులు సహకరించాలని కోరారు.

నేటి నుంచి సాగర్ జలాల విడుదల

చీమకుర్తి: సాగర్ ద్రోణగుంట మేజర్ కాలువకు గురువారం ఉదయం నుంచి నీటిని విడుదల చేయనున్నట్లు జలవనరుల శాఖ ఎస్‌ఈ వరలక్ష్మి, నీటి పంపిణీ సంఘం అధ్యక్షుడు ఎస్.కృష్ణారావులు తెలిపారు. ఈ కాలువ పరిధిలోని ఎర్రగుడిపాడు తదితర గ్రామాల్లో సాగు చేసిన వరి పంట పొట్ట దశలో ఉన్నందున ఓ తడి నీరిచ్చి పంటను కాపాడాలని ఆయా గ్రామాల రైతులు కోరారు. దీంతో నీటిని వదులుతున్నారు. విలువైన జలాలను వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం: 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు: 8247324766
కొత్తపట్నం: 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం, నాగులుప్పలపాడు

?: ఒంగోలు నేతాజీ కాలనీలో పైపులైన్లు వేసి కుళాయి కనెక్షన్లు ఇవ్వలేదు. తాగునీటికి ఇబ్బందిగా ఉంది. ట్యాంకర్ల ద్వారా ఇస్తున్న నీరు సరిపోవడం లేదు. – స్థానికులు

✓: అమృత్‌-1 పథకం కింద ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణం జరుగుతోంది. అది పూర్తయ్యాక కుళాయిలకు కనెక్షన్లు ఇస్తాం. ప్రస్తుతానికి ఇబ్బంది లేకుండా తాగునీటి ట్యాంకర్లు అదనంగా పంపిస్తాం. – ఏఈయూ, మున్సిపల్ ఇంజినీర్

?: సుజాతానగర్ 9వ లైన్‌కు మంగళవారం ఉదయం 10 గంటలకు బదులుగా అర్ధరాత్రి 12 గంటలకు ఇచ్చారు. అదికూడా సక్రమంగా రాలేదు. వేళాపాళా లేకుండా నీరు ఇవ్వడం వల్ల ఇబ్బందిగా ఉంది. – స్థానికులు

✓: విద్యుత్తు సరఫరాలో లోపం జరిగినప్పుడు ఇలా జరుగుతుంది. ఈసారి ఆ సమస్య లేకుండా తగు చర్యలు తీసుకుంటాం. – ఏఈయూ, మున్సిపల్ ఇంజినీర్

?: నాగులుప్పలపాడు మండలం తిమ్మసముద్రంలోని యూనియన్ బ్యాంకు సమీపంలో మురుగు కాలువ వ్యర్థాలతో నిండి పోయింది. దీంతో మురుగునీరు ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. – ప్రకాష్, గ్రామస్థుడు

✓: పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. – రవికుమార్, ఎంపీడీవో

దోమలపై దండయాత్ర!

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

ఒంగోలు నగరంలో దోమల బెడద ఎక్కువగా ఉందని ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో వాటిని అరికట్టడానికి నగరపాలక సంస్థ ప్రత్యేక చర్యలు చేపట్టింది. పోతురాజు కాలువ, నల్లకాలువ తదితర పెద్ద డ్రైన్లలో దోమలను సంహరించడానికి డ్రోన్‌ను వినియోగిస్తున్నారు. పగటి పూట దోమలు కల్వర్టుల కింద ఎక్కువగా ఉంటున్నందున కల్వర్ట్ ఫాగింగ్ చేపట్టారు. ప్రతి సచివాలయ పరిధిలో వారంలో రెండు రోజులు దోమల నివారణకు ఫాగింగ్, మలాథియాన్ ఆయిల్ స్ప్రేయింగ్ చేపట్టాలని కమిషనర్ కె.వెంకటేశ్వరరావు ఆదేశాలిచ్చారు. ప్రస్తుతం కార్పొరేషన్‌లో రెండు చిన్న ఫాగింగ్ యంత్రాలు, ఒక పెద్ద మిషన్ అందుబాటులో ఉన్నాయి. 50 డివిజన్లలో పనులు చేయడానికి అవి సరిపోవడం లేదు. ఇటీవల కౌన్సిల్ సమావేశంలో కొందరు సభ్యులు దోమల బెడద ఎక్కువగా ఉన్నందున ఫాగింగ్, స్ప్రేయింగ్ పెంచాలని కోరారు. దాంతో కొత్తగా కల్వర్ట్ ఫాగింగ్ ప్రారంభించారు.

నగరంలో ఫాగింగ్ చేస్తున్న సిబ్బంది

❖ అదనంగా 25 యంత్రాలు..

కమిషనర్ ఆదేశాల మేరకు ఇంజినీరింగ్ విభాగం అధికారులు అదనంగా 25 హ్యాండ్ ఫాగింగ్ యంత్రాలు కొనుగోలుకు కొటేషన్లు పిలిచి వర్క్ ఆర్డర్ ఇచ్చారు. మరో వారం పది రోజుల్లో మిషన్లు వస్తాయని చెబుతున్నారు. ప్రతి రెండు డివిజన్లకు ఒక యంత్రం చొప్పున కేటాయిస్తారు. ప్రస్తుతం ఉన్న మిషన్లతో ప్రతి మంగళ, శుక్రవారాల్లో ఎంపిక చేసుకున్న డివిజన్‌లో ఫాగింగ్, స్ప్రేయింగ్ జరుగుతోంది. కొత్తవి వస్తే వారంలో నాలుగురోజులు ఫాగింగ్ చేయడానికి వీలు కలుగుతుందని చెబుతున్నారు. పోతురాజు కాలువలో దోమల ఉత్పత్తి అధికంగా ఉన్నందున డ్రోన్ ద్వారా మందు పిచికారీచేసే ప్రక్రియ చేపట్టారు. ప్రైవేటు సంస్థ వద్ద అద్దెకు తీసుకున్న డ్రోన్‌తో పనులు జరుగుతున్నాయి. కార్యాచరణ ప్రణాళిక గురించి శానిటరీ సూపర్‌వైజర్ ఎన్.పిచ్చయ్యను సంప్రదించగా.. దోమల నివారణకు స్పెషల్ డ్రైవ్ చేపట్టామన్నారు. ఫాగింగ్, స్ప్రేయింగ్‌తోపాటు మురుగునీటి కుంటల్లో ఆయిల్‌బాల్స్ వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ చర్యల వల్ల కొంతమేరకు దోమలను అరికట్టవచ్చన్నారు.

వైద్య పరికరాల అందజేత

నాగులుప్పలపాడు: మండలంలోని ఉప్పుగుండూరులోని రెండు ఆరోగ్య ఉప కేంద్రాలకు రూ.20 వేల విలువ చేసే వైద్య పరికరాలను ఓ దాత అందజేశారు. నాగులుప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు నబివలీకి సామాజిక సహకార్యకర్త శామ్యూల్ దాస్ సమకూర్చిన ఈ పరికరాలను బుధవారం అందజేశారు.

గ్రామ శుభ్రతకు సహకరించాలి

మద్దిపాడు: స్వచ్ఛ రథాన్ని వినియోగించుకుని గ్రామ శుభ్రతకు సహకరించాలని వెల్లంపల్లి ఎంపీటీసీ సభ్యురాలు అద్దేపల్లి భవాని కోరారు. బుధవారం స్వచ్ఛ రథం గ్రామానికి వచ్చిన సందర్భంగా ఆమె సర్పంచి అనిల్‌తో కలిసి వ్యర్థ పదార్థాలను ఇవ్వడానికి వచ్చిన గ్రామస్థులతో మాట్లాడారు. అనంతరం వారికి నిత్యావసర సరకులు అందజేశారు. పంచాయతీ కార్యదర్శి మాధవి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: మార్కాపురం పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును బుధవారం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌తోపాటు, నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ముప్పవరపు సుచిత్ర మర్యాదపూర్వకంగా కలిశారు.

సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే జనార్దన్, మేయర్ సుజాత, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ సుచిత్ర

నేటి నుంచి రైజ్ కళాశాలలో ఫ్యూజన్ ఫెస్ట్

ఒంగోలు నగరం: వల్లూరు వద్దగల రైజ్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం నుంచి ఈ నెల 28 వరకు ఫ్యూజన్ ఫెస్ట్ జరగనున్నట్లు కార్యదర్శి శిద్దా హనుమంతరావు పేర్కొన్నారు. మూడు రోజులపాటు జరిగే కార్యక్రమాల్లో తొలిరోజు టెక్నికల్ ఫెస్ట్ జరుగుతుందని, పలు కళాశాలల విద్యార్థులు పాల్గొంటారన్నారు. ఆన్‌లైన్ ద్వారా లేదా స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకొని పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. ప్రతిభ చూపిన వారికి అదేరోజు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేస్తామని చెప్పారు. 27న క్రీడల పోటీలు జరుగుతాయన్నారు. కళాశాలలోనే వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. మొదటి రెండు రోజులు సాయంత్రం 6 నుంచి పది గంటల వరకు సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతాయని తెలిపారు. చివరి రోజు సాయంత్రం జరిగే కార్యక్రమంలో గాయని మంగ్లీ పాల్గొంటారని పేర్కొన్నారు.

ఇంటర్ పరీక్ష కేంద్రాల తనిఖీ

చీమకుర్తి: చీమకుర్తిలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న రెండు కేంద్రాలను బోర్డు ప్రాంతీయ తనిఖీ అధికారి కె.ఆంజనేయులు బుధవారం తనిఖీ చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల కేంద్రాల్లో పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో గైర్హాజరైన విద్యార్థుల వివరాలను ముఖ్య పర్యవేక్షణాధికారులు ఆరైవోకు తెలియజేశారు. బుధవారం జరిగిన ఆంగ్లం-1 పరీక్షకు ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో 9 మంది, గురుకుల కళాశాల కేంద్రంలో 20 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.

చిల్లకంప.. కమ్మేసిందంతా!

ఈ చిత్రంలోనిది సంతనూతలపాడు మండలంలోని ఎండ్లూరు బీసీ కాలనీకి, బొమ్మినేనివారిపాలేనికి వెళ్లే రహదారి. ఇరువైపులా కమ్మేసిన చిల్ల చెట్లతో ఇలా అధ్వానంగా కనిపిస్తుంది. విద్యుత్తు స్తంభాలున్నా వాటికి వీధి దీపాలు ఏర్పాటు చేయలేదు. దీంతో స్థానికులు ఆయా ప్రాంతాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో అసలు ఇటువైపు వెళ్లలేకపోతున్నామని వాపోతున్నారు. చిల్లచెట్లను తొలగించి, విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. దీనిపై డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్ మాట్లాడుతూ.. పరిశీలించి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు.

–న్యూస్‌టుడే, ఎండ్లూరు(సంతనూతలపాడు)

ఫాగింగ్ యంత్రాలు వినియోగించాలి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరుతూ ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ, సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక శ్రీనగర్ కాలనీలో బుధవారం రాత్రి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కమిటీ ప్రధాన కార్యదర్శి భక్తసింగ్ రాజు మాట్లాడుతూ.. దోమల కారణంగా చీకటి పడితే నగర వాసులు ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరం దోమల కడ్డీలు, బ్యాట్‌లతో జాగారం చేయాల్సి వస్తోందన్నారు. వాటి నివారణకు ఫాగింగ్ యంత్రాలు వినియోగించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు జి.రమేష్, అయ్యప్పరెడ్డి, కరిముల్లా, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి

మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి మా భవితకు బాటలు వేసిన శ్రీ అలహరి నాగేంద్రప్రసాద్ గారి మరణానికి చింతిస్తూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చమని భగవంతుని ప్రార్థిస్తూ.. శోకతప్త హృదయాలతో...

జననం: 22-04-1944
మరణం: 12-02-2026

కీ.శే. అలహరి నాగేంద్రప్రసాద్ గారు
Ex సర్వీస్‌మెన్ (ఆర్మీ)
Rtd సిండికేట్ బ్యాంక్ ఎంప్లాయ్, ఒంగోలు

భార్య: హరిదాసు వెంకటేశ్వరమ్మ
కుమారుడు: వెంకట మల్లిఖార్జునరావు
మరియు కుటుంబసభ్యులు

పెద్దకర్మ: తేది: 26-02-2026 గురువారం ఒంగోలు అంజయ్యరోడ్ ఆరామక్షేత్రం నందు జరుగును. కావున తెలియజేయడమైనది.
సెల్: 94402 65285

వెంకన్న కల్యాణానికి రారండి!

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: సంతనూతలపాడులో వేంచేసిన శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ నెల 27 నుంచి మార్చి 2వ తేదీ వరకు ఆలయ రెండో వార్షికోత్సవాలను జరుపనున్నట్లు తెలిపారు. అర్చకులు పరాంకుశం అజయ్ బాబు, పి.వెంకట కృష్ణచైతన్యప్రసాద్‌ల ఆధ్వర్యంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేయనున్నట్లు వివరించారు. మార్చి 1న ఉదయం స్వామివారి కల్యాణ మహోత్సవం జరుగుతుందని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామివారు

ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయానికి నిధులు పెంచాలి

పేర్నమిట్ట (సంతనూతలపాడు), న్యూస్‌టుడే: పేర్నమిట్టలోని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం భవన నిర్మాణాలకు నిధులు ఎక్కువగా మంజూరు చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం వారు యూనివర్సిటీ భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 110 ఎకరాల విస్తీర్ణంలో యూనివర్సిటీని ఏర్పాటు చేసినా, భవన నిర్మాణాలు చేయలేదన్నారు. ఈ బడ్జెట్లో కేవలం రూ.104 కోట్లు ప్రకటించారని, ఇవి ఉద్యోగుల జీతాలకే సరిపోతాయన్నారు. ఇప్పటికైనా రూ.300 కోట్లు కేటాయించి భవనాలను నిర్మించి తరగతులను ఇక్కడే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఒంగోలు నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, నాయకులు తంబి శ్రీనివాసరావు, బంకా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



యూనివర్సిటీ ముఖద్వారం వద్ద నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

రాఘవరావు సేవలు మరువలేనివి

ఒంగోలు (గ్రామీణం), న్యూస్‌టుడే: ఆదర్శ కమ్యూనిస్టు న్యాయవాది ముదివర్తి రాఘవరావు అని సీపీఐ రాష్ట్ర నాయకుడు, ఏపీ ప్రజా నాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు కొనియాడారు. స్థానిక మల్లయ్య లింగం భవన్‌లో బుధవారం సీపీఐ సీనియర్ నాయకుడు ముదివర్తి రాఘవరావు సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా రాఘవరావు రాజకీయాలకతీతంగా మంచి వ్యక్తిగా, ముక్కు సూటి న్యాయవాదిగా పేరొందారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్.నారాయణ, నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు, కరవది సుబ్బారావు, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వపు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
రిజిష్టర్డు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచ్: డి.నెం.37-1-41, 1వ అంతస్థు, వరప్రసాద్ కాంప్లెక్స్, ట్రంక్ రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్-523001, (ఎ.పి), వెబ్‌సైట్: www.shriramfinance.in

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది. ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది.09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు ఒంగోలు-1 నందు బ్రాంచి ఆఫీస్ కలిగి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ/ఋణదాతగా సూచిస్తారు)

ఋణగ్రహీతలు/ సహ-ఋణగ్రహీత(లు) / హామీదార్లు /దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు/ హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3 తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్టువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు/ హామీదారులకు/ తనఖాదారులను కోరుతూ సర్ఫేసీ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత(లు)/ సహ- ఋణగ్రహీత(లు)/ హామీదార్ల యొక్క పేర్లు :
1) గాదె వెంకట సుబ్బారెడ్డి, తండ్రి: లేట్ వెంకటేశ్వర రెడ్డి, డోర్ నెం.9-1631, మెయిన్‌రోడ్, గుత్తికొండ వారిపాలెం, కొప్పోలు రూరల్, ఒంగోలు పోస్ & మండలం, పకాశం జిల్లా, పిన్: 523286.
2) గాదె భారతి, భర్త: వెంకట సుబ్బారెడ్డి, డోర్ నెం.9-1631, మెయిన్‌రోడ్, గుత్తికొండ వారిపాలెం, కొప్పోలు రూరల్, ఒంగోలు పోస్ & మండలం, పకాశం జిల్లా, పిన్: 523286.
3) ఈమని శ్రీకాంత్, తండ్రి: వెంకటరమణయ్య, డి.నెం.2-30, కొలచనకోట గ్రామం, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా, పిన్:523211.
లోను అగ్రిమెంట్ నెం. ONGL2TF2201300006

NPA తేది	08-12-2022
డిమాండ్ నోటీసు తేది	27-01-2026
బకాయి మొత్తం	రూ. 36,17,085/- (అక్షరాల ముప్పై ఆరు లక్షల పదిహేడు వేల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే) మరియు రావలసిన మొత్తం పూర్తిగా అందేవరకు దానిపై అయ్యే తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర వ్యయాలతో కలిపి.
లోను ఋణం మొత్తం	రూ.15,00,000/-

ONGL2TF2201300006 - షెడ్యూలు ఆస్తి ఒంగోలు జాయింట్ సబ్-రిజిస్ట్రార్‌లోని దస్తావేజు నెం.1019/2022 ప్రకారం గాదె వెంకట సుబ్బారెడ్డి, తండ్రి: లేట్ వెంకటేశ్వర రెడ్డి పేరుతో కలదు. ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ జిల్లా, ఒంగోలు సిటీ మరియు మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, కొప్పోలు గ్రామ శివారు, గుత్తికొండవారిపాలెం గ్రామం, కొప్పోలు గ్రామ అకౌంట్స్ సర్వే నెం.129, ఇందులో పాత డోర్ నెంబర్ 129, కొత్త డోర్ నెంబర్ 43-113-339 గల ఇల్లు. దీని అసెస్‌మెంట్ నెంబర్ 1035057721. దీనికి హద్దులు: తూర్పు: 27 అడుగుల రోడ్డు, పడమర: గాదె వెంకట కృష్ణారెడ్డి గారి స్థలం - 37 అడుగులు, ఉత్తరం: రోడ్డు - 54 అడుగులు, దక్షిణం: గాదె కృష్ణారెడ్డి గారి స్థలం- 53 అడుగులు.
ఈ సరిహద్దుల మధ్య గల 1712 చదరపు అడుగుల లేదా 23 గదుల 56 చదరపు అడుగులు లేదా 190 చదరపు గజాలు లేదా 158.86 చదరపు మీటర్ల స్థలం మరియు అందులో నిర్మించిన ఆర్‌సిసి భవనం. ఈ భవనం క్రింద అంతస్తు మరియు మొదటి అంతస్తు కలిగి, ఒక్కో అంతస్తు 864 చదరపు అడుగుల నిర్మాణ విస్తీర్ణంతో పాటు అన్ని ఫిక్చర్లు మరియు దానికి సంబంధించిన అనుబంధ స్థలంతో సహా.

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు / లేదా వారి హామీదారుల (వర్తించినచోట) కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13 (4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును.
సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు, వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అస్సెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ ఋణగ్రహీత బదిలీ చేయరాదని గమనించగలరు.
ప్రదేశం: ఒంగోలు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వపు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
రిజిష్టర్డు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచ్: డి.నెం.37-1-41, 1వ అంతస్థు, వరప్రసాద్ కాంప్లెక్స్, ట్రంక్ రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్-523001, (ఎ.పి), వెబ్‌సైట్: www.shriramfinance.in

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది. ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది.09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు ఒంగోలు-1 నందు బ్రాంచి ఆఫీస్ కలిగి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ/ఋణదాతగా సూచిస్తారు)

ఋణగ్రహీతలు/ సహ-ఋణగ్రహీత(లు) / హామీదార్లు /దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు/ హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3 తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్టువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు/ హామీదారులకు/ తనఖాదారులను కోరుతూ సర్ఫేసీ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత(లు)/ సహ- ఋణగ్రహీత(లు)/ హామీదార్ల యొక్క పేర్లు :
1) వేమూరి వీర వెంకట సత్యనారాయణ, తండ్రి: శ్రీనివాసులు, డోర్ నెం.27-2-24 (ఎ), దక్షిణం బజారు, గాంధీరోడ్డు, ఒంగోలు (పోస్ట్ & మండలం), ప్రకాశం జిల్లా, పిన్: 523001.
2) వేమూరి ధనలక్ష్మి, భర్త: వీర వెంకట సత్యనారాయణ, డోర్ నెం.27-2-24 (ఎ), దక్షిణం బజారు, గాంధీరోడ్, ఒంగోలు (పోస్ట్ & మండలం), ప్రకాశం జిల్లా, పిన్: 523001.
3) వేమూరి సుధీర్ కుమర్, తండ్రి: శ్రీనివాసులు, డోర్ నెం.27-2-24(ఎ), దక్షిణం బజారు, గాంధీరోడ్, ఒంగోలు (పోస్ట్ & మండలం), ప్రకాశం జిల్లా, పిన్: 523001.
లోను అగ్రిమెంట్ నెం. ONGL2TF1506290002

NPA తేది	31-10-2016
డిమాండ్ నోటీసు తేది	27-01-2026
బకాయి మొత్తం	రూ. 24,72,095/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల డెభై రెండు వేల తొంభై ఐదు రూపాయలు మాత్రమే) మరియు రావలసిన మొత్తం పూర్తిగా అందేవరకు దానిపై అయ్యే తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర వ్యయాలతో కలిపి.
లోను ఋణం మొత్తం	రూ. 5,00,000/-

ONGL2TF1506290002 - షెడ్యూలు ఆస్తి అమ్మనబ్రోలు సబ్-రిజిస్ట్రార్‌లోని దస్తావేజు నెం. 995/2015 ప్రకారం వేమూరి వీర వెంకట సత్యనారాయణ, తండ్రి: శ్రీనివాసులు పేరుతో కలదు. ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా, అమ్మనబ్రోలు సబ్-జిల్లా, ఇనమనమెళ్ళూరు గ్రామ పంచాయితీ మరియు గ్రామ అకౌంట్స్ సర్వే నెం.394/1 లో గల ఎకరాలు 14.12 సెంట్ల విస్తీర్ణం మరియు సర్వే నెంబరు 392 లో గల ఎకరాలు 10.18 సెంట్ల విస్తీర్ణం, వెరసి మొత్తం ఎకరాలు 24.30 సెంట్ల విస్తీర్ణంలో గల మెసర్స్ శ్రీ నక్షత్ర బిల్డర్స్ అండ్ డెవలపర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఒంగోలు వారి లేఅవుట్‌లోని ప్లాట్ నంబర్ 635 స్థలానికి కొలతలు తూర్పు నుండి పడమరకు 48 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణానికి 30 అడుగులు, కలిపి మొత్తం విస్తీర్ణం 1440 చ॥అడుగులు లేదా 160 చ॥గజాలు లేదా 134.4 చ॥మీటర్ల స్థలమునకు హద్దులు: తూర్పు: 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, పడమర: ప్లాట్ నంబర్ 636 స్థలం, ఉత్తరం: ప్లాట్ నంబర్ 441 స్థలం, దక్షిణం: ప్లాట్ నంబర్ 628 స్థలం.

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు / లేదా వారి హామీదారుల (వర్తించినచోట) కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13 (4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును.
సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు, వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అస్సెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ ఋణగ్రహీత బదిలీ చేయరాదని గమనించగలరు.
ప్రదేశం: ఒంగోలు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వపు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
రిజిష్టర్డు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచ్: డి.నెం.37-1-41, 1వ అంతస్తు, వరప్రసాద్ కాంప్లెక్స్, ట్రంక్ రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా -523001 (ఎ.పి). వెబ్‌సైట్: www.shriramfinance.in

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది. ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది.09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు ఒంగోలు-1 నందు బ్రాంచి ఆఫీస్ కలిగి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ/ఋణదాతగా సూచిస్తారు)

ఋణగ్రహీతలు/ సహ-ఋణగ్రహీత(లు) / హామీదార్లు /దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు/ హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3 తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్టువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు/ హామీదారులకు/ తనఖాదారులను కోరుతూ సర్ఫేసీ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత(లు)/ సహ- ఋణగ్రహీత(లు)/ హామీదార్ల యొక్క పేర్లు :
1) తూము వెంకట సుబ్బారెడ్డి, తండ్రి : పెద్దబ్రహ్మారెడ్డి, నివాసము: మన్నం సుందరం రామయ్య కాంప్లెక్స్, సుందరం రామయ్య నగర్, ముంగమూరు రోడ్డు, ఒంగోలు (పోస్ట్ & మండలం), ప్రకాశం జిల్లా-523264.
2) తూము శివలీల, భర్త : వెంకట సుబ్బారెడ్డి, నివాసము: మన్నం సుందరం రామయ్య కాంప్లెక్స్, సుందరం రామయ్య నగర్, ముంగమూరు రోడ్డు, ఒంగోలు (పోస్ట్ & మండలం), ప్రకాశం జిల్లా-523264.
3) తూము వెంకటేశ్వరరెడ్డి, తండ్రి: వెంకటరెడ్డి, డి.నెం.1-73, గుడివీధి, లక్కవరం గ్రామం, తల్లూరు(పోస్ట్ & మండలం), ప్రకాశం జిల్లా-523264.
లోను అగ్రిమెంట్ నెం. ONGL2TF1803270005

NPA తేది	30-11-2019
డిమాండ్ నోటీసు తేది	27-01-2026
బకాయి మొత్తం	రూ.38,83,065/- (అక్షరాల ముప్పైఎనిమిది లక్షల ఎనభైమూడు వేల అరవైఐదు రూపాయలు మాత్రమే) మరియు రావలసిన మొత్తం పూర్తిగా అందేవరకు దానిపై అయ్యే తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర వ్యయాలతో కలిపి.
లోను ఋణం మొత్తం	రూ.12,00,000/-

ONGL2TF1803270005- దర్శి సబ్ రిజిస్ట్రార్ వద్ద గల దస్తావేజు నెం.2158/2018 ప్రకారం షెడ్యూలు ఆస్తి తూము శివలీల, భర్త : వెంకట సుబ్బారెడ్డి పేరుతో ఆస్తి కలదు.
ప్రకాశం జిల్లా, మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా, దర్శి సబ్ జిల్లా, దర్శి మండలం, దర్శి గ్రామ పంచాయతి మరియు గ్రామ అకౌంట్స్, సర్వే నెం.342/3 నందలి ఎకరం 0.80 సెంట్ల విస్తీర్ణంలో, ఎన్ఎస్‌పి కాలని ఏరియా, డోర్ నెం.14-447, 1వ లైను, ప్లాట్ నెం.11 మరియు 12 లో గల స్థలం. తూర్పు నుండి పడమరకు ఇరువైపులా 62అ॥లు, ఉత్తరం నుండి దక్షిణానికి తూర్పు వైపున 44.1/2 అ॥లు, ఉత్తరం నుండి దక్షిణానికి పడమర వైపున 44 అ॥లు కొలతలు గల మొత్తం విస్తీర్ణం 304.83 చ॥గ॥లు గల స్థలము అన్ని అనుభవ హక్కులతో సహా. దీనికి హద్దులు: తూర్పు : కాకునూరి రమాదేవి గారి స్థలం, పడమర : 22 అ॥ల వెడల్పు గల రోడ్డు, ఉత్తరం : మేడం పేరయ్య మరియు ఇతరుల యొక్క స్థలం, దక్షిణం : తూము బ్రహ్మారెడ్డి యొక్క ప్లాట్ నెం.10లోని స్థలం.

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారుల (వర్తించినచోట) కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13 (4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును.
సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు, వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అస్సెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ ఋణగ్రహీత బదిలీ చేయరాదని గమనించగలరు.
ప్రదేశం: ఒంగోలు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా: డి.నెం: 37-1-41, మొదటి అంతస్తు, వరప్రసాద్ కాంప్లెక్స్, ట్రంక్ రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా - 523001.

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది, ఎన్.సి.ఎల్.టీ బెంచ్-II, చెన్నై, తేది: 09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగియున్నది. మరియు బ్రాంచి ఆఫీస్ చిరునామా: ఒంగోలు, (డి.నెం.37-1-41, మొదటి అంతస్తు, వరప్రసాద్ కాంప్లెక్స్, ట్రంక్ రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా - 523001). లో మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్.బి.ఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నము. (ఇక నుండి మమ్మల్నీ కంపెనీ / ఋణదాతగా సూచిస్తారు). ఇందుమూలముగా ఈ క్రింది నోటీసు జారీ చేస్తున్నాము.

ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసులు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులో తెలిపిన మొత్తం పై కాంట్రాక్టువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీతో పాటు నోటీసులో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసీ చట్టం 2002లోని 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

చివరగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందజేయబడకుండా తిరిగి వచ్చినందుకు సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత(లు)/ సహ ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) పేర్లు:
1. షేక్ జీనతుల్లా, తండ్రి: రహమతుల్లా, పాపా కాలనీ, 3వ లైన్, ప్రైమరీ హెల్త్ సెంటర్ దగ్గర, ఒంగోలు (పోస్ట్ మరియు మండలం), ప్రకాశం జిల్లా: 523001.
2. షేక్ షర్మిల, భర్త: జీనతుల్లా, పాపా కాలనీ, 3వ లైన్, ప్రైమరీ హెల్త్ సెంటర్ దగ్గర, ఒంగోలు (పోస్ట్ మరియు మండలం), ప్రకాశం జిల్లా-523001.
3. షేక్ షాకీర్, తండ్రి: షాజహాన్, డి.నం: 39-6-22(2), గోపాల్ నగర్, 1వ లైన్, ఒంగోలు (పోస్ట్ మరియు మండలం), ప్రకాశం జిల్లా: 523001.

ఎన్.పి.ఏ తేది: 30.11.2019
డిమాండ్ నోటీసు తేది: 27.01.2026
ఋణం మొత్తం : రూ. 10,00,000/- (అక్షరాలా పది లక్షల రూపాయలు)
బకాయి మొత్తం : ది. 27.01.2026 నాటికి రూ. 40,89,209/- (అక్షరాలా నలభై లక్షల ఎనభై తొమ్మిది వేల రెండు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే)
ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. ONGL2TF1812120004

ఆస్తి వివరములు: ONGL2TF1812120004 - స్థిరాస్తి యొక్క వివరణ: షేక్ జీనతుల్లా, తండ్రి: రహమతుల్లా, వైడ్ డాక్యుమెంట్ నెంబర్. 10832/2018 ద్వారా, ఒంగోలు జాయింట్ సబ్-రిజిస్ట్రార్ (ఆర్.ఓ).
ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్-జిల్లా, ఒంగోలు నగరం, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, ముక్తినూతలపాడు గ్రామ ఖాతాలు, పట్టా నెంబర్ 226, సర్వే నెంబర్ 187 లో గల మొత్తం ఎకరా 9.20 సెంట్లు మరియు సబ్-డివిజన్ తర్వాత సర్వే నెంబర్లు 187/1 మరియు 187/3 లో గల ఎకరా 6.47 సెంట్లలో గల ఎకరా 0.50 సెంట్లలో గల ప్లాట్ నెంబర్ 7. హద్దులు: తూర్పు: 20 అడుగుల వెడల్పు గల రోడ్డు - 30 అడుగులు, పశ్చిమం: 6 అడుగుల వెడల్పు గల రోడ్డు - 30 అడుగులు, ఉత్తరం: ప్లాట్ నెంబర్ 6 లోని యలమలమంద అనురాధ గారికి చెందిన స్థలం - 72 అడుగులు, దక్షిణం: ప్లాట్ నెంబర్ 8 లోని పాలపర్తి వెంకట సుబ్బారావు గారికి చెందిన స్థలం - 72 అడుగులు, ఈ హద్దుల మధ్య గల 2160 చదరపు అడుగులు లేదా 240 చదరపు గజాలు లేదా 201.60 చదరపు మీటర్లు లేదా 30 గడీల ఖాళీ స్థలం మాత్రమే.

పైన పేర్కొన్న పరిస్థితులలో ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్తు వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతో పాటు పైన పేర్కొన్న విధంగా చెల్లించవలసిన మిగులు బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు మరియు / లేదా వారి హామీదార్లు (వర్తించునపుడు) కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. ఆ విధంగా చేయుటలో విఫలమైతే ఈ నోటీసు తేది నుండి 60 రోజులు ముగిసిన తరువాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(4) మరియు దాని క్రింద వర్తించే రూల్స్ క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా పెట్టిన వ్యక్తుల సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనం చేసుకొనుటతో సహా సెక్యూర్డ్ ఆస్తుల పైన తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద ఏ ఋణగ్రహీత సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా పొందకుండా నోటీసులో రిఫర్ చేసిన అతని సెక్యూర్డ్ ఆస్తులు వేటిని అమ్మకం, లీజు ఇతరత్రా బదిలీ చేయరాదని గమనించవలెను.

ప్రదేశం: ఒంగోలు
అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

పాపాలు పసిగట్టేలా!

జిల్లాకు రెండు మ్యాజిక్ బాక్స్‌లు

తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో పాలే విషంగా మారి ప్రజల ప్రాణాలను బలిగొన్న నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. కల్తీని గుర్తించేందుకు వీలుగా.. మ్యాజిక్ బాక్స్ కిట్లను జిల్లాలకు పంపింది. పాలలో యూరియా, డిటర్జంట్, గ్లూకోజ్, సుక్రోజ్ తదితర పదార్థాలు కలిపింది? లేనిదీ వీటి ద్వారా తెలుసుకోవచ్చు. ఇప్పటికే.. ఆహార కల్తీ నియంత్రణశాఖ అధికారులు వీటిని వినియోగించి తనిఖీలు చేపట్టారు. బుధవారం అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జి.వెంకటేశ్వరరావు, అధికారులు డి.నీరజ, ఎం. ప్రణుతి ఫ్లోరాలు వేదాయపాళెం, నవాబుపేట తదితర ప్రాంతాల్లో పాల డెయిరీల నుంచి నమూనాలు సేకరించారు. గత మూడు రోజుల్లో 18 నమూనాలు సేకరించి.. తదుపరి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపించారు.

శీతలీకరణ కేంద్రాలే కీలకం..

జిల్లాలో 500 వరకు పాలశీతలీకరణ కేంద్రాలు ఉండగా- వీటిల్లో చాలా వాటికి అనుమతులు లేవు. ఎవరెవరు ఎన్ని లీటర్లు తీసుకొస్తున్నారు? వారికి ఎన్ని పశువులు ఉన్నాయి? తదితర వివరాలు ఆరా తీస్తే సులువుగా కల్తీకి అడ్డుకట్ట వేయవచ్చు. కేంద్రాల ద్వారా విక్రేతలు లీటరు, అర లీటరు, పావు లీటరు పరిమాణాల్లో ప్లాస్టిక్ కవర్లలో ప్యాకింగ్ చేస్తున్నారు. సరైన విధానాలు, శుభ్రత పాటించకపోతే కల్తీ అయ్యే అవకాశం ఉంది. పాల ఉత్పత్తి తగ్గినప్పుడు కొందరు పాలపొడి కలుపుతున్నారు.

● అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... 'తనిఖీలు నిరంతరం కొనసాగుతాయి. దీంతో పాటు ప్రభుత్వం అందించిన గోడపత్రాల ద్వారా అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేస్తాం. ఫిర్యాదులు ఉంటే.. ప్రజలు ఆహార భద్రతా కార్యాలయంలో చేయొచ్చు' అన్నారు.

ప్రసన్నుడి బ్రహ్మోత్సవాలకు నేడు అంకురార్పణ

బిలకూటక్షేత్రం కొండబిట్రగుంట ప్రసన్నవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభం కానున్నాయి. ఆ మేరకు ఆలయం ముస్తాబైంది. ఉదయం 8 గంటలకు గిరి ప్రదక్షిణ, రాత్రి 7 గంటలకు అంకురార్పణ జరగనున్నాయి. మార్చి 3వ తేదీ రాత్రి 8.30 ప్రసన్నుడి కల్యాణోత్సవం జరగనుంది. – న్యూస్‌టుడే, బిట్రగుంట

పొర్లుకట్ట.. కడగండ్లే అకటా!

ఆత్మకూరు, న్యూస్‌టుడే: కోతకు గురైన గట్లు.. ఇష్టానుసారం తెగ్గొట్టిన కట్టలతో పెన్నా పొర్లుకట్టలు ఆందోళనకరంగా మారాయి. మరోవైపు జలవనరులశాఖకు ఈ ఏడాది బడ్జెట్‌లో పుష్కలంగా నిధులు కేటాయించినా.. పొర్లుకట్టలకు ప్రత్యేకంగా నిధులు ఇవ్వలేదు. దీంతో పటిష్టపరిచే పనులపై నీలినీడలు కమ్మాయి.

నిధులే.. అసలు సమస్య

గత ప్రభుత్వంలో ఇసుకాసురులు పొర్లుకట్టలకు యథేచ్ఛగా గండ్లు కొట్టారు. ఆపై 2020, 2021 వరదలకు పలుచోట్ల కోతకు గురయ్యాయి. ఈ మొత్తం పరిస్థితులు వరదల నష్ట తీవ్రతను పెంచాయి. జిల్లా రైతులు ఏకంగా రూ. 400 కోట్లకుపైగా నష్టాలు చవిచూశారు. అంత జరిగినా.. నాటి ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోలేదు. ఎఫ్‌డీఆర్ పనులు వచ్చినా.. గండ్లకు సమీపంలోని ఇసుకతోనే పూడ్చి సరిపెట్టడంతో సమస్యలు అలాగే ఉన్నాయి. కూటమి ప్రభుత్వం రాగానే.. పొర్లుకట్టల స్థితిగతులపై నివేదిక కోరింది. రూ. 300 కోట్లకు ప్రతిపాదనలు పంపినా.. ఆర్థికశాఖ నుంచి అవి వెనక్కు వచ్చాయి. అలా మొత్తంగా గ్రహణం పట్టింది. సమస్య తీవ్రత ఉన్న ప్రాంతాల్లో ఎఫ్‌డీఆర్ కింద పనులు మంజూరు చేసినా.. వాటిని ఇంకా చేపట్టలేదు.

4 లక్షల క్యూసెక్కులకు మించి వస్తే..

జిల్లాలో పెన్నానది 112 కి.మీ. ప్రవహించి.. బంగాళాఖాతంలో కలుస్తుంది. ప్రవాహ సామర్థ్యం 4 లక్షల క్యూసెక్కులే. గరిష్ఠ ప్రవాహ అంచనా పది లక్షల క్యూసెక్కులు కాగా.. ఇప్పటి వరకు 5.6 లక్షల క్యూసెక్కులే వచ్చాయి. అంటే గరిష్ఠ వరదలను తరలించే స్థితిలో నది లేదు. మరోవైపు సమీప పొలాల యజమానులు, ఇసుక అక్రమార్కుల చర్యలతో పొర్లుకట్టలు రూపు కోల్పోయి.. భయపెడుతున్నాయి. పటిష్టతకు ప్రస్తుతం అనువైన సమయం. ఇప్పుడు చేపడితే.. వరదల కాలానికి పూర్తవుతాయి. కానీ, ఆ దిశగా చర్యలు మాత్రం లేవు.

గడిచిన రెండేళ్లలో కూటమి ప్రభుత్వం సోమశిల జలాశయం నిర్వహణపై ప్రత్యేక దృష్టి నిలిపి.. భారీగా నీటి విడుదలకు అవకాశం లేకుండా జాగ్రత్త పడింది. క్షేత్రంలో పరిస్థితులను చూస్తే ఒకేసారి గరిష్ఠస్థాయి వరదలను నియంత్రించే వెసులుబాటు కనిపించడం లేదు. ఈ పరిస్థితులపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిసారించాల్సిన ఆవశ్యకత నెలకొంది.

ఎఫ్‌డీఆర్ కింద మరమ్మతులు

లోతట్టు ప్రాంతాల్లో కీలకమైన చోట్ల మరమ్మతులకు ఎఫ్‌డీఆర్ పనులు మంజూరయ్యాయి. ఆయా ప్రాంతాల్లో త్వరలోనే పనులు చేపట్టేందుకు సిద్ధమవుతున్నాం. – దేశీనాయక్, ఎస్ఈ, జలవనరులశాఖ

నేడు మేయర్ ఎన్నిక

దేవరకొండ సుజాతకే అవకాశం

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగర పాలక సంస్థ నూతన మేయర్ ఎన్నిక గురువారం జరగనుంది. ఆ మేరకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఉదయం 11 గంటలకు కార్యాలయంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో ప్రక్రియ జరగనుంది. ఇప్పటికే 53వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ సుజాత పేరును తెదేపా ఖరారు చేసింది. పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ వ్యూహరచన చేశారు.

తెదేపాకు 42, వైకాపాకు 15..

నగరంలో 54 డివిజన్లు ఉండగా.. ఒక కార్పొరేటర్ రాజీనామా చేశారు. దాంతో 53 మంది ఉన్నారు. వీరిలో తెదేపాకు 39 మందితో పాటు మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో కలిపి 42 ఓట్ల బలం ఉంది. వైకాపాకు 14 స్థానాలతో పాటు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఓటుతో 15 మాత్రమే ఉన్నాయి. చేతులు ఎత్తే పద్ధతిలో ఎన్నిక జరగనుంది. ఎవరికి ఎక్కువ ఓట్లు వస్తే.. వారు మేయర్‌గా ఎన్నికవుతారు. మాజీ మేయర్ పొట్లూరి స్రవంతి వైకాపా మద్దతుతో తటస్థంగా వ్యవహరిస్తున్నారు.

ఎక్కడి వాహనాలు అక్కడే..

కొండూరుసత్రం సమీపంలో చెన్నై- కోల్‌కతా జాతీయ రహదారిపై.. చెన్నై నుంచి కృష్ణపట్నం పోర్టుకు గాలి మర రెక్కలను తరలిస్తున్న వాహనం బుధవారం నిలిచిపోగా- ఆ ప్రభావంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. వాహన చోదకులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయం 10 నుంచి రాత్రి 11 గంటల వరకు అదే పరిస్థితి కొనసాగగా.. రెండు, మూడు కి.మీ. మేర వాహనాలు నిలిచిపోయాయి. రాత్రి 12 గంటల సమయంలోనూ వాహనాలు బారులు తీరాయి. – న్యూస్‌టుడే, మనుబోలు

కుళాయిల్లో అవినీతి ధార!

కొత్తది తీసుకోవాలంటే...

కనెక్షన్ రుసుం: రూ. 7000

ధరావత్తు: రూ. 1200

రహదారి ధ్వంసమవుతుంటే చలానా రూ.2,80 (గ్రావెల్), రూ. 370(సీసీ)

అధికారిక కనెక్షన్లు: 7,210

అనధికారికం:3,489 (సుమారుగా)

న్యూస్‌టుడే, కావలి: పురపాలక సంఘంలో అనధికార కుళాయి కనెక్షన్లు మంచినీటి సరఫరా వ్యవస్థను ఇప్పటికే తీవ్ర ప్రభావితం చేస్తుండగా- తాజాగా కొందరి చర్యలు కొత్త తలనొప్పులు తెచ్చిపెడుతున్నాయి. 'స్థానిక' బరిలో నిలవాలనుకుంటున్న ఆశావహులు కొన్ని ప్రాంతాల్లో అక్రమ కుళాయి కనెక్షన్లను ప్రోత్సహించడం

ఇష్టారాజ్యంగా అక్రమ కనెక్షన్లు

ఇబ్బందిగా మారింది. ఆపై అధికారులు ఎవరైనా వచ్చి అడిగితే మా పేరు చెప్పండి అని భరోసా ఇస్తుండడం- ఇదే అదనుగా కొందరు ఏకంగా ఓవర్‌హెడ్ ట్యాంకుల నుంచి నీటిని చేర్చే ప్రధాన సరఫరా పైపులను కూడా ధ్వంసం చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. రాజకీయ నాయకుల పేర్లు చెప్పగానే.. అధికారులు సైతం మిన్నకుండిపోతుండటం విమర్శలకు తావిస్తోంది.

ఇప్పటికే వేలాదిగా...

కావలి పట్టణంలో ఇప్పటికే వేలాదిగా అక్రమ కుళాయి కనెక్షన్లు ఉన్నాయి. 2018లో నిర్వహించిన సర్వేనే ఈ విషయాన్ని తేటతెల్లం చేసింది. పరిస్థితి చక్కదిద్దే చర్యలు మాత్రం నేటికీ లేవు. దాంతో ఒకరిని చూసి మరొకరు అన్నట్లు ఇష్టానుసారం కనెక్షన్లు వేసుకుంటున్నారు. తుఫాన్‌నగర్‌లో గతంలోనూ ఇలాంటి పరిస్థితి ఉండగా.. తాజాగా మరికొందరు తోడయ్యారు. ఇక పక్కనే ఉన్న వెంగళరావునగర్‌లో అయిదు వందల వరకు అనధికార కనెక్షన్లు ఉన్నట్లు సమాచారం. గృహ అవసరాలకే కాక.. హోటళ్లు, ఇతర వ్యాపారాలకూ ఇదే తరహా దుర్వినియోగం జరుగుతున్నా.. అధికారులు మిన్నకుండిపోతుండటం విమర్శలకు తావిస్తోంది.

దీనిపై పురపాలక సంఘం డీఈఈ సాయిరాం మాట్లాడుతూ.. 'తుఫాన్‌నగర్ ప్రాంతంలో అక్రమ కుళాయి కనెక్షన్లు మా దృష్టికి రాలేదు. వెంగళరావునగర్‌లో 500 వరకు ఉన్న మాట వాస్తవమే. ప్రత్యేక కార్యాచరణతో అన్నింటిపైనా చర్యలు తీసుకునేందుకు ప్రయత్నిస్తాం. నీటి సరఫరా వ్యవస్థను గాడిన పెడతామన్నారు.

స్క్రబ్ టైఫస్‌తో ఒకరి మృతి

బిట్రగుంట, న్యూస్‌టుడే: స్క్రబ్ టైఫస్ బారిన పడి జిల్లాలో మరొకరు మృతి చెందారు. బోగోలు మండలం నాగులవరానికి చెందిన కాండ్ర మల్లికార్జుననాయుడు(47) పిల్లల చదువుల నిమిత్తం కావలి పట్టణం వెంగళరావునగర్‌లో ఇల్లు అద్దెకు తీసుకుని నివాసం ఉంటున్నారు. స్వగ్రామంతో పాటు అత్తగారి గ్రామం జలదంకి మండలం కర్కోలుపాళెంలోని పొలాల్లో వ్యవసాయ పనులు చేస్తుంటారు. వారం రోజుల కిందట కాలికి ఏదో కుట్టినట్లు అనిపించినా.. పట్టించుకోలేదు. మరుసటి రోజు జ్వరం, వాంతులు, విరేచనాలు తీవ్రం కావడంతో కావలిలోని ఓ వైద్యశాలకు వెళ్లారు. అక్కడి వైద్యుడి సూచనల మేరకు.. మంగళవారం చెన్నైకి వెళ్లారు. ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించగా.. శరీరంలోని ముఖ్య అవయవాలు పూర్తిగా దెబ్బతిన్నట్లు గుర్తించారు. అంతలోనే ఓ గంట వ్యవధిలోనే మృతి చెందారు. 'సెప్సిస్ స్క్రబ్ టైఫస్'తో మృతి చెందినట్లు అక్కడి వైద్యులు నివేదిక ఇచ్చారని కుటుంబ సభ్యులు తెలిపారు. బుధవారం నాగులవరంలో అంత్యక్రియలు నిర్వహించినట్లు తెలిపారు. తహసీల్దారు శ్రీనివాసులురెడ్డి, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం సూచనల మేరకు వైద్య, పంచాయతీరాజ్‌శాఖ సిబ్బంది గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. దీనిపై జిల్లా ఎపిడమిక్ విభాగం అధికారి భాస్కర్‌రావు వివరణ కోరగా.. ర్యాపిడ్ టెస్టులో ఆ మేరకు నిర్ధారణ అయిందని, పూర్తిస్థాయి నివేదిక అనంతరం మరిన్ని వివరాలు తెలుస్తాయన్నారు. ఆ మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ట్రాక్టర్ వచ్చినా.. ట్రాలీ రాక!

నెరవేరని స్వచ్ఛ సంకల్పం

నిరుపయోగంగా ట్రాక్టర్ ఇంజిన్

న్యూస్‌టుడే, దుత్తలూరు: పంచాయతీల్లో స్వచ్ఛత కోసం ఒక్కో ట్రాక్టర్‌కు రూ. 6 లక్షలు వెచ్చించిన ప్రభుత్వం- రూ. 2.5 లక్షల ట్రాలీలు అందించకపోవడంతో ఏడాదిగా లక్ష్యం దెబ్బతింటోంది.

52 పంచాయతీలకు...

ఉమ్మడి జిల్లాలో 38 మండలాలు ఉండగా- 722 పంచాయతీలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం రెండు వేల జనాభా ఉన్న ప్రతి పంచాయతీకి స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కింద ట్రాక్టర్లు మంజూరు చేసింది. మొదటి విడతగా 52 పంచాయతీలకు రూ. 6 లక్షల విలువ చేసే ట్రాక్టర్లను ఇచ్చింది. ఇంత వరకు బాగానే ఉన్నా.. ఇంజిన్లను పంపిణీ చేసిన ప్రభుత్వం ట్రాలీలను ఇవ్వలేదు. దాంతో ఆ ఇంజిన్లు సైతం నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి.

లక్ష్యం ఇదే...

చెత్త సేకరణ, వ్యర్థాలను డంపింగ్ యార్డులు, చెత్త సంపద కేంద్రాలకు తరలించడం, హరిత హారం కార్యక్రమాలు, తాగు నీటి సరఫరా, అభివృద్ధి కార్యక్రమాలు, ఇతర బహుళ ప్రయోజనాలకు ఈ ట్రాక్టర్లను వినియోగించాల్సి ఉంది. రూ. 3.12 కోట్లు వెచ్చించి మంజూరు చేసిన ట్రాక్టర్లు వినియోగించకపోతే మరమ్మతులకు గురయ్యే అవకాశం ఉందన్న మాట వినిపిస్తోంది.

ప్రతిపాదనలు పంపించాం

ట్రాక్టర్లు మంజూరు చేసినా.. ట్రాలీలు ఇవ్వని విషయం వాస్తవమే. ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. త్వరలోనే మంజూరవుతాయి. వచ్చిన వెంటనే పంచాయతీలకు అప్పగిస్తాం. – వసుమతి, జిల్లా పంచాయతీ అధికారి

నైపుణ్యానికి అడుగులు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజనలో భాగంగా.. కేంద్ర, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థల ఆధ్వర్యంలో.. ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో. . మూడు నెలల పాటు పలు శిక్షణలు నిర్వహించనున్నారు. అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానించారు.

స్థానిక యువతకు...

స్థానిక యువతీ యువకులకు ఆహారం, వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాలు, కస్టమర్ కేర్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ వంటి విభాగాల్లో మూడు నెలల పాటు ప్రత్యేక శిక్షణ ఇస్తారు. వాటిపై పూర్తి అవగాహన కల్పిస్తారు. సద్వినియోగం ద్వారా భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని అధికారులు సూచిస్తున్నారు.

దరఖాస్తు ఇలా..

పదో తరగతి, ఆపైన చదివిన నిరుద్యోగ యువతీ యువకులు శిక్షణకు అర్హులు. ఆసక్తి ఉన్నవారు స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలి. ఇప్పటికే ప్రక్రియ ప్రారంభమైంది. శిక్షణ ఉచితం. పూర్తి చేసుకున్న వారికి సంబంధిత అంశాల్లో ధ్రువీకరణ పత్రం అందజేస్తారు. 10వ తరగతి, ఆపై చదివిన నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎ. శివప్రసాద్ సూచించారు.

లైంగిక వేధింపుల నిరోధానికి సమర్థ చర్యలు

మాట్లాడుతున్న రాయపాటి శైలజ

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టాన్ని సమర్థంగా అమలు చేసేందుకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేస్తామని మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పది మందికిపైగా మహిళా ఉద్యోగులు ఉన్నచోట అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో సుమారు 256 కమిటీలను ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేలా ఈ కమిటీలు చర్యలు తీసుకోవాలన్నారు. జేసీ మొగిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం శోచనీయమని, అలాంటి చర్యలను ఉపేక్షించేది లేదన్నారు. అనంతరం ఉద్యోగినులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆర్డీవో అనూష, మహిళా కమిషన్ సలహాదారు సూయజ్, డ్వామా పీడీ గంగాభవాని, అధికారులు పాల్గొన్నారు.

26 నుంచి రంగడి ఉత్సవాలు

సమీక్ష నిర్వహిస్తున్న ఆర్డీవో అనూష, నాయకులు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు రంగనాయకుల పేటలోని తల్పగిరి రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని ఆర్డీవో అనూష సూచించారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై బుధవారం ఆలయంలో వివిధ విభాగాల అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ నెల 26 నుంచి మార్చి 8వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. ఉత్సవాలకు వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. దర్శనం సాఫీగా జరిగేలా క్యూలైన్లు, మంచినీటి సౌకర్యం, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టిసారించాలని స్పష్టం చేశారు. విద్యుత్తు సరఫరాకు, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఉత్సవ కమిటీ ఛైర్మన్‌గా లెక్కల వెంకటరెడ్డిని నియమించినట్లు ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్ యాదవ్, తెదేపా నాయకుడు వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆయనతో పాటు ఇతర కమిటీ సభ్యులను సత్కరించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారి జనార్దన్‌రెడ్డి, ఈవో శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆకాశ యానం.. అక్రమాల విహారం

రెవెన్యూ అధికారుల చర్యలతో భూసేకరణలో చిక్కులు

అక్రమాలపై కలెక్టరుకు ఫిర్యాదు చేస్తున్న దామవరం రైతులు

దగదర్తి, న్యూస్‌టుడే: దగదర్తిలో విమానాశ్రయ భూసేకరణలో అడుగులు ముందుకు పడటం లేదు. అనేక చిక్కుముళ్లు ప్రతిబంధకంగా మారగా.. ఒకటి విప్పితే.. మరొకటి పడుతూనే ఉన్నాయి. ఇందుకు గతంలో ఇన్‌ఛార్జి తహసీల్దారుగా పని చేసి సస్పెండైన వారితో పాటు మరి కొందరు అధికారుల నిర్వాకమే కారణంగా తెలుస్తోంది.

అక్రమాలకు దారులు

● దామవరంలోని సర్వే నంబరు 1-1లో శాశ్వత లీజుదారులకు 700 ఎకరాల భూమి ఉంది. అందులో 418.14 ఎకరాలు విమానాశ్రయానికి కేటాయించారు. ఎకరాకు రూ. 13 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని ప్రభుత్వం గత నెలలోనే ఉత్తర్వులు ఇచ్చింది. ఇక్కడ సంబంధం లేని 15 మంది పేర్లు జాబితాలో చేరాయి. వారిని శాశ్వత లీజుదారులని ఉన్నతాధికారులను నమ్మించారు. అర్హుల పేర్లు లేకపోవడంతో.. కొందరు ఆందోళనబాట పట్టారు.

● కౌరుగుంటలో సర్వే నంబరు 334, 335లో 85 ఎకరాల సీజేఎఫ్ఎస్ భూముల విషయంలో వారసత్వ నిర్ణయం, లబ్ధిదారుల పేర్లలో తప్పులు, కొనుగోలు, అమ్మకాలు వంటి విషయాలు అధికారులకు వరంగా మారాయి. గతంలో సర్వే బృందం పరిహారం ఇచ్చేందుకు వీలుకాదని తేల్చిన వారికే.. ఇప్పుడు ఇచ్చేందుకు సిద్ధమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి.

"విమానాశ్రయం ప్రతిపాదనతో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఎకరం రూ. 30 నుంచి రూ. 50 లక్షల వరకు పలుకుతోంది. ప్రభుత్వం సేకరించిన భూమికి ఎకరాకు రూ. 13 లక్షల చొప్పున తీసుకోవడానికి గతంలో రైతులు సమ్మతించారు. ఈ ప్రక్రియ జాప్యం జరగడం కొందరు అధికారులకు వరంగా మారింది. భూసేకరణ జాబితా రికార్డులు తారుమారు చేసి.. వాటిని రైతులకు ఇవ్వకుండా తొక్కిపెట్టారు."

అర్హులకే పరిహారం

విమానాశ్రయ భూసేకరణలో అర్హులైన వారికే పరిహారం ఇస్తున్నాం. గ్రామ సభల్లో ఎంపిక చేస్తున్నాం. దామవరంలో సర్వే నంబరు 1-1లో 418.14 ఎకరాల విషయంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం. – లాజరస్, తహసీల్దార్

ఆర్డీవో సన్నీవంశీకృష్ణ జీఏడీకి అటాచ్

గూడూరు డీఎస్పీ గీతాకుమారి బదిలీ

కావలి, గూడూరుపట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 26 మంది ఆర్డీవోలను జీఏడీ(సాధారణ పరిపాలనశాఖ)కి అటాచ్ చేస్తూ బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. వారిలో కావలి ఆర్డీవో ఎం.సన్నీ వంశీకృష్ణ కూడా ఉన్నారు. ఈయన ఏడాదిన్నరగా కావలిలో విధులు నిర్వహిస్తున్నారు. ఇక గూడూరు డీఎస్పీ డాక్టర్ పి.గీతా కుమారిని హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్టు చేయాలని ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈమె గత ఏడాది జనవరి 20వ తేదీ ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. ఏడాదికిపైగా గూడూరు డివిజన్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేసి.. గుర్తింపు పొందారు.

విజయవాడలోని ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో రెండో రోజు బుధవారం కూడా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్రీడా పోటీలు అదే ఉత్సాహంతో కొనసాగాయి. పోటీల్లో భాగంగా అభివాదం చేస్తున్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తదితరులు

విశ్రాంత కమిషనర్, ముగ్గురు అధికారులపై విచారణ

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ఓ అపార్ట్‌మెంట్‌లో.. అయిదో అంతస్తు నిర్మాణంలో ఉల్లంఘనలను పట్టించుకోలేదన్న ఆరోపణలపై విశ్రాంత కమిషనర్ టీఎస్ఆర్ ఆంజనేయులుతో పాటు అప్పటి టీపీవో హరిదాసు, టీపీఎస్ పి.గురువారెడ్డి, టీపీబీవో కె.దశయ్యపై రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. విచారణాధికారిగా అనిశా ఇన్‌స్పెక్టర్ ఎ.వెంకటేశ్వరరావును నియమిస్తూ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

దినదిన గండం.. భవనాలకెన్నడో మోక్షం!

90 శాతం పశువైద్యశాలలు శిథిలావస్థలోనే..

'కోవూరు నియోజకవర్గ పరిధిలోని కొడవలూరు, చౌకిచర్ల, మినగల్లు, మైపాడు గ్రామాల్లోని పశువైద్యశాలల పరిస్థితి దయనీయంగా ఉంది. ఆ భవనాలు ఎప్పుడు కూలిపోతాయో తెలియకుండా ఉంది. వాటిని చక్కదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి.' – అసెంబ్లీలో మంగళవారం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రస్తావన ఇది

క్షేత్రంలో చూస్తే.. ఒక్క ఈ నియోజకవర్గంలోనే కాదు.. జిల్లా వ్యాప్తంగా పశువుల ఆసుపత్రుల తీరు ఇలాగే ఉంది. తక్షణం దృష్టిసారించాల్సిన ఆవశ్యకత నెలకొంది.



దెబ్బతిన్న కొడవలూరు పశువైద్యశాల భవనం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), మర్రిపాడు, న్యూస్‌టుడే:

జిల్లాలో వ్యవసాయం తర్వాత పాడిపరిశ్రమకు ఎంతో ప్రాధాన్యం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో అధికశాతం మంది చిన్న, సన్నకారు రైతులు పశుపోషణపైనే ఆధారపడి జీవిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా తెల్ల పశువులు 58,370, గేదెలు 5,52,647, గొర్రెలు 11,38,987, మేకలు 3,90,793, పౌల్ట్రీ కోళ్లు 15,56,289, బాతులు 5,21,235 తదితరాలు ఉన్నాయి. వీటికి రోగ నిర్ధారణ పరీక్షలు, చికిత్సలు అందించేందుకు జిల్లా కేంద్రంలో బహువిధ పశువైద్యశాల ఉండగా.. నెల్లూరు, కావలి, కందుకూరు డివిజన్ల పరిధిలో 19 ప్రాంతీయ పశువైద్యశాలలు(ఏవీహెచ్ఎస్), వెటర్నరీ డిస్పెన్సరీ(వీడీ) 89 ఉన్నాయి. ఇవిగాక.. గ్రామీణ పశుగణ కేంద్రాలు(ఆర్ఎల్‌యూ) 61, రైతు సేవా కేంద్రాలు 544 వరకు ఉన్నాయి. మొత్తంగా భవనాలు శిథిలావస్థకు చేరడంతో.. వైద్య సేవలపైనా ఆ ప్రభావం పడుతోంది.

ఏళ్లు గడిచిపోవడంతో...

ప్రస్తుతం ఉన్న పశువైద్యశాలల భవనాలు నిర్మించి ఏళ్లు గడిచిపోవడంతో 90 శాతానికి పైగా శిథిలావస్థకు చేరాయి. అత్యధిక చోట్ల ఇనుప చువ్వలు బయటపడి, తుప్పుపట్టి.. పెచ్చులూడి కనిపిస్తున్నాయి. దాంతో ఉద్యోగులు, సిబ్బంది భయం భయంగా విధులు నిర్వహిస్తున్నారు. పైగా మందులు, సామగ్రి ఒకే చోట పెట్టుకోవడం సమస్యగా మారింది. 2014-19లో ఆర్ఐడీఎఫ్ పథకం కింద కొన్ని ఆసుపత్రి, కార్యాలయ భవనాలు నిర్మించారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం నాడు-నేడు కింద నిర్మిస్తామని చెప్పినా.. అవి ప్రకటనలకే పరిమితమయ్యాయి. భవన నిర్మాణాలకు సంబంధించిన వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని చెబుతున్నారు.

(c) eenadu

గేటు ధ్వంసమై మూడేళ్లు..!

పొదలకూరు మండలం కనపర్తి ఎస్సీ కాలనీలోని మండల పరిషత్తు పాఠశాలకు ఏర్పాటు చేసిన గేటు ధ్వంసమై మూడేళ్లు దాటినా పట్టించుకునే వారే లేరు. పశువులు, పందులు, కుక్కలు నిత్యం పాఠశాల ఆవరణలోకి వస్తుండడంతో ఎక్కడ తమపై దాడి చేస్తాయేమోనని విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం పాఠశాలలో యాభైకి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అధికారులు స్పందించి గేటు ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు విన్నవిస్తున్నారు. - న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

సర్వీసు రోడ్డు.. మందుబాబులకు అడ్డా

కోవూరు మండలం పడుగుపాడు జాతీయ రహదారిపై ఇనమడుగు సెంటర్ వద్ద సర్వీసు రోడ్డు మందుబాబులకు అడ్డాగా మారింది. నిత్యం వేగంగా వాహనాలు వస్తుండడంతో మహిళలు, వృద్ధులు, స్థానికులు సర్వీసు రోడ్డులోకి వెళ్లాలంటే భయపడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే రహదారి పక్కన మద్యం దుకాణం ఏర్పాటు చేయడంతో పలువురు వాహనాలు ఆపడం, కొందరు అక్కడే తాగడంతో స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు, పోలీసులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కోవూరు

ఇక్కడే ఆపుదాం.. ఎవరడుగుతారో చూద్దాం

చిల్లకూరు మండల పరిధిలో కోల్‌కత-చెన్నై జాతీయ రహదారి 12కి.మీ విస్తరించింది. స్థానిక పోలీసు స్టేషన్, వరగలి అడ్డరోడ్డు, కోట అడ్డరోడ్డు కూడలి, పత్రగుంట తదితర ప్రాంతాలను బ్లాక్‌స్పాట్లుగా గుర్తించారు. గతేడాది జరిగిన 11 ప్రమాదాల్లో ఆరుగురు మృత్యువాత పడగా.. 16 మంది క్షతగాత్రులయ్యారు. రహదారి పక్కన వాహనాలు నిలపడం, మితిమీరిన వేగంతో రావడమేనని అధికారులు గుర్తించారు. రవాణా, పోలీసు అధికారులు స్పందించి రోడ్డుపై వాహనాలు నిలపకుండా చూడాలని పలువురు విన్నవిస్తున్నారు. - న్యూస్‌టుడే, చిల్లకూరు

విద్యార్థుల్లో నైపుణ్యాలు వెలికితీద్దాం

పోటీల్లో గెలుపొందిన విద్యార్థులతో అధికారులు

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, సమగ్ర శిక్షా అభియాన్ సంయుక్తంగా నిర్వహించిన మండల స్థాయి భాషోత్సవ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని డీఈవో బాలాజీరావు అన్నారు. పల్లిపాడులోని వైట్ కళాశాలలో బుధవారం జరిగిన ఒక రోజు జిల్లా స్థాయి భాషోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 44 పాఠశాలల నుంచి మండల స్థాయిలో ప్రతిభ చూపిన 380 మంది విద్యార్థులు పాల్గొన్నారు. చదవడం, రాయడం, క్విజ్, పాటలు, డ్యాన్స్, పోటీల్లో గెలుపొందిన వారికి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

కుర్చీలను ప్రారంభిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

దాతలు ముందుకు రావడం అభినందనీయం: కలెక్టర్

నెల్లూరు(ఆర్టీసీ), న్యూస్‌టుడే: ఆర్టీసీలో సౌకర్యాలు మెరుగుపరిచేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. కృష్ణపట్నం పోర్టు కంపెనీ ఆర్టీసీకి 50 స్టెయిన్‌లెస్ స్టీల్ కుర్చీలను అందజేసింది. వీటిని నెల్లూరు ప్రధాన బస్టాండులో బుధవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజా రవాణాలో కీలకమైన ఆర్టీసీ బస్టాండ్లలో దాతలు సదుపాయాలు కల్పించడం ముదావహమన్నారు. జోనల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీలో ప్రయాణం సురక్షితమన్నారు. ఆర్టీసీ నెల్లూరు జోన్ ఈడీ నాగేంద్రప్రసాద్, కృష్ణపట్నం పోర్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గంటా బాలకృష్ణ, జిల్లా ప్రజా రవాణా అధికారి షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రైస్కూటీల మంజూరుకు 27న ముఖాముఖి

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: ట్రై స్కూటీల మంజూరు కోసం విభిన్న ప్రతిభావంతులకు ఈ నెల 27వ తేదీ ముఖాముఖి నిర్వహిస్తున్నట్లు విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ జిల్లా మేనేజర్ మహమ్మద్ ఆయూబ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో ఇవి జరుగుతాయన్నారు. దరఖాస్తు చేసుకున్న విభిన్న ప్రతిభావంతులు సదరం, ఆధార్, విద్యార్హత, ఆదాయ, కుల ధ్రువీకరణ, సెల్ఫ్ డిక్లరేషన్, డ్రైవింగ్ లైసెన్స్, స్వయం ఉపాధికి సంబంధించిన అధికారులు ఇచ్చిన ఒరిజనల్ పత్రాలతో హాజరుకావాలని సూచించారు.

గండ్లు పడి ఎన్నాళ్లు.. బాగుచేసేందుకు ఎన్నేళ్లు..!

న్యూస్‌టుడే, పొదలకూరు, తోటపల్లిగూడూరు, గూడూరు పట్టణం, రాపూరు

ప్రతి ఏటా భారీ వర్షాల సమయంలో నీరు అధికంగా చేరి చెరువు కట్టలు దెబ్బతింటున్నాయి. బలహీనంగా ఉన్న చోట గండిపడి పొలాలకు నీరు ముంచెత్తుతోంది. గతేడాది నవంబరు, డిసెంబరులో వచ్చిన విపత్తులతో చెరువులకు గండి పడి పొలాలన్నీ జలమయమయ్యాయి. కూటమి ప్రభుత్వం చెరువు కట్టలు బలోపేతం చేసేలా అధికారులతో అంచనాలు రూపొందించారు. గూడూరు, కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి, నెల్లూరు రూరల్, ఆత్మకూరు, కావలి నియోజకవర్గాల పరిధిలో చెరువులు, పొర్లుకట్టలను వైకాపా పాలనలో మట్టి తరలించి కొల్లగొట్టారు. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో నేటికీ సమస్యలు తలెత్తుతున్నాయి.

దెబ్బతిన్న రావి చెరువు తూము రెగ్యులేటర్

- గూడూరు మండల పరిధిలోని 33 గ్రామాల్లో 40 చెరువులున్నాయి. 19 భారీ, 21 చిన్న చెరువులున్నాయి. గతేడాది 22 చెరువుల్లో పనులు చేసేందుకు రూ.2 కోట్లు ఎస్టీఆర్ నిధులు కేటాయిస్తే కేవలం 9 చెరువుల మాత్రమే పనులు పూర్తిచేసిన గుత్తేదారులు మిగిలిన చెరువుల పనులు ప్రారంభించలేదు. పలు చెరువులు కాలువలు, తూములు దెబ్బతిని నిరంతరం వృథాగా పోతోంది.

60 చెరువులు మరమ్మతులు ప్రతిపాదనలకే పరిమితం

అంకుపల్లి చెరువు కట్ట దుస్థితి

- సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని పొదలకూరు మండల పరిధిలో 60 చెరువులకుపైగా ఉన్నాయి. గతంలో తెదేపా ప్రభుత్వం ఉన్నప్పుడు నీరు-చెట్టు పథకంలో చెరువులు, తూములు, కలుజులు చేసిన పనులే తప్ప వైకాపా పాలనలో శాశ్వత పనులు చేసిన దాఖలాలు లేవు. పొదలకూరు, ఇనుకుర్తి, అంకుపల్లి చెరువులు అధ్వానంగా ఉన్నాయి.

- తోటపల్లిగూడూరు మండలంలో చిన్నచెరుకూరు, వరిగొండ, తోటపల్లిగూడూరు, వరకవిపూడి లాంటి చిన్న చెరువులతో పాటు కోడూరు మేజర్ చెరువు ఉంది. గత పాలనలో తోటపల్లిగూడూరు, వరకవిపూడి చెరువుల్లో ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలతో కట్టలు బలహీనంగా మారాయి. మూడేళ్ల క్రితం భారీవర్షాలకు వరదలు రావడంతో చెరువుకట్టకు గండి పడితే అప్పటి నుంచి పూడ్చలేదు.

- కోవూరులో చెరువు కరకట్ట ఆక్రమణలకు గురైంది. గృహాలు నిర్మించడంతో ప్రతి ఏడాది వరదలకు ముంపునకు గురవుతోంది. కట్టపై నివసిస్తున్న 70 కుటుంబాలకు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఇళ్ల స్థలాలు మంజూరు చేశారు. వారిని ఖాళీ చేయించి బాగు చేయాలని సాగుదారులు విన్నవిస్తున్నారు.

- వెంకటగిరి నియోజకవర్గ పరిధిలోని రాపూరు మండలంలో గోనుపల్లి సాగునీటి చెరువుకట్ట అయిదేళ్ల క్రితం గండి పడింది. అప్పటి నుంచి ఎవరూ పట్టించుకోకపోవడంతో 60 ఎకరాల ఆయకట్టు సాగుకు నోచుకోలేదు. పెద్దచెరువు, దాబల చెరువు, అగర్త(చెరువు), ఈదల చెరువు తదితర చెరువులు ఆక్రమణలకు గురవుతున్నా పట్టించుకునేవారు లేరు.

లోక్‌అదాలత్ డిఫెన్స్ కౌన్సిల్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు(లీగల్), న్యూస్‌టుడే: లోక్ అదాలత్ కేసులకు సంబంధించిన డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పోస్టులకు అర్హులైన న్యాయవాదుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పోస్టుకు దరఖాస్తు చేసుకునే వారు న్యాయవాదిగా క్రిమినల్ కేసులు వాదించడంలో ఏడేళ్ల అనుభవం ఉండాలన్నారు. అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పోస్టులు ఉన్నాయన్నారు. వీటికి దరఖాస్తు చేసుకునే వారు కనీసం మూడేళ్ల అనుభవం, క్రిమినల్ ప్రాక్టీస్ కలిగి ఉండాలని వివరించారు. మార్చి 16వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు

పరీక్షా కేంద్రాన్ని సందర్శిస్తున్న ఆర్‌ఐవో వరప్రసాదరావు

నెల్లూరు (టౌన్), న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లిష్ పరీక్ష బుధవారం 82 కేంద్రాల్లో ప్రశాంతంగా జరిగింది. 27,790 మంది విద్యార్థులకు 26,891 మంది హాజరయ్యారు. ఆర్‌ఐవో టి.వరప్రసాదరావు నెల్లూరులోని బీవీనగర్‌లో విశ్వసాయి, కిషోర్ రత్నం, ఓవెల్, స్టోన్‌హౌస్‌పేటలోని కృష్ణచైతన్య, కేవీసీ కళాశాలలను తనిఖీ చేశారు.

బ్యాంకు మేనేజరు మోసం చేశారని కేసు

కావలి, న్యూస్‌టుడే: బంగారం ధర పెరుగుతోందని, బ్యాంకుల్లో తనఖా పెట్టి విడుదల కాని ఆభరణాలను.. తక్కువ మొత్తాలకు ఇప్పిస్తామంటూ నగదు తీసుకొని ఇవ్వడం లేదన్న ఫిర్యాదు మేరకు కావలి ఒకటో పట్టణ పోలీసులు బుధవారం కేసునమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. పల్నాడు జిల్లా చిలకలూరుపేటకు చెందిన పువ్వాడ సునీల్, తన మిత్రుడైన ఒక ప్రైవేట్ బ్యాంక్ మేనేజర్ మాటలు నమ్మి కావలి బ్యాంకులో ఉన్న ఖాతాకు రూ.35 లక్షలు జమచేశారు. కొన్ని రోజులుగా బంగారం ఇవ్వకుండా, నగదు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో బాధితుడు జిల్లా ఎస్పీ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. అక్కడి నుంచి వచ్చిన ఆదేశాలతో పోలీసులు కేసునమోదు చేశారు.

అనుమతుల్లేకుండా సాగు చేస్తే చర్యలు

మనుబోలు, న్యూస్‌టుడే: ఎక్కడైనా అనుమతుల్లేకుండా రొయ్యలు, చేపల పెంపకం చేపడితే చర్యలు తప్పవని మత్స్యశాఖ జేడీ శాంతి హెచ్చరించారు. మండలంలోని బద్దెవోలు, పిడూరుపాలెం గ్రామాల్లో ఆమె బుధవారం పర్యటించారు. అక్కడ సాగుచేస్తున్న రొయ్యలు, చేపల చెరువులను పరిశీలించి రైతులతో మాట్లాడారు. రొయ్యలు, చేపల గుంతలు సాగు చేస్తున్న రైతులు లైసెన్సు తప్పక కలిగి ఉండాలన్నారు. లేనివారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనధికారికంగా సాగు చేస్తే విద్యుత్తు సరఫరా నిలిపేస్తామని చెప్పారు. కొందరు రైతులకు నోటీసులు జారీ చేశామన్నారు. కార్యక్రమంతో మత్స్యశాఖ ఏడీ చాంద్‌బాషా, సహాయ పరిశీలకుడు సంజయ్ స్టీఫెన్, సిబ్బంది గురుప్రసాద్, కమల తదితరులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న మత్స్యశాఖ జేడీ శాంతి

విడవలూరు డిగ్రీ కళాశాలకు ఐఎస్‌వో సర్టిఫికెట్

విడవలూరు, న్యూస్‌టుడే: విడవలూరులోని పీఆర్‌ఆర్ అండ్ వీఎస్ డిగ్రీ కళాశాలకు ఐఎస్‌వో సర్టిఫికెట్ వచ్చినట్లు ప్రిన్సిపల్ డా.సుజాత బుధవారం తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరానికి విద్యార్థులకు అందిస్తున్న విద్యాప్రమాణాలను పరిశీలించి ఈ ధ్రువపత్రం అధికారులు ప్రదానం చేశారన్నారు. ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, విక్రమ సింహపురి యూనివర్సిటీ వారు నెల్లూరులో నిర్వహించిన కార్యక్రమంలో అందజేసినట్లు పేర్కొన్నారు. కళాశాల అభివృద్ధి, వివిధ కోర్సులు వచ్చే అవకాశముందని వివరించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

గురుకుల ప్రవేశ పరీక్ష 8కి వాయిదా

నెల్లూరు (టౌన్), తోటపల్లిగూడూరు: అంబేడ్కర్ గురుకులాల్లో ఆరు నుంచి పదో తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ చేసేందుకు నిర్వహించే ప్రవేశ పరీక్షను వచ్చే నెల ఎనిమిదో తేదీకి వాయిదా వేశారు. ఈ విషయాన్ని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా సమన్వయకర్త సి.ప్రభావతమ్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా మార్చి రెండో తేదీ నిర్వహించాలని నిర్ణయించగా. . తొమ్మిదో తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నందున విద్యా శాఖ ఆదేశాలతో వాయిదా వేసినట్లు వివరించారు.

జనసేనలో పలువురి చేరిక

ఈనాడు, అమరావతి: జిల్లాకు చెందిన పలువురు జనసేన పార్టీలో చేరారు. ఎమ్మెల్సీ, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు, మరో ప్రధానకార్యదర్శి తాళ్లూరి రామ్ ఆధ్వర్యంలో బుధవారం విజయవాడలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పప్పు నారాయణ, పప్పు సాయిరామ్, పప్పు లక్ష్మీనారాయణ, ఖాజా మియా, పేరంశెట్టి హరిబాబు, సయ్యద్ షాజహాన్, కోడూరు వెంకటరామిరెడ్డి, నున్న మురళీమోహన్, నున్నం శ్రీనివాసులు నాయుడు, గుండు సుబ్రహ్మణ్యం, గాదిరాజు జీవన్ కృష్ణ, రమణ సురేశ్, బాచుపల్లి మల్లికార్జున, గునకల ధనుంజయరావు, కావలి వెంకట సుబ్బయ్య తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కష్టపడే కార్యకర్తలకు అర్హతల మేరకు పదవులు వస్తాయని పేర్కొన్నారు.

పరిమితికి మించి రసాయనాలు వాడొద్దు

వరి పంటను పరిశీలిస్తున్న సీఐపీఎంసీ బృందం

దగదర్తి,న్యూస్‌టుడే: పంట సాగులో పరిమితికి మించి రసాయనాలు వాడొద్దని సెంట్రల్ ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్(సీఐపీఎంసీ) విజయవాడ జాయింట్ డైరెక్టర్ మనోజ్ పూరి గోస్వామి అన్నారు. బుధవారం సీఐపీఎంసీ అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ అనిల్ కుమార్‌తో కలిసి మండలంలోని శ్రీరామపురం, రామలింగాపురం, తురిమెర్లలోని వరి పొలాలను పరిశీలించారు. పంటలో వివిధ రకాల చీడపీడల సంభావ్యతను క్షేత్రస్థాయిలో గుర్తించేందుకు పర్యటించినట్లు తెలిపారు. వరి పంటలో తెగుళ్లు, దోమపోటు ఎక్కువగా కనిపించిందన్నారు. పరిమితికి మించి ఎరువులు పిచికారీ చేయొద్దన్నారు. రైతులకు పలు సూచనలు చేశారు. మండల వ్యవసాయశాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, విస్తరణ అధికారి పెంచలరాజు, శ్రీరామపురం పీఏసీఎస్ ఛైర్మన్ రవి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

బాల్యం.. ఆరోగ్య ప్రగతే ధ్యేయం

జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలు : 2934
ఆరేళ్లలోపు చిన్నారులు : 1.26 లక్షలు

న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

జన్యుపర లోపాలతో కొందరు.. పోషకాహార లోపంతో శారీరక ఎదుగుదల లోపించి రక్తహీనతతో మరి కొందరు.. ఇలా పసి ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయి. ఆటపాటలతో ఆనందంగా గడపాల్సిన బాల్యం వ్యాధులతో భారంగా మారుతోంది. శిశు మరణాల తగ్గించేందుకు కృషి చేస్తున్నా ఇంకా పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడలేదు. ఈ నేపథ్యంలో చిన్నారుల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణతో క్షేత్రస్థాయిలో క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటుంది. ఆ దిశగా బాలల ఆరోగ్య రక్షణకు కార్యాచరణ రూపొందించింది.

అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కల్పిస్తున్న కోడూరు పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ హేనా

రాష్ట్రీయ బాలస్వాస్థ్య కార్యక్రమం అమల్లో భాగంగా పిల్లల వ్యక్తిగత వివరాల నమోదుకు వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పర్యవేక్షణలో అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ప్రగతి రికార్డు కార్డులను ముద్రించింది. ఇప్పటికే ప్రభుత్వాసుపత్రులకు చేరవేశారు. అక్కడి నుంచి ఆయా ప్రాంతాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్నారు.

- ఆరోగ్య రక్ష పుస్తకంపై చిన్నారుల ఫొటో అతికిస్తారు. అంగన్‌వాడీ, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, సీహెచ్‌సీ, పీహెచ్‌సీ వైద్యుల పేరు, సంప్రదించాల్సిన చరవాణి సంఖ్య నమోదు చేస్తారు.
- శిశువు పూర్తి పేరు, లింగం, పుట్టిన తేదీ, వయసు, తల్లి కడుపులో ఎన్ని వారాలు పెరిగి జన్మించింది. పుట్టిన సమయంలో బరువు, తల్లిదండ్రుల వివరాలు, ఆధార్ సంఖ్య, రక్తం గ్రూప్ ఏదైనా ఆరోగ్య సమస్యలుంటే నమోదు చేస్తారు.
- కుటుంబ సభ్యుల్లో ఆరోగ్య సమస్యలు, చిన్నారుల చిరునామా, తల్లిదండ్రుల చరవాణి నంబరు పొందుపరుస్తారు. ఆరోగ్య సమస్యలు, పుట్టుక లోపాలు, చిన్న వయసులో పోషకాహార సమస్యలు, రోగాలు, వయసుకు తగ్గ శారీరక, మానసిక పెరుగుదల లోపం, వైకల్యం వివరాలన్నీ పుస్తకంలో సమగ్రంగా నమోదు చేస్తారు.
- కోడూరు పీహెచ్‌సీ వైద్యాధికారిణి హేనా మాట్లాడుతూ పుస్తకంలో చిన్నారుల ఆరోగ్య వివరాలు పొందుపరచడం ద్వారా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. పుస్తకం చూడగానే అవగాహన వస్తుందన్నారు.

BUCHIREDDYPALEM MUNICIPALITY-SPSR NELLORE DISTRICT
E-PROCUREMENT NOTICE
APUFIDC/ENG/MAE/2025-26
No of Works: 02 Est. contract Value: 159.72 Lakhs
Bid Document downloading start date: 27/02/2026. 11.00 AM
Bid Document Downloading end date: 17/03/2026, 05:00 PM
Further details can be seen at e-procurement market place in www.eprocurement.gov.in Officer inviting Bids Municipal Commissioner, Buchireddypalem Municipality. A.P.
Sd/- Commissioner, Buchireddypalem Municipality, SPSR Nellore District.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ.15,341
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ.1,22,728
వెండి గ్రాము :	రూ.283.80

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	139
లేయర్	90
బ్రాయిలర్స్	248
బ్రాయిలర్ స్కిన్‌లెస్	274
లేయర్ మాంసం	153

APS RTC
టెండరు ప్రకటన
పల్లె వెలుగు
నెల్లూరు జిల్లా పరిధిలోని వివిధ డిపోలకు సంబంధించిన బస్ స్టేషన్‌లలో స్టాల్స్/ షాపులు, ఫాస్ట్‌ఫుడ్స్, క్యాంటీన్, ఖాళీ స్థలములలో వ్యాపారములు చేసుకొనుటకు అనుభవము, ఆసక్తి గల వ్యాపారస్తుల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు సంబంధిత డిపో మేనేజర్ల వారి కార్యాలయములలో తేది.26-02-2026 నుండి తేది.09-03-2026 వరకు అన్ని ఆఫీసు పనిదినములలో ఉ॥10.30 గం॥ల నుండి సా॥5.00 గం॥ల వరకు అమ్మబడును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములు తేది.10-03-2026న ఉ॥10.30 గం॥ల నుండి మ॥2.00 గం॥ల లోపున జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయం, నెల్లూరు నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సు నందు వేయవలెను. అదేరోజు మ.3.00 గం॥లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ :https://apsrtc.ap.gov.in లో tenders ను చూడగలరు. (4) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు రద్దుచేయుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.
నెం. O2/437(36)/2026-DPTO(N),తేది:24-02-2026 సం/- జిల్లా ప్రజారవాణా అధికారి, నెల్లూరు.

రౌడీషీటరు కిట్టూపై పీడీ యాక్ట్

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: రౌడీషీటరు కిట్టూపై వేదాయపాలెం పోలీసులు బుధవారం పీడీ యాక్ట్ ప్రయోగించారు. పొదలకూరు రోడ్డు జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలో ఉంటున్న శివకుమార్ కృష్ణ అలియాస్ కిట్టుపై ఏడు కేసులు ఉన్నాయి. వేదాయపాలెం పోలీసు స్టేషన్‌లో రౌడీషీటు ఉంది. గత ఏడాది జరిగిన రౌడీషీటరు చింటూ హత్య కేసులో నిందితుడు. పోలీసులు పదేపదే కౌన్సిలింగ్ ఇచ్చినా మార్పు రాకపోవడంతో కలెక్టరు హిమాన్షు శుక్లా అనుమతితో పీడీ యాక్ట్ నమోదు చేసి కడప కేంద్ర కారాగారానికి తరలించినట్లు వేదాయపాలెం ఇన్‌స్పెక్టరు కె.శ్రీనివాసరావు వెల్లడించారు. స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు ఎనిమిది మందిని ఈచట్టంలో జైలుకు పంపించినట్లు తెలిపారు.

చెట్టును ఢీకొన్న కారు.. ఒకరి మృతి

చేజర్ల, న్యూస్‌టుడే: చెట్టును ఢీకొని కారులో ఉన్న ఓ వ్యక్తి మృతిచెందగా.. మరో వ్యక్తి కోమాలోకి వెళ్లిన ఘటన మండలంలోని ఆదూరుపల్లిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగుకు చెందిన జయరాముడు(50), ప్రసాద్ అనే ఇద్దరు వ్యక్తులు.. నిమ్మకాయల ఎగుమతి వ్యాపారం చేస్తుంటారు. ఆ క్రమంలోనే బుధవారం చేజర్ల మండలం వావిలేరుకు వచ్చారు. కొంత మంది నిమ్మ రైతులతో ఒప్పందం చేసుకున్నారు. తిరిగి తమ సొంతూరికి కారులో బయల్దేరారు. ఆదూరుపల్లి గురుకుల పాఠశాల ఎదురుగా రహదారి అంచునున్న చెట్టును ఢీకొట్టారు. జయరాముడు అక్కడికక్కడే మృతిచెందగా.. ప్రసాద్ తీవ్రంగా గాయపడడంతో కోమాలోకి వెళ్లారు. స్థానికులు 108 వాహనంలో నెల్లూరులోని వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న కుటుంబసభ్యులు అక్కడికి చేరుకున్నారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అబ్జర్వేషన్ హోమ్‌కు బాలుడి తరలింపు

ఉదయగిరి: ఉదయగిరి పరిధిలో ఓ బాలుడు.. బాలికను నమ్మించి గర్భిణిని చేసిన ఉదంతంపై పోక్సో కేసు నమోదు కాగా.. నిందితుడ్ని పోలీసులు అరెస్టు చేశారు. నెల్లూరు జువైనల్ కోర్టులో హాజరుపరచగా.. న్యాయమూర్తి వచ్చేనెల 5వ తేదీ వరకు తిరుపతిలోని అబ్జర్వేషన్ హోమ్‌కు తరలించాలని తీర్పు ఇచ్చినట్లు బుధవారం ఎస్సై కె.ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

ప్రేమించాలని వేధిస్తున్న యువకుడిపై పోక్సో కేసు

మనుబోలు, న్యూస్‌టుడే: తనను వేధిస్తున్నాడంటూ బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మంగళవారం రాత్రి యువకుడిపై పోక్సో కేసు నమోదు చేశారు. మండలంలోని ఒక గ్రామానికి చెందిన బాలికను యువకుడు ప్రేమించాలంటూ వెంటపడుతూ వేధిస్తుండగా తల్లిదండ్రులతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాకేశ్ తెలిపారు.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032,వెబ్‌సైట్: www.shriramfinance.in/auction.
జోనల్ కార్యాలయం : డి.నెం.14/16, 1వ అంతస్తు, ఐసిఎస్ రోడ్డు, గూడూరు, తిరుపతి జిల్లా- 524101 మరియు శాఖ కార్యాలయం గూడూరు

శ్రీ వేణుగోపాల్ ట్రేడర్స్ ప్రొప్రయిటర్ యాకసిరి వేణు గారికి చెందిన స్థిరాస్తులు అమ్మకము కొరకు ఈ-వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002, 9(1) & 8(6)తో చదువబడే క్రింద స్థిరాస్తుల ఈ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క రూల్ 9(1)తో చదువబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2022 ప్రకారం తేది: 12.02.2025 న జారీ చేసిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన జారీ చేసిన గడువు ముగిసిన అనంతరం జారీ చేస్తున్న స్థిరాస్తుల అమ్మకం ఈవేలం నోటీసు. దిగువ తెలిపిన వారందరూ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 - చట్టంలోని 54/2002 క్రింద 8(6)తో చదువబడే సెక్షన్ 13(8) క్రింద ఉద్దేశించిన మీ యొక్క విమోచన హక్కును వినియోగించుకోవడంలో విఫలమైనందున ఈ ఈ-వేలం అమ్మకం నోటీసు జారీ చేయబడినది. ఈ నోటీసు రుణగ్రహీతలకు/ గ్యారంటార్లకు / తనఖాదారులకు / సహ-రుణగ్రహీతలకు/ కో-ఆప్లికెంట్లకు తెలియజేయడమైనది.

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటారు (లు)లకు తెలియజేయడమేమనగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు / గ్యారంటార్లకు చెందిన ఆస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా / ఛార్జిలో వుంచి పొందిన బకాయి మొత్తము తేది: 25.01.2023 నాటికి రూ.36,78,378/- లను + తేది:26.01.2023 నాటి నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులను రాబట్టుకునేందుకు సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది: 25.01.2023 న జారీ చేసి శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సెక్యూర్డ్ క్రెడిటార్ వారిచే స్వాధీనం చేసుకున్న ఆస్తులను "ఎక్కడ ఎలా వున్నదో అక్కడ" "అక్కడ ఎలా ఉన్నదో" అలానే మరియు "అక్కడ ఏమి ఉన్నదో" అనే పద్ధతిపై తేది: 31.03.2026 ఉదయం 11.గం॥లకు నుండి మ.1.00 గం॥ల మధ్య విక్రయించుటకు నిర్ణయించినారు.

అగ్రిమెంటు నెం.: GUDRBTF1507280003- రుణగ్రహీతలు/గ్యారంటార్ల యొక్క పేర్లు,చిరునామా:- 1) శ్రీ శ్రీ వేణుగోపాల్ ట్రేడర్స్ ప్రొప్రయిటర్ యాకసిరి వేణు తండ్రి వెంకయ్య, డి.నెం. 1-416బి2, వివేకానందరోడ్డు, ఎం.వి.నగర్, గూడూరు మండలం, నెల్లూరు జిల్లా - 524101 2) యాకసిరి వేణు, తండ్రి వెంకయ్య, డి.నెం.1-416బి2, వివేకానందరోడ్డు, ఎం.వి.నగర్, గూడూరు మండలం, నెల్లూరు జిల్లా - 524101 3) ఎం.మస్తానయ్య, తండ్రి లేట్ మస్తానయ్య, తిలక్ నగర్, పాలిటెక్నిక్ కాలేజ్ ఎదురుగా, గూడూరు మండలం, నెల్లూరు ల్లా - 524101 4) యాకసిరి సరస్వతి భర్త వై.వేణు డి.నెం.1-416బి2, వివేకానందరోడ్డు, ఎం.వి.నగర్, గూడూరు మండలం, నెల్లూరు జిల్లా - 524101

స్థిరాస్తుల యొక్క వివరణ: (శ్రీ వేణుగోపాల్ ట్రేడర్స్ ప్రొప్రయిటర్: శ్రీ యాకసిరి వేణు గారికి చెందిన ఆస్తి వివరములు):- శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, గూడూరు సబ్ జిల్లా, గూడూరు మండలం, గూడూరు మున్సిపల్ ఏరియా, వెస్ట్ గూడూరు గ్రామ లెక్కదాఖలా, వార్డునెం.1, మాలవ్య నగర్, డి.నెం.416కు తూర్పువైపునున్న స్థలం యొక్క విస్తీర్ణం 27 అంకణముల 21 చ.అ. లేదా 218 1/3 చ.గ. లేదా 182.58 చ.మీ. హద్దులు: తూర్పు: పసుపులేటి నాగరాజు ఇంటి గోడ, పడమర: బొలిగర్ల కోటేశ్వరయ్య ఖాళీ స్థలం కొంత భాగం మరియు కొండూరు వాసుదేవమ్మ కాంపౌండ్ గోడ, ఉత్తరం: రాకపోకల కొరకు ఉన్న 6అ. వెడల్పు గల మెయిన్‌రోడ్డుకు వెళ్ళు దారి, దక్షిణం: సి.విశ్వనాథం గోడ కొంత భాగం మరియు వై.వెంకటముని నాయుడు కాంపౌండ్ గోడ. ఈ హద్దుల మధ్య ఖాళీ స్థలం విస్తీర్ణం 27అంకణముల 21 చ.అ. లేదా 218 1/3 చ.గ. లేదా 182.58 చ.మీ. దారి హక్కులు మరియు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా. తాకట్టు రుణభారాలు: లేవు.

అగ్రిమెంటు నెంబరు	ఆస్తి యొక్క రిజర్వు ధర	ధరావత్తు	ధరావత్తు సమర్పణ విధానం	బిడ్ ఇంక్రిమెంటు మొత్తము	వేలం తేది	ధరావత్తు సమర్పణ తేది	ఆస్తుల తనిఖీ తేది
GUDRBTF 1507280003	రూ.16,37,000/-(పదహారు లక్షల ముప్పై ఏడు వేల రూపాయలు మాత్రమే)	రూ.1,63,700/-(ఒక లక్ష అరవై మూడు వేల ఏడు వందల రూపాయలు మాత్రమే)	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా	రూ.10,000/-	31.03.2026	29.03.2026	28.03.2026

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ ఏర్పాటు చేయడంలో, బిడ్ సమర్పణలో, ఈ బిడ్డింగ్ ప్రక్రియలో సహాయం కొరకు మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, శ్రీ గౌరవ్ నంబూద్రి సెల్: 9833922941, ఈమెయిల్ <gaurav.n@samil.in> మరియు ఆస్తి సంబంధిత వివరాలకై అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి.శ్రీనివాసులుసెల్: +91 7013073475 సంప్రదించగలరు. అధీకృత అధికారి ఏ బిడ్డు అయినా లేక అన్ని బిడ్లను ఏ కారణము తెలుపకనే తిరస్కరించుటకు అధికారము కలిగి వున్నారు. ఆన్‌లైన్ వేలము టెండరు సమర్పణ/ బిడ్ ఫారం కొరకు/ టెండరు ఓపెన్ రియు వేలము కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.In/home ను చూడగలరు.పూర్తి నియమ నిబంధనల కొరకు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో తెలుపబడిన లింకు https://www.shriramfinance.in/auction ను చూడగలరు. గమనిక : ఇందుమూలముగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ " ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ ట్రాన్స్‌పోర్ట్ లిమిటెడ్" గా మార్పు చెందింది. ఇది తేది: 30.11.2022 నుంచి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికెట్ ఇన్‌కార్పొరేషన్ తేది: 30.11.2022 ద్వారా మార్పు చెందింది.

ప్రదేశము:గూడూరు తేది:24.02.2026 సం// అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU e Classifieds

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

డిటర్జెంట్ పౌడర్ బిజినెస్. మండలాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. Cont: KMB ఎంటర్‌ప్రైజెస్, నెల్లూరు. www.kmsir.org, Contact ✆ 90004 25588

REAL ESTATE

PLOT FOR SALE

కావలి టౌన్, రామమూర్తిపేట, ట్రెండ్స్ షోరూం ప్రక్క వీధి, MRO ఆఫీస్ ఎదుట 25 మరియు 30 అంకణముల స్థలం అమ్మకమునకు కలదు. ✆ 92987 52705.

TO LET

నెల్లూరు,పొగతోట S2 సినిమా హాల్స్ ఎదుట 50 బెడ్స్, 2 ఆపరేషన్ థియేటర్స్‌గల Star మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో O.P. రూములు డాక్టర్స్‌కు బాడుగకు. 92464 30360

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

COMMERCIAL

నెల్లూరు బృందావనం ఆదర్శ్ లాడ్జి క్రింద 1200 sftతో హాస్పిటల్స్, కార్పొరేట్ ఆఫీసులకు అనువైన ఇంటీరియర్ గల స్పేస్ మరియు 160 Sft గల షాపు రూమ్ బాడుగకు కలవు. సంప్ర॥ 9848452636

JOBS

నెల్లూరులో ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు క్రింది డిపార్ట్‌మెంట్‌లకు 40 సం॥లోపు స్టాఫ్ కావలెను. అడ్మినిస్ట్రేషన్, ఫొటోషాప్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, స్టాఫ్ అసిస్టెంట్స్, డ్రైవర్లు. 8555993478

మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ స్ప్రెసెన్ కంపెనీలో పనిచేయుటకు అనుభవం కల్గిన వారు కావలెను. జీతం+ఇన్సెంటివ్స్, నెల్లూరు టౌన్. ✆ 97049 48491

ఆక్వాకల్చర్ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవము కలిగి Tally తెలిసిన Accountant కావలెను.నెల్లూరు. ✆ 9985061669, 6303599129

నెల్లూరు వేదాయపాళెం Duroguard Steel Door Showroom నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ + టెక్నీషియన్లు కావలెను. జీ: 15000/-. Contact: 9959440883

ప్రముఖ కంపెనీలో ప్యాకింగ్ మిషన్ వద్ద ప్యాకింగ్ చేయుటకు మహిళలు కావలెను. నారాయణరెడ్డి పేట (డేవిస్ పేట) నెల్లూరు. ✆ 91005 74129, 76759 74297

లాజిస్టిక్స్ మేనేజర్ అవసరం మెయింటెనెన్స్ & లాజిస్టిక్స్ రంగంలో కనీసం 5-10 సంవత్సరాల అనుభవం ఉండాలి. MBA అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును. జీతం: పరిమితి లేదు. స్థానం: తడ. Cont: 94917 11144, 94918 11144.

నెల్లూరులోని ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పని చేయుటకు ఫీల్డ్‌ఆఫీసర్స్ (20,000/- ఆపైన) కావలెను. అనుభవాన్ని బట్టి జీతం. Min. Qln:10th ఆపైన. Age:30 to 50 years. ✆ 9346948878.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. నెల్లూరులో 50 సం. వయసు, 12hr డ్యూటీ. జీతం 14000/-. ✆ 72880 04466, 72880 04477, 89852 73775

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
వివరాలకు..
నెల్లూరు 80080 01790
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600
Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

కావలి

•కావలి •ఉదయగిరి •ఆత్మకూరు

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి : 80080 51666, 91548 46698

ఉదయగిరి : 80085 73944 ఆత్మకూరు: 8008573949

సమస్య: మర్రిపాడు మండలంలోని పి.ఎస్. పల్లి ఎస్సీ కాలనీలో కుళాయి పైపులైన్ దెబ్బ తిని నీరు వృథాగా పోతోంది. - ప్రభాకర్

సమాధానం: పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. - శ్రీలత, పంచాయతీ కార్యదర్శి

? సంగం మండలం పడమటిపాళెం పంచాయతీ అనుబంధ గ్రామమైన శంకరరెడ్డిపాళెం వద్ద గాంధీజనసంఘం- మర్రిపాడు రహదారి మలుపు ప్రమాదకరంగా ఉంది. వేగనిరోధకం ఏర్పాటు చేయాలి. - హేమ

✓ సమస్య పరిష్కరిస్తాం. - అన్వేష్, ఏ.ఈ

? కలిగిరి మండలం 14వమైలు క్రాస్ రోడ్డు నుంచి శిద్ధనకొండూరుకు వెళ్లే మార్గంలో పరికోట సమీపంలో రోడ్డు గుంతలు పడి ప్రమాదకరంగా ఉంది. - మాల్యాద్రి, స్థానికుడు

✓ మరమ్మతులుచేపడతాం. - అహ్మద్, ఏఈ

? కావలి పట్టణం శివార్లలోని అటవీ ప్రాంతాల్లో వ్యర్థాలు పడేస్తుండడంతో డంపింగ్ యార్డులను తలపిస్తున్నాయి. - ఆనందయ్య, జనతాపేట, కావలి పట్టణం

✓ పరిశీలించి చెత్తను తొలగిస్తాం. - ఐపీర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, కావలి పురపాలక

? అనంతసాగరంలోని పీర్ సాహెబ్ పేట వీధిలో మురుగు కాలువలు వ్యర్థాలతో నిండిపోయాయి. -రహీమ్, స్థానికుడు

✓ సిబ్బందిని పంపి మురుగు కాలువల్లోని పూడిక, వ్యర్థాలు తొలగించేలా చూస్తాం. -ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి

చెత్త సేకరణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

కలిగిరి, న్యూస్‌టుడే: ఇంటింటా చెత్త సేకరించి సంపదగా మార్చడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని డిప్యూటీ ఎంపీడీవో రవిచంద్ర తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద మండలంలోని 23 పంచాయతీలకు 32 చెత్తసేకరణ రిక్షాలను అందజేశారు. పరిసరాల పరిశుభ్రతపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ పి.వెంగమనాయుడు, ఏవో జ్యోతిర్లక్ష్మి, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

నెల రోజులే సమయం.. సాధించేనా లక్ష్యం

న్యూస్‌టుడే, ఆత్మకూరు

ఆత్మకూరు డివిజన్, పురపాలక పరిధిలో పన్ను వసూళ్ల సక్రమంగా జరగడం లేదు. జిల్లాలో మిగిలిన చోట్ల కంటే చాలా మెరుగ్గానే ఉన్నా.. లక్ష్యానికి ఆమడ దూరంలోనే ఉంది. ప్రభుత్వ బకాయిలు సైతం లక్ష్యానికి ప్రతిబంధకంగా మారింది. మార్చిలో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో వంద శాతం వసూళ్లు కలగానే కనిపిస్తోంది.

ఏఎస్‌పేట మండలం చందలూరుపాడులో పన్ను వసూలు చేస్తున్న అధికారులు

ఆత్మకూరు డివిజన్ పరిధిలో ఇలా..

ఆత్మకూరు డివిజన్ పరిధిలో తొమ్మిది మండలాలు ఉన్నాయి. 81,567 అసెస్‌మెంట్లు ఉండగా.. రూ.4.23కోట్లు పన్ను వసూలు చేయాల్సి ఉంది. అందులో రూ.68.34లక్షలు పాత బకాయిలు ఉన్నాయి. కాగా ఇప్పటి వరకు రూ.191.32 లక్షలు మాత్రమే రాబట్టారు. ఉన్నతాధికారులు మాత్రం లక్ష్యం పూర్తిచేయాలని పదేపదే చెబుతున్నారు. క్షేత్ర స్థాయిలో ఇంటింటికీ తిరుగుతూ వసూలు చేస్తున్నారు. కానీ ఏటా బకాయిలు పేరుకుపోవడంతో డివిజన్‌లోనూ లక్ష్యం చేరుకునే పరిస్థితి కనపడం లేదు.

ప్రభుత్వ బకాయిలే అడ్డు : జిల్లాలో పన్ను వసూళ్ల లక్ష్యం రూ.211.17 కోట్లు కాగా ఇప్పటికీ రూ.89.49కోట్లు(42.38శాతం) మాత్రమే రాబట్టారు. ఆత్మకూరు పురపాలక పరిధిలో 8,867 అసెస్‌మెంట్లు ఉండగా.. రూ.4.46కోట్లు రావాల్సి ఉంది. వీటిలో రూ.మూడు కోట్లు ప్రజలు నుంచి నేరుగా రావాల్సి ఉండగా ప్రభుత్వ భవనాలకు సంబంధించినవి రూ.1.46 కోట్లు వరకు ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం రూ.2.31కోట్లు పైనే వసూళ్లు చేసి జిల్లాలో 51.65శాతంతో ఆత్మకూరు పురపాలకం మొదటిస్థానంలో నిలిచింది. అయినా మార్చి ఆఖరులోపు ప్రభుత్వ బకాయిలు జమకానిదే నూరు శాతం వసూలు సాధ్యం కాదు.

ఈ విషయమై ఆత్మకూరు కమిషనర్ గంగాప్రసాద్ మాట్లాడుతూ పన్ను వసూళ్లు చేస్తున్నాం. ప్రజల నుంచి మంచి స్పందన ఉంది. మార్చి ఆఖరులోపు లక్ష్యాలు చేరుకుంటాం.

లాంగ్వేజ్ ఫెస్టివల్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఉదయగిరి, న్యూస్‌టుడే : జిల్లా స్థాయిలో పల్లిపాడు డైట్ కళాశాలలో బుధవారం జరిగిన లాంగ్వేజ్ ఫెస్టివల్ పోటీల్లో ఉదయగిరి పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు తొమ్మిది విభాగాల్లో ప్రతిభ చూపి బహుమతులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.శ్రీనివాసరావు విద్యార్థులను అభినందించారు.

పకడ్బందీగా విద్యుత్తు పనులు

వరికుంటపాడు: విద్యుత్తులైన్లకు సంబంధించి జరుగుతున్న పనులను పకడ్బందీగా చేయాలని డిస్కం ఏఈ ఖుద్దూస్‌బాషా తెలిపారు. గువ్వాడిలో జరుగుతున్న ఆర్డీఎస్‌ఎస్ పనులను ఆయన పరిశీలించారు. స్థానికుల పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. పాత స్తంభాలు, లైన్లను తొలగించి అవసరమైనచోట కొత్తవి ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు.

సహకార బ్యాంకుల ద్వారా పొగాకు రైతులకు రుణాలు

చెక్కు అందజేస్తున్న మెట్టుకూరు ధనుంజయరెడ్డి

ఉదయగిరి, న్యూస్‌టుడే: సహకార బ్యాంకుల ద్వారా నూతనంగా పొగాకు రైతులకు రుణాలు అందజేయనున్నట్లు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి అన్నారు. బుధవారం ఉదయగిరి సహకార బ్యాంకును సందర్శించారు. పొదుపు గ్రూపుల సభ్యులకు రూ.11లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం బ్యాంకు పరిధిలోని ఆరు సొసైటీల అధ్యక్షులు, సీఈవోలు, బ్యాంకు సిబ్బందితో సమావేశమయ్యారు. ఒక్కో పొగాకు బ్యారన్‌కు 7 శాతం వడ్డీతో రూ.3 లక్షల వరకు రుణం మంజూరు చేస్తామన్నారు. అంతకు మించి రుణం పెరిగితే 11 శాతం వడ్డీ వర్తిస్తుందన్నారు. పొగాకు రైతులకు మేలు చేయాలనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. జిల్లాలోని 80 సొసైటీల పరిధిలో రూ.50 కోట్ల మొండి బకాయిలు ఉన్నాయని అప్పు తీసుకున్న వారిని రుణం చెల్లించే విధంగా అవగాహన చేసుకుని వన్‌టైమ్ సెటిల్‌మెంట్ విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సెనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొనుగోలు కేంద్రంలో ఏఎంసీ ఛైర్మన్ జనార్దన్ నాయుడు, అధికారులు

ఆత్మకూరు, అనుమసముద్రంపేట: ఆత్మకూరు వ్యవసాయ మార్కెటింగ్ ఆధ్వర్యంలో బుధవారం సెనగ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశామని, రైతులు నష్టపోకుండా మద్దతు ధరతో అమ్ముకోవాలని జిల్లా మార్కెటింగ్ మేనేజర్ పవన్ కుమార్, ఏఎంసీ ఛైర్మన్ జనార్దన్ నాయుడులు అన్నారు. ప్రభుత్వం సూచించిన నాణ్యతా ప్రమాణాలు పాటిస్తే క్వింటాకు రూ.5875 చొప్పున మద్దతు ధర లభిస్తుందన్నారు. కేంద్రం ద్వారా అమ్ముకున్న రైతులకు 15 రోజుల లోపల నగదు నేరుగా వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఏఎస్‌పేట మండలం రాజవోలులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు

సీతారామపురం: డిప్యూటీ ఎంపీడీవో శివప్రసాద్‌రావుకు ఎంపీడీవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. సీతారామపురం ఎంపీడీవోగా పనిచేస్తున్న చంద్రశేఖర్ ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా పనిచేస్తుండగా ఆయన స్థానంలో శివప్రసాద్ రావుకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

కర్రతుమ్మ చెట్ల నరికివేత

జలదంకి: కొందరు నాయకులు అక్రమంగా చెరువుల వద్ద ఉన్న చెట్లను నరికి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని గట్టుపల్లి వాసులు ఆరోపిస్తున్నారు. వారం రోజులుగా గ్రామ చెరువులో పెరిగిన కర్రతుమ్మ చెట్లను జేసీబీ యంత్రాలతో పెకలించి, ముక్కలుగా నరికి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారని చెబుతున్నారు. జలవనరుల శాఖ డీఈ రామారావు మాట్లాడుతూ విషయమై తెలిసిన వెంటనే చెట్ల నరికివేత ఆపించామని బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణపై చర్యలు

వింజమూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని ఇన్‌ఛార్జి తహసీల్దారు బి.ఓబయ్య హెచ్చరించారు. శంకవరంలో బుధవారం సర్వే నంబరు 208లో ఉన్న ప్రభుత్వ భూములను కొందరు ఆక్రమించి చదును చేస్తున్నట్లు సమాచారం రావడంతో తమ సిబ్బంది వెళ్లి అడ్డుకున్నారన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ

వరికుంటపాడు: తూర్పుబోయమడుగుల పంచాయతీలో ఎంపీపీ నిధుల దుర్వినియోగంపై కావలి డీఎల్పీవో వెంకటరమణ బుధవారం విచారణ చేపట్టారు. గత వైకాపా ప్రభుత్వంలో పంచాయతీ పరిధిలోని అలివేలిమంగాపురంలో వాటర్ ప్లాంట్ నిర్మిస్తామంటూ 2023లో వైకాపా నాయకుడు శ్రీనివాసులు ముందస్తు పేమెంటు కింద రూ.2లక్షలు తీసుకున్నారు. రెండేళ్లయినా ఎలాంటి నిర్మాణం చేయకపోవడంతో అదే గ్రామానికి చెందిన తెదేపా నాయకులు పీజీఆర్‌ఎస్‌లో ఫిర్యాదు చేయడంతో డీఎల్పీవో విచారణ చేశారు. సంబంధిత దస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామన్నారు.

In the Court of the Junior Civil Judge, Atmakuru

E.P.No. 27/2024

(N) O.S. No. 461/2020

Mallembakkam Jhansi Rani ... DHR

Vs.

Madala Tirupathi Naidu ... JDR

వేలం ప్రకటన

పై నెంబరున డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు జె.డి.ఆర్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తేదీ: 27-3-2026**న ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాటదారులు ఎవ్వరైనా వేలంపాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

PROPERTY SCHEDULE

Item No:2 - Nellore District Registration - Atmakuru Sub Registration - Atmakuru Mandalam, Pamidipadu Village - Dry Land, S.No: 66/1, 57/12 - extent Ac. 1-87 cents - Bounded by: **East:** Cheruvu, **West:** Forest Land, **North:** Land of Madala Eswaramma, **South:** Land of Madala Sreenivasulu.

DHR Value of the Property Rs: 3,00,000/-

Ameena Value Rs: 4,30,000/-

Market Value Rs: 3,74,000/-

టి. సురేష్, LLB.,

డిక్రీ హోల్డరు తరపు అడ్వకేటు,

ఆత్మకూరు. సెల్ : **94932 36808.**

ఇసుక.. పరిమితికి మించి

ఇది పట్టణంలోని ఉదయగిరి వంతెన కూడలి మీదుగా మద్దూరుపాడు వైపు ట్రంకురోడ్డులో వెళుతున్న ఇసుక టిప్పర్. ఇందులో పరిమితికి మించి నింపుకొని వెళుతున్నారు. పైన కనీసం టార్పాలిన్ కూడా కప్పలేదు. దీని వెనుకగా వెళ్లే వారికి ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు కూడా పట్టించుకోవడం లేదు. - న్యూస్‌టుడే, కావలి

వెలగని దీపాలు... ప్రయాణికుల కష్టాలు

నందిపాడు కూడలిలో వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రిళ్లు ప్రయాణాలకు ఇబ్బందిగా ఉందని వాహనచోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాలుగురోడ్ల జంక్షన్ కావడంతో నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉంటోంది. దీపాలు లేని కారణంగా ఇటీవల పలు ప్రమాదాలు చోటుచేసుకుని పలువురు మృత్యువాత పడ్డారు. సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, దుత్తలూరు

విధిగా శిరస్త్రాణం ధరిస్తాం

సంగంలో కొండ కూడలి వద్ద బుధవారం నెల్లూరు ముంబయి జాతీయ రహదారిపై ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులను పట్టుకున్నారు. రహదారి ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అనంతరం వారితో శిరస్త్రాణం విధిగా ధరిస్తామంటూ ప్రతిజ్ఞ చేయించారు. - న్యూస్‌టుడే, సంగం

అదుపు తప్పితే.. బావిలోకే!

ఆమనిచిరువెళ్లలో ప్రాథమిక పాఠశాల ఎదురుగా రోడ్డు పక్కనే ఉన్న బావి ఇది. రోడ్డు ఇరుకుగా ఉండటంతో రాకపోకల సమయంలో వాహనాలు అదుపుతప్పి బావిలో పడే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు నిత్యం ఆటలాడుకుంటూ ఉంటారని హెచ్చరిక బోర్డులు కూడా లేవని ఏదైనా ప్రమాదం జరగకముందే అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, అనంతసాగరం

తారు లేచింది.. గుంతలు మిగిలాయి

మండలంలోని భీమవరం నుంచి వడ్డిపాలేనికి వెళ్లే రోడ్డు తారు లేచిపోయి గుంతలమయంగా మారడంతో వాహనదారులు రాపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాళ్లు తేలడంతో వాహనదారులు అదుపు తప్పి కిందపడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులైన చేయించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మర్రిపాడు

ఆష్ పంపిణీ చేస్తున్న రహమత్‌నవాజ్

ఉపవాసదారులకు అన్నదానం

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే : రంజాన్ మాసం సందర్భంగా ఉపవాసం ఉంటున్న ముస్లిం సోదరులకు ఏఎస్‌పేట గ్రామానికి చెందిన రహమత్‌నవాజ్ అనే యువకుడు సొంత ఖర్చుతో రోజూ 50 మందికి పైగా ఆష్, అన్నదానం చేస్తున్నారు. ఈ సందర్భంగా నవాజ్‌మాట్లాడుతూ రంజాన్ మాసం ముగిసేవరకు కార్యక్రమం నిర్వహిస్తానన్నారు.

గోశాలకు గ్రాసం అందజేత

వరికుంటపాడు, దుత్తలూరు: ప్రముఖ పుణ్యక్షేత్రం నర్రవాడ శ్రీవెంగమాంబ దేవస్థానం గోశాలకు వరికుంటపాడు మండలం నారసింహాపురం గ్రామానికి చెందిన తెదేపా మండల మాజీ కన్వీనర్ యర్రా చినబ్రహ్మయ్య ఒక ట్రాక్టర్ వరిగడ్డి లోడును బుధవారం ఆలయ సిబ్బందికి అందచేశారు.

సోమశిలకు 1,784 క్యూసెక్కుల వరద

అనంతసాగరం: సోమశిల జలాశయంలో బుధవారానికి ఎగువ ప్రాంతాల నుంచి 1,784 క్యూసెక్కులు వరద నీరు వస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జలాశయంలో 77.988కి 66.313 టీఎంసీల నీరు నిల్వ ఉండగా 324.705 అడుగుల మేర నీటిమట్టం నమోదైంది. -17, -18 రివర్స్ స్లూయిస్ ద్వారా 50, క్రస్ట్‌గేట్ల లీకేజీల ద్వారా 50, పవర్ టన్నల్ ద్వారా 2,850 క్యూసెక్కులు డెల్టాకు విడుదల చేస్తున్నారు. నాన్‌డెల్టాలైన కండలేరు వరద కాలువకు 150, దక్షిణ కాలువకు 200, ఉత్తర కాలువకు 700 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. రోజుకు సగటున 261 క్యూసెక్కులు ఆవిరవుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు వివరించారు.

టెట్ రద్దుకు సహకరించండి

కావలి, న్యూస్‌టుడే: సీనియర్ ఉపాధ్యాయు టెట్ రాయాలనే నిబంధన అసమంజసమని వెంటనే రద్దు చేసేలా కృషి చేయాలని ఏపీటీఎఫ్ నాయకులు రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావుకు విన్నవించారు. బుధవారం ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ అంశాన్ని పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లి సీనియర్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. ఏపీటీఎఫ్ నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు, దశరథరాములు, మేకమహేశ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

వింజమూరు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం ఢీకొనడంతో వృద్ధుడు మృతి చెందారు. ఈ సంఘటన బుధవారం రాత్రి నందిగుంట వద్ద కావలి-ఉదయగిరి జాతీయ రహదారిపై జరిగింది. పోలీసుల కథనం మేరకు గ్రామానికి చెందిన అమర్లపూడి మాలకొండయ్య (60) మద్యం మత్తులో రోడ్డుపై పడి పోయి ఉన్నారు. ఈ క్రమంలో వింజమూరు నుంచి దుత్తలూరు వైపు ద్విచక్రవాహనంపై వస్తున్న మాదాల వెంకటేష్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాన్ని వింజమూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. సమాచారం అందుకున్న ఎస్సై వీరప్రతాప్ సంఘటనా స్థలానికి చేరుకుని విచారిస్తున్నారు.

గొట్టిగుండాలలో నేత్ర వైద్య శిబిరం

కొండాపురం, న్యూస్‌టుడే: గొట్టిగుండాలలో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. వైద్యులు 350 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 175 మందికి కళ్ల అద్దాలు అందించారు. కార్యక్రమంలో తెదేపా మండలాధ్యక్షుడు పోలినేని చంద్రబాబు, టెలికం అడ్వైజరీ కమిటీ డైరెక్టర్ తాటికొండ అనూష, భాజపా మండల అధ్యక్షుడు మహేష్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిర్వహణ కరవై.. పిచ్చి మొక్కలకు ఆవాసమై

సంగం బ్యారేజీ నుంచి దక్షిణంగా ప్రారంభమవుతోంది కనుపూరు కాలువ. సుమారు 60 కి.మీ పొడవునా పయనించి లక్ష ఎకరాలకు సాగునీరందిస్తుంది. ప్రస్తుతం లస్కర్లు, బాహ్యసేవల సిబ్బంది లేకపోవడంతో ఈ కాలువ ప్రధాన రెగ్యులేటరు వద్ద ముళ్ల చెట్లు, పిచ్చిమొక్కలు దర్శనమిస్తున్నాయి. రెగ్యులేటర్ తుప్పు పట్టి అధ్వానంగా మారింది. అధికారులు స్పందించి వెంటనే దాన్ని బాగు చేయించాలని రైతులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సంగం

జూద స్థావరంపై దాడి

దగదర్తి, న్యూస్‌టుడే : మండలంలోని తురిమెర్ల అటవీ ప్రాంతంలో నిర్వహిస్తున్న జూద స్థావరంపై బుధవారం ఎస్సై జంపాని కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.21,130 నగదు, ఏడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మండలంలో ఎక్కడైనా జూదం, కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

అడుగడుగునా సమస్యలు.. అవస్థల్లో గ్రామస్థులు

న్యూస్‌టుడే, వరికుంటపాడు

మండల కేంద్రం వరికుంటపాడుకు కూతవేటు దూరంలో ఉన్న జంగంరెడ్డిపల్లెలో అన్నీ సమస్యలే. జాతీయరహదారి నుంచి గ్రామానికి వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం సరిగా లేదు. దాదాపు కి.మీ దూరం రాళ్లు తేలి రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. పాదచారులు, ద్విచక్ర వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. అంతర్గత రహదారులు అంతంత మాత్రమే. గ్రామం చుట్టూ కంప చెట్లు పెరగడంతో అడవిని తలపిస్తోంది. సుమారు 200 మంది నివసిస్తున్నారు. కాలువలు పూడిపోయి మురుగునీరు రోడ్లపైనే ప్రవహిస్తోంది.



రాళ్లు తేలిన జంగంరెడ్డిపల్లె రోడ్డు

రక్షిత మంచినీటి పథకం ద్వారా నీరు అంతంత మాత్రంగానే వస్తోంది. గత వైకాపా ప్రభుత్వంలో నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని నిర్ణయించి భూమి పూజతో సరిపెట్టారు. తాగు నీటి కోసం 1.5 కి.మీ దూరంలో ఉన్న వరికుంటపాడుకు రావాల్సిందే. స్థానికంగా ఉండే పాఠశాల నుంచి 3, 4, 5 తరగతుల విద్యార్థులు చదువు కోసం వరికుంటపాడు ప్రాథమిక పాఠశాలకు వస్తున్నారు. వర్షాల సమయంలో మధ్యలో చవట వాగు పొంగితే రాలేకపోతున్నారు. వంతెన నిర్మించాలని కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి మౌలిక వసతులు కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

కోళ్ల వ్యర్థాల వాహనం స్వాధీనం

సంగం: చెన్నై నుంచి కోళ్ల వ్యర్థాలను తరలిస్తున్న వాహనాన్ని సంగం బ్యారేజీ వద్ద బుధవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం 14 డ్రమ్ములో ఉన్న కోళ్ల వ్యర్థాలను సంగం కొండపై గుంతల్లో పూడ్చారు. అల్లూరు మండలం నార్త్ మోపూరుకు చెందిన ఎం.పోలయ్యపై కేసు నమోదు చేశారు. ● నెల్లూరు ముంబయి జాతీయరహదారిపై సామర్థ్యానికి మించి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టరును సంగంలో బుధవారం గనుల శాఖ అధికారులు పట్టుకుని కేసు నమోదు చేశారు. అనంతరం సంగం పోలీసులకు స్వాధీనం చేశారు.

కోళ్ల వ్యర్థాలను గుంతలో వేస్తున్న కూలీలు

(c) eenadu

సెల్‌టవర్ నిర్మించొద్దని నిరసన

కోట, న్యూస్‌టుడే: కోట మండలం గూడలి సంగమే శ్వరస్వామి ఆలయ సమీపంలో ప్రైవేట్ అండర్గ్రౌ సెల్‌టవర్ నిర్మాణ పనులు నిలుపుదల చేయాలని కోరుతూ నాయకులు, స్థానికులు బుధవారం నిరసన తెలిపారు. అనంతరం పనులు అడ్డుకున్నారు. టవర్ నిర్మిస్తే రేడియేషన్‌తో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గుర వడంతో పాటు దీర్ఘకాలిక వ్యాధులబారిన పడతారని పేర్కొ న్నారు. పంచాయతీ తీర్మానాలు, అనుమతి లేకుండా నిర్మిస్తున్నారని అధికారులకు వినతిపత్రమిచ్చారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రంలో పసిపాప మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని సీపీఎం నాయకుడు శశిక మార్ తెలిపారు. గూడూరులోని సీపీఎం కార్యా లయంలో ఇఫ్టూ, పీడీఎస్‌యూ నాయకులతో కలిసి బుధవారం మాట్లాడారు. నాయకులు జమాలుల్లా, నారాయణ, సునీల్, చల్లా వెంకటే శ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు

•గూడూరు •కోవూరు •సర్వేపల్లి

అంబేడ్కర్ జీవిత చరిత్ర పుస్తకాలు పంపిణీ

కోట, న్యూస్‌టుడే: మండలంలోని పలు ప్రభుత్వ పాఠ శాలల్లోని 8, 9 తరగతులు చదివే విద్యార్థులకు ఆర్య ఫౌండేషన్ దాతృత్వంతో డాక్టర్ అంబేడ్కర్ జీవితచరిత్ర పుస్తకాలను బుధవారం పంపిణీ చేశారు. కోట బాలుర, బాలికల, చిట్టేడు, ఊనుగుంటపాళెం, గూడలి, కొత్తపాళెం, ఉత్తమనెల్లూరు ఉన్నత పాఠశాలల విద్యార్థు లకు అందజేశారు. ఫౌండేషన్ ఛైర్మన్ వెంకటకృష్ణయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల సమస్యల పరిష్కారానికి కృషి

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: భాజపా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలిగా బుచ్చికి చెందిన రమణమ్మ, జిల్లా కార్యద ర్శిగా లక్ష్మీకుమారి నియమితులైనట్లు జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి ఒక ప్రకట నలో తెలిపారు. పార్టీ అభివృద్ధికి, మహి ళల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా మని ఎన్నికైన వారు పేర్కొన్నారు.

పేదలకు గృహాలు దక్కేలా తక్షణ చర్యలు చేపట్టండి

విడవలూరు, కోవూరు, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ తప్పిదాలతో పేదల సొంతింటి కల. కలగానే మిగిలిపోయిం దని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. బుధవారం అసెంబ్లీలో పేదల పక్కా గృహాల సమస్యలపై ఆమె గళమెత్తారు. భూసేకరణ పేరుతో కొంత మొత్తం, ల్యాండ్ డెవలప్‌మెంట్ పేరుతో గత ప్రభుత్వ నిధులు దారి మళ్లిం చారని ఆరోపించారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయకుండానే గుత్తేదారులకు బిల్లులు చేసుకుని కాజేశారని విమర్శిం చారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో వేలాది గృహాలు పునాది దశలోనే ఆగిపోయాయని సభలో వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు అనేక మంది ఇళ్ల లేని తమకు గృహాలు మంజూరు చేయాలని కోరారని వివరించారు. కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నప్పటికీ గృహ నిర్మాణాల సమస్య వేధిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సభలో ఎన్నిసార్లు పేదల గృహ నిర్మాణ సమస్యలపై ప్రస్తా వించినా ఇళ్ల సమస్య కొలిక్కి రాలేదని, విజిలెన్స్ అధికా రులు విచారణలతో కాలయాపన చేయకుండా పేదలకు గృహాలు దక్కేలా తక్షణ చర్యలు చేపట్టాలని ఆమె ప్రభు త్వానికి విజ్ఞప్తి చేశారు. యుద్ధ ప్రాతిపదికన పేదల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేలా స్పష్టమైన పరిష్కార మార్గాన్ని కనుగొనాలని గృహనిర్మాణ శాఖ మంత్రిని కోరారు.

బంగారం కోసం బరితెగిస్తున్నారు..!

వరుస ఘటనలతో గూడూరు వాసుల్లో భయాందోళన

● జనవరి 24న గూడూరులోని తూర్పువీధిలోని ఒక ఇంట్లో గుర్తు తెలి యని వ్యక్తులు ప్రవేశించి రూ.4 లక్షల విలువ చేసే బంగారు, వెండి వస్తువులు అపహరించారు.

● ఫిబ్రవరి 12న ఒకటన్నర సవర బంగారు చైన్ కోసం ఆటో డ్రైవర్ ప్రభుత్వ ఉపాధ్యాయురాలిపై కత్తితో దాడికి పాల్ప డ్డారు. నిందితుడిని మూడు గంటల్లో పట్టుకుని కేసు ఛేదించారు.

● ఫిబ్రవరి 14న చిల్లకూరు మండలం నెలబల్లి రెడ్డిపల్లిలో నాలుగు గ్రాముల బంగారం కోసం పొలం పనులకు వెళ్లిన వృద్ధురాలిని దారుణంగా హత్య చేశారు. నిందితుడిని పోలీసులు పట్టుకుని విచారించగా బంగారు ఉంగరం కోసం దారుణానికి పాల్పడినట్లు అంగీకరించాడు.

న్యూస్‌టుడే, గూడూరు పట్టణం

ఇటీవల బంగారం, వెండి కోసం బహిరం గంగానే మారణాయుధాలతో దాడులు చేసి తీసుకెళుతుండడంతో ప్రజలు భయాందోళ నకు గురవుతున్నారు. గూడూరులో గత నెల దొంగల ముఠా ముసుగులు ధరించి

చోరీ జరిగిన ప్రాంతంలో పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

తెగబడుతున్నారు. ఇటీవల వాటి ధరలు ఆకాశాన్నంటుతున్న సమయంలో స్వర్ణకార జాలే లక్ష్యంగా చెలరేగిపోతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గత రెండు నెలలుగా పట్టణంలో వరుస చోరీ లతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. బహిరంగంగా తిరుగుతున్న చిత్రాలు సీసీ కెమెరాల్లో ఉండడంతో బయటకు రావాలం టేనే బిక్కుబిక్కుమంటున్నారు. కొంత కాలంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చోరీలు పెరుగుతున్నాయి. ఒంటిపై నగ లుంటే దాడులకు పాల్పడి మరీ దోచుకుం టున్నారు. ఇంటికి తాళమేస్తే దుండగులు కొల్లగొడుతున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల్లోనూ చోరీలకు పాల్ప డుతున్నారు. బంగారం, వెండి లక్ష్యంగా

పోలీసుల సూచనలు..

➡ బంగారు వస్తువులు చిన్నారులకు వేసి పంపించొద్దు. మహిళలు విలువైన బంగారు నగలు ధరించి ఒంటరిగా వెళ్లొద్దు. నిర్మానుష్య ప్రాంతాల్లో తిరగొద్దు.

➡ శుభ కార్యాలయాలకు ఎక్కువ నగలు ధరించి వెళ్లే సమయంలో ద్విచక్రవాహనాలపై, కారులో వెళ్లే సమయంలో అపరిచిత వ్యక్తులు వాహనాలు ఆపి లిఫ్ట్ అడిగితే ఇవ్వొద్దు.

➡ ఇళ్లు వదిలి బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో స్థానికంగా పోలీసులకు సమాచారమివ్వాలి.

జాగ్రత్తలు పాటిద్దాం

➡ మహిళలు ఇళ్లల్లో ఒంటరిగా ఉన్న సమయంలో గేటు, తలుపులకు తాళం వేసి ఉంచాలి. ఎవరైనా పిలిచినా, వచ్చిన పరిచయం ఉంటేనే తలుపులు తీయాలి.

➡ ఇంట్లో ఒంటరిగా ఉండే సమ యంలో అపరిచితులతో ఎక్కువ మాట్లా డొద్దు. వృద్ధులు ఒంటరిగా ఉన్నట్లు తెలియనివ్వొద్దు.

➡ ఫుడ్, ఇతర వస్తువులతో డెలివరీ బాయ్స్ వచ్చినా వారిని ఇంటి బయటే ఉంచి మాట్లాడాలి.

➡ ఇంట్లో ఎక్కువ బంగారం ఉంచడం అంత శ్రేయస్కరం కాదు. బ్యాంకు లాక ర్లలో భద్రపరుచుకోవడం మంచిది.

● గూడూరు డీఎస్పీ గీతాకుమారి మాట్లాడుతూ.. చోరీల నియంత్రణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాల న్నారు. మీ ఇళ్ల వద్ద, వీధుల్లో అనుమా నిత వ్యక్తులు సంచరిస్తుంటే వెంటనే డయల్ 100, 112 నెంబర్లకు సమాచార మివ్వాలని పేర్కొన్నారు.

సర్వేపల్లిలో భూ అక్రమాలపై సమీక్షించండి

వెంకటాచలం, న్యూస్‌టుడే: అయిదేళ్ల వైకాపా పాలనలో సర్వే పల్లి నియోజకవర్గంలో భారీగా భూ అక్రమాలు జరిగాయని, వాటిపై సర్వేపల్లిలో ప్రత్యేక సమీక్ష నిర్వహించాలని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోరారు. బుధవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ... మదనపల్లి ఫైల్స్ తరహా లోనే సర్వేపల్లి ఫైల్స్ కూడా ఉన్నాయని, ఈ విష యాన్ని ఇప్పటికే మంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. రామదాసుకండ్రిగలో 57 ఎకరాలు, మరుపూరులో మరో 57 ఎకరాలు, సూరాయపాళెంలో 36 ఎకరాలు, కొమ్మలపూడిలో 19 ఎకరాలు ఇలా నియోజకవర్గంలో రూ.వందల కోట్ల విలువైన భూముల విషయంలో అక్రమాలు జరిగాయన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడే ప్రయత్నం చేస్తుంటే కోర్టులకు వెళ్లి స్టేలు తెచ్చుకుంటున్నారని, ప్రజల ఆస్తులు కాపాడేందుకు రెవెన్యూ అధికారులతో పాటు జీపీలు, ఏజీపీలు అప్ర మత్తంగా వ్యవహరించాలని కోరారు. జాతీయ రహ దారి పక్కన ఉన్న వందల కోట్ల విలువైన భూములను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

హెచ్చరిక బోర్డు ఉన్నా బేఖాతరు

కోట చల్లకాలువ సమీపంలో ప్లాస్టిక్ వ్యర్థాలు విచ్చలవి డిగా పేరుకుపోతు న్నాయి. దీంతో పర్యా వరణానికి, ప్రజారో గ్యానికి పెనుము ప్పుగా మారింది. కోట, విద్యానగర్ పరిసర ప్రాంతాల్లో నిత్యం వచ్చే ప్లాస్టిక్ వ్యర్థాలు కొందరు డంపింగ్ చేస్తు న్నారు. అధికారులు వేయొద్దని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదు. పంచా యతీ కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ వెంటనే సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, కోట

రోడ్డుపైనే చెత్త.. ప్రజలకు వెత

తోటపల్లిగూడూరు మండలం ముంగల దొరువు గ్రామ సమీ పంలో ప్రధాన రోడ్డు పక్కన చెత్త పేరుకు పోయింది. గ్రామంలో సేకరించిన చెత్తతో పాటు స్థానికులు తమ ఇళ్లలోని ఇతర వ్యర్థాలు రోడ్డు పక్కనే పడేస్తున్నారు. మండలంలో ప్రధాన రోడ్డు మార్గం కావడంతో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు తిరుగు తుండగా వ్యర్థాలు గాలికి వాహనదారులపై పడుతున్నాయి. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. – న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

శిథిలావస్థలో భవనం

బుచ్చి మండలం దామరమడుగు దిగువపల్లిపాళెంలో స్థానిక ప్రజల అవసరాల కోసం, విద్యుత్తు బిల్లులు చెల్లిం చేందుకు ప్రభుత్వం నిర్మించిన భవనం శిథిలావస్థకు చేరు తోంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి భవ నాన్ని మరమ్మతులు చేసి వినియోగంలోకి తేవాలని గ్రామ స్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం

ట్యాంకులు నిరుపయోగం

పోతిరెడ్డిపాళెంలోని చక్కెర కర్మా గారం ఎదురుగా ఉన్న కోవూరు, పడుగుపాడు పైలెట్ తాగునీటి ప్రాజెక్టులు కొన్నేళ్లుగా వినియో గంలో లేవు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన ట్యాంకులు శిథి లావస్థకు చేరాయి. గతంలో వచ్చిన వరదలకు మోటార్లు చెడి పోయి, బావులు ధ్వంసమవ డంతో మూలనపడింది. రాబోయే వేసవిలో తాగునీటి సమస్య పరి ష్కారానికి వీటిని బాగుచేసి వినియోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం

మురుగు.. రహదారిపై పరుగు

కోవూరులోని పాటూరుకు వెళ్లే మార్గం మందబయలు కూడలి ఆంజనేయస్వామి ఆలయం వద్ద మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. వాహనదారులు అవస్థలు పడుతున్నారు. దుర్వాసన భరించలేకున్నామని పంచా యతీ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని స్థాని కులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పరిశీలించి కాలువల్లో పూడిక తీయాలని పలువురు కోరుతు న్నారు. – న్యూస్‌టుడే, విడవలూరు, కోవూరు

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) గూడూరు: 85002 02046
కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980

సమస్య: పొదలకూరు రూరల్ పరిధిలోని ఇనుకుర్తిలో విద్యుత్తు స్తంభానికి పిచ్చి మొక్కలు అల్లుకుపోయాయి. – ప్రదీప్

సమాధానం : సమస్య పరిశీలించి తొల గిస్తాం. – శ్రీనివాసులు, డిస్కం ఏఈ

? రాపూరు పెద్ద చెరువుకట్టపై ముళ్లచెట్లు పొదల్లా కమ్మేశాయి. నడిచే వీలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ముళ్ల చెట్లను తొలగించాలి. – రైతులు

✓ ముళ్ల చెట్లను తొలగించి సమస్య పరిష్క రిస్తాం. – లక్ష్మీనరసింహం, తహసీల్దార్

? గూడూరు పురపాలక పరిధిలోని దివి పాలెం ప్రాంతంలో మురుగు కాలువ సక్ర మంగా లేకపోవడంతో ఇళ్ల మధ్యలోనే పారు తోంది. పుర అధికారులు స్పందించి, సిబ్బంది ద్వారా మురుగు కాలువల్లో పూడికలు తొల గించాలి. – రాఘవ, గూడూరు

✓ పుర సిబ్బంది ద్వారా కాలువలను శుభ్రం చేస్తాం. – వెంకటేశ్వర్లు, పురపాలక కమిషనర్

? పొదలకూరు రూరల్ పరిధిలోని సీహెచ్‌సీ వద్ద దుకాణదారులు వ్యర్థాలు వేయడంతో దుర్వాసన భరించలేకపోతున్నాం. – నవదీప్

✓ పరిశీలించి కుండీ ఏర్పాటు చేయిస్తాం. – యశ్వంత్ సింగ్, పంచాయతీ కార్యదర్శి

? పొదలకూరులోని కాకాణి నగర్ నుంచి రాంనగర్ గేట్ సెంటరులో నాలుగురోడ్ల కూడలి వరకు రహదారుల పక్కన ఆక్రమణలు తొలగించాలి. – రామకృష్ణయ్య, స్థానికుడు

✓ సర్వే చేసి ఆర్అండ్‌బి ఆక్రమణల వరకు తొలగించేందుకు ఉన్నతాధికారుల అనుమతి కోసం పంపాం. –శ్రీనివాసులు, ర.భ ఏఈ

? తోటపల్లిగూడూరు మండలం వెంకన్నపాలెం గ్రామంలో మంచినీటి కుళాయిలు అస్తవ్య స్తంగా ఉన్నాయి. తాగునీటి సరఫరాకు ఇబ్బం దులు ఎదురవుతున్నాయి. – వెంకటేశ్వర్లు

✓ పరిశీలించి కుళాయిల మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. తాగునీటి సరఫ రాలో ఎవరికీ ఇబ్బందులు లేకుండా చూస్తాం. – సుబ్రహ్మణ్యం, సర్పంచి

? తోటపల్లిగూడూరు మండల పరిధిలోని సౌత్‌ఆములూరు వద్ద పారుదల కాలువ గుర్ర పుడెక్క, పిచ్చి మొక్కలతో నిండిపోయింది. కాలువ శుభ్రం చేయాలి–శ్రీనివాసులు, స్థానికుడు

✓ పరిశీలించి తొలగింపునకు చర్యలు తీసు కుంటాం. ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తాం. –అలీ, ఇరిగేషన్ ఏఈ

? రాపూరు మండల కేంద్రంలోని హౌసింగ్, విద్యావనరుల కేంద్ర భవనాలు నిర్మించి కొన్నేళ్లుగా నిరుపయోగంగా వదిలేశారు. సత్వరం సంబంధిత అధికారులు స్పందించి వినియోగంలోకి తేవాలి. – స్థానికులు

✓ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వినియోగంలోకి తెస్తాం. – లక్ష్మీనరసింహం, తహసీల్దార్

భూ సమస్యలు పరిష్కరించాలని వినతి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: నియోజకవ ర్గంలో ఉన్న భూ సమస్యలు పరిష్కరిం చేలా సహకరించా లని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ విన్నవించారు. అమరావ తిలో మర్యాదపూర్వకంగా కలిసి బుధవారం విన తిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే సునీల్‌కుమార్ మాట్లాడుతూ చిట్టమూరు మండలం అద్దేపూడి గ్రామంలో ఆరు దశాబ్దాలుగా చెరువు పోరం బోకు భూమిలో నివాసం ఉంటున్న పేదలకు సర్వే నెంబర్ క్రమబద్ధీకరణ చేసి ప్రత్యేక సర్వే నెంబర్ కేటాయించాలని కోరారు.

మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

ఫార్మర్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన

సైదాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ద్వారా అందించే వివిధ పథకాలు అందాలంటే ప్రతిరైతు తమ పొలానికి సంబంధించిన విశిష్ట సంఖ్యను పొందాలని ఏడీఏ శ్రీదేవి సూచించారు. కమ్మవారిపల్లిలో బుధవారం ఫార్మర్ రిజిస్ట్రేషన్‌పై పలువురు రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏవో హైమావతి, గ్రామం లోని రైతులు పాల్గొన్నారు.

ఎన్‌సీఈఆర్టీ నిర్మాణ పనుల పరిశీలన

వెంకటాచలం: చవటపాళెం పంచాయతీ పరిధిలో జరుగుతున్న జాతీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ప్రాంతీయ కేంద్ర భవన నిర్మాణ పనులను జేసీ వెంక టేశ్వర్లు బుధవారం పరిశీలించారు. చేపట్టాల్సిన మొత్తం పనులు, ప్రస్తుతం జరిగిన పనులు తదితర అంశాలపై అక్కడి అధికారులతో చర్చించారు. పనులు త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు.

ప్రాథమిక విద్య బలోపేతానికి కృషి చేద్దాం

వెంకటాచలం, న్యూస్‌టుడే: ప్రాథ మిక విద్య బలోపేతానికి మరింత కృషి చేయాలని విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు లింగే శ్వరరావు సూచించారు. మండలం లోని గొలగమూడి వద్ద ఉన్న ఐటీ టీఎం కళాశాలలో జరుగుతున్న నెల్లూరు, ప్రకాశం జిల్లాల మండల విద్యాశాఖ అధికారులు, డైట్ ఉపాధ్యా యుల శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. పాఠ శాలల్లో అమలవుతున్న గ్యారెంటెడ్ ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి కార్యక్రమం అమలు, పర్యవేక్షణ మరింత పక్కాగా ఉండాలన్నారు. విద్యార్థులకు ఆట, పాటల ద్వారా ప్రభుత్వం అందించిన ఎఫ్‌ఎల్‌ఎన్

మాట్లాడుతున్న ఆర్జేడీ లింగేశ్వరరావు

మెటీరియల్, జాదుకాపిటారా కిట్లు వినియోగించి సరళతరంగా విద్యాబో ధన చేయాలన్నారు. కార్యక్రమంలో డీఈవో బాలాజీరావు, ఏఎంవో సుధీర్ బాబు పాల్గొన్నారు.

వెంకన్నపాళెంలో నేత్ర వైద్యశిబిరం

కోట,న్యూస్‌టుడే: కోట మండలం వెంకన్నపాళెం ప్రాథ మిక పాఠశాలలో బుధవారం ఎంవీరావు ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో ఉచిత నేత్రవైద్యశిబిరాన్ని నిర్వహించారు. శిబి రాన్ని మాజీ మండలాధ్యక్షుడు అశోక్‌కుమార్ ప్రారంభిం చారు. రమేష్ ఐకేర్ ఆసుపత్రి వైద్యనిపుణులు రమేశ్ పలువురికి అవగాహన కల్పించారు. ఫౌండేషన్ ఛైర్మన్ లీలామోహన్‌కృష్ణ, కార్యదర్శి విజయలక్ష్మి, హెచ్‌ఎం ప్రభా కర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటం

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: పెనుబల్లికి చెందిన సీపీఎం నాయకులు వెంకయ్య ప్రజల సమస్యలపై రాజీ లేని పోరాటం చేశారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎం. రమేశ్ అన్నారు. బుచ్చిలోని సీపీఎం ప్రాంతీయ కార్యా లయంలో బుధవారం కామ్రేడ్ వెంకయ్య సంస్మరణ సభ బుధవారం జరిగింది. నాయకులు శ్రీనివాసులు, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: ఇందుకూరుపేట మండలం మైపాడు పంచాయతీ పరిధిలోని తూర్పు, పడమర పాలేల్లో జరుగుతున్న అభి వృద్ధి పనులు చూసి ఓర్వలేక అసత్య ప్రచారం చేస్తున్నారని రెండు గ్రామాల కాపులు పేర్కొన్నారు. మైపాడులో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గ్రామం నుంచి తట్ట మట్టి కూడా బయటకు వెళ్లదని తెలిపారు. రొయ్యల గుంతలకు మట్టి సరి చేసుకుంటే, కొందరు విమర్శించడం తగదన్నారు.

వల్లిపేడులో రక్తదాన శిబిరం

చిల్లకూరు, న్యూస్‌టుడే : మండల పరిధిలోని వల్లిపేడు ఉన్నత పాఠశాలలో ఎంవీరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. మెడిపల్స్ సిబ్బంది దాతల నుంచి 18 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఫౌండేషన్ ప్రతినిధులు లీలామోహన్‌కృష్ణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రెండు దశాబ్దాలుగా అద్దె భవనాలే దిక్కు..!

న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

పొదలకూరు పట్టణ పరిధిలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు ఏళ్ల తరబడి అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. మొత్తంగా రూ.లక్షల్లో అద్దెలను చెల్లిస్తున్న పరిస్థితి. ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చే పలు శాఖ లకు చెందిన భవనాలు కొన్నేళ్లుగా అద్దెలు చెల్లి స్తూనే సేవలు కొనసాగిస్తున్నారు. సొంత భవనాలు మంజూరైనప్పటికీ అవి నిర్మాణానికి నోచుకోక పునాదులకే పరిమితమయ్యాయి.

● పొదలకూరులోని సబ్ రిజిస్ట్రార్, ఎక్సైజ్, ఉపఖజానా, తపాలా తదితర ప్రభుత్వ కార్యా లయాలు సుమారు రెండు దశాబ్దాలుగా అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. కార్యాలయా లకు సొంత భవనాల కోసం స్థలాలు కేటా యించినప్పటికీ నిర్మాణాలు చేపట్టని దుస్థితి నెలకొంది. గత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా సదుపాయాలు లేకపోయిన అధికా రులు పాత భవనాల్లోని ఇరుకు గదుల్లో సేవ లందిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. వివిధ సేవల నిమిత్తం వచ్చే స్థానిక, సమీప మండ లాల ప్రజలకు కూర్చునేందుకు సరైన వసతి లేదు. వేసవి, వర్షాకాల సమయాల్లో వారి

అద్దె భవనంలో కొనసాగుతున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

బాధలు వర్ణణాతీతం. కొన్ని చోట్ల కనీసం తాగునీరు లేకపోవడం గమనార్హం. కూటమి ప్రభుత్వంలోనైనా సంబంధిత ఉన్నతాధికా రులు స్పందించి సొంత భవనాలు నిర్మించాలని పలువురు విన్నవిస్తున్నారు.

CHANGE OF NAME

I, **SRI SAI RAMA KRISHNA KANTH KROTTAPALLI** (Old name - in my wife Passport), Residing at Flat No G1803, Aparna Sarovar Zenith, Kanchi Gachibowli Road, Citizens Hospital, Nallagonda Serilingam pally, Lingampalli, K.V.Ranga reddy Dt, Telangana. Here by declare that I have changed my name as **KROTTAPALLI VENKATA SATYA SRI RAMA KRISHNA KANTH.** I further declare that both names are one and the same person.

CHANGE OF NAME

I, **MULLANGI LAVA SATHISH** (Old name), Residing at Flat No 2, 1st Floor, Sri Vasavi Residency, Walkers Road, Parameswari Avenue, 2nd Left, Nellore- 524001, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as **MULLANGI LAVA SATISH** (New name) S/o. **KRISHNAMOORTHY.** I further declare that both names are one and the same person.

కాలువలు అధ్వానం.. లీకేజీలతో సతమతం

న్యూస్‌టుడే, పొదలకూరు

పొదలకూరు మండలంలో కండలేరు జలాశయం ఎడమ కాలువ నుంచి ఉప కాలువల ద్వారా సుమారు 22 వేల ఎకరా లకు సాగు నీరందించాల్సి ఉంది. అయితే జలాశయంలో సుమారు 58 టీఎంసీల నీరు నిల్వ ఉన్నప్పటికీ అధికారులు, సిబ్బంది నీటి నిర్వహణ సక్రమంగా నిర్వహించడం లేదని రైతులు చెబుతున్నారు. ● మరుపూరు, వెంకటాచలం మండలం పారిచర్లపాడు గ్రామాలకు 1400 ఎకరాలకు 22-టి కాలువ నుంచి నీటిని మళ్లిస్తుంటారు. అయితే ఇక్కడ నిర్మించిన సూపర్ పాసేజ్ గత రెండేళ్ల నుంచి రెండు వైపులా నీరు లీకై చాలా వృథాగా పోతున్నాయి. కనీసం ఈ ఏడాదైనా మరమ్మ తులు చేస్తారని భావించినా అధికారులు పట్టించుకోవడం లేదు. ● పొదలకూరు-నెల్లూరు ప్రధాన రహదారి పక్కనే వృథాగా పోతున్న నీటిని సన్నకాలువ తీసి మళ్లించారే తప్ప లీకేజీలను శాశ్వతంగా అరికట్టలేదు. దీంతో రైతులకు అవస్థలు తప్పడం లేదు. నీటిని తక్కువ పరిణామంలో వదిలితే ఆయకట్టు చివర వరకు వెళ్లడం లేదని, నీటి సామర్థ్యం పెంచితే వృథాగా పోతు

మరుపూరు కాలువలో సాగు నీరు వృథా అవుతోందిలా...

న్నాయని వాపోతున్నారు. ● 18 ఆర్ ఉప కాలువ నుంచి బిర దవోలు, పార్లపల్లి తదితర గ్రామాలకు మూడు వేల ఎకరాలకు సాగునీరందిస్తారు, ఈ కాలువను శాశ్వతంగా నిర్మించలేదు. దీంతో అధ్వానంగా తయారై ఎక్కడపడితే అక్కడ లీకవుతోంది. ● ఇంకా పలు చెరువుల నుంచి నీరు విడుదల చేసే తూములు, ఉప కాలువల పరిస్థితి మరీ దారుణంగా మారాయి. ఇటీవల బడ్జెట్‌లో కేటాయించిన నిధులతో శాశ్వత పనులు చేయాలని ఈ ప్రాంత ఆయకట్టు రైతులు విన్నవిస్తున్నారు.

ప్రత్యేక విద్యుత్తు అదాలత్ నేడు

చిల్లకూరు: వరగలి అడ్డరోడ్డు కూడలి ప్రాంతంలో ఉన్న సబ్‌స్టేషన్ వద్ద గురు వారం ప్రత్యేక విద్యుత్తు అదాలత్ నిర్వహి స్తున్నట్లు ఏఈ శేషాద్రి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదాలత్‌కు ఛైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి శ్రీనివాస ఆంజనే యమూర్తి, సాంకేతిక, స్వతంత్ర సభ్యులతో పాటు అధికారులు హాజరవుతారని పేర్కొ న్నారు. గూడూరు పట్టణ, గ్రామీణ పరిధి లోని వినియోగదారులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను ఫిర్యాదు చేసి పరి ష్కరించుకోవచ్చని తెలియజేశారు.

చెస్ పోటీలకు అలీబేగ్ ఎంపిక

నెల్లూరు(టౌన్): నెల్లూరులోని ప్రభుత్వ బీఎడ్ కళాశాల చెస్ క్రీడాకారుడు అసద్ అలీబేగ్ విక్రమ సింహపురి యూనివర్సిటీ చెస్ జట్టుకు ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సి పల్ లక్ష్మీప్రసూన తెలిపారు. తమిళనాడు లో మార్చి రెండు నుంచి జరగనున్న సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయాల చెస్ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda **బ్యాంక్ ఆఫ్ బరోడా**

గూడూరు శాఖ, త్యాగరాజ వీధి, నెల్లూరు జిల్లా-524101, ఫోన్: 91542 85305

చర / స్థిరాస్తుల విక్రయము కొరకు అమ్మకం ప్రకటన

అనుబంధం- IV-A [నిబంధన 6 (2) & 8 (6)కి చూడండి]

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) నిబంధనల క్రింద చర / స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం ప్రకటన.

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన చర / స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్‌డ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా అధీకృత అధికారి (సెక్యూర్డ్ క్రెడిటార్) వారిచే స్వాధీనము చేసుకొనబడిన దిగువ పేర్కొన్న ఖాతాల యొక్క బకాయి సొమ్ము రాబట్టుకొనే నిమిత్తం సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును.

ఋణగ్రహీతలు/ హామీదారు/ తనఖాదారు: 1. శ్రీ పోలిరెడ్డి పిచ్చిరెడ్డి, తండ్రి: వెంకట సుబ్బా రెడ్డి, కొలను కుదురు గ్రామం & పోస్టు, మనుబోలు మండలం, నెల్లూరు జిల్లా–524405 **2. శ్రీ పోలిరెడ్డి వినేష్ రెడ్డి, తండ్రి: పి. పిచ్చిరెడ్డి,** కొలను కుదురు గ్రామం & పోస్టు, మనుబోలు మండలం, నెల్లూరు జిల్లా–524405.

ఆస్తి వివరములు: నివాస ఫ్లాట్ యొక్క సమానమైన తనఖా

షెడ్యూలు–ఏ: తిరుపతి జిల్లా, (పూర్వం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా), గూడూరు రెవెన్యూ జిల్లా, గూడూరు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, గూడూరు మండలం, గూడూరు మున్సిపాలిటీ ఏరియా, తూర్పు గూడూరు, వార్డు నెం. 3, సనత్ నగర్ ఏరియా, తడి భూమి సర్వే నెం. 809లో ఎ. 5.13 సెంట్లు మరియు సర్వే నెం. 810లో విస్తీర్ణం ఎ.6.39 సెంట్లు, మొత్తం ఎ.11.52 సెంట్లలో లేఅవుట్ ప్లాన్‌లలో వేయబడిన సనత్ నగర్ 3వ క్రాస్ కు తూర్పు వైపు పోర్షన్ ప్లాట్ నెం.6 విస్తీర్ణం 2400 చ॥అ॥లు, ఫ్లాట్ నెం. 8 విస్తీర్ణం 2400 చ॥అ॥లు, మరియు 4వ క్రాస్‌కు పడమర వైపున పోర్షన్ ప్లాట్ నెం. 5 విస్తీర్ణం 2400 చ॥అ॥లు, ఫ్లాట్ నెం.7 విస్తీర్ణం 2400 చ॥అ॥లు. మొత్తం విస్తీర్ణం 9600 చ॥అ॥లు లేదా 133 అంకణములు 24 చ॥అ॥లు లేదా 1066.66 చ॥గ॥లతో అన్ని అనుభవించు హక్కులతో ఒక బిట్ గా ఏర్పడ్డాయి.

హద్దులు: తూర్పు: 4వ క్రాస్ స్ట్రీట్ లేఅవుట్ రోడ్డు, **దక్షిణం:** 4వ క్రాస్ స్ట్రీట్ యొక్క పడమర భాగంలో కొంత భాగం ఫ్లాట్ నెం. 3 మరియు ఫ్లాట్ నెం.3వ క్రాస్ స్ట్రీట్‌కు తూర్పు వైపు భాగంలో కొంత భాగం ఫ్లాట్ నెం.4 ఖాళీ స్థలం, **పడమర:** 3వ క్రాస్ స్ట్రీట్ లేఅవుట్ రోడ్డు, **ఉత్తరం:** 3వ క్రాస్ స్ట్రీట్ తూర్పువైపు భాగంలో ప్లాట్ నెం.10 కొంతభాగం మరియు 4వ క్రాస్ స్ట్రీట్‌కు పడమర వైపు భాగంలో ప్లాట్ నెం.9.

షెడ్యూలు–బి: పైన పేర్కొన్న వాటిలో షెడ్యూల్–ఏ మొత్తం విస్తీర్ణంలో ల నివాస అపార్ట్‌మెంట్ పేరు 'సాయి తిరుమల రెసిడెన్సీ'లో 4వ అంతస్తులో ఆర్.సి.సి స్లాబ్ 1260 చ॥అ॥ల కామన్ ఏరియా గల ఫ్లాట్ నెం.503 ఆస్తి.

హద్దులు: తూర్పు: కొంతభాగం కారిడార్ మరియు కొంత భాగం ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.

పైన తెలిపిన ఆస్తి మొత్తం శ్రీ పోలిరెడ్డి పిచ్చిరెడ్డి, తండ్రి: వెంకట సుబ్బారెడ్డి గారి పేరున కలదు.

మొత్తం బకాయి: రూ.10,80,757/-పై +వర్తింపు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు ఏమైనా ఉంటే డిఫాల్ట్ తేదీ నుండి చెల్లించవలెను

ఈ-వేలం తేదీ మరియు సమయం: 27-03-2026 మ॥ గం.02-00 ల నుండి సా॥ గం.06-00 ల వరకు

రిజర్వు ధర: రూ.31,70,000/- ధరావతు: రూ.3,17,000/- బిడ్ ఇంక్రిమెంట్ ధర: రూ.25,000/-

స్వాధీనం యొక్క స్థితి: లాంఛనాత్మకంగా

ఆస్తుల తనిఖీ తేదీ మరియు సమయం: ముందస్తు అనుమతితో 25-02-2026 నుండి 26-03-2026 వరకు

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.bankofbaroda.in/e-auction.htm & ఆన్‌లైన్ వేలం పోర్టల్ https://baanknet.com వెబ్‌సైట్ లింక్‌ని చూడండి/ సందర్శించండి. ఆసక్తి గల బిడ్డర్లు మొబైల్‌లో అధీకృత అధికారిని సంప్రదించవచ్చు: 9154 285 305

తేది: 24-02-2026, ప్రదేశం: గూడూరు సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ప్రతిభ

కోట, న్యూస్‌టుడే: గూడలి ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి నాగ శరత్ నెల్లూరులోని డాక్టర్ జీవీకే మెమోరి యల్ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వ హించిన వక్తృత్వ పోటీల్లో ప్రతిభ చూపి ద్వితీయ స్థానం సాధించారని హెచ్‌ఎం మస్తాన్ తెలిపారు. నగదు అవార్డుతో పాటు జ్ఞాపికను అందు కున్నారు. విజేతను స్థానిక ఉన్నతపాఠశాలలో అభినందించారు. ఉపా ధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బహుమతి అందుకుంటున్న నాగశరత్

జనసేన సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: జనసేన సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసు కెళ్లి సభ్యత్వ నమోదు విజయవంతం చేసి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జనసేన నాయకుడు మోహన్ తెలిపారు. గూడూరులోని జన సేన కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ కొత్తతరం నాయ కులను తీర్చిదిద్దేలా పార్టీ కృషి చేస్తోందని చెప్పారు. నాయకులు, కార్య కర్తలు సభ్యత్వ నమోదు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. వంశీకృష్ణ, భాస్కర్, అక్బర్, నవీన్, నాగార్జున, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జనసేన నాయకులు

అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

కొడవలూరు, న్యూస్‌టుడే: కొడవలూరు మండల పరిధిలోని పెమ్మారెడ్డిపాళెంలో వెలసిన హనుమత్ విరాట్ అభయాంజనేయస్వామి 18 అడుగుల శిలా విగ్రహ ప్రతిష్ఠ అట్టహాసంగా బుధవారం జరిగింది. ఆయనతో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చిదంబరశాస్త్రి

(c) eenadu

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

గాంధీబొమ్మ వద్ద పనులను పరిశీలిస్తున్న కమిషనర్ నందన్

ఆక్రమణలు తొలగించాల్సిందే: కమిషనర్

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నగరంలో పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది గుర్తించిన మేరకు ఆక్రమణలను తొలగించాల్సిందేనని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ ఆదేశించారు. బుధవారం నగరంలోని 2, 3 డివిజన్ల మధ్యలో మూడోమైలు వద్ద ఆక్రమణల తొలగింపు కోసం చేస్తున్న మార్కింగ్ పనులను అధికారులతో కలిసి పర్యవేక్షించారు. నూతనంగా నిర్మిస్తున్న భవనాలను తనిఖీ చేశారు. అనుమతులు లేకుండా నిర్మించిన వాటిని బీపీఎస్ పరిధిలోకి తీసుకురావాలని పేర్కొన్నారు. గాంధీ బొమ్మ సెంటరులో నుడా ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న 'ఐలవ్ నెల్లూరు' బోర్డు ఏర్పాటు పనులను పరిశీలించారు. మినీబైపాస్ రోడ్డులో నర్సరీల సమీపంలో భారీ జాతీయ జెండా ఏర్పాటుచేసే స్థలం స్థితిగతులపై ఆరా తీశారు. స్వతంత్ర పార్కులో నిర్మిస్తున్న ఇండోర్ సబ్‌స్టేషన్, పెద్దబజారు ఉమామహేశ్వరి దేవస్థానం సమీపంలోని రేవుల పాటి కాలువ ఆధునికీకరణ పనులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో సిటీప్లానర్ రఘునాథరావు, ఎస్ఈ రహంతుజానీ, అధికారులు చంద్రయ్య, రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో 187 పూర్తి

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో చేపట్టిన 240 అభివృద్ధి పనుల్లో 187 పూర్తయినట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. బుధవారం 23వ డివిజన్ కల్యాణ్‌నగర్‌లో రూ.2 కోట్లతో నిర్మిస్తున్న కాలువ పనులను కార్పొరేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీనివాసులురెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు మధు, పుల్లారెడ్డి, మస్తాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్షయ నివారణ బృందం పర్యటన

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: రాష్ట్ర క్షయ నివారణ బృందం మూడు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం జిల్లాకు వచ్చింది. వెంకటేశ్వరపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కోడూరులోని మహాలక్ష్మీపురం, పొదలకూరులోని ఉప్పుటూరులో పర్యటించింది. కార్యక్రమంలో రాష్ట్ర క్షయ నివారణ బృందం డాక్టర్ నితీష్‌రామ్, దేవగణేష్, జిల్లా క్షయ నివారణాధికారి ఖాదర్‌వలి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: నిప్పో వెనుక హౌసింగ్ బోర్డు కాలనీలో హెచ్‌బీ2/బీ3/3ఏ నంబరు స్తంభానికి విద్యుద్దీపం వెలగడం లేదు. రాత్రయితే చీకటిగా ఉంటుంది. ఇబ్బందులు పడుతున్నాం. – చంద్రశేఖర్

సమాధానం: విద్యుద్దీపాన్ని ఏర్పాటు చేయిస్తాం. – ముజాహిద్దీన్, డీఈ

? మూలాపేట బెస్తపాలెంలో చెత్త తీసుకెళ్లేవారు రావడం లేదు. ఇళ్లలో పేరుకుపోతుంది. – సుబ్రహ్మణ్యం, స్థానికుడు

✓ చెత్తను తీసుకెళ్లేందుకు ప్రతి రోజూ సిబ్బందిని పంపిస్తాం. - డాక్టర్ దినేష్, ఆరోగ్యాధికారి

– న్యూస్‌టుడే, నెల్లూరు (నగరపాలకసంస్థ)

ఆహ్లాదం.. అందనంత దూరం

అధ్వానంగా ఐల్యాండ్లు, డివైడర్లు

నగరవాసికి ఆహ్లాదం కల్పించేందుకు నగరపాలకసంస్థ ఆధ్వర్యంలో సుందరీకరణ పనులు చేస్తున్నారు. ఏటా రూ.లక్షలు వెచ్చించి పచ్చదనంతో పాటు కూడళ్లను అభివృద్ధి చేస్తున్నారు. ఫౌంటెయిన్లు నెలకొల్పారు. కానీ వాటి నిర్వహణను పట్టించుకోవడం లేదు. ఇవన్నీ అలంకారప్రాయంగా మారాయి.

నెల్లూరు (నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే

వేదాయపాలెంలో పటేల్ విగ్రహం కూడలిలో దుస్థితి

ప్రధాన మార్గాల్లోని డివైడర్లతో పాటు అయ్యప్ప గుడి నుంచి ఆత్మకూరు బస్టాండు వరకు, హరనాథపురం, మినీబైపాస్ రోడ్డులోని కూడళ్లను సుందరీకరించారు. విగ్రహాల చుట్టూ ఐల్యాండ్లు నిర్మించారు. వీటిలో పచ్చదనం పెంచి, ఫౌంటెయిన్లు ఏర్పాటు చేశారు. నిత్యం నీరు పెట్టకపోవడంతో పచ్చదనం వాడిపోయింది. పిచ్చిమొక్కలు పెరిగాయి. రంగురంగుల విద్యుద్దీపాలు వెలగడం లేదు. ఫౌంటెయిన్లు పలు చోట్ల మరమ్మతులకు గురయ్యాయి. దీంతో ఆహ్లాదం ఆవిరైంది.

జయంతి..వర్ధంతులకే..!

జీఎన్‌టీ రోడ్డులోని బాబూజగ్జీవన్‌రామ్, సర్దార్ వల్లభాయ్‌పటేల్, రాజీవ్‌గాంధీ, ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఇందిరాగాంధీ, మద్రాసు బస్టాండు వద్ద నెహ్రూ తదితర విగ్రహాల చుట్టూ ఐల్యాండ్లు అధ్వానంగా తయారయ్యాయి. ఆలనాపాలనా లేకపోవడంతో పిచ్చిమొక్కలతో నిండిపోయాయి. ఫౌంటెయిన్లు మరమ్మతులకు గురయ్యాయి. చుట్టూ చెత్తాచెదారం పేరుకుపోయింది. జయంతులు, వర్ధంతులకు మాత్రమే అధికారులు హడావుడిగా శుభ్రం చేసి చేతులు దులుపుకొంటున్నారు. ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నుంచి అయ్యప్ప గుడి వరకు డివైడర్ల మధ్య పచ్చిక ఎండిపోయింది. పచ్చదనాన్ని పర్యవేక్షించేందుకు ఉద్యాన విభాగం అధికారులు పట్టించుకోవడం లేదు. మొక్కలకు నీరు పెట్టేందుకు అద్దె ట్యాంకర్లు వినియోగిస్తున్నా.. పర్యవేక్షణ కొరవడడంతో నీరు పోయడం లేదు. పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ నందన్ వివరించారు.

శాప్ లీగ్ విజేతకు అభినందనలు

నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే: తిరుపతిలో జరిగిన రాష్ట్ర స్థాయి శాప్ లీగ్ పోటీల్లో జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిన ఎస్వీ చెస్ అకాడమీ క్రీడాకారిణి రాసపుత్ర నేహ 15 సంవత్సరాల లోపు విభాగంలో తృతీయ స్థానం సాధించింది. ఈ సందర్భంగా బుధవారం అకాడమీలో నేహను చదరంగ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.సుమన్ అభినందించారు. కార్యక్రమంలో నేహ తల్లి అశ్విని తదితరులు పాల్గొన్నారు.

బాలికను అభినందిస్తున్న సుమన్, తదితరులు

ఫార్మా మాఫియా అంతమయ్యే వరకు పోరాటం

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: ఫార్మా మాఫియాను అంతమొందించే వరకు పోరాటం చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి స్పష్టంచేశారు. బుధవారం నగరంలోని రామకోటయ్య భవన్‌లో పఠాన్ జిలానీఖాన్ అధ్యక్షతన జిల్లా సమితి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెడికల్, డ్రగ్స్ మాఫియాపై ఈనెల 28న నిర్వహించే ఆందోళనకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ ఆసుపత్రుల ఆగడాలను అరికట్టాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. డ్రగ్స్ కంట్రోల్ విభాగంలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని డిమాండ్ చేశారు. మెడికల్ షాపుల్లో అర్హత కలిగిన వారిని మాత్రమే నియమించాలని, బోగస్ మందులు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు దామా అంకయ్య, యామాల మధు, రమణయ్య, మాలకొండయ్య, సిరాజ్, మున్నా, మస్తాన్ పాల్గొన్నారు.

నిరుపయోగంగా బస్సు షెల్టర్లు

నగరంలోని బస్సు షెల్టర్లు నిరుపయోగంగా మారాయి. రాజరాజేశ్వరి గుడి నుంచి కొండాయపాలెం గేట్ వరకు ఏర్పాటుచేయగా.. ప్రస్తుతం అధ్వానంగా ఉన్నాయి. వీటి వద్ద బస్సులు మాత్రం ఆగడం లేదు. దీంతో ఇవి అలంకారప్రాయంగా తయారయ్యాయి. వీటిని ఆక్రమించి పలువురు వ్యాపారాలు చేస్తున్నారు. – నెల్లూరు (మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే

వృథాగా నీరు.. పట్టించుకోరు

నగరంలోని నీలగిరి సంఘంలో కుళాయికి మూత లేక తాగునీరు వృథాగా పోతోంది. కొద్దిరోజులుగా ఇదే పరిస్థితి ఉన్నా ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవు. నీరు వదిలినప్పుడల్లా కాలువలోకి పోతోందని స్థానికులు తెలిపారు. – నెల్లూరు (మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే

మ్యాన్‌హోళ్లు.. వాహనదారులకు ప్రమాదాలు

నగరంలోని న్యూమిలటరీ కాలనీ మూడో వీధిలో మ్యాన్‌హోళ్లు ప్రమాదకరంగా మారాయి. రోడ్డుకు తక్కువ ఎత్తులో ఉండడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రాత్రి సమయంలో ఎక్కువగా జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు (పద్మావతి సెంటర్)

మసకబారిన దీపాలు.. వీధుల్లో అంధకారం

నగరంలోని 47వ డివిజన్ జెండా వీధిలోని మసీద్ ఏ ఆలా కూడలిలో పోల్‌కు అయిదు విద్యుద్దీపాలు ఏర్పాటు చేశారు. వాటిలో రెండు తొలగించారు. మిగిలిన మూడు సరిగా వెలగకపోవడంతో రాత్రి పూట అంధకారంలో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

ఆదమరిస్తే.. ఆసుపత్రికే..

నగరంలోని నవాబుపేట నుంచి అల్లీపురం వెళ్లే ప్రధాన మార్గం పెట్రోల్ బంకును ఆనుకుని ఉన్న బస్సు షెల్టర్ వద్ద కాలువపై స్లాబ్ లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. రాకపోకల సమయంలో వాహనదారులు ఏమాత్రం ఆదమరిచినా కాలువలోకి వాహనాలు పడిపోయే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి మూత ఏర్పాటు చేయాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు. – నెల్లూరు (నవాబుపేట), న్యూస్‌టుడే

సర్టిఫికేట్ పోయినది

M.మోహన్ సిద్దార్థ S/o. M.V. రామిరెడ్డి R.No.22BFA05231. నేను శ్రీ వెంకటేశ్వర Eng కాలేజ నందు చదువుతున్నాను. నెల్లూరు, కరెంట్ ఆఫీస్ సెంటర్ వద్ద జెరాక్స్ కోసం బైక్‌పై వెళుతుండగా బి.టెక్. 1st Year, 1st Sem మార్కులిస్ట్ పోయినది. ఎవ్వరికైనా దొరికిన యెడల తెలుపగలరు.

Cell: 63033 37349

బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను అందిస్తున్న ఆలయ ఈవో రామకృష్ణ

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే:బోగోలు మండలంలోని కొండబిట్రగుంటలో గురువారం నుంచి జరగనున్న ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆలయ ఈవో రామకృష్ణ కోరారు. ఈ మేరకు బుధవారం నెల్లూరులోని నివాసంలో ఎంపీకి ఆహ్వాన పత్రిక అందజేశారు. వరిపై విధిస్తున్న మార్కెట్ రుసుము రెండు శాతానికి పెంచారని, దాన్ని ఒక శాతానికి తగ్గించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని రైసు మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు రంగయ్యానాయుడు, కోటేశ్వరరావు, మల్లికార్జున తదితరులు కోరారు. దేశంలో వివిధ యాజమాన్యాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులందరూ టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ (టెట్) తప్పనిసరిగా ఉత్తీర్ణత కావాలన్న అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని ఏపీటీఎఫ్ నాయకులు దశరథరాములు, ఉదయభాస్కర్ తదితరులు కోరారు. చౌకధరల దుకాణదారులకు వచ్చే కమీషన్ తక్కువగా ఉందని, నెలకు రూ.35 వేలు వచ్చేలా చూడాలని డీలర్ల సంఘం అధ్యక్షులు గిరిజారావు కోరారు.

చెస్ పోటీలకు అలీబేగ్ ఎంపిక

నెల్లూరు(టౌన్): నెల్లూరులోని ప్రభుత్వ బీఎడ్ కళాశాల చెస్ క్రీడాకారుడు అసద్ అలీబేగ్ వీఎస్‌యూ యూనివర్సిటీ చెస్ జట్టుకు ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీప్రసూన తెలిపారు. తమిళనాడులోని భారతీదాసన్ విశ్వవిద్యాలయంలో మార్చి రెండు నుంచి ఆరో తేదీ వరకు జరగనున్న సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల చెస్ పోటీల్లో పాల్గొంటారని వివరించారు.

ధాన్యం సేకరణ పక్కాగా జరగాలి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట),న్యూస్‌టుడే: రబీలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ పక్కాగా చేయాలని డీసీవో గురప్ప తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సహకార శాఖ అధికారులు, సిబ్బందితో బుధవారం సమావేశం నిర్వహించారు.

మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు నగేష్

సామ్రాజ్యవాదాన్ని ఐక్యంగా ఎదుర్కొందాం: సీపీఎం

నెల్లూరుగ్రామీణం, న్యూస్‌టుడే: సామ్రాజ్యవాదాన్ని ఎదుర్కోవడానికి కార్మికులు, కర్షకులు ఐక్యం కావాలని సీపీఎం నాయకులు ఆర్.నగేష్ పిలుపునిచ్చారు. నెల్లూరు రూరల్ మండల పార్టీ కమిటీ సమావేశం సౌత్‌మోపూరు గ్రామంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ధాన్యానికి మద్దతు ధర కోసం ఈనెల 27వ తేదీ జరగనున్న ప్రదర్శన, 28వ తేదీ జానా వెంకయ్య సంతాప సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సీపీఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, మండల కార్యదర్శి పూడిపర్తి జనార్దన్, నాయకులు ఎమ్.వి.రమణ, జానా లక్ష్మీప్రసాద్ పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

నెల్లూరు(ఆర్టీసీ), న్యూస్‌టుడే: ఆర్టీసీ నెల్లూరు-1 డిపోలో గురువారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం జరుగుతుందని డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. 9959225641 నంబర్‌కు ప్రయాణికులు ఫోన్ చేసి సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు.

ప్రదర్శన చేస్తున్న ఆర్టీసీ, సీఐటీయూ సంఘాల ప్రతినిధులు

ఆర్టీసీ ఆస్తులు ప్రైవేటీకరిస్తే సహించం

నెల్లూరు(ఆర్టీసీ), న్యూస్‌టుడే: విద్యుత్ బస్సుల నిర్వహణ పేరుతో ఆర్టీసీ ఆస్తులను ప్రైవేటుపరం చేస్తే ఊరుకోమని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టీవీ ప్రసాద్ హెచ్చరించారు. ఆర్టీసీ జేఏసీ నాయకులతో కలిసి బుధవారం మద్రాసు బస్టాండ్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ బస్సుల నిర్వహణ పేరుతో పినాకిల్ అనే ప్రైవేటు సంస్థకు ఆర్టీసీ స్థలాలను అప్పగించేలా ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం దారుణమన్నారు. ఆర్టీసీని ప్రైవేటుపరం చేసే యోచనతోనే ఇలాంటి చర్యలు తీసుకుంటున్నారని ఆరోపించారు. విద్యుత్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి, ఆర్టీసీ ద్వారా నిర్వహించాలని కోరారు. సంస్థ స్థలాలను అప్పగించే ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జేఏసీ నిరసనకు ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ మద్దతు ప్రకటించింది. విజయవాడలో ఈ నెల 28వ తేదీ జరిగే యూనియన్ మహాసభలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నాగేశ్వరరావు, కత్తి శ్రీనివాసులు, కొండా ప్రసాద్, సుధాకర్, పెంచలనరసయ్య, జేఏసీ నాయకులు కట్టా సుబ్రహ్మణ్యం, శంకరయ్య, నరసింహారెడ్డి, చంద్రమౌళి, రమణయ్య పాల్గొన్నారు.

జ్యోతినగర్.. సమస్యలతో బేజార్

న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

నగరంలోని అయ్యప్పగుడి సమీపంలో ఉన్న జ్యోతినగర్‌లో సమస్యలు తిష్ఠవేశాయి. సిమెంట్ రోడ్లు, కాలువలతో చూసేందుకు బాగున్నా పరిసరాలు మాత్రం అపరిశుభ్రంగా ఉన్నాయి. కాలనీలో ప్రధాన తొమ్మిది వీధులు, వీటికి కొన్ని అడ్డరోడ్లు ఉన్నాయి. కాలువల్లో పూడిక పేరుకుపోయింది. అధిక భాగం కాలువలను బండలతో కప్పేయడంతో పూడిక తీసేందుకు వీలు కావడం లేదు. దీంతో మురుగునీరు నిలిచిపోతుంది. ఈ కారణంగా దోమలు పగలు, రాత్రి తేడా లేకుండా దాడి చేస్తుండడంతో అనారోగ్యం పాలవుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు రహదారుల వెంట భవన నిర్మాణ వ్యర్థాలు పేరుకుపోయాయి. జీఎన్‌టీ రోడ్డు నుంచి జ్యోతినగర్‌కు వెళ్లే రహదారులను కలిపేలా రోడ్డు నిర్మాణం చేపట్టలేదు. రోడ్డు మార్జిన్‌లో మట్టి ఉండడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. అడ్డరోడ్లు దారుణంగా ఉన్నాయి. 5వ అడ్డరోడ్డు గుంతలమయంగా తయారైంది. అనేక వీధుల్లో భూగర్భ డ్రైనేజీ కోసం వేసిన మ్యాన్‌హోళ్లు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. కొన్ని గుంతలుగా, మరి కొన్ని రోడ్డు కన్నా ఎత్తుగా ఉండడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఖాళీ స్థలాలు చెత్త నిల్వ కేంద్రాలుగా మారాయి. చెత్తకుప్పలు, ప్లాస్టిక్ కవర్లు పేరుకుపోయి, పిచ్చిమొక్కలతో అధ్వానంగా తయారయ్యాయి. వీటిలో విషపురుగులు సంచరిస్తున్నాయని స్థానికులు భయపడుతున్నారు. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

జ్యోతినగర్‌లో అధ్వానంగా రోడ్డు

మెనూ ప్రకారమే స్నాక్స్ సరఫరా

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: నగరంలోని కార్పొరేషన్ పాఠశాలల్లో పిల్లలకు మెనూ ప్రకారమే స్నాక్స్ సరఫరా చేశామని గుత్తేదారు సిరాజ్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని జిల్లా జర్నలిస్ట్ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్ యాదవ్ చేసిన ఆరోపణలు అసత్యమన్నారు. మెనూలో లేనివి కూడా పేద పిల్లలకు పెట్టామని వివరించారు.

పొదలకూరు రోడ్డు.. మళ్లీ గుంతలు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే

లీకేజీల మరమ్మతులతో ఇలా..

నగరంలోని పొదలకూరు రోడ్డు మళ్లీ అధ్వానంగా మారుతోంది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ఇటీవలే ఈ రహదారిని బాగు చేయించారు. లక్షలాది రూపాయలు వెచ్చించి విస్తరించి అందంగా నిర్మించారు. దీంతో వాహనాల రాకపోకలు సాఫీగా సాగుతున్నాయి. కానీ తాగునీటి పైపుల లీకేజీలు శాపంగా మారాయి. వీటితో పూర్వ స్థితికి చేరుతోంది. గత ప్రభుత్వంలో రోడ్లను నిర్లక్ష్యం చేయడంతో ఈమార్గం దారుణంగా తయారైంది. రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర అవస్థలు పడేవారు. అడుగడుగునా గోతులు ఉండడంతో ప్రమాదాలు జరిగేవి. రాత్రిళ్లు ద్విచక్ర వాహనచోదకులు పడిపోయేవారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రహదారుల బాగుకు ప్రాధాన్యమిచ్చింది. దెబ్బతిన్న రోడ్లకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయించింది. ఇందులో భాగంగా ఈరహదారిని పూర్తిస్థాయిలో బాగు చేయించింది. బట్వాడిపాలెం నుంచి డైకస్ రోడ్డు వరకు నాలుగు వరుసలుగా విస్తరించారు. దీంతో గోతుల కష్టాలు తప్పాయని ప్రయాణికులు సంతోషిస్తుండగా.. పైపులైన్ లీకేజీలతో సమస్య మొదటికి వచ్చింది.

లీకులతో శిథిలం..: నగరంలో ప్రజలకు తాగునీరు సరఫరా చేసే పైపులకు తరచూ లీకులు పడుతున్నాయి. ఈనీరు రోడ్డుపై నిలిచిపోవడంతో దెబ్బతింటుంది. మరోవైపు పైపుల మరమ్మతులకు నగరపాలక సంస్థ సిబ్బంది ఎక్కడపడితే అక్కడ తవ్వి వదిలేస్తున్నారు. నిప్పో వెనుక, పద్మావతి, ప్రగతినగర్ కూడళ్లు, దర్గా ప్రాంతాల్లో లీకేజీల మరమ్మతులకు తీసిన గుంతలతో రోడ్డు దెబ్బతింది. కొన్ని ప్రాంతాల్లో నామమాత్రంగా మరమ్మతులు చేయగా, మరికొన్ని అలాగే వదిలేశారు. రోజుల తరబడి బాగు చేయకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. నిప్పో వెనుక కూడలిలో గుంతలుమిట్టలుగా మారింది. అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

In the Court of the VI Addl. District Judge: Nellore

E.P.No. 26 / 2018
O.S.No. 43 / 2013

Penumalli Gopal Reddy - Decree Holder

Vs.

1. **Pulusu Ramanamma**
2. **Pulusu Vani Prasad**
3. **Pulusu Vandana**
4. **Pulusu Gnanesh**

- Judgement Debtors

వేలం ప్రకటన

పై నెంబరున డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు జె.డి.ఆర్స్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని తేది: 19-03-2026న ఉదయం 10-30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాటదారులు ఎవ్వరైనా వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

A- SCHEDULE

Item No. 1: Sri Potti Sriramulu Nellore Registration District, Nellore Sub- Registration, Nellore Municipal Corporation, Nellore Town, Vedayapalem area, Patta No. 43, Old Survey No. 60/9B, new Survey No. 40/1, Municipal Ward No. 26/1, near door No. 1600, Plot No. 4 an extent of 60 ankanams of site within the following boundaries.
East: Plot belongs to Puvvada Subba rathnam, South: Plot belongs to Ayitha Audilakshamma, West: Item No. 2 site, North: Municipal Road.

Item No. 2: Plot No. 3 an extent of 18 ankanams 75 sq.feet or 125-418 sq. feet of site on eastern side of 60 ankanams of site within the following boundaries.
East: Item No. 1 site, South: Plot belongs to Sreedhar Reddy, West: Remaining site in this plot belongs to Tallapaka Sarojanamma, North: Municipal Road.
An undivided extent of 7-875 ankanams or 52-675 sq. Mts of vacant site out of total extent of 78 Ankanams 75 Sq. feet of site under two items with all easement rights.

B- SCHEDULE

Flat No. 301 in the third floor measuring 1622 sq. feet (including common area) in **SRI BALAJI PARADISE** residential complex proposed tobe built in A- Schedule property boundaries.
East: Open to sky, South: Open to sky West: Common corridor to some extent, open to sky to some extent and lift and stair case to some extent. North: Open to sky.
Within these boundaries an extent of 1622 sq. feet of RCC flat with all easement rights.

DHR Value of Rs. 17,00,000/-
Amin Value of Rs. 50,00,000/-
Market Value of Rs. 34,71,080/-

వి.రాధామనోహర్ B.Com., B.L.,
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

కుండీ నిండి.. రహదారిపై పరుచుకొని

నగరంలోని దర్గామిట్ట పోలీసు కాలనీ అయిదో వీధిలో చెత్తకుండీ నిండిపోయింది. వ్యర్థాలన్నీ రోడ్డుపై పడి దుర్వాసన వస్తోంది. ఇంటింటి చెత్త సేకరణ చేపట్టకపోవడంతో స్థానికులు ఇళ్లలోని వ్యర్థాలను తెచ్చి కుండీలో వేస్తున్నారు. సిబ్బంది ప్రతి రోజూ తీయడం లేదని స్థానికులు చెబుతున్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

పారిశ్రామికవాడ.. ఎక్కడబ్బా!

ఈ బోర్డు చూశారా! ఇదెక్కడ ఉందా అనుకుంటున్నారు కదూ! జాతీయరహదారిపై ఉన్న పారిశ్రామికవాడను తెలియజేసే చిరునామా బోర్డు.. జిల్లాలోని కొడవలూరు మండలంలోని బొడ్డువారిపాలెంలో ఏపీఐఐసీ ఆధ్వర్యంలో 2014- 19 మధ్య సూక్ష్మ, చిన్న, మధ్య తరహా (ఎంఎస్ఎంఈ) పార్కును 38.31 ఎకరాల్లో ఏర్పాటు చేశారు. 19.51 ఎకరాల్లో 217 ప్లాట్లు వేశారు. కానీ దీన్ని తెలుసుకోవడం కష్టం. ఎక్కడ ఉంది.. ఎలా వెళ్లాలో తెలిపే సూచిక బోర్డులు సరిగా లేవు. జాతీయ రహదారి నుంచి పార్కుకు వెళ్లే ప్రధాన మార్గం వద్ద బోర్డు ఏర్పాటు చేస్తే అందరికీ తెలుస్తోంది. రోడ్డుకు కొద్ది దూరంలో చిన్న బోర్డు పెట్టారు. దీనిపై అక్షరాలు కూడా సరిగా కనిపించడం లేదు. –న్యూస్‌టుడే, నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట)

ఆర్డీవో కార్యాలయం.. వసతులు కనం

న్యూస్‌టుడే, నెల్లూరుగ్రామీణం

నగరంలోని నెల్లూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయం (ఆర్డీవో) ప్రాంగణంలో సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీని పరిధిలో నెల్లూరు నగరం, నెల్లూరు రూరల్, ఇందుకూరుపేట, తోటపల్లిగూడూరు, ముత్తుకూరు, వెంకటాచలం, పొదలకూరు, రాపూరు, కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, సైదాపురం, మనుబోలు మండలాలున్నాయి. వివిధ పనుల కోసం ఈప్రాంతాల నుంచి నిత్యం వందలాది మంది వస్తుంటారు.

మెట్లపై కూర్చున్న అర్జీదారులు

అత్యవసర పరిస్థితుల్లో..

తాగునీరు, మరుగుదొడ్లు లేక అర్జీదారులు పడే అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. దాహమైతే కార్యాలయం బయటకు వెళ్లి కొనుగోలు చేసి దప్పిక తీర్చుకుంటున్నారు. ప్రస్తుతం మధుమేహ వ్యాధిగ్రస్థుల సంఖ్య పెరిగింది. వీరు ఎక్కువ సేపు మూత్రవిసర్జనకు పోకపోతే అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. వృద్ధులు, మహిళల పరిస్థితి మరింత దారుణం. మరుగుదొడ్లు లేక అత్యవసర పరిస్థితుల్లో కార్యాలయం సమీపంలోని గోడ చాటుకు వెళ్లాల్సిన పరిస్థితి. ఆ ప్రాంతమంతా దుర్వాసనతో నిండుకుంటుంది. కార్యాలయ వెనుక వైపు ఉన్న మరుగుదొడ్డి తలుపుకి తాళం వేసి ఉంటుంది. కూర్చొనేందుకు బెంచీలు సరిపడా లేవు.

మరుగుదొడ్లు నిర్మించాలి

ఎమ్.వెంకటేశ్వర్లు, తడికలబజార్

వివిధ పనుల నిమిత్తం వచ్చే అర్జీదారులు, బాధితులు మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారులు ఈ ఆవరణలో మరుగుదొడ్లు నిర్మించేలా చర్యలు తీసుకోవాలి.

నీటి వసతి లేక..

మల్లికార్జున, చిల్డ్రన్స్ పార్కు

ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో మంచి నీటి వసతి కల్పించాలి. కూర్చొనేందుకు ఒకటే బెంచి ఉంది. మిగతా వారంతా మెట్లపై కూర్చుంటున్నారు.



వైకాపా నిర్లక్ష్యం.. రీసర్వేలో భూములు మాయం

■ లబోదిబోమంటున్న రైతులు

రెండు వందల ఏళ్ల నాటి భూమిలో సాగులో ఉన్న చీనీ చెట్లు

ధర్మవరం పట్టణం, తాడిమర్రి, న్యూస్‌టుడే: తాడిమర్రి మండల పరిధిలోని కునుకుంట్ల గ్రామం జిల్లాలోనే చీనీ పంట సాగులో మొదటి స్థానంలో ఉంటుంది. ఏటా వంద కోట్లకు పైగా వ్యాపారం జరుగుతుందంటే అతిశయోక్తికాదు. ఇక్కడ చీనీతోపాటు దానిమ్మ, అరటి, వరి పంటలు సాగులో ఉంటాయి. అయితే ఈ గ్రామంలోని రైతులకు రెండేళ్లుగా కంటి మీద కునుకు లేకుండా పోయింది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో రీసర్వే చేయడంతో వారసత్వంగా వచ్చిన భూములు రికార్డుల్లో మాయమయ్యాయి. భూములను కాపాడుకునేందుకు రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టు కాళ్లరిగేలా తిరుగుతున్నారు.

సాగని క్రయవిక్రయాలు

కునుకుంట్లలో 6వేల ఎకరాలకు పైగా భూములు ఉన్నాయి. 1267 పట్టాదారు పాసుపుస్తకాలు ఉంటే.. రీసర్వే చేయడంతో 109 మాత్రమే ఉన్నట్లు రికార్డుల్లో చూపుతున్నాయి. ఆ పుస్తకాలకు సంబంధించిన రైతులతోనే రెవెన్యూ శాఖాధికారులు ఇటీవల బయోమెట్రిక్ వేయించుకోవడంతో మిగతా రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆన్‌లైన్‌లో భూముల వివరాలు లేకపోవడంతో రిజిష్టర్ కార్యాలయంలో ఈ గ్రామానికి చెందిన భూములపై క్రయ, విక్రయాలు సాగడం లేదు. దానికితోడు వన్‌బీలు రాకపోవడంతో బ్యాంకుల్లో రుణాల నవీకరణకు ఇబ్బందులు తప్పవని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి తప్పులను సరిదిద్దాలని అన్నదాతలు కోరుతున్నారు. ఈ విషయమై తహసీల్దార్ భాస్కర్‌రెడ్డి వివరణ కోరగా రీసర్వేలో కొన్ని తప్పిదాలతోనే సమస్య వచ్చింది. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

కుటుంబం రోడ్డున పడాల్సిందే

- శివమ్మ, మహిళా రైతు

మా కుటుంబానికి 14 ఎకరాల భూమి ఉంది. రీసర్వే చేయడంతో ఆన్‌లైన్‌లో కేవలం 60 సెంట్లు మాత్రమే చూపిస్తోంది. భూమి లేకపోతే కుటుంబం రోడ్డున పడాల్సిందే. రికార్డుల్లో ఎక్కించాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నా కాలయాపన చేస్తున్నారు.

ధర్మవరం ఆర్డీవో, డీఎస్పీ బదిలీ

మహేశ్

హేమంత్‌కుమార్

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం ఆర్డీవో మహేశ్, డీఎస్పీ హేమంత్‌కుమార్ బుధవారం రిలీవ్ అయ్యారు. 2018 బ్యాచ్ గ్రూప్-1 నుంచి ఎంపికైన అధికారులందరినీ రిలీవ్ చేస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో జీఏడీలో ఆర్డీవో, పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో డీఎస్పీ రిపోర్ట్ చేయనున్నారు. డీఎస్పీగా హేమంత్‌కుమార్ గతేడాది జనవరి 22న బాధ్యతలు తీసుకున్నారు. 13 నెలలు విధులు నిర్వహించిన హేమంత్‌కుమార్ శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించారు. అసాంఘిక శక్తుల కట్టడికి చర్యలు తీసుకున్నారు. ధర్మవరంలో పాక్ ఉగ్రసానుభూతిపరుడు నూర్‌మహ్మద్ అరెస్టుతో పాటు మరో ఇద్దరు ఉగ్ర సానుభూతిపరులను అరెస్టు చేయడంలో కీలకంగా వ్యవహరించారు. ఆర్డీవోగా మహేశ్ 2024 సెప్టెంబరు 28న బాధ్యతలు తీసుకున్నారు. 16 నెలల కాలంలో రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ యంత్రాంగాన్ని ముందుకు నడిపారు. ఆస్తులు రాయించుకొని కుటుంబ పెద్దలను నిర్లక్ష్యం చేసిన వారిపై చర్యలు తీసుకునేలా సిటిజన్ యాక్టును అమలు చేశారు. ఇసుక, మట్టి అక్రమ తరలింపుపైనా గట్టి చర్యలు చేపట్టారు. వివాదాస్పద రెవెన్యూ అంశాలను పరిష్కరించడంలో గుర్తింపు తెచ్చుకున్నారు.

పట్టణ జలం.. గొంతులో గరళం!

➡ మురుగులో తాగునీటి పైపులైన్లు

➤ ధర్మవరం తిక్కస్వామినగర్ శుద్ధి కేంద్రం నుంచి పట్టణంలోని ఓవర్‌హెడ్ ట్యాంకులకు తాగునీరు సరఫరా చేస్తున్నారు. శివానగర్‌లో ప్రధాన పైపులైన్ మురుగు కాలువలో ఏర్పాటు చేశారు. ఏమాత్రం లీకేజీ ఏర్పడినా తాగునీరు కలుషితమయ్యే ప్రమాదం పొంచి ఉంది. కనీసం పైపులైన్ వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించడం లేదు.

➤ హిందూపురంలో 40 ఏళ్ల కిందటి పైపులైన్ కావడంతో ఎక్కడికక్కడ లీకవుతోంది. రహమత్‌పురం, ముదిరెడ్డిపల్లి, ఆర్టీసీ కాలనీ, ముక్కడిపేట, ధర్మపురం ప్రాంతాల్లో ఇళ్లకు వెళ్లే పైపులైన్లు మురుగు కాలువలో ఉన్నాయి. ఇటీవల కొత్త పైపులైన్ ఏర్పాటుకు గాను రూ.130 కోట్లకు డీపీఆర్ సిద్ధం చేశారు.

➤ కదిరిలోని లక్ష్మీనరసింహ ఆలయ సమీప వీధి, వలీసాబ్ రోడ్డు, కోనేరు వీధి, త్యాగరాజు వీధుల్లో తాగునీటి పైపులైన్లు డ్రైనేజీల్లో ఏర్పాటు చేశారు. ఇటీవల కుటాగుళ్ల ప్రాంతంలో కలుషితనీరు సరఫరా అయినట్లు స్థానికులు వాపోతున్నారు.

ఈనాడు, అనంతపురం: మున్సిపాలిటీల్లో తాగునీటి సరఫరా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. చాలాచోట్ల డ్రైనేజీల్లోనే పైపులైన్లు ఏర్పాటు చేయడంతో ఎప్పుడు నీరు కలుషితమవుతుందోనని పట్టణవాసులు ఆందోళన చెందుతున్నారు. దశాబ్దాల నాటి పైపులైన్లు కావడంతో ఎప్పుడికక్కడ లీకవుతున్నాయి. అందులోనూ చాలావరకు కాలువల్లో ఉండటంతో లీకయిన ప్రతిసారీ నీరు కలుషితమవుతోంది. దీంతో కుళాయి నీళ్లంటేనే బెంబేలెత్తే పరిస్థితి నెలకొంది. కలుషితనీటిని తాగడం వల్లే పట్టణాల్లో అతిసారం కేసులు నమోదవుతున్నాయని వైద్యనిపుణులు చెబుతున్నారు.

ధర్మవరం శివానగర్‌లోని మురుగు కాలువలో తాగునీటి పైపులైన్

సీసం కలిసే ప్రమాదం..

ఉమ్మడి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో 1,64,000 లక్షల కుళాయిల ద్వారా నిత్యం 10 కోట్ల లీటర్ల నీరు సరఫరా చేస్తున్నారు. అనంతపురం మినహా మిగతా పట్టణాల్లో పైపులైన్లకు కాలం చెల్లింది. చాలాచోట్ల తుప్పుపట్టాయి. లీకేజీల సమయంలో మురుగు హానికర క్రిములతో పాటు సీసం వంటివి తాగునీటిలో కలిసే అవకాశం ఉంది. సీసం కలిసినవి తాగడం వల్ల తీవ్రమైన అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ట్యాంకుల నిర్వహణ అంతంతమాత్రమే

తాగునీటిలో బ్యాక్టీరియా, వైరస్ నిర్మూలన కోసం ఓవర్‌హెడ్ ట్యాంకులను క్లోరినేషన్ చేయాలి. ఉదయం, సాయంత్రం ట్యాంకులో బ్లీచింగ్ ద్రావణాన్ని కలిపిన తర్వాత నీటిని సరఫరా చేయాల్సి ఉంటుంది. నెల రోజులకు ఒకసారి పూర్తిగా శుభ్రపరచాలి. శుభ్రం చేసిన తేదీ, మళ్లీ చేపట్టాల్సిన తేదీలను ట్యాంకుపై రాసి ప్రదర్శనగా పెట్టాలి. వర్షపు నీరు చేరకుండా ట్యాంకు, సంప్‌వెల్‌పై మూతలు పెట్టాలి. వాల్వ్‌పిట్స్ వద్ద నీరు, చెత్తాచెదారం లేకుండా చూడాలి. చాలాచోట్ల ఇవేమి పాటించడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. ఫలితంగా నీరు కలుషితమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. పర్యవేక్షణ చేయాల్సిన యంత్రాంగం ఏమీ పట్టనట్లు వ్యవహరించడంతోనే ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయన్న విమర్శలు ఉన్నాయి.

గ్యాస్ అక్రమ కనెక్షన్లకు కళ్లెం

● అడ్డుకట్టకు ఈ-కేవైసీ

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: అక్రమ గ్యాస్ కనెక్షన్లు కూటమి ప్రభుత్వం పూర్తిగా అడ్డుకట్ట వేసి, అర్హులకు గ్యాస్ కనెక్షన్లు అందించాలనే ఉద్దేశంతో దీపం-2 పథకాన్ని అమలులోకి తీసుకొచ్చారు. దీనికి అనుగుణంగా ఈ-కేవైసీ పకడ్బందీగా అమలు చేస్తున్నారు.

★ ఒక్కో ఆయిల్ కంపెనీ ఒక్కో యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రతి సంవత్సరం గ్యాస్ వినియోగదారులు ఈ-కేవైసీ తప్పనిసరి చేసింది. వినియోగదారుడి ఐరిష్, వేలిముద్ర ఏదో ఒకటి తీసుకుంటున్నారు. గ్యాస్ వినియోగదారుల వివరాలు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేస్తున్నారు. ఇంటి వద్దకు వచ్చే ఆటోవాల ద్వారా కానీ, నేరుగా ఏజెన్సీ వద్ద కాని వెళ్లి ఈ-కేవైసీ చేయించుకోవడం వినియోగదారుల కర్తవ్యం.

ఉమ్మడి జిల్లాలో...

ఏజెన్సీలు :	87
దీపం పథకం	
కనెక్షన్లు :	4,93,336
ఇతరులు :	6,47,059
సీఎస్ఆర్ :	84,239
ఉజ్వల :	16,984

★ మృతులు, వలసలు పోయిన వారి పేరు మీద ఇప్పటికీ చనిపోయిన వాళ్ల పేర్లు మీదుగా గ్యాస్ సిలిండర్లు పొందుతున్నారు. వాటికి అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతో అసలైన లబ్ధిదారున్ని గుర్తించేందుకే ఈ-కేవైసీ తీసుకొచ్చారు.

★ మృతులు వందల సంఖ్యలో ఉన్నారని, వారి లెక్కలను ఆయిల్ కంపెనీలు నేరుగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖకు అందజేస్తారని ఓ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుడు పేర్కొనడం గమనార్హం.

★ జిల్లాలో మూడు ప్రధాన కంపెనీలు న్నాయి. ఒక్కో కంపెనీకి ఒక్కో యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. యాప్ ఓపెన్ కాగానే గ్యాస్ నంబరు నమోదు చేస్తే చాలు వినియోగదారుని వివరాలు కనిపిస్తాయి. ఐరిష్ కాని వేలిముద్ర వేయగానే సక్సెస్ అని వస్తోంది.

★ లబ్ధిదారులు గ్యాస్ పుస్తకం, ఆధార్ కార్డు, లింక్ అయిన మొబైల్ నంబరు తప్పనిసరిగా తీసుకెళ్లాలి. ఒకవేళ ఆన్‌లైన్‌లో కాకపోతే గ్యాస్ ఏజెన్సీ వద్దకు వెళ్లి వేలిముద్ర కూడా వేయవచ్చు.

స్వచ్ఛ రథం.. ప్లాస్టిక్ రహిత సమాజం

■ విలువ ఆధారంగా వ్యర్థ వస్తువుల సేకరణ

ఎన్‌పీకుంటలో స్వచ్ఛరథాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

కదిరి, గాండ్లపెంట, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యంగా ప్రభుత్వం చెత్తతో సంపద తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. మరో అడుగు ముందుకేస్తూ ప్లాస్టిక్, ఇనుము, అట్టముక్కలు వంటి వ్యర్థ వస్తువుల సేకరణకు శ్రీకారం చుట్టింది. ఆయా వస్తువులకు కిలోల లెక్కన ధర చెల్లించటం లేదా సమాన విలువతో వస్తువులను ఇచ్చేలా నిర్ణయించారు. పంచాయతీల కార్యదర్శుల పర్యవేక్షణలో ఇంటింటికీ వెళ్లి సేకరించేలా స్వచ్ఛ రథాలను ఇప్పటికే చాలా మండలాల్లో ప్రారంభించారు.

వస్తు సామగ్రి కిలోకు చెల్లించే ధర(రూ.ల్లో)

ఇనుము 20, పేపర్లు 15, పుస్తకాలు 10, అట్టపెట్టెలు 10, ప్లాస్టిక్ సీసాలు 20, గాజు సీసాలు 20, స్టీల్ వస్తువులు 40, అల్యూమినియం 120గా నిర్ణయించారు.

వ్యర్థ వస్తువుల సేకరణతో స్వచ్ఛ సమాజం.. స్వచ్ఛ రథం నిర్వాహకులకు ఉపాధి లభించనుంది. ఇందుకు ముందుకొచ్చే వ్యక్తులు స్వయంగా వాహనాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు. లేదంటే ఎండీయూ వాహనాలను బాగు చేసుకుని వినియోగించుకోవచ్చు. గ్రామాల్లో ప్లాస్టిక్, వ్యర్థ వస్తువుల సేకరణ పంచాయతీ కార్యదర్శుల

చెత్త సేకరణతో ఉపాధికి మార్గం

పర్యవేక్షణలో జరుగుతుంది. స్వచ్ఛరథంతో గ్రామాల్లో చెత్త సేకరణ జరిపినట్లు కార్యదర్శుల నివేదిక ఆధారంగా నెలకు రూ.25 వేలు ఎంపీడీఓ చెల్లిస్తారు. అయితే సేకరణ వస్తువులకు నిర్ణయించిన ధర లేదా వస్తువులను నిర్వాహకులే సమకూర్చుకుని ఇవ్వాల్సి ఉంటుంది. సేకరించిన వస్తువులను వారే విక్రయించుకుని, వచ్చిన సొమ్మును వాడుకోవచ్చు. కేటాయించిన వాహనం మండలంలోని రోజుకో పంచాయతీలో గ్రామానికి వెళ్లి ప్లాస్టిక్, ఇతర వ్యర్థ వస్తువులను సేకరించాల్సి ఉంటుందని కదిరి ఎంపీడీఓ పోలప్ప తెలిపారు.

వస్తుసామగ్రికి బదులుగా ఇచ్చే సరకులు ధర (రూ.ల్లో):

కొబ్బరి నూనె బాటిల్ రూ.18, సర్ఫ్ ప్యాకెట్ 12, సబ్బులు 10, టీ, బ్రూ కాఫీ ప్యాకెట్ 3, కంఫర్ట్ ప్యాకెట్స్ 4, పెద్ద ఉల్లిపాయలు 23, గోధుమపిండి కిలో 80, పావు కిలో వేరుసెనగ విత్తనాలు 32, పావు కిలో మినపబ్యాళ్లు 30, పావుకిలో కందిపప్పు 30 చొప్పున ధరలు నిర్ణయించారు.

ఖాద్రీశుని బ్రహ్మోత్సవాలు దిగ్విజయం చేద్దాం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, జేసీ మౌర్యభరద్వాజ్, ఎస్పీ సతీశ్‌కుమార్

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను దిగ్విజయం చేద్దామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. ఆలయంలో బుధవారం ఉత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాల్లో భక్తులు ఎండలో ఇబ్బంది పడకుండా జర్మన్ షెడ్లు వేయిస్తామన్నారు. అన్నదానాలు ఏర్పాటు చేస్తామన్నారు. చోరీలు జరగకుండా పోలీసులు నిఘా పెట్టాలన్నారు. విద్యుత్తు సరఫరా అంతరాయం లేకుండా చూడాలన్నారు. కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ శుభ్రత, వీధి దీపాలు, తాగునీటి సదుపాయాన్ని ఒకట్రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఎస్పీ సతీశ్‌కుమార్ మాట్లాడుతూ ఉత్సవాలకు లక్షల సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని, ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపడతామన్నారు. సీసీ కెమెరాలతో పాటు డ్రోన్ కెమెరాలతో నిఘా పెడతామన్నారు. మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ తిరువీధుల్లో మరమ్మతులు, వీధిదీపాలు, చలివేంద్రాలు, భక్తులకు తగినన్ని మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జేసీ మౌర్యభరద్వాజ్, జిల్లా దేవాదాయశాఖ అధికారి నరసింహరాజు, ఆలయ ప్రధాన అర్చకులు నరసింహచార్యులు, పార్థసారథిచార్యులు, డీఎస్పీ శివనారాయణస్వామి, తహసీల్దార్ రెడ్డిశేఖర్, అధికారులు పాల్గొన్నారు.

ధార్మిక, పర్యాటక అభివృద్ధికి నిధులు: సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ధార్మిక, పర్యాటక అభివృద్ధికి నిధులతో సహకరిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. తిమ్మమ్మమర్రికి డబుల్ రోడ్డు.మౌలిక వసతుల కల్పన పనులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. పర్యాటకశాఖ ప్రతిపాదించిన రూ.6.3 కోట్ల నిధులను మర్రిమానుకు మళ్లించేందుకు సీఎం అనుమతించారన్నారు. కదిరి ప్రాంతీయ వైద్యశాల, మైనార్టీ పాలిటెక్నిక్ కళాశాలకు నిధులు ఇచ్చినట్లు తెలిపారు.

రహదారి ఛిద్రం.. ఒళ్లు హూనం

ఇది విడపనకల్లు మండలం పాల్తూరు నుంచి బళ్లారి వెళ్లే మార్గం. నిత్యం వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. ప్రధానంగా పాల్తూరు-హావళిగి మధ్య రోడ్డు దారుణంగా మారింది. అడుగడుగునా గోతులు దర్శనమిస్తాయి. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులకు నరకప్రాయమే. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ముందుకు సాగాల్సిన దుస్థితి నెలకొంది. వాహనాలు అదుపుతప్పి బోల్తాపడటం ఖాయమని... ఇప్పటికే పలు ప్రమాదాలు చోటు చేసుకున్నాయని చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుంతల్లో వాహనం నడపడం వల్ల తీవ్రమైన నడుము నొప్పులు వస్తున్నాయని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారిని బాగు చేయాలని కోరుతున్నారు. **- ఈనాడు, అనంతపురం**

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (సా॥)	సహర్ (ఉ॥)
హిందూపురం	6.31	5.23
కదిరి	6.28	5.19
ధర్మవరం	6.33	5.20

తగ్గిన దూరాభారం.. అభివృద్ధికి అవకాశం

హిందూపురానికి ఆర్‌అండ్‌బీ డివిజన్‌తో ఉపయుక్తం

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: హిందూపురం నియోజకవర్గం పారిశ్రామికంగా, వాణిజ్య పరంగా గుర్తింపు పొందింది. దీనికి తోడు సెలెక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీ హోదా సాధించింది. ఇంత ఉన్నా రోడ్ల అభివృద్ధిలో మాత్రం వెనుకంజలో ఉంది. వాటి అభివృద్ధిలో ఆర్‌అండ్‌బీ శాఖది కీలకపాత్ర. హిందూపురానికి రోడ్లు భవనాల శాఖ తరపున ఒక అసిస్టెంట్ ఇంజినీర్ మాత్రమే ఉండగా.. అధికారులు ధర్మవరంలో ఉంటున్నారు. ధర్మవరం డివిజన్ పరిధి ఎక్కువ కావడంతో హిందూపురం, మడకశిర ప్రాంతాలపై అధికారుల పర్యవేక్షణ అంతంతమాత్రంగా ఉండేది. వీటన్నింటినీ గమనించిన ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురానికి ఆర్‌అండ్‌బీ డివిజన్ మంజూరు చేయించారు. ఈమేరకు ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులు మంజూరు చేసింది.

■ కొత్త డివిజన్ పరిధిలోకి హిందూపురం నియోజకవర్గంతో పాటు పెనుకొండ, మడకశిర నియోజకవర్గాలను చేర్చారు. ఈ మూడు నియోజకవర్గాలను ధర్మవరం డివిజన్ నుంచి తొలగించి హిందూపురంలో చేర్చారు

■ ఆర్‌అండ్‌బీ కార్యనిర్వాహక ఇంజినీర్(ఈఈ)తో పాటు 31 పోస్టులు మంజూరు చేశారు. వీరంతా హిందూపురం కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తారు.

■ కొత్తగా ఏర్పాటైన డివిజన్ పరిధిలో దాదాపు 1600 కిలోమీటర్ల రహదారులు ఆర్‌అండ్‌బీ పరిధిలో ఉన్నాయి. వాటి పర్యవేక్షణ సులభతరం కానుంది.

■ గతంలో రహదారులకు సంబంధించి, చిన్న పనికి ధర్మవరం వెళ్లాల్సిందే. మడకశిర అధికారులకు దూరాభారం అయ్యేది. ఇక నుంచి హిందూపురంలోనే అన్ని అనుమతులు తీసుకోవచ్చు.

■ ఏటా ప్రభుత్వం ప్రతి డివిజన్‌కు రహదారుల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తుంది.

■ పంచాయితీరాజ్, మున్సిపల్ శాఖల పరిధిలో అభివృద్ధికి నోచుకొని ముఖ్యమైన రహదారులను ఆర్‌అండ్‌బీ పరిధిలోకి తీసుకువచ్చి, వాటిని అభివృద్ధి చేస్తారు. ఇప్పటికే మడకశిరలో దాదాపు 400 కిలోమీటర్ల పంచాయతీరాజ్ శాఖ రహదారులను ఆర్‌అండ్‌బీ పరిధిలోకి చేర్చారు.

ఈ-నామ్‌లో సాంకేతిక సమస్య

■ చీనీ కొనుగోళ్లలో అంతరాయం

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే : అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులోని చీనీకాయల మార్కెట్‌లో ఈ-నామ్ అమలవుతుంది. ఆన్‌లైన్ బిడ్డింగ్ ద్వారా విక్రయాలు జరిగేవి. తాజాగా కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీని మార్చింది. ఈనేపథ్యంలో మంగళవారం రాత్రి 1.0 వెర్షన్‌ను కొత్తగా 2.0గా మార్చారు. అప్‌డేషన్ చేసుకునేందుకు సాంకేతికంగా ఇబ్బందులు తలెత్తాయి. దీంతో బుధవారం చీనీ కొనుగోళ్లకు అంతరాయం ఏర్పడింది. రైతులు, వ్యాపారులకు నిరీక్షణ తప్పలేదు.

రైతు ఫోన్‌కు ఓటీపీ

సరకు తీసుకొచ్చే రైతు వివరాలు నమోదు చేసి లాట్ నంబరు కేటాయించేవారు. ఆన్‌లైన్ బిడ్డింగ్‌లో వ్యాపారులు కొనుగోలు చేసి సొమ్ము చెల్లించేవారు. ప్రస్తుతం కొత్త వెర్షన్ ప్రకారం రైతు సెల్‌ఫోన్ నంబరును కచ్చితంగా నమోదు చేయాలి. తర్వాత రైతు పేరు రిజిస్టర్ అవుతుంది. ఈక్రమంలో రైతు ఫోన్‌కు ఓటీపీ వస్తుంది. కొందరు రైతులు ఓటీపీ చెప్పేందుకు ముందుకు రావడంలేదు. ఈ-నామ్ కార్యాలయ సిబ్బంది అవగాహన కల్పిస్తున్నా స్పందన అంతంత మాత్రంగా ఉంది.

● పాత విధానంలో ఉదయం 9.30 గంటలకు ఆన్‌లైన్ బిడ్డింగ్ పూర్తి అయ్యేది. సాంకేతిక సమస్య తలెత్తడంతో మధ్యాహ్నం 12 గంటల వరకు సమయం పట్టింది. అప్పటికే తక్కువ పరిమాణంలో చీనీకాయలు తెచ్చుకున్న రైతులు వ్యాపారులకు అమ్ముకుని వెళ్లిపోయారు. సంతకు ఎన్ని టన్నులు వచ్చాయి. ఎంతెంత ధరలు పలికాయన్న సమాచారం కూడా ఆలస్యమైంది.

అవగాహన కల్పిస్తున్నాం..

-రాఘవేంద్రకుమార్, యార్డు ఎంపికశ్రేణి కార్యదర్శి

మొత్తం 432 టన్నులు విక్రయాలు జరిగాయి. టన్ను గరిష్ఠం రూ.22 వేలు పలుకగా, మధ్యస్థం రూ.17 వేలు, కనిష్ఠం రూ.8 వేలు చొప్పున ధర పలికాయి. ఈ-నామ్ కొత్త వెర్షన్‌తో సాంకేతిక సమస్య తలెత్తింది వాస్తవమే. రైతులకు ఓటీపీపై అవగాహన కల్పిస్తున్నాం.

Finance Partners: TVS CREDIT, SHRIRAM Finance, HINDUJA LEYLAND FINANCE, IDFC FIRST Bank, L&T Finance
#Ex- showroom price of Andhra Pradesh TVS Radeon All Black variant. Prices are subject to change without any prior notice. **Finance at the sole discretion of the financer. Limited period offer. *T&C apply.
ఎంజి బ్రదర్స్ టివిఎస్-అనంతపురం: 9581225568 | పిఎంకెఆర్ టివిఎస్-అనంతపురం: 8548929555 | ఎంకెఆర్ టివిఎస్-ధర్మవరం: 8333929555 | ఈశ్వర్ టివిఎస్-హిందూపూర్: 9440732710 | ఎస్ఎల్ఎన్ టివిఎస్-తాడిపత్రి 8886611915 | పిఎంకెఆర్ టివిఎస్- రామ్‌నగర్: 9391002523 | పిఎంకెఆర్ టివిఎస్-గుంతకల్: 9963292974 | ఎంకెఆర్ టివిఎస్-కదిరి: 8332929555 | ఎస్ఎల్ఎన్ టివిఎస్-గుత్తి: 8886611912 | శ్రీ రంగనాథస్వామి ఎంటర్‌ప్రైజెస్-రాయదుర్గం: 9533447686 | ఎస్‌బిఆర్ఎస్ మోటార్స్-పామిడి: 9848267272 | శ్రీ సాయి బాలాజీ మోటార్స్-కళ్యాణదుర్గం: 8331929555 | శ్రీ గౌరీ శంకర్ మోటార్స్- ఉరవకొండ: 9705254454 | ఎంఎన్ఆర్ మోటార్స్-కణేకల్: 9550798884 | కర్ల ఆటోమొబైల్స్-ఓబులదేవర చెరువు: 9666564848 | శ్రీ వాసవి ఆటోస్-గోరంట్ల: 9440255553 | పద్మనాభ మోటార్స్-మడకశిర: 8500293449 | సాయిగీతా మోటార్స్-పెనుకొండ: 9493420477 | శ్రీ బాలాజీ ఆటోమోటివ్స్-యాడికి: 7396755194.

(c) eenadu

బసవన్నపై చంద్రమౌళీశ్వరుడి విహారం

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ కరిబసవస్వామి గవిమఠం బ్రహ్మోత్సవాల్లో భాగంగా చంద్రమౌళీశ్వరుడు బుధవారం రాత్రి బసవేశ్వర వాహనంపై విహరించారు. మఠం పీఠాధిపతి చెన్నబసవ రాజేంద్రస్వామి పర్యవేక్షణలో అధికారులు, అర్చకులు ఉత్సవమూర్తిని అలంకరించి బసవన్నపై కొలువు దీర్చి ఊరేగించారు. ప్రత్యేక పూజలతో పాటు భూతశాంతిని చేపట్టారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చి స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో మఠం ఉత్తరాధికారి కరిబసవ రాజేంద్రస్వామి, ఆదోని చౌకిమఠం కల్యాణస్వామి, ఆలయ సహాయ కమిషనర్ మల్లికార్జునప్రసాద్, అర్చకులు విరూపాక్షి, వీరశైవ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

భూతశాంతి ప్రక్రియను నిర్వహిస్తున్న అర్చకులు

ఇంటర్ పరీక్షలకు 609 మంది విద్యార్థుల గైర్హాజరు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా 42 పరీక్షా కేంద్రాల్లో బుధవారం జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలకు 609 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఇంగ్లిష్ పేపర్-1 పరీక్షకు జనరల్‌లో 11,017 మందికి గాను 10,543 మంది హాజరుకాగా 474 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్‌లో 1676 మందికి గాను 1541 మంది హాజరుకాగా 135 మంది గైర్హాజరయ్యారని డీఐఈవో చెన్నకేశవ ప్రసాద్ తెలిపారు. జిల్లా పరీక్ష నిర్వహణ కమిటీ సభ్యులు, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు వివిధ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశాయని డీఐఈవో తెలిపారు.

కాంట్రాక్టు ఉద్యోగులకు న్యాయం చేయండి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ప్రభుత్వం ద్వారా రూ.20 వేలలోపు వేతనం పొందుతున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ ప్రభుత్వ రాయితీ పథకాలు వర్తింపచేలా ప్రత్యేక జీవో విడుదల చేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి కోరారు. బుధవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఆమె మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తామని హామీ ఇచ్చి... నెరవేర్చలేదన్నారు. కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి వారికి న్యాయం చేయాలని ముఖ్యమంత్రిని ఆమె కోరారు.

ఖాద్రీశుడు.. భక్తజన వరదుడు

కదిరిలో ఈనెల 27 నుంచి మార్చి 13 వరకు బ్రహ్మోత్సవాలు

"విష్ణు భక్తుడైన పుత్రున్ని ఎక్కడ నీ హరియని ప్రశ్నించిన తండ్రి హిరణ్య కశ్యపునికి ప్రహ్లాదుడు. . "ఇందు గలడందులేడను సందేహంబు వలదు. . చక్రి సర్వోపగతుండు ఎందెందు వెతికినా అందందే గలడు దానవాగ్రణి"..! అని వివరిస్తాడు. భక్తుడి కోరికపై ప్రత్యక్షమైన విష్ణువు నరసింహ రూపంలో హిరణ్య కశ్యపుని సంహరిస్తాడు. ఉగ్రుడై, కోపం చల్లారక పర్వత ప్రాంతాల్లో కలియ తిరుగుతున్న నరసింహస్వామి శాంతించాలని ముక్కోటి దేవతలు, ప్రహ్లాదుడు స్తుతించారు. ఆ ప్రాంతమే కదిరి కొండగా పిలుస్తున్న స్తోత్రాద్రి. ఖా అంటే విష్ణుపాదం.. అద్రి అంటే పర్వతం. విష్ణువు పాదం మోపిన ప్రాంతం కాబట్టి ఖాద్రీయని, కాలక్రమంలో కదిరిగా మారినట్లు ఐతిహ్యం. ఇదే కొండకు నృసింహస్వామి ఏటా కనుమనాడు పార్వేటకు వస్తారు. ప్రహ్లాదుడి భక్తికి మెచ్చి ఉద్భవించిన మహావిష్ణువు కదిరిలో నరసింహస్వామిగా కొలువై భక్తులకు దర్శనమిస్తున్నారు. దేశంలోని నవ నారసింహ క్షేత్రాల్లో ఒక్క కదిరిలో మాత్రమే స్వామివారు ప్రహ్లాద సమేతుడై కొలువుదీరటం విశేషం." - **న్యూస్‌టుడే, కదిరి**

ఆలయ తూర్పు రాజగోపురం

● భక్తుల రక్షణ.. దుష్టశిక్షణ చేస్తూ అష్టబాహువులతో దర్శనమిస్తున్న శ్రీఖాద్రీశుడు కొలువై ఉన్నారనటానికి నేటికీ అభిషేకం అనంతరం మూలవిరాట్‌కు వచ్చే స్వేదబిందువులే నిదర్శనం. స్వామివారు తొడలపై పెట్టుకున్న హిరణ్య కశ్యపుని కాళ్లు, తలను రెండు చేతులతో పట్టుకుని, పదునైన గోళ్లతో పొట్టను చీల్చుతున్నట్లు రెండు చేతులు, మిగిలిన నాలుగు చేతుల్లో శంఖు, చక్ర, ఖడ్గం మొదలైనవి ఉన్నాయి. పదునైన కోరపళ్లు కూడా కనిపిస్తాయి. పక్కనే ప్రహ్లాదుడు ముఖుళిత హస్తాలతో కనిపిస్తారు. గర్భగుడికి పక్కన, సన్నిధికి ఎడమ వైపున శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవ విగ్రహాలు సుందరంగా అలంకరింపబడి దర్శనమిస్తాయి. పక్కనే అమృతవల్లి అమ్మవారి ఆలయం. అమ్మవారు గజలక్ష్మి రూపంలో దర్శనమిస్తారు. ఎదురుగా శ్రీచక్రాన్ని ప్రతిష్ఠించారు.

● శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో మల్లెలు, దవనం ప్రత్యేకం. మల్లెలతో స్వామికి ప్రత్యేక మల్లెపూల ఉత్సవాన్నే జరుపుతారు. దవనాన్ని భక్తికి, సువాసనకు వినియోగిస్తారు. దవనంతో మిరియాలు కలిపి రథంపై చల్లితే కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం.

10న బ్రహ్మరథోత్సవం

శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 27న అంకురార్పణతో మొదలై మార్చి 13న ముగియనున్నాయి. 28న కల్యాణోత్సవం జరుగుతుంది. మార్చి 1న హంస వాహన సేవ, 2న సింహ వాహనం, 3న హనుమంత వాహనం, 4న బ్రహ్మగరుడ సేవ, 5న శేషవాహనం, 6న పగలు సూర్యప్రభ, రాత్రి చంద్రప్రభ, 7న మోహినీ ఉత్సవం, 8న ప్రజా గరుడసేవ, 9న గజ వాహన సేవ జరుగుతుంది. 10న బ్రహ్మరథోత్సవం (తేరు) నిర్వహిస్తారు. 11న అలకోత్సవం, అశ్వవాహనం, 12న తీర్థవాది, 13న పుష్పయాగోత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. మార్చి 29న వసంతోత్సవం, 16 రోజుల పండుగను జరుపుతారు.

కూలీ కుమారుడికి ఆలిండియా 71వ ర్యాంకు

జి.తేజ

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: కూలీ కుమారుడు ఆలిండియా 71వ ర్యాంకు సాధించాడు. వివరాల్లోకి వెళ్తే మడకశిర మండలం ఏఆర్‌రొప్పం గ్రామానికి చెందిన గోవిందప్ప, కే.లక్ష్మమ్మల కుమారుడు తేజ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ కోసం నిర్వహించిన సీఎస్ఐఆర్ యూజీసీ నెట్ పరీక్షల్లో సత్తా చాటాడు. ఆలిండియా 71వ ర్యాంక్ సాధించి పలువురి అభినందనలు అందుకున్నాడు. అతను తిరుపతి వెంకటేశ్వర యూనివర్సిటీలో ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ పూర్తి చేశాడు. గతేడాది డిసెంబరు 18న నిర్వహించిన సీఎస్ఐఆర్ యూజీసీ నెట్ పరీక్షల ఫలితాలు బుధవారం వెలువడ్డాయి. పీహెచ్‌డీలో ఆర్గానిక్ కెమిస్ట్రీ స్పెషలైజేషన్ రీసెర్చ్ కోసం త్వరలో నిర్వహించే ఇంటర్వ్యూలో పాల్గొననున్నట్లు విద్యార్థి తెలిపారు. ఈ పరీక్ష కోసం అతను ఇంటి వద్దే సన్నద్ధం అయ్యాడు. రోజుకు ఆరు గంటల పాటు చదివి ఉత్తమ ర్యాంకు సాధించాడు.

నేపథ్యం: తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు. కూలీ పనులు చేసుకుంటూ కుమారుడిని చదివించారు. కుమారుడికి మంచి ర్యాంకు రావడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. తేజ ఇంటర్ మడకశిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ఎస్వైటీఆర్ ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశాడు.

చెన్నకేశవుడికి పుష్పక విమాన సేవ

యాడికి, న్యూస్‌టుడే: చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు బుధవారం ధ్వజారోహణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం చెన్నకేశవుడిని పెళ్లికుమారుడిగా అలంకరణ చేశారు. ఈ సందర్భంగా స్వామి వారికి స్థానిక ఆర్య వైశ్య మహిళా సభ్యురాలు దేవశెట్టి అనురాధ రూ.10లక్షలు విలువ చేసే 60 గ్రాముల బంగారు యజ్ఞోపవీతాన్ని వేదమంత్రాలతో స్వామికి అలంకరించారు. దాతలకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన పుష్పక విమానంలో ఉత్సవమూర్తులను పుర వీధుల్లో మేళ తాళాల నడుమ ఊరేగించారు.

పురవీధుల్లో పుష్పక విమానంపై స్వామి ఊరేగింపు

మహిళలకు ఉపాధి స్వావలంబన

రోటరీక్లబ్ ఆధ్వర్యంలో వేలమందికి కుట్టు శిక్షణ

కేంద్రంలో శిక్షణ పొందుతున్న మహిళలు

తాడిపత్రి, న్యూస్‌టుడే: మహిళలు స్వయం ఉపాధి కల్పించుకుని తమ కుటుంబాలను పోషించుకునే విధంగా అభివృద్ధి చెందాలని రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. తాడిపత్రిలోనే కాకుండా పలు గ్రామాల్లో స్వయం ఉపాధిపై ఆసక్తి ఉన్న మహిళలకు శిక్షణ ఇస్తున్నారు. సుమారు 25 ఏళ్లుగా కుట్టుశిక్షణ ఇస్తూ వేలమంది మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తున్నారు.

ఆరు నెలలకో బ్యాచ్

ఆరు నెలలకు ఒక బ్యాచ్ చొప్పున 40 మందికి శిక్షణ ఇస్తున్నారు. ఏడాదికి 80 మందికి శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ తరగతులకు ఏడాదికి రూ.3లక్షల వరకు వెచ్చిస్తున్నారు. ప్రస్తుతం మారుతున్న ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా కుట్టుమిషన్, అల్లికల్లో శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటి వరకు క్లబ్ ఆధ్వర్యంలో 2వేల మంది మహిళలకు శిక్షణ ఇచ్చారు. వీరిలో అనేక మంది మహిళలు టైలరింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసుకుని మరి కొంతమందికి ఉపాధి కల్పిస్తున్నారు.

● ఆరు నెలల పాటు సక్రమంగా శిక్షణ తరగతులకు హాజరైన వారికి కుట్టుమిషన్, శిక్షణ తీసుకున్న ప్రతి ఒక్కరికి టైలరింగ్ సామగ్రిని అందజేస్తున్నారు.

చక్కటి అవకాశం

కుట్టు శిక్షణలోని మహిళలు స్వయం ఉపాధి కల్పించుకునేందుకు మంచి అవకాశం. ప్రతి రోజూ ఇంటి నుంచి శిక్షణ తరగతులకు హాజరై నేర్చుకుంటున్నా. శిక్షణ పూర్తి చేసుకున్న తరువాత మరికొందరికి నేర్పిస్తా. ఆదిశగా స్వయం ఉపాధి బాటలో ముందుకెళ్తాం.

-రాధిక, అమ్మలదిన్నె

పాల డెయిరీల్లో ఆకస్మిక తనిఖీలు

పాల కేంద్రంలో వివరాలు నమోదు చేస్తున్న అధికారులు దేవరాజ్, తస్లీమ్

అనంతపురం (అరవిందనగర్, ఆజాద్‌నగర్), న్యూస్‌టుడే: నగరంలోని పాల డెయిరీలు, విక్రయ కేంద్రాల్లో ఆహార భద్రత, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల బృందాలుగా ఏర్పడి బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. అనుమానం కలిగిన పాలను సేకరించి నాణ్యత పరీక్షలకు పంపించారు. రాజమహేంద్రవరం, కంబాల చెర్వులో జరిగిన పాల కల్తీతో ఆరుగురు చనిపోగా, పలువురు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పాల కేంద్రాలను తనిఖీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈక్రమంలో నగరంలో ఆవు, గేదె పాలు విక్రయిస్తున్న పలు కేంద్రాలను పరిశీలించి, కొన్ని నమూనాలను నాణ్యత పరీక్షల కోసం ప్రయోగశాలకు పంపించామని ఉమ్మడి అనంత జిల్లా ఆహార భద్రత అసిస్టెంట్ కంట్రోలరు దేవరాజ్ తెలిపారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ (ఫుడ్ సేఫ్టీ, స్టాండర్డ్స్ ఆఫ్ ఇండియా) చట్టాలను కచ్చితంగా పాటించాలని నిర్వాహకులకు తాఖీదులు జారీ చేశామన్నారు. నాసిరకం, నాణ్యత లేని పాలు విక్రయించే నిర్వాహకులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీల్లో ఫుడ్ సేఫ్టీ, విజిలెన్స్ అధికారులు తస్లీమ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పాల సేకరణ వివరాలు..

● చంద్ర మిల్క్ వెండర్, గంపమాల మిల్క్ డెయిరీ, నరేంద్ర మిల్క్ డెయిరీ (రాంనగర్), గాయత్రి మిల్క్ (రాప్తాడు) కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు. గంపమాల కేంద్రంలో పాల సేకరణ. ఫ్రిజర్‌లో నిల్వ ఉంచిన 20 లీటర్ల పాలు పారబోత. ● చంద్ర మిల్క్ డెయిరీలో గేదె పాలు సేకరించి నాణ్యత పరీక్షకు పంపించారు. నిల్వ చేసిన 40 లీటర్ల పాలను పారబోయించారు. ● నరేంద్ర, గాయత్రి పాల కేంద్రాల్లో విడిగా విక్రయిస్తున్న ఆవు పాలను నాణ్యత పరీక్షకు పంపించారు.

పరిహారం అందలేదని రైతు కుటుంబం నిరసన

జాతీయ రహదారిలో అడ్డుగా వేసిన ముళ్లకంప

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: జాతీయ రహదారి 342లో బైపాస్ దగ్గర సర్వీసు రోడ్డు కోసం భూమి కోల్పోయిన పరిహారం అందకపోవడంతో విసిగిపోయిన బాధిత రైతు సురేష్, భార్య కృష్ణవేణి బుధవారం రోడ్డుపై ముళ్లకంప అడ్డుగా వేసి నిరసన తెలిపారు. బాధిత రైతు మాట్లాడుతూ.. మార్కెట్ ధర కోట్లలో ఉంటే రిజిస్ట్రేషన్ ధర అతి తక్కువగా ఉందని, దాని ప్రకారం పరిహారం ఇవ్వాలని అనేకసార్లు రెవెన్యూ, ఎన్‌హెచ్ అధికారుల దృష్టికి తీసుకెళ్ళామన్నారు. స్పందించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ, పోలీసులు అక్కడికి చేరుకుని పొక్లెయిన్‌తో కంప తొలగించారు. బాధితుల ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ శివరాముడు తెలిపారు. ఈ విషయమై ఎన్‌హెచ్ ఏఈ గిడ్డయ్యను వివరణ కోరగా సర్వీసు రోడ్డు కోసం మొత్తం 13 ఎకరాలు భూమి సేకరించామని, ఎనిమిది ఎకరాలకు పరిహారం అందగా, మిగిలిన ఐదు ఎకరాలకు వివిధ కారణాలతో పరిహారం అందాల్సి ఉందన్నారు.

మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

కదిరి, న్యూస్‌టుడే: మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కృషి చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి తెలిపారు. బుధవారం కదిరిలోని రోడ్లు భవనాల అతిథి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మార్చి 7న విజయవాడలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు, అందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. మహిళా ఉద్యోగులు పెద్దఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. జిల్లా సంయుక్త కార్యదర్శి చంద్రమౌళి, డివిజన్ అధ్యక్షుడు హరిప్రసాద్, నాయకులు ఫక్రుద్దీన్, సుధాకర్, చిన్నయ్యశెట్టి, హరిత తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఉద్యోగ సంఘం నాయకులు

తాకట్టు బంగారం ఇవ్వకుండా బెదిరింపులు

మోసం చేసిన దంపతులపై కేసు నమోదు

అనంత నేరవార్తలు: బ్యాంకులో తాకట్టు పెట్టుకునేందుకు ఇచ్చిన బంగారాన్ని తిరిగి ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడిన దంపతులపై గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. వివరాలు.. కక్కలపల్లి పంచాయతీ లక్ష్మిప్రియానగర్‌కు చెందిన డి.వెంకటనాయుడు, గాండ్లపెంట మండలం కత్తివారిపల్లి గ్రామస్థుడు పాల్యం రామాంజులరెడ్డి స్నేహితులు. వీరిద్దరూ కలిసి స్థిరాస్తి వ్యాపారం చేస్తుండేవారు. 2022 జూన్‌లో వెంకటనాయుడు వ్యాపారానికి డబ్బులు అవసరమవడంతో తన వద్దనున్న 230 తులాల (2.30 కిలోలు) బంగారు నగలను బ్యాంకులో తాకట్టు పెట్టి రుణం తీసుకోవాలనుకున్నాడు. బ్యాంకు నిబంధనల మేరకు ఒక్కో ఖాతాపై రూ.25 లక్షలే రుణం మంజూరు చేస్తామనడంతో మరో కరి బ్యాంకు ఖాతా అవసరమైంది. ఈక్రమంలో సప్తగిరి సర్కిల్ వద్దనున్న యాక్సిక్ బ్యాంక్‌లో వెంకటనాయుడు తన పేరుపైన 80 తులాలు, భార్య వరలక్ష్మి తరఫున 80 తులాలు, వ్యాపార భాగస్వామి రామాంజులరెడ్డి పేరు మీద 70 తులాలు తనఖా పెట్టి రూ.కోటి వరకు రుణం తీసుకున్నారు. ఏడాది తర్వాత రామాంజులరెడ్డి తన అవసరం నిమిత్తం అదే బ్యాంకులో రుణం తీసుకోవాలనుకున్నాడు. ప్రస్తుతమున్న అప్పు తీరిస్తే కొత్త రుణం ఇస్తామని బ్యాంకు అధికారులు చెప్పారు. అతడు వెంకటనాయుడు వద్దకు వెళ్లి తన పేరుపైనున్న నగలను విడిపించి మీకిచ్చి, తన బంగారాన్ని తనఖా పెట్టి డబ్బు తీసుకుంటానని కోరాడు. నమ్మిన వెంకటనాయుడు రామాంజులరెడ్డికి ఆర్టీజీఎస్ ద్వారా రూ.24,18,060 బదిలీ చేశాడు. బంగారాన్ని విడిపించిన రామాంజులరెడ్డి దాన్ని నాయుడికి ఇవ్వకుండా, తన భార్య పేరుపై ఐసీఐసీఐ బ్యాంకులో తాకట్టుపెట్టి డబ్బులు తీసుకున్నాడు. నెలలు గడుస్తున్నా నగలు వెనక్కి ఇవ్వకపోవడంతో బాధితుడు తన భార్యతో కలిసి రామాంజులరెడ్డిని బంగారం ఇవ్వాలని అడిగితే బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో బాధితులు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా నిందితులు రామాంజులరెడ్డి, రాజేశ్వరి దంపతులపై కేసు నమోదు చేశారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఎ.ఎమ్.సి.సి కదిరి-62702, శ్రీ సత్యసాయి జిల్లా.

"సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 " లోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసు కాలమ్ నెం1 లో తెలుపబడిన వ్యక్తి రుణగ్రహీత గా ఉన్నారు తాకట్టు పెట్టిన ఆస్తి వివరము కాలమ్ నెం.2లో చూపబడినవి. పలుమార్లు రిమైండర్లు పంపినప్పటికీ, కాలమ్ నెం.3లో చూపిన రుణమొత్తమును తిరిగిచెల్లించడంలో రుణగ్రహీత విఫలమైయ్యారు. ఫలితంగా ఈ బకాయిలు ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం ఎన్.పి.ఎగా వర్గీకరించబడినవి. దిగువ వివరించిన రుణఖాతాలోని రుణగ్రహీతకు **SARFAESI** చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు పంపగా, అది చేరకుండా వాపసు వచ్చినది. అందువలన సంబంధిత రుణగ్రహీత పేరుకు ఎదురుగా కాలమ్ నెం.3లో తెలిపిన బకాయి రుణమొత్తమును ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించాలని వారిని ఇందుమూలముగా కోరడమైనది. లేనిచో వారి నుండి బకాయి రుణమొత్తము రాబట్టుకునేందుకు సంబంధిత రుణఖాతాలో దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తిపై చట్టం లోని సెక్షన్ 13(2) క్రింద **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఎమ్.సి.సి కదిరి, శ్రీ సత్యసాయి జిల్లా** వారు చర్యలు చేపట్టుట తప్పనిసరి అవుతుంది.

ఋణ గ్రహీత పేరు & చిరునామా (1)	స్థిరాస్తి వివరణ (2)	బకాయి రుణమొత్తము రూ॥లలో & NPA Date (3)
శ్రీ కొత్తపల్లి ఫక్రుద్దీన్, తండ్రి: కె. రోషన్ సాబ్, డోర్.నెం.1-1824, ముదిగుబ్బ (గ్రా॥ & పోస్టు & మం॥) **శ్రీ సత్యసాయి జిల్లా** **A/c No. 38094647106 (ABAL))**	అనంతపురము జిల్లా, ముదిగుబ్బ గ్రామ పంచాయతి మరియు మండలము, గుంజేపల్లి రెవెన్యూ గ్రామ పరిధి, అనంతపురము జిల్లా, హిందూపురము రిజిస్ట్రేషన్, కదిరి సబ్ రిజిస్ట్రేషన్ సందలి ఆస్తి. ముదిగుబ్బ రెవెన్యూ గ్రామము, గుంజేపల్లి, సర్వే నెం.917-2, అసెస్‌మెంట్ నెం.3671, విస్తీర్ణము: 47.77 చ॥గ॥లు, పాత డోర్. నెం. 1-1824, కొత్త డోర్.నెం.19-3671 నందు కల ఇంటి యావదాస్తి. ఆస్థి యజమాని: శ్రీ కొత్తపల్లి ఫక్రుద్దీన్, తండ్రి: కె. రోషన్ సాబ్, రిజిస్ట్రేషన్ సేల్ డీడ్ నెం. 1700/2001, తేది. 25.04.2001. దీనికి హద్దులు: తూర్పు: మహబూబ్ బీకి చెందిన ఖాళీ స్థలము,పడమర: కె. గంగిరెడ్డికి చెందిన ఖాళీ స్థలము, ఉత్తరము: రోడ్డు,దక్షిణము: మహబూబ్ బీకి చెందిన ఖాళీ స్థలము. కొలతలు: తూర్పు-పడమర: 10 అడుగులు లేదా 3.05 మీటర్లు.ఉత్తరము-దక్షిణము:43 అడుగులు లేదా 13.11 మీటర్లు. విస్తీర్ణము: 47.77 చ॥గ॥లు.	**29.01.2026** నాటికి **రూ॥4,64,518/-** (అక్షరాల నాలుగు లక్షల అరవై నాలుగు వేల ఐదు వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే) **30.01.2026** నుండి తదుపరి భవిష్య వడ్డీ, అనుషంగిక ఖర్చులు NPA Date 13.10.2025

తేది:29.01.2026
ప్రదేశం: కదిరి

సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఎమ్.సి.సి. కదిరి.

నగలు చోరీ చేసి జల్సాలు

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: నంబులపూలకుంట మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థి తన మేనమామ ఇంట్లో బంగారు నగలు చోరీ చేసి మరో ఇద్దరితో కలిసి జల్సాలు, ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటుపడ్డాడు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలిలా.. కడప జిల్లా చక్రాయపేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన విద్యార్థి తన మేనమామ ఇంట్లో ఉన్న బంగారు నగలను గత నవంబరు నుంచి చోరీ చేసి తెచ్చేవాడు. వాటిని మరో ఇద్దరు విద్యార్థులతో కలిసి విక్రయించి జల్సాలు చేసేవారు. ఇటీవల విద్యార్థి మేనమామ కుటుంబసభ్యులు ఓ వేడుకకు వెళ్లేందుకు నగల కోసం చూడగా కనిపించలేదు. విద్యార్థిని నిలదీయగా జరిగినదంతా చెప్పాడు. నాలుగు ఉంగరాలు, నెక్లెస్, బ్రాస్‌లెట్‌లు మాయమైనట్లు బాధితులు వాపోయారు. నగలను కదిరిలో విక్రయించినట్లు గుర్తించారు. ఇద్దరు విద్యార్థులు బ్రాస్‌లెట్‌లను రూ.1.80 లక్షలకు అమ్మి రెండు సెల్‌ఫోన్‌లు కొనుగోలు చేశారు. మిగిలిన సొమ్ముతో ఆన్‌లైన్ గేమ్‌లు ఆడినట్లు అంగీకరించారు. ఈ విషయంపై పోలీసులను సంప్రదించగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

తక్కువ వడ్డీకే వ్యవసాయ రుణాలు

పుట్లూరు (యల్లనూరు), న్యూస్‌టుడే : పుట్లూరు మండల పరిధిలోని కడవకల్లు గ్రామంలో బ్యాంక్ ఆఫ్ బరోడా నూతన శాఖను ఏజీఎం పి.అమర్‌నాథ రెడ్డి బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాఖ ద్వారా చుట్టుపక్కల 15 గ్రామాలకు బ్యాంకింగ్ సేవలు అందుతాయన్నారు. దాదాపు 35 వేల మందికి నూతన శాఖ ద్వారా ఆర్థిక సేవలు అందనున్నాయన్నారు. బ్యాంక్ మేనేజర్ శివరాజు మాట్లాడుతూ రైతులకు తక్కువ వడ్డీతో వ్యవసాయ రుణాలు మంజూరు చేస్తామన్నారు. డిప్యూటీ రీజినల్ మేనేజర్ కె.కిషోర్, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఏజీఎం పి.అమర్‌నాథ రెడ్డి తదితరులు

సైనికుల సేవల్ని వెలకట్టలేం

మాట్లాడుతున్న శాస్త్రవేత్త గురుప్రీత్‌కౌర్

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: దేశానికి సైనికులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైకాలజీ శాస్త్రవేత్త గురుప్రీత్ కౌర్ తెలిపారు. బుధవారం ఆమె సెంట్రల్ యూనివర్సిటీలో సైనికులు దేశానికి అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. రక్షణ సిబ్బంది మానసిక సమస్యలు, ఒత్తిడితో కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సరిహద్దులో సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు. భారతదేశ పౌరులు సైనికుల పట్ల గౌరవంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ శీలా రెడ్డి, రిజిస్ట్రార్ కివాడే, ఆచార్య ఆకృతి, విద్యార్థులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల విద్యార్థి పరారీ

రామగిరి, న్యూస్‌టుడే: మండలంలోని పేరూరు గురుకుల పాఠశాల విద్యార్థి భరత్ పరారీపై హాస్‌మాస్టర్ కోటప్ప రామగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతపురం నగరానికి చెందిన భరత్ పేరూరు గురుకుల పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. 24న మధ్యాహ్నం నుంచి కనిపించకపోవడంతో పాఠశాల పరిసరాల్లో గాలించినా ఆచూకీ లభించకపోవడంతో హౌస్‌మాస్టర్ పోలీసులను సంప్రదించారు. ఇంతలో విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాలకు ఫోన్‌చేసి, తమ కుమారుడు అనంతపురం వచ్చాడని, బంధువులకు కనిపించడంతో వారు పట్టుకున్నారన్నారు. వారి చేయి కొరికి మళ్లీ పారిపోయాడన్నారు. పోలీసులు విద్యార్థి కోసం వెతుకుతున్నారు.

చూపురాదన్న బాధతో విషాదాంతం

కనగానపల్లి, న్యూస్‌టుడే: తనకు చూపురాదన్న బాధతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని దాదులూరు కొట్టాలలో బుధవారం చోటుచేసుకుంది. వివరాలు.. దాదులూరుకొట్టాలకు చెందిన నారాయణప్ప(52) రజక వృత్తితో కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. పదేళ్ల క్రితం ఆయన రెండు కళ్లకు వ్యాధి సోకడంతో చూపు తగ్గింది. పలు ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందినా ఫలితం లేకపోయింది. రానురాను పరిస్థితిలో తీవ్రత పెరగడంతో ముందులాగా చూపు ఎప్పటికీ రాదని భావించి మనస్తాపంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. పనిపై బయటకు వెళ్లిన ఆయన భార్య లక్ష్మీదేవి ఇంటికొచ్చి చూడగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించింది.

మనస్తాపంతో వివాహిత బలవన్మరణం

రామగిరి, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బుధవారం కురుగుండ్ల కాలనీలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన మేరకు.. మండలంలోని పేరూరు గ్రామానికి చెందిన బొమ్మశంకర్, గీత(25) రెండేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. గ్రామ సమీపంలోని కురుగుండ్లకాలనీలోని ఓ అద్దె ఇంట్లో ఉంటున్నారు. ఇటీవల అద్దె చెల్లించడానికి ఇబ్బందులు తలెత్తాయి. ఈ నేపథ్యంలో శంకర్ తన కుటుంబ సభ్యులు తమ స్థలంలో షెడ్ వేయిస్తారని, అక్కడికి వెళదామని గీతకు తెలిపారు. ఈ విషయంపై భర్తతో గొడవపడి మనస్తాపంతో అద్దె ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు ఘటనా స్థలిని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

పోక్సో కేసులో దోషికి నాలుగేళ్ల జైలుశిక్ష

అనంతపురం (లీగల్), న్యూస్‌టుడే: పోక్సో కేసులో దోషికి నాలుగేళ్ల జైలుశిక్ష, రూ.4వేల జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు న్యాయమూర్తి చినబాబు బుధవారం తీర్పు వెలువరించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కేసు పూర్వాపరాలు... శింగనమల మండలం చిన్నమట్లగొందికి చెందిన ముత్యాల సంపత్(29) బాలికపట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. 2020 జూన్ 1న బాలిక(15) ఇంట్లో ఒంటరిగా ఉండగా, నీళ్ల నెపంతో లోపలికి వెళ్లాడు. ఆమె నీళ్లు తేవడానికి లోపలికి వెళ్లగా సంపత్ తలుపులు వేసి గడియపెట్టాడు. బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఆమె అరవడానికి యత్నించగా నోరుమూసి చంపుతానని బెదిరించాడు. తప్పించుకొని బయటకు వచ్చిన బాధితురాలు తన పిన్నమ్మకు విషయాన్ని తెలిపింది. బాలిక తల్లిదండ్రులు కూలీ పనులు ముగించి ఇంటికి రాగానే శింగనమల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోక్సో కేసు నమోదుచేసి దర్యాప్తు చేసిన పోలీసులు కోర్టుకు నివేదిక అందజేశారు. కోర్టు ఏడుగురు సాక్షులను విచారించింది. నిందితుడిపై నేరారోపణ రుజువు కావడంతో దోషిగా తేల్చింది. బాధితురాలికి రూ.50వేలు పరిహారంగా చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. దోషికి శిక్షపడేలా కృషి చేసిన సీఐ విజయభాస్కర్‌గౌడు, శింగనమల ఎస్సై విజయకుమార్, ఇతర పోలీసు సిబ్బందిని ఎస్పీ జగదీశ్ అభినందించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ 7382114647.

REAL ESTATE

హిందూపురం రైల్వేస్టేషన్‌కి 3 km లో అద్భుతంగా డెవలప్ చేసిన ప్రాజెక్ట్‌లో ప్లాట్లు & 38 లక్షలకే డబుల్ బెడ్‌రూమ్ హౌసెస్ కలవు. సం: 6281824204

PLOT FOR SALE

EMI ద్వారా విలువైన అప్రూవల్ ప్లాట్లు బెంగుళూరు హైవే అనంతపూర్ 3 నెలలు, 6 నెలలు, 9 నెలలు EMI ద్వారా వీకెండ్ గార్డన్ మెడోస్‌లో వెంటనే ప్లాటు బుకింగ్ చేయండి. Cont: 9703727786, 7989576111.

JOBS

ప్రముఖ ఎడ్యుకేషన్ ఆఫీసు ATPలో జాబ్ చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. Qua: ఇంటర్ పైన Ph: 9515671633, 9391075143.

Wanted: Lady Telecallers, Receptionist, Computer Operator, Pros in Anantapur. ✆ : 6302037812

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU Classifieds 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి... అధిక స్పందనను పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

(c) eenadu

హిందూపురం
• హిందూపురం • పెనుకొండ • మడకశిర

దాతలకు సన్మానం

సన్మానం అందుకున్న దాతలతో ఛైర్మన్ రమానందన్

లేపాక్షి, న్యూస్‌టుడే: లేపాక్షిలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా రథోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు విరివిగా అన్నదానం, మజ్జిగ, పెసరపప్పు, నీళ్లు అందించిన దాతలకు బుధవారం స్థానిక ఆలయంలో ఘనంగా సన్మానించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ రమానందన్ ఆధ్వర్యంలో కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి, అర్చకులు శ్రీనివాసరావు, లక్ష్మీనరసింహశర్మలు స్వామివారి ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

శిరస్త్రాణ ధారణపై అవగాహన

వాహనదారులకు వివరిస్తున్న సీఐ

గోరంట్ల, న్యూస్‌టుడే: మండలంలోని పాలసముద్రం కూడలిలో ఎన్‌హెచ్-44పై రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా బుధవారం హెల్మెట్ ధారణపై సీఐ శేఖర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడుపుతున్న 58 మందికి జరిమానాలు విధించకుండా వారి సొమ్ముతోనే శిరస్త్రాణం కొనిచ్చారు. ఎస్సైలు రామచంద్ర, నిర్మల, ఏఎంవీఐ భాగ్యశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలని సీఎంకు వినతి

పెనుకొండ,న్యూస్‌టుడే: నియోజకవర్గంలో చేపట్టబోయే 12 అభివృద్ధి పనులకు రూ.116.65 కోట్లు మంజూరు చేయాలని కోరుతూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత సీఎం చంద్రబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆమె మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిపై తెదేపా ఎమ్మెల్యేలు, ఎంపీ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్‌లతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. గత 20 నెలల్లో జిల్లాలో చేపట్టిన అభివృద్ధితో పాటు, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులపై చర్చించినట్లు పేర్కొన్నారు. పెనుకొండ నియోజకవర్గంలో రూ.4.63 కోట్లతో హెచ్ఎన్ఎస్ఎస్ ఫేజ్-2 పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. రూ.14.93 కోట్లతో రొద్దం మండలం నారనాగేపల్లి, రూ.14.54 కోట్లతో పెద్ద మంతూరు వద్ద పెన్నానదిపై సబ్ సర్ఫేస్ డ్యామ్‌ల నిర్మాణం చేపడతామని వివరించారు. పెనుకొండ సీహెచ్‌సీని 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసేందుకు సహకరించాలని సీఎంను కోరినట్లు చెప్పారు.

ఆలయాలు.. ఆభరణాలే లక్ష్యం
వరుస చోరీలతో దడపుట్టిస్తున్న చోరులు

అగళి శంకరేశ్వరస్వామి ఆలయంలో చేపట్టిన తవ్వకాలివీ

మడకశిర, అగళి, న్యూస్‌టుడే: ఇళ్లు, ఆలయాలు అనే తేడా లేకుండా దొంగల ముఠా చొరబడి ఏది దొరికితే అది దోచుకెళ్తున్నారు. మడకశిర నియోజకవర్గం పూర్తిగా కర్ణాటక సరిహద్దు కావడంతో ఏ వైపు నుంచి ఎవరు వస్తున్నారో అర్థం కాని పరిస్థితి. నిత్యం ఏదో ఒకచోట చోరీలు జరుగుతూనే ఉన్నాయి. ప్రధానంగా ఆలయాల్లో గుప్త నిధుల తవ్వకాల ముఠా విగ్రహాలు మాయం చేస్తున్నారు. మరోవైపు దొంగలు ఇళ్లల్లో బంగారు, నగదు దోచుకెళ్లడమే కాకుండా అమ్మవారి ఆలయాల్లో మంగళ సూత్రాలను అపహరిస్తున్నారు.

గుడిలో మూడుసార్లు తవ్వకాలు

అగళి మండల కేంద్రంలోని శంకరేశ్వరస్వామి ఆలయం అతి పురాతనమైనది. ఇక్కడ ఇప్పటి వరకు మూడుసార్లు దొంగల ముఠా తవ్వకాలు చేపట్టింది. గతంలో ప్రవేశద్వారంలో ఉన్న చిన్న వినాయక విగ్రహం, పలు విగ్రహాలను ధ్వంసం చేశారు. గతేడాది అక్టోబరు 16న రాత్రి దుండగులు దాదాపు 400 కిలోలు ఉన్న రాతి వినాయక విగ్రహాన్ని ఎత్తుకెళ్లారు.

ఇటీవల జరిగినవి కొన్ని

★ గుడిబండ మండలం తాళికెర గ్రామంలో రెండిళ్లలో దొంగలు పడి దాదాపు 8 తులాల బంగారు, రూ.లక్ష నగదు దోచుకెళ్లారు.

★ రెండు నెలల వ్యవధిలోనే రామనపల్లి, మల్లినమడుగు, కేఎన్‌పల్లి, చిట్నడుకు, మండలపల్లిలో దాదాపు 40 గొర్రెలను ఎత్తుకెళ్లారు.

★ గత నెలలో మడకశిర మండలం ఆమిదాలగొంది గ్రామంలో సత్యమ్మదేవి అమ్మవారి ఆలయంలో 2 మంగళ సూత్రాలను అపహరించుకెళ్లారు.

★ వారం రోజుల క్రితం పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లో 9 మంది దొంగలను అరెస్టు చేసి ఒకరి నుంచి 13 తులాల బంగారు, 2 ద్విచక్రవాహనాలు, 8 మంది నుంచి రూ.32.40 లక్షలు 27 తులాల బంగారు నగలు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. మడకశిర నియోజకవర్గంలోనే 13 చోట్ల చోరీలు చేసిన దొంగల ముఠాను పోలీసులు పట్టుకుని నగలు, నగదు స్వాధీనం చేసుకున్నారు.

ప్రత్యేక బృందాలతో నిఘా

అగళి మండల కేంద్రంలో గణపతి విగ్రహం, తదితర చోరీ కేసులకు సంబంధించి ఉన్నతాధికారులు ప్రత్యేకంగా రెండు బృందాలు ఏర్పాటు చేశారు. స్థానిక పోలీసులతో నిఘా ఉంచాం. అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నాం.
- రాజ్‌కుమార్, గ్రామీణ సీఐ, మడకశిర

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: హెచ్‌గొల్లహట్టిలో వీధి దీపాలు లేక అంధకారంలో నెలకొంది. - రంగస్వామి
సమాధానం: వీధి దీపాలు ఏర్పాటుచేస్తాం.
- గౌరమ్మ, సర్పంచి, కరికెర

సమస్య: పీఎన్‌పాళ్యం నీటి ట్యాంకు వద్ద అపరిశుభ్రత నెలకొంది. - చంద్రప్ప
సమాధానం: వెంటనే పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. - అమరీశ్, పంచాయతీ కార్యదర్శి
- న్యూస్‌టుడే, గుడిబండ

సమస్య: పట్టణంలోని అంబేడ్కర్ సర్కిల్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు కాలువలు శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. - అరుణ్‌కుమార్
సమాధానం: పారిశుద్ధ్య కార్మికులను పంపి శుభ్రం చేయిస్తాం. - శంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్
- న్యూస్‌టుడే, హిందూపురం సాంస్కృతికం

సమస్యలు పరిష్కారం

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పూలకుంట గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో వీధి దీపాలు లేకపోవడంతో రాత్రిపూట ఇబ్బందిగా ఉందని 'మేమున్నాం.. మీకుతోడుగా' లో ఈనెల 22న ప్రచురితమైంది. ఇందుకు స్పందించిన సర్పంచి మంజునాథ్ సంబంధిత అధికారులను కాలనీకి తీసుకెళ్లి దీపాలు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టారు.

పారిశుద్ధ్య చర్యలు

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణంలోని వివిధ కాలనీల్లో నెలకొన్న సమస్యలను 'మేమున్నాం మీకు తోడుగా'లో ప్రచురించడంతో సంబంధిత అధికారి స్పందించారు. పట్టణంలోని నింకంపల్లి రోడ్డు బాలయేసు కళాశాల నుంచి విద్యారణ్య పాఠశాలకు వెళ్లే రహదారిలో మున్సిపల్ పారిశుద్ధ్య అధికారి శంకర్ బుధవారం కార్మికులను పంపి కాలువలను శుభ్రం చేయించారు.

పురంలో తపాలా శాఖ వేడుకలు

కేకు కోస్తున్న తపాలాశాఖ సిబ్బంది

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: దేశవ్యాప్త బీమా సంకల్పం 3.0 డ్రైవ్‌లో భాగంగా హిందూపురం పోస్టల్ డివిజన్ 3.37 కోట్ల ఇన్సురెన్స్ ప్రీమియం సాధించి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించిన సందర్భంగా బుధవారం పట్టణంలో స్థానిక ప్రధాన తపాలా కార్యాలయంలో విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 'పురం'లో ర్యాలీ నిర్వహించి ఐదులాంతర్ల సర్కిల్‌లో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం కార్యాలయంలో కేకు కోసి సంబరాలు జరుపుకొన్నారు. పోస్టల్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించి 50 రోజుల్లో విజయానికి కారణమైన నాగూర్‌రెడ్డి బాషాను తపాలా సిబ్బంది శాలువాతో సత్కరించారు. ఏఎస్పీలు మల్లికార్జున, శ్రీనివాసరావు, ఇన్‌స్పెక్టర్లు రాజేష్, విమల్‌కుమార్, అనిల్‌రెడ్డి, గోవర్ధన్ నాయక్, జిలాన్‌బాషా, పోస్టుమాస్టర్ మార్కండేయ పాల్గొన్నారు.

ఆధునిక యంత్రాలతో వ్యవసాయం లాభసాటి

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతులకు వ్యవసాయంలో ఉపయోగపడే ఆధునిక యంత్ర పరికరాలపై వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు బుధవారం మెళవాయి గ్రామంలో అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా వివిధ వ్యవసాయ యంత్ర పరికరాలను ప్రదర్శించి వాటి ఉపయోగంపై వివరించారు. యంత్ర పరికరాల వినియోగం ద్వారా శ్రమ, సమయం ఆదా అవడంతో పాటు ఉత్పాదకత పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పీఓలు మురళీకృష్ణ, మంజుల, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమగ్రాభివృద్ధికే పీఎంశ్రీ

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న పీఎంశ్రీ సహాయ కార్యదర్శి సచ్చిదానంద ప్రసాద్

లేపాక్షి, న్యూస్‌టుడే: విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పీఎంశ్రీ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని కేంద్ర పీఎంశ్రీ పథకం సహాయ కార్యదర్శి సచ్చిదానంద ప్రసాద్ పేర్కొన్నారు. దీని ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. బుధవారం ఆయన సత్యసాయి జిల్లా విద్యాధికారి క్రిష్టప్పతో కలిసి లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాలయంలో అమలవుతున్న డిజిటల్ తరగతులు, రసాయన, భౌతికశాస్త్రం ల్యాబ్‌లు, తాగునీటి వసతులు, క్రీడా మైదానం, బోధనా అంశాలను క్షుణ్ణంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వసతులపై విద్యార్థుల అభిప్రాయాలను సేకరించారు. పీఎంశ్రీ పథకంతో విద్యాలయం రూపురేఖలు మారిపోతాయని విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంఈవోలు నాగరాజు నాయక్, కుల్లాయప్ప, ప్రిన్సిపల్ నాగరాజు తదితరులు ఉన్నారు.

నేడు మండల కోఆప్షన్ సభ్యుడి ఎన్నిక

లేపాక్షి: మండల కోఆప్షన్ సభ్యుడి ఎన్నికను గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నరసింహులు తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే ఎన్నిక ప్రక్రియకు ఎంపీటీసీ సభ్యులందరూ హాజరు కావాలని ఆయన సూచించారు.

సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

వీల్‌ఛైర్స్ పంపిణీ చేస్తున్న ఛైర్మన్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రతి వ్యక్తి సేవా కార్యక్రమాల్లో ముందుండాలని మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఒకటో వార్డు కొట్నూరు క్రిస్టియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు, పాస్టర్ జాన్‌పాల్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డా. సురేంద్ర, బాలాజీ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడారు. తెదేపా పట్టణాధ్యక్షుడు వెంకటేశ్, నాగభూషణ, సురేష్, రామంజి పాల్గొన్నారు.

జల వనరుల ఆక్రమణలపై తక్షణం స్పందించండి

రీసర్వేపై ఆరాతీస్తున్న ఆర్డీవో

గోరంట్ల, న్యూస్‌టుడే: మండల వ్యాప్తంగా ఆక్రమణలకు గురవుతున్న చెరువులు, కుంటలు, వంకలు, చిత్రావతి నది తదితర జలవనరుల సర్వేపై తక్షణం దృష్టిపెట్టాలని పెనుకొండ ఆర్డీవో ఆనంద్‌కుమార్ ఆదేశించారు. గోరంట్ల తహసీల్దార్ కార్యాలయంలో వివిధ సర్వేలు, భూముల రీసర్వే, ఆక్రమణలు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. పొలాల రీసర్వే పక్కాగా నిర్వహించాలన్నారు. సర్వేలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులున్నాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, బంగారు కుటుంబం పారదర్శకంగా సాగాలన్నారు. నీటిపారుదల శాఖ ఏఈ లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణ, మండల సర్వేయర్ తాతయ్య, ఎంపీడీవో కార్యాలయ సీనియర్ సహాయకుడు నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

గోడపత్రాలు విడుదల చేస్తున్న యోగినారాయణ సేవా సమితి సభ్యులు

కైవరం తాతయ్య జయంతి వేడుకలు విజయవంతం చేయండి

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీక్షేత్రంలో మార్చి 1, 2, 3, 4 తేదీల్లో జరిగే కైవరం తాతయ్య జయంతి వేడుకలను విజయవంతం చేయాలని 'పురం' యోగి నారాయణ సేవా సమితి అధ్యక్షుడు రవిశంకర్ పేర్కొన్నారు. స్థానిక నానెప్పనగర్‌లో ఉన్న కేవీఆర్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం కైవరం తాతయ్య జయంతి వేడుకలకు సంబంధించి గోడపత్రాలను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ జయంతి వేడుకలను నిర్వహించాలని సభ్యులకు సూచించారు. మహేశ్‌కుమార్, నిమ్మకాయల రాము, రాజప్ప, సంజీవప్ప, రామాంజినేయులు, బాబన్న, నాగేంద్రప్ప పాల్గొన్నారు.

తీరిన నీటి సమస్య

రొద్దం, న్యూస్‌టుడే: మండలంలోని పెద్ద మంతూరు పంచాయతీలో పిరొప్పాల గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యపై ఇటీవల మంత్రి సవిత వద్ద స్థానిక తెదేపా నాయకులు, ప్రజలు కలిసి విన్నవించారు. ఈ మేరకు ఆమె స్పందించి సంబంధిత అధికారులతో చర్చించి రూ.9 లక్షల నిధులు మంజూరు చేయించారు. తాగునీటి సరఫరా కోసం నూతన బోరుబావి తవ్వించి, పైపులైన్ పనులు పూర్తి చేశారు. బుధవారం ఆయా కుళాయిలకు నీటి సరఫరాను ప్రారంభించడంతో స్థానిక మహిళలు, ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. మండల కన్వీనర్ నరహరి, నాయకులు శంకర్, రాము తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి: మంచేపల్లిలో ప్రజల తాగు నీటి కోసం ఎంపీ బీకే పార్థసారథి నిధులతో బోరుబావిని తెదేపా నాయకులు బుధవారం తవ్వించారు. మొత్తం 500 అడుగుల మేర బోరుబావిని తవ్వించగా.. రెండున్నర అంగులాలకు పైగా పుష్కలంగా తాగునీరు లభ్యమైనట్లు గ్రా.నీ.స ఏఈ మహేశ్ తెలిపారు. ఎంపీ అందించిన రూ.6 లక్షల నిధులతో విద్యుత్తు పంపుసెట్టు, పైపులైన్ పనులను చేయించారు.

చేతికందే ఎత్తులో నియంత్రిక

మండలంలోని వీరాపురం అజ్జయ్య దేవస్థానం సమీపంలోని కాలనీలో ఇళ్ల మధ్యలో రెండు నియంత్రికలు ఉన్నాయి. చుట్టూ ఇళ్లు ఉండటంతో పాటు గొర్రెల కాపరులు పాక ఏర్పాటు చేశారు. చేతికందే ఎత్తులో నియంత్రికలు ఉండటంతో ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఈ విషయమై విద్యుత్తు ఏఈ సిద్ధేశర్వను వివరణ కోరగా మరోచోటుకు మార్చే వరకు కంచె ఏర్పాటు చేస్తామని చెప్పారు. - న్యూస్‌టుడే, అమరాపురం

కంకర తేలి.. ప్రయాణం నరకప్రాయం

మండలంలోని స్వారగిరి నుంచి మల్లినమడుగు వెళ్లే ప్రధాన రోడ్డు గుంతలమయమైంది. దీంతో ప్రయాణం నరకప్రాయమవుతోంది. 10 ఏళ్ల క్రితం కంకర పరచి మట్టిని వేసి చదును చేశారు. ప్రస్తుతం రహదారంతా కంకర తేలి గుంతలు ఏర్పడ్డాయి. ప్రజాప్రతినిధులు స్పందించి మట్టి బాటను బీటీరోడ్డుగా మార్చాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో నాగేశ్వరశాస్త్రిని వివరణ కోరగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామన్నారు. - న్యూస్‌టుడే, రొళ్ల

కూలిన ప్రహరీ... పునర్నిర్మాణమెప్పుడో?

పరిగిలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాల ప్రహరీ నెర్రెలు చీలి కొంతభాగం కూలిపోయింది. గోడ కూలిపోవడంతో పాఠశాలలో రాత్రి వేళల్లో ఆకతాయిల బెడద అధికంగా ఉంది. ఈ విషయమై ఎంపీవో లక్ష్మీదేవి దృష్టికి తీసుకెళ్లగా నిధుల మంజూరు కోసం జిల్లా ఉన్నతాధికారుల నివేదించినట్లు తెలిపారు. నిధులు మంజూరైన వెంటనే ప్రహరీ నిర్మాణాన్ని పూర్తిచేస్తామని చెప్పారు. - న్యూస్‌టుడే, పరిగి

ఖాళీ స్థలం కనిపిస్తే.. చెత్త వేయడమే

పట్టణంలో మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య నిర్వహణపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ఫలితంగా ప్రజలు ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ చెత్త వేయడం రివాజుగా మారింది. ప్రధాన రహదారుల వెంబడి చెత్త వేస్తుండటంతో పట్టణం అపరిశుభ్రంగా కనిపిస్తోంది. పట్టణంలో కీలకమైన పరిగి రోడ్డులో రహదారి పక్కన వేస్తున్న చెత్త, పెన్నా, కుముద్వతి నదుల నుంచి వచ్చే కాలువలో సైతం కనిపిస్తోంది.
- న్యూస్‌టుడే, హిందూపురం పట్టణం

మూఢనమ్మకాలు విడనాడాలి

కొడిగెనహళ్లి (పరిగి), న్యూస్‌టుడే: నేటి ఆధునిక సమాజంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు మూఢనమ్మకాలను విడనాడేలా విద్యార్థులు చైతన్యం తీసుకురావాలని జనవిజ్ఞాన వేదిక హిందూపురం తాలూకా ప్రధాన కార్యదర్శి పెనుబోలు రామకృష్ణయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని మోదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్స్‌పై అవగాహన పెంపొందిస్తూ మ్యాజిక్ షోను నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, సైన్స్ ఉపాధ్యాయిని ఎస్తర్‌రాణి, ఉపాధ్యాయులు అంజలీదేవి, రామారెడ్డి, విశ్వప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని బుళ్లసముద్రం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే సతీమణి ఉమాదేవి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, న్యాయవాది గుండుమల రాధాకృష్ణలు హాజరయ్యారు. వక్తలు మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. మండల కన్వీనర్ నాగరాజు, మాజీ సర్పంచి చంద్రప్ప, రంగేగౌడ్, జయపాల్ పాల్గొన్నారు.

కృత్రిమ మేధతో మెరుగైన అవకాశాలు

ధ్రువపత్రాలు చూపుతున్న అభ్యర్థులు, ప్రిన్సిపల్, అధ్యాపకులు

పెనుకొండ, న్యూస్‌టుడే: కృత్రిమమేధతో కెరియర్‌లో స్థిరపడటానికి మెరుగైన అవకాశాలు లభిస్తాయని ప్రిన్సిపల్ జయప్ప అన్నారు. స్థానిక పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026 జనవరి 23వ తేదీ నుంచి ఫిబ్రవరి4 వరకు నిర్వహించిన జనరేటివ్ ఏఐటూల్స్, ప్రాంప్ట్ ఇంజినీరింగ్ సర్టిఫికెట్ కోర్సు ముగియడంతో బుధవారం 65 మంది అభ్యర్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. ముఖ్య అతిథిగా ఎక్సెల్లార్ కంపెనీ ప్రతినిధి ది సుభాష్‌చంద్రబోస్ హాజరయ్యారు. సమన్వయకర్త హరీశ్‌బాబు, యశోదారాణి, అధ్యాపకులు హరిప్రసాద్, నాగరాజు, మారుతీ పాల్గొన్నారు.

ఐక్యంగా జాతర నిర్వహించడంపై హర్షం

గుడిబండ, న్యూస్‌టుడే: మండలంలోని జమ్మలబండలో కొల్హాపురమ్మ అమ్మవారి జాతర మహోత్సవం ఐక్యంగా నిర్వహించుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు సతీమణి ఎంఎస్ ఉమాదేవి, వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణలు పేర్కొన్నారు. జమ్మలబండలో బుధవారం వారు జాతర మహోత్సవంలో పాల్గొన్నారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, జమ్మలబండ మాజీ సర్పంచి శ్రీనాథ్‌లు ఘనంగా సత్కరించారు. జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు రాధాకృష్ణ, మున్సిపల్ ఛైర్మన్ రాజా, మాజీ సర్పంచి చంద్రప్ప, తెదేపా మండల కన్వీనర్లు, సింగిల్ విండో అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తులకు ప్రోత్సాహం

సోమందేపల్లి: వాషింగ్ మెషిన్లతో లబ్ధిదారులు

సోమందేపల్లి, న్యూస్‌టుడే: సోమందేపల్లిలో కులవృత్తిపై జీవనం సాగిస్తున్న రజకులకు బుధవారం వాషింగ్ మిషన్లను పంపిణీ చేశారు. ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద మొత్తం 50 మంది లబ్ధిదారులకు వాషింగ్ మిషన్లు తపాలా కార్యాలయ అధికారులు, సిబ్బంది 50 మంది లబ్ధిదారులకు వాటిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు కులవృత్తులకు ప్రోత్సాహం అందిస్తోందన్నారు.

కొడిగెనహళ్లి (పరిగి): మండల పరిధిలోని కొడిగెనహళ్లిలో బుధవారం పీఎం.విశ్వకర్మయోజన పథకం కింద 17 మంది లబ్ధిదారులకు వాషింగ్ మిషన్లను పంపిణీ చేశారు. విశ్వకర్మ యోజన రాష్ట్ర కో కన్వీనర్ బంగారుచంద్ర, భాజపా జిల్లా కార్యదర్శి నీరుగంటి వేణుగోపాల్, మాజీ మండల అధ్యక్షులు బద్రీనాథ్, నాయకులు పాల్గొన్నారు.

వేడుకగా అమ్మవార్ల ఉత్సవం

గుడిబండ: హెచ్‌ఆర్‌హట్టిలో తుమ్మలమారెమ్మ, గౌడసంద్రమారెమ్మ అమ్మవార్లకు బుధవారం విశేష పూజలు చేశారు. గ్రామస్థులు ఐక్యంగా అమ్మవార్లను ఆభరణాలు, పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు జరిపారు.

యువకుడిని కాపాడిన పోలీసులు

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని కొటిపి గ్రామానికి చెందిన బాబు అనే యువకుడు మనస్తాపానికి గురై రైలు కింద పడి ఆత్మహత్య చేసుకోవడానికి బుధవారం ప్రయత్నించాడు. స్థానికులు యువకుడిని గుర్తించి డయల్ 100కు సమాచారమందించారు. హిందూపురం వన్‌టౌన్ పోలీసులు అరుణ్, జగన్నాథనాయక్‌లు తక్షణమే ఘటనా స్థలానికి చేరుకొని యువకుడిని రక్షించారు.

అట్టహాసంగా ప్రారంభం.. నిర్వహణలో నిర్లక్ష్యం
దుస్థితిలో క్రీడా వికాస కేంద్రం

వ్యాపార సముదాయం ముందు పెరిగిన ముళ్లపొదలు

పెనుకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద 2014-19 మధ్య రూ.2.2 కోట్లతో నిర్మించిన ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం(ఇండోర్ స్టేడియం)ను గత వైకాపా పాలనలో వైఎస్సార్ క్రీడా వికాస కేంద్రంగా పేరు మార్చి 2019 సెప్టెంబరు 12న అట్టహాసంగా ప్రారంభించారు. నిర్వహణ కొరవడటంతో దుస్థితికి చేరింది. కొండాపురం రోడ్డు పక్కన నిర్మించిన వ్యాపార సముదాయ భవనాలు నిరుపయోగంగా మారాయి. 6 గదులతో వ్యాపార సముదాయం నిర్మించారు. ఒక్కోగది రూ.500కు అద్దెకిచ్చినా ప్రతినెలా కనీసం రూ.3 వేలు ఆదాయం రావడంతో పాటుగా, మరో ఆరు మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే అవకాశం ఉంటుంది. కేంద్రానికి వెళ్లే దారికి ఇరువైపులా వీధి దీపాలు ఏర్పాటు చేయాలని క్రీడాకారులు కోరుతున్నారు. కేంద్రాన్ని అభివృద్ధి చేసి, వ్యాపార సముదాయం వినియోగంలోకి తీసుకువస్తే క్రీడాకారులకు ఉపయోగకరంగా ఉంటుంది. ఆ దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ఆగిన కోర్టు నిర్మాణం

క్రీడా వికాస కేంద్రం ఆవరణలో 2024లో రూ.24 లక్షలతో టెన్నిస్ కోర్టు నిర్మాణం ప్రారంభించారు. కొలతలు సక్రమంగా లేకపోవడంతో కోర్టు నిర్మాణం 2 సంవత్సరాలుగా ముందుకు సాగలేదు. మంజూరైన సామగ్రి కేంద్రంలోనే దుమ్ముపట్టిపోతోంది. కేంద్రంలో కోచ్‌ను మాత్రమే నియమించారు. స్వీపర్, వాచ్‌మెన్ ఇతర సిబ్బందిని నియమించకపోవడంతో ఆవరణ అధ్వానంగా మారింది. కేంద్రానికి చుట్టూ ప్రహరీ లేకపోవడంతో రక్షణ కొరవడింది. పెవిలియన్ భవనం, ఇండోర్ స్టేడియం భవనాలకు అమర్చిన కిటికీల అద్దాలను ఆకతాయిలు ధ్వంసం చేస్తున్నారు.

పరిశీలించి చర్యలు చేపడతాం

క్షేత్రస్థాయిలో పరిశీలించి క్రీడా వికాస కేంద్రం అభివృద్ధికి చర్యలు చేపడతాం. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తాం.
- కిశోర్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి

సీసీ రహదారుల నిర్మాణానికి భూమిపూజ

సోమందేపల్లి: పనులు ప్రారంభిస్తున్న తెదేపా నాయకులు, అధికారులు

సోమందేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని వెలగమేకలపల్లి గ్రామస్థులు ఏడేళ్లుగా ఎదురుచూస్తున్న బీటీ రహదారి కలను మంత్రి సవిత నెరవేర్చారని సగర, వాల్మీకి కార్పొరేషన్‌ల ఛైర్మన్ వెంకటరమణ, డైరెక్టర్ ఆంజనేయులు తెలిపారు. వెలగమేకలపల్లి గ్రామ బీటీ రహదారి పనులకు ప్రభుత్వం రూ.1.48 కోట్ల నిధులు మంజూరు చేయడంతో మంత్రి ఆదేశాల మేరకు బుధవారం అధికారులతో కలసి తెదేపా నాయకులు భూమిపూజ నిర్వహించారు. గుత్తేదారుతో కలసి పనులను ప్రారంభించారు.

పరిగి: మండల పరిధిలోని పాపిరెడ్డిపల్లి నుంచి శ్రీరంగరాజుపల్లి వరకు రూ.1.20 కోట్లతో, మధుగిరి రహదారి నుంచి పుట్టగూర్లపల్లి వరకు రూ.90 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రహదారుల నిర్మాణానికి బుధవారం మండల తెదేపా నాయకులు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఎస్ఎన్.గోవిందరెడ్డి, బాలాజీ, హిందూపురం పార్లమెంటరీ కార్యదర్శి వి.హనుమప్ప, తెలుగు యువత జిల్లా కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, సోమప్ప, సూర్యనారాయణ, మారుతి, తిలక్ పాల్గొన్నారు.

(c) eenadu

పుట్టపర్తి
•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

మహిళలకు సంచులు పంపిణీ చేస్తున్న అధికారులు

ప్లాస్టిక్ కవర్లు వద్దు

తలుపుల, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ కవర్ల వాడకం వద్దు, క్యారీ బ్యాగులనే వాడుదాం అంటూ తలుపులకు చెందిన గ్రామీణాభివృద్ధి స్నేహితుల సంస్థ అధ్యక్షుడు మన్సూర్ పేర్కొన్నారు. బుధవారం వారి ఆధ్వర్యంలో వెలుగు మహిళలకు 1000 జనపనార సంచులు అధికారులు పంపిణీ చేశారు. అందుకు మహిళలే నడుం బిగించాలని కోరారు. డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులరెడ్డి, ఏపీజీబీ మేనేజర్ బాలకృష్ణారెడ్డి, వెలుగు ఏపీఎం రమణమ్మ, హోమియోపతి వైద్యులు లక్ష్మీనరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు వెంటనే అనుమతులివ్వండి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన వివిధ శాఖల అనుమతులను జాప్యం లేకుండా వెంటనే మంజూరు చేయాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లో కలెక్టర్ అధ్యక్షతన పారిశ్రామిక ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐపీసీ) సమీక్ష సమావేశం జరిగింది. పరిశ్రమల స్థాపనకు భూముల కేటాయింపులు, అనుమతులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఏపీ ఎంఎస్ఎంఈ కింద జరుగుతున్న పనులను లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయాలన్నారు. పీఎంఈజీపీ, పీఎం విశ్వకర్మ పథకాల కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు బ్యాంకర్లు త్వరగా రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రమణకుమార్, పరిశ్రమల అధికారి నాగరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య : కుమ్మరిపేట నాగలకట్ట కూడలి వద్ద చెత్త తరలించిన అనంతరం తరవాత బ్లీచింగ్ పొడి చల్లకపోవడంతో దుర్వాసన వస్తోంది. **-నరసింహ, కేశవ, స్థానికులు**

సమాధానం : సిబ్బందికి చెప్పి బ్లీచింగ్ పౌడర్ చల్లించి సమస్య పునరావృతం కాకుండా చూస్తాం. **-శివయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్, పుట్టపర్తి మున్సిపాలిటీ**

– న్యూస్‌టుడే, పుట్టపర్తి పట్టణం

సమస్య: రుద్రమదేవి మండల సమాఖ్య కార్యాలయంలో ఒకటే శౌచాలయం ఉండటంతో సభ్యులు ఇబ్బందిపడుతున్నారు. **-రామాంజనమ్మ, డ్వాక్రా సభ్యురాలు**

సమాధానం: సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చాం. **-నాగేంద్ర, ఏపీఎం**

సమస్య: ఎన్ఎస్‌గేట్‌లోని పశువైద్యశాల (పురాతన సత్రం) శిథిలావస్థకు చేరుకోవడంతో వైద్యం అంతంతమాత్రంగానే అందుతోంది. **-కిష్టప్ప**

సమాధానం: ఇప్పటికే సమస్యను ఉన్నతాధికారులకు నివేదించాం. **-రామాంజనేయులు, పశు వైద్య సహాయకుడు**

–న్యూస్‌టుడే, చెన్నేకొత్తపల్లి

ముఖ్యమంత్రి సహాయనిధి.. పేదలకు అండ

పుట్టపర్తి, కదిరి, ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రమాద, అనారోగ్య సమయాల్లో చేతిలో చిల్లిగవ్వ లేక పేదలు పడే ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. అవసరానికి నా అనుకున్న వారిని కాపాడుకునేందుకు పడే కష్టాలు చెప్పలేనివి, కార్పొరేట్ వైద్యశాలల్లో చేర్పించి, చికిత్స చేయించిన తర్వాత బిల్లులు చెల్లించడానికి ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నారు. ఇలాంటి వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసా ఇస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద, మధ్యతరగతి ప్రజలకు చేయూత అందిస్తోంది. పార్టీలకు అతీతంగా బాధిత కుటుంబాలకు ఆసరా కల్పిస్తోంది. ఆసుపత్రుల్లో వైద్యసేవలకు ఖర్చు చేసిన దానిలో 50 నుంచి 90 శాతం నగదును బాధితులకు తిరిగి అందిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పుట్టపర్తి, కదిరి, ధర్మవరం నియోజకవర్గాల్లో 19 నెలల్లో 1,599 మంది లబ్ధిదారులకు రూ.13.50 కోట్ల సీఎం సహాయనిధి చెక్కులను మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యేలు కందికంట వెంకటప్రసాద్, పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ధర్మవరం తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ అందజేశారు. అత్యధికంగా ధర్మవరం నియోజకవర్గంలో 530 మందికి రూ.7.08 కోట్లు పంపిణీ చేశారు.

నియోజకవర్గం	లబ్ధిదారులు	నగదు (రూ.కోట్లలో)
పుట్టపర్తి	628	2.84
కదిరి	441	3.58
ధర్మవరం	530	7.08

అర్హులు వీరే ...

- ముఖ్యమంత్రి సహాయనిధి పొందాలంటే బియ్యం కార్డు కలిగి ఉండాలి.
- వైద్యం కోసం ఆరోగ్యశ్రీ పథకాన్ని వినియోగించకుండా, నగదు చెల్లించి ఉండాలి.
- ఆసుపత్రుల్లో వైద్యం కోసం ఖర్చు చేసిన ప్రతి బిల్లు, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం జత చేసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేయాలి.
- ఎమ్మెల్యే ద్వారా దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి బాధితులకు ఆర్థిక సాయం చెక్కుల రూపంలో అందజేస్తారు.

బాధితులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, పల్లె రఘునాథరెడ్డి

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

పుట్టపర్తి, న్యూస్‌టుడే: నిరుద్యోగ ఎస్సీ యువతకు హెవీ డ్రైవింగ్ ఉచిత శిక్షణ కల్పిస్తున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. కలెక్టరేట్లో బుధవారం ఎస్సీ కార్పొరేషన్, ఏపీఎస్ ఆర్టీసీ హిందూపురం డిపో సంయుక్త ఆధ్వర్యంలో శిక్షణ పొందిన అభ్యర్థులకు కలెక్టర్ సర్టిఫికెట్లు అందజేశారు. జిల్లాలోని పది మంది నిరుద్యోగులకు హిందూపురం డిపోలో హెవీ మోటారు వాహనాల డ్రైవింగ్‌లో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కుముద, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి ఆర్థిక సహాయం

అమడగూరు(ఓబుళదేవరచెరువు), న్యూస్‌టుడే : గాజులపల్లి సమీపంలోని శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమానికి బుధవారం తెదేపా నాయకుడు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నిజాం తన పుట్టిన రోజు సందర్భంగా రూ.14వేలను ఆశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతికి అందజేశారు. అనంతరం వృద్ధులు, దివ్యాంగులకు అన్నదానం చేసి, పండ్లు పంపిణీ చేశారు. తెదేపా నాయకులు రామాంజులనాయుడు, బాబాఖాన్, నారాయణస్వామి, ఉపేంద్ర పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు విద్యార్థినుల ఎంపిక

ఎంపికైన విద్యార్థినులతో పీడీ, హెచ్‌ఎం, ఉపాధ్యాయురాలు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు పట్టణ బాలికల ఉన్నత పాఠశాల(కళాజ్యోతి)కు చెందిన ఎనిమిది మంది విద్యార్థినులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమన బుధవారం తెలిపారు. విజయవాడ మున్సిపల్ ఇందిరాగాంధీ మైదానంలో ఈ నెల 28, మార్చి ఒకటిన పోటీలు జరుగుతాయన్నారు. స్పోర్ట్స్ అథారిటీ(సాయ్) ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో పాల్గొనే జిల్లా జట్టును క్రీడాశాఖాధికారులు ఎంపిక చేశారన్నారు. పాఠశాల పీడీ సరళ, కోచ్ ఇనాయత్ బాషా, పాఠశాల అధ్యాపకులు విద్యార్థునులను అభినందించారు.

క్షయవ్యాధిపై అవగాహన అవసరం

బుక్కపట్నం, న్యూస్‌టుడే: క్షయ వ్యాధిపై అవగాహన అవసరమని టీబీ యూనిట్ జిల్లా సూపర్‌వైజర్ హబీద్‌బాషా తెలిపారు. క్షయవ్యాధి వారోత్సవాల్లో భాగంగా బుధవారం జానకంపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అవగాహన కల్పించారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవటం, బరువు తగ్గుతున్నా వాటి లక్షణాలుగా భావించి, పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఏవైనా సందేహాలుంటే ఆరోగ్య కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని ఆయన వివరించారు. టీబీ హెచ్‌బీ రాజేశ్వరి, స్థానిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కుట్టుమిషన్ల వితరణ

కుట్టుమిషన్లు అందచేస్తున్న అదనపు ఎస్పీ అంకితా సురానా

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: భర్తల మరణంతో కుటుంబ పోషణకు ఇబ్బందిపడుతున్న ఒంటరి మహిళలకు బుధవారం జిల్లా అదనపు ఎస్పీ అంకితా సురానా కుట్టు మిషన్లు అందజేశారు. అడవి బ్రాహ్మణపల్లికి చెందిన పద్మావతి, అరుణమ్మ, తలమర్లకు చెంతదిన అరుణమ్మలకు ఖిద్మత్-ఏ-ఖల్క్ ఛారిటబుల్ సభ్యులు అదనపు ఎస్పీ చేతులమీదుగా వారికి కుట్టు మిషన్లు అందజేయించారు. ట్రస్టు సభ్యులను అదనపు ఎస్పీ అభినందిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని సూచించారు. ట్రస్టు సభ్యులు షామీర్, షాఖీర్, శేషు, మురుగేశ్, జావీద్, హన్ను పాతల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుదాం

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి

పుట్టపర్తి, న్యూస్ టుడే: జనసేన సభ్యత్వ నమోదులో శ్రీసత్యసాయి జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని కార్యకర్తలకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి, పరిశీలకుడు ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ షేక్ రియాజ్ తెలిపారు. బుధవారం జిల్లా జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్ అధ్యక్షతన జరిగింది. జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని, నాయకులు, కార్యకర్తలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి పత్తి చంద్రశేఖర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కరించారు

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని చేతిపంపు గత కొన్ని రోజులుగా పని చేయకపోవడంతో ఫిబ్రవరి 25న 'ఈనాడు' దినపత్రికలో వేసవి వస్తోంది మరమ్మతులు చేయించండి అనే శీర్షికన ప్రచురితమైంది. దీంతో స్పందించిన ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హిమబిందు చేతిపంపును మరమ్మతు చేయించారు. చేతిపంపు నుంచి నీరు రావడంతో పలువురు సంతోషం వ్యక్తం చేశారు.

సీపీఎం రాష్ట్ర సమావేశాలు జయప్రదం చేయండి

బుక్కపట్నం, న్యూస్‌టుడే: సీపీఎం రాష్ట్ర సమావేశాలను జయప్రదం చేయాలని మండల కన్వీనర్ బేళ్ల అంజి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర సమావేశాలను ఏప్రిల్ 11నుంచి 13వరకు పుట్టపర్తిలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశాల జయప్రదానికి అందరూ తోడ్పాటు అందించాలని కోరారు. న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి సీపీఎం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజా పక్షాన పోరాడే సీపీఎం రాష్ట్ర సమావేశాలకు పెద్దఎత్తున అన్నివర్గాలు హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

'జంక్‌ఫుడ్ పిల్లలకు ప్రమాదకరం'

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పిజ్జాలు, బర్గర్లు, గోబీమంచూరియా వంటి జంక్‌ఫుడ్ పదార్థాలు చిన్న పిల్లలు తినడంవల్ల వాటితో దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వ వైద్యాధికారి వేణుగోపాల్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని జీనియస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల్లో మాస్టర్ చెఫ్ కార్యక్రమాన్ని పాఠశాల యజమాన్యం నిర్వహించారు. కుకింగ్ రియాలిటీ షోలో విద్యార్థుల తల్లిదండ్రులు తయారు చేసిన సంప్రదాయ వంటలను వైద్యాధికారి రుచి చూసి వారికి బహుమతులు అందజేశారు.

అ వీ.. ఇ వీ.. అ న్నీ..

సున్నంపల్లిలో రీసర్వే తనిఖీ

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే : మండలంలోని సున్నంపల్లి పంచాయతీలో నిర్వహిస్తున్న రీ సర్వేను బుధవారం జాయింట్ కలెక్టర్ మౌర్యాభరద్వాజ్ పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి, రీ సర్వేకు సంబంధించిన వివరాలను కంప్యూటర్‌లో పరిశీలించారు. మండల సర్వేయర్‌కు, వీఆర్వోలకు పలు సూచనలు చేశారు. సర్వేయర్ మద్దిలేటి, ఆర్ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.

27న పోతలయ్య స్వామి విగ్రహ ప్రతిష్ఠ

మేడాపురం (చెన్నేకొత్తపల్లి), న్యూస్‌టుడే: మండలంలోని మేడాపురంలో పోతలయ్య స్వామి ఆలయ జీర్ణోద్ధరణ ఇటీవల జరిగింది. ఈ నేపథ్యంలో కొత్త ఆలయంలో స్వామి విగ్రహ ప్రతిష్ఠ పూజలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా కలశ స్థాపన, రుత్విగ్వరణం, అంకురార్పణ, గణపతి, నవగ్రహ, వాస్తు పూజలు నిర్వహించారు. 27న స్వామి విగ్రహ ప్రతిష్ఠ ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

పైపులైన్ లీకేజీలకు మరమ్మతులు

బత్తలపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని అప్రాచెరువులో సత్యసాయి నీటిసరఫరా పైపులైన్ లీకేజీలతో నీరు వృథాగా పోతోంది. దీంతో గ్రామంలోకి నీరు రాకపోవడంతో గ్రామస్థులు తాగునీటి ఇబ్బంది ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న భాజపా నాయకులు ఆకులేటి వీరనారప్ప పొక్లెయిన్‌తో గుంత తీయించి మరమ్మతులు చేయించారు. భాజపా నాయకులు భాస్కర్, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

తెదేపా నాయకుడికి ఆర్థిక చేయూత

తనకల్లు, న్యూస్‌టుడే : తనకల్లు మండలంలోని తెదేపా పార్టీ సీనియర్ నాయకులు నాగభూషణం కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆతడి వైద్య ఖర్చులకు ఆయన కుమారుడు సోంపాల్యం అభిలేష్‌కు కదిరి శాసనసభ్యుడు వారి కార్యాలయంలో పీఏ పింఛకిని రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు.

ఉచిత వైద్య శిబిరం

తలుపుల, న్యూస్‌టుడే: పెద్దన్నవారిపల్లిలో తెదేపా మండల కన్వీనర్ మేడా శంకర ఆధ్వర్యంలో తిరుపతికి చెందిన ఓ ప్రైవేటు వైద్యశాలకు మెగా వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ప్రజలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శస్త్రచికిత్స అవసరమైన వారికి ఎన్టీఆర్ వైద్య సేవల కింద మెరుగైన వైద్యం అందించనున్నట్లు తెలిపారు. తిరుపతికి చెందిన రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, పలువురు స్థానిక తెదేపా నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

తలుపుల, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు తలుపుల ఉన్నత పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ రాముడు ఆధ్వర్యంలో బుధవారం మజ్జిగ పంపిణీ చేశారు. ఎండలు ఎక్కువగా ఉండటంతో ఉదయం వచ్చిన విద్యార్థులు పరీక్షలు రాసి బయటికి వచ్చిన వెంటనే మజ్జిగ ఇస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ అశోక్‌కుమార్ ప్రారంభించారు.

నేత్రదానంతో మరొకరికి చూపు

ధర్మవరం న్యూస్‌టుడే: ఒకరి నేత్రదానం వల్ల ఇద్దరికి కంటి చూపు లభిస్తుందని జిల్లా అంధత్వ నివారణ సంస్థ విశ్రాంత అధికారి డా.నరసింహులు అన్నారు. బుధవారం పట్టణంలోని మోహర్‌బాబు సెంటర్‌లో సత్యసాయి జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ, మహత్మ గాంధీ వృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన నిర్వహించారు. డా. నరసింహులను సన్మానించి రూపొందించిన ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. సత్యనిర్మల్, డా.ఎమ్.డీ.షాహిద్, డా. మనోజ్, మోహర్‌బాబా కేంద్ర సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్తు స్తంభాన్ని ఢీకొన్న లారీ

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బలోని బైపాస్ దగ్గర బుధవారం అనంతపురం వైపు నుంచి వస్తున్న లారీ రోడ్డు పక్కనున్న విద్యుత్తు స్తంభాన్ని ఢీకొంది. స్తంభం విరిగిపోయి తీగలు తెగి కింద పడ్డాయి. ఆ ఫీడర్ పరిధిలోని నివాసాలకు కరెంటు నిలిపివేయడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పోలీసులు వాహనాన్ని అదుపులోకి తీసుకొని డ్రైవర్ మద్యం తాగి నడిపినట్లు వారు తెలిపారు.

కొట్టంవారిపల్లిలో తాగునీటి కొరత

నంబులపూలకుంట: నంబులపూలకుంట మండలంలోని కొట్టంవారిపల్లిలో కొన్ని రోజుల నుంచి తాగునీటి కొరత నెలకొందని గ్రామస్థులు తెలిపారు. గ్రామంలోని రక్షిత మంచి నీటి పథకం బోరు మరమ్మతుకు గురైంది. దీంతో నీటిని తెచ్చుకోవడానికి పంట పొలాలు, బావులకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని మహిళలు వాపోతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి రెడ్డి భాస్కర్‌ను వివరణ కోరగా పది రోజుల కిందటే కొత్త బోరు వేశాం. నీటిని అందిస్తామన్నారు.

పసిబిడ్డ మృతిపై వివాదం

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: మదనపల్లెలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పసిబిడ్డ మృతిపై వివాదం నెలకొంది. బాధితుల కథనం మేరకు.. కదిరికి చెందిన అబ్దుల్ సమద్ భార్య హీనా మొదటి కాన్పు నిమిత్తం నాలుగు రోజుల కిందట మదనపల్లెలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరింది. ఆమెకు ఆడబిడ్డ జన్మించింది. నెలలు నిండకనే పుట్టడంతో మరో ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. నాలుగు రోజులుగా ఐసీయూలో ఉంచి చికిత్సలు అందిస్తుండగా బుధవారం చిన్నారి మృతి చెందింది. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం వల్లే బిడ్డ చనిపోయిందని కుటుంబ సభ్యులు గొడవకు దిగారు. రెండో పట్టణ పోలీసులు విచారణ చేశారు. నెలలు నిండకనే పుట్టడం, పుట్టుకతోనే గుండె సంబంధిత జబ్బు ఉందని గుర్తించి.. బిడ్డ పరిస్థితిపై తాము మొదటి రోజే చెప్పామని వైద్యుడు తెలిపారు. అయినా పర్వాలేదని కుటుంబ సభ్యులు తెలపడంతో తాము చికిత్స మొదలు పెట్టగా చిన్నారికి గుండెపోటు వచ్చిందని వైద్యుడు పోలీసులకు వివరించారు. కుటుంబ సభ్యులు సంతకాలు చేసిన పత్రాలు చూపడంతో వివాదం సద్దుమణిగింది.

ఉపాధి పని రోజుల పెంపుపై సమీక్ష

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకంలో కూలీల పని రోజుల పెంపుపై బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఓడీసీ, నల్లమాడ, ఉపాధి సిబ్బందితో డ్వామా పీడీ విజయేంద్రప్రసాద్ సమీక్షించారు. రోజుకు ఐదువేల మందికి ఉపాధి పనులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీడీ రమేష్‌బాబు, ఏపీఓ మంజులు, సాంకేతిక సహాయకులు, క్షేత్రసహాయకులు పాల్గొన్నారు.

పిచ్చిమొక్కలు.. కదలని మురుగు

ధర్మవరం పట్టణంలోని పార్థసారధి నగర్ ప్రధాన రహదారిలో మున్సిపాలిటీ డ్రైనేజీ కాలువపై పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగిపోయాయి. దీంతో కాలువలోని మురుగు ముందుకు కదలడం లేదు. పైకాలనీల నుంచి కాలువలోకి చేరి రోడ్డుపై చేరడంతో వాహనాల రాకపోకలు సాగించడానికి చోదకులు ఇబ్బంది పడుతున్నారు. కాలువ ఉందన్న విషయం ప్రజలకూ కనిపించడం లేదు. దీనిపై పట్టణ శానిటేషన్ అధికారి శ్యామ్‌సన్ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరిస్తామని తెలిపారు. –న్యూస్‌టుడే, ధర్మవరం పట్టణం

కంకర దారే దిక్కు

పయ్యాలవాండ్ల గ్రామానికి వెళ్లే దారికి గత వైకాపా హయాంలో కంకర వేసి..తారు మరిచారు. కంకర పరిచి మూడున్నరేళ్లకు పైగా అవుతున్నా తారు వేయలేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధ్వాన్నంగా మారిన ఈ రోడ్డుపై వెళ్లే ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయం పై పీఆర్ఏఈ రవినాయక్‌ను వివరణ కోరగా పరిశీలించి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు.

–న్యూస్‌టుడే, నల్లచెరువు

జారుడుబల్ల ఇలా.. ఆటలెలా?

ధర్మవరం పట్టణంలోని శివానగర్ పురపాలిక పార్కులో జారుడుబల్ల ప్రమాదకరంగా ఉంది. జారుడుబల్లకు ఒకవైపు ఇనుప ఛత్రం మాత్రమే ఇలా మిగిలింది. జారేందుకు ఏర్పాటు చేసిన ఇనుపబల్ల ధ్వంసం అయింది. చిన్నారులు ఆడుకుంటున్న సమయంలో పొరబాటున దానిపై వస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. పిల్లలు మరోవైపు నుంచి ఉన్న జారుడుబల్లపై మాత్రమే ఆడుకుంటున్నారు. మరోవైపు ప్రమాదకరంగా ఉందని దానిని మరమ్మతు చేయించాలని స్థానికులు సంబంధిత అధికారులను కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ధర్మవరం

పొంచి ఉన్న ప్రమాదం

ధర్మవరం పట్టణంలోని గాంధీనగర్ రైల్వే కింది వంతెన సమీపంలో కొన్నేళ్లుగా ఉన్న చెట్టుకు నిప్పంటుకొని కాలిపోయింది. పచ్చని చెట్టుకు మొదలు నిప్పు పెట్టారు. అక్కడే విద్యుత్తు తీగలు ఉన్నాయి. దీంతో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. ఈ మార్గంలో ఆకతాయిలు తరచూ చెట్లకు నిప్పు పెడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. ఇలాగే కొనసాగితే పర్యావరణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. పోలీసులు ఆకతాయిలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ధర్మవరం

చేతికందే ఎత్తులో నియంత్రిక

మండలం ఎర్రోనిపల్లిలోని రచ్చకట్ట వద్ద అమర్చిన నియంత్రిక ప్రమాదకరంగా మారింది. స్థానికులు, ప్రయాణికులు బస్సుల రాకకోసం ఇక్కడే కూర్చుని వేచిచూస్తుంటారు. ఇటీవల వేసిన కొత్త రోడ్డుతో నియంత్రిక ఎత్తు తగ్గడంతో చిన్నపిల్లలకూ అందుతోంది. దీనిపై మండల విద్యుత్తు అధికారి రామాంజనేయులు దృష్టికి తీసుకెళ్లగా త్వరతో మార్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

–న్యూస్‌టుడే, ఎర్రోనిపల్లి (చెన్నేకొత్తపల్లి)

ధర పతనం.. దోస రైతుకు నష్టం

నల్లచెరువు మండలం సంజీవుపల్లిల్లో పొలంలోనే వదిలేసిన దోస పంట

నల్లచెరువు, న్యూస్‌టుడే: కదిరి నియోజకవర్గంలో దోస పంట సాగు చేసిన రైతులు గిట్టుబాటు ధర దక్కక నష్టాలు మూటగట్టుకుంటున్నారు. పంట సాగుకు ఎకరా విస్తీర్ణంలో దుక్కిదున్నడం మొదలు, విత్తనాలు, ఎరువులు, కూలీలు తదితరాలకు రూ.లక్ష వరకు పెట్టుబడి వ్యయం చేశారు. అహర్నిశలు శ్రమించి మంచి దిగుబడి సాధించారు. తీరా కోత కోసే సమయంలో మార్కెట్లో ధరలు పడిపోయాయి. కిలో రూ.10-15 మాత్రమే ఉండటంతో గిట్టుబాటు కావడం లేదని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. పంట దిగుబడిని దిల్లీ, హైదరాబాద్, బెంగళూరు, అనంతపురం వంటి నగరాలకు తరలించాల్సి ఉంది. కోత కోస్తే కనీసం కూలీ డబ్బులు కూడా రాకపోవడంతో పొలాల్లోనే వదిలేస్తున్నారు.

సాగు వివరాలు

మండలం	విస్తీర్ణం (ఎకరాల్లో)
కదిరి	24.05
నంబులపూలకుంట	98.75
తలుపుల	125.86
గాండ్లపెంట	44.76
నల్లచెరువు	36.18
తనకల్లు	33.07

ప్రభుత్వమే ఆదుకోవాలి

నాలుగు ఎకరాల్లో దిల్లీ సూపర్ వెరైటీ రకం దోస సాగు చేశా. ఎకరాకు రూ.లక్ష వరకు పెట్టుబడి పెట్టాను. శివరాత్రి పండగ ముందు రోజు కిలో ధర రూ.34 పలికింది. వారం రోజులకే కిలో రూ.10 నుంచి 15కు ధర పడిపోయింది. కనీసం పెట్టుబడి కూడా దక్కదు. ప్రభుత్వమే ఆదుకోవాలి. **- బాలచంద్రనాయుడు, యువరైతు**

క్రైమ్.. కార్నర్

యువతికి బెదిరింపులు.. కేసు నమోదు

ధర్మవరం న్యూస్‌టుడే: ధర్మవరం పట్టణానికి చెందిన ఓ యువతికి బెదిరింపు మెసేజ్‌లు రావడంతో బుధవారం రెండోపట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తుంపర్తికి చెందిన యువకుడు ప్రణవ్‌పై అనుమానం ఉన్నట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొంది. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు రెండో పట్టణ సీఐ రెడ్డప్ప తెలిపారు.

జూదరుల అరెస్ట్

అమడగూరు(ఓబుళదేవరచెరువు), న్యూస్‌టుడే: మండలంలోని కొట్టువారిపల్లి సమీపంలో బుధవారం జూదం ఆడుతున్న ఏడు మందిని అరెస్టు చేసినట్లు ఎస్సై గోపాల్‌కృష్ణ తెలిపారు. ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాలతో అందిన సమాచారం మేరకు జూద స్థావరాలపై దాడి చేశారు. వారి నుంచి రూ.2,54,000, రెండు ద్విచక్రవాహనాలు, ఒక కారు, ఆరు చరవాణులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

విద్యుత్తు తీగలు తగిలి.. టిప్పర్‌కు మంటలు

ధర్మవరం న్యూస్‌టుడే: పట్టణ శివార్‌లోని గొల్లపల్లి వంక వద్ద బుధవారం టిప్పర్‌కు విద్యుత్తు తీగలు తగిలి మంటలు చెలరేగాయి. ఖాళీ సిమెంటు సంచులను టిప్పర్‌లో తీసుకొచ్చి వంకలో అన్‌లోడ్ చేస్తుండగా విద్యుత్తు తీగలు తాకడంతో మంటలు వచ్చాయి. దీంతో మంటలు టిప్పర్ టైర్లకు వ్యాపించడంతో డ్రైవర్ కిందకు దూకేశాడు. స్థానికులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. అక్కడికి అగ్నిమాపక అధికారి నరసింహుడు, సిబ్బంది చేరుకొని మంటలను అదుపు చేశారు.

మద్యం తాగేందుకు డబ్బు ఇవ్వలేదని దాడి

ధర్మవరం, న్యూస్‌టుడే: మద్యం తాగేందుకు రూ.50 అడిగితే ఇవ్వలేదని గీతానగర్‌కు చెందిన శివకుమార్‌పై అదే ప్రాంతానికి చెందిన గుర్రం ఆది దాడి చేశాడు. మంగళవారం రాత్రి పట్టణంలోని కదిరి గేటు కూడలి వద్ద ఈ ఘటన జరిగింది. మద్యం తాగడానికి డబ్బు ఇవ్వాలని తనను ఆది అడగడంతో తన వద్ద డబ్బులేదని చెప్పడంతో రాళ్లతో విచక్షణారహితంగా దాడి చేశాడని పోలీసులకు బాధితుడు శివ బుధవారం ఫిర్యాదు చేశాడు. ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నామని సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్: అనంతపురము
I.A. No: 18/2025 in DRA. No. 127/2025
Between :-
M/s Margadarsi Chit Fund Pvt. Ltd., Ananthapuramu. ... Disputant
V/s
M.Suresh Kumar & Others ... Opponents
అపోనెంట్ 07 కి నోటీసు
Opp No: 07: L.Jayachandra, S/o L.Ramalingappa, Prop: Sai Ganesh Tours & Travel, Main Road, Puttaparthy, Sri Satyasai (D), R/o D.No: 8-251-9, Pedda Kammavaripalli (V), Puttaparthy (M), Sri Satyasai (D).
డిస్‌ప్యూటెంట్ డిస్‌ప్యూట్ బాకీ మొత్తము Rs. 15,40,787/- లు రాబట్టుకొనుటకు గాను మీపై దాఖలు చేసిన డిస్‌ప్యూట్‌లో "07" అపోనెంట్ అయిన మీరు 04-03-2026వ తేదీన హాజరు అగుటకు గాను వాయిదా ఉన్నది. పై దినం ఉదయం 11.00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, O/o ది జిల్లా రిజిస్ట్రార్, డి.నెం- 6-3-134, 1వ అంతస్తు, రాంనగర్, అనంతపురం వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనంతట డిస్‌ప్యూట్ మీ పరోక్షమున తీర్మానించబడును.
By Order of Deputy Registrar of Chits
O/o District Registrar,
Registration and Stamps Dept,
D.No. 6-3-134, 1st Floor,
Ram Nagar, Ananthapuramu.

(c) eenadu

కంద్రవీధిలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి పి.నారాయణ, చిత్రంలో ఎమ్మెల్యే గొండు శంకర్, తెదేపా నాయకులు

అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం : పురపాలకశాఖ మంత్రి

అధైర్య పడొద్దు అండగా ఉంటామని పురపాలక శాఖ మంత్రి పొంగులేటి నారాయణ ప్రజలకు భరోసా ఇచ్చారు. జీజీహెచ్, కిమ్స్‌లో బాధితులను ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వైద్యులతో మాట్లాడారు. నాణ్యమైన వైద్యం అందిస్తూ, 24 గంటలు ఆరోగ్యస్థితిని పరిశీలించాలని ఆదేశించారు. కంద్రవీధిలో అతిసారంతో మృతిచెందిన సురేష్ కుటుంబానికి ధైర్యం చెప్పారు.

కడలి చెంతన.. కన్నీటి అంచున

ఈ చిత్రంలో కనిపిస్తున్నది కవిటి మండలంలోని తీర గ్రామం ఇద్దివాని పాలేనికి వెళ్లే రహదారి. ఏడాది కిందట సముద్రంలో అలలు పోటెత్తడంతో ఇలా కోతకు గురై.. ప్రమాదకరంగా మారింది. గతంలో మత్స్య సంపదను గ్రామంలోకి తీసుకెళ్లేందుకు వాహనాలు వచ్చేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా పోయింది. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీరాజ్‌శాఖ ఏఈ బి.హిమసాగర్‌ను వివరణ కోరగా నిధులు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. - న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

అతిసారం.. తగ్గుముఖం..!

- కోలుకుంటున్న బాధితులు
- వ్యాధి ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మర నివారణ చర్యలు

- న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్, బలగ, కలెక్టరేట్

శ్రీకాకుళం నగరంలో అతిసార వ్యాధి తీవ్రత తగ్గుముఖం పట్టింది. బుధవారం రాత్రి నాటికి 102 కేసులు నమోదయ్యాయి. వీరిలో కోలుకున్న 14 మందిని ఇంటికి పంపారు. గురువారం మరో 42 మందిని పంపుతారు. 50 వైద్య బృందాలతో ఇంటింటా సర్వే చేసి వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తిస్తున్నారు. మున్సిపల్ అధికారులు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయిస్తున్నారు. పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జేసీ ట్రైనీ కలెక్టర్, డీఎంహెచ్‌వో, ప్రజారోగ్యశాఖ ఎస్ఈ, ఎమ్మెల్యే గొండు శంకర్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

తాగునీటి వ్యవస్థ ప్రక్షాళనకు ప్రతిపాదనలు: నగర పరిధిలో రూ.60 కోట్లతో శాశ్వతమైన సంపులు, పైపులైన్లు, రిజర్వాయరు, ప్లాట్‌ఫాం నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. గతంలో నిలిచిపోయిన మురుగునీటి శుద్ధి కేంద్రానికి రూ.23 కోట్లు, అమృత్-1 పథకానికి డ్రైనేజీ నెట్‌వర్క్ ప్రధాన అనుసంధానానికి రూ.35 కోట్లతో ప్రణాళికలు రూపొందించాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.

మంగువారితోటలో పారిశుద్ధ్య పనులు చేపడుతున్న సిబ్బంది

అవాస్తవాలు నమ్మొద్దు: కలెక్టరు : అతిసారంపై సామాజిక మాధ్యమాల్లో, ఇతర మార్గాల్లో వస్తున్న అవాస్తవాలను నమ్మొద్దని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచించారు. అతిసారంతో ఇప్పటి వరకు ఒకరే మృతి చెందారని స్పష్టం చేశారు. కేసులు నమోదవుతున్నట్లు వచ్చిన సమాచారం అందడంతో తక్షణమే స్పందించి అప్రమత్తమై నివారణ చర్యలు చేపట్టామన్నారు. వ్యాధి మూలాలను గుర్తించేందుకు సర్వే చేస్తున్నట్లు తెలిపారు.

రూ.12 కోట్లతో ఆధునికీకరణ

మంత్రి పి.నారాయణ వ్యాధి ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి.. సమస్యకు కారణం పురాతన మురుగునీటి వ్యవస్థేనని తెలుసుకున్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో కలెక్టర్, ఎమ్మెల్యే, ఇతర అధికారులతో సమీక్షించారు. మురుగు, తాగునీటి వ్యవస్థల ప్రక్షాళనకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రూ.10 కోట్లతో మురుగునీటి వ్యవస్థ ఆధునికీకరణ, రూ.2 కోట్లతో అతిసార ప్రభావిత ప్రాంతాల్లో కచ్చా డ్రెయిన్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు.

ప్రజలకే పరీక్ష పెడుతున్నారు..!

- తాగునీటి నాణ్యతను గాలికొదిలేసిన యంత్రాంగం

- ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం

అధికారుల నిర్లక్ష్యం నగరవాసుల పాలిట శాపంగా పరిణమించింది. తూతూమంత్రంగా నాణ్యత పరీక్షలు చేసి తాగునీరు సరఫరా చేస్తున్నారు. పర్యవేక్షణ గాలికొదిలేసి ప్రజల గొంతుల్లో గరళం నింపుతున్నారు. వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అతిసారం బారిన పడి పదుల సంఖ్యలో బాధితులు ఆసుపత్రుల పాలవుతుండటమే అందుకు నిదర్శనం.

★ నగరంలో 50 వార్డుల పరిధిలో 13 తాగునీటి రిజర్వాయర్లు ఉన్నాయి. 23 వేలకు పైగా కుళాయిలు ఉన్నాయి. వీటిద్వారా రోజూ 19.45 ఎంఎల్‌డీల తాగునీటిని సరఫరా చేస్తున్నారు.

బలగలోని కేంద్రంలో పరికరాలు, రసాయనాలు ఉన్నా మంచినీటి పరీక్షలకు నోచుకోలేని పరిస్థితి..

జిల్లా కేంద్రంలో 32 వార్డు సచివాలయాల్లో కార్యదర్శులున్నారు. వారితో పాటు 13 రిజర్వాయర్లకు సంబంధించి వాల్వు ఆపరేటర్లు విధులు నిర్వర్తిస్తున్నారు. వారు నిత్యం నీటి సరఫరాకు ముందు నమూనాలు సేకరించి.. పరీక్ష కేంద్రంలో తనిఖీ చేయాలి. నాణ్యత ప్రమాణాల ప్రకారం ఉందా.. లేదా అనేది నిర్ధారించుకున్న తర్వాత నీరు విడుదల చేయాలి. అనంతరం కుళాయిల నుంచి వచ్చే నీటి నమూనాలను కూడా పరీక్షించాలి. సిబ్బంది ఉన్నప్పటికీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఆ ప్రక్రియ సవ్యంగా సాగట్లేదు.

కాగితాల్లోనే లెక్కలు..

బలగలో నగరపాలక సంస్థ నీటి సరఫరా కేంద్రం వద్ద మంచి నీటి నాణ్యత పరీక్ష కేంద్రం ఉంది. అక్కడ నాణ్యత పరీక్షలు చేయకుండా చేసినట్లుగా దస్త్రాల్లో నమోదు చేస్తున్నారు. ఏటా ఇందుకు నగరపాలక సంస్థ రూ.కోటి వరకు ఖర్చు చేస్తోంది. ఆ నిధులన్నీ పక్కదారి పడుతున్నట్లు సమాచారం. ఇక్కడ తనిఖీలు జరగట్లేదని అధికారులకు తెలిసే ఇటీవల నమూనాలను పరీక్షలకు విశాఖకు పంపారు. అతిసారం కేసులు ఆదివారం నమోదైనా నివేదిక ఇంకా బహిర్గతం చేయకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

పైపులన్నీ కాలువల్లోనే..

- నగరంలో సింహభాగం తాగునీటి పైపు లైన్లు మురుగు కాలువల్లోనే ఉన్నాయి. దశాబ్దాలుగా ఇదే పరిస్థితి నెలకొన్నా తొలగించేందుకు కనీసం ప్రయత్నించట్లేదు.
- అతిసారంతో నేడు నగరంలో అవస్థలు పడుతున్నా అందుకు పూనుకోకపోవడం, ప్రత్యేక లైనింగ్ ఏర్పాటు చేసేలా కార్యాచరణ చేయకపోవడం గమనార్హం.
- బాధితుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో విషయం బయటకొచ్చింది. వాస్తవంగా నిత్యం ఏదో ఓ ప్రాంతంలో అతిసారం కేసులు నమోదవుతూనే ఉన్నాయి.

ఇలా జరగకే ముప్పు..

రోజూ 20 రకాల నీటి నాణ్యత పరీక్షలు చేపట్టాలి. వాటిల్లో పీహెచ్ (6.5 నుంచి 8.5), నైట్రేట్ (45), ఆర్సెనిక్ (0.01), కాడ్మియం (0.003), క్రోమియం (0.05), లెడ్ (0.01), ఐరన్ (1.0).. వీటిలో ఏ ఒక్కటి పరిమితికి మించి ఉన్నా తక్షణమే సరఫరా నిలిపేయాలి. ఇలా జరగకే ప్రజల ప్రాణాలు ముప్పులో పడ్డాయి.

- న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

ఆయనో అధికార పార్టీ నేత.. రాష్ట్రస్థాయి పదవిలోనూ కొనసాగుతున్నారు. అది చాలు కదా.. ఇంకేం కావాలి.. అనుకున్నారో.. ఏమో.. ఆక్రమణకు తెరలేపారు. జాతీయ రహదారి పక్కనే ఉన్న ఖాళీ జాగాపై కన్నేశారు. అనుచరుల పేరిట నకిలీ పట్టాలు సృష్టించారు. ఎవరైనా అడిగితే డీపట్టా భూమి కొనుగోలు చేశామని చెబుతున్నారు. ఇటీవల మట్టితో దాన్ని కప్పేశారు.

కింతలిమిల్లు సమీపంలో జాతీయ రహదారి పక్కనే మట్టితో చదును చేసిన స్థలం

ఆక్రమణ కథలో ఆయనే నాయకుడు..!

- ఫరీదుపేటలో రూ.6 కోట్ల విలువైన ప్రభుత్వ స్థలం కబ్జా
- అనుచరుల పేరిట నకిలీ పట్టాల సృష్టి

ఎచ్చెర్ల మండలంలోని ఫరీదుపేట పంచాయతీ జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉంది. స్థానిక భూములకు మంచి ధర ఉండటంతో ఇక్కడ ఆక్రమణలకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. పంచాయతీ పరిధి కింతలిమిల్లు సమీపంలో జాతీయ రహదారికి ఆనుకొని 75 సెంట్ల విస్తీర్ణంలో వర్షపు నీరు పారే పెద్ద బంటా ఉంది. కూటమి ప్రభుత్వానికి చెందిన ఓ నేత కన్ను రూ.కోట్ల విలువైన ఆ భూమిపై పడటంతో కబ్జాకు ప్రయత్నిస్తున్నారు. వాస్తవానికి ఆ స్థలంలో గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి సుమారు 50 ఏళ్ల కిందట ప్రభుత్వం డీపట్టా ఇచ్చింది. అది బంటా కావటంతో సదరు వ్యక్తి సాగు చేయకుండా దాన్ని అలా వదిలేశారు. నిబంధనల ప్రకారం డీపట్టా ఇచ్చిన ఆరు నెలల్లో సాగు చేయాలి. అలా లేకుండా ఏళ్ల తరబడి ఖాళీగా వదిలేస్తే ఆ పట్టా చెల్లదు. ఆ భూమి ప్రభుత్వానికి చెందుతుంది.

★ ఆ నేత కొందరు అనుచరుల పేర్లతో నకిలీ డీ పట్టాలు సృష్టించారు. ఇటీవల రూ.6 లక్షలు పెట్టుబడి పెట్టి.. బంటాలో మట్టి వేయించి.. చదును చేశారు. నీలగిరి మొక్కలు వేసేందుకు సిద్ధమవుతున్నారు.

★ సుమారు 40 సెంట్లు ఉన్న ఆ భూమిని భాగాలుగా ఆయనే విభజించుకొని రాళ్లు సైతం పాతుకున్నారు. మార్కెట్ విలువ ప్రకారం ఆ స్థలం ధర ప్రస్తుతం రూ.6 కోట్ల వరకు పలుకుతోంది.

★ నిబంధనల ప్రకారం డీపట్టా కొనుగోలు, అమ్మకానికి అవకాశం లేదు. మరి ఆయన ఏవిధంగా కొన్నారు.. ఎలా ఆక్రమిస్తున్నారో అధికారులకే తెలియాలి. కళ్లముందే ఇంత జరుగుతున్నా కనీసం పట్టించుకోవట్లేదని అధికారుల తీరుపై కొందరు మండిపడుతున్నారు.

★ పట్టాపొందిన వ్యక్తి భూమి ఈ ఆక్రమిత స్థలం పక్కనే ఉంది. దీన్ని ఆసరాగా చేసుకొని ఖాళీగా ఉన్న బంటాను ఆ నేత ఆక్రమిస్తున్నారని ప్రచారం జరుగుతోంది.

అధికారులు ఏం చేస్తారో...

నిజమైన పట్టాదారులు తమకు అన్యాయం జరుగుతుందని ఇటీవల కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాల మేరకు మండల రెవెన్యూ అధికారులు బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆక్రమణను ప్రాథమికంగా గుర్తించారు. దీనిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారోనని అంతా ఎదురు చూస్తున్నారు. 'క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆక్రమణ గుర్తిస్తే తొలగిస్తాం. ప్రభుత్వ భూమిగా బోర్డు ఏర్పాటు చేస్తాం' అని తహసీల్దారు గోపాల్ తెలిపారు.

నిర్లక్ష్యానికి బాధ్యులు ఎవరు?

- చర్చనీయాంశంగా కమిషనర్ సస్పెన్షన్ వ్యవహారం

- ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం

జిల్లా కేంద్రంలో అతిసారం ప్రబలడానికి బాధ్యులను చేస్తూ శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.కూర్మారావును సస్పెండ్ చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన స్థానంలో విశాఖ ఆర్‌డీఎంఏ వి.రవీంద్రకు కమిషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. కూర్మారావు డిప్యుటేషన్ మీద ఈనెల 11న ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. వచ్చిన 14 రోజులకే ఆయన్ను తొలగించడం చర్చనీయాంశమైంది.

క్షేత్రస్థాయిలో చర్యలేవి..

అతిసారం ప్రబలడానికి తాగునీరు కలుషితమే ప్రధాన కారణంగా అనుమానిస్తున్నారు. ఇలాంటి సమస్యలు రాకుండా నిరంతర పర్యవేక్షణకు ఇంజినీరింగ్ విభాగం ఉంది. ఇందులో ఈఈ, ప్రజాఆరోగ్య విభాగం డీఈ, నీటి పర్యవేక్షణ విభాగ ఏఈ, క్షేత్రస్థాయిలో 14 మంది వాల్వ్ ఆపరేటర్లు, ఫిట్టర్లు, ఎమినిటీ కార్యదర్శులు ఉంటారు. వీరంతా నీటి సరఫరాను పర్యవేక్షించాలి. వారు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇందుకు ఉదాహరణ కాలువల్లో దర్శనమిస్తున్న పైపులైన్లే.. పారిశుద్ధ్య విభాగంలో మున్సిపల్ ప్రజారోగ్యాధికారి, వార్డు సచివాలయ శానిటరీ కార్యదర్శులు, మేస్త్రీలుంటారు. రెండు విభాగాల సమన్వయంతో తాగునీటి సరఫరాలో లోపాలను చూడాలి. వీరి మధ్య సమన్వయం కొరవడింది. పర్యవేక్షణ పూర్తిగా గాలికి వదిలేశారు. దీనికితోడు ఏళ్లనాటి వ్యవస్థనే నేటికీ మరమ్మతులు చేస్తూ సరిపెడుతున్నారు. క్షేత్రస్థాయిలో వీరి నిర్లక్ష్యంపై ఎలాంటి చర్యలు లేకపోవడం గమనార్హం.

నమ్మండి.. ఈ నీళ్లే తాగాలి

టెక్కలిలోని ఎర్రన్నాయుడు రక్షిత నీటిపథకం సమ్మర్ స్టోరేజీ ట్యాంకు పరిస్థితి రోజురోజుకు దయనీయంగా మారుతోంది. దీని ద్వారా టెక్కలి పట్టణంతో పాటు మరో 25 గ్రామాలకు నీటి సరఫరా అవుతోంది. గత ప్రభుత్వ హయాంలో దీని నిర్వహణకు నీళ్లొదలడంతో పథకం చుట్టూ ఉన్న రక్షణ కంచె పూర్తిగా ధ్వంసమైంది. దీంతో పశువులను ఇందులోనే కడుగుతున్నారు. అందులోనూ తాగిపడేసిన మద్యం సీసాలూ దర్శనమిస్తున్నాయి. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మోహన్ మాట్లాడుతూ మరమ్మతులు, కంచె నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరయ్యాయని, త్వరలో పనులు చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

డబ్బులు వద్దా.. తీసుకోవచ్చని తెలియదా..?

- మనుగడలో లేని బ్యాంకు ఖాతాల్లో రూ.84.19 కోట్లు
- 'మీ డబ్బు మీ హక్కు'కు అంతంతమాత్రంగా స్పందన

- న్యూస్‌టుడే, పాతశ్రీకాకుళం

జిల్లాలో మనుగడలో లేని బ్యాంకు ఖాతాల్లోని డబ్బులు తీసుకెళ్లేందుకు ఆసక్తి చూపట్లేదు. కేంద్ర ప్రభుత్వం 'మీ డబ్బు మీ హక్కు' కార్యక్రమం పేరిట గడిచిన నవంబరు నుంచి అవకాశం కల్పించినా జిల్లాలో చాలా తక్కువ మందే స్పందించారు. అవగాహన లేమి.. బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తుందనే అపోహతో ముందుకు రాని పరిస్థితి నెలకొంది.

ఏళ్ల తరబడి లావాదేవీలు జరగని వాటిని డీఈఏఎఫ్(డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్) ఖాతాలు అని పిలుస్తారు. గతేడాది జిల్లాలో అలాంటి ఖాతాల వివరాలను రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) సేకరించి.. ఆ మొత్తాలను తిరిగిచ్చేయాలని సంబంధిత బ్యాంకులను ఆదేశించింది. ఆ మేరకు కార్యాచరణ చేపట్టినా స్పందన అంతంతమాత్రంగానే ఉంది. నవంబరు నుంచి ఇప్పటి వరకు ప్రత్యేక క్లియరెన్స్‌లో కేవలం 660 మంది ఖాతాలకు సంబంధించి రూ.2.92 కోట్లు మాత్రమే తీసుకున్నారు.

★ జిల్లాలో అత్యధికంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిధిలో 93,898 డీఈఏఎఫ్ ఖాతాలుండగా.. వాటిల్లో రూ.34.24 కోట్లు బ్యాంకుల్లో మూలుగుతున్నాయి. తర్వాత స్థానంలో యూబీఐ ఉంది. ఆయా శాఖల్లో 1,71,844 ఖాతాలకు సంబంధించి రూ.26.85 కోట్లు ఉన్నాయి.

ఇలా తెలుసుకోవచ్చు..

★ అన్‌క్లెయిమ్డ్ ఖాతా వివరాలు తెలుసుకునేందుకు (యూడీజీఏఎం) వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాలి.(పదేళ్ల నుంచి స్తబ్దుగా ఉన్న ఖాతాలనే అన్‌క్లెయిమ్డ్‌గా పరిగణిస్తారు.)

★ సదరు వ్యక్తి పేరు, ఫోన్ నంబరు, ఆధార్ సంఖ్య తదితరాలు పొందుపరచాలి.

★ అనంతరం సంబంధిత పత్రాలు అప్‌లోడ్ చేసి.. బ్యాంకులో ఈ-కేవైసీ చేసుకుని సొమ్ము పొందొచ్చు.

వేగవంతం చేస్తాం..

మనుగడలో లేని ఖాతాలు ఉన్నవారు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలి. తమ కుటుంబసభ్యులు ఎవరైనా చనిపోతే.. వారి పేరిట ఉన్న ఖాతాల్లోని నగదును సైతం మరణ ధ్రువపత్రం సమర్పించి తీసుకోవచ్చు. సంబంధిత బ్యాంకులను సంప్రదిస్తే పూర్తి వివరాలు తెలియజేస్తారు. ప్రక్రియ వేగవంతమయ్యేలా చూస్తాం. - పేడాడ శ్రీనివాస్, జిల్లా మేనేజర్, లీడ్‌బ్యాంకు, శ్రీకాకుళం

● జిల్లాలో బ్యాంకులు: 29 ● వాటి పరిధిలోని శాఖలు: 320 ● డీఈఏఎఫ్ ఖాతాలు: 4.07 లక్షలు ● వాటిలోని నగదు: రూ.87.11 కోట్లు

జిల్లా పంచాయతీ అధికారిగా గోపీబాల

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: జిల్లా పంచాయతీ అధికారి కె.భారతీ సౌజన్యను బదిలీ చేస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర పంచాయతీ కమిషనర్ కార్యాలయంలో రిపోర్టు చేయాలని పేర్కొంది. ఆమె స్థానంలో శ్రీకాకుళం డివిజన్ పంచాయతీ అధికారి ఆర్.గోపీబాలకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది.

ఎండ.. వాన..

జిల్లావ్యాప్తంగా బుధవారం మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రత కనిపించింది. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు కనిపించాయి. ఆకాశం మేఘావృతమై.. స్వల్ప గాలులతో చిరుజల్లులు కురిశాయి. పొందూరు మండలం లోలుగు గ్రామంలో నేలకొరిగిన మొక్కజొన్న పంటను చిత్రంలో చూడొచ్చు. - న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

వీధి వ్యాపారులకు అండగా స్వనిధి 2.0

- న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో 1.0 వివరాలిలా..

పట్టణం/నగరం	లబ్ధిదారులు	రుణం రూ. కోట్లలో
శ్రీకాకుళం	2,785	5.10
ఆమదాలవలస	781	1.59
పలాస-కాశీబుగ్గ	890	1.92
ఇచ్ఛాపురం	1,020	2.19

నగరాలు, పట్టణాల్లోని వీధి వ్యాపారులకు ఆర్థిక భరోసా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం స్వనిధి పథకాన్ని అమలు చేస్తోంది. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ద్వారా జిల్లాలో లబ్ధిదారుల ఎంపిక, రుణాల మంజూరు ప్రక్రియ చేపడుతున్నారు. డిజిటల్ లావాదేవీలనూ ప్రోత్సహిస్తున్నారు. 2020-24 వరకు స్వనిధి 1.0 కింద మూడు విడతల్లో 5,476 మందికి రుణాలు మంజూరు చేశారు.

రుణాల పరిమితి పెంపు..

గతేడాది అక్టోబరు నుంచి పీఎం స్వనిధి 2.0ను అమలు చేస్తున్నారు. దీని ద్వారా మొదటి విడత రూ.15 వేలు, రెండోసారి రూ.25 వేలు, మూడో విడతగా రూ.50 వేలు రుణం ఇవ్వనున్నారు. క్రమం తప్పకుండా చెల్లింపులు జరిపేవారికి మాత్రమే అవకాశం కల్పిస్తున్నారు. రెండో విడత రుణం చెల్లించినవారికి క్రెడిట్ కార్డులూ అందజేస్తున్నారు. అది చేతిలో ఉంటే రూ.30 వేల వరకు రుణం సులువుగా పొందొచ్చు. దీంతో పాటు నిర్దిష్టంగా డిజిటల్ లావాదేవీలు జరిపేవారికి ఏడాది రూ.1,200 క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. ఆన్‌లైన్, బ్యాంకుల ద్వారా పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెప్మా పీడీ ఎస్.వెంకటరావు సూచించారు.

Finance Partners: TVS CREDIT, SHRIRAM, IDFC FIRST Bank, L&T Finance

*Ex- showroom price of Andhra Pradesh TVS Radeon All Black variant. Prices are subject to change without any prior notice. **Finance at the sole discretion of the financer. Limited period offer. *T&C apply.

శ్రీకాకుళం జిల్లా: ధర్మాన టీవీఎస్, శ్రీకాకుళం: 9246631177 | ధర్మాన టీవీఎస్, నరసన్నపేట: 9246634112 | సాయికృష్ణ ఆటోమోటివ్, టెక్కలి: 9440105664 | శ్రీ శ్రీనివాస టైర్స్ & ఆటోమొబైల్స్, పలాస: 9440195172 | శ్రీ శ్రీనివాస ఆటోమొబైల్స్, సోంపేట: 8277151090 | శ్రీ లక్ష్మీనారాయణ మోటార్స్, ఆమదాలవలస: 9949278793 | GK ఆటోమొబైల్స్ రణస్థలం: 9618458637 | ధర్మాన టీవీఎస్, పెదపాడు: 8802555999 | శ్రీనివాస ఆటోమొబైల్స్ కొత్తూరు: 9440618100 | శ్రీ సూర్య మోటార్స్, పాలకొండ: 9573181711.

(c) eenadu

వాన కురిసింది.. వాస్తవం తెలిసింది

అకాల వర్షంతో ప్రజలకు ఉపశమనం లభించినా.. మెళియాపుట్టిలోని టెక్కలి రోడ్డులో మాత్రం మురుగునీటితో అవస్థలు పడ్డారు. బుధవారం మధ్యాహ్నం ఒక మోస్తరు వర్షం పడగా.. కాలువ నిండి వ్యర్థాలు రహదారి పైకి చేరాయి. దీంతో వాహనదారులు, సమీప దుకాణదారులు ఇక్కట్లు ఎదుర్కొన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా మారడమే దీనికి కారణమని పెదవి విరుస్తున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి కిశోర్ దృష్టికి తీసుకెళ్లగా.. పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. - న్యూస్‌టుడే, మెళియాపుట్టి

ఎలా ప్రయాణించాలి..?

సారవకోట మండలంలోని వాబ నుంచి పురుషోత్తకర్త గ్రామం వరకు 1.4 కిలోమీటర్ల బీటీ రోడ్డు రూపు కోల్పోయింది. అయిదేళ్లుగా నిర్వహణను పట్టించుకునే వారే లేకపోవడంతో పలు చోట్ల భారీ గోతులు ఏర్పడటంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని చోట్ల మట్టి రహదారిని తలపిస్తోందని వాపోతున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపిస్తామని పీఆర్ ఏఈ భార్గవి చెప్పారు. - న్యూస్‌టుడే, సారవకోట

ఎందుకు నిర్మించారు..!

ఇచ్ఛాపురం మండలం కేదారిపురంలో వైకాపా హయాంలో నిర్మించిన సచివాలయం ప్రారంభానికి ముందే శిథిలావస్థకు చేరింది. ఇప్పటికే కిటికీలు, తలుపులతో పాటు దివ్యాంగులు సచివాలయానికి వెళ్లేందుకు నిర్మించిన ర్యాంపు, మెట్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. రెండేళ్లుగా కనీసం పట్టించుకునేవారు లేకపోవడంతో కార్యాలయం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. ఈ విషయమై ఎంపీడీవో కె.రామారావును వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

- న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

అచ్చెన్న ఆటవిడుపు

ఈనాడు, అమరావతి: విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల క్రీడా పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. ప్రజాప్రతినిధుల మధ్య స్నేహపూర్వక వాతావరణం పెంపొందించేలా నిర్వహించిన పోటీలు రెండో రోజున బుధవారం ఆద్యంతం సందడిగా సాగాయి. క్రికెట్‌లో జిల్లా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొని బ్యాటింగ్ చేశారు.

క్రికెట్ పోటీలకు టాస్ వేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు, చిత్రంలో ఇతర ప్రజాప్రతినిధులు

పద్మం సిల్వర్ జ్యువెలరీ ప్రారంభం

రాజాం పట్టణం పాలకొండ రహదారిలోని సీఎంఆర్ షాపింగ్ మాల్‌లో పద్మం సిల్వర్ జ్యువెలరీని తెదేపా సీనియర్ నేత కోండ్రు జగదీష్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థ వివిధ ఆఫర్లు అందించడం అభినందనీయమన్నారు. సీఎండీ, టెంపుల్, యాంటిక్ జ్యువెలరీ, విక్టోరియా, కుందన్, మోజో నైట్ కలెక్షన్ వంటి ఆభరణాలతో పాటు అద్భుతమైన ఆఫర్లున్నట్లు సీఎంఆర్ గ్రూప్ సంస్థల అధినేత మావూరి వెంకటరమణ చెప్పారు. ప్రథమ కొనుగోలుదారు గ్రంధి ప్రకాశరావు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, రాజాం

1న జిల్లాస్థాయి క్రికెట్ జట్ల ఎంపికలు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: జిల్లా స్థాయి క్రికెట్ జట్ల ఎంపికలు వచ్చే నెల 1న నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.వి.ఎస్.శాస్త్రి, హసన్‌రాజా బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కోడిరామ్మూర్తి క్రికెట్ మైదానంలోని నెట్స్‌లో ఉదయం 9 గంటలకు పురుషుల సీనియర్, అండర్- 23 విభాగాల్లో క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. అండర్- 23 విభాగానికి 2003 సెప్టెంబర్ 1 తర్వాత జన్మించిన వారు మాత్రమే అర్హులన్నారు. ఆసక్తి కలిగిన వారు క్రికెట్ కిట్‌తో పాటు ఆధార్ కార్డు, జనన ధ్రువపత్రాలు తీసుకురావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

ఇంటర్ పరీక్షలకు 737 మంది గైర్హాజరు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలు బుధవారం జిల్లా వ్యాప్తంగా 71 కేంద్రాల్లో నిర్వహించారు. 737 మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. సాధారణ కోర్సులకు సంబంధించి 19,574 మందికి 607 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 1,527 మందికి 130 మంది హాజరుకాలేదు.

అజాగ్రత్తగా ఉంటే అంతా బుగ్గే..!

ఆందోళన కలిగిస్తున్న అగ్ని ప్రమాదాలు

జిల్లాలో ఇటీవల జరిగిన ఘటనలు

❖ ఈనెల 20న సారవకోట మండలం పద్మాపురం గ్రామానికి చెందిన గిరిజన రైతు చౌదరి రత్నాలమ్మకు చెందిన 25 ఎకరాల జీడితోట అగ్నికి ఆహుతైంది. అదే రోజు టెక్కలి పరిధి బన్నువాడలో ఉర్లాన యుగంధర్ అనే రైతుకు చెందిన 1.5 ఎకరాల మినప పంట కాలిపోయింది. పంట వ్యర్థాలకు నిప్పు పెట్టగా మంటలు వ్యాపించి, ఘటన చోటు చేసుకుంది.

❖ ఇటీవల పోలాకి మండలం గుప్పెడుపేటలో జీడితోటలో అగ్ని ప్రమాదం సంభవించడంతో రూ.30 వేలు ఆస్తి నష్టం జరిగింది. రుంకు హనుమంతుపురం, సోమనాథపురంలో వరిచేను, పెద్దబమ్మిడి, పట్టుపురంలో వరిగడ్డి కాలిపోయింది. కొన్నాళ్ల కిందట సారవకోట మండలం సవరడ్డపనస సమీప పొలంలో జరిగిన ప్రమాదంలో 35 వరకు మేక, గొర్రె పిల్లలు మృత్యువాత పడ్డాయి.

- న్యూస్‌టుడే, సారవకోట

చిన్న అజాగ్రత్తల వల్లే అగ్ని ప్రమాదాలు సంభవించి తీవ్ర ఆస్తి, ప్రాణ నష్టాలు జరుగుతుంటాయి. వేసవిలో ఈ ఘటనలు అధికంగా చోటు చేసుకుంటాయి. ఈ ఏడాది మహాశివరాత్రి తర్వాత నుంచే భానుడు చుర్రుమంటున్నాడు. సగటున జిల్లాలో రోజుకు మూడు ప్రమాదాలు జరుగుతున్నాయి. అప్రమత్తతే నివారణకు మార్గమని అధికారులు సూచిస్తున్నారు.

సారవకోట మండలం పద్మాపురం సమీపంలోని కొండపై దగ్ధమైన జీడితోట

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

❖ చిన్నపిల్లలకు అగ్గిపెట్టెలు, లైటర్లు, బాణసంచా ఇవ్వరాదు. వంటగదిలో డీజిల్, పెట్రోలు వంటివి ఉంచకూడదు. కాల్చిన సిగరెట్లు, బీడీలు, అగ్గిపుల్లలు ఆర్పకుండా పారవేయకూడదు.

❖ ఐఎస్ఐ గుర్తింపు ఉన్న ఎలక్ట్రికల్ వైరింగ్ పరికరాలను ఉపయోగించాలి. పాడైన వైర్లను తొలగించాలి. కర్మాగారాల్లో భద్రతాచర్యలు పాటించాలి. ఉద్యోగులందరికీ ప్రాథమిక శిక్షణ ఇవ్వాలి.

❖ గడ్డి వాముల నుంచి నివాస గృహాలకు కనీసం 60 అడుగులు, పూరిళ్ల మధ్య 30 అడుగుల దూరం ఉండాలి.

గోదాముల్లో వస్తువుల నిల్వలు, పైకప్పునకు కనీసం 2 అడుగుల దూరం ఉండేలా చూడాలి. అగ్నిమాపక సాధనాలు అందుబాటులో ఉంచాలి.

❖ దుస్తులకు నిప్పు అంటుకుంటే నేలపై దొర్లడం గానీ, దుప్పటి చుట్టుకోవడం చేయాలి. పొగతో నిండిన గదుల్లోకి వెళ్లాల్సి వస్తే ముక్కుకు, నోటికి అడ్డంగా గుడ్డ పెట్టుకోవాలి. లేకుంటే కార్బన్ డయాక్సైడ్ పీల్చే ప్రమాదం ఉంది.

❖ పాఠశాలలు, ఆసుపత్రులు, షాపింగ్‌మాళ్లలో ఫైర్ అలారం, ఫైర్ స్మోక్ డిటెక్టర్లను అవసరమైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలి.

రూ.4 లక్షలకు పైగా ఆస్తినష్టం

గుర్తు తెలియని వ్యక్తులు సిగరెట్, చుట్ట తాగి పడేయడంతో జీడిమామిడి తోటలో అగ్నిప్రమాదం సంభవించింది. 25 ఎకరాలు కాలి బూడిదైంది. పంట పూత దశలో ఉండగా ఘటన చోటు చేసుకుంది. రూ.4 లక్షలకు పైగా ఆస్తినష్టం జరిగింది. - చౌదరి రత్నాలమ్మ, జీడి రైతు, పద్మాపురం

101కు సమాచారం అందించాలి

అగ్ని ప్రమాదం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. ఘటన సంభవిస్తే మంటలు వ్యాపించకుండా చూడాలి. 101 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి సమాచారం అందించాలి. షార్ట్ సర్క్యూట్ జరిగితే వెంటనే మెయిన్ స్విచ్‌ను ఆపాలి. నివారణకు నీటిని ఉపయోగించకుండా పొడి ఇసుకను వాడాలి. - పి.ఆర్.రెడ్డి, అగ్నిమాపకాధికారి, కోటబొమ్మాళి

28న వైద్య ఆరోగ్యశాఖలో అవకతవకలపై విచారణ

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఎస్టీ, జనరల్ బదిలీలు- 2025కు సంబంధించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జరిగిన అవకతవకలపై విచారణకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఏఎన్ఎం క్యాడర్ జనరల్ బదిలీల్లో ఉత్తర్వులు పాటించలేదన్న ఆరోపణలపై నాటి కార్యాలయ సూపరింటెండెంట్ డా. భాస్కర్ కుమార్‌పై విచారణకు జిల్లా ప్రాంతీయ వైద్య ఆరోగ్య సేవల డైరెక్టర్ బుధవారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ మేరకు విశాఖపట్నం డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఈనెల 28న ఉదయం 11 గంటలకు హాజరుకావాలని స్పష్టం చేశారు.

వేంకటేశ్వరస్వామిని కీర్తిద్దాం

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: వేంకటేశ్వరస్వామిని వేలాదిగా కలిసి కీర్తిద్దామని శేషాచలం ఆచార్యులు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం కోడిరామ్మూర్తి క్రీడా మైదానంలో 27న నిర్వహించనున్న విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణం కార్యక్రమం ఏర్పాట్లను బుధవారం ఆయన వివరించారు. నారాయణ తిరుమల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో పదివేల మంది దంపతులు పాల్గొంటారని తెలిపారు. నారాయణ తిరుమల ప్రధాన అర్చకుడు శ్రీనివాసాచార్యులు, ధర్మారావు, నిర్వాహకులు పాల్గొన్నారు.

కోడి రామ్మూర్తి మైదానంలో ముస్తాబవుతున్న వేదిక

కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, ఏపీ అంగన్‌వాడీ వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి డి.సుధ డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అమలు చేయకుంటే ఆందోళన తీవ్రం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కలెక్టర్ కార్యాలయ సమీపంలోని జ్యోతిరావు పులే పార్కు వద్ద బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. ఐసీడీఎస్ ప్రారంభించి 50 ఏళ్లు అయినా నేటికీ కార్మికులుగా గుర్తించలేదని వాపోయారు. పీఎఫ్, ఈఎస్ఐ, పింఛను సౌకర్యం కల్పించాలని కోరారు. నాయకులు ఎ.సత్యనారాయణ, ఎన్.వి.రమణ, ఆర్.ప్రకాశరావు, ఎం.గోపీ, హైమావతి, జ్యోతి, మాధవి పాల్గొన్నారు.

జ్యోతిరావు పులే పార్కు వద్ద నిరాహార దీక్షలో అంగన్‌వాడీ కార్యకర్తలు

పోలీసుల అదుపులో నిందితుడు, చిత్రంలో స్వాధీనం చేసుకున్న ద్విచక్రవాహనాలు

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాలు చోరీ చేసి, వాటిని తాకట్టు పెట్టి అందిన సొమ్ముతో జల్సాలు చేస్తున్న నిందితుడిని విజయనగరం పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. విజయనగరం ఒకటి, రెండో పట్టణ పోలీసు స్టేషన్ల పరిధిలో సదరు వ్యక్తిపై పలు కేసులు నమోదయ్యాయి. ఎస్పీ దామోదర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల నగరంలో వరుసగా బైక్‌లు చోరీకి గురవుతున్నాయి. బాధితుల ఫిర్యాదుతో నిఘా పెట్టిన పోలీసులు.. పలుచోట్ల సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అందులోని రికార్డింగుల మేరకు దొంగతనాలకు పాల్పడుతున్నది రణస్థలం మండలం చిల్లపేట గ్రామానికి చెందిన జి.ఆదినారాయణగా గుర్తించారు. బాబామెట్ట వద్ద అరెస్టు చేశారు. నిందితుడు ఆరేళ్ల నుంచి నగరంలోని సుంకరి వీధిలో నివాసం ఉంటున్నాడు. ప్రైవేటు వాహనాలకు చోదకుడిగా వెళ్తుంటాడు. ఈ క్రమంలో తాళం వేయని మోటారు సైకిళ్లను ఎత్తుకెళ్లి.. మెకానిక్‌లు, బంధువులు, ఇతరుల వద్ద తాకట్టు పెడుతూ డబ్బులు సంపాదిస్తున్నాడు. అతడి నుంచి ఆరు బైక్‌లు స్వాధీనం చేసుకున్నామని, కోర్టు ఆదేశాలతో త్వరలో బాధితులకు వాటిని అందిస్తామని ఎస్పీ చెప్పారు.

ఆటో డ్రైవర్ బలవన్మరణం

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరం వాంబే కాలనీకి చెందిన పవన్ కుమార్ (26) అనే యువకుడు అదే ప్రాంతంలోని ఓ ఇంట్లో బలవన్మరణానికి పాల్పడ్డారు. ఆటో డ్రైవరుగా పని చేస్తున్న ఈయనపై నగరంలోని ఒకటో పట్టణ పోలీసు స్టేషన్లో పలు నేరాలపై కేసులు నమోదయ్యాయి. గంజాయి తాగే అలవాటున్న పవన్‌కుమార్ మూడు రోజుల క్రితం స్నేహితులతో కలిసి వేరే ఊరెళ్లారు. మంగళవారం సాయంత్రం తిరిగి వచ్చారు. ఇంట్లో బ్యాగ్ పెట్టి స్నేహితులను కలుస్తానని చెప్పి బయటకు వెళ్లారు. బుధవారం ఉదయం స్నేహితుని గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. రాత్రంతా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అతని కోసం వెతుకుతుండగా విగతజీవిగా కనిపించారు. మృతదేహాన్ని కిందికి దించిన అనంతరం ఒకటో పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని రిమ్స్ ఆసుపత్రికి పోస్టుమార్టానికి తరలించారు. ఎస్సై హరికృష్ణ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

పవన్‌కుమార్ (పాత చిత్రం)

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృత్యువాత

పోలాకి, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనం ఢీకొని వృద్ధుడు మృతి చెందిన ఘటన పోలాకి మండలం వనవిష్ణుపురంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన మురపాల అచ్చోడు(74) మంగళవారం సాయంత్రం 6 గంటల సమయంలో ఊరిలోని కుటుంబ సభ్యుల ఇంటికి నడిచి వెళ్తుండగా పిన్నింటిపేట నుంచి వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొంది. క్షతగాత్రుడిని స్థానికులు నరసన్నపేట సామాజిక ఆసుపత్రి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. బుధవారం వృద్ధుడి కుమారుడు ఎం.నర్సింగరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ కుమార్ పేర్కొన్నారు.

చికెన్ ధరలు

రకం (కిలో రూ.ల్లో..)	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	160	275	295

మూగజీవాల పట్టివేత

మందస, న్యూస్‌టుడే: బాలిగాం కూడలి వద్ద అక్రమంగా తరలిస్తున్న 13 మూగజీవాలను పోలీసులు బుధవారం పట్టుకున్నారు. ఒడిశా నుంచి తిలారు సంతకు పశువులు తీసుకెళ్తున్నారని అందిన సమాచారం మేరకు తనిఖీలు చేపట్టి మూగజీవాలను తరలిస్తున్న రెండు వ్యానులను స్వాధీనం చేసుకున్నారు. పశువులను గోశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు మందస ఎస్సై కె.కృష్ణప్రసాద్ తెలిపారు.

హత్యాయత్నం కేసులో లొంగిపోయిన నిందితుడు

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: ఎచ్చెర్ల మండలం ఫరీదుపేట గ్రామానికి చెందిన ఎం.చిరంజీవిపై ఎచ్చెర్ల పోలీస్ స్టేషన్‌లో గతంలో హత్యాయత్నం కేసు నమోదైంది. దీనికి సంబంధించి బెయిల్ మంజూరు కాకపోవడంతో శ్రీకాకుళం గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఆయన లొంగిపోయినట్లు ఎస్సై కె.రాము తెలిపారు. ఓ హత్య కేసులో చిరంజీవి నిందితుడిగా ఉన్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇది వరకే తుపాకీ కొనుగోలుతో పాటు సరఫరా చేసిన వారిని పోలీసులు అరెస్టు చేశారు. చిరంజీవిని అదుపులోకి తీసుకుని, తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై పేర్కొన్నారు.

పలాసలో విమానాశ్రయం ప్రయాణికుల కోసమే: శిరీష

పలాస, న్యూస్‌టుడే: పలాస నియోజకవర్గంలో ఏర్పాటు కానున్న ప్రయాణికుల విమానాశ్రయానికి సహకారమందించాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు. మంగళగిరిలో ఏపీ విమానాశ్రయ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ ప్రవీణ్ ఆదిత్యను బుధవారం ఆమె కలిశారు. అనంతరం శిరీష మాట్లాడుతూ.. ఉద్దానంలో నిర్మించే విమానాశ్రయం కార్గో విమానాశ్రయం కాదని, ప్రయాణికుల కోసమేనని చెప్పారు. రైళ్లలో రద్దీని తగ్గించేలా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. విమానాశ్రయం అందుబాటులోకి వస్తే చెన్నై, బెంగళూరు, ముంబయి, హైదరాబాద్, దిల్లీ నగరాలకు విమానాలు నడిచే అవకాశం ఉంటుందన్నారు.

కాశీబుగ్గ డీఎస్పీ బదిలీ

పలాస, కాశీబుగ్గ, న్యూస్‌టుడే: కాశీబుగ్గ డీఎస్పీ షేక్ షహబాజ్ అహ్మద్ బదిలీ అయ్యారు. రెండు నెలల కిందట పదవీ బాధ్యతలు చేపట్టిన ఈయన్ను డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని బుధవారం ఆదేశాలు జారీ అయ్యాయి. ఇన్‌ఛార్జిగా ఎవరిని నియమించారనేది తెలియాల్సి ఉంది.

ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యం తగదు

శ్రీకాకుళం అర్బన్, కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ పట్టింపులేని తనం వల్లే అతిసార వ్యాధి ప్రబలిందని మాజీ మంత్రులు సీదిరి అప్పలరాజు, ధర్మాన ప్రసాదరావు, కృష్ణదాస్ విమర్శించారు. బుధవారం శ్రీకాకుళం నగరంలోని డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో వారు పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యం తగదని, ప్రభుత్వ నిర్ణయాలు వారికి శాపంగా మారాయని ధ్వజమెత్తారు. అతిసార వ్యాధితో మండల సురేష్ మృతి చెందడం బాధాకరమని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే రూ.25 లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. సురక్షితమైన తాగునీరందించడంతో పాటు రోగులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. వ్యాధి కారణంగా నలుగురు మృతి చెందితే ఒకరికి మాత్రమే పరిహారం చెల్లించి చేతులు దులుపుకొన్నారని ఆరోపించారు. నగరపాలకసంస్థను ప్రైవేటు ఏజెన్సీగా మార్చేశారన్నారు. జిల్లాకో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఉండాలని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి భావించారని, ప్రభుత్వం మారగానే ఆ నిర్ణయాన్ని విస్మరించారని చెప్పారు. అంతకు ముందు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను కలిసి మాట్లాడారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న వైకాపా నాయకులు

రాజకీయ లబ్ధి కోసమే అసత్య ప్రచారాలు

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: నగరంలో అత్యవసర పరిస్థితి నెలకొన్న సమయంలో రాజకీయ లబ్ధి కోసం వైకాపా నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఎమ్మెల్యే గొండు శంకర్ విమర్శించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అతిసార వ్యాధి ప్రబలడానికి గల కారణాలు అధ్యయనం చేస్తూనే ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుందన్నారు. పరిస్థితిని చక్కదిద్దడానికి మూడు రోజులుగా అధికారులు రేయింబవళ్లు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పాల్సిన సమయంలో వైకాపాకు చెందిన ముగ్గురు మాజీ మంత్రులు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. నగరంలో రోడ్లు, కాలువల అధ్వాన స్థితికి కారణమై, ఏళ్ల తరబడి ఎన్నికలు జరగనీయకుండా అడ్డుకుంటున్న వారే ఇప్పుడు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దఎత్తున పనులు చేపట్టామని గుర్తు చేశారు. విమర్శలు చేయడం మానుకుని ప్రజలకు అండగా నిలవాలని చెప్పారు. సమావేశంలో తెదేపా నాయకులు పీఎంజేబాబు, పాండ్రంకి శంకర్, కొర్ను నాగార్జునప్రతాప్, మాదారపు వెంకటేశ్, భాజపా, జనసేన నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొండు శంకర్, చిత్రంలో కూటమి నాయకులు

EENADU e Classifieds

JOBS

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డ్సు కావలెను. (Ex.సర్వీసు మెన్‌కు ప్రాధాన్యత) అర్హత 10th పాస్/ఫెయిల్. సంప్ర|| JMR రెస్టారెంట్, 7రోడ్ల జం|| దగ్గర, శ్రీకాకుళం. ✆ 9885462966.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఏయూ బృందం పరిశీలన

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: కోటబొమ్మాళి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి నిర్వహించనున్న డిగ్రీ తరగతులకు అవసరమైన సౌకర్యాలపై ఆంధ్రా యూనివర్సిటీ తనిఖీ బృందం సమగ్ర పరిశీలన చేపట్టింది. తరగతులు నిర్వహించేందుకు గదులు, మరుగుదొడ్లు, తాగునీరు, గ్రంథాలయం, ప్రయోగశాలలు తదితర వసతులపై దృష్టిసారించింది. కన్వీనర్ కె.సూర్యచంద్రరావు (ప్రిన్సిపల్, మహిళా డిగ్రీకళాశాల) సభ్యుల బృందం ఈ మేరకు ఉన్నతాధికారులకు నివేదించనుంది. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ (టెక్కలి డిగ్రీ కళాశాల) టి.గోవిందమ్మ, జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ తంగుడు సంతోషి ఉన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

చిన్నారి కాదు.. చిచ్చర పిడుగు

యోగాలో రాణిస్తున్న నడగాం బాలుడు

న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

పిట్ట కొంచె కూత ఘనం అన్న నానుడిని అక్షరాల నిజం చేస్తున్నాడు ఆరో తరగతి చదువుతున్న పదేళ్ల బాలుడు బొత్స మనోహర్‌నాథ్. నరసన్నపేట మండలంలోని మారుమూల నడగాం గ్రామానికి చెందిన ఈ చిచ్చర పిడుగు యోగా సాధకుడైన తండ్రి కేదార్‌నాథ్ శిక్షణలో కఠోర సాధన చేస్తూ మొక్కవోని దీక్షతో రాటుదేలుతున్నాడు. తనదైన నైపుణ్యంతో రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణిస్తూ పతకాల పంట పండిస్తున్నాడు.

బొత్స మనోహర్‌నాథ్

సాధించిన విజయాలు

✻ భీమిలిలో 2021లో నిర్వహించిన 49వ రాష్ట్రస్థాయి పోటీల్లో మొదటి స్థానం. ✻ విశాఖపట్నం సీతమ్మధారలో 2023లో నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో అయిదో స్థానం. ✻ కర్నూలులో 2023లో నిర్వహించిన 48వ యోగాసన పోటీల్లో అయిదో స్థానం. ✻ విశాఖపట్నంలో 2023లో ఏయూ ఆధ్వర్యంలో నిర్వహించిన నార్త్ కోస్టల్ యోగా పోటీల్లో ప్రథమ స్థానం. ✻ 2023లో విశాఖలో నిర్వహించిన యోగా గురు జయంతి పోటీల్లో ప్రథమ స్థానం. ✻ విశాఖపట్నం సీతమ్మధారలో 2024లో నిర్వహించిన యోగా పోటీల్లో ప్రథమ స్థానం. ✻ గతేడాది హిమాచల్‌ప్రదేశ్‌లో నిర్వహించిన జాతీయ యోగా పోటీల్లో మొదటి పది మందిలో చోటు దక్కించుకున్నాడు. ✻ విశాఖపట్నంలో 2022- 23లో జరిగిన శాప్ లీగ్ పోటీల్లో జిల్లా స్థాయిలో మొదటి స్థానం. ✻ వచ్చే డిసెంబర్‌లో ఝార్ఖండ్‌లోని రాంచీ, బాపట్లలో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నాడు.

అధికారులకు పట్టదు.. అన్నదాతలకు తప్పదు

ఇచ్ఛాపురం మండలం ముచ్చింద్ర, బెనుగానిపేట, కేదారిపురం గ్రామాల పరిధి పంట పొలాలకు సాగునీరందించే పంట కాలువలో పూడిక పేరుకుపోయింది. దీంతో పాటు పనికిరాని మొక్కలు పెరిగిపోయి సాగునీరు ముందుకు కదలడం లేదు. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానిక రైతులు వాపోయారు. వేరే దారి లేక కాలువను బాగుచేసుకున్నట్లు చెప్పారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

అతిసార బాధితులకు ఉచిత వైద్యం

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలో అతిసార వ్యాధితో బాధపడుతున్న వారికి డా.ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచిత వైద్యం అందజేయనున్నట్లు జిల్లా కో ఆర్డినేటర్ డా.అవని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ అనుమతి ఉన్న పట్టణంలోని అన్ని ఆసుపత్రుల్లో పూర్తిస్థాయి చికిత్స అందిస్తామని చెప్పారు. ఎవరికైనా వ్యాధి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా సమీపంలోని నెట్‌వర్క్ ఆసుపత్రికి వెళ్లాలని కోరారు. సహాయం కోసం 92810 68255/56/57, 92810 68139 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

(c) eenadu

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

తెరపై ఈనాడు

పలాసలో.. ఎస్వీ మ్యాక్స్: మన శంకర వరప్రసాద్‌గారు హరిశంకర్: హే బల్‌వంత్, భాస్కరరామ: ఎర్రచీర **ఇచ్ఛాపురంలో..** మణికంఠ ఎల్ మ్యాక్స్: హే బల్‌వంత్, పూర్ణ: మన శంకర వరప్రసాద్‌గారు **సోంపేటలో..** ఎస్ఎస్‌మ్యాక్స్: మన శంకర వరప్రసాద్‌గారు, శివ: హే బల్‌వంత్
– న్యూస్‌టుడే, పలాస, ఇచ్ఛాపురం, సోంపేట

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 8008574279 9063144707

సమస్య: పురుషోత్తపురం కొత్త కాలనీలో రహదారుల నిర్మాణం జరగక ఇబ్బంది పడుతున్నాం. **- పి.వాసు, ఇచ్ఛాపురం**

సమాధానం: నిధులు రాగానే పనులు చేపడతాం. **- ఎన్.రమేష్, పుర కమిషనర్, ఇచ్ఛాపురం** – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

? పూండి-ఎంఎస్‌పేట రోడ్డు నుంచి కంబాలరాయుడుపేట మధ్య ప్రధాన రహదారి మలుపుల్లో హెచ్చరిక బోర్డులు, వేగనిరోధకాలు ఏర్పాటు చేసి పొదలు తొలగించాలి.
- ఆర్.ఢిల్లేశ్వరరావు, నారాయణరావుపేట

★ పొదలు తొలగించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం.
- జగదీష్, జేఈ, ఆర్‌అండ్‌బీ శాఖ, పలాస
– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

రారండోయ్ జాతర చూద్దాం..

ఎల్లమ్మ, ఎర్నెమ్మ, పోతురాజు విగ్రహాలు

పలాస, న్యూస్‌టుడే: పలాస పట్టణంలో కాపువీధిలో జామి ఎల్లమ్మజాతర గురువారం నిర్వహించనున్నారు. బుధవారం ఉదయం, సాయంత్రం కొల్లకోట కుటుంబీకులు పూజలు చేసిన తర్వాత రాత్రి 11 గంటల సమయంలో సింధూర పంట పండించి, ఎల్లమ్మ, ఎర్నెమ్మ, పోతురాజు విగ్రహాలను మేళతాళాలతో ఊరేగించారు. గురువారం తెల్లవారుజామున ఆలయానికి చేరుకుని పూజలు చేసి జామి జాతర ప్రారంభిస్తారు.

సోంపేట, న్యూస్‌టుడే: సోంపేట ఎల్లమ్మ జాతరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి వీలుగా క్యూలైన్ల ఏర్పాట్లలో భాగంగా బారికేడ్లు పెట్టారు. సోంపేట ఎస్సై మోహిని పరిస్థితిని పరిశీలించి ఆలయ కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. ఈ నెల 21 నుంచి చల్లదనం, సామూహిక కుంకుమ పూజలు, సంగీత విభావరి, ఇతర ప్రత్యేక పూజలతో ఎల్లమ్మ ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, గురువారం జాతర జరగనుండగా.. శనివారం అన్నసమారాధన చేపడుతున్నామని కమిటీ అధ్యక్షుడు గోవింద్ పేర్కొన్నారు.

సోంపేటలో అమ్మవారు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురంలో జామి ఎల్లమాంబ (ఎల్లమ్మతల్లి) ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బోనెల వంశీయులు అమ్మవారిని వారం కిందటే తీసుకొచ్చి తిరువీధిని నిర్వహించారు. తొలిపూజల్లో ఆ వంశీయులు పాల్గొనే కార్యక్రమం గురువారం వేకువజామున జరుగుతుంది. ఆపై వివిధ ప్రాంతాల భక్తులు మొక్కులు చెల్లిస్తారు. వస్త్రంలో బియ్యం, దక్షిణ వేసి, మూటగా కట్టి మందిరంపైకి విసరడం ఇక్కడ ఆచారం. ఈ యాత్రలో లభించే నల్లకుండలు ప్రత్యేకం. గత మూడేళ్లుగా అమ్మవారి నూతన ఆలయంలోనే ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

ఇచ్ఛాపురం: పుట్టరూపంలో కొలువైన ఎల్లమాంబ

ఎల్లమ్మగుడివీధి రోడ్డు మూసివేత

ఇచ్ఛాపురం: ఎల్లమాంబ ఉత్సవ నేపథ్యంలో పట్టణం నుంచి ఎల్లమ్మగుడిరోడ్డు మీదుగా బెల్లుపడ, జాతీయ రహదారికి వెళ్లే మార్గాన్ని సుమారు 5 గంటలు మూసివేస్తున్నట్లు సీఐ ఎం.చిన్నంనాయుడు తెలిపారు. బాహుదానది వంతెన కూలిపోయిన తరవాత నుంచి బస్సులు, ఇతర పెద్ద వాహనాలన్నీ ఈ మార్గంలోనే జాతీయరహదారికి చేరుకుంటున్నాయి. జాతరలో భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని పోలీసులు జాతీయరహదారి - బెల్లుపడ కూడలి వద్ద వాహనాలను మళ్లించనున్నారు. మధ్యాహ్నం 2 నుంచి పట్టణానికి చేరుకోవాలన్నా, తిరిగి వెళ్లాలన్నా సుమండి రోడ్డు, ఏఎస్‌పేట మీదుగా రావాల్సి ఉంటుందని సీఐ వివరించారు. ఉత్సవాలకు వచ్చే వాహనాలకు రాజావారి మైదానంలో పార్కింగ్ ఏర్పాటు చేశామని, గుడిరోడ్డు, బెల్లుపడలో రోడ్డుపై వాహనాలు నిలిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఇటుక బట్టీ.. నిబంధనలు పక్కన పెట్టి..!

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం, కాశీబుగ్గ

ఇటుక బట్టీల నిర్వాహకులు నిబంధనలకు పొగ పెడుతున్నారు. జనావాసాల సమీపంలో, ప్రధాన రహదారుల పక్కన బట్టీలు నెలకొల్పి ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు. మట్టి తవ్వాలన్నా.. వీటిని నిర్వహించాలన్నా పలు శాఖల అనుమతులు కావాలి. అవేవీ లేకుండా పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల పరిధిలో పెద్ద ఎత్తున బట్టీలు నిర్వహిస్తున్నారు.

పలాస జాతీయ రహదారి వద్ద ఇటుక బట్టీల నుంచి వెలువడుతున్న పొగ

రహదారుల చెంతనే..

బట్టీలు రహదారి పక్కనే ఏర్పాటు చేయడంతో ప్రజలు వాయు కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇటుకలు కాల్చే సమయంలో వెలువడే పొగ, కాల్చిన తర్వాత రేగుతున్న బూడిదతో రోగాల బారిన పడుతున్నామని వాపోతున్నారు. కళ్లల్లో దూళి పడటంతో నరకం అనుభవిస్తున్నామని, ప్రమాదాలకు గురవుతున్నామని వాహనదారులు ఆవేదన చెందుతున్నారు. బట్టీల ఏర్పాటుకు కనీసం ఐదు ఎకరాల స్థలం ఉండాలి. ఈ పరిస్థితి ఎక్కడా లేదు.

అనుమతి తప్పనిసరి

వ్యవసాయ భూములను వ్యవసాయేతర పనులకు ఉపయోగించాలంటే రెవెన్యూ అధికారులకు రుసుం చెల్లించాలి. అనంతరం గ్రామ పంచాయతీ, కాలుష్య నియంత్రణ మండలి అనుమతి పొందాలి. ఆ తర్వాతే ఇటుక బట్టీ ఏర్పాటు చేసుకోవాలి. ఇందులో ఏ ఒక్క నిబంధన పాటిస్తున్న దాఖలాలు లేవు.

మార్గదర్శకాలు ఇవీ..

★ బట్టీల నిర్వహణపై కేంద్ర పర్యావరణ శాఖ కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. జనావాసాలు, పండ్ల తోటలకు 800 మీటర్ల దూరంలో ఉండాలి. రెండు బట్టీల మధ్య కిలోమీటరు దూరం ఉండాలి.

★ ఒకే చోట ఏర్పాటు చేస్తే క్లస్టర్లుగా మారి ఆ ప్రాంతంలో వాయు కాలుష్యం పెరిగే ప్రమాదముందన్న కారణంతో ఈ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని పేర్కొంది.

ఎక్కడెక్కడంటే..

✤ బెండిగేటు నుంచి నారాయణపురం మధ్య 3 కిలోమీటర్ల పరిధిలో 10కి పైగా బట్టీలున్నాయి. చాలా వరకు అనధికారికంగా ఏర్పాటు చేసినవే. ✤ పలాస జాతీయ రహదారి నుంచి హరిపురం మధ్య రోడ్డు చెంతనే బట్టీలు అధికంగా ఉండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

చర్యలు తీసుకుంటాం..

బెండిగేటు-పూండి మధ్య అనధికారిక బట్టీలపై దృష్టిసారిస్తాం. నేను వచ్చాక ఏ ఒక్క బట్టీకి అనుమతులు మంజూరు చేయలేదు. కాలుష్యం సృష్టించే బట్టీల నిర్వాహకులపై చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తాం.
– సీతారామయ్య, తహసీల్దార్, వజ్రపుకొత్తూరు

రోడ్డు మెరుగుపర్చారు

స్పందనకు వందనం

ఎట్టకేలకు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల వద్ద రహదారి మెరుగుపరిచారు. ప్రధాన రోడ్డు నుంచి రాజుగారిపేటకు వెళ్లే మార్గం ధ్వంసమవ్వడంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. సమస్యను ప్రస్తావిస్తూ 'ఆదమరిస్తే ప్రమాదమే' 'ప్రమాదాలు జరిగితే తప్ప పట్టించుకోరా' శీర్షికలతో 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనాలకు పంచాయతీ ఈవో ఎం.శాంతికుమారి స్పందించారు. పాడైన రహదారి పరిధిలో కొత్తది నిర్మించారు. – న్యూస్‌టుడే, సోంపేట

కాలువ నిండింది. మురుగు రోడ్డెక్కింది

పలాస పట్టణంలో ముత్యాలమ్మ కోనేరు, నెహ్రూపార్కు, పట్టిబీధిలో కాలువలో మురుగునీరు ముందుకు కదలలేక రోడ్డుపైకి చేరుతోంది. కాలువల్లో వ్యర్థాలు పడేస్తుండటంతో మురుగు తిష్ఠ వేసి పైకి పొంగుతోంది. దీంతో దుర్వాసన వెదజల్లుతోందని, దోమల బెడద అధికంగా ఉంటోందని స్థానికులు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిబ్బందిని పంపించి పారిశుద్ధ్య పనులు చేయిస్తామని ఆ విభాగ ఇన్‌ఛార్జి వెంకటేశ్ తెలిపారు. – న్యూస్‌టుడే, పలాస

ఇలాగైతే రాకపోకలెలా..!

పూండి రైల్వే అండర్ పాసేజ్ రోడ్డు పలు చోట్ల పాడైంది. రహదారికి అడ్డంగా వేసిన పెద్ద పెద్ద ఇనుప చువ్వలు బయటకు వచ్చి ప్రమాదకరంగా మారాయి. ఇక్కడ పలుమార్లు ప్రయాణికులు, వాహనదారులు ప్రమాదాల బారిన పడ్డారు. మరోవైపు అండర్ పాసేజ్ రోడ్డుపై పైన షెడ్లు ఏర్పాటు చేయాల్సి ఉన్నా నేటికీ ఆ పనులు చేపట్టలేదు. దీనిపై స్టేషన్ మాస్టర్ కృష్ణారావును వివరణ కోరగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

జనరేటర్ నిరుపయోగం...

మకరాంపురం బీఎస్ఎన్ఎల్ టవర్‌కు విద్యుత్తు సరఫరా లేని సమయంలో ఉపయోగపడే జనరేటర్, బ్యాటరీ నిరుపయోగంగా మారాయి. దీంతో విద్యుత్తు సరఫరా నిలిచిపోయిన సమయంలో సిగ్నల్స్ పూర్తిగా అందకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం ఎస్డీఈ నేతాజీ వద్ద ప్రస్తావించగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

ప్రమాదం విస్తరిస్తుంటే కనరా..

ఇచ్ఛాపురం బస్టాండు కూడలిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద విద్యుత్తు తీగలకు సమీపంగా చెట్టుకొమ్మలు విస్తరించాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని స్థానికులు, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో రక్షణ తొడుగు తీగలు, ప్లాస్టిక్ గొట్టాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. పరిశీలించి, సమస్యను పరిష్కరిస్తామని విద్యుత్తు ఏఈ గోవిందరావు తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

పేరు మార్చడానికి ఇంకెన్నాళ్లో..!

వైకాపా హయాంలో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలను కూటమి ప్రభుత్వం రైతు సేవా కేంద్రాలుగా మార్చి రెండేళ్లవుతుంది. కేదారిపురంలో మాత్రం అది అమలులోకి రానట్లు ఉంది. ఇప్పటికీ గత ప్రభుత్వ చిత్రాలు, పేరుతోనే సేవలు కొనసాగుతున్నాయి. ఈ విషయమై మండల వ్యవసాయాధికారి అజయ్‌కుమార్‌ను వివరణ కోరగా త్వరలోనే పేరు మార్పు చేస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

వైభవంగా డోలోత్సవాలు

బెజ్జిపుట్టుగలో చక్రధర పెరుమాళ్ స్వామి డోలోత్సవం వైభవంగా జరుగుతుంది. బుధవారం భక్తులు స్వామికి సుప్రభాత సేవ, పూజలు చేశారు. అనంతరం బార్ల లోకనాథం కుటుంబ సభ్యుల సౌజన్యంతో గరుడ వాహన సేవ నిర్వహించారు. గ్రామస్థులు చక్రధర స్వామిని గరుడవాహనంలో ఊరేగించారు. ఆలయ ధర్మకర్త కృష్ణారావు, పి.రాంబాబు, జగన్నాథం, ప్రవీణ్, భాస్కరరావు, రామ్మూర్తి, రామ్ కుమార్, రాఘవరావు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

చిన్నశ్రీరాంపురంలో నూకాలమ్మ ఆలయ పదో వార్షికోత్సవాన్ని బుధవారం గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు కుంకుమ పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయం అభివృద్ధికి తోడ్పాటు అందించిన విగ్రహ, భూ దాతలను సత్కరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

సౌర పలకలు ఏర్పాటు చేసుకోండి

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన ద్వారా ప్రతి ఒక్కరూ ఇంటిపై సౌర పలకలు ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్తు శాఖ అధికారులు కోరారు. దానివల్ల ఇంటికి అవసరమైన విద్యుత్తును వినియోగించుకోవడంతోపాటు మిగిలిన దాన్ని విక్రయించుకుని ఆదాయం పెంచుకోవచ్చన్నారు. పలాస మండల పరిషత్తు కార్యాలయంలో విద్యుత్తు అధికారులు, సిబ్బంది, సోలార్ వెండర్లు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా విద్యుత్తు అధికారులు మాట్లాడుతూ పలకలు ఏర్పాటుకు ప్రభుత్వం రాయితీ ఇస్తుందని, బ్యాంకులు తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ కృష్ణమూర్తి, ఈఈ యజ్ఞేశ్వరరావు, డీఈఈ శ్రీకృష్ణమూర్తి, ఏఈఈలు వివేకానంద, నాగభూషణం, వెంకటరమణ పాల్గొన్నారు. సమావేశ మందిరంలో ఓ ప్రైవేటు సంస్థ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ఉండటంపై కొంతమంది వెండర్లు అభ్యంతరం తెలిపారు. వెంటనే అధికారులు దాన్ని తొలగించారు.

సమావేశానికి హాజరైన సోలార్ వెండర్లు, విద్యుత్తు సిబ్బంది

నేడు సోంపేటలో.. సోంపేట, న్యూస్‌టుడే: సోంపేట ఎంపీడీవో కార్యాలయం వద్ద గురువారం పీఎం సూర్యఘర్ పథకంపై అవగాహన సదస్సు, స్మార్ట్‌మీటర్లపై సదస్సు నిర్వహిస్తున్నామని ట్రాన్స్‌కో ఈఈ యజ్ఞేశ్వరరావు తెలిపారు. ఉదయం 10 గంటలకు విద్యుత్తుశాఖ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో ట్రాన్స్‌కో అధికారులు, సోలార్ వెండర్స్, బ్యాంకు అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు. వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అజ్ఞానాన్ని తొలగించేది అక్షరమే

అజ్ఞానాన్ని తొలగించేది అక్షరమేనని, నిరంతరం సాధన చేస్తే ఉన్నత స్థాయి చేరుకోగలరని ప్రధానోపాధ్యాయుడు ఉమా మహాపాత్ర అన్నారు. జలంత్రకోట జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి బ్రహ్మానందం, సంజయ్ పండా, పాఠశాల ఛైర్మన్, వైస్ ఛైర్మన్ గౌరీ, సంతోష్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. – న్యూస్‌టుడే, కంచిలి

భవిష్యత్తుకు బాటలు వేయాలి

విద్యార్థులంతా తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చిన్నబడాం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్.ఉషారాణి అన్నారు. బుధవారం పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు నృత్యాలతో అలరించారు. తప్పెటగుళ్ల ప్రదర్శన ఆకట్టుకుంది. ఉపాధ్యాయులు జి.జగదీశ్వరరావు, బి.షణ్ముఖరావు, మన్మథరావు, గోవిందరాజులు, నగేష్, నిర్మల, జయలక్ష్మి పాల్గొన్నారు.
– న్యూస్‌టుడే, పలాస

'ప్రగతి పథంలో పలాస రైలునిలయం'

పలాస, న్యూస్‌టుడే: పలాస రైలునిలయం ప్రగతి పథంలో దూసుకుపోతోందని తెదేపా రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎల్.కామేశ్వరరావు అన్నారు. పలాస రైలు నిలయం వద్ద బుధవారం ఆయన మాట్లాడారు. రైలు నిలయంలో ఏం అభివృద్ధి చేశారని, రామ్మోహన్‌నాయుడు స్టీల్ బెంచీలు వేశారంటూ నాడు మాజీ మంత్రి అప్పలరాజు ఎద్దేవా చేశారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక రైలు నిలయాన్ని అమృత్‌భారత్ కింద అభివృద్ధి చేసి, కాశీబుగ్గలో పైవంతెన నిర్మాణంతోపాటు తాళభద్ర వద్ద కొత్తగా వంతెన నిర్మాణానికి భూ పరీక్షలు నిర్వహించేలా ఎమ్మెల్యే గౌతు శిరీష, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కృషి చేశారన్నారు. వైకాపా నేతలు అభివృద్ధికి సూచనలు, సలహాలు ఇస్తే హుందాతనంగా ఉంటుందని, తప్పుడు విమర్శలు చేసి అబాసుపాలు కావద్దని హితవు పలికారు. పలాస ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు డి.నర్సింహులు పాల్గొన్నారు.

పంచాయతీ అధికారులకు శిక్షణ.. పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: ఇంటి పన్నులు, వ్యాపారాలకు సంబంధించిన లైసెన్సు ఫీజులు సకాలంలో వసూలు చేసి, దాన్ని స్వర్ణ గ్రామ పంచాయతీకి ఎలా అనుసంధానించాలనే అంశంపై పలాస మండల పరిషత్తు కార్యాలయంలో పంచాయతీ అభివృద్ధి అధికారులు, డిజిటల్ సహాయకులకు బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ ఆనందరావు, మాస్టర్ ట్రైనర్ జీవన్ పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీల వితరణ.. వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: డోకులపాడు ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన కామరాజు, వెంకటేష్, తిరుపతి వారి తల్లిదండ్రులు కాస లక్ష్మమ్మ, పాపయ్య జ్ఞాపకార్థంగా కుర్చీలు వితరణ చేశారు. వీటిని బుధవారం ప్రధానోపాధ్యాయురాలు కళావతికి అందజేశారు. పీఎంసీ ఛైర్మన్ ఎం.నారాయణస్వామి, పి.బాలు, శ్రీను పాల్గొన్నారు.

అరకొర పనులు.. తాగునీటికి అవస్థలు

– న్యూస్‌టుడే, సోంపేట, కవిటి గ్రామీణం, ఇచ్ఛాపురం గ్రామీణం

జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా ఆరేళ్ల కిందట ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని తీరప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పైపులైన్లు పలు చోట్ల నాశనమయ్యే పరిస్థితి నెలకొంది. పనులు పూర్తి చేయకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇచ్ఛాపురం, కవిటి, సోంపేట మండలాల్లో చాలా గ్రామాల్లో ఇంకా పనులు చేపట్టలేదు. దీంతో స్థానికులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు.

తీర ప్రాంతాల్లో పైపులైన్లు అస్తవ్యస్తం

❖ సోంపేట మండలం ఉప్పలాం పంచాయతీ ఉప్పలాం, డొంకలూరు, ఎకువూరు, నడుమూరు, బట్టిగళ్లూరు గ్రామాల్లో 2021లో ఇంటింటి కుళాయిల ఏర్పాటుకు పైపులైన్ ఏర్పాటు చేశారు. ఒక్కో గ్రామంలో ఒక్కోలా సగటున 50 శాతం వరకు పైపులైన్ పనులు పూర్తి చేసి అసంపూర్తిగా వదిలేశారు.

❖ డొంకలూరు, ఉప్పలాం, ఎకువూరు గ్రామాల్లో 75 శాతం మేర పనులు పూర్తి కావడంతో కొన్నిచోట్ల ట్యాప్‌లు అమర్చారు. మిగిలిన పనులు అలానే వదిలేయడంతో పైపులైన్ అస్తవ్యస్తంగా తయారైంది. ఆయా గ్రామాల్లో పక్కా కాలువలు లేకపోవడం, వీధులు ఇరుకుగా ఉండటంతో అధిక శాతం పైపులు మురుగు కాలువల్లోనే ఏర్పాటు చేశారు. వాటిలో మురుగు నీరు చేరినప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదు.

❖ కవిటి మండలంలో పెద్ద కర్రివానిపాలెం, చిన్న కర్రివానిపాలెంలో పైపులైన్లు వేసి వదిలేశారు.. పుక్కలపాలెం, కొత్తపాలెం, ఇద్దివానిపాలెం ఒంటూరు గ్రామాల్లో ఇంకా ప్రారంభించలేదు. ఇచ్ఛాపురం మండలం డొంకూరు తీర ప్రాంత ప్రజలకు దశాబ్దాలు కావస్తున్నా నీటి కష్టాలు తీరడం లేదు. ఇక్కడ కొన్ని వీధుల్లో పైపులైన్లు వేసి మరికొన్ని చోట్ల వేయకుండా వదిలేశారు.

❖ తీరప్రాంతాల్లో బోర్లు, ఇతర నీటివనరుల్లో ఉప్పునీరు వస్తుండటం, ఉద్దానం మంచినీరు అప్పుడప్పుడు మాత్రమే సరఫరా అవుతుండటంతో ఎక్కువ మంది ప్రజలు తీరంలో తవ్విన చెలమల (నీటి గుంతలు) నుంచి సేకరించిన నీటినే వినియోగిస్తున్నారు.

బట్టిగళ్లూరులోని మురుగు కాలువలో ఏర్పాటు చేసిన పైపులు

❖ చెలమల్లో ఎక్కువగా సిలికా ఉందని గతంలో జరిగిన అధ్యయనాల ద్వారా స్పష్టం కావడంతో కిడ్నీ వ్యాధులు విస్తరించకుండా 2016లో ఎన్టీఆర్ సుజలధార ట్యాంకు ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వం వీటి నిర్వహణను పట్టించుకోకపోవడంతో కొన్ని ట్యాంకులు మూతపడ్డాయి. దీంతో తీరప్రాంత ప్రజలు శుద్ధజలానికి అవస్థలు పడుతున్నారు.

❖ ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎన్టీఆర్ సుజలధార మరమ్మతులు చేపట్టి తాగునీటి సరఫరా జరిగేటట్లు చర్యలు తీసుకోవడంతోపాటు ఇంటింటి కుళాయిల పనులు పూర్తిచేసి ఇబ్బందులు పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రతిపాదనలు తయారు చేశామని, అనుమతులు రాగానే పనులు పూర్తి చేసి తీర ప్రాంతాలకు తాగునీరు అందించేందుకు కృషి చేస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వంశీ తెలిపారు.

మాటిచ్చారు.. నిలబెట్టుకుంటున్నారు..

వధువుకు నగదు అందజేస్తున్న కౌన్సిలర్ దిలీప్

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఎన్నికల ప్రచారంలో తాను ఇచ్చిన హామీని తెదేపా కౌన్సిలర్ కాళ్ల దిలీప్‌యాదవ్ నెరవేరుస్తున్నారు. కౌన్సిలర్‌గా గెలిచిన తరవాత వార్డులోని పేద కుటుంబాల్లో జరిగే కుమార్తెల వివాహానికి ఆర్థిక చేయూతనందిస్తానని మాటిచ్చారు. ఇప్పటికే పలువురు వధువులకు పెళ్లి కానుకలు అందించిన ఈయన, తాజాగా మరో నూతన వధువుకు రూ.15 వేలు ఆర్థిక చేయూతనందించారు. వార్డులోని ఓ అర్చకుడి కుమార్తెకు వివాహం జరుగుతుండటంతో వారింటికి వెళ్లి నగదు అందించి, వధువును ఆశీర్వదించారు. నాయకులు అర్జునుడు, కృష్ణ, శరత్‌చంద్ర పండా పాల్గొన్నారు.

రోడ్డు అభివృద్ధిపై హర్షం

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: పూండిగల్లి రోడ్డు నుంచి నగరంపల్లి మీదుగా పెద్దబాడం వరకు సుమారు రూ.80 లక్షల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టారు. వీటితోపాటు బెర్ములు త్వరతగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. వైకాపా ప్రభుత్వంలో దీన్ని కనీసం పట్టించుకోవడంతో అధ్వానంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కృషితో రోడ్డు అభివృద్ధికి నోచుకోవడంతో పరిసర గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బెర్ముల పనులు చేపడుతున్న కార్మికులు

విద్యార్థికి చేయూత

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: బూర్జపాడు గ్రామానికి చెందిన 9వ తరగతి విద్యార్థి బుంగ యోగేశ్వరరావుకు రెండు కిడ్నీలు పాడై పలాస ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న 2018 తెలుగు సేవా సదన్ రూ.4 వేలు, డొంకూరు పాఠశాల సిబ్బంది రూ.5,100 ప్రధానోపాధ్యాయురాలు జి.హేమకుమారి ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు.

పారిశుద్ధ్య పనులు

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఈదుపురంలో సర్పంచి నర్తు ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. జడ్పీ నిధులు రూ.4 లక్షలతో రోడ్లకు ఇరువైపులా ఉన్న వ్యర్థాలతోపాటు ముళ్ల పొదలను పొక్లెయిన్ సాయంతో తొలగించారు. అనంతరం కాలువల్లో పూడికతీత చేపట్టారు. వైస్ ఎంపీటీసీ సభ్యుడు వివేకానంద రెడ్డి, హంగారి బెహరా పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: బొరివంక ఉపకేంద్రం పరిధిలో నిర్వహణ పనుల నిమిత్తం గురువారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని పలాస విద్యుత్తు శాఖ ఈఈ యజ్ఞేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు బొరివంక, బెజ్జిపుట్టుగ, దూగానపుట్టుగ, లోళ్లపుట్టుగ, తుంగానపుట్టుగ, బట్టివానిపాలెం, ఇద్దివానిపాలెం, కర్రివానిపాలెం గ్రామాలకు అంతరాయం కలగనుందని, గృహ, వ్యవసాయ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఒంటూరు తీరంలో సాగరమాల

కవిటి గ్రామీణం: ఒంటూరు సాగర తీరంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సౌజన్యంతో సాగరమాల పథకంలో భాగంగా సోలార్ దీపాలు ఏర్పాటు చేశారు. మత్స్యకారులు రాత్రి పూట వేటకు వెళ్లే సమయంలో, తిరిగి వచ్చేటప్పుడు చీకట్లో ఇబ్బందులు పడుతుండటంతో ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు వీటిని ఏర్పాటు చేశారు.

ఉల్లాసంగా క్రికెట్ పోటీలు.. కవిటి, న్యూస్‌టుడే: పాత కొజ్జిరియాలో యువత ఆధ్వర్యంలో ఎల్‌వీఎస్ మెమోరియల్ మెగా క్రికెట్ పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. బుధవారం కొజ్జిరియా బి, గుడ్డిపద్ర బి జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో గుడ్డిపద్ర బి విజయం సాధించింది. యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

జామి ఎల్లమ్మతల్లి జాతర మహోత్సవ శుభాకాంక్షలు
పలాసలో గల జామి ఎల్లమ్మతల్లి జాతర మహోత్సవానికి విచ్చేయుచున్న భక్తులకు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ప్రజలకు స్వాగత శుభాకాంక్షలు.
శ్రీ కృష్ణ సాహితి హైస్కూల్ (శ్రీసాయి శిరీష హైస్కూల్)
LKG To 10th(EM/TM)
గ్రీన్ క్యాంపస్, నర్సిపురం, చిన్నబాడాం, పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ సెల్: 9490282836
కవిటి రేణుకేశ్వరరావు - శ్రీమతి కె. భారతి
రిటైర్డ్ ప్రిన్సిపాల్ సెల్: 9652666266, 7337548536 - డైరెక్టర్ శ్రీ కృష్ణ సాహితి హైస్కూల్

జామి ఎల్లమ్మతల్లి జాతర మహోత్సవ శుభాకాంక్షలు
పలాసలో వేంచేసియున్న ఎల్లమ్మతల్లి జాతర మహోత్సవానికి విచ్చేయుచున్న భక్తులు అందరికీ స్వాగత శుభాకాంక్షలు.
చారు కంటి ఆసుపత్రి
రాజ్‌కుమార్ హాస్పిటల్ ఎదురుగా, సూర్యతేజ డిగ్రీ కాలేజ్ రోడ్, గాంధీనగర్ కాశీబుగ్గ సెల్: 80196 44266
Timings : 8 AM to 9 PM
నరాలు తనిఖీ: షుగరు కల వారికి ప్రత్యేక కంటి పరీక్షలు (DM Retinopathy); వయసు సంబంధిత రెటీనా వ్యాధి పరీక్ష (ARMD); బి.పి.CKD కల వారికి రెటీనా పరీక్ష (HTN Retinopathy)
కంటివైద్య సదుపాయాలు: సంపూర్ణ కంటి పరీక్షలు (అన్ని వయసుల వారికి); పిల్లలకు ప్రత్యేక కంటి పరీక్షలు (Ref Error Correction); పొడిబారిన కళ్లు చికిత్స (Dry Eye)
సర్జరీలు: కాటరాక్ట్ (శుక్లాలు ఆపరేషన్ కుట్లు లేకుండా చేయబడును); నీటికాసుల (గ్లకోమా) వ్యాధి నిర్ధారణ మరియు చికిత్స; కార్నియా (నల్లగుడ్డు) వ్యాధుల చికిత్స; కంటి మీద పొరలు (టెరీజియమ్); టోసిస్ (రెప్పపాటు) సర్జరీ; కంటి గాయాలకు చికిత్స
Dr. B.N.S Rekha
M.B.B.S., M.S. (Ophthalmology) SICS And Phaco Surgeon MEDICAL RETINA, (AIIMS NEW DELHI)

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

విలువైన స్థలం.. నిరుపయోగం

కొత్తూరు మండలం బత్తిలి రహదారిలో రూ.కోట్లు విలువైన ఆర్అండ్‌బీ బంగ్లా నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరింది. పట్టించుకునే వారు లేక అక్కడే స్థానికులు వ్యర్థాలు పడేస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. ఈ స్థలాన్ని కోర్టు నిర్మాణానికి కేటాయించినా ఎలాంటి పనులు జరగలేదని చెబుతున్నారు. సమస్యపై ఆర్అండ్‌బీ డీఈఈ సాగర్ వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

అకాల వర్షంతో ఇక్కట్లు

జలుమూరు: తలతరియ వద్ద అపరాల పంటలపై పరదాలు కప్పిన రైతులు

జలుమూరు, నరసన్నపేట, సారవకోట, న్యూస్‌టుడే: నరసన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా బుధవారం సాయంత్రం ఈదురుగాలులతో వర్షం పడటంతో వ్యవసాయ రంగంపై ప్రభావం చూపింది. వరి, వేరుశనగ తదితర పంటలకు ఈ వర్షం అనుకూలతనివ్వగా, ఇప్పటికే కోత దశకు వచ్చి నూర్పిడి చేస్తున్న పెసర, మినప తదితర పంటలు తడిసిముద్దయ్యాయి. కల్లాల్లో ఉంచిన వాటిపై పరదాలు కప్పేందుకు అన్నదాతలు పరుగులు పెట్టారు. గత వారం రోజులుగా ఎండ తీవ్రత పెరిగి ఒక్కసారిగా వాన కురవడంతో వాతావరణం మారింది.

సాగునీటి వనరులను అభివృద్ధి చేయాలి

ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

పాతపట్నం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో సాగునీటి వనరులను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కోరారు. బుధవారం శాసనసభలో సాగునీటి సమస్యలపై ఆయన మాట్లాడారు. వ్యవసాయాధారిత నియోజకవర్గంలో వంశధార, మహేంద్రతనయ నదులపై అవసరమైన చోట్ల కొత్తగా ఎత్తిపోతల పథకాలను నిర్మించాలని పేర్కొన్నారు. మరమ్మతులకు గురైన వాటిని బాగు చేసి, వినియోగంలోకి తీసుకురావాలన్నారు. సాగునీరందక రైతులు వలస బాట పడుతున్నారని వివరించారు.

‘చీపుర్లపాడు వద్ద రూ.90 లక్షలతో మార్కెట్’

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై చీపుర్లపాడు వద్ద అన్ని సౌకర్యాలతో కూడిన కూరగాయల మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.90 లక్షలు మంజూరు చేసినట్లు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు నిమ్మాడ కార్యాలయం నుంచి బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. కోటబొమ్మాళి మార్కెట్‌యార్డు ఆధునికీకరణకు రూ.2.30 కోట్లు మంజూరైనట్లు వివరించారు.

మరమ్మతులు చేశారు..

స్పందనకు వందనం

మెళియాపుట్టి- టెక్కలి రోడ్డులోని జలకలింగపురం వద్ద కల్వర్టు కూలడంతో ‘కర్రే సూచిక.. రాళ్లే రక్షణ’ శీర్షికతో ఈ నెల 24న ‘ఈనాడు’లో వచ్చిన వార్తకు ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి చర్యలు తీసుకున్నారు. – న్యూస్‌టుడే, మెళియాపుట్టి

రక్షణ కరవు..

కోటబొమ్మాళి- తాటిపర్తి మార్గంలో కమలనాథపురం ముందు గరీబులగెడ్డపై వంతెన రక్షణగోడలు కూలిపోయాయి. ఒడిశా, సారవకోట, పాతపట్నం మండలాల ప్రజలు ఈ మార్గంలోనే ఎక్కువగా రాకపోకలు చేస్తుంటారు. ఎలాంటి ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. దీనిపై ఎంపీడీవో కుప్పిలి ఫణీంద్రకుమార్ వద్ద ప్రస్తావించగా చర్యలు తీసుకుంటామన్నారు. –న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

తాగాల్సింది నీరా.. మురుగా?

– న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం, టెక్కలి పట్టణం

అస్తవ్యస్త పనులతో కాలువల్లో పైపులైన్లు

గ్రామీణులకు తప్పని అవస్థలు

ప్రజలకు రక్షిత తాగునీరందించాలన్న ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.కోట్లు వెచ్చించి ప్రారంభించిన జల్‌జీవన్‌మిషన్ పథకం పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. టెక్కలి, నరసన్నపేట నియోజకవర్గాల్లోని పంచాయతీల్లో మురుగు కాలువల్లో పైపులైన్లు దర్శనమిస్తున్నాయి. కొన్నిచోట్ల లీకులు ఏర్పడి తాగునీరు కలుషితమై ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. ప్రస్తుతం శ్రీకాకుళం నగరం వంటి ప్రాంతాల్లో డయేరియా కేసులు పెరగడంతో ఇక్కడి సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

★ నరసన్నపేట మండలానికి సంబంధించి తెలగవలస తదితర గ్రామాల్లో మురుగు కాలువల్లోనే రక్షిత నీటి పైపులు ఏర్పాటు చేయడంతో కొన్నిసార్లు తాగునీరు కలుషితమై దుర్వాసనతో పాటు రంగు మారుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. జలుమూరు మండలంలో యలమంచిలి, లచ్చన్నపేట, అంధవరం తదితర గ్రామాల్లో గతంలో తాగునీటి పైపులు మురుగు కాలువల్లో ఏర్పాటు చేయడంతో ఇదే పరిస్థితి నెలకొంది.

టెక్కలి రామదాసుపేట కాలనీ మురుగు కాలువలో తాగునీటి పైపులు

టెక్కలి	నియోజకవర్గం	నరసన్నపేట
2,75,715	జనాభా (సుమారు)	2,77,868
15,164	నీటి అవసరం (కిలో లీటర్లు)	15,283
160	నిధులు(రూ.కోట్లు)	145.48
788	మంజూరైన పనులు	567
161	పూర్తయినవి	190

★ టెక్కలి నియోజకవర్గంలోని పెద్ద పట్టణమైన టెక్కలిలో అంబేడ్కర్ నగర్, రామదాసుపేట వీధుల్లో మురుగు కాలువల్లో తాగునీటి పైపులు ఉండటంతో సుమారు రెండు వందల కుటుంబాలకు అవస్థలు తప్పడం లేదు. గత కొన్ని రోజులుగా ఎర్రన్నాయుడు సమగ్ర రక్షిత నీటి పథకం వేసవి స్టోరేజీ ట్యాంకు ద్వారా పట్టణంలో పలు ప్రాంతాలకు రంగు మారిన తాగునీరు సరఫరా జరుగుతోందని స్థానికులు వాపోతున్నారు. ఈ పథకం ద్వారా టెక్కలి పట్టణంతో పాటు మరో 25 గ్రామాలకు ఇదే నీరు సరఫరా కావడంతో సుమారు 40 వేలమంది ఇక్కట్లు పడుతున్నారు.

సురక్షిత తాగునీరందిస్తాం..

జల్‌జీవన్‌మిషన్ పనుల్లో భాగంగా రక్షిత నీటి పైపుల ద్వారా కలుషిత నీరు సరఫరా కాకుండా చర్యలు చేపడుతున్నాం. నియోజకవర్గాల పరిధి గ్రామాల్లో అధునాతన పద్ధతుల్లో పనులు చేపట్టి సురక్షితమైన తాగునీరందించేందుకు అన్ని ఏర్పాటు చేస్తున్నాం. సంబంధిత సచివాలయ సిబ్బందిని ఇప్పటికే ఆదేశించి సర్వే నిర్వహించి గుర్తించిన చోట కొత్తగా పైపులు ఏర్పాటు చేస్తున్నాం.

– జల్లు సుదర్శనరావు, రామకృష్ణ, డీఈఈలు, నరసన్నపేట, టెక్కలి

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజాసమస్యనైనా పరిష్కరించే క్రమంలో ‘ఈనాడు’ మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు.వాటిని బాధ్యులదృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: టెక్కలి వంశధార అతిథి గృహం పరిసరాల్లో పందులను పెంచుతూ వాటి మాంసాన్ని అక్కడే విక్రయిస్తున్నారు. వీటి వ్యర్థాలతో తీవ్ర దుర్వాసన వస్తోంది. - జలేశ్వరరావు, టెక్కలి ●: పందుల పెంపకందారులను ఇప్పటికే పిలిచి హెచ్చరించాం. స్థానికులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతాం. - ఎ.వెంకట శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి, టెక్కలి

?: టెక్కలి అలెగ్జాండర్ వీధిలో కుళాయి పాయింట్ వద్ద మురుగునీరు నిలిచి అవస్థలు పడుతున్నాం. - సరస్వతి, టెక్కలి

●: వీధి లోతట్టు కావడంతో తరచూ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సిబ్బందిని పంపించి తాత్కాలిక పనులు చేయిస్తాం. అక్కడ సీసీ రహదారిని నిర్మిస్తే తప్ప సమస్యకు శాశ్వత పరిష్కారం లభించదు.

- ఎ.వెంకట శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి, టెక్కలి –న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

కుళాయిలా.. దిష్టిబొమ్మలా..?

కొత్తూరు మండలం వసప పంచాయతీ కేంద్రంలో వీధి కుళాయిల నుంచి తాగునీరు రాక 15 రోజులుగా ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు వాపోతున్నారు. వేసవి రానున్న నేపథ్యంలో పథకం నుంచి మంచి నీరు సరఫరా చేసి ఇబ్బందులు తీర్చాలని వారు కోరుతున్నారు. ఈ విషయమై గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈ సాగర్ వద్ద ప్రస్తావించగా పరిశీలించి, సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

చెత్తతో చిక్కులు

టెక్కలి పట్టణం శంభాన వీధిలో రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న మార్గంలో పరిస్థితి ఇది. ఇక్కడ కాలువ కొన్నేళ్లుగా శుభ్రం చేయకపోవడంతో చెత్త పేరుకుపోయి దుర్వాసన, దోమల బెడద ఎక్కువైంది. అధికారులు పారిశుద్ధ్య పనులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ సమస్యపై పంచాయతీ కార్యదర్శి వెంకట శ్రీనివాసరావును వివరణ కోరగా తక్షణమే సిబ్బందిని పంపించి, చెత్త తొలగిస్తామన్నారు. – న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

నమ్మండి.. ఇదే కాలనీనే..

ఎల్ఎన్‌పేట మండలం తురకపేట గ్రామంలో జగనన్న కాలనీలో ఇంతవరకు రోడ్లు, కాలువలు నిర్మాణం చేపట్టలేదు. దీంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో పరిస్థితి దారుణంగా ఉంటోందని వాపోతున్నారు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఎంపీడీవో పైడి శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా అధికారులను పంపించి, చర్యలు తీసుకుంటామని తెలిపారు. –న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

ఆదమరిస్తే ప్రమాదమే..

సారవకోట మండలం పద్మాపురం గ్రామ సమీపంలోని అడవిచెరువు వద్దపై ఉన్న గొయ్యి ఆందోళన కలిగిస్తోంది. మదుముల్లో రాయి జారి కృంగడంతో దిగువకు నీరు పారలేదు. దీంతో మూడేళ్ల కిందట రైతులు ఇక్కడ రంధ్రం చేసి, అడ్డు తొలగించి నీటిని దిగువకు విడిచిపెట్టారు. తిరిగి దానిపై కప్పు ఏర్పాటు చేయకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై నీటిపారుదల శాఖ ఏఈ లోకేశ్ వద్ద ప్రస్తావించగా సమస్యను పరిష్కరిస్తామన్నారు. –న్యూస్‌టుడే, సారవకోట

గండి పడింది..గోడు వినండి

హిరమండలం పరిధి అంబావల్లి పంచాయతీ రెల్లివలస గ్రామం సమీపంలో చీకటిగెడ్డ గట్టు గతేడాది ఖరీఫ్‌లో వర్షాలకు గండి పడింది. ఆ తర్వాత దానిని పూడ్చకపోవడంతో తంపర భూముల్లో వరి, ఇతర పంటలు ముంపునకు గురయ్యాయి. దీంతో రైతులు నష్టపోయారు. ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించాలని కర్షకులు కోరుతున్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే ఎం.గోవిందరావును వివరణ కోరగా పరిష్కరిస్తామని తెలిపారు. –న్యూస్‌టుడే, హిరమండలం

ప్రజలకు సురక్షిత నీరందించండి

నీటినమూనా పరీక్షను పరిశీలిస్తున్న డీపీవో భారతీసౌజన్య

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే : ప్రజలకు సురక్షిత తాగునీటిని పంపిణీ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి భారతీసౌజన్య సూచించారు. టెక్కలిలోని పలు ఓవర్‌హెడ్ ట్యాంకులతోపాటు ఎర్రన్నాయుడు రక్షిత నీటిపథకాన్ని బుధవారం ఆమె పరిశీలించారు. నీటి నమూనాలకు దగ్గరుండి పరీక్షలు నిర్వహించి పరిస్థితి తెలుసుకున్నారు. డీఎల్‌పీవో ఐవీ రమణ, పంచాయతీ కార్యదర్శి వెంకటశ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో మెరుగైన ఆదాయం

రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

పాతపట్నం, మెళియాపుట్టి, న్యూస్‌టుడే: ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు మెరుగైన ఆదాయం వస్తుందని ఉద్యాన శాఖ అధికారి మంగమ్మ అన్నారు. బుధవారం పాతపట్నం, మెళియాపుట్టి, హిరమండలం, సారవకోట, కొత్తూరు, జలుమూరు మండలాలకు చెందిన పలువురు రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై క్షేత్ర పర్యటన జరిగింది. మన్యం జిల్లాలోని వీరఘట్టం మండలం కంబర, రేగిడిఆమదాలవలస మండలం చిన్నమంగళాపురం గ్రామాల్లో వేసిన ఆయిల్‌పామ్ తోటలను రైతులు సందర్శించారు. శ్రీనివాస ఆయిల్‌పామ్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మేనేజర్ వీరబాబు, ఉద్యాన అధికారులు షర్మిల, శరత్‌కుమార్‌రెడ్డి, దివాకర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అంబేడ్కర్ గురుకులంలో సీట్ల భర్తీకి 1, 8వ తేదీల్లో ప్రవేశ పరీక్షలు

నందిగాం, న్యూస్‌టుడే: స్థానిక అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలలో వివిధ తరగతుల్లో ఖాళీలో భర్తీకి ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ మంజుల ఓ ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి సంబంధించి మార్చి 1న, 6, 7, 8, 9, 10 తరగతుల్లో ఖాళీల భర్తీకి 8న ప్రవేశ పరీక్షలు ఉంటాయని ఆమె పేర్కొన్నారు.

హిరమండలంలో ‘సన్ ఆఫ్’ చిత్ర బృందం సందడి

ఈ నెల 27న విడుదల కానున్న ‘సన్ ఆఫ్’ చలనచిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలని నిర్మాత, కథానాయకుడు సాయి సింహాద్రి కోరారు. బుధవారం కథానాయక మీరా రాజ్‌తో కలిసి హిరమండలంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సినిమాను హిరమండలం, గొట్టాబ్యారేజీ, సీతంపేట, పర్లాఖెముండి తదితర ప్రాంతాల్లో చిత్రీకరించినట్లు ఆయన పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, హిరమండలం

రైల్వే ఇంజినీర్ల పర్యటన

ఎత్తురాళ్లపాడు(కోటబొమ్మాళి),న్యూస్‌టుడే: తిలారు-గవరంపేట సమీపంలో రైల్వే ఓవర్ వంతెన సాధ్యాసాధ్యాలను ఇంజినీరింగ్ అధికారులు బుధవారం పరిశీలించారు. ఇటీవల మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ ఇటీవల కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, అచ్చెన్నాయుడులకు విన్నవించారు. ఈ నేపథ్యంలో ఆయా రైల్వే లైన్ల వద్ద వంతెన టెక్కలి ఆర్డీవో ఎం.కృష్ణమూర్తితో పర్యటించారు.

నాటుసారాను నియంత్రించండి

పాతపట్నం, న్యూస్‌టుడే: నాటుసారా నియంత్రణకు సిబ్బంది నిత్యం కృషి చేయాలని జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ డి.శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం పాతపట్నం ఎక్సైజ్ స్టేషన్‌ను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. నాటుసారా తయారీలో బీ కేటగిరి గ్రామాలైన బొన్ని, కోణంగి, పూతికగూడ, చాపరాయిగూడల్లో సరకు తయారీ, అమ్మకాలు మళ్లీ మొదలుకాకుండా చూడాలన్నారు. అంతకుముందు పాతపట్నంలో మద్యం దుకాణాన్ని పరిశీలించారు. అనంతరం మెళియాపుట్టి మండలం వసుంధర చెక్‌పోస్టును తనిఖీ చేశారు.

నేటి నుంచి జామి యాత్ర

కొత్తూరు, న్యూస్‌టుడే: నివగాం గ్రామంలో కొలువుదీరిన సిర్లిపోతన్న, ఎల్లమాంబ జామి యాత్ర మహోత్సవాలు గురువారం నుంచి ఐదు రోజులు పాటు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ వేడుకలకు జిల్లా నుంచే కాకుండా ఒడిశా రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారని పేర్కొన్నారు.

వైభవంగా సిర్లిపోతన్న జాతర

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: ఎల్ఎన్‌పేట మండలం మిరియాప్పల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం సిర్లిపోతన్న జాతర ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గ్రామంలోని ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ జాతరలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

ఆదాయం పెంచేలా కృషి చేయండి

కొత్తూరు, పోలాకి, న్యూస్‌టుడే: పంచాయతీల ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేయాలని ఎంపీడీవో బీవీఆర్ ప్రసాదరావు, రిసోర్స్‌పర్సన్ సుదర్శనరావు అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో పంచాయతీల ఆదాయంపై పెంపుపై ప్రత్యేక శిక్షణ బుధవారం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ సహాయకులు పాల్గొన్నారు. ● పంచాయతీరాజ్‌శాఖ ఆదేశాల మేరకు పంచాయతీలను స్వర్ణ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని డిప్యూటీ ఎంపీడీవో బి.పద్మావతి సూచించారు. బుధవారం పోలాకి మండల పరిషత్తు సమావేశ మందిరంలో కార్యదర్శులు, డిజిటల్ సహాయకులకు ఇచ్చిన ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.

కలప అక్రమ రవాణాకు అడ్డేదీ?

న్యూస్‌టుడే, కొత్తూరు

పాతపట్నం నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి ఇతర జిల్లాలకు కలప అక్రమంగా తరలిపోతుంది. రాత్రిపూట ఏజెన్సీ, ఒడిశాలోని వివిధ ప్రాంతాల నుంచి ట్రాక్టర్లు, వ్యాన్ల ద్వారా విలువైన కలపను యథేచ్ఛగా దళారులు దోచుకుపోయి సొమ్ము చేసుకుంటున్నారు. పర్యవేక్షించాల్సిన అటవీ అధికారులు మిన్నకుండటంతో సంపద కనుమరుగవుతోందని పలువురు విమర్శిస్తున్నారు.

ఏజెన్సీ నుంచి దుంగలు తరలిపోతున్నా పట్టని అధికారులు

కొత్తూరు నుంచి హిరమండలం వైపు తరలిస్తున్న కలప

● ఒడిశా సరిహద్దులోని మెళియాపుట్టి మండలం కొసమాల, మెళియాపుట్టి, జాడుపల్లి, పట్టుపురం, గొప్పిలి, కరజాడ, భరణికోట, కేరాసింగి, దీనబంధుపురం, వెంకటాపురం తదితర గ్రామాల నుంచి విలువైన టేకు, మద్ది, గుగ్గిలం, మామిడి తదితర చెట్లను నరికేస్తున్నారు. రాత్రిపూట కలపను ఒకచోటకు చేర్చి వాహనాల్లో ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు.

● పాతపట్నం మండలంలోని సవరసిద్ధమనుగు, షరాళి, బడ్డుమర్రి, తిడ్డిమి, తెంబూరు తదితర ప్రాంతాల నుంచి కలపను పాతపట్నంలోని షామిల్లులకు తరలిస్తున్నారు. అక్కడ తమకు అనుకూలంగా దుంగలను మార్చుకుని, రవాణా చేసి అధిక ఆదాయం పొందుతున్నారు.

● కొత్తూరు మండలంలోకి మన్యం జిల్లాలోని సీతంపేట ఏజెన్సీ నుంచి విలువైన టేకు, మద్ది కలప దుంగలను వదలడం లేదు. చిన్నబగ్గ, పులిపుట్టి మార్గాల నుంచే కాకుండా ఒడిశాలోని మాతల వంతెన గుండా రవాణా చేసి ఆమదాలవలస మీదుగా శ్రీకాకుళం పట్టణానికి చేరవేస్తున్నారు.

● హిరమండలం పరిధిలోని రుగడ, కొమనాపల్లి, ఎగువరుగడ గ్రామాల్లోని కొండల ప్రాంతాల్లో విలువైన టేకు కలప ఇటీవల మాయమవుతోంది. చెట్లను అక్రమంగా నరికేసి మర్రిగూడ, కొండూరు కొంతల ప్రాంతం నుంచి రాత్రిపూట వాహనాల్లో హిరమండలానికి తరలిస్తున్నారు. ఇక్కడి షామిల్లుల్లో కోత చేసి, ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.

● ఎల్ఎన్‌పేట మండలంలోని కడగండి ప్రాంతం నుంచి విలువైన టేకు, గుగ్గిలం, మద్ది వంటి రకాలను ఆమదాలవలస, హిరమండలం షామిల్లులకు ట్రాక్టర్లు, వ్యాన్ల ద్వారా రవాణా చేస్తున్నారు. దీనికి ముందుగానే గ్రామస్థాయి ఉద్యోగులను ప్రసన్నం చేసుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

నిఘా పెంచుతాం.. అక్రమంగా కలపను రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. రాత్రిపూట నిఘా పెంచుతాం. గ్రామస్థాయిలో పనిచేస్తున్న అటవీ సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నాం. ఇందుకు ప్రజలు సహకరించాలి.

– పెద్దిన యశశ్వీ, అటవీ సెక్షన్ అధికారి, పాతపట్నం

హిందీ ప్రతిభా పరీక్షలో సత్తా

నరసన్నపేట: నరసన్నపేట మండలం సత్యవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన హిందీ ప్రతిభా పరీక్షలో 14 మంది విద్యార్థులు సత్తాచాటినట్లు ప్రధానోపాధ్యాయిని వకుళా రత్నమాల తెలిపారు. ఈ మేరకు వారిని అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

జలుమూరు: జలుమూరు మండలం పాగోడు ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి విద్యార్థి కె.జీవన్‌కుమార్ జిల్లా స్థాయిలో ఈ నెల 24న జరిగిన జూనియర్ సైక్లింగ్ పోటీలో సత్తాచాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం ఎం.అప్పన్న తెలిపారు. ఈ మేరకు పాఠశాల ఆవరణలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యార్థిని అభినందించారు. సర్పంచి డి.మన్మథరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: మండలంలో చిన్నకొల్లివలస పునరావాస కాలనీలో కోదండ రామస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. మూడు రోజులపాటు వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

వివాదాస్పద స్థలంపై విచారణ

టెక్కలి పట్టణం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం సమీపంలోని వివాదాస్పద స్థలాన్ని రెవెన్యూ అధికారులు బుధవారం పరిశీలించారు. సమీపంలో నివాసం ఉంటున్న ఓ వ్యక్తి ఆ స్థలం ఆక్రమించుకుని పొజిషన్ ధ్రువపత్రం పొందినట్లు ఆరోపిస్తూ ఇటీవల అధికారులకు ఫిర్యాదు అందింది. దీనిపై ఇరువర్గాలు తమ వద్ద ఉన్న ధ్రువపత్రాలతో హాజరుకావాలని ఆర్ఐ రమేష్ సూచించారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: మెళియాపుట్టి మండలంలో రైతులు పడుతున్న సాగునీటి కష్టాలపై అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు స్థానిక తెదేపా నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెదేపా మండల ఉపాధ్యక్షుడు రవ్వల గణపతిరావు, నాయకులు పాల్గొని మాట్లాడారు.

విద్యాసామగ్రి పంపిణీ

టెక్కలి పట్టణం: పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులకు అభయం యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో విద్యాసామగ్రి కిట్లను బుధవారం పంపిణీ చేశారు. మండలంలోని సీతాపురం, పోలవరం, లింగాలవలస, రావివలస జడ్పీ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు వీటిని అందజేసినట్లు సంఘ అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు తెలిపారు. సంఘ ప్రతినిధులు సింహాచలం, వీరభద్రాచారి, వెంకటరావు పాల్గొన్నారు.



పంచాయతీ అభివృద్ధి అధికారుల కార్యవర్గ ఎన్నిక

ఎన్నికైన సభ్యులు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: పంచాయతీ అభివృద్ధి అధికారుల కార్యవర్గాన్ని టెక్కలిలో బుధవారం ఎన్నుకున్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు పేరాడ సోమేశ్వరరావు అధ్యక్షతన మండలస్థాయి కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా నిర్వహించారు. గౌరవాధ్యక్షుడిగా సాహుకారి చంద్రశేఖర్, అధ్యక్షుడిగా దాసరి ధర్మారావు, ఉపాధ్యక్షుడిగా మజ్జి సింహాచలం, ప్రధాన కార్యదర్శిగా కుప్పిలి చైతన్యకుమార్‌తో పాటు కె.ఫణిపవన్, పోలాకి కారునాయుడు, శ్రీనురాందాస్, సునీతలకు కార్యవర్గంలో వివిధ బాధ్యతలు అప్పగించారు. ● పంచాయతీ కార్యదర్శులపై పనిభారం, ఒత్తిడి తగ్గించాలని పంచాయతీ అభివృద్ధి అధికారుల సంఘం కోరింది. ఎంపీడీవో కార్యాలయంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో ఉమాసుందరికి వినతిపత్రాన్ని అందజేసింది.

బీమా పరిహారం అందజేత



బాధితుడికి చెక్కు అందజేస్తున్న స్టేట్‌బ్యాంకు చీఫ్ మేనేజర్ ధర్మేంద్రసమల్

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన స్టేట్ బ్యాంకు ఖాతాదారుడి పాలసీ బీమా పరిహారం రూ.20 లక్షలను బుధవారం నామినీకి చీఫ్‌మేనేజర్ ధర్మేంద్రసమల్ అందజేశారు. గతేడాది జూన్ 25న తర్లిపేటకు చెందిన బుడత రత్నాలు భర్త లోకనాథంతో కలిసి ట్రాలీపై కాయగూరలు విక్రయించేందుకు వెళ్తుండగా చీపుర్లపాడు వద్ద లారీ ఢీకొని ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. స్టేట్‌బ్యాంకులో ఆమె సాధారణ పాలసీ (ఏడాదికి రూ.వెయ్యి) కడుతూ భర్తను నామినీగా చేయడంతో ప్రమాద బీమా మంజూరైంది. బీడీఎం సింహాద్రి అరవింద్, తర్లిపేట సర్పంచి వాడరేవు శ్రీనివాసరావు, బ్యాంకు సిబ్బంది తదితరులు ఉన్నారు.

సాగర ఘోషను విజయవంతం చేద్దాం

నరసన్నపేట, కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: సీపీఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వచ్చేనెల 1న నిర్వహించనున్న సాగర ఘోష నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం నరసన్నపేట, కోటబొమ్మాళి మండలాల్లో ఎంపీడీవో కార్యాలయాల వద్ద సాగరఘోష గోడప్రతులను ఆవిష్కరించారు.

నరసన్నపేట: గోడప్రతులను ఆవిష్కరిస్తున్న సీపీఎస్ఈఏ ప్రతినిధులు

ఆకట్టుకున్న సైన్స్ ఎక్స్‌పో

అంతర్జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా భాగంగా నరసన్నపేట శ్రీజ్ఞానజ్యోతి ఆదర్శ పాఠశాలలో బుధవారం నిర్వహించిన సైన్స్ ఎక్స్‌పో ఆకట్టుకుంది. 1వ నుంచి 5వ తరగతి విద్యార్థులు పాల్గొని వివిధ ప్రాజెక్టులను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య ప్రతినిధులు రామారావు, భాస్కరరావు, సత్యనారాయణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, నరసన్నపేట

(c) eenadu

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

గట్టెక్కిన చెత్త సంపద

కొత్తకోటలోని పెద్ద చెరువుగట్టు దిగువ భాగంలో చెత్త సంపద కేంద్రాన్ని నిర్మించారు. అది వినియోగంలో లేక పోవడంతో గ్రామంలో సేకరించిన చెత్తను తీసుకొచ్చి చెరువు గట్టుపై వేస్తున్నారు. అధికారులు స్పందించి కేంద్రంలో చెత్తను నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. చర్యలు తీసుకుంటామని ఈవో పీఆర్డీ రామారావు అన్నారు. – న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

తెరపై ఈనాడు

• సరస్వతి: పంకీ • ఎస్‌వీసీ (రామలక్ష్మణ): మన శంకరవరప్రసాద్ గారు • సన్‌మ్యాక్స్: హే బల్‌వంత్ • మారుతీ: బూకి • కిన్నెర: విత్ లవ్ • కీర్తన: ఆల్ఫా • కీర్తిక: నవాబ్ కేఫ్ • సూర్య : కపుల్ ఫ్రెండ్లీ – న్యూస్‌టుడే, పాతబస్టాండ్

కూరగాయల ధరలు

శ్రీకాకుళం రైతుబజారులో కూరగాయల నిన్నటి ధరలు (కిలో.రూపాయల్లో): • టమాటాలు 10 • వంకాయలు 30 • బెండ 40 • పచ్చిమిర్చి 60 • కాకర 40 • బీర 44 • కాలీఫ్లవర్ 15/20 • క్యాబేజీ బుట్ట 20 • క్యారెట్ 34 • దొండ 28 • బంగాళదుంపలు 16 • ఉల్లిపాయలు 20/24 • గోరుచిక్కుడు 36 • ఆనప 16 • అరటికాయ(జత) 16 • గోల్కొండ చిక్కుడు 24 • అల్లం 80 • వెల్లుల్లి 130 • బీట్రూట్ 26 • క్యాప్సికమ్ 70 • కీరదోస 46 • పప్పుదోస 26 • బరానీ కాయలు 40 • ముల్లంగి 20 – న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

అణు విద్యుత్తు కేంద్ర నిర్వాసితులకు కాలనీ నిర్మించండి

రణస్థలం, న్యూస్‌టుడే: రణస్థలం మండలంలోని కొవ్వాడ అణు విద్యుత్తు కేంద్ర నిర్వాసితులకు ఆర్‌ఆర్‌కాలనీ నిర్మించాలని ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. శాసనసభలో బుధవారం నియోజకవర్గంలోని మత్స్యకారుల సమస్యలపై ప్రసంగించారు. జల్‌జీవన్‌మిషన్‌లో రహదారులు, ఇళ్ల మంజూరు తదితర పనులన్నీ నిలిచిపోయాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలో రసాయనిక పరిశ్రమలు వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెడుతున్నాయని, దీంతో తీరంలో చేపలు లభించడం లేదని అన్నారు. ఫలితంగా ఉపాధి దొరక్క ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారన్నారు. యువతకు స్థానికంగా ఉన్న పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.



శాసనసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో తాగునీరు పంపిణీ

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరం పరిధిలోని అతిసార ప్రభావిత ప్రాంతాల్లో రెడ్‌క్రాస్ యంత్రాంగం సహాయక చర్యలు చేపట్టింది. మొండేటి, గుడి, దమ్మల వీధులు, మంగువారితోట, ద్వారకానగర్ ప్రాంతాల్లో బుధవారం అతిసార వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ తాగునీరు సరఫరా చేసింది. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ఛైర్మన్ పి.జగన్మోహనరావు, కె.సత్యనారాయణ, జి.రమణ, బి.సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రభావిత ప్రాంతాల్లో తాగునీరు సరఫరా చేస్తున్న రెడ్‌క్రాస్ బృందాలు

విద్యార్థుల అభ్యున్నతికి 'స్కౌట్స్ అండ్ గైడ్స్'

• జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అమలుకు చర్యలు

న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మస్థైర్యం నింపడంతో పాటు సమాజంపై బాధ్యతగా వ్యవహరించడం అనేది విద్యార్థి దశ నుంచి అలవాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఏ విధంగా నడుచుకోవాలో అనే అంశాలు నేర్చుకునేందుకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉపయోగపడుతుంది. దీంతో శారీరక, మానసిక బలాలు పెంపొందిస్తుంది. ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ.. ఆధునిక కాలంలో అన్ని రంగాల్లో రాణించేలా సిద్ధం చేస్తోంది. పరిసరాలపై అవగాహన కల్పించడమే కాక అన్నిరకాల వాతావరణాల్లోనూ పని చేసేలా బాలబాలికలను తయారు చేస్తోంది. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నారు. • జిల్లా కేంద్రంలోని భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యాలయంలో ఐదు రోజుల పాటు శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే అంశాలతో పాటు ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న వారి జీవన స్థితిగతులు, ఆచార, వ్యవహారాలు తెలుసుకునేందుకు ప్రత్యేక శిక్షణ ఉంటుంది. క్షేత్ర స్థాయి పర్యటన ద్వారా వివిధ ప్రాంతాల భౌగోళిక, ఆర్థిక, సామాజిక స్థితిగతులు అధ్యయనం చేసేందుకు వీలవుతుంది. విద్యార్థుల మధ్య స్నేహ సంబంధాలు మెరుగయ్యేందుకు, వారి మధ్య సఖ్యత పెరిగేందుకు ఈ శిక్షణ దోహదపడుతుంది. జిల్లాలో ఇప్పటి వరకు వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 5,000 మంది విద్యార్థులు, 197 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చినట్లు స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి జి.రాజేంద్రప్రసాద్ అన్నారు.

శిక్షణ పొందుతున్న పిల్లలు

క్రమశిక్షణ అలవడింది.. ఇందులో చేరడంతో క్రమశిక్షణ అలవడింది. జిల్లా స్థాయిలో శిక్షణ పొందాను. పాఠశాలలో కూడా శిక్షణలు, వివిధ అంశాలపై తర్ఫీదులు ఇస్తున్నారు. దీంతో బాలికలకు ఎంతో ప్రయోజనం ఉంటుంది. – పి.పావని, 9వ తరగతి, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, సింగుపురం

సమాజంపై బాధ్యతతో... ఈ శిక్షణతో సామాజిక బాధ్యత అంటే అర్థం తెలిసింది. వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొని సేవలను కూడా అందిస్తున్నాం. ఇది ఎంతో తృప్తినిస్తోంది. – జి.సందీప్, 8వ తరగతి, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, సింగుపురం

ఆత్మస్థైర్యం పెరుగుతుంది.. స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరడంతో సమయపాలన అలవడుతుంది. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరగడంతో ధైర్యంగా ముందుకు సాగుతారు. – ఎ.రవిబాబు, జిల్లా విద్యాశాఖాధికారి

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

మీ ప్రాంతంలో ఏ ప్రజాసమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యులదృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

సమస్య: శ్రీకూర్మంలో బస్టాండు సమీపంలోని కాలనీలో కేటాయించిన రిజర్వు స్థలం ఆక్రమణకు గురవుతోంది. – స్థానికులు, సమాధానం: సిబ్బందిని పంపించి.. పరిశీలిస్తాం. – చక్రవర్తి, తహసీల్దారు, గార – న్యూస్‌టుడే, గార

? మున్సిపాలిటీ పరిధి వెంగళరావు కాలనీలో కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. దీంతో మురుగు కదలక ఇబ్బందులు పడుతున్నాం. – జ్యోతి, స్థానికురాలు ● రోజూ వ్యర్థాలు తొలగించే ఏర్పాట్లు చేస్తాం. – టి.రవి, మున్సిపల్ కమిషనర్, ఆమదాలవలస, ? కృష్ణాపురం మలుపు వద్ద రహదారిపై కొందరు తోపుడు బండ్లు పెట్టడంతో అవస్థలు పడుతున్నాం. – రామకృష్ణ, స్థానికుడు ● పరిశీలించి, సమస్య పరిష్కరిస్తాం. – బాలరాజు, ఎస్సై ఆమదాలవలస – న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

స్పందించి.. పరిష్కరించండి

గార మండలం శ్రీకూర్మంలో ఆలయ ప్రధాన మార్గం నుంచి తితిదే సత్రం వైపు వెళ్లే దారిలో వ్యర్థాలు, వృధా నీరు వదిలేయడంతో అవి రోడ్డుపైకి చేరుతున్నాయి. మురుగు సమస్య తలెత్తి రోగాలబారిన పడుతున్నామని, సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. అక్కడి వారిని హెచ్చరించామని, సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి కె.ఈశ్వరమ్మ అన్నారు. – న్యూస్‌టుడే, గార (శ్రీకూర్మం)

ఇక్కడో కాలువ ఉండాలే..!

ఆమదాలవలస ఉన్నత పాఠశాల సమీపంలోని నర్సింగరావు, కుప్పటవాళ్ల క్వార్టర్స్ ప్రాంతంలో ఉన్న కాలువ పూర్తిగా మూసుకుపోయింది. కొంతకాలంగా పూడిక తొలగించకపోవడంతో పనికిరాని మొక్కలు పెరిగి కాలువ కనిపించడం లేదని ఆ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిశీలించి వాటిని తొలగించే విధంగా చర్యలు చేపడతామని మున్సిపల్ కమిషనర్ టి.రవి తెలిపారు. – న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

ఎందుకీ.. కియోస్క్

జి.సిగడాం మండలం పెంట రైతు సేవా కేంద్రంలో కియోస్క్ మూలకు చేరింది. రైతులు వ్యవసాయ సమాచారం తెలుసుకునేందుకు ఏర్పాటు చేసిన ఈ యంత్రం ప్రస్తుతం అంతర్జాలం లేకపోవడంతో ఉపయోగపడటం లేదు. అధికారులు స్పందించి వినియోగంలోకి తేవాలని పలువురు కర్షకులు కోరుతున్నారు. ఈ విషయమై మండల వ్యవసాయాధికారి బాబ్జి వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, జి.సిగడాం

దారిలా.. వెళ్లేదెలా ?

సరుబుజ్జిలి మండలంలోని చిగురువలస వెళ్లే రహదారి రాళ్లుతేలి గుంతలతో అధ్వానంగా తయారైంది. దీంతో ఇబ్బందులు పడుతున్నామని రాకపోకలు చేసేవారు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి రహదారిని అభివృద్ధి చేయాలని కోరుతున్నారు. పంచాయతీరాజ్‌శాఖ ఏఈ కూర్మనాథరావు వద్ద ప్రస్తావించగా రహదారిని పరిశీలించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. – న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

పార్కింగ్‌కు తప్పని పాట్లు

శ్రీకాకుళం రోడ్డు రైల్వేస్టేషన్ ఆవరణలో పార్కింగ్ వద్ద పైకప్పు లేకపోవడంతో ద్విచక్ర వాహనాలు ఎండకు, వానకు బయటే ఉంటున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్కింగ్ రుసుం చెల్లిస్తున్నా నిర్వహణ అరకొరగా ఉండటం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. పరిశీలించి, సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తామని రైల్వేస్టేషన్ మేనేజర్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

అవీ.. ఇవీ.. అన్నీ

వ్యాను ఢీకొని ఇద్దరికి గాయాలు

లావేరు, న్యూస్‌టుడే: లావేరు మండలం తాళ్లవలస సమీపంలో జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అన్న కోటేశ్వరరావు, చెల్లి కృష్ణవేణి తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ద్విచక్రవాహనంపై శ్రీకాకుళం నుంచి సూరంపేట వస్తుండగా డివైడర్‌పై నుంచి ఓ వ్యాను దూసుకొచ్చి వీరిని ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వారిని 108 వాహనంలో శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజనాసుపత్రికి తరలించారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత తప్పనిసరి

రణస్థలం, న్యూస్‌టుడే : అగ్ని ప్రమాదాలు ఎక్కడ జరిగినా ఆందోళన చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రణస్థలం అగ్నిమాపక అధికారి డి.హేమసుందర్ పేర్కొన్నారు. బుధవారం కొండములగాం ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు వీటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీధర్, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: రిమ్స్ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న సత్యసాయి నిత్యాన్నదాన పథకానికి దాతలు రూ.20 వేలు విరాళం అందజేశారు. శ్రీకాకుళం నగరానికి చెందిన వైశ్యరాజు గోవిందరాజులు, శాంతాదేవి, పైడిశెట్టి సాయి, గీత దంపతులు పెళ్లి రోజు సందర్భంగా రూ.10 వేలు చొప్పున నగదు సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.లక్ష్మణరావుకు ఇచ్చారు. రిమ్స్ సత్యసాయి అన్నపూర్ణ పథకం అధ్యక్ష, కార్యదర్శులు గంగుల రమణబాబు, కిల్లాన ఫాల్గుణరావు పాల్గొన్నారు.

వీబీ జీరామ్‌జీ పథకంపై అవగాహన

లావేరు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకం పేరును వీబీ జీ రామ్ జీగా మార్చింది. పథకం విధివిధానాలపై గ్రామస్థాయిలో వేతనదారులకు అవగాహన కల్పించాలని ఏపీడీ లోకేశ్ అన్నారు. బుధవారం స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో క్షేత్ర, సాంకేతిక సహాయకులతో సమావేశం నిర్వహించారు. జేఈ లెనిన్‌బాబు, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు పట్టణంలో ఉచిత మెగా వైద్య శిబిరం గురువారం నిర్వహించనున్నారు. ఆడపిల్ల సేవా సొసైటీ ఆధ్వర్యంలో, రాగోలు జెమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. ఇందులో వివిధ వైద్య పరీక్షలు చేస్తామని నిర్వాహకురాలు లావణ్య తెలిపారు. ఎన్టీఆర్ వైద్యసేవ, ఆయుష్మాన్ భారత్ పథకాల కింద శస్త్రచికిత్సలు అందిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

28లోగా జీవన ప్రమాణ పత్రాలు సమర్పించాలి

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారులు ఈనెల 28 నాటికి జీవన ప్రమాణ పత్రాలు సమర్పించాలని ఉపఖజానాధికారి బాన్న కృష్ణారావు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వీటిని సమర్పించకపోతే పింఛను నిలుపుదల చేస్తామని తెలిపారు. ఇంకా అందించని వారు ఆన్‌లైన్ ద్వారా పంపాలని కోరారు.

న్యాయవాది మృతికి సంతాపం

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: మెట్టక్కివలసకు చెందిన సీనియర్ న్యాయవాది హనుమంతు ప్రసాద్ (70) గుండెపోటుతో మంగళవారం మృతి చెందారు. ఈయన 45 సంవత్సరాలు న్యాయవాదిగా విధులు నిర్వహించారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతిపై పలువురు న్యాయవాదులు సంతాపం తెలిపారు.

ఇంటింటికీ వెళ్లి.. బాధితులకు భరోసా కల్పిస్తూ..

అతిసార ప్రభావిత ప్రాంతంలో వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శంకర్

శ్రీకాకుళం నగరంలోని అతిసార ప్రభావిత ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు బుధవారం పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య సమస్యలు ఉన్నాయా లేదా అని తెలుసుకున్నారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఇతర అధికారులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే వైద్య సేవలు పొందాలని కోరారు. అందరూ కాచి వడపోసిన నీళ్లేతాగాలని సూచించారు. – న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న బాధితులు

ఘనంగా మెహర్‌బాబా జయంతి

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని కత్తెరవీధిలో మెహర్ బాబా జయంతి ఘనంగా నిర్వహించారు. చిత్రపటం వద్ద కొవ్వొత్తులు వెలిగించారు. కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన మెహర్ ప్రేమికుల సత్సంగంలో బరాటం లక్ష్మణరావు, ఆనంద్‌కుమార్ అతిథులుగా హాజరయ్యారు. సంకీర్తనలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

సత్సంగంలో పాల్గొన్న మెహర్ ప్రేమికులు

తరగతి ఏదైనా గురువు ఒక్కరే

• 20 పాఠశాలల్లో ఏకోపాధ్యాయులు

న్యూస్‌టుడే, శ్రీకాకుళం గ్రామీణం

శ్రీకాకుళం గ్రామీణ మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల పరిస్థితి ఆందోళనకరంగా మారుతోంది. మండలంలోని 20 కంటే ఎక్కువ పాఠశాలల్లో ఒక్కొక్కరే ఉపాధ్యాయులు విధులు నిర్వర్తించడం విస్మయం కలిగిస్తోంది. ఇదే సమయంలో సదరు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉండటం గమనార్హం. పీజీపేట పంచాయతీ ఖాజీపేట, పాత్రునివలస పంచాయతీ వానవానిపేటలో ఇద్దరే విద్యార్థులు ఉండగా, మరో మూడు గ్రామీణ మండల ప్రభుత్వ పాఠశాలల్లో ముగ్గురేసి ఉన్నారు. ఉపాధ్యాయుల కొరత కంటే విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడం ప్రధాన సమస్యగా మారుతోంది. విద్యార్థులు తగ్గిపోవడానికి పలు కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా గ్రామాల నుంచి పట్టణాలకి వలసలు, ప్రైవేటు పాఠశాలలపై ఆసక్తి, ఆంగ్ల మాధ్యమం వైపు మొగ్గు చూపడం వంటి అంశాలు ప్రధాన కారణాలుగా చూపుతున్నారు.

గొల్లపేటలో పాఠశాలలో బోధిస్తున్న డిప్యుటేషన్‌పై వచ్చిన ఉపాధ్యాయురాలు

బోధనతో పాటు ఇతర పనులు

ఒకే ఉపాధ్యాయుడు మొదటి నుంచి ఐదో తరగతి వరకు ఉన్న విద్యార్థులకు బోధించాల్సిన పరిస్థితి నెలకొంది. బోధనతోపాటు విద్యార్థుల హాజరు నమోదు, మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షణ, ఆన్‌లైన్ డేటా నమోదు, పరిపాలన పరమైన పనులు నిర్వర్తించాల్సి వస్తోంది. దీంతో విద్యా నాణ్యతపై ప్రభావం పడే అవకాశం ఉందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

విద్యార్థుల వివరాలు

పాఠశాల పేరు	విద్యార్థుల సంఖ్య
ఖాజీపేట	02
వానవానిపేట	02
పుక్కలవానిపేట	03
రాగోలు	03
ఎస్ఎస్ వలస	03
గొల్లపేట	03
కునుకుపేట	04
బట్టేరు	06
శాస్త్రులపేట	07
చాపురం	08
రోణంకి	08
లంకాం	08
సిద్దిపేట	09
చల్లవానిపేట	09
ఆర్‌పీహెచ్ కాలనీ	09
రామకృష్ణాపురం	09
బలివాడ	11
మామిడివలస	13
వెంకటాపురం	15
చిన్న గనగళ్లవానిపేట	20

చర్యలు తీసుకుంటాం.. తక్కువ నమోదు ఉన్న పాఠశాలలపై శాఖ స్థాయిలో సమీక్ష జరుగుతుంది. అవసరమైన చోట ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు చర్యలు చేపడతాం. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. – ఎస్.కృష్ణ, మండల విద్యాశాఖ అధికారి-2

అకాల వర్షంతో తీవ్ర నష్టం

పొందూరు, పొందూరు గ్రామీణం, బూర్జ, గోపీనగరం (ఆమదాలవలస గ్రామీణం), న్యూస్‌టుడే: పొందూరు మండలంలో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో మొక్కజొన్న నేలకొరిగి నష్టపోయినట్లు పలువురు రైతులు లబోదిబోమన్నారు. పంట చేతికందే సమయంలో వాన పడటంతో భారీ నష్టం వాటిల్లే ప్రమాదముందని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో మొక్కజొన్న సాగు సుమారు 5,400 ఎకరాల్లో వేశారు. దీంతో పాటు టమాటా పంట కూడా దెబ్బతింటుందని కర్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ● బూర్జ, ఆమదాలవలస మండలాల్లో బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు తీవ్రమైన ఎండ కాసింది. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణంలో మార్పుల కారణంగా మబ్బులు కమ్ముకుని ఉరుములు మెరుపులు, బలమైన ఈదురు గాలులతో వర్షం కురిసింది. దీంతో అపరాల పంటతోపాటు పువ్వు, పిందె దశల్లో ఉన్న మామిడి పంటకు తీవ్ర నష్టం తప్పదని ఉద్యాన రైతులు ఆందోళన చెందుతున్నారు. సరైన నివారణ చర్యలు తీసుకుంటే నష్టాన్ని తగ్గించుకోవచ్చని వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు సూచిస్తున్నారు. రైతు సేవా కేంద్రాల్లోని తమ సిబ్బందిని సంప్రదించాలని పేర్కొన్నారు.

ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని రెడ్డిక వీధిలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా బుధవారం విఘ్నేశ్వర పూజ, మండపారాధన నిర్వహించారు. ధర్మపురి గౌరీ శంకరశాస్త్రి, బంకుపల్లి నరసింహమూర్తి ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. గురువారం ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ, యంత్ర, కలశ స్థాపన, సర్వదర్శనాలు, అన్నదానం చేపడుతున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

ఆదాయ వనరుల పెంపుపై శిక్షణ

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే : స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ సహాయకులకు డిప్యూటీ ఎంపీడీవో సూర్యనారాయణ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీల ఆదాయ వనరుల పెంపుపై అవగాహన కల్పించారు. పన్నులు వసూలు విధానంపై మార్గదర్శకాలు ఇచ్చారు. ఆర్థిక లావాదేవీల్లో పారదర్శకత పాటించాలని సూచించారు.

అతిసార బాధితులకు ఉచితంగా వైద్యం

బలగ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: అతిసార బాధితులకు సింధూర ఆసుపత్రిలో ఉచితంగా వైద్య సేవలు అందజేయనున్నట్లు ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ పైడి సింధూర పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. బోడెమ్మకోవెల, కాకి, గుడి, దమ్మల వీధుల ప్రజలకు ఎవరికైనా వాంతులు, విరేచనాలు, నీరసంగా ఉన్నా, దాహం ఎక్కువగా ఉన్నట్లు అనిపించినా తక్షణమే ఆసుపత్రిని సంప్రదించవచ్చని స్పష్టం చేశారు. 24 గంటలు అందుబాటులో ఉంటామని చెప్పారు.

ఆసుపత్రిలో బాధితుడికి చికిత్స అందజేస్తున్న వైద్యురాలు

ఇదేనా 'చెత్త నిర్వహణ'

పొందూరు మండలం బానాం పంచాయతీ పరిధిలో గల బాపిరాజుపేటలో చెత్త సేకరణ అస్తవ్యస్తంగా సాగుతోంది. పర్యవేక్షణ లోపంతో నిర్వహణ పూర్తిస్థాయిలో అమలు కావడంలేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దుర్వాసనతో పాటు దోమల బెడద ఎక్కువైందని, గాలి వీచే సమయంలో ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు. ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

లావేరు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి జరుగుతోందని తెదేపా రాష్ట్ర మహిళా కార్యదర్శి ముప్పిడి సుజాత పేర్కొన్నారు. తాళ్లవలసలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను బుధవారం ఆమె ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత తాగునీరు, సంక్షేమ పథకాలు పక్కాగా అమలు చేస్తున్నారని తెలిపారు. మాజీ సర్పంచి ఎం.మురళీమోహన్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న తెదేపా రాష్ట్ర మహిళా కార్యదర్శి ముప్పిడి సుజాత, ఇతర నాయకులు

(c) eenadu

ఈనాడు తమిళనాడు
గురువారం ఫిబ్రవరి 26, 2026

అస్తమించిన అరుణ కిరణం



● సీపీఐ సీనియర్ నేత నల్లకన్ను కన్నుమూత

చెన్నై, న్యూస్‌టుడే: నిరాడంబరత, నిజాయతీ, నిస్వార్థం, నిగ్రహానికి నిలువెత్తు నిదర్శనమైన స్వాతంత్ర్య సమరయోధుడు, సీపీఐ సీనియర్ నేత ఆర్.నల్లకన్ను(101) ఇకలేరు. స్వాతంత్ర్య సంగ్రామం నుంచి స్వాతంత్ర్య భారతదేశంలో సమస్యలపై జీవితాంతం పోరాడిన ఆయన ఆస్పత్రిలో అనారోగ్యంతో 25 రోజులు పోరాడి కన్నుమూశారు. అనారోగ్యంతో చెన్నై రాజీవ్ గాంధీ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఈ నెల 1న చేరిన ఆయన బుధవారం మధ్యాహ్నం 1.55 గంటలకు తుదిశ్వాస విడిచారు. తన భౌతికకాయాన్ని వైద్య విద్యార్థుల ప్రయోగాల నిమిత్తం మద్రాస్ మెడికల్ కళాశాలకు అప్పగించనున్నట్లు గతంలోనే ఆయన ప్రకటించారు. ముందుగా మంత్రి పి.కె.శేఖర్‌బాబు, తిరుమావళవన్ తదితరులు ఆస్పత్రి ప్రాంగణంలోనే భౌతికకాయానికి నివాళులర్పించారు. త్యాగరాయనగర్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయమైన బాలన్ హౌస్‌లో భౌతికకాయాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచారు. గురువారం సాయంత్రం 5 గంటలకు మద్రాస్ మెడికల్ కళాశాలకు అప్పగించనున్నారు. ఆయన మృతికి వారం పాటు సంతాప దినాలు పాటించనున్నట్లు, పార్టీ కార్యాలయాల్లో ఎర్ర జెండాలను అవనతం చేయనున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వీరపాండియన్ ప్రకటించారు. ఆ మేరకు పార్టీ జెండాలను బుధవారం అవనతం చేశారు.

భౌతికకాయాన్ని ఆసుపత్రి నుంచి పార్టీ కార్యాలయానికి తీసుకెళ్తున్న దృశ్యం

పోరాటాలు అనేకం

1972లో జరిగిన రైతు పోరాటంలో కీలక పాత్ర పోషించారు. అణచివేతకు గురైన ప్రజలకు ఇంటిస్థల పట్టాలు అందేలా చేశారు. మదురైలో పాప్పాపట్టి, కీరిపట్టి పంచాయతీల్లో దళితులు పంచాయతీ అధ్యక్షుల పదవిని చేపట్టలేని పరిస్థితుల్లో దానికి వ్యతిరేకంగా నిరాహారదీక్ష చేశారు. 2010లో తామిరభరణి నదిలో ఇసుకను ప్రభుత్వం, ప్రైవేటు తవ్వితీయడానికి వ్యతిరేకంగా మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనంలో పిటిషన్ దాఖలు చేసి స్వయంగా వాదనలు వినిపించారు. దీంతో ఇసుక తవ్వకాలను అప్పట్లో కోర్టు నిషేధించింది. 1990లో తిరునెల్వేలిలోని కుల ఘర్షణలకు వ్యతిరేకంగా పోరాడిన నల్లకన్ను మామ అన్నసామి హత్యకు గురికాగా ప్రతీకార చర్యలకు పాల్పడకుండా సంయమనం పాటించారు. త్వరగా కుల ఘర్షణలను రూపుమాపాలంటూ సభలను నిర్వహించారు.

విలువలే ఊపిరిగా..

తాను నమ్మిన విలువలు, సిద్ధాంతాలకు కట్టుబడిన వ్యక్తి నల్లకన్ను. తన 80వ జన్మదినం సందర్భంగా పార్టీ తరపున అందించిన రూ.కోటి నగదు, కారును అదే వేదికపై పార్టీకి విరాళంగా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అంబేడ్కర్ పురస్కారాన్ని అందించి రూ.లక్ష నగదు బహుమతిని అందించగా అందులో సగాన్ని పార్టీకి, మిగతా సగాన్ని వ్యవసాయ కార్మికుల సంఘానికి విరాళంగా ఇచ్చారు. 2022 పంద్రాగస్టు వేడుకల్లో ఆయనకు ముఖ్యమంత్రి స్టాలిన్ 'తగైసాల్ తమిళర్' పురస్కారాన్ని ప్రదానం చేసి రూ.10లక్షల నగదు బహుమతిని అందించగా వెంటనే దానికి మరో రూ.5వేలు కలిపి రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తున్నట్లు ప్రకటించారు. 2011 ఎన్నికల్లో దాఖలు చేసిన అఫిడవిట్‌లో తన వద్ద రూ.5వేల నగదు మాత్రమే ఉన్నట్లు వెల్లడించారు. తెల్ల చొక్కా, ధోవతి మాత్రమే ధరించేవారు. ప్రభుత్వ బస్సుల్లోనే ప్రయాణించి నిరాడంబర జీవితాన్ని గడిపారు. 2015లో చెన్నైలో వరదలు వచ్చినప్పుడు ఆయన నివాసం ఉన్న సీఐటీ నగర్‌ను వరదనీరు ముంచెత్తింది. ఆయన్ను కాపాడేందుకు సహాయక బృందాలు రాగా మొదట ఆ ప్రాంతంలోని అందర్నీ కాపాడాలని, చివరిగా తాను వస్తానని చెప్పారు. అప్పుడు ఆయనకు 90ఏళ్లు. త్యాగరాయనగర్‌లోని ఓ బహుళంతస్తుల భవనంలో 12ఏళ్లు అద్దెకు ఉండగా 2020లో అక్కడ కొత్త నిర్మాణాల కోసం జీసీసీ యంత్రాంగం ఆయన సహా అందర్నీ ఖాళీ చేయించింది. దీంతో ప్రజల నుంచి వ్యతిరేకత రాగా ఆయనకు ఇంటిని కేటాయిస్తూ అప్పట్లో రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

నివాళులర్పిస్తున్న మంత్రి పి.కె.శేఖర్‌బాబు, ఎంపీ తిరుమావళవన్

పదవిని ఆశించని వ్యక్తిత్వం

వ్యవసాయ కార్మికుల సంఘం అధ్యక్షుడిగా 25ఏళ్లు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా 13 ఏళ్లు (1992-2005) సేవలు అందించారు. ఆ పదవులు లేని కాలంలోనూ ఆయన మునుపటి వేగంతోనే ప్రజాసేవ చేశారు. 1967, 1977 శాసనసభ ఎన్నికల్లో అంబాసముద్రం నుంచి, 1999 లోక్‌సభ ఎన్నికల్లో కోయంబత్తూర్ నుంచి పోటీ చేసి ఓడినా పట్టించుకోకుండా ప్రజా సమస్యలపై మాత్రమే దృష్టి సారించారు.

ఏడేళ్లు జైలు జీవితం

1925 డిసెంబరు 26న నాటి ఉమ్మడి తిరునెల్వేలి జిల్లాలోని శ్రీవైకుంఠంలో రామసామి-కరుప్పాయి దంపతులకు మూడో సంతానంగా నల్లకన్ను జన్మించారు. ప్రస్తుతం ఇది తూత్తుకుడి జిల్లాలో ఉంది. శ్రీవైకుంఠంలోని కారనేషన్ మహోన్నత పాఠశాలలో చదివేటప్పుడు తన 15వ ఏట గాంధేయవాదిగా భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారు. తన పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు పలవేశం అందించిన సోవియెట్ రష్యా, కార్ల్‌మార్క్స్ జీవిత చరిత్ర పుస్తకాలను చదివి కమ్యూనిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితులై 1943లో తన 18వ ఏట సీపీఐలో చేరారు. రెండో ప్రపంచ యుద్ధకాలంలో శ్రీవైకుంఠం వద్ద అక్రమంగా నిల్వచేసిన 2వేల ధాన్యం బస్తాల గురించి పార్టీ పత్రిక 'జనశక్తి'లో రాయడంతో అప్పటి కలెక్టరు వెంటనే చర్యలు చేపట్టి వాటిని స్వాధీనం చేసుకున్నారు. వ్యవసాయ సంఘాలను ఏర్పాటు చేసి వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం పోరాడారు. కమ్యూనిస్టు పార్టీకి నిషేధం విధించిన కాలంలో తిరునెల్వేలి కుట్ర కేసులో అరెస్టై 1952లో జీవిత ఖైదు శిక్ష పొందారు. ఏడేళ్లు చీకటి జీవితం అనుభవించి ఆయన విడుదలయ్యే నాటికి దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించింది. 1958లో తోటి కమ్యూనిస్టు యోధుడు అన్నసామి రెండో కుమార్తె రంజితంను పెళ్లాడారు.

పురస్కారాలు

2007 ఆగస్టు 14న నాటి గవర్నర్ సుర్జీత్ సింగ్ బర్నాల నుంచి సహాయోగి పురస్కారం, అదే ఏడాది రాష్ట్ర ప్రభుత్వం నుంచి అంబేడ్కర్ పురస్కారం, 2008 అక్టోబరు 3న అఖిల భారత మహాత్మాగాంధీ సామాజిక సంక్షేమ సంఘం నుంచి గాంధీ పురస్కారం, 2009 జనవరి 21న జిల్లా రచయితల సంఘం నుంచి జీవా పురస్కారం, 2022లో రాష్ట్ర ప్రభుత్వం నుంచి 'తగైసాల్ తమిళర్' పురస్కారం అందుకున్నారు.

ప్రముఖుల సంతాపం

నల్లకన్ను మృతికి పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు. ప్రభుత్వ లాంఛనాలతో లాల్ సలామ్ చేసి నల్లకన్నుకు వీడ్కోలు పలకనున్నట్లు ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించారు. ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, గవర్నర్ ఆర్.ఎన్.రవి, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి, సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వ పెరుంతగై, టీవీకే అధ్యక్షుడు విజయ్, డీఎండీకే ప్రధానకార్యదర్శి ప్రేమలత, ఎన్టీకే చీఫ్ కో-ఆర్డినేటర్ సీమాన్, సినీ నటులు కమల్‌హాసన్, రజనీకాంత్ తదితరులు నల్లకన్ను మృతికి సంతాపం ప్రకటించారు.

చెన్నైకు ఎన్నికల నోడల్ అధికారులు

చెన్నై: శాసనసభ ఎన్నికల నేపథ్యంలో చెన్నైకు నోడల్ అధికారులు నియమితులయ్యారు. చెన్నైలోని 16 శాసనసభ నియోజకవర్గాల్లో 2 నియోజకవర్గాలకు ఒక నోడల్ అధికారి చొప్పున 8 మందిని చెన్నై జిల్లా రిటర్నింగ్ అధికారియైన చెన్నై మహానగర పాలకసంస్థ కమిషనరు కుమరగురుభరన్ నియమించారు.

ద్రావిడ మోడల్ 2.0 ప్రభుత్వం రాబోతోంది

☛ ముఖ్యమంత్రి స్టాలిన్

ప్యారిస్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ద్రావిడ మోడల్ 2.0 ప్రభుత్వం ఏర్పడబోతోందని ముఖ్యమంత్రి స్టాలిన్ పేర్కొన్నారు. కన్నియాకుమరి జిల్లా నాగర్‌కోవిల్‌లో బుధవారం జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న స్టాలిన్ రూ.1,785.37 కోట్ల వ్యయంతో చేపట్టి పూర్తయిన 1,217 ప్రాజెక్టులను ప్రారంభించారు. 1,237 కొత్త ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. 3,12,082 మంది లబ్ధిదారులకి సంక్షేమ సాయం అందజేతను ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో తాను వెళ్లని ఊరు లేదని, ప్రజలను కలుస్తూనే ఉన్నానని, అందుకే ప్రజలకు ఏం చేయాలో తెలుసుకుని పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. దిల్లీ నుంచి పాలించే పరిస్థితి తమిళనాడుకి రాకూడదన్నారు. భాజపా ఎక్కడుంటే అక్కడ అభివృద్ధి ఉండదని ఆరోపించారు. భాజపా అనే డబ్బా ఇంజిన్‌ను అన్నాడీఎంకే నమ్ముకుందని, అన్నాడీఎంకే అనే మునిగిన పడవను నమ్ముకుని భాజపా ఉందని విమర్శించారు. మన ద్రావిడ మోడల్ సూపర్ ఫాస్ట్ ఇంజిన్ రెండంకెల వృద్ధితో దూసుకెళ్తోందన్నారు.

పూర్తయిన ప్రాజెక్టులను ప్రారంభిస్తున్న స్టాలిన్

కాంగ్రెస్‌తో పొత్తుకు టీవీకే సిద్ధం: గిరీశ్ చోడంకర్

చెన్నై, న్యూస్‌టుడే: తమ పార్టీతో కూటమి ఏర్పాటుకు టీవీకే సిద్ధంగా ఉందని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల బాధ్యులు గిరీశ్ చోడంకర్ స్పష్టం చేశారు. ఆయన ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... అధికారంలో భాగస్వామ్యాన్ని వద్దని ఏ పార్టీ చెబుతుందని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం సంస్కృతి రాష్ట్రంలో లేదని స్టాలిన్ వెల్లడించారని, రాజకీయాల్లో దేనినీ నిరాకరించలేమని తెలిపారు. తమతో కూటమి ఏర్పాటు చేయడానికి టీవీకే సిద్ధంగా ఉందని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఇంకా డీఎంకే కూటమి నాయకత్వం తమతో అధికారికంగా చర్చలు ప్రారంభించలేదని తెలిపారు.

నేడు చెన్నై రానున్న ప్రధాన ఎన్నికల కమిషనర్

చెన్నై, న్యూస్‌టుడే: కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనరు గురువారం చెన్నై రానున్నారు. తమిళనాడు, పుదుచ్చేరికి శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనరు జ్ఞానేశ్‌కుమార్ బుధవారం పుదుచ్చేరి చేరుకున్నారు. గురువారం ఆయన చెన్నైకు విచ్చేసి ఎం.ఆర్.సి నగర్‌లోని ఓ ప్రైవేటు హోటల్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమాలోచన నిర్వహించనున్నారు. మధ్యాహ్నం జిల్లా రిటర్నింగ్ అధికారులు, ఎస్పీలు తదితర అధికారులతోనూ సమాలోచన నిర్వహించనున్నారు.

ప్రయాణికులకు ప్రత్యామ్నాయం చూపండి

☛ కమల్‌హాసన్

చెన్నై, న్యూస్‌టుడే: సబర్బన్ రైళ్ల సర్వీసులను రద్దు చేస్తున్న నేపథ్యంలో ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఎంఎన్ఎం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు కమల్‌హాసన్ డిమాండ్ చేశారు. ఆయన తన ప్రకటనలో... ఎలాంటి ముందస్తు ప్రకటన, ఏర్పాట్లు లేకుండా సబర్బన్ రైళ్ల సర్వీసులను రద్దు చేయడం దిగ్భ్రాంతి కలిగిస్తోందన్నారు. సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది కలగని విధంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయాలని రైల్వే శాఖను డిమాండ్ చేశారు.

ఊటీకి వరుస కట్టిన విదేశీ తెల్ల కొంగలు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన ఊటీకి ల్యాండ్ మార్కుగా ఉన్న రేస్‌కోర్స్ ప్రాంతానికి విదేశీ తెల్ల కొంగలు పెద్ద ఎత్తున వస్తున్నాయి. ఇవి పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ ప్రాంతంలో సహజంగా ఏర్పడిన చిత్తడి నేలలో వీటికి ఆహారం లభ్యమవుతోంది. కొంగలు గుంపులు గుంపులుగా ఎగురుతూ ఆహారం కోసం ప్రత్యేకమైన శబ్దాలు చేస్తుండటంతో ఆ ప్రాంతం ప్రత్యేకంగా అనిపిస్తోంది. ఇవి హిమాలయాలు, వింధ్య శ్రేణి, సాత్పురా పర్వతాల నుంచి వేలాది మైళ్లు పయనించి ఊటీకి చేరుకున్నాయి. ఏటా వేసవి ప్రారంభంలో ఊటీకి వస్తున్న ఈ తెల్ల కొంగలు 3 నుంచి 4 నెలలపాటు ఇక్కడే బసచేసి సంతానోత్పత్తి చేసుకొని తమ ఆవాసాలకు వెళ్లిపోతున్నాయి. రేస్‌కోర్స్, దాని చుట్టుపక్కల ఉన్న 'సిక్యూ' పచ్చికబయళ్ల ప్రాంతాలలో పురుగులు, కీటకాలను తింటున్నాయి. ఊటీ పర్యాటకులకే కాదు మాకూ సొంతమన్నట్టు స్వేచ్ఛగా తిరుగుతున్నాయి.

రేస్‌కోర్స్ ప్రాంగణంలో చెట్లపై వాలిన కొంగలు

కాంచీపురం కామాక్షి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు బుధవారం ఉదయం అమ్మవారు మోహినీ అవతారంలో భక్తులను అనుగ్రహించారు. శంకర మఠానికి చేరుకున్న అమ్మవారికి పీఠాధిపతులైన శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి, శ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి పూజలు చేశారు. **- న్యూస్‌టుడే, కాంచీపురం**

రామదాస్ పిటిషన్‌పై అన్బుమణి జవాబివ్వాలి

ప్యారిస్, న్యూస్‌టుడే: పీఎంకే పేరు, జెండా, చిహ్నం వ్యవహారమై పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ దాఖలు చేసిన పిటిషన్‌పై జవాబివ్వాలని అన్బుమణికి చెన్నై సివిల్ కోర్టు ఆదేశాలిచ్చింది. పీఎంకే పేరు, జెండా, చిహ్నం ఉపయోగించేందుకు అన్బుమణికి నిషేధం విధించాలని, పార్టీ అధ్యక్షుడిగా తనను ప్రకటించాలని కోరుతూ ఆ పార్టీ వ్యవస్థాపకుడు రామదాస్ చెన్నై సివిల్ కోర్టులో పిటిషన్ వేశారు. ఈ కేసు బుధవారం విచారణకు వచ్చింది. రామదాస్ తరపున.. జనరల్ కౌన్సిల్ సభ్యుల నిర్ణయం ప్రకారం పీఎంకే అధ్యక్షుడు రామదాస్ అని, కాబట్టి అన్బుమణిని అధ్యక్షుడు అని చెప్పేందుకు నిషేధం విధించాలని, అదేవిధంగా మామిడి పండు గుర్తు, పార్టీ పేరు, జెండా ఉపయోగించేందుకు అన్బుమణికి మధ్యంతర నిషేధం విధించాలని తెలిపారు. అనంతరం ఈ కేసులో అన్బుమణి తరపున జవాబు ఇచ్చేందుకు గడువు కోరడంతో అన్బుమణి, ఎన్నికల కమిషన్ జవాబివ్వాలని ఉత్తర్వులు ఇచ్చి తదుపరి విచారణను మార్చి 9కి వాయిదా వేశారు.

పుదుచ్చేరిలో పాఠశాల విద్యార్థినులకు హెచ్‌పీవీ టీకాలు

☛ మార్చి 8 నుంచి ప్రారంభం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరిలోని 4 ప్రాంతాలలో 14వేల మంది పాఠశాల విద్యార్థులకు మార్చి 8వ తేదీ నుంచి ఉచితంగా హెచ్‌పీవీ టీకాలు వేయనున్నట్లు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ డైరెక్టర్ చెవ్వేల్ ప్రకటించారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ... 99.7శాతం మందిలో గర్భాశయ క్యాన్సర్లు హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హెచ్‌పీవీ) వల్ల సంభవిస్తాయని చెప్పారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ ద్వారా ఈ క్యాన్సర్‌ను పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. ఈ ఉచిత టీకా పథకాన్ని ప్రధాని మోదీ ఈనెల 28వ తేదీ రాజస్థాన్‌లో ప్రారంభించనున్నారని చెప్పారు. ఈ పథకం కింద 14 నుంచి 15 ఏళ్లలోపు బాలికలకు రూ.4వేల విలువైన టీకాలను ఉచితంగా వేయనున్నట్లు తెలిపారు. పుదుచ్చేరి, కారైక్కాల్, యానాం, మాహెలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే 14వేల మంది బాలికలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా మార్చి 8 నుంచి మూడు నెలలపాటు ప్రతిరోజు పని దినాలలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు టీకాలు వేస్తారని తెలిపారు. తల్లిదండ్రులు అనుమతితోనే వేస్తారని, ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవన్నారు.

అప్పుడే జయలలితను సీఎం చేస్తానని శపథం చేశా

☛ శశికళ

ప్యారిస్, న్యూస్‌టుడే: జయలలిత మరణానంతరం ఏం జరిగిందనే దాని గురించి మొదటిసారిగా శశికళ నోరు విప్పారు. రామనాథపురంలో మంగళవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ... 1987లో ఎంజీఆర్ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు జయలలితను అనుమతించలేదని, ఎంజీఆర్ మృతదేహానికి పూలమాల వేసిన ఆమెను ఆర్ఎం వీరప్పన్ మద్దతుదారులు కొందరు కిందకు నెట్టేశారని, అప్పుడు తాను పట్టుకున్నట్లు చెప్పారు. అప్పుడే మీరు తోసేసిన జయలలితను అన్నాడీఎంకేలో ముఖ్యమంత్రిని చేసి చూపుతానని శపథం చేసినట్లు తెలిపారు. రాజకీయాలు నాకు వద్దు, అందరూ నన్ను అవమానపరిచారని జయలలిత చెప్పగా.. ధైర్యం చెప్పి రాజకీయాల్లో కొనసాగేలా చేశానని పేర్కొన్నారు. 2016లో జయలలిత అనారోగ్యం పాలయ్యారని, 72 రోజుల పాటు ఆస్పత్రిలో చికిత్స పొంది కుదుటపడ్డారని, ఇంటికి తీసుకొచ్చేందుకు మంచి రోజు కోసం చూస్తున్న సమయంలో ఊహించని విధంగా ఆమెకు గుండెపోటు వచ్చిందని, ఆమె మరణం తర్వాత పలువురు పలు విధాలుగా మాట్లాడారన్నారు. జయలలితను తానే హతమార్చినట్లు ప్రచారం చేశారన్నారు.

చివరి నిమిషంలో చేజారిన పదవి

జయలలిత మరణించిన రోజు రాత్రి మంత్రులు, ఎమ్మెల్యేలు వచ్చి మీరు ముఖ్యమంత్రి, పార్టీ ప్రధాన కార్యదర్శి కావాలని కోరారని, కానీ తాను జయలలితకు అంత్యక్రియలు చేయాలని, పన్నీర్‌సెల్వం ముఖ్యమంత్రిగా ఉండనివ్వాలని చెప్పినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి అయిన పన్నీర్‌సెల్వంపై మంత్రులు ప్రతిరోజు ఫిర్యాదు చేస్తుండటంతో తాను ముఖ్యమంత్రి అయ్యేందుకు అంగీకరించానని, ఆయన్ను అడిగే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఆ తర్వాత పన్నీర్‌సెల్వంకి ఏమయిందో తెలియలేదని, ఎవరో చెప్పడంతో జయ సమాధి వద్ద ధర్మయుద్ధం చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం అదే ఆయనకు సమస్యగా మారిందన్నారు. ఆ తర్వాత తాను వద్దన్నా ప్రధాన కార్యదర్శిగా నియమించారన్నారు. తాను ముఖ్యమంత్రిగా లేఖ ఇచ్చినప్పుడు అక్కడ గవర్నర్ లేరని, ఆ తర్వాత వెంటనే కోర్టు తీర్పు వచ్చిందని, వాటన్నింటికీ తాను బయపడలేదన్నారు. అన్నాడీఎంకే ప్రభుత్వాన్ని రద్దు చేయకూడదనే ప్రతిపక్ష నేతగా ప్రస్తుతం ఉన్న వ్యక్తిని (పళనిసామి) ముఖ్యమంత్రిగా కూర్చొబెట్టి జైలుకి వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు.

క్రీస్తుపూర్వం ఖడ్గమృగాల సంచారం!

☛ కోవైలో దొరికిన 3500 ఏళ్లనాటి అవశేషాలు ☛ చరిత్రకారుల పరిశోధనలు

కోయంబత్తూర్ జిల్లా మూలపాళయం సమీపంలో తాజాగా బయటపడ్డ ఖడ్గమృగం ఎముకలు కొత్త చరిత్రకు తెరతీస్తున్నాయి. శివగళై ప్రాంతంలో 5300 ఏళ్ల నాటి లోహాలు దొరికాయని తమిళనాడు ప్రభుత్వం ఇప్పటికే బయటపెట్టింది. ఇప్పుడు సుమారు 3500 ఏళ్ల క్రితం రాష్ట్రంలో ఖడ్గమృగాలు సంచరించేవని, అప్పట్లో అలాంటి వాతావరణం ఉండేదని పరిశోధకులు కొత్త విషయాన్ని వెలుగులోకి తెస్తున్నారు. రాష్ట్రంలో మరి కొన్ని చోట్ల తవ్వకాలు జరిపేందుకు, అంతకంటే ముందు ఉన్న జంతువుల ఆనవాళ్లను వెలికితీసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. **- ఈనాడు-చెన్నై**

విస్తృత తవ్వకాలు

తంజావూర్‌లోని తమిళ నాడు యూనివర్సిటీ, కేరళ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు మూలపాళయంలో ఇదివరకే తవ్వకాలు జరిపారు. 2021 నుంచి 2024 మధ్య జంతువులకు సంబంధించిన ఏకంగా 47,212 ఎముకల్ని సేకరించారు. వీటిని యూనివర్సిటీ ఆఫ్ కేరళకు చెందిన పురావస్తు విభాగం జంతు ప్రదర్శనశాల ల్యాబొరేటరీలో పరీక్షించింది. ఇవన్నీ 28 జంతు జాతులకు చెందినవిగా గుర్తించారు. ఇందులో అత్యంత విలువైన ఖడ్గమృగానికి చెందిన ఎముకలతో పాటు పశువులు, గొర్రెలు, మేకలు, పందులు, కుక్కలు, చిరుతపులి, అడవి పిల్లి, కృష్ణజింక, 4 కొమ్ముల జింక లాంటివెన్నో ఉన్నాయి. 4 ఎముకలు మాత్రం ఖడ్గమృగానికి చెందినవని స్పష్టతకు వచ్చారు.

వేట.. వాణిజ్యం

ఖడ్గమృగాల ఎముకల్ని పరిశీలించిన పరిశోధకులు.. అవి వేటగాళ్ల దాడికి బలై ఉండొచ్చని అంచనాలు వేస్తున్నారు. ఇదే ప్రాంతంలో సముద్రపు గవ్వలు, రాగి వస్తువులు బయటపడ్డాయి. ఆకాలంలో ఇక్కడి వ్యక్తులకు తీర ప్రాంతాలతో వాణిజ్య సంబంధాలున్నాయని అంచనాకు వస్తున్నారు. వీరు ఖడ్గమృగాలతో పాటు ఇతర జంతువుల్ని వేటాడేవారని అంటున్నారు.

పరిశోధకులు సేకరించిన ఖడ్గమృగానికి చెందిన ఓ ఎముక

ఇతర రాష్ట్రాల్లోనూ సేకరణ

ఖడ్గమృగాల ఆనవాళ్లు తమిళనాడులోని మరో రెండు చోట్లా బయటపడ్డాయి. తిరుపత్తూరు జిల్లా పైయంపల్లి, తూత్తుకుడి జిల్లా శాతంకుళం ప్రాంతాల్లో ఇదివరకే దొరికాయి. తాజా ఆనవాళ్లతో వాటిని సరిపోల్చుతున్నారు. క్రీస్తుపూర్వం రెండో సహస్రాబ్దిలో ఖడ్గమృగాల మనుగడ తమిళనాడులో ఉందని నిరూపించేందుకు ఇవి దోహదపడుతున్నాయని చెబుతున్నారు. మరోపక్క గుజరాత్, హరియాణాలో హరప్పా కాలంనాటి ఖడ్గమృగం ఎముకల్ని పురావస్తుశాఖ అధికారులు ఇదివరకే సేకరించారు. ఒడిశాలోనూ పలు ఆనవాళ్లు దొరికాయి. మరిన్ని ఆధారాల సేకరణకు తమిళనాడులో తవ్వకాలు చేపట్టే అవకాశాలున్నాయని వెల్లడిస్తున్నారు.

విరివిగా గడ్డిభూములు

ఖడ్గమృగాలు మనుగడ సాగించాలంటే గడ్డిభూములు, చిత్తడి నేలలు విరివిగా ఉండాల్సిన అవసరముందని పరిశోధకులు చెబుతున్నారు. అధ్యయన ప్రాంతం పశ్చిమ కనుమల్లో ఉండటం ఒక కారణంగా చెబుతున్నారు. ఒక ఖడ్గమృగం ఉండాలంటే కొన్ని చ.కి.మీ మేర గడ్డిభూముల అవసరముంటుందని, దీన్నిబట్టి పూర్వం ఇక్కడ గడ్డిభూములు విరివిగా ఉండేవని అంచనా వేస్తున్నారు.

ఈపీఎస్‌తో కొంగు మక్కల్ మున్నని నేతలు

అన్నాడీఎంకేకు కొంగు మక్కల్ మున్నని మద్దతు

సైదాపేట, న్యూస్‌టుడే: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కొంగు మక్కల్ మున్నని అన్నాడీఎంకేకు మద్దతు ప్రకటించింది. ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన సమన్వయకర్త ఆర్ముగం నేతృత్వంలో నిర్వాహకులు అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామిని చెన్నైలోని ఆయన నివాసంలో కలిసి మద్దతు ప్రకటించారు. అదేవిధంగా పలు పార్టీలకు చెందిన సుమారు 100 మంది ఈపీఎస్ సమక్షంలో అన్నాడీఎంకేలో చేరారు.

● **లీమా రోస్‌కు కీలక పదవి.. సైదాపేట:** అన్నాడీఎంకే మహిళా విభాగ జాయింట్ సెక్రటరీగా లీమా రోస్‌ను నియమించారు. ఇందుకు సంబంధించి ఎడప్పాడి పళనిసామి విడుదల చేసిన ప్రకటనలో.. అన్నాడీఎంకే మహిళా విభాగ సంయుక్త కార్యదర్శిగా లీమా రోస్‌ను నియమిస్తున్నట్లు, పార్టీ కార్యకర్తలు ఆమెకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. ప్రముఖ లాటరీ టికెట్ల విక్రయ సంస్థ అధిపతి మార్టిన్ సతీమణి లీమా రోస్ ఇటీవల అన్నాడీఎంకేలో చేరారు.

క్రికెట్ మ్యాచ్ వీక్షకులకు మెట్రో రైళ్లలో ఉచిత ప్రయాణం

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై చేపాక్‌లోని ఎంఏ చిదంబరం స్టేడియంలో గురువారం టీ20 పురుషుల వరల్డ్ కప్-2026 క్రికెట్ మ్యాచ్ జింబాబ్వే, భారత్ జట్ల మధ్య జరగనుంది. ఈ క్రమంలో చూసేందుకు వెళ్లేవారు మెట్రో రైళ్లలో ఉచితంగా ప్రయాణించవచ్చని సీఎంఆర్ఎల్ బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. మ్యాచ్ టికెట్లున్న వారు ఒకసారి వెళ్లి రావడానికి వీలుపడుతుంది.

పోలీసుశాఖలో మెరుగైన సేవలకు కొత్త సాఫ్ట్‌వేర్

సీసీటీఎన్ఎస్ 2.0 ప్రారంభం నేడు

ప్యారిస్, న్యూస్‌టుడే: నేరాలను గుర్తించేందుకు, మెరుగైన సేవలు అందించేందుకు తమిళనాడు పోలీసుశాఖ కొత్త సాఫ్ట్‌వేర్‌ని అభివృద్ధి చేశారు. గురువారం నుంచి ఈ కొత్త సాఫ్ట్‌వేర్ సీసీటీఎన్ఎస్ 2.0 (క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్)ను ఆవిష్కరించనున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరాలను గుర్తించడం, దర్యాప్తు, పర్యవేక్షణ, డేటా ఆధారిత నేరాలలో తమిళనాడు పోలీసుల సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు సీసీటీఎన్ఎస్ 2.0 సాఫ్ట్‌వేర్‌ని రూ.124.37 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేశారు. సీసీటీఎన్ఎస్ 2.0 (ఇదివరకు సీసీటీఎన్ఎస్ 1.0)లో సీఎస్ఆర్, ఎఫ్ఐఆర్, ప్రాథమిక దర్యాప్తు నివేదికలు నమోదు చేయవచ్చు. అంతేకాకుండా ఎఫ్ఐఆర్, అభియోగపత్రం, దర్యాప్తు నివేదిక తదితర వాటిని ఆన్‌లైన్‌లో వెంటనే కోర్టుకి పంపవచ్చు. అదేవిధంగా క్రిమినల్ ప్రాసిక్యూషన్ సర్వీస్, జైలు విభాగం, ఫోరెన్సిక్, ఆరోగ్యశాఖ ఇతర సంబంధిత ఏజెన్సీలతో సమన్వయం చేసుకోవడానికి క్రిమినల్ జస్టిస్ సిస్టమ్‌ను రూపొందించారు. దీనిని పోలీస్‌స్టేషన్లలో పని వేగాన్ని పెంచేందుకు, పారదర్శకతను తీసుకురావడానికి, మెరుగైన జవాబుదారీతనాన్ని నిర్ధారించేందుకు రూపొందించారు. అదేవిధంగా సీనియర్ సిటిజన్లు, తాళం వేసిన ఇళ్ల వివరాలు నమోదు చేయడం మొదలైన ప్రత్యేక సౌకర్యాలు ఉన్నాయి.

తిరుచ్చిలో కోలాహలంగా జల్లికట్టు



ఎద్దును లొంగదీసే యత్నంలో క్రీడాకారులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తిరుచ్చి జిల్లా కాజామలై ప్రాంతంలో ముఖ్యమంత్రి స్టాలిన్ జన్మదినాన్ని పురస్కరించుకుని జల్లికట్టు పోటీని జమాల్ ముహ్మద్ కళాశాలలో బుధవారం నిర్వహించారు. మంత్రి కేఎన్ నెహ్రూ ప్రారంభించారు. సుమారు 750 ఎద్దులు, 600మంది క్రీడాకారులు పాల్గొన్నారు. గెలుపొందిన ఎద్దుల యజమానులు, క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఎద్దులు పొడవడంతో 26మందికి గాయాలయ్యాయి. 9 మంది పరిస్థితి విషమంగా ఉంది. వారిని తిరుచ్చి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

(c) eenadu

రంజాన్ వేళలు ఇఫ్తార్ : గురువారం (సా) 6.21 సహర్ : శుక్రవారం (ఉ) 5.02

‘ఎంపీజీఎల్’కు విద్యుత్తు సరఫరా ఆర్డరు

వడపళని, న్యూస్‌టుడే: అదానీ పవర్ అనుబంధ సంస్థ ‘మోక్షీ పవర్ జనరేషన్ లిమిటెడ్(ఎంపీజీఎల్) సంస్థకు ఐదేళ్ల వరకు 558 మెగావాట్ల విద్యుత్తు సరఫరా కోసం తమిళనాడు విద్యుత్తు పంపిణీ సంస్థ(టీఎన్‌పీడీసీఎల్) నుంచి మంగళవారం లెటర్ ఆఫ్ అవార్డ్ (ఎల్‌వోఏ) అందుకున్నట్లు తెలిపింది. మోక్షీ పవర్ రాష్ట్రంలోని ట్యుటికోరిన్‌లో 1,200 ఎండబ్ల్యూ (2×600 ఎండబ్ల్యూ) విద్యుత్తు ప్లాంటును నిర్వహిస్తోంది. యూనిట్‌కు రూ.5.910 సుంకాన్ని అందించడం ద్వారా గట్టిగా పోటీపడిన టెండరులో ఇది అత్యల్ప టెండరుగా ఉందని, ఏప్రిల్ 1వ తేదీ నుంచి సరఫరా ప్రారంభమవుతుందని అదానీ సంస్థ పేర్కొంది.

అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల సేవలు ప్రారంభించనున్న ప్రధాని

వడపళని, న్యూస్‌టుడే: మదురై నుంచి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల సేవలతో పాటు ‘అమృత్ భారత్ స్టేషన్’ పథకం కింద పునరాభివృద్ధి పనులు జరిగిన స్టేషన్లను జాతికి అంకితం చేసే కార్యక్రమం మార్చి 1వ తేదీ జరుగనుంది. మదురైకి మార్చి 1వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ విచ్చేయనున్నారు. ఆ రోజు ఆయన వర్చువల్‌గా తాంబరం-మంగళూరు అమృత్ భారత్, కోయంబత్తూరు-ధన్‌బాద్ అమృత్ భారత్, నాగర్‌కోయిల్-చర్లపల్లి అమృత్ భారత్, రామేశ్వరం-మంగళూరు ఎక్స్‌ప్రెస్ సేవలను ప్రారంభిస్తారు. పొల్లాచ్చి, కారైక్కుడి జంక్షన్, శ్రీవిల్లిపుత్తూర్, తిరువారూర్, మనప్పారై, మొరప్పూర్, బొమిడి, షోలవరం స్టేషన్లలో పనులు జరుగుతున్నాయి. చెన్నై బీచ్-ఎగ్మోర్ మధ్యనున్న నాలుగో లైను మార్గం సేవలు కూడా ప్రారంభం కానున్నాయి

మార్చి 1 నుంచి నిరవధిక సమ్మె

రేషన్ దుకాణాల ఉద్యోగుల ప్రకటన

విల్లివాక్కం, న్యూస్‌టుడే: పలు కోర్కెల సాధనకు మార్చి 1వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు రేషన్ దుకాణాల ఉద్యోగుల సంఘం ప్రకటించింది. దీని గురించి సంఘ రాష్ట్ర అధ్యక్షుడు జయచంద్ర రాజా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఐఏఎస్ నేతృత్వంలోని వేతన కమిటీ సిఫారసు ప్రకారం జూనియర్ అసిస్టెంట్‌కు రూ.19,500 వేతనం అందజేయాలని కోరినట్లు చెప్పారు. ప్రజా పంపిణీ పథకాన్ని ప్రత్యేక శాఖగా ప్రకటించాలని పేర్కొన్నారు. ఇచ్చిన పలు హామీలు పెండింగ్‌లో ఉన్నాయని, క్రమబద్ధీకరించని పనులు చేస్తున్నవారు మరణిస్తే వారి వారసులకు ఉద్యోగం ఇవ్వాలని తెలిపారు. ఇలా మొత్తం 15 కోరికల సాధనకు మార్చి 1వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు ప్రకటించారు.

రైల్వేశాఖ నిర్లక్ష్యంతో ప్రయాణికులకు ఇబ్బందులు

మంత్రి శివశంకర్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: చెన్నైలో సబర్బన్ రైళ్ల విషయంలో రైల్వే యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని రవాణా శాఖ మంత్రి శివశంకర్ తెలిపారు. ఆయన బుధవారం విడుదల చేసిన ప్రకటనలో... ఎగ్మోర్ రైల్వే స్టేషన్‌లో పునరుద్ధరణ పనులను 20వ తేదీ నుంచి చేపట్టనున్నట్లు దక్షిణ రైల్వే ఆకస్మికంగా ప్రకటించిందని తెలిపారు. అయితే ఇందుకు సంబంధించి రవాణా సంస్థకు ఎలాంటి అధికారిక ప్రకటన అందలేదన్నారు. దక్షిణ రైల్వే అధికారులను సంప్రదించిన తర్వాతే దీని గురించి వివరాలు మెయిల్ ద్వారా పంపించారని చెప్పారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు వార్షిక పరీక్షలు మార్చిలో జరుగనున్న నేపథ్యంలో ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకుండా స్టేషన్ పునరుద్ధరణ పనులు ప్రారంభించారని చెప్పారు. దీంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఎంటీసీ ద్వారా ఇప్పటికే నడుస్తున్న 314 బస్సులతో పాటు అదనంగా 60 ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని చెప్పారు.

వస్త్ర పరిశ్రమలు విలవిల

- వివిధ సమస్యలతో సతమతం
- రాష్ట్రంలో 300కి పైగా మూత

- న్యూస్‌టుడే, వడపళని

రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా 300కి పైగా వస్త్ర మిల్లులు మూతపడ్డాయి. 2021-22, 2023-24 మధ్యకాలంలో రాష్ట్రంలోని వస్త్ర మిల్లులు పని చేయడంలేదని వార్షిక పరిశ్రమల సర్వేలో తేటతెల్లమైంది. ఇటీవల కేంద్ర జౌళి మంత్రిత్వశాఖ విడుదల చేసిన డేటాలో 2021లో తమిళనాడులో 2,773 వస్త్ర పరిశ్రమలుండగా అందులో 2,121 మాత్రమే పని చేస్తున్నాయి. 2023-24లో ఈ సంఖ్య 2,455కి తగ్గింది. 1,672 మిల్లులు పని చేయడం లేదు. గత రెండేళ్లలో మరో 300 మిల్లులు మూతబడ్డాయని వస్త్ర వ్యాపారుల సంఘం ప్రతినిధి ఒకరన్నారు.

ఆగిన 2 లక్షల పవర్‌లూమ్‌లు

పరిశ్రమల ప్రతినిధులు మాట్లాడుతూ.. గత రెండేళ్లలో దాదాపు రెండు లక్షల పవర్‌లూమ్‌లు తమ కార్యకలాపాలకు స్వస్తి చెప్పాయని, రాష్ట్రంలో వస్త్ర పరిశ్రమలను పలు కారణాలు దెబ్బతీశాయని అంటున్నారు. అనేక పరిశ్రమలు సూక్ష్మ, లఘు, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) కింద నడుస్తున్నాయని, ముడిసరకు, బ్యాంకు వడ్డీ రేట్లు, విద్యుత్తుకు అయ్యే ఖర్చు వంటి సమస్యలతో సమస్యలను ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఈ క్రమంలోనే చిన్న తరహా మిల్లులు మూతపడ్డాయని ‘సౌత్ ఇండియా స్పిన్నింగ్ మిల్స్ అసోసియేషన్(ఎస్ఐఎస్‌పీఏ)’ కార్యదర్శి జగదీష్ చంద్ర పేర్కొన్నారు.

విద్యుత్తు ఛార్జీలు అధికం

ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తమిళనాడులో వస్త్ర పరిశ్రమకు పోటీతత్వాన్ని ఎదుర్కోవడం కష్టతరంగా కనిపిస్తోంది. ఉదాహరణకు రాష్ట్రంలో మిల్లులకు విద్యుత్తుకు అయ్యే ఖర్చు యూనిట్‌కు రూ.9.25గా ఉంది. ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే రూపాయి ఎక్కువ. రాష్ట్రంలో అత్యంత సరళమైన పునరుత్పాదక ఇంధన విధానాన్ని కలిగి ఉండటంతో పవన, సౌరశక్తిలో పెట్టుబడులుంచిన వస్త్ర యూనిట్లు మనుగడలో కనిపిస్తున్నాయి. విద్యుత్తుకయ్యే బిల్లులలో వార్షిక పెరుగుదల ఆగితే బాగుంటుందని ఓ పరిశ్రమ ప్రతినిధి పేర్కొంటున్నారు.

ముడి పదార్థాల భారం

వస్త్ర పరిశ్రమలు ముడి పదార్థాల విషయంలో భారీ నష్టాన్ని చవిచూస్తున్నాయి. పత్తి అయినా, పాలిస్టర్ లేదా విస్కోస్ కావాలన్నా పరిశ్రమలు ఉత్తరాది రాష్ట్రాల నుంచి కొనుగోలు చేస్తాయి. అక్కడి నుంచి ఇక్కడికి అయ్యే రవాణా ఖర్చులను భరిస్తున్నాయి. పత్తిపై దిగుమతి సుంకం, నాణ్యత నియంత్రణతో ఆర్డర్లు ఉపసంహరించుకోవడం వల్ల పరిశ్రమలపై ప్రభావాన్ని కనిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్ విధానాన్ని తీసుకువచ్చినా రాయితీలపై పరిమితులను తొలగించాలని పరిశ్రమల ప్రతినిధులు కోరుతున్నారు.

ఆడపిల్లలకు ఆత్మరక్షణ శిక్షణ అవసరం

కాంచీపురం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఆడ పిల్లలపై జరుగుతున్న అకృత్యాలను ఎదుర్కోవడానికి వారికి పాఠశాలల్లో ఆత్మ రక్షణ కోసం ప్రత్యేక శిక్షణ ఇవ్వాల్సిన అవసరముందని పసుమై తాయగం అధ్యక్షురాలు సౌమ్యా అన్బుమణి పేర్కొన్నారు. కాంచీపురం జిల్లా ఉత్తిరమేరూర్ సమీపంలోని అంకాళ పరమేశ్వరి ఆలయం వద్ద ఆమె నేతృత్వంలో బుధవారం ‘సింగపెణ్ణే ఎళుందువా’ పేరుతో మహిళల హక్కుల పాదయాత్ర జరిగింది. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. నేడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఆడపిల్లలపై అకృత్యాలు పెరిగిపోయయాని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 15వేల పోక్సో కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, ఈ కేసులను విచారించడానికి 50 పోక్సో కోర్టులు అవసరమని తెలిపారు. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో 20 మాత్రమే ఉన్నాయన్నారు.

‘భాజపాతో పొత్తు అన్నాడీఎంకేకు చేటు’

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: భాజపాతో పొత్తు పెట్టుకుని అన్నాడీఎంకే పాతాళానికి వెళ్లిపోయిందని మంత్రి పెరియసామి విమర్శించారు. దిండుగల్ జిల్లా ఆత్తూర్‌లోని కలైజ్ఞర్ సెంటినరీ కో-ఆపరేటివ్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలను రెండు నెలల క్రితం ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించారు. ఈ క్రమంలో కళాశాలలో తరగతులను మంత్రి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఒక్కో కుటుంబానికి రూ.10వేలు ఇస్తామని ఈపీఎస్ చెప్పారని, ఆయన అధికారంలోకి రాలేరని గ్రహించే నెరవేర్చలేని హామీలు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. భాజపా రాష్ట్రంలో కాలు మోపలేదన్నారు.

మళ్లీ ఆస్పత్రిలో చేరిన మంత్రి మా.సుబ్రమణియన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి మా.సుబ్రమణియన్ జ్వరం కారణంగా గత 22వ తేదీ చెన్నై గిండిలోని కలైజ్ఞర్ సెంటినరీ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. ఆరోగ్యం మెరుగుపడటంతో ఇంటికి వెళ్లారు. వైద్యుల సూచనల మేరకు ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో మంగళవారం రాత్రి మళ్లీ జ్వరం తీవ్రమవడంతో థౌజండ్‌లైట్స్‌లోని అపోలో ఆస్పత్రిలో చేరారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

వడపళని, న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖ చేపడుతున్న మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మాంగాడు ప్రాంతంలో సరఫరాలో అంతరాయం కలగనుందని అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

కామాక్షి అమ్మవారి సేవలో గవర్నర్ దంపతులు

గవర్నర్ దంపతులకు పీఠాధిపతుల చిత్రపటాన్ని అందజేస్తున్న శ్రీకార్యం సుందరేశ అయ్యర్ తదితరులు

కాంచీపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి దంపతులు బుధవారం కాంచీపురం కామాక్షి అమ్మవారి ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ శ్రీకార్యం సుందరేశ అయ్యర్ తదితరులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దర్శనానికి ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం గవర్నర్ దంపతులకు వేదపండితులు వేదాశీర్వచనం చేసి ప్రసాదాలు అందజేశారు.

ఎన్టీకే మహానాడులో ఎల్‌టీటీఈ ప్రభాకరన్ చిత్రంతో బ్యానరు

నిర్వాహకుడిపై కేసు నమోదు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తిరుచ్చి జిల్లా ఆలంబట్టిపుదూర్‌లో నామ్ తమిళర్ కట్చి రాష్ట్ర మహానాడు గత 21వ తేదీ జరిగింది. అందులో పార్టీ సమన్వయకర్త సీమాన్ పాల్గొన్నారు. మహానాడు ప్రాంగణంలో భారత ప్రభుత్వం నిషేధించిన నిషేధం చేయబడిన ఎల్‌టీటీఈ చీఫ్ ప్రభాకరన్ సహా పలు సంస్థలకు చెందినవారి చిత్రాలతో బ్యానర్లు ఏర్పాటు చేశారు. దీని గురించి ఫిర్యాదు అందడంతో ఇనాంకులత్తూర్ పోలీసులు.. మహానాడు ఏర్పాటు చేసిన ఎన్టీకే తిరువెరుంబూర్ అభ్యర్థి రాజేష్‌పై కేసు నమోదు చేశారు.

చెల్లప్ప కీర్తి సదా స్మరణీయం: స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: శ్రీలంకకు చెందిన తమిళ రాజకీయవేత్త, విద్యావేత్త కె.ఎం.చెల్లప్పను తమిళ సమాజం సదా కృతజ్ఞతతో స్మరించుకుంటుందని ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. ఆయన తన ‘ఎక్స్’లో... శ్రీలంక తమిళులను కలిసి మాట్లాడినప్పుడు తనకు పుస్తకాన్ని అందించిన ఒకరు కె.ఎం.చెల్లప్ప జయంతిని గుర్తుచేశారన్నారు. 1933లో తన నివాసాన్ని ప్రపంచ తమిళుల మేథో చిహ్నంగా విరాజిల్లిన జాఫ్నా పబ్లిక్ లైబ్రరీగా మార్చిన ఆయన కీర్తి వర్ధిల్లాలని తెలిపారు. ఒకరి వ్యక్తిగత ఆసక్తి కోట్లాది మనసులను ప్రకాశించేలా చేస్తుందనడానికి సాక్షిగా ఉన్న చెల్లప్పను తమిళ సమాజం సదా కృతజ్ఞతతో స్మరించుకుంటుందని పేర్కొన్నారు.

కరూర్ దుర్ఘటనపై అబద్ధాలు చెబుతున్న విజయ్

●వేల్‌మురుగన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: కరూర్ తొక్కిసలాట దుర్ఘటనకు సంబంధించి విజయ్ అబద్ధాలు చెబుతున్నారని తమిళగ వాల్వురిమై కట్చి అధ్యక్షుడు వేల్‌మురుగన్ ఆరోపించారు. తిరుచ్చిలో పార్టీ డెల్టా జిల్లాల నిర్వాహకుల సమావేశం బుధవారం జరిగింది. ఇందులో పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గత ఎన్నికల్లో డీఎంకే కూటమిలో ఒక స్థానంలో పోటీ చేశామన్నారు. ఈసారి అదనంగా సీట్లు కావాలని కోరుతున్నామని చెప్పారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి తెలియకుండానే విజయ్ అనాగరికమైన, అర్థం కాని అంశాలు మాట్లాడుతున్నారని చెప్పారు. కరూర్ దుర్ఘటన సమయంలో ముఖ్యమంత్రి ఎవరినీ విమర్శించకుండా చాలా నాగరికంగా వ్యవహరించారని పేర్కొన్నారు. డీఎంకే ప్రభుత్వం అనుకుంటే విజయ్‌ను అరెస్ట్ చేసి ఉండవచ్చన్నారు. ఈ విషయంలో విజయ్ అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు.

అన్నాడీఎంకేకు మద్దతు ప్రకటించిన టీఎంఎంఎల్

మాట్లాడుతున్న షేక్‌దావూద్

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: చెన్నై గ్రీన్‌వేస్ రోడ్డులోని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామిని తమిళ్ మానిల ముస్లిం లీగ్ (టీఎంఎంఎల్) రాష్ట్ర అధ్యక్షుడు షేక్‌దావూద్ బుధవారం కలిశారు. శాసనసభ ఎన్నికల్లో అన్నాడీఎంకేతో పొత్తు పెట్టుకోనున్నట్లు ప్రకటించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..డీఎంకే మైనారిటీ ప్రజల ను ఓటు బ్యాంకుగానే వాడుకుంటోందని, దీన్ని ముస్లిం ప్రజలకు వివరించేందుకు అన్నాడీఎంకేతో పొత్తుపెట్టుకున్నట్లు స్పష్టం చేశారు.

మహిళల భద్రతపై శిక్షణ

మాట్లాడుతున్న సజీవన

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నైలోని మహిళల భద్రతను మెరుగుపరిచేందుకు చెన్నై మహానగర పాలక సంస్థ పలు చర్యలను చేపడుతోంది. అందులో భాగంగా మహిళల భద్రత గురించి ఐదు రోజులుపాటు అవగాహన కార్యక్రమాలను జెండర్, పాలసీ ల్యాబ్ తరపున రిప్పన్ బిల్డింగ్ ప్రాంగణంలో ప్రారంభించింది. మంగళవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మహిళాభివృద్ధి సంస్థ ఎండీ సజీవన పాల్గొని మహిళల భద్రతను మెరుగుపరిచేందుకు ప్రేక్షకుల జోక్యం ప్రాధాన్యత గురించి వివరించారు. అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో 200 మందికిపైగా ఎంటీసీ డ్రైవర్లు, కండక్టర్లు, మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తీరానికి కొట్టుకొచ్చిన తాబేళ్ల కళేబరాలు

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా పొన్నేరి సమీపం పళవేర్కాడు నుంచి కాట్టుపల్లి వరకు 15 కిలోమీటర్ల దూరానికి సముద్ర తీరం ఉంది. ఈ తీరంలో అరుదైన జాతికి చెందిన ఆలివ్‌రిడ్లీ తాబేళ్లు జనవరి నుంచి ఏప్రిల్ వరకు సంతానోత్పత్తి కోసం ఒడ్డుకు చేరి గుడ్లు పొదుగుతాయి. ఈ నేపథ్యంలో లైట్‌హౌస్ ప్రాంతంలో బుధవారం 25కు పైగా తాబేళ్ల కళేబరాలు ఒడ్డుకు చేరాయి. సమాచారం అందుకున్న అటవీశాఖాధికారులు వైద్యులతో అక్కడకు చేరుకుని కళేబరాలకు పోస్టుమార్టం నిర్వహించి అక్కడే పూడ్చిపెట్టారు. మృతికి కారణాలు తెలియరాలేదు

ఎంపీ సీవీ షణ్ముగంపై క్రిమినల్ చర్యలు చేపట్టాలన్న ఉత్తర్వులు రద్దు

ప్యారిస్, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే ఎంపీ సీవీ షణ్ముగం కొన్ని నెలల క్రితం విళుపురంలో జరిగిన అన్నాడీఎంకే బూత్ కమిటీ శిక్షణ సమావేశంలో మహిళల గురించి అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు తమిళనాడు మహిళా కమిషన్‌కి ఫిర్యాదు అందింది. అనంతరం ఆయనపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని డీజీపీకి కమిషన్ లేఖ పంపింది. మహిళా కమిషన్ ఉత్తర్వులకు వ్యతిరేకంగా సీవీ షణ్ముగం మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం అన్ని తరపు వాదనలు విన్న జస్టిస్ జగదీశ్ చంద్ర.. మహిళా కమిషన్ చేపట్టిన దర్యాప్తులో విధానపరమైన లోపాలు ఉన్నాయని పేర్కొంటూ కమిషన్ ఉత్తర్వులను రద్దు చేశారు.

పళనిలో జపనీయుల ప్రత్యేక పూజలు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: దిండుగల్ జిల్లా పళని అడివారంలోని పులిప్పాణి సిద్ధర్ జీవసమాధి, ఆశ్రమం ఉన్నాయి. ఇక్కడ బుధవారం ఉదయం ప్రపంచశాంతి కాంక్షిస్తూ శ్రీలశ్రీ శివానంద పులిప్పాణి పాత్ర స్వామిగల్ నేతృత్వంలో జపాన్ ఆధ్యాత్మిక గురువు గోపాల్ పిళ్లై సుబ్రమణియన్ నేతృత్వంలో జపాన్ దేశానికి చెందిన జపాన్ శివ ఆధీనం బాలకుంబ గురుముని, వారి 50మందికిపైగా శిష్యులు ప్రత్యేక యాగపూజలు నిర్వహించారు. అనంతరం కొండపై ఆలయానికి వెళ్లి దండాయుధపాణి స్వామిని దర్శించుకున్నారు.

యాగపూజలో పాల్గొన్న జపాన్ భక్తులు

వైభవంగా వనభోజన ఉత్సవం

అమ్మవారి వెంట పొంగలి సామగ్రితో వెళ్తున్న మహిళలు

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై జిల్లా ఇంద్రవనం గ్రామంలో ఏటా వనభోజన మహోత్సవం వైభవంగా జరుగుతుంది. ఈ ఏడాది ఉత్సవం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఉదయం గ్రామస్థులు పద్మావతి సమేత శ్రీనివాస పెరుమాళ్ ఆలయం వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి అమ్మవారికి పొంగలి పెట్టడానికి కావలసిన సామగ్రిని తలపై పెట్టుకుని పద్మావతి అమ్మవారిని అలంకరించి ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం పొంగలిని అమ్మవారికి సమర్పించారు. సాయంత్రం గ్రామానికి చేరుకున్నారు.

మద్రాసు వర్సిటీలో అంతర్జాతీయ సాహితీ సదస్సు



సదస్సు సంచిక ఆవిష్కరిస్తున్న అతిథులు, విస్తాలి శంకరరావు

టీనగర్, న్యూస్‌టుడే: మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో ‘మాస్టర్ శార్వరి సాహిత్యం-సమాలోచన’ అంశంపై మూడు రోజుల అంతర్జాతీయ సాహితీ సదస్సు బుధవారం ప్రారంభమైంది. వర్సిటీ తెలుగుశాఖ అధ్యక్షులు ఆచార్య విస్తాలి శంకరరావు అధ్యక్షతన ముఖ్య అతిథిగా వి చ్చేసిన కాట్రగడ్డ ప్రసాద్ సదస్సు సంచికను ఆవిష్కరించారు. భాజపా నాయకుడు పొంగులేటి సుధాకర్ రెడ్డి, డా.వాసిలి వసంతకుమార్, కందనూరు మధు, ఆచార్య శ్రీపాద జయప్రకాష్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఆచార్య సాగి కమలాకర శర్మ కీలకోపన్యాసం చేశారు. వివిధ సెషన్లలో 18 మంది పరిశోధకులు తమ పత్రాలను సమర్పించారు. తొలి రోజు మొదటి సమావే శం జీవీజీకే మూర్తి అధ్యక్షతన, రెండో సమావేశం డా.ఎన్.ఎలిజబెత్ జయకుమారి, మూడో సమావేశం డా.తిరుమల ఆముక్తమాల్యదల అధ్యక్షతన జరిగాయి.

మంత్రి కేఎన్ నెహ్రూపై చర్యలేవీ?

అనిశాకు అన్నాడీఎంకే లేఖ

సైదాపేట, న్యూస్‌టుడే: హైకోర్టు ఆదేశించినా కేఎన్ నెహ్రూపై కేసు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నిస్తూ అవినీతి నిరోధకశాఖకు అన్నాడీఎంకే లేఖ రాసింది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌శాఖలో ఉద్యోగాల భర్తీలో భారీగా అవినీతి జరిగిందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆధారాలు సమర్పించింది. ఆ ప్రకారం కేఎన్ నెహ్రూ తదితరులపై అవినీతి నిరోధకశాఖ కేసు నమోదు చేయాలని మద్రాసు హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌శాఖ రూ.1,020 కోట్ల అవినీతిపై అన్నాడీఎంకే తరపున సీబీఐని ఆశ్రయించనున్నట్లు అవినీతి నిరోధకశాఖకు అన్నాడీఎంకే తరపున ఆ పార్టీ ఎంపీ ఇన్బదురై లేఖ రాశారు. అందులో... హైకోర్టు ఆదేశించినా కేఎన్ నెహ్రూ తదితరులపై ఎందుకు కేసు నమోదు చేయలేదని ప్రశ్నించారు. ఇలా చేయడం నేరస్థులకు సాయం చేయడమవుతుందని చెప్పారు.

మార్చి 1న ఆరోవిల్‌లో అంతర్జాతీయ ఆధ్యాత్మిక మహోత్సవం

ప్రారంభించనున్న ప్రధాని మోదీ

వేళచ్చేరి, న్యూస్‌టుడే: విళుపురం జిల్లా ఆరోవిల్‌లో మార్చి 1వ తేదీ 2వ అంతర్జాతీయ ఆధ్యాత్మిక మహోత్సవం-2026ను భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఆరోవిల్ నిర్వాహకులు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఆరోవిల్ 150వ వార్షికోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వ అనుమతితో ప్రధానమంత్రి మోదీ నేతృత్వంలో పుదుచ్చేరి ప్రభుత్వం, కేంద్ర కళలు, సాంస్కృతికశాఖ, ఆరోవిల్ ట్రస్ట్ సం యుక్తంగా ఈ ఉత్సవాలను 3 రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపా రు. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీలో ఉన్న లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్‌షా, నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్, పలువురు ఆధ్యాత్మికవేత్తలు, తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి, పుదుచ్చేరి సీఎం రంగసామి, ఆరోవిల్ ట్రస్ట్ కార్యదర్శి, ఉన్నతస్థాయి కమిటీ సభ్యురాలు జయంతి ఎస్ రవి తదితరులు ఆధ్యాత్మిక మహోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు.

అధునాతన ఆస్పత్రి ప్రారంభించిన ఉదయనిధి

కార్తికకు ఆర్థిక సాయం అందిస్తున్న ఉదయనిధి

సైదాపేట, న్యూస్‌టుడే: చెంగల్పట్టు జిల్లా షోలింగనల్లూరులో రూ.66.50 కోట్ల వ్యయంతో నిర్మించిన సబర్బన్ ఆస్పత్రిని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ బుధవారం ప్రారంభించారు. ఆరు అంతస్తులతో కూడిన ఆస్పత్రి భవనంలో 100 పడకలు, ప్రమాద, అత్యవసర చికిత్సా విభాగాలు తదితర పలు వసతులు ఉన్నాయి. అదేవిధంగా కన్నగి నగర్‌లో రూ.75 లక్షల వ్యయంతో నిర్మించిన కబడ్డీ మైదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భారత జట్టు పసిడి పతకం సాధించడంలో కీలకపాత్ర పోషించిన క్రీడాకారిణి కార్తికకు రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు.

తిరుపత్తూరు కోర్టుకు బాంబు బెదిరింపు

వేలూర్: తిరుపత్తూరులోని జిల్లా న్యాయస్థానముల సముదాయంలో బాంబు పెట్టినట్లు బుధవారం ఉదయం కోర్టు ఈ-మెయిల్‌కు సందేశం వచ్చింది. అప్రమత్తమైన పోలీసులు, బాంబ్ స్క్వాడ్ కోర్టుల లోపల, ఆవరణలో ఉన్నవారిని బయటకు పంపి క్షుణంగా తనిఖీ చేశారు. ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు.

● **కోవై న్యాయస్థానానికి...** ట్రిప్లికేన్: కోయంబత్తూరు రేస్‌కోర్స్ ప్రాంతంలో న్యాయవాదుల శిక్షణ కేంద్రం ఉంది. ఈ కేంద్రం ఈ-మెయిల్‌కు.. కోర్టు ప్రాంగణంలో ఉంచిన బాంబు పేలబోతుందని బుధవారం సందేశం వచ్చింది. వెంటనే రేస్‌కోర్స్ పోలీసులు, బాంబ్ స్క్వాడ్ క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఎలాంటి పేలుడు వస్తువులు లభించలేదు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తెలుగువారిని గౌరవించే పార్టీకే మద్దతు

అభ్యర్థులను పరిచయం చేస్తున్న ఈవీఎస్ రాజ్‌కుమార్ నాయుడు

టీనగర్, న్యూస్‌టుడే: తెలుగు వారిని గౌరవించే పార్టీకే తమ మద్దతు ఉంటుందని తమిళ్ తెలుగు నేషనల్ పార్టీ అధ్యక్షుడు ఈవీఎస్ రాజ్‌కుమార్ నాయుడు తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని తమ పార్టీ తరపున 53 మంది అభ్యర్థులను సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. చెన్నైలో బుధవారం కొంత మందిని పరిచయం చేశారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో తమ పార్టీ 150 నియోజకవర్గాల్లో పోటీ చేసే దిశగా సన్నాహాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పలు నియోజకవర్గాల్లో విజయాలను నిర్ణయించే శక్తి తమ పార్టీకి ఉందన్నారు. ఏ కూటమితో పొత్తు పెట్టుకోవాలో ఇంకా నిర్ణయించలేదన్నారు. తమిళనాడులో తెలుగువారు సుమారు 2కోట్ల మందికి పైగా ఉన్నారని, తమ సమాజాన్ని అగౌరవపరిస్తే సహించేది లేదన్నారు. నామ్ తమిళర్ కట్చి నేత సీమాన్ లాంటి వారు చేసే విమర్శలకు తాను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. తెలుగువాడినైనా తమిళగడ్డపై పుట్టిన కారణంగా ఇక్కడ పోటీ చేసేందుకు తనకు అన్ని విధాలా హక్కులు ఉన్నాయన్నారు.

‘ఇండియా ఏఐ ఇంపాక్ట్’ సదస్సులో ‘ఐఐటీఎం’ కీలకపాత్ర

డాక్టర్ డెమిస్ హస్సాబిస్‌తో సంభాషిస్తున్న బి.రవీంద్రన్

వడపళని, న్యూస్‌టుడే: న్యూదిల్లీలో ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు జరిగిన ‘ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026’లో సురక్షిత, విశ్వసనీయమైన ‘ఏఐ’పై జరిగిన చర్చలను ముందుకు తీసుకెళ్లడంలో ఐఐటీ మద్రాస్‌లోని ‘సెంటర్ ఫర్ రెస్పాన్సిబుల్ ఏఐ(సీఈఆర్ఏఐ)’ కీలకంగా వ్యవహరించింది. కేంద్రంలోని ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వశాఖ తరపున ఇండియా ఏఐ మిషన్ కింద నిర్వహించిన సమ్మిట్‌కు ‘సీఈఆర్ఏఐ’ నాలెడ్జ్ పార్టనర్‌లలో ఒకటిగా పనిచేయడం గమనార్హం. సీఈఆర్ఏఐ అనేది వాధ్వానీ స్కూల్ ఆఫ్ డేటా సైన్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(డబ్ల్యూఎస్ఏఐ) ఐఐటీ మద్రాస్‌లోని వర్చువల్ ఇంటర్ డిసిప్లినరీ పరిశోధన కేంద్రం. ఈ కేంద్రం బాధ్యతాయుతమైన, సురక్షితమైన, విశ్వసనీయమైన ఏఐ వ్యవస్థలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించింది. దిల్లీలో జరిగిన సదస్సులో సీఈఆర్ఏఐ ప్రత్యేక స్టాల్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఏఐ సాంకేతికతలను అభివృద్ధి చేసేందుకు ఉద్దేశించిన కేంద్రం పరిశోధనా కార్యక్రమాలు, విధానపరమైన పని, సహకార ప్రయత్నాలను స్టాల్‌లో ఏర్పాటు చేసింది. పరిశోధన సింపోజియం కీనోట్‌లో భాగంగా ఐఐటీ మద్రాస్, వాధ్వానీ స్కూల్ ఆఫ్ డేటా సైన్స్, ఏఐ, సీఈఆర్ఏఐ హెడ్, ఆచార్యులు బి.రవీంద్రన్... గూగుల్ డీప్‌మైండ్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు, డాక్టర్ డెమిస్ హస్సాబిస్‌తో భవిష్యత్తులో ఏఐ ప్రభావంపై సం భాషించారు. దేశంలో ఈ స్థాయిలో ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌ను నిర్వహించడం ఇదే మొదటిసారని, సదస్సులో ‘జ్ఞాన భాగస్వాములుగా’ ఉండటం చాలా సంతోషంగా ఉందని రవీంద్రన్ పేర్కొన్నారు.

న్యూట్రిషన్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

వడపళని, న్యూస్‌టుడే: కేంద్ర పర్యాటక విభాగ ఆధీనంలోని స్వయం ప్రతిపత్తి సంస్థ, చెన్నైలోని ‘ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ కేటరింగ్ టెక్నాలజీ అండ్ అప్లైడ్ న్యూట్రిషన్’ రెండు సంవత్సరాల ఎమ్మెస్సీ హాస్పిటాలిటీ అడ్మినిస్ట్రేషన్, మూడేళ్ల బీఎస్సీ హాస్పిటాలిటీ అండ్ హోటల్ మేనేజ్‌మెంట్, ఏడాదిన్నర డిప్లొమా కోర్సు ఫుడ్ ప్రొడక్షన్ అండ్ పాటిస్సెరీ, బేకరీ అండ్ కాన్ఫెక్షనరీ, ఏడాదిన్నర ఫుడ్ ప్రొడక్షన్ అండ్ పాటిస్సెరీ క్రాఫ్ట్ కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఎమ్మెస్సీ, బీఎస్సీ డిగ్రీ కోర్సులకు ‘జాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్(జేఈఈ)’ ద్వారా ప్రవేశాలు జరుగుతాయి. అభ్యర్థులు https:///exams.nta.nic.in/nchm-jee లింకు ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

జీవన్మృతురాలి అవయవాల దానం

వెన్బ (పాతచిత్రం)

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కోయంబత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ 73వ వార్డు కౌన్సిలర్, టౌన్ ప్లానింగ్ కమిటీ ఛైర్మన్‌గా ఉన్న సంతోశ్ ఆలియాస్ సోము కుమార్తె వెన్బ(8). బాలికకు సోమవారం అకస్మాత్తుగా తలనొప్పి, విరేచనాలు అయ్యాయి. వెంటనే బాలికను రేస్‌కోర్స్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ పరీక్షించిన వైద్యులు మెదడులో రక్తస్రావమైనట్లు తెలిపారు. వెంటనే సంతోశ్ కుమార్తెను అవినాశిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ బాలిక జీవన్మృతి చెందింది. బాలిక అవయవాలను దానం చేయడానికి కుటుంబీకులు ముందుకొచ్చారు. ఆ మేరకు కిడ్నీ, కాలేయం, కళ్లను తొలగించిన వైద్యులు నలుగురికి అమర్చారు.

ఇండిగో విమానంలో పనిచేయని ఏసీ

4 గంటలపాటు ప్రయాణికుల అవస్థ

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై నుంచి సింగపూర్ వెళ్లాల్సిన ఇండిగో విమానంలో మంగళవారం ఉదయం ఏసీ పనిచేయకపోవడం, పైలట్ అందుబాటులో లేకపోవడంతో నాలుగు గంటలు ఆలస్యంగా బయల్దేరింది. దీంతో అందులో వెళ్లాల్సిన 198 మంది ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. మంగళవారం ఉదయం 7.20 గంటలకు చెన్నై విమానాశ్రయం నుంచి ప్రయాణికులతో విమానం బయలుదేరడానికి సిద్ధంగా ఉన్న సమయంలో ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థ పనిచేయలేదు. దీంతో క్యాబిన్‌లో వేడి పెరిగింది. ప్రయాణికులు పైలట్‌కు ఫిర్యాదు చేయగా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కు సమాచారం అందజేశారు. విమానాన్ని నిలిపిన తర్వాత తలుపులు తెరుచుకున్నాయి. తన విధుల సమయం ముగిసిందని, సమస్యను సరిచేసిన తర్వాత మరో పైలట్ విమానాన్ని నడుపుతారని ఆయన వెళ్లిపోయారు. సమస్య వెంటనే పరిష్కరించినా పైలట్ అందుబాటులో లేకపోవడంతో విమానం నాలుగు గంటలు ఆలస్యంగా బయలుదేరి వెళ్లింది.

(c) eenadu

సెట్స్‌పైకి పురుషన్

చెన్నై, న్యూస్‌టుడే: దర్శకుడు సుందర్.సి దర్శకత్వంలో విశాల్, తమన్నా జంటగా నటిస్తున్న చిత్రం 'పురుషన్'. ఓ ముఖ్యమైన పాత్రలో యోగిబాబు నటిస్తున్నారు. హిప్ హాప్ ఆది సంగీతం అందిస్తున్నారు. తమిళం, తెలుగు భాషల్లో రూపొందుతున్న ఈ చిత్రాన్ని అవ్నీ సినిమాక్స్, బెంజ్ మీడియా సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. గత నెల టీజర్ విడుదలైన నేపథ్యంలో చిత్రీకరణ పనులు చెన్నైలో ప్రారంభమైనట్లు విశాల్ తన 'ఎక్స్'లో వెల్లడించారు.

సుందర్.సి, విశాల్, హిప్‌హాప్ ఆది

ఓ బటర్‌ఫ్లై ట్రైలర్ విడుదల

చెన్నై: విజయ్ రంగనాథన్ కథ రాసి దర్శకత్వం వహించిన చిత్రం 'ఓ బటర్‌ఫ్లై'. ఇందులో నివేదిత సతీశ్, ఖిబి, నాజర్, లక్ష్మీప్రియ, చంద్రమౌళి, గీతా కైలాసం తదితరులు ముఖ్యమైన కథాపాత్రల్లో నటించారు. భార్యాభర్తల మధ్య ప్రేమ, బాధతో కూడిన అంశాలతో ఈ చిత్రాన్ని రూపొందించారు. వైశాక్ సోమనాథ్ సంగీతం అందించారు. చిత్రాన్ని మార్చి 6న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ నేపథ్యంలో ట్రైలర్‌ను బుధవారం విడుదల చేసింది.

అలరిస్తున్న యూత్ పాట అన్‌ప్లగ్డ్ వెర్షన్

చెన్నై: నటుడు కరుణాస్ కుమారుడు కెన్ కరుణాస్ కథ రాసి దర్శకత్వం వహించిన చిత్రం 'యూత్'. నాయకుడిగా నటించారు కూడా. ఇందులోని తొలి సింగిల్ 'ముట్ట కలక్కి' పాటను ఇటీవల చిత్రబృందం విడుదల చేసింది. ఈ పాటను కెన్ కరుణాస్ రాసి పాడటం గమనార్హం. చిత్రం మార్చిలో విడుదల కానున్న నేపథ్యంలో తొలి సింగిల్ అన్‌ప్లగ్డ్ (ఎలక్ట్రిక్ పరికరాలకు బదులుగా ఆకౌస్టిక్ పరికరాలను ఉపయోగించి ప్రత్యక్ష ప్రదర్శన లేదా రికార్డింగ్) వెర్షన్ వీడియోను చిత్ర సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్‌కుమార్ విడుదల చేశారు. ఈ వెర్షన్‌లో పాటను జీవీ ప్రకాశ్‌కుమార్ పాడారు. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరలవుతోంది.

జీవీ ప్రకాశ్‌కుమార్

ఇన్‌స్టా దేవా.. ప్రభుదేవా

చిన్నారులతో డ్యాన్స్ చేస్తున్న ప్రభుదేవా

చెన్నై: ప్రముఖ కొరియోగ్రాఫర్, నటుడు ప్రభుదేవా తరచూ కొన్ని క్యూట్ వీడియోలను తన ఇన్‌స్టా పేజీలో పోస్టు చేస్తున్నారు. ఆ మేరకు ప్రస్తుతం మరో వీడియోను పోస్టు చేశారు. అందులో... ఓ బాలుడు ఇన్‌స్టా రీల్స్ చూస్తూ 'దేవా' అని పిలవడంతో ప్రభుదేవా రావడం, అందుకు ఆ బాలుడు నువ్వు కాదు అని సమాధానం ఇవ్వడం వంటి సన్నివేశాలు ఉన్నాయి. తర్వాత ప్రభుదేవా పేరిట మరో బాలుడు వారి మధ్యకు రాగా 'ఇద్దరి మధ్యే పోటీ.. ఒకటి ఇన్‌స్టా దేవా, మరొకటి ప్రభుదేవా' అంటూ మొదటి పిల్లవాడు చెప్పడం, వారితో కలిసి ప్రభుదేవా సరదాగా స్టెప్పులు వేసే సన్నివేశం ఉంది.

ఆర్యతో నటించడం ఇష్టంలేదు: అపర్ణది

చెన్నై: బుల్లితెరలో ఆర్య పాల్గొన్న 'ఎంగ వీట్టు మాప్పిళ్లై' కార్యక్రమంలో పాల్గొని ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన నటి అపర్ణది. 'తేన్', 'జెయిల్' వంటి చిత్రాల్లో ఆమె నటించగా 'ఇరుగపట్రు' చిత్రంలోని నటన శెభాష్ అనిపించింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. ఓ రియాలిటీ షోలో నటుడు ఆర్యతో కలిసి వంద రోజులు ప్రయాణించాను. మంచి స్మృతులు ఉన్నాయని తెలిపారు. అలాంటప్పుడు ఓ ఫేక్ స్టోరీలో రొమాన్స్ లేదా చెల్లెలి కథాపాత్రల్లో నటించడానికి తనకు ఇష్టం లేదన్నారు. అందుకే ఆర్యతో కలిసి నటించడానికి ఇష్టపడటం లేదని పేర్కొన్నారు.

స్టాలిన్‌పై గౌరవముంది: విజయ్ ఆంటోనీ

చెన్నై, న్యూస్‌టుడే: రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి స్టాలిన్‌పై తనకు గౌరవం ఉందని నటుడు విజయ్ ఆంటోనీ తెలిపారు. కొరట్టూర్‌లో జరిగిన ముఖ్యమంత్రి స్టాలిన్ జన్మదిన వేడుకల బహిరంగ సభలో విజయ్ ఆంటోనీ పాల్గొని ప్రసంగించారు. రాజకీయాలకు అతీతంగా స్టాలిన్‌పై తనకు మర్యాద, గౌరవం ఉన్నాయన్నారు. ఇప్పటివరకు ఆయన ముఖం తిప్పుకునేలా, ఇతరులను బాధపెట్టేలా మాట్లాడలేదన్నారు. హుందాగా, ఆప్యాయతగా వ్యవహరిస్తారని, మానవత్వం విలువలు ఉన్న వ్యక్తి అని తెలిపారు.

పారి ఇళవళగన్ సినిమాకు అన్బే దయానా టైటిల్ ఖరారు

చెన్నై, న్యూస్‌టుడే: 'జమా' ఫేమ్ పారి ఇళవళగన్, రమ్య రంగనాథన్ నాయకానాయికలుగా నటిస్తున్న చిత్రానికి 'అన్బే దయానా' టైటిల్ ఖరారు చేశారు. చిత్రం టైటిల్ లుక్, ఫస్ట్‌లుక్ పోస్టర్లను సంగీత దర్శకుడు అనిరుధ్ ఆవిష్కరించారు. చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం బాధ్యతలను పారి ఇళవళగన్ చేపట్టారు. ఇది మిలియన్ డాలర్ స్టూడియోస్ నిర్మాణ సంస్థకు ఏడో చిత్రం. నియో క్యాస్టిల్ క్రియేషన్స్ సంస్థతో కలిసి ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తోంది. ఇదో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోందని చిత్రబృందం వెల్లడించింది. చిత్రానికి గేయరచనను మోహన్‌రాజన్, ముత్తమిళ్, భాగ్యశంకర్ అందించారు.

హంస వాహనంపై ఊరేగుతున్న స్వామివారు

హంస వాహనంపై మురుగన్ అనుగ్రహం

తిరుత్తణి, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా తిరుత్తణిలోని సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో మాసి మాస బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. 11 రోజులపాటు జరిగే ఉత్సవాల్లో ఐదో రోజైన బుధవారం ఉదయం మురుగన్ హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా మూలవర్‌కు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి, స్వర్ణ కవచంతో అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

ఇళ్లలో మరణాలకు కారణాలు తెలపాల్సిందే

ప్రజారోగ్యశాఖ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఇళ్లలో వృద్ధులు మరణిస్తే అందుకుగాను అసలు కారణం గుర్తించి నమోదు చేయడం తప్పనిసరి అని ప్రజారోగ్య శాఖ డైరెక్టర్ సోమసుందరం తెలిపారు. రాష్ట్రంలో ఏటా 6.96లక్షల మరణాలు సంభవిస్తున్నాయి. అందులో 23శాతం మంది ఆస్పత్రుల్లో మరణిస్తున్నారు. అదే సమయంలో 73శాతం మరణాలు ఇళ్లలోనే జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మరణానికి పూర్తి కారణాలను గుర్తించి ఆ ప్రాంతంలో వ్యాధి నిరోధక చర్యలు చేపట్టంపై ఆరోగ్యశాఖ దృష్టి సారించింది. మొదటి విడతగా కరూర్, కృష్ణగిరి జిల్లాల్లో 2023లో చనిపోయినవారి వివరాలు సేకరించింది. అందులో వృద్ధాప్యంతో చనిపోయారని ప్రస్తావించిన ఇళ్లను అధికారులు సందర్శించి పరిశీలించారు. మృతుడికి వచ్చిన వ్యాధి గురించి ఆరా తీశారు. దాని కారణంగానే జరిగి ఉండవచ్చని కనుగొన్నారు.

వివరాలు తప్పుగా నమోదు

దీని గురించి ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ సోమసుందరం మాట్లాడుతూ... ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ సంయుక్తంగా కరూర్, కృష్ణగిరి జిల్లాల్లోని ఇళ్లలో చనిపోయినవారి వివరాల ప్రకారం మరణానికి అసలు కారణాలను గుర్తించినట్లు తెలిపారు. ఆ విధంగా 98శాతం మంది మృతికి కారణాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. అత్యధికంగా 20శాతం మంది వరకు గుండె సంబంధిత వ్యాధులు, 7శాతం మంది మధుమేహం వలన చనిపోయినట్లు తెలిసిందన్నారు. కానీ వాళ్ల మరణానికి వృద్ధాప్యం కారణంగా నమోదు చేశారన్నారు. పెరంబలూర్, తిరునెల్వేలి తదితర 10 జిల్లాల్లో ఇలాంటి పరిశీలనే జరుగుతోందన్నారు. ఇంకా రాష్ట్ర వ్యాప్తంగా దీనిని విస్తరింపజేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇళ్లలో సంభవించే మరణాలకు కారణాలను వైద్యుడి ద్వారా నిర్ధారించి ధ్రువీకరణపత్రం పొందడం తప్పనిసరి చేస్తామన్నారు. ప్రస్తుతం మరణాలను సరిగా నమోదు చేయాలని అన్ని జిల్లాల ఆరోగ్యశాఖ అధికారులకు సూచించామన్నారు. ఈ గణంకాలు ఉంటేనే ఓ ప్రాంతంలో అత్యధికంగా మరణాలకు కారణాలను గుర్తించి అక్కడ నియంత్రణ చర్యలు తీసుకోగలమని పేర్కొన్నారు.

'సబర్బన్' ప్రయాణికుల కష్టాలు తీర్చండి

దక్షిణ రైల్వే జీఎంను కోరిన ఎంపీ దయానిధి మారన్

దయానిధి మారన్

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై ఎగ్మోర్ రైల్వే స్టేషనులో పునరాభివృద్ధి పనుల కోసం 10, 11 ప్లాట్‌ఫారాలు మూసివేయడంతో చాలా సబర్బన్ సర్వీసులు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఈ క్రమంలో డీఎంకే చెన్నై సెంట్రల్ ఎంపీ దయానిధి మారన్ బుధవారం దక్షిణ రైల్వే జనరల్ మేనేజరు ఆర్ఎన్ సింగ్‌ను కలిసి పరిస్థితిని వివరించారు. తాంబరం, చెన్నై బీచ్ మధ్య దాదాపు 60 శాతం సర్వీసులు రద్దయ్యాయని, దీనివల్ల రోజువారీ ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలిగిందని వివరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సోమవారం నుంచి రైళ్లకు అదనపు బోగీలు జత చేస్తామని జీఎం హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అదేవిధంగా దక్షిణ చెన్నై ఎంపీ తమిళచ్చి తంగపాండియన్ కూడా కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు లేఖ రాశారు. సబర్బన్ సర్వీసుల సంఖ్య 204 నుంచి 164కి, తర్వాత 115కి తగ్గిందని, రద్దీ సమయంలో కేవలం 26 షటిల్ సర్వీసులను మాత్రమే ప్రవేశపెట్టారని ఆమె వివరించారు. ఏప్రిల్ 5 వరకు తగ్గించిన షెడ్యూలుతో ప్రయాణికులపై తీవ్ర ఒత్తిడి కలుగుతుందన్నారు. చెంగల్పట్టు, దక్షిణ చెన్నైలోని కొన్ని ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు రోజుకు రెండు గంటలు అదనంగా ప్రయాణాలు చేయాల్సి వస్తోందని, కార్యాలయాలకు వెళ్లే వారు ఆలస్యంగా చేరుతున్నారని తెలిపారు. విద్యార్థులకు ప్రస్తుతం బోర్డు, సెమిస్టర్ పరీక్షల సీజన్ అని, తరగతులు, పరీక్షలకు సకాలంలో హాజరు కాలేకపోతున్నారని తెలియజేశారు. రద్దీ వేళల్లో అదనపు సర్వీసులు ప్రవేశపెట్టి, షటిల్ సర్వీసుల సంఖ్య కూడా పెంచి, సాధారణ సేవలు తిరిగి ప్రారంభమయ్యే వరకు తాత్కాలికంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

అదృశ్యమైన తల్లిని రక్షించాలని దత్త పుత్రుడు పిటిషన్

కుట్ర బయటపడటంతో రూ.లక్ష జరిమానా

ప్యారిస్, న్యూస్‌టుడే: తల్లిని రక్షించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసిన దత్త పుత్రుడికి రూ.లక్ష జరిమానా విధిస్తూ మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం తీర్పునిచ్చింది. దిండుగల్‌కి చెందిన సెల్వగణేశ్ అనే వ్యక్తి అదృశ్యమైన తన 72ఏళ్ల తల్లి జయలక్ష్మిని రక్షించాలని కోరుతూ మదురై ధర్మాసనంలో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను మంగళవారం విచారించిన న్యాయమూర్తులు జస్టిస్ ఇళంతిరైయన్, జస్టిస్ పూర్ణిమ ధర్మాసనం జారీ చేసిన ఉత్తర్వుల్లో... పిటిషనరు పేర్కొన్న జయలక్ష్మి(72)కి వివాహం కాలేదని, భారీగా ఆస్తులున్నాయని, అసిస్టెంట్ ప్రొఫెసరుగా పనిచేసిన ఆమె సెల్వగణేశ్‌ని దత్తత తీసుకున్నారని తెలిపారు. అయితే ఆమెను బెదిరించి కొన్ని ఆస్తులను సెల్వగణేశ్ స్వాధీనం చేసుకున్నారని, ఇందుకు భయపడి జయలక్ష్మి వృద్ధాశ్రమాన్ని ఆశ్రయించారని తెలిపారు. తల్లి కనిపించలేదని పిటిషనరు కోర్టుని ఆశ్రయించారని చెప్పారు. జయలక్ష్మిని పోలీసులు కోర్టులో హాజరుపరచగా.. సెల్వగణేశ్ గుణం తెలియకుండా దత్తత తీసుకున్నానని, అతని వల్ల తన ప్రాణాలకు ప్రమాదమని వృద్ధాశ్రమంలో చేరినట్లు ఆమె తెలిపినట్లు చెప్పారు. అదేవిధంగా చట్టవిరుద్ధంగా తనను బలవంతం చేసి సంతకం చేయించుకున్న పత్రాలను రద్దు చేయాలని ఆమె కోరినట్లు చెప్పారన్నారు. కాబట్టి హెబియస్ కార్పస్ పిటిషన్‌ను కొట్టివేసి పిటిషనరుకి రూ.లక్ష జరిమానా విధిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా జయలక్ష్మితో బలవంతంగా సంతకాలు తీసుకున్న పత్రాల వ్యవహారమై దిండుగల్ జిల్లా రిజిస్ట్రార్ తగిన చర్యలు చేపట్టాలని, అదేవిధంగా దిండుగల్ పోలీసులు వృద్ధురాలి ఫిర్యాదు మేరకు పిటిషనరుపై తగిన చర్యలు చేపట్టాలని, ఆమెకి పోలీసు భద్రత కల్పించాలని ఆదేశించారు. ఈ విషయమై దిండుగల్ జిల్లా ఎస్పీ నివేదిక దాఖలు చేయాలని పేర్కొంటూ తదుపరి విచారణను జూన్ 2కి వాయిదా వేశారు.

హోసూర్‌లో జాతీయ స్థాయి చెస్ పోటీలు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కృష్ణగిరి జిల్లా హోసూర్‌లో 13వ జాతీయ స్థాయి అమెచ్యూర్ చెస్ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. జిల్లా చెస్ అసోసియేషన్, తమిళనాడు చెస్ అసోసియేషన్ సంయుక్తంగా ఓ ప్రైవేట్ కళాశాల ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నాయి. పోటీలను తమిళనాడు చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు, శక్తి గ్రూప్స్ అధినేత డాక్టర్ మానిక్కం, ప్రధాన కార్యదర్శి స్టీఫన్ బాలసామి, మాజీ అధ్యక్షుడు సుందర్ తదితరులు ప్రారంభించారు. మార్చి 1వ తేదీ వరకు జరగనున్న పోటీలను 9 రౌండ్‌లలో జరుపుతారు. ప్రతి విభాగంలో విజేతలు అంతర్జాతీయ స్థాయి పోటీలకు అర్హులవుతారని నిర్వాహకులు తెలిపారు.

అన్నామలై వర్సిటీ ఉద్యోగుల ధర్నా

వేళచ్చేరి, న్యూస్‌టుడే: కడలూర్ జిల్లా చిదంబరంలోని అన్నామలై విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్లు, ఇతర ఉద్యోగుల సమాఖ్య తరపున కోర్కెల సాధనకు బుధవారం వర్సిటీ ప్రాంగణంలో ధర్నా చేపట్టారు. సమాఖ్య సమన్వయకర్త ప్రొఫెసర్ సుబ్రమణియన్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా 15ఏళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు, వాటి ప్రయోజనాలు, పింఛన్లను చెల్లించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు.

జోనల్ అధికారులకు శిక్షణ శిబిరం

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లాలో 10 శాసనసభ నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ నియోజకవర్గాల జోనల్ అధికారులకు పోలింగ్‌కు సంబంధించి ప్రత్యేక శిక్షణ శిబిరం తిరువళ్లూర్ కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించారు. కలెక్టర్ ప్రతాప్ అధ్యక్షత వహించారు. డీఆర్వో సురేశ్, ఆవడి డిప్యూటీ పోలీసు కమిషనర్ ఫెరోజ్‌ఖాన్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

వేలూర్ కార్పొరేషన్ సమావేశం

వేలూర్: వేలూర్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం బుధవారం మేయర్ సుజాత నేతృత్వంలో జరిగింది. ఏర్పాటైంది. ఎమ్మెల్యే కార్తికేయన్ ముఖ్య అతిథి హాజరయ్యారు. 112 అభివృద్ధి ప్రాజెక్టులను మేయర్ ప్రకటించారు. దీంతో సమావేశం ముగిసింది. డిప్యూటీ మేయర్ సునీల్‌కుమార్, కమిషనర్ లక్ష్మణన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కోలాహలంగా మంజువిరట్టు

వేలూరు, న్యూస్‌టుడే: తిరుపత్తూరు జిల్లా ఒడుకత్తూరు సమీపం చందనవాడి గ్రామంలో బుధవారం మంజువిరట్టు పోటీలు జరిగాయి. ఎమ్మెల్యే నందకుమార్ ప్రారంభించారు. 200కు పైగా ఎద్దులు పాల్గొన్నాయి. గెలుపొందిన ఎద్దుల యజమానులకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు.

ఏనుగు దాడిలో మహిళ మృతి

ముత్తమ్మాల్ (పాతచిత్రం)

విల్లివాక్కం: ఈరోడ్ జిల్లా సత్యమంగళం సమీపం బంగ్లాపుదూర్‌కు చెందిన ముత్తమ్మాల్(60) కేర్మాళం అటవీ ప్రాంతం సుజిల్‌కరైలోని తన బంధువు కణ్ణయ్యన్ ఇంట్లో జరుగుతున్న వివాహ వేడుకలో పాల్గొనడానికి కనకరాజ్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై మంగళవారం రాత్రి బయల్దేరింది. వైద్యనాథపురం ప్రాంతంలో రోడ్డు పక్కన ఏనుగును కనిపించడంతో భయాందోళన చెందారు. ఉన్నట్టుండి ఏనుగు పైకి దూసుకురావడంతో ఇద్దరు వేర్వేరు మార్గాల్లో పరుగుతీశారు. ఏనుగు ముత్తమ్మాల్‌ని వెంబడించి దాడి చేయడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం మేరకు అక్కడకు చేరుకున్న అటవీశాఖ సిబ్బంది ఏనుగును అడవిలోకి తరిమారు. కడంబూర్ పోలీసులు ముత్తమ్మాల్ మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొని వ్యాపారి...

రెడ్‌హిల్స్: చెన్నై నమ్మళ్వార్‌పేటకు చెందిన జగన్నాథ్(45) చిరు వ్యాపారి. ఈయన తన అత్త దేవనాయకితో కలిసి ద్విచక్ర వాహనంపై తిరువళ్లూర్ జిల్లా పెరియపాళ్యం సమీపం సిరువాపురిలోని బాలసుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి వెళ్లారు. అక్కడ స్వామివారి దర్శనం చేసుకుని చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిలో వేల్‌పాయింట్ ప్రాంతంలో వెళ్తుండగా లారీ ఢీకొట్టడంతో జగన్నాథ్ అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడ్డ దేవనాయకిని స్థానికులు చెన్నై స్టాన్లీ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఘటనపై కవరప్పేట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చెరువులో పడి బాలుడు...

గుమ్మిడిపూండి: తిరువళ్లూర్ జిల్లా గుమ్మిడిపూండి సమీపం తేర్వాయ్‌కండ్రిగకు చెందిన అడుగురాజ్ బాతుల వ్యాపారి. గ్రామ పొలిమేరలోని చెరువు కట్ట వద్ద గుడారం వేసుకుని నివాసం ఉంటున్నాడు. ఇతని కుమారుడు దేవరాజ్(7) మంగళవారం సాయంత్రం చెరువు కట్టపై ఆడుకుంటూ అదుపుతప్పి చెరువులో పడి మునిగిపోయాడు. పాదిరివేడు పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టానికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో ఎలక్ట్రీషియన్...

రెడ్‌హిల్స్: తిరువళ్లూర్ సమీపం రామతండలానికి చెందిన నందకుమార్(21) ఎలక్ట్రీషియన్. ఈయన తన ఇంటి వెనుక వేలాడుతున్న విద్యుత్తు తీగను సరి చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. పుల్లరంబాక్కం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బస్సులోంచి పడి పదో తరగతి విద్యార్థి...

ఆర్కేనగర్: పుదుకోట జిల్లా ఆలంగుడికి చెందిన అళగర్ కుమారుడు పువియరసు(15) వెంకటాకుళంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. ఇదిలా ఉండగా బుధవారం 10వ తరగతి ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతుండటంతో బాలుడు ఉదయాన్నే పాఠశాలకు ప్రైవేట్ బస్సులో బయలుదేరాడు. ఫుట్‌బోర్డుపై ఉన్న పువియరసు కుప్పకుడి ప్రాంతంలోని మలుపులో అదుపుతప్పి కిందపడ్డాడు. గాయపడిన బాలుడిని ప్రయాణికులు ఆలంగుడి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు మృతిచెందినట్లు నిర్ధారించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాముకాటుకు వృద్ధురాలు...

విల్లివాక్కం: ఈరోడ్ జిల్లా నంబియూర్ సమీపం సాణార్‌పుదూర్ ప్రాంతానికి చెందిన మురుగన్ భార్య అయ్యమ్మాల్(60) కూలీ. ఈ నెల 18వ తేదీ రాత్రి కొబ్బరిమట్టలు పేర్చుతుండగా పాము కాటేసింది. దీంతో కుటుంబీకులు పెరుందురై ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్సకు కోవై ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు.

గాలి నింపుతుండగా లారీ టైర్ పేలి యువకుడు...

ట్రిప్లికేన్: కోయంబత్తూరు జిల్లా పొళ్లాచ్చి సమీపం ఊంజవేలాంపట్టికి చెందిన శక్తివేల్ పంక్చర్ దుకాణం నడుపుతున్నారు. ఇక్కడ బిహార్ రాష్ట్రానికి చెందిన మోహన్ కుమార్(18) అనే యువకుడు ఐదు రోజుల క్రితం పనిలో చేరాడు. బుధవారం లారీ టైర్‌కు గాలి నింపుతుండగా పీడనం ఎక్కువై టైర్ పేలింది. ఆ ధాటికి మోహన్‌కుమార్ దూరంగా ఎగిరిపడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతన్ని స్థానికులు పొళ్లాచ్చి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు మృతిచెందినట్లు తెలిపారు. పొళ్లాచ్చి ఉత్తర పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రేమించలేదని యువతి గొంతు కోసిన ప్రేమోన్మాది

ఉరేసుకుని ఆత్మహత్య

వేలూర్, న్యూస్‌టుడే: వేలూర్ నగరం సమీపం తొరప్పాడి ప్రాంతానికి చెందిన 19ఏళ్ల యువతి ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ రెండో ఏడాది చదువుతోంది. వేలూర్ జిల్లా అరియలూరు ప్రాంతానికి చెందిన విఘ్నేష్ అలియాస్ విక్కీ(19) ప్లస్‌టూ వరకు చదివి ఖాళీగా ఉన్నాడు. ఇతను తనను ప్రేమించాలంటూ యువతి వెంటపడి వేధిస్తున్నాడు. ఇదిలా ఉండగా బుధవారం యువతి కళాశాలకు వెళ్తుండగా వెంటపడి తనను ప్రేమించకుంటే హత్య చేస్తానని బెదిరించాడు. ఆమె నిరాకరించడంతో వెంట తెచ్చిన కత్తితో గొంతు కోసి పారిపోయాడు. తీవ్ర గాయంతో తల్లిదండ్రులకు ఫోన్ చేసి విషయం చెప్పింది. స్థానికులు వేలూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం ఇంటికెళ్లిన విఘ్నేష్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అరియలూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధురాలి ఆత్మాహుతి

గిండి, న్యూస్‌టుడే: తూత్తుకుడి జిల్లా ముడుక్కుపట్టికి చెందిన పేచ్చియమ్మాల్(82) భర్త ఆరేళ్ల క్రితం మరణించారు. పిల్లలు వేర్వేరు ప్రాంతాల్లో ఉంటూ పట్టించుకోవట్లేదు. ఒంటరిగా జీవిస్తున్న పేచ్చియమ్మాల్ జీవితంపై విరక్తితో ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మాహుతికి పాల్పడింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రేమ పేరుతో మహిళను మోసగించిన యువకుడు

రూ.4 కోట్ల విలువైన ఆభరణాలతో పరారీ

అరెస్టయిన సంగీత, అంకిత్

అన్నానగర్, న్యూస్‌టుడే: చెన్నై వేప్పేరిలోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న ఓ వ్యాపారి భార్య అదే అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న దిలీప్ అనే వ్యక్తితో ప్రేమలో పడింది. అతను అడిగినప్పుడల్లా బంగారు నగలు ఇవ్వసాగింది. ఈ విధంగా మొత్తం రూ.4 కోట్ల విలువైన కిలో బంగారం, వజ్రాల నగలు, 2.5 కిలోల వెండి రాబట్టాడు. కొన్ని కారణాలతో ఆ మహిళ దిలీప్‌తో సంబంధం తెంచేసుకుంది. దీంతో దిలీప్ సంబంధం కొనసాగించకుంటే తనతో సన్నిహితంగా ఉన్న ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పెడతానని బెదిరించాడు. దీంతో భయపడిన మహిళ వేప్పేరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. దిలీప్, అతని సోదరుడు అంకిత్, తల్లి సంగీత కలిసి ప్రణాళిక ప్రకారం మహిళను మోసగించారని తేలింది. దిలీప్ పరారీలో ఉండగా సంగీత, అంకిత్‌లను పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వారి నుంచి రెండు సెల్‌ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరినీ మంగళవారం కోర్టులో హాజరుపరచి జైలుకు తరలించారు.

క్రైం కార్నర్

సిగరెట్ తాగొద్దని మందలించడంతో ప్రియుడిని రౌడీలతో కొట్టించిన మహిళ

గిండి, న్యూస్‌టుడే: చెన్నై రాయపేటకు చెందిన బాలు అనే వ్యక్తి భార్యతో విడాకులు తీసుకున్నారు. తర్వాత ఓ పాఠశాల ఉపాధ్యాయినితో స్నేహమేర్పడింది. కొన్ని రోజులకు ఆమెకు ఐటీ కంపెనీలో ఉద్యోగం వచ్చింది. అనుకోకుండా ఓ రోజు కంపెనీకి వెళ్లిన బాలు ఆమె సిగరెట్ తాగుతుండటం చూసి మందలించాడు. దీంతో ఆగ్రహించిన మహిళ రౌడీలను పురమాయించి బాలుపై దాడి చేయించింది. బాధితుడి ఫిర్యాదుతో రాయపేట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

స్నేహితుడిని హత్య చేసిన ఐదుగురి అరెస్టు

అరెస్టయిన నిందితులు

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: కోయంబత్తూర్ జిల్లా పెరియనాయకన్‌పాళైయం సమీపం పెట్టపురానికి చెందిన ఆంథోని(40) అన్నానగర్ అటవీ ప్రాంతంలో గత 15వ తేదీ స్నేహితులు శివకుమార్, శేఖర్, పచ్చైయన్, సూర్య, జీవాతో కలిసి మద్యం తాగాడు. అప్పుడు నగదు విషయంలో వారి మధ్య గొడవ జరిగింది. స్నేహితులు ఐదుగురు కలిసి ఆంథోనిపై తీవ్రంగా దాడి చేశారు. తర్వాత అతని కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి ఆంథోని స్పృహకోల్పోయినట్లు చెప్పారు. వెంటనే ఆంథోని భార్య శరణ్యాదేవి బంధువుల సాయంతో అక్కడకు చేరుకుని ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గంమధ్యలో మృతి చెందాడు. ఒంటిపై గాయాలను చూసి అనుమానించిన కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు దర్యాప్తు చేపట్టి నిందితులు ఐదుగురిని అరెస్టు చేశారు.

దోపిడీకి పాల్పడిన ఇద్దరు...

గిండి: తూత్తుకుడి జిల్లా పుదుకోటకు చెందిన ముత్తుకృష్ణన్, ఇతని భార్య మందిరముత్తు కొత్తగా నిర్మించిన ఇంటిని చూడటానికి నడిచి వెళ్తుండగా ఎదురుగా బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు మందిరముత్తు మెడలోని రెండు బంగారు గొలుసులను లాక్కెళ్లారు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు వెంటనే దర్యాప్తు చేపట్టి నిందితులు దళవాయ్‌రాజ్, మురుగన్‌లను మూడు గంటల వ్యవధిలోనే పట్టుకున్నారు.

పన్ను చెల్లిస్తానని రూ.5 లక్షలు కాజేసిన నిందితుడు...

ప్రభు

అన్నానగర్: చెన్నై అశోక్‌నగర్‌కు చెందిన బాబు అనే వ్యక్తి స్థానికంగా ఓ కంపెనీ నడుపుతున్నారు. ఆయన సంస్థ పన్నును కోవిలంబాక్కంలోని మరో సంస్థకు చెందిన ప్రభు ద్వారా చెల్లించేవాడని తెలుస్తోంది. 2024లో రూ.2.13లక్షలు, 2025లో రూ.3.51లక్షల పన్ను చెల్లించమని ప్రభుకు డబ్బులు ఇవ్వగా అతను పన్ను చెల్లించినట్లు నకిలీ రసీదులను వాట్సాప్‌లో పంపాడు. ఈ క్రమంలో బాబు రెవెన్యూ కార్యాలయానికి వెళ్లగా గత రెండేళ్లుగా పన్ను చెల్లించలేదని అధికారులు తెలిపారు. దీంతో ఆయన అశోక్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేపట్టి ప్రభును మంగళవారం అరెస్టు చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరచి జైలుకు తరలించారు.

ఘరానా దొంగ...

తిరువణ్ణామలై: తిరువణ్ణామలై జిల్లా చెంగం సమీపం కొట్టకుళం గ్రామ పరిసర ప్రాంతాల్లో వరుసగా చోరీలు జరుగుతున్నట్లు పోలీసులకు ఫిర్యాదులు అందాయి. డీఎస్పీ అరివళగన్ నేతృత్వంలో ప్రత్యేక పోలీసు బృందం ఏర్పాటై దర్యాప్తు చేపట్టింది. కొట్టకుళం గ్రామానికి చెందిన శశికుమార్(28)ని అరెస్టు చేశారు. అతని నుంచి 40 సవర్ల బంగారు నగలు, రూ.5 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు.

గంజాయి విక్రేతలు ఇద్దరు...

విల్లివాక్కం: ఈరోడ్ జిల్లా భవాని కళింగరాయన్‌పాళయం శక్తినగర్‌కు చెందిన మూర్తి అనే వ్యక్తి ఇంట్లో గంజాయి విక్రయిస్తున్నట్లు చిత్తోడు పోలీసులకు సమాచారం అందింది. ఆ మేరకు ఆ ఇంట్లో తనిఖీ చేపట్టి 5,800 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. కౌందంబాడికి చెందిన అబ్దుల్ రెహమాన్, మూర్తిని అరెస్టు చేశారు.

వ్యక్తిపై 100 లైంగిక వేధింపుల ఫిర్యాదులు

గిండి, న్యూస్‌టుడే: శివగంగై జిల్లా కీళంపూడికి చెందిన రాజ్‌కుమార్ ఓ కేసులో శిక్ష అనుభవించి బెయిలుపై బయటికొచ్చాడు. తర్వాత ఇతను నివసిస్తున్న ప్రాంతంలో పలువురు మహిళలను లైంగికంగా వేధించాడు. కొన్నిరోజుల క్రితం వాగులో స్నానం చేస్తున్న మహిళను లైంగికంగా వేధించడంతో ఆమె పెద్దగా కేకలు వేసింది. దీంతో రాజ్‌కుమార్ పారిపోయాడు. అనంతరం కీళంపూడికి చెందిన సుమారు 100 మంది మహిళలు రాజ్‌కుమార్‌పై శివగంగై పోలీసులకు ఫిర్యాదులు చేశారు.

విశ్రాంత సైనికాధికారి హత్య కేసులో దోషికి జీవిత ఖైదు

అన్నానగర్, న్యూస్‌టుడే: చెన్నై పెరంబూర్‌కు చెందిన వెంకటసామి(64) విశ్రాంత సైనికాధికారి. ఈయన ఇంటి ఎదురుగా సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్న తులసయ్య కుటుంబం నివసిస్తోంది. వెంకటసామి తరచూ తులసయ్య భార్యతో మాట్లాడేవాడని తెలుస్తోంది. అది తులసయ్యకు నచ్చేదికాదు. ఈ విషయమై అతను చాలాసార్లు వెంకటసామితో గొడవపడ్డాడు. 2024 అక్టోబర్ 11న వెంకటసామి తన భార్యతో మాట్లాడుతుండగా వాగ్వాదానికి దిగాడు. ఇద్దరి మధ్య గొడవ తీవ్రమైంది. ఆక్రోశంతో తులసయ్య కత్తితో పొడిచి వెంకటసామిని హత్యచేశాడు. వీకే నగర్ పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. ఈ కేసు విచారణ చెన్నై సెషన్స్ కోర్టులో పూర్తయింది. నేరం రుజువు కావడంతో నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.10వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. జరిమానా చెల్లించకుంటే అదనంగా మరో ఆరు నెలల జైలు శిక్ష విధించాలని ఆదేశించారు.

శిశువును చంపిన వ్యక్తికి 10ఏళ్లు...

టీనగర్: తిరునెల్వేలి జిల్లా తిరుకురుంగుడి ప్రాంతానికి చెందిన రసల్‌రాజ్(59) స్థానిక చర్చిలో పాస్టర్‌గా పనిచేస్తున్నారు. అదే ప్రాంతానికి చెందిన శివశంకర్(33) పాస్టర్ కుమార్తెను ఇష్టపడ్డాడు. ఆమెతో పెళ్లి జరిపించాలని రసల్‌రాజ్‌ను కోరాడు. అతను నిరాకరించడంతో ఆగ్రహించిన శివశంకర్ 2021లో రసల్‌రాజ్‌పై దాడి చేయడంతో పాటు ఆయన ఇంట్లో ఉన్న తొమ్మిది నెలల శిశువును కత్తితో పొడిచి హతమార్చాడు. పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో కేసు విచారణ తిరునెల్వేలి కోర్టులో ముగిసింది. నేరం రుజువు కావడంతో శివశంకర్‌కు 10ఏళ్ల జైలు శిక్ష, రూ.16 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

రెండు ఇళ్లలో చోరీ

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా కడంబత్తూరు సమీపం పోలివాక్కం ఆంజనేయర్ నగర్‌కు చెందిన సుందర్ తన కుటుంబంతో చెన్నై వెళ్లి బుధవారం ఇంటికి చేరుకున్నారు. తాళం పగులగొట్టి ఉంది. లోనికెళ్లి చూడగా బీరువాలోని 5 సవర్ల బంగారు నగలు, అర కిలో వెండి ఆభరణాలు, రూ.30 వేల నగదు కనిపించలేదు. అదేవిధంగా ఆయన పక్కింట్లోని మునుస్వామి కుటుంబ సభ్యులతో కలిసి చెన్నై వెళ్లి బుధవారం ఇంటికి చేరుకోగా బీరువాలోని 6 సవర్ల బంగారు నగలు, రూ.10 వేల నగదు కనిపించలేదు. బాధితుల ఫిర్యాదు మేరకు మనవాళనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

ఎందుకమ్మా మృత్యువయ్యావు?

కూతురిని హతమార్చిన కన్న తల్లి

అమ్మా..! నేనమ్మా..!
నీ పాల బుగ్గల పాపాయిని
ఏ పాపం ఎరుగని చిన్నారిని
నీ ప్రతిరూపాన్ని
ఎందుకమ్మా?
నా ఊపిరాగుతుంటే
కన్నపేగు కదల్లేదు..
కాస్తయినా కరుణ చూపలేదు
ప్రాణం పోసిన నీవే..
పాశమై గొంతు నులిమావే
ఎందుకమ్మా?
నా బోసినవ్వులే
నీ ఆనందానికి అడ్డుపడ్డాయా?
అమ్మా అన్న నా పిలుపే
కర్ణ కఠోరంగా ఉందా?
నన్ను చంపి ఏం సాధించావు?
ఏ ఆనందాన్ని వెతుక్కున్నావు?
రక్తపు మడుగులో అనుబంధమా?
సమాజం అంగీకరించని సంబంధమా?
ప్రియుడి మోజులో మాతృత్వాన్ని మరిచావు
ఎందుకమ్మా!

హత్యకు గురైన దుర్గ

– రెండో భర్త మోజులో రెండున్నరేళ్ల కుమార్తెను చంపిన ఓ తల్లి ఘటనలో చిన్నారి ఆత్మఘోష ఇది.

తిరుపతి (నేరవిభాగం), ఏర్పేడు, న్యూస్‌టుడే: రెండో భర్తతో సాఫీగా సంసారం సాగించడానికి కుమార్తెను హత్య చేసిన ఘటన తిరుపతిలో చోటు చేసుకుంది. తిరుపతి తూర్పు సీఐ శ్రీనివాసులు బుధవారం ఎస్ఐ హేమాద్రితో కలిసి వివరాలు వెల్లడించారు. 'ఆటోనగర్‌కు చెందిన నాగరత్నమ్మ ఈ నెల 19న తన కుమార్తె ఆశాలత (19), మనవరాలు దుర్గ (2.5) కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేయగా.. దర్యాప్తు చేపట్టారు. ఆశాలతకు నాలుగేళ్ల కిందట రేణిగుంటకు చెందిన రాజేష్‌తో వివాహమైంది. వారికి రెండున్నరేళ్ల కుమార్తె దుర్గ ఉంది. ఆశాలత నచ్చలేదని రాజేష్ ఆమెను వదిలి మరోపెళ్లి చేసుకుని వెళ్లిపోయారు.

ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం..

కుమార్తెతో ఉన్న ఆశాలతకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఏర్పేడు మండలం చెన్నంపల్లికి చెందిన రెడ్డికుమార్ (21)తో పరిచయం ఏర్పడింది. ఏడు నెలల కిందట కట్ట పుట్టాలమ్మ ఆలయంలో వివాహం చేసుకొని పోస్టల్ కాలనీలో కాపురం పెట్టారు. నీ బిడ్డ లేకుంటే ఇద్దరం మా ఊళ్లో ఉండొచ్చని పదేపదే చెప్పాడు. దీంతో బిడ్డను అడ్డుతొలగించుకోవాలని.. ఈ నెల 19న దుర్గ తలపై కర్రతో కొట్టి గొంతు నులిమి తల్లి చంపేసింది. రెండో భర్త రెడ్డికుమార్, అతడి స్నేహితుడు రాము సాయంతో మృతదేహాన్ని బైక్‌పై పాపానాయుడుపేట సమీపంలోని ఏటిగట్టు వద్ద పూడ్చిపెట్టారు. నిందితులిద్దరిని రామతులసి కల్యాణ మండపం వద్ద అరెస్టు చేశారు. రాము పరారీలో ఉన్నాడు. పోలీసులు మృతదేహాన్ని పాతిపెట్టిన ప్రాంతాన్ని గుర్తించి వెలికి తీశారు.

అమ్మమ్మను వచ్చాను చూడమ్మా

మనవరాలి మృతదేహాన్ని చూడగానే ఆశాలత తల్లి నాగరత్నమ్మ, ఆమె భర్త బోరున విలపించారు. 'దుర్గా.. నేను మీ అమ్మమ్మను వచ్చాను చూడమ్మా..' అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. నా దగ్గర ఉన్నా నీ ప్రాణం దక్కేదని.. అంటూ రోదించడం స్థానికులను కంటతడి పెట్టించింది.

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు పది గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. మంగళవారం శ్రీవారిని 74,902 మంది భక్తులు దర్శించుకోగా రూ.4.05 కోట్ల హుండీ కానుకలు లభించాయి. తిరుపతిలోని శ్రీవారి దర్శనానికి సంబంధించి శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద బుధవారం భక్తులకు 8 వేల సర్వ దర్శన టోకెన్లు జారీ చేశారు. వీటికి గురువారం మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం కానుంది. శ్రీవారి మెట్టు నడకదారి భక్తులకు మరో 2 వేల టోకెన్లు జారీ చేశారు.

ఆరోగ్యదాయిని.. సంజీవని

• వ్యాధి నిర్ధారణతో త్వరగా ప్రజలకు చికిత్స • కుప్పంలో 3.01 లక్షల మంది వివరాల నమోదు

ఈనాడు- చిత్తూరు, న్యూస్‌టుడే, శాంతిపురం: కుప్పంలో ప్రయోగాత్మకంగా చేపట్టిన 'సంజీవని' ప్రాజెక్టు సత్ఫలితాలను ఇస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గంలో దీన్ని పైలట్ ప్రాజెక్టుగా చేపట్టారు. మారుమూల గ్రామంలో ఉన్న ప్రజలు సైతం అనుభవజ్ఞులైన వైద్యుల సూచనలు, సలహాలు పొందుతున్నారు. కుప్పంలో మంచి ఫలితాలను ఇవ్వడంతో ప్రస్తుతం చిత్తూరు జిల్లావ్యాప్తంగా ప్రజలకు ప్రత్యేక ఐడీలు ఇచ్చేందుకు కసరత్తు జరుగుతోంది. తిరుపతి జిల్లాలో ఇప్పటికే నారావారిపల్లెలో చేపట్టారు.

సంజీవని ప్రాజెక్టులో భాగంగా వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

కుప్పం నియోజకవర్గంలోని	
పీహెచ్‌సీలు	12
యూపీహెచ్‌సీలు	2
గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు	92
సంజీవని ప్రాజెక్టులో నమోదు చేసుకున్న వారు	3.01 లక్షల మంది

88.8 శాతం మందికి సూచనలు

కుప్పంలోని ప్రాంతీయ ఆసుపత్రిలో 'సంజీవని' ప్రాజెక్టు కార్యకలాపాలు జరుగుతున్నాయి. 41 వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్నారు. ప్రతి ఒక్కరికీ వారికి ఏయే వ్యాధులున్నాయి? ఏ వైద్యుడి దగ్గర చికిత్స తీసుకున్నారు? వాడిన మందులు ఏంటి? అన్న సమస్త సమాచారాన్ని తీసుకుంటున్నారు. ప్రత్యేకంగా ఐడీ, పాస్‌వర్డు ఇచ్చి అందులో వివరాలు నిక్షిప్తం చేస్తున్నారు. ఇప్పటివరకు నియోజకవర్గవ్యాప్తంగా వివిధ వ్యాధులకు చికిత్స చేయించుకోవడానికి వచ్చిన వారిలో 88.8 శాతం మందికి తరచూ వైద్య సిబ్బంది ఫోన్ల ద్వారా సూచనలు చేస్తున్నారు.

ప్రమాదకర వ్యాధుల గుర్తింపు

ఇప్పటివరకు చేసిన వైద్య పరీక్షల్లో క్యాన్సర్, మూత్రపిండాలు, కాలేయం వంటి జబ్బులతో బాధపడుతున్న వారి వివరాలు తెలిశాయి. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు దీనిపై అవగాహన లేక పోవడంతో పెద్దగా పట్టించుకోవడం లేదు. ప్రస్తుత పరీక్షల్లో అవి బయటపడ్డాయి. వెంటనే వారిని వైద్య సిబ్బంది అప్రమత్తం చేస్తున్నారు. వ్యాధి ఏ దశలో ఉందో నిపుణులు గుర్తించి చికిత్స అందిస్తున్నారు. కుప్పం నియోజకవర్గంలోని పీఈఎస్ సేవలను కూడా సంజీవని ప్రాజెక్టులో వినియోగించుకుంటున్నారు. వివిధ ప్రాంతాల్లోని వైద్య నిపుణుల సలహాలు కూడా ఇక్కడి ప్రజలు తీసుకుంటున్నారు.

సంజీవని ప్రాజెక్టు మాలాంటి పేదలకు కొండంత అండగా నిలుస్తోంది. వైద్య పరీక్షల్లో నాకు మధుమేహం ఉన్నట్టు తెలిసింది. ఎప్పటికప్పుడు వైద్య సిబ్బంది నాతో సంప్రదింపులు జరుపుతున్నారు. డాక్టర్ల అపాయింట్మెంట్ వివరాలను ఫోన్‌కు పంపుతున్నారు. – రమేష్‌బాబు, తుమ్మిసి గ్రామం

27న ఉద్యోగ మేళా

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ పరిధిలోని ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ కార్యాలయంలో ఈనెల 27వ తేదీన ఉదయం 10 గంటలకు ఐదు ప్రముఖ సంస్థలకు సంబంధించిన 500 ఉద్యోగాలకు క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కార్యాలయ అధికారి శ్రీనివాసులు బుధవారం ప్రకటనలో తెలిపారు. పది, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, బీటెక్, ఏదైనా డిగ్రీ విద్యార్థులు హాజరుకావచ్చని, వెంట ధ్రువపత్రాలు తెచ్చుకోవాలని ఆయన పేర్కొన్నారు.

ఆరుగురు సీఐల బదిలీ

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: పరిపాలనా సౌలభ్యం నిమిత్తం జిల్లాలోని ఆరుగురు సీఐలను ఎస్పీ సుబ్బరాయుడు బుధవారం బదిలీ చేశారు. వీఆర్‌లో ఉన్న సీఐ మురళీకృష్ణను తిరుమల ఎస్బీకి, తిరుపతి రూరల్‌లో పనిచేస్తున్న చిన్న గోవిందును పాకాలకు, అక్కడ పనిచేస్తున్న సుదర్శన్ ప్రసాదును డీసీఆర్‌బీ-1కు బదిలీ చేశారు. ఎస్బీలో ఉన్న మద్దయ్యాచారిని తిరుపతి రూరల్‌కు, భాకరాపేటలో ఉన్న ఇమ్రాన్ బాషాను ఎస్వీ వీఆర్‌కు.. వీఆర్‌లో ఉన్న టీవీ సత్యనారాయణను భాకరాపేటకు పంపారు.

ఆమెకు ఆర్థిక భరోసా

మార్చి 8 నుంచి ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, కల్యాణలక్ష్మి పథకాల అమలు

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల్లోని మహిళల కుటుంబాలకు చెందిన పిల్లల విద్య, వివాహాలకు కూటమి ప్రభుత్వం చేయూతనివ్వనుంది. పావలా వడ్డీకి రుణ సదుపాయం కల్పించడం పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలని సంకల్పించింది. ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, కల్యాణ లక్ష్మి పథకాలకు శ్రీకారం చుట్టింది. పథకాలను మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున అమల్లోకి తీసుకురానున్నారు. ఇప్పటికే సూక్ష్మ రుణ ప్రణాళిక ద్వారా బ్యాంకు రుణాలిస్తున్నారు. దీంతో స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు.

48 గంటల్లో రుణం

తిరుపతి జిల్లాలో 33,050 సంఘాలుండగా, 3,17,066 మంది సభ్యులున్నారు. తాజాగా అమలు చేయనున్న రెండు కొత్త పథకాలకు స్త్రీనిధి బ్యాంకు నుంచి పావలా వడ్డీకే రుణాలిచ్చే విధి, విధానాలను ఖరారు చేశారు. దరఖాస్తు చేసుకున్న 48 గంటల్లో రుణాన్ని బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారు.

మంజూరు ఇలా

• సభ్యురాలి కుటుంబంలో ఇద్దరు పిల్లలు పాఠశాల లేదా కళాశాలల్లో చదువుతున్న వారి ఫీజులకు నగదు అవసరమైతే రూ.10 వేల నుంచి రూ.లక్ష వరకు ఇవ్వనున్నారు. విద్యా సంస్థల్లో చేర్పించిన ప్రవేశ పత్రం, ఫీజు వివరాల రసీదు చూపించాలి. • కుటుంబంలో వివాహం చేయాల్సిన కుమార్తె ఉంటే పెళ్లి ఖర్చులకు ఇదే తరహాలో గరిష్ఠంగా రూ.లక్ష వరకు రుణం ఇస్తారు. పెళ్లి శుభలేఖ, వివాహ ఖర్చు అంచనా వివరాలు సమర్పించాలి. దీన్ని పరిశీలించి సంబంధిత అధికారులు రెండు రోజుల్లోనే రుణ మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారు. • సభ్యురాలు సంఘంలో చేరి కనీసం ఆరు నెలలై ఉండాలి. ఇప్పటికే రుణం తీసుకుని ఉన్నా వాటిని సక్రమంగా చెల్లిస్తూ ఉంటేనే అర్హులవుతారు.

మేల్కొందాం.. మెరుగుపరుద్దాం

• జిల్లాలోనూ తాగునీటి పైపుల లీకులు
• కొన్నిచోట్ల మురుగు కాలువల్లో ఏర్పాటు

ఓ వీధిలోని మురుగు కాల్వలో తాగునీటి పైపులు

తిరుపతి (నగరపాలిక), పుత్తూరు, న్యూస్‌టుడే: శ్రీకాకుళం జిల్లాలో తాగునీరు కలుషితమై పెద్దసంఖ్యలో జనం అతిసారం బారినపడ్డారు. ఈ ఘటన జిల్లా యంత్రాంగం మేల్కొని అప్రమత్తం కావాల్సిన అవసరాన్ని సూచిస్తోంది.

• తిరుపతి నగరంలో 1996 ప్రాంతంలో తాగునీటి సరఫరాకు పైపులైన్లు, వాటికి సమాంతరంగా భూగర్భ మురుగునీటి వ్యవస్థ (యూడీఎస్) అందుబాటులోకి తెచ్చారు. ఇప్పటికే అవి శిథిలావస్థకు చేరి లీకవుతున్నాయి. కొన్ని సందర్భాల్లో మురుగునీటితో కలిసి తాగునీటి సరఫరా అవుతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయి. అమృత్, స్మార్ట్ సిటీ నిధులతో పైపులైన్ వ్యవస్థ కొంత మెరుగుపడినా.. పాత తిరుపతిలో మాత్రం ఇప్పటికీ పైపుల లీకులు ఏర్పడుతున్నాయి.

• నాయుడుపేట మున్సిపాలిటీలోని విన్నమాల కాలువలో మురుగు నిలిచిపోయింది. ఈ కాలువ కిలోమీటరు వరకు ఉంటుంది. కాలువకు ఇరువైపులా 10 కాలనీలున్నాయి. కాలనీలకు తాగునీటి పైపులైన్లు కాలువలో ఏర్పాటు చేశారు. తరచూ పైపులైన్లు లీకేజీల కారణంగా తాగునీరు కలుషితమవుతోంది. ఆ సమయంలో లీకులున్నంత వరకు పైపులు తొలగించి తిరిగి మళ్లీ ఏర్పాటు చేసి మమ అనిపిస్తున్నారు.

• శ్రీకాళహస్తి పట్టణంలో వీఎం పల్లె, ఎంఎం వాడ, నక్క హరిజనవాడ, గజేంద్రనగర్ తదితర ప్రాంతాల్లో తాగునీటి పైపులైన్లు మురుగునీటి కాలువల పక్కనే ఉన్నాయి. దీంతో తరచూ ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

అప్రమత్తంగా ఉండాలి..: నాగరాజు, మున్సిపల్ ఆర్డీ, అనంతపురం

నగరాలు, పట్టణాల్లో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి. ముందస్తుగా తాగునీటి లీకేజీలు, పైపులైన్లు మరమ్మతులు, మురుగు కాలువల్లో ఉన్న పైపులైన్ల వ్యవస్థను పర్యవేక్షించాలి. అవసరమైన చోట 15వ ఆర్థిక సంఘం నిధులతో మార్చుకునేలా చర్యలు తీసుకుంటాం.



తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు గురువారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఇందుకోసం పుష్కరిణిని సిద్ధం చేశారు. విద్యుద్దీపాలతో ముస్తాబు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో రానుండటంతో అధికారులు అందుకు తగిన ఏర్పాట్లు చేశారు. – న్యూస్‌టుడే, తిరుమల

193 మందికి తితిదే ప్రాణదానం

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: స్విమ్స్ - తితిదే ప్రాణదాన పథకం కింద ఉచిత శస్త్రచికిత్సలకు 193 మంది పేదరోగులను ఎంపిక చేశారు. బుధవారం ప్రాణదాన కమిటీ సమావేశం స్విమ్స్ సంచాలకులు డా.ఆర్వీ కుమార్ అధ్యక్షతన జరిగింది. కార్డియోథొరాసిక్ 14, కార్డియాలజీ 2, జనరల్ సర్జరీ 5, మెడిసిన్ 16, నెఫ్రాలజీ 63, న్యూరాలజీ 18, న్యూరోసర్జరీ 35, గైనకాలజీ 4, రేడియేషన్ ఆంకాలజీ 3, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ 29, ఈఎన్‌టీ, మెడికల్ ఆంకాలజీ, సర్జికల్ ఆంకాలజీ, యూరాలజీలో ఒకరు చొప్పున ఎంపికయ్యారు. వైద్యులు రామ్, కోటిరెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, రామ్మూర్తి, డా.కుసుమకుమారి, సుబ్బలక్ష్మమ్మ, డా.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మిగిలింది రెండ్రోజులే

మందకొడిగా సమగ్ర కుటుంబ సమాచార సర్వే

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: ప్రజల ఆర్థిక స్థితిగతులు తెలుసుకుని వారి సంక్షేమానికి చేపట్టాల్సిన చర్యలపై స్పష్టత కోసం చేపట్టిన సమగ్ర కుటుంబ సమాచార సర్వే (యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే) జిల్లాలో మందకొడిగా సాగుతోంది. సర్వే పూర్తికి మరో రెండ్రోజులే గడువు ఉండటంతో సర్వే పూర్తికావడం సందేహమే. దీనికి తోడు సర్వే కారణంగా పట్టణాలు, నగరాల్లో పన్నుల వసూళ్లు, బీపీఎస్, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం, పారిశుద్ధ్యం, ప్రజా సమస్యల పరిష్కారంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

మొత్తం కుటుంబాలు:	7,11,512
సర్వే పూర్తయినవి:	5,83,243
పూర్తి చేయాల్సినవి:	2,28,269

అరగంట సమయం

వార్డు, గ్రామ సచివాలయాల్లోని సిబ్బంది పూర్తిగా సర్వే విధుల్లో ఉన్నారు. కుటుంబ యజమాని పేరు, కుటుంబ సభ్యుల సంఖ్య, అందరి ఆధార్ వివరాలు, ఇంటి చిరునామా, ఫొటో, వార్షికాదాయ ధ్రువపత్రం, ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాలు, విద్యుత్ బిల్లు, టీవీ, వాహన రకం, రిజిస్ట్రేషన్ నంబరు, వాడుతున్న ఫోన్ రకం, ఫోన్ నంబర్ ఇలా మొత్తం 30 రకాల ప్రశ్నలకు సమాధానాలు రాబట్టాలి. ప్రశ్నావళి పూర్తయిన తరువాత సంబంధిత కార్యదర్శి బయోమెట్రిక్ ద్వారా ధ్రువీకరించాలి. ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేసినప్పుడూ కార్యదర్శి బయోమెట్రిక్ ద్వారా ధ్రువీకరించాల్సి ఉంటుంది. సచివాలయాల్లో సాధారణ విధులకు అటంకం కలుగుతుండడంతో ఇతర పనుల్లో అలసత్వం చోటు చేసుకుంటున్నది. వాస్తవానికి ఈనెల 15 గడువు ముగియడంతో ఈనెల చివరి వారానికి పూర్తి చేయాలని అధికారులు ఆదేశిస్తున్నారు. ప్రశ్నావళి ఎక్కువగా ఉండటంతో ఒక్కో కుటుంబం సర్వే పూర్తి చేసేందుకు అర గంటకుపైగా సమయం వెచ్చించాల్సి వస్తోంది.

ప్రభుత్వ భూమి ఆక్రమణపై నోటీసులు

ఈనాడు డిజిటల్, తిరుపతి: 'తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండలం దేవరకొండ రెవెన్యూ పరిధిలో 11.71 ఎకరాల ప్రభుత్వ భూమిని మీరు ఆక్రమించుకున్నట్లు తేలింది. అక్కడినుంచి మిమ్మల్ని ఎందుకు ఖాళీ చేయించకూడదో 15 రోజుల్లోగా కారణాలు చూపించండి' అంటూ భాకరపేటకు చెందిన ఓ పోలీసు అధికారి తల్లి బి.నాగమ్మకు చిన్న గొట్టిగొల్లు మండలం తహసీల్దార్ భాగ్యలక్ష్మి నోటీసులు జారీచేశారు. భూమి డాక్యుమెంట్లతో మార్చి 2న తమ ముందు హాజరుకావాలని, లేనిపక్షంలో రికార్డులు, అధికారుల నివేదిక మేరకు తగిన చర్యలు తీసుకుంటామని నోటీసుల్లో పేర్కొన్నారు. బాపట్ల జిల్లా చుండూరు మండలానికి చెందిన బాలకోటిరెడ్డి, స్థానిక రైతు బి.కృష్ణమూర్తితో పాటు పలువురు రైతులు ఇచ్చిన ఫిర్యాదుపై రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. 687/1, 687/2, 687/4, 688/2, 689/1, 689/2, 689/3 సర్వే నంబర్లలోని డీకేటీ భూములు, వాటి పక్కనున్న కుంట, అటవీ భూముల చుట్టూ కంచె వేసుకుని.. నాగమ్మ గత 10 ఏళ్లుగా మామిడి తదితర పంటలు సాగు చేసుకుంటున్నారని నివేదిక సమర్పించారు. దీని ఆధారంగా చిన్నగొట్టిగల్లు తహసీల్దార్.. ఆమెకు నోటీసులు జారీ చేశారు.

కట్టలు కరిగించి.. ఇసుక తరలించి

ఓజిలి మండలం జోష్యులవారికండ్రిగ సమీపంలోని స్వర్ణముఖినది కరకట్టల నుంచి ఇసుకను తరలిస్తున్నారు. ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీని అనుసరిస్తుంటే కొంతమంది అక్రమార్కులు దీన్ని ఆసరాగా చేసుకుని పక్కదారి పట్టిస్తున్నారు. నాయుడుపేట మండలం మేనకూరు, అత్తివరంలో భారీ పరిశ్రమలకు తరలిస్తున్నారు. జోష్యులవారికండ్రిగ గ్రామానికి చెందిన సుమారు 30 ట్రాక్టర్లతో రాత్రి పగలు తేడా లేకుండా రోజుకు 300 ట్రిప్పుల ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. – న్యూస్‌టుడే, ఓజిలి

పరిహారం అందినా పడిగాపులే

శాశ్వత రిజిస్ట్రేషన్లకు వినతి • డిమాండ్లు నెరవేర్చని రెవెన్యూ

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: మంగంపేట ముగ్గురాయి గనుల విస్తరణతో నిర్వాసితులుగా మారుతున్న వారి విషయంలో అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోంది. గనులతో డేంజర్ జోన్‌లోకి వచ్చిన మూడు గ్రామాల తరలింపులో రెవెన్యూ, మైనింగ్ అధికారులు ఉదాసీనంగా ఉంటున్నారనే విమర్శలున్నాయి. నిర్వాసితులకు పరిహారంగా అందించిన ఇంటి స్థలాలకు శాశ్వత పట్టాలు ఇవ్వాలని కోరుతున్నారు. కుటుంబ పెద్దలు మరణించడంతో మరో 23 కుటుంబాలకు పరిహారం అందలేదు.

లెక్కలు ఇలా..

మూడు గ్రామాల్లోని నిర్వాసితులకు పరిహారం, పునరావాస కాలనీల అభివృద్ధికి రూ.270 కోట్లు అవసరమని తేల్చారు. ఆ మొత్తాన్ని ఏపీఎండీసీ రెవెన్యూ (జిల్లా కలెక్టర్‌కు) కేటాయించింది. ముక్కావారి పల్లె రెవెన్యూ పరిధిలో 86.80 ఎకరాలను గుర్తించి ఏపీఎండీసీ రూ.7.45 కోట్లకు కొనుగోలు చేసింది. కాలనీలో రూ. 40 కోట్లతో సీసీ రోడ్లు, లేఅవుట్ అభివృద్ధి, విద్యుత్తు ఉప కేంద్రం తదితర పనులు చేపట్టారు. నీటి వసతికి ట్యాంకులు, ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేశారు. విద్యుత్తు లైన్లు వేశారు.

ఎనిమిదేళ్లుగా సాగుతూనే..

2018లో మండల పరిధిలోని కాపుపల్లె, హరిజనవాడ, అరుంధతివాడ గ్రామాలను డేంజర్ జోన్‌గా గుర్తించి 2019లో ప్రాథమిక ప్రకటన, ఆ తర్వాత నాలుగేళ్లకు నిర్వాసితులకు పరిహారం, పునరావాస కాలనీలను పూర్తి చేశారు. ఎనిమిదేళ్లుగా ఈ వ్యవహారం సాగుతున్నా.. బాధితుల తరలింపులో మాత్రం ఇంకా మీనమేషాలు లెక్కిస్తున్నారు.

రెండు విధాలుగా చెల్లింపు

మూడు గ్రామాల్లో 1444 కుటుంబాలు నిర్వాసితులుగా తేల్చారు. వీరికి 2013 ఆర్ఆర్ యాక్టు ప్రకారం స్థిర, చర ఆస్తులతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చేలా ఒప్పందం జరిగింది. 771 నివాసాలకు ఉద్యోగంతో పాటు రూ.144.79 కోట్ల పరిహారం చెల్లించారు. మరో 673 మందికి ఉద్యోగం ఇవ్వలేదు. దీనికి పరిహారంగా ఒక్కొక్కరికి అయిదు సెంట్ల ఇంటి స్థలం, రూ.8.16 లక్షలు చొప్పున చెల్లించారు.

పునరావాస కాలనీలో నిర్మించిన విశాలమైన రోడ్డు

మెమో రైళ్లకు టర్మినల్ మార్పు

తిరుపతి(రైల్వే), న్యూస్‌టుడే: తిరుపతి- అరక్కోణం, చెన్నై సెంట్రల్ మధ్య రాకపోకలు సాగించే మెమో రైళ్లను తిరుచానూరు టర్మినల్‌కు మార్పు చేసినట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. అరక్కోణం- తిరుచానూరు (66043), తిరుచానూరు- చెన్నై సెంట్రల్ (66070), చెన్నై సెంట్రల్- తిరుచానూరు (66069), తిరుచానూరు- అరక్కోణం (66044) రైళ్లు మార్చి 1 నుంచి మే 30 వరకు తిరుచానూరు నుంచి రాకపోకలు సాగిస్తాయని తెలిపారు.

డిగ్రీ సప్లమెంటరీ ఫలితాలు విడుదల

తిరుపతి (ఎస్వీయూ): ఎస్వీ యూనివర్సిటీ పరిధిలో జరిగిన డిగ్రీ విద్యార్థుల ఐదో సెమిస్టర్ సప్లమెంటరీ ఫలితాలను బుధవారం విడుదల చేశారు. వర్సిటీ వెబ్‌సైట్‌లో ఫలితాలు ఉన్నాయి.

104FM Tirupati
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

నో హెల్మెట్.. నో పెట్రోల్.. నినాదమేనా..?

నో హెల్మెట్.. నో పెట్రోల్ అంటూ తిరుపతి పోలీసులు చేపట్టిన కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసలు సైతం అందుకుంది. దీనికి శ్రీకారం చుట్టిన కొద్దిరోజులు ర్యాలీలు, ప్రచార కార్యక్రమాలు కూడా నిర్వహించారు. బంకుల వద్ద బోర్డులూ ఏర్పాటు చేశారు. తరువాత పర్యవేక్షణ లేకపోవడం.. బంకుల యజమానులు తమ అమ్మకాలపై ప్రభావం చుపుతుందని నో హెల్మెట్.. నో పెట్రోల్‌ను నినాదానికే పరిమితం చేశారు. తిరుపతిలోని ఓ బంకు వద్ద శిరస్త్రాణాలు లేకుండా ఉన్న ఈ వాహనదారులే నిదర్శనం. – ఈనాడు, చిత్తూరు

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు శుభాకాంక్షలు తెలపండి



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు, ఆకాంక్షించండి వారి భావి జీవిత, సుఖమయ ఆనందాలు తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు...
పూర్తి వివరాలకు:
80085 13290

(c) eenadu

ఇళ్లు.. వడివడిగా అడుగులు

'ఉగాది' లక్ష్యంగా పనులు వేగిరం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఇల్లు లేని పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) ద్వారా ఇందుకు రంగం సిద్ధం చేస్తోంది. ఉగాది సందర్భంగా వీలైనన్ని ఎక్కువ గృహ ప్రవేశాలు నిర్వహించేందుకు సన్నాహాలు సిద్ధం అవుతున్నాయి. అసంపూర్తిగా ఉన్న గృహాలు పూర్తి చేసే దిశగా గృహనిర్మాణ సంస్థ అడుగులు వేస్తోంది.

గణాంకాలు

పీఎంఏవైలో మంజూరైన ఇళ్లు	80,123
నిర్మాణ దశలోనివి	38,934
పూర్తయినవి	25,652
ప్రారంభం కానివి	15,537
అంచనా వ్యయం	రూ.795.027 కోట్లు

శ్రీకాళహస్తి సమీపంలో వైకాపా హయాంలో అసంపూర్తిగా నిర్మాణాలు

ఐదేళ్లు ఆర్భాటపు హామీలే..: వైకాపా ఐదేళ్ల హయాంలో అవిగో.. ఇవిగో.. ఇళ్లు అంటూ త్వరలోనే గృహప్రవేశాలంటూ ఊరిస్తూ వచ్చింది. అభివృద్ధి పనులకు మంజూరైన నిధులు గుత్తేదారులు అడ్డగోలుగా స్వాహాయణం చేస్తున్నా పట్టించుకోలేదు. దీంతో ప్రభుత్వం తరపున నిర్మించిన ఒక్క గృహాన్ని పేదలకు అందించలేకపోయింది. లబ్ధిదారుల ఆశలన్నీ అడియాసలు కావడంతో తీవ్ర అసంతృప్తి గురయ్యారు.

పండగే లక్ష్యంగా అడుగులు..: జిల్లా వ్యాప్తంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 80,123 ఇళ్లు మంజూరయ్యాయి. అయితే వీటిల్లో 38,934 ఇళ్లు వివిధ దశల్లో అసంపూర్తిగా ఉన్నాయి. వీటిని ఉగాది లక్ష్యంగా పూర్తి చేసి వీలైనంత మంది ఎక్కువ లబ్ధిదారుల సొంతింటి కల నెరవేర్చాలని ప్రభుత్వం భావించింది. గత ఐదేళ్ల ఇళ్ల పురోగతిపై ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవు. అయితే ప్రస్తుతం పండగకు గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాల్సిన ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి రోజువారి లక్ష్యాలు అధికారులు అధిగమించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇటీవల జిల్లా హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు ఆయా డివిజన్ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎట్టకేలకు సొంతింటి కల నెరవేరుతుందని లబ్ధిదారులు భావిస్తున్నారు.

శేషాచల రక్షణలో ఎన్డీఆర్ఎఫ్

అగ్ని ప్రమాదాల నివారణలో కీలకం

తిరుపతి (మంగళం), న్యూస్‌టుడే: తుపానులు, వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు, మానవ తప్పిదాల కారణంగా ఏటా పెద్దఎత్తున నష్టం జరుగుతోంది. ఆ సమయంలో తక్షణం స్పందించి రక్షణ, సహాయ చర్యలు చేపట్టే జాతీయ విపత్తుల ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్) శేషాచల అడవుల రక్షణలోనూ భాగస్వామ్యమవుతోంది. రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళాలు (ఎస్డీఆర్ఎఫ్), రాష్ట్ర విపత్తుల నిర్వహణ అథారిటీ (ఎస్డీఎంఏ)తో కలిసి అటవీశాఖ పనిచేయనుంది.

● తూర్పు కనుమల్లో అంతర్భాగంగా తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల పరిధిలోని శేషాచలం అడవులు సుమారు ఐదు లక్షల హెక్టార్ల పరిధిలో విస్తరించాయి. ఈ అడవులు అరుదైన వృక్ష, జంతు సంపదకు నిలయం. ఈ నేపథ్యంలోనే 2010లో యునెస్కో శేషాచలం అడవులను బయోస్పియర్‌గా ప్రకటించింది.

మంటలు అదుపుచేయడంలో నిమగ్నమైన ఎన్డీఆర్ఎఫ్ సభ్యులు

సంపత్తి కొరవడిన అటవీశాఖ

వేసవిలో సంభవించే అగ్ని ప్రమాదాలు నివారించి, అడవులను రక్షించేందుకు మాత్రం ప్రత్యేక దళాలు ఏవీలేవు. అటవీ శాఖ ఒక్కటే అగ్నికీలల నుంచి అడవులను సమర్థంగా నిర్వహించలేకపోతోంది. దాదాపు 1,200 అడుగుల నుంచి 4,500 అడుగుల ఎత్తు ఉండే కొండలు, లోయల్లో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే నివారించే నేర్పున్న సిబ్బందికానీ, వ్యవస్థలుకానీ అటవీశాఖ వద్ద లేవు.

అప్పట్లో భాగస్వామ్యం

2014లో శేషాచలం అడవుల్లో సంభవించిన అతిపెద్ద అగ్నిప్రమాదం నేపథ్యంలో ఎన్డీఆర్ఎఫ్ దళాల సాయాన్ని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కోరింది. తొలిసారి ఎన్డీఆర్ఎఫ్‌తో పాటు ఎయిర్‌ఫోర్స్, ఆర్మ్‌డ్ ఫోర్స్ సాయంతో అటవీశాఖ సిబ్బంది అప్పట్లో మంటలను అదుపులోకి తీసుకువచ్చింది. తాజాగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయంతో ఎన్డీఆర్ఎఫ్ దళాలు శేషాచలం అడవుల రక్షణలో క్రియాశీలక భాగస్వామ్యం అందించనున్నాయి.

ప్రత్యేక శిక్షణ ఇలా..

తిరుపతి, అనంతపురం సర్కిళ్ల పరిధిలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఎస్డీఎంఏ దళాలకు అటవీశాఖ అధ్వర్యంలో ఇటీవల సంయుక్త శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగు రోజులపాటు 60 మంది సిబ్బందికి మంటలు అదుపుచేయడం, ప్రమాదాల్లో గాయపడే సిబ్బందికి చికిత్స అందించడం, అటవీ పరిసర గ్రామాల్లోని ప్రజలను అప్రమత్తం చేయడం, వారినీ భాగస్వామ్యం చేయడం వంటి అంశాలపై శిక్షణ, మాక్‌డ్రిల్ చేపట్టారు.

పది పరీక్షల విధుల కేటాయింపుపై పునఃసమీక్షించాలి

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల విధులకు సంబంధించి డీఈవోలు, డీవైఈవోలతో సంబంధం లేకుండా బుధవారం విడుదల చేసిన చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ల నియామకాల్లోని ఇబ్బందులను వెంటనే తొలగించి ఆదేశాలను పునఃసమీక్షించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) నేతలు ఎస్.బాలాజీ, జీవీ సత్యనారాయణ బుధవారం ప్రకటనలో డిమాండు చేశారు. సీనియారిటీని పరిగణలోకి తీసుకోకుండా జూనియర్లకు విధులు కేటాయించారని, ఒకే పాఠశాలలో పలువురు ఉపాధ్యాయులకు విధులు కేటాయించడంతో పాఠశాలల నిర్వహణలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపుపై పార్లమెంటులో ప్రస్తావించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ తిరుపతి జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.వెంకటయ్య, మురళీకృష్ణ డిమాండు చేశారు. ఈమేరకు వారు ఎంపీలు ఎం.గురుమూర్తి, మేడా రఘునాథరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అంశంపై మార్చి 10వ తేదీన న్యూదిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తమ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

తిరుచ్చిపై శ్రీకృష్ణస్వామి

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతీ అమ్మవారి ఆలయంలో కొలువుదీరిన శ్రీకృష్ణస్వామి బుధవారం సాయంత్రం తిరుచ్చిపై తిరుమాడ వీధుల్లో ఊరేగారు. స్వామివారి జన్మ నక్షత్రం రోహిణి పురస్కరించుకుని ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అలంకార శోభితుడైన స్వామివారు రుక్మిణీ, సత్యభామ సమేతంగా తిరుమాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు అభయం ప్రదానం చేశారు. ఆలయ సూపరింటెంటెంట్లు రమేష్, సురేష్‌బాబు, మునిచెంగల్రాయులు, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ చలపతి, ఏవీఎస్వో రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మందులు పంపిణీ చేస్తున్న ఆదిత్య పాండా, వెంకటరత్నం తదితరులు

సమగ్ర సస్యరక్షణతోనే నాణ్యమైన దిగుబడులు

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: సమగ్ర సస్యరక్షణ పద్ధతులతో మామిడిలో అధిక దిగుబడి సాధించవచ్చని కోకోకోలా సీనియర్ మేనేజర్ డా.ఆదిత్య పాండా, రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం పేర్కొన్నారు. రాస్, కోకోకోలా ఫౌండేషన్ న్యూఢిల్లీ సహకారంతో ఉన్నతి మ్యాంగో ప్రాజెక్టులో భాగంగా అక్రిడిటేషన్ పొందిన రైతులతో బుధవారం రాస్ ప్రధాన కార్యాలయంలో చర్చా కార్యక్రమం నిర్వహించారు. రాస్ కేవీకే సీనియర్ శాస్త్రవేత్త డా.శ్రీనివాసులు మాట్లాడుతూ రైతులకు జీవసంబంధ ఎరువులు, పురుగు మందులు, సూక్ష్మపోషక మిశ్రమాలు పంపిణీ చేస్తున్నామని, తద్వారా విదేశాలకు ఎగుమతి చేయడానికి వీలయ్యే ఉత్పత్తులు పండించే విధంగా సలహాలు, సూచనలు అందిస్తున్నట్లు చెప్పారు. కేవీకే శాస్త్రవేత్తలు అనిల్‌కుమార్, సుధాకర్ మాట్లాడుతూ కాయ ఏర్పడే దశలో పండు ఈగ నివారణకు ఎకరాకు 6 నుంచి 8 మిథైల్ యూజినాల్ ఎర బుట్టలు ఏర్పాటుచేసుకోవాలన్నారు.

ఏపీ ఆర్‌సెట్ ర్యాంకుల వెల్లడి

తిరుపతి (గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: ఏపీఆర్‌సెట్ 2024-25 ర్యాంక్ కార్డులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి, శ్రీపద్మావతి మహిళా వర్సిటీ ఉపకులపతి ఆచార్య వి.ఉమ విడుదల చేశారు. పూర్తి వివరాలు ఉన్నత విద్యామండలి అధికారిక వెబ్‌సైట్ https://cets.apsche.ap.gov.in/ RCET లో పొందుపరిచినట్లు సెట్ కన్వీనర్ ఆచార్య ఆర్.ఉష, కో-కన్వీనర్ ఆచార్య జానస్వామి శనివారం తెలిపారు.

ప్రారంభోత్సవంలో వీసీ నరసింగరావు, రెక్టార్, రిజిస్ట్రార్ తదితరులు

ఎస్వీయూలో డిజిటల్ పరీక్షా కేంద్రం ప్రారంభం

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని అడ్మినిస్ట్రేటివ్ భవనంలో బుధవారం డిజిటల్ ఎగ్జామినేషన్ ప్రాసెస్ సెంటర్‌ను ప్రారంభించారు. ఉపకులపతి ఆచార్య నరసింగరావు మాట్లాడుతూ వర్సిటీలోని పరీక్షల వ్యవస్థను ఆధునీకరించేందుకు ఇది ప్రధాన మైలురాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పరీక్షల విభాగం మొత్తం డిజిటల్ మోడ్‌లో ఉంటుందన్నారు. రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.భూపతినాయుడు, ఇంజినీర్ తాండవకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నూతన అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: వర్కింగ్ జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ కార్డులను బుధవారం కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ పంపిణీ చేశారు. ఇటీవల కలెక్టర్ నేతృత్వంలో సమావేశమైన కమిటీ మొదటి విడత జాబితాకు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే.

ఇంటర్ పరీక్షకు 30,571 మంది హాజరు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ఇంటర్ ప్రథమ సంవత్సరం ఆంగ్లం పరీక్ష బుధవారం ప్రశాంతంగా జరిగింది. 84 కేంద్రాల్లో 29,974 మంది రెగ్యులర్ విద్యార్థులకుగాను 29,288 మంది, 14 కేంద్రాల్లో జరిగిన ఒకేషనల్ పరీక్షకు 1,383 మందికిగాను 1,283 మంది హాజరయ్యారు. ఎస్పీ సుబ్బరాయుడు నగరంలోని పలు కేంద్రాలను తనిఖీ చేశారు. అనుమానాస్పద వ్యక్తుల సంచారంపై కఠిన నిఘా ఉంచాలని, కేంద్రాల బయట గుంపులుగా నిలబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

← తిరుపతిలోని కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎస్పీ సుబ్బరాయుడు

శ్రీకాళహస్తీశ్వరాలయ విహంగ వీక్షణం

3న ముక్కంటికి గ్రహణకాల అభిషేకాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: కేతుగ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా మార్చి 3వ తేదీన శ్రీజ్ఞానప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామికి గ్రహణకాల శాంతి అభిషేకాలు జరుగుతాయని ఆలయ అధికారులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రహణం సమయంలో అన్ని ఆలయాలు మూతవేయడం సర్వసాధారణం కాగా గ్రహణ గండాలకు అతీతమైన శ్రీకాళహస్తి మాత్రం అందుకు భిన్నమైందని, ఇక్కడ గ్రహణ సమయంలో స్వామి, అమ్మవార్లకు శాంతి అభిషేకాలు నిర్వహించడం సంప్రదాయంగా వస్తోందని అందులో వివరించారు. మంగళవారం గ్రహణం మధ్యాహ్నం 3.02 గంటలకు ప్రారంభమై, మోక్షకాలం సాయంత్రం 6.47 గంటల వరకు ఉంటుందని తెలిపారు. సాయంత్రం 5.03 గంటలకు ముక్కంటీశునికి గ్రహణకాల శాంతి అభిషేకాలు ప్రారంభమవుతాయన్నారు.

ఉదయ్ హీలియోస్ ఆసుపత్రి ప్రారంభం

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: అశోక్‌నగర్‌లో ఉదయ్ హీలియోస్ ఆసుపత్రి ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. డా.ఉదయ్ భాస్కర్ తన కుటుంబ సభ్యులతో కలసి ఆస్పత్రిని ప్రారంభించారు. 13 ఏళ్లుగా అత్యుత్తమ సేవలు అందించిన చిరునామాలో సరికొత్తగా రాయలసీమలో మొదటిసారి సిల్లీ ఆటోమేటెడ్ రోబోటిక్ సర్జరీ సేవలు, మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలు అందించనున్నట్లు ఆయన వెల్లడించారు.

రిబ్బన్ కత్తిరిస్తున్న డా.ఉదయ్ భాస్కర్ కుటుంబ సభ్యులు

3 నుంచి స్విమ్స్‌లో ఉద్యోగాలకు ముఖాముఖి

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: స్విమ్స్ కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో ఎమ్మార్సీ ప్రాజెక్టులో తాత్కాలిక ప్రాతిపదికన పలు ఉద్యోగ నియామకాల నిమిత్తం మార్చి 3 నుంచి 6వ తేదీ వరకు ముఖాముఖి నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ డా.అపర్ణ బుధవారం ప్రకటనలో తెలిపారు. మెడికల్ ఆఫీసర్లు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎం పోస్టులు నాలుగు చొప్పున, మమోగ్రఫీ టెక్నీషియన్లు, కార్డియో వాస్క్యులర్ టెక్నీషియన్ గ్రేడ్-2, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, పీఆర్వోలు, మెడికో సోషల్ వర్కర్స్, ఎలక్ట్రీషియన్స్, డ్రైవర్ల పోస్టులు రెండు చొప్పున భర్తీ చేయనున్నామని, అర్హులైన అభ్యర్థులు స్విమ్స్ వెబ్‌సైట్‌ను పరిశీలించాలని సూచించారు.

అసోసియేట్ డీన్‌గా రాధాకృష్ణశర్మ

తిరుపతి (పశువైద్య వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీవెంకటేశ్వర పశువైద్య కళాశాలలో విస్తరణ విభాగాధిపతిగా పనిచేస్తున్న డా.గుంటి రాధాకృష్ణశర్మను కడప జిల్లా ప్రొద్దుటూరు పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్‌గా నియమిస్తూ వర్సిటీ అధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అక్కడ పనిచేస్తున్న డా.శ్రీనివాస ప్రసాద్‌ను గన్నవరం పశువైద్య కళాశాలకు బదిలీ చేశారు. డా.రాధాకృష్ణశర్మ రెండేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగనున్నారు.

సాంఘిక సంక్షేమశాఖాధికారి విక్రమ్‌కుమార్‌రెడ్డి బదిలీ

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: సాంఘిక సంక్షేమ, సాధికారత అధికారి విక్రమ్‌కుమార్‌రెడ్డి బదిలీ అయ్యారు. జిల్లాలో వివిధ శాఖల్లో పలువురు అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా విక్రమ్‌కుమార్‌రెడ్డిని ఆ శాఖ కమిషనరేట్‌లో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఆయన స్థానంలో బీసీ సంక్షేమ శాఖాధికారి రబ్బానీబాషాకు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు అప్పగించారు. విక్రమ్‌కుమార్‌రెడ్డి తిరుపతి జిల్లా సాంఘిక సంక్షేమాధికారిగానూ ఇది వరకు విధులు నిర్వర్తిస్తున్నారు.

రైల్వే ఆస్తుల దొంగతనం కేసులో జైలు

తిరుపతి (రైల్వే), న్యూస్‌టుడే: రైల్వే ఆస్తుల దొంగతనం కేసులో ఇద్దరు నిందితులకు జైలుశిక్ష విధిస్తూ రైల్వే న్యాయస్థానం తీర్పు వెలువరించినట్లు ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ సందీప్ కుమార్ బుధవారం తెలిపారు. రైళ్లలో నీటి కుళాయిలు, పట్టాలపై ఇనుప సామగ్రి దొంగతనం కేసులో నాజీర్‌బాషా అనే నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారించగా వాటిని దొంగిలించి పాత ఇనుప సామాన్ల దుకాణంలో విక్రయిస్తున్నట్లు వెల్లడైందన్నారు. దుకాణ యజమాని హజారిలాల్ బెహరాతోపాటు నిందితుడికి న్యాయస్థానం శిక్ష విధించడంతో వారిని నెల్లూరు కేంద్ర కారాగానికి తరలించినట్లు వెల్లడించారు.

రూ.3.5 లక్షలతో స్వామీజీ పరారీ?

బాలాజీ పవన్

ఐరాల, న్యూస్‌టుడే: మండలంలోని గుండ్లపల్లె సమీపంలో ఉన్న రామతీర్థ సేవాశ్రమం, సిద్ధగిరి క్షేత్రానికి చెందిన స్వామిజీ మంగళవారం నుంచి కనిపించడం లేదు. స్థానికుల కథనం మేరకు.. హైదరాబాద్‌కు చెందిన బాలాజీ పవన్ అలియాస్ సాయిరామ్ స్వామిజీ రెండు సంవత్సరాలుగా రామతీర్థ సేవాశ్రమానికి చేరుకున్నాడు. అప్పటి నుంచి ఆశ్రమంలో ఉంటూ పూజలు చేస్తున్నాడు. ఈ క్రమంలో ఆశ్రమానికి చెందిన నగదు రూ.3.5 లక్షలతో పరారయ్యాడు. బ్యాంకు ఖాతాలో ఉన్న నగదు డ్రా చేసుకొని వెళ్లినట్లు స్థానికులు గుర్తించారు. ఇటీవల ఆశ్రమంలో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం పాలు తీసుకొస్తానని వెళ్లిన వ్యక్తి తిరిగి రాకపోవడంతో అనుమానం పెరిగింది. స్వామిజీ కనిపించడం లేదని ఆశ్రమ నిర్వాహకుడు రాజేంద్రనాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జయశ్రీ బుధవారం తెలిపారు.

నేడు స్విమ్స్ వార్షికోత్సవం

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: స్విమ్స్ 33వ వార్షికోత్సవం గురువారం స్థానిక మహతి ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు ఎంఎస్ డా.రామ్ తెలిపారు. విశిష్ట అతిథులుగా తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు డాక్టర్ శరత్, వీరబ్రహ్మంతోపాటు ధర్మకర్తల మండలి సభ్యులు, స్విమ్స్ సంచాలకులు డా.ఆర్వీ కుమార్ హాజరవుతారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన వైద్యులు, సిబ్బందికి ఈ సందర్భంగా అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్లు వెల్లడించారు.

EENADU Classifieds

HEALTH & CARE

PAEDIATRIC

శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పురిటి బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

తిరుపతి గెస్ట్‌లైన్ హోటల్‌కి ఆనుకొని మాస్టర్ ప్లాన్ 80 feet రోడ్డుకు AB AAVAS Phoenix Tower Smart Homesలో 2 BHK, 3 BHK Flats సేల్స్‌కు కలవు. RERA Project. 9505502346.

JOBS

EXP. FEMALE Tele Caller, Salary: 10K - 15K + Bonus Q: Above Inter, Follow-up calls only. Leelamahal, TPT ✆ 98486 25575.

WANTED CHEMIST: (Male/Female) B.Sc., Chemistry/ B.Pharmacy M/s Coastal Laboratories, Akkampeta Post, Tada M. Ph: 70133 32427 E Mail: info@coastal-labs.com

MYPATTA COMPANY రేణిగుంటలో పనిచేయుటకు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: MBA, శాలరీ + ఇన్సెంటివ్స్. Con: 90000 88636.

స్త్రీలు మీ ఖాళీ సమయాన్ని మా సంస్థకు పనిచేసి అధిక సంపాదన పొందే మహత్తర అవకాశం మీ ఇంటి వద్ద నుండే పని చేయవచ్చును. సంప్ర: 6305919944

తిరుపతి నందు ప్రముఖ హోమ్ స్టే మరియు ట్రావెల్స్ నందు మేనేజర్ కం సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు ఏదైనా డిగ్రీ లేదా MBA చదివి కంప్యూటర్ మీదపూర్తి అవగాహన ఉన్న అభ్యర్థులు కావలెను. ఆడ లేక మగ. జీతం 15000 - 20000 ఇవ్వబడును. ✆ 96763 16441

తిరుపతిలో సొసైటీ నందు పనిచేయుటకు రికవరీ ఆఫీసర్స్ (M) కావలెను. జీతం 20K అయోధ్య సొసైటీ. Con: 78427 30185.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU THE Ec WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

నిధులు విడుదల.. నీళ్లు జలజల

బడ్జెట్ కేటాయింపులతో కొత్త ఆయకట్టుకు అవకాశం

నాయుడుపేట, సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ 2026-27 బడ్జెట్‌లో జిల్లాలోని పలు అసంపూర్తి సాగునీటి ప్రాజెక్టులకు నిధులు మంజూరయ్యాయి. దీంతో త్వరలో పనులు పునఃప్రారంభం కానున్నాయి. తిరుపతి చిత్తూరు, నెల్లూరు జిల్లాల పరిధిలో 4.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు గతంలో తెదేపా ప్రభుత్వం తెలుగుగంగ, సోమశిల-స్వర్ణముఖి, గాలేరు-నగిరి సుజల స్రవంతి ప్రాజెక్టులకు రూపకల్పన చేసింది. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత వీటి నిర్మాణానికి నిధుల కేటాయింపులో జాప్యం చేసింది. అంచనాలు మార్చడం, రద్దు చేయడం, రీటెండర్లు నిర్వహించడం వంటి నిర్ణయాలతో పనుల్లో పురోగతి లేకుండాపోయింది.

పూర్తికానున్న బ్రాంచి కాలువలు

తెలుగుగంగ పథకం నుంచి సూళ్లూరుపేట, గూడూరు, వెంకటగిరి నియోజకవర్గాల్లో 2.22 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే దిశగా ఒకటి నుంచి 8 వరకు బ్రాంచి కాలువలు నిర్మించారు. భూ సేకరణ సమస్యల కారణంగా దొరవారిసత్రం, తడ మండలాల్లో 7, 8 బ్రాంచి కాలువల పరిధిలో చేపట్టిన మేజరు, మైనరు కాలువల పనులు అసంపూర్తిగా మిగిలాయి. ఐదేళ్ల క్రితం కొన్ని ప్రాంతాల్లో భూసమస్యలు పరిష్కారమైనా నిధుల కొరత కారణంగా పనులు జరగలేదు.

ఎస్ఎస్ లింకుకు మళ్లీ ఊపిరి

సోమశిల-స్వర్ణముఖి లింకు కెనాల్ ద్వారా వెంకటగిరి, శ్రీకాళహస్తి, నియోజకవర్గాల్లో 1.50 లక్షల ఎకరాల్లో మెట్ట భూములకు సాగునీటి వసతి కల్పించే దిశగా 2009లో రూ.350 కోట్లతో పనులు ప్రారంభించారు. భూసేకరణతో పాటు కొన్ని ప్రాంతాల్లో కాలువ పనులకు రూ.220 కోట్లు అప్పట్లో ఖర్చుచేశారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్ఎస్ కెనాల్ పనులను గాలికి వదిలేశారు. ఈసారి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయడంతో పనులు ప్రారంభం కానున్నాయి.

పుదూరు దగ్గర అసంపూర్తిగా తెలుగుగంగ ఏడో బ్రాంచి కాలువ

జీఎన్ఎస్ఎస్ వేగవంతం

ఈ ప్రాజెక్టులో భాగంగా చేట్టిన మల్లిమడుగు, బాలాజీ రిజర్వాయర్లు, వీటి పరిధిలో కాలువల నిర్మాణ పనులకు భారీగా నిధులు కేటాయించడంతో పనులు వేగవంతం కానున్నాయి. ఈ పనులు పూర్తయితే చిత్తూరు, తిరుపతి జిల్లాల పరిధిలో సాగు, తాగునీటి సమస్యలు పరిష్కారం కానున్నాయి.

ప్రాజెక్టులకు కేటాయింపులు (రూ.కోట్లలో)

ప్రాజెక్టు	నిధులు
తెలుగుగంగ	350
సోమశిల-స్వర్ణముఖి	63.05
గాలేరు-నగరి సుజల స్రవంతి	665.35

అంతర్జాతీయ పోటీలకు 'గిరి'వాసి

వెంకటగిరి, న్యూస్‌టుడే: టర్కీలో నిర్వహించే అంతర్జాతీయ గోల్‌బాల్ పోటీలకు వెంకటగిరికి చెందిన రాష్ట్ర అంధుల క్రీడా సంఘం వ్యవస్థాపకుడు శేషగిరి ఎంపికైనట్లు ఆ సంఘం అధ్యక్షుడు నరసయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ పాట్నా వేదికగా నిర్వహించిన జాతీయ స్థాయి అంధుల గోల్‌బాల్ పోటీలో రన్నర్‌గా ఆంధ్రా జట్టు నిలిచిందన్నారు. 17 రాష్ట్రాల మధ్య నిర్వహించిన ఈ పోటీలో ఆంధ్రా జట్టు సత్తా చాటడం అభినందనీయమన్నారు. త్వరలో టర్కీలో జరిగే అంతర్జాతీయ పోటీలో ఆంధ్రా జట్టు తరపున శేషగిరి, శిరీషలు ఎంపికయ్యారన్నారు. వీరు సత్తా చాటి భారత్ ఖ్యాతిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాలని ఎస్పీ సుబ్బరాయుడు కోరారు. ఈ మేరకు శేషగిరిని అభినందించారు.

శేషగిరిని అభినందిస్తున్న ఎస్పీ సుబ్బరాయుడు

నేడు సివిల్ సర్వీసెస్‌పై అవగాహన సదస్సు

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతిలోని శ్రీవెంకటేశ్వర పశువైద్య వర్సిటీ పరిధిలోని పశువైద్య కళాశాల ఆడిటోరియంలో గురువారం సివిల్ సర్వీసెస్‌పై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు కళాశాల అసోసియేట్ డీన్ డా.జగపతిరామయ్య తెలిపారు. మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభమయ్యే సదస్సులో ప్రముఖ సివిల్ సర్వీసెస్ కోచింగ్ కేంద్రం అధినేత డా.పి.వి. లక్ష్మయ్యతోపాటు ఐఏఎస్, ఐపీఎస్ శిక్షకులు హాజరై విద్యార్థుల అనుమానాలను నివృత్తి చేస్తారన్నారు.

గణనాథుడి సేవలో జాతీయ మానవ హక్కుల కమిషన్ డీఐజీ

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామిని జాతీయ మానవ హక్కుల కమిషన్ డీఐజీ గౌరవ్ గార్గ్ బృందం బుధవారం రాత్రి దర్శించుకున్నారు. ఆలయ సూపరింటెండెంట్ వాసు, అర్చకులు రాజగోపురం వద్ద వారికి స్వాగతం పలికారు. మూలమూర్తి దర్శన అనంతరం వారికి స్వామివారి శేషవస్త్రాలు, తీర్థ ప్రసాదాలను అందజేశారు. చిత్తూరు ఏఎస్పీ రాజశేఖర్‌రాజు, సీఐలు నెట్టికంటయ్య, మహేశ్వర్, కాణిపాకం ఎస్సై నరసింహులు, ఆలయ ఇన్‌స్పెక్టర్ రవి పాల్గొన్నారు.

గౌరవ్ గార్గ్‌కు జ్ఞాపిక అందిస్తున్న సూపరింటెండెంట్ వాసు

స్థానిక సమరానికి సన్నద్ధత

☛ ఓటర్ల జాబితా తయారీపై కసరత్తు
☛ ఈఆర్ఎంఎస్ సాఫ్ట్‌వేర్‌తో విభజన

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే

స్థానిక సంస్థల ఎన్నికలకు ఓటర్ల జాబితాను మార్చి 9వ తేదీ నాటికి సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. అందుకనుగుణంగా పంచాయతీరాజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి జిల్లా, మున్సిపాలిటీ, మండల స్థాయిలో ఓటర్ల జాబితాలను సులువుగా తయారు చేసేందుకు వీలుగా ఎలక్టోరల్ రోల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్(ఈఆర్ఎంఎస్)ను వినియోగించనున్నారు. కలెక్టర్ల ఆధ్వర్యంలోనే అధికారులు జాబితాలు సిద్ధం చేయనున్నారు.

23.94 లక్షల మంది ఓటర్లు

2021లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 23,94,612 మంది ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 11,88,049, మహిళలు 12,06,378 మంది ఓటర్లుండగా, ఎస్టీలు 95,737, ఎస్సీలు 4,91,536 మంది, బీసీలు 10,79,518 మంది, ఇతరులు 7,27,821 మంది ఓటర్లున్నారు. రానున్న ఎన్నికలకు 2026 జనవరి 1వ తేదీ వరకు అర్హత కలిగిన ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఈసీ అధికారులను ఆదేశించింది. దీంతో ఈ సారి ఓటర్ల సంఖ్య పెరగనుంది.

వార్డులు, డివిజన్ల వారీగా

కేంద్ర ఎన్నికల సంఘం సహకారంతో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితాలు సేకరించి ఈఆర్ఎంఎస్ సర్వర్ల నుంచి జిల్లా, మండల, మున్సిపల్ అధికారుల లాగిన్‌కి డేటా వెళ్లనుంది. వాటి నుంచి పంచాయతీ, పుర, నగరపాలక సంస్థల్లో వార్డులు, డివిజన్ల వారీగా ఓటర్ల జాబితాలు సిద్ధం చేయనున్నారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక మార్చి 9న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఆ తర్వాత తుది ఓటరు జాబితా ప్రచురించనున్నారు. అనంతరం పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు.

తిరుపతి

•తిరుపతి • చంద్రగిరి

నేడు పీఎంశ్రీ పాఠశాలల తనిఖీ

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పీఎంశ్రీ పాఠశాలలను దిల్లీ నుంచి విచ్చేసిన కేంద్ర కమిటీ సభ్యుల బృందం తనిఖీ చేస్తోంది. తిరుపతి జిల్లాలోని 44 పాఠశాలల్లో గురువారం రెండు పాఠశాలలను తనిఖీ చేయనున్నట్లు తెలుస్తోంది. వీరు విద్యార్థులకు అందుతున్న నైపుణ్య, వృత్తి విద్య కోర్సులకు సంబంధించిన అంశాలపై ఆరా తీస్తున్నారు.

ఆంగ్ల పరీక్షకు 2,501 మంది హాజరు

చంద్రగిరి, న్యూస్‌టుడే: చంద్రగిరిలోని ప్రభుత్వ బాలురు, బాలికల కళాశాలల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు బుధవారం ఆంగ్ల పరీక్ష జరిగింది. ఐదు కేంద్రాల్లో మొత్తం 2,557 మంది విద్యార్థులకు గాను 2,501 మంది హాజరైనట్లు కస్టోడియన్ కౌముది వివరించారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా అక్బర్

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా తిరుపతికి చెందిన అక్బర్, కమిటీ సభ్యులుగా పవిత్ర, వినోద్, తేజాలను నియమించామని రాష్ట్ర కార్యదర్శి కె.ప్రసన్నకుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు సామంచి తదితరులు

భాజపా కార్యకర్తలకు కార్యశాల

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాఅభియాన్ 2026లో భాగంగా భాజపా ఆధ్వర్యంలో కార్యకర్తలకు జోనల్‌స్థాయి వక్తల ప్రశిక్షణ తరగతులు నిర్వహించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ తెలిపారు. రేణిగుంటలోని వై కన్వెన్షన్‌లో బుధవారం కార్యశాల జరిగింది. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, వర్గప్రముఖ్ గాలి పుష్పలత, రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ ఆంజనేయులురెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గోపిశ్రీనివాస్, రాష్ట్ర సోషల్ మీడియా కో-కన్వీనర్ భరత్ శిక్షణ ఇచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శులు నరేష్‌బాబు, మునికృష్ణయ్య, సమన్వయకర్తలు వరప్రసాద్, వై.నరేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న మాజీమంత్రి

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని వైకాపా మాజీమంత్రి ఆర్‌కే రోజా బుధవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో మంత్రి శ్రీవారి మూలమూర్తిని దర్శించుకున్నారు.

వ్యర్థాలు ఇలా.. మురుగు పారేదెలా?

తిరుపతిలోని మహతి కళాక్షేత్రం ఎదురుగా రహదారి పక్కన ఉన్న కాలువలో మురుగు నీరు ప్రవహించడానికి వీలులేకుండా వ్యర్థాలు పేరుకుపోయాయి. దీంతో పరిసరాలు దుర్వాసన వస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

-ఈనాడు, తిరుపతి

దరఖాస్తు చూస్తే తెల్లబోవాల్సిందే..!

క్రమబద్ధీకరణ పథకాలను నీరుగార్చుతున్న ఎల్‌టీపీలు

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పథకాలు లైసెన్స్డ్ టెక్నికల్ పర్సన్ల (ఎల్‌టీపీ)కు కాసులు కురిపిస్తున్నాయి. గత ప్రభుత్వ పాలనలో పట్టణ ప్రణాళిక విభాగం నిబంధనలు తుంగలో తొక్కి అనధికార లేఅవుట్లతో సొమ్ము చేసుకున్నారు. ప్రజావసరాలకు అడుగు సైతం వదలకపోవడం, తక్కువ ధరకే ఇంటి జాగాలు అంటూ మాయమాటలు చెప్పి వినియోగదారులను నిండా మోసగించారు. నిర్మాణాలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకున్న కూటమి ప్రభుత్వం వాటి క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించింది. అయితే ఈ సదావకాశాన్ని ఎల్‌టీపీలు నీరుగార్చుతున్నారు.

✷ ఎల్‌టీపీల సంఖ్య: 150 మందికి పైగా, తుడాకు అందిన దరఖాస్తులు : 4,600

రుసుములపై స్పష్టత లేక

ఎల్ఆర్ఎస్, బీపీఎస్ దరఖాస్తులకు ఎల్‌టీపీల సేవా రుసుములపై స్పష్టత లేకపోవడంతో కొందరు ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నారు. యజమానుల బలహీనతను అడ్డం పెట్టుకుని రూ.లక్షల్లో వసూలు చేస్తున్నట్లు విమర్శలున్నాయి. ప్రణాళికాధికారుల పేరుతో కొందరు దళారులు రూ.లక్షల్లో వసూళ్లకు పాల్పడుతున్నారు. నేరుగా వచ్చే దరఖాస్తులను, మధ్యవర్తులు లేకుండా వచ్చే దరఖాస్తుల్ని నగరపాలిక, పట్టణ, తుడా అధికారులు పక్కన పెట్టి చూడకపోవడంతో మరిన్ని సమస్యలకు కారణమవుతోంది. క్రమబద్ధీకరణలో కీలకమైన స్వర్ణవార్డు సచివాలయ ప్రణాళిక కార్యదర్శులు అడ్డదారులు తొక్కుతున్నారు. ఎల్‌టీపీలతో ముందస్తు ఒప్పందాలు కుదుర్చుకుని క్రమబద్ధీకరణ పథకాలను పక్కదారి పట్టిస్తున్నారు. రుసుములు తోడు వారికి ఇవ్వాల్సిన మామూళ్లను భరించలేక పలువురు భవన, స్థల యజమానులు పథకానికి దూరం అవుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఒప్పందం కుదిరితే తక్కువ కొలతలు, సెట్‌బ్యాక్ విషయంలో పూర్తి మినహాయింపులు, వేగంగా దరఖాస్తు పరిష్కారానికి హామీ ఇస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. ఖాళీ కాగితాలు అప్‌లోడ్ చేసి దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేస్తున్న పలువురు ఎల్‌టీపీలను ఇటీవల తిరుపతి నగరపాలిక, తుడా అధికారులు గుర్తించారు. మరికొందరు ఎల్‌టీపీలు అధికారుల్ని శాసించే స్థాయికి ఎదిగారు.

ఆన్‌లైన్‌లో నేరుగా అవకాశం

పలు ఫిర్యాదుల నేపథ్యంలో దరఖాస్తుదారే ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. ఏపీబీపీఎస్, ఏపీ డీటీసీపీఎల్ఆర్ఎస్ వెబ్‌సైట్లోకి వెళ్లి సిటిజన్ లాగిన్ ఆప్షన్ ఎంచుకుంటే వివరాలు నమోదు చేసి లాగిన్ సృష్టించుకోవచ్చు. ఆధార్, ఇంటి, స్థలం వివరాలు, లింక్ దస్త్రాలు, మార్కెట్ విలువ తదితర వివరాలు నమోదుచేసి సంబంధిత దస్త్రాలను అప్‌లోడ్ చేయాలి. బ్లూప్రింట్‌ను మాత్రం ప్రైవేటు వ్యక్తుల ద్వారా తయారు చేసుకుని అప్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ విషయంలో సంబంధిత స్వర్ణ వార్డు, గ్రామ సచివాలయ ప్రణాళిక కార్యదర్శులు సాయం పొందవచ్చు.

కార్మిక సమస్యలు పరిష్కరించాలి

తిరుపతి (కలెక్టరేట్) : వివిధ రంగాల్లోని కార్మికులకు, దశాబ్దాల కాలంగా పనిచేస్తున్న అంగన్వాడీలకు సరైన వేతన సదుపాయం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించడంలో విఫలమయ్యాయని భారతీయ మజ్దూర్ సంఘ్ విమర్శించింది. బుధవారం కలెక్టరేట్ వద్ద నిరసన దినం పేరుతో ధర్నా నిర్వహించారు. తిరుపతి జిల్లా భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా కార్యదర్శి కె.సుబ్బన్న మాట్లాడుతూ దేశంలో కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వేతన చెల్లింపులు చేయడం లేదని, 50 దశాబ్దాలు గడిచిన అంగన్వాడీలను స్కీం వర్కర్లుగానే పరిగణిస్తూ తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారన్నారు. జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటాద్రి యాదవ్, కోశాధికారి రవికుమార్, జయప్రకాష్ పాల్గొన్నారు.

తిరుచ్చిపై శ్రీకృష్ణుడి విహారం

చంద్రగిరి, న్యూస్‌టుడే: శ్రీనివాసమంగాపురంలోని శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామివారు బుధవారం సాయంత్రం రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీమురళీకృష్ణుడిగా బంగారు తిరుచ్చిపై విహరిస్తూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మధ్యాహ్నం శ్రీహరి ఆర్జిత కల్యాణ మహోత్సవం వైభవంగా ఆమోత్కరం చేశారు. భక్తులకు మధ్యాహ్నం అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.

ప్రశ్నించడం ప్రతి పౌరుని హక్కు

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం ప్రతి పౌరుని హక్కని యువజన కాంగ్రెస్ నగర అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ అన్నారు. జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్‌భాను చిబ్ సహా మరో 8 మంది కాంగ్రెస్ సభ్యులను అరెస్టు చేయటాన్ని నిరసిస్తూ స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నగర అధ్యక్షుడు జావిద్ తదితరులు పాల్గొన్నారు.

ఎవరిదో.. టాస్

విజయవాడలోని ఇందిరాగాంధీ మైదానంలో రెండోరోజు జరిగిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్రీడాపోటీలు ఉత్సాహంగా జరిగాయి. శాప్ ఛైర్మన్ రవినాయుడు ఈ సందర్భంగా టాస్ వేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. చిత్రంలో జిల్లా ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, భానుప్రకాష్ ఉన్నారు. **- న్యూస్‌టుడే, తిరుపతి (క్రీడలు)**

రూ.కోటితో అభివృద్ధి పనులు ప్రారంభం

శ్రీకాళహస్తి : తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ఇచ్చిన రూ.కోటి నిధులతో పట్టణ వ్యాప్తంగా అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. దక్షిణకైలాసనగర్, బి.పి.అగ్రహారం, హౌసింగ్‌బోర్డు కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వలకు బుధవారం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి రిషితారెడ్డి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. సమస్యలను దశల వారీగా పరిష్కరించేందుకు ఎమ్మెల్యే చేస్తున్న కృషిని ఆమె ప్రజలకు వివరించారు. తెదేపా పట్టణాధ్యక్షులు విజయకుమార్, శ్రీనివాసులరెడ్డి, రమేష్, ఆర్ముగం పాల్గొన్నారు.

3న తితిదే అన్నప్రసాద వితరణ కేంద్రాల మూసివేత

తిరుపతి (తితిదే): మార్చి 3న మంగళవారం చంద్రగ్రహణం సందర్భంగా తితిదే ఆధ్వర్యంలోని అన్నప్రసాద వితరణ కేంద్రాలను మూసివేయనున్నారు. తిరుపతిలోని ప్రభుత్వ వైద్యశాలలు, వివిధ ప్రథమ చికిత్స కేంద్రాల్లో రోగులు, వారి సంరక్షకులకు అందించే అన్నప్రసాదాలను ముందస్తుగా పంపిణీ చేయనున్నట్లు తితిదే బుధవారం ఓ ప్రకటనలో పేర్కొంది.

లక్ష కుంకుమార్చన సేవలో భక్తులు

శాస్త్రోక్తంగా లక్ష కుంకుమార్చన

చంద్రగిరి: తొండవాడలోని శ్రీప్రత్యంగిరాదేవి ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా రెండోరోజు బుధవారం శ్రీప్రత్యంగిరాదేవి, శ్రీతటేశ్వర హోమపూజలు, లక్ష కుంకుమార్చన చేపట్టారు. అమ్మవారి మూలమూర్తితో పాటు సపరివార దేవతలకు విశేష అభిషేకం నిర్వహించారు. భక్తులకు మధ్యాహ్నం ఆలయ పీఠాధిపతి ఆధ్వర్యంలో అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.

ఐదుగురు ఎస్ఐల బదిలీ

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: జిల్లాలో ఐదుగురు ఎస్సైలను బదిలీ చేస్తూ ఎస్పీ సుబ్బరాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్పీ వీఆర్‌లో ఉన్న రాజాపవన్‌కుమార్‌ను ట్రాఫిక్‌కు, రత్నమాలను ఎస్‌బీకి, చిరంజీవిని సీసీఎస్‌కు బదిలీ చేశారు. అలిపిరి పీఎస్‌లో ఉన్న లోకేష్‌ను తిరుపతి రూరల్‌కు, ఇక్కడ పనిచేస్తున్న రామకృష్ణను వీఆర్‌కు పంపారు.

అంగన్వాడీల వేతనాలు పెంచాలి

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: అంగన్వాడీలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26 వేలు, ఆయాలకు రూ.20 వేల చెల్లించాలని. గ్రాట్యూటీ, యాప్‌ల పనిభారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం తిరుపతి కలెక్టరేట్ వద్ద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు జి.బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ తీరును నిరసించారు. 27వ తేదీ వరకు దీక్షలు, ఆందోళనలు కొనసాగిస్తామన్నారు. నాయకులు చంద్రశేఖర్, రాధాకుమారి, ఈశ్వరి, సాయిలక్ష్మి, వాణిశ్రీ, పద్మలీల, రాజేశ్వరి, స్వరూపవాణి, హైమావతి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద మాట్లాడుతున్న కార్మిక సంఘాల నాయకులు

కృష్ణదేవరాయల చిత్రపటానికి క్షీరాభిషేకం

చిన్నగొట్టిగల్లు, న్యూస్‌టుడే : చిన్నగొట్టిగల్లులో బుధవారం శ్రీకృష్ణదేవరాయలు, చంద్రగిరి నియోజకవర్గ ఎంఎల్ఏ పులివర్తి నాని చిత్రపటాలకు కూటమి నాయకులు క్షీరాభిషేకం చేశారు. చంద్రగిరి కేంద్రంగా పాలన కొనసాగించి శ్రీవెంకటేశ్వరస్వామికి పరమభక్తుడిగా నిలిచిన రాయల విగ్రహాన్ని చంద్రగిరి కోటలో ప్రతిష్ఠించాలంటూ ఎంఎల్ఏ పులివర్తి నాని శాసనసభలో ప్రస్తావించారని, అలాగే ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని కోరడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి శివకుమార్, మోహన్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, జనసేన మండల అధ్యక్షుడు దూది జశ్వంత్, రాజశేఖర్, చంద్రశేఖర్, నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణదేవరాయలు, పులివర్తి నాని చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న కూటమి నాయకులు

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

నగరపాలిక: 80080 20003, తిరుపతి (విద్య, తితిదే): 93936 28003
తిరుచానూరు: 80082 30008, మంగళం-జీవకోన: 80080 40005
తిరుపతి గ్రామీణ: 80085 74564, చంద్రగిరి: 80085 74561

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: **సమస్య:** బస్టాండ్ సమీపంలోని గాంధీ విగ్రహం కూడలి వెనుక నగరపాలిక పాఠశాలకు వెళ్లే మార్గం మొత్తం చెత్త కుప్పలతో నిండి ఉంటోంది. స్థానిక దుకాణదారులు, వ్యాపారులు చెత్తను రోడ్డుకు ఇరువైపులా వేస్తున్నారు. జంతువులు చెత్తను రోడ్డుపై చిందర వందర చేస్తున్నాయి. **- లోకనాథం, తిరుపతి**

సమాధానం: చెత్తకుప్పలు వెంటనే తరలించి సమస్య పరిష్కరిస్తాం. **- డా.యువఅన్వేష్, నగరపాలిక వైద్యాధికారి**

సమస్య: న్యూబాలాజీ కాలనీలోని మొదటి సందులో కొత్తగా నిర్మించిన సీసీ రోడ్డు అప్పుడే గుంతలు పడింది. రెండు మూడేళ్లకే రోడ్డు కంకర తేలి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. **- భార్గవ, న్యూబాలాజీ కాలనీ**

సమాధానం: పరిశీలించి గుంతలు పూడ్చేందుకు వెంటనే చర్యలు చేపడతాం. **- శ్యాంసుందర్, నగరపాలిక ఎస్ఈ**

పొదుపు తెచ్చిన పరపతి

చిరువ్యాపారాల్లో రాణిస్తున్న మహిళలు

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: మహిళలకు కాస్త చేయందిస్తే ఏపని లోనైనా అల్లుకుపోతారు. దీన్ని గుర్తించిన సీఎం చంద్రబాబునాయుడు పాతికేళ్ల ముందు ప్రవేశపెట్టిన పొదుపు పథకం మహిళల జీవన విధానాన్నే మార్చేసింది. పొదుప ఇంతింతై బ్యాంకు రుణాలు అందిపుచ్చుకొని నేడు చిరువ్యాపారాలను చక్కగా నిర్వహిస్తున్నారు. కుటుంబాలకు అండగా ఉంటూ సమాజంలో తమ పరపతిని పెంచుకుంటున్నారు.

ఉద్యోగం మాని..

నా పేరు ఎం.బృందావని. ముండ్లపూడి గ్రామం. భర్త ఎం.కిరణ్ వడ్రంగి పనిచేస్తారు. సంఘంలో చేరకముందు ప్రైవేట్‌గా ఉద్యోగం చేశా. ధనలక్ష్మి మహిళా సంఘంలో (సీఐఎఫ్, ఇంటర్నల్) బ్యాంకు నుంచి రుణం రూ.2 లక్షలు, స్త్రీనిధి నుంచి రూ.75వేలు, వీవో నుంచి రూ.లక్ష తీసుకున్నా. తిరుచానూరులో పద్మావతీ ఉడ్ వర్క్స్ అండ్ ఫైనింగ్ పేరుతో దుకాణం ప్రారంభించా. నెలకు ఖర్చులు పోను రూ.25వేలు సంపాదిస్తున్నాను. కుమారుణ్ని ప్రైవేట్‌పాఠశాలలో చదివిస్తూ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటున్నా.

టెక్స్‌టైల్స్ దిద్దిన కాపురం

నా పేరు కె.మేఘన. మాది గాంధీపురం. శ్రీసంతోషిమాత పొదుపు సంఘంలో సభ్యురాలిగా ఉన్నా. సంఘంలో చేరక మునుపు కుటుంబ అవసరాలకు బయట రుణాలు తీసుకునే వాళ్లం. తిరిగి చెల్లించాలంటే ఎక్కువ వడ్డీ భారం పడేది. సంఘంలో చేరిన తర్వాత బ్యాంకు లింకేజీ నుంచి రూ.2 లక్షలు, శ్రీనిధి నుంచి రూ.50వేలు తీసుకుని టెక్స్‌టైల్ దుకాణం నిర్వహిస్తున్నా. వచ్చే ఆదాయంతో పిల్లల్ని చదివించుకుంటున్నా. అన్ని ఖర్చులుపోను నెలకు రూ.25 వేలు తక్కువ లేకుండా సంపాదిస్తున్నా.

ఊరగాయలతో మెప్పించి..

నా పేరు వి.వనమ్మ. మాది గొల్లపల్లి. నాగందేశ్వరి మహిళా సంఘంలో సభ్యురాలిగా ఉన్నా. ఇంటి ఆర్థిక అవసరాలకు బయట రుణాలు తీసుకునేవాళ్లం. పొదుపు సంఘంలో చేరిన తర్వాత బ్యాంకు లింకేజీ నుంచి రూ.2 లక్షలు, శ్రీనిధి నుంచి రూ.లక్ష రుణం తీసుకున్నా. ఇంటి వద్దనే ఊరగాయలు తయారు చేసుకుని విక్రయిస్తున్నా. ఆ ఆదాయాన్ని కుటుంబ అవసరాలకు వినియోగిస్తున్నా. నెలకు రూ.15 వేలు సంపాదిస్తున్నా. ఇంటి వద్దనే ఉపాధి పొందుతున్నందుకు ఆనందంగా ఉంది.

ఫ్యాన్సీగా ఉపాధి

నా పేరు ఎం.ధనలక్ష్మి. మాది చిగురువాడ పంచాయతీలోని కొత్తూరు గ్రామం. సంఘంలో చేరక ముందు ఏఅవసరానికైనా ఇంటి పెద్దమీదే ఆధారపడేదాన్ని. తర్వాత వెలుగు అధికారుల సూచనల మేరకు వ్యాపారం చేయాలని నిర్ణయించుకున్నా. బ్యాంకు నుంచి రూ.2 లక్షలు, స్త్రీనిధి నుంచి రూ.లక్ష రుణం తీసుకుని టైలరింగ్, ఫ్యాన్సీ దుకాణం ఏర్పాటు చేసుకున్నా. వ్యాపారం బాగా జరుగుతోంది. నెలకు రూ.25వేల వరకు సంపాదిస్తున్నా. పిల్లలు డిగ్రీ చదువుతున్నారు. కుటుంబానికి ఆర్థికంగా సహాయపడుతున్నా.

వేధింపుల నివారణపై అవగాహన

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో బుధవారం విద్యార్థులకు లైంగిక వేధింపుల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వర్సిటీ ఆవరణలో మర్యాదగా ప్రవర్తించాలని, గౌరవంగా మెలగాలని సూచించారు. కార్యక్రమంలో వర్సిటీ న్యాయ సలహాదారులు కె.అజయ్ కుమార్, వెస్ట్ పోలీస్ స్టేషన్ ఎస్సై అనిల్ కుమార్, వర్సిటీ వీసీ ఆచార్య జీఎస్ఆర్ కృష్ణమూర్తి, రిజిస్ట్రార్ వెంకటనారాయణరావు, ఉమెన్ సెల్ ఛైర్‌పర్సన్ ఆర్జే రమాశ్రీ, అకడమిక్ డీన్ రజనీకాంత్ శుక్ల తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ బకాయిలు విడుదల చేయాలి

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: తిరుపతి గ్రామీణ మండల పరిధిలో 2016-20 మధ్య అమలైన ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ కింద గృహనిర్మాణం పూర్తిచేసిన లబ్ధిదారులకు ఇప్పటికీ పూర్తిస్థాయిలో బకాయిల చెల్లింపులు జరగలేదని ఎంపీపీ విడుదల మాధవరెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌కు వినతిపత్రం సమర్పించి తక్షణం నిధులు మంజూరు చేయాలని కోరారు. మొత్తం 295 మంది లబ్ధిదారులకు బకాయిలు ఉన్నట్లు వివరించారు.

ఆకట్టుకుంటున్న చేనేత మేళా

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత, వస్త్ర ప్రదర్శన మేళా నగరవాసులను ఆకట్టుకుంటోంది. వచ్చేనెల 7 వరకు జరిగే ఈ మేళాలో పాల్గొనేందుకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి కళాకారులు తరలివచ్చి తమ వస్తువులను విక్రయిస్తున్నారు. నగరవాసులు పాల్గొని కళాకారులను ప్రోత్సహించాలని ఏవోలు సుధాకర్, ఖాదర్‌వల్లీ పిలుపునిచ్చారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జనసేన నాయకులు

జనసేన ఉద్యమి పోస్టర్ ఆవిష్కరణ

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు పోస్టర్‌ను ఆ పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కిరణ్ రాయల్ ఆవిష్కరించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. జనసేనాని తీసుకునే ప్రతి నిర్ణయాన్ని కార్యకర్తలు ఉద్యమంగా తీసుకుంటారని, ఇప్పటికే 16 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారని, నేటి నుంచి జనసేన సభ్యత్వం పండుగలా కొనసాగుతుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ కాపుల్లో కుంపటి రాజేసి రాజకీయం చేస్తున్నారని, కాపులపై జగన్‌కు ప్రేముంటే అంబటి రాంబాబును వైకాపా అధ్యక్షుడిగా లేదంటే ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించాలని సవాలు విసిరారు. కల్తీ నెయ్యి అంశంలో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అసెంబ్లీలో స్పష్టంగా మాట్లాడారని, ఆయన మనోవేదనను రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకున్నారని స్పష్టం చేశారు.

దాడి చేసినవారిపై చర్యలకు వినతి

పాకాల, న్యూస్‌టుడే: తమపై దాడి చేసినవారిపై చర్యలు తీసుకోవాలంటూ దామలచెరువు పంచాయతీ కేశవనగర్‌కు చెందిన కె.చిన్నస్వామి పాకాల పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశాడు. ముందురోజు సాయంత్రం తనతోపాటు కుటుంబ సభ్యులు ఇంటి ముందుండగా కాలనీకి చెందిన ఓ యువకుడు కారుతో వేగంగా వెళ్లాడని, ప్రశ్నించినందుకు గొడవకు వచ్చాడని తెలిపారు. పోలీసులకు సమాచారమివ్వడంతో వారు సర్దిచెప్పి వెళ్లారన్నారు. ఐతే సదరు యువకుడు రాత్రి 10 గంటల సమయంలో ఆకతాయిలతో వచ్చి తమ ఇల్లు, కుటుంబ సభ్యులపై చెప్పులు, రాళ్లు విసురుతూ దాడి చేశారని, కులంపేరుతో దూషిస్తూ గాయపరిచారని, తమకు ప్రాణహాని ఉందని, న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

పారిపోయి వచ్చిన బాలుడి అప్పగింత

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: ఇంటి నుంచి పారిపోయి తిరుపతికి వచ్చిన బాలుడిని తితిదే భద్రతా సిబ్బంది కుటుంబ సభ్యులకు అప్పగించారు. తెలంగాణ రాష్ట్రం ఘట్‌కేసర్‌కు చెందిన లావేటి రఘునందన్, మానస దంపతుల కుమారుడు సుజిత్‌కుమార్ ఈనెల 14న ఇంటి నుంచి పారిపోయి తిరుపతికి చేరుకున్నాడు. అలిపిరి చెక్‌పాయింట్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న బాలుడిని తితిదే భద్రతా సిబ్బంది గుర్తించి అతని వివరాలు సేకరించి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. తిరుపతికి వచ్చిన తల్లిదండ్రులకు బాలుడిని అప్పగించినట్లు బుధవారం వారు వెల్లడించారు.

ఏకీకృత కుటుంబ సర్వే పూర్తి చేయాలి

కమ్మకండ్రిగలో సర్వే పురోగతిని పరిశీలిస్తున్న జిల్లా అధికారి నారాయణరెడ్డి

రామచంద్రాపురం, తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: సొరకాయలపాల్యం, కమ్మపల్లి, కమ్మకండ్రిగ, నడవలూరు పరిధిలో జరుగుతున్న యూనిఫైడ్ కుటుంబ సర్వేను జిల్లా స్వర్ణ గ్రామ, వార్డు అధికారి జీవీ నారాయణరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో తేజోవతి బుధవారం పరిశీలించారు. స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయ సిబ్బంది సర్వేను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఝాన్సీ, శివకుమార్, సుమలత పాల్గొన్నారు. తిరుపతి గ్రామీణ ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం యూఎఫ్ఎస్, అక్షరాంధ్ర, ఈకేవైసీ, ఇంటి పన్నుల వసూళ్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇన్‌ఛార్జి ఎంపీడీవో దయాసాగర్, ఏపీవో జ్యోతిశ్రీ పాల్గొన్నారు.

కుక్కల దాడిలో చుక్కల దుప్పికి గాయాలు

పాకాల, న్యూస్‌టుడే: దారి తప్పిన ఓ చుక్కల దుప్పి అడవిలో నుంచి బుధవారం ఉదయం మండలంలోని దామలచెరువు టౌన్, ఊటుకాలువ సమీపంలోని జనావాసాల్లోకి ప్రవేశించింది. దీన్ని గుర్తించిన కుక్కలు వెంటాడి గాయపరచడంతో స్థానికులు దాన్ని రక్షించారు. అనంతరం అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు చికిత్స చేయించి కల్లూరు ఘాట్ సమీపంలోనే అడవిలో వదిలిపెట్టారు.

'నల్లకన్ను' మృతి పార్టీకి తీరనిలోటు

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: తమిళనాడు సీపీఐ కార్యదర్శిగా ప్రజల సమస్యలపై నిరంతరం చేసిన ఆర్.నల్లకన్ను మృతి చెందడం పార్టీకి తీరనిలోటని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామానాయుడు అన్నారు.

పర్యావరణం మానవ మనుగడలో కీలకం

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీ యూనివర్సిటీలో మూడు రోజులుగా జరుగుతున్న జాగ్రఫీ అంతర్జాతీయ సదస్సు బుధవారంతో ముగిసింది. సెనేట్ హాల్లో జరిగిన ఈ సదస్సుకు పలువురు విద్యావేత్తలు, ఆచార్యులు 162 పరిశోధన పత్రాలు సమర్పించారని సదస్సు కన్వీనర్, సీడీసీ డీన్ ఆచార్య చెంద్రాయుడు వివరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్సిటీ రెక్టార్ ఆచార్య సీహెచ్ అప్పారావు మాట్లాడుతూ పర్యావరణం, మానవ మనుగడకు దివిటీ లాంటిదన్నారు.

పదవీ విరమణ వయసు పెంపుపై వినతి

తిరుపతి (ఎస్వీయూ) : విశ్వవిద్యాలయాల్లో టైం స్కేలు ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న వారి పదవీ విరమణ వయసును 60 నుంచి 62కు పెంచాలని ఎమ్మెల్సీలకు వినతిపత్రం అందించారు. బుధవారం అమరావతిలో ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని కలినట్లు టైం స్కేలు ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు డి. మధుసూదన్ నాయుడు, కార్యదర్శి కె. గోపి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

తలకోనలో షూటింగ్ సందడి

యర్రావారిపాలెం, న్యూస్‌టుడే: తలకోనలో తమిళ చిత్రం షూటింగ్ జరుగుతోంది. ప్రముఖ కథానాయికి అంజలి తదితరులపై బుధవారం పలు సన్నివేశాలు చిత్రీకరించారు. దీని కోసం ప్రత్యేకంగా సెట్లని వేశారు.

ఆగని గజ దాడులు

చిన్నగొట్టిగల్లు, న్యూస్‌టుడే: మండలంలో ఏనుగుల దాడులు ఆగడం లేదు. సోమవారం రాత్రి ఎగువూరులోని పంట పొలాలను ధ్వంసం చేసిన ఏనుగులు మంగళవారం రాత్రి భాకరాపేటలో పంటలు ధ్వంసం చేశాయి. దాసరి చెంగల్రాయులు, సిద్ధారెడ్డి, వెంకటరెడ్డిలకు చెందిన వరి, టమోటా పంటలను నాశనం చేసి రాతి కూసాలను విరిచేశాయి.

ప్రభుత్వ భూములు కాపాడండి

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: అనుపల్లి పంచాయతీ ఉప్పులివంకలో సర్వేనెంబర్ 18//1లో కొంతమంది ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవటానికి యత్నిస్తున్నారని, వాటిని కాపాడాలని తెదేపా మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సుగుణ గ్రామస్థులతో కలిసి బుధవారం తహసీల్దార్ మధుసూదనరావుకు వినతిపత్రాన్ని అందించారు. గ్రామానికి చెందిన కొంతమంది నుంచి బత్తినాల బండను కాపాడాలంటూ కోరారు. **తిరుపతి (గ్రామీణం):** ఆక్రమణదారుల నుంచి కాలువను కాపాడాలని అవిలాల సర్పంచి వెంకటరమణ కోరారు. బుధవారం ఉపతహసీల్దార్ జయంత్‌కుమార్‌కు వినతి సమర్పించారు. పంచాయతీలోని సర్వే నం.479/1లో, 481లోని కాలువ పోరంబోకును ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని, దీంతో వర్షాకాలంలో వరద నీళ్లు, మురుగు నీరు ప్రవహించడానికి ఇబ్బందిగా మారుతుందన్నారు. ఫలితంగా ప్రజలు రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. వెంటనే సర్వే చేసి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరారు.

మెరుగైన సేవలే ట్రాయ్ లక్ష్యం

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: దేశంలోని టెలికం వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) ప్రధాన లక్ష్యమని ట్రాయ్ సీఏజీ సభ్యురాలు శారద అన్నారు. బుధవారం వెలుగు కార్యాలయంలో టెలికం సేవలపై వినియోగదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబర్ నేరాలకు సంబంధించి మోసపూరితమైన కాల్స్ వచ్చినప్పుడు 1930కి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ బాలకృష్ణ, జేటీవో జనార్దన్, డిప్యూటీ ఇంజినీర్ మహేశ్వర్‌రెడ్డి, పరిపాలనాధికారి వినాయకఆచారి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE TIRUPATI
O S No. 81 of 2021

Between
State Bank of India, RASMECC, & SARC Tirupati rep, by its Chief Manager .. Plaintiff
And
G.V.S.S.Murthy & another .. Defendants

SUIT SUMMONS TO DEFENDANT No. 1 and 2

To,
1. G.V.S.S.Murthy S/o G V.Audhinarayana Murthy, D.No.18-4-10, Railway Colony, Tirupati Town
2. Y.Hema Kumar S/o Y.Panduranga Naidu, Sri Sai Chatarji Nagar, Kolla Farm, Mangalam, Chittoor District.

Sirs,
Whereas the plaintiff filed above suit against you for recovery of amount of Rs 1,27,901/- with interest and case is posted for your appearance on **03-03-2026**, you shall appear on that day at **10-30 am** either in person or by an advocate, if you fail to do so, the case will be decided in your absence.

N.MANOHAR
Advocate for Plaintiff, Tirupati.

(c) eenadu

శ్రీకాళహస్తి

• శ్రీకాళహస్తి • సత్యవేడు • రైల్వేకోడూరు

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ

కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు, ఉభయదారులు

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: మండల పరిధిలోని వైకోటలో నూతనంగా నిర్మించిన సీతా రామ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను నూతన వధూవరులుగా అలంకరించి ఊరేగింపుగా కల్యాణ వేదికకు చేర్చి కల్యాణం నిర్వహించారు. భక్తులకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

పరీక్ష కేంద్రాల తనిఖీ

రేణిగుంట, న్యూస్‌టుడే: రేణిగుంటలోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను డీఎస్పీ శ్రీనివాసరావు తనిఖీ చేశారు. బుధవారం స్థానిక కేఆర్‌సీ విద్యాసంస్థల్లో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలను, కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా పరీక్షలు నిర్వహించాలని, విద్యార్థులకు అసౌకర్యం లేకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ సీఐ మంజునాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ మంజునాథ్‌రెడ్డి, తదితరులు

వైభవంగా పుష్పయాగం

శ్రీకాళహస్తి(గ్రామీణం), న్యూస్‌టుడే: తొండమాన్‌పురం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ఘనంగా పుష్పయాగం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి తెచ్చిన పుష్పాలను ఆలయ అధికారులు ఉత్సవంగా తీసుకొచ్చారు. జ్ఞానశేఖర్, మహేష్, సుధీర్, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

పుష్పయాగం చేపడుతున్న వేదపండితులు

ఆయుర్వేదంతో ఆరోగ్యం

పుల్లంపేట: ఆయుర్వేద వైద్యంతో ఇబ్బందులు రాకుండా వ్యాధి పూర్తిగా నయమవుతుందని ఆయుర్వేద వైద్యాధికారిణి భారతీదేవి అన్నారు. బుధవారం పీవీజీపల్లె పంచాయతీ కొండంపల్లె గ్రామంలో ఆయుష్ వైద్యశిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. 60 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. సిబ్బంది సుబ్బరాయుడు పాల్గొన్నారు.

చోరీలకు నియంత్రణేదీ..?

❖ స్టార్టర్లు, నియంత్రికలే లక్ష్యం
❖ ఆర్థిక ఇబ్బందుల్లో అన్నదాతలు

శ్రీకాళహస్తి(గ్రామీణం(ఏర్పేడు), న్యూస్‌టుడే: వ్యవసాయ క్షేత్రాల్లోని స్టార్టర్లు, నియంత్రికల చోరీలు అన్నదాతలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. అసలే సాగు పెట్టుబడులు పెరిగి, గిట్టుబాటు ధరలు దక్కక కుదేలవుతున్నా.. వీటిని మరోసారి చేసేందుకయ్యే ఖర్చు రైతులపై అదనపు భారంగా మారింది. దొంగతనాలపై బాధితులు ఎప్పటికప్పుడు విద్యుత్తు శాఖ అధికారులు, పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేస్తున్నా.. అడ్డుకట్ట మాత్రం పడటం లేదని విమర్శలున్నాయి.

ఈ ప్రాంతాల్లో అధికం

నెల వ్యవధిలో ఏర్పేడు మండలంలోని ఎండీపుత్తూరు, వికృతమాల, సదాశివపురం, ముసలిపేడు గ్రామాల పరిధిలోని వ్యవసాయ క్షేత్రాల్లోని పదుల సంఖ్యలో విద్యుత్తు నియంత్రికలు చోరీలు జరిగాయి. అలాగే వందలాది స్టార్టర్‌లను ధ్వంసం చేశారు. తాజాగా వికృతమాల, చింతలపాళెంలో వంద స్టార్టర్లును గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుని వెళ్లారు. ఆరు నెలలుగా నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల్లో వీటిపై కేసులు నమోదయ్యాయి.

ప్రధాన రహదారుల పక్కనే అధికం

నియోజకవర్గంలో ప్రధాన రహదారుల పక్కనే వ్యవసాయ పొలాల్లోనే అత్యధికంగా చోరీలు జరుగుతున్నాయి. ఏడాది కాలంలో పరిశీలిస్తే ఏర్పేడు-వెంకటగిరి ప్రధాన రహదారి పక్కన నాగంపల్లి, నచ్చనేరి, పల్లం, చింతలపాళెంతో పాటు శ్రీకాళహస్తి మండలంలో నియంత్రికలు ఎత్తుకెళ్లారు. అదేరీతిలో శ్రీకాళహస్తి- పాపానాయుడుపేట, శ్రీకాళహస్తి- కాసరం-ముచ్చివోలు ప్రధాన రహదారుల వెంబడి వరుసగా ఘటనలు చోటుచేసుకున్నాయి.

పగలు రెక్కీ... రాత్రి చోరీ

నియంత్రికలు, స్టార్టర్లలో విలువైన రాగితీగ ఉంటుంది. కొందరు ముఠాగా ఏర్పడి పగలు రహదారుల వెంట ప్రత్యేక వాహనంలో తిరుగుతూ రెక్కీ నిర్వహిస్తారు. తర్వాత రాత్రి పూట నిఘా లేని ప్రాంతాల్లో దర్జాగా చోరీలు చేస్తున్నారు. వీరి బాధలు తట్టుకోలేక కొందరు రైతులు రాత్రిళ్లు పొలాల్లో కాపలా వెళ్తున్నారు. చోరీలపై ఫిర్యాదులు అందుతున్నా.. ఆయా స్టేషన్ల పరిధిలో నిఘా ఉండటం లేదు. అలాగని చోరీల నియంత్రణకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో దొంగలు పెట్రేగిపోతున్నారు.

దుండగులు ధ్వంసం చేసిన స్టార్టర్

తప్పని అదనపు భారం

సరిగ్గా పంట చేతికి వచ్చే సమయంలో ఈ దొంగతనాలు జరుగుతున్నాయి. నీటి తడులు ఇవ్వకుంటే దిగుబడిపై ప్రభావం పడుతుండటంతో తప్పక అదనపు భారాన్ని భరిస్తున్నారు. నియంత్రికలు ఇవ్వడానికి విద్యుత్తు శాఖ ఆలస్యం చేస్తుండటంతో పక్క రైతులపై ఆధారపడుతున్నారు. ఒక స్టార్టర్‌కు రూ. 10 వేలు ఖర్చవుతుందని రైతులు చెబుతున్నారు. ఏడాదిలో రెండు పంటలకు పెట్టుబడితో పాటు వీటికి మరో రూ.30 వేల అదనపు భారం పడుతుందన్నారు.

నిఘా పెట్టాం.. త్వరలో పట్టుకుంటాం

ఈ విషయం మా దృష్టికి వచ్చింది. వరుస చోరీలపై ప్రత్యేక బృందాలతో నిఘా ఏర్పాటు చేశాం. త్వరలోనే నిందితులను అదుపులోకి తీసుకుంటాం. దొంగతనాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడతాం.

- శ్రీనివాసరావు, డీఎస్పీ, రేణిగుంట

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

శ్రీకాళహస్తి	: 80085 74555
నాగలాపురం	: 98854 43308
ఓబులవారిపల్లె	: 99664 67525
రైల్వేకోడూరు	: 97035 72572

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: సమస్య: గద్దలవారిపల్లె - బంగ్లామిట్ట మధ్య తారు రోడ్డు పూర్తిగా పాడైంది. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - ఎస్. నారాయణ, స్థానికుడు

సమాధానం: అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం. - గోపి, సర్పంచి, ఉర్లగట్టుపోడు

బీఎన్‌కండ్రిగ: సమస్య: గాజులపెళ్లూరు బీసీ కాలనీలో తాగునీటి సమస్య ఉంది. - రమణయ్య, స్థానికుడు

సమాధానం: పైపులైను ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపుతాం. - వెంకటరత్నమ్మ, ఎంపీడీవో

నారాయణవనం: సమస్య: నైనారు కండ్రిగ ఎస్సీ కాలనీలో కాలువల నిర్వహణ సక్రమంగా లేదు. మురుగు ఇళ్ల వద్దే నిల్వ ఉంటుంది. - సుబ్రహ్మణ్యం, స్థానికుడు

సమాధానం: పరిశీలించి పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - అరుణ, ఎంపీడీఓ

పుల్లంపేట, న్యూస్‌టుడే: సమస్య: సీతారాంపేట గంగమ్మ వీధిలో వీధి దీపాలు నిరంతరం వెలుగుతున్నాయి. -నరసరామయ్య, చేనేత కార్మికుడు

సమాధానం: త్వరలో మరమ్మతులు చేయిస్తాం. - చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి, గారాలమడుగు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని నక్కహరిజనవాడలో తాగునీటి సరఫరా సక్రమంగా జరగడం లేదు. ఇబ్బందులు పడుతున్నాం. - సరోజ, నక్కహరిజనవాడ

సమాధానం: సమస్య మా దృష్టికి రాలేదు. పరిశీలించి చర్యలు తీసుకుంటాం - భవానీప్రసాద్, పుర కమిషనర్

గుంతల దారి.. గుండెలు జారి

వేగంగా ప్రయాణిస్తున్న సమయంలో చిన్నపాటి గుంతైనా పెను ప్రమాదానికి దారి తీస్తుంది. రేణిగుంట-నాయుడుపేట జాతీయ రహదారిపై శ్రీకాళహస్తి నుంచి తొట్టంబేడు మండలం పొయ్య గ్రామాల వరకు సర్వీసు రోడ్డులో పలుచోట్ల గుంతలు ఏర్పడ్డాయి. దీంతో జాతీయ రహదారి పల్లె దారులను తలపిస్తోంది. పట్టణానికి సమీపంలోని సర్వీసు రోడ్డు కావడంతో వాహనాల రద్దీ ఉంటోంది. ఎన్‌హెచ్ అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, తొట్టంబేడు

సంపద శూన్యం..పగుళ్లు అధికం

చెత్త నుంచి సంపద సృష్టించాలనే లక్ష్యంతో రూ.లక్షలతో చెత్త సంపద కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండలంలోని పూడిలోని కేంద్రాన్ని అధికారులు నిర్లక్ష్యంతో శిథిలావస్థకు చేర్చారు. నిర్వహణను గాలికొదిలేయడంతో తొట్టెలు పగుళ్లు తీయడంతో పాటు పిచ్చిమొక్కలు పెరుగుతున్నాయి. పంచాయతీలో చెత్త సేకరణ సక్రమంగా జరగడం లేదు. ఎరువు తయారీపై నిర్లక్ష్యం వహించడంతో సంపద సృష్టి శూన్యంగా మారుతోంది. - న్యూస్‌టుడే, తొట్టంబేడు

ఇసుక మాయం.. రాళ్లు ప్రత్యక్షం

సువర్ణముఖి నదిలో ఇసుక తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. చుక్కలనిడిగల్లు గ్రామానికి వెళ్లే మార్గంలో రాత్రి సమయంలో ఎంచక్కా ట్రాక్టర్లతో ఇసుక తరలిపోతోంది. నదిలో ఇసుక నిల్వలు మాయమైపోతున్నాయి. ఇసుకతో కలిసి వచ్చిన రాళ్లను పక్కన వదిలేయడంతో ఎటు చూసినా రాళ్ల కుప్పలే కనిపిస్తున్నాయి. ఇది ఇలాగే కొనసాగితే భూగర్భ జలాలు పడిపోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

ప్రైవేటు వద్దు.. ప్రభుత్వమే ముద్దు

అర్హత కలిగిన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించండని మండలంలోని పల్లిమిట్ట మోడల్ స్కూల్ ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. బుధవారం కొత్తవీరాపురం, పరస ప్రాంతాల్లో ఇంటింటా తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. పేద పిల్లల విద్యాభివృద్ధికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించారు. రానున్న విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరారు. హెచ్‌ఎం గోపి, సుచరిత, సూర్యనారాయణ, వెంకటమునెమ్మ, కృష్ణవేణి పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, ఏర్పేడు

రోడ్డుపై కంకర... సీపీఎం నిరసన

రోడ్డుపై చేరిన కంకరను శుభ్రం చేయడంలో సంబంధిత అధికారులు విఫలమయ్యారని సీపీఎం నాయకులు ఆరోపించారు. స్థానిక శెట్టిపల్లి ఎస్సీ ఎదుట ప్రధాన రోడ్డుపై చేరిన కంకరను బుధవారం ఊడ్చి శుభ్రం చేసి నిరసన తెలిపారు. నాలుగు రోజుల క్రితం ఇక్కడ కంకర పడింది. దీంతో ఇక్కడ ప్రమాదాల్లో ఇద్దరు గాయపడ్డారని తెలిపారు. అయినా అధికారులు స్పందించలేదని ఆరోపించారు. సీపీఎం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ హరినాథ్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, సీపీఎం నాయకులు వెంకటరమణ, మునిస్వామి, అమ్ములు, సులోచన, పద్మమ్మ పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, రేణిగుంట

వ్యర్థాల తొలగింపు

స్పందనకు వందనం

పట్టణంలోని ప్రాజెక్టు వీధిలో కాల్వలో పేరుకుపోయిన వ్యర్థాలను బుధవారం పారిశుద్ధ్య కార్మికులు తొలగించారు. సమస్యపై 'మేమున్నాం.. మీకు తోడుగా'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన పారిశుద్ధ్య విభాగం అధికారులు వ్యర్థాలు తొలగించారు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

రహదారికి మరమ్మతులు: నారాయణవనం: మండలంలోని జీఎన్ కండ్రిగ-సుబ్బానాయుడు కండ్రిగ రహదారికి అధికారులు బుధవారం తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. గుంతలతో ప్రజల అవస్థలపై 'మేమున్నాం.. మీకు తోడుగా'లో వార్త ప్రచురితమైనది. స్పందించిన సర్పంచి మురళి మరమ్మతులు చేయించేలా చొరవ చూపారు.

వీధి దీపాల పునరుద్ధరణ: నాగలాపురం: మండలంలోని జంబుకేశవపురంలో వీధి దీపాలను సర్పంచి కృష్ణయ్యశెట్టి బుధవారం పునరుద్ధరించారు. అంధకారం నెలకొనడంపై "మేమున్నాం.. మీకు తోడుగా" శీర్షికన ఈనెల 24న వార్త ప్రచురితమవ్వగా ఆయన స్పందించారు.

తీరిన దాహార్తి: తొట్టంబేడు: మండలంలోని సాంబయ్యపాళెంలో ఓవర్‌హెడ్ ట్యాంకుకు నీటి సరఫరా ఆగిపోవడంతో స్థానికులు ఇక్కట్లు పడుతున్నారు. సమస్యపై ఇటీవల 'ఈనాడు'లో 'మేమున్నాం-మీకుతోడుగా'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన సంబంధిత ఏఈ గ్రామంలో నీటి సరఫరాను పునరుద్ధరించారు.

పారిశుద్ధ్య పనులు: సత్యవేడు: మండలంలోని పుదుకుప్పంలోని మురుగు కాల్వల్లో పూడిక తొలగించారు. ఇక్కడి సమస్యపై ఈనెల 15న 'మేమున్నాం..మీకు తోడుగా'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన సర్పంచి నాగమణి పారిశుద్ధ్య కార్మికులతో వ్యర్థాలు తొలగింపజేశారు.

గిడ్డంగి ప్రారంభానికి చర్యలు: వరదయ్యపాళెం: ఇందిరానగర్ పంచాయతీలో నిర్మించిన గిడ్డంగిని త్వరలో ప్రారంభిస్తామని ప్యాక్స్ ఛైర్మన్ ఆణిముత్యం నందకిషోర్ రెడ్డి, సీఈవో సంపత్ బుధవారం తెలిపారు. సమస్యపై ఈనెల 12న 'మేమున్నాం..మీకు తోడుగా'లో వార్త ప్రచురితమైంది. వారు స్పందించి గుత్తేదారునితో చర్చించారు.

పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి

రేణిగుంట, న్యూస్‌టుడే: మండలంలోని ఐదు నీటి పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు డీఎల్‌పీవో సుష్మిత తెలిపారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ.4 కోట్ల లక్ష్యం కాగా.. అందులో రేణిగుంటలోనే రూ.2.30 కోట్లు ఉందన్నారు. ఇప్పటి వరకు రేణిగుంట రూ.1.42 కోట్లు, కరకంబాడి నుంచి రూ.82 లక్షల వరకు వసూళ్లు కావాల్సి ఉందన్నారు. మార్చి 16వ తేదీ లోపు ఈ బకాయిలు చెల్లించకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రేణిగుంటలోని ఒక ప్రయివేటు కళాశాల రూ.9 లక్షల పన్నులు చెల్లించాలని, వారికి వెళ్లి హెచ్చరించి వచ్చామని తెలిపారు. ఈవో రమేష్‌బాబు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంపై ఆసక్తి పెంచాలి: పుల్లంపేట, న్యూస్‌టుడే: గ్రంథాలయాలకు పాఠకులు వచ్చేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని ఉమ్మడి కడప జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సయ్యద్ అమీరుద్దీన్ అన్నారు. బుధవారం స్థానిక గ్రంథాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. గ్రంథాలయంలో సభ్యత్వం, పాఠకుల హాజరు, పుస్తకాల వినియోగంపై ఆరా తీశారు. గ్రంథ పాలకుడు సుబ్బరాయుడు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి వితరణ: ఏర్పేడు, న్యూస్‌టుడే: మండలంలోని పాపానాయుడుపేట జడ్పీఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు దాతలు పరీక్షా సామగ్రిని వితరణగా అందజేశారు. వికృతమాలకు చెందిన రత్నాకరం మిత్ర బృందం బుధవారం పాఠశాలకు చేరుకుని 77మందికి పరీక్షా సామగ్రి కిట్లును పంపిణీ చేశారు. హేమాక్షి, లక్ష్మిచైతన్య, దేదీప్య, నవీన్ పాల్గొన్నారు.

గ్రూప్-2 విజేతకు సత్కారం

జీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: పుత్తేరి పంచాయతీ కార్యదర్శి నాగార్జున గ్రూప్-2లో సచివాలయంలో సాంకేతిక విద్యాశాఖ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించారు. బుధవారం గ్రామానికి వచ్చిన నాగార్జునను సర్పంచి రామమూర్తి సత్కరించారు. సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

నాగార్జునను సత్కరిస్తున్న సర్పంచి రామమూర్తి

1న ఆటో వర్కర్స్ మహాసభలు : వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: మార్చి 1న తిరుపతిలో జరిగే జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ రెండో మహాసభలు విజయవంతం చేయాలని ఏఐటీయూసీ నియోజకవర్గ గౌరవాధ్యక్షుడు ఆంబాకం చిన్నిరాజ్ పిలుపునిచ్చారు. స్థానిక బస్టాండు వద్ద బుధవారం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మహాసభల కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యదర్శి చంద్ర కోరారు. మునిరాజ, కుమార్, వెంకటేశ్వర్లు, భాస్కర్ పాల్గొన్నారు.

ఇటుకల పరిశ్రమ మూసేయాలంటూ రాస్తారోకో

సత్యవేడు, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని కామాక్షీనగర్‌లో నడుస్తున్న సిమెంట్ ఇటుకల తయారీ పరిశ్రమను మూసేయాలంటూ స్థానికులు బుధవారం రాస్తారోకో చేశారు. పరిశ్రమ ముసుగులో తమిళనాడు నుంచి రసాయన వ్యర్థాల డంప్ చేయడంతో దుర్వాసన, దుమ్ము, ధూళితో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని చెన్నై- మాదరపాకం రోడ్డుపై బైఠాయించారు. రసాయన వ్యర్థాల కారణంగా అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సై సాయినాథ్ చౌదరి, పంచాయతీ కార్యదర్శి మునిరవికుమార్ అక్కడికి చేరుకుని పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

కళాశాలల భవనాలకు నిధులివ్వండి

నాగలాపురం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో శిథిలావస్థకు చేరుకున్న సత్యవేడు డిగ్రీ కళాశాల, పిచ్చాటూరు జూనియర్ కళాశాలలకు నూతన గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. శాసనసభలో ఆయన బుధవారం మాట్లాడుతూ.. నియోజకవర్గ కేంద్రంలో రూ.50 లక్షలు, మండలాల్లో రూ.30 లక్షల వ్యయంతో అంబేడ్కర్ భవనాల నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు. విద్యార్థులు, బలహీనవర్గాల అభ్యున్నతికి ఉపయుక్తంగా భవనాల నిర్మాణం చేయాలని ఆయన మాట్లాడారు.

ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

అందాల వేదిక.. ఆత్మీయ వేడుక

పుల్లంపేట, న్యూస్‌టుడే: మీ భవిష్యత్తుకు మీరే సారథులని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దినేష్ అన్నారు. బుధవారం మండలంలోని ఎస్‌బీవీడీ సభా ఉన్నత పాఠశాల, కొత్తపేట ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. అనంతరం విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి.

ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శన

నిధుల వ్యయంపై సమాచారం ఇవ్వాలి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పరిశ్రమల సీఎస్‌ఆర్ నిధుల వ్యయం వివరాలు తెలియజేయాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి కోరారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఈ అంశాన్ని బుధవారం శాసనసభ దృష్టికి తీసుకువచ్చారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కృషితో శ్రీకాళహస్తి నియోజకవర్గం చుట్టూ ఎన్నో పరిశ్రమలు ఏర్పాటైనట్లు వివరించారు. స్థానికంగా ఎంతో మంది నిరుద్యోగ యువత ఉన్నారని, వాళ్లకు ఆయా పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. అంతేకాకుండా పలు పరిశ్రమల కారణంగా కాలుష్యం విస్తరిస్తోందన్నారు. సీఎస్‌ఆర్ నిధులు వినియోగంపై పారదర్శకత ఉండేలా, ఆ వివరాలను ఎమ్మెల్యేలతో పాటు ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత పరిశ్రమల యాజమాన్యాలపై ఉందన్న విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించారు.

ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

పది విద్యార్థుల పరీక్షా సామగ్రి పంపిణీ

శ్రీసిటీ(వరదయ్యపాళెం),న్యూస్‌టుడే: శ్రీసిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక రాక్‌వర్త్ పరిశ్రమ వితరణతో ఇరుగుళం, మాదనపాళెం, అరవపాళెం జడ్పీ ఉన్నతపాఠశాలల పది విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. మార్చి 16వ తేదీ నుంచి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఒక్కో విద్యార్థికి పరీక్షా అట్ట, రెండు పెన్నులు, ఓ జామెంట్రీ బాక్స్ చొప్పున మొత్తం 130మందికి అందించారు. రాక్‌వర్త్ పరిశ్రమ ప్రధాన కార్యనిర్వాహణాధికారి శ్రీరామ్, శ్రీసిటీ డైరెక్టర్(సీఎస్‌ఆర్) నిరీషారెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినికి అట్ట, బాక్సు అందిస్తున్న రాక్‌వర్త్ పరిశ్రమ ప్రతినిధి

సమన్వయంతో పనిచేస్తేనే పురోగతి

పుల్లంపేట, న్యూస్‌టుడే: సమన్వయంతో పని చేస్తేనే పురోగతి సాధ్యమని గృహనిర్మాణ సంస్థ డీఈ శ్రీరాములరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సిబ్బందితో ఆయన సమావేశమై పలు విషయాలు చర్చించారు. వివిధ దశల్లో నిలిచిన గృహాలను వేగవంతం చేసి ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేలా సహాయ సహకారాలు అందించాలన్నారు. మండలం జిల్లాలో వెనుకబడి ఉందన్నారు. ఏఈ హరిప్రసాద్ పాల్గొన్నారు.

గృహనిర్మాణసంస్థ సిబ్బందితో మాట్లాడుతున్న డీఈ శ్రీరాములరెడ్డి

నాడు పిల్లలు కరవు.. నేడు ఆదర్శ పాఠశాల

■ కార్పొరేటుకు ధీటుగా.. ఆకర్షిస్తున్న సర్కారు బడి

అటవీలో సౌకర్యాలకు ఆమడ దూరం. అక్కడి పాఠశాల పిల్లలు లేక శిథిలావస్థకు చేరుకుంది. భవనాలు పశువుల పాకలుగా మారాయి. ఇది రెండేళ్ల కిందటి మాట. ఇప్పుడు ఓ ఉపాధ్యాయుడు, గ్రామస్థులు, దాతల సాయంతో సిద్ధమనాయుడుకండ్రిగ పాఠశాల స్థితిగతులు మార్చివేశారు.

-న్యూస్‌టుడే, కేవీబీపురం

ఉన్నతాధికారుల ప్రశంసలు: మండలంలోని సిద్ధమనాయుడుకండ్రిగ ప్రాథమిక పాఠశాల 50 మంది విద్యార్థులు, ఐదుగురు ఉపాధ్యాయులతో ఆదర్శపాఠశాలగా ఎంపికైంది. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రధానోపాధ్యాయుడిగా డాక్టర్ భాస్కర్ బదిలీపై ఇక్కడికి రావడంతో పాఠశాల దశ, దిశ మారిపోయింది. కార్పొరేటు తరహాలో పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో జిల్లా అధికారుల ప్రశంసలు అందుకుంది.

పొలం దానం: తమ పిల్లల భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని స్థానికుల అనుభవంలోని ఎకరా పొలాన్ని కొంత మంది రైతులు పాఠశాలకు ఇచ్చి దాతృత్వం చాటుకున్నారు. దీంతో విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణంలో చదువుకునేందుకు, అదనపు భవనాలు క్రీడా మైదానం సమకూరాయి. అవి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

స్థానికుడిగా మారి.. చైతన్యం తెచ్చి: గతంలో ఇక్కడ పనిచేసిన ఉపాధ్యాయులంతా ఇతర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగించేవారు. మారుమూల ప్రాంతం కావడంతో విద్యావ్యవస్థను బలోపేతానికి హెచ్‌ఎం భాస్కర్ గ్రామంలోనే స్థిరపడ్డారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. దీంతో పిల్లలు విద్యపై పట్టుసాధిస్తున్నారు. సొంత నిధులు, స్నేహితుల విరాళాలతో రూ.లక్షన్నర వెచ్చించి క్రీడా పరికరాలు ఏర్పాటు చేశారు.

పాఠశాలలోని ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థుల ఆటలు

గ్రామస్థులపైనా ప్రభావం: ఆహ్లాదకర వాతావరణం కోసం చెట్లు నాటించడం, పండగ సంప్రదాయ పద్ధతుల్లో జరుపుకొనేలా పాఠశాల ఆవరణలో నిర్వహించారు. రవాణా సౌకర్యం అంతంత మాత్రం కావడంతో గ్రామస్థుల ఆరోగ్యంపై దృష్టిసారించారు. ప్రైవేట్ వైద్యశాల సాయంతో ప్రతినెలా వైద్యశిబిరాలు జరిగేలా చూశారు.

● గ్రామం నుంచి ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు వెళ్తున్న 16 మందిని తిరిగి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా తల్లిదండ్రులను ఒప్పించారు. మరో 15 వచ్చే విద్యా సంవత్సరంలో ఇక్కడే చేర్పిస్తామని హామీ ఇచ్చారు.

రెండో పెళ్లిపై ఫిర్యాదు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో సోమస్కందమూర్తి, జ్ఞానాంబికల కల్యాణోత్సవం రోజున వింత ఘటన చోటు చేసుకుంది. పట్టణంలోని కొండమిట్టలో నివాసముంటున్న ఓ వ్యక్తికి పెళ్లయి, బిడ్డ ఉన్నాడు. గత మంగళవారం రోజున అర్ధరాత్రి స్థానికంగా ఓ ప్రైవేటు లాడ్జిలో మరో ముస్లిం యువతిని పెళ్లాడటం చర్చనీయాంశంగా మారింది. మొదటి భార్య పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు.

స్వయం ఉపాధితో పురోభివృద్ధి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: స్వయం ఉపాధితో మహిళలు ఆర్థిక అభ్యున్నతి చెందేందుకు వీలుంటుందని ముక్కంటి ఆలయ ట్రస్టుబోర్డు సభ్యురాలు కోలా విశాలి అన్నారు. సంతమైదానంలోని శ్రీసత్యసాయి సేవా ట్రస్టు నేతృత్వంలో నిర్వహిస్తున్న టైలరింగ్ శిక్షణ శిబిరాన్ని బుధవారం ఆమె సందర్శించారు.

రైతులకు బహుమతులు అందజేస్తున్న పశుగణాభివృద్ధి సంస్థ అధికారులు

పశుపోషణలో మెలకువలు అవసరం

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పాడి రైతులు పశుపోషణలో మెలకువలు పాటించాలని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణాధికారి డాక్టర్ తిమ్మారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఆంజనేయస్వామి గుడి వీధిలో బుధవారం లేగదూడల ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. మేలుజాతి లేగదూడలను పరిశీలించి వాటి యజమానులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. రైల్వేకోడూరు సహాయ సంచాలకుడు డాక్టర్ సురేష్, పశువైద్యులు ప్రతాప్, దుర్గానాగమ్మ, జగన్నాథ్ రెడ్డి, సుజన పాల్గొన్నారు.

విద్యుత్తు నియంత్రికల చోరీలపై ఫిర్యాదు: తొట్టంబేడు, న్యూస్‌టుడే: మండలంలోని పలుగ్రామాల్లో ఇటీవల విద్యుత్తు నియంత్రికల ధ్వంసమైన ఘటనలపై బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై బాలకృష్ణ తెలిపారు. చిట్టత్తూరు, నెల్లిమానుకండ్రిగ, పెద్దకనపర్తి గ్రామాల్లోని వ్యవసాయ పొలాల్లో మూడు నియంత్రికలు దొంగలు ధ్వంసం చేసి వాటిలోని ఆయిల్, రాగితీగలు అపహరించారు. ఏఈ బాలాజీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై పేర్కొన్నారు.

రూ.కోటితో అభివృద్ధి పనులు ప్రారంభం: శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ఇచ్చిన రూ.కోటి నిధులతో పట్టణ వ్యాప్తంగా అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. పట్టణంలోని దక్షిణకైలాస్‌నగర్, బి.పి.అగ్రహారం, హౌసింగుబోర్డు కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వలకు బుధవారం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి రిషితారెడ్డి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. సమస్యలను దశల వారీగా పరిష్కరించేందుకు ఎమ్మెల్యే చేస్తున్న కృషిని ఆమె ప్రజలకు వివరించారు. తెదేపా పట్టణాధ్యక్షులు విజయకుమార్, శ్రీనివాసులరెడ్డి, రమేష్, ఆర్ముగం పాల్గొన్నారు.



(c) eenadu

సూళ్లూరుపేట

• సూళ్లూరుపేట • వెంకటగిరి

28న పింఛన్ల పంపిణీ

ఓజిలి, న్యూస్‌టుడే: ఈనెల 28వ తేదీన పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో నారాయణరెడ్డి బుధవారం తెలిపారు. మార్చి 1న ఆదివారం కావడంతో ప్రభుత్వం ముందు రోజే పింఛన్ల పంపిణీకి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. లబ్ధి దారులు ఇంటివద్దే ఉండి తీసుకోవాలని కోరారు.

ఉపాధిహామీ పనుల పరిశీలన

ఓజిలి, న్యూస్‌టుడే: మండలంలోని రాచపాళెంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను ఎంపీడీవో నారాయణరెడ్డి బుధవారం పరిశీలించారు. ఉపాధి కూలీలకు సరైన కొలతలు ఇచ్చి రోజువారీ కూలీ గిట్టుబాటు కలిగే విధంగా చూడాలన్నారు. కూలీలకు తాగునీరు, మజ్జిగ, ప్రథమ చికిత్సకు అవసరమైన సామగ్రిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఆయన వెంట ఏపీవో చిన్నయ్య, టీఏలు శ్రీనివాసులు ఉన్నారు.

ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు

నాయుడుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని తుమ్మూరు పాత చెక్‌పోస్టు సమీపంలోని శ్రీకోదండ రామాంజనేయస్వామి ఆలయంలో నూతన శిఖర కోష్ఠదేవతల ప్రతిష్ఠ సందర్భంగా బుధవారం ఉదయం స్వామివారికి అభిషేకాలు, ధాన్యాధివాసం, గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. సాయంత్రం నూతన విగ్రహాలు శిఖరానికి జలాధివాసం, క్షీరపంచామృత అభిషేకం, గణపతి, ఆంజనేయ, సుదర్శన హోమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో నవీన్‌కుమార్, అర్చకులు సర్వేశ్వరరావులు పాల్గొన్నారు.

ఆలయంలో ఏర్పాటు చేసిన కలశం

ప్రారంభించి నాలుగేళ్లు.. పూర్తికెన్నాళ్లో

పాపమాంబాపురం వద్ద కంకరు పరిచిన రోడ్డు

వెంకటగిరి గ్రామీణం, బాలాయపల్లి, న్యూస్‌టుడే: వెంకటగిరి ర.భ. సబ్‌డివిజన్‌లోని వెంకటగిరి పట్టణం బంగారుపేట నుంచి బాలాయపల్లి మండలం వెంకటరెడ్డిపల్లి వరకు చేపట్టిన రహదారి పనులు నత్తనడకన సాగుతున్నాయి. రూ.40 కోట్లతో ఈ రహదారి అభివృద్ధి పనులు చేపట్టి నాలుగేళ్లు గడుస్తోంది. ఇప్పటి వరకు పూర్తి చేయలేదు. రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించిన వెంటనే నిధుల వినియోగానికి నిబంధనలు అడ్డొచ్చాయి. దీంతో రహదారి అభివృద్ధి పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడేనన్న చందంగా మారింది. 2022లో చేపట్టిన ఈ పనులకు జగన్ జమానాలో చేసిన పనులకు చెల్లింపుల్లేక నిలిపేశారు. సమస్యను గుర్తించిన కూటమి ప్రభుత్వంలో చేపట్టిన పురోగతి ప్రయత్నాలు సఫలీకృతం కావడంలేదు. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

నిలిచిన పనులు

2022 జూన్‌లో రూ.40 కోట్ల అంచనాలతో పనులు ప్రారంభమయ్యాయి. 21 పైపు కల్వర్టుల విస్తరణతో పాటు నేరేడువాగుపై వంతెన నిర్మించాల్సి ఉంది. మూడు చోట్ల ఆయా గ్రామాల నడిబొడ్డున సిమెంట్ రోడ్డు వేశారు. అప్పుడు చేసిన ఈ పనులకు జగన్ పాలనలో చేసిన వాటికి చెల్లింపులు లేక గుత్తేదారు పనులు నిలిపేశారు.

కూటమి పాలనలో..

ఈ రహదారిపై ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సంబంధిత అధికారులతో సమీక్షించారు. 2024 ఆగస్టులో అమ్మపాళెం వద్ద కొంత దూరం వెట్‌మిక్స్‌ పరిచి తారురోడ్డు వేశారు. 2025 చివరి నెలల్లో పాపమాంబాపురం వద్ద ఇంకొంత దూరం బీటీ రోడ్డు వేశారు. ప్రస్తుతం ఒకటిన్నర నెలగా పనులు సాగడం లేదు.

వెట్‌మిక్స్ సిద్ధం చేస్తున్నారు

రోడ్డు అధ్వానంగా ఉన్న మాట వాస్తవమే. పనులు చేపట్టేందుకు చర్యలు వేగవంతం చేశాం. అమ్మపాళెం సమీపంలో వెట్‌మిక్స్ చేరుస్తున్నారు. డిసెంబరు వరకు పనులకు గడువు పొడిగించారు. బంగారుపేట-వర్దనపల్లి మధ్య త్వరితగతిన పూర్తి చేసే ఆలోచనలున్నాయి. **-రామాంజనేయులు, కార్యనిర్వాహక ఇంజినీరు, గూడూరు**

'గంగ' విస్తరణకు అసెంబ్లీలో 'కురుగొండ్ల' గళం

బాలాయపల్లి, డక్కిలి, న్యూస్‌టుడే: తెలుగుగంగ నీటిని చెరువులకు పంపి సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ కోరారు. బుధవారం అసెంబ్లీలో ఆయన ఈ విషయమై మాట్లాడారు. 2007లో కండలేరు నీటిని ఎస్‌ఎస్ కాలువ ద్వారా రాపూరు చెరువుకు మళ్లించే ప్రతిపాదనలు అధికారులతో ఆచరణలోకి రాలేదన్నారు. అప్పటి నుంచి వేల ఎకరాలకు నీటి సమస్య ఉందన్నారు. ప్రత్యామ్నాయంగా రాపూరు చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా అభివృద్ధి చేసి లిఫ్ట్ ద్వారా తెలుగుగంగ నీటిని ఇప్పించడానికి 2022- 23 సంవత్సరంలో రూ.574 కోట్లతో ప్రతిపాదించినా పురోగతి లేదన్నారు. నేటి అంచనాల మేరకు ఈ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. తద్వారా లక్ష మందికి తాగునీటి సమస్య పరిష్కారమౌతుందన్నారు. డక్కిలి మండలంలో డక్కిలి, మోపూరు మరో 13 చెరువులకు లిఫ్ట్ ద్వారా మళ్లించేందుకు నిధులు మంజూరు చేయాలన్నారు. బాలాయపల్లి మండలం ఊట్లపల్లి వద్ద ఐదో బ్రాంచి కాలువ వద్ద లిఫ్ట్ నిర్మించి మండలంలోని మావూరమ్మ చెరువుతో పాటు చిలమనూరు, గొల్లగుంట, సంగవరం, కోనంగుంట, మల్లెమాల మరో రెండు గ్రామాలకూ నీటిని సరఫరా చేయవచ్చన్నారు.

వైభవంగా శివాలయ మహా కుంభాభిషేకం

చిట్టమూరు, న్యూస్‌టుడే: ఉప్పలమర్తి గ్రామంలోని శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠ, మహా కుంభాభిషేక కార్యక్రమాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్ల నూతన విగ్రహాలను ప్రతిష్ఠించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ కుంభాభిషేక మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం శాంతి కల్యాణం నిర్వహించారు.

అలంకరణలో శ్రీకాళహస్తీశ్వరస్వామి

అసంపూర్తి భవనాలు.. అవస్థల్లో ప్రజలు

● వైకాపా నేతల చేతివాటం ● సిమెంటు బస్తాలు పక్కదారి

నాయుడుపేట, న్యూస్‌టుడే: మండలంలో పుదూరు, జువ్వలపాళెం, విన్నమాల, మర్లపల్లి గ్రామాల్లోని సచివాలయ, రైతు సేవా కేంద్రాల నిర్మాణాలు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. బిల్లుల చెల్లింపులో జాప్యం, కొందరు నిర్మాణ పనులకు ముందస్తుగా కేటాయించిన సిమెంట్, స్టీల్ పక్కదారి పట్టడంతో నిర్మాణాలు ముందుకు సాగడంలేదు.

పుదూరులో గోడలకే పరిమితమైన సచివాలయ భవనం

200 బస్తాల సిమెంట్ మాయం

● పుదూరు గ్రామంలో రూ.40 లక్షలతో గ్రామ సచివాలయం, రూ.25 లక్షలతో రైతు సేవాకేంద్రం, రూ.15 లక్షలతో హెల్త్‌క్లినిక్ భవనాల నిర్మాణాలను చేపట్టారు. అప్పట్లో స్థానిక వైకాపా నాయకులు పనులు దక్కించుకుని సచివాలయ భవనానికి స్లాబ్, రైతుసేవా కేంద్రం, హెల్త్‌క్లినిక్ భవనాలను పునాదులు వేసి వదిలేశారు. ఇందుకు సంబంధించి రెండు వందల బస్తాల సిమెంట్‌ను ముందస్తుగా తీసుకున్నా వినియోగించలేదు. పనులు అసంపూర్తిగా మిగిలాయి.

● విన్నమాల గ్రామంలో సచివాలయ, రైతు సేవా కేంద్రానికి పునాదులు వేసి వదిలేశారు. ఈ రెండు భవనాలకు రెండు వందల బస్తాల వరకు సిమెంటును పీఆర్ అధికారులు ముందుగా అందజేసినా పనులు పూర్తి కాలేదు. మర్లపల్లిలో రైతు సేవాకేంద్రాల పరిస్థితి ఇదే విధంగా మారింది.

జువ్వలపాళెంలో వివాదాస్పదం

జువ్వలపాళెం గ్రామంలో నిర్మించ తలపెట్టిన సచివాలయ, రైతు భరోసా కేంద్రాల భవన నిర్మాణ పనులు వివాదాస్పదంగా మారడంతో అసంపూర్తిగా నిలిచిపోయాయి. సచివాలయ భవన నిర్మాణానికి సొంత స్థలాన్ని ఇస్తామని గ్రామానికి చెందిన వైకాపా నాయుడు రూ.40 లక్షల పనులు దక్కించుకుని గోడలు నిర్మించి సిమెంట్ నిధులు దుర్వినియోగం చేశారు. ఈ భవనాన్ని తన అధీనంలో ఉంచుకున్నాడు. రైతుసేవా కేంద్రం భవనానికి కేటాయించిన నిధులు కోర్టు వివాదంలో ఉండడంతో పనులు నిలిచిపోయాయి. భవనాల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు పరిశీలిస్తున్నట్లు పీఆర్ డీఈ సురేష్ తెలిపారు.

నేడు ప్రజా వేదిక

చిట్టమూరు, న్యూస్‌టుడే: మండలంలో గత ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా వేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పనులపై ఇటీవల గ్రామాల్లో చేపట్టిన సామాజిక తనిఖీల ఆధారంగా వెల్లడిస్తామన్నారు.

అదాలత్‌లతో సమస్యలకు పరిష్కారం

పెళ్లకూరు, న్యూస్‌టుడే: విద్యుత్తు అదాలత్‌లో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించుకోవచ్చని విశ్రాంత న్యాయమూర్తి వి.శ్రీనివాస అంజనేయమూర్తి తెలిపారు. బుధవారం పెళ్లకూరు మండలం విద్యుత్తు కార్యాలయంలో జరిగిన విద్యుత్తు అదాలత్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట డిస్కం ఈఈ శ్రీనివాసులు, అదాలత్ సభ్యులు మధుకుమార్, డీఈ వరప్రసాద్‌రెడ్డి, విద్యుత్తు అధికారులు, వినియోగదారులు పాల్గొన్నారు.

నియంత్రికల చోరీలతో బెంబేలు

ఓజిలి, న్యూస్‌టుడే: మండలంలోని కురుగొండ, గ్రద్దగుంట, హర్మేనిపాడు, కుందాం తదితర గ్రామాల్లో రైతుల పంట పొలాల్లోని నియంత్రికలు వరుసగా చోరీకి గురవుతున్నాయి. రాగి ధర పెరగడంతో దొంగలు పంట పొలాల వద్ద ఉన్న విద్యుత్తు నియంత్రికలు, పంపుసెట్లను ధ్వంసం చేసి రాగి తీగలను అపహరించుకు పోతున్నారు. దీంతో సాగునీటికి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై విద్యుత్తుశాఖ ఏఈ అనీల్ కుమార్‌ను వివరణ కోరగా పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు.

కాలనీని క్రమబద్ధీకరించాలని వినతి

చిట్టమూరు, న్యూస్‌టుడే: చిట్టమూరు మండలం అద్దేపూడి గ్రామంలో గత 60 ఏళ్లుగా చెరువు పోరంబోకు భూమిలో నివసిస్తున్నారని ఆ భూమికి సంబంధించిన సర్వే నంబరును క్రమబద్ధీకరించాలని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు అద్దేపూడి సాగునీటి సంఘం అధ్యక్షుడు సుధాకర్‌నాయుడు బుధవారం అమరావతిలో అర్జీ అందజేశారు. ఆయన వెంట గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ఉన్నారు. ఈ సమస్యపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

మంత్రి సత్యప్రసాద్‌కు అర్జీ అందజేస్తున్న సుధాకర్‌నాయుడు, పక్కన ఎమ్మెల్యే సునీల్‌కుమార్

ముళ్ల పొదల తొలగింపు

ఈనాడు స్పందన

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట పురపాలక సంఘ పరిధిలోని నివాసాల మధ్య ముళ్ల పొదలను సిబ్బంది తొలగించారు. దీనిపై ఈనాడులో కథనం ప్రచురితం కావడంతో అధికారులు ఖాళీ స్థలాల్లోని మొత్తం చెట్లను తొలగిస్తున్నారు. దీంతో పారిశుద్ధ్యం మెరుగు పడటంతో పాటు పందులు, పశువులు సంచరించకుండా చర్యలు తీసుకుంటున్నారు.

జాతీయస్థాయి కుస్తీ పోటీలకు విద్యార్థినులు

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న గీతిక, కావ్య జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు ఎంపికైనట్లు బుధవారం ప్రిన్సిపల్ శ్రీమతి రేచల వాణి తెలిపారు. ఈ నెల 26 నుంచి మార్చి 1వ తేదీ వరకు తమిళనాడులోని సేలం మెట్టు డ్యామ్‌లో జరిగే అండర్ 15 జాతీయ స్థాయి 42 కేజీల విభాగంలో గీతిక, 46 కేజీల విభాగంలో కావ్య పాల్గొంటున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పీఈటీ సుధ, కోచ్ ఉదయ్‌కుమార్ అభినందించారు.

గీతిక, కావ్య

మేమున్నాం.. మీకు తోడుగా..

నాయుడుపేట: 80085 73970	సమయం	10 AM TO 1 PM
సూళ్లూరుపేట: 88979 08890		
వెంకటగిరి: 80085 73966		

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: సమస్య: సూళ్లూరుపేట మండలం వెలగలపన్నూరు గ్రామంలో చెత్త, వ్యర్థాలు రహదారి పక్కన వేయడంతో దుర్వాసన వేస్తోంది. **-ప్రసాద్**
సమాధానం: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- మురళీకృష్ణ, ఎంపీడీవో, సూళ్లూరుపేట**

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: నాయుడుపేట టిడ్కో గృహాల వద్ద కొందరు ప్రభుత్వ భూముల్ని ఆక్రమిస్తున్నారు. దీనిపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడంలేదు. **- సురేంద్ర, స్థానికుడు**
సమాధానం: ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకుంటాం. **- రాజేంద్ర, తహసీల్దారు**

బాలాయపల్లి, న్యూస్‌టుడే: సమస్య: మేల్చూరు సెంటర్లోని బస్ షెల్టర్‌లో ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేయడంవల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.**- రమేష్**
సమాధానం: ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించి నియంత్రిస్తాం. **- గోపి, ఎస్సై**

ఐదేళ్లుగా అసంపూర్తే..!

పట్టణంలో ఎల్.ఏ.సాగరం ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో నిర్మించిన వంటశాల గది నిర్మాణాన్ని అసంపూర్తిగా వదిలేశారు. పనులు ప్రారంభించి ఐదేళ్లు కావస్తున్నా పూర్తి చేయలేదు. స్లాబ్ వరకు నిర్మించి పూత దశలో పనులు నిలిపేశారు. దీంతో వినియోగించడానికి అవకాశం లేకుండా పోయింది. దీంతో భోజన తయారీకి ఇబ్బందులు తప్పడంలేదు. **- న్యూస్‌టుడే, నాయుడుపేట**

గుంతల దారి.. గుండె జారి

సూళ్లూరుపేట మండలంలోని సుద్దమడుగుతాగేలి గ్రామం నుంచి వెంగళపనుగుంట వెళ్లే ర.భ రహదారి గుంతలమయమై రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటువైపు వెళ్లే ఆటోలు, స్కూలు బస్సులు, ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, సూళ్లూరుపేట గ్రామీణం**

రెండేళ్లకే దెబ్బతిన్న రహదారి

పట్టణంలో 71వ నంబరు జాతీయ రహదారి నుంచి పిచ్చిరెడ్డితోపు వరకు రూ.7 కోట్లతో రెండు వరుసల సీసీ రోడ్డును వేశారు. ఈ రోడ్డు రెండేళ్లకే కంకరలేచి అధ్వానంగా మారింది. గత వైకాపా ప్రభుత్వంలో ఒక నాయకుడు ఏపీఐఐసీ ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణలో పనులు చేపట్టారు. నాణ్యతా ప్రమాణాలు పాటించక పోవడంతో పలుచోట్ల ఈ రోడ్డుపై కంకర లేచిపోయింది. రోడ్డు దెబ్బతిన్నా సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోక పోవడంపట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. **- న్యూస్‌టుడే, నాయుడుపేట**

రోడ్డులో రంధ్రం.. ప్రయాణంలో భయం

నాయుడుపేట అమరాగార్డెన్ వద్ద రోడ్డు మధ్యలో రంధ్రం పడి ప్రమాదకరంగా మారింది. ద్విచక్ర వాహనాలు వెళ్లే కూడలిలో సైడు కాల్వ దాటే చోట రోడ్డు దెబ్బతిని రంధ్రం పడటంతో చిన్నారులు పొరపాటున పడి గాయ పడుతున్నారు. ఎన్నో నెలలుగా ఉన్నా మరమ్మతులు చేయలేదు. పురపాలక సంఘ పాలకులు, అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. **- న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం**

స్తంభమొక్కటే.. దీపాలు రెండు

నాయుడుపేట శ్రీవెంకటేశ్వర థియేటర్ వద్ద విద్యుత్తు స్తంభానికి రెండు దీపాలు అమర్చారు. రెండింటిలో ఒక దీపం వెలగగా రెండో దీపం వెలగడం లేదు. ఒకే చోట రెండు దీపాలు అమర్చాల్సిన అవసరం అర్థం కావడం లేదు. దీపాన్ని తొలగించి మరమ్మతులు చేసి వేరే చోట వేస్తే ప్రయోజనకరంగా మారుతుంది. కొన్ని ప్రాంతాల్లో దీపాల్లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. **- న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం**

కబడ్డీ విజేత కోటపోలూరు

బహుమతులు అందుకున్న జట్లు

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మెగా కబడ్డీ టోర్నమెంట్ మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. బుధవారం కోటపోలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీల్లో ఆరు మండలాల్లోని 26 పాఠశాల నుంచి జట్లు పాల్గొన్నారు. ఈ పోటీల్లో బాలురు విభాగంలో ప్రథమ స్థానంలో తడ బాయ్స్ హై స్కూల్ జట్టు, రెండో స్థానంలో మన్నారుపోలూరు హై స్కూల్ జట్టు విజయం సాధించాయి. బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో వాటంబేడు హై స్కూల్ జట్టు, రెండో స్థానంలో తడ బాలికల హై స్కూల్ జట్టు గెలుపొందాయి. పోటీల్లో గెలుపొందిన జట్లకు మోడ్‌లేజ్ ఇండియా ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి భాస్కర్, కోటపోలూరు హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు చంద్రమౌళి, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ క్లస్టర్ మేనేజర్ ఆనంద్, ఎస్‌జీఎఫ్ఐ సూళ్లూరుపేట డివిజన్ కోఆర్డినేటర్ సన్నాయి భాస్కర్ చేతుల మీదగా బహుమతులు అందజేశారు. కోచ్‌లు, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలు గుర్తించి.. పరిష్కారం చూపించి

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లోని పలు ప్రధాన రహదారులు నిర్లక్ష్యానికి గురయ్యాయి. గుంతలుపడి రాకపోకలకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలువురు చోదకులు గాయాల పాలయ్యారు. అధ్వానంగా మారిన రోడ్డకు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుకున్నా ఫలితం లేదు. అనంతరం జరిగిన ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్అండ్‌బీ రహదారులపై ప్రత్యేక దృష్టి సారించింది. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లోని రహదారుల మరమ్మతులపై దృష్టి సారించి బాగు చేయిస్తున్నారు.

రహదారికి మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

రూ.2.5 కోట్లతో మరమ్మతులు: నియోజకవర్గంలోని సూళ్లూరుపేట హోలీక్రాస్ నుంచి చెంగాళమ్మ ఆలయం వరకు 2.5 కిలోమీటర్లు అధ్వానంగా మారింది. తడ మండలం కొండూరు జాతీయ రహదారి నుంచి కాదలూరు వరకు 6 కిలోమీటర్లు రహదారి మలుపులు ప్రమాదకరంగా మారాయి. నాయుడుపేట జాతీయ రహదారి నుంచి బస్టాండ్ వరకు దెబ్బతింది. దీంతో పట్టణంలో వాహన చోదకులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. ఈ 10 కిలోమీటర్లకు రూ.2.5 కోట్లు విడుదల చేసింది. ఆర్అండ్‌బీ శాఖ పర్యవేక్షణలో పనులు చురుగ్గా జరుగుతున్నాయి.

టమాటా రైతులకు ఊరట

నాయుడుపేట, న్యూస్‌టుడే: ఉమ్మడి అనంతపురం జిల్లాలో టమాటా రైతులకు కూటమి ప్రభుత్వం ఊరట కల్పించింది. వ్యవసాయ మార్కెట్ కమిటీల ద్వారా గిట్టుబాటు ధరకు విక్రయించే ఏర్పాట్లు చేశారు. టమాటా సాగు చేసిన రైతులకు మార్కెట్ వసతి, గిట్టుబాటు ధరల్లేక ఏటా తీవ్రంగా నష్టపోతున్నారు. మార్కెట్ సదుపాయం లేక కొందరు రైతులు రోడ్డుపై పారబోసిన సంఘటనలున్నాయి. ఈ నేపథ్యంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రైతుల నుంచి నేరుగా కేజీ రూ.9.45లకు కొనుగోలుచేసి నాయుడుపేట ఏఎంసీకి 400 కేజీలు, శ్రీకాళహస్తికి వంద కేజీలు, పుత్తూరుకు 200 కేజీలు సరఫరా చేశారు. కమిటీ సిబ్బంది ద్వారా వినియోగదారులకు కేజీ పది రూపాయలకు విక్రయించే ఏర్పాట్లు చేశారు. నాయుడుపేట, ఓజిలి, పెళ్లకూరు మండలాల్లో వాహనాల ద్వారా టమాటాలు విక్రయించే ఏర్పాట్లు చేసినట్లు నాయుడుపేట ఏఎంసీ కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి తెలిపారు.

యార్డులో టమాటాలు విక్రయిస్తున్న సిబ్బంది

సముద్రంలో బోటు షికారు నిషేధం

వాకాడు, న్యూస్‌టుడే: సముద్రంలో బోటు షికారు నిషేధించిన ట్లు దుగరాజపట్నం కోస్టల్ సెక్యూరిటీ స్టేషన్ ఎస్సై శివసౌమ్య తెలిపారు. బుధవారం మండలంలోని కొండూరుపాలెంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సముద్రంలో బోటు షికారుకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. ఎవరైనా షికారుకు వెళితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సముద్రంలో అక్రమ రవాణాపై ఎప్పటి కప్పుడు సమాచారం ఇవ్వాలని మత్స్యకారులను కోరారు. అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తుంటే పోలీసులకు తెలియజేయాలన్నారు. ఈ సదస్సులో అటవీ అధికారి గాయం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు అదాలత్‌లో విజ్ఞాపనలు

బాలాయపల్లి,న్యూస్‌టుడే: విద్యుత్తు సమస్యలను నిర్ణీత వ్యవధిలో పరిష్కరించి వినియోగదారులకు న్యాయం చేయాలని ప్రత్యేక విద్యుత్తు అదాలత్ ఛైర్మన్ వి.శ్రీనివాస ఆంజనేయులు సూచించారు. స్థానిక ఉపకేంద్రంలో బుధవారం ప్రత్యేక విద్యుత్తు అదాలత్ నిర్వహించారు. పలువురు రైతులు తమ సమస్యల్ని విన్నవించారు. విద్యుత్తు నియంత్రికలు అమర్చడంలో జాప్యం చోటుచేసుకుంటున్నట్లు కొందరు రైతులు పేర్కొన్నారు. మొత్తం 14 వినతులు అందాయని ఏఈఈ ఏడుకొండలు తెలిపారు. కార్యక్రమంలో నాయుడుపేట డిస్కం ఈఈ శ్రీనివాసులు, వెంకటగిరి డీఈఈ శీనయ్య, బాలాయపల్లి, వెంకటగిరి, డక్కిలి మండలాల ఏఈఈలు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

వాకాడు, చిట్టమూరు, న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నిఖిల్‌బాబు కోరారు. బుధవారం వాకాడు, చిట్టమూరు మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాలపై అవగాహన కల్పించారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించాలని తల్లితండ్రులకు సూచించాలన్నారు. చిట్టమూరులోని ఆల్ఫా ఆంగ్ల పాఠశాలలో ఎస్సై నాగరాజు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిట్టమూరులో అవగాహన కల్పిస్తున్న ఎస్సై నాగరాజు

నేడు విద్యుత్తు అదాలత్

వాకాడు, న్యూస్‌టుడే: కోట విద్యుత్తు శాఖ సబ్ డివిజన్ పరిధిలోని చెందోడు, కోట సెక్షన్, వాకాడు, చిట్టమూరు మండలాల్లో విద్యుత్తు సమస్యల పరిష్కారానికి గురువారం వాకాడు ఉప కేంద్రం వద్ద విద్యుత్తు అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఏఈ విజయలక్ష్మీ దేవి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్తు సమస్యలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చన్నారు. విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గురుకుల ప్రవేశ పరీక్ష తేదీల్లో మార్పు

వాకాడు, న్యూస్‌టుడే: ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 6వ తరగతి నుంచి పదో తరగతి వరకు చేరేందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు వచ్చే నెల 2వ తేదీన జరగాల్సిన ప్రవేశ పరీక్ష 8వ తేదీకి వాయిదా వేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ కిషోర్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని దరఖాస్తుదారులు గమనించాలని ఆయన కోరారు.

పొలం పిలుస్తోంది

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆత్మ పీడీ శారద, ఎవో కాంచన, రైతులు

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను పాటించాలని ఆత్మ పీడీ శారద తెలిపారు. బుధవారం సూళ్లూరుపేట మండలం ఆబాక గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు ఆన్‌లైన్‌లో ఎలా నమోదు చేసుకోవాలో తెలియజేశారు. వ్యవసాయ ప్రదక్షిణ క్షేత్రంలో నానో యూరియా, నానో డీఏపీ వాడిన పంట పొలాలను పరిశీలించారు. రసాయన ఎరువులు వాడకాన్ని తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు డీఆర్సీ ఎవో శ్రీమతి గీతాకుమారి, సూళ్లూరుపేట వ్యవసాయాధికారి కాంచన, తడ వ్యవసాయాధికారి కిరణ్, రైతులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టి సారించాలి

వెంకటగిరి, న్యూస్‌టుడే: రైతులు సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టి సారించాలని వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డాక్టర్ రూత్ కోరారు. బుధవారం కేవీకేలో శాస్త్రీయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు శాస్త్రవేత్తలు శాస్త్రీయ పరిజ్ఞానం అందించాలని సూచించారు. తద్వారా అధిక లాభాలు పొందవచ్చన్నారు. యాంత్రికీకరణ ద్వారా కూలీల కొరతను అధిగమించవచ్చన్నారు. ఉద్యాన పంటల సాగు, ఉత్పత్తులపై రైతులకు మరింత అవగాహన కల్పించాలన్నారు. ఈమేరకు కరపత్రాలను విడుదల చేశారు. వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయ సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ గోవిందరాజులు, శాస్త్ర వేత్తలు డాక్టర్ కరుణశ్రీ, శ్యాంసుందర్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న శాస్త్రవేత్తలు

రైల్లో నుంచి జారిపడి వృద్ధురాలి మృతి

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: బిరదవాడ వద్ద గురువారం ఉదయం రైల్లో నుంచి 75 ఏళ్ల గుర్తు తెలియని వృద్ధురాలు జారిపడి మృతి చెందింది. సూళ్లూరుపేట రైల్వే హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసరావు కథనం మేరకు వృద్ధురాలు ఈనెల 13వ తేదీ రాత్రి తంజావూరు నుంచి తిరుచిరాపల్లి వెళ్లేందుకు రైల్వే టిక్కెట్ తీసుకుందన్నారు. తంజావూరు రైల్వేజంక్షన్‌లో పొరపాటున రైలు మారి నాయుడుపేట వైపు వస్తూ జారి పడిపోయినట్లుగా ఉందన్నారు. వృద్ధురాలు పసుపు రంగుచీర, మెరూన్ కలర్ జాకెట్ ధరించి ఉందని, తమిళనాడు వాసిగా అనుమానిస్తున్నామన్నారు. ఆమె వద్ద ఎటువంటి ఆధారాలు లభించలేదన్నారు. మృతదేహాన్ని స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

(c) eenadu

ఎండాడలో విలువైన స్థలంపై కన్ను

ఆక్రమణ దిశగా అడుగులు

ఈనాడు-విశాఖపట్నం, ఎండాడ-న్యూస్‌టుడే: కబ్జాకు కాదేదీ అనర్హం అన్న తీరున శ్మశాన వాటికలనూ కొందరు వదలడం లేదు. స్థానిక నాయకులతో చీకటి ఒప్పందాలు చేసుకుని దర్జాగా ముందుకు వెళుతున్నారు. ఎండాడలో ప్రధాన రహదారి వెంబడి ఇరువైపులా కొంత శ్మశాన స్థలం ఉంది. సమీపంలోని కొన్ని ప్రైవేటు స్థలాలకు వెళ్లాలంటే సరైన దారి లేదు. ఈ నేపథ్యంలో తమ స్థలాల ముందున్న శ్మశాన భూమిని ఆక్రమించేందుకు రంగం సిద్ధం చేశారు.

కట్టబెట్టేలా: ప్రభుత్వ రికార్డుల ప్రకారం సర్వే నెంబరు 6లో శ్మశాన భూమి 2.61 ఎకరాలు ఉంది. 2017లో ప్రభుత్వ భూమిగా గుర్తించి '22ఏ' జాబితాలో పెట్టారు. ప్రధాన రహదారి విస్తరణలో సింహభాగం కోల్పోగా, రోడ్డుకు ఇరువైపులా శ్మశాన వాటిక భూమి కొంత మిగిలి ఉంది. అందులో ఇప్పటికే కొంత ఆక్రమణలకు గురవ్వగా, తాజాగా మరో 200 గజాలు ఆక్రమణకు ప్రణాళిక వేశారు. ఇందుకు అధికారుల వద్దా ఒత్తిళ్లు, స్థానికుల నుంచి వ్యతిరేకత రాకుండా ఓ నేత హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలో భారీగా సొమ్ము చేతులు మారినట్లు ఆరోపణలున్నాయి.

వైకాపా నుంచి కూటమిలోకి వచ్చి..

ఎండాడలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఈ నేపథ్యంలో కబ్జాదారులు ప్రభుత్వ స్థలాలు, గెడ్డలు, కొండలు ఏవీ వదలడం లేదు. వైకాపా నుంచి 'కూటమి'లోకి వచ్చిన కొందరు నాయకులు, ప్రస్తుతం ఇంకా వైకాపాలో కొనసాగుతున్నవారితో కలిసి కబ్జాలకు తెగిస్తున్నారు. కొన్ని ప్రైవేటు స్థలాల్లోనూ వివాదాలు సృష్టించి తక్కువ ధరకే పాగా వేసి జేబులు నింపేసుకుంటున్నారు. శ్మశాన స్థలం ఆక్రమణపై ఆర్డీవో సంగీత్ మాథుర్‌ను వివరణ కోరగా.. ఇక్కడి పరిస్థితి పరిశీలించాలని ఇప్పటికే తహసీల్దారుకు స్పష్టమైన ఆదేశాలిచ్చామని తెలిపారు.

గూగుల్ చెంతనే..
'సెమీ కండక్టర్' ప్రాజెక్టు!!

తర్లువాడలో భూకేటాయింపులకు సిద్ధమవుతున్న ఏపీఐఐసీ

ఈనాడు-విశాఖపట్నం: దేశంలో విశాఖను కీలకమైన సాంకేతిక కేంద్రంగా మార్చేందుకు అడుగులు పడుతున్నాయి. ఇప్పటికే 'గూగుల్ డేటా సెంటర్' ఏర్పాటుకు సిద్ధమైన నేపథ్యంలో ప్రపంచం విశాఖ వైపు చూస్తోంది. మరో వైపు...'గూగుల్' చెంతన 'సెమీ కండక్టర్' తయారీ ప్రధాన ప్రాజెక్టు రానుంది. ఏఎస్ఐపీ టెక్నాలజీస్, దక్షిణ కొరియాకు చెందిన ఏపీఏసీటీ కో-లిమిటెడ్‌తో కలిసి అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజ్ (సిప్) ప్రాజెక్టును నెలకొల్పనున్నారు. సెమీ కండక్టర్ కేంద్రంతో రూ.2,387కోట్ల పెట్టుబడితోపాటు, వెయ్యి మందికి ప్రత్యక్ష ఉద్యోగ అవకాశాలు కలగనున్నాయి. గతేడాది 'మేక్ ఇన్ ఇండియా'లో భాగంగా ఏపీకి సెమీ కండక్టర్ ప్రాజెక్టు కేటాయిస్తూ కేంద్ర క్యాబినెట్‌లో ఆమోదం తెలిపారు. రాష్ట్రంలో మొట్ట మొదటి 'సెమీ కండక్టర్' ప్రాజెక్టు ఏర్పాటుకు తాజాగా రాష్ట్ర ప్రభుత్వం కూడా క్యాబినెట్‌లో ఆమోదం చేసింది.

సిద్ధంగా 23 ఎకరాల ప్రభుత్వ భూమి

తర్లువాడలో 'గూగుల్' కోసం ఇప్పటికే ఏపీఐఐసీ 308 ఎకరాలు భూసేకరణ పూర్తి చేసి భూములు స్వాధీనం చేసుకుంది. దీనికి అతి సమీపంలోనే ఈ ఏఎస్ఐపీ టెక్నాలజీస్‌కు భూములను సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే 23 ఎకరాల ప్రభుత్వ భూమిని ఏపీఐఐసీ అధికారులు గుర్తించి సిద్ధం చేశారు. మరో ఏడు ఎకరాలు భూసేకరణ చేయనున్నట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇచ్చిన వెంటనే తొలుత గుర్తించిన 23 ఎకరాలు సెమీకండక్టర్ ప్రాజెక్టుకు అప్పగించనున్నారు.

ఈ ప్రాజెక్టు ఏంటంటే..

ఇక్కడే అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజ్ (సిప్) తయారీ ఉంటుంది. అలాగే అవుట్‌సోర్స్‌డ్ సెమీకండక్టర్ అసెంబ్లీ అండ్ టెస్ట్ (ఓఎస్ఏటీ-బయట నుంచి తెచ్చిన చిప్‌ల అమరిక, తనిఖీ) వంటివి ఉంటాయి. సెమీకండక్టర్లలో తయారై, అసెంబుల్ చేసే చిప్స్‌ను ప్రధానంగా డేటాసెంటర్స్, సర్వర్స్‌కు, లేటెస్ట్ కంప్యూటర్లు, మొబైల్ ఫోన్స్, సెట్ అప్ బాక్సులు, ఆటోమొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ అప్లికేషన్స్‌కు ఉపయోగిస్తారు. సోలార్, ఎల్ఈడీ లైటింగ్‌లో సైతం వీటి అవసరం ఉంటుంది. ప్రపంచంలో తైవాన్‌లో ఎక్కువగా ఈ సెమీకండక్టర్ తయారీ సంస్థలున్నాయి. దేశంలో పది ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని తలపెట్టగా అందులో ఒకటి విశాఖ వస్తోంది.

ఆదాయం సాకు.. ప్రయాణికులకు షాకు..!

★ కీలక ప్రాంతాలకు ఆర్టీసీ సర్వీసుల నిలిపివేత
★ నగరవాసుల అవస్థలు ఎన్నో

న్యూస్‌టుడే, మద్దిలపాలెం

నగరంలో సిటీ బస్సుల కొరతతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆదాయం రావడం లేదని పలు ప్రాంతాలకు వెళ్లే బస్సులను ఆర్టీసీ అధికారులు రద్దు చేశారు. కొన్నింటిని పక్క డిపోలకు తరలించి చేతులు దులిపేసుకున్నారు. ఫలితంగా ప్రయాణికులు ఆటోలు, ఇతర ప్రయివేటు వాహనాలను ఆశ్రయిస్తున్నా గమ్యస్థానాలకు చేరుకోలేకపోతున్నారు. బస్సులు లేని ప్రభావం దినసరి కూలీలు, ఇతర ప్రయివేటు పనులు చేసుకునేవారిపై పడింది. గతంలో రూ.20 ఛార్జీతో వెళ్లేవారు ఇప్పుడు రూ.100 వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది.

రద్దు చేసిన సర్వీసులు ఇవే..

ఆశీలుమెట్ట వద్ద రద్దీ బస్సులో ప్రయాణం ఇలా..

★ మద్దిలపాలెం నుంచి ఎంవీపీకాలనీ మీదుగా పెదవాల్తేరుకు వెళ్లే '900' సర్వీసు, హెచ్‌బీకాలనీ నుంచి సీతమ్మధార, పాతపోస్టాఫీసుకు వెళ్లే 20ఏ సర్వీసులను రద్దు చేశారు. దీంతో వేలాది మంది విద్యార్థులు, స్థానికులు గమ్యస్థానాలకు చేరుకోవాలంటే వ్యయప్రయాసలకు లోనవుతున్నారు.

★ వెంకోజీపాలెం నుంచి ఎంవీపీకాలనీ, ఏయూ అవుట్‌గేట్, సిరిపురం, జగదాంబ మీదుగా పాతపోస్టాఫీస్‌కు వెళ్లే 14వ నెంబరు, ఆరిలోవ నుంచి ఆర్కేబీచ్‌కు వెళ్లే 60బీ, రవీంద్రనగర్ నుంచి రైల్వేస్టేషన్‌కు వెళ్లే '52ఆర్' సర్వీసులనూ రద్దు చేశారు.

ఇతర డిపోలకు తరలించినవి..

● మద్దిలపాలెం నుంచి పాత గాజువాకకు గతంలో '400' నెంబరు బస్సులు నాలుగు తిరిగేవి. వాటిని గాజువాక డిపోనకు అప్పగించారు. ప్రస్తుతం అవి మద్దిలపాలెం డిపోనకు రావడం లేదు. స్థానికులు ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు వెళ్లి అక్కడి నుంచి గాజువాక వెళుతున్నారు.

● మద్దిలపాలెం నుంచి ఎంవీపీకాలనీ మీదుగా పెదవాల్తేరు, ఏయూ, ఆర్టీసీ కాంప్లెక్సు మీదుగా రైల్వేస్టేషన్‌కు '900' నెంబరు సర్వీసులు 9 ఉండేవి. వాటిని వాల్తేరు డిపోనకు తరలించారు. తర్వాత అక్కడ నుంచి కూడా వాటిని నిలుపుదల చేశారు. ఫలితంగా వేలాది మంది విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.

'జిల్లాకు కొత్తగా 100 ఎలక్ట్రికల్ బస్సులు రానున్నాయి. అవి వచ్చాక రద్దు చేసిన రూట్లను పరిశీలించి అవసరం మేరకు బస్సులను అందుబాటులోకి తెస్తాం' అని ఆర్టీసీ ఆర్ఎం **అప్పలనాయుడు** తెలిపారు.

● మద్దిలపాలెం డిపో నుంచే '555' నెంబరు సర్వీసులు పినగాడి, చీమలాపల్లి, లక్ష్మీపురం ప్రాంతాలకు వెళ్లేవి. వాటిని సింహాచలం డిపోనకు తరలించారు. ప్రస్తుతం వాటిని నడపకపోవడంతో ప్రయాణికులు కొత్తవలస వెళ్లే బస్సులను ఆశ్రయిస్తున్నారు. అవి కూడా తక్కువగా ఉండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

రంజాన్ వేళలు ఇఫ్తార్: గురువారం 6:05 గం॥లకు
సహరి: శుక్రవారం 5:00 గం॥లకు

మార్చి 3న
అప్పన్న ఆలయం మూసివేత

సింహాచలం, న్యూస్‌టుడే: చంద్రగ్రహణం సందర్భంగా మార్చి 3వ తేదీన సింహాద్రి అప్పన్న స్వామి ఆలయాన్ని మూసివేస్తున్నట్లు ఈవో జె.వెంకటరావు తెలిపారు. గ్రహణం స్పర్శకాలం మధ్యాహ్నం 3.21 గంటలకు ప్రారంభమై మోక్షకాలం సాయంత్రం 6.49 గంటలకు ముగుస్తుందన్నారు. ఈ నేపథ్యంలో 3వ తేదీ పూర్తిగా భక్తులకు స్వామివారి దర్శనాలు లభించవన్నారు. మార్చి 4న ఆలయ సంప్రోక్షణ అనంతరం ఉదయం 6.30గంటల నుంచి దర్శనాలు కల్పిస్తామని వివరించారు.

సీసాల కంచె!!

వాడేసిన ప్లాస్టిక్ సీసాలను 'రక్షణ కంచె'లా మార్చి, పైన నీరు పోస్తే మొక్కకు చేరేలా చంద్రనగర్‌లో చేసిన ఏర్పాట్లు ఆకట్టుకుంటున్నాయి.
–న్యూస్‌టుడే, గోపాలపట్నం

మమ్మీ.. డాడీ నన్ను క్షమించండి..

రజిని

'మమ్మీ, డాడీ..! నేను ప్రేమించిన వ్యక్తిని మరిచిపోలేకపోతున్నాను. అలాగే మిమ్మల్ని మోసం చేయడం కూడా కరెక్టు కాదనిపిస్తోంది. ఆ అబ్బాయిని వదిలేశాక నాకు ఏదోలా ఉంది. బతకడం ఇష్టంలేక ఈపని చేస్తున్నా.. ఏమీ అనుకోవద్దు. మీరు, చెల్లి, తమ్ముడు జాగ్రత్త' అంటూ ఫిజియోథెరపీ విద్యార్థిని సూసైడ్‌నోట్ రాసి ఆత్మహత్యకు పాల్పడింది. విశాఖ న్యూపోర్టు పోలీసుస్టేషన్ సీఐ కామేశ్వరరావు తెలిపిన వివరాలివి. హెచ్‌పీసీఎల్‌లో సబ్‌కాంట్రాక్టర్‌గా పని చేస్తున్న పైడిసత్యం దంపతుల పెద్దకుమార్తె రజిని (21) మధురవాడలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఫిజియోథెరపీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఈనెల 23 నుంచి పరీక్షల సన్నద్ధత సెలవులు కావడంతో ఇంటి వద్దనే ఉంటోంది. బుధవారం కుటుంబ సభ్యులు బయటకు వెళ్లగా.. రజిని ఇంట్లోనే ఉంది. తండ్రి బయటి నుంచి కుమార్తెకు ఫోన్ చేయటానికి ప్రయత్నించగా స్పందించలేదు. ఎదురింటి వ్యక్తికి చెప్పగా.. వచ్చి చూసేసరికి ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడి ఉంది. కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా.. విగత జీవిగా మారిన కుమార్తెను చూసి హతాశులయ్యారు. పడకగది మంచంపై సూసైడ్ నోట్ రాసి ఉండగా.. పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇటు ప్రేమికుడిని మరిచిపోలేక, అటు తల్లిదండ్రులను ఒప్పించలేక మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

'ప్రేమ'లేని వేళ..
మరణమే శరణ్యమని!

★ వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు యువతుల ఆత్మహత్య
★ బాధిత కుటుంబాల్లో తీవ్ర విషాదం

ప్రేమించిన వ్యక్తిని మరిచిపోలేక ఓ యువతి... తన ప్రేమను నిరాకరించాడంటూ మరొక యువతి ఆత్మహత్య చేసుకున్నారు. వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన ఈ ఘటనలు ఆయా కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపాయి.
–న్యూస్‌టుడే, గాజువాక, రాయదుర్గం

మూడేళ్లుగా సన్నిహితంగా ఉంటున్న వ్యక్తి ప్రేమను నిరాకరించడంతో మనస్తాపం చెందిన ఓ యువతి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. హైదరాబాద్‌లోని రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ సీహెచ్ వెంకన్న తెలిపిన వివరాలివి. విశాఖపట్నానికి చెందిన కోమలి (21) చిత్రపురి కాలనీ ఎల్ఐజీలో ఉంటూ, జీడిమెట్లలోని ఓ కళాశాలలో డిగ్రీ చదువుతోంది. యూట్యూబ్‌లో వీడియోలు చేస్తుంది. విశాఖపట్నానికి చెందిన వై.అఖిల్‌రెడ్డి (28)తో స్నేహం ఉంది. 2024లో అఖిల్ నగరానికి వచ్చి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తూ.. యూట్యూబ్‌లో వీడియోలు చేస్తున్నాడు. తనను ప్రేమించాలని, పెళ్లి చేసుకోవాలని కోమలి.. అఖిల్‌ను కోరుతూ వస్తోంది. అందుకు అతను నిరాకరించడంతో ఆరు నెలల క్రితం ఆత్మహత్యాయత్నం చేసింది. ఆమె తల్లి విషయం తెలుసుకుని.. తన కుమార్తెతో మాట్లాడొద్దని సూచించింది. ఈ నెల 21న అఖిల్ కోమలి నివాసానికి వచ్చి.. మరుసటి రోజు ఉదయం 7 గంటలకు వెళ్లిపోయాడు. ప్రేమ, పెళ్లి విషయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. మనస్తాపం చెందిన కోమలి.. ఈ నెల 23న తల్లి ఫోనుకు 'అమ్మా ఐ లవ్ యూ.. తమ్ముడిని బాగా చూసుకో' అని సంక్షిప్త సందేశం పంపి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసింది. తల్లి వెంటనే కుమార్తె స్నేహితురాలికి ఫోన్ చేసి విషయం చెప్పగా, ఆమె వెళ్లి చూసేసరికి లోపలి నుంచి గడియ వేసి ఉంది. డయల్ 100కు ఫోన్ చేయగా రాయదుర్గం పోలీసులు వచ్చి చూసేసరికి ఉరేసుకుని మృతి చెందింది. అఖిల్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

తల్లికి సంక్షిప్త సందేశం పంపి..

కోమలి

నడి సంద్రంలో చిక్కుల్లో పడొద్దు!!

చేపల వేటకు కొత్త నిబంధనలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : సముద్ర జలాల్లో చేపల వేటకు సంబంధించి కేంద్ర మత్స్యశాఖ కొత్త నిబంధనలు అమల్లోకి తీసుకొచ్చింది. వాటిని మత్స్యకారులంతా తప్పనిసరిగా పాటించాలని జిల్లా అధికారులు సూచిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించి చిక్కుల్లో పడొద్దని హెచ్చరిస్తున్నారు.

మూడు రకాలుగా..

» కేంద్ర మత్స్యశాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం... తీరం నుంచి 12 నాటికల్ మైళ్ల వరకు ప్రాంతీయ జలాలు. 12 నుంచి 200 నాటికల్ మైళ్ల వరకు ఎక్స్‌క్లూజివ్ ఎకనమిక్ జోన్ (ఈఈజడ్) జలాలు. 200 నాటికల్ మైళ్లు దాటితే 'హైసీ ప్రాంతం'గా వర్గీకరించారు.

» ప్రాంతీయ జలాలు దాటి వేట సాగించే మర పడవలు, ఇంజిన్ బోటు ఆపరేటర్లకు యాక్సెస్ పాసులు జారీ చేస్తున్నారు. నడి సంద్రంలో వేట సాగించే సమయంలో నౌకాదళం, కోస్టుగార్డు, మెరైన్ పోలీసు విభాగం అధికారులు ఎవరైనా తనిఖీలు చేస్తే... ఆయా పాసులు చూపించాల్సి ఉంటుంది.

ఇదీ పరిస్థితి..

1. విశాఖ చేపలరేవు కేంద్రంగా 680 మర పడవలు, మరో 300 ఇంజిన్ బోట్లు వేట సాగిస్తున్నాయి. ప్రస్తుతం ఇంజిన్ బోట్లు తీరం నుంచి 12 నాటికల్ మైళ్ల లోపు మాత్రమే వేట సాగించడానికి అనుమతి ఉంది. మర పడవలు మాత్రం 12 నాటికల్ మైళ్లు దాటి వేట సాగించే వీలుంటుంది.

2. ట్యూనా చేపల కోసం తీరం నుంచి వెళ్తున్న మరపడవలు, ఇంజిను బోట్లు 100 నాటికల్ మైళ్ల వరకు వేట సాగిస్తున్నాయి. ఇప్పుడు కేంద్రం జారీ చేస్తున్న యాక్సెస్ పాస్‌ల సాయంతో ఇక నుంచి 200 నాటికల్ మైళ్ల వరకు వెళ్లొచ్చు.

3. హైసీ ప్రాంతం అంటే అంతర్జాతీయ సరిహద్దులు దాటి ఉంటుంది. హైసీలో వేట సాగించడానికి యాక్సెస్ పాస్‌లు ఉపయోగపడవు. విశాఖ తీరం నుంచి వెళ్లే బోట్లు హైసీ ప్రాంతానికి వెళ్లవు.

వివరాల నమోదు..!

★ కేంద్ర మత్స్యశాఖ జారీ చేసే పాస్‌లో బోటు యజమాని పేరు, రిజిస్ట్రేషన్ సంఖ్య, ఆధార్ నంబర్, ఇతర వివరాలు నమోదు చేస్తారు. ఇటీవలే యాక్సెస్ పాసుల జారీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

★ యాక్సెస్ పాస్‌ల కోసం బోటు ఆపరేటర్లు దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు జేడీ కార్యాలయంలోని ఎఫ్‌డీఓ (మత్స్య అభివృద్ధి అధికారి)ను సంప్రదించాలని విశాఖ జిల్లా మత్స్యశాఖ జేడీ **పి.లక్ష్మణరావు** తెలిపారు.

వీధుల్లో అపరిశుభ్రత ఉందా..?

రేపు 'ఈనాడు-డయల్ యువర్ సీఎంఓహెచ్'

ఈనాడు తోడు

మహా విశాఖ నగరంలోని ప్రధాన కూడళ్లు, రహదారుల్లో పేరుకుపోతున్న వ్యర్థాలను సకాలంలో తరలించకపోవడం, కాలువల్లో పూడిక తీయకపోవడం, ఇంటింటా చెత్త సేకరణ జరగకపోవడం, క్లాప్ వాహనాలు వీధుల్లోకి రాకపోవడం, దోమలు, వీధి కుక్కల బెడద, రోడ్లపై పశుసంచారం... తదితర సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయా సమస్యల్ని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈఎన్‌వీ. నరేష్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' అవకాశం కల్పిస్తుంది. అవసరమైన వారు కింది నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయొచ్చు.
–న్యూస్‌టుడే, కార్పొరేషన్

తేదీ: 27-02-26, శుక్రవారం
సమయం: ఉదయం 10 నుంచి 11 గంటల వరకు
ఫోన్ నంబరు : 80085 66543

మేం తక్కువ కాదని.. పోటీ పడతామని!!

భారీ ఆర్డర్ దక్కించుకున్న షిప్‌యార్డ్

న్యూస్‌టుడే, సింధియా: జాతీయ స్థాయిలో పలు సంస్థల నుంచి ఎదురైన పోటీని తట్టుకొని హిందుస్థాన్ షిప్‌యార్డు తక్కువ బిడ్‌తో భారీ ఆర్డరుని దక్కించుకుంది. ఇటీవల సంస్థ రూ.3వేల కోట్ల విలువైన ఫాస్ట్ పెట్రోల్ వెసల్స్ (ఎఫ్‌పీవీ) ఆర్డరుని చేజిక్కించుకుంది. ఈ ఎఫ్‌పీవీ ఆర్డర్లను పూర్తిస్థాయిలో విశాఖపట్నంలోని హిందుస్థాన్ షిప్‌యార్డులోనే నిర్మించాలని సంస్థ కార్మిక సంఘాలు, ఉద్యోగ వర్గాలు కోరుతున్నాయి.

పూర్తిచేయాలి ఇలా..: హిందుస్థాన్ షిప్‌యార్డులో ఈ 18 ఎఫ్‌పీవీల నిర్మాణానికి త్వరలో ఎంఓయూలు ఖరారు కావాల్సి ఉంది. అయితే ఈ నౌకల్లో తొలి వెసల్‌ను 30 నెలల కాల వ్యవధిలో పూర్తిచేయాల్సి ఉంటుంది. అక్కడ నుంచి ప్రతి నాలుగు నెలలకు ఒక్కో నౌకా నిర్మాణం పూర్తిచేయాలి.

రూ. 3 కోట్ల నిధులతో..: భారతీయ తీరగస్తీదళ అవసరాల నిమిత్తం భావితర వేగవంత గస్తీ నౌకల (ఎఫ్‌పీవీ) నిర్మాణానికి ఇండియన్ నేవీ పావులు కదిపింది. ఏక కాల షెడ్యూలులోనే ఏకంగా 18 ఎఫ్‌పీవీలను నిర్మించాలని రక్షణ ఉత్పత్తుల విభాగానికి సిఫారసు చేసింది. వీటి నిర్మాణానికి రూ.3వేల కోట్ల నిధులు మంజూరయ్యాయి. దీంతో జాతీయ స్థాయిలో టెండర్లకు ఆహ్వానించగా ఆరు కంపెనీలు ఈ టెండర్ల ప్రక్రియలో పాల్గొన్నాయి. అయితే ఈ ఆర్డరు హిందుస్థాన్ షిప్‌యార్డు వశమైంది.

కొత్తగా ఆర్డర్లు వచ్చిన 'ఫాస్ట్ పెట్రోల్ వెసల్' నమూనా

దేశరక్షణకు..: దేశానికి కేంద్రపాలిత ప్రాంతాలతో సహా విస్తారమైన సముద్ర తీరం ఉంది. భవిష్యత్తులో సంక్లిష్ట ఆస్తుల పరిరక్షణ, సముద్ర స్మగ్లింగ్ నియంత్రణకు ఈ భావితర తీరగస్తీని వేగవంతంగా జరిపేందుకు దోహదపడేలా ఈ నౌకలను రూపొందించనున్నారు. ★ అయితే గతంలో ఆర్డర్లు సాధించినా.. తరువాత బయట ప్రైవేట్ షిప్‌యార్డులకు తరలించారు. ఈసారి అలా కాకుండా అన్నింటిని హిందుస్థాన్ షిప్‌యార్డులోనే పూర్తిచేయాలని కార్మిక వర్గాలు కోరుకుంటున్నాయి.

జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపులు

కోర్టు ఆవరణలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

విశాఖలీగల్, జగదాంబకూడలి, న్యూస్‌టుడే: విశాఖ జిల్లా కోర్టు ప్రాంగణంలో బాంబు పెట్టినట్టు బుధవారం ఉదయం 10.30 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తుల నుంచి సమాచారం అందడంతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్.రాజు, నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చీ అప్రమత్తమయ్యారు. వెంటనే కోర్టు పరిసరాల్లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. అనంతరం రెండో పట్టణ పోలీసులు, బాంబు స్క్వాడ్ సిబ్బంది రంగంలోకి దిగారు. కోర్టు ప్రాంగణంతో పాటు, ప్రధాన భవనాల్లో తనిఖీలు నిర్వహించారు. ఎక్కడా బాంబు లభ్యం కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు నిర్వహిస్తున్నారు. సీఐ ఎర్రన్నాయుడు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

'బ్లూమ్‌బర్గ్ మేయర్స్ ఛాలెంజ్' విజేత... జీవీఎంసీ

కార్పొరేషన్, న్యూస్‌టుడే : వాతావరణ మార్పులకు సంబంధించి నగరంలో తీసుకుంటున్న చర్యల్ని వివరించడం ద్వారా 'బ్లూమ్‌బర్గ్ మేయర్స్ ఛాలెంజ్' పోటీల్లో మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) విజేతగా నిలిచిందని కమిషనర్ కేతన్‌గార్గ్ తెలిపారు. బ్లూమ్‌బర్గ్ ఫిలాంత్రొపిస్ పోటీల్లో (2025-26) ప్రపంచ వ్యాప్తంగా ఎంపికైన 24 నగరాల్లో విశాఖ ఒకటి అన్నారు. విజ్ఞాన్ ప్రజాముఖి అర్బన్ లివింగ్ ల్యాబ్ (విపుల్) కార్యక్రమం ద్వారా నగరంలో వరదలు, తుపానులు, తీవ్ర ఉష్ణతరంగాల ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించి, సన్నద్ధం చేసిన వివరాలను పోటీలో తెలియజేసినట్టు కమిషనర్ పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 630 దరఖాస్తులు రాగా, మొదటి దశలో ప్రతిభ చూపిన జీవీఎంసీకి 50 వేల అమెరికన్ డాలర్ల సీడ్ ఫండింగ్, సాంకేతిక సాయం లభించిందన్నారు.

నగరంలో డ్రగ్స్ ముఠాలు | 6లో

(c) eenadu

నేడు ఒడిశా గవర్నర్ రాక

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఒడిశా గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు గురువారం విశాఖ రానున్నారు. ఉదయాన్నే దసపల్లా లేఅవుట్‌లోని నివాసానికి చేరుకుంటారు. సాయంత్రం ఐఐఎంలో జరిగే పుస్తకావిష్కరణకు, తర్వాత నొవొటెల్ హోటల్లో జరిగే 'ప్రైడ్ ఆఫ్ నేషన్ అవార్డు-2026' కార్యక్రమానికి హాజరవుతారు. 27న గోపాలపట్నంలోని బాలాజీ హైఫీల్డ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించే 'ఆరంభ్-2026' వార్షికోత్సవంలో పాల్గొంటారు. 28న అమలాపురంలోని కోనసీమ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో నిర్వహించే తెలుగు సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. మార్చి 1 నుంచి 4 వరకు నగరంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో గవర్నర్ భేటీ అవుతారు.

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా: డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి స్ట్రీట్, ఇన్నీసుపేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

(రూల్ 8(1) ప్రకారం) భౌతిక స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(SARFAESI చట్టం యొక్క 13(4) సెక్షన్ క్రింద స్థిరాస్తి భౌతిక స్వాధీనం కొరకు)

రిఫరెన్స్: లోన్ అకౌంట్ నెం. **RAJA4TF1205250001**

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్') (గౌరవనీయులైన ఎన్.సి.ఎల్.టి చెన్నై ఆదేశాల మేరకు 09-11-2022 న సి.పి.నెం.69-76 ఆఫ్ 2022లో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడినది. తదనంతరం ది.30-11-2022 నుండి మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ & కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది). మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు:**

1) M/s. లక్ష్మీ నరసింహ ఆగ్రో టెక్ తరపున మేనేజింగ్ పార్ట్‌నర్స్ శ్రీ లోకిరెడ్డి పరమేష్, కె.పాపారత్నం, లోకిరెడ్డి వెంకటరమణమ్మ, కె.అచ్చిం నాయుడు, డి.నెం.1-16, వల్లూరు రోడ్డు, మారేడుబాక, మండపేట, తూర్పు గోదావరి జిల్లా-533308.
2) లోకిరెడ్డి పరమేష్, తండ్రి: చిన్నారావు, R/o.డి.నెం.1-58, జనగాలపాలెం, సరిపల్లె, పెందుర్తి, విశాఖపట్నం.
3) కొల్లు పాపారత్నం, భర్త: అచ్చిం నాయుడు, R/o.డి.నెం.13-13, కృష్ణనగర్, ఆర్.ఆర్.వి.పురం, విశాఖపట్నం-530027.
4) లోకిరెడ్డి వెంకట రమణమ్మ, భర్త: చిన్నారావు, R/o.మెహర్ చౌధం, మండపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా-533308.
5) కె. అచ్చిం నాయుడు, తండ్రి: కె.అప్పలనాయుడు, R/o.డి.నెం.13-12/1, కృష్ణనగర్, ఆర్.ఆర్.వి.పురం, విశాఖపట్నం-530029.
6) జె.నాగేశ్వరరావు, తండ్రి: గురువులు, R/o.డి.నెం.26/15, అశోక్ పార్క్, కంచరపాలెం, విశాఖపట్నం. వృత్తి: చౌకిదార్ ఇన్ డివిజన్ అనగా., గ్యారిసన్ ఇంజినీర్ (నావెల్ డిపార్ట్‌మెంట్), విశాఖపట్నం-530027.

వారు చెల్లించవలసిన బకాయిమొత్తం లోన్ అకౌంట్ నెం. **RAJA4TF1205250001** క్రింద **10.01.2024 తేదీనాటికి రూ.1,55,88,221/-** (అక్షరాల ఒక కోటి యాభై ఐదు లక్షల ఎనభై ఎనిమిది వేల రెండు వందల ఇరవై ఒకటి రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు జరిమానాలతో గల కాంట్రాక్ట్యువల్ ఛార్జీలతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.10.01.2024 న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీతలు బకాయిసొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సదరు చట్టములోని అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని (అనగా ఖాళీ స్థలములు) **తేది.21 ఫిబ్రవరి 2026న స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీతలకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందులమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ప్రస్తుతం చెల్లించవలసిన బకాయిమొత్తం లోన్ అకౌంట్ నెం. **RAJA4TF1205250001** క్రింద **10.01.2024 తేదీనాటికి రూ.1,55,88,221/-** (అక్షరాల ఒక కోటి యాభై ఐదు లక్షల ఎనభై ఎనిమిది వేల రెండు వందల ఇరవై ఒకటి రూపాయలు మాత్రమే) + ఇప్పటి వరకు వడ్డీ మరియు ఇతర కాస్టులు, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జికి లోబడి ఉండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

RAJA4TF1205250001 - పెందుర్తి సబ్-రిజిస్ట్రార్ డాక్యుమెంట్ నెం. 2364/2012 ద్వారా లోకిరెడ్డి వెంకటరమణమ్మ గారిచే తనఖాపుంచబడిన స్థిరాస్తి షెడ్యూలు వివరములు

ఆస్తి యొక్క షెడ్యూలు

విశాఖపట్నం జిల్లా, ప్రస్తుత పెందుర్తి సబ్-రిజిస్ట్రీ, పెందుర్తి మండలం, సరిపల్లి గ్రామ పంచాయతీ మరియు గ్రామ ఖాతాల పరిధిలోని సర్వే నెం.169 లో గల మూడు భాగాలతో కూడిన మొత్తం 0.50 ఎకరాల విస్తీర్ణం గల ఆస్తి, మరియు ఈ క్రింద వివరించిన విధంగా ఆయా భాగాల సరిహద్దులతో కూడిన అన్ని అనుషంగిక హక్కులతో:
ఐటమ్ నెం.1: సర్వే నంబర్ 169 లోని మొత్తం 2.78 ¼ ఎకరాల ఆస్తిలో, 1.36 ఎకరాల విస్తీర్ణం నుండి 0.16 ఎకరాలు లేదా 774.4 చ.గ. విస్తీర్ణం, **ఈ క్రింది సరిహద్దులలో: తూర్పు:** 40 అ. వెడల్పు గల ఉడా లేఅవుట్ రోడ్డు, **దక్షిణం:** కలిగి జోగులుకు చెందిన భూమి, **పడమర:** శ్రీమతి ఎల్. వెంకట రమణమ్మకు చెందిన భూమి, **ఉత్తరం:** ద్రోణవిల్లి కృష్ణారావుకు చెందిన భూమి.
ఐటమ్ నెం.2: సర్వే నెం.169 లో ఉత్తరం వైపున గల 0.17 ఎకరాలు లేదా 0.068 హెక్టార్లు లేదా 822.8 చ.గ.ల విస్తీర్ణం, **ఈ క్రింది సరిహద్దుల మధ్య: తూర్పు:** ద్రోణవిల్లి కృష్ణారావుకు చెందిన భూమి, **దక్షిణం:** ఐటమ్ నెం.3 కింద ఉన్న ఆస్తి, **పడమర:** వుగ్గిన రాముడుకు చెందిన భూమి, **ఉత్తరం:** ముక్కు జగదాంబకు చెందిన భూమి.
ఐటమ్ నెం.3 : సర్వే నెం.169 లో గల 0.17 ఎకరాలు లేదా 0.068 హెక్టార్లు లేదా 822.8 చ.గ.ల విస్తీర్ణం, **ఈ క్రింది సరిహద్దుల మధ్య: తూర్పు:** ద్రోణవిల్లి కృష్ణారావుకు చెందిన భూమి, **దక్షిణం:** కలిగి దేముడుకు చెందిన భూమి, **పడమర:** వుగ్గిన రాముడుకు చెందిన భూమి, **ఉత్తరం:** ఐటమ్ నెం.2 కింద ఉన్న ఆస్తి.

ప్రదేశం: రాజమండ్రి
తేది: 21.02.2026
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నగరంలో డ్రగ్స్ ముఠాలు

తనిఖీల్లో చిక్కుతున్నది కొందరే

ఈనాడు-విశాఖపట్నం

విశాఖ నగరంలో చాపకింద నీరులా డ్రగ్స్ అమ్మకాలు సాగుతున్నాయి. బెంగళూరు, హైదరాబాద్, గోవా నుంచి గుట్టుచప్పుడు కాకుండా తెచ్చి యువతకు విక్రయిస్తున్నారు.

★ ఈ ఏడాది జనవరి 22న పెందుర్తి పరిధిలోని సుజాతనగర్‌లో నలుగురు యువకుల వద్ద 4 గ్రాముల ఎండీఎంఏ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. తాహిర్ అనే యువకుడు బెంగళూరులో డ్రగ్స్ కొనుగోలు చేసి విశాఖలో విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

★ గతేడాది డిసెంబరులో ఆర్పీఎఫ్ (రైల్వేప్రొటెక్షన్ ఫోర్స్), ఎన్సీబీ (నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో) ఆపరేషన్ చేపట్టగా... కేరళ తరలించేందుకు ప్రయత్నిస్తున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని 4లీటర్ల హ్యాష్ ఆయిల్‌ను దువ్వాడ రైల్వేస్టేషన్‌లో స్వాధీనం చేసుకున్నారు.

★ గతేడాది నవంబరులో వైకాపా విద్యార్థి విభాగం అధ్యక్షుడు కొండారెడ్డి, మరో ఇద్దరి నుంచి 48 ఎల్ఎస్‌డీ స్ట్రిప్స్ ఈగల్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. ★ గతేడాది నవంబరు 27న దిల్లీ, గ్వాలియర్, విశాఖలోని 20 ప్రాంతాల్లో ఈగల్, దిల్లీ క్రైం బ్రాంచి పోలీసులు తనిఖీలు చేపట్టారు. విశాఖలో డ్రగ్స్ సరఫరాలో కీలకంగా వ్యవహరిస్తున్న ముగ్గురు నైజీరియా మహిళలను అదుపులోకి తీసుకున్నారు.

ఎన్‌డీపీఎస్ యాక్ట్ కేసులు

2023	235
2024	313
2025	226

విశాఖ కమిషనరేట్ పరిధిలో గతేడాది డ్రగ్స్ స్వాధీనం ఇలా

◆ గంజాయి	10,147కేజీలు
◆ హ్యాష్ ఆయిల్	19.31 లీటర్లు
◆ ఓపీయం	1కేజీ
◆ ఎల్ఎస్‌డీ స్ట్రిప్స్	48
◆ మొత్తం కేసులు	533
◆ స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ విలువ	రూ. 5.21 కోట్లు

ఉచితమంటూ...: యువతను డ్రగ్స్‌కు బానిసలుగా చేసేందుకు కొన్ని ముఠాలు ప్రయత్నిస్తున్నాయి. వేడుకల్లో 'ఒక్కసారి ట్రై చేయి ఏమీ కాదు' అంటూ ఉచితంగా ఇస్తారు. అలవాటు పడ్డాక అధిక ధరలకు అమ్ముతారు. 'ఒత్తిడి తగ్గుతుంది, ఫోకస్ పెరుగుతుంది' అంటూ కళాశాలల్లో అలవాటు చేస్తున్నట్లు సమాచారం. సిగరెట్లలో గంజాయి, సింథటిక్ డ్రగ్స్ కూరి తాగేలా చేస్తారు. సామాజిక మాధ్యమాల్లో కొన్ని ప్రత్యేక 'కోడ్'లు పెట్టి అమ్మకాలు చేస్తున్నారు. పబ్‌లు, రెస్టోబార్‌లు, బీచ్ రోడ్డులో కొన్ని ప్రాంతాల్లో యువతను లక్ష్యంగా చేసుకొని అమ్ముతున్నట్లు పోలీసులు గుర్తించారు.

గంజాయి రహిత సమాజమే లక్ష్యం: ఐజీ

పరవాడ, న్యూస్‌టుడే: గంజాయి సాగు, రవాణాపై ఉక్కుపాదం మోపి.... గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా పని చేస్తున్నామని విశాఖ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గోపీనాథ్ జెట్టి అన్నారు. అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో 2024 జూన్ నుంచి 2026 జనవరి మధ్య కాలంలో 783 కేసులకు చెందిన 52,336 కిలోల గంజాయి, 142 లీటర్ల హాష్ ఆయిల్‌ను బుధవారం పరవాడ జేఎన్ ఫార్మాసిటీలోని కోస్టల్ వేస్టు మేనేజ్‌మెంట్ ప్రాజెక్టు(సీడబ్ల్యూఎంపీ)లోని ఇన్సినరేషన్ ప్లాంటు వద్ద శాస్త్రీయ పద్ధతిలో దహనం చేసే ప్రక్రియను అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా తదితరులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపీనాథ్ జెట్టి మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు పటిష్ఠ చర్యలు చేపడుతున్నామన్నారు. ఎవరైనా గంజాయి తదితర మత్తు పదార్థాలతో పట్టుబడితే శిక్షలు కఠినంగా ఉంటాయన్నారు. వీటిని విక్రయించి, రవాణా చేస్తున్న 14 మంది నిందితులకు చెందిన సుమారు రూ.10కోట్ల ఆస్తులను జప్తు చేశామన్నారు. ఎస్పీలు తుహిన్‌సిన్హా, అమిత్ బర్దార్ మాట్లాడుతూ గంజాయి రహిత సమాజం కోసం ప్రతి పౌరుడు సహకరించాలన్నారు. తొలుత గంజాయి కట్టడికి చేపట్టిన చర్యలు, అవగాహన కార్యక్రమాలకు చెందిన ఫొటోగ్యాలరీతో పాటు ప్రాజెక్టుల నమూనాలను అతిథులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా అదనపు ఎస్పీలు దేవప్రసాద్, ఎల్.మోహన్‌రావు, డీఎస్పీలు విష్ణుస్వరూప్, ఎం.శ్రావణి, పి.శ్రీనివాసరావు, బి.మోహన్‌రావు, సీఐలు మల్లికార్జునరావు, బాల సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

★ ఈ సందర్భంగా 2024 జనవరి నుంచి 2026 జనవరి వరకు విశాఖ రేంజ్ పరిధిలో కేసుల వివరాలను అధికారులు వెల్లడించారు.

గంజాయి దహన ప్రక్రియను ప్రారంభిస్తున్న విశాఖ రేంజ్ ఐజీ గోపీనాథ్ జెట్టి

అనుమానంతో భార్య ఉసురు తీశాడు

వివాహిత హత్య కేసులో భర్త అరెస్టు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : అనుమానంతో భార్యను హత్య చేసిన భర్తను ఆరిలోవ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనకు సంబంధించి ద్వారకాజోన్ ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి తెలిపిన వివరాల ప్రకారం... బురుజుపేట దేముడు, భార్య దుర్గ (39) ఇద్దరు పిల్లలతో ఆరిలోవ బాలాజీనగర్‌లో నివాసం ఉంటున్నారు. కొంత కాలంగా భార్య దుర్గపై అనుమానం పెంచుకున్న దేముడు ఆమెతో నిత్యం ఘర్షణ పడేవాడు. మొబైల్‌ఫోన్‌లో కొన్ని పేర్లను డిలీట్ చేయడం, వాట్సప్ చాటింగ్ తొలగించటంపై మంగళవారం ఉదయం దేముడు భార్యతో వాగ్వాదానికి దిగాడు. దీంతో ఇద్దరి మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. ఆగ్రహంతో దుర్గ మెడకు చున్నీ గట్టిగా బిగించడంతో ప్రాణాలు కోల్పోయింది. కొంత సమయం తర్వాత తల్లిదండ్రులు వచ్చి పిలవగా దుర్గ స్పందించకపోవడంతో తలుపులు పగులగొట్టి చూశారు. అచేతనంగా పడి ఉన్న ఆమెను చూసి ఆత్మహత్యగా భావించి విమ్స్‌కు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలి తండ్రి నరసింహులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆరిలోవ పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. సీఐ మల్లేశ్వరరావు వచ్చి ఇక్కడ పరిశీలించగా ఫ్రిజ్ వెనుక దేముడు దాక్కుని ఉండటం చూసి అదుపులోకి తీసుకుని విచారించారు. తనపై భార్య దాడికి దిగడంతో తట్టుకోలేక మెడకు చున్నీ బిగించి చంపినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు.

వివరాలు వెల్లడిస్తున్న ద్వారకాజోన్ ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి

సమస్యల పరిష్కారానికి డిమాండ్

కార్పొరేషన్, న్యూస్‌టుడే : ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్.నరసింగరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. వేతనాల పెంపుతో పాటు, పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీల జేఏసీ గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన నిరసన దీక్ష శిబిరాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఎన్నికల హామీ మేరకు వేతనాలు పెంచాలని, అంగన్‌వాడీలపై పని భారం, ఒత్తిడి తగ్గించాలని నరసింగరావు కోరారు. అనంతరం కార్మికులతో గాంధీ విగ్రహం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించారు.

ర్యాలీలో పాల్గొన్న అంగన్‌వాడీ కార్యకర్తలు

పాల విక్రయ దుకాణాల్లో తనిఖీలు

పెదవాల్తేరు, అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: పాలల్లో కల్తీ జరుగుతోందని వచ్చిన సమాచారం మేరకు బుధవారం ఆహార భద్రత అధికారులు జిల్లాలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. నగరంలోని అక్కయ్యపాలెం 80 అడుగుల రహదారిలో లూజ్‌గా పాలు విక్రయిస్తున్న చిన్న దుకాణాలను ఆకస్మికంగా పరిశీలించారు. అదే విధంగా శివాజీపాలెంలోని ఓ మిల్క్‌షాప్, సీతమ్మధారలోని ఓ డెయిరీ ఫామ్, రామాటాకీస్ వద్ద ఉన్న ఓ మిల్క్‌షాప్స్ నుంచి నమూనాలు సేకరించి ల్యాబ్‌కు తరలించారు. జిల్లా ఆహార భద్రత అధికారి జి.ఈశ్వరి, ప్రాంతీయ సహాయ ఆహార భద్రత అధికారి కల్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు.

పాల దుకాణాల్లో తనిఖీలు చేస్తున్న ఆహార భద్రత అధికారులు

కొనసాగుతున్న యూసీసీ క్రికెట్ పోటీలు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : యూసీసీ క్రికెట్ పోటీల్లో భాగంగా బుధవారం రైల్వే స్టేడియంలో జరిగిన తొలి మ్యాచ్‌లో కేవీఆర్ సీసీ జట్టు 30 పరుగుల తేడాతో సిటీ సీసీ జట్టుపై గెలుపొందింది. కేవీఆర్ జట్టు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 163 పరుగులు చేసింది. అనంతరం సిటీ జట్టు 19.2 ఓవర్లలో 133 పరుగులకు ఆలౌటైంది. రెండో మ్యాచ్‌లో తూర్పు కోస్తా రైల్వే జట్టు 5 వికెట్ల తేడాతో సిటీ పోలీస్ జట్టుపై విజయం సాధించింది. సిటీ పోలీస్ జట్టు 17.3 ఓవర్లలో 83 పరుగులకు ఆలౌటైంది. తర్వాత తూర్పు కోస్తా రైల్వే జట్టు 13.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 87 పరుగులు చేసింది. రైల్వే క్రీడాకారుడు శంకర్రావుకు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు దక్కింది.

శంకర్రావుకు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు అందజేస్తున్న దృశ్యం

28లోపు 'జీవన ప్రమాణ పత్రం' అందించాలి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : జిల్లాలో పింఛనుదారులంతా ఈనెల 28వ తేదీలోపు 'లైఫ్ సర్టిఫికేట్లు(జీవన ప్రమాణ పత్రం)' ఖజానా శాఖ కార్యాలయాల్లో అందజేయాలని జిల్లా ఖజానా అధికారి కె.మోహన్‌రావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గడువులోపు సర్టిఫికేట్లు అందజేయకపోతే, పింఛను నిలిచిపోతుందన్నారు. జిల్లాలో 19,555 మంది పింఛనుదారులు ఉండగా, ఇప్పటి వరకు 17,079 మంది సర్టిఫికేట్లు అందజేశారని, మిగిలిన వారు వెంటనే అందజేయాలన్నారు.

పని చేయని అధికారులకు తాఖీదులు

గృహనిర్మాణ పనులపై కలెక్టర్ సమీక్ష

వన్‌టౌన్, న్యూస్‌టుడే: గృహ నిర్మాణ పనుల పురోగతిలో వెనుకబడిన అధికారులకు తాఖీదులు జారీ చేసి, వివరణ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ ఆదేశించారు. బుధవారం ఆయన కలెక్టరేట్ సమావేశ మందిరంలో గృహనిర్మాణ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాబోయే నాలుగు నెలల కాలం గృహ నిర్మాణాలకు అనువుగా ఉంటుందని, అవసరమైతే అదనంగా కార్మికులను నియమించుకుని పురోగతి సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం నియోజకవర్గాల వారీగా, లేఅవుట్ల వారీగా పనుల వివరాలు తెలుసుకున్నారు. సమావేశంలో గృహనిర్మాణ శాఖ పీడీ సీహెచ్.సత్తిబాబు, ఆర్డీఓ సంగీత్ మాథుర్, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, జోనల్ కమిషనర్లు పాల్గొన్నారు.

27న జియాలజీ విభాగ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా జియాలజీ విభాగ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఈ నెల 27న నిర్వహిస్తున్నట్లు విభాగాధిపతి ఆచార్య కె.రత్నరాజు తెలిపారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల డాక్టర్ వై.వి.ఎస్.మూర్తి ఆడిటోరియంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. సుమారు 500 మంది పూర్వ విద్యార్థులు హాజరు కానున్నారన్నారు. 1955 బ్యాచ్ నుంచి ఇప్పటి వరకు మొత్తం 1,100మంది పైగా పూర్వ విద్యార్థుల వాట్సప్ గ్రూపులో పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి కె.పద్మనాభయ్య, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) డైరెక్టర్ జనరల్ (రిటైర్డ్) డాక్టర్ ఎ.రావు, జీఎస్ఐ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎన్.కుటుంబరావు, పార్లమెంట్ మాజీ సభ్యులు జి.వి.హర్షకుమార్, నాగాలాండ్ రాష్ట్ర మాజీ మంత్రి తదితరులు ఈ సమ్మేళనంలో పాల్గొంటారన్నారు.

నర్సులకు హౌస్‌సర్జన్ల బాధ్యతలు...?

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కేజీహెచ్‌లో హౌస్‌సర్జన్లు నిర్వహించే పనులు, ఇతర బాధ్యతలను నర్సింగ్ విద్యార్థినులు, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లకు అప్పగించనున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి హామీ ఇచ్చారు. హౌస్‌సర్జన్లు ఏడాది గడువు పూర్తి కావడంతో వారంతా విధుల నుంచి తప్పుకొన్నారు. ఆయా పనులన్నీ పీజీలు చేయాలని ఆదేశాలు రావడంతో, పనిభారం పెరుగుతుందనే ఆందోళనతో పీజీలంతా బుధవారం డాక్టర్ వాణిని కలిసి విన్నవించారు. పని భారం పెరిగితే వైద్య సేవలకు అంతరాయం కలుగుతుందని వివరించారు. హౌస్ సర్జన్ల పనులు నర్సులకు అప్పగించేలా చర్చిస్తున్నామని, అధికారికంగా మెమో జారీ చేస్తానని సూపరింటెండెంట్ హామీ ఇచ్చారని పీజీలు తెలిపారు.

దిల్లీ పర్యటనకు జీవీఎంసీ కమిషనర్

కార్పొరేషన్, న్యూస్‌టుడే : కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో గురువారం దిల్లీలో నిర్వహించనున్న సదస్సుకు మహా విశాఖ నగర పాలక సంస్థ కమిషనర్ కేతన్‌గార్గ్ హాజరుకానున్నారు. ఈ మేరకు ఆయన బుధవారం ఉదయం దిల్లీకి పయనమయ్యారు. పర్యటన అనంతరం శుక్రవారం రాత్రికి తిరిగి విశాఖ చేరుకుంటారని సమాచారం.

ఇంటర్ ప్రథమ పరీక్షలకు 98.58 శాతం హాజరు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఇంటర్ ప్రథమ సంవత్సరం ఆంగ్ల పరీక్ష బుధవారం ప్రశాంతంగా జరిగిందని ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షకులు పి.మురళీధర్ తెలిపారు. జిల్లాలోని 85 కేంద్రాల్లో నిర్వహించిన ఈ పరీక్షకు 41,106 మంది విద్యార్థులకు 40,524మంది (98.58శాతం) హాజరయ్యారన్నారు. సెట్-2 ప్రశ్నపత్రం అందజేశామన్నారు.

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
జోనల్ కార్యాలయం : సరస్వతీ కాంప్లెక్స్ 1వ అంతస్తు, ఎస్.వి.సి.థియేటర్ ప్రక్కన, రాములక్ష్మి జంక్షన్, శ్రీకాకుళం.

(రూల్ 8 (1) చూడండి) భౌతికంగా స్వాధీన ప్రకటన (స్థిరాస్తి కొరకు)

Ref: Loan Account No. RAJAMTF1901270001

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 (చట్టం 54 ఆఫ్ 2002) [illegible]

షెడ్యూల్ ఆస్తి వివరములు

[illegible]

తేది : 20-02-2026
సం/- అధీకృత అధికారి,
M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

దేశాల పరస్పర సహకారానికి మిలన్ దోహదం

సింధియా, న్యూస్‌టుడే : హిందూ మహాసముద్ర ప్రాంతంలోని దేశాల నడుమ మధ్య పరస్పర సహకారాన్ని బలోపేతం చేసేందుకుగాను నిర్వహించిన 'మిలన్-2026' విన్యాసాలు విజయవంతంగా ముగిశాయని ఫ్లీట్ కమాండర్ రియర్ అడ్మిరల్ అలోక్ ఆనంద అన్నారు. బుధవారం భారత నేవీ మిలన్-26 సముద్ర విన్యాసాల ముగింపు వేడుకలను 'ఐఎన్ఎస్ విక్రాంత్' నౌకపై నిర్వహించి మాట్లాడారు. ఇండియన్ నేవీ ఆధ్వర్యంలో విశాఖ నగరం వేదికగా అంతర్జాతీయ యుద్ధ నౌకల సమీక్ష (ఐఎఫ్ఆర్), మిలన్ విన్యాసాలు ఏకకాలంలో నిర్వహించడం గొప్ప విషయమన్నారు. విశాఖ సాగర తీరానికి 300 నాటికల్ మైళ్ల దూరంలో మారిటైం విన్యాసాలు ముగిశాయన్నారు. మిలన్‌లో 74 దేశాలు పాల్గొన్నాయన్నారు. భవిష్యత్తులో భారత నౌకాదళంలో ప్రతి 50 రోజులకు ఒక యుద్ధనౌక నౌకాదళంలో చేరుతుందన్నారు.

ఐఎన్ఎస్ విక్రాంత్‌పై వివిధ దేశాల నౌకాదళ అధికారులు

మిలన్ విన్యాసాల్లో పాల్గొన్న యుద్ధనౌకలు

'మెట్రో' స్తంభాల నిర్మాణాలపై సమీక్ష

సిరిపురం(ఏయూ ప్రాంగణం), న్యూస్‌టుడే: వీఎంఆర్డీఏ కమిషనర్ ఎన్.తేజ్ భరత్ బుధవారం మెట్రో రైలు కార్పొరేషన్ ఇంజినీర్లతో సమావేశమయ్యారు. ఎన్ఏడీ నుంచి విమానాశ్రయానికి వెళ్లే దారిలో కాకానినగర్, నావెల్ ఆర్మ్‌మెంట్ డిపో వద్ద సుమారు రూ.12.50కోట్ల నిధులతో వీఎంఆర్డీఏ చేపట్టిన అండర్‌పాస్ అలైన్‌మెంట్ నిర్మాణానికి మెట్రో రైలు ప్రాజెక్టు స్తంభాలను అనుసంధానించే విషయమై చర్చించారు. ఆ ప్రాంతంలో రెవెన్యూశాఖ ఆక్రమణలను తొలగించిన వెంటనే పనులు ప్రారంభించేందుకు అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలని ఇంజినీర్లకు సూచించారు. సమావేశంలో ప్రధాన ఇంజినీర్ వినయ్‌కుమార్, పర్యవేక్షక ఇంజినీర్ మధుసూదనరావు, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్

మెరుగైన వైద్యసేవలకు ప్రాధాన్యం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : క్రమశిక్షణతో నర్సింగ్ కోర్సు పూర్తి చేసి, రోగులకు మెరుగైన సేవలు అందించాలని కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి అన్నారు. బుధవారం ఉదయం కేజీహెచ్ ఆవరణలోని నర్సింగ్ స్కూల్‌లో కొత్తగా చేరిన విద్యార్థినులకు నిర్వహించిన 'క్యాపింగ్ వేడుక'లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నర్సింగ్ విద్యార్థినులకు క్యాప్‌లు పెట్టి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారితో ప్రతిజ్ఞ చేయించారు. నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపల్ మంగాదేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ వాసవీలత, డాక్టర్ చంద్రశేఖర్‌నాయుడు, డాక్టర్ శ్రీహరి, నర్సింగ్ సూపరింటెండెంట్లు పద్మావతి, కుమారి, ఉప ప్రిన్సిపల్ సామరాజు, ఏపీ నర్సుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు భవానీ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నర్సింగ్ విద్యార్థినులతో కేజీహెచ్ సూపరింటెండెంట్ వాణి, తదితరులు

బాలుడి మృతదేహానికి నేడు పంచనామా

వన్‌టౌన్, న్యూస్‌టుడే : రాజమహేంద్రవరం కల్తీ పాలు బారిన పడి కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందిన మనోహర్ (6) మృతదేహానికి గురువారం పంచనామా నిర్వహించనున్నారు. బుధవారం రాజమహేంద్రవరం నుంచి పోలీసు అధికారులు రాకపోవడంతో ప్రక్రియ చేపట్టలేదు. పోలీసులు వచ్చి పంచనామా నివేదిక ఇస్తే, గురువారం శవపరీక్ష జరిగే అవకాశం ఉందని వైద్యాధికారులు తెలిపారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	130	125
లైవ్	157	145
డ్రెస్డ్	228	260
స్కిన్‌లెస్	259	270

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ [illegible] 9848188068, 7799223300.

HEALTH & CARE

PROFESSIONAL SERVICES

Weight lose/gain with free checkups with compliment free breakfast timings (8:00AM-9:00AM) Contact for details: 9494038123

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

[illegible] 9440255187.

PLOT FOR SALE

BHOGAPURAM

భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు 15KM [illegible] 9398216663.

KOTHAVALASA

కొత్తవలస-రాయపూర్ హైవే 1KMలో 516E [illegible] 2KMలో VMRDA PLOTS [illegible] 7416862947, 9182857713

PENDURTHI

VMRDA Approved Plots, Gated Community Layout, Just 10 Minutes from Tarluwada (Upcoming Google DataCentre) Facing NH 16, Nr. Pendurthi. 9398694446.

TO LET

GENERAL

TO-LET Villa at Pedawaltair, Doctors Colony, Near Visakha Eye Hospital, Visakhapatnam, N/F 3500 sft, Near Park, 3 BHK Attached Bathrooms, Living Rooms-2, Poojamandir, 2 Cars parking. Cont: 85005 34442, 97051 65115

WANTED

GENERAL

RK బీచ్‌రోడ్డు దగ్గరలో 2BHK (or) 3BHK Full Furnished House required 3Months [illegible] 9848299619.

JOBS

Urgently Wanted B.Sc., M.Sc., (Freshers) HR Executives Diploma, B.Tech (Electrical) 3 to 10 Years Experience. Ph: 9989998085.

Required a Female Tele caller and Office Boy in Vechile Finance Company 2-3Years Experience. Ph: 9182018251.

[illegible]

ఉద్యోగ అవకాశం [illegible] Con: Y.K. RAO Doctors Colony, VSP Ph: 8121100599

WANTED DRIVERS with Transport Badge Heavy Vechicle Drivers with Good Experience, For International Couriers SVES COURIER & CARGO Near Diamond Park, Vizag 9291901303

FACULTY/ TEACHERS

Tutors for Engineering Tuitions Electrical (EEE) Electronics (ECE) Civil Subjects & Office Boy(1) Receptionist(1) 9397955328.

DRIVERS

[illegible] 8331838383

SECURITY GUARDS

[illegible] 73967 46222, 78421 81184

గమనిక [illegible]

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1: **హే బలవంత్**
స్క్రీన్-2: **ఆల్ఫా**

27న లయన్స్ మెగా వైద్య శిబిరం

గాజువాక, న్యూస్‌టుడే: గ్లోబల్ సర్వీస్ వీక్ సందర్భంగా గాజువాక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 27న గాజువాక హైస్కూల్లో ఉచిత మెగా కంటి, డయాబెటిక్ వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ ప్రతినిధులు నున్న శ్రీనివాసరావు, అచ్యుత రావు, చిక్కా సత్యనారాయణ, కోటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు పిల్లలకు కూడా నిపుణులు ఉచిత కంటి పరీక్షలు చేపడతామన్నారు.

పెందుర్తి

బాధిత కుటుంబానికి చేయూత

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం వాడచీపురుపల్లి గ్రామంలోని సెల్‌ఫోన్ దుకాణంలో ఇటీవల అగ్ని ప్రమాదం జరిగి ఆస్తినష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు ముందుకొచ్చి రూ.20వేలు సమకూర్చారు. సంబంధిత మొత్తాన్ని బాధితుడు ఫణీంద్రకు బుధవారం మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు చేతులమీదుగా అందజేశారు. సర్పంచి శివలంక లక్ష్మి, కొమ్మోజు రాజు, కూండ్రపు శ్రీను, ముత్యాలు, గొరుసు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్టీఎస్ మార్గంలో రాకపోకలకు ఇక్కట్లు

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట-ఎల్‌జీ పాలిమర్స్ రహదారిపై భూగర్భ విద్యుత్ తీగల కోసం తవ్విన గోతుల కారణంగా స్థానికులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. తవ్విన మట్టిని పూర్తిగా తొలగించకపోవడంతో రహదారి పొడవునా దుమ్ము రేగి వాహనదారులను తీవ్ర ఇక్కట్లకు గురి చేస్తోంది. గడచిన నెల రోజులుగా ఇక్కడ విద్యుత్‌శాఖ తవ్వకాలు చేపడుతోంది. భూగర్భంలో వైర్లు వేసి గోతుల పూడ్చివేత పనులు చేపట్టారు. పనులు జరిగాక రహదారిపై మట్టిని పూర్తిస్థాయిలో తొలగించకపోవడంతో రోడ్డుపై కొంత భాగం మట్టి పేరుకుపోయి ఉంది. రాకపోకల సమయంలో దుమ్ము రేగి వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. దీనివల్ల రాత్రి వేళ కొందరు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. తక్షణమే విద్యుత్‌శాఖ, జీవీఎంసీ అధికారులు సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

రహదారిపై పేరుకుపోయిన మట్టి

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం కేజీబీవీ సమీపంలో వ్యర్థాలు పేరుకుపోయాయి. -డి.సాయి, సబ్బవరం ✓: వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -పి.ఆనందరావు, గ్రామ కార్యదర్శి

?: సాయినగర్ కాలనీ నుంచి వచ్చే వాడుక నీరు సబ్బవరంలోని వ్యాపార దుకాణాల ముందు తిష్ఠ వేస్తోంది.-జి.మహేశ్వరరావు, సబ్బవరం ✓: కాలువ తవ్వించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. -డి.ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండలం దళాయిపాలెం తుపాను రక్షిత భవనం శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. -రమణ, స్థానికుడు ✓: ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపడతాం. -రమేశ్‌నాయుడు, ఎంపీడీవో, పరవాడ

వేపగుంట, న్యూస్‌టుడే: ?: కృష్ణరాయపురం వినాయక ఆలయ సమీప గెడ్డలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెంటాడుతోంది. -నాగేశ్వరరావు, వెంకటరావు, స్థానికులు ✓: వెంటనే పరిశీలించి శుభ్రత చర్యలు చేపడతాం.-రమణమూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్



ఎన్టీపీసీ 1, 2 యూనిట్‌లలో విద్యుదుత్పత్తి నిలిపివేత

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ సింహాద్రి ఎన్టీపీసీ ఒకటి, రెండు యూనిట్‌లలో విద్యుదుత్పత్తి నిలిచిపోయింది. 500 మెగావాట్ల సామర్థ్యం గల ఒకటో యూనిట్‌లో బాయిలర్ ట్యూబులకు లీకులు ఏర్పడడంతో మంగళవారం రాత్రి ఉత్పత్తి నిలుపుదల చేశారు. ఈ యూనిట్‌లో ఏర్పడిన ట్యూబు లీకులకు సంస్థ కార్మికులు, ఉద్యోగులు మరమ్మతులు చేపడుతున్నారు. ఇదిలా ఉంటే 500మెగావాట్ల సామర్థ్యం గల రెండో యూనిట్‌లో బుధవారం సాయంత్రం సాంకేతిక లోపం తలెత్తడంతో ఉత్పత్తిని నిలుపుదల చేసి మరమ్మతులు కొనసాగిస్తున్నారు. కాగా..మూడు, నాలుగు యూనిట్‌లలో విద్యుదుత్పత్తి యథావిధిగా జరుగుతోంది.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం ఎంపీడీవో కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు బుధవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి పోరుబాట పడుతున్న అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. మే నెల పొడవునా వేసవి సెలవులు ఇవ్వాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న 164 పర్యవేక్షకుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు







వర్ష బీభత్సం.. అర్ధంతరంగా ముగిసిన వీల్‌చైర్ క్రికెట్ టోర్నీ

సబ్బవరం, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం గుల్లేపల్లి అవెన్యూ స్పోర్ట్స్ అవేరా క్రికెట్ మైదానంలో జరుగుతున్న జాతీయ స్థాయి వీల్‌ఛైర్ క్రికెట్ పోటీలు మూడోరోజు బుధవారం ఉత్సాహంగా ప్రారంభమైనప్పటికీ సాయంత్రం గాలివాన బీభత్సానికి స్టేడియం మొత్తం జలమయం కావడంతో సంబంధిత పోటీలను అర్ధంతరంగా ముగించారు. తొలుత మూడోరోజు పోటీల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రికెట్ కప్‌ను ఎంపీపీ సూర్యకుమారి ఆవిష్కరించారు. బుధవారం నాలుగు జట్ల మధ్య రెండు మ్యాచ్‌లు జరిగాయి. ఈ మ్యాచ్‌లకు ప్రధాన అంపైర్‌గా వంశీ స్క్వేర్, అంపైర్‌గా గుణశేఖర్ వ్యవహరించారు. మొదటి మ్యాచ్ ఆంధ్ర-ఒడిశా జట్ల మధ్య జరిగాయి. ఒడిశా టాస్ గెలిచి ఆంధ్రప్రదేశ్ జట్టును బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. ఆంధ్ర జట్టు మొదటి బ్యాటింగ్‌లో 29 ఓవర్లకు మూడు వికెట్లు కోల్పోయి 267 భారీగా పరుగులు చేసింది. ఓపెనర్ అప్పలరాజు 43 బంతుల్లో 70 పరుగులు, కేవటి శ్రీను 56 బంతుల్లో 4 సిక్స్‌లు, 26 ఫోర్లతో 143 పరుగులు చేసి చక్కటి ఆట తీరును కనబరిచారు. రెండో బ్యాటింగ్‌కు దిగిన ఒడిశా చతికిల పడింది. భారీ లక్ష్య సాధనకు దిగి 18 ఓవర్లలో 68 పరుగులకు ఆల్ అవుట్ అయ్యింది. దీంతో 199 పరుగుల భారీ ఆధిక్యంతో ఆంధ్ర జట్టు 3 మ్యాచ్‌లు విజయం సాధించి పాయింట్ల పట్టికలో ఫైనల్‌కు దూసుకెళ్లింది.

★ కాగా.. మధ్యాహ్నం భారీ వర్షం కారణంగా మైదానం జలమయం కావడంతో మ్యాచ్ నిర్వహించడం సాధ్యం కాదని నిర్వాహకులు భావించారు. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న ఆంధ్ర జట్టు విన్నర్స్‌గా, రెండో స్థానంలో ఉన్న తెలంగాణ జట్టు రన్నర్స్‌గా నిర్ణయించారు. ఆ మేరకు డిఫరెంట్లీ ఏబుల్ కమిటీ ఛైర్మన్, వీల్‌ఛైర్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు సురవరపు రామన్ సుబ్బారావు ప్రకటించి విజేతలకు జ్ఞాపికలు అందజేశారు.

5వ జాతీయ వీల్‌చైర్ క్రికెట్ కప్‌ను ఆంధ్ర జట్టు క్రీడాకారుడికి అందిస్తున్న సురవరపు రామ సుబ్బారావు

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.

ఆఫీస్ చిరునామా: డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి స్ట్రీట్, ఇన్నీసుపేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

(రూల్ 8(1) ప్రకారం) భౌతిక స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(SARFAESI చట్టం యొక్క 13(4) సెక్షన్ క్రింద స్థిరాస్తి భౌతిక స్వాధీనం కొరకు)

రిఫరెన్స్: లోన్ అకౌంట్ నెం. RAJA4TF1205250001

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్') …

RAJA4TF1205250001 - పెందుర్తి సబ్-రిజిస్ట్రార్ డాక్యుమెంట్ నెం. 2364/2012

ప్రదేశం: రాజమండ్రి సం/- అధీకృత అధికారి

తేది: 21.02.2026 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

క్రమశిక్షణతో విద్య అభ్యసించాలి

పరవాడ, న్యూస్‌టుడే: బాలికలు క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించి భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎదగాలని ఐసీడీఎస్ సబ్బవరం ప్రాజెక్టు సీడీపీవో లలితకుమారి అన్నారు. బుధవారం పరవాడ జిల్లాపరిషత్తు బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా బాలికలకు పోక్సో చట్టం గురించి వివరించారు. ఎక్కడైనా బాలికలు ఇబ్బందులకు గురైతే వెంటనే 1098 నంబరుకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్యామలాకుమారి, ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీడీపీవో లలితకుమారి

21 రోజుల్లో వివరాల నమోదు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : జనన, మరణ వివరాలు 21 రోజుల్లోగా నమోదు చేయించుకోవాలని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈఎన్‌వీ. నరేష్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో సూచించారు. 21 రోజుల నుంచి 30 రోజుల వరకు రూ.25 అపరాధ రుసుముతో, 30 రోజుల నుంచి ఏడాది వరకు రూ.250, ఆ తర్వాత రూ.500 అపరాధ రుసుముతో వివరాల నమోదుకు అవకాశం ఉంటుందన్నారు. జనన, మరణ వివరాలు లేని వారు ధ్రువీకరణపత్రం కోసం సౌకర్యం కేంద్రాల్లో రూ.50 చెల్లించి, ఆధారాలతో దరఖాస్తు చేయాలని సూచించారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : దువ్వాడ - గోపాలపట్నం రైల్వేలైన్‌పై రైలు ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతిచెందాడు. అతని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. మృతుని వయసు సుమారు 35 ఏళ్లు ఉంటాయని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లిలోని ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. జీఆర్పీ ఎస్సై కేటీఆర్ లక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దొరకని 'మృతశిశువు' ఆధారాలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: కేజీహెచ్ ఆవరణలో ఇటీవల లభ్యమైన మృతశిశువుకు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలు దొరకలేదు. పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నా.. ప్రయోజనం కనిపించడం లేదు. ఇప్పటికే సీసీ కెమెరాల పుటేజీలు సేకరించి పరిశీలించారు. ఆయా పుటేజీల్లో స్పష్టమైన దృశ్యాలు నమోదు కాకపోవడం పోలీసులకు సవాల్‌గా మారింది. ఈ నేపథ్యంలో సీసీ కెమెరాల పనితీరును పూర్తిస్థాయిలో సమీక్షించాలని పోలీసు అధికారులు భావిస్తున్నారు. ఆధారాలు దొరక్కపోవడంతో మృతశిశువుకు శవపరీక్ష చేయలేదు.

నగరంలో డ్రగ్స్ ముఠాలు

ఈనాడు-విశాఖపట్నం

విశాఖ నగరంలో చాపకింద నీరులా డ్రగ్స్ అమ్మకాలు సాగుతున్నాయి. బెంగళూరు, హైదరాబాద్, గోవా నుంచి గుట్టుచప్పుడు కాకుండా తెచ్చి యువతకు విక్రయిస్తున్నారు.

★ ఈ ఏడాది జనవరి 22న పెందుర్తి పరిధిలోని సుజాతనగర్‌లో నలుగురు యువకుల వద్ద 4 గ్రాముల ఎండీఎంఏ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. తాహీర్ అనే యువకుడు బెంగళూరులో డ్రగ్స్ కొనుగోలు చేసి విశాఖలో విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ★ గతేడాది డిసెంబరులో ఆర్‌పీఎఫ్ (రైల్వేప్రొటెక్షన్ ఫోర్స్), ఎన్‌సీబీ (నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో) ఆపరేషన్ చేపట్టగా... కేరళ తరలించేందుకు ప్రయత్నిస్తున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని 4లీటర్ల హ్యాష్ ఆయిల్‌ను దువ్వాడ రైల్వేస్టేషన్‌లో స్వాధీనం చేసుకున్నారు.

★ గతేడాది నవంబరులో వైకాపా విద్యార్థి విభాగం అధ్యక్షుడు కొండారెడ్డి, మరో ఇద్దరి నుంచి 48 ఎల్‌ఎస్‌డీ స్ట్రిప్స్ ఈగల్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. ★ గతేడాది నవంబరు 27న దిల్లీ, గ్వాలియర్, విశాఖలోని 20 ప్రాంతాల్లో ఈగల్, దిల్లీ క్రైం బ్రాంచి పోలీసులు తనిఖీలు చేపట్టారు. విశాఖలో డ్రగ్స్ సరఫరాలో కీలకంగా వ్యవహరిస్తున్న ముగ్గురు నైజీరియా మహిళలను అదుపులోకి తీసుకున్నారు.

ఎన్‌డీపీఎస్ యాక్ట్ కేసులు

2023 : 235

2024 : 313

2025 : 226

తనిఖీల్లో చిక్కుతున్నది కొందరే

విశాఖ కమిషనరేట్ పరిధిలో గతేడాది డ్రగ్స్ స్వాధీనం ఇలా

◆ గంజాయి	10,147 కేజీలు
◆ హ్యాష్ ఆయిల్	19.31 లీటర్లు
◆ ఓపీయం	1 కేజీ
◆ ఎల్‌ఎస్‌డీ స్ట్రిప్స్	48
◆ మొత్తం కేసులు	533
◆ స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ విలువ	రూ. 5.21 కోట్లు

ఉచితమంటూ..: యువతను డ్రగ్స్‌కు బానిసలుగా చేసేందుకు కొన్ని ముఠాలు ప్రయత్నిస్తున్నాయి. వేడుకల్లో 'ఒక్కసారి ట్రై చేయి ఏమీ కాదు' అంటూ ఉచితంగా ఇస్తారు. అలవాటు పడ్డాక అధిక ధరలకు అమ్ముతారు. 'ఒత్తిడి తగ్గుతుంది, ఫోకస్ పెరుగుతుంది' అంటూ కళాశాలల్లో అలవాటు చేస్తున్నట్లు సమాచారం. సిగరెట్లలో గంజాయి, సింథటిక్ డ్రగ్స్ కూరి తాగేలా చేస్తారు. సామాజికమాధ్యమాల్లో కొన్ని ప్రత్యేక 'కోడ్'లు పెట్టి అమ్మకాలు చేస్తున్నారు. పబ్‌లు, రెస్టోబార్‌లు, బీచ్ రోడ్డులో కొన్ని ప్రాంతాల్లో యువతను లక్ష్యంగా చేసుకొని అమ్ముతున్నట్లు పోలీసులు గుర్తించారు.

ఏయూ పరిణామాలపై సీఎం జోక్యం చేసుకోవాలి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఇటీవల ఏయూలో జరుగుతున్న పరిణామాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టి పెట్టి తగిన చర్యలు చేపట్టాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పిఠాపురంకాలనీలోని సీతారాం ఏచూరి భవన్‌లో వామపక్ష పార్టీల నాయకులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సీపీఎం, సీపీఐ జిల్లా కార్యదర్శులు ఎం.జగ్గునాయుడు, ఎస్.కె.రెహ్మాన్, సీపీఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ) నాయకులు కె.నిర్మల మాట్లాడుతూ విద్యార్థుల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టేలా ఆర్.ఎస్.ఎస్. కార్యకలాపాలు ఉన్నాయని, దీనికి వ్యతిరేకంగా ఈనెల 27న కలెక్టరేట్ వద్ద నిరసన చేపడుతున్నామన్నారు. వర్సిటీ ప్రశాంతతను దెబ్బతీస్తున్న ఆర్.ఎస్.ఎస్., భాజపా అనుబంధ సంఘాల కార్యకర్తలను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. 2026 యూజీసీ నిబంధనలు అమలు చేయాలని, సమానత్వ కమిటీలు ఏర్పాటు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో సీపీఐఎంఎల్ (ప్రజాపోరు) జిల్లా కార్యదర్శి డి.దేవదత్, ఎస్‌యూసీఐ జిల్లా కార్యదర్శి గోవిందరాజులు, నాయకులు ఆర్కేఎస్వీ కుమార్, బి.గంగారావు, బి.పద్మ, బి.రమణి, చంద్రశేఖర్, ఎం.మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న వామపక్ష పార్టీల నాయకులు

కార్మిక చట్టాలను అమలు చేయాలి

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ ఫార్మాసిటీలో వలస కార్మిక చట్టాన్ని అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈమేరకు ఫార్మాసిటీలో బుధవారం పర్యటించి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఫార్మాసిటీలో ఇతర రాష్ట్రాలకు చెందిన వలస కార్మికులు ఎలాంటి సౌకర్యాలు లేని షెడ్లలో నివాసం ఉంటున్నారన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	130	125
లైవ్	157	145
డ్రెస్డ్	228	260
స్కిన్‌లెస్	259	270

ఆటో-బైకు ఢీకొని ఒకరి మృతి.. ఇద్దరికి గాయాలు

సాయి (పాతచిత్రం)

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం- చోడవరం మార్గంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా, ఇద్దరు గాయపడినట్లు సీఐ ఆర్.రామచంద్రరావు పేర్కొన్నారు. ఆ వివరాలిలా.. చోడవరం నుంచి సబ్బవరం వైపు వస్తున్న ఓ ఆటోను మంగళవారం రాత్రి గాలిభీమవరం సమీపంలో సబ్బవరం నుంచి చోడవరం వైపు వెళ్తున్న ఓ బైకు ఢీకొంది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న సింగంపల్లి సాయి(22) అక్కడికక్కడే మృతి చెందాడు. ఇదే వాహనంపై ఉన్న అతడి స్నేహితులు పల్ల కనకరాజు (21), నంబారు సందీప్ (18) గాయపడ్డారు. వీరు సబ్బవరం మండలంలోని రాయపుర అగ్రహారం గ్రామానికి చెందిన వారు. మృతుడు సాయి మైక్‌సెట్ అద్దెకు నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. పని ముగించుకుని స్వగ్రామానికి వెళ్తున్న క్రమంలో రాత్రి సుమారు 11 గంటల సమయంలో ప్రమాదానికి గురయ్యారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి, క్షతగాత్రులను విశాఖలోని కేజీహెచ్‌కు తరలించారు. మృతుడికి తల్లి, ఇద్దరు సోదరులు ఉన్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు. ఆటోడ్రైవర్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032

శాఖల కార్యాలయం : సరస్వతీ కాంప్లెక్స్ 1వ అంతస్తు, ఎస్.వి.సి.థియేటర్ ప్రక్కన, రామలక్ష్మణ జంక్షన్, శ్రీకాకుళం.

(రూల్ 8 (1) చూడండి) భౌతికంగా స్వాధీన ప్రకటన (స్థిరాస్థి కొరకు)

Ref: Loan Account No. RAJAMTF1901270001

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 …

షెడ్యూల్ ఆస్తి వివరములు

తేది : 20-02-2026 సం/- అధీకృత అధికారి, M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU Classifieds

BUSINESS SERVICES

HEALTH & CARE

PROFESSIONAL SERVICES

Weight lose/gain with free checkups with compliment free breakfast timings (8:00AM-9:00AM) Contact for details: 9494038123

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

PLOT FOR SALE

BHOGAPURAM

KOTHAVALASA

PENDURTHI

VMRDA Approved Plots, Gated Community Layout, Just 10 Minutes from Tarluwada (Upcoming Google DataCentre) Facing NH-16, Nr. Pendurthi. 8886694446.

TO LET

GENERAL

TO-LET Villa at Pedawaltair, Doctors Colony, Near Visakha Eye Hospital, Visakhapatnam, N/F 3500 sft, Near Park, 3 BHK Attached Bathrooms, Living Rooms-2, Poojamandir, 2 Cars parking. Cont: 85005 34442, 97051 65115

WANTED

GENERAL

JOBS

Urgently Wanted B.Sc., M.Sc., (Freshers) HR Executives Diploma, B.Tech (Electrical) 3 to 10 Years Experience. Ph: 9985998085.

Required a Female Tele caller and Office Boy in Vechile Finace Company 2-3Years Experience. Ph: 9182018251.

Con: Y.K. RAO Doctors Colony, VSP Ph: 8121100599

WANTED DRIVERS with Transport Badge Heavy Vechicle Drivers with Good Experience, For International Couriers SVES COURIER & CARGO Near Diamond Park, Vizag 9291901303

FACULTY/ TEACHERS

Tutors for Engineering Tuitions Electrical (EEE) Electronics (ECE) Civil Subjects & Office Boy(1) Receptionist(1) 9397955328.

DRIVERS

SECURITY GUARDS

గమనిక





వసుంధర

vasundhara@eenadu.in

సరదాగా వెనక్కి వెళదాం

ఏదో రీల్ చూస్తుంటాం... ఇంతలో ఏదో ఉత్పత్తి ఆకర్షిస్తుంది. చకచకా ఆర్డర్ పెట్టేస్తాం. ఇంట్లో కూరగాయలు అయిపోయాయి... ఫోన్ తెరిస్తే పది నిమిషాల్లో తాజావి హాజరు. రుచులు ఆస్వాదించాలంటే ఫుడ్ యాప్‌లు ఉండనే ఉన్నాయి. ఏఐని అడిగితే మెసేజ్‌లు, మెయిల్ రాసిచ్చేస్తుంది. కాస్త దూరాలకైనా క్యాబ్ సౌకర్యముంది. టెక్నాలజీ వచ్చాక అబ్బా పనులన్నీ ఎంత సులువయ్యాయో! కోరుకున్నవన్నీ నిమిషాల్లో ప్రత్యక్షమవుతున్నాయి. అంతా బాగానే ఉంది కానీ... సమస్యల మాటేంటి? చకా చకా ఆర్డర్లు పెడుతున్నాం... ఖాతా ఎప్పుడు ఖాళీ అయ్యిందో తెలియదు. క్రెడిట్ కార్డు లిమిట్ అయిపోయేదాకా గుర్తించం. కట్టేటప్పుడు బాధ. పనిలోనైనా సొంతంగా ఏదైనా ప్రయత్నిద్దామనుకుంటే బుర్ర ఓ పట్టాన పని చేయదే! పొరపాటున ఫోన్ పనిచేయలేదో... ఏం తోచని స్థితి. అమ్మో... ప్రమాదమే అనిపించట్లేదు? దీన్ని గుర్తించే ప్రపంచమంతా వెనక్కి వెళదాం అంటోంది. 'ఫ్రిక్షన్ మ్యాక్సింగ్' అంటూ దీన్నో ట్రెండ్‌గానూ మార్చింది.

ఫ్రిక్షన్ మ్యాక్సింగ్... అంటే టెక్నాలజీని పక్కన పెట్టేయమని కాదు. మన రోజువారీ దినచర్యల్లో కొన్నింటినైనా సొంతంగా చేసుకోవడం. అంటే... కాస్త దూరమే అనుకోండి క్యాబ్ పక్కనపెట్టి నడవడం. కూరగాయలు, సరకులకు మార్కెట్‌కి వెళ్లడం. నచ్చిన రుచులను స్వయంగా ప్రయత్నించడం. మీటింగ్‌లో ల్యాపీలు, రికార్డింగులు పక్కనపెట్టి, పాయింట్లను చేత్తో రాసుకోవడం, ఏదైనా నచ్చితే స్వయంగా వెళ్లి కొనడం... ఇలాగన్న మాట. ఇది మనం కోల్పోతున్న ఓ విలువైన నైపుణ్యం- నలుగురిలో కలవడాన్ని తిరిగి పరిచయం చేస్తుంది. స్పర్శ, వాసన చూడటం, మాట్లాడటం... ఇలాంటి వాటి ద్వారా నేర్చుకోవడమెలాగో అనుభవంలోకి తెస్తుంది. ముఖ్యంగా మెదడునీ, శరీరాన్నీ చురుకుగా ఉంచుతుంది. ఏకాగ్రత, సంతృప్తిలను పరిచయం చేస్తుంది. అలాగని పూర్తిగా టెక్నాలజీని పక్కన పెట్టమని కాదు. ఆరోగ్యం కోసం రెండింటినీ సమన్వయం చేసుకోమంటోందీ ట్రెండ్. ప్రయత్నించదగ్గదే కదా!

షామిలీ

షామిలీ... ఈ పేరుని దక్షిణాదిన ఎవరు విన్నా... 'బేబి షామిలీ' అనేస్తారు. పసితనం దాటి, పెరిగి పెద్దయినా, హీరోయిన్‌గా మారినా ఇప్పటికీ అదే ఆమె పేరు. అంతలా బాలనటిగా అందరి మనసుల్లో ముద్ర వేసిన ఆమె... ఇప్పుడు వేరే రంగంలోనూ తనకంటూ గుర్తింపు తెచ్చుకుంటున్నారు.

బేబి షామిలీ... మంచి 'ఆర్టిస్ట్'

'అంజలి'... ఈ సినిమాని, నాలుగేళ్ల వయసులో మానసిక స్థితి సరిగాలేని చిన్నారిగా షామిలీ నటననీ ఎవరూ మర్చిపోలేరు. కాబట్టే, అంతచిన్న వయసులోనే జాతీయ అవార్డునీ అందుకున్నారామె. నిజానికి ఆమె నటనా జీవితం పుట్టిన రెండేళ్లకు కూడా కాకముందే ప్రారంభమైంది. షామిలీ పుట్టి పెరిగింది చెన్నైలో. తల్లిదండ్రులు ఆలిస్, బాబు. నటన మీద ఆసక్తితో ఆమె తండ్రి మద్రాస్‌కి మారారు. కానీ ఆ కల నెరవేరక పిల్లలను ఆ వైపుగా ప్రోత్సహించారు. అలా అక్క షాలినితో పాటు సినిమాల్లోకి అడుగుపెట్టారు షామిలీ. బాలనటిగా దక్షిణాదిన అన్ని భాషల్లో, స్టార్ హీరోలతో నటించారు. ఒక రకంగా బాలనటిగా దక్షిణాదిన ఆధిపత్యం ప్రదర్శించారు. అప్పట్లో ఎక్కువ సంపాదన ఉన్న అమ్మాయి. కేరళ, కర్ణాటక రాష్ట్రీయ అవార్డులు సహా ఎన్నో పురస్కారాలు అందుకున్నారు.

దాదాపు 70 సినిమాల్లో బాలనటిగా నటించిన షామిలీ తరవాత వాటిని పక్కన పెట్టేశారు. 'స్కూలు, కాలేజీల్లో నటించడానికి అనుమతి ఇవ్వలేదు' అంటారామె. కాబట్టే, చదువయ్యాక దాదాపు 12 ఏళ్ల తరవాత తిరిగి సినిమాల్లోకి అడుగుపెట్టారు. తెలుగు, తమిళ, మలయాళ అవకాశాలు వచ్చాయి. 'ఓయ్'కి 'బెస్ట్ ఫిమేల్ డెబ్యూ' అవార్డునీ అందుకున్నారు. అయితే అందరినీ ఆశ్చర్యపరిచిన విషయం ఏమిటంటే... ఆమె ఆర్ట్స్ వైపు వెళ్లడం. 'నటనంటే ఇష్టమే. కానీ దానికే పరిమితం అవ్వాలని నేనెప్పుడూ అనుకోలేదు. డ్యాన్స్ నేర్చుకున్నా, పర్యటనలంటే ఇష్టం. నచ్చిన ప్రాంతాలు చుట్టేదాన్ని. నేను విజువల్ కమ్యూనికేషన్‌లో డిగ్రీ చేశా. ఆపై సింగపూర్‌లో ఫిల్మ్ ప్రొడక్షన్‌లో డిప్లొమా చేస్తున్నప్పుడు ఆర్ట్ వైపుగా మనసు మళ్లింది' అనే షామిలీ... పారిస్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్‌లో శిక్షణ తీసుకున్నారు. చైనీస్ ఇంక్ పెయింటింగ్, ఇటలీలోని అకాడమియా రియాలి ఇన్ ఫ్లోరెన్స్ నుంచి గ్లాస్ పెయింటింగ్, డిజిటల్ ఆర్ట్స్ వంటివీ నేర్చుకున్నారు. ప్రముఖ ఆర్టిస్ట్ ఏపీ ఇళంగో ఆమెకు మెంటార్.

'సినిమాలు చేస్తూనే ఆర్ట్‌కి కేటాయించేదాన్ని. ఏమాత్రం ఖాళీ దొరికినా క్యాన్వాస్‌లో కూర్చుని బొమ్మలు గీసేదాన్ని. చాలామంది 'ఇప్పుడు ఆర్ట్ ఎందుకు? సినిమాలపై దృష్టిపెట్టొచ్చుగా' అనేవారు. నేను మాత్రం వదల్లేదు. కొన్ని సినిమాలు వదులుకున్నా. మధ్యలో కొన్ని చేసినా... మళ్లీ ఆర్ట్‌వైపే వెళ్లాను. ఒక్కోసారి ప్యాషన్ మనల్ని వెతుక్కుంటూ వస్తుంది. అందుకు నేనే ఉదాహరణ. మా ఇంట్లో ఆర్టిస్టులు ఎవరూ లేరు. అయినా ఆర్ట్ చూడగానే ప్రేమలో పడిపోయా. చుట్టూ ఉన్న ప్రతిదీ నాలో స్ఫూర్తిని రగులుస్తుంది' అంటారు షామిలీ. ఫిగరేటివ్ పెయింటింగ్ ఆమె ప్రత్యేకత. మహిళా చిత్రాలు, రోజువారీ కార్యకలాపాలు, భావోద్వేగాలు వంటివాటికి ఆమె చిత్రాల్లో ప్రాధాన్యమిస్తారు. తన చిత్రాలతో ఎగ్జిబిషన్లనీ ఏర్పాటుచేశారు. 2023లో 'షీ' పేరుతో చెన్నైలో సోలో ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఆపై వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో నిర్వహించిన వరల్డ్ ఆర్ట్ దుబాయ్ ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్‌లోనూ పాల్గొన్నారు. 'సూపర్ బైనరీ' పేరుతో బెంగళూరులో మరో షో చేశారు. ఆర్టిస్ట్‌గా తనదైన ముద్ర వేస్తున్నారు. ఇంకా ఎన్నో దేశాల్లో ఎగ్జిబిషన్లు నిర్వహించాలని ఆమె కల అట. భవిష్యత్తులో సినిమాలు నిర్మించే ఆలోచనలోనూ ఉన్నారట. మొత్తానికి ఒకప్పటి బుల్లిస్టార్... నేడు పెద్ద ఆర్టిస్ట్‌గా దూసుకెళ్తున్నారన్నమాట.

కండబలం పెరగాలంటే..

డియర్ వసుంధర

నా వయసు 30 ఏళ్లు. ఎత్తు 155 సెం.మీ. బరువు 60కిలోలు. బాడీ ఫ్యాట్ 34 శాతం. మజిల్‌మాస్ 23శాతం. ఫ్యాట్ తగ్గి, కండరాల సామర్థ్యం పెరగాలంటే ఎలాంటి డైట్ పాటించాలి? – ఓ సోదరి

డాక్టర్ లతాశశి
పోషకాహార నిపుణులు

మీరు తెలిపిన బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) వివరాల ప్రకారం ఉండాల్సిన బరువు కంటే ఎక్కువగా ఉన్నారు. ఓవర్ వెయిట్ కేటగిరీలోకి వస్తారు. మీ ఎత్తు, వయసు ప్రకారం బాడీఫ్యాట్ 25-30శాతం, మజిల్‌మాస్ 27-33 శాతంలోపు ఉండాలి. ఎందుకంటే వయసు పెరిగే కొద్దీ కండరాల దృఢత్వం తగ్గుతూ ఉంటుంది. మీకు ఇప్పుడు 30ఏళ్లు కాబట్టి ఇది కూడా ఒక కారణం కావచ్చు. ముందు మీరు 8-10కిలోల బరువు తగ్గాలి. దాంతోపాటు కొవ్వు శాతాన్ని తగ్గించుకుని కండరాల దృఢత్వాన్ని పెంచుకోవాలి. ఇందుకు పోషకాహారం ఒక్కటే సరిపోదు. బ్రిస్క్ వాకింగ్, స్విమ్మింగ్, సైక్లింగ్ వంటి వ్యాయామాలు వారానికి 4-5రోజులు 30నిమిషాలు చేయాలి. ఇవి చేస్తూనే క్యాలరీలు తక్కువ, ప్రొటీన్ ఎక్కువగా ఉండే... బ్రౌన్ రైస్, మిల్లెట్ చపాతీ, పప్పు దినుసులు, పనీర్, సోయా వంటివి ఆహారంలో భాగం చేసుకోవాలి. అలాగే ఆకుకూరలు, కాయగూరల్ని తక్కువ నూనెతో వండి తినాలి. చికెన్, చేపలు, గుడ్డు ఆహారంలో తప్పక ఉండేలా చూసుకోవాలి. మైదా, బేకరీ పదార్థాలు, రిఫైన్డ్ ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. సుమారు 124గ్రా. చొప్పున పండ్లు, సలాడ్లు రోజూ తినాలి. ఇవి మీ జీవక్రియను పెంచుతాయి. నట్స్, సీడ్స్‌ను మితంగా తీసుకోవాలి. రోజూ 7-8 గంటలు నిద్రతోపాటు 3లీటర్ల నీళ్లు తప్పక తాగాలి.

మీకు తెలుసా!



నవజాత శిశువులు పుట్టిన మొదటి ఆరు వారాలు రోజు మొత్తంలో సుమారు 2-3గంటలు ఏడుస్తారట. వాళ్ల ఆకలి, నిద్ర, చిరాకు, అసౌకర్యం వంటివి తెలియజెప్పడానికే చిన్నారులు ఇలా ఏడుస్తారట.

బంగారం - వెండి

25న ముగింపు

	బంగారం (24క్యా)	ఆర్నమెంట్ (22క్యా)	వెండి (కిలో)
హైదరాబాద్	1,64,310	1,48,800	2,76,941
విజయవాడ	1,59,370	1,48,400	2,78,000
ప్రొద్దుటూరు	1,57,800	1,45,180	2,76,200
రాజమహేంద్రవరం	1,61,890	1,48,400	2,95,000
విశాఖపట్నం	1,61,900	1,48,400	2,78,000
తమిళనాడు	-----	1,49,300	2,95,000

చేతులు నాజూగ్గా?

బరువు తగ్గాలనేది కొందరి ఆలోచన అయితే... మరికొందరు మహిళలు మాత్రం చేతులు నాజూగ్గా కనిపించాలనుకుంటారు. ఇవి సన్నగానే కాదు... బలంగానూ ఉండాలి. అందుకోసమే ఈ వ్యాయామాలు...

కుర్చీతో... బలమైన కుర్చీ ఆధారంగా చేసుకుని చేతుల మీద భారం వేస్తూ పైకీ కిందకీ లేవండి. ఈ 'చెయిర్ డిప్స్'ని రోజులో ఓ పదైనా చేస్తే చాలు. భుజాలు, చేతుల దగ్గర ఉన్న కొవ్వు తగ్గుతుంది.

చున్నీతో... రెసిస్టెన్స్ బ్యాండ్‌లా చున్నీని వాడి చేతుల్ని టోన్ చేయవచ్చు. దాని కొనలను రెండు చేతులతో పట్టుకుని తల వెనక్కీ ముందుకీ తీసుకురండి. ఇలా కనీసం ఓ పదిహేను సార్లు చేయండి. క్రమంగా ఫలితం మీకే కనిపిస్తుంది.

మదుపూ నేర్చుకోదగ్గ నైపుణ్యమే

పొదుపులో మహిళల్ని మించినవాళ్లు లేరు. ఇల్లాలు దాచిన కొద్దిపాటి డబ్బు ఎన్నోసార్లు కుటుంబ ఆర్థిక అవసరాల్ని తీరుస్తుంది. అయితే డబ్బు ఎప్పుడూ ద్రవ్యోల్బణాన్ని తట్టుకొని నిలవాలి. అందుకని మదుపు దిశగానూ ఆలోచించాలంటున్నారు నిపుణులు.

- ఆర్థిక నైపుణ్యాలు లేవనే ఆలోచనలు వద్దు. ఇంటిని తీర్చిదిద్దడంలో మీకుండే నైపుణ్యాలకంటే ఇదేమీ ఎక్కువ కాదు. నేర్చుకోవడమూ అంత కష్టమేమీ కాదు.
- ఊహించని పరిస్థితుల్లో మహిళలు ఇంటి ఆర్థిక వ్యవహారాలు చూడాల్సి వస్తే, ఒక్కసారిగా అన్నీ భారంగా అనిపిస్తాయి. ముందు నుంచీ ఆర్థిక ప్రణాళికలు వేస్తుంటే, ఆందోళన లేకుండా ధైర్యంగా ముందుకు వెళ్తారు.
- మొదట్లో ఇంట్లోవాళ్ల నుంచి ప్రోత్సాహం రాకపోవచ్చు. కానీ అత్యవసర పరిస్థితుల్లో, ప్రత్యేక సందర్భంలో ఏదైనా కొనాలన్నప్పుడు మీరు డబ్బు సర్దుబాటు చేయగలిగితే అప్పుడు వాళ్లకు అర్థమవుతుంది.
- సంపాదన మొదలుపెట్టిన రోజు నుంచే మదుపు వైపు ఆలోచించండి. కొన్నాళ్లకు అది మీ రెండో సంపాదనగా మారుతుంది.

కష్టాల్ని జయించి... అనుకున్నది సాధించి!

భావోద్వేగాలకు బానిసై తీసుకున్న నిర్ణయం జీవితాన్ని తలకిందులు చేస్తుంది. అన్నే శివ జీవితమే ఇందుకు ఉదాహరణ. పరిస్థితులతో పోరాడి గెలిచిన ఈమె ఎవరో తెలియాలంటే...

కేరళలోని శివగంగ జిల్లా, కంజిరామ్‌కుళంలో పుట్టిపెరిగారు అన్నే. స్థానిక కాలేజీలో సోషియాలజీ మొదటి సంవత్సరం చదువుతున్నప్పుడు ఓ వ్యక్తితో పరిచయం ఏర్పడి, అది ప్రేమగా మారింది. ఇంట్లో విషయం తెలిసి, కట్టడి మొదలైంది. ఎలాగో తప్పించుకుని ప్రేమించిన అబ్బాయిని గుళ్లో పెళ్లి చేసుకున్నారు అన్నే. పెళ్లయిన కొన్ని రోజులు బాగానే గడిచాయి. తర్వాతే తెలిసింది భర్త వ్యసనపరుడని. 'బాబు పుట్టాక మా ఇద్దరినీ వదిలి వెళ్లిపోయాడు అతను. దిక్కుతోచని స్థితిలో కన్నవాళ్లని ఆశ్రయిస్తే... వాళ్లూ దగ్గరకు రానీయలేదు. బాబు పోషణకోసం ఐస్‌క్రీమ్ బండి తోసుకుంటూ వీధి వీధి తిరిగేదాన్ని' అని గుర్తుచేసుకుంటారామె. ఈ క్రమంలో ఎన్నో కష్టాల్ని ఎదుర్కొన్నారు అన్నే. ఒంటరి తల్లి కావడం వల్ల ఇల్లు కూడా అద్దెకు ఇచ్చేవారు కాదట. కొందరైతే లొంగదీసుకోవాలనీ చూసేవారట. దీన్నుంచి బయటపడటానికి జుట్టు మొత్తం కత్తిరించుకుని బాయ్ కట్ చేసుకున్నారామె. ఉన్న చోటు వదిలి వర్కాల వెళ్లారు.

20 గంటలు చదువుతూ...

ఇన్ని కష్టాలు వచ్చినా చదువుని విడిచిపెట్టలేదు. డిగ్రీ సంపాదించారీమె. తెలిసిన వాళ్ల సలహాతో పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యారు. పోలీస్ ఆఫీసర్‌గా రాణించాలనే లక్ష్యం ఏర్పరచుకున్నారు. 2017లో కేరళ పోలీస్ విభాగంలో విడుదలైన నోటిఫికేషన్లకి దరఖాస్తు చేసుకుని, రోజుకి 20 గంటలు చదివేవారట. ఫలితంగా మొదటి ప్రయత్నంలోనే... కానిస్టేబుల్‌గా ఉద్యోగాన్ని సాధించారీమె. అయితే సబ్‌ఇన్‌స్పెక్టర్ కావాలన్నది అన్నే కోరిక. దాంతో కాస్త నిరాశ ఆవరించినా... తర్వాతి నోటిఫికేషన్‌లో పరీక్ష రాసి పాసై 2021లో అనుకున్న ఉద్యోగాన్ని సంపాదించుకున్నారీమె. దాంతో ఈమె కథ, కష్టం స్థానికులకు పాఠంగా మారింది.

సిరులొలికే శ్రీలక్ష్మికి మంగళహారతి

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై జరుగుతున్న ఫాల్గుణ పక్షోత్సవాల్లో భాగంగా బుధవారం మహాలక్ష్మీ అమ్మవారికి విశేష అర్చనలు జరిగాయి. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు సిరుల తల్లిని శోభాయమానంగా అలంకరించి ధూపదీప సేవలు చేశారు. శ్రీసూక్త సహితంగా కుంకుమార్చన జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక అష్టలక్ష్మీ స్తోత్ర పారాయణం చేశారు.

నెయ్యి కల్తీ బాధ్యులపై చర్యలు చేపట్టాలి

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

పెందుర్తి, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో తిరుమల వేంకటేశ్వర స్వామివారి ఆలయానికి కల్తీ నెయ్యి సరఫరా చేసిన బాధ్యులపై చర్యలు చేపట్టాలని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అసెంబ్లీ వేదికగా డిమాండ్ చేశారు. కల్తీ నెయ్యిపై అసెంబ్లీలో జరిగిన చర్చలో ఆయన ప్రసంగించారు. అలాంటి వారిపై ఉపేక్షిస్తే సమాజానికి తప్పుడు సంకేతం వెళ్తుందన్నారు. హిందూ ధర్మాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వృద్ధాశ్రమానికి నిరాశ్రయుడి తరలింపు

పెందుర్తి, న్యూస్‌టుడే: ఓ గుర్తు తెలియని నిరాశ్రయుడిని పెందుర్తి పోలీసులు బుధవారం వృద్ధాశ్రమానికి తరలించారు. పెందుర్తి మండలం రాంపురం గ్రామంలో సంచరిస్తున్న ఆ వ్యక్తి గురించి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీనిపై సీఐ సతీశ్‌కుమార్ ఆదేశాల మేరకు సిబ్బంది పెందుర్తిలోని లయోలా వృద్ధాశ్రమంలో ఆశ్రయం కల్పించారు. సుమారు 55 ఏళ్ల వయసున్న ఇతడు కన్నడం మాట్లాడుతున్నట్లు పోలీసులు తెలిపారు. చిరునామా, ఇతర వివరాలు సక్రమంగా చెప్పలేకపోతున్నట్లు వివరించారు. వివరాలు తెలిసిన వారు పెందుర్తి పోలీసులను సంప్రదించాలని కోరారు.

ముత్యమాంబ అమ్మవారి మాలధారణ

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట పరిసర 14గ్రామాల ప్రజల ఆరాధ్య దైవం ముత్యమాంబ అమ్మవారి మాలధారణలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. అమ్మవారి వార్షిక పండగ మార్చి 5న జరగనున్న సందర్భంగా భక్తులు 9రోజుల మాలధారణ చేపట్టడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా భక్తులు తెల్లవారుజామునే అమ్మవారి ఆలయానికి చేరుకుని మాలధారణ స్వీకరించారు. 100మంది భక్తులు తొలి రోజు మాలలు వేసుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు శేషాద్రిశర్మ ఆధ్వర్యంలో కమిటీ పెద్దలు ముత్తానాయుడు సారథ్యంలో జరిగిన పూజల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. పండగకు తొమ్మిది రోజుల ముందు భక్తులు వారి అవకాశాన్ని బట్టి తొమ్మిది, ఐదు, మూడు, ఒక్క రోజు చొప్పున దీక్షలు చేపట్టి పండగ రోజు దీక్ష విరమిస్తారని నిర్వాహకులు పేర్కొన్నారు.

జనసేన సభ్యత్వంతో కార్యకర్తలకు భద్రత

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల, తదితరులు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: జనసేన సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు భద్రత(బీమా)తో పాటు గుర్తింపు లభిస్తుందని పెందుర్తి ఎమ్మెల్యే, ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ రూరల్ అధ్యక్షుడు పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. సభ్యత్వ నమోదు నేపథ్యంలో బుధవారం సాయంత్రం పార్టీ క్యాంపు కార్యాలయంలో ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. సభ్యత్వ నమోదు రుసుమును రూ.500 నుంచి రూ.400కు తగ్గించినట్లు తెలిపారు. సభ్యత్వం తీసుకున్న వారిని ఉద్యమి, సభ్యత్వాలు చేయించే వారిని సాధక్, పార్టీకి ఆర్థికంగా, సాంకేతికంగా సహకరించే వారిని ప్రదాత అనే పేర్లు పెట్టినట్లు వివరించారు. గురువారం నుంచి ప్రారంభమయ్యే సభ్యత్వ నమోదులో ప్రజలు ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.వి.ఎస్.ఎన్.రాజు, అయితి సింహాచలంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఏపీఆర్‌సెట్‌లో మాధవధార యువకుడి ప్రతిభ

మాధవధార, న్యూస్‌టుడే : ఏపీ రీసెర్చ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(ఏపీఆర్‌సెట్)లో మాధవధారకు చెందిన కిల్లి వెంకట లక్ష్మీనారాయణ దొర ప్రతిభ చూపారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ఫలితాల్లో రాజకీయ శాస్త్రం(పొలిటికల్ సైన్స్) విభాగంలో రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు సాధించారు. ఏయూలో పీహెచ్‌డీ చేసి, యూపీఎస్సీ పరీక్షల్లో రాణించాలనేది లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాధవధార గ్రామస్థులు యువకుడిని అభినందించారు.

ముగిసిన కరాటే పోటీలు

పాతకర్ణవానిపాలెం(గాజువాక), న్యూస్‌టుడే: యూనివర్సల్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గాజువాక ఆర్జీఎం స్టేడియంలో గత మూడురోజులుగా నిర్వహిస్తున్న జాతీయ చిన్నారుల కరాటే పోటీలు బుధవారంతో ముగిశాయి. సాయంత్రం విజేతలకు భాజపా కన్వీనర్ కరణం రెడ్డి నర్సింగరావు, కోచ్ శరత్ చేతుల మీదుగా నాలుగు బంగారు పతకాలు, ఏడు సిల్వర్, 15 కాంస్య పతకాలను అందజేశారు.

నేడు దుర్గమాంబ పండగ

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం పి.భోనంగి గ్రామంలో గురువారం శ్రీదుర్గమాంబ అమ్మవారి పండగ నిర్వహించనున్నారు. ఈమేరకు ఆలయం వద్ద, గ్రామపురవీధుల్లో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్తు దీపాలంకరణ చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం 4 గంటల నుంచి అమ్మవారి దర్శనాలతో పాటు ప్రత్యేక పూజలు జరుగుతాయన్నారు. ఆలయం వద్ద భక్తులకు ఉచిత ప్రసాదవితరణ, మజ్జిగ, తాగునీరు పంపిణీ ఉంటుందన్నారు. సాయంత్రం మేళతాళాలు, బాణసంచా కాల్పుల నడుమ అమ్మవార్ల అనుపోత్సవం, సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయన్నారు. పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు తరలివచ్చి అమ్మవారి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

ఈ-కాప్స్ వ్యవస్థపై పోలీసులకు శిక్షణ

కార్యక్రమంలో పాల్గొన్న సీఐ సతీశ్ కుమార్, తదితరులు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్‌ఐలు, కార్యాలయ సిబ్బందికి బుధవారం ఈ-కాప్స్ వ్యవస్థపై శిక్షణ కార్యక్రమం జరిగింది. సీఐ కె.వి.సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో నిపుణుడు ఆన్‌లైన్ ద్వారా ప్రొజెక్టర్‌పై అవగాహన కల్పించారు. ఈ అప్లికేషన్ ద్వారా ఎఫ్‌ఐఆర్ నమోదు, కేసు ముగిసే వరకు చేపట్టాల్సిన ప్రక్రియలపై శిక్షణ ఇచ్చారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి కేసుల దర్యాప్తు వేగవంతం చేయడంపై ఉన్న అనుకూలతలు వివరించారు.

తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన

కార్యక్రమంలో పాల్గొన్న ప్రజారోగ్య విభాగం అధికారులు, స్థానికులు

వేపగుంట, న్యూస్‌టుడే: అప్పలనర్సయ్యకాలనీలో తడి, పొడి చెత్త సేకరణపై బుధవారం అవగాహన కార్యక్రమం జరిగింది. జీవీఎంసీ ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు, సచివాలయ కార్యదర్శి భారతి తదితరులు తడి, పొడి చెత్త వేరుచేసి చెత్త బండికి అందించడం వల్ల కలిగే ప్రయోజనాలను కాలనీవాసులకు వివరించారు. అలా చేయకుంటే కలిగే నష్టాలను ప్రజలకు తెలియజేశారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు శానిటరీ సిబ్బందికి సహకరించాలని కోరారు.

కంటి వైద్య శిబిరానికి స్పందన

పరవాడ, న్యూస్‌టుడే: సింహాద్రి ఎన్టీపీసీ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా పరవాడ మండలం వాడచీపురుపల్లి రామాలయం సమీపంలో బుధవారం నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చింది. తొలుత ఈ శిబిరాన్ని మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు ప్రారంభించారు. అనంతరం శంకర్ ఫౌండేషన్ కంటి వైద్య నిపుణులు చేరుకుని 485 మందికి కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 39మందికి కంటి శస్త్ర పరీక్షలు అవసరమని గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ ప్రతినిధి ప్రకాశరావు, శివమ్‌సింగ్, గ్రామ పెద్దలు, శంకర్ ఫౌండేషన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో కొలువులు

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: ఫ్రాన్స్ దేశానికి చెందిన బహుళజాతి సంస్థలో పలురకాల ఉద్యోగాలకు నిర్వహించిన పరీక్షల్లో నరవ బెహరా విద్యాసంస్థల విద్యార్థులు 17మంది విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ బెహరా విజయచైతన్య, ప్రిన్సిపల్ సుకన్య తదితరులు విజేతలను అభినందించారు.

గంజాయి సాగు అరికట్టేందుకు ఉమ్మడి సమావేశం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: ఒడిశా-ఆంధ్ర సరిహద్దు ప్రాంతాల్లో గంజాయి సాగును అరికట్టడానికి మంగళవారం ఒడిశా, ఆంధ్ర పోలీసుల ఉమ్మడి సమావేశం వర్చువల్‌లో నిర్వహించారు. దక్షిణాంచల్ డీఐజీ కన్వర్ విశాల్‌సింగ్ అధ్యక్షతన కొరాపుట్ ఎస్పీ రోహిత్ వర్మ, మల్కాన్‌గిరి, రాయగడ, విశాఖపట్నం రేంజ్ డీఐజీ, విజయనగరం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు ఎస్పీలు పాల్గొన్నారు. రియల్-టైమ్ ఇంటెలిజెన్స్ షేరింగ్‌ను పెంచడంతోపాటు గంజాయి సాగు, స్మగ్లింగ్ అరికట్టేందుకు ఎలా దృష్టిసారించాలనే అంశంపై చర్చించారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: నెల్లిముక్కు గ్రామదేవత పెంటమాంబ ఆలయ సముదాయంలో బుధవారం ఉపాలయాల విగ్రహ, శిఖర ప్రతిష్ఠాపనోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి భక్తుల తాకిడితో ఆలయం కిటకిటలాడింది. వేదపండితుల పర్యవేక్షణలో సంప్రదాయ పూజలు జరిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

సామూహిక అర్చనలో పాల్గొన్న భక్తులు

దేశాల పరస్పర సహకారానికి మిలన్ దోహదం

సింధియా, న్యూస్‌టుడే : హిందూ మహాసముద్ర ప్రాంతంలోని దేశాల నడుమ పరస్పర సహకారాన్ని బలోపేతం చేసేందుకుగాను నిర్వహించిన 'మిలన్-2026' విన్యాసాలు విజయవంతంగా ముగిశాయని ఫ్లీట్ కమాండర్ రియర్ అడ్మిరల్ అలోక్ ఆనంద అన్నారు. బుధవారం భారత నేవీ మిలన్-26 సముద్ర విన్యాసాల ముగింపు వేడుకలను 'ఐఎన్ఎస్ విక్రాంత్' నౌకపై నిర్వహించి మాట్లాడారు. ఇండియన్ నేవీ ఆధ్వర్యంలో విశాఖ నగరం వేదికగా అంతర్జాతీయ యుద్ధ నౌకల సమీక్ష (ఐఎఫ్ఆర్), మిలన్ విన్యాసాలు ఏకకాలంలో నిర్వహించడం గొప్ప విషయమన్నారు. విశాఖ సాగర తీరానికి 300 నాటికల్ మైళ్ల దూరంలో మారిటైం విన్యాసాలు ముగిశాయన్నారు. మిలన్‌లో 74 దేశాలు పాల్గొన్నాయన్నారు. భవిష్యత్తులో భారత నౌకాదళంలో ప్రతి 50 రోజులకు ఒక యుద్ధనౌక నౌకాదళంలో చేరుతుందన్నారు.

మిలన్ విన్యాసాల్లో పాల్గొన్న యుద్ధనౌకలు

బంగారమ్మ కాలనీలో రూ.16లక్షలతో రోడ్ల నిర్మాణం

కాలనీ వాసులతో కలిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శానాపతి వసంత

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ బంగారమ్మ కాలనీలో రూ.16లక్షల వ్యయంతో చేపట్టిన రహదారి నిర్మాణం పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. వార్డు కార్పొరేటర్, స్థాయీ సంఘం సభ్యురాలు శానాపతి వసంత ముఖ్య అతిథిగా పాల్గొని కాలనీవాసులతో కలిసి పనులు ప్రారంభించారు. స్థానిక నాయకులు, కాలనీ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

పాల విక్రయ దుకాణాల్లో తనిఖీలు

పెదవాల్తేరు, అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: పాలల్లో కల్తీ జరుగుతోందని వచ్చిన సమాచారం మేరకు బుధవారం ఆహార భద్రత అధికారులు జిల్లాలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. నగరంలోని అక్కయ్యపాలెం 80 అడుగుల రహదారిలో లూజ్‌గా గేదె, ఆవు పాలు విక్రయిస్తున్న చిన్న దుకాణాలను ఆకస్మికంగా పరిశీలించారు. అదే విధంగా శివాజీపాలెంలోని ఓ మిల్క్‌ఫుడ్, సీతమ్మధారలోని ఓ డెయిరీ ఫామ్, రామాటాకీస్ వద్ద ఉన్న ఓ మిల్క్‌ఫుడ్స్ నుంచి నమూనాలు సేకరించి ల్యాబ్‌కు తరలించారు. జిల్లా ఆహార భద్రత అధికారి జి.వి.అప్పారావు, ప్రాంతీయ సహాయ ఆహార భద్రత అధికారి కల్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు.

పాల దుకాణాల్లో తనిఖీలు చేస్తున్న ఆహార భద్రత అధికారులు

'మెట్రో' స్తంభాల నిర్మాణాలపై సమీక్ష

మాట్లాడుతున్న వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్ భరత్

సిరిపురం(ఏయూ ప్రాంగణం), న్యూస్‌టుడే: వీఎంఆర్‌డీఏ కమిషనర్ ఎన్.తేజ్ భరత్ బుధవారం మెట్రో రైలు కార్పొరేషన్ ఇంజినీర్లతో సమావేశమయ్యారు. ఎన్ఏడీ నుంచి విమానాశ్రయానికి వెళ్లే దారిలో కాకానినగర్, నావెల్ ఆర్మ్‌మెంట్ డిపో వద్ద సుమారు రూ.12.50కోట్ల నిధులతో వీఎంఆర్‌డీఏ చేపట్టిన అండర్‌పాస్ అలైన్‌మెంట్ నిర్మాణానికి మెట్రో రైలు ప్రాజెక్టు స్తంభాలను అనుసంధానించే విషయమై చర్చించారు. ఆ ప్రాంతంలో రెవెన్యూశాఖ ఆక్రమణలను తొలగించిన వెంటనే పనులు ప్రారంభించేందుకు అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలని ఇంజినీర్లకు సూచించారు. సమావేశంలో ప్రధాన ఇంజినీర్ వినయ్‌కుమార్, పర్యవేక్షక ఇంజినీర్ మధుసూదనరావు, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ విశ్వనాథం పాల్గొన్నారు.

(c) eenadu

భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గజేశ్ - మన శంకర వరప్రసాద్ గారు
రాములమ్మ - భర్త మహాశయులకు విజ్ఞప్తి
తాతా - హే బల్వంత్!
సప్తగిరి - కపుల్ ఫ్రెండ్లీ

గంజాయి సాగు అరికట్టేందుకు ఉమ్మడి సమావేశం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: ఒడిశా-ఆంధ్ర సరిహద్దు ప్రాంతాల్లో గంజాయి సాగును అరికట్టడానికి మంగళవారం ఒడిశా, ఆంధ్ర పోలీసుల ఉమ్మడి సమావేశం వర్చువల్‌లో నిర్వహించారు. దక్షిణాంచల్ డీఐజీ కన్వర్ విశాల్‌సింగ్ అధ్యక్షతన కొరాపుట్ ఎస్పీ రోహిత్ వర్మ, మల్కాన్‌గిరి, రాయగడ, విశాఖపట్నం రేంజ్ డీఐజీ, విజయనగరం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు ఎస్పీలు పాల్గొన్నారు. రియల్-టైమ్ ఇంటెలిజెన్స్ షేరింగ్‌ను పెంచడంతోపాటు గంజాయి సాగు, స్మగ్లింగ్ అరికట్టేందుకు ఎలా దృష్టిసారించాలనే అంశంపై చర్చించారు.

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

ఆలయ ఉద్యోగికి విరాళం చెక్కు అందిస్తున్న దాతలు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి నిత్య అన్నప్రసాద పథకానికి మధురవాడ ప్రాంతానికి చెందిన పి.అన్నపూర్ణ భవానీ బుధవారం రూ.లక్ష విరాళంగా సమర్పించారు. విరాళాన్ని చెక్కు రూపంలో ప్రొటోకాల్ విభాగ సీనియర్ సహాయకుడు వి.సూర్యనారాయణకు అందజేశారు. అధికారులు దాతకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: సాంకేతిక కళాశాల(పీఎంపాలెం) ఎదురుగా ఉన్న ఎంఐజీ గృహ సముదాయాల్లో ఆకతాయిల బెడద ఎక్కువగా ఉంది. – కాలనీ వాసులు. ✓: సంబంధిత ప్రాంతాల్లో గస్తీ ఏర్పాటు చేస్తాం. – బాలకృష్ణ, సీఐ పీఎంపాలెం.

?: హిమగిరి ఎన్‌క్లేవ్ మిథిలాపురి వుడాకాలనీ కాలువల్లో పూడికలు తీయక దుర్వాసన వెదజల్లుతోంది. – అపార్ట్‌మెంట్ వాసులు ✓: సంబంధిత సిబ్బందిని పంపించి కాలువల్లో పూడికలు తొలగిస్తాం. – రవి, వార్డు ఇన్‌స్పెక్టర్.

?: ఎన్జీఓఎస్ కాలనీ మధురవాడలో రాజరాజేశ్వరి ఆలయం రోడ్డు గతుకుల మయంగా ఉండడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. – రామారావు, కాలనీవాసి ✓: క్షేత్ర స్థాయిలో దృష్టి సారించి తగు చర్యలు తీసుకుంటాం. – అయ్యప్ప నాయుడు, జెడీ.

?: ఎస్టీబీఎల్ థియేటర్(మధురవాడ) వెనుక ఉన్న లేఅవుట్‌లో పందుల సంచారం ఎక్కువగా ఉంది. – రవి, మధురవాడ ✓: పందుల నివారణకు చర్యలు తీసుకుంటాం. – రాజారవికుమార్, ఆరోగ్య అధికారి.

?: మారికవలస (మధురవాడ)లో వీధి కుక్కలు ఎక్కువగా ఉన్నాయి. – వీరబాబు ✓: వీధి కుక్కల నివారణకు చర్యలు చేపడతాం. – రాజారవికుమార్, ఆరోగ్య అధికారి.

ఆదర్శ పాఠశాల 'స్థాయి' పెరిగేనా!

9, 10 తరగతుల కోసం విద్యార్థులకు తప్పని ఇక్కట్లు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి ప్రభుత్వ ఆదర్శ ప్రాథమికోన్నత(యూపీ) పాఠశాలను విద్యార్థుల డిమాండ్‌కు అనుగుణంగా ఉన్నత పాఠశాల(హైస్కూలు)గా అప్‌గ్రేడ్ చేయాలని చేసిన ప్రతిపాదన ఏళ్లు గడుస్తున్నా కార్యరూపం దాల్చడం లేదు. హైస్కూలుకు అవసరమైన అదనపు తరగతి గదుల కోసం గత వైకాపా ప్రభుత్వ హయాంలో రూ.90 లక్షలతో చేపట్టిన నిర్మాణాలు నిధుల లేమితో అర్ధాంతరంగా నిలిచిపోయాయి. దీనివల్ల ఇక్కడ యూపీ పాఠశాలలో ఎనిమిదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు 9, 10 తరగతుల కోసం దూరంగా ఉన్న ఇతర హైస్కూళ్లకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంటోందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అసంపూర్తిగా నిలిచిపోయిన 'నాడు-నేడు' అదనపు తరగతి భవనాలు

★ భీమిలిలోని బోయివీధి, ఎగువపేట మత్స్యకార ప్రాంతాల పిల్లల కోసం 40 ఏళ్ల క్రితం నూకాలమ్మ గుడి వీధిలో యూపీ పాఠశాల ఏర్పాటు చేశారు. ఈ పాఠశాలలో 105 మంది విద్యార్థులు చదువుతున్నారు.

ఏటా ప్రవేశాలు ఆశాజనకంగా ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో అయిదేళ్ల క్రితం ఈ బడిని అప్‌గ్రేడ్ చేయాలని ప్రతిపాదించినా వసతి సమస్య కారణంగా అమలుకు నోచుకోలేదు. ప్రస్తుతం ఆరుగురు ఉపాధ్యాయులు అరకొర వసతుల మధ్య పాఠశాలను నిర్వహిస్తున్నారు.

త్వరలో భవనాల నిర్మాణం పూర్తి

పాఠశాలలో నాడు-నేడు కింద చేపట్టి నిలిచిపోయిన తరగతి గదులను అన్ని రకాల హంగులతో త్వరలో పూర్తి చేయిస్తాం. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచన మేరకు ఈ భవనాల కోసం అవసరమైన నిధులు కేటాయించాలని ఉన్నతాధికారులకు నివేదించాం. ఆ మేరకు నిధులు రాగానే పనులు పూర్తి చేసి 2026-2027 విద్యా సంవత్సరం నాటికి పాఠశాల స్థాయిని హైస్కూలుగా అప్‌గ్రేడ్ చేయిస్తాం. తొమ్మిదో తరగతిలో ప్రవేశాలు చేపట్టేందుకు చర్యలు చేపడతాం. –ఎం.శివరాణి, మండల విద్యాశాఖాధికారి, భీమునిపట్నం.

సాగు యాంత్రీకరణతోనే రైతుకు లాభం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు అధిక ఆదాయం సమకూరేలా దృష్టి సారించాలని శాస్త్రవేత్తలకు ఎంపీ ఎం.శ్రీభరత్ విజ్ఞప్తి చేశారు. గీతం డీమ్డ్ వర్సిటీ వేదికగా నిర్వహిస్తున్న ఏఎస్ఈఆర్‌పీ - పీహెచ్‌ఈటీ జాతీయ కార్యశాలలో భాగంగా రెండో రోజు బుధవారం జరిగిన కార్యక్రమానికి ఎంపీ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఐసీ ఏ ఆర్ (దిల్లీ) డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎస్ఎన్ ఝా మాట్లాడుతూ ఏపీలో వ్యవసాయ యాంత్రీకరణ డైరెక్టరేట్ ఏర్పాటు చేస్తే యంత్రాల వినియోగం పెరిగి సాగు ఖర్చు తగ్గి రైతులకు నికర ఆదాయం పెరగడానికి అవకాశాలు ఉంటాయన్నారు. ఆ దిశగా కృషి చేయాలని ఎంపీ భరత్‌ను కోరారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ వర్సిటీ వీసీ డాక్టర్ ఆర్.జయలక్ష్మీదేవి, పలు రాష్ట్రాల శాస్త్రవేత్తలు కె.నర్సయ్య, ఆర్కే విశ్వకర్మ, సచికేత్ కొత్వాలివాలే, ఎ.మణి, ముకుందరావు, జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీ శ్రీభరత్

ఎన్టీపీసీ 1, 2 యూనిట్లలో విద్యుదుత్పత్తి నిలిపివేత

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ సింహాద్రి ఎన్టీపీసీ ఒకటి, రెండు యూనిట్లలో విద్యుదుత్పత్తి నిలిచిపోయింది. 500 మెగావాట్ల సామర్థ్యం గల ఒకటో యూనిట్‌లో బాయిలర్ ట్యూబులకు లీకులు ఏర్పడడంతో మంగళవారం రాత్రి ఉత్పత్తి నిలుపుదల చేశారు. ఈ యూనిట్‌లో ఏర్పడిన ట్యూబు లీకులకు సంస్థ కార్మికులు, ఉద్యోగులు మరమ్మతులు చేపడుతున్నారు. ఇదిలా ఉంటే 500మెగావాట్ల సామర్థ్యం గల రెండో యూనిట్‌లో బుధవారం సాయంత్రం సాంకేతిక లోపం తలెత్తడంతో ఉత్పత్తిని నిలుపుదల చేసి మరమ్మతులు కొనసాగిస్తున్నారు. కాగా..మూడు, నాలుగు యూనిట్లలో విద్యుదుత్పత్తి యథావిధిగా జరుగుతోంది.

'క్వాంటమ్ కంప్యూటింగ్'తో నూతన ఆవిష్కరణలు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ గాయత్రీ విద్యా పరిషత్(జీవీపీ) డిగ్రీ అండ్ పీజీ కోర్సుల కళాశాలలో 'క్వాంటమ్ కంప్యూటింగ్ ఫర్ జెన్-జెడ్' అనే అంశంపై మూడు రోజుల పాటు జరిగిన సాంకేతిక సదస్సు బుధవారంతో ముగిసింది. జీవీపీలో కొత్తగా నెలకొల్పిన క్వాంటమ్ ఇన్నోవేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ సదస్సు జరిగింది. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.ఎస్.బోస్, డీన్ ప్రొఫెసర్ పీవీ వినయ్, ప్రొఫెసర్ ప్రగడ రాజగణపతి, డైరెక్టర్ డి.గిరిధర్, సెంటర్ కన్వీనర్ డాక్టర్ శ్రీదేవి మాట్లాడారు. విద్యార్థుల్లో పరిశోధనలు, నూతన ఆవిష్కరణలపై ఆసక్తి పెంపొందించి ఈ తరహా కేంద్రాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. హాజరైన దాదాపు 200 మంది విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు.

అధ్యాపకురాలికి జ్ఞాపిక అందజేస్తున్న ప్రొఫెసర్ రాజగణపతి

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్ శ్రీ సాయిబాబా ఆలయ 25వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. సాగరేశ్వరాలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, అర్చకులు గన్నవరపు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఉదయం నుంచి పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిపారు. అనంతరం చేపట్టిన అన్న సమారాధనలో వేలాది మంది పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న కమిటీ ప్రతినిధులు

గోడపత్రిక విడుదల చేస్తున్న ఎంపీ శ్రీభరత్

నూకాలమ్మ ఉత్సవాలకు ఆహ్వానం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ ఉత్సవాల్లో పాల్గొనాలని కోరుతూ విశాఖ ఎంపీ శ్రీభరత్‌కు ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ మేరకు ఎం.వి.పి.కాలనీలోని ఆయన కార్యాలయానికి ఉత్సవ కమిటీ ప్రతినిధులు గంటా నూకరాజు తదితరులు వెళ్లి కలిశారు. రానున్న మార్చి 17 నుంచి 20వ తేదీ వరకు చేపట్టే ఈ వేడుకల్లో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా ఉత్సవాల గోడపత్రికను శ్రీభరత్ చేతుల మీదుగా విడుదల చేశారు.

కళాశాలలో కార్యశాల

సంగివలస (తగరపువలస), న్యూస్‌టుడే: సంగివలస అనిల్ నీరుకొండ ఇంజినీరింగ్ కళాశాల ఈఈఈ, మెకానికల్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయస్థాయి 'ఎలక్ట్రికల్ వెహికల్ శకం' వర్క్‌షాపును బుధవారం నిర్వహించారు. ప్రిన్సిపల్ ఆచార్య వి.రాజ్యలక్ష్మి, డైరెక్టర్ ఆచార్య టీవీ హనుమంతరావు ఈ కార్యశాలను ప్రారంభించి మాట్లాడారు. రానున్న రోజుల్లో సంప్రదాయ ఇంధన వనరులకు ప్రత్యామ్నాయంగా ఎలక్ట్రికల్ వినియోగం అన్ని రంగాల్లో పెరగనుందన్నారు. ఎలక్ట్రికల్ వాహనాలతో పర్యావరణానికి ఎంతో మేలు జరగడంతో పాటు వనరులు ఆదా అవుతాయన్నారు.

ధోబీఖానా స్థలం కబ్జాకు విఫలయత్నం!

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి బీచ్ రోడ్డులోని జంగిడ్డి వద్ద ఉన్న దోబీఖానా స్థలాన్ని బుధవారం సాయంత్రం కొంత మంది ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో రజకుల సంఘం నాయకులు అడ్డగించారు. సంబంధిత స్థలం తమదంటూ కొందరు జేసీబీతో దోబీఖానా గోడను కూల్చివేసి లోపలకు చొరబడేందుకు ప్రయత్నించగా వారిని అడ్డగించారు. ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరగడంతో ఆ వ్యక్తులు వెనుదిరిగి వెళ్లారు. శ్రీ నూకాంబిక రజక సంఘం అధ్యక్షుడు చొల్లంగి శ్రీను మాట్లాడుతూ రజకులకు జీవనాధారమైన ఈ స్థలాన్ని దౌర్జన్యంగా ఆక్రమించేందుకు ప్రయత్నించడం దారుణమన్నారు. ఈ విషయంలో అధికారులు తమకు న్యాయం చేయాలని కోరారు.

సాయిబాబాకు క్షీరాభిషేకం

తగరపువలస, న్యూస్‌టుడే: తగరపువలస ప్రధాన రోడ్డులోని శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం బుధవారం జరిపారు. బాబా విగ్రహానికి క్షీరాభిషేకం చేసి ప్రత్యేక పూజలు, పల్లకి సేవ, భజన కార్యక్రమాలను నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, పలువురు ఆధ్యాత్మికవేత్తలు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన

కొమ్మాది, న్యూస్‌టుడే: మధురవాడ బక్కన్నపాలెంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో ఆదిశక్తి నాగదేవి అమ్మవారి విగ్రహాన్ని ఇతర దేవతామూర్తుల విగ్రహాలను బుధవారం ప్రతిష్ఠించారు. ఈ మేరకు ప్రత్యేక పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వై.వి.రమణరాజు, స్వాతి దంపతులు, వై.నవీన్‌వర్మ, దివ్యవర్మ, చింతలపాటి వంశీ, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భీమిలి చేరిన జనచైతన్య బైక్ యాత్ర

భీమునిపట్నం, న్యూస్‌టుడే: డి.వై.ఎఫ్.ఐ. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలు వద్దు- ఆరోగ్యం, జీవితం ముద్దు నినాదంతో చేపట్టిన జనచైతన్య బైక్ యాత్ర బుధవారం భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చేరడంతో విద్యార్థులు స్వాగతించారు. కళాశాల ప్రధానాచార్యులు డా.సురేఖ మాట్లాడుతూ యువతను జాగృతం చేస్తూ చేపట్టిన ఈ యాత్ర అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డి.వై.ఎఫ్.ఐ. జిల్లా అధ్యక్షుడు యు.ఎస్.ఎన్.రాజు తదితరులు పాల్గొన్నారు.

బొడ్డపాలెంలో అక్రమ మైనింగ్!

ఆనందపురం, న్యూస్‌టుడే: వెల్లంకి పంచాయతీ బొడ్డపాలెం సమీపంలో వారం రోజులుగా వైఎస్ఆర్ కాలనీకి ఆనుకుని ఉన్న కొండపై అక్రమంగా తవ్వకాలు జరుగుతున్నాయి. దీనిపై స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దీనిపై తహసీల్దార్ శ్రీనుబాబు వద్ద ప్రస్తావించగా ఆ భూమిలో కొందరికి గతంలో డి-పట్టాలు ఇచ్చామని, మిగిలిన భూమిలో రెండుసార్లు ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. స్థానికుల ఫిర్యాదు మేరకు సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి లారీ, రెండు జేసీబీలను ఆనందపురం పోలీసు స్టేషన్‌కు అప్పగించినట్లు చెప్పారు.

కనులపండువగా అప్పన్నస్వామి నిత్యకల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి నిత్య కల్యాణోత్సవం బుధవారం సింహగిరిపై కనులపండువగా జరిగింది. అర్చకులు దేవేరుల సమేతుడైన గోవిందరాజ స్వామిని అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయ వేడుకను జరిపించారు. తొలుత సహస్రనామార్చన ప్రత్యేక పూజ కార్యక్రమం వైభవంగా జరిగింది.

ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు

రేపు సీతారాముల కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై పవిత్ర గంగధార సమీపంలో కొలువైన శ్రీసీతారామస్వామి వార్షిక కల్యాణోత్సవం ఈ నెల 27న సాయంత్రం సంప్రదాయబద్ధంగా జరుగుతుందని ఈవో జె.వెంకటరావు తెలిపారు. గురువారం నుంచి ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలు మార్చి 4వ తేదీ వరకు జరుగుతాయన్నారు.

హోమం నిర్వహిస్తున్న పండితులు

వైభవంగా గరుడవాహన సేవ

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై ఆర్జిత సేవల్లో భాగంగా బుధవారం గరుడ వాహన సేవ ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. అర్చకులు స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని శోభాయమానంగా అలంకరించి కల్యాణ మండపంలోని వెండి గరుడ వాహనంపై కొలువుదీర్చారు. తులసీదళాలతో అష్టోత్తర శతనామార్చన జరిపారు. భక్తులు పాల్గొని స్వామికి ప్రదక్షిణలు చేశారు.

సంప్రదాయబద్ధంగా హోమాలు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరి క్షేత్ర పాలకుడు శ్రీకాల త్రిపురసుందరి సమేత త్రిపురాంతక స్వామి ఆలయ ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠాపనలో భాగంగా బుధవారం విశేష హోమాలు, అధివాస పూజలు జరిగాయి. ఉదయం జలాధివాసం, క్షీరాధివాసం, సోమ కుంభావాహనం, మూలమంత్ర హోమాలు నిర్వహించారు. మధ్యాహ్నం తిరువీధి, గ్రామ బలిహరణ, ధాన్యాధివాసం, హోమం జరిపారు.

స్వామికి పూజలు చేస్తున్న అర్చకస్వామి

సింహాద్రినాథుడి సన్నిధిలో వీఎంఆర్‌డీఏ కమిషనర్

సింహాచలం, న్యూస్‌టుడే: వీఎంఆర్‌డీఏ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్ బుధవారం సింహగిరి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. ఆయనకు ఈవో జె.వెంకటరావు, ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడామండపం ప్రదక్షిణ చేశారు. అంతరాలయంలో స్వామివారి దర్శనం చేసుకున్న ఆయనకు వేదపండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. ఏఈవో తిరుమలేశ్వరరావు స్వామివారి ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

కప్పస్తంభం వద్ద మొక్కుతున్న తేజ్‌భరత్

మార్చి 3న అప్పన్న స్వామి డోలోత్సవం

సింహాచలం, న్యూస్‌టుడే: ఫాల్గుణ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మార్చి 3న అప్పన్న స్వామి డోలోత్సవం వైభవంగా జరుగుతుందని ఈవో జె.వెంకటరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు చంద్రగ్రహణం నేపథ్యంలో వేకువజామున 1గంటకే సుప్రభాత సేవ జరుగుతుందన్నారు. 3.30గంటల నుంచి బాలభోగం, ఆరాధన జరుగుతాయన్నారు. చూర్ణోత్సవం అనంతరం 4గంటలకు స్వామివారు సింహగిరిపై నుంచి బయలుదేరి మెట్లమార్గం గుండా కొండ దిగువన పుష్కరిణి ఉద్యాన మండపానికి చేరుకుంటారన్నారు. అక్కడ డోలోత్సవం, వసంతోత్సవం పూర్తి చేసుకుని ఉదయం 6గంటలకు తిరువీధి ముగించుకుని తిరిగి సింహగిరికి చేరుకుంటారని తెలిపారు. ప్రతి సంవత్సరం ఉదయం 6గంటలకు ప్రారంభమయ్యే ఉత్సవం ఈసారి చంద్రగ్రహణం కారణంగా అదే సమయానికి ముగించడం విశేషం.

✦ **3న ఆర్జిత సేవలు రద్దు:** మార్చి 3న చంద్రగ్రహణం సందర్భంగా ఆర్జిత సేవలు రద్దు చేసినట్లు వివరించారు. ఉదయం 8గంటలకు ఆలయ ద్వారాలు మూసివేస్తారని, తిరిగి 4న ఉదయం 6.30గంటల నుంచి దర్శనాలు లభిస్తాయని వివరించారు. కాగా, 2న రాత్రి 9గంటల నుంచి 4న ఉదయం వరకు సుమారు 34గంటలు అప్పన్న స్వామి దర్శనం భక్తులకు లభించదు. కొవిడ్-19 సమయంలో మినహా ఇంత సుదీర్ఘ సమయం దర్శనాలు నిలిపివేయడం ఇదే కావడం విశేషం.

ముగిసిన ఉపాధ్యాయుల శిక్షణ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: భారత ప్రభుత్వ శాస్త్రసాంకేతిక విభాగం నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్ (ఎన్‌సీఎస్‌టీసీ) ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ వర్సిటీలో ఇటీవల పలు పాఠశాలల ఉపాధ్యాయులకు చేపట్టిన శిక్షణ బుధవారంతో ముగిసింది. విద్యార్థుల్లో నూతన ఆలోచనల్ని రేకెత్తించేలా సైన్స్ ప్రయోగాలను ప్రభుత్వ పాఠశాలల్లో చేసి చూపించడానికి గీతం 'లెట్ అజ్ డు సైన్స్' పేరిట ప్రాజెక్టును అమలు చేస్తోందని గీతం భౌతికశాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ బి.స్పందన తెలిపారు. విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు బి.విజయభాస్కర్, కో-ఆర్డినేటర్ డాక్టర్ జె.చంద్రశేఖరరావు, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, ఇంజినీరింగ్ ప్రొఫెసర్ల పర్యవేక్షణలో ఉపాధ్యాయులకు భౌతిక, రసాయన శాస్త్రాల్లో బోధన విధానాలపై అవగాహన కల్పించారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాలకు చెందిన దాదాపు 130 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రయోగం గురించి వివరిస్తున్న చంద్రశేఖరరావు

స్తంభాలు ఒరిగి... చీకట్లు ముసిరి..!

పీఎంపాలెం, న్యూస్‌టుడే: జాతీయ రహదారి విభాగినిపై నేలకొరిగిన సెంట్రల్ విద్యుత్తు స్తంభాలు పునరుద్ధరణకు నోచుకోవడం లేదు. ఆదర్శనగర్ నుంచి బోయపాలెం వరకు సుమారు 200కు పైగా సెంట్రల్ విద్యుత్తు స్తంభాలను రహదారి మధ్యలోని విభాగినిపై జీవీఎంసీ ఏర్పాటు చేసింది. ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాల, ఎండాడ మహిళా పోలీసు స్టేషన్, క్రికెట్ స్టేడియం, కారుషెడ్డు కూడలి కొమ్మాది, మారికవలస తదితర చోట్ల సుమారు 25కి పైగా స్తంభాలు పలు వాహనాలు ఢీకొని దెబ్బతిన్నాయి. అధికారులు వాటిని పునరుద్ధరించకపోవడంతో ఆయా ప్రాంతాల్లో రాత్రి వేళ చీకట్లు అలముకుంటున్నాయి.

కంబాలకొండ ఏఆర్‌సీ సమీపంలో స్తంభం ఇలా..

✦ చీకటి కారణంగా రెండు నెలల క్రితం కంబాలకొండ ఏఆర్‌సీ సమీపంలో రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. కొద్ది నెలల క్రితం ఎండాడ మహిళా పోలీసు స్టేషన్ ఎదురుగా భారీ గ్రానైట్ రాయితో వెళ్తున్న ట్రాలర్ అదుపు తప్పి ప్రమాదం చోటు చేసుకుంది.

లక్ష్యాన్ని మించి ప్రసవాలు జరగాలి

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలిలోని సామాజిక ఆరోగ్య కేంద్రం(సీహెచ్‌సీ)లో అన్ని రకాల సదుపాయాలను మెరుగుపరిచినందున లక్ష్యాన్ని మించి ప్రసవాలు జరిగేలా వైద్యులు చర్యలు చేపట్టాలని జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి (డీసీహెచ్ఎస్) డా.నరేంద్రసింగ్ పేర్కొన్నారు. భీమిలి సీహెచ్‌సీని బుధవారం ఆయన సందర్శించి వివిధ విభాగాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీహెచ్‌సీకి వచ్చే గర్భిణులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. సీహెచ్‌సీ పర్యవేక్షక అధికారి డా.ఎం.ఫణికుమార్, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

వార్డులో రోగులతో మాట్లాడుతున్న డీసీహెచ్ఎస్ డా.నరేంద్రసింగ్

ఫ్రెండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ సేవలు భేష్

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న ఫ్రెండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ సేవలు భేష్ అని జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమకుమార్ అన్నారు. చిట్టివలస జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో సంస్థ ఏర్పాటు చేసిన ఎన్ఎంఎంఎస్, తదితర ఉచిత పోటీ పరీక్షల శిక్షణ కేంద్రాన్ని బుధవారం సాయంత్రం సందర్శించి మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డీఈవోని ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శివరాణి, ఎంఈవో-2 జయప్రద, సొసైటీ వ్యవస్థాపకులు జి.మోహనరావు, ప్రధాన కార్యదర్శి రేఖ అప్పారావు, గౌరవాధ్యక్షులు జి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

సామయ్యవలస ఇన్‌ఫిల్టరేషన్ బావుల వద్దకు చేరిన తాటిపూడి రిజర్వాయరు జలాలు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి వాసులకు వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చూసేందుకు జీవీఎంసీ ఇప్పటి నుంచే చర్యలు చేపట్టింది. గోస్తనీలో నీటిమట్టం తగ్గడంతో విజయనగరం జిల్లా గంట్యాడ మండలం తాటిపూడి జలాశయం నుంచి గోస్తనీలోకి 100 క్యూసెక్కుల నీటిని ముందస్తు జాగ్రత్తగా విడుదల చేయించారు. ఈ విషయమై భీమిలి జోన్ వాటర్‌వర్క్స్ డీఈఈ జి.సురేష్ మాట్లాడుతూ.. వేసవి అనంతరం వర్షాలు కురిసే వరకు పక్షం రోజులకోసారి తాటిపూడి నుంచి నీటిని విడుదల చేస్తారన్నారు. ప్రస్తుతం రిజర్వాయరు నుంచి ప్రవహిస్తూ వచ్చిన జలాలు సామయ్యవలస ఇన్‌ఫిల్టరేషన్ బావుల వద్దకు చేరాయన్నారు. దీనివల్ల భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయన్నారు. తద్వారా కొళాయిల ద్వారా ఆటంకం లేకుండా ప్రజలకు తాగునీటిని సరఫరా చేస్తామని ఆయన పేర్కొన్నారు.

అనంతుని కల్యాణానికి ఏర్పాట్లు

పద్మనాభం, న్యూస్‌టుడే: పద్మనాభం క్షేత్రంలోని శ్రీఅనంత పద్మనాభ స్వామివారి వార్షిక తిరు కల్యాణోత్సవాలు ఈ నెల 26న సాయంత్రం ప్రారంభమై మార్చి 4న నిర్వహించే శ్రీపుష్పయాగంతో ముగియనున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా 27న కల్యాణం, మార్చి 1న తెప్పోత్సవం, 2న రథోత్సవం జరగనున్నాయి. ఈ మేరకు ఆలయ అధికారులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు.

PUBLIC NOTICE INVITING OBJECTIONS IF ANY

My client **Sri ARVIND KARRI** S/o KARRI KOTESWARA RAO intended to purchase the scheduled mentioned property from **Sri GOWNIWARIPALLI VENKATA PRASANNA,** S/o GR MOHAN (late), R/o Pithapuram Colony, Visakhapatnam.

The property originally is a lay out formed by **SRI KRISHNA CO-OPERATIVE HOUSE BUILDING SOCIETY LTD.,** The society has formed a layout which has been sanctioned No. 29/91, Dated: 21-10-91.

The society has sold to **Mr P. Sri Ramachandra Murthy,** son of P. Venkateswarulu, by way of a registered sale deed Dated 15th February, 1992. There after sales occasioned in 1992, 1997, 2001, 2004, 2007, 2008 and in 2014, all sales were registered. The schedule property was offered to sale by the vendor who has purchased under registered sale deed no 4541/2014 Dated: 4th August, 2014 from Sri MUKKAMALA SITARAMA KOTESWAR RAO S/o G R MOHAN (late).

In case of any sort of objection claim or claims of any nature in any way whatsoever in respect of schedule mentioned property by any person or persons or any financial institution/s are requested to state their claim with authenticated documents arising right over the property within TEN days from the date of this publication in writing and obtain acknowledgement there for.

In the event legally sustainable claims are not made within **TEN days** from the date of this proclamation my client will proceed with the transaction since he has already parted with huge amount. Any claims thereafter the claimant will not have any right over the property in any way whatsoever or against my client.

SCHEDULE: All that total vacant site measuring 267 Sq.yds. or 223.2 Sq.mts. (along with 600 Rt. compound foundation) bearing Plot No. 85, in the layout approved by VUDA, LP.No. 29/1991, covered by S.No.9/3, Old Survey Nos. 5/p, 8/p, 9/p, 12/p, 13/p, of Rushikonda Village, Yendada, within the limits of Greater Visakhapatnam Municipal Corporation Area, Visakha Rural Mandal in Madhurawada Sub-Dist. in the Registration Dist of Visakhapatnam and bounded as follows:

East: Plot No. 84, **South:** Plot No. 91, **West:** Plot No. 86, **North:** 33 Feet Wide Road.

Measurements: East to West (South): 40 feet or 12.19 mts, **East to West (North):** 40 feet or 12.19 mts., **North to South (East):** 60 Feet or 18.28 mts, **North to South (West):** 60 Feet or 18.28 mts.

NELLURI SIVA PRASADA RAO, Advocate
Flat No 201, Eswar Enclave,Krishnarayapuram,Vepagunta,
Visakhapatnam-530047. Cell Nos. **8919006018**

ఆనందపురం కూడలిలో రద్దీ

ఆనందపురం, న్యూస్‌టుడే: విశాఖ నుంచి విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు వెళ్లే వాహనాలతో ఆనందపురం కూడలిలో బుధవారం కొంతసేపు ట్రాఫిక్ స్తంభించింది. తరచూ ఈ సమస్య తలెత్తుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ప్రస్తుతం పరీక్షల సమయం అయినందున విద్యార్థులు అవస్థలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఉదయం వేళ ట్రాఫిక్ సిబ్బంది వాహనాల రాకపోకల నియంత్రణపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు.

ట్రాఫిక్‌లో నిలిచిన వాహనాలు

ఆర్డీవో క్షేత్ర స్థాయి పర్యటన

పద్మనాభం, న్యూస్‌టుడే: రెడ్డిపల్లి గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న లేఅవుట్‌ను ఆర్డీవో సంగీత్ మాథుర్ బుధవారం పరిశీలించారు. లేఅవుట్‌లోకి ప్రవేశించే రోడ్డు డి పట్టా భూమిలో నుంచి వెళుతోందని అందిన ఫిర్యాదు మేరకు క్షేత్ర స్థాయిలో వివరాలు తెలుసుకున్నారు. డి పట్టా భూమిలో నిర్మించిన రోడ్డును తొలగించి ఎప్పటి మాదిరిగానే కొనసాగించాలని నిర్వాహకులకు సూచించారు. అర్చకునిపాలెం సమీప దేవాదాయ శాఖ భూములను, ఓ రైతు గ్రీవెన్స్‌లో అందించిన అర్జీ మేరకు రేవిడి గ్రామంలో భూములను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తహసీల్దార్ కె.ఆనందరావు, ఆర్ఐ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

లేఅవుట్ ప్రవేశ మార్గం వద్ద అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీవో సంగీత్ మాథుర్

కూటమి పాలనలో శర వేగంగా గ్రామీణాభివృద్ధి

పద్మనాభం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి శరవేగంగా సాగుతోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. రేవిడి-అయినాడ రోడ్డు మరమ్మతు పనులకు ఎమ్మెల్యే బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ రోడ్డు అభివృద్ధి కోసం ప్రభుత్వం అదనపు ప్రణాళిక నిధులు రూ.3.65 కోట్లు మంజూరు చేసింది. వైకాపా ప్రభుత్వ హయాంలో ఈ రోడ్డును నిర్లక్ష్యంగా వదిలేయడంతో ప్రజలు నిత్యం ఇబ్బందులకు గురయ్యారు. ఈ నేపథ్యంలో ఈ పనులకు ఎమ్మెల్యే అయినాడ గ్రామంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో రూ.50 లక్షలతో నూతనంగా నిర్మించిన పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఏఎంసీ ఛైర్మన్ కురిమిన రామస్వామినాయుడు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు

శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

(c) eenadu

విశాఖ తూర్పు

అహంకార సమర్పణే భక్తికి నిదర్శనం

ఎంవీపీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: అహంకార సమర్పణే భక్తికి నిదర్శనమని ప్రవచనకర్త సామవేదం షణ్ముఖశర్మ అన్నారు. విశాఖ రుషిపీఠం, సత్సంగం ఆధ్వర్యంలో ఎంవీపీకాలనీ సెక్టార్-6 ఏబీసీ పార్కులో శ్రీమద్భాగవతం ప్రవచన యజ్ఞం ఏడోరోజు బుధవారం కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన బలిచక్రవర్తి దానం-వామనావతారం గురించి వివరించారు. దేవుడికి మమకార, అహంకారాలు సమర్పించడమే అసలైన భక్తికి నిర్వచనమని వివరించారు. అహంకారం తొలగించుకుని అర్పణం తెలుసుకోవడమే జన్మ రహస్యమన్నారు. వామనుడు దివ్య అవతారమని సామవేదం వివరించిందన్నారు. భగవంతుడు సత్పురుషుల్లోనే ఉంటాడని పేర్కొన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్లు కేటాయించాలి: ఎమ్మెల్యే

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెలగపూడి

ఎంవీపీకాలనీ (మద్దిలపాలెం), న్యూస్‌టుడే: విశాఖ తూర్పు నియోజకవర్గంలో అర్హులైన పేదలకు ఇళ్లు కేటాయించాలని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కోరారు. అసెంబ్లీ సమావేశాల్లో బుధవారం ఆయన మాట్లాడారు. హుద్‌హుద్ తుపాను సమయంలో మత్స్యకార గ్రామాలైన శివగణేష్‌నగర్, వాసవానిపాలెం, జాలరి ఎండాడలో ఆవాసాలు కోల్పోయిన వారికి 520, పైనాపిల్ కాలనీలో 320, కొమ్మాదిలో 200 ఇళ్లను ప్రభుత్వం కేటాయించిందన్నారు. 2019లో తెదేపా ప్రభుత్వ హయాంలో నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఇళ్ల పట్టాలు ఇచ్చేసరికి ఎన్నికల కోడ్ రావడంతో ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం అనర్హులు, ఇతర ప్రాంతాలకు చెందిన 120-130 మందికి హుద్‌హుద్ ఇళ్ల పట్టాలు అందజేశారన్నారు. అనర్హులను ఖాళీ చేయించి నిజమైన లబ్ధిదారులకు హుద్‌హుద్ ఇళ్లపట్టాలు అందజేయాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769

మద్దిలపాలెం: 9912120229

హెచ్‌బీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: ?: 15వ వార్డు పాతవెంకోజీపాలెం ప్రాంతంలో యూజీడీ పొంగుతోంది. రహదారిపై మురుగు నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. – చక్రధరరావు,పాతవెంకోజీపాలెం. ✓:వెంటనే యూజీడీ సమస్యను పరిష్కరిస్తాం. – రహీం, ఎ.ఇ.

కేఆర్‌ఎంకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: ?: 16వ వార్డు కేఆర్‌ఎంకాలనీలో వీధి దీపాలు పది రోజుల నుంచి వెలగడంలేదు. – రాజేష్, కేఆర్ఎంకాలనీ. ✓: త్వరలో వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. –ఆశ, వర్కు ఇన్‌స్పెక్టర్.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ?: ఎంవీపీకాలనీ సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయం వెనుక ఉన్న గొల్లవీధిలో ఇటీవల దోమలు అధికం అయ్యాయి. – నీరజ, స్థానికులు ✓: మీ ప్రాంతంలో దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తాం. – శ్రీనివాస్, మలేరియా అధికారి.

సుందర్‌నగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: ?: వివేకానందనగర్ పార్కు గోడకు ఆనుకుని వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. మలుపు కావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. - కనకారావు, సుందర్‌నగర్. ✓: పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. – ధర్మేంద్ర, ట్రాఫిక్ ఎస్సై.

స్పందనకు వందనం

ఎం.ఎం.టి.సి.కాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: 15వ వార్డు ఎం.ఎం.టి.సి.కాలనీ, ఏపీఈఎస్‌ఈబీకాలనీ ప్రాంతాల్లో రహదారిపై చెత్త పోగులు తరలించడం లేదని బుధవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిషోర్ స్పందించారు. సిబ్బంది చేత చెత్తను తీయించారు.

స్వర్ణభారతి(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: 22వ వార్డు న్యూరేసపువానిపాలెంలో పదిరోజులుగా వీధి దీపాలు వెలగడం లేదని బుధవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వర్కు ఇన్‌స్పెక్టర్ ఆశ స్పందించారు. సిబ్బంది చేత వీధి దీపాలకు మరమ్మతులు చేయించి వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : విశాలాక్షినగర్ పరిధి రామాలయం ప్రాంతంలో వీధి దీపాలు వెలగడం లేదని మంగళవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి వీధి దీపాల విభాగ ఏఈ రాజేష్ స్పందించారు. సిబ్బందితో దీపాలకు మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించారు.

పట్టుదల ముందు ఓడిన వైకల్యం

పారా అథ్లెటిక్స్ పోటీల్లో యువత సత్తా

పెదవాల్తేరు, న్యూస్‌టుడే

వీరి పట్టుదల ముందు వైకల్యం ఓడిపోయింది. మానసిక, శారీరక లోపాలను అధిగమించిన నగర యువత పారా అథ్లెటిక్స్‌లో ప్రతిభ చూపిస్తూ జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తూ.. ప్రశంసలు అందుకుంటున్నారు. ఏపీ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ సహకారంతో లక్ష్య సాధన వైపు అడుగులు వేస్తున్నారు.

ఒక్క చేతితో ఈదేస్తూ..

సీతమ్మధార ప్రాంతానికి ప్రణీత్‌కు కుడి చేయి పని చేయదు. అయినా ఈత పోటీల్లో ప్రతిభ కనబరుస్తూ పతకాలు సాధిస్తున్నాడు. వైకల్యంతోనే ఆర్కేబీచ్‌లో ఈత సాధన చేస్తుండగా ఏపీ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధికారులు గుర్తించారు. అతనికి సంస్థ తరఫున శిక్షణ ఇప్పించారు. అక్కడి నుంచి ప్రణీత్ తిరిగి చూసుకోలేదు. మరింత ఆత్మవిశ్వాసంతో పాల్గొన్న ప్రతి పోటీలోనూ ప్రత్యర్థులను చిత్తు చేస్తూ విజయ పథంలో దూసుకెళుతున్నాడు. ప్రణీత్ ప్రస్తుతం నగరంలోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు. తండ్రి జయరామ్ మెకానిక్ కాగా, తల్లి ఓ ప్రైవేటు పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్నారు. పారా ఒలింపిక్స్‌లో బంగారు పతకం సాధించాలనే లక్ష్యంతో సాధన చేస్తున్నానని ప్రణీత్ తెలిపారు.

సాధించిన విజయాలు: ★ 2018 బెంగళూరులో జరిగిన జాతీయస్థాయి పారా ఈత పోటీల్లో రజతం, 2022 అస్సాం జరిగిన పోటీల్లో బంగారం, రజతం, కాంస్యం, 2023 గ్వాలియర్‌లో జరిగిన పోటీల్లో బంగారం, రెండు రజత పతకాలు సాధించాడు. ★ 2024 గోవాలో జరిగిన పోటీల్లో రెండు బంగారం, రజతం, 2025 హైదరాబాద్‌లో జరిగిన పోటీల్లో రెండు రజతం, ఒక కాంస్యం కైవసం చేసుకున్నాడు. ఇప్పటి వరకు 10 బంగారు, 15 రజతాలు, 10 కాంస్య పతకాలు సాధించాడు.

బంగారు పతకమే ధ్యేయంగా..

మానసిక దివ్యాంగుడైన న్యూరైల్వే కాలనీ ప్రాంతానికి చెందిన ప్రణయ్ తన చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయాడు. అత్తమామ సంరక్షణలో ఉంటున్నాడు. ప్రస్తుతం ఇంటర్ చదువుతున్నాడు. పాఠశాలలో చదివే సమయంలోనే అథ్లెటిక్స్‌పై ఆసక్తి పెంచుకున్నాడు. అతని ప్రతిభను గుర్తించిన పారా స్పోర్ట్స్ అసోసియేషన్ 2022లో పరుగులో శిక్షణ ఇప్పించింది. మానసిక సమస్యలు వేధిస్తున్నా ప్రణయ్ వెనకడుగు వేయలేదు. కఠోర సాధనతో అథ్లెటిక్స్‌లో మరిన్ని నైపుణ్యాలు పెంచుకున్నాడు. రాష్ట్ర, జాతీయ స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటూ పతకాలు సాధిస్తున్నాడు. పారా ఒలింపిక్స్‌లో బంగారు పతకం సాధించాలనే లక్ష్యంతో సాధన చేస్తున్నాడు.

సాధించిన విజయాలు: 2024 బెంగళూరులో జరిగిన జాతీయ స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీల్లో కాంస్యం, 2025 గ్వాలియర్‌లో జరిగిన పోటీల్లో కాంస్యం గెలుపొందాడు. ఈ ఏడాది మార్చి 17 నుంచి 19వ తేదీ వరకు జరిగే సీనియర్ నేషనల్స్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడు.

8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: శ్రీ వెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించనున్నారు. కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్, కార్యదర్శి మురళీ కృష్ణ బుధవారం ఆవిష్కరించారు. ప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ మహిళలను ఆధ్యాత్మిక ప్రపంచం వైపు నడిపిస్తూ సనాతన ధర్మ ప్రచారానికి కృషి చేస్తున్న ట్రస్టు సభ్యులను అభినందించారు. ట్రస్ట్ చీఫ్ డైరెక్టర్ సునీతా కొరాని మాట్లాడుతూ మార్చి 8న గురజాడ కళాక్షేత్రంలో శ్రీనివాస కల్యాణం నిర్వహిస్తున్నామని, అలాగే ప్రతిభావంతులైన మహిళలకు పురస్కారాలు, వివిధ సంప్రదాయ పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి మానేపల్లి లక్ష్మి పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఎం.వి.ప్రణవ్ గోపాల్ తదితరులు

బాల్య వివాహాలను అరికట్టడం అందరి బాధ్యత

ఎంవీపీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: బాల్య వివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని విశాఖ ఎంపీ శ్రీభరత్ అన్నారు. బుధవారం బీచ్‌రోడ్డులోని ఎంపీ కార్యాలయంలో 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్, ఇన్ హోల్డ్' స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో బాల్యవివాహ రహిత సమాజం కోసం ప్రచారం నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని ఎంపీ ప్రారంభించారు. బాల్యవివాహాల చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ ప్రచార రథం మార్చి 8వ తేదీ మహిళా దినోత్సవం రోజున ఎంపిక చేసిన హాట్ స్పాట్‌లలో తిరుగుతుందని పేర్కొన్నారు. సంస్థ కో ఆర్డినేటర్ డేవిడ్ రాజు, బాలవికాస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎన్.ప్రకాశరావు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

బస్సు.. సమయానికి వచ్చేనా..!

టీఐసీ పాయింట్(ఆరిలోవ), న్యూస్‌టుడే: ఆరిలోవ మీదుగా వెళ్లే సిటీ బస్సులు సమయానికి రాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం ఉదయం 9 గంటలకు రావాల్సిన సిటీ బస్సు జాడలేకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు చాలా సేపు నిరీక్షించారు. వస్తే రెండు, మూడు బస్సులు ఒకదాని వెంట ఒకటి వస్తాయని, లేకపోతే గంటలు తరబడి రావని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్సుల సమయపాలనను మెరుగుపర్చాలని ప్రయాణికులు కోరుతున్నారు.

పూడికతో కాలువలు..దుర్వాసనతో పరిసరాలు

శివాజీపాలెం(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 22వ వార్డు పిఠాపురంకాలనీ, మంగాపురంకాలనీ, మద్దిలపాలెం కూరగాయల మార్కెట్, శివాజీపాలెం ప్రాంతాల్లో గెడ్డలు, కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగు పారుదల నిలిచిపోయింది. దీంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య సిబ్బందికి పలుమార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడంలేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

దారులపై అడ్డంకులు..రాకపోకలకు ఇక్కట్లు..

శ్రీరాంనగర్ ప్రధాన రహదారిలో..

హనుమంతువాక(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే : హనుమంతువాక కూడలి నుంచి విశాలాక్షినగర్ ప్రధాన రహదారికి వెళ్లే మార్గంలో భూగర్భ విద్యుత్ పనుల కోసం ఓ వైపు తవ్వేశారు. మరోవైపు భవన నిర్మాణదారుడు ఇసుక, పిక్క తదితర సామగ్రి వేశాడు. దీంతో వాహనాల రాకపోకలకు ఆటంకం కలుగుతోంది. రాత్రివేళల్లో ఈ మార్గంలో వీధి దీపాలు సరిగా వెలగకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అక్కడి చెత్త.. ఇక్కడ పోగు..!

ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలోని చెత్తాచెదారాలను సమీపంలోని ఖాళీ స్థలంలో భారీగా డంప్ చేస్తున్నారు. రోజుల తరబడి దాన్ని బయటకు తరలించకపోవడంతో ఆ దారిలో దుర్వాసన వ్యాపిస్తోంది. దీంతో విద్యార్థులు, స్థానికులు అటువైపుగా రాకపోకలు సాగించలేని పరిస్థితి. వీలైనంత త్వరగా చెత్తను తొలగించాలని విద్యార్థులు కోరుతున్నారు. – ఈనాడు, విశాఖపట్నం

దర్పణం

అర్చకులను రెగ్యులర్ చేయాలని డిమాండ్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పెదవాల్తేరు శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి ఆలయ ఆవరణలో బుధవారం ఉత్తరాంధ్ర అర్చక సమాఖ్య ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉత్తరాంధ్ర అర్చక సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగరాయ ఆచార్యులు మాట్లాడుతూ అర్చకులను రెగ్యులర్ చేసి పీఆర్సీ ఇవ్వాలని డిమాండు చేశారు. రాష్ట్రంలో రూ.5లక్షల లోపు ఆదాయం ఉన్న దేవాలయాలు సుమారు 23వేలు ఉన్నాయన్నారు. చిన్న దేవాలయాల సంరక్షణ బాధ్యత అర్చకులకు అప్పగించాలన్నారు. 30/87 చట్టం ప్రకారం సంక్షేమ పథకాలు అర్చకులకు వర్తింపజేయాలని కోరారు. అర్చక సంఘం ప్రతినిధులు పద్మనపండ, పెద్దింట్ల శ్రీనివాస చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో అర్చక సమాఖ్య సభ్యులు

నవగ్రహ మండపం నిర్మాణానికి భూమి పూజ

దారపాలెం(ఆరిలోవ), న్యూస్‌టుడే: 13వ వార్డు పైనాపిల్ కాలనీ జేఎన్ఎన్‌యూఆర్ఎం గృహ సముదాయం ప్రాంతంలోని గణపతి గౌరీ కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం నవగ్రహ మండపం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. సింహాచలం దేవస్థానం బోర్డు మాజీ సభ్యులు ఎస్.శ్రీనివాసరావు దంపతులు పూజల్లో పాల్గొన్నారు. మండపం నిర్మాణం, నవగ్రహాల ప్రతిష్ఠాపనకు అయ్యే ఖర్చును చెల్లిస్తున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు. అర్చకులు శ్రీనివాసశర్మ, స్థానికులు రేఖకృష్ణ, వి.మంగరాజు, వరహాలు బాబు తదితరులు పాల్గొన్నారు.

ఏయూ పరిణామాలపై సీఎం జోక్యం చేసుకోవాలి

సమావేశంలో పాల్గొన్న వామపక్ష పార్టీల నాయకులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఇటీవల ఏయూలో జరుగుతున్న పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టి పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పిఠాపురంకాలనీలోని సీతారాం ఏచూరి భవన్‌లో వామపక్ష పార్టీల నాయకులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సీపీఎం, సీపీఐ జిల్లా కార్యదర్శులు ఎం.జగ్గునాయుడు, ఎస్.కె.రెహ్మాన్, సీపీఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ) నాయకులు కె.నిర్మల మాట్లాడుతూ విద్యార్థుల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టేలా ఆర్.ఎస్.ఎస్. కార్యకలాపాలు ఉన్నాయని, దీనికి వ్యతిరేకంగా ఈనెల 27న కలెక్టరేట్ వద్ద నిరసన చేపడుతున్నామన్నారు. వర్సిటీ ప్రశాంతతను దెబ్బతీస్తున్న ఆర్.ఎస్.ఎస్., భాజపా అనుబంధ సంఘాల కార్యకర్తలను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. 2026 యూజీసీ నిబంధనలు అమలు చేయాలని, సమానత్వ కమిటీలు ఏర్పాటు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో సీపీఐఎంఎల్ (ప్రజాపోరు) జిల్లా కార్యదర్శి డి.దేవదత్, ఎస్‌యూసీఐ జిల్లా కార్యదర్శి గోవిందరాజులు, నాయకులు ఆర్కేఎస్వీ కుమార్, బి.గంగారావు, బి.పద్మ, బి.రమణి, చంద్రశేఖర్, ఎం.మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

రాయగడ- టికిరి సెక్షన్‌లో తనిఖీలు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : తూ.కో.రైల్వే వాల్తేర్ డీఆర్ఎం లలిత్‌బోహ్రా బుధవారం విశాఖ -రాయగడ -టికిరి సెక్షన్‌లో తనిఖీలు నిర్వహించారు. భద్రతపరమైన అంశాలతో పాటు పలు అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనపై ఆరా తీశారు. సెక్షన్‌లో సిగ్నలింగ్, పాయింట్స్ అండ్ క్రాసింగ్‌లు, పట్టాల మార్పులు, యార్డు రీ మోడలింగ్, కొత్తలైన్లు, వంతెనలు, సొరంగ మార్గాలను పరిశీలించారు. టికిరి రైల్వే స్టేషన్‌ను సందర్శించి ప్రయాణికులతో మాట్లాడారు.

టికిరి స్టేషన్‌లో పర్యటిస్తున్న డీఆర్ఎం లలిత్‌బోహ్రా, తదితరులు

ఎన్టీపీసీ 1, 2 యూనిట్‌లలో విద్యుదుత్పత్తి నిలిపివేత

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ సింహాద్రి ఎన్టీపీసీ ఒకటి, రెండు యూనిట్‌లలో విద్యుదుత్పత్తి నిలిచిపోయింది. 500 మెగావాట్ల సామర్థ్యం గల ఒకటో యూనిట్‌లో బాయిలర్ ట్యూబులకు లీకులు ఏర్పడడంతో మంగళవారం రాత్రి ఉత్పత్తి నిలుపుదల చేశారు. ఈ యూనిట్‌లో ఏర్పడిన ట్యూబు లీకులకు సంస్థ కార్మికులు, ఉద్యోగులు మరమ్మతులు చేపడుతున్నారు. ఇదిలా ఉంటే 500మెగావాట్ల సామర్థ్యం గల రెండో యూనిట్‌లో బుధవారం సాయంత్రం సాంకేతిక లోపం తలెత్తడంతో ఉత్పత్తిని నిలుపుదల చేసి మరమ్మతులు కొనసాగిస్తున్నారు. కాగా..మూడు, నాలుగు యూనిట్‌లలో విద్యుదుత్పత్తి యథావిధిగా జరుగుతోంది.

రెండు వర్గాల పరస్పర ఫిర్యాదులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: రెండు వర్గాలకు చెందిన వ్యక్తులు పరస్పరం మూడో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. సింహాచలంలో నివాసముంటున్న సాసుబిల్లి రాంబాబు ఈనెల 23న మద్దిలపాలెంలోని ఓ బార్ వద్దకు వెళ్లగా అక్కడ పనిచేస్తున్న ఐదుగురు వ్యక్తులు దాడి చేశారు. ఎందుకు కొడుతున్నారని అడిగితే మద్యంలో నీరు కలుపుతున్నట్లు ప్రచారం చేస్తున్నావని ఆరోపించారు. ఈ మేరకు బాధితుడు మూడో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మరో పక్క రాంబాబు తమకు రూ.5 లక్షలు ఇవ్వాలని ఐదుగురు వ్యక్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై సీఐ షైడయ్యను వివరణ కోరగా ఇరువర్గాల ఫిర్యాదులు స్వీకరించి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

రూ.10 లక్షలతో ఆలయానికి ప్రహరీ నిర్మాణం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పెదవాల్తేరు శ్రీ పోలమాంబ ఆలయం వెనుక వైపు ప్రహరీ నిర్మాణానికి ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి పోలమాంబ ఆలయానికి మధ్యలో రూ.10లక్షలతో ఈ ప్రహరీ కడుతున్నారు. ఇప్పటికే పునాదుల కోసం తవ్వకాలు చేశారు. వర్సిటీ వైపు నుంచి గతంలో ఓపెన్‌గా ఉండటంతో చోరీలు జరిగాయి. భద్రత కోసం ప్రహరీ నిర్మిస్తున్నామని ఆలయ ఈవో గాయత్రి తెలిపారు. పోలమాంబ వార్షిక జాతర నాటికి పనులు పూర్తి చేస్తామన్నారు.

గంజాయి సాగు అరికట్టేందుకు ఉమ్మడి సమావేశం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: ఒడిశా-ఆంధ్ర సరిహద్దు ప్రాంతాల్లో గంజాయి సాగును అరికట్టడానికి మంగళవారం ఒడిశా, ఆంధ్ర పోలీసుల ఉమ్మడి సమావేశం వర్చువల్‌లో నిర్వహించారు. దక్షిణాంచల్ డీఐజీ కన్వర్ విశాల్‌సింగ్ అధ్యక్షతన కొరాపుట్ ఎస్పీ రోహిత్ వర్మ, మల్కాన్‌గిరి, రాయగడ, విశాఖపట్నం రేంజ్ డీఐజీ, విజయనగరం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు ఎస్పీలు పాల్గొన్నారు. రియల్-టైమ్ ఇంటెలిజెన్స్ షేరింగ్‌ను పెంచడంతోపాటు గంజాయి సాగు, స్మగ్లింగ్ అరికట్టేందుకు ఎలా దృష్టిసారించాలనే అంశంపై చర్చించారు.

ఏయూ పురుషుల బాక్సింగ్ జట్టు ఎంపిక

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం పురుషుల బాక్సింగ్ జట్టును బుధవారం ఎంపిక చేశారు. ఈ జట్టు మార్చి 2 నుంచి 7వరకు కురుక్షేత్ర యూనివర్సిటీలో జరిగే ఆలిండియా యూనివర్సిటీల బాక్సింగ్ పోటీల్లో పాల్గొంటుందని ఏయూ వ్యాయామ విద్య సంచాలకులు ఆచార్య ఎన్.విజయమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా జట్టుకు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. వ్యాయామ విద్య విభాగాధిపతి ఆచార్య ఎ.పల్లవి, బాక్సింగ్ కోచ్ భీమలింగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

జట్టుతో ఆచార్య ఎన్.విజయమోహన్ తదితరులు

ఏయూ సమాచారం

ఫార్మసీ పరీక్షలో ముగ్గురు విద్యార్థుల మాస్ కాపీయింగ్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు పీవీ లక్ష్మీనారాయణ బుధవారం శ్రీకాకుళంలోని వెంకటేశ్వర ఫార్మసీ కళాశాలను తనిఖీచేశారు. ఈ కేంద్రంలో మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతున్న ముగ్గురు విద్యార్థులను పట్టుకుని తదుపరి చర్యల కోసం వర్సిటీ యాజమాన్యానికి తెలియజేశారు. అదే విధంగా ఏయూ పీజీ, ప్రొఫెషనల్ పరీక్షల విభాగం డీన్ ఆచార్య బి.మునిస్వామి పీఎంపాలెంలోని సాంకేతిక విద్యా పరిషత్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎం.ఫార్మసీ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారని విశ్వవిద్యాలయం అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆచార్య మునిస్వామి

'వర్సిటీలో ఘటనలు ఆందోళనకరం'

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: కొద్ది రోజులుగా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జరుగుతున్న సంఘటనలు పౌర సమాజాన్ని ఆందోళనకు గురిచేస్తున్నాయని పౌర చైతన్య వేదిక (పి.సి.వి.) అధ్యక్ష, కార్యదర్శులు కె.కోలవెన్ను చాంద్, సీహెచ్ ప్రమీల ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నూతన విద్యా విధానం (నెప్)-2020 అమలు చేస్తూ ఉన్నత విద్యా రంగాన్ని విధ్వంసం చేస్తోందన్నారు. విశ్వవిద్యాలయాల్లో ప్రజాస్వామ్య వాతావరణం దెబ్బతిని నియంతృత్వ పోకడలు పెరిగాయని ఆరోపించారు. అందులో భాగంగానే ఏయూలో విద్యార్థుల సమస్యలపై విన్నవించుకోవడానికి అధికార యంత్రాంగం అనుమతించని పరిస్థితి నెలకొందన్నారు. విచ్ఛిన్నకర శక్తులు అధికార యంత్రాంగ మద్దతుతో విద్యార్థుల మధ్య ఐక్యతను దెబ్బ తీస్తున్నాయన్నారు.

11వ రోజుకు అతిథి అధ్యాపకుల నిరసన

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: నెలవారీ వేతనాలు ఇవ్వాలని ఏయూ అతిథి అధ్యాపకులు చేపట్టిన నిరసన దీక్ష బుధవారానికి 11వ రోజుకు చేరుకుంది. ఉపాధి హామీ పథకం కార్మికుల కన్నా చాలా తక్కువగా తమ వేతనాలు ఉన్నాయని అతిథి అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు సురేష్ మీనన్ వాపోయారు. ఏయూ శతాబ్ది ఉత్సవాలు జరుపుకొంటున్న తరుణంలో తమకు నెలవారీ జీతాలు ఇవ్వకుండా పస్తులుంచడం భావ్యం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో త్రినాథ్, పవన్, శేషు, ఫణి, రజిని, దివ్య ప్రసాద్ కోమలి, సునీత తదితరులు పాల్గొన్నారు.

దొరకని 'మృతశిశువు' ఆధారాలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కేజీహెచ్‌లో ఆవరణలో ఇటీవల లభ్యమైన మృతశిశువుకు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలు దొరకలేదు. పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నా.. ప్రయోజనం కనిపించడం లేదు. ఇప్పటికే సీసీ కెమెరాల ఫుటేజీలు సేకరించి పరిశీలించారు. ఆయా ఫుటేజీల్లో స్పష్టమైన దృశ్యాలు నమోదు కాకపోవడం పోలీసులకు సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో సీసీ కెమెరాల పనితీరును పూర్తిస్థాయిలో సమీక్షించాలని పోలీసు అధికారులు భావిస్తున్నారు. ఆధారాలు దొరక్కపోవడంతో మృతశిశువుకు శవపరీక్ష చేయలేదు.

21 రోజుల్లో వివరాల నమోదు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : జనన, మరణ వివరాలు 21 రోజుల్లోగా నమోదు చేయించుకోవాలని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈఎన్‌వీ.నరేష్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో సూచించారు. 21 రోజుల నుంచి 30 రోజుల వరకు రూ.25 అపరాధ రుసుముతో, 30 రోజుల నుంచి ఏడాది వరకు రూ.250, ఆ తర్వాత రూ.500 అపరాధ రుసుముతో వివరాల నమోదుకు అవకాశం ఉంటుందన్నారు. జనన, మరణ వివరాలు లేని వారు ధ్రువీకరణపత్రం కోసం సౌకర్యం కేంద్రాల్లో రూ.50 చెల్లించి, ఆధారాలతో దరఖాస్తు చేయాలని సూచించారు.

పలు రైళ్లు ఆలస్యం

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : లింక్ రైళ్లు సకాలంలో గమ్యస్థానాలకు చేరకోకపోవడంతో బుధవారం పలు రైళ్లు ఆలస్యంగా బయలుదేరాయని వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. విశాఖ నుంచి రాత్రి 9 గంటలకు బయలుదేరాల్సిన విశాఖ-కోర్బా (18518) రైలు రాత్రి 10.45 గంటలకు, ఎస్ఎంవీ బెంగళూర్‌లో ఉదయం 10.40 గంటలకు బయలుదేరాల్సిన ఎస్ఎంవీ బెంగళూర్-హావ్‌డా (12864) రైలు సాయంత్రం 5 గంటలకు బయలుదేరాయన్నారు.

ఏపీఆర్‌సెట్‌లో మాధవధార యువకుడి ప్రతిభ

కిల్లి వెంకట లక్ష్మీనారాయణ దొర

మాధవధార, న్యూస్‌టుడే : ఏపీ రీసెర్చ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(ఏపీఆర్‌సెట్)లో మాధవధారకు చెందిన కిల్లి వెంకట లక్ష్మీనారాయణ దొర ప్రతిభ చూపారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ఫలితాల్లో రాజకీయ శాస్త్రం(పొలిటికల్ సైన్స్) విభాగంలో రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు సాధించారు. ఏయూలో పీహెచ్‌డీ చేసి, యూనివర్సిటీ ప్రొఫెసర్ కావాలనేది లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాధవధార గ్రామస్థులు యువకుడిని అభినందించారు.

కారాగార పరిపాలనపై శిక్షణ

విశాఖపట్నం, న్యూస్‌టుడే : విశాఖ కేంద్ర కారాగారంలో బుధవారం రాష్ట్రంలోని పలు కారాగారాలకు చెందిన అధికారులకు కారాగార పరిపాలనలో నూతన అంశాలపై శిక్షణ ప్రారంభమైంది. మూడురోజుల పాటు ఈ శిక్షణ ఉంటుంది. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆచార్యులు ఎంపీఆర్ రాజు, ఐఐఎం ఆచార్యులు ఎంపీ అనూరాధ ఉపన్యాసకులుగా పాల్గొని నాయకత్వం, నైపుణ్యాలపై వివరించారు. పరిపాలనలో పారదర్శకత, యోగా ప్రాముఖ్యతను వివరించారు. పర్యవేక్షణాధికారి ఎం.మహేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు 'రహ్ వీర్' కావాలని పిలుపు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: రహదారి ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నినాదం 'రహ్ వీర్'పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని విశాఖ ఎంపీ శ్రీభరత్ కోరారు. బుధవారం ఎంపీ కార్యాలయంలో ఎబిలిటీ పీపుల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంబంధిత గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రాణాలను రక్షించే వీరికి అవార్డు, రూ.25వేల నగదు బహుమతి అందించనున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ పిలుపు ఇచ్చిందన్నారు. రోడ్డుప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్‌గా చెప్పుకొనే సమయంలో బాధితులకు అండగా నిలిచే వారిని ప్రోత్సహించడం దీని ఉద్దేశమన్నారు. కరపత్రాలను ఆసుపత్రులు, పోలీస్‌స్టేషన్లు, జనసంచారం ఉన్న ప్రదేశాల్లో అతికిస్తే విస్తృత ప్రచారం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ది ఎబిలిటీ పీపుల్ సంస్థ వ్యవస్థాపకుడు దిలీప్ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ఎంపీ శ్రీభరత్, తదితరులు

ఎన్టీపీసీ 1, 2 యూనిట్లలో విద్యుదుత్పత్తి నిలిపివేత

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ సింహాద్రి ఎన్టీపీసీ ఒకటి, రెండు యూనిట్లలో విద్యుదుత్పత్తి నిలిచిపోయింది. 500 మెగావాట్ల సామర్థ్యం గల ఒకటో యూనిట్‌లో బాయిలర్ ట్యూబులకు లీకులు ఏర్పడడంతో మంగళవారం రాత్రి ఉత్పత్తి నిలుపుదల చేశారు. ఈ యూనిట్‌లో ఏర్పడిన ట్యూబు లీకులకు సంస్థ కార్మికులు, ఉద్యోగులు మరమ్మతులు చేపడుతున్నారు. ఇదిలా ఉంటే 500మెగావాట్ల సామర్థ్యం గల రెండో యూనిట్‌లో బుధవారం సాయంత్రం సాంకేతిక లోపం తలెత్తడంతో ఉత్పత్తిని నిలుపుదల చేసి మరమ్మతులు కొనసాగిస్తున్నారు. కాగా.. మూడు, నాలుగు యూనిట్లలో విద్యుదుత్పత్తి యథావిధిగా జరుగుతోంది.

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

మహిళా దినోత్సవానికి ఏర్పాట్లు

ఏయూప్రాంగణం, న్యూస్‌టుడే : శ్రీ వేంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో 8న గురజాడ కళాక్షేత్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించనున్నారు. కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్, కార్యదర్శి మురళీకృష్ణ బుధవారం ఆవిష్కరించారు. ప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ మహిళలను ఆధ్యాత్మిక ప్రపంచం వైపు నడిపిస్తూ సనాతన ధర్మ ప్రచారానికి కృషి చేస్తున్న ట్రస్టు సభ్యులను అభినందించారు. ట్రస్ట్ చీఫ్ డైరెక్టర్ సునీత కొరారి మాట్లాడుతూ... ఆ రోజు శ్రీనివాస కల్యాణం నిర్వహిస్తామన్నారు. ప్రతిభావంతులైన మహిళలకు పురస్కారాలు అందజేస్తామన్నారు. విభిన్న పోటీలు నిర్వహించి బహుమతులు ఇస్తామన్నారు. సంస్థ ప్రతినిధి మానేపల్లి లక్ష్మి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

అల్లిపురం, న్యూస్‌టుడే : ?: జీవీఎంసీ 34వ వార్డు అచ్చియమ్మపేట, కొబ్బరితోట పరిసరాల్లో విద్యుత్తు తీగలు చేతికందే ఎత్తులో ఉంటూ ప్రమాదకరంగా మారాయి. –కె.రాజు– భూపేష్‌నగర్ ✓: విద్యుత్తుశాఖ అధికారులతో మాట్లాడి, సమస్యను పరిష్కరిస్తాం. –ఎం.మల్లయ్యనాయుడు, జెడ్సీ

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: రేసపువాని పాలెం యూపీహెచ్‌సీ ఎదురుగా గుట్టలుగా ఉన్న చెత్తను తొలగించట్లేదు. – రాజు (స్థానికుడు) ✓: సిబ్బందిని పంపించి చెత్తను తరలిస్తాం. - వెంకటేశ్వరరావు (24వ వార్డు పారిశుద్ధ్య అధికారి)

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 51వ వార్డు రాజీవ్‌నగర్, మహత్‌కాలనీ పరిసర ప్రాంతాల్లో చెత్తకుండీ వ్యర్థాలతో నిండి, తీవ్ర దుర్వాసన వెదజల్లుతుంది. – కె.సుబ్బారావు, స్థానికుడు ✓: సిబ్బందిని పంపించి చెత్త కుండీలను శుభ్రం చేయిస్తాం. – వెంకటరమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

జగదాంబ కూడలి, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 36వ వార్డు చెంగళరావు పేట మసీదు వద్ద భూగర్భ డ్రైనేజీ లీకవుతోంది. దీంతో తీవ్ర దుర్వాసన, దోమల బెడద ఎక్కువగా ఉంది. –రెహమాన్, స్థానికుడు ✓: వెంటనే సిబ్బందిని పంపి, శుభ్రత పనులు చేయిస్తాం. –అప్పలరాజు, వార్డు పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్

ఆరోగ్యం.. ఆహ్లాదం..!

నగరంలో 'హ్యాపీ సండే' కార్యక్రమాలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : నిత్యం తీవ్రమైన ఒత్తిడిలో ఉండే నగర వాసులను కనీసం ఆదివారమైనా సంతోష పెట్టాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆదివారం 'హ్యాపీ సండే' పేరిట కార్యక్రమాలు అమలు చేయాలని ఆదేశించింది. జీవీఎంసీ పది జోన్లలో ఉండే అధికారులు స్థానికులతో ఒక్కో కార్యక్రమాన్ని నిర్వహించేలా మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది.

సూర్య నమస్కారాలు చేస్తున్న స్థానికులు

క్షేత్రస్థాయిలో ఇలా..: ★ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో జీవీఎంసీ అధికారులు జోనల్ స్థాయిలో ఓ వినూత్న కార్యక్రమాన్ని రూపొందించి, స్థానికులతో నిర్వహిస్తున్నారు. ఆదివారం తర్వాత ఆరు రోజుల పాటు పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలు, వివిధ పరిశ్రమలు, సంస్థలకు పరుగులు పెట్టే వారికి కాస్త ఉపశమనం కల్పించేలా కార్యక్రమాలు చేపడుతున్నారు.

★ జోనల్ స్థాయిలో అధికారులు ముందుగానే స్థానికులకు సమాచారం అందించి, ఓ చోటకు రావాలని సూచిస్తున్నారు. అక్కడకు వచ్చిన వారికి వివిధ పోటీలు నిర్వహిస్తున్నారు. దీంతో వారంతా ఎంతో ఉల్లాసంగా గడుపుతున్నారు. ★ స్థానికులంతా ఓ చోటుకు రావడంతో వారి మధ్య సంబంధాలు మెరుగుపడే అవకాశాలు ఉంటాయి.

అందరి భాగస్వామ్యం..!

» కాలనీల్లో ఉండే చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరి భాగస్వామ్యం ఉండేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. » కార్యక్రమాల్లో పాల్గొనే వారితో వివిధ రకాల కసరత్తులు చేయిస్తూ, పరుగు, నడక పోటీలు నిర్వహిస్తున్నారు. » బాలలకు క్రీడా పోటీలు, యువతులు, మహిళలకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేసి, ప్రోత్సహిస్తున్నారు.

» ఇలాంటి కార్యక్రమాల నిర్వహణతో జీవీఎంసీ అధికారులకు, స్థానికులకు మధ్య పరిచయాలు పెరుగుతాయి. దీంతో స్థానిక సమస్యలు త్వరగా పరిష్కారమయ్యే అవకాశాలు ఉంటాయి. » స్థానికులతో పాటు వార్డు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని.. ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నారు.

మౌలిక వసతులకు పెద్దపీట

శ్మశానవాటికలో అభివృద్ధి పనులు

'ఈనాడు' కథనాలకు స్పందన

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : నగరంలోని కాన్వెంట్ కూడలి సమీప హిందూ శ్మశానవాటికలో చేపట్టిన అభివృద్ధి పనులు చకచకా సాగుతున్నాయి. ఇక్కడ కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై 'ఈనాడు'లో పలుమార్లు కథనాలు ప్రచురితమయ్యాయి. దీంతో విశాఖ దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, జీవీఎంసీ ఇంజినీరింగ్ అధికారులు స్పందించారు. అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి, రూ.1.80 కోట్ల విలువైన పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి.. గుత్తేదారులకు అప్పగించారు. ప్రస్తుతం ఆయా పనులు చకచకా సాగుతున్నాయి.

ఇదీ పరిస్థితి..: ● శ్మశాన అభివృద్ధికి సంబంధించిన పనులను ఇద్దరు గుత్తేదారులకు అప్పగించారు. రానున్న నాలుగు నెలల్లో పనులు పూర్తి చేయించేలా అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ● ప్రస్తుతం ప్రహరీ నిర్మాణంతో పాటు, మరుగుదొడ్లకు మరమ్మతులు చేస్తున్నారు. మృతుల బంధువులు నిరీక్షించే గది, డ్రైనేజీ నిర్మాణ పనులు తుదిదశకు చేరాయి.

● ఇంకా మృతదేహాలను దహనం చేసే మండపాలకు మరమ్మతులు చేయాల్సి ఉంది. స్థానికంగా ఉన్న భవనాలకు, రహదారుల్లో విద్యుత్తు సరఫరా ఏర్పాటు చేసి, మంచినీటి సదుపాయం కల్పించాల్సి ఉంది.

మరుగుదొడ్లకు మరమ్మతులు ఇలా..

● రూ.81 లక్షలతో ప్రహరీ, శ్మశాన వాటికకు ప్రధాన గేటు, పరిసరాల్లో సుందరీకరణ పనులు, రూ.99 లక్షలతో మరుగుదొడ్లు, కాలువలు, నిరీక్షణ గది, ఇతర భవనాలకు మరమ్మతులు చేపడుతున్నారు.

విరిగిన స్తంభం.. ప్రమాదకరం..!

జగదాంబ కూడలి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 31వ వార్డు డాబాగార్డెన్స్ నుంచి జగదాంబకూడలికి వెళ్లే రహదారిలో విరిగిన విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారింది. రెండేళ్ల కిందట స్తంభం శిథిలమై పక్కకు ఒరిగిపోవడంతో విద్యుత్తు సిబ్బంది తొలగించారు. అయితే కింది భాగాన్ని అలాగే వదిలేశారు. దీంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించే వారు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

రాకపోకలకు ఇక్కట్లు

దర్పణం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 29వ వార్డు అఫీషియల్‌కాలనీ నుంచి జాలారిపేట రామాలయానికి వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. స్థానికంగా మురుగుకాలువలపై ఏర్పాటు చేసిన సిమెంట్ పలకలు శిథిలమయ్యాయి. పైపులైన్ మరమ్మతుల కోసం తవ్విన గోతుల్ని పూర్తిస్థాయిలో పూడ్చలేదు. అలాగే రోడ్డుకు ఇరువైపులా అనధికారికంగా వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నిత్యం రాకపోకలు సాగించే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని నివాసితులు కోరుతున్నారు.

ఎట్టకేలకు శుభ్రత పనులు

స్పందనకు వందన

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : జ్ఞానాపురం ప్రధాన రహదారి పక్కన ఉన్న కాలువల్లో పూడిక వ్యర్థాలు తొలగించి, రోడ్డుపై వదిలేశారు. దీంతో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. బుధవారం 41వ వార్డు పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ స్పందించి.. తమ సిబ్బందితో శుభ్రత పనులు చేయించారు. పూడిక వ్యర్థాలను తరలించడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పట్టు 'జారితే'... అంతే..!

ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ... మధ్యలో పెద్ద పెద్ద అట్టపెట్టెలతో సామగ్రిని తీసుకెళ్లడం ఆందోళన కలిగించింది. పొరపాటున చేజారితే సామగ్రి పాడవడంతో పాటు, ఇతర వాహన చోదకులకు ఇబ్బందులు తప్పవు. బుధవారం ఆశీలుమెట్ట కూడలిలో కనిపించిన దృశ్యమిది.

– ఈనాడు, విశాఖపట్నం

ఆలయాల అభివృద్ధికి విన్నపం

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 14వ వార్డు నరసింహనగర్ శివారు గణేష్‌నగర్‌కు చెందిన శ్రీ గణేష్ సేవా సంఘం సభ్యులు బుధవారం సింహాచలం ఆలయం ఈఓ వెంకట్రావును కలిశారు. స్థానిక ఆలయాల అభివృద్ధికి చేయూత ఇవ్వాలని విన్నవించారు. అనంతరం ఈఓను సత్కరించారు. సంఘం అధ్యక్షుడు టి.ఎస్.ఎన్.మూర్తి, సభ్యులు ప్రకాశరావు, కృష్ణ, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు ఆహారం

జగదాంబకూడలి: విశాఖకు చెందిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు బుధవారం బృందాలుగా వీడి, పలు ప్రాంతాల్లో ఉన్న నిరాశ్రయులకు ఆహార పొట్లాలు అందించారు. సొసైటీ సేవా కార్యక్రమాల్లో భాగంగా వితరణ చేశామని మేనేజర్ సత్తివాడ లక్ష్మీప్రసాద్ తెలిపారు. సభ్యులు కొండలరావు, ముకుందరావు పాల్గొన్నారు.

21 రోజుల్లో వివరాల నమోదు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : జనన, మరణ వివరాలు 21 రోజుల్లోగా నమోదు చేయించుకోవాలని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈఎన్‌వీ.నరేష్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో సూచించారు. 21 రోజుల నుంచి 30 రోజుల వరకు రూ.25 అపరాధ రుసుముతో, 30 రోజుల నుంచి ఏడాది వరకు రూ.250, ఆ తర్వాత రూ.500 అపరాధ రుసుముతో వివరాల నమోదుకు అవకాశం ఉంటుందన్నారు. జనన, మరణ వివరాలు లేని వారు ధ్రువీకరణపత్రం కోసం సౌకర్యం కేంద్రాల్లో రూ.50 చెల్లించి, ఆధారాలతో దరఖాస్తు చేయాలని సూచించారు.

పలు రైళ్లు ఆలస్యం

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : లింక్ రైళ్లు సకాలంలో గమ్యస్థానాలకు చేరకపోవడంతో బుధవారం పలు రైళ్లు ఆలస్యంగా బయలుదేరాయని వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. విశాఖ నుంచి రాత్రి 9 గంటలకు బయలుదేరాల్సిన విశాఖ-కోర్బా (18518) రైలు రాత్రి 10.45 గంటలకు, ఎస్ఎంవీ బెంగళూర్‌లో ఉదయం 10.40 గంటలకు బయలుదేరాల్సిన ఎస్ఎంవీ బెంగళూర్-హావ్‌డా (12864) రైలు సాయంత్రం 5 గంటలకు బయలుదేరాయన్నారు.

రేపు సీతారాముల కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై పవిత్ర గంగధార సమీపంలో కొలువైన శ్రీసీతారామస్వామి వార్షిక కల్యాణోత్సవం ఈ నెల 27న సాయంత్రం సంప్రదాయబద్ధంగా జరుగుతుందని ఈవో జె.వెంకటరావు తెలిపారు. గురువారం నుంచి ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలు మార్చి 4వ తేదీ వరకు జరుగుతాయన్నారు.

దొరకని 'మృతశిశువు' ఆధారాలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కేజీహెచ్ ఆవరణలో ఇటీవల లభ్యమైన మృతశిశువుకు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలు దొరకలేదు. పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నా.. ప్రయోజనం కనిపించడం లేదు. ఇప్పటికే సీసీ కెమెరాల ఫుటేజీలు సేకరించి పరిశీలించారు. ఆయా ఫుటేజీల్లో స్పష్టమైన దృశ్యాలు నమోదు కాకపోవడం పోలీసులకు సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో సీసీ కెమెరాల పనితీరును పూర్తిస్థాయిలో సమీక్షించాలని పోలీసు అధికారులు భావిస్తున్నారు. బుధవారం మృతశిశువుకు శవపరీక్ష నిర్వహించారు.

పారిశుద్ధ్య విధులు పరిశీలన

అల్లిపురం(సూర్యాబాగ్), న్యూస్‌టుడే : జీవీఎంసీ 31, 37, 38వ వార్డుల్లో బుధవారం దక్షిణం జోన్ జెడ్సీ ఎం.మల్లయ్యనాయుడు ఆకస్మికంగా పర్యటించారు. డాబాగార్డెన్స్, జగదాంబ, బీచ్‌రోడ్డు, నేవల్ క్యాంటీన్ రహదారి, టౌన్‌హాల్ రోడ్డు తదితర ప్రాంతాల్లో చెత్త తొలగింపు పనులను పరిశీలించారు. వార్డు కార్యాలయాల్లో పారిశుద్ధ్య సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పారిశుద్ధ్య కార్మికులంతా ఉదయం 6 గంటలల్లోపు విధులకు హాజరుకావాలని, 7 గంటలకు వ్యర్థాలను మొత్తం తరలించాలన్నారు. లేనిపక్షంలో సంబంధిత పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ఆస్తిపన్ను, నీటి పన్ను వసూళ్లపై సచివాలయం కార్యదర్శులు దృష్టి సారించాలన్నారు. పారిశుద్ధ్య అధికారులు కామేశ్వర్ రెడ్డి, గంగాధర్ పాల్గొన్నారు.

చెత్త తొలగింపు పనులను పరిశీలిస్తున్న జెడ్సీ మల్లయ్యనాయుడు

వ్యక్తిగత శుభ్రతతో ఆరోగ్యం

సీతంపేట, న్యూస్‌టుడే : విద్యార్థులంతా వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ, పాఠశాలలకు హాజరవ్వాలని జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమకుమార్ సూచించారు. బుధవారం ఉదయం ఆయన 25వ వార్డు జీవీఎంసీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుభ్రత పాటించే వారంతా ఆరోగ్యంగా ఉంటారని విద్యార్థులకు సూచించారు. అనంతరం బోధన పద్ధతులు, సిలబస్, ఇతర అంశాలపై ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. డీఈఓతో పాటు వచ్చిన భీమిలి డైట్ ప్రిన్సిపల్ జీవీఎస్.నాగేశ్వరరావు పదో తరగతి విద్యార్థుల బోధన తీరుపై ఆరా తీసి, సూచనలు చేశారు. ప్రధానోపాధ్యాయురాలు బి.లక్ష్మీనరస, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ ప్రేమకుమార్

ఏపీఆర్‌సెట్‌లో మాధవధార యువకుడి ప్రతిభ

మాధవధార, న్యూస్‌టుడే : ఏపీ రీసెర్చ్ కామన్ ఎంట్రన్ టెస్ట్(ఏపీఆర్‌సెట్)లో మాధవధారకు చెందిన **కిల్లి వెంకట లక్ష్మీనారాయణ దొర** ప్రతిభ చూపారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ఫలితాల్లో రాజకీయ శాస్త్రం(పొలిటికల్ సైన్స్) విభాగంలో రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు సాధించారు. ఏయూలో పీహెచ్‌డీ చేసి, యూపీఎస్సీ పరీక్షల్లో రాణించాలనేది లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాధవధార గ్రామస్థులు యువకుడిని అభినందించారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

ఎంవీపీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే : బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని విశాఖ ఎంపీ శ్రీభరత్ అన్నారు. బుధవారం బీచ్‌రోడ్డులోని ఎంపీ కార్యాలయంలో 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్, ఆప్ హోల్డ్' స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో బాల్యవివాహాల నిషేధం చట్టంపై అవగాహనకు ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని ఎంపీ ప్రారంభించారు. అనంతరం ప్రచార పత్రాలు ఆవిష్కరించారు. సంస్థ కోఆర్డినేటర్ డేవిడ్‌రాజు, బాలవికాస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎన్.ప్రకాశరావు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ప్రచారపత్రం ప్రదర్శిస్తున్న ఎంపీ శ్రీభరత్, తదితరులు

సమస్యల పరిష్కారానికి కృషి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ప్రైవేటు పాఠశాలల యజమానులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని 'అన్ ఎయిడెడ్ ప్రైవేటు స్కూల్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్' రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిశెట్టి శ్రీప్రసాద్ అన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి ఆయన బుధవారం విశాఖ పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన చిన్న ప్రైవేటు పాఠశాలల ప్రతినిధులు కలిసి సత్కరించారు. వివిధ సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు కె.వరలక్ష్మి, గౌరవ సలహాదారుడు ఎం.ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీప్రసాద్‌తో జిల్లా సంఘం ప్రతినిధులు

ఘనంగా పోలమాంబ జాతర

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ సమీపంలోని మంథావారి వీధిలో కొలువైన శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర బుధవారం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. నిర్వాహకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 31వ వార్డు యల్లమ్మతోటలో కొలువైన శ్రీ యల్లమ్మతల్లి తొలేళ్ల ఉత్సవాన్ని బుధవారం నిర్వహించారు. భక్తులు తెల్లవారుజాము నుంచే అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. గురువారం జాతర నిర్వహిస్తామని ఆలయ ఈఓ శ్రీనివాసరావు తెలిపారు.

ఉత్సవానికి హాజరైన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

మహారాజశ్రీ ఒకటవ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) విశాఖపట్నం

E.P.216/2019 O.S. 1499/2016

Between:
తుమ్మల శివ కామేశ్వరరావు ... Decree Holder
And
వాసుపల్లి సత్తిబాబు ...Judgement Debtor

బహిరంగ వేలం ప్రకటన

పై నెంబరు దావా అమలులో డిక్రీ హోల్డర్, జడ్జిమెంట్ డెబిటార్ వద్ద నుండి ఈ అమలు బాకీ దర్మిలా వడ్డీ ఖర్చులు రాబట్టే నిమిత్తము ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిలో 1/4వ వంతు వాటాను వేలమునకు తెచ్చియున్నారు. సదరు వేలం తేది. 12-03-2026 పగలు ఉదయం గం॥ 10.30ని॥లు లగాయితు సాయంత్రం గం॥ 5.00ని॥లు వరకు పైన తెలిపిన కోర్టులో జరుగును. కావున కావలసినవారు వచ్చి వేలంపాటలో పాల్గొని యిస్తిహారు షరతులకు లోబడి పాడుకొనవచ్చును.

షెడ్యూలు ఆస్తి

విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం రెడ్డి కంచరపాలెం గ్రామంలో కొత్తవాడ పేట, సర్వే నెం.11 కంచరపాలెం గ్రామము సుమారుగా 105చ॥గ॥ or 87.794 చ॥మీ॥లో నిర్మించిన RCC బిల్డింగ్‌లో 1/4వ వంతు వాటా అవిభాజ్య మరియు నిర్దిష్టంగా లేని ఆస్తికి ఇంటి నెం.36-53-32గా గల ఆస్తికి హద్దులు:
తూర్పు : వాసుపల్లి అమ్మోరయ్య యిల్లు మరియు గెడ్డ; దక్షిణం: మైలపల్లి పైడియ్య, పడమర: CC రోడ్డు; ఉత్తరం: భీమిలి రామయమ్మ ఇల్లు
మొత్తం ఆస్తికి డిక్రీ హోల్డర్ విలువ: రూ.30,00,000/-
అమీన్ కట్టిన విలవ : 30,00,000/-లు
మార్కెట్ విలువ రూ.40,000/- to 50,000/- ఒక చదరం గజమునకు
(కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)

K.V.S.V. PRASADA RAO
ADVOCATE & NOTARY
58-19-50, BUTCHI RAJU PALEM, VISAKHAPATNAM-530027
Cell No.: 9848310733

ఆధార్ శిబిరాలకు స్పందన

మాధవధార, న్యూస్‌టుడే: తపాలాశాఖ ఆధ్వర్యంలో మాధవధార ప్రాథమిక పాఠశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఆధార్ నవీకరణ శిబిరానికి మంచి స్పందన వస్తోంది. ఈ ప్రాంతంలో నివాసితులు, విద్యార్థులు, ఉద్యోగులు ఉండటంతో ఎక్కువమంది నవీకరణకు హాజరవుతున్నారు. ఇక్కడ సచివాలయాల్లో గతంలో శిబిరాలు నిర్వహించినప్పటికీ సాంకేతిక సమస్యలని, సరైన కంప్యూటర్లు లేవని కేవలం కొన్ని సచివాలయాల్లో మాత్రమే సేవలు చేపట్టడంతో పలువురికి సేవలు అందలేదు. ఇప్పుడు తపాలశాఖ వారు ప్రత్యేకంగా శిబిరం ఏర్పాటు చేయడంతో ఒక్కసారిగా ప్రజలు అక్కడకు అధికసంఖ్యలో వస్తున్నారు. బాలలకు ఆధార్ నమోదుతో పాటు, నూతన నమోదు, పేర్లు, చిరునామా, పుట్టిన తేదీ, ఫోన్ నెంబర్లు మార్పు, బయోమెట్రిక్ అప్‌డేట్ సేవలు అందిస్తున్నారు. దీంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు కూడా తరలివస్తున్నారు. మరో రెండు రోజుల పాటు కేంద్రాన్ని అందుబాటులో ఉంచాలని పలువురు కోరుతున్నారు. అయితే తపాలశాఖ వారి షెడ్యూల్ ప్రకారం గురువారం ప్రభుత్వ ఐ.టి.ఐ.లో ఆధార్ శిబిరాన్ని నిర్వహిస్తామని, అక్కడికి వచ్చినా నవీకరణ చేస్తామని చెబుతున్నారు.

మాధవధార ప్రాథమిక పాఠశాలలో వివరాలు నమోదు చేస్తున్న సిబ్బంది

రాయగడ- టికిరి సెక్షన్‌లో తనిఖీలు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : తూ.కో.రైల్వే వాల్తేర్ డీఆర్ఎం లలిత్‌బోహ్రా బుధవారం విశాఖ -రాయగడ -టికిరి సెక్షన్‌లో తనిఖీలు నిర్వహించారు. భద్రతపరమైన అంశాలతో పాటు పలు అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనపై ఆరా తీశారు. సెక్షన్‌లో సిగ్నలింగ్, పాయింట్స్ అండ్ క్రాసింగ్‌లు, పట్టాల మార్పులు, యార్డు రీమోడలింగ్, కొత్తలైన్లు, వంతెనలు, సొరంగ మార్గాలను పరిశీలించారు. టికిరి రైల్వేస్టేషన్‌ను సందర్శించి ప్రయాణికులతో మాట్లాడారు. ఆయన వెంట పలువురు సీనియర్ అధికారులు ఉన్నారు.

టికిరి స్టేషన్‌లో పర్యటిస్తున్న డీఆర్ఎం లలిత్‌బోహ్రా, తదితరులు

పురుషుల బాక్సింగ్ జట్టు ఎంపిక

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ పురుషుల బాక్సింగ్ జట్టును బుధవారం ఎంపిక చేశారు. ఈ జట్టు మార్చి 2 నుంచి 7 వరకు కురుక్షేత్ర యూనివర్సిటీలో జరిగే ఆలిండియా యూనివర్సిటీల బాక్సింగ్ పోటీల్లో పాల్గొంటుందని ఏయూ వ్యాయామ విద్య సంచాలకులు ఆచార్య ఎన్.విజయ మోహన్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. వ్యాయామ విద్య విభాగాధిపతి ఆచార్య ఎ.పల్లవి, బాక్సింగ్ కోచ్ భీమలింగేశ్వరరావు పాల్గొన్నారు.

'మద్యం దుకాణం ఏర్పాటు చేయొద్దు'

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : జనావాసాల మధ్యలో మద్యం దుకాణం ఏర్పాటు చేయొద్దని తెదేపా సీనియర్ నాయకుడు రమణ కోరారు. ఈ మేరకు బుధవారం స్థానికులు నిర్వహించిన ఆందోళనలో ఆయన పాల్గొన్నారు. కలెక్టరేట్ కూడలి నుంచి జాలరిపేటకు వెళ్లే మార్గంలోని బెల్లం వినాయకుడి ఆలయ సమీపంలో ఏర్పాటు చేయబోతున్న దుకాణంతో అనేక ఇబ్బందులు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆలయం, ఆసుపత్రి, పాఠశాల సమీపంలో మద్యం దుకాణం ఏర్పాటు అంశాన్ని అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

నిరసనలో పాల్గొన్న స్థానికులు

పరారీలో ఉన్న నిందితుడి అరెస్టు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : పరారీలో ఉన్న నిందితుడిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించామని మహారాణిపేట సీఐ దివాకర్ తెలిపారు. బుధవారం స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహారాణిపేటకు చెందిన టి.బి.బాబు(44) ఓ హత్యకేసులో నిందితుడు. అతడిపై నాన్‌బెయిల్‌బుల్ వారెంట్ జారీ అయింది. ఏడాది కాలంగా పోలీసుల కళ్లుగప్పి తిరుగుతున్నాడు. చాకచక్యంగా బుధవారం అరెస్టు చేశామని సీఐ పేర్కొన్నారు.

పోలీసుల అదుపులో నిందితుడు

ఆకట్టుకున్న స్వీయ కథా పరిచయం

సీతంపేట, న్యూస్‌టుడే : సహృదయ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రిజమ్ కళాశాలలో నిర్వహించిన రచయితల స్వీయ కథా పరిచయ కార్యక్రమం సాహితీవేత్తలను అలరించింది. సహృదయ సాహితీ సంస్థ అధ్యక్షులు శేఖరమంత్రి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ డీవీ.సూర్యారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో జరిగే సమకాలీన అంశాలు కథలో ప్రతిబింబించేలా రచయితలు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం డాక్టర్ కె.జి.వేణు వివిధ కథలను సమీక్షించారు. కార్యక్రమంలో సీహెచ్.చిన సూర్యనారాయణ, బి.సత్యనారాయణ మూర్తి, డాక్టర్ కె.వి.ఎస్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

కథానికలు సమీక్షిస్తున్న డాక్టర్ కె.జి.వేణు

అశ్రునివాళి

భువిపైదిగిన రోజు : 26-01-1966

స్వర్గానికేగిన రోజు : 14-02-2026

కీ॥శే॥ సుంకర వెంకట పద్మావతి

మమతానురాగాల్ని రేకులుగా మార్చుకుని, ప్రేమాప్యాయతల సుగంధాలతో అందరినీ ఆనందింపజేసిన మా ఇంటి పద్మం; మంచితనం, మానవత్వం, కలుపుగోలుతనాలకు నిలువెత్తు దర్పణం; ఉత్తర భారత మిత్రుల హృదయాల్లో దక్షిణాది శ్రీమహాలక్ష్మిగా సుస్థిర స్థానం సంపాదించుకున్న నీ మూర్తిమత్వం మా మనసుల్లో నిత్యం నిలిచే ఉంటాయి.

సుంకర విజయ భాస్కర రావు & బంధువులు
కొల్లు వెంకటేశ్వర రావు & బంధువులు

(c) eenadu

గాజువాక
• గాజువాక • విశాఖ పశ్చిమం

87వ వార్డులో ఈఈ పర్యటన

కల్వర్టు పనులను పరిశీలిస్తున్న ఈఈ, కార్పొరేటర్ జగన్

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 87వ వార్డు ముస్లింవీధిలోని కల్వర్టును జీవీఎంసీ ఈఈ రాయల్‌బాబు బుధవారం పరిశీలించారు. వార్డులో జరుగుతున్న పనులు అడిగి తెలుసుకున్నారు. సామాజిక భవనాలు, పార్కులు, ఓపెన్ షెడ్ల నిర్మాణాలకు నిధులు కేటాయించాలని కార్పొరేటర్ బొండా జగన్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ మహాలక్ష్మి, నాయకులు రాజన్‌రాజు, అశోక్‌రాజు, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడిలోని శ్రీ విజ్ఞాన్ బ్రిలియంట్ పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. ఈనెల 28న జరగనున్న సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రదర్శనలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సృజనకు పదును పెట్టి 110 నమూనాలను ప్రదర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ కె.వి.సత్యనారాయణ, ప్రిన్సిపల్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శన తిలకిస్తున్న అతిథులు

ముందు నోటీసులు.. తర్వాత జప్తులు..

పన్ను బకాయిదారులపై 'మహా' కొరడా..!

గాజువాక, న్యూస్‌టుడే : మరో నెలరోజుల్లో 2025-26 ఆర్థిక సంవత్సరం ముగియబోతోంది. ఈలోగా వందశాతం ఆస్తిపన్నుల వసూళ్ల లక్ష్యంగా మహావిశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ) రెవెన్యూ విభాగం వేగం పెంచింది. బకాయిలు ఉన్న వారికి నోటీసులు పంపినా స్పందించకపోతే జప్తులకు దిగుతున్నారు.

కఠిన చర్యలు..: 15 వార్డులతో విస్తరించి ఉన్న గాజువాక జోన్‌లో ఇప్పటికి ఆస్తి పన్నుల వసూళ్లు 70శాతం దాటలేదు. మరో నెలరోజులు మాత్రమే గడువు ఉంది. బకాయిదారులకు తొలుత రెవెన్యూ సిబ్బంది డిమాండ్ నోటీసులు ఇస్తున్నారు. ఆ తర్వాత 15 రోజులు గడిచాక స్పెషల్ నోటీసులు, రెడ్ నోటీసులు, చివరకు జప్తు నోటీసులిచ్చి కఠిన చర్యలకు దిగుతున్నారు. ఆఖరాస్త్రంగా పన్నులు చెల్లించని వారి జాబితాలతో రంగంలోకి దిగి జప్తులకు సిద్ధ పడుతున్నారు.

ఓ వ్యాపార సంస్థను సీజ్ చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

★ గత వారం రోజులుగా జెడ్సీ శేషాద్రి, ఆర్వో రామనారాయణ, ఆర్ఐలు రెడ్డిమోహన్, శివ, రాజేంద్రలు రంగంలోకి దిగి పలు సంస్థలకు చెందిన ఆస్తులను సీజ్ చేయడం కలకలం రేపింది. ఎప్పుడైతే కఠిన చర్యలకు దిగడంతో బకాయిదారులు పన్నులు చెల్లిస్తున్నారని సంబంధిత అధికారులు తెలిపారు. వార్డుల వారీగా రెవెన్యూ సిబ్బంది ప్రచారం నిర్వహిస్తుండడంతో స్వచ్ఛందంగా 'సౌకర్యం' కేంద్రాలకు వచ్చి పన్ను బకాయిలు చెల్లిస్తున్నారు.

గాజువాకలో ఇలా..

మొత్తం అసెస్‌మెంట్లు: 91,350	వార్షిక ఆస్తి పన్ను డిమాండ్: రూ.92 కోట్లు
ఇప్పటికి వసూళ్లు: రూ.54 కోట్లు	బకాయి: రూ.38 కోట్లు

మీకోసం సేవలు..: అసెస్‌మెంటుదారుల సౌకర్యార్థం గాజువాక జోన్‌లో మూడు చోట్ల సౌకర్యం పన్ను చెల్లింపు కేంద్రాలను అందుబాటులోకి తెచ్చామని అధికారులు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 10 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకూ ఇవి పని చేస్తాయన్నారు.

సకాలంలో చెల్లించండి..: సకాలంలో ఆస్తి పన్నులు చెల్లించి జీవీఎంసీ ఆర్థికాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని జోనల్ కమిషనర్ బీఆర్ఎస్ శేషాద్రి, రెవెన్యూ అధికారి రామనారాయణ ఈ సందర్భంగా సూచించారు. ప్రతి త్రైమాసికానికి బకాయిలు చెల్లిస్తే వడ్డీ భారం ఉండదన్నారు. సకాలంలో చెల్లించనందున వడ్డీ భారం పడుతుందన్నారు. సందేహాల నివృత్తికి అందుబాటులో ఉన్న సచివాలయాల సిబ్బందిని సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

వేతనాలు చెల్లించాలని సంతకాల సేకరణ

కూర్మన్నపాలెం (ఉక్కునగరం), న్యూస్‌టుడే : ఉక్కు కార్మికులకు పూర్తి వేతనాలు చెల్లించాలని సిటూ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా సిటూ ప్రధాన కార్యదర్శి జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ.. కార్మికులు కష్టించి పనిచేసిన కాలానికి జీతం పొందడం మన హక్కని పేర్కొన్నారు. ఉక్కు యాజమాన్యం కార్మిక హక్కులను కాలరాస్తుంటే ఎంతకాలం భరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు యు.రామస్వామి, రామారావు, శ్రీనివాసరాజు, పుల్లారావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల నుంచి సంతకాలు సేకరిస్తున్న సిటూ నాయకులు అయోధ్యరామ్, రామస్వామి

వ్యక్తి దౌర్జన్యంపై ఫిర్యాదు

సింధియా, న్యూస్‌టుడే : ములగాడ మండల రెవెన్యూ కార్యాలయానికి వచ్చి ఓ వ్యక్తి తహసీల్దారు, సిబ్బందిపై బుధవారం దౌర్జన్యానికి యత్నించినట్లు తహసీల్దారు కార్యాలయ సిబ్బంది గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. న్యూఎక్స్‌సర్వీసుమెన్ కాలనీలో ఓ స్థలం విషయమై బండి కృష్ణ, సోమేష్‌ల మధ్య వివాదం ఉందని.. దాన్ని ఇటీవల రెవెన్యూ యంత్రాంగం పరిష్కరించగా.. తహసీల్దారుపై అక్కసుతో బండి కృష్ణ దౌర్జన్యానికి యత్నించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అడ్డుకోబోయిన సిబ్బందిపై కూడా దురుసుగా ప్రవర్తించాడని పేర్కొన్నారు. ఈ సంఘటనపై గాజువాక పోలీసులు విచారణ చేపడుతున్నారు.

ఏపీఆర్‌సెట్‌లో మాధవధార యువకుడి ప్రతిభ

మాధవధార, న్యూస్‌టుడే : ఏపీ రీసెర్చ్ కామన్ ఎంట్రన్ టెస్ట్(ఏపీఆర్‌సెట్)లో మాధవధారకు చెందిన **కిల్లి వెంకట లక్ష్మీనారాయణ దొర** ప్రతిభ చూపారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ఫలితాల్లో రాజకీయ శాస్త్రం(పొలిటికల్ సైన్స్) విభాగంలో రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు సాధించారు. ఏయూలో పీహెచ్‌డీ చేసి, యూపీఎస్సీ పరీక్షల్లో రాణించాలనేది లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాధవధార గ్రామస్థులు యువకుడిని అభినందించారు.

జాతీయస్థాయి కరాటేలో ప్రతిభ

పాతకర్నవానిపాలెం (గాజువాక), న్యూస్‌టుడే: యూనివర్సల్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గాజువాక ఆర్జీఎం స్టేడియంలో గత మూడురోజులుగా నిర్వహిస్తున్న జాతీయ చిన్నారుల కరాటే పోటీలు బుధవారంతో ముగిశాయి. సాయంత్రం విజేతలకు భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు, కోచ్ శరత్ చేతుల మీదుగా నాలుగు బంగారు పతకాలు, ఏడు సిల్వర్, 15 కాంస్య పతకాలను అందజేశారు. బెస్ట్ టీం ట్రోఫీని అందుకున్న విజేతలను సత్కరించారు.

ఎన్టీపీసీ 1, 2 యూనిట్లలో విద్యుదుత్పత్తి నిలిపివేత

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ సింహాద్రి ఎన్టీపీసీ ఒకటి, రెండు యూనిట్లలో విద్యుదుత్పత్తి నిలిచిపోయింది. 500 మెగావాట్ల సామర్థ్యం గల ఒకటో యూనిట్‌లో బాయిలర్ ట్యూబులకు లీకులు ఏర్పడడంతో మంగళవారం రాత్రి ఉత్పత్తి నిలుపుదల చేశారు. ఈ యూనిట్‌లో ఏర్పడిన ట్యూబు లీకులకు సంస్థ కార్మికులు, ఉద్యోగులు మరమ్మతులు చేపడుతున్నారు. ఇదిలా ఉంటే 500మెగావాట్ల సామర్థ్యం గల రెండో యూనిట్‌లో బుధవారం సాయంత్రం సాంకేతిక లోపం తలెత్తడంతో ఉత్పత్తిని నిలుపుదల చేసి మరమ్మతులు కొనసాగిస్తున్నారు. కాగా.. మూడు, నాలుగు యూనిట్లలో విద్యుదుత్పత్తి యథావిధిగా జరుగుతోంది.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
గాజువాక: 98494 65088
పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

న్యూస్‌టుడే, గాజువాక, పెదగంట్యాడ

సమస్య: కూర్మన్నపాలెం శివారులోని కాలువలు అధ్వానంగా ఉన్నాయి. మురుగునీరు ముందుకు పారడం లేదు. -సంతోష్, ప్రశాంత్, కూర్మన్నపాలెం, **సమాధానం:** పూడిక తీయించి మురుగుపారేలా చూస్తాం. -కిరణ్ కుమార్, ఏఎంఓహెచ్, **?:** భానోజీతోట, సంజీవకాలనీలో వేకువ నీరు రావడం లేదు. తాగునీటికి ఇబ్బందులు పడుతున్నాం. -నాగేశ్వరరావు, బీసీరోడ్డు, **✓:** అవసరమైన చర్యలు తీసుకుంటాం. -కేశవ్‌నాథ్, ఏఈ

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 52వ వార్డు పాతకరాస రామాలయం వీధిలో డ్రైనేజీలో పూడికలు తొలగించడం లేదు. -రేఖ, పాతకరాస, **✓:** ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపడతాం. -మూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్, **?:** జీవీఎంసీ 90వ వార్డు సాకేతపురం కాలనీలో వీధి దీపాల నిర్వహణ అధ్వానంగా తయారైంది. -అర్జున్, సాకేతపురం, **✓:** దీపాల మరమ్మతులు చేపడతాం. -గోవిందరావు, విద్యుత్ నిర్వాహకులు

సామగ్రి తొలగించారు.. స్పందనకు వందనం

గాజువాక: ఈనెల 22న 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా'లో వచ్చిన వార్తలకు సంబంధిత అధికారులు స్పందించారు. అదనపు సిబ్బందితో పెదగంట్యాడ, వుడారోడ్డులో ఉన్న అడ్డంకులను తొలగించడంతో నివాసితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

అనాథ అంత్యక్రియలకు సహకారం

అగనంపూడి: అగనంపూడి దరి ఫార్మాసిటీ పునరావాస కాలనీలో అనాథ మహిళ ముమ్మన మంగ (40) బుధవారం మృతిచెందారు. దీంతో ఆమెకు అంత్యక్రియలు నిర్వహించడానికి స్థానికులు ముందుకొచ్చారు. జీవీఎంసీ 85వ వార్డు తెదేపా అధ్యక్షుడు కర్రి దశేంద్ర, ఇల్లపు ప్రసాదులతో పాటు పలువురు ఆర్థిక సాయం చేసి అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

మెహ్రాకు ఘన నివాళులు

ఆర్‌ఐఎన్‌ఎల్ విశ్రాంత సీఎండీ మెహ్రాకు నివాళులు అర్పిస్తున్న సీఎండీ, డైరెక్టర్లు, సీవీవో

కూర్మన్నపాలెం (ఉక్కునగరం), న్యూస్‌టుడే : ఆర్‌ఐఎన్‌ఎల్ విశ్రాంత సీఎండీ జె.మెహ్రాకు ఉక్కు అధికారులు బుధవారం నివాళులు అర్పించారు. మంగళవారం దిల్లీలో ఆయన కన్నుమూశారు. ఆయన మృతికి ఉక్కు సీఎండీ, డైరెక్టర్లు, సీవీవో, సీనియర్ అధికారులు సంతాపం తెలిపారు. మెహ్రా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మెహ్రా 1992లో డైరెక్టర్ ఆపరేషన్స్, 1993లో సీఎండీగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన పదవీకాలంలో పరిశ్రమ రెండో దశ నిర్మాణం విజయవంతమైంది.

విద్యార్థులకు కంటి పరీక్షలు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : లయన్స్ ఇంటర్నేషనల్ గ్లోబెల్ సర్వీస్ వీక్-2026 సందర్భంగా బుధవారం కణితి హైస్కూల్‌లో విదేశీ వైద్యులు హాజరై విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. 2500 మందికి పరీక్షలు నిర్వహించి 200 మందికి కళ్లద్దాలు అందజేశారు. వార్డు కార్పొరేటర్ బొండా జగన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు విజయకుమారరాజు, సూర్యప్రకాశ్, సుబ్బరాజు, శ్రీనివాసరావు, సోమరాజు, ప్రసాద్ నాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గాజువాకలో కొవ్వొత్తుల ప్రదర్శన

ప్రదర్శనలో పాల్గొన్న బీసీ సంఘం సభ్యులు

గాజువాక, న్యూస్‌టుడే : నాగర్‌కర్నూల్ జిల్లాలో బీసీ మహిళ మృతికి కారకులైనవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘం ఆధ్వర్యంలో పాతగాజువాకలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. చిన్నారి ఆత్మశాంతికి అంటూ నివాళులు అర్పించారు. బీసీ సంఘం అధ్యక్షుడు జగరపు శ్రీను, సంఘం సభ్యులు తోకాడ అప్పారావు, రాము, బర్నాల బ్రహ్మయ్య, హరిత, పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

పునర్విక క్షేమం కోరుతూ పాదయాత్ర

గాజువాక, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన రెండేళ్ల చిన్నారి పునర్విక ఎస్‌ఎంఏ టైప్-1 అరుదైన జన్యువ్యాధితో బాధపడుతున్న తరుణంలో చిన్నారి ఆరోగ్యం మెరుగుపడాలని కాంక్షిస్తూ గాజువాకకు చెందిన 8వ తరగతి బాలిక సాహితీ(13) బుధవారం పాదయాత్ర చేపట్టింది. కొత్తగాజువాక నుంచి విశాఖ నగరంలోని సంపత్ వినాయక ఆలయం వరకూ చిన్నారి చిత్రపటాన్ని ప్రదర్శిస్తూ ముందుకు సాగింది. జై భారత్ అసోసియేషన్ ప్రతినిధులు ఆదిల్, సుభాన్, వైవీ కుమార్లు బాలికకు మద్దతుగా నిలిచారు.

పాదయాత్ర చేస్తున్న సాహితీ, తదితరులు

27న లయన్స్ మెగా వైద్య శిబిరం

గాజువాక, న్యూస్‌టుడే : గ్లోబల్ సర్వీస్ వీక్ సందర్భంగా గాజువాక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 27న గాజువాక హైస్కూల్‌లో ఉచిత మెగా కంటి, డయాబెటిక్ వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ ప్రతినిధులు ఆర్.శ్రీనివాసరావు, అయ్యితరావు, చిక్కా సత్యనారాయణ, కోటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు పిల్లలకు ఉచిత కంటి పరీక్షలు, సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్, జగ్గు సెంటర్ క్లబ్‌లో పేదలకు చీరల పంపిణీ నిర్వహిస్తున్నామన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: నెల్లిముక్కు గ్రామదేవత పెంటమాంబ ఆలయ సముదాయంలో బుధవారం ఉపాలయాల విగ్రహ, శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి భక్తుల తాకిడితో ఆలయం కిటకిటలాడింది. వేదపండితుల పర్యవేక్షణలో సంప్రదాయ పూజలు జరిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

సామూహిక అర్చనలో పాల్గొన్న భక్తులు

కాలనీలో వసతులు కల్పించాలని వినతి

ఎన్‌ఏడీకూడలి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 89వ వార్డు కొత్తపాలెం-నరవ రోడ్డులోని సాయిగణపతి నగర్‌లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ కాలనీ అధ్యక్షుడు స్థానిక కార్పొరేటర్ బీడీ వెంకటరమణకు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. కాలనీ ఏర్పడినప్పటి నుంచి కాలువలు, వీధిరోడ్లు, వీధిదీపాలు లేవని తెలిపారు. పారిశుద్ధ్య, మలేరియా విభాగాల సిబ్బంది రావడం లేదని, దీంతో దోమలతో వ్యాధుల బారినపడుతున్నామని వాపోయారు.

'హిందువుల మనోభావాలపై దాడి'

గాజువాక, న్యూస్‌టుడే : కల్తీ నెయ్యి ద్వారా శ్రీవారికి కళంకం తెచ్చిన వైకాపా నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం 73వ వార్డు పైడిమాంబకాలనీలో నిరసన, మహాపాపం గోడపత్రిక ఆవిష్కరణ నిర్వహించారు. వార్డు అధ్యక్షుడు సింగూరు అనంతరావు, నాయకులు బలగా బాలునాయుడు, నంబారు దేవుడు, ప్రసాద్, వెంకటఅప్పారావు, దేవి తదితరులు పాల్గొన్నారు.

మహాపాపం గోడపత్రికను ఆవిష్కరిస్తున్న తెదేపా నాయకులు

ప్రజలకు వైకాపా క్షమాపణ చెప్పాలి

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 68వ వార్డు తెదేపా సమావేశం బుధవారం అప్పన్నకాలనీలో జరిగింది. వేంకటేశ్వరస్వామి ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడినట్లు రుజువు అయినప్పటికీ వైకాపా నాయకులు అబద్ధ ప్రచారం చేయడం దౌర్భాగ్యమని విశాఖ పార్లమెంటు తెదేపా మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మీ, కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్‌లు విమర్శించారు. వార్డు అధ్యక్షులు గండికోట తాతారావు, నాయకులు అప్పలరాజు, మురళీ, కృష్ణ, నాగరాజు, మోహన్ శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : వైకాపా హయాంలో తిరుమల వేంకటేశ్వరుని లడ్డూకు కల్తీ నెయ్యి ఉపయోగించేందుకు కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలని 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ ప్రభుత్వాన్ని కోరారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో జరిగిన అక్రమాలను వెలికి తీయాలన్నారు. అనంతరం వేంకటేశ్వరుని చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. 86వ వార్డు క్లస్టర్ ఇన్‌ఛార్జి వి.శ్రీనివాసరావు, వార్డు నాయకులు బి.జగదీష్, ఎం.గణపతి, సుబ్బయ్య, శ్రీను, నాగేశ్వరరావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి

మల్కాపురం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 40వ వార్డు గాంధీగ్రామ్ ఈఎస్ఐ ఆసుపత్రిలో బుధవారం షిప్‌యార్డు సంస్థ సీఎస్ఆర్ నిధులతో ఉచిత న్యుమోకాకల్ టీకా పంపిణీ జరిగింది. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.ఫణీంద్ర పర్యవేక్షించారు. ఉచిత టీకాలను 220 మంది సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఫణీంద్రను సత్కరించారు. హిందుస్థాన్ షిప్‌యార్డు ఫైనాన్స్ డైరెక్టరు కిరణ్, షిప్‌యార్డు సంస్థ సీజీఎం, సీఎస్ఆర్ ఛైర్‌పర్సన్ డి.శ్రీనివాసరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి.చంద్రశేఖర్‌రెడ్డి, షిప్‌యార్డు గుర్తింపు యూనియన్ నాయకులు, కార్మికులు, ఈఎస్ఐ ఆసుపత్రి వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈఎస్ఐ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఫణీంద్రను సత్కరిస్తున్న షిప్‌యార్డు ఉద్యోగులు

నౌకలో.. పాము కలకలం..!

మల్కాపురం, న్యూస్‌టుడే : సాధారణంగా ఇళ్లల్లో, దుకాణాల్లో పాములు రావడం చూస్తుంటాం. బుధవారం హిందుస్థాన్ షిప్‌యార్డులో మరమ్మతులకు వచ్చిన ఓ నౌకలో పాములు కన్పించాయి. దీంతో కార్మికులు స్నేక్ క్యాచర్ నాగరాజుకు సమాచారం ఇచ్చారు. దీంతో అతను చాకచక్యంగా పామును బంధించారు.

పామును పట్టుకుంటున్న నాగరాజు

డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం
దర్పణం

శ్రామికనగర్ (గాజువాక), న్యూస్‌టుడే : గాజువాక శివారులోని డ్రైవర్స్‌కాలనీ నుంచి ఎల్వీనగర్ మీదుగా కుంచమాంబకాలనీకి వెళ్లే మార్గంలో కాల్వలు ధ్వంసమయ్యాయి. దీంతో మురుగునీరు ముందుకు పారక ఆయా కాలనీవాసులు అవస్థలు పడుతున్నారు. సీసీ డ్రైనేజీ నిర్మించి ఇబ్బందులు తీర్చాలని పలువురు కోరుతున్నారు.

విద్యుత్తు స్తంభానికి తాడే ఆధారం



కూర్మన్నపాలెం (దువ్వాడ), న్యూస్‌టుడే : జీవీఎంసీ 86వ వార్డు దువ్వాడ సెక్టర్-2లో హెచ్‌టీ 68/30 విద్యుత్తు దీపం పడేందుకు సిద్ధంగా ఉంది. దీంతో సిబ్బంది తాడుతో కట్టి చేతులు దులుపుకొన్నారు. మిగతా చోట్ల కూడా చాలా స్తంభాలు ఇలాగే ఉన్నాయి. సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్తు స్తంభాలు పడిపోకుండా శాశ్వత ఆధారం ఏర్పాటు చేయాలని నివాసితులు కోరుతున్నారు.

పట్టపగలు వృథా వెలుగు..

సింధియా (నెహ్రూనగర్), న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతం గుల్లలపాలెం వీధి దీపాల ఫిర్యాదుల కేంద్రం వద్ద బుధవారం పగలు కూడా ఓ విద్యుత్తు దీపం వెలుగుతూ కనిపించింది. విద్యుత్తు పొదుపు చేయాలని ప్రభుత్వాలు చెప్తున్నా. ఆ దిశగా ఎవరూ ప్రయత్నించడం లేదు. వృథా వెలుగులను అరికట్టాల్సిన అవసరం ఉంది.

ఫోకస్

కూడళ్లలో రద్దీ నివారణకు చర్యలు కరవు

సింధియా(జవహర్‌నగర్), న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంత పరిధి జింక్ ఆంజనేయస్వామి గుడి, కోరమాండల్ బస్టాపు, యారాడ పార్కు గేటు, ఆర్కేపురం బస్టాపుల కూడళ్ల వద్ద వాహనాల రద్దీ నివారణకు చర్యలు కరవయ్యాయి. కీలక వేళల్లో రోడ్డు దాటాలంటే భయమేస్తోందని స్థానికులు వాపోతున్నారు. రద్దీ నియంత్రణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

పరిహారం చెల్లింపునకు ఆదేశం

అగనంపూడి, న్యూస్‌టుడే : విశాఖ ఉక్కులో ఏడేళ్ల క్రితం జరిగిన ప్రమాదంలో మృతిచెందిన కార్మికుని కుటుంబానికి తక్షణం పరిహారం చెల్లించాలని బీమా సంస్థను ఆదేశిస్తూ జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ తీర్పు చెప్పింది. ఈ కేసు సంబంధించిన పత్రాలు బుధవారం బాధితులకు అందాయి. పెదగంట్యాడ మండలం గొడ్డువానిపాలెంకు చెందిన ఉక్కు కార్మికుడు గొడ్డు అప్పారావు బ్లాస్ట్ ఫర్నేస్ విభాగంలో జరిగిన ప్రమాదంలో చనిపోయారు. ఆయనకు బీమా సదుపాయం ఉన్నా అప్పట్లో పరిహారం చెల్లింపునకు సంస్థ నిరాకరించింది. దీంతో అగనంపూడికి చెందిన సహ చట్టం కార్యకర్త పట్టా రామఅప్పారావు బాధితుల తరపున వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌లో కేసు వేశారు. దీనిపై వాద ప్రతివాదనలు విన్న కోర్టు బాధితులకు న్యాయం చేస్తూ ఈనెల 10న తీర్పు చెప్పింది. మృతుని భార్య నాగమ్మకు పరిహారం కింద రూ. 49.70 లక్షలు 45 రోజుల్లో చెల్లించాలని బీమా సంస్థను ఆదేశిస్తూ కోర్టు తీర్పు చెప్పింది.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : దువ్వాడ - గోపాలపట్నం రైల్వేలైన్‌పై రైలు ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతిచెందాడు. అతని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. మృతుని వయసు సుమారు 35 ఏళ్లు ఉంటాయని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లిలోని ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. జీఆర్పీ ఎస్సై కేటీఆర్ లక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'ఏయూ పరిణామాలపై సీఎం జోక్యం చేసుకోవాలి'

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఇటీవల ఏయూలో జరుగుతున్న పరిణామాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టి పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పిఠాపురంకాలనీలోని సీతారాం ఏచూరి భవన్‌లో వామపక్ష పార్టీల నాయకులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సీపీఎం, సీపీఐ జిల్లా కార్యదర్శులు ఎం.జగ్గునాయుడు, ఎస్.కె.రెహ్మాన్, సీపీఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ) నాయకులు కె.నిర్మల మాట్లాడుతూ విద్యార్థుల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టేలా ఆర్.ఎస్.ఎస్. కార్యకలాపాలు ఉన్నాయని, దీనికి వ్యతిరేకంగా ఈనెల 27న కలెక్టరేట్ వద్ద నిరసన చేపడుతున్నామన్నారు. వర్సిటీ ప్రశాంతతను దెబ్బతీస్తున్న ఆర్.ఎస్.ఎస్., భాజపా అనుబంధ సంఘాల కార్యకర్తలను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. 2026 యూజీసీ నిబంధనలు అమలు చేయాలని, సమానత్వ కమిటీలు ఏర్పాటు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో సీపీఐఎంఎల్ (ప్రజాపోరు) జిల్లా కార్యదర్శి డి.దేవదత్, ఎస్‌యూసీఐ జిల్లా కార్యదర్శి గోవిందరాజులు, నాయకులు ఆర్కేఎస్వీ కుమార్, బి.గంగారావు, బి.పద్మ, బి.రమణి, చంద్రశేఖర్, ఎం.మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

ఇతర రంగాల్లోనూ విద్యార్థులు రాణించాలి

ఏయూ డీన్ ఆచార్య ఎస్.హరినాథ్‌కు జ్ఞాపిక అందిస్తున్న సెయింట్ ఆన్స్ ఎన్ఎస్ఎస్ బృందం

సింధియా, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి చదువే కాకుండా కళలు, వ్యాసరచన, ఉపన్యాసం వంటి ఇతర రంగాల్లోనూ ప్రావీణ్యత సంపాదించాలని ఏయూ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఎస్.హరినాథ్ అన్నారు. బుధవారం సెయింట్ ఆన్స్ కాలేజీలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సదస్సులో ఆయన ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం ఆయనను ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి సత్కరించి వాలంటీరుతో జ్ఞాపికను అందజేశారు. సదస్సులో కాలేజీ ఎన్ఎస్ఎస్ పీవో వై.అనసూయాదేవి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి సాగు అరికట్టేందుకు ఉమ్మడి సమావేశం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: ఒడిశా-ఆంధ్ర సరిహద్దు ప్రాంతాల్లో గంజాయి సాగును అరికట్టడానికి మంగళవారం ఒడిశా, ఆంధ్ర పోలీసుల ఉమ్మడి సమావేశం వర్చువల్‌లో నిర్వహించారు. దక్షిణాంచల్ డీఐజీ కన్వర్ విశాల్‌సింగ్ అధ్యక్షతన కొరాపుట్ ఎస్పీ రోహిత్ వర్మ, మల్కాన్‌గిరి, రాయగడ, విశాఖపట్నం రేంజ్ డీఐజీ, విజయనగరం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు ఎస్పీలు పాల్గొన్నారు. రియల్-టైమ్ ఇంటెలిజెన్స్ షేరింగ్‌ను పెంచడంతోపాటు గంజాయి సాగు, స్మగ్లింగ్ అరికట్టేందుకు ఎలా దృష్టిసారించాలనే అంశంపై చర్చించారు.

ప్రవేశపరీక్ష తేదీల్లో మార్పు

గోపాలపట్నం, న్యూస్‌టుడే : రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం సంస్థ ఆధ్వర్యంలో గోపాలపట్నం శివారు మేహాద్రిగెడ్డ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో నిర్వహించనున్న ప్రవేశ పరీక్షల తేదీలు మార్పులు చేసినట్లు స్థానిక ప్రిన్సిపల్ ఎ.మృదుల ప్రియదర్శిని బుధవారం పేర్కొన్నారు. 2026-27 విద్యా సంవత్సరానికి 6, 7, 8, 9, 10వ తరగతుల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం మార్చి 3న జరగాల్సిన ప్రవేశపరీక్షను అదే నెల 8న మార్చడం జరిగిందని తెలిపారు. ఆ రోజున 6, 7 తరగతుల విద్యార్థులకు ఉదయం 10 నుంచి 11.30 గంటలకు, మధ్యాహ్నం 2 నుంచి 3.30 గంటల వరకు 8, 9, 10వ తరగతి విద్యార్థులకు ప్రవేశపరీక్షలు జరుగుతాయన్నారు. మార్కులు, రిజర్వేషన్ ప్రాతిపదికన సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు.

గ్రంథాలయాల పురోగతికి కృషిచేయాలి

సింధియా, న్యూస్‌టుడే: గ్రంథాలయాల పురోగతికి సామాజిక బాధ్యతగా తీసుకుని ప్రతి ఒక్కరూ సహకారాన్ని అందించాల్సి ఉంటుందని జిల్లా గ్రంథాలయాల ఛైర్మన్ వన్నెంరెడ్డి సతీష్‌కుమార్ అన్నారు. బుధవారం మల్కాపురం శాఖ గ్రంథాలయాన్ని ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. గ్రంథాలయాలను పాఠకులకు మరింతగా చేరువ చేయడానికి నిధులు, వనరులు సమీకరించాలని సూచించారు. తొలుత గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణ చిత్రపటం వద్ద నివాళి అర్పించారు. గ్రంథాలయ అధికారి వి.అజయ్‌కుమార్, పాఠకులు పాల్గొన్నారు.

చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ వన్నెంరెడ్డి సతీష్‌కుమార్

కనబడుటలేదు



A. సౌజన్య
వయస్సు: 40 Years
ఎత్తు: 5.2"

తేది: 19-2-2026 మ॥ 2 గం॥లకు విశ్వేశ్వరయ్యనగర్ నుండి వెళ్ళడం జరిగింది. తిరిగి రాలేదు. ఎవరికైనా ఆచూకి తెలిసిన క్రింది అడ్రస్సుకు తెలియజేయగలరు.

A. సూర్యారావు
విశ్వేశ్వరయ్యనగర్, గాజువాక
Contact: 9963697037

పరలోక పిలుపు

'ప్రభువు నందు మృతినొందు మృతులు ధన్యులు' - ప్రకటన 14:13

శ్రీ తాళ్ళూరి చార్లెస్ జెఫన్యా గారు
M.Sc. (Ag.) CAIIB
రిటైర్డ్, మేనేజర్: కెనరా బ్యాంక్, కరెన్సీ చెస్ట్, జగదాంబ జం॥
జననం: 29-06-1955 | మరణం: 25-02-2026

భూస్థాపిత కార్యక్రమ వివరాలు
తేది: 26-02-2026 (గురువారం)
సమయం: ఉదయం 11:30 గంటలకు వారి స్వగృహం, ఎస్.వి.టవర్స్, ఎ.పి.ఎస్.ఇ.బి. కోలనీ, గోపాలపట్నం నుండి బయలుదేరును.
స్థలం: కరాసా, శాంతివనం నందు

ఇట్లు: కుటుంబ సభ్యులు
Cell: 77026 97245

(c) eenadu

ఈనాడు
విజయనగరం
గురువారం ఫిబ్రవరి 26, 2026

పదో తరగతి విద్యార్థులారా
సందేహాలుంటే సంప్రదించండి

న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

27న 'ఈనాడు విద్యాశాఖ' ఆధ్వర్యంలో ఫోన్‌ఇన్

పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 16 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ ఏడాది ప్రశ్నపత్రంలో కొన్ని మార్పులు చేశారు. హిందీ సిలబస్ కూడా మారింది. నమూనా ప్రశ్న పత్రాలు, మారిన సిలబస్ నేపథ్యంలో ఏలాంటి సందేహం ఉన్నా నేరుగా సబ్జెక్టు నిపుణులతో మాట్లాడే అవకాశాన్ని 'ఈనాడు' కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా ఒక్క ఫోన్ కాల్ మాత్రమే.

సంప్రదించాల్సిన నంబర్లు..

★ తెలుగు	ఎన్.శ్రీనివాసరాజు	94411 63113
★ హిందీ	కిరణ్‌కుమార్ మిశ్రా	94413 05260
★ ఆంగ్లం	ఎస్.నాగరాజు	94405 99788
★ గణితం	జీవీబీఎస్ఎన్ రాజు	94300 26834
★ భౌతికశాస్త్రం	బి.మధుకుమార్	79891 67689
★ జీవశాస్త్రం	జి.సన్యాసినాయుడు	94900 09294
★ సాంఘికశాస్త్రం	ఎం.హరికృష్ణ	95818 25986

తేదీ: 27.02.26 (శుక్రవారం)
సమయం: ఉదయం 10-12 గంటల వరకు

2న యూత్ పార్లమెంట్

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న వీసీ, రిజిస్ట్రార్ తదితరులు

విజయనగరం విద్యావిభాగం: విజయనగరంలోని జేఎన్‌టీయూ గురజాడ విద్యాలయంలో మార్చి 2న యూత్ పార్లమెంట్ నిర్వహించనున్నట్లు వీసీ వి.వి.సుబ్బారావు తెలిపారు. ఎన్ఎస్ఎస్ విభాగం, మైభారత్ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. బుధవారం విద్యాలయంలో గోడప్రతులను ఆవిష్కరించారు. జిల్లాకు చెందిన 18-25 ఏళ్లలోపువారు పాల్గొనవచ్చన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 28 లోగా మైభారత్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

నృత్యం చేస్తున్న కళాశాల విద్యార్థినులు

ఉరకలెత్తిన ఉత్సాహం

యువతి సంప్రదాయ నృత్యం

విద్యార్థులు నృత్యాలతో సందడి చేశారు.. స్కిట్‌లతో ఆహ్లాదం పంచారు.. పాటలతో శ్రోతలను అలరించారు. డెంకాడ మండలం జొన్నాడ లెండి ఇంజినీరింగ్ కళాశాల దీనికి వేదికైంది. విద్యాలయం వార్షికోత్సవం సందర్భంగా బుధవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో యువతీయువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. –న్యూస్‌టుడే, డెంకాడ

పల్లె వాకిట వెలుగు పూలు

చీపురుపల్లిలో కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర ముగిసింది. మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి బుధవారం తెల్లవారుజాము మూడు గంటల వరకు లక్షకు పైగా హాజరైన భక్తజనంతో ప్రాంగణం కాంతులీనింది. – న్యూస్‌టుడే, చీపురుపల్లి

సీఎం పర్యటన విజయవంతం చేద్దాం
వీసీలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి

వీసీలో పాల్గొన్న కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి, ఇతర అధికారులు

చీపురుపల్లి, చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, ముఖ్యమంతి చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. ఈ నెల 28న చీపురుపల్లి మండలం పైలపేట గ్రామానికి సీఎం రానున్న నేపథ్యంలో బుధవారం అమరావతి నుంచి వీసీ నిర్వహించారు. మండల పరిషత్తు కార్యాలయంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు. పర్యటన ఏర్పాట్లను కలెక్టర్ ఎస్. రాంసుందర్‌రెడ్డి మంత్రికి వివరించారు. బందోబస్తు విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఏఎస్పీ పి. సౌమ్యలతకు మంత్రి సూచించారు. బాధ్యతల్లో అలసత్వం వద్దన్నారు. జేసీ సేధుమాధవన్, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రాంతీయాసుపత్రిని సందర్శించే అవకాశం

ముఖ్యమంత్రి ఆ రోజు చీపురుపల్లి ప్రాంతీయాసుపత్రికి వచ్చే అవకాశం ఉన్నందున కలెక్టర్, జేసీ ఆ ప్రాంగణాన్ని పరిశీలించారు. అదేరోజు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని వీడియో సమావేశం నిర్వహించనున్నందున చంద్రబాబు ఇక్కడ నుంచే పాల్గొనేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. డీసీహెచ్ఎస్ పద్మశ్రీరాణి వీటిని పర్యవేక్షించారు.

★ కలెక్టరు రాంసుందర్‌రెడ్డి, సీఎంవో అధికారి ధనుష్, జేసీ సేధుమాధవన్ పైలపేట గ్రామాన్ని సందర్శించారు. ఏర్పాట్లపై చర్చించారు. పార్కింగ్‌కు గుర్తించిన స్థలంలో జరుగుతున్న పనుల గురించి ఆరా తీశారు.

కుక్కలకు కుట్లు.. గుత్తేదారుకు రూ.కోట్లు
శస్త్రచికిత్సల పేరిట నిధులు పక్కదారి

విజయనగరం డాగ్‌షెడ్‌లో కేజ్‌లు

న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలో శునకాల సంతతిని కట్టడి చేసేందుకు పెద్దఎత్తున సంతాన నిరోధక శస్త్రచికిత్సలు(ఏబీసీ), యాంటీ రేబిస్ టీకాల(ఏఆర్వీ) ప్రక్రియను యుద్ధప్రాతిపదికన నిర్వహిస్తున్నారు. వీటికి గానూ భారీగా నిధులు వెచ్చిస్తున్నారు. ఈ క్రమంలో కొందరు సొమ్ము పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణలున్నాయి. అసలు ఆపరేషన్లు చేస్తున్నారో లేదోనన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ఏం చేయాలంటే..

50 డివిజన్ల పరిధిలో 12,063 కుక్కలు ఉన్నట్లు గుర్తించారు. వీటికి విడతల వారీగా శస్త్రచికిత్సలు చేయాలి. కొత్తపేట కుమ్మరవీధిలో డాగ్ స్టెరిలైజేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. స్నేహ యానిమల్ వెల్ఫేర్ సొసైటీ కార్మికులు వీధుల్లో తిరిగి వాటిని పట్టుకుని, ఇక్కడకు తరలిస్తారు. అనంతరం ఏబీసీ, ఏఆర్వీ ప్రక్రియలు జరుగుతాయి. అయితే కేవలం రేబిస్ టీకా వేసి వదిలేస్తున్నట్లు తెలుస్తోంది.

ఇప్పటికే రూ.కోట్ల ఖర్చు..

నగరంలో ఇప్పటివరకు 8,987 శునకాలను డాగ్ సెంటర్‌కు తరలించారు. ఒక్కో దాని కోసం రూ.1,500 చొప్పున వెచ్చించారు. ఈ మేరకు రూ.1.34 కోట్లు ఖర్చయినట్లు లెక్కలు చూపిస్తున్నారు. అధికారుల వివరాల ప్రకారం ఇంకా 3,076 కుక్కలు బయటే ఉన్నాయి. అంటే వాటికి మరో రూ.46 లక్షలు అవసరం. ఇటీవల స్టాండింగ్ కమిటీ సమావేశంలో గుత్తేదారు సొసైటీకి చెల్లింపుల నిమిత్తం రూ.18.77 లక్షలు కేటాయించేందుకు సభ్యులంతా ఆమోదం తెలిపారు. ఇది తొమ్మిదో సారి. ఈ నిధుల్లో చాలావరకు పక్కదారి పట్టాయనే ఆరోపణలున్నాయి.

కమిటీ ఏమైనట్లో..

శునకాలకు శస్త్రచికిత్సల సమయంలో పిల్లలు పుట్టకుండా కొన్ని అవయవాలను తొలగిస్తారు. వైద్యులు లేకుండా రాత్రి వేళల్లో సొసైటీ సిబ్బందే వీటిని నిర్వహిస్తున్నారు. పర్యవేక్షణకు ఎస్పీసీఏ సభ్యులు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, అసిస్టెంట్ డైరెక్టరు, ప్రజారోగ్య అధికారితో కూడిన కమిటీ ఉంది. ప్రతి మూడు నెలలకో సారి సమావేశమై వివరాలు చూడాలి. బయటకు తీసిన అవయవాలను లెక్కించి, పూడ్చిపెట్టాలి. ఈ ప్రక్రియలేవీ సకాలంలో జరగడం లేదు.

అధ్వానంగా పరిసరాలు..

డాగ్ షెడ్ పరిసరాలు అధ్వానంగా ఉన్నాయి. ఇటీవల కమిషనర్ బాలస్వామి పరిశీలించి, ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు కేజ్‌లలో శునకాలకు సరైన ఆహారం అందడం లేదు. ప్రక్రియలన్నీ పారదర్శకంగానే జరుగుతున్నాయని, కొత్తగా షెడ్లు, పాండ్లు, కేజ్‌ల నిర్మాణానికి పతిపాదనలు చేశామని కమిషనర్ చెబుతున్నారు.

పరిశోధనలకు ప్రాధాన్యం
వైద్య కళాశాలకు రూ.50 లక్షల మంజూరు

అధ్యాపకులు, వైద్య నిపుణులు, విద్యార్థులతో వీసీ చంద్రశేఖర్

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: ప్రస్తుత కాలంలో వైద్యరంగం కీలకమని, ఈ దశలోనే పరిశోధనలకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ పి. చంద్రశేఖర్ సూచించారు. బుధవారం విజయనగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాలను ఆయన సందర్శించారు. యూజీ, పీజీ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందితో సమావేశమయ్యారు. పరిశోధన కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు రూ.50 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. విద్యార్థుల క్రీడా సాధనకు రూ.10 లక్షలు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఇ-జర్నల్స్ సభ్యత్వాన్ని తీసుకోవాలని, తద్వారా అత్యాధునిక వైద్య పరిజ్ఞానం అందుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ బి.దేవి మాధవి, మహారాజా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ అల్లు పద్మజ, విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యుడు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు జేసీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైకల్యాన్ని ఎదిరించి.. విజయం సాధించి

వీల్‌ఛైర్‌లో ఉన్నా రాణిస్తాం..

విజయం సాధించేలా ఆడేస్తా..

వైకల్యం శరీరానికే తప్ప సంకల్పానికి కాదని నిరూపిస్తున్నారు పలువురు దివ్యాంగ క్రీడాకారులు. విజయనగరంలోని రాజీవ్ క్రీడా ఇండోర్ మైదానంలో 7వ రాష్ట్రస్థాయి పారా బ్యాడ్మింటన్ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. రోటరీ క్లబ్ మాజీ గవర్నరు ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆటల్లో గెలుపోటములతో సంబంధం లేకుండా రాణించాలన్నారు. ఆర్థో, వీల్‌ఛైర్ కేటగిరీల్లో 150 మంది పాల్గొని ప్రతిభ చూపారు. పారా అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రామస్వామి, జిల్లా అధ్యక్షుడు దయానంద్ తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, విజయనగరం బాబామెట్ట

నిధులు చాలవు.. పనులు సాగవు
తారకరామ తీర్థసాగర్ ఇంకెంత దూరం

ఈనాడు, విజయనగరం

జిల్లాలోని జలవనరుల్లో ప్రధానమైన తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్ట్ నిధుల గండం నుంచి గట్టెక్కలేకపోతోంది. పనులు ప్రారంభించి రెండు దశాబ్దాలు గడిచినా సగం కూడా పూర్తి చేసుకోలేకపోయింది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఒక్క పైసా కూడా నిధులు విదల్చకపోవడంతో అడుగైనా ముందుకు కదల్లేదు. నెల్లిమర్ల, చీపురుపల్లి నియోజకవర్గాల్లోని మూడు మండలాల్లో 49 గ్రామాల పరిధిలోని 24,710 ఎకరాలకు సాగునీరు.. విజయనగరవాసులకు తాగునీరు అందించే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశారు. ఇంతటి ప్రాధాన్యమున్నా.. నేతల చర్యలతో ఈ పరిస్థితి దాపురించింది.

ప్రాజెక్ట్ బ్యారేజీ నిర్మాణం ఇలా..

శంకుస్థాపనతో సరి..

2023 మే 3న అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా పర్యటనలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రత్యేకంగా నీటి తరలింపునకు రూ.198 కోట్ల అంచనాతో చేపట్టే పనులకు, విమానాశ్రయ నిర్మాణంతో పాటు శంకుస్థాపన చేశారు. గద్దె దిగేవరకు నిధులివ్వలేదు. పనులు చేయబోమంటూ తప్పుకొనేందుకు సిద్ధపడిన గుత్తేదారులను కూటమి ప్రభుత్వం నచ్చజెప్పి కొనసాగించేలా చేసింది. ఆ పనులకు మళ్లీ రూ.50 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయాయి.

సగమైనా పూర్తి కాలేదు

దీన్ని ప్రారంభించిన ఇరవై ఏళ్లలో సగం కూడా పూర్తి కాలేదు. నిర్వహణ నిధులకూ నోచుకోలేకపోతోంది. ప్రస్తుతం జరుగుతున్న పనుల్లోనూ పురోగతి లేదు. ఇలాగే కొనసాగితే మరో 20 ఏళ్లు పట్టేటట్లు ఉంది.

225 ఎకరాలు సేకరించేదెప్పుడు?

2005 ఫిబ్రవరిలో ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.220.04 కోట్లు. రెండు సార్లు సవరణతో 2025 ఫిబ్రవరి నాటికి రూ.808.34 కోట్లకు చేరింది. ఈ ఏడాదికి రూ.900 కోట్లు దాటింది. పూర్తయ్యే నాటికి రూ.వెయ్యి కోట్లకు చేరే అవకాశం ఉంది. ప్రాజెక్టు పూర్తికి 3,497.58 ఎకరాలు అవసరం. ఇంతవరకు 3272.32 ఎకరాలు సేకరించారు.

ఇప్పట్లో పునరావాసం కలిగేనా!

పునరావాస ప్రక్రియ ప్రధాన అవరోధమైంది. కోరాడపేట, ఏటీ అగ్రహారం, పడాలపేట గ్రామాల వారికి గూడు కల్పనలో జాప్యమవుతోంది. ఈ మూడు గ్రామాలను తరలించి, 810 కుటుంబాలకు పునరావాసం కల్పించాలి. పాత ధరల ప్రకారం వీరికి రూ.97.18 కోట్లు.. తాడిపల్లి, కుదిపి, నీలంపేట నిర్వాసితుల పరిహారానికి రూ.75.68 కోట్లు చెల్లించాలి. అప్పుడే పనులకు నిర్వాసితులు సహకరించే అవకాశముంది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.68 కోట్లు ఇటీవల బడ్జెట్‌లో కేటాయించారు. పనులకు రూ. 35 కోట్లు, భూసేకరణకు రూ.28 కోట్లు, ఆర్అండ్ఆర్‌కు రూ.5 కోట్లు ఇచ్చారు. ఆర్అండ్ఆర్ కింద రూ.172.86 కోట్లు అవసరమని ప్రతిపాదించగా, కేవలం రూ.5 కోట్లు మంజూరు చేస్తామనడంతో అధికారులు తలపట్టుకుంటున్నారు.

ఇద్దరు అధికారులకు బదిలీ

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: విజయనగరం రెవెన్యూ డివిజినల్ అధికారిణి దాట్ల కీర్తికి బదిలీ అయ్యింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు విడుదల చేశారు. బుధవారం సాయంత్రం ఆరు గంటలకే విధుల నుంచి రిలీవ్ కావాలని, తదుపరి పోస్టింగ్ కోసం జేఏడీలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి డీఎస్పీ జి.భవ్యారెడ్డిని అమరావతిలోని డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాల్సిందిగా ఉత్తర్వులు వెలువడ్డాయి. గతేడాది జనవరి 20న ఇక్కడ బాధ్యతలు చేపట్టారు.

అగ్రికల్చరల్ ల్యాండ్ లీజు కొరకు కావలెను
రైతులకు ఫిక్స్‌డ్ ఆదాయ అవకాశం
వ్యవసాయ భూమి 15 సంవత్సరాల లీజు కొరకు కావలెను.
విస్తీర్ణం : 1000 ఎకరాలు
ఏరియా : విజయనగరం జిల్లా & పరిసర ప్రాంతాలు
మండలాలు : గజపతినగరం, బొండపల్లి, గంట్యాడ, దత్తి రాజేరు, మెరకముడిదాం, పాచిపెంట, మక్కువ, సీతానగరం, బలిజిపేట, రామభద్రపురం, మూనాపురం, బాడంగి, తెర్లాం, సాలూరు, పార్వతీపురం.
1. గజపతినగరానికి 30 కి.మీ సమీపంలో
2. లోడ్ మోసే ట్రక్కులకు రోడ్డు యాక్సెస్ అవసరం
3. ఆసక్తిగల రైతులు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు మరిన్ని వివరాల కొరకు సంప్రదించగలరు.
63091 25656
72079 04289

అక్షరాంధ్ర అభ్యర్థులకు పరీక్షలు

విజయనగరం అర్బన్: అక్షరాంధ్ర కార్యక్రమంలో నమోదైన వారంతా ఈనెల 28, మార్చి 15న నిర్వహించనున్న ప్రీఫైనల్, ఫైనల్ పరీక్షలకు హాజరయ్యే విధంగా చూడాలని కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం సంబంధిత అధికారులతో మాట్లాడారు. పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసి, ఇన్విజిలేటర్లు, మూల్యాంకన సిబ్బందిని నియమించాలని డీఈవో యు.మాణిక్యం నాయుడుకు సూచించారు.

జనగణనపై శిక్షణ

పార్వతీపురం, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది జాతీయ జనగణన కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో జిల్లాలో చేపట్టాల్సిన సర్వేపై ఈనెల 27 నుంచి మార్చి 1 వరకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని జనగణన సంచాలకులు బుధవారం పేర్కొన్నారు. హౌస్ లిస్టింగ్, హౌస్‌సెన్సెస్ జరపాల్సి ఉంది. దీనికోసం జిల్లా, మండల స్థాయిల్లో పర్యవేక్షణ అధికారులకు శిక్షణ ఉంటుందన్నారు.

16వ వర్ధంతి
ఉన్నత శిఖరాలను అధిరోహింపచేసిన శక్తి మీరు, మీ క్రమ శిక్షణ, సమయపాలన మాకు ఆదర్శం. మీ కృషి, పట్టుదల మాకు ప్రేరణ. మీ వాత్సల్యం చిరస్మరణీయం. మీరు భౌతికంగా దూరమై నేటికి 16 సం॥లు కాలం గడిచిననూ మీ మధుర జ్ఞాపకాలు మా మదిలో పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కీ॥శే॥ మావుడి సత్యమూర్తి గారు
Ex. ZPTC, మక్కువ
ప్రొ॥ శ్రీ శ్రీనివాస సామిల్, లక్ష్మి రైస్ మిల్, మక్కువ
మేనేజింగ్ పార్టనర్: సత్య ఎస్టేట్స్, శ్రీసాయిసత్య రియల్ ఎస్టేట్స్
భార్య: సునీత
కుమార్తె: కైవల్యలక్ష్మీ
కుమారుడు: కార్తికేయనాయుడు
రెడ్డి ప్రసాదరావు
రఘుమండల శ్రీనివాస్
చుక్క కృష్ణ
చుక్క నరేష్‌కుమార్
మజ్జి లీలారావు
సత్య రియల్ ఎస్టేట్స్ & శ్రీ సాయిసత్య రియల్ ఎస్టేట్స్
పార్వతీపురం బొబ్బిలి

విజయనగరం జిల్లా: ధర్మాన టీవీఎస్, విజయనగరం: 9014143226 | పవన్ శేఖర్ టీవీఎస్, విజయనగరం: 7780241677 | శ్రీనివాస ఆటోమొబైల్స్, పార్వతీపురం : 9848433017 | అమృతవర్షిణి ఆటోమొబైల్స్, ఎస్ కోటా: 9246671219 | గాయత్రి మోటర్స్, బొబ్బిలి: 9440193098 | పద్మశ్రీ ఆటోమొబైల్స్, సాలూరు: 9010614619 | వినాయక ఆటోమొబైల్స్, గజపతినగరం: 9949278793 | వెంకట సాయి ఏజెన్సీస్, పూసపాటి రేగ: 9392542348 | ధర్మాన టీవీఎస్, రాజం 9010074740 | లీలా సాయి మోటార్స్, చీపురుపల్లి : 8639015726 | ధర్మశాస్తా ఆటోమొబైల్స్, రామభద్రపురం: 8008335311.

(c) eenadu

ట్రైథ్లాన్ మీట్‌లో అభివందన ప్రతిభ

విజయనగరం బాబామెట్ట, పార్వతీపురం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ వేదికపై మన్యం మహిళ సత్తా చాటింది. కొమరాడకు చెందిన బొబ్బిలి అభివందన దస్తరయాడ ఇటీవల కొలంబోలో జరిగిన ట్రైథ్లాన్ మీట్‌లో మెరిశారు. 35-39 ఏళ్ల విభాగంలో 1.9 కిలోమీటర్ల ఈత, 90 కి.మీ సైక్లింగ్, 21.8 కి.మీ(హాఫ్ మారథాన్) పరుగులో ప్రథమ స్థానం సాధించారు. భర్త వెంకటేశ్‌తో కలిసి చెన్నైలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు.

ఈవీఎం గోదాముల తనిఖీ

నెల్లిమర్ల: నెల్లిమర్లలోని ఈవీఎం గోదామును కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. షట్టర్లకున్న సీళ్లు, తాళాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసు బందోబస్తు నిర్వహణపై సమీక్షించి అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. తహసీల్దార్ శ్రీకాంత్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ప్రసాదరావు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

గోదాము సీళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి

కనకమహాలక్ష్మి జాతర ఆదాయం రూ.28 లక్షలు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లిలో జరిగిన కనక మహాలక్ష్మి అమ్మవారి జాతరలో హుండీ, దర్శన టికెట్లు, విరాళాల ద్వారా మొత్తం రూ.28,09,996 ఆదాయం వచ్చినట్లు ఈవో ఎస్.నాగార్జునబాబు తెలిపారు. జాతర సందర్భంగా దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన హుండీలను దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్యాంప్రసాద్ పర్యవేక్షణలో బుధవారం లెక్కించారు. గతేడాది కన్నా రూ.3,43,718 పెరిగిందని పేర్కొన్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ గదిలి నాగరాజు, వైస్ ఛైర్మన్ పి.త్రినాదరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో నష్టం

కొత్తవలస, గజపతినగరం, దత్తిరాజేరు, న్యూస్‌టుడే: కొత్తవలసలో బుధవారం మధ్యాహ్నం తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసింది. ఈదురు గాలులు బలంగా వీచాయి. దీంతో కూడలిలో రహదారి పక్కన ఫ్లెక్సీలు నేల కొరిగాయి. ఆ సమయంలో ఎవరూ లేకపోవడం ప్రమాదం తప్పింది. పలుచోట్ల చెట్ల కొమ్మలు విద్యుత్తు తీగలపై పడటంతో సరఫరా నిలిచిపోయింది. గజపతినగరం, దేవుపల్లిలో రెండేసి స్తంభాలు నేలకొరిగాయి. ట్రాన్స్‌కో ఏఈ సూరిబాబు ఆధ్వర్యంలో సిబ్బంది పునరుద్ధరిస్తున్నారు. ● గజపతినగరం, దత్తిరాజేరు మండలం పరిధిలో పెదకేల, సీతారాంపురం, కోమటిపల్లి, దేవుపల్లి...

గజపతినగరంలో విద్యుత్తు తీగలపై పడ్డ కొమ్మలను తొలగిస్తున్న సిబ్బంది

కొత్తవలస కూడలిలో కూరగాయల దుకాణంపై విరిగిపడిన ఫ్లెక్సీ

దత్తిరాజేరు మండలం పరిధిలో నేలకొరిగిన మొక్కజొన్న పంట

రాజుపేట, దేవపేట, తుమ్మికాపల్లి, లోగిశ, కెంగువ, పోరలి, దాసుపేట, గడసాం గ్రామాల్లో సుమారు 150 ఎకరాల్లో మొక్కజొన్న పంట పాడయిందని రైతులు తెలిపారు. చేతికంది దశలో ఇలా జరిగిందని కంటతడి పెట్టారు.

నగర వనం చూసేద్దాం రండి!

రూ.2 కోట్లతో సుందరీకరణ పనులు

న్యూస్‌టుడే, డెంకాడ

విజయనగరం పూల్‌బాగ్ రిజర్వు ఫారెస్ట్ పరిధిలోని డెంకాడ మండలం బేతనాపల్లి వద్ద ఏర్పాటు చేసిన 'నగర వనం' సందర్శకులను ఆహ్వానం పలుకుతోంది. విజయనగరం నుంచి కుమిలి, ముంగినాపల్లి వెళ్లే దారిలో దయాలేన గర్ - బేతనాపల్లి మధ్యలో అరిలండ్‌మీ రహదారి పక్కన దీన్ని ప్రభుత్వం నిర్మించారు. ప్రస్తుతం మరో రూ.2 కోట్లతో సుందరీకరణ పనులు చేపడుతున్నారు. 90 శాతం మేర పనులు పూర్తయ్యాయి. మరికొన్ని రోజుల్లో పర్యాటకులకు పూర్తి ఆహ్లాదం పంచనుంది.

ఓపెన్ జిమ్‌లో ఆడుకుంటున్న పిల్లలు

ఏమేం ఏర్పాటు చేశారంటే..

పర్యాటకులను ఆకట్టుకునేందుకు వనాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. ● ప్రధాన ముఖద్వారం ● జంతువులు, పక్షుల చిత్రాల ప్రదర్శనశాల ● సందర్శకుల విశ్రాంతి కోసం నాలుగు పర్ణశాలలు (పగోడాలు) ● ఓపెన్ జిమ్, యోగా కేంద్రం ● కూర్చొనేందుకు 20 బల్లలు, పిల్లలు ఆడుకునేందుకు ఆట సామగ్రి ● 14 చోట్ల సోలార్ విద్యుద్దీపాలు ● వీటితోపాటు నక్షత్రవనం, పంచవటి పేరిట గార్డెన్లు, ప్రకృతి అందాలను తిలకించేందుకు 'వాచ్ టవర్' ఫుడ్‌కోర్టు, వాటర్ ట్యాంక్ నిర్మాణ దశలో ఉన్నాయి. ● యువత సైక్లింగ్ కోసం సైకిళ్ల అద్దెకిస్తారు.

ఆకట్టుకుంటున్న పెయింటింగ్స్

ప్రవేశ రుసుము ఇలా..

విహారయాత్రలో భాగంగా సందర్శకులు, విద్యార్థులు ప్రకృతి అందాలను, అటవీ ప్రాంతాన్ని తిలకించేందుకు ప్రవేశ రుసుము కింద పెద్దల నుంచి రూ.20, చిన్నారులకు రూ.10 తీసుకుంటున్నామని, విద్యార్థుల వన భోజనాలకు ఇది దోహదపడుతుందని అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు.

సందర్శకుల విశ్రాంతి కోసం నిర్మించిన పగోడా

90 శాతం పూర్తి...

నగరవనంలో సుందరీకరణ పనులు 90 శాతం మేర పూర్తయ్యాయి. సందర్శకుల సౌకర్యార్థం ఫుడ్‌కోర్టు, ప్రకృతి అందాలను తిలకించేందుకు 'వాచ్ టవర్' నిర్మాణాలు జరుగుతున్నాయి. మిగిలిన మార్చి నెలాఖరు నాటికి పూర్తిచేస్తాం. ప్రస్తుతం సందర్శకులను అనుమతిస్తున్నాం.

- రామనరేష్, అటవీ రేంజ్ అధికారి.

నెట్టుకుంటూ వెళ్తాడు.. నచ్చినచోట తాకట్టు పెడతాడు!

నగరంలో బైకుల దొంగ అరెస్టు

న్యూస్‌టుడే, అయ్యన్నపేట

ఆతడో పోరడుడు.. ఆ వృత్తిలో ఏళ్ల అనుభవం ఉంది. ద్విచక్ర వాహనాలను మాత్రం నెట్టుకుంటూనే వెళ్తాడు. ఎందుకంటారా.. దొంగతనానికి. ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు అలా నడిపించుకుంటూ వెళ్లి తాకట్టు పెట్టేస్తాడు. అందిన సొమ్ముతో జల్సాలు చేస్తాడు. కొన్నేళ్లుగా తప్పించుకుని తిరుగుతున్న నిందితుడిని విజయనగరం పోలీసులు కేసుల పట్టుకున్నారు. ఎస్పీ దామోదర్ వివరాల ప్రకారం.. ఇటీవల నగరంలో వరుసగా బైకుల చోరీకి గురవుతున్నాయి. బాధితుల ఫిర్యాదుతో పోలీసుల పలుచోట్ల సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అందులోని రికార్డింగ్‌ల మేరకు చోరీలకు పాల్పడుతున్నది శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం చిల్లపేట చెందిన జి.ఆదినారాయణగా గుర్తించారు. బాబామెట్ట వద్ద అరెస్టు చేశారు. నిందితుడు ఆరేళ్ల నుంచి నగరంలోని సుంకరవీధిలో నివాసం ఉంటున్నాడు. ప్రైవేటు వాహనాలకు బోడుకురూ వెళ్తుంటాడు. ఈ క్రమంలో తాళం వేయని బైకులను చోరీసే మెకానిక్‌లు, బంధువుల వద్ద తాకట్టు పెట్టి సొమ్ము చేసుకుంటున్నాడు. స్వాధీనం చేసుకున్న బైకుల్ని కోర్టు ఆదేశాలతో బాధితులకు అందిస్తామని ఎస్పీ తెలిపారు.

మోటారు సైకిళ్ల దొంగతో పోలీసులు

'వసతులు కల్పించకుండా ఎలా వెళ్తాం'

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: టిడ్కో ఇళ్ల సముదాయాల్లో సౌకర్యాలు కల్పించాలని, నివాసయోగ్యానికి అనుగుణంగా మార్చాలని లబ్ధిదారులు కోరారు. విజయనగరంలోని బాలాజీ కూడలిలో ఉన్న ప్రజా గ్రంథాలయంలో బుధవారం మాట్లాడారు. తాగునీరు, రోడ్లు, కాలువలు తదితర సౌకర్యాలు లేకుండా వెళ్లమంటున్నారని, పిల్లలతో ఇబ్బంది పడతామని చెప్పారు. గతంలో తీసుకున్న రుణాలను చెల్లించకపోవడంతో వేలం వేసేందుకు బ్యాంకులు నోటీసులు ఇస్తున్నాయని, ఏం చేయాలో అర్థం కావడం లేదన్నారు. అధికారులు స్పందించి, న్యాయం చేయాలని విన్నవించారు.

నోటీసులు చూపిస్తున్న టిడ్కో గృహాల లబ్ధిదారులు

భర్త వేధింపులతోనే మాధవీదేవి ఆత్మహత్య

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: భర్త ప్రేరేపించడంతోనే బొబ్బిలిలోని కమ్మవీధికి చెందిన సుంకరి మాధవీదేవి ఆత్మహత్య చేసుకున్నారని, నిందితుడిని అరెస్టు చేశామని సీఐ నారాయణరావు తెలిపారు. బొబ్బిలి పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఆ వివరాలు వెల్లడించారు. మాధవీదేవి 16 ఏళ్ల క్రితం పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో గణిత ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న సమయంలో అక్కడ బస్సు క్లీనర్‌గా పనిచేసిన మర్రి నరేష్‌ను ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. కొన్నాళ్లకు మద్యానికి అలవాటుపడిన నరేష్.. భార్యను వేధించడం మొదలుపెట్టాడు. పాఠశాల విషయాలు మాట్లాడేందుకు ఉపాధ్యాయులు ఫోన్ చేసినా, నిందితుడు.. వారితో అక్రమ సంబంధాలు అంటగట్టడం, మాటలతో వేధించడం చేసేవాడు. ఈనెల 21న రాత్రి మద్యంతాగి వచ్చిన నరేష్ మాధవీదేవితో గొడవ దిగాడు. ఆ ఘర్షణలో ఆమె ఉరివేసుకుంటానని బెదిరించినా పట్టించుకోలేదు. దీంతో రాత్రి 12.40 గంటల సమయంలో ఆమె ఉరివేసుకుంది. స్టూల్ కింద పడడంతో నిద్రలో ఉన్న భర్త లేచి బంధువుల సాయంతో ప్రభుత్వాసుపత్రికి తరలించాడు. అప్పటికే ఆమె మృతిచెందినట్లు వైద్యులు చెప్పారు.

వివరాలు వెల్లడిస్తున్న సీఐ నారాయణరావు

పని ఇవ్వకుంటే భృతి గ్యారెంటీ

● వీబీజీ-రామ్‌జీతో వేతనదారులకు ఊరట

న్యూస్‌టుడే, కొత్తవలస

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో ఏప్రిల్ నుంచి వీబీజీ రామ్‌జీ చట్టాన్ని కేంద్రం అమల్లోకి తేనుంది. కూలీలకు సాంత్వన చేకూరేలా మార్పులు చేసింది. పని కోరుతూ వేతనదారులు (శ్రామికులు) దరఖాస్తు చేసిన తర్వాత తప్పనిసరిగా మంజూరు చేయాలి. లేదంటే నిరుద్యోగ భృతి పొందే విధంగా వీలు కల్పించింది. దీంతో వేతనదారులకు ఊరట కలగనుంది. ప్రజా ప్రయోజనాలు, సుస్థిరమైన జీవనోపాధి లక్ష్యంగా పథకాన్ని సవరించారు. దీనికి సంబంధించిన మార్గదర్శకాలను రాష్ట్ర పంచాయతీరాజ్ (గ్రామీణాభివృద్ధి) శాఖ కమిషనర్ తరఫున సంచాలకులు వై.వి.కె.షణ్ముఖ్ కుమార్ ఇప్పటికే జారీ చేశారు. మండలస్థాయిలో కార్యక్రమం అమలుకు పథక సంచాలకురాలు ఎస్.శారదాదేవి ఆదేశాలిచ్చారు.

మార్పులు చేశారిలా..

● పనిదినాలను 100 నుంచి 125 రోజులకు పెంపు ● వేతనాల చెల్లింపులో జాప్యానికి గాను పరిహారం ● పనుల ప్రణాళికను గ్రామ సభలో నిర్ణయించడం ● నీటి భద్రత, సంరక్షణ, గ్రామీణ మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట ● గ్రామస్థాయిలో చేపట్టే పనులను వికసిత్ భారత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలో నమోదు చేయడం ద్వారా అనేకమైన అడ్డుకట్ట ● వ్యవసాయ పనులకు గాను రాష్ట్ర ప్రభుత్వం తరఫున 60 పనిదినాలు కేటాయింపు ● పనుల వివరాలను నేరుగా గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి పొందే వీలుంది.

వివరాలిలా.. మండలాలు: 27, పంచాయతీలు: 776, జాబ్ కార్డుల సంఖ్య: 3.66 లక్షలు, యాక్టివ్‌గా ఉన్నవి: 3.37 లక్షలు, మొత్తం కూలీలు: 6.26 లక్షలు, ప్రస్తుతం పనులు చేస్తున్నవారు: 5.43 లక్షలు

సాంకేతిక విద్యను అందిపుచ్చుకోవాలి

ఉపాధ్యాయులతో నోడల్ అధికారి నీరజ్‌కుమార్, డీఈవో మాణిక్యంనాయుడు, ఏపీసీ రామారావు

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులంతా సాంకేతిక విద్యను అందిపుచ్చుకోవాలని పీఎంశ్రీ పాఠశాల నోడల్ అధికారి నీరజ్‌కుమార్ గయాగి సూచించారు. బుధవారం విజయనగరం మండలం మలిచర్లలోని జిల్లా పరిషత్తు పాఠశాలను(పీఎంశ్రీ) పరిశీలించారు. సదుపాయాలు, బోధన తీరు, క్రీడల నిర్వహణ తదితర అంశాలపై ఆరా తీశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నాయని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉత్తమ విద్యావంతులుగా మారాలన్నారు. డీఈవో యు.మాణిక్యంనాయుడు, సమగ్ర శిక్షా ఏపీసీ రామారావు, ప్రధానోపాధ్యాయురాలు సుజాత తదితరులు పాల్గొన్నారు.

పద్మం సిల్వర్ జ్యువెలరీ ప్రారంభం

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పట్టణం పరిధి పాలకొండ రహదారిలోని సీఎంఆర్ షాపింగ్ మాల్‌లో పద్మం సిల్వర్ జ్యువెలరీని తెదేపా సీనియర్ నాయకుడు కోండ్రు జగదీష్ బుధవారం ప్రారంభించారు. సీఎంఆర్ గ్రూప్ సంస్థల అధినేత మావూరి వెంకటరమణ మాట్లాడుతూ.. ఆభరణాలతో పాటు అద్భుతమైన ఆఫర్లున్నట్లు చెప్పారు. ప్రథమ కొనుగోలుదారు గ్రంధి ప్రకాశరావు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న తెదేపా నాయకుడు కోండ్రు జగదీష్

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032

జోనల్ కార్యాలయం : సరస్వతీ కాంప్లెక్స్ 1వ అంతస్తు, ఎస్.వి.సి.థియేటర్ ప్రక్కన, రామలక్ష్మణ జంక్షన్, శ్రీకాకుళం.

(రూల్ 8 (1) చూడండి) **భౌతికంగా స్వాధీన ప్రకటన** (స్థిరాస్థి కొరకు)

Ref: Loan Account No. RAJAMTF1901270001

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 (చట్టం 54 యొక్క 2002) నందలి రూల్-3తో చదివే సెక్షన్ 13(12) ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడుతూ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం అయినది మరియు NCLT Bench-II, చెన్నై, తేది. 09.11.2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా రూపాంతరం చెందినది) మరియు ఆ తరువాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్చుకునేందుకు అనుమతి పొందినది. (కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది. 30.11.2022) మరియు బ్రాంచి కార్యాలయం చిరునామా : **రాజాం** యొక్క అధీకృత అధికారిగా తేది.28.06.2023 న డిమాండ్ నోటీసు జారీ చేయటమైనది. ఋణగ్రహీతలు : R1. ఆనందరావు ముయిద S/o సింహాచలం ముయిద (15.03.2023న మరణించారు), R2.పద్మిని ముయిద W/o ఆనందరావు ముయిద, సుమారు 51 సంవత్సరాలు, రేగిడి ఆమదాలవలస మండలం, శ్రీకాకుళం, సెల్ :9949992136, R3. శ్రీనివాసరావు ముయిద S/o సింహాచలం ముయిద, వయస్సు సుమారు:60 సంవత్సరాలు, డోర్ : 2-75, మెయిన్ స్ట్రీట్, వావిలవలస గ్రామం, రేగిడి ఆమదాలవలస మండలం, శ్రీకాకుళం, 9440344585. R4.ముయిద అభిషేక్ S/o ఆనందరావు ముయిద, వయస్సు సుమారు 28 సంవత్సరాలు, వావిలవలస గ్రామం, రేగిడి ఆమదాలవలస మండలం, శ్రీకాకుళం, సెల్ : 9652461561, R5.ముయిద భావన D/o లేటు ఆనందరావు ముయిద, వయస్సు సుమారు 26 సంవత్సరాలు, వావిలవలస గ్రామం, రేగిడి ఆమదాలవలస మండలం, శ్రీకాకుళం, సెల్ : 9652461561. R6.మొయిద హారతి D/o లేటు ఆనందరావు ముయిద, వయస్సు సుమారు 24 సంవత్సరాలు, వావిలవలస గ్రామం, రేగిడి ఆమదాలవలస మండలం, శ్రీకాకుళం, సెల్ : 9652461561. ఈ నోటీసులో పేర్కొన్న మొత్తం రూ.2,44,99,936/- (రూ రెండు కోట్ల నలభై నాలుగు లక్షల తొంభై తొమ్మిది వేల, తొమ్మిది వందల ముప్పై ఆరు మాత్రమే) పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు జరిమానాలతో పాటు తదుపరి వడ్డీ మరియు ఇతర ఒప్పంద చార్జీలతో కలిపి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులులోగా తిరిగి చెల్లించవలసినదిగా కోరడమైనది.

ఋణగ్రహీతలు సదరు మొత్తమును తిరిగి చెల్లించక విఫలమైనందున సదరు చట్టంలో సదరు చట్టంలో సెక్షను 13(4) క్రింది దిగువ సంతకందారు తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని తేది. 20.02.2026 న భౌతికంగా స్వాధీనం చేసుకున్నారని (చట్టం) గౌరవనీయమైన ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్-కమ్-చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్, విశాఖపట్నం ద్వారా ఆమోదించబడిన ఉత్తర్వుకు అనుగుణంగా Crl.M.P. No. 335/2025 తేది. 27.01.2026 సెక్షన్ 14 క్రింద పేర్కొన్న నిబంధనలలోని రూల్ 9 చూడండి. సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన రూ.2,44,99,936/- (రూ రెండు కోట్ల నలభై నాలుగు లక్షల తొంభై తొమ్మిది వేల, తొమ్మిది వందల ముప్పై ఆరు మాత్రమే) తదుపరి వడ్డీ మరియు జిరిమానాలతో కూడిన ఇతర ఒప్పంద ఛార్జీలతో కలిపి మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

షెడ్యూల్ ఆస్తి వివరములు

డాక్యుమెంట్ నెం.286/2008 ప్రకారం తనఖా పెట్టబడిన స్థిరాస్థి వివరములు

విశాఖపట్నం జిల్లా గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, మధురవాడ సబ్ రిజిస్ట్రేషన్ పరిధిలోగల విశాఖపట్నం రూరల్ మండలం కొమ్మాది గ్రామంలో గల సర్వే నెంబర్ 58/1P లో గల పట్టా నెంబర్ :48 లో యు.0.28 సెంట్లు లేదా 0.112 హెక్టర్లు లేదా 3075.60 చ.మీటర్లు, పట్టా నెంబర్ :188 లో య. 0.28 సెంట్లు లేదా 0.112 హెక్టర్లు విస్తీర్ణం, పట్టా నెంబర్:52 లో గల విస్తీర్ణము. 0.76 సెంట్లు లేదా 0.304 హెక్టార్లు లేదా 3678.4 చ.గజాలు వెరసి మొత్తం గా ఉన్న వ్యవసాయభూమి గల ఆస్తికి సరిహద్దులు : **తూర్పు** : సర్వే నెంబరు S.Nos.58/5P & 58/4P లో గల మెట్టు భూమి. **దక్షిణం**:రహదారి, **పడమర** : సర్వేనెంబర్ 58/1B భాగం. **ఉత్తరం:** ఆస్తికి 60 అడుగులు వెడల్పు గల రోడ్డు

సం/- అధీకృత అధికారి, M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

తేది : 20-02-2026

LIC HFL LIC HOUSING FINANCE LTD

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

బ్యాక్ ఆఫీస్, 4వ అంతస్తు, ఉత్తర విభాగం, జీవన్ సమృద్ధి, న్యూ ఇన్వెస్ట్‌మెంట్ భవనం, ఎల్ఐసి ఎనెక్స్ భవనం, తిక్కన్న రోడ్డు, విశాఖపట్నం - 530004.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద తనఖా చేసిన స్థిరాస్తి అమ్మకము

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) యొక్క అధీకృత అధికారిగా క్రింద సంతకందారు ఆస్తిక ఆస్తులు యొక్క సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(12) క్రింద అందించబడిన అధికారములను అమలు చేయుటకు రూల్ 3 ని చదవండి. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని క్రింది ఋణగ్రహీతలు / తనఖాదారులకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. కావున ఋణగ్రహీతలు / తనఖాదారులు తెలియజేసిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున క్రింది సంతకందారుడు పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అందించబడిన అధికారాలను ఉపయోగించి ఈ క్రింది ఆస్తిని లాంఛనంగా స్వాధీనం చేసుకున్నారు.

1 ఋణగ్రహీత పేరు : శ్రీ నవీన్ సిగిలిపెల్లి

లోన్ ఖాతా నెం.: 7003020000516 — ఏరియా ఆఫీస్: విజయనగరం

ఆస్తి చిరునామా మరియు వివరములు : షెడ్యూలు - ఏ: విజయనగరం టౌన్ & జిల్లా, విజయనగరం రెండవ బిట్, సర్వే నెం.182/1 పార్ట్, ప్లాట్ నెం.లు 2&3 లోని మొత్తం 400 చ॥గ॥ల విస్తీర్ణంలో 25 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "ఆహ్లాద గ్రీన్స్" అను పేరు గల "ఎ" షెడ్యూలు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.4162/2023, తేది.28.06.2023 ప్రకారం కలదు. హద్దులు: తూర్పు: 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, పడమర : ప్రహరీ గోడ, దక్షిణం : ప్లాట్ నెం.4, ఉత్తరం : ప్లాట్ నెం.1. షెడ్యూలు - బి: పైన తెలిపిన మొత్తం "ఎ షెడ్యూలు" స్థలం విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి స్లాబ్ భవనం రెండవ అంతస్తు నందు 950 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో గల ఆర్‌సిసి నివాస పోర్షన్ ఫ్లాట్ నెం.ఎస్-304 ఈ 'బి షెడ్యూలు' ఆస్తి లోని "ఆరవ్ సరస్వతి హోమ్స్" భవనం నందు కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్‌తో సహా గల ఆస్తి. రెండవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.ఎస్-304కు హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర : వరండా & లిఫ్ట్, దక్షిణం : ఫ్లాట్ నెం.303, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన): Account Number : LHFLVK7003020000516, IFSC Code : HDFC0004011 Bank : HDFC Bank, Seethammadhara, VSP, Beneficiary Name : LIC Housing Finance Ltd, Visakhapatnam

రిజర్వు ధర : రూ.24,50,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%) రూ.2,45,000/-

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://www.bankeauctions.com
ఆస్తి తనిఖీ కొరకు తేదీ & సమయం	13.03.2026 ఉ॥11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల మధ్యన
టెండరు / బిడ్ సమర్పించుటకు చివరి తేది	27.03.2026 సా॥ 04.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	30.03.2026 ఉ॥11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ వరకు

2 ఋణగ్రహీత పేరు : శ్రీ నవీన్ సిగిలిపెల్లి

లోన్ ఖాతా నెం.: 7003020000517 — ఏరియా ఆఫీస్: విజయనగరం

ఆస్తి చిరునామా మరియు వివరములు : షెడ్యూలు - ఏ: విజయనగరం టౌన్ & జిల్లా, విజయనగరం రెండవ బిట్, సర్వే నెం.182/1 పార్ట్, ప్లాట్ నెం.లు 2&3 లోని మొత్తం 400 చ॥గ॥ల విస్తీర్ణంలో 25 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "ఆహ్లాద గ్రీన్స్" అను పేరు గల "ఎ" షెడ్యూలు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.4163/2023, తేది.28.06.2023 ప్రకారం కలదు. హద్దులు: తూర్పు: 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, పడమర : ప్రహరీ గోడ, దక్షిణం : ప్లాట్ నెం.4, ఉత్తరం : ప్లాట్ నెం.1. షెడ్యూలు - బి: పైన తెలిపిన మొత్తం "ఎ షెడ్యూలు" స్థలం విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి స్లాబ్ భవనం మూడవ అంతస్తు నందు 950 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో గల ఆర్‌సిసి నివాస పోర్షన్ ఫ్లాట్ నెం.టి-403 ఈ 'బి షెడ్యూలు' ఆస్తి లోని "ఆరవ్ సరస్వతి హోమ్స్" భవనం నందు కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్‌తో సహా గల ఆస్తి. మూడవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.టి-403కు హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర : వరండా, దక్షిణం : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఫ్లాట్ నెం.404.

బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన): Account Number : LHFLVK7003020000517, IFSC Code : HDFC0004011 Bank : HDFC Bank, Seethammadhara, VSP, Beneficiary Name : LIC Housing Finance Ltd, Visakhapatnam

రిజర్వు ధర : రూ.24,50,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%) రూ.2,45,000/-

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://www.bankeauctions.com
ఆస్తి తనిఖీ కొరకు తేదీ & సమయం	13.03.2026 ఉ॥11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల మధ్యన
టెండరు / బిడ్ సమర్పించుటకు చివరి తేది	27.03.2026 సా॥ 04.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	30.03.2026 ఉ॥11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ వరకు

3 ఋణగ్రహీత పేరు : శ్రీ నవీన్ సిగిలిపెల్లి

లోన్ ఖాతా నెం.: 7003020000515 — ఏరియా ఆఫీస్: విజయనగరం

ఆస్తి చిరునామా మరియు వివరములు : షెడ్యూలు - ఏ: విజయనగరం టౌన్ & జిల్లా, విజయనగరం రెండవ బిట్, సర్వే నెం.182/1 పార్ట్, ప్లాట్ నెం.లు 2&3 లోని మొత్తం 400 చ॥గ॥ల విస్తీర్ణంలో 25 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "ఆహ్లాద గ్రీన్స్" అను పేరు గల "ఎ" షెడ్యూలు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.4164/2023, తేది.28.06.2023 ప్రకారం కలదు. హద్దులు: తూర్పు: 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, పడమర : ప్రహరీ గోడ, దక్షిణం : ప్లాట్ నెం.4, ఉత్తరం : ప్లాట్ నెం.1. షెడ్యూలు - బి: పైన తెలిపిన మొత్తం "ఎ షెడ్యూలు" స్థలం విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి స్లాబ్ భవనం క్రింది అంతస్తు నందు 950 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో గల ఆర్‌సిసి నివాస పోర్షన్ ఫ్లాట్ నెం.జి-103 ఈ 'బి షెడ్యూలు' ఆస్తి లోని "ఆరవ్ సరస్వతి హోమ్స్" భవనం నందు కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్‌తో సహా గల ఆస్తి. క్రింది అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.జి-103కు హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర : వరండా, దక్షిణం : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఫ్లాట్ నెం.104.

బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన): Account Number : LHFLVK7003020000515, IFSC Code : HDFC0004011 Bank : HDFC Bank, Seethammadhara, VSP, Beneficiary Name : LIC Housing Finance Ltd, Visakhapatnam

రిజర్వు ధర : రూ.24,50,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%) రూ.2,45,000/-

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://www.bankeauctions.com
ఆస్తి తనిఖీ కొరకు తేదీ & సమయం	13.03.2026 ఉ॥11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల మధ్యన
టెండరు / బిడ్ సమర్పించుటకు చివరి తేది	27.03.2026 సా॥ 04.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	30.03.2026 ఉ॥11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ వరకు

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు పైన చెప్పబడిన అసెట్స్ / ఆస్తి (SARFAESI, ACT 2002 నందు నియమములు మరియు నిబంధనలకు లోబడి మరియు తదుపరి చెప్పిన నిబంధనలు) కొరకు జారీ చేసిన ఈ బహిరంగ ప్రకటనతో పాటుగా, ఎల్.ఐ.సి. హెచ్.ఎఫ్.ఎల్ వారు సీల్డ్ కవర్/లు లేదా ఆన్‌లైన్ విధానం ద్వారా పైన చెప్పబడిన ఆస్తిని **"ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే"** ప్రాతిపదిక పై కొనుగోలు చేయుటకు ఆసక్తి గల బిడ్డర్ల నుండి ఆఫర్లను ఆహ్వానించుచున్నారు.

వేలం ద్వారా విక్రయం యొక్క నియమములు & నిబంధనలు ఈ దిగువ చెప్పబడినవి

1) "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే", "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ప్రశ్నించ వీలులేని", ప్రాతిపదిక పై మాత్రమే ఇ-వేలం నిర్వహించబడును మరియు "ఆన్‌లైన్" విధానము ద్వారా ఇ-వేలం ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లి., వారిచే ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి., వారిచే నిర్వహించబడును.

2) ఆసక్తి గల బిడ్డర్లు తమ పేర్లను దయచేసి మా పోర్టల్ https://www.bankeauctions.com నందు నమోదు చేసుకొనవలెను మరియు వారి యొక్క యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను ఉచితముగా పొందవచ్చును. ఇ-వేలం విధానం ద్వారా పాల్గొనుటకు ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తి గల అర్హత కలిగిన బిడ్డర్లు మా సర్వీసు ప్రొవైడరు మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి., ప్లాట్ నెం.68, 3వ అంతస్తు, సెక్టార్-44, గురుగ్రాం 122003, హెల్ప్‌లైన్ సపోర్ట్ టీమ్ : 91-7191981124/25/26, శ్రీ ధరణి కృష్ణ, ఫోన్ నెం.99481 82222, ఇ-మెయిల్ : andhra@c1india.com సంప్రదించగలరు.

3) బిడ్ పెంపుదల కొరకు ఒక్కొక్క బిడ్‌కు రూ.10,000/- పొడిగింపబడును.

4) పైన పేర్కొన్న తేదీలలో ముందస్తు అపాయింట్‌మెంట్ కొరకు పైన పేర్కొన్న ఆస్తుల తనిఖీని చేసుకోవచ్చు. ఇతర వివరములకు కొరకు సంప్రదించుటకు ఫోన్ నెం. : 9392222077 & 9490738398

* వేలం యొక్క అన్ని ఇతర నిబంధనలు మరియు షరతులు అధికారిక వెబ్‌సైట్‌లో అనుబంధం -2 గా పేర్కొనబడ్డాయి - https://online.lichousing.com/eauction/

ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి"., at https://www.bankeauctions.com వారి వెబ్‌సైట్ దర్శించి వేలం ద్వారా విక్రయం చేయు ఆస్తి యొక్క పూర్తి వివరములు మరియు అందలి పూర్తి నియమములు మరియు నిబంధనలు తెలుసుకొనవచ్చును.

తేది : 25.02.2026, ప్రదేశం : విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి

ప్రాంతీయ కార్యాలయం, డోరు నెం.8-30-19, సాయినగర్, తోటపాలెం, విజయనగరం జిల్లా-535 002.

LiFE Lifestyle for Environment

ప్రజాభిప్రాయ సేకరణ

భారత ప్రభుత్వ పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వశాఖ పర్యావరణ చట్టం 1986 క్రింద విడుదల చేసిన ఇ.ఐ.ఎ. నోటిఫికేషన్ ఎస్.ఓ. నెం. 1533, తే 14-09-2006ది మరియు తదుపరి సర్క్యులర్స్ ప్రకారం M/s ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ వారు **రూ. 16.45 కోట్ల** ప్రాజెక్ట్ వ్యయంతో, సర్వే నెంబర్. 05, జలపుట్ (గ్రామం మరియు పంచాయత్), ముంచింగిపుట్ మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లాలో, ప్రతిపాదించిన వాటర్ ఏరోడ్రోమ్ ప్రాజెక్ట్‌కు సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ సదస్సు నిర్వహించుట గురించి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయనగరం జిల్లా వారు జారీచేయు ప్రకటన.

ప్రాజెక్టు వివరములు క్రింది విధంగా ఉన్నవి:

1	సంస్థ పేరు మరియు చిరునామా	M/s ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, జలపుట్ (గ్రామం మరియు పంచాయత్), ముంచింగిపుట్ మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా, ఆంధ్రప్రదేశ్
2	ప్రాజెక్టు స్థలం	జలపుట్ (గ్రామం మరియు పంచాయత్) ముంచింగిపుట్ మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
3	అధీకృత వ్యక్తి పేరు, చిరునామా మరియు చరవాణి సంఖ్య	శ్రీమతి డి. పద్మజ, M/s ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, IHC కార్పొరేట్, 4వ అంతస్తు, మంగళగిరి, గుంటూర్, ఆంధ్రప్రదేశ్ ఫోన్ నెం. 8143241178 E-mail: cgmtechadadcl@gmail.com
4	ప్రాజెక్టు విలువ	రూ. 16.45 కోట్లు
5	ఉత్పత్తి వివరములు	వాటర్ ఏరోడ్రోమ్, జలపుట్ (గ్రామం మరియు పంచాయత్), ముంచింగిపుట్ మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా
6	తేది, సమయం మరియు జరుగు స్థలం	తేది: 01-04-2026 (బుధవారం), సమయం - ఉదయం 11.00 గంటలకు స్థలం: ప్రతిపాదిత ప్రాజెక్ట్ స్థలం దగ్గర

7. ప్రాజెక్టు కార్యనిర్వాహక సమాచారం, ప్రాజెక్టు పర్యావరణ ప్రభావ అంచనా మరియు కార్యాచరణ/ ప్రణాళిక నివేదిక మరియు (సాఫ్ట్ కాపీలు) ప్రజలు చూచుటకు అందుబాటులో ఉంచబడిన ప్రదేశములు:

1) కలెక్టరు మరియు జిల్లా మెజిస్ట్రేటు వారి కార్యాలయం, అల్లూరి సీతారామరాజు జిల్లా 2) సబ్ కలెక్టర్ వారి కార్యాలయం, పాడేరు, అల్లూరి సీతారామరాజు జిల్లా 3) ముఖ్య కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం, జిల్లా పరిషత్, విశాఖపట్నం 4) ప్రాజెక్ట్ ఆఫీసర్, ఐ.టి.డి.ఎ., పాడేరు, అల్లూరి సీతారామరాజు జిల్లా. 5) జిల్లా రెవిన్యూ ఆఫీసర్ వారి కార్యాలయం, అల్లూరి సీతారామరాజు జిల్లా, 6) జిల్లా పరిశ్రమల శాఖ ఇండస్ట్రియల్ ఎస్టేట్ పాడేరు, అల్లూరి సీతారామరాజు జిల్లా. 7) సభ్య కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ భవన్, ఎ.పి.ఐ.ఐ.సి. కోలనీ రోడ్, ఆటోనగర్, విజయవాడ. 8) జోనల్ కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ఉడా లేఅవుట్, మాధవధార, విశాఖపట్నం. 9) ఛైర్మన్ కార్యాలయం, పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, (ప్రభావ అంచనా విభాగం) భారత ప్రభుత్వం, ఇందిరా పర్యావరణ్ భవన్, జోర్‌బాగ్ రోడ్, అలీగంజ్, న్యూఢిల్లీ 10) డిప్యూటీ డైరెక్టర్ (ఎస్), పర్యావరణం, అడవులు & వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం, ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్ (ఐఆర్‌ఓ), జిజె 5పి + సి 75, బకింగ్‌హామ్ పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ 11) తహశీల్దార్ కార్యాలయం, ముంచింగిపుట్ మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా 12) గ్రామ పంచాయతీ కార్యాలయం, జలపుట్ (గ్రామం మరియు పంచాయత్), ముంచింగిపుట్ మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా 13) ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, డోరు నెంబరు. 8-30-19, సాయినగర్, తోటపాలెం, విజయనగరం జిల్లా.

పై తెలియజేసిన ప్రాజెక్టుకు సంబంధించి ఏమైన సూచనలు, సలహాలు, అభిప్రాయాలు మరియు అభ్యంతరములు ఉన్న యెడల **తే 01-04-2026 దిన** గాని, దానికి ముందుగా గాని ఈ క్రింది సంతకము చేసిన అధికారి వారికి లిఖిత పూర్వకముగా పంపించవచ్చును మరియు పైన సూచించిన తేదీ మరియు ప్రదేశము వద్ద ప్రజాభిప్రాయ సేకరణ సదస్సులో పాల్గొని గానీ తెలియజేయవచ్చు.

సం/- (పర్యావరణ ఇంజినీర్) ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం, విజయనగరం

స్థలం: విజయనగరం, తేది: 26/02/2026.

EENADU Classifieds

JOBS

Haier Exclusive Service Centerలో M.S.ఆఫీస్ సాఫ్ట్ స్కిల్స్ అనుభవజ్ఞులైన Female కావలెను. VZM ✆ 9381973800.

శ్రీశ్రీ ఇన్‌స్టిట్యూట్‌లో పనిచేయుటకు తెలుగు & ఇంగ్లీష్ DTP / Photoshop / Online work వచ్చిన కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. Phone No. 8919954196, 6304043376.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బొబ్బిలి

• బొబ్బిలి • రాజాం • గజపతినగరం • చీపురుపల్లి

నీరు.. తాగేదెలా సారు

గంట్యాడ మండలం పెదవేమలి గ్రామంలో కుళాయిల వద్ద పరిసరాలు మురుగుతో నిండి అధ్వానంగా ఉన్నాయి. నీరు కలుషితమై రోగాల బారిన పడుతున్నామని గ్రామస్థులు వాపోతున్నారు. కాలువల్లో కుళాయిలు ఏర్పాటు చేయడంతో ఈ దుస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. కుళాయిల ప్లాట్‌ఫారాలు నిర్మించాలని కోరుతున్నారు. సమస్యపై పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు వద్ద ప్రస్తావించగా.. చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

కూరగాయల ధరలు

రాజాం రైతుబజారులో బుధవారం కూరగాయల ధరలు (కిలో రూ.లలో).. ● టమాటా: 10 ● వంకాయలు: 38 ● దొండ: 35 ● బీర: 50 ● బెండ: 50 ● కాకర: 50 ● చిక్కుడు: 30 ● ఆనపకాయ (ఒకటి): 26 ● అరటి కాయలు (జత): 22 ● మునగ: 80 ● ఉల్లి: 30 ● బంగాళదుంపలు: 20 ● అల్లం: 80 ● వెల్లుల్లి: 120 ● పచ్చిమిర్చి: 70 ● క్యాబేజీ: 20 ● క్యారెట్: 42 – న్యూస్‌టుడే, రాజాం

తెరపై ఈనాడు

✦ ఎస్‌వీసీ సీతారామా: హే బల్వంత్ ✦ ఎస్‌వీసీ సీతారామా: నిలవే ✦ ఎస్‌వీసీ అప్సర: మన శంకరవరప్రసాద్‌గారు – న్యూస్‌టుడే, రాజాం

✦ లక్ష్మీ థియేటర్: విత్ లవ్ ✦ వాసవి: హే బల్వంత్ ✦ టీబీఆర్ స్క్రీన్-1: మన శంకరవరప్రసాద్ గారు ✦ టీబీఆర్ స్క్రీన్-2: సీతా పయనం – న్యూస్‌టుడే, బొబ్బిలి

గుళ్లసీతారాంపురం ఆలయాన్ని అభివృద్ధి చేయాలి

రాజాం, సంతకవిటి, న్యూస్‌టుడే: సంతకవిటి మండలం గుళ్లసీతారాంపురంలోని సీతారామాలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ కోరారు. ఈ మేరకు బుధవారం అసెంబ్లీలో మాట్లాడారు. బొబ్బిలి రాజవంశీయులు ఈ ఆలయాన్ని నిర్మించారని, అభివృద్ధికి నోచుకోక నిర్లక్ష్యానికి గురైందని చెప్పారు. సంతకవిటి మండలం రాజాం పట్టణం, సారధిలో 70 ఎకరాలు రైతులకు సంబంధించిన భూమి టెంపుల్ ల్యాండ్‌గా రిజిస్టర్ చేశారని, చర్యలు తీసుకుని ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.

విలీన రహదారులకు నిధులివ్వండి

బొబ్బిలి, న్యూస్‌టుడే: విలీన రహదారులకు నిధులివ్వాలని ఎమ్మెల్యే బేబినాయన కోరారు. ఈ మేరకు బుధవారం అసెంబ్లీలో మాట్లాడారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో పంచాయతీరాజ్‌శాఖ పరిధిలోని కొన్ని రహదారులను ర.భ.శాఖలోకి విలీనం చేశారన్నారు. అప్పటి నుంచి పైసా నిధులు ఇవ్వక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. బొబ్బిలి మండలం జగన్నాథపురం, గోపాలరాయుడుపేట, సతివాడ, పనుకువలస, వంతరాం రోడ్లు, బాడంగి- బొబ్బిలి వయా ముగడ రహదారికి నిధులు ఇవ్వాలని కోరారు.

పంచాయతీలకు చెత్త వాహనాలు.. వంగర: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ఎంపీడీవో రాజారావు అన్నారు. బుధవారం వంగర మండల పరిషత్తు కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా మండలంలోని 29 గ్రామ పంచాయతీలకు కొత్తగా 42 చెత్త సేకరణ వాహనాలు, ఒక బండికి ఆరు చెత్తబుట్టలు చొప్పున మంజూరయ్యాయని తెలిపారు. పంచాయతీ విస్తరణాధికారి రామారావు ఉన్నారు.

పనులు పూర్తిచేస్తారా.. నిధులు వెనక్కి పంపిస్తారా?

– న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల అవస్థలు తీర్చేందుకు ప్రభుత్వం పలు అభివృద్ధి పనులకు ఉపాధి హామీ నిధులు కేటాయించింది. మార్చి నెలాఖరులోగా ఆయా పనులు పూర్తి చేయాల్సి ఉంది. కానీ అన్నిచోట్లా మందకొడిగా జరుగుతున్నాయి. గడువులోగా చేయకపోతే నిధులు వెనక్కి వెళ్లిపోయే అవకాశముంది. ఏప్రిల్ నుంచి వీబీ జీ రామ్‌జీగా పథకం మారనుంది. ఇంతలోగా పనులు చేపట్టి, ఏళ్లుగా ప్రజలు పడుతున్న ఇబ్బందులు తీర్చాలని కోరుతున్నారు.

బొబ్బిలి పంచాయతీరాజ్ డివిజన్‌లోని బొబ్బిలి, రాజాం, గజపతినగరం నియోజకవర్గాల్లో పల్లెపండగ- 1, 2 కింద 2,423 పనులు మంజూరయ్యాయి. వీటిని పూర్తిచేయడానికి రూ.287.34 కోట్లు కేటాయించారు. వీటిలో ఎక్కువగా సిమెంటు రహదారులు, కాలువలు ఉన్నాయి. మొదటి విడత పనులు 90 శాతం పైగా చేశారు. రెండో విడత ఇంకా చాలాచోట్ల మొదలుపెట్టలేదు. వీబీ జీరామ్‌జీ అమల్లోకి వచ్చేలోగా పూర్తికాకపోతే నిధులు మురిగిపోయే ప్రమాదముంది. ఆ తర్వాత కొత్త నిబంధనల మేరకు చేయాల్సి ఉంటుంది.

బొబ్బిలి మండలం గోపాలరాయుడు పేట పంచాయతీ రాజుపేట పెంటవీధిలో రూ.4 లక్షలతో సిమెంటు రోడ్డు మంజూరైంది. కోమటిపల్లి ప్రధాన వీధిలో సుమారు 200 మీటర్ల రహదారికి నిధులు కేటాయించారు. ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదు.

బొబ్బిలి మండలం గోపాలరాయుడుపేట పంచాయతీ రాజుపేట ఎస్సీ కాలనీలో రూ.6.50 లక్షలతో సీసీ రహదారి మంజూరు చేశారు. ఇంతవరకు పనులు ప్రారంభించలేదు.

బిల్లుల విడుదల్లో తీవ్ర జాప్యం..

ఇంతవరకు చేసిన పనులకు సంబంధించి బిల్లులు ఎప్పటికప్పుడు రాకపోవడం పనుల ఆలస్యానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. పెద్దమొత్తంలో పెండింగ్ ఉండిపోవడంతో గుత్తేదారులు పూర్తిగా వెనుకడుగు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో డీఈ నుంచి ఇంజినీరింగ్ సహాయకులంతా ఆన్‌లైన్‌లో బిల్లులు అప్‌లోడ్ చేయడంలో తలమునకలయ్యారు. ఇటీవల కొంతమొత్తం చెల్లింపులు జరిగాయి. అధికారులు ఒత్తిడి తేవడంతో కొంతమేర పనులు మొదలుపెట్టారు. కానీ ఇంకా పూర్తిస్థాయిలో రావాల్సిఉంది. ఒక్క బొబ్బిలి నియోజకవర్గంలోనే రూ.12.50 కోట్లు మేర బకాయి ఉన్నట్లు చెబుతున్నారు. మిగతా నియోజకవర్గాల్లోనూ అదేస్థాయిలో ఉంది.

నియోజకవర్గం	పనులు	పూర్తయినవి	కేటాయించిన నిధులు (రూ. కోట్లలో)
బొబ్బిలి	876	421	96.76
రాజాం	479	342	80.58
గజపతినగరం	1098	560	110.00

పురోగతిలో ఉన్నవి చేస్తాం..

మంజూరైన పనుల్లో పురోగతిలో ఉన్నవి మార్చి నెలాఖరు నాటికి పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. మండల ఇంజినీర్లు, సచివాలయాల్లో పనిచేస్తున్న ఇంజినీరింగ్ సహాయకులు గుత్తేదారులతో పదేపదే చెబుతున్నారు. ప్రభుత్వ నిబంధనలు అనుసరించి, నాణ్యతా ప్రమాణాలు పాటించి సిమెంటు రహదారులు, కాలువలు నిర్మిస్తున్నారు. ఒక పంచాయతీలో 20 పనులకు మించకూడదని ప్రభుత్వం విధించిన నిబంధన కొంతమేరకు అడ్డంకిగా మారింది. – రమణమూర్తి, ఈఈ, పంచాయతీరాజ్‌శాఖ, బొబ్బిలి డివిజన్

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి- 80085 74348

? రామభద్రపురంలో రహదారి పక్కన చెత్త ఉంది. ఇబ్బంది పడుతున్నాం - **స్థానికులు**

✦ చెత్త తొలగించడానికి చర్యలు తీసుకుంటాం. - **సూరిబాబు, ఈవో** – రామభద్రపురం

? రాజాం పట్టణం పరిధి సారథి రోడ్డులోని ఆశ్రమం దగ్గర కాలువలో చెత్త పేరుకుపోయింది. - **స్థానికులు** ✦ చెత్తను తొలగింపజేస్తాం. - **ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్** – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

? మురపాక గ్రామంలో కాలువల్లో వ్యర్థాలతో పేరుకుపోయాయి. దుర్గంధం వస్తోంది. - **స్థానికులు** ✦ పారిశుద్ధ్య పనులు చేపడతాం. - **విజయ్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో** – న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

రోడ్డు కష్టాలు తీరాయ్

స్పందనకు వందనం

గంట్యాడ గ్రామీణం: బోనంగి గ్రామం నుంచి ఉన్నత పాఠశాలకు వెళ్లే రహదారిలో ప్రమాదకరంగా గోతులు ఏర్పడ్డాయి. విద్యార్థుల అవస్థలపై వార్త ప్రచురితమవడంతో మంత్రి కొండపల్లి ఆదేశాలతో రోడ్డు నిర్మాణానికి అధికారులు చర్యలు చేపట్టారు.

మూగజీవాల గొంతెండుతోంది

సంతకవిటి మండలం గుళ్లసీతారాంపురం పశువైద్యశాల వద్ద ఏర్పాటు చేసిన నీటితొట్టిలో నీరు లేదు. రైతులు ఇక్కడకు రోజూ పెద్ద సంఖ్యలో మూగజీవాలను తీసుకొస్తుంటారు. వేసవి రావడంతో ఇబ్బంది ఎదురవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మందరాడ, గుళ్లసీతారాంపురం, ఎస్.రంగరాయపురం, తలతంపర, వాల్తేరు, గోవిందపురం, పుల్లిట గ్రామాల్లో వీటిని నిర్మించారు. అన్నిచోట్లా ఇదే సమస్య. తొట్టెల్లో నీరు పెట్టే బాధ్యత పంచాయతీలదేనని, చర్యలు తీసుకుంటామని ఏపీవో ఆర్.హరనాథ్ తెలిపారు. – న్యూస్‌టుడే, సంతకవిటి

భవనం శిథిలం.. విధులకు భయం

రామభద్రపురం, రొంపల్లి, కొట్టక్కి, పాతరేగ, ఆరికతోట గ్రామాల్లో పశువైద్య భవనాలు శిథిలమయ్యాయి. రామభద్రపురంలో స్లాబు పెచ్చులూడుతోంది. బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వర్తిస్తున్నారు. రొంపల్లిలో భవనం కూలే స్థితిలో ఉండటంతో ఎదురుగా ఉన్న సచివాలయంలో ఉంటున్నారు. విషయం బొబ్బిలి పశుసంవర్ధక శాఖ ఏడీ విష్ణు వద్ద ప్రస్తావించగా.. నియోజకవర్గంలోని రామభద్రపురం, ఆరికతోట, పక్కి, రొంపల్లి గ్రామాల్లో కొత్తభవనాలు అవసరమని, మరో 15 భవనాలు శిథిలమయ్యాయని ఉన్నతాధికారులకు తెలిపామన్నారు. – న్యూస్‌టుడే, రామభద్రపురం

ఆరోగ్య కేంద్రానికి రక్షణ కరవు

రాజాం పట్టణ పరిధిలోని డోలపేటలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రహరీ లేకపోవడంతో రక్షణ కరవైంది. రెండేళ్ల కిందట రూ.80 లక్షలతో ఆసుపత్రి భవనాన్ని నిర్మించారు. ప్రహరీ మాత్రం మధ్యలో వదిలేశారు. పశువులు లోపలికి ప్రవేశిస్తున్నాయని, ఇబ్బందులు పడుతున్నామని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రహరీని నిర్మించాలని కోరుతున్నారు. విషయం ఆరోగ్య కేంద్రం ఇన్‌ఛార్జి డాక్టర్ కిరణ్‌కుమార్ వద్ద ప్రస్తావించగా.. పురపాలిక కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

నాణ్యత నవ్వుతోంది

మెరకముడిదాం మండల వెలుగు, రెవెన్యూ కార్యాలయాల ఆవరణలో సిబ్బంది కోసం నిర్మిస్తున్న మరుగుదొడ్లలో నాణ్యత కొరవడుతోంది. స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా రూ.6 లక్షల వీటికి కేటాయించారు. వాస్తవంగా మట్టితో చేసే, కాల్చిన ఇటుకలు వినియోగించాల్సి ఉండగా.. నాణ్యతలేని సిమెంటు ఇటుకలతో నిర్మిస్తున్నారు. కేవలం మూడు అడుగుల లోతులో సెప్టిక్ ట్యాంకు తీశారు. స్లాబులో ఇనుపరాడ్లు తేలిపోయాయి. పరిశీలించి, బిల్లులు నిలుపుదల చేస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివబాబు తెలిపారు. – న్యూస్‌టుడే, మెరకముడిదాం

ఆదమరిస్తే అగాధమే

సంతకవిటి మండలం మల్లయ్యపేట సమీపంలో నారాయణపురం కుడి ప్రధాన కాలువపై కల్వర్టు శిథిలావస్థకు చేరుకుంది. రక్షణగోడలు విరిగిపోయి ప్రమాదకరంగా తయారైంది. మల్లయ్యపేట- హొంజరాం, మల్లయ్యపేట- కావలి రహదారులకు ఈ మార్గం నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు. విషయం ఏఈ రాంబాబు వద్ద ప్రస్తావించగా.. ప్రతిపాదనలు పంపామని తెలిపారు. – న్యూస్‌టుడే, సంతకవిటి

ముగిసిన చిన్నమ్మతల్లి పండగ

రామభద్రపురం, న్యూస్‌టుడే: రామభద్రపురంలోని చిన్నమ్మతల్లి గ్రామదేవత పండగ బుధవారం ముగిసింది. అంజలి రథంపై పూజారిని కూర్చోబెట్టి ఊరేగించారు. వేలాది మంది భక్తులు చిన్నమ్మతల్లి ఘటాలను ఆలయంలో పెట్టారు. సర్పంచి రవ్వాఈశ్వరరావు, ఉప సర్పంచి చింతల రామకృష్ణ తదితరులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

ఘనంగా ఎల్లమ్మ జాతర

గుర్ల: పల్లిగండ్రేడు జాతరలో జనసందోహం

గుర్ల, న్యూస్‌టుడే: గుర్ల మండలం పల్లిగండ్రేడులో ఎల్లమ్మ జాతర బుధవారం ఘనంగా జరిగింది. అమ్మవారిని దర్శించుకునేందుకు సమీప గ్రామల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సిరిమానుపై పూజారి రామప్పడుని కూర్చోబెట్టి మూడు సార్లు తిప్పారు. ✦ **మెంటాడ:** పెదమేడపల్లి గ్రామంలో సిరుల ఎల్లమ్మ సిరిమానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పూజారి రాయి సింహాచలం సిరిమాను అధిరోహించారు. అమ్మవారి గద్దె వద్ద పసుపు, కుంకుమ, నవధాన్యాలు, సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ కమిటీ, పెదమేడపల్లి ఎంప్లాయీస్ అండ్ యూత్ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ✦ **గజపతినగరం:** మరుపల్లి గ్రామంలో ఎల్లమ్మ జాతర సందర్భంగా సిరిమానోత్సవం ఘనంగా జరిగింది. పూజారులు రుద్రాక్షల సత్యనారాయణ, కర్ణకోట కసవయ్య సిరిమానును అధిరోహించి మూడుసార్లు ప్రదక్షిణ చేశారు.

డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని రేషన్ దుకాణాల డీలర్లు కోరారు. ఈ మేరకు బుధవారం తహసీల్దారు శ్రీనుకు వినతిపత్రం అందజేశారు. బియ్యం నిల్వచేసే గోదాము వద్ద తూనిక యంత్రం లేకపోవడంతో తూకం వేయకుండా బియ్యం ఇస్తున్నారని, యంత్రాన్ని బాగు చేయాలని కోరారు. గోదాము ఇన్‌ఛార్జిని తహసీల్దారు కార్యాలయానికి పిలిపించారు. తూకం వేసి బియ్యం బస్తాలు ఇవ్వాలని సూచించారు. అనంతరం డీలర్లతో మాట్లాడారు. ప్రభుత్వ ధరలకు మించి విక్రయించడం నేరమన్నారు. సీఎస్‌డీటీ సాయికృష్ణ ఉన్నారు.

8న మిగులు సీట్ల భర్తీ.. వంగర: మడ్డువలస డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 6 నుంచి 10 తరగతుల వరకు మిగులు సీట్ల భర్తీకి మార్చి 8న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ జె.రాధిక తెలిపారు. ఈ మేరకు బుధవారం ప్రకటన విడుదల చేశారు.

ఈదురుగాలులు.. అన్నదాతకు అవస్థలు

బాడంగి: కోడూరులో నేలకొరిగిన మొక్కజొన్న పంట

బాడంగి, న్యూస్‌టుడే: బాడంగి మండలం కోడూరులో బుధవారం సాయంత్రం వీచిన ఈదురుగాలులకు రైతు కొల్లి సత్యానికి చెందిన మొక్కజొన్న పంట పూర్తిగా నేలమట్టమైంది. మరో వారం రోజుల్లో పంట కోయనుండగా సుమారు 50 సెంట్ల విస్తీర్ణంలో పాడైందని రైతు ఆందోళన చెందుతున్నారు. ✦ **గజపతినగరం, దత్తిరాజేరు:** భారీ గాలులతో కూడిన వర్షానికి బుధవారం గజపతినగరం, దత్తిరాజేరు మండలాల్లో పిడిశీల, సీతారాంపురం తదితర గ్రామాల్లో మొక్కజొన్న పంట నేల కొరిగిందని, చేతికందే సమయంలో తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

జనసేనలో పలువురి చేరిక

గజపతినగరం, న్యూస్‌టుడే: గజపతినగరం నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి ఎం.సురేష్ ఆధ్వర్యంలో జామి మండలానికి చెందిన వైకాపా నీటి సంఘం ఉపాధ్యక్షుడు గౌరినాయుడుతో పాటు పలువురు కార్యకర్తలు జనసేనలో చేరారు. నాయకులు రాంబాబు, ఆదినారాయణ, బాలకృష్ణ, విశ్వనాథ్, శివాజీ తదితరులు పాల్గొన్నారు. ✦ జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పిలుపు మేరకు ప్రారంభించిన తొలివిడత సభ్యత్వ నమోదులో భాగంగా పలువురు యువకులు సభ్యత్వం తీసుకున్నారని నాయకులు తెలిపారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మహిళలకు గాయాలు

బొండపల్లి: మండలంలోని బిల్లలవలస కూడలి వద్ద విద్యుత్తు స్తంభాన్ని బుధవారం వ్యాన్ ఢీకొంది. ఆ తీగలు తగలడంతో సమీపంలో ఉన్న ఓ మహిళ గాయపడింది. ఘటనలో మూడు బైక్‌లు ధ్వంసమయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మహేష్ తెలిపారు. ✦ **రాజాం:** పోలిపల్లి పైడితల్లి అమ్మవారి జాతరలో మంగళవారం రాత్రి భారీగా మందుగుండు కాల్చారు. ప్రమాదవశాత్తు తారాజువ్వ దూసుకెళ్లడంతో పురపాలిక పరిధిలోని డోలపేటకు చెందిన శ్రీదేవి ముఖంపై గాయాలయ్యాయి. స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించారు. ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చీపురుపల్లి మండలం కర్లాంలో మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ, గ్రామపెద్దల సహకారంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించనున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు బీవీ గోవిందరాజులు బుధవారం తెలిపారు. ✦ **గరివిడి, న్యూస్‌టుడే:** గరివిడి మండలం వెదుళ్లవలసలో మానవీయత స్వచ్ఛంద సంస్థ, పుష్పగిరి కంటి ఆసుపత్రి సహకారంతో బుధవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. 146 మందికి పరీక్షలు చేయగా.. 42 మందికి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించారు. మానవీయత సంస్థ అధ్యక్షుడు బీవీ గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆపన్న హస్తం

గంట్యాడ గ్రామీణం: ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలోనే నిజమైన సంతృప్తి ఉంటుందని తెదేపా నాయకులు అర్జునమహేశ్వరరావు, రామునాయుడు అన్నారు. బుడతనాపల్లి గ్రామంలో కొర్నాన అప్పలనాయుడు ఇటీవల విద్యుదాఘాతానికి గురై మృతిచెందారు. అతని భార్య పైడిరాజుకు యూత్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రూ.1,26,000 ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండును అందించారు.

పని కల్పించడంపై దృష్టిపెట్టండి

బాడంగి: బాడంగి ఉపాధిహామీ కార్యాలయంలో సిబ్బందితో ఏపీవో సాయిరాం బుధవారం సమీక్ష నిర్వహించారు. ప్రతి గ్రామంలో 100 రోజుల పనులు కల్పించడంపై క్షేత్ర సహాయకులు దృష్టి సారించాలని, పని ప్రదేశాల్లో సదుపాయాలు ఉండేలా చూడాలని సిబ్బందికి సూచించారు.

నేలకూలిన విద్యుత్తు స్తంభం

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: మర్రివలసలో బుధవారం ఈదురుగాలులకు విద్యుత్తు స్తంభం నేలకొరిగింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

టి.బూర్జవలసలో శివలింగ ప్రతిష్ఠ

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: మండలంలోని టి.బూర్జవలసలో ఉమారామలింగేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవ పూజలు బుధవారం జరిగాయి. శివలింగాన్ని ప్రతిష్ఠించారు. మాజీ ఎమ్మెల్సీ రఘువర్మ, పలువురు నాయకులు పాల్గొన్నారు. భక్తులు పెద్దఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు.

వేంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు

గుర్ల, న్యూస్‌టుడే: గుర్ల మండలం కొండగండ్రేడులో వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ బుధవారం ఘనంగా జరిగింది. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీనివాసానంద సరస్వతి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. భక్తులకు పలు మంచి విషయాలు చెప్పారు. కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

రహదారుల నిర్మాణం పూర్తిచేయాలి

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: బొబ్బిలి మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధిహామీ నిధులతో నిర్మిస్తున్న సిమెంటు రహదారులను పంచాయతీరాజ్ డీఈ సీహెచ్‌వీ అప్పారావు, ఏఈ రాజశేఖర్ బుధవారం పరిశీలించారు. దిబ్బగుడివలస, కోమటిపల్లి రహదారుల పనులు తనిఖీ చేశారు. కొలతలు వేశారు. కోమటిపల్లి నుంచి వెన్నుల బుచ్చింపేటకు తారు రోడ్డు మంజూరైందని, పనులు చేపడతామని తెలిపారు. మార్చి నెలాఖరుకు మొత్తం పూర్తి చేయాలని గుత్తేదారులు, సిబ్బందికి ఆదేశించారు.

ఆయుర్వేద వైద్య సేవలు వినియోగించుకోవాలి

రేగిడి, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆయుర్వేద వైద్యం ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యమని, సేవలను వినియోగించాలని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలల విశాఖపట్నం జోన్-1 రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ కయ్యపు శ్రీనివాసులు అన్నారు. బుధవారం రేగిడి మండలం ఖండ్యాం ఆయుర్వేద వైద్యశాలను తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న సేవలు, మందులను పరిశీలించారు. దస్త్రాలు చూశారు. ఆసుపత్రిలో ఓపీ పెంచాలని ఆదేశించారు. వైద్యాధికారి ఎం.సునీల్‌కుమార్ ఉన్నారు.

పర్యటన విజయవంతానికి పిలుపు

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనను పార్టీ శ్రేణులంతా కలిసి విజయవంతం చేయాలని తెదేపా రాష్ట్రకార్యదర్శి కిమిడి. రామ్‌మల్లిక్‌నాయుడు అన్నారు. జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు పి.బలరాం, చీపురుపల్లి ఆర్ఈసీఎస్ మాజీ అధ్యక్షుడు డి.రామచంద్రుడు, పార్టీ గరివిడి మండలాధ్యక్షుడు ఎస్.సురేష్‌బాబు తదితరులతో కలిసి పైలపేట గ్రామంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు.

జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి అవంతీస్ సెయింట్ థెరెసా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి జె.అభిలాష్ జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ జె.బాలభాస్కరరావు బుధవారం తెలిపారు. ఈ నెల 24న జేఎన్‌టీయూ గురజాడ స్పోర్ట్స్ కౌన్సిల్ నిర్వహించిన అంతర కళాశాలల పోటీల్లో 54 కిలోల విభాగంలో అభిలాష్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చాడన్నారు. ఒడిశా రాష్ట్రం జలంధర్‌లో మార్చి 16 నుంచి 20 వరకు జరగనున్న పోటీల్లో జేఎన్‌టీయూ తరఫున పాల్గొననున్నాడని చెప్పారు. విద్యార్థిని ఉపప్రిన్సిపల్ బి.వెంకట రమణ, ఏవో అనిల్ కుమార్ అభినందించారు.

క్రీడా పోటీల్లో గ్రీష్మ కుమారుడి సందడి

విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్రీడాపోటీలు బుధవారం రెండో రోజు ఉత్సాహంగా జరిగాయి. ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ తన కుమారుడిని తీసుకొచ్చారు. ఆటకు ముందు గ్రౌండ్‌లో వార్మప్ చేస్తుండగా.. కుమారుడు ఆమె వెనుక పరుగులు తీశాడు. తల్లి గ్రీష్మ క్రికెట్ ఆడటానికి వెళ్తుండగా.. బుడిబుడి అడుగులు వేసుకుంటూ బ్యాటు పట్టుకుని వెనుక వెళ్తుంటే ప్రజాప్రతినిధులంతా చూసి కాసేపు ఎత్తుకుని ముద్దుచేశారు. – ఈనాడు, అమరావతి

హిందీ పరీక్షలో ప్రతిభ

జిల్లాస్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులు

గరివిడి, న్యూస్‌టుడే: హిందీ సేవా సదన్ (అనంతపురం) జనవరి 25న విజయనగరంలో జిల్లాస్థాయి హిందీ ప్రతిభ పరీక్ష నిర్వహించింది. దీనికి సంబంధించిన ఫలితాలను బుధవారం విడుదల చేశారు. ఇందులో గరివిడి మండలం అర్తమూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఎనిమిదో తరగతి, ఆరో తరగతి విద్యార్థులు పి.నీరజ, టి.సాయికుమార్ జిల్లాస్థాయిలో ప్రథమ, ద్వితీయస్థానాలు సాధించారు. వీరిని హిందీ ఉపాధ్యాయుడు ఎస్.రామచంద్ర వర్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

కన్నెత్తి చూడండి.. కష్టాలు తీర్చండి

– న్యూస్‌టుడే- రాజాం పట్టణం

★ పురపాలక సంఘం : రాజాం
★ వార్డు : 2
★ మొత్తం జనాభా : 1,799 మంది
★ నివాసగృహాలు : 610
★ ప్రాంతాలు: పొనుగుటివలస ప్రారంభ వీధి, లావేటి వీధి, వినాయకనగర్, మారుతీనగర్ 5వ లైన్, ఎస్సీ కాలనీ, రవీంద్రభారతీ లైన్

రాజాం పురపాలిక పరిధి రెండో వార్డులో సమస్యలు తిష్ఠ వేశాయి. కనీస మౌలిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాగునీరు, రహదారులు, కాలువలు తదితర సమస్యలు వేధిస్తున్నాయి. ప్రభుత్వాలు మారినా తమ అవస్థలు తీరడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పురపాలక సంఘానికి ఇప్పటివరకు ఎన్నికలు జరగకపోవడంతో అభివృద్ధికి నోచుకోవడంలేదు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, అన్నీ పరిష్కరిస్తామని కమిషనర్ ఆకురాతి రామచంద్రరావు తెలిపారు.

రహదారి, కాలువలు లేని మారుతీనగర్ 5వ లైన్

అన్నీ సమస్యలే..

✦ పొనుగుటివలస- సంతకవిటి ప్రధాన రహదారిలోని చెరువులో పనికిరాని మొక్కలు పెరిగాయి. దుర్వాసనతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ✦ వినాయకనగర్‌లో మట్టి రహదారే దిక్కు. కాలువలు, తాగునీటి సదుపాయాలు లేవు. ✦ మారుతీనగర్ 5వ లైన్‌లో కాలువలు, రోడ్డులు లేవు. ✦ లావేటి, ప్రధానవీధుల్లో మురుగుకదలక దోమలు, ఈగలతో ఇబ్బంది పడుతున్నారు. ✦ మారుతీనగర్ 5వ లైన్‌లో పాఠశాలకు ప్రహరీ లేక పరిసరాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి.

పైడితల్లి ఉత్సవం ముగింపు

రాజాం పట్టణం: ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం రాజాం పోలిపల్లి పైడితల్లి అమ్మవారి జాతర చివరి రోజు మంగళవారం అర్ధరాత్రి బాణసంచా కాల్చి ఉత్సవం ముగించారు. భారీ మందుగుండు సామగ్రి కాల్చారు. ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

జాతరలో తప్పిన పెను ప్రమాదం

రాజాం, న్యూస్‌టుడే: పోలిపల్లి పైడితల్లి అమ్మవారి జాతరలో చిన్నారులకు పెను ప్రమాదం తప్పింది. మంగళవారం అర్ధరాత్రితో అధికారికంగా జాతర పూర్తయినా.. బుధవారం భారీగానే జనం వచ్చారు. చిన్నారులు జారుడుబల్లలతో ఆడుకునేందుకు వెళ్లారు. సాంకేతిక లోపంతో జారుడుబల్లల్లోని గాలి వదిలేసింది. సుమారు 10 మంది చిక్కుకున్నారు. తల్లిదండ్రులు, స్థానికులు అప్రమత్తమై రక్షించారు. అందరూ సురక్షితంగా బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

నేటి నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు.. మెంటాడ: మెంటాడలోని కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ 20వ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం నుంచి జరగనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. వచ్చేనెల 2 వరకు జరుగుతాయన్నారు. మొదటి రోజు పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు

SSC (10వ తరగతి) ఒరిజినల్ మార్క్స్ మెమో పోయినది
విజయనగరం జిల్లా, బొబ్బిలి, నా పేరు EDUBILLI SRIVALLI D/o EDUBILLI SRINIVASA RAO, నేను పని నిమిత్తం ఇంటి నుండి బయల్దేరితిని. బ్యాగ్‌తో సహా బొబ్బిలి కాంప్లెక్స్‌లో నా యొక్క SSC (10వ తరగతి) సర్టిఫికెట్ (Marks Memo Roll No: 2302114232) పోయినది. ఎంత వెతికినా దొరకలేదు. దయచేసి ఎవరికైనా ఆ సర్టిఫికెట్ దొరికితే ఈ క్రింది సెల్ నెంబర్‌కు కాల్ చేసి ఇచ్చినట్లయితే తగిన బహుమానం అందిస్తాము.
సెల్ నెంబర్: 6304236321

(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

పడినా పర్లేదు.. పైనే కూర్చుంటాం

ఈ చిత్రాన్ని చూశారా.. ఎంత ప్రమాదకరంగా ఉందో కదూ.. విజయనగరంలోని కలెక్టరేట్ కూడలి మీదుగా కొందరు యువకులు ఓ వ్యాన్‌పై ఇలా వెళ్తూ కనిపించారు. వెనుక వైపున కూర్చునేందుకు స్థలం ఉన్నా పైనే ఎక్కారు. ఏమాత్రం అదుపుతప్పినా.. వాహనదారుడు ఒక్కసారిగా బ్రేక్ వేసినా పైనున్న ముగ్గురికీ ముప్పు తప్పదు. ట్రాఫిక్ పోలీసులు ఇలాంటివి పరిశీలించాల్సి ఉంది. – న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

సీతారాంపురంలో కోటమ్మ సిరిమాను చెట్టు గుర్తింపు

సిరిమాను చెట్టు వద్ద పూజారులు, పెద్దలు, ఆలయ ఈవో

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రసిద్ధి చెందిన కొట్టాం గ్రామంలో కొలువైన కోటమ్మ సిరిమానోత్సవానికి సంబంధించిన సిరిమానును బుధవారం వేపాడ మండలం సీతారాంపురంలో పెద్దలు గుర్తించారు. ఆవగడ్డ ఈశ్వరరావు వ్యవసాయ కల్లంలో పాసి చెట్టును గుర్తించి, ప్రత్యేక పూజలు చేశారు. తరలించడానికి ముహూర్తం నిర్ణయించారు.

వైభవంగా ఎల్లమ్మ జాతర

అలంకరణలో అమ్మవారు

డెంకాడ, జామి, న్యూస్‌టుడే: డెంకాడ మండలంలోని పెదతాడివాడలో కొలువుదీరిన ఎల్లమ్మ తల్లి జాతర బుధవారం వైభవంగా జరిగింది. తెల్లవారుజాము నుంచి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. తల్లికి పసుపు, కుంకుమ, చీరలు, కోడి గుడ్లతో మొక్కులు చెల్లించారు. సాయంత్రం పూజారి ఎల్లయ్యను గ్రామంలో ఊరేగించారు. అనంతరం అగ్ని గుండం తొక్కారు. ❖ జామి మండలం భీమసింగిలో తీర్థం నిర్వహించారు. ఏఎస్పీ సౌమ్యలత దర్శించుకున్నారు.

పెదతాడివాడలోని ఎల్లమ్మ గుడి వద్ద బారులుదీరిన భక్తులు

చెత్త సేకరణకు ఇవిగో రిక్షాలు

కొత్తవలస: 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర'లో భాగంగా ప్రజల నుంచి చెత్త సేకరణ కోసం జిల్లాలోని పంచాయతీలకు 581 రిక్షాలను కేటాయించగా, కొత్తవలస మండలానికి కేటాయించిన 21 రిక్షాలు స్థానిక కార్యాలయానికి చేరుకున్నాయి. వీటితో పాటు 126 బుట్టలు సమకూర్చారని ఇన్‌ఛార్జి ఎంపీడీవో నాగేంద్ర ప్రసాద్ తెలిపారు.

తెరపై ఈనాడు

✧ ఎస్వీఎస్: అనగనగా ఒక రాజు ✧ శ్రీకృష్ణ: కపుల్ ఫ్రెండ్లీ ✧ ఆదిత్య: నిలవే ✧ లీలామహల్: నారీ నారీ నడుమమురారీ, మనసంతా నువ్వే ✧ రంజనీ స్క్రీన్-1: హేయ్ బల్వంత్ ✧ శివరంజనీ స్క్రీన్-2: మన శంకరవరప్రసాద్ గారు, నవాబ్ కాఫీ ✧ హిమగిరి: మన శంకర వరప్రసాద్‌గారు ✧ సప్తగిరి: హేయ్ బల్వంత్ – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

క్రీడాకారులతో ఆటలాడొద్దు!

కళాశాలల్లో కానరాని మైదానాలు

ఎస్.కోటలో అధ్వానంగా మైదానం

– న్యూస్‌టుడే, నెల్లిమర్ల, ఎస్.కోట, డెంకాడ

క్రీడలంటే ఆసక్తి.. పతకాలు సాధించాలన్న పట్టుదల ఉన్నా.. సౌకర్యాలు లేకపోవడంతో కొందరు విజయాలకు దూరమవుతున్నారు. నెల్లిమర్ల, ఎస్.కోట నియోజకవర్గాల్లోని పలు జూనియర్ కళాశాలల్లో మైదానాలు కానరావడం లేదు. ఉన్నచోట మౌలిక సదుపాయాలు దూరమయ్యాయి.

ఇదీ పరిస్థితి.. ఆరు కళాశాలల్లో 3 వేల మందికిపైగా చదువుతున్నారు. వీరిలో క్రీడల పట్ల ఆసక్తి ఉన్నవారు ఎక్కువ మందే ఉన్నారు. ఆయా విద్యాలయాల్లో మైదానాలున్నా.. సదుపాయాలు, పూర్తిస్థాయిలో క్రీడా సామగ్రి లేదు. వ్యాయామ అధ్యాపకులూ లేరు.

ఎక్కడ ఎలా.. నెల్లిమర్ల, డెంకాడ, పూసపాటిరేగ మండలాల్లోని జూనియర్ కళాశాలల్లో ఉన్న మైదానాలు విద్యార్థులకు సరిపడేలా లేవు. నెల్లిమర్లలో సుమారు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఉండేది. పర్యవేక్షణ కొరవడడంతో స్థానికులు కొందరు అర ఎకరా స్థలాన్ని క్రమంగా ఆక్రమించేశారు. ఎస్.కోట, కొత్తవలస, వేపాడ ప్రాంతాల్లో మైదానాలున్నా.. మట్టి కారణంగా సాధనకు వీల్లేని విధంగా ఉన్నాయి. క్రీడాకారుల దుస్థితిని చూసి ఎస్.కోటలో ఇటీవల కొందరు యువకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి మైదానాన్ని బాగు చేసేందుకు చర్యలు ప్రారంభించారు.

వికాస కేంద్రాలేవీ? క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రతి నియోజకవర్గానికీ ఒక క్రీడా వికాస కేంద్రం ఏర్పాటు చేయాలని 2018లో అప్పటి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికీ అది కలగానే మిగిలింది. నెల్లిమర్ల నియోజకవర్గంలో డెంకాడ మండలం మోదవలస వద్ద మినీ స్టేడియం నిర్మించేందుకు పనులు ప్రారంభించి అసంపూర్తిగా వదిలేశారు. ఎస్.కోటకు సంబంధించి కొత్తవలసలో కనీసం చర్యలే ప్రారంభించలేదు. నిధుల లేమే ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

ప్రభుత్వం దృష్టికి సమస్యలు.. జూనియర్ కళాశాలల్లో క్రీడా నిపుణుల ఖాళీలను భర్తీ చేయాల్సి ఉంది. కొన్నిచోట్ల సబెక్టు అధ్యాపకులను కేటాయిస్తున్నాం. అన్నిచోట్లా మైదానాలున్నాయి. సామగ్రిని అందుబాటులో ఉంచాం. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన సదుపాయాలు కల్పిస్తాం. – తవిటినాయుడు, డీఐఈవో, విజయనగరం

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: అంగన్‌వాడీలకు జీతాల పెంపు, వేసవి సెలవుల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు కె.ప్రభావతి, బి.పైడిరాజు డిమాండు చేశారు. కలెక్టరేట్ వద్ద కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో బుధవారం మాట్లాడారు. కనీస వేతనం కింద రూ.26 వేలు ఇవ్వాలని, మెనూ ఛార్జీలు పెంచాలని, ఇంటి అద్దెలు, విద్యుత్తు బిల్లులు, డీఏలు చెల్లించాలన్నారు. కార్యకర్తలకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. గౌరవాధ్యక్షురాలు వి.లక్ష్మి, నాయకులు శాంతి, ధనలక్ష్మి, కుమారి, కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికితీయాలి

బహుమతులు పొందిన వారితో జేవీవీ నాయకులు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎరుకొండ ఆనంద్, మిరియాల కృష్ణారావు పేర్కొన్నారు. గురజాడ పాఠశాలలో బుధవారం జిల్లాస్థాయి పోటీలు నిర్వహించారు. కళాశాల స్థాయిలో ప్రథమ విజేతగా నిలిచిన ఎం.డి.ఆయేషాకు రూ.5 వేలు, ద్వితీయ స్థానం సాధించిన ఆర్.సాయిదీపికకు రూ.3 వేలు, తృతీయ స్థానం పొందిన బి.శర్వాణికి రూ.2 వేలతో పాటు ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందించారు. పాఠశాల స్థాయిలో ఎ.జాహ్నవి, కె.లహరి, జి.హరి తొలిమూడు స్థానాల్లో నిలవగా.. రూ.2000, రూ.1500, రూ.1000 చొప్పున ఇచ్చారు. వీరంతా ఈనెల 28న గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆనంద్ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం	80089 02900
విజయనగరం గ్రామీణం	80085 74317
ఎస్.కోట	8008574326
భోగాపురం	70959 54646

?: మలిచర్లలో పూర్తిస్థాయిలో వీధి దీపాలు వెలగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. - స్థానికులు ● సిబ్బందిని పంపించి, బాగు చేయిస్తాం. - శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ – న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

?: తోటపాలెంలో పశువుల సంచారం ఎక్కువగా ఉంది. - కిశోర్, స్థానికుడు ● సిబ్బందిని పంపించి, చర్యలు తీసుకుంటాం. - కె.సాంబమూర్తి, ప్రజారోగ్య అధికారి – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

తుప్పల తొలగింపు

స్పందనకు వందనం

విజయనగరం పట్టణం: నగరంలోని ఆరో డివిజన్ జగన్నాథనగర్ ప్రాంతంలో ఉన్న ఖాళీ స్థలంలో వ్యర్థాలు పేరుకుపోవడం, తుప్పలు పెరగడంపై 'ఈనాడు'లో ఈనెల 20న ప్రచురితమైన చిత్రవార్తకు అధికారులు స్పందించి, శుభ్రం చేశారు. ✻ నగరపాలిక పరిధిలోని గౌడ వీధిలో కాలువలపై పలకలు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతుండడంపై 'ఈనాడు'లో వచ్చిన వార్తకు అధికారులు స్పందించి, బుధవారం సిమెంటు పలకలు ఏర్పాటు చేశారు. ✻ కంటుభుక్తవారి వీధిలో కల్వర్టు ధ్వంసమైందని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు ఫిర్యాదు చేయగా.. ఈఈ ప్రసాద్ స్పందించి, బాగు చేయించారు.

కాలువలు శుభ్రం

ఎల్.కోట, న్యూస్‌టుడే: సీతారాంపురంలో కాలువలను శుభ్రం చేయాలని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా'కు ఫిర్యాదు చేశారు. డిప్యూటీ ఎంపీడీవో కుమార్ స్పందించి వ్యర్థాలను తొలగింపజేశారు.

భవన నిర్మాణం ప్రారంభం

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: ఎల్.కోట ప్రాథమిక పాఠశాల- 2 కోసం కొత్తగా భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. పాత భవనం శిథిలస్థితికి చేరింది. విద్యార్థుల ఇబ్బందులపై 'ఈనాడు'లో పలుమార్లు కథనాలు రాగా.. ఎట్టకేలకు జిల్లా అధికారులు స్పందించారు. సమగ్ర శిక్షా విభాగం ద్వారా మంజూరైన రూ.1,35,000 నిధులతో కొత్త నిర్మాణాన్ని చేపడుతున్నట్లు ఏఈ రామచంద్రరావు తెలిపారు.

పైపు కల్వర్టు.. బోల్తా పడేట్టు

విజయనగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న పైపు కల్వర్టులు ధ్వంసమవుతున్నాయి. నిర్వహణ లేకపోవడం, ఏళ్ల నాటివి కావడంతో భారీ వాహనాల రాకపోకల సమయంలో కుంగిపోతున్నాయి. దీంతో మురుగునీరు రోడ్డెక్కుతోంది. మరోవైపు చోదకులు ప్రమాదాలబారిన పడుతున్నారు. కేఎల్‌పురంలోని సాయిలలితానగర్ కాలనీ ప్రధాన దారిలో కొన్ని నెలలుగా ఈ పరిస్థితి దర్శనమిస్తోంది.

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

అమ్మో ఆ దారిలో వెళ్లలేం

కొత్తవలస మండల కేంద్రం నుంచి సబ్బవరం వెళ్లే రోడ్డు పలుచోట్ల గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో రోజూ వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. గోతుల కారణంగా ఎప్పుడు ఏం జరుగుతుందోనని చోదకులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. సబ్బవరం- కొత్తవలస- కె.కోటపాడు రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, గుత్తేదారు త్వరలో పనులు ప్రారంభిస్తారని ఆర్‌అండ్‌బీ ఏఈ యల్లమ్మ తెలిపారు. – న్యూస్‌టుడే, కొత్తవలస

ఉద్యానం.. అధ్వానం



నగరపాలక సంస్థ పరిధిలోని 50 డివిజన్లలో 80 వరకు ఉద్యానాలున్నాయి. వాటిల్లో కొన్ని ఆక్రమణకు గురికాగా.. మరికొన్ని అభివృద్ధికి దూరమయ్యాయి. నిర్వహణ పనులు చేపట్టకపోవడంతో అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. స్థానిక పూల్‌బాగ్ కాలనీలోని బిట్- 3లో ఉన్న వాడవీధిలో కొన్ని నెలలుగా ఇదే పరిస్థితి ఉన్నా చర్యలు కొరవడుతున్నాయి. గతంలో 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.10 లక్షలతో ఈ పార్కును బాగు చేసినా వ్యర్థాలే కనిపిస్తున్నాయి. పరిశీలించి, శుభ్రం చేయిస్తామని ఏడీ సంతోష్‌కుమార్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

అక్కడ చెట్టే విద్యుత్తు స్తంభం

వేపాడ మండల కేంద్రం నుంచి ఏడు కిలోమీటర్ల దూరంలో గిరిశిఖరంపై ఉన్న మారిక గ్రామంలో విద్యుత్తు శాఖాధికారుల నిర్లక్ష్యానికి ఈ దృశ్యమే నిదర్శనం. స్థానికంగా విద్యుత్తు వెలుగులు అందించేందుకు ఇలా ఓ దీపాన్ని స్తంభానికి కాకుండా చెట్టుకు బిగించారు. దీంతో సమీపంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఏం ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కొండపైకి స్తంభం తీసుకెళ్లడం కష్టం కావడంతో ఇలా ఏర్పాటు చేసినట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు. – న్యూస్‌టుడే, వేపాడ

చినుకు పడితే చిత్తడే

నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట ప్రాంతం ప్రధాన రహదారి చిన్నపాటి వర్షం పడినా చెరువును తలపిస్తోంది. వాహన చోదకులు, పాదచారులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బుధవారం సాయంత్రం పడిన చిన్నపాటి వర్షానికి ఇలా నీరు చేరింది. దీనిపై శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉమాభాస్కరరావు మాట్లాడుతూ నీరు చేరకుండా ఉండేందుకు గతంలో చర్యలు చేపట్టామని, ఇటీవల కొందరు వ్యక్తులు అక్కడి కాలువలో మట్టి వేయడంతో ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. మళ్లీ బాగుచేయిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, జరజాపుపేట(నెల్లిమర్ల)

ప్రయాణమే వారికి పరీక్ష

ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు రవాణా కష్టాలు తప్పడం లేదు. డెంకాడ మండలంలోని పలు గ్రామాలకు బస్సు సదుపాయం లేకపోవడంతో చాలామంది ఇలా ఆటోలను ఆశ్రయిస్తున్నారు. దీంతో ప్రధాన రోడ్ల పక్కన పదుల సంఖ్యలో ప్రైవేటు వాహనాలు కనిపిస్తున్నాయి. ఒక్కో ఆటోలో 15 నుంచి 20 మంది వరకు వెళ్తున్నారు. ఈక్రమంలో తల్లిదండ్రులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి, ఆర్టీసీ సర్వీసులు తిప్పాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, డెంకాడ

నడకదారుల్లో అభివృద్ధి పరుగు

విజయనగరంలోని ఉడాకాలనీ ఫేజ్-1లో ఉన్న చెరువు గట్టుపై నడక సాగిస్తున్న మహిళలు

విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలోని చెరువులు, పార్కుల వద్దగల నడకదారులకు ఆదరణ పెరిగింది. అన్ని వర్గాల వారూ సద్వినియోగం చేసుకుంటున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఆయా ప్రాంతాలు కిటకిటలాడుతున్నాయి. ● పెద్ద చెరువు, బుచ్చెన్నకోనేరు, అయ్యకోనేరు, నీలాటి చెరువు, కోమటి చెరువుల్లో వాకింగ్ ట్రాక్‌లు ఉన్నాయి. వీటిని ఎక్కువగా వినియోగిస్తున్నారు. ● కంటోన్మెంట్, ఉడాకాలనీ ఫేజ్- 1, ఫేజ్- 2, పద్మావతినగర్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ దగ్గర, అయ్యన్నపేట, గాంధీ పార్కు, మహిళా పార్కు, జమ్ము న్యూడాల్ఫిన్ హైట్స్, పీఎస్‌ఆర్ కాలనీ దారులను బాగు చేశారు. ● గతంలో ఇక్కడ 100 వరకు చెరువులు, ఖాళీ స్థలాలు ఉండేవి. వాటిని సైతం బాగు చేస్తే వినియోగపడతామని నగరవాసులు కోరుతున్నారు. వేసవి నేపథ్యంలో త్వరలో మరిన్ని ప్రాంతాల్లో అందుబాటులోకి తీసుకొస్తామని ఏడీ పీవీ.సంతోష్‌కుమార్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

అన్నదానానికి రూ.30 వేల విరాళం

పూసపాటిరేగ: కె.అగ్రహారంలో ఎల్లమాంబ జాతరను గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి సర్పంచి కోట్ల రఘు రూ.30 వేల విరాళాన్ని అందించారు.

రావాడలో భూఆక్రమణపై ఫిర్యాదు

భోగాపురం: రావాడకు చెందిన ఓ వ్యక్తి సర్వే నంబరు 95-3లో ఉన్న 1.57 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి, జేసీబీలతో చదును చేసి ఫెన్సింగ్ వేస్తున్నారని గ్రామానికి చెందిన పలువురు తహసీల్దారు రమణమ్మకు ఫిర్యాదు చేశారు.

ఎంటీఎస్‌లను రెగ్యులర్ చేయాలి

వేపాడ: ఎంటీఎస్ ఉపాధ్యాయులందర్నీ రెగ్యులర్ చేయాలని కోరుతూ ఆ సంఘ ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షుడు, మన్యం జిల్లా ఇన్‌ఛార్జిగా ఉన్న సూర్యనారాయణ ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ దన్నుదొరకు అరకులో వినతిపత్రం అందించారు.

ప్రవేశ పరీక్ష వాయిదా

కొత్తవలస: వియ్యంపేటలోని అంబేడ్కర్ బాలికల గురుకులంలో ఖాళీ సీట్ల భర్తీకి మార్చి 2న నిర్వహించాల్సిన ప్రవేశ పరీక్షను 8వ తేదీకి వాయిదా వేసినట్లు ప్రిన్సిపల్ లక్ష్మి తెలిపారు. 5వ తరగతి, జూనియర్ ఇంటర్ ప్రవేశ పరీక్ష మార్చి 1న యథావిధిగా ఉంటుందని తెలియజేశారు.

సందడిగా దమిడి తీర్థం.. జామి: జామి ఎల్లారమ్మ జాతర బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా గ్రామంలో ప్రభను ఊరేగించారు. చివరి ఘట్టంగా దమిడి తీర్థాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

అవీ.. ఇవీ.. అన్నీ

విజినిగిరిలో సామూహిక ఉపనయనాలు

జామి: విజినిగిరి యోగాశ్రమంలో బుధవారం సామూహిక ఉపనయనాలు ఘనంగా జరిగాయి. అర్చకుడు రామచంద్రరావు 55 మందికి ఉపనయనాలు, 200 మందికి మంత్రోపదేశం చేశారు. యోగా గురువు టి.ఎల్.నరసింహారావు ఆశీర్వదించారు.

కడుపునొప్పి తాళలేక వివాహిత బలవన్మరణం

ఎస్.కోట, న్యూస్‌టుడే: అనారోగ్య సమస్యతో ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఎస్.కోటలో చోటుచేసుకుంది. సీఐ వి.నారాయణమూర్తి వివరాల ప్రకారం.. పట్టణంలోని వన్‌వే ట్రాఫిక్ సమీపంలో నివాసం ఉంటున్న కొలుసు గౌరి(35) కడుపునొప్పి తాళలేక గతనెల 24న ఇంట్లో ఉన్న యాసిడ్ తాగింది. గుర్తించిన కుటుంబ సభ్యులు ఎస్.కోట ప్రాంతీయాసుపత్రికి, అక్కడి నుంచి విశాఖలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందింది. బాధిత తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

మాల్స్ రాకతో యువతకు ఉపాధి

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఎస్.కోట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్వీ షాపింగ్ మాల్‌ను బుధవారం ఎమ్మెల్యే లలితకుమారి దంపతులు ప్రారంభించారు. మాల్స్ రాకతో యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. కార్యక్రమంలో యజమాని వెంకటరావు, నాయకులు జీఎస్.నాయుడు, రెడ్డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారమ్మ హుండీ ఆదాయం రూ.22.04 లక్షలు

జామి: జామి ఎల్లారమ్మ జాతర సందర్భంగా ఆలయ హుండీ ఆదాయం రూ.22,04,623 సమకూరినట్లు ఈవో ప్రసాదరావు తెలిపారు. బుధవారం కానుకలు లెక్కించినట్లు తెలిపారు. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టరు రమణామణి, వీఆర్వో సుగుణ, ఏఎస్సై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

త్వరితగతిన దరఖాస్తుల పరిష్కారం

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: భవన, లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా చైతన్యం కల్పించాలని కమిషనరు కె.బాలస్వామి ఆదేశించారు. బుధవారం తన ఛాంబరులో పట్టణ ప్రణాళికా విభాగం అధికారులతో మాట్లాడారు. బీపీఎస్, ఎల్ఆర్ఎస్ ద్వారా వచ్చిన దరఖాస్తులపై ఆరా తీశారు. పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఇబ్బందులుంటే క్షేత్రస్థాయికి వెళ్లాలన్నారు. సహాయక సిటీ ప్లానరు రమణమూర్తి, టీపీవో అప్పలరాజు, టీపీఎస్ అనిత తదితరులు పాల్గొన్నారు. ❖ నగర ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనరు ఆదేశించారు. నీటి నమూనాల సేకరణ, క్లోరినేషన్, సరఫరా తీరుపై ఆరా తీశారు. ❖ వేసవి నేపథ్యంలో ఇబ్బందులు లేకుండా ఆంధ్ర జలాశయం నుంచి నీటిని తెప్పిస్తున్నట్లు బాలస్వామి వెల్లడించారు.

27న విజ్ఞాన ప్రదర్శన

కొత్తవలస: మంగళపాలెంలోని శ్రీగురుదేవ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రాంగణంలో జాతీయ విజ్ఞాన దినోత్సవం కార్యక్రమాన్ని ఈనెల 27న నిర్వహించనున్నట్లు ఛైర్మన్ రాపర్తి జగదీష్ కుమార్ బుధవారం తెలిపారు. 30 పాఠశాలల విద్యార్థులు 90 ప్రాజెక్టులను ప్రదర్శిస్తారన్నారు. ఉత్తమ ప్రాజెక్టులకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

భవనాన్ని ప్రారంభిస్తున్న గున్నేశ్వరరావు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఈవెనింగ్ వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం బుధవారం విజయనగరంలోని ఉడాకాలనీలో ఉన్న స్మారక గ్రంథాలయంలో జరిగింది. అధ్యక్షుడిగా పాకలపాటి జనార్దనరాజు, కార్యదర్శిగా కె.ఆదినారాయణ, కోశాధికారిగా పి.ఎ.రామరాజు, ఇతర సభ్యులతో వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్- 102 గవర్నర్ ఆరికతోట తిరుపతిరావు, ఛైర్మన్ గున్నేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. వాకర్స్ నిర్మించిన భవనాన్ని ప్రారంభించారు. నడకతో ఆరోగ్యం మెరుగవుతుందని చెప్పారు. సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.

మార్చి 1న సర్వసభ్య సమావేశం

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: బీసీ, ఓబీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండు చేస్తూ మార్చి 1న విజయనగరంలోని మెసానిక్ టెంపుల్‌లో ఉద్యోగుల సంక్షేమ సంఘం, ఏపీఎస్‌ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు బలివాడ బాలభాస్కరరావు తెలిపారు. రాష్ట్ర కోశాధికారి వై.శంకరరావు, ఆర్టీసీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పక్కి భూషణరావు, జిల్లా కార్యదర్శి ఆదినారాయణతో కలిసి బుధవారం సాయంత్రం జడ్పీ మినిస్టీరియల్ సమావేశ భవనంలో సంబంధిత ఆహ్వానపత్రులను ఆవిష్కరించారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు తదితరులు హాజరవుతారన్నారు.

ఆహ్వానపత్రులను ఆవిష్కరిస్తున్న సంఘ నాయకులు

సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలి

గోయల్‌ను సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

డెంకాడ, న్యూస్‌టుడే: విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చుకుని భవిష్యత్తు అవసరాలకు సన్నద్ధం కావాలని దిల్లీకి చెందిన టీఈఎంఏ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ నరేంద్రకుమార్ గోయల్ అభిప్రాయపడ్డారు. లెండి కళాశాలలో బుధవారం నిర్వహించిన వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మరో అతిథి ఎంటర్‌ప్రైజ్ ఆర్కిటెక్ట్, ఏఐ, క్లౌడ్ సీనియర్ నిపుణుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏఐ, ఎంఐ, డేటా సైన్స్, క్లౌడ్ టెక్నాలజీల్లో అవకాశాలను వివరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సత్కరించి ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. సంస్థ ఛైర్మన్ పి.మధుసూదనరావు, ప్రిన్సిపల్ రామారెడ్డి పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్య అవసరం

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: వైద్య విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను బోధించాలని ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ పి.చంద్రశేఖర్ సూచించారు. బుధవారం నెల్లిమర్ల సమీపంలో మిమ్స్ వైద్య కళాశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మిమ్స్‌కు గుర్తింపు తేవాలన్నారు. అమరావతిలో 25 ఎకరాల్లో కొత్త భవనాలను నిర్మిస్తామన్నారు. త్వరలో అక్కడ వైద్య పరిశోధనలు నిర్వహించేందుకు చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో డీన్ లక్ష్మీకుమార్, డైరెక్టర్ డా.వేణుగోపాలరావు, మెడికల్ డైరెక్టర్ డా.రఘురాం, సూపరింటెండెంట్ డా.నాయక్, ఏవో గణేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విశ్వవిద్యాలయం ఉప కులపతి చంద్రశేఖర్

126 యూనిట్ల రక్తం సేకరణ

విజయ్‌మోహన్‌ను సత్కరిస్తున్న అతిథులు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: శృంగవరపుకోటలోని శ్రీకనకమహాలక్ష్మి నర్సింగ్ హోమ్‌లో బుధవారం రక్తదాన శిబిరం జరిగింది. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ప్రారంభించారు. లక్ష్య ఫౌండేషన్ తరఫున 30 మంది, నర్సింగ్ హోమ్ బృందం సభ్యులతో పాటు పలువురు యువత తరలివచ్చారు. 126 యూనిట్ల రక్తాన్ని అందించారు. 92 సార్లు రక్తదానం చేసిన డెల్టా సంస్థకు చెందిన విజయమోహన్‌ను పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్‌రాజు సత్కరించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రాజు, విశాఖ జిల్లాకు చెందిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు వెంకునాయుడు, రమణయ్య, డా.సోమశేఖర్ పాల్గొన్నారు.

(c) eenadu

28న సంక్షేమ పింఛన్ల పంపిణీ

మొగల్తూరు, భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రభుత్వం వివిధ వర్గాలకు అందిస్తున్న సంక్షేమ పింఛన్లను సంబంధించి మార్చి నెల నగదు ఒక రోజు ముందుగా పంపిణీ చేసేలా చర్యలు చేపట్టింది. మార్చి 1న ఆదివారం కావడంతో నగదు పంపిణీలో జాప్యాన్ని నివారించేందుకు 28న లబ్ధిదారులకు సొమ్ము పంపిణీ చేయాలని ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. నగదు ఈ నెల 27న ఆయా మండల, పురపాలక సంఘాల ఖాతాలకు జమవుతుందని పింఛన్ల ఏపీఎం ఎం. శ్రీనివాసప్రసాద్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

జిల్లాలో లబ్ధిదారులు: 2,22,982
పంపిణీ చేసే నగదు: రూ.96,38,65,500

అమ్మాయీ చదువుకో... అవస్థల్ని ఓర్చుకో!

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ఇది భీమవరం పట్టణం ఏఎస్ఆర్ నగర్‌లోని రూసిన్లీలక్ష్మీబాయి బాలికోన్నత పాఠశాల. ఇక్కడ 466 మంది విద్యార్థినులుండగా వారికి సరిపడా గదులు లేవు. దీంతో పీఎంశ్రీ పథకంలో అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని చేపట్టి అసంపూర్తిగా నిలిపేశారు. దీంతో పదో తరగతి విద్యార్థినులు అసంపూర్తి భవనంలోని గదుల్లో, బయట వరండాలో అవస్థలు పడుతూ కింద కూర్చొని చదువుకుంటున్నారు.

కొట్టేశారు.. కట్టేశారు

320 మంది అనర్హుల గుర్తింపు

ఆకివీడు, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో అనర్హులకు కూడా ఇళ్ల స్థలాలు మంజూరు చేశారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని, అనర్హులను గుర్తించాలని ఆదేశించింది. దీంతో జిల్లాలో పెద్ద లేఅవుట్లలో ఒకటైన ఆకివీడు మండలం కుప్పనపూడి పరిధిలోని తాళ్లకోడు ప్రాంతంలోని 74 ఎకరాల లేఅవుట్‌లో అధికారులు తొలివిడతగా తనిఖీలు చేపట్టారు.

ఈ లేఅవుట్‌లో మొత్తం 3,273 మందికి స్థలాలు మంజూరు చేశారు. గతేడాది ఏప్రిల్, మే నెలల్లో రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలో సిబ్బంది ప్లాట్లు వారీగా లబ్ధిదారుల వివరాలను పరిశీలించగా అది మొక్కుబడి తంతుగా ముగిసింది. దీంతో కలెక్టర్ నాగరాణి ఆదేశాల మేరకు జిల్లా పరిధిలోని ఇతర మండలాల తహసీల్దార్లు, డిప్యూటీ ఎంపీడీవోలు, గృహ నిర్మాణ శాఖ ఏఈలు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు 5 బృందాలుగా తనిఖీలు కొనసాగించారు. జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి, ఆర్డీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి కూడా స్వయంగా క్షేత్రస్థాయిలో తనిఖీల్లో పాల్గొన్నారు.

74 ఎకరాల లేఅవుట్‌లో 320 మందిని అనర్హులుగా గుర్తించారు. అంతే అనంతరం అనర్హులకు సంబంధించి ఎటువంటి చర్యలు లేవు. అప్పటి నుంచి ఇప్పటికే అనేక మంది అనర్హులుగా గుర్తించిన వారి స్థలాల్లో ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేసుకుంటే, మరికొంత మంది స్థలాలను ఇతరులకు విక్రయించుకుని సొమ్ము చేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఆకివీడు పట్టణం, మండలం పరిధిలో అర్హత ఉండి ఇళ్ల స్థలాల కోసం 600 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరంతా ఇళ్ల స్థలాల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ షేక్ ఫరూక్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా ప్రభుత్వ ఆదేశాలనుసారం తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

బై'పాస్ అయ్యేనా'

- రూ.2500 కోట్లున్నా అడుగు పడదే
- డీపీఆర్ కాకుంటే ఏడాది ఆగాల్సిందే

భీమవరం కలెక్టరేట్, ఉండి, న్యూస్‌టుడే: పశ్చిమ జిల్లా రూపురేఖలు మార్చే జాతీయ రహదారి 165 కొత్త బైపాస్ నిర్మాణం ఊరిస్తోంది. 2024లోనే దీని అభివృద్ధికి రూ. 2,500 కోట్లు కేటాయించారు. ఏ మార్గం గుండా వెళ్తుంది.. ఎంత భూమి అవసరమో ఎప్పుడో గుర్తించారు. ఆ మార్గంలో ఉన్న రైతులతో సమావేశం నిర్వహించి ఎంత పరిహారం వస్తుందో తెలియజేశారు.

ఇదంతా అయినా.. కేంద్రం నుంచి కీలకమైన డీపీఆర్‌కు మోక్షం కలగలేదు. ఈ మార్చి నెలాఖరుకు ఆమోదం పొందకపోతే మళ్లీ ఏడాది వరకు ఆగాల్సిందే అంటున్నారు అధికారులు. అది పూర్తయితే నిధులు వచ్చి పనులు ప్రారంభించేందుకు మార్గం సుగమం అవుతుంది. తాజాగా రహదారులు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు జిల్లాలో ఆకివీడు నుంచి ఉండి వరకు పలుచోట్ల పరిశీలించి స్థానికులు, రైతులతో చర్చించి వెళ్లారు.

జిల్లాలో ఆకివీడు వద్ద అజ్జమూరు నుంచి ఉండి, కాళ్ల, భీమవరం, వీరవాసరం, పాలకొల్లు మండలాల మీదుగా దిగమర్రు వరకు కొత్త రహదారిని గతంలోనే ఖరారు చేశారు. 43 కి.మీ పొడవున అభివృద్ధికి సుమారు 572 ఎకరాల భూమిని సేకరించాలని గుర్తించారు. దానికే రూ.700 కోట్లు ఖర్చు కానుంది. ఆరు మండలాల్లోని 25 గ్రామాల మీదుగా వెళ్లే ఈ మార్గం వల్ల లక్షల మందికి మేలు జరుగుతుంది. డెల్టావాసులు ప్రస్తుతం విజయవాడ వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. దూరమైనా లోసరి వెళ్లి అక్కడ నుంచి తీర ప్రాంత జాతీయ రహదారి 216 మీదుగా వెళ్లాల్సి వస్తోంది. అదే కొత్త మార్గం అందుబాటులోకి వస్తే ప్రజల రాకపోకలే కాదు ఇక్కడ వ్యవసాయ, ఆక్వా ఉత్పత్తులు సులువుగా ఇతర ప్రాంతాలకు రవాణా చేయొచ్చు.

భీమవరంలో విస్తరించాల్సిన 165 జాతీయ రహదారి

ఈ విషయం ప్రభుత్వ దృష్టిలో ఉంది. శాఖా పరంగా క్షేత్రస్థాయిలో మేము చేయాల్సిన పని పూర్తి చేసి పంపించాం. కేంద్ర స్థాయిలో డీపీఆర్ ఆమోదానికి ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ మార్చిలోపే దానికి ఆమోదం లభించే అవకాశం ఉంది.
- రాహుల్‌కుమార్‌రెడ్డి, జేసీ

క్రీడా సంబరం

ఈనాడు, అమరావతి: విజయవాడలో రెండో రోజు జరిగిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్రీడా పోటీల్లో ఉప సభాపతి రఘురామ, ఎమ్మెల్యేలు పితాని సత్యనారాయణ, బొమ్మిడి నాయకర్ పాల్గొని సందడి చేశారు.

పేదల స్థలాల క్రమబద్ధీకరణ

దరఖాస్తుల స్వీకరణకు మరో అవకాశం

పాలకోడేరు, భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూముల్లో ఇల్లు నిర్మించుకున్న పేదలకు కూటమి ప్రభుత్వం ఓ వరమిచ్చింది. స్థలాల క్రమబద్ధీకరణకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తోంది. గతేడాది ఇచ్చిన గడువు ముగిసిపోగా తాజాగా ఈ ఏడాది డిసెంబరు 31 వరకు సమయం ఇచ్చింది. 2019 అక్టోబరు 15ను ప్రామాణిక తేదీగా తీసుకుని, దానికి ముందు ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూముల్లోని అభ్యంతరం లేని నివాస స్థలాలు క్రమబద్ధీకరించేందుకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా నేరుగా మీ సేవ కేంద్రాలు, గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించింది.

అవగాహన లేకపోవడంతో.. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ భూముల్లో ఏళ్ల తరబడి స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న కుటుంబాలు వేల సంఖ్యలో ఉన్నాయి. కానీ ఈ పథకం పట్ల సరైన అవగాహన లేకపోవడంతో జిల్లాలో ఇప్పటి వరకు 320 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. అర్హులు కంటే అనర్హులే అధికంగా చేశారు. సొంత స్థలాలు, ఇళ్లు కలిగిన వారు సైతం దరఖాస్తు చేసుకున్నారు. పలు గ్రామాల్లో ప్రభుత్వ అవసరాలకు అవసరమైన స్థలాలు, రూ.లక్షలు ధర పలికేవి క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసినట్లు అధికారులు గుర్తించారు. వడపోతల అనంతరం ఇప్పటి వరకు 43 అర్జీలు ఆమోదం తెలిపినట్లు జిల్లా రెవెన్యూ అధికారి శ్రీమన్నారాయణరెడ్డి తెలిపారు. భీమవరం రెవెన్యూ డివిజన్ పరిధిలోని భీమవరం మండలం గొల్లవానితిప్పలో 19, నరసాపురం పరిధి యలమంచిలిలో 8, పోడూరులో 4, తాడేపల్లిగూడెం డివిజన్ పరిధి అత్తిలిలో 3, పెంటపాడులో 6, తాడేపల్లిగూడెంలో 2, తణుకులో ఒక దరఖాస్తు చొప్పున ఆమోదం పొందాయి.

వస్తాయ్.. అందరూ అడిగితేనే

పంచాయతీలు	409
మండలాలు 20 పట్టణాలు	5
నగర పంచాయతీ	1

బకాయిలు రూ. కోట్లలో	
పంచాయతీలు	27.22
పట్టణాలు	26.14
మండల పరిషత్తు	0.08
జిల్లా పరిషత్తు	0.09

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: పల్లెలు.. పట్టణాల్లో ఏదైనా భూముల క్రయవిక్రయాలు జరిగినప్పుడు 7.5 శాతం స్టాంపు డ్యూటీగా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ వసూలు చేస్తుంది. దానిలో ఆరు శాతం ప్రభుత్వానికి వెళ్తుంది. మిగిలిన 1.5 శాతం స్థానిక సంస్థలకు ఇవ్వాలి. 2024 జులై నుంచి ఇప్పటి వరకు పైసా చెల్లించ లేదు. పంచాయతీలు, పట్టణాలు, జిల్లా పరిషత్తు, మండల పరిషత్తులకు రూ. 71.36 కోట్ల బకాయి ఉంది. దీంతో పల్లెల్లో చాలా చోట్ల నిధుల కొరత వల్ల మౌలిక వసతులు కల్పించలేక సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారు. ఇవి అందిస్తే అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవకాశం ఉంటుంది.

స్థానిక సంస్థలకు రూ.71.36 కోట్ల బకాయిలు

ఇది భీమవరం మండలం కొవ్వాడ అన్నవరం గ్రామానికి వెళ్లే ప్రధాన మార్గం (పుంత రోడ్డుగా పిలుస్తారు). ఇది సగానికి పైగా అభివృద్ధికి నోచుకోలేదు. గ్రామంలో 600కు పైగా ఇళ్లున్నాయి. సరైన డ్రెయినేజీ వ్యవస్థ లేదు. తరచూ మురుగు, వాన నీరు రోడ్లపై నిలిచిపోతోంది. ఈ ఒక్క పంచాయతీకే స్టాంప్‌డ్యూటీ రూపంలో రూ.70 లక్షల వరకు రావాలి. ఇవి వస్తే ఈ పనులన్నీ చేసుకుంటామని పంచాయతీ పాలకవర్గం అంటుంది.

ఏమి చేయాలి?.. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పల్లెల్లో నిధుల లేమి వల్ల అభివృద్ధికి కలుగుతున్న ఆటంకం గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విడుదలయ్యేలా చొరవ తీసుకోవాలి.

బకాయిలున్న విషయం ప్రభుత్వం దృష్టిలో ఉందని డీపీవో రామ్‌నాథ్‌రెడ్డి తెలిపారు.

ఎందుకిలా?.. గతంలో ఈ సొమ్ముల్ని రిజిస్ట్రేషన్ శాఖ ఖజానా శాఖ ద్వారా ఆయా పంచాయతీలకు బదిలీ చేసేది. దాన్ని ఆ పల్లెలు వివిధ అభివృద్ధి పనులకు వినియోగించుకునేవి. వైకాపా పాలన నుంచి ఆ నిధులు ఖజానా శాఖకు కాకుండా సీఎంఎఫ్‌ఎస్ ద్వారా నేరుగా ప్రభుత్వానికి వెళ్లిపోతున్నాయి. అక్కడి నుంచి స్థానిక సంస్థలకు ఇవ్వడంలో జాప్యం జరుగుతోంది.

ఏం చేస్తున్నారు.. ఎలా ఉన్నారు

ఈనాడు-ఏలూరు: మంత్రి నారా లోకేశ్ బుధవారం రాత్రి ఉండవల్లిలోని ఆయన నివాసంలో ఏలూరు జిల్లా కూటమి ప్రజాప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమావేశమయ్యారు. పసందైన విందు ఏర్పాటు చేసి స్వయంగా వడ్డించారు. మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్ కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ తన తండ్రి, ఎమ్మెల్యే సుధాకర్‌యాదవ్, సోదరుడు రవికుమార్‌తో వచ్చారు. ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, సొంగా రోషన్ కుమార్, పత్సమట్ల ధర్మరాజు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ పాల్గొన్నారు. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హాజరు కాలేదు.

ఏకకాలంలో బియ్యం మిల్లుల్లో ఆకస్మిక తనిఖీలు

ఈనాడు-ఏలూరు: జిల్లాలో కొనుగోలు కేంద్రాల నుంచి రైస్‌మిల్లర్లకు పంపిన ధాన్యాన్ని కస్టం మిల్లింగ్ (సీఎంఆర్) చేసి భారత ఆహార సంస్థకు (ఎఫ్‌సీఐ) పంపుతున్నారా? లేదా? పంపిన ధాన్యానికి.. మిల్లుల్లో ఉన్న నిల్వలకు ఏమైనా వ్యత్యాసాలు ఉన్నాయా అనే కోణంలో కలెక్టర్ నాగరాణి అధికారులను ఆకస్మిక తనిఖీలకు పంపారు. బుధవారం ఉదయం 200 మంది అధికారులు గూగుల్ మీట్‌లోకి రాగానే వారికి కలెక్టర్ దిశానిర్దేశం చేసి వెంటనే తనిఖీలకు ఆదేశించారు.

రైస్‌మిల్లర్లు కస్టం మిల్లింగ్ చేసి ఆ బియ్యాన్ని ఎఫ్‌సీఐకు పంపాలి. అయితే గతంలో కొందరు ఆ బియ్యాన్ని పక్కదారి పట్టించారు. ఆ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం ఏం జరుగుతుందో తెలుసుకోవటానికి ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఏకకాలంలో జిల్లా వ్యాప్తంగా 30 మిల్లుల్లో పరిశీలించారు. ఆయా మిల్లులకు ఎంపిక చేసిన అధికారులే వెళ్లారు. తనిఖీలు ముగియగానే కలెక్టరేట్‌కు చేరుకుని నివేదికలు సమర్పించారు. చేయాల్సిన మిల్లులు చాలా ఉన్నా తొలుత ప్రయోగాత్మకంగా కొన్నింటిలో పరిశీలించి పరిస్థితి ఎలా ఉందో కలెక్టర్ తెలుసుకున్నారు.

గడువు దాటితే చర్యలు.. సమయానికి ఎఫ్‌సీఐకు బియ్యం అందించాలనే లక్ష్యంతో ఈ తనిఖీలు చేశారు. ప్రధానంగా ధాన్యం పోర్టల్ వివరాలతో పాటు ఆన్‌లైన్ డేటా, మిల్లర్ల వద్ద ఉండే ఎ, బి రిజిస్టర్లతో నిల్వలు ధ్రువీకరించుకున్నారు. మార్చి 31 కల్లా ఎఫ్‌సీఐకు ఇవ్వాలని ఆ తర్వాత ఇచ్చే మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఖరీఫ్‌లో కొనుగోలు చేసిన 4.47 లక్షల టన్నుల ధాన్యాన్ని 207 మిల్లులకు పంపినట్లు వివరించారు. సీఎంఆర్‌లో వ్యత్యాసాలు ఉంటే సహించేది లేదని మిల్లర్లకు హెచ్చరించారు. జేసీ టి. రాహుల్‌కుమార్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

వంటింట్లో బాంబు ఉన్నట్లే!

గ్యాస్ లీకులతో పెరుగుతున్న ప్రమాదాలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే

ఎంత జాగ్రత్తగా ఉన్నా.. ఇటీవల గ్యాస్ లీకేజీ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఈ ఘటనలతో ప్రాణాలు కోల్పోతున్న వారు కొందరైతే, గాయాలతో బాధపడుతున్న వారు మరికొందరు. గ్యాస్ వినియోగంపై ప్రతి గ్రామంలో ఏజెన్సీలు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలి. ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు బీమా, టోల్‌ఫ్రీ నంబరు గురించి వివరించాలి.

సంఘటనలు అనేకం

- భీమవరం మండలం రాయలంలో గ్యాస్ సిలిండర్ బిగించే సమయంలో మంటలు వ్యాపించాయి. ఆ సమయంలో డెలివరీ బాయ్‌తో పాటు ఆ కుటుంబంలోని పలువురు తీవ్రంగా గాయపడ్డారు.
- వీరవాసరంలో ఇటీవల రెండు ఇళ్లలో గ్యాస్ బండల నుంచి మంటలు వ్యాపించాయి. ప్రాణనష్టం జరగలేదు. ఇళ్లు పాక్షికంగా కాలిపోయాయి.
- ఉండిలో మంగళవారం జరిగిన గ్యాస్ లీకేజీ ఘటనలో నలుగురు గాయపడగా వారిలో ఒకరు చనిపోయారు.

ఇవి చేయాలి

సిలిండర్ ఇచ్చేటప్పుడు డెలివరీ బాయ్ వినియోగదారుడి ఎదుటే బండ సీల్, లీకేజీ, బరువు తనిఖీ చేయాలి. గ్యాస్ ప్రమాద బీమాపై అవగాహన కల్పించాలి.

నష్టపరిహారం పొందొచ్చు

ప్రమాదానికి గ్యాస్ సిలిండర్, ట్యూబ్ ఇతర పరికరాలు కారణమైతే సంబంధిత ఆయిల్ కంపెనీలు బీమా పరిహారం చెల్లించాలి. అలా కాకుండా.. వినియోగదారుడి తప్పిదమైతే ఏజెన్సీలకు ఎలాంటి బాధ్యత ఉండదు.

ఉమ్మడి జిల్లాలో గ్యాస్ కనెక్షన్లు 11.36 లక్షలు

ప్రమాదం జరిగితే- 101 నంబరుకు సమాచారం ఇవ్వాలి.

ఇవి పాటించాలి

- గ్యాస్ సిలిండర్‌ను మార్చినప్పుడల్లా రబ్బరు ట్యూబ్ పరీక్షించాలి. పగుళ్లు కనిపించినా, ట్యూబ్ పాడైనా ఐఎస్‌ఐ మార్కు గల కొత్తది వేసుకోవాలి.
- గ్యాస్ స్టౌను ఎత్తైన ప్రాంతంలో ఉంచాలి. వంట అయిపోయిన వెంటనే రెగ్యులేటర్ వాల్వ్ ఆపేయాలి.
- స్టౌ మీద వంటకు పెట్టి బయటకు వెళ్లకండి. వండే పదార్థాలు పొంగి గ్యాస్ లీకై అగ్నిప్రమాదం సంభవించవచ్చు.
- గ్యాస్ లీకవుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే రెగ్యులేటర్ ఆపేయండి. అలాంటి సమయాల్లో ఎలక్ట్రిక్ స్విచ్ ఆన్ ఆఫ్ చేయొద్దు.
- రెగ్యులేటర్‌లో ఏదైనా ఇబ్బంది కలిగితే సొంతంగా రిపేరు చేయొద్దు. గ్యాస్ డీలర్‌ను సంప్రదించాలి.
- గ్యాస్‌కు దగ్గరలో పూజా దీపాలు, ఫ్రిజ్‌లు ఉంచరాదు.

ఇలా చేయండి

భయంతో పరుగు పెట్టొద్దు. నేలపై దొర్లండి. లేదా దుప్పటి, టవల్ చుట్టుకోండి. అగ్నిప్రమాదం గమనించగానే ఆరుబయటకు వెళ్లండి.

అవగాహన కల్పిస్తున్నాం

జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రమాదం జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరిస్తున్నామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిణి సరోజని తెలిపారు. డీఎఫ్‌వో కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రమాదం నుంచి ఎలా బయటపడాలో ప్రజలకు సూచిస్తున్నట్లు చెప్పారు.

14 మంది ఎంపీడీవోలకు నోటీసులు

48 గంటల్లోపు వివరణ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలో చేపట్టిన ఏకీకృత కుటుంబ సర్వే(యూఎఫ్‌ఎస్) లక్ష్యాలు సాధించడంలో 14 మంది ఎంపీడీవోలు విఫలమయ్యారు. వారి వివరణ కోరుతూ కలెక్టర్ కె.వెట్రిసెల్వి బుధవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ నెల 23 నాటికి మండవల్లి, కలిదిండి, ముదినేపల్లి, లింగపాలెం, పెదపాడు, పెదవేగి, నిడమర్రు, పోలవరం, కామవరపుకోట, కొయ్యలగూడెం, చాట్రాయి, చింతలపూడి, ముసునూరు, ఏలూరు గ్రామీణ మండలాలు సర్వేలో పురోగతి సాధించలేదు. నిర్లక్ష్యం, పర్యవేక్షణలేమి, పేలవ పనితీరు తదితరాలను పరిగణనలోకి తీసుకొని నోటీసులిచ్చారు. 48 గంటల్లోపు లోపాలపై వివరణ ఇవ్వాలని కలెక్టర్ నోటీసుల్లో ఆదేశించారు.

మురుగు పారేలా.. ముంపు తప్పేలా!

ముత్యాలపల్లి వద్ద యంత్రాలతో డ్రెడ్జింగ్

వైకాపా పాలనలో డెల్టాలో మురుగు కాలువలు నిర్వహణ లేక అస్తవ్యస్తంగా మారాయి. దీంతో ఏటా వర్షాకాలంలో ముంపు సమస్యలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మొగల్తూరు మండలం ముత్యాలపల్లి పరిధిలోని ఉప్పుటేరులో కొన్ని రోజులుగా పూడికతీత (డ్రెడ్జింగ్) పనులు చేస్తున్నారు. కొత్తకాయలతిప్ప నుంచి ముత్యాలపల్లి వరకు దర్భరేవు డ్రెయిన్‌లో కిక్కిస తొలగిస్తున్నారు. పసలదీవి వరకు పూడికతీత పనులు చేపడితే వర్షాకాలంలో ముంపు సమస్య తప్పుతుందని రైతులు చెబుతున్నారు. **- ఈనాడు, భీమవరం, న్యూస్‌టుడే, మొగల్తూరు**

ఆక్వాకు బాసట.. సాగుదారులకు ఊరట!

బీమా అమలుకు విధి విధానాలు ఖరారు

పాలకొల్లు, న్యూస్‌టుడే: వాతావరణం అనుకూలించి.. ధర బాగుంటే ఆక్వా సాగు లాభాల పంట పండిస్తుంది. కానీ ఏ మాత్రం తేడా వచ్చినా రైతులు నష్టాల ఊబిలో కూరుకుపోతారు. ఇలాంటి ఒడుదొడుకులను అధిగమించి సాగుదారులకు భరోసా కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రొయ్యల సాగుకు బీమా అమలు చేయనున్నట్లు గతంలో ప్రకటించిన ప్రభుత్వం.. తాజాగా విధి విధానాలు ఖరారు చేసింది.

వర్తింపు ఇలా.. నిరోధించలేని ప్రమాదాలు, విపత్తులతో ఏర్పడే నష్టాలకు బీమా వర్తిస్తుందని అధికారులు చెబుతున్నారు. వేసవిలో ఆక్వా ఉత్పత్తులు వేడి తట్టుకోలేక చనిపోవడం, కాలుష్య ప్రభావం, కుట్రపూరిత చర్యలు, అల్లర్లు, తుపానులు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలతో పంటకు నష్టం వాటిల్లినప్పుడు బీమా వర్తిస్తుంది. పరిహారం మంజూరైతే నేరుగా రైతు ఖాతాకు సొమ్ము బదిలీ అవుతుంది.

40 శాతం రాయితీ.. ప్రధానమంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి సహయోజన కింద అమలు చేయనున్న ఆక్వా బీమాలో రైతులకు రాయితీ వర్తిస్తుంది. ప్రీమియం మొత్తంలో 40 శాతం వరకు రాయితీని జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు (ఎన్‌ఎఫ్‌డీబీ) భరిస్తుంది. ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులకు అదనంగా మరో 10 శాతం రాయితీ ఇవ్వనున్నారు. గరిష్ఠంగా 4 హెక్టార్ల వరకు రూ.లక్ష వరకు రాయితీ వర్తిస్తుంది.

దరఖాస్తు విధానం.. ఆక్వా బీమాకు నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్‌ఫామ్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని మత్స్యశాఖ ఏడీ ఎల్.ఎల్.ఎన్. రాజు తెలిపారు. పంట కాలంలో ఒకసారి మాత్రమే బీమాకు రాయితీ వర్తిస్తుంది.

ఉమ్మడి జిల్లాలో..	
ఆక్వా సాగు విస్తీర్ణం	2.90 లక్షల ఎకరాలు
వార్షిక ఉత్పత్తి	4 లక్షల టన్నులు
టర్నోవర్ (ఏడాదికి)	రూ. 18 వేల కోట్లు

(c) eenadu

జనసేనాని ఆశయాలు సాధిద్దాం

మాట్లాడుతున్న పి.గన్నవరం ఎమ్మెల్యే సత్యనారాయణ

ఏలూరు వన్ టౌన్, న్యూస్టుడే: జనసేనాని, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆశయ సాధనకు శ్రేణులు కృషి చేయాలని జనసేన జిల్లా క్రియాశీలక సభ్యత్వ పరిశీలకుడు, పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో క్రియాశీలక సభ్యత్వ నమోదుపై సాధక్ సభ్యులతో బుధవారం సమావేశమయ్యారు. ఆర్టీసీ విజయవాడ ప్రాంతీయ ఛైర్మన్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి రెడ్డి అప్పలనాయుడు అధ్యక్షత వహించారు. సత్యనారాయణ మాట్లాడుతూ.. పార్టీ సభ్యత్వ నమోదుకు పవన్ కల్యాణ్ రూ.2 కోట్ల విరాళాలు అందజేసి తొలి సభ్యత్వం తీసుకున్నారన్నారు. జనసేన భావజాలాన్ని అర్థం చేసుకొని.. పార్టీ సిద్ధాంతాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పని చేసేందుకు ముందుకొచ్చే వారికి సభ్యత్వం ఇవ్వాలన్నారు. గతంతో పోలిస్తే రెట్టింపు సభ్యత్వాలు నమోదయ్యేలా చొరవ చూపాలని కోరారు. రాష్ట్ర వడ్డీల సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, నూజివీడు ఇన్‌ఛార్జి బర్మా ఫణిబాబు, కార్మిక శాఖ బోర్డు డైరెక్టర్ నల్లగోపుల వెంకట చలపతిరావు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కాపూరి వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం
కాళ్ళకూరు గ్రామము, కాళ్ళ మండలము, ప.గో.జిల్లా.
సెల్ : 89852 44445, ఫోన్ : 08816-245341
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

ఆర్.సి.సంఖ్య : 21/2026 తేది. : 25-02-2026

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం, కాళ్ళకూరు నకు ఈ క్రింది తెల్పిన ఐటమ్ నకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్లు కోరబడుచున్నవి.

వ. నెం.	వివరములు	టెండర్ స్వభావం	కాల పరిమితి	ధరావత్తు సొమ్ము	టెండర్ షెడ్యూలు జారీ చేయుతేది.
1	ప్రొవిజన్స్ (కిరాణా సరుకులు) సప్లయి చేయుట	ఇ- ప్రొక్యూర్ మెంట్	ది.01-04-2026 నుండి ది.31-03-2027 వరకు	రూ. 2,50,000	ది.24-02-2026 ఉదయం గం.10-00 ల నుండి
టెండర్ దాఖలు చేయుటకు ఆఖరి తేది సమయం : ది.11-03-2026 మధ్యాహ్నం గం.01.00 వరకు					
ఇ-టెండర్ తెరుచు తేది : ది.11-03-2026 మధ్యాహ్నం గం.02.00 లకు					

పై ఐటమ్‌నకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఇ బిడ్స్ కోరబడుచున్నవి. టెండరు దాఖలు చేయువారు **https://tender.apeprocurement.gov.in** ద్వారా లాగిన్ అయి టెండర్ దాఖలు చేయవచ్చును. ఇతర వివరములకు కార్యాలయం పనివేళయందు సంప్రదించగలరు.

ది. 25.02.2026, కాళ్ళకూరు ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి కార్యనిర్వాహణాధికారి

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్: డి.నెం. 22బి-13-8, 2వ అంతస్తు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, వెంకటరామ పవర్ ప్రెస్ రోడ్, పవర్ పేట, ఏలూరు, ఏలూరు జిల్లా-534002.

స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా [illegible]

తేది: 23.02.2026 ప్రదేశం: ఏలూరు అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్: డి.నెం. 22బి-13-8, 2వ అంతస్తు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, వెంకటరామ పవర్ ప్రెస్ రోడ్, పవర్ పేట, ఏలూరు, ఏలూరు జిల్లా-534002.

స్వాధీనత ప్రకటన

[illegible]

తేది: 23.02.2026 ప్రదేశం: ఏలూరు అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

సాధనతో పట్టు.. గెలుపుతో జట్టు

చినఅమిరం (భీమవరం పట్టణం), న్యూస్టుడే: భీమవరం కుర్రోళ్లు క్రికెట్‌లో సత్తాచాటుతున్నారు. ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతున్న వీరు అంతర విశ్వవిద్యాలయాల క్రికెట్ పోటీల్లో ఆడుతూ జట్టు విజయంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఆటలో మెలకువలతో జాతీయ జట్టులో చోటు దక్కించుకుంటామంటున్నారు.

జేఎన్‌టీయూ తరఫున

అంతర్ కళాశాలల క్రికెట్ పోటీల్లో విజయవాడ, ఏలూరు, తణుకు తదితరచోట్ల ఆడాను. ఆల్ రౌండర్‌గా రాణిస్తున్నాను. బ్యాట్స్‌మెన్‌గా కూడా రాణిస్తూ పలుచోట్ల జరిగిన మ్యాచ్‌ల్లో 50కు పైగా పరుగులు చేశా. స్పిన్ బౌలింగ్‌తో ప్రత్యర్థి జట్టు తక్కువ పరుగులకు ఔటవ్వడంలో కీలకంగా వ్యవహరించి రెండుసార్లు ప్రత్యేక బహుమతులు అందుకున్నా. జనవరి 27 నుంచి ఈ నెల 5 వరకు జేఎస్ఎస్ డీమ్డ్ యూనివర్సిటీలో జరిగిన సౌత్‌జోన్ క్రికెట్ టోర్నమెంట్‌లో జేఎన్‌టీయూ కాకినాడ తరఫున ఆడా. - **విష్ణు సూర్య**

విశ్వవిద్యాలయాల క్రికెట్ పోటీల్లో..

వరుసగా రెండేళ్ల నుంచి అంతర విశ్వవిద్యాలయాల క్రికెట్ పోటీల్లో ఆడుతున్నాను. ఫాస్ట్ బౌలర్‌గా ఒక్కో మ్యాచ్‌లో 4కు పైగా వికెట్లు పడగొట్టాను. బ్యాటింగ్‌లో కూడా మెరుపుతో ఫోర్లు, సిక్సర్లతో జట్టు విజయావకాశాలు మెరుగు పరుస్తా. బెంగళూరులో ఈ ఏడాది జరిగిన అంతర విశ్వవిద్యాలయాల క్రికెట్‌లో మెరుగైన ఆటతీరుతో ప్రత్యేక బహుమతి అందుకున్నా. అంతర్ విశ్వవిద్యాలయాలతో పాటు కళాశాలస్థాయిలో 8 పతకాలు సొంతం చేసుకున్నాను. - **ఎన్.జోయల్ జాన్**

ఎందరో తలదాచుకున్నారు... ఇప్పుడు నన్నే దాచేశారు

మండల కేంద్రం పెదపాడు నుంచి పెరికీడు వెళ్లే ప్రధాన రహదారి అంచున పాత పెదపాడు వద్ద దాతలు సాయంతో బస్ షెల్టరు నిర్మించారు. ఏళ్లపాటు ప్రయాణికులు ఇక్కడ ఎండ, వాన నుంచి తలదాచుకున్నారు. ప్రస్తుతం బస్ షెల్టర్ చుట్టూ ముళ్లకంపలు పెరిగిపోయి, పైకప్పు శిథిలమైంది. అధికారులు స్పందించి బస్ షెల్టరు పునర్నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, పెదపాడు**

రైస్‌మిల్లుల కార్యకలాపాలపై కఠిన పర్యవేక్షణ : కలెక్టర్

అధికారులతో గూగుల్‌మీట్ నిర్వహిస్తున్న నాగరాణి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని రైస్‌మిల్లుల కార్యకలాపాలపై కఠిన పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ నాగరాణి తెలిపారు. సంబంధిత అధికారులతో ఆమె బుధవారం గుగుల్‌మీట్ నిర్వహించారు. 30 రైస్ మిల్లులను ఎంపిక చేసి వివిధ శాఖలకి చెందిన అధికారులతో బుధవారం ఒకేసారి ఆకస్మిక తనిఖీలు చేసినట్లు వెల్లడించారు. జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు శాఖల జిల్లా అధికారులు తనిఖీల్లో పాల్గొన్నారన్నారు. ★ తణుకు, తాడేపల్లిగూడెం, నరసాపురం, పాలకొల్లు, భీమవరం ఏరియా, ప్రభుత్వాసుపత్రుల పరిధిలో ఫిబ్రవరి 26 నుంచి మార్చి 25 వరకు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలోని వీఆర్వోలు, వీఆర్ఏలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ నాగరాణి తెలిపారు. ★ అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి పీయుష్‌కుమార్ పీ-4పై కలెక్టర్లతో బుధవారం వీడియో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ నాగరాణి, జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి వివిధ శాఖల అధికారులతో కలిసి కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. జిల్లాలో పీ4 ప్రగతిపై ఆయనకు వివరించారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ ఆంగ్లం-1 పరీక్షలు బుధవారం ప్రశాంతంగా జరిగాయని డీఐఈవో జి.ప్రభాకరరావు తెలిపారు. 53 కేంద్రాల్లో పరీక్ష జరిగిందన్నారు. మొత్తం 19999కు 817 మంది గైర్హాజరయ్యారన్నారు.

2 నుంచి ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ పరీక్షలు

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ (అపోస్) పరిధిలో ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 2 నుంచి ప్రారంభం కానున్నాయి. హాల్ టిక్కెట్లను విద్యాశాఖ అధికారక వెబ్‌సైట్ లేదా 'మన మిత్ర' వాట్సాప్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చు. https:///apopenschool.ap.gov.in/ వెబ్‌సైట్‌లో జిల్లా, పాఠశాల, విద్యార్థి పేరు నమోదు చేసి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. లేదా వాట్సాప్ నంబరు 9552300009కు hi అని మెసేజ్ పంపి ఎడ్యుకేషనల్ సర్వీసెస్‌ను ఎంపిక చేయాలి. తరువాత ipe2026 hall ticket పైక్లిక్ చేసి విద్యార్థి పేరు, ఇతర వివరాలు నమోదు చేసి హాల్‌టికెట్ కాపీ పొందవచ్చు.

రూ.వేలల్లో బిల్లులు.. నివ్వెరపోతున్న నిర్వాసితులు!

న్యాయం చేయాలని గిరిజన దర్బార్‌లో వినతి

ఐటీడీఏ వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితులు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: వారంతా పోలవరం ప్రాజెక్టు కోసం అన్నీ వదులుకున్న త్యాగధనులు. పోలవరం మండలం చీడూరుకు చెందిన కొండరెడ్డి తెగ గిరిజన నిర్వాసితులు. జీలుగుమిల్లి మండలంలో నిర్మించిన పునరావాస కాలనీలో నివసిస్తున్నారు. వీరి గృహాలకు అమర్చిన విద్యుత్తు మీటర్ల బిల్లులు అధికారుల నిర్వాకంతో అధికంగా రూ.వేలల్లో వస్తుండటంతో నివ్వెరపోతున్నారు. ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ప్రభుత్వం ఉచిత సదుపాయం కల్పించినా అధికంగా బిల్లులు వస్తున్నాయని వాపోతున్నారు. బాధితులు అందరూ బుధవారం కేఆర్‌పురం ఐటీడీఏకు చేరుకుని గిరిజన దర్బార్‌లో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు జగన్నాథరావుకు సర్పంచి కచ్చెల రామలక్ష్మి నేతృత్వంలో వినతి పత్రం అందజేశారు. అధికంగా వచ్చిన బిల్లులను రద్దు చేసి న్యాయం చేయాలని కోరారు.

వృద్ధురాలికి రూ.48,610 బిల్లు.. 'చీడూరు పునరావాస కాలనీలో 180 కుటుంబాలు జీవిస్తున్నాం. మేము వచ్చి ఐదేళ్లు అవుతుంది. అప్పట్లో మాకు బిగించిన విద్యుత్తు మీటర్లకు ఎక్కువగా బిల్లులు వస్తున్నాయి. వీటిని చెల్లించకపోతే అధికారులు ఇబ్బందులు పెడుతున్నారు. ప్రభుత్వ రాయితీలో చేర్చి రద్దు చేయాలని కోరినా అధికారులు తాత్సారం చేస్తున్నారు' అని సర్పంచి కచ్చెల రామలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. మా అమ్మమ్మ మామిడి అక్కమ్మ అనే వృద్ధురాలికి రూ.48,610 బిల్లు వచ్చిందని చింతలాడ శ్రీనివాసరెడ్డి, సాంబశివరెడ్డి వాపోయారు. సంకురు జ్యోతికి రూ.5,458, రామచంద్రారెడ్డికి రూ.7,670, సత్తిబాబుకు రూ.2,384 బిల్లులు వచ్చాయన్నారు. తనకు రూ.23,384 బిల్లు వచ్చిందని వేట్ల చెల్లాయమ్మ పేర్కొన్నారు. శ్రీనివాసరెడ్డికి రూ.32,981 బిల్లు వచ్చిందన్నారు. విద్యుత్తు శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని డీడీ జగన్నాథరావు హామీ ఇచ్చారు.

అరచేతిలో ఆధార్ మార్పులు, చేర్పులు

పాలకోడేరు, న్యూస్‌టుడే: ఆధార్ కార్డు డౌన్‌లోడ్, వివరాల మార్పులు, చేర్పుల కోసం ఆధార్ కేంద్రాలు, నెట్ సెంటర్ల చుట్టూ తిరిగి వ్యయప్రయాసలు పడాల్సిన అవసరం ఇక లేదు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం కొత్తగా విడుదల చేసిన ఆధార్ యాప్ మీ చరవాణిలో ఉంటే చాలు చిటికెలో పనులన్నీ జరిగిపోతాయి. మీరే సొంతంగా ఆధార్ సేవలను పొందొచ్చు. యాప్ తెరవగానే మీ ఆధార్ కార్డు కూడా స్పష్టంగా కనిపిస్తుంది. జేబులో ఆధార్‌కార్డు కూడా పెట్టుకోవాల్సిన అవసరం ఉండదు. డౌన్‌లోడ్ చేసుకున్న కార్డును మీకు కావాల్సిన వారికి క్షణాల్లో పంపించొచ్చు.

ఇలా చేయండి... గూగుల్ ప్లేస్టోర్‌లోకి వెళ్లి 'ఆధార్' అని టైప్ చేయగానే యాప్ కనిపిస్తుంది. డౌన్‌లోడ్ చేసిన అనంతరం ఇన్‌స్టాల్ చేయండి. ఇన్‌స్టాల్ పూర్తవగానే యాప్ తెరచుకుంటుంది. మీ ఆధార్ సంఖ్యను నమోదు చేసి, ఓటీపీ, ముఖ నిర్ధారణ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలి. ఇది పూర్తికాగానే యాప్ భద్రత దృష్ట్యా ఆరు సంఖ్యలతో కూడిన పిన్ నంబరు సెట్ చేసుకోవాలి. అనంతరం ఫొటోతో కూడిన ఆధార్‌కార్డు కనిపిస్తుంది. కార్డు కింద డౌన్‌లోడ్, షేర్, బయోమెట్రిక్ లాక్ వంటి ఆప్షన్లు కనిపిస్తాయి. వీటి ద్వారా కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు, ఇతరులకు పంపించొచ్చు.

సర్వీసులు... సర్వీస్ పేజీ తెరవగానే చరవాణి నంబరు అప్‌డేట్, అడ్రస్ అప్‌డేట్ ఆప్షన్లు కనిపిస్తాయి. వీటిని ఎంపిక చేసుకుని చరవాణి, అడ్రస్ మార్పులు, చేర్పులను ముఖ ఆధారిత నిర్ధరణ ద్వారా క్షణాల్లో పూర్తిచేసుకోవచ్చు. ఇదే యాప్‌లో కుటుంబ సభ్యులు, స్నేహితుల ఆధార్ వివరాలను నవీకరణ కూడా చేయవచ్చు.

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్: డి.నెం. 22బి-13-8, 2వ అంతస్తు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, వెంకటరామ పవర్ ప్రెస్ రోడ్, పవర్ పేట, ఏలూరు, ఏలూరు జిల్లా-534002.

స్వాధీనత ప్రకటన

[illegible]

తేది: 23.02.2026 ప్రదేశం: ఏలూరు అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

గ్యాస్ ప్రమాదఘటనలో... మరో మహిళ పరిస్థితి ఆందోళనకరం

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

ఉండి, న్యూస్‌టుడే: గ్యాస్ ప్రమాద ఘటనలో వృద్ధురాలు మృతిచెందగా.. మరో మహిళ ప్రాణాపాయస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన మిగిలిన ఇద్దరు చికిత్స పొందుతున్నారు. ఉండి చిక్కాలవీరన్న నగర్‌లోని ఓ ఇంట్లో మంగళవారం గ్యాస్ వెలిగిస్తుండగా ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మహిళలు, గ్యాస్ డెలివరీబాయ్ తీవ్ర గాయపడ్డారు. వీరిని విజయవాడలో ఆసుపత్రికి తరలించగా వృద్ధురాలు ఒగ్గు సుబ్బాయమ్మ(70) మంగళవారం రాత్రి మృతి చెందారు. మిగిలిన ముగ్గురు బాధితుల్లో మాసాబత్తుల లక్ష్మి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెబుతున్నారు.

కుమార్తె ఇంటికొచ్చి.. కానరాని లోకాలకు!.. అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం కేశనపల్లికి చెందిన సుబ్బాయమ్మ ఉండిలో తన పెద్ద కుమార్తె మాసాబత్తుల లక్ష్మి ఇంటికి మూడు వారాల కిందటొచ్చారు. అప్పుడే లక్ష్మి కంటికి శస్త్ర చికిత్స చేయించుకొన్నారు. లక్ష్మిని పరామర్శించేందుకు ఏలూరు నుంచి వచ్చిన వియ్యపురాలు ఇమ్మంచి జయ ఒకేచోట కూర్చొన్నారు. డెలివరీ బాయ్ గ్యాస్ లీకేజీని పరీక్షించి వెలిగించగా..సిలిండర్ గ్యాస్ లీకై అది ఇంట్లో రౌండ్లు తిరిగిన దశలో నలుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. సుబ్బాయమ్మ కాలిన గాయాలతో హాహాకారాలు చేశారు. మెరుగైన వైద్యసేవలు అందించినా శరీరం సహకరించక ప్రమాదం జరిగిన కొన్ని గంటల వ్యవధిలోనే ఆమె విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో ప్రాణాలు వదలారు.

పోక్సో కేసులో మూడేళ్ల జైలు

ముసునూరు, న్యూస్‌టుడే: బాలికపై లైంగిక దాడికి పాల్పడిన ముసునూరు మండలం రమణక్కపేటకు చెందిన దోమతోటి సుధాకర్‌ను దోషిగా నిర్ధారిస్తూ మూడేళ్ల జైలు, రూ.1000 జరిమానా విధిస్తూ మచిలీపట్నం పోక్సో ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి గాజుల వెంకటేశ్వర్లు బుధవారం తీర్పు ఇచ్చినట్లు నూజివీడు డీఎస్పీ కేవీవీఎన్‌వీ ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. రమణక్కపేటకు చెందిన సుధాకర్ 2018 ఆగస్టు 15వ తేదీన అదే గ్రామానికి చెందిన మానసిక వికలాంగురాలైన బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. స్థానికులు నిందితుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించగా అప్పట్లో ముసునూరు పోలీసు స్టేషన్‌లో ఎస్సై కేవీజీవీ సత్యనారాయణ పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించారు. బాధితురాలికి రూ.50 వేలు నష్టపరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసులో బాలిక తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా మాదివాడ వెంకట నరసింహారావు వాదనలు వినిపించారు. బాధితురాలికి న్యాయం జరిగేలా డీఎస్పీ, రూరల్ సీఐ రామకృష్ణ, ఎస్సై చిరంజీవి, సిబ్బంది సమర్థంగా పనిచేశారని ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్ అభినందించారు.

ఆర్డీవోల బదిలీ

ఏలూరు కలెక్టరేట్, తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఏలూరు, తాడేపల్లిగూడెం ఆర్డీవోలను బదిలీ చేస్తూ బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి విజయానంద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. హైకోర్టు ఆదేశానుసారం 2018 బ్యాచ్‌కు చెందిన ఆర్డీవోలను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీశ్, తాడేపల్లిగూడెం ఆర్డీవో కతీబ్ కౌసర్ బానోలకు స్థానచలనం కల్పించింది. వీరిని సాధారణ పరిపాలనా విభాగంలో రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు ఇద్దరు ఆర్డీవోలు విధుల నుంచి రిలీవ్ అయ్యారు. జిల్లా పౌరసరఫరాల సంస్థ విజిలెన్స్ ఎస్‌డీసీ ఎల్.దేవకీదేవిని ఏలూరు ఇన్‌ఛార్జి ఆర్డీవోగా నియమిస్తూ కలెక్టర్ వెట్రిసెల్వి ఉత్తర్వులు జారీ చేశారు.

నరసాపురం డీఎస్పీ.. నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం డీఎస్పీ జి.శ్రీవేదఅరవిందను బదిలీ చేస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 25 మంది డీఎస్పీలు, ఇతర పోలీసు ఉన్నతాధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ జాబితాలో నరసాపురం డీఎస్పీ ఉన్నారు. వీరిని పోలీసు కేంద్ర కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -130 రిటైల్ ధర 157 చికెన్ విత్ స్కిన్ - 228 చికెన్ స్కిన్‌లెస్ - 259. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 148, 157, 168 చికెన్ విత్ స్కిన్ - 280 చికెన్ స్కిన్‌లెస్ - 290.

పట్టిసీమ ఆలయ కార్యనిర్వహణాధికారి...

పోలవరం, న్యూస్‌టుడే: పట్టిసీమ వద్ద అఖండ గోదావరి మధ్యలోని భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారులు తరచూ మారుతున్నారు. గత ఆరు నెలల కాలంలో ఇద్దరు మారి మూడో వ్యక్తిని నియమిస్తూ దేవాదాయశాఖాధికారులు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. కోనసీమ జిల్లా వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న సత్యనారాయణరాజును పదోన్నతిపై పట్టిసీమ కార్యనిర్వహణాధికారిగా గతేడాది నియమించారు. అప్పటికే ఇన్‌ఛార్జి బాధ్యతలు తీసుకున్న సీహెచ్. వెంకటలక్ష్మికి ఛార్జి అప్పగించకపోవడంతో ఆమెనే కొనసాగించారు. మహాశివరాత్రి ఉత్సవాలు ముగియడంతో తిరిగి ఆమెను బదిలీ చేసి రాజమహేంద్రవరంలో పనిచేస్తున్న..నాగరాజును కార్యనిర్వహణాధికారిగా నియమించారు.

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

చెరువులో పడి బాలుడు...

ముదినేపల్లి, న్యూస్‌టుడే: గురజలో ఆడుకుంటూ ఇంటి పక్కన ఉన్న చెరువులో పడి రెండున్నరేళ్ల బాలుడు మృతి చెందిన సంఘటన ఇది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురజకు చెందిన కృష్ణవేణికి తమిళనాడులోని గుడియత్తానికి చెందిన దినేశ్ బాలన్‌తో 2022లో వివాహమైంది. వీరికి 2023లో బాలుడు నితీశ్ జన్మించాడు. కృష్ణవేణికి అనారోగ్య సమస్య ఉండటంతో గురజలోని అమ్మమ్మ వీరమ్మ ఇంటి వద్దే పెంచుతున్నారు. బుధవారం మధ్యాహ్నం ఆడుకుంటూ ప్రమాదవశాత్తు చెరువులో పడిపోయాడు. స్థానికులు గుర్తించి గుడివాడ ప్రాంతీయ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తల్లి కృష్ణవేణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ ప్రదీప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. ఒక్కగానొక్క కొడుకు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడంతో వారు కన్నీరు మున్నీరుగా విలపించడం చూపరులను కంటతడి పెట్టించింది.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు...

భీమడోలు, న్యూస్‌టుడే: రోడ్డు దాటుతున్న వృద్ధుడిని వ్యాన్ ఢీకొనడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు.. భీమడోలుకు చెందిన యర్రంశెట్టి నాగేశ్వరరావు అలియాస్ నాగు(65) బుధవారం రైల్వే గేటు వద్ద బస్సు దిగి రోడ్డు దాటుతున్నారు. ఆయన్ను తాడేపల్లిగూడెం వైపు వెళ్తున్న వ్యాన్ ఢీకొంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన నాగేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని వివరాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువతి ఆత్మహత్య కేసులో ఇద్దరి అరెస్టు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: యువతి ఆత్మహత్యకు కారకులైన ఇద్దరు యువకులను బుధవారం అరెస్టు చేసినట్లు నరసాపురం పట్టణ సీఐ బి.యాదగిరి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. నరసాపురం పట్టణానికి చెందిన యువతి ఈ నెల 19న కుటుంబ సభ్యులు ఇంట్లో లేని లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేశారు. పట్టణానికి చెందిన జవ్వాది నాగ వెంకట భవానీ ప్రసాద్, మండపాక సత్యకుమార్‌లు ఆమె ఆత్మహత్యకు కారకులను గుర్తించి వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. నిందితులకు న్యాయమూర్తి రిమాండ్ విధించారని సీఐ తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

REAL ESTATE

LAND FOR SALE

ఏలూరు చాటపర్రు మెయిన్ రోడ్డుకు ఆనుకొని ఉన్న సుమారు 7 ఎకరముల పొలం అమ్మకమునకు కలదు. సంప్ర॥ శ్రీమతి ఆచంట రజని, ✆ +16303867373.

JOBS

SECURITY GUARDS

భీమవరంలోని AVR బజాజ్ ఆటో షోరూం నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Contact: 9701495202, 8886631234

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. **4.80** పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS

భీమవరం

● భీమవరం ● ఉండి

పగలైనా.. రాత్రైనా.. ఆకివీడులో ఆగి ఆగి వెళ్లాల్సిందే!

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులో ట్రాఫిక్ సమస్య రోజురోజుకీ జటిలమవుతోంది. ఆకివీడు దాటి వెళ్లాలంటే ద్విచక్రవాహనాల దగ్గర నుంచి బస్సులు, లారీలు, ఆటోలు సైతం ఆగిఆగి వెళ్లాల్సిందే. దీంతో సమయం, ఇంధనం వృథా అవుతోందని వాహనచోదకులు, దుమ్ముతో పాటు శబ్ద వాయు కాలుష్యం పెరిగిపోతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎస్ కూడలి వద్ద చోదకులకు అవస్థలు

రద్దీ ఎక్కువ.. ఆకివీడు మీదుగా వెళ్లిన 165వ నెంబరు జాతీయ రహదారిపై రోజుకు 12 వేలకుపైగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. కొన్నేళ్లుగా పెరిగిన వాహనాల సంఖ్యతో పాటూ పలు చోట్ల రహదారి అంచు వరకు ఇరుపక్కలా ఆక్రమణలు పెరిగిపోవడంతో ట్రాఫిక్ ఇబ్బందులతో ప్రయాణికులు, విద్యార్థులు నిత్యం అవస్థలు పడుతున్నారు.

సమస్య ఇక్కడే

ఆకివీడులో అందేవారి తూము దగ్గర నుంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, మాదివాడ కూడలి, ముబారక్ కూడలి, ఎస్-కూడలి, పొట్టిశ్రీరాముల విగ్రహం కూడలి, రోజువారీ మార్కెట్, అంబేడ్కర్ విగ్రహం కూడలి, వైఎస్ఆర్ కూడలి, అయిభీమవరం రోడ్డు వరకు కిలోమీటర్ల పొడవునా రహదారి ఇరుకుగా ఉంటుంది. ముఖ్యంగా ప్రధాన కూడళ్లు, దుకాణాల సముదాయం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో అయితే ద్విచక్రవాహనాలు, ఆటోలు తదితర వాహనాలు రహదారిపై నిలిపి ఉంచుతున్నారు. కొన్ని హోటళ్ల వద్ద తెల్లవారుజామున చేపలు, రొయ్యల పట్టుబడికి ఐస్‌లోడుతో వెళ్లే లారీలను రహదారిపైనే గంటల తరబడి నిలిపి ఉంచుతున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతుంది. ఇలా రోజూ జరుగుతుందని వాహనచోదకులు వాపోతున్నారు. నగర పంచాయతీ, రెవెన్యూ అధికారులతో కలిసి సమష్టిగా ఆకివీడులో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎస్సై నాగరాజు తెలిపారు.

జాతీయ సమైక్యత శిబిరంలో పెన్నాడ విద్యార్థులు

పతకాలు సాధించినవారిని అభినందిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

పాలకోడేరు, న్యూస్‌టుడే: బిహార్‌లో ఇటీవల జరిగిన జాతీయ సమైక్యత శిబిరంలో కళాశాలకు చెందిన విద్యార్థులు పలు రంగాల్లో ప్రతిభ చాటారని పెన్నాడ బైట్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కె.సురేష్ తెలిపారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు బి.భావనయాదవ్, జి.ధరణిరాణి శిబిరంలో పాల్గొని దేశ సమైక్యత, నైపుణ్య లక్షణాలు, దేశభక్తి తదితర అంశాలపై విస్తృత చర్చ, సామూహిక కార్యక్రమాల్లో పాల్గొని పలు పతకాలు సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు అభినందించారు.

ఈ వంతెనలపై ప్రయాణం కష్టమే

పాలకోడేరు మండలం వేండ్రలో జీఅండ్‌వీ కెనాల్‌పై సుమారు 50 ఏళ్ల కిందట నిర్మించిన వంతెన ఇది. వేండ్ర, వేండ్ర అగ్రహారం గ్రామాలను అనుసంధానం చేసే ఈ వంతెన సుమారు ఐదేళ్ల కిందటే శిథిలావస్థకు చేరింది. ఇరువైపులా రెయిలింగ్ పూర్తిగా దెబ్బతింది. పలుచోట్ల పంచాయతీ ఆధ్వర్యంలో తాత్కాలికంగా ఇనుప మెష్‌లను ఏర్పాటు చేశారు. పలుచోట్ల అవికూడా లేకపోవడంతో వాహనదారులు భయంతో ప్రయాణాలు చేయాల్సిన దుస్థితి నెలకొంది.

పాలకోడేరు, ఉండి, న్యూస్‌టుడే: ఉండి నియోజకవర్గ పరిధిలో పలు పంట కాలువలు, మురుగు కాలువలపై వంతెనలు శిథిలావస్థకు చేరడంతో వాహనదారులు, బాటచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శిథిలావస్థకు చేరి దశాబ్దాలు గడుస్తున్నా కనీసం మరమ్మతులకు సైతం నోచుకోవడం లేదు. పాలకోడేరు మండలం శృంగవృక్షం, విస్సాకోడేరు, గరగపర్రు, గొరగనమూడి, వేండ్ర, మోగల్లు పరిధిలోని డ్రెయిన్లు, మైనరు కాలువలపై పలు మార్గాల్లోని వంతెనలు శిథిలావస్థకు చేరాయి. ఉండి మండల పరిధిలో పాములపర్రు, వెలివర్రులో పంట కాలువలపై ఇవి దెబ్బతిన్నాయి. రెయిలింగ్ దెబ్బతినడంతో పాటు శ్లాబ్ పెచ్చులుగా ఊడిపోతూ ప్రమాదభరితంగా మారాయి. గత వేసవిలో మరమ్మతులకు ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, జలవనరుల శాఖల ఆధ్వర్యంలో ప్రతిపాదనలు చేసినా నిధులు మంజూరు కాలేదు. కనీసం వచ్చే వేసవిలోనైనా మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. ఆర్అండ్‌బీ మార్గాల్లోని వంతెనల మరమ్మతులకు ప్రతిపాదనలు చేసినట్లు డీఈ రామరాజు తెలిపారు.

ఇరుకుతో ఇక్కట్లు

ఉండి నుంచి వెలివర్రు వెళ్లేందుకు బొండాడ మేజర్ డ్రెయిన్‌పై చాలా కాలం కిందట నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. భారీ వాహనాలు ఇక్కడ ఇరుక్కుపోతుండటంతో ట్రాఫిక్ అవరోధాలు ఎదురవుతున్నాయి.

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం:	80085 74471	గునుపూడి:	80085 74474
భీమవరం మండలం:	80085 74533	వీరవాసరం:	80085 74475
పాలకోడేరు:	80085 74467	ఉండి:	80085 74526
ఆకివీడు:	80085 74525	కాళ్ల:	94401 04042

ఉండి, న్యూస్‌టుడే: ? రాత్రి పూట మా ప్రాంతంలో అల్ప విద్యుత్తు సమస్య ఎదురవుతోంది. - వెంకట్రావు, పాందువ్వ

✔ ఈ అంశం మా దృష్టికి రాలేదు. పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటాం. -శ్రీనివాసరావు, ఏఈ విద్యుత్తు శాఖ, ఉండి

కాళ్లకూరు(కాళ్ల), న్యూస్‌టుడే: ? కాళ్లకూరు వెంకటాపురం వెళ్లే రహదారిలో చెత్త కుప్పలుగా పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుంది. - సీతామహాలక్ష్మి, స్థానికురాలు.

✔ ఆ ప్రాంతంలో చెత్త నిల్వ చేయవద్దని సిబ్బందికి సూచించి చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం ఉన్న వ్యర్థాలను తొలగించి బ్లీచింగ్ చల్లించి ప్రజలకు ఇబ్బందిలేకుండా చూస్తాం. - సునీల్‌రాజు, కార్యదర్శి, కాళ్లకూరు.

పాలకోడేరు, న్యూస్‌టుడే: ? శృంగవృక్షం శివాలయం వీధిలో డ్రెయినేజీ ఆక్రమణలు తొలగించి అలాగే వదిలేయడంతో పిల్లలు డ్రెయిన్‌లో పడిపోతున్నారు. - ఎం.పుల్లారావు

✔ డ్రెయినేజీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. - శ్రీనివాస్, కార్యదర్శి, శృంగవృక్షం.

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: ? పొట్టిశ్రీరాములు కూడలి నుంచి వేణుగోపాలస్వామి ఆలయం ఎదుట ప్రధాన రహదారుల్లోని డ్రెయిన్లలో పూడికతీయడం లేదు. -కె.వెంకట్రావు, భీమవరం.

✔ ఆ ప్రాంతాలు పరిశీలించి శుభ్రం చేయిస్తాం. - చంటి, పురపాలక పారిశుద్ధ్య అధికారి.

కోపల్లె వంతెనపై నేటి నుంచి భారీ వాహనాల రాకపోకలు నిలిపివేత

కోపల్లె(కాళ్ల), న్యూస్‌టుడే: కాళ్ల మండలం కోపల్లె వద్ద కొత్త వంతెన నిర్మాణం పనుల కారణంగా గురువారం నుంచి భారీ వాహనాలు నిలిపివేస్తున్నామని ఆర్అండ్‌బీ జేఈ శ్రీహరి తెలిపారు. వంతెన పనుల్లో భాగంగా కాలువతోపాటు, వాహనాల మళ్లింపు పనులు పూర్తయ్యాయన్నారు. పాత వంతెన గురువారం తొలగించనున్న నేపథ్యంలో భారీ వాహనాలు అయిభీమవరం, ఆకివీడు, ఉండి మీదుగా వెళ్లాలని సూచించారు.

కలెక్టర్‌ను కలిసిన శాస్త్రవేత్తల బృందం

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: భారతీయ వరి పరిశోధన సంస్థ యువ శాస్త్రవేత్తల బృంద సభ్యులు కలెక్టర్ నాగరాణిని ఆమె క్యాంపు కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ సంస్థ రైతుసాధికార సంస్థతో సంయుక్తంగా చేస్తున్న ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు వివరాలను సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా డీఆర్ఆర్ ధాన్-48 వరి వంగడాన్ని కలెక్టర్‌కు బహూకరించారు. ఈ రకమైన వరిలో జింక్‌శాతం ఎక్కువ ఉండటంతో ఆ బియ్యం వినియోగిస్తే ప్రజల్లో పోషకాహార లోపం తగ్గించవచ్చన్నారు. ఆమెను కలిసిన వారిలో శాస్త్రవేత్తలు మానస, జగ్గారితో హిత్, రామచంద్ర, సతీష్‌వాసన్ తదితరులున్నారు.

డెల్టాలో సీసీ రోడ్లు వేయండి

ఆక్వా రైతులకు విద్యుత్తు రాయితీ ఇవ్వండి : ఎమ్మెల్యే

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: డెల్టా ప్రాంతంలో సీసీ రోడ్లు వేస్తేనే ఎక్కువకాలం ఉంటాయని, బీటీ రోడ్లు మా ప్రాంతానికి వద్దని భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. శాసనసభ సమావేశంలో బుధవారం మాట్లాడారు. 'ఐస్ బాక్సులతో రాత్రి 10 గంటల వరకు వాహనాలు వెళ్తుంటాయి. ఐస్ నుంచి నీళ్లు పడటంతో బీటీరోడ్లు పాడైపోతున్నాయి. భీమవరం- ఉండి- గణపవరం, నారాయణపురం రోడ్లు చాలా ఇబ్బందిగా ఉంది. వాటిని నాలుగు వరుసలుగా అభివృద్ధి చేయాలి. భీమవరం- కాళీపట్నం ప్రధాన రహదారికి నిధులు మంజూరు చేయండి.

● ఆక్వారంగమంటే గుర్తొచ్చేది పశ్చిమగోదావరి. గుజరాత్, ఒడిశా నుంచి సరకు తీసుకొచ్చి భీమవరంలో ప్రాసెసింగ్ చేస్తారంటే భీమవరానికి ఉన్న ప్రాముఖ్యత అర్థమవుతుంది. ఆక్వా రంగానికి విద్యుత్తు రాయితీలో ఇబ్బందులున్నాయి. ఆక్వా జోన్, నాన్‌జోన్ అనే తేడా లేకుండా రూ.1.50 ఇవ్వాలి. నాసిరకం సీడుతో రైతులు నష్టపోతున్నారు. అలాంటి సీడు రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అమెరికాలో ట్యాక్స్ పెరిగిపోయిందని రైతులకు రేటు తగ్గించేశారు, కాని అక్కడ పన్ను తీసేసినా ఇక్కడి రైతులకు మాత్రం ధర పెంచలేదు' అని వివరించారు.

బాణసంచా దుకాణాల్లో తనిఖీలు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఉండిలో గ్యాస్ సిలిండర్ పేలి పలువురికి గాయాలైన ఘటన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. బుధవారం ఆకివీడులోని బాణసంచా దుకాణాలను భీమవరం డీఎస్పీ రఘువీర్ విష్ణు తనిఖీ చేశారు. అగ్ని ప్రమాద నివారణకు ముందస్తుగా తీసుకున్న జాగ్రత్త చర్యలు, ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన వెంట సీఐ జగదీశ్వరరావు, ఎస్సై నాగరాజు ఉన్నారు.

పరిశీలిస్తున్న డీఎస్పీ రఘువీర్ విష్ణు

3న వాసవి ఆలయం మూసివేత

వాసవి పెనుగొండ, న్యూస్‌టుడే: సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా మార్చి 3న ఉదయం 8 గంటలకు స్థానిక నగరేశ్వర, మహిషాసురమర్దిని, వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని మూసివేస్తామని ఈవో గుబ్బల రామ పెద్దింట్లురావు తెలిపారు. సంప్రోక్షణ అనంతరం 4వ తేదీ ఉదయం ఆలయంలో దర్శనం, పూజా కైంకర్యాలు ప్రారంభమవుతాయన్నారు.

నృత్యంలో అక్కాచెల్లెళ్ల సత్తా

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: భీమవరానికి చెందిన అక్కాచెల్లెళ్లు చదువుతో పాటు కూచిపూడి నృత్యం, సంగీతంలో తమ సత్తా చాటుతున్నారు. చిరుప్రాయం నుంచి నాట్యం, సంగీతంపై ఆసక్తి పెంచుకున్నారు. తండ్రి శ్రీనివాసకుమార్, నాట్య శిక్షకురాలైన తల్లి లక్ష్మీస్వరూప వీరి ఆసక్తిని గుర్తించి వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలో వివిధ ప్రాంతాల్లో కూచిపూడి, జానపద నృత్య పోటీల్లో పాల్గొని పలు బహుమతులు, ప్రశంసా పత్రాలు సాధించారు.

ఎస్.టి.పి.నిష్కశ్రీవర్షిణి ఏడో తరగతి చదువుతోంది. కూచిపూడి నృత్యంపై సుమారు 150 ప్రదర్శనలు ఇచ్చి ప్రశంసలు అందుకుంది. ఎన్నో పురస్కారాలు సాధించింది. నృత్యంలో డిప్లొమా చేయడంతోపాటు ఐపీఎస్ కావాలన్నది ఆకాంక్ష అని చెబుతోంది.

పరమశ యశస్విని డాక్టర్ ఆఫ్ ఫార్మసీ ఐదో ఏడాది చదువుతోంది. చిన్నతనం నుంచి కూచిపూడి నృత్యంలో పలు ప్రదర్శనలు ఇచ్చి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు, ప్రశంసా పత్రాలు పొందింది. ఇటీవల గిన్నిస్ రికార్డు సాధించింది. ఇప్పటి వరకు సుమారు 200 ప్రదర్శనల్లో పాల్గొంది. సంగీతంలో ప్రావీణ్యం సాధించింది. ఎయిర్ హోస్టెస్ కావాలన్నది తన లక్ష్యమని వివరిస్తోంది..

స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యం కావాలి

నరసాపురం, న్యూస్‌టుడే: త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని జనసేన క్రియాశీలక సభ్యత్వ జిల్లా పరిశీలకుడు ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్ సూచించారు. పట్టణంలోని జనసేన కార్యాలయంలో బుధవారం నరసాపురం, పాలకొల్లు, ఆచంట నియోజకవర్గాల జనసేన నాయకులతో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు కోటిపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోనే పార్టీ సభ్యత్వం లేని ఆత్మీయ కార్యకర్తలు ఉన్న ఏకైక పార్టీ జనసేన అని కాపు కార్పొరేషన్ ఛైర్మన్, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. విజయవాడ పార్లమెంటు క్రియాశీలక బాధ్యుడిగా పని చేస్తున్న కారణంతో ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ఈ కార్యక్రమానికి హాజరుకాలేక పోయారన్నారు. పార్టీ విధానాలు, సభ్యత్వం తదితర విషయాలపై నాయకుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. వెయ్యి మందికి రూ.200 చొప్పున సభ్యత్వ రుసుము తాను చెల్లిస్తానని కొప్పర్రుకు చెందిన పోలిశెట్టి శ్రీనివాస్ ప్రకటించారు. పాలకొల్లుకు చెందిన వేగి బాబీ సభ్యత్వ రుసుం రూ.5 లక్షలు తాను భరిస్తానని తెలిపారు. తోట అరుణ రూ.10 వేలు ఇస్తానన్నారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

పడిపోయే వరకు చూస్తుంటారా?

కలవపూడి(కాళ్ల), న్యూస్‌టుడే: కాళ్ల మండలం కలవపూడి గ్రామం వద్ద ఈ స్తంభం భయపెడుతోంది. కేవలం తీగలపై ఆధారపడి ఉంది. ప్రమాదమని తెలిసినా అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని అనడానికి ఇదే నిదర్శనం. ప్రమాదం జరక్కముందే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

స్వచ్ఛత పట్టదు.. మురుగు తొలగదు

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: పట్టణంలో పలు డ్రెయిన్లు చెత్తా చెదారం, వ్యర్థాలతో నిండిపోతున్నాయి. పైవంతెన కూడలి నుంచి ఎల్‌ఐసీ కార్యాలయం మీదుగా నర్సయ్య అగ్రహారం ప్రధాన రహదారి ప్రారంభంలో మురుగు కదలక దుర్వాసనతో పాటు దోమల ఉద్ధృతి ఎక్కువగా ఉంది. ఎల్ఐసీ కార్యాలయం ఎదుట డ్రెయిను ఒక వైపు మురుగుతో మరో వైపు పిచ్చి మొక్కలు పెరిగి మట్టితో పూడిపోయింది. ఈ విషయమై పురపాలక పారిశుద్ధ్య అధికారి కె.సూర్యనారాయణరాజు మాట్లాడుతూ ఆ ప్రాంతాలు పరిశీలించి శుభ్రం చేసే చర్యలు తీసుకుంటామన్నారు.

పునాదుల్లో నిలిచిన నిర్మాణం

ఉండి, న్యూస్‌టుడే: ఉండిలో శివారు ప్రాంతమైన ఉప్పుగుంటలో మంచినీటి ట్యాంక్ నిర్మాణ పనులు ఏడేళ్ల నుంచి పునాదుల్లోనే నిలిచిపోయాయి. తమ ప్రాంతంలో కుళాయిలకు పూర్తిస్థాయిలో మంచినీరు అందక అనేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. పునాదుల్లో వేసిన ఇనుపచువ్వలు తుప్పుపట్టే ప్రమాదముంది. ఈదశలో నిర్మాణ పనులు వెంటనే చేపట్టి ఈపథకాన్ని వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు మొరపెట్టుకుంటున్నారు. ఈఅంశంపై ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఏఈ హరనాథరాజు స్పందిస్తూ జల జీవన్ మిషన్ పథకంలో నిధులు మంజూరయ్యాయన్నారు. త్వరలో పనులు చేపడతారని వివరించారు.

నీటి పారుదలకు ఆటంకాలు

కాళ్ల, న్యూస్‌టుడే: రానున్నది వేసవి కాలం.. అటు ఆక్వా, వరి రైతులతోపాటు తాగునీటి ఇబ్బందులు ఉండకూడదంటే ముందుగా కాలువలు అభివృద్ధి జరగాలి. ఆ దిశగా ఉప సభాపతి గత కొద్ది రోజులుగా కాలువల ప్రక్షాళన చేపట్టారు. అయినప్పటికీ మండలంలోని పలు కాలువలు, మురుగు బోదెల్లో తూడు, గుర్రపుడెక్క మేటలు వేసి నీటి ప్రవాహానికి ఆటంకాలుగా మారాయి. ఎగువన మరమ్మతులు చేసినప్పటికీ దిగువ ప్రాంతంలో ఎక్కడికక్కడ తూడు, గుర్రపుడెక్క, కిక్కిస పెరిగిపోయింది. కాళ్ల మండలంలోని ప్రధాన మురుగు కాలువలైన రుద్రయ్యకోడు, మొగదిండి స్ట్రెయిట్ కట్, అడ్డాల గ్రీకు కాలువల పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. దొడ్డనపూడి శివారు దిగువన నీటి పారుదల సమస్య తీవ్రంగా ఉందని రైతులు చెబుతున్నారు. వర్షాలు పడే సమయానికి ముందే వీటిని ప్రక్షాళన చేయకపోతే నీరు ఎగదన్ని పొలాలు, ఆక్వా చెరువులు మునిగే ప్రమాదం ఉందని అంటున్నారు. పల్లిపాలెం సమీపంలో అడ్డాల గ్రీకు కూడా ఇదే దుస్థితి.

రుద్రయ్యకోడులో మేటలు వేసిన గుర్రపుడెక్క

చోదకుడికి జైలు శిక్ష

ఆకివీడు, న్యూస్‌టుడే: లారీ వేగంగా నడిపి ఒక వ్యక్తి మృతికి కారణమైన కేసులో చోదకుడికి సంవత్సరం పాటు జైలు శిక్ష విధిస్తూ భీమవరం రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎన్.జ్యోతి బుధవారం తీర్పునిచ్చారు. 2020 జనవరి 27న ఆకివీడులోని ఇల్లాపువారి వీధికి చెందిన సుమాల తవిటినాయుడు తన మనవళ్లకు పాఠశాలలో భోజనం ఇవ్వడానికి సైకిల్‌పై వెళ్తుండగా స్థానిక ఆంధ్రాబ్యాంకు వద్ద లారీ ఢీకొనగా మృతి చెందారు. ఈ కేసులో లారీ చోదకుడు వేముల శ్రీనివాసరావుకు ఏడాది జైలు శిక్ష, రూ.1,000 జరిమానా విధించారని ఎస్సై నాగరాజు తెలిపారు.

మాతృశాఖలో విలీనం చేయాలి

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: స్వర్ణగ్రామ-స్వర్ణవార్డు సచివాలయాల్లో పని చేస్తున్న ఏఎన్ఎంలు సచివాలయాలశాఖలో లేదా వైద్యఆరోగ్యశాఖలో పని చేయాలో అధికారులు స్పష్టత ఇవ్వాలని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు యాళ్ల మోహనరావు డిమాండ్ చేశారు. భీమవరం ఎస్సీస్ట్రీట్‌లో ఉన్న ఆరోగ్య కేంద్రం వద్ద బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వారి ఇబ్బందుల్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం కన్పించలేదన్నారు. రెండు శాఖల పనులు చేయలేక తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. తక్షణం వారిని మాతృ శాఖ అయిన వైద్యఆరోగ్యశాఖకి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కార్యదర్శి జక్కరయ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు మానస తదితరులు పాల్గొన్నారు.

అడంగల్ ట్యాంపరింగ్ చేశారని ఫిర్యాదు

కాళ్ల, న్యూస్‌టుడే: రీ సర్వే తరువాత మా భూములు అడంగల్ ట్యాంపరింగ్ చేశారు.. సరిచేయండంటూ మరోసారి కాళ్ల మండలం దొడ్డనపూడి రైతులు బుధవారం తహసీల్దార్ సుందర్‌సింగ్‌కు వినతి పత్రం అందించారు. సర్వే బృందం గ్రామంలో రైతు భూమి దగ్గరకు రాకుండా తూతూమంత్రంగా కార్యాలయాల్లో కూర్చుని చేశారని ఆరోపించారు. కనీసం రైతులకు నోటీసులు ఇవ్వకుండా కొందరికి మాత్రమే ఇచ్చి సర్వే పూర్తి చేయడం వల్ల తమకు చెందిన భూములను మరొకరి పేరుతో పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇచ్చి చేతులు దులుపేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయం గతంలో ఫిర్యాదు చేసినా స్థానిక తహసీల్దార్, ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో పనిచేసిన తహశీల్దార్, గ్రామ రెవెన్యూ అధికారులు కలిసి భూముల్ని అడంగల్‌లో ట్యాంపరింగ్ చేసినట్లు అనుమానం ఉందని చెప్పారు. తమ భూములు వేరొకరి పేరున ఎలా మారాయని ప్రశ్నించారు. దీనిపై ప్రస్తుత తహసీల్దార్ ఎందుకు సమాధానమివ్వడంలేదో అర్థం కావడంలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తహసీల్దార్ సుందర్‌సింగ్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు

నిరసన దీక్షలో అంగన్‌వాడీ కార్యకర్తలు

వేతనాలు పెంచే వరకూ పోరాటం

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: దేశంలో ఉద్యోగులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులకు ఉన్న హక్కులను చట్టాలను రద్దు చేస్తూ అభివృద్ధి, దేశభక్తి మాటలు చెబుతూ పాలన సాగిస్తున్నారని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజారామ్మోహన్‌రాయ్ ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం భీమవరం ప్రకాశం చౌక్ వద్ద అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ రెండు రోజుల దీక్షలను బుధవారం ఆయన ప్రారంభించారు. జిల్లా అంగన్‌వాడీ నాయకురాలు ఝాన్సీలక్ష్మి, ఎండీ హసీనాలు మాట్లాడుతూ అంగన్‌వాడీల ఆందోళనకు ప్రభుత్వం బాధ్యత వహించి వేతనాలు పెంచాలన్నారు. ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణి, జిల్లా కార్యదర్శి లక్ష్మి, లారెన్స్ కుమారిలు మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు ఎం.ఆంజనేయులు, యూనియన్ నాయకులు పి.నాగరత్నం, శ్యామలరాణి, రామకోటి తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్ర విజయవంతం చేయాలి

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: సీపీఎం చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్రను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గోపాలన్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సుందరయ్య భవనంలో సీపీఎం నేతలు పాదయాత్ర కరపత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు జక్కంశెట్టి సత్యనారాయణ, రామకృష్ణ, క్రాంతిబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు మీటరు రీడర్ల సమస్యలు పరిష్కరించాలి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: విద్యుత్తు మీటరు రీడర్లకు పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని ఏపీ విద్యుత్తు మీటరు రీడర్ల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు కోనాల భీమారావు డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద బుధవారం జరిగిన ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గుత్తేదారులు వాటిని అమలు చేయకుండా కార్మికులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జేసీ రాహుల్‌కుమార్ రెడ్డిని కలిసి అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘ ప్రతినిధులు శ్రీనివాసరావు, చంద్రశేఖర్, సత్యనారాయణ, సాకేధర్ తదితరులు పాల్గొన్నారు.

జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న భీమారావు తదితరులు

పన్ను వసూళ్లలో వేగం పెంచాలి

వీరవాసరం, న్యూస్‌టుడే: ఇంటి పన్నుల వసూళ్లలో పంచాయతీ కార్యదర్శులు వేగం పెంచాలని జిల్లా పంచాయతీ అధికారి ఎన్.రామ్‌నాథ్‌రెడ్డి ఆదేశించారు. వీరవాసరం పంచాయతీలో పన్ను వసూళ్లను బుధవారం ఆయన పరిశీలించారు. పన్ను వసూళ్లలో అలసత్వం వహిస్తే సహించేదిలేదన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, సిబ్బంది ఉన్నారు.

డ్రెయిన్లు శుభ్రం

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే : 25వ వార్డు, బ్యాంకు కాలనీ పరిధిలో కరారి నగర్‌లోని పలు రహదారుల్లో ఉన్న డ్రెయిన్లు పూడిక తీయక దోమల బెడద, దుర్వాసన వెదజల్లుతోందని ఈనెల 20న వార్త ప్రచురితం కాగా పురపాలక పారిశుద్ధ్య అధికారి చంటి స్పందించి బుధవారం శుభ్రం చేయించి, దోమల నివారణకు మందు పిచికారీ చేయించారు.

కుక్కలతో బెంబేలు

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: పట్టణంలో పలు ప్రాంతాల్లో కుక్కల బెడద ఎక్కువైంది. బేతనిపేట రోడ్డు, బేతని చర్చి కూడలిలో గుంపులుగా తిరగడంతో విద్యార్థులు, స్థానికులు భయంతో పరుగులు తీస్తున్నారు. ద్విచక్ర వాహనాల వెనుక కుక్కలు పరుగులు తీయడంతో చోదకులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల కుక్కలను చూసి పలువురు చిన్నారులు ఆందోళనతో పరుగు తీయడంతో గాయపడ్డారు. గతవారం రోజుల్లో పలువురు కుక్కకాటుకు గురైనట్లు స్థానికులతో పాటు దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు సుందర్‌కుమార్ తెలిపారు.

సర్వేలో జాప్యంపై కలెక్టర్ ఆగ్రహం

పోడూరు, న్యూస్‌టుడే: సమగ్ర కుటుంబ సర్వేలో జాప్యంపై కలెక్టర్ చదలవాడ నాగరాణి పంచాయతీ కార్యదర్శులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె బుధవారం పోడూరు మండల పరిషత్తు కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. సమగ్ర కుటుంబ సర్వే మండలంలో 70 శాతం కూడా పూర్తికాకపోవడంపై పంచాయతీ కార్యదర్శులను ప్రశ్నించారు. సర్వేను మూడు, నాలుగు రోజుల్లో పూర్తి చేయాలని వారిని ఆదేశించారు. దీనిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి నివేదికలు అందజేయాలని ఎంపీడీవో మంగాకుమారికి ఆదేశాలు జారీ చేశారు.

రూ.లక్షలు పోసినా.. ఏటా ముంచెత్తుతోంది

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం ఒకటో పట్టణంలోని పలు ప్రాంతాలను ఏటా గజగజలాడిస్తూ.. పల్లపు ప్రాంతాలను ముంచెత్తుతోంది. డ్రెయిన్‌లోని మురుగును ఏటా తీస్తున్నట్టు అధికారులు చెప్పినా ముంపు యథాతథం. వానాకాలం సమీపించిందంటే స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది.. అదే భీమవరంలోని పాత యనమదుర్రు డ్రెయిన్. వర్షాల్లో పూడిక తొలగింపు పనులు చేయకుండా ఈ ఏడాది వేసవి ఆరంభంలోనే పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

పలు వార్డుల మీదుగా.. నాలుగో వార్డు నరసయ్య అగ్రహారం పరిధి నుంచి మూడోవార్డు, అటు నుంచి 14, 18, 19, 23 నుంచి 26 వార్డుల మీదుగా ప్రవహించి యనమదుర్రు కాలువలో కలుస్తుంది.

భీమవరంలోని పాత యనమదుర్రు డ్రెయిన్

దుర్వాసన.. ముంపు..

డ్రెయిన్ పొడవునా ఉన్న వేలాది కుటుంబాలకు నిత్యం దుర్వాసన తప్పదు. ఇళ్లలోని మురుగును తరలించే క్రమంలో వ్యర్థాలను, ఇంట్లోంచి విసిరికొట్టే సామగ్రి అంతా ఇదే డ్రెయిన్‌లోకి చేరుతుంది. అవి మురుగుకు అడ్డుపడుతున్నాయి. పూడిక తొలగించడానికి లక్షల రూపాయలు ఖర్చు చేసినా వానాకాలంలో ముంపు తప్పడంలేదని స్థానికులు వాపోతున్నారు. ✦ వేసవిలో పూడిక తొలగింపు పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని డీఈ తాతబ్బాయి తెలిపారు. డ్రెయిన్‌ను పరిశీలించి ఏప్రిల్‌లోనే పనులు పూర్తి చేసేలా చూస్తామన్నారు. ప్లాస్టిక్‌తో పాటు వ్యర్థాలను డ్రెయిన్‌లోకి వేయవద్దని ప్రజలకు సూచిస్తామన్నారు.

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

వైభవంగా గ్రామోత్సవం

పోడూరు, న్యూస్‌టుడే: పెనుమదంలో కొలువైన చల్లాలమ్మ, మహాలక్ష్మి, గంట్లమ్మ, ధనకొండాలమ్మ, పోలేరమ్మ, గోగులమ్మ జాతరలో భాగంగా బుధవారం మహిళలు పసుపు నీటి బిందెలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. పూజల అనంతరం పోతురాజు ఆలయం వద్ద ఉన్న వేపచెట్టు వద్ద ఈ జలాలతో అభిషేకాలు చేశారు. పెద్దలు కర్రి రామచంద్రరావు, దేవరపు దొరబాబు, తంగెళ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

పసుపు నీటి బిందెలతో ఆలయానికి చేరుకున్న భక్తులు

నేత్రపర్వంగా కల్యాణోత్సవాలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలోని రుక్మిణి, సత్యభామ సమేత రాజగోపాల స్వామి ఆలయంలో కల్యాణ మహోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం సుప్రభాత సేవ, పంచామృతాభిషేకాలు చేసి హారతులు ఇచ్చారు. అష్ట బుధవార ప్రదక్షిణ దీక్ష చేపట్టిన భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామికి అటుకులు, బెల్లం, తులసిమాలలు సమర్పించారు.

అలంకరణలో ఉత్సవ మూర్తులు

నేటి నుంచి దుర్గామల్లేశ్వర స్వామి కోవెలలో..

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు యడ్లబజారులో ఉన్న కనకదుర్గమ్మ దేవస్థానంలో దుర్గా మల్లేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాలు గురువారం ప్రారంభమవుతాయని కమిటీ సభ్యులు తెలిపారు. మంత్రి నిమ్మల రామానాయుడు, సూర్యకుమారి దంపతులు పూజల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

ఆలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన

మొగల్తూరు, న్యూస్‌టుడే: శేరేపాలెంలో పునర్నిర్మించిన ఆలయంలో వినాయకుడు, ఆంజనేయస్వామి విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు, పలువురు నాయకులు స్వామివార్లను దర్శించుకున్నారు.

అమ్మవారికి కుంకుమ పూజలు

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండ క్షేత్ర పాలకుడు శ్రీదేవి, భూదేవి సమేత జనార్దనస్వామి కల్యాణ మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు స్వామి, అమ్మవార్లను వధూవరులుగా అలంకరించారు. జనార్దనస్వామికి సహస్రనామార్చనలు, అమ్మవార్లకు కుంకుమ పూజలు చేశారు. సాయంత్రం అంకురార్పణ, ధ్వజారోహణ, హోమాలు, బలిహరణలు నిర్వహించారు.

3న దేవస్థానం మూసివేత

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా మార్చి 3న ఉదయం 8 గంటలకు స్థానిక నగరేశ్వర, మహిషాసురమర్దని, వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయాన్ని మూసివేస్తామని ఈవో గుబ్బల రామ పెద్దింట్లరావు తెలిపారు. సంప్రోక్షణ అనంతరం 4వ తేదీ ఉదయం ఆలయంలో దర్శనం, పూజా కైంకర్యాలు ప్రారంభమవుతాయన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలో అయిదు కేంద్రాల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. జనరల్, వొకేషనల్ విద్యార్థులు 2076 మంది హాజరు కావాల్సి ఉండగా 161 మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు.

పరిశీలించి.. పరిష్కారం చూపి!

'ఈనాడు' ఆధ్వర్యంలో వాక్‌విత్ కమిషనర్

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు పట్టణ పరిధిలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయని, డ్రెయిన్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు పురపాలక కమిషనర్ బి.విజయసారథి దృష్టికి తీసుకువచ్చారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వాక్‌విత్ కమిషనర్ కార్యక్రమంలో ఆయన 9వ వార్డులో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మురుగు, ఖాళీ స్థలాలు, కుక్కల బెడద వంటి సమస్యలను స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకురాగా.. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. వివరాలు ఇవీ..

? ఆదిత్య కాలనీ కొన్ని వీధుల్లో డ్రెయిన్ వ్యవస్థ లేదు. మురుగు వెళ్లే దారిలేక నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. - ఎస్.అనసూయ

? కొద్ది రోజులుగా వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. రాత్రి వేళ రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. - జి.సరితాదేవి

? వీధుల్లో కుక్కల సంచారం ఎక్కువగా ఉంటుంది. కొందరు ఇతర ప్రాంతాల నుంచి కుక్కలను తీసుకువచ్చి ఇక్కడ వదులుతున్నారు. - ఎం.వెంకటరమణ

? ఇక్కడ మధ్యలో ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు, పొదలు పెరిగిపోయాయి. విష పురుగులు, పాముల బెడద పెరిగిపోయింది. - ఎస్.శ్రీనివాస

సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్ విజయసారథి

? కొన్ని చోట్ల డ్రెయినేజీలను శుభ్రం చేసేందుకు కార్మికులు రావడం లేదు. దీంతో మురుగు నిలిచిపోయి దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నాం. - పద్మ

? వీధుల్లో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడం లేదు. పారిశుద్ధ్యం అధ్వానంగా మారుతోంది. - కె.కృష్ణ

నోటీసులు జారీ చేస్తాం..

వీధుల్లో చెత్తను తొలగించాలని, డ్రెయిన్లను వెంటనే శుభ్రం చేయాలని.. కమిషనర్ బి.విజయసారథి సిబ్బందిని ఆదేశించారు. ఖాళీ స్థలాల యజమానులకు వెంటనే నోటీసులు జారీ చేయడంతో పాటు అవసరమైన చోట్ల హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. కుక్కల సంతతి వృద్ధి చెందకుండా వాటికి శస్త్ర చికిత్సలు చేయిస్తున్నామని చెప్పారు. ఇతర ప్రాంతాల నుంచి కుక్కలను తీసుకువచ్చి వదులుతున్న వారికి గుర్తించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైన ప్రాంతాల్లో డ్రెయిన్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు.

ఈదురుగాలులతో విద్యుత్తు అంతరాయం

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట పరిసర ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం అకస్మాత్తుగా మబ్బులు కమ్మి ఈదురుగాలులు వీచాయి. ఒకటి, రెండు చెట్ల కొమ్మలు విరిగిపడటంతో గంటకు పైగా విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. రాత్రి 7 గంటల తరువాత కూడా పలు మార్లు సరఫరా నిలిచిపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద జంపర్ తెగిపోవడంతో సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: వాహనాలు నడిపేటప్పుడు రహదారి భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలని నరసాపురం పట్టణ సీఐ బి. యాదగిరి సూచించారు. పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్లో ఆయనతో పాటు ఎస్సై సీహెచ్ జయలక్ష్మి, పోలీసు సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహించారు. హెల్మెట్ ధరించని వారికి, అధికలోడు, తగిన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు లేని వారికి జరిమానాలు విధించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం : 80085 74504	ఆచంట: 90631 44737
పాలకొల్లు : 80085 74510	వాసవి పెనుగొండ: 80085 74469
పోడూరు : 90631 44741	పెనుమంట్ర: 91212 29087

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? పట్టణంలోని ఓఎన్జీసీ టెంపుల్ ల్యాండ్ పక్కన ఉన్న రహదారిలో వీధి దీపాలు వెలగటం లేదు. - ఎం. వీరాంజనేయులు, నరసాపురం

✔ చర్యలు తీసుకుంటాం. - గంగా వరప్రసాద్, పురపాలక డీఈ

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? గ్రామంలో ప్రధాన రహదారుల్లో సైతం వీధిదీపాలు వెలగడం లేదు. - కేవీ సత్య

✔ మరమ్మతులు చేయిస్తాం. - పరమానందరావు, పంచాయతీ కార్యదర్శి

ప్రజా సేవలతోనే గుర్తింపు

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రజలతో మమేకమై, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు పేర్కొన్నారు. పాలకొల్లు మండలం పూలపల్లిలో తన నివాసం వద్ద ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. గతంలో కొన్ని అపోహల వల్ల తనను వైకాపా నుంచి సస్పెండ్ చేశారన్నారు. ఇటీవల నా కుమారుడి వివాహ శుభలేఖ ఇచ్చేందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను కలిసిన సందర్భంలో ఈ అంశంపై చర్చించినట్లు తెలిపారు. అనంతరం తనపై సస్పెన్షన్‌ను తొలగించినట్లు పార్టీ అధిష్ఠానం నుంచి సమాచారం వచ్చిందన్నారు. రాబోయే కాలంలో వైకాపా బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

నాణ్యమైన భోజనం వడ్డించాలి

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: మధ్యాహ్న భోజన పథకం అమలులో ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు పాటించాలని ఎంపీడీవో నాసరురెడ్డి అన్నారు. చిట్టవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ఆయన బుధవారం పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

సాంకేతిక సదస్సులో ప్రథమ బహుమతి

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురంలోని బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలలో టెక్ మేనియా- 2026 పేరిట ఇటీవల నిర్వహించిన సాంకేతిక సదస్సులో నరసాపురం వైఎన్ కళాశాల బీబీఏ తొలి సంవత్సరం విద్యార్థి పైడికొండల సురేశ్ ప్రథమ స్థానంలో నిలిచారు. గ్రీన్ మార్కెటింగ్ అంశంపై పరిశోధన పత్రం, పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో సురేశ్ విజేతగా నిలిచారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్, అందే రామసతీశ్, ప్రిన్సిపల్ సీహెచ్ కనకారావు, అధ్యాపకులు సురేశ్‌కు అభినందనలు తెలిపారు.

సందడిగా వీడ్కోలు వేడుక

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కస్తూరిబా గాంధీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నల్లం రాజు అన్నారు. పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

అతివలకు అండగా 'శక్తి'

కుటుంబ సమస్యలకు పరిష్కారం

నరసాపురం, న్యూస్‌టుడే: ● మొగల్తూరుకు చెందిన దంపతులు మనస్పర్థలతో విడిపోయే పరిస్థితి తలెత్తగా.. స్థానిక సచివాలయ మహిళా పోలీసు ద్వారా శక్తి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అక్కడి అధికారులు కౌన్సెలింగ్ చేసి వారి సమస్యకు పరిష్కారం చూపడంతో ఆ దంపతులు కలిసి జీవిస్తున్నారు.

జిల్లాలో తొలిసారిగా నరసాపురంలో ఏర్పాటు చేసిన 'శక్తి' పోలీస్‌స్టేషన్ బాధిత మహిళలకు అండగా నిలుస్తోంది. ఈ పోలీస్ స్టేషన్‌ను మూడు నెలల కిందట ఏర్పాటు చేయగా సిబ్బందితో పాటు ఓ మహిళా కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్నారు. బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను పట్టణ ఎస్సై సీహెచ్ జయలక్ష్మి పరిశీలించి డీఎస్పీ మార్గదర్శకత్వంలో తదుపరి చర్యలు తీసుకుంటున్నారు. మహిళలు, యువతులు నిర్భయంగా ఈ స్టేషన్‌కు వచ్చి సమస్యలు తెలియజేసే వాతావరణం కల్పించారు. దీంతో పలువురు బాధితులు ఇక్కడికి వచ్చి ఫిర్యాదు చేశారు. ఇప్పటి వరకు 14 ఫిర్యాదులకు సంబంధించి దంపతులకు కౌన్సెలింగ్ నిర్వహించి వారి కుటుంబ వివాదాలను పరిష్కరించారు.

ఆకతాయిల ఆటకట్టు.. పట్టణంలో కళాశాలలు, ఇతర విద్యాలయాల వద్ద ఆకతాయిల వేధింపులపై బాలికలు, విద్యార్థినులు శక్తి స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో ఆయా ప్రాంతాల్లో గస్తీ ముమ్మరం చేసి పలువురిని అదుపులోకి తీసుకోవడంతో పాటు వారి కుటంబ సభ్యులను స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు.

విరిగిన విద్యుత్తు స్తంభం

మొగల్తూరు, న్యూస్‌టుడే: మొగల్తూరు పంచాయతీ కోటరోడ్డులో బుధవారం రాత్రి వ్యాను అదుపుతప్పి విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో స్తంభం విరిగిపోవడంతో సరఫరా నిలిచిపోయింది. ఇన్‌ఛార్జి ఏఈ ప్రభాకరరావు ఘటనా స్థలానికి చేరుకొని సిబ్బందితో కలిసి నూతన స్తంభాన్ని ఏర్పాటు చేయించారు.

తీగలు అమరుస్తున్న కార్మికుడు →

స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యం కావాలి

నరసాపురం, న్యూస్‌టుడే: త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని జనసేన క్రియాశీలక సభ్యత్వ జిల్లా పరిశీలకుడు ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్ సూచించారు. పట్టణంలోని జనసేన కార్యాలయంలో బుధవారం నరసాపురం, పాలకొల్లు, ఆచంట నియోజకవర్గాల జనసేన నాయకులతో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు కోటిపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోనే పార్టీ సభ్యత్వం లేని అత్యధిక కార్యకర్తలు ఉన్న ఏకైక పార్టీ జనసేన అని కాపు కార్పొరేషన్ ఛైర్మన్, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. విజయవాడ పార్లమెంటు క్రియాశీలక బాధ్యుడిగా పనిచేస్తున్న కారణంతో ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ఈ కార్యక్రమానికి హాజరుకాలేక పోయారన్నారు. పార్టీ విధానాలు, సభ్యత్వం తదితర విషయాలపై నాయకుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. వెయ్యి మందికి రూ.200 చొప్పున సభ్యత్వ రుసుము తాను చెల్లిస్తానని కొప్పర్రుకు చెందిన పోలిశెట్టి శ్రీనివాస్ ప్రకటించారు. పాలకొల్లుకు చెందిన వేగి బాబీ సభ్యత్వ రుసుం రూ.5 లక్షలు తాను భరిస్తానని తెలిపారు. తోట అరుణ రూ.10 వేలు ఇస్తానన్నారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్, వేదికపై కొత్తపల్లి సుబ్బారాయుడు తదితరులు

నైపుణ్య శిక్షణ తరగతులు ప్రారంభం

పాలకొల్లు, న్యూస్‌టుడే: స్థానిక డీఎన్నార్ మహిళా డిగ్రీ కళాశాలలో నైపుణ్య శిక్షణ తరగతులు బుధవారం ప్రారంభమయ్యాయి. ప్రిన్సిపల్ శోభారాణి మాట్లాడుతూ విద్యార్థులు ఎంచుకున్న అంశంలో నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. ప్రస్తుతానికి భావ వ్యక్తీకరణ, బృంద చర్చలు, ప్రవేశ పరీక్షలు, ముఖాముఖీలకు సిద్ధం కావడంపై తరగతులు నిర్వహిస్తామని తెలిపారు.

చెట్టే ఆధారం.. ప్రాణాలతో చెలగాటం

సత్యవరం పరిధి కమ్మర పుంతకు వెళ్లే మార్గంలో విద్యుత్తు తీగలను ఇలా కొబ్బరిచెట్టుకు కట్టి నెట్టుకొస్తున్నారు. గత నెలలో ఇక్కడ సీసీ రహదారి నిర్మాణం కోసం సామగ్రి తీసుకొస్తున్న లారీ స్తంభాన్ని ఢీకొట్టింది. అక్కడ కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయకుండా తీగలను పక్కనే ఉన్న కొబ్బరిచెట్టుకు కట్టారు. వీటి వల్ల ఎప్పుడు ఏ ముప్పు ముంచుకొస్తుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. - న్యూస్‌టుడే, పెనుమంట్ర

ఏటిగట్టు మార్గానికి.. కొత్త రూపు

పాలకొల్లు, న్యూస్‌టుడే: వైకాపా అయిదేళ్ల పాలనలో నిర్వహణ లేకపోవడంతో వశిష్ఠ గోదావరి వెంబడి ఏటిగట్టు అధ్వానంగా మారింది. కూటమి సర్కారు వచ్చాక యలమంచిలి మండల పరిధిలో ఆధునికీకరణ పనులు చేయడంతో ఏటి గట్టు మార్గం కొత్త రూపు సంతరించుకొంది. సుమారు రూ. 30 కోట్ల వ్యయంతో మూడు భాగాలుగా ఏటిగట్టు పటిష్ఠీకరణ పనులు చేస్తున్నారు.

రూ.లక్షలు పోసి.. గాలికి వదిలేసి

'అమృత్ సరోవర్'లో భాగంగా పెనుమంట్ర మండలం మాముడూరులో రూ.1.97 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసిన చెరువు ప్రస్తుతం నిండా తూడు పెరిగి అధ్వానంగా మారింది. ఉపాధి హామీ పథకంలో భాగంగా 2022లో ఎకరం విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువును అభివృద్ధి చేశారు. తరువాత దీని నిర్వహణను పట్టించుకోకపోవడంతో తూడు, వ్యర్థాలతో నిండిపోయింది. గట్లపై పిచ్చిమొక్కలు పెరిగాయి. ఈ చెరువు చుట్టూ చెత్తను వేస్తుండటంతో దుర్వాసన వస్తోంది. - న్యూస్‌టుడే, పెనుమంట్ర

మలుపులో ముప్పు!

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం- మత్స్యపురి- భీమవరం ప్రధాన రహదారిలో కె.బేతపూడి వద్ద తోక్కాడు డ్రెయిన్ వద్ద మలుపు ప్రమాదకరంగా మారింది. ఎదురుగా వచ్చే వాహనాలు కనపడకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ సమస్యపై ఆర్ అండ్‌బీ డీఈ జీవీఎస్ కిరణ్‌కుమార్ స్పందిస్తూ ఆ ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయిస్తామన్నారు.

పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం వద్దు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ప్రజలు ఇంటి, కుళాయి పన్నులు సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి దోహదపడాలని పాలకొల్లు పురపాలక కమిషనర్ బి.విజయసారథి కోరారు. పురపాలక, సచివాలయ సిబ్బందికి స్థానిక కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటి, కుళాయి పన్నులను మార్చి 31వ తేదీ నాటికి నూరుశాతం పూర్తి చేయాలన్నారు. పన్నులు చెల్లించని వారి నివాసాలకు మంచినీటి సరఫరాను నిలుపుదల చేయనున్నట్లు చెప్పారు.

వీల్ ఛైర్ క్రికెట్ టోర్నీలో విజయం

పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లుకు చెందిన మురపాక శేఖర్ వీల్ ఛైర్ క్రికెట్ రాష్ట్ర జట్టు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. విశాఖలో జరిగిన ఈస్ట్ జోన్ టోర్నీలో ఆయన సారథ్యంలో రాష్ట్ర జట్టు అన్ని మ్యాచ్‌లలో రాణించి అగ్ర స్థానంలో నిలిచి దిల్లీలో జరిగే నాకౌట్ టోర్నీకి ఎంపికయింది. జట్టు విజయంలో భూమికలో కీలక పాత్ర పోషించిన శేఖర్‌కు స్థానిక ప్రముఖులు, క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

ట్రోఫీ అందుకున్న శేఖర్

ఉగాది కవితల పోటీలు

పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే: పాలకొల్లుకు చెందిన రసధుని సాహితీ సంస్థ ఆధ్వర్యంలో ఉగాది కవితలు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టి వెంకటరత్నం బుధవారం తెలిపారు. ఉగాది, ఇతర సామాజిక అంశాలపైన 25- 30 లైన్లలోపు కవితలు రాసి

కొట్టి భాస్కరరావు, రసధుని, మఠంవీధి, పాలకొల్లు చిరునామాకు తపాలా ద్వారా పంపించాలన్నారు. మార్చి 19న నిర్వహించే ఉగాది వేడుకల్లో విజేతలకు బహుబతులు అందిస్తామన్నారు.

శంఖారావం సభకు తరలిన నాయకులు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: విజయవాడలో జరిగిన ఎస్టీయూ శంఖారావం కార్యక్రమానికి పాలకొల్లుకు చెందిన నాయకులు బుధవారం ఉదయం తరలివచ్చారు. సంఘ నాయకులు ఆర్.భవానీప్రసాద్, గుత్తుల శ్రీనివాస్, దాసరి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం విషయంలో వసతిగృహ అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. స్థానిక బీసీ బాలికల వసతిగృహాన్ని ఆమె బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. పరిసరాలు, గదులు, భోజనశాల, వంట గది, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలను పరిశీలించారు. పరిశుభ్రత, భద్రతా ఏర్పాట్లపై వసతిగృహ సంక్షేమాధికారిణి వై.పద్మజను ఆరా తీశారు. తహసీల్దారు జి.అనితాకుమారి పాల్గొన్నారు. ● ఏకీకృత కుటుంబ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. పారదర్శకంగా సర్వే చేయాలని ఎంపీడీవో టి.సూర్యనారాయణమూర్తిని, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

యలమంచిలి, న్యూస్‌టుడే: యలమంచిలి తహసీల్దారు కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బందితో బుధవారం మధ్యాహ్నం కలెక్టర్ నాగరాణి సమావేశమయ్యారు. సర్వేకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు.

ఎంపీడీవోకు సూచనలిస్తున్న కలెక్టర్ నాగరాణి

పోడూరు, న్యూస్‌టుడే: సమగ్ర కుటుంబ సర్వేలో జాప్యంపై కలెక్టర్ చదలవాడ నాగరాణి పంచాయతీ కార్యదర్శులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె బుధవారం పోడూరు మండల పరిషత్తు కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. సమగ్ర కుటుంబ సర్వే మండలంలో 70 శాతం కూడా పూర్తికాకపోవడంపై పంచాయతీ కార్యదర్శులను ప్రశ్నించారు. సర్వేను మూడు, నాలుగు రోజుల్లో పూర్తి చేయాలని వారిని ఆదేశించారు. దీనిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి నివేదికలు అందజేయాలని ఎంపీడీవో మంగాకుమారికి ఆదేశాలు జారీ చేశారు.

డీఎంహెచ్‌వో పర్యటన

యలమంచిలి, న్యూస్‌టుడే: జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిని గీతాబాయి యలమంచిలి మండలం మేడపాడు పీహెచ్‌సీని బుధవారం పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో ఇక్కడ చేపట్టిన భవన నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఆయా పనులు ఇటీవల పునఃప్రారంభం కావడంతో ఆమె పరిశీలించారు.

సైన్స్ ఒలింపియాడ్‌లో ప్రతిభ

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ఇటీవల లిటిల్ ఛాంప్స్ ఎడ్యు అకాడమీ (హైదరాబాద్) ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ ఒలింపియాడ్‌లో పాలకొల్లు మాంటిస్సోరీస్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ పోటీల్లో కూచిభట్ల భరత్ శర్మ, ముత్యాల గణ, వీడీ అభిరామ్‌లు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించినట్లు ప్రిన్సిపల్ వసంతలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆమెతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

చెట్లు నరికిన వారిపై కేసు

వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: సిద్ధాంతం- నడిపూడి మధ్య గోదావరి ఏటిగట్టుపై చెట్లను కొందరు ఇటీవల అనుమతి లేకుండా నరికి కలప తరలించుకుపోయారు. దీనిపై రైతులు, స్థానికులు ఇచ్చిన ఆధారాలతో బాధ్యులపై వాసవీ పెనుగొండ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు గోదావరి హెడ్‌వర్క్స్ ఏఈ సుధాకర్ బుధవారం తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె.గంగధరరావు తెలిపారు.

స్ప్రేయర్ పేలి ఇద్దరికి గాయాలు

మొగల్తూరు, న్యూస్‌టుడే: పురుగుల మందు పిచికారీ చేసే స్ప్రేయర్ పేలిన ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మొగల్తూరు పంచాయతీ పరిధి కుక్కలవారి తోటకు చెందిన వనం రాజేశ్ ఇంటికి రంగులు వేస్తున్నారు. ఈ పనుల్లో భాగంగా రాజేశ్ తనకు వరుసకు సోదరుడైన లక్ష్మీనారాయణతో కలిసి బుధవారం చెదల నివారణ మందు, ఇతర రసాయనాలను పిచికారీ చేస్తుండగా స్ప్రేయర్ ఒక్కసారిగా పేలిపోయింది. దానిలో రసాయన మిశ్రమం పడటంతో వారిద్దరికి కాలిన గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు వారిని చికిత్స నిమిత్తం భీమవరంలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో..

పెనుమంట్ర, న్యూస్‌టుడే: మార్టేరు- అత్తిలి రహదారిలో నత్తారామేశ్వరం వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గణపవరం మండలం ముగ్గళ్ల గ్రామానికి చెందిన పి.ఈశ్వరి భర్తతో కలిసి ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా రహదారి ఉన్న గుంత కారణంగా అదుపుతప్పి కింద పడిపోయారు. ఈ ఘటనలో ఈశ్వరి తలకు తీవ్ర గాయమైంది. 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ఆమె ప్రాథమిక చికిత్స చేశారు. అనంతరం ఆమెను కుటుంబ సభ్యులు తణుకులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రాంతంలో ఉన్న గుంత కారణంగా ఇటీవల మూడు ప్రమాదాలు జరిగి పలువురు గాయాలపాలయ్యారని స్థానికులు చెబుతున్నారు.

చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడి మృతి

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: వేములదీవి పడమరకు చెందిన బొమ్మిడి ఏసుబాబు (53) బుధవారం ఉదయం చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో పడి ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న తహసీల్దారు అయితం సత్యనారాయణ, ఆర్ఐ సురేఖ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు.

(c) eenadu

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

రేలంగిలో అయోధ్య రాముని ధనుస్సు

ఇరగవరం, న్యూస్‌టుడే: అయోధ్యలో సరయు నదీ తీరంలో నిర్మితమవుతున్న 108అడుగుల కల్యాణ రాముడికి సమర్పించే స్వర్ణ ధనుస్సు, శ్రీరాముని పాదుకలు, బల రామ పంచలోహ ఉత్సవ విగ్రహాలను రేలంగిలోని సీతారామాలయం సన్నిధిలో బుధవారం సాయంత్రం భక్తుల దర్శనార్థం ఉంచారు. అధిక సంఖ్యలో భక్తులు ధనుస్సు, పాదుకలను దర్శించుకున్నారు.

నేడు మండల పరిషత్తు ఉపాధ్యక్షుడి ఎన్నిక

ఇరగవరం, న్యూస్‌టుడే: ఇరగవరం మండల పరిషత్తు ఉపాధ్యక్షుడి ఎన్నిక గురువారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎ.శ్రీనివాసు బుధవారం తెలిపారు. దీనికి సంబంధించి ఉదయం 11 గంటలకు స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం జరుగుతుందని వివరించారు. సభ్యులంతా హాజరుకావాలని కోరారు.

పురుగు మందుల పిచికారీపై అవగాహన

ఇరగవరం, న్యూస్‌టుడే: వరి చేలకు పురుగు మందులు పిచికారీ చేసే సమయంలో సరైన రక్షణ చర్యలు చేపట్టకపోతే మందు వృథా కావడంతోపాటు పిచికారీ చేసే రైతుల ఆరోగ్యానికి హాని కలుగుతుందని మండల వ్యవసాయాధికారి వై.రాఘవేంద్రరావు అన్నారు. బుధవారం పిచికారీ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. మాస్క్, గ్లౌజ్‌లు, బూట్లు కళ్లజోడు ధరించాలన్నారు. వరి పంట దశను బట్టి నాజిల్ వాడాలన్నారు. చేతులు శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలని ఆయన సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	: 99488 53114
తణుకు	: 85558 50851
తణుకు గ్రామీణం:	63005 79402
అత్తిలి	: 91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? సవిత్రుపేటలోని సాయిబాబా ఆలయం రోడ్డులో చెత్త పేరుకుని రహదారిలోకి వస్తోంది - రామారావు, స్థానికుడు

✔ రహదారిలో చెత్తను తొలగించేలా చర్యలు చేపడతాం - సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

? తాళ్లముదునూరుపాడులోని ఎస్సీకాలనీలో శివారు నివాసాలకు పురపాలక కుళాయి నీరు రాక ఇబ్బంది పడుతున్నారు - రమేశ్, స్థానికుడు

✔ పురపాలక కుళాయి నీరు సమృద్ధిగా వచ్చేలా చర్యలు చేపడతాం - ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్

వ్యర్థాలతో పెరుగుతున్న అనర్థాలు

✦ చెత్తకు నిప్పు పెట్టడంతో విషవాయువుల ముప్పు
✦ ప్లాస్టిక్‌తో సంచులతో పర్యావరణానికి ప్రమాదం

డంపింగ్ యార్డ్‌లో తగలబడుతూ ఇలా

వేల్పూరు (తణుకు గ్రామీణం),న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ప్లాస్టిక్ భూతం పెనుముప్పుగా మారుతోంది. తణుకు పట్టణం, తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాల్లోని హోటళ్లు, మాంసం దుకాణాలు, చిరు వ్యాపారులు, ఇతర వాణిజ్య సముదాయాల్లో విచ్చలవిడిగా పాలిథిన్ సంచులను, ప్లాస్టిక్ సీసాలను వినియోగిస్తున్నారు. వినియోగదారులు వాటిని ఎక్కడపడితే అక్కడ పడవేయడంతో టన్నుల కొద్దీ ప్లాస్టిక్ సంచులు, సీసాలు ఇతర వ్యర్థాలు పేరుకు పోతున్నాయి.

పంట కాలువల్లో.. పంట కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు చేరి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మురుగు కాలువల్లో వ్యర్థాలు పేరుకు పోవడంతో మురుగు నీరు ప్రవహించక భరించలేని దుర్వాసన వెదజల్లుతోంది. పాలిథిన్ సంచుల వాడకంపై ప్రభుత్వం నిషేధించినా, అధికారుల అలసత్వం వల్ల వ్యాపారస్తులు విచ్చలవిడిగా పాలిథిన్ సంచులు వాడుతున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

70 శాతం అవే.. తణుకు నియోజకవర్గంలో తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాల్లో డంపింగ్ యార్డుల కొరత వేధిస్తోంది. అనేక పంచాయతీల్లో డంపింగ్ యార్డులు లేక రోడ్లు, కాలువ గట్ల అంచుల్లో వ్యర్థాలు వేసి తగలబెడుతున్నారు. అనేక గ్రామాల్లో సంపద తయారీ కేంద్రాలు నిరుపయోగంగా మారాయి. దీంతో సంపద సృష్టి కలగానే మారింది. ఈ చెత్తలో 70 శాతం ప్లాస్టిక్ వ్యర్థాలే కావడం గమనార్హం. దీంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోందని ప్రకృతి ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణాలు, గ్రామాల ప్రధాన రహదారుల్లో వదిలేసిన ప్లాస్టిక్ సంచులు తిని పశువులు మృత్యువాత పడుతున్నాయి. పట్టణాలు, పల్లెల్లో పేరుకుపోతున్న వ్యర్థాలను తొలగించి, దుకాణాల్లో పాలిథిన్ సంచులు, ప్లాస్టిక్ గ్లాసులు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

నిరుపయోగంగా సంపద కేంద్రం

అవగాహన కల్పిస్తున్నాం: పాలిథిన్ సంచుల వాడకంతో కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని దుకాణదారులకు సూచిస్తున్నాం. నిబంధనలు పాటించని దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు చేసి జరిమానా విధిస్తాం.
- తణుకు మండలం ఎంపీడీవో లోహిత్ సాగర్.

వైభవంగా మెహర్ బాబా జయంతి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తన జీవితంలో 44 సంవత్సరాలు మౌనం పాటించి, ఆ మౌనంతోనే అందరికీ ప్రేమను పంచి, నిశ్శబ్ద సందేశాన్ని అందించిన యుగావతారుడు అవతార్ మెహెర్‌బాబా అని డాక్టర్ వై.విజయసారథి అన్నారు. అవతార్ మెహెర్ బాబా జయంతిని బుధవారం బాబా ప్రేమికులు అందరూ భక్తి శ్రద్ధలతో బుధవారం నిర్వహించారు. స్థానిక కరణాల సత్రం ఎదురుగా ఉన్న అవతార్ మెహెర్‌బాబా ఆధ్యాత్మిక కేంద్రంలో తెల్లవారుజామున జ్యోతులు వెలిగించి పలు కార్యక్రమాలను ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో బాబా ప్రేమికులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం, పేదలకు వస్త్రదానం చేశారు.

ధర్నా విజయవంతానికి పిలుపు

తణుకు గ్రామీణం,న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని కోరుతూ ఈ నెల 27న విజయవాడలో జరగనున్న ధర్నాను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు కాకి నాని కోరారు. బుధవారం స్థానిక ఎస్‌సీఐఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గోడ ప్రతులను ఆవిష్కరించి మాట్లాడారు. విద్యాశాఖ మంత్రి మొన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉన్నత విద్యకు కేవలం 0.77 శాతం నిధులు కేటాయించడం దారుణమని దుయ్యబట్టారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, పీడీఎస్‌యూ నాయకులు పాల్గొన్నారు.

గోడ ప్రతులను ఆవిష్కరిస్తున్న నాయకులు

జనహితానికి జనసేనలో చేరండి

గణేష్‌నగర్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్) న్యూస్‌టుడే: జనహితం కోరేవారందరూ జనసేన పార్టీలో చేరాలని మంగళగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి చల్లపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గణేష్‌నగర్‌లోని మారిశెట్టి ఫంక్షన్‌హాలులో బుధవారం నిర్వహించిన జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తాడేపల్లిగూడెం, తణుకు నియోజకవర్గాల్లో పాటించాల్సిన విధివిధానాలపై దిశానిర్దేశం చేసి మాట్లాడారు. గతంలో 12 లక్షల సభ్యత్వాలు నమోదు అయ్యాయని ఈ దఫా రెట్టింపు సభ్యత్వాలు నమోదు చేయాలని కోరారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన బలంగా ఉంటేనే కూటమి బలంగా ఉంటుందన్నారు. ఈ సందేశన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశీ, పెంటపాడు మండల అధ్యక్షుడు పుల్లా బాబి, కసిరెడ్డి మధులత, అడపా ప్రసాద్, మద్దాల మణి కుమార్, అత్తిలి మార్కెట్ ఛైర్మన్ దాసం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చల్లపల్లి శ్రీనివాస్, పక్కన ఎమ్మెల్యే బొలిశెట్టి

విద్యార్థులకు పరీక్ష సామగ్రి వితరణ

తణుకు గ్రామీణం,న్యూస్‌టుడే: ఆల్ ఇండియా పులే అంబేడ్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులకు 10వ తరగతి సామగ్రి వితరణ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పొట్ల సురేష్ మాట్లాడుతూ.. సుమారు 20 సంవత్సరాల నుంచి 10వ తరగతి విద్యార్థులకు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.

మల్లిన రామచంద్రరావుకు నివాళి

తణుకు గ్రామీణం,న్యూస్‌టుడే: పారిశ్రామికవేత్త, గౌతమి సాల్వెంట్స్ అధినేత మల్లిన రామచంద్రరావు భౌతిక కాయాన్ని బుధవారం తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సందర్శించి నివాళులర్పించారు. ఎన్నో పరిశ్రమలు స్థాపించి ఎంతో మందికి ఉపాధి కల్పించిన ఆయన లేని లోటు తీర్చలేనిదన్నారు. రోటరీ క్లబ్, రామకృష్ణ సేవా సమితి ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలతో పాటు సీఎస్ఆర్ నిధులతో తణుకు పట్టణంలో పలు అభివృద్ధి పనులకు తోడ్పాటు అందించారని గుర్తు చేశారు. రామచంద్రరావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే ఆరిమిల్లి

✦ మల్లిన రామచంద్రరావు మృతికి సీఐటీయూ తణుకు మండల కమిటీ, జిల్లా కమిటీలు తీవ్ర సంతాపం తెలిపాయి. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజా రామ్మోహన్ రాయ్, జిల్లా కార్యదర్శి పీవీ ప్రతాప్, కన్వీనర్ గుబ్బల గోపి మాట్లాడుతూ..కరోనా సమయంలో ఆకలితో ఇబ్బంది పడుతున్న వారికి లక్షలాది రూపాయిలు ఖర్చు పెట్టి అనేక రోజులు భోజనాలు అందించారని గుర్తు చేశారు.

రక్షణ లేక.. పెట్టె మూయక

వేల్పూరు (తణుకు గ్రామీణం),న్యూస్‌టుడే: తణుకు-వేల్పూరు ప్రధాన రహదారిలో రైస్ మిల్లు సమీపంలో ఉన్న నియంత్రికకు రక్షణగోడ లేకుండా ప్రమాదకరంగా ఉంది. విద్యుత్ నియంత్రికకు ఉండవలసిన రక్షణ పెట్టె తలుపులు ఊడి సిబ్బంది నిర్లక్ష్యానికి సాక్ష్యంగా నిలుస్తోంది. చుట్టూ గృహాలు, తణుకు-భీమవరం ప్రధాన రహదారి కావడంతో నిత్యం వేల సంఖ్యలో వాహనాలు ఇటుగా రాకపోకలు సాగిస్తుంటాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని స్థానికులు, చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై ఏఈ రమణ మూర్తి స్పందిస్తూ పరిశీలించి చర్యలు చేపడతామన్నారు.

మంచి నీటి ట్యాంకు మెట్లు ధ్వంసం

మండపాక (తణుకు గ్రామీణం), న్యూస్‌టుడే: తణుకు మండలం మండపాక గ్రామం ఇండస్ట్రియల్ రోడ్డు సమీపంలో ఉన్న మంచి నీటి ట్యాంక్ మెట్లు శిథిలావస్థకు చేరాయి. దీంతో పాటు మెట్లకు ఉండే రక్షణగోడ అనేక చోట్ల ధ్వంసమైంది. ట్యాంకు నిర్వహణ సిబ్బంది ప్రమాదకర పరిస్థితుల్లో విధులు నిర్వహించాల్సి వస్తోంది. దీనికి తోడు ట్యాంకు ఆవరణ పిచ్చి మొక్కలతో అపరిశుభ్రంగా మారింది. అధికారులు స్పందించి ట్యాంకు నిర్వహణ , మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి శేఖర్ బాబు స్పందిస్తూ.. మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.

అదుపు తప్పితే.. గోతిలోకే..

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : అత్తిలి పెద్ద వంతెన నుంచి విజయ చాముండేశ్వరీ ఆలయం మీదుగా వెంకట్రామ థియేటర్‌కు వెళ్లే మార్గంలో రహదారి కోతకు గురయ్యి ప్రమాదాలకు నెలవైంది. రహదారికి అంచులు లేకపోవడంతో వాహనచోదకులు రాత్రి సమయాల్లో ప్రమాదాలబారిన పడుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మాతృశాఖలో విలీనం చేయాలి

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: స్వర్ణగ్రామ-స్వర్ణవార్డు సచివాలయాల్లో పని చేస్తున్న ఏఎన్‌ఎంలు సచివాలయాలశాఖలో లేదా వైద్యఆరోగ్యశాఖలో పని చేయాలో అధికారులు స్పష్టత ఇవ్వాలని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు యాళ్ల మోహనరావు డిమాండ్ చేశారు. భీమవరం ఎస్సీస్ట్రీట్‌లో ఉన్న ఆరోగ్య కేంద్రం వద్ద బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

హమాలీల పనులు తగ్గిపోతున్నాయి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: మార్కెట్ ప్రాంతంలో పనిచేస్తున్న హమాలీలకు హోల్‌సేల్ వ్యాపారాలు లేక రానురాను పనులు తగ్గిపోతున్నాయని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కర్రి నాగేశ్వరరావు అన్నారు. చింతపండు మార్కెట్ జట్టు వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) వార్షికోత్సవం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో నరమాల కృష్ణ అధ్యక్షతన జరిగింది. 2025 సంవత్సర కార్యకలాపాల రిపోర్టును కార్యదర్శి తంగేటి శ్రీనివాస్ ప్రవేశపెట్టారు. హమాలీలకు పీఎఫ్, గ్రాట్యుటీ, పింఛను సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు చిర్ల పుల్లారెడ్డి, సత్తి కోదండరామిరెడ్డి, చిటికిన రాము, జట్టు సభ్యులు పాల్గొన్నారు.

అవగాహన లేక.. అక్కరకు రాక

నామమాత్రంగా మన మిత్ర సేవలు

తణుకు, న్యూస్‌టుడే: ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువ చేసేందుకు కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ (మన మిత్ర) ఉందన్న సంగతి కూడా నియోజకవర్గంలోని చాలా మంది ప్రజలకు తెలియదు. కార్యాలయాల చుట్టూ తిరగకుండా చరవాణిలోనే పలు సమస్యలు చక్కబెట్టుకునే అవకాశం ఉన్నా ఆసక్తి చూపడం లేదు. అధికారులు సైతం అదే తీరులో ఉండటంతో లక్ష్యం నీరుగారుతోంది. గత ఏడాది ఏప్రిల్‌లో ఈ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినా మూడొంతుల మంది ఇంకా వినియోగించుకోవట్లేదు.

నమోదుతో సరి.. ప్రభుత్వం తీసుకొచ్చిన మన మిత్ర సేవలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించేందుకు రూపకల్పన చేశారు. వారంలో ప్రతి శుక్రవారం సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి మన మిత్ర పేరుతో ప్రజల ఫోన్లో 95523 00009 నంబరును సేవ్ చేయాలి. వాట్సాప్ గవర్నెన్స్‌ను ఎలా ఉపయోగించాలి, ప్రభుత్వ సేవలు ఎలా పొందాలి అనే అంశాలపైన అవగాహన కల్పించాల్సి ఉంది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం సిబ్బంది నామమాత్రంగా వెళ్లి నంబరు సేవ్ చేసి వచ్చేస్తున్నారు తప్ప వాటిపై అవగాహన కల్పించడం లేదనే విమర్శలు ఉన్నాయి. దీంతో వారికి ఎలా ఉపయోగించాలో తెలియక కార్యాలయాల చుట్టూ తిరిగి పనులు చేయించుకోవడం తప్పడం లేదు. మరి కొంత మందికైతే అసలు వాట్సాప్ గవర్నెన్స్ అంటే ఏంటో కూడా తెలియదని సమాధానమివ్వడం గమనార్హం.

వినియోగించని సేవలు.. బస్సు టికెట్ కొనుగోలు మొదలు, దైవ దర్శనం, విద్యుత్తు బిల్లు చెల్లింపు, రెవెన్యూ ధ్రువీకరణ పత్రాలు, ఫిర్యాదు (ధ్రువ పత్రాల మిస్సింగ్‌పై), పీజీఆర్ఎస్ పోర్టల్ నమోదు చేసిన ఫిర్యాదు స్థితి, పురసేవలు, ఎన్టీఆర్ వైద్య సేవ కార్డు నవీకరణ వంటి సేవలు అందుబాటులో ఉంచారు. ఇందుకు సంబంధించి వాట్సాప్ నంబరుకు హాయ్ అని సందేశం పెడితే చాలు. సేవల వివరాలు ప్రత్యక్షమవుతాయి. కొన్ని సేవలు పని చేయడం లేదు. దీంతో అది ఉపయోగించాలన్న ఆసక్తి తగ్గుతోంది.

రైలు నుంచి జారి పడి వ్యక్తికి గాయాలు

తణుకు గ్రామీణం,న్యూస్‌టుడే: రైలు నుంచి జారి పడి వ్యక్తికి గాయాలైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు, ప్రయాణికుల సమాచారం మేరకు.. చాగల్లుకు చెందిన మూర్తి భీమవరం - నిడదవోలు ప్యాసింజర్ రైలులో తలుపు వద్ద కూర్చొని ప్రయాణిస్తుండగా తణుకు మండలం వేల్పూరు, మండపాక సమీపంలో అదుపు తప్పి కిందకు పడిపోయాడు. గమనించిన ప్రయాణికులు రైలు ఆపి అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అనంతరం చికిత్స నిమిత్తం తణుకు జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స తిరస్కరించి ఆసుపత్రి నుంచి వెళ్లిపోయాడు.

కల్తీ నెయ్యి విషయంలో బురద చల్లొద్దు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి విషయంలో తెదేపా నాయకులు అడ్డంగా దొరికిపోయినా ఇంకా బుకాయిస్తున్నారని, జగన్ మీద బురద జల్లుతున్నారని వైకాపా నాయకులు విమర్శించారు. స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలతో రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు.

ప్రకటన

మా క్లయింట్లు M/s శ్రీనివాస కార్పొరేషన్ (Regd. No. 12/2006), rep. by its Managing Partner ఈతకోట భీమశంకరరావు, ఈతకోట వాణి దేవి మరియు దూలం జయలక్ష్మి మాకు ఇచ్చిన సంజాయిషీపై ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా. ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్తికి సంబంధించి మా క్లయింట్లు తమ యొక్క title declare చేయమని మరియు ఇతరులు ఎటువంటి జోక్యం చేసుకోకుండా శాశ్వత ఇంజక్షను ఉత్తర్వులు ఇప్పించమని కూడా కోరుచూ మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో O.S.No. 43/2022గా దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా విచారణ నిమిత్తము పెండింగ్‌గా ఉన్నది. కావున షెడ్యూలు దాఖలా ఆస్తిని UNION BANK OF INDIA, తాడేపల్లిగూడెం బ్రాంచ్ వారు గానీ మరి ఏ ఇతరులు గానీ ప్రత్యక్షముగా గానీ, ఏ ఇతర సంస్థ, సంస్థలు బహిరంగము వేలములు వేసి యున్నప్పటికీ సదరు హెచ్చుపాటదారు, పై దావాలో పై కోర్టు వారి తుది తీర్పునకు లోబడి ఉందురు అని యావన్మందికి తెలియచేయడమైనది.

షెడ్యూలు: 1వ ప్రతి: పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం సబ్ డివిజన్, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, పురాతన వార్డు నెం. 3, పాత వార్డు నెం. 19, ప్రస్తుత వార్డు నెం. 28, 12వ బ్లాక్, D.No. 12-5-3 సమీపంలో పాత అసెస్‌మెంట్ నం. 212, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం. 3196, పశ్చిమం వైపు 300 చ.గజాలు లేదా 250.83 చ.మీ.ల విస్తీర్ణంలో ఖాళీ స్థలంకి హద్దులు: తూర్పు: ఈతకోట కొండబాబు యొక్క మిగిలిన స్థలము, దక్షిణం: ఈతకోట భీమశంకరరావు మరియు ఇతరులు స్థలము, పశ్చిమం: మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: ఆచంట బుల్లియ్య స్థలము.

2వ ప్రతి: పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం సబ్ డివిజన్, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, పురాతన వార్డు నెం. 3, పాత వార్డు నెం. 19, ప్రస్తుత వార్డు నెం. 28, 12వ బ్లాక్, D.No. 12-5-3 సమీపంలో పాత అసెస్‌మెంట్ నం. 212, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం. 3196, తూర్పు వైపు 664 చ.గజాలు లేదా 555.17 చ.మీ.ల విస్తీర్ణంలో ఖాళీ స్థలమునకు హద్దులు:
తూర్పు: ద్రోణంరాజు రామారావు గారి స్థలము, దక్షిణం: ఈతకోట భీమశంకరరావు మరియు ఇతరులు స్థలము, పశ్చిమం: ఈతకోట కొండబాబు గారి స్థలము, ఉత్తరం: ఆచంట బుల్లియ్య స్థలము.

సం/- గొల్లపూడి శ్యామ ప్రసాద్ ముఖర్జీ, నిట్టల సూర్యమణి
తాడేపల్లిగూడెం, 25-02-2026 న్యాయవాదులు, తాడేపల్లిగూడెం

శుభ్రత పాటించకపోతే జరిమానాలు తప్పవు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ భారత్‌లో భాగంగా పురపాలక సంఘంలో స్వచ్ఛ భారత్ నియమ నిబంధనలు 2016 ప్రకారం పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దనున్నట్లు పురపాలక కమిషనర్ ఎం.ఏసుబాబు తెలిపారు. పరిశుభ్ర వాతావరణాన్ని కల్పించడం, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాన్ని అందించడానికి, నిబంధనలు పాటించని వారి నుంచి అపరాధ రుసుము వసూలు చేయడానికి పురపాలక సంఘం నిర్ణయాలు తీసుకుందని ఆయన స్పష్టం చేశారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రజలు కొన్ని నియమాలు తప్పక పాటించవలసి ఉంటుందని, వాటిని అతిక్రమిస్తే జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు వీటిని గమనించి పట్టణాన్ని శుభ్రంగా ఉంచడానికి సహకరించాలన్నారు.

విద్యుత్తు మీటరు రీడర్ల సమస్యలు పరిష్కరించాలి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: విద్యుత్తు మీటరు రీడర్లకు పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని ఏపీ విద్యుత్తు మీటరు రీడర్ల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు కోనాల భీమారావు డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద బుధవారం జరిగిన ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గుత్తేదారులు వాటిని అమలు చేయకుండా కార్మికులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘ ప్రతినిధులు శ్రీనివాసరావు, చంద్రశేఖర్, సత్యనారాయణ, సాకేధర్ తదితరులు పాల్గొన్నారు.

జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న భీమారావు తదితరులు

ఖాళీ స్థలాలు.. దోమలకు నిలయాలు..!

విద్యుత్తు కార్యాలయం ఎదురుగా చిట్టడవిలా..

17 వార్డు నివేదన

జనాభా : 2694

ప్రాంతాలు: వెంకట్రాయపురం, రామాలయం వీధి, రామాలయం క్రాస్ రోడ్డు, ఎస్ ఎస్ మిల్క్ రోడ్డు, మాంటిస్సోరి స్కూల్ ఎదుట ప్రాంతం, నాగేంద్ర నగర్, కరెంటు ఆఫీస్ ప్రాంతం, అక్కమాంబ టెక్స్‌టైల్స్ ప్రాంతం, వీరనారాయణ థియేటర్.

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘ పరిధిలోని 17వ వార్డులో పలు సమస్యలు తిష్ఠ వేశాయి. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు మొలిచి అధ్వానంగా తయారయ్యాయి. గృహ, వ్యాపార అవసరాలకు వినియోగించిన వ్యర్థాలను ఖాళీ స్థలాల్లో వేస్తున్నారు. మురుగు సక్రమంగా పారకపోవడంతో దోమలకు నిలయాలుగా మారాయి. ఫలితంగా తరచూ విష జ్వరాల బారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు.

దోమల నివారణకు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. డ్రెయినేజీల్లో బ్లీచింగ్ చల్లిన దాఖలాలు కనిపించడం లేదు. ఫాగింగ్ కూడా అంతంత మాత్రంగా చేస్తున్నారు. వార్డులో మురుగు నీరు, దోమల సమస్య, కుక్కల స్వైరవిహారంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా నాగేంద్ర నగర్‌లో డ్రెయిన్లలో పూడిక తీత సక్రమంగా జరగకపోవడంతో మురుగు నీరు రోజుల తరబడి నివాసాల మధ్య నిల్వ ఉంటోంది. కొన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగక రాత్రి సమయాల్లో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇచ్చాం, ఆయా ప్రాంతాలను పరిశీలించి పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు చేపడతాం. శ్రీనివాస్, ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్.

సర్పంచి రాజారావు సేవలు మరువలేం

చినతాడేపల్లి(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: గ్రామానికి మంచి సేవకుడిని కోల్పోయామని వక్తలు ఆవేదన చెందారు. తాడేపల్లిగూడెం మండలం చిన తాడేపల్లి గ్రామ సర్పంచి పిచ్చికల రాజారావు ఇటీవల మరణించారు. ఈ క్రమంలో గ్రామ ఉప సర్పంచి చిట్టూరి కాశీ విశ్వనాథం అధ్యక్షతన బుధవారం పంచాయతీ కార్యాలయం వద్ద సంస్మరణ సభ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి రమేశ్‌బాబు, ఎంపీటీసీ దూలపల్లి సత్తియ్య, వార్డు సభ్యుడు గుళ్లపల్లి ధర్మరాజు, తెదేపా మండల అధ్యక్షుడు పరిమి రవికుమార్, మాజీ సర్పంచి చిటికిన శ్రీనివాసరావు, పిచ్చికల అమ్మన్న చౌదరి, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

మా క్లయింట్లు అప్పక లీలాదుర్గ, దూలం జయలక్ష్మి, కోలా అరుణా దేవి ఇచ్చిన సంజాయిషీపై ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా ఈ క్రింద షెడ్యూలు దాఖలా ఆస్తిలో మా క్లయింట్లుకు 3/4వ వంతు హిందూ అవిభక్త జాయింటు హక్కు కలదని కోరుతూ ఒక పార్టీషన్ దావా మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, ఏలూరు వారి ఎదుట O.S.No. 36/2022గా దాఖలు చేసియున్నారు. సదరు దావా విచారణ నిమిత్తము పెండింగ్‌గా ఉన్నది. కావున షెడ్యూలు దాఖలా ఆస్తిని Union Bank of India, తాడేపల్లిగూడెం బ్రాంచ్ వారు గానీ, Indian Overseas Bank, తాడేపల్లిగూడెం బ్రాంచ్ వారు గానీ, మరి ఏ ఇతరులు గానీ ప్రత్యక్షముగా గానీ, ఏ యితర సంస్థ, సంస్థలు బహిరంగము వేలములు వేసి యున్నప్పటికీ సదరు హెచ్చుపాటదారు, పై దావాలో పై కోర్టు వారి తుది తీర్పునకు లోబడి ఉందురు అని యావన్మందికి తెలియచేయడమైనది.

షెడ్యూల్: 1వ ప్రతి: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం జిల్లా రిజిస్ట్రీ, తాడేపల్లిగూడెం సబ్ డివిజన్, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, అసెస్‌మెంట్ నెం. 21897, పాత D.No. 2-4-158 కొత్త D.No. 2-6-2, 338 1/2 చ.గజాలు లేదా 283.02 చ.మీ.ల విస్తీర్ణంలో నాలుగు అంతస్తుల RCC భవనం మరియు అసెస్‌మెంట్ నెం. 21899 లో, R.S.No. 6, పాత సర్వే నెం. 154, 150 3/4 చ.గజాల విస్తీర్ణం గల ఆస్తికి హద్దులు:
తూర్పు: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: J.K. రెస్టారెంట్, పశ్చిమం: గొడవర్తి గోపాలం, ఉత్తరం: వల్లూరి హనుమత్‌రావు కుటుంబం.

2వ ప్రతి: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం జిల్లా రిజిస్ట్రీ, తాడేపల్లిగూడెం సబ్ డివిజన్, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, తాడేపల్లి గ్రామం R.S.No. 1054/2, 1054/4, D.No. 3-2, 3-3, 3-4/1, 3-4/2, 3-5/2, Ac. 1-89 సెంట్లు లేదా 9147.6 చదరపు గజాల స్థలం మరియు RCC భవనం మరియు ACC షెడ్‌కి హద్దులు:
తూర్పు: ఈతకోట కొండబాబు, దక్షిణం: ఈతకోట కొండబాబు కొంత వరకు మరియు ఈతకోట భీమశంకరరావు @ తాతాజీ కొంతవరకు, పశ్చిమం: పాలూరి సత్యనారాయణ గారి భూమి, ఉత్తరం: కె.ఎన్.రోడ్

3వ ప్రతి: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం జిల్లా రిజిస్ట్రీ, తాడేపల్లిగూడెం సబ్-డివిజన్, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, తాడేపల్లిగూడెం గ్రామం, B.S.No. 230, 2000 చ.గజాల విస్తీర్ణం లేదా 1672.2 చదరపు మీటర్ల స్థలం, RCC భవనం, మరియు ACC షెడ్‌లకు హద్దులు:
తూర్పు: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: మున్సిపల్ రోడ్డు, పశ్చిమం: పూరేటి రామమోహనరావు గారి భూమి, ఉత్తరం: ఈతకోట కొండబాబు కొంత వరకు మరియు ఈతకోట భీమశంకరరావు @ తాతాజీ కొంతవరకు

సం/- గొల్లపూడి శ్యామ ప్రసాద్ ముఖర్జీ, నిట్టల సూర్యమణి,
తాడేపల్లిగూడెం, 25-02-2026 న్యాయవాదులు, తాడేపల్లిగూడెం

పెళ్లికి ప్రోత్సాహం... చదువుకు చేయూత

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో డ్వాక్రా మహిళల పిల్లల విద్య, వివాహాలకు కూటమి ప్రభుత్వం చేయూతనివ్వనుంది. పావలా వడ్డీకి రుణ సదుపాయం కల్పించడం ద్వారా వారి పిల్లల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దడానికి సంకల్పించింది. ఎన్టీఆర్ విద్యా లక్ష్మీ, కల్యాణ లక్ష్మీ పథకాలకు శ్రీకారం చుట్టింది. సూక్ష్మ రుణ ప్రణాళిక (ఎంసీపీ) ద్వారా ఇప్పటికే బ్యాంకు లింకేజీ రుణాలను పారదర్శకంగా అందిస్తోంది.

నియోజకవర్గంలో డ్వాక్రా సంఘాల వివరాలు

మండలం	సంఘాలు	సభ్యులు	ఎన్యుమరేటర్లు
అత్తిలి	1574	15740	267
ఇరగవరం	1530	15300	217
తణుకు	1374	13740	176

స్త్రీనిధి నుంచి మంజూరు.. డ్వాక్రా సభ్యులు తమ వాటా సొమ్ముతో పాటు ప్రభుత్వం ఇచ్చిన రివాల్వింగ్ ఫండ్‌తో స్త్రీనిధి బ్యాంకు ఏర్పాటు చేసుకున్నారు. దీని ద్వారా ఇప్పటికే రుణాలు పొంది, తిరిగి చెల్లిస్తున్నారు. ఇప్పుడు కొత్త పథకాలకు దీని నుంచి పావలా వడ్డీకి రుణాలిచ్చి, 48 వాయిదాలలో చెల్లించేలా విధి విధానాలను ఖరారు చేశారు.

రూ. లక్ష వరకు.. పథకాల్లో భాగంగా పిల్లల చదువుకు, కుమార్తె వివాహానికి సంబంధించి రూ. 10వేల నుంచి రూ.లక్ష వరకు రుణ సాయం అందిస్తారు. దరఖాస్తు చేసిన 48 గంటల్లో సభ్యురాలి బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు. రుణ ప్రణాళికలో భాగంగా డ్వాక్రా మహిళల కుటుంబాల్లో చదువుకు, వివాహాలకు ఎంత మేర రుణం అవసరమో గుర్తించారు. నియోజకవర్గంలో 44780 మంది డ్వాక్రా సభ్యులు రుణాలు కావాలని ఎంసీపీలో నమోదు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాలకు రూ. 2వేల కోట్లు కేటాయించనుంది.

ఎన్నో ప్రయోజనాలు.. స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన బ్యాంకు లింకేజీ రుణాలు, ఉన్నతి, పెట్టుబడి సాయం, పొదుపు నిల్వ, అంతర్గత అప్పులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సమావేశ తీర్మానాలు, రుణాల వసూళ్ల తదితర చెల్లింపుల విషయంలో లోకోస్ యాప్ ద్వారా అనేక ప్రయోజనాలను సభ్యులు పొందుతారు.

-అహ్మద్, ఏపీఎం, అత్తిలి

గర్భస్రావాలపై విచారణ చేయాలి: వంక

శాసనమండలిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రవీంద్ర

తణుకు గ్రామీణం,న్యూస్‌టుడే: గత 9 నెలల్లో 281 గర్భస్రావాలు జరిగాయని, ఇది చాలా తీవ్రమైన విషయమని, ప్రభుత్వం వెంటనే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విచారణ చేపట్టాలని ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ అన్నారు. శాసనమండలి సమావేశాలలో భాగంగా బుధవారం ఆయన పలు అంశాలపై చర్చించారు. గర్భస్రావాలు నిజంగా జరిగాయా, లేదా ప్రభుత్వం ఇచ్చిన ప్రసూతి లక్ష్యాలను పూర్తి చేయలేక తప్పుడు వాటిని నమోదు చేస్తున్నారా అనే విషయాన్ని పరిశోధించాలన్నారు. నిజంగా గర్భస్రావాలు జరిగితే గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, పోషకాహారం, మందులు అందించాలని విజ్ఞప్తి చేశారు.

'ఉద్యమ్' రిజిస్ట్రేషన్లతో ప్రోత్సాహకాలు

తణుకు గ్రామీణం,న్యూస్‌టుడే: ఉద్యమ్ పోర్టల్‌లో నమోదు చేసుకుంటే పీఎంఎఫ్ఎంఈ, పీఎంఈజీపీ వంటి పథకాల ద్వారా ప్రభుత్వం నుంచి అనేక ప్రోత్సాహకాలు అందుకోవచ్చని ఇండస్ట్రియల్ ప్రమోషనల్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. తణుకు పట్టణ స్థానిక మెప్మా కార్యాలయంలో బుధవారం చిరు వ్యాపారులకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యశాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జీవనోపాధుల స్పెషలిస్ట్ సీహెచ్ నాని బాబు, సిటీ మిషన్ మేనేజర్ శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

ఈనాడు
వైఎస్సార్ కడప
గురువారం ఫిబ్రవరి 26, 2026

చిన్నారులు.. నాట్య మయూరాలు

చక్రాయపేట (వేంపల్లె), న్యూస్‌టుడే: వేంపల్లె మండలం నందిపల్లెలో నందీశ్వరాలయ ప్రతిష్ఠాపన వేడుకలు భక్తిశ్రద్ధలతో సాగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. వేంపల్లెలోని పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు చేసిన సంప్రదాయ నృత్యాలు అలరించాయి.

లబ్ధిదారుల బండ్లు.. దొంగలపాలు

పేదల ఆర్థికాభివృద్ధికి గత తెదేపా ప్రభుత్వం ట్రాక్టర్లను మంజూరు చేసింది. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసి లబ్ధిదారులకు అందించాలని యోచించింది. సార్వత్రిక ఎన్నికలు రావడంతో ప్రక్రియ నిలిచిపోయింది. ఆ తర్వాత కొలువుదీరిన వైకాపా.. ట్రాక్టర్లు అందించాలనే విషయాన్ని విస్మరించింది. కూటమి ప్రభుత్వంలోనూ పట్టించుకోకపోవడంతో కడప సమీపంలోని మహిళా ప్రాంగణంలో ఉంచిన వీటి సామగ్రి చోరీకి గురవుతున్నాయి. రాత్రి వేళల్లో విడిభాగాలను చోరులు అపహరిస్తున్నారు. - ఈనాడు, కడప

121 గ్యాలరీలు.. 55,250 మంది భక్తులు

రాములోరి పెళ్లి ఏర్పాట్ల ప్రణాళిక ఖరారు



ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణం నిర్వహించే ప్రాంగణం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండ రామాలయం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 1న నిర్వహించే సీతారాముల పరిణయ వేడుకను భక్తులు కనులారా తిలకించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు తితిదే సివిల్ విభాగం సాంకేతిక నిపుణులు ప్రణాళిక ఖరారు చేశారు. ఇవీ ఆ విశేషాలు.. ● మొత్తం 121 గ్యాలరీలు ఏర్పాటు చేసి, 55,250 మంది కూర్చోవడానికి అనువుగా వసతులు. ● ఎల్‌ఈడీ తెరల ఏర్పాటు. ● ప్రముఖుల కోసం 12 గ్యాలరీలు. ● వీఐపీలు ఉత్తరం వైపున 2,890 మంది, దక్షిణ దిశలో 2,890 మంది కూర్చోవడానికి అనుమతి. ● సామాన్య భక్తులు ఉత్తరం వైపు 21,090 మంది, దక్షిణాన 20,060 మంది కూర్చునేలా సదుపాయాలు. ● ముత్యాల తలంబ్రాల పంపిణీకి వినియోగించే కియోస్క్‌లకు మరమ్మతులు.

1న గురుకులాల్లో ప్రవేశాలకు పరీక్ష

అరవిందనగర్(కడప) : అంబేడ్కర్ గురుకులాల్లో ఐదో తరగతి, ఇంటర్‌లో ప్రవేశాలకు మార్చి 1న పరీక్ష నిర్వహిస్తున్నట్లు గురుకుల విద్యాలయాల సమన్వయకర్త ఉదయశ్రీ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఐదో తరగతికి ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు, ఇంటర్ ప్రథమ సంవత్సరానికి సంబంధించి మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 1.30 గంటల వరకు పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. ఐఐటీ, నీట్ పరీక్షకు సంబంధించి మధ్యాహ్నం 3 నుంచి 4.30 గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. గురుకులాల్లో 6, 7, 8, 9, 10 తరగతుల్లో ప్రవేశాలకు మార్చి 8న పరీక్ష ఉంటుందని వివరించారు.

కాసుల కోసం ఉత్తుత్తి జబ్బులకు వైద్యం

చికిత్స అవసరం లేని వ్యక్తి పేరు నమోదు ◆ వైద్యుడిపై విచారణ చేపట్టిన వైద్యాధికారులు

ఈనాడు, కడప: ఆరోగ్యశ్రీ పథకాన్ని వైకాపా హయాంలో పలువురు పక్కదారి పట్టించారు. ఉత్తుత్తి జబ్బులను నమోదు చేసి జేబులు నింపుకొన్నారు. ఆరోగ్యవంతులైన వారినీ డేటాలో చేర్చి తమకు అనుకూలమైన ఆసుపత్రుల్లో చికిత్స చేసినట్లు చూపి భారీగా నిధులు బొక్కారు. అసలు జబ్బులే లేని పలువురి పేర్లతో ట్రస్ట్ నుంచి బిల్లులు పొందారు. ప్యానల్ డాక్టర్ తక్కువ మొత్తం చెల్లింపు కోసం సిఫార్సు చేస్తే ట్రస్ట్ వైద్యుడు తన విశేషాధికారాలు ఉపయోగించి అధికంగా చెల్లించారు. ఈ వ్యవహారంలో రూ. 20 కోట్ల వరకు పోగేసుకున్నారు. ప్రభుత్వం.. పథకం పేరు మారినా ఆ తరహా దందాలకు ఇంకా అడ్డుకట్ట పడలేదు. తాజాగా వెలుగు చూసిన ఓ ఉదంతం అందుకు నిదర్శనం.

● ఇదీ విషయం : షేక్ మహమ్మద్ అరీఫుల్లా అనే రోగి కడప రిమ్స్‌కు వచ్చారు. అతనికి శస్త్ర చికిత్స అవసరం లేకపోయినా సిబ్బంది ఒకరు ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ డేటాలో పేరు నమోదు చేశారు. రోగికి సహాయకుడిగా వచ్చిన వ్యక్తి అదేమని ప్రశ్నించారు. విషయాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. తప్పుడు నమోదులో కార్డియాలజిస్టు ఎన్. రాజశేఖర్‌రెడ్డి పాత్ర ఉందంటూ ఫిర్యాదు చేశారు.

● అవగాహన లేదని నెట్టేసే యత్నం!: ఫిర్యాదు అందుకున్న అధికారులు బుధవారం విచారణ చేపట్టారు. దీంతో కార్డియాలజిస్టు ఈ వ్యవహారం నుంచి తప్పించుకునే ఎత్తులు వేసినట్లు తెలుస్తోంది. డేటా ఎంట్రీ ఆపరేటర్ కొత్తగా నియమితులయ్యారని, అవగాహన లేకపోవడంతో ఒకరి స్థానంలో మరొకరి వివరాలను నమోదు చేసినట్లు తెలిపారు. కేసును రద్దు చేయాలని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ సీఈవోకూ లేఖ రాసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో తనపై వచ్చిన ఆరోపణలను వివరించుకోవాలని కోరారు.

● విచారణ నివేదిక రాగానే చర్యలు: ఎన్టీఆర్ వైద్య సేవ డేటాలో అక్రమ నమోదుపై విచారణ చేపట్టామని, నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని రిమ్స్ సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు అన్నారు. అక్రమ నమోదును రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతస్థాయికి నివేదించినట్లు ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త బాలాంజనేయులు తెలిపారు.

ఆ బ్యాచ్.. రివర్స్

◆ ఆర్డీవోలు, పుర కమిషనరు, ఎంపీడీవోల స్థానచలనం

ఈనాడు, కడప: హైకోర్టు ఆదేశాల మేరకు 2018 గ్రూప్-1లో నియమితులైన అధికారులను ప్రభుత్వం వెనక్కి పిలిచింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో కడప, జమ్మలమడుగు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, ఆదిమూలం సాయిశ్రీ, కడప నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్‌రెడ్డి ఉన్నారు. బద్వేలు, చాపాడు, గోపవరం ఎంపీడీవోలను కూడా బదిలీ చేశారు. వీరిని జీఏడీలో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది.

కేఎంసీ కమిషనర్‌గా రాకేశ్‌చంద్రం

కడప నగరపాలక, న్యూస్‌టుడే: కడప నగరపాలక సంస్థ కమిషనర్(ఎఫ్ఏసీ)గా రాకేశ్‌చంద్రంను నియమిస్తూ రాష్ట్ర పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన విజయవాడ నగర పాలక సంస్థలో శిక్షణ పూర్తి చేసుకున్నారు. 2024 ఫిబ్రవరిలో కడప నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్‌గా బదిలీపై వచ్చి కొనసాగుతున్నారు.

పర్యాటక శాఖకు ఓబులమ్మ బదిలీ

కడప ఏడు రోడ్లు, న్యూస్‌టుడే: కడప జడ్పీ సీఈవోగా విధులు నిర్వహిస్తున్న ఓబులమ్మ అభ్యర్థన మేరకు పర్యాటక శాఖకు బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అనంతపురం హబ్ పర్యాటక శాఖ రీజినల్ డైరెక్టర్‌గా ఆమె బదిలీపై వెళ్లనున్నారు.

కల్తీకి రంగులెక్కువ..
అధికారుల తనిఖీలేమో తక్కువ

ఇష్టారీతిన ఆహార పదార్థాల విక్రయాలు | కట్టడి దిశగా కానరాని యంత్రాంగం చర్యలు

కడప నగరపాలక, నేరవిభాగం న్యూస్‌టుడే: పాలలో రసాయనాలు కలిసి రాజమహేంద్రవరం జిల్లా కోరుకొండ మండలం నరసాపురంలో పలువురు మృతి చెందారు. ఈ ఘటన తర్వాత ఫుడ్ సేఫ్టీ అధికారులు కళ్లు తెరిచారు. కడప నగరంలోని పలు పాల కేంద్రాల్లో తనిఖీలు చేపట్టారు. ఆ ఘటనే చోటుచేసుకోకుంటే కదిలేవారే కాదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కల్తీ విషయంలో అధికారుల నిర్లిప్తత ప్రజల ప్రాణాలతో చెలగాటమాడేలా ఉందని.. మొక్కుబడి తనిఖీలు కల్తీరాయుళ్ల ఆటకట్టిస్తాయా అనే ప్రశ్నలూ లేవనెత్తుతున్నాయి.

రహదారుల వెంట విచ్చలవిడిగా వెలుస్తున్న ఇలాంటి బండ్లు ఎన్నో..

పుట్టగొడుగుల్లా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు

నిబంధనల ప్రకారం ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో కృత్రిమ రంగులు వాడకూడదు. టేస్టింగ్ సాల్ట్ వినియోగించరాదు. కడప నగరంతో పాటు జిల్లాలో రహదారుల పక్కన ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు పుట్టగొడుగుల్లా వెలిశాయి. దాదాపు ప్రతి రెస్టారెంట్‌లో చైనీస్ ఫాస్ట్‌ఫుడ్ లభ్యమవుతోంది. ఇక్కడి వంటకాల్లో కృత్రిమ రంగులు, టేస్టింగ్ సాల్ట్ వినియోగిస్తున్నారన్నది బహిరంగ రహస్యమైనా ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.

చెత్తకుప్పల్లా వంటశాలలు

మాంసాహార హోటళ్ల వంటశాలలను తనిఖీ చేసిన సందర్భాల్లో రెండు వారాలకు మించి నిల్వ చేసిన పదార్థాలను అధికారులు గతంలో గుర్తించారు. వంటశాలల్లో ఎలుకలు, పందికొక్కులు, బొద్దింకలు, బల్లుల సంచారం చూసి అవాక్కయ్యారు. వంటశాలలు చెత్తకుప్పల్లా ఉంటున్నా.. దాదాపు రెండు సంవత్సరాల నుంచి హోటళ్లపై దాడులు చేసిన ఉదంతాలు లేవు.

● పాలు మొదలు.. సరకుల వరకు: టీ స్టాళ్లకు సరఫరా చేస్తున్న పాలు కల్తీ అవుతున్నాయనే ఆరోపణలున్నాయి. చిక్కదనం పెంపునకు రసాయనాలు వాడుతున్నారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కల్తీ టీపొడిని వినియోగిస్తున్న దాఖలాలూ కొన్నిచోట్ల వెల్లడయ్యాయి. రంగు, రుచికి కోసం వినియోగించే రసాయనాల పైనా దృష్టి పెట్టడం లేదు. వంట నూనెలు, సరకుల కల్తీపై కనీసం అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టడం లేదు. మసాల దినుసులు, ధాన్యాలు, పప్పుల కల్తీని అరికట్టడానికి చర్యలు లేవు. ఇప్పటికైనా పటిష్ఠ తనిఖీలు చేపట్టి కల్తీరాయుళ్ల ఆటకట్టించేలా ఫుడ్ సేఫ్టీ అధికారులు, ఆహార పదార్థాల తయారీ చోట పారిశుద్ధ్య పరిస్థితులపై స్థానిక సంస్థల యంత్రాంగం నిఘా ఉంచితే ప్రజలకు ఎంతో మేలు.

అవుతారా.. అడవిలో అతిథులు!

◆ సోమశిల వెనుక జలాలు వద్ద కాటేజీలు
◆ లంకమలలో జంగిల్ సఫారీకి ప్రణాళికలు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: ఉరుకులు పరుగుల ప్రపంచం నుంచి కాస్త ఉపశమనం పొందేలా.. కాలుష్యంతో కూడిన జనావాసాలకు దూరంగా అడవిలో అతిథులుగా సేదతీరేందుకు అటవీ శాఖ త్వరలో అవకాశం కల్పించనుంది. ఆ దిశగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది. సోమశిల బ్యాక్ వాటర్స్, లంకమల అభయారణ్యంలో పర్యాటకులకు సదుపాయాలు కల్పించేందుకు కసరత్తు చేస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సోమశిల బ్యాక్ వాటర్స్ వద్ద పర్యాటకులకు ఈ తరహా అనుభూతులను అందుబాటులోకి తెచ్చేందుకు యోచిస్తోంది.

కాటేజీలు ఏర్పాటు చేయనున్న సోమశిల బ్యాక్ వాటర్స్ ప్రదేశం

సోమశిల.. రాత్రివేళ బస

సోమశిల బ్యాక్ వాటర్స్ వద్ద పర్యాటకుల కోసం కాటేజీలతో పాటు గుడారాలను(టెంట్లు) అటవీ అధికారులు ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం నాలుగు కాటేజీలు సిద్ధమవుతున్నాయి. మరో ఆరింటికి ప్రతిపాదనలు రూపొందించారు. మొత్తం పది కాటేజీలతో అడవిలో రాత్రి వేళ బస చేసే సదుపాయాన్ని అందుబాటులోకి తేనున్నారు. వీటితోపాటు వాకింగ్, జాగింగ్ ట్రాక్‌లు, క్యాంప్ ఫైర్, బర్డ్ వాచింగ్, ల్యాండ్ స్కేపింగ్ వంటివీ ఏర్పాటు చేయనున్నారు. బోటింగ్ సౌకర్యం కోసం టూరిజం శాఖకు ప్రతిపాదనలు పంపారు.

కాటేజీలు సిద్ధమవుతున్నాయి

సోమశిల బ్యాక్ వాటర్స్ వద్ద ప్రస్తుతం నాలుగు కాటేజీలను సిద్ధం చేస్తున్నాం. పూర్తికాగానే మరో ఆరు ఏర్పాటు చేస్తాం. సిద్దవటం కోట, పెన్నానది, లంకమల ఆలయాన్ని కలుపుతూ టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తున్నాం. అడవిలో ఒకటి, రెండు రోజులు బస చేస్తూ జంగిల్ సఫారీ చేసే అవకాశం పర్యాటకులకు కల్పించనున్నాం.

- వినీత్ కుమార్, కడప డీఎఫ్‌వో

లంకమల.. కొండలూ ఎక్కేలా

లంకమల ప్రాంతంలో జంగిల్ సఫారీతో పాటు, రాత్రి వేళ బస చేసేందుకూ అటవీ శాఖ ప్రణాళికలను సిద్ధం చేసింది. ఇందుకుగాను సిద్దవటం కోట, పెన్నానది, లంకమల ఆలయాన్ని కలుపుతూ సర్క్యూట్ రూపొందిస్తున్నారు. సిద్దవటం- అట్లూరు మధ్య అటవీ ప్రాంతంలో గుడారాలు ఏర్పాటు చేసి, రాణిబావి నుంచి సఫారీ నిర్వహించాలని యోచిస్తున్నారు. ట్రెక్కింగ్ సౌకర్యమూ కల్పించనున్నారు. పర్యాటకులు అడవిలో రాత్రి వేళ బస, సఫారీ, భోజనంతో కూడిన ప్రత్యేక ప్యాకేజీలను అటవీ శాఖ అందుబాటులోకి తేనుంది.

జంగిల్ సఫారీకి సిద్ధమవుతున్న లంకమల అభయారణ్యం

ఆపద్బాంధవులకు అండ

వేతనాల పెంపునకు థాంక్యూ సీఎం అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న 108 సిబ్బంది

● జిల్లాలో 108 వాహనాలు: 40
● ఈఎంటీలు: 94 మంది
● పైలెట్‌లు: 91 మంది

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అత్యవసర సేవలు అందిస్తున్న ఆపద్బాంధవులకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. విధి నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న 108 వాహన సిబ్బంది కష్టాలు గుర్తించింది. వారి వేతనాల పెంపుతో పాటు ఉద్యోగ భద్రత కల్పించేలా చర్యలు చేపట్టింది. గత వైకాపా ప్రభుత్వంలో 108 సిబ్బందికి సరిగ్గా వేతనాలు కూడా అందలేదు. వేతన పెంపు, ఉద్యోగ భద్రత కోసం పోరాటాలు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవు. తాజాగా కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పడంతో సిబ్బంది థాంక్యూ సీఎం అంటూ ప్లకార్డులతో కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

- వాస్తవానికి గత తెదేపా ప్రభుత్వ హయాంలోనే వేతనాలు పెంచుతూ జీవో అమల్లోకి తెచ్చారు. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ జీవోను పక్కన పెట్టేశారు.
- ప్రస్తుతం సిబ్బందికి రూ. 2 వేలు చొప్పున పెంపుతో పాటు సీనియార్టీ ఆధారంగా మరింత ప్రోత్సాహం ఇవ్వనున్నారు.
- ఐదేళ్లు సర్వీసు పూర్తి చేసుకున్న వారికి స్లాబ్ సిస్టమ్ ప్రకారం రూ. 5 వేలు పెంచారు. ఈఎంటీ(ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్)కి జీతం రూ. 27 వేలకు పెరిగింది. పదేళ్లు పూర్తయిన వారికి సీనియర్లుగా గుర్తింపు కల్పించారు. వీరికి రూ.32 వేలు వేతనం అందనుంది. పైలెట్‌లకు రూ. 18 వేలు నుంచి రూ. 25 వేలకు వేతనం పెంచారు.
- ప్రతి నెల క్రమం తప్పకుండా వేతనాలు అందిస్తుండటంపై ఆ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

పసుపు.. దిగుబడి, ధర బాగు

పసుపు కొమ్ములను గ్రేడింగ్ చేస్తున్న కూలీలు

ప్రొద్దుటూరు, రాజుపాళెం, న్యూస్‌టుడే: జిల్లాలో పసుపు పంట తీత పనులు ప్రస్తుతం జోరుగా సాగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది రైతులు 6,058 ఎకరాల్లో ఈ పంటను సాగు చేశారు. మైదుకూరు, చాపాడు, బద్వేలు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, రాజుపాళెం, మైలవరం, ఒంటిమిట్ట, సిద్దవటం, పెండ్లిమర్రి, సి. కె. దిన్నె తదితర మండలాల్లో విరివిగా సాగు చేశారు. ఎకరాకు రూ. లక్ష పెట్టుబడి పెట్టారు. ఎకరాకు 30 నుంచి 40 క్వింటాళ్ల దిగుబడి వస్తోంది. ప్రస్తుతం కూలీలతో కొమ్ము(ఫింగర్), ఉంత(బల్బు) పసుపును రెండు రకాలుగా గ్రేడింగ్ చేస్తున్నారు. వీటి ధరలు గతేడాది క్వింటా ధర రూ. 10 వేలు ఉండగా.. ఈ ఏడాది రూ. 12,600గా ఉంది. గతేడాదితో పోల్చుకుంటే క్వింటాకు రూ. 2,600 ధర పెరిగిందని జిల్లా హార్టికల్చర్ అధికారులు తెలిపారు. దిగుబడి బాగుండటం.. ధర పెరుగుదలపై అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మామూళ్ల మత్తు.. అక్రమాలను చూసీచూడనట్టు

● కట్టు తప్పుతున్న కొందరు పోలీసులు
● బియ్యం మొదలు మద్యం వరకు వసూళ్లు

ప్రతి నెలా రూ.5 లక్షల పంపకాలు

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: అసాంఘిక కార్యకలాపాలు, అక్రమాల కట్టడిలో కీలక పాత్ర పోషించాల్సిన కొందరు పోలీసులు కట్టు తప్పుతున్నారు. అవినీతిపరుల భరతం పట్టాల్సింది పోయి కాసుల కక్కుర్తితో ఆ శాఖకు మచ్చ తెస్తున్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాల్సినవాళ్లు.. మామూళ్ల మత్తులో చూసీచూడనట్లు ఉండిపోతున్నారు. ప్రొద్దుటూరు సబ్ డివిజన్ పరిధిలో కొందరు పోలీసు అధికారులు, సిబ్బంది ప్రదర్శిస్తున్న ఈ తీరు ప్రస్తుతం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

ప్రొద్దుటూరులో బియ్యం అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. చౌక బియ్యాన్ని రేషన్ దుకాణాల నుంచే పక్కదారి పట్టిస్తున్నారు. ప్రతినెలా మొదటి పది రోజులు ఈ దందా యథేచ్ఛగా సాగిస్తున్నారు. పలు ప్రాంతాలల్లో సేకరించిన బియ్యాన్ని ప్రొద్దుటూరు నుంచి రాత్రి, వేకువజామున వాహనాల్లో జమ్మలమడుగుతో పాటు పలు ప్రాంతాల్లోని మిల్లులకు తరలిస్తున్నారు. ఇలా ప్రొద్దుటూరు ప్రాంతం నుంచి దాదాపు అయిదు వేల బస్తాల బియ్యం పక్కదారి పడుతోంది. ఇదంతా సంబంధిత శాఖల అధికారులకు తెలిసినా కట్టడి చేయడం లేదు. పైగా అక్రమార్కుల నుంచి స్థాయిని బట్టి పిండుకుంటున్నారు. మొత్తంగా ప్రతి నెలా రూ. 5 లక్షల వరకు నెలవారీ మామూళ్లు అందిస్తున్నట్లు కొందరు వ్యాపారులే చెబుతున్నారు. వీటితోపాటు మద్యం దుకాణాలు, బార్ల నుంచీ వసూళ్లకు దిగుతున్నారు.

అనిశా ఓ చూపు చూస్తే మేలు

ప్రొద్దుటూరులో చాలా ఏళ్లుగా అక్రమార్కులు తమ దందాను కొనసాగిస్తున్నారు. అయినప్పటికీ ఎవరూ కట్టడి చేయలేకపోతున్నారు. సంబంధింత శాఖల అధికారులు లంచాలు తీసుకోవడమే ఇందుకు ప్రధాన కారణమనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతినెలా 2 నుంచి 5వ తేదీలోపు అక్రమార్కులు నేరుగా పోలీస్ స్టేషన్లు, కార్యాలయాలకు వెళ్లి మరీ గుట్టుచప్పుడు కాకుండా మామూళ్లు అందజేస్తున్నారు. ప్రొద్దుటూరులో సాగుతున్న ఈ వ్యవహారాలపై ఏసీబీ అధికారులు ఓ కన్నేసి పట్టుకుంటే పరిస్థితిలో మార్పు వస్తుందని ప్రజలు కోరుతున్నారు.

శతాబ్దాల చరిత.. బిస్మిల్లా దర్గా ఘనత

మీకు తెలుసా?

సిద్దవటం, న్యూస్‌టుడే: సిద్దవటంలోని మట్లిరాజుల కోటను సందర్శించే వారిని ఇక్కడి పెన్నానది ఒడ్డున ఉన్న బిస్మిల్లా షావలి దర్గా నిర్మాణం ఆకట్టుకుంటూ ఉంటుంది. శతాబ్దాల కిందట కళాత్మకంగా నిర్మించిన ఈ కట్టడం నేటికీ పటిష్ఠంగా దర్శనమిస్తుంటుంది. కడప మయానా వంశంలోని ఆఖరు నవాబైన హాలీంఖాన్ 17వ శతాబ్దంలో టిప్పుసుల్తాన్ సామంతరాజుగా పరిపాలించారు. అతనికి గురువుగా బిస్మిల్లా సాహెబ్ వ్యవహరించారు. ఈయన సిద్దవటం కోటలో నివసించేవారు. బిస్మిల్లా సాహెబ్‌పై పగ పెంచుకున్న ముఖ్య సర్దారుల్లో ఒకరైన పఠాన్‌ఖాన్ తల నరికి హతమార్చారు. విషయం తెలుసుకున్న హాలీంఖాన్.. పఠాన్‌ఖాన్‌పై దాడి చేసి అంతమొందించారు. అనంతరం గురువైన బిస్మిల్లా జ్ఞాపకంగా పెన్నానది ఒడ్డున దర్గాను నిర్మించారు. ఈ కట్టడం సుందరంగా ఉండి నేటికీ పర్యాటకుల ఆదరణ పొందుతోంది.



సివిల్స్ అభ్యర్థుల చేతికి ట్యాబ్‌లు

ట్యాబ్ అందిస్తున్న కలెక్టర్ శ్రీధర్.. చిత్రంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాజ్యలక్ష్మి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: సివిల్స్ పరీక్షకు సన్నద్ధమయ్యే ఎస్సీ అభ్యర్థులకు కలెక్టర్ శ్రీధర్ కడప కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ట్యాబ్‌లు అందించారు. అంబేడ్కర్ స్టడీ సర్కిల్ ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణులై ఇటీవల కొందరు యువకులు శిక్షణకు ఎంపికయ్యారు. వీరికి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ట్యాబ్‌లను సమకూర్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సివిల్స్ సాధించాలని సూచించారు.

గుండె దిటువు చేసుకో డ్రైవరూ!

◆ అనారోగ్యం బారిన ఆర్టీసీ చోదకులు

- కడప డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కుసుమకుమారి విధులకు వస్తూ గుండెపోటుకు గురయ్యారు. ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందారు.
- రాజంపేట డిపోనకు చెందిన డ్రైవర్ చంద్ర రాజంపేట- రాయచోటి మార్గంలో విధులు నిర్వహిస్తున్నారు. బస్సు రాజంపేటకు చేరుకున్న తర్వాత గుండెపోటుకు లోనై ప్రాణాలు విడిచారు.
- రాజంపేట డిపోలో పని చేస్తున్న వీఆర్. మూర్తి అనే డ్రైవర్ విధులకు హాజరయ్యారు. బస్సును బయటికి తీసేందుకు వెళ్లి గుండెపోటుతో కుప్పకూలి మృతి చెందారు.

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: రోజూ లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసే యజ్ఞంలో ఆర్టీసీ డ్రైవర్ల కృషి కీలకం. జిల్లాలోని ఏడు డిపోల్లో 852 మంది చోదకులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన ఆరోగ్య పరీక్షల్లో వీరిలో 30 శాతం మంది హృదయ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లు గుర్తించారు. గుండె జబ్బులున్నాయని తెలిస్తే కొద్ది రోజుల విశ్రాంతి ఇవ్వడం లేదా మందులిస్తారు. డ్రైవర్ల కొరత వల్ల పని ఒత్తిడి పెరిగి వీరికి విశ్రాంతి దొరకడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆహారపు అలవాట్లూ ఓ కారణమని వైద్య నిపుణులు చెబుతున్నారు.

విశ్రాంతి అవసరం

ఆర్టీసీ డ్రైవర్లు గుండెపోటుకు గురై స్టంట్, బైపాస్ సర్జరీ చేయించుకుంటే ఆరు మాసాలు విశ్రాంతి ఇస్తాం. తర్వాత వైద్యపరీక్షలు చేసి ఆరోగ్యం బాగుంటే విధులకు పంపుతాం. గుండె పంపింగ్ 30 శాతం కన్నా తక్కువగా ఉంటే డ్రైవర్‌గా కాకుండా వేరే విభాగానికి బదిలీ చేస్తాం. సిబ్బంది యోగా, వ్యాయామం చేయడాన్ని దినచర్యలో ఓ భాగం చేసుకోవాలి.

- శ్రీకాంత్‌రెడ్డి, ఆర్టీసీ సీనియర్ వైద్యుడు, కడప

● జిల్లా వ్యాప్తంగా డిపోలు: 07
● అవసరమైన డ్రైవర్లు 1,188 మంది
● విధులు నిర్వహిస్తున్నది 852 మంది

● రోజూ ప్రయాణికుల సంఖ్య 2.25 లక్షలు
● రోజూ తిరిగేది 3.26 లక్షల కి.మీ
● బస్సుల సంఖ్య: 701 (440 ఆర్టీసీ, 261 అద్దెవి)
● ఆన్‌కాల్ డ్రైవర్ల సంఖ్య 87 మంది

ఇంటర్ పరీక్షలకు 17,391 మంది హాజరు

- పరీక్ష: ఇంటర్ ప్రథమ
- జిల్లావ్యాప్తంగా కేంద్రాలు: 62
- బుధవారం పాఠ్యాంశం: ఆంగ్లం- I
- జనరల్ విభాగంలో హాజరు: 16,068 మంది
- ఒకేషనల్ విభాగంలో: 1,323 మంది
- మొత్తంగా హాజరు: 18,165 మంది
- గైర్హాజరు: 774 మంది

- న్యూస్‌టుడే, కడప విద్య

రంజాన్ వేళలు	ఇఫ్తార్ గురువారం (సా)	సహర్ శుక్రవారం (ఉ)
కడప	6.28	5.18
ప్రొద్దుటూరు	6.29	5.22

(c) eenadu

పదో తరగతి విద్యార్థులు...
సందేహాలున్నాయా సంప్రదించండి

న్యూస్‌టుడే, కడప విద్య

27న 'ఈనాడు-జిల్లా విద్యాశాఖ' ఆధ్వర్యంలో కార్యక్రమం

విద్యార్థి జీవితంలో పదో తరగతి అత్యంత కీలకం. మార్చి 16 నుంచి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. ప్రశ్నపత్రం ఎలా ఉంటుంది? ఏఏ ప్రశ్నలు వస్తాయో? ఏ పాఠ్యాంశాలపై పట్టు సాధించాలి? ఉత్తీర్ణత సాధించేందుకు ఏ అంశాలపై దృష్టి సారించాలి? మంచి మార్కులు తెచ్చుకోగలమో లేదో అని విద్యార్థుల్లో కొంచెం ఆందోళన ఉంటుంది. ఉత్తమ మార్కులు తెచ్చుకోవాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? వంటి సందేహాలను నివృత్తి చేయడానికి 'ఈనాడు' సబ్జెక్టు నిపుణులను ఒకే వేదికపై తెస్తోంది. సందేహాలున్న వారు నిపుణుల ఫోన్ నంబర్లకు కాల్ చేసి వాటిని నివృత్తి చేసుకోవచ్చు.

సబ్జెక్టు	ఉపాధ్యాయుడు	ఫోన్ నంబరు
తెలుగు	గంగనపల్లి వెంకటరమణ	9492562744
హిందీ	బీమరాజు రమేష్	8978765574
ఇంగ్లీష్	అవ్వారు శ్రీలక్ష్మి	7842095309
గణితం	రమేష్	9490134084
భౌతికశాస్త్రం	పిట్టు.వరప్రసాద్	9505314827
జీవశాస్త్రం	ఆర్.శ్రీనివాసులరెడ్డి	9492378327
సాంఘికశాస్త్రం	సయ్యద్ షామీర్‌బాషా	6305676448

తేదీ: 27.02.26 (శుక్రవారం)
సమయం: ఉదయం 10-12 గంటల వరకు

బరిలో దిగితే పతకాల పంటే!
● హ్యాండ్‌బాల్ క్రీడలో రాణిస్తున్న విద్యార్థులు

వారంతా గ్రామీణ ప్రాంత విద్యార్థులు. ఓ వైపు చదువులో రాణిస్తూనే మరోవైపు మైదానంలో హ్యాండ్‌బాల్ క్రీడలో సాధన చేస్తూ ఉత్తమ క్రీడాకారులుగా రాణిస్తున్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ఆడి తమ సత్తా చాటారు. వారే పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లె జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల క్రీడాకారులు. - న్యూస్‌టుడే, పులివెందుల గ్రామీణ

మెలకువలు వివరిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు గోవర్ధన్‌రెడ్డి

సైన్యంలో చేరడమే లక్ష్యం..

నా పేరు అన్వర్. నల్లపురెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నా. చిన్నప్పటి నుంచి క్రీడలంటే ఎంతో ఇష్టం. వ్యాయామ ఉపాధ్యాయుడి సలహాలు, సూచనలతో హ్యాండ్‌బాల్ క్రీడను సాధన చేశాను. గతేడాది నవంబర్ నెలలో కలికిరిలో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్-14 విభాగంలో అంతర్ జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని పతకం సాధించా. ఈ ఏడాది జనవరిలో రాజస్థాన్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటాను.

క్రీడా కోటాలో ప్రభుత్వ ఉద్యోగం సాధిస్తా

నా పేరు శివకుల్లాయప్ప. ఏడో తరగతి చదువుతున్నా. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో హ్యాండ్‌బాల్ క్రీడలో సాధన చేసి పలువురి మన్ననలు పొందుతున్నా. క్రీడల్లో సాధన చేయడంతో ఆత్మస్థైర్యం, ఏకాగ్రత పెరిగింది. క్రీడా కోటా కింద ఉన్నత విద్య కోర్స్ ప్రవేశాలతో పాటు ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్నదే లక్ష్యం. గతేడాది సెప్టెంబర్ నెలలో హైదరాబాద్‌లో నిర్వహించిన అంతర్ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ఆడి పతకాలు అందుకున్నా.

దేశానికి మంచి పేరు తెస్తా

నా పేరు గీత. నల్లపురెడ్డిపల్లె జడ్పీ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నా. హ్యాండ్‌బాల్ క్రీడ పోటీల్లో దేశం తరఫున ఆడి మంచి పేరు తీసుకు రావాలన్నదే నా లక్ష్యం. ఆ దిశగా మైదానంలో కఠోర సాధన చేస్తున్నా. గతేడాది నవంబర్‌లో సింగరాయకొండలో నిర్వహించిన అంతర్ జిల్లా హ్యాండ్‌బాల్ క్రీడా పోటీల్లో.. ఈ ఏడాది ఫిబ్రవరి 1వ తేదీన హిమాచల్‌ప్రదేశ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచా.

రాజంపేట లాడ్జిలో అర్ధరాత్రి అగ్నిప్రమాదం

● మంటల్లో చిక్కుకుని ఒకరి మృతి

ఫ్లాష్.. ఫ్లాష్

ఈనాడు, కడప, న్యూస్‌టుడే-రాజంపేట: రాజంపేట రైల్వేస్టేషన్ రోడ్డులోని హోటల్ దీప్ లాడ్జిలో బుధవారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. దీంతో గదుల్లో బస చేసిన వారిలో కొందరు హైరానాగా బయటకు చేరుకుని భయంతో కేకలు వేశారు. పొగలు రావడం.. బాధితులు కేకలు వేయడాన్ని అటుగా వెళుతున్న కొందరు గమనించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలు ఆర్పారు. పైనున్న వారిని రక్షించారు. లోనికి వెళ్లి చూడగా మంటల్లో చిక్కుకుని ఓ వ్యక్తి మృతిచెందినట్లు గుర్తించారు. లాడ్జిలో మొత్తం 35 మంది వరకు బస చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పట్టణంలో ఇటీవల ఓ వస్త్ర దుకాణం ప్రారంభమైంది. దుకాణంలో పనులకు వచ్చిన సిబ్బంది కూడా ఇక్కడే బస చేశారు.

లాడ్జిలో పరిశీలిస్తున్న అగ్నిమాపక, పోలీసు అధికారులు.. కాలిపోయిన లోపలి భాగం

బి.మఠంలో పట్టాభిషేక మహోత్సవాలు మొదలు

హోమంలో పాల్గొన్న మఠాధిపతి దంపతులు

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: వీరబ్రహ్మేంద్రస్వామి మఠాధిపతి పట్టాభిషేక మహోత్సవాలు రెండో రోజు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపూజ, హోమాలను మఠాధిపతి వీరధర్మజ వెంకటాద్రి స్వామి, ఉమాదేవి దంపతులు చేపట్టారు. కార్యక్రమాలకు హాజరైన భక్తులకు అన్నదానం చేశారు.

పాల కేంద్రాల్లో ముమ్మర తనిఖీలు

కడప నేరవార్తలు, నగరపాలక, న్యూస్‌టుడే: కడప నగరంలో రెండో రోజు బుధవారం ఆహార కల్తీ నియంత్రణాధికారి హరిత ఆధ్వర్యంలో శంకరాపురం, ఐటీఐ ప్రాంతాల్లో ఉన్న పాల కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించారు. పాల కేంద్రాల్లోని పాల నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపించారు. పాలల్లోని సాంద్రతను పరిశీలించారు. ఎక్కడ నుంచి తీసుకొస్తున్నారో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా కల్తీ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పాలు నిల్వ ఉంచేందుకు రసాయనాలను ఉపయోగించరాదని సూచించారు. ల్యాబ్‌కు పంపిన అనంతరం నివేదికలో ఏవైనా లోపాలుంటే ఉపేక్షించబోమన్నారు.

పాల సాంద్రతను పరిశీలిస్తున్న అధికారులు

యథేచ్ఛగా మద్యం విక్రయాలు

ఖాజీపేట, న్యూస్‌టుడే: మండల పరిధిలోని జాతీయ రహదారి పక్కన ఉన్న దాబాలు, హోటళ్లలో మద్యం విక్రయాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. మద్యం తాగేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసి అర్ధరాత్రి వరకు నడుపుతున్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే రహదారిపై ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. పోలీసులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

మద్యం తాగుతున్న యువత

యువకుల మృతిపై సిట్ విచారణకు డిమాండ్

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: బ్రహ్మంగారిమఠంలో మృతి చెందిన దళిత యువకుల మృతిపై సిట్‌తో దర్యాప్తు చేసి కారకులను శిక్షించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం దళిత సంఘాలతో బి.మఠంలోని కక్కయ్యస్వామి మఠం నుంచి ఐదురోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐదురోడ్ల కూడలిలో మాదిగల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన, సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాట్లాడుతూ దళిత యువకుల మృతిపై అనుమానాలున్నాయని తెలిపారు. ఇది హత్యగానే భావిస్తున్నామన్నారు. కాలువలో నీటి ప్రవాహం తక్కువగా ఉందని అందులో మృతదేహం ఎలా రెండు కిలోమీటర్లు కొట్టుకొచ్చిందని అనుమానం వ్యక్తం చేశారు. ఎఫ్ఐఆర్‌లో ప్రమాదవశాత్తు మృతి చెందారని ఎస్సై కేసు నమోదు చేశారని విమర్శించారు. యువకుల మృతి పోలీసులకు తెలిసే జరిగిందని ఆరోపించారు. వెంటనే ఎస్సైను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

రిమ్స్‌లో భద్రతా ఉద్యోగిపై దాడి

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప రిమ్స్ ఆసుపత్రిలో పని చేస్తున్న భద్రతా ఉద్యోగిపై ఓ వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. బాధితుడి ఫిర్యాదుతో రిమ్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. కడపకు చెందిన వల్లెపు శశికుమార్ తన భార్యకు స్కానింగ్ తీయించేందుకు బుధవారం రిమ్స్‌కు వెళ్లాడు. ఆమె వెంట అతనూ స్కానింగ్ గదిలోకి వెళ్తుండగా అక్కడే ఉన్న భద్రతా ఉద్యోగి సిలార్ మగవారు వెళ్లకూడదని అడ్డుకోవడంతో దాడి చేశాడు.

ఫుడ్ ట్రక్కును పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీధర్

మోడల్ ఫుడ్ ట్రక్ పరిశీలన

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో వినూత్నంగా ఏర్పాటైన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్‌కు సంబంధించిన మోడల్ ఫుడ్ ట్రక్‌ను కలెక్టర్ శ్రీధర్ పరిశీలించారు. కలెక్టరేట్‌లో యూలర్ కంపెనీ ప్రతినిధులు ట్రక్కు నిర్వహణకు సంబంధించి డెమోను బుధవారం రాత్రి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనాన్ని పాఠశాలలకు చేర్చేందుకు అధునాతన మానిటరింగ్ సాంకేతికతో ప్రత్యేకంగా రూపొందించిన వాహనాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నోడల్ అధికారి విజయ్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వైకాపా నేతలపై ఫోర్జరీ కేసు

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఫోర్జరీతో భూమిని కొట్టేసేందుకు కుట్ర పన్నినందుకు వైకాపా నేతలపై ఫోర్జరీ కేసు నమోదైంది. తప్పుడు అగ్రిమెంట్ తయారు చేసి, ఫోర్జరీ సంతకాలతో డాక్యుమెంట్ సృష్టించి తన 70 సెంట్ల భూమిని కాజేసేందుకు కుట్ర పన్నారంటూ ప్రొద్దుటూరుకు చెందిన రాజగోపాల్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాజీ ఎమ్మెల్యే ఎం.వి.రమణారెడ్డి కుమారుడు, వైకాపా నేత మల్లెల మురళీధర్‌రెడ్డి, కోడలు ఉమపై గ్రామీణ ఠాణా పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రొద్దుటూరు మండలం తాళ్లమాపురం గ్రామ పంచాయతీ సర్వే నంబర్ 147/1లో పట్టణానికి చెందిన భక్తవత్సలానికి 3.05 ఎకరాల భూమి ఉండేది. 2003లో 2.35 ఎకరాల భూమిని రాజోలి ఉమకు విక్రయించగా మిగిలిన 70 సెంట్లను 2005లో వైఎంఆర్ కాలనీకి చెందిన వెంకట రాజగోపాల్‌రెడ్డికి అమ్మారు. 70 సెంట్ల భూమిని తక్కువ ధరకు విక్రయించాలని ఉమ, ఆమె భర్త మురళీధర్‌రెడ్డిలు రాజగోపాల్‌రెడ్డిపై ఒత్తిడి తెస్తూ బెదిరింపులకు దిగారు. మాట వినకపోవడంతో వీరు భక్తవత్సలం సంతకాన్ని ఫోర్జరీ చేసి తప్పుడు డాక్యుమెంట్ సృష్టించుకున్నారు. ఈ విషయమై రాజగోపాల్‌రెడ్డి స్థలం విక్రయించిన భక్తవత్సలాన్ని ప్రశ్నించగా దాన సెటిల్‌మెంట్ అగ్రిమెంట్‌లో ఉన్న సంతకం తనది కాదని, ఎవరో ఫోర్జరీ చేశారని స్పష్టం చేశారు. దీంతో రాజగోపాల్‌రెడ్డి పోలీసులను ఆశ్రయించారు.

APS RTC
టెండరు ప్రకటన

[illegible]

https://apsrtc.ap.gov.in ... tenders

ఆర్.ఓ.నెం. E2/797(01)/2026-DPTO/YSR, తేది: 24-02-2026

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ దుర్మరణం

త్రిపురాంతకం, చక్రాయపేట, (వేంపల్లె) న్యూస్‌టుడే: చేపల లోడుతో వెళ్తున్న మినీలారీ.. బొలెరో వాహనం ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా. . మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మార్కాపురం జిల్లా త్రిపురాంతకం మండలం దీవేపల్లి సమీపంలోని అనంతపురం-అమరావతి జాతీయ రహదారిపై బుధవారం చోటుచేసుకుంది. వేంపల్లె మండలం సాజిద్‌నగర్‌కు చెందిన దూదేకుల షౌకత్ (40) చెన్నూరు నుంచి మినీ లారీలో చేపలు తీసుకుని కోల్‌కతాకు బయలుదేరారు. త్రిపురాంతకం మండలంలోని దీవేపల్లి సమీపంలోకి రాగానే కర్నూలు వైపు వెళుతున్న బొలెరో వాహనం లారీ ఎదురెదురుగా ఢీకొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో షౌకత్, ఉరుకుందుకు తీవ్ర గాయాలు కావడంతో పాటు వాహనాలు బోల్తాపడ్డాయి. క్షతగాత్రులను యర్రగొండపాలెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ మినీ లారీ చోదకుడు షౌకత్ మృతిచెందారు.

లారీ బోల్తా.. చేపలు ఖాళీ

ప్రమాదంలో మినీ లారీ బోల్తాపడిన సమయంలో అందులో ఉన్న చేపలు బయటపడిన విషయాన్ని సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. విషయం తెలుసుకున్న చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ నుంచి పెద్ద ఎత్తున చేపలను సంచులలో తీసుకెళ్లారు.

ప్రమాద స్థలంలో చేపల కోసం ఎగబడుతున్న ప్రజలు

అంగన్‌వాడీ సహాయకురాలిపై అసభ్య ప్రవర్తన

సుండుపల్లి, న్యూస్‌టుడే: అంగన్వాడీ సహాయకురాలిపై అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై హుస్సేన్ తెలిపారు. ఫిర్యాదులోని వివరాల ప్రకారం.. ఈనెల 18న మాచిరెడ్డిగారిపల్లి పంచాయతీకి చెందిన ఓ అంగన్వాడీ కేంద్రంలో ఆమె విధుల్లో ఉండగా అదే గ్రామానికి చెందిన రమణ అనే వ్యక్తి అక్కడికి వచ్చి ఆమెతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. అనంతర పెద్దమనుషుల మధ్య పంచాయితీ చేసినా అతనిలో ఎలాంటి మార్పు రాకపోగా బాధితురాలిపై బెదిరింపులకు దిగాడు. దీంతో ఆమె పోలీసులను ఆశ్రయించారు.

తాళం పగులగొట్టి.. ఆభరణాల చోరీ

బద్వేలు, న్యూస్‌టుడే: ఇంట్లో ఎవరూ లేనిది గుర్తించి తాళం పగులగొట్టి రూ. మూడు లక్షల విలువైన బంగారు ఆభరణాలు చోరీ చేసిన ఘటన బద్వేలు పట్టణంలోని రిక్షా కాలనీలో బుధవారం జరిగింది. పోలీసుల వివరాల మేరకు కాలనీకు చెందిన ప్రభావతి ఇంటికి తాళం వేసి.. పని నిమిత్తం టౌన్‌లోకి వెళ్లారు. కొద్ది సేపటికి తిరిగి వచ్చి చూడగా.. తలుపు తెరిచి ఉంది. బీరువా పరిశీలించగా బంగారు ఆభరణాలు చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఆమె ఫిర్యాదు చేశారు.

వేంపల్లె ఈవోకు షోకాజ్ నోటీస్

చక్రాయపేట(వేంపల్లె), న్యూస్‌టుడే: వేంపల్లె గ్రామ పంచాయతీ ఈవో నాగభూషణంరెడ్డి పన్నులు వసూళ్లపై నిర్లక్ష్యంగా వ్యవహరించారనే కారణంతో డీపీవో బుధవారం ఆయనకు షోకాజ్ నోటీస్ జారీ చేశారు. పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా వేంపల్లె పంచాయతీ పరిధిలో రూ. 4.03 కోట్ల డిమాండ్ ఉండగా.. కేవలం రూ.30 లక్షలు మాత్రమే వసూలు చేయడం.. వీరపునాయునిపల్లె మండలంలో ఎస్‌డబ్ల్యూ పీసీ గ్రీన్‌కార్డ్ దారు అయిన వ్యక్తి ఖాతాకు ఆర్థిక నిబంధనలకు విరుద్ధంగా రూ. 13.22 లక్షలు మొత్తాన్ని బదిలీ చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై 24 గంటల్లో వివరణ ఇవ్వాలని జడ్పీ అధికారులు నోటీసు జారీ చేశారు.

చెట్టును ఢీకొన్న కారు.. ఒకరి మృతి

చేజర్ల, న్యూస్‌టుడే: చెట్టును ఢీకొని కారులో ఉన్న ఓ వ్యక్తి మృతిచెందగా.. మరో వ్యక్తి కోమాలోకి వెళ్లిన ఘటన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా చేజర్ల మండలం ఆదూరుపల్లిలో జరిగింది. పోలీసుల వివరాల మేరకు.. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగుకు చెందిన జయరాముడు(50), ప్రసాద్‌లు నిమ్మకాయల ఎగుమతి వ్యాపారం చేస్తుంటారు. ఆ క్రమంలోనే బుధవారం చేజర్ల మండలం వావిలేరుకు వచ్చారు. కొందరు నిమ్మ రైతులతో ఒప్పందం చేసుకున్నారు. తిరిగి తమ సొంతూరికి కారులో బయల్దేరారు. ఆదూరుపల్లి గురుకుల పాఠశాల ఎదురుగా రహదారి అంచునున్న చెట్టును ఢీకొట్టారు. జయరాముడు అక్కడికక్కడే మృతి చెందగా.. ప్రసాద్ తీవ్రంగా గాయపడడంతో కోమాలోకి వెళ్లారు. స్థానికులు 108 వాహనంలో నెల్లూరులోని వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న కుటుంబసభ్యులు అక్కడికి చేరుకున్నారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రమాద స్థలంలో వాహనం

గేటు దాటితే నరికేస్తారట!
● ఆమె అండతో విమానాశ్రయం వద్ద రగడ

బిల్టప్(కడప), న్యూస్‌టుడే: 'విమానాశ్రయం గేటు దాటి బయటికి వస్తే నరికేస్తాం' అంటూ బెదిరింపులకు గురిచేసిన ఘటనతో కడప విమానాశ్రయ ప్రాంగణంలో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రయాణికుల సౌకర్యార్థం విమానాశ్రయం నుంచి టాక్సీలను నడుపుతున్నారు. ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహించిన టెండర్లలో చెన్నైకి చెందిన ఓ సంస్థ దక్కించుకుంది. హ్యాపీ కార్ ట్రిప్స్ పేరుతో ఆ సంస్థ నడుపుతోంది. అదే సమయంలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి ఒకరు సదరు వాహనాలను అడ్డుకుంటున్నారు. ఇతరుల వాహనాలను అనుమతిస్తున్నారు. ఈ విషయమై తీవ్రస్థాయిలో వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో సదరు సంస్థ ప్రతినిధులను ఇతరులు తీవ్రంగా బెదిరింపులకు గురిచేశారు.

ఉరేసుకుని బేల్దారి ఆత్మహత్య

గురుమూర్తి (పాత చిత్రం)

కమలాపురం, న్యూస్‌టుడే: మండలంలోని గంగవరం గ్రామ సమీపంలోని విద్యుత్తు టవర్‌కు ఉరేసుకుని మల్లె గురుమూర్తి (40) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నారు. ఎర్రగుంట్ల మండలం పోట్లదుర్తికి చెందిన ఈయన బేల్దారీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల మద్యానికి బానసై భార్య, పిల్లల్ని పట్టించుకోకుండా కొంత కాలంగా ప్రొద్దుటూరు మేదరవీధిలో ఉంటున్నారు. ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో జీవితంపై విరక్తి చెంది ఈ నెల 24వ తేదీ మంగళవారం గంగవరానికి వచ్చారు. పూటుగా మద్యం తాగి రాత్రి సమీపంలోని విద్యుత్తు టవర్‌కు తీగతో ఉరేసుకున్నారు. స్థానికులు బుధవారం గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు మృతదేహాన్ని కిందకు దించి శవ పరీక్ష నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

చికిత్స పొందుతూ ఇద్దరు..

ముద్దనూరు, న్యూస్‌టుడే: భార్య విడిచి వెళ్లిందని ఆత్మహత్యాయత్నం చేసిన యువకుడు చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ముద్దనూరుకు చెందిన చంద్రశేఖర్ (35) తన భార్యను విడిచి వేరుగా నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో ఇంట్లో మద్యం మత్తులో శనివారం శరీరంపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. కడప రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతిచెందారు.

పులివెందుల: పులివెందుల పట్టణంలోని యర్రగుడిపల్లెకు చెందిన పద్మావతి (24) అనే వివాహిత పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పులివెందుల పోలీసులు బుధవారం తెలిపారు. ఆమె మంగళవారం ఇంట్లోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడగా.. కుటుంబ సభ్యులు గుర్తించి ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందగా ఆమె పుట్టింటి వారు ఇచ్చిన ఫిర్యాదుతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశామని పోలీసులు వెల్లడించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెని 7382114647.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 330/- మాత్రమే

Contact: KDP: 9989997626, 8008514248 PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032. వెబ్‌సైట్: www.shriramfinance.in/auction. కార్యాలయ చిరునామా: డి.నెం.42/107-1, ఓబులిరెడ్డి కాంప్లెక్స్, అప్సర సర్కిల్, జయనగర్‌కాలనీ, కడప - 5160032 & శాఖ కార్యాలయం:కడప-2

స్థిరాస్తులు అమ్మకము కొరకు ఈ-వేలం ప్రకటన

[illegible]

అగ్రిమెంటు నెంబరు	ఆస్తి యొక్క రిజర్వుడు ధర	ధరావత్తు	ధరావత్తు సమర్పణ విధానం	బిడ్ ఇంక్రిమెంట్ మొత్తము	వేలం తేది	ధరావత్తు సమర్పణ తేది	ఆస్తుల తనిఖీ తేదీ
CUDP4TF 2303270004	రూ.2,59,20,000/- (రెండుకోట్ల యాభై తొమ్మిది లక్షల ఇరవై వేల రూపాయలు మాత్రమే)	రూ.25,92,000/-(ఇరవై ఐదు లక్షల తొంభై రెండు వేల రూపాయలు మాత్రమే)	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి పేరిట డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా	రూ.25000/-	06.04.2026	04.04.2026	03.04.2026

[illegible]

ప్రదేశము: కడప, తేది:25.02.2026 సం// అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032. వెబ్‌సైట్: www.shriramfinance.in/auction. కార్యాలయ చిరునామా: డి.నెం.42/107-1, ఓబులిరెడ్డి కాంప్లెక్స్, అప్సర సర్కిల్, జయనగర్‌కాలనీ, కడప - 5160032 & శాఖ కార్యాలయం: పులివెందుల

స్థిరాస్తులు అమ్మకము కొరకు ఈ-వేలం ప్రకటన

[illegible]

అగ్రిమెంటు నెంబరు	ఆస్తి యొక్క రిజర్వుడు ధర	ధరావత్తు	ధరావత్తు సమర్పణ విధానం	బిడ్ ఇంక్రిమెంట్ మొత్తము	వేలం తేది	ధరావత్తు సమర్పణ తేది	ఆస్తుల తనిఖీ తేదీ
PLVDLTF 2306260004	రూ.25,20,000/-(ఇరవై ఐదు లక్షల ఇరవై వేల రూపాయలు మాత్రమే)	రూ.2,52,000/-(రెండు లక్షల యాభై రెండు వేల రూపాయలు మాత్రమే)	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి పేరిట డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా	రూ.25000/-	30.03.2026	28.03.2026	25.03.2026

[illegible]

ప్రదేశము: కడప, తేది:25.02.2026 సం// అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రాజంపేట

•రాజంపేట • బద్వేలు

నంది అవార్డు గ్రహీతకు సన్మానం

వెంకట రంగయ్యను సన్మానిస్తున్న సీఏవో ఖాద్రి తదితరులు

కలసపాడు, న్యూస్‌టుడే: రంగస్థల నటుడు, నంది అవార్డు గ్రహీత, కేంద్ర చలనచిత్ర సెన్సార్ బోర్డు సభ్యుడు తిరునగరు వెంకటరంగయ్య (టి.వి. రంగయ్య)ను విద్యాసంస్థల సీఏవో ఖాద్రి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు బుధవారం సన్మానించారు. కలసపాడు ప్రాంతంలో ఏబీఎస్ ట్యాన్స్ నిర్మించనున్న 'ఉత్తరం' పాటలో ఉపాధ్యాయ పాత్ర పోషించేందుకు ఆయన ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన్ను ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో దర్శకుడు వంశీరాజ్, రంగస్థల నటి శ్రీదేవి, ప్రిన్సిపల్ శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయుడు బాషు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమించారని ఫిర్యాదు

సబ్‌కలెక్టర్ కార్యాలయ అధికారిణికి వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థులు

రాజంపేట, న్యూస్‌టుడే: మండలంలోని ఊటుకూరు సమీపంలోని ప్రభుత్వ భూమిని కొందరు అక్రమంగా ఆన్‌లైన్ చేయించుకున్నారని గ్రామస్థులు బుధవారం సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కార్యాలయ అధికారిణికి వినతిపత్రాన్ని అందజేశారు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకున్నారని ఆరోపించారు. ప్రస్తుతం ప్రభుత్వ భూమిలో ఆక్రమితదారులు సర్వే చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సబ్‌కలెక్టర్ స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని, వారి పేర్లను తొలగించాలని కోరారు.

పన్ను చెల్లించకుంటే ఎన్నికల్లో పోటీకి అనర్హులు

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: పన్ను చెల్లించకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులని డీడీవో వెంకటశేషయ్య అన్నారు. పోరుమామిళ్లలో జరుగుతున్న పన్ను వసూళ్ల ప్రత్యేక డ్రైవ్‌ను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా సంస్థలు, కార్యాలయాలు అధిక మొత్తంలో బకాయిలు ఉన్నట్లు తెలిపారు. సకాలంలో పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పన్ను చెల్లింపు బకాయిదారులతో మాట్లాడుతున్న డీడీవో వెంకటశేషయ్య

ఆరోగ్య కేంద్రానికి ముహూర్తమెప్పుడో?

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు పురపాలికలోని కోటవీధిలో అర్బన్ హెల్త్ సెంటర్ నూతన భవన నిర్మాణాన్ని గత వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రారంభించారు. రూ.1.15 కోట్ల వ్యయంతో ఆర్భాటంగా పనులు చేపట్టినా.. సదరు గుత్తేదారులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో పనులు మధ్యలోనే ఆగిపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిధులు మంజూరు చేసి నూతన భవన నిర్మాణాన్ని పూర్తి చేసినా.. ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు. దాంతో సిబ్బంది, రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

శిథిల భవనంలో విధులు

పట్టణ ఆరోగ్య కేంద్రానికి కోటవీధి, మిద్దెల వారిపాళెం, చిన్న అగ్రహారం, పెద్ద అగ్రహారం, బద్వేలు టౌన్ తదితర గ్రామాల నుంచి నిత్యం 100 మందికి పైగా రోగులు వస్తుంటారు. ప్రస్తుతం కేంద్రానికి సొంత భవనం లేకపోవడంతో శిథిల భవనంలో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. భవనం ఇరుకుగా ఉండటంతో పాటు ప్రమాదకరంగా దర్శనమిస్తుండటంతో రోగులు, వైద్యులు ఇబ్బందులు పడుతున్నారు. నూతన కేంద్రానికి ప్రారంభోత్సవం ఎప్పుడా అని ఎదురుచూస్తున్నారు.

బద్వేలు కోటవీధిలో అందుబాటులోకి రాని అర్బన్ హెల్త్ సెంటర్

త్వరలో ప్రారంభిస్తాం

అర్బన్ హెల్త్ సెంటర్ నూతన భవన పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి త్వరలోనే అందుబాటులోకి తెస్తాం. - **నరసింహారెడ్డి, కమిషనర్ బద్వేలు**

గడప గడపకు సంక్షేమ సమాచారం

జల హారతి ఇస్తున్న నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి చమర్తి

రాజంపేట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం ప్రజల్లోకి చేరాలని గడప గడపకు వెళ్లి వివరించాలని తెదేపా నియోజకవర్గ బాధ్యుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు అన్నారు. మండలంలోని హెచ్.చెర్లోపల్లిలో బుధవారం నిర్వహించిన తెదేపా గ్రామ సభలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలే పార్టీకి బలమని, గ్రామాల్లోని సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. జలసిరితో నిండుగా ఉన్న మన్నూరు చెరువుకు ఆయన జలహారతి ఇచ్చారు. ప్రతి బొట్టు ఒడిసి పట్టి నీటి ఎద్దడిని నివారించుకోవాలని సూచించారు. నీటిపారుదల శాఖ డీఈ జగదీష్, ఏఈ మధుసూదన్‌రాజు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తీరును చర్చించాల్సిన పలు శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు ముఖం చాటేశారు. ఒంటిమిట్ట ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి చాలా మంది గైర్హాజరయ్యారు. దాంతో పలు శాఖల అభివృద్ధి పనులు, గ్రామాల్లోని సమస్యలపై చర్చ జరగలేదు. మండల అధ్యక్షులు, కొందరు ఎంపీటీసీ సభ్యులు రాలేదు. ఎంపీపీతోపాటు మంటపంపల్లె, గంగపేరూరు ఎంపీటీసీ సభ్యులు మాత్రమే హాజరయ్యారు. మండలంలోని 13 పంచాయతీల్లో అయిదుగురు సర్పంచ్‌లే వచ్చారు. పలు శాఖలు అధికారులు హాజరు కాకపోవడంతో జడ్పీటీసీ సభ్యుడు కృష్ణారెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై చర్చించే తీరిక లేదా అని ప్రశ్నించారు. చెరువు సాగునీటి సంఘం ఉపాధ్యక్షుడు యానాదయ్య ఎంపీడీవో సుజాతమ్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు ముద్దు కృష్ణారెడ్డి

విజయవాడ ధర్నాలో ఎస్టీయూ నాయకులు

కలసపాడు, న్యూస్‌టుడే: ఉద్యోగ ఉపాధ్యాయుల దీర్ఘకాల సమస్యలపై ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ బుధవారం విజయవాడలోని ధర్నా చౌక్‌లో ఎస్టీయూ నాయకులు సమరశంఖం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్టీయూ రాష్ట్ర నాయకుడు పి.రమణారెడ్డి మాట్లాడుతూ 12వ పీఆర్సీతో పాటు 30 శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయిలను ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టమైన రూట్‌మ్యాప్‌ను ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో కలసపాడు, కాశినాయన, పోరుమామిళ్ల, బి.కోడూరు ఎస్టీయూ నాయకులు ఎస్.వి. సత్యనారాయణ, బాలరాజునాయక్, కస్తూరి శ్రీనివాసులు, గురుప్రసాద్, శివారెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సమర శంఖంలో పాల్గొన్న నియోజకవర్గ ఎస్టీయూ నాయకులు

క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలు

సిద్దవటం, న్యూస్‌టుడే: బాల్య దశ నుంచే క్రమశిక్షణతో చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని సిద్దవటం ఎస్సై హారిక విద్యార్థులకు సూచించారు. ఒలింపియాడ్ పరీక్షల్లో జాతీయ, రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన స్థానిక నలంద పాఠశాలకు చెందిన విద్యార్థుల అభినందన సభ బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె వారికి జ్ఞాపికలు అందజేశారు.

విద్యార్థినికి జ్ఞాపిక అందజేస్తున్న ఎస్సై హారిక

వైభవం.. ఆలయ ఉత్సవం

రాజంపేట, న్యూస్‌టుడే: మండలంలోని వెంకటరాజుపేటలో కనకదుర్గ అమ్మవారి వార్షికోత్సవాన్ని బుధవారం వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి పట్టువస్త్రాలతో అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

వెంకటరాజుపేటలో కనకదుర్గ అమ్మవారు

తూర్పుపల్లిలో గంగమ్మ జాతర

వీరబల్లి: తాటిగుంటపల్లి పంచాయతీ తూర్పుపల్లిలో గంగమ్మ జాతర కనుల పండువగా జరిగింది. మొక్కులు ఉన్న భక్తులు చాందినీ బండ్లు కట్టి ఆలయం చుట్టూ తిప్పారు.

ముగిసిన యల్లమ్మ తల్లి తిరునాల

సుండుపల్లి: మండలంలోని యల్లారెడ్డిగారిపల్లిలో వెలసిన యల్లమ్మ తల్లి తిరునాల ఉత్సవం వైభవోపేతంగా ముగిసింది. భక్తులు పలు కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి బోనాలు సమర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

ఈ దారిలో రాకపోకలకు కష్టాలు

ఒంటిమిట్ట దిగువ వీధిలో మురుగు నిల్వ ఉండటంతో స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఇళ్లకు సమీపంలో వాగు ఉండడంతో పాటు ఊట నీరు వచ్చి ఎక్కువ రోజులు నిల్వ ఉంటున్నాయి. మరోవైపు తితిదే సివిల్ ఇంజినీర్లు రామాలయం సమీపంలోని మురుగు జలాలను సరఫరా చేసేందుకు పనులు చేయిస్తున్నారు. గుంతలో నిలిచిన నీటిని వ్యవసాయ పొలాల వద్దకు వెళ్తున్న బాటలోనే వదులుతున్నారు. ఈ విషయమై తితిదే సివిల్ ఇంజినీరు అమరనాథ్‌రెడ్డి మాట్లాడుతూ చర్యలు తీసుకుంటామన్నారు. - **న్యూస్‌టుడే, ఒంటిమిట్ట**

జనరేటర్ తుప్పు..ఎవరిదీ తప్పు!

స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఏళ్ల తరబడి ఉన్న జనరేటర్ నిరుపయోగంగా ఉంది. 24 గంటలూ విద్యుత్తు సదుపాయం కల్పించడానికి ప్రభుత్వం మంజూరు చేసిన జనరేటర్ ప్రస్తుతం మూలన పడింది. రెవెన్యూ కార్యాలయంలో డిజిటల్ గదిని వినియోగించినా సకాలంలో ఆపరేటర్ వచ్చి జనరేటర్‌ను వినియోగించడం లేదు. అధికారులు బదిలీ కావడం వారి స్థానంలో మరొకరు రావడంతో దాన్ని ఎవరూ సరిగా పట్టించుకున్న దాఖలాలు లేవు. తెచ్చినప్పటి నుంచి నేటికీ దాన్ని ఉపయోగించక వర్షానికి, ఎండకు పాడైంది. నిధులు దుర్వినియోగం కావడంపై ప్రజలు విమర్శిస్తున్నారు. - **న్యూస్‌టుడే, సిద్దవటం**

పూడిక తీయరు.. మురుగు పారదు

పురపాలికలోని శివానగర్ ప్రధాన రహదారి మార్గంలో మురుగు కాలువ ధ్వంసమైంది. దాంతోపాటు కాలువల్లో పూడిక పేరుకుపోయి మూడు రోజులుగా మురుగు రోడ్డుపై పారుతోంది. ఇటుగా విద్యార్థులు, స్థానికులు, 5 వార్డులకు చెందిన ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఈ విషయమై పురపాలిక కమిషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ చర్యలు తీసుకుంటామన్నారు. - **న్యూస్‌టుడే, బద్వేలు గ్రామీణ**

నాడు ఆదుకున్నాయి.. నేడు మూలకు చేరాయి

గత తెదేపా ప్రభుత్వంలో నీటి ఎద్దడి నివారణకు పలు చోట్ల సోలార్ నీటి ట్యాంకులు ఏర్పాటు చేశారు. వైకాపా ప్రభుత్వం వచ్చిన అనంతరం వాటి నిర్వహణను గాలికొదిలేయడంతో నిరుపయోగంగా మారాయి. సిద్దవటం మండలంలోని ఉప్పరపల్లిలో ఇలా పిచ్చిమొక్కల అల్లుకుని అధ్వానంగా దర్శనమిస్తోంది. ప్రజలు దాహాన్ని తీర్చే ట్యాంకు అందుబాటులోకి తెస్తే ఉపయోగకరంగా ఉంటుంది. - **ఈనాడు, కడప**



మౌలిక వసతులపై డీఎల్‌డీవో ఆరా

వీరబల్లి, న్యూస్‌టుడే: మండలంలోని ఓదివీడు గ్రామ పంచాయతీ పరిధి గ్రామాల్లో డీఎల్‌డీవో నరసింహమూర్తి మౌలిక వసతులపై బుధవారం ఆరా తీశారు. ముందుగా ఎంపీడీవో కార్యాలయాన్ని ఆయన, జడ్పీ సీవో సుబ్రహ్మణ్యంతో తనిఖీ చేశారు. గ్రామస్థులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వీధుల్లోని దీపాలు, మురుగు కాలువలు, రోడ్డు సమస్యలపై పరిశీలించి నమోదు చేసుకున్నారు. ఆయనతో పాటు ఎంపీడీవో జవహర్‌బాబు, డిప్యూటీ ఎంపీడీవో జ్యోతీశ్వర్‌రాజు, కార్యదర్శులు ఉన్నారు.

పౌష్టికాహారంతో కంటి సమస్యలు దూరం

రాజంపేట, న్యూస్‌టుడే: పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా కంటి సమస్యలు లేకుండా కాపాడుకోవచ్చని బోయనపల్లిలోని పీఎంశ్రీ ఎస్‌జేఎస్‌ఎం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి అన్నారు. స్థానిక పాఠశాలలో ఇటీవల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు అవసరమైన వారిని గుర్తించారు. ఈ మేరకు వారికి బుధవారం ప్రధానోపాధ్యాయురాలు భారతి అద్దాలను అందజేశారు. ఆకుకూరలు, క్యారెట్, పండ్లు, చేపలు వంటి ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు.

పరీక్షా సామగ్రి పంపిణీ

తిమ్మసముద్రం(సుండుపల్లి), న్యూస్‌టుడే: తిమ్మసముద్రం జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నంద్యాల వెంకటసిద్ధయ్య తనభార్య నాగేశ్వరితో కలసి పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమానికి అతిథిగా సుండుపల్లి ఎస్సై హుస్సేన్ హాజరయ్యారు. వారిని ఎస్సై, హెచ్ఎంలు అభినందించారు.

ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

పోరుమామిళ్ల: ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ మండల నాయకులు సఫా, కేశవ అన్నారు. ఆ సంఘ కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య పథకాలను ఆశా కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్తున్నారన్నారు. ప్రభుత్వం గుర్తించి కనీస వేతనం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. సంఘం నాయకురాలు రిజ్వాన, ఖతీజా, సైదాబీ, వెంకటసుబ్బమ్మ పాల్గొన్నారు.

కల్తీ పాలు విక్రయిస్తే కఠిన చర్యలు

బద్వేలు: పాలను కల్తీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బద్వేలు పుర కమిషనర్ నరసింహారెడ్డి వ్యాపారులను హెచ్చరించారు. బద్వేలులో బుధవారం పాల విక్రయ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. పాలలో వెన్న శాతం ఎక్కువ వచ్చేందుకు ఆరోగ్యానికి హాని కల్గించే రసాయనాలను కలిపితే కేసులు పెడతామన్నారు. పాల నమూనాలను సేకరించి పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికుల అరెస్ట్ దారుణం

పురపాలక కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న సీఐటీయూ, పారిశుద్ధ్య కార్మికులు

రాజంపేట, న్యూస్‌టుడే: కడప కార్పొరేషన్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న పారిశుద్ధ్య బదిలీ కార్మికులను అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్ అన్నారు. స్థానిక పురపాలక కార్యాలయం ఎదుట ఆ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేటలో 15 మంది బదిలీ కార్మికులకు అయిదు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్మిక సంఘ నాయకులు రమణ, లక్ష్మీదేవి, ప్రసాద్, రమణ, మాతమ్మ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: స్థానిక వెంగమాంబ పాఠశాల వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంపీడీవో ఉపేంద్రరెడ్డి, ఎస్సై హనుమంతు, అగ్నిమాపక అధికారి నజీర్, ఏఈ మహేష్, రామమోహన్, శ్రీనివాసులు, అడ్మినిస్ట్రేటర్ నాగలింగేశ్వరరెడ్డి, ప్రిన్సిపల్ దిలీప్ పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM to 1 PM)
రాజంపేట : 9441872651
బద్వేలు గ్రామీణ : 8008573493

?: మండలంలోని కృష్ణానగర్ పోస్టాఫీసు వీధి చివరలోని వీధి దీపం వెలగడం లేదు. రాత్రి సమయంలో ఇబ్బందులు పడుతున్నాం. - **స్థానికులు, సుండుపల్లి**

✓: సిబ్బందిని పంపి మరమ్మతు చేయిస్తాం. - **లక్ష్మీకుమారి, బాధ్య పంచాయతీ కార్యదర్శి**

- **న్యూస్‌టుడే, సుండుపల్లి**

లీకేజీలకు నివారణ చర్యలు

సుండుపల్లి, న్యూస్‌టుడే: వై.ఆదినారాయణరెడ్డి పింఛ జలాశయ గేట్ల లీకేజీలను బుధవారం అధికారులు కట్టడి చేశారు. ఈ సమస్యపై ఈ నెల 22న 'ఈనాడు'లో 'జలాశయ లీకేజీ.. వృథాగా వెళుతున్న నీరు' శీర్షికన చిత్ర వార్త ప్రచురితమైంది. స్పందించిన జలవనరుల శాఖ సిబ్బంది చర్యలు తీసుకున్నారు. దాంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేశారు.

నకిలీ గడ్డి మందుతో నష్టపోయిన రైతులు

బి.కోడూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని అమ్మవారిపేట(క్రిష్టాపురం)గ్రామంలో నకిలీ గడ్డి మందుతో మోసపోయినట్లు బాధితులు వెంకటయ్య, ఓబయ్య స్థానిక పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేశారు. బాధితుల వివరాల ప్రకారం..స్వగ్రామంలో ఎనిమిది ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని సజ్జ పంటను నెల కిందట సాగు చేశారు. దానిలో కలుపు మొక్కలు నివారించేందుకు స్థానికంగా ఉండే ఏజెంట్ వద్ద గడ్డి మందు తీసుకున్నారు. దాన్ని పిచికారి చేసిన ఆరు రోజుల తరువాత పంట ఎండిపోవడం గమనించారు. ఈ విషయం ఏజెంటుకు తెలపగా..మీరు గడ్డి మందు ఏ విధంగా పిచికారి చేశారో నాకు తెలీదు. దీనితో నాకు సంబంధం లేదని ఏజెంటు చెబుతున్నాడని రైతులు వాపోయారు. సజ్జ పంట కోసం దాదాపు రూ.లక్షలు అప్పుచేశామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని బాధితులు కోరారు.

ఎండిపోయిన సజ్జపంటను చూపుతున్న బాధితులు

ప్రయోగాత్మక బోధనతో విజ్ఞానం

సబ్‌స్టేషన్‌లో విద్యార్థులకు వివరిస్తున్న డీఈఈ రవిచంద్రశేఖర్

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: పోరుమామిళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రయోగాత్మక బోధన చేసేందుకు స్థానిక విద్యుత్తు సబ్‌స్టేషన్‌ను బుధవారం సందర్శించారు. తొమ్మిదో తరగతి విద్యార్థులకు పారిశ్రామిక సందర్శనలో భాగంగా విద్యుత్తు సబ్‌స్టేషన్‌పై అవగాహన కల్పించినట్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఇబ్రహీం తెలిపారు. సబ్‌స్టేషన్‌లో విద్యుత్తు నియంత్రికల పనితీరు, వీటిలోని వివిధ భాగాలు, విద్యుత్తు సరఫరా వంటి అంశాలపై డీఈఈ రవిచంద్రశేఖర్, ఏఈ వెంకటమహేష్ విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, జయరాములు, సిద్దిక్, సుజాత, చస్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

పీఎం జీవన జ్యోతి బీమాతో లబ్ధి

ఒంటిమిట్ట: మలకాటిపల్లెలో ఇటీవల రహదారి ప్రమాదంలో మృతి చెందిన రేణుక కుటుంబానికి పీఎం జీవనజ్యోతి బీమా యోజన ద్వారా మంజూరైన రూ.2 లక్షల చెక్కును ఎస్‌బీఐ, యూబీఐ మేనేజర్లు హసీనా, సురేష్ బుధవారం అందజేశారు. అందరూ పథకాన్ని సద్వినియోగించుకోవాలన్నారు.

ఐసీడీఎస్ ఉద్యోగిని మృతి

లలితమ్మ (పాత చిత్రం)

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు ఐసీడీఎస్ ప్రాజెక్టులో పనిచేసే జూనియర్ అసిస్టెంట్ లలితమ్మ(59) బుధవారం గుండెపోటుతో కడపలో మృతి చెందారు. కొద్ది రోజులుగా ఆమె అనారోగ్యంతో ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె మృతిపట్ల కార్యాలయ ఉద్యోగులు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

ఉద్యోగ అవకాశం

బజాజ్ త్రీ వీలర్ షోరూం నందు పని చేయడానికి సేల్స్ మేనేజర్ మరియు సర్వీస్ మేనేజర్ లేడీస్ కావలెను. కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండవలెను. విద్యార్హత: ఇంటర్మీడియట్. ఆసక్తి కలవారు మా షోరూం పనివేళల్లో సంప్రదించవలెను. Cell: 9440260831

హరూన్ ఆటో మోటివ్స్ బజాజ్ షోరూం

రాచపూడి నాగభూషణం డిగ్రీ కాలేజ్ దగ్గర, నెల్లూరు రోడ్డు, బద్వేల్.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్‌టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 99899 97626

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 91771 11468

ప్రాణదాతలు.. అగ్నిమాపక ఉద్యోగులు

బద్వేలు, రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: వారంతా అగ్నిమాపక సిబ్బంది. విధి నిర్వహణను బాధ్యతగా నిర్వర్తిస్తూ.. ప్రమాదాల్లో చిక్కుకున్న ఎంతోమంది ప్రాణాలను కాపాడారు. ఉన్నతాధికారుల ప్రశంసలు పొందుతూ పలు అవార్డులు అందుకున్నారు. తోటి ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తున్న వారిపై స్ఫూర్తి కథనం...

అవార్డు బాధ్యతను పెంచింది

2010లో ఉద్యోగంలో చేరినప్పటి నుంచి ఎంతోమందిని రక్షించాను. 2024లో బద్వేలు మండలం తిప్పనపల్లెలో ఉపరితల జలాశయంలో చిక్కుకున్న నలుగురు సచివాలయ ఉద్యోగులను కాపాడాను. అందుకు గాను జాతీయ అవార్డు లభించింది. ఏడు ప్రశంసా పత్రాలను అందుకున్నా. అవి నా బాధ్యతను పెంచాయి. - **హరికృష్ణయ్య, హెడ్ కానిస్టేబుల్, బద్వేలు**

ఉద్యోగం సంతృప్తినిచ్చింది

మాది బద్వేలు పురపాలకలోని తొట్టిగారిపల్లె. 2020లో అగ్నిమాపక శాఖలో ఫైర్‌మెన్‌గా ఎంపికయ్యాను. లంకమల, అట్లూరు మండలాల్లో నీటిలో మునిగి కనిపించకుండా పోయిన ఇద్దరి మృతదేహాలను వెలికితీశాను. ఇతరులను కాపాడే ఉద్యోగం చేయడం జీవితానికి సంతృప్తినిస్తోంది. ప్రజలకు సేవ చేయాలనే ఉద్యోగంలో చేరాను. - **సిద్దేశ్వర, ఫైర్‌మెన్ బద్వేలు**

ఉత్తమ సేవలకు గుర్తింపు

రాజంపేట అగ్నిమాపక కేంద్రంలో పనిచేస్తున్నా. హేమాద్రివారిపల్లి వద్ద చెయ్యేరు నీటిలో మన్నూరు పోలీసులు చిక్కుకోవడంతో సిబ్బందితో వారిని బయటకు తీసుకొచ్చాను. అన్నమయ్య జలాశయం మట్టికట్ట తెగిపోయినప్పుడు ఆర్టీసీ బస్సులోని 25 మంది ప్రయాణికులను రక్షించాం. సామాన్య ప్రజలను కాపాడినందుకు అప్పటి జిల్లా కలెక్టర్ ఉత్తమ సేవా అవార్డును అందజేశారు. ఆపదలో ఉన్నవారిని కాపాడినప్పుడు వచ్చే సంతోషం ఎక్కడ దక్కదు. - **రవీంద్రబాబు, రాజంపేట అగ్నిమాపక ఉద్యోగి**

కాపాడే కొలువు దొరకడం అదృష్టం

2020లో ఉద్యోగంలో చేరాను. మైదుకూరుకు చెందిన యువకుడు లంకమల నీటిగుండంలో మునిగిన మూడు రోజులైనా బయటకు రాలేదు. నీటి అడుగున మృతిచెంది ఇరుక్కుపోయిన శవాన్ని బయటకు తీశాను. సాహసోపేతమైన ఉద్యోగంలో చేరి సేవ చేస్తున్నందుకు సంతోషంగా ఉంది. ఇతరులను కాపాడే ఉద్యోగం దొరకడం అదృష్టంగా భావిస్తున్నాను. - **పామ్లేటి నాయక్, ఫైర్‌మెన్, బద్వేలు**

తృతీయ వర్ధంతి



మా ఉన్నతి కొరకు అహర్నిశలు శ్రమించి అందరికీ ఆదర్శంగా, మాకు మార్గదర్శకంగా నిలిచిన మీరు మా నుండి దూరమై 3 సం॥ గడిచినను... మీ జ్ఞాపకాలను నేటికీ మరువలేకున్నాం. మీ పవిత్రాత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ గంగరాజు రాజశేఖర్ గౌడ్ గారు
S.A.P.S, Z.P. హైస్కూల్, పాత కడప.
జననం : 15.06.1963 మరణం : 26.02.2023

భార్య : మధురవాణి, రిటైర్డ్ లెక్చరర్, BRAG, చిన్నచౌక్

కుమారుడు : సుధేష్ గౌడ్, కోడలు : అనూష
మనుమడు : లిషాన్ గౌడ్
కుమార్తె : లేఖ్య గౌడ్ అల్లుడు : దినేష్ మరియు కుటుంబసభ్యులు

(c) eenadu

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • మైదుకూరు

భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు

భక్తిశ్రద్ధలతో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

కొండాపురం, న్యూస్‌టుడే: కొండాపురం తాతాయ్యగుట్ట కాలనీలో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా బుధవారం జరిగింది. ఉదయం నుంచే హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందించారు.

● **చాపాడు :** చాపాడు మండలం నక్కలదిన్నెలో నూతనంగా నిర్మించిన గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, శివపార్వతుల శిఖర ధ్వజ సహిత నవగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం గురువారం నిర్వహించనున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
ప్రొద్దుటూరు : 9966349431
జమ్మలమడుగు : 9494294241
మైదుకూరు : 8008573447

?: ప్రొద్దుటూరు రంగయ్యగారిసత్రం వీధిలో ఉన్న కుళాయికి వాల్వ్ లేకపోవడంతో నీరు వృథాగా పోతోంది. అధికారులు చర్యలు తీసుకోవాలి. - లక్ష్మీదేవి, రంగయ్యగారిసత్రం

✓: నీరు వృథా కాకుండా చర్యలు తీసుకుంటాం. - సురేంద్ర నాథరెడ్డి, ఏఈ - న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు పట్టణం

?: కొత్తపేట - నరసింహాపురం వరకు రహదారి పక్కన ముళ్ల చెట్లతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - రమణ, నరసింహాపురం

✓: రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు లేకుండా చర్యలు తీసుకుంటాం. - రామ్మోహన్‌రెడ్డి, కార్యదర్శి, పెద్దశెట్టిపల్లె పంచాయతీ

?: దొరసానిపల్లె పంచాయతీ కార్యాలయం సమీపంలో పగటి వేళల్లో దీపాలు వెలుగుతున్నాయి. - ప్రకాశ్, దొరసానిపల్లె

✓: రాత్రివేళల్లో మాత్రమే దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - సాంబశివారెడ్డి, కార్యదర్శి, దొరసానిపల్లె

?: వీఎస్ఆర్ ఎస్టేట్ కాలనీలో స్తంభాలు, కరెంటు తీగలు ఒరుగుతున్నాయి. - అరుణ్‌కుమార్, స్థానికుడు

✓: స్తంభాలను నిటారుగా నిలబెట్టి కిందకు వాలుతున్న తీగలను మరమ్మతులు చేయిస్తాం. - సుధీర్‌బాబు, ఎస్పీడీసీఎల్ గ్రామీణ ఏఈ - న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ

స్పందించారు.. పరిష్కరించారు

☛ ప్రొద్దుటూరు జిన్నారోడ్డులో వీధి దీపాలు వెలగలేదని ఈ నెల 25న మేమున్నాం మీకుతోడుగా శీర్షికన సమస్యను ప్రచురించాం. స్పందించిన అధికారులు వీధిదీపాలు వెలిగేలా చర్యలు తీసుకున్నారు. - న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు పట్టణం

పేదల గూడు.. పట్టని గోడు

మీనాపురంలో పునాదులకే పరిమితమైన ఇళ్ల నిర్మాణాలు

రూ.కోట్లు వెచ్చించినా పూర్తవ్వని నిర్మాణాలు

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: ‘పేదల సొంతింటి కల సాకారం చేస్తాం. అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తాం. ఇళ్లు కాదు ఊర్లే నిర్మిస్తామని’ గత వైకాపా ప్రభుత్వం గొప్పలు చెప్పింది. ప్రభుత్వ నిధులు, మెప్మా ద్వారా లబ్ధిదారులతో అప్పు చేయించి వైకాపా నాయకులతో ఇళ్ల నిర్మాణాలు చేయించింది. రూ.కోట్లు వెచ్చించినా పేదోడి గూడు మాత్రం పూర్తవ్వలేదు. కూటమి సర్కారులో లబ్ధిదారులు సొంతింటికి ఎదురు చూస్తున్నారు.

● ప్రొద్దుటూరులో గత వైకాపా హయాంలో రామేశ్వరం, బొల్లవరం, మీనాపురం, పెద్దశెట్టిపల్లె ఎస్సీ కాలనీ, అమృతనగర్‌లో 23,672 ప్లాట్లు కేటాయించారు. ఇందులో 11,655 ప్లాట్లకే గృహనిర్మాణ శాఖ ఇంటి రుణాలు మంజూరు చేసింది. ఇప్పటి వరకు 1,241 ఇళ్లు పూర్తయ్యాయి. పునాది దశలో 7,269 ఉండగా మిగతావి వివిధ దశల్లో ఉన్నాయి. లబ్ధిదారుల ఖాతాకు రూ. 83.31 కోట్లు, మెటీరియల్ ఖర్చు రూ. 37.13 కోట్లు, మొత్తం రూ. 120.44 కోట్లు ఖర్చు చేశారు.

● గృహనిర్మాణాల్లో 5,820 ప్లాట్లను నిర్మించాలని 11 మంది గుత్తేదారులకు అప్పగించింది. మిగతా ఇళ్లను లబ్ధిదారులే స్వయంగా నిర్మించేలా నిర్ణయించారు. ఇందులో స్వయం సహాయ సంఘాల్లో ఉన్న లబ్ధిదారులకు బేసుమట్టాల పూర్తికి మెప్మా ద్వారా ఒకరికి రూ. 35 వేలు చొప్పున రుణం ఇప్పించారు. ఇలా మెప్మా ద్వారా రూ. 1,45,64,533 మంజూరైంది. ఇందులో నుంచి లబ్ధిదారులకు తీసుకున్న అప్పు రూ. 81,42,820 గుత్తేదారులకు ఇచ్చారు. అయినా ఇప్పటికీ ఒక్క కాలనీ కూడా పూర్తవ్వలేదు. మౌలిక వసతులేక కంపచెట్లు దర్శనమిస్తున్నాయి.

● ఈ విషయమై గృహ నిర్మాణ శాఖ ఈఈ రాజశేఖర్ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు గుత్తేదారులతో ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ఇల్లు పునాదికే పరిమితం

ఎల్ఐసీ కార్యాలయం వద్ద చిన్న కొట్టు పెట్టుకొని అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాను. గత వైకాపా ప్రభుత్వం మీనాపురంలో ఇల్లు మంజూరు చేసింది. పునాది నిర్మాణానికి మెప్మా ద్వారా అప్పు రూ. 35 వేలు, ప్రభుత్వం తన ఖాతాకు జమ చేసిన రూ. 44,500 మొత్తం రూ. 79,500 గుత్తేదారుడికి ఇప్పించారు. ప్రస్తుతం నా ఇంటి నిర్మాణం పునాది దశలోనే ఉంది. మెప్మా ద్వారా తీసుకున్న అప్పు త్వరలో తీరిపోతుంది.
- ఎన్.దస్తగిరమ్మ, చిరువ్యాపారి, ప్రొద్దుటూరు

జల కాలుష్యానికి స్వస్తి.. పెన్నమ్మకు విముక్తి

● పట్టణంలో రూ.12.74 కోట్లతో ఎస్టీపీ పనులు

డంపింగ్ యార్డులో శుద్ధినీటి ప్లాంటు పనులు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జలకాలుష్యం నుంచి పెన్నమ్మకు త్వరలోనే విముక్తి లభించనుంది. జమ్మలమడుగు డంపింగ్ యార్డులో నీటి శుద్ధి ప్లాంటు (ఎస్టీపీ-సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్) పనులు వేగంగా జరుగుతున్నాయి. త్వరలో పనులు పూర్తి చేస్తామని సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఎస్టీపీ పనులు పూర్తయితే పట్టణంలోని మురుగు నీరు నేరుగా కాకుండా శుద్ధి అయిన తర్వాత పెన్నా నదిలో కలుస్తుంది.

● జమ్మలమడుగులో మైలవరం ఉత్తర ప్రధాన కాలువ, దాని ఉప కాలువలున్నాయి. అలాగే పెన్నా నది ప్రవహిస్తోంది. ఇళ్లలోని వ్యర్థాలు, పంట కాలువలను పెన్నా నదిలోకే మళ్లించడంతో నీరు కలుషితమవుతోంది. ఎన్నో ఏళ్లుగా వేధిస్తున్న సమస్య పరిష్కారానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రూ. 12.74 కోట్లతో మురుగు వ్యర్థ ప్రక్షాళనకు చేపట్టిన ఎస్టీపీ పనులు ఈపాటికే చాలా వరకు చేరుకున్నాయి. ఎకరాల్లోని డంపింగ్ యార్డులో 7.43 ఎంఎల్‌డీ సామర్థ్యంతో పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి.

● ఈ విషయమై ఎస్టీపీ ఇంజినీరు ప్రమోద్ మాట్లాడుతూ జూన్ నాటికి పనులు పూర్తి చేసి పనులు ప్రారంభించే అవకాశం ఉందన్నారు. మురుగునీటి ప్రక్షాళన జరిగిన తర్వాతే పెన్నా నదిలోకి నీటిని వదులుతామని స్పష్టం చేశారు.

కొండాపురంలో శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొండాపురం, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆ పార్టీ మండల ఇన్‌ఛార్జి శివనారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం కొండాపురం మార్కెట్ యార్డు గోదాంలో శనగల కొనుగోలు కేంద్రాన్ని ఏవో రామాంజులురెడ్డితో కలిసి ప్రారంభించారు. గత వైకాపా ప్రభుత్వంలో పరిమితులు విధించి రైతులను ముంచారని, కూటమి ప్రభుత్వంలో పరిమితులు లేకుండా కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. నాయకులు నాగేశ్వరరెడ్డి, శంకర్‌రెడ్డి, నరసింహారెడ్డి, నాగిరెడ్డి, రమేష్‌రెడ్డి, శ్రీరామిరెడ్డి, రమణారెడ్డి, గోపాల్‌రెడ్డి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కొండాపురంలో శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కూటమి నాయకుడు శివనారాయణరెడ్డి

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

ముద్దనూరు: శనగలు, కందుల కొనుగోలు కేంద్రాలను బుధవారం మండల వ్యవసాయాధికారి మారెడ్డి కృష్ణారెడ్డి పరిశీలించారు. రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రాలకు శనగలు, కందులను తీసుకురావాలని సూచించారు.

మురుగు నిలిచింది.. దోమ కుడుతోంది

మైలవరం మండల పరిధిలోని దొమ్మరనంద్యాలలో వివిధ కాలనీల్లోని కాలువల్లో మురుగు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. పూడిక తీయకపోవడంతో కాలువల్లో మురుగు, ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయింది. దీంతో దోమల ఉద్ధృతి ఎక్కువగా ఉన్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సమస్య పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మైలవరం

‘రేషన్ బియ్యాన్ని ప్రజలే విక్రయిస్తున్నారు’


వరదరాజులురెడ్డి ఎమ్మెల్యే

ఈనాడు, అమరావతి: శాసనసభలో బుధవారం ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి మాట్లాడారు. చౌక ధరల దుకాణాల ద్వారా ఇచ్చే బియ్యాన్ని 80 శాతం మంది ప్రజలు విక్రయిస్తున్నారని వివరించారు. రూ.వేల కోట్ల నిధులు దుర్వినియోగమవుతున్నాయని స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయ చర్యలు ఆలోచించాలని విన్నవించారు.

అభివృద్ధి ఓర్వలేకనే ప్రభుత్వంపై విమర్శలు

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరులో జరుగుతున్న అభివృద్ధి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే వరదరాజులరెడ్డిపై విమర్శలు చేస్తున్నారని రాష్ట్ర షేక్ సంక్షేమ, అభివృద్ధి సొసైటీ ఛైర్మన్ ముక్తియార్ ఆరోపించారు. స్థానిక తన కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. ప్రొద్దుటూరులో రాచమల్లు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. గత వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమన్నారు. త్వరలో ఎంబీబీఎస్ వైద్య కళాశాల తెస్తామన్నారు. ఉర్దూ జూనియర్ కళాశాల తెచ్చామని, డిగ్రీ కోసం ప్రయత్నం చేస్తున్నామన్నారు. తెదేపా నాయకులు ఖలీల్ బాషా, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర షేక్ కార్పొరేషన్ ఛైర్మన్ ముక్తియార్, చిత్రంలో నాయకులు

కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు వినతి

ప్రొద్దుటూరు విద్య, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులు కోరారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ శ్రీధర్‌ను కలిసి విన్నవించారు. గతంలో ఎర్రగుంట్ల సిమెంట్ ఫ్యాక్టరీ క్వార్టర్స్‌లో ఉన్న కేంద్రీయ విద్యాలయాన్ని రద్దు చేశారన్నారు. దీంతో ప్రొద్దుటూరు పరిసర ప్రాంతాల్లో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు ఆ సౌకర్యం పొందలేకపోతున్నారని తెలిపారు. ఎర్రగుంట్ల, చిలమకూరు, జమ్మలమడుగు ప్రాంతాల్లో పలు సిమెంట్ కంపెనీల్లో వేలాది మంది కేంద్ర ప్రభుత్వ, పబ్లిక్ సెక్టార్, ప్రైవేటు రంగ ఉద్యోగులు పనిచేస్తున్నారని వివరించారు. వీరితో పాటు ఎర్రగుంట్ల, ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్లలో పనిచేసే ఉద్యోగుల పిల్లలు కూడా కేంద్రీయ విద్యాలయం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రొద్దుటూరులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

అంకిత భావంతో పనిచేస్తేనే గుర్తింపు

ప్రొద్దుటూరు వైద్యం, జమ్మలమడుగు, మైదుకూరు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేసి ఆర్టీసీ అభివృద్ధికి పాటుపడాలని జోన్-4 ఈడీ రాఘవకుమార్ ఉద్యోగులకు సూచించారు. ఈ మేరకు బుధవారం ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు డిపోలను ఆయన పరిశీలించారు. ప్రయాణికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా డిపో పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీశక్తి పథకానికి మంచి స్పందన లభిస్తోందని సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలకు మరింత చేరువయ్యేలా ఆర్టీసీ సేవలందిస్తామని స్పష్టం చేశారు. ఆదాయ సముపార్జనలో మైదుకూరు డిపో ప్రగతిలో ఉన్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో డీపీటీవో గోపాల్‌రెడ్డి, డిప్యూటీ సీటీఎం ఢిల్లీశ్వరరావు, డీఎంలు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు డిపోలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న ఈడీ రాఘవకుమార్, అధికారులు

పొంచి ఉన్న ముప్పు.. ఎప్పటికో కనువిప్పు

ప్రయాణికులను చేరవేయాల్సిన ఆటోలో ప్రమాదకరంగా వరిగడ్డిని పేర్చారు. ఆటో లోపలిభాగంతోపాటు వెనుక, పైభాగంలో వరిగడ్డిని ఒకదానిపై ఒకటి ఎత్తుగా పేర్చారు. పట్టుతప్పితే ఆటో చోదకుడికే కాదు వెనుక వస్తున్న వాహనదారులకు ప్రమాదం పొంచి ఉంది.
- న్యూస్‌టుడే, మైదుకూరు

భవనం శిథిలం.. విధులకు భయం

రాజుపాళెం మండలంలోని పశువైద్యశాలలు శిథిలావస్థకు చేరాయి. దీంతో సిబ్బంది భయంగా విధులు నిర్వర్తిస్తున్నారు. రైతులు పశు చికిత్స కోసం వైద్యశాలకు వచ్చినప్పుడు ప్రమాదం జరిగే అవకాశం ఉంది. గోపాయపల్లెలో శిథిలమైన పశువైద్యశాల భవనమిది. - న్యూస్‌టుడే, రాజుపాళెం

నాణ్యత నగుబాటు.. రోడ్డు కుంగుబాటు

కొత్తపేట మీదుగా చౌడూరు వరకు గ్రామీణ రహదారుల అనుసంధానానికి రూ. 2.50 కోట్ల నాబార్డు నిధులతో గత డిసెంబరులో ఏర్పాటు చేసిన తారురోడ్డు నాణ్యత లేక దెబ్బతింది. కొత్తపేట జడ్పీ ఉన్నత పాఠశాలకు సమీపంలోని మలుపు వద్ద ఇటీవల పొక్లెయిన్ వెళ్లడంతో రోడ్డు పెచ్చులూడిపోవడంపై విమర్శలు వస్తున్నాయి.
- న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ

సంక్షిప్త సమాచారం

మెడికల్ మాఫియాను అరికట్టాలని ఆందోళన 28న: మైదుకూరు: మెడికల్ మాఫియా అరికట్టాలని ఈ నెల 28న నిర్వహించే రాష్ట్రవ్యాప్త ఆందోళనను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర పిలుపునిచ్చారు. బుధవారం మైదుకూరులో విలేకరులతో మాట్లాడారు. జనరిక్ మెడిసిన్ అందుబాటులో ఉంటుందని చెబుతున్నా పేదలకు దొరకడం లేదన్నారు. మెడికల్ మాఫియాకు వ్యతిరేకంగా డ్రగ్స్ కంట్రోల్ కార్యాలయాలు, జిల్లా కలెక్టరేట్ల వద్ద ఆందోళన చేయనున్నట్లు వివరించారు. నాయకులు శ్రీరాములు, భాస్కర్, శివరాం పాల్గొన్నారు.

కోతుల బెడద నివారించాలని వినతి: మైదుకూరు: మైదుకూరు పురపాలక సంఘంలో పందులు, కుక్కలు, కోతుల బెడద నివారించాలని రైతు సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.వి.రమణ డిమాండు చేశారు. బుధవారం కమిషనర్ వై.రంగస్వామిని కలిసి వినతిపత్రం అందజేశారు. గడ్డమాలవాడలో కుక్కకాటుకు గురైన ముగ్గురు బాధితులను పరామర్శించారు. సమితి ప్రతినిధులు రామ్మూర్తి, నాగిరెడ్డి, శివశంకర్, లక్ష్మయ్య తదితరులున్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు: ఎర్రగుంట్ల: కర్ణాటక రాష్ట్రం చిక్కబళ్లాపుర జిల్లా జంగలపల్లి గ్రామానికి చెందిన సమితి వెంకటపతి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు బుధవారం పోలీసులు తెలిపారు. వెంకటపతి శివరాత్రి పురస్కరించుకుని ఈ నెల 14న పొలతల క్షేత్రానికి వచ్చారు. అనంతరం బి.మఠం, అహోబిలం, తదితర ప్రాంతాలను సందర్శించారు. ఈ నెల 18న పొట్లదుర్తి గ్రామస్థులతో కలిసి అయ్యప్పస్వామి ఆలయానికి చేరుకుని తర్వాత అదృశ్యమయ్యారు. అతని భార్య అరుణమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు.

వేర్వేరు ప్రమాదాల్లో పలువురికి గాయాలు: ముద్దనూరు: వేర్వేరు ప్రమాదాల్లో పలువురు గాయపడ్డారు. ముద్దనూరులోని కడప-ఎర్రగుంట్ల ప్రధాన రహదారిపై బుధవారం ఆగి ఉన్న ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ ఢీకొంది. కడప నగరానికి చెందిన సురేష్ తాడిపత్రిలో ఓ కంపెనీలో పనిచేస్తున్నారు. ఈ క్రమంలో అక్కడి నుంచి భార్య వరలక్ష్మితో బైకుపై కడపకు వెళ్తుండగా ముద్దనూరులో ద్విచక్రవాహనాన్ని రోడ్డు పక్కన ఆపారు. నీరు తాగేందుకు వాటర్ బాటిల్‌ను తీస్తుండగా టిప్పర్ అతివేగంతో ఢీకొంది. ఈ ఘటనలో సురేష్‌కు తీవ్రగాయాలు కావడంతో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య వరలక్ష్మికి స్వల్ప గాయాలయ్యాయి.

కొండాపురం: కొండాపురం మండలం చౌటిపల్లె సమీపంలోని కడప-తాడిపత్రి జాతీయ రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటన బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై జయరాములు కథనం మేరకు సీకేదిన్నె మండలం కొప్పర్తికి చెందిన గణేష్‌కుమార్‌రెడ్డి ద్విచక్రవాహనంపై తాడిపత్రికి వెళ్తుండగా మరో బైకు ఢీకొంది. ఈ ఘటనలో గణేష్‌కుమార్‌రెడ్డి కిందపడ్డారు. తలకు హెల్మెట్ ధరించడంతో ప్రమాదం తప్పింది. శిరస్త్రాణం ధరించిన యువకుడిని పోలీసులు అభినందించారు.

గురుకుల ప్రవేశాలకు పరీక్ష 1న: కొండాపురం: బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతి, ఇంటర్ ప్రవేశాలకు మార్చి 1వ తేదీ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ ఉదయశ్రీ బుధవారం తెలిపారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రవేశాలకు మార్చి 8న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్ టికెట్లను వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చని వివరించారు.

జమ్మలమడుగు మాస్టర్ ప్లాన్‌కు ఆమోదం

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలో మాస్టర్ ప్లాన్ అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసినట్లు కమిషనరు వెంకటరామిరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ మాస్టర్ ప్లాన్‌ను అన్నమయ్య అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అభివృద్ధి చేయగా ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సూచనలు, సలహాలు తీసుకుని ప్రభుత్వానికి పంపగా ఆమోద ముద్ర లభించిందన్నారు. దీంతో పట్టణంలో క్రమపద్ధతిలో రెసిడెన్షియల్, కమర్షియల్, ఇండస్ట్రియల్, రహదారుల అభివృద్ధి జరిగే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఈ మాస్టర్ ప్లాన్ 2045 వరకు మనుగడలో ఉంటుందని చెప్పారు.

అధ్వాన దారులు.. రాకపోకలకు బేజారు

మైదుకూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వాలు మారినా గ్రామీణ రహదారులు అభివృద్ధికి నోచుకోలేదు. ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వీటి అభివృద్ధికి పెద్దపీట వేసినా మైదుకూరు నియోజకవర్గంలోని గ్రామీణ రహదారులు మరమ్మతులకు నోచుకోలేదు. కంకర తేలి.. గోతులు ఏర్పడి రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. నందిపాడు నుంచి కె.సుంకేశుల వరకు రూ. 2.6కి.మీ దారి అధ్వానంగా మారింది. కె.సుంకేశుల నుంచి కస్తూర్బా విద్యాలయం మీదుగా ఖాజీపేట వరకు సిమెంట్ రోడ్డు దెబ్బతింది. గతేడాది కూటమి ప్రభుత్వం రూ. 41 లక్షలు మంజూరు చేసినా అభివృద్ధికి నోచుకోలేదు. పురపాలక సంఘం పరిధిలోని శివపురం, గడ్డమాయపల్లె రోడ్లు ఏళ్లతరబడి అభివృద్ధికి నోచుకోలేదు. ఈ విషయమై పంచాయతీరాజ్ శాఖ డీఈఈ హరినాథ్ మాట్లాడుతూ నందిపాడు-కె.సుంకేశుల రోడ్డు అభివృద్ధికి ప్రతిపాదనలు పంపామన్నారు. కె.సుంకేశుల- ఖాజీపేట రహదారి నిర్మాణానికి త్వరలో టెండర్లు పిలవనున్నట్లు వెల్లడించారు.

మైదుకూరు: కంకర తేలిన కె.సుంకేశుల రోడ్డు

● **రాజుపాళెం:** రాజుపాళెం పత్తార్ బంగ్లా నుంచి అర్కటవేమల గ్రామానికి వెళ్లే రహదారి అధ్వానంగా ఉంది. ఈ రోడ్డు నిర్మాణానికి రూ. 5.50 కోట్లు నిధులు కావాలని అధికారులు ప్రతిపాదనలు పంపారు. ఈ దారి బాగా లేకపోవడంతో పత్తార్ బంగ్లా నుంచి సోమాపురం మీదుగా అర్కటవేమల వెళ్తున్నారు. దీంతో ప్రజలకు దూరమవుతోంది.

సీమపందుల పెంపకంతో లాభం

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న అసోసియేట్ డీన్ శ్రీనివాసప్రసాద్, అధ్యాపకులు

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: శాస్త్రీయ పద్ధతుల్లో సీమపందుల పెంపకం ద్వారా గణనీయమైన రాబడి ఉంటుందని ప్రొద్దుటూరు ప్రభుత్వ పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టరు శ్రీనివాస ప్రసాదు తెలిపారు. బుధవారం స్థానిక కళాశాలలోని విస్తరణ విభాగం, జాతీయ మాంస పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో పందుల పెంపకంపై అవగాహన కల్పించారు. అన్ని రకాల వాతావరణ పరిస్థితుల్లో వీటి పోషణకు సౌకర్యంగా ఉంటుందన్నారు. విస్తరణ విభాగం అధిపతి డాక్టరు త్రివేణి, అధ్యాపకురాలు శోభ మాట్లాడుతూ తక్కువ సమయంలో అధిక ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్నట్లు వివరించారు. కన్వీనరు డాక్టరు విజయకుమార్ మాట్లాడుతూ సీమ పందుల పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు, రాయితీలను అందిస్తోందన్నారు. చాపాడు యూనియన్ బ్యాంకు మేనేజరు రమణ, పెంపకందారులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

మైలవరం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని దొమ్మరనంద్యాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల వార్షికోత్సవం హెచ్‌ఎం నరసమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. జమ్మలమడుగు గ్రామీణ సీఐ భాస్కర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి లక్ష్యాలను చేరుకోవాలన్నారు. మైలవరం ఎస్సై శ్యాంసుందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ మేళా 27న

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు గౌతమి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 27న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ రామసుబ్బమ్మ తెలిపారు

జిల్లా సచివాలయం: ఏపీఎస్ఎస్‌డీసీ, జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన యోగివేమన విశ్వవిద్యాలయంలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేష్‌కుమార్ పేర్కొన్నారు. 17 కంపెనీలు హాజరవుతున్నాయన్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

కడప జిల్లా, ప్రొద్దుటూరు టౌన్, మహమ్మదీయ కాలనీ, డి.నెం. 22/66-1 (గ్రౌండ్ ఫ్లోర్)లో నివాసం ఉంటున్న బండకల్ల ఇఫ్తెకార్, తండ్రి బి.అబ్దుల్ రహీం గారి ఇంటి డాక్యుమెంట్ నెం. 3871/2022, 17713/2023 గాంధీ రోడ్డులో జిరాక్స్ కోసం వెళుతుండగా పోయినది. దొరికిన వారు క్రింది నెంబరుకు తెలియజేయగలరు.
Cell : 9441889795

పంచాయతీ కార్యదర్శులపై డీఎల్‌డీవో ఆగ్రహం

అధికారులతో మాట్లాడుతున్న డీఎల్‌డీవో రామాంజనేయులు

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: గోపవరం, కొత్తపల్లె, సోమువారిపల్లె పంచాయతీల నుంచి రూ. 3 కోట్ల పన్ను వసూళ్లలో పురోగతి లేకపోవడంపై డీఎల్‌డీవో రామాంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డితో కలిసి పంచాయతీ కార్యాలయాలకు వెళ్లి కార్యదర్శులు, సిబ్బందితో సమీక్షించారు. పన్నులను వచ్చే మార్చి 15లోపు వసూలు చేయాలన్నారు. గోపవరం పంచాయతీ కార్యాలయంలో డీఎల్‌పీవో నుర్జహాన్, డిప్యూటీ ఎంపీడీవో రామాంజనేయరెడ్డి పర్యవేక్షణలో కార్యదర్శుల పనితీరును సమీక్షించారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

రసాయన రహిత ఆహార ఉత్పత్తులు ఆరోగ్యానికి మేలు

మాట్లాడుతున్న ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా అధికారి ప్రవీణ్‌కుమార్

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: రసాయన రహిత ఆహార ఉత్పత్తులు ఆరోగ్యానికి మేలు చేస్తాయని ప్రకృతి వ్యవసాయ విభాగ జిల్లా అధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. తన కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం ఆయన మాట్లాడారు. ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం పోషకాహార ఆరోగ్య ఉత్పత్తులను అందించేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. ఏపీఎం వసంతకుమారి, న్యూట్రిషన్ విభాగ ప్రతినిధి అరుణ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉత్తర్వులపై అవగాహన

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: రెవెన్యూ అధికారులంతా ప్రభుత్వ ఉత్తర్వులు, చట్టాలపై సంపూర్ణ అవగాహనతో ఉండాలని కలెక్టర్ శ్రీధర్ సూచించారు. కడప కలెక్టరేట్‌లో రెవెన్యూ అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. సమీక్షలో జేసీ నిధిమీనా, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, ఎస్డీసీ వెంకటేశ్ హాజరయ్యారు. కార్యక్రమంలో రిమ్స్ ఏవో రంగస్వామి, కుడా కార్యదర్శి శిరీష, ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చిన్నయ్య, చంద్రమోహన్, సర్వే ఏడీ శాంతరాజు పాల్గొన్నారు.

సీఐ, ఎస్సైలకు రిమాండ్

కర్నూలు నేరవిభాగం: లంచం తీసుకుంటూ పట్టుపడిన పులివెందుల రూరల్ సీఐ ఎన్.వెంకటరమణ, సింహాద్రిపురం ఎస్సై దాసరి అనిల్‌కుమార్‌లు బుధవారం జైలు పాలయ్యారు. ఈ నెల 23న వారు రూ.3 లక్షల లంచం తీసుకుంటూ అనిశా అధికారులకు దొరికిపోయిన విషయం తెలిసిందే. సీఐ, ఎస్సైలను బుధవారం కర్నూలులోని అనిశా కోర్టులో హాజరుపరిచారు. న్యాయమూర్తి వారికి 14 రోజుల రిమాండ్ విధించారు.

రైతు సంక్షేమమే ధ్యేయం

కడప గ్రామీణ: రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేయాలని ఎమ్మెల్యే మాధవిరెడ్డి, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి అన్నారు. దేవుని కడప ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఛైర్మన్‌గా వెంకటసుబ్బయ్యను నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం పాత కడపలోని ఆయన నివాసానికి వెళ్లిన వీరు ఆయన్ను సత్కరించారు.

దేవుని కడప సహకార సంఘం ఛైర్మన్‌గా నియమితులైన వెంకటసుబ్బయ్యను సత్కరిస్తున్న ఎమ్మెల్యే మాధవిరెడ్డి, తెదేపా పొలిట్ బ్యూరోసభ్యుడు శ్రీనివాసరెడ్డి

శనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం

శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీటెక్ రవి

సింహాద్రిపురం, న్యూస్‌టుడే: సింహాద్రిపురంలోని మార్కెట్‌యార్డులో శనగ కొనుగోలు కేంద్రాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే, తెదేపా నియోజకవర్గ బాధ్యుడు బీటెక్ రవి ఆయన సతీమణి జడ్పీటీసీ లతారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇక్కడి రైతులు శనగలు అమ్మేందుకు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని నేరుగా కేంద్రానికి వచ్చి తమ పంటను అమ్ముకోవచ్చన్నారు. సింహాద్రిపురం మార్కెట్‌యార్డు ఛైర్మన్ బండిసూరారెడ్డి, నాయకులు రఘునాథరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

గంజాయి జోలికెళ్తే కఠిన చర్యలు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: యువత గంజాయి జోలికి వెళ్తే కఠిన చర్యలు తప్పవని కడప తాలూకా సీఐ రెడ్డెప్ప అన్నారు. కడప తాలూకా ఠాణా పరిధిలోని తారకరామనగర్, రవీంద్రనగర్, బాలాజీనగర్, కాగితాలపెంట, సత్యాకాలనీ, శ్రీహరి ట్రీ కళాశాల ప్రాంతం, హోమియోపతి కళాశాల, ఎన్జీఓ కాలనీ, బుగ్గవంక రైల్వేలైను, పాతకస్నాపురం తదితర ప్రాంతాల్లో బుధవారం పోలీసులు డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచారు. తాలూకా ఠాణా పరిధిలో ఎక్కడైనా గంజాయి, మత్తు పదార్థాలు విక్రయిస్తుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

నిరాశ్రయులకు అన్నదానం

ఆశ్రమంలో అన్నదానం చేస్తున్న కడప కేంద్రకారాగార డిప్యూటీ జైలర్ యోగాంజనేయరెడ్డి

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: నిరాశ్రయులకు అన్నదానం చేయడం ఎంతో తృప్తినిస్తుందని కడప కేంద్రకారాగార డిప్యూటీ జైలర్ యోగాంజనేయరెడ్డి అన్నారు. ఆయన తన భార్య అనసూయ జ్ఞాపకార్థం బుధవారం రాత్రి కడప జడ్జీ అవరణలోని ప్రేమాలయ ఆశ్రమంలో నిరాశ్రయులకు అన్నదానం చేశారు. ఆకలితో ఉన్న వారికి కాసింత అన్నం పెడితే ఎంతో పుణ్యం వస్తుందన్నారు.

రాష్ట్రస్థాయిలో విద్యార్థుల సత్తా

సింహాద్రిపురం, న్యూస్‌టుడే: హైదరాబాదు వారు నిర్వహించిన అపెక్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మ్యాథ్స్ అండ్ సైన్స్ పోటీ పరీక్షల్లో సింహాద్రిపురంలోని వివేకానంద పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో సత్తా చాటారు. వై.పార్థునందన్, ఆర్.హితేష్ రెడ్డి, మోక్షిత్‌రెడ్డి, విష్ణుసిగ్నల్ రాజకుబేర్, సజనా ప్రతిభ చాటి బహుమతులను అందుకున్నారు.

బహుమతులను అందుకుంటున్న విద్యార్థులు

కనీస వేతనం రూ.26 వేలివ్వాలని నిరసన

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరుతూ ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులతో కలిసి అంగన్‌వాడీ కార్యకర్తలు రిలే దీక్షలు చేపట్టారు. కడప కలెక్టరేట్ ఎదుట జరిగిన దీక్షలను బుధవారం సీఐటీయూ జిల్లా కార్యదర్శి మనోహర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్, బీవీ బాదుల్లా, అంగన్‌వాడీల సంఘం ప్రధాన కార్యదర్శి బి.లక్ష్మీదేవి ప్రారంభించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు అమలు చేయాలని, గ్రాట్యుటీకి స్పష్టమైన నియమ నిబంధనలు రూపొందించాలన్నారు.

కలెక్టరేట్ ఎదుట బైఠాయించిన అంగన్‌వాడీలతో నాయకులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

అయ్యో.. ట్యాంక్‌బండ్ ఏర్పాటు ఎప్పుడో!

అభివృద్ధికి నోచుకోని దేవుని కడప చెరువు

కడప విద్య, న్యూస్‌టుడే: దేవునికడప ప్రాంత అభివృద్ధి పాతికేళ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. కొన్నేళ్ల నుంచి దేవునికడప, పాతకడప చెరువుతో పాటు ఆయా ప్రాంతాలను అన్ని ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకుని హైదరాబాద్ ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి చేస్తామని నగర పాలకులు ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తూ వచ్చారే తప్ప ఇప్పటికీ అతీగతీ లేదు. కూటమి ప్రభుత్వమైనా దృష్టి సారించాలని నగర వాసులు కోరుతున్నారు.

సమస్యలివీ:

- శ్రీకృష్ణదేవరాయ కూడలి నుంచి మార్కెట్ యార్డు మీదుగా దేవునికడపకి వెళ్లే మార్గంలో అమీర్ థియేటర్ (పాత) దాటిన తరువాత సింగిల్ రోడ్డు దర్శనమిస్తోంది.
- దేవునికడప శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామికి సంబంధించి ఉత్సవాలు, తొలి ఏకాదశి వంటి పర్వదినాలలో భక్తులు ఎక్కువగా ఈ రహదారి వెంట వెళుతుండటంతో ఆ సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
- ట్యాంక్‌బండ్ తరహా అభివృద్ధి ప్రణాళికలు పాలకుల వద్ద ఉండి ఉంటే అందులో చెరువుకట్ట అభివృద్ధి ముఖ్య భూమిక పోషించాలి. అయితే పాతకడప వద్ద చెరువు కట్ట చిన్నదిగా మారింది. మట్టిరోడ్డు కూడా పూర్తిస్థాయిలో కట్ట మీద ప్రయాణికులకు అందుబాటులో లేదు.
- దేవుని చెరువు కట్టను రహదారిగా మార్పు చేస్తే నగరంలోని మాసాపేట కూడలి నుంచి అల్మాస్‌పేట, అమీన్‌పీర్ రోడ్డు, సాయిపేట వైపుల నుంచి బైపాస్ రోడ్డు మీదకు, బైపాస్ నుంచి నగరంలోకి వచ్చేందుకు ప్రత్యామ్నాయ రహదారిగా వినియోగంలోకి వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. కట్ట అభివృద్ధి ఈ పాతికేళ్లలో అంగుళం కూడా ముందు కెళ్లలేదు. చెరువులో బోటింగ్, చెత్తాచెదారం లేకుండా చేయడం వంటి వాటి గురించి అసలు పట్టించుకోవడమే లేదు.

చెత్తాచెదారం నిండి దేవునికడప చెరువు పరిస్థితి ఇలా..

ఏప్రిల్ 1 నుంచి జాతీయ గృహ ఆదాయ సర్వే

మాట్లాడుతున్న నేషనల్ స్టాటిస్టిక్స్ జేడీ నీతూ థామస్

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: ఏప్రిల్ నెల ఒకటో తేదీ నుంచి జాతీయ గృహ ఆదాయ సర్వే కార్యక్రమం చేపడుతున్న నేపథ్యంలో కుటుంబ సరాసరి ఆదాయ వనరులను పెంచే ప్రణాళికలు రూపొందించాలని నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ జేడీ నీతూ థామస్ స్పష్టం చేశారు. కడప నగరంలో గణాంక సర్వే నిర్వహణపై బుధవారం ఎస్ఎస్ ఏవోలు, క్షేత్రస్థాయి సిబ్బంది శిక్షణ తరగతులు జరగగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించయే అధికారులకు ముసాయిదాలు, నిర్వచనాలు, సాంకేతిక అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ప్రాంతీయ కార్యాలయ ఎస్ఎస్‌వో ప్రశాంతి పాల్గొన్నారు.

27న వైవీయూలో ఉద్యోగ మేళా

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఏపీఎస్ఎస్‌డీసీ, జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన యోగివేమన విశ్వవిద్యాలయంలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేష్‌కుమార్ పేర్కొన్నారు. అందులో భాగంగా 17 కంపెనీలు హాజరవుతున్న నేపథ్యంలో పదో తరగతి ఆపై విద్యార్హత కలిగిన వారు హాజరుకావచ్చన్నారు.

పోలీసు అధికారులతో న్యాయమూర్తుల సమావేశం

పోలీసులతో సమావేశమైన జిల్లా అదనపు న్యాయమూర్తి దీనబాబు, సీనియర్ న్యాయమూర్తి బాబా ఫక్రుద్దీన్

కడప న్యాయవిభాగం, పులివెందుల, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా మార్చి 14న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా కడప నాలుగో అదనపు జిల్లా న్యాయమూర్తి దీనబాబు, సబ్ డివిజనల్ పోలీసు అధికారులతో బుధవారం కోర్టు హాలులో సమావేశమయ్యారు. పోలీసు స్టేషన్ల వారీగా కేసు వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట సీనియర్ న్యాయమూర్తి బాబా ఫక్రుద్దీన్ ఉన్నారు.

- ఖైదీల పట్ల ప్రేమను కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ అన్నారు. పులివెందులలోని సబ్‌జైలును ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలు పరిసరాలు, వంట గదులను పరిశీలించారు. ఏవైనా సమస్యలు ఉంటే లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నంబర్ 15100ను సంప్రదించాలని ఆయన సూచించారు.

బాధిత కుటుంబాలకు జగన్ పరామర్శ

ఈశ్వరయ్యను పరామర్శిస్తున్న మాజీ సీఎం వైఎస్ జగన్

వేముల, పులివెందుల, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని పలు కుటుంబాలను మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బుధవారం పరామర్శించారు. వేంపల్లె మండలం నందిపల్లె నుంచి పులివెందులకు వెళుతున్న సమయంలో వేముల సర్పంచి రామాంజనమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ముస్లిం మైనార్టీ నాయకుడు మదార్‌షావల్లీ గుండెపోటుతో మృతి చెందారు. వీరిద్దరి కుటుంబాలను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తన క్యాంపు కార్యాలయానికి తిరిగి వెళ్లే సమయంలో పులివెందులలో సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు ఈశ్వరయ్య నివాసానికి వెళ్లారు. ఆయన కిడ్నీ వ్యాధితో బాధపడుతుండడంతో పరామర్శించారు.

చలో విజయవాడ విజయవంతానికి పిలుపు

కడప విద్య, న్యూస్‌టుడే: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27వ తేదీన చలోవిజయవాడ జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న అన్నారు. స్థానిక ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ) కళాశాలలో బుధవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. జీవో నెంబర్ 77 ను రద్దుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. వసతిగృహాల్లో చదువుతున్న విద్యార్థులకు పెరిగిన ధరలకనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలన్నారు. చలోవిజయవాడకి విద్యార్థులు, యువత పెద్దఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.

ఐసీడీఎస్ ఉద్యోగిని మృతి

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు ఐసీడీఎస్ ప్రాజెక్టులో పనిచేసే జూనియర్ అసిస్టెంట్ లలితమ్మ(59) బుధవారం గుండెపోటుతో కడపలో మృతి చెందారు. కొద్ది రోజులుగా ఆమె అనారోగ్యంతో ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె మృతిపట్ల కార్యాలయ ఉద్యోగులు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

LOST PASSPORT
I, MALISETTY RAMA KRISHNA, S/o M.LAKSHUMAIAH, residing at D.No.8/94, Balija Palli, Mamillapalli, Chinthakomma Dinne, Cuddapah, Andhra Pradesh, 516004. hereby state that my Passport No.X1057892 issued at KUWAIT on 28/07/2024 has been lost at Residence Balija Palli, Cuddapah. If found, kindly return to me or inform the nearest Police Station.

IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE :: KADAPA
Creditor I.P. No.4/2026
1) Smt. Shaik Taherun Bee, W/o Shaik Peeran Saheb, residing at D.No.7/917, Dastagiri Janda Street, Kadapa City and District, 2) Shaik Sunkara Ali, S/o Shaik Peerna Sab, Residing at D.No.7/917, Dastagiri Janda Street, Kadapa City and District, 3) Shaik Allabakash, S/o Late Shaik Lala Ahamad, Residing at D.No.21/180, Guntha Bazar, Kadapa City and District. ...పిటీషనర్లు
Vs
1) Shaik Sameer Basha @ Shameer Basha, S/o Shaik Basha Valli, Residing at D.No.5/217, Ravindra Nagar, Akkayapalli, Kadapa City and District, 2) Shaik Shameer Basha, S/o Shaik Khader Basha, Residing at D.No.20/168, Akula Veedhi, Kadapa City and District. ...రెస్పాండెంట్లు
జనరల్ పబ్లిక్ నోటీసు
పై పిటీషనర్లు (1-3 వరకూ) నుండి పై 1వ రెస్పాండెంటు అప్పు తీసుకొని సదరు అప్పు తీర్చకుండా అతని సొంతమైన కడప కార్పోరేషన్‌లో చేరిన హనుమప్ప వీధి (ఉరుటూరు గంగయ్య వీధి), డోర్ నెం.12/456, అసెస్మెంట్ నెం.1013014518 గల ఆర్.సి.సి. ఇల్లు మరియు దివుపు జాగాను రెండవ రెస్పాండెంటుకు 13.02.2023వ తేదీన డాక్యుమెంట్ నెం.1370/2023గా విక్రయించినారు. కనుక పై పిటీషనర్లు పై రెస్పాండెంట్ల మీద పై క్రెడిటార్ ఐ.పి. దాఖలు చేసియున్నారు. కనుక పై విషయమునకు సంబంధించి ఇతర క్రెడిటార్స్ ఎవరైనా అభ్యంతరములు, ఆక్షేపణలు వున్న యెడల స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ పై రాజశ్రీ వారి కోర్టులో 25.03.2026వ తేదీన ఉదయం 10.30 నిఙలకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. అట్లు కాని యెడల మీ పరోక్షమున కేసు తీర్మానించబడును అని తెలియజేయడమైనది.
కోర్టువారి ఉత్తర్వు మేరకు
షేక్ అబ్దుల్ రహీమ్
పిటీషనర్ల తరపు న్యాయవాది, కడప.

చక్కగా మాట్లాడే వారికే సమాజంలో గుర్తింపు

వైవీయూ, న్యూస్‌టుడే: సమాజంలో అత్యున్నత స్థానాల్లో ఉన్న వారు మంచి వక్తలుగా ఉన్న వారేనని వైవీయూ వీసీ ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ అన్నారు. జిల్లాలోని డిగ్రీ ఆపై విద్యార్హతలు కలిగిన విద్యార్థులకు స్థానిక వైవీయూలో జనవిజ్ఞాన వేదిక, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా వక్త పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీసీ మాట్లాడుతూ.. ఎంత ఉన్నత స్థాయికి ఎదగాలన్నా.. మంచి ఉద్యోగాలు సంపాదించాలన్నా ప్రస్తుతం కమ్యూనికేషన్ స్కిల్స్ ఎంతో అవసరమన్నారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాథ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైవీయూ ఉపకులపతి ఆచార్య రాజశేఖర్

పేదలకు విద్య అందాలంటే ఊరి బడి తప్పనిసరి

మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ఎస్ ప్రసాద్

కడప విద్య, న్యూస్‌టుడే: పేదలకు నాణ్యమైన ప్రభుత్వ విద్య అందాలంటే ఊరి బడి తప్పనిసరిగా ఉండాల్సిందేనని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ఎస్ ప్రసాద్ అన్నారు. స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో జిల్లా సహాధ్యక్షురాలు సుజాతరాణి అధ్యక్షతన 'ప్రభుత్వ బడిలోనే విద్యార్థులను చేర్పిద్దాం-ఊరిబడిని కాపాడుకుందాం' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

పరిశోధనల వైపు అడుగులు వేయాలి

పులివెందుల గ్రామీణ, న్యూస్‌టుడే : దేశప్రగతికి దోహదపడే పరిశోధనలు చేసే దిశగా విద్యార్థులు అడుగులు వేయాలని హెచ్ఎం రవిచంద్రారెడ్డి అన్నారు. నల్లపురెడ్డి పల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ముందస్తు సైన్స్ దినోత్సవం నిర్వహించారు. శాస్త్రవేత్త సీవీ రామన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాల వేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టు నమూనాలను పరిశీలించారు.

పరిశోధనా దృక్పథంతో ముందుకు సాగాలి

కడప విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు పరిశోధనా దృక్పథంతో ముందుకు సాగాలని యోగివేమన విశ్వవిద్యాలయం డైరెక్టర్ ప్రొఫెసర్ కృష్ణారెడ్డి అన్నారు. స్థానిక అక్కాయపల్లెలోని సాయిబాబా ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో బుధవారం 'ఏఐ అండ్ రోబోటిక్స్ ఎక్స్‌పో' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ ఎంవీ సాయిసుధీర్‌కుమార్‌రెడ్డి, సీఈవో ఎంవీ శ్రీదేవి, ప్రధానోపాధ్యాయులు సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

తయారు చేసిన ప్రాజెక్టులతో విద్యార్థులు

ఆలయానికి భద్రత కల్పించండి

చక్రాయపేట, (వేంపల్లె): వేంపల్లె నదీ తీరాన వెలసిన వృషభాచలేశ్వరస్వామి ఆలయానికి భద్రత కల్పించాలని భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ కోరారు. ఈ సందర్భంగా దేవదాయ శాఖ పాలకమండలి సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డికి బుధవారం వినతిపత్రం అందజేశారు. నాయకులు నవీన్, గోవింద గణేష్, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

రాజశ్రీ Prl.సివిల్ జడ్జి కోర్ట్ మదనపల్లి
(In the Court of the Prl Sr. Division) Madanapalle.
O.S. No 18 of 2004
Mr. S.ఆంజనేయులు (died) & Others.. వాదులు
శ్రీ ఎస్.రంగప్ప & Others ...ప్రతివాదులు
నోటీసు టు ప్రతివాదులు Nos.
D-43 Mr. S.సురేష్ వయస్సు 40సం. Job Oriented, D-44 Mrs.P.వరలక్ష్మి వయస్సు 38సం. 45 P.శారద వయస్సు 33సం. 46. P.ఉమ వయస్సు 31 సం. 47. P. గీత వయస్సు 29సం. D-43 to 47 are son & daughters of P.మల్లప్ప & సుబ్బారాయులు all are C/o Saipeta D.No.9/108, శింగారప్ప వీధి, కడప.
పై నెంబర్ గల కేసును వాది తన కుటుంబ పెద్దల నుండి సంక్రమించిన మరియు తాను ఇతరుల వద్ద నుండి తన పేరిట కుటుంబ పేరిట విక్రయించుకొన్న వేంపల్లె Rev Village మండలం నందు గల ఆస్తులకై జాయింట్ హక్కుదారుల నుండి భాగం భాగపు వాటాను ఇప్పించాలని దాఖలు చేసిన పై కేసు నందు ప్రతివాదులు Nos.43 to 47గా ఉన్న రిత్యా సదరు కేసు 6/3/2026వ తేదికి వాయిదా ఉన్నదని, ఉ.10.30 గం.పై కోర్టులో మీరు ఆక్షేపణలు తెలుపుకోవచ్చును. లేనంతట పై కేసును మీ పరోక్షమున కోర్టు వారు తీర్మానించెదరని తెలియజేయడమైనది.
//By Order//
సరస విద్యాసాగర్, B.A.LL.B.,
మదనపల్లి, తేది: 23.02.2026 అడ్వకేట్, మదనపల్లి

సంక్షిప్త సమాచారం

ఉన్నత విద్యాశాఖ పరిధిలోకి పాలిటెక్నిక్ విద్యాసంస్థలు : కడప విద్య, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి మండలి పాలిటెక్నిక్ విద్యాసంస్థలను నైపుణ్యాభివృద్ధి శాఖ పరిధి నుంచి ఉన్నత విద్యాశాఖ పరిధిలోకి బదిలీ చేయడానికి ఆమోదం తెలిపినందుకు ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి ప్రభుత్వానికి ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిర్ణయంతో పాలిటెక్నిక్ విద్యార్థులు, అధ్యాపకులకు మెరుగైన పరిపాలనా వ్యవస్థ, అకడమిక్ అవకాశాలు, ఉన్నత విద్యతో సమన్వయం కలుగుతుందన్నారు.

చేనేత, జౌళి శాఖ కమిషనర్ దృష్టికి చేనేతల సమస్యలు : కడప గ్రామీణ: చేనేతల సమస్యలు పరిష్కరించాలని జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక అధ్యక్షుడు మల్లికార్జున కోరారు. విజయవాడలో చేనేత, జౌళిశాఖ కమిషనర్ రేఖారాణిని కలిసి విన్నవించినట్లు ఆయన బుధవారం తెలిపారు. జిల్లా చేనేత సహకార సంఘాలకు నాబార్డు నుంచి విడుదలైన ఆర్ఆర్ఆర్ నిధులను సంఘాలకు సర్దుబాటు చేయాలని కోరినట్లు ఆయన చెప్పారు.

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి : అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుని ముఖ్యమంత్రి సీఎంతో చర్చిస్తామని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవి స్పష్టం చేశారు. కడపలోని వారి నివాసంలో బుధవారం నగరపాలక అధికారులతో కలిసి వారు కార్మికులతో చర్చలు జరిపారు. అనంతరం కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా : వేముల: మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీలు హాజరుకాకపోవడంతో వాయిదావేశారు. ఎంపీపీ గంగాదేవి అధ్యక్షతన ఎంపీడీవో గంగాదేవి బుధవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ఎనిమిదిమంది ఎంపీటీసీలు హాజరుకాకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేశారు.

నిధులు తక్షణమే విడుదల చేయండి : మూడు తీనగర్, న్యూస్‌టుడే: నగరంలోని ఎర్రముక్కపల్లె విశ్వనాథపురం మధ్యనున్న రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు నిధులు తక్షణమే విడుదల చేయాలని రైల్వే అండర్ బ్రిడ్జి సాధన కమిటీ కన్వీనర్ రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక బ్రిడ్జి వద్ద బుధవారం ఆయన మాట్లాడుతూ. ఈ నెల 27 వ తేదీన సాధన కమిటీ ఆధ్వర్యంలో విశ్వనాథపురం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన చేస్తున్నామన్నారు.

నిధుల దుర్వినియోగం చేసిన వారిపై చర్యలకు విజ్ఞప్తి : చక్రాయపేట,(వేంపల్లె): ఇడుపులపాయ పంచాయతీలో ఉపాధి హామీ నిధులు దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఇడుపులపాయ మాజీ సర్పంచ్ చలపతి బుధవారం కోరారు. దీనిపై ఉన్నతాధికారులకు సమగ్ర విచారణ చేసి వాస్తవాలను వెలుగులోకి తేవాలన్నారు. అక్రమాలపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : చక్రాయపేట,(వేంపల్లె), న్యూస్‌టుడే: పన్నుల వసూలు చేయడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా విధులు నిర్వర్తించాలని డీడీవో విజయలక్ష్మి సూచించారు. వేంపల్లెలోని మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో బుధవారం గ్రామ సచివాలయాల కార్యదర్శులతో ఆమె సమావేశం నిర్వహించారు. నెలాఖరు కల్లా లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వివరించారు. ఎంపీడీవో రామయ్య, ఈవోపీఆర్డీ రమాదేవి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై వినతి : చక్రాయపేట: మండల పరిధిలోని గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకువాలని భాజపా కార్యవర్గసభ్యుడు కె.రామచంద్రారెడ్డి ఎంపీడీవో శివారెడ్డికి, తహసీల్దారు కార్యాలయంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. గంగారపువాండ్లపల్లె, బొజ్జవాండ్లపల్లె తదితర గ్రామాలలో నీటిసమస్య ఉత్పన్నమవుతుందని చెప్పారు.

వేర్వేరు ప్రమాదాల్లో పలువురికి గాయాలు

ముద్దనూరు, న్యూస్‌టుడే: వేర్వేరు ప్రమాదాల్లో పలువురు గాయపడ్డారు. ముద్దనూరులోని కడప-ఎర్రగుంట్ల ప్రధాన రహదారిపై బుధవారం ఆగి ఉన్న ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ ఢీకొంది. కడప నగరానికి చెందిన సురేష్ తాడిపత్రిలో ఓ కంపెనీలో పనిచేస్తున్నారు. ఈ క్రమంలో అక్కడి నుంచి భార్య వరలక్ష్మితో బైకుపై కడపకు వెళ్తుండగా ముద్దనూరులో ద్విచక్రవాహనాన్ని రోడ్డు పక్కన ఆపారు. నీరు తాగేందుకు వాటర్ బాటిల్‌ను తీస్తుండగా టిప్పర్ అతివేగంతో ఢీకొంది. ఈ ఘటనలో సురేష్‌కు తీవ్రగాయాలు కావడంతో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య వరలక్ష్మికి స్వల్ప గాయాలయ్యాయి.

- **కొండాపురం:** కొండాపురం మండలం చౌటిపల్లె సమీపంలోని కడప-తాడిపత్రి జాతీయ రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటన బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై జయరాములు కథనం మేరకు సీకే దిన్నె మండలం కొప్పర్తికి చెందిన గణేష్‌కుమార్‌రెడ్డి ద్విచక్రవాహనంపై తాడిపత్రికి వెళ్తుండగా మరో బైకు ఢీకొంది. ఈ ఘటనలో గణేష్‌కుమార్‌రెడ్డి కిందపడ్డారు. తలకు హెల్మెట్ ధరించడంతో ప్రమాదం తప్పింది.

ఎన్ఎస్ఎస్‌తో సేవాభావం పెంపు

ధ్రువపత్రాలతో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధ్యాపకులు

కడప విద్య, న్యూస్‌టుడే: విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎన్ఎస్ఎస్ ఎంతో ఉపయోగపడుతుందని కడప ప్రభుత్వ పురుషుల కళాశాల (ఆర్ట్స్) ఉప ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ అన్నారు. స్థానిక కళాశాల ఆవరణలో బుధవారం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ 2 ఆధ్వర్యంలో శివానందపురంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. అనంతరం వాలంటీర్లకు సర్టిఫికెట్లు అందజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అంకాల నాగరాజు, కామర్స్ ఇన్‌ఛార్జి డాక్టర్ నీలయ్య, అధ్యాపకులు కృష్ణవేణి, రెడ్డిబాషా పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి

మమ్మల్ని విడిచి వెళ్ళి నేటికి నెల రోజులు... నీ జ్ఞాపకాలతో ... మీ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ...
26.02.2026 గురువారం
సోమల మండలం
అంత్యక్రియలు నిర్వహించబడును
Cell: 9701188030
కీ॥శే॥ యల్లటూరు లలితమ్మ గారు
Jr. Assistant, ICDS Project, Badvel.
మరణం : 25-02-2026, బుధవారం
కుటుంబ సభ్యులు & బంధుమిత్రులు

తృతీయ వర్ధంతి

మా ఉన్నతి కొరకు అహర్నిశలు శ్రమించి అందరికీ ఆదర్శంగా, మాకు మార్గదర్శకంగా నిలిచిన మీరు మా నుండి దూరమై 3 సం॥ గడిచినను... మీ జ్ఞాపకాలను నేటికీ మరువలేకున్నాం. మీ పవిత్రాత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తూ...
కీ॥శే॥ గంగరాజు రాజశేఖర్ గౌడ్ గారు
S.A.P.S, Z.P. హైస్కూల్, పాత కడప.
జననం : 15.06.1963 మరణం : 26.02.2023
భార్య : మధురవాణి
రిటైర్డ్ లెక్చరర్, BRAG, చిన్నచౌక్
కుమారుడు : సుధేష్ గౌడ్, కోడలు : అనూష
మనుమడు : లిషాన్ గౌడ్
కుమార్తె : లేఖ్య గౌడ్ అల్లుడు : దినేష్ మరియు కుటుంబసభ్యులు

(c) eenadu